
ఉప వేదాలు

చరక సంహిత - చికిత్సా స్థానము



సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు


గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..






Free Gurukul

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: In ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books

Title: Ramayanam

Author:

Year: to

Subject: Any Subject

Language: Telugu

Scanning Centre: Any Centre

Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

చరకసంహిత

అగ్నివేశమహర్షికృతము

చరకప్రతిసంస్కృతము

చికిత్సాస్థానము

బ్రహ్మశ్రీ పణ్డిత నుదురుపాటి విశ్వనాథశాస్త్రి

ప్రణీతాంధ్రవ్యాఖ్యాసమలంకృతము.



చెన్నపురి:


వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్‌వారిచేఁ

ప్రకటితము.

1939.



శ్రీ పండిత
నుదురుపాటి విశ్వనాథశాస్త్రులు
వ్యాఖ్యానకర్త.



ఉపోద్ఘాతము

చరాచరాత్మకమైన సకలప్రపంచమునకు సృష్టికర్తయైన యాది దేవుడగు బ్రహ్మకు మనోమాత్రగోచరములై స్వయంప్రకాశములైన వేదములు వెలయుచుండునని ఆర్యులసిద్ధాంతము. అట్టివేదముల కుప వేదములలో చేరిన యాయుర్వేదంబును బ్రహ్మయందే తొలుదొలుత లీనమై యుండెను. అట్టి వేదసారాంశమైన యాయుర్వేదమును బ్రహ్మ లోకహితార్థమై వెల్లడింపగోరి లక్షశ్లోకసమ్మితమైన అష్టాంగవిశిష్టాయు ర్వేదసంహిత నొకదానిని తనపేర ప్రకాశింపజేసెను. అదియే బ్రహ్మ సంహిత యనుపేరుతో వెలయుచుండెను. అట్టి సంహితను సకలక్రియా దక్షుడును, అసదృశప్రజ్ఞావంతుడును నగుదక్షప్రజాపతికి తొలుత నుప దేశించెను. పదంపడి యాదక్షప్రజాపతివలన నశ్వినీదేవత లుపదేశము నంది దేవతలకు వలసినచికిత్సావిధానము చేయుచుండిరి. పిమ్మట ఇంద్రుడు అశ్వినీదేవతలవలన సాంగముగ నాయుర్వేదమును గ్రహించియుండెను. పై జెప్పిన పరంపరాగతమైన యాయుర్వేదము కేవలము స్వర్గమునందే ప్రచారము కల్గియుండెను.

ఇట్టులుండ ఒకసమయమున అంగిరసుడు, జమదగ్ని, వసిష్ఠుడు మున్నగుదేవబ్రహ్మఋషివర్యులు, ఒకసభచేరి చతుర్విధపురుషార్థములకు సాధనమైన యారోగ్యమును కాపాడికొనుటకు సాధన మెద్దియని యోచించుచు నట్టిసాధనము ఆయుర్వేదమనియు నయ్యది యింద్రుని వద్ద నున్నదనియు జ్ఞానదృష్టిచే నెరింగి, యాయుర్వేదమును గ్రహించి లోకమున కుపకరించుటకై సహస్రాక్షునిచెంతకు భరద్వాజుని పంపుట యును, నాశతక్రతువు భరద్వాజుని ప్రతిభావిశేషమునకు తగునట్లు హేతు - లక్షణ - ఔషధ - స్కంధత్రయాత్మకమైన యాయుర్వేదము పూర్తిగ నుపదేశించెను. ఆభరద్వాజునివలన అంగిరసుడు మున్నగు ఋషివర్యులు నష్టాంగవిశిష్టమైన యాయుర్వేదమును సమగ్రకముగ

గ్రహించి యారోగ్యవంతులై తపస్సున కంతరాయములు లేక దీర్ఘాయువు నొందియుండిరి.

అట్టియెడ వారిలో తపోధనుడైన యాత్రేయుడు భూలోకమున నాయుర్వేదప్రచారమును పూర్తిగ వ్యాపింపచేయదలంచి అగ్నివేశుడు, భేలుడు, జతూకర్ణుడు, పరాశరుడు, హారీతుడు, క్షారపాణి యను నార్గురు శిష్యులకు సాంగముగ నుపదేశించెను. వారార్గురును వారి వారిపేర వేరువేరుగ తంత్రముల రచించిరి. వారిలో నగ్నివేశుడు తొలుతనే తనపేర నగ్నివేశతంత్రమను నాయుర్వేదతంత్రమును రచియించెను. అయ్యది నూటయిరువది యధ్యాయములపరిమితమనియు, లోకహితార్థమై యగ్నివేశునిచే విరచితంబనియు నీతంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"ఇత్యధ్యాయశతం వింశం ఆత్రేయమునివాఙ్మయమ్, హితార్థం ప్రాణినాం ప్రోక్తం అగ్నివేశేన ధీమతా" (సి. అ. ౧౨.)

ఈ యాయుర్వేదావతరణక్రమమును ఈతంత్రమున:—"విఘ్నభూతా యదా రోగాః" అని యుపక్రమించి, "అథ మైత్రీపరః పుణ్యమాయుర్వేదం పునర్వసుః, శిష్యేభ్యో దత్తవాన్ షడ్భ్యః సర్వభూతానుకమ్పయా. అగ్నివేశశ్చ భేలశ్చ జతూకర్ణః పరాశరః, హారీతః క్షారపాణిశ్చ జగృహుః తన్మునేర్వచః. బుద్ధేర్విశేష స్తత్రాసీత్ ఉపదేశాన్తరం మునేః, తన్త్రస్య కర్తా ప్రథమం అగ్నివేశో యతోఽభవత్. అథ భేలాదయశ్చక్రుః స్వం స్వం తన్త్రం కృతాని చ." (చ-సూ. అ. ౧. శ్లో. ౬-౩౨.) అనుగ్రంథముచే నీతంత్రకారుడు స్పష్టముగ చెప్పెను.

ఈవిషయమును వాగ్భటాచార్యులు నిట్లు సంగ్రహముగ తెలిపెను.

"బ్రహ్మా స్మృత్వాయుషో వేదం ప్రజాపతిమజిగ్రహత్, సోఽశ్వినౌ తౌ సహస్రాక్షం, సోఽత్రిపుత్రాదికాన్ మునీన్. తేఽగ్నివేశాదికాం స్తే తు పృథక్ తన్త్రాణి తేనిరే." (అ. హృ. సూ. అ. ౧.)

పై వివరణమునుబట్టి భరద్వాజశిష్యుడైన యాత్రేయునివలన నాయుర్వేదమును అగ్నివేశులు పూర్తిగ నుపదేశమునొంది గురూపదిష్టమునకు న్యూనాతిరేకము లేకుండునట్లు తనపేర నాయుర్వేదతంత్రమును రచించెనని స్పష్టముగ నేర్పడును.

అట్టి యగ్నివేశకృతతంత్రము మిక్కిలి విపులముగ నుండుటంజేసి పాఠప్రవచనాదులకు కష్టముగనుండునని తలంచి చరకుడను మహనీయుడు సంస్కరించి సంగ్రహరూపముగ రచించి లోకమున కుపకృతి నొనరించెను. అయ్యది సంస్కర్తృనామముచే 'చరకసంహిత' యని ప్రశస్తిగాంచి వెలయుచున్నయది.

అగ్నివేశకృతతంత్రమును చరకులు ప్రతిసంస్కరించె నను విషయ మీ క్రిందివచనములచే స్ఫుటముగ తెలియుచున్నది:—

"అగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే." (సిద్ధిస్థానాంతము.)
"అస్మిన్ సప్తదశాధ్యాయాః........అగ్నివేశస్య,
తన్త్రే చరకసంస్కృతే." (చ. చి. అ. 30. శ్లో. ౨౮౯.)

ప్రతిసంస్కారమన శాస్త్రమునందు అతివిపులముగ చెప్పబడిన విషయమును క్లుప్తముగ సంగ్రహించియు, అతిసంక్షిప్తముగ చెప్పబడిన దానిని విస్తరించియు, శాస్త్రమును క్రొత్తగ రచించుటయే ప్రతిసంస్కారము. ఈవిషయము సిద్ధిస్థానమున నిట్లు చెప్పబడినది:—

"విస్తారయతి లేశోక్తం సంక్షిపత్యతివిస్తరమ్,
సంస్కర్తా కురుతే తన్త్రం పురాణం చ పునర్నవమ్.
అతస్తన్త్రోత్తమమిదం చరకేణాతిబుద్ధినా,
సంస్కృతం." (చ. సి. అ. ౧౨.)

పై వాక్యములబట్టి అగ్నివేశకృతతంత్రమును అతివిస్తృతముగ నున్నస్థలములయందు సంగ్రహించియు, సంకుచితముగ నున్నచోట్ల విస్తరించియు సంస్కరించి, పాఠకులకు సుగమముగ నుండునట్లును, క్రొత్తగ నుండునట్లును, చరకులు చేసెనని స్ఫుటముగ తెలియదగియున్నది.

శ్రీమహావిష్ణువునకు పర్యంకముగనుండు సహస్రవదనుడైన యాదిశేషుడు భూలోకమునంగల కొన్నివిశేషముల బరికింప నుత్సుకుడై యాదిదేవుని యనుమతినొంది భూలోకమున తానవతరింప ననువైన స్థలము నరయుచుండ నొక్కచో నొకపతివ్రతాశిరోమణి తపంబొనరించు వేళ నర్ఘ్యమును విడచు సమయముం గని యాయంజలిలో (అయోనిజన్మముగ) తనయంశమున మనుజాకారుడై జనించెను. అంజలిలోనుండి

యూడిపడినట్లు జనించుటంజేసి పతంజలి యనునన్వర్థనామముచే ప్రశస్తి గాంచెను. అని ప్రాచీనగాథ తెలిసెడి. అట్టి శేషాంశసంభూతు డగుపతంజలిమహర్షి వ్యాకరణమహాభాష్యప్రణేత యనునంశము నిర్వివాదము. ఆపతంజలియే యగ్నివేశకృతాయుర్వేదమును సంస్కరించెను.

ఈవిషయము క్రిందివాక్యములచే స్ఫుటముగ తెలిసెడి. చరకవ్యాఖ్యాతయగు చక్రపాణివ్యాఖ్యానప్రారంభమున నాందీశ్లోకము నిట్లు చెప్పెను:—

"పాతంజలిమహాభాష్యచరకప్రతిసంస్కృతైః,
మనోవాక్కాయదోషాణాం హర్త్రేఽహిపతయే నమః.
సూత్రాణి యోగశాస్త్రే వైద్యకశాస్త్రే చ సంహితామతులాం,
కృత్వా పతంజలిమునిః ప్రచారయామాస జగదిదం సర్వమ్."
(పతఞ్జలిచరితం సర్గ. ౫.)

ఈవాక్యములనుపట్టి పాతంజలయోగసూత్రములను, వ్యాకరణమహాభాష్యమును, చరకసంహితయను నాయుర్వేదతంత్రసంస్కారమును జేసినది పతంజలియని స్ఫుటముగ తెలిసెడి.

మరియు నాదిశేషుడు లోకవృత్తము నరయగోరి పైజెప్పినరీతిగ నవతరించుసమయమున తనస్వరూపమును విడచి మానుషసామాన్యరూపముతో (ఒకగూఢచారుడు తనస్వరూపమును మరుగుజేసి వేషాంతరమును బూని లోకమున నిగూఢముగ సంచరించురీతి) నవతరించెను. కావున పతంజలికి చరకుడనునామాంతరము నన్వర్థముగ కల్గెను. ఈవిషయము భావప్రకాశమున నిట్లు చెప్పబడినది:—

"యదా మత్స్యావతారేణ హరిణా వేద ఉద్ధృతః,
... ...
అనన్తశ్చిన్తయామాస రోగోపశమకారణమ్,
సంచింత్య స స్వయం తత్ర మునేః పుత్రో బభూవ హ.
ప్రసిద్ధస్య విశుద్ధస్య వేదవేదాఙ్గవేదినః,
యతశ్చర ఇవాయాతో న జ్ఞాతః కేనచిద్యతః.
తస్మాచ్చరకనామ్నాఽసౌ ఖ్యాతశ్చ క్షితిమణ్డలే,
స భాతి చరకాచార్యో దేవాచార్యో యథా దివి.

ఆత్రేయస్య మునేశ్శిష్యాః అగ్నివేశాదయోఽభవన్,
మునయో బహవస్తైశ్చ కృతం తన్త్రం స్వకం స్వకమ్.
తేషాం తంత్రాణి సంస్కృత్య సమాహృత్య విపశ్చితా,
చరకేణాత్మనో నామ్నా గ్రన్థోఽయం చరకః కృతః"
(భావప్రకాశము. ౧-వ ప్రకరణము.)

ఈవాక్యములచేత ఆదిశేషుడు గూఢరూపముగ నవతరించుటం జేసి చరకుడని వ్యవహరింపబడెననియు, అట్టి చరకాచార్యుడే ఆత్రేయ శిష్యులగు అగ్నివేశాదితంత్రముల సంస్కరించి సంగ్రహముగ చరకసంహితయనుతంత్రమును తనపేరుతో నెలకొల్పెననియు దృఢమగుచున్నది.

కొందరు మహాభాష్య - యోగసూత్ర - చరకసంస్కర్తలు వేరు వేరుగ నున్నవారేకాని యేకవ్యక్తిగ నిర్ణయింప వలనుపడదని కొన్ని కారణముల జూపెదరు. కాని పైనికనిన చక్రపాణివాక్యముచేతను, పతంజలిచరితవాక్యముచేతను, మహాభాష్య-యోగసూత్ర-చరకసంస్కరణముల మూటికిని పతంజలియే కర్తయని స్ఫుటముగ తెలియుచున్నయది.

మరియు నాగేశభట్టుడు శబ్దేందుశేఖరమను సిద్ధాంతకౌముదీ వ్యాఖ్యానమును రచించుతరి ప్రారంభమంగళమున "పాతఞ్జలే మహాభాష్యే కృతభూరిపరిశ్రమః, శివభట్టసుతో ధీమాన్............నత్వా ఫణీశం నాగేశస్తనుతేఽర్థప్రకాశకమ్.....,లఘుశబ్దేన్దుశేఖరమ్." అని చెప్పెను. ఈశేఖరమునకు వ్యాఖ్యాతయగు భైరవమిశ్రుడు ఇట్లు వ్రాసెను:—

"పాతఞ్జల ఇత్యాదినా:—ప్రథమం పాతఞ్జలశబ్దోపాదానం మఙ్గళాయ, మహాభాష్యమాత్రోక్తౌ శారీరకసూత్రభాష్యస్యాపి బోధః స్యాత్. అతః పాతఞ్జలపదమ్. తావన్మాత్రోక్తౌ చరకే అతివ్యాప్తిః. అతో 'మహాభాష్యే' ఇతి." (శేఖరవ్యాఖ్యచంద్రకల.)

ఇచ్చట 'పాతఞ్జలే' అనుపదముచేత పతంజలిప్రోక్తగ్రంథము అని యర్థమగును. అట్టిగ్రంథమున పరిశ్రమము చేసినవాడన్నపుడు పతంజలిప్రోక్తచరకమునందు అనియు నర్థము కావచ్చును. కావున అట్టి

అతివ్యాప్తిని వారించుటకై "పాతంజలే, మహాభాష్యే" అని మహాభాష్యపదము చెప్పబడెనని పై వాక్యమున కర్థము. ఈభైరవమిశ్రుని వాక్యమునుబట్టి వీరికాలమున చరకము ప్రచారమున నున్నదనియు, అయ్యది మహాభాష్యప్రణేతయగు పతంజలివిరచితమని భైరవమిశ్రునకు తెలిసినవిషయమనియు తేటతెల్లముగ నేర్పడుచున్నయది.

మరియు ప్రాచీనగ్రంథములయందు ఆయాగ్రంథకర్తృనామముల పేర్కొనునపుడు యౌగికనామాంతరముల గ్రహించుట సంప్రదాయసిద్ధము. భాష్యకారుల పేరునకుబదులుగ "గోనర్దీయస్త్వాహ" ఇత్యాది స్థలములయందు యౌగికనామాంతరగ్రహణము మహాభాష్యమునం దనేకస్థలముల గాననగును. అత్తెరంగుననే పతంజలికి పైజెప్పినరీతిగ చరకపదము యౌగికనామాంతరమని చెప్పదగియున్నది. అట్టి చరకుడు తనపేరునే స్వీయతంత్రమునకు చెప్పియుండుటంజేసియే ప్రతియధ్యాయాంతమునను "చరకప్రతిసంస్కృతే" అని తననామమునే నుడివెను.

పైగనబరచిన ప్రమాణములచే మహాభాష్యకర్తయగు పతంజలియే ఈతంత్రమునకు సంస్కర్తయనియు, పతంజలికే చరకుడను నామాంతరము కలదనియు తేలుచున్నయది.

దృఢబలసంస్కారవిషయము.

అగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు నీతంత్రము ప్రచారముననుండుతరి కొంతకాలమునకు కారణాంతరములచేత చికిత్సాస్థానమున పదునేడధ్యాయంబులును, కల్ప-సిద్ధిస్థానంబులు పూర్తిగను, ఖిలమై దొరకకుండుటయు, అట్టిసమయమున పంచనదపురవాస్తవ్యుడును కపిలబలుడు అనువానిపుత్త్రుండును నగుదృఢబలుడను నాయుర్వేదవిద్యాకోవిదుడు పైజెప్పిన గ్రంథశేషమును పూర్తిగావించి చరకతంత్రమును పూర్తిగావించెను. ఈవిషయమును దృఢబలుడే చికిత్సాస్థానాంతమునను, సిద్ధిస్థానమునను కంఠోక్తిగా నిట్లుచెప్పెను:—

"అస్మిన్ సప్తదశాధ్యాయాః కల్పాస్సిద్ధయ ఏవ చ,
నాసాద్యన్తేఽగ్నివేశస్య తన్త్రే చరకసంస్కృతే.

తానేతాన్ కాపిలబలిః శేషాన్ దృఢబలోఽకరోత్,
తన్త్రస్యాస్య మహార్థస్య పూరణాయ యథాతథమ్."
(చ. చి. అ. 30 శ్లో. ౧౨౯.)

"అత స్తన్త్రోత్తమమిదం చరకేణాతిబుద్ధినా,
సంస్కృతం తత్త్వసంపూర్ణం త్రిభాగేనోపలక్ష్యతే.
తచ్ఛఙ్కరం భూతపతిం సంప్రసాద్య సమాపయత్,
అఖణ్డార్థం దృఢబలో జాతః పఞ్చనదే పురే.
కృత్వా బహుభ్యః తన్త్రేభ్యః విశేషోఞ్ఛసితోచ్చయమ్,
సప్తదశౌషధాధ్యాయసిద్ధి-కల్పైరపూరయత్."
(చ. సి. అ. ౧౨.)

ఈదృఢబలవాక్యముచే చికిత్సితమున పదునేడధ్యాయములను, కల్పసిద్ధిస్థానములను, తాను పూర్తిగావించెనని తెలియుచున్నయది; కాని చికిత్సాస్థానమున తాను శేషపూరణముగావించిన యధ్యాయము లివి యని యేర్పడియుండలేదు.

చక్రపాణిదత్తవిరచితంబైన యాయుర్వేదదీపికయను నీతంత్ర వ్యాఖ్యానమును పరిశీలించినయెడ చికిత్సాప్రారంభమునుండి రాజయక్ష్మ చికిత్సాంతమువరకుంగల యెనిమిదియధ్యాయంబులును, అర్శశ్చికిత్సిత మనుపదునాల్గవయధ్యాయంబును, అతిసారచికిత్సిత మనుపందొమ్మిదవ యధ్యాయంబును, విసర్పచికిత్సితమను నిరువదియొకటవయధ్యాయంబును, మదాత్యయచికిత్సితమను నిరువదినాల్గవయధ్యాయంబును, ద్విప్రణీయ చికిత్సితమను నిరువదియైదవయధ్యాయంబును, (ఇవి పంచాధ్యాయి) చేరి పదుమూడధ్యాయంబులును చరకప్రతిసంస్కృతంబులనియు, ఇవిదక్క తక్కినపదునేడధ్యాయంబులు దృఢబలునిచే పూర్తిగావింపబడినవనియు నేర్పడినది.

ఎట్లనగా:—రాజయక్ష్మచికిత్సితమునకుపై నున్మాదచికిత్సా (తొమ్మిదవయధ్యాయము) ప్రారంభమున పూర్వోత్తరాధ్యాయములకు సంబంధము దెలుపుచు నిట్లు వ్రాసిరి:—

"ఇదానీం ఉపోద్ఘాతితం రాజయక్ష్మచికిత్సితమభిధాయ క్రమప్రాప్తం ఉన్మాదచికిత్సితం బ్రూతే, అయంచ క్రమః చరకప్రతిసంస్కృతానాం షష్ఠ్యాధ్యాయీనాం అర్శోఽతీసారవీసర్పమదాత్యయద్విప్రణీయరూపాం పరిత్యజ్య జ్ఞేయః." (చి ౯ చక్రపాణి.)

ఈయవతారికనుపట్టి అధ్యాయక్రమమున సూచించినవరుస ననుసరించి రాజయక్ష్మచికిత్సితానంతరము ఉన్మాదచికిత్సితము చెప్పబడుననియు, ఈయధ్యాయక్రమము చరకప్రతిసంస్కృతములైన అర్శస్సు, అతిసారము, విసర్పము, మదాత్యయము, ద్వివ్రణీయము అను నైదుచికిత్సితములబోధించు నైదధ్యాయముల వరుసక్రమమును వదలి చెప్పబడినదనియు తెలిసెడి. అర్శశ్చికిత్సితము మున్నగు పైయధ్యాయములు ఖిలము చరకప్రతిసంస్కృతాధ్యాయక్రమమునకు జేరియుండక నడుమ నచ్చటచ్చట దృఢబలసంపూరితాధ్యాయములచే వ్యవధికల్గియుండుటం జేసి ఎనిమిదవయధ్యాయమునకు పైన వరుసగ నుండపీలులేదు కావున వానిక్రమమును వదలి యున్మాదచికిత్సితాదిక్రమము ననుసరించి చెప్పబడునని చక్రపాణియభిప్రాయము.

మరియు—"అస్మిన్ సప్తదశాధ్యాయాః.........పూరణాయ యథాతథమ్." (చి. అ. ౩౦ శ్లో. ౧౨౯.) అనుమూలమునకు వ్యాఖ్య జేయుతరి చక్రపాణి యిట్లు వివరించెను:—

"అస్మిన్ సప్తదశాధ్యాయా ఇతి:—చికిత్సాస్థానే, సప్తదశాధ్యాయాః, తే చ యక్ష్మచికిత్సాన్తాన్ అష్టావధ్యాయాన్, తథా అర్శోఽతిసారవీసర్పమదాత్యయద్విప్రణీయోక్తాన్ విహాయ జ్ఞేయః."

(చక్రపాణి.)

ఈవాక్యముచేతను, రాజయక్ష్మచికిత్సితమువరకుంగల అధ్యాయము లెనిమిదియు, అర్శోఽతిసారాదిపఞ్చాధ్యాయముం గలసి పదుమూడధ్యాయములు చరకసంస్కృతములని స్పష్టముగ దెలియుచున్నది. చికిత్సాస్థానమున తక్కుంగలపదునేడధ్యాయంబులును, కల్ప-సిద్ధిస్థానంబులును చరకునిచే సంస్కరింపబడినవి దృఢబలునికాలమున నుపప్లవాదులచే ఖిలమై దొరకలేదుకాని యీభాగమును చరకుడు సంస్కరింప

వదలినదికాదని 'నాసాధ్యన్తే' అనుపదముచే సూహింపదగియున్నది. అట్లు ఖిలమగునప్పుడు అచ్చటచ్చట కొన్ని యధ్యాయములువదలి నడుమ నడుమ ఖిలమగుటంజేసి యధ్యాయక్రమము ననుసరింపక పైకనుపరచిన పఞ్చాధ్యాయిలభించెననియు, అట్లు దొరకినయధ్యాయములను ఆలాగునే గ్రహించి వానినడుమ నచ్చటచ్చట లోపించినయధ్యాయముల పదునేడింటిని దృఢబలుడు సంస్కరించి యధ్యాయక్రమానుసారముగ చేర్చి చికిత్సాస్థానము పూర్తిగావించెననియు చక్రపాణిదత్తవ్యాఖ్యానుసారముగ తెలిసినది. లోకమున తాళపత్రలిఖితమైన గ్రంథము చెదలు పురుగులు మున్నగువానిచే శిథిలమైనపుడు వరుసక్రమములేక నడుమ నడుమ శిథిలమగును కదా? అట్లేరంగుననే చరకప్రతిసంస్కృతమున క్రమములేక శిథిలమై దొరకినదని చెప్పదగియున్నది.

మరియు చక్రపాణి వ్యాఖ్య రచించునప్పుడు అధ్యాయప్రారంభమున పూర్వోత్తరాధ్యాయముల సంబంధమును చెప్పియున్నారు. అట్టి సందర్భమును దెలుపునపుడు సూత్రస్థానమున గనబరచిన చికిత్సాధ్యాయక్రమము ననుసరించియే అన్నియధ్యాయములకు చెప్పిరి. కావున రాజయక్ష్మచికిత్సితమునకు చేరినట్లు పఞ్చాధ్యాయిని వరుసగ చేర్చుట సమంజసము కానేరదు.

పండితకులపతి. జీవానందవిద్యాసాగరులచే (1896 సంవత్సరము) కలకత్తానగరమున ముద్రింపబడిన చరకమూలప్రతియందు రాజయక్ష్మచికిత్సితానంతరము పైగనబరచిన పఞ్చాధ్యాయిని వరుసగ 9-10-11-12-13 యధ్యాయములుగ చేర్చియున్నది. ఇది చరకసంస్కృతాధ్యాయములు పదుమూడును వరుసగనుండిన బాగుండునని చేసినదికాని చక్రపాణి వ్యాఖ్యాసమ్మతము కానేరదు. మీదుమిక్కిలి యధ్యాయక్రమము సూచించుశ్లోకములను తదనుసారముగనే మార్పుచేసియున్నది. వ్యాఖ్య ననుసరించి పైనిర్ణయింపబడిన యధ్యాయక్రమమే సమంజసమని నాయభిప్రాయము.

ఈచరకతంత్రము తక్కిన యాయుర్వేదతంత్రముల కన్నిటికిని యాదర్శక మైనదనియు, ఆయుర్వేదమునకు సంబంధించినవిషయము

లన్నియు దీనియందే యిమిడియున్నవనియు, తంత్రాంతమున దృఢబలుడు ఇట్లు చెప్పెను:—

"చికిత్సావహ్నివేశస్య సుస్థాతురహితం ప్రతి,
యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న తత్ క్వచిత్." (సి.అ.౧౨.)

వాగ్భటాచార్యులును చరకసుశ్రుతములరెంటిని యార్షగ్రంథములలో మిక్కిలి ప్రశస్తములని కొనియాడుచు నిట్లు చెప్పెను:—

"ఋషిప్రణీతే ప్రీతిశ్చేత్ ముక్త్వా చరకసుశ్రుతౌ,
భేడాద్యాః కిం న పఠ్యన్తే తస్మాద్గ్రాహ్యం సుభాషితమ్."
(అ. హృ. ఉత్తరస్థానాంతమున)

పైజెప్పిన వాగ్భటాదీతరతంత్రకారులప్రశంసాపాత్రమై చరకదృఢబలసంస్కృతమైన యీచరకసంహిత మిక్కిలి గంభీరార్థవిశిష్టంబగుటంజేసి కేవలము పండితమాత్రవేద్యంబై సామాన్యులకు గోచరముగాకయున్నయది. అట్టి యీతంత్రము ఆంధ్రభాషాభిజ్ఞులకు సుగమముగ నర్థమగునట్లు సులభశైలితో నాంధ్రవ్యాఖ్య రచించినాడ. ఈ వ్యాఖ్యరచనయందు చక్రపాణిదత్తవిరచితమైన యాయుర్వేదదీపికయను వ్యాఖ్యానమును ప్రధానముగజేసికొని కొన్నిస్థలములయందు సుశ్రుతవాగ్భటాదితంత్రములను సాహ్యముగ గైకొని అచ్చటచ్చట విశేషాంశముల వివరించుచు, చికిత్సాభాగమున తైల - క్వాథ - లేహాద్యౌషధకల్పనావిధానములకు వలసినపరిభాషల నాయాస్థలముల గనబరచుచు, నాంధ్రవ్యాఖ్య వ్రాసినాడ.

తంత్రకర్తలకాలము జన్మభూమి మున్నగు చరిత్రాంశముల విమర్శించుభారమును అందు ప్రశస్తిగాంచిన పండితాగ్రగణ్యులపై నిడి, నాదోచినకొలది కొన్నివిషయములుమాత్రము ఇచ్చట చూపబడినవి. ఇందు భ్రమప్రమాదములచే దోషము లేవైననున్నచో వానినిదూరంబుచ్చి గుణలేశమును మాత్రము గ్రహించి నాపరిశ్రమమును సఫలతనొందింప పండితప్రవరుల వేడెద.

ఇప్పటి కాలపరిస్థితిలో చిరంతనగ్రంథముల వెల్లడింప బద్ధాదరులై లోకమునకును పండితులకును నుపకృతిచేయుచు భాషోద్ధారకాది బిరుదవిరాజితులైన బ్రహ్మశ్రీ శ్రీయుత వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారు ఈవ్యాఖ్యరచించుటకు నన్ను ప్రోత్సాహపరచి తగుపారితోషికము నొసంగి సంవిధానమును గల్పించుటయేగాక ముద్రణాదివ్యయప్రయాసముల సరకుచేయక యీగ్రంథమును ముద్రింపించి లోకోపకారము నొనరించిరి.

ఇత్తెరంగుననే నామమాత్రావశిష్టములై నిగూఢములైన సంస్కృతాంధ్రగ్రంథము లనేకముల మిగుల ప్రయత్నముతో వెలికిందీసి ముద్రింపించి లోకమున ప్రచారమును కల్పించుచున్న శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారికి ఆయురారోగ్యభాగ్యములనొసంగి, యింతకన్న నధికముగ వీరియుద్యమమును నిష్ప్రత్యూహముగ సాగింప పరమకారుణికుండగు దేవదేవుండు ప్రోత్సహించుగాక! ఇతి శమ్.

ఇట్లు విద్వద్విధేయుడు,

పణ్డిత సుదురుపాటి విశ్వనాథశాస్త్రి,

వ్యాఖ్యానకర్త.

అధ్యాయానుక్రమణిక.

ఈయధ్యాయానుక్రమణిక సూత్రస్థానమునందలి 30 అధ్యాయమున "అభయామలకీయం చ......త్రింశచ్చికిత్సితాన్యుక్తాని" శ్లో. 58-63 శ్లోకముల చెప్పబడినది.

---

* ఈ అధ్యాయములు పదుమూడును చరకసంస్కృతములు. తక్కిన పదునే డధ్యాయంబులును దృఢబలసంస్కృతంబులు.

విషయసూచిక.

చికిత్సాస్థానము.

ప్రథమాధ్యాయము,
ప్రథమపాదము.

ప్రథమాధ్యాయము,
రెండవపాదము.

చతుర్థాధ్యాయము,

రక్తపిత్తచికిత్సితము.

D

పంచమాధ్యాయము,

గుల్మచికిత్స

అష్టమాధ్యాయము,

రాజయక్ష్మచికిత్సితము

దశమాధ్యాయము,

అపస్మారచికిత్సితము.

ఏకాదశాధ్యాయము,

క్షతక్షీణచికిత్సితము.

ద్వాదశాధ్యాయము,
శ్వయథుచికిత్సితము.


త్రయోదశాధ్యాయము, ఉదరచికిత్సితము.

చతుర్దశాధ్యాయము,
అర్శశ్చికిత్సితము.

షోడశాధ్యాయము,
పాండురోగచికిత్సితము.

విషయము. పుటసంఖ్య.

వింశోఽధ్యాయము,
ఛర్దిచికిత్సితము.



ఏకవింశోఽధ్యాయము,
విసర్పచికిత్సితము.

ద్వావింశాధ్యాయము,
తృష్ణారోగచికిత్సితము.

త్రయోవింశాధ్యాయము,
విషచికిత్సితము.

H

చతుర్వింశాధ్యాయము, మదాత్యయచికిత్సితము.

పంచవింశాధ్యాయము,

ద్వివ్రణీయచికిత్సితము.

విషయము.	పుటసంఖ్య.

షడ్వింశాధ్యాయము,
త్రిమర్మీయచికిత్సితము.

విషయము. పుటసంఖ్య.

సప్తవింశాధ్యాయము,
ఊరుస్తంభచికిత్సితము.

అష్టవింశాధ్యాయము,
వాతవ్యాధిచికిత్సితము

త్రింశాధ్యాయము, యోనివ్యాపచ్చికిత్సితము.

సంస్కృతగ్రంథములు.

వేదాంతగ్రంథములు

		ప్రతి 1-కి రూ.	అ.
అష్టోత్తరశతోపనిషత్తులు, చక్కనికూర్పు, మూలము	...	6	0
ఉపదేశసాహస్రి, ఆంధ్రతాత్పర్యవివరణసహితము	...	2	8
కామకలావిలాసము ,,	...	2	0
జ్ఞానవాసిష్ఠము, ఆంధ్రతాత్పర్యసహితము	...	8	0
జీవన్ముక్తిప్రకాశిక, ఆంధ్రతాత్పర్యసహితము	...	2	0
నైష్కర్మ్యసిద్ధి, సురేశ్వరాచార్యకృతము, టీకాతాత్పర్యసహితము	...	3	8
పంచదశీప్రకరణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	5	0
బ్రహ్మసూత్రభాష్యము, (సంస్కృతము) శారీరకమీమాంసాభాష్యముతోడను, శ్రీగోవిందానంద భగవత్పాదవిరచిత రత్నప్రభాఖ్యవ్యాఖ్యతోడను, శ్రీసదాశివేంద్రవిరచితబ్రహ్మతత్వప్రకాశికవృత్తితోడను, గ్రంథాంతమున శ్రీసుబ్రహ్మణ్యసూరివిరచిత భాష్యార్థరత్నమాలయును చేర్చి ముద్రించినారము	...	8	0
బ్రహ్మసూత్రార్థచంద్రిక, తెనుఁగువచనము, శ్రీశంకరాచార్యులవారిభాష్యము అందరికిని తెలియుట దుర్లభమని తలఁచి చక్కనిశైలిలో అనేకవృత్తుల ననుసరించి తెనుఁగువ్యాఖ్యానమును ప్రకటించినారము, 2 సంపుటములు		12	0
రామగీతా, సటీక, చిన్నసైజు	...	0	6
వివేకచూడామణి ఆంధ్రతాత్పర్యసహితము, క్రొత్తకూర్పు	...	0.	12
శంకరవిజయము, సవ్యాఖ్యానము	...	2	0
శివగీతా, ఆంధ్రతాత్పర్యసహితము, చిన్నసైజు	...	0	12
సదాముక్తిసుధార్ణవము	...	0	8
హఠయోగప్రదీపిక	...	2	8

వైద్యగ్రంథములు.

అజీర్ణమంజరి, ఆంధ్రటీకాసహితము	...	0	4
అనుపానమంజరి, సాంధ్రతాత్పర్యము	...	0	8
అష్టాంగహృదయము, సూత్రస్థానము	...	6	0
డిటో చికిత్సాకల్పస్థానములు	...	5	0
డిటో శారీరనిదానస్థానములు	...	3	8
డిటో ఉత్తరస్థానము	...	6	0

		ప్రతి 1-కి రూ.	అ.
ఇలాజుల్ గుర్బా, యూనానివైద్యగ్రంథములలో మిక్కిలి యుత్తమమైనది, ఉర్దూకు తర్జుమా, కాలికో బైండు	...	3	0
కాలజ్ఞానము, సాంధ్రతాత్పర్యము	...	0	4
కుమారతంత్రము, రావణకృతము	...	0	6
గదనిగ్రహము, సోఢలకృతము, సాంధ్రతాత్పర్యము	...	2	8
చక్రదత్త, ఆంధ్రతాత్పర్యము	...	3	12
చరకము, సూత్రస్థానము, తాత్పర్యసహితము	...	6	0
చరకము, నిదాన, విమాన, శారీర, ఇంద్రియస్థానములు	...	5	0
చికిత్సాసారము, ఆంధ్రతాత్పర్యము	...	2	8
ధన్వంతరినిఘంటువు, సాంధ్రతాత్పర్యము	...	2	8
నాడీజ్ఞానము, సాంధ్రతాత్పర్యసహితము	...	0	4
బసవరాజీయము, ఆంధ్రతాత్పర్యసహితము, మేలుప్రతి	...	7	0
భేషజకల్పము, సాంధ్రతాత్పర్యము	...	0	6
మాధవనిదానము, ఆంధ్రవ్యాఖ్యానసహితము	...	3	0
మశూచికము, (Small-pox)	...	0	4
రసప్రదీపిక, పద్యకావ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	12
రాజమార్తాండము, సాంధ్రతాత్పర్యము	...	0	10
లోలంబరాజీయము, (సద్వైద్యజీవనము)	...	0	8
వస్తుగుణమహోదధి, (తెనుఁగువచనము)	...	5	0
విషవైద్యచింతామణి, సాంధ్రతాత్పర్యము	...	2	0
వంధ్యాతంత్రము ,,	...	0	8
వృషాయుర్వేదము ,,	...	0	4
వైద్యశతశ్లోకి ,,	...	0	6
శార్ఙ్గధరసంహిత, క్రొత్తకూర్పు ,,	...	3	0
శార్ఙ్గధరత్రిశతి ,,	...	0	8
సుశ్రుతశారీరము ,,	...	2	0
షడ్రసనిఘంటువు, అభిధానరత్నమాల	...	0	12
సహదేవపశువైద్యశాస్త్రము, తాత్పర్యసహితము	...	0	6
సర్వౌషధిగుణకల్పకము, సాంధ్రతాత్పర్యము	...	2	8

శ్రీ ర స్తు.

చరకసంహిత

ఆంధ్రవ్యాఖ్యానసహితము.

చికిత్సాస్థానము

ప్రథమాధ్యాయము—ప్రథమపాదము.

మూలము. అథాతోఽభయామలకీయం రసాయనపాదం
వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యాఖ్యానప్రారంభము.

శ్లో. యద్ధ్యానామృతసారం పాయంపాయం రసాయనం మనసా,
సంసృతిముక్తాః కృతినో యాన్త్యానన్దం పరం తమాకలయే.
యోగేన మానసభవం మలినం తథైవ వాచోఽపి శబ్దవితతేరనుశాసనేన,
శారీరకం త్వమలవైద్యకబోధనేన యోఽపాకరోద్భువి పతఞ్జలిమానతస్తమ్.
బ్రహ్మాణం దక్షమహిం బలసూదనమశ్వినౌ భరద్వాజమ్,
నత్వా చరకచికిత్సా వ్యాక్రియతే భగవతః కృపాలేశాత్.
స ఏవ పూర్ణాం చరకస్య కౌముదీం వ్యాఖ్యాం తనోత్యార్యజనోపయోగినీమ్,
న విశ్వనాథో లఘుధీరయం స్వయం విమోహమాయాన్తి చ యత్ర యోగినః.
గైర్వాణ్యా బహుభిరియం వ్యాఖ్యాతా చరకసంహితా పూర్వైః,
ఆన్ధ్రీ కౌముద్యాఖ్యా వ్యాఖ్యా క్రియతే మయా చికిత్సాయాః.

అవతరణిక:—పైస్థానమునందు రోగియొక్క యాయుఃపరిమాణమును నిర్ణయించుటకు సాధనములైన రిష్టలక్షణములు వివరింపబడినవి. అట్టి రిష్టలక్షణములు లేని రోగికి ఆయుపును నిర్ణయించినపిదప ధర్మమునకును అర్థమునకును యశస్సునకును కారకమగు చికిత్స జేయవలసియుండును; కావున అట్టి చికిత్సావిధానమును దెలుపునట్టి

చికిత్సాస్థానము చెప్పబడును. అట్టి చికిత్స స్వస్థున కూర్జస్కరంబును, వ్యాధిప్రశమనంబునని రెండువిధములు. అందు తాత్కాలికవ్యాధిని వర్తకచికిత్సకన్న శాశ్వతికజరానివర్తకమైన యోజస్కరచికిత్సారూపమగు రసాయనప్రకరణము తొలుత జెప్పబడును.

వ్యా. ఇంద్రియస్థానమును చెప్పినపిదప చికిత్సాస్థానమును జెప్పదలంచి రసాయనాధ్యాయమునందలి అభయామలకీయము అనురసాయనపాదము (అభయామలకముల ప్రధానముగ జేసిన రసాయనచికిత్సను దెలుపునట్టి ప్రథమాధ్యాయ ప్రథమపాదము) ఆత్రేయు లుపదేశించినదానికి న్యూనాతిరేకము లేకుండునట్లు వివరింపబడునని యర్థము.

చికిత్సితపర్యాయనామములు.

మూ. చికిత్సితం వ్యాధిహరం పథ్యం సాధనమౌషధమ్,
ప్రాయశ్చిత్తం ప్రశమనం ప్రకృతిస్థాపనం హితమ్. 3
విద్యాద్భేషజనామాని

వ్యా. చికిత్సితము, వ్యాధిహరము (రోగములహరించునది), పథ్యము (హితమైనది), సాధనము (ఆరోగ్యమును సంపాదింప సాధనము), ఔషధము, ప్రాయశ్చిత్తము (ధర్మశాస్త్రవిహితప్రాయశ్చిత్తవిధానము అధర్మమును హరించువిధముగ వైద్యశాస్త్రవిహితచికిత్సయు అధర్మజన్యమగురోగమును హరించునుగాన ప్రాయశ్చిత్తశబ్దముచే జెప్పబడును). ప్రశమనము (వ్యాధిని శమించునది), ప్రకృతిస్థాపనము (ఆరోగ్యమును కల్గించునది),హితము, అను నీపదములు భేషజము అనునర్థమునకు పర్యాయవాచకములుగ నుండును.

(చికిత్సాసామాన్యలక్షణము సూత్రస్థానమున నీతంత్రకారు లిట్లు చెప్పిరి:—
"చతుర్ణాం భిషగాదీనాం శస్తానాం ధాతువైకృతే, ప్రవృత్తిర్ధాతుసామ్యార్థా చికిత్సేత్యభిధీయతే" వైద్యుడు, ద్రవ్యములు, పరిచారకుడు, రోగి యనునాల్గును పాదములు. ఈనాల్గిటికిని వేరువేరుగ నాలుగేసి గుణములవంతున పదునారుగుణములు చెప్పబడినవి. అట్టి పదునారుగుణములతోగూడిన వైద్యాదిపాదచతుష్టయంబును విషమస్థితి నుండు ధాతువుల సమస్థితికి దెచ్చుటకై జూపు తమతమ వ్యాపారము చికిత్స యనబడును. అట్టి షోడశగుణవిశిష్టమైన వైద్యాదిపాదచతుష్టయవ్యాపారరూపమైన చికిత్స పైగనబరచిన వ్యాధిహరాదిపర్యాయపదములచే నీతంత్రమున వ్యవహరింపబడునని భావము. అట్టి చికిత్సాంతర్భూతమై యంగమైన స్థావరజంగమరూపద్రవ్యంబును భేషజశబ్దముచే జెప్పబడును.)

భేషజద్వైవిధ్యము.

మూ. భేషజం ద్వివిధం చ తత్,

స్వస్థస్యోర్జస్కరం కిఞ్చిత్ కిఞ్చిదార్తస్య రోగనుత్. 4

వ్యా. పైజెప్పబడిన భేషజము రెండువిధముల నుండును. జ్వరాదిరోగములు లేక స్వస్థతనుండువారికి బలమును కల్గించునది యొకటి. వేఱొకటి జ్వరాదిరోగపీడితులకుగల రోగముల హరించునది. (రోగరహితుడుగ గనబడుచుండురోగికి మనుజసామాన్యముగ స్వాభావికముగ సంభవించువ్యాధియైన జర (ముసలితనము) అను స్వాభావికరోగమును హరించియు (ఇది రసాయనము), సంభోగశక్తి క్షీణించినవారి కింద్రియపాటవమును కల్గించియు (ఇది వృష్యము వాజీకరణము.) బలమును కల్గించుటంజేసి స్వస్థున కూర్జస్కరము మొదటిచికిత్స యనియు; స్వాభావికములుకాని జ్వరాదిరోగముల నివర్తింప జేయునది రెండవది యనియును భావము.)

అభేషజద్వైవిధ్యము.

మూ. అభేషజం చ ద్వివిధం బాధనం సానుబాధనమ్,

వ్యా. అభేషజము (హితకరముకాని యౌషధము. ఇదియే అపథ్యము) తత్కాలమున మాత్రము బాధించునది బాధనమనియు, శరీరముననే జీర్ణించి దీర్ఘకాల మనుసరించియుండు కుష్ఠాదిరోగముల గల్గించునది సానుబాధనమనియు రెండువిధములు.

ద్వివిధభేషజవివరణము.

మూ. స్వస్థస్యోర్జస్కరం యత్తు తద్వృష్యం తద్రసాయనమ్. 5

ప్రాయః; ప్రాయేణ రోగాణాం ద్వితీయం ప్రశమే మతమ్,

ప్రాయశ్శబ్దో విశేషార్థో హ్యుభయం హ్యుభయార్థకృత్. 6

వ్యా. పైజెప్పబడిన రెండువిధములైన యౌషధములతో స్వస్థోర్జస్కరమనునది విశేషముగ వృష్యంబును, రసాయనంబునై యుండును.(అధికముగ వృష్యంబును రసాయనంబునై సామాన్యముగ జ్వరాదిరోగముల శమించునదిగ నుండునని భావము.)వ్యాధిప్రశమనమను రెండవ యౌషధము విశేషముగ వ్యాధుల శమించునదియు, సామాన్యముగ రసాయనంబును వృష్యంబునై యుండును. ఇచ్చట "ప్రాయః" అనుపదమునకు విశేషముగ నని యర్థము. ఔషధములన్నియు పైజెప్పిన ఊర్జస్కర-వ్యాధిప్రశమనరూప కృత్యముల రెండిటిని చేయుచుండును. (అయినను, విశేషముగ వృష్యరసాయనకృత్యముల జేయుచు వ్యాధిని శమింపజేయునది యూర్జస్కరమనియు, విశేషముగ వ్యాధుల

శమింపజేయుచు సామాన్యముగ వృష్య-రసాయనము లైనవి వ్యాధిహారమనియు వ్యవహరింపబడునని భావము.)

రసాయనమున గల్గుప్రయోజనము.

మూ. దీర్ఘమాయుః స్మృతిం మేధాం ఆరోగ్యం తరుణం వయః,
ప్రభావర్ణస్వరౌదార్యం దేహేన్ద్రియబలం పరమ్. 7
వాక్సిద్ధిం ప్రణతిం (వృషతాం) కాన్తిం లభతే నా రసాయనాత్,
లాభోపాయో హి శస్తానాం రసాదీనాం రసాయనమ్. 8

వ్యా. ప్రశస్తములగు రసరక్తాదిధాతువులను పొందుటకు సాధనమైన యౌషధము రసాయనమునాబరగును. అట్టి రసాయనముల సేవించుటవలన మనుజులకు దీర్ఘకాలాయుష్యంబును, స్మృతి (జ్ఞాపకశక్తి)యు, మేధయు (బుద్ధిబలంబును), ఆరోగ్యంబును, యౌవనవయస్సును, మంచి శరీరకాంతియు మంచి శరీరవర్ణంబును, మంచి కంఠస్వరంబును, శరీరమునకును ఇన్ద్రియములకును ప్రశస్తమైన బలంబును, వ్యర్థముకాని వాగ్బలంబును, లోకమున పూజ్యతయు (లేక వీర్యపుష్టియు), ఇవి యన్నియు నలవడును.

"రసానాం (ప్రశస్త రక్తాదిధాతూనాం) అయనం (ప్రాప్తిసాధనం) రసాయనమ్" అనువ్యుత్పత్తిచేత నిర్దుష్టములగు రసాదిధాతువుల గల్గించి పుష్టినొందింప సాధనమైనయౌషధము రసాయన మనబడును. అట్టి రసాయనముల సేవించుటచేత ధాతువులు పరిశుద్ధములై వృద్ధినొందును. దానంజేసి మనుజులకు నాయుర్వృద్ధి మున్నగు పైజెప్పబడిన గుణములన్నియు స్వయముగనే సిద్ధించును. కావున పైజెప్పిన యాయుర్వృద్ధి మున్నగు ప్రశస్తగుణముల కన్నిటికిని రసాయనము కారణమగునని ఫలితార్థము.)

వాజీకరణసేవనఫలము.

మూ. అపత్యసన్తానకరం యత్సద్యః సంప్రహర్షణమ్,
వాజీవాఽతిబలో యేన యాత్యప్రతిహతః స్త్రియః. 9
భవత్యతిప్రియః స్త్రీణాం యేన యేనోపచీయతే,
జీర్యతోఽప్యక్షయం శుక్రం ఫలవద్యేన దృశ్యతే. 10
ప్రభూతశాఖశ్శాఖీవ యేన చైత్యో యథా మహాన్,
భవత్యర్చ్యో (భవత్యర్ఘ్యో) బహుమతః ప్రజానాం సుబహుప్రజః
సన్తానమూలం యేనేహ ప్రేత్య చానన్త్యమశ్నుతే,
యశశ్శ్రియం బలం పుష్టిం వాజీకరణమేవ తత్. 12

వ్యా. ఏయౌషధమును సేవించుటవలన పుత్ర-పౌత్ర-ప్రపౌత్రాదిరూపముగ సంతతి యవిచ్ఛిన్నముగ వృద్ధినందునో, ఏయౌషధమువలన సేవించిన వెంటనే సంభోగ విషయక కుతూహలము బొడమునో, ఏయౌషధమువలన మిక్కిలి బలవంతుడై గుఱ్ఱము బోలె నిరంకుశముగ స్త్రీలనుబొంద సమర్థుడును, అప్రతిహతసంభోగశక్తి కల్గియుండుటం జేసి స్త్రీలకు ప్రీతిపాత్రుండునునై శరీరము పుష్టినొంది యౌవనము జీర్ణించినను శుక్రము క్షీణించక ఫలవంతమై (పుత్రోత్పాదనసమర్థమై) యుండునో, అయ్యది వాజీకరణౌషధ మని చెప్పబడును.

మరియు నేయౌషధముచేత మానవుడు విశాలములగు ననేక శాఖోప శాఖలు కల్గి దేవాయతనముననుండు గొప్పవృక్షముబోలె ననేకసంతానమును (పుత్ర పౌత్రాదిసంతతిని) బడసి, ప్రజలకు మిక్కిలి పూజ్యత వహించి మిక్కిలి యిష్టుడును; అట్టి సంతానమును కారణముగ జేసి యిహపరలోకములయందు ననంతసుఖమును, కీర్తి సంపదలను శరీరపుష్టిని బుద్ధిబలమును పొందగలవాడు నగునో, అట్టి యౌషధంబు వాజీ కరణ మనబడును.

ఇచ్చట "భవత్యతిప్రియః స్త్రీణాం" అనుచోట వాజీకరణసేవనమునం జేసి శుక్రము మిక్కిలి వృద్ధినొంది సంభోగశక్తి నిరాఘాటముగ నుండుటవలన సంభోగ ప్రియలగుస్త్రీలకు ముఖ్యముగ ప్రీతిపాత్రుడగునని భావము. ఈవిషయము తంత్రాంతర మున సాభిప్రాయముగ నిట్లు సూచింపబడినది:—"విరూపమపి యోద్ధారం భృత్యమిచ్ఛన్తి పార్థివాః, వ్యవాయ వ్యాయతం మూర్ఖం ధృష్టం పతిమివ స్త్రియః" "అపత్య సంతాన కరమ్" అనుచోట పుత్రపౌత్రాదిపరంపరారూపముగ నవిచ్ఛిన్నసంతతికరమని యర్థము.)

చికిత్సితార్థము.

మూ. స్వస్థస్యోర్జస్కరం త్వేతత్ ద్వివిధం ప్రోక్తమౌషధమ్,
యద్వ్యాధినిర్ఘాతకరం వక్ష్యతే తచ్చికిత్సితే. 13
చికిత్సితార్థ ఏతావాన్ వికారాణాం యదౌషధమ్,
రసాయనవిధిశ్చాగ్రే వాజీకరణమేవ చ. 14

వ్యా. వ్యాధిలేక స్వస్థత నుండువానికి ప్రాశస్త్యమును కల్గించునది 'స్వస్థస్య ఊర్జస్కరమ్' అయ్యది పైని వివరించినరీతిగ రసాయన-వాజీకరణభేదములచే రెండువిధములని చెప్పబడినది. వ్యాధిహరమగునౌషధము జ్వరచికిత్సితమున వివరింపబడును. చికిత్సితమన వికారముల నుద్దేశించి యే యౌషధము ప్రయోగింపబడునో అది చికిత్సితశబ్దార్థమగును. అందు రసాయనవాజీకరణవిధానములు తొలుత జెప్పబడును.

ఇచ్చట నీసంగ్రహము నెఱుంగునది:—పదునారువిధములైన గుణములతోఁగూడి వైద్య-ద్రవ్య-పరిచారక-రోగులు ధాతువుల సమస్థితికి దెచ్చుటకై ప్రవర్తించుట చికిత్స యనబడును. అదియే చికిత్సితాదిపర్యాయపదములచే వ్యవహరింపబడును. అట్టి సాంకేతికభేషజమునకు స్థావరజంగమరూపములగు ద్రవ్యములును అంగభూతములు కావున నట్టి చికిత్సోపయోగ్యౌషధద్రవ్యములును ఔపచారికముగ భేషజశబ్దముచే బిలువంబడును. అట్టి భేషజము స్వస్థోర్జస్కరమనియు, (జ్వరాది)వ్యాధిహరమనియు రెండువిధములనుండును. అందు ఊర్జస్కరము అను భేషజము వృష్యమనియు రసాయనమనియు రెండువిధములు. (వృష్యమే వాజీకరమనియు జెప్పబడును). అందు ఊర్జస్కరము అను భేషజము (రసాయనవాజీకరములు) ఈక్రింద జెప్పబడును. వ్యాధిహరరూపమైన రెండవభేషజము జ్వరాదిచికిత్సయందు చెప్పబడునని ప్రకరణార్థము.

అభేషజవివరణము.

మూ. అభేషజమితి జ్ఞేయం విపరీతం యదౌషధాత్,
తదసేవ్యం, నిషేవ్యం తు ప్రవక్ష్యామి యదౌషధమ్. 15

వ్యా. భేషజమునకు జెప్పినలక్షణమునకు విరుద్ధమైనది అభేషజమనబడును. (ధాతువైపరీత్యమును ధాతుసామ్యమునకై ప్రవర్తించునది యౌషధము కావున దానికి విపరీతముగ ధాతువైపరీత్యమును గల్గించునది అభేషజమని భావము.) అట్టి యభేషజమును సేవింపందగదు. ఈక్రింద జెప్పబడు ఔషధమును (విధ్యుక్తముగ) సేవింపందగును.

రసాయనప్రయోగద్వైవిధ్యము.

మూ. రసాయనానాం ద్వివిధం ప్రయోగమృషయో విదుః,
కుటీప్రావేశికం చైవ వాతాతపికమేవ చ. 16

వ్యా. పలుదెఱంగులైన రసాయనౌషధముల ప్రయోగము కుటీప్రావేశికము వాతాతపికము నను నీరెండుతెఱంగుల నుండునని మునివరులు తలచెదరు. (కుటి యన—చిన్నగుడిసె; గుడిసెలోఁ బ్రవేశించి యందు నివసించుచు సేవింపబడిన రసాయనవిధానము కుటీప్రావేశికము. గాలిని ఎండను సేవించుచు నాచరింపబడు రసాయనసేవనము వాతాతపికమునని యెఱుంగునది.)

కుటీప్రావేశికరసాయనవిధి, అందు కుటీనిర్మాణము.

మూ. కుటీప్రావేశికస్యాదౌ విధిస్సముపదేక్ష్యతే,
నృపవైద్యద్విజాతీనాం సాధూనాం పుణ్యకర్మణామ్. 17

నివాసే నిర్భయే శస్తే ప్రాప్యోపకరణే పురే,
దిశి పూర్వోత్తరస్యాం చ సుభూమౌ కారయేత్కుటీమ్. 18
విస్తారోత్సేధసమ్పన్నాం త్రిగర్భాం సూక్ష్మలోచనామ్,
ఘనభిత్తిమృతుసుఖాం సుస్పష్టాం మనసః ప్రియామ్. 19
శబ్దాదీనామశస్తానాం అగమ్యాం స్త్రీవివర్జితామ్,
ఇష్టోపకరణోపేతాం సజ్జవైద్యౌషధద్విజామ్. 20

వ్యా. పైజెప్పిన రెండువిధములైన రసాయనములలో కుటీప్రావేశికవిధానము ఈ క్రింద జెప్పబడును:—ప్రభువులును, వైద్యులును, బ్రాహ్మణులును, సాధువులును, పుణ్యకర్మలజేయువారును నివసించునదియు,ఏవిధమైన భయమున కవకాశము లేనిదియు, ప్రశస్తంబును,రసాయనవిధికి ఆవశ్యకము లగునుపకరణములు సుఖముగ దొరకునదియు నగుపట్టణమున తూర్పుదిక్కునందైనను ఉత్తరపుదిక్కునసైనను సుఖకరమగు ప్రదేశమున రసాయనోపయోగ్యమైన కుటిని (గుడిసెను) నిర్మించవలెను. వైశాల్యంబును ఎత్తును కల్గి, మూడుగర్భగృహములతో గూడి, సూక్ష్మములగు రంధ్రములుకల్గి, లావైనగోడతో గూడి, తాత్కాలికఋతువునకు తగినట్లు సుఖకరంబును, సంబాధములేక మనస్సునకు రమ్యంబును, అప్రశస్తములగు శబ్దస్పర్శాదుల ప్రవేశము లేనిదియు, స్త్రీలులేనిదియు, ఆవసరమైన సామగ్రులన్నియు కల్గినదియు, వైద్యులును చికిత్సోపయుక్తంబు లగునోషధులును బ్రాహ్మణులును సిద్ధముగ నుండునదియు నగునట్లు నిర్మింపనగును.

కుటీప్రవేశయుక్తకాలము.

మూ. అథోదగయనే శుక్లే తిథినక్షత్రపూజితే,
ముహూర్తకరణోపేతే ప్రశస్తే కృతవాపనః. 21
ధృతిస్మృతిబలం కృత్వా శ్రద్ధధానః సమాహితః,
విధూయ మానసాన్ దోషాన్ మైత్రీం భూతేషు చిన్తయన్. 22
దేవతాః పూజయిత్వాగ్రే ద్విజాతీంశ్చ ప్రదక్షిణమ్,
దేవగోబ్రాహ్మణాన్ కృత్వా తతస్తాం ప్రవిశేత్కుటీమ్. 23
తస్యాం సంశోధనైశ్శుద్ధః సుఖీ జాతబలః పునః,
రసాయనంప్రయుఞ్జీత తత్ప్రవక్ష్యామి(తతో వక్ష్యామి) శోధనమ్.

వ్యా. పైజెప్పినరీతిగ కుటీనిర్మాణము జేసినపిదప ఉత్తరాయణమున శుక్లపక్షమున ప్రశస్తములగు తిథి-నక్షత్ర-ముహూర్త-కరణములతో గూడిన ప్రశస్తదినమునందు, రసా

యనము జేసికొనదలచినమానవుడు క్షౌరమును జేసికొని ధృతిస్మృతిబలమును కల్గి, మి
శ్రద్ధతో గూడి, మనస్సును ఏకాగ్రముగ నుంచుకొని, కామ-క్రోధ-లోభ-మో
మద-మాత్సర్యములను మానసికదోషముల వదలి, సకలప్రాణులయందును మిత్రత్వ
జూపుచు, తొలుత దేవతలను పిదప బ్రాహ్మణులను చక్కగ బూజించి, దేవతలకును గ
లకును బ్రాహ్మణులకును ప్రదక్షిణముచేసి, పిమ్మట పైజెప్పిన కుటీరమున బ్రవేశించవ
పిమ్మట సంశోధనౌషధములచే వమన-విరేచన-ఆస్థాపన - శిరోవిరేచనరూపశోధనముల
కొని దోషనిర్ముక్తుడైన పిదప, సంశోధనముచే గల్గినబలహీనము నానాట తగ్గి బలమ
రోగములులేక సుఖముగ నుండుమనుజుడు పైజెప్పిన గుడిసెలోనేయుండి రసాయనమ
ప్రయోగించవలెను. అట్టి సంశోధనవిధి క్రింద చెప్పబడును.

ఇచ్చట "సంశోధనైశ్శుద్ధః" అనుబహువచనముచేత వమనవిరేచనాది సంశ
నములన్నియు చేయదగునని కొందరు అర్థముచేసెదరు. రసాయనమునందు క్రింద చె
బడు హరీతక్యాదిసంశోధనమే యౌగికముగ నుండును కావున నీసంశోధనము మాత్ర
చేయదగుననియు, నిర్మలముగ శుద్ధుడగునందాక యెన్నిపర్యాయములైనను హరీతక
సంశోధనమును పలుమా రుపయోగించుటకై 'సంశోధనైః' అనుబహువచనము చెప్ప
నది యనియు కొందరాచార్యులు చెప్పెదరు.

రసాయనమునకు పూర్వము సంశోధనవిధి.

మూ. హరీతకీనాం చూర్ణాని సైన్ధవామలకే గుడమ్,
వచాం విడఙ్గం రజనీం పిప్పలీం విశ్వభేషజమ్.
పిబేదుష్ణామ్బునా జన్తుః స్నేహస్వేదోపపాదితః,
తేన శుద్ధశరీరాయ కృతసంసర్జనాయ చ.
త్రిరాత్రం యావకం దద్యాత్ పఞ్చాహం వాపి సర్పిషా,
సప్తాహం వా పురాణస్య యావచ్ఛుద్ధేస్తు వర్చసః.
శుద్ధకోష్ఠం తు తం జ్ఞాత్వా రసాయనముపాచరేత్,
వయః ప్రకృతిసాత్మ్యజ్ఞో యౌగికం యస్య యద్భవేత్.

వ్యా. రసాయనమును సేవించవలసినమనుజుడు తొలుతస్నేహస్వేదవిధులను వి
క్తప్రకారముగ నాచరించి పిదప—కరకకాయలు, సైంధవలవణము, ఉసిరికకాయ
వస, వాయువిడంగములు, పసుపు, పిప్పళ్లు, శుంఠి వీనినన్నిటిని సమభాగముగ
చూర్ణముజేసి యందు బెల్లము కలిపి ఉష్ణోదకమున జేర్చి త్రాగవలెను. అట్టి యా

పానముచే విరేచనమూలముగ శుద్ధమైన శరీరముకలవానికి సంసర్జనవిధిప్రకారము (పేయాదిక్రమముగ) నాహారమును విధ్యుక్తప్రకారము ఆచరింపజేసిన పిదప చక్కగ శుద్ధమైన కోష్ఠముకలవాడై యున్నచో మూడురాత్రులవరకును, మధ్యమముగ శుద్ధమైన కోష్ఠము కల్గియున్నచో నైదురాత్రులవరకును, హీనముగ శుద్ధమైనకోష్ఠము కల్గియున్నచో నేడురాత్రులవరకును యవాన్నమును ఆహారముగ వానికి నిడవలెను. మరియు పురాణ (ప్రాత) మలము నివర్తించి కోష్ఠము శుద్ధమగునందాక వానికి యవాన్నమునే పెట్టవలెను.

పిమ్మట పైజెప్పినవిధానముచే పరిశుద్ధమైన కోష్ఠము కల్గినపిదప వానివయస్సును, ప్రకృతిని, సాత్మ్యమును చక్కగ నెరింగి, ఎవనికి ఏరసాయనము యౌగికముగ నుండునో అట్టి రసాయనమును సేవింప జేయనగును.

ఇచ్చట "కృతసంసర్జనాయ చ" అన్నచోట వమనవిరేచనములచే శుద్ధకోష్ఠునకు విధించిన "అథైనం సాయాహ్నే అపరేఽహ్ని ....సప్తరాత్రేణ ప్రకృతిభోజనమాగచ్ఛేత్" (సూత్రస్థాన. అధ్యాయ. ౧౫. సూత్ర. ౨౧—౨౮) ములచే జెప్పబడిన పేయాదిక్రమము నెరుంగునది. ఈపేయాదిక్రమమే సిద్ధిస్థానమునను ఇట్లు తంత్రకారు లుపదేశించిరి:—"పేయాం విలేపీమకృతం కృతం చ యూషం రసం త్రిర్ద్విరథైకశశ్చ, క్రమేణ సేవేత విశుద్ధకాయః ప్రధానమధ్యావరశుద్ధిశుద్ధః" (సిద్ధి. అ. ౧. ౧౧-౧౨) దీనివివరణ మచ్చటనే చూచునది.

హరీతకీ (కరకకాయల) గుణవీర్యాదులు.

మూ. హరీతకీం పఞ్చరసాముష్ణామలవణాం శివామ్,
దోషానులోమనీం లఘ్వీం విద్యాద్దీపనపాచనీమ్. 29
ఆయుష్యాం పౌష్టికీం ధన్యాం వయసః స్థాపనీం పరామ్,
సర్వరోగప్రశమనీం బుద్ధీన్ద్రియబలప్రదామ్. 30
కుష్ఠం గుల్మముదావర్తం శోషం పాణ్డ్వామయం మదమ్,
అర్శాంసి గ్రహణీదోషం పురాణం విషమజ్వరమ్. 31
హృద్రోగం సశిరోరోగం అతీసారమరోచకమ్,
కాసం ప్రమేహమానాహం ప్లీహానముదరం నవమ్. 32
కఫప్రసేకం వైస్వర్యం వైవర్ణ్యం కామలాన్ క్రిమీన్,
శ్వయథుం తమకం ఛర్దిం క్లైబ్యమఙ్గావసాదనమ్. 33

స్రోతోవిబన్ధాన్ వివిధాన్ ప్రలేపం హృదయోరసోః,
స్మృతిబుద్ధిప్రమోహం చ జయేచ్ఛీఘ్రం హరీతకీ.
(అజీర్ణినో రూక్షభుజః స్త్రీమద్యవిషకర్శితాః,
సేవేరన్న(న్నా)భయామేతే క్షుత్తృష్ణోష్ణార్దితాశ్చ యే.)

వ్యా. కరకకాయలు లవణరస మొక్కటిదక్క తక్కినమధురాదిరసము లై
గల్గి, ఉష్ణవీర్యంబై వాతాదిదోషముల ననులోమముగ జేయునదియు, ప్ర
గుణముల గల్గియుండుటంజేసి మంగళకరంబును, లఘుగుణంబును, జఠరాగ్నిని జ్వ
జేసి యాహారమును పచనము నొందించునదియు నగును. మరియు నిది యా
వును వృద్ధినందించును, పుష్టిని కల్గించును, మిగుల శ్రేష్ఠమైనది, యౌవనవయస్సును
ముగ నిలుపుటకు మిక్కిలి ప్రశస్తమైనది, రోగముల నన్నింటిని శమింపజేయును,
కిని ఇంద్రియములకును బలమును కల్గించును. కుష్ఠము, గుల్మము, ఉదావర్తము, శో
(క్షయభేదము), పాండురోగము, మదము, అర్శోరోగము, గ్రహణిరోగము,
విషమజ్వరము, హృదయరోగము, శిరోరోగము, అతిసారము, అరోచకము, కా
ప్రమేహము, ఆనాహము (కడుపుబ్బరము), ప్లీహవృద్ధిరోగము, నూతనముగను
మహోదరము, నోటివెంట కఫము వెడలుట, కంఠస్వరము మారియుండురోగము, కా
రోగము, క్రిమిరోగము, వాపు, తమకశ్వాసము, వమనము, నపుంసకత్వము, అవ
ములనొప్పి,పలుదెరంగులైన స్రోతోబంధములు(స్రోతోమార్గములు అడ్డుపడియుండు
హృదయంబును రొమ్మును కఫముచే పూసినట్లుండుట, స్మృతియు బుద్ధియు మారి
డుట, అను నీరోగముల నన్నింటిని కరకకాయలు శీఘ్రముగ హరించును. (మరి
అజీర్ణరోగము కలవారును, రూక్షములగు నన్నాదుల భుజించువారును, స్త్రీప్రసంగ
చేతను మద్యపానముచేతను విషసంబంధముచేతను మిక్కిలి కృశించినవారును, ఆకలి
లచే బీడింపబడినవారును, ఉష్ణపీడితులును కరకకాయల సేవింపదగదు.)

ఇచ్చట వేయివత్సరంబులును పదివేలవత్సరంబులును ఆయువును వృద్ధినంది
రసాయనద్రవ్యము లనేకములున్నను సర్వరోగహరణపూర్వకముగ నాయుర్వృద్ధి
ములు కరకకాయలును ఉసిరికకాయలును అగుటంజేసి రసాయనములలో శ్రేష్ఠము
తొలుత జెప్పబడినవి. అందును "ఆమలకం వయస్థాపనానాం" (సూ. అ. ౨౫-౪
అను వాక్యముచేత వయస్థాపనములలో నామలకము శ్రేష్ఠమని అగ్ర్యాధికారమున జెప్పి
న్నను, రోగహరములలో నామలకమునకన్న హరీతకీ యుత్తమమని తొలుత చే
నంబడినది. మరియు కరక-ఉశిరికలు రెండును ఉత్పత్తికారణములైన మహాభూతస

విశేషప్రభావమునంజేసి లవణ మొక్కటిదక్క తక్కిన యైదురసముల గల్గియుండునని యెరుంగునది. మరియు నిది స్వాభావికముగ సర్వరోగహరమైనను కుష్ఠాదిరోగముల విశేషముగ హరించునని ప్రత్యేకముగ నిర్దేశింపబడినది. ఇయ్యది దోషప్రవర్తకమైనను అతిసారగ్రహణులయందు సంభవించు స్వల్పవిబంధమును శూలమును నివర్తింపజేయుటం జేసి గ్రహణ్యతిసారనివర్తకమని చెప్పబడినది. ఈవిషయ మిట్లు చెప్పబడినది:—"స్తోకం స్తోకం విబద్ధం వా సశూలం యోఽతిసార్యతే, అభయాపిప్పలీకల్కైః సుఖోష్ణైస్తం విరేచయేత్"

ఆమలక (ఉసిరికకాయల) గుణవీర్యకర్మములు.

మూ. తాన్ గుణాంస్తాని కర్మాణి విద్యాదామలకేష్వపి,
యాన్యుక్తాని హరీతక్యాః వీర్యస్య తు విపర్యయః. 36
అతశ్చామృతకల్పాని విద్యాత్కర్మభిరీదృశైః,
హరీతకీనాం శస్యాని భిషగామలకస్య చ. 37

వ్యా. కరకకాయల నుద్దేశించి యేగుణంబులును కర్మంబులును చెప్పబడినవియో అట్టిగుణకర్మములే ఉసిరికకాయలయందును కల్గియుండును.వీర్యముమాత్రము కరకకాయ కన్న వ్యత్యస్తముగ నుండును. (కరకకాయ లుష్ణవీర్యములు కావున దానికి వ్యతిరేకమైన శీతవీర్యము ఉసిరికకాయలయందుండునని భావము.) మరియు వి త్తనములు వేరుగ తీయబడిన కరకకాయలబెరడును ఉసిరికకాయలబెరడును పైజెప్పబడిన కర్మములజేయుశక్తి కల్గియుండుటంజేసి యవిరెండును అమృతతుల్యములని వైద్యు డెరుంగునది. (ఇచ్చట శస్యమన వి త్తనముల వేరుగ తీయబడినకాయలని యెరుంగునది.)

ఓషధిగ్రహణవిధి గ్రాహ్యౌషధిలక్షణములును.

మూ. ఓషధీనాం పరా భూమిః హిమవాన్ శైలసత్తమః,
తస్మాత్ఫలాని తజ్జాని గ్రాహయేత్కాలజాని తు. 38
ఆపూర్ణరసవీర్యాణి కాలే కాలే యథావిధి,
ఆదిత్యపవనచ్ఛాయాసలిలప్రీణితాని చ. 39
యాన్యజగ్ధాన్యపూతీని నిర్వ్రణాన్యగదాని చ,
తేషాం ప్రయోగం వక్ష్యామి ఫలానాం కర్మ చోత్తమమ్. 40

వ్యా. పర్వతములలో శ్రేష్ఠమైన హిమాలయము ఓషధులకెల్ల మిగుల శ్రేష్ఠమైనస్థలము. కావున నాపర్వతశ్రేష్ఠమునందు సకాలమున బుట్టి పూర్ణమైన రసవీర్యములు కల్గినవియు,

ఆయాకాలమున ఎండచేతను గాలిచేతను నీడచేతను జలముచేతను చక్కగ నాప్యాయత నొందినవియు, జంతువులచే తినబడక దుర్గంధము లేక వ్రణములు (పుప్పి)లేక యౌషధ యోగ్యమై ఫలపరిపాకకాలమున విధ్యుక్తప్రకారము గ్రహింపబడినవియు నగు కరక కాయల ప్రయోగించువిధంబును, వానిప్రయోగమున గల్గు నుత్తమకర్మంబును, ఈక్రింద వివరింపబడును.

(''హిమవానౌషధభూమీనాం'' (సూ. అ. ౨౫-౪౬) అనుఅగ్ర్యాధికారవాక్యముచే హిమవంతము ఔషధముల కుత్తమభూమియని తెలియుచున్నను ఇచ్చట మరల ''ఔషధీనాం పరా భూమిః...సత్తమః'' అని చెప్పినది రసాయనౌషధములను హిమవంతమున పుట్టినవానినే గ్రహింపనగునని తెలియుటకని యెరుంగునది.)

1. బ్రాహ్మరసాయనము.

మూ. పఞ్చానాం పఞ్చమూలానాం భాగాన్ దశపలోన్మితాన్,
హరీతకీసహస్రం చ త్రిగుణామలకం నవమ్. 41
విదారిగన్ధాం బృహతీం పృశ్నిపర్ణీం నిదిగ్ధికామ్,
విద్యాద్విదారిగన్ధాద్యం శ్వదంష్ట్రాపఞ్చమం గణమ్. 42
బిల్వాగ్నిమన్థశ్యోనాకం కాశ్మర్యమథ పాటలామ్,
పునర్నవాం శూర్పపర్ణ్యౌబలామేరణ్డమేవ చ. 43
జీవకర్షభకౌ మేదాం జీవన్తీం సశతావరీమ్,
శరేక్షుదర్భకాశానాం శాలీనాం మూలమేవ చ. 44
ఇత్యేషాం పఞ్చమూలానాం పఞ్చానాముపకల్పయేత్,
భాగాన్ యథోక్తాంస్తత్సర్వం సాధ్యం దశగుణేఽమ్భసి. 45
దశభాగావశేషం తు పూతం తం గ్రాహయేద్రసమ్,
హరీతకీశ్చ తాస్సర్వాః సర్వాణ్యామలకాని చ. 46
తాని సర్వాణ్యనస్థీని ఫలాన్యాపోథ్య కూర్చనైః,
వినీయ తస్మిన్నిర్యూహే చూర్ణానీమాని దాపయేత్. 47
మణ్డూకపర్ణ్యాః పిప్పల్యాః శఙ్ఖపుష్ప్యాః ప్లవస్య చ,
ముస్తానాం సవిడఙ్గానాం చన్దనాగురుణోస్తథా. 48
మధుకస్య హరిద్రాయాః వచాయాః కనకస్య చ,
భాగాంశ్చతుష్పలాన్ కృత్వా సూక్ష్మైలాయాస్త్వచస్తథా. 49

సితోపలాసహస్రం చ చూర్ణితం తులయాధికం,
తైలస్య ద్వ్యాఢకం తత్ర దద్యాత్త్రీణి చ సర్పిషః. 50
సాధ్యమాదమ్బరే పాత్రే తత్సర్వం మృదునాగ్నినా,
జ్ఞాత్వా లేహమదగ్ధం చ శీతం క్షౌద్రేణ సంసృజేత్. 51
క్షౌద్రప్రమాణం స్నేహార్ధం తత్సర్వం ఘృతభాజనే,
తిష్ఠేత్సమ్మూర్ఛితం తస్య మాత్రాం కాలే ప్రయోజయేత్. 52
యా నోపరున్ధ్యాదాహారం ఏవం మాత్రా జరాం ప్రతి,
షష్టికః పయసా చాత్ర జీర్ణే భోజనమిష్యతే. 53
వైఖానసాః వాలఖిల్యాః తథా చాన్యే తపోధనాః,
రసాయనమిదం ప్రాశ్య (ప్య) బభూవురమితాయుషః. 54
భుక్త్వా జీర్ణం వపుశ్చాగ్ర్యం అవాపుస్తరుణం వయః,
వీతతన్ద్రాక్లమశ్వాసాః నిరాతఙ్కాస్సమాహితాః. 55
మేధాస్మృతిబలోపేతాః చిరరాత్రం తపోధనాః,
బ్రాహ్మం తపో బ్రహ్మచర్యం చేరుశ్చాత్యన్తనిష్ఠయా. 56
రసాయనమిదం బ్రాహ్మమాయుష్కామః ప్రయోజయేత్,
దీర్ఘమాయుః వయశ్చాగ్ర్యం కామాంశ్చేష్టాన్ సమశ్నుతే. 57

(ఇతి బ్రాహ్మరసాయనమ్.)

వ్యా. ఐదువిధములైన పంచమూలముల నైదిటిని ఒక్కొక ద్రవ్యమును పదేసిపలముల వంతునను, చక్కగ పండి యెండినకరకకాయలు వెయ్యి, మంచి క్రొత్తయుసిరికకాయలయు కరకకాయలకు మూడింతలు (మూడువేలు), ఇత్తెరంగున భాగముల గల్పించి యొకటిగ జేర్చునది.

(పంచమూల పంచకవివరణము)—ముయ్యాకుపొన్న, వాకుడు, కోలపొన్న, పెద్దములక, పల్లేరు ఇవియైదును చేరినగణము విదారిగంధాదిపంచమూలము. (ఈగణమే హ్రస్వపంచమూలమనియు చెప్పబడును.)

మారేడు, కూరసెల్లి, దుండిగపుచెట్టు, పెగ్గుమ్ముడు, కలిగొట్టు ఈయైదును చేరినగణము బిల్వాదిపంచమూలమగును. (ఇదియే మహాపంచమూలములనియు చెప్పబడును.)

గలిజేరు, శూర్పపర్ణీద్వయము (అడవిపెసర, అడవిమినుప), బల (చిట్టాముట్టి), ఆముదపుచెట్టు (ఇవియైదును చేరినగణము బలాదిపంచమూలమనియు, మధ్యమపంచమూలమనియుం చెప్పనగును).

జీవకము, ఋషభకము, మేద, పాలకూర, పిల్లిపీచర (ఈయైదును చేరినగణము జీవనపంచమూల మనబడును).

కుశదర్భ, చెరకు, దర్భ, రెల్లుదర్భ, వరిపైరు (ఈయైదిటిమూలములు చేరినగణము తృణపంచమూల మనబడును.)

పైజెప్పబడిన ఐదుతెరంగులైన పంచమూలగణములయందలి ద్రవ్యములను, కరక-ఉసిరికకాయలను పైజెప్పినభాగప్రకారముచేర్చి అట్టి ద్రవ్యమునకు పదింతలు నీళ్లుబోసి, పదియవపాలు మిగులునట్లు కషాయమును విధ్యుక్తప్రకారము కాచి యాకషాయమును వడకట్టియుంచునది. మరియు నాకషాయమున పక్వమైన కరకకాయలను, ఉసిరికకాయలను గ్రహించి, యందలివిత్తనముల వేరుపరచి దూరంబుచ్చి పక్వమైన పైబెరడును గ్రహించి రాతిపైన మెత్తగ నూరి పైజెప్పబడిన కషాయమున జేర్పనగును.

పిమ్మట:—సరస్వతియాకు, పిప్పళ్లు, శంఖపుష్పి, ప్లవము (కైవర్తముస్తలు-తుంగగడ్డలలో భేదము), వాయువిడంగములు, చందనము, అగరు, అతిమధురము, పసుపు, వస, నాగకేసరములు, పిన్నయేలకులు, లవంగపుపట్ట (దాల్చినిచెక్క), ఇవియన్నియు ప్రత్యేకము నాలుగేసి పలములును; పదునొకండువందలపలములు శీనాకలకండయు నుండునట్లు భాగముల గల్పించి అన్నిటిని చూర్ణముచేసి యాచూర్ణమును, రెండుఆఢకములు నువ్వులనూనెను, మూడు ఆఢకములు ఆవునెయ్యిని, (వీని నన్నిటిని) పైజెప్పిన (హారీతకీ ఆమలక చూర్ణముతోగూడిన) కషాయమున గూర్చి తామ్రపాత్రములో బోసి సన్నని మంట యందు (లేహపాకవిధిప్రకారము) పక్వముజేయునది. ఇత్తెరంగున నాలేహము అడుగంటకుండునట్లు గమనముతో పక్వముజేసి దించి చల్లారినపిదప పైజెప్పిన నువ్వులనూనె పరిమితిలో సగపాలు (ఒక ఆఢకము) మంచితేనెను లేహములో జేర్చి, యాలేహమును నేతితో మాగినకుండయందు పదిలముగ నునిచి, చక్కగ మాగునంతకాలము ధాన్యరాశిలో బెట్టి, యుక్తమైనకాలమున ఆకలికిని వయసునకును తగినట్లు జీర్ణమగునంత ప్రమాణమును గల్పించి సేవింపనగును. లేహప్రమాణము మధ్యాహ్నహారమును అడ్డుపరుపక జీర్ణమై యాకలి బుట్టించునట్లు కల్పింపనగును. ఆయౌషధము జీర్ణమైన పిదప అరువది నాళ్ల సంబావుబియ్యపు అన్నమును ఆవుపాలతో భుజింపవలెను.

మరియు నీరసాయనమును సేవించి వైఖానసులును వాలఖిల్యులును తపోధనులైన యితరమహర్షులును మితిమీరిన యాయువునొంది ముసలిశరీరమును విడచి యౌవనపూర్ణమైనవయసు నొంది, తొట్రుపాటును బడలికయు ఆయాసంబును లేక, వ్యాధివిముక్తులై, చిత్తైకాగ్రత కలిగి, మేధాశక్తియు జ్ఞాపకశక్తియు కల్గి, బ్రహ్మచర్యము నవలంబించి, మనోబలము కలవారై, చాలకాలము బ్రహ్మనవలంబించిన తపంబాచరించిరి. కావున నిది బ్రాహ్మరసాయన మనబడును. అట్టి యీరసాయనమును దీర్ఘకాలము ఆయువును యౌవనమును కోరువారందరును సేవింపనగును.

2. ద్వితీయబ్రాహ్మరసాయనము.

మూ. యథోక్తగుణా నామామలకానాం సహస్రం పిష్ట్వాస్వేదనవిధినా పయస ఊష్మణా సుస్విన్నమనాతపశుష్కం అనస్థి చూర్ణయేత్. తదామలకసహస్రస్య రసపరిపీతం—స్థిరా పునర్నవా జీవన్తీ నాగబలా బ్రహ్మసువర్చలా మణ్డూకపర్ణీ శతావరీ శఙ్ఖపుష్పీ పిప్పలీ వచావిడఙ్గస్వయఙ్గుప్తాఽమృతా చన్దనాగురుమధుకమధూకపుష్పోత్పలపద్మమాలతీ యువతీయూథికాచూర్ణాఽష్టభాగసంయుక్తం, పునః నాగబలాసహస్రపలస్వరసపరిపీతమనాతపశుష్కం, ద్విగుణితసర్పిషా క్షౌద్రసర్పిషా క్షుద్రగుడాకృతిం కృత్వా, శుచౌ దృఢే ఘృతభావితే కుమ్భే భస్మరాశేరధః స్థాపయేత్ అన్తర్భూమేః పక్షం కృతరక్షావిధానం అథర్వవేదవిదా.

పక్షాత్యయే చోద్ధృత్య కనకరజతతామ్రప్రవాళకాలాయస చూర్ణాష్టభాగసంయుక్తం, అర్ధకర్షవృద్ధ్యా యథోక్తేన విధినా ప్రాతః ప్రాతః ప్రయుఞ్జానోఽగ్నిబలమభిసమీక్ష్య; జీర్ణే చ షష్టికం పయసాససర్పిష్కముపసేవమానః యథోక్తాన్ గుణాన్ సమశ్నుత ఇతి. 58

వ్యా. పైని "హరీతకీం పంచరసాం... తాన్ గుణాంస్తాని కర్మాణి విద్యాదామలకీష్వపి యాన్యుక్తాని హరీతక్యాః......భిషగామలకస్య చ" (౭౯-౩౭) అను గ్రంథముచే జెప్పబడినగుణములుకల వేయియుసిరికకాయలను తెచ్చి, యొకపాత్రలో పాలు బోసి గుడ్డమున్నగువానిచే నాపాత్రను వాసెనగట్టి యాగుడ్డపై యుసిరికకాయల నునిచి యాకాయలకు తగలకుండునట్లు మూతమూసి పొయిమీద బెట్టి యుడ్డెనమున్నగువాని నుడి

కించువిధముగ నాయావిరిచే నుడికించి చక్కగ నుడికినపిదప వెలికిం దీసి, నీడనే చక్కగ నెండించి, వానివిత్తనముల విడదీసి పైబొబ్బెరను మాత్రము గ్రహించి చూర్ణము చేయునది. ఆచూర్ణమును వేయియుసిరికకాయలస్వరసమున విధ్యుక్తప్రకారము ఆరసమంతయు చూర్ణమునం దిముడునట్లు భావనచేయునది.

పిమ్మట—ముయ్యాకుపొన్న, గలిజేరు, పాలకూర (మనుబాల-లేక పాలగురుగు), జిబిలిక, బ్రహ్మసువర్చల (ఆదిత్యభక్తి-ప్రొద్దుతిరుగుడుచెట్టు), మండూకపర్ణి (వల్లారి యాకు), పిల్లిపీచర, శంఖపుష్పి, (శంఖమువంటి యాకారము గలపువ్వుల బూయుచెట్టు) పిప్పళ్లు, వస, వాయువిడంగములు, దురదగొండి, తిప్పతీగె, శ్రీచందనము, అగరు, అతి మధురము, ఇప్పపువ్వులు, కలువలు, తామరపువ్వులు, జాజిపువ్వులు, ప్రేంకణము, అడవి మొల్లపువ్వులు, వీని నన్నింటి నొకటిగ చూర్ణముచేసి, పైజెప్పిన యుసిరికలచూర్ణమునకు నెనిమిదవవంతు ఉసిరికలచూర్ణమున కలిపి యుంచునది.

పిమ్మట జిబిలికస్వరసమును వేయిపలములు తీసి యందు పైజెప్పిన చూర్ణమును కలిపి యాస్వరసమంతయు చూర్ణమున నినుకునంతదనుక (విధిప్రకారము) భావనజేసి నీడ నెండించి యాచూర్ణమునకు రెట్టింత ఆవునెయ్యినైనను, తేనెతో గూడిన నేతి నైనను కలిపి బెల్లపుపాకమువలె జేసి, నేతితోమాగి దృఢమైన పరిశుద్ధమైనమంటిపాత్రలో నునిచి భూమిలో గుంటత్రవ్వి యందు బూడిదెను బోసి యందు పైజెప్పిన యౌషధ భాండము నునిచి పదిలముగ మూతమూసి గుంటను మూసి పదునైదుదినములవరకును అథర్వణవేదవేత్తలచే రక్షగట్టించి భద్రముగ కాపాడునట్లు చేయునది.

ఒకపక్షము (పదునైదుదినములు) కడచినపిదప నాయౌషధభాండమును వెలికిం దీసి యందు బంగరు వెండి తామ్రము పగడము ఉక్కు అనువానిభస్మములను, ఉసిరికల చూర్ణమునకు నెనిమిదవభాగమును కలిపి యాయౌషధమును అర్ధకర్షమువంతున ప్రతిదిన మునను అగ్నిబలానుసారముగ ప్రాతఃకాలమున సేవించునది అట్టికాలమున కుటీప్రవేశక విధి ననుసరింపనగును. మరియు నాయౌషధము జీర్ణమైనపిదప అరువదినాళ్లసంబావుల బియ్యపుఅన్నమును పాలతోడను నేతితోడను కలిపి భుజించుచుండవలెను. ఇత్తెరంగున నీరసాయనమును సేవించినచో పైని బ్రాహ్మరసాయనసేవనమునకు జెప్పినగుణముల నొంద గల్గును.

ద్వితీయబ్రాహ్మరసాయనగుణములు.

భవన్తి చాత్ర:—

మూ. ఇదం రసాయనం బ్రాహ్మం మహర్షిగణసేవితమ్,
భవత్యరోగో దీర్ఘాయుః ప్రయుఞ్జానో మహాబలః. 59

కాన్తః ప్రజానాం సిద్ధార్థః చన్ద్రాదిత్యసమద్యుతిః,
శ్రుతం ధారయతే సత్త్వం ఆర్షం చాస్య ప్రవర్తతే. 60
ధరణీధరసారశ్చ వాయునా సమవిక్రమః,
స భవత్యవిషం చాస్య గాత్రే సమ్పద్యతే విషమ్. 61
(ఇతి ద్వితీయం బ్రాహ్మరసాయనమ్.)

వ్యా. పైజెప్పబడిన బ్రాహ్మరసాయనము మహర్షిగణముచే సేవింపబడినది. దీనిని సేవించుటవలన (పైజెప్పబడిన గుణములు కల్గుటయే కాక) రోగవిముక్తుడై దీర్ఘకాలమాయుష్యమునొంది మిక్కిలి యధికమైనబలము నొంది జనులకందరకును చూడ రమ్యమగు రూపముకల్గి తనమనోఽభీష్టముల సిద్ధినొంది సూర్యచంద్రులబోలె తేజస్సుకల్గియుండును. తాను ఒకతూరి విినదానినెల్ల మనస్సున ధరించు ధారణాశక్తి కల్గియుండును. ఋషులతో సమానమైన మనోబలము కల్గియుండును. పర్వతములకు సారభూతమగు ఇనుముతో సమానమైనబలమును వాయువునకు సమమగు వేగంబును కల్గియుండును. అట్టిమనుజునిశరీరమున విషసంబంధము కల్గినను, అయ్యది తనప్రభావము నుడిగి పనిసేయ నేరకుండును. (ఇదియే రెండవ బ్రాహ్మరసాయనము.)

ఇచ్చట "ధరణీధరసారః" అన్న చోట "ధరణీధరస్య సారః-ధరణీధరసారః, ధరణీధరసారస్యేవ సారో యస్య" అనువిగ్రహముచేత పర్వతసారమైన లోహమువంటి పటుత్వము కల్గునని భావము.

3. చ్యవనప్రాశరసాయనము.

మూ. బిల్వోఽగ్నిమన్థశ్శ్యోనాకః కాశ్మర్యః పాటలిర్బలా,
పర్ణ్యశ్చతస్రః పిప్పల్యః శ్వదంష్ట్రా బృహతీద్వయమ్. 62
శృఙ్గీ తామలకీ ద్రాక్షా జీవన్తీ పుష్కరాగురు,
అభయా చామృతా ఋద్ధిః జీవకర్షభకౌ శటీ. 63
ముస్తం పునర్నవా మేదా సైలా చన్దనముత్పలం,
విదారీవృషమూలాని కాకోలీ కాకనాసికా. 64
ఏషాం పలోన్మితాన్ భాగాన్ శతాన్యామలకస్య చ,
పఞ్చ దద్యాత్తదైకధ్యం జలద్రోణే విపాచయేత్. 65
జ్ఞాత్వా గతరసాన్యేతాన్యోషధాన్యథ తం రసం,
తచ్చామలకముద్ధృత్య నిష్కులం తైలసర్పిషోః. 66

పలద్వాదశకే భృష్ట్వా దత్వా చార్ధతులాం భిషక్,
మత్స్యణ్డికాయాః పూతాయాః లేహవద్వ్యాసుసాధయేత్. 67
షట్పలం మధునశ్చాత్ర సిద్ధశీతే ప్రదాపయేత్,
చతుష్పలం తుగాక్షీర్యాః పిప్పలీద్విపలం తథా. 68
పలమేకం నిదధ్యాచ్చ త్వగేలాపత్రకేసరాత్,
ఇత్యయం చ్యవనప్రాశః పరముక్తో రసాయనః. 69
కాసశ్వాసహరశ్చైవ విశేషేణోపదిశ్యతే,
క్షీణక్షతానాం వృద్ధానాం బాలానాం చాఙ్గవర్ధనః. 70
స్వరక్షయమురోరోగం హృద్రోగం వాతశోణితం,
పిపాసాం మూత్రశుక్రస్థాం దోషాంశ్చాప్యపకర్షతి. 71
అస్య మాత్రాం ప్రయుఞ్జీత యోపరున్ధ్యాన్న భోజనం,
అస్య ప్రయోగాచ్చ్యవనః సువృద్ధోఽభూత్పునర్యువా. 72

వ్యా. మారేడువేళ్లు, కూరనెల్లివేళ్లు, పెద్దమ్రానువేళ్లు, పెగ్గుమ్మడు, కలిగొట్టుచెట్టువేళ్లు, చిట్టాముట్టివేళ్లు, పర్ణిచతుష్టయము (కోలపొన్న, ముయ్యాకుపొన్న, అడవిమినుము, అడవిపెసర అను నాల్గును చేరి పర్ణిచతుష్టయము), పిప్పళ్లు, పల్లేరువేళ్లు, బృహతీద్వయము (ములక, వాకుడు), కర్కాటకశృంగి, నేలయుసిరిక, ద్రాక్షపండు, పాలకూర, పుష్కరమూలము, అగరు, కరకకాయలు, తిప్పతీగె, ఋద్ధి, జీవకము, ఋషభకము, కచోరములు, తుంగగడ్డలు, గలిజేరు, మేద, ఏలకులు, మంచిగందము, నల్లకలువలు, నేలగుమ్మడు, అడ్డసరమువేళ్లు, కాకోళి, కాకిదొండ ఇవి యన్నియు ప్రత్యేకమొక్కొకపల ముండునట్లు భాగముల గల్పించి నలియగొట్టి కుండలో నునిచి, అందు చక్కగ పండిన ఐదువందల యుసిరికకాయల జేర్చి, యాకుండలో నొకద్రోణపరిమితమగు జలమును బోసి, కషాయవిధిగ వండవలెను.

పిమ్మట నాయోషధులరసమంతయు కషాయమున జేరి యెనిమిదవపాలు మిగులునట్లు కషాయము కాగినపిదప నాకషాయమునుండి యుసిరికకాయలను వేరుగ దీసి వానియందలివిత్తనముల నూడదీసి కషాయమును ఉసిరికకాయలను వేరువేరుగ నుంచునది. పిదప నాయుసిరికపండ్లయొలుపును బాణలిలో నునిచి యందు పండ్రెండు పలములు నువ్వులనూనెను పండ్రెండు పలములు ఆవునెయ్యిని చేర్చి చక్కగ వేయించి పైజెప్పిన కషాయమున జేర్చి అర్ధతులము (ఏబదిపలములు) చక్కెరను కలిపి పాకముబట్టి ఇనుప

గరిటెతో కలియబెట్టుచు లేహమువలె నగునట్లు వండునది. పక్వమైనదానిని దింపి చల్లబడిన పిదప నారుపలములు తేనెను, నాల్గుపలములు వెదురుప్పును, రెండుపలములు పిప్పళ్లను, ఏలకులు లవంగపుచెక్క లవంగపత్రి నాగకేసరములు అను నాల్గిటిని ఒక్కొకపలమును వీని నన్నిటిని చూర్ణము జేసి పైజెప్పిన లేహమున జేర్చి యొక పాత్రలో నుంచునది.

ఈలేహము మిగుల శ్రేష్ఠమైన చ్యవనప్రాశరసాయనమని చెప్పబడును. దీనిని సేవించినచో కాసశ్వాసముల ముఖ్యముగ హరించునని మునులచే జెప్పబడినది. ధాతువులు క్షీణించినవారికిని, ఉరఃక్షతరోగముకలవారికిని, వృద్ధులకును, బాలులకును, శరీరమును వృద్ధినందించి పుష్టిని కల్గించును. మరియు కంఠస్వరక్షయమును, రొమ్మునొప్పిని, హృద్రోగమును, వాతరక్తమును, దప్పిని, మూత్రమునకును శుక్రమునకును సంబంధించిన రోగములను, వీనినన్నిటిని హరించును. ఈలేహము ఆకలిని చక్కగ కల్గించి యాహారమును అడగింపకుండునంత పరిమాణమును కల్పించి సేవింపనగును. ఈరసాయనమును సేవించుటవలన ముదుసలియగు చ్యవనమహర్షి మరల యౌవనవంతు డాయెను. కావున నియ్యది చ్యవనప్రాశరసాయనమని యన్వర్థముగ చెప్పబడునని భావము.

ఇచ్చట "జ్ఞాత్వా గతరసాన్యేతాని" అనుచోట నాల్గవవంతు కషాయము మిగులునట్లు చుండ కాచినచో రసము కషాయమున జేరునని యీతంత్రకారునియభిప్రాయము. ఈవిషయమునే వాగ్భటాచార్యులు "పాదశేషం రసం తస్మాత్" (ఉత్తరతంత్రము 3౯ అధ్యాయము) అని కంఠోక్తిగ నుడివిరి. చరకవ్యాఖ్యానమున—"గతరసత్వ మిహ ద్రవ్యాణాం చతుర్భాగస్థితజలే భవతి" అని నుడివిరి.

"తైలసర్పిషోః పలద్వాదశకే భృష్ట్వా" అనుచోట నీతంత్రవ్యాఖ్యాత చక్రపాణి—"తైలసర్పిషోరితి సమాసనిర్దేశాత్ ఉభాభ్యామేవ ద్వాదశపలాని, న పృథక్ పృథక్" అని వివరించిరి. వీరిమతమున తైలఘృతములు రెండును జేరి పండ్రెండుపలములని స్పష్టమగుచున్నది. 'అష్టాఙ్గహృదయమున—"తైలఘృతాద్ద్వాదశభిః పలైః" అని యున్నది. దీని సర్వాంగసుందరవ్యాఖ్యానమున—"ప్రత్యేకం ద్వాదశభిః పలైః భర్జయేత్" అని యున్నది. ఈభేదమును విమర్శకులు గమనించెదరుగాత.

చ్యవనప్రాశసేవనమున గల్గు విశేషగుణములు.

మూ. మేధాం స్మృతిం కాన్తిమనామయత్వం
　　ఆయుఃప్రకర్షం బలమిన్ద్రియాణాం,
　స్త్రీషు ప్రహర్షం పరమగ్నివృద్ధిం
　　వర్ణప్రసాదం పవనానులోమ్యమ్. 73

రసాయనస్యాస్య నరః ప్రయోగాత్
లభేత జీర్ణోఽపి కుటీప్రవేశాత్,
జరాకృతం రూపమపాస్య సర్వం
బిభర్తి రూపం నవయౌవనస్య. 74

(ఇతి చ్యవనప్రాశః)

వ్యా. పైజెప్పిన చ్యవనప్రాశరసాయనమును విధిప్రకారము సేవించుచు కుటీప్రవేశవిధి ననుసరించి యున్నచో బుద్ధివృద్ధియు జ్ఞాపకశక్తియు శరీరకాంతియు కల్గి ఆయువు వృద్ధినొంది జ్వరాదిరోగములు కల్గక ఇంద్రియములు బలిష్ఠములై తమతమ వ్యాపారములయందు నిరంతరముగ ప్రవర్తించును. స్త్రీవిషయకసంభోగేచ్ఛ యధికమగును. అగ్ని వృద్ధినందును. శరీరవర్ణము నిర్మలముగ నుండును. వాతము అనులోమముగ సంచరించును. మనుజుడు ముదుసలి యైనను ఈకుటీప్రవేశరసాయనమువలన అట్టి జరాభూయిష్ఠమగురూపమును బాసి యౌవనమునకు జేరిన మంచిరూపము నొందును.

— ౪. ఆమలకరసాయనము. —

మూ. అథామలకహరీతకీనాం, ఆమలకవిభీతకానాం, హరీతకీవిభీతకానాం ఆమలక-హరీతకీ-విభీతకానాం వా పలాశత్వగవనద్ధానాం, మృదా అవలిప్తానాం, కుకూలస్విన్నానాం అకులకానాం పలసహస్రము లూఖలే సంపోథ్య, దధిఘృతమధుపలలతైలశర్కరాసంయుక్తం భక్షయేత్ అనన్నభుగ్యథోక్తేన విధినా. తస్యాన్తే యవాగ్వాదిభిః ప్రత్యవస్థాపనం, అభ్యఙ్గోత్సాదనం సర్పిషా యవచూర్ణైశ్చ. అయం చ రసాయనప్రయోగప్రకర్షో ద్విస్తావ దగ్నిబలమభిసమీక్ష్య, ప్రతిభోజనం యూషేణ పయసా వా షష్టికస్స సర్పిష్కః, అతః పరం యథాసుఖవిహారః కామభక్ష్యస్స్యాత్. అనేన ప్రయోగేణ ఋషయః పునర్యువత్వమవాపుః, బభూవుశ్చానేకవర్షశతజీవినో నిర్వికారాః పరం శరీరబుద్ధీన్ద్రియబలసముదితాః, చేరుశ్చాత్యన్తనిష్ఠయా తపః. 75

(ఇతి చతుర్థమామలకరసాయనం.)

వ్యా. ఉసిరికకాయలను కరకకాయల నైనను, ఉసిరికకాయలను తానికాయలనైనను, కరకకాయలను తానికాయలనైనను, ఉసిరికకాయలను కరకకాయలను తాని


కాయలను మూటిసైనను వేయిపలములను ఒక్కొక యోగముగ జేర్చి మోదుగచెట్టు పట్టలో నునిచి కట్టి పైని చీలమన్ను బూసి యెండించి పిడకలపుటమున బెట్టి యుడికిన పిదప ఆకాయలయందలి విత్తుల వెలికిందీసి రోటిలో నునిచి మెత్తగ దంచి చూర్ణముచేసి యాచూర్ణమున పెరుగును నేతిని తేనెను నువ్వుల తెలికపిండిని నువ్వులనూనెను చక్కెరను కలిపి రసాయనవిధ్యుక్తప్రకారము సేవించుచు అన్నాహారమును వదలి యుండవలెను. ఈయౌషధ సేవను వదలిన పిదప యవాగువు మున్నగు ద్రవాహారవిధిక్రమము ననుస రించి (వమనవిరేచనప్రకరణమున జెప్పబడిన పేయాద్యాహారక్రమానుసారముగ) యాహారము జేయుచు మామూలుగ చేయునాహారస్థితి నభ్యసించి మరల యథాస్థితికి దెచ్చుకొనవలెను. మరియు నేతితో నభ్యంగనము జేసికొని యవలచూర్ణముచే నలుగు పెట్టుకొనవలెను. ఈరసాయనమును అగ్నిబలమును అనుసరించి దినమునకు రెండుపర్యా యములు సేవింపనగును. భోజనకాలమున అరువదినాళ్ల సంబావుబియ్యపు అన్నమును పెసలకట్టుసైనను పాలసైనను కలిపి నెయ్యి చేర్చి భుజింపవలెను. అలవాటైనపిదప తన కిష్టమువచ్చినరీతిగ భోజనముచేసి యిష్టానుసారముగ విహరింపనగును.

ఈరసాయనమును సేవించుటవలన ఋషిపుంగవులెల్ల యౌవనము నొంది అనేక శతవత్సరములు రోగవర్జితులై శరీరబుద్ధీంద్రియబలమునొంది మిక్కిలి నిష్ఠతో తపం బొనరించుచు ననేకశతవత్సరములు జీవించిరి.

5. హరీతకీరసాయనయోగము.

మూ. హరీతక్యామలకవిభీతకపఞ్చపఞ్చమూలనిర్యూహే, పిప్పలీమధుక మధూక కాకోలీక్షీర కాకోలీఆత్మగుప్తాజీవకర్షభక క్షీరశుక్లాకల్క సంప్రయుక్తేన, విదారీస్వరసేన, క్షీరాష్టగుణసమ్ప్రియుక్తేన చ సర్పిషః కుమ్భంసాధయిత్వా ప్రయుఞ్జానోఽగ్నిసమాం మాత్రాం (ప్రయుఞ్జీతాగ్నిబలం సమవేక్ష్య). జీర్ణేచ క్షీరసర్పిర్భ్యాం శాలి షష్టికముష్ణోదకానుపానమశ్నన్ జరావ్యాధిపాపాభిచారవ్యపగత భయః శరీరేన్ద్రియబుద్ధిబలం అతులముపలభ్య అప్రతిహతసర్వా రమ్భః, పరమాయురవాప్నుయాత్. 76

(ఇతి ప[illegible] హారీతక[illegible]గః.)



వ్యా. కరకకాయలు, ఉసిరికకాయలు, తాని[illegible]లు, పంచమూలపం[illegible]ము (ఐదువిధములైన పంచమూలగణద్రవ్యములు ఇరువది[illegible] [illegible] పంచమ[illegible]క మనబడును.) వీనినన్నిటిని జేర్చి పరిభాషానుసారముగ క[illegible]ముగా[illegible]

ఇప్పపువ్వులు, అతిమధురము, కాకోలి, క్షీరకాకోలి, దురదగోండివిత్తులు, జీవకము, ఋషభకము, పాలగుమ్మడి, వీనికల్కమును; నేలగుమ్మడిస్వరసమును, నేతికి, నెనిమిదింతలు ఆవుపాలను జేర్చి, కుంభపరిమితము రెండుద్రోణములు నెయ్యి కలిపి ఘృతపాక విధి ప్రకారము ఘృతమును సిద్ధముచేసి జాఠరాగ్ని కనురూపముగ పరిమితి గల్పించి సేవించునది. అయ్యది జీర్ణమైనపిదప శాల్యన్నమునైనను అరువదినాళ్లసంబాపులయన్నమునైనను పాలను నేతిని కలిపి భుజించుచు వేడినీళ్లను త్రాగనగును. దీని సేవనముచే ముసలితనమును వ్యాధులను పాపకృత్యముచేతను దుష్టప్రయోగాదులచేతను సంభవించెడి యాపత్తులను వదలి, శరీరమునకును ఇంద్రియములకును బుద్ధికిని అసదృశమైన యపార బలము నొంది, సకలకృత్యములయందును నిరంకుశప్రవర్తనము కల్గి యపరిమితమైన యాయుర్వు నొంది సుఖముగ నుండగల్గును.

ఇచ్చట నీఘృతపాకమున ఒకభాగము ఘృతంబును, అందుకు సమభాగము పైజెప్పిన హరీతక్యాది కషాయంబును, ఘృతమునకు నెనిమిదింతలు క్షీరంబును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పాకము చేయనగును. కుంభమన— “ద్రోణస్తు ద్విగుణః శూర్పో విజ్ఞేయః కుమ్భ ఏవ చ.” అను మానపరిభాషచేత రెండుద్రోణములని యెరుంగునది. పంచమూలపంచకవివరణము మాయాయుర్వేదపరిభాషాగ్రంథమున జూచునది.

6. ఆమలకరసాయనము.

సూ. హరీతక్యామలకవిభీతక హరిద్రాస్థిరా బలా (వచా) విడఙ్గాఽమృతవల్లీ విశ్వభేషజమధుకపిప్పలీ సోమవల్కసిద్ధేన క్షీరసర్పిషా మధుశర్కరాభ్యామపి చ సన్నీయామలకస్వరసశతపలపరిపీతం ఆమలకచూర్ణం అయశ్చూర్ణచతుర్భాగసమ్ప్రయుక్తం పాణితలమాత్రం ప్రాతః ప్రాతః ప్రాశ్య యథోక్తేన విధినా సాయం ముద్గయూషేణ పయసా వా ససర్పిష్కం శాలిషష్టికాన్నం అశ్నీయాత్.
త్రివర్షప్రయోగాదస్య వర్షశతమజరం వయస్తిష్ఠతి, శ్రుతమవతిష్ఠతే, సర్వామయాః ప్రశామ్యన్తి. విషమవిషం భవతి గాత్రే, గాత్రమశ్మవత్ స్థిరీభవతి, అధృష్యో భూతానాం భవతి. 77

(ఇతి షష్ఠో హరీతకీయోగః.)

వ్యా. హరీతకి (కరకకాయలు), ఉసిరికకాయలు, తానికాయలు, పసుపు, కోలపొన్న, వాయువిడంగములు, తిప్పతీగె, శుంఠి, అతిమధురము, పిప్పళ్లు, వెలిచంద్ర వీని నన్నిటిని చేర్చి క్షీరమునుండి తీయబడిన నేతిని ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి

యాఘృతమున తేనెను చక్కెరను కలిపి యుంచుకొని, పిమ్మట నుసిరికకాయల చూర్ణమును నూరుపలముల యుసిరికకాయలస్వరసమున భావనజేసి, అందు నాల్గవవంతు ఉసుక చూర్ణమును కలిపి, యాచూర్ణమున పాణితల (అక్ష) మాత్రము పైజెప్పిన ఘృతమున కలిపి ప్రతిదినమునందు నుదయకాలమున సేవించుచు, ప్రతిదినమునందును సాయంకాలమున పెసలకట్టును పాలను నేతిని కలిపిన రాజనపు టన్నము నైనను అరువదినాళ్ల సంబావులయన్నమునైనను భుజింపనగును.

ఇత్తెరంగున నీరసాయనమును మూడుసంవత్సరములకాలము సేవించినచో నూరు సంవత్సరములవరకును ముదిమి లేక యౌవనము నిలచి యుండును. వినబడినవిషయ మంతయు జ్ఞాపకమున నుంచుకొనుశక్తి కల్గియుండును. రోగము లన్నియు శమించును. వానిశరీరమున విషము సోకినను అయ్యది నిర్వీర్యమగును. శరీరము రాతివలె స్థిరముగ నుండును. ఇతరులు ఎదిరించినను వారిచే హాని లేక యుండును.

రసాయనసేవనముచే గల్గుగుణములు.

భవన్తి చాత్ర:—

మూ. యథామరాణామమృతం యథా భోగవతాం సుధా,
తథాఽభవన్మహర్షీణాం రసాయనవిధిః పురా. 78
న జరాం న చ దౌర్బల్యం నాతుర్యం నిధనం న చ,
జగ్ముర్వర్షసహస్రాణి రసాయనపరాః పురా. 79
న కేవలం దీర్ఘమిహాయురశ్నుతే
రసాయనం యో విధివన్నిషేవతే,
గతిం స దేవర్షినిషేవితాం శుభాం
ప్రపద్యతే బ్రహ్మ తథేతి చాక్షయమ్. (చాక్షరమ్.) 80

వ్యా. దేవతలకును నాగులకును అమృతముబోలె మనుజులకును మహర్షులకు నీరసాయనవిధానము గుణోత్తర మైయుండును. ఈరసాయనవిధిని విధ్యుక్తప్రకారము సేవించువారు ముదిమిని, బలహీనమును, రోగములను, మరణమును అనేకసహస్రవత్సరములవరకును నొందక పూర్వకాలమున నుండిరి. మరియు నీరసాయనసేవనముచేత కేవలము దీర్ఘాయుష్యమును మాత్రము నొందుటయె కాక దేవర్షిగణనిషేవితంబగు నుత్తమలోకమును బొంది తుట్టతుద కనశ్వరంబును పునర్జన్మరహితంబునైన శాశ్వతమగు మోక్షము చేకూరును.

ఇచ్చట రసాయనవిధి సేవించినవారు జరావ్యాధులు లేక దీర్ఘకాల మాయు ర్వృద్ధి నొందుదురు; కావున వారు దానంజేసి చిత్తశుద్ధికలవారై చాలకాలము నిర్విఘ్నముగ తపస్సు నాచరించి యుత్తమమైన లోకములజేరి కడపట బ్రహ్మైక్యరూపమైన ముక్తి బడయగల్గుదురు; కావున రసాయనవిధానము మోక్షమునకు సాధనమని "బ్రహ్మ తథేతి చాక్షరమ్" అనువాక్యముచే జెప్పబడినది.

రసాయన ప్రథమపాద విషయసంగ్రహము.

తత్ర శ్లోకః—

మూ. అభయామలకీయేఽస్మిన్ షడ్యోగాః పరికీర్తితాః,
రసాయనానాం సిద్ధానాం ఆయుర్యైరనువర్తతే. 81

వ్యా. అభయామలకీయ మనునీరసాయనపాదమందు సిద్ధములగు నాయుర్వృద్ధికరములైన రసాయనయోగములు ఆరును వివరింపబడినవి. (ఇచ్చట బ్రాహ్మీరసాయనము, రెండవబ్రాహ్మీరసాయనము, చ్యవనప్రాశరసాయనము, ఆమలకరసాయనము, హరీతకీరసాయనము, ఆరవది యామలకరసాయనమును, ఇవి యన్నియు జేరి యారువిధములైన రసాయనము లగునని యెరుంగునది. ఇట్టి సంఖ్యాపరిగణనమును సందేహనివర్తికై చెప్పబడినది. పైజెప్పబడు సంఖ్యాపరిగణనమును గమనించునది.)

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే చికిత్సాస్థానే
అభయామలకీయోనామ రసాయనపాదః ప్రథమః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకమహర్షిచే సంస్కరింపబడినదియు నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున ప్రథమాధ్యాయమునందు అభయామలకీ యను ప్రథమ పాదము సంపూర్ణము.

ప్రథమాధ్యాయము—రెండవపాదము.

అవతరణిక:—పూర్వపాదమున ఆమలకరసాయనయోగములు కొన్ని చెప్పబడినవి. అట్టి యామలకయోగముల మరి కొన్నివివరించుటకై ప్రాణకామీయమను రెండవ పాదము చెప్పబడును.

మూ. అథాతః ప్రాణకామీయం రసాయనపాదం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. అభయామలకీయమను రసాయనపాదమును చెప్పినపిదప ప్రాణకామీయమను (ప్రాణకామశబ్దము నధికరించి చెప్పబడు పాదము) రెండవరసాయనపాదము భగవంతుడగు నాత్రేయమహర్షి చెప్పినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరింపబడునని భావము.

రసాయనోపయోగకాలమున నుండవలసిన క్రమము.

మూ. ప్రాణకామాశ్శుశ్రూషధ్వమిదముచ్యమానం అమృతమివాఽపరమదితిసుతహితకరం అచిన్త్యాద్భుతప్రభావం ఆయుష్యం ఆరోగ్యకరం వయసః స్థాపనం నిద్రాతన్ద్రాశ్రమక్లమాలస్యదౌర్బల్యాపహారమనిలకఫపిత్తసామ్యకరం స్థైర్యకరం అబద్ధమాంసహారం అన్తరగ్నిసన్ధుక్షణం ప్రభావర్ణస్వరోత్తమకరం రసాయనవిధానం.

అనేన చ్యవనాదయో మహర్షయః పునర్యువత్వమాపుః నారీణాం చేష్టతమా బభూవుః,స్థిరసమసుభక్తమాంసాః,సుసంహతస్థిరశరీరాః, సుప్రసన్నబలవర్ణేన్ద్రియాః సర్వత్ర అప్రతిహతపరాక్రమాః క్లేశసహాశ్చ.

సర్వే శరీరదోషా భవన్తి గ్రామ్యాహారాత్ అమ్లలవణకటుకక్షారశుష్కశాకమాంస(మాష)తిలపలలపిష్టాన్నభోజినాం, విరూఢనవశూకశమీధాన్యవిరుద్ధాఽసాత్మ్య రూక్షక్షారాభిష్యన్దిభోజినాం, క్లిన్నగురుపూతిపర్యుషితభోజినాం, విషమాధ్యశనప్రాయాణాం దివాస్వప్నస్త్రీమద్యనిత్యానాం, విషమాతిమాత్రవ్యాయామసంక్షోభితశరీరాణాం, భయక్రోధశోకలోభమోహాయాసబహులానాం.

అతో నిమిత్తం హి (నిమిత్తాద్ధి) శిథిలీభవన్తి మాంసాని, విముచ్యన్తే సన్ధయః విదహ్యతే రక్తం, విష్యన్దతే చ అనల్పం మేదః, న సన్ధీయతేఽస్థిషు మజ్జా, శుక్రం న ప్రవర్తతే, క్షయముపైత్యోజః.

స ఏవంభూతో గ్లాయతి, సీదతి, నిద్రాతన్ద్రాలస్యసమన్వితో నిరుత్సాహః శ్వసితి, అసమర్థశ్చేష్టానాం శారీరమానసీనాం, నష్టస్మృతిబుద్ధిచ్ఛాయః రోగాణామధిష్ఠానభూతః నసర్వమాయురవాప్నోతి.

తస్మాదేతాన్ దోషాన్ అవేక్షమాణస్సర్వాన్ యథోక్తానహితా
నపాస్య ఆహారవిహారాన్ రసాయనాని ప్రయోక్తుమర్హతీత్యుక్త్వా
భగవాన్ పునర్వసురాత్రేయ ఉవాచ. 3

వ్యా. అపరిమితమగు నాయుర్బలాదుల గోరునోమహర్షులారా! ఈక్రింద జెప్పంబడు రసాయనవిధానము నాలకింపుడు! ఈరసాయనము దేవతలకు రెండవ యమృతమును బోలె హితకరంబును, మనస్సుచే నూహింపరాని యాశ్చర్యమును కల్గించు ప్రభావము కల్గినదియు, ఆయువును వృద్ధినొందించునదియు, ఆరోగ్యకరంబును, యౌవనవయస్సును స్థిరముగ నిల్పునదియు, అతినిద్రను కునికిపాటును శ్రమమును బడలికను ఆలసత్వమును బలహీనమును పోగొట్టునదియు, వాతపిత్తకఫదోషముల మూటిని న్యూనాధిక్యము నొంద నీయక ఆమూడుదోషమునకు నియమితమగు సమస్థితి నుంచునదియు, శరీరమును దృఢపరచునదియు, శిథిలమైనమాంసమును శైథిల్యమును పోగొట్టి దృఢముగ జేయునదియు, శరీరమునందలి కాయాగ్నిని రగులజేయునదియు, ఉత్తమములగు శరీరశాంతిని వర్ణమును కంఠస్వరమును కల్గించునదియు నగును.

మరియు నీక్రింద నిరూపింపబడు రసాయనముల సేవించుటచే చ్యవనుడు మున్నగు మహర్షులు ముదిమిని వదలి యౌవనము నొందిరి. మరియు వనితలు స్త్రీలకు మిక్కిలి ప్రియమైనరూపము నొందిరి. శరీరమునందలి మాంసము దృఢమై సమముగ నాయాఅవయవవిశేషముల నుండవలసిన స్థితి నుండియుండిరి. వారియవయవములు ఒండొంట కలిసి దృఢములగు సంధిబంధములు కల్గియుండెను. శరీరబలంబును వర్ణంబును చక్షురాదీంద్రియములును నిర్మలములై యుండెను. వారు సర్వకాలసర్వావస్థలయందును అడ్డులేని పరాక్రమము కలవారై యెంతటికష్టములనైన నోర్వగలిగియుండిరి.

మరియు శరీరసంబంధములైన రోగము లన్నియు నింద్యములగు నాహారముల సేవించుటంజేసి సంభవించును:—మరియు పులుపు, ఉప్పు, చేదు, కారము, అనునీరసముల మితిమీరి సేవించుటవలనను, ఎండినకూరగాయలను, మాంసమును, ముడినువ్వులను, తెలికపిండిని, పిండివంటకములను విశేషముగ భుజించినను, మొలకలెత్తిన ధాన్యమును క్రొత్తధాన్యమును శూక (నెమలివరి) ధాన్యమును శమీధాన్యమును ఉద్దులు పెసలు మున్నగు కాయధాన్యములను) సేవించుటవలనను, పరస్పరసంయోగాది విరుద్ధములగు క్షీరమాత్స్యాదుల జేర్చి భుజించుటవలనను, సాత్మ్యములుకాని (తనకు వాడుకలో లేమింజేసి శరీరతత్త్వమునకు ఇమడని) పదార్థములనైనను రూక్షంబులును క్షారంబులును అభిష్యందకర (నాసాదిరంధ్రముల ద్రవమునుబుట్టించు) పదార్థములనైనను భుజిం

చుటవలనను, కుళ్లినపదార్థముల నైనను ఘనపదార్థములనైనను దుర్గంధమైనపదార్థము నైనను, పర్యుషిత (ముందుదినము పక్వముచేయబడిన) అన్నాదులనైనను భుజించుట వలనను, అకాలమున భుజించినను, భుజించినవెంటనే మరల భుజించినను, ఎడతెగక పగటిపూట నిద్రించినను, మితిమీరి స్త్రీసంభోగముచేసినను, అమితముగ మద్యపానము జేసినను, విషమంబుగను అమితముగను వ్యాయామము చేయుటవలన శరీరక్షోభము కల్గినను, భయము క్రోధము దుఃఖము లోభము మోహము శరీరప్రయాసము ఇవి యధికముగ కల్గినను, ఈకారణములవలన మనుజులకు శరీరవ్యాధులు సంభవించును.

పైజెప్పినకారణములచే మనుజులకు శరీరమునందలి మాంసములు సడలి శిథిలములగును. కీళ్లు వదలును. రక్తము మిక్కిలి వేడియగును. దానంజేసి మేదస్సు కరగి యధికముగ స్రవించును. అస్థులయందలి గుజ్జ (క్రొవ్వు) చేరదు. శుక్రము వృద్ధినొంది వ్యాపింపదు. ప్రాణమున కాధారమైన ఓజస్సు క్షీణించును.

ఇట్టిపరిస్థితి నొందినమనుజుడు మిక్కిలి బడలికనొంది కృశతనొందును. నిద్రయు కునికిపాటును సోమరితనంబును కల్గి, పనులయందుత్సాహము లేక నిశ్వాసము విడచుచు శరీరమునకును మనస్సునకును సంబంధించిన చేష్టల జేయుటకును సామర్థ్యము లేక జ్ఞాపకశక్తియు బుద్ధియు శరీరకాంతియు లేక పలుదెరంగులైన జ్వరాదిరోగములకు నెలవై బాధపడుచు తుదకు పూర్ణాయుపు లేక మధ్యకాలముననే యంతమొందును.

కావున పైజెప్పబడిన దోషముల నన్నిటిని గమనించి వానికి కారణములైన పైజెప్పబడిన గ్రామ్యాహారాది అయుక్తాహారవిహారముల నెల్ల దూరంబుచ్చి క్రిందజెప్పబడు రసాయనముల బ్రయోగింప దగునని భగవత్స్వరూపుడగు నాత్రేయులు చెప్పెను. (ఏవిధమగు రసాయనమును సేవించునప్పుడును శారీరమానసికదోషకారణములైన గ్రామ్యాహారాదుల సేవింప దగదని ముఖ్యభావము.)

ఇచ్చట తంద్ర యన—"ఇంద్రియార్థేష్వసంవిత్తిః గౌరవం జృమ్భణం క్లమః, నిద్రార్తస్యేవ యస్యేహా తస్య తన్ద్రాం వినిర్దిశేత్." (సుశ్రుతశారీర. అ. ౪) అనులక్షణము నెరుంగునది.

౧. ఆమలకఘృతము.

మూ. ఆమలకానాం సుభూమిజానాం కాలజానాం అనుపహతగన్ధవర్ణ
రసానాం ఆపూర్ణరసప్రమాణవీర్యాణాం స్వరసేన, పునర్నవా
కల్కపాదసంప్రయుక్తేన, సర్పిషః సాధయేదాఢకం, అతః పరం

విదారీస్వరసేన జీవన్తీకల్కసంప్రయుక్తేన, అతః పరం చతుర్గుణేన పయసా బలాతిబలాకషాయేణ శతావరీకల్కసంయుక్తేన.

అనేన క్రమేణైకైకం శతపాకం సహస్రపాకం వా శర్కరాక్షౌద్రచతుర్భాగసంప్రయుక్తం సౌవర్ణే రాజతే మార్త్తికే వా శుచౌ దృఢే ఘృతభావితే కుమ్భే స్థాపయేత్.

తద్యథోక్తేన విధినా యథాగ్ని ప్రాతః ప్రాతః ప్రయోజయేత్, జీర్ణే (తు) చ క్షీరసర్పిర్భ్యాం శాలిషష్టికమశ్నీయాత్. అస్య త్రివర్షప్రయోగాత్ వర్షశతం వయః అజరం తిష్ఠతి, శ్రుతమవతిష్ఠతే, సర్వామయాః ప్రశామ్యన్తి, అప్రతిహతగతిః స్త్రీషు అపత్యవాన్ భవతీతి. 4

వ్యా. మంచిభూమియందు పుట్టినవియు, యుక్తముగ నుండుకాలమున బుట్టి, గంధంబును వర్ణంబును రసంబును చెడక పూర్ణమైన రసమును ప్రమాణమును వీర్యమును కల్గియుండు ఉసిరికకాయలనుండి స్వరసము దీసి, ఆస్వరసమునకు నాల్గవపాలు ఆవునేతిని నేతికి నాల్గవపాలు గలిజేరువేళ్లకల్కమును కలిపి ఒక ఆఢకపరిమితమైన ఘృతమును ఘృతపాకవిధి ననుసరించి పక్వముజేయునది. మరల నత్తెరంగుననే ఒక ఆఢకపరిమితమైన యావునేతిలో నాలుగాఢకములు నేలగుమ్మడి స్వరసమును ఘృతమునకు నాల్గవపాలు పాలకూరకల్కమును కలిపి ఘృతపాకవిధి ననుసరించి పక్వముచేయునది. పిమ్మట మరల నా ఘృతమునందే నాలుగింతలు ఆవుపాలను చిట్టాముట్టి, పేరాముట్టి కషాయమును నాలుగింతలును ఘృతమునకు నాల్గవపాలు పిల్లిపీచరకల్కమును జేర్చి పక్వము జేయునది. ఇత్తెరంగున పైజెప్పిన మూడుయోగములలో నొక్కొకయోగమునను నూరేసిమారులైనను వేయిమారులైనను ఒకేఘృతమును పక్వముజేయనగును.

పైజెప్పినరీతిగ మూడువందలమారులైనను మూడువేలమారులైనను పక్వముచేయబడిన యాఘృతమున దానికి నాలుగవవంతు పంచదారను తేనెను కలిపి బంగరుపాత్రయందైనను వెండిపాత్రయందైనను నేతితో మాగి దృఢమైన మంచి మంటిపాత్రయందైనను బోసి పదిలముగ నుంచునది.

పిమ్మట సుముహూర్తమున నాఘృతమును రసాయనవిధివిహితముగ కుటీప్రవేశవిధి ననుసరించి ప్రతిదినంబును ప్రాతఃకాలమున జాఠరాగ్నిబలమును (జీర్ణశక్తిని) గమనించి తదనుగుణముగ సేవింపనగును. సేవింపబడిన ఆయౌషధము జీర్ణమైనపిదప రాజనంపుటన్నమునైనను అరువదినాళ్ల సంబావుబియ్యపుటన్నమునైనను నేతిని పాలను కలిపి

భుజింపవలెను. ఇత్తెరంగున నాఘృతమును మూడుసంవత్సరములకాలము సేవించినచో వినినవిషయములనెల్ల ధారణచేయుశక్తి కల్గును. రోగము లన్నియు శమించును. స్త్రీలతో అడ్డులేక సంభోగించుశక్తి కల్గును. సంతతి కల్గును.

ఇచ్చట నీకల్పము నెరుంగునది:—"కల్కాచ్చతుర్గుణీకృత్య ఘృతం వా తైల మేవ వా, చతుర్గుణే ద్రవే సాధ్యం" అను సామాన్యపరిభాషానుసారముగ నిచ్చట నాఢకపరిమితమైన ఘృతమున నాలుగాఢకములు ఉసిరికకాయలరసమును ఘృతమునకు నాల్గవవంతు గలిజేరుకల్కమును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయవలెను. ఇత్తెరంగుననే తక్కిన రెండుపాకవిధులయందును ఘృతమునకు నాలుగింత ద్రవమును నాల్గవభాగము కల్కమును జేర్చి పక్వము జేయవలెను. మరియు సౌవర్ణ - రజత - మృణ్మయపాత్రములలో క్రమముగ నొకదానికన్న నొకటి గుణహీనమని యెరుంగునది.

ఆమలకఘృతోపయోగగుణవిశేషములు.

భవతశ్చాత్ర:—

మూ. బృహచ్ఛరీరం గిరిసారసారం స్థిరేన్ద్రియం చాతిబలేన్ద్రియం చ,
అధృష్యమన్యైః అతికాన్తరూపం ప్రశస్తిపూజాసుఖచిత్తభాక్చ.
బలం మహద్వర్ణవిశుద్ధిరగ్ర్యా స్వరో ఘనౌఘస్తనితానుకారీ,
భవత్యపత్యం విపులం స్థిరం చ సమశ్నతో యోగమిమం నరస్య.
(ఇత్యామలకఘృతమ్.)

వ్యా. పైజెప్పబడిన యామలకఘృతమును సేవించువారికి శరీరము గొప్పదిగ వృద్ధినొందును. ఉక్కుతో సమానమగు సత్తువ గల్గును. ఇంద్రియములు మిక్కిలి దార్ఢ్యమునొంది వానివానిపనుల నెరవేర్చుటయందు సామర్థ్యము కల్గియుండును. శత్రువులు మున్నగు నితరులచే ధిక్కరింపనలవికాని బలంబును మిక్కిలి రమ్యమగు రూపంబును, ప్రశంసార్హమైనగుణంబును, సుఖంబును, మనస్సును కల్గియుండును. మిక్కుటమైన శరీరబలంబును, కాంతివిశేషంబును, మేఘగర్జనము ననుకరించు కంఠస్వరంబును, అపాయము లేక స్థిరమైన యధికసంతానంబును కల్గును.

ఆమలకావలేహము.

మూ. ఆమలకసహస్రం పిప్పలీసహస్రసంప్రయుక్తం పలాశతరుణక్షారోదకోత్తరం తిష్ఠేత్, తదనుగతక్షారోదకమనాతపశుష్కం అనస్థి చూర్ణీకృతం చతుర్గుణాభ్యాం మధుసర్పిర్భ్యాం సంనీయ శర్కరా

చూర్ణచతుర్భాగసమ్ప్రయుక్తం ఘృతభాజనస్థం షణ్మాసాన్ స్థాపయేత్ అన్తర్భూమేః.

తస్యోత్తరకాలం అగ్నిబలసమాం మాత్రాం ఖాదేత్, పౌర్వాహ్ణికః ప్రయోగో నాపరాహ్ణికః సాత్మ్యాపేక్షశ్చాహారవిధిః.

అస్య ప్రయోగాద్వర్షశతం అజరం వయస్తిష్ఠతీతి సమానం పూర్వేణ. 7

(ఇత్యామలకావలేహః.)

వ్యా. పైజెప్పినరీతిగ గుణశ్రేష్ఠములైన వేయి యుసిరికపండ్ల వేయి పిప్పళ్లను (రెంటిని) ఒకపాత్రలో నునిచి మిక్కిలి లేతదియు ముదిరినదియు గాక నడిమయసున నుండు మోదుగచెట్టు ఆకులచే క్షారకల్పనవిధి ప్రకారము క్షారోదకమును సిద్ధముచేసి యాక్షారోదకమును పైజెప్పిన పాత్రలోనుండు ఉసిరికకాయలను పిప్పళ్లను మునిగి దానిపైని క్షారోదకము నిలిచియుండున ట్లుంచునది. ఇత్తెరంగున నాక్షారోదక మంతయు నారెంటియందును ఇమిడి యింకునందాక నునిచి పిమ్మట నాయుసిరికకాయలను పిప్పళ్లను వెలికిం దీసి కాయలయందలి గింజలను వేరుగ దీసి పైయొలుపును నీడ నెండించి మెత్తగ చూర్ణముజేసి యాచూర్ణమునకు నాలుగింతలు తేనెను నేతిని జేర్చి, యాచూర్ణమునకు నాల్గవవంతు చక్కెరను కలిపి, వీనినన్నిటిని నేతితో మాగినకుండలో నునిచి పదిలముగ మూసి యారుమాసములవరకును భూమిలో స్థాపితముచేసి యుంచనగును.

ఆరుమాసములు గడచినపిదప నాయౌషధమును వెలికిం దీసి జఠరాగ్నిబలాను సారముగ దగిన పరిమాణమును గల్పించి సేవింపనగును. ఇత్తెరంగున ప్రతిదినంబును ఉదయకాలమున మాత్రము సేవింపనగుగాని సాయంకాలము సేవింపదగదు. తనకు అలవాటుగనుండు మామూలుగ నాహారవిధి చేయదగును. దీనిని సేవించుటవలన నూరువత్సరములకాలము ముసలితనము లేక యౌవనవయస్సు కల్గి సుఖముగ నుండును. ఇంతియగాక పైజెప్పబడిన గుణములు గూడ గల్గును. ఇది యామలకావలేహరసాయన మనబడును.

3. ఆమలకచూర్ణము.

మూ. ఆమలకచూర్ణాఢకం ఏకవింశతిరాత్రం ఆమలకస్వరసపరిపీతం మధుఘృతాఢకాభ్యాం ద్వాభ్యా మేకీకృతం అష్టభాగపిప్పలీకం శర్కరాచూర్ణచతుర్భాగసమ్ప్రయుక్తం ఘృతభాజనస్థం ప్రావృషి భస్మరాశౌ నిదధ్యాత్.

తద్వర్షాన్తే సాత్మ్యపథ్యాశీ ప్రయోజయేత్. అస్య ప్రయోగా
ద్వర్షశతం అజరమాయుస్తిష్ఠతీతి సమానం పూర్వేణ. 8

(ఇత్యామలకచూర్ణమ్.)

వ్యా. ఉసిరికపండ్లచూర్ణమును ఒక ఆఢకపరిమితము గ్రహించి యాచూర్ణమును ఉసిరికపండ్లరసమున నిరువదియొకదినము సానబెట్టి రసము సాకర్షించిన యాచూర్ణమున ఆఢకపరిమితమగు తేనెను నేతిని కలిపి, అందు చూర్ణమునకు నెనిమిదవవంతు పిప్పలి చూర్ణమును నాల్గవవంతు పంచదారను చేర్చి, నేతితో మాగినకుండలో నునిచి పదిలముగ మూసి వర్షాకాలమున బూడిదెరాశిలో భద్రముగ నుంచునది.

వర్షాకాలము గడచినవెంటనే దాని వెలికిందీసి జాఠరాగ్నికి దగిన పరిమాణముతో ప్రతిదినంబును సేవించుచు శరీరమున కిమిడినవియు పథ్యకరంబును నగునాహారమును భుజింపవలెను. ఈరసాయనముచు ప్రయోగించుటవలన నూరువత్సరములు ముదిమి లేకయుండుటయ కాక పైన ఆమలకఘృతమునకు జెప్పిన యుక్తసుగుణంబులును కల్గును.

౹౹. విడంగావలేహము.

మూ విడఙ్గతణ్డులచూర్ణానాం ఆఢకం, ఆఢకం పిప్పలీతణ్డులానాం, అధ్యర్ధాఢకం సితోపలాయాః, సర్పిస్తైలమధ్వాఢకైః షడ్భిరేకీకృతం ఘృతభాజనస్థం ప్రావృషి భస్మరాశావితి సర్వం సమానం పూర్వేణ యావదాశీః. 9

(ఇతి విడఙ్గావలేహః.)

వ్యా. వాయువిడంగములోని బియ్యము (పొట్టొలిచినగింజలు) ఒక ఆఢకపరిమితంబును, పిప్పలిగింజలను ఒక ఆఢకమును జేర్చి చూర్ణముజేసి అందు ఒకటిన్నర ఆఢకము శీనాకల్కండచూర్ణమును, నెయ్యి, నూనె, తేనె, ఇవి మూడును జేరి ప్రత్యేకమొక్కొక ఆఢకంబును కలిపి, వీనినాఱిటి నొకటిగ కలిపి విధ్యుక్తప్రకారము అవలేహపక్వముజేసి నేతితో మాగిన కుండలో నునిచి పదిలముగ మూసి పైజెప్పినరీతిగ వర్షాకాలమున బూడిదెరాశిలో వర్షాకాలమంతయు భద్రముగ నునిచి, వర్షాకాలము గడచిన పిదప దాని వెలికిందీసి జఠరాగ్ని కనుగుణముగ మాత్రగల్పించి ప్రతిదినంబును సేవించినచో మొదట నామలకఘృతమునకు జెప్పినగుణము లన్నియును గల్గి వర్షశతకాలము సుఖముగ యౌవనవంతుడై సుఖించును. (ఇది విడంగావలేహ మనబడును.)

5. రెండవ ఆమలకావలేహము.

మూ. యథోక్తగుణానామామలకానాం సహస్రం ఆర్ద్రపలాశద్రోణ్యాం సపిధానాయాం బాష్పమనుద్వమన్త్యాం ఆరణ్యగోమయాగ్నిభిరుపస్వేదయేత్. తాని సుస్విన్నశీతాన్యుద్ధృతకులకాన్యాపోథ్య, ఆఢకేన పిప్పలీచూర్ణానాం, ఆఢకేన చ విడఙ్గతణ్డులచూర్ణానాం, అధ్యర్ధేన చాఢకేన శర్కరాయాః, ద్వాభ్యాం ద్వాభ్యామాఢకాభ్యాం తైలస్య మధునః సర్పిషశ్చ సంయోజ్య, శుచౌ దృఢే ఘృతభావితే కుమ్భే స్థాపయేదేకవింశతిరాత్రమ్. అత ఊర్ధ్వం ప్రయోగః. అస్య ప్రయోగాద్వర్షశతమజరమాయుస్తిష్ఠతీతి సమానం పూర్వేణ. 10

(ఇత్యామలకావలేహోఽపరః.)

వ్యా. "ఆమలకానాం సుభూమిజానాం" అని యుపక్రమించి పైని చెప్పబడిన గుణములు కల వేయియుసిరికపండ్లను పచ్చిమోదుగచెక్కలతో జేయబడిన తొట్టిలో నునిచి యందుండి యావిరి బైటపోకుండునట్లు పదిలముగ మూతమూసి సందులను బిగించి అడవియేరుడుపిడకలమూటులో నుడికించవలెను. ఆతొట్టిలోనుండు నుసిరికపండ్లన్నియు చక్కగ నుడికి చల్లారినపిదప వానియందలి గింజలను వెలికిం దీసి వానియొలుపును మాత్రము రోట నునిచి దంచి, అందు ఒక ఆఢకము పిప్పలీచూర్ణమును, పొట్టు తీయబడిన వాయువిడంగములలోని గింజలచూర్ణము నొకయాఢకపరిమితంబును, ఒకటిన్నరయాఢకము చక్కెరను, నూనెను తేనెను నేతిని ప్రత్యేకము రెండేసి యాఢకములను కలిపి, పక్వము జేసి పరిశుద్ధంబును దృఢంబును నేతితో మాగినదియు నగు నొకకుండలో నునిచి యిరువదియొకదినమువరకును పదిలముగ నుంచవలెను. ఇరువదియొక దినము గడచినపిదప నారసాయనమును జాఠరాగ్ని బలానుసారముగ పరిమాణను గల్పించి ప్రతిదినంబు నుదయముపూట సేవించినచో పైని యామలకఘృతమునకు జెప్పిన గుణములన్నియు గల్గి నూరువత్సరములకాలము ముదిమి లేక సుఖముగ జీవించి యుండును.

6. నాగబలారసాయనము.

మూ. ధన్వని కుశాస్తీర్ణే స్నిగ్ధకృష్ణమధురమృత్తికే, సువర్ణవర్ణమృత్తికే వా వ్యపగతవిషశ్వాపదపవనసలిలాగ్నిదోషే కర్షణవల్మీకశ్మశాన

చైత్యోషరావసథవర్జితే దేశే యథర్తుసుఖపవనసలిలాదిత్య సేవితే జాతాని అనుపహతాని అనధ్యారూఢాని అబాలాని అజీర్ణాని అధిగతవీర్యాణి శీర్ణపురాణపర్ణాని అసంజాతాన్యపర్ణాని (అసంజాత ఫలాని) తపసి తపస్యే వా మాసే శుచిః ప్రయతః కృతదేవార్చనః స్వస్తి వాచయిత్వా ద్విజాతీన్ చ సుముహూర్తే నాగబలా మూలాని ఉద్ధరేత్.

తేషాం సుప్రక్షాళితానాం త్వక్పిణ్డమామ్రమాత్రం అక్షమాత్రం వా శ్లక్ష్ణపిష్టమాలోడ్య పయసా ప్రాతః ప్రయోజయేత్, చూర్ణీకృతాని వా పిబేత్పయసా, మధుసర్పిర్భ్యాం వా సంయోజ్య భక్షయేత్. జీర్ణే చ క్షీరసర్పిర్భ్యాం (పయసా ససర్పిష్కం) శాలిషష్టికమశ్నీయాత్. సంవత్సరప్రయోగాదస్య వర్షశతమజరం వయస్తిష్ఠతీతి సమానం పూర్వేణ. 11

(ఇతి నాగబలారసాయనమ్.)

వ్యా. దర్భలచే నావరింపబడినదియు, నునుపుగల్గిన నల్లమట్టినైనను బంగరువంటి పసుపురంగు కల మట్టినైనను కల్గినదియు, విషజంతువులయొక్కయు విషపుగాలి యొక్కయు విషపునీటియొక్కయు విషసంబంధమైన యగ్నియొక్కయు స్పర్శనుచే దుష్టము కానిదియు, దున్నుటచేతను పుట్టలు శ్మశానము చైత్యము జంతువధస్థానము చౌటిమన్ను ఇండ్లు అనువానిచేతను ఆక్రమింపబడక యుండునదియు, వసంతగ్రీష్మాది ఋతువులయందు ఆయాఋతువులకు స్వాభావికధర్మములుగనుండు గాలివాన యెండ మున్నగువానిచే సుఖసంస్పర్శము కల్గినదియు, పల్లము కాక మెట్టగ నుండునదియు నగు జాంగల (మెరక) ప్రదేశమున మొలచి, తీవెలు మున్నగువానిచే నాక్రమింపబడక, ఇతరవృక్షజాతిచే జుట్టబడక, లేతవి ముదిరినవియు గాక మధ్యస్థితి నుండి పూర్ణమైన శక్తికల్గి, పాతాకులు రాలి క్రొత్తచిగుళ్లును కాయలును పుట్టక యుండునట్టి నాగబల (జిబిలికె) యొక్క వేళ్లను; మాఘమాసమునందైనను ఫాల్గునమాసమునందైనను సుముహూర్తమున మనుజుడు శుచిస్నాతుడై నియమముతో గూడి దేవపూజనొనరించి స్వస్తివాచనము చేసి బ్రాహ్మణుల బూజించి చరలగ్నమున పెకలించి దాని వేళ్లను వెలికిం దీయనగును.

పిమ్మట నావేళ్లను నీళ్లచేత శుభ్రముగ కడిగి వానిపైపట్ట నొలిచి దానిలో అమ్ర (ఒకపలప్రమాణ) మాత్రమైనను కాలుపలమైనను గ్రహించి మెత్తగ నూరి ముద్దజేసి పాలతో గలిపి యుదయకాలమున ప్రతిదినంబును త్రాగవలెను. లేక పైజెప్పిన పరిమాణప్రకారము మెత్తగ చూర్ణము జేసి పాలతో జేర్చియైనను తేనెను నేతినైనను కలిపి యైనను త్రాగవలెను. అయ్యది జీర్ణమైనపిదప సంబావుబియ్యపుటన్నమునైనను అరువదినాళ్లు సంబావులబియ్యపుటన్నమునైనను పాలను నేతిని కలిపి భుజింపనగును. పైజెప్పినప్రకారము ఒకసంవత్సరకాలము సేవించినచో పూర్వము జెప్పినగుణములు గల్గి నూరువత్సరములకాలము యౌవనవయసు స్థిరమై సుఖముగ జీవించును.

7-24 బలాదిస్వరసయోగములు పదునెనిమిదియు.

మూ. బలాఽతిబలా చన్దనాగురుధవ (తినిశ) ఖదిర శింశపాఽసనస్వరసాః, పునర్నవాన్తాశ్చౌషధయో దశ నాగబలయా వ్యాఖ్యాతాః. స్వరసానామలాభే త్వయం స్వరసవిధిః—చూర్ణానామాఢకమాఢకముదకస్య అహోరాత్రస్థితం మృదితపూతం స్వరసవత్ ప్రయోజ్యమ్ 12

వ్యా. చిట్టాముట్టి, పేరాముట్టి, చందనము, అగరు, చంద్ర, (నెమ్మిచెట్టు), వెలిచంద్ర, ఇరుగుడుచెట్టు, వేగిచెట్టు, అను నీచెట్లవేళ్లను, "అమృతాభయా...పునర్నవాః" (సూత్రస్థానము. ౪ అధ్యా) అనుగ్రంథముచేత షడ్విరేచనశతాశ్రితీయాధ్యాయమున జెప్పబడిన తిప్పతీగెమొదలు గలిజేరువరకునుంగల వయస్థాపనములగు పదిచెట్లవ్రేళ్లను ఒక్కొకదానిని వేరువేరుగ స్వరసకల్పవిధిప్రకారము స్వరసముజేసి వేరువేరుగ నుపయోగింపనగును. వీనిసేవించుక్రమము పథ్యము మున్నుగునవి నాగబలారసాయనక్రమము ననుసరించి యుపయోగింపందగును. కావున పైజెప్పిన నాగబలాకల్పమును గమనించునది. పైజెప్పినవాని స్వరసము లభింపనిచో నీక్రింద విధింపబడు ప్రకారాంతరముగ స్వరసమును గల్పించునది:—పైజెప్పిన చెట్లవేళ్లను నాగబలాకల్పప్రకారము గ్రహించి మెత్తగ చూర్ణము జేసి యాఢకపరిమితమగు చూర్ణమున నొకయాఢకపరిమిత మగుజలమును బోసి యొక యహోరాత్రకాలము నాననిచ్చి చేతితో చక్కగ పిసికి గుడ్డచే వడగట్టి యారసమును స్వరసమునువలెనే సేవించునది.

ఇచ్చట "పునర్నవాన్తాశ్చౌషధయో దశ" అనుచోట "అమృతాభయాధాత్రీముక్తాశ్వేతాజీవన్త్యతిరసామణ్డూకపర్ణీస్థిరా పునర్నవాః, ఇతి దశేమాని వయస్థాపనాని భవన్తి." (సూత్ర. ౪ అధ్యాయ. ౨౩ సూత్రము) అని షడ్విరేచనశతాశ్రితీయమున

జెప్పబడిన తిప్పతీగె, కరకకాయలు, ఉసిరికకాయలు, సన్నరాష్ట్రము, దుంపరాష్ట్రము, పాలకూర, సిల్లిపీచర, వల్లారియాకు, ముయ్యాకుపొన్న, గలిజేరు అనునీపదిటిని గ్రహింప వలెనని తెలియునది.

స్వరసకల్పనము:—"ఆహతాత్ తత్క్షణాకృష్టాత్ ద్రవ్యాత్ క్షుణ్ణాత్ సముద్భవేత్, వస్త్రనిష్పీడితో యశ్చ రసస్స్వరస ఉచ్యతే" వేరు ఆకు మున్నగు నోషధిద్రవ్యమును తీసి పచ్చిగ నుండునపుడే మెత్తగ దంచి గుడ్డలో నునిచి వడబెట్టి పిండినచో దాన స్రవించురసము స్వరసము. అట్టిస్వరసమును తీయ వలనుపడనినాడు "చూర్ణానామాఢకం...స్వరసవత్" అని పైనిచెప్పబడినప్రకారాంతరముగ స్వరసమును గల్పించునది.

25 భల్లాతకక్షీరరసాయనయోగము.

మూ. భల్లాతకాన్యనుపహతాని అనామయాని ఆపూర్ణరసప్రమాణ వీర్యాణి పక్వజామ్బవప్రకాశాని, శుచౌ శుక్రే వా మాసే సంగృహ్య, యవపల్లే మాషపల్లే వా నిధాపయేత్. తాని చతుర్మాసస్థితాని సహసి సహస్యే వా మాసే ప్రయోక్తుమారభేత శీతస్నిగ్ధమధురోపస్కృతశరీరః.

పూర్వం దశభల్లాతకాన్యాపోథ్య అష్టగుణేనాఽమ్భసా సాధు సాధయేత్, తేషాం రసమష్టభాగావశేషం పూతం సపయస్కం పిబేత్ సర్పిషాఽన్తర్ముఖ మభ్యజ్య, తాన్యేకైకభల్లాతకోత్కర్షాప కర్షేణ దశ భల్లాతకాన్యా త్రింశతః ప్రయోజ్యాని, నాతఃపరము త్కర్షః. ప్రయోగవిధానేన సహస్రపర ఏవ భల్లాతకప్రయోగః. జీర్ణే చ ససర్పిషా పయసా శాలిషష్టికాశనముపచారః ప్రయోగాన్తే చ ద్విస్తావత్ పయసైవోపయోగః తత్ప్రయోగాద్వర్ష శతమజరం వయస్తిష్ఠతీతి సమానం పూర్వేణ. 13

(ఇతి భల్లాతకక్షీరమ్.)

వ్యా. ఎండ గాలి వర్షము మున్నగువాని యధికమైన తాకుడుచే చెడక, జీడ పుప్పి మున్నగుపురుషసామాన్యములైన రోగములచే చెడక, పూర్ణములగు రసంబును పరిమాణంబును వీర్యంబును గల్గి, చక్కగ పండిన నేరేడుపండ్లవలె నల్లనికాంతి కల్గియుండు

నల్లజీడిగింజలను జ్యేష్ఠమాసమునందైనను ఆషాఢమాసమునందైనను గ్రహించి, యవలరాశి యందైనను, ఉద్దులరాశియందైనను నాల్గుమాసములకాల మునిచి పిమ్మట నాగింజలను వెలికిందీసి యుంచుకొనునది.

పిమ్మట మనుజుడు గుణవీర్యంబులచే శీతంబులును స్నిగ్ధంబులును మధురంబులును నగుపదార్థముల సేవించుటచే శరీరమును సంస్కరించుకొని పైజెప్పిన జీడిగింజల బ్రయో గింప బ్రయత్నము చేయవలెను. అందు తొలుత పదిజీడిగింజలను నలియ దంచి దాని కెనిమిదిభాగములు నీళ్లు బోసి యెనిమిదవవంతు మిగులునట్లు కాచి యారసమును వడగట్టి యందు ఆవుపాలు కలిపి ముందు నోటికి నెయ్యిపూసికొని పిమ్మట పాలతో గూడిన యాజీడిగింజలరసమును మార్గశీర్షమాసమునందైనను పుష్యమాసమునందైనను త్రాగ వలెను. ఇది మొదటిదినమున సేవించువిధి.

పిమ్మట రెండవదినముమొదలు ఒక్కొకదినమునకు ఒక్కొకజీడిగింజవంతున పది కన్న అధికముగ జేర్చికొని పైజెప్పినరీతిగ నెనిమిదిపాళ్లు నీళ్లు బోసి యెనిమిదవపాలు మిగుల కాచి వడగట్టి పాలు కలిపి త్రాగవలెను. ఇత్తెరంగున దినమున కొక్కొక గింజ వంతున హెచ్చించుచు ముప్పదిగింజలగునందాక పైజెప్పినరీతి సేవించునది. గింజలసంఖ్య ముప్పదియైన మరునటిదినమునుండి దినమున కొక్కొకగింజవంతున తగ్గించుచు ప్రతి దినంబు పైజెప్పినవిధముగ సేవించునది. పదిగింజలవరకు తగ్గించి మరల మునుపటివలె హెచ్చించునది. ఈతీరున తాను మొదటినుండియు నుపయోగించిన గింజలన్నియు జేర్చి గింజల మొత్తము సంఖ్య వేయియగునంతవరకును ప్రయోగింపవలెను. వేయిసంఖ్య పూర్తియగుసరికి మానవలెను.

ఇత్తెరంగున సేవించునపుడు ప్రతిదినంబును ఔషధము జీర్ణమై యాకలి కలిగి నప్పుడు రాజనములయన్నమునైనను అరువదిపాళ్ల సంబావులయన్నమునైనను నేతిని పాలను కలిపి భుజింపనగును. ఈయౌషధసేవన ప్రయోగము పూర్తియైనపిదప దినమున కు రెండుసారులు పాలను మాత్రము కలిపి భుజింపవలెను. ఈరసాయనము నుపయో గించుటవలన యౌవనము స్థిరముగ నిలిచి పైజెప్పబడిన గుణములన్నియు గల్గి నూరు వత్సరములకాలను సుఖముగ జీవించి యుండును. ఇయ్యది భల్లాతక్షీరరసాయన మన బడును.

ఇచ్చట పైజెప్పిన భల్లాతకక్షీరమును పైజెప్పినవిధిప్రకారము వేయిజీడిగింజలు పూర్తియగునంతలో నేయేప్రకృతికి నెంతకాలము సేవించుట యుక్తముగ నుండునో అంతవరకు నుపయోగించవలె ననియు వేయిసంఖ్యకు పైన సేవింపదగదనియు పరమావధి పరిమాణము నెరుంగునది.

26 భల్లాతకక్షౌద్రరసాయనము.

మూ. భల్లాతకానాం జర్జరీకృతానాం పిష్టస్వేదనం పూరయిత్వా భూమావాకణ్ఠం నిఖాతస్య స్నేహభావితస్య దృఢస్య ఉపరి కుమ్భస్య ఆరోప్య, ఉడుపేనాఽపిధాయ, కృష్ణమృత్తికావలిప్తం గోమయాగ్నిభిరుపస్వేదయేత్. తేషాం యస్స్వరసః కుమ్భం ప్రపద్యేత, తమష్టభాగమధుసంయుక్తం ద్విగుణఘృతమద్యాత్. తత్ప్రయోగాద్వర్షశతమజరం వయస్తిష్ఠతీతి సమానం పూర్వేణ.

(ఇతి భల్లాతకక్షౌద్రమ్.)

వ్యా. పైని చెప్పబడినగుణములు కల నల్లని జీడిగింజలను ముక్కలుముక్కలుగ జేసి యాముక్కలను ఇడ్డెనమున్నగు పిండివంటకమును పక్వముజేయు పాత్రవలె సన్నని రంధ్రములు కల్గియుండు నొకకుండలో నిండుగ బోసి, నూనె నెయ్యి మున్నగుస్నేహములచే మాగిన వేరొకకుండను భూమిలో గంటత్రవ్వి యందు కంఠమువరకును భూమిలో నిమిడియుండునట్లు పాతి, దానిపైని జీడిగింజలచే నింపియుండు పాత్రము నునిచి నల్లనిబంకమట్టిచే నారెండిటిసందును బంధించి, దానిపై నొకమూకుడు మూసి యేరుడు పిడకలచే మూటుబెట్టి యుడికించునది. అట్టియెడ క్రింద పాతియుండుపాత్రలోనికి జీడిగింజలనుండి తైలము జారును. అట్టిజీడిగింజలస్వరసమునకు నెనిమిదిభాగములు తేనెను, రెండింతలు నేతిని కలిపి ప్రతిదినమున నుదయముపూట జాఠరాగ్ని ననుసరించి యుపయోగించునది. ఈరసాయనమును బ్రయోగించినయెడ నూరుపత్సరములవరకును ముసలితనము లేక ముందు జెప్పబడినగుణము లన్నియు కల్గి సుఖముగ జీవించును. (ఇది భల్లాతకక్షౌద్రరసాయన మనబడును.)

27 భల్లాతకతైలప్రయోగము.

మూ. భల్లాతకతైలపాత్రం సపయస్కం మధుకేన కల్కేన అక్షమాత్రేణ శతపాకం కుర్యాత్. ఇతి సమానం పూర్వేణ. 15

(ఇతి భల్లాతకతైలమ్.)

వ్యా. (పైని "భల్లాతకానాం......యస్స్వరసః కుమ్భం ప్రపద్యేత" అను గ్రంథముచే జెప్పబడిన విధిప్రకారము సిద్ధమైన భల్లాతకస్వరసము. ఇదియే భల్లాతకతైలమనియు చెప్పబడును) అట్టి భల్లాతకతైలమును పాలును ఒకపాత్రప్రమాణము(ఆఢకము)

సిద్ధముచేసికొని అందు సమభాగము ఆవుపాలను బోసి అక్ష(కర్ష)ప్రమాణము అతిమ
కల్కమును జేర్చి స్నేహపాకవిధిప్రకారము పక్వము చేయునది. ఇత్తెరంగున పైజె
పాలను అతిమధురకల్కమును మాటిమాటికి జేర్చుచు నూరుపర్యాయములు ఆజీడిఏ
తైలమును పక్వము చేయనగు, ఈభల్లాతకతైలమును పైజెప్పినభల్లాతకస్వరసమున
నెనిమిదింతలు తేనెను నాల్గవపాలు నేతిని చేర్చి తగినపరిమాణముచే సేవింపనగ
తక్కినక్రమంబును ఫలంబును పైజెప్పినప్రకారమని యెరుంగునది. (ఇది భల్లాతక
ప్రయోగవిధానము).

—28-37. భల్లాతకయోగవిశేషములు.—

మూ. భల్లాతకసర్పిః, భల్లాతకక్షీరం; భల్లాతకక్షౌద్రం గుడభల్లాత
భల్లాతకయూషః, భల్లాతకతైలం,భల్లాతకపలలం, భల్లాతకస క్త
భల్లాతకలవణం, భల్లాతకతర్పణమితి భల్లాతకవిధాన ము
భవతి.

(ఇతి భల్లాతకవి.

వ్యా. మరియు భల్లాతకఘృతము, భల్లాతకక్షీరము, భల్లాతకక్షౌద్రము,
భల్లాతకము, భల్లాతకయూషము, భల్లాతకతైలము, భల్లాతకపలలము (జీడిగింజల
సంస్కరింపబడినమాంసము), భల్లాతకసక్తువు (భల్లాతకముల జేర్చి సంస్కరింపబడిన
పిండి), భల్లాతకలవణము, భల్లాతకతర్పణము నని పదివిధములగు భల్లాతకయోగవి
ముల నూహించి యథోక్తముగ నుపయోగించునది.

ఇచ్చట నెయ్యి, పాలు, తేనె, బెల్లము, గంజి, తైలము, మాంసము, సత్తు
లవణము, తర్పణము అను నీపదిటిని వేరువేరుగ జీడిగింజల జేర్చి సంస్కారము చేయ
నదియు లేక, చేర్చబడినదియు, పైజెప్పబడిన భల్లాతకఘృతము మున్నగు శబ్దమ
జెప్పబడును. ఈవిషయము జతూకర్ణతంత్రమున నిట్లు చెప్పబడినది:—"భల్లాతకసంయ
సంస్కృతాని చ ఘృతక్షీరక్షౌద్రగుడయూషతైలపలలసక్తులవణతర్పణాని."

—భల్లాతకసామాన్యగుణములు.—

భవన్తి చాత్ర:—

మూ. భల్లాతకాని తీక్ష్ణాని పాకీన్యగ్నిసమాని చ,
భవన్త్యమృతకల్పాని ప్రయుక్తాని యథావిధి.
ఏతే దశవిధాస్త్వేషాం ప్రయోగాః పరికీర్తితాః,
రోగప్రకృతిసాత్మ్యజ్ఞః తాన్ ప్రయోగాన్ ప్రకల్పయేత్.

కఫజో న స రోగోఽస్తి న విబన్ధోఽస్తి కశ్చన,
యం న భల్లాతకం హన్యాత్ శీఘ్రం మేధాగ్ని వర్ధనమ్. 19

వ్యా. భల్లాతకములు (జీడిగింజలు) మిక్కిలి తీక్ష్ణగుణంబులు కల్గినవియు, పాచనంబులును, అగ్నినిబోలె మంటను బొబ్బలను కల్గించునవియు నగును. అట్టిగుణములు కల్గియున్నను విధిననుసరించి వీని నుపయోగించినచో నివి యమృతతుల్యములై జరావ్యాధుల నివర్తిపరచి యమితాయువును వృద్ధిచేయును. వీని నుపయోగించు ప్రయోగములు పైజెప్పిన భల్లాతకఘృతాది భేదములచే పదివిధములుగ నుండును. అట్టి పదివిధములైన యోగములను రోగములను వాతాదిప్రకృతిభేదములను వారివారిసాత్మ్యమును (అలవాటును) చక్కగ గమనించి, తత్తదనుగుణముగ కల్పించి యుక్తియుక్తముగ నుపయోగింపం దగును. మరియు భల్లాతకయోగప్రయోగముచే నివర్తించని కఫరోగంబైనను మలబద్ధకమైనను ఒక్కటైన లేదు. (అన్నివిధములైన కఫరోగములను మలబద్ధకమును భల్లాతకయోగప్రయోగముచే తప్పక హరించునని భావము.) మరియు నీయోగసేవనముచే బుద్ధికౌశలంబును అగ్నిదీప్తియు వృద్ధినొందును.

రసాయనసేవనప్రాశస్త్యము.

మూ. ప్రాణకామాః పురా జీర్ణాః చ్యవనాద్యా మహర్షయః,
రసాయనైశ్శివైరేతైః బభూవురమితాయుషః. 20
(జ్ఞానం) బ్రాహ్మం తపో బ్రహ్మచర్యం అధ్యాత్మధ్యానమేవ చ,
దీర్ఘాయుషో యథాకామం సంభృత్య త్రిదివం గతాః. 21
తస్మాదాయుః ప్రకర్షార్థం ప్రాణకామైస్సుఖార్థిభిః,
రసాయనవిధిస్సేవ్యో విధివత్సుసమాహితైః. 22

వ్యా. చిరంతనకాలమునందు చ్యవనుడు మున్నగు మహర్షులు ముదిమిచే శిథిలములైన శరీరము కలవారై ఆట్టిముదిమిని నివర్తిపరచి బలమును ఆయుర్వృద్ధిని చేసికొనదలచి పైజెప్పబడిన మంగళకరములగు రసాయనముల సేవించి దానంజేసి యపరిమితాయుష్యము నొంది బ్రహ్మోపాసనరూపమైన తపస్సును బ్రహ్మచర్యమును ఆధ్యాత్మికపరమార్థవస్తుధ్యానమును చేయుచు, చిరకాలము ఆయుష్యముకలవారై తమకు వలసినంతకాలము పరమార్థసాక్షాత్కారసాధనమగు జ్ఞానమును పూర్తిగ సంపాదించి చిట్టచివరకు బ్రహ్మసాయుజ్యపదవి నొందగల్గిరి. కావున లోకమున ప్రాణకాములును సుఖాభిలాషులును చిరకాలమువరకాయుర్వృద్ధిని అభిలషించువారును పైజెప్పిన రసాయనవిధిని విధ్యుక్తప్రకారము మిక్కిలి జాగరూకులై సేవింపనగును.

—౦ ద్వితీయపాదవిషయసంగ్రహము. ౦—

తత్ర శ్లోకః.—

మూ. రసాయనానాం సంయోగాః సిద్ధా భూతహితైషిణా,
నిర్దిష్టాః ప్రాణకామీయే సప్తత్రింశన్మహర్షిణా. 23

వ్యా. ఇత్తెరంగున ప్రాణకామీయ మను నీరసాయనద్వితీయపాదమున ముప్పదియేడు సిద్ధరసాయనయోగములు ప్రాణులహితమును గోరు అగ్నివేశమహర్షి యను నీతంత్రకారులచే నిర్దేశింపబడినవి.

ఇచ్చట 'బలాతిబలాచందన' అనుసూత్రమున చెప్పబడిన యోగములు పదునెనిమిదియు, భల్లాతక ఘృతాదియోగములు పదియు, తక్కిన ఆమలకరసాదియోగములు తొమ్మిదియు జేరి ముప్పదియేడురసాయనయోగము లగునని యెరుంగునది.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ప్రాణకామీయో నామ రసాయనపాదో ద్వితీయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకమహర్షిప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమున ప్రథమాధ్యాయమున ప్రాణకామీయమనునది ద్వితీయరసాయనపాదము సంపూర్ణము.

ప్రథమాధ్యాయము—మూడవపాదము.

అవతరణిక:—ద్వితీయపాదమునందువలెనే యామలకముల ప్రధానముగ జేసి యుపక్రమింపబడుటంజేసి అట్టి కరప్రచితీయమను తృతీయరసాయనపాదము క్రింద వివరింపబడును.

మూ. అథాతః కరప్రచితీయం రసాయనపాదం వ్యాఖ్యాస్యామః 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ప్రాణకామీయ మనురసాయనపాదమును జెప్పినపిదప కరప్రచితీయమను (కరప్రచితశబ్దము నధికరించి చెప్పబడు) రసాయనపాదము భగవంతుడగునాత్రేయుడుపదేశించిన దానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరింపబడునని యర్థము.

—౦ 1. ఆమలకాయసరసాయనము. ౦—

మూ. కరప్రచితానాం యథోక్తగుణానాం ఆమలకానాం ఉద్ధృతాస్థ్నాం
శుష్కచూర్ణితానాం పునః, మాఘే ఫాల్గునే వా మాసే త్రిస్సప్త

కృత్వాః స్వరసపరిపీతానాం, పునశ్శుష్కచూర్ణితానాం ఆఢకమేకం గ్రాహయేత్. 3

అథ జీవనీయానాం, బృంహణీయానాం, స్తన్యజననానాం, శుక్రజననానాం, వయస్థాపనానాం, షడ్విరేచనశతాశ్రితీయోక్తానాం (షడ్విరేచనశతీయోక్తానాం) ఔషధగణానాం, చన్దనాగురుధవతినిశఖదిరశింశపాఽసనసారాణాం చ, అణుశః (ఖణ్డశః,) కృత్తానాం అభయావిభీతకపిప్పలీవచాచవ్యచిత్రకవిడఙ్గానాం చ సమస్తానామాఢకమేకం దశగుణేనాఽమ్భసా సాధయేత్. 4

తస్మిన్నాఢకావశేషే రసే సుపూతే తాన్యామలకచూర్ణాని దత్వా గోమయాగ్నిభిః వంశవిదళశరతేజనాగ్నిభిర్వా సాధయేద్యావదపనయాద్రసస్య. 5

తమనుపదగ్ధముపహృత్య ఆయసీషు పాత్రేషు ఆస్తీర్య శోషయేత్ సుశుష్కం తత్ కృష్ణాజినస్యోపరి దృషది శ్లక్ష్ణపిష్టమయస్థాల్యాం నిధాపయేత్సమ్యక్, తచ్చూర్ణమయశ్చూర్ణాష్టభాగసంయుక్తం మధుసర్పిర్భ్యాం అగ్నిబలమభిసమీక్ష్య ప్రయోజయేదితి. 6

వ్యా. ప్రాణకామీయ రసాయనపాదమున 'ఆమలకానాం సుభూమిజానాం' అని యుపక్రమించి చెప్పబడిన లక్షణములు కల్గియుండు నుసిరికపండ్లను మాఖఫాల్గున మాసములయందు చెట్టునుండి (తమంతట రాలనీయక) చేతులతో కోసి గ్రహించి (రోటదంచి) వాని లోపలిగింజలను వేరుగ తీసివేసి యెండించి మెత్తగ చూర్ణముచేసి యాచూర్ణమును ఒక ఆఢకపరిమితమును ఇతరములగు నుసిరికకాయలస్వరసమున (భావనావిధిప్రకారము) భావనజేయవలెను. ఇత్తెరంగున నిరువదియొకమార్లు భావనజేసి యారసమంతయు చూర్ణమున నిమిడినపిదప మరల చెమ్మలేకుండునట్లు చక్కగనెండించి మెత్తగ చూర్ణముచేసి ఆఢకపరిమితమును గ్రహించి యుంచుకొనునది.

పిమ్మట సూత్రస్థానమునందలి షడ్విరేచనశతాశ్రితీయమను నాల్గవయధ్యాయమున జెప్పబడిన జీవనీయములు, బృంహణీయములు, స్తన్యజననములు, శుక్రజననములు, వయస్థాపనములు అను నీకషాయవర్గములైదిటియందును జెప్పబడిన యౌషధములను; మంచిగంధము, అగరు, వెలిచంద్ర, నెమ్మిచెట్టు, చండ్ర, ఇరుగుడు చెట్టు, వేగిచెట్టు,

అనుసీచెట్లయొక్క చేవచెక్కలను; కరకకాయలు, తానికాయలు, పిప్పళ్లు, వస, చవ్యము, చిత్రమూలము, వాయువిడంగములు, అనునీద్రవ్యములను; వీనినన్నింటిని ముక్కలు ముక్కలుగ ఖండించి ఇవియన్నియు చేరి (సమభాగములుగ జేరిన సముదాయము) యొక ఆఢకపరిమితముగ నుండునట్లు గ్రహించి, అందు పదింతలు (పదియాఢకములు) నీళ్లు బోసి ఒక ఆఢకపరిమితముగ మిగులునట్లు కషాయము కాచవలెను.

పిదప నాకషాయమును వడియకట్టి యందు పైజెప్పినరీతిగ భావనజేసి యుంచబడిన ఒక ఆఢకపరిమితమగు నుసిరికకాయలచూర్ణమును బోసి కలిపి యొకపాత్రలో నునిచి ఆవుపేడపిడకల నిప్పునందైనను, వెదురుబద్దల నిప్పునందైనను, రెల్లుకాడలనిప్పునందైనను, కామంచిపూరినిప్పునందైనను, ఔషధమునందలికషాయమంతయు నిగురునందాక పక్వముచేయవలెను.

ఇత్తెరంగున నాకషాయమంతయు చుండి ఔషధము మాదకయయుండుపక్వసమయమును గమనించి యగ్నినుండి వెలికిందీసి యినుపమూకుళ్లయందు బోసి నెరచి చెమ్మ లేకుండునట్లు ఎండించవలెను. చక్కగ నెండినపిదప నొకకృష్ణాజినమును క్రింద పరిచి దానిపై నొక నూరుడురాతినిబెట్టి అందుపై యౌషధము నునిచి మెత్తగ నూరవలెను. అట్లు నూరబడిన యాచూర్ణమును ఇనుపపాత్రలో నునిచి మూసి పదిలముగ నుంచవలెను.

పిమ్మట శుభముహూర్తమునం దాచూర్ణమునకు ఎనిమిదవవంతు లోహభస్మమును కలిపి జీర్ణశక్తికి దగిన పరిమాణముగ గ్రహించి అందు తేనెను నేతిని కలిపి పుచ్చుకొనవలెను.

ఇచ్చట 'కరప్రచితానాం' అని చెప్పుటచేత తమంతట వ్రాలిన యుసిరికకాయలు ఈయౌషధయోగమునకు దగదనియు, "మాఘే ఫాల్గునే వా" అనుటచేత మాఖఫాల్గునమాసములయందు కాలస్వభావమునంజేసి యామలకములు వీర్యవత్తరములుగ నుండును కావున నట్టికాలముననే గ్రహింపనగుననియు నెరుంగునది. మరియు "స్వరసపరిపీతానాం" అన్నచోట వస్తువిశేషనిర్దేశము లేకున్నను ఆమలకయోగము ప్రకృతమగుటవలన నామలకస్వరసమునే గ్రహింపదగును. "జీవనీయానాం... ఔషధగణానాం" అనుచోట సూత్రస్థానమున నాలవయధ్యాయమున, 'జీవకర్షభకౌ' (సూ. ౨౮) అను సూత్రముచే జెప్పబడిన జీవనీయగణద్రవ్యములు పదియును, "క్షీరిణీ రాజక్షవక" (సూ. ౨౯) అనుసూత్రమున జెప్పబడిన బృంహణీయగణద్రవ్యములు పదియును, "వీరణశాలిషష్టికేక్షు" (సూ. ౮౦) అనుసూత్రమున జెప్పబడిన బృంహణీయగణద్రవ్య

ములు పదియును, "జీవకర్ష భకకాకోలీ" (సూ. ౪.౧) అనుసూత్రమున జెప్పబడిన బృంహణీయగణద్రవ్యములు పదియును, "అమృతాభయాధాత్రీ" (సూ. ౭౩) అను సూత్రమున జెప్పబడిన వయస్థాపనగణద్రవ్యములు పదియును గ్రహింపనగును. భావనయన రాత్రియంతయు స్వరసమున చూర్ణము మునిగి తడియునట్లు నానబెట్టి పగలు ఎండ నెండింపనగును. ఈవిషయమున పరిభాషయిట్లున్నది.—"ద్రవేణ యావతా సమ్యక్ చూర్ణం సర్వం ప్లుతం భవేత్, భావనాయాః ప్రమాణన్తు చూర్ణే ప్రోక్తం భిషగ్వరైః, దివాదివాతపే శుష్కం రాత్రౌ రాత్రౌ నివాసయేత్."

మరియు గోమయాగ్ని మున్నగు నుపకరణవిశేషముల నిర్దేశించుటచే అట్టివస్తు విశేష సంయోగముచే ప్రభావమునంజేసి గుణోత్తేజనము కల్గునని తెలిసెడి. ఈవిషయమున నార్షమునకు ప్రమాణము అట్టిప్రభావము కేవలము ఋషివర్షైకవేద్యమని "ఋషయస్త్వేవ జానంతి యోగసంయోగజం ఫలమ్" అనువచనాంతరము తెలుపుచున్నది.

మరియు కషాయమునకు జెప్పిన జీవనీయగణాదిద్రవ్యములకు వేరువేర భాగములు చెప్పకుండుటచే "భాగేఽప్యనుక్తే సమమేవ దేయం" అనుసామాన్యపరిభాషచే నాద్రవ్యములు సమభాగములుగ నుండవలెననియు, 'సమస్తానామాఢకమేకం' అని చెప్పుటచేత అట్లు సమభాగములుగ జేరిన కషాయద్రవ్యము లన్నియును కలిసి యొక యాఢక (అరువదినాల్గుపలములు) పరిమితమై యుండవలెననియు నెరుంగునది. కృష్ణాజినముపై రాతినుంచి దానిలో నౌషధము నూరవలెనుట వేదసిద్ధమైన ప్రాచీనశ్రౌత సంప్రదాయానుసారమని తెలియనగును.

ఆమలకాయసరసాయనప్రభావగుణములు.

భవన్తి చాత్ర:—

మూ. ఏతద్రసాయనం పూర్వం వసిష్ఠః కశ్యపోఽఙ్గిరాః,
జమదగ్నిర్భరద్వాజః భృగురన్యే చ తద్విధాః. 7
ప్రయుజ్య ప్రయతా ముక్తాః శ్రమవ్యాధిజరాభయాత్,
యావదైచ్ఛంస్తపస్తేపుః తత్ప్రభావాన్మహాబలాః. 8
ఇదం రసాయనం చక్రే బ్రహ్మా వార్షసహస్రికం,
జరావ్యాధిప్రశమనం బుద్ధీన్ద్రియబలప్రదమ్. 9
(ఇత్యామలకాయసం బ్రాహ్మరసాయనమ్.)

వ్యా. పైజెప్పబడినరసాయనమును పూర్వకాలమున వసిష్ఠుడు, కశ్యపుడు, అంగిరసుడు, జమదగ్ని; భరద్వాజులు, భృగువును, వీరికి సమానులగు ఇతరదేవర్షి బ్రహ్మర్షు

లును విధ్యుక్తప్రకారము నియమవంతులై సేవించి శ్రమము వ్యాధులు ముసలితనము అనువానిచే భయమించుకేనియు లేక, వారి కిచ్చవచ్చినంత కాలము తపస్సుచేసి దీని ప్రభావమునం జేసి బలాధికులై కడపట పరమపురుషార్థమగు ముక్తిని బడసిరి.

మరియు వర్షసహస్రములవరకును జరావ్యాధుల రానీయక శమింపజేయునదియు, బుద్ధికిని ఇంద్రియములకును బలమును గల్గించునదియు నగు నీరసాయనమును సృష్టికర్త యగు బ్రహ్మ తొలుత జేసెను. (కావున నీరసాయనము బ్రాహ్మ మనియు చెప్పబడును).

రసాయనసేవనమున సామాన్యనియమములు.

మూ. తపసా బ్రహ్మచర్యేణ ధ్యానేన ప్రశమేన చ,
రసాయనవిధానేన కాలయుక్తేన చాయుషా. 10
స్థితా మహర్షయః పూర్వం, న హి కిఞ్చిద్రసాయనం,
గ్రామ్యాణామన్యకార్యాణాం సిధ్యత్యప్రయతాత్మనామ్. 11

వ్యా. పురాతనకాలమున రసాయనవిధానమును సహాయముగ జేసికొని అనియత కాలమగు నాయుష్యమునొంది, తపస్సును బ్రహ్మచర్యమును పరంబ్రహ్మధ్యానమును ఇంద్రియప్రశమమును బొందియుండిరి. అటుగాక కేవలము నీచములగు నైహికకార్యముల జేయుచు నింద్రియనిగ్రహము లేనిమానవులకు రసాయనము కొంచెమైనను పనిసేయ నేరదు. (తపస్సు బ్రహ్మచర్యము ధ్యానము మున్నగుపనులను ఇంద్రియనిగ్రహపూర్వకముగ జేయువారికి మాత్రమె యీరసాయనవిధానము ఫలవంతమగును కాని కేవలము ఐహికమగునీచఫలము నపేక్షించి యింద్రియపరవశుడై ఐహికకృత్యముల మాత్రము చేయువానికి రసాయనము ఫలవంతము కానోపదని భావము.)

2. కేవలామలకరసాయనము.

మూ. సంవత్సరం పయోవృత్తిః గవాం మధ్యే వసేత్సదా,
సావిత్రీం మనసా ధ్యాయన్ బ్రహ్మచారీ యతేన్ద్రియః. 12
సంవత్సరాన్తే పౌషీం వా మాఘీం వా ఫాల్గునీం తిథిం,
త్ర్యహోపవాసీ శుక్లస్య (శుక్లస్య) ప్రవిశ్యామలకీవనమ్. 13
బృహత్ఫలాఢ్యమారుహ్య ద్రుమం శాఖాగతం ఫలం,
గృహీత్వా పాణినా తిష్ఠేత్ జపన్ బ్రహ్మామృతాగమాత్. 14
తదా హ్యవశ్యమమృతం వసత్యామలకే క్షణం,
శర్కరామధుకల్పాని స్నేహవన్తి మృదూని చ. 15

భవ న్త్యమృతసంయోగాత్ తాని యావ న్తి భక్షయేత్,
జీవేద్వర్షసహస్రాణి తావన్త్యాగతయావనః. 16
సౌహిత్య మేషాం గత్వా తు భవత్యమరసన్నిభః,
స్వయం చాస్యోపతిష్ఠ న్తే శ్రీర్వేదాః వాక్చ రూపిణీ. 17

(ఇతి కేవలామలకరసాయనమ్.)

వ్యా. రసాయనమును సేవింప దలచినమానవుడు ఒకసంవత్సరకాలము ఆహారము నకు ఆవుపాలను మాత్రము త్రాగుచు బ్రహ్మచర్యము నవలంబించి చక్షురాదీంద్రియ ముల నిగ్రహించి స్వవశమున నుంచుకొని గాయత్రీమంత్రమును మనస్సునందే ధ్యానము చేయుచు వత్సరకాలము పూర్తియగునంతవరకును ఆవులగుంపునడుమనుండవలెను. సంవత్సర కాలము పూర్తియైనపిదప పుష్య-మాఘ-ఫాల్గునమాసములలో వచ్చుపూర్ణిమతిథులలో నొకపూర్ణిమకు ముందు మూడుదినము లుపవాసముచేసి పరిశుద్ధుడై యుసిరికచెట్లవన ములో ప్రవేశించి గొప్పపండ్లతో నిండియుండు నొకయుసిరికచెట్టుపై నెక్కి- యాచెట్టుకొమ్మనుండు పండ్లను చేతబట్టుకొని బ్రహ్మామృతము ఆపండ్లయందు వచ్చువరకును పరంబ్రహ్మరూపమైన ప్రణవమును (ఓంకారమును) జపముసేయుచు నుండవలెను. అట్టి సమయమున నాయుసిరికపండునందు అమృతము ఒకక్షణకాలము అవశ్యముగ నావహించి యుండును. అప్పు డట్టియమృతసంబంధమునంజేసి యాయుసిరికపండ్లు చక్కెరతోను తేనెతోను సమములై స్నిగ్ధంబులును మృదుమధురంబులు నై యుండును.

ఇత్తెరంగున నాపండ్ల నభిమంత్రించి తినవలెను. ఇత్తెరంగున నెన్ని యుసిరిక పండ్లను తినునో అన్ని వేల సంవత్సరములు జరావ్యాధులబాధలేక నిత్యయౌవనవంతుడై జీవించియుండును. మరియు నిత్తెరంగున కడుపునిండుగ (తాను మామూలుగ నాహారము చేయుపరిమితముగ) తినినచో దేవతలతోసమానమైన రూపొందులు కల్గి జరామరణ రహితుడై సుఖముగ నుండును. లక్ష్మియు వేదంబులును వాక్కు- కధిష్ఠాన దేవతయగు సరస్వతియు స్వస్వరూపముతో వానిచెంత జేరి యుండును.

ఇచ్చట పైజెప్పిన నియమవ్రతాచరణప్రభావమునంజేసి యుసిరికపండ్లయం దమృతసాన్నిధ్యము కల్గునని యెరుంగునది. "సంవత్సరాన్తే పౌషీం వా" అనుచోట తాను వ్రతమును బూనుదినము మొదలు పుష్యమాఘఫాల్గునమాసములయందలి పూర్ణి మలలో నొకతిథికి సంవత్సరకాలము పూర్తికావలెను. పూర్తియైననాటిదినమే పైజెప్పిన రీతిగ నుసిరికపండ్ల గ్రహించి సేవింపనగునని తెలియునది. (ఇయ్యది వస్త్వంతర సంయోగము లేక యుసిరికపండ్లచేతనే చేయదగిన రసాయనవిధి.)

3. లోహాదిరసాయనయోగము.

మూ. త్రిఫలాయా రసే మూత్రే గవాం క్షారే చ లావణే,
క్రమేణ చేఙ్గుదీక్షారే కింశుకక్షార ఏవ చ. 18
తీక్ష్ణాయసస్య పత్రాణి వహ్నివర్ణాని సాధయేత్ (వాపయేత్),
చతురఙ్గుళదీర్ఘాణి తిలోత్సేధతనూని చ (సమాని చ). 19
జ్ఞాత్వా తాన్యఞ్జనాభాని సూక్ష్మచూర్ణాని కారయేత్,
తాని చూర్ణాని మధునా రసేనామలకస్య చ. 20
యుక్తాని లేహవత్కుమ్భే స్థితాని ఘృతభావితే,
సంవత్సరం విధేయాని యవపల్లే తథైవ చ. 21
దద్యాదాలోడనం మాసే సర్వత్రాలోడయన్ బుధః,
సంవత్సరాత్యయే తస్య ప్రయోగో మధుసర్పిషా. 22
ప్రాతఃప్రాతః బలాపేక్షీ సాత్మ్యం జీర్ణే చ భోజనం,
ఏష ఏవ చ లోహానాం ప్రయోగస్సంప్రకీర్తితః. 23
అనేనైవ విధానేన హేమ్నశ్చ రజతస్య చ,
ఆయుః ప్రకర్షకృత్సిద్ధః ప్రయోగస్సర్వరోగనుత్. 24

వ్యా. ఉక్కులోహమును నాలుగంగుళములనిడివియు నువ్వుగింజంత ఘనంబు నుండునట్లు రేకులుకొట్టించి వానిని నిప్పులలో నెఱ్ఱగకాల్చి త్రిఫలాకషాయమున ముంచవలెను. మరల నారేకుల నెఱ్ఱగ కాల్చి గోమూత్రమున ముంచవలెను. ఇత్తెరంగున జ్యోతిష్మతి (మాల్కంగిని) క్షారోదకమునందును, గారచెట్టుఆకులక్షారజలమునందును, మోదుగాకులక్షారజలమునందును వరుసగ నిప్పున కాల్చుచు ముంచవలెను. (ఒకక్షారమున ముంచి మరల నెఱ్ఱనగుదాక కాల్చి వేరొకక్షారమున ముంచుచు క్రమముగ పైజెప్పినక్షారములలో ముంచవలెనని భావము.) ఇత్తెరంగున ద్రవములలో ముంచునప్పుడు ఇనుపరేకులు కాటుకవలె నల్లబడినప్పుడు ఆరేకుల నన్నిటిని మెత్తగ చూర్ణముచేసి నేతితో మాగిన యొకకుండలో నునిచి అందు తేనెను ఉశిరికకాయలరసమును కలిపి లేహమువలె నుండునట్లు చక్కగ కలియబెట్టి పదిలముగ మూసి యవధాన్యపురాశిలో నొకసంవత్సరకాలము భద్రముగ నుంచవలెను. మరియు నాయౌషధమును మాసమున కొకతూరి వెలికిం దీసి యౌషధమును చక్కగ కలియం ద్రిప్పి మరల మునుపటివలెనే ధాన్యరాశిలో నుంచుచుండవలెను. ఇత్తెరంగున చేయుచు సంవత్సరకాలము పూర్తియైన

పిదప నాలేహమును బైటదీసి యందు తేనెను నేతిని కల్పి జీర్ణశక్తికి దగినపరిమాణముచే ప్రతిదినంబు నుదయకాలమున సేవింపదగును. ఔషధము జీర్ణమైనపిమ్మట తనకలవాటు ననుసరించి యాహారము జేయనగును. తక్కినలోహముల నన్నిటిని పైజెప్పిన విధిప్రకారము రసాయనయోగముజేసి యుపయోగింపనగును. మరియు వెండిని బంగరును కూడ పైజెప్పినవిధి ననుసరించి రసాయనముజేసి యుపయోగింపనగును. దీనివలన సర్వరోగములును నశించి ఆయుష్య మధికమగును.

ఇచ్చట మాల్కంగిని మున్నగువాని క్షారోదకపరికల్పనము నీక్రింద జెప్పెడు విధముగ గల్పించుకొనవలెను. క్షారముగ జేయవలసిన ఆకులు మున్నగువానిని నిప్పులో బూడిదెవలె కాల్చి యాబూడిదెను నాల్గింతలనీళ్లలో కలిపి చక్కగ కాచి తేరబెట్టి యానీటిని యుపయోగింపవలెను.

మరియు "ఏష ఏవ చ లోహానాం ప్రయోగః సంప్రకీర్తితః" అని చెప్పుట చేతనే స్వర్ణ - రజతములకును ప్రయోగ మేర్పడుచున్నను ప్రత్యేకముగ చెప్పుటచేత నీరెండుప్రయోగములును ప్రధానములనియు ఫలాధికములనియు తెలియదగియున్నది.

లోహరసాయనప్రయోగగుణములు.

మూ. నాభిఘాతైర్న చాతఙ్కైః జరయా న చ మృత్యునా,
స ధృష్యస్స్యాద్గజప్రాణః సదా చాతిబలేన్ద్రియః. 25
ధీమాన్ యశస్వీ వాక్సిద్ధః (వాగ్మీ చ) శ్రుతధారీ మహాధనః (బలః,)
భవేత్సమాం ప్రయుంజానో నరో లౌహరసాయనమ్. 26
(ఇతి లౌహికరసాయనమ్.)

వ్యా. పైజెప్పిన లోహరసాయనము నొకసంవత్సరకాల ముపయోగించినచో అభిఘాతమునకును వ్యాధులకును ముసలితనమునకును మరణమునకును లోబడక ఏనుగుతో సమానమైన బలముకల్గి ఎల్లప్పుడును ఇంద్రియబలము కలవాడై ప్రశస్తమైన బుద్ధియు యశస్సును వాక్పటుత్వంబును కల్గి జ్ఞాపకశక్తిబలముచే ధారణశక్తి కల్గి మిక్కిలి ధనవంతు డగును.

ఇచ్చట రసాయనప్రయోగప్రభావమునం జేసియే ధనవంతుడు నగునని యెరుంగునది.

4. ఐంద్రరసాయనయోగము.

మూ. ఐన్ద్రీ మత్స్యాక్షకో బ్రాహ్మీ వచా బ్రహ్మసువర్చలా,
పిప్పల్యో లవణం హేమ శఙ్ఖపుష్పీ విషం ఘృతమ్. 27

ఏషాం త్రియవకాః భాగాః హేమసర్పిర్విషైర్వినా,
ద్వౌ యవౌ తత్ర హేమ్నస్తు తిలం దద్యాద్విషస్య చ. 28
సర్పిషశ్చ పలం దద్యాత్తదైకధ్యం ప్రయోజయేత్,
ఘృతప్రభూతం సక్షౌద్రం జీర్ణే చాన్నం ప్రశస్యతే. 29
జరావ్యాధిప్రశమనం స్మృతిమేధాకరం పరం,
ఆయుష్యం పౌష్టికం ధన్యం స్వరవర్ణప్రసాదనమ్. 30
పరమోజస్కరం చైతత్సిద్ధమేతద్రసాయనం,
నైనం ప్రసహతే కృత్యా నాఽలక్ష్మీః న విషం న రుక్. 31

వ్యా. చేదుపుచ్చకాయ, పొన్నగంటియాకు, సరస్వతి (వల్లారి) యాకు, వస, బ్రహ్మసువర్చల (ప్రొద్దుతిరుగుడాకు), పిప్పళ్లు, సైంధవలవణము, బంగరు, శంఖపుష్పి (దింటెన), వసనాభి, నెయ్యి ఈద్రవ్యములలో బంగరు వసనాభి నెయ్యి దక్క తక్కిన ద్రవ్యములను దినుసుకొకటికి మూడుయవలప్రమాణంబును, బంగరు రెండుయవలప్రమాణంబును, వసనాభి ఒకనూగింజప్రమాణంబును, నెయ్యి యొకపలంబును జేర్చి, వీని నన్నింటిని నేతిలో నొకటిగ కలిపి (ప్రతిదినంబు నుదయకాలమున) సేవింపనగును. అయ్యది జీర్ణమైన పిదప అన్నమునందు అధికముగ నేతిని తేనెను కలిపి భుజించుట చాల ప్రశస్తము. ఈరసాయనము జరావ్యాధుల శమింపజేయును. జ్ఞాపకశక్తిని బుద్ధిని యధికముగ వృద్ధినందించును. ఆయువు నధికముగ జేయును. శరీరపుష్టిని కల్గించి ధనమును సమృద్ధిగ కల్గించును. కంఠస్వరమును శరీరవర్ణమును నిర్మలముగ జేయును. ఈసిద్ధరసాయనమును సేవించువానిని ఆభిచారకప్రయోగంబులును, అలక్ష్మియు, స్థావరజంగమరూపమగు విషంబును బాధింప నేరవు.

ఐంద్రరసాయనసేవచే నివర్తించువ్యాధులు.

మూ. శ్విత్రం సకుష్ఠం జఠరాణి గుల్మాః
ప్లీహా పురాణో విషమజ్వరశ్చ,
మేధాస్మృతిజ్ఞానహరాశ్చ రోగాః
శామ్యన్త్యనేనాతిబలాశ్చ వాతాః. 32

(ఇతి ఐన్ద్రిరసాయనమ్.)

వ్యా. మరియు నీయైంద్రరసాయనమును సేవించుటచే జరావ్యాధ్యాదులు జేరక యాయుష్యము వృద్ధినందుటయ కాక శ్విత్రము (తెల్లని కుష్ఠము), క్షుద్రమహాకుష్ఠములు, మహోదరములు, గుల్మములు, ప్లీహాభివృద్ధి, చిరకాలమునుండి అనుసరించియుండు

విషమజ్వరములు, బుద్ధిని జ్ఞాపకశక్తిని జ్ఞానమును హరించు మానసికరోగములు, ప్రబలములగు వాతవ్యాధులు ఇవి యన్నియు శమించును. ఇయ్యది యైంద్రరసాయన మనబడును.

5—8. మేధాకరములగురసాయనములు నాల్గును.

మూ. మణ్డూకపర్ణ్యాః స్వరసః ప్రయోజ్యః
క్షీరేణ యష్టీమధుకస్య చూర్ణం,
రసో గుడూచ్యాస్తు సమూలపుష్ప్యాః
కల్కః ప్రయోజ్యః ఖలు శఙ్ఖపుష్ప్యాః. 33
ఆయుఃప్రదాన్యామయనాశనాని
బలాగ్నివర్ణస్వరవర్ధనాని,
మేధ్యాని చైతాని రసాయనాని
మేధ్యా విశేషేణ చ శఙ్ఖపుష్పీ. 34
(ఇతి మేధ్యరసాయనచతుష్టయమ్.)

వ్యా. వల్లారియాకు స్వరసమునైనను, అతిమధురముయొక్క చూర్ణమునైనను, తిప్పతీగెరసమునైనను, శంఖపుష్పి (కడిలచెట్టును) వేళ్లుపువ్వులు మున్నగుసమష్టితో గూడినదానికల్కము నైనను, ఆవుపాలతో కలిపి సేవించవలెను.

ఈరసాయనయోగములు నాల్గును ఆయువును వృద్ధినందించును. రోగముల నన్నిటిని శమింపజేయును. బలమును జఠరాగ్నిని శరీరవర్ణమును కంఠస్వరమును వృద్ధినందించును. బుద్ధికి మిక్కిలి హితకరములు. అందును శంఖపుష్పియోగము మిక్కిలి మేధాశక్తిని కల్గించును.

9. పిప్పలీరసాయనయోగము.

మూ. పఞ్చాష్టౌ సప్తదశ వా పిప్పలీర్మధుసర్పిషా,
రసాయనగుణాన్వేషీ సమామేకాం ప్రయోజయేత్. 35
తిస్రస్తిస్రస్తు పూర్వాహ్ణే భుక్త్వాగ్రే భోజనస్య చ,
పిప్పల్యః కింశుకక్షారభావితాః ఘృతభర్జితాః. 36
ప్రయోజ్యాః మధుసమ్మిశ్రాః రసాయనగుణైషిణా,
జేతుం కాసం క్షయం శోషం శ్వాసం హిక్కాం గలామయాన్.

అర్శాంసి గ్రహణీదోషం పాణ్డుతాం విషమజ్వరం,
వైస్వర్యం పీనసం శోఫం గుల్మం వాతబలాసకమ్.
(ఇతి పిప్పలీరసాయనమ్.

వ్యా. పిప్పళ్లను మోదుగక్షారముచే సిద్ధమైన క్షారోదకమున విధిప్రకార భావనజేసి, పిదప నేతిలో వేయించి, రసాయనమునకు జెప్పిన జరావ్యాధినివృత్తిని ఆ తాయువు మున్నగుగుణముల గోరుమనుజుడు ప్రతిదినంబును దినమున కైదువంత నైనను, ఎనిమిదేసియైనను, ఏడేసియైనను, పదేసియైనను తేనెను నేతిని కలిపి సేవిం నగును. మరియు పైజెప్పినరీతి సంస్కరింపబడిన పిప్పళ్లను పూర్వాహ్ణమున (ఉదయ కాలమున) మూడును, భోజనమునకు ముందు మూడును, భుజించినపిదప మూడు తేనెలో కలిపి సేవింపనగును.

ఇత్తెరంగున పిప్పళ్లను ప్రతిదినంబును ఒకసంవత్సరకాలము సేవించినచో కా బును, క్షయంబును, శ్వాసంబును, ఎక్కిళ్లను, కంఠమునకు సంబంధించినరోగంబుల ఆర్శోరోగంబును, గ్రహణిరోగంబును, పాండురోగంబును, విషమజ్వరంబును, కం స్వరభేదంబును, పీనసంబును, శోఫంబు (నంజు)ను, గుల్మంబును, వాతబలాసకంబు నివర్తించును. (ఇవి నివర్తించుటయే గాక రసాయనమునకు జెప్పినగుణములును కల్గు భావము).

ఇచ్చట "త్రీణి ద్రవ్యాణి నాత్యుపయుఞ్జీత-పిప్పలీ, క్షారో, లవణం" (విమా అ. ౧) అని పిప్పళ్లి నధికముగ నుపయోగించుట నిషిద్ధమైనను దాని కపవాదము నిచ్చట మరల విధించుటచే రసాయనప్రయోగమున పిప్పళ్లి నభ్యాసయోగముగ ను యోగించుట విరుద్ధము కాదని యెరుంగునది.

పిప్పలీవర్ధమానరసాయనము.

మూ. క్రమవృద్ధ్యా దశాహాని దశపైప్పలికం దినం,
వర్ధయేత్పయసా సార్ధం తథైవాఽపనయేత్పునః. 3
జీర్ణే జీర్ణే చ భుఞ్జీత షష్టికం క్షీరసర్పిషా,
పిప్పలీనాం సహస్రస్య ప్రయోగోఽయం రసాయనమ్. 4
పిష్టాస్తాః బలిభిస్సేవ్యాః శృతా మధ్యబలైర్నరైః,
చూర్ణీకృతాః(శీతీకృతాః) హ్రస్వబలైః యోజ్యా దోషమయాన్ప్రతి
దశపైప్పలికః శ్రేష్ఠః మధ్యమష్టట్ప్రకీర్తితః,
ప్రయోగో యస్త్రిపర్యన్తః స కనీయాన్ స చాబలైః. 4

బృంహణం స్వర్యమాయుష్యం ప్లీహోదరవినాశనం,
వయసః స్థాపనం మేధ్యం పిప్పలీనాం రసాయనమ్. 43
(ఇతి పిప్పలీవర్ధమానం రసాయనమ్) (వర్ధమానపిప్పలీ.)

వ్యా. రసాయనసేవనము నభిలషించుమనుజుడు తొలుత నొకదినమున పదిపిప్పళ్లను పాలతో కలిపి పుచ్చుకొనవలెను. రెండవదినమున నిరువదిపిప్పళ్లను పాలతో జేర్చి సేవింపనగును. ఇత్తెరంగున తొలుత పదిపిప్పళ్లనుండి మొదలిడి దినమునకు పదేసిపిప్పళ్లవంతున నధికముచేయుచు సేవింపనగును. ఇత్తెరంగున పదిదినములు సేవించి, పదునొకండవదినము మొదలుజేసి (పదియవనాడేర్పడు మొత్తమునుండి) దినమునకు పదేసివంతున తగ్గించుచు క్రమముగ సేవించునది. ఇత్తెరంగున సేవించునపుడు అయ్యది జీర్ణమైనవెంటనే యరువదినాళ్లసంబావుల బియ్యపుఅన్నమును పాలను నేతిని కలిపి భుజింపనగును. ఇత్తెరంగున పిప్పళ్లమొత్తము వేయియగునంతవనుక సేవింపవలెను.


మఱియు పైజెప్పినరీతిగ సేవించునపుడు బలిష్ఠులుగ నుండువారు పిప్పళ్లను పచ్చివే నూరి పాలతో గలిపి సేవింపనగును. మధ్యమబలముకలవారు పాలతో జేర్చి యుడికించి యుపయోగింపవలెను. స్వల్పబలముకలవారు చూర్ణముజేసి యుపయోగింపనగును. ఇత్తెరంగున నానాదోషములును రోగములును హరించునిమిత్త ముపయోగించవలెను.

మఱియు నిత్తెరంగున పదినుండి యారంభించి దినమునకు పదేసివంతున ఆరోహావరోహణక్రమము ననుసరించి కడపట పదియగునందాక సేవించుట మిగుల శ్రేష్ఠము. లేక ఆరుమొదలుగ నుపక్రమించి యారేసివంతున వృద్ధిహ్రాసక్రమముగ సేవించుట మధ్యమము లేక దినమునకు మూడేసివంతున వృద్ధిహ్రాసక్రమముగ సేవించుట అధమము. ఈమూడుపక్షములును బలహీనులకు దగియుండును. ఇదియే పిప్పలీవర్ధమానరసాయనమని చెప్పబడును. (వర్ధమానపిప్పలి యనియు కొందరు చెప్పెదరు.)

ఈరసాయనయోగమునంజేసి శరీరపుష్టియు, మంచికంఠస్వరంబును ఆయుర్వృద్ధియు కల్గును. ప్లీహోదరము నశించును. యౌవనవయస్సు నిల్కడగ స్థిరపడును. మంచి బుద్ధి వృద్ధినందును.

11. త్రిఫలారసాయనయోగము.

మూ. జరణాన్తేఽభయామేకాం ప్రాగ్భుక్తే ద్వే వి[illegible]
భుక్త్వా తు మధుసర్పిర్భ్యాం చతస్రో[illegible]మల[illegible]



ప్రయోజయన్, సమామేకాం త్రిఫలాయా రసాయనం,
జీవేద్వర్షశతం పూర్ణం అజరోఽవ్యాధిరేవ చ.

(ఇతి త్రిఫలారసాయన.

వ్యా. మనుజుడు భుజించిన యాహారము జీర్ణమైనపుడు ఒక కరకకాం భుజించుటకుమునుమున్ను రెండుతానికాయలను, భుజించినవెంటనే నాలుగు ఉ పండ్లను తేనెతోను నేతితోను కలిపి వరుసగ సేవించవలెను. ఇత్తెరంగున నొకసంవ కాలము ఈత్రిఫలారసాయనమును ప్రయోగింపనగును. దీని సేవించుటవలన నూరువ ములకాలము జరావ్యాధులును లేక సుఖముగ జీవించియుండును. (ఇది త్రిఫలారసా యోగమనబడును.)

12. రెండవత్రిఫలారసాయనము.

మూ. త్రైఫలేనాయసీం పాత్రీం కల్కేనాలేపయేన్నవాం,
తమహోరాత్రికం లేపం పిబేత్ క్షౌద్రోదకాప్లుతమ్.
ప్రభూతస్నేహమశనం జీర్ణే తత్ర ప్రశస్యతే,
అజరోఽరుక్ సమాభ్యాసాత్ జీవేచ్చైవ సమాశ్శతమ్.

(ఇతి త్రిఫలారసాయనమపర

వ్యా. త్రిఫల (కరక-తాని-ఉసిరికకాయలను) కల్కము చేసి యాకల్క క్రొత్తయినుపపాత్రకు బూసి యొకరేయింబవలునిచి పిమ్మట నాకల్కమును తేనెతో నీళ్లతోను కలిపి సేవించవలెను. అయ్యది జీర్ణమైనపిదప నేతిని విశేషముగ జేర్చి భుజింపవలెను. దీనిని ఒకసంవత్సరకాల మభ్యాసముచేసినచో నూరువత్సరములకా జరావ్యాధులు లేక జీవించును. (ఇది రెండవ త్రిఫలారసాయనయోగము.)

13. త్రిఫలారసాయనము, మూడవయోగము.

మూ. మధుకేన తుగాక్షీర్యా పిప్పల్యా క్షౌద్రసర్పిషా,
త్రిఫలా సితయా చాపి యుక్తా సిద్ధం రసాయనమ్.

(ఇతి త్రిఫలారసాయనమపర

వ్యా. అతిమధురము, వెదురుప్పు, పిప్పళ్లు, తేనె, నెయ్యి వీనితో దేసితోనైన దానితో త్రిఫలాచూర్ణమును కలిపి సేవించినచో నిది త్రిఫలారసాయనమను సిద్ధరొ మగును. (ఇచ్చట అతిమధురము మున్నగువానితో నెద్దానితో జేర్చినను నేతిని తే అనుపానముగ జేర్చవలెను.)

14-15. వేరొకత్రిఫలారసాయనయోగములు రెండు

మూ. సర్వలౌహైః సువర్ణేన వచయా మధుసర్పిషా,
విడఙ్గపిప్పలీభ్యాం చ త్రిఫలాలవణేన చ. 49
సంవత్సరప్రయోగేణ మేధాస్మృతిబలప్రదా,
భవత్యాయుఃప్రదా ధన్యా జరారోగనిబర్హిణీ. 50
(ఇతి త్రిఫలారసాయనమపరం.)

వ్యా. త్రిఫలచూర్ణమును ఉక్కు మొదలగు లోహములభస్మము, సువర్ణభస్మముతో నైనను; వాయువిడంగములు పిప్పళ్లు సైంధవలవణముతో నైనను చేర్చి అందు తేనెను నేతిని (అనుపానముగ) కలిపి యొకసంవత్సరకాలము సేవించినచో బుద్ధియు జ్ఞాపక శక్తియు కల్గును. ఆయువు వృద్ధియగును. ధనసంపత్తు కల్గును. జరారోగముల నివర్తింప జేయును. (ఇది యొకవిధమైన త్రిఫలారసాయన యోగము.)

(ఇచ్చట "సర్వలౌహైః" అనునది యొకయోగము "విడంగపిప్పలీభ్యాం చ" అనునది మరియొకయోగమని యెరుంగునది).

శిలాజతుసామాన్యగుణములు.

మూ. అనమ్లం చ కషాయం చ కటు పాకే శిలాజతు,
నాత్యుష్ణశీతం ధాతుభ్యః చతుర్భ్యస్తస్య సమ్భవః. 51
హేమ్నశ్చ రజతాత్తామ్రాత్ వరాత్కృష్ణాయసాదపి.
రసాయనం తద్విధిభిః తద్వృష్యం తచ్చ రోగనుత్. 52

వ్యా. శిలాజతువు అమ్ల (పులుపు) రసము లేక, వగరురసము కల్గినదియు, కటు విపాకము కల్గినదియు, మిక్కిలి యుష్ణంబును శీతంబును గాక సమశీతోష్ణమయినదియు నగును. అయ్యది బంగరు, వెండి, రాగి, ఉక్కు అను నాల్గుధాతువులవలన (వానిసారముగ) పుట్టును. అయ్యది ఆయావిధానము ననుసరించి యుపయోగించినచో రసాయనంబును, వృష్యంబును, రోగహరంబును నగును. పైజెప్పిన నాల్గిటిలో నుక్కువలన బుట్టిన శిలాజతువు మిగుల శ్రేష్ఠము.

వాగ్భటాచార్యులు—"హేమాదిషడ్ధాతురసం ప్రోచ్యతే తచ్ఛిలాజతు" (అష్టాంగహృదయ-ఉత్తరతంత్ర-అధ్యాయము-39) అనువాక్యముచేత సీసమును తగరమును కూడ చేర్చుకొని ఆరుధాతువులవలనను శిలాజతువు పుట్టునని చెప్పిరి. సుశ్రుతమునను షడ్ధాతుసంభవమనియే చెప్పిరి. అయినను ఇచ్చట రసాయనవిషయమున నాల్గు ధాతువులవలన పుట్టినదియే ప్రధానమని యాతంత్రకారు లుద్దేశించినట్లు తోచెడి.

శిలాజతుభావనావిధానము.

మూ. వాతపిత్తకఫఘ్నైశ్చ నిర్యూహైస్తద్విభావితం,
వీర్యోత్కర్షం పరం యాతి, సర్వైరేకైకశోఽపి వా. 53
ప్రక్షిప్తోద్ధృతమప్యేతత్ పునస్తత్ప్రక్షిపేద్రసే,
కోష్ణే సప్తాహమేతేన విధినా తస్య భావనా. 54

వ్యా. మరియు పైజెప్పబడిన గుణాదులు కల శిలాజతువును వాత-పిత్త-కఫముల హరించుద్రవ్యములచే సిద్ధమైన కషాయములచే భావనచేసినచో మిక్కిలి యుత్కృష్టమైన వీర్యము గల్గి సకలరోగముల హరించును. పైజెప్పిన వాతాదిహరములగు కషాయములలో నొక్కొక కషాయమునందైనను, అన్నికషాయములయందైనను, సుఖోష్ణముగ నున్నపుడు శిలాజతువునువైచి నాననిచ్చి మరల బైటదీసి మరల కషాయములలో నుంచవలెను. ఇత్తెరంగున నేడుఅహోరాత్రములును భావనజేయవలెను. సుఖోష్ణముగ నుండు వాతహరాదిసిద్ధకషాయమున నొకరాత్రి నానబెట్టి పగలు ఎండబెట్టి మరల రాత్రి నానబెట్టవలెను. ఇత్తెరంగున నేడు అహోరాత్రములు భావనచేయవలెనని భావము.

మరియు శిలాజతుభావనావిధానమును వాగ్భటాచార్యు లిట్లుచెప్పిరి.—"సమగిరిజమష్టగుణితే నిఃక్వాథ్యం భావనౌషధం తోయే, తన్నిర్యూహేష్టాంశే పూతోష్ణేప్రక్షిపేద్గిరిజమ్. తత్సమరసతాం యాతం సంశుష్కం ప్రక్షిపేద్రసే భూయః. సైవసైవరేవం క్వాథైః భావ్యం వారాన్ భవేత్సప్త." (భావనకషాయౌషధములన్నియు జేరి భావనజేయం దగిన శిలాజతువునకు సమభాగముగ నుండునట్లు గ్రహించి, ఆకషాయద్రవ్యములకు ఎనిమిదిభాగములు నీళ్లు పోసి యెనిమిదవపాలు మిగులునట్లు కాచి వడియగట్టి వేడిగ నుండునాకషాయమున శిలాజతువును వేయనగును. అయ్యది నానినపిదప చక్కగ నెండించి మరల నాకషాయమున వేయవలెను. ఇత్తెరంగున వాతాదిదోషములగు నాయాకషాయములలో నేడేసి పర్యాయములు భావనచేయవలెను.) ఈవాగ్భటవాక్యమున భావనావిధానము స్పష్టముగ జెప్పబడినది.

16. శిలాజతురసాయనప్రయోగవిధానము, దానిఫలము.

మూ. పూర్వోక్తేన విధానేన లోహైశ్చూర్ణీకృతైస్సహ,
తత్పీతం పయసా దద్యాత్ దీర్ఘమాయుస్సుఖాన్వితమ్. 55
జరావ్యాధిప్రశమనం దేహదార్ఢ్యకరం పరం,
మేధాస్మృతికరం ధన్యం క్షీరాశీ తత్ప్రయోజయేత్. 56

ప్రయోగస్సప్తసప్తాహః త్రయశ్చైకశ్చ సప్తకః,
నిర్దిష్టస్త్రివిధస్తస్య పరో మధ్యోఽవరస్తథా. 57
పలమర్ధపలం కర్షో మాత్రా తస్య త్రిధా మతా,

వ్యా. పైని "త్రిఫలాయా రసే...సూక్ష్మచూర్ణాని కారయేత్" (౧౭-౧౮) అనుగ్రంథముచే జెప్పబడినవిధముగ చూర్ణము చేయబడిన లోహచూర్ణమునకు సమభాగముగ పైజెప్పినరీతిగ భావనజేయబడిన శిలాజతువును కలిపి ఆవుపాలయనుపానముచే ద్రాగినయెడ సుఖముతో గూడి దీర్ఘాయుష్యము కల్గియుండును. జరయును వ్యాధులును నివర్తించును. దేహమునకు దృఢశక్తిని కల్గించును. బుద్ధిని జ్ఞాపకశక్తిని కల్గించును. ధనసంపత్తు కల్గును. ఈశిలాజతువు రసాయనమును ప్రయోగించునపుడు పాలను ఆహారముగ జేయనగును. ఇత్తెరంగున నీరసాయనమును ఏడుసప్తాహముల (నలువదితొమ్మిది దినముల) కాలము నైనను, మూడుసప్తాహముల (ఇరువదియొకదినముల) కాలము నైనను, ఒకసప్తాహ (ఏడుదినముల) కాలమైనను సేవింపనగును. అందు పైజెప్పిన సప్తసప్తాహసేవన ముత్తమము. త్రిసప్తాహసేవనము మధ్యమము. ఏకసప్తాహసేవనము అధమము. మరియు అట్టిశిలాజతు మాత్ర (పరిమాణము) ఒకపలము ఉత్తమము. అర్ధపలము మధ్యమము. కర్షము (కాలుపలము) అధమము. (ఇత్తెరంగున ప్రయోగకాలపరిమాణమును బట్టియు, మాత్రాప్రమాణమును బట్టియు ప్రవర మధ్య అవర భేదముల నెరుంగునది).

{ శిలాజతుస్వరూపము, దానియుత్పత్తివిశేషంబులును, విధానవిశేషంబులును, ప్రత్యేకగుణాదులును. }

మూ జాతేర్విశేషం సవిధిం తస్య వక్ష్యామ్యతః పరం 58
హేమాద్యాః సూర్యసన్తప్తాః స్రవన్తి గిరిధాతవః,
జత్వాభం మృదు మృత్స్నాచ్ఛం యన్మలం తచ్ఛిలాజతు. 59

వ్యా. పైని "అనమ్లం చ కషాయం చ...తృష్ణాయసాదపి" అనుగ్రంథముచేత శిలాజతూత్పత్తికి ఉపాదానకారణంబును వానిగుణాదులును సంక్షిప్తముగ సామాన్యముగ జెప్పబడినది. ఈక్రింద వానియుత్పత్తివిశేషంబులును, ప్రయోగవిధానంబును, గుణాదులును వేరువేరుగ వివరింపబడును:—బంగరు వెండి మున్నగు లోహములు పుట్టు స్థలమునందలి రాళ్లు సూర్యకిరణముల తీవ్రమైన వేడిచే తపింపబడి వానినుండి యొకవిధమైన ద్రవము (జిగురు) స్రవించును. అట్టిధాతుమలము లక్కవలె మృదువును స్నిగ్ధంబును స్వచ్ఛంబును నైయుండును. అయ్యదది 'శిలాజతువు' అని చెప్పబడును,

(శిలాజతువనః—రాతియందు లక్కనుబోలె పుట్టిన ధాతుమలమని అన్వర్థముగ జె
బడును. మరియు బంగరు వెండి మున్నగుధాతువులనుండి ద్రవము స్రవించుట యస
వము కావున "హేమాద్యాః ధాతవః" అనుచోట బంగరుమున్నగునవి పుట్టుటకు స
మైన కొండరాళ్లు అని యర్థము లక్షణచే గ్రహింపబడును. కావున బంగరు మున్న
వాని యుత్పత్తికి స్థానములగు కొండరాళ్లనుండి సూర్యసంతాపమునం జేసి ద్రవరూపమ
స్రవించుమలము శిలాజతువని నిష్కృష్టార్థము).

బంగరువలన బుట్టినశిలాజతురూపగుణాదులు.

మూ. మధురశ్చ సతిక్తశ్చ జపాపుష్పనిభశ్చ యః,
కటుర్విపాకే శీతశ్చ స సువర్ణస్య నిస్స్రవః.

వ్యా. సువర్ణధాతువువలన ద్రవరూపముగ స్రవించినశిలాజతువు మధురకటురస
లును, దాసానిపువ్వును బోలె నెఱ్ఱని వర్ణంబును, కటువిపాకంబును, శీతవీర్యంబును
యుండును. (ఇచ్చట తిక్తరససంబంధముచే కటువిపాకము గల్గియుండునని యెఱుంగున

రూప్యజ-తామ్రజశిలాజతురూపగుణాదివిశేషములు.

మూ. రూప్యస్య కటుకశ్శ్వేతః శీతః స్వాదు విపచ్యతే,
తామ్రస్య బర్హికణ్ఠాభః తిక్తోష్ణః పచ్యతే కటు.

వ్యా. వెండివలన బుట్టినశిలాజతువు కటురసంబును శ్వేతవర్ణంబును శీతవీర్యంబ
కల్గి మధురముగ విపాకము నొందును. రాగివలన బుట్టినశిలాజతువు నెమలికంఠమ
బోలినవర్ణంబును తిక్తరసంబును ఉష్ణవీర్యంబును కటువిపాకంబును కల్గియుండు
(ఇచ్చట "కటుతిక్తకషాయాణాం విపాకః ప్రాయశః కటుః." (సూత్రస్థాన-అధ్యా.-
అనుసామాన్యశాస్త్రముచే కటురసము కల్గిన వెండి శిలాజతువు కటువిపాకము నొందవ
యున్నను, ఈవాక్యవిధానసామర్థ్యముచే కటువిపాకమని యెఱుంగునది.)

ఇనుముచేగల్గినశిలాజతువర్ణగుణాదులు.

మూ. యస్తు గుగ్గులుకాభాసః తిక్తకో లవణాన్వితః,
కటుర్విపాకే శీతశ్చ సర్వశ్రేష్ఠః స చాయసః.

వ్యా. ఇనుముచే గల్గిన శిలాజతువు గుగ్గిలమువంటి రంగును లవణరసము
గూడిన తిక్తరసంబును కటువిపాకంబును, శీతవీర్యంబును కల్గియుండును. ఇయ్యది తక
శిలాజతువులకన్న మిగుల శ్రేష్ఠముగ నుండును.

ఆయసశిలాజతువు రసాయనమునకు ప్రశస్తమనుట.

మూ. గోమూత్రగన్ధయస్సర్వే సర్వకర్మసు యౌగికాః,
రసాయనప్రయోగేషు పశ్చిమస్తు విశిష్యతే. 63

వ్యా. పైని వివరింపబడిన నాల్గువిధములగు శిలాజతువులును గోమూత్రగంధము వంటి వాసన కల్గినవియు, సర్వచికిత్సలయందును ప్రయోగింపదగినవియునగును. రసాయన చికిత్సయందు కడపటి లోహజశిలాజతువు మిక్కిలి గుణోత్తరమైయుండును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—శిలాజతు సామాన్యగుణాదుల జెప్పునపుడు "అనమ్లం చ... నాత్యుష్ణశీతం ధాతుభ్యః చతుర్భ్యస్తస్య సంభవః" అని సమశీతోష్ణముగ జెప్పబడినది. ఇచ్చట విశేషగుణముల నిర్దేశించునపుడు స్వర్ణ-రూప్య-లోహసంభవములగుశిలాజతువులు "శీతః" (శీతవీర్యము) అనియు, తామ్రభవము 'తిక్తోష్ణః' అనియు చెప్పబడినది. ఇది యెట్లు సంగతమన్నచో వీనికి ప్రత్యేకముగ ఉష్ణశీతవీర్యములు చెప్పబడినను, అయ్యవి యుత్కటముగాక తక్కినవీర్యంబును జేరియుండి మొత్తమున నన్నియు సమశీతోష్ణములుగ నుండుననియు, అందును వానివానికి విహితమగువీర్యము ప్రధానముగ నుండుననియు తంత్రకారునియాశయము.

నాల్గుశిలాజతువులకును ప్రత్యేకప్రయోగవిశేషవిధానము.

మూ. యథాక్రమం వాతపిత్తే శ్లేష్మపిత్తే కఫే త్రిషు,
విశేషతః ప్రశస్యన్తే; మలా హేమాదిధాతుజాః. 64

వ్యా. పైజెప్పినరీతిగ వాతాది దోషసామాన్యముగ శిలాజతువును ప్రయోగించుట యౌగికమైనను, హేమజశిలాజతువు వాతపిత్తముల సంసర్గమునందును, రూప్యజశిలాజతువు కఫపిత్తసంసర్గమునందును, తామ్రభవశిలాజతువు కేవల కఫమునందును, ఆయసశిలాజతువు త్రిదోషసన్నిపాతమునందును ప్రయోగించుట చాల ప్రశస్తము.

శిలాజతుసేవనమున నిషిద్ధములు.

మూ. శిలాజతుప్రయోగేషు విదాహీని గురూణి చ,
వర్జయేత్సర్వకాలం తు కులుత్థాన్ పరివర్జయేత్. 65
తే హ్యత్యన్తవిరుద్ధత్వాత్ అశ్మనో భేదనాః పరం,
లోకే దృష్టాః తతస్తేషాం ప్రయోగః ప్రతిషిధ్యతే. 66

వ్యా. శిలాజతువు నుపయోగించునపుడు విదాహకరములగు (మంట బుట్టించు) నన్నపానంబులును, గురుగుణము కల (అజీర్ణకరములగు) అన్నపానములును వర్జింపవలెను.

(వానిని తినకూడదనుట). మరియు ఉలవలను ఎల్లప్పుడు నుపయోగింపం జనదు
రాతినికూడ పగులజేయునవి యని లోకమున చాల ప్రసిద్ధి జెందినవి కావున
శిలాజతువునకు మిక్కిలి విరుద్ధము లైనవి. కావున ఉలవలను రసాయనగు
పూర్తిగ శరీరమున వ్యాపించనంతకాల ముపయోగింపం జనదని భావము.

సుశ్రుతాచార్యులు—'తద్భావితః కపోతాంశ్చ కులుత్థాంశ్చ వివర్జ
అనువాక్యముచేత రసాయనసేవనముచే భావితమైన శరీరము కల మనుజుడు ఉ
కపోతమాంసమును బొత్తుగ విడువవలెనని తెలిపిరి. ఈవచనముచేత రసాయనమున
చినవారు ఉలవలను యావజ్జీవితకాలమున నుపయోగింపంజనదని తెలిసెడి.

శిలాజతురసాయనానుపానములు.

మూ. పయాంసి తక్రాణి (శుక్తాని) రసాస్సయూషాః
తోయం సమూత్రా వివిధాః కషాయాః,
ఆలోడనార్థం గిరిజస్య శస్తాః
తే తే ప్రయోజ్యాః ప్రసమీక్ష్య కార్యమ్.

వ్యా. పాలు, మజ్జిగ, మాంసరసములు, యూషములు, ఉదకము, గోమూ
మున్నగు మూత్రములు, పలుదెరంగులైన కషాయములు అను నీద్రవములలో
ఆయాకార్యమును గమనించి తత్తదనుకూలముగ శిలాజతువును సేవించుట కనుప
కలుపుకొనవలెను. (ఇచ్చట పాలు గురుపదార్థమగుటచే నిషిద్ధమైనను మరల విధిం
జేసి యుపయోగార్హ మని యెరుంగునది).

శిలాజతుప్రాశస్త్యము.

మూ. నసోఽస్తి రోగో భువి సాధ్యరూపః
శిలాహ్వయం యం న సహేత్ ప్రసహ్య,
తత్కాలయోగైః విధిభిః ప్రయుక్తం
స్వస్థస్య చోర్జాం విపులాం దదాతి. (ఇతి శిలాజతురసాయ

వ్యా. శిలాజతువు శమింపజేయ నేరని రోగము ఇతరౌషధములచే సాధింప
లోకమున నొకటియైన నుండదు. (శిలాజతువు అసాధ్యస్థితి నున్నరోగమునైన
నోపును. అట్టిశిలాజతువునకు శమింపరాని రోగము ఇతరౌషధములచే సాధింప
డును వలనుపడదనుట) మరియు తత్కాలోచితములగుయోగములచే విధిప్రకా
శిలాజతువు నుపయోగించినచో స్వస్థత నుండువానికి అధికమైన బలమును కల్గిం

(శిలాజతువును ప్రయోగించుటవలన క్షూరస్థితినుండువ్యాధులును శమించుననియు, స్వస్థత నుండువారికి అధికమైనబలము కల్గుననియు ముఖ్యభావము).

—రసాయనమూడవపాదమునందలివిషయసంగ్రహము.—

తత్ర శ్లోకః—

మూ. కరప్రచితికే పాదే దశ షట్చ మహర్షిణా,
రసాయనానాం సిద్ధానాం సంయోగాస్సముదాహృతాః.　　69

వ్యా. కరప్రచితీయమను నీమూడవరసాయనపాదమునందు సిద్ధరసాయనయోగములు పదునారు ఋషిపుంగవుడగు నగ్నివేశులచే వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ప్రథమేఽధ్యాయే కరప్రచితీయో నామ రసాయనపాదస్తృతీయః.

ఇత్తెరంగున అగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి సూత్రస్థానమున ప్రథమాధ్యాయమున కరప్రచితీయ మను మూడవరసాయనపాదము సంపూర్ణము.

ప్రథమాధ్యాయము - నాలగవపాదము.

అవతరణిక.—కరప్రచితీయరసాయనపాదమును వివరించిన పిదప పరిశిష్టరసాయనముల (పూర్వపాదత్రయమున జెప్పబడని కొన్ని రసాయనముల) వివరించుటకై యాయుర్వేదసముత్థానీయమను నాల్గవ రసాయనపాదము వివరింపబడును.—

మూ. అథాత ఆయుర్వేదసముత్థానీయం రసాయనపాదం
వ్యాఖ్యాస్యామః.　　1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః.　　2

వ్యా. కరప్రచితీయరసాయనపాదమును జెప్పినపిదప నాయుర్వేదసముత్థానీయమను (ఆయుర్వేదోత్పత్తిప్రచారములుగల) రసాయనపాదమును భగవంతుడగు నాత్రేయమహర్షి యుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరింపబడునని యర్థము.

ఆయుర్వేదసముత్థానీయమనః—"ఆయుర్వేదస్య సముత్థానం (ఉత్పత్తిప్రచారక్రమం) అస్మిన్నస్తీతి, ఆయుర్వేదసముత్థానీయం" అనువ్యుత్పత్తిచేత ఆయుర్వేదము

యొక్క యుత్పత్తిప్రకారక్రమముకల రసాయనపాదమని యర్థము. మత్వర్థమున వ-
చ్ఛప్రత్యయముచే నీయర్థము లభించును.

భృగ్వాదిమహర్షులు రసాయనము నరయుటకై హిమవంతము జేరుట.

మూ. ఋషయః ఖలు కదాచిత్ శాలీనాః యాయావరాశ్చ గ్రామ్యా
ధ్యాహారాః సన్తః సాంపన్నికాః మన్దచేష్టాః నాతికల్యాణా
బభూవుః. తే సర్వాసామితికర్తవ్యతానాం అసమర్థాస్సన్తః గ్రా
వాసకృతమాత్మదోషం మత్వా, పూర్వనివాసమపగతగ్రా
దోషం, శివం, పుణ్యముదారం, మేధ్యమగమ్య మసుకృతి
గఙ్గాప్రభవమమరగన్ధర్వకిన్నరానుచరితం, అనేకరత్ననిచయ
అచిన్త్యాద్భుతప్రభావం, బ్రహ్మర్షిసిద్ధచారణానుచరితం, దివ్యతీ
షధిప్రభవం, అతిశరణ్యం, హిమవన్తమమరాధిపతిగుప్తం జ
భృగ్వఙ్గిరోఽత్రివసిష్ఠకశ్యపాగస్త్యపులస్త్యవామదేవాసితగౌ
ప్రభృతయో మహర్షయః.

వ్యా. శాలీనులును (అరణ్యమున ఫలించు నీవారాది (నివ్వరి)ధాన్యము నా
రముచేసి జీవించుఋషులు), యాయావరులును (భిక్షావృత్తిచే జీవించువారును)
కొందరు మహర్షులు ఒకప్పుడు గ్రామ్యములగు (గ్రామములయందు పుట్టిన) ఓషధు
ఆహారమును ఉపయోగించువారై, కృత్యములయందు ఉత్సాహము లేక ఆరోగ్య
దక్కియుండిరి. అట్టియెడ నాఋషివర్యులు ఆవశ్యకకృత్యములయం దన్నిటియంద
నిర్వర్తించుసామర్థ్యము లేనివారై అట్టి యసమర్థత గ్రామనివాసదోషమునం జేసి స
వించినదని తలంచి, తమకు పూర్వనివాసస్థలంబును, గ్రామ్యదోషము లేనిదియు, మం
కరంబును, పుణ్యవంతంబును, ఫలవంతంబును, పరిశుద్ధంబును, పాపకృత్యముల జే
వారికి పొందరానిదియు, గంగకుత్పత్తిస్థానంబును, దేవగంధర్వకిన్నరులకు సంచారయో
గ్యంబును, అనేకరత్నముల కునికిపట్టును, మనస్సునకు గోచరపడక యద్భుతమైన ప్రభా
విశేషము కల్గినదియు, బ్రహ్మఋషిసిద్ధచారణులసంచారము కల్గినదియు, దివ్యనదులకు
దివ్యౌషధులకును ఉత్పత్తిస్థానంబును, మిక్కిలి యాశ్రయయోగ్యంబును, దేవేంద్రుని
రక్షింపబడినదియు నగు హిమవత్పర్వతమునకు, అత్రి, వసిష్ఠుడు, కశ్యపుడు, అగస్త్యు
పులస్త్యుడు, వామదేవుడు, అసితుడు, గౌతముడు మున్నగుమహర్షులును వెళ్లిరి.

—భృగ్వాదుల కింద్రుడు రసాయనయోగ్యకాలము చెప్పుట.—

మూ. తానిన్ద్రస్సహస్రదృక్ అమరగురురబ్రవీత్—స్వాగతం బ్రహ్మవిదాం జ్ఞానతపోధనానాం బ్రహ్మర్షీణామ్. అస్తి నను వో గ్లానిరప్రభావత్వం, వైస్వర్యం, వైవర్ణ్యం చ గ్రామ్యవాసకృతం అసుఖమసుఖానుబన్ధం చ, గ్రామ్యో హి వాసో మూలమశస్తానాం, తత్కృతః పుణ్యకృద్భిః అనుగ్రహః ప్రజానామ్, స్వశరీరమవేక్షితుం కాలః కాలశ్చాయమాయుర్వేదోపదేశస్య బ్రహ్మర్షీణామ్. ఆత్మనః ప్రజానాం చ అనుగ్రహార్థం ఆయుర్వేదం అశ్వినౌ మహ్యం ప్రాయచ్ఛతాం, ప్రజాపతిరశ్విభ్యాం, ప్రజాపతయే బ్రహ్మా.

ప్రజానామల్పాయుర్జరావ్యాధిబహులశమసుఖం అసుఖానుబన్ధమల్పత్వాదల్పతపోదమనీయమధ్యానాధ్యయనసఞ్చయం మత్వా, పుణ్యతమమాయుః ప్రకర్షకరం జరావ్యాధిప్రశమనం, ఊర్జస్కరం అమృతం శివం శరణ్యముదారం భవన్తో మత్తః శ్రోతుమర్హత, అథోపధారయితుం ప్రకాశయితుం చ ప్రజానుగ్రహార్థమార్షం బ్రహ్మ చ ప్రతిమైత్రీం కారుణ్యమాత్మనశ్చ అనుత్తమం పుణ్యముదారం బ్రాహ్మమక్షయం కర్మేతి. 4

తచ్ఛ్రుత్వా విబుధపతివచనమృషయః సర్వ ఏవ అమరవరమృగ్భిస్తుష్టువుః, ప్రహృష్టాశ్చ తద్వచనమభినన్దుశ్చేతి. 5

వ్యా. పైజెప్పినవిధముగ వచ్చిన ఋషివరులం జూచి యింద్రు డిట్లు చెప్పందొడంగెను:—"బ్రహ్మవేత్తలును జ్ఞానమును తపస్సును ధనముగగలవారును బ్రహ్మర్షులును నగుమీరాక సుఖకరము. బడలికయు, ప్రభావహానియు, కంఠస్వరభేదంబును, వివర్ణతయు, గ్రామవాసమునం జేసి కల్గినయసౌఖ్యంబును, రోగరూపమైన యసుఖముయొక్క యనుబంధంబును, మీకున్నట్లు కనఁబడుచున్నది. గ్రామసేవాసం బెప్పటికైనను అప్రశస్తములగు పాపకృత్యములకెల్ల మూలకారణమగును. అట్టి దోషభూయిష్ఠమగు గ్రామ్యవాసము పుణ్యశీలురును మహర్షివరులును నగుమీచే మానవులహితమును గోరి (మానవులకు

నాయుర్వేదపద్ధతుల నుపదేశించి సద్ధర్మమునాచరింపజేసి కాపాడుటకై) యం
బడినది.

తనుతమ శరీరముల కాపాడుకొనుటకును, బ్రహ్మర్షుల కాయుర్వేదము నుప
టకును ఇయ్యది మంచి తరుణము. అట్టియాయుర్వేదమును మాకును ప్రజలకున
గ్రహమును కల్గి యశ్వినీదేవతలు మా కుపదేశించిరి. అశ్వినీదేవతలకు ప్రజా
(సృష్టికర్తయగుదక్షప్రజాపతియు), ప్రజాపతికి బ్రహ్మయు ననుగ్రహించి
యుండిరి.

మరియు ప్రజలకు అల్పాయుష్యమును, జరావ్యాధులు భూయిష్ఠములుగ
అసౌఖ్యమును, అట్టియసౌఖ్య మనుసరించి రొడలేక బాధించుటను గమనిం
ఆయుష్యము మిక్కిలి యల్పమగుటచేసి తపంబును దమంబును (ఇంద్రియని
బును), నియమంబును (సదాచారంబును), దానంబును, వేదాధ్యయనంబును మ
సత్క్రియాకలాపంబు మిగుల స్వల్పమయినదని తలంచియు; మీరు పుణ్యతమ
ఆయువును వృద్ధినందించునదియు, జరావ్యాధుల శమింపజేయునదియు, శరీరమున
కరంబును, అమృతమును బోలినదియు, మంగళకరంబును, ప్రాణుల కాపాడ సమర్థ
సర్వోత్తమంబును నగునాయుర్వేదమును నావలన (మీరు) వినదగుదురు. వ
నేనుపదేశించు నాయుర్వేదమును జ్ఞప్తి నుంచుకొనుటకును, ప్రచారము నొ
వ్యాపింపజేయుటకును చికిత్సావిధానముచే ప్రజల ననుగ్రహించుటకును, ఋ
మును బ్రహ్మచర్యమును మైత్రినిభూతదయను కూర్చియు, మీకు నిరతిశయమగు
మును నాశరహితమైన పరంబ్రహ్మప్రాప్తి సాధనమగు నుత్తమమైన కృత్యమనియు
నావలన మీరు పరమప్రాచీనమగు నీయాయుర్వేదమును పొందనగుదురని
ఋషులతో నింద్రుడు సెప్పెనని భావము. పైజెప్పిన యింద్రవాక్యమును మహర్షు
గును విని సంతుష్టులై యింద్రుని వేదమంత్రములచే స్తుతించి యింద్రవాక్యమును
వించిరి.

ఇంద్రప్రోక్తరసాయనము.

మూ. అథ ఇన్ద్రః తదాయుర్వేదామృతం ఋషిభ్యః సంక్ర
ఉవాచః—ఏతత్సర్వమనుష్ఠేయం. అయం చ శివః కాలః
యనానాం,దివ్యాశ్చౌషధయో హిమవత్ప్రభవాః ప్రాప్తవీ
తద్యథా—ఐన్ద్రీ, బ్రాహ్మీ, పయస్యా, క్షీరపుష్పీ, శ్రావణీ,
శ్రావణీ, శతావరీ, విదారీ, జీవన్తీ, పునర్నవా, నాగబలా,

వచా, ఛత్రా, అతిచ్ఛత్రా, మేదా, మహామేదా, జీవనీయా
శ్చాన్యాః పయసా ప్రయుక్తాః షణ్మాసాత్పరం ఆయుర్వయశ్చ
తరుణం అనామయత్వం చ స్వరవర్ణసమ్పదముపచయం మేధాం
స్మృతిముత్తమబలం ఇష్టాంశ్చాపరాన్ భావానావహన్తి సిద్ధాః.6
(ఇతి ఇన్ద్రోక్తం రసాయనమ్.)

వ్యా. పిమ్మట ఇంద్రుడు అమృతమును బోలిన యాయుర్వేదమును పైజెప్పిన భృగువు మున్నగుమహర్షులకు బోధించి తెలిపి యిట్లు చెప్పందొడంగెను:— నేను చెప్పిన యాయుర్వేదపద్ధతి నంతయుఁ మీరలుఅనుష్ఠింపవలెను. ఇయ్యది రసాయనముల కనుకూల మైన కాలము. హిమవంతమున బుట్టిన దివ్యౌషధు లన్నియు నిక్కాలమున సంపూర్ణమైన యౌవనము గల్గియున్నవి. అవి యెవ్వియనః— చేదుపుచ్చ, సరస్వతియాకు, పయస్య (కాకోళి), క్షీరపుష్పి (క్షీరకాకోళి), బోడతరము, తెల్లబోడతరము, పిల్లిపీచర, నేల గుమ్మడు, పాలకూర, గలిజేరు, జిబిలిక, ముయ్యాకుపొన్న, వస, సదాప, అతిచ్ఛత్ర (గొడుగువంటి యాకారముగల తృణజాతివిశేషము), మేద, మహామేద, ఇవి గాక జీవ నీయగణములో జేరిన యితరములగు నోషధులును, వీనిని పాలతో జేర్చి యాఱుమాస ముల కాలము సేవించినచో నాయుష్యము పూర్ణముగ వృద్ధినందును. మఱియుఁ యౌవ నంబును, ఆరోగ్యంబును, మంచి కంఠస్వరంబును, మంచి వర్ణంబును, బుద్ధికౌశలంబును, జ్ఞాపకశక్తియు, శ్రేష్ఠమైన బలంబును, ఇవియే కాక తమ కిచ్ఛవచ్చిన యితరగుణంబు లన్నియును గల్గి సిద్ధులలో నుత్తములై వెలసియుందురు.

బ్రహ్మసువర్చలాదిఓషధిస్వరూపము.

మూ. బ్రహ్మసువర్చలానామ ఓషధిః యా హిరణ్యక్షీరా పుష్కరసదృశ
పత్రా, ఆదిత్యపర్ణీ నామ ఓషధిః యా సూర్యకాన్తేతి విజ్ఞాయతే
సువర్ణక్షీరా సూర్యమణ్డలాకారపుష్పా చ, నారీనామ ఓషధిః
అశ్వబలేతి విజ్ఞాయతే యా బల్బజసదృశపత్రా (పునర్జసదృశ
పత్రా), కాష్ఠగోధానామ ఓషధిః గోధాకారా, సర్పానామౌషధిః
సర్పాకారా, సోమో నామౌషధిరాజః పఞ్చదశపర్వా (పఞ్చదశ
పర్ణః) స సోమ ఇవ హీయతే వర్ధతే చ, పద్మా నామౌషధిః పద్మా
కారా పద్మరక్తా పద్మగన్ధా చ, అజా నామౌషధిః అజశృఙ్గీతి

విజ్ఞాయతే, నీలానామౌషధిస్తు నీలక్షీరా నీలపుష్పా లతాప్రతానబహులేతి. 7

వ్యా. బ్రహ్మసువర్చలయనునోషధి బంగరురంగువంటి రంగుకలపాలు కల్గి తామర రేకుల బోలిన యాకులతోగూడియుండును. ఆదిత్యపర్ణి యనునోషధి సూర్యకాంతయను నామాంతరముచే వ్యవహరింపబడును. ఇయ్యది బంగరురంగుగలపాలును సూర్యమండల మునుబోలె గుండ్రనైన పువ్వులును కల్గియుండును. (దీనినే ఆదిత్యభక్తియనియు, ప్రొద్దు తిరుగుడుచెట్టనియు లోకమునవాడెదరు.) నారి యనునోషధి అశ్వబలయను నామాంతరముచే వ్యవహరింపబడును. ఇయ్యది బోదకసువును బోలిన యాకులుకల్గి యుండును. కాష్ఠగోధ యనునోషధి యుడుమువంటి యాకారముకల్గి యుండును. సర్పయను నోషధి సర్పమువంటి యాకారము గల్గియుండును. సోమమను నోషధి రాజము పదునైదు గణుపులు (పదునైదు ఆకులు) కల్గి చంద్రునిబోలె శుక్లపక్షమున నొక్కొకగణుపువంతున వృద్ధినొందుచును, కృష్ణపక్షమున నొక్కొకగణుపువంతున క్షీణించుచుండును. పద్మ యనునోషధి తామరపువ్వువంటి యాకారంబును దానివలెరక్తవర్ణంబును దానిగంధంబును కల్గియుండును. అజయను నోషధి అజశృంగి యనునామాంతరముచే జెప్పబడును. (దీనిని దుష్టపుతీగె యని యాంధ్రమున వాడెదరు.) నీల యనునోషధి నల్లనిపాలును నల్లని పువ్వులును గల్గి తీవె జొంపములు విశేషముగ గూడియుండును.

బ్రహ్మసువర్చలాది రసాయనయోగము.

మూ. ఆసామోషధీనాం యాం యామేవోపలభేత తస్యాస్తస్యాః స్వరసస్య సౌహిత్యం గత్వా స్నేహభావితాయామార్ద్రపలాశద్రోణ్యాం సపిధానాయాందిగ్వాసాః శయీతః, తత్ర ప్రలీయతే షణ్మాసేన పునస్సమ్భవతి, తస్యాజం పయః ప్రత్యవస్థాపనమ్, షణ్మాసేన దేవతానుకారీ భవతి వయోవర్ణస్వరాకృతిబలప్రభాభిః, స్వయం చాస్య సర్వవాచోగతాని ప్రాదుర్భవన్తి, దివ్యం చాస్య చక్షుః శ్రోత్రం చ భవతి, గతిర్యోజనసహస్రం, దశవర్షసహస్రాణ్యాయు అనుపద్రవం చేతి. 8

వ్యా. పైజెప్పిన యోషధులలో నెయ్యది దొరకునో యద్దానినుండి స్వరసము దీసి దానిని తృప్తిగ పుచ్చుకొని నేతిలో నానిన పచ్చి మోదుగకొయ్యతో జేయబడిన తొట్టిలో వస్త్రహీనుడై దిగంబరుడుగ పరుండి యుండవలెను. ఇత్తెరంగున నారుమాస

ములవరకును నాద్రోణియందు దాగియున్నచో వాని కప్పటిశరీరము లీనమై క్రొత్త శరీరము సంభవించును. ఈరసాయనమును సేవించునపుడు మేకపాలు ఆహారమునకై యుపయోగింపనగును. ఆరుమాసములు కడచినపిదప దేవతలకు సమాను డైయుండును. వయస్సును వర్ణంబును కంఠస్వరంబును ఆకారంబును బలంబును కాంతియు దేవతలకు సమానముగ నుండును. వీనికి సకలవిద్యలును స్వయముగనే తెలియును. వాని నేత్రంబులును శ్రోత్రంబులును దివ్యమైన యమోఘశక్తి కల్గియుండును. వేయియోజనముల దూరము వాడు నడువజాలును. పదివేలవత్సరములవరకును వానికి ఆయువు వృద్ధినొంది జరావ్యాధులచే నుపద్రవము లేక సుఖముగ నుండగల్గును.

భవన్తి చాత్ర:—

మూ. దివ్యానామోషధీనాం యః ప్రభావః స భవద్విధైః,
శక్యస్సోఢుమశక్యస్తు స్యాత్ సోఢుమకృతాత్మభిః. 9
ఓషధీనాం ప్రభావేణ తిష్ఠతాం స్వే చ కర్మణి,
భవతాం నిఖిలం శ్రేయః సర్వమేవోపపత్స్యతే. 10
వానప్రస్థైః గృహస్థైశ్చ ప్రయతైర్నియతాత్మభిః,
శక్యా ఓషధయో హ్యేతాః సేవితుం విషయాభిజాః. 11

వ్యా. పైజెప్పబడిన యోషధుల దివ్యప్రభావమును సహింప మీవంటిజితేంద్రియులకు శక్యమగునుగాని, ఇంద్రియనిగ్రహము లేని సామాన్యజనులకు ఒకప్పుడును సాధ్యము కాజాలదు. మరియు తపోయోగాదికర్మలయందు నియమము గల్గియున్న మీకు ఈయోషధులప్రభావమువలన పలుతెరంగులైన శ్రేయస్సులును చేకూరును. ఇంద్రియనిగ్రహము గల్గి వ్రతపరాయణులగు వానప్రస్థులైనను గృహస్థులైనను ఈ యోషధులను సేవింప సమర్థులుగ నుందురు. అట్టివారును హిమవంతము మున్నగు దివ్యదేశముల జనించిన యోషధులనే సేవించవలెగాని సామాన్యప్రదేశమున బుట్టినవి యల్పవీర్యములుగ నుండును. కావున అట్టి యోషధుల సేవింప దగదు.

మూ. యాస్తు (తాస్తు) క్షేత్రగుణైస్తేషాం మధ్యమేన చ కర్మణా,
మృదువీర్యతరాస్తాసాం విధిర్జ్ఞేయస్స ఏవ తు. 12
పర్యేష్టుం తాః ప్రయోక్తుం వా యేఽసమర్థాస్సుఖార్థినః,
రసాయనవిధిస్తేషాం అయమన్యః ప్రశస్యతే. 13

వ్యా. పైజెప్పబడిన బ్రహ్మసువర్చల మున్నగు దివ్యౌషధులు హిమవంత
వింధ్యము మున్నగు దివ్యములగు ప్రదేశమున జనించినచో నయ్యవి మిగుల ప్రశస్తమై
వీర్యము కల్గియుండును. అటుగాక యవి యితరస్థలముల జనించినవై యున్నచో స
స్థలవిశేషములకుం గల గుణవిశేషములచేతను వానిసేవనావిధి యథోక్తముగ లేక మ
మముగ నుండుటచేతను మందవీర్యము లగును. ఐనను వాని నుపయోగించునప్పుడు పైన
దేశింపబడిన విధానమునే యనుసరింప దగును.

మరియు పైజెప్పిన దివ్యౌషధుల వెదకుటకును వానిని విధ్యుక్తప్రకారము సే
చుటకును సామర్థ్యము లేక రసాయనమున గల్గు సుఖమును మాత్రము కోరునట్టి వ
ప్రస్థులు గృహస్థులు మున్నగువారికి క్రింద వివరింపబడు రసాయనవిధానము ప్రశ
ముగ నుండును.

ఇంద్రప్రోక్తరసాయనాంతరము.

మూ. బల్యానాం జీవనీయానాం బృంహణీయాశ్చ యా దశ,
వయసః స్థాపనానాం చ ఖదిరస్యాఽసనస్య చ.
ఖర్జూరాణాం మధూకానాం ముస్తానాముత్పలస్య చ,
మృద్వీకానాం విడఙ్గానాం వచాయాశ్చిత్రకస్య చ.
శతావర్యాః పయస్యాయాః పిప్పల్యాః జోఙ్గకస్య చ,
ఋద్ధ్యా నాగబలాయాశ్చ ద్వారదాయాః ధవస్య చ.
త్రిఫలాకణ్టకార్యోశ్చ విదార్యాశ్చన్దనస్య చ,
ఇక్షూణాం శరమూలానాం శ్రీపర్ణ్యాస్తినిశస్య చ.
రసాః పృథక్పృథగ్గ్రాహ్యాః పలాశక్షార ఏవ చ,
ఏషాం పలోన్మితాన్ భాగాన్ పయో గవ్యం చతుర్గుణమ్.
ద్వే పాత్రే తిలతైలస్య ద్వే చ గవ్యస్య సర్పిషః,
తత్సాధ్యం సర్వమేకత్ర సుసిద్ధం స్నేహముద్ధరేత్.
తత్రామలకచూర్ణానాం ఆఢకం శతభావితమ్,
స్వరసేనైవ దాతవ్యం క్షౌద్రస్యాఽభినవస్య చ.
శర్కరాచూర్ణపాత్రం చ ప్రస్థమేకం ప్రదాపయేత్,
తుగాక్షీర్యాః సపిప్పల్యాః స్థాప్యం సమ్మూర్ఛితం చ తత్.

సుచౌక్షే మార్త్తికే కుమ్భే మాసార్ధం ఘృతభావితే,
మాత్రామగ్నిసమాం తస్య తత ఊర్ధ్వం ప్రయోజయేత్. 22
హేమతామ్రప్రవాళానాం అయసః స్ఫటికస్య చ,
ముక్తావైడూర్యశఙ్ఖానాం చూర్ణానాం రజతస్య చ. 23
ప్రక్షిప్య షోడశీం మాత్రాం విహాయాయాసమైథునం,
జీర్ణే జీర్ణే చ భుఞ్జీత షష్టికం క్షీరసర్పిషా. 24

వ్యా. సూత్రస్థానమునందలి షడ్విరేచనశతాశ్రితీయాధ్యాయమున జెప్పఁబడిన బల్య(బలకర)ములగు పది ద్రవ్యంబులును, జీవనీయగణమున జెప్పబడిన జీవము మున్నగు పది ద్రవ్యంబులును, బృంహణీయగణమున జెప్పబడిన క్షీరిణి మున్నగు పది ద్రవ్యంబులును, వయఃస్థాపనవర్గమున జెప్పబడిన అమృత మున్నగు పది ద్రవ్యంబులును, (ఈగణములు నాల్గును జేరి నలుబది ద్రవ్యములును) ఇవి గాక చంద్ర, వేగి, ఖర్జూరము కాయలు, ఇప్పపువ్వులు, తుంగగెడ్డలు, కలువపువ్వులు, ద్రాక్షపండ్లు, వాయువిడంగములు, వస, చిత్రమూలకము, చల్లపిల్లిగెడ్డలు, పాలతీగ, పిప్పళ్లు, జోంగకము (అగరు), బుద్ధి, జిబిలిక, ద్వారద (దూలగొండి), వెలిచంద్ర, త్రిఫలములు (కరక-తాని - ఉసిరిక కాయలు), వాకుడు, నేలగుమ్మడు, నుంచిగంధము, చెరకు, దర్భవేళ్లు, పెద్దగుమ్మడి, నెమ్మి చెట్టు అనుసీయోషధులరసమును వేరువేరుగ గ్రహించునది. ఇవిగాక మోదుగాకులను క్షారముజేసి యాక్షారోదకమును గ్రహించునది. ఇత్తెరంగు పైనిచెప్పబడిన ద్రవ్యముల స్వరసమును మోదుగాకులక్షారోదకము ప్రత్యేకముగ నొక్కొకటి యొక్కొకపలము వంతున భాగముల గల్గించి యొకటిగ జేర్చి యాసముదాయరసమునకు నాల్గింత యావుపాలను, రెండుపాత్రములు (ఆఢకములు; నూటయిరువదెనిమిదిపలములు) నువ్వుల నూనెను, రెండు ఆఢకములు ఆవునేతిని కూడ కలిపి, వీనినన్నిటిని ఒకటిగ గూర్చి స్నేహపాకవిధి ప్రకారము పక్వము జేసి, యాస్నేహమును (చమురును) గ్రహింపనగు. మరియు నయ్యది పక్వమగునప్పుడు ఉసిరికకాయలరసములో నూరుసారులు భావనజేయబడిన యుసిరికకాయలచూర్ణమును ఒక ఆఢకంబును, ఖండచక్కెర చూర్ణము ఒక ఆఢకంబును, తుగాక్షీరి (వెదురుప్పు) ఒక ప్రస్థంబును, పిప్పలిచూర్ణ మొక ప్రస్థంబును కలిపి పక్వముజేసి దించుకొని చల్లారినపిదప క్రొత్తతేనె నొక ఆఢకమును కలిపి సిద్ధమైన యా రసాయనమును నేతితో మాగినకుండలో నునిచి, పదునైదుదినములవరకును పదిలముగ నుంచవలెను.

పదునైదుదినములు కడచినపిమ్మట నాయౌషధమును జఠరాగ్నిబలము ననుసరి తగినమాత్ర గల్పించి యుపయోగించునది. మరియు నారసాయనము నుపయోగించు బంగరు, వెండి, పవడము, ఉక్కు, స్ఫటికము, ముత్యములు, వైడూర్యము, శంఖ. వెండి, వీనిభస్మము లన్నియు జేరి పైజెప్పిన యామలకచూర్ణమునకు పదునారవభ ముందునట్లు ఆఘృతమున జేర్చి అగ్నిబలానుగుణముగ సేవించునది. మరియు ది సేవించుతరి శరీరమున కాయాసమును గల్గించుపనులను స్త్రీసంభోగమును మానవలె ఔషధము జీర్ణమైనపిదప నరువదినాళ్లు సంబావుబియ్యపు అన్నమున ఆవుపాలను నే కలిపి భుజించవలెను.

ఇచ్చట సూత్రస్థానమున షడ్విరేచన శతాధ్యాయమున "ఐన్ద్రీబుషభక... అతిబలా ఇతి దశేమాని బల్యాని భవన్తి" (సూత్ర. ౪. అ. సూత్రము. ౩౦.)అనిచెప్ బల్యవర్గమును, "జీవకర్ష భకౌ......దశేమాని జీవనీయాని భవన్తి" (సూత్రస్థాన. ౪. సూత్రము. ౨౪.) అని చెప్పిన జీవనీయగణమును, "క్షీరిణీ......దశేమాని బృం ణీయాని భవన్తి" (సూత్రస్థాన. అ. ౪. సూత్రము. ౨౫.) అని చెప్పిన బృంహణీ వర్గమును "అమృతాభయా......దశేమాని వయస్థాపనాని భవన్తి" (సూత్రస్థాన. ౪. సూత్రము. ౨౩.) అని చెప్పిన వయస్థాపనవర్గమును గ్రహించునది.

పైజెప్పిన రసాయనగుణములు.

మూ. సర్వరోగప్రశమనం వృష్యమాయుష్యముత్తమం,
సత్త్వస్మృతిశరీరాగ్నిబుద్ధీన్ద్రియబలప్రదమ్.
పరమూర్జస్కరం చైవ వర్ణస్వరకరం తథా,
విషాఽలక్ష్మిప్రశమనం సర్వవాచోగతప్రదమ్.
సిద్ధార్థతాం చాభినవం వయశ్చ ప్రజాప్రియత్వం చ యశశ్చ లో
ప్రయోజ్యమిచ్ఛద్భిరిదంయథావత్ రసాయనంబ్రాహ్మముదారవీర్యమ్
(ఇతి ఇన్ద్రప్రోక్తరసాయనపరమ్

వ్యా. పైజెప్పబడిన రసాయనమును యథోక్తముగ సేవించినయెడ రోగ లన్నియు శమించును. సంభోగమునం దిచ్ఛ యధికమగును. ఆయువు వృద్ధినొందు సత్త్వమును (మనశ్శక్తిని), జ్ఞాపకశక్తిని, కాయాగ్నిని, బుద్ధిని, ఇంద్రియములను యుక్తములుగ జేయును. శరీరబలమును వర్ణమును కంఠస్వరమును బలపరచును. మును అలక్ష్మిని హరించును. సకలవిద్యలను అప్రయత్నముగ లభింపజేయును. తాగో

మనోరథము లీడేరును. నూత్నమైన యౌవనము కల్గును. ప్రజలకందరకును వీనియందు దను రాగము కల్గును. లోకమున మంచికీర్తి కల్గును. కావున పైజెప్పబడిన గుణవిశేషముల గోరువా రందరును ఈచెప్పబడిన బ్రాహ్మరసాయనమును విధ్యుక్తప్రకారముగ సేవించ వలెను. (ఇయ్యది యింద్రప్రోక్తమగు రెండవ బ్రాహ్మరసాయనము.)

కుటీప్రావేశిక-వాతాతపికరసాయనయోగ్యపురుషులు.

మూ. సమర్థానామరోగాణాం ధీమతాం నియతాత్మనాం,
కుటీప్రవేశః క్షణినాం (క్షమిణాం) పరిచ్ఛదవతాం హితః. 28
అతోఽన్యథా తు యే తేషాం సౌర్యమారుతికో విధిః,
తయోశ్శ్రేష్ఠతరః పూర్వః విధిస్స తు సుదుష్కరః. 29
రసాయనవిధిభ్రంశాత్ జాయేరన్ వ్యాధయో యది,
యథా స్వమౌషధం తేషాం కార్యం ముక్త్వా రసాయనమ్. 30

వ్యా. సమర్థులును, ఆరోగ్యవంతులును, బుద్ధిమంతులును, ఇంద్రియనిగ్రహము కలవారును, ఓర్పుకలవారును రసాయనవిధికి కావలసినవస్తుసమృద్ధికలవారును నగువారికి పైజెప్పబడిన కుటీప్రావేశికవిధిప్రకారము రసాయనము సేవించుట మిక్కిలి హితకర మగును. పైజెప్పిన లక్షణములు లేక వ్యతిరేకముగ నున్నవారికి వాతాతపికరసాయనవిధి హితమగును. అట్టి కుటీప్రావేశిక - వాతాతపికముల రెంటిలో మొదటిది (కుటీప్రావేశి కము) మిగుల శ్రేష్ఠమైనది; కాని అయ్యది మిక్కిలి కష్టముచే జేయందగి యుండును.

మరియు రసాయనము సేవించుతరి దానివ్యత్యాసమునం జేసి యేవియైన వ్యాధులు సంభవించునెడ తత్కాలమున రసాయనవిధానమును విడచి,అప్పుడు సంభవించిన ఆయా రోగములకుం దగినచికిత్సల జేయనగును.

రసాయనవిషయపురుషగుణ-ఆచారాదులు.

మూ. సత్యవాదినమక్రోధం నివృత్తం మద్యమైథునాత్,
అహింసకమనాయాసం ప్రశాన్తం ప్రియవాదినమ్. 31
జపశౌచపరం ధీరం దాననిత్యం తపస్వినం,
దేవగోబ్రాహ్మణాచార్యగురువృద్ధార్చనే రతమ్. 32
ఆనృశంస్యపరం నిత్యం నిత్యం కరుణవేదినమ్ (కారుణ్యవేదినమ్),
సమజాగరణస్వప్నం నిత్యం క్షీరఘృతాశినమ్. 33

దేశకాలప్రమాణజ్ఞం యుక్తిజ్ఞమనహంకృతం,
శస్తాచారమసఙ్కీర్ణం అధ్యాత్మప్రవణేన్ద్రియమ్. 34
ఉపాసితారం వృద్ధానాం ఆస్తికానాం జితాత్మనాం,
ధర్మశాస్త్రపరం విద్యాన్నరం నిత్యరసాయనమ్. 35
గుణైరేతైస్సముదితైః ప్రయుఙ్క్తే యో రసాయనం,
రసాయనగుణాన్ సర్వాన్ యథోక్తాన్ స సమశ్నుతే. 36

వ్యా. ఎల్లపుడును సత్యము బల్కువాడును, కోపము లేనివాడును, మద్యపానమును స్త్రీసంభోగమును విడచినవాడును, ప్రాణిహింస జేయనివాడును, శరీరమున కాయాసమును కల్గించుపనుల జేయనివాడును, శాంతచిత్తము కలవాడును, ప్రియవాక్యముల బల్కువాడును, మహామంత్రముల జపించుటకును పరిశుద్ధక్రియలయందును ఆసక్తి కలవాడును, ధైర్యము కలవాడును, ఎల్లపుడును దానధర్మముల జేయువాడును, తపస్సంపన్నుండును, దేవతలను గోవులను బ్రాహ్మణులను ఆచార్యుని (షడంగములతో గూడిన వేదములను అర్థముతో గూడ నుపదేశించినగురువును) తండ్రి మొదలగు గురువులను జ్ఞానముచేతను వయస్సుచేతను పెద్దలగువారిని (వీరినందరిని) పూజించుటయందాసక్తి కలవాడును, ఒకప్పుడును క్రూరకర్మల జేయనివాడును, ప్రాణిసామాన్యముగ కరుణ జూపువాడును, నిదురించుటయందును నిదుర మేల్కొంచుటయందును శాస్త్రానుసారముగ వ్యత్యాసము లేక నడచుకొనువాడును, ఎల్లప్పుడును పాలను నేతిని జేర్చి భుజించువాడును, దేశముయొక్కయు కాలముయొక్కయు పరిమాణమును దెలిసి (ఆయాదేశకాలానుగుణముగ) నటించువాడును, యుక్తిమంతుడును, అహంకారము లేనివాడును, ప్రశస్తమైన యాచారసంపత్తి కలవాడును, సత్కులమున బుట్టినవాడును, అధ్యాత్మజ్ఞానమునందు ఆసక్తములగు నింద్రియవ్యాపారము కలవాడును, పెద్దల సేవించువాడును, ఆస్తికులను ఇంద్రియనిగ్రహముకలవారిని సహవాసము చేయువాడును, ధర్మశాస్త్రములలో విధించిన ప్రకారము నడచుకొనువాడును నగుపురుషుని స్వభావముచేతనే రసాయన గుణములు కలవానిగ నెరుంగునది.

మరియు పైజెప్పినసత్యము మున్నగుగుణవిశేషములు గల పురుషుడు పైజెప్పిన రసాయనముల సేవించినచో రసాయవిధికి జెప్పినగుణముల నన్నిటిని పూర్తిగ నొందగలడు. (పైజెప్పిన గుణసంపత్తి గల్గి రసాయనమును సేవించినచో రసాయనమున జెప్పిన గుణములన్నియు పూర్తిగ గల్గుననియు పైజెప్పినగుణములు లేనియెడ రసాయనమున జెప్పినగుణములు పూర్తిగ నొందనేరడనియు ముఖ్యభావము).

మరియు 'ఆచార్యగురువృద్ధార్చనే రతః' అనుచోట "ఉపనీయ తు యః పూర్వం వేదమధ్యాపయేద్ద్విజః, సార్థం చ సరహస్యం చ తమాచార్యం విదుర్బుధాః." అను మనువచనము ననుసరించి ఉపనయనము జేసి రహస్యార్థముతో సాంగములగు వేదమును జదివించినగురువు ఆచార్యుడనియు, తండ్రి మున్నగువారు సామాన్యగురువులనియు భేదము నెరుంగునది.

మనశ్శరీరశుద్ధులకు రసాయనసిద్ధి, ఇతరులకు లేదనుట.

మూ. యథా స్థూలమనిర్వాహ్య దోషాన్ శారీరమానసాన్,
రసాయనగుణైర్జన్తుః యుజ్యతే న కదాచన. 37
యోగా హ్యాయుఃప్రకర్షార్థాః జరారోగనిబర్హణాః,
మనశ్శరీరశుద్ధానాం సిధ్యన్తి ప్రయతాత్మనామ్. 38
తదేతన్న భవేద్వాచ్యం సర్వమేవ హతాత్మసు,
అరుజేభ్యో(అరజోభ్యో)ద్విజాతిభ్యః శుశ్రూషా యేషు నాస్తి చ.

వ్యా. శరీరమునకు సంబంధించిన వాతాదిదోషములను మనస్సునకు సంబంధించిన రజస్తమోరూపదోషములను పూర్తిగ నివర్తిపగుపకయే రసాయనముల సేవించినచో రసాయనముల గుణముల నెక్కప్పుడు నొందనేరడు. మరియు నాయువును వృద్ధినొందించుటకును జరారోగముల నివర్తింపజేయుటకును ఏర్పడిన యీరసాయనయోగములు మనశ్శరీరములు శుద్ధములై యింద్రియములను తనవశమున నుంచుకొనినవారికి తప్పక ఫలవంతము లగును. మరియు నింద్రియనిగ్రహము లేనివారికిని, రజోగుణము లేకయుండు బ్రాహ్మణుల శుశ్రూష లేనివారికిని యీరసాయనవిధానమును జెప్పంపగదు.

వైద్యుని పూజించుట యావశ్యకమనుట.

మూ. యే రసాయనసంయోగాః వృష్యయోగాశ్చ యే మతాః,
యచ్చౌషధం వికారాణాం సర్వం తద్వైద్యసంశ్రయమ్. 40
ప్రాణాచార్యం బుధస్తస్మాత్ ధీమన్తం వేదపారగం,
అశ్వినావివ దేవేన్ద్రః పూజయేదతిశక్తితః. 41

వ్యా. రసాయనయోగంబులును, వృష్యయోగంబులును, జ్వరాదిరోగముల నుద్దేశించి చెప్పబడిన యౌషధంబులును ఇవి యన్నియు వైద్యుని ఆశ్రయించి యుండును. కావున అట్టి ప్రాణాచార్యులును (పైజెప్పిన రసాయనాదిత్రయము నుపయోగించి ప్రాణసంరక్షణము జేయువాడు) ప్రతిభాశాలియు ఆయుర్వేదపారంగతుడు నగు వైద్య

వరుని అశ్వినీదేవతల నింద్రుడు పూజించువిధమున తమశక్తికి వంచనసేయక గౌరవి
వలెను. (ఇచ్చట 'ప్రాణాచార్య' అనుచోట 'ప్రాణిపర్య' అనుపాఠాంతరము కల
రసాయనాదియోగములకెల్ల నాశ్రయమగుటం జేసి మనుజులలో పూజార్హుడై ప్ర
డని భావము.)

వైద్యుని ప్రాశస్త్యము.

మూ. అశ్వినౌ దేవభిషజౌ యజ్ఞవాహావితి స్మృతౌ,
దక్షస్య హి శిరశ్ఛిన్నం పునస్తాభ్యాం సమాహితమ్.
ప్రశీర్ణాః దశనాః పూష్ణో, నేత్రే నష్టే భగస్య చ,
వజ్రిణశ్చ భుజస్తమ్భః తాభ్యామేవ చికిత్సితః
చికిత్సితశ్చ శీతాంశుః గృహీతో రాజయక్ష్మణా,
సోమాభిపతితశ్చన్ద్రః కృతస్తాభ్యాం పునస్సుఖీ
భార్గవశ్చ్యవనః కామీ వృద్ధస్సన్ వికృతిం గతః,
వీతవర్ణస్వరోపేతః కృతస్తాభ్యాం పునర్యువా.
ఏతైశ్చాన్యైశ్చ బహుభిః కర్మభిర్భిషగుత్తమౌ,
బభూవతుర్భృశం పూజ్యావిన్ద్రాదీనాం మహాత్మనామ్.
గ్రహాః స్తోత్రాణి మన్త్రాణి తథా నానా (న్యాని) హవీంషి చ,
ధూమ్రాశ్చ పశవస్తాభ్యాం ప్రకల్ప్యన్తే ద్విజాతిభిః.
ప్రాతశ్చ సవనే సోమం శక్రోఽశ్విభ్యాం సహాశ్నుతే,
సౌత్రామణ్యాం చ భగవాన్ అశ్విభ్యాం సహ మోదతే.
ఇన్ద్రాగ్నీ చాశ్వినౌచైవ స్తూయన్తే ప్రాయశో ద్విజైః,
స్తూయన్తే వేదవాక్యేషు న తథా న్యా హి దేవతాః.
అజరైరమరైస్తావత్ విబుధైస్సాధిపైర్ధ్రువైః,
పూజ్యేతే ప్రయతైరేవం అశ్వినౌ భిషజావితి.
మృత్యువ్యాధిజరావశ్యైః దుఃఖప్రాయైస్సుఖార్థిభిః,
కిం పునర్భిషజో మర్త్యైః పూజ్యాస్స్యుర్నాతిశక్తితః.

వ్యా. అశ్వినీదేవతలు దేవతలకు చికిత్సజేయు వైద్యులనియు, యజ్ఞమునకు క
వించిన విఘ్నమును నివర్తింపజేసి నిర్విఘ్నముగ నెరవేర్చినవారనియు వేదములు ముని

ప్రమాణగ్రంథములయందు చేర్కొనబడినది. దక్షునియాగమునందు వీరభద్రునిచే ఛేదింపబడిన దక్షునిశిరస్సును అశ్వినీదేవతలు మరల మునుపటివలె నతికించి యాగమును నిర్విఘ్నముగ పూర్తిజేయించిరి. పూష అనుపేరుగల సూర్యునికి ఊడి రాలిపోయిన దంతములను మరల యథాస్థితిగ చక్కజేసిరి. భగుడను నామాంతరముకల సూర్యునికి పోయిన కన్నులను మరల నెప్పటివలె నుండునట్లు చక్కజేసిరి. ఇంద్రునకు భుజము స్తంభించి కదలకుండిన, దానికి చికిత్సజేసి చక్కబరచిరి. చంద్రునకు రాజయక్ష్మము (క్షయరోగము) సంభవించినపుడు చికిత్సజేసి యారోగ్యరాజమును మాన్పిరి. చంద్రుడు ఒకసమయమున అధికముగ సోమపానము జేసినందువల్ల కల్గినబాధను కూడ తగుచికిత్స జేసి స్వస్థపరచిరి. భృగువంశజుడగు చ్యవను ముసలితనము సంప్రాప్తించి కంఠస్వరంబును శరీరవర్ణంబును మారి వికృతిజెందియు కామోపభోగములయం దనురాగము కల్గియున్న తరి వానికి రసాయనవిధిరూపమైనచికిత్స జేసి ముదిమిని పోగొట్టి యౌవనమును మరల యథాస్థితిగ నిలిపి చెడిన రూపవర్ణస్వరాదులు చక్కగ నుండునట్లు చేసి కామోపభోగ ముల ననుభవింపజేసిరి. (ఈగాథ—"యువం చ్యవానమశ్వినాజరంతం......చక్రథు శ్శచీభిః" అను ఋగ్వేదమునందలి ఋక్కుచే తెలిసెడి). ఇవియేగాక యుత్తరములగు నిట్టి కర్మవిశేషములచే గూడ అశ్వినీదేవతలు వైద్యోత్తములనియు దానం జేసి మహనీయు లగు నింద్రాదిదేవతలచే మిక్కిలి పూజింపదగి యున్నారు.

మరియు:—అగ్నిష్టోమాది యాగములయందు 'గ్రహము' అనుసోమపాత్రము లచే నశ్వినీదేవతల నుద్దేశించి "యావాంకశామదుమత్యశ్వినా......మాధ్వీభ్యాం త్వా" "ప్రాతర్యుజౌ...అశ్విభ్యాం త్వా" (యజుస్సంహిత. కాం-౧. ప్ర. ౪. అ. ౬, ౭.) ఇత్యాది మంత్రములచే సోమమును గ్రహిహోమము చేయబడును. అశ్వినీదేవతల నుద్దే శించి సామగానరూపమైన స్తోత్రములచే నుద్గాతలును, అశ్వినీసహస్రము మున్నగు శస్త్ర ములచే హోతలును, హోమమంత్రములచే నధ్వర్యులును యాగవిశేషములయందు స్తుతి యించెదరు.

మరియు అశ్వినీదేవతల నుద్దేశించి పురోడాశము, ఆమిక్ష, చరువు మున్నగు నానావిధములైన హవిస్సులును; ధూమ్రవర్ణములైన యాగపశువులును ఆయాయాగ విశేషములయందు బ్రాహ్మణులచే విధ్యుక్తములుగ గల్పింపబడును. యాగములలో ప్రాత స్సవనమునందు ఇంద్రుడు అశ్వినీదేవతలతో గూడి సోమపానము జేయును. సౌత్రామణి యను యాగవిశేషమునందు ఐశ్వర్యసంపన్నుడైన యింద్రుడు అశ్వినీదేవతలం గలిసి సంతుష్టుడై యుండును. అట్టియాగములయందు ఇంద్రుడును, అగ్నియు, అశ్వినీదేవత లును, బ్రాహ్మణులచే విశేషముగ స్తుతియింపబడుదురు. మరియు వేదమంత్రములయందు

అశ్వినీదేవతల స్తుతించినట్లు ఇతరదేవతల స్తుతించినట్లు కానంబడదు. (ఇట్టికారణములచేత అశ్వినీదేవతలు అందరకును మిక్కిలి వారివారిశక్తికన్న నధికముగ బూజింపదగినవారని ప్రకరణముఖ్యాభిప్రాయము).

మరియు జరామరణములు లేక స్వతంత్రశక్తి పూర్తిగ కల్గి చలనము లేక స్థిరముగ నుండు దేవతలే మిక్కిలి మనోనియమముతో శ్రద్ధాభక్తియుక్తులై వైద్యవరులగు నశ్వినీదేవతలను మిక్కిలి గౌరవముతో బూజించుచుండ; జరామరణములకు వశులై నానావిధవ్యాధులచే బీడింపబడుచు సుఖము నభిలషించుమానవులు వైద్యులను వారివారి శక్తికి మిక్కుటముగ భక్తిశ్రద్ధలతో పూజించుట యావశ్యకమని వేరుగ చెప్పనక్కఱ లేదు. (పూజార్హులని భావము).

ప్రాణాచార్యవైద్యగుణములు.

మూ. శీలవాన్ మతిమాన్ యుక్తః ద్విజాతిశ్శాస్త్రపారగః,
(త్రిజాతిశ్శాస్త్రపారగః)
ప్రాణిభిర్గురువత్ పూజ్యః ప్రాణాచార్యస్స హి స్మృతః. 52
విద్యాసమాప్తౌ భిషజః ద్వితీయా (తృతీయా) జాతిరుచ్యతే,
అశ్నుతే వైద్యశబ్దం హి న వైద్యః పూర్వజన్మనా. 53
విద్యాసమాప్తౌ బ్రాహ్మం వా సత్వమార్షమథాపి వా,
ధ్రువమావిశతి జ్ఞానాత్ తస్మాద్వైద్యః ద్విజః (త్రిజః) స్మృతః.54
నాభిధ్యాయేత్ న చాక్రోశేత్ అహితం న సమాచరేత్,
ప్రాణాచార్యం బుధః కశ్చిత్ ఇచ్ఛన్నాయురనిత్వరమ్. 55

వ్యా. మంచిస్వభావము బుద్ధియు యోజనాశక్తియు కలిగి యాయుర్వేదమను శాస్త్రమును పూర్తిగ నభ్యసించి త్రిజుడైన వైద్యవరుడు ప్రాణాచార్యుడు (ప్రాణమున కపాయకరములగు నాధివ్యాధుల నివర్తింపజేసి కాపాడు) అనబడును. అట్టివైద్యవరుడు మనుజులచే గురువువలె బూజింపదగును.

మరియు ('జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః' అనువచనప్రకారము ఉపనయనముచే బ్రాహ్మణుడు ద్విజుడు (రెండుమార్లు పుట్టినవాడు) అనబడును). శిష్యోపనయనీయ విధ్యుక్తప్రకారము ఆయుర్వేదాంగముగ నుపనయనవిధి నాచరించి గురువులచెంత నాయుర్వేదవిద్యను పూర్తిగ నభ్యసించి సమాప్తియైనపిదప నాద్విజునకు మూడవజన్మము (ఆయుర్వేదోపనయనరూప తృతీయజన్మము) కల్గును. (అప్పుడు వాడు

త్రిజశబ్దముచే జెప్పందగియుండును) ఆయుర్వేదాధ్యయనసమాప్తిరూప తృతీయజన్మమునందున త్రిజుడై 'వైద్య' అనుపదముచే జెప్పదగియుండునుగాని కేవలము ద్విజత్వమాత్రమున నే వైద్యపదవాచ్యుడు కాజాలడు.

మరియు:—ఉపనయనపూర్వకవిద్యాభ్యాసము పూర్తియైనపిదప బ్రాహ్మ (వేదసంబంధమైన) జ్ఞానంబును, ఆర్ష (ఋషులచే గమనింపబడిన యాయుర్వేదవిషయకమైనని జ్ఞానంబును స్థిరముగ వైద్యునకు నిలబడును; అట్టిజ్ఞానముచేత వైద్యవరుడు త్రిజుడ) చెప్పబడును. (వేదాధ్యయనము పూర్తి యైనపుడు వేదసంబంధజ్ఞానము స్థిరమగుననియు, ఆయుర్వేదాధ్యయనము పూర్తియైనపుడు ఋషిదృష్టమైన యాయుర్వేదజ్ఞానము దృఢమగుననియు, అట్టి జ్ఞానగరిమనుబట్టి వైద్యుడు త్రిజుడనియు చెప్పబడుననియుభావము)

అట్టి వైద్యవరునకు సంబంధించిన ధనాదుల నపహరింప యత్నింప దగదు. వానిపై నాక్రోశము జూపదగదు. వానికి హితములు కానిపనుల నాచరింపదగదు. ప్రాణాచార్యుడైన యావైద్యవరునకు ఒకప్పుడును శాశ్వతమగు నాయువును కోరువాను జుడు ప్రతికూలము నాచరింపంజనదు.

ఇచ్చట "ద్విజ త్రిజ" అనుపాఠభేదములు కన్పట్టుచున్నవి. అందు 'త్రిజ' పదమునే ప్రధానముగ జేసి వ్యాఖ్యానము చేయబడినది. ద్విజ అనుపదమునకు శాస్త్రాంతరమున నిర్వచనంబును ప్రయోజనంబును జెప్పబడినవి. విమానస్థానమునందలి రోగభిషగ్జితీయాధ్యాయమున "తముపస్థితమాజ్ఞాయసమే..." చ. విమాన. అ. ౮. సూ. ౧౦-౧౧) అని యుపక్రమించి శిష్యోపనయనవిధి హోమాదిపూర్వకముగ నుపదేశించి, అధ్యయన-అధ్యాపనవిధులును శిష్యాచార్య నియమాదులును విస్తృతముగ జెప్పబడినవి. ఆపద్ధతి నవలంబించి నియమముతో నాయుర్వేదాధ్యయనము సక్రమముగ జేసి పూర్తియైనవాడు, (వేదాధ్యయనము పూర్తిగావించినమాణవకుడు ద్విజుడని చెప్పబడువిధముగ) త్రిజుడని చెప్పబడుట సమంజసముగ నుండునని యీప్రకరణమున త్రిజశబ్దము నే గ్రహించి నిర్వచనము చేయబడినది. మరియు నట్టివైద్యవరుడు (ఒకగురువు తనశిష్యుని సద్గుణముల నుపదేశించి చక్కదిద్దువిధముగ) ప్రాణమునకు గల్గు సంకటములను చికిత్సావిధానముచే దూరంబుచ్చి కాపాడుటంజేసి ఆచార్యసాదృశ్యమునుజూపి "ప్రాణాచార్య" అనుపదముచే దేర్కొనంబడియె.

వైద్యున కుపకృతిచేయుట యావశ్యకము.

మూ. చికిత్సితస్తు సంశ్రుత్య యోవాఽసంశ్రుత్య మానవః,
నోపాకరోతి వైద్యాయ నాస్తి తస్యేహ నిష్కృతిః. 56

వ్యా. వైద్యునివలన తగుచికిత్స నందినమానవుడు వైద్యునకు తాను ముందు ఇచ్చెదనని చెప్పియున్నను చెప్పకయున్నను ప్రతిఫలముగ తనశక్తికొలది యుపకరి... యెవరుందురో అట్టివారికి నిష్కృతి యెకప్పుడును కల్గనేరదు.

రోగివిషయమై వైద్యుడుండవలసినపద్ధతి.

మూ. భిషగప్యాతురాన్ సర్వాన్ స్వసుతానివ యత్నవాన్,
ఆబాధేభ్యో హి సంరక్షేత్ ఇచ్ఛన్ ధర్మమనుత్తమమ్.

వ్యా. వైద్యుడును రోగుల నందరిని తారతమ్యభేదమెన్నక మిక్కిలి ప్రయ... ముతో శ్రద్ధగా తనబిడ్డలనువలె గమనించి వారికి సంభవించిన బాధలనుండి తొలగి... కాపాడవలెను. అట్లు చేసినచో వైద్యుడు తాను కోరినప్రకారము ధర్మము ... సాయపడును.

వైద్యునికుండవలసిన గుణములు.

మూ. ధర్మార్థంచార్థకామార్థం(నార్థకామార్థం) ఆయుర్వేదో మహర్షి...
ప్రకాశితో ధర్మపరైః ఇచ్ఛద్భిస్థానమక్షరమ్.
నార్థార్థం (నాత్మార్థం) నాపి కామార్థం అథ భూతదయాం ప్ర...
వర్తతే యశ్చికిత్సాయాం స సర్వమతివర్తతే.
కుర్వతే యే తు వృత్త్యర్థం చికిత్సాపణ్యవిక్రయం,
తే హిత్వా కాఞ్చనం రాశిం పాంసురాశిముపాసతే.

వ్యా. ధర్మము, అర్థము, కామము అను నీమూడు పురుషార్థములకుగాను మ... ర్షులు మిక్కిలి ధర్మమునం దాసక్తి కల్గి నాశరహితమైన పరమపదమును కోరి యా... ర్వేదమును ప్రకాశింపజేసిరి.

మరియు నేవైద్యుడు కేవలము ద్రవ్యమునైనను కోరికనైనను తలంపక స... భూతములయందును దయగల్గి చికిత్సజేయునో అట్టివైద్యవరుడు అన్నివిషయములం... దును అడ్డు లేక సుఖముగ నుండగలడు.

అటు గాక యేవైద్యులు చికిత్సను విక్రయింప దగిన ధనముగ దలచి య... తురులై తమ జీవనార్థము చికిత్సను డబ్బుకు విక్రయించి జీవించెదరో అట్టివైద్యు... బంగరు ప్రోవును వదలి మట్టిదిబ్బ నాశ్రయించినవారగుదురు. (ధర్మమును దయ... కొంచెమైన దలంచక తమపొట్టకూటికై రోగుల బీడించి డబ్బు లాగి చికిత్స జేయువా... ధర్మమువలన గల్గు పారత్రికసుఖమునకు దూరులై కేవలము కుక్షింభరు లగుదు... భావము).

మూ. దారుణైః కృష్యమాణానాం గదైర్వైవస్వతక్షయం,
ఛిత్త్వా వైవస్వతాన్ పాశాన్ జీవితం యః ప్రయచ్ఛతి. 61
ధర్మార్థదాతా సదృశ స్తస్య నేహోపలభ్యతే,
న హి జీవితదానాద్ధి దానమన్యద్విశిష్యతే. 62
పరో భూతదయా ధర్మ ఇతి మత్వా చికిత్సయా,
వర్తతే యస్స సిద్ధార్థః సుఖమత్యన్తమశ్నుతే. 63

వ్యా. యమపాశములబోలె మిక్కిలి క్రూరములగు రోగములచే నాకర్షింపబడి యమసదనమునకు బోవ సిద్ధముగ నున్నరోగిని యమపాశతుల్యములగు రోగముల ద్రెంపి ప్రాణదానము చేసి కాపాడు వైద్యునకన్న ధర్మార్థముల సాధించుమానవుడు వేరొక డుండబోడు. లోకమున ప్రాణములు అందరకును మిక్కిలి యభిలషణీయములు కావున నట్టిప్రాణదానమునకన్న ప్రశస్తమైనది వేరొండు దానము లేదు. (కావున ప్రాణదానము చేయువైద్యుడు మిగుల శ్లాఘాపాత్రుడని భావము).

మరియు భూతదయారూపమైనధర్మము మిక్కిలి యుత్కృష్టమైనది యని తలంచి చికిత్స జేయువైద్యుడు ఇష్టసిద్ధికలవాడై మిక్కిలి సుఖమును పొందగలడు.

చతుర్థపాదవిషయసంగ్రహము.

మూ. ఆయుర్వేదసముత్థానం దివ్యౌషధవిధిం శుభం,
అమృతాల్పాన్తరగుణం సిద్ధిం రత్నరసాయనమ్. 64
సిద్ధేభ్యో బ్రహ్మచారిభ్యః యదువాచామరేశ్వరః,
ఆయుర్వేదసముత్థానే తత్సర్వం సంప్రకాశితమ్. 65

వ్యా. ఆయుర్వేదోత్పత్తిపరంపరాప్రకారము, కొంచె మించుమించుగ నమృతముతో సమానగుణంబులు గల్గి సిద్ధంబులును శ్రేష్ఠంబులు నగురసాయనయోగంబులును, ఇంద్రుడు సిద్ధులకును బ్రహ్మచారులకును నుపదేశించిన రసాయనయోగంబులును, ఈ యాయుర్వేదసముత్థానీయమను రసాయనపాదమున వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సితస్థానే
ప్రథమాధ్యాయే ఆయుర్వేదసముత్థానీయో నామ
రసాయనపాదశ్చతుర్థః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకునిచే సంస్కరింపబడినదియు నగు చ
సంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున ప్రథమాధ్యాయమ
నాయుర్వేదసముత్థానీయమను రసాయనపాదము నాల్గవదియు అధ్యాయంబు
సంపూర్ణము.

ద్వితీయాధ్యాయము — ప్రథమపాదము.

అవతరణిక:— పైయధ్యాయప్రారంభమున— "భేషజం ద్వివిధం చ తత్. స్వ
స్యౌజస్కరం కిఞ్చిత్ కిఞ్చిదార్తస్య రోగనుత్" అని యౌషధమును ద్వివిధమ
జెప్పి, అందు స్వస్థౌజస్కరౌషధము వృష్య-రసాయన భేదముచే రెండు తెరంగులని య
దేశింపబడినది. ఆరెంటిలో రసాయనము పైయధ్యాయమున విపులముగ నిరూపితమ
అందు రెండవది యగు వృష్యము ఈయధ్యాయమున వివరింపబడును. వాజీకరణస్వరూ
పము పైయధ్యాయమున— "అపత్యసన్తానకరం......వాజీకరణమేవ తత్" (చికిత్సి
అ. ౧. శ్లోక. ౯-౧౨) అనువాక్యముచే నిరూపింపబడినది.

మూ. అథాతస్సంయోగశరమూలీయం వాజీకరణపాదం వ్యాఖ్యా
స్యామః.
ఇతి హ స్మాహ భగవానాత్రేయః.

వ్యా. రసాయనౌషధమును జెప్పినపిదప సంప్రయోగశతమూలీయమను వా
రణపాదము భగవానుడగు నాత్రేయు డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుం
నట్లు వివరింపబడునని యర్థము.

(సంయోగశరమూలీయమన:— "సంయోగశ్శరమూలానామస్మిన్నస్తీతి-సంయో
శరమూలీయః" అనువ్యుత్పత్తిచేత శరవరి మూలప్రయోగము కలయోగములతో గూ
పాదము సంయోగశరమూలీయమని పాదసంజ్ఞ నెరుంగునది).

వాజీకరణావశ్యకత.

మూ. వాజీకరణమన్విచ్ఛేత్ పురుషో నిత్యమాత్మవాన్,
తదాయత్తౌ హి ధర్మార్థౌ ప్రీతిశ్చ యశ ఏవ చ.
పుత్రస్యాయతనం హ్యేతత్ గుణాశ్చైతే సుతాశ్రయాః,

వ్యా. (ఏయౌషధమును సేవించుటచే పురుషుడు అధికబలము కల్గి అడ్డు
స్త్రీలతో గుఱ్ఱమువలె సంభోగము జేయగల్గునో ఆయౌషధము వాజీకరణమునబడు

ఈయర్థము "అవాజీ వాజీవ అత్యర్థం మైథునే శక్తః క్రియతే యేన-తత్ వాజీకరణమ్" అనువిగ్రహముకల చ్వి ప్రత్యయాంతముచే సిద్ధించును. గుఱ్ఱముకానిమనుజుడు గుఱ్ఱమువలె బలాధికుడై స్త్రీసంభోగమునం దప్రతిహతముగ బ్రవర్తించునట్లుచేయు నౌషధము వాజీకరణమని నిష్కృష్టార్థము. ఈవిషయమునే "వాజీవాతిబలో యేన యాత్యప్రతిహతః స్త్రియమ్" అని స్థలాంతరమున జూపిరి).

ధర్మంబును, అర్థంబును, ప్రీతియు, యశంబును గల్గుటకు పుత్రుడు ఆశ్రయముగ నుండును. అట్టిపుత్రుడు జనించుటకు వాజీకరణము కారణముగ నుండును; కావున లోకమున పైజెప్పినధర్మము మున్నగుగుణముల గోరి వానికాశ్రయమగు పుత్రోత్పత్తి నభిలషించు యౌవనవంతుడగు సత్పురుషుడు రసాయనసేవనానంతరము వాజీకరణమును ప్రతిదినంబును సేవింప బ్రయత్నింపవలెను.

ఇచ్చట:—'పురుషః' అని చెప్పుటవలన సంభోగార్హుడగు యౌవనము కలపురుషుడె వాజీకరణమును సేవింపవలెగాని సంభోగనిషిద్ధులగు బాలురును వృద్ధులును సేవింపదగదని సూచితము. బాలవృద్ధులు సంభోగానర్హులని స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:— "అతిబాలో హ్యసంపూర్ణసర్వధాతుః స్త్రియో వ్రజన్, ఉపతప్యేత సహసా తటాకమివ కాజలమ్. శుష్కం రూక్షం యథాకాష్ఠం జన్తుజగ్ధం విజర్జరమ్. స్పృష్టమాశు విశీర్యేత తథా వృద్ధః స్త్రియో వ్రజన్" మిక్కిలి బాలునకు రసాదిధాతువులు సంపూర్ణములు కాకయుండును. కావున వాడు స్త్రీసంభోగము చేసినచో స్వల్పజలముకల సరస్సు సూర్యునియాతపముచే (ఎండచే) యెండిపోవునట్లు రసాదిధాతువులు శుష్కించి క్షీణించును. మిక్కిలి ముసలియగువాడు స్త్రీసంభోగము చేసినచో (ఎండి నిస్సారమై కీటాదులచే పిప్పిబట్టి రంధ్రములు చేయబడిన కట్టెను తాకినంతమాత్రముననే విఱుగునట్లు) చెడును; కావున బాల-వృద్ధులు సంభోగానర్హులని భావము.

మరియు:—రసాయనము జరామరణముల నివర్తిజేసి యనంతాయువును గల్గించుటంజేసి ఫలాధికముగ నుండును. వాజీకరణము కేవలము ఐహికసుఖసాధన మగుటంజేసి స్వల్పఫలదము; కావున రసాయనమును సేవించుటమొదటిపని. లేక వాజీకరణమును సేవించుట రెండవపక్షము. అనువిషయమును సూచించుటకై 'అన్విచ్ఛేత్, (అను-ఇచ్ఛేత్)" అని చెప్పబడినది. 'నిత్యం' అని చెప్పుటచేత రసాయనసేవనమువలె నొకసారి మాత్రము కాక వాజీకరణము నిరంతరముగ నుపయోగింపవలెనని తెలిసెడి. 'ఆత్మవాన్' అనువిశేషణముచేత నింద్రియముల తనవశమున నుంచుకొని నియమముతో గూడిన యుత్తమపురుషుడు ధర్మాదిసాధనభూతమగు పుత్రుని గోరి వాజీకరణమును సేవించవలెనుగాని, దుర్వృత్తుడై తనకిచ్చవచ్చినట్లు పలుమారు కల భోగ దుష్టుడు సేవించినచో నగమ్యాగమనాది

పాపకృత్యముల జేయ సమకట్టును కావున అట్టిదురాత్ములు వాజీకరణము సేవింపదగరని యర్థము.

వాజీకరణయోగములలో స్త్రీ శ్రేష్ఠమనుట.

మూ. వాజీకరణమగ్ర్యం చ క్షేత్రం స్త్రీ యా ప్రహర్షిణీ. 4
ఇష్టా హ్యేకైకశోఽప్యర్థాః పరం ప్రీతికరాః స్మృతాః,
కిం పునః స్త్రీశరీరే యే సఙ్ఘాతేన ప్రతిష్ఠితాః. 5
స్త్ర్యాశ్రయో హీన్ద్రియార్థో యః స ప్రీతిజననోఽధికం,
స్త్రీషు ప్రీతిర్విశేషేణ స్త్రీష్వపత్యం ప్రతిష్ఠితమ్. 6
ధర్మార్థౌ స్త్రీషు లక్ష్మీశ్చ స్త్రీషు లోకాః ప్రతిష్ఠితాః,
సురూపా యౌవనస్థా యా లక్షణైర్యా విభూషితా 7
యా వశ్యా శిక్షితా యా చ సా స్త్రీ వృష్యతమా మతా,

వ్యా. పురుషునిమనసున నుల్లాసమును గల్గించు స్త్రీ క్షేత్రరూపమై ముఖ్యమైన వాజీకరణ మగును. (లోకమున భూరూపమైన క్షేత్రమున నాటబడిన విత్తనమును మొలువజేయు విధమున పురుషునిచే విసర్జింపబడిన శుక్రమునకు స్థానమై పుత్రోత్పాదక మగుటంజేసి స్త్రీ క్షేత్రమని చెప్పంబడినది).

మరియు:—మనసుకింపైన యింద్రియార్థములు (శబ్ద-స్పర్శ-రూప-రస-గంధ ములు) ఒక్కొకటియు మిక్కిలి ప్రీతిని కల్గించును. అవియన్నియు స్త్రీశరీరమునందు ఒక్కుమ్మడి చేరియున్నచో నాస్త్రీ మనసునుల్లాసమును గల్గించుట యాశ్చర్యమా? స్త్రీని యాశ్రయించియుండునింద్రియార్థసముదయము మిక్కిలి యధికముగ పురుషునకు తప్పక ప్రీతి బుట్టించును. స్త్రీలయందు ప్రీతియు, సంతతియు, ధర్మంబును, అర్థంబును, సంప దయు, లోకములును స్థిరములుగ నిలచియుండును.

కావున మంచిరూపవతియు, యౌవనవతియు, కళాశాస్త్రమున జెప్పబడిన పద్మి న్యాదిలక్షణములతో గూడినదియు, తనకు వశ్యురాలును, గీతవాద్యనృత్యాదికళలయందు శిక్షితురాలును నగుస్త్రీ శ్రేష్ఠమైన వృష్యమగును. (అట్టిస్త్రీ కామోద్రేకమును గల్గిం చుటం జేసి ప్రధానముగ వృష్యమగునని భావము).

ఇచ్చట సకలధర్మములయందును భార్యతో గూడియున్నపుడే అధికారి యగును కావున ధర్మమును, అనురాగవతియగుస్త్రీ యర్థమును రక్షించుటంజేసి యర్థంబును,

స్త్రీలయం దాశ్రయించియుండునుకావున 'ధర్మార్థౌ స్త్రీషు' అని చెప్పబడినది. స్త్రీలయందు లక్ష్మి యావహించియుండునప్పుడు సంపత్తు కల్గునుకావున "లక్ష్మీశ్చ స్త్రీషు" అని చెప్పబడినది.

సంభోగార్హవృష్యతమస్త్రీలక్షణములు.

మూ. నానాభక్త్యా తు లోకస్య దైవయోగాచ్చ యోషితామ్. 8
తం తం ప్రాప్య వివర్ధన్తే నరం రూపాదయో గుణాః,
వయోరూపవచోహావైః యా యస్య పరమాఙ్గనా. 9
ప్రవిశత్యాశు హృదయం దైవాద్వా కర్మణోఽపి వా,
హృదయోత్సవరూపా యా యా సమానమనశ్శయా. 10
సమానసత్త్వా యా వశ్యా యా యస్య ప్రీయతే ప్రియైః,
యా పాశభూతా సర్వేషాం ఇన్ద్రియాణాం పరైర్గుణైః. 11
యయా వియుక్తో నస్త్రీకం అరతిర్మన్యతే జగత్,
యస్యా ఋతే శరీరం నా ధత్తే శూన్యమివేన్ద్రియైః. 12
శోకోద్వేగాఽరతిభయైః యాం దృష్ట్వా నాభిభూయతే,
యాతి యాం ప్రాప్య విస్రమ్భం దృష్ట్వా హృష్యత్యతీవయామ్.
అపూర్వామివ యాం యాతి నిత్యం హర్షాతివేగతః,
గత్వా గత్వాపి బహుశో యాం తృప్తిం నైవ గచ్ఛతి. 14
సా స్త్రీ వృష్యతమా తస్య; నానాభావా హి మానవాః,
అతుల్యగోత్రాం వృష్యాం చ ప్రహృష్టాం నిరుపద్రవామ్. 15
శుద్ధస్నాతాం వ్రజేన్నారీం అపత్యార్థీ నిరామయః,

వ్యా. లోకము పలుదెరంగులైన యభిప్రాయములు కల్గియుండుటంజేసి, పూర్వజన్మసంచితమగు కర్మసంబంధమువలనను, పైని వివరింపబడిన స్త్రీలయొక్క రూపాదిగుణములు (తత్తత్కర్మానుగుణముగ) ఆయాపురుషుల జేరి వృద్ధినొందును. కావున నేస్త్రీ వయస్సుచేతను రూపవిశేషముచేతను వాక్చాతుర్యముచేతను హావభావాదిశృంగారచేష్టలచేతను పూర్వజన్మకృతకర్మవాసనావశముననైనను ఈజన్మమున జేయబడిన వశీకరణకర్మవిశేషములవలననైనను ఏమనుజుని మనస్సున శీఘ్రముగ ప్రవేశించి (నచ్చి)యుండునో; ఆస్త్రీ యాపురుషునకు వృష్యతమ యైయుండును. మరియు,—ఏస్త్రీ యేపురుషునకు

మనస్సు కుల్లాసమును గల్గించునదియు, వానికి సమముగ మదనావేశము కల్గినదియు, సమానమగు మనోఽభిప్రాయము కల్గినదియు, వశ్యురాలై యనుకూలముగ నుండునదియు, ప్రియవచనాములచే ప్రీతిబుట్టించునదియు, చక్షురాదీంద్రియములకెల్ల శ్రేష్ఠములగు తనగుణవిశేషములచేత పాశమున గట్టినవిధముగ వశముగ జేసికొనునదియు నగునో; ఏస్త్రీని జూచినప్పుడు భయంబును ఉద్వేగంబును శోకంబును విరక్తియు పురుషునకు కల్గకుండునో, ఏస్త్రీని విడనాడినపుడు పురుషుడు జగత్తున స్త్రీజాతియే లేదని తలచి విరక్తుడగునో, ఏస్త్రీ తనచెంత లేనిసమయమున తనకు చక్షురాదీంద్రియములు బొత్తుగ లేనట్లు తలంచి శరీరమాత్రమును ధరించి యుండునో, ఏస్త్రీ కనబడినపుడు జంకుగొంకును లేక మనస్సున మిక్కిలి యుల్లాసము నొందునో, ఏస్త్రీని పొందినపుడు కామోద్రేక మతిశయించి పలుమరు పొందినను తనివిదీరక అప్పటప్పటికిని క్రొత్తక్రొత్తగనే భావించుచుండునో, అట్టిస్త్రీ యాపురుషునకు వృష్యతమముగ నుండును.

అట్టి వృష్యతమముగ నుండి సమానగోత్రము కాక భిన్నగోత్రము కల్గినదియు, ప్రహృష్టాంతరంగయు, ఉపద్రవములు లేనిదియు ఋతుస్నానము జేసినదియు నగుస్త్రీని రోగములు లేనిపురుషుడు సంతానముగోరి సంభోగము జేయనగును.

సంతానము లేనందున గల్గుదోషము.

మూ॥ అచ్ఛాయశ్చైకశాఖశ్చ నిష్ఫలశ్చ యథా ద్రుమః. 16
అనిష్టగన్ధశ్చైకశ్చ నిరపత్య స్తథా నరః,
చిత్రదీపస్సరశ్శుష్కం అధాతుర్ధాతుసన్నిభః. 17
నిష్ప్రజ స్తృణపూలీతి మన్తవ్యః పురుషాకృతిః,
అప్రతిష్ఠశ్చ నగ్నశ్చ శూన్యశ్చైకేన్ద్రియశ్చ నా. 18
మన్తవ్యో నిష్క్రియశ్చైవ యస్యాఽపత్యం న విద్యతే,

వ్యా. లోకమున సంతతి లేనిమనుజుడు ఒక్కటే కొమ్మ కల్గి నీడయు పండ్లును ఇష్టగంధము కల పువ్వులును లేని వృక్షము బోలె ప్రయోజనము లేక యుండును. మరియు పుత్రహీనుడు చిత్రమున వ్రాయబడిన దీపమును, నీరుఎండినసరస్సును, బంగరు లేక కేవలము లక్కతో బంగరుగాజువలె చేయబడిన లక్కగాజులను బోలె ప్రయోజనశూన్యుడై గడ్డిచేత పురుషాకారముగ చేయబడిన బొమ్మవలె క్రియారహితుడని తలంపబడును. మరియు సంతతి లేనిపురుషుడు ప్రతిష్ఠలేనివాడును, వస్త్రహీనుడును, దిక్కులేనివాడును, ఒకటే యింద్రియము కలవాడును, క్రియాశూన్యుడును నగువానివలె నిష్ప్రయోజను డగును.

పుత్రవంతునిప్రాశస్త్యము.

మూ. బహుమూర్తిర్బహుముఖో బహువ్యూహో బహుక్రియః. 19
బహుచక్షుర్బహుజ్ఞానో బహ్వాత్మా చ బహుప్రజః,
మఙ్గల్యోఽయం ప్రశస్యోఽయం ధన్యోఽయం వీర్యవానయమ్.
బహుశాఖోఽయమితి చ స్తూయతే నా బహుప్రజః,

వ్యా. విశేషసంతానముకలపురుషుడు అనేకరూపములు కలవాడుగను, పలుదెరంగులైన సుఖములు కలవాడుగను, బంధుసమూహము కలవాడుగను, అనేకవ్యాపారములు కలవాడుగను, అనేకనేత్రములు కలవాడుగను, అనేకవిజ్ఞానములు కలవాడుగను, అనేకాత్మలు కలవాడుగను, లోకమున నెంచబడును. మఱియు బహుసంతానము కలపురుషుని కల్యాణవంతుడనియు, కొనియాడదగినవాడనియు, ధన్యుడనియు, వీర్యవంతుడనియు, అనేకశాఖలు కలవాడనియు, లోకులు స్తుతియించెదరు.

సంతతి గల్గుటచే నగుగుణములు.

మూ. ప్రీతిర్బలం సుఖం వృత్తిః విస్తారో విపులం (విభవం) కులమ్. 21
యశో లోకాః సుఖోదర్కాః తుష్టిశ్చాపత్యసంశ్రితాః,
తస్మాదపత్యమన్విచ్ఛన్ గుణాంశ్చాపత్యసంశ్రితాన్. 22
వాజీకరణనిత్యస్స్యాత్ ఇచ్ఛన్ కామసుఖాని చ,
ఉపభోగసుఖాన్ సిద్ధాన్ వీర్యాఽపత్యవివర్ధనాన్. 23
వాజీకరణసంయోగాన్ ప్రవక్ష్యామ్యత ఉత్తరం,

వ్యా. ప్రీతియు, బలంబును, సుఖంబును, జీవనంబును, వ్యాప్తియు, వంశవృద్ధియు, యశంబును, ఉత్తరకాలమున గల్గనున్నసుఖముతో గూడిన యుత్తమలోకంబులును, సంతోషంబును పుత్రుని యాశ్రయించి యుండును. కావున నట్టిగుణముల కాశ్రయమైన సంతతిని, తత్సంబంధములగు (పైజెప్పబడిన)గుణములను, కామోపభోగసుఖములను కోరుపురుషుడు నిత్యంబును వాజీకరణమును సేవింపవలెను. అట్టి కామోపభోగసుఖకరంబులును, సిద్ధఫలంబులును, శుక్రరూపమైన వీర్యమును సంతతిని వృద్ధినొందించునవియునగు వాజీకరణసంయోగవిధానములు ఈక్రింద వివరింపబడును.

వృష్యబృంహణగుడికాయోగము.

మూ. శరమూలేక్షుమూలాని కాణ్డేక్షుః సేక్షుబాలికా. 24
శతావరీ పయస్యా చ విదారీ కణ్టకారికా,

జీవ_న్తీ జీవకో మేదా వీరా చర్షభకో బలాః. 25
బుద్ధిర్గోక్షురకం రాస్నా సాత్మగుప్తా పునర్నవా,
ఏషాం త్రిపలికాన్ భాగాన్ మాషాణామాఢకం నవమ్. 26
విపాచయేజ్జలద్రోణే చతుర్భాగం చ శేషయేత్,
తత్ర పేష్యాణి మధుకం ద్రాక్షాఫల్గూని పిప్పలీ. 27
ఆత్మగుప్తా మధూకాని ఖర్జూరాణి శతావరీ,
విదార్యామలకేక్షూణాం రసస్య చ పృథక్ పృథక్. 28
సర్పిషశ్చాఢకం దద్యాత్ క్షీరద్రోణం చ తద్భిషక్,
సాధయేద్ఘృతశేషం చ, సుపూతం యోజయేత్ పునః. 29
శర్కరాయాస్తుగాక్షీర్యాః చూర్ణైః ప్రస్థోన్మితైః పృథక్,
పలైశ్చతుర్భిర్భాగధ్యాః పలేన మరిచస్య చ. 30
త్వగేలాకేసరాణాం చ చూర్ణైరర్ధపలోన్మితైః,
మధునః కుడవాభ్యాం చ ద్వాభ్యాం తత్కారయేత్ భిషక్. 31
పలికాగులికాః స్త్యానాః (కృత్వా) తాః యథాగ్ని ప్రయోజయేత్,
ఏష వృష్యః పరం యోగో బృంహణో బలవర్ధనః. 32
అనేనాఽశ్వ ఇవోదీర్ణో బలీ లిఙ్గం సమర్పయేత్, (లిఙ్గమర్పయతే స్త్రియామ్) (ఇతి బృంహణీగుడికా.)

వ్యా. కాకిరెల్లువేళ్లు, చెఱకువేళ్లు, పెద్దచెఱకువేళ్లు, కాకిచెఱకువేళ్లు, పిల్లిపీచర, తెల్లపాలగుమ్ముడు, నేలగుమ్ముడు, వాకుడు, పాలకూర, జీవకము, మేద, క్షీరకాకోలి, ఋషభకము, చిట్టాముట్టి, ఋద్ధి, పల్లేరు, సన్నరాష్ట్రము, దూలగొండివిత్తులు, నేలగులిమిడి, వీనిని ప్రత్యేకము మూడేసి పలములవంతునను ఒక ఆఢకము (అరువదినాల్గుపలములు) క్రొత్తమినుములను (వీనినన్నిటినొకటిగ) జేర్చి యందు ఒకద్రోణపరిమితము (256 పలములు) నీళ్లుపోసి నాల్గవపాలు మిగులునట్లు కాచి వడగట్టి యుంచునది. పిదప అతిమధురము, ద్రాక్షపండు, కుక్కమేడి, పిప్పళ్లు, దూలగొండివిత్తులు, ఇప్పపువ్వులు, ఖర్జూరము, పిల్లిపీచర, వీనిని పైజెప్పబడిన కషాయమున కల్కద్రవ్యములుగ జేర్చి, అందు నేలగుమ్ముడురసము, ఉసిరికకాయలరసము, చెఱకురసము, ఈరసములను నేతిని ప్రత్యేకము ఒక్కొకఆఢకము (64 పలములు) వంతునను, ఒకద్రోణము (256 పల

ములు) ఆవుపాలను జేర్చి నెయ్యిమాత్రము మిగులునట్లు కాచి వడబోసి యందు ఒక ప్రస్థము (16 పలములు) పంచదారను, ఒక ప్రస్థము వెదురుప్పును, నాల్గుపలములు పిప్పళ్లను, ఒకపలము మిరియాలను, దాల్చినిచెక్క ఏలకులు నాగకేసరములు, వీనిని ప్రత్యేకమర్ధపలమువంతునను, రెండుకుడవములు (8 పలములు) తేనెను, పైజెప్పినరీతిగ సిద్ధమైన ఘృతమున) జేర్చి పదిలముగ నుంచునది.

అయ్యది ఘనీభవించినపిదప ఒకపలప్రమాణముగ గుళికజేసి వారివారి జాఠరాగ్ని (జీర్ణశక్తి) బలానుసారముగ సేవింపనగును. ఇయ్యది మిగుల శ్రేష్ఠమైన వృష్యయోగము. దీనిని సేవించుటవలన శరీరమును బలమును వృద్ధినందించును. కామోద్రేకము అధికమై గుఱ్ఱమునుబోలె సంభోగశక్తి యపారముగ గల్గును.

వాజీకరణఘృతము.

మూ. మాషాణామాత్మగుప్తాయాః బీజానామాఢకం నవమ్. 33
జీవకర్షభకౌ వీరాం మేథామృద్ధిం శతావరీం,
మధుకం చాశ్వగన్ధాం చ సాధయేత్కుడవోన్మితామ్. 34
రసే తస్మిన్ ఘృతప్రస్థం గవ్యం దశగుణం పయః,
విదారీణాం రసప్రస్థం ప్రస్థమిక్షురసస్య చ. 35
దత్వా మృద్వగ్నినా సాధ్యం సిద్ధం సర్పిర్నిధాపయేత్,
శర్కరాయాస్తుగాక్షీర్యాః క్షౌద్రస్య చ పృథక్పృథక్. 36
భాగాంశ్చతుష్పలాంస్తత్ర పిప్పల్యాశ్చావపేత్ పలం,
పలం పూర్వమతో లీఢ్వా తతోఽన్నముపయోజయేత్. 37
య ఇచ్ఛేదక్షయం శుక్రం శేఫసశ్చోత్తమం బలమ్,
(ఇతి వాజీకరణం ఘృతమ్.)

వ్యా. క్రొత్తవియగు మినుములును దూలగొండివిత్తులును ప్రత్యేక మొక్కొక ఆఢము (64 పలములు), జీవకము, ఋషభకము, క్షీరకాకోళి, మేద, వృద్ధి, పిల్లిపీచర, అతిమధురము, పెన్నేరుగడ్డ, ఇవి ప్రత్యేక మొక్కొకకుడవము, ఇత్తెరంగున వీనినన్నింటిని చేర్చి ఈసముదాయమునకు నాల్గుభాగములు నీళ్లుబోసి నాల్గవపాలు మిగులునట్లు కషాయముకాచి, యాకషాయమున నొకప్రస్థము నెయ్యిని, పదిప్రస్థములు ఆవుపాలును, ప్రత్యేకమొక్కొకప్రస్థము నేలగుమ్ముడురసమును చెఱకురసమును కలిపి సన్నునిమంటచే ఘృతపాకవిధిగ (ఘృతముమాత్రము మిగుల) పక్వముచేయునది. సిద్ధమైన యాఘృతమున

పంచదార, వెదురుప్పు, తేనె ఈమూటిని ప్రత్యేకము నాలుగేసి పలములవంతునను, పిప్పళ్లచూర్ణము నొకపలమును కలిపి, పదిలముగ నుంచుకొని, ప్రతిదినంబును పూటకొక పలముపంతున (అగ్నిబలమున కనుగుణముగ) తొలుత సేవించి పిమ్మట (ఔషధము జీర్ణమైనపిదప) అన్నమును భుజింపవలెను. ఇయ్యది వాజీకరణఘృతము. ఈఘృతమును సేవించినచో శుక్రము మిక్కుటముగ వృద్ధినంది మేఢ్రమునకు బలము కల్గి దృఢముగ నుండును.

వాజీకరణపిండరసములు.

మూ. శర్కరా మాషవిదలాః తుగాక్షీరీ పయో ఘృతమ్. 38
గోధూమచూర్ణషష్ఠాని సర్పిష్యుత్కారికాం పచేత్,
తాం నాతిపక్వాం మృదితాం కౌక్కుటే మధురే రసే. 39
సుగన్ధే ప్రక్షిపేత్ ఉష్ణే యథా సాన్ద్రీభవేద్రసః,
ఏష పిణ్డరసో వృష్యః పౌష్టికో బలవర్ధనః. 40
అనేనాశ్వ ఇవోదీర్ణో బలీ లిఙ్గం సమర్పయేత్,
శిఖితిత్తిరిహంసానాం ఏవం పిణ్డరసో మతః. 41
బలవర్ణస్వరకరః పుమాంస్తేన వృషాయతే,

(ఇతి వాజీకరణపిణ్డరసాః)

వ్యా. చక్కెర, ఉద్దిపప్పు, వెదురుప్పు, ఆవుపాలు, నెయ్యి, గోధుమపిండి ఈయారిటిని ఒకటిగ జేర్చి నేతితో భక్ష్యములుగ వండవలెను. అయ్యవి మిక్కిలి కఠినంబులును మిక్కిలి మృదువులును గాకుండునట్లు పక్వముచేయవలెను. ఆభక్ష్యములను మర్దనము చేసి యాపిండమును మధురద్రవ్యములతోడను సుగంధద్రవ్యములతోడను కోడిమాంసరసమును పక్వముజేసి యయ్యది వేడిగనుండునప్పుడు (పైజెప్పినభక్ష్యములపిండమును) మాంసరసము ముద్దయగునంతపరిమాణము కలుపవలెను. ఇయ్యది పిండరసమని చెప్పబడును. దీనిని అగ్నిబలానుసారముగ సేవించినచో శరీరపుష్టియు, బలంబును వృద్ధిజెంది, కామోద్రేక మధికమై గుఱ్ఱమువలె స్త్రీలతో గూడును.ఇత్తెరంగుననే నెమలియొక్కయు, తీతువుపిట్టయొక్కయు హంసయొక్కయు మాంసరసములను సిద్ధముచేసి యుపయోగించినను పైజెప్పినగుణములు కల్గును.

వృష్యమాహిషరసము.

మూ. ఘృతం మాషాన్ సబస్తాణ్డాన్ సాధయేన్మాహిషే రసే. 42
భర్జయేత్తం రసం పూతం ఫలామ్లం నవసర్పిషి,

ఈషత్సలవణం యుక్తం ధాన్యజీరకనాగరైః　　43
ఏష వృష్యశ్చ బల్యశ్చ బృంహణశ్చ రసోత్తమః,
(ఇతి వృష్యమాహిషరసః.)

వ్యా. కారెనుబోతుయొక్క మాంసరసమున మేషాండములను మినుములను జేర్చి నేతిని కూడ కలిపి పక్వముచేసి యారసమును వడగట్టి యొకపాత్రమున క్రొత్తనేతిని బోసి, అందు వడగట్టబడిన మాంసరసమును బోసి యందు మాదీఫలములు నిమ్మపండ్లు దానిమ్మ మున్నగువానితో నొకదానిపులుపురసమును కూడ కలిపి సైంధవలవణమును దనియాలు జీలకర శుంఠి వీనిని పొడిజేసి కలిపి పక్వముచేయునది. ఈమాంసరసమును సేవించినచో బలంబును శరీరంబును మిక్కిలి వృద్ధినొంది కామోద్దీపన మధికమగును. ఇది యుత్తమమైన వృష్యరసము.

మరికొన్ని వృష్యరసములు.

మూ. చటకాం స్తిత్తిరిరసే తిత్తిరాన్ కౌక్కుటే రసే.　　44
కుక్కుటాన్ బార్హిణరసే హంసే బార్హిణమేవ చ,
నవసర్పిషి సంతప్తాన్ ఫలామ్లాన్ కారయేద్రసాన్.　　45
మధురాన్వాయథాసాత్మ్యం గన్ధాఢ్యాన్ బలవర్ధనాన్,
(ఇత్యన్యే వృష్యరసాః.)

వ్యా. ఊరపిచ్చుకలమాంసమును తీతువుపిట్టమాంసరసమున జేర్చి నిమ్మపండ్లు మొదలగు పులుపురసమునైనను మధురద్రవ్యములనైనను వారివారి యలవాటుననుసరించి కలిపి సుగంధద్రవ్యములను జేర్చి క్రొత్తనేతిలో పక్వముజేసి సేవించునది. ఇత్తెరంగుననే తీతువుపిట్టమాంసమును కోడిమాంసరసమునందును, కోడిమాంసమును నెమలిమాంసరసమునందును, నెమలిమాంసమును హంసలమాంసరసమునందును కలిపి, పైజెప్పినరీతిగనే పులుపురసమునైనను మధురద్రవ్యమునైనను కలిపి సుగంధద్రవ్యమును కలిపి క్రొత్తనేతిలో పక్వము జేయునది. ఈమాంసరసములలో నెద్దాని సేవించినను బలము వృద్ధినొంది వృష్యమగును.

వృష్యమాంసయోగము.

మూ. తృప్తిం చటకమాంసానాం గత్వా యోఽనుపిబేత్పయః.　　46
న తస్య లిఙ్గశైథిల్యం స్యాన్న శుక్రక్షయో నిశి,
(ఇతి వృష్యమాంసమ్.)

వ్యా. ఊరపిచ్చుకలమాంసమును రాత్రివేళ తృప్తిగ భుజించి వెంటనే య
పాలను త్రాగువానికి శుక్రము క్షీణించక లింగము దృఢముగ నుండును.

వృష్యమాషయోగము.

మూ. మాషయూషేణ యో భుక్త్వా ఘృతాఢ్యం షష్టికౌదనమ్.
పయః పిబతి రాత్రిం స కృత్స్నాం జాగర్తి వేగవాన్,
(ఇతి వృష్యమాషయో

వ్యా. అరువదినాళ్లసంబావుబియ్యపుఅన్నమును మినుపకట్టుతో కలిపి, అధిక
నెయ్యి చేర్చి తృప్తిగ భుజించి, పాలుద్రాగినయెడ నారాత్రి యంతయు, కామవే
కల్గి నిదుర లేక యుండగలడు.

వృష్యకుక్కుటమాంసయోగము.

మూ. న నా స్వపితి రాత్రీషు నిత్యస్తబ్ధేన (నిస్తబ్ధేన చ) శేఫసా.
తృప్తః కుక్కుటమాంసానాం భృష్టానాం నక్రరేతసి,
(ఇతి వృష్యః కుక్కుటమాంసప్రయో

వ్యా. కోడిమాంసమును మొసలిశుక్రమున జేర్చి యుడికించి తృప్తిగ తినిన ర
నామనుజుడు లింగము స్తంభించి రాత్రులయందు నిదురలేక యుండగలడు.

వృష్యములగు అండరసములు.

మూ. నిస్రావ్యమత్స్యాణ్డరసం భృష్టం సర్పిషి భక్షయేత్.
హంసబర్హిణదక్షాణామేవమణ్డాని భక్షయేత్.
(ఇతి వృష్యోఽణ్డరస

వ్యా. మత్స్యముల గ్రుడ్లరసమును వెలికిం దీసి నేతితో వేయించి సేవించిన
హంసగ్రుడ్లను నెమలిగ్రుడ్లను కోడిగ్రుడ్లను నేతితో పక్వముజేసి యైనను తినిన
పైజెప్పిన రీతిగ శుక్రము వృద్ధియగును. (ఇచ్చట మత్స్యాండరస మొకటియు, 'హ
బర్హిణ-దక్ష' అనునవి మూడునుకలిసి వేరొకయోగంబును నగును. కావున సంగ్రహ
'పంచదశీ' అనుసంఖ్య సంగతము)

వాజీకరణమునకుముందు శోధనావశ్యకత.

భవతశ్చాత్ర:—
మూ. స్రోతస్సు శుద్ధేష్వమలే శరీరే
వృష్యం యథా నా (యదాయం) మితమత్తి కాలే,
వృషాయతే తేన పరం మనుష్యః
తద్బృంహణం చైవ బలప్రదం చ.

తస్మాత్పురా శోధనమేవ కార్యం
బలానురూపం నహి వృష్యయోగాః,
సిద్ధ్యన్తి దేహే మలినే ప్రయుక్తాః
క్లిష్టే యథా వాససి రాగయోగాః. 51

వ్యా. తొలుత విరేచనాది శోధనకర్మలచే నాయా స్రోతస్సులును శరీరంబును శుద్ధముగ జేసికొని పైజెప్పిన వృష్యయోగములను యుక్తమైనకాలమున సాత్మ్యాదుల కనుగుణముగ అగ్నిబలమునకు దగిన మితమైన పరిమాణమును గల్పించి మనుజుడు సేవించినచో దానివలన శరీరము బలిష్ఠమై యింద్రియపాటవము గల్గి స్త్రీలతో సంభోగించు శక్తి మిక్కుటమైయుండును.

శోధనముల నాచరింపక శరీరము మలినముగ నుండునపుడు వృష్యయోగముల సేవించినచో నయ్యవి మలినమైన ప్రాతవస్త్రమున నుపయోగింపబడిన రంగులు చక్కగ పట్టనిరీతిగ మలినశరీరమున ఫలవంతములు కానేరవు; కావున మనుజుడు తొలుత శోధనవిధులచే శరీరమును శుద్ధముగ జేసికొని పిమ్మట వృష్యయోగములను బలానుసారముగ నుపయోగించినచో యథోక్తఫలమును గల్గించునని భావము.

వాజీకరణప్రథమపాదవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. వాజీకరణసామర్థ్యం క్షేత్రం స్త్రీ యస్య చైవ యా,
యే దోషా నిరపత్యానాం గుణాః పుత్రవతాం చ యే. 52
దశ పఞ్చ చ సంయోగాః వీర్యాఽపత్యవివర్ధనాః,
ఉక్తాస్తే శరమూలీయే పాదే పుష్టిబలప్రదాః. 53

వ్యా. వాజీకరణప్రభావంబును, వాజీకరణార్హక్షేత్రంబును, వృష్యకరస్త్రీలక్షణంబులును, సంతతి లేనందున గల్గు దోషంబులును, పుత్రవంతులగుణంబులును, శుక్రమును సంతానమును బలమును వృద్ధినందించు పదునైదువృష్యయోగములును, ఈవిషయములన్నియు శరమూలీయమను వాజీకరణప్రథమపాదమున వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే,
చికిత్సాస్థానే ద్వితీయేఽధ్యాయే
సంయోగశరమూలీయో నామ ప్రథమః పాదః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యగు నాయుర్వేదతంత్రమునందలి ద్వితీయాధ్యాయమున సంయోగశరమూలీయమను నది వాజీకరణప్రథమపాదము సంపూర్ణము.

ద్వితీయాధ్యాయము—ద్వితీయపాదము.

అవతరణిక:—సంయోగశరమూలీయపాదమును జెప్పినపిదప వృష్యసామ్యవ
బట్టి ఆసిక్తక్షీరికమను రెండవవాజీకరణపాదము వివరింపబడును.

మూ. అథాత ఆసిక్తక్షీరికం వాజీకరణపాదం వ్యాఖ్యాస్యామః.
ఇతి హ స్మాహ భగవానాత్రేయః.

వ్యా. సంయోగశరమూలీయమను వాజీకరణపాదమును జెప్పినపిదప ఆసిక్త
కము (ఆసిక్తక్షీరశబ్దము ప్రారంభమునగల) వాజీకరణపాదము భగవానుడగు నాత్రే
డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరింపబడునని యర్థ
("ఆసిక్తక్షీరమితి పదం, అస్మిన్నస్తి=ఇతి, ఆసిక్తక్షీరికం" (స్వార్థమున కప్రత్యయవ
ఽనువిగ్రహముచేత నిష్పన్నము.)

1. సంతానకరషష్టికాదిగుటికలు.

మూ. ఆసిక్తక్షీరమాపూర్ణం అశుష్కం శుద్ధషష్టికం,
ఉదూఖలే సమాపోథ్య పీడయేత్ క్షీరమర్దితమ్
(క్షుణ్ణం విమర్దితం క్షీరే పీడయేత్ సుసమాహితః,)
గృహీత్వా తం రసం పూతం గవ్యేన పయసా సహ,
బీజానామాత్మగుప్తాయాః ధాన్యమాషరసేన చ.
బలాయాశ్శూర్పపర్ణ్యోశ్చ జీవన్త్యా జీవకస్య చ,
(ఋషభస్య చ కాకోలీమధుకానాం రసేన చ)
ఋద్ధ్యర్షభకకాకోలీ శ్వదంష్ట్రా మధుకస్య చ.
శతావర్యా విదార్యాశ్చ ద్రాక్షాఖర్జూరయోరపి,
సంయుక్తం మాత్రయా వైద్యః సాధయేత్తత్ర చావపేత్.
తుగాక్షీర్యాస్సమాషాణాం శాలీనాం షష్టికస్య చ,
గోధూమానాం చ చూర్ణాని యైస్స సాన్ద్రీభవేద్రసః.
సాన్ద్రీభూతం చ కుర్యాత్తు ప్రభూతమధుశర్కరం,
గుళికా బదరైస్తుల్యాః తాశ్చ సర్పిషి భర్జయేత్.
తాః యథాగ్ని ప్రయుఞ్జానః క్షీరమాంసరసాశనః,
పశ్యత్యపత్యం విపులం వృద్ధోఽప్యాత్మజమక్షయమ్.
(ఇత్యపత్యకరీ షష్టికాదిగుటికా

వ్యా. పాలను బోసి పెంచబడి చక్కగ పండి యెండక పచ్చిగనుండు శుద్ధ షష్టిక (అరువది నాళ్లకు ఫలించు ఎఱ్ఱనివరి) ధాన్యమును రోటిలో బోసి పాలుబోసి మెత్తగ దంచి యావుపాలు బోసి నూరి దానిరసమును పిండి గ్రహించి వడగట్టియుంచు నది. పిదప ఆవుపాలు, దూలగొండివిత్తులరసము, దనియాలరసము, ఉద్దులరసము, చిట్టాముట్టిరసము, అడవిమినుములరసము, అడవి పెసలరసము, పాలకూరరసము, జీవకము యొక్కరసము, బుద్ధియొక్క రసము, ఋషభకరసము, కాకోలీరసము, పల్లేరురసము, అతిమధురరసము, పిల్లిపీచరరసము, నేలగుమ్ముడురసము, ద్రాక్షరసము, ఖర్జూరపుపండ్ల రసము వీనిని ప్రత్యేకము సమభాగమువంతున పైజెప్పబడిన శుద్ధషష్టికధాన్యరసమున జేర్చి పక్వముజేయునది. అందు వెదురుప్పు, మినుములు, ఎఱ్ఱవరిబియ్యము, గోధుమలు వీని నన్నింటిని సమభాగములుగ జేర్చి మెత్తనిపిండి చేసి, యాచూర్ణమును పైజెప్పిన రస సముదాయము చిక్కనగునంతపరిమితము చేర్చి ఘనీభవించి ముద్దయగునట్లు పాకము చేయునది. అట్టిపాకసమయమున నాయౌషధసముదాయము మిక్కిలి తీపిగల్గునంతపరి మితితో చక్కెరను తేనెను చేర్చి పక్వముచేయనగును. మరియు నాయౌషధమును రేగుపండంతేసి యుండలు చేసి యాయుండలను నేతిలో వేయించి యగ్నిబలానుసార ముగ సేవించుచు ఆవుపాలను మాంసరసమును ఆహారముచేసినయెడ వానికి సంతానము తప్పక కల్గును. వృద్ధులు సేవించినచో వీర్యము ప్రబలముగ వృద్ధినందును. ఇది షష్టికాదిగుటికలను వృష్యయోగము.

(ఇచ్చట ద్రవముల నన్నిటిని సమభాగమునగను, ఆవాపచూర్ణమును రసము ఘనీభవించునంతపరిమితముగను, తీపి చక్కగనుండునంతపరిమాణము తేనెను చక్కెరను కలుపవలెను.)

2. వృష్యపూపలికాదియోగములు.

మూ. చటకానాం సహంసానాం దక్షాణాం శిఖినాం తథా,
శిశుమారస్య నక్రస్య భిషక్ శుక్రాణి సంహరేత్. 10
గవ్యం సర్పిర్వరాహస్య కులిఙ్గస్య వసామపి,
షష్టికానాం చ చూర్ణాని చూర్ణం గోధూమకస్య చ. 11
ఏభిః పూపలికాః కార్యాః శష్కుల్యో వర్తికాస్తథా,
పూపాః ధానాశ్చ వివిధాః భక్ష్యాశ్చాన్యే పృథగ్విధాః. 12

ప్రతిదినంబును సేవించి అరువదినాళ్లసంబాపుబియ్యపు అన్నమును భుజించినయెడ ముసలివాడును బలహీనుడును కూడ యౌవనవంతునివలె విస్తారముగ సంతతినొంది మనస్సంతోషమును కామోద్దీపనమును బొందును.

4. వృష్యక్షీరయోగము.

మూ. ఖర్జూరీమస్తకం మాషాః పయస్యాం చ శతావరీమ్. 18
ఖర్జూరాణి మధూకాని మృద్వీకామజడాఫలం,
పలోన్మితాని మతిమాన్ (సర్వాణి) సాధయేత్సలిలాఢకే,
తేన పాదావశేషేణ క్షీరప్రస్థం విపాచయేత్. 19
క్షీరశేషేణ తేనాద్యాత్ ఘృతాఢ్యం షష్టికౌదనం,
సశర్కరేణ సంయోగః ఏష వృష్యః పరం స్మృతః. 20
(ఇతి వృష్యక్షీరమ్.)

వ్యా. ఖర్జూరపుచెట్టుకొనసనుండు మోవు, ఉద్దులు, పాలకూర, పిల్లిపీచర, ఖర్జూరపుకాయలు, ఇప్పపువ్వులు, ద్రాక్షపండు, దూలగొండి విత్తులు, వీనినన్నిటిని ప్రత్యేకము ఒక్కొకపలముపంతున గూర్చి అందొక ఆఢకపరిమితము జలమును బోసి నాల్గవవంతు మిగులునట్లు కాచి యాకషాయమున నొకప్రస్థము ఆవుపాలు బోసి, పాలు మాత్రము మిగులునట్లు (క్షీరపాకవిధిప్రకారము) పక్వముజేసి,యాక్షీరమును అరువదినాళ్లసంబాపు బియ్యపు అన్నముతో కలిపి నెయ్యిని చక్కెరను విశేషముగ జేర్చి భుజించుననె. ఇయ్యది మిక్కిలి వృష్యమైనయోగము.

5. వృష్యఘృతము.

మూ. జీవకర్షభకౌ మేదాం జీవన్తీం శ్రావణీద్వయం,
ఖర్జూరం మధుకం ద్రాక్షాం పిప్పలీం విశ్వభేషజమ్. 21
శృఙ్గాటకం విదారీం చ నవం సర్పిః పయో జలం,
సిద్ధం ఘృతావశేషం తత్ శర్కరాక్షౌద్రపాదికమ్. 22
షష్టికాన్నేన సంయుక్తం ఉపయోజ్యం యథాబలమ్,
వృష్యం బల్యం చ వర్ణ్యం చ కణ్ఠ్యం బృంహణముత్తమమ్ 23
(ఇతి వృష్యఘృతమ్.)

వ్యా. జీవకము, ఋషభకము, మేద, పాలకూర, బోడతరము, తెల్లబోడతరము, ఖర్జూరపుకాయలు, అతిమధురము, ద్రాక్షపండు, పిప్పళ్లు, శుంఠి, నమ్మదుంపలు, నేల

గుమ్మడు వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి కల్కముజేసి, ఈసముదాయకల్కమునకు నాల్గుపాళ్లు నెయ్యి బోసి, నేతికి నాల్గింతలు పాలును, అంతియ నీళ్లను కలిపి నెయ్యి మాత్రము మిగులునట్లు (ఘృతపాకవిధిప్రకారము) పక్వముజేసి, యాఘృతమునకు నాల్గవ వంతు చక్కెరను తేనెను కలిపి, యాఘృతమును అరువదినాళ్లసంబావుబియ్యపుటన్నమున గలిపి, యగ్నిబలానుసారముగ నుపయోగించునెడ, శరీరబలంబును వర్ణంబును కంఠస్వరంబును చక్కబడి, శరీరము పుష్టిజెంది సంభోగశక్తి యధికమగును. ఇది యుత్తమమైన వృష్యఘృతము.

6. వృష్యమగుదధిసరప్రయోగము.

మూ. దధ్నస్సరం శరచ్చన్ద్రసన్నిభం దోషవర్జితం,
శర్కరాక్షౌద్రమరిచైః తుగాక్షీర్యా చ బుద్ధిమాన్. 24
యుక్త్యా యుక్తం ససూక్ష్మైలం నవే కుమ్భే (కుణ్డే) శుచౌ పటే,
మార్జితం ప్రక్షిపేచ్ఛీతే ఘృతాఢ్యే షష్టికౌదనే. 25
(పిబేన్మాత్రాం రసాలాయాః తం భుక్త్వా షష్టికౌదనం,)
తమద్యాదుపరిష్టాచ్చ రసాలాం మాత్రయా పిబేత్,
వర్ణస్వరబలోపేతః పుమాంస్తేన వృషాయతే. 26
(ఇతి దధిసరప్రయోగః.)

వ్యా. శరత్కాలచంద్రునిబోలె స్వచ్ఛమై దోషరహితమైన పెరుగుపైనుండు మీగడతో చక్కెర, తేనె, మిరియాలు, వెదురుప్పు వీనినన్నిటిని ఉప్పుకారము మున్నగు రసములు మీరక యుక్తియుక్తముగ నుండునట్లు జేర్చి, అందు పిన్నయేలకులను గూడ జేర్చి, శుభ్రమైన క్రొత్తకుండమూతికి పరిశుద్ధమగు బట్టను గట్టి పైజెప్పిన మీగడను పిసికి మర్దనముజేసి వడగట్టి యా లేటను చల్లగనుండు అరువదినాళ్లసంబావుబియ్యపుటన్నమున బోసి కలిపి యాయన్నమును భుజించి, వెంటనే పైజెప్పినరసాలను (పెరుగురసమును) తగిన మాత్రతో త్రాగవలెను. ఇటులు సేవించినచో మంచివర్ణము కల్గును. కంఠస్వరము మంచిది యగును. శరీరబలము వృద్ధినందును. మరియు నీయోగమువలన పురుషునికి సంభోగశక్తి యధికముగ నగును.

రసాలాలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"సచాతుర్జాతకాజాజీ సగుడార్ద్రకనాగరమ్, రసాలా స్యాచ్ఛిఖరిణీ సుఘృష్టం ససరం దధి" (మీగడతో గూడిన పెరుగున చాతుర్జాతము (దాల్చినచెక్క, ఏలకులు, లవంగపత్రి, నాగకేసరము

లు)ను, జీలకరను, బెల్లమును, అల్లమును, శుంఠినిచేర్చి మర్ధనముచేసిన నాపెరుగు రసము రసాల యనియు శిఖరిణి యనియు, చెప్పబడును). ఈలక్షణము ననుసరించి పైజెప్పిన రీతిగ సంస్కరించి యుపయోగించునది.

7 వృష్యమగుషష్టికౌదనప్రయోగము.

మూ. చన్ద్రాంశుకల్పం పయసా ఘృతాఢ్యం షష్టికౌదనం,
శర్కరామధుసంయుక్తం ప్రయుఞ్జానో వృషాయతే. 27

(ఇతి వృష్యషష్టికౌదనప్రయోగః)

వ్యా. చంద్రకాంతినిబోలె స్వచ్ఛమైన అరువదినాళ్లసంబావుబియ్యపు అన్నమున విశేషముగ నేతిని కలిపి పాలును జేర్చి చక్కెరను తేనెను కలిపి ప్రతిదినంబును భుజించి నచో శుక్రము వృద్ధియై సంభోగశక్తి యినుమడించును.

8. వృష్యములగుభక్ష్యయోగములు.

మూ. తప్తే సర్పిషి నక్రాణ్డం తామ్రచూడాణ్డమిశ్రితం,
యుక్తం షష్టికచూర్ణేన సర్పిషాభినవేన చ 28
పక్త్వా పూపలికాః ఖాదేత్ వారుణీమణ్డపో నరః,
య ఇచ్ఛేదశ్వవద్గన్తుం ప్రసేక్తుం గజవచ్చ యః. 29

(ఇతి వృష్యపూపలికాః.)

వ్యా. ఏమనుజుడు గుఱ్ఱమువలె యథేచ్ఛగ స్త్రీలతో రమించి యేనుగువలె నధికముగ శుక్రమును విసర్జింప దలంచునో ఆమనుజుడు అరువదినాళ్లసంబావుబియ్యపు పిండిలో క్రొత్తనేతిని మొసలిగ్రుడ్డరసమును కోడిగ్రుడ్లరసమును కలిపి మర్దనముచేసి చక్కగకాగుచున్న నేతిలో కాల్చబడినభక్ష్యములను సేవించి వారుణియను మద్యము యొక్క తేటను త్రాగవలెను. (పైజెప్పబడిన భక్ష్యముల సేవించి వారుణీమండమును త్రాగినవాడు ఏనుగువలె శుక్రము వృద్ధినంది,గుఱ్ఱమువలె సంభోగశక్తి యధికమైయుండు నని భావము).

పైజెప్పినవృష్యయోగములసామాన్యఫలము, వృష్యకరవిహారములు.

భవతశ్చాత్ర:—

మూ. ఏతైః ప్రయోగైర్విధివద్వపుష్మాన్
స్నేహోపపన్నో (వీర్యోపపన్నో) బలవర్ణయుక్తః,
హర్షాన్వితో వాజివదష్టవర్షో
భవేత్సమర్థశ్చ వరాఙ్గనాసు. 30

యదృచ్ఛ కిఞ్చిన్మనసః ప్రియం స్యాత్
రమ్యా వనాన్తాః పులినాని శైలాః,
ఇష్టాః స్త్రియో భూషణగన్ధమాల్యం
ప్రియా వయస్యాశ్చ తదత్ర యోగ్య(జ్యం.) 31

వ్యా. ఈపాదమున పైజెప్పబడినవృష్యయోగములను విధ్యుక్తప్రకారము ప్రయోగించినమానవుడు శరీరపాటవంబును, కాంతియు, స్త్రీలయెడ పరమప్రీతియు, శరీరబలంబును, వర్ణంబును, కామోద్రేకంబును మిక్కుటముగ గల్గి, ఎనిమిదిసంవత్సరములు వయస్సుకల గుఱ్ఱమువలె స్త్రీలతో సంభోగముచేయు సామర్థ్యము కల్గియుండును. మరియు: మనస్సుకింపైన వస్తుజాలంబును రమ్యములగు వనప్రదేశంబులును, ఇసుకదిబ్బలును, పర్వతప్రదేశంబులును, మనస్సున కిష్టముగనుండు స్త్రీలును, కటకమకుటాది భూషణంబులు, సుగంధద్రవ్యంబులును, పరిమళముకల పుష్పమాలికలును, మనస్సుకు ప్రియులై (యంతరంగులగు) స్నేహితులును, ఇవియన్నియు వాజీకరణయోగ్యములైయుండును.

ద్వితీయపాదోక్తవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః—

మూ. ఆసిక్తక్షీరికే పాదే యే యోగాః పరికీర్తితాః,
అష్టావపత్యకామైస్తే ప్రయోజ్యాః పౌరుషార్థిభిః. 32

వ్యా. ఆసిక్తక్షీరికమను నీవృష్య రెండవపాదమున షష్టికాదిగుటికమున్నగునెనిమిదియోగములు వివరింపబడినవి. ఈయోగములు సంతతిని శుక్రవృద్ధిని గోరుపురుషులచే నుపయోగింపందగును.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతి సంస్కృతే
చికిత్సితస్థానే వాజీకరణాధ్యాయే ఆసిక్తక్షీరికో నామ
వాజీకరణపాదో ద్వితీయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున ద్వితీయాధ్యాయమునందు ఆసిక్తక్షీరికమను వాజీకరణద్వితీయపాదము సంపూర్ణము.

ద్వితీయాధ్యాయము—తృతీయపాదము.

మూ. అథాతో మాషపర్ణభృతీయం వాజీకరణపాదం వ్యాఖ్యాస్యామః.
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ఆసిక్తక్షీరికమను వాజీకరణపాదమును జెప్పినపిదప మాషపర్ణభృతీయ (మాషపర్ణభృతశబ్దముప్రారంభమునగల)మను వాజీకరణపాదమును భగవానుడగునాత్రేయ మహర్షి యుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేనట్లు వివరించెదనని యర్థము.

1-3 గోక్షీరవాజీకరణయోగములు.

మూ. మాషపర్ణభృతాం ధేనుం గృష్టిం పుష్టాం చతుస్తనీం,
సమానవర్ణవత్సాం చ జీవద్వత్సాం చ బుద్ధిమాన్. 3
రోహిణీమథ వా కృష్ణాం ఊర్ధ్వశృంగీమదారుణాం,
ఇక్ష్వాదామర్జునాదాం వా సాన్ద్రక్షీరాం చ ధారయేత్. 4
కేవలం తు పయస్తస్యాః శృతం వాఽశృతమేవ వా,
శర్కరాక్షౌద్రసర్పిర్భిః యుక్తం తద్వృష్యముత్తమమ్. 5

వ్యా. మంచిశరీరపుష్టియు, నాల్గుస్తనంబులును, తల్లికిసమానమైనరంగుకల్గి జీవించి యుండుదూడయు కల్గి, మొదటియీతనీని నల్లనిరంగైనను ఎఱ్ఱనిరంగైనను కల్గినదియు, నిలువుకొమ్ములుకల్గి సాధువైన యావును మినుప ఆకునైనను చెఱకుదంటునైన మద్దియాకు నైనను ఆహారముగబెట్టి సాకి కాపాడి, అయాహారముచే పుష్టినొంది చిక్కనిపాలుకల ఆయావును పాలు పితికి, ఆపాలను పచ్చిగనైనను, కాచియైనను, చక్కెరను తేనెను నేతిని కల్పియైనను ఉపయోగించినచో నయ్యది యుత్తమమైన వృష్యమగును.

ఇచ్చట పైజెప్పిన గుణములు కల్గిన యావుయొక్క పాలను కేవలము పాలను మాత్రమే పచ్చిగ నుపయోగించునది యొకయోగము. ఆపాలనే కాచి యుపయోగించు నది రెండవయోగము, ఆపాలలోనే చక్కెరను తేనెను నేతిని కలిపి యుపయోగించునది మూడవయోగము. ఇత్తెరంగున నీక్షీరయోగములు మూడు వృష్యయోగములని యెరుంగునది.

4-8 వృష్యక్షీరయోగములు.

మూ. శుక్రలైర్జీవనీయైశ్చ బృంహణైర్బలవర్ధనైః,
క్షీరసంజననైశ్చైవ పయస్సిద్ధం పృథక్ పృథక్. 6

యుక్తం గోధూమచూర్ణేన సఘృతక్షౌద్రశర్కరం,
పర్యాయేణ ప్రయోక్తవ్యం ఇచ్ఛతా శుక్రమక్షయమ్. 7

వ్యా. శుక్రలం (శుక్రమును కల్గించు) బగుగణమున జెప్పబడిన ద్రవ్యములగూర్చియైనను, జీవనీయగణద్రవ్యముల గూర్చియైనను, బృంహణీయగణమున జెప్పబడిన ద్రవ్యముల గూర్చియైనను, బలవర్ధక (బల్య)గణమున జెప్పబడిన ద్రవ్యముల గూర్చియైనను, క్షీరసంజనన (స్తన్యజనన) వర్గమున జెప్పబడినద్రవ్యముల గూర్చియైనను, ఆవుపాలను వేరువేరుగ క్షీరపాకవిధిప్రకారము పక్వము జేసి, అందు గోధుమచూర్ణమును (పిండిని) నేతిని తేనెను చక్కెరను జేర్చి యీయైదుయోగములను వేరువేరుగ (ఒక్కొకదానిని) ప్రయోగించినచో మిక్కుటముగ శుక్రము వృద్ధినందును.

ఇచ్చట సూత్రస్థానమున:—"జీవకర్షభకౌ...జీవనీయానిభవన్తి" (సూత్రస్థాన. అ. ౪. సూ. ౨౪); జీవకర్షభక...శుక్రజననానిభవన్తి" (సూత్ర. అ. ౪. సూ. ౪౨); "క్షీరిణీ...బృంహణీయానిభవన్తి" (సూత్ర. అ. ౪. సూ, ౨౯); "ఐన్ద్రీఋషభి...బల్యాని భవన్తి" (సూత్ర. అ. ౪. సూ. ౩౦); "వీరణశాలి...స్తన్యజననానిభవన్తి" (సూత్ర. అ. ౪. సూ. ౩౯); అని చెప్పబడిన శుక్రజననాదిగణముల నైదిటి నెరుంగునది. ఆయైదుగణములలో నాయాగణమునకు వేరువేరుగ జెప్పబడిన పదేసిద్రవ్యములను పాలలో జేర్చి వేరువేరుగ క్షీరపాకవిధిచే పక్వము చేయనగును. దానంజేసి ఈవృష్య క్షీరయోగములు ఐదని యెరుంగునది.

9. వృష్యక్షీరయోగము.

మూ. మేదాం పయస్యాం జీవన్తీం విదారీం కణ్టకారికాం,
శ్వదంష్ట్రాం క్షీరికాం మాషాన్ గోధూమాన్ శాలిషష్టికాన్. 8
పయస్యర్ధోదకే పక్త్వా (సిద్ధాన్) కార్షికానాఢకోన్మితే,
వివర్జయేత్పయశ్శేషం తత్పూతం క్షౌద్రసర్పిషా. 9
యుక్తం సశర్కరం పీత్వా వృద్ధస్సప్తతికోఽపి వా,
విపులం లభతేఽపత్యం యువేవ చ సహృష్యతి. 10

వ్యా. మేద, క్షీరకాకోలి, పాలకూర, నేలగుమ్మడు, వాకుడు, మినుములు, పల్లేరు, పాలపండ్లు, గోధుమలు, వరిబియ్యము, అరువదినాళ్లసంబావులబియ్యము, వీనిని ప్రత్యేకమొక్కొక కర్షమువంతున భాగములుగ జేర్చి, సగము నీళ్లను సగము పాలునుకలిసి యొక ఆఢకపరిమితద్రవమున పైజెప్పబడిన ద్రవ్యముల సముదాయమును కల్కము జేసి కలిపి,

పాలు మాత్రము మిగులునట్లు కాచి, అందు పిప్పిని(కల్కమును) దూరంబుచ్చి పాలను మాత్రము వడగట్టి, అందు తేనెను నేతిని చక్కెరను కలిపి త్రాగినచో, డెబ్బదివత్సరములు వయసుచెల్లినముసలివాడును మిక్కుటమైన శుక్రవృద్ధి కల్గి యౌవనవంతునివలె కామోద్రేకము కల్గియుండును.

10. అపత్యకరక్షీరయోగము.

మూ. మణ్డలైర్జాతరూపస్య తస్యా ఏవ పయశ్శృతం,
అపత్యజననం సిద్ధం సఘృతక్షౌద్రశర్కరమ్. 11

వ్యా. పైని మూడవశ్లోకమున జెప్పినరీతిగ మినుపాకు ఆహారము మున్నగు లక్షణములం గూడిన ఆవుపాలలో పలుచని బంగరురేకులనుచేర్చి కాచి, అందు నేతిని తేనెను చక్కెరను కలిపి త్రాగినచో శుక్రము వృద్ధినంది సంతానము కల్గును.

11. శుక్రస్తంభకక్షీరయోగము.

మూ. త్రింశత్ సుపిష్టాః పిప్పల్యః ప్రకుఞ్చే తైలసర్పిషోః,
భృష్టాస్సశర్కరాక్షౌద్రాః క్షీరధారాసదోహితాః. 12
పీత్వా యథాబలం చోర్ధ్వం షష్టికం క్షీరసర్పిషా,
భుక్త్వా న రాత్రిమస్తబ్ధం లిఙ్గం పశ్యతి నాతురః. 13

వ్యా. ముప్పదిపిప్పళ్లను నూనె నెయ్యి ఈరెంటను కలిసి యొకపలమున కలిపి పక్వముగ వేయించి అందు చక్కెరను తేనెను కలిపి, ఈసముదాయమున ఆవుపాలను ధారగ పిండి యాపాలను అగ్నిబలానుసారముగ త్రాగి పిమ్మట అరుపదినాళ్లసంబావు బియ్యపు అన్నమును పాలను నేతిని కలిపి భుజించినయెడ నారాత్రియంతయు శుక్రము స్రవించక స్తంభించియుండును. (ఇచ్చట పిప్పళ్లు త్రాగుటకు యుక్తముగ నుండునంత పరిమితముగు పాలను పితకవలెనని యెరుంగునది).

12. వృష్యపాయసయోగము.

మూ. శ్వదంష్ట్రాయాః విదార్యాశ్చ రసే క్షీరచతుర్గుణే,
ఘృతాఢ్యస్సాధితో వృష్యః మాషషష్టికపాయసః 14
(ఇతి వృష్యపాయసయోగః).

వ్యా. పల్లేరురసమును నేలగుమ్ముడురసమును జేర్చి, ఆరసమునకు నాల్గింతపాలు కలిపి, అందు ఉద్దిపప్పును అరువదినాళ్లసంబావు బియ్యమును కలిపి, అధికముగ నెయ్యి కలిపి పాయసము చేసి యుపయోగించినచో నయ్యది వృష్యమగును.

13. వృష్యములగుపూరీలయోగము.

మూ. ఫలానాం జీవనీయానాం స్నిగ్ధానాం రుచికారిణాం,
కుడవశ్చూర్ణితానాం స్యాత్ స్వయంగుప్తాఫలస్య చ. 15
కుడవశ్చైవ మాషాణాం ద్వౌ ద్వౌ చ తిలముద్గయోః,
గోధూమశాలిచూర్ణానాం కుడవః కుడవో భవేత్. 16
సర్పిషః కుడవశ్చైకః తత్సర్వం క్షీరమర్దితం,
(సర్పిషః కుడవశ్చైవ క్షీరేణ మృదితం చ తత్),
పక్త్వా పూపలికాః ఖాదేత్ బహ్వ్యస్స్యుర్యస్య యోషితః. 17
(ఇతి వృష్యపూపలికాః.)

వ్యా. జీవనీయగణమున జెప్పబడిన జీవకము ఋషభకము మున్నగు పదిచెట్ల యొక్కయు, స్నేహోపగమగణమున జెప్పబడిన ద్రాక్ష అతిమధురము మున్నగుపదిచెట్ల యొక్కయు, హృద్యగణమున జెప్పబడిన (రుచికరములగు) మామిడి, కొండమామిడి మున్నగు పదిచెట్లయొక్కయు పండ్లను అన్నియు చేరి యొకకుడవము అగునట్లు చేర్చి యీముప్పదిదినుసులపండ్లచూర్ణ మొకకుడవము; దూలగొండివిత్తులచూర్ణ మొకకుడవము, ఉద్దులు ఒకకుడవము, నువ్వులు పెసలు ఈమూటియొక్క చూర్ణము ప్రత్యేకము రెండేసికుడవములు, గోధుములయొక్కయు బియ్యముయొక్కయు పిండి ప్రత్యేక మొక్కొక కుడవము, నెయ్యి ఒకకుడవము, ఈభాగముల ప్రకారము పైజెప్పినవాని నన్నిటి నొకటిగ జేర్చి పాలు బోసి చక్కగ మర్దించి యాపిండిచేత పూరీలు నేతిలో కాల్చి, యుపయోగించినచో శుక్రము వృద్ధినొంది, యనేకస్త్రీలతో క్రీడించుశక్తి పూర్తిగ కలుగును.

(జీవనీయ-స్నేహోపగమ-హృద్య (రుచికర) గణములు మూడును సూత్రస్థానమునందలి నాల్గవయధ్యాయమున నిట్లు చెప్పబడియున్నవి:—"జీవకర్షభకౌ......దశేమాని జీవనీయాని భవన్తి" (సూత్రస్థాన-అ. ౪. సూ. ౨౪); "మృద్వీకా, మధుకమధుపర్ణీ...దశేమాని స్నేహోపగమాని భవన్తి" (సూత్ర. అ. ౪. సూ. ౪౪); "ఆమ్రామ్రాతక,...దశేమాని హృద్యాని భవన్తి" (సూత్ర. అ. ౪. సూత్రము. ౩౩); ఈగణములలో నొక్కొకగణమున జెప్పబడిన పదేసి చెట్లయొక్క పండ్లను (అన్నిటిమొత్తము ముప్పదిని) అన్నిటిని జేర్చి యొకకుడవము చూర్ణమును జేర్చునది).

14. వృష్యశతావరీఘృతము.

మూ. ఘృతం శతావరీగర్భం క్షీరే దశగుణే పచేత్,
శర్కరాపిప్పలీక్షౌద్రయుక్తం తద్వృష్యముత్తమమ్. 18
(ఇతి వృష్యం శతావరీఘృతమ్.)

వ్యా. ఒకకుడవపరిమితమగు ఘృతమున దానికి నాల్గవవంతు పిల్లిపీచర కల్కమును ఘృతమునకు పదింతలు పాలను, చక్కెర పిప్పళ్లు తేనె వీనిని నాల్గవవంతును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి యాఘృతమును సేవించినచో నయ్యది వృష్యమగును.

15. వృష్యమగుమధుకచూర్ణయోగము.

మూ. కర్షం మధుకచూర్ణస్య ఘృతక్షౌద్రసమాంశకం, (సమన్వితమ్.)
ప్రయుఙ్క్తే యః పయశ్చాను (పయోఽనుపానం యో
లిహ్యాత్) నిత్యవేగస్స నా భవేత్. 19
(ఇతి వృష్యమధుకప్రయోగః.)

వ్యా. ఒకకర్షపరిమితమగు అతిమధురచూర్ణమున నేతిని తేనెను సమభాగముగ కలిపి తిని అవుపాలను వెంటనే త్రాగినయెడ ఎల్లప్పుడు సంభోగశక్తి కల్గియుండును. (''మాషపర్ణభృతాం''అని యుపక్రమించి యింతవనుక జెప్పబడిన వాజీకరణయోగములు పదునైదు).

కొన్ని వృష్యకారణములగు నాహారాచారవిహారాదులు.

మూ. ఘృతక్షీరాశనో నిర్భీః నిర్వ్యాధిర్నిత్యగో యువా,
సఙ్కల్పప్రవణో నిత్యం నరః స్త్రీషు వృషాయతే 20

వ్యా. నేతిని పాలను విశేషముగజేర్చి భుజించుచు, భయంబును వ్యాధియు లేక యౌవనవంతుడై సంభోగమునకు సంబంధించిన విషయముల సంకల్పముచేసి మనసున దలపోయుచు నున్నపురుషుడు స్త్రీలతో నెల్లప్పుడును రమింపగల్గును.

మూ. కృతైకకృత్యాః సిద్ధార్థాః యే చాన్యోఽన్యానువర్తినః,
కలాసు కుశలాః తుల్యాః సత్త్వేన వయసా చ యే. 21
కులమాహాత్మ్యదాక్షిణ్యశీలశౌచసమన్వితాః,
యే కామనిత్యాః యే హృష్టాః యే విశోకాః గతవ్యథాః 22

యే తుల్యశీలాః యే భక్తా యే ప్రియా యే ప్రియంవదాః,
తైర్నరస్సహ విస్రబ్ధః సువయస్సైర్వృషాయతే. 23

వ్యా. ఒకపనియందు పురుషు లిద్దరును కలిసి నెరవేర్చినవారును, తాము బూనిన కార్యమును నెరవేర్చినవారును, (కార్యసిద్ధి యగుటంజేసి మనస్సున వ్యాపారాంతరచింత లేకుండుటచే నిదియు వృష్యకారణమగును). మనసు ఏకమై పరస్పర మనువర్తించి యుండువారును, నృత్యగీతాదివిద్యలయందు సమర్థులును, బలముచేతను వయసుచేతను సమానులును, ఉత్తమము లగుకులంబును ప్రభావంబును దాక్షిణ్యంబును సత్స్వభావంబును శౌచంబును కలవారును, ఎల్లపుడును స్త్రీభోగేచ్ఛ కలవారును, మనఃఖేదము లేక సంతుష్టచిత్తులును, మనసున వ్యాకులము లేనివారును సమానమైన స్వభావము కలవారును భక్తియు ప్రీతియు గల్గి ప్రియముగ మాటలాడువారును నగు మంచిస్నేహితులతో నంతరంగము కలిసి యుల్లాసముగ సల్లాపము జేయు చేరియుండువారును కామోద్రేకము గల్గి యధికమైన సంభోగశక్తి కల్గియుందురు.

కామోద్దీపనములు.

మూ. అభ్యఙ్గోత్సాదనస్నానగన్ధమాల్యవిభూషణైః,
గృహశయ్యాసనసుఖైః వాసోభిరహతైః ప్రియైః. 24
విహఙ్గానాం రుతైరిష్టైః స్త్రీణాం చాభరణస్వనైః,
సంవాహనైర్వరస్త్రీణాం ఇష్టానాం చ వృషాయతే. 25

వ్యా. అభ్యంగనము, ఉత్సాదనము (నలుగుపెట్టికొనుట), స్నానము, సుగంధద్రవ్యములు, పుష్పమాలికలు, ఆభరణములు, రమ్యములగుగృహములు, మంచములు పరుపులు మున్నగుశయ్యలు, సుఖకరములైన యాసనములు మనసుకు రమ్యములై స్వచ్ఛములైన వస్త్రములు, వీనులకింపైన చిలుకలు కోవిలలు గోరువంకలు మున్నగు పక్షులధ్వనులు, స్త్రీలయొక్క ఆభరణముల ధ్వనులు యౌవనవతులును రూపవతులును నగుస్త్రీలచేత శరీరమును పిసికించుకొనుట ఇవి యన్నియు వీర్యమును బలపరచి కామోద్దీపనమును కల్గించును.

గ్రీష్మాదిఋతువులలో కామోద్దీపనములు.

మూ. మత్తద్విరేఫాచరితాః సపద్మాః సలిలాశయాః,
జాత్యుత్పలసుగన్ధీని శీతగర్భగృహాణి చ. 26
నద్యః ఫేనోత్తరీయాంశ్చ గిరయో నీలసానవః,

ఉన్నతిర్నీలమేఘానాం; రమ్యాచన్ద్రోదయా నిశాః. 27
వాయవస్సుఖసంస్పర్శాః కుముదాకరగన్ధినః;
రతిభోగక్షమా రాత్ర్యః (నార్యః) సజ్గో-చాగురువల్లభాః. 28

వ్యా. మకరందపానముచే మత్తెక్కిన తుమ్మెదలచే నొప్పుచున్న కమలములు గల కొలంకులు, జాజిపువ్వులచేతను నల్లకలువలచేతను పరిమళించుచున్న చల్లని గర్భగృహము లును (ఇవి గ్రీష్మఋతువున సేవింపదగిన కామోద్దీపనములు). ఉత్తరీయముబోలె పైన గ్రమ్మియుండు నురుగుసముదయముకలనదులు నల్లనిచరులుకల పర్వతములును, నల్లని మేఘ ములయొక్క సముదయంబును (ఇవి వర్షఋతుయోగ్యమైన కామోద్దీపనములు), చంద్రోదయముచే రమ్యములగు రాత్రులు, కలువలతో గూడిన సరసులనుండి పరిమళ యుక్తంబై స్పర్శమునకు సుఖముగ వీచు మందమారుతంబులును; (ఇవి శరత్కాలయోగ్య కామోద్దీపనములు); రతిసుఖము ననుభవింప ననువై కుంకుమపువ్వును అగరుచందనమును ఉపయోగింప నర్హములగు రాత్రులు (లేక కామినులు)ను; ఇవి హేమంతశిశిరముల యందు యోగ్యములగు కామోద్దీపనములు), ఇవి యన్నియు వాజీకరణను లగును. (ఇచ్చట పైజెప్పినవన్నియు ఋతుభేదముచే మూలమున వివరింపకున్నను ఆయాఋతు చర్యావిధానమునుబట్టి గ్రీష్మాదిఋతువుల ననుసరించి విభజింపబడినవని యెరుంగునది).

వసంతఋతువున కామోద్దీపనములు.

మూ. సుఖాస్సహాయాః పరపుష్టఘుష్టాః ఫుల్లావనాన్తాః విశదాన్నపానాః,
గాన్ధర్వశబ్దాశ్చ సుగన్ధయోగాః సత్త్వం విశాలం నిరుపద్రవం చ.
సిద్ధార్థతా చాఽభినవశ్చ కామః స్త్రీ చాయుధం సర్వమిహాత్మజస్య,
వయో నవం జాతమదశ్చ కాలః హర్షస్య యోనిః పరమా నరాణామ్.

వ్యా. మనస్సుకనుకూలులగు చెలికాండ్రును, కోకిలారావములతో గూడి వికసించిన పుష్పములచే నిబిడితములగు నుద్యానవనప్రదేశంబులును, మధురప్రాయములగు నన్న పానంబులును, సంగీతధ్వనివిశేషంబులును, పరిమళయుక్తములగు సుగంధద్రవ్యంబులును, శోకాద్యుపద్రవములు లేక నిరంకుశముగ వ్యాపించునట్టి మనస్సును, మనసున నేవిధ మైన కొరంతయు లేక కామాసక్తి కల్గియుండుట, రూపయౌవనాలంకారాదిగుణయుక్త మైనస్త్రీ, ఇవి యన్నియు మన్మథునకు ఆయుధములై కామోద్దీపనము లగును. మరియు నూతనముగ జనించు యౌవనంబును, వసంతకాలంబును, మనుజులకు సామాన్యముగ కామోద్దీపనమునకు ముఖ్యకారణము లగును. (ఈరెండుశ్లోకముల జెప్పబడిన కామో

ద్దీపనములు సామాన్యముగ ఋతుసాధారణముగ యోగ్యములైనను ప్రధానముగ వసంత ఋతువు నుద్దేశించి కామోద్దీపనములుగ జెప్పబడినవి యని యెరుంగునది).

వాజీకరణ తృతీయపాదవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః.—

మూ. ప్రహర్షయోనయో యోగాః వ్యాఖ్యాతా దశ పఞ్చ చ, మాష
పర్ణభృతీయేఽస్మిన్ పాదే శుక్రబలప్రదాః (పుష్టిబలప్రదాః). 31

వ్యా. ఇత్తెరంగున కామోద్రేకము కల్గుటకు కారణంబులును శుక్రమునకును శరీరమునకును బలమును గల్గించునవియు నగు వాజీకరణయోగములు పదునైదును మాష పర్ణభృతీయమను నీతృతీయవాజీకరణపాదమున వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ద్వితీయాధ్యాయే మాషపర్ణభృతీయో నామ
వాజీకరణపాదస్తృతీయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానము రెండవయధ్యాయమున మాషపర్ణభృతీయ మను వాజీకరణపాదము మూడవది సమాప్తము.

ద్వితీయాధ్యాయము—చతుర్థపాదము.

మూ. అథాతః పుమాన్ జాతబలాదికం వాజీకరణపాదం
వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. మాషపర్ణభృతీయమను వాజీకరణపాదమును జెప్పినపిదప పుమాన్ జాత బలాదికమను వాజీకరణపాదమును ఆత్రేయు లుపదేశించినద్దానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించెదనని భావము.

("పుమాన్, జాతబలాదయః శబ్దాః అస్మిన్ (పాదే) విద్యన్తే-ఇతిపుమాన్ జాత బలాదికః" అనువిగ్రహముచేత పుమాన్, జాతబల ఇవి మున్నగుశబ్దములు ప్రారంభమునగల పాదము పుమాన్ జాతబలాదికమని పాదసంజ్ఞయగును. 'పుమాన్ జాతబలాది' అనుశబ్దము నకు పైన స్వార్థమున కప్రత్యయము వచ్చి 'పుమాన్ జాతబలాదిక' యని యగును).

వాజీకరణోపయోగావశ్యకత.

మూ. పుమాన్ యథా జాతబలో యావదిచ్ఛేత్ స్త్రియో వ్రజేత్,
యథా చాఽపత్యవాన్ సద్యః భవేత్తదుపదేక్ష్యతే. 3
న హి జాతబలాస్సర్వే నరాశ్చాపత్యభాగినః,
బృహచ్ఛరీరా బలినః సన్తి నారీషు దుర్బలాః. 4
సన్తి చాల్పాశ్రయాః (చాల్పబలాః) స్త్రీషు బలవన్తో బహుప్రజాః,
ప్రకృత్యా చాఽబలాస్సన్తి సన్తి చామయదుర్బలాః. 5
నరాః చటకవత్కేచిత్ వ్రజన్తి బహుశః స్త్రియం,
గజవచ్చ ప్రసిఞ్చన్తి కేచిన్న బహుగామినః. 6
కాలయోగబలాః కేచిత్ కేచిదభ్యసనధ్రువాః,
కేచిత్ప్రయత్నైః యజ్యన్తే (వాహ్యన్తే) వృషాః కేచిత్ స్వభావతః.
తస్మాత్ప్రయోగాన్ వక్ష్యామో దుర్బలానాం బలప్రదాన్,
సుఖోపభోగాన్ బలినాం భూయశ్చ బలవర్ధనాన్. 8
పూర్వం శుద్ధశరీరాణాం నిరూహైస్సానువాసనైః (నిరూహాన్ సానువాసనాన్),
బలాపేక్షీ ప్రయుఞ్జీత శుక్రాపత్యవివర్ధనాన్. 9
ఘృతతైలరసక్షీరశర్కరామధుసంయుతాః,
వస్తయః సంవిధాతవ్యాః క్షీరమాంసరసాశినామ్. 10

వ్యా. పురుషుడు ఎట్లు అధికమైన బలము కలవాడై తనకిచ్ఛవచ్చినంతకాలము స్త్రీలతో రమించగలడో, వెంటనే యెట్లు సంతానము కలవాడగునో ఆపద్ధతు లీక్రింద వివరింపబడును.

మరియు:—లోకమున పురుషులందరును పూర్తిగ దృఢమైన బలముకలవారుగ నుండబోరు. అందరును సంతానము కల్గియు నుండబోరు. లోకమున గొప్పశరీరంబును ప్రశస్తమైన బలంబును కల్గియుండియు, స్త్రీలవిషయకమైన సంభోగకృత్యమున దుర్బలులై యుందురు. కొందరు స్వల్పబలము కలవారయ్యును స్త్రీసంభోగవిషయమునం దపార శక్తి కల్గి యధికసంతానమును బడసి యుందురు. మరియు కొందరు స్వభావముచేతనే బలహీనులై యుందురు. కొందరు వ్యాధిబాధలచే బలహీనులుగనుందురు. కొందరు పురు

షులు (స్వభావముచేతనే) పిచ్చుకవలె ననేకపర్యాయములు స్త్రీలతో రమించుశక్తి కల్గి యేనుగువలె శుక్రమునధికముగ విసర్జింపగల్గియుందురు. కొందరు (బలవర్ధకమగు) హోమం తాదికాలబలమునంజేసి బలయుక్తులగుదురు. కొందరు నిరంతరముగ స్త్రీసంభోగాభ్యాస వశమునం జేసి సంభోగశక్తి కల్గియుందురు. కొందరు శుక్రవృద్ధికరములగు నౌషధాది ప్రయోగమువలన సంభోగసమర్థు లగుదురు. కొందరు స్వభావముచేతనే మత్తవృషభముం బోలె యెల్లపుడును సంభోగశక్తి కల్గియుందురు. కావున పైజెప్పినవానిలో నేకారణ ముచే నైనను శుక్రము బలవత్తరము గాక సంభోగశక్తి లేనివారికి, అట్టిసంభోగవిషయ మైన బలమును పూర్తిగ గలుగంజేయు ప్రయోగముల నీక్రింద వివరించెదము. మరియు నాయోగములు స్వభావముచేనైనను వ్యాధిమున్నగు నితరకారణములచేనైన శుక్ర బలము క్షీణించి సంభోగశక్తి యుడిగినవారికి అట్టి శుక్రమును సంభోగశక్తిని వృద్ధినం దించునవియు, బలవంతులుగ నున్నవారికి మరింత బలమును వృద్ధిజేసి సుఖోపభోగముల ననుభవింప ననువుగను నుండును.

మరియు బలము నపేక్షించు పురుషుడు తొలుత నిరూహానువాసనాదిశోధనకర్మ లచే శరీరమును శుద్ధముగ జేసికొని పిమ్మట శుక్రమును సంతానమును వృద్ధినందించు యోగముల బ్రయోగింపనగును. మరియు ఘృతము, తైలము, మాంసరసము, క్షీరము, చక్కెర, తేనె అనునీద్రవ్యములచే సిద్ధముచేయబడిన వస్తువులను క్షీరము మాంసము మాంసరసము వీనిని ఆహారముచేయుచును ప్రయోగింపవలెను.

1-2. శుక్రవర్ధన(వృష్య)మాంసగుటికలు.

మూ. పిష్ట్వా వరాహమాంసాని దత్వా మరిచసైన్ధవే,
కోలవద్గుటికాః కృత్వా తప్తే సర్పిషి వర్తయేత్ (భర్జయేత్),
వర్తన (భర్జన) స్తమ్భితాస్తాశ్చ ప్రక్షేప్యాః కౌక్కుటే రసే,
ఘృతాఢ్యే గన్ధపిశునే దధిదాడిమసారికే. 12
యథా న ఛిన్ద్యాత్ గుళికాః తథా తం సాధయేద్రసం,
తం పిబన్ భక్షయంస్తాశ్చ లభతే శుక్రమక్షయమ్ 13
మాంసానామేవమన్యేషాం మేధ్యానాం కారయేద్భిషక్,
గులికాస్సరసాస్తాసాం ప్రయోగశ్శుక్రవర్ధనః. 14
(ఇతి వృష్యమాంసగుటికాః.)

వ్యా॥ పందిమాంసమును మెత్తగ పిష్టమువలె నూరి అందు మితముగ మిరియాల పొడిని సైంధవలవణమును కలిపి రేగుపండేసి యుండలు చేసి యాయుండలను చక్కగ కాగిన నేతిలో గట్టిపడునట్లు కాల్చి పేల్చి, పిదప వానిని కోడిమాంసరసమున (సూపున) వేసి, అందు నెయ్యి అధికముగ పోసి సుగంధద్రవ్యములను పెరుగుమీదిమీగడను దానిమ్మవిత్తులరసమును బోసి, అందుండు మాంసపు ఉండలు చిట్లి పగులక యుండునట్లు పక్వముచేసి యుంచుకొనునది. పిమ్మట (పైజెప్పినరీతిగ నిరూహానువాసనవస్తులచే శుద్ధ శరీరుడగుపురుషుడు) అందలిమాంసపు ఉండలను (అగ్నిబలానుసారముగ) తిని యామాంస రసమునే త్రాగినచో శుక్ర మెుకప్పుడును క్షీణించక వృద్ధినందును.

మరియు నిత్తెరంగుననే మేధ్యములగు (కండగల) తక్కిన జంతువుల మాంసముల గూడ గుళికల జేసి కోడిమాంసరసమున పక్వము జేసి యాగుళికలను మాంసరసమును ఉపయోగించినచో శుక్రము వృద్ధినందును. (ఇచ్చట వరాహమాంసయోగము ఒక టియు, ఇతరమాంసయోగ మొకటియు జేరి రెండుయోగము లగును).

3. వృష్యమగుమాహిషమాంసరసము.

మూ. మాషానఙ్కురితాన్ శుద్ధాన్ వితుషాన్ సాజడాఫలాన్,
ఘృతాఢ్యే మాహిషరసే దధిదాడిమసారికే. 15
ప్రక్షిపేన్మాత్రయా యుక్తాన్ ధాన్యజీరకనాగరైః,
భుక్తః పీతశ్చ స రసః కురుతే శుక్రమక్షయమ్. 16
(ఇతి వృష్యో మాహిషరసః.)

వ్యా. పొట్టు లేక శుభ్రమైన మొలకలెత్తిన మినుపబేడలను దూలగొండివిత్తుల పప్పులను మెత్తగ చూర్ణముచేసి నెయ్యి పెరుగు దానిమ్మపండ్లరసమును గూర్చిన ఎను బోతు మాంసరసమున బోసి పక్వముచేసి, అందు దనియాలు జీలకర శుంఠి వీనిని మిత ముగ తిరుగబోతబెట్టి, అందు ఘనముగనుండుభాగమును భుజించి, ద్రవ (మాంసరస) మును (పైయోగమున జెప్పినరీతిగ) త్రాగినచో నవిచ్ఛిన్నముగ శుక్రము వృద్ధినందును.

4. వృష్యమగుమత్స్యయోగము.

మూ. ఆర్ద్రాణి మత్స్యమాంసాని శఫరీర్వా సుభర్జితాః,
తప్తే సర్పిషి యః ఖాదేత్ స గచ్ఛేత్ స్త్రీషు న క్షయమ్. 17

వ్యా॥ పచ్చివిగ నుండు మత్స్యములయొక్క మాంసములను, లేక శఫరియను మత్స్యవిశేషముల నైనను నేతిని చక్కగ కాచి అందు వైచి పక్వము చేసి సంస్కరించి తినినయెడ శుక్లము క్షీణించక స్త్రీలతో రమింపగలడు.

(ఇచ్చట మత్స్యమాంసాని అనుపదముచేత రోహిత) ఎఱ్ఱనిరంగుకలమత్స్యవిశేషంబులును, శఫరీ అనుపదముచేత పిత్తమును వృద్ధిచేయు శఫరీనామకమత్స్యములును గ్రహింపనగును).

5. రోహితమత్స్యయోగము.

మూ. ఘృతభృష్టాన్ రసేచ్ఛాగే రోహితాన్ ఫలసారికే,
అనుపీతరసాన్ స్నిగ్ధాన్ అపత్యార్థీ ప్రయోజయేత్. 18

(ఇతి వృష్యమత్స్యమాంసాని.)

వ్యా. రోహితకములను మత్స్యములయొక్క మాంసమును, నేతిలో వేయించి మేకపోతుమాంసరసమున జేర్చి, యందు దానిమ్మపండ్లు, ఉసిరికపండ్లు మున్నగువానిరసమును యథోచితముగ జేర్చి, నేతితో తిరుగబోత మొదలగు సంస్కారముల జేసి సంతానమును కోరుమనుజుడు ఆమాంసమును తిని దానితో పక్వమైన యామాంసరసమును త్రాగవలెను. (ఈప్రయోగముచేత శుక్రము వృద్ధిజెంది సంతానము కల్గునని భావము).

6-7. రెండువిధములైన పూర్ణముబూరెలయోగములు.

మూ. కుట్టకం (కుట్టితం) మత్స్యమాంసానాం హిఙ్గుసైన్ధవధాన్యకైః,
యుక్తం గోధూమచూర్ణేన ఘృతే పూపలికాః పచేత్. 19
మాహిషేచరసే మత్స్యాన్ స్నిగ్ధామ్లలవణాన్ పచేత్,
రసే చానుగతే మాంసం పోథయేత్తత్ర చావపేత్. 20
మరిచం జీరకం ధాన్యమల్పం హిఙ్గు నవం ఘృతం,
మాషపూపలికానాం తత్ గర్భార్థముపకల్పయేత్. 21
ఏతౌ పూపలికాయోగౌ బృంహణౌ బలవర్ధనౌ,
హర్షసౌభాగ్యదౌ పుంస్త్వ పరం శుక్రాభివర్ధనౌ. 22

(ఇతి వృష్యౌ పూపలికాయోగౌ.)

వ్యా. మత్స్యమాంసములను మెత్తగ కొంచి అందు ఇంగువను సైంధవలవణమును దనియాలను మితముగ జేర్చి ఈమాంసపిష్టమును గోధుమపిండిలో పూర్ణముగ జేర్చి (పూర్ణముబూరెలను) నేతిలో కాల్పనగును.

మరియు మత్స్యములను ఎనుబోతుమాంసరసమున జేర్చి యందు నెయ్యిని దానిమ్మపండ్లపులుపును సైంధవలవణమును (మితముగ) జేర్చి మాంసరసమంతయు చేప

లతో నిమిడి యుగురునట్లు వండి పిమ్మట నాచేపలను మెత్తగ దంచి, అందు మిరియాలు జీలకర దనియాలు కొద్దిగ ఇంగువ వీని నన్నిటిని క్రొత్తగ వెన్నకాచిన నేతిలో జేర్చి వేయించి (పైజెప్పిన పక్వమత్స్యమాంసమున) తిరుగబోత బెట్టునది. పిమ్మట మినుప పిండిని కలుపుకొని యాపిండిలో పైజెప్పిన మత్స్యమాంసమును (పూర్ణముగ) పొదిగి నేతిలో పక్వముగ కాల్చునది. (ఈరెండువిధములైనభక్ష్యములను పూర్ణముఖూరెలని లోకమున వాడెదరు).

పైజెప్పిన రెండువిధములైన భక్ష్యయోగములును శరీరమును బలియజేయును. బలమును వృద్ధినందించును. కామోద్రేకమును గల్గించి సంభోగశక్తిని శుక్రమును వృద్ధి నందించి పుత్రోత్పత్తికరము లైయుండును.

8. వృష్యమాషాదిపూపలికములు.

మూ. మాషాత్మగుప్తా గోధూమశాలిషష్టికషైష్టికం,
శర్కరాయా విదార్యాశ్చ చూర్ణమిక్షురకస్య చ. 23
సంయోజ్య మసృణే క్షీరే ఘృతే పూపలికాః పచేత్,
పయోఽనుపానాస్తాశ్శీఘ్రం కుర్వన్తి వృషతాం పరమ్. 24
(ఇతి వృష్యామాషాదిపూపలికాః.)

వ్యా. మినుములు, దూలగొండివిత్తులు, గోధుమలు, ఎఱ్ఱవరిబియ్యము, అరువది నాళ్లసంబావుల బియ్యము, చక్కెర, నేలగుమ్మడి, నీరుగొబ్బివిత్తులు, వీని నన్నిటిని చూర్ణముచేసి మీగడతో కూడ చిక్కగనుండు ఆవుపాలతో కలిపి ముద్దగ చేర్చి కలుపుకొని యాపిండిచేత ఆవునేతిలో పూరీలు కాల్చి ప్రతిదినము అగ్నిబలానుసార ముగ తిని, వెంటనే ఆవుపాలను త్రాగినయెడ మిక్కిలి శుక్రము వృద్ధినందును. (ఇచ్చట భాగములను ప్రత్యేకముగ జెప్పలేదు కావున సామాన్యపరిభాషచే పైజెప్పిన ద్రవ్యముల నన్నిటిని సమభాగములుగ జేర్చుకొనవలెను).

9. వృష్యయోగము.

మూ. శర్కరాయాస్తులైకా స్యాత్ ఏకా గవ్యస్య సర్పిషః,
ప్రస్థో విదార్యాశ్చూర్ణస్య, పిప్పల్యాః ప్రస్థ ఏవ చ. 25
అర్ధాఢకం తుగాక్షీర్యాః, క్షౌద్రస్యాఽభినవస్య చ,
తత్సర్వం మూర్ఛితం తిష్ఠేత్ మార్తికే ఘృతభాజనే. 26

మాత్రామగ్నిసమం తస్య ప్రాతః ప్రాతః ప్రయోజయేత్,
ఏష వృష్యః పరం యోగో బల్యో బృంహణ ఏవ చ. 27
(ఇతి వృష్యయోగః.)

వ్యా. చక్కెర నూరుపలములు, నూరుపలములు ఆవునెయ్యి, నేలగుమ్మిడిగడ్డ ఒకప్రస్థము (పదునారుపలములు), పిప్పళ్లు ఒకప్రస్థము, వెదురుప్పు అర్ధాఢకము (ముప్పదిరెండుపలములు), మంచి క్రొత్తతేనె అర్ధాఢకము వీనినన్నిటిని ఒకటిగ కలిపి నేతితో మాగినకుండలో నునిచి ధాన్యపుటమున బెట్టి అయ్యది చక్కగ మాగి యేకరసముగ కలిసిన పిదప అగ్నిబలమునకు దగిన మాత్రను (పరిమాణమును)గల్పించి ప్రతిదినంబును ప్రాతఃకాలమున సేవించినచో నపారబలంబును పుష్టియు కల్గి శుక్రము వృద్ధియగును. ఇయ్యది ప్రశస్తమైన వృష్యయోగము.

10. అపత్యకరశతావర్యాదిఘృతము.

మూ. శతావర్యా విదార్యాశ్చ తథా మాషాత్మగుప్తయోః,
శ్వదంష్ట్రాయాశ్చ నిష్క్వాథాన్ జలేషు చ పృథక్పృథక్. 28
సాధయిత్వా ఘృతప్రస్థం పయస్యష్టగుణే పునః,
శర్కరామధుయుక్తం తత్ అపత్యార్థీ ప్రయోజయేత్. 29
(ఇత్యపత్యకరం ఘృతం.)

వ్యా. పిల్లిపీచరగడ్డలు, నేలగుమ్మిడిగడ్డలు, ఉద్దులు, దూలగొండివిత్తులు, పల్లేరువిత్తులు ఈదినుసులను ప్రత్యేక మొక్కొక ప్రస్థమువంతున చేర్చి, ఒక్కొకదానికి నాల్గింతలు (నాల్గేసి ప్రస్థముల)వంతున నీళ్లు బోసి వేరువేరుగ నాల్గవవంతు మిగులునట్లు కషాయములు కాచి వేరువేరుగ నుంచునది. పిదప ఒకప్రస్థమాత్రము ఆవునేతిని పైజెప్పిన కషాయములలో వేరువేరుగ కలుపుచు వేరువేరుగ (ఘృతపాకవిధిప్రకారము) పక్వముచేసి యాఘృతమున నెనిమిదింతలు ఆవుపాలు కలిపి పక్వముగ కాచునది. ఇత్తెరంగున పక్వమైన యాఘృతమున చక్కెరను తేనెను (నాల్గవపాలు) కలిపి యగ్నిబలానుసారముగ సేవించినచో సంతానము కల్గును. శుక్రము వృద్ధినందును. (ఇచ్చట ప్రక్షేపన్యాయము ననుసరించి తేనెను చక్కెరను ఘృతమునకు నాల్గవవంతు చేర్పనగును.)

11. వృష్యగుటికాయోగము.

మూ. ఘృతపాత్రం శతగుణే విదారీస్వరసే పచేత్,
సిద్ధం పునశ్శతగుణే గవ్యే పయసి సాధయేత్. 30

శర్కరాయాస్తుగాక్షీర్యాః క్షౌద్రస్యేక్షురసస్య చ,
పిప్పల్యాః సాజడాయాశ్చ భాగైః పాదాంశికైర్యుతమ్ 31
గుళికాః కారయేద్వైద్యః యథాస్థూలముదుమ్బరం,
తాసాం ప్రయోగాత్పురుషః కులిఙ్గ ఇవ హృష్యతి 32
(ఇతి వృష్యగుటికాః.)

వ్యా. ఒకపాత్ర=ఆఢక (అరువదినాల్గుపలముల) పరిమితమగు ఆవునేతిలో నేల గుమ్మడి స్వరసమును నూరు ఆఢకములు చేర్చి తొలుత (ఘృతముమాత్రము మిగులునట్లు) పక్వముచేసి పిమ్మట నాఘృతముననే నూరు ఆఢకములు ఆవుపాలు బోసి మరల ఘృతశేష ముగ పక్వముచేయునది. మరియు నాఘృతమున చక్కెర, వెదురుప్పు, తేనె, చెరకు రసము, పిప్పళ్లచూర్ణము, దూలగొండివిత్తులచూర్ణము వీనిని ఒక్కొకదానిని ఘృతమునకు నాల్గవవంతు (పదునారుపలములవంతు)న కలుపుకుని చక్కగ కలియబెట్టి పెద్దమేడిపం డంత యుండలు చేసి యగ్నిబలానుసారముగ సేవించినయెడ పిచ్చుకవలె సంభోగేచ్ఛ కల్గి శుక్రము వృద్ధిజెందియుండును.

12. వృష్యములగు ఉత్కారికములు (పూరీలు).

మూ. సితోపలాపలశతం తదర్ధం నవసర్పిషః,
క్షౌద్రపాదేన సంయుక్తం సాధయేజ్జలపాదికమ్. 33
సాన్ద్రం గోధూమచూర్ణానాం పాదం స్తీర్ణే శిలాతలే,
శుచౌ శ్లక్ష్ణే సముత్కీర్య మర్దనేనోపపాదయేత్. 34
శుద్ధా ఉత్కారికాః కార్యాః చన్ద్రమణ్డలసన్నిభాః,
తాసాం ప్రయోగాద్గజవత్ నారీస్సన్తర్పయేన్నరః 35
(ఇతి వృష్యా ఉత్కారికా)

వ్యా. సితోపలములు (శీనాకల్కండ) నూరుపలములు పొడిచేసి అందు సగ పాలు (ఏబదిపలములు) అప్పుడు వెన్నకాచిన నేతిని నాల్గవవంతు (ఇరువదియైదుపల ములు) తేనెను కల్పి నాల్గవవంతు నీళ్లు బోసి పాకముబట్టి యాపాకమున నాల్గవవంతు గోధుమపిండిని కలిపి కలియబెట్టి దానిని పరిశుద్ధమై నునుపుకల్గిన యొకబండ (సన్నికల్లు) పై పలుచగనెఱపి మెత్తగమర్దనముచేసి యాపాకపు పిండిచేత చంద్రమండలమువలె గుండ్రముగ తెల్లగనుండునట్లు పూరీలు తట్టి మరల నేతిలో కాల్చి యుంచుకొనునది. ఆపూరీల నుపయోగించినచో నేనుగువలె స్త్రీలకు సంతోషము కల్గునట్లు రమించగల్గును. ఇది యుత్తమమైన వృష్యయోగము.

అతిబాలవృద్ధులు సంభోగము చేయదగదనుట.

మూ. నర్తే వై శోడశాద్వర్షాత్ సప్తత్యాః పరతో న చ,
ఆయుష్కామో నరః స్త్రీభిః సంయోగం కర్తుమర్హతి. 40
అతిబాలో హ్యసంపూర్ణసర్వధాతుః స్త్రియం వ్రజన్,
ఉపశుష్యేత సహసా తటాకమివ కాజలమ్. 41
శుష్కం రూక్షం యథా కాష్ఠం జన్తుజగ్ధం విజర్జితం,
స్పృష్టమాశు విశీర్యేత తథా వృద్ధః స్త్రియో వ్రజన్. 42

వ్యా. పదునారు సంవత్సరములు నిండనివయసు కలబాలుడును, డెబ్బదివత్సరములవయసు దాటిన వృద్ధుడును స్త్రీసంభోగము చేయరాదు. అటుగాక అట్టి నియమితకాలము నతిక్రమించి సంభోగము చేసినచో నాయువు క్షీణించును. మరియు అతిబాల్యమున సంభోగము చేసినచో వానికి రసాదిధాతువులు పూర్ణముగ పుష్టినందకయుండుటంజేసి కొంచెముగ నీళ్లుకల సరస్సు ఎండతాకుడుచే సెండిపోవువిధముగ నానాటరసాదిధాతువులు కృశించి బలముచెడును. డెబ్బదివత్సరములవయసు దాటిన ముసలివాడు సంభోగము చేసినచో ఎండి తైలముచచ్చి పురుగులచే పుచ్చిదగిలి రంధ్రములు పడియున్న కొయ్య తాకినంతమాత్రమున విరిగి చెడిపోవువిధముగ చెడును. (కావున పైజెప్పినవయోనియమము ననుసరించి భోగింపవలెనని భావము).

(ఇచ్చట తటాకసాదృశ్యముచేత బాలునకు కఫప్రాధాన్యమునంజేసి శుక్రము వృద్ధినొందనున్నను తత్కాలమున శుక్రము అల్పముగ నుండుననియు,వృద్ధునకు శుష్క-రూక్ష-జంతుజగ్ధాదిగుణవిశిష్టకాష్ఠదృష్టాంతముచేత నష్టమైనశుక్రము మరల వృద్ధినొందక పూర్తిగ నశించుననియు తెలిసెడి.)

కామోద్రేకము గల్గకుండుటకు కారణములు.

మూ. జరయా చిన్తయా శుక్రం వ్యాధిభిః కర్శకర్షణాత్,
క్షయం గచ్ఛత్యనశనాత్ స్త్రీణాం చాతినిషేవణాత్. 43
క్షయాత్ భయాదవిస్రమ్భాత్ శోకాత్ స్త్రీదోషదర్శనాత్,
నారీణామరసజ్ఞత్వాత్ అవిచారాదసేవనాత్. 44
తృప్తస్యాపి స్త్రియో గన్తుం న శక్తిరుపజాయతే,
దేహసత్వబలాపేక్షీ హర్షః శక్తిశ్చ హర్షజా. 45

వ్యా. ముసలితనము, చింత, వ్యాధులు, శరీరమునకు శ్రమమును కల్గించుపనులచే శరీరము కృశించుట, అన్నమును భుజించకుండుట, తనబలమునకు మీరి సంభోగము చేయుట, ఈకారణములచేత శుక్రము నశించును.

మరియు అట్టికారణములచే శుక్రము క్షీణించుటచేతను, భయము, పరస్పరము ప్రీతి లేకపోవుట, దుఃఖము, స్త్రీలయందు దోషము నూహించుట, తావలచిన స్త్రీలు రసజ్ఞత లేకుండుట, సంభోగవిషయక సంకల్పమును చేయకుండుట, బొత్తుగ సంభోగము చేయక (చాలకాలము) విరమించుట, ఈకారణములచేతను, మనుజుడు సంతృప్తిజెంది యున్నను వానికి సంభోగశక్తి కల్గక నశించును.

మఱియు మనుజుడు ఆహారసౌష్ఠవాదులచే తృప్తిజెందియున్నను కామోద్రేకము వానిదేహముయొక్కయు మనస్సుయొక్కయు బలము నపేక్షించియుండును. అట్టి హర్షము (కామోద్రేకము)వలన సంభోగశక్తి కల్గును. (కావున పైజెప్పబడినక్షయము భయము మున్నగు కారణములచే మనశ్శరీరబలం బుడుగును. కావున బలముచే నగు హర్షంబును, దాన గల్గు సంభోగశక్తియు సంభవింపనేరదని భావము).

స్త్రీసంపర్కమున శుక్రము వెడలువిధము.

మూ. రస ఇక్షౌ యథా దధ్ని సర్పిః తైలం తిలే యథా,
సర్వత్రానుగతం దేహే శుక్రం సంస్పర్శనే తథా. 46
తత్ స్త్రీపురుషసంయోగే చేష్టాసంకల్పపీడనాత్,
శుక్రం ప్రచ్యవతే స్థానాత్ జలమార్ద్రాత్పటాదివ. 47
హర్షాత్తర్షాత్ సరత్వాచ్చ పైచ్ఛిల్యాద్గౌరవాదపి,
అణుప్రవణభావాచ్చ ద్రుతత్వాన్మారుతస్య చ. 48
అష్టాభ్య ఏభ్యో హేతుభ్యః శుక్రం దేహాత్ప్రసిచ్యతే,

వ్యా. చెఱకునందు చెఱకురసమువలెను, పెరుగునందు నేతివలెను, నువ్వులయందు నూనెవలెను స్పర్శేంద్రియపరిజ్ఞానము కలపురుషునిశరీరమునం దెల్ల వ్యాపించియుండును. (ఇచ్చట 'సంస్పర్శనే' అని చెప్పుటచేత స్పర్శము నెరుంగని వెండ్రుకలు నఖములు మున్నగునవి శరీరసంబద్ధములైనను వానియందు శుక్రవ్యాప్తి లేదని తెలిసెడి).

శరీరమునందెల్ల వ్యాపించియున్న యాశుక్రము స్త్రీపురుషులు పరస్పరముకలయు సమయమున సంభోగరూపమైన చేష్టవలనను స్త్రీరూపవిశేషాదిసంబంధమైన యనురాగాతిశయముచేతను పరస్పరసమ్మర్ధముచేతను తడసియుండు గుడ్డనుండి సంపీడనముచే నీళ్లు

స్రవించువిధముగ స్వస్థానమునుండి (శుక్రము) స్రవించును. మరియు కామోద్రేకము వలనను, అనురాగాతిశయమువలనను, స్రవించుస్వభావము కల్గియుండుటచేతను, పిచ్ఛిల గుణము కల్గియుండుటచేతను, గురుత్వము (బరువు) కల్గియుండుటవలనను, అణురూపమై క్రిందికిజారుస్వభావము కల్గియుండుటవలనను, శుక్రమును వెడలించు వాతమునకు వేగ స్వభావము కల్గియుండుటవలనను, శుక్రము దేహమునుండి క్రిందికి జారును. పైజెప్పిన సంకల్పపీడనాది విశిష్టసంభోగచేష్టావిశేషము కామోద్రేకము మున్నగు సెనిమిదికారణ ములచేత శుక్రము శరీరమునుండి స్రవించును.

ప్రశస్త శుక్రలక్షణము.

మూ. చరతో విశ్వరూపస్య రూపద్రవ్యం యదుచ్యతే. 49
బహలం మధురం స్నిగ్ధం అవిస్రం గురు పిచ్ఛిలం,
శుక్లం బహు చ యచ్ఛుక్రం బలవ త్తదసంశయమ్. 50

వ్యా. నానారూపములగు మానుషపశ్వాదిజాతులయందు సంచరించు స్వభావము కలజీవాత్మయొక్క మూర్తికి (స్థూలశరీరమునకు) కారణభూతద్రవ్యమైనది శుక్రము. అయ్యది చిక్కనై మధురంబును, స్నిగ్ధంబును, దుర్గంధరహితంబును, బరువు కల్గి జిగటగ నుండునదియు, మిక్కిలి తెల్లని రంగుకల్గినదియు నైయుండినచో మిగుల బలవత్తరమని నిస్సంశయముగ జెప్పనగును. (ఇచ్చట శుక్రమనునది యుభయలక్షణము కావున ఆర్తవను కూడ శుక్రమువలెనే జీవాత్మకు శరీరప్రాప్తిరూపజన్మాంతరకారణమగునని యెరుంగునది).

వాజీకరణశబ్దనిరుక్తి.

మూ. యేన నారీషు సామర్థ్యం వాజీవ లభతే నరః,
వ్రజేచ్చాభ్యధికం యేన వాజీకరణమేవ తత్. 51

వ్యా. పురుషుడు దేనిచేత గుఱ్ఱమువలె స్త్రీలతో రమించుసామర్థ్యము కల్గి యుండునో, దేనిచేత పలుమారు స్త్రీలతో రమింపగల్గునో, అవియెల్ల వాజీకరణమని యెరుంగునది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—శుక్రవృద్ధికరము (శుక్రమును వృద్ధినందించు నది, అయ్యది ఉద్దులు మున్నగునది), శుక్రస్రుతికరము (శుక్రమును స్రవింపజేయు నది, అయ్యది సంకల్పము మున్నగునది), శుక్రస్రుతివృద్ధికరము (శుక్రమును వృద్ధిపరచి స్రవింపజేయునది, అయ్యది క్షీరము మాంసరసము మున్నగునది), అని వృష్యము మూడు విధములు. ఈవివరణము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:—"శుక్రస్రుతికరం కిఞ్చిత్,

వ్యా. ముసలితనము, చింత, వ్యాధులు, శరీరమునకు శ్రమమును కల్గించుపనులచే శరీరము కృశించుట, అన్నమును భుజించకుండుట, తనబలమునకు మీరి సంభోగము చేయుట, ఈకారణములచేత శుక్రము నశించును.

మరియు అట్టికారణములచే శుక్రము క్షీణించుటచేతను, భయము, పరస్పరము ప్రీతి లేకపోవుట, దుఃఖము, స్త్రీలయందు దోషము నూహించుట, తావలచినస్త్రీలు రసజ్ఞత లేకుండుట, సంభోగవిషయక సంకల్పము చేయకుండుట, బొత్తుగ సంభోగము చేయక (చాలకాలము) విరమించుట, ఈకారణములచేతను, మనుజుడు సంతృప్తిజెంది యున్నను వానికి సంభోగశక్తి కల్గక నశించును.

మఱియు మనుజుడు ఆహారసౌష్ఠవాదులచే తృప్తిజెందియున్నను కామోద్రేకము వానిదేహముయొక్కయు మనస్సుయొక్కయు బలము నపేక్షించియుండును. అట్టి హర్షము (కామోద్రేకము)వలన సంభోగశక్తి కల్గును. (కావున పైజెప్పబడినక్షయము భయము మున్నగు కారణములచే మనశ్శరీరబలం బుడుగును. కావున బలముచే నగు హర్షంబును, దాన గల్గు సంభోగశక్తియు సంభవింపనేరదని భావము).

స్త్రీసంపర్కమున శుక్రము వెడలువిధము.

మూ. రస ఇక్షౌ యథా దధ్ని సర్పిః తైలం తిలే యథా,
సర్వత్రానుగతం దేహే శుక్రం సంస్పర్శనే తథా. 46
తత్ స్త్రీపురుషసంయోగే చేష్టాసంకల్పపీడనాత్,
శుక్రం ప్రచ్యవతే స్థానాత్ జలమార్ద్రాత్పటాదివ. 47
హర్షాత్తర్షాత్ సరత్వాచ్చ పైచ్ఛిల్యాద్గౌరవాదపి,
అణుప్రవణభావాచ్చ ద్రుతత్వాన్మారుతస్య చ. 48
అష్టాభ్య ఏభ్యో హేతుభ్యః శుక్రం దేహాత్ప్రసిచ్యతే,

వ్యా. చెఱకునందు చెఱకురసమువలెను, పెరుగునందు నేతివలెను, నువ్వులయందు నూనెవలెను స్పర్శేంద్రియపరిజ్ఞానము కలపురుషునిశరీరమునం దెల్ల వ్యాపించియుండును. (ఇచ్చట 'సంస్పర్శనే' అని చెప్పుటచేత స్పర్శము నెరుంగని వెండ్రుకలు నఖములు మున్నగునవి శరీరసంబద్ధములైనను వానియందు శుక్రవ్యాప్తి లేదని తెలిసెడి).

శరీరమునం దెల్ల వ్యాపించియున్న యాశుక్రము స్త్రీపురుషులు పరస్పరముకలయు సమయమున సంభోగరూపమైన చేష్టవలనను స్త్రీరూపవిశేషాదిసంబంధమైన యనురాగాతిశయముచేతను పరస్పరసమ్మర్దముచేతను తడసియుండు గుడ్డనుండి సంపీడనముచే నీళ్లు

స్రవించువిధముగ స్వస్థానమునుండి (శుక్రము) స్రవించును. మరియు కామోద్రేకము వలనను, అనురాగాతిశయమువలనను, స్రవించుస్వభావము కల్గియుండుటచేతను, పిచ్ఛిల గుణము కల్గియుండుటచేతను, గురుత్వము (బరువు) కల్గియుండుటవలనను, అణురూపమై క్రిందికిజారుస్వభావము కల్గియుండుటవలనను, శుక్రమును వెడలించువాతమునకు వేగ స్వభావము కల్గియుండుటవలనను, శుక్రము దేహమునుండి క్రిందికి జారును. పైజెప్పిన సంకల్పపీడనాది విశిష్టసంభోగచేష్టావిశేషము కామోద్రేకము మున్నగు నెనిమిదికారణ ములచేత శుక్రము శరీరమునుండి స్రవించును.

ప్రశస్త శుక్రలక్షణము.

మూ. చరతో విశ్వరూపస్య రూపద్రవ్యం యదుచ్యతే. 49
బహలం మధురం స్నిగ్ధం అవిస్రం గురు పిచ్ఛిలం,
శుక్లం బహు చ యచ్ఛుక్రం బలవత్తదసంశయమ్. 50

వ్యా. నానారూపములగు మానుషపశ్వాదిజాతులయందు సంచరించు స్వభావము కలజీవాత్మయొక్క మూర్తికి (స్థూలశరీరమునకు) కారణభూతద్రవ్యమైనది శుక్రము. అయ్యది చిక్కనై మధురంబును, స్నిగ్ధంబును, దుర్గంధరహితంబును, బరువు కల్గి జిగటగ నుండునదియు, మిక్కిలి తెల్లని రంగుకల్గినదియు నైయుండినచో మిగుల బలవత్తరమని నిస్సంశయముగ జెప్పనగును. (ఇచ్చట శుక్రమనునది యుపలక్షణము కావున ఆర్తవము కూడ శుక్రమువలెనే జీవాత్మకు శరీరప్రాప్తిరూపజన్మాంతరకారణమగునని యెరుంగునది).

వాజీకరణశబ్దనిరుక్తి.

మూ. యేన నారీషు సామర్థ్యం వాజీవ లభతే నరః,
వ్రజేచ్చాభ్యధికం యేన వాజీకరణమేవ తత్. 51

వ్యా. పురుషుడు దేనిచేత గుఱ్ఱమువలె స్త్రీలతో రమించుసామర్థ్యము కల్గి యుండునో, దేనిచేత పలుమారు స్త్రీలతో రమింపగల్గునో, అవియెల్ల వాజీకరణమని యెరుంగునది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—శుక్రవృద్ధికరము (శుక్రమును వృద్ధినందించు నది, అయ్యది ఉద్దులు మున్నగునది), శుక్రస్రుతికరము (శుక్రమును స్రవింపచేయు నది, అయ్యది సంకల్పము మున్నగునది), శుక్రస్రుతివృద్ధికరము (శుక్రమును వృద్ధిపరచి స్రవింపజేయునది, అయ్యది క్షీరము మాంసరసము మున్నగునది), అని వృష్యము మూడు విధములు. ఈవివరణము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:—''శుక్రస్రుతికరం కిఞ్చిత్,

కిఞ్చిచ్ఛుక్రవివర్ధనమ్, స్రుతివృద్ధికరం కిఞ్చిత్ త్రివిధం వృష్యముచ్యతే." ఈత్రివిధ శుక్రలక్షణమును "యేన నారీషు... మేవ తత్" అనుశ్లోకముచే నీతంత్రకారుడు సంగ్రహముగ జెప్పెను.

వాజీకరణచతుర్థపాదవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. హేతుర్యోగోపదేశస్య యోగా ద్వాదశ చోత్తమాః,
యత్పూర్వం మైథునాత్ సేవ్యం, సేవ్యం యన్మైథునాదను. 52
యదా న సేవ్యాః ప్రమదాః కృత్స్నశ్శుక్రవినిశ్చయః,
నిరుక్తం చేహ నిర్దిష్టం పుమాన్ జాతబలాదికే. 53

వ్యా. వాజీకరణయోగముల నుపదేశించుటకు ప్రయోజనము, ఉత్తమములగు పండ్రెండు వాజీకరణయోగములు, సంగమకాలమునకు పూర్వము సేవింపదగినవియు, సంభోగానంతరము సేవింపదగిన, స్నానపానాదినియమములును, స్త్రీసంభోగము చేయదగనికాలము (వయస్సు), శుక్రముయొక్క స్వభావగుణాదులు, వాజీకరణశబ్దనిర్వచనము, ఈవిషయము లన్నియుం నీపుమాన్ జాతబలాదికమను వాజీకరణపాదమున వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ద్వితీయాధ్యాయే పుమాన్ జాతబలాదికో నామ
వాజీకరణపాదశ్చతుర్థః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి ద్వితీయాధ్యాయమున పుమాన్ జాతబలాదికమను వాజీకరణపాదము నాల్గవదియు అధ్యాయంబును సమాప్తము.

తృతీయాధ్యాయము—జ్వరచికిత్సితము.

అవతరణిక:—చికిత్సితప్రారంభమున "భేషజం ద్వివిధం చ తత్. స్వస్థస్యోర్జస్కరం కించిత్ కిఞ్చిదార్తస్య రోగనుత్" (చి-అ. ౧. శ్లో. ౪) అనువాక్యముచే చికిత్స రెండువిధములుగ ఔషధము నిర్దేశింపబడినది. అందు స్వస్థోర్జస్కరౌషధము పైయధ్యాయముల రెండిటియందును సవిస్తరముగ నిరూపింపబడినది. పిమ్మట క్రమప్రాప్త

మైన రోగహరౌషధమును వివరింపం దలంచి, అందు రోగములలో రుద్రకోపసంభవత్వాదికారణములచే జ్వరము ప్రధానమగుటంజేసి తొలుత నీయధ్యాయమున జ్వరచికిత్సితము వివరింపబడును. (జ్వరము రుద్రకోపసంభవమని యీక్రిందనే తంత్రకారునిచే వివరింపబడును). ప్రాధాన్యంబును "దేహేన్ద్రియమనస్తాపీ సర్వరోగాగ్రజో బలీ, జ్వరః ప్రధానో రోగాణాం" అని క్రింద చెప్పబడును.

మూ. అథాతో జ్వరచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. వాజీకరణాధ్యాయమును వివరించినపిదప జ్వరచికిత్సితమను (జ్వరచికిత్సను బోధించునట్టి) అధ్యాయమును భగవత్స్వరూపుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించెదనని యర్థము.

జ్వరచికిత్సిత మనుచోట అభిధేయాభిధానముల కభేదము నంగీకరించి జ్వరచికిత్సను బోధించు అధ్యాయము జ్వరచికిత్సితమని యధ్యాయసంజ్ఞ నెరుంగునది. ఇత్తెరంగుననే "రక్తపిత్తచికిత్సితం, గుల్మచికిత్సితం" ఇత్యాదిస్థలములయందెల్ల నధ్యాయసంజ్ఞ నెరుంగునది.

మూ. విజ్వరం జ్వరసన్దేహం పర్యపృచ్ఛత్ పునర్వసుం,
వివిక్తే శాన్తమాసీనం అగ్నివేశః కృతాఞ్జలిః. 3

వ్యా. అగ్నివేశులు రోగనిర్ముక్తుడగు విజనస్థలమున శాంతచిత్తుడై సుఖముగ కూర్చొనియున్న పునర్వసువు (ఆత్రేయుల)ను జ్వరవిషయమై నిదానస్థానమును వినుటచేతా దెలిసికొన్నవానికన్న నితరములగు కొన్ని సందేహవిషయములను కృతాంజలియై యీక్రింద జెప్పబడువిధముగ నడిగెను.

ఇచ్చట 'వివిక్తే శాన్తమాసీనం' అను గురువిశేషణముచే గురువు సమాహితచిత్తుడై యుండుటంబట్టి తనసందేహముల దీర్పదగినసమయమనియు, గురువును శిష్యుడడుగుటకు అట్టిసమయమును గమనించుట సద్ధర్మమనియు దెలిసెడి.

జ్వరమునుద్దేశించి యగ్నివేశులు జేయుప్రశ్నములు.

మూ. దేహేన్ద్రియమనస్తాపీ సర్వరోగాగ్రజో బలీ,
జ్వరః ప్రధానో రోగాణాం ఉక్తో భగవతా పురా. 4
తస్య ప్రాణిసపత్నస్య ధ్రువస్య ప్రలయోదయే,
ప్రకృతిం చ ప్రవృత్తిం చ ప్రభావం కారణాని చ. 5

కిఞ్చిచ్ఛుక్రవివర్ధనమ్, ప్రీతివృద్ధికరం కిఞ్చిత్ త్రివిధం వృష్యముచ్యతే." ఈ త్రివిధ శుక్రలక్షణమును "యేన నారీషు... మేవ తత్" అనుశ్లోకముచే నీతంత్రకారుడు సంగ్రహముగ జెప్పెను.

వాజీకరణచతుర్థపాదవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. హేతుర్యోగోపదేశస్య యోగాః ద్వాదశ చోత్తమాః,
యత్పూర్వం మైథునాత్ సేవ్యం, సేవ్యం యన్మైథునాదను. 52
యదా న సేవ్యాః ప్రమదాః కృత్స్నశ్శుక్రవినిశ్చయః,
నిరుక్తం చేహ నిర్దిష్టం పుమాన్ జాతబలాదికే. 53

వ్యా. వాజీకరణయోగముల నుపదేశించుటకు ప్రయోజనము, ఉత్తమములగు పండ్రెండు వాజీకరణయోగములు, సంగమకాలమునకు పూర్వము సేవింపదగినవియు, సంభోగానంతరము సేవింపదగిన, స్నానపానాదినియమములును, స్త్రీసంభోగము చేయదగనికాలము (వయస్సు), శుక్రముయొక్క స్వభావగుణాదులు, వాజీకరణశబ్దనిర్వచనము, ఈవిషయము లన్నియు నీపుమాన్ జాతబలాదికమను వాజీకరణపాదమున వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ద్వితీయాధ్యాయే పుమాన్జాతబలాదికో నామ
వాజీకరణపాదశ్చతుర్థః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి ద్వితీయాధ్యాయమున పుమాన్ జాతబలాదికమను వాజీకరణపాదము నాల్గవదియు నధ్యాయంబును సమాప్తము.

తృతీయాధ్యాయము—జ్వరచికిత్సితము.

అవతరణిక:—చికిత్సితప్రారంభమున "భేషజం ద్వివిధం చ తత్. స్వస్థస్యోర్జస్కరం కించిత్ కిఞ్చిదార్తస్య రోగనుత్" (చి-అ. ౧. శ్లో. ౪) అనువాక్యముచే చికిత్స రెండువిధములుగ ఔషధము నిర్దేశింపబడినది. అందు స్వస్థోర్జస్కరౌషధము పైయధ్యాయముల రెండిటియందును సవిస్తరముగ నిరూపింపబడినది. పిమ్మట క్రమప్రాప్త

మైన రోగహరౌషధమును వివరింపం దలంచి, అందు రోగములలో రుద్రకోపసంభవత్వాదికారణములచే జ్వరము ప్రధానమగుటంజేసి తొలుత నీయధ్యాయమున జ్వరచికిత్సితము వివరింపబడును. (జ్వరము రుద్రకోపసంభవమని యీక్రిందనే తంత్రకారునిచే వివరింపబడును). ప్రాధాన్యంబును "దేహేన్ద్రియమనస్తాపీ సర్వరోగాగ్రజో బలీ, జ్వరః ప్రధానో రోగాణాం" అని క్రింద చెప్పబడును.

మూ. అథాతో జ్వరచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. వాజీకరణాధ్యాయమును వివరించినపిదప జ్వరచికిత్సితమను (జ్వరచికిత్సను బోధించునట్టి) అధ్యాయమును భగవత్స్వరూపుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించెదనని యర్థము.

జ్వరచికిత్సిత మనుచోట అభిధేయాభిధానముల కభేదము నంగీకరించి జ్వరచికిత్సను బోధించు అధ్యాయము జ్వరచికిత్సితమని యధ్యాయసంజ్ఞ నెఱుంగునది. ఇత్తెఱంగుననే "రక్తపిత్తచికిత్సితం, గుల్మచికిత్సితం" ఇత్యాదిస్థలములయందెల్ల నధ్యాయసంజ్ఞ నెఱుంగునది.

మూ. విజ్వరం జ్వరసన్దేహం పర్యపృచ్ఛత్ పునర్వసుం,
వివిక్తే శాన్తమాసీనం అగ్నివేశః కృతాఞ్జలిః. 3

వ్యా. అగ్నివేశులు రోగనిర్ముక్తుడగు విజనస్థలమున శాంతచిత్తుడై సుఖముగ కూర్చొనియున్న పునర్వసువు (ఆత్రేయుల)ను జ్వరవిషయమై నిదానస్థానమును వినుటచేతా దెలిసికొన్నవానికన్న నితరములగు కొన్ని సందేహవిషయములను కృతాంజలిరై యీక్రింద జెప్పబడువిధముగ నడిగెను.

ఇచ్చట 'వివిక్తే శాన్తమాసీనం'అను గురువిశేషణముచే గురువు సమాహితచిత్తుడై యుండుటంబట్టి తనసందేహముల దీర్చదగినసమయమనియు, గురువును శిష్యుడడుగుటకు అట్టిసమయమును గమనించుట సద్ధర్మమనియు దెలిసెడి.

జ్వరమునుద్దేశించి యగ్నివేశులు జేయుప్రశ్నములు.

మూ. దేహేన్ద్రియమనస్తాపీ సర్వరోగాగ్రజో బలీ,
జ్వరః ప్రధానో రోగాణాం ఉక్తో భగవతా పురా. 4
తస్య ప్రాణిసపత్నస్య ధ్రువస్య ప్రలయోదయే,
ప్రకృతిం చ ప్రవృత్తిం చ ప్రభావం కారణాని చ. 5

పూర్వరూపమధిష్ఠానం బలకాలాత్మలక్షణం,
వ్యాసతో విధిభేదాచ్చ (భేదం చ) పృథగ్భిన్నస్య చాకృతిమ్. 6
లిఙ్గమామస్య జీర్ణస్య సౌషధం చ క్రియాక్రమం,
విముఞ్చతః ప్రశాన్తస్య చిహ్నం యచ్చ పృథక్పృథక్. 7
జ్వరావసృష్టో రక్ష్యశ్చ యావత్కాలం యతో యతః,
ప్రశాన్తః కారణైర్యైశ్చ పునరావర్తతే జ్వరః. 8
యాశ్చాపి పునరావృత్తం క్రియాః ప్రశమయన్తి తం,
జగద్ధితార్థం తత్సర్వం భగవన్! వక్తుమర్హసి. 9

వ్యా. జ్వరము మనుజులశరీరమును చక్షురాదీంద్రియములను మనస్సును తపింప జేయునది. శరీరమునకు సంబంధించిన తక్కినరోగములకంటె తొలుత పుట్టినది. ఈ కారణములచేత జ్వరము తక్కినరోగములకంటె ప్రబలమైనదనియు ప్రధానంబనియు మునుపు మీచే జెప్పబడినది. మృతికరంబగుటం జేసి సకలప్రాణులకు శత్రువును, జన్మాదియందును మరణకాలమునందును తమోరూపముగ నవశ్యము వ్యాపించునదియు నగు పైజెప్పబడిన జ్వరముయొక్క ప్రకృతిని, ప్రవృత్తిని, ప్రభావమును, కారణములను, పూర్వరూపమును, అధిష్ఠానమును, బలమును, కాలమును స్వరూపముయొక్క లక్షణమును వీనినన్నిటిని; విపులముగ విధిభేదము ననుసరించి వేరువేరుగను సెలవిండు. మరియు నట్టి విధిభేదములు కల జ్వరముయొక్క యాకృతిని (స్వరూపలక్షణమును), ఆమజ్వరముయొక్క లక్షణమును, జీర్ణజ్వరముయొక్క లక్షణమును, అట్టి ఆమ-జీర్ణజ్వరముల రెండిటిచికిత్సలను, వాని చికిత్సాక్రమమును, విడచుచున్న (పచ్యమాన) జ్వరముయొక్క లక్షణము, జ్వరము నివర్తించినపిదప కల్గు (జ్వరవిముక్త) లక్షణములను, వీనిని వేరువేరుగ వివరించి చెప్పవలెను.

మరియు జ్వరవిముక్తుడగు మానవుని ఎంతకాలము ఏయేనియమములతో కాపాడవలెను? అట్టినియమమును ఎందుకు ఆశ్రయించవలెను? శమించినజ్వరము ఏకారణములచే మరల వ్యాపించును? అట్టి పునరావృత్తజ్వరమును శమింపజేయు క్రియావిధానము లెవ్వి? భగవత్స్వరూపుడగు నోగురువర్యా! పైజెప్పిన విషయముల నన్నిటిని లోకమునకు హితమును కోరి విపులముగ నానతిండు; (అని అగ్నివేశులు తనకు గురువగు నాత్రేయమహర్షిని కృతాంజలియై యడిగెనని పైవాక్యముతో సంబంధము).

ఇచ్చట 'దేహేన్ద్రియమనస్తాపీ' అను హేతుగర్భితవిశేషణముచేత శరీరమునకును చక్షురాదీంద్రియములకును మనస్సునకును నేకకాలమున సంతాపమును కల్గించునది యగు

టంజేసి జ్వరము ప్రధానమని చెప్పుట సహేతుకమని తెలిసెడి. అర్బుదము మొదలగు కొన్నిరోగములు శరీరమాత్రమునే తపింపజేయును. తిమిరము మున్నగు కొన్నిరోగములు చక్షురాదీంద్రియముల మాత్రమే తపింపజేయును. అతత్త్వాభినివేశము మున్నగునవి మన స్సునుమాత్రము తపింపజేయును. జ్వరము పైవ్యాధులవలెగాక శరీర-ఇంద్రియ మనస్సుల నొక్కుమ్మడి తపింపజేయును కావున తక్కినవ్యాధులకన్న ప్రధానమని భావము. ఈవిష యమునే 'జ్వరేణావిశతా భూతం నహి కించిన్న తప్యతే'' అని స్థలాంతరమున నీక్రింద తంత్రకారు లుపదేశించిరి.

అగ్నివేశున కాత్రేయులు చెప్పినయుత్తరము.

మూ. తదగ్నివేశస్య వచో నిశమ్య గురురబ్రవీత్,
జ్వరాధికారే యద్వాచ్యం తత్సౌమ్య! నిఖిలం శృణు. 10

వ్యా. పైజెప్పినరీతిగ నగ్నివేశులు ప్రశ్నసేయగ గురువగు నాత్రేయులు—జ్వరాధికారమున నెంత జెప్పవలసి యుండునో ఆవిషయము నంత విశదముగ చెప్పెద వినుమని యీక్రిందివిధముగ జెప్పందొడంగెను.

జ్వరపర్యాయనామములు.

మూ. జ్వరో వికారో రోగశ్చ వ్యాధిరాతఙ్క ఏవ చ,
ఏకోఽర్థో నామ పర్యాయై ర్వివిధై రభిధీయతే. 11

వ్యా. జ్వరము, వికారము, రోగము, వ్యాధి, ఆతంకము, అనునట్టి యనేక పర్యాయపదములచేత జ్వరరూపమైన రోగము చెప్పబడును. (ఒకటే యర్థమును భోదించు పదము లనేకములు పర్యాయపదము లనబడును. అట్టి పర్యాయపదములైన జ్వరాదిశబ్ద ములచే జ్వరరూపమైనరోగము వ్యవహరింపబడునని భావము).

జ్వరమునకు సన్నిహితప్రకృతి(కారణము).

మూ. తస్య ప్రకృతిరుద్దిష్టా దోషాశ్శారీరమానసాః,
దేహినం న హి నిర్దోషం జ్వరస్సముపసేవతే. 12

వ్యా. లోకమున దోషరహితుడగు శరీరధారియైన ప్రాణిని జ్వరము బాధింపదు; కావున జ్వరమునకు శరీరసంబంధములగు వాత-పిత్త-కఫరూపదోషంబులును, రజస్తమో రూపములగు మానసికదోషంబులును ప్రకృతి యగునని సంక్షేపముగ జెప్పబడును. (దేనిని కారణముగ జేసికొని యేకార్యము ప్రవర్తించునో అయ్యది ఆకార్యమునకు ప్రకృతి యనియు స్వభావమనియు చెప్పబడును. శారీరమానసికదోషములను కారణముగ

జేసి జ్వరము ప్రవర్తించును; కావున జ్వరమునకు శారీరమానసికదోషములు ప్రకృతి యని చెప్పబడును) ఇది జ్వరమునకు సన్నిహితకారణమగును.

స్వభావరూపమైన జ్వరప్రకృతి.

మూ. క్షయ స్తమో జ్వరః పాప్మా మృత్యుశ్చోక్తా యమాత్మకాః,
(మృత్యుశ్చోక్తో యమాత్మజః.)
పఞ్చత్వప్రత్యయాన్నౄణాం క్లిశ్యతాం స్వేన కర్మణా. 13
ఇత్యస్య ప్రకృతిః ప్రోక్తా

వ్యా. మరియు జ్వరము శరీరమును క్షీణింపజేయుటంజేసి క్షయమనియు, అజ్ఞానమును పూర్వజన్మజ్ఞానాభావమును కల్గించుటంజేసి తమమనియు, పాపముచే గల్గుటంజేసి పాప్మ యనియు, మరణమునకు హేతువగుటవలన మృత్యువనియు, యమునిబోలె ప్రాణాంతక మగుటంజేసి యమస్వరూపమనియు చెప్పబడును. ఏలయన:—వారివారి కర్మపరిపాకమునంజేసి కష్టపడుచుండు మానవులప్రాణహానికి యముడెట్లు కారణమగునో ఆవిధంబుగనే పైజెప్పిన క్షయాదులకు హేతువైన జ్వరము మృతినొందించును; కావున 'యమాత్మకాః' అని చెప్పబడినది. ఇచ్చట జ్వరమునకుంగల క్షయకర్తృత్వాధర్మ బాహుళ్యమునుబట్టి బహువచనము నిర్దేశింపబడినది. (పైజెప్పబడిన క్షయకర్తృత్వాదులు జ్వరమునకు స్వాభావికధర్మములు కావున నియ్యది స్వభావరూపమైన జ్వరప్రకృతి యని యెరుంగునది).

జ్వరముయొక్క ప్రవృత్తి (అద్యుత్పత్తి).

మూ. ప్రవృత్తిస్తు పరిగ్రహాత్,
నిదానే పూర్వముద్దిష్టా రుద్రకోపాచ్చ దారుణాత్. 14

వ్యా. ప్రవృత్తి యన—జ్వరాదిరోగములయొక్క ప్రాథమికావిర్భావము(రోగములతొల్లింటిపుట్టుక), అట్టి ప్రవృత్తి జ్వరమునకు జనపదోధ్వంసనీయమున వివరింపబడిన పరిగ్రహమువలనను నిదానస్థానమున సంగ్రహరూపముగ నిర్ధేశింపబడిన క్రూరమగు రుద్రకోపమువలనను సంభవించును.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—ప్రకృతి యన—దేనిని కారణముగ జేసికొని కార్యరూపముగపరిణమించునో అయ్యది ప్రకృతి. ఇచ్చట జ్వరమునకు వాత-పిత్త-కఫములు కారణములై జ్వరరూపకార్యముగ పరిణమించి జ్వరమున సంబంధించియే యుండును కావున అయ్యవి జ్వరమునకు ప్రకృతి యగును. (ఇదియే సమవాయకార

ణము). అట్టి త్రిదోషములు జ్వరమునకు సన్నిహితకారణము లగును. ఈప్రకృతియే "తస్య ప్రకృతిరుద్దిష్టా...సముపసేవతే" అను శ్లోకమున జెప్పబడినది. ఇది సన్నికృష్ట కారణరూపమైన ప్రకృతి. రెండవది స్వభావరూపమైన ప్రకృతి—ఇయ్యది అగ్నికి ఉష్ణ గుణము స్వాభావికధర్మ మగునట్లు రోగములకు స్వాభావికధర్మ మైయుండును. అయ్యది జ్వరమునకు క్షయాదికర్తృత్వము స్వాభావికధర్మము; కావున స్వభావరూపప్రకృతి యగును.ఇయ్యది "క్షయ స్తమోజ్వరః...ప్రకృతిః ప్రోక్తా"అనువాక్యముచే వివరింపబడి నది. ఈరెండువిధములైన ప్రకృతిశబ్దవాచ్యములును జ్వరమునకు సన్నికృష్టకారణములే యగును. ఇది ప్రకృతివివరణము.

ప్రవృత్తి యన రోగములకు ప్రాథమికోత్పత్తి. జ్వరముయొక్క ప్రాథమికోత్పత్తికి రుద్రకోపరూపమైన కారణ మొకటి. అయ్యది నిదానస్థానమున 'జ్వరస్తు ఖలు మాహేశ్వరకోపప్రభావః... తేనాభిభూతాః ప్రాగ్దేహికం దేహినః కర్మ కిఞ్చిదపి నస్మ రన్తి, సర్వప్రాణభృతాం జ్వర ఏవ అన్తే ప్రాణానాదత్తే' (నిదాన అ. ౧. సూత్ర. ३౮) అనువాక్యముచే సంగ్రహముగ నిర్దేశింపబడినది. ఆరుద్రకోపప్రభావమే యాక్రింద "ద్వితీయే హి యుగే" అని యుపక్రమించి వివరింపబడును. ఇది జ్వరముయొక్క ప్రాథమికోత్పత్తి కొక కారణము. రెండవకారణము ధర్మపరిగ్రహము. ఈకారణము "తస్య మూల మధర్మః" అని యుపక్రమించి "భ్రశ్యతి చ కృతయుగే కేషాంచిదత్యా దానాత్ సామ్పన్నికానాం శరీరగౌరవమాసీత్...సత్త్వానాం గౌరవాత్ శ్రమః, శ్రమాదాలస్యం, ఆలస్యాత్ సంచయః, సంచయాత్పరిగ్రహః, పరిగ్రహాల్లోభః ప్రాదు ర్భూతః కృతే." (విమాన అ. 3. సూత్ర. ౨౫) ఇత్యాది వాక్యములచే సవిస్తరముగ వివరింపబడినది. (జ్వరముయొక్క ప్రాథమికోత్పత్తికి రుద్రకోపంబును అధర్మాచరణంబును కారణము లగునని ముఖ్యభావము) పైజెప్పినకారణములు రెండును జ్వరమునకు ఆద్యు త్పత్తికారణములు కావున నవి విప్రకృష్టకారణములనియు చెప్పబడును.

జ్వరమునకు రుద్రకోపోత్పత్తివివరణము.

మూ. ద్వితీయే హి యుగే శర్వమక్రోధవ్రతమాస్థితం,
దివ్యం సహస్రం వర్షాణాం అసురా అభిదుద్రువుః. 15
తపోవిఘ్నాశనాః కర్తుం తపోవిఘ్నం మహాత్మనః,
పశ్యన్ సమర్థశ్చోపేక్షాం చక్రే దక్షః ప్రజాపతిః. 16
పునర్మాహేశ్వరం భాగం ధ్రువం దక్షః ప్రజాపతిః,
యజ్ఞేన కల్పయామాస ప్రోచ్యమానస్సురైరపి. 17

ఋచః పశుపతేర్యాశ్చ శైవ్య ఆహుతయశ్చ యాః,
యజ్ఞసిద్ధిప్రదాః తాభిర్హీనం చైవ స ఇష్టవాన్. 18
అథో త్తీర్ణవ్రతో దేవో బుద్ధ్వా దక్షవ్యతిక్రమం,
రుద్రో రౌద్రం పురస్కృత్య భావమాత్మవిదాత్మనః. 19
స్పృష్ట్వా (సృష్ట్వా) లలాటే చక్షుర్వై దగ్ధ్వా తానసురాన్ ప్రభుః,
బాలం క్రోధాగ్నిసన్తప్తం అసృజత్ సత్రనాశనమ్. 20
తతో యజ్ఞస్య విధ్వస్తో వ్యథితాశ్చ దివౌకసః,
దాహవ్యథాపరీతాశ్చ భ్రాన్తా భూతగణా దిశః. 21
అథేశ్వరం దేవగణః సహ సప్తర్షిభిర్విభుం,
తమృగ్భిరస్తువన్ యావత్ శైవే భావే శివః స్థితః. 22
శివం శివాయ భూతానాం స్థితం జ్ఞాత్వా కృతాఞ్జలిః,
భియా భస్మప్రహరణః త్రిశిరాః నవలోచనః. 23
జ్వాలామాలాకులో రౌద్రో హ్రస్వజఙ్ఘోదరః క్రమాత్,
క్రోధాగ్నిరుక్తవాన్ దేవం అహం కిం కరవాణి తే. 24
తమువాచేశ్వరః క్రోధం జ్వరో లోకే భవిష్యసి,
జన్మాదౌ నిధనే చ త్వం అపచారాన్తరేషు చ. 25

వ్యా. (జ్వరముయొక్క ఆద్యుత్పత్తికి పరిగ్రహంబును (అధర్మాచరణంబును) రుద్రకోపంబును కారణములని చెప్పి; అందు అధర్మాచరణమువలన జ్వరము సంభవించిన క్రమము విమానస్థానమున విపులముగ జెప్పబడినది. రుద్రకోపముచే జ్వరము కల్గినవిషయము నిదానమున సంక్షేపముగ జెప్పబడినది; అట్టిరుద్రకోపోత్పత్తివిషయము విస్తరించి యిచ్చట జెప్పబడును).

పూర్వకాలమున యుగములలో రెండవదియగు త్రేతాయుగమున పరమేశ్వరుడు క్రోధమును వదలి యాచరింపదగిన యొకవ్రతమును బూని అనేక(వేయి)దివ్యసంవత్సరములు తపము నాచరింప బూనియుండ, మహనీయుల తపస్సును విఘ్నమొనరించుటయే జీవనముగాగల రాక్షసులు కొందరు మహాత్ముడగు పరమేశ్వరుడు చేయువ్రతమునకు విఘ్నమాచరింప బూని వారిచెంతకు జేరిరి. అట్టియెడ దక్షప్రజాపతి యారాక్షసుల వారింపజాలియుండియు నుపేక్షించి వారింపకుండె. ఇంతియకాక దక్షప్రజాపతి

తానొక గొప్పయాగముజేయుచు అందు ఈశ్వరునకు యాగమునం దవశ్యముగ నియ్య వలసిన హవిర్భాగమును ఇయ్యక దేవతలు నివారించుచున్నను సరకుసేయక యాగము సేయుచుండెను. యజ్ఞసిద్ధికరములగు నీశ్వరసంబంధమైన ఋక్కుల నుచ్చరింపక, ఈశ్వర దేవతాకములగు నాహుతుల హోమము సేయకవదలి యాగమును జేయుచుండెను. పదంపడి యీశ్వరుండును తాబూనినవ్రతము పూర్తిజేసికొని దక్షుడు తనపై జూపిన ధిక్కారమును అనాదరమును, తెలిసికొని తనరౌద్రభావమును పురస్కరించుకొని తననుదుటనుండు ఆగ్నేయమైన మూడవకంటిని కోపోద్దీపితుడై స్పృశింప నందుండి దివ్యంబగునాగ్నేయ తేజంబు వెలువడి యారక్కసులమూక నుక్కడంచి, యాక్రోధానలమునుండి యొక్క బాలుని దక్షయాగమును ధ్వంసముచేయుటకై సృజించెను. ఆక్రోధాగ్నిసంభూతుడగు బాలుండు యజ్ఞమును ధ్వంసముచేయుతరి యాగమున హవిర్భాగముల నందికొనవచ్చిన దేవతలందరును భయభ్రాంతులై నలుదెసలకు పరువిడసాగిరి. భూతగణములెల్ల అగ్నిజ్వాలాపరీతులై దిక్కు తెలియక పరిభ్రమించిరి.

పిదప దేవతలందరును సప్తర్షిగణసమేతులై యీశ్వరస్తుతిరూపములగు (రుద్రము మున్నగు) వేదమంత్రములచేత నాపరమశివుడు లోకమునకు మంగళప్రదుడగునంతాక స్తుతియింపసాగిరి. పిదప పరమకారుణికుండగు నాపరమశివుడు దేవతలస్తోత్రములచే నెంతయు ప్రసన్నుడై లోకమునకు మంగళకరమగు శాంతస్వభావము నందెను.

అంత భస్మము నాయుధంబుగను, మూడుతలలును, తొమ్మిది కన్నులును, జ్వాలాకారంబును, కురుచలగుకాళ్లను, ఉదరంబును కల యారుద్రకోపాగ్నిసంభూతపురుషుడు ఆపరమశివుని లోకహితార్థమై శాంతచిత్తునిగ నెరింగి, కేలు మోడ్చి నే సేయదగినపని యేమని యడిగెను. అప్పుడు పరమశివుడును ఆక్రోధాగ్నిరూపమైన దివ్యపురుషునింగాంచి ''నీవు లోకమున ప్రాణులజన్మప్రారంభమునను; అవసానకాలమునందును, జ్వరమునకు కారణములైన అధర్మాచరణము మున్నగు కారణములును మిథ్యాహారవిహారాదుల సేవించుటయు సంభవించినపుడు, ఆట్టికారణముల నవకాశముగ జేసికొని జ్వరరూపమును దాల్చి ప్రాణుల పీడించునది'' యని యానతిచ్చెను.

(ఇత్తెరంగున ప్రశ్నక్రమమున 'ప్రకృతిం చ ప్రవృత్తిం చ' అను ప్రశ్నముల రెంటికి పైగ్రంథముచే సవిస్తరముగ నుత్తరము చెప్పబడినది).

జ్వరప్రభావము.

మూ. సన్తాపస్సాఽరుచి స్తృష్ణా సాఙ్గమర్దో హృది వ్యథా,
జ్వరప్రభావో జన్మాదౌ నిధనే చ మహత్తమః. 26
ప్రకృతిశ్చ ప్రవృత్తిశ్చ ప్రభావశ్చ ప్రదర్శితః,

వ్యా. సంతాపము, అరుచి, డప్పి, ఒడలినొప్పులు, హృదయమున బాధ, జన్మాదియందును, అవసానకాలమునను కల్గు ప్రబలమైనయజ్ఞానము, ఇవి యన్నియు జ్వరముయొక్క ప్రభావము. ఇత్తెరంగున జ్వరముయొక్క ప్రకృతియు, ప్రవృత్తియు, ప్రభావంబును ప్రశ్నక్రమానుసారముగ వివరించి చూపబడినవి. (ప్రభావమనః—గుర్తింపనలవికాని శక్తివిశేషము. జ్వరస్థమైనశక్తి (కారణముచే గుర్తింపనలవికానిశక్తి) సంతాపాదిరూపమైనది (అదియే ప్రభావము). మరియు జన్మాదియందును అవసానమందును అజ్ఞానరూపముగ నుండుశక్తియు జ్వరప్రభావమగును. వాతకఫజ్వరమున నుష్ణము వ్యాపించకయే సంతాపము కల్గుటయు జ్వరప్రభావకృతమగును.)

జ్వరకారణములు.

సూ. నిదానే కారణాన్యష్టౌ పూర్వోక్తాని వి (పూర్వముక్తాని) భాగశః.

వ్యా. వాతికాదిభేదములచే నెనిమిదివిధములైన జ్వరములు సంప్రాప్తించుటకు కారణములు ఎనిమిదివిధములుగ వేరువేర విభజించి యుంతకున్న నిదానస్థానముననే వివరముగ జెప్పబడినవి.

వివరణము:—"నిదానస్థానమున రూక్షలఘుశీత... వాయుః ప్రకోపమాపద్యతే" (ని. అ. 1. సూ. ౨౧) అనువాక్యముచేత రూక్షలఘుశీతాహారాదులచేత వాతము ప్రకోపమునొంది వాతజ్వరమును కల్గించుననియు; "ఉష్ణామ్లలవణక్షార... పిత్తం ప్రకోపమాపద్యతే" (ని. అ. సూత్ర. ౨౪) అనువాక్యముచేత ఉష్ణ-అమ్ల-లవణ-క్షారాహారాదులచే పిత్తము ప్రకుపితమై పైత్తికజ్వరమును కల్గించుననియు; "స్నిగ్ధ-గురు-మధుర... శ్లేష్మాప్రకోపమాపద్యతే' (ని. అ. ౧. సూ. ౨౭) అనువాక్యముచేత స్నిగ్ధమధురాద్యాహారాదులచేత కఫము ప్రకుపితమై శ్లైష్మికజ్వరమును కల్గించుననియు; "యథోక్తానాం చ హేతూనాం మిశ్రీభావాత్ యథా నిదానం ద్వన్ద్వానాం అన్యతమః, సర్వే వా త్రయో దోషాః ప్రకోపమాపద్యన్తే" (ని. అ. ౧. సూ. 3౦.) అను వాక్యముచేత పైని వాతాదులప్రకోపమునకు వేర్వేరుగ జెప్పిన కారణములలో రెండేసి కారణముల సంసర్గమునం జేసి రెండేసి దోషములు ప్రకుపితములై సంసర్గజములైన వాతపిత్త-వాతకఫ-పిత్తకఫజ్వరములను వరుసగ కల్గించుననియు, మూడుదోషముల ప్రకోపింపజేయుకారణముల సేవించుటచే త్రిదోషములును సమకాలమున ప్రకుపితములై సన్నిపాతజ్వరమును కల్గించుననియు; "అభిఘాతాభిషఙ్గాభిచారాభిశాపేభ్యః ఆగన్తుర్హి వ్యథాపూర్వః అష్టమోభవతి" (ని. అ. ౧. సూ. 3౨) అనువాక్యముచేత అభిఘాతాదులచే నాగంతుజ్వరము సంభవించుననియు, నెనిమిదివిధములైన జ్వరములకును కారణములు ఎనిమిదివిధ

ముల వేరువేర విభజించి చెప్పబడినవి. అట్టి రూక్షాదికారణము లెనిమిదియు నిచ్చట 'నిదానే కారణాన్యష్టౌ పూర్వోక్తాని విభాగశః" అనువాక్యముచే మరల ననువాద రూపముగ జెప్పబడినవి.

ఇచ్చట కొందరు—"అథ ఖల్వష్టాభ్యః కారణేభ్యః జ్వరస్సఞ్జాయతే మనుష్యాణాం—వాతాత్, పిత్తాత్, కఫాత్, వాతపిత్తాభ్యాం, వాతశ్లేష్మభ్యాం, పిత్తశ్లేష్మభ్యాం, వాతపిత్తశ్లేష్మభ్యః, ఆగన్తోరష్టమాత్ కారణాత్." (ని. అ. ౧ సూ. ౧౫) అని చెప్పబడిన వాతాదు లెనిమిదియు నిచ్చట "కారణాన్యష్టౌ పూర్వోక్తాని" అనువాక్యముచే మరల జ్వరకారణములుగ ననువదింపబడునని చెప్పెదరు. మరియు పైవివరింపబడిన రూక్షాదులు అట్టి వాతాదిదోషప్రకోపకారణములగును కాని జ్వరమునకు కారణములు కానేరవనియు చెప్పెదరు. సిద్ధాంతమున జ్వరాదిరోగములకన్నిటికిని కారణములు సన్నికృష్టము లనియు, విప్రకృష్టము లనియు రెండు తెరంగుల నుండును. సన్నిహితము లగునవి సన్నికృష్టము, కొంచెము వ్యవధానము కల్గినకారణములు విప్రకృష్టములు. అందు వాతాదిదోషములు ప్రకుపితములై సంప్రాప్తియందు కూడ చేరియుండి వాతాదిదోషములు జ్వరాదిరోగముల గల్గించునుగాన నవి సన్నికృష్టకారణము లగును. అట్టి సన్నిహితకారణములైన దోషముల ప్రకోపింపజేయు రూక్షాదులు స్వయముగ జ్వరమునకు కారణములు కాకున్నను దోషప్రకోపమూలమున జ్వరకారణము లగును. కావున నవి విప్రకృష్ట (వ్యవహిత) కారణములగును. ఈతంత్రకారుడు జ్వరరూపముగ సంప్రాప్తియందు కలిసి యుండు సన్నిహితకారణములగు వాతాదులు "తస్య ప్రకృతి రుద్దిష్టా దోషాః శారీరమానసాః" అని చెప్పిన ప్రకారము ప్రకృతిశబ్దవాచ్యము లనియు, వానిని ప్రకోపింపజేయు వ్యవహితకారణములైన రూక్షాదులు ఇచ్చట "కారణాన్యష్టౌ" అను వాక్యమున గ్రహింపదగుననియు నభిప్రాయపడి వేరువేరుగ జెప్పెననుట సమంజసముగ నుండును.

జ్వరపూర్వరూపము.

మూ. ఆలస్యం నయనే సాస్రే జృమ్భణం గౌరవం క్లమః,
జ్వలనాతపవాయ్వమ్బుభక్తిద్వేషావనిశ్చితౌ. 28
అవిపాకాస్యవైరస్యే హానిశ్చ బలవర్ణయోః,
శీలవైకృతమల్పం చ జ్వరలక్షణమగ్రజమ్ 29

వ్యా. ఆలస్యము (పనులయందు ప్రాలుమాలిక), కన్నుల నీరుగ్రమ్ముట, ఆవలింతలును ఒడలి విరుపులును కల్గుట, శరీరము బరువుగ నుండుట, బడలిక, నిప్పునెగ ఎండ

గాలి నీళ్లు వీనియందు ఒకప్పుడు శ్రద్ధయు,ఒకప్పుడు ద్వేషంబును నిల్కడ లేక మారిమారి కల్గుట, ఆహారము జీర్ణము గాకుండుట, నోట రుచి తెలియకయుండుట, బలంబును శరీర వర్ణంబును హీనమగుట, స్వభావము వికృతిజెంది కొంచెము మారియుండుట, ఇవియన్నియు జ్వరమునకు మునుమున్ను గల్గు పూర్వరూపములు. (ఈపూర్వరూపములు నిదానస్థానమున జెప్పబడియున్నను మరల నిచ్చట ప్రకరణానుసారముగ వానిలో ప్రాయికముగ సంభవించు అలస్యము మున్నగునవి మాత్రము నిర్దేశింపబడినవి).

జ్వరముయొక్క యధిష్ఠానంబును, బలకాలంబును.

మూ. కేవలం సమనస్కం చ జ్వరాధిష్ఠానముచ్యతే,
శరీరం; బలకాలస్తు నిదానే సమ్ప్రదర్శితః. 30

వ్యా. బాహ్యేంద్రియములతో కూడిన కేవలశరీరము జ్వరమునకు అధిష్ఠానము (జ్వరము వ్యాపించుటకు స్థానము). ఇది శారీరజ్వరమున కధిష్ఠానము. మనస్సుతో కూడిన శరీరము మానసికజ్వరమున కధిష్ఠానము అగును. జ్వరము వ్యాపించుటకును బలవత్తరమగుటకును కాలవిశేషము వాతాదిదోషభేదముచే వేరువేరుగ నిదానస్థానమున ఆయా జ్వరలక్షణములయందు చెప్పబడినది.

వాతికాదిజ్వరములకు బలకాలనియమము నిదానమున నిట్లు చెప్పబడినది:— "జరణాన్తే, దివసాన్తే, నిశాన్తే, ఘర్మాన్తే, జ్వరాభ్యాగమః, అభివృద్ధిర్వా జ్వరస్య విశేషేణ" (ని. అ. ౧. సూ. ౨౩) అని వాతజ్వరమునకు;

"భుక్తస్య విదాహకాలే, మధ్యన్దినే, అర్ధరాత్రే శరది వా, విశేషేణ" (ని. అ. ౧. సూ. ౨౬) అని పిత్తజ్వరమునకును;

"భుక్తమాత్రే, పూర్వాహ్ణే, పూర్వరాత్రే, వసన్తకాలే వా విశేషేణ" (ని. అ. ౧. సూ. ౨౯) అని కఫజ్వరమునకును బలకాలనిర్ణయము చెప్పబడినది. అదియే యిచ్చట ననువాదరూపముగ నుదహరింపబడినది. ఇత్తెరంగున జ్వరమున కధిష్ఠానంబును బలకాలంబును ప్రశ్నానుసారముగ చెప్పబడినవి.

జ్వరముయొక్క ఆత్మ(స్వరూప)లక్షణము.

మూ. జ్వరప్రత్యాత్మికం లిఙ్గం సన్తాపో దేహమానసః,
జ్వరేణావిశతా భూతం న హి కిఞ్చిన్న తప్యతే. 31

వ్యా. దేహమునందును మనస్సునందును కల్గు సంతాపము జ్వరమునకు ఆత్మలక్షణము (స్వరూపలక్షణము) అగును. లోకమునందే ప్రాణియైనను జ్వరము ఆవహించు

నపుడు మనశ్శరీరములయందు సంతాపము కల్గకుండుట లేదు (అవశ్యముగ సంతాపము కల్గియే యుండునుట). కావున జ్వరమునకు దానివ్యాప్తి కధిష్ఠానముగు మనశ్శరీరముల యందు కల్గు సంతాపము జ్వరమునకు స్వరూపలక్షణమని భావము.

వివరణము:—ఆత్మలింగమున—అగ్నికి ఉష్ణరూపమైన గుణము సర్వకాలసర్వావస్థలయందును హాని లేక నిరంతరముగ సహజసిద్ధమై యుండునో అయ్యది (ఉష్ణము) అగ్నికి ఆత్మలక్షణమగును. అత్తెరంగున నే జ్వరము వ్యాపించునపుడు మనశ్శరీరములయందు తప్పక సంతాపము కల్గును. అట్టిసంతాపము లేక జ్వరము వ్యాపించుటలేదు, కావున జ్వరమునకు సహజసిద్ధమై యెుకప్పుడు నెడబాయకుండు సంతాపము ఆత్మ (స్వరూప) లక్షణమగును. మరియు జ్వరమునకు కేవలము సంతాపమాత్రము స్వరూపలక్షణము. "సన్తాపసారుచీ" అనువాక్యమున జెప్పినరీతిగ అరుచి తృష్ణ మున్నగువానితో కూడిన సంతాపము జ్వరమునకు ప్రభావము. ఆలక్షణమునకును స్వరూపలక్షణమునకును ఇదియే భేదము. ఇచ్చట భూతశబ్దముచేత సకలప్రాణిసామాన్యముగ గ్రహింపబడును; కావున ఏనుగులు మున్నగుప్రాణులకు సంభవించు పాకలాదిరూపమైన జ్వరమునందును అంతర్దాహవేదనారూపసంతాపము తప్పక కల్గునని యెరుంగునది.

జ్వరముయొక్క విధి(ప్రకార)భేదములవివరణము.

మూ. ద్వివిధో విధిభేదేన జ్వరశ్శారీరమానసః,
పునశ్చ ద్వివిధో దృష్టః సౌమ్యశ్చాగ్నేయ ఏవ వా. 32
అన్తర్వేగో బహిర్వేగః ద్వివిధః పునరుచ్యతే,
ప్రాకృతో వైకృతశ్చైవ సాధ్యశ్చాఽసాధ్య ఏవ చ. 33
పునః పఞ్చవిధో దృష్టః దోషకాలబలాబలాత్,
సన్తతస్సతతోఽన్యేద్యుః తృతీయకచతుర్థకౌ. 34
పునరాశ్రయభేదేన ధాతూనాం సప్తధా మతః,
భిన్నః కారణభేదేన పునరష్టవిధో జ్వరః. 35

వ్యా. జ్వరము శారీరము (లోలుత శరీరమున పుట్టునది), మానసము (మనస్సున పుట్టునది),అని విధిభేదముచే రెండు తెరంగుల నుండును. మరల (శీతగుణముకలకారణముచే కల్గుటంజేసి) సౌమ్యము (సోమదేవతాకము) అనియు, ఉష్ణగుణముకలకారణముచే కల్గుటంజేసి) ఆగ్నేయము (అగ్నిదేవతాకము) అనియు విధిభేదముచే రెండు తెరంగు లగును. మరల నంతర్వేగమనియు, బహిర్వేగమనియు రెండు తెరంగులు. మరల

ప్రాకృతము, వైకృతముననియు; సాధ్యము, అసాధ్యముననియు రెండేసి భేదములు క
యుండును. మరియు ప్రకుపితములగు వాతాదిదోషములకు సంబంధించిన ఆయాజ
కాలముయొక్క బలాఽబలములబట్టి సంతతము, సతతము, అన్యేద్యుష్కము, తృతీ
కము, చతుర్థకమునని యైదు భేదములు కల్గియుండును. మరియు రసరక్తాదిధాతువులగు
ములగు నాశ్రయముల భేదమునుబట్టి జ్వరము ఏడువిధముల నుండును. మరియు వా
పిత్త-కఫ-వాతపిత్త-వాతకఫ-పిత్తకఫ - త్రిదోష-ఆగంతువులను నెనిమిదికారణముల
ముచే నెనిమిదివిధము లగును. (ఇత్తెరంగున విధి(ప్రకార)భేదముచే జ్వరభేదమ
నెరుంగునది. ఈ భేదములవివరణమంతయు క్రింద స్ఫుటముగ జెప్పబడును).

శారీర-మానసజ్వరస్వరూపలక్షణములు.

మూ. శారీరో జాయతే పూర్వం దేహే, మనసి మానసః,
వైచిత్త్యమరతిర్గ్లానిః మనసస్తాపలక్షణమ్.
ఇన్ద్రియాణాం చ వైకృత్యం జ్ఞేయం సన్తాపలక్షణమ్.
(దేహసన్తాపలక్షణమ్.)

వ్యా. శారీరజ్వరము (సంతాపరూపముగ) తొలుత శరీరమున వ్యాపించు
(కావున నియ్యది శారీరము (శరీరమునపుట్టునది)అని యన్వర్థముగ జెప్పబడును). మా
మనుజ్వరము తొలుత మనస్సున పుట్టును. ఇచ్చట 'పూర్వంజాయతే' అని చెప్పుట
శారీరజ్వరము శరీరసంబంధదోషప్రాబల్యమునం జేసి తొలుత శరీరమునపుట్టి పిమ్మట మన
నందును వ్యాపించుననియు, మానసజ్వరము మనస్సంబంధమైన దోషప్రాబల్యమ
తొలుత మనస్సుననే పుట్టి పిమ్మట శరీరమునందును వ్యాపించుననియు నర్థమగును. ఈ
యముచే జ్వరముల కన్నింటికిని మనసును శరీరంబును కలిసి యధిష్ఠానమగునని నిష
ష్టార్థ మేర్పడును. అయినను శారీరదోషప్రాబల్యముచే జనించిన శారీరజ్వరమునకు శ
దోషశామకచికిత్సను ప్రధానముగ జేయవలెననియు, మానసజ్వరమునకు మానసది
శామకచికిత్సను ప్రధానముగ జేయవలెననియు చికిత్సావిధానమును బోధించుట
శారీరమానసవిభాగము చెప్పబడియెనని యెరుంగునది).

మరియు:—వైచిత్త్యము (చిత్తము యథాస్థితి నుండక మారియుండుట), అ
(దేనియందును ఆసక్తి లేకుండుట), గ్లాని (మైకము), ఇవి మనస్సుకు సంబంధించిన
మనబడును. (ఇవియే మానసజ్వరమునకు స్వరూపలక్షణము). ఈలక్షణములు జ్వరప్రా
మున తొలుత కల్గినచో నయ్యది మానసికమని యెరుంగనగును) చక్షురాదీంద్రియమ

వానివానివిషయముల గ్రహింపనేరకుండుట శరీరమునకు సంబంధించిన తాపమగును. (జ్వరప్రారంభముననే తొలుత ఇంద్రియవికృతి కల్గి వ్యాపించిన, నయ్యది శారీరమని యెరుంగునది. ఇది శారీరజ్వరమునకు స్వరూపలక్షణము).

ఈలక్షణములచేత శరీరమును ఇంద్రియములను మనస్సును బాధించునది జ్వరమని నిశ్చితమగును. కావుననే జ్వరప్రాశస్త్యమును చెప్పునపుడు "దేహేంద్రియమనస్తాపీ" అని చెప్పినది సంగతమగును. ఇత్తెరంగున "పృథగ్భిన్నస్య చాకృతిమ్" అను ప్రశ్నమున కుత్తరము చెప్పబడెను.

సౌమ్య-ఆగ్నేయజ్వరవివరణము.

మూ. వాతపిత్తాత్మకః శీతముష్ణం వాతకఫాత్మకః,
ఇచ్ఛత్యుభయమేతత్తు జ్వరో వ్యామిశ్రలక్షణః. 37

వ్యా. వాతపిత్తముల రెంటిని కారణములుగఁజేసి జనించిన సంసర్గజ్వరము (ఉష్ణస్వభావముగలవాతపిత్తములచే జనించుటంజేసి ఆగ్నేయమగునుకావున అట్టిజ్వరము కల మనుజుఁడు) చలువకోరును. (ఇచ్చట కేవలవాతముచే జనించినజ్వరంబును, కఫముచే జనించినజ్వరంబును శీతప్రాయమగు కారణముచే జనించుటంజేసి సౌమ్యములే యగును; కావున అట్టిజ్వరములచే పీడింపబడినవారు వేడినే కోరుదురని యెరుంగునది.)

మరియు వాతకఫముల సంసర్గముచే జనించినజ్వరము శీతస్వభావకారణజన్యమగుటంజేసి సౌమ్యమగును. దానంజేసి అట్టిజ్వరముచే పీడింపబడినమనుజుఁడు ఉష్ణమును కోరును. అట్టివాతపిత్త-వాతకఫ-జ్వరములకన్న నితరమైన పిత్తకఫములచేజనించిన సంసర్గజ్వరము ఉష్ణశీతగుణములు రెండును కల్గియుండుటంజేసి సౌమ్యాగ్నేయసంసృష్టమగును కావున అట్టిజ్వరముకలవాఁడు శీతోష్ణముల రెంటిని కోరుచుండును. సన్నిపాతజ్వరము కలవాఁడును అట్టిసంసర్గమునంజేసి శీతోష్ణముల రెంటిని కోరుచుండును.

వివరణము:—వాతము శీతగుణప్రధానము; కఫము శీతగుణప్రాయము. కావున నట్టివాతముచే ప్రారంభమైన జ్వరంబును, కఫముచే ప్రారంభమైన జ్వరంబును సౌమ్యము. కావున అట్టివాత-కఫజ్వరములు వ్యాపించిన నపుడు మనుజుఁడు నిదానమునకు విరుద్ధమైన ఉష్ణమునం దభిలాష కల్గియుండును. పిత్తము ఉష్ణగుణము కల్గినది. అట్టిపిత్తమును కారణముగఁజేసి ప్రారంభమైన పైత్తికజ్వరము ఆగ్నేయము. అట్టిజ్వరముచే బాధితుఁడు నిదానవిరుద్ధమగు శీతమునం దభిలాష కల్గియుండును. సౌమ్య-ఆగ్నేయగుణములగు వాత-పిత్తముల రెండిటిసంసర్గమున నారంభింపబడిన ద్వంద్వజ్వరమునందును జీవితమునందేయభిలాష కల్గియుండును. వాతము శీతగుణము కల్గియున్నను పిత్తసంబంధమహిమంజేసి పిత్తమును

బోలె నుష్ణకార్యకారియే యగును. కావున అట్టి వాతపిత్తజ్వరము కలవాడును శీతాభిలాష కల్గియుండునని "వాతపిత్తాత్మకశ్శీత" మని చెప్పబడినది. మరియు వాతకఫములు రెండును శీతగుణములు కావున నారెంటిని కారణముగ జేసి ప్రారంభమైన జ్వరము కలవాడు ఉష్ణమునం దభిలాష కల్గియుండును. ఈవిషయము "ఉష్ణం వాతకఫాత్మకః" అని చెప్పబడినది.

మరియు పైజెప్పిన వాతపిత్త-వాతకఫజ్వరములకన్న మూడవదియైన కఫపిత్తసంసర్గమున జనించిన జ్వరమునందును, సన్నిపాతజ్వరమునందును సౌమ్యాగ్నేయముల రెండిటి లక్షణములు మిశ్రములుగ నుండును కావున శీతోష్ణగుణముల రెంటియందును అభిలాష కల్గియుండును. వాతము ఏవస్తువుతో జేరిన నావస్తునిష్ఠగుణములు తనకు కల్గి యావస్తువు చేయుపనినే తానును చేయును. కావున పిత్తముతో జేరినపుడు పిత్తముతో సమానగుణమై పిత్తకృత్యముల జేయును. కఫముతో జేరినపుడును ఇత్తెరంగునె యూహించునది. ఇదియే వాతమునకు యోగవాహిత్వగుణము. ఇదియే క్రిందటి శ్లోకమున వివరింపబడును. (పైవివరణముచేత పిత్తజ్వరంబును, వాతపిత్తజ్వరంబును, ఆగ్నేయములనియు; కఫజ్వరంబును, వాతకఫజ్వరంబును సౌమ్యములనియు, పిత్తకఫ-సన్నిపాతజ్వరములు భయాత్మకములనియు నిర్ణయ మేర్పడును).

వాతమునకు యోగవాహిత్వనిరూపణము.

మూ. యోగవాహః పరం వాయుః సంయోగాదుభయార్థకృత్,
దాహకృత్తేజసా యుక్తః శీతకృత్ సోమసంశ్రయాత్. 38

వ్యా. వాతము యోగవాహము, (వేరొండు వస్తువుతో సంబంధము కల్గినప్పుడు ఆవస్తువునకు సంబంధించిన శీత-ఉష్ణాదిగుణములు కల్గియుండు స్వభావముకలది) ఈవిషయము "యోగేన (యోగిగుణం) వహతి, ఇతి యోగవాహః" అనువ్యుత్పత్తిచే సిద్ధమగును. కావున వస్త్వంతరసంబంధమువలన రెండువిధములగు ప్రయోజనములను (ఉష్ణద్రవ్యముతో కూడినపుడు ఉష్ణకార్యమును, శీతగుణద్రవ్యముతో గూడినపుడు శీతకార్యమును) జేయును. కావున అట్టివాతము తేజస్సుతో (ఉష్ణగుణద్రవ్యముతో) కూడినపుడు తాపమును, శీతగుణద్రవ్యముతో గూడినపుడు శీతకృత్యమును జేయును. లోకమునందును బాహ్యవాతముగూడ అగ్ని ఆతపము మున్నగు నుష్ణద్రవ్యసంబంధము కల్గినపుడు వేడిగనుండును. జలముమున్నగు శీతసంబంధము కల్గినపుడు చల్లనిస్పర్శము కల్గియుండును. ఇట్టి లోకానుభవమును సూచించుటకై 'పిత్తేన' అనిచెప్పక 'తేజసా' అని తంత్రకారులు

చెప్పిరి. మరియుః శీతగుణము స్వైజముగ గల వాతకఫముల రెంటిచే గల్గుటంజేసి వాతకఫజ్వరమున వాతపిత్తజ్వరమున ఉష్ణాభిలాష యధికముగ నుండుననియెరుంగునది.

అంతర్వేగజ్వరలక్షణములు.

మూ॥ అన్తర్దాహోఽధికస్తృష్ణా ప్రలాపః శ్వసనం భ్రమః,
సన్ధ్యస్థిశూలమస్వేదః దోషవర్చోవినిగ్రహః,
అన్తర్వేగస్య లిఙ్గాని జ్వరస్యైతాని లక్షయేత్. 40

వ్యా॥ (శరీరమునందలి యంతర్భాగములయందుండు హృదయాద్యవయవముల యందు వేగమును జూపునట్టి జ్వరము అంతర్వేగము) అంతర్వేగజ్వరమున అంతరవయవములయందు తాపం బధికమగును. దప్పి మిక్కిలి తీవ్రమగును. అసంబద్ధముగ మాటలాడును. శ్వాస మధికమగును. మతిభ్రమము కల్గును. కీళ్లయందును అస్థులయందును నొప్పి కల్గును. శరీరముపై చెమట యించుకేనియుం బొడమదు. వాతాదిదోషంబులును మలంబును సరళముగ వెడలక బద్ధగించును. ఈలక్షణములబట్టి యంతర్వేగజ్వరమని గమనించునది.

బహిర్వేగజ్వరలక్షణములు.

మూ॥ సన్తాపోఽభ్యధికో బాహ్యః తృష్ణాదీనాం చ మార్దవం,
బహిర్వేగస్య లిఙ్గాని సుఖసాధ్యత్వమేవ చ. 41

వ్యా॥ (శరీరమున త్వగింద్రియముపై వ్యాపించుజ్వరము బహిర్వేగము) ఈజ్వరమునం దధికముగ నొడలి పైభాగమున (చర్మమున) వేడియు సంతాపంబును కల్గును. పైజెప్పిన దప్పి శ్వాసము ప్రలాపము మొదలగునవి తీవ్రముగాక స్వల్పముగ నుండును. ఈలక్షణములబట్టి బహిర్వేగజ్వరమని యెఱుంగునది. మరియుం నిది సుఖసాధ్యముగ నుండును.

ప్రాకృతవైకృతజ్వరవివరణము.

ప్రాకృతస్సుఖసాధ్యస్తు వసన్తశరదుద్భవః,
ఉష్ణముష్ణేన సంవృద్ధం పిత్తం శరది కుప్యతి. 42
చితశ్శీతే కఫశ్చైవం వసన్తే సముదీర్యతే,
వర్షాస్వమ్లవిపాకాభిః అద్భిరోషధిభిస్తథా. 43
సఞ్చితం పిత్తముద్రిక్తం (ముత్క్లిష్టం) శరద్యాదిత్యతేజసా,
జ్వరం సఞ్జనయత్యాశు తస్య చానుబలః కఫః. 44

ప్రకృత్యైవ విసర్గస్య తత్ర నాఽనశనాద్భయం,
అద్భిరోషధిభిశ్చైవ మధురాభిశ్చితః కఫః. 45
హేమన్తే సూర్యసన్తప్తస్సవసన్తే ప్రకుప్యతి,
వసన్తే శ్లేష్మణా తస్మాత్ జ్వరస్సముపజాయతే. 46
ఆదానమధ్యే తస్యాపి వాతపిత్తం భవేదను,

వ్యా. వసంతఋతువునందును శరదృతువునందును పుట్టిన సుఖసాధ్యజ్వరము ప్రాకృతమనబడును. ఎట్లనగా: ఉష్ణగుణమగు పిత్తము ఉష్ణకాలముచేత వృద్ధినొంది శరత్కాలమున ప్రకోపమునొందును. శీతకాలమున చయావస్థ నొందినకఫము వసంతకాలమున ప్రకోపమునొందును. మరియు వర్షాకాలమునందు అమ్లవిపాకముగల జలముచేతను ఓషధులచేతను చయావస్థ నొందిన పిత్తము శరత్కాలమునందు సూర్యుని తేజస్సుచేత ప్రకోపమునొంది వెంటనే జ్వరమును కల్గించును. అట్టిపిత్తమునకు కఫము సహాయబలకారిగ నుండును. విసర్గకాలస్వభావముచేత నాసమయమున లంఘనము చేయించుటవలన భయ మించుకేనియు నుండదు.

(విసర్గకాలము సౌమ్యంబును స్నిగ్ధగుణంబును నగును. కావున పురుషు లట్టికాలమున బలిష్ఠులుగ నుందురు. కఫపిత్తములు రెండును లంఘనార్హములు. ఈకారణములవలన విసర్గకాలమున కఫపిత్తములచేగల్గిన జ్వరమున లంఘనము చేసినను భయము లేదని భావము.)

మరియు హేమంతఋతువున మధురవిపాకములగు జలముచేతను ఓషధులచేతను చయావస్థ నొందినకఫము వసంతకాలమున సూర్యతాపముచే తపింపబడి ప్రకోపమునొందును. దానంజేసి అట్టికఫముచే వసంతకాలమున జ్వరము సంభవించును. అట్టియాదానమధ్యకాలమున నాజ్వరకరమగు కఫమునకు వాతపిత్తములు అనుబంధములుగ నుండును. (పైజెప్పినరీతిగ శరత్కాలమున పిత్తప్రకోపముచేతను కఫసంబంధముచేతను గల్గినజ్వరంబును, వసంతకాలమున కఫప్రకోపముచేతను పిత్తసంబంధముచేతను గల్గిన జ్వరంబును ప్రాకృతజ్వరము లనబడును. ఇయ్యది సుఖసాధ్యము.)

ప్రాకృతజ్వరచికిత్సావిధి.

మూ. ఆదావన్తే చ మధ్యే చ బుద్ధ్వా దోషబలాఽబలమ్. 47
శరద్వసన్తయోర్విద్వాన్ జ్వరస్య ప్రతికారయేత్,

వ్యా. పైజెప్పినరీతిగ శరద్వసంతకాలముల యాదియందును మధ్యమందును అంతమందును వాతాదిదోషములయొక్క బలాబలములను జక్కగ గమనించి జ్వరమునకు

తత్తదుచితముగ చికిత్స జేయనగును. (అట్టిచికిత్సావిధానమునకే పైజెప్పినప్రాకృతజ్వర వివరణము నిరూపింపబడినదియని భావము.)

ప్రాకృతజ్వరనిర్వచనము.

మూ. కాలప్రకృతిముద్దిశ్య నిర్దిష్టః ప్రాకృతో జ్వరః. 48
ప్రాయేణాఽనిలజో దుఃఖః కాలేష్వన్యేషు వైకృతః,
హేతవో వివిధాస్తస్య నిదానే సంప్రకాశితాః 49

వ్యా. కాలముయొక్క ప్రకృతిని (స్వభావమును) ఉద్దేశించి (కాలస్వభావముతో సమానగుణమైన దోషసంబంధమును కారణముగ జేసి) ప్రాకృతజ్వరము నిర్దేశింపబడినది. (కాలముయొక్క శీత-ఉష్ణస్వభావమునకు సమానమైనదోషముచే గల్గిన జ్వరము ప్రాకృతమని ప్రాకృతశబ్దనిర్వచనము. అట్టిదోషకాలసంబంధముచే జనించి సుఖసాధ్యమైనజ్వరము ప్రాకృతమని నిష్కృష్టలక్షణము).

మరియు వాతజజ్వరము ప్రాయికముగ కృచ్ఛ్రసాధ్యము; కావున వాతమునకు సమానప్రకృతికాలమగు వర్షాకాలమున బుట్టినను వాతికజ్వరంబును, పైజెప్పిన వసంతశరత్కాలములకన్న నితరములగు కాలముల బుట్టిన కఫజ-పైత్తికజ్వరంబులును వైకృతములనబడును. అట్టి వైకృతజ్వరము సంభవించుటకు కారణములు నిదానస్థానమున విపులముగ జెప్పబడినవి.

ఇచ్చట నీవిషయసంగ్రహము నెరుంగునది;—ప్రాకృతజ్వరమన ఋతుధర్మముచే సంభవించు శీతోష్ణములకు సమానమగుగుణముకల దోషముచే గల్గినజ్వరము ప్రాకృతము. అందు వర్షర్తునందు వాతంబును, శరదృతువున పిత్తంబును, వసంతఋతువున కఫంబును ప్రకోపమునొందుట సహజము. అట్టి వర్షాశరద్వసంతములయందు వాత-పిత్త-కఫములు మూడును వరుసగ వర్షాశరద్వసంతములతో సమానగుణములు కల్గియుండును. కావున వర్షాకాలమున వాతప్రకోపమున గల్గుజ్వరంబును, శరత్కాలమున పిత్తప్రకోపమున గల్గినజ్వరంబును, వసంతకాలమున కఫప్రకోపమున గల్గుజ్వరంబును ప్రాకృతజ్వరము లనబడును. అటుగాక గ్రీష్మ-శిశిర-హేమంతఋతువులలో కల్గిన జ్వరంబును, వర్షా-శరత్-వసంతఋతువులయందు పైజెప్పిన దోషనియమమునకు వ్యత్యయముగ (ఋతుప్రకృతికి విరుద్ధములగు దోషములచే) సంభవించిన జ్వరంబును వైకృతములు. అందు ప్రాకృతజ్వరము ఋతుధర్మముతో సమానములగు దోషములచే గల్గుటంజేసి సుఖసాధ్యంబును, వైకృతజ్వరము ఋతువిరుద్ధధర్మములగు దోషములచేగల్గుటంజేసి కృచ్ఛ్రసాధ్యంబును నగును. అందును వాతజ్వరము ప్రాకృతమైనను విరుద్ధోపక్రమం బగుటంజేసి కృచ్ఛ్ర

సాధ్యము. ఈవిషయమంతయు వాగ్భటాచార్యులచే నిట్లు చెప్పబడినది:—"వర్షాశర ద్వసన్తేషు వాతాద్యైః ప్రాకృతః క్రమాత్, వైకృతోఽన్యః సదుస్సాధ్యః ప్రాయశ్చ ప్రాకృతోఽనిలాత్."

ఋతువుతో సమానగుణము గల దోషముచే గల్గినజ్వరము సుఖసాధ్యమని తంత్రాంతరమున "జ్వరే తుల్యర్తుదోషత్వం ప్రమేహేతుల్యదూష్యతా, రక్తగుల్మే పురాణత్వం సుఖసాధ్యస్య లక్షణమ్" అనువాక్యముచే జెప్పబడినది. ఈతంత్రకారుడు ప్రాకృత లక్షణమును జెప్పునపుడే "ప్రాకృతస్సుఖసాధ్యస్తు వసన్తశరదుద్భవః" అని చెప్పెను. వసంతశరత్కాలముల బుట్టిన సుఖసాధ్యజ్వరము ప్రాకృతమని యర్థము. జ్వరము ఆమాశయమున బుట్టుటవలన నామాశయదోషహరణమునకై లంఘనచికిత్స ముఖ్యముగ జేయుట హితకరము. "జ్వరే లంఘనమేవాదౌ ఉపదిష్టమృతే జ్వరాత్, క్షయాఽనిల భయక్రోధ...ద్భవాత్" అనువాక్యముచేత వాతజ్వరమునమాత్రము లంఘనము నిషేధింపబడినది. కావున వాతికజ్వరము విరుద్ధోపక్రమము. దానంజేసి వాతజ్వరము స్వభావముచేతనే కృచ్ఛ్రసాధ్యమని యందరకును సిద్ధాంతము.

సుఖసాధ్యజ్వరవివరణము.

మూ. బలవత్స్వల్పదోషేషు జ్వరస్సాధ్యోఽనుపద్రవః,

వ్యా. జ్వరమునకు కారణములైన వాతాదిదోషములు బలిష్ఠములుగాక అల్పబలములై శరీరబలము చక్కగ నుండువారికి సంభవించిన జ్వరము ఉపద్రవములు లేకుండినయెడ నయ్యది సుఖసాధ్యమగును. (ఔషధముచే సుఖముగ సాధింపదగి యుండును.)

ఉపద్రవమన—ఒకరోగము జనించినపిదప దానిని అనుబంధరూపముగ నాశ్రయించిన స్వల్పరోగమైనను ప్రబలరోగమైనను అయ్యది యుపద్రవ మనబడును. "ఉప(పశ్చాత్)ద్రవతి (అనుసృత్య వర్తతే) ఇతి ఉపద్రవః" అనువ్యుత్పత్తిచేత నన్వర్థముగ జెప్పబడును.

ఈవిషయమును తంత్రకారులు స్థలాంతరమున నిట్లుపదేశించిరి:—"ఉపద్రవస్తు ఖలు రోగోత్తరకాలజో రోగాశ్రయో రోగ ఏవ స్థూలోఽణుర్వా, రోగాత్పశ్చాత్ జాయత ఇత్యుపద్రవః" (చికిత్స. అ. ౨౧.) జ్వరోపద్రవంబులును తంత్రాంతరమున నిట్లు చెప్పబడినవి:—"హిక్కాశ్వాసకాసతృష్ణాచ్ఛర్ద్యతీసారమూర్ఛాఙ్గభేదారోచకాః, కృచ్ఛ్రవిట్కతా చేతి దశోపద్రవాః జ్వరముపద్రవన్తి" ఎక్కిళ్లు, శ్వాసము, దగ్గు, దప్పి, వాంతి, అతిసారము, మూర్ఛ, ఒడలినొప్పులు, అరుచి, మలబద్ధకము ఇవి పదియును జ్వరమున గల్గునుపద్రవములు.

అసాధ్యజ్వరవివరణము.

మూ. హేతుభిర్బహుభిర్జాతః బలిభిర్బహులక్షణః. 50
జ్వరః ప్రాణాన్తకృద్యశ్చ శీఘ్రమిన్ద్రియతాపనః,

వ్యా. పలుదెరంగులైన మిథ్యాహారవిహారాదికారణములచే మిక్కిలి యుత్కటముగ ప్రకోపమునొంది, రసాదిధాతువులలో ననేకముల నాశ్రయించిన వాతాదిదోషములచే నారంభింపబడి, ఆయాజ్వరమునకు జెప్పిన లక్షణము లన్నియు పూర్తిగ కల్గి, చక్షురాదీంద్రియముల పదింటిని మనస్సును వానివాని కృత్యములయందు ప్రవర్తింపనీయక జ్వరము కల్గినంతమాత్రముననే శీఘ్రముగ నశింపజేయుచుండుజ్వరము మిక్కిలి క్రూరమై రోగిని చంపజూచును.

ఇచ్చట బలిష్ఠములగు అనేకకారణములచే జనించినరోగమున ననేకలక్షణములే కల్గియుండును. అట్టియెడ 'బహులక్షణః' అని మరల నేల జెప్పవలెనన? పురుషుని యగ్నిబలాదివిశేషములంజేసి దోషహేతువు లనేకములుగ నున్నను బహులక్షణమగు వ్యాధిని కల్గింపనేరవు. కావున 'బహులక్షణః' అని ప్రత్యేకముగ జెప్పబడినవి.

వేరొక యసాధ్యత్వలక్షణము.

మూ. సప్తాహాద్వా దశాహాద్వా ద్వాదశాహాత్తథైవ చ. 51
సప్రలాపభ్రమశ్వాసస్తీక్ష్ణో హన్యాత్ జ్వరో నరమ్,

వ్యా. మరియు ప్రలాపము భ్రమము శ్వాసము ఇవి మిక్కిలి తీక్ష్ణములుగ కల్గియుండు జ్వరము (వాత మధికముగ ప్రకోపము నొందినదైనచో) నేడుదినములకు చంపును. అట్టి ప్రలాపాదివిశిష్టజ్వరము (పైత్తికమైనచో) పదిదినములకు లోపల చంపును. అట్టిలక్షణములు కలజ్వరము (కఫజ మైనచో) పండ్రెండుదినములకు చంపును. (ఇచ్చట వాత-పిత్త - కఫముల శీఘ్రకారిత్వమున తరతమభేదము ననుసరించి సప్తాహాది కాలనియమమును తంత్రకారు లుపదేశించిరి. కొందరు ప్రలాపవిశిష్టజ్వరము ఏడుదినములకును, భ్రమవిశిష్టజ్వరము పదిదినములకును, శ్వాసవిశిష్టజ్వరము పండ్రెండుదినములకును చంపునని యథాసంఖ్యము ననుసరించి వ్యాఖ్యానము చేసెదరు).

మరియొక యసాధ్యత్వలక్షణము.

మూ. జ్వరః క్షీణస్య శూనస్య గమ్భీరో దైర్ఘరాత్రికః. 52
అసాధ్యో బలవాన్ యశ్చ కేశసీమన్తకృజ్జ్వరః,

వ్యా. శరీరము క్షీణించి వాపు కల్గినవానికి సంభవించిన జ్వరంబును వాతాదిదోష లక్షణములు పైకి స్ఫుటముగ గానరాక లోపలనే యణగి యంతస్తాపమును కల్గించు జ్వరంబును, చాలకాలముగ వ్యాపించి బాధించు జ్వరంబును, బలిష్ఠమై వెండ్రుకలలో పాపట దీసినవిధముగ రేఖల గల్గించు జ్వరంబును అసాధ్యములగును. (విధిభేదమున "సాధ్యశ్చాసాధ్య ఏవ చ" అని నిర్దేశించిన ద్వివిధభేదవివరణము).

{ దోషకాలబలాఽబలములచే నైదువిధములగు సంతతాదిజ్వరముల వివరణము, అందు సంతత జ్వరవివరణము. }

మూ. స్రోతోభిర్విసృతా దోషాః గురవో రసవాహిభిః. 53
సర్వదేహానుగా స్తబ్ధాః జ్వరం కుర్వన్తి సన్తతం,
దశాహం ద్వాదశాహం వా సప్తాహం వా సుదుస్సహః. 54
స శీఘ్రం శీఘ్రకారిత్వాత్ ప్రశమం యాతి హన్తి వా,
కాలదూష్యప్రకృతిభిః దోషస్తుల్యో హి సన్తతమ్. 55
నిష్ప్రత్యనీకః కురుతే తస్మాత్ జ్ఞేయః సుదుస్సహః,
యథా ధాతూం స్తథా మూత్రం పురీషం చానిలాదయః. 56
యుగపచ్చానుపద్యన్తే నియమాత్ సన్తతే జ్వరే,
సశుద్ధ్యా వాఽప్యశుద్ధ్యా వా రసాదీనామశేషతః. 57
సప్తాహాదిషు కాలేషు ప్రశమం యాంతి హన్తి వా,
యదా తు నాతిశుద్ధ్యన్తి న వా శుద్ధ్యన్తి సర్వశః 58
ద్వాదశైతే సముద్దిష్టాః సన్తతస్యాశ్రయా స్తథా,
విసర్గం ద్వాదశే కృత్వా దివసేఽవ్యక్తలక్షణమ్. 59
దుర్లభోపశమః కాలం దీర్ఘమప్యనువర్తతే,

వ్యా. వాతాదిదోషములు మూడును మిక్కిలి వృద్ధినొంది శరీరమునందలి రసవాహినులగు స్రోతస్సులయందు తొలుత వ్యాపించి వానిమూలముగ శరీరమునం దంతట వ్యాపించి స్తంభించి సంతతజ్వరమును కల్గించును. అట్టిసంతతజ్వరము పదిదినములైనను పండ్రెండుదినములైనను ఏడుదినములైన ఎడలేక చాల క్రూరముగ వ్యాపించి యుండి అయ్యది శీఘ్రకారి (శీఘ్రముగ పనిచేయు స్వభావముకలది యగుటచేత) శీఘ్రముగ (పైజెప్పిన దశాహాది నియతకాలము కడచినవెంటనే) శాంతినొందును, లేక చంపును. (ఈసంతతజ్వరము పైజెప్పినరీతిగ త్రిదోషప్రకోపమున జనించును కావున సన్నిపాతభేద

ములలో చేరినది. అందు పిత్తము తక్కినవాతకఫములకన్న మిక్కుటముగ వృద్ధినంది యుండునెడ పదిదినములవరకును తీవ్రముగ నెడలేక వ్యాపించి, పిమ్మట వెంటనే శాంతి నొందును; లేక చంపును. కఫమధికముగ వృద్ధినందినచో పండ్రెండుదినములును, వాతము వృద్ధినందినచో నేడుదినములును ఎడలేక వ్యాపించి వెంటనే శాంతినొందును. లేక రోగిని చంపును. ఇత్తెరంగగుట శాంతినొందుటకైనను చంపుటకైనను దశాహాదికాలనియమము పిత్త-కఫ-వాతవృద్ధికారణమని వరుసగ నెరుంగునది. ఈవిషయము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"పిత్త-కఫానిలవృద్ధ్యా దశదివసద్వాదశాహసప్తాహాత్, హన్తి విముఞ్చతి వాశు త్రిదోషజో ధాతుమలపాకాత్" "దశద్వాదశసప్తాహైః పిత్తశ్లేష్మానిలాధికః, దగ్ధ్వోష్మణా (దేహోష్మణా)ధాతుమలాన్ హన్తి ముఞ్చతి వా జ్వరః" ఈవాక్యముచేత దేహమునందు వ్యాపించిన జ్వరముయొక్క తీవ్రతచే ధాతువులు పక్వములైనపుడు పైజెప్పిన కాలనియతిప్రకారము చంపుననియు, మలములు పరిపక్వములైనపుడు విడచుననియు 'ధాతుమలాన్' అనుపదముచే దెలిసెడి.)

మరియు వర్షాదికాలంబునకును, రసాదిదూష్యములకును, శ్లేష్మప్రకృతి మున్నగు శరీరప్రకృతికిని సమానమగుదోషము మిక్కిలి బలవత్తరమై అడ్డులేక సంతతజ్వరమును కల్గించును; కావున నాజ్వరము (బలవత్తరదోషముచే కల్గుటంజేసి) మిక్కిలి యోరువ శక్యము గాకుండును. శీఘ్రకారియు నగును.

మరియు సంతతజ్వరమున వాతపిత్తకఫములు మూడును ఎత్తెరంగున (గురుతస్తబ్ధత్వాదిగుణయుక్తములుగ) రసాదిధాతువుల నేకకాలమున వ్యాపించునో, అత్తెరంగుననే మూత్రమునను పురీషమునను ఏకకాలమున వ్యాపించి యుండును. (వాతాదిదోషములు మూడును ప్రకోపమునొంది రసరక్తాది సప్తధాతువులయందును మూత్రపురీషముల యందును ఏకకాలముననే వ్యాపించి యుండుననని భావము; సంతతజ్వరమునకు వాతాది దోషములు మూడును, రసరక్తాదిధాతువు లేడును, మూత్రపురీషంబులును జేరి యీ పండ్రెండును ఆశ్రయములని ఫలితార్థము).

అట్టియెడ పైజెప్పిన దశదివసాదికాలమునకు పైజెప్పిన సంతతజ్వరమున కాశ్రయములైన దోషదూష్యమలములు పండ్రెండును దోషహితములై ఇంచుకేనియు దుష్టములుగాక పరిశుద్ధములుగ నుండునెడ, అట్టి దశదివసాదికాలనియతిప్రకారము శాంతి నొందును. అటుగాక యవి పండ్రెండును కొంచెమైనను విశుద్ధములు గాకుండునేని అట్టి నియత దశదివసాదికాలమున తప్పక రోగిని చంపును.

మరియు ఒకవేళ దశదివసాదిని యతకాలమున ఆశ్రయములు పండ్రెండును పూర్తిగ శుద్ధినొందక కొంచెము దుష్టములుగ నున్నను అపండ్రెండు ఆశ్రయములలో

కొన్ని మాత్రము విశుద్ధినొంది కొన్ని విశుద్ధములు కాకున్నను, సంతతజ్వరములక్షణములు పైకి కానరాక లీనముగ నణగియుండి (నివర్తించినట్టులు కానబడి) చికిత్సచే నివర్తింపక క్రూరమై చాలకాలమువరకును అనుసరించి వ్యాపించియుండును. (జ్వరముయొక్క లక్షణములు పైకి స్ఫుటముగ కానరాక దశదివసాది నియతకాలమున నివర్తించినవిధముగ కనబడి యేకాదశాదిదినములనుండి దీర్ఘకాలంబును వ్యాపించి బాధించుచుండుననియు, దానంజేసి చికిత్సచే దుస్సాధముగ నుండుననియు భావము; ఇట్లు చెప్పుటచేత అట్టి నియతకాలమున నివర్తించినవిధముగ జ్వరము లీనముగ నుండునుగాని పూర్తిగ నివర్తించుట లేదని 'అవ్యక్తలక్షణం' అనుపదముచే తెలిసెడి).

ఇచ్చట నీవిమర్శనము సెరుంగునది:—సంతతజ్వరము పైజెప్పినరీతిగ దోషదూష్యమలముల పండ్రెండింటి నాశ్రయించి జనించి దశదివసాది కాలనియతిప్రకారము శాంతి-క్రూరత్వము కల్గియుండును. కావున వాతికాదిజ్వరములకన్న భిన్నమైనదని స్ఫుటముగ నేర్పడును. తంత్రాంతరమున—"తథాసన్తత ఏవాన్యః స్వల్పదుర్బలకారణః, ఏకదోషో ద్విదోషో వా స్వల్పోపద్రవలక్షణః. అతుల్యదూష్యప్రకృతిః" అని చెప్పిన సంతతజ్వరము దీనికన్న విలక్షణమైనదని విజ్ఞు లూహించెదరు గాత!

సంతతజ్వరచికిత్సాక్రమము.

మూ. ఇతి బుద్ధ్వా జ్వరం వైద్యః ఉపక్రామేత్తు సన్తతమ్ 60
క్రియాక్రమవిధౌ యుక్తః ప్రాయః ప్రాగపతర్పణైః,

వ్యా. సంతతజ్వరము నుద్దేశించి పైజెప్పిన దోషదూష్యకాలాదివిభాగముల జక్కగ నెరింగి వైద్యుడు చికిత్సాకాలమున యుక్తియుక్తముగ తొలుత లంకణము మున్నగు నపతర్పణాదిక్రియాక్రమము ననుసరించి యుచితచికిత్స జేయ నుపక్రమింపవలెను.

సతతకజ్వరనిరూపణము.

మూ. రక్తధాత్వాశ్రయః ప్రాయః దోషస్సతతకం జ్వరమ్. 61
సప్రత్యనీకః కురుతే కాలవృద్ధిక్షయాత్మకం,
అహోరాత్రే సతతకో ద్వౌ కాలావనువర్తతే. 62

వ్యా. వాతాదిదోషములలో నొకటి యేదైనను ప్రాయికముగ రక్తధాతువు నాశ్రయించి సతతకమను జ్వరమును కల్గించును. అట్టిదోషము దానికి విరుద్ధమగు కాలాదులగుణములతో గూడి జ్వరమును కల్గించును. మరియు నాజ్వరము జ్వరవృద్ధికుచితమైన

కాలమున వృద్ధినొందియు, క్షీణించుటకనుగుణమైనకాలమున క్షీణించుచు నుండును. ఇత్తెరంగున సతతకజ్వరము అహోరాత్రికాలములలో రెండుకాలములయందును వర్తించి వ్యాపించును. (ఇచ్చట "ప్రాయః రక్తధాత్వాశ్రయః" అని చెప్పుటచేత నొకసమయమున మాంసాదిధాతువుల నాశ్రయించియు దోషము ఈజ్వరమును కల్గించునని తెలిసెడి.)

అన్యేద్యుష్కజ్వరవివరణము.

మూ. కాలప్రకృతిదూష్యాణాం ప్రాప్యైవాఽన్యతమాద్బలమ్,
అన్యేద్యుష్కం జ్వరం దోషః రుద్ధ్వా మేదోవహాస్సిరాః. 63
స ప్రత్యనీకో జనయత్యేకకాలమహర్నిశి,

వ్యా. వర్షాదికాలము, కఫాదిప్రకృతి, రసాదిదూష్యములు వీనిలో నొకదానివలన దోషము బలమునొంది, శరీరమునందలి మేదస్సును వహించు సిరల నడ్డగించి మేదస్సును దుష్టముగజేసి) అన్యేద్యుష్కమను జ్వరమును కల్గించును. అట్టిదోషము తనకు విరుద్ధగుణమైన కాలాదులతో గూడి జ్వరమును కల్గించును. ఈజ్వరము ఒకయహోరాత్రమున నొకకాలమున వ్యాపించును.

ఇచ్చట మేదోవహనాడులను దోషము అడ్డగించిన మాత్రమున నయ్యది (మేదస్సు) స్వస్థానముననే యుండి స్వమార్గముననే సంచరించుచున్నను దుష్టమగును. ఈవిషయము విమానస్థానమున నిట్లు చెప్పబడినది:—"తేషాం స్రోతసాం రోధాత్ స్థానస్థాశ్చైవ మార్గగాశ్చ ధాతవః ప్రకోపమాపద్యతే" (విమాన. అ. 5).

తృతీయక-చతుర్థకజ్వరములవివరణము.

మూ. దోషోఽస్థిమజ్జగః కుర్యాత్ తృతీయకచతుర్థకౌ. 64
గతిః ద్వ్యేకాన్తరాన్యేద్యుః దోషస్యోక్తాన్యథాపరైః,
అన్యేద్యుష్కం జ్వరం కుర్యాత్ అపి సంశ్రిత్య శోణితమ్. 65
మాంసస్రోతాంస్యనుగతో జనయేత్తు తృతీయకం,
సంశ్రితో మేదసో మార్గం దోషశ్చాపి చతుర్థకమ్. 66
అన్యేద్యుష్కః ప్రతిదినం దినం హిత్వా తృతీయకః,
దినద్వయం యో విశ్రమ్య ప్రత్యేతి స చతుర్థకః. 67

వ్యా. దోషము అస్థిమజ్జల రెండిటి నాశ్రయించి తృతీయక చతుర్థకజ్వరముల కల్గించును. ఈజ్వరములయందు దోషమునకు గమనము రెండుదినములైనను ఒకదినమైె

నను అవకాశము కల్గియైనను లేక ప్రతిదినమున నైనను వ్యాప్తి కల్గియుండునని కొంద రాచార్యులు చెప్పెదరు. మరియు దోషము రక్తము నాశ్రయించి అన్యేద్యుష్క-జ్వర మును కల్గించుననియు కొందరిమతము.

మాంసముయొక్క స్రోతస్సుల నాశ్రయించి తృతీయకజ్వరమును కల్గించును. దోషము మేదోమార్గము నాశ్రయించి చతుర్థకజ్వరమును కల్గించును. మరియు అన్యే ద్యుష్క-జ్వరము ప్రతిదినంబును విడచి వ్యాపించును. తృతీయకజ్వరము జ్వరము వ్యాపిం చిన మరునాడు జ్వరవ్యాప్తి లేకుండి, యామరుసటిదినమున (మూడవనాడు) మరల వ్యాపించును. చతుర్థకజ్వరము వ్యాపించినదినముననే వ్యాప్తి తగ్గి పిమ్మట రెండుదినములు వ్యాప్తిలేకయే యణగి యుండి నాల్గవనాడు మరల వ్యాపించుచుండును.

తృతీయక-చతుర్థకజ్వరముల కాలనియమమును, కారణములు.

మూ. అధిశేతే యథా భూమిం బీజం కాలే చ రోహతి,
అధిశేతే తథా ధాతుం దోషః కాలే చ కుప్యతి. 68
స వృద్ధిం బలకాలం చ ప్రాప్య దోషస్తృతీయకం,
చతుర్థకం చ కురుతే ప్రత్యనీకబలక్షయాత్. 69

వ్యా. లోకమున భూమిలో నుండువిత్తనము కాలాదిసంపత్తి లేనికాలమున భూమియందే యణగి యుండి అంకురించు కాలాదిసంబంధము కల్గినప్పుడు ఎట్లు మొలక లెత్తి వ్యాపించునో, అత్తెరంగుననే వాతాదిదోషములును సతతకాదిజ్వరములకు ఆశ్రయ మగు రక్తాదిధాతువులయందే అణగి యుండి, ఆయాదోషములకు బలకరమైన ఆయా కాలమున వృద్ధినంది, తృతీయకచతుర్థకజ్వరములను ఆయానియతకాలమున తనకు విరుద్ధ మైన గుణముకలకాలాదులకు బలము క్షీణించినపుడు (తానే బలమునొంది) మరల జ్వరమును వ్యాపింపజేయుచుండును. ఈకారణముచేతనే తృతీయకాదిజ్వరమునకు కాల వ్యవధి యేర్పడునని భావము. (ఈజ్వరములవిషయమైన కాలాదివ్యవధానము దూష్య సంబంధము మున్నగువిషయములలో గల్గు మతాంతరములు మున్నగునవి యెల్ల మాచే విరచితమగు అష్టాంగహృదయనిదానవ్యాఖ్యానమున "ఆసన్నవివృతాస్యత్వాత్ ...... విపర్యయాత్" (అష్టాంగ. అ. ౨. శ్లో. ౬౭—౬౮) అనుశ్లోకములవ్యాఖ్యానమునను, మాధవనిదానమునందలి జ్వరనిదానవ్యాఖ్యానమునను విపులముగ చర్చింపబడినవి. విస్తర భీతిచే నిట నావివరణమును విరమించితి.)

తృతీయకాదిజ్వరములయందు దోషములు జ్వరవేగమునుజూపువిధము.

మూ. కృత్వా వేగం గతబలాః స్వే స్వే స్థానే వ్యవస్థితాః,
పునర్వివృద్ధాః స్వే కాలే జ్వరయన్తి నరం మలాః. 70

వ్యా. పైజెప్పినరీతిగ దోషములు తృతీయకాదిజ్వరములయందు తమవేగమును పూర్తిగ జూపి బలమును వదలి వానివానికి స్థానములైన రక్తాదిధాతువులయందే అణగి యుండును. మరల తమకు వృద్ధికరమగు కాలమున వృద్ధినంది మనుజునకు జ్వరమును వ్యాపింపజేయును.

దోషోద్రేకముచే తృతీయక-చతుర్థకజ్వరములకు గల్గు ప్రభావవిశేషము.

మూ. కఫపిత్తాత్త్రికగ్రాహీ పృష్ఠాద్వాతకఫాత్మకః,
వాతపిత్తాచ్ఛిరోగ్రాహీ త్రివిధస్స్యాత్తృతీయకః. 71
చతుర్థకో దర్శయతి ప్రభావం ద్వివిధం జ్వరః,
జఙ్ఘాభ్యాం శ్లైష్మికః పూర్వం శిరస్తోఽనిలసమ్భవః. 72

వ్యా. తృతీయకజ్వరము సన్నిపాతముచే జనించును. అందు కఫపిత్తములు ప్రబలములుగ నుండినచో త్రిక (వెన్నెముకకు క్రింది సంధిభాగమున) స్థానమున తొలుత వేదనాదిరూపముగ వ్యాపించి యారంభమగును. వాతకఫము లధికములుగ నున్నచో తొలుత వీపున నారంభించి శరీరమునందెల్ల వ్యాపించును. వాతపిత్తములు అధికములుగ నుండునెడ తొలుత శిరంబున బుట్టి శరీరమునందెల్ల వ్యాపించును. ఇత్తెరంగున తృతీయకజ్వరము మూడువిధముల ప్రభావము కల్గియుండును.

చతుర్థకజ్వరమున కఫం బధికముగనుండు సన్నిపాతమున జనించినచో పిక్కలయందు తొలుత నారంభించి శరీరమునందెల్ల వ్యాపించును. వాతాధికసన్నిపాతమున జనించినచో తొలుత శిరస్సున వ్యాపించి, పిదప శరీరమున వ్యాపించును. ఇత్తెరంగున చతుర్థకజ్వరము రెండువిధములైన ప్రభావమును జూపును.

చతుర్థకవిపర్యయజ్వరము, దానిభేదములును.

మూ. విషమజ్వర ఏవాన్యః చతుర్థకవిపర్యయః,
త్రివిధో ధాతురేకైకః ద్విధాతుస్థః కరోతి యమ్. 73

వ్యా. వాతాది మూడుదోషములలో నొకటొకటి అస్థిమజ్జలను రెండుధాతువుల నాశ్రయించి చతుర్థకవిపర్యయమను వేరొక విషమజ్వరమును కల్గించును. (ఈచతుర్థకవిపర్యయజ్వరంబును సన్నిపాతమున జనించినను త్రిదోషములలో వాతము ప్రబలముగ నుండి యస్థిమజ్జల రెంటియందును వ్యాపించి జ్వరమును కల్గించినచో వాతికమనియు, పిత్తమధికముగనుండి జనించినయెడ పైత్తికమనియు, కఫమధికముగనుండి కల్గిన

యెడ శ్లైష్మికమనియు చెప్పబడును. ఇట్టి భేదములచే చతుర్థకవిపర్యయము మూడు తెరంగుల నుండునని భావము.)

మరియు చతుర్థక విపర్యయలక్షణము తంత్రాంతరమున నిట్లు కానంబడియెడు:—"అస్థిమజ్జోభయగతే చతుర్థకవిపర్యయః, త్ర్యహాత్ ద్వ్యహం జ్వరయతి హ్యాదావన్తే చ ముఞ్చతి." దోషము అస్థిమజ్జల రెంటియందును చేరి చతుర్థకవిపర్యయమను విషమజ్వరము కల్గును. ఈజ్వరము రెండుదినములువ్యాపించి మరుసటిదినమున లేకుండి మరల రెండుదినములు వ్యాపించును. ఇత్తెరంగున జ్వరము వ్యాపించునాటికి ముందుదినమునను జ్వరము నివర్తించిననాటికి మరుసటిదినంబునను జ్వరములేకుండి నడుమ రెండుదినములు ఎడలేక వ్యాపించుచుండును. జ్వరము విడచినది మొదలు రెండుదినములు వ్యాప్తి లేకుండి నాల్గవనాడు మరలవ్యాపించునది చతుర్థకము. దానికి వ్యతిరేకముగ నడుమ రెండుదినములు వ్యాపించి అందుకు ముందుదినంబును, ఆదినమునకు నాల్గవదినంబును జ్వరము లేకుండుటంజేసి చతుర్థకవిపర్యయమని యన్వర్థముగ జెప్పబడినది.

సాన్నిపాతికజ్వరములయందు వాతికాదిభేదములు గలుగుకారణము.

మూ. ప్రాయశస్సన్నిపాతేన దృష్టః పఞ్చవిధో జ్వరః,
సన్నిపాతే తు యో భూయాన్ స దోషః పరికీర్తితః. 74

వ్యా. పైజెప్పబడిన సతతక-అన్యేద్యుష్క-తృతీయక-చతుర్థక-చతుర్థకవిపర్యయ జ్వరము లైదును ప్రాయికముగ త్రిదోషముల సన్నిపాతముచేత జనించును. మరియు నాత్రిదోషములలో నేది యుత్కటముగ నుండునో అట్టిదోషమును ప్రధానముగ జేసి పైజెప్పినజ్వరములయందును వాతికాదిభేదములచే వ్యవహరింపబడును. (ఇచ్చట "ప్రాయశః" అనుటచేత సతతకాదిజ్వరములు ద్విదోషములచే గూడ జనించునని తెలిసెడి.)

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—కొన్నిజ్వరములు ప్రారంభించునపుడు తొలుత శిరస్సున ప్రారంభమగును, కొన్ని వీపునను, మరికొన్ని పిక్కలయందును తొలుత ప్రారంభించును. ఇది విషమారంభము. కొన్నిజ్వరములు ఒకసమయమున చలియు ఇంకొకసమయమున తాపంబు కల్గియుండును. ఇది పనులచే విషమమగును. ఒకజ్వరము పూర్వాహ్ణమునందును, వేరొకటి మధ్యాహ్నకాలమునను, ఇంకొకటి సాయంకాలమునను, లేక అర్ధరాత్రియందును వ్యాపించును. పైజెప్పినరీతిగ వ్యాపించి జ్వరము విడచి మరల మాటిమాటికిని అనుబంధముగ ఆయాకాలమున వ్యాపించుచుండును. ఈలక్షణములు కలజ్వరము

లన్నియు విషమజ్వరములని యెఱుంగునది. ఈవిషయమునే వాగ్భటాచార్యు లిట్లు చెప్పెను:—"విషమో విషమారంభ క్రియాకాలోఽనుషంగ వాన్." విషమములగు నారంభంబును కాలంబును క్రియలును కల్గి ముక్తానుబంధముగ నుండుజ్వరము విషమజ్వరమని విషమజ్వరలక్షణము.

ఈలక్షణమునుబట్టి పైజెప్పబడిన సతతకాదిజ్వరము లైదును విషమజ్వరములో చేరునని కొందరు చెప్పిరి. సంతతజ్వరమునందును జ్వరప్రారంభదినమునకు ఎనిమిది పదునొకండు పదుమూడు దినములలో మరల వ్యాప్తికలదని ముక్తానుబంధిత్వరూపలక్షణము కల్గియుండును కావున నదియు విషమజ్వరాంతర్భూతమనియే కొందరు చెప్పిరి. ఖరనాదుడు సంతతాదిజ్వరముల నైదిటిని చెప్పి "జ్వరాః పఞ్చ మయోక్తా యే పూర్వం సన్తతకాదయః, చత్వారస్సన్తతం హిత్వా జ్ఞేయా స్తే విషమజ్వరాః." అనువాక్యముచేత సంతతజ్వరమును విడచి తక్కిన సతతక-అన్యేద్యుష్క-తృతీయక-చతుర్థకజ్వరములు నాల్గును విషమజ్వరములని చెప్పెను. ఇత్తెరంగున విషమజ్వరభేదములలో నాయా యాచార్యులమతభేదములు కానంబడుచున్నవి. ఈతంత్రకారుడు మాత్రము సంతతజ్వరము దక్క తక్కిన సతతకాదిజ్వరములు నాల్గును, చతుర్థకవిపర్యయజ్వరంబును విషమజ్వరములని చెప్పినట్లు తోచెడి.

ఋత్వాదిబలాఽబలముచే నొకజ్వరము వేరొకటిగ మారుట.

మూ. ఋత్వహోరాత్రదోషాణాం మనసశ్చ బలాఽబలాత్,
కాలమర్థవశాచ్చైవ జ్వరః తం తం ప్రపద్యతే. 75

వ్యా. వసంతాది ఋతువులయొక్కయు, అహోరాత్రములయొక్కయు, వాతాదిదోషములయొక్కయు, మనస్సుయొక్కయు బలాఽబలమునుబట్టి పైజెప్పిన సతతకాదిజ్వరములు ఆయాజ్వరమునకు నియతమగుకాలమును వదలి వేరొండుజ్వరముయొక్క కాలమును బొంది మారియుండును. కర్మవశమున గూడ నిట్టిమార్పు కల్గును. (సతతకజ్వరము పైజెప్పిన ఋత్వాదుల బలాఽబలములచేత తనకు నియతమైనకాలమును వదలి సంతతముగ నైనను అన్యేద్యుష్కముగ నైన మారి ఆయాజ్వరములకు నియతమగు కాలమున వ్యాపించును. అన్యేద్యుష్కాదులును సతతకాదిరూపముగ పరిణమించును. అట్టిమార్పునకు ఋతు-అహోరాత్ర-దోష-మనస్సులబలాఽబలమే కారణము. ఇత్తెరంగుననే పైజెప్పినకారణములచే విషమజ్వరములు మారుచుండునని భావము.)

ఇత్తెరంగున దోషకాలాది బలాఽబలములచే సంతతాది పంచవిధజ్వరభేదములు విస్తరముగ వివరింపబడినది. చతుర్థకవిపర్యయము చతుర్థకజ్వరమునకు విరుద్ధలక్షణము

కావున చతుర్థకసంజ్ఞచేతనే సంగృహీతమని పంచవిధమనియే యుద్దేశమున చె
బడినది.

రసరక్తాద్యాశ్రయభేదముచే సప్తవిధములగు జ్వరములవివరణము, అందు రసగతజ్వరలక్షణము.

మూ. గురుత్వం దైన్యముద్వేగః సదనం ఛర్ద్యరోచకౌ,
రసస్థితే బహిస్తాపః సాఙ్గమర్దో విజృమ్భణమ్.

వ్యా. దోషములు ప్రకుపితములై రసధాతువున జేరి జ్వరమును కల్గించిన
నాజ్వరమున శరీరము బరువుగ నుండును. మనస్సు చంచలమై దీనముగ నుండు
ఉద్వేగము కల్గును. శరీరము కృశించును. వాంతి యగును. అరోచకము సంభవించు
శరీరమున బాహ్యప్రదేశమున జ్వరసంతాపము కల్గును. శరీరమునందెల్ల నొప్ప
కల్గును. ఒడలివిరుపులును ఆవలింతలును కల్గును. (ఈలక్షణములబట్టి జ్వరము రసధా
వున కల్గినదని యెఱింగి అట్టి రసధాతువునకు హానిని కల్గనీయక యుక్తియుక్తముగ చికి
చేయవలెను. ఇత్తెరంగుననే రక్తాదిగతజ్వరములయందును చికిత్సావిధానము నెరు
నది.)

రక్తధాతుగతజ్వరము.

మూ. రక్తోష్ణాః పిడకాః తృష్ణా సరక్తం ష్ఠీవనం ముహుః,
దాహరాగభ్రమమదప్రలాపాః రక్తసంస్థితే.

వ్యా. దోషములు ప్రకోపమునొంది రక్తధాతువున జేరి జ్వరమును కల్గించినచో
రక్తవర్ణంబులును ఉష్ణంబులు నైన పొక్కులు శరీరముపై గల్గును. దప్పి యధికమగు
రక్తమును పలుమారుమియును. శరీరముపై మంటలును రక్తవర్ణంబును కల్గును. ఒడలు
గున ట్లుండును. తిక్కయెత్తిన ట్లుండును. అసంబద్ధముగ వదరును. (ఈలక్షణములను
జ్వరము రక్తధాతువున జనించినది యని యెరుంగునది.)

మాంసధాతుగతజ్వరము.

మూ. అన్తర్దాహః సతృణ్మోహః సగ్లానిః సృష్టవిట్కతా,
దౌర్గన్ధ్యం గాత్రవిక్షేపః జ్వరే మాంసస్థితే భవేత్.

వ్యా. శరీరము లోభాగమున మిక్కిలి సంతాపము, దప్పి, మూర్ఛ, బడ
మలమూత్రములు అప్పుడప్పుడును పలుమారు వెడలుట, శరీరమున దుర్గంధము, క
చేతులు మున్నగునవయవములను పలుతెరంగుల కదలించుట, ఇవి యన్నియు మాంస
జ్వరమున గల్గులక్షణములు.

మేదోధాతుగతజ్వరము.

మూ. స్వేద స్తీవ్రా పిపాసా చ ప్రలాపో వమ్యభీక్ష్ణశః,
స్వగన్ధస్యాఽసహత్వం చ మేదస్థే గ్లాన్యరోచకౌ. 79

వ్యా. మేదస్సు నాశ్రయించి కల్గినజ్వరమునందు శరీరముపై చెమట యధికముగ బోడమును. తీవ్రమైన దప్పి కల్గును. అసంబద్ధముగ మాటలాడును. పలుమారు వాంతి యగును. తనశరీరమున బుట్టిన దుర్గంధమును తానే సహింపనేరకుండును. బడలికయు అరోచకంబును కల్గును.

అస్థిధాతుగతజ్వరము.

మూ. విరేకవమనే చోభే సాస్థిభేదం ప్రకూజనం,
విక్షేపణం చ గాత్రాణాం శ్వాసశ్చాఽస్థిగతే జ్వరే. 80

వ్యా. అస్థిగతమైన జ్వరము కల్గినపుడు పలుమారు వమనవిరేచనము లగుచుండును. అస్థులలో విరుగగొట్టినట్లు నొప్పి పుట్టును. మూల్గుచుండును. కరచరణాద్యవయవములను పలుదెరంగుల విదలించుచుండును. శ్వాసమధికముగ కల్గును.

మజ్జధాతుగతజ్వరము.

మూ. హిక్కా శ్వాస స్తథా కాసః తమసశ్చాతిదర్శనం,
మర్మచ్ఛేదో వమిశ్శైత్యం దాహో న్తశ్చైవ మజ్జగే. 81

వ్యా. మజ్జ ధాతువునాశ్రయించి జ్వరము కల్గినప్పుడు ఎక్కిళ్లను శ్వాసంబును కాసంబును కల్గును. చీకటిలో నున్న విధముగ కన్నులు కానరాక మైగ్రమ్మును. మర్మస్థానములయందు పగులగొట్టినవిధముగ నొప్పి పుట్టును. వాంతి యగును. శరీరముపై చల్లగనుండి శరీరాంతర్భాగమున తాపమధికమగును. (లేక శరీరమున చలిపుట్టును.)

శుక్రధాతుగతజ్వరము.

మూ. శుక్రస్థానగతశ్శుక్రమోక్షం కృత్వా వినాశ్య చ,
ప్రాణం వాయ్వగ్నిసోమైశ్చ సార్థం గచ్ఛత్యసౌ విభుః. 82

వ్యా. సర్వశరీరమున వ్యాపించియుండు శుక్రధాతువున వాతాదిదోషములు చేరి జ్వరమును కల్గించినయెడ రోగి అట్టిశుక్రమును నిష్కారణముగనే పూర్తిగ వెడలించి నాశమునొందును. శరీరమునందలి వాయు-అగ్ని-సోమభాగములతో గూడ ప్రాణమును విడచి మృతినొందును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:— శుక్రము శరీరమం దంతటను వ్యాపించి యుండును. పాలయందు లీనముగ నెయ్యి వ్యాపించియుండువిధముగను, బెల్లము చెరకు రసమున వ్యాపించియుండురీతిని శుక్రము మనుజులశరీరమునం దెల్ల వ్యాపించి లీనముగ నుండి సంభోగకాలమున హర్షోద్రేకమునం జేసి వెడలును. కావున సర్వధాతుసారభూతమై ప్రాణమునకు ముఖ్యాధారమగును. ఈవిషయము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:— "యథా పయసి సర్పిస్తు గుడశ్చేక్షురసే యథా, శరీరేషు తథా నృణాం శుక్రం విద్యా ద్భిషగ్వరః." అట్టి జీవాధారమైన శుక్రధాతువున వాతాదిప్రకోపమున జ్వరము సంభవించినపుడు అయ్యది శరీరమునందలి వాయు-అగ్ని-సోమాంశములతో గూడి పూర్తిగ కారణము లేకయే బైటవెడలును. దానంజేసి దాని నాధారముగ జేసికొని యుండు జీవకళయు బైటవెడలి, మనుజుడు ప్రాణమును గోల్పోయి మృతిజెందునని పిండితార్థము.

మరియు వాతాదిదోషములు ఆయాదోషమును ప్రకోపింపజేయు మిథ్యాహార విహారాదికారణములచే ప్రకోపమునొంది జ్వరమున కాశ్రయభూతమగు సప్తధాత్వాత్మక శరీరమున జేరి జ్వరమును కల్గించును; అట్టియెడ రసరక్తాదిధాతువుల వేరువేర నాశ్రయించి జ్వరమును కల్గించునపుడు పైజెప్పినవిధముగ వేరువేరు లక్షణములు కల్గియుండును. అందును వాతికాదిజ్వరములకు ఆయాదోషానుసారముగ జెప్పినలక్షణంబులును, రసాదిధాతువులకు వేరువేర జెప్పినలక్షణంబులును కల్గియుండునని యెరుంగునది.

ఇత్తెరంగున "పునరాశ్రయభేదేన ధాతూనాం సప్తధా మతః" అని యుద్దేశించి చెప్పిన ధాత్వాశ్రయభేదముచే నేడువిధములైన జ్వరంబులును వివరింపబడినవి.

రసాదిధాత్వాశ్రయజ్వరములలో సాధ్యాసాధ్యలక్షణములు.

మూ. రసరక్తాశ్రయస్సాధ్యః మేదోమాంసగతశ్చ యః,
అస్థిమజ్జగతః కృచ్ఛ్రః శుక్రస్థో నైవ సిధ్యతి. 83

వ్యా. రసధాతువునైనను రక్తధాతువునైనను ఆశ్రయించిన జ్వరము సాధ్యముగ నుండును. మేదస్సును, మాంసమును ఆశ్రయించినదియు సాధ్యముగనే యుండును. అస్థులను మజ్జను ఆశ్రయించినజ్వరము కృచ్ఛ్రసాధ్యము. శుక్రము నాశ్రయించి జనించిన జ్వర మెకప్పుడు సాధ్యము కానేరదు.

కారణభేదములచే నష్టవిధములగుజ్వరముల వివరణము.

మూ. హేతుభిర్లక్షణైశ్చోక్తః పూర్వమష్టవిధో జ్వరః,
సమాసేనోపదిష్టస్య వ్యాసతశ్శృణు లక్షణమ్. 84

వ్యా. పూర్వము (నిదానస్థానమున) జ్వరములు వాత-పిత్త-కఫ-ద్వంద్వ-సన్నిపాత-ఆగన్తు భేదములచే నెనిమిదివిధములుగ జెప్పి, అట్టి వాతాదిజ్వరములకు కారణములును, వానిలక్షణములును వేరువేరుగ జెప్పబడినవి. అందు నిదానస్థానమున విస్తరముగ వివరించి చెప్పిన వాతాదిజ్వరములను మాత్రము విడచి, సంగ్రహరూపముగ నిర్దేశింపబడిన ద్వంద్వ-సన్నిపాత-ఆగన్తుజ్వరములు మాత్రము ఇచ్చట స్వరూపలక్షణాదులతో విస్తరముగ వివరించి చెప్పబడును.

(నిదానస్థానమున "అష్టాభ్యః కారణేభ్యః జ్వరస్సఞ్జాయతే......అష్టమాత్కారణాత్" నిదాన - అ. ౧. సూ. ౧౯) అని వాతాదికారణభేదములచే జ్వరము ఎనిమిది విధములని చెప్పి, "తస్య నిదానపూర్వరూప-లిఙ్గ-ఉపశయ-విశేషాననువ్యాఖ్యాస్యామః" (నిదాన- అ. ౧. సూ. ౨౦) అని యుపక్రమించి ఏకదోషజములగు వాత-పిత్త-కఫ-జ్వరములు మూడు నిదానాదుల వివరణపూర్వకముగ విస్తరించి వేరువేర చెప్పబడినవి. తక్కిన ద్వాన్ద్వికజ్వరములు మూడును, సన్నిపాతజ్వరంబును "తత్ర యథోక్తానాం జ్వరలిఙ్గానాం మిశ్రీభావవిశేషదర్శనాత్ ద్వాన్ద్వికమన్యతమం జ్వరం, సాన్నిపాతికం చ విద్యాత్." అనువాక్యముచేత సంగ్రహరూపముగ నిర్దేశింపబడినవి. "అభిఘాతాభిషఙ్గా......వ్యథాపూర్వోఽష్టమో భవతి" (నిదా. అ. ౧. సూ. ౩౦) అనువాక్యముచేత నాగంతుజ్వరంబును సంక్షేపముగ నిర్దేశింపబడినవి. కావున అందు విస్తరముగ జెప్పబడిన ఏకదోషజ్వరముల మరలవివరించుట యనవసరమని మాని, సంగ్రహరూపముగ జెప్పబడిన వాతపిత్తాదిద్వాన్ద్విక-సాన్నిపాతిక-అభిఘాతజజ్వరములు మాత్రము వాని యవాంతరభేదములచే సవిస్తరముగ నిట వివరింపబడునని భావము.

ద్వాన్ద్వికజ్వరముల వివరణము—అందు వాతపిత్తజ్వరము.

మూ. శిరోరుక్ పర్వణాం భేదః దాహో రోమ్ణాం ప్రహర్షణం,
కణ్ఠాస్యశోషో వమథుః తృష్ణా మూర్ఛా భ్రమోఽరుచిః. ౮౫
స్వప్ననాశోఽతివాక్ జృమ్భా వాతపిత్తజ్వరాకృతిః,

వ్యా. తలనొప్పి, వ్రేళ్లు కొంకరపట్టి లాగుట, శరీరముపై మంట, రోమములు జలదరించుట (గగుర్పాటు), కుత్తుకయు నోరును ద్రవములేక యెండుట, వాంతి యగుట, డప్పి, మూర్ఛ, భ్రమము (తిరుగుచున్నచక్రమున నున్నవానివలె నొడలుతిరుగుట, లేక మతిభ్రమచే నొకవస్తువును వేరొండువస్తువుగ తలచుట), అరోచకము, నిదురబట్టకుండుట, అధికముగ తనకిచ్చవచ్చినట్లు మాటలాడుట, ఒడలివిరుపులు (ఆవలింతలు), ఈలక్షణములన్నియు వాతపిత్తములు రెండును ప్రకోపించి కల్గిన ద్వంద్వజ్వరమున కల్గును.

వాతకఫజ్వరము.

మూ. శీతకో గౌరవం తన్ద్రా స్తైమిత్యం పర్వణాం చ రుక్. 86
శిరోగ్రహః ప్రతిశ్యాయః కాసః స్వేదాఽప్రవర్తనం,
సన్తాపో మధ్యవేగశ్చ వాతశ్లేష్మజ్వరాకృతిః. 87

వ్యా. చలి, శరీరము మొద్దుబారియుండుట, శరీరము మంచున నుండునప్పటివలె మొద్దుబారియుండుట, కీళ్లయందు నొప్పులు, తలనొప్పి, పడిసెము, దగ్గు, ఒడలిపై చెమటబట్టకుండుట, జ్వరసంతాపము తీవ్రముగాక మధ్యవేగముగ నుండుట ఇవియన్నియు వాతకఫములచే గల్గినజ్వరమున కల్గులక్షణములు.

శ్లేష్మపిత్తజ్వరము.

మూ. ముహుర్దాహో ముహుశ్శీతం స్వేదస్తమ్భో ముహుర్ముహుః,
మోహః కాసోఽరుచి స్తృష్ణా శ్లేష్మపిత్తప్రవర్తనమ్. 88
లిప్తతిక్తాస్యతా తన్ద్రా శ్లేష్మపిత్తజ్వరాకృతిః,

వ్యా. జ్వరసంతాపంబును చలియు మాటిమాటికి మార్చిమార్చి వ్యాపించుట మాటిమాటికిని చెమట వెడలుచును చెమట వెడలక స్తంభించుచు నుండుట మూర్ఛగ్రమ్ముట, దగ్గు, అరోచకము, దప్పి, కఫంబును పిత్తపసరును నోట వెడలుట, నోరు జిగటగను చేదుగ నుండుట, మైకము గ్రమ్ముట, ఇవి యన్నియు కఫపిత్తప్రకోపమున గల్గిన జ్వర లక్షణములు.

సన్నిపాత జ్వరవివరణము.

మూ. ఇత్యేతే ద్వన్ద్వజాః ప్రోక్తాః; సన్నిపాతజ ఉచ్యతే. 89
సన్నిపాతజ్వరస్యోర్ధ్వం త్రయోదశవిధస్య హి,
ప్రాక్సూత్రితస్య వక్ష్యామి లక్షణం వై పృథక్ పృథక్. 90

వ్యా. ఇత్తెరంగున ద్వంద్వజ (త్రిదోషములలో రెండేసి దోషముల సంసర్గముచే బుట్టిన) జ్వరభేదములు మూడును వివరింపబడినవి; పిమ్మట సన్నిపాతమున (త్రిదోష ప్రకోపమున) బుట్టిన సన్నిపాతజ్వరము వివరింపబడును. అందును సన్నిపాతభేదములలో ద్వ్యుల్బణ-ఏకోల్బణభేదములను తొలుత వేరువేరుగ వానిలక్షణములతో జెప్పి, పిమ్మట త్రిదోషములు సమముగ ప్రకోపమునొందుటచే సంభవించు సన్నిపాతజ్వరమును చెప్పెదను. ఇత్తెరంగున సూత్రప్రాయముగ "భిన్నః కారణభేదేన పునరష్టవిధో జ్వరః" అని

నిర్దేశింపబడి అవాంతరభేదములచే పదుమూడువిధముల నుండు సన్నిపాతజ్వరముయొక్క లక్షణములు వేరువేర వివరింపబడును.

("భిన్నః కారణభేదేన పునరష్టవిధో జ్వరః" అని కారణభేదములచే జ్వరము ఎనిమిదివిధము లగునని సూత్రాత్మకముగ నిర్దేశింపబడినది. దానిని వివరణముగ తొలుత వాతిపాదిజ్వరములు మూడును, పిదప సంసర్గజజ్వరములు మూడును వివరింపబడినవి. పిమ్మట నేడవది యగు సన్నిపాత జ్వరముయొక్క వివరణము క్రమప్రాప్తము. సన్నిపాత జ్వరము ద్వ్యుల్బణ ఏకోల్బణాదిభేదములచే పదుమూడువిధముల నుండును. అందు ద్వ్యుల్బణ-ఏకోల్బణాదిభేదముల పండ్రెంటిని తొలుత నిరూపించి పిదప సమప్రకుపిత త్రిదోషజనితసన్నిపాత జ్వరమును వివరించెదనని ఫలితార్థము.)

{ ద్వ్యుల్బణ ఏకోల్బణ సన్నిపాతజ్వరభేదములు పండ్రెండు
అందు ద్వ్యుల్బణములవివరణము. }

మూ. భ్రమః పిపాసా దాహశ్చ గౌరవం శిరసోఽతిరుక్,
వాతపిత్తోల్బణే విద్యాత్ లింగం మన్దకఫే జ్వరే. 91

వ్యా. (త్రిదోషములును ప్రకుపితములై సన్నిపాతజ్వరమును కల్గించును. అట్టి త్రిదోషముల నొకదోష ముత్కటముగ ప్రకోపమునొంది తక్కినదోషములు రెండును దానికన్న కొంచెము తక్కువగ ప్రకోపించి యున్నచో నయ్యది యేకోల్బణసన్నిపాతమనియు, రెండుదోషములును సమములుగ ప్రకోపమునొంది యొకదోషము మాత్రము ఆరెంటికంటె కొంచెము తక్కువగ ప్రకోపమునొంది యున్నయెడ నయ్యది ద్వ్యుల్బణసన్నిపాతమనియు చెప్పబడును. అట్టి ప్రకోపతారతమ్యమునకు వాని ప్రకోపమునకు కారణములైన మిథ్యాహారవిహారాదుల తారతమ్యమే కారణమగును. అట్టిదోషసంసర్గ తారతమ్యముచే గల్గిన సన్నిపాతము పండ్రెండువిధములుగ నుండును.)

అంత వాతపిత్తములు రెండును అధికముగ ప్రకోపమునొంది కఫము వానిరెంటి కన్న తక్కువగ ప్రకోపమునొంది కల్గిన సన్నిపాతమున భ్రమము తిరుగుచుండు చక్రముపై నున్నవానివలె నొడలు తిరుగుచుండును, దప్పియు తాపంబును కల్గును. శరీరము బరువుగ నుండును. తలనొప్పి తీవ్రముగ నుండును.

మూ. శైత్యం కాసోఽరుచిస్తన్ద్రా పిపాసా దాహరుగ్వ్యథాః,
వాతశ్లేష్మోల్బణే వ్యాధౌ లింగం పిత్తావరే విదుః. 92

వ్యా. వాతశ్లేష్మములు రెండు నధికమై పిత్తము తక్కువగ నుండుజ్వరమున చలి, దగ్గు, అరోచకము, కునికిపాటు (మైకము), అధికమైనదప్పి, సంతాపము, ఒడలినొప్పులు, వేదన ఈలక్షణములు కల్గును.

మూ. ఛర్దిః శైత్యం ముహుర్దాహః తృష్ణా మోహోఽస్థివేదనా,
మన్దవాతే వ్యవస్యన్తి లిఙ్గం పిత్తకఫోల్బణే. 93

వ్యా. పిత్తకఫములు రెండును అధికముగను వాతము తక్కువగను నుండుజ్వరమున వాంతియగును. చలియు, జ్వరమును పలుమారు మార్చిమార్చి వచ్చుచుండును. దప్పి యధికమగును. మూర్ఛ గ్రమ్మును. అస్థులయందు నొప్పిపుట్టును.

ఏకోల్బణసన్నిపాతజ్వరభేదము.

మూ. సన్ధ్యస్థిశిరసశ్శూల ప్రలాపో గౌరవం భ్రమః,
వాతోల్బణే స్యాద్ద్వ్యనుగే తృష్ణే కంఠాస్యశుష్కతా. 94

వ్యా. వాత మధికమై పిత్తకఫములు రెండును తక్కువగ నుండుజ్వరమున శిరస్సునందును, అస్థిసంధులయందును పోటు బుట్టును. సంబంధము లేక మాటలాడును. శరీరము బరువుగనుండును. ఒడలు తిరుగునట్లుండును.

మూ. రక్తవిణ్మూత్రతా దాహః స్వేదస్తృట్ బలసంక్షయః,
మూర్ఛా చేతి త్రిదోషే స్యాత్ లింగం పిత్తే గరీయసి. 95

వ్యా. పిత్తము మిక్కుటముగ ప్రకోపించి దానికన్న తక్కువగ వాతకఫములుండి కల్గిన సన్నిపాతజ్వరమున మలమూత్రములు రక్తవర్ణముగ వెడలుట, తాపము, చెమట బట్టుట, దప్పి, శరీరబలము నశించుట, మూర్ఛ, ఈలక్షణములు కల్గును.

మూ. ఆలస్యారుచిహృల్లాసదాహావమ్యరతిభ్రమైః,
కఫోల్బణం సన్నిపాతం తన్ద్రాకాసేన చాదిశేత్. 96

వ్యా. కఫమధికమై వాతపిత్తములు రెండును తగ్గియుండు సన్నిపాతజ్వరమున అలసత, అరుచి, ఓకిరింతలు, సంతాపము, వాంతి, అన్నివిషయములయందు నిచ్ఛలేకుండుట, మైగ్రమ్ముట, కునికిపాటు, కాసము, ఈలక్షణములు కల్గును.

మూ. ప్రతిశ్యా ఛర్దిరాలస్యం తన్ద్రారుచ్యగ్నిమార్దవం,
హీనవాతే పిత్తమధ్యే లిఙ్గం శ్లేష్మాధికే మతమ్. 97

వ్యా. వాతము హీనమై, పిత్తము మధ్యమమై, కఫ ముత్కటముగ ప్రకోపించి యుండు సన్నిపాతజ్వరమున పడిసెముపట్టును. వాంతి యగును. పనులయం దుత్సాహము లేకుండును. మైకము గ్రమ్మును. అరుచి పుట్టును. జఠరాగ్ని మిక్కిలి మందగించును.

మూ. హారిద్రమూత్రనేత్రత్వం దాహస్తృష్ణా భ్రమోఽరుచిః,
హీనవాతే మధ్యకఫే లిఙ్గం పిత్తాధికే మతమ్. 98

వ్యా. వాతము హీనముగను, కఫము మధ్యమముగను, పిత్తము అధికముగను, ప్రకోపించి కల్గిన సన్నిపాతజ్వరమునందు మూత్రము, కన్నులు పచ్చగ నుండును. అధికసంతాపము, దప్పి, చిత్తభ్రమమును కల్గును. అరోచకము పుట్టును.

మూ. శిరోరుగ్వేపథుః శ్వాసః ప్రలాపశ్ఛర్ద్యరోచకౌ,
హీనపిత్తే మధ్యకఫే లిఙ్గం స్యాన్మారుతాధికే 99

వ్యా. పిత్తము హీనముగను, కఫము మధ్యమముగను వాతమధికముగను ప్రకోపించి యుండు సన్నిపాతజ్వరమున తలనొప్పి, వడకు, శ్వాసము, అసంబద్ధప్రలాపము, వాంతి, అరోచకము ఈలక్షణములు కల్గును.

మూ. శీతకో గౌరవం తన్ద్రా ప్రలాపోఽస్థిశిరోఽతిరుక్,
హీనపిత్తే వాతమధ్యే లిఙ్గం శ్లేష్మాధికే విదుః. 100

వ్యా. పిత్తము హీనముగను, వాతము మధ్యమముగను, శ్లేష్మం బధికంబుగను ప్రకోపమునొందిన సన్నిపాతజ్వరమునందు చలిపుట్టును, శరీరము బరువుగ నుండును. మైకము గ్రమ్మును, అసంబద్ధముగ మాటలాడును. అస్థులయందును, శిరస్సునందును, అధికముగ నొప్పి బుట్టును.

మూ. శ్వాసః కాసః ప్రతిశ్యాయో ముఖశోషోఽతిపార్శ్వరుక్,
కఫహీనే పిత్తమధ్యే లిఙ్గం వాతాధికే మతమ్. 101

వ్యా. కఫము హీనముగను, పిత్తము మధ్యమముగను, వాతము అధికముగను, ప్రకోపమునొందిన సన్నిపాతజ్వరమున శ్వాసము, కాసము, పీనసము పుట్టును. నోరు తడిలేక యెండును. ఇరుప్రక్కలయందు తీవ్రమైన నొప్పి పుట్టును.

మూ. వర్చో (పర్వ) భేదోఽగ్నిదౌర్బల్యం తృష్ణా దాహోఽరుచిర్భ్రమః,
కఫహీనే వాతమధ్యే లిఙ్గం పిత్తాధికే విదుః. 102

వ్యా. కఫము హీనముగను, వాతము మధ్యమముగను, పిత్తము అధికముగను ప్రకోపించిన సన్నిపాతజ్వరమునందు మలము ద్రవము లేక ఉండలుండలుగ వెడలును.

జఠరాగ్ని బలహీనమగును. దప్పియు, అరుచియు, భ్రమంబును కల్గును. (ఇత్తెరంగున ద్వ్యుల్బణ-ఏకోల్బణ) సన్నిపాత జ్వరభేదములు పండ్రెండు (12)ను వివరింపబడినవి.

త్రిదోషసన్నిపాతజ్వర సామాన్యలక్షణములు.

మూ. సన్నిపాతజ్వరస్యోర్ధ్వమతో వక్ష్యామి లక్షణం,
క్షణే దాహః క్షణే శీత మస్థిసన్ధి శిరోరుజా. 103
సాస్రావే కలుషే రక్తే నిర్భుగ్నే చాపి దర్శనే,
సస్వనౌ సరుజౌ కర్ణౌ కణ్ఠశ్శూకైరివావృతః. 104
తన్ద్రా మోహః ప్రలాపశ్చ కాసః శ్వాసోఽరుచిర్భ్రమః,
పరిదగ్ధా ఖరస్పర్శా జిహ్వా స్రస్తాఙ్గతా పరమ్. 105
ష్ఠీవనం రక్తపిత్తస్య కఫేనోన్మిశ్రితస్య చ,
శిరసో లోఠనం తృష్ణా నిద్రానాశో హృది వ్యథా. 106
స్వేదమూత్రపురీషాణాం చిరాద్దర్శనమల్పశః,
కృశత్వం నాతిగాత్రాణాం ప్రతతం కణ్ఠకూజనమ్. 107
కోఠానాం శ్యావరక్తానాం మణ్డలానాం చ దర్శనమ్,
మూకత్వం స్రోతసాం పాకః గురుత్వముదరస్య చ. 108
చిరాత్పాకశ్చ దోషాణాం సన్నిపాతజ్వరాకృతిః,

వ్యా. ఇత్తెరంగున ఏకోల్బణద్వ్యుల్బణసన్నిపాతభేదముల చెప్పినపిదప త్రిదోషముల సమముగ ప్రకోపమునొందుటచే కల్గిన సన్నిపాతజ్వరలక్షణము ఈక్రింద చెప్పబడును.

అట్టి సన్నిపాతజ్వరమున క్షణకాలము జ్వరతాపంబును, క్షణకాలము చలియు, కల్గుచు మాటిమాటి కొకటి మార్చి యింకొకటి గల్గుచుండును. ఎముకలయందును, కీళ్లయందును, శిరస్సునందును నొప్పి కల్గును. కన్నులు కలకపారి యెఱ్ఱనై చోటచోట నీళ్లు కారుచు చూపు వక్రముగ నుండును. చెవులయందు అపూర్వమైన ధ్వని గల్గి పోటు పుట్టును. కుత్తుకయందు ముండ్లు గ్రుచినట్లు నసనసలాడుచుండును. కునికిపాటును, చిత్తభ్రమయును, కల్గి తనకిచ్చవచ్చినట్లు అసంబద్ధముగ మాటలాడును. దగ్గు, శ్వాసము, అరుచియు, కల్గును. చక్రముపై నుండువానివలె నొడలు తిరిగినట్లుండును. కాలినవిధముగ నల్లనై చెమ్మలేక పశ్వాదులనాలుకవలె తాకినచో గరగరలాడుచుండును. అవయవము లన్నియు సడలి బిగిచెడి జారినట్లుండును. కఫముతో గూడిన రక్తమునైనను,

పిత్తపసరుసైనను, నోట నుమియుచుండును. పరుండియున్నను శిరస్సును పలుతెరంగుల త్రిప్పుచుండును. నీళ్లు త్రాగుచున్నను దప్పి యణగక అంతకంతకు వృద్ధినందుచుండును. ఇంచుకేనియు నిదుర పట్టదు. రొమ్ములో చెప్పనలవికాని నొప్పి పుట్టును. చెమటయు, మూత్రపురీషంబులును, బైట వెడలవు. ఒకవేళ వెడలినచో చాలకాలమునకు కొంచెము కొంచెముగ వెడలును. శరీరమంతయు కొంచెము కృశించును. కంఠములో బిగ్గరగ మూల్గులు పుట్టును. కొంచెము నల్లనై రక్తవర్ణములైన దద్దురులు శరీరముపై పుట్టును. అట్టిరంగుగలపొక్కులు కల్గును. మాట హీనస్వరమై మిక్కిలి మెల్లగ మాట్లాడును. లేక మాటలే యుడుగును. నాసారంధ్రములు, చెవులు, నోరు, కన్నులు మున్నగు స్రోతస్సులు పుండగును. కడుపు మిక్కిలి స్థూలమై బరువుగ నుండును. దోషములు చిరకాలమునకు పరిపాకమునొందును. ఈలక్షణము లన్నియుఁ గల్గినదే సన్నిపాతజ్వరమని యెరుంగునది.

ఈజ్వరమున దోషము లన్నియు పూర్ణముగ శరీరమున నిండియుండుటవలన మిక్కుటముగ కార్శ్యము కల్గనేరదుకావున "కృశత్వం నాతిగాత్రాణాం" అని చెప్పబడినది. మరియు కోఠలక్షణము భాలుకితంత్రమున ఇట్లున్నది:—"వరటీనష్టసంకాశః కణ్డూమాన్ లోహితోస్రకఫపిత్తాత్, క్షణికోత్పాదవినాశః కోఠ ఇతి నిగద్యతే తద్జ్ఞైః" రక్తకఫపిత్తములవలన కణుజుటీగకుట్టిన దద్దురువంటి యాకారము గల్గి, ఎఱ్ఱనై దురదకల్గి క్షణకాలమున పుట్టి మరల నశించుస్వభావముగల పొక్కులు కోఠమని యర్థము.

సన్నిపాతజ్వరాఽసాధ్యలక్షణములు.

మూ. దోషే విబద్ధే నష్టేఽగ్నౌ సర్వసంపూర్ణలక్షణః. 109
సన్నిపాతజ్వరోఽసాధ్యః కృచ్ఛ్రసాధ్యస్తతోఽన్యథా,

వ్యా. వాతము బద్ధగించి మలమూత్రములు బయట వెడలక జఠరాగ్ని బొత్తుగ నశించి పైజెప్పబడిన సన్నిపాతజ్వరలక్షణము లన్నియు బలిష్టములై కానవచ్చినచో నట్టిసన్నిపాతజ్వరము సాధ్యము కానేరదు. అటుగాక పైజెప్పిన దానికి వ్యతిరేకముగ వాతము సంచరించి మలమూత్రములు నియమితకాలమున సరళముగ వెడలుచు జాఠరాగ్ని నశించక పైజెప్పిన లక్షణములలో కొన్నిమాత్రము కల్గినచో నయ్యది కృచ్ఛ్రసాధ్య మగును. (మిక్కిలి పూనికతో యుక్తముగ చికిత్స జేసినయెడ నొకవేళ సాధింపదగియుండునని భావము.)

పైజెప్పినరీతిగ సన్నిపాతజ్వరము అసాధ్యముగను లేక కృచ్ఛ్రసాధ్యముగను అగునుగాని నొకప్పుడును సుఖసాధ్యము కానేరదని యేర్పడును. ఈవిషయమున "సన్ని

పాతో దుశ్చికిత్స్యో స్యసాం" అని సూత్రస్థానమున ఈతంత్రకారు లుపదేశించి యున్నారు. మరియు భాలుకితంత్రమున గూడ నిట్లుచెప్పబడినది:—"మృత్యునా సహ యోద్ధవ్యం సన్నిపాతం చికిత్సతా" సన్నిపాతమునకు చికిత్సజేయువైద్యుడు మృత్యువుతో పోట్లాడగలడు. అని యర్థము.

—॥ సంసర్గ-సన్నిపాతజ్వర వివరణోపసంహారము. ॥—

మూ. నిదానే త్రివిధా ప్రోక్తా యా పృథగ్జజ్వరాకృతిః. 110
సంసర్గసన్నిపాతానాం తయా (తథా) చోక్తం స్వలక్షణం,

వ్యా. నిదానస్థానమున సంసర్గసన్నిపాతలక్షణములు వాతాదిజ్వరములకు వేరువేరుగ జెప్పబడిన లక్షణములలో రెండేసి దోషముల లక్షణములు మిశ్రములుగ నున్నచో సంసర్గజజ్వరములనియు, మూడుదోషముల లక్షణములును మిశ్రములై యున్నచో సన్నిపాతజ్వరమనియు సంసర్గ - సన్నిపాతలక్షణములు "తత్ర యథోక్తానాం......సన్నిపాతం వా విద్యాత్" అనువాక్యముచేత సంగ్రహముగ నిర్దేశింపబడినవి. ఆలక్షణములే యిచ్చట ప్రకరణవశముగ మరల వివరింపబడినవి. (ఇత్తెరంగున త్రయోదశసన్నిపాతభేదములును వివరింపబడినవి.)

—॥ { అష్టమముగ నిర్దేశింపబడిన యాగంతు జ్వరవివరణము
అందు ఆగంతుజ్వరభేదములు. } ॥—

మూ. ఆగన్తురష్టమో యస్తు స నిర్దిష్టశ్చతుర్విధః 111
అభిఘాతాఽభిషఙ్గాభ్యాం అభిచారాఽభిశాపతః,

వ్యా. ("నిదానస్థానమున" "అభిఘాతాఽభిషఙ్గాభిచారాఽభిశాపేభ్యః ఆగన్తుర్హి వ్యథాపూర్వోఽష్టమో భవతి" (నిదాన-అ. ౧. సూ. 3౨) అని సంక్షిప్తముగ నాగంతుజ్వరము నాల్గువిధములుగ నిర్దేశింపబడినది. అట్టి నిర్దేశము ననువదించి యానాల్గిటిలక్షణములును ఈక్రింద వివరింపబడును.) అయ్యది అభిఘాతము (కఱ్ఱలు మున్నగువానిచే దెబ్బలు తగులుట), కామక్రోధాదు లావహించుట యభిషంగము, అథర్వవేదవిధానము ననుసరించి చేయబడిన ప్రయోగాదులు అభిచారము, గురుసిద్ధాదులు కోపముచే నొసంగిన శాపము అభిశాపము. ఈనాల్గుకారణములచే జనించుటం జేసి యాగంతుజ్వరము నాల్గువిధముల నుండును.

—॥ అభిఘాతజ్వరనిదానము. ॥—

మూ. శస్త్రలోష్టకశాకాష్ఠముష్ట్యరత్నితలద్విజైః. 112
తద్విధైశ్చ హతే గాత్రే జ్వరస్స్యాదభిఘాతజః,

వ్యా. ఆయుధములు, రాళ్లు, జాటి (గుఱ్ఱము మొదలగువానిని తోలుటకైన సాధనము), కఱ్ఱలు, ముష్టి (పిడికిలి), చెయ్యి, అరచెయ్యి, దంతములు మున్నగువానిచే శరీరముపై దెబ్బలు తగులుటవలన కల్గినజ్వరము అభిఘాతజ మనబడును. (శరీరమునకు మనస్సుకు సంబంధించని బాహ్యకారణములచే జనించినది యభిఘాతజము.)

అభిఘాతజ్వరలక్షణము.

మూ. తత్రాభిఘాతజే వాయుః ప్రాయో రక్తం ప్రదూషయన్. 113
సవ్యథాశోఫవైవర్ణ్యం కరోతి సరుజం జ్వరం,

వ్యా. అట్టి యభిఘాతముచే గల్గినజ్వరమున ప్రాయికముగ వాతము ప్రకోపించి రక్తమును చెరచి నొప్పి పోటు మున్నగుబాధను శోఫమును వివర్ణత్వమును కల్గించుచు నొప్పితో కూడ జ్వరమును కల్గించును.

అభిషఙ్గజ్వరలక్షణము.

మూ. కామశోకభయక్రోధైః అభిషక్తస్య యో జ్వరః. 114
సోఽభిషఙ్గాత్ జ్వరో జ్ఞేయః యశ్చ భూతాభిషఙ్గజః,

వ్యా. కామము (స్త్రీవిషయకమైన యభిలాష), శోకము (ప్రీతిపాత్రమగుబంధుమిత్రాదులకైనను ధనాదులకైనను హానికల్గుటచే సంభవించు మనోవికారము), భయము, క్రోధము వీనితో సంబంధముకలవానికి సంభవించినజ్వరంబును దేవాదిభూతవిశేషముల సంబంధముచే కల్గినజ్వరంబును అభిషఙ్గజజ్వర మగును.

కామాదిజనితాభిషంగజ్వరములయందు దోషసంబంధవివరణము.

మూ. కామశోకభయాద్వాయుః, క్రోధాత్పిత్తం త్రయో మలాః. 115
భూతాభిషఙ్గాత్ కుప్యన్తి భూతసామాన్యలక్షణాః,
భూతాధికారే వ్యాఖ్యాతం తదష్టవిధలక్షణమ్. 116

వ్యా. పైజెప్పినకారణములలో కామ-శోక-భయములను కారణములచే కల్గిన యభిషంగజ్వరముల మూటియందును వాతము ప్రకోపము నొందును. క్రోధమువలన కల్గినజ్వరమున పిత్తము ప్రకోపము నొందును. భూతావేశమున గల్గినజ్వరమున ఆయా భూతమునకు సామాన్యములైన లక్షణములు కల్గును. భూతాధికారప్రకరణమున దేవాదిభేదములచే నెనిమిదివిధములైన భూతము లావేశించినపుడు కల్గులక్షణములు వేరువేరుగ వివరింపబడినవి. అట్టి భూతములలో నేది యావహించి జ్వరము కల్గునో ఆభూతమునకు జెప్పినలక్షణములును త్రిదోషలక్షణంబులును కల్గునని భావము.

(ఉన్మాదచికిత్సితమున భూతోన్మాదమును వివరించునపుడు దేవ-ఋషి-పితృ-గంధర్వ-యక్ష-రాక్షస-బ్రహ్మరాక్షస-పిశాచములన్గ్రహముల నెనిమిది భేదములుగ జెప్పి అవి మనుజు నావహించునపుడు కల్గులక్షణములు "సౌమ్యదృష్టిం గమ్భీరమధృష్టం... పిశాచోన్మత్తం విద్యాత్" (చి. అ. ౯. సూ. ౨౦—౨౭) అను గ్రంథముచే వే వేరుగ వివరింపబడినవి. అట్టి దేవాదిగ్రహములలో నేగ్రహ మావహించి జ్వరముకల్గి ఆజ్వరమున నాగ్రహమునకు జెప్పినలక్షణములతోగూడ వాతాదిత్రిదోషలక్షణంబులు కల్గునని "త్రయో మలాః భూతాభిషంగాత్కుప్యన్తి భూతసామాన్యలక్షణాః." అ వాక్యముచే జెప్పబడినది.)

మతాంతరమున నభిషఙ్గజ్వర కారణములు.

మూ. విషవృక్షానిలస్పర్శాత్ తథాన్యైర్విషసమ్భవైః,
అభిషక్తస్య చాప్యాహుః జ్వరమేకేఽభిషఙ్గజమ్. 1
చికిత్సయా విషఘ్న్యైవ సశమం లభతే నరః,

వ్యా. విషవృక్షములయొక్కయు విషపుగాలియొక్కయు స్పర్శమువలనను, ఇ ములగు విషవస్తువులసంబంధమువలనను కల్గినజ్వరముకూడ అభిషంగజజ్వరమగుననికొంద చెప్పెదరు. అట్టి జ్వరము విషహరములగు చికిత్సలచేతనే శమించును.

అభిచారాఽభిశాపజ్వరములు, వానిలక్షణములు.

మూ. అభిచారాఽభిశాపాభ్యాం సిద్ధానాం యః ప్రవర్తతే. 1
సన్నిపాతజ్వరో ఘోరః స విజ్ఞేయస్సుదుస్సహః,
సన్నిపాతజ్వరస్యోక్తం లిఙ్గం యత్తస్య తత్ స్మృతమ్. 1

వ్యా. మంత్ర-ఔషధ-తపస్సులచేతను శమదమాదిగుణవిశేషములచేతను సిద్ధుల నున్నమహనీయులచే నొసగబడిన యభిచార (హింసార్థముగ నథర్వవేదమున చెప్పబడి హోమాదివిధులచే నైనజ్వరము ఆభిచారికజ్వరము. అట్టి మహనీయులచే నొసగబ శాపమువలన గల్గినజ్వరము అభిశాపజజ్వరము. ఈకారణములచే గల్గినజ్వరమున త్రిదో ములును ప్రకోపమునొంది సన్నిపాతజ్వరమునకు జెప్పినలక్షణములు కల్గి మిక్కి క్రూరమై యోరువరానిదగును.

అభిచార-అభిచాపజ్వరముల గుర్తించువిధము.

మూ. చిత్తేన్ద్రియశరీరాణాం అర్తయోఽన్యాశ్చ నైకశః,
ప్రయోగం త్వభిచారస్య దృష్ట్వా శాపస్య చైవ హి. - 1

స్వయం శ్రుత్వాఽనుమానేన లక్ష్యతే (లక్షయేత్) ప్రశమేన వా,
వైవిధ్యాదభిచారస్య శాపస్య చ తదాత్మకే. 121
యథా కర్మప్రయోగేణ లక్షణం స్యాత్ పృథగ్విధం,

వ్యా. మరియు పైరెండుజ్వరములయందును మనస్సుకును, చక్షురాదీంద్రియముల కును, శరీరమునకును పలుదెరంగులైన బాధలు కల్గును. మరియు అభిచారము యొక్కయు శాపముయొక్కయు ప్రయోగమును తాను స్వయముగ చూచియైనను ప్రామాణికుల వాక్యముల వినియైనను, విరుద్ధచికిత్సాదులచే శాంతిబొందుటచే ననుమానించి యూహించియైనను గమనించవలెను. అట్టి యభిచార-అభిశాపములు పలుదెరంగులైయుండును కావున వానివలన గల్గినజ్వరములయందు ఆయాప్రయోగమునకు దగిన ప్రత్యేకములగు కార్యములును లక్షణములును వేరువేరుగ నుండును. (కావున అట్టి లక్షణాదులబట్టి ప్రయోగశాపవిశేషముల స్వరూపమును నిర్ణయింపవలెనని భావము.)

కామాదిజ్వరముల ప్రత్యేకలక్షణములు.

మూ. ధ్యాననిశ్శ్వాసబహుళం లిఙ్గం కామజ్వరే స్మృతమ్. 122
శోకజే బాష్పబహుళం; త్రాసప్రాయం భయజ్వరే,
క్రోధజే బహుసంరమ్భం; భూతావేశే త్వమానుషమ్. 123
మూర్ఛామోహమదగ్లానిభూయిష్ఠం విషసమ్భవే,
కేషాఞ్చిదేషాం లిఙ్గానాం సన్తాపో జాయతే పురః. 124
పశ్చాత్తుల్యం తు కేషాఞ్చిత్ ఏషు కామజ్వరాదిషు,
కామాదిజానాం ఉద్దిష్టం జ్వరాణాం యద్విశేషణమ్. 125
కామాదిజానాం రోగాణాం అన్యేషామపి తత్ స్మృతం,

వ్యా. కామముచే గల్గిన జ్వరమునందు తనకు దేనివిషయమై కామము కల్గెనో దానినే నిరంతరముగ మనస్సున తలచుచు తలపోయుచుండును. అధికముగ నిట్టూర్పు నిగుడించును. శోకముచే గల్గినజ్వరమునం దధికముగ కన్నీళ్లు కార్చుచుండును. భయముచే గల్గినజ్వరమున కంపము మున్నగు భయలక్షణములు మెండుగనుండును. కోపముచే గల్గినజ్వరమునం దౌద్ధత్య మధికముగ నుండును. భూతావేశముచే గల్గినజ్వరమున మనుష్యుల కలవికానికార్యముల జేయుచుండును. విషానుషంగజ్వరమున మూర్ఛయు, మైకంబును, మత్తును, బడలికయు విశేషముగ నుండును. మరియు పైజెప్పిన కామాది

జ్వరములకు జెప్పిన లక్షణములలో కొన్నిటికి మునుపు జ్వరసంతాపము కల్గును. పిమ్మట తక్కిన లక్షణములు కల్గును.

మరియు పైజెప్పిన కామాదిజ్వరములకు జెప్పిన ఆయాలక్షణములు అట్టికామాదులచే గల్గిన తక్కినరోగములయందును విశేషముగ గన్పట్టును.

(ఇచ్చట కామాదిజ్వరములకు వేరువేరుగ జెప్పిన వాతాదిదోషముల లక్షణములే కాక యిచ్చట వేరువేరుగ జెప్పబడిన విశేషలక్షణములు ప్రధానముగ నుండునని యెరుంగునది)

—— కామాదిజ్వరముల బలభేదము. ——

మూ. మనస్యభిహతే పూర్వం కామాద్యైర్న తథా బలమ్. 126
జ్వరం ప్రాప్నోతి వాతాద్యైః దేహో యావన్న దుష్యతి,
దేహే చాభిహతే పూర్వం వాతాద్యైర్న తథా బలమ్. 127
జ్వరః ప్రాప్నోతి కామాద్యైః మనో యావన్న దూష్యతి,

వ్యా. పైజెప్పబడిన కామాదిజ్వరముల మనస్సంబంధములగు కామక్రోధాదులచే మనస్సునం దభిఘాతము తొలుత కల్గినయెడ శారీరదోషములగు వాతాదులచే శరీరము దుష్టము కాకమునుపు జ్వరము బలవత్తరము కానోపదు. వాతాదిశారీరదోషములచే తొలుత శరీరమునందు వ్యాప్తి కల్గినచో కామాదులచే మనసునం దభిఘాతము కల్గునంత వరకును జ్వరము బలవత్తరము కానోపదు. (ఈశ్లోకములు కొన్ని పాతప్రతులలో కానరావు).

—— అభిఘాతజ-దోషజ జ్వరములకు పరస్పరభేదము. ——

మూ. తే పూర్వం కేవలాః పశ్చాన్నిజైః వ్యామిశ్రలక్షణాః. 128
హేత్వౌషధవిశిష్టాశ్చ భవన్త్యాగన్తవో జ్వరాః,

వ్యా. అట్టి యాగంతుజ్వరములయందు తొలుత కామాది (అభిఘాత) కారణములచే గల్గుజ్వరములకు వేరువేర జెప్పినలక్షణములు మాత్రము కల్గియుండి పిదప వాతాదిసంబంధమునంజేసి యట్టి వాతాదిదోషలక్షణములతో గూడియుండును. మరియు నాగంతుజ్వరములు దోషజజ్వరములకన్న నితరములైన యభిఘాతాదికారణములచే జనించుటచేతను, వానికి చికిత్సలు పరిషేకము మంత్రములు మున్నగునవి వేరుగ నుండుట చేతను దోషజములకన్న నభిఘాతజములు భిన్నములని యెరుంగునది. (ఇత్తెరంగున "వ్యాసతో విధిభేదాచ్చ పృథగ్భిన్నస్య చాకృతిమ్" అని అధ్యాయప్రారంభమున చెప్పిన

ప్రశ్నమునకు విధిభేదవివరణమున 'ద్వివిధో విధిభేదేన......అష్టవిధో జ్వరః'' అని నిర్దేశింపబడిన జ్వరము లెనిమిదియు వివరింపబడినవి).

సర్వజ్వరసంప్రాప్తి.

మూ. సంసృష్టాస్సన్నిపతితాః పృథగ్వా కుపితా మలాః. 129
రసాఖ్యం ధాతుమన్వేత్య పక్తిం స్థానాత్ (పక్తిస్థానాత్)నిరస్య చ,
స్వేన తేనోష్మణా చైవ కృత్వా దేహోష్మణో బలమ్. 130
స్రోతాంసి రుద్ధ్వా సమ్ప్రాప్తాః కేవలం దేహముల్బణాః,
సన్తాపమధికం దేహే జనయన్తి నరస్తదా. 131
భవత్యత్యుష్ణసర్వాఙ్గో జ్వరితస్తేన చోచ్యతే,

వ్యా. వాతాదిదోషములు రెండేసి కలిసియైనను మూడునొక్కటిగ జేరియైనను ఒక్కొకదోషము వేరువేరుగ నైన వానివానికిజెప్పిన ప్రకోపకారణములగు మిథ్యాహార విహారాదులచే ప్రకోపమునొంది, రసధాతువున జేరి, గ్రహణిస్థానమున నున్నపాచకాగ్నిని స్వస్థానమునుండి బైటవెడలించి, అట్టివాతాదిదోషములకు సహజమగు (దోషాగ్ని సంబంధమైన వేడిచేతను, పాచకాగ్నికి జేరిన వేడిచేతను, శరీరమున స్వాభావికమైన వేడికి మిక్కిలిబలము కల్గించి (వృద్ధినందించి), శరీరమునందలి మూత్రపురీషస్వేదాదులు వెడలు స్రోతోమార్గముల నడ్డగించి, శరీరమునందెల్ల నుత్కటముగ వ్యాపించి, శరీరమునందు మిక్కుటమగు సంతాపమును (వేడిని) కల్గించును. దానంజేసి జ్వరపీడితుడు సర్వాంగములయందును మిక్కిలి యధికమైన వేడి కల్గియుండును. (ఇది సర్వజ్వరసాధారణమైన సంప్రాప్తిస్వరూపము).

ఇచ్చట పక్తిశబ్దముచేత ఆహారమును పాకమునొందించు జాఠర పాచకాగ్ని గ్రహింపబడును.

జ్వరమున చెమటబట్టకుండుటకు కారణము.

మూ. స్రోతసాం సన్నిరుద్ధత్వాత్ స్వేదం నానాఽధిగచ్ఛతి. 132
స్వస్థానాత్ ప్రచ్యుతే చాగ్నౌ ప్రాయశస్తరుణే జ్వరే,

వ్యా. పైజెప్పినరీతిగ వాతాదిదోషములు శరీరమునందలి స్రోతోరంధ్రముల నన్నిటి నడ్డగించి యుండుటంబట్టియు జాఠరాగ్ని స్వస్థానమునుండి చలించియుండుటచేతను ప్రాయికముగ జ్వరము వ్యాపించినపుడు తరుణజ్వరమున మనుజునకు చెమటబట్టకుండును. (పాచకాగ్నియు బైటవెడలుటంజేసియు ఆహారము జీర్ణము కాకుండును.)

పైజెప్పబడిన జ్వరసంప్రాప్తి అధ్యాయప్రారంభమున సూత్రాత్మకము నిర్దేశించ కున్నను క్రమప్రాప్త సామజ్వరనిరూపణమున అరుచి అవిపాకము మున్నగు లక్షణముల జెప్పుటకై సంప్రాప్తి చెప్పబడినదని యెరుంగునది. (ఇచ్చట "ప్రాయశః" అని చెప్పుట చేత కొన్ని జ్వరములయందు విశేషముగ చెమట వెడలుననియు నెరుంగునది.)

ఆమజ్వరలక్షణము.

మూ. అరుచిశ్చాఽవిపాకశ్చ గురుత్వముదరస్య చ. 133
హృదయస్యాఽవిశుద్ధిశ్చ తన్ద్రా చాలస్యమేవ చ,
జ్వరోఽవిసర్గీ బలవాన్ దోషాణామప్రవర్తనమ్. 134
లాలాప్రసేకో హృల్లాసః క్షున్నాశో విరసం (విశదం) ముఖం,
స్తబ్ధసుప్తగురుత్వం చ గాత్రాణాం బహుమూత్రతా. 135
న విట్ జీర్ణా న చ గ్లానిః జ్వరస్యామస్య లక్షణం,

వ్యా. (అధ్యాయప్రారంభమునందలి నిర్దేశక్రమమున "వ్యాసతో విధిభేదాచ్ఛ... లిఙ్గమామస్య జీర్ణస్య" అని విధిభేదానంతరము నిర్దేశింపబడిన ఆమజ్వరలక్షణము నిరూపింపబడును)—అరుచి, అవిపాకము (ఆహారము జీర్ణము గాకుండుట), ఉదరము బరువుగ నుండుట, హృదయమున పసరు మున్నగుదోషము జేరి శుద్ధముగా కుండుట, కునికిపాటు, అలసట, జ్వరమువిడుదల లేక నిరంతరముగ ననుసరించి బలిష్ఠమై యుండుట, మలసంబంధములగుదోషములు వెడలకుండుట, నోట జొల్లు కారుట, ఓకరింతలు వచ్చుట, ఆకలి లేకుండుట, నోటికి మధురాదిరసములు తెలియకయైనను లేక ఒకరసము పేరొకటిగనైన నుండుట, అవయవములు స్తంభించి స్పర్శము దెలియక బరువుగనుండుట, మూత్రము అధికముగ పలుమారు వెడలుట, పురీషము, పక్వము గాకుండుట, శరీరమున మాంసము శుష్కించకుండుట, ఇవి యన్నియు ఆమజ్వరలక్షణ ములు. (శరీరమునందలి రసాదిధాతుగత మలములును వాతాదిదోషంబులును పక్వములు కాకుండునంతవరకును జ్వరము ఆమమనబడును. అయ్యవి పక్వములైనపిదప పక్వ (నిరామ) జ్వరమనియు జెప్పబడును.)

పచ్యమానజ్వరలక్షణము.

మూ. జ్వరవేగోఽధికస్తృష్ణా ప్రలాపః శ్వసనం భ్రమః. 136
మలప్రవృత్తిరుత్క్లేశః పచ్యమానస్య లక్షణం,

వ్యా. దోషములును మలములును పరిపాకావస్థ నొందుచుండుజ్వరము పచ్యమానజ్వర మనబడును. అట్టి పరిపాకావస్థనుండు జ్వరమున జ్వరవేగం బధికముగ నుండును. దప్పియు, అసంబద్ధప్రలాపంబును, శ్వాసంబును, కలుగును. ఒడలు తిరుగున ట్లుండును. మలమూత్రస్వేదాదులు వెడలును. ఓకరింత లధికమగును. (ఇవి పచ్యమాన జ్వరలక్షణములు).

నిరామ (జీర్ణ) జ్వరలక్షణము.

మూ. క్షుత్ క్షామతా లఘుత్వం చ గాత్రాణాం జ్వరమార్దవమ్. 137
దోషప్రవృత్తిరష్టాహో నిరామజ్వరలక్షణం,

వ్యా. దోషములును మలములును పక్వమై నిరామావస్థ నుండుజ్వరమున ఆకలి కల్గి శరీరము బడలి అవయవములు తేలికగా నుండును. తలనొప్పి మున్నగుబాధలుడిగి జ్వరము తీవ్రతనుడిగి స్వల్పముగ నుండును. మలమూత్రాదులు సకాలమున సరళముగ వెడలును. ఇది నిరామజ్వరలక్షణము. మరియు క్షుదాదిలక్షణములు కల్గకున్నను జ్వర ప్రారంభదినమునుండి యెనిమిది దినములు కడచిన జ్వరంబును నిరామజ్వరమనియే చెప్పబడును. క్షుదాదిలక్షణయుక్తమై యెనిమిది దినములు కడచినజ్వరంబును నిరామమే యగును. (ఇత్తెరంగున నిరామజ్వరలక్షణములు మూడు తెరంగుల నుండును.)

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ఆకలి మున్నగు నిరామలక్షణములు ఎనిమిదిదినములకుముందే కల్గియున్నచో నది నిరామజ్వరమగును. కావున నట్టిసమయమున శమనరూపచికిత్స జేయ నర్హముగనుండును. ఏడుదినములును కడచినజ్వరము ఎనిమిదవ దినము మొదలు జేసి ఆకలిమున్నగు నిరామలక్షణములు కనబడక ఆమలక్షణములు అనువర్తించి యున్నను అదియే నిరామమే యగును. కావున అట్టియవస్థయందును చికిత్స జేయనగును. అందును అష్టాహప్రభృతికాలమున ఆకలిమున్నగులక్షణములు లేనియెడ దోషములు పక్వములగుటకై పాచనరూపకషాయమును త్రాగించవలెను. నిరామావస్థ నున్నచో శమనరూపకషాయమును త్రాగించవలెను. ఈయభిప్రాయముచేతనే "పాచనం శమనీయం వా కషాయం పాయయేత్తు తమ్" అని అష్టాహప్రభృతికాలమున కూడ పాచనశమనరూపచికిత్సలు వికల్పముగ విధింపబడినది. ఈవివరణమునే ఖరనాదు డిట్లు చెప్పెను:—"న చ నిస్సృష్టతైవైకా నిరామజ్వరలక్షణమ్, చిరాదపి హి పచ్యన్తే సన్నిపాత జ్వరే మలాః, సప్తరాత్రాతివృత్తిం చ క్షామతాది చ లక్షణమ్, తస్మాదేతద్ద్వయం(బుద్ధ్వా) దృష్ట్వా నిరామం జ్వరమాదిశేత్."

సుశ్రుతాచార్యుడును ఎనిమిదిదినములకు ముందును నిరామలక్షణములు కాన వచ్చినయెడ చికిత్స జేయదగునని యిట్లు చెప్పెను:— "అర్వాగపి చ దేయం స్యాత్

భేషజం దోషపాకతః" మరియు నేడుదినములు గడచి నిరామలక్షణములును గానవచ్చినచో నిశ్శంకముగ చికిత్స జేయవచ్చును. (ఇత్తెరంగున "లిఙ్గమామస్య జీర్ణస్య" అని నిర్దేశింపబడిన ఆమ-జీర్ణ జ్వరలక్షణములు చెప్పబడినవి.)

ఆమ (నవ) జ్వరమున వివర్జింపవలసినవిషయములు.

మూ. నవజ్వరే దివాస్వప్నస్నానాభ్యఙ్గాऽన్నమైథునమ్. 138
క్రోధప్రవాతవ్యాయామకషాయాంశ్చ వివర్జయేత్,

వ్యా. పైజెప్పబడిన ఆమ (నవ) జ్వరమున (జ్వరము ఆమావస్థ నుండునపుడు) పగటినిద్రయు, స్నానంబును, అభ్యంగనంబును, గురువగునాహారమును చేయుటయు, స్త్రీసంగమంబును, క్రోధంబును, ప్రబలమైనగాలిని సేవించుటయు, శరీరపరిశ్రమమును జేయుటయు, కషాయంబును వీనినన్నిటిని వదలవలెను.

"సౌషధం చ క్రియాక్రమమ్" అని నిర్దేశింపబడినక్రమము ననుసరించి ఆమ జ్వరచికిత్సాది విధానము పైగ్రంథముచే చెప్పబడును. అందు నిర్దేశక్రమమున తొలుత ఔషధము నిర్దేశింపబడినను 'సౌషధ' మనునది 'క్రియాక్రమ'మునకు విశేషణమగుట వలన నప్రధానమని తలంచి ప్రధానముగ నిర్దేశింపబడిన క్రియాక్రమము చెప్పబడును. అందును హితము కానిదానిని విసర్జించుట ప్రధానంబని త్యజించవలసిన దివాస్వప్నాదులు తొలుత చెప్పబడినవి.

ఇచ్చట అన్నశబ్దముచేత గుర్వన్నమని యర్థము. కావుననే హారీతమున నిట్లు చెప్పబడినది:—"నవజ్వరే వ్యవాయాదిప్రత్యేకం దోషకోపనమ్, గుర్వన్నభోజనాచ్చాపి విష్టమ్భో దోషకోపనమ్."

తరుణజ్వరమున లంఘనచికిత్సావిధి.

మూ. జ్వరే లఙ్ఘనమేవాదావుపదిష్టం, ఋతే జ్వరాత్. 139
క్షయాऽనిలభయక్రోధకామశోకభ్రమోత్థజ్వరాత్,

వ్యా. క్షయము (ధాతుక్షయము, లేక రాజయక్ష్మము)న కల్గినజ్వరమును, వాతము భయము క్రోధము కామము శోకము భ్రమము అను నీకారణములచే గల్గిన జ్వరంబును దక్క తక్కినజ్వరములయందు ఆమావస్థయందు తొలుత లంకణమునే చేయించవలెను.

జ్వరమున లంఘనముచే గల్గుప్రయోజనము.

మూ. లఙ్ఘనేన క్షయం నీతే దోషే సన్ధుక్షితేఽనలే. 140

విజ్వరత్వం లఘుత్వం చ క్షుచ్చైవాస్యోపజాయతే,
(లాఘవం చ శరీరస్య క్షుచ్చైవాస్యోపజాయతే)
ప్రాణాఽవిరోధినా చైనం లఙ్ఘనేనోపపాదయేత్. 141
బలాధిష్ఠానమారోగ్యం యదర్థోఽయం క్రియాక్రమః,

వ్యా. లంఘనముచే దోషములు క్షీణించి మందగించియుండు జాఠరాగ్ని రగులుకొని యున్నపుడు జ్వరము తగ్గి శరీరము చుల్కనై యాకలి పుట్టును. మరియు జ్వరపీడితునకు లంకణము చేయించునపుడు దానివలన శరీరమునందలి బలము తగ్గకయుండవలెను. చికిత్స ఆరోగ్యమునుద్దేశించి చేయబడును. అట్టిశరీరారోగ్యము బలము నాధారముగ జేసికొని యుండును. (కావున శరీరబలమును తగ్గనీయక జ్వరితునకు లంఘనరూపమగు చికిత్స జేయవలెననుట.)

తరుణజ్వరమున లంఘనాదిపాచనములు.

మూ. లఙ్ఘనం స్వేదనం కాలః యవాగ్వస్తిక్తకో రసః. 142
పాచనాన్యవిపక్వానాం దోషాణాం తరుణే జ్వరే,

వ్యా. లంకణముచేయించుట, చెమట బుట్టించుట, అష్టాహ కాలనియమము (ఎనిమిదిదినముల కాలము నిరీక్షించి యుండుట), యవాగువులు, చేదురసము, ఇవి యన్నియు తరుణజ్వరమున పక్వములుగాక యామావస్థ నుండుదోషములను పాకము జేయును.

ఆయాజ్వరమునకు దగిన ఉష్ణ-శృతశీతజలపాననియమము.

మూ. తృష్యతే సలిలం చోష్ణం దద్యాద్వాతకఫాత్మజే (కే). 143
మద్యోత్థే పైత్తికే చాథ శీతలం తిక్తకైశ్శృతం,
దీపనం పాచనం చైవ జ్వరఘ్నముభయం హి తత్. 144
స్రోతసాం శోధనం బల్యం రుచిస్వేదకరం శివం,

వ్యా. వాతజ్వరమునందును, కఫజ్వరమునందును, వాతకఫజ్వరమునందును దప్పికలిగినయెడ వేడిగనుండుజలమును త్రాగించవలెను. మద్యపానమున గల్గినజ్వరమునందును, పిత్తప్రకోపమున గల్గినజ్వరమునందును దప్పికి క్రింద చెప్పబడు ముస్తాపర్పటాదుల జేర్చి కాచబడినజలమును చల్లగ చల్లార్చి త్రాగించవలెను. పైజెప్పిన ఉష్ణజలంబును ముస్తాపర్పటాదుల జేర్చి కాచి చల్లార్చిన శీతజలంబును అగ్నిని దీపింపజేయును. ఆహారమును పచింపజేయును. జ్వరమును హరించును. స్రోతోరంధ్రముల శుద్ధములుగ జేయును.

బలమును కల్గించును. రుచిని బుట్టించి చెమట పుట్టించును. కావున పైజెప్పినజ్వరముల యందు దప్పి కల్గినప్పుడు అట్టిజలమును త్రాగించుట చాల మంచిది.

ఇచ్చట కఫపిత్తజ్వరమునకును త్రిదోష (సన్నిపాత) జ్వరమునకును పానీయము విశేషవిధిగ చెప్పియుండలేదు. అయినను విమానస్థానమున "కిన్ను ఖలు జ్వరితేభ్యః పానీయముష్ణం ప్రయచ్ఛన్తి" (విమాన. అ. ౧౩) అని యుపక్రమించి-జ్వరితస్య... పాచనార్థం పానీయముష్ణం ప్రయచ్ఛన్తి భిషజః" అని సామాన్యముగ విధింపబడిన ఉష్ణజలపానీయము నుపయోగించవలెనని యెరుంగునది.

జ్వర-పిపాసాహరముస్తాదిషడఙ్గపానీయము.

మూ. ముస్తపర్పటకోశీరచన్దనోదీచ్యనాగరైః. 145
శృతశీతం జలం దద్యాత్ పిపాసాజ్వరశాన్తయే,

వ్యా. తుంగగడ్డలు, పర్పాటకము, వట్టివేరు, శ్రీగంధము, ఏలకులు, శుంఠి ఈయారిటిని సమభాగములుగ జేర్చి (పానీయసాధనపరిభాషానుసారముగ) కాచి చల్లార్చిన జలమును దప్పికి త్రాగించినయెడ దప్పియు జ్వరంబును శమించును.

పానీయజలసంస్కారపరిభాష నిట్లెరుంగునది:—"యదప్సు శృతశీతాసు షడఙ్గాది ప్రయుజ్యతే, కర్షమాత్రం తతో దత్వా సాధయేత్ప్రస్థికోఽమ్భసి, అర్ధశృతం ప్రయోక్తవ్యం పానే పేయావిసంవిధా." పానార్థమైన శృతశీతజలసంస్కారమున షడంగాది ద్రవ్యము నుపయోగించునపుడు అట్టి షడంగాదిద్రవ్యములను ఒకప్రస్థజలమున కర్షమాత్రమును జేర్చి అర్ధభాగము మిగుల కాచి వడగట్టి చల్లార్చి త్రాగించునది. ఈపరిభాష వృద్ధాచారసమ్మతమైనది.

జ్వరమున వమనౌషధ ప్రయోగార్హకాలము.

మూ. కఫప్రధానానుత్క్లిష్టాన్ దోషానామాశయస్థితాన్. 146
బుద్ధ్వా జ్వరకరాన్ కాలే వమ్యానాం వమనైర్హరేత్,

వ్యా. కఫమును ప్రధానముగ గల్గినవియు, ఓకరింతలు మున్నగువానితో గూడి గమనోన్ముఖములుగ నుండునవియునై ఆమాశయమున నుండు దోషములను పైజెప్పిన లక్షణములచే జ్వరకరములుగ చక్కగ నెరింగి యుక్తమైనకాలమున వమనకర్మకు నిషేధింపబడిన గర్భిణులు మున్నగువారు గాక తక్కిన వమనార్హులకు వారివారిప్రకృత్యాదులకు దగిన అయాపవమనద్రవ్యముల జేర్చిన యౌషధముచే వమనము జేయింపనగును. (ఇచ్చట "ఉత్క్లిష్టాన్" అని చెప్పినందువలన దోషములు స్వయముగనే గమనోన్ముఖ

ములుగ నున్నపుడే వమనము విధింపబడినది కావున ఈవమనవిధికిముందు దోషోత్క్లేశనమునకై జెప్పబడిన స్నేహస్వేదవిధు లనవసరములని యెరుంగునది.)

జ్వరమున అవస్థాభేదమునుబట్టి వమననిషేధము.

మూ. అనుపస్థితదోషాణాం వమనం తరుణే జ్వరే. 147
హృద్రోగం శ్వాసమానాహం మోహం చ జనయేద్భృశమ్,
(కాసం చ కురుతే భృశమ్)
సర్వదేహానుగాస్సామాః ధాతుస్థా అసునిర్హ్వారాః. (దుఃఖనిర్హ్వారాః)
దోషాః ఫలానామామానాం (ఫలేభ్య ఆమేభ్యః)స్వరసా ఇవ సాత్యయాః,

వ్యా. పైజెప్పబడిన "కఫప్రధానాన్ ......స్థితాన్" అనువాక్యముచేత దోషములు అనుప్రధానములై యామాశయమునసేజేరి గమనోన్ముఖంబులై యున్నపుడు వమనముచే వెడలింపనగునని చెప్పబడినది. అటుగాక దోషములు గమనోన్ముఖములు గాకున్నపుడు తరుణజ్వరమున వమనము జేయించుటకై యౌషధమును ప్రయోగించినయెడ హృద్రోగంబును శ్వాసంబును కడుపుబ్బరంబును మూర్ఛయుం కల్గును. ఏలయన— సామములైన దోషములు శరీరమునందెల్ల రసాదిధాతువులలో వ్యాపించి యున్నపుడు, పక్వములు గాకుండుఫలములనుండి స్వరసమును దీయుటకు కష్టముగనుండువిధముగ సర్వశరీరమున వ్యాపించి యామావస్థ నున్నదోషంబుల వెడలించుట కష్టసాధ్యముగ నుండును. (కావున అట్టియవస్థయందు వమనౌషధమును ప్రయోగింప దగదని భావము.)

జ్వరమున యవాగూప్రయోగము, దాన గల్గుగుణములు.

మూ. వమితం లఙ్ఘితం కాలే యవాగూభిరుపాచరేత్. 149
యథా స్వౌషధసిద్ధాభిః మణ్డపూర్వాభిరాదితః,
యావజ్జ్వరమృదూభావాత్ షడహం వా విచక్షణః. 150
తస్యాఽగ్నిర్దీప్యతే తాభిః సమిద్భిరివ పావకః,
తాశ్చ భేషజసంయోగాత్ లఘుత్వాచ్చాఽగ్నిదీపనాః. 151
వాతమూత్రపురీషాణాం దోషాణాం చాఽనులోమనాః,
స్వేదనాయ ద్రవోష్ణత్వాత్ ద్రవత్వాత్తృట్ప్రశాన్తయే. 152
ఆహారభావాత్ ప్రాణాయసరత్వాల్లాఘవాయ చ,
జ్వరఘ్నో జ్వరసాత్మ్యత్వాత్ తస్మాత్ పేయాభిరాదితః. 153

జ్వరానుపచరేద్ధీమాన్ ఋతే మద్యసముత్థితాత్,
మదాత్యయే మద్యనిత్యే గ్రీష్మే పిత్తకఫాధికే. 154
ఊర్ధ్వగే రక్తపిత్తే చ యవాగూర్న హితా జ్వరే,

వ్యా. జ్వరపీడితునకు పైజెప్పినవిధి ననుసరించి (తత్తదవస్థానుసారముగ) వమనము లంకణమును లేక రెంటిని చేయించినపిదప నేయేజ్వరమున నేయే యౌషధము పాచనమగునో అట్టియౌషధముల జేర్చి పక్వముచేయబడిన యవాగువులను ఆహారమునకు యుక్తమైనకాలమున నాహారమునకు బదులుగ నుపయోగింపనగును. అప్పుడును తొలుత మండము నుపయోగించి పిమ్మట యవాగువుల నుపయోగింపనగును. మరియు నట్టియవాగువులను జ్వరము తీవ్రత తగ్గి మృదుత్వము నొందువరకు నుపయోగింపనగును. ఒకవేళ మృదుత్వమును జెందకున్నను ఆరుదినములవరకును తప్పక యవాగు నుపయోగింపవలెను. అట్టి యవాగువు నుపయోగించుటవలన జ్వరితునకు జఠరాగ్ని చిదుగుల నుంచుటచే నగ్ని వృద్ధినొందువిధముగ కొంచెము కొంచెముగ వృద్ధినందును.

మరియు యవాగువులు ఔషధముల జెర్చుటవలనను స్వయముగ తేలికగా జీర్ణమగుస్వభావము కల్గియుండుటవలనను జాఠరాగ్నిని దీపింపజేయును. వాతమూత్రపురీషములను దోషములను అనులోమముగ నుండునట్లు చేయును. ద్రవంబును ఉష్ణగుణంబు నగుటవలన శరీరమున చెమట పుట్టించును. ద్రవముగ నుంటుటచే దప్పినణచును. ఆహారరూపం బగుటచే శరీరమునకు బలము కల్గించును. సరగుణము (వ్యాపించుస్వభావము) కల్గియుండుటచే తేలికగ జీర్ణమగును. జ్వరమునకు సాత్మ్యమగుటచే జ్వరహారమగును. ఇట్టిగుణములు కల్గియుండుటంజేసి తరుణజ్వరమున యవాగువు చాల హితముగ నుండును. కాని మద్యపానముచే గల్గిన జ్వరమునందు మాత్రము హితము కాదు కావున నుపయోగింపంజనదు.

మరియు మదాత్యయమునందును, మద్యమును నిత్యము పానముచేయుంనలవాటు కల్గినవారికిని, గ్రీష్మకాలమునందును, పిత్తకఫాదికజ్వరమునందును, ఊర్ధ్వగతరక్తపిత్తమునందును సంభవించిన జ్వరమునందు యవాగు నుపయోగింపం జనదు.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—జ్వరమున తొలుత వమనము చేయించినను దోషము చక్కగ నివర్తించక యుండునెడ నాటిదినము లంకణమును జేయించవలసియుండును. అట్టి సందర్భమున వమన-లంఘనముల రెంటిని చేసినపిదప యవాగువు నుపయోగింప దగియుండును. కావున "వమితం లఙ్ఘితం" అనుచోట వమనమునైనను లంఘనమునైనను రెంటినైనను జేసినపిదప నాహారకాలమున యవాగువు నుపయోగించుట

...తమని యర్థము. 'కాలే' అనుదానికి అన్నకాలమున నని యర్థము. ఈయర్థము ...శ్రుతమున "అన్నకాలే హితా పేయా యథాస్వం పాచనైః కృతా" అని చెప్ప...డినది.

⊸ జ్వరమున తర్పణవిధి. ⊷

...యా. తత్ర తర్పణమేవాగ్రే ప్రయోజ్యం (ప్రదేయం) లాజసక్తుభిః. 155
జ్వరాపహైః ఫలరసైః యుక్తం సమధుశర్కరం,

వ్యా. పైజెప్పబడిన మదాత్యయాదులచే గల్గిన జ్వరమునందు తొలుత పరి...పేలాలసత్తుపిండియందు జ్వరహరములగు ద్రాక్షపండు దానిమ్మపండు మున్నగు ఫలముల ...సమును కలిపి అందు తేనెను చక్కెరను జేర్చి తృప్తిని (ఆప్యాయతను) కల్గించు ...మిత్త ముపయోగించవలెను. జ్వరహరములగుఫలములు తంత్రాంతరమున నిట్లు చెప్పబడి ...వి:—"ద్రాక్షాదాడిమఖర్జూర ప్రియాలైః సపరూషకైః, తర్పణార్థేషు కర్తవ్యం ...ర్పణం జ్వరనాశనమ్." ద్రాక్షపండు దానిమ్మపండ్లు, ఖర్జూరపుపండు, మొగలిపండ్లు, ...ట్టీతపండ్లు, ఈపండ్లను తర్పణముచేయవలసిన జ్వరములయం దుపయోగించినచో జ్వర...రములుగ నుండునని యర్థము.

...యా. తతస్సాత్మ్యబలాపేక్షీ భోజయేజ్జీర్ణతర్పణమ్. 156
తనునా ముద్గయూషేణ జాఙ్గలానాం రసేన వా,

వ్యా. పైజెప్పినరీతిగ తర్పణరూపమైన లఘ్వాహారము జీర్ణమైనపిదప పలుచనైన ...ద్గయూషమునైనను జాంగలజంతువుల మాంసరసమునైనను కలిపి రోగియొక్క బల...ను సాత్మ్యమును గమనించి తత్తదనుసారముగ భుజింపజేయనగును. (జ్వరమున రోగి ...లహీనస్థితి నున్నతరి వానికి జఠరాగ్నియు బలము నుడిగియుండును కావున నట్టిబలహీను... తేలికయైన ముద్గయూషమును (పెసలకట్టును) కూర్చి యాహారమిడవలెను. ...గి కొంచెము బలము కల్గియుండునెడ జాఠరాగ్నియు నట్టిద యైయుండును కావున ...త్తరి కొంచెము గురుపదార్థమగు జాంగలమాంసరసమును జేర్చి యాహారమిడవలెను. ...రియు రోగి కలవాటు పైజెప్పిన రెంటిలో దేనియం దుండునో అద్దానిని కూర్చి ...హారమిడవలెను. ఈవిషయమునే "సాత్మ్య-బలాపేక్షీ భోజయేత్" అని తంత్ర...రు లుపదేశించిరి).

⊸ జ్వరితునకు అన్నకాలమున దంతధావనవిధి. ⊷

...యా. అన్నకాలేషు చాప్యస్మై విధేయం దన్తధావనమ్. 157
యోఽస్య వక్త్రరసస్తస్మాత్ విపరీతం ప్రియం చ యత్,

తదస్య ముఖవైశద్యం ప్రకాంక్షాం చాఽన్నపానయోః. 158
ధత్తే రసవిశేషాణాం అభిజ్ఞత్వం కరోతి యత్,
విశోధ్య ద్రుమశాఖాగ్రైః ఆస్యం ప్రక్షాళ్య చాసకృత్. 159
మస్త్విక్షురసమద్యాద్యైః యథాహారమవాప్నుయాత్,

వ్యా. మరియు రోగికి ఆహారము నిచ్చువేళకు మునుపు దంతధావనము చేయించవలెను. అయ్యది రోగినోట తత్కాలమున చేదుతీపి మున్నగు రసములతో (జ్వరస్వభావమునం జేసి) ఏరసముకల్గియుండునో దానికి విరుద్ధగుణము కల్గినరసముతో గూడినదియు, రోగికిష్టమైనదియు, నోటియందలి మలినము శుభ్రపరచి యన్నపానములయం దభిలాష పుట్టించునదియు, నోటికి మధురాదిరసముల స్వాభావికమైనరుచిని తెలుపునదియు నగు అత్తి చండ్ర మున్నగు దంతధావనసాధనములగు చెట్లపుడకలలో దేనినైన నొకదానిచే దంతధావనము చేయించవలెను. పిమ్మట సుఖోష్ణమైన నీళ్లచే నోటిని శుభ్రముగ పలుమారు కడిగి పుక్కిలించి యుమియవలెను. పిదప మీగడ, చెఱకురసము, మద్యము మున్నగువానిలో నొకదానిని నోటికి రుచిపుట్టి యాహారమునం దభిలాష కల్గుటకై తినవలెను.

జ్వరమున కషాయవిధానము.

మూ. పాచనం శమనీయం వా కషాయం పాయయేద్భిషక్. 160
జ్వరితం షడహేఽతీతే లఘ్వన్నప్రతిభోజితం,

వ్యా. జ్వరము ప్రారంభించినదినము మొదలుజేసి యారవదినము కడచినపిదప ఏడవదినమున తేలికయైన సుఖముగ జీర్ణముకాగలయన్నమును మిక్కిలి తక్కువయైన పరిమాణముతో నాహారముచేసిన రోగికి పాచనంబును, (ఆమావస్థనుండుదోషముల పచింపజేయు), లేక శమనీయంబును (పక్వములైన దోషముల శమింపజేయు) నగు కషాయరసమును ఎనిమిదవదినమున త్రాగింపవలెను.

ఇచ్చట నీనిర్ణయము నెరుంగునది:—దోషములు పక్వములైనను కాకున్నను ఏడుదినములవరకును తరుణజ్వర మనబడును. ఈనియమము "దోషప్రవృత్తి రష్టాహో నిరామజ్వరలక్షణమ్" అనుచోట వ్యాఖ్యానమున చెప్పబడినది. అట్టి తరుణజ్వరమున దోషములు పక్వములగుటకై లంఘనము స్వేదనము మున్నగునవి విధింపబడినవి. వమన లంఘనవిధులకు పిమ్మట నాహారార్థముగ యవాగూప్రయోగము విధింపబడినది. వీని నన్నిటిని తరుణజ్వరమున విధ్యుక్తప్రకారము తత్తదవస్థావిశేషములంబట్టి యథోచితముగ

నుపచరించినచో నారుదినములకు పిమ్మట దోషములు పక్వములైనయెడ నేడవదినమున లఘ్వాహారము నిప్పించి యెనిమిదవదినమున పక్వములైనదోషములు శమించుటకై శమన ద్రవ్యములచే సిద్ధమైన కషాయమును త్రాగింపవలెను. అట్టికాలమున దోషములు పక్వముగాకుండునెడ పాచనౌషధములచే సిద్ధమైన కషాయమును త్రాగింపవలెను. ఈ యభిప్రాయమునే తంత్రకారులు "పాచనం శమనీయం వా" అని రెండుపక్షములుగ నుపదేశించిరి.

కషాయరసనిషేధము.

మూ. స్తభ్యన్తే న విపచ్యన్తే (న చ్యవన్తే చ) కుర్వన్తి విషమజ్వరమ్.
దోషా బద్ధాః కషాయేణ స్తమ్భిత్వాత్తరుణే జ్వరే
న తు కల్పనముద్దిశ్య కషాయః ప్రతిషిద్ధ్యతే. 162
యః కషాయ(యః)కషాయస్స్యాత్ స వర్జ్యస్తరుణే జ్వరే,

వ్యా. కషాయరసము దోషముల చలించనీయక స్తంభింపజేయు స్వభావము కల్గినది. (ఈవిషయము "కషాయః స్తమ్భనశ్శీతః" (సూత్ర. అ-౨౬ శ్లో. ౮౧) అను వాక్యముచే నుపదేశింపబడినది). కావున తరుణజ్వరమునం దట్టి స్తంభనస్వభావముకల కషాయరసము నుపయోగించినచో ప్రకోపము నొందిన దోషములు స్తంభింపబడి ఆయా స్థానములయందే నిరోధింపబడి (చలింపక) నిలచి పాకమునొందక యుండును. విషమ జ్వరమును కల్గించును. కావున తరుణజ్వరమున కషాయరసము నుపయోగింపంజనదు. (ఈవిషయమును హారీతమున నిట్లుపదేశించిరి:—"న కషాయం ప్రశంసన్తి నరాణాం తరుణే జ్వరే, కషాయేణాకులీభూతాః దోషాః జేతుం సుదుస్సహాః").

మరియు పైజెప్పిన కషాయనిషేధము కల్పనాభేదముచే స్వరస-కల్క-శృత-శీత-ఫాంటములని చెప్పబడిన సాంకేతికమగు కషాయము నుద్దేశించి చెప్పినది కాదు. 'రసా లవణవర్జితాః' అని లవణరస మొక్కటి దక్క తక్కిన మధురాదిరసములైదిటిచే వేరు వేర చేయబడిన మధుర-అమ్ల-తిక్త-కటు-కషాయభేదముచే వేరువేర నేర్పడిన మధురకషాయ-అమ్లకషాయాదిభేదములచే నైదువిధములైన కషాయములలో కషాయకషాయము (కషాయరసద్రవ్యములచే చేయబడిన స్వరసాదికషాయము) తరుణజ్వరమున నిషేధింప బడినది.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—కషాయము షడ్రసములు లవణమొక్కటి దక్క తక్కిన యైదురసములు గలద్రవ్యములచే వేరువేరుగ కల్పనచేయుటవలన మధురకషాయము, అమ్లకషాయము, కటుకషాయము, తిక్తకషాయము, కషాయకషాయము

నని కషాయము ఆయారసమునుబట్టి యైదువిధముల నుండును. ఈవిషయము సూత్రస్థాన మున "కషాయయోనయః పఞ్చ—మధురకషాయః, అమ్లకషాయః, కటుకషాయః, తిక్తకషాయః, కషాయకషాయశ్చేతి తన్త్రే సంజ్ఞా" (సూత్ర. అ. ౪ సూ. ౧) అనువాక్యముచే చెప్పబడినది. అట్టి పంచవిధకషాయములు ఒక్కొకటియు స్వరసము, కల్కము, శృతము, శీతము, ఫాంటము, కషాయము ననియు కల్పనాభేదముచే నైదేసి భేదములు కల్గియుండును. ఈవిషయము "పఞ్చవిధం కషాయకల్పనమ్, ఇతి, తద్యథా:—స్వరసః, కల్కః, శృతః, శీతః, ఫాణ్టః, కషాయశ్చేతి" (సూత్ర. అ ౪ సూ. ౬) వీనివివరణ మంతయు విశదముగ నచ్చటనే చెప్పబడినది.

ఇచ్చట ప్రకృతమున తరుణజ్వరమున కషాయనిషేధవచనమున కషాయశబ్దముచే సామాన్యకషాయమును గ్రహింపనగునా? లేక కల్పనాభేదమున జేరినకషాయము నిషిద్ధమా? అని సందేహము. అందు కల్పనావిశేషమున జేరినకషాయము నిషిద్ధమన్నచో షడంగపానీయము విహితమైనను అవిధానశాస్త్రమునకు విరోధించును కావున మధురాదిభేదములలో జేరిన కషాయకషాయము (కషాయరసద్రవ్యములచే సిద్ధమైన కషాయము) నిషేధింపబడినదికాని కషాయకల్పనాభేదములలో జేరిన కషాయము నిషిద్ధము కాదు. అందును మధురాదికషాయములు పూర్వపూర్వము గురుత్వము కల్గియుండునది. "తేషాం యథాపూర్వం బలాధిక్యమ్" అను వాక్యముచే నుపదేశింపబడినది. "భేషజం హ్యామదోషస్య భూయో జ్వలయతి జ్వరమ్" అను సుశ్రుతవాక్యముచే తరుణజ్వరమున భేషజరూపమైన కషాయము నిషిద్ధము. ఈవాక్యములబట్టి కషాయరసముకలద్రవ్యములచే సిద్ధమైనస్వరసకల్కాదులు నిషిద్ధములు. తిక్తరససిద్ధమగు షడంగపానీయము తరుణజ్వరమున విధింపబడినది విరుద్ధము కానేరదు.

జ్వరమున యూషరసవిధానము.

మూ. యూషైః రసైరనమ్లైర్వా జాఙ్గలైర్వా రసైర్హితైః. 163
దశాహం యావదశ్నీయాత్ లఘ్వన్నం జ్వరశాన్తయే,

వ్యా. దానిమ్మరసము మున్నగు నమ్లరసముల జేర్చి యైనను చేర్చక యైనను సిద్ధముచేయబడిన యూషము (కట్టు)లతో నైనను, జాంగలజంతువులమాంసరసములతో నైనను చేర్పబడిన లఘుగుణముకల యన్నమును పదియవదినమువరకును మితమైన ప్రమాణముతో జ్వరము శమించుటకై తినవలెను. (ఇచ్చట జాఠరాగ్ని బలిష్ఠముగ నున్నపుడును, కఫము ప్రబలముగ నున్నపుడును యూషరసమును జేర్చి భుజింపవలె ననియు, వాతము ప్రబలముగ నున్నపుడును, బలహీనముగ నున్నపుడును మాంసరసమును

జేర్చి భుజింపవలెననియు అవస్థాభేదమునుబట్టి విధింపబడినది. రోగియొక్క సాత్మ్యమును జాఠరాగ్ని బలమునుబట్టి అమ్ల-అనమ్లభేదము చెప్పబడినది. మరియు "లఘ్వన్నం" అను చోట యెఱ్ఱవరిబియ్యము మున్నగునవి తేలికగ జీర్ణమగునుకావున వానిచే సిద్ధమైన యన్నమును మాత్రచే లఘువుగా భుజింపనగునని భావము. ఆరవదినమువరకును "షడహం వా విచక్షణః" యవాగువు ఆహారముగ విధింపబడినది కావున సప్తమదినము మొదలు పదియవదినమువరకును లఘ్వన్నభోజనము విహితమని యెరుంగునది.

జ్వరమున ఘృతపానకాలము.

మూ. అత ఊర్ధ్వం కఫే మన్దే వాతపిత్తోత్తరే జ్వరే. 164
పరిపక్వేషు దోషేషు సర్పిష్పానం యథాఽమృతం,

వ్యా. పదిదినములకు పిమ్మట కఫము మందముగను వాతపిత్తము లధికముగ నుండు జ్వరమున దోషములు పూర్తిగ పక్వములై యున్నపుడు ఘృతపానము అమృతమును బోలె మిక్కిలి హితముగ నుండును. (సకల జ్వరములయందు కాలమహిమంజేసి పది దినములకు పిమ్మట ప్రాయికముగ కఫము మందముగను వాతపిత్తములు అధికముగను ఉండును. కావున అట్టియవస్థయందు దోషములు పక్వములై యుండునెడ ఘృతపానము అమృతతుల్యమని యిచ్చట విధింపబడినది.)

జ్వరమునం దవస్థావిశేషమునుబట్టి ఘృతపాననిషేధము.

మూ. నిర్దశాహమపి జ్ఞాత్వా కఫోత్తరమలఙ్ఘితమ్. 165
న సర్పిః పాయయేద్వైద్యః కషాయైస్తముపాచరేత్,
(శమనైస్తముపాచరేత్.)

యావల్లఘుత్వాదశనం దద్యాన్మాంసరసేన చ. 166
బలం హ్యలం నిగ్రహాయ దోషాణాం బలకృచ్చ తత్,
(బలం హ్యలం దోషహరం పరం తచ్చ బలప్రదం)

వ్యా. జ్వరమున పదిదినములు కడచినపిమ్మట కూడ కఫము బలవత్తరమై లంఘిత లక్షణములు కానరాకున్నయెడ పైజెప్పిన ఘృతపానము చేయవగదు. అట్టియెడ శమన కషాయములచే రోగికి జ్వరము తీవ్రత యుడుగువరకు నుపచరించవలెను. మాంసరసమును గూర్చి యాహారము నిడవలెను. అట్టిసమయమున శరీరబలము దోషముల హరింప సమర్థమగును. మాంసరసము శరీరబలమును కల్గించును (కావున శరీరబలకరమగు మాంసరసముతో నాహారమిడినయెడ శరీరమునకు బలము కల్గి, దానివలన దోషములు హరించునని భావము.)

జ్వరమున క్షీరపానయుక్తకాలము.

మూ. దాహతృష్ణాపరీతస్య వాతపిత్తోత్తరం జ్వరమ్. 167
బద్ధప్రచ్యుతదోషం వా నిరామం పయసా జయేత్,

వ్యా. తాపంబును దప్పియు కల్గినవానికి వాతపిత్తము లధికముగను మలము బద్ధకముగనైనను, లేక కొంచెముగ వెడలుచునైన నుండిన నిరామజ్వరమునందు ఆవుపాలు త్రాగించవలెను. (పురీషము బద్ధగించియుండునెడ పాలు ఆట్టి బద్ధకమును విడదీయును. మలము బద్ధకముగ కొంచెముగ వెడలుచున్నను సరళముగ వెడలించును. కావున అట్టి యవస్థయందు క్షీరపానము మిగుల హితకరము. కావుననే క్షీరగుణముల వివరించుతరి యీతంత్రకారు లిట్లు చెప్పిరి:—'అతీసారే జ్వరే దాహే...పురీషే గ్రథితే పథ్యం వాత-పిత్తవికారిణామ్" (సూత్ర. అ. ౧) అగ్ని దీపనాదిగుణములు కల్గియుండుటం జేసియు మిక్కిలి హితకరమని యెరుంగునది.)

జ్వరితునకు వమనవిరేచనవిధి.

మూ. క్రియాభిరాభిః ప్రశమం న ప్రయాతి యదా జ్వరః. 168
అక్షీణబలమాంసాగ్నేః శమయేత్తం విరేచనైః,

వ్యా. పైజెప్పిన క్రియాక్రమము జేసినను జ్వరము బలిష్ఠమై శమింపకున్నవాడు జ్వరితునకు బలంబును మాంసపుష్టియు జఠరాగ్నిబలంబును క్షీణించకుండునెడ నట్టి జ్వరితునకు వమనవిరేచనములచే నాజ్వరమును శమింపజేయనగును.

వమనవిరేచనములు క్రూరము లగుటంజేసి పైజెప్పిన క్రియాక్రమముచే జ్వరము శమించకుండునెడ అట్టియవస్థయందు వమనవిరేచనముల ప్రయోగింపవలెగాని తొలుతనే ప్రయోగింపబడదని తంత్రకారుల యభిప్రాయము. మరియు నిచ్చట విరేచనశబ్దముచే వమనవిరేచనములు రెండును గ్రహింపబడును. ఈవిషయమును కల్పస్థానమున నిట్లుపదేశించిరి:—"ఉభయం వా శరీరమలవిరేచనాత్ విరేచనసంజ్ఞాం లభతే" (కల్ప. అ. ౧. సూ. ౪.) వమనవిరేచనములు రెండును శరీరమునందలి దోషములను మలములను వెడలించునవి కావున విరేచనశబ్దవాచ్యము లగునని యర్థము.

{ జ్వరముచే క్షీణించినవానికి విరేచననిషేధము, అట్టివానికి నిరూహవస్తివిధానము. }

మూ. జ్వరక్షీణస్య న హితం వమనం న విరేచనమ్. 169
కామం తు పయసా తస్య నిరూహైర్వా హరేన్మలాన్,

నిరూహో బలమగ్నిం చ విజ్వరత్వం ముదం రుచిమ్. 170
పరిపక్వేషు దోషేషు ప్రయుక్తః శీఘ్రమావహేత్,

వ్యా. జ్వరముచే క్షీణించినవానికి వమనంబును విరేచనంబును హితములు కానో పవు. వానికి పాలను త్రాగించియైనను నిరూహవస్తిప్రయోగముచే నైనను మలములను వెడలింపనగును. నిరూహవస్తి శరీరమును అగ్నిని వృద్ధినొందించును; జ్వరము నివర్తింప జేయును; సంతసమును రుచిని పుట్టించును. కావున దోషములు పూర్తిగ పక్వములై నపుడు అట్టి నిరూహవస్తిని ప్రయోగించినచో శీఘ్రముగ పైజెప్పినగుణముల గల్గించును అని భావము.

ఇచ్చట జ్వరముచే బలము మాంసము అగ్నియు క్షీణించక యుండువానికి వమన విరేచనముల చేయించవలెనని "అక్షీణబలమాంసాగ్నిః శమయేత్తం విరేచనైః" అను వాక్యముచే విధింపబడినది. జ్వరముచే క్షీణించియున్న వానికి విరేచనములు తగవనియు, క్షీరపానంబును నిరూహవస్తియు విధింపబడినవి. అందు క్షీరపానగుణములు మున్ను చెప్ప బడినది కావున నిచ్చట నిరూహగుణములు వేరుగ చెప్పబడినవి.

—— విరేచన-వస్తిప్రయోగములకు విషయభేదముచే ప్రయోగవిధి. ——

మూ. పిత్తం వా కఫపిత్తం వా పిత్తాశయగతం హరేత్. 171
స్రంసనం త్రీన్ మలాన్ వస్తిః హరేత్ పక్వాశయస్థితం,

వ్యా. పిత్తాశయమున జేరిన పిత్తము నైనను కఫపిత్తములనైనను విరేచనము వెడ లింపజేయును. పక్వాశయమున జేరిన వాతపిత్తకఫముల మూడిటిని వస్తి హరించును. (ఆమాశయగత కఫమును వమనము హరించునని "కఫప్రధానాన్" అని యుపక్ర మించి స్థలాంతరమున జెప్పబడినది. ఇత్తెరంగున స్థానభేదముచేతను దోషభేదముచేతను విరేచన-వస్తికర్మ విధానము చెప్పబడినది).

—— పురాణజ్వరమున ననువాసనవస్తిప్రయోగము. ——

మూ. జ్వరే పురాణే సంక్షీణే కఫపిత్తే దృఢాగ్నయే. 172
రూక్షబద్ధపురీషాయ ప్రదద్యాదనువాసనం,

వ్యా. (పండ్రెండుదినములు కడచినజ్వరము పురాణజ్వరము.) పురాణజ్వరమున కఫపిత్తములు క్షీణించి జాఠరాగ్ని దృఢముగ నున్నపుడు పురీషము రూక్షముగను బద్ధము గను ఉన్నయెడ అనువాసనవస్తిని ప్రయోగింపదగును.

జీర్ణజ్వరమున నస్యప్రయోగవిషయము.

మూ. గౌరవే శిరసశ్శూలే విబద్ధేష్విన్ద్రియేషు చ. 173
జీర్ణజ్వరే రుచికరం కుర్యాన్మూర్ధవిరేచనం,

వ్యా. జీర్ణజ్వరమున తల బరువుగను నొప్పి కల్గియు, చక్షురాదీంద్రియములు తమతమ వ్యాపారములయందు చక్కగ ప్రవర్తింపక బద్ధగించియు నున్నయెడ హితమైన శిరోవిరేచనమును (నస్యమును) ప్రయోగింపవలెను.

జీర్ణజ్వరమున నభ్యంగాదివిధానము.

మూ. అభ్యఙ్గాంశ్చ ప్రదేహాంశ్చ పరిషేకాఽవగాహనే. 174
విభజ్య శీతోష్ణకృతం కుర్యాజ్జీర్ణే జ్వరే భిషక్,
తైరాశు ప్రశమం యాతి బహిర్మార్గగతో జ్వరః. 175
లభన్తే సుఖమఙ్గాని బలం వర్ణశ్చ వర్ధతే,

వ్యా. జీర్ణజ్వరమునందు జ్వరము శీతకృతమా ? లేక ఉష్ణకృతమా ? అనువిషయమును చక్కగ గమనించి, తత్తదనుగుణముగ విభజించి యభ్యంగనములను, ప్రదేహములను (నలుగుపిండిలో నలుగుపెట్టికొనడమును), పరిషేకములను (నీళ్లచే శరీరమును తడుపుట), అవగాహస్నానమును జ్వరితునకు చేయించవలెను. (శీతకృతమైన జ్వరమునందుష్ణాభిప్రాయము కల్గును. ఉష్ణకృతమైనజ్వరమునందు శీతస్పర్శాదులయందభిలాష కల్గును. ఈవిషయము "వాతపిత్తాత్మకశ్శీతం ఉష్ణం వాతకఫాత్మకః, ఇచ్ఛత్యుభయమేతత్తు జ్వరో వ్యామిశ్రలక్షణః" అనుశ్లోకమున సౌమ్యాగ్నేయభేదవివరణమున జెప్పబడినది. అట్టియెడ శీతకృతమైన ఉష్ణాభిప్రాయము కల్గియుండును కావున తదనుగుణముగ శీతగుణాదులు కల అభ్యంగప్రదేహముల జేయవలెననియు, ఉష్ణకృతజ్వరమున శీతాభిప్రాయము కల్గియుండును కావున శీతస్పర్శాదివిశిష్టములగు నభ్యంగప్రదేహాదుల జేయవలెననియు నుద్దేశించి 'విభజ్య శీతోష్ణకృతం' అని చెప్పబడినది.)

అట్టి యభ్యంగాదులవలన బహిర్మార్గమున జేరిన జ్వరము శమించును. అవయవములకు సుఖము కల్గును. శరీరబలంబును వర్ణంబును వృద్ధినందును. (నస్యప్రయోగముపరకు జెప్పిన క్రియాక్రమము అంతఃపరిమార్జనరూపము. పైజెప్పబడిన అభ్యంగప్రదేహాదులు బహిఃపరిమార్జనము).

జీర్ణజ్వరమున ధూపన-అఞ్జనప్రయోగము.

మూ. ధూపనాఽఞ్జనయోగైశ్చ యాన్తి జీర్ణజ్వరాశ్శమమ్. 176
త్వఙ్మాత్రశేషా యేషాం చ భవత్యాగన్తురన్వయః,

వ్యా. అంగతుకారణమున జనించి రక్తాదిధాతువుల వదలి త్వక్కును (చర్మమును) మాత్రము శేషించియుండు జీర్ణజ్వరములు ధూపనము (పొగబట్టుట), అంజనము, ఈ రెండు ప్రయోగములచేత శమించును.

మూ. ఇతి క్రియాక్రమస్సిద్ధో జ్వరఘ్నస్సమ్ప్రకాశితః. 177
యేషాం త్వేష క్రమస్తాని ద్రవ్యాణ్యూర్ధ్వమతః శృణు,

వ్యా. ఇత్తెరంగున జ్వరహారంబును సిద్ధంబును (ఫలవంతమును) నగు క్రియాక్రమము (చికిత్సాప్రణాళిక) చక్కగ వివరించి చెప్పబడినది. పైజెప్పిన క్రియాక్రమమునకు యవాగువు యూషమున్నగు వాని కుపయోగింపదగిన ద్రవ్యముల నీక్రింద వివరించెద వినుము.

మూ. రక్తశాల్యాదయః శస్తాః పురాణాష్షష్టికైస్సహ. 178
(రక్తశాల్యాదయశ్శస్తాః శాలయష్షష్టికైస్సహ)
యవాగ్వోదనలాజార్థే జ్వరితానాం జ్వరాపహాః,

వ్యా. జ్వరపీడితులకు పైజెప్పిన క్రమమున యవాగువు, అన్నము, పేలాలు, ఈమూఁడువిధములగు నాహారముల సిద్ధము జేయుటకై ఎఱ్ఱవడ్లధాన్యంబును అరువదినాళ్ల సంబావులు మున్నగునవియు ప్రాతవిగనుండునవి జ్వరహారంబులై చాల ప్రశస్తములుగ నుండును. (సూత్రస్థానమున "శూకధాన్యం శమీధాన్యం సమాతీతం ప్రశస్యతే" (సూ. అ. ౨౭) అని చెప్పియుండుటచే ప్రాతవియే ప్రశస్తములని తెలియుచున్నవి. అయినను పొరబాటుచేనైనను క్రొత్తవి యుపయోగింప వగదని నిర్ణయించుటకై యిచ్చట "పురాణాః" అని మరల నియమింపబడినది.)

జ్వరమునం దుపయోగింపదగిన పది యవాగువులు.

మూ. లాజపేయాం సుఖజరాం పిప్పలీనాగరైః శృతామ్. 179
పిబేజ్జ్వరీ జ్వరహారాం క్షుద్వానల్పాగ్నిరాదితః,
అమ్లాఽభిలాషీ తామేవ దాడిమామ్లాం సనాగరామ్ 180
సృష్టవిట్ పైత్తికో వాథ శీతాం మధుయుతాం పిబేత్,
పేయాం వా రక్తశాలీనాం పార్శ్వవస్తిశిరోరుజి. 181
శ్వదంష్ట్రాకణ్టకారిభ్యాం సిద్ధాం జ్వరహారాం పిబేత్,
జ్వరాతిసారీ పేయాం వా పిబేత్సామ్లాం శృతాం నరః. 182

పృశ్నిపర్ణీబలాబిల్వనాగరోత్పలధాన్యకైః,
శృతాం విదారిగన్ధాద్యైః దీపనీం స్వేదనీం నరః. 183
కాసీ శ్వాసీ చ హిక్కీ చ యవాగూం జ్వరితః పిబేత్,
విబద్ధవర్చాస్సయవాం పిప్పల్యామలకైః శృతామ్. 184
సర్పిష్మతీం పిబేత్పేయాం జ్వరీ దోషానులోమనీం,
కోష్ఠే విబద్ధే సరుజి పిబేత్పేయాం శృతాం జ్వరీ. 185
మృద్వీకాపిప్పలీమూలచవ్యామలకనాగరైః,
పిబేత్సబిల్వాం పేయాం వా జ్వరే సపరికర్తికే. 186
బలావృక్షామ్లకోలామ్లకలశీధావనీశృతాం,
అస్వేదనిద్రః తృష్ణార్తః పిబేత్పేయాం సశర్కరామ్. 187
నాగరామలకైస్సిద్ధాం ఘృతభృష్టాం జ్వరాపహాం,

వ్యా. 1. పేలాలను, పిప్పళ్లను, శుంఠిని చేర్చి కాచబడిన పేయయను జావను జ్వరపీడితుడు ఆకలి కల్గి అగ్ని మందగించి యున్నచో తొలుత త్రాగవలెను.

2. జ్వరితుడు పురీషము వెడలుచుండి పులుపునం దభిలాష కల్గియున్నచో పైజెప్పిన లాజపేయయను జావను దానిమ్మపండ్లరసమును శుంఠిని కూడ చేర్చి పక్వము చేసి త్రాగించవలెను.

3. పిత్తము అధికముగనున్నచో ఆట్టి లాజపేయనే చల్లార్చి యందు తేనె చేర్చి త్రాగవలెను.

4. జ్వరితునకు ఇరుప్రక్కలయందును వస్తియందును శిరస్సునందును పోటు కల్గి యుండునెడ ఎఱ్ఱవరిబియ్యము ములకవ్రేళ్లను వాకుడువ్రేళ్లను చేర్చి సిద్ధముచేయబడిన పేయ (జావ)ను త్రాగవలెను.

5. జ్వరముచే నతిసారము కల్గిన జ్వరితునకు కోలపొన్న, చిట్టాముట్టి, బిల్వపట్ట, శుంఠి, నల్లకలువలు, దనియాలు వీనిని చేర్చి దానిమ్మరసము కలిపి కాచబడిన పేయను త్రాగించవలెను.

6. జ్వరితునకు కాసశ్వాసములు, ఎక్కిళ్లు కల్గియున్నయెడ విదారిగంధాది హ్రస్వపంచమూలములను (ముయ్యాకుపొన్న, కోలపొన్న, ములక, వాకుడు, పల్లేరు వీనివ్రేళ్లు) చేర్చి కాచబడిన యవాగువును త్రాగించవలెను. ఈయవాగువు అగ్నిని దీపింప జేసి చెమట పట్టించును.

7. జ్వరితుడు మలబద్ధము కల్గియుండునెడ యవలు, పిప్పళ్లు, ఉసిరికకాయలు, వీనిని చేర్చి కాచబడిన యవాగువును నెయ్యి చేర్చి త్రాగవలెను. ఇయ్యది దోషములను అనులోమముగ వెడలించును.

8. కోష్ఠము బద్ధకమై నొప్పికల్గియుండు జ్వరితునకు ద్రాక్షపండు, పిప్పలీమూలము (మోడి), చవ్యము, ఉసిరికకాయలు, శుంఠి, వీనిని చేర్చి కాచబడిన పేయను త్రాగించవలెను.

9. జ్వరమునందు పక్వాశయములో కత్తిరింపబడినవిధముగ బాధకల్గియున్నయెడ బిల్వపట్ట, చిట్టాముట్టి, వృక్షామ్లము (చింతపండు), రేగుపండు, పులుపు, కోలపొన్న, వాకుడు, వీనిని చేర్చి కాచబడిన పేయను త్రాగించవలెను.

10. జ్వరితునకు చెమటయు నిద్రయు బట్టక దప్పిచే బాధపడుచున్నపుడు శుంఠి, ఉసిరికకాయలు, వీనిని చేర్చి కాచబడిన పేయను చక్కెరచేర్చి నేతితో తిరుగబోతపెట్టి త్రాగవలెను. (ఇత్తెరంగున పదివిధములుగ జెప్పబడిన యవాగూభేదములను జ్వరమునందు యుక్తియుక్తముగ నాహారమునకై యుపయోగింపనగును.)

యవాగూపరికల్పనవిధానము:—మండమనియు, పేయయనియు, విలేపియనియు యవాగువు మూడువిధములు. అందు మెతుకులు లేకుండ కాచబడినగంజి మండము. కొంచెము మెతుకు లుండునట్లు కాచబడినది పేయ. మెతుకు లధికముగ నుండునట్లు కాచబడినది యవాగువు. పలుచగ మెతుకులుండునట్లు కాచబడినది విలేపి. ఈవివరణము తంత్రాంతరమున నిట్లున్నది:—"యవాగూ స్త్రివిధా మండః పేయా చాపి విలేప్యపి, సిక్థకైః రహితో మణ్డః పేయా సిక్థసమన్వితా. యవాగూర్బహుసిక్థా స్యాత్ విలేపీ విరళద్రవా." మరియు నీనాల్గువిధములగు యవాగ్వాదులును క్వాథము చేర్చి పక్వము చేయుటచేతను, కల్కము చేర్చి పక్వముచేయుటచేతను వేరువేర రెండేసిభేదములు కల్గియుండును. ఈవిషయము:—"ద్వివిధం క్వాథకల్కాభ్యాం యవాగ్వాదేస్తు సాధనమ్." అని తంత్రాంతరమున జెప్పబడినది.

మరియు క్వాథకల్కములచే యవాగూసాధన మిట్లు తంత్రాంతరమున చెప్పబడినది:—"క్వాథ్యద్రవ్యాఞ్జలిం క్షుణ్ణం శ్రపయిత్వా జలాఢకే, పాదశేషేణ తేనాథ యవాగూరుపకల్పయేత్. కర్షార్థం వా కణా శుణ్ఠ్యోః కల్కద్రవ్యస్య వా పలమ్, వినీయం పాచయేద్యుక్త్యా వారిప్రస్థేన చాఽపరామ్." ఒక అంజలి (నాల్గుపలముల) పరిమితమగు క్వాథ్యద్రవ్యమున నొక ఆఢకము (అరువదినాల్గుపలముల) పరిమితమైన జలము పోసి నాల్గవపాలు మిగులకాచి యాక్వాథముచేత యవాగువును పక్వముచేయు

నది. ఇది క్వాథసిద్ధయవాగూవిధానము. మరియు ఒకప్రస్థపరిమిత జలమున పిప్పలిని శుంఠిని అర్ధకర్షమును కల్కముగ జేర్చి, ఇతర కల్కద్రవ్యమును ఒకపలమును జేర్చి కల్కసాధ్యయవాగువును కాచవలెను. (ఇచ్చట శుంఠియు పిప్పలియు కల్కముగ జేర్చవలెననియు ఇతరకల్కద్రవ్యముల నొకపలము జేర్చవలెననియు నెరుంగునది.)

జ్వరమున యూషముల కుపయోగింపదగిన పప్పుదినుసులు.

మూ. ముద్గాన్ మసూరాంశ్చణకాన్ కులుత్థాన్ సమకుష్ఠకాన్. 188
యూషార్థే సూపసాత్మ్యానాం జ్వరితానాం ప్రదాపయేత్,

వ్యా. పెసలు, చిరుసెనగలు, సెనగలు, ఉలవలు, అడవిపెసలు, ఈపప్పులను పప్పు అలవాటుగ నుండువారికి కట్టుల (పెసరగంజి మున్నగునవి) జేయుటకై యుపయోగింపనగును. (ఇవియే యూషము లనబడును. జ్వరపీడితులై పప్పునుపయోగించు అలవాటుకలవారి కివి చాల ప్రశస్తములు.) యూషకల్పనమును యవాగువులకు జెప్పిన పరిభాషవిధిప్రకారము నెరుంగునది.

జ్వరమున హితకరములగు శాకములు.

మూ. పటోలపత్రం సఫలం కులకం పాపచేలికమ్. 189
కర్కోటకం కటిల్లం చ విద్యాచ్ఛాకం జ్వరే హితం,

వ్యా. పొట్ల ఆకు, పొట్లకాయ, చేదుపొట్ల, చిరుబొద్ది, ఆకాకరకాయ, ఎఱ్ఱగలిజేరు, ఇవి యన్నియు కూరలజేయుట జ్వరమున మిక్కిలి హితముగ నుండును.

జ్వరమున మాంసరసోపయోగము.

మూ. లావాన్ కపిఞ్జలానేణాన్ చకోరాన్ ఉపచక్రకాన్. 190
కురఙ్గాన్ కాలపుచ్ఛాంశ్చ హరిణాన్ పృషతాన్ శశాన్,
ప్రదద్యాన్మాంససాత్మ్యాయ జ్వరితాయ జ్వరాఽపహాన్. 191
ఈషదమ్లాననమ్లాన్వా రసాన్ కాలే విచక్షణః,
కుక్కుటాంశ్చ మయూరాంశ్చ తిత్తిరిక్రౌఞ్చవర్తకాన్. 192
గురూష్ణత్వాన్న శంసన్తి జ్వరే కేచిచ్చికిత్సకాః,
లఙ్ఘనేనాఽనిలబలం జ్వరే యద్యధికం భవేత్. 193
భిషఙ్మాత్రా వికల్పజ్ఞో దద్యాత్తానపి కాలవిత్,

వ్యా. లావుకపిట్టలు, కపింజలము, ఇఱ్ఱి, చకోరపక్షి, చక్రవాకము, లేడి, కాలపుచ్ఛము (నల్లని తోకకల జింక), ఎఱ్ఱనిజింక, పొడలదుప్పి, కుందేలు, కోడి నెమిలి,

తీతుకపిట్ట, క్రౌంచపక్షి, వెలిచెపిట్ట, వీనిమాంసరసములను కొంచెముగ పులుపు చేర్చియై నను చేర్చకయైనను మాంస మలవాటున నున్నజ్వరితున కుపయోగింపవలెను. మరియు వీనిమాంసరసములు గురుత్వంబును ఉష్ణవీర్యంబును కల్గినవి యగుటంజేసి జ్వరమునందు వాని నుపయోగించుట ప్రశస్తము కాదని కొందరు చికిత్సకులు చెప్పిరి. మరియు లంఘన ముచే జ్వరమున వాతను ప్రబలముగ నున్నచో మాత్రావిభాగమును కాలోచితముగ గల్పింప జ్ఞానముకలవైద్యుడు అగ్నిబలానుసారముగ తగుపరిమాణము కల్పించి కాలాను గుణముగ నుపయోగింపనగును.

—— జ్వరితున కుష్ణజలానుపానము. ——

మూ. ఘర్మామ్బు చాఽనుపానార్థం తృషితాయ ప్రదాపయేత్. 194
మద్యం వా మద్యసాత్మ్యాయ యథాదోషం యథాబలం,

వ్యా. ఆహారమును భుజించునపుడు జ్వరితునకు దప్పి కల్గినచో అనుపానమునకై కొంచెము వేడిగ నున్నజలము నియ్యవలెను. మద్యపాన మలవాటుకలవానికి మద్యమును రోగియొక్క బలమును దోషమును చక్కగ గమనించి తదనుగుణముగ పానమునకై యుపయోగింపనగును. (ఈవిషయమునే తంత్రాంతరమున నిట్లు చెప్పిరి:—"జ్వరే పిబే దనుష్ణామ్బు మద్యసాత్మ్యస్తు యో భవేత్, తస్మై దోషబలం దృష్ట్వా యుక్త్యా మద్యం విధీయతే.")

—— తరుణజ్వరమున వర్జింపవలసిన యాహారాదులు. ——

మూ. గుర్వూష్ణస్నిగ్ధమధురాన్ కషాయాంశ్చ నవజ్వరే. 195
ఆహారాన్ దోషపక్త్యర్థం ప్రాయశః పరివర్జయేత్,
అన్నపానక్రమస్సిద్ధో జ్వరఘ్నస్సంప్రకాశితః. 196

వ్యా. గురుత్వంబును ఉష్ణంబును కల్గినవియు, స్నిగ్ధంబులును, మధురంబులును నగు కషాయములను ఆహారములను తరుణజ్వరమున నుపయోగింపం జనదు. అట్టి నవజ్వర మున దోషములు ఆమావస్థ నుండును కావున గుర్వూష్ణాది కషాయాహారములు ఆమదోష ముల మరింత దుష్టములుగ జేయును. కావున అట్టిదోషములు పక్వములగుటకై వానిని వర్జించవలెనని భావము. ఇత్తెరంగున జ్వరహారమగు నన్నపానక్రమము విశదముగ జెప్ప బడినది.

—— జ్వరహారకషాయయోగములు. ——

మూ. అత ఊర్ధ్వం ప్రవక్ష్యన్తే కషాయాః జ్వరనాశనాః,
పాక్యం శీతకషాయం వా ముస్తపర్పటకం పిబేత్. 197

సనాగరం పర్పటకం పిబేద్వా సదురాలభం,
కిరాతతిక్తకం ముస్తం గుడూచీం విశ్వభేషజమ్. 198
పాఠాముశీరం సోదీచ్యం పిబేద్వా జ్వరశాంతయే,
జ్వరఘ్నాః దీపనాశ్చైతే కషాయాః దోషపాచనాః. 199
తృష్ణాఽరుచిప్రశమనాః ముఖవైరస్యనాశనాః,

వ్యా. ఇంతదనుక ఫలపంతమగు నన్నపానక్రమము చెప్పబడినది. పిమ్మట నీక్రింద జ్వరహరములగు కషాయములు వివరింపబడును.—

తుంగగడ్డలను పర్పాటకమును చేర్చి క్వాథమునైనను శీతకషాయమునైనను విధ్యుక్తప్రకారము సిద్ధముచేసి జ్వరమునందు త్రాగవలెను. అదేవిధముగ శుంఠిని పర్పాటకమును చేర్చియైనను; దూలగొండిని చేర్చియైనను: నేలవేమును, తుంగగడ్డలను, తిప్పతీగెను, శుంఠిని చేర్చియైనను, చిరుబొద్దిని, వట్టివేరును, కురువేరును చేర్చియైనను పైజెప్పినరీతిగ క్వాథమునైనను శీతకషాయమునైనను సిద్ధముచేసి త్రాగినచో జ్వరమును హరించును. పైజెప్పినకషాయయోగము లైదును జ్వరమును హరించును. అగ్నిని దీపింపజేయును. ఆమములగు నుండుదోషముల పక్వముజేయును. దప్పిని అరుచిని పోగొట్టి నోటికి కల్గిన వైరస్యమును (మధురాదిరసముల నెరుంగకుండుటను) హరించును.

ఇచ్చట నేలవేము మున్నగునవి యేదును గల కషాయయోగము ఒకటిగజేసి కఫపిత్తజ్వరమున నుపయోగింప దగునని జతూకర్ణతంత్రమున నిట్లు చెప్పబడినది:—
"భూనిమ్బఘనగుడూచీ శుణ్ఠ్యుదీచ్యోశీరాహ్వాయ పాఠాః."

మరియు క్వాథకల్పనమున జలాదిపరిమాణమును పరిభాషానుసారముగ నిర్ణయించునది. పరిభాష యెట్లనగా:—"పానీయం షోడశగుణం క్షుణ్ణే ద్రవ్యపలం క్షిపేత్, మృత్పాత్రే క్వాథయేత్ గ్రాహ్యమష్టమాంశావశేషితమ్. కర్షాదౌ తు పలం యావత్ దద్యాత్ షోడశికం జలమ్, తతస్తు కుడపం యావత్ తోయమష్టగుణం క్షిపేత్. చతుర్గుణమతశ్చోర్ధ్వం యావత్ ప్రస్థాదికం జలమ్, తజ్జలం పాయయేద్ధీమాన్ కోష్ణం మృద్వగ్నిసాధితమ్." కషాయమునకు జేర్పవలసిన ద్రవ్యమొకపలమును చక్కగ నలియగొట్టి మంటికుండలో వైచి యాద్రవ్యమునకు పదునారింతలు నీళ్లు పోసి యెనిమిదవపాలు మిగులునట్లు మృద్వగ్నిచే కాచినచో నయ్యది క్వాథమనబడును. మరియు కర్షప్రమాణము మొదలు పలప్రమాణముపరకును క్వాథ్యద్రవ్యమును జేర్చునెడ నా ద్రవ్యమునకు పదునారింతలు నీళ్లు చేర్పనగును. పలము మొదలుజేసి కుడవముపరకుంగల

పరిమితముగ క్వాథ్యద్రవ్యమును జేర్చునెడ నెనిమిదింతల నీళ్లు పోయనగును. కుడవము మొదలు ప్రస్థమునకు లోనగు పరిమితిగల క్వాథ్యమును జేర్చునెడ దానికి నాల్గింతల నీళ్లు చేర్పనగును. ఇత్తెరంగున క్వాథ్యమును జలమును జేర్చి సూక్ష్మాగ్నిచే పక్వముజేసి యాకషాయమును సుఖోష్ణముగ నుండునపుడు త్రాగవలెను. అని యర్థము.

శీతకషాయకల్పనాపరిభాష సూత్రస్థానమున నిట్లు చెప్పబడినది:—"ద్రవ్యాదాపోథితాత్తోయే ప్రతప్తే నిశి సంస్థితాత్, యః కషాయోఽభినిర్యాతి స శీతః సముదాహృతః" (సూత్ర. అ. ౪) కషాయమున జేర్పదగిన ద్రవ్యమును నలియగొట్టి సలసల కాగిన వేడినీళ్లలో వేసి రాత్రియంతయు ఊరినచో దానినుండి వెడలురసము శీతకషాయ మనబడును. మరియుఁ ద్రవ్యజలపరిమాణము తంత్రాంతరమున నిట్లున్నది:—"షడ్భిః పలైశ్చతుర్భిర్వా సలిలాత్ శీతఫాణ్టయోః, అప్లుతం భేషజపలం రసాఖ్యాయాం పలద్వయమ్." ఒకపలముపరిమాణముకల కషాయద్రవ్యమును నలియకొట్టి అందు ఆరు పలములనీళ్లు బోసిన శీతకషాయమగును. నాల్గుపలముల నీళ్లు ఫాంటమున జేర్పనగునని భావము. ఈవిషయమే పరిభాషయం దిట్లు చెప్పబడినది:—"క్షుణ్ణం ద్రవ్యపలం సమ్యక్ షడ్భిః నీరపలైః ప్లుతమ్, నిశోషితం హిమ స్సస్యాత్ తథా శీతకషాయకః. తస్యమానం మతం పానే పలద్వయమితం బుధైః" ఈశీతకషాయము రెండుపలములు త్రాగనగునని పానపరిమాణము చెప్పబడినది.

మరియు కషాయపానపరిమాణ మిట్లు చెప్పబడినది:—"మాత్రోత్తమా పలేన స్యాత్ త్రిభిరక్షైస్తు మధ్యమా, జఘన్యా తు పలార్ధేన స్నేహక్వాథౌషధేషు చ." కషాయమును త్రాగుటకు ఒకపల ముత్తమమాత్ర యనియు, ముక్కాలుపలము మధ్యమమాత్ర యనియు, కాలుపలము అధమమాత్ర యనియుఁ నర్థము. మరియు క్వాథ్యద్రవ్యముల మృదుకాఠిన్యాదిభేదములను బట్టి జలపరిమాణము పరిభాషయందు విపులముగ జెప్పబడినది. విస్తరభీతిచే నిట వివరింపబడదయ్యె. పైజెప్పిన కషాయకల్పనాపద్ధతిని విశేషవిధిలేని కషాయయోగసామాన్యముగ నెరుంగునది.

సంతతాది విషమజ్వరపంచకమునకు కషాయపంచకము.

మూ. కలిఙ్గకాః పటోలస్య పత్రం కటుకరోహిణీ. 200
పటోలః సారిబా ముస్తం పాఠా కటుకరోహిణీ,
నిమ్బః పటోలః త్రిఫలా మృద్వీకా ముస్తవత్సకౌ. 201
కిరాతతిక్తమమృతా చందనం విశ్వభేషజం,
గుడూచ్యామలకం ముస్తం అర్ధశ్లోకసమాపనాః. 202

కషాయాశ్శమయన్త్యాశు పఞ్చపఞ్చవిధాన్ జ్వరాన్,
సన్తతం సతతాన్యేద్యుస్తృతీయకచతుర్థకాన్. 203

వ్యా. 1. పటిపుచ్చకాయ, చేదుపొట్ల ఆకు, కటుకరోహిణి ఈమూడిటి కషాయము సంతతజ్వరమును శీఘ్రముగ శమింపజేయును.

2. చేదుపొట్ల, సుగంధపాలవేరు, తుంగగడ్డలు, చిరుబొద్ది, కటుకరోహిణి, ఈయైదిటిని చేర్చి సిద్ధముచేయబడిన కషాయము సతతకజ్వరమును శమింపజేయును.

3. వేపపట్ట, చేదుపొట్ల, త్రిఫలములు (కరక-తాడి-ఉసిరికలు), ద్రాక్షపండు, తుంగగడ్డలు, కొడిసెపాల, ఈయారిటి చేర్చి కాచబడినకషాయము అన్యేద్యుష్కజ్వరమును హరించును.

4. నేలవేము, తిప్పతీగె, శ్రీచందనము, శుంఠి, ఈనాల్గిటిని చేర్చి కాచబడిన కషాయము తృతీయకజ్వరమును హరించును.

5. తిప్పతీగె, ఉసిరికపరుగు, తుంగగడ్డలు ఈమూడిటిని చేర్చి కాచబడిన కషాయము చతుర్థకజ్వరమును హరించును.

పైజెప్పినరీతిగ నైదు అర్ధశ్లోకములతో జెప్పబడిన ఐదుకషాయయోగములును వరుసగ సంతత-సతతక-అన్యేద్యుష్క-తృతీయక-చతుర్థకములను విషమజ్వరముల నైదిటి యథాసంఖ్యముగ నతిశీఘ్రములో హరించునని యర్థము.

ఇచ్చట కొందరు వ్యాఖ్యాతలు కషాయయోగముల కైదిటికిని సంతతాదివిషమజ్వరముల కైదిటికిని యథాసంఖ్యము నంగీకరింపక యీకషాయయోగములైదును సంతతాదిజ్వరములలో సైద్ధాన్తికైన యోగికములుగనే యుండునని చెప్పెదరు. యథాసంఖ్యము నవలంబించి సంతతాదిజ్వరములకు వేరువేర నాయాకషాయయోగముల చెప్పుటయే యుక్తమని శివదాససేనవ్యాఖ్యానము.

జ్వరమునకు వత్సకాదికషాయము.

మూ. వత్సకారగ్వధౌ పాఠాం షడ్గ్రన్థాం కటురోహిణీమ్,
మూర్వాం సాతివిషాం నిమ్బం పటోలం ధన్వయాసకమ్. 204
వచాం ముస్తముశీరం చ మధుకం త్రిఫలాం బలామ్,
పాక్యం శీతకషాయం వా పిబేత్ జ్వరహరమ్ నరః. 205

వ్యా. కొడిసెపాలగింజలు, రేలగిజరు, చిరుబొద్ది, నల్లజీలకర, కటుకరోహిణి, చాగ, అతివస, వేపపట్ట, చేదుపొట్ల, దూలగోవిల, వస, తుంగగడ్డలు, వట్టివేళ్లు, అతి

మధురము, త్రిఫలములు, చిట్టాముట్టి వీనినన్నిటిని చేర్చి కషాయము కాచి యైనను లేక శీతకషాయము చేసియైనను త్రాగినచో జ్వరము హరించును. (ఇచ్చట పైజెప్పిన మూడు పాదములలోని ద్రవ్యములను మూడుగ విభజించి మూడు కషాయయోగములుగ కొందరు చెప్పెదరు. అట్టివిభాగమును జ్వరముయొక్క స్వభావమునుబట్టి యుక్తియుక్తముగ చికిత్సకు లుపయోగించునది).

జ్వరమునకు మధూకాదిశీతకషాయము.

మూ. మధూకముస్తమృద్వీకాకాశ్మర్యాణి పరూషకం,
త్రాయమాణాముశీరం చ త్రిఫలాం కటురోహిణీమ్. 206
పీత్వా నిశిస్థితం జన్తుః జ్వరాచ్ఛీఘ్రం విముచ్యతే,

వ్యా. ఇప్ప, తుంగగడ్డలు, ద్రాక్షపండు, పెగ్గుమ్మడు, చిట్టీత, కానుగ, పట్టివేళ్లు, త్రిఫలములు, కటుకరోహిణి, వీనినన్నిటిని రోట దంచి శీతకషాయపరిభాషానుసారముగ జలము పోసి రాత్రియంతయు నానబెట్టి ఉదయమున జ్వరితున కిచ్చినచో శీఘ్రముగ జ్వరము నివర్తించును. (ఇచ్చట 'నిశి స్థితమ్' అనగా శీతకషాయవిధిప్రకారము సిద్ధము చేయబడినదని యర్థము.)

జ్వరమునందు లోమానులోమనకషాయములు.

మూ. జాత్యామలకముస్తాని తద్వద్ధన్వయవాసకమ్. 207
విబద్ధదోషో జ్వరితః కషాయం సగుడం పిబేత్,

వ్యా. జాజిపత్రి, ఉసిరికకాయలబెరడు, తుంగగడ్డలు, తీటకసింద, వీనిని చేర్చి కషాయము కాచి అందు బెల్లమును చేర్చి దోషములు బద్ధగించి యుండు జ్వరము కలవాడు త్రాగవలెను. (ఇచ్చట బెల్లము ప్రక్షేపద్రవ్యముగ జెప్పబడినది కావున క్వాథ్యద్రవ్యమునకన్న నాల్గవపాలు కషాయమున జేర్పనగును. స్థలాంతరమునను ప్రక్షేపద్రవ్యములకెల్ల నిదే పరిమితి యని యెరుంగునది).

అనులోమన త్రిఫలాదికషాయము.

మూ. త్రిఫలాం త్రాయమాణాం చ మృద్వీకాం కటురోహిణీమ్. 208
పిత్తశ్లేష్మహరస్త్వేషః కషాయో హ్యనులోమికః,
త్రివృతాశర్కరాయుక్తః పిత్తశ్లేష్మజ్వరాపహః. 209

వ్యా. త్రిఫలములు, కానుగ, ద్రాక్షపండ్లు, కటుకరోహిణి, వీనిని చేర్చి కాచబడిన కషాయము పిత్తశ్లేష్మములను హరించును. దోషముల ననులోమముగ జేయును.

పైజెప్పిన కషాయయోగమున తెగడను కూడ చేర్చి కాచి యందు చక్కెరను చేర్చి త్రాగిన పిత్తశ్లేష్మజ్వరమును హరించును.

సన్నిపాతజ్వరహర బృహత్యాదియోగము.

మూ. బృహత్యౌ వత్సకం ముస్తం దేవదారు మహౌషధం,
కోలవల్లీ చ యోగోఽయం సన్నిపాతజ్వరాపహః. 210

వ్యా. వాకుడు, ములక, కొడిసెపాల, తుంగగడ్డలు, దేవదారు, శుంఠి, కోలవల్లి (చవ్యము), ఇది బృహత్యాదియోగము. ఇయ్యది సన్నిపాతజ్వరమును హరించును.

సన్నిపాతజ్వరహర శట్యాదివర్గము.

మూ. శటీ పుష్కరమూలం చ వ్యాఘ్రీ శృఙ్గీ దురాలభా,
గుడూచీ నాగరం పాఠా కిరాతం కటురోహిణీ. 211
ఏష శట్యాదికో వర్గః సన్నిపాతజ్వరాపహః,
కాసహృద్గ్రహపార్శ్వార్తి శ్వాసతన్ద్రాసు శస్యతే. 212

వ్యా. కచోరములు, పుష్కరమూలము, వాకుడు, కర్కాటకశృంగి, దూలకోవెల, తిప్పతీగే, శుంఠి, చిరుబోద్ది, నేలవేము, కటుకరోహిణి, ఇవి యన్నియు చేరి శట్యాదివర్గమనబడును. ఇయ్యది సన్నిపాతజ్వరమును హరించును. కాసము, హృద్రోగమును, ప్రక్కనొప్పిని, శ్వాసమును, మైకమును పోగొట్టును. (ఈవర్గద్రవ్యములను కషాయముచేసి యుపయోగింపనగును.)

సన్నిపాతజ్వరహారబృహత్యాదిగణము.

మూ. బృహత్యౌ పౌష్కరం భార్గీ శటీ శృఙ్గీ దురాలభా,
వత్సకస్య చ బీజాని పటోలం కటురోహిణీ. 213
బృహత్యాదిర్గణః ప్రోక్తః సన్నిపాతజ్వరాపహః,
కాసాదిషు చ సర్వేషు దద్యాత్సోపద్రవేషు చ. 214

వ్యా. వాకుడు, ములక, పుష్కరమూలము, బారంగి, కచోరములు, కర్కాటకశృంగి, దూలకోవెల, కొడిసెపాలవిత్తులు, చేదుపొట్ల, కటుకరోహిణి, ఇవి యన్నియు చేరి బృహత్యాదిగణమనబడును. ఇయ్యది సన్నిపాతజ్వరమును హరించును. సన్నిపాతజ్వరమునందు కాసము మున్నగు నుపద్రవములు కల్గినప్పుడును కషాయముగ పక్వము జేసి యుపయోగింపనగును.

అనుక్తజ్వరహారకకషాయయవాగువులసంగ్రహము.

మూ. కషాయాశ్చ యవాగ్వశ్చ పిపాసాజ్వరనాశనాః,
నిర్దిష్టా భేషజాధ్యాయే భిషక్తానపి యోజయేత్. 215

వ్యా. పైజెప్పబడిన కషాయములే గాక భేషజచతుష్కమున నిర్దేశింపబడిన జ్వరహారంబులును పిపాసాహారంబులును నగు వర్గములయందలి ద్రవ్యములను చేర్చి సిద్ధములు చేయబడిన కషాయములను, అట్టి జ్వరహర-పిపాసాహారయవాగువులను కూడ తత్తద్దోషాద్యనుసారముగ నుపయోగింపనగును.

ఇచ్చట 'భేషజాధ్యాయే' అనుచోట "భేషజాని అధీయన్తే అస్మిన్ ఇతి భేషజాధ్యాయః" అనువ్యుత్పత్తిచేత ఔషధముల వివరించు ప్రకరణమని యర్థము. అయ్యది భేషజచతుష్కమౌనుకావున 'భేషజాధ్యాయే' అనుపదమునకు భేషజచతుష్కమునందు అనునర్థము లభించును. అందును షడ్విరేచనశతాశ్రితీయాధ్యాయమున—"శారిబా శర్కరా పాఠా మఞ్జిష్ఠా ద్రాక్షా పీలుపరూషకాఽభయామలకవిభీతకానీతి దశేమాని జ్వరహరాణి భవన్తి." (సూత్ర, అ. ౪. సూ. ౬౨.) అని జ్వరహారకషాయద్రవ్యవర్గంబును; "నాగర ధన్వయాసక ముస్త పర్పటక చన్దన కిరాతతిక్త గుడూచీ హ్రీబేర ధాన్యక పటోలానీతి దశేమాని తృష్ణానిగ్రహణాని భవన్తి." (సూత్ర. అ. ౪. సూ. ౧౨.) అని తృష్ణాహారకషాయవర్గంబును చెప్పబడినది.

మరియు నపామార్గతండులీయాధ్యాయమున "గవ్యమాంసరసైస్సామ్లా విషమజ్వరనాశినీ" (సూ. అ. ౨-సూ. ౩౧.) అని జ్వరహారయవాగువులును, "మృద్వీకాశారిబా లాజా పిప్పలీ మధునాగరైః, పిపాసాఘ్నీ విషఘ్నీ చ సోమరాజీ విపాచితా" (సూత్ర. అ. ౨. సూ. ౨౪) అని పిపాసాహారయవాగువులును చెప్పబడినవి. అట్టిజ్వర-తృష్ణాహారకషాయవర్గముల నిర్దేశింపబడిన ద్రవ్యములచే సిద్ధములగు కషాయములను, యవాగువులను కూడ తత్తదుచితముగ జ్వరములయందు చికిత్సకై యుపయోగింపనగునని "కషాయాశ్చ......తానపి యోజయేత్" అను పైశ్లోకముచే నతిదేశింపబడినది.

జీర్ణజ్వరమున ఘృతపానవిధి.

మూ. జ్వరాః కషాయైర్వమనైః లఙ్ఘనైః లఘుభోజనైః,
రూక్షస్య యే న శామ్యన్తి సర్పిస్తేషాం భిషగ్జితమ్. 216
రూక్షం తేజో జ్వరకరం తేజసా రూక్షితస్య చ,
యస్స్యాదనుబలో ధాతుః స్నేహవధ్యః (సాధ్యః) స చాఽనిలః.

వ్యా. క్రియాక్రమమున "అత ఊర్ధ్వం కఫే మన్దే......సర్పిష్పానం యథా మృతం" అని(౧౬౪ శ్లోకమున)ఘృతపానము సూచింపబడినది.అట్టిఘృతయోగము లిచ్చట వివరింపబడును. పైని చెప్పబడిన చికిత్సాక్రమానుసారముగ జేయబడిన పాచనాది కషాయముల నుపయోగించుటచేతను వమనప్రయోగములచేతను లంఘనములచేతను యవాగువులు మున్నగు లఘుభోజనములచేతను జ్వరములు శమించక, అట్టి కషాయాది ప్రయోగములంజేసి జ్వరితుడు రూక్షమైనశరీరముకలవాడుగ నున్నయెడ, అట్టి పరిస్థితి నుండు జ్వరములకు ఘృతపానము సిద్ధౌషధముగ నుండును.

రూక్షస్వరూపమైన తేజస్సు (వేడి) జ్వరమును కల్గించును. అట్టి జ్వరకరమైన తేజస్సు (శరీరముపై వ్యాపించిన ఆమాశయగతమైన జాఠరాగ్ని వేడియు శరీరమునందు స్వాభావికమైన వేడియు కలిసి) వ్యాపించుటంజేసి రూక్షమైన శరీరము కలవానికి పైజెప్ప బడిన లంఘనాదులచే వృద్ధినొంది రూక్షగుణముకలవాతము శరీరరూక్షతకు సహకారిగ నుండును. కావున అట్టి యవస్థావిశేషమున వాతహరంబును బలకరంబును నగు స్నేహ ముచే (ఘృతము) వాతమును హరింప దగియుండును. కావున ఘృతము చాల ముఖ్య మైన యౌషధముగ నుండును.

ఇచ్చట "రూక్షం తేజో జ్వరకరం తేజసా రూక్షితస్య చ" అనుచోట తేజశ్శ బ్దమునకు ఉష్ణమని యర్థము. అయ్యది స్నిగ్ధగుణమునకు విరుద్ధమైన రూక్ష (స్నేహాభావ) గుణము కలది. అట్టి రూక్షస్వరూపమైన యూష్మము (తేజస్సు) జ్వరకరమగును. అయ్యది జ్వరసంప్రాప్తియందు 'బహిర్నిరస్య కోష్ఠాగ్నిం జ్వరదాస్స్యుః' అని చెప్పబడినప్రకారము ఆమాశయమునుండి వెలువరింపబడిన కాయాగ్నిసంబంధమైన వేడియు శరీరమున స్వాభావిక మైన వేడియు కలిసి జ్వరరూపము నొందును. ఈవిషయము "స్వేన తేనోష్మణా చైవ కృత్స్నా దేహోష్మణో బలం, సన్తాపమధికం దేహే జనయన్తి నరస్తదా. భవత్యత్యుష్ణ సర్వాఙ్గో జ్వరితస్తేన చోచ్యతే" అని జ్వరస్వరూపమున చెప్పబడినది. మరియు "ఊష్మా పిత్తాదృతే నాస్తి జ్వరో నాస్త్యూష్మణా వినా" అను వాగ్భటవచనముచేత జ్వరమునందలి ఊష్మము పిత్తమువలన కల్గినదనియు తెలియుచున్నది. పిత్తము 'సస్నేహ ముష్ణం చ తీక్ష్ణం చ' అని చెప్పినప్రకారము పిత్తము స్నేహయుక్తమని తెలిసెడి. ఇట్లుండ "రూక్షం తేజోజ్వరకరమ్ తేజసా రూక్షితస్య చ" అని చెప్పినది యెట్లు సం గతమన్నచో:—పిత్తము అవస్థావిశేషముచే సస్నేహంబును, నిస్నేహంబును నగును. అందు ద్రవసంబంధముగల పిత్తము సస్నేహము, నిరామమైనది నిస్నేహము. అట్టి నిస్నేహమైన పిత్తముయొక్క ఊష్మము రూక్షము. జ్వరకాలమున అట్టి రూక్షమైన యూష్మము వ్యాపించుటచే రూక్షశరీరుడైన జ్వరితునకు అనుబంధముగనుండు (రూక్ష

గుణవిశిష్ట) వాతము పైజెప్పబడిన కషాయ-వమన-లంఘనాదులచే మిక్కిలి మరింత వృద్ధినొంది యుండును. అట్టియవస్థయందు వాతము స్నేహ సాధ్యముకావున ఘృత పానము వాతశామకంబును, జ్వరకరంబగు రూక్షరూపమైన యూష్మహరంబును నగునని పైమూలవాక్యమునకు నిష్కృష్టార్థము. ఈవిషయముచే వాగ్భటాచార్యు లిట్లు వివరించిరి;—"రూక్షం హి తేజోజ్వరకృత్ తేజసా రూక్షితస్య చ, వమనస్వేదకాలాంబుకషాయలఘుభోజనైః, యస్స్యాదతిబలో ధాతుః సహచారీ సదాగతిః, తస్య సంశమనం సర్పిః దీప్తస్యేవాంబువేశ్మనః" (మరియు రూక్షమైన పిత్తముచే గల్గిన జ్వరమును లోకమున రూక్షయనియు కార్యకారణముల కభేదముగ వాడెదరు.)

మరియు ఖరనాదుడును ఇట్లు చెప్పెను:—"కషాయపానాత్ వమనాత్ లఙ్ఘనాల్లఘుభోజనాత్, రూక్షితానాం జ్వరో మోక్షే సర్పిః పానముదీక్షతే రూక్ష తేజోఽధికే దేహే" కషాయ-వమన-లంఘన-లఘుభోజనములచే రూక్షశరీరులగు జ్వరితులకు రూక్ష తేజస్సు శరీరముపై నధికముగ వ్యాపించియుండునపుడు జ్వరము విడచుటకు సర్పిః పానమును నిరీక్షించుచుండునని భావము.

మరియు పిత్తము సద్రవము నిర్ద్రవమునని రెండు తెరంగులు. ద్రవవిశిష్టమైన పిత్తము సద్రవము లంఘనాదులచే నార్ద్రభాగము నశించినది రూక్షము. అట్టి నిస్స్నేహమై రూక్షమైన పిత్తము ఇచ్చట "రూక్షం తేజోజ్వరకరం" అనుచోట గ్రహింపబడునని కొందరు చెప్పెదరు.

మరియు:—"యస్స్యాదనుబలో ధాతుః" అనుచోట ధాతుశబ్దముచేత అనుబంధరూపమైన కఫమును గ్రహించి అట్టికఫంబును, రూక్షమైన పిత్తంబును, రూక్షణంబైన వాతంబును స్నేహసాధ్య మగునని కొందరు చెప్పెదరు. "ఘృతం తుల్యగుణం దోషం సంస్కారాత్తు జయేత్కఫమ్" అని నిదానస్థానమున చెప్పినప్రకారము ఘృతము కఫమునకు తుల్యగుణమైనను సంస్కారవిశేషమునంజేసి కఫహరమని తెలియుచున్నది కావున ఇచ్చట కఫము స్నేహసాధ్యమనునది విరుద్ధము కానోపదు. ఈవ్యాఖ్యానముచేత త్రిదోషంబులును సర్పిర్విషయంబు లగునని కొందరు చెప్పెదరు.

పైపక్షాంతరములలో "యస్స్యాదనుబలో ధాతుః స్నేహసాధ్యః స చానిలః" అనుచోట వాతమునే చెప్పుట సమంజసమని తోచెడి.

జీర్ణజ్వరమున ఘృతయోగములు.

మూ. కషాయాస్సర్వ ఏవైతే సర్పిషా సహ యోజితాః,
ప్రయోజ్యాః జ్వరశాన్త్యర్థం అగ్నిసంధుక్షణాశ్చవాః. 218

వ్యా. పైజెప్పబడిన జ్వరహారములగు నాయాకషాయములగూర్చి ఘృతపాకవిధిగ పక్వము జేయబడిన ఘృతముల నాయాజ్వరములయందు జ్వరశాంతికొరకు ప్రయోగింప నగును. అట్టిఘృతములు జాఠరాగ్నిని రగులంజేయుటచే సుఖకరములుగ నుండును. (ఇచ్చట జ్వరహారములగు నాయాకషాయములలో నేతిని కలిపి యుపయోగింపవలెనని కొందరు అర్థము జేసెదరు).

జీర్ణజ్వరహార పిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పల్యశ్చన్దనం ముస్తం ఉశీరం కటురోహిణీ,
కలిఙ్గకాస్తామలకీ సారిబాఽతివిషా స్థిరా. 219
ద్రాక్షామలకబిల్వాని త్రాయమాణా నిదిగ్ధికా,
సిద్ధమేతైర్ఘృతం సద్యో జీర్ణజ్వరమపోహతి. 220
క్షయం కాసం శిరశ్శూలం పార్శ్వశూలం హలీమకం,
అంసాఽభితాపమగ్నిం చ విషమం సంనియచ్ఛతి. 221

వ్యా. పిప్పళ్లు, చందనము, తుంగగడ్డలు, వట్టివేళ్లు, కటుకరోహిణి, కొడిసెపాల విత్తులు, నేలయుసిరిక, సుగంధపాలవేరు, అతివస, ముయ్యాకుపొన్న, ద్రాక్షపండు, ఉసిరికకాయలబెరడు, బిల్వవేరు, కలుగానుగు, వాకుడు, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి (కల్కము జేసి యాకల్కమునకు నాలుగింతలు ఘృతమును (ఆవునేతిని) చేర్చి, ఘృతమునకు నాల్గింతలు శుద్ధజలమును జేర్చి) ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి యాఘృతమును పురాణజ్వరముకలరోగికి (తగుమాత్రతో) నుపయోగించినయెడ శీఘ్రముగ జీర్ణజ్వరము హరించుటయే గాక క్షయము, కాసము, తలనొప్పి, ప్రక్కనొప్పులు, హలీమకము (కామలారోగభేదము), భుజశిరస్సుల(మూపుల)యందు కల్గుతాపము, విషమాగ్ని, వీని నన్నిటిని కూడ శమింపజేయును.

ఇచ్చట ఘృతసాధనవిధానము పరిభాషానుసారముగ నిట్లెరుంగునది:—పిప్పల్యాది ద్రవ్యములను మాత్రము నిర్దేశించి కల్క-ద్రవములవిభాగమును వివరింపకుండుటవలన పైజెప్పబడిన ద్రవ్యములను కల్కముజేసి, "ద్రవకార్యేష్వనుక్తేషు సర్వత్ర సలిలం స్మృతమ్" (కల్పస్థానము. అ. ౧౨) అనువిశేషపరిభాషానుసారముగ ద్రవమునకై విశేషమును చెప్పకుండుటవలన జలమును జేర్చుకొనవలెను. అందును కల్క-ద్రవ్యములలో భాగభేదముల జెప్పకుండుటవలన "భాగేఽప్యనుక్తే సమమేవ దేయమ్" అను సామాన్య పరిభాషానుసారముగ పిప్పలి మున్నగుద్రవ్యములను సమభాగములుగ గ్రహింపనగును. మరియు "కల్కాచ్చతుర్గుణీకృత్య ఘృతం వా తైలమేవ వా, చతుర్గుణే ద్రవే సాధ్యం"

అను సామాన్యపరిభాషచేత కల్కమునకు నాలుగింతలు ఘృతంబును, ఘృతమునకు నాలుగింతలు జలంబును జేర్చి ఘృతమును సాధింపందగును.

కొందరిట్లు చెప్పెదరు:—ద్రవ్యములను కల్కముగ జేయ నిర్దేశించి ద్రవమును మాత్రము నిర్దేశించక యేయోగమును చెప్పియుండునో అచ్చట జలమును గ్రహింపవలెను. ఎట్లనగా:—"త్ర్యూషణా త్రిఫలాకల్కే బిల్వమాత్రే గుడాత్పలే, సర్పిషోఽష్టపలం పక్త్వా మాత్రాం మన్దానలః పిబేత్" (చికి. అ. ౧౫) అని చెప్పబడు ఘృతయోగమున కల్కద్రవ్యమాత్రము నిర్దేశించి ద్రవమును నిర్దేశించి యుండలేదు; కావున నిచ్చట స్నేహచతుర్గుణజలమును జేర్పనగును. మరియు ఏయోగమున ద్రవ్యముల మాత్రము నిర్దేశించి కల్కక్వాథభేదవిభాగముల జెప్పకుండునో అచ్చట నా ద్రవ్యములనే కల్పమును క్వాథమును జేర్చి ఘృతమును పక్వముచేయనగును. ఈవిషయమును సుశ్రుతమునందలి "కల్కక్వాథావనిర్దేశే గణాత్తస్మాత్ప్రయోజయేత్." అను పరిభాష తెలుపుచున్నది. ఈనిర్ణయమునుబట్టి ప్రకృతయోగమున పిప్పలి మున్నగు ద్రవ్యముల మాత్రము నిర్దేశించి కల్క-ద్రవవిభాగముల నిర్దేశించకుండుటంబట్టి పైద్రవ్యములనే కల్కముగను క్వాథముగను జేసి వానిచే ఘృతమును పక్వముచేయనగునని కొందరు వ్యాఖ్యానము చేసెదరు. ఇది సమంజసము కానోపదు. సుశ్రుతమున "గణాత్తస్మాత్" అని చెప్పుటచేత పరిగణనము చేయబడినగణమును గ్రహించి కల్కకషాయముల నిర్దేశించక యెచ్చట స్నేహపరికల్పనము చెప్పబడునో అచ్చట పైజెప్పిన పరిభాష నుపయోగించును కాని, కేవలద్రవ్యనిర్దేశస్థలముల నుపయోగింపంజనదు. కావుననే "బలాకషాయకల్కాభ్యాం తైలం క్షీరసమం పచేత్." (చికిత్స. అ. ౨౮) అనుచోట "కషాయ-కల్క" అనునిర్దేశము చరితార్థమగును. బలానిర్దేశముచేతనే సామాన్యపరిభాష ననుసరించి కషాయకల్కములని యర్థమగుచుండ కషాయకల్కశబ్దముల నాచార్యులేల నిర్దేశించెదరు? కావున సామాన్యపరిభాషానుసారముగ ప్రకృతమున పిప్పళ్లు మున్నగువానికల్కమును నాల్గింతలు నీళ్లను చేర్చి ఘృతమును పక్వముజేయవలెనని సిద్ధాంతము.

మరియు—ఇచ్చట పాకార్హమగు ఘృతమునకు పరిమాణము నిర్దేశింపబడలేదు కావున నిచ్ఛానుసారముగ ఘృతపరిమితి కల్పించి దానికి నాల్గింతలు జలమును నాల్గవపాలు కల్కమును జేర్పనగును. ఎచ్చట పాకార్హమగు ఘృతము మున్నగువానికి ప్రస్థాది పరిమాణము నిర్దేశింపబడియుండునో అచ్చట నిర్దిష్టప్రమాణమునే కల్పించి తత్తత్ప్రమాణానుసారముగ ద్రవకల్కముల జేర్పనగును. కాని యైచ్ఛికముగ పరిమితి గల్పింపదగదు. నిర్దిష్టప్రమాణముగ సిద్ధము చేయబడినవియే ఆయావ్యాధుల హరింప

సమర్థములగునని యాచార్యాభిప్రాయము. కొన్ని వ్యాధులయందు దీర్ఘకాలము ఔషధము సేవించునెడ నిర్దిష్టప్రస్థాది పరిమాణము చాలకున్నచో మరల రెండుమూడుసార్లు ప్రమాణానుసారముగ నౌషధమును సిద్ధము చేసికొననగును కాని ఒకే యోగమున వలసినంతపరిమాణమును హెచ్చించినచో నౌషధము వీర్యవంతము కానోపదు. ఇచ్చట జెప్పబడిన పరిభాషానుసారమైన వివరణము నితరస్థలములయందును ఘృతాదిపాకవిధానముల నెరుంగునది.

జీర్ణజ్వరమునకు వాసాదిఘృతము.

మూ. వాసాం గుడూచీం త్రిఫలాం త్రాయమాణాం యవాసకాం,
పక్త్వా, తేన కషాయేణ పయసా ద్విగుణేన చ. 222
పిప్పలీముస్తమృద్వీకా చన్దనోత్పలనాగరైః.
కల్కీకృతైశ్చ విపచేత్ ఘృతం జీర్ణజ్వరాపహమ్. 223

వ్యా. అడ్డసరము, తిప్పతీగె, త్రిఫలములు, కలుగానుగు, పెద్దదూలగొండివిత్తులు, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి కషాయము కాచి యాకషాయము ఘృతమునకు రెండింతలును, రెండింతలు ఆవుపాలును, పిప్పళ్లు, తుంగగడ్డలు, ద్రాక్షపండు, చందనము, నల్లకలువలు, శుంఠి, ఈద్రవ్యముల కల్కముజేసి యాకల్కమును (ఘృతమునకు నాల్గవపాలు) ఘృతమున జేర్చి విధ్యుక్తప్రకారము పక్వముచేసి యాఘృతమును (అగ్నిబలాద్యనుసారముగ) సేవించినచో జీర్ణ(పురాణ)జ్వరమును హరించును.

ఇచ్చట "స్నేహాత్ద్రవోయం చతుర్గుణం" అను సామాన్యపరిభాషచే ద్రవము ఘృతమునకు నాల్గింతలు జేర్పవలెనని తెలియుచున్నది. కావున కషాయంబును క్షీరంబును చేసి (ప్రత్యేకము రెండేసి భాగములవంతున) ఘృతమునకు నాల్గింతలు జేర్పవలెనని యర్థము లభించుచున్నను ఉత్తమాధమమధ్యమాధికారులగు శిష్యుల సుఖబోధమునకై "పయసా ద్విగుణేన చ" అని చెప్పబడినదని కొందరియభిప్రాయము.

ఇచ్చట నీవిమర్శనము నెరుంగునది:—"ద్రవాన్తరేణ యోగే తు క్షీరం స్నేహసమం విదుః." అను విశేషపరిభాషచేత వాసాది క్వాథములో జేర్చి చెప్పబడుక్షీరము స్నేహసమభాగముగ జేర్పవలసి యుండును. అట్టియెడ కషాయము ఘృతమునకు మూడింతలును, పాలు స్నేహమునకు సమంబును జేర్చినచో ద్రవము ఘృతము నాల్గింత లగునని కల్పింపవలసియుండును. క్షీరమునకు అట్టి స్నేహసమత్వము గాకుండ ద్వైగుణ్యము విశేషవిధిగ తంత్రకారు లుపదేశించిరి. కాని "పయసా ద్విగుణేన చ." అను ద్వైగుణ్యము స్పష్టార్థము కానేరదు.

మరియు స్నేహపాకవిధియందు ఒకద్రవంబైనను రెండైనను మూడుద్రవము లైనను ఒకేయోగమున జెప్పబడి యున్నచో అట్టిద్రవములు కలిసి ఘృతమునకు నాల్గు భాగములుగ నుండవలెను. నాల్గుద్రవములు జేరునప్పుడు ఒక్కొకటియు స్నేహమునకు సమభాగముగ నుండునెడ నాల్గును కలిసి స్నేహచతుర్గుణము కాగలదు. ఐదుసంఖ్యకు పైగా ద్రవముల జేర్పవలసినప్పుడు ఒక్కొకటియు స్నేహసమభాగముగ నుండవలెను. ఈవిషయము—"ద్రవాణి యత్ర స్నేహేషు పఞ్చాదీని భవన్తి హి, తత్ర స్నేహ సమాన్యాహుః యథాపూర్వం చతుర్గుణమ్" అను పరిభాషచే దెలిసెడి.

జ్వరహరబలాదిఘృతము.

మూ. బలాం శ్వదంష్ట్రాం బృహతీం కలశీం ధామనీం స్థిరాం,
నిమ్బం పర్పటకం ముస్తం త్రాయమాణాం దురాలభామ్. 224
కృత్వా కషాయం పేష్యార్థే దద్యాత్తామలకీం శటీం,
ద్రాక్షాం పుష్కరమూలం చ మేదామామలకాని చ. 225
ఘృతం పయశ్చ తత్సిద్ధం సర్పిర్జ్వరహరం పరం,
క్షయకాసశిరశ్శూలపార్శ్వశూలాం స తాపనుత్. 226

వ్యా. చిట్టాముట్టి, పల్లేరు, పెద్దములక, నక్కతోకపొన్న, కోలపొన్న, ముయ్యాకు పొన్న, వేపపట్ట, పర్పాటకము, తుంగగడ్డలు, శానుగు, దూలగొండివిత్తులు, వీనినన్నిటిని చేర్చి కషాయము కాచి యాకషాయమును; నేలయుసిరిక, కచూరములు, ద్రాక్షపండు, పుష్కరమూలము, మేద, ఉసిరికవరుగులు, వీనియన్నిటికల్కమును; ఆవుపాలను ఘృతమును జేర్చి ఘృతపాకవిధిగ పక్వముజేసి యాఘృతమును త్రాగినచో నయ్యది మిక్కిలి జ్వరహరమగును. మరియు క్షయమును, కాసమును, తలనొప్పిని, ప్రక్కనొప్పిని, మూపుల తాపమును హరించును.

(ఈయోగమునందును కషాయక్షీరములు ప్రత్యేకముగ ఘృతమునకన్న రెండేసి భాగములును, పాదాంశము కల్కమును జేర్చి పరిభాషానుసారముగ సిద్ధముచేయునది.) ఇత్తెరంగున క్రియాక్రమసూచిత ఘృతపానవివరణము చెప్పబడినది.

జ్వరితులకు సంశోధనప్రయోగము.

మూ. జ్వరిభ్యో బహుదోషేభ్యః ఊర్ధ్వం చాఽధశ్చ బుద్ధిమాన్,
దద్యాత్సంశోధనం కాలే కల్పే యదుపదేక్ష్యతే. 227

వ్యా. (క్రిందనూక్రమమున "శమయేత్తం విరేచనైః" అని సూచింపబడి సంశమన మీక్రింద వివరింపబడును) మిక్కిలి బలిష్ఠములగు దోషములు కల జ్వరపీడితులకు కల్ప స్థానమున జెప్పంబడు వమనవిరేచనములచే యుక్తమైనకాలమున నూర్ధ్వాధోభాగముల దోషముల నెడలించి శోధనమును జేయించవలెను.

ఇచ్చట "బహుదోషేభ్యః" అని చెప్పుటవలన స్వల్పదోషముకలజ్వరితునకు సంశోధనము నిషిద్ధమని తెలిసెడి. "కాలే" అన వమనవిరేచనయోగ్యజ్వరావస్థయందు అని యర్థము. ఊర్ధ్వగతదోషమున వమనరూపసంశోధనంబును, అధోగతదోషములకు విరేచన రూపసంశోధనంబును ప్రయోగింపవలెనని "ఊర్ధ్వం చాధశ్చ" అనుపదములచే జెప్ప బడినది.

జ్వరితున కుపయోగింపదగిన వమనయోగములు.

మూ. మదనం పిప్పలీభిర్వా కలిఙ్గైర్మధుకేన వా,
యుక్తముష్ణామ్బునా పేయం వమనం జ్వరశాన్తయే. 228
క్షౌద్రామ్బునా రసేనేక్ష్కోః అథ వా లవణామ్బునా,
జ్వరే ప్రచ్ఛర్దనం శస్తం మద్యైర్వా తర్పణేన వా. 229

వా. మ్రంగకాయచూర్ణమును పిప్పళ్లచూర్ణముతో కలిపి వేడినీళ్లతో జేర్చి త్రాగినచో వమనమై జ్వరము శమించును. (ఇది కఫమధికముగ నున్నపు డుపయోగింప దగిన వమనౌషధము). లేక మ్రంగకాయచూర్ణమును కొడిసెపాలవిత్తులచూర్ణమును (ఈరెంటెని) వేడినీళ్లతో కలిపి త్రాగినచో వమనమగును. (ఇది పిత్తకఫమున నుపయోగింప నగును). లేక మ్రంగకాయలచూర్ణమును అతిమధురచూర్ణముతో గూర్చి వేడినీళ్లతో గలిపి త్రాగించవలెను. (ఇది తాపాధికమున నుపయోగింపదగును). లేక పైజెప్పిన వమ నౌషధమును తేనెతో కలియుటచే మధురమైన నీళ్లతోనైనను, చెఱకురసముతోనైనను, సైంధవలవణము జేర్చి యుప్పగనుండు జలముతోనైనను గూర్చి యుపయోగింపనగును. లేక మద్యములతోనైన ననుతర్పణ (తృప్తికర) యోగములతో జేర్చియైన నుపయో గింపనగును.

ఇచ్చట నీవమనవిరేచనౌషధము నుపయోగించునపుడు రోగియొక్క బలమును గమనించి తగుమైన మాత్రను గల్పించి రోగిబలమునకు హాని కల్గనీయక కాపాడును. యుక్తియుక్తముగ నుపయోగింపవలెను. ఈవిషయమును వాగ్భటాచార్యు లిట్లుపదే శించిరి:—"న శామ్యత్యేవమపి చేజ్జ్వరః కుర్వీత శోధనం.........బలినః పాలయన్ బలమ్."

ఙ్వరహరవిరేచనయోగములు.

మూ. మృద్వీకామలకానాం వా రసం ప్రస్కన్దనం పిబేత్,
రసమామలకానాం వా ఘృతభృష్టం జ్వరాపహమ్. 230
లిహ్యాద్వా త్రైవృతం చూర్ణం సంయుక్తం మధుసర్పిషా,
పిబేద్వా క్షౌద్రమావాప్య సఘృతం త్రిఫలారసమ్. 231
ఆరగ్వధం వా పయసా మృద్వీకానాం రసేన వా,
త్రివృతాం త్రాయమాణాం వా పయసా జ్వరితః పిబేత్. 232
జ్వరాద్విముచ్యతే పీత్వా మృద్వీకాభిస్సహాఽభయాం,
పయోఽనుపానముష్ణం వా పీత్వా ద్రాక్షారసం నరః 233

వ్యా. ద్రాక్షపండును ఉసిరికవరుగులను జేర్చి రసము (కషాయము) జేసి విరేచనమునకై జ్వరితుడు త్రాగవలెను. లేక ఉసిరికకాయల రసమును నేతితో కలిపి పక్వము జేసి (సంస్కరించి) యైన నుపయోగింపనగును. తెగడచూర్ణమున తేనెను ఘృతమును జేర్చియైనను, త్రిఫలములరసమును తేనెను నేతిని కలిపియైన నుపయోగింపనగును. రేలకాయలలోని గుజ్జును పాలతోనైనను ద్రాక్షపండ్లస్వరసముతోనైనను కలిపి త్రాగనగును. తేగడచూర్ణమునైనను కానుగచూర్ణమునైనను పాలతో గలిపి త్రాగనగును. మరియు కరకకాయలచూర్ణమును ద్రాక్షపండ్లరసముతో కలిపి త్రాగినచో జ్వరము శమించును. లేక ద్రాక్షపండ్లరసమును త్రాగి వేడిపాలను వెంటనే త్రాగినచో సుఖముగ విరేచనములై జ్వరము శమించును. (ఇత్తెరంగున క్రమసూచిత సంశోధనము వివరింపబడియె.)

జ్వరితునకు క్షీరపానవిధిః అందు పంచమూలసిద్ధక్షీరము.

మూ. కాసాచ్ఛ్వాసాచ్ఛిరశ్శూలాత్పార్శ్వశూలాచ్చిరజ్వరాత్,
ముచ్యతే జ్వరితః పీత్వా పఞ్చమూలీశృతం పయః. 234

వ్యా. ("జ్వరక్షీణస్య......కామంతు పయసా తస్య" అని నిర్దేశింపబడిన క్షీరపాన మిచ్చుట వివరింపబడును) పంచమూలములను చేర్చి (క్షీరపాకవిధిప్రకారము) పక్వముచేయబడిన క్షీరమును త్రాగినచో కాసము (దగ్గు), శ్వాసము, తలపోటు, ప్రక్కశూల, పురాణజ్వరము ఇవి యన్నియు నివర్తించును.

క్షీరపాకవిధానమున పరిభాష యిట్లున్నది:—"ద్రవ్యాదష్టగుణం క్షీరం క్షీరాత్తోయం చతుర్గుణమ్, క్షీరాఽవశేషః కర్తవ్యః క్షీరపాకే త్వయం విధిః." క్షీరమున జేర్పవలసినదిగ జెప్పబడిన ద్రవ్యసముదాయమునకు ఎనిమిదిభాగముల పరిమితికల

పాలతో, పాలకు నాల్గుభాగములు నీళ్లను కలిపి పాలు మాత్రము మిగులునట్లు చుండ కాచవలె నని యర్థము. ఈపరిభాష ననుసరించి ప్రకృతమున పంచమూలసముదాయ ద్రవ్యము ఒకభాగంబును, దానికి నెనిమిదిభాగములు ఆవుపాలును, పాలకు నాల్గుభాగములు జలంబును చేర్చి పాలు మాత్రము మిగులునట్లు నీరు చుండ కాచి ఔషధద్రవ్యమును దూరంబుచ్చి పాలను త్రాగవలెను.

మరియు "క్షీరమస్త్వారసానాం పాకో నాస్తి వినాఽమ్భసా, సమ్యక్పాకం న గచ్ఛన్తి తస్మాత్తోయం చతుర్గుణమ్." అను వాక్యము ననుసరించి క్షీరము చక్కగ పాకమునొందుటకై నాల్గుభాగములు నీళ్లు చేర్పవలెనని చెప్పబడినది. స్థలాంతరముల యందు నెల్లెడల క్షీరపాకవిధి నీపరిభాషానుసారముగ ద్రవ్యక్షీర-జలపరిమాణముల నెరుంగునది.

ఏరండమూలాదిసిద్ధక్షీరపానము.

మూ. ఏరణ్డమూలోత్క్వథితం జ్వరాత్సపరికర్తికాత్,
పయో విముచ్యతే పీత్వా తద్వద్బిల్వశలాటుభిః. 235

వ్యా. చిట్టాముదపువేళ్లనైనను, మారేడుకాయలనైనను పాలతో జేర్చి పైజెప్పిన రీతిగ పాలకు నాల్గింతలు నీళ్లు బోసి క్షీరపాకవిధిప్రకారము కాచబడిన క్షీరమును త్రాగినచో పరికర్తిక (గుదస్థానమున కత్తెరతో కత్తిరించినవిధముగ బాధ)తో గూడిన జ్వరము నివర్తించును.

త్రికంటకాదిసిద్ధక్షీరపానము.

మూ. త్రికణ్టకబలావ్యాఘ్రీగుడనాగరసాధితమ్,
వర్చోమూత్రవిబన్ధఘ్నం శోఫజ్వరహరం పయః 236

వ్యా. త్రికంటకములు (పెద్దములక, చిన్నములక, దూలగొండి), చిట్టాముట్టి, వాకుడు, బెల్లము, శుంఠి, వీని నన్నిటిని చేర్చి పైజెప్పినవిధముగ పక్వముచేయబడిన క్షీరమును త్రాగినచో మలమూత్రబంధమును శోఫను జ్వరమును హరించును.

పిపాసాజ్వరహర-నాగరాదిసిద్ధక్షీరపానము.

మూ. సనాగరం సమృద్వీకం సఘృతక్షౌద్రశర్కరం,
శృతం పయస్సఖర్జూరం పిపాసాజ్వరనాశనమ్. 237

వ్యా. శుంఠి, ద్రాక్షపండు, నెయ్యి, తేనె, చక్కెర, ఖర్జూరపుకాయలు, వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి పాలను పైజెప్పినరీతిగ పక్వముజేసి త్రాగిన దప్పితో

కూడిన జ్వరమును హరించును. (ఇచ్చట తేనెను పక్వముచేయదగదు. కావున క్షీరము పక్వమైనపిదప శుంఠి మున్నగువానితో సరియైనభాగము క్షీరమున జేర్పవలెనని యెరుంగునది.)

జ్వరహరక్షీరపానవిధి.

మూ. చతుర్గుణేనామ్భసా వా శృతం జ్వరహరం పయః,
ధారోష్ణం వా పయస్సద్యో వాతపిత్తజ్వరం హరేత్.　　238

వ్యా. ఆవుపాలలో నాలుగుభాగములు నీళ్లు బోసి పాలు మాత్రము మిగుల చుండ కాచి త్రాగినచో జ్వరమును హరించును. ధారోష్ణమగు (అప్పుడే పిండి వేడిగ నురుగుతో కూడిన) పాలను త్రాగినను వాతపిత్తజ్వరమును అప్పుడే శమింపజేయును.

జీర్ణజ్వరము లన్నింటియందును క్షీరపానవిధానము.

మూ. జీర్ణజ్వరాణాం సర్వేషాం పయః ప్రశమనం పరమ్,
పేయం తదుష్ణం శీతం వా యథాస్వం భేషజైశ్శృతమ్.　　239

వ్యా. జీర్ణజ్వరముల కన్నింటికిని క్షీరము ప్రధానముగ శామకమగును. కావున నాయాజ్వరములయందు ఆయాదోషముల హరించునౌషధముల చేర్చి క్షీరపాకవిధి ప్రకారము పక్వముచేయబడిన పాలను వేడిగనైనను చల్లగనైనను త్రాగుట చాల మంచిది. (ఇచ్చట వాతము ప్రబలముగ నున్నపుడు వేడిపాలను, పిత్తము బలిష్ఠముగ నున్నపుడు చల్లనిపాలను త్రాగవలెనని యెరుంగునది). ఇది క్షీరపానవివరణము.

జ్వరహరములగు వస్తివిధానవివరణము.

మూ. ప్రయోజయేత్ జ్వరహరాన్నిరూహాన్ సానువాసనాన్,
పక్వాశయగతే దోషే వక్ష్యన్తే యే చ సిద్ధిషు.　　240

వ్యా. ('నిరూహైర్వా హరేన్మలాన్' అని సూచితమైన వస్తిప్రయోగ మిచ్చుట వివరింపబడును) దోషము పక్వాశయమున జేరియున్నపుడు సిద్ధిస్థానమున జెప్పబడు నిరూహానువాసనవస్తులలో జ్వరహరములగు ద్రవ్యములచే కల్పింపబడినవానిని (నిరూహం- అనువాసనవస్తులను) ప్రయోగింపవలెను. (ఇచ్చట వస్తికల్పనము ప్రయోగక్రమము మున్నగునవియెల్ల సిద్ధిస్థానమునందలి రెండుమూడధ్యాయముల విపులముగ జెప్పబడినది కావున దాని నెరుంగునది.)

—◎ పటోలాదినిరూహవస్తి ప్రయోగము: దాన గల్గుగుణము. ◎—

మూ. పటోలారిష్టపత్రాణి సోశీరశ్చతురఙ్గులః,
త్రీహ్రీబేరం రోహిణీ తిక్తా శ్వదంష్ట్రా మదనాని చ. 241
స్థిరా బలా చ తత్సర్వం పయస్యర్ధోదకే శృతం,
క్షీరావశేషం నిర్యూహం సంయుక్తం మధుసర్పిషా. 242
కల్కైర్మదనముస్తానాం పిప్పల్యా మధుకస్య చ,
వత్సకస్య చ సంయుక్తం వస్తిం దద్యాజ్జ్వరాపహమ్. 343
శుద్ధే మార్గే హృతే దోషే విప్రసన్నేషు ధాతుషు,
గతాఙ్గశూలో లఘ్వఙ్గః సద్యో భవతి విజ్వరః. 244

వ్యా. చేదుపొట్లాకు, వేపాకు, వట్టివేళ్లు, రేలకాయలోనిగిజరు, కురువేరు, కటుకరోహిణి, నేలవేము, పల్లెరు, మ్రంగకాయ, ముయ్యాకుపొన్న, చిట్టాముట్టి, వీనినన్నిటి నొకటిగ జేర్చి ఈద్రవ్యములను పాలకు సమభాగము నీళ్లను కలిపి పాలతో జేర్చి పాలు మాత్రము మిగులునట్లు కాచి వడగట్టి అందు కొంచెము తేనెను నెయ్యిని కలిపి, మ్రంగకాయ, తుంగగడ్డలు, పిప్పళ్లు, అతిమధురము, కొడిసెపాలగింజలు, వీని నన్నింటిని కల్కముచేసి పైజెప్పినక్షీరమున కలిపి వస్తిప్రయోగమును విధ్యుక్తప్రకారము చేయునది. ఇయ్యది జ్వరమును హరించును. మరియు నీవస్తిప్రయోగమువలన కోష్ఠ మార్గము శుద్ధమై దోషములు హరించి శరీరమునందలి ధాతువులు నిర్మలములై అవయవ ములయందలి నొప్పులు శమించి శరీరము తేలికయైయుండును. వెంటనే జ్వరము నివర్తిం చును. (ఈనిరూహ వస్తివిధానమున క్వాథ-కల్క-స్నేహాదిపరిమాణవ్యవస్థను సిద్ధిస్థానమున జూచి నిర్ణయించునది.)

—◎ ఆరగ్వధాదికషాయవస్తిప్రయోగము. ◎—

మూ. ఆరగ్వధముశీరం చ మదనస్య ఫలం తథా,
చతస్రః పర్ణినీశ్చైవ నిర్యూహముపకల్పయేత్. 245
ప్రియఙ్గుర్మదనం ముస్తం శతాహ్వా మధుయష్టికా,
కల్కస్సర్పిర్గుడః క్షౌద్రం జ్వరఘ్నో వస్తిరుత్తమః 246

వ్యా. రేలపట్ట, వట్టివేళ్లు, మ్రంగకాయ, ముద్గపర్ణి (పిల్లపెసర), మాషపర్ణి (కారుమినుము), శాలి (సాల) పర్ణి (ముయ్యాకుపొన్న), పృశ్నిపర్ణి (కోలపొన్న), (అనునీనాల్గును చేరి పర్ణీచతుష్టయము) వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి యుదకము

పోసి కషాయము కాచి ఆకషాయములో ప్రేంకణము, మ్రంగకాయ, తుంగగడ్డలు, పెద్దసదాపవిత్తులు, అనునీద్రవ్యములకల్కమును కలిపి బెల్లమును నేతిని తేనెను కొంచెముగ జేర్చి, వస్తిప్రయోగము చేసినచో జ్వరమును హరించును. జ్వరహరవస్తువులలో నిది యుత్తమమైనది.

గుడూచ్యాదికషాయనిరూహావస్తి.

మూ. గుడూచీం త్రాయమాణాం చ చన్దనం మధుకం వృషం,
స్థిరాం బలాం పృశ్నిపర్ణీం మదనం చేతి సాధయేత్. 247
రసం జాఙ్గలమాంసస్య రసేన సహితం భిషక్,
పిప్పలీఫలముస్తానాం కల్కేన మధుకస్య చ. 248
ఈషత్సలవణం యుక్త్యా నిరూహం మధుసర్పిషా,
జ్వరప్రశమనం దద్యాత్ బలస్వేదరుచిప్రదమ్. 249

వ్యా. తిప్పతీగె, కానుగుపట్ట, శ్రీచందనము, అతిమధురము అడ్డసరము, ముయ్యాకుపొన్న, చిట్టాముట్టి, కోలపొన్న, మ్రంగకాయ, వీనినన్నిటిని చేర్చి కషాయము కాచి, అందు జాంగలజంతువులమాంసరసమును జేర్చి; అందు పిప్పళ్లు, మ్రంగకాయ, తుంగగడ్డలు, అతిమధురము వీనికల్కమును చేర్చి, సైంధవలవణమును తేనెను నేతిని కొంచెము కొంచెముగ యుక్తియుక్తముగ జేర్చి నిరూహావస్తి నుపయోగించునది. దీనివలన జ్వరము శమించి శరీరముపై చెమటబట్టి నోట రుచి కల్గును. (పైజెప్పిన పటోలాది-ఆరగ్వధాది-గుడూచ్యాది యోగములు మూడును నిరూహావస్తి కుపయోగ్యములు.)

అనువాసన (స్నేహ) వస్తులు.

మూ. జీవన్తీం మధుకం మేదాం పిప్పలీం మదనం వచాం,
ఋద్ధిం రాస్నాం బలాం విశ్వాం (బిల్వాం) శతపుష్పాం శతావరీం,
పిష్ట్వా క్షీరం జలం సర్పిః తైలం చ విపచేద్భిషక్,
అనువాసనికం స్నేహమేతం విద్యాత్ జ్వరాపహమ్. 251

వ్యా. మనుబాల, అతిమధురము, మేద, పిప్పలి, మ్రంగకాయ, వస, ఋద్ధి, సన్నరాష్ట్రము, చిట్టాముట్టి, శుంఠి, (బిల్వవేరు), సదాపవిత్తులు, పిల్లిపీచర (చల్లపిల్లిగెడ్డలు), వీనినన్నిటిని స్నేహమునకు నాల్గవపాలుండునట్లు చేర్చి నీళ్లతో నూరి కల్కము చేసి, నువ్వులనూనె యొకభాగమును నెయ్యి నాల్గుభాగములును, వీనిరెంటి నొకటిగ గూర్చి, ఈరెంటికి సమభాగము పాలును మూడింతలు నీళ్లను బోసి పైకల్కమును జేర్చి

పక్వము జేసి యనువాసనవస్తిని చేయునది. ఇది స్నేహరూపమైన యనువాసనవస్తి. దీని యుపయోగమున జ్వరము హరించును. (ఇచ్చట యమక (నూనె నెయ్యి) స్నేహమునకు సమభాగము పాలును మూడింతలు నీళ్లను జేర్చినయెడ ద్రవము నాల్గింత లగునని యెరుంగునది.)

పటోలాదిస్నేహవస్తి.

మూ. పటోలపిచుమర్దాభ్యాం గుడూచ్యా మధుకేన చ,
మదనైశ్చ శృతస్స్నేహః జ్వరఘ్నమనువాసనమ్. 252

వ్యా. చేదుపొట్ల, వేపపట్ట, తిప్పతీగె, అతిమధురము, మ్రంగకాయ, వీని కషాయకల్కములచే పైజెప్పినరీతిగ సిద్ధము చేయబడిన యమకస్నేహము జ్వరహరమైన యనువాసనవస్తి చేయనగును.

జ్వరహరస్నేహ (అనువాసన) వస్తి.

మూ. చన్దనాఽగురుకాశ్మర్యపటోలమధుకోత్పలైః,
సిద్ధస్స్నేహో జ్వరహరః స్నేహవస్తిః ప్రశస్యతే. 253

వ్యా. చందనము, అగరు, నేలగుమ్ముడు, చేదుపొట్ల, అతిమధురము, నల్లకలువలు, వీనికషాయ-కల్కములచే పైజెప్పినవిధముగ సిద్ధముచేయబడిన యమకస్నేహము అనువాసనవస్తికి మిగుల ప్రశస్తము. జ్వరహరమైనది. (పైజెప్పబడిన జీవన్తీ-పటోల-చన్దనాది యోగములు మూడును స్నేహరూపమైన అనువాసనవస్తి కుపయోగార్హములు. ఇత్తెరంగున "నిరూహైర్వా హరేన్మలాన్" "జ్వరే పురాణే... ప్రదద్యాదనువాసనమ్" అని నిర్దేశింపబడిన నిరూహానువాసనవస్తి వివరింపబడియె.)

జ్వరమున శిరోవిరేచనద్రవ్యములు.

మూ. యదుక్తం భేషజాధ్యాయే విమానే రోగభేషజే,
శిరోవిరేచనం కుర్యాత్ యుక్తిజ్ఞస్తజ్జ్వరాపహమ్. 254
యచ్చ నావనికం తైలం యాశ్చ ప్రాగ్ధూమవర్తయః,
మాత్రాశితీయే నిర్దిష్టాః ప్రయోజ్యాస్తాః జ్వరేష్వపి. 255

వ్యా. భేషజచతుష్కములో నపామార్గ తండులీయమున "అపామార్గస్య బీజాని......దద్యాచ్ఛీర్షవిరేచనే" అని చెప్పబడిన శిరోవిరేచనద్రవ్యముల చేతను; రోగభిషగ్జితీయాధ్యాయమున "శిరోవిరేచనద్రవ్యాణి పునః— అపామార్గపిప్పలీ... శిరోవిరేచనార్థముపదిశ్యన్తే" (విమాన. అ. ౮ సూ. ౧౬౧) అని యుపదేశింపబడిన

శిరోవిరేచనద్రవ్యములచేతను; యుక్తియుక్తముగ శిరోవిరేచనమును యుక్తమైనకాలమున జేసినచో జ్వరమును హరించును.

మరియు స్వస్థవృత్తచతుష్కమునందలి మాత్రాశితీయాధ్యాయమున నస్యమునకై "చన్దనాగురుణీ పత్రం......దద్యాదేషోఽణుతైలస్య నావనీయస్య సంవిధః" (సూత్ర. అ. ౫ శ్లో. ౬౦-౬౪) అని చెప్పబడిన అణుతైలమును; "హరేణుకాం ప్రియఙ్గుం చ పృథ్వీకాం...పిబేత్ప్రాయోగికాం సుఖామ్"(సూత్ర.అ. ౫-౧౯-౨౩)ఇత్యాది గ్రంథమున నిర్దేశించి చెప్పబడిన ధూమవర్తులును నస్యకర్మకుపయోగింపందగును. (పైజెప్పబడిన నస్యద్రవ్యములలో వాయాదోషహరంబులును జ్వరహరంబులును నగుద్రవ్యముల గమనించి విధ్యుక్తప్రకారము శిరోవిరేచనమునకై యుపయోగింపవలెనని యెరుంగునది.

(ఇత్తెరంగున "గౌరవే శిరసశ్శూలే...కుర్యాన్మూర్ధవిరేచనమ్." (చి. ౭౩ శ్లో.) అని నిర్దేశింపబడిన శిరోవిరేచనద్రవ్యములు వివరింపబడినవి)

అభ్యంగ-ప్రదేహాదివివరణము.

మూ. అభ్యఙ్గాంశ్చ ప్రదేహాంశ్చ పరిషేకాంశ్చ కారయేత్,
యథాభిలాషం శీతోష్ణం విభజ్య ద్వివిధం జ్వరమ్. 256

వ్యా. (ఇంతదనుక అంతఃపరిమార్జనరూపచికిత్స జెప్పబడినది. ఇక బహిఃపరిమార్జనరూపములగు అభ్యంగాదులు ఈక్రింద జెప్పంబడును. ఇయ్యది క్రియాక్రమనిర్దేశమున "అభ్యంగాంశ్చ...తైరాశు ప్రశమం యాతి బహిర్మార్గగతో జ్వరః" (౧౭౪-౧౭౫) అను శ్లోకముచే నిర్దేశింపబడినది. దానివివరణ మిచ్చట చెప్పబడును).

జ్వరితునకు అభిలషితమైన శీతోష్ణముల గమనించి అభ్యంగనములను, ప్రదేహ (అంగమర్దనమునకైన నలుగుపిండి మున్నగునవి) ములను, పరిషేకములను (స్నానము మున్నగు జలసేచనము) ఆగ్నేయసౌమ్యభేదములచే రెండువిధములైన జ్వరమును విభజించి రోగియభిలాషానుసారముగ జేయనగును.

జ్వరము సౌమ్యము, ఆగ్నేయము, నని రెండుతెరంగుల చెప్పబడినది. అందు సౌమ్యజ్వరమున రోగికి ఉష్ణాభిలాషయు, ఆగ్నేయమున శీతాభిలాషయు కల్గును. అట్టి యభిలాషనుబట్టి సౌమ్యాగ్నేయభేదముల విభజించి, ఉష్ణాభిలాషులకు నుష్ణములగు నభ్యంగాదులను, శీతాభిప్రాయులకు శీతములగు నభ్యంగాదులను జేయవలెనని భావము. ఈవిషయము "వాతపిత్తాత్మకశ్శీతం......వ్యామిశ్రలక్షణః" (౩౭ శ్లో.) అను శ్లోకమున జెప్పబడినది.

—◉ జ్వరితున కభ్యంగనమునకు సహస్రధౌతఘృత-చందనాదితైలనిర్దేశము.◉—

మూ. సహస్రధౌతం సర్పిర్వా తైలం వా చన్దనాదికమ్,
దాహజ్వరప్రశమనం దద్యాదభ్యఞ్జనం భిషక్. 257

వ్యా. సహస్రధౌత అనేకపర్యాయములు నీళ్లు మున్నగుద్రవముల జేర్చి చిలికి శుద్ధముచేయబడిన ఘృతమునైనను, చందనాదితైలమునైనను దాహజ్వరపరీతునకు అభ్యంగనమునకై యుపయోగించినచో నట్టితాపజ్వరము శమించును.

—◉ శీతాభిప్రాయులకు అభ్యంగనాదులకు చందనాదితైలము. ◉—

మూ. అథ చన్దనాద్యం తైలముపదేక్ష్యామః—చన్దన భద్రశ్రీ కాలాను సార్యకాలీయకపద్మా పద్మకోశీరసారిబామధుక ప్రపౌణ్డరీకనాగ పుష్పోదీచ్యవన్యపద్మోత్పలనలినకుముద సౌగన్ధికపుణ్డరీకశతపత్రబిస మృణాళ శాలూకశైవాల కశేరుకాఽనన్తా కుశ కాశేక్షుదర్భశర నలశాలిమూలజమ్బువేతసవానీరగున్ద్రాకకుభా సనాశ్వకర్ణస్యన్దన వాతపోథశా(సా)లతాలధవ తినిశ ఖదిరకదర కదమ్బకాశ్మర్య ఫలసర్జప్లక్షువటకపీతనోదుమ్బరాశ్వత్థ న్యగ్రోధధాతకీ దూర్వో త్కట శృఙ్గాటకమఞ్జిష్ఠాజ్యోతిష్మతీ పుష్కరబీజక్రౌఞ్చాదన బదరీకోవిదారకదలీసంవర్త కాఽరిష్ట శతపర్వాశీత(శ్వేత)కుమ్భికా శతావరీశ్రీవర్ణిశ్రావణీ మహాశ్రావణీరోహిణీ శీతపాక్యోదనపాకీ కాలాబలాపయస్యా విదారీజీవకర్షభక మేదామహామేదా మధురస ర్శ్యప్రోక్తాతృణ శూన్యమోచరసాటరూషక వకుళకుటజపటోల నిమ్బశాల్మలీనారికేళఖర్జూరమృద్వీకా ప్రియాలప్రియఙ్గుధన్వనాత్మ గుప్తామధు(ధూ)కానాం, అన్యేషాం చ శీతవీర్యాణాం యథా లాభమౌషధానాం కషాయం కారయేత్.

తేన కషాయేణ ద్విగుణితపయసా తేషామేవ చ కల్కేన కషా యార్ధమాత్రం మృద్వగ్నినా సాధయేత్తైలం, ఏతత్తైలమభ్య ఙ్గాత్ సద్యో దాహజ్వరమపనయతి. 258

(ఇతి చన్దనాద్యం తైలమ్).

వ్యా. జ్వరమునం దభ్యంగోపయోగ్యమగు చందనాదితైలయోగ మీక్రింద వివరింపబడును:—రక్తచందనము, శ్వేతచందనము, రాతిపువ్వు, కాలీయకము, మ్రానిపసుపు, పద్మకాష్ఠము, పద్మకము, వట్టివేరు, సుగంధపాల, అతిమధురము, ప్రపౌండరీకము (పుండరీకమను సుగంధద్రవ్యము), నాగకేసరములు, కురువేరు, అడవితామర, నల్లకలువలు, తామరపువ్వు, తెల్లకలువలు, సౌగంధికము (కొంచెము ఎఱుపును సుగంధంబును కల కలువలు), తెల్లతామర, శతపత్రము (నూరు రేకులుకలతామరపువ్వు), తామరకాడలోని తంతువులు, తామరకాడలు, తామరదుంపలు, నీటిపాచితీగెలు, నిమ్మదుంపలు, దూలగొండివేళ్లు, కుశదర్భవేళ్లు, రెల్లుదర్భవేళ్లు, చెఱకువేళ్లు, దర్భవేళ్లు, కాకిరెల్లువేళ్లు, కిక్కిసగెడ్డివేళ్లు, వరిపైరువేళ్లు, నేరేడుపట్ట, పేమువేళ్లు, వాసనగలప్రబ్బలివేళ్లు, వాసనలేని ప్రబ్బలివేళ్లు, భద్రముస్తలు, తెల్లమద్ది (ఏరుమద్ది), వేగిచెట్టుపట్ట, మద్దిపట్ట, నెమ్మిచెట్టుపట్ట, మోదుగచెట్టుపట్ట, పెద్దమద్దిచెట్టుపట్ట, తాటివేళ్లు, నారింజపట్ట, తినిశము, అశోకపట్ట, చంద్రచేవ, వెలిచంద్రచేవ, కడిమి, పెగ్గుమ్ముడుకాయలు, మఱ్ఱిపాలు, జువ్విపట్ట, మఱ్ఱిపట్ట, దిరిసనపుపట్ట, మేడిచెట్టుపట్ట, రావిపట్ట, మఱ్ఱియూడలపట్ట, ఆరెచెట్టుపట్ట, గలికవేళ్లు, దాల్చినిచెక్క, సింగాడిదుంపలు, మంజిష్ఠి, మాల్కంగుని, తామరగింజలు, క్రొంచాదనము, రేగుపట్ట, ఎఱ్ఱకాంచనము, అరటిగడ్డ, తానికాయలు, కొండవేపచెట్టుపట్ట, వస, తెల్లపాదిరిచెక్క, చల్లసిల్లిగెడ్డలు, టేకుమ్రానిచెక్క, పిన్నబోడతరము, పెద్దబోడతరము, కటుకరోహిణి, శీపపాకి (కామంచిపూరి), నల్లగోరింట, కాకోళి, చిట్టాముట్టి, క్షీరకాకోళి, పాలగుమ్ముడుగడ్డ, జీవకము, ఋషభకము, మేద, మహామేద, చాగపట్ట, నల్లదూలకోవెల, మొగిలిపువ్వులు, బూరుగబంక, అడ్డసరపాకు, పొగడపూలు, కొడిసెపాలగింజలు, చేదుపొట్లి, వేపపట్ట, బూరుగుబంక, టెంకాయనీళ్లు, ఖర్జూరపుకాయలు, ద్రాక్షపండు, చారపప్పు, ప్రేంకణము, తడచెట్టుచెక్క, పెద్దదూలగొండివిత్తులు, ఇప్పపువ్వులు, ఈద్రవ్యము లన్నింటికైనను, వీనికి సమానగుణంబులును శీతవీర్యంబులు నగు నితరవస్తువులనైనను, పైజెప్పబడిన ద్రవ్యములతో దొరకినంతవరకైనను జేర్చి కషాయము కాచియుంచునది.

పిమ్మట నాకషాయమునకు సగపాలు నూనెను, నూనెకు రెట్టింతలు ఆవుపాలును కలిపి కషాయద్రవ్యములకల్కమును తైలమునకు నాల్గవవంతు కలిపి పొయిమీద బెట్టి సూక్ష్మాగ్నిచే తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఈతైలముచే నభ్యంగనము చేయించినచో వెంటనే జీర్ణజ్వరమును, తాపంబును, హరించును. ఇది చందనాది తైలము.

ఇచ్చట కషాయమును పాలును వేరువేర తైలమునకు రెండేసిభాగములు చేర్చి నచో తైలమునకు నాల్గువంతులు ద్రవమగును. కల్క-పరిమాణము చెప్పనందున 'కల్కశ్చ స్నేహపాదికః' అను సామాన్యపరిభాషచేత తైలమునకు నాల్గవవంతు చేర్చునది.

జ్వరితునకు ప్రదేహ-పరిషేక-అవగాహనములు.

మూ. ఏతైరేవ చౌషధైః సుశ్లక్ష్ణపిష్టైః సుశీతైః ప్రదేహం కారయేత్.
ఏతైరేవ చ శృతశీతం సలిలమవగాహపరిషేకార్థం ప్రయుఞ్జీత.

వ్యా. పైని చందనాదితైలమున జెప్పబడిన చందనాది కషాయద్రవ్యములను మిక్కిలి మెత్తగ కాక కొంచెము నూకగ నుండునట్లు నూరి పిండిచేసి యాపిండిని చల్లగ జేసి శరీరముపై పూసికొని నలుగుపెట్టికొననగును. (ఇదియే ప్రదేహము). మరియు నాద్రవ్యములనే జేర్చి కాచబడిన నీళ్లను చల్లగచేసి శరీరముపై చల్లికొనుటకు శిరస్నానమునకు నుపయోగింపందగు.

జ్వరతాపహరమధ్వాదిసేకాఽవగాహములు.

మూ. మధ్వారనాళక్షీరదధిఘృతసలిలసేకాఽవగాహాశ్చ సద్యో దాహజ్వరమపనయన్తి శీతస్పర్శత్వాత్. 260

వ్యా. మరియు మద్యము, గంజి, పాలు, పెరుగు, నెయ్యి, నీళ్లు, ఇవియన్నియు చల్లనైన స్పర్శము కల్గియుండును; కావున వీనిని శరీరముపై తడుపుటకును, స్నానము చేయుటకును, ఉపయోగించినచో నుష్ణము (వాతపిత్తముల)చే గల్గి శీతస్పర్శాదుల గోరుటచే శీతాభిప్రాయమనుజ్వరమును వెంటనే శమింపజేయును.

జ్వరతాపహరములగు విహారాదులు.

మూ. భవన్తి చాత్ర:—
పౌష్కరేషు సుశీతేషు పద్మోత్పలదళేషు చ,
కదళీనాం చ పత్రేషు క్షౌమేషు విమలేషు చ. 261
చన్దనోదకశీతేషు శీతే ధారాగృహేఽపి వా,
హిమామ్బుసిక్తే సదనే దాహార్తస్సంవిశేత్సుఖమ్. 262
(సుప్యాద్దాహార్దితస్సుఖమ్.)

వ్యా. మిక్కిలి చల్లగనుండు ఎఱ్ఱతామర తెల్లదామర నల్లకలువల పువ్వుల రేకులనైనను, అరటియాకులనైనను, నిర్మలములై చందనోదకముచే చల్లగనుండు పట్టు

బట్టలనైనను, ఉదకధారలచే (కొళాయిలచే) చల్లనైన గృహమునందును, లేక చల్లని నీళ్లచే దడుపబడిన గృహమునందైనను పరచి, దానిపై తాపజ్వరపీడితుడు సుఖముగ పరుండవలెను.

జ్వరతాపహరశీతస్పర్శములు.

మూ. హేమశఙ్ఖప్రవాళానాం మణీనాం మౌక్తికస్య చ,
చన్దనోదకశీతానాం సంస్పర్శానురసాన్ స్పృశేత్. 263

వ్యా. బంగరు, శంఖము, పగడములు, చంద్రకాంతాదిమణులు, ముత్యములు వీనిని శ్రీగంధపునీళ్లచే (పలుమారు అప్పుడప్పుడును) తడుపుచును మిక్కిలి చల్లనైన వానిని పలుమారు రొమ్ముపై నుంచుచు స్పృశించుచుండవలెను.

ఇచ్చట పైజెప్పిన హేమశంఖాదులను చాలకాలము శరీరముపై నుంచినచో శరీరతాపమునంజేసి యవియు వేడెక్కునుగావున అప్పుడును చందనోదకముచే చల్లగ జేయుచు స్పృశింపవలెను. ఈవిషయమును "స్పృశేత్" అనుపదముచే నాచార్యులు సూచించిరి.

జ్వరతాపహరవ్యజనములు.

మూ. స్రగ్భిర్నీలోత్పలైః పద్మైః వ్యజనైర్వివిధైరపి,
శీతవాతావహైర్వీజ్యేత్ చన్దనోదకవర్షిభిః. 264

వ్యా. మరియు పుష్పమాలికలచేతను, నల్లకలువలచేతను, చందనోదకమును చిలకరించుచు చల్లనిగాలిని వెడలించు పలువిధంగులైన వీవనలచేతను జ్వరతాపము శమించుటకై జ్వరితునకు విసరుచుండవలెను. (అట్లు విసరుటచే చందనోదకముయొక్క చల్లని తుంపురులు శరీరమున సోకి జ్వరతాపము శమించును.)

తాపహర-అవగాహనములు.

మూ. నద్యస్తటాకాః పద్మిన్యో హ్రదాశ్చ విమలోదకాః,
అవగాహే హితా దాహతృష్ణాగ్లానిజ్వరాపహాః. 265

వ్యా. నదులు, తటాకములు, తామరకొలనులు, నిర్మలమైనజలము కలబావులు, ఇవి యన్నియు తాపజ్వరపీడితునకు స్నానముచేయుటకు చాల హితకరములు. వానియం దవగాహనము చేయుటవలన దప్పియు, బడలికయు, తాపజ్వరంబును శమించును.

తాపహరశీతోపచారములు.

మూ. ప్రియాః ప్రదక్షిణాచారాః ప్రమదాః చన్దనోక్షితాః,
సాన్త్వయేయుః పరైః కామైః మణిముక్తికభూషితాః. 266
శీతాని చాన్నపానాని శీతాన్యుపవనాని చ,
వాయవశ్చన్ద్రపాదాశ్చ శీతా దాహజ్వరాపహాః. 267

వ్యా. రోగికి మిక్కిలి ప్రీతిపాత్రములై వానియందు దాక్షిణ్యముతో గూడిన యాచారవ్యవహారములు గల్గిన యౌవనవతులగు స్త్రీలు శరీరముపై చందనమును బూసికొని, మణులచేతను ముత్యములచేతను శరీరము నలంకరించుకొని మనసు కుల్లాసకరములగు ప్రియవచనములచేతను స్పర్శముచేతను రోగిని అనునయింపవలెను.

మరియు శీతవీర్యములును శీతస్పర్శములును నగు నన్నపానంబులును, చల్లదనము కల్గిన యుద్యానవనంబులును, చల్లని గాలియు, చల్లని చంద్రకిరణంబులును తాపజ్వరమును హరించును. (ఇచ్చట చంద్రకిరణములు స్వభావముచేతనే చల్లగ నున్నను వేసవికాలమున సూర్యతాపమునంజేసి యొకసమయమున వేడిగనుండును కావున అట్టి కిరణముల స్పర్శము కూడదని తెలియుటకై "శీతాః" అను విశేషణము చెప్పబడినది.) ఇత్తెరంగున వాతపిత్తముచే గల్గి శీతాభిప్రాయమైన తాపజ్వరమున చికిత్సావిధానము చెప్పబడినది.

ఉష్ణాభిప్రాయిశీతజ్వరమునం దభ్యంగనార్థములకు అగుర్వాదితైలము.

మూ. అథ ఉష్ణాభిప్రాయిణాం జ్వరితానామభ్యఙ్గాదీనుపక్రమానుపదేక్ష్యామః — అగురు కుష్ఠ తగరపత్ర నలదశైలేయధ్యామకహరేణుకా స్థౌణేయక క్షేమకైలావరాఙ్గదలపూరతమాలపత్ర పూతీకరోహిష సరళసల్లకీదేవదార్వగ్నిమన్థ బిల్వస్యోనాక కాశ్మర్యపాటలాపునర్నవావృశ్చీరకణ్టకారిబృహతీ సాలపర్ణీపృశ్నిపర్ణీమాషపర్ణీ ముద్గపర్ణీ గోక్షురకైరణ్డ శోభాఞ్జన వరుణార్కచిరిబిల్వతిల్వకశటీపుష్కరమూలగణ్డీరోరుబూకపత్తూరాక్షీబార్శ్వన్తక శిగ్రుమాతులుఙ్గ పీలుకమూలకపర్ణీతిలపర్ణీ పీలుపర్ణీ మేషశృఙ్గీ హింస్రాదన్తశఠైరావతక భల్లాతకాస్ఫోత కాణ్డీరాత్మగుప్తా కేశికా కరఞ్జధాన్యకాజమోదపృథ్వీకాసుముఖసురసకుఠేరక కాలమా

లకపర్ణాసకుపకఫణిజ్జక భూస్తృణ శృఙ్గబేరపిప్పలీ సర్షపాఽశ్వగన్ధా రాస్నారుహారోహా వచా బలాఽతిబలా గుడూచీ శతపుష్పా శీత వల్లీ నాకులీ గన్ధనాకులీ శ్వేతా జ్యోతిష్మతీ చిత్రకాఽధ్యణ్డాఽమ్ల చాఙ్గేరీ తిలబదరకులుత్థమాషాణాం ఏవంవిధానాం అన్యేషాం చోష్ణవీర్యాణాం యథాలాభమాషధానాంకషాయంకారయేత్.

తేన కషాయేణ తేషామేవ చ కల్కేన సురా సౌవీరకతుషోదక మైరేయ మేదకదధిమణ్డాఽఽరనాళకట్వరప్రతివినీతేనతైలపాత్రం విపాచయేత్.

తేన సుఖోష్ణేన తైలేన ఉష్ణాభిప్రాయిణం జ్వరితమభ్యఙ్జ్యాత్. తథా శీతజ్వరశ్శామ్యతి.

ఏతైరేవ చౌషధైః శ్లక్ష్ణపిష్టైః సుఖోష్ణైః ప్రదేహం కారయేత్. ఏతైరేవ చ శృతం సుఖోష్ణం సలిలం అవగాహనార్థం పరిషేకార్థం చ ప్రయుఞ్జీత శీతజ్వరప్రశమార్థమ్. 268

(ఇత్యగుర్వాద్యం తైలమ్.)

వ్యా. ఉష్ణస్పర్శాదులయం దభిలాషకల జ్వరితులకు దగిన యభ్యంగాదుల క్రమము నీ క్రింద నుపదేశించెదను:—కృష్ణాగరు, చెంగల్వకోష్టు, గ్రంథితగరము, లవంగపత్రి, ఆవురుగడ్డి, రాతిపువ్వు, నిమ్మగెడ్డ, రేణుకలు, స్థౌణేయకము (పచ్చాకు, లేక మాచిపత్రి,) కచోరములు, ఏలకులు, లవంగపట్ట, లవంగపుచెక్క, లవంగపత్రి, గుగ్గిలము, కానుగాకు, కామంచికసవు, రోహిషమనుగంధద్రవ్యము, సరళమనుచెట్టుచెక్క, అంపుగుచెట్టుబంక, దేవదారుచేప, కూరశెల్లివేళ్లు, మూరేడువేళ్లు, పెద్దమానుచెక్క, నేలగుమ్మడివేళ్లు, పాదిరి చెట్టువేళ్లు, గలిజేరువేళ్లు, చిన్నములకవేళ్లు, వాకుడువేళ్లు, పెద్దములకవేళ్లు, నేలపొన్న, కోలపొన్న, అడవిమినుపవేళ్లు, పిన్నపెసరవేళ్లు, ఏనుగుపల్లేరు, ఆముదపుచెట్టువేరు, మునగ పట్ట, ఉలిమిరి, జిల్లేడుపట్ట, కానుగవేరు, లొద్దుకుపట్ట, గంధకచోరములు, పుష్కర మూలము, ఏరువంగవేరు, చిట్టాముదపుచెట్టువేళ్లు, పొన్నగంటి, కారుమునగపట్ట, పాషాణభేది (కొండపిండిబొద్దిచెట్టు), ఎఱ్ఱమునగపట్ట, మాదీఫలములయొక్కచెక్కలు, వరగోగువిత్తులు, మూలకపర్ణి (గుగ్గిలము), తిలపర్ణి (రక్తచందనము), పీలుపర్ణి (దొండ చెట్టు), దుష్టపులీగె, జటామాంసి, నిమ్మకాయలు, నారింజకాయలు, జీడిగింజలు, అడవి మల్లె, కాండీర (కాకర), ఆత్మజ(పుత్రజీవి, దానివిత్తులు), వికేషిక (తెగడ), కానగు,

దనియాలు, ఓమము, జీలకర, సుముఖ (తులసి,) సురస (తెల్లతులసి), గగ్గెర, నల్లగగ్గెర, తెల్లగగ్గెర, క్షవకము (తులసిలోభేదము). ఫణిజ్జక (మరువము), భూస్తృణము (చిప్ప కసవు), అల్లము, పిప్పళ్లు, ఆవాలు, పెన్నేరుగడ్డ, సన్నరాష్ట్రము, చెట్టుబదనిక, మాంస రోహిణి, వస, చిట్టాముట్టి, పేరాముట్టి, తిప్పతీగె, సదాపవిత్తులు, శీతవల్లి (స్వనామ ఖ్యాతము), చవ్యము, గంధనాకులి (దుంపరాష్ట్రము), దింటెన, మాల్కంగుని, చిత్ర మూలము, అధ్యండ (దూలకోవిలవిత్తులు), పులిచింతాకు, నువ్వులు, రేగు, ఉలవలు, మినుములు, ఈయౌషధములను వీనికి సమానముగ నుష్ణవీర్యములైన యితరద్రవ్యములను దొరికినంతవరకును చేర్చి పరిభాషానుసారముగ కషాయము కాచునది.

ఆకషాయమును ఆయౌషధములకల్కమును ఒక ఆఢకపరిమితమగు నూనెలో జేర్చి, మద్యము, సౌవీరకమను కాంజికము, తుషోదకము, మైరేయమను మద్యవిశేషము, మేదకము, పెరుగుమీగడ, తేట,గంజి, పెరుగును పిండి తీయబడిననీళ్లు, అను నీయెనిమిది ద్రవములను ప్రత్యేకము తైలమునకు సమభాగముగ జేర్చి తైలపాకవిధిప్రకారము పక్వము చేయునది.

అట్టితైలము సుఖోష్ణముగ నున్నపుడు దానిచే ఉష్ణాభిప్రాయముకల శీతజ్వరము (వాతకఫములచే గల్గినజ్వరము) కల జ్వరితునకు అభ్యంగనము చేయించినచో, ఉష్ణాభి ప్రాయమైన యాశీతజ్వరము నివర్తించును.

మరియు పైజెప్పబడిన అగురు మున్నగు కషాయద్రవ్యములనే మిక్కిలి మెత్తగ నూరి యాపిష్టముచే నలుగుపెట్టికొని, ఆయౌషధముల జేర్చి కాచబడి సుఖోష్ణముగ నుండు వేడినీళ్లను పరిషేక-అవగాహనముల నుపయోగించినయెడల పైజెప్పబడిన శీత జ్వరము నివర్తించును.

ఈతైలయోగమున 'తైలపాత్రం' అని తైలప్రమాణమును మాత్రము చెప్పి కల్కమునకు పరిమితి చెప్పకుండుటచే "కల్కశ్చ స్నేహపాదికః" అను సామాన్యపరి భాషచే తైలమునకు నాల్గవవంతు కల్కమును జేర్పనగును. మరియు "పంచప్రభృతి యత్ర స్యుః ద్రవాణి స్నేహసంవిధౌ, తత్ర స్నేహసమాన్యాహుః" అను విశేషపరిభాష చేత నిచ్చట కషాయసురాసౌవీరాదిద్రవ్యములు నాల్గుకన్న సంఖ్య అధికముగ నుండుటం బట్టి యొక్కొకద్రవంబును స్నేహమునకు సమభాగములుగ జేర్పవలెను. ఒకపాత్రము (అరువదినాల్గుపలములు) తైలమును, దానికి నాల్గవవంతు (పదునాల్గుపలములు) కల్క మును, కషాయము మున్నగుద్రవము లొక్కొకటి స్నేహసమముగ (అరువదినాల్గుపల ములవంతున)ను జేర్చి తైలపాకవిధిగ పక్వము జేయవలెనని ఫలితార్థము.

మరియు "తుషామ్బుసన్ధితం జ్ఞేయం ఆమైర్విదళితైః యవైః, యవైస్తు నిస్తుషైః పక్వైః సౌవీరం సన్ధితం భవేత్." అనువచనముచే తుషామ్బుసౌవీరవిధానము చెప్పబడినది. (పచ్చియవలను పగులఁగొట్టి పొట్టుతో కూడ నొకపాత్రమున వైచి నీళ్లు బోసి మూసి యొకటి రెండు దినము లూరఁబెట్టిన నయ్యది తుషోదకమనియు, ఆయవలను పొట్టు లేక జేసి పక్వముజేసి పైజెప్పినప్రకార ముంచిన నయ్యది సౌవీరకమనియు చెప్పబడును.) మరియు—"మైరేయం ధాతకీపుష్పగుడధాన్యామ్బుసంయుతం" అని మైరేయలక్షణము తంత్రాంతరమున జెప్పబడినది. ఆరెపుష్పు, బెల్లము, ధాన్యామ్లము, వీని జేర్చి సంధానము చేయబడిన మద్యవిశేషము మైరేయమని యర్థము. మద్యముచేయుటకు పలు తెరంగులైన ద్రవ్యముల జేర్చి చేయబడిన పిష్టము మేదకము.

మరియు—"శ్లక్ష్ణపిష్టఘనో లేపః చన్దనస్యాఽపి దాహకృత్, త్వగ్గతస్యోష్మణో రోధాత్, శీతకృత్త్వన్యథాఽగురోః" (చికిత్సితం. అ. ౩౦ శ్లో. ౩౨౮) అని చికిత్సితమున నీతంత్రకారు లుపదేశించిరి. చందనము శీతవీర్యమైనను దానిని మెత్తగ నూరి దట్టముగ లేపనము చేసినయెడ చర్మమూలముగ బైటవెడలు ఉష్ణమును అడ్డగించును కావున, అట్టిచందనలేపనంబును అంతస్తాపముసే కల్గించును. అగరు మిక్కిలి యుష్ణవీర్యమైనను దానిని పైజెప్పినదానికి వ్యతిరేకముగ ముక్కముక్కలుగ నూరి పలుచగ లేపనముచేసి నచో శీతమును కల్గించును. ఇది కల్పనావిశేషమున గల్గు ఫలవిశేషము. ఈపద్ధతి ననుసరించి ప్రకృతయోగమున జెప్పబడిన అగురు మున్నగునోషధులను మెత్తగ నూరి పైని లేపనము చేసినచో శీతకారణముచే జనించిన యుష్ణాభిప్రాయజ్వరమున శరీరముపై వ్యాపించినయుష్ణము అంతర్భాగమున జేరి శీతరూపమైన జ్వరకారణమును హరించునని "శ్లక్ష్ణపిష్టైస్సుఖోష్ణైః ప్రదేహం కారయేత్" అని యుపదేశింపబడినది. ఇత్తెరంగుననే చందనాదితైలమున "ఏతైరేవ చౌషధైః అశ్లక్ష్ణపిష్టైః సుశీతైః ప్రదేహం కారయేత్." అనుస్థలమునందు నెరుంగునది.

శీతజ్వరమునందు స్వేద-ధూపములు.

మూ. భవన్తి చాత్రః—

త్రయోదశవిధః స్వేదః స్వేదాధ్యాయే నిదర్శితః,
మాత్రాకాలవిదా యుక్తః స చ శీతజ్వరాపహః. 269
సా కుటీ తచ్చ శయనం తచ్చాఽవచ్ఛాదనం జ్వరం,
శీతం ప్రశమయన్త్యాశు ధూపాశ్చాఽగురుజా ఘనాః. 270

వ్యా. సూత్రస్థానమునందు స్వేదాధ్యాయమున "సంకరః ప్రస్తరో...... ఇత్యేతే స్వేదయన్తి త్రయోదశ" (సూత్ర. అ. ౧౪. శ్లో. ౩౯) అని చెప్పబడిన పదుమూడు స్వేదములను మాత్రాకాలములను చక్కగ నెఱింగి యుక్తియుక్తముగ చేసినచో పైజెప్పబడిన (వాతకఫములచే గల్గిన) శీతజ్వరమును హరించును. మరియు స్నేహవిధిలో జెప్పబడిన కుటియు శయనంబును ఆచ్ఛాదనంబును, అగరుచే చేయబడిన ధూపంబులును ఘనంబులగు ప్రదేహంబులును శీతజ్వరమును వెంటనే పూర్తిగ హరించును. (ఇచ్చట జేంతాకస్వేదవిధానమున జెప్పిన కుటీప్రవేశంబును దానికుపకరణములుగ జెప్పబడిన శయన-ఆచ్ఛాదనంబులును వేరువేరుగ శీతజ్వరహరము లగునని వేరుగ జెప్పుటచే తెలిసెడి.)

శీతజ్వరహరోపచారములు, అన్నపానములు.

మూ. చారూపచితగాత్ర్యశ్చ తరుణ్యో యౌవనోష్మణా,
ఆశ్లేషాచ్ఛమయన్త్యాశు ప్రమదాశ్శిశిరజ్వరమ్. 271
స్వేదనాన్యన్నపానాని వాతశ్లేష్మహరాణి చ,
శీతజ్వరం జయన్త్యాశు సంసర్గబలయోజనాత్. 272

వ్యా. మిగుల రమ్యమైన రూపముకలవారును యౌవనవతులును నగుస్త్రీలు శిశిరజ్వరపీడితుని ఆలింగనము చేసికొనినచో శీతజ్వరము ఆస్త్రీయొక్క యౌవనమునకు సంబంధించిన ఉష్ణముచే నివర్తించును.

మరియు చెమటబుట్టించు (ఉష్ణవీర్యములగు) అన్నపానములును, వాతకఫనాశకము లగు నన్నపానంబులును వాతకఫసంసర్గబలముచే సంభవించిన శీతజ్వరమును శీఘ్రముగ హరించును. ఇచ్చట "సంసర్గబలయోజనాత్" అన్నచోట సంసర్గపదముచే వాతకఫసంసర్గము గ్రహింపబడును.

వాతిక-శ్రమజాదిజ్వరములయందు శమనవిధి.

మూ. వాతజే శ్రమజే చైవ పురాణే క్షతజే జ్వరే,
లఙ్ఘనం న హితం విద్యాత్ శమనైస్తానుపాచరేత్. 273

వ్యా. వాతప్రకోపమున జనించిన జ్వరమునందును, శ్రమచే గల్గిన జ్వరమునందును, పురాణజ్వరమునందును, ఉరఃక్షతముచే గల్గిన జ్వరమునందును రోగికి లంకణము వేయదగదు. అట్టిజ్వరితులకు కషాయములు ఘృతములు మున్నగు శమనచికిత్సలచే నుపచారము చేయదగును.

ఆమజ్వరమున లంఘనవిధానమునకు యుక్తి.

మూ. మిథ్యాహారవిహారాభ్యాం దోషా హ్యామాశయాశ్రయాః, (?)

విత్యాశ్యామాశయోష్మాణం యస్మాద్గత్వా రసం నృణాం,

జ్వరం కుర్వన్తి దోషాస్తు హీయతేఽగ్నిబలం తతః. 274

యథా ప్రజ్వలితో వహ్నిః స్థాల్యామిన్ధనవానపి,

న పచత్యోదనం సమ్యక్ అనిలప్రేరితో బహిః. 275

పక్తిస్థానాత్తథా దోషైః ఊష్మా క్షిప్తో బహిర్నృణాం,

నపచత్యభ్యవహృతం కృచ్ఛ్రాత్పచతి వా లఘు. 276

అతోఽగ్నిబలరక్షార్థం లఙ్ఘనాదిక్రమో హితః,

సప్తాహేన హి పచ్యన్తే సప్త(ర్వ) ధాతుగతా మలాః. 277

నిరామశ్చాత్యతః ప్రోక్తః జ్వరః ప్రాయోఽష్టమేఽహని,

వ్యా. వాతాదిదోషములు మిథ్యాహారాదులచే ప్రకుపితములై యామాశయమున జేరి యందలి జాఠరాగ్నిని స్వస్థానమునుండి బైట వెడలించి జ్వరమును కల్గించును; కావున అట్టి సమయమున మనుజునకు జాఠరాగ్నిబలము తగ్గును. అట్టియెడ ప్రొయిలో నిప్పువేసి కట్టెలను సమృద్ధిగ నునిచి యొకపాత్రలో బియ్యము బోసి ప్రొయిపై నునిచిన యెడ గాలి తీవ్రముగ వీచి ప్రొయిలో మంటను బైటవెడలించినచో సెగ పూర్తిగ తగలక స్థాలిలో నుండుబియ్యము పచనమునొందనేరదు; లేక కొంచెముగ పక్వమగును. అత్తెరంగుననే పాకస్థానమునుండి పాచకాగ్నిజ్వాల ప్రకుపితములైన దోషములచే వెడలింపబడి భుజింపబడిన యాహారమును పచింపచేయజాలదు. లేక మిక్కిలి కష్టముచే కొద్దిగ పచింపజేయును. కావున జాఠరాగ్నిబలమును కాపాడుటకై పైజెప్పబడిన లంఘనాదిక్రమము మిక్కిలి హితకరమగును. అట్లు పక్వముకాక యామావస్థనుండు సప్తధాతుగతములైన మలములు లంఘనాదిక్రమము నాచరించుటచే నేడుదినములకు పాకమునొందును; దానంజేసి ప్రాయికముగ నెనిమిదవదినమున జ్వరము నిరామ మగునని చెప్పబడును.

వాతికజ్వరమునందును ప్రారంభమున అతిగురుస్నిగ్ధభోజననిషేధము.

మూ. ఉదీర్ణదోషస్త్వల్పాగ్నిరశ్నన్ గురు విశేషతః. 278

ముచ్యతే సహసా ప్రాణైః చిరం క్లిశ్యతి వా నరః,

ఏతస్మాత్కారణాద్విద్వాన్ వాతికేఽప్యాదితో జ్వరే. 279

నాఽతిగుర్వతి వా స్నిగ్ధం భోజయేత్సహసా నరం,

వ్యా. వాతాదిదోషములు ప్రకుపితములై జాఠరాగ్ని మిగుల స్వల్పముగ నుండు రోగి గురుపదార్థముల భుజించినను, అధికముగ భుజించినను వెంటనే ప్రాణముల గోలుపోవును. లేక చాలకాలము ఆజ్వరముచే మానవుడు కష్టపడును. ఈకారణముచేత వాతజ్వరమునందును (లంఘనాదిచికిత్స యనర్హమైనను) ప్రారంభమున మిక్కిలి గురుత్వమును కల్గించునదియు మిక్కిలి స్నిగ్ధంబునుకాని యాహారమును స్వల్పముగ భుజింపజేయనగును. కాని మిక్కిలి గురుస్నిగ్ధములగు నాహారములను తొందరపడి పెట్టందగు.

వాతికజ్వరప్రారంభమున నభ్యంగాదివిధానము.

మూ. జ్వరే మారుతజే త్వాదా అనపేక్ష్యాపి హి క్రమమ్. 280
కుర్యాన్నిరనుబన్ధానాం అభ్యఙ్గాదీనుపక్రమాన్,
పాయయిత్వా కషాయం చ భోజయేద్రసభోజనమ్. 281
జీర్ణజ్వరహరం కుర్యాత్ సర్వశశ్చాప్యుపక్రమం,

వ్యా. మరియు కేవల వాతముచే గల్గిన జ్వరమునందు పిత్తకఫదోషములయనుబంధములేనివారికి ప్రారంభముననే లంఘనాదిక్రమమున పేక్షింపక అభ్యంగప్రలేపాదుల చేయింపనగును. కషాయమును త్రాగించి మాంసరసముతో గూడిన యాహారమును భుజింపజేయ్యవలెను. మరియు జీర్ణజ్వరహరములగు పిప్పల్యాదిఘృతము మున్నగు చికిత్సాక్రమముల నెల్ల నాచరింపవలెను.

కఫాధికజ్వరమునం దవస్థావిశేషమున లంఘనాదిక్రమవిధి.

మూ. శ్లేష్మలానామవాతానాం జ్వరోఽనుష్ణః కఫాధికః. 282
పరిపాకం నసప్తాహే నాఽపి యాతి మృదూష్మణాం,
తం క్రమేణ యథోక్తేన లఙ్ఘనాఽల్పాశనాదినా. 283
ఆదశాహముపక్రమ్య కషాయాద్యైరుపాచరేత్,

వ్యా. వాతసంబంధము లేక కేవలము శ్లేష్మము మాత్రము ప్రకోపమునొంది జఠరాగ్ని మందగించి యున్నవారికి కఫప్రధానముగ జనించిన అనుష్ణకఫాధిక జ్వరమున పైజెప్పిన నిర్ణయప్రకారము ఏడుదినములకును దోషములు పరిపాకము నొందనేరవు. అట్టిజ్వరమున పైజెప్పబడిన చికిత్సాక్రమము ననుసరించి లంఘన-అల్పాశనాదిక్రమముగ పదిదినములవరకును చికిత్సజేసి పిదప కషాయాదులచే చికిత్సజేయవలెను.

వాతికాదిజ్వరముల కవస్థావిశేషమున లంఘనవిధి.

మూ. సామా యే యే చ కఫజాః కఫపిత్తజ్వరాశ్చ యే. 284
లఙ్ఘనం లఙ్ఘనీయోక్తం తేషు కార్యం ప్రతి ప్రతి,

వ్యా. సామములైన వాత-పిత్త-కఫములచే వేరువేరుగ జనించిన జ్వరములకును, కఫము నిరామముగ నున్నను దాన జనించిన జ్వరమునకును, కఫముతో కూడిన పిత్తమున జనించిన జ్వరమునకును, లంఘనబృంహణీయాధ్యాయమున జెప్పబడిన లంఘనమున జేయనగును.

ఇచ్చట "సామాః యే" అనుపదముచేత ఆమావస్థనున్న వాతజన్యజ్వరంబును లంఘనార్హమని చెప్పబడును. కావున నే స్థలాంతరమున "సామే వాతేఽపి లఙ్ఘనమ్" అని చెప్పబడినది "యే చ కఫజాః"అని ప్రత్యేకముగ చెప్పియుండుటవలన కఫజజ్వరము ఆమావస్థ నున్నను నిరామావస్థ నున్నను లంఘనార్హమని యెరుంగునది. "కఫపిత్తజ్వరాశ్చ" అనుచోట కఫముతో కూడిన పిత్తజ్వరమున లంఘనము చేయదగునుగాని నిరామావస్థనున్న కేవలపిత్తమున జనించిన జ్వరమున లంఘనము చేయదగదని యెరుంగునది. ఆమపిత్తమున ఆమము పక్వమగుటకై లంఘనము చేయదగును. ఈవిషయము "సామే పిత్తేఽపి లఙ్ఘనమ్, కుర్యాదేవామపక్త్యర్థమ్" అనువాక్యములచే స్థలాంతరమున జెప్పబడినది. "లంఘనీయోక్తం" అనుచోట లంఘనాధ్యాయమున జెప్పబడిన పదివిధములైన లంఘనములలో ఈయధ్యాయమున జ్వరావస్థావిశేషమున నిషేధింపబడిన పమనాదులను, సర్వథా నిషిద్ధమైన వ్యాయామమును వదలి తక్కిన లంఘనభేదము లన్నియుం చేయదగునని యర్థము.

ఏకదోషజజ్వరములసామాన్యచికిత్స.

మూ. వమనైశ్చ విరేకైశ్చ వస్తిభిశ్చ యథాక్రమమ్. 285
జ్వరానుపచరేద్ధీమాన్ కఫపిత్తానిలోద్భవాన్,

వ్యా. కఫ-పిత్త-వాతములచే వేరువేర జనించిన జ్వరములయందు వరుసగ వమన-విరేచన-వస్తికర్మలచే చికిత్స జేయవలెను. కఫజజ్వరమున వమనములచేతను, పైత్తికజ్వరమున విరేచనములచేతను, వాతికజ్వరమున వస్తికర్మచేతను చికిత్స జేయవలెనని భావము.

సంసృష్ట-సన్నిపాతజ్వరచికిత్స.

మూ. సంసృష్టాన్ సన్నిపతితాన్ బుద్ధ్వా తరతమైస్సమైః. 286
జ్వరాన్ దోషక్రమాపేక్షీ యథోక్తైరౌషధైర్జయేత్,

వర్ధనేనైకదోషస్య క్షపణేనోచ్ఛ్రితస్య వా. 287
కఫస్థానానుపూర్వ్యా వా సన్నిపాతజ్వరం జయేత్,

వ్యా. దోషద్వయసంసర్గముచే గల్గిన జ్వరములయందును, మూడుదోషముల ప్రకోపముచే గల్గిన సన్నిపాతజ్వరమునందును అట్టి జ్వరములకు కారణములైన దోషముల రెండుదోషన్యూనాధికభావములను, మూడుదోషములలో వృద్ధ-వృద్ధతర-వృద్ధతమ భేదములను, లేక వానిసమత్వమును (రెండు దోషములయొక్కయు మూడుదోషముల యొక్కయు సమస్థితిని) చక్కగ గమనించి, అట్టి దోషక్రమము ననుసరించి ఆయా దోషహరములగు నౌషధములచేత చికిత్స జేయనగును. అందును కొన్నిదోషములు మిక్కిలి వృద్ధినొందియు కొన్ని క్షీణించియు నుండు సన్నిపాతజ్వరమున వృద్ధినొందినదోషమును క్షీణింపజేయుచును, క్షీణించినదోషమును వృద్ధినొందింపజేసియు చికిత్సచేయవలెను. న్యూనాతిరేకములు లేక సమములుగ దోషములు ప్రకోపమునొంది యున్నపుడు తొలుత కఫమునకును పిదప పిత్తమునకును, పిమ్మట వాతమునకు చికిత్స చేయవలెను. లేక తొలుత కఫస్థానమున జేరిన దోషమునకును, పిదప పిత్తస్థానమున నున్నదోషమునకును, అటుపిమ్మట వాతస్థానమున నున్నదోషమునకును వరుసగ చికిత్సజేయుచు సన్నిపాతజ్వరమును శమింపజేయనగును. (ఇచ్చట సన్నిపాతజ్వరచికిత్సాక్రమము అష్టాంగహృదయ చికిత్సాస్థానమున ౧౪౬ శ్లోకవ్యాఖ్యానమున మాచే విపులముగ విమర్శింపబడినదానిని గమనించునది.)

సన్నిపాతజ్వరమునం దుపద్రవరూపమైన శోఫ, దానిచికిత్స.

మూ. సన్నిపాతజ్వరస్యాన్తే కర్ణమూలే సుదారుణః. 288
శోథస్సంజాయతే తేన కశ్చిదేవ ప్రముచ్యతే,
రక్తావసేచనైశ్శీఘ్రం సర్పిష్పానైశ్చ తం జయేత్. 289
ప్రదేహైః కఫపిత్తఘ్నైః నావనైః కవలగ్రహైః,

వ్యా. సన్నిపాతజ్వరమునందు కడపట (శమించినపిదప) చెవులమొదటిప్రదేశమున మిక్కిలి క్రూరమైన వాపుజనించును. అయ్యది మిగుల క్రూరమగుటంజేసి యొకానొకడు మాత్రము దానిబారినుండి విడువబడును.(ప్రాయికముగ రోగిని చంపును, కావున కృచ్ఛ్రసాధ్యమని భావము.)

అట్టివాపు జనించిన వెంటనే రక్తమోక్షణముచేతను, ఘృతపానముచేతను, కఫపిత్తహరములైన ప్రదేహముల (పట్టువేయుట) చేతను, నస్యప్రయోగములచేతను, కబలగ్రహములచేతను చికిత్సచేసి శమింపజేయవలెను. (ఈశోథము బాగుజేసినచో

మిక్కిలి క్రూరరూపము దాల్చి దుస్సాధ్యమగును. కావున త్వరితముగ పైజెప్పిన చికిత్స జేయవలెనని "శీఘ్రం" అని యుపదేశించబడెను. మరియు నీశోథమే త్రిశోథీయాధ్యాయమున "జ్వరాన్తే దుర్జయోఽన్తాయ శోఫస్తస్యోపజాయతే" అని చెప్పబడినది.)

—రక్తగతజ్వరచికిత్స.—

మూ. శీతోష్ణస్నిగ్ధరూక్షాద్యైః జ్వరో యస్య న శామ్యతి. 290
శాఖానుసారీ రక్తస్య సోఽవసేకాత్ ప్రశామ్యతి,
(శాఖానుసారీ తస్యాశు ముఞ్చేద్బాహ్వోస్సిరాం క్రమాత్)

వ్యా. వాత-పిత్త-శ్లేష్మ-సంసర్గ-సన్నిపాతజ్వరముల శమింపజేయుటకై చెప్పబడిన శీత-ఉష్ణ-స్నిగ్ధ-రూక్షాది చికిత్సలం జేసినను జ్వరము శమింపకుండిన నయ్యది రక్తము నాశ్రయించిన జ్వరమని తెలియునది. అట్టి రక్తగతజ్వరమున రెండుచేతులలో నుండు సిరలను క్రమముగ శీఘ్రముగ వేధించి రక్తమును వెడలించవలెను. (ఇచ్చట తొలుత కుడిచేతిసిరను పిమ్మట నెడమచేతి సిరను వేధించి రక్తము స్రవింపజేయవలెనని 'క్రమాత్' అనుపదముచే సూచింపబడినది.)

—అనుబంధరూపమైన జ్వరమునకు చికిత్స.—

మూ. వీసర్పేణాభిఘాతేన యశ్చ విస్ఫోటకైర్జ్వరః. 291
తత్రాదౌ సర్పిషః పానం కఫపిత్తోత్తరో న చేత్,

వ్యా. విసర్పముచేనైనను అభిఘాతముచేనైనను విస్ఫోటకములచే నైనను (వాని కనుబంధముగ) జనించిన జ్వరమునందు అయ్యది కఫ పిత్తాధికము కాకుండునెడ తొలుత ఘృతపానము చేయుట చాల మంచిది.

—అనుసరించి యుండు జీర్ణజ్వరమునకు చికిత్స.—

మూ. దౌర్బల్యాద్దేహధాతూనాం జ్వరో జీర్ణోఽనువర్తతే. 292
బల్యైస్సంబృంహణైస్తస్మాదాహారైస్తముపాచరేత్,

వ్యా. దేహమునందలి రసరక్తాదిధాతువులు మిక్కిలి బలహీనములై యుండుట వలన జీర్ణమైనజ్వరము మరల ననువర్తించి యుండును. అట్టిజ్వరమునందు బలకరంబులును ధాతుపుష్టికరంబులును నగు నాహారములచే నట్టివానికి చికిత్స జేయవలెను.

—విషమజ్వర సాధారణచికిత్స.—

మూ. కర్మ సాధారణం జహ్యాత్ తృతీయకచతుర్థకౌ. 293
(కుర్యాత్తృతీయకచతుర్థకే.)

ఆగన్తురనుబన్ధో హి ప్రాయశో విషమజ్వరే,
వాతప్రధానం సర్పిర్భిః వస్తిభిస్సానువాసనైః. 294
స్నిగ్ధోష్ణైరన్నపానైశ్చ శమయేద్విషమజ్వరం,
విరేచనేన పయసా సర్పిషా సంస్కృతేన చ. 295
విషమం తిక్తశీతైశ్చ జ్వరం పిత్తోత్తరం జయేత్,
వమనం పాచనం రూక్షం అన్నపానం విలఙ్ఘనమ్. 296
కషాయోష్ణం చ విషమే జ్వరే శస్తం కఫోత్తరే,

వ్యా. తృతీయకచతుర్థకములను విషమజ్వరములయందు ప్రాయికముగ భూతసంబంధరూపమైన యాగంతువు అనుబంధముగ జేరి యుండును. కావున అట్టి విషమజ్వరములయందు భూతానుబంధమునకు సాధారణమైన బలిమున్నగు దైవవ్యపాశ్రయరూపమైనచికిత్సను, దోషహరములగు యుక్తివ్యపాశ్రయములైన ఆయాదోషహరవస్తువులచే సిద్ధములగు కషాయపానాదిరూప చికిత్సలును చేయదగును.

మరియు నట్టి విషమజ్వరమున వాతము ప్రధానముగ నుండునెడ వాతహరసిద్ధఘృతములను, నిరూహానువాసనవస్తులను, స్నిగ్ధోష్ణములగు నన్నపానములను ప్రయోగించి శమింపజేయనగును. పిత్తం బధికముగనుండు విషమజ్వరమున విరేచనముచేతను తిక్తరసంబులును శీతవీర్యంబులునగు ద్రవ్యములచే సంస్కరింపబడిన క్షీరముచేతను శమింపజేయనగును. కఫం బధికముగనుండు విషమజ్వరమును వమనము పాచనము రూక్షములగు నన్నపానములు లంఘనము కషాయరసంబును ఉష్ణవీర్యంబునైన యౌషధంబును హరించును.

విషమజ్వరమున చికిత్సాక్రమము, అందు పానాది నియమములు.

మూ. యోగాః పరాః ప్రవక్ష్యన్తే విషమజ్వరనాశనాః. 297
ప్రయోక్తవ్యా మతిమతా దోషాదీన్ ప్రవిభజ్య తే,
సురా సమణ్డా పానార్థే భక్ష్యార్థే చరణాయుధాః. 298
తిత్తిరిశ్చ మయూరశ్చ ప్రయోజ్యా విషమజ్వరే,
పిబేద్వా షట్పలం సర్పిః అభయాం వా ప్రయోజయేత్. 299
త్రిఫలాయాః కషాయం వా గుడూచ్యా రసమేవ వా,
నీలినీమజగన్ధాం వా త్రివృతాం కటురోహిణీమ్. 300

పిబేజ్జ్వరాగమే యుక్త్యా స్నేహస్వేదోపపాదితః,
సర్పిషో మహతీం మాత్రాం పీత్వా వా ఛర్దయేత్పునః. 301
ఉపయుజ్యాఽన్నపానం వా ప్రభూతం పునరుల్లిఖేత్,
సాన్నం మద్యం ప్రభూతం వా పీత్వా స్వప్యాత్ జ్వరాగమే.

వ్యా. పిమ్మట విషమజ్వరహరములగు యోగము లీక్రింద వివరింపబడును:— చికిత్సావిధానజ్ఞు డగువైద్యుడు అట్టియోగములను దోషము శీతోష్ణాదికాలము జాంగలాదిదేశము వాతాదిప్రకృతి రోగియొక్క బలము మున్నగువాని పరిస్థితిని చక్కగ గమనించి తత్తదనుకూలములగు యోగముల విభజించి ఆయాయోగముల నుపయోగించునది.

విషమజ్వరపీడితు డగు రోగికి సురయనుమద్యము యొక్క లేటను పానమునకును, కోళ్లు తీతువుపిట్ట నెమలి అనునీజంతువులమాంసమును తినుటకును, ఉపయోగింపవలెను. మరియు గుల్మచికిత్సితమున జెప్పంబడు షట్పలఘృతమునైనను, కరకకాయలచే సిద్ధమైన ఘృతమునైన నుపయోగింపనగును.

మరియు జ్వరము పైకి వ్యాపించు వరుసదినమున తొలుత స్నేహస్వేదవిధుల జేసి పిదప త్రిఫలాకషాయమునైనను, తిప్పతీగెరసమునైనను, నటదింటెన ఓమము తెగడ కటుకరోహిణి వీనికషాయమునైనను యుక్తియుక్తముగ విరేచనమునకై యుపయోగింపనగును. (ఇచ్చట పైజెప్పినప్రకారము జ్వరము వచ్చువరుసదినమున విరేచనము చేయించినచో ఔషధప్రభావమునం జేసి విషమజ్వరము నివర్తించునని యెరుంగునది.) లేక ఒక యహోరాత్రమునకు జీర్ణమగునంతటి పరిమాణముకల నేతిని త్రాగి వాంతిచేయవలెను. లేక అన్నమునైనను పానీయమునైన మిక్కిలి యధికముగ నుపయోగించి వాంతి చేసికొనవలెను. లేక మిక్కుటముగ నన్నమును తిని మద్యమును త్రాగి జ్వరము వ్యాపించు సమయమునకు సరిగ నిద్రపోయినను జ్వరము రాకుండును.

విషమజ్వరహరవస్తి మున్నగు చికిత్సలు.

మూ. ఆస్థాపనం యాపనం వా కారయేద్విషమజ్వరే,
పయసా పృషదంశస్య శకృద్వా తదహః పిబేత్. 303
(శకృద్వేగాగమే పిబేత్.)
వృషస్య దధిమణ్డేన సురయా సహ సైన్ధవం,
పిప్పల్యాస్త్రిఫలాయాశ్చ దధ్న స్తక్రస్య సర్పిషః. 304

పఞ్చగవ్యస్య పయసః ప్రయోగో విషమజ్వరే,
రసోనస్య సతైలస్య ప్రాగ్భక్తముపసేవనమ్. 305
మేధ్యానాముష్ణవీర్యాణాం ఆమిషాణాం చ భక్షణం,

వ్యా. మరియు విషమజ్వరమునందు ఆస్థాపనవస్తినైనను, కల్పస్థానమున "ముస్తోశీరబలారగ్వధ," అని యుపక్రమించి చెప్పబడిన యాపనవస్తినైనను చేయవలెను. లేక పిల్లియొక్క మలము అవుపాలలో కలిపి యైనను, ఎద్దుయొక్క పేడను పెరుగుమీది తేటతో నైనను మద్యముతో నైనను కలిపి, అందు కొద్దిగ సైంధవలవణముజేర్చి యైనను త్రాగించవలెను. మరియు పిప్పలిచూర్ణము నైనను, త్రిఫలచూర్ణమునైనను, పెరుగు మజ్జిగ నెయ్యి వీనిలో నొకదానితో కలిపియైనను త్రాగవలెను పంచగవ్యము (పెరుగు పాలు నెయ్యి పేడ మూత్రము ఈదైదును జేరిన కూటమి)నైనను, పాలనైనను ఉపయోగింపనగును. మరియు వెల్లుల్లిపాయలను నూనెతో కలిపి నూరి అన్నమును భుజించుటకు మునుమున్నె సేవించవలెను. మేదస్సును వృద్ధినొందించునవియు ఉష్ణవీర్యంబులును నగు మాంసములను తినుట విషమజ్వరమున హితకరమగును.

ఇచ్చట యాపనవస్తియనః—"ముస్తోశీరబలారగ్వధరాస్నా మఞ్జిష్ఠా కటురోహిణీ......సుఖోష్ణవస్తిః శుక్రమాంసాగ్నిజననః......విషమజ్వర......వ్యాధిహరః సద్యోబలజననో రసాయనశ్చేతి" (చరక-సిద్ధి. అ. ౧౧.) అని సిద్ధిస్థానమున చెప్పబడు దాని నెరుంగునది.

విషమజ్వరహరనస్యము.

మూ. హిఙ్గుతుల్యా తు వైయాఘ్రీ వసా నస్యం ససైన్ధవా. 306
పురాణసర్పిస్సింహస్య వసా తద్వత్ ససైన్ధవా,

వ్యా. పెద్దపులిక్రొవ్వు (మూలగ)ను ఇంగువను సమభాగములుగ కలిపి కొంచెము సైంధవలవణమును చేర్చి విషమజ్వరమున నస్యము చేయవలెను. అత్తెరంగుననే సింహము యొక్క మూలగను ప్రాతనేతితో కలిపి సైంధవలవణమును జేర్చి నస్యము చేయవలెను.

విషమజ్వరహరఅంజనము (కలికము).

మూ. సైన్ధవం పిప్పలీనాం చ తణ్డులాస్సమనశ్శిలాః. 307
నేత్రాఞ్జనం తైలపిష్టం శస్యతే విషమజ్వరే,

వ్యా. సైంధవలవణము, పిప్పలిబియ్యము, మణిశిల, వీనిని నువ్వులనూనెతో కలిపి నూరి కన్నుల కంజనము బెట్టుట విషమజ్వరమున చాల మంచిది.

విషమజ్వరహరధూపములు.

మూ. పలఙ్కషా నిమ్బపత్రం వచా కుష్ఠం హరీతకీ. 308
సర్షపాస్సయవాః సర్పిః ధూపనం జ్వరనాశనమ్,
యే ధూమాః ధూపనం యచ్చ నావనం చాఞ్జనం చ యత్. 309
మనోవికారే నిర్దిష్టం కార్యం తద్విషమజ్వరే,

వ్యా. పల్లేరు, వేపాకు, వస, చెంగలువకోష్ఠు, కరకకాయ, ఆవాలు, యవలు, వీని నన్నిటిని నలియగొట్టి నేతిని కలిపి ధూపమువేసినచో విషమజ్వరమును హరించును. మరియు మనోవికారములగు నున్మాదాపస్మారముల చికిత్సలలో నిర్దేశింపబడిన ధూమములును, ధూపద్రవ్యములును, నస్యములును, అంజనంబులును, ఇవి యన్నియు విషమజ్వరములయందును ప్రయోగింపనగును.

విషమజ్వరహరమణ్యాదిధారణము.

మూ. మణీనామోషధీనాం చ మఙ్గళ్యానాం విషస్య చ. 310
ధారణాదగదానాం చ సేవనాన్న భవేజ్జ్వరః,

వ్యా. మరియు మంగళకరములగు మణులను, మూలికావిశేషములను, విషములను ధరించుటవలనను, యుక్తమైన యౌషధముల సేవించుటవలనను, విషమజ్వరములు రాకుండును.

విషమజ్వరమున దైవవ్యపాశ్రయచికిత్స, అందు శివపూజ.

మూ. సోమం సానుచరం దేవం సమాతృగణమీశ్వరమ్. 311
పూజయన్ప్రయతశ్శీఘ్రం ముచ్యతే విషమజ్వరాత్,

వ్యా. (ఇంతదనుక యుక్తివ్యపాశ్రయరూపమగు దోషహరౌషధకషాయాదిరూపమైన చికిత్సావిధానము చెప్పబడినది. ఇక దేవపూజాదిరూపమైన దైవవ్యపాశ్రయరూప చికిత్సావిధాన మీక్రింద చెప్పంబడును.)

పార్వతీదేవితోడను నందీశాది అనుచరవర్గముతోడను మాతృకాది దేవీబృందముతోడను కూడిన పరమశివుని నిర్మలమైన మనస్సుతో విధ్యుక్తప్రకారము పూజించిన యెడ విషమజ్వరము శీఘ్రముగ నివర్తించును.

సర్వజ్వరహరవిష్ణ్వాదిదేవపూజ.

మూ. విష్ణుం సహస్రమూర్ధానం చరాచరపతిం విభుమ్. 312
స్తువన్నామసహస్రేణ జ్వరాన్సర్వానపోహతి,

బ్రహ్మాణమశ్వినావిన్ద్రం హుతభక్షం హిమాచలమ్. 313
గఙ్గాం మరుద్గణాంశ్చేష్ట్వా పూజయన్ జయతి జ్వరాన్,

వ్యా. "సహస్రశీర్షా పురుషః" ఇత్యాది పురుషసూక్త వేదవాక్యములచే జెప్పఁబడిన ప్రకారము అనేకశిరస్సులును పాదాదులును కల్గి సృష్టికి లోనగు చరాచరజంతుజాలముల కెల్ల నధిపతియు వ్యాపకుఁడు నైన విష్ణుదేవుని పూజించి విష్ణుసహస్రనామములను పారాయణము చేయుచు నాజగదేక కారణుని స్తుతియించినచో జ్వరము లన్నియు నివర్తించును. మరియు బ్రహ్మ, అశ్వినీదేవతలు, ఇంద్రుఁడు, అగ్నిదేవుఁడు, హిమాచలము, గంగాదేవి, ఇతరములగు దేవగణములు, వీనినుద్దేశించి యాగముల జేయుచు పూజించిన యెడ జ్వరము లన్నియు శీఘ్రముగ నివర్తించును.

—జ్వరహరములగు కొన్ని సత్కర్మములు.—

మూ. భక్త్యా మాతుః పితుశ్చైవ గురూణాం పూజనేన చ. 314
బ్రహ్మచర్యేణ తపసా సత్యేన నియమేన చ,
జపహోమప్రదానేన వేదానాం శ్రవణేన చ. 315
జ్వరాద్విముచ్యతే శీఘ్రం సాధూనాం దర్శనేన చ,

వ్యా. తల్లిదండ్రులయందలిభక్తి కల్గియుండుట, గురువుల పూజించుట, బ్రహ్మచర్యవ్రతమును బూనుట, తపోనిష్ఠ నుండుట, సత్యవ్రతము బూనుట, మనస్సునకును వాక్కునకును శరీరమునకును సంబంధించిన నియమము నవలంబించుట, జపమును హోమమును దానములను చేయుట, ఋక్కు-యజుస్సు-సామ-అథర్వవేదములను నియమముతో వినుట, సాధువులైన భాగవతుల దర్శించుట, ఈకృత్యముల చేత శీఘ్రముగ జ్వరవిముక్తుఁడగును.

—రసాదిధాతుగతజ్వరములకు చికిత్స.—

జ్వరే రసస్థే వమనం ఉపవాసం చ కారయేత్. 316
సేకప్రదేహౌ రక్తస్థే తథా సంశమనాని చ,
విరేచనం సోపవాసం మాంసమేదస్థితే హితమ్. 317
అస్థిమజ్జగతే దేయా నిరూహాః సానువాసనాః,

వ్యా. జ్వరము రసధాతువున జేరినయెడ వమనంబును, ఉపవాసంబును (లంకణము) చేయఁదగును. రక్తధాతుగతజ్వరమున రక్తమోచనంబును ప్రలేపంబును సంశమనచికిత్సయు చేయనగును. మాంసగతజ్వరమునందును మేదోగతజ్వరమునందును విరేచనం

బును లంకణంబును హితకరము. అస్థిగత-మజ్జగతజ్వరములయందు నిరూహానువాసనవస్తులు చేయదగును. (ఇత్తెరంగున రసాదిధాతుగతజ్వరముల చికిత్సల నెఱుంగునది).

ఆగంతుజ్వరచికిత్స, అందు శాపాదిజజ్వరములయందు సామాన్యచికిత్స.

మూ. శాపాఽభిచారాద్భూతానాం అభిషఙ్గాచ్చ యో జ్వరః. 318
దైవవ్యపాశ్రయం తత్ర సర్వమౌషధమిష్యతే,

వ్యా. దేవర్షులు మున్నగు మహనీయులవలన కల్గిన శాపముచే నైనను ఆభిచారిక ప్రయోగాదులచే నైనను భూతములయావాహనముచేతనైనను సంభవించిన జ్వరమునందు దైవవ్యపాశ్రయరూపమైన బలిదానములు మణిమంత్రములు మున్నగు నౌషధములన్నియు చేయదగును.

అభిఘాతజ-అభిచారికజ్వరములచికిత్స.

మూ. అభిఘాతజ్వరో నశ్యేత్ పానాభ్యఙ్గేన సర్పిషః. 319
రక్తావసేకైర్మద్యైశ్చ (మేధ్యైశ్చ) సాత్మ్యైర్మాంసరసౌదనైః,
సానాహోమద్యసాత్మ్యానాం మదిరారసభోజనైః. 320

వ్యా. అభిఘాతముచే గల్గినయాగంతుజ్వరము ఘృతపానాఽభ్యంగనముల చేతను, రక్తమోచనము చేతను, మద్యముల చేతను, సాత్మ్యములగు (అలవాటైయున్న) మాంసరసములతో గూడిన భోజనము చేతను శమించును. ఆభిచారిక ప్రయోగాదులచే గల్గినజ్వరము మద్యపానమలవాటైయున్నవారికి మదిరాసవముల గూడిన భోజనముల చేతను శమించును.

క్షత-వ్రణములచే గల్గిన జ్వరచికిత్స.

మూ. క్షతానాం వ్రణితానాం చ క్షతవ్రణచికిత్సయా,

వ్యా. గాయములు తగిలినవారికిని వ్రణములు కల్గినవారికిని ఉపద్రవరూపముగ గల్గినజ్వరము అట్టిగాయములకును వ్రణములకును జెప్పిన చికిత్సచేతనే శమించును. (ఇచ్చట క్షత-వ్రణముల కుపద్రవరూపముగ సంభవించినజ్వరము ప్రధానమైన క్షత వ్రణములు వానికి చెప్పినచికిత్సల జేయుటచే శమించిన ఉపద్రవరూపమైనజ్వరము తనంతనే శమించునని యెఱుంగునది).

కామ-శోక-భయజజ్వరములచికిత్స:

మూ. ఆశ్వాసేనేష్టలాభేన వాయోః ప్రశమనేన చ. 321
హర్షణైశ్చ శమం యాన్తి కామ శోక-భయజ్వరాః,

వ్యా. కామముచేతను శోకముచేతను భయముచేతను సంభవించిన జ్వరముల యందు ఊరడించుటయు రోగికిష్టమైనవిషయమును లభింపజేయుటయు వాతమును శమింపజేయుటయు రోగికి సంతోషమును కల్గించుపనులజేయుటయు తగిన చికిత్స యగును. (కామాదిజ్వరములయందు వాత మనుబంధముగ నుండునుకావున వాతశమన చికిత్స చెప్పబడినది).

—— క్రోధజజ్వరచికిత్స. ——

మూ. కామ్యైరర్థైర్మనోజ్ఞైశ్చ పిత్తఘ్నైశ్చాప్యుపక్రమైః. 322
సద్వాక్యైశ్చ శమం యాతి జ్వరః క్రోధసముత్థితః,

వ్యా. క్రోధముచే సంభవించిన జ్వరము కోరిక కనుగుణమైనవియు మనసు కింపైనవియు నగువస్తువులు లభించుటచేతను, పిత్తహరములగు చికిత్సలచేతను మంచి మాటలచేతను శాంతినొందును. (క్రోధము మనః ప్రజ్వలనరూపవికారము. దాన సంభ వించినజ్వరము పిత్తప్రధానముగ నుండును. కావున పిత్తశామకచికిత్సలచే శాంతినొందు నని చెప్పబడినది).

—— కామాదిజ్వరములకు హేతువిపరీతరూపచికిత్స. ——

మూ. కామాత్ క్రోధజ్వరో నాశం క్రోధాత్ కామసముద్భవః. 323
యాతి తాభ్యాముభాభ్యాం చ భయశోకసముత్థితః,

వ్యా. కామమునకు క్రోధమునకు పరస్పరవిరోధము కావున కామమువలన క్రోధజ్వరంబును, క్రోధమువలన కామజ్వరంబును శమించును. అట్టి కామక్రోధముల రెంటికిని భయశోకములు రెండును విరుద్ధధర్మములు; కావున కామక్రోధములవలన భయశోకజ్వరములు శమించును.

—— జ్వరవేగకాలచింతనచే గల్గుజ్వరమునకు చికిత్స. ——

మూ. జ్వరస్య వేగం కాలం చ చిన్తయన్ జ్వర్యతే తు యః. 324
తస్యేష్టైస్తు విచిత్రైశ్చ విషయైర్నాశయేజ్జ్వరం,

వ్యా. జ్వరముయొక్క వేగమును జ్వరము వ్యాపించుకాలమును మనస్సున తలం చుటచేత తప్పక యాజ్వరము చికిత్సజేయుచున్నను విడువక వ్యాపించును. అట్టిజ్వరము రోగియొక్క మనసు కింపైనవియు మనసుకచ్చెరువు పుట్టించునవియు నగువిషయముల జెప్పుచు వానికి మనస్సు జ్వరవిషయమున వ్యాపింపనీయక మరపు పుట్టించినచో నా జ్వరము వ్యాపించకుండును.

(ఇచ్చట కామాదిజ్వరములు మనోవికారమున గల్గుజ్వరములు. కావున ప్రజ్ఞాపరాధమున గల్గినవియని యెరుంగునది). ఇత్తెరంగున "సౌషధంచ క్రియాక్రమమ్" అను ప్రశ్నమున కుత్తరముగ జ్వరమునకు సంబంధించిన క్రియాక్రమంబును ఔషధంబులును వివరణముగ జెప్పబడినది.

జ్వరము విడచునప్పుడు కల్గు(జ్వరవిముక్తి)లక్షణములు.

మూ. జ్వరప్రమోక్షే పురుషః కూజన్ వమతి చేష్టతే. 325
శ్వసన్ వివర్ణః స్విన్నాఙ్గః వేపతే లీయతే ముహుః,
ప్రలపత్యుష్ణసర్వాఙ్గః శీతాఙ్గశ్చ భవత్యపి 326
విసంజ్ఞో జ్వరవేగార్తః సక్రోధ ఇవ వీక్ష్యతే (వీక్షతే),
సదోషశబ్దం చ శకృత్ ద్రవం స్రవతి వేగవత్. 327
లిఙ్గాన్యేతాని జానీయాత్ జ్వరమోక్షే విచక్షణః,
బహుదోషస్య బలవాన్ (బలినః) ప్రాయేణాఽభినవో జ్వరః.328
సత్ (స) క్రియాదోషపక్త్యా చేత్ విముఞ్చతి సుదారుణం,

వ్యా. జ్వరము పూర్తిగ వేగముజూపి విడచునప్పుడు పురుషుడు మిక్కుటముగ మూల్గును. వాంతిచేసికొనుచు అవయవముల పలుదెరంగుల కదలించును. నిట్టూర్పు నిగుడించుచు వివర్ణమై చెమటబట్టిన సర్వాంగములు కల్గి వణకుచు పలుమారు మూర్ఛనొందును. అసంబద్ధముగ తనకిచ్చవచ్చినట్లు వదరును. శరీరమంతయును మిక్కిలి వేడి కల్గియైనను చల్లబడి యైన నుండును. శరీరముపై ప్రజ్ఞదప్పియుండును. జ్వరవేగముచే పీడితుడై మిక్కిలి కోపముకలవానివలె క్రూరముగ జూచును. పురీషము దోషముతో కూడి శబ్దముచేయుచు మిక్కిలి వేగముతో బైటవెడలును. ఇవియన్నియు జ్వరము విడచునప్పుడు కల్గు లక్షణములు.

మరియు పైజెప్పినలక్షణము లన్నియు ననేకదోషములతోగూడి మిక్కిలి బలవత్తరమైన (సన్నిపాత)జ్వరము విడచినప్పుడును, నూతనముగ గల్గిన (తరుణ)జ్వరము క్రియాక్రమము ననుసరించి చికిత్సజేయుటవలన దోషములు పరిపక్వములై జ్వరము మిక్కిలి క్రూరముగ విడచునప్పుడును ప్రాయికముగ సంభవించును. (సామాన్యముగ జ్వరము విడచునప్పుడు ఈక్రూరలక్షణము లన్నియుం గల్గవనుట).

జ్వరముక్తిసాధారణలక్షణములు.

మూ. కృత్వా దోషవశాద్వేగం క్రమాదుపరమన్తి యే. 329
తేషామదారుణో మోక్షః జ్వరాణాం చిరకారిణాం,

వ్యా. మరియు వాతాదిదోషములు ప్రకోపమునంజేసి జ్వరవేగమును పూర్తిగ జూపి అట్టిదోషములు క్రమముగ నానాట బలహీనము లైనపుడు విడచునట్టి పురాణ జ్వరములు పైజెప్పిన దారుణమైన జ్వరమోక్షలక్షణముల జూపక స్వల్పలక్షణముల మాత్రము జూపును.

(జ్వరముక్తిలక్షణములు క్రూరములనియు సౌమ్యములనియు రెండు తెగలుగ నుండును. అందు క్రూరముక్తిలక్షణములు "జ్వరప్రమోక్షే పురుషః...విముఞ్చతి సుదారుణమ్" అని చెప్పబడినది. ఈక్రూరలక్షణము సన్నిపాతజ్వరము విడచునప్పుడును ప్రబలచికిత్సావశమునంజేసి బలవంతముగ దోషములు పక్వములై తరుణజ్వరము విడచునప్పుడును కల్గును.

పైజెప్పిన లక్షణములలో స్వేదము మున్నగు కొన్నిలక్షణములు మాత్ర మున్న యెడ నయ్యవి మృదులక్షణములు. ఇయ్యవి జ్వరవేగమును పూర్తిగ జూపి దోషములు పరిపక్వములై జ్వరము విడచునప్పుడు కానంబడును. ఇత్తెరంగున "విముఞ్చతః...లిఙ్గం యచ్చ" అను ప్రశ్నమున నుత్తరము చెప్పబడియె).

జ్వరవిముక్తలక్షణములు.

మూ. విగతక్లమసన్తాపం అవ్యథం విమలేన్ద్రియమ్. 330
యుక్తం ప్రకృతిసత్త్వేన విద్యాత్పురుషమజ్వరం,

వ్యా. బడలికయును సంతాపంబును లేకుండుట శరీరమునం దేవిధమైన బాధయును లేకుండుట, చక్షురాదీంద్రియములు నిర్మలములై తమతమ వ్యాపారములయందు ప్రవర్తించుట, మనసు కేవిధమైన వ్యాకులంబును లేక స్వభావస్థితి నుండుట, ఇట్టి లక్షణములు కలపురుషుడు జ్వరవిముక్తుడని యెరుంగునది.

మరియు జ్వరవిముక్తలక్షణములు తంత్రాంతరముల నిట్లున్నవి:—"స్వేదో లఘుత్వంశిరసః కణ్డూః పాకో ముఖస్య చ; క్షవథుశ్చాన్నలిప్సా చ జ్వరముక్తస్య లక్షణమ్" శరీరమునం దెల్ల చెమట బట్టుట, అవయవము లన్నియు బరువు లేక తేలికగ నుండుట, తలపై దురద కల్గుట, నోరు పుండగుట, తుమ్ము లడ్డులేక ధారాళముగ వెడలుట, ఆకలి కల్గి యన్నము తినుటయం దభిలాష బొడముట, ఇవి యన్నియు జ్వరముక్తలక్షణములని భావము. (ఇత్తెరంగున "ప్రశాన్తస్య చిహ్నం యచ్చ పృథక్పృథక్" అను ప్రశ్నమున నుత్తరము చెప్పబడినది).

జ్వరవిముక్తుడు విసర్జింపవలసినవిషయములు.

మూ. సజ్వరో జ్వరముక్తశ్చ విదాహీని గురూణి చ. 331
అసాత్మ్యాన్యన్నపానాని విరుద్ధాని చ వర్జయేత్,
వ్యవాయమతిచేష్టాశ్చ స్నానమత్యశనాని చ. 332
తథా జ్వరశ్శమం యాతి ప్రశాన్తో జాయతే న చ,
వ్యాయామం చ వ్యవాయం చ స్నానం చఙ్క్రమణాని చ
జ్వరముక్తో న సేవేత యావన్న బలవాన్ భవేత్,

వ్యా. విదాహకరములును, గురుత్వమును కల్గించునవియు, జ్వరమునకు రోగికిని సాత్మ్యములు కానివియు నగు నన్నపానంబులును, పరస్పరసంయోగాదులచే విరుద్ధములగు క్షీరమత్స్యాదులును, మైథునంబును, అధికమగు ఆంగికాదిచేష్టలును, (వ్యాయామము) స్నానంబును, అధికభోజనమును వీని నన్నిటిని జ్వరముతో బాధపడుచున్నవాడును, జ్వరముచే విడువబడినవాడును బొత్తుగ మానవలెను. వీనిని మానుటవలన జ్వరపీడితునకు జ్వరము శాంతినొందును. జ్వరవిముక్తునకు జ్వరము మరల రాకుండును.

మరియు వ్యాయామమును, మైథునమును, స్నానమును, విశేషముగ సంచారమును, వీని నన్నిటిని జ్వరవిముక్తుడు తనకు బలము చక్కగ గల్గునంతవరకును ఆచరింపదగదు.

ఇచ్చట "స్నానమూర్జాబలప్రదమ్" అను ప్రమాణాంతరముచేత స్నానము బలకరమైనను ప్రభావమునం జేసి జ్వరవిముక్తునకు మరల జ్వరమునుకల్గించునని యుద్దేశించి నిషేధింపబడినది. ఈవిషయము స్థలాంతరమున నిట్లున్నది:—"స్నానమాశు జ్వరం కుర్యాత్ జ్వరముక్తస్య దేహినః; తస్మాన్ముక్తజ్వరస్స్నానం విషవత్పరివర్జయేత్."

(ఇత్తెరంగున "జ్వరాఽపసృష్టో రక్ష్యశ్చ యావత్కాలం యతో యతః" అను ప్రశ్నమున కుత్తర మొసంగబడెను. ప్రశ్నమున—జ్వరావసృష్టః యతః రక్ష్యః? జ్వరవిముక్తుడు ఏయేవిషయములనుండి కాపాడదగినవాడు (ఏయేవిషయములను విడచియుండవలెనని ప్రశ్నము), యతః రక్ష్యః? అట్టి నిషిద్ధవిషయముల నెందును విడువవలెను. (దాన గల్గుఫలమేమి? యని రెండవప్రశ్నము), అట్టి నిషిద్ధవిషయముల నెంత కాలము విడువ వలెనని యావత్ కాలం? అని మూడవప్రశ్నము. అందు "సజ్వరో జ్వర.........శనాని చ" అని మొదటిప్రశ్నమున కుత్తరముగ వర్జ్యములు నిర్దేశింపబడినవి. "తథా జ్వరశ్శమం యాతి ప్రశాన్తో జాయతే న చ" అని రెండవప్రశ్న

మున కు_త్తరముగ నిషిద్ధముల విడుచుటచే గల్గుఫలము నిర్దేశింపబడినది. "వ్యాయామం చ వ్యవా......యావన్న బలవాన్ భవేత్" అని మూడవప్రశ్నమున కు_త్తరముగ వ్యాయామాదుల వర్జింపదగినకాలనియమను నిర్దేశింపబడినది.)

శమించినజ్వరము మరల వచ్చుటకు కారణములు. దాన గల్గు నుపద్రవములు.

మూ. అసంజాతబలో యస్తు జ్వరముక్తో నిషేవతే. 334
వర్జ్యమేతన్నర_స్తస్య పునరావ_ర్తతే జ్వరః,
దుర్హృతేషు చ దోషేషు యస్య వా వినివ_ర్తతే. 335
స్వల్పేనాప్యపచారేణ తస్య వ్యావ_ర్తతే పునః,
చిరకాలపరిక్లిష్టం దుర్బలం హీనచేతసమ్. 336
అచిరేణైవ కాలేన స హ_న్తి పునరాగతః,
అథ వాపి పరిపాకం ధాతుష్వేవ క్రమాన్మలాః. 337
యా_న్తి జ్వరమకుర్వ_న్తః తే తథాఽప్యపకుర్వతే,
దీనతాం శ్వయథుం గ్లానిం పాణ్డుతాం నాన్నకామతామ్. 338
కణ్డూరుతోఃకపిటకాః కుర్వ_న్త్యగ్నిం చ తే మృదుమ్,
ఏవమన్యేఽపి చ గదాః వ్యావ_ర్త_న్తే పునర్గతాః. 339
అనిర్హృతేన దోషాణాం అల్పైరప్యహితైర్నృణాం,

వ్యా. జ్వరము నివ_ర్తించినవెంటనే శరీరమునకు బలము కల్గక మునుపే పైని నిషేధింపబడిన వ్యవాయాదులను చేసినను నివ_ర్తించినజ్వరము మరల వచ్చును. మరియు దోషములను చక్కగ హరింపజేయక జ్వరమును మాత్రము హరింపజేసిన నట్టిజ్వరము నివ_ర్తించియు స్వల్పముగ నపథ్యము చేసినను జ్వరము మరల వ్యాపించును. ఇంతకు మునుపే చాలకాలము జ్వరముచే బాధింపబడి మిగుల క్లేశమునొంది శరీరబలము నశించి మనస్సు హీనబలముగ నున్నవానికి మరల జ్వరము వెంటనే వచ్చునెడ వాని నతిశీఘ్రముగ చంపును.

లేక పైజెప్పినరీతిగ జ్వరమును మరల కల్గించకున్నను మలములు ధాతువులయందే లీనములై పరిపాకము క్రమముగ జెందుచున్నను, స్వల్పాపచారము జేసిన రోగికి అప కారమునే చేయును. దీనత్వమును, వాపును, గ్లానిని, పాండురోగమును, అన్నద్వేష మును, దురదను, దేహముపైని దద్దురులును, పిటికలను, అగ్నిమాంద్యమును కల్గించును.

ఇత్తెరంగుననే తక్కినరోగములయందును దోషములు పూర్తిగ హరించక రోగములు మాత్రము నివర్తించినపుడు స్వల్పమాత్రమైన యపథ్యమును సేవించినను మరల తిరగబడి వ్యాపించి బాధింప దొడంగును. (ఇత్తెరంగున "ప్రశాంతః కారణైర్యైశ్చ పునరావర్తతే జ్వరః" అను ప్రశ్నమున కుత్తరము చెప్పబడియె.

పునరావర్తకజ్వరచికిత్స.

మూ. నివృత్తేఽపి(నిర్వృత్తేఽపి)జ్వరే తస్మాత్ యథావస్థం యథాబలమ్.
యథాప్రాణం హరేద్దోషం ప్రయోగైర్వా శమం నయేత్,
మృదుభిశ్శోధనైశ్శుద్ధిః యాపనావస్తయో హితాః. 341
హితాశ్చ లఘవో యూషాః జాఙ్గలామిషజా రసాః,
అభ్యఙ్గోద్వర్తనస్నానధూపనాన్యఞ్జనాని చ. 342
హితాని పునరావృత్తే జ్వరే తిక్తఘృతాని చ,

వ్యా. శమించినజ్వరము పైజెప్పినకారణములచే మరల వ్యాపించిన జ్వరమునందు దానియవస్థావిశేషములను, జ్వరముయొక్కయు రోగియొక్కయు బలాబలములను, చక్కగ గమనించి అట్టి యవస్థాదివిశేషములకు దగినట్టులు దోషముల హరింపజేయవలెను. లేక చికిత్సాప్రయోగములచే శమింపజేయనగును. అట్టి జ్వరమున మృదువులైన శోధనౌషధములచే నవస్థాద్యనుగుణముగ శోధనము జేయుటయు, యాపనావస్తువుల బ్రయోగించుటయు, మిక్కిలి తేలికయై (శీఘ్రముగ జీర్ణము కాగల) యూషములను, జాంగలజంతువుల మాంసరసములను నాహారమునకై యుపయోగించుటయు, అభ్యంగనంబును, ఉద్వర్తనంబును, స్నానంబును ధూపమువేయుటయు, అంజనంబులును, చాల హితకరములు. తిక్తరసౌషధములచే సిద్ధమైన తిక్తక-పంచతిక్తకఘృతము మున్నగునవియు హితకరములు.

కొన్నికారణవిశేషములచే గల్గిన పునరావర్తకజ్వరచికిత్స.

మూ. గుర్వభిష్యన్ద్యసాత్మ్యానాం భోజనాత్పునరాగతే. 343
లఙ్ఘనోష్ణోపచారాదిః క్రమః కార్యశ్చ పూర్వవత్,
కిరాతతిక్తకం తిక్తా ముస్తం పర్పటకోఽమృతా. 344
ఘ్నన్తి పీతాని చాభ్యాసాత్ పునరావర్తకం జ్వరం,

వ్యా. మరియు గురుపదార్థములను అభిష్యందిపదార్థములను అసాత్మ్యములగు పదార్థములను భుజించుటచేత మరల వచ్చిన జ్వరమునందు లంఘనము ఉష్ణోపచారములు

మున్నగు చికిత్సాక్రమము ననుసరించి యుపచరింపనగును. మరియు నేలవేము, వేము, తుంగగడ్డలు, పర్పాటకము, తిప్పతీగె, పీనికషాయమును అప్పుడప్పుడును త్రాగుచున్న యెడ పునరావర్తకజ్వరమును హరించును. (అభిష్యన్ది యనః—పిచ్ఛిలంబును గురుత్వం బును కల్గియుండుటచేత రసవహంబులగు సిరల నడ్డగించి గురుత్వమును కల్గించునది యభిష్యంది నాబడును.) ఇత్తెరంగున "యాశ్చాపి పునరావృత్తం క్రియాః ప్రశమయన్తి తమ్." అను ప్రశ్నమున కుత్తరమొసగబడెను.

అనుక్తజ్వరచికిత్సాసంగ్రహము.

మూ. తస్యాం తస్యామవస్థాయాం జ్వరితానాం విచక్షణః. 345
జ్వరక్రియాక్రమాపేక్షీ కుర్యాత్తత్తచ్చికిత్సితం,

వ్యా. జ్వరముల నుద్దేశించి చెప్పబడిన సామ-నిరామాద్యవస్థావిశేషముల జక్కగ గమనించి, ఆయాయవస్థానుసారముగ నచ్చటచ్చట జెప్పబడిన చికిత్సాక్రమము ననుసరించి ఆయాచికిత్సలను జ్వరితులకు జేయనగును. (పై వివరింపబడిన చికిత్సలే కాక జ్వరముయొక్క అవస్థావిశేషాదుల గమనించి దేశకాలబలాదుల విమర్శించి క్రియాక్రమానుసారముగ తత్తదుచితచికిత్సల గల్పించి జ్వరితులకు చికిత్స జేయవలెనని భావము.)

జ్వరచికిత్సావశ్యకత.

మూ. రోగరాట్ సర్వభూతానాం అన్తకృద్దారుణో జ్వరః. 346
తస్మాద్విశేషతస్తస్య యతేత ప్రశమే భిషక్,

వ్యా. జ్వరము రోగముల కన్నిటికిని రాజై సర్వప్రాణులను హింసించుశక్తి కల్గినది కావున మిక్కిలి క్రూరమైనది. కావున నట్టి క్రూరమైన జ్వరమునకు చికిత్స జేయువిషయమున వైద్యుడు మిగుల శ్రద్ధవహించి చికిత్స జేయుట ప్రధానకృత్యము.

అధ్యాయవిషయసంగ్రహము.

మూ. యథాక్రమం యథాప్రశ్నం ఉక్తం జ్వరచికిత్సితమ్. 347
ఆత్రేయేణాగ్నివేశాయ భూతానాం హితమిచ్ఛతా,

వ్యా. జ్వరచికిత్సనుగురించి యగ్నివేశు లడిగినప్రశ్నములవరుస ననుసరించి ప్రశ్నక్రమానుసారముగ జ్వరచికిత్సితమును సకలభూతములకును హితముగోరు నాత్రేయ మహర్షి యగ్నివేశుల కుపదేశించెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
జ్వరచికిత్సితం నామ తృతీయోఽధ్యాయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకమహర్షిచే సంస్కరింపబడినదియు నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున జ్వరచికిత్సితమనునది తృతీయాధ్యాయము సమాప్తము.

చతుర్థాధ్యాయము.

అవతరణిక:—రక్తపిత్తము జ్వరసంతాపమువలన కల్గునని "జ్వరసన్తాపాద్రక్తపిత్తముదీర్యతే." అనువాక్యముచే జెప్పబడినది. కావున జ్వరచికిత్సను జెప్పినపిదప రక్తపిత్తచికిత్స చెప్పబడును:—

మూ. అథాతో రక్తపిత్తచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. జ్వరచికిత్సితమును జెప్పినపిదప రక్తపిత్తచికిత్సితమును భగవత్స్వరూపుడగు నాత్రేయు డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము. (రక్తపిత్తచికిత్సితాభిధాయకాధ్యాయము జ్వరచికిత్సితము అని అధ్యాయసంజ్ఞ. అభిధానాభిధేయముల కభేదము నవలంబించి రక్తపిత్తచికిత్సాబోధకాధ్యాయము రక్తపిత్తచికిత్సితమని చెప్పబడును).

రక్తపిత్తమునుగూర్చి శిష్యకృతప్రశ్నము.

మూ. విహరన్తం జితాత్మానం పఞ్చగఙ్గే పునర్వసుం,
ప్రణమ్యోవాచ నిర్మోహం అగ్నివేశోఽగ్నివర్చసమ్. 3
భగవన్! రక్తపిత్తస్య హేతురుక్తః సలక్షణః,
వక్తవ్యం యత్పరం తస్య వక్తుమర్హసి తత్ గురో! 4

వ్యా. పంచగంగమను మహాపుణ్యక్షేత్రమున సంచరించువాడును, ఇంద్రియముల స్వవశమున నుంచుకొనినవాడును, మోహనిర్ముక్తుడును, అగ్నితో సమానమైన వర్చస్సు కలవాడును నగు పునర్వసువును, అగ్నివేశు లీక్రింద చెప్పబడువిధముగ ప్రశ్నము జేసెను:—

ఓమహాత్మా! గురువర్యా! రక్తపిత్తరోగము నుద్దేశించి యుత్పత్తికారణములును, దానిలక్షణంబులును విస్తరముగ జెప్పబడినవి. ఇక రక్తపిత్తమునుగూర్చి చెప్పవలసిన పరిశిష్టాంశమును (చికిత్సను) ఆనతీయవలెను. (అని యగ్నివేశులు ప్రశ్నము జేసెను).

గురువాసంగినయుత్తరము; రక్తపిత్తహేతువులు.

మూ. గురురువాచః—
మహాగదం మహావేగమగ్నివత్ శీఘ్రకారి చ,
హేతులక్షణవిచ్ఛీఘ్రం రక్తపిత్తముపాచరేత్. 5
తస్యోష్ణం తీక్ష్ణమమ్లం చ కటూని లవణాని చ,
ఘర్మశ్చాన్నవిదాహశ్చ హేతుః పూర్వం నిదర్శితః. 6

వ్యా. రక్తపిత్తము రోగములలో చాల గొప్పదియు, మిక్కిలి వేగము కల్గినదియు, అగ్నివలె మిక్కిలి శీఘ్రముగ పనిచేయునదియు నగును. కావున అట్టి రక్తపిత్తముయొక్క కారణములను లక్షణములను చక్కగ దెలిసినవైద్యవరుడు శీఘ్రముగనే చికిత్సజేయవలెను. (ఇయ్యది మిగుల శీఘ్రకారియై క్రూరముగ నుండును కావున హేతులక్షణములచే శీఘ్రముగ గమనించి "క్రియాకాలం న హాపయేత్" అని చెప్పినప్రకారము వెంటనే చికిత్సజేయవలెనని భావము).

అట్టి రక్తపిత్తమునకు ఉష్ణంబును, తీక్ష్ణంబును, అమ్లంబును, కటురసంబును, లవణరసంబులును నగు నన్నపానంబులును, ఆతపంబును, విదాహకరములగు నన్నపానంబులును కారణములగును. ఈకారణములే నిదానస్థానమున "యదా జన్తుః యవకోద్దాలక...లోహితం చ స్వప్రమాణమతివర్తతే" అను గ్రంథముచే విపులముగ వివరింపబడినవి.మరియు హేతులక్షణములు రక్తపిత్తనిదానమున విపులముగ జెప్పబడినను చికిత్సాప్రకరణవశము నంజేసి శీఘ్రోపస్థితికై మరల ననువదింపబడినది. "అన్నవిదాశ్చ" అన—విదాహకరములగువస్తువుల సంబంధముచేతైనను, ప్రకుపితమైన పిత్తముచే నన్నవహస్రోతస్సు దుష్టమగుటవలనను విదగ్ధమగునన్నము రక్తపిత్తకారణమని యర్థము. ఈవిషయము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:—"స్రోతస్యన్నవహే పిత్తం పక్తౌ వా యస్య తిష్ఠతి, విదాహిభుక్తమన్యద్వా తస్యాప్యన్నం విదహ్యతే."

రక్తపిత్తసంప్రాప్తి.

మూ. తైస్తైర్హేతుభిస్సముత్క్లిష్టం పిత్తం రక్తం ప్రపద్యతే,
తద్యోనిత్వాత్ ప్రపన్నం చ వర్ధతే తత్ ప్రదూషయేత్. 7
తస్యోష్మణా ద్రవో ధాతుః ధాతోర్ధాతోః ప్రసిచ్యతే,
స్విద్యత స్తేన సంవృద్ధిం భూయస్తదధిగచ్ఛతి. 8

వ్యా. పైజెప్పబడిన ఉష్ణతీక్ష్ణాదిసేవనము మున్నగుకారణములచేత పిత్తము ప్రకుపితమై రక్తమును (రక్తమునకు స్థానమైన ప్లీహ, యకృత్తుల) జేరును. అట్టి పిత్తమునకు రక్తమును కారణముగజేసి కల్గునదికావున రక్తస్థానమున జేరిన (ద్రవరూపమైన) పిత్తము (రక్తసంబంధమువలన) వృద్ధినొంది యారక్తమును చెరచును. అట్టి పిత్తముయొక్క ఊష్మముచేత (ఆవిరిరూపమైన ద్రవముచేత) మాంసాదిధాతువులయొక్క ద్రవాంశము అధికముగ స్రవించును. పిత్తోష్మముచేత స్రవించుచున్న మాంసాదిధాతుద్రవాంశముచేత పైజెప్పినరీతిగ పిత్తముతో గూడిన రక్తము మరింత మిక్కిలి వృద్ధినందును.

ఇచ్చట "పిత్తం స్వేదో రసో లసీకా రుధిరమామాశయశ్చ పిత్తస్థానాని, తత్రాప్యామాశయో విశేషేణ పిత్తస్థానమ్" (సూ. ౭౦. అ.) అనువాక్యముచేత పిత్తమునకు రక్తము స్థానమని తెలియుచున్నది; అయినను సంప్రాప్తిమహిమంజేసి పిత్తము ప్రధానస్థానమైన యామాశయమును వదలి రక్తమున జేరునని తెలియుటకై మరల నిచట "రక్తం ప్రపద్యతే"అని చెప్పబడినది. మరియు "అస్సృజః పిత్తమ్" అనువాక్యప్రకారము రక్తమువలన పిత్తద్రవము పుట్టునని తెలియుచున్నది. కావున నిచట "తద్యోనిత్వాత్" అని చెప్పబడినది. అట్టి రక్తపిత్తములు రెండును కలిసినప్పుడు పిత్త ముత్కటముగ వృద్ధినొందుట సాజము.

రక్తపిత్తమని పేరుకల్గుటకు కారణము.

మూ. సంయోగాద్దూషణాత్తత్తు సామాన్యాద్గన్ధవర్ణయోః,
రక్తస్య పిత్తమాఖ్యాతం రక్తపిత్తం మనీషిభిః. 9

వ్యా. పిత్తము పైజెప్పినరీతిగ రక్తముతో కలియుటవలనను, రక్తమును చెరచుటంజేసియు, గంధవర్ణములచే రక్తముతో సమానముగ నుండుటచేతను పిత్తము రక్తపిత్తమని చెప్పబడును.

రక్తపిత్తోత్పత్తిస్థానము.

మూ. ప్లీహానం చ యకృచ్చైవ తదధిష్ఠాయ వర్తతే,
స్రోతాంసి రక్తవాహీని తన్మూలాని హి దేహినామ్. 10

వ్యా. రక్తమును శరీరమున వ్యాపింపజేయు స్రోతస్సులు యకృత్ప్లీహముల నాధారముగ జేసికొని యుండును; (కావున రక్తమునకు యకృత్తును ప్లీహములును ముఖ్యస్థానములుగ నుండును). కావున అట్టి రక్తసంయోగముచే జనించు రక్తపిత్తంబును యకృత్ప్లీహములనే యాధారముగ జేసికొని శరీరమునం దూర్ధ్వమార్గముగను అథో

మార్గముగను వ్యాపించి బైటవెడలును. (ఈవిషయమునే వాగ్భటాచార్యులు "ప్రథవత్యసృజస్థ్సానాత్ ప్లీహతో యకృతశ్చ తత్" అని స్పష్టముగ జెప్పిరి. మరియు "తదధిష్ఠాయ వర్ధతే" అను పాఠాంతరమున యకృత్ప్లీహములయందలి రక్తముతో గలిసి మిక్కిలి వృద్ధినొందునని యర్థము.)

శ్లైష్మికాదిరక్తపిత్తలక్షణములు.

సూ. సాన్ద్రం సపాణ్డు సస్నేహం పిచ్ఛిలం చ కఫాన్వితం,
శ్యావారుణం సఫేనం చ తను రూక్షం చ వాతికమ్. 11
రక్తపిత్తం కషాయాభం కృష్ణం గోమూత్రసన్నిభం,
మేచకాగారధూమాభం అఞ్జనాభం చ పైత్తికమ్. 12
సంసృష్టలిఙ్గం సంసర్గాత్ త్రిలిఙ్గం సాన్నిపాతికం,

వ్యా. కఫప్రకోపమున గల్గిన రక్తపిత్తమున చిక్కనై పాండువర్ణంబును, జిడ్డు కల్గినదియు, జిగురుగ నుండునదియు నగు రక్తము వెడలును. వాతప్రకోపమున జనించిన రక్తపిత్తమున శ్యావ - అరుణవర్ణంబును, నురుగుతో గూడినదియు, పలుచనైనదియు, రూక్షంబును (జిడ్డులేనిదియు) నగురక్తము వెడలును. కేవల పిత్తప్రకోపమున జనించిన రక్తపిత్తమున కాషాయవర్ణంబైనను (పాదిరిపువ్వువలె తెలుపును ఎరుపును కలిసిన మిశ్రవర్ణము), నల్లని రంగైనను, గోమూత్రమువంటి రంగైనను, మేచక (ఆకుపచ్చయు నలుపును కలిసిన) వర్ణంబైనను, కరదూపపురంగైనను, కాటుకరంగైనను కల్గిన రక్తము వెడలును. రెండేసిదోషముల సంసర్గమున గల్గిన రక్తపిత్తమున నాదోషములకు వేరువేర జెప్పిన లక్షణములు మిశ్రములుగ నుండును. త్రిదోషముల సన్నిపాతముచే గల్గిన రక్తపిత్తమున త్రిదోషలక్షణములును మిశ్రములుగ నుండును.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—రక్తపిత్తసంప్రాప్తియందు "తైస్తైర్భి స్సముత్క్లిష్టం పిత్తం రక్తం ప్రపద్యతే......భూయస్తదభిగచ్ఛతి" అనుగ్రంథముచేత ఉష్ణతీక్ష్ణాదిసేవనచే ప్రకోపమునొందిన పిత్తము రక్తముతో గూడి దానిని చెరిచి రక్తపిత్తరూపము నొందునని చెప్పబడినది. ఈసంప్రాప్తిస్వరూపమునుబట్టి యీవ్యాధియందు పిత్తమే ప్రధానముగ నుండునని తెలిసెడి. ఇట్లుండ రక్తపిత్తమున వాతికశ్లైష్మికభేదము లెట్లు సంభవించునని ప్రశ్నచేసినచో రక్తపిత్తసామాన్యముగ పిత్తము ప్రధానమై యున్నను, కఫము స్వకారణములచే నుత్కటముగ వృద్ధినొంది ప్రకుపితమై పైజెప్పినరీతిగ సాంద్ర-పాండుత్వాదిస్వలక్షణముల జూపినచో నయ్యది కఫజమనియు,

అత్తెరంగుననే వాతము ప్రకుపితమై శ్యావారుణాది స్వలక్షణముల జూపినచో నయ్యది వాతికమనియు, పిత్తము మాత్రము ప్రకుపితమై కషాయాది స్వలక్షణముల జూపినయెడ పైత్తికర.క్తపిత్తమనియు వ్యవహరింపబడును. ఇత్తెరంగుననే జ్వరసామాన్యముగ పిత్తము ప్రధానముగనున్నను, గుల్మసామాన్యముగ వాతము ప్రధానముగ నున్నను శ్లైష్మికవాతికాదిభేదములును ఆయాదోషముల యౌత్కట్యమునుబట్టి వ్యవహరింపబడునని యెఱుంగునది.

దోషభేదముచే రక్తపిత్తసాధ్యాఽసాధ్యభేదములు.

మూ. ఏకదోషానుగం సాధ్యం ద్విదోషం యాప్యముచ్యతే. 13
యత్త్రిదోషమసాధ్యం తత్ మన్దాగ్నిరతివేగవత్,
వ్యాధిభిః క్షీణదేహస్య వృద్ధస్యాఽనశ్నతశ్చ యత్. 14

వ్యా. పైజెప్పబడిన రక్తపిత్తభేదములలో నేకదోషలక్షణయుక్తమైనది సాధ్యము. రెండుదోషములయొక్క లక్షణములతో గూడినది యాప్యము, త్రిదోషలక్షణములతో గూడినది యసాధ్యము. మరియు నితరవ్యాధులచే శరీరము క్షీణించి వానికి సంభవించినదియు, వృద్ధునకు సంభవించినదియు, ఆహారమును భుజించినవానికి సంభవించినదియు జఠరాగ్ని మందగించినవానికి మిక్కిలి వేగముతో గూడిన రక్తపిత్తంబును అసాధ్యము.

రక్తపిత్తగతిభేదములు, దానింబట్టి సాధ్యాసాధ్యత్వము.

మూ. గతిరూర్ధ్వమధశ్చైవ రక్తపిత్తస్య దర్శితా,
ఊర్ధ్వా సప్తవిధద్వారా ద్విద్వారా త్వధరా గతిః. 15
సప్తద్వారాణి శిరసి ద్వే చాధః; సాధ్యమూర్ధ్వగం,
యాప్యం త్వధోగం మార్గౌ తు ద్వావసాధ్యం ప్రపద్యతే. 16

వ్యా. రక్తపిత్తము వెడలుమార్గము ఊర్ధ్వ - అధోభేదములచే రెండుతెరంగులగును. అందూర్ధ్వమార్గము ఏడువిధములైనద్వారములు కల్గియుండును. అధోగతి రూపమైనది రెండుద్వారములు కల్గియుండును. అందు ఊర్ధ్వగతికి సంబంధించిన రంధ్రము లేడును శిరస్సున జేరియుండును. (ముక్కులు కన్నులు చెవులును రెండేసియు, నోరును చేరి యేడురంధ్రములును శిరస్సున నుండునవి. అట్టి రంధ్రముల మార్గముగ జేసికొని రక్తపిత్తము వెడలుటంజేసి యయ్యవి రక్తపిత్తమార్గము లనియు; ఆమార్గముల వెడలు రక్తపిత్తము ఊర్ధ్వగతమనియు చెప్పబడును). రక్తపిత్తమువెడలు అధోమార్గము రెండుద్వారములు కల్గియుండును. (శరీరమునం దధోభాగమున నుండు గుద - మేఢ్రరంధ్ర

ముల నాశ్రయించినమార్గము అధోగతి యని చెప్పబడును. అట్టి యధోభాగమున గల రంధ్రముల రెంటినుండి వెడలు రక్తపిత్తము అధోగత రక్తపిత్త మనబడును).

అందు ఊర్ధ్వగతరక్తపిత్తము సాధ్యము. అధోగతరక్తపిత్తము యాప్యము. అట్టి యూర్ధ్వాధోమార్గముల రెంటియందును (సమకాలమున) వెడలు రక్తపిత్తము అసాధ్యము.

వేరొకగతిభేదము, దానియసాధ్యత్వము.

మూ. యదా తు సర్వచ్ఛిద్రేభ్యః రోమకూపేభ్య ఏవ చ,
వర్తతే తామసంఖ్యేయాం గతిం తస్యాహురాన్తికీమ్. 17

వ్యా. మరియు పైజెప్పినరీతిగ శరీరమునందలి యూర్ధ్వాధోభాగముల రెంటియందలి తొమ్మిదిద్వారములనుండియు శరీరమునందలి రోమరంధ్రముల నన్నిటినుండియు రక్తపిత్తము ఎప్పుడు వెడలునో అట్టి మార్గము సంఖ్యాతీతముగ నుండును. అట్టి సంఖ్యాతీతములగు రంధ్రముల నాశ్రయించి వెడలు రక్తపిత్తము మిక్కిలి అసాధ్యమై ప్రాణాంతకర మగును.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—రక్తపిత్తము గతిభేదముచే మూడువిధములు. అందు శరీరమునందలి కంఠమునకు పైభాగముననుండు నోరు నాసారంధ్రములు కన్నులు చెవులు అనునీ యేడురంధ్రముల మార్గముగ జేసి వెడలునది యూర్ధ్వగతరక్తపిత్తము. శరీరమునం దధోభాగమున నుండు గుద-మేఢ్రరంధ్రముల మార్గముగ జేసికొని వెడలు రక్తపిత్తము అధోగతము. (స్త్రీలకు యోనిరంధ్రము కూడ మార్గమగును). అట్టి యూర్ధ్వాధోమార్గములగు తొమ్మిది రంధ్రములనుండి వెడలునది యుభయగతరక్తపిత్తము. ఈ యుభయగతరక్తపిత్తమును ఈతంత్రకారుడు ప్రత్యేకముగ జెప్పకున్నను "మార్గౌ తు ద్వావసాధ్యం ప్రపద్యతే" అని చెప్పుటచేత అర్థవశమున లభించును. మరియు నీమూడు మార్గములు గాక యూర్ధ్వాధోరంధ్రముల తొమ్మిదినుండియు రోమరంధ్రము లన్నిటినుండియు నేకకాలమున రక్తపిత్తము స్రవించునెడ నీగతిభేదము సంఖ్యాతీతమగుననియు, నియ్యది మిక్కిలి యసాధ్యమనియు నాల్గవమార్గ మొక్కటి "యదా తు సర్వ...... గతిం తస్యాహురాన్తికమ్" అనువాక్యముచే జెప్పబడినది. ఈతంత్రకారునియాశయము ఊర్ధ్వాధోరంధ్రముల నేకకాలమున వెడలునది యుభయగతమనియు, అట్టి నవరంధ్రములనుండియు రోమకూపములనుండియు నేకకాలమున (సర్వశరీరమునుండియు) వెడలినచో నిది యొక గతిభేదమని తోచుచున్నది.

వాగ్భటాచార్యులును రక్తపిత్తభేదము నిట్లు సెప్పిరి:—"ఊర్ధ్వం నాసాక్షికర్ణాస్యైః మేఢ్రయోనిగుదైరధః, కుపితం రోమకూపైశ్చ సమస్తైస్తత్ప్రవర్తతే." ఈ వాక్యముచేత నూర్ధ్వాధోరంధ్రములనుండియు రోమకూపములనుండియు వెడలునది యుభయగతరక్తపిత్తమని వీరియభిప్రాయముగ దోచెడిని.

—— కొన్ని యసాధ్యరక్తపిత్తలక్షణములు. ——

మూ. యచ్చోభయాభ్యాం మార్గాభ్యాం అతిమాత్రం ప్రవర్తతే,
తుల్యం కుణపగన్ధేన రక్తం కృష్ణమతీవ చ. 18
సంసృష్టం కఫవాతాభ్యాం కణ్ఠే సజ్జతి చాపి యత్,
యచ్చాప్యుపద్రవైస్సర్వైః యథోక్తైస్సమభిద్రుతమ్. 19
హారిద్రనీలహారితతామ్రైర్వర్ణైరుపద్రుతం,
క్షీణస్య కాసమానస్య యచ్చ తచ్చ న సిధ్యతి. 20

వ్యా. ఊర్ధ్వమార్గమునుండియైనను అధోమార్గమునుండియైనను అధికముగ వెడలు రక్తపిత్తంబును, శవమునుబోలె దుర్గంధము కలిగినదియు, మిక్కిలి నల్లనైనదియు, కఫ వాతము లనుబంధముగ గల్గినదియు, బైట వెడలక కుత్తుకయందే చేరియుండునదియు, నిదానమున జెప్పిన దౌర్బల్యము అరోచకము మున్నగునుపద్రవములతో కూడినదియు, పసుపు నీలవర్ణము పచ్చనిరంగు తామ్రవర్ణము అనునీరంగులలో నేదైన నొకవర్ణము కల్గినదియు నగు రక్తపిత్తంబును అసాధ్యము. మరి శరీరము కృశించి దగ్గుకల్గినవానికిం గల రక్తపిత్తంబును అసాధ్యమగును.

("మార్గౌ తు ద్వావసాధ్యం ప్రవర్తతే" అను వాక్యముచేత ఊర్ధ్వాధోమార్గముల రెంటిని ఏకకాలమున నాశ్రయించి వెడలు రక్తపిత్తము అసాధ్యమని చెప్పబడినది; కావున నిచ్చట "యచ్చోభయాభ్యాం మార్గాభ్యాం అతిమాత్రం ప్రవర్తతే" అనువాక్యమునకు ఊర్ధ్వాధోమార్గముల వేరువేరుగ నధికముగ వెడలు రక్తపిత్తము యాప్యమని యర్థము).

మరియు రక్తపిత్తోపద్రవములు నిదానస్థానమున నిట్లు చెప్పబడినవి:—"ఉపద్రవాస్తు ఖలు దౌర్బల్యారోచకాఽవిపాకశ్వాసకాసజ్వరాతీసారశోఫశోషపాణ్డురోగాః స్వరభేదశ్చ" అట్టి ద్రవములతో కూడిన రక్తపిత్తము అసాధ్యమని "యచ్చాప్యుపద్రవైస్సర్వైః...ముపద్రుతమ్." అనువాక్యముచే చెప్పబడినది.

రక్తపిత్తయాప్యలక్షణములు.

మూ. యద్ద్విదోషానుగం యద్వా శాన్తం శాన్తం ప్రకుప్యతి,
మార్గాన్మార్గం చరేద్యద్వా యాప్యం పిత్తమసృక్చ యత్. 21

వ్యా. అనుబంధరూపముగనుండు రెండు దోషములసంబంధమున కల్గిన రక్తపిత్తంబును, శాంతినొంది మరల మరల ప్రకోపించుచుండు రక్తపిత్తంబును, ఊర్ధ్వగతరక్తపిత్తము దానికి నిర్ణీతములగు నాసారంధ్రాదిమార్గములలో నొకరంధ్రమునుండి వేరొండు రంధ్రమునకు సంచరించుచు వెడలు రక్తపిత్తంబును, యాప్యమగును. ("ద్విదోషం యాప్యముచ్యతే" అనుచోట అనుబంధ్య (ప్రధాన) రూపములగు రెండుదోషములచే గల్గిన రక్తపిత్తము యాప్యమని యర్థము. ఇచ్చట "యద్ద్విదోషానుగం" అనువాక్యమునకు అనుబంధ(అప్రధాన)రూపములగు రెండుదోషములసంబంధమున గల్గినది యాప్యమని యర్థము కావున పునరుక్తము కాదని యెరుంగునది. మరియు, "మార్గాన్మార్గం చరేద్యద్వా" అనుచోట ఊర్ధ్వగతరక్తపిత్తమార్గములలో నొకమార్గమునుండి వేరొకమార్గమున సంచరించు రక్తపిత్తము యాప్యమని యర్థము. ఊర్ధ్వాధోమార్గములలో నొకదానినుండి యింకొకదానియందు సంచరించునని యర్థము చెప్పినచో నధోగతరక్తపిత్తము స్వభావముచేతనే యాప్యము కావున మరల చెప్ప నవసరముండదు కావున యసంగతమగును).

సాధ్యరక్తపిత్తలక్షణములు.

మూ. ఏకమార్గం బలవతో నాతివేగం నవోత్థితం,
రక్తపిత్తం సుఖే కాలే సాధ్యం స్యాన్నిరుపద్రవమ్ 22

వ్యా. మిక్కిలి బలముకలవానికి సుఖమైన (హేమంతశిశిర)కాలమున మిక్కిలి వేగము లేక ఒకమార్గమును ఊర్ధ్వమార్గమును) మాత్ర మనుసరించి నూతనముగ బుట్టి దౌర్బల్యము మున్నగు నుపద్రవములు లేక సంభవించిన రక్తపిత్తము సాధ్యమగును.

ఇచ్చట అధోగతరక్తపిత్తము గుదమేఢ్రములలో నేమార్గముననైన నొకమార్గము ననుసరించి వెడలినను "యాప్యం త్వధోగం" అను వచనముచేత అధోగతసామాన్యముగ యాప్యత్వము నుపదేశింపబడినది కావున యాప్యమేయగును. "ఏకమార్గం" అనుపదముచేత సాధ్యకోటితో చేరిన యూర్ధ్వగత రక్తపిత్తము దానికి సంబంధించిన ముఖనాసాది మార్గములలో నొకమార్గమును మాత్ర మనుసరించి వెడలు రక్తపిత్తము సాధ్యమని చెప్పబడినది.

మరియు, రక్తపిత్తముయొక్క సాధ్య - యాప్య - అసాధ్యత్వభేదములు వాతాది దోషముల బట్టియు, ఊర్ధ్వాదిమార్గములబట్టియు, వ్యాధికిం గలలక్షణములబట్టియు మూడువిధములుగ నుండును. అయ్యవి "ఏకదోషానుగం సాధ్యం" అని యుపక్రమించి పైశ్లోకమువరకును గల గ్రంథముచే విస్తరముగ వివరింపబడినవి.

మరియు పైజెప్పిన లక్షణములలో సాధ్యలక్షణంబులును యాప్యలక్షణంబులును మిశ్రములుగ గల్గియున్న రక్తపిత్తము యాప్యమే యగును. యాప్యలక్షణంబులును అసాధ్యలక్షణంబులును మిశ్రములుగ నున్న రక్తపిత్తము అసాధ్యమే యగును. ఎట్టులన:— ఏకదోషప్రకోపముచే నధోమార్గమున వెడలు రక్తపిత్తము ఏకదోషమున గల్గినదిగాన సాధ్యలక్షణంబును, అధోమార్గమున వెడలుటంజేసి యాప్యలక్షణంబును కలిసియుండును. ఈలక్షణములు "సాధ్యమూర్ధ్వగతం" "యాప్యం త్వధోగం" అని పైని చెప్పబడినది. ఇట్టి సాధ్యయాప్యలక్షణములుగల రక్తపిత్తము సాధ్యమా? లేక యాప్యమగునా? యని సందిగ్ధమున నయ్యది యాప్యమగునే కాని సాధ్యము కానేరదని నిర్ణయించునది. ఇత్తెరంగుననే త్రిదోషప్రకోపముచే నధోమార్గముగ వెడలు రక్తపిత్తము అధోమార్గగత మగుటచే యాప్యంబును, సాన్నిపాతిక మగుటచే నసాధ్యంబును కావలసి యుండును. ఈలక్షణములు "యాప్యం త్వధోగం" "యత్త్రిదోషమసాధ్యం తత్" అని యుపదేశింపబడినవి. ఇట్టి మిశ్రలక్షణములయందు రక్తపిత్తము అసాధ్యమగునే గాని యాప్యము కానేరదు. ఈవిషయము "నాసాధ్యస్సాధ్యతాం యాతి సాధ్యో యాతి త్వసాధ్యతాం" "సాధ్యా యాప్యత్వమాయాన్తి యాప్యాశ్చాసాధ్యతాం తథా" అని నిదానమున జెప్పబడినది.

అధోగత-ఊర్ధ్వగతరక్తపిత్తములకు వేరువేరు నిదానము దోషసంబంధంబును.

మూ. స్నిగ్ధోష్ణముష్ణరూక్షం చ రక్తపిత్తస్య కారణం,
అధోగస్యోత్తరం ప్రాయః పూర్వం స్యాదూర్ధ్వగస్య తు 23
ఊర్ధ్వగం కఫసంసృష్టం అధోగం మారుతానుగం,
ద్విమార్గం కఫవాతాభ్యాం ఉభాభ్యామనుబధ్యతే. 24

వ్యా. స్నిగ్ధగుణంబును ఉష్ణవీర్యంబును గలవస్తువులు ఊర్ధ్వగతరక్తపిత్తమునకు ప్రాయికముగ కారణము లగును. ఉష్ణవీర్యంబును రూక్షగుణంబును కలద్రవ్యములు అధోగతరక్తపిత్తమునకు ప్రాయికముగ కారణములగును.

మఱియు ఊర్ధ్వగతరక్తపిత్తము ప్రాయికముగ కఫముతో కలిసియుండును. అధోగతరక్తపిత్తము ప్రాయికముగ వాతముతో కలిసియుండును. ఊర్ధ్వాధోమార్గముల రెండిట గల్గిన రక్తపిత్తము కఫవాతముల రెంటి ననుసరించి ప్రాయికముగ నుండును.

ఇచ్చట "ప్రాయః" అనుటచేత నొకసమయమున అధోగతరక్తపిత్తమునకు స్నిగ్ధోష్ణంబులును, ఊర్ధ్వగతరక్తపిత్తమున కుష్ణరూక్షంబులును నిదానము లగుననియు నెరుంగునది.

రక్తపిత్తప్రారంభమున స్తంభననిషేధము.

మూ. అక్షీణబలమాంసస్య రక్తపిత్తం యదశ్నతః,
తద్దోషదుష్టముత్క్లిష్టం నాదౌ స్తమ్భనమర్హతి. 25

వ్యా. శరీరమునందలి బలంబును మాంసంబును క్షీణించకయు తృప్తిగ భుజించుచు నున్నవానికి దోషప్రకోపమున దుష్టమైనరక్తపిత్తము బైటవెడల సిద్ధముగ నున్నచో నట్టి సంతర్పణజనితరక్తపిత్తమును తొలుతనే స్తంభనౌషధముచే వెడలనీయక నిరోధించుట యుచితము కాదు.

రక్తపిత్తప్రారంభదశయందు స్తంభనము చేసినచో గల్గుపద్రవములు.

మూ. గలగ్రహం పూతినస్యం మూర్ఛాయమరుచిం జ్వరం,
గుల్మం ప్లీహానమానాహం కిలాసం కృచ్ఛ్రమూత్రతామ్. 26
కుష్ఠాన్యర్శాంసి వీసర్పం వర్ణనాశం భగన్దరం,
బుద్ధీన్ద్రియోపరోధం చ కుర్యాత్ స్తమ్భితమాదితః. 27
తస్మాదుపేక్ష్యం బలినోబలదోషవిచారిణా(బలదోషౌ ప్రపశ్యతా).
రక్తపిత్తం ప్రథమతః ప్రవృద్ధం (ప్రవృత్తం) సిద్ధిమిచ్ఛతా. 28

వ్యా. రక్తపిత్తము సంతర్పణమున జనించి బైటవెడల నున్నపుడు పైజెప్పిననియమము నుల్లంఘించి స్తంభనౌషధముచే బైట వెడలనీయక నిరోధించినచో గలగ్రహము (కుత్తుకపట్టినట్లుండు వ్యాధివిశేషము), పూతినస్యము (ముక్కున దుర్గంధము), మూర్ఛ, అరోచకము, జ్వరము, గుల్మము, ప్లీహరోగము, ఆనాహము (కడుపుబ్బరము), కిలాసము (శ్వేతకుష్ఠభేదము, సిబ్బెము) మూత్రకృచ్ఛ్రము, ఇతరకుష్ఠములు అర్శోరోగము(మూలవ్యాధి), విసర్పము, వర్ణనాశము (శరీరవర్ణము చెడుట), భగందరము, ఈరోగములు కల్గును. మరియు బుద్ధియొక్కయు ఇంద్రియములయొక్కయు శక్తి తగ్గును. కావున రోగనివృత్తిరూపమైనకార్యసిద్ధిని కోరు వైద్యవరుడు రోగి బలశాలిగ నున్నపుడు వానికి రక్తపిత్తము జనించి బైటవెడల నున్నప్రారంభదశయందు రోగిబలమును దోషసంబంధ

మును చక్కఁగ గమనించి రక్తపిత్తము వృద్ధినొంది ప్రాథమికావస్థనున్నపుడు స్తంభనముచే దానిని వెడలనీయక నిరోధింపక ధారాళముగ వెడలనీయవలెను.

ఇచ్చట "బలదోషవిచారిణా" అనుటచేత రోగియొక్క శరీరబలమును దోష ప్రాబల్యమును చక్కఁగ గమనించి అవి రెండును హీనబలము లైనపుడు స్తంభనమును చేయవలెనని సూచింపబడినది.

రక్తపిత్తమున లంఘన-తర్పణయోగ్యనిర్ణయము.

మూ. ప్రాయేణ హి సముత్క్లిష్టం ఆమదోషాచ్ఛరీరిణాం,
వృద్ధిం ప్రయాతి పిత్తాసృక్ తస్మాత్తల్లఙ్ఘ్యమాదితః. 29
మార్గౌ దోషానుబన్ధం చ నిదానం ప్రసమీక్ష్య చ,
లఙ్ఘనం రక్తపిత్తాదౌ తర్పణం వా ప్రయోజయేత్. 30

వ్యా. మానవులకు జనించిన రక్తపిత్తము ప్రాయికముగ ఆమదోషమువలన వృద్ధి నంది బైటవెడల నారంభించును. కావున నట్టి ప్రారంభావస్థయందు లంఘనరూపమైన చికిత్స జేయుట యుక్తము. మరియు ఊర్ధ్వాధోరూపములగు మార్గములను, వాతాది దోషసంబంధమును, స్నిగ్ధోష్ణాది నిదానభేదములను చక్కఁగ గమనించి రక్తపిత్తప్రారంభమున లంఘనమునైనను, భోజనరూపమైన తర్పణమునైనను తత్తదుచితముగ నుపయోగింపనగును.

ఇచ్చట రక్తపిత్తము ఊర్ధ్వమార్గము నాశ్రయించి పిత్తము ఆమమై కఫదోష సంబంధము కల్గి స్నిగ్ధోష్ణపదార్థసేవనముచే జనించినయెడ నయ్యది లంఘనయోగ్యమనియు; దీనికి వ్యతిరేకముగ అధోమార్గము నాశ్రయించి పిత్తము పక్వమై వాతసంబంధము కల్గి ఉష్ణరూక్షపదార్థములచే జనించిన రక్తపిత్తమున సంతర్పణ(భోజన)ము యోగ్యమనియు నెరుంగునది. ఈవిషయము "మార్గౌ దోషానుబన్ధం చ......లఙ్ఘనం రక్తపిత్తాదౌ తర్పణం వా ప్రయోజయేత్." అనువాక్యముచే నిర్దేశింపబడినది. మరియు "తర్పయతీతి-తర్పణమ్" అనువ్యుత్పత్తిచేత తర్పణమన అశనము అనునర్థము గ్రహింపనగును.

రక్తపిత్తమున దప్పికి హ్రీబేరాదికషాయము.

మూ. హ్రీబేరచన్దనోశీరముస్తాపర్పటకైశ్శృతం,
కేవలం శృతశీతం వా దద్యాత్తోయం పిపాసవే. 31

వ్యా. కురువేరు, చందనము, వట్టివేరు, తుంగగడ్డలు, పర్పాటకము, వీనిని గూర్చి కాచబడిన కషాయమునైనను, ఈద్రవ్యముల జేర్పకయే కాచబడిన జలమును మాత్రము

సైనను చల్లగనుండునట్లు చల్లార్చి రక్తపిత్తరోగికి దప్పియెత్తినపుడు త్రాగుట కియ్యవలెను.

ఇచ్చట "యచ్చతుర్వింశతిపలం జలం ద్రవ్యపలాన్వితమ్, కషాయః పానసంజ్ఞో ఒయమష్టమాంశావశేషతః." అను పరిభాష ననుసరించి కురువేరు మున్నగు వస్తుసముదాయమునకు ఇరువదినాల్గుభాగములు జలము చేర్చి యెనిమిదవపాలు మిగులునట్లు కషాయము కాచి త్రాగ నుపయోగింపవలెను.

రక్తపిత్తమున గతిభేదముచే తర్పణ-పేయోపయోగము.

మూ. ఊర్ధ్వగే తర్పణం పూర్వం పేయాం పూర్వమధోగతే,
కాలసాత్మ్యాఽనుబన్ధజ్ఞో దద్యాత్ప్రకృతికల్పవిత్. 32

వ్యా. కాలము, సాత్మ్యము, దోషానుబంధము, ప్రకృతి (ద్రవ్యముల గురులాఘవాది స్వభావము), ఔషధకల్పనాపద్ధతి, వీనిని చక్కగ నెరింగిన వైద్యవరుడు ఊర్ధ్వగతరక్తపిత్తరోగమునందు పైజెప్పిన కాల-సాత్మ్యాద్యనుసారముగ తర్పణమును కల్పించి తొలుత నుపయోగింపనగును. అధోగతరక్తపిత్తమున నత్తెరంగుననే పేయను సిద్ధముచేసి తొలుత నుపయోగింపవలెను.

రక్తపిత్తమున తర్పణోపయోగము.

మూ. జలం ఖర్జూరమృద్వీకామధూకైస్సపరూషకైః,
శృతశీతం ప్రయోక్తవ్యం తర్పణార్థే సశర్కరమ్. 33
తర్పణం సఘృతక్షౌద్రం లాజాచూర్ణైః ప్రదాపయేత్,
ఊర్ధ్వగం రక్తపిత్తం తత్ పీతం కాలే వ్యపోహతి. 34
మన్దాగ్నేరమ్లసాత్మ్యాయ తత్సామ్లమపి కల్పయేత్,
దాడిమామలకైర్విద్వాన్ అమ్లార్థం చానుదాపయేత్. 35

వ్యా. ఖర్జూరము, ద్రాక్షపండు, అతిమధురము, చిట్టీతపండు వీనిని జలమున జేర్చి కాచబడినకషాయమును చల్లార్చి యందు చక్కెరను మితముగ జేర్చి రక్తపిత్తమున తర్పణమునకై (తృప్తినందించుటకు) యుపయోగింపనగును. మరియు పేలాలపిండియందు నేతిని తేనెను చేర్చి తర్పణమున కుపయోగింపనగును. పైజెప్పిన రెండుతర్పణయోగములను ఊర్ధ్వగతరక్తపిత్తమున యుక్తకాలమున నుపయోగించినచో రక్తపిత్తము శమించును,

మరియు అగ్ని మందగించినవానికిని పులుపు అలవాటై యున్నవానికిని దానిమ్మ పండ్లరసమునైనను ఉసిరికకాయలరసమునైనను చేర్చి యుపయోగింపనగును. లేక పైజెప్పిన తర్పణౌషధము నుపయోగించినవెంటనే యథోచితముగ నుపయోగింపవలెను.

రక్తపిత్తమున భోజనోపయోగ్యధాన్యములు.

మూ. శాలిషష్టికనీవారకోరదూషప్రశాన్తికాః,
శ్యామాకశ్చ ప్రియఙ్గుశ్చ భోజనం రక్తపిత్తినామ్. 36

వ్యా. రాజనములు, అరువదినాళ్లసంబావులు, నీవారము (నివ్వరివడ్లు), ఆరుకలు, శాంతికములు (జలమధ్యమున ఫలించు ధాన్యవిశేషము), చామలు, కొఱ్ఱలు, ఇవి యన్నియు రక్తరోగికి భోజనమునకై యుపయోగింపనగును. (ఆరుకలు ఉద్దిపప్పు మున్నగువానితో జేరినపుడు రక్తపిత్తమును కల్గించును. ఇతరవస్తుసంసర్గములేని ఆరుకలు కషాయమధురరసంబులును లఘుగుణంబును కల్గియుండుటంజేసి రక్తపిత్తమును హరించునని యెఱుంగునది.)

రక్తపిత్తమున యోగ్యములగు సూపయూషములు.

మూ. ముద్గా మసూరాశ్చణకాః సమకుష్ఠాఢకీఫలాః,
ప్రశస్తాస్సూపయూషార్థే కల్పితా రక్తపిత్తినామ్. 37

వ్యా. పెసలు, చిరుసెనగలు, సెనగలు, అడవిపెసలు, కందులు, ఈపప్పులు పప్పుగ వండి రక్తపిత్తమున నుపయోగించుటకును, యూషము (కట్టుగ) కాచి యుపయోగించుటకును చాల ప్రశస్తములు.

రక్తపిత్తయోగ్యశాకములు.

మూ. పటోలనిమ్బవేత్రాగ్రప్లక్షవేతసపల్లవాః,
కిరాతతిక్తకం శాకం గణ్డీరస్సకటిల్లకః. 38
కోవిదారస్య పుష్పాణి కాశ్మర్యస్యాథ శాల్మలేః,
అన్నపానవిధౌ శాకం యచ్చాన్యద్రక్తపిత్తనుత్. 39
శాకార్థం శాకసాత్మ్యానాం తచ్ఛస్తం రక్తపిత్తినాం,
స్విన్నం వా సర్పిషా భృష్టం యూషవద్వా విపాచితమ్. 40

వ్యా. పొట్లి, వేప, వెదురుమోవు, జువ్వి, ప్రబ్బలి, వీనియొక్కచిగుళ్లను; నేలవేముఖారయు, ఏరువంగకాయలును, కాకరకాయలును, దేవకాంచనపుష్పములును,

పెద్దమ్మడుపువ్వులును, బూరుగపువ్వులును, ఇవిగాక అన్నపానవిధియందు చెప్పబడిన శాకములలో రక్తపిత్తహరముగ నుండుశాకంబును వీనిని యుడికించి నేతిలో వేయించి యైన లేక కట్టువలె ద్రవరూపముగ వండి యైనను కూరలతో భుజించు అలవాటుకల రక్తపిత్తరోగులకు కూరలకై యుపయోగించుట చాల ప్రశస్తము.

రక్తపిత్తమున నుపయోగింపదగిన మాంసములు.

మూ. పారావతాన్ కపోతాంశ్చ లావాన్ రక్తాక్షవర్తకాన్,
శశాన్ కపింజలానేణాన్ హరిణాన్ కాలపుచ్ఛకాన్. 41
రక్తపిత్తే హితాన్ విద్యాత్ రసాంస్తేషాం ప్రయోజయేత్,

వ్యా. గువ్వపిట్ట, పావురము, లావుకపిట్ట, రక్తాక్షియను పక్షివిశేషము, వెలిచెపిట్ట, కుందేలు, కపింజలము (పిచ్చుక), నల్లనిజింక, చారలజింక, కాలపుచ్ఛము (నల్లని తోకకలయిఱ్ఱి), ఇవి యన్నియు రక్తపిత్తమున హితకరములు. కావున వానిమాంసరసముల నుపయోగింప నగును.

పైజెప్పిన మాంసములసంస్కారవిశేషము.

మూ. ఈషదమ్లాననమ్లాన్వా ఘృతభృష్టాన్ సశర్కరాన్. 42
కఫానుగే యూషశాకం దద్యాద్వాతానుగే రసం,

వ్యా. పైజెప్పఁబడిన పారావతము మున్నగుజంతువులమాంసమును కొంచెము పులుపు చేర్చియైనను బొత్తుగ జేర్పకయైనను నేతితో వేయించి యూషముగ నైనను కూరగ నైనను పక్వముజేసి కొద్దిగ పంచదార చేర్చి కఫసంబంధముకల రక్తపిత్తమున నుపయోగించునది. వాతసంబంధము కల రక్తపిత్తమున పైజెప్పినజంతువులమాంసరసమును కొంచెము పులుపు చేర్చి యైనను చేర్పకయైనను పక్వముజేసి పంచదార కలిపి యాహారముతో జేర్చి యుపయోగించునది.

రక్తపిత్తమున నుపయోగింపదగిన యవాగువులు, వానికల్పనాప్రకారము.

మూ. రక్తపిత్తే యవాగూనామతః కల్పః ప్రచక్ష్యతే. 43
పద్మోత్పలానాం కిఞ్జల్కాః పృశ్నిపర్ణీ ప్రియఙ్గుకాః,
జలే సాధ్యాః రసే తస్మిన్ పేయా స్యాద్రక్తపిత్తినామ్. 44

వ్యా. పిమ్మట రక్తపిత్తరోగి కుపయోగింప యవాగువుల కల్పనాప్రకారము ఈక్రింద వివరింపబడును:—తామరపువ్వులయొక్కయు కలువలయొక్కయు కేసర

ములను కోలపొన్నను ప్రేంకణమును జలమున జేర్చి కాచి యాజలమున పేయాకల్ప ప్రకారముగ గంజి కాచి యుపయోగింపనగును.

రక్తపిత్తమున కొన్నియవాగువులు, రసములు.

మూ. చన్దనోశీరలోధ్రాణాం రసే తద్వత్సనాగరే,
కిరాతతిక్తకోశీరముస్తానాం తద్వదేవ చ. 45
ధాతకీధన్వయాసామ్బుబిల్వానాం వా రసే శృతా,
మసూరపృశ్నిపర్ణ్యోర్వా, స్థిరాముద్గరసేఽథవా. 46
రసే హరేణుకానాం వా సఘృతే సబలారసే,
సిద్ధాః పారావతాదీనాం రసే వా స్యుః పృథక్పృథక్. 47
ఇత్యుక్తాః రక్తపిత్తఘ్న్యః శీతాస్సమధుశర్కరాః,
యవాగ్వః కల్పనా చైషా కార్యా మాంసరసేష్వపి. 48

వ్యా. మంచిగంధము, వట్టివేళ్లు, లొద్దుగ వీనిని జలమున జేర్చి కాచబడిన కషాయమున శుంఠిని చేర్చి యారసమునన్దైనను; నేలవేము, వట్టివేళ్లు, తుంగగడ్డలు వీనిని జేర్చి కాచబడిన కషాయమునందైనను; ఆరెపువ్వు, దూలగొండి, బిల్వము వీని కషాయమునందైనను; చిరుసెనగలు, కోలపొన్న వీనిని చేర్చి కాచబడిన జలమునందైనను; నేలపొన్న, పెసలు వీనిని జేర్చి కాచబడిన జలమునందైనను; రేణుకలు, చిట్టాముట్టి ఈ రెంటిని చేర్చి కాచబడిన నెయ్యి చేర్చిన రసాద్రవమునందైనను; పైజెప్పబడిన పారావతము మున్నగు జంతువులమాంసరసమునందైనను యవాగువులను వేరువేరుగ విధ్యుక్త ప్రకారము సిద్ధముచేసి రక్తపిత్తమున నాహారమునకై యుపయోగింపనగును.

మరియు పైజెప్పిన యవాగువులను తత్తదనుకూలముగ వేరువేర సిద్ధముచేసి చల్లగనున్నపిదప నందు తేనెను చక్కెరను యథోచితముగ జేర్చి యుపయోగించునది. మరియు పైజెప్పిన యవాగుకల్పనావిధిప్రకారము మాంసరసములయందును సిద్ధముచేసి యుక్తియుక్తముగ నుపయోగించునది.

రక్తపిత్తమునం దవస్థాభేదముచే మాంసోపయోగక్రమము.

మూ. శశస్సవాస్తుకశ్శస్తో విబద్ధే రక్తపిత్తినాం,
వాతోల్బణే తిత్తిరిస్స్యాత్ ఉదుమ్బరరసే శృతః. 49
మయూరః ప్లక్షనిర్యూహే న్యగ్రోధస్య చ కుక్కుటః,
రసే బిల్వో (బిసో) త్పలాదీనాం వర్తకక్రకరా హితా. 50

వ్యా. రక్తపిత్తరోగము కలవారికి మలము వెడలక బద్ధగించి యున్నచో కుందేటి మాంసమును చక్రవర్తికూరతో కలిపి పక్వము జేసి యుపయోగింపవలెను. వాతమధికముగ నున్నపుడు తీతుకపిట్టమాంసమును అత్తిపట్టకషాయమును చేర్చి పక్వముజేసి యుపయోగింపవలెను. మరియు నెమలిమాంసమును జువ్విపట్టకషాయమునను, కోడిమాంసమును అత్తిరావిపట్టకషాయమునను, తీతుకపిట్టమాంసమును కొక్కెరమాంసమును బిల్వము నల్లకలువలు మొదలగువానిరసమునను పక్వముజేసి రక్తపిత్తరోగికి ఆహారమునకై యుపయోగింపనగును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—కుందేటిమాంసము కషాయరసము కల్గియుండుటచే రక్తపిత్తహరంబును, చక్రవర్తికూరను చేర్చి పక్వముచేయునెడ సంయోగవిశేషప్రభావమునం జేసి మలబద్ధకమును హరించునదియు నగును. మరియు తీతుకపిట్ట నెమలి మున్నగువానిమాంసములు ఉష్ణవీర్యము లగుటచే వాతహరంబులైనను రక్తపిత్తమున హితములు కానోపవు; అయినను వానిని అత్తి మున్నగువానితో చేర్చి పక్వముజేసినపుడు సంస్కారవిశేషమునంజేసి రక్తపిత్తహరములని యుపదేశింపబడినవి. అయ్యవి ఉష్ణవీర్యముచే వాతహరంబులును సంస్కారవిశేషముచే రక్తపిత్తహరంబు లగునని సిద్ధాంతము. ఇత్తెరంగుననే స్థలాంతరములయందు కొన్ని ద్రవ్యములు సంయోగప్రభావముచేతను సంస్కారవిశేషమునంజేసియు వానికి నైజమైన కార్యమునకన్న విరుద్ధమగు కార్యాంతరమును జేయునని యెరుంగునది. పురీషము బద్ధమైనపుడు కుందేటిమాంసమును చక్రవర్తి కూరయందు పక్వముజేసి యుపయోగించవలెనని స్థలాంతరమున గూడ నిట్లు చెప్పబడినది:—"విపచేత్తు వాస్తుకరసే శశం విబద్ధే పురీషస్య"

రక్తపిత్తరోగికి దప్పి కల్గినచో పానార్హమైనజలము.

మూ. తృష్యతే తిక్తకైస్సిద్ధం తృష్ణాఘ్నం వా ఫలోదకం,
సిద్ధం విదారిగన్ధాద్యైః అథ వా శృతశీతలమ్. 51

వ్యా. రక్తపిత్తరోగికి దప్పి యధికముగ కల్గిన నప్పుడు తృష్ణాఘ్నగణమున జెప్పబడిన తిక్తరసప్రధానములైన ద్రవ్యముల జేర్చి కాచబడిన నీళ్లనైనను, ద్రాక్ష మొదలగుపండ్లను జేర్చి కాచబడిన నీళ్లనైనను, లేక పండ్లరసమునైనను, విదారిగంధాదిగణమున జెప్పిన నేలపొన్న మొదలగు ద్రవ్యముల జేర్చి కాచబడిన జలమునైనను చల్లగ జేసి త్రాగింపనగును.

రక్తపిత్తమున జలపాననియమము.

మూ. జ్ఞాత్వా దోషావనుబలౌ బలమాహారమేవ చ,
జలం పిపాసవే దద్యాత్ విసర్గాదల్పశోఽపి వా. 52

వ్యా. రక్తపిత్తమున పిత్తము ప్రధానముగ నుండును కావున వానికి సహకారులై యనుబంధములుగ నుండు వాతకఫములను, రోగియొక్క జాఠరాగ్ని బలమును రోగిశరీర బలమును ఆహారమును వీనియొక్క పరిస్థితిని చక్కగ గమనించి పైజెప్పినరీతిగ పానార్హమైన జలమును తృప్తిగ దప్పి నివర్తించునంతపరిమితముగ నైనను, లేక కొంచెము కొంచెముగ నైనను రోగికిత్రాగించవలెను. (రోగి శరీరము బలిష్ఠమై జఠరాగ్ని బలవత్తరముగ నున్నయెడ జలమును తృప్తిగ దప్పి యణగునంత త్రాగించవలెననియు, బలము తక్కువగ నున్నపుడు కొంచెము కొంచెముగ త్రాగించవలె ననియు "విసర్గాదల్పశోఽపి వా" అని సూచింపబడినది.)

రక్తపిత్తమున నిదానవర్జనము.

మూ. నిదానం రక్తపిత్తస్య యత్కిఞ్చిత్సంప్రకాశితం,
జీవితారోగ్యకామైస్తన్న సేవ్యం రక్తపిత్తిభిః. 53

వ్యా. రక్తపిత్తరోగము కలవారు జీవితమును ఆరోగ్యమును కోరినచో రక్తపిత్తమునకు కారణములుగ జెప్పినవాని నన్నింటిని బొత్తుగ మానవలెను.

రక్తపిత్తమున సంశోధనచికిత్స.

మూ. ఇత్యన్నపానం నిర్దిష్టం క్రమశో రక్తపిత్తనుత్,
వక్ష్యతే బహుదోషాణాం కార్యం బలవతాం చ యత్. 54
అక్షీణబలమాంసస్య యస్య సన్తర్పణోత్థితం,
బహుదోషం బలవతో రక్తపిత్తం శరీరిణః. 55
కాలే సంశోధనార్హస్య తద్ధరేన్నిరుపద్రవం,
విరేచనేనోర్ధ్వభాగం అధోగం వమనేన చ. 56

వ్యా. ఇత్తెరంగున రక్తపిత్తరోగికి హితకరములును రక్తపిత్తహారంబులు నగునన్నపానములు క్రమముగ నుపదేశింపబడినవి. ఇక ప్రబలమైన దోషముల కలవారును స్వాభావికమైన శరీరబలము కలవారు నగు రక్తపిత్తరోగులకు చేయవలసిన క్రియాక్రమము ఈక్రింద వివరింపబడును:—

శరీరమునందలి మాంసము కృశించక పుష్టిగ నుండి శరీరబలము పూర్తిగ నున్నవానికి కాలకృతబలము కల్గియుండునపుడును సంతర్పణముచే బలవత్తరమైనదోషము కల రక్తపిత్తము జనించినచో వాడు సంశోధనచికిత్సకు అర్హుడైయున్నచో నుపద్రవము లేకుండునటుల వానికి వమనవిరేచనరూపసంశోధనముచే దోషమును హరింపజేయవలెను

అందు ఊర్ధ్వగతరక్తపిత్తమున విరేచనముచేతను, అధోగతరక్తపిత్తమున వమనముచేతను దోషమును వెడలింపజేయనగును. (ఇచ్చట "ప్రతిమార్గం చ హరణం రక్తపిత్తే విధీయతే" అని నిదానస్థానమున జెప్పినప్రకారము పైని వమనవిరేచనచికిత్స విధింపబడినది.)

ఊర్ధ్వగతరక్తపిత్తమున నుపయోగింపదగిన విరేచనౌషధములు.

మూ. త్రివృతామభయాం ప్రాజ్ఞః ఫలాన్యారగ్వధస్య వా,
త్రాయమాణాం గవాక్ష్యా వా మూలమామలకాని వా. 57
విరేచనం ప్రయుఞ్జీత ప్రభూతమధుశర్కరం,
రసః ప్రశస్యతే తేషాం రక్తపిత్తే విశేషతః. 58

వ్యా. తెగడ, కరకకాయలు, రేలకాయలోనుండు జిగురు, కానుగు, పిన్నపాపర (బుడమ)వేళ్లు, ఉసిరికకాయలు, ఈద్రవ్యములను చూర్ణకల్కాదిరూపముగ నౌషధము చేసి అందు తేనెను పంచదారను విశేషముగ జేర్చి (ఊర్ధ్వగత) రక్తపిత్తరోగమున విరేచనమునకై యుపయోగింపనగును. అందును పైజెప్పిన ద్రవ్యములరసము (కషాయము) రక్తపిత్తరోగమున విశేషముగ నుపయోగించుట చాల ప్రశస్తము.

అధోగతరక్తపిత్తమున నుపయోగింపదగిన వమనౌషధములు.

మూ. వమనం మదనోన్మిశ్రః మన్థస్సక్షౌద్రశర్కరః,
సశర్కరం వా సలిలం ఇక్షూణాం రస ఏవ వా. 59
వత్సకస్య ఫలం ముస్తం మదనం మధుకం మధు,
అధోవహే రక్తపిత్తే వమనం పరముచ్యతే. 60

వ్యా. మ్రంగకాయలను చేర్చి చేయబడిన మంథమున తేనెను పంచదారను కలిపియైనను మ్రంగకాయలను నీళ్లలో కలిపి చక్కెర జేర్చియైనను, చెరకురసమున మ్రంగకాయను చేర్చియైనను, కొడిసెపాలవిత్తులు తుంగగడ్డలు మ్రంగకాయ అతిమధురము వీని కల్కమున తేనెను కలిపియైనను అధోగతరక్తపిత్తమున వమనములకై యుపయోగించుట చాల శ్రేష్ఠమైనది.

రక్తపిత్తమున శుద్ధకోష్ఠునకు జేయదగిన యాహారక్రమము.

మూ. ఊర్ధ్వగే శుద్ధకోష్ఠస్య తర్పణాది క్రమో హితః,
అధోగతే యవాగ్వాదిః న చేత్స్యాన్మారుతో బలీ. 61

వ్యా. ఊర్ధ్వగతరక్తపిత్తమున విరేచనముచే శుద్ధమైన కోష్ఠముకలవానికి తర్పణాదిక్రమము నాచరించుట చాల హితకరము. అధోగతరక్తపిత్తమున వమనముచే శుద్ధమైన కోష్ఠముకలవానికి వాతం బుత్కటముగ లేక సమముగ నున్నచో పేయాది క్రమము ననుసరించి యుపచరించుట చాల ప్రశస్తము.

రక్తపిత్తమున సంశమనము చేయవలసినవిషయములు.

మూ. బలమాంసపరిక్షీణం శోకభారాధ్వకర్శితం,
జ్వలనాదిత్యసన్తప్తం అన్యైర్వా క్షీణమామయైః. 62
గర్భిణీం స్థవిరం బాలం రూక్షాల్పప్రమితాశనం,
అవమ్యమవిరేచ్యం వా యం పశ్యేద్రక్తపిత్తినమ్. 63
శోషేణ సానుబన్ధం వా తస్య సంశమనీ క్రియా,
శస్యతే రక్తపిత్తస్య పరం సాథ ప్రవక్ష్యతే. 64

వ్యా. శరీరమున బలంబును మాంసంబును క్షీణించినవాడును, శోకముచేతను భారమును మోయుటచేతను త్రోవనడచుటచేతను శరీరము కృశించినవాడును, నిప్పుసెగచేనైనను ఎండతాకుడుచేనైనను తాపమునొందినవాడును, ఇతరరోగములచే క్షీణించినవాడును, గర్భిణీస్త్రీయును, ముసలివాడును, బాలుడును, రూక్షాహారమును తినువాడును, అల్పాహారము చేయువాడును, కొద్దిగ భుజించువాడును, వమనవిరేచనముల జేయననర్హుడును, రాజయక్ష్మ పీడితుడును నగువారికి రక్తపిత్తము సంభవించినచో ఆరక్తపిత్తమునకు శోధనరూపచికిత్సను మాని సంశమనరూపచికిత్సను జేయనగును. అట్టి సంశమనౌషధ మీక్రింద వివరింపబడును.

రక్తపిత్తమున అటరూషాదిక్వాథము.

మూ. అటరూషకమృద్వీకాపథ్యాక్వాథస్సశర్కరః,
మధుమిశ్రః శ్వాసకాసరక్తపిత్తనిబర్హణః. 65

వ్యా. అడ్డసరము, ద్రాక్షపండు, కరకకాయలు, వీనిని చేర్చి కషాయము కాచి అందు పంచదారను తేనెను కలిపి త్రాగినచో శ్వాసకాసంబులును రక్తపిత్తంబును హరించును.

ఇచ్చట క్వాథపరికల్పనమున "పానీయం షోడశగుణం క్షుణ్ణే ద్రవ్యపలేక్షిపేత్, మృత్పాత్రే క్వాథయేద్గ్రాహ్యం అష్టమాంశావశేషితమ్." అను సామాన్యపరిభాషచేత అడ్డసరము మున్నగు ద్రవ్యములను పలపరిమితమును చక్కగ దంచి పదునారుభాగముల

నీళ్లు పోసి మంటిపాత్రమున నునిచి యెనిమిదవపాలు మిగుల చుండకాచి వడగట్టి యుపయోగించునది. విశేషవిధి లేనిచోట ఈపరిభాష ననుసరించియే కషాయకల్పనము చేయదగును.

అటరూషకక్వాథసేవనమున ప్రకారాంతరము.

మూ. అటరూషకనిర్యూహే ప్రియఙ్గుం మృత్తికాఞ్జనే,
వినీయ లోధ్రం క్షౌద్రం చ రక్తపిత్తహరం పిబేత్. 66
పద్మకం పద్మకిఞ్జల్కం దూర్వాం వాస్తుకముత్పలం,
నాగపుష్పం చ లోధ్రం చ తేనైవ విధినా పిబేత్. 67

వ్యా. అడ్డసరమును పైజెప్పినరీతి కషాయము కాచి, అందు ప్రేంకణము, నల్ల (తువరి)మన్ను, రసాంజనము, లొద్దుగు, ఈద్రవ్యములచూర్ణమును తేనెను కలిపి త్రాగిన రక్తపిత్తము శమించును. మరియు ఆకషాయముననే పద్మకము, తామరపువ్వుకేసరములు, గఱిక, చక్రవర్తియాకు, కలువపువ్వులరేకులు, నాగకేసరములు, లొద్దుగుపువ్వులు, వీని చూర్ణమును కలిపి పైజెప్పినరీతిగ త్రాగినచో రక్తపిత్తము శమించును.

ఇచ్చట "కర్షం చూర్ణస్య కల్కస్య గుడికానాం చ సర్వశః, మాత్రా క్షౌద్రఘృతాదీనాం క్వాథస్నేహేషు శస్యతే." అనుపరిభాష ననుసరించి ప్రేంకణము మున్నగు ద్రవ్యములసముదాయచూర్ణమును కర్షపరిమితంబును తేనె కర్షపరిమితంబును కషాయమున జేర్చి త్రాగవలెనని యెఱుంగునది.

రక్తపిత్తమున ప్రపౌండరీకాదిప్రయోగము.

మూ. ప్రపౌణ్డరీకం మధుకం మధు చాఽశ్వశకృద్రసే,
యవాసభృఙ్గరజసోః మూలం వా గోశకృద్రసే. 68
వినీయ రక్తపిత్తఘ్నం పేయం స్యాత్తణ్డులామ్బునా,
యుక్తం వా మధుసర్పిర్భ్యాం లిహ్యాత్ గోఽశ్వశకృద్రసమ్. 69

వ్యా. పుండరీకమును గ్రంథ్యమును, అతిమధురమును, తేనెను ఈమూటిని చూర్ణము చేసి గుఱ్ఱపుపేడరసమున కలిపి యీసముదాయమును బియ్యపుకడుగునీటిలో జేర్చి యైనను; దూలగొండివేరును గుంటకలగరవేరును చూర్ణముజేసి ఆవుపేడయొక్కయు గుఱ్ఱపుపేడయొక్కయు రసమున కలిపి బియ్యపుకడుగునీటిలో జేర్చియైనను త్రాగినచో రక్తపిత్తము శమించును. మరియు ఆవుపేడయొక్కయు గుఱ్ఱపుపేడయొక్కయు రసమున తేనెను నేతిని కలిపి సేవించినచో రక్తపిత్తము శమించును.

రక్తపిత్తశామకఖదిరాదిపుష్పచూర్ణము.

మూ. ఖదిరస్య ప్రియఙ్గూణాం కోవిదారస్య శాల్మలేః,
పుష్పచూర్ణాని మధునా లిహ్యాత్ సా రక్తపిత్తికః. 70

వ్యా. చండ్రపువ్వులు, ప్రేంకణపుపువ్వులు, ఎఱ్ఱకాంచనపుపువ్వులు, బూరుగ పువ్వులు, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించిన రక్తపిత్తము శమించును.

శృంగాటకాదిచూర్ణయోగము.

మూ. శృఙ్గాటకానాం లాజానాం ముస్తఖర్జూరయోరపి,
లిహ్యాచ్చూర్ణాని మధునా పద్మానాం కేసరస్య చ. 71

వ్యా. సింగాడిదుంపలు, పరిపేలాలు, తుంగగడ్డలు, ఖర్జూరపుకాయలు, పద్మకేసరములు, వీనిని చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించిన రక్తపిత్తము శమించును.

గ్రథితరక్తపిత్తచికిత్స.

మూ. ధన్వజానామసృక్ లిహ్యాత్ మధునా మృగపక్షిణాం,
సక్షౌద్రం గ్రథితే రక్తే లిహ్యాత్పారావతం శకృత్. 72

వ్యా. రక్తపిత్తమున రక్తము గడ్డకట్టినయెడ జాంగలదేశమునందలి మృగముల యొక్కయు పక్షులయొక్కయు రక్తమునైనను, పావురములమలమునైన తేనెతో కలిపి సేవించవలెను.

రక్తపిత్తమున ఉశీరాదిచూర్ణయోగములు.

మూ. ఉశీర కాలీయక-లోధ్ర-పద్మక-ప్రియఙ్గుకా-కట్ఫల-శఙ్ఖ - గైరికాః,
పృథక్పృథక్ చన్దనతుల్యభాగికాః సశర్కరాః తణ్డులధావనాప్లుతాః
రక్తం సపిత్తం సకఫం, పిపాసాం, దాహం చ పీతాశ్శమయన్తి
సద్యః, కిరాతతిక్తం, క్రముకం, సముస్తం, ప్రపౌణ్డరీకం, కమ
లోత్పలే చ. 74

హ్రీబేరమూలాని, పటోలపత్రం, దురాలభా, పర్పటకో, మృణాళం, ధనఞ్జయోదుమ్బరవేతసత్వక్ న్యగ్రోధశాలేయ యవాస
కత్వక్. 75

తుగాలతా వేతసతణ్డులీయం ససారిబం మోచరసః సమఙ్గా,
పృథక్పృథక్ చన్దనయోజితాని తేనైవ కల్పేన హితాని తత్ర.

వ్యా. వట్టివేళ్లు, కాలీయకము (నల్లనిగంధద్రవ్యవిశేషము), లొద్దుగు, పద్మకమనుగంధద్రవ్యము, ప్రేంకణము, కాయఫలము, శంఖచూర్ణము; గైరికము(కావిరాయి) అనుధాతువిశేషము, పీసినొక్కుకదానిని చందనముతో సమభాగముగచేర్చి చూర్ణముచేసి యాచూర్ణమును బియ్యపుకడుగునీళ్లలో కలిపి, అందు చూర్ణమునకు సమభాగము పంచదార కలిపి త్రాగినచో కఫముతోకూడిన రక్తపిత్తంబును, దప్పియు, తాపంబును, శమించును. (ఇచ్చట 'పృథక్ పృథక్' అని ద్విరుక్తముగ చెప్పుటవలన పైజెప్పబడిన ఉశీరాది ద్రవ్యముల నెనిమిదింటి వేరువేరుగ చందనమున సమభాగముగ జేర్చి యెనిమిదియోగములుగ గల్పింపవలెనని తెలిసెడి. అన్నియోగములయందును ప్రధానముగ చందనమును జేర్పనగును. మరియుః—"మాషికం హిఙ్గు, సిన్ధూత్థలవణాద్యాస్తు శాణికాః, సితోపలా గుడక్షౌరాః సమా, ఏషా ప్రకల్పనా." అను నగ్నివేశమతపరిభాష ననుసరించి చక్కెరను చూర్ణమునకు సమభాగముగ గూర్పనగును).

మరియు నేలవేము, క్రముకము (ఎఱ్ఱలొద్దుగు), తుంగగడ్డలు, పుండరీకమను గ్రంథ్యము, తామరపువ్వులు, కలువపువ్వులు, కురువేరు, చేమపాట్లాకు, దూలగొండి, పర్పాటకము, తామరకాడలు, మద్దిచెక్క, అత్తిపట్ట, ప్రబ్బలిపట్ట మఱ్ఱిపట్ట, నదావపట్ట, పెద్దదూలగొండివేరుపట్ట, వెమరుప్పు, నాగకేసరములు, ప్రబ్బలిపేరు, చిఱ్ఱివేళ్లు, సుగంధపాలపట్ట, మోచరసము (బూరుగబంక), మంజిష్ఠి, పిసిరి ప్రత్యేకప్రత్యేకముగ చందనమునకు సమభాగముగ జేర్చి వేరు వేరు యోగములుగ గల్పించి పైజెప్పిన కల్పనాప్రకారము చూర్ణమునకు సమభాగము పంచదార కలిపి బియ్యపుకడుగునీటితో కలిపి త్రాగుట రక్తపిత్తమునకు మిక్కిలి హితకరము.

పైజెప్పినయోగములవిశేషవిధి.

మూ. నిశిస్థితా వా స్వరసీకృతా వా కల్క(పాణ్డీ)కృతా వా మృదితాః శృతా వా, ఏతే సమస్తాః గణశః పృథగ్వా రక్తం సపిత్తం శమయన్తి యోగాః. (శమయన్త్యుదీర్ణమ్.) 77

వ్యా. (పైజెప్పబడిన ద్రవ్యములు ఉశీరాదిద్రవ్యము లెనమందును చేరి యొక గణము. "కిరాతతిక్త......యవాసకత్వక్" అని చెప్పిన ద్రవ్యములు వేరొండు గణము. "తుగాలతా......చన్దనయోజితాని" అని చెప్పినది మూడవ గణము.) అట్టి

గణములమూటిలో నొక్కొక గణమును వేరువేరుగనైనను, ఒక్కొక ద్రవ్యమునైనను చందనమునకు సమభాగముగ గూర్చి శీతకషాయకల్పనాప్రకారము ద్రవ్యముల నలియ గొట్టి నీళ్లలో వేసి రాత్రికాలమున పూర్తిగ నానబెట్టి యైనను, నీళ్లు బోసి నూరి స్వరస కల్పనవిధిగ చేసియైనను, కల్కముగ చేసియైనను, దంచి నీళ్లు బోసి కషాయముగ (క్వాథ ముగ) కాచియైనను త్రాగించినచో రక్తపిత్తమును హరించును.

ఇచ్చట పైయోగములయందు "పృథక్పృథక్ చన్దనతుల్యభాగికాః" అని యొక్కొక ద్రవ్యమును చందనమునకు సమభాగము జేర్పవలెనని యుపదేశింపబడినది. ఈన్యాయము ననుసరించి గణములుగ జేర్చునపుడును, ఆయాగణసముదాయద్రవ్యము లకు అన్నిటికి సమభాగముగ చందనమును జేర్పవలెనని సంప్రదాయసిద్ధార్థము నెరుం గునది.

రక్తపిత్తమున ముద్గాదిసాధితశీతకషాయప్రయోగము.

మూ. ముద్గాస్సలాజాః సయవాస్సకృష్ణాః సోశీరముస్తాః సహ చన్దనేన,
బలాజలే పర్యుషితాః కషాయాః రక్తంసపిత్తం శమయన్త్యుదీర్ణమ్.

వ్యా. చిట్టాముట్టిని దంచి జలమున నైచి శీతకషాయవిధిప్రకారము సిద్ధముచేసి యాజలమున పెసలు, పేలాలు, యవలు, పిప్పళ్లు, వట్టివేళ్లు, తుంగగడ్డలు, చందనము వీని నన్నిటిని నలియగొట్టి చేర్చి రాత్రియంతయు నానబెట్టి త్రాగిన మిక్కిలి తీవ్రమైనసి రక్తపిత్తమును శమింపజేయును. (ఇచ్చట "పర్యుషితాః కషాయాః" అని బహువచననిర్దే శముచేత ముద్గాదిద్రవ్యముల వేరువేర నొక్కొకదానిని బలాకషాయమున జేర్చి యుప యోగింపవలెనని తంత్రకారాభిప్రాయముగ తోచెడి.)

వైడూర్యాదిభావితశీతజలపానీయము.

మూ. వైడూర్యముక్తామణిగైరికాణాం
మృచ్ఛఙ్ఖహేమామలకోదకానాం,
మధూదకస్యేక్షురసస్య చైవ
పానాచ్ఛమం గచ్ఛతి రక్తపిత్తమ్.	79

వ్యా. వైడూర్యపుమణి, మంచిముత్యములు, గైరికము (కావిరాయి), నల్లని యిసుక, శంఖము, బంగరు, ఉసిరికకాయలు వీనిని జలమున నునిచి నానబెట్టి యాశీత జలము నయినను, తేనెతో కూడిన జలమునైనను, చెరకురసమునయినను త్రాగినచో రక్త పిత్తము శమించును.

ఉశీరాదిసాధితశీతజలపానవిధి.

మూ. ఉశీరపద్మోత్పలచన్దనానాం పక్వస్య లోష్టస్య చ యః ప్రసాదః,
సశర్కరః క్షౌద్రయుతస్సుశీతః రక్తాతియోగప్రశమాయ దేయః

వ్యా. వట్టివేళ్లు, తామరపువ్వులు, నల్లకలువలు, చందనము ఈద్రవ్యములను జేర్చి నానబెట్టబడిన చల్లని తేటనీళ్లయందైనను, మట్టిపెళ్లను నిప్పులో నెఱ్ఱగ కాల్చి చల్లని నీళ్లలో నునిచి యానీళ్లు చల్లనై యున్నపుడు పైని తేటనీళ్లను గ్రహించి యందైనను చక్కెరను తేనెను కలిపి త్రాగినచో అధికముగ రక్తమువెడలు రక్తపిత్తము శమించును.

రక్తపిత్తశామకప్రియంగ్వాదిశీతకషాయము.

మూ. ప్రియఙ్గుకా చన్దనలోధ్రసారిబా
మధూకముస్తాభయధాతకీజలం,
సమృత్ప్రసాదం సహ యష్టికా (షష్టికా)మ్బునా
సశర్కరం రక్తనిబర్హణం పరమ్. 8

వ్యా. ప్రేంకణము, చందనము, లొద్దుగు, సుగంధపాల, అతిమధురము, తుంగ గడ్డలు, కరకకాయలు, ఆరెపువ్వు, వీనిని చేర్చి సిద్ధముచేయబడిన శీతకషాయమున మట్టి నీటితేటను అతిమధురజలమును పంచదారను చేర్చి త్రాగినచో రక్తపిత్తము శమించును

కషాయప్రయోగానంతరకృత్యము.

మూ. కషాయయోగైర్వివిధైర్యథోక్తైః దీప్తేఽనలే శ్లేష్మణి నిర్జితే చ,
యద్రక్తపిత్తం ప్రశమం నయాతి తత్రానిలస్స్యాదనుతత్ర కార్యమ్

వ్యా. పైజెప్పబడిన పలుదెరంగులైన కషాయయోగముల ప్రయోగించుటచే జఠరాగ్నిదీప్తి కల్గి కఫము హరించియున్నను రక్తపిత్తము మాత్రము శమించకున్నచో నట్టియెడ వాతము బలిష్ఠముగ నున్నదని యెరింగి యప్పుడు వాతశామకచికిత్సను క్రింద చెప్పబడువిధముగ చేయనగును.

వాతాధికరక్తపిత్తచికిత్స.

మూ ఛాగం పయః స్యాత్పరమం ప్రయోగే
గవ్యం శృతం పఞ్చగుణే జలే వా,

సశర్కరం మాక్షికసంప్రయుక్తం
విదారిగన్ధాదిగణైశ్శృతం వా.   83
ద్రాక్షాశృతం నాగరకైశ్శృతం వా
బలాశృతం గోక్షురకైశ్శృతం వా,
సజీరకం సర్షభకం ససర్పిః
పయః ప్రయోజ్యం సితయా శృతం వా.   84

వ్యా. మేకపాలను ఐదుభాగములు నీళ్లు చేర్చి కాచియైనను, ఆవుపాలలో నైదింతలు నీళ్లనైనను ముయ్యాకుపొన్న మొదలగు పంచమూలముల కషాయమునైనను చేర్చి కాచియైనను సిద్ధముచేసి అందు చక్కెరను తేనెను కలిపి త్రాగించవలెను. లేక ఆవుపాలలో ద్రాక్షపండును వైచి కాచియైనను, శుంఠిని చేర్చి కాచియైనను, చిట్టాముట్టిని చేర్చి కాచియైనను, పల్లేరువేళ్లను చేర్చి కాచియైనను సిద్ధముచేసి త్రాగవలెను. లేక ఆవుపాలలో జీలకరనైనను ఋషభకమునైనను చేర్చి కాచి అందు నేతిని చక్కెరను కలిపి త్రాగవలెను.

మూత్రమార్గమున వెడలు రక్తపిత్తమున చికిత్స.

మూ. శతావరీగోక్షురకైశ్శృతం వా శృతం పయోవాప్యథ పర్ణినీభిః,
రక్తం నిహన్త్యాశు విశేషతస్తు యన్మూత్రమార్గాత్సరుజం ప్రయాతి.

వ్యా. చల్లపిల్లి గడ్డలును, పల్లేరును చేర్చి కాచబడిన ఆవుపాలనైన, నేలపొన్న కోలపొన్న అడవిపెసర అడవిమినుము అను పర్ణీచతుష్టయమును చేర్చి కాచబడిన ఆవుపాలనైనను త్రాగినచో రక్తపిత్తము వెంటనే శమించును. మరియు నీయోగములు రెండును మూత్రమార్గమునుండి బాధతోగూడి వెడలు రక్తమును విశేషముగ శమింపజేయును.

గుదమార్గమున వెడలు రక్తపిత్తచికిత్స.

మూ. విశేషతో విట్పథసమ్ప్రవృత్తే పయో మతం మోచరసేన సిద్ధం,
వటావరోహైర్వటశుఙ్గకైర్వా హ్రీబేరనీలోత్పలనాగరైర్వా.

వ్యా. రక్తపిత్తము గుదమార్గమునుండి వెడలుచెడ మోచరసమును (బూరుగబంకను) చేర్చి, కాచబడిన ఆవుపాలను త్రాగుట చాలమంచిది. లేక మఱ్ఱియూడలనైనను మఱ్ఱిచిగుళ్లనైనను కురువేరు నల్లకలువలు శుంఠి ఈమూటినైనను చేర్చి కాచబడిన యావుపాలను త్రాగించవలెను.

రక్తపిత్తమునందాహారాదులు.

మూ. కషాయయోగాన్ పయసా పురా వా
పీత్వాను చాద్యాత్ పయసైవ శాలీన్,
కషాయయోగైరథ వా విపక్వం
పక్తైః పిబేత్ సర్పిరతిస్రవే చ. 87

వ్యా. పైని రక్తపిత్తహరములుగ జెప్పబడిన కషాయయోగములను సిద్ధముచేసి యాకషాయములను పాలతో కలిపియైనను త్రాగి పిమ్మట వరిబియ్యపు అన్నమును పాలతోనే కలిపి భుజింపవలెను. లేక పైజెప్పిన కషాయయోగములచే సిద్ధమైన ఆయాకషాయములగూర్చి (ఘృతపాకవిధిప్రకారము) వేరువేరుగ పక్వముజేయబడినఘృతములనైన త్రాగినవో నధికముగ వెడలు రక్తపిత్తము నివర్తించును.

రక్తపిత్తహరవాశాఘృతము.

మూ. వాసాం సశాఖాం సపలాశమూలాం
కృత్వా కషాయం కుసుమాని చాస్యాః,
ప్రదాయ కల్కం విపచేత్ ఘృతం తత్
సక్షౌద్రమాశ్వేవ నిహన్తి రక్తమ్. 88

వ్యా. అడ్డసరము సమూలముగ వేరు ఆకులు కాయలు పువ్వులతో కూడ పచ్చిగ గ్రహించి కషాయము కాచి యాకషాయమునకు నాల్గవవంతు ఆవునేతిని, నేతికి నాల్గవవంతు అడ్డసరపు పువ్వుల కల్కమును జేర్చి ఘృతపాకపరిభాషాప్రకారము సిద్ధముచేయబడిన ఘృతమునకు నాల్గవవంతు తేనెను చేర్చి సేవించినచో రక్తపిత్తము అతిశీఘ్రముగ నివర్తించును.

ఇచ్చట స్నేహపాకవిధి ననుసరించి పుష్పకల్కమును జేర్చి కాచబడు నీఘృతమున ఘృతమునకు నాల్గింతలు కషాయమును జేర్పనగును. ఈవిషయమున "పుష్పకల్కస్తు యస్స్నేహః తత్ర తోయం చతుర్గుణమ్." అని పరిభాష యున్నది. మరియు "జలస్నేహౌషధానాం చ ప్రమాణం యత్ర నేరితమ్, తత్ర స్యాదౌషధాత్ స్నేహః స్నేహాత్తోయం చతుర్గుణమ్." అను సామాన్యపరిభాషచేత కల్కమునకు నాల్గింతలు ఘృతమును ఘృతమునకు నాల్గింతలు కషాయంబును జేర్పవలెనని తెలిసెడి. మరియు "స్నేహపాదః స్మృతః కల్కః కల్కవన్మధుశర్కరే" అనుపరిభాషాప్రకారము ఇచ్చట "సక్షౌద్రమ్" అనుచోట కల్కమువలెనే ఘృతమునకు నాల్గవవంతు తేనెను కలుపనగునని యెరుంగునది.

రక్తపిత్తహరఘృతములు.

మూ. పలాశవృన్తస్వరసేన సిద్ధం
తస్యైవ కల్కేన మధుద్రవేణ,
లిహ్యాత్ ఘృతం వత్సకకల్కసిద్ధం
తద్వాత్సమజ్జోత్పలలోధ్రసిద్ధమ్. 89
స్యాత్త్రాయమాణా విధిరేష ఏవ
సోదుమ్బరే చైవ పటోలపత్రే,
సర్పీంషి పిత్తజ్వరనాశనాని
సర్వాణి శస్తాని చ రక్తపిత్తే. 90

వ్యా. మోదుగపువ్వులకాడలను జలములో నునిచి పాదావశేషముగ కషాయము కాచి అందు కషాయమునకు నాల్గవవంతు నేతిని, నేతికి నాల్గవవంతు మోదుగపువ్వుల కాడలకల్కమును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి కల్కమునకు సమభాగము తేనె చేర్చి త్రాగినచో రక్తపిత్తము శమించును. మరియు నిత్తెరంగుననే కోడిసెపాలను గాని, మంజిష్ఠిని, నల్లకలువలను, లొద్దుగుసుకాని, కలుగ్రానుగునుగాని, అత్తియాకులను చేదుపొట్లాకులనుగాని కషాయకల్కములుగ జేసి పక్వముచేయబడిన ఘృతములను రక్తపిత్తమునందు ప్రయోగింపందగును.

మరియు పిత్తజ్వరనాశకములుగ జెప్పబడిన ఘృతయోగము లన్నియు రక్తపిత్తమున సేవింపందగును. (ఇచ్చట జీర్ణజ్వరహరములుగ జెప్పబడిన ఘృతయోగము లన్నియు పిత్తజ్వరనాశకములు కావున అట్టి ఘృతయోగములు "పిత్తజ్వరనాశనాని" అని యతిదేశింపబడినవి.)

రక్తపిత్తహర అభ్యంగయోగాదులు.

మూ. అభ్యఙ్గయోగాః పరిషేచనాని
సేకావగాహాః శయనాని వేశ్మ,
శీతో విధిః వస్తివిధానమగ్ర్యం
పిత్తజ్వరే యత్ప్రశమాయ దిష్టమ్. 91
తద్రక్తపిత్తే నిఖిలేన కార్యం
కాలం చ మాత్రాం చ పురా సమీక్ష్య,
సర్పిర్గుడా యే చ హితాః క్షతేభ్యః
తే రక్తపిత్తం శమయన్తి సద్యః. 92

వ్యా. పిత్తజ్వరహరములుగను తాపహరములుగను చెప్పబడిన అభ్యంగయోగంబులును, పరిషేకంబులును, స్నానంబులును, అవగాహనంబులును, పరుండుటకై చెప్పబడిన శయనములును, నివసించుటకు నియమింపబడిన గృహములును, శీతోపచారంబులును, శ్రేష్ఠముగ జెప్పబడిన వస్తికర్మంబును అవియన్నియు రక్తపిత్తమున పూర్తిగ నుపయోగింపందగును. అట్టివిధానమున శీతోష్ణరూపమగు కాలపరిస్థితిని తొలుత చక్కగ గమనించి రోగియొక్క బలాద్యనుసారముగ తగిన ప్రమాణమును గల్పించి తత్తదుచితముగ నుపయోగింప దగును.

మరియు నురఃక్షతరోగులకు హితములుగ నుపదేశింపబడిన ఘృతములును గుడములును కూడ రక్తపిత్తమును శీఘ్రముగ శమింపగల్గును. (కావున నవియు నుపయోగింప దగియుండును.)

కఫానుగతరక్తపిత్తమున క్షారప్రయోగములు.

మూ. కఫానుబన్ధే రుధిరే సపిత్తే
కణ్ఠాగతే స్యాత్ గ్రథితే ప్రయోగః,
యుక్తస్య యుక్త్యా మధుసర్పిషోశ్చ
క్షారస్య చైవోత్పలనాళజస్య. 93
మృణాళపద్మోత్పలకేసరాణాం
తథా పలాశస్య తథా ప్రియఙ్గోః,
తథా మధూకస్య తథాఽసనస్య
క్షారాః ప్రయోజ్యాః విధినైవ తేన. 94

వ్యా. రక్తపిత్తము కఫముతో గూడి కంఠమున జేరి కుత్తుకయందు గ్రంథిపలె కట్టుకొని యుండుసెడ నల్లకలువలకాడలను క్షారపాకవిధిప్రకారము క్షారము సిద్ధముజేసి యాక్షారోదకమున తేనెను నేతిని చేర్చి రోగముయొక్క పరిస్థితికి దగినపరిమాణముతో త్రాగిన చాల మేలుచేయును. మరియు తామరకాడలు, తామరపువ్వులు, కలువపువ్వులు, వానికేసరములు, మోదుగాకులు, ప్రేంకణము, ఇప్ప, వేగిస వీనిని వేరువేరుగ క్షారములు చేసి పైజెప్పినవిధముగ ప్రయోగింప నగును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—క్షారసామాన్య ముష్ణగుణప్రధానమైన పైజెప్పబడిన ఉత్పలనాళాదిక్షారములు స్వాభావిక శీతగుణముచే రక్తపిత్తహరంబును, క్షారరూపసంస్కారవిశేషమునం జేసి రక్తపిత్తమున కనుబంధముగ కంఠమున ఘనీభ

వించిన కఫమును కలుగజేయునదియు నగునని క్షారప్రయోగమిచ్చుట నుపదేశింపబడినది. అందును పైజెప్పబడిన ఉత్పలనాళాదిక్షారములనే దక్క తక్కిన క్షారముల నుపయోగింపం జనదని పైనియమముచే నేర్పడును.

క్షారకల్పనాపరిభాష యిట్లు చెప్పబడినది:—"క్షారవృక్షస్య కాష్ఠాని శుష్కాణ్యగ్నౌ ప్రదీపయేత్. నీత్వా తద్భస్మ మృత్పాత్రే క్షిప్త్వా నీరే చతుర్గుణే, విమర్ద్య విధారయేద్రాత్రౌ ప్రాతరచ్ఛజలం పిబేత్" క్షారము చేయదలచిన చెట్టుయొక్క కట్టెలు ఆకులు మున్నగువానిని చక్కగ నెండించి కాల్చి బూడిదచేసి యాబూడిదెను మెత్తగ నూరి నాలుగింతల నీళ్లలో కలిపి యొకకుండలో బోసి రాత్రియంతయు నూరబెట్టి మరునా డుదయమునం దాతేటనీటిని గ్రహించి యుపయోగింపవలెనని యర్థము. ఈ కల్పనావిధిప్రకారము పైజెప్పిన క్షారోదకమును సిద్ధముచేసి అందు తేనెను నేతిని చేర్చి యుపయోగింపవలెనని యెరుంగునది.

రక్తపిత్తహరశతావర్యాదిఘృతము.

మూ. శతావరీదాడిమతిన్తిడీకం
కాకోలిమేదే మధుకం విదారీం,
పిష్ట్వా చ మూలం ఫలపూరకస్య
ఘృతం పచేత్ క్షీరచతుర్గుణం జ్ఞః. 95
కాసజ్వరానాహవిబన్ధశూలం
తద్రక్తపిత్తం చ ఘృతం నిహన్యాత్,
యత్పఞ్చమూలైరథ పఞ్చభిర్వా
సిద్ధం ఘృతం తచ్చ తదర్థకారి. 96

(ఇతి శతావర్యాదిఘృతమ్.)

వ్యా. పిల్లిపీచరగడ్డలు, దానిమ్మ, చింతవేళ్లు, కాకోళి, మేద, అతిమధురము, నేలగుమ్మడిగడ్డ, వీని నన్నిటిని చేర్చి కషాయము కాచి అందు మాదీఫలపుచెట్టువేళ్లను చేర్చి నూరి కల్కముచేసి, కల్కమునకు నాల్గింతలు ఘృతమును జేర్చి ఘృతమునకు నాల్గింతలు ఆవుపాలు కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి యుపయోగించినచో కాసము, జ్వరము, కడుపుబ్బరము, మలబద్ధకము, శూలనొప్పి, రక్తపిత్తము, ఈవ్యాధులను హరించును.

ఇత్తెరంగుననే ఐదువిధములుగ జెప్పబడిన పంచమూలగణము లైదిటిచే వేరువేరుగ సిద్ధముచేయబడిన ఘృతముల నుపయోగించినను శతావర్యాదిఘృతమును బోలె కాసజ్వరాదులను రక్తపిత్తమును హరించును.

నాసారంధ్రమున వెడలు రక్తపిత్తహర నస్యప్రయోగములు.

మూ. కషాయయోగాయ ఇహోపదిష్టాః
తే చావపీడే భిషజా ప్రయోజ్యాః
ఘ్రాణాత్ప్రవృత్తం రుధిరం సపిత్తం
యదా భవేన్నిస్సృతదుష్టదోషమ్. 97
రక్తే ప్రదుష్టే హ్యనపీడబద్ధే
దుష్టప్రతిశ్యాయశిరోవికారాః,
రక్తం సపూయం కుణపశ్చ గన్ధః (కుణపైస్సుగన్ధం)
స్యాత్ ఘ్రాణనాశః కృమయశ్చ దుష్టాః. 98

వ్యా. ముక్కులనుండి రక్తపిత్తము వెడలుచున్నయెడ అట్టి రక్తపిత్తమున కనుబంధములైన వాతకఫదోషములచే దుష్టమైన యారక్తమంతయు బైట స్రవించి నిర్దుష్టముగ వెడలునప్పుడు "ఉశీరకాలీయక" అని యుపక్రమించి చెప్పబడిన కషాయయోగములయందలి ద్రవ్యములను అవపీడమను నస్యమును చేయవలెను. అటుగాక రక్తము దోషముల దుష్టమై యున్నపుడు నస్యము నుపయోగించి రక్తమును వెడలనీయక నిరోధించినయెడ దోషయుక్తమైన పీనసమును పలువిధంగులైన శిరోరోగంబులును కల్గును. ముక్కులనుండియు దుర్గంధయుక్తమైన రక్తంబును చీమును వెడలును ముక్కున పీనుగ కంపు వెడలును. గంధము నాఘ్రాణించు శక్తి నశించును. ముక్కున దుష్టములైన పురుగులు పుట్టును. (కావున అట్టి దుష్టరక్తము పూర్తిగ వెడలిన పిదప పైజెప్పిన రీతిగ ఉశీరాది (వట్టివేళ్లు మున్నగు) కషాయగణద్రవ్యములను అవపీడమను నస్యముగ నుపయోగింపవలెనని భావము.)

అవపీడమనః—ద్రవ్యముల మెత్తగ నలియకొట్టి దానిస్వరసమును నాసారంధ్రములనుండి ప్రయోగింపబడిన నస్యము. ఈయర్థము "అవపీడ్య దీయతే-ఇత్యవపీడమ్" అను వ్యుత్పత్తిచేత సిద్ధించును. ఇది పరిభాషయందు "కల్క-ద్రైవ్యైరవపీడస్తు" అని చెప్పబడినది.

మరి కొన్ని నస్యములు.

మూ. నీలోత్పలం గైరికశఙ్ఖయుక్తం సచన్దనం స్యాత్తు సితాజలేన,
నస్యం తథామ్రాస్థిరసః సమఙ్గా సధాతకీ మోచరసస్సలోధ్రః. 99
ద్రాక్షారసస్యేక్షురసస్య నస్యం క్షీరస్య దూర్వాస్వరసస్య చైవ,
యవాసమూలాని పలాణ్డుమూలంనస్యం, తథాదాడిమపుష్పతోయమ్.

ప్రియాలతైలంమధుకంపయశ్చ సిద్ధంఘృతంమాహిషమాజికంవా,
ఆమ్రాస్థిపూర్వైఃపయసాచనస్యంససారిబైస్స్యాత్కమలోత్పలైశ్చ.

వ్యా. నల్లకలువలు, గైరికము (కావిరాయి), శంఖచూర్ణము, ఈద్రవ్యములను కల్కముజేసి పంచదార నీళ్లు కలిపి నస్యముచేయవలెను. మరియు మామిడిపప్పులరసము, మంజిష్ఠి, ఆరెపువ్వులు, బూరుగబంక, లొద్దుగుపట్ట, వీనిని కల్కముచేర్చి ద్రాక్షపండ్ల రసమునైనను, చెరకురసమునైన ద్రవముగజేర్చి నస్యముచేయదగును. మరియు పిన్నదూల గొండివేళ్లను ఎఱ్ఱగడ్డలను చేర్చి కల్కముచేసి పాలను గఱికరసస్వరసమును ద్రవముగ జేర్చి యైనను నస్యము చేయదగును. అతిమధురమును కల్కముచేసి అందు దానిమ్మ పువ్వులరసమును చారపప్పులనూనెను పాలను, లేక ఎనపనేతినైనను మేకనేతినైనను కలిపి నస్యముచేయునది. పైజెప్పిన నల్లకలువలుమొదలు ఆమ్రాస్థివరకు చెప్పిన ద్రవ్యములను కల్కముచేసి ఆవుపాలను ద్రవముగ జేర్చి నస్యముచేయనగును. సుగంధపాలవేరును తామరపువ్వులను కలువపువ్వులను కల్కముచేసి పాలను ద్రవముగ జేర్చి నస్యము చేయవలెను. (ఈనస్యయోగము లన్నియు నాసారంధ్రములనుండి రక్తపిత్తము వెడలునప్పుడు పైజెప్పినరీతిగ నిర్దుష్టముగ నుండుతరి నస్యముగ ప్రయోగింపవలెనని యెరుంగునది.)

రక్తపిత్తహరప్రలేపములు.

మూ. భద్రశ్రియం లోహితచన్దనం చ ప్రపౌణ్డరీకం కమలోత్పలే చ,
ఉశీరవానీరజలం మృణాళం సహస్రవీర్యా మధుకం పయస్యా. 102
శాలీక్షుమూలానియవాసగున్ద్రామూలంనలానాంకుశకాశయోశ్చ,
కుచన్దనం శైవలమప్యనన్తా కాలానుసార్యా తృణమూలమృద్ధిః. 103
మూలాని పుష్పాణి చ వారిజానాం ప్రలేపనం పుష్కరిణీమృదశ్చ,
ఉదుమ్బరాశ్వత్థమధూకలోధ్రాః కషాయవృక్షాశ్శిశిరాశ్చ సర్వే.

వ్యా. శ్వేతచందనము, రక్తచందనము, పుండరీకమను గంధద్రవ్యము, తామరపువ్వులు, కలువపువ్వులు, వట్టివేళ్లు, నీరుప్రబ్బలి, తామరకాడలు, పిల్లిపీచరగడ్డలు, అతిమధురము, క్షీరకాకోళి, వరిపైరువేళ్లు, చెరకువేళ్లు, దూలగొండివేళ్లు, ప్రేంకణపువేళ్లు, కికసగడ్డివేళ్లు, కుశదర్భవేళ్లు, రెల్లుదర్భవేళ్లు, పీతచందనము, పాచిలీగెలు, సుగంధపాలవేళ్లు, రాతిపువ్వు, తృణపంచమూలములు, ఋద్ధి, ఇవి యన్నియును, నీళ్లలో పుట్టునట్టి తామర కలువ అల్లి మున్నగువానిదుంపలును పుష్పములును, తామరపువ్వులు కల తటా

కమునందలి మంటిబురుదయు, జువ్వి, రావి, ఇప్ప, లొద్దుగు, మున్నగు కషాయ(వగరు) రసముకల వృక్షంబులును, ఇవి గాక యితరములగు శీతవీర్యములైనవియు రక్తపిత్తమునందు ప్రలేపము (పట్టు) చేయుటకు చాల ప్రశస్తములు.

రక్తపిత్తహరప్రదేహపరిషేకాదులు.

మూ. ప్రదేహకల్పే పరిషేచనే చ తథావగాహే ఘృతతైలసిద్ధౌ,
రక్తస్య పిత్తస్య చ శాన్తిమిచ్ఛన్ భద్రశ్రియాదీనిభిషక్ ప్రయుఞ్జ్యాత్.

వ్యా. మరియు ప్రలేపనమునకై పైజెప్పబడిన శ్వేతచందనము మున్నగు ద్రవ్యములు ప్రదేహముక (దట్టముగ పట్టువేయుట) కును, పరిషేచనమున (తడుపుట) కును, అవగాహ (స్నాన) మునకును, ఘృతములను తైలములను సిద్ధముచేయుటకును రక్తపిత్తము శమించుటకై యుపయోగింపనగును.

రక్తపిత్తతాపహరశీతగృహాదులు.

మూ. ధారాగృహంభూమిగృహం సుశీతం వనం చ రమ్యంజలవాతశీతం,
వైడూర్యముక్తామణిభాజనానాం స్పర్శాశ్చ దాహే శిశిరామ్బుశీతాః.
పత్రాణి పుష్పాణి చ వారిజానాం క్షౌమం చ శీతం కదళీదళాని,
ప్రచ్ఛాదనార్థం శయనాసనానాం పద్మోత్పలానాం చ దళాః ప్రశస్తాః.

వ్యా. ధారాగృహము (ఉదకధారలతో కూడినయిల్లు), చల్లగనుండు భూమిగృహము (భూమిలో కందకముల నేర్పరుపబడినయిల్లు), జలముచేతను గాలి వీచుటచేతను చల్లనైనవనంబును రక్తపిత్తరోగికి తాపము కల్గినప్పుడు నివసించుటకు చాల ప్రశస్తము. మరియు పన్నీరు మంచునీళ్లు మున్నగువానిచే తడుపబడి చల్లనైన వైడూర్యమణులను, ముత్యములను అట్టినీళ్లచే నిండిన వెండి మున్నగుపాత్రంబులును, స్పృశించుట పైజెప్పినరీతిగ తాపముతో గూడిన రక్తపిత్తమున మిగుల ప్రశస్తము.

మరియు తామరపువ్వులును ఆకులును చల్లనైయుండు పట్టుబట్టలును అరటియాకులును తామరపువ్వులయొక్కయు కలువలయొక్కయు రేకులును రక్తపిత్తరోగి కుపయోగించు శయనాసనములపై గప్పుటకు చాల ప్రశస్తములు.

రక్తపిత్తతాపహరస్పర్శములు.

మూ. ప్రియఙ్గుకాచన్దనరూషితానాంస్పర్శాః ప్రియాణాంచవరాఙ్గనానాం,
దాహే ప్రశస్తాస్సజలాస్సుశీతాః పద్మోత్పలానాంచకలాపవాతాః

వ్యా. మరియు నట్టితాపమునందు ప్రేంకణమును చందనమును బూసికొనిన యౌవనవతులగు ప్రియురాండ్ర నాలింగనము చేసికొనుట చాల మంచిది. తామర పువ్వులను కలువలను వీవనలుగ కట్టి నీళ్లతో దడిపి చల్లనిగాలి తగుల విసరుట చాల ప్రశస్తము.

రక్తపిత్తహరశీతోపచారములు.

మూ. సరిద్ధ్రదానాం హిమవద్దరీణాం చన్ద్రోదయానాం కమలాకరాణాం,
మనోనుకూలాశ్శిశిరాశ్చ సర్వాః కథాస్సృగ్రక్తం శమయన్తి పిత్తమ్.

వ్యా. నదులు, మడుగులు, మంచుతో గూడిన గుహలు, వెన్నెల, వీనికి సంబంధించినవియు, మనస్సుకింపై చల్లదనమును కల్గించునవియు నగు కథలును రక్తపిత్తమును శమింపజేయును.

అధ్యాయవిషయసంగ్రహము.

మూ. హేతుం వృద్ధిం సంజ్ఞాం స్థానం లిఙ్గం పృథక్ప్రదుష్టస్య,
మార్గౌ సాధ్యమసాధ్యం కార్యం కార్యక్రమం చైవ.　　110
పానాన్నమిష్టమేవ చ వర్జ్యం సంశోధనం చ శమనం చ,
గురురుక్తవాన్ యథావత్ చికిత్సితే రక్తపిత్తస్య.　　111

వ్యా. రక్తపిత్తముయొక్క కారణములు, అది వృద్ధినొందువిధము, దాని కన్వర్థసంజ్ఞ, స్థానము, వాతాదిదోషానుబంధముచే గల్గు వేరువేరు లక్షణములు. ఊర్ధ్వాధోభేదములచే నది వెడలుమార్గములు, సాధ్యాసాధ్యలక్షణములు, దానిచికిత్స, చికిత్సాక్రమము, రక్తపిత్తమున నుపయోగార్హములైన యన్నపానములు, ఈరోగమున విసర్జింపవలసినవిషయములు, సంశోధనము, సంశమనము, అనునీవిషయముల నన్నిటిని రక్తపిత్తచికిత్సితమను నీయధ్యాయమున గురువగు నాత్రేయు లుపదేశించినవిధముగ నగ్నివేశులు వివరించి చెప్పెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సితస్థానే
రక్తపిత్తచికిత్సితం నామ చతుర్థోఽధ్యాయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమున రక్తపిత్త చికిత్సితమనునది చతుర్థాధ్యాయము సంపూర్ణము.

సము కానోపదు. వ్యాధిప్రభావమే చికిత్సాకాలనియమమునకు కారణము. ఈవిషయమే "రక్తగుల్మే పురాణత్వం సుఖసాధ్యస్య లక్షణమ్" అని స్థలాంతరమున చెప్పబడినది. మరియు నీరక్తగుల్మవిషయమున చర్చనీయాంశములు మాచేత రచింపబడిన మాధవనిదానాంధ్ర వ్యాఖ్యానమున విస్తరముగ చూడనగును.)

గుల్మరోగచికిత్సావిషయకప్రతిజ్ఞ.

మూ. క్రియాక్రమమతస్సిద్ధం గుల్మినాం గుల్మనాశనం,
ప్రవక్ష్యామ్యత ఊర్ధ్వం చ యోగాన్ గుల్మనిబర్హణాన్. 20

వ్యా. గుల్మలక్షణముల జెప్పిన పిదప గుల్మరోగులకు గుల్మముల హరింపదగిన స్నేహ స్వేదాది చికిత్సాక్రమమును తొలుత జెప్పి పిదప గుల్మహరములగు నౌషధయోగములు వివరింపబడును.

వాతికగుల్మరోగికి చికిత్సాక్రమము, అందు స్నేహవిధి.

మూ. రూక్షవ్యాయామజం గుల్మం వాతికం తీవ్రవేదనం,
బద్ధవిణ్మారుతం స్నేహైః ఆదితస్సముపాచరేత్. 21

వ్యా. రూక్షపదార్థముల సేవించుటచేతను వ్యాయామము నధికముగ చేయుటచేతను కల్గిన వాతగుల్మమున తీవ్రమైన వేదనయు వాతపురీషములబంధంబును కల్గియున్నపుడు అట్టి గుల్మరోగిని తొలుత నెయ్యి వసమజ్జ తైలము అనునీనాల్గువిధములైన స్నేహములచే నుపచరించవలెను.

వాతికగుల్మమున స్వేదనము.

మూ. భోజనాభ్యఞ్జనైః పానైః, నిరూహైస్సానువాసనైః,
స్నిగ్ధస్య భిషజా స్వేదః కర్తవ్యో గుల్మశాన్తయే. 22

వ్యా. భోజనము, అభ్యంజనము, పానము, నిరూహవస్తి, అనువాసనవస్తి, అనునీయైదువిధానముల నుపయోగించినపిదప స్నిగ్ధమైన శరీరము కలవానిగ నెరెంగి గుల్మము శమించుటకై స్వేదవిధిప్రకారము రోగికి చెమట పుట్టింపనగును.

స్నేహ-స్వేదములచే గల్గుగుణములు.

మూ. స్రోతసాం మార్దవం కృత్వా జిత్వా మారుతముల్బణం,
భిత్వా విబన్ధం స్నిగ్ధస్య స్వేదో గుల్మమపోహతి. 23

వ్యా. పైజెప్పినరీతిగ భోజన-అభ్యంజనాదిమూలమున స్రోతోమార్గములు మృదుత్వమునొంది ఉత్కటముగ నుండు వాతము శమించి వాతపురీషబంధములు సడలి

స్నిగ్ధుడగును. అట్టి స్నిగ్ధుడగు రోగికి స్వేదవిధిప్రకారము చెమట పుట్టించినయెడ గుల్మమును హరించును.

ఊర్ధ్వాదిస్థానభేదముచే చికిత్సావిధానము.

మూ. స్నేహపానం హితం గుల్మే విశేషేణోర్ధ్వనాభిజే,
పక్వాశయగతే వస్తిరుభయం జఠరాశ్రయే. 24

వ్యా. గుల్మరోగసామాన్యముగ స్నేహపానము హితకరము. అందును నాభికూర్ధ్వభాగమున జనించిన గుల్మమున స్నేహపానము చేయుట చాల ముఖ్యము. పక్వాశయమున (నాభికి క్రిందిభాగమున)జనించిన గుల్మమునందు వస్తిని ప్రయోగింపవలెను. జఠరమున (నాభిస్థానమున) జనించిన గుల్మమునందు స్నేహపానంబును వస్తియు ప్రయోగింపనగును.

వాతికగుల్మమునం దన్నపానములు.

మూ. దీప్తేఽగ్నౌ వాతికే గుల్మే విబన్ధేఽనిలవర్చసోః,
బృంహణాన్యన్నపానాని స్నిగ్ధోష్ణాని ప్రయోజయేత్. 25

వ్యా. వాతగుల్మమున జాఠరాగ్ని చక్కగ జ్వలించి వాతంబును పురీషంబును బంధింపబడి యున్నచో బృంహణంబులును స్నిగ్ధంబులును ఉష్ణంబులునైన యన్నపానములను ప్రయోగింపనగును.

వాతికగుల్మమునందు స్నేహపానము, వస్తిప్రయోగము.

మూ. పునఃపునః స్నేహపానం నిరూహాః సానువాసనాః,
ప్రయోజ్యాః వాతగుల్మేషు కఫపిత్తానురక్షిణా. 26

వ్యా. వాతము ప్రధానములుగ గల గుల్మము లన్నిటియందును స్నేహపానమును నిరూహ-అనువాసనవస్తులను వాతము శమించుటకై పలుమారు ప్రయోగింపనగును. అట్టియెడ కఫపిత్తముల వృద్ధినందనీయక యథోచితముగ నారెంటిని చేయనగును. (వాతశామకమైనది కఫపిత్తముల వృద్ధినందించును కావున వానికి అనుగుణముగ స్నేహపానవస్తుల జేయవలెనని భావము. ఈవిషయమునే "గుల్మినామనిలశాన్తిరుపాయైః" అని నిదానమున తంత్రకారులే యుపదేశించిరి.)

వాతశామకచికిత్సచే కఫ-పిత్త-రక్తములు వృద్ధినొందిన, వానిచికిత్స.

మూ. కఫో వాతే జితప్రాయే పిత్తం శోణితమేవ వా,
యది కుప్యతి వా తస్య క్రియమాణే చికిత్సితే. 27

యథోల్బణస్య దోషస్య తత్ర కార్యం భిషగ్జితం,
ఆదావన్తే చ మధ్యే చ మారుతం పరిరక్షతా. 28

వ్యా. గుల్మరోగమున వాతహరచికిత్స జేయుతరి వాతము శమించి యుండు నపుడు ఒకవేళ కఫంబైనను పిత్తంబైనను రక్తమైనను (వాతహరచికిత్సచేత) ప్రకోపము నొందినయెడ వానిలో నీకారణముచే నేదోషము ప్రకోపమునొందునో అట్టిహేతువు నకు దగిన చికిత్స జేయుట యుక్తము. మరియు నట్టి కఫాదులకు చికిత్స జేయునపుడును అంతకు ముందు శమించినవాతము మరల వృద్ధినందకుండునట్లు ఆదియందును అంతము నందును మధ్యమునందును వాతమును కాపాడుచు మిక్కిలి మెలకువతో చికిత్స చేయ వలెను.

వాతగుల్మమున కఫము వృద్ధినొందినపుడు వమనవిధి.

మూ. వాతగుల్మే కఫో వృద్ధో హత్వాగ్నిమరుచిం యది,
హృల్లాసం గౌరవం తన్ద్రాం జనయేదుల్లిఖేత్తు తమ్. 29

వ్యా. వాతమున జనించిన గుల్మమునందు కఫము వృద్ధినందినయెడ జఠరాగ్నిని చెరిచి అరుచిని హృల్లాసమును (ఓకళింతలను) శరీరభారమును కునికిపాటును కల్గించును. అట్టియెడ కఫమును బైటవెడలించుటకై వమనము చేయించవలెను. (గుల్మమున వమనము నిషిద్ధము; అయినను అవస్థావిశేషమునుబట్టి వమనము విశేషముగ విధింపబడినదని యెరుంగునది.)

వాతకఫోల్బణగుల్మమునకు చికిత్స.

మూ. శూలానాహవిబన్ధేషు గుల్మే వాతకఫోల్బణే,
వర్తయో గుటికాశ్చూర్ణం కఫవాతహరం హితమ్. 30

వ్యా. వాతకఫములు రెండును వృద్ధినొందిన గుల్మమునందు శూలయు కడుపుబ్బ రంబును వాతపురీషబంధంబును కల్గును. అట్టియెడ కఫవాతహరములగు ఫలవర్తులును, గుటికలును, చూర్ణంబును హితముగ నుండును.

వాతగుల్మమున పిత్తంబధికమైనయెడ విరేచనవిధి.

మూ. పిత్తం వా యది సంవృద్ధం సన్తాపం వాతగుల్మినః,
కుర్యాత్, విరేచ్యస్స భవేత్ సస్నేహైరానులోమికైః. 31

వ్యా. వాతగుల్మరోగికి పిత్తము వృద్ధినొంది యుండునెడ సంతాపంబును కల్గిం

చును; అట్టియెడ వాతమును అనులోమముగ సంచరింపజేయునవియు స్నేహయుక్తంబులును నగువానిచే విరేచనమును చేయింపనగును.

—— గుల్మరోగమున రక్తమోక్షణము. ——

మూ. గుల్మో యద్యనిలాదీనాం కృతే సమ్యక్ భిషగ్జితే,
న ప్రశామ్యతి రక్తస్య సోఽవసేకాత్ ప్రశామ్యతి. 32

వ్యా. పైజెప్పబడిన చికిత్సాక్రమము ననుసరించి వాతాదిదోషములకు చికిత్సను యుక్తియుక్తముగ విధ్యుక్తప్రకారము చేసినను వాతికాది గుల్మములు శమించకుండు నెడ గుల్మము జనించుస్థానమున రక్తస్రావమును గొట్టము మొదలగువానిచే చేయవలెను. అట్లుచేసినచో గుల్మము శమించును. (గుల్మము రక్తమునాధారముగ జేసికొనియుండును కావున గుల్మప్రదేశమునందలి దుష్టరక్తమును గొట్టము మొదలగువానిచే వెడలించినచో గుల్మము శమించునని భావము.)

—— పిత్తగుల్మమున నిమిత్తభేదముచే చికిత్సాభేదము. ——

మూ. స్నిగ్ధోష్ణేనోదితే గుల్మే పైత్తికే స్రంసనం హితం,
రూక్షోష్ణేన తు సమ్భూతే సర్పిః ప్రశమనం పరమ్. 33

వ్యా. స్నిగ్ధోష్ణాహారాదులచే జనించిన పిత్తగుల్మమున స్రంసనౌషధమును (మలాదుల పక్వముచేసి యధోమార్గమున వెడలించునది) మిగుల హితము. రూక్షోష్ణములగు నాహారాదులచే సంభవించిన పిత్తగుల్మమున ఘృతమును పానముచేయుట మిగుల ప్రశస్తమగు శమనచికిత్స యగును.

—— పక్వాశయస్థపిత్తగుల్మమున విరేచనవిధి. ——

మూ. పిత్తం వా పిత్తగుల్మం వా జ్ఞాత్వా పక్వాశయస్థితం,
కాలవిన్నిర్హరేత్సద్యః సతిక్తైః క్షీరవస్తిభిః. 34
పయసా వా సుఖోష్ణేన సతిక్తేన విరేచయేత్,
భిషగగ్నిబలాపేక్షీ సర్పిషా త్రైల్వకేన వా. 35

వ్యా. పిత్తమైనను పిత్తగుల్మమైనను పక్వాశయమున చేరి యున్నచో కాలపరిస్థితిని చక్కగ తెలిసిన వైద్యవరుడు తిక్తరసములతో గూడిన క్షీరవస్తువులచేత వెంటనే హరింపజేయవలెను. లేక తిక్తరసద్రవ్యముల జేర్చి కాచబడినపాలను సుఖోష్ణముగ జేసి త్రాగించి విరేచనము చేయించవలెను. రోగియొక్క జాఠరాగ్నిబలము ననుసరించి తిల్వకఘృతము నుపయోగించి విరేచనము చేయించవలెను. (ఇచ్చట ఉదరరోగచికిత్సయందు చెప్పబడు తిల్వకఘృతయోగము నెరుంగునది).

పాకావస్థనున్న గుల్మమున రక్తమోక్షణము.

మూ. తృష్ణాజ్వరపరీదాహశూలస్వేదాగ్నిమార్దవే,
గుల్మినామరుచౌ చాపి రక్తమేవాఽవసేచయేత్. 36
ఛిన్నమూలా విదహ్యన్తే న, గుల్మా యాన్తి చ క్షయం,
రక్తం హి వ్యమ్లతాం యాతి, తచ్చ నాస్తి, న చాతిరుక్. 37

వ్యా. గుల్మము విదగ్ధమగునెడ (పాకావస్థనొందునపుడు)-దప్పి, జ్వరము, మంట, నొప్పి, చెమటయు కల్గి యగ్ని మందగించును. అరుచి పుట్టును. అట్టియెడ రక్తమోచనమునే చేయనగును రక్తమోచనము చేసినచో గుల్మములకు ఆశ్రయమైన రక్తము వెడలుటంజేసి పాకావస్థనొందక గుల్మములు నశించును. విదాహావస్థ నొందునది రక్తము. అట్టిరక్తమును వెడలించినచో చెడురక్తము లేక నశించును, దాన గల్గు బాధయు నశించును. అట్టిరక్తము సాధారముగ జేసికొని యుండు గుల్మములును వేరు తెగగొట్టబడినచెట్లవలె సమూలముగ హరించునని భావము.

రక్తమోచనానంతరమున చేయవలసిన యుపచారములు.

మూ. హృతదోషం పరిమ్లానం జాఙ్గలైస్తర్పితం రసైః,
సమాశ్వస్తం సశేషార్తిం సర్పిరభ్యాసయేత్పునః. 38

వ్యా. పైజెప్పిన రక్తమోక్షణముచే దుష్టరక్తము వెడలి శరీరము బడలియున్నవానికి జాంగలజంతువుల మాంసరసముచే నాప్యాయనమందించి వానికి కొంచెము బడలిక తీరి బాధమాత్రము సశేషముగ నున్నయెడ మరల వానికి ఘృతమును పలుమారు అప్పుడప్పుడు అభ్యాసముగ నుపయోగింపవలెను.

రక్తమోక్షణము చేయనిచో గుల్మము పక్వమగుననుట.

మూ. రక్తపిత్తాతివృద్ధత్వాత్ క్రియామనుపలభ్య చ,
యది గుల్మో విదహ్యేత శస్త్రం తత్ర భిషగ్జితమ్. 39

వ్యా. పాకావస్థప్రారంభముననే పైజెప్పినరీతిగ రక్తమోక్షణరూప చికిత్సను చేయనిచో రక్తంబును పిత్తంబును మిక్కిలి వృద్ధినొంది గుల్మగ్రంథి పక్వమగును. అట్టియెడ శస్త్రచికిత్సనే చేయవలసి యుండును.

పక్వముకాని గుల్మలక్షణము.

మూ. గురుః కఠినసంస్థానః గూఢమాంసాన్తరాశ్రయః,
అవివర్ణః స్థిరశ్చైవ హ్యపక్వో గుల్మ ఉచ్యతే. 40

వ్యా. బరువును కఠినమైన యాకారము కల్గి శరీరమునందలి మాంసమున గూఢమై శరీరాంతర్భాగమునందలి యాశయముల నాశ్రయించి వివర్ణము లేక చలనము లేక స్థిరముగ నుండుగుల్మము పక్వముకానిది యని యెరుంగునది.

పచ్యమానగుల్మలక్షణములు.

మూ. దాహశూలార్తిసంక్షోభస్వప్ననాశారతిజ్వరైః,
విదహ్యమానం జానీయాత్ గుల్మం తముపనాహయేత్. 41

వ్యా. గుల్మము, మంట, నొప్పి, పోటును కల్గి చలించుచుండి, నిదురబట్టక ఏ పనులయందును ఇచ్ఛలేక జ్వరము వ్యాపించి యున్నచో గుల్మము పాకావస్థ నొందుచున్నదని యెరుంగునది. అట్టి గుల్మమును శీఘ్రముగ పక్వమగుటకై యుష్ణద్రవ్యములను లేపనము (పట్టు) వేసి చెమట బుట్టునట్లు (ఉపనాహస్వేదమును) చేయవలెను.

పక్వగుల్మలక్షణములు.

మూ. విదాహలక్షణే గుల్మే బహిస్తుఙ్గే సమున్నతే,
శ్యావే సరక్తపర్యన్తే సంస్పర్శే వస్తిసన్నిభే. 42
నిపీడితోన్నతే స్తబ్ధే సుప్తే తత్పార్శ్వపీడనాత్,
తత్రైవ పిణ్డితే శూలే సమ్పక్వం గుల్మమాదిశేత్. 43

వ్యా. గుల్మగ్రంథి పక్వమైనపుడు ఎత్తు కల్గి వెలుపలికి నున్నతముగ కనబడును. నడుమ శ్యామవర్ణంబును చుట్టు రక్తవర్ణంబును కల్గి చేత తాకినయెడ గాలిచే నిండి యుబికియున్నతోలుతిత్తివలె పైకుబికి యుండును. చేతితో నదిమినప్పుడు (గుంటబడినను వెంటనే) పైకుబుకును. దానిపార్శ్వమున పిసికినచో వర్తులముగ (గుండ్రనై) నుండి బాధ లేక పిండాకారముగ దానిచోటనే యుండును. ఈలక్షణములు కల్గిన గుల్మము పక్వమైనదని యెరుంగునది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—గుల్మము కేవలము దోషసముదాయమునే ఆశ్రయించి యుండును కాని రక్తమాంసాదిధాతువుల నాశ్రయించుట లేదు. అట్టియెడ దీనికి పాకావస్థ యెట్లు కల్గును? కల్గుట కవకాశము లేదు. ఈవిషయమునే సుశ్రుతాచార్యు లిట్లుపదేశించిరి:—"స యస్మాదాత్మనిచయం గచ్ఛత్యప్స్వివ బుద్బుదః, అన్తస్సరసి యస్మాచ్చ న పాకముపయాత్యతః." ఈగుల్మము నీటిలో నీటిబుడగ పుట్టి యందే యెట్లుతేలుచుండునో, అట్లేరంగుననే వాతాదిదోషములే గుణ్యమున గుల్మముజనించి

వానినే యాశ్రయించి యుండును కావున నిది యితరవ్రణములవలె రక్తమాంసాది దూష్యసంబంధము లేకుండుటవలన పక్వము కానేరదని యర్థము. ఇట్లుండ ఇచ్చట గుల్మమునకు పాకావస్థ నిరూపించుట యెట్లు సంగతము అన్నచో పైనిరూపింపబడిన గుల్మము రసరక్తాది దూష్యముల నొకవేళ నాశ్రయించి జనించినయెడ నయ్యది పాకావస్థ నొందును. దూష్యసంబంధము లేక దోషములనే యాశ్రయించి జనించిన గుల్మము పాకము నొందుటయే లేదని యాతంత్రకారులయభిప్రాయము. గుల్మము దూష్యసంబంధమున గల్గినచో నయ్యది విద్రధియని నామాంతరముచే జెప్పబడును. ఈభావమునే సూచించుచు సుశ్రుతాచార్యులును గుల్మవిద్రధిభేదముల నిట్లు వివరించిరి:— ''న విబన్ధోఽస్తి గుల్మస్య విద్రధిస్సనిబన్ధనః, గుల్మస్తిష్ఠతి దోషే స్వే విద్రధిర్మాంసశోణితే. విద్రధిః పచ్యతే తస్మాత్ గుల్మః క్వాపి న పచ్యతే'' కేవలము దోషములనే యాశ్రయించి గ్రంథిరూపముగ నుండునది గుల్మము. ఇది పక్వము కాదు. రక్తమాంసముల నాశ్రయించి యుండు గ్రంథి విద్రధి ఇయ్యది పక్వమగును. అని ఫలితార్థము. మరియు నీవిషయము స్థలాంతరమున మాచే వివరింపబడినది.

పక్వగుల్మమున శస్త్రచికిత్సావిధానము.

మూ. తత్ర ధాన్వన్తరీయాణామధికారః క్రియావిధౌ,
వైద్యానాం కృతయోగ్యానాం వ్యధశోధనరోపణే. 44

వ్యా. పైజెప్పినరీతిగ గుల్మము పక్వమై యున్నపుడు కేవలము శస్త్రచికిత్సనే చేయవలెను. కావున ధన్వంతర్యవతారమునొందిన సుశ్రుతాచార్యప్రోక్త శల్యతంత్రమును చక్కగ జదివి వ్యధన-శోధన-రోపణములయం దారితేరి అట్టి శస్త్రచికిత్సయందు అభ్యాసవశముచే నైపుణము నొందిన వైద్యులకు అధికారము కల్గియుండును. (ఛేదనభేదనాది శస్త్రకర్మలయందు సమర్థులగువైద్యులు వ్రణచికిత్సావిధానము నవలంబించి పక్వగుల్మములకు చికిత్సజేయ నర్హులుకాని కేవలము కాయచికిత్సానిపుణులు చికిత్స చేయజాలరని యభిప్రాయము.)

స్థలభేదముచే పక్వగుల్మలక్షణములు.

మూ. అన్తర్భాగస్య చాప్యేతత్ పచ్యమానస్య లక్షణం,
హృత్క్రోడశూనతాన్తస్థే (హృత్క్రోడశూలమన్తస్థే)
బహిస్థే పార్శ్వనిర్గతిః. 45

వ్యా. అట్టి గుల్మము శరీరాంతర్భాగమున (కోష్ఠమధ్యమున) పక్వమైనచో

హృదయమునను రొమ్మునను వాపు (నొప్పి) కల్గును. బాహ్యాభాగమున పక్వమైనయెడ ప్రక్కలయందు పైకి కనబడును.

పక్వగుల్మమునం దాహారాది నియమములు.

మూ. పక్వస్రోతాంసి సంక్లేద్య వ్రజత్యూర్ధ్వమధోఽపి వా,
స్వయం ప్రవృత్తం తం దోషం ఉపేక్షేత హితాశనైః (శినః). 46
దశాహం ద్వాదశాహం వా రక్షన్ భిషగుపద్రవాన్,
అత ఊర్ధ్వం హితం పానం సర్పిషస్సవిశోధనమ్. 47
శుద్ధస్య తిక్తం సక్షౌద్రం ప్రయోగే సర్పిరిష్యతే,

వ్యా. పైజెప్పినరీతిగ లోపలనే పక్వమైన గుల్మమున స్రోతోమార్గములలో ద్రవమును కల్గించి యూర్ధ్వమార్గమున నైనను అధోమార్గమున నైనను దోషము బైట వెడలును. అత్తెరంగున దోషము తనంతనే వెడలునప్పుడు పదిదినములైనను పండ్రెండు దినములైనను రోగికి జ్వరము మున్నగు నుపద్రవముల గల్గనీయక యుపచరించుచు క్రిందజెప్పబడు హితాహారముల జేయుచు చికిత్స జేయక యుపేక్షించి యుండవలెను. పిమ్మట శోధనద్రవ్యములతో గూడినఘృతమును పానముచేయించవలెను. శుద్ధకోష్ఠము కల్గినవానికి తిక్తరసద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడిన ఘృతము నుపయోగింపనగును. (ఇంతదనుక 33 వ శ్లోకముమొదలు చెప్పబడినది పిత్తగుల్మచికిత్సాక్రమము.)

కఫజగుల్మమున చికిత్సాక్రమము, అందు లంకణము.

మూ. శీతలైర్గురుభిస్స్నిగ్ధైః గుల్మే జాతే కఫాత్మకే. 48
అవమ్యస్యాల్పకాయాగ్నేః కుర్యాల్లఙ్ఘనమాదితః,

వ్యా. శీతవీర్యంబులును గురుస్నిగ్ధగుణంబులు నగు నాహారాదులచే జనించిన కఫగుల్మమునందు వమనము చేయింప నర్హుడు కాక కాయాగ్ని మందముగ నున్న గుల్మరోగికి తొలుత లంకణము చేయనగును.

కఫజగుల్మమున వమనవిధి.

మూ. మన్దోఽగ్నిః వేదనామన్దా గురు స్తిమితకోష్ఠతా. 49
సోత్క్లేశా చారుచిర్యస్య స గుల్మీ వమనోపగః,

వ్యా. కఫజగుల్మరోగము కలవానికి అగ్నిమాంద్యము, స్వల్పముగ వేదన, కోష్ఠము బరువుగను స్తిమితముగ నుండుట, వాంతి యగునట్లుండుట, అరుచి, ఈగుణములు కల్గియుండునెడ, అట్టివానికి వమనము చేయింపనగును.

లంఘన-వమనానంతరోపచారములు.

మూ. ఉష్ణైరేవోపచర్యశ్చ కృతే వమనలఙ్ఘనే. 50
యోజ్యశ్చాహారసంసర్గః భేషజైః కటుతిక్తకైః,

వ్యా. పైజెప్పినరీతిగ తొలుత లంకణము చేసి, వమనార్హునకు వమనముచేసిన పిదప ఉష్ణములగు నుపచారములనే వానికి చేయనగును. ఆహారపదార్థములలో కటుతిక్త రసములు గలయౌషధద్రవ్యముల జేర్చి సంస్కరించి యుపయోగింపవలెను.

కఫజగుల్మమున స్వేదనము.

మూ. సానాహం సవిబన్ధం చ గుల్మం కఠినమున్నతమ్. 51
దృష్ట్వాదౌ స్వేదయేద్యుక్త్యా స్విన్నం చ విలయేద్భిషక్,

వ్యా. కడుపుబ్బి మలము బద్ధగించి గుల్మము కఠినముగను ఉన్నతముగను ఉన్నచో యుక్తియుక్తముగ చెమట పుట్టించి గుల్మమును కరగింపజేయవలెను.

ఘృతపానము.

మూ. లఙ్ఘనోల్లేఖనే స్వేదే కృతేఽగ్నౌ సంప్రధుక్షితే. 52
కఫగుల్మే పిబేత్కాలే సక్షారకటుకం ఘృతమ్,

వ్యా. పైజెప్పినవిధముగ లంకణమును, వమనమును స్వేదవిధిని ఆయాకర్మమున కర్హులగు కఫగుల్మరోగులకు విధ్యుక్తప్రకారము చేసినపిదప దానివలన జఠరాగ్ని దీప్తి కల్గినప్పుడు క్షారములతోడను కటురసద్రవ్యములతోడను సిద్ధముచేయబడిన ఘృతమును ఉచితకాలమున త్రాగింపవలెను.

కఫగుల్మమున శోధనవిధి వస్తిప్రయోగము.

మూ. స్థానాదపస్మృతం జ్ఞాత్వా కఫగుల్మం విరేచనైః. 53
సస్నేహైర్వస్తిభిర్వాపి శోధయేద్దాశమూలకైః,

వ్యా. పైజెప్పిన క్రియావిధానముచే కఫగుల్మము స్వస్థానమునుండి చలించినట్లు కనబడినచో స్నేహమూలతోను దశమూలకషాయములతోను కూడిన వస్తువుల ప్రయోగించి శోధనము చేయవలెను. (దశమూల వస్తివిధానము వస్తివిధ్యధ్యాయమున చూడదగినది.)

కఫజగుల్మమున గుటికాదిప్రయోగయుక్తసమయము.

మూ. మన్దేఽగ్నావనిలే మూఢే జ్ఞాత్వా సస్నేహమాశయమ్. 54
గుడికాచూర్ణనిర్యూహాః ప్రయోజ్యాః కఫగుల్మినామ్,

వ్యా. కఫగుల్మము కలవారికి అగ్ని మందగించి వాతము వ్యాపించి గుల్మస్థానమైన యాశయము స్నిగ్ధముగ నున్నచో దానిని గమనించి క్రిందచెప్పబడు గుటికలను చూర్ణములను కషాయములను ప్రయోగింపవలెను.

కఫగుల్మమున క్షార-అరిష్ట-అగ్నికర్మయుక్తసమయము.

మూ. కృతమూలం మహావాస్తుం కఠినం స్తిమితం గురుమ్. 55
జయేత్కఫకృతం గుల్మం క్షారారిష్టాగ్నికర్మభిః,

వ్యా. కఫగుల్మము అంతర్ధాతువులయందు దృఢముగ పాదుకుని కోష్ఠమునందు బలముగ వ్యాపించి కఠినమై మొద్దుబారి బరువుగ నున్నచో క్రిందజెప్పబడు క్షారములను అరిష్టములను అగ్నికర్మను విధ్యుక్తప్రకారముగ ప్రయోగించి శమింపజేయవలెను. (క్షారప్రయోగవిధానము శల్యతంత్రమునకు సంబంధించినది కావున నచ్చట విస్తరముగ జెప్పబడినది. ఇచ్చట సూచనామాత్రముగ నుండును. గ్రహణ్యధ్యాయమున గూడ జెప్పబడును. అగ్నికర్మ మాత్రము ఇచ్చట సంక్షేపముగ జెప్పబడును.)

క్షారప్రయోగవిధి, దాన గల్గుగుణము.

మూ. దోషప్రకృతిగుల్మర్తుయోగం బుద్ధ్వా కఫోల్బణే. 56
బలదోషప్రమాణజ్ఞః క్షారం గుల్మే ప్రయోజయేత్,
ఏకాన్తరం ద్వ్యన్తరం వా త్ర్యహం విశ్రమ్య వా పునః. 57
శరీరబలదోషాణాం వృద్ధిక్షపణకోవిదః,
శ్లేష్మాణం మధురం స్నిగ్ధం మాంసక్షీరఘృతాశినః. 58
ఛిత్త్వా భిత్త్వాఽఽశయాత్ క్షారః క్షరత్వాత్ క్షారయత్యధః,

వ్యా. కఫరూపమైన దోషమును, శరీరప్రకృతిని, గుల్మముయొక్క పరిస్థితిని, హేమంత శిశిరరూపమైన ఋతువును (శీతకాలమును), ఔషధయోగమును, వీని నన్నిటిని చక్కగ తెలిసికొని వైద్యవరుడు కఫప్రకోపమున జనించిన గుల్మమున క్షారమును ఉపయోగించవలెను. మరియు శరీరబలము మున్నగువాని పరిస్థితినిబట్టి తత్తదనుగుణముగ ఒకదినమునైన రెండుదినములనైనను లేక మూడుదినములనైనను నడుమ విశ్రాంతినిచ్చి

శరీరబలమును వృద్ధినొందించుటకును దోషముల హరింపజేయుటకును పలుమారు క్షారమును ఇయ్యనగును.

మరియు పైజెప్పినవిధముగ క్షారము నుపయోగించునపుడు మధురంబును స్నిగ్ధంబును నగునాహారమును మాంసమును నేతిని అపుపాలను విశేషముగ భుజించుచున్నయెడ శరీరబలము తగ్గక కఫమును ఛేదించి కఫాశయము గుల్మస్థానమునుండి క్షారము వెలుపలకు ద్రోయును. దోషమును ద్రవింపజేసి వెలికిం ద్రోయుస్వభావము కల్గియుండుటచేతనే నీయది క్షారమని యన్వర్థముగ జెప్పబడును.

ఇచ్చట "దోషప్రకృతిగుల్మర్తుయోగం బుద్ధ్వా" అనుచోట కఫగుల్మమునందు కఫరూపదోషమును కఫప్రకృతిని కఠినరూపమైనగుల్మమును కఫహరమైనయౌషధయోగమును చక్కగ గమనించి అట్టి పరిస్థితి నుండు గుల్మమున శీతస్వభావమైన హేమంత శిశిరఋతువులలో నొకసమయమున క్షారమును ప్రయోగింపవలెనని భావము నెరుంగునది.

మరియు "వృద్ధిక్షపణకోవిదః" అనుటవలన క్షారము మిగుల తీవ్రమైన యౌషధమగుటచే నొకసమయమున శరీరబలమునకు హానిచేయజూచును. కావున శరీరబలమునకు హాని లేదనియుం దోషము హరించుచున్నదనియు చక్కగ గమనించి, మధురస్నిగ్ధాద్యాహారములచే బలమును వృద్ధినందింపుచు క్షారము నుపయోగింపవలెనని భావము.

కఫగుల్మమున అరిష్టప్రయోగము.

మూ. మన్దేఽగ్నావరుచౌ సాత్మ్యే మద్యే సస్నేహమశ్నతామ్.   59
ప్రయోజ్యాః మార్గశుద్ధ్యర్థం అరిష్టాః కఫగుల్మినాం,

వ్యా. కఫజగుల్మరోగము కలవారికి జఠరాగ్ని మందగించి యరుచి కల్గియున్నయెడ మద్యపానము అలవాటుగ నున్నవారికిని స్నిగ్ధమైన యాహారమును భుజించువారికిని స్రోతోమార్గము శుద్ధ మగుటకై యరిష్టములను ప్రయోగింపవలెను.

రూఢమూలమగు కఫగుల్మమునం దగ్నికర్మవిధి.

మూ. లఙ్ఘనోల్లేఖనైః స్వేదైః సర్పిః పానైర్విరేచనైః.   60
వస్తిభిః గుడికాచూర్ణక్షారారిష్టగణైరపి,
శ్లైష్మికః కృతమూలత్వాత్ యస్య గుల్మో న శామ్యతి.   61
తస్య దాహో హృతే రక్తే శరలోహాదిభిర్హితః,
ఔష్ణ్యాత్ తైక్ష్ణ్యాచ్చ శమయే దగ్నిర్గుల్మే కఫానిలౌ.   62
తయోశ్శమాచ్చ సంఘాతః గుల్మస్య వినివర్తతే,

వ్యా. రాజయక్ష్మరోగమున చెప్పబడిన షట్పలఘృతమునైన పానముచేసినచో గుల్మములు శమించును. ఆఘృతయోగమున పంచమూలములను యవక్షారమును ప్రత్యేక మొక్కొక పలమువంతున (అన్నియు చేరి యారుపలములు) ప్రస్థపరిమితమగు ఘృతమున జేర్చి, అందు సమభాగము పాలనైనను, ప్రసన్నమను మద్యవిశేషమునైనను (మద్యముపై తేట), సురామద్యమునైనను, దానిమ్మపండ్లరసమునైనను, పెరుగుమీది తేటనీటినైనను, పాలకు బదులుగ ఘృతమునకు సమభాగము కూర్చి పక్వముజేసి యాషట్పలఘృతమును పానముచేయనగును. (షట్పలఘృతయోగమును వాగ్భటాచార్యులు యక్ష్మచికిత్సితమున నిట్లుచెప్పిరి:—"పంచకోలయవక్షార షట్పలేన పచేత్ ఘృతమ్, ప్రస్థోన్మితం తుల్యపయః స్రోతసాం తద్విశోధనమ్. గుల్మజ్వరోదరప్లీహ గ్రహణీపాణ్డుపీనసాన్, శ్వాసకాసాగ్నిసదనశ్వయథూర్ధ్వానిలాన్ జయేత్" పంచకోలములన (పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి) ఈయైదును యవక్షారమును ప్రత్యేక మొక్కపలము వంతున ఆరుపలము లగును. కావున నీఘృతము షట్పలఘృతమని చెప్పబడెను. ఈయోగముననే పాలకు బదులు పైజెప్పబడిన ప్రసన్నము మున్నగు ద్రవములలో దేనినైనను చేర్చి పక్వముచేయుట యిచ్చట విశేషవిధి.)

ఈతంత్రకారులును షట్పలఘృతయోగమును రాజయక్ష్మచికిత్సితమున నిట్లు చెప్పిరి:—"పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః, సయావశూకైస్సక్షీరైః స్రోతసాం శోధనం ఘృతమ్" (చికిత్స-అ. ౮, శ్లోక. ౧౬౫) ఇచ్చట కల్కద్రవ్యములకును ఘృతమునకును పరిమితి మాత్రము చెప్పియుండలేదు.

వాతగుల్మహరహింగుసౌవర్చలాదిఘృతము.

మూ. హిఙ్గుసౌవర్చలాఽజాజీబిడదాడిమదీప్యకైః,
పుష్కరవ్యోషధాన్యాకవేతసక్షారచిత్రకైః. 69
శటీవచాఽజగన్ధైలా సురసైశ్చ విపాచితమ్.
శూలానాహహరం సర్పిః దధ్నా చాఽనిలగుల్మనుత్. 70
(ఇతి హిఙ్గుసౌవర్చలాద్యం ఘృతమ్.)

వ్యా. ఇంగువ, సౌవర్చలలవణము, జీలకర, బిడాలవణము, దానిమ్మకాయబెరడు, ఓమము, మెట్టదామర, త్రికటుకములు (శుంఠి పిప్పలి మిరియాలు), దనియాలు, అమ్లవేతసము, యవక్షారము, చిత్రమూలము, కచోరములు, వస, వాయింట, ఏలకులు, తులసి, వీని నన్నిటిని సమభాగములుగ కల్కముచేసి కల్కసముదాయమునకు నాల్గింతలు

ఘృతమున జేర్చి అందు ఘృతమునకు నాల్గింతలు పెరుగు చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి సేవించినచో వాతగుల్మమును హరించును. శూలను కడుపుబ్బరమును శమింప జేయును.

ఇచ్చట నీవిమర్శనము నెరుంగునది:—పైజెప్పిన యోగమున చరకవ్యాఖ్యాన మున "దధిచతుర్గుణం ద్రవత్వాత్" అని చక్రపాణి చెప్పియుండుటంబట్టి తదనుసార ముగ ఘృతమునకు పెరుగు నాల్గింత లుండవలెనని పైని వివరించితిమి. అష్టాంగహృదయ వ్యాఖ్యాత యీయోగమునకే "హింగుసౌవర్చలవ్యోష.........దధిసంయుతైః." (అష్టాఙ్గ. చి. అ. ౧౪. శ్లో. ౧౦.) అనుచోట "ద్రవ్యేభ్యస్సమం ఘృతమ్, ఘృతసమం దధి, ఘృతాచ్చతుర్గుణం జలమితి అత్ర పాకక్రమః." అని సర్వాంగసుందరవ్యాఖ్యలో చెప్పియున్నారు. ఈవ్యాఖ్యప్రకారము ఘృతమునకు సమము దధియు, ఘృతచతుర్గుణము జలంబును చేర్చవలెనని తెలిసెడి. మరియు "స్వరసక్షీరమాంసాద్యైః పాకో యత్రేరితః క్వచిత్, జలం చతుర్గుణం తత్ర వీర్యాధానార్థమావపేత్." అను విశేషపరిభాషయు సర్వాంగసుందరవ్యాఖ్యనే అనువదించుచున్నది. ఏది యెట్లున్నను ఔషధగుణము ఘృత మున సంక్రమించుటకై చతుర్గుణజలమును చేర్చుట సమంజసమని తోచెడి.

మరియు "దుగ్ధే దధ్ని రసే తక్రే కల్కో దేయోఽష్టమాంశికః, కల్కస్య సమ్యక్పాకార్థం తోయమత్ర చతుర్గుణమ్." అనుపరిభాషావచనముచేత పెరుగు చేర్చి సిద్ధముచేయబడు ఈఘృతయోగమున ఘృతమునకు ఎనిమిదవపాలు కల్కమును జేర్చి కల్కము చక్కగ పక్వమగుటకై ఘృతమునకు నాల్గింతలు జలమును చేర్చవలెనని తెలిసె డిని. ఈయోగమునకు సజాతీయములగు ఘృతతైలయోగములయందెల్ల నీకల్పనాపద్ధతి నెరుంగునది.

హపుషాదిఘృతము.

మూ. హపుషావ్యోషపృథ్వీకా చవ్యచిత్రకసైన్ధవైః,
సాఽజాజీపిప్పలీమూలదీప్యకైర్విపచేద్ఘృతమ్.　　71
సకోలమూలకరసం సక్షీరదధిదాడిమం,
తత్పరం వాతగుల్మఘ్నం శూలాఽఽనాహవిమోక్షణమ్.　　72
యోన్యర్శోగ్రహణీదోషశ్వాసకాసాఽరుచిజ్వరాన్,
వస్తిహృత్పార్శ్వశూలం చ ఘృతమేతద్వ్యపోహతి.　　73
(ఇతి హపుషాద్యం ఘృతమ్.)

వ్యా. కఫజగుల్మము రూఢమూలమై బలిష్ఠముగ నుండుటవలన పైని "శీతలైః గురుభిస్స్నిగ్ధైః......లఙ్ఘనమాదితః" (౪౮.) అని యుపక్రమించి యింతదనుక చికిత్సాక్రమమున జెప్పబడిన లంఘనము ఉల్లేఖనము (వమనము), స్వేదవిధి, ఘృత పానము, విరేచనము, వస్తిప్రయోగము, గుడికలు, చూర్ణములు, క్షారములు, అరిష్టములు, అనుసీచికిత్సావిధానములచేతను కూడ శమించకుండినయెడ అట్టి గుల్మమును తొలుత దుష్టరక్తమును వెడలించి శరలోహము మున్నగువానిచేత గుల్మస్థలమున రక్షబెట్టవలెను. (అట్టి లోహశలాకను నిప్పున కాల్చి గుల్మముండుస్థలమున విధ్యుక్తప్రకారము కాల్చవలెను.)

ఆత్తెరంగున కాల్చినచో నగ్ని ఉష్ణతీక్ష్ణస్వభావములు కల్గియుండుటవలన శీత ప్రధానములైన కఫవాతములను శమింపజేయును. కఫవాతములు రెండును శమించుట వలన దాన గల్గిన గుల్మసంఘాతము తనంతనే శమించును.

క్షారాగ్నికర్మలవిషయము.

మూ. దాహే ధాన్వన్తరీయాణాం అత్రాపి భిషజాం బలమ్. 63
క్షారప్రయోగే భిషజాం క్షారతన్త్రవిదాం బలం,

వ్యా. అగ్నికర్మ చేయుటకును శల్యతంత్రవేత్తలును ధన్వంతరమతావలంబులు నగువైద్యులకే యధికారము, క్షారప్రయోగంబును ప్రత్యేకవిధానమగుటవలన క్షార విధానమును దెలుపునట్టి తంత్రమునందు ప్రతిభాశాలులగు వైద్యులే చేయనగును, (కావున శస్త్రకర్మను బోలె క్షారాగ్నికర్మలును ప్రత్యేక తంత్రజ్ఞేయము లగుటంజేసి కాయచికిత్సాప్రధానమగు నీతంత్రమున వివరింపబడవని యభిప్రాయము). ఇత్తెరంగున వాతిక-పైత్తిక-శ్లైష్మికగుల్మముల మూటికిని చికిత్సాక్రమము ప్రతిజ్ఞానుసారముగ వివరింపబడెను.)

ద్వంద్వజ-సాన్నిపాతికగుల్మచికిత్సాతిదేశము.

మూ. వ్యామిశ్రదోషే వ్యామిశ్ర ఏష ఏవ విధిక్రమః. 64

వ్యా. మరియు దోషద్వయ సంసర్గమున జనించిన వాతపిత్త-వాతకఫ-పిత్తకఫ గుల్మములయందును లక్షణద్వయసంసర్గముచే గమనించి పైని వేరువేరుగ నాయా దోషములకు చెప్పిన చికిత్సాద్వయమును మేళనము చేసి చికిత్స చేయనగును. త్రిదోష ప్రకోపమున జనించిన సాన్నిపాతిక గుల్మమునకును చికిత్సాసంసర్గరూపముగ చికిత్స చేయనగును.

—● గుల్మహరసిద్ధయోగములు, అందు వాతగుల్మమునకు త్ర్యూషణాదిఘృతము. ●—

మూ. సిద్ధానతః ప్రవక్ష్యామి యోగాన్ గుల్మనిబర్హణాన్,
త్ర్యూషణత్రిఫలాధాన్యవిడఙ్గచవ్యచిత్రకైః. 65
కల్కీకృతైర్ఘృతం సిద్ధం సక్షీరం వాతగుల్మనుత్,
(ఇతి త్ర్యూషణాదిఘృతమ్.)

వ్యా. చికిత్సాక్రమమును జెప్పినపిదప ప్రతిజ్ఞానుసారముగ ఘృతములు మున్నగు సిద్ధయోగములు చెప్పబడును:— త్రికటుకములు, (శుంఠి-పిప్పలి-మిరియాలు), త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), వాయువిడంగములు, చెవ్యము, చిత్రమూలము, ఈయౌషధములను సమభాగములుగ చేర్చి కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు ఆవుపాలును చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి సేవించినచో వాతగుల్మమును హరించును.

ఇచ్చట క్షీరమొక్కటియే ద్రవము నిర్దేశింపబడినది. కావున— "స్నేహపాకవిధౌ యత్ర క్షీరమేకస్తు కథ్యతే, తోయాదీనామనిర్దేశే క్షీరమేవ చతుర్గుణమ్." అను విశేషపరిభాషచేత ఘృతమునకు నాల్గింతలు క్షీరమును జేర్పనగును. ఇట్టిస్థలములయం దెల్ల నీపరిభాషనే యనుసరించునది.

—● రెండవ త్ర్యూషణాదిఘృతము. ●—

మూ. ఏత ఏవ చ కల్కాస్స్యుః కషాయః పఞ్చమూలికః. 66
ద్విపఞ్చమూలికో వాపి తత్ ఘృతం గుల్మనుత్పరమ్,
(ఇతి త్ర్యూషణాదిఘృతమపరమ్.)

వ్యా. పైజెప్పబడిన త్రికటుకములు మున్నగు ద్రవ్యముల కల్కముగ జేర్చి పంచమూలకషాయమునైనను ద్విపంచమూలకషాయమునైనను ద్రవముగ జేర్చి పక్వము చేయబడినఘృతము గుల్మముల హరించుటకు మిగుల నుత్తమముగ నుండును. (ఇచ్చట "స్నేహాత్తోయం చతుర్గుణం" అనుసామాన్యపరిభాషచేత ఘృతమునకు నాల్గింతలు పంచమూలకషాయమును, నాల్గవపాలు త్రికటుకాది కల్కమును జేర్చి పక్వము చేయునది.)

—● వాతగుల్మహరషట్పలఘృతము. ●—

మూ. షట్పలం వా పిబేత్సర్పిః యదుక్తం రాజయక్ష్మణి. 67
ప్రసన్నయా వా క్షీరార్థం (క్షీరోత్థం) సురయా దాడిమేన వా,
దధ్నస్సరేణ వా కార్యం ఘృతం మారుతగుల్మనుత్. 68

వ్యా. విత్తుబోడతరము, త్రికటుకములు, పెద్దయేలకులు, చవ్యము, చిత్రమూలము, సైంధవలవణము, జీలకర, పిప్పళ్లమూలము (మోడి), ఓమము వీని నన్నిటిని సమభాగముగ జేర్చి కల్కము జేసి దీనికి నాల్గింతలు ఘృతమును (ఆవునేతిని) జేర్చి, అందు రేగుపండ్లరసమును, ముల్లంగిరసమును, ఆవుపెరుగును, ఆవుపాలను, పుల్లదానిమ్మపండ్లరసమును ఈద్రవముల నొక్కొకటి ఘృతమునకు సమభాగముగ నుండునట్లు చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయవలెను. ఈఘృతము వాతగుల్మమును హరించుటకు మిగుల ప్రశస్తము. మరియు శూలలను కడుపుబ్బరమును పోగొట్టును. యోనిదోషములను ఆర్శోరోగమును, గ్రహణిరోగమును, శ్వాస-కాసములను, అరుచిని, జ్వరమును, వస్తి (మూత్రపుతిత్తి)యందును హృదయమునందును పార్శ్వములయందును కల్గు శూలలను హరించును.

ఇచ్చట "ద్రవాణి యత్ర స్నేహేషు పఞ్చాదీని భవన్తి హి, తత్ర స్నేహసమాన్యాహుః యథాపూర్వం చతుర్గుణమ్." అనుపరిభాష ననుసరించి రేగుపండ్లరసమున్నగు నైదుద్రవములు చేరుటవలన నొక్కొకద్రవమును ఘృతమునకు సమభాగముగ నుండునట్లు చేర్పనగును. "సక్షీరదాడిమమ్" అనుచోట ద్రవమధ్యమున పఠింపబడిన దాడిమశబ్దముచేత దానిమ్మరసమునే గ్రహించు టుచితము. తంత్రాంతరమున నీవిషయము ఇట్లు స్పష్టముగ జెప్పబడినది:—"పృథ్వీకాజీరకవ్యోష హపుషాజాజిసైన్ధవైః, సచవ్య పిప్పలీమూలైః వహ్నిదీప్యకసంయుతైః. మూలదాడిమకోలానాం రసే, దధ్ని పయస్యపి, సిద్ధం ఘృతం జయేద్గుల్మం వహ్నిసన్దీపనం పరమ్."

వాతగుల్మహరపిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పల్యాః పిచురధ్యర్థో దాడిమాద్విపలం, పలం,
ధాన్యాత్, పఞ్చఘృతాత్, శుణ్ఠ్యాః కర్షః, క్షీరం చతుర్గుణమ్. 74
సిద్ధమేతైః ఘృతం సద్యః వాతగుల్మం వ్యపోహతి,
యోనిశూలం శిరశ్శూలం అర్శాంసి విషమజ్వరమ్. 75
(ఇతి పిప్పల్యాద్యం ఘృతం.)

వ్యా. పిప్పళ్లు ఒకటిన్నరకర్షము, దానిమ్మబెరడు రెండుపలములు, దనియాలు ఒక పలము, ఆవునెయ్యి ఐదుపలములు, శుంఠి ఒకకర్షము, ఆవుపాలు ఘృతమునకు నాల్గింతలు (ఇరువదిపలములు), వీని నన్నిటి నొకటిగ గూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వము జేయునది. ఈఘృతము నుపయోగించినచో వాతగుల్మమును శీఘ్రముగ శమింపజేయును,

మరియు దీనివలన యోనిశూలంబును, తలపోటును; అర్శస్సులు (గుదాంకురములు)ను, విషమజ్వరంబును హరించును.

ఇచ్చట పిప్పళ్లు మున్నగు కల్కద్రవ్యములు అన్నియు చేరి మూడున్నరపరకపల మగును. ఘృతము ఐదుపలములు కావున కల్కము సామాన్యపరిభాషోక్తమునకన్న నెక్కువ యగును. అయినను విశేషవిధానముచే దోషావహము కాదని యెరుంగునది. ఈవిషయము గ్రంథాంతరమున నిట్లు ఆదేశింపబడినది:—"నిర్దేశః శ్రూయతే నూనం ద్రవ్యాణాం యత్ర యాదృశః, తస్మిన్ స సంవిధాతవ్యః శబ్దాభావే ప్రసిద్ధితః." ఏయోగమునందు ద్రవ్యములపరిమాణము మున్నగువిషయములయం దెట్లు నిర్దేశింపబడియుండునో అచ్చట నదేవిధముగ పరిమాణమును గ్రహింపదగును. అట్టివిశేషవిధినిర్దేశము లేనిచోట సామాన్యవిధినిర్దేశప్రకారము ద్రవ్యపరిమాణమును గ్రహింపనగునని యర్థము. ఈయభిప్రాయమునే పరిభాషయందును ఇట్లు చెప్పబడినది:—"జలస్నేహౌషధానాం చ ప్రమాణం యత్ర నేరితమ్, తత్ర స్యాదౌషధాత్ స్నేహః స్నేహాత్తోయం చతుర్గుణమ్" ఇచ్చట 'ప్రమాణం యత్ర నేరితమ్' అని చెప్పుటచేత కల్కాదులకు పరిమాణము కంఠతః చెప్పనిచోటనే యీపరిభాష ననుసరించి ద్రవ్యాదిప్రమాణమును కల్పింపవలెనని స్ఫుటముగ నేర్పడును.

గుల్మహరచూర్ణ-వర్తి-కషాయయోగాతిదేశము.

మూ. ఘృతానామౌషధగణా య ఏతే పరికీర్తితాః,
తే చూర్ణయోగాః వర్త్యస్తాః కషాయాస్తే చ గుల్మినామ్. 76

వ్యా. ఈప్రకరణమున ఘృతయోగములకు చెప్పబడిన త్ర్యూషణాది ద్రవ్యగణములను చూర్ణయోగములకును, ఫలవర్తియోగములకును, కషాయయోగములకు జేర్చి చూర్ణాదుల సిద్ధముచేసి గుల్మరోగుల కుపయోగింపనగును.

గుల్మహరచూర్ణానుపానములు, ఫలవర్తివిధానము.

మూ. కోలదాడిమఘర్మామ్బుసురామణ్డామ్లకాఞ్జికైః,
శూలానాహహరీ పేయా బీజపూరరసేన వా. 77
చూర్ణాని మాతులుఙ్గస్య భావితాని రసేన వా,
కుర్యాద్వర్తీస్సగుటికాః గుల్మానాహార్తిశాన్తయే. 78

వ్యా. పైజెప్పబడిన రీతిగ చేయబడిన చూర్ణయోగములను రేగుపండ్లరసము, దానిమ్మపండ్లరసము, వేడినీళ్లు, సురయను మద్యముపైతేట, పుల్లనిగంజి (పుల్లనీళ్లు), మాదీ

ఫలములరసము, అనుసీద్రవములలో నొకదాని ననుపానముగ జేసి సేవించిన గుల్మమును శూలను కడుపుబ్బరమును హరించును.

మరియు ఆచూర్ణములను మాదీఫలరసమున భావనచేసి ఫలవర్తులుగను గుటికలుగను సిద్ధముచేసి విధ్యుక్తప్రకారముగ నుపయోగించినచో గుల్మమును కడుపుబ్బరమును పోటును శమించును. ఇచ్చట కషాయములకు మాత్రము విశేషవిధి లేదు కావున కషాయకల్పసామాన్యవిధిప్రకారము సిద్ధముచేసి యుపయోగింపదగును.

ఫలవర్తివిధి తంత్రాంతరమున నిట్లున్నది:—"ఘృతాభ్యక్తే గుదే క్షిప్తా శ్లక్ష్ణాస్యాఙ్గుష్ఠసన్నిభా, మలప్రవర్తినీ వర్తిః ఫలవర్తిశ్చ సా స్మృతా."

గుల్మహరహింగ్వాదిచూర్ణము, గుటికలును.

మూ. హిఙ్గు త్రికటుకం పాఠాం హపుషామభయాం శటీం,
అజమోదాఽజగన్ధే చ తిన్తిడీకాఽమ్లవేతసౌ. 79
దాడిమం పుష్కరం ధాన్యం అజాజీం చిత్రకం వచాం,
ద్వౌ క్షారౌ లవణే ద్వే చ చవ్యం చైకత్ర చూర్ణయేత్. 80
చూర్ణమేతత్ ప్రయోక్తవ్యం అన్నపానేష్వనత్యయం,
ప్రాగ్భక్తమథవా పేయం మద్యేనోష్ణోదకేన వా. 81
పార్శ్వహృద్వస్తిశూలేషు గుల్మే వాతకఫాత్మకే,
ఆనాహే మూత్రకృచ్ఛ్రే చ శూలే చ గుదయోనిజే. 82
గ్రహణ్యర్శోవికారేషు ప్లీహ్ని పాణ్డ్వామయేఽరుచౌ,
ఉరోవిబన్ధే హిక్కాయాం కాసే శ్వాసే గలగ్రహే. 83
భావితం మాతులుఙ్గస్య చూర్ణమేతద్రసేన వా,
బహుశో గుళికాః కార్యాః కార్ముకాస్స్యుః తతోఽధికమ్. 84
(ఇతి హిఙ్గ్వాదిచూర్ణం గుటికా చ.)

వ్యా. ఇంగువ, త్రికటుకములు (శుంఠి-పిప్పలి-మిరియాలు), చిరుబొద్ది, బోడతరము, కరకకాయలు, కచూరములు, ఓమము, కుక్కవాయింట, చింతపండు, అమ్లవేతసము (పుల్లప్రబ్బలి), దానిమ్మ, మెట్టదామర, దనియాలు, జీలకర, చిత్రమూలము, వస, సర్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలలవణము, చవ్యము వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి అన్నపానములతో జేర్చి తొలుత పరగడుపున సేవించవలెను. లేక మద్యముతో నైనను ఉష్ణోదకముతో నైనను అనుపానముగ జేర్చి

భుజించుటకు మునుమున్ను త్రాగవలెను. ఇత్తెరంగున పార్శ్వశూలయందును, హృదయ శూలయందును, వస్తిశూలయందును, వాతకఫగుల్మములయందును, కడుపుబ్బరమునందును, మూత్రకృచ్ఛ్రమునందును, గుదమునందును యోనియందును కల్గు శూలయందును, గ్రహణిరోగమునందును, అర్శోరోగమునందును, ప్లీహావృద్ధియందును, పాండురోగము నందును, అరుచియందును, రొమ్ముపట్టునందును, ఎక్కిళ్లయందును, శ్వాసకాసముల యందును ఉపయోగింపనగును. (అమ్లవేతసమును పుల్లప్రబ్బలి, పుల్లబచ్చలి, చుక్కకూర, అని నామాంతరములచే లోకమున చెప్పెదరు.)

మరియు నీచూర్ణమును మాదీఫలములరసమున పలుమారు భావనచేసి గుటికలు (మాత్రలు)గా చేసి యుపయోగించినచో మిక్కిలి ఫలవంతము లగును. (ఇచ్చట "కార్ముకాః స్యుః, తతోఽధికమ్" అనగ చూర్ణమునకన్న గుటికలు "కార్ముకాః" కార్య సమర్థములు అగునని యర్థము. సర్వాంగసుందరవ్యాఖ్యానమున "కుర్వీత కార్ముకతరాన్" అనుచోట "కార్ముకతరాన్-కార్యకరణసమర్థాన్" అని వ్యాఖ్యానము చేసియున్నది).

వాతగుల్మహరమాతులుంగాదియోగము.

మూ. మాతులుఙ్గరసో హిఙ్గు దాడిమం బిడసైన్ధవే,
సురామణ్డేన పాతవ్యం వాతగుల్మరుజాపహమ్.　　85

వ్యా. మాతులుంగరసము, ఇంగువ, దానిమ్మపండు, బిడాలవణము, సైంధవలవ ణము వీనిని సురయను మద్యముయొక్క తేటలో కలిపి త్రాగినయెడ వాతగుల్మమును హరించును.

గుల్మాదులకు శట్యాది చూర్ణము, గుటికలును.

మూ. శటీపుష్కరహిఙ్గ్వమ్లవేతసక్షారచిత్రకాన్,
ధాన్యాకం చ యవానీం చ విడఙ్గం సైన్ధవం వచామ్.　　86
సచవ్యపిప్పలీమూలమజగన్ధాం సదాడిమాం,
అజాజీం చాఽజమోదాం చ చూర్ణం కృత్వా ప్రయోజయేత్.
రసేన మాతులుఙ్గస్య మధుశుక్తేన (యుక్తేన) వా పునః,
భావితం గుటికాం కృత్వా సుపిష్టాం కోలసమ్మితామ్.　　88
గుల్మం ప్లీహానమానాహం శ్వాసం కాసమరోచకం,
హిక్కాం హృద్రోగమర్శాంసి వివిధాం శిరసో రుజమ్.　　89

పాణ్డ్వామయం కఫోత్క్లేశం సర్వజాం చ ప్రవాహికాం,
పార్శ్వహృద్వస్తిశూలం చ గుటికైషా వ్యపోహతి. 90

(ఇతి శట్యాదిచూర్ణం, గుటికా చ.)

వ్యా. కచోరములు, మెట్టదామర, ఇంగువ, అమ్లవేతసము, యవక్షారము, చిత్రమూలము, దనియాలు, కురాసానియోమము, వాయువిడంగములు, సైంధవలవణము, వస, చవ్యము, కోడి, కుక్కవాయింట, దానిమ్మబెరడు, జీలకర, పెద్దఓమము వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి చూర్ణము చేసి యుక్తమైన యనుపానముతో నుపయోగించునది.

మరియు పైజెప్పిన చూర్ణమును మాదీఫలరసమునందును తేనెయందును భావన చేసి యాారెంటిని కలిపి చక్కగ నూరి రేగుపండంతేసి గుటికలు చేసియైన నుపయోగింపనగును. దీనిని సేవించుటచేత గుల్మము, ప్లీహావృద్ధి, కడుపుబ్బరము, శ్వాసకాసములు, అరోచకము, ఎక్కిళ్లు, హృద్రోగము, అర్శోరోగము, పలుతెరంగులైన శిరోబాధలు, పాండురోగము, నోట కఫము వాంతియగుట, సన్నిహితమున కల్గిన ప్రవాహిక, పార్శ్వశూల, హృదయశూల, వస్తిశూల వీని నన్నింటిని హరింపజేయును.

వాతగుల్మహరనాగరాదియుక్తక్షీరపానము.

మూ. నాగరార్ధపలం పిష్ట్వా ద్వే పలే లుఞ్చితస్య చ,
తిలస్యైకం గుడపలం క్షీరేణోష్ణేన వా పిబేత్. 91
వాతగుల్మముదావర్తం యోనిశూలం చ నాశయేత్,

వ్యా. శుంఠి అరపలము, పొట్టొలిచిన నువ్వులు రెండుపలములు, బెల్లము ఒక పలము ఈమూడిటి నొకటిగ గూర్చి నూరి యుండలుచేసి వేడిఆవుపాలతో కలిపి త్రాగినచో వాతగుల్మమును ఉదావర్తమును యోనిశూలను హరించును. (ఈయోగము వ్యాధియొక్క ప్రభావముచే పైజెప్పిన గుణము కల్గియుండునని యెరుంగునది.)

వాతగుల్మమున నేరండతైలప్రయోగము.

మూ. పిబేదేరణ్డజం తైలం వారుణీమణ్డమిశ్రితమ్. 92
తదేవ తైలం పయసా వాతగుల్మీ పిబేన్నరః,
శ్లేష్మణ్యనుబలే పూర్వం హితం పిత్తానుగే పరమ్. 93

వ్యా. వాతగుల్మము కలవాడు అట్టివాతమునకు కఫము అనుబలముగ (సహకారిగ) నున్నపుడు ఆముదమును వారుణి యను మద్యముయొక్క తేటను కలిపి త్రాగుట

చాల మంచిది. అట్టివాతమునకు పిత్తము సహకారిగ నుండుసెడ ఆవుపాలలో నాముదమును కలిపి త్రాగుట యుక్తము.

వాతగుల్మహరలశునక్షీరయోగము.

మూ. సాధయేచ్ఛుద్ధశుష్కస్య లశునస్య చతుష్పలం,
క్షీరోదకేఽష్టగుణితే (క్షీరే జలాష్టగుణితే) క్షీరశేషంచనాపిబేత్.
వాతగుల్మముదావర్తం గృధ్రసీం విషమజ్వరం,
హృద్రోగం విద్రధిం శోథం సాధయత్యాశు తత్పయః. 95
(ఇతి లశునక్షీరమ్.)

వ్యా. పొట్టు విడతీసి చక్కగ నెండింపబడిన వెల్లుల్లిపాయల నాల్గుపలములను జలమును పాలును చేరి యుల్లిపాయలకు ఎనిమిదిభాగములు (ముప్పదిరెండుపలములు)గ నుండునట్లు గూర్చి, పాలు మాత్రము మిగులునట్లు చుండ కాచి యాపాలను త్రాగినచో వాతగుల్మమును, ఉదావర్తమును, గృధ్రసీవాతమును, విషమజ్వరమును, హృద్రోగమును, విద్రధిని శోఫ(నంజు)ను నశింపజేయును.

ఇచ్చుట నాల్గుపలములు వెల్లుల్లిపాయలు నీళ్లను పాలును కలిసి ఉల్లిపాయలకు ఎనిమిదింతలు చెప్పబడినది. అందును పాలకును నీళ్లకును పరిమితి ప్రత్యేకముగ జెప్పియుండలేదు. కావున "భాగేఽప్యనుక్తే సమమేవ దేయమ్" అను సామాన్యపరిభాషచేత నీళ్లను పాలును సమభాగములుగ నుండవలెను. అట్టియెడ పదునారుపలములు పాలును, పదునారుపలములు నీళ్లను కలిపినచో నీరెండును చేరి ఉల్లిపాయలకు ఎనిమిదింతలగును. పైజెప్పినరీతిని నీళ్లను పాలును కలిసి ముప్పదిరెండుపలములుగ గూర్చి అందు నాల్గుపలములు ఉల్లిపాయల జేర్చి క్షీరపాకము చేయవలెనని ఫలితార్థము.

మరియు తెల్లపాయలును క్షీరంబును నొకటిగ చేరిన విరుద్ధగుణమగుట స్వభావమయినను ఇచ్చుట వ్యాధిమహిమవలన అట్టి విరుద్ధగుణమును జూపకయే వ్యాధినివర్తకమగునని త్రికాలవేత్తలగు మహర్షులు గమనించి యిట్టియోగముల నుపదేశించిరని యెరుంగునది.

గుల్మహరతైలాదిపంచకయోగము.

మూ. తైలం ప్రసన్నాం గోమూత్రమారనాళం యవాగ్రజం,
గుల్మం జఠరమానాహం పీతమేకత్ర సాధయేత్. 96
(ఇతి తైలపఞ్చకమ్.)

వ్యా. తైలము (ఆముదము), మద్యముపైతేట, గోమూత్రము, ఆరనాళము (గంజి), యవక్షారము ఈయైదిటి నొకటిగ జేర్చి త్రాగినయెడ గుల్మంబును, జఠరంబు (మహోదరము)ను శమించును. కడుపుబ్బరము నివర్తించును. (వాతప్రధానమైనది గుల్మముగాన తైలశబ్దముచేత వాతహరమగు ఏరండతైలమే గ్రహింపనగును.)

ఇచ్చట ఆరనాళవిధానము నిట్లెఱుంగునది:—"తులామితం షష్టికతండులం చ ప్రగృహ్య చాన్నం విధివద్విధాయ, ద్రోణేఽమ్భసి క్షిప్త మథ త్రియామాః తత్సప్త రక్షేత్ పిహితం ప్రయత్నాత్ తతస్తు కల్కం సకలం నిరస్యేత్ తత్కాఞ్జికం కథ్యత ఆరనాళమ్." అరువదినాళ్ల సంబావులబియ్యము నూరుపలములను అన్నముగ జేసి యా యన్నమున నొకద్రోణపరిమితజలమును బోసి కుండలో నునిచి మూతి బిగించి యేడు రాత్రులు గడచునందాక పదిలముగ నునిచి పిమ్మట వెలికిం దీసి వడగట్టి పిప్పిని పారవైచిన యారసము కాంజికమనియు ఆరనాళమనియు చెప్పబడును. (పులిసినగంజియని ముఖ్యభావము.)

గుల్మమున శిలాజతుప్రయోగము.

మూ. పఞ్చమూలీకషాయేణ సక్షా(క్షీ)రేణ శిలాజతు,
పిబేత్తస్య ప్రయోగేణ వాతగుల్మాత్ప్రముచ్యతే. 97

(ఇతి శిలాజతుప్రయోగః.)

వ్యా. శిలాజతువును పంచమూలకషాయము నైనను యవక్షారోదకము నైనను (క్షీరము నైనను) అనుపానముగ జేసి త్రాగినచో వాతగుల్మమును హరించును. (ఇచ్చట "సాలపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీద్వయగోక్షురమ్" అనునట్టి హ్రస్వపంచమూలమును గ్రహించవలెనని చక్రపాణివ్యాఖ్యలో నున్నది.)

వాతగుల్మమున వాట్య(బలామూల)ప్రయోగము.

మూ. వాట్యం యూషేణ పిప్పల్యాః మూలకానాం రసేన చ,
భుక్త్వా స్నిగ్ధముదావర్తాత్ వాతగుల్మాద్విముచ్యతే. 98

వ్యా. పిప్పలిబియ్యముచే సిద్ధముచేయబడిన యూషమునందైనను, ముల్లంగిగడ్డల రసమునందైనను బలామూలమును కలిపి సేవించి స్నిగ్ధమైన యాహారమును భుజించినచో నుదావర్తంబును వాతగుల్మంబును నివర్తించును. (ఇచ్చట వాట్యమన బలామూలము లేక పుష్కరమూలము అని యెఱుంగునది.)

గుల్మరోగమున చేయదగిన స్వేదవిధులు.

మూ. శూలానాహవిబన్ధార్తం స్వేదయేద్వాతగుల్మినం,
స్వేదైః స్వేదవిధావుక్తైః నాడీప్రస్తరసఙ్కరైః. 99

వ్యా. వాతగుల్మరోగికి శూలము, కడుపుబ్బరము, మలబంధము అను నీయుపద్రవములు కల్గినయెడ, స్వేదవిధ్యధ్యాయమున జెప్పబడిన స్వేదవిధులతో నాడీస్వేదమును ప్రస్తరస్వేదమును సంకరస్వేదమును చేయవలెను. (ఈపరిగణనముచేత గుల్మరోగికి ఈమూడుస్వేదములు దక్క తక్కిన స్నేహముల జేయం జనదని యెరుంగునది.)

గుల్మహరములలో వస్తిప్రాశస్త్యము.

మూ. వస్తికర్మ పరం విద్యాత్ గుల్మఘ్నం తద్ధి మారుతం,
స్వే స్థానే ప్రథమం జిత్వా సద్యో గుల్మమపోహతి.　　100

వ్యా. గుల్మహరములగు చికిత్సలలో వస్తికర్మము చాల ప్రధానమైనది:—వస్తివిధానము వాతమును తొలుత స్వస్థానముననే జయించి వెంటనే గుల్మమును పోనడచును; కావున గుల్మమునకు వస్తికర్మ శ్రేష్ఠమైనది.

గుల్మహరవస్తులు.

మూ. తస్మాదభీక్ష్ణశో గుల్మాః నిరూహైస్సానువాసనైః,
ప్రయుజ్యమానైః శామ్యన్తి వాత-పిత్త-కఫాత్మకాః.　　101
గుల్మఘ్నాః వివిధాః దిష్టాః సిద్ధాః సిద్ధిషు వస్తయః,

వ్యా. పైజెప్పినవిధముగ గుల్మమునందు వస్తికర్మ చాల ప్రశస్తము కావున నిరూహ-అనువాసనవస్తులను విధ్యుక్తప్రకారము పలుమారు ప్రయోగించినచో వాత-పిత్త-కఫాత్మకములగు గుల్మము లన్నియు శమించును. అట్టి గుల్మహరములగు వస్తులు సిద్ధిస్థానమున దృష్టఫలము లైనవి యనేకములు నిర్దేశింపబడినవి.

గుల్మహరతైలములు.

మూ. గుల్మఘ్నాని చ తైలాని వక్ష్యన్తే వాతరోగికే.　　102
తాని మారుతజే గుల్మే పానాభ్యఙ్గానువాసనైః,
ప్రయుక్తాన్యాశు సిధ్యన్తి తైలం హ్యనిలజిత్పరమ్.　　103
నీలినీచూర్ణసంయుక్తం పూర్వోక్తం ఘృతమేవ వా,
సమలాయ ప్రదాతవ్యం శోధనం వాతగుల్మినే.　　104

వ్యా. వాతవ్యాధిచికిత్సితమునందు గుల్మహరతైలములను అనేకము చెప్పబడును. అట్టి తైలములను వాతగుల్మమున క్రింద చెప్పబడు నీలిన్యాదిచూర్ణముతో జేర్చి యుపయోగించినచో తైలము వాతహరములలో నుత్తమమైనది కావున శీఘ్రముగ వాతగుల్మమును హరించును. లేక ముందు చెప్పబడిన త్ర్యూషణాదిఘృతములయందైనను

క్రింద చెప్పబడు నలిన్యాదిచూర్ణమును కలిపి వాతగుల్మమున శోధనమునకై యుప యోగింపనగును. అట్లు ప్రయోగించినచో వాతగుల్మము శీఘ్రముగ శమించును.

నీలిన్యాదిచూర్ణయుక్తఘృతము.

మూ. నీలినీత్రివృతాదన్తీపథ్యాకమ్పిల్లకైస్సహ,
శోధనార్థం ఘృతం దేయం సబిడక్షారనాగరమ్. 105

వ్యా. పెద్దనీలి, తెగడ, దంతి, కరకకాయలు, కంపిల్లకము, బిడాలవణము, యవ క్షారము, శుంఠి, వీనిని చూర్ణముచేసి నేతితో కలిపి ప్రబలమైనదోషము కలగుల్మమున శోధనమునకై యుపయోగింపవలెను.

నీలిన్యాదిఘృతము.

మూ. నీలినీం త్రిఫలాం రాస్నాం బలాం కటుకరోహిణీం,
పచేద్విడఙ్గం వ్యాఘ్రీం చ పలికాని జలాఢకే. 106
తేన పాదావశేషేణ ఘృతప్రస్థం విపాచయేత్,
దధ్నః ప్రస్థేన సంయోజ్య సుధాక్షీరపలేన చ. 107
తతో ఘృతపలం దద్యాత్ యవాగూమణ్డమిశ్రితం,
జీర్ణే సమ్యగ్విరిక్తం చ భోజయేద్రసభోజనం. 108
గుల్మకుష్ఠోదరవ్యఙ్గశోఫపాణ్డ్వామయజ్వరాన్,
శ్విత్రం ప్లీహానమున్మాదం ఘృతమేతద్వ్యపోహతి. 109
(ఇతి నీలిన్యాద్యం ఘృతమ్.)

వ్యా. పెద్దనీలి, త్రిఫలములు, సన్నరాష్ట్రము, చిట్టాముట్టి, కటుకరోహిణి, వాయువిడంగములు, వాకుడు, వీనిని ప్రత్యేకమొక్కొక పలమువంతున జేర్చి యొక ఆఢకప్రమాణ (అరువదినాల్గుపలముల) జలములో వైచి యెనిమిదవపాలు (పదునారు పలములు) మిగులునట్లు కషాయము కాచి, అందు ఆవునెయ్యి ఒకప్రస్థంబును (పదు నారుపలములు), ఆవుపెరుగు ఒకప్రస్థంబును, జెముడుపాలు ఒకపలంబును జేర్చి ఘృత పాకవిధిప్రకారము పక్వముచేసి యుంచునది. (ఇదియే నీలినీఘృతము) ఈఘృతము నొకపలపరిమితిని యవాగుపనుగంజి తేటనీటితో కలిపి త్రాగించునది. ఔషధము చక్కగ జీర్ణమై విరేచనములు సరళముగ నైనపిదప మాంసరసముతో గూడిన యాహారమును భుజింపనగును. దీనివలన గుల్మము, కుష్ఠము, ఉదరము, వ్యంగము (ముఖముపైని కల్గుమంగు), శోఫ (నంజు), పాండురోగము, జ్వరము, శ్విత్రము,

్రహము, ఉన్మాదము, ఈరోగముల నన్నిటిని యీఘృతము నిర్మూలము చేయనోపును. ఇచ్చట కషాయంబును పెరుగును వేరువేరుగ ఘృతమునకు సమానభాగము లగును.)

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—తైలమునైనను ఘృతమునైనను పక్వము చేయవలె నన్నచో కల్కంబును కషాయాదిద్రవంబును ఘృతతైలాదులలో చేర్చి పాకము చేయుట సంప్రదాయసిద్ధము; శాస్త్రసమ్మతంబును. అట్టియెడ కల్కద్రవతైలాదులకు విశేషవిధిగ పరిమాణము చెప్పక యున్నచో నాస్థలములయందెల్ల స్నేహద్రవ్యమునకు నాల్గవవంతు కల్కంబును, నాలుగింతలు ద్రవమును చేర్చి పక్వముచేయవలెనని పరిభాషలు నియమించుచున్నవి. అట్టి తైలాదులపాకము మృదు-మధ్య-ఖరభేదములచే మూడువిధముల నుండుననియు, అట్టి పాకభేదము స్నేహమున జేర్పబడు కల్కము యొక్క పరిస్థితినిబట్టి తెలియందగుననియు "స్నేహపాకో భవేత్కల్కే మృదురఙ్గుళి లేపితే, న గృహ్ణాత్యఙ్గుళిం మధ్యః, శీర్యమాణే ఖరస్స్మృతః" ఇత్యాదిపరిభాషావచనములచే జెప్పబడినది. అట్టి త్రివిధపాకములకును వేరువేరుగ నుపయోగంబును జూపబడినది. కల్కమును జేర్పనిచో పైజెప్పిన త్రివిధపాకభేదములను గుర్తింప వలనుపడదు; కావున నెచ్చట స్నేహపాకవిధియందు స్నేహ-కషాయముల రెంటిని మాత్రము నిర్దేశించి కల్కమును జెప్పకున్నచో నచ్చట కషాయమునకు జెప్పిన ద్రవ్యములసముదాయమునే కల్కముగ జేసి స్నేహమునకు నాల్గవవంతు జేర్చుకొనవలెను. ఈవిషయము "క్వాథేన కేవలేనైవ పాకో యత్రేరితః క్వచిత్, క్వాథ్య ద్రవ్యస్య కల్కోఽపి తత్ర స్నేహే ప్రయుజ్యతే." అను పరిభాషచే విధింపబడినది. కల్కము వాచనికముగ లేనిస్థలములయందెల్ల నీపద్ధతినే యవలంబించుట వృద్ధవైద్యసమ్మతముగను కన్పట్టుచున్నది.

పైజెప్పబడిన నీలిన్యాదిఘృతయోగమున నీలిని మున్నగు క్వాథ్యద్రవ్యముల మాత్రము నిర్దేశించి, వానిచే సిద్ధమైన క్వాథమును పెరుగును కూడ ద్రవముగ జూపి, కల్కద్రవ్యముల వేరుగ జెప్పకయే యోగము పూర్తిగావింపబడినది; కావున పైజెప్పబడిన పరిభాషను వృద్ధసంప్రదాయమును అనుసరించి క్వాథ్యద్రవ్యములైన నీలిన్యాది ద్రవ్యములనే కల్కముజేసి ప్రస్థపరిమితమైన ఘృతమునకు నాల్గవపాలు (నాల్గుపలములు) కలిపి పక్వముచేయుట సమంజసము.

ఇట్లుండ చక్రపాణిదత్త వ్యాఖ్యానమున పైపద్ధతిని నిరసించి ఘృతాదిసాధనశక్తి విచిత్రముగ నుండును కావున తంత్రకారులు చెప్పినదానికన్న న్యూనాతిరేకముగ గల్పించుట సయుక్తికము కాదనియు, కల్కహీనముగ నున్నను పాకజ్ఞానమును గమనింప వలనుపడవచ్చుననియు చెప్పుచు తంత్రకారులు చెప్పినప్రకారమే కల్కరహితముగ కేవలద్రవములచేతనే యిచ్చట ఘృతపాకము చేయవలెననియు సిద్ధాంతము చేసి

కంఠోక్తిగ చెప్పియున్నారు. ఈవిషయమున సర్వాంగసుందరమను అష్టాంగహృదయ వ్యాఖ్యానమున నేమియు వ్రాసియుండలేదు. విజ్ఞులు దీనిని చక్కగ గమనించెదరు గాక!

వాతగుల్మమున అన్నపానాదివిధి.

మూ. కుక్కుటాశ్చ మయూరాశ్చ తిత్తిరి-క్రౌఞ్చ-వర్తకాః,
శాలయో మదిరా సర్పిః వాతగుల్మభిషగ్జితమ్. 110
హితముష్ణం ద్రవం స్నిగ్ధం భోజనం వాతగుల్మినాం,
సమణ్డవారుణీపానం పక్వం వా ధాన్యకైర్జలమ్. 111
మన్దేఽగ్నౌ వర్ధతే గుల్మః దీప్తే చాగ్నౌ ప్రశామ్యతి,
తస్మాన్నా నాతిసౌహిత్యం కుర్యాన్నాతివిలఙ్ఘనమ్. 112
సర్వత్ర గుల్మే ప్రథమం స్నేహస్వేదోపపాదితే,
యా క్రియా క్రియతే సిద్ధిం సా యాతి న విరూక్షితే. 113

వ్యా. కోడి, నెమలి, తీతుకపిట్ట, క్రౌఞ్చపక్షి (కొంగజాతిలో చేరిన పక్షి), వర్తకపక్షి (మీనవల్లంకియనుపిట్ట), ఈజంతువులమాంసంబును, రాజనములబియ్యంబును, మదిరయనుమద్యంబును, నెయ్యియు, ఇవి వాతగుల్మరోగికి ఆహారాదుల కుపయోగించుట చాల మంచిది. మరియు ఉష్ణంబును స్నిగ్ధంబును ద్రవంబునైనయాహారమును భుజించుట వాతగుల్మరోగికి చాల హితముగ నుండును. మరియు తేటనైన వారుణీమద్యంబును, దనియాలను చేర్చి కాచబడిన నీళ్లను త్రాగుట చాల మంచిది.

మరియు అగ్ని మందగించి యున్నపుడు గుల్మము వృద్ధినొందును. జాఠరాగ్ని జ్వలించుచున్నపుడు శమించును. కావున గుల్మరోగము కలమనుజుడు మిక్కిలి తృప్తిగ (మిక్కుటముగ)ను భుజింప జనదు. పూర్తిగ లంకణముచేయుటయు యుక్తము కాదు. మరియు గుల్మము లన్నిటియందును తొలుత స్నేహ స్వేదవిధుల నాచరించి దోషములను మృదువుగ జేసికొని పిమ్మట చేయబడిన చికిత్స శీఘ్రముగ ఫలవంతమగును. అటుగాక శరీరము రూక్షముగ నున్నచో నప్పుడు చేయబడిన చికిత్స ఫలవంతము కానోపదు. (మరియు "నాభోజనేన కాయాగ్నిః దీప్యతే నాతిభోజనాత్." (చి. అ. ౧౫) అని చెప్పినప్రకారము అభోజన-అతిభోజనములచేత కాయాగ్నికి భంగము కల్గును కావున గుల్మమునందు ఈరెంటిని వదలి మితాశనము చేసినచో కాయాగ్ని దీపించి సులభసాధ్యమగునని యెరుంగునది.)

పిత్తగుల్మచికిత్స, అందు వైరేచనికఘృతము.

మూ. భిషగాత్యయికం బుధ్వా పిత్తగుల్మముపాచరేత్,
　　వైరేచనికసిద్ధేన సర్పిషా తిక్తకేన వా (సర్పిషా పయసాపి వా.) 114

వ్యా. (ఇంతదనుక వాతగుల్మచికిత్స పూర్తిగ చెప్పబడినది. ఇక పిత్తగుల్మమునకు చికిత్స యీక్రింద వివరింపబడును.) పిత్తగుల్మమునందు వైద్యుడు వ్యాధిబలమును చక్కగ గమనించి విరేచనగణమున జెప్పబడిన ద్రవ్యములలో యథాభాగముగ ద్రవ్యముల జేర్చి ఘృతపాకవిధిప్రకారము సిద్ధముచేయబడిన ఘృతముచే నైనను, తిక్తకఘృతముచే నైనను రోగికి చికిత్స చేయవలెను.

రోహిణ్యాదిఘృతము.

మూ. రోహిణీ కటుకా నిమ్బా మధుక త్రిఫలాత్వచః,
　　కర్షాంశః త్రాయమాణా చ, పటోలత్రివృతోః పలే. 115
　　ద్వే పలే చ మసూరాణాం, సాధ్యమష్టగుణేఽమ్భసి,
　　శృతాచ్ఛేషం ఘృతసమం, సర్పిషశ్చ చతుష్పలమ్. 116
　　పిబేత్సంమూర్ఛితం తేన గుల్మశ్శామ్యతి పైత్తికః,
　　జ్వరస్తృష్ణా చ శూలం చ భ్రమో మూర్ఛాఽరుచిస్తథా. 117
(ఇతి రోహిణ్యాద్యం ఘృతమ్).

వ్యా. కటుకరోహిణి, వేపపట్ట, అతిమధురము, త్రిఫలముల (కరక - తాని- ఉసిరికకాయల) బెరడు, కానుగపట్ట, ఇవి ప్రత్యేక మొక్కొకకర్షము (కాలుపలము), చేదుపొట్ల ఒకపలము, తెగడ ఒకపలము, చిరుసెనగలు రెండుపలములు, ఈద్రవ్యముల నన్నిటిని చేర్చి, ఘృతమునకు ఎనిమిదింతలు (ముప్పదిరెండుపలములు) నీళ్లు పోసి, ఎనిమిదవపాలు (నాల్గుపలములు) మిగులునట్లు కషాయము కాచి, వడగట్టి యుంచుకొని, ఆకషాయమునకు సమభాగముగ నాల్గుపలములు ఆవునెయ్యి చేర్చి కషాయమున బాగుగ కలియునట్లు చేసి యాకషాయసహితమైన ఘృతమును(రెండును చేరి యెనిమిదిపలముల పరిమితమును) త్రాగినచో పిత్తగుల్మము శమించును. మరియు (నుపద్రవరూపములైన) జ్వరంబును, దప్పియు, శూలంబును, భ్రమంబును, మూర్ఛయు, అరుచియు శమించును.

ఇచ్చట గుల్మరోగమునందు ఈయోగమున కషాయము నాల్గుపలములు అందుకు సమానముగ నాల్గుపలములు ఘృతంబును చేరి యెనిమిదిపలములు ఔషధమాత్ర

యగును. ఈవిషయము—"గుల్మినః సర్పదష్టాశ్చ విసర్పోపహతాశ్చ యే, తేషాం మాత్రా పలాన్యష్టౌ వినిర్దిష్టా విశేషతః." అని పైశ్లోకచోట చెప్పబడినది. (తక్కిన వ్యాధులకన్న నీచెప్పబడిన గుల్మాదివ్యాధులయందు ఉత్తమమాత్ర యెనిమిదిపలములని విశేషవిధిగ చెప్పబడినది.)

త్రాయమాణాది ఘృతము.

మూ. జలే దశగుణే సాధ్యం త్రాయమాణాచతుష్పలం,
పఞ్చభాగస్థితం పూతం కల్కైస్సంయోజ్య కార్షికైః 118
రోహిణీ కటుకా ముస్తా త్రాయమాణా దురాలభా,
కల్కైస్తామలకీవీరాజీవన్తీచన్దనోత్పలైః. 119
రసస్యామలకానాం చ క్షీరస్య చ ఘృతస్య చ,
పలాని పృథగష్టాష్టౌ దత్వా సమ్యగ్విపాచయేత్. 120
పిత్తరక్తభవం గుల్మం వీసర్పం పైత్తికం జ్వరం,
హృద్రోగం కామలాం కుష్ఠం హన్యాదేతత్ ఘృతోత్తమమ్.
(ఇతి త్రాయమాణాద్యం ఘృతమ్.)

వ్యా. నాల్గుపలములు కానుగవేళ్లను పదింతల (నలుబదిపలముల) నీళ్లలో వేసి ఐదవపాలు (ఎనిమిదిపలములు) మిగులునట్లు కషాయము కాచి వడగట్టి యుంచుకొనునది; పిదప కటుకరోహిణి, తుంగగడ్డలు, కానుగవేరు, దూలగొండి, నేలఉసిరిక, కాకోళి, మనుబాల, చందనము, నల్లకలువలు, వీనిని ప్రత్యేకము ఒక్కొక కర్ష (కాలుపలము) పరిమాణమువంతున జేర్చి (పైజెప్పిన కషాయముతో నూరి) కల్కము చేసి అందు, ఉసిరిక కాయలరసము, పాలు, ఆవునెయ్యి వీని నొక్కొకటి యెనిమిదేసి పలములవంతున జేర్చి ఘృతపాకవిధిప్రకారము చక్కగ పక్వము చేసిన నియ్యది త్రాయమాణాదిఘృత మనబర గును. ఈఘృతమును (అగ్నిబలానుసారముగ యుక్తియుక్తముగ) సేవించినచో పిత్త-రక్తములచే కల్గిన గుల్మమును, విసర్పమును, పిత్తజ్వరమును, హృద్రోగమును, కామలా రోగమును, కుష్ఠమును, ఇవియన్నియు పూర్తిగ హరించును.

ఇచ్చట ఆవునెయ్యి యెనిమిదిపలములు, నాల్గుపలములు కానుగవేరును పదింతలు నీళ్లలో ఐదవపాలు మిగుల కాచబడిన కషాయము ఎనిమిదిపలములు, ఉసిరికకాయల రసము ఎనిమిదిపలములు, ఆవుపాలు ఎనిమిదిపలములును చేర్చి, అందు కటుకరోహిణి మున్నగు తొమ్మిదిద్రవ్యములును ఒక్కొక కర్షమువంతున కల్కము చేసి కలిపి ఘృత

పాకవిధిగ పక్వముచేయవలెను. (ద్రవములు మూడును ఘృతమునకు సమానభాగము లగును. కల్కద్రవ్యములు తొమ్మిదియు చేరి ఘృతమునకు నాల్గవవంతుకంటె కొంచె మధికమగును. వాగ్భటాచార్యులు—"కుడవం త్రాయమాణాయాః సాధ్యమష్టగుణేఽ మ్భసి, కుడవం తద్రసాత్" అని యీయోగమున క్వాథసాధనమున నష్టగుణజలమును, పాదావశేషమును చెప్పియున్నారు.

ఆమలక్యాదిఘృతము.

మూ. రసేనాఽఽమలకేక్షూణాం ఘృతపాదం (ప్రస్థం) విపాచయేత్,
పథ్యాపాదం పిబేత్సర్పిః తత్సిద్ధం పిత్తగుల్మనుత్. 122
(ఇత్యామలక్యాద్యం ఘృతమ్.)

వ్యా. ఉసిరికకాయలరసము, చెరకురసము, ఈరెంటికిని నాల్గవవంతు ఆవునెయ్యిని చేర్చి, అందు కరకకాయలబెరడును ఘృతమునకు నాల్గవవంతు నూరి కల్కముచేసి కలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి త్రాగినచో, పిత్తగుల్మమును హరించును. (ఇది ఆమలక్యాదిఘృతము.)

ఇచ్చట కరకకాయలు గురుపదార్థ మగుటచే పాదశబ్దమునకు ఎనిమిదవవంతు అని యర్థముచేసి ఘృతమునకు ఎనిమిదవవంతు కల్కముగ కరకకాయలను జేర్పనగునని కొందరిమతము.

ద్రాక్షాదిఘృతము.

మూ. ద్రాక్షాం మధూకం ఖర్జూరం విదారీం సశతావరీం,
పరూషకాణి త్రిఫలాం సాధయేత్పలసమ్మితమ్. 123
జలాఢకే పాదశేషే రసమామలకస్య చ,
ఘృతమిక్షురసం క్షీరం అభయాకల్కపాదికమ్. 124
సాధయేత్తద్ఘృతం సిద్ధం శర్కరాక్షౌద్రపాదికం,
ప్రయోగాత్పిత్తగుల్మఘ్నం సర్వపిత్తవికారనుత్. 125
(ఇతి ద్రాక్షాద్యం ఘృతమ్.)

వ్యా. ద్రాక్షపండు, అతిమధురము, ఖర్జూరపుకాయలు, నేలగుమ్మడి, పిలిపీచర గడ్డలు, చిట్టీత, త్రిఫలములు, వీనిని ప్రత్యేక మొక్కొకపలమువంతున నొక ఆఢక (అరువదినాల్గుపరిమిత) జలమున చేర్చి నాల్గవవంతు (పదునారు పలములు) మిగులునట్లు కషాయము సిద్ధముచేసి వడకట్టి యుంచుకొని ఉసిరికకాయల రసమును ఆవునేతిని, చెరకు

రసమును, ఆవుపాలను పైకషాయమునకు ప్రత్యేకము సమభాగములుగ నుండునట్లు కలిపి, ఘృతమునకు నాల్గవపాలు (నాల్గుపలములు) కరకకాయలబెరడు కల్కమును జేర్చి, ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి, సిద్ధమైన యాఘృతమునకు చక్కెరయు తేనెయు కలిసి నాల్గవవంతుండునట్లు కలిపి సేవించినచో, పిత్తగుల్మమును నానావిధములగు పిత్తరోగములను హరించును. (ఈయోగమున ద్రాక్షాదిద్రవ్యముల జేర్చి పాదశేషముగ కాచబడిన క్వాథము అధకమున నాల్గవవంతు ఒకప్రస్థపరిమిత మగును. తక్కిన ఆమలక రసము ఆవుపాలును ఆవునెయ్యియు నొక్కొకటి పైజెప్పిన కషాయమునకు సమభాగము లుగ నొక్కొక ప్రస్థపరిమితముగ నుండవలెను. కరకకాయలకల్కము సామాన్యపరిభాషా ప్రకారము ఘృతమునకు నాల్గవవంతు (నాల్గుపలములు) ఉండవలెను. ఇట్లు కూర్చి సిద్ధముచేయబడిన ఘృతమున తేనెయు చక్కెరయు కలిసి ఘృతమునకు నాల్గవవంతు (నాల్గుపలములు) యుండునట్లు చేర్చి యుపయోగింపనగును. "ఘృతమిక్షురసం క్షీర" మనుచోట "క్షౌద్రమ్" అను లేనిపాఠము నాశ్రయించి ఘృతమునకు సమభాగముగ తేనె కలిపి పక్వముచేయవలెనని కొందరు నవీనులు వ్యాఖ్య చేసియున్నారు. ఇది వాగ్భటాదివిరుద్ధపాఠము కావున సమంజసము కానోపదు.)

వాశాదిఘృతము.

మూ. వృషం సమూలమాపోథ్య పచేదష్టగుణే జలే,
శేషేఽష్టభాగే తస్యైవ పుష్పకల్కం ప్రదాపయేత్. 126
తేన సిద్ధం ఘృతం శీతం సక్షౌద్రం పిత్తగుల్మనుత్,
రక్తపిత్తజ్వరశ్వాసకాసహృద్రోగనాశనమ్. 127

(ఇతి వాసాఘృతమ్.)

వ్యా. అడ్డసరమును సమూలముగ గ్రహించి నలియగొట్టి దాని కెనిమిదివంతులు నీళ్లు పోసి యెనిమిదవవంతు మిగుల కషాయము కాచి, యాకషాయమునకు నాల్గవవంతు ఆవునెయ్యి, నేతికి ఎనిమిదవవంతు అడ్డసరపు పువ్వుల కల్కమును జేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి అయ్యది చల్లారిన పిదప ఘృతమునకు నాల్గవవంతు తేనె కలిపి యుపయోగించినయెడ పిత్తగుల్మంబును, రక్తపిత్తంబును, జ్వరంబును, శ్వాసకాసములును, హృద్రోగంబును హరించును.

ఇచ్చట క్వాథ్యద్రవ్యమగు నడ్డసరమును సమూలముగ నలగ ద్రొక్కి యెనిమిది వంతుల నీళ్లలో క్వాథము చేసి యెనిమిదవపాలు మిగుల క్వాథము సిద్ధముచేయునది. "స్నేహాత్తోయం చతుర్గుణమ్" అను సామాన్యపరిభాషచేత కషాయమునకు నాల్గవవంతు

ఆవు నేతిని చేర్చవలెను. "స్నేహే స్నేహాష్టమాంశశ్చ పుష్పకల్కః ప్రయుజ్యతే." అను విశేష పరిభాష చేత ఘృతమున కెనిమిదవవంతు అడ్డసరపు పువ్వులకల్కము చేర్చి పాకము చేయవలెను.

మరియు రక్తపిత్తచికిత్సయందును "వాసాం సశాఖాం సపలాశమూలాం...... నిహన్తి రక్తమ్" (చి. అ. ర. శ్లో. ౘ౨.) అను శ్లోకముచే నీయోగమే చెప్పబడినది. అయినను అచ్చట క్వాథజలపరిమాణమును చెప్పలేదు కావున "నిక్షిప్య క్వాథయేత్తోయం క్వాథ్య ద్రవ్యాచ్చతుర్గుణమ్, పాదశిష్టం గృహీత్వాతు స్నేహస్తేనైవ సాధయేత్." అను సామాన్యపరిభాష చేత క్వాథ్యద్రవ్యమునకన్న నాల్గువంతులజలమును చేర్చి, చతుర్థభాగశిష్టముగ క్వాథముచేసి ఘృతమును పక్వముచేయవలెను. ఇచ్చట "పచేదష్టగుణే జలే" అని విశేషనిర్దేశముచేత అష్టగుణ జలమున క్వాథము సిద్ధముచేయవలెను. కావున నీభేదమునకై యిచ్చట నీయోగము మరల చెప్పబడినదని యెరుంగునది. మరియు రక్తపిత్తచికిత్సయందలి వాశాఘృతయోగవ్యాఖ్యానమున చక్రపాణి "ప్రస్థే ఘృతే చతుష్పలం పుష్పకల్కం వదన్తి." అని వ్రాసి వదలియున్నారు. ప్రాజ్ఞులు విమర్శించెదరు గాక.

పిత్తగుల్మమున త్రాయమాణాక్షీరపానము.

మూ. ద్విపలం త్రాయమాణాయాః జలద్విప్రస్థసాధితమ్,
అష్టభాగస్థితం పూతం కోష్ణం క్షీరసమం పిబేత్. 128
పిబేదుపరి తస్యోష్ణం క్షీరమేవ యథాబలం,
తేన నిర్హృతదోషస్య గుల్మశ్శామ్యతి పైత్తికః. 129

వ్యా. రెండుప్రస్థములు కలుక్రానుగును రెండుప్రస్థముల (ముప్పదిరెండుపలముల) నీళ్లతో చేర్చి యెనిమిదవవంతు (నాల్గుపలములు) మిగుల కాచి వడకట్టి సుఖోష్ణముగ నుండు నాకషాయమునకు సమభాగము ఆవుపాలను చేర్చి శరీరకోష్ఠబలానుసారముగ నధికముగ విరేచనములు కాకుండునట్లు త్రాగి, వెంటనే ఆవుపాలను మాత్రము మరల త్రాగినచో దోషములు బైటవెడలి పిత్తగుల్మము శమించును.

పిత్తగుల్మమున విరేచనమునకు ద్రాక్షాభయరసపానము.

మూ. ద్రాక్షాభయారసం గుల్మే పైత్తికే సగుడం పిబేత్,
లిహ్యాత్కమ్పిల్లకం వాపి విరేకార్థం మధుద్రవమ్. 130

వ్యా. పిత్తగుల్మమునందు ద్రాక్షపండ్లను కరకకాయలబెరడును సమభాగములుగ చేర్చి కషాయము కాచి అందు మితముగ బెల్లమును జేర్చి విరేచనమునకై త్రాగునది.

లేక కంపిల్లకమును తేనెతో ద్రవముచేసి లేహమువలె నుపయోగించినను పిత్తగుల్మము హరించును.

పిత్తగుల్మమున తాపహర-అభ్యంగము.

మూ. దాహప్రశమనోఽభ్యఙ్గః సర్పిషా పిత్తగుల్మనుత్,
చన్దనాద్యేన తైలేన తైలేన మధుకస్య వా. 131

వ్యా. నేతితో నభ్యంగనము చేసికొనినయెడ పిత్తగుల్మమున కల్గిన తాపము శమించును. లేక చందనాది తైలముచేనైనను, అతిమధురమును చేర్చి కాచబడిన తైలముచేనైన నభ్యంగనము చేసినను తాపము శమించును.

పిత్తగుల్మహరవస్తులు.

మూ. యే చ పిత్తజ్వరహరాః (పిత్తజ్వరార్తానాం) సతిక్తాః క్షీరవస్తయః,
హితాస్తే పిత్తగుల్మిభ్యః వక్ష్యన్తే యే చ సిద్ధిషు. 132

వ్యా. పిత్తజ్వరహరములును తిక్తద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడినవియునగు క్షీరవస్తులును, సిద్ధిస్థానమున జెప్పబడిన పిత్తహరములుగ జెప్పబడిన వస్తులును పిత్తగుల్మరోగుల కుపయోగించుట చాల హితకరము.

పిత్తగుల్మమునం దన్న-పానములు.

మూ. శాలయో జాఙ్గలం మాంసం గవ్యాజే పయసీ ఘృతం,
ఖర్జూరామలకం ద్రాక్షాం దాడిమం సపరూషకమ్. 133
ఆహారార్థం ప్రయోక్తవ్యం; పానార్థం సలిలం శృతం,
బలావిదారిగన్ధాద్యైః పిత్తగుల్మచికిత్సితమ్. 134

వ్యా. రాజనములబియ్యము, జాంగలజంతువులమాంసము, ఆవుపాలు, మేకపాలు, ఆవునెయ్యి, మేకనెయ్యి, ఖర్జూరపుపండు, ఉసిరికకాయలు, ద్రాక్షపండు, దానిమ్మపండ్లు, ఈతపండ్లు, వీనిని పిత్తగుల్మరోగికి ఆహారమునకై యుపయోగింపవలెను. బలాదిగణమునందును విదారిగంధాదిగణమునందును చెప్పబడిన ద్రవ్యములను (యథోచితముగ)జేర్చి కాచబడిన నీళ్లను త్రాగుటకై యుపయోగింపవలెను. ఈయన్నపానములు చిత్తగుల్మమునకు చికిత్సితముగ నుండును.

పిత్తగుల్మమున యవాగూపయోగము.

మూ. ఆమాన్వయే పిత్తగుల్మే సామే వా కఫవాతికే,
యవాగూభిః ఖడైర్యూషైః సంధుక్ష్యోఽగ్నిః విలఙ్ఘితే. 135

వ్యా. ఆమముతో గూడిన పిత్తగుల్మమునందును, కఫవాతములచే కల్గిన గుల్మములయందును తొలుత లంకణము వేసి పిదప యవాగువులను ఖడయూషములను ఆహారముగ జేసి జఠరాగ్ని దీపించునట్లు చేయవలెను.

(ఇచ్చట "యవాగూర్బహుసిక్థా స్యాత్" అని యుపక్రమించి చెప్పబడిన మండ-పేయ-విలేపీభేదములచే మూడు తెరంగులగు యవాగూభేదములను విధ్యుక్తప్రకారము అగ్నిదీప్తికై యుపయోగింపవలెను. మరియు ఖడయూషవిధానము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"తక్రః కపిత్థచాఙ్గేరీ మరిచాఽజాజిచిత్రకైః, సుపక్వం ఖడయూషోఽయః... యోగే దీపనపాచనే" మజ్జిగలో వెలగపండును పులిచింతాకును మిరియములను జీలకరను చిత్రమూలమును చేర్చి కాచిన నయ్యది ఖడయూషము. ఇది అగ్నిని దీపింపజేసి యాహారమును జీర్ణముచేయును.) పైజెప్పిన ఆమయుక్తపిత్తగుల్మాదులయందు లంకణమువేసినతోడనే ఘనమైన యాహారమును చేసినచో జఠరాగ్ని బొత్తుగ నశించును. కావున పైజెప్పబడిన యవాగూ-ఖడయూషముల నుపయోగించినచో స్వల్పముగనుండు జాఠరాగ్ని దీపించి యాకలి పుట్టునని యెఱుంగునది.

—— జాఠరాగ్నిరక్షణావశ్యకత. ——

మూ. శమప్రకోపౌ దోషాణాం సర్వేషామగ్నిసంశ్రితౌ,
తస్మాదగ్నిం సదా రక్షేత్ నిదానాని చ వర్జయేత్.	136

వ్యా. వాతాదిదోషములయొక్క శమంబును ప్రకోపంబును జాఠరాగ్ని నాశ్రయించి యుండును; కావున జాఠరాగ్నిని వ్యత్యస్తముగ జేయునిదానముల వర్జించి యగ్నిని సర్వకాలంబును మిక్కిలి శ్రద్ధతో న్యూనాతిరేకము కానీయక సమస్థితి నుండునట్లు కాపాడవలెను. ("భిషగాత్యయికం బుద్ధ్వా పిత్తగుల్మ ముపాచరేత్." అని యుపక్రమించి యింతదనుక పిత్తగుల్మచికిత్స పూర్తిగ చెప్పబడినది).

—— కఫగుల్మమున వమనవిధి. ——

మూ. వమనం వమనార్హాయ ప్రదద్యాత్ కఫగుల్మినే,

వ్యా. "మన్దోఽగ్నిః వేదనా మన్దా...సగుల్మీ వమనోపగః" (శ్లో. ౭. ౯) అని కఫగుల్మచికిత్సాక్రమమున నిర్దేశింపబడిన ప్రకారము వమనమున కర్హుడగు కఫగుల్మరోగికి స్నేహస్వేదములచే కోష్ఠము మృదువైనపిదప విధ్యుక్తప్రకారము వమనము చేయించవలెను.

—— పక్వగుల్మమున శస్త్రవిధి. ——

మూ. స్నిగ్ధస్విన్నశరీరాయ గుల్మే శైథిల్యమాగతే.	137

పరివేష్ట్య ప్రదీప్తాంస్తు బల్బజానథవా కుశాన్,
భిషక్కుమ్భే సమావాప్య గుల్మం ఘటముఖే న్యసేత్. 138
సంగృహీతో యదా గుల్మః తదా ఘటమథోద్ధరేత్,
వస్త్రాన్తరం తతః కృత్వా భిన్ద్యా(చ్ఛిన్ద్యా) ద్గుల్మం ప్రమాణవిత్.
విమార్గాఽజపదాఽఽదర్శైః, యథాలాభం ప్రపీడయేత్,
మృద్నీయాద్గుల్మమేవైకంన త్వన్త్ర(నత్వత్ర)హృదయం స్పృశేత్.

వ్యా. స్నేహస్వేదవిధులచే స్నిగ్ధంబును స్విన్నంబు నైనశరీరము కల్గినరోగికి గుల్మము స్వస్థానమునుండి పట్టు వదలి సడలి పక్వమై యున్నపుడు శస్త్రచికిత్సాకుశలు డగు వైద్యవరుడు బోదకసవునైనను దర్భలనైనను చుట్టచుట్టి కాల్చి మండుసమయమున నొక(సన్నమూలికల) కుండలో (ఘటీయంత్రమున) వైచి (అదుత్త కొంచెము వేడిగ నావిరిగాలి వెడలుచు నున్నపుడు కుండమూతిని గుల్మపుగడ్డపై బోరగిల నుంచునది. అట్టి యెడ నాయాంవిరిగాలిచే నాకుండ గుల్మస్థానమున నంటికొని గుల్మమును లోపలికాక ర్షించును. దాని గుర్తించి వెంటనే యాకుండను పైకెత్తి గుల్మము నొక సన్నసిగుడ్డతో చుట్టి పట్టుకొని శస్త్రవిధానజ్ఞుడగు వైద్యుడు విమార్గము, అజపదము, ఆదర్శము, అను మూడుశస్త్రములలో దేనితోనైన గుల్మమును ఛేదించవలెను. అట్టి సమయమున గుల్మ మును చేతబట్టి మర్దనము చేయవలెను. అట్టియెడ అంత్రముల(ప్రేవుల)కును హృదయము నకును తాకకుండునట్లు దోషమంతయు వెడలునట్లు గుల్మమును మాత్రము మర్దన చేయుచు మిక్కిలి మెలకువతో శస్త్రమును ప్రయోగింపనగును.

ఇచ్చట కుంభమన ఘటీయంత్రమని యర్థము. ఘటీయంత్రలక్షణమును వాగ్భ టాచార్యు లిట్లు చెప్పిరి:—"స్యాద్ద్వాదశాఙ్గులోఽలాబుః నాహే త్వష్టాదశాఙ్గుళః, చతుస్త్ర్యఙ్గుళవృత్తాస్యః దీప్తోఽన్తశ్లేష్మరక్తనుత్. తద్వద్ఘటీ హితా గుల్మ విలయోన్న వనే చ సా." అలాబు యంత్రమునుబోలె పండ్రెండంగుళములనిడుపును పదునెనిమిది యంగుళముల వెడలుపును కల్గి, నాల్గు-లేక మూడంగుళములు గుండ్రముగ నుండు ముఖ ద్వారము కలకుండ ఘటీయంత్రమని యర్థము. ఈయంత్రమున తృణాదుల నునిచి మంటచేసి యది చల్లారినపిదప గుల్మముపై బోరగిలనుంచినచో గుల్మమును లోపలికి ఆవిరిచే గుల్మమును ఆకర్షించును. వెంటనే ఆయంత్రమును పైకెత్తినచో కుండలోనాక ర్షింపబడిన గుల్మము పైకుబికి యుండును. అప్పుడు గుల్మమును గుడ్డతో పట్టుకొని విమా ర్గము (కొయ్యతో కత్తివలెచేయబడిన సాధనవిశేషము) చేనైనను, అజపదము (మేకగిట్ట వంటివాదరకల శస్త్రవిశేషము)చేనైనను, ఆదర్శము అద్దపుపెంకుచే నైనను గుల్మమును

స్రేవులకును హృదయమునకును గాయము తగలకుండ మెల్లగ ఛేదించి పిసికి దోషమును వెలిబుచ్చవలెను.

ఈశస్త్రకర్మ "రక్తపిత్తాతివృద్ధత్వాత్......శస్త్రం తత్ర భిషగ్జితమ్." (శ్లో-3౮)అని చెప్పినప్రకారము గుల్మము పక్వమైనపుడు చేయదగును. మరియు "విదాహలక్షణేగుల్మే...సమ్పక్వం గుల్మమాదిశేత్" అని చెప్పినప్రకారము గుల్మము పక్వావస్థను చక్కగ గమనించి శస్త్రనిధి నుపక్రమింపవలెనని యెరుంగునది.

కఫగుల్మమున తిలాది లేపస్వేదము.

మూ. తిలై రణ్డాతసీబీజసర్షపైః పరిలిప్య చ,
శ్లేష్మగుల్మమయః పాత్రైః సుఖోష్ణైః స్వేదయేద్భిషక్. 341

వ్యా. నువ్వులు, చిట్టాముదపుగింజలు, అగసివిత్తులు,ఆవాలు, ఈనాల్గిటిని మెత్తగనూరి గుల్మముపై పట్టువేసి యొకపాత్రను నిప్పున కాచి అయ్యది సుఖోష్ణముగ నున్నపుడు ఆపాత్రచే కాపడముబెట్టి గుల్మమునకు చెమట బుట్టింపవలెను.

కఫగుల్మహర దశమూలీఘృతము.

మూ. సవ్యోషక్షారలవణం దశమూలీశృతం ఘృతం,
కఫగుల్మం జయత్యాశు సహిఙ్గుబిడదాడిమమ్. 342
(ఇతి దశమూలీఘృతమ్.)

వ్యా. దశమూలములను (మారేడు, కూరనెల్లి, దుండిగము, పెగ్గుమ్మడు, కలిగొట్టు, చిట్టాముట్టి, తెల్లగలిజేరు, ఆముదపువేరు, పిల్లిపీచర, అడవిపెసర) సమభాగములుగ గ్రహించి నాల్గింతలు నీళ్లు బోసి నాల్గవపాలు మిగుల కషాయముకాచి అందుకు నాల్గవపాలు ఆవునెయ్యిని చేర్చి; త్రికటుకములు, యవక్షారము, సైంధవలవణము, ఇంగువ, బిడాలవణము, దానిమ్మ, వీనిని సమభాగముల జేర్చి కల్కముచేసి యాకల్కమును ఘృతమునకు నాల్గవవంతు చేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి యాఘృతమును సేవించినచో కఫగుల్మము శీఘ్రముగ నశించును. (ఇచ్చట పరిమాణము చెప్పలేదు కావున సామాన్యపరిభాషానుసారము కల్పనము చెప్పబడినది.)

భల్లాతకఘృతము.

మూ. భల్లాతకానాం ద్విపలం పఞ్చమూలం పలోన్మితం,
సాధ్యం విదారిగన్ధాద్యం, ఆపోథ్య సలిలాఢకే. 143

పాదశేషే రసే తస్మిన్ పిప్పలీం నాగరం వచామ్,
విడఙ్గం సైన్ధవం హిఙ్గు యావశూకం బిడం శటీమ్. 144
చిత్రకం మధుకం రాస్నాం పిష్ట్వా కర్షసమం భిషక్,
ప్రస్థం చ పయసో దత్త్వా ఘృతప్రస్థం విపాచయేత్. 145
ఏతద్భల్లాతకఘృతం కఫగుల్మహరం పరం,
ప్లీహపాణ్డ్వామయశ్వాసగ్రహణీరోగకాసనుత్. 146
(ఇతి భల్లాతకాద్యం ఘృతమ్.)

వ్యా. శుద్ధిచేయబడిన జీడిగింజలు రెండుపలములు, హ్రస్వపంచమూలములు ఐదునొక్కొకపలము, (ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు, ఈయైదును విదారిగంధాది(హ్రస్వ)పంచమూలములు) వీని నన్నిటిని నలియగొట్టి ఆఢక పరిమిత(అరువదినాల్గుపలముల)జలమున జేర్చి నాల్గవపాలు మిగుల కషాయము కాచి వడగట్టి, వాయువిడంగములు, సైంధవలవణము, ఇంగువ, యవక్షారము, బిడాలవణము, కచోరములు, చిత్రమూలము, అతిమధురము, సన్నరాష్ట్రము, వీనిని ఒక్కొక కర్షము (కాలుపలము)వంతున చేర్చి కల్కముగ నూరి కలిపి ఒకప్రస్థము ఆవుపాలును, ఒకప్రస్థము (పదునారుపలములు) ఆవునెయ్యి కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వము చేసిన నియ్యది భల్లాతకఘృతమని చెప్పనగును.

దీనిని అగ్నిబలానుసారముగ సేవించినచో కఫగుల్మమును, ప్లీహవృద్ధిని, పాండురోగమును, శ్వాసకాసములను, గ్రహణిరోగమును పూర్తిగ హరెంచును.

కఫగుల్మహరక్షీరషట్పలఘృతము.

మూ. పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః,
పలికైస్సయవక్షారైః ఘృతప్రస్థం విపాచయేత్. 147
క్షీరప్రస్థం చ, తత్సర్పిః హన్తి గుల్మం కఫాత్మకం,
గ్రహణీపాణ్డురోగఘ్నం ప్లీహకాసజ్వరాపహమ్. 148
(ఇతి క్షీరషట్పలకఘృతమ్.)

వ్యా. పిప్పళ్లు, పిప్పలీమూలము(మోడి), చవ్యము, చిత్రమూలము, శుంఠి, యవక్షారము, ఈయారుదినుసులను ప్రత్యేక మొక్కొకపలమువంతున జేర్చి మెత్తగ నూరి కల్కముచేసి ఒకప్రస్థపరిమితమగు (పదునారుపలములు) ఆవునేతితో కలిపి ఒకప్రస్థము ఆవుపాలను కూడ చేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి సేవించినచో కఫగుల్మ

మును, గ్రహణీరోగమును, పాండురోగమును, ప్లీహవృద్ధిని, కాసమును, జ్వరమును హరించును. (ఇది ఆరుపలములకల్కముతో సిద్ధమగునది కావున షట్పలఘృతమని చెప్ప బడును. వాతగుల్మచికిత్సాప్రకరణమున "షట్పలం వా పిబేత్సర్పిః...ప్రసన్నయాక్షీరార్థం సురయాదాడిమేన వా దధ్నస్సరేణ వా కార్యం ఘృతం మారుతగుల్మనుత్."అని చెప్పబడిన షట్పలఘృతయోగమున పాలకు బదులు ప్రసన్న-సురా-దాడిమ-దధిసరములు ద్రవార్థము చెప్పబడినవి. ఇచ్చట కేవలము క్షీరముచేతనే పాకము చెప్పబడినదియని భేదము నెరుంగునది. రాజయక్ష్మమునందలి షట్పలఘృతమునకును దీనికిని భేదము కానరాదు).

ఇచ్చటః——"స్వరస-క్షీర-మాజ్గల్యైః పాకో యత్రేరితః క్వచిత్, జలం చతుర్గుణం తత్ర వీర్యాధానార్థమావపేత్." అను పరిభాష ననుసరించి ఘృతమునకు సమాన భాగమైన ఘృతమున నాల్గింతలు జలమును కూడ జేర్చి పక్వముచేయవలెను. సర్వాజ్గసుందరవ్యాఖ్యానమున "అత్ర చానుక్తమపి జలం స్నేహాచ్చతుర్గుణం త్రిగుణం వా దేయం." అని చతుర్గుణ-త్రిగుణముల వికల్పముగ జెప్పిరి. "త్రిగుణం జలం దేయ"మని చక్రపాణి వ్యాఖ్యానమున జెప్పిరి. స్థలాంతరమునందును కేవలక్షీరముతోనే స్నేహపాకము చెప్పినయెడ నీకల్పమునే యెరుంగునది.

మిశ్రకస్నేహము.

మూ. త్రివృతాం త్రిఫలాం దన్తీం దశమూలం పలోన్మితం,
జలే చతుర్గుణే పక్త్వా చతుర్భాగస్థితం రసమ్. 149
సర్పిరేరణ్డజం తైలం క్షీరం చైకత్ర సాధయేత్,
స సిద్ధో మిశ్రకస్స్నేహః సక్షౌద్రః కఫగుల్మనుత్. 150
కఫవాతవిబన్ధేషు కుష్ఠప్లీహోదరేషు చ,
ప్రయోజ్యో మిశ్రకస్నేహః యోనిశూలేషు చాధికమ్. 151
(ఇతి మిశ్రకస్నేహః.)

వ్యా. తెగడ, త్రిఫలములు, (కరక-తాని-ఉసిరికకాయలు), దశమూలములు (మారేడు, దుండిగము, గుమ్మడి, కలిగొట్టు, చక్కెర, ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు, ఈపదింటివేళ్లు చేరిన కూటమి దశమూలములు), ఈపదునైదు ద్రవ్యములను ప్రత్యేక మొక్కొకపలము వంతున జేర్చి (పదునైదుపలములను) ఈసముదాయమునకు నాల్గింతల (అరువదిపలముల)నీళ్లు బోసి, నాల్గవవంతు (పదునైదు

పలములు) మిగుల కషాయమును చుండ కాచి, యాకషాయమునకు సమభాగము (పదు నైదుపలములు) ఆవుపాలును, నెయ్యియు ఆముదమును చేరి ఈరెండుద్రవములకును నాల్గవవంతు (ఏడున్నరపలము) ఉండునట్లు జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వము చేయునది. ఇయ్యది (రెండుస్నేహములు కలిసి యుండుటంబట్టి) మిశ్రకస్నేహమని చెప్ప బడును. ఈఘృతము సిద్ధమై చల్లారినపిదప నాల్గవవంతు తేనెను చేర్చునది.

ఈమిశ్రకస్నేహమును అగ్నిబలానుసారముగ సేవించినచో కఫగుల్మము హరించును. మరియు కఫవాతప్రకోపము, మలబద్ధకము, కుష్ఠము, ప్లీహము, ఉదరము, యోనిశూలలు, అనునీవ్యాధులయందు విశేషముగ నీఘృతము నుపయోగింపనగును.

ఇచ్చట క్వాథ్యద్రవ్యములకును క్వాథజలమునకు పరిమాణము చెప్పబడినది. స్నేహములకును క్షీరమునకు పరిమితిని చెప్పియుండలేదు; కావున క్వాథసాహచర్యమునం జేసి దానికి సమభాగము క్షీరంబును, సామాన్యపరిభాషచే రెండుద్రవములకు నాల్గవ వంతు స్నేహద్వయంబును కల్పింపనగును. ఈయోగమున కల్కద్రవ్యములు చెప్పి యుండలేదు. పరిభాషానుసారముగ కల్కమును జేర్పకయే పక్వముచేయవలెనని చక్ర పాణిదత్తమతము నీలిన్యాదిఘృతవ్యాఖ్యతో మాచే వ్రాయబడినది.

వాగ్భటాచార్యులు మిశ్రకస్నేహమును ఇట్లు చెప్పెను:—"పిప్పల్యామలకద్రాక్షా శ్యామాద్యైః పాలికైః పచేత్, ఏరణ్డతైలహవిషోః ప్రస్థౌ పయసి షడ్గుణే. సిద్ధోఽయం మిశ్రకస్నేహః." ఇచ్చట పిప్పలిమున్నగుద్రవ్యముల కల్కముజేసి ఆవునెయ్యి నొకప్రస్థ మును ఆముదమునొకప్రస్థమును గూర్చి, ఈస్నేహమునకు ఆరింతలు ఆవుపాలు చేర్చి పక్వముచేయవలెనని స్పష్టముగ తెలుపబడినది. ఇందు క్వాథ్యములను కషాయమును జెప్పక కల్కద్రవ్యములు మాత్రము చెప్పబడినది. ఇట్టి కల్పనాభేదమునకు త్రికాలవేత్తలగు మునిపుంగవులు స్వతంత్రులు కాన మనము విమర్శింప సాధ్యముకాదని నాయభిప్రాయము.

కఫగుల్మమునందు విరేచనమునకు నీలినీఘృతోపయోగము.

మూ. యదుక్తం వాతగుల్మఘ్నం స్రంసనం నీలినీఘృతం,
ద్విగుణం తద్విరేకార్థం ప్రయోజ్యం కఫగుల్మినామ్. 152

వ్యా. పైని వాతగుల్మహర నీలినీఘృతయోగము "నీలినీ త్రివృతా దన్తీ... తతో ఘృతపలం దద్యాత్" ౧౦౯-౧౦౩ శ్లో‌క) అని విరేచనమునకు చెప్పబడినది. ఆనీలినీఘృతమును ద్విగుణముగ (రెండుపలములపరిమాణము) కఫగుల్మరోగులకు విరేచ విరేచనార్థ ముపయోగింపనగును.

కఫగుల్మమున విరేచనమునకు త్రివృచ్చూర్ణోపయోగము.

మూ. సుధాక్షీరద్రవే చూర్ణం త్రివృతాయాః సుభావితం,
కార్షికం మధుసర్పిర్భ్యాం లీఢ్వా సాధు విరిచ్యతే. 153
(లీఢం సాధు విరేచయేత్.)

వ్యా. తెగడచూర్ణమును జెముడుపాలలో చక్కగ భావనజేసి యొకకర్ష మాత్రమును తేనె ఘృతమున కల్పి లేహమువలె కలిపి సేవించినచో కఫగుల్మమున చక్కగవిరేచనము లగును.

గుల్మహారదన్తీహరీతకీ.

మూ. జలద్రోణే విపక్తవ్యాః వింశతిః పఞ్చ చాఽభయాః,
దన్త్యాః పలాని తావన్తి చిత్రకస్య తథైవ చ. 154
అష్టభాగాఽవశేషం తు రసం పూతమధిక్షిపేత్,
దన్తీసమం గుడం పూతం క్షిపేత్తత్రాఽభయాశ్చ తాః. 155
తైలార్ధకుడవం చైవ త్రివృతాయాశ్చతుష్పలం,
చూర్ణితం పలమేకం తు పిప్పలీవిశ్వభేషజమ్. 156
తత్సాధ్యం లేహవత్, శీతే తస్మిం తైలసమం మధు,
క్షిపేచ్చూర్ణపలం చైకం త్వగేలాపత్రకేసరాత్. 157
తతో లేహపలం లీఢ్వా జగ్ధ్వా చైకాం హరీతకీం,
సుఖం విరిచ్యతే సద్యః దోషప్రస్థమనామయమ్. 158
గుల్మం శ్వయథుమర్శాంసి పాణ్డురోగమరోచకం,
హృద్రోగం గ్రహణీదోషం కామలాం విషమజ్వరమ్. 159
కుష్ఠం ప్లీహానమానాహం ఏషా హన్త్యుపసేవితా,
నిరత్యయః క్రమశ్చాస్యాః ద్రవో మాంసరసౌదనః. 160
(ఇతి దన్తీహరీతకీ.)

వ్యా. ఒకద్రోణ (నాల్గు ఆఢకములు=౨౫౬ పలముల) పరిమితజలమున ఇరువదియైదుకరకకాయలను, దంతివేళ్లను ఇరువదియైదుపలములను, చిత్రమూలము ఇరువదియైదుపలములనువైచి, ఎనిమిదవపాలు మిగులునట్లు కాచి, యాకషాయమును వడగట్టి, అందు దంతివేళ్లకు సమముగ (ఇరువదియైదుపలములు) బెల్లమును శుద్ధిచేసి వైచి, పైకషా

యమున పక్వముచేయబడిన కరకకాయలను కూడ వైచి, అర్ధకుడవము (రెండుపలములు) నూనె, తెగడచూర్ణము నాల్గుపలములు, పిప్పళ్లును శుంఠియుఁచేరి ఒకపలము చూర్ణము, వీనినన్నిటి నొకటిగ చేర్చి లేహపాకవిధిప్రకారము పక్వముచేసి, ఆలేహము చల్లనైన పిమ్మట అందు దాలిచినిచెక్క, ఏలకులు, లవంగపత్రి, నాగకేసరములు, ఈనాల్గును చేరి యొకపలము పరిమాణమును చూర్ణముచేసి కలిపి లేహమును సిద్ధముగ జేయునది.

ఆలేహమున నొకపలమును తిని, అందుండు కరకకాయనొకదానిని నమలి తిన్న యెడ నొకప్రస్థపరిమితమగు దోషము (మలము) బాధలేవియుఁ లేక సుఖముగ విరేచన మగును. దీనివలన గుల్మంబును, వాపును, అర్శస్సులు (గుదాంకురములు)ను, పాండురోగం బును, అరోచకంబును, హృద్రోగంబును, గ్రహణీరోగంబును, కామలయు, విషమజ్వరం బును, కుష్ఠంబును, ప్లీహాభివృద్ధియు, కడుపుబ్బరంబును, ఇవి యన్నియు నీద న్తిహరీతకీ యోగమును సేవించుటచే నిశ్శేషముగ శమించును. మరియు దీనిని సేవించినపుడు మాంస రసోదనక్రమమున నాహారమును చేయనగును. ద్రవరూపమైన యాహారము యుక్తముగ నుండును.

ఇచ్చట "దోషప్రస్థం" అనుచోట ప్రస్థమన పదుమూడున్నరపలముల పరి మితప్రస్థమని యెరుంగునది. ఈవిషయమును భోజుం డిట్లు చెప్పెను:—"వమనే చ విరేకే చ తథా శోణితమోక్షణే, సార్ధత్రయోదశపలం ప్రస్థమాహుర్మనీషిణః." వమన-విరేచన-రక్తమోక్షణవిషయమై చెప్పబడిన ప్రస్థపరిమితిని పదుమూడున్నరపలముగ గ్రహింప నగునని ముఖ్యభావము.

కఫగుల్మమున నిరూహవస్తి-చూర్ణ-గుటిక-క్షార-అగ్నికర్మవిధానము.

మూ. సిద్ధాస్సిద్ధిషు వక్ష్యన్తే నిరూహాః కఫగుల్మినాం,
అరిష్టయోగాస్సిద్ధాశ్చ గ్రహణ్యర్శశ్చికిత్సితే. 161
యచ్చూర్ణం గుటికాయాశ్చ విహితా వాతగుల్మినాం,
ద్విగుణక్షారహిఙ్గ్వమ్లవేతసాస్తాః కఫే హితాః. 162
య ఏవ గ్రహణీదోషే క్షారాస్తే కఫగుల్మినాం,
సిద్ధా నిరత్యయాః శస్తాః దాహస్త్వత్ర ప్రశస్యతే. 163

వ్యా. ("స్థానాదపసృతం జ్ఞాత్వా......సస్నేహైర్వస్తిభిర్వాపి శోధయేద్దశ మూలికైః" (౧౪౮. శ్లో.)అనుశ్లోకముచేత కఫగుల్మచికిత్సాక్రమమున వస్తికర్మ నిర్దేశింప బడినది.) అట్టి వస్తిప్రయోగయోగ్యపరిస్థితియందు కఫగుల్మహారములుగ సిద్ధిస్థానమున జెప్పబడిన వస్తుల నుపయోగించునది.

గ్రహణిరోగచికిత్సయందును అర్శోరోగచికిత్సయందును నిర్దేశింపబడిన అరిష్ట యోగములలో గుల్మహారములగువానిని యుక్తియుక్తముగ నుపయోగింపదగును. మరియు వాతగుల్మచికిత్సయందు "హిఙ్గు త్రికటుకాం పాఠాం" అని యుపక్రమించి చెప్పబడిన చూర్ణంబులును గుటికలును, ఆయోగమున చెప్పబడిన యింగువను క్షారములను అమ్లవేత సమును ఈమూడుద్రవ్యములను మాత్రము ఆయోగమున జెప్పినదానికన్న ద్విగుణము గను తక్కినద్రవ్యములను యథోక్తముగను చేర్చి వాతగుల్మరోగి కుపయోగించునది. (ఈచూర్ణ-గుటికలను చికిత్సా క్రమమున "మన్దేఽగ్నౌ అనిలే మూఢే......గుటికా శ్చూర్ణనిర్యూహాః ప్రయోజ్యాః కఫగుల్మినామ్." అని నిర్దేశింపబడిన పరిస్థితియం దుపయోగింపదగును.)

మరియు "కృతమూలం మహావాస్తుం......జయేత్కఫకృతం గుల్మం క్షారారి ష్టాగ్నికర్మభిః" (శ్లో. ౫౫) అని చికిత్సాక్రమమున నిర్దేశింపబడిన పరిస్థితియందు కఫ గుల్మమున క్షారవిధి ననుసరించి చికిత్స చేయనగును. పైజెప్పబడిన చికిత్సాక్రమముచేత కూడ కఫగుల్మము శమింపకుండునెడ "దోషప్రకృతిగుల్మర్తు......శ్లైష్మికః కృతమూల త్వాత్...తస్య దాహో హృతే రక్తే శరలోహాదిభిర్హితః." అని చెప్పబడినరీతిగ అగ్ని కర్మ చేయదగును.

కఫగుల్మమున నుపయోగింపదగిన యాహారములు, వ్యంజనంబులును.

మూ. ప్రపురాణాని ధాన్యాని జాఙ్గలా మృగపక్షిణః,
కౌలుత్థో ముద్గయూషశ్చ పిప్పల్యా నాగరస్య చ. 164
శుష్కమూలకయూషశ్చ బిల్వస్య వరుణస్య చ (తరుణస్యచ),
చిరిబిల్వాఙ్కురాణాఞ్చ యవాన్యాశ్చిత్రకస్య చ. 165
బీజపూరకహిఙ్గ్వమ్లవేతసక్షారదాడిమైః,
తక్రేణ తైలసర్పిర్భ్యాం వ్యఞ్జనాన్యుపకల్పయేత్. 166

వ్యా. మిక్కిలి ప్రాతవియగు రాజనములు మున్నగుధాన్యములు అన్నమున కుప యోగింపనగును. జాంగలదేశమునందలి మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసములు, పిప్పళ్లను శుంఠిని చేర్చి సిద్ధము చేయబడిన ఉలవకట్టు, పెసరకట్టు, ఎండిన ముల్లంగిని చేర్చి చేయబడిన కట్టు, లేత మారేడుపిందెలు, ఉలిమిరి, కానుగ, ఈరెంటి చిగుళ్లు, ఓమము, చిత్రమూలము, మాదీఫలరసము, పుల్లప్రబ్బలి, యవక్షారము, దానిమ్మ పండ్లరసము, మజ్జిగ, నూనె, నెయ్యి, వీనిచే సంస్కరింపబడిన వ్యంజనంబులును.

కఫగుల్మమున పానీయములు.

మూ. పఞ్చమూలీశృతం తోయం పురాణం వారుణీరసం,
కఫగుల్మీ పిబేత్కాలే జీర్ణం మాధ్వీకమేవ వా. 167
యవానీచూర్ణితం తక్రం బిడేన లవణీకృతం,
పిబేత్సన్దీపనం వాతకఫమూత్రానులోమనమ్. 168
(మూత్రవర్చోఽనులోమనమ్.)

వ్యా. పంచమూలముల చేర్చి కాచబడిన జలమును ప్రాతది యగువారుణియను మద్యరసమును, మిక్కిలి ప్రాతదియగు మాధ్వీకమున, మద్యమును దప్పియెత్తినకాలమున (సాత్మ్యాద్యనుసారముగ) త్రాగవలెను.

మరియు మజ్జిగలో ఓమమును చూర్ణము జేసి వైచి ఉప్పునకు బదులు బిడాలవణమును చేర్చి త్రాగినచో అగ్నిని దీపింపజేసి వాతకఫమూత్రపురీషములను అనులోమముగ సంచరింపజేయును.

అసాధ్యగుల్మము, దానిలక్షణములు.

మూ. సఞ్చితః క్రమశో గుల్మః మహావాస్తుపరిగ్రహః,
కృతమూలస్సిరానద్ధో యదా కూర్మ ఇవోన్నతః 169
దౌర్బల్యాఽరుచిహృల్లాసకాసవమ్యరతిజ్వరైః,
తృష్ణా తన్ద్రాప్రతిశ్యాయైః యుజ్యతే న స సిధ్యతి. 170
గృహీత్వా సజ్వరశ్వాసం వమ్యతీసారపీడితం,
హృన్నాభిహస్తపాదేషు శోఫః కర్షతి గుల్మినమ్. 171

వ్యా. గుల్మమును చికిత్సజేయక యుపేక్షించినచో నానాట క్రమక్రమముగ వృద్ధినొంది ఉదరమంతట పూర్తిగ వ్యాపించి బలిష్ఠముగ నాటుకొని సిరచే వ్యాప్తమై తాబేలువలె నున్నతమై యగుపడునపుడు, బలహీనము, అరుచి, హృల్లాసము, ఓకళింతలు, దగ్గు, వాంతి, పనులందు ఇచ్ఛలేకుండుట, జ్వరము, దప్పి, కునికిపాటు (మైకము), ప్రతిశ్యాయము (జలుబు), అనునీయుపద్రవముల కూడి యుండును. అయ్యది సాధ్యము కానేరదు.

మరియు జ్వరము, శ్వాసము, వాంతి, అతిసారము, ఈలక్షణములతో కూడి యున్నను, హృదయమునందును నాభిస్థానమునను హస్తములయందును పాదములయందును వాపు కల్గియున్నను గుల్మము రోగిని చంపును. ("వమనం వమనార్హస్య" (౧౩౭)

అని యుపక్రమించి ఇంతదనుక చెప్పబడిన చికిత్స, కఫగుల్మమునకు చికిత్సాక్రమమున ద్దేశింపబడిన క్రమానుసారముగ చెప్పబడినదని యెరుంగునది).

రక్తగుల్మచికిత్స, అందు విరేచనవిధి.

మూ. రౌధిరస్య తు గుల్మస్య గర్భకాలవ్యతిక్రమే,
స్నిగ్ధస్విన్నశరీరాయై దద్యాత్ స్నేహవిరేచనమ్. 172

వ్యా. స్త్రీలకు సంభవించిన రక్తగుల్మమున ("మాసే వ్యతీతే దశమే చికిత్స్యః." అని చెప్పిన ప్రకారము) గర్భధారణమునకు నియతమైన (ప్రసవకాలమగు) పదిమాసములకాలము గడచినపిమ్మట విధ్యుక్తప్రకారము స్నేహస్వేదవిధులచే స్నిగ్ధస్విన్నశరీరముగల స్త్రీకి స్నేహద్రవ్యములచే విరేచనమున కియ్యవలెను.

పలాశక్షారతైలము.

మూ. పలాశక్షారపాత్రే ద్వే ద్వే పాత్రే తైలసర్పిషోః,
గుల్మశైథిల్యజననీం పక్త్వా మాత్రాం ప్రయోజయేత్. 173

వ్యా. మోదుగాకులను క్షారము కాల్చి బూడిదె చేసి సిద్ధముచేయబడిన క్షారోదకము రెండుపాత్రములు (రెండుఆఢకములు=నూటయిరువదియెనిమిదిపలములు), తైలంబును ఆవునెయ్యియు ప్రత్యేకము ఆఢకమువంతున (క్షారోదకమునకు సమముగ) రెండు ఆఢకములును చేర్చి స్నేహపాకవిధిప్రకారము పక్వముచేసి యుక్తమైన పరిమాణముతో నుపయోగించిన గుల్మము శిథిలముగ సడలును.

ఇచ్చట క్షారపాకవిధిప్రకారము మోదుగఆకులు మున్నగువానిని కాల్చి బూడిదె చేసి యాబూడిదెకు నాల్గింతల నీళ్లు పోసి నూరి యొకరాత్రియంతయు తేరనిచ్చి యాతేటనీటిని ఉదయమున గ్రహింపనగును. అట్టి క్షారోదకమును స్నేహద్రవ్యమునకు సమముగ జేర్చి పక్వము చేయవలెను.

రక్తగుల్మమున యోనిశోధనవిధి.

మూ. ప్రభిద్యేత న యద్యేవం దద్యాద్యోనివిశోధనం (విరేచనం),

వ్యా. పైజెప్పిన ప్రకారము చికిత్స జేసినను రక్తగుల్మము పగులకుండునెడ యోనివిశోధనౌషధము నుపయోగింపనగును.

యోనివిరేచనౌషధములు.

మూ. క్షారేణ యుక్తం పలలం సుధాక్షీరేణ వా పునః. 174
ఆభ్యాం వా భావితాన్ దద్యాత్ యోనౌ కటుకమత్స్యకాన్,

వరాహమత్స్యపిత్తాభ్యాం ల(న)క్తకాన్వా సుభావితాన్. 175
అధోహరైశ్చోర్ధ్వహరైః భావితాన్ వా సమాక్షికైః,
కిణ్వం వా సగుడక్షారం దద్యాద్యోనివిశోధనమ్. 176
రక్తపిత్తహరం క్షారం లేహయేన్మధుసర్పిషా,
లశునం మదిరాం తీక్ష్ణాం మత్స్యాంశ్చాస్యై ప్రయోజయేత్. 177
వస్తిం సక్షీరగోమూత్రం సక్షారం దాశమూలికం,
అదృశ్యమానే రుధిరే దద్యాద్గుల్మప్రభేదనమ్. 178

వ్యా. నువ్వులను వేయించి పొడిచేసి యవక్షారమును చేర్చియైనను, ఆనువ్వుల పొడిని బొంతజెముడుపాలలో కలిపి యైనను, మోదుగక్షారమునందును బొంతజెముడు పాలయందును భావనచేయబడిన కటుమత్స్యములనైనను, పందియొక్కయు చేపయొక్కయు పిత్తములలో భావనచేయబడిన కటుమత్స్యములనైనను, అధోదోషహరము లగు విరేచనద్రవ్యములయందైనను ఊర్ధ్వదోషహరవమనద్రవ్యములయందైనను, భావన చేయబడి తేనెతో గూడిన గుడ్డములనైనను యోనివిశోధనమునకై యోనిలో నుంచవలెను. లేక సురాబీజమును బెల్లమును సర్జక్షారమును ఒకటిగ గూర్చి యోనియం దుంచవలెను.

మరియు రక్తపిత్తహరముగ జెప్పబడిన క్షారమును తేనెతోను నేతితోను కలిపి లేహముగ జేసి నాకించవలెను. వెల్లుల్లిపాయలను తీక్ష్ణమైన మద్యమును మత్స్యములను రక్తపిత్తరోగి కియ్యవలెను. అంతటను రక్తము వెడలనిచో దశమూలవస్త్యౌషధములలో పాలను గోమూత్రమును సర్జక్షారమును కలిపి ఉత్తరవస్తిని గుల్మమును భేదించుటకై ప్రయోగించవలెను.

రక్తగుల్మమున నాహారము, పానీయ్యము.

మూ. ప్రవర్తమానే రుధిరే దద్యాన్మాంసరసౌదనం,
ఘృతతైలేన చాభ్యఙ్గం పానార్థం తరుణీం సురామ్. 179

వ్యా. పైజెప్పిన విధానముచే రక్తము బైటవెడలుచున్నయెడ మాంసరసముతో గూడిన యన్నమును బెట్టవలెను. పిమ్మట నేతిచేతను తైలముచేతను అభ్యంగనము చేయించి, త్రాగుటకు వారుణియను మద్యము నియ్యవలెను.

రక్తాతిప్రవృత్తియందు చికిత్స.

మూ. రుధిరేఽతిప్రవృత్తే తు రక్తపిత్తహరీః క్రియాః,
కార్యాః, వాతరుగార్తాయాః సర్వాః వాతహరీః పునః. 180

వ్యా. పైజెప్పిన క్రియాక్రమముచేత రక్తగుల్మము భిన్నమై రక్త మధికముగ వెడలుచున్నయెడ రక్తపిత్తహరములగు చికిత్సలు చేయనగును. వాతమున బాధలు కల్గు నెడ వాతవ్యాధిహరములగు చికిత్సలన్నియు చేయదగును.

రక్తగుల్మమున రక్తాతియోగోపచారములు.

సూ. ఘృతతైలాఽవసేకాంశ్చ తిత్తిరీంశ్చరణాయుధాన్,
సురాం సమణ్డాం పూర్వం చ పానమమ్లస్య సర్పిషః. 181
ప్రయోజయేదుత్తరం వా జీవనీయేన సర్పిషా,
అతిప్రవృత్తే రుధిరే సతి క్తేనాఽనువాసనమ్. 182

వ్యా. రక్తగుల్మమున రక్తం బధికముగ వెడలునెడ భుజించుటకుముందు ఘృతము లను తైలములను అవసేకము (స్నానము)లను తీతుకపిట్టమాంసమును కోడిమాంసమును సురామండమును ఉపయోగింపనగును. అమ్లరసములచే సిద్ధముచేయబడిన ఘృతమును పానముచేయదగును. భుజించిన పిమ్మట వాతరక్తచికిత్సితమున జెప్పబడిన జీవనీయ ఘృతము నుపయోగింపనగును. (లేక జీవనీయఘృతముచే నుత్తరవస్తి చేయవలెను) తిక్త రసద్రవ్యముల గూర్చి సిద్ధముచేయబడిన ఘృతముచే ననువాసనవస్తి చేయనగును.

ఉక్తవిషయానువాదము, అందు వాతగుల్మచికిత్సాసంగ్రహము.

తత్ర శ్లోకాః.—

సూ. స్నేహస్స్వేదస్సర్పిః వస్తిశ్చూర్ణాని బృంహణం గుటికాః,
వమనవిరేకౌ మోక్షః క్షతజస్య చ వాతగుల్మఘ్నమ్. 183

వ్యా. స్నేహస్వేదవిధులు, ఘృతము, వస్తివిధి, చూర్ణములు, బృంహణ (బలకర) చికిత్స, గుటికలు, వమనవిరేచనయోగములు, రక్తమోక్షణము, అను నీచికిత్సలు వాత గుల్మహరములైనవి పైని వరుసగ జెప్పబడినవి.

పిత్తగుల్మచికిత్సాసంగ్రహము.

సూ. సర్పిస్తిక్తసిద్ధం క్షీరం ప్రస్రంసనం నిరూహాశ్చ,
రక్తస్య చాఽవసేచనమాశ్వాసనసంశమనయోగాః. 184
ఉపనాహనం సశస్త్రం పక్వస్యాఽభ్యంతరప్రభిన్నస్య,
సంశోధనసంశమనే పిత్తప్రభవస్య గుల్మస్య. 135

వ్యా. పిత్తముచే గల్గిన గుల్మమునకు జెప్పిన చికిత్సాప్రకరణమున తిక్తకఘృ తము, దోషమును వెడలించుక్షీరము, నిరూహవస్తులు, రక్తమోక్షణము, రక్తమోక్షణ ముచే గల్గిన బలహీనమున శమనోపాయములు అట్టియోగములు, ఉపనాహనము, పక్వ

హైనగుల్మమునకు శస్త్రవిధానము, లోపలనే భిన్నమైన గుల్మమునకు సంశోధనము, శమనము, ఇవియన్నియు పైని క్రమముగ వివరింపబడినవి.

కఫగుల్మచికిత్సాసంగ్రహము.

మూ. స్నేహస్స్వేదో భేదః లఙ్ఘనముల్లేఖనం విరేకశ్చ,
సర్పిర్వస్తిర్గుటికాః చూర్ణమరిష్టాశ్చ సక్షారాః. 186
గుల్మస్యాఽన్తే దాహః కఫజస్యాఽగ్రేఽపనీతరక్తస్య,

వ్యా. కఫజగుల్మచికిత్సాప్రకరణమున స్నేహస్వేదవిధులు, భేదనము, లంఘనము, వమనవిరేచనములు, ఘృతయోగములు, వస్తికర్మ, గుటికలు, చూర్ణములు, అరిష్టములు, క్షారములు, రక్తవిమోక్షణపూర్వకదాహవిధి, ఇవియన్నియు వరుసగ జెప్పబడినవి.

రక్తగుల్మచికిత్సాక్రమము.

మూ. గుల్మస్య రౌధిరస్య క్రియాక్రమః స్త్రీభవస్యోక్తః. 187
పథ్యాఽన్నపానసేవా హేతూనాం వర్జనం యథాస్వంచ,
నిత్యం చాగ్నిసమాధిః స్నిగ్ధస్య చ సర్వకర్మాణి. 188

వ్యా. రక్తగుల్మమునకు సంబంధించిన క్రియాక్రమంబును రక్తగుల్మచికిత్సితమున పైని చెప్పబడినది. మరియు ఆయాగుల్మములకు సంబంధించిన పథ్యములగు నన్నపానముల సేవించువిధంబును, గుల్మముల గల్గించు హేతువుల పరివర్జనంబును, ఎల్లప్పుడును జాఠరాగ్నిని సంరక్షించుచు స్నిగ్ధశరీరునకు చికిత్సల జేయవలెననియు పైని చెప్పబడినది.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః.—

మూ. హేతుర్లిఙ్గం సిద్ధిః క్రియాక్రమః సాధ్యతాన, యోగాశ్చ,
గుల్మచికిత్సితసంగ్రహ ఏతావాన్ వ్యాహృతోఽగ్నివేశస్య. 189

వ్యా. గుల్మములు జనించుటకు కారణములు, ఆయాగుల్మములకు వేరువేరు లక్షణములు, ఆయాగుల్మముల క్రియాక్రమము, అసాధ్యత్వము, యోగములు, ఇవి యన్నియు నీగుల్మచికిత్సితాధ్యాయమున నగ్నివేశునిచే వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సితస్థానే
గుల్మచికిత్సితం నామ పఞ్చమోఽధ్యాయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను నాయుర్వేదతంత్రమున చికిత్సితస్థానమున గుల్మచికిత్సితమనునది పంచమాధ్యాయము సమాప్తము.

షష్ఠాధ్యాయము.

అవతరణిక—దక్షాధ్వరప్రస్తావము ననుసరించి రోగములకు విప్రకృష్టనిదానమును నిరూపించుతరి "హవిః ప్రాశాత్ మేహకుష్ఠానాం." (ని. అ. ౧) అనువాక్యముచేత గుల్మనిదానానంతరము ప్రమేహనిదానము చెప్పబడినది. అట్టి నిదానక్రమము ననుసరించి గుల్మచికిత్సితమును చెప్పినపిదప ప్రమేహ చికిత్సితము చెప్పబడును.—

సూ. అథాతః ప్రమేహచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. గుల్మచికిత్సితము చెప్పినపిదప క్రమాగతమైన ప్రమేహ చికిత్సితమును త్రికాలవేత్తయగు నాత్రేయు లుపదేశించెను. దానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించెదనని యర్థము.

ఆత్రేయు డగ్నివేశుని కుపదేశించుక్రమము.

మూ. నిర్మోహమానానుశయో నిరాశః పునర్వసుర్జ్ఞానతపోవిశాలః,
కాలేఽగ్నివేశాయ సహేతులిఙ్గానువాచ మేహాన్శమనంచ తేషామ్.

వ్యా. కామ-క్రోధ, లోభ, మోహాదులును, రాగద్వేషాదులును, లేని వాడును, మహత్తరమైన జ్ఞానంబును, తపోబలంబును గల యాత్రేయులు అగ్నివేశునకు ప్రమేహమునకు సంబంధించిన హేతులక్షణములను, శమనోపాయమైన చికిత్సను యుక్తమైన కాలమున నిత్తెరంగున నుపదేశించెను. (ఇచ్చట హేతులక్షణములు, నిదానస్థానముననే వివరింపబడినను శిష్యసుఖస్ఫూర్తికై ఇచ్చట మరల పేర్కొనబడియె.)

ప్రమేహములు జనించుటకు కారణములు.

మూ. ఆస్యాసుఖం స్వప్నసుఖం దధీని గ్రామ్యౌదకానూపరసాః పయాంసి,
నవాన్నపానంగుడవైకృతఞ్చ ప్రమేహహేతుః కఫకృచ్చ సర్వమ్.

వ్యా. సుఖముగ కూర్చునియుండుట, శరీరమునకు సుఖస్పర్శముగ నుండి శయ్యపై పరుండి నిదురించుట, పెరుగును, గ్రామములయందు సంచరించు జంతువులయొక్కయు, ఉదకప్రాంతముననుండు జంతువులయొక్కయు మాంసరసములను, పాలను త్రాగుట; నూతనధాన్యము, (క్రొత్తబియ్యము) వలన సిద్ధమైన యన్నమును భుజించుట, క్రొత్తనీళ్లను త్రాగుట, బెల్లమును చేర్చి చేయబడిన భక్ష్యముల తినుట, ఇవియన్నియు ప్రమేహము జనించుటకు కారణములు. మరియు కఫము వృద్ధినొందించు ఆహారవిహారము లెవ్వియైనను యవియన్నియు, ప్రమేహమును కలిగించును. (ఇచ్చట "ఆస్యాసుఖం, స్వప్నసుఖం."

అని చెప్పుటచేత శరీరమునకు సుఖకరముగ కూర్చుండుటయు, పరుండి నిదురించుటయు, ప్రమేహమునకు కారణములు అగుగాని, శరీరమునకు కష్టమును గలిగించు కఠినాస్తరణములపై కూర్చున్నను, కర్కశములగు శయ్యలపై పరుండినను, అవి శరీరమునకు సుఖకరములు గావు కావున ప్రమేహకారణములు గావని యెరుంగునది.)

కఫాదిప్రమేహములకు వేరువేరుగ సంప్రాప్తి.

మూ. మేదశ్చ మాంసం చ శరీరజం చ క్లేదం కఫో వస్తిగతః ప్రదూష్య,
కరోతి మేహాన్ సముదీర్ణముష్ణైస్తానేవపిత్తంపరిదూష్య చాపి.
క్షీణేషు దోషేష్వవకృష్యవస్తౌ ధాతూన్ ప్రమేహానని లః కరోతి, [మ్.
దోషోహివస్తింసముపేత్యమూత్రం సందూష్యమేహాఞ్జనయేద్యథాస్వ

వ్యా. కఫము ప్రకోపమునొంది వస్తి(మూత్రాశయము)యందు చేరి శరీరమందలి మేదస్సును మాంసమును ద్రవపదార్థములను జెరచి కఫప్రమేహముల గలిగించును. ఉష్ణవీర్యములయిన పదార్థముల సేవించుటచే పిత్తము ప్రకుపితమై పైజెప్పిన మేదస్సు మొదలగువానిని చెరచి మూత్రాశయమునజేరి, పిత్తప్రమేహముల గలిగించును. పిత్తకఫములు రెండును క్షీణించియున్నపుడు వాతము వస్తియందు జేరి ప్రకోపము నొంది ధాతువులను చెరచి వాతప్రమేహముల కలిగించును. మరియు దోషము ప్రకోపమునొంది వస్తియందు జేరి యందలి మూత్రమును జెరచి ఆయాదోషానుగుణముగ పైజెప్పిన కఫాదిప్రమేహముల గలిగించును.

ప్రమేహముల సాధ్యాసాధ్యవిభాగము.

మూ. సాధ్యాః కఫోత్థాః దశ, పిత్తజాః షట్
యాప్యాః, న సాధ్యాః పవనాచ్చతుష్కాః,
సమక్రియత్వాత్ విషమక్రియత్వాత్
మహాత్యయత్వాచ్చ యథాక్రమం తే. 7

వ్యా. కఫప్రకోపమున గల్గు ప్రమేహములు పదియు, కఫరూపమైన దోషమునకును మేదస్సు మున్నగు దూష్యములకును, సమానమైన కటుతిక్తాద్యౌషధప్రయోగము చేయుటకు తగియుండుటవలన అయ్యవి సాధ్యము లగును.

పిత్తమున జనించినప్రమేహము లారును పిత్తరూపమైన దోషమునకును, దూష్యములకును, పరస్పరవిరుద్ధమైన చికిత్స జేయవలసి యుండుటంజేసి, అయ్యవి యాప్యము లగును.

వాతముచే జనించిన నాల్గు ప్రమేహములును గంభీరములగు మజ్జాదిధాతువులను మిక్కిలి చెరిచి కష్టమును కలిగించునవి కావున అయ్యవి యసాధ్యములు.

ప్రమేహసామాన్యముగ దోషదూష్యవిభాగము.

మూ. కఫస్సపిత్తః పవనశ్చ దోషాః, మేదోఽస్రశుక్రామ్బువసాలసీకాః,
మజ్జారసౌజఃపిశితంచదూష్యాః(దూష్యం) ప్రమేహిణాంవింశతి రేవమేహాః.

వ్యా. కఫము, పిత్తము, వాతము, ఈమూడును ప్రమేహముగల రోగులకు దోషములగును. మేదస్సు, రక్తము, శుక్రము, జలము, వస, లసీక, మజ్జ, రసము, ఓజస్సు, మాంసము, అనునీపదియు దూష్యము లగును. మరియు నట్టిదోషదూష్యములసంబంధమున గల్గు ప్రమేహములు ఇరువదివిధములుగ నుండును.

దశవిధకఫప్రమేహముల ప్రత్యేకగుణములు.

మూ. జలోపమం చేక్షురసోపమం వా ఘనం ఘనం చోపరి విప్రసన్నమ్,
శుక్లం సశుక్రంశిశిరంశనైర్వా లాలేవవా వాలుకయాయుతం వా.
విద్యాత్ ప్రమేహాన్ కఫజాన్ దశైతాన్

వ్యా. ఉదకమును బోలియైనను, చెరకురసమునకు సమానముగనైనను, మెండుగనైనను, మూత్రము నొకపాత్రలో పట్టి కొంతకాల ముంచినచో, నడుగున ఘనీభవించి పైభాగమున తేటగనైనను, తెల్లనిరంగు కల్గియైనను శుక్రముతో కూడియైనను, చల్లగనైనను, మెల్లమెల్లగనైనను, జొల్లుతో సమానమై తంతివలెనైనను, ఇసుకవంటి కఫఖండములతో కూడియైనను, మూత్రము వెడలినచో నీపదివిధములైన కఫగుణములు కల ప్రమేహములు పదియు కఫప్రకోపమున జనించినవని యెరుంగునది.

(పైజెప్పిన గుణములు పదియును కఫమునకు సంబంధించినవి కావున వానిలో నొక్కొకగుణము కల్గియైనను, లేక కొన్ని కలిసియైనను జనించిన ప్రమేహములు పదియును కఫమున సంభవించినవి. వీనికొక్కొకటికిని ఆయాగుణభేదమునుబట్టి వరుసగ ఉదక-ఇక్షు-సాంద్ర, సాంద్రప్రసాద-శుక్ల-శుక్ర-శీత-సికతా-శనైః - లాలామేహము లని వేరువేరు నామభేదములచే వ్యవహరింపబడును. ఈవిషయము నిదానస్థానమున "తత్ర శరీరక్లేదస్తు...శ్లైష్మికై రేభిర్దశభిర్గుణైరుపసృజ్యతే...... శ్వేత-శీత-మూర్త-పిచ్ఛిల అచ్ఛ-స్నిగ్ధ-గురు-ప్రసాద-మధుర-సాన్ద్రమన్దైః...తత్సమాఖ్యం గౌణం నామ విశేషం ప్రాప్నోతి." (ని-అ-౪-వాక్యము ౧౦) అనువాక్యముచేతను; "తే ఖల్విమే దశ ప్రమేహా నామ విశేషేణ భవన్తి తద్యథా—ఉదకమేహాశ్చ...లాలామేహశ్చేతి." (ని. అ. ౪.

వా. ౧౧) అనువాక్యముచేతను వివరింపబడినది. మరియు వీనిప్రత్యేకలక్షణంబులును నిదానస్థానమున విస్తృతముగ జెప్పబడినవి కావున నచ్చట చూచునది.)

షడ్విధపిత్తప్రమేహప్రత్యేకగుణములు.

మూ. క్షారోపమం కాలమథాపి నీలం,
హారిద్రమాఞ్జిష్ఠమథాపిరక్తం ఏతాన్ ప్రమేహాన్ షడుశన్తిపిత్తాత్.

వ్యా. పిత్తప్రకోపమున జనించిన ప్రమేహము లారును వేరువేరుగ క్షారమును బోలిన రసగంధాదులు కల్గియైనను, మసితో సమానముగ నల్లనిరంగు కల్గియైనను, నీల వర్ణము కల్గియైనను, పసుపురంగు కల్గియైనను, మంజిష్ఠనిబోలినరంగు కల్గియైనను, రక్తము వంటి యెరుపురంగు కల్గియైనను వెడలును.

ఇవి పిత్తమునకుంగల క్షారాదిగుణము లారును కల్గియుండుటం జేసి వరుసగ-క్షార-కాల-నీల-హారిద్ర-మంజిష్ఠా-రక్తమేహములని వరుసగ బేర్కొనంబడును. వీనివివరణ మంతయు నిదానస్థానమున''తేషామపి చ పిత్తగుణవిశేషేణ...పూర్వవద్వ్యాఖ్యాతా భవన్తి.'' అని యుపక్రమించి చెప్పబడినది.

చతుర్విధవాతికప్రమేహములగుణవివరణము.

మూ. మజ్జౌజసా వా వసయాన్వితం వా లసీకయా వా సతతం విబద్ధం,
చతుర్విధంమూత్రయతీహ వాతాత్ శేషేషు ధాతుష్వపకర్షితేషు.

వ్యా. శరీరమునందలి మజ్జతోనైనను, మధురస్వభావముకలయోజస్సుతోనైనను, వస(మాంసస్నేహము)తోనైనను,లసీక (త్వఙ్మాంసముల రెంటికినడుమ నుండుద్రవము)తో నైనను కూడి మూత్రము వెడలినయెడ నీనాల్గును వాతజప్రమేహములు.(ఈనాల్గిటితో మజ్జతో కూడినది మజ్జామేహమనియు, ఓజస్సుతో కూడినది మధుమేహమనియు, వసతో కూడినది వసామేహమనియు, లసీకతో కూడినది హస్తిమేహమనియు చెప్పబడును. ఈనాల్గు వాతికప్రమేహముల వివరమంతయు నిదానస్థానమున నాల్గవయధ్యాయమున తంత్రకారులచే విస్తరింపబడినది.)

మరియు పైజెప్పిన వసాదిప్రమేహములలో తక్కిన రక్తాదిధాతువులు వాత ప్రకోపమునం జేసి శుష్కించినపుడు పై వివరించిన క్రమమున సంభవించును. లసీకా లక్షణమును ''యన్మాంసత్వగన్తరే ఉదకం, తల్లసీకాశబ్దం లభతే.'' అని తంత్రకారులు చెప్పియున్నారు.

ప్రమేహసామాన్యలక్షణములు.

మూ. వర్ణంరసంస్పర్శమథాపిగన్ధం యథాస్వదోషం భజతే ప్రమేహః,
శ్యావారుణో వాతకృతఃసశూలఃమజ్జాదిసాద్గుణ్యముపైత్యసాధ్యః. 12

వ్యా. పైజెప్పిన కఫజాదిప్రమేహముల వర్ణంబును, రసంబును, గంధంబును ఆయాదోషమునకు అనుగుణముగ కలిగియుండును. వాతమువలన కలిగిన ప్రమేహము నందు శ్యామవర్ణంబైనను, రక్తవర్ణంబైనను కలిగి, పోటు మున్నగు బాధలతో కూడి మజ్జ వసాదులకు సమానమైన గుణముతో కూడియుండును. ఇయ్యది మిక్కిలి యసాధ్యము.

ప్రమేహసామాన్యపూర్వరూపములు.

మూ. స్వేదోఽఙ్గగన్ధః శిథిలాఙ్గతా చ శయ్యాసనస్వప్నసుఖే రతిశ్చ,
హృన్నేత్రజిహ్వాశ్రవణోపదేహః ఘనాఙ్గతా కేశనఖాతివృద్ధిః.
శీతప్రియత్వం గలతాలుశోషః మాధుర్యమాస్యే కరపాదదాహః,
భవిష్యతో మేహగదస్య రూపం మూత్రేఽభిధావన్తిపిపీలికాశ్చ.

వ్యా. శరీరముపై చెమట పట్టుట, ఒడలిపై దుర్గంధము, అవయవములు శిథిలములై (సడలి) యుండుట, పరుండియుండుటయందును కూర్చొనియుండుటయందును నిదురించుటయందును కల్గుసుఖమును గోరుట, హృదయమునందును కన్నులయందును నాలుకయందును చెవులయందును మురికి చేరి యుబ్బినట్లుండుట, అవయవములు బలిసి యుండుట, వెండ్రుకలును గోళ్లును మిక్కిలి వృద్ధినొందుట, చలువనుగోరుట, కంఠం బును తాలువులును శోషించుట, నోరు తీపికల్గి యుండుట, అరకాళ్లయందును అరచేతుల యందును మంట పుట్టుట, మూత్రమున చీమలు మూగియుండుట, ఇవి యన్నియు ప్రమేహము కల్గుటకుముందు కల్గు పూర్వరూపములు.

ప్రమేహచికిత్సాక్రమము.

మూ. స్థూలః ప్రమేహీ బలవానిహైకః కృశస్తథైకః పరిదుర్బలశ్చ,
సంబృంహణం తత్రకృశస్య కార్యం సంశోధనందోషబలాధికశ్చ.
స్నిగ్ధస్యయోగావివిధాః ప్రయోజ్యాః కల్పోపదిష్టామలశోధనాయ,
ఊర్ధ్వం తథాధశ్చ మలేఽపనీతే మేహేషు సన్తర్పణమేవ కార్యమ్.

వ్యా. ప్రమేహరోగము గలమనుజుడు నొకడు, శరీరము స్థూలమై దోషము లును, శరీరంబున బలిష్ఠంబులైయుండును. వేరొకడు శరీరము చాల కృశించి మిక్కిలి

బలహీనుడై యుండు. అట్టియెడ కృశించియుండువానికి బృంహణ (శరీరపుష్టికరమైన) చికిత్స చేయనగును. దోషబలాధికునకు తొలుత స్నిగ్ధునిగ జేసి కల్పస్థానమున చెప్పిన మలశోధనయోగముల ప్రయోగించి వమనవిరేచనమూలమున ఊర్ధ్వాధోమార్గముల నుండి మలమును వెడలింపజేయనగును. ఇత్తెరంగున విధ్యుక్తప్రకారము మలమును వెడలించినపిదప అట్టిరోగికి సంతర్పణము జేయుటయే మంచిది.

ప్రమేహరోగికి అపతర్పణనిషేధము, దాన గల్గు నుపద్రవములు.

మూ. గుల్మః క్షయో మేహనవస్తిశూలంమూత్రగ్రహాశ్చాప్యపతర్పణేన,
ప్రమేహిణస్స్యుఃపరితర్పణాని కార్యాణితస్మాత్ ప్రసమీక్ష్యవహ్నిమ్.

వ్యా. ప్రమేహరోగము గలవానికి అపతర్పణరూపమైన చికిత్స చేసినయెడ గుల్మము, క్షయము, మేఢ్రమునందును వస్తియందును, పోటు, మూత్రబంధము, అను నీయుపద్రవములు కలుగును. కావున ప్రమేహరోగికి సంతర్పణచికిత్సనే జేయవలయునుగాని అపతర్పణము ఒకప్పుడును చేయంజనదు. అట్టి సంతర్పణమును గూడ జాఠరాగ్నిబలమును గమనించి తదనుగుణముగ జేయనగును.

ప్రమేహమున సంశమనవిధి.

మూ. సంశోధనంనార్హతియఃప్రమేహీతస్యక్రియాసంశమనీప్రయోజ్యా,

వ్యా. సంశోధనమునకు అర్హుడు కాని ప్రమేహరోగికి సంశమనరూపచికిత్సను ప్రయోగించవలయును.

ప్రమేహహరమన్థ-చూర్ణ-లేహాదులు.

మూ. మన్థాః కషాయాః యవచూర్ణలేహాః
ప్రమేహశాన్త్యై లఘవశ్చ భక్ష్యాః. 18
యే విష్కిరా యే ప్రతుదా విహఙ్గా
స్తేషాం రసైర్జాంగలజైర్మనోజ్ఞైః,
యవౌదనం రూక్షమథాపి వాట్య
మద్యాత్ (మద్యాఞ్) ససూక్తాన్సపి చాప్యపూపాన్. 19
ముద్గాదియూషైరథ తిక్తశాకైః
పురాణశాల్యోదనమాదదీత,
దన్తీఙ్గుదీతైలయుతం ప్రమేహీ
తథాతసీసర్షపతైలయుక్తమ్. 20

సషష్టికం స్యాత్తృణధాన్యమన్నం
యవప్రధానస్తు భవేత్ప్రమేహీ,
యవస్య భక్ష్యాన్వివిధాంస్తథాద్యా
త్కఫప్రమేహీ మధుసమ్ప్రయుక్తాన్. 21

వ్యా. మంథములు, కషాయములు, యవచూర్ణములు, లేహములు, లఘుగుణము
గ తేలికగ జీర్ణమగు భక్ష్యములు, వీనిని ప్రమేహశాంతికొరకు ఉపయోగింపనగు.
చేయు అట్టి లఘుగుణములు గల.విష్కిరముల (కాళ్లతో భూమిని చిమ్మి ఆహారమును
ఏకి తిను కోడి మున్నగువాని) యొక్కయు, ప్రతుదముల (ముక్కుతో పొడిచి
ంసాదులను కత్తుక తిను పక్షివిశేషముల) యొక్కయు, మాంసరసముల చేతను
ంగల (మెట్టప్రదేశములనుండు.) జంతువుల మనోజ్ఞమైన మాంసరసములతోడను,
వాన్నమును కలిపి భుజించవలయును. లేక యవలచే సిద్ధమయిన సత్తుపిండిని అపూప
లనైనను భుజింపవలయును. మరియు ప్రాతవియగు రాజనముల బియ్యముచే సిద్ధ
న యన్నమును, పెసలపప్పు మున్నగువానికట్టుచేతను, చేదుగల ఆకుకూరతోడను
పి భుజించవలయును. అరువదివాళ్ల సంబాపుబియ్యపు అన్నమును దంతీతైలము గార
యనూనె అగసినూనె, ఆవనూనె అను నీతైలములతో కలిపి భుజింపవలయును.
ణధాన్యములగు నీవారములు మున్నగువానియన్నమునైనను, పైజెప్పిన తైలములతో
ర్చి భుజింపనగును. ప్రమేహరోగి ఆహారమునకై యవలనే ముఖ్యముగ నుపయో
పవలయును. మరియు యవలచే జేయబడిన పలుదెరంగులైన భక్ష్యములను తేనెలో
రిపి కఫప్రమేహము గలరోగి తినవలయును.

ప్రమేహహార సంతర్పణములు.

సా. నిశిస్థితానాం త్రిఫలాకషాయే
స్స్యుస్తర్పణాః క్షౌద్రయుతా యవానాం,
తాన్సీధుయుక్తాన్ప్రపిబేత్ప్రమేహీ
ప్రాయోగికాన్మేహవధార్థమేవ. 22
యే శ్లేష్మమేహే విహితాః కషాయాః
తైర్భావితానాం చ పృథగ్యవానామ్,
సక్తూనపూపాన్సగుడాన్సధానా
న్భక్ష్యాంస్తథాన్యాన్వివిధాంశ్చ ఖాదేత్. 23
ఖరాశ్వగోహంసపృషద్భృతానాం (గోధేనుకసంభృతానాం)
తథా యవానాం వివిధాశ్చ భక్ష్యాః,

దేయా స్తథా వేణుయవా యవానాం
కల్పేన గోధూమమయాశ్చ భక్ష్యాః. 24

వ్యా. యవలను త్రిఫలాకషాయమున నొకరాత్రి యూరబెట్టి వానితో సిద్ధము చేయబడిన సత్తుపిండి మున్నగువానిని తేనెతో గలిపి యైనను శీధువను మద్యముతో గూర్చి యైనను సంతర్పణమునకై ప్రమేహరోగి యుపయోగించవలెను. ఇత్తెరంగున కొంతకాల మలవాటుచేసి యుపయోగించినచో మేహము శమించును.

మరియు:—యవలను "హారీతకీకట్ఫల......మధుసంప్రయుక్తాః" అని చెప్ప బడు కఫప్రమేహహరకషాయములయందు వేరువేరుగ భావనజేసి ఆయవలచే సిద్ధము చేయబడిన సత్తుపిండిని, అపూపముల(రొట్టెల)ను, బెల్లముతో గూడి వేపుడుబియ్యమును, ఇతరములగు పలుదెరంగులైన భక్ష్యములను తినవలెను.

మరియు:—గాడిదెలు, గుఱ్ఱములు, ఎద్దులు, హంసలు, పొడలయిఱ్ఱి(ఆవులు) అనునీజంతువులకు యవలను మేతగా బెట్టి యాజంతువులు దానిని తిని పేడవేసినచో అందుండు యవలను గ్రహించి దానిపిండిచే చేయబడిన రొట్టెలు మున్నగు భక్ష్యములను ప్రమేహరోగి యుపయోగింపవలెను. మరియు వెదురుబియ్యమును గోధుమలను కూడ పైని యవలకు జెప్పిన కల్పనాప్రకారము భక్ష్యముల జేసి యుపయోగింపవలెను. (ఇచ్చట "గోధేనుకసంభృతానామ్" అనుపాఠమే సమంజసముగనున్నది).

ప్రమేహమున సంశోధనాదివిధి.

మూ. సంశోధనోల్లేఖనలఙ్ఘనాని కాలే ప్రయుక్తాని కఫప్రమేహాన్,
జయన్తి; పిత్తప్రభవాన్ విరేకః సంతర్పణస్సంశమనో విధిశ్చ. 25

వ్యా. సంశోధనము (మలాదులనూర్ధ్వాధోమార్గములనుండి వెడలించునవి), ఉల్లేఖనము (వమనముచేయించునది), లంఘనము, అనునీమూడుతెరంగులైన చికిత్సలను యుక్తకాలమున చేసినచో కఫప్రమేహములను హరించును. విరేచనము, సంతర్పణము, సంశమనము, అనువానిని యుక్తకాలమున చేసినచో పిత్తప్రమేహముల శమింపజేయును. (ఇచ్చట సంశోధనశబ్దముచేతనే వమనముకూడ బోధింపబడినను కఫప్రమేహమున వమనమునకు ప్రాశస్త్యమును జూపుటకై మరల ఉల్లేఖనశబ్దముచే జెప్పబడెను. పిత్తప్రమేహములు సామాన్యముగ యాప్యము లైనను పిత్తహరమని యుద్దేశించి "జయన్తి" అని నిర్దేశింపబడినది. లేక "సాధ్యాస్తు మేదో యది న ప్రదుష్టమ్" అనువాక్యముచేత పిత్తప్రమేహములు కూడ మేదస్సు దుష్టము కానియెడ సాధ్యములగునని చెప్పబడినదికావున అట్టి సాధ్యకోటిలో చేరిన పిత్తప్రమేహముల నుద్దేశించి "జయన్తి" అని చెప్పబడినదని యెరుంగునది.

ప్రమేహసామాన్యముగ నుపయోగింపదగిన రెండు కషాయయోగములు.

మూ. దార్వీం సురాహ్వాం త్రిఫలాం సముస్తాం
కషాయముత్క్వాథ్య పిబేత్ప్రమేహీ,
క్షౌద్రేణ యుక్తామథవా హరిద్రాం
పిబేద్రసేనామలకీఫలానామ్. 26

వ్యా. మ్రానిపసుపు, దేవదారు, త్రిఫలములు, తుంగగడ్డలు, ఈదినుసులను సమభాగముగ గూర్చి విధ్యుక్తప్రకారము కషాయము కాచి అందు తేనె చేర్చి ప్రమేహము కలవారు త్రాగవలెను. లేక మ్రానిపసుపును ఉసిరికకాయలరసమున కలిపియైనను త్రాగవలెను. (ఈరెండు యోగములును ప్రమేహసామాన్యముగ నుపయోగింపదగును.)

కఫజప్రమేహములకు పదికషాయయోగములు.

మూ. హరీతకీకట్ఫలముస్తలోధ్రం; పాఠావిడంగార్జునధన్వనాశ్చ;
ఉభే హరిద్రే తగరం విడంగం; కదంబసాలార్జునదీప్యకాశ్చ. 27
దార్వీ విడంగం ఖదిరో ధవశ్చ సురాహ్వకుష్ఠాగురుచన్దనాని;
దార్వ్యగ్నిమన్థౌ త్రిఫలాసపాఠా; పాఠాచమూర్వాచతథాశ్వదంష్ట్రా.
యవాన్యుశీరాణ్యభయా గుడూచీ; చవ్యాభయాచిత్రకసప్తపర్ణాః,
పాదైః కషాయాః కఫమేహినాన్తే దశోపదిష్టా మధుసంప్రయుక్తాః.

వ్యా. 1. కరక్కాయలు, కాయఫలము, తుంగగడ్డలు, లొద్దుగుపట్ట, వీనికషాయమునైనను; 2. చిరుబొద్ది, వాయువిడంగములు, మద్దిపట్ట, చంద్రచెక్క వీనికషాయమునైనను; 3. పసుపు, మ్రానిపసుపు, గ్రంథితగరము, వాయువిడంగములు, వీనికషాయమునైనను; 4. కడిమిపట్ట, యేపిచెక్క, మద్దిపట్ట, ఓమము, వీనికషాయమునైనను; 5. మ్రానిపసుపు, వాయువిడంగములు, చంద్రచెక్క, వెలిచంద్రచెక్క, వీనికషాయమునైనను; 6. దేవదారుచెక్క, చెంగల్వకోష్టు, అగరు, శ్రీగంధముచెక్క, వీనికషాయమునైనను; 7. పసుపు, కూరనెల్లి, త్రిఫలములు, చిరుబొద్ది, వీనికషాయమునైనను; 8. చిరుబొద్ది, చాగపట్ట, పల్లేరు, వీనికషాయమునైనను; 9. ఓమము, వట్టివేళ్లు, కరక్కాయలు, తిప్పతీగె, వీనికషాయమునైనను; 10. చవ్యము, కరక్కాయలు, చిత్రమూలము, కానుగపట్ట, వీనికషాయమునైనను; (పైజెప్పిన పదివిధములైన కషాయములలో నెద్దానినైనను.) తేనె కలిపి కఫజప్రమేహములయందు త్రాగింపవలయును. (పైశ్లోకములలో

ఒక్కొక్కపాదశ్లోకముచే చెప్పబడినద్రవ్యములు ఒక్కొక్కకషాయయోగముగ నుపయోగించినచో పదికషాయయోగము లగునని యెరుంగునది.)

పిత్తప్రమేహహారకకషాయయోగములు.

మూ. ఉశీరలోధ్రాఞ్జన (ర్జున) చందనానాం
ఉశీరముస్తామలకాభయానాం;
పటోలనిమ్బామలకామృతానాం;
ముస్తాభయాపద్మకవృక్షకాణామ్. 30

లోధ్రాంబుకాలీయకధాతకీనాం;నిమ్బార్జునామ్రాతనిశోత్పలానాం;
శిరీషసర్జార్జునకేశరాణాం; ప్రియంగుపద్మోత్పలకింశుకానామ్. 31

అశ్వత్థపాఠా(యాసా)ససవేతసానాం,కటంకటేర్యుత్పలముస్తకానాం;
పైత్తేషుమేహేషుదశప్రదిష్టాః, పాదైఃకషాయామధుసంప్రయుక్తాః.

వ్యా. 1. వట్టివేళ్లు, లొద్దుగుచెక్క, మద్దిపట్ట, శ్రీగంధము,వీనికషాయమునైనను; 2. వట్టివేళ్లు, తుంగగడ్డలు;ఉసిరికకాయవొలువు, కరక్కాయలు, వీనికషాయమునైనను; 3. చేదుపొట్ల, వేపపట్ట, ఉసిరికకాయలు, తిప్పతీగె, వీనికషాయమునైనను; 4. తుంగగడ్డలు, కరక్కాయలు, పద్మకము, కొండిశపాలగింజలు వీనికషాయమునైనను; 5.లొద్దుగచెక్క, ఫురువేరు, మ్రానిపసుపు, ఆరెపువ్వు వీనికషాయమునైనను; 6. వేపపట్ట, మద్దిపట్ట, కొండమామిడిపట్ట, పసుపుకలువగడ్డలు, వీనికషాయమునైనను; 7. దిరిసెనపుపట్ట, అందుగుపట్ట, మద్దిపట్ట, నాగకేసరములు వీనికషాయమునైనను;8. ప్రేంకణపుచెక్క,యెఱ్ఱతామర, నల్లకలువదుంప, మోదుగుపూలు వీనికషాయమునైనను; 9. రావిపట్ట, చిరుబొద్ది, వేగిసపట్ట, ప్రబ్బలి వీనికషాయమునైనను; 10. మ్రానిపసుపు, నల్లకలువగడ్డలు, తుంగగడ్డలు వీని కషాయమునైనను; (పైజెప్పబడిన పదికషాయయోగములలో నెద్దానినైనను) తేనెగూర్చి పిత్తప్రకోపమున గలిగిన ప్రమేహములయందు త్రాగింపనగును. (ఇచ్చటగూడ పైశ్లోకములలో నొక్కొక్కపాదముచే చెప్పబడిన ద్రవ్యములు ఒక్కొక్కకషాయయోగమని యెరుంగునది.)

కషాయోపయోగవిధియు, వాతానుబంధ ప్రమేహచికిత్సయు.

మూ. సర్వేషు మేహేషు మతౌ తు పూర్వౌ
కషాయయోగౌ, విహితాస్తు సర్వే,
మన్థస్య పానే యవభావనాయాం
స్యుర్భోజనే పానవిధౌ పృథక్చ. 33

సిద్ధాని తైలాని ఘృతాని చైవ
దేయాని (యోజ్యాని) మేహేష్వనిలాత్మకేషు,
మేదః కఫశ్చైవ కషాయయోగైః
స్నేహైశ్చ వాయుః శమమేతి తేషామ్. 34

వ్యా. పైజెప్పిన కషాయయోగములలో మొదట "దార్వీం సురాహ్వా...... అథ వా హారిద్రాం పిబేద్రసేనామలకీఫలానాం." అని చెప్పబడిన కషాయయోగములు రెండును ప్రమేహములయం దన్నిటియందును నుపయోగింపదగును. కఫపిత్తముల నుద్దేశించి వేరువేరుగ జెప్పబడిన పదేసికషాయయోగములును కఫ పిత్తములకు వేరువేరుగ నుపయోగింపదగును. మరియు నాకషాయయోగములు, మంథపానమునకును, యవలను భావనచేయుటకును, అన్నపానములను సంస్కరించుటకును, వేరువేరుగ కఫపిత్తప్రమేహములకు నుపయోగింపదగును.

మరియు పైజెప్పిన కషాయముల జేర్చి పక్వముజేయబడిన తైలములను, ఘృతములను, వాతమును అనుబంధము గల కఫప్రమేహములయందును, పిత్తప్రమేహములయందును నుపయోగింపదగును. అట్లు జేసినచో కషాయయోగములచేత కఫమేదస్సులును, స్నేహములచేత వాతంబును శమించును.

(ప్రమేహములు జనించునపుడే వాతమును ప్రధానముగ జేసి జనించిన ప్రమేహములు అసాధ్యములు గాన వానికి ప్రత్యేకచికిత్స లేదు. కావున ఇచ్చట "అనిలాత్మకేషు" అను స్థలమున ఉత్పత్త్యనంతరము వాతము అనుబంధముగా గల కఫపిత్తప్రమేహముల నుద్దేశించి "సిద్ధాని తైలాని" అని తైలఘృతయోగములు చెప్పబడెనని యెరుంగునది.)

కఫపిత్తప్రమేహములయందు కంపిల్లకాది చూర్ణప్రయోగము.

మూ. కంపిల్లసప్తచ్ఛదశాలజాని వైభీతరౌహీతకకౌటజాని,
కపిత్థపుష్పాణి చ చూర్ణితాని క్షౌద్రేణ లిహ్యాత్కఫపిత్తమేహీ.
పిబేద్రసేనామలకస్య వాపి కల్కీకృతాన్యక్షసమాని కాలే,
జీర్ణే చ భుఞ్జీత పురాణమన్నం మేహీ రసైర్జాంగలజైర్మనోజ్ఞైః. 36

వ్యా. కంపిల్లకము, యేడాకులపొన్న, గుగ్గిలము, తాండ్రకాయలు, ములుమోదుగ పట్ట, కొడిశపాలవిత్తులు, వెలగపువ్వులు వీని నన్నిటిని సమభాగముగ జేర్చి చూర్ణము

చేసి తేనెలో కలిపి కఫప్రమేహము గలవారును, పిత్తప్రమేహము గలవారును ఉపయోగింపనగును. లేక పైజెప్పిన ద్రవ్యములను కల్కముచేసి ఉసిరికకాయలరసమున అక్షప్రమాణమును కలిపి యుక్తమైనకాలమున త్రాగవలయును. ఆయౌషధము జీర్ణమైనపిదప ప్రాతబియ్యపుటన్నమును మనోహరములైన జాంగలజంతువులయొక్క మాంసరసముతో జేర్చి భుజించవలయును.

ప్రమేహములయందు అనుబంధరూపమైన వాతచికిత్స.

మూ. దృష్ట్వానుబంధం పవనాత్కఫస్య పిత్తస్య వా స్నేహవిధిర్వికల్ప్యః,
తైలం కఫేస్యాత్స్వకషాయసిద్ధంపిత్తేఘృతంపిత్తహరైః కషాయైః.

వ్యా. ప్రమేహములయందు వాతమునకు కఫముతోనైనను అనుబంధము కలిగినపుడు స్నేహకల్పనమును వేర్వేరుగ చేయనగును. అందు కఫప్రమేహము వాతమనుబంధముగ నున్నయెడ పైజెప్పబడిన కఫప్రమేహహరద్రవ్యకషాయములగూర్చి సిద్ధముచేయబడిన తైలము నుపయోగింపతగును. పిత్తప్రమేహములయందు వాతము అనుబంధముగా నున్నపుడు పిత్తహరద్రవ్యకషాయముతో కూర్చి సిద్ధముచేయబడిన ఘృతమును ప్రయోగింపతగును.

దోషసంసర్గజప్రమేహమున త్రికంటకాదిస్నేహము.

మూ. త్రికంటకాశ్మంతకసోమవల్కైః భల్లాతకైః సాతివిషైః సలోధ్రైః,
వచాపటోలార్జుననిమ్బముస్తైః హారిద్రయా పద్మకదీప్యకైశ్చ. 38
మంజిష్ఠయా చాగురుచన్దనైశ్చ సర్వైస్సముస్తైః కఫవాతజేషు,
మేహేషు తైలంవిపచేత్,ఘృతంతు పైత్తేషు,మిశ్రం త్రిషులక్షణేషు.

వ్యా. పల్లేరు, పాషాణభేది, (పిండిబొద్దిచెట్టు,) తెల్లచంద్ర, నల్లజీడిగింజలు, అతివస, లొద్దుగు, వస, చేదుపొట్ల, మద్ది, వేపపట్ట, తుంగగడ్డలు, పసుపు, పద్మకము, ఓమము, మంజిష్ఠి, అగరు, చందనము వీనినన్నిటిని కషాయకల్కములచేసి తైలమును విధ్యుక్తప్రకారము పక్వముచేసి కఫవాతములచే కల్గిన ప్రమేహములయందు ఉపయోగింపనగును. మరియు నాద్రవ్యములు గూర్చి సిద్ధముచేయబడిన ఘృతమును పిత్తానుబంధమైన ప్రమేహములయందు నుపయోగింపనగును. త్రిదోషలక్షణములు గల ప్రమేహములయందు ఘృతతైలముల రెంటిని గలిపి పైజెప్పిన ద్రవ్యముల గూర్చి సిద్ధముచేసి యుపయోగించునది.

త్రిఫలాదికషాయయోగము.

మూ. ఫలత్రికందారునిశాంవిశాలాంముస్తాంచనిఃక్వాథ్యనిశాంసకల్కాం,
పిబేత్కషాయంమధుసంప్రయుక్తంసర్వప్రమేహేషు సముద్ధతేషు.

వ్యా. త్రిఫలములు, మ్రానిపసుపు, పెద్దపాపర, తుంగగడ్డలు, పసుపు వీని నన్నిటిని సమభాగములుగ కూర్చి కషాయము కాచి అందు తేనె చేర్చి మిక్కిలి తీవ్రముగ నుండు ప్రమేహము లన్నిటియందును త్రాగవలయును.

ప్రమేహహరమధ్వాసవము.

మూ. లోధ్రంశటీంపుష్కరమూలమేలాం మూర్వాం విడంగంత్రిఫలాం
యవానీం, చవ్యం ప్రియంగుం క్రముకం విశాలాం కిరాతతిక్తం
కటురోహిణీం చ. 41

భార్జీనతంచిత్రకపిప్పలీనాం మూలం సకుష్ఠాతివిషం సపాఠం,
కళింగకాః కేశరమిన్ద్రసాహ్వాం నఖం సపత్రం మరిచం ప్లవం చ.
ద్రోణేఽంభసః కర్షసమాని పక్త్వా పూతే చతుర్భాగజలావశేషే,
రసేఽర్ధభాగం మధునః ప్రదాయ పక్షం నిధేయో ఘృతభాజనస్థః.
మధ్వాసవోఽయం (లోధ్రాసవోయం) కఫపిత్తమేహాః క్షిప్రం
నిహన్యాత్ ద్విపలప్రయోగాత్, పాణ్డ్వామయార్శాంస్యరుచిం
గ్రహణ్యా దోషం కిలాసం వివిధం చ కుష్ఠమ్. 44

(ఇతి మధ్వాసవః.)

వ్యా. లొద్దుగు, కచోరములు, పుష్కరమూలము, ఏలకులు, చాగపట్ట, వాయువిడంగములు, త్రిఫలములు, ఓమము, చవ్యము, ప్రేంకణము, పోకచెక్కలు, పెద్దపాపర, నేలవేము, కటుకరోహిణి, బారంగి, గ్రంథితగరము, చిత్రమూలము వేరు, పిప్పలీమూలము, (మోడి) చెంగల్వకోష్టు, అతివస, చిరుబొద్ది, కొడిశపాలవిత్తులు, నాగకేసరములు, పాపరబొడమ, నఖము చిప్పలు, లవంగపత్రి, మిరియాలు, తుంగగడ్డలు వీని నన్నిటిని ఒకొక్కకర్షప్రమాణమువంతున చేర్చి ద్రోణపరిమితమైన (256) పలములపరిమితియైన) నీళ్లలోచేర్చి, నాల్గవవంతు (ఒకఆఢకము)మిగులునట్లు చుండకషాయము కాచి వడగట్టి యాకషాయమునకు అర్ధభాగము తేనె కలిపి నేతితో మాగిన యొకకుండలో పోసి వాసెనకట్టి (15) పదునైదుదినములవరకు భూస్థాపితము చేసి యుంచునది. ఇయ్యది

మధ్వాసవమనబడును. దీనిని పూటకు రెండుపలములవంతున సేవించినచో కఫములను, పిత్తమేహములను హరించును. మరియు దీనిని సేవించుటవలన పాండురోగములు, అర్శో రోగములు, అరోచకము, గ్రహణీరోగము, పొడలు, పలుతెరంగులైన కుష్ఠములు, ఇవి యన్నియు శీఘ్రముగ హరించును.

ప్రకారాంతరముగ మధ్వాసవకల్పనము.

మూ. క్వాథః సపేవాఽష్టపలేచదన్త్యాభల్లాతకానాంచచతుష్పలంస్యాత్,
సితోపలా త్వష్టపలావిశేషః క్షౌద్రంచ తావత్పృథగాసవౌ తౌ.

వ్యా. పైయోగమున చెప్పబడిన లొద్దుగు మున్నగు ద్రవ్యములను కర్షప్రమాణమువంతున జేర్చి (8) ఎనిమిదిపలములు దంతివేళ్లను కూడ కలిపి ద్రోణపరిమితజలమును పోసి పైజెప్పిన రీతిగ నాల్గవవంతు మిగులునట్లు (8) ఎనిమిదిపలములు శీనాకల్కండను, (8 ఎనిమిదిపలముల తేనెను, కలిపి పైజెప్పినరీతిగ నుంచినచో నిది యొక యాసవ యోగము. ఆదంతీకషాయయోగముననే (4) నాలుగుపలములు జీడిగింజముక్కలను వైచి శీనాకల్కండను, తేనెను, (8) ఎనిమిదేసిపలములవంతున చేర్చి యుంచినచో నిదియు రెండవ ఆసవయోగము అగును. ఈరెండు ఆసవములును పైజెప్పిన మధ్వాసవము వలెనే ప్రమేహముల నన్నిటిని నిర్మూలముచేయ సమర్థములగును.

ప్రమేహరోగికి పానీయములు.

మూ. సారోదకం వాథ కుశోదకం వా మధూదకం వా త్రిఫలారసం వా,
శీధుంపిబేద్వానిగదంప్రమేహీమాధ్వీకమగ్ర్యం చిరసంస్థితం వా.

వ్యా. (చంద్ర ఏపె మున్నగు సార(చేవ)ప్రధానవృక్షములసారము (చేవ)ను చేర్చి జలపాకవిధిగ పక్వము చేయబడిన జలము సారోదకము.) అట్టి సారోదకంబును, కుశోదకంబును (కుశదర్భలను చేర్చి కాచబడిన జలము), తేనెను జేర్చి తీపి కల్గింపబడిన జలంబును, త్రిఫలముల జేర్చి కాచబడినజలంబును, శీధుమద్యంబును, మాధ్వీకమనెడు ప్రాతమద్యంబును, ఈపానీయములు ప్రమేహరోగము కలమనుజునకు పానార్హములు.

సంతర్పణముచే గల్గిన ప్రమేహములకు శమనోపాయములు.

మూ. మాంసాని శూల్యాని మృగద్విజానాం ఖాదేద్యవానాం వివి
ధాంశ్చ భక్ష్యాన్, సంశోధనాఽరిష్టకషాయలేహైః సన్తర్పణోత్థాన్ శమయేత్ప్రమేహాన్.

వ్యా. జాంగలప్రదేశమునందలి మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసములను శూలముల గ్రుచ్చి నిప్పున కాల్చి యామాంసమును యవలచే సిద్ధము చేయబడిన భక్ష్యములను ప్రమేహరోగి తినవలెను.

మరియు సంతర్పణముచే కల్గిన ప్రమేహములను సంశోధనములచేతను అరిష్ట-కషాయ-లేహముల ప్రయోగించుటచేతను శమింపజేయవలెను.

ప్రమేహములు జనింపకుండు నుపాయములు.

మూ. భృష్టాన్ యవాన్ భక్షయతః ప్రయోగాత్, శుష్కాంశ్చ సక్తూన్న భవన్తి మేహాః, శ్విత్రం చ కృచ్ఛ్రం కఫజం చ కుష్ఠం, తథైవ ముద్గామలకప్రయోగాత్. 48

వ్యా. యవలచే సిద్ధముచేయబడిన వేపుడుబియ్యమునైనను, అటుకులనైనను, బొరుగులనైనను సత్తుపిండినైనను నిరంతరముగ నలవాటుచేసి తినుచుండిన ప్రమేహములు సంభవింపవు. మరియు పెసలను ఉసిరికకాయలను ప్రతిదినము తినుచుండిన ప్రమేహంబును శ్విత్రంబును మూత్రకృచ్ఛ్రంబును కఫముచే గల్గిన కుష్ఠంబును సంభవింపదు.

కఫ-పిత్తప్రమేహములయందు విరూక్షణచికిత్స.

మూ. సన్తర్పణోత్థేషు గదేషు యోగాః, మేదస్వినాం యే చ మయోపదిష్టాః, విరూక్షణార్థం కఫపిత్తజేషు, సిద్ధాః ప్రమేహేష్వపి తే ప్రయోజ్యాః. 49

వ్యా. మేదస్సు వృద్ధినొందియుండువారలకు సంతర్పణాధిక్యముచే గల్గు రోగములు హరించుటకై సూత్రస్థానమున నుపదేశింపబడిన సిద్ధయోగము లన్నియు కఫపిత్తములచే గల్గు ప్రమేహములయందును విరూక్షణమునకై యుపయోగింపదగును. (ఇచ్చట సూత్రస్థానమున నిరువదిమూడవ యధ్యాయమున "త్రిఫలారగ్వధాం పాఠాం సప్తపర్ణం...సన్తర్పణకృతైః దోషైః స్థౌల్యం ముక్త్వా విముచ్యతే." (సూ. అ. ౨౩. శ్లో ౧౦-౨౫) అనుగ్రంథముచే జెప్పబడిన సిద్ధయోగముల గ్రహించునది.)

ప్రమేహహర వ్యాయామాద్యుపచారములు.

మూ. వ్యాయామయోగైః వివిధైః ప్రగాఢైః, ఉద్వర్తనైః స్నానజలావసేకైః, సేవ్యత్వగేలాఽగురుచన్దనాద్యైః, విలేపనైశ్చాశు న సన్తి మేహాః. 50

వ్యా. శరీరమునకు చక్కగ శ్రమమును కల్గించు పలువెరంగులైన వ్యాయామములచేతను, శరీరమును నలుగుపిండి మున్నగువానిచే చక్కగ నలుగుపెట్టి రుద్దుటచేతను, స్నానముచేతను, నీళ్లను కాచి శరీరముపై పోయుటచేతను, వట్టివేరు, దాల్చినిచెక్క, ఏలకులు, అగరు, శ్రీగంధము, ఇవి మున్నగువానిని శరీరమునకు బూసికొనుటచేతను ప్రమేహములు శీఘ్రముగ శమించును.

—ప్రమేహములయందు దపతర్పణవిధానము.—

మూ. క్లేదశ్చ మేదశ్చ కఫశ్చ వృద్ధః ప్రమేహహేతుః ప్రసమీక్ష్య తస్మాత్, వైద్యేన పూర్వం కఫపిత్తజేషు మేహేషు కార్యాణ్యపతర్పణాని. 51

వ్యా. శరీరమునందలి క్లేదము (త్వఙ్మాంసములకు నడుమ నుండునీరు), మేదస్సు, కఫము, ఈమూడును వృద్ధినొందుట ప్రమేహములు జనించుటకు కారణమగును. కావున వైద్యుడు అట్టి కారణమును గమనించి కఫపిత్తప్రమేహములయందు అట్టిక్లేద-మేదః-కఫములు వృద్ధినొందక యుండుటకై యపతర్పణముల తొలుత జేయవలెను.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—"గుల్మః క్షయో మేహనవస్తిశూలం...... తస్మాత్ప్రసమీక్ష్య పహ్నిమ్." (౧౭-శ్లో) అను శ్లోకముచే ప్రమేహమున నపతర్పణము చేసినచో గుల్మాదిరోగములు సంభవించుననియు, దానం జేసి సంశమనమే చేయదగునుగాని యపతర్పణము జేయంజనదనియు చెప్పబడినది. అయినను క్లేదాదులు మిక్కిలి వృద్ధి నొందినపుడు ప్రమేహసంప్రాప్తి పూర్ణము కాకముందుగనే గుల్మాదులు కలుగ నవకాశ మొసంగక యుక్తియుక్తముగ నపతర్పణము చేయవలెనని ప్రకృతమూలమునకు భావము.

—వాతోల్బణప్రమేహచికిత్స.—

మూ. యా వాతమేహాన్ ప్రతి పూర్వముక్తా, వాతోల్బణానాం విహితా క్రియా సా, వాయుర్హి మేహేష్వతికర్శితానాం కుప్యత్యసాధ్యాన్ ప్రతి నాస్తి చిన్తా. 52

వ్యా. పైని చెప్పబడిన చికిత్సాక్రమమున వాతమేహముల నుద్దేశించి "సిద్ధాని తైలాని ఘృతాని చైవ దేయాని మేహేష్వనిలాత్మకేషు, మేహాః కఫశ్చైవ......శమమేతి తేషామ్."(శ్లో. ౩౮.)అనుశ్లోకముచే చికిత్స చెప్పబడినది. ఆచికిత్స అపతర్పణముచే మిక్కిలి కృశించినవారికి కల్గిన కఫపిత్తప్రమేహములయందును వాత ముత్కటముగ ప్రకోపము నొందియుండునుకావున అట్టివాతము శమించుటకై యుపయోగింపవలెను; కేవలము వాతప్రకోపముచేతనే కల్గిన ప్రమేహములు వ్యాధిస్వభావమునంజేసి యసాధ్య

ములు కావున వానికై ప్రత్యేక చికిత్స చెప్పనవసరమే యుండదు. (కావున వాతోల్బ ణములైన కఫపిత్తప్రమేహములయందు వాతశమనమునకై 'సిద్ధాని తైలాని' అని చెప్పిన సిద్ధక్రియల నుపయోగింపవలెనని భావము.)

నిదానపరివర్జనము.

మూ. యైర్హేతుభిర్యే ప్రభవన్తి మేహాః తేషు ప్రమేహేషు న తే నిషేవ్యాః, హేతోః రసేవా విహితా యథైవ జాతస్య రోగస్య భవేచ్చికిత్సా. 53

వ్యా. ప్రమేహనిదానమున నేయే ప్రమేహములు జనించుటకు ఏయేకారణములు చెప్పబడినవో ఆయాప్రమేహములయందు ఆయాకారణముల విసర్జించుట ఆయాప్రమేహములకు ముఖ్యమైన చికిత్సయగు. ("సంక్షేపతః క్రియాయోగో నిదానపరివర్జనమ్" అను సామాన్యవిధిచేతనే నిదానవర్జనము నిర్ణీతమైనను ప్రమేహములలో నిదానవర్జనమునకు ప్రాముఖ్యమును దెలుపుటకై యిచ్చట మరల చెప్పబడినదని యెరుంగునది.)

ప్రమేహ-రక్తపిత్తముల పరస్పరభేదము.

మూ. హారిద్రవర్ణం రుధిరం చ మూత్రం వినా ప్రమేహస్య హి పూర్వరూపైః, యో మూత్రయేత్తం న వదేత్ప్రమేహం రక్తస్య పిత్తస్య హి స ప్రకోపః. 54

వ్యా. ప్రమేహమునకు జెప్పిన రూపములు కనుపించక మూత్రము మాత్రము పసుపురంగును రక్తవర్ణంబును కల్గి వెడలుచున్నయెడ నయ్యది రక్తపిత్తప్రకోపమగును కాని ప్రమేహము కానేరదు. (అట్టియెడ ప్రమేహమని భ్రమసి ప్రమేహచికిత్సితము జేయం జనదని తెలియుటకై యిచ్చట నీరెంటికిని భేదము చెప్పబడినది.)

మధుమేహవిశేషనిర్ణయము.

మూ. దృష్ట్వా ప్రమేహం మధురం సపిచ్ఛం మధూపమం స్యాత్ ద్వివిధో విచారః, క్షీణేషు దోషేష్వనిలాత్మకస్స్యాత్ సన్తర్పణాద్వా కఫసమ్భవస్స్యాత్. 55

వ్యా. ప్రమేహమునందు మధురంబును పిచ్ఛిలంబును తేనెతో సమానమైన వర్ణంబును కల్గిన మూత్రము వెడలునెడ నియ్యది వాతముచే గల్గినదియా? లేక కఫ సంభవమా? యని రెండువిధములుగ విచారించవలసి యుండును. అట్టియెడ కఫము

మేదస్సు మున్నగుదోషదూష్యములు క్షీణించి యుండునపుడు వాతప్రకోపమున జనించిన మధుమేహమని నిశ్చయించి దానికి దగిన చికిత్స జేయందగును. (వాతము వృద్ధినొంది యున్నపుడు కఫపిత్తముల వృద్ధినొందించుకారణములు లేమింజేసి కఫంబును దానికి సంబంధించిన మేదస్సు మున్నగునవియు క్షీణించును. అట్టి పరిస్థితియందు వాతికమని నిర్ణయించి తదనుగుణమైన చికిత్స జేయవలెనని భావము).

మరియు:—సంతర్పణముచేత కఫము వృద్ధినొంది యున్నదని తెలిసినయెడ నయ్యది కఫసంభవమనియు, వాతవర్ధకమగు కారణము లేమింజేసి వాతికము కాదనియు నిర్ణయించి తదనుసారముగ చికిత్స జేయనగును. (అపతర్పణముచే వాతము ప్రకోపించును గాని సంతర్పణముచే వృద్ధినొందదు. కావున సంతర్పణమున కఫము ప్రకోపించునెడ ఇయ్యది కఫప్రకోపజనితమని నిర్ణయింప నగునని భావము.)

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—మధుమేహమునందు మధురపిచ్ఛిలాదిలక్షణములబట్టి వాతిక-శ్లైష్మికసందేహము కల్గినవాడు "గూఢలింగం వ్యాధిం ఉపశయానుపశయాభ్యాం పరీక్షేత" అను న్యాయము ననుసరించి హేత్వాదివిపరీతచికిత్సచే పరీక్షించవలసియుండును. కావున వాతహారములగు నుపచారముల జేసినపుడు కఫపిత్తములును మేదస్సు మున్నగునవియు క్షీణించునెడ నియ్యది వాతికమనియు, కఫమును వృద్ధినొందించు సంతర్పణము చేసినపుడు కఫము వృద్ధినొందునెడ నియ్యది కఫజనితమనియు నిర్ణయించవలెనని ముఖ్యభావము. అట్లు నిర్ణయించి తదనుసారముగ చికిత్స జేయవలెను.

అవస్థాభేదముచే ప్రమేహసాధ్యాసాధ్యనిర్ణయము.

మూ. సపూర్వరూపాః కఫపిత్తమేహాః క్రమేణ యే వాతకృతాశ్చ మేహాః,
సాధ్యాః న తే; పిత్తకృతాస్తు యాప్యాః సాధ్యాస్తు మేదో
యది న ప్రదుష్టమ్. 56

వ్యా. (సామాన్యముగ కఫప్రమేహములు సాధ్యములనియు, పిత్తప్రమేహములు యాప్యము లనియు, వాతికప్రమేహములు ప్రత్యాఖ్యేయములనియు "సాధ్యాః కఫోత్థాః దశ; పిత్తజాః షట్ యాప్యాః; న సాధ్యాః పవనాచ్చతుష్కాః." (శ్లో. ౭) అనుశ్లోకముచే పైని చెప్పబడినది. అందు అవస్థాభేదమునుబట్టి కల్గు సాధ్యాదిభేదముల మార్పు పైశ్లోకముచే వివరింపబడినది.)

"స్వేదోఽఙ్గగంధః......భవిష్యతో మేహగదస్య రూపం......పిపీలికాశ్చ" (శ్లో. ౧౩-౧౪) అనువాక్యముచే ప్రమేహసామాన్యముగ పూర్వరూపములు నిర్దేశింపబడినవి; సాధ్యములని చెప్పబడిన కఫజప్రమేహములును జనించిన పిదప పైజెప్పిన

స్వేదాదిపూర్వరూపములు అనువర్తించి ప్రమేహములతో కూడ వ్యాపించి యున్నచో నయ్యవి యసాధ్యములగును. మరియు యాప్యములని నిర్దేశింపబడిన పైత్తికప్రమేహములు పైజెప్పిన పూర్వరూపములతో గూడి యుండునెడ నవియు నసాధ్యములు (ప్రత్యాఖ్యేయములు) అగును.

మరియు నిదానక్రమమున "రూక్షకటుకషాయ......వాయుః ప్రకోపమాపద్యతే" (నిదాన-అ. ४. సూ. ३६) అని చెప్పబడిన కారణములచే ప్రకుపితమై వాతమువలన సంప్రాప్తములగు మేహములును సాధ్యములు కానేరవు. వాతము స్వకారణములచే ప్రకోపమునొంది ప్రమేహప్రారంభకారణము గాక కఫపిత్తప్రమేహములు జనించిన పిదప వాని కనుబంధముగ వాతము సంబంధించి యున్నయెడ అట్టి వాతానుబంధప్రమేహములు సాధ్యములుగనైనను, లేక యాప్యములుగనైన నగుననియు, వాతము స్వతంత్రముగ స్వనిదానముచే ప్రకోపింపబడి క్రమముగ నారంభింపబడిన వాతికప్రమేహములు అసాధ్యము లగుననియు భావము.)

మరియు స్వేదాదిపూర్వరూపానుబంధము లేక యాప్యావస్థ నున్న పైత్తికప్రమేహములును మేదస్సు మిక్కిలి కాక యున్నయెడ అట్టి పైత్తికప్రమేహములు సాధ్యములగును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది—ఇంద్రియస్థానమున "అన్యస్యాపి చ రోగస్య పూర్వరూపాణి యన్నరమ్, విశన్త్యనేన కల్పేన తస్యాపి మరణం ధ్రువమ్" (ఇంద్రియ అ. ५.) అని చెప్పబడినది. ఈవాక్యముచేత ఏరోగమునందైనను పూర్వరూపములు అనుసరించి అనుస్యూతములుగ నున్నచో నయ్యది యసాధ్యమని రోగసామాన్యముగ తెలియుచున్నది. అట్లుండ నిచ్చట మరల విశేషముగ చెప్పుటవలన నీనిర్ణయము నెరుంగదగును. పూర్వరూపము లన్నియు ననుసరించి యుండువ్యాధులు అసాధ్యములని అరిష్టలక్షణముగ నింద్రియస్థానమున చెప్పబడినది. ఇచ్చట స్వేదాదిపూర్వరూపములలో కొన్ని యనుసరించి యున్నను నసాధ్యము లగునని ప్రమేహముల నుద్దేశించి చెప్పబడినదని యెరుంగునది.

ఇందు ఫలితార్థము:—కఫప్రమేహము సాధ్యములుగ సామాన్యముగ నున్నను, అయ్యవి స్వేదము అంగసాదము మున్నగు పూర్వరూపములతో గూడ మిశ్రములై బాధించుచున్న నసాధ్యములగును. యాప్యములుగ జెప్పబడిన పైత్తికప్రమేహములు స్వేదాదిపూర్వరూపములతో గూడి యున్నయెడ నవియు నసాధ్యములగును. వాతము స్వకారణములచే ప్రకోపమునంది ప్రమేహమునకు ప్రధానకారణమై యున్నపుడు

దాన సంభవించిన వాతికప్రమేహములు అసాధ్యములు. అటుగాక పైత్తికశ్లైష్మికప్రమేహములకు వాతమనుబంధముగ నున్నపుడు అట్టిప్రమేహములు సాధ్యములును, లేక యాప్యములు నగును. వాని నుద్దేశించియే "సిద్ధాని తైలాని ఘృతాని చైవ దేయాని మేహేష్వనిలాత్మకేషు" అని చికిత్స విధింపబడినది. పూర్వరూపానుబంధము లేక సామాన్యముగ యాప్యములగు పైత్తికప్రమేహములు మేదస్సు దుష్టము కాకుండునెడ నవియు సాధ్యములగును.

ప్రమేహములకు బీజదోషముచే నసాధ్యత్వము.

మూ. జాతః ప్రమేహీ మధుమేహినో వా న సాధ్య ఉక్తః స హి బీజదోషాత్, యే చాపి కేచిత్ కులజా వికారాః భవన్తి తాంశ్చ ప్రవదన్త్యసాధ్యాన్. 57

వ్యా. ప్రమేహరోగము కలవానికైనను మధుమేహరోగము కలవానికైనను పుట్టినవారికిని ప్రమేహములు సంభవించినచో నయ్యది వానిపుట్టుకకు కారణమైన తండ్రియొక్క బీజమునకు సంబంధించిన దోషమునం జేసి యసాధ్యమగును. మరియు ప్రమేహములే కాక యితరములగు వ్యాధు లెవ్వియైనను తండ్రితాతల కులక్రమముగ సంభవించుచున్నచో నవి యన్నియు బీజదోషమునంజేసి యసాధ్యములే యగును.

ప్రమేహపిటికాచికిత్సాసూచన.

మూ. ప్రమేహిణాం యాః పిడకా మయోక్తాః రోగాధికారే పృథగేవ తాశ్శల్యవిద్భిః కుశలైశ్చికిత్స్యాః శస్త్రేణ సంశోధనరోపణైశ్చ. [సప్త

వ్యా. కియంతశిరసీయాధ్యాయమున ప్రమేహరోగులకు సంభవించు ప్రమేహపిటికలు ఏడువిధములుగ జెప్పబడినవి; అయ్యవి కేవలము శస్త్రైకసాధ్యములు కావున శల్యతంత్రకుశలులగు వైద్యవరులచే చికిత్స జేయ దగియుండును. కావున ఛేదనభేదనాది శస్త్రకర్మలచేతను, శోధనములచేతను, రోపణములచేతను చికిత్స జేయనగును. (కాయచికిత్సాప్రధానమగు నీతంత్రమున తచ్చికిత్సావిధానము దెలుపుట యప్రస్తుతమని వివరింపబడదయ్యె.)

అధ్యాయవిషయసంగ్రహము.

మూ. భవన్తి చాత్ర:—

హేతుర్దోషో దూష్యం మేహానాం సాధ్యతానురూపశ్చ,
మేహీ ద్వివిధస్త్రివిధం భిషగ్జితమతిశుపణదోషః. 59

ఆద్యాః యవాన్నవికృతిః మన్థా మేహాపహాః కషాయాశ్చ,
తైలఘృతలేహయోగాః భక్ష్యాః ప్రవరాసవాస్సిద్ధాః.   60
వ్యాయామవిధిర్వివిధః స్నానాన్యుద్వర్తనాని గన్ధాశ్చ,
మేహానాం ప్రశమార్థం చికిత్సితే దిష్టమేతావత్.   61

వ్యా. ప్రమేహములకు సంబంధించిన కారణములు దోషములు, దూష్యములు, వానిసాధ్యాసాధ్యత్వములు, పూర్వరూపములు, స్థూలకృశభేదములచే ప్రమేహరోగి ద్వివిధభేదములు, సంశోధన-సంశమన-నిదానపరివర్జనరూపత్రివిధచికిత్సాభేదములు, వాని లక్షణములు,భక్షణార్హములగు భక్ష్యాదులు, యవాన్నభేదములు, యవలను సంస్కారాదులచే జేయదగిన మంథములు మున్నగునవి, ప్రమేహహారకషాయములు, తైలఘృతయోగములు, లేహయోగములు, భక్ష్యభేదములు, ఆసవములు, సిద్ధయోగములు, పలుతెరంగులైన వ్యాయామములు, స్నానములు, ఉద్వర్తనములు, గంధాద్యనులేపములు, ఇవి యన్నియు ప్రమేహశమనమునకై యీ ప్రమేహచికిత్సితమనునధ్యాయమున నగ్నివేశులచే వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సితస్థానే
ప్రమేహచికిత్సితం నామ షష్ఠోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున ప్రమేహచికిత్సితమనునది షష్ఠాధ్యాయము సమాప్తము.

సప్తమాధ్యాయము.

అవతరణిక.—ప్రాథమికోత్పత్తిక్రమమున "హవిష్ప్రాశాన్మేహకుష్ఠానాం" (ని. అ. ౮-సూ-౧౫) అని ప్రమేహానంతరము కుష్ఠము నిర్దేశింపబడినది. కావున ఆయుత్పత్తిక్రమము ననుసరించి ప్రమేహచికిత్సితమును జెప్పినపిదప కుష్ఠచికిత్సితము చెప్పబడును.—

మూ. అథాతః కుష్ఠచికిత్సితం వ్యాఖ్యాస్యామః.   1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః.   2

వ్యా. ప్రాథమికోత్పత్తిక్రమము ననుసరించి ప్రమేహచికిత్సితమును జెప్పిన పిదప కుష్ఠచికిత్సితము ఆత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండ వివరింపబడునని యర్థము.

—॥ కుష్ఠములకు చేరిన హేత్వాదినిర్దేశము. ॥—

మూ. హేతుం ద్రవ్యం లిఙ్గం కుష్ఠానామాశ్రయం ప్రశమనం చ,
శ్రుణ్వగ్నివేశ సమ్యక్ విశేషతః స్పర్శనఘ్నానామ్. 3

వ్యా. స్పర్శనేంద్రియమును బొత్తుగ చెరచునట్టి స్వభావముకల పదునెనిమిది కుష్ఠములకు సంబంధించిన ఉత్పత్తి కారణములను, (సంప్రాప్తిని), కుష్ఠముల కల్గించు దోషదూష్యరూపద్రవ్యములను, వానిలక్షణములను, (పూర్వరూపములను), కుష్ఠములు జనించుట కధిష్ఠానములను, వానిని శమింపజేయు నుపాయములను, చక్కఁగ వివరించి చెప్పెద వినుమని యగ్నివేశునితో నాత్రేయు లిట్లు వానినెల్ల వివరింపదొడంగెను.

ఇచ్చట "ప్రశమనం చ" అను చకారమువలన అనుక్తములగు పూర్వరూపంబును సంప్రాప్తియు సంగ్రహింపబడును. హేతులింగాదులు నిదానస్థానమున చెప్పబడినను ఇచ్చట చికిత్సాసౌలభ్యముగ స్ఫురించుటకై వాని విశేషములు కొన్ని సూచింపబడును. వ్యంగము మున్నగు కుష్ఠములును స్పర్శమును చెరచునవి యైనను అందు విశేషముగ స్పర్శమును జెరచునట్టి యష్టాదశమహాకుష్ఠములు వివరింపబడునని "విశేషతః స్పర్శనఘ్నానామ్" అనువాక్యముచే సూచింపబడినది.

—॥ కుష్ఠములు జనించుటకు కారణములు. ॥—

మూ. విరోధీన్యన్నపానాని ద్రవస్నిగ్ధగురూణి చ,
భజతామ్, ఆగతాంచ్ఛర్దిం వేగాంశ్చాన్యాన్ ప్రతిఘ్నతామ్. 4
వ్యాయామమతిసన్తాపం అతిభుక్త్వోపసేవినాం,
శీతోష్ణలఙ్ఘనాహారాన్ క్రమం ముక్త్వానిషేవిణామ్. 5
ఘర్మశ్రమభయార్తానాం ద్రుతం శీతామ్బుసేవినాం,
అజీర్ణాధ్యశినాం చైవ పఞ్చకర్మాపచారిణామ్. 6
నవాన్నదధిమత్స్యాఽతిలవణామ్లనిషేవిణాం,
మాషమూలకపిష్టాన్నతిలక్షీరగుడాశినామ్. 7
వ్యవాయం చాప్యజీర్ణేఽన్నే నిద్రాం చ భజతాం దివా,
విప్రాన్ గురూన్ ధర్షయతాం పాపం కర్మ చ కుర్వతామ్. 8

వ్యా. ఆత్రేయభద్రకాప్యయాధ్యాయమున "న మత్స్యాన్ పయసా సహాఽభ్యవహరేత్" అని యుపక్రమించి "తదేవం విధమన్నం స్యాత్ విరుద్ధముపయోజితమ్" (సూత్రస్థానము. అ. ౨౬. శ్లో. ౧౧౨-౧౧౦) అనుగ్రంథముచే నిర్దేశింపబడినగుణ-సం

యోగ-సంస్కారాదులచే విరుద్ధములగు నన్నపానముల సేవించుట, ద్రవంబులును స్నిగ్ధంబులును గురుత్వవిశిష్టంబులు నగు ద్రవ్యముల విశేషముగ సేవించుట, వాంతిరానున్నపుడు దానిని రానీయక నిరోధించుట, మలమూత్రాదివేగముల నిరోధించుట, మిక్కుటముగ భుజించి దేహమునకు శ్రమమును పుట్టించుపనుల చేయుట, మిక్కుటముగ భుజించి సంతాపకరములగు పనులచేయుట, శీతమును ఉష్ణమును లంకణమును ఆహారమును వానివిధి ననుసరింపక క్రమము తప్పి సేవించుట (శీతోపయోగమునకు ఉష్ణోపయోగము, లంకణమును చేయవలసినపుడు ఆహారమును భుజించుట, ఇత్తెరంగున క్రమముతప్పి శీతోష్ణాదుల సేవించుట యని యర్థము), ఎండచేతనైనను శ్రమముచే నైనను భయముచే నైనను పీడితులై కొంతసేపైనను విశ్రమించక వెంటనే చల్లనినీళ్లలో మునుగుట, జీర్ణములు కాని పదార్థముల భుజించుట, భుజింపబడిన యాహారము జీర్ణము కాక మునుపే మరల భుజించుట, వమనవిరేచనాది పంచకర్మములను విధ్యుక్తమునకు వ్యత్యస్తముగ నాచరించుట, లేక పంచకర్మలయందు అపథ్యముల నాచరించుట, క్రొత్తబియ్యపు అన్నము నైనను పెరుగునైనను మత్స్యములనైనను తినుట, ఉప్పును పులుపును విశేషముగ సేవించుట, ఉద్దిపప్పును ముల్లంగిని పిండివంటకమును నువ్వులను పాలను బెల్లమును మితిమీరి తినుట, భుజింపబడినయాహారము జీర్ణము కాకుండునపుడు సంభోగించుట, లేక పగటిపూట నిదురించుట, బ్రాహ్మణులను గురువులను ధిక్కరించి తిరస్కారపూర్వకముగ నిందావాక్యముల దూలనాడుట, ఇతరములగు పాపకృత్యముల నాచరించుట, ఇట్టి కారణములచే కుష్ఠములు సంభవించును.

కుష్ఠములకు దోషదూష్యసంగ్రహము.

మూ. వాతాదయస్త్రయో దుష్టాః త్వగ్రక్తం మాంసమమ్బు చ,
దూషయన్తి సకుష్ఠానాం సప్తకో ద్రవ్యసఙ్గ్రహః. 9
అతః కుష్ఠాని జాయన్తే సప్త చైకాదశైవ చ,
న చైకదోషజం కిఞ్చిత్ కుష్ఠం సముపలభ్యతే. 10

వ్యా. వాతపిత్తకఫములు మూడును పైజెప్పిన కారణములచేతను నిదానస్థానమున నైదవయధ్యాయమున జెప్పిన హేతువులచేతను ప్రకోపమునొంది శరీరమునందలి త్వక్కు, రక్తము, మాంసము, లసీక, అనుధాతువులను చెరచును. వాతాదిదోషములు మూడును త్వగాదిధాతువులు (దూష్యములు)ను జేరి యేడును కుష్ఠముల నారంభించు ద్రవ్యములు (కారణములు) అగును. ఇది కుష్ఠోత్పాదకద్రవ్యసంగ్రహము. అట్టి దోషదూష్యములవలన కపాలకుష్ఠాది మహాకుష్ఠము లేడును, ఏకకుష్ఠాది క్షుద్రకుష్ఠములు పదు

నొకండును జనించును. కుష్ఠము లన్నియు త్రిదోషములు ప్రకోపించుటచే కల్గును కాని ఒకటియైనను ఒకదోషముచేతనే కల్గదు.

ఇచ్చట "వాతాదయః" అనుటచేతనే మూడుదోషములని యర్థమగుచున్నను, మరల "త్రయః" అని నిర్దేశించుటచేత కుష్ఠములయందు మూడు దోషములును ప్రకోపమునొందునని యర్థమగును. నిర్దేశముచేతనే దోషదూష్యములేదు అని యర్థమగుచున్నను కుష్ఠము లన్నిటియందును దోషదూష్యము లీయేడును ఉత్పాదకములని తెలియనగు. క్షుద్రకుష్ఠములు నిదానస్థానమున చెప్పకున్నను చికిత్స దెలుపుటకై యిచ్చట వివరింపబడినవి.

కుష్ఠపూర్వరూపములు.

మూ. స్పర్శాజ్ఞత్వమతిస్వేదః, న వా, వైవర్ణ్య, మున్నతిః,
కోఠానాం లోమహర్షశ్చ కణ్డూస్తోదః శ్రమః క్లమః, 11
వ్రణానామధికం శూలం శీఘ్రోత్పత్తిశ్చిరస్థితిః,
దాహస్సుప్తాఙ్గతా చేతి కుష్ఠలక్షణమగ్రజమ్. 12

వ్యా. శరీరముపై స్పర్శము తెలియకుండుట, చెమట అధికముగ బట్టుట లేక బొత్తుగ చెమట బట్టకుండుట; శరీరము వర్ణము మారియుండుట, దద్దులున్నతములై జనించుట, రోమహర్షము, దురద, సూదుల గ్రుచ్చినవిధముగ సురసురమని యుండుట, శ్రమము, బడలిక, వ్రణములలో పోటు అధికముగ నుండును. వ్రణములు శీఘ్రముగనే బొడమి చాలకాలము మానకుండుట, మంట పుట్టుట, శరీరము మొద్దుబారియుండుట, ఇవి యన్నియు కుష్ఠములు కల్గుటకు ముస్సు సంభవించు పూర్వరూపములు.

అష్టాదశకుష్ఠనామనిర్దేశము.

మూ. అత ఊర్ధ్వమష్టాదశానాం కుష్ఠానాం కపాలోదుమ్బర మణ్డల ఋశ్యజిహ్వా పుణ్డరీక సిధ్మ కాకణకైకకుష్ఠ చర్మాఖ్య కిటిభావిపాదికాఽలసక దద్రుచర్మదళపామావిస్ఫోటక శతారుర్విచర్చికానాం లక్షణాన్యుపదేక్ష్యామః. 13

వ్యా. కపాలకుష్ఠము, ఉదుంబరకుష్ఠము, మండలకుష్ఠము, ఋశ్యజిహ్వాకుష్ఠము, పుండరీకకుష్ఠము, సిధ్మకుష్ఠము, కాకణ(కాకణంతిక)కుష్ఠము, (ఈయేడును మహాకుష్ఠములు) ఏకకుష్ఠము, చర్మకుష్ఠము, కిటిభ(మ)కుష్ఠము, విపాదికాకుష్ఠము, అలసకకుష్ఠము, దద్రుకుష్ఠము, చర్మదలకుష్ఠము, పామాకుష్ఠము, విస్ఫోటకుష్ఠము, శతారుకుష్ఠము, విచ

ర్చికాకుష్ఠము, (ఈపదునొకండును క్షుద్రకుష్ఠములు) అను నీపదునెనిమిదికుష్ఠలక్షణ ములు వేరువేర నీక్రింద వివరింపబడును.

1. సప్తవిధమహాకుష్ఠములు: అందు కపాలకుష్ఠలక్షణము.

మూ. కృష్ణారుణకపాలాభం యద్రూక్షం పరుషం తను,
కాపాలం తోదబహుళం తత్కుష్ఠం విషమం స్మృతమ్. 14

వ్యా. నల్లని రంగైనను అరుణవర్ణంబైనను కల్గి కుండపెంకువలె మిగుల కర్కశం బై కరకుబారి సూక్ష్మరూపమై సూదులతో బొడిచినవిధముగ పోటు కల్గి యొక ప్రక్క యెత్తుగను వేరొకప్రక్క పల్లముగ నుండునది కపాలకుష్ఠమని యెరుంగునది.

2. ఔదుంబరకుష్ఠలక్షణము.

మూ. దాహకణ్డూరుజారాగపరీతం లోమపిఞ్జరం,
ఉదుమ్బరఫలాభాసం కుష్ఠమౌదుమ్బరం విదుః. 15

వ్యా. మంటయు దురదయు నొప్పియు రక్తవర్ణంబును కల్గి విశేషముగ రోమ ములు కల్గి మేడిపండును బోలిన యాకారము కల్గియుండునది ఔదుంబరకుష్ఠము.

3. మండలకుష్ఠలక్షణములు.

మూ. శ్వేతం రక్తం స్థిరం స్త్యానం స్నిగ్ధముత్సన్నమణ్డలం,
కృచ్ఛ్రమన్యోన్యసంసక్తం కుష్ఠం మణ్డలముచ్యతే. 16

వ్యా. తెలుపురంగైనను ఎరుపురంగైనను కల్గి కఠినంబై నీరుకారుచు నునుపు కల్గి ఉన్నతమైన మండలాకారము కల్గిన పొడలు మండలకుష్ఠ మనబడును. ఈపొడలు శరీరముపై జనించి యొండొంట కలియును. అట్టి పరిస్థితి నున్నపుడు మిక్కిలి కష్టసాధ్య మగును.

4 ఋశ్యజిహ్వాకుష్ఠలక్షణము.

మూ. కర్కశం రక్తపర్యన్తం అన్తశ్శ్యావం సవేదనం,
యదృశ్యజిహ్వాసంస్థానం ఋశ్యజిహ్వం తదుచ్యతే. 17

వ్యా. కఠినమై చుట్టున రక్తవర్ణంబును నడుమ శ్యామవర్ణంబును కల్గి పోటు మున్నగుబాధ కల్గి మనుబోతునాలుకవంటి యాకారము కల్గినది. ఋశ్యజిహ్వాకుష్ఠ మన బడును. వాగ్భటాచార్యులు దీనిని "ఋశజిహ్వాప్రతిమం" అని చెప్పిరి. ఎలుగుబంటి నాలుకవలె నుండునది యని యర్థము.

5. పుండరీకకుష్ఠలక్షణము.

మూ. సశ్వేతం రక్తపర్యన్తం పుణ్డరీకదళోపమం,
సోత్సేధం చ సదాహం చ పుణ్డరీకం తదుచ్యతే. 18

వ్యా. నడుమ తెల్లనై చుట్టును ఎఱ్ఱగ నుండి తామరాకువలె చారలతో గూడి గుండ్రనై శరీరముపై నున్నతముగ నుండి మంట పుట్టించు పొడలు పుండరీకకుష్ఠ మన బడును.

6. సిధ్మకుష్ఠలక్షణము.

మూ. శ్వేతం తామ్రం తను చ యత్ రజోఘృష్టం విముఞ్చతి,
అలాబూపుష్పవర్ణం తత్సిధ్మం ప్రాయేణ చోరసి. 19

వ్యా. సిధ్మకుష్ఠము శ్వేతవర్ణంబైనను తామ్రవర్ణం బైనను కల్గి చేత రుద్దినచో పాముకుబుసమువంటి పలుచని ధూళి రాలుచు సొరపువ్వుల బోలిన యాకారము కల్గి చుక్కలు చుక్కలుగ నుండును. ఈకుష్ఠము తరచుగ రొమ్ముపై బొడమును.

7. కాకణకుష్ఠము.

మూ. యత్కాకణన్తికావర్ణం అపాకం తీవ్రవేదనం,
త్రిదోషలిఙ్గం తత్కుష్ఠం కాకణం నైవ సిధ్యతి. 20

(ఇతి సప్తమహాకుష్ఠాని.)

వ్యా. గురిగింజవలె నెఱ్ఱనిరంగుగు ఆకారంబును కల్గి పరిపక్వము గాక తీవ్రమైన వేదనతో గూడియుండునది కాకణకుష్ఠము. ఇయ్యది త్రిదోషలక్షణములును కల్గి యుండును; కావున సాధ్యము కానేరదు. (ఈచెప్పబడిన యేడుకుష్ఠములును మహాకుష్ఠములు.)

8. 9. పదునొకండు క్షుద్రకుష్ఠములు: అందు ఏకకుష్ఠ-చర్మకుష్ఠలక్షణములు.

మూ. అస్వేదనం మహావాస్తు యన్మత్స్యశకలోపమం,
తదేకకుష్ఠం; చర్మాఖ్యం బహలం హస్తిచర్మవత్. 21

వ్యా. చెమటబట్టక విశాలమైనస్థలము నాక్రమించి చేపతునకవంటి యాకారము కల్గియుండునది యేకకుష్ఠ మనబడును. ఏనుగచర్మమువలె తాకినచో కఠినంబును ఘనంబును నైయుండునది చర్మకుష్ఠము.

10. 11. కిటిభ-వైపాదికాకుష్ఠలక్షణములు.

మూ. శ్యావం కిణఖరస్పర్శం పరుషం కిటిభం స్మృతం,
వైపాదికం పాణిపాదస్ఫుటనం తీవ్రవేదనమ్. 22

వ్యా. శ్యామవర్ణంబై చేత తాకినచో కురుపువచ్చవలె కఠినంబై కరకరలాడుచు నుండునది కిటిభకుష్ఠమనబడును. అరచేతులును అరకాళ్లును పగిలి తీవ్రమైన మంటయు పోటును కల్గియుండునది వైపాదికకుష్ఠమని చెప్పబడును.

12. 13. అలసక-దద్రుకుష్ఠలక్షణములు.

మూ. కణ్డూమద్భిస్సరాగైశ్చ గణ్డైరలసకం చితం,
సకణ్డూరాగపిటకం దద్రుమణ్డలముద్గతమ్. 23

వ్యా. దురద కల్గి యెఱ్ఱగనుండు బొబ్బలతో కూడినది యలసక కుష్ఠము. ఎఱ్ఱగా నుండి సన్ననిబొబ్బలతో కూడి గుండ్రని దద్దులువలె పైకుబికి యుండునది దద్రుకుష్ఠము.

14. చర్మదలకుష్ఠలక్షణము.

మూ. రక్తం సకణ్డు సస్ఫోటం సరుగ్దలతి చాపి యత్,
తచ్చర్మదలమాఖ్యాతం సంస్పర్శాఽసహముచ్యతే. 24

వ్యా. రక్తవర్ణమై దురదయు బొబ్బలును నొప్పియు కల్గి చేత స్పృశించినచో నోరువరాకుండి పగులునది చర్మదలకుష్ఠమని చెప్పబడును.

15-16. పామా-విస్ఫోటకుష్ఠలక్షణములు.

మూ. పామాః శ్వేతారుణాః శ్యావాః కండూలాః పిటకా భృశం,
స్ఫోటాః శ్వేతారుణాభాసో విస్ఫోటాః స్యుః తనుత్వచః. 25

వ్యా. శ్వేత అరుణ శ్యావవర్ణంబులును, దురదయు, కల్గిన బొబ్బలు పామాకుష్ఠమనబడును. శ్వేతారుణవర్ణములు కల్గిన బొబ్బలు విస్ఫోటకుష్ఠ మనబడును. ఇయ్యది పలుచని చర్మము కల్గియుండును.

17-18. శతారువిచర్చికాకుష్ఠములు.

మూ. రక్తశ్యావం సదాహార్తి శతారుః స్యాద్బహువ్రణం,
సకణ్డూః పిటకా శ్యావా బహుస్రావా విచర్చికా. 26

(ఇత్యేకాదశకుష్ఠాని.)

వ్యా. రక్తవర్ణంబైనను శ్యామవర్ణంబైనను గలిగి మంటతోడను నొప్పితోడను కూడిన అనేకవ్రణములు నొక్కటిగ చేరియుండిన నయ్యది శతారుకుష్ఠ మనబడును. దురదతో కూడి శ్యామవర్ణంబై చీము రక్తము అధికముగ స్రవించు బొబ్బ విచర్చికా కుష్ఠ మనబడును. ఇత్తెరంగున నుద్దేశక్రమానుసారముగ పదునొకండు క్షుద్రకుష్ఠలక్షణములు చెప్పబడినవి.

పైజెప్పిన కుష్ఠములయందు వాతాది దోషవిభాగము.

మూ. వాతేఽధికతరే కుష్ఠం కాపాలం, మణ్డలం కఫే,
పిత్తే త్వౌదుంబరం విద్యాత్ కాకణం తు త్రిదోషజమ్. 27
వాతపిత్తే, శ్లేష్మపిత్తే, వాతశ్లేష్మణి, చాధికే,
ఋష్యజిహ్వం, పుణ్డరీకం సిధ్మకుష్ఠం చ జాయతే. 28
చర్మాఖ్యమేకకుష్ఠం చ కిటిభం సవిపాదికమ్,
కుష్ఠం చాలసకం జ్ఞేయం ప్రాయో వాతకఫాధికమ్. 29
పామాశతారుర్విస్ఫోటం దద్రుశ్చర్మదళం తథా,
పిత్తశ్లేష్మాధికం ప్రాయః, కఫప్రాయా విచర్చికా. 30

వ్యా. కుష్ఠములన్నియు త్రిదోషప్రకోపమువలననే జనించును. అందు త్రిదోషములలో వాత మధికముగ నుండి కపాలకుష్ఠంబును, కఫంబధికమైనపుడు మండలకుష్ఠంబును, పిత్తము అధికమగుటవలన ఔదుంబరకుష్ఠంబును, మూడుదోషంబులును సమముగ ప్రకోపమునొంది కాకణకుష్ఠంబును జనించును.

మరియు వాతపిత్తములు అధికములై ఋశ్యజిహ్వకుష్ఠంబును, శ్లేష్మపిత్తము లధికంబు లగునెడ పుండరీకకుష్ఠంబును, వాతశ్లేష్మము లధికములైనచో సిధ్మకుష్ఠంబును జనించును.

మరియు చర్మకుష్ఠము, ఏకకుష్ఠము, కిటిభకుష్ఠము, విపాదికకుష్ఠము, అలసకకుష్ఠము, అనునవి ప్రాయికముగ వాతకఫాధిక్యముచే కల్గును. పామా, శతారు, విస్ఫోటకము, దద్రు, చర్మదల అను నీకుష్ఠములు పిత్తశ్లేష్మము లధికముగ ప్రకోపించుటచే కల్గును. విచర్చికాకుష్ఠము కఫాధిక్యముచే కల్గును. (ఇచ్చట త్రిదోషతారతమ్యము కుష్ఠములకు చికిత్సాసౌకర్యమునకై వివరింపబడినది.)

కుష్ఠములకు దోషబలాబలతారతమ్యముచే చికిత్సావిధానము.

మూ. సర్వం త్రిదోషజం కుష్ఠం దోషాణాం చ బలాబలం,
యథాస్వైర్లక్షణైర్బుద్ధ్వా కుష్ఠానాం క్రియతే క్రియా. 31

దోషస్య యస్య పశ్యేత్కుష్ఠేషు విశేషలిఙ్గముద్రిక్తమ్,
తస్యైవ శమం కుర్యాత్తతః పరం చానుబన్ధస్య. 32

వ్యా. కుష్ఠములన్నియు మూడుదోషముల ప్రకోపముచేతనే సంభవించును. ఐనను నాత్రిదోషములలో వానిబలాబలమును ఆయాదోషముయొక్క లక్షణములచే తారతమ్యమును గుర్తించి చికిత్సచేయనగును. అట్టియెడ కుష్ఠములయందు త్రిదోషములలో నేదోషముయొక్క చిహ్నములు విశేషముగ గనబడునో ఆదోషము ప్రధానమై యుండును. దానిని తొలుత గమనించి మొట్టమొదట దానిని శమింపజేసి పిమ్మట అనుబంధముగ నున్నదోషములను తగిన చికిత్స జేయనగును.

కార్యకారణరూపములైన కుష్ఠ-దోషములకు పరస్పరబోధకత్వము.

మూ. కుష్ఠవిశేషైర్దోషాః దోషవిశేషైః పునశ్చ కుష్ఠాని,
జ్ఞాయన్తే తైర్హేతుః హేతుస్తాంశ్చ ప్రకాశయతి. 33

వ్యా. పైజెప్పబడిన కపాలాదికుష్ఠవిశేషలక్షణములచే నాయాకుష్ఠములకు పైని చెప్పబడిన నిర్ణయప్రకారము ఆయాదోషములును, క్రింద జెప్పబడు దోషలక్షణముల బట్టి ఆయాకుష్ఠవిశేషములును నిర్ణయముగ తెలియదగి యుండును. ఇత్తెరంగున కపాలాది కుష్ఠములువానికి నిర్ణీతములగు దోషరూపహేతువులను, కుష్ఠోత్పాదకహేతువులు కుష్ఠ విశేషములను స్ఫుటముగ తెలుపును. (లోకమున కార్యమునుపట్టి కారణమును కారణమునుబట్టి కార్యమును నిర్ణయించుట సహజము. అత్తెరంగుననే కార్యరూపమైన కపాల కుష్ఠమునకు జెప్పిన లక్షణములబట్టి యియ్యది కపాలకుష్ఠమనియు, కపాలకుష్ఠమునకు వాతాధిక్యము చెప్పియున్నదికావున అట్టి వాతాధికలక్షణములబట్టి యియ్యది కపాల కుష్ఠమనియు నిర్ణయింపదగియుండును. రోగములకును రోగములకు కారణములైన వాతాదిదోషములకును గల లక్షణములబట్టి పరస్పరసంబంధమును చక్కగ గమనించి సిద్ధాంతము చేయవలెనని భావము. ఇత్తెరంగుననే తక్కిన కుష్ఠములకును కార్యకారణ సంబంధముల నూహించునది.)

కుష్ఠములయందు వాతాదులచే గల్గు వేరువేరులక్షణములు.

మూ. రౌక్ష్యం శోషస్తోదః శూలం సఙ్కోచనం తథాయామః,
పారుష్యం ఖరభావో హర్షః శ్యావారుణత్వం చ. 34
కుష్ఠేషు వాతలిఙ్గం, దాహో రాగః పరిస్రవః పాకః,
విస్రో గన్ధః క్లేదః తథాఙ్గపతనం చ పిత్తకృతమ్. 35

శ్వైత్యం శైత్యం కణ్డూః స్థైర్యం చోత్సేధగౌరవస్నేహాః,
కుష్ఠేషు తు కఫలిఙ్గం జన్తుభిరభిభక్షణం క్లేదః. 36

వ్యా. శరీరమున రూక్షత్వము (జిడ్డు లేక కరకుబారి యుండుట), శుష్కించుట, సూదుల గ్రుచ్చినవిధముగ పోటు, నొప్పి, చర్మము ముడుచుకొనుట, లాగినట్లుండుట, కాఠిన్యముచేత తాకినచో కర్కశముగ నుండుట, రోమహర్షము, శావ-అరుణవర్ణములు కల్గియుండుట, ఇవి యన్నియు కుష్ఠములలో కల్గు వాతలక్షణములు. (ఈలక్షణములు కుష్ఠములలో కాన్పించినయెడ వాతోత్తరకుష్ఠమని యూహింపనగునని భావము.)

మంట, ఎరుపురంగు, పూయాదిద్రవములు స్రవించుట, పుండగుట, దుర్గంధము, చెమ్మ కల్గియుండుట, అవయవములు శిథిలములగుట, ఇవి యన్నియు కుష్ఠములలో పిత్తముచే గల్గులక్షణములు.

తెలుపురంగు, చల్లదనము, దురద, స్థిరత్వము, ఎత్తు, బరువుగనుండుట, స్నిగ్ధత్వము (జిడ్డు), క్రిములు కల్గి శరీరావయవముల దినుట, ఇవి యన్నియు కుష్ఠములయందు కఫమున గల్గు లక్షణములు. (కుష్ఠములకు వేరువేరుగ జెప్పబడిన లక్షణములబట్టియు, వాని యందు గల్గు వాతాది లక్షణముల బట్టియు ఆయాకుష్ఠములను వాతాదిసంబంధమును నిర్ణయించి, ఆయాదోషమును శమింపదగిన చికిత్స జేయనగును.)

కుష్ఠములసాధ్యాసాధ్యవిభాగము.

మూ. సర్వైర్లిఙ్గైర్యుక్తం మతిమాన్ వైద్యో వివర్జయేదబలం,
తృష్ణాదాహపరీతం శాన్తాగ్నిం జన్తుభిర్జగ్ధమ్. 37
వాతకఫప్రబలం యత్ యదేకదోషోల్బణం న తత్ కృచ్ఛ్రం,
కఫపిత్తవాతపిత్తప్రబలాని తు కృచ్ఛ్రసాధ్యాని. 38

వ్యా. వాతాదులకు ప్రత్యేకముగ జెప్పబడిన లక్షణము లన్నియు కల్గిన కుష్ఠము అసాధ్యము కావున బుద్ధిమంతుడగు వైద్యుడు దానికి చికిత్స చేయంజనదు. మరియు నట్టి త్రిదోషలక్షణములు కల కుష్ఠమునందు రోగి బలహీనుడై దప్పియు మంటయు కల్గి జఠరాగ్ని మందగించి పురుగులు పట్టియున్నచో నయ్యది మిక్కిలి యసాధ్యము కావున ప్రత్యాఖ్యేయము. వాతకఫములు ప్రబలముగ నుండుకుష్ఠములు ఏకదోషముచే కల్గిన కుష్ఠములును కృచ్ఛ్రసాధ్యములు కావు.(సాధ్యములనుట).కఫపిత్తంబులును, వాతపిత్తంబులును ప్రబలముగ నుండుకుష్ఠములు కష్టసాధ్యములు.

కుష్ఠములయందు వాతాదిదోషానుసారముగ చికిత్సాక్రమము.

మూ. వాతోత్తరేషు సర్పిః వమనం శ్లేష్మోత్తరేషు కుష్ఠేషు,
పిత్తోత్తరేషు మోక్షః రక్తస్య విరేచనం చాగ్రే. 39
వమనవిరేచనయోగాః కల్పోక్తాః కుష్ఠినాం ప్రయోక్తవ్యాః,

వ్యా. వాతము ప్రధానముగ నున్న కుష్ఠములయందు తొలుత ఘృతపానమును, శ్లేష్మప్రధానముగా గల కుష్ఠములయందు తొలుదొలుత వమనమును, పిత్తము ప్రధానముగగల కుష్ఠములయందు తొలుత రక్తమోక్షణము చేయించి పిదప వారివారికి విహితములగు చికిత్సలను జేయనగు. మరియు కుష్ఠరోగులకు కల్పస్థానమున చెప్పబడిన వమనవిరేచనయోగములను శోధనములకై యుపయోగింపనగును.

కుష్ఠములయందు సిరావ్యధన సంశోధనవిధి.

మూ. ప్రచ్ఛనమల్పే కుష్ఠే మహతి చ శస్తం సిరావ్యధనమ్. 40
బహుదోషః సంశోధ్యః కుష్ఠీ బహుశోఽనురక్షతా ప్రాణాన్,
దోషే హ్యతిమాత్రహృతే వాయుర్హన్యాదబలమాశు 41
స్నేహస్య పానమిష్టం శుద్ధే కోష్ఠే ప్రవాహితే రక్తే,
వాయుర్హి శుద్ధకోష్ఠం కుష్ఠినమబలం విశతి శీఘ్రమ్. 42

వ్యా. క్షుద్రకుష్ఠములయందు శలాకాదులచే స్వల్పముగ కుట్టియు, మహాకుష్ఠములయందు సిరావ్యధనముచేతను రక్తమోక్షణమును చేయించనగును. దోషములు ప్రబలముగనుండు కుష్ఠరోగికి శరీరబలమును, హానికల్గనీయక కొద్దికొద్దిగ పలుమారు శోధనము చేయించవలయును. అటు గాక ఒక్కతూరియే దోషముల నధికముగ వెడలింపజేసినచో వాతము ప్రకోపించి బలహీనుడగు రోగిని చంప జూచును. కావున కొంచెము కొంచెముగ దోషముల వెడలించుట మంచిది. మరియు, పైజెప్పినరీతిగ శోధనముచే శుద్ధమైన కోష్ఠము గల కుష్ఠరోగికి వెంటనే వాతము ప్రకోపమునొందును. కావున కోష్ఠము శుద్ధమునొందినవెంటనే రక్తమోక్షణము చేసినతోడనే వాతము ప్రకోపము నొందకుండుటకై స్నేహపానము జేయించుట చాల మంచిది.

వమనార్హకుష్ఠములు, వమనద్రవ్యములును.

మూ. దోషోత్క్లిష్టే హృదయే వామ్యః కుష్ఠేషు చోర్ధ్వభాగేషు,
కుటజఫలమదనమధుకైః సపటోలైర్నింబరసయుక్తైః. 43
శీతరసః పక్వరసో మధూని మధుకం చ వమనాని,

వ్యా. కుష్ఠరోగములయందు దోషము హృదయస్థానమునుండి పైకి వెడల నున్న పుడును శరీరమునం దూర్ధ్వభాగమున జనించిన కుష్ఠరోగములయందును, వమనము చేయించవలయును. కొడిశపాలవిత్తులు, మ్రంగకాయ, అతిమధురము, చేదుపొట్ల, వేప, ఇప్ప, వీటిరసముచేనైనను, లేక శీతకషాయముచే నైనను, శృతకషాయముచే నైనను, తేనె కూర్చి వమనమునకై యుపయోగించి దోషమును వెడలింపవలయును.

కుష్ఠహరవిరేచనద్రవ్యములు.

మూ. కుష్ఠేషు త్రివృతా దన్తీ త్రిఫలా చ విరేచనే శస్తా. 44
సౌవీరకం తుషోదకమాలోడనమాసవాశ్చ శీధూని,
శంసన్త్యథో హరాణాం యథావిరేకం క్రమశ్చేష్టః. 45

వ్యా. తెగడ, నేపాళపుగింజలు, త్రిఫలములు, ఇవి కుష్ఠరోగములయందు విరేచనముల జేయించుటకు చాల ప్రశస్తములు. సౌవీరకము నైనను, తుషోదకమునైనను, ఆసవములనైనను, మద్యములనైనను, విరేచనఔషధములతో అనుపానముగ నుపయోగింపనగును. విరేచనానంతరము ప్రధాన-మధ్య-అవర-శుద్ధిభేదములను గమనించి తత్తదనుసారముగ పేయాది క్రమప్రకారము అహారమును చేయింపనగును.

కుష్ఠమునం దాస్థాపనవస్తిద్రవ్యములు.

మూ. దార్వీబృహతీసేవ్యైః పటోలపిచుమర్దమదనకృతమాలైః,
సస్నేహైరాస్థాప్యః కుష్ఠీ సకలిఙ్గయవముస్తైః. 46

వ్యా. మ్రానిపసుపు, వాకుడు, వట్టివేరు, చేదుపొట్ల, వేప, మ్రంగకాయ, కానుగ, చేదుపుచ్చకాయలు, యవలు, తుంగగడ్డలు ఈద్రవ్యములు కషాయములయందును, స్నేహములను జేర్చి కుష్ఠరోగులకు ఆస్థాపనవస్తి చేయనగును.

కుష్ఠమున అనువాసనవస్తివిధి.

మూ. వాతోల్బణం విరిక్తం నిరూఢమనువాసనార్హమాలక్ష్య,
ఫలమధుకనిమ్బకుటజైః సపటోలైః, సాధయేత్స్నేహమ్. 47

వ్యా. వాతము బలిష్ఠముగానుండు కుష్ఠరోగికి నిరూహవస్తిని చేయించిన పిదప అనువాసనమునకు అర్హుడుగా నెరింగి పిమ్మట మ్రంగకాయ, అతిమధురము, వేపపట్ట, కొడిసెపాల, చేదుపొట్ల, వీనిని చేర్చి పక్వము చేయబడిన స్నేహద్రవ్యముతో అనువాసనవస్తిని ప్రయోగింపవలయును.

కుష్ఠములయందు నస్యప్రయోగము.

మూ. సైన్ధవద న్తీమరిచం ఫణిజ్ఝకః పిప్పలీకరఞ్జఫలం,
నస్యం స్యాత్సవిడంగం క్రిమికుష్ఠకఫప్రకోపఘ్నమ్. 48

వ్యా. సైంధవలవణము, నేపాళములు, మిరియాలు, మరువము, పిప్పలి, కానుగకాయలు, వాయువిడంగములు, వీనినన్నిటిని చూర్ణము చేసి నస్యముగ నుపయోగించిన క్రిములును, కుష్ఠంబును, కఫముయొక్క ప్రకోపంబును హరించును.

కుష్ఠములయందు శిరోవిరేచనధూమోపయోగము.

మూ. వైరేచనికైర్ధూమైః శ్లోకస్థానేరితైః ప్రశామ్యన్తి,
క్రిమయః కుష్ఠకిలాసాః ప్రయోజితైరుత్తమాఙ్గస్థాః. 49

వ్యా. సూత్రస్థానమునందు చెప్పబడిన శిరోవిరేచనధూపద్రవ్యములచే ఔషధము కల్పించి దానిపొగను నాసారంధ్రములనుండి పీల్చినచో శిరస్సునందలి క్రిములును, కుష్ఠంబును, కిలాసంబును శమించును. (సూత్రస్థానమున వైరేచనికధూమయోగము ఒక్కటే చెప్పబడినను నాగణమునందలి ద్రవ్యములను వ్యస్తసమస్తములుగ విభజించి యుపయోగించినయెడ అనేకయోగములగును గావున ఇచ్చట "ధూమైః" అని బహువచనముచే నిర్దేశించెను.)

కుష్ఠములయందు దుష్టరక్తమోక్షణము.

మూ. స్థిరకఠినమణ్డలానాం స్విన్నానాం ప్రస్తరప్రణాదిభిః,
కూర్చైర్విఘట్టితానాం రక్తోత్క్లేశోఽపనేతవ్యః. 50
ఆనూపవారిజానాం మాంసానాం పోట్టలైః సుఖోష్ణైశ్చ,
స్విన్నోత్సన్నం విలిఖేత్కుష్ఠం తీక్ష్ణేన శస్త్రేణ. 51
రుధిరాగమార్థం, అథవా శృంగాలాబూని యోజయేత్ కుష్ఠే,
(శృంగాలబూభిరాహరేద్రుధిరం).
ప్రచ్ఛితమల్పం కుష్ఠం విరేచయేద్వా జలౌకోభిః. 52

వ్యా. స్థిరముగను, కఠినముగను, నుండు పొడలుగల కుష్ఠములయందు స్వేదాధ్యాయమున చెప్పబడిన విధిప్రకారము ప్రస్తరస్వేదము నాడీస్వేదములచేత శరీరముపై చెమట బుట్టించి యాపొడలు గలస్థలములయందు చక్కగనొత్తిడిచేసి కూర్చమను శస్త్రముచే కాటుబెట్టి దుష్టరక్తమును వెడలించవలయును. లేక ఆనూపదేశమందలి జంతువుల

యొక్కయు నీటపుట్టిన జంతువులయొక్కయు, మాంసమును పొట్లము గట్టి వెచ్చజేసి సుఖోష్ణముగ నున్నపుడు కుష్ఠప్రదేశమున కాపడమును బెట్టి చెమటబుట్టించి మృదువైన పిదప తీక్ష్ణమగు శస్త్రముచే లేఖనముచేసి రక్తమును వెడలింపవలయును. లేక చిమ్మన గ్రోవులచే నైనను, సొరకాయబుఱ్ఱచేనైనను, రక్తమును ఆకర్షించి వెడలించవలయును. లేక కుష్ఠప్రదేశమున కొంచెముగ కాటుబెట్టి జలగల గరిపించి దుష్టరక్తము ఆజలగలు పీల్చునట్లు జేసి వెడలించవలయును.

రక్తమోక్షణానంతరము లేపనములు.

మూ. యే లేపాః కుష్ఠానాం యుజ్యన్తే నిర్హృతా స్రదోషాణాం,
సంశోధితాశయానాం సద్యః సిద్ధిర్భవే త్తేషామ్. 53

వ్యా. పైజెప్పినరీతిగ కుష్ఠరోగులకు వమనవిరేచన నస్యప్రయోగాదులచే సంశోధనములను చేసి శుద్ధకోష్ఠులైనపిదప రక్తమోక్షణము జేసి పిమ్మట నీక్రింద "యేలా కుష్ఠం దార్వీ" అని యుపక్రమించి చెప్పబడు కుష్ఠహరలేపములను జేసినచో శీఘ్రముగ హరించును.

కుష్ఠములయందు క్షారప్రయోగము.

మూ. యేషు న శస్త్రం క్రమతే స్పర్శేన్ద్రియనాశనాని యాని స్యుః,
తేషు నిపాత్యః క్షారో రక్తం దోషఞ్చ విస్రావ్య. 54

వ్యా. యేకుష్ఠములు శస్త్రప్రయోగమునకు అర్హములు కాకయుండునో స్పర్శేంద్రియమును చెరచునవి యేకుష్ఠములో అట్టికుష్ఠములయందు క్షారముల ప్రయోగించి దుష్టమైన రక్తమును వెడలింపవలయును.

కుష్ఠములయందు పట్టువేయవలసినవిధానము.

మూ. పాషాణకఠినపరుషే సుప్తే కుష్ఠే స్థిరే పురాణే చ,
పీతాగదస్య కార్యో విషైః ప్రదేహోఽగదైశ్చాను. 55
స్తబ్ధాని సుప్తసుప్తాన్యస్వేదనకణ్డులాని కుష్ఠాని,
కూర్చైశ్చర్దంతీత్రివృతాకరవీరకరఞ్జకుటజానామ్. 56
జాత్యర్కనిమ్బజైర్వా పత్రైః శస్త్రైః సముద్రఫేనైర్వా,
ఘృష్టాని గోమయైర్వా తతః ప్రదేహైః ప్రదేహ్యాని. 57

వ్యా. రాయివలె కఠినముగను, గరుకులుగలిగియు, స్పర్శజ్ఞానము లేకయు, చిరకాలమునుండి స్థిరముగను, నుండుకుష్ఠములయందు తొలుత నౌషధము నిప్పించి విష

ద్రవ్యములచే పైనపూతపూసి పిమ్మట ఆయామందులచే పట్టువేయవలయును. మఱియు మొద్దుబారి, స్పర్శజ్ఞానము నొకంతయు నెరుగక, చెమటబట్టక, దురద బుట్టకయుండు కుష్ఠములను కూర్చమను శస్త్రముచే నైనను, గన్నేరు, కానుగ, వేప, కొడిశపాల, వీని యొక్క ఆకులచేనైనను, జాజి, జిల్లేడు, వేప, వీనియాకులసముదాయముచేనైనను, శస్త్రములచే నైనను, సముద్రపునురుగుచే నైనను, ఏరుడుపిడకలచే నైనను, కుష్ఠప్రదేశ ములయందు బాగుగ రుద్ది పట్టువేయుటకు చెప్పినద్రవ్యములచే పట్టువేయవలయును.

పిత్తాధికకుష్ఠచికిత్సాక్రమము.

మూ. మారుతకఫకుష్ఠఘ్నం కర్మోక్తం పిత్తకుష్ఠినా కార్యం,
కఫపిత్తరక్తహరణం తిక్తకషాయైః ప్రశమనం చ.　　58
సర్పీంషి తిక్తకాని చ యచ్చాన్యద్రక్తపిత్తనుత్కర్మ,
బాహ్యాభ్యన్తరమగ్ర్యం తత్కార్యం పిత్తకుష్ఠేషు.　　59

వ్యా. వాతకఫకుష్ఠములు హరింపజేయుటకు చికిత్సాక్రమము పిత్తకుష్ఠముల యందును జేయనగును. మరియు కఫపిత్తరక్తములను వమనవిరేచనరక్తమోక్షణములచే తొలుత చేయించి తిక్తద్రవ్యములచే సిద్ధమయిన కషాయములచేత శమనచికిత్స జేయవల యును. పిమ్మట తిక్తషట్ఫలాదిఘృతపానము చేయించి రక్తపిత్తచికిత్సయందు చెప్పబడిన బాహ్యాభ్యంతరదోషహరమగు చికిత్సల నన్నిటిని పిత్తకుష్ఠములయందును ప్రయోగింప నగును.

కుష్ఠసామాన్యచికిత్స.

మూ. దోషాధిక్యవిభాగాదిత్యేతత్కర్మ కుష్ఠనుత్ ప్రోక్తం,
వక్ష్యామి కుష్ఠశమనం ప్రాయస్త్వద్దోషసామాన్యాత్.　　60

వ్యా. ఇంతదనుక కుష్ఠములయందు దోషాధిక్యవిభాగము ననుసరించి కుష్ఠహర మైన చికిత్స చెప్పబడినది. ఈ క్రింద చర్మదోషసామాన్యమును హరించునట్టి చికిత్సా విధానము చెప్పబడును.

దార్వ్యాదిలేపము.

మూ. దార్వీం రసాఞ్జనం వా గోమూత్రేణ ప్రబాధతే కుష్ఠం,
అభయా ప్రయోజితా వా మాసం సవ్యోషగుడతైలాః.　　61

వ్యా. మ్రానిపసుపునైనను, రసాంజనమునైనను గోమూత్రముతో నూరి పూసి నను, కరక్కాయ, త్రికటుకములు, బెల్లము, నువ్వులనూనె వీటితో నూరి ఉపయో

గించినచో నొకనెలరోజులలో కుష్ఠములు మానును. (ఇచ్చట రసాంజనమనగా మ్రాని పసుపు కషాయమును చుండ కాచి గట్టిగ చేసిన దానికి రసాంజనమని పేరు.)

కుష్ఠాదిహరపటోలాదికషాయము.

మూ. మూలం పటోలస్య తథా గవాక్ష్యోః పృథక్పలాంశం త్రిఫలా త్వచశ్చ, స్యాత్త్రాయమాణా కటురోహిణీ చ భాగార్ధికానాగర పాదయుక్తా. 62

పలం తథైషాం సహచూర్ణితానాం జలే శృతం దోషహరం పిబేన్నా, జీర్ణే రసైర్ధన్వమృగద్విజానాం పురాణశాల్యోదన మాదదీత. 63

కుష్ఠాని శోఫం గ్రహణీప్రదోషమర్శాంసి కృచ్ఛ్రాణి హాలీమకం చ, షడ్రాత్రయోగేన నిహన్తి చైష హృద్వస్తిశూలం విషమజ్వరం చ. 64

వ్యా. చేదుపొట్లవేరు ఒకపలము, ఏటిపుచ్చవేరు ఒకపలము, కరకకాయ బెరడు ఒకపలము, తాండ్రకాయబెరడు ఒకపలము, ఉసిరికకాయబెరడు ఒకపలము, కలుక్రానుగ ఆరు (6) ఆరుశాణములు (12. పాతికాపరకపలము) కటుకరోహిణి (6) ఆరుశాణములును [(12, పాతికాపరకపలము), పలములో నాల్గవపంతు(నాల్గుశాణములు)శుంఠియు, (ఈమూడును జేరి ఒకపలము) పైజెప్పబడిన యెనిమిదిదినుసులును చేరిన మొత్తము (6) ఆరుపలములగును.] ఈద్రవ్యముల నన్నిటిని నొకటిగ జేర్చి నలియగొట్టి చూర్ణముచేసి యీసముదాయములో నొకపలము చూర్ణమును గ్రహించి జలమున జేర్చి నాలుగవ వంతు మిగులునట్లు కషాయము కాచి త్రాగునది. ఈకషాయము జీర్ణమైన పిదప మెట్ట భూముల సంచరించు మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసరసముతో ప్రాత బియ్యపు అన్నమును భుజింపనగును. ఇత్తెరంగున ఆరురాత్రులు పైజెప్పిన కషాయమును సేవించినయెడ, కుష్ఠంబులును, శోఫలును, గ్రహణీరోగములును, అర్శోరోగములు(గుదాంకురములు)ను, మూత్రకృచ్ఛ్రములును, హాలీమకంబును, బొమ్మపొత్తికడుపు వీటియం దుట్టెడుశూలలును, విషమజ్వరములును, ఇవి యన్నియును హరించును. (ఆరుపలముల పరిమితిగల పైచూర్ణసముదాయములో ఒక్కొక్క దినమునకు ఒక్కపలమువంతున గ్రహించి విధిప్రకారము కషాయము కాచి ఉపయోగించుచు ఆరుదినములకు ఆరుపలములు పూర్తిజేయునది.)

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—పైజెప్పిన మూలమున "స్యాత్ త్రాయమాణా కటురోహిణీ చ భాగార్ధికా నాగరపాదయుక్తా" అనుచోట 'భాగార్ధికా' 'నాగరపాదయుక్తా' అనుపదములు రెండును 'త్రాయమాణా' 'కటురోహిణీ' అనుపదములతో నొక్కొకదానికిని విశేషణములై యన్వయించును. అప్పుడు 'త్రాయమాణా' నాగరపాదయుక్తా, 'భాగార్ధికా' "కటురోహిణీ చ, నాగరపాదయుక్తా, "భాగార్ధికా"అని అన్వయము. కలుగానుక అర్ధపలములో నాల్గవవంతు (పరకపలము,) (కర్షమున సగము= రెండు శాణములు) శుంఠితో గూడి యర్ధపలంబును, కటుకరోహిణియు అర్ధపలములో నాల్గవవంతు (రెండుశాణములు) శుంఠితోగూడి యర్ధపలంబును నుండవలెనని యర్థము. అట్లైనచో కానుగయు, కటుకరోహిణియు, శుంఠియు చేరి యొకపలమగును. ఎట్లులన పలమునకు పదునారుశాణములు, అర్ధపలమునకు ఎనిమిదిశాణములు, అందు నాల్గవవంతు రెండుశాణములు. ఇత్తెరంగున శుంఠి రెండుశాణములును, కానుగ ఆరుశాణములును చేరి అర్ధపలము పూర్తి యగును. కటుకరోహిణియు నిత్తెరంగుననే అర్ధపలము పూర్తి యగును కావున కానుగ కటుకరోహిణి వేరువేరుగ నారేసిశాణములును, శుంఠి నాల్గుశాణములును చేరిన నీమూడును చేరి యొక పలమగును. తక్కిన చేదుపొట్లవేరును చేదుపుచ్చకాయవేరును త్రిఫలములు మూడును వేరువేరుగ నొక్కొకపలమువంతున నైదుపలములును, కానుగకటుకరోహిణి శుంఠియును చేరి పైవివరించినభాగప్రకారము ఒకపలమును చేరి సముదాయము (ఎనిమిదిద్రవ్యములును) ఆరుపలములగును. ఈసముదాయమును నలియగొట్టి అందొక్కొకనాటి కొక్కొకపలమువంతున గ్రహించి విధ్యుక్తప్రకారము కషాయము కాచి యొక్కొక దినమువంతున నారుదినము లుపయోగించినచో కుష్ఠములు మున్నగురోగములు శమించుననని నిష్కృష్టార్థము.

పైవివరణమును తంత్రాంతరవచనము లిట్లు తెలుపుచున్నవి:—"పటోలమూలం త్రిఫలావిశాలా చ పలోన్మితా, పలార్ధా త్రాయమాణా చ తథా కటుకరోహిణీ కర్షార్ధా నాగరం దత్వా, షట్పలాన్యపచూర్ణయేత్, జలే శృతం పిబేత్కోష్ణం చూర్ణస్యాత్ర పలం పలమ్" అని అగ్నివేశతంత్రమున చెప్పబడినది. ఇచ్చట "కర్షార్ధా నాగరం దత్వా పలార్ధా, త్రాయమాణా కటురోహిణీ చ" అను అన్వయముచే పైయర్థము లభించును.

మరియు "పటోలమూలం త్రిఫలా విశాలా చ, పలాంశికా, కటుకా త్రాయమాణా చ పలార్ధా పాదనాగరా, తస్మాత్ షడ్భాగముత్క్వాథ్య జలే దోషహారం పిబేత్" అని తంత్రాంతరమున చెప్పబడినది.

పైవివరణమంతయు చక్రపాణిదత్తవ్యాఖ్యాన సమ్మతమైనది. కొందరు నవీన వ్యాఖ్యాతలు ఈయోగమున భాగముల జెప్పునప్పుడు వ్యాఖ్యానము ననుసరించక స్వతం

త్రముగ వ్రాసిరి. వ్యాఖ్యాతలయభిప్రాయమును గమనించుట సమంజసమని తదనుసారముగ వివరించినాడు.

కుష్ఠహరముస్తాదిచూర్ణము.

మూ. ముస్తం వ్యోషం త్రిఫలా మఞ్జిష్ఠా దారు పఞ్చమూల్యౌ ద్వే,
సప్తచ్ఛదనిమ్బత్వక్ సవిశాలశ్చిత్రకో మూర్వా. 65
చూర్ణం తర్పణభాగైః నవభిస్సంయోజితం సమధ్వాజ్యం,
సిద్ధం కుష్ఠనిబర్హణమేతత్ ప్రాయోగికం భక్ష్యమ్. 66
శ్వయథుం సపాణ్డురోగం శ్విత్రం గ్రహణీప్రదోషమర్శాంసి,
బ్రధ్నభగన్దరపిటకాకణ్డూకోఠాంశ్చ వినిహన్తి. 67
(ఇతి ముస్తాదిచూర్ణమ్.)

వ్యా. తుంగగడ్డలు, త్రికటుకములు (శుంఠి, పిప్పలి, మిరియాలు), త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), మంజిష్ఠి, మ్రానిపసుపు, లఘుపంచమూలములు, మహాపంచమూలములు, సప్తచ్ఛద (ఏడాకులపొన్న, వేపపట్ట, ఏటిపుచ్చకాయలు, చిత్రమూలము, చాగపట్ట, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి యాచూర్ణమునకు తొమ్మిదింతలు సత్తుపిండిని కలిపి, అందు తేనెను నేతిని కలిపి ప్రతిదినంబు నుపయోగించుచున్నచో కుష్ఠములనెల్ల హరించును. మరియు వాపు, పాండురోగము, శ్విత్రము, గ్రహణిరోగము, అర్శోరోగము, అండవృద్ధి, భగందరము, ప్రమేహపిటికలు, దురద, కోఠములు, పొడలు, ఇవియన్నియు పైచూర్ణమును సేవించుటవలన నివర్తించును.

సుప్తికుష్ఠహరచూర్ణము.

మూ. త్రిఫలాఽతివిషాకటుకానిమ్బకలింగకవచాపటోలానాం,
మాగధికారజనీద్వయపద్మకమూర్వావిశాలానామ్. 68
భూనిమ్బపలాశానాం దద్యాద్ద్విపలం తతస్త్రివృద్ద్విగుణా,
తస్యాశ్చ పునర్బ్రాహ్మీ తచ్చూర్ణం సుప్తినుత్పరమమ్. 69

వ్యా. త్రిఫలములు, అతివస, కటుకరోహిణి, వేపపట్ట, కొడిశపాలవిత్తులు, వస, చేదుపొట్ల, పిప్పళ్లు, పసుపు, మ్రానిపసుపు, పద్మకము, చాగమట్ట, చేదుపుచ్చ, నేలవేము, మోదుగపట్ట, వీనిని ప్రత్యేకము రెండేసి పలములును, తెగడ నాల్గుపలములును, సరస్వతి

యూష (8) ఎనిమిదిపలములును, నొకటిగ జేర్చి చూర్ణముచేసి సేవించినచో సుప్తి (త్వగింద్రియమును) చెరచునట్టి 7 కుష్ఠముల హరించును.

కుష్ఠరోగములయందు మాక్షికాదిప్రయోగము.

మూ. లేలీతక(నవనీతక)ప్రయోగో రసేన జాత్యాః సమాక్షికః పరమః,
సప్తదశకుష్ఠఘాతీ, మాక్షికధాతుశ్చ మూత్రేణ. 70
శ్రేష్ఠం గన్ధకయోగాత్ సువర్ణమాక్షికప్రయోగాద్వా,
సర్వవ్యాధినిబర్హణమద్యాత్కుష్ఠీ రసం చ నిగృహీతమ్. 71
వజ్రశిలాజతుసహితం సహితం వా యోగరాజేన,
సర్వవ్యాధిప్రశమనమద్యాత్కుష్ఠీ నిగృహ్య నిత్యం చ. 72

వ్యా. లేలీతకము (పాషాణభేదము)ను, ఉసిరికకాయలరసముతోను, తేనెతోడను, కలిపి సేవించినచో కాకణకుష్ఠముఒక్కటి దక్క తక్కిన పదునేడు కుష్ఠములును హరించును. మాక్షికధాతువును గోమూత్రముతో కలిపి సేవించినను, లేక మాక్షికమును గంధకముతో నైనను, స్వర్ణమాక్షికముతో నైనను చేర్చి గోమూత్రముతో సేవించినను, కుష్ఠముల నన్నిటిని హరించును. మరియు కట్టబడినరసమును వజ్రభస్మముతోను, గోమూత్రశిలాజితుతోను, యోగరాజగుగ్గులతోడను, కూర్చి కుష్ఠరోగి సేవించినచో కుష్ఠములు మున్నగు గొప్పవ్యాధు లన్నియు నివర్తించును. ఈయోగములను ఇంద్రియముల నిగ్రహించి కుష్ఠరోగి ప్రతిదినమును సేవింపనగును.

ఇచ్చట లేలీతకము అనునది ఉత్తరదేశమున (హిమాలయప్రాంతమున) పాషాణభేదమని ప్రసిద్ధమైనది. దీనినిగూర్చి నిఘంటువునం దిట్లు చెప్పబడినవి:—"ఆసీద్దైత్యో మహాబాహుః లేలీహానో మహాసురః, యోజనానాం త్రయః త్రింశత్ కాయేనాచ్ఛద్య తిష్ఠతి. విష్ణుచక్రేణ సంఛిన్నోపపాత ధరణీతలే. వసాతస్య సమాఖ్యాతా లేలీహా(త)ఇతి క్షితౌ" పూర్వమొకకాలమున లేలీహానుడను గొప్పరాక్షసుడు నిడుపలైన చేతులు కలవా డొకడుండెను. వాడు తన శరీరముచే పదుమూడు యోజనముల దూరము నాక్రమించి యుండెను. వాడు విష్ణుచక్రముచే బ్రద్దలుగ జీల్చబడి భూమిపై బడెను. వాని శరీరమునుండి వెడలిన క్రొవ్వు భూమిపై వ్యాపించి లేలీతకము అనుపేరుగల పాషాణరూపముతో వ్యవహరించబడుచుండును అని యర్థము.

కుష్ఠహరమధ్వాసయోగము.

మూ. ఖదిరసురదారుసారం శ్రపయిత్వా తద్రసేన తోయార్థః,
క్షౌద్రప్రస్థే కార్యః కార్శ్యే తే చాష్టపలికే చ. 73

తత్రాయశ్చూర్ణానామష్టపలం ప్రక్షిపేత్తథాముని,
త్రిఫలైలే త్వఙ్మరిచం పత్రం కనకం చ కర్షాంశమ్. 74
మత్స్యండికా మధుసమా తన్మాసం జాతమాయసే భాండే,
మధ్వాసవమాచరతః కుష్ఠకిలాసే శమం యాతః. 75

(ఇతి మధ్వాసవః.)

వ్యా. చంద్రచేవ, దేవదారుచేవ, ఈరెంటిని యెనిమిదేసి పలములవంతున గ్రహించి నాల్గుపాళ్లు నీళ్లుపోసి నాల్గవపాలు మిగులునట్లు కషాయము కాచి యీకషాయమును ద్రవమునకై యుంచుకొని అందు 2 ప్రస్థములు తేనెనుచేర్చి ఉక్కురాపొడిచూర్ణమును ఎనిమిదిపలములు కలిపి యొకటిగ చేర్చి యుంచునది. అందు త్రిఫలములు, ఏలకులు, దాల్చినిచెక్క మిరియాలు, లవంగపత్రి, నాగకేసరములు, వీనిని ఒక్కొక్క కర్షమువంతున చూర్ణముచేసి కలిపి యీసముదాయమును తేనెకు సమభాగమైన (ఒక ప్రస్థము) చక్కెరపాకములో (జీరాలో) కలిపి యొక యినుపపాత్రలో పోసి నెలదినములు పదిలముగ భూస్థాపితము చేసి యుంచిన నయ్యది మధ్వాసవమనబడును. దీనిని సేవించినచో కుష్ఠంబులును, కిలాసకుష్ఠంబులు శమించు.

కుష్ఠహరకనకబిన్ద్వరిష్టయోగము.

మూ. ఖదిరకషాయద్రోణం కుంభే ఘృతభావితే సమావాప్య,
ద్రవ్యాణి చూర్ణితాని చ షట్పలికాన్యత్ర దేయాని. 76
త్రిఫలావ్యోషవిడఙ్గరజనీముస్తాటరూషకేన్ద్రయవాః,
సౌవర్ణీ చ తథా త్వక్ఛిన్నరుహా చేతి తన్మాసమ్. 77
నిదధీత ధాన్యమధ్యే ప్రాతః ప్రాతః పిబేత్తతో యుక్త్యా,
మాసేన మహాకుష్ఠం హన్త్యేవాల్పన్తు పక్షేణ. 78
అర్శః శ్వాసభగన్దరకాసకిలాసప్రమేహశోషాంశ్చ
నాభవతి కనకవర్ణః పీత్వారిష్టం కనకబిన్దుః. 79

(ఇతి కనకబిన్ద్వారిష్టం)

వ్యా. నాల్గుద్రోణముల నీళ్లకు నాల్గవవంతు చంద్రచేవను చేవను నాల్గవపాదము (ప్రాణపరిమితి) మిగులునట్లు కషాయము కాచునది ఆద్రోణపరిమితమైన చంద్రకషాయమును నేతితో మాగి యొకకుండలో పోసి అందు ఈక్రింద చెప్పబడు ద్రవ్యముల

చూర్ణమును చేర్చునది. త్రిఫలములు, త్రికటుకములు, వాయువిడంగములు, పసుపు, తుంగగడ్డలు, అడ్డసరము, కొడిశపాలగింజలు, మ్రానిపసుపుచెక్క, తిప్పతీగె, ఈద్రవ్యములను ప్రత్యేకము ఆరేసిపలములవంతున చేర్చి చూర్ణముచేసి పైజెప్పిన కషాయములో జేర్చి మూత మూసి మట్టి లేఖనము జేసి వడ్లధాన్యములో నొకమాస ముంచునది. పిమ్మట ఈరసమును ప్రతిదినము నుదయమువూట బలానుసారముగ యుక్తియుక్తముగ సేవించునది. ఇత్తెరంగున నొకమాసము సేవించినచో మహాకుష్ఠంబులును, పదునైదుదినములు సేవించినచో క్షుద్రకుష్ఠంబులును శమించును. మరియు అర్శోరోగము, శ్వాసము, భగందరము, కాసము, కిలాసము, ప్రమేహములు, క్షయములు, ఇవియన్ని దీనిని సేవించుటచే హరించును. మనుజుడు బంగరును బోలిన చ్ఛాయ కల్గియుండును. ఇదియే కనకబింద్వరిష్ట మనబడును.

ఇచ్చట తేనెయు, శర్కరయు లేక ఆసవారిష్టకల్పన ముండదు గావున ఈ యోగమున చెప్పకున్నను మధ్వాసవయోగమున చెప్పబడినరీతిగ తేనెను చక్కెరను ఒక్కొక్క ప్రస్థపరిమితము జేర్చుకొనవలయునని యెరుంగునది.

పైచికిత్సకు దోషానుగుణముగ విభాగము.

మూ. కుష్ఠేష్వనిలకఫకృతేష్వేవం పేయాస్తథాపి పైత్తేషు,
కృతమాలకాథశ్చాప్యేష విశేషాత్కఫకృతేషు.   80

వ్యా. పైజెప్పిన యౌషధయోగములను వాతకఫకుష్ఠములయందును పిత్తాదికుష్ఠములయందును పానముచేయందగును. మరియు కఫకుష్ఠములయందు రేలకషాయమువిశేషముగ నుపయోగింపనగును.

కుష్ఠహరత్రిఫలాసవము.

మూ. త్రిఫలాసవశ్చ గౌడః సచిత్రకః కుష్ఠరోగవినిహన్తా,
క్రముకదశమూలదన్తీ వరాంగమధుయోగసంయుక్తః.   81

వ్యా. త్రిఫలములను, చిత్రమూలమును చేర్చి కషాయము గాచి యాకషాయమున పోకచెక్కలు, దశమూలములు, దంతివేళ్లు, దాల్చినచెక్క యీద్రవ్యములచూర్ణమును కలిపి అందు చక్కెరపాకమునకు బదులు గుడపాకమును తేనెయు కలిపి విధ్యుక్తప్రకారము ఆసవమును కల్పించునది. ఇదియే త్రిఫలాసవ మనబడును.(ఈయోగము త్రిఫలాది ద్రవ్యములకు భాగవిశేషము చెప్పకున్నను పైజెప్పబడినయోగముల ప్రకారము భాగముల గల్పించునది) ఈత్రిఫలాసవంబును కుష్ఠరోగముల నన్నిటిని హరించును.

—౼ కుష్ఠములయం దాహారనియమము. ౼—

మూ. లఘూని చాన్నాని హితాని విద్యాత్ కుష్ఠేషు శాకాని చ తిక్తకాని, భల్లాతకైస్సత్రిఫలైస్సనిమ్బైః యుక్తాని చాన్నాని ఘృతాని చైవ. 32

పురాణధాన్యాన్యథ జాఙ్గలాని మాంసాని ముద్గాశ్చ పటోలయుక్తాః, శస్తాః; న గుర్వమ్లపయోదధీని నానూపమత్స్యాః న గుడస్తిలాశ్చ. 33

వ్యా. చులకనగ జీర్ణములగు అరువదినాళ్లసంబావులబియ్యపు అన్నము మున్నగునవియు, చేదుగనుండు శాకంబులును, జీడిగింజలచేతను త్రిఫలములచేతను వేముచేతను సంస్కరింపబడిన యన్నంబులును ఘృతంబులును కుష్ఠములయందు చాల హితకరములు. మరియు ప్రాతధాన్యంబులును జాంగలదేశమున బుట్టిన జంతువులమాంసంబులును, పెసలును, చేదుపొట్లయు కుష్ఠరోగులకు చాల ప్రశస్తములు.

గురుత్వమును గల్గించునవియు, ఆమ్లరసద్రవ్యంబులును, పాలును, పెరుగును, జలప్రాంతమునందలి జంతువులమాంసంబులును, మత్స్యములును, బెల్లంబును, నువ్వులును హితములు కానేరవు.

—౼ కుష్ఠహరలేపములు, అందు ఏలాదిలేపము. ౼—

మూ. ఏలా కుష్ఠం దార్వీ శతపుష్పా చిత్రకో విడఙ్గశ్చ,
కుష్ఠాలేపనమిష్టం రసాఞ్జనం చాభయా చైవ. 84

వ్యా. ఏలకులు, చెంగల్వకోష్టు, మ్రానిపసుపు, సదాపవిత్తులు, చిత్రమూలము, వాయువిడంగములు, రసాంజనము, కరకకాయలు, వీనినన్నింటిని మెత్తగ నూరి కుష్ఠములపై పూయుట చాల మంచిది.

—౼ మండలకుష్ఠములకు చిత్రకాదిలేపము. ౼—

మూ. చిత్రకమేలాం బిమ్బీం (నిమ్బం) వృషకం త్రివృదర్కనాగరకం,
చూర్ణీకృతమష్టాహం భావయితవ్యం పలాశస్య. 85
క్షారేణ గవాం మూత్రస్రుతేన తేనాస్య మణ్డలాన్యాశు,
భిద్యన్తే విలయన్తి చ లిప్తాన్యర్కాఽభితప్తాని. 86

వ్యా. చిత్రమూలము, ఏలకులు, దొండవేరు, (వేపపట్ట) అడ్డసరము, తెగడవేళ్లు, జిల్లేడువేరు, శుంఠి, వీని నన్నిటిని మెత్తగ చూర్ణముచేసి మోదుగాకులక్షోదకము

నను గోమూత్రమునను ఎనిమిదిదినములు భావనచేసి సూర్యపుటమున బాగుగ కాగబెట్టి పూతబూసినచో కుష్ఠము లన్నియును భేదించి మానును. పొడలును మానును.

జటామాంస్యాదిలేపము.

మూ. మాంసీ మరిచం లవణం రజనీ తగరం సుధా గృహోద్ధూమః,
మూత్రం పిత్తం క్షారః పాలాశః కుష్ఠహా లేపః.　　87

వ్యా. జటామాంసి, మిరియాలు, సైంధవలవణము, పసుపు, గ్రంథితగరము, జెముడుపాలు, కరెదూపము, గోమూత్రము, పిత్తద్రవము, మోదుగక్షారము, వీనిని నూరి పైని పూసినచో కుష్ఠములు నశించును.

మండలకుష్ఠహరలేపములు.

మూ. త్రపుసీసమయశ్చూర్ణం మణ్డలనుత్ ఫల్గు చిత్రకౌ బృహతీ,
గోధారసస్సలవణో దారు చ మూత్రం చ మణ్డలనుత్.　　88

వ్యా. తగరము, సీసము, ఇనుపరాపొడి, కుక్కత్తిపట్టి, చిత్రమూలము, వాకుడు వేరు, వీనిని నూరి పూసినచో మండలకుష్ఠము మానును. మరియు ఉడుమురసము, సైంధవలవణము, మ్రానిపసుపు, గోమూత్రము, వీనిని నూర్చి లేపనముచేసినను మండలకుష్ఠములు మానును.

మండలకుష్ఠహారములగు కొన్నిలేపములు.

మూ. కదలీపలాశపాటలి నిచుళక్షారామ్బునా ప్రసన్నేన,
మాంసేషు తోయకార్యం కార్యం పిష్టే చ కిణ్వే (క్లిన్నే) చ.　89
తైశ్శేదకస్సుజాతః కిణ్వోర్జనితం ప్రలేపనం శస్తం,
మణ్డలకుష్ఠవినాశనమాతపసంస్థం కృమిఘ్నం చ.　　90

వ్యా. అరటిపట్ట, మోదుగాకులు, కలిగొట్టు ఆకు, నీరుప్రబ్బలియాకు, వీనిని కాల్చి బూడిదె చేసి యాబూడిదెను నీళ్లలో బోసి క్షారపాకవిధిప్రకారము క్షారోదకమును సిద్ధముచేయునది. మాంసముల కడుగుటకును పిండిని సిద్ధము చేయుటకును కిణ్వమును (సురాబీజమును) సిద్ధముచేయుటకు నీటితో చేయవలసిన కడుగుట వండుట మున్నగుకార్యముల కెల్ల పైజెప్పిన క్షారోదకము తేటనే యుపయోగించునది. మాంసమును పిండిని కలిపి పైజెప్పినరీతిగ క్షారోదకమునే ప్రక్షాళనాదికార్యముల కుపయోగించుచు విధిప్రకారము సంధానముచేసి, దానిచే మేదకమును సురాబీజమును కల్పించి సిద్ధము చేయునది. అట్టి సురాబీజము కుష్ఠములపై పూయుటకు చాల ప్రశస్తముగ నుండును.

అట్టి కిణ్వము(సురాబీజము)ను ఎండలో బెట్టి మండలకుష్ఠములకు పూసినచో నవి మానును. అందలి క్రిములు నశించును.

(సురయందు అడుగున గట్టిగనుండు ఘనపదార్థము మేదకమనియు, ఆ మేదకమును పక్వముచేసి సారము తీసినపిదప మిగిలిన పిప్పి కిణ్వము సురాబీజమనియు నెరుంగునది. పైజెప్పిన రీతిగ మాంసమును పిండిని కలిపి విధ్యుక్తప్రకారము సురాసంధానము చేసి దానకల్గిన కిణ్వమును పూసినచో మండలకుష్ఠములు నివర్తించునని సముదితార్థము).

కుష్ఠస్నానాదులు.

మూ. ముస్తం మదనం త్రిఫలా కరఞ్జ ఆరగ్వధకలిఙ్గయవాః,
దార్వీ సప్తపర్ణా స్నానం సిద్ధార్థకం నామ. 91
ఏష కషాయో వమనం విరేచనం వర్ణకస్తథోద్ధర్షః,
త్వగ్దోషకుష్ఠశోఫప్రబాధనః పాణ్డురోగఘ్నః. 92

వ్యా. తుంగగడ్డలు, మ్రంగకాయ, త్రిఫలములు, కానుగ, రేల, కొడిసెపాల గింజలు, యవలు, మ్రానిపసుపు, ఏడాకులపొన్న, తెల్లావాలు, వీని నన్నిటిని చేర్చి కాచబడిన నీళ్లలో స్నానము చేసినను; పైని చెప్పబడిన ద్రవ్యముల జేర్చి కాచబడిన కషాయముచే వమన-విరేచనములు చేయించినను, ఆద్రవ్యములను చేర్చి చూర్ణము (నలుగుపిండి) చేసి శరీరముపై రుద్ది స్నానముచేసినను కిలాసము మంగు మున్నగు చర్మదోషంబులును కుష్ఠంబులును, నంజులును, పాండురోగంబులును శమించును.

కుష్ఠాదిలేపములు.

మూ. కుష్ఠం కరఞ్జబీజాన్యేడగజః కుష్ఠసూదనో లేపః,
ప్రపున్నాడబీజసైన్ధవరసాంజనకపిత్థలోధ్రాశ్చ. 93

వ్యా. చెంగల్వకోష్టు, కానుగవిత్తులు, తగిరసగింజలు, వీనిని నీళ్లతో నూరి లేపనముచేసినచో కుష్ఠముల హరించు. మరియు తగిరసగింజలు, సైంధవలవణము, రసాంజనము, వెలగపట్ట, లొద్దుగుపట్ట వీనినన్నిటిని నీళ్లతో నూరి లేపనము చేసినను కుష్ఠముల హరించును.

శ్వేతకరవీరాదిలేపము.

మూ. శ్వేతకరవీరమూలం కుటజకరంజయోః ఫలం త్వచో దార్వ్యాః,
సుమనః ప్రవాళయుక్తో లేపః కుష్ఠాపహః సిద్ధః. 94

వ్యా. తెల్లగన్నేరువేరు, కొడిశపాలవిత్తులు, కానుగువిత్తులు, మ్రానిపసుపుచెక్క, జాజిచిగుళ్లు, వీని నొక్కటిగ చేర్చి నూరి పూసినచో కుష్ఠము హరించును.

లోధ్రాదిలేపనము.

మూ. లోధ్రస్య ధాతకీనాం వత్సకబీజస్య నక్తమాలస్య,
కల్కాశ్చ మాలతీనాం కుష్ఠేషూన్మర్దనా లేపా. 95

వ్యా. లొద్దుగుపట్ట, ఆరెపూలు, కొడిశపాలవిత్తులు, కానుగవిత్తులు, జాజిచిగుళ్లు, వీని నన్నిటిని కల్కముగ నూరి శరీరముపై నలుగుపెట్టుకొనినను, పూసినను, కుష్ఠముల హరించును.

శిరీషాదిలేపము.

మూ. శైరీషీ త్వక్, పుష్పం కార్పాస్యాః, రాజవృక్షపత్రాణి,
పిష్ట్వా చ కాకమాచీ, చతుర్విధః కుష్ఠనుల్లేపః. 96

(ఇతి లేపాః.)

వ్యా. దిరిసెనపుపట్టనైనను, పైడిప్రత్తిపువ్వులనైనను, రేలచిగుళ్లనైనను, కాచియాకునైనను, మెత్తగ నూరి పూసిన కుష్ఠములు హరించును. ఇది నాలుగువిధములైన ప్రలేపములు. ఇచ్చట "చతుర్విధలేపః" అని చెప్పుటచేత పైజెప్పిన దిరిసెనము మున్నగు నాల్గు ద్రవ్యములును, నాల్గు యోగములని యర్థమగుచున్నది. కొందరు ఈనాల్గిటిని యొకటిగ జేర్చి అపచూర్ణనము, ఉద్వర్తనము, జలపిష్టలేపనము, రసక్రియాలేపనము, అని నాల్గుతెరంగులైన లేపభేదములను గల్పించి యుపయోగించవలయునని చెప్పెదరు.

కుష్ఠహరదార్వ్యాది కషాయయోగములు.

మూ. దార్వ్యా రసాంజనస్య చ నిమ్బపటోలస్య ఖదిరసారస్య,
ఆరగ్వధవృక్షకయోస్త్రిఫలాయాః సప్తపర్ణస్య. 97
ఇతి షట్కషాయయోగాః కుష్ఠఘ్నాః సప్తమశ్చ తినిశస్య,
స్నానే పానే చ హితాః తథాష్టమశ్చాశ్వమారస్య. 98
ఆలేపనం ప్రఘర్షణమవచూర్ణనమేత ఏవ చ కషాయాః,
తైలఘృతపాకయోగే చేష్యన్తే కుష్ఠశాన్త్యర్థమ్. 99

వ్యా. మ్రానిపసుపుచే సిద్ధమయిన రసాంజనము ఈరెంటియొక్క కషాయంబును; వేప, చేదుపొట్ల, ఈరెంటియొక్క కషాయంబును; చండ్రచేవయొక్క కషాయంబును; రేలపట్ట, కొడిశపాల ఈరెంటి కషాయంబును, త్రిఫలములు, ఏడాకులపొన్న ఈరెంటి

కషాయంబును, నెమ్మిపట్టకషాయంబును, గన్నేరువేళ్లకషాయంబును, ఈయెనిమిది కషాయయోగంబులును, కుష్ఠహారములు. ఈయోగములను స్నానమునకును, పానమునకు, ఆలేపనమునకును, ఉద్వర్తపమునకును, నలుగుబెట్టుకొనుటకును, తైలములను, ఘృతములను పక్వముజేయుట కుపయోగించినచో కుష్ఠహారములగును.

కఫపిత్తకుష్ఠములయందు త్రిఫలాదికషాయయోగములు.

మూ. త్రిఫలానిమ్బపటోలం మంజిష్ఠా రోహిణీ వచా రజనీ,
ఏష కషాయోఽభ్యస్తో నిహన్తి కఫపిత్తజం కుష్ఠమ్. 100
ఏతైరేవ చ సర్పిః సిద్ధం వాతోల్బణం జయతి కుష్ఠం,
ఏష చ కల్పో దిష్టః ఖదిరాసనదారునింబానామ్. 101

వ్యా. త్రిఫలములు, వేపపట్ట, చేదుపొట్లవేరు, మంజిష్ఠి, కటుకరోహిణి, వస, పసుపు, ఈద్రవ్యములను చేర్చి కషాయము సిద్ధముచేసి యీకషాయమును ప్రతిదినమును పానాదుల కుపయోగించినచో కఫపిత్తములచే కల్గిన కుష్ఠములు హరించును. మరియు నీవస్తువులచే సిద్ధమైన ఘృతమును నుపయోగించినయెడ వాతాధిక్యముగల కుష్ఠముల హరించును. ఈకల్పమునే యనుసరించి చండ్రచేవను, వేగిసపట్టను, దేవదారుపట్టను, వేపపట్టను, కషాయయోగములుగ గల్పించి యుపయోగించినచో కుష్ఠముల హరించు.

కుష్ఠములకు ఆలేపనమునకు కుష్ఠాదితైలయోగము.

మూ. కుష్ఠార్కతుత్థకట్ఫలమూలకబీజాని రోహిణీ కటుకా,
కుటజఫలోత్పలముస్తం బృహతీకరవీరకాసీసమ్. 102
ఏడగజనిమ్బపాఠా దురాలభా చిత్రకో విడంగశ్చ,
తిక్తాలాబుకబీజం కమ్పిల్లకసర్షపం వచా దార్వీ. 103
ఏతైస్తైలం సిద్ధం కుష్ఠఘ్నం యోగ ఏష చాలేపః,
ఉద్వర్తనం ప్రఘర్షణమవచూర్ణన మేష ఏవేష్టః. 104

వ్యా. చెంగల్వకోష్టు, జిల్లేడువేరు, మైలతుత్తము, కాయఫలము, ముల్లంగివిత్తులు, కటుకరోహిణి, కొడిశపాలగింజలు, నల్లకలువగడ్డ, తుంగగడ్డలు, వాకుడు, గన్నేరుపట్ట, అన్నభేది, తగిరసగింజలు, వేపపట్ట, చిరుబొద్ది, దూలగొండివేళ్లు, చిత్రమూలము, వాయువిడంగములు, చేదుసొరగింజలు, కంపిల్లకము, తెల్లావాలు, వస, మ్రానిపసుపు, ఈద్రవ్యములనన్నిటిని సమభాగములుగ చేర్చి కల్కముచేసి యీకల్కమునందు నాల్గింతలు నువ్వులనూనెలో చేర్చి. తైలపాకవిధిప్రకారము తైలమును పక్వముచేయునది.

ఈతైలమును పూసినయెడల కుష్ఠములన్నియు హరించును. మరియు పైచెప్పిన ద్రవ్యములను చూర్ణముచేసి ఉద్వర్తనమునకును, శరీరముపై రుద్దుటకును అవచూర్ణనమునకు (అద్దుటకు)ను నుపయోగించినచో కుష్ఠములు హరించును.

ఇచ్చట తైలశబ్దముచేత ప్రధానమగు నువ్వులనూనెనే గ్రహింపనగును. కొందరు కుష్ఠములయం దాలేపనములకు ఆవనూనె ముఖ్యము గావున తైలశబ్దముచేత ఆవనూనెనే గ్రహింప నగునని చెప్పెదరు. కొన్నిచోట్ల పానతైలయోగములయందు విశేషనిర్దేశము లేనిచో నువ్వులనూనెయే గ్రహింప తగియుండును. మరియు ఇచ్చట ద్రవమును చెప్ప లేదుగాన "ద్రవేఽనుక్తే జలమేవ దేయం" యను సామాన్యపరిభాషచేత కల్కద్రవ్యములు పక్వమగుటకై తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి చెంగల్వకోష్టు మున్నగు ద్రవ్యములకల్కమును తైలమునకు నాల్గవవంతు చేర్చి తైలపాకవిధిగ పక్వము చేయవలయునని యెరుంగునది.

శ్వేతకరవీరాదితైలము.

మూ. శ్వేతకరవీరకరసో గోమూత్రం చిత్రకో విడంగశ్చ,
కుష్ఠేషు తైలయోగః సిద్ధోఽయం సమ్మతో భిషజామ్. 105
(ఇతి శ్వేతకరవీరాద్యం తైలం.)

వ్యా. తెల్లగన్నేరురసము, ఆవుపంచితము, ఈరెంటిని ద్రవములగా చేర్చి చిత్రమూలము, వాయువిడంగములు, ఈరెంటిని కల్కము చేసి తైలమును పరిభాషానుసారముగ పక్వము చేసి పైపూత కుష్ఠములయం దుపయోగించునది.

శ్వేతకరవీరపల్లవాదితైలము.

మూ. శ్వేతకరవీరపల్లవమూలత్వగ్వత్సకో విడంగశ్చ,
కుష్ఠార్కమూలసర్షపశిగ్రుత్వగ్రోహిణీ కటుకా. 106
ఏతైస్తైలం సిద్ధం కల్కైః పాదాంశికైర్గవాం మూత్రం,
దత్వా తైలచతుర్గుణమభ్యంగాత్ కుష్ఠకండూఘ్నమ్. 107
(ఇతి శ్వేతకరవీరపల్లవాద్యం తైలం.)

వ్యా. తెల్లగన్నేరుయొక్క చిగుళ్లు, దానివేరు, పట్ట, కొడిశపాలవిత్తులు, వాయువిడంగములు, కోష్టు, తెల్లజిల్లేడువేరు, తెల్లావాలు, మునగపట్ట, కటుకరోహిణి వీని నన్నిటిని సమభాగములుగ కల్కముచేసి యాకల్కమునకు నాల్గింతలు నువ్వులనూనెయు, నూనెకు నాల్గింతలు గోమూత్రమును నొకటిగ జేర్చి తైలపాకవిధిప్రకారము పక్వము జేసి యాతైలము నభ్యంగనముచేసినయెడ కుష్ఠమును, దురదయు మానును.

కుష్ఠహరతిక్తాలాబ్వాదితైలము.

మూ. తిక్తాలాబుకబీజం ద్వే తుత్థే రోచనా హరిద్రే ద్వే,
బృహతీఫలమేరణ్డాః సవిశాలశ్చిత్రకో మూర్వా. 108
కాసీసహింగుశిగ్రుత్ర్యూషణసురదారుతుంబురువిడంగం,
లాంగలకం కుటజత్వక్ కుటుకాఖ్యా రోహిణీ చైవ. 109
సర్షపతైలం కల్కై రేతైర్మూత్రే చతుర్గుణే సాధ్యం,
కణ్డూకుష్ఠవినాశనమభ్యంగాన్మారకఫహన్తృ. 110
(ఇతి తిక్తేక్ష్వాక్వాదితైలం.)

వ్యా. చేదుసొరవిత్తులు, మైలతుత్తము, పాలతుత్తము, గోరోచనము, పసుపు, మానిపసుపు, వాకుడుగింజలు, ఆముదపువిత్తులు, చేదుపుచ్చవేరు, చిత్రమూలము, చాగపట్ట, అన్నభేది, ఇంగువ, మునగపట్ట, త్రికటుకములు, దేవదారుచెక్క, దనియాలు, వాయువిడంగములు, నాగేటిచాలుగడ్డ (పొత్తిదుంప) కొడిశపాలపట్ట, కటుకరోహిణి, వీనినన్నిటిని సమభాగములుగ కల్కము చేసి యాకల్కములకు నాల్గింతలు ఆవనూనెను కలిపి నూనెకు నాల్గింతలు గోమూత్రమును కలిపి తైలపాకముగ సిద్ధముచేయబడిన తైలము అభ్యంగనము చేసికొనినయెడల వాతకఫములచే కల్గినకుష్ఠములను, దురదను హరించును.

కనకక్షీరతైలము.

మూ. కనకక్షీరీ శైలా భార్గీ దన్త్యాః ఫలాని మూలం చ,
జాతీప్రవాళసర్షపలశునవిడంగం కరంజత్వక్. 111
సప్తచ్ఛదార్కపల్లవమూలత్వఙ్నిమ్బచిత్రకాస్ఫోతాః,
గుంజైరండం బృహతీ మూలకసురసార్జకఫలాని. 112
కుష్ఠం పాఠాముస్తం తుంబురుమూర్వావచాః సషడ్గ్రన్థాః,
(కుష్ఠం తుంబురుపాఠా మూర్వాముస్తం వచాథ షడ్గ్రన్థా.)
ఏడగజకుటజశిగ్రుత్ర్యూషణభల్లాతకక్షవకాః. 113
హరితాలమవాక్పుష్పీతుత్థం కమ్పిల్లకోఽమృతాసంజ్ఞః,
సౌరాష్ట్రీ కాసీసం దార్వీత్వక్సర్జికాలవణమ్. 114

కల్కై ర్వేతై స్త్తెలం కరవీరకమూలపల్లవ కషాయే,
సార్షపమథ వా తైలం గోమూత్ర చతుర్గుణం సాధ్యమ్. 115
స్థాప్యం కటుకాలాబుని తత్సిద్ధం తేన మణ్డలాన్యాశు,
భిన్ద్యాద్భిషగభ్యంగాత్క్రిమీంశ్చ కండూం చ వినిహన్యాత్.116
(ఇతి కనకక్షీరీతైలమ్.)

వ్యా. కంకుష్ఠము, రాతిపువ్వు, గంటుబారంగి, వెఱ్ఱియాముదపుగింజలు, దానివేరు, జాజికాయ, జాజియాకు, తెల్లావాలు, వెల్లుల్లిపాయలు, వాయువిడంగములు, కానుగ పట్ట, ఏడాకులపొన్న, జిల్లేడాకులు, వేరు, పట్ట, వేపపట్ట, చిత్రమూలము, తెల్లదింటెన, గురిగింజలు, ఆముదపుగింజలు, వాకుడుగింజలు, ముల్లంగిగింజలు, నల్లతులసి, తెల్లతులసి, మంగకాయలు, చెంగల్వకోష్టు, చిరుబొద్ది, తుంగగడ్డలు, దనియాలు, చాగపట్టలు, వస, కచోరములు, తగిరశగింజలు, కొడిశపాలపట్ట, మునగపట్ట, త్రికటుకములు, జీడిగింజలు, దుష్టుపాకు, హారిదళము, ఉత్తరేణి, మైలుతుత్తము, కంపిల్లకము, తిప్పతీగ, తువ్వరి మన్ను, అన్నభేది, మ్రానిపసుపుపట్ట, సర్జక్షారము, సైంధవలవణము, వీని నన్నిటిని సమ భాగములుగ జేర్చి, కల్కము జేసి, కల్కమునకు నాల్గింతలు నువ్వులనూనె నైనను, ఆవనూనెనైనను జేర్చి, అందు గన్నేరాకులు, గన్నేరువేళ్లు ఈరెంటిచే సిద్ధమయిన కషాయమును తైలమునకు సమభాగముగను నాల్గింతలు గోమూత్రము చేర్చి తైలపక్వ ముగ సిద్ధముజేసి యీతైలమును చేదుసొరకాయబుఱ్ఱలో పదిలముగ నుంచునది. ఈతైల మును శరీరమున కభ్యంగనము చేసినచో మండలకుష్ఠములును, క్రిములును, దురదను, నతిశీఘ్రముగ హరించును.

సిద్ధకుష్ఠహరలేపము.

మూ. కుష్ఠం తమాలపత్రం మరిచం సమనశ్శిలం సకాసీసం,
తైలేన యుక్తముషితం సప్తాహం భాజనే తామ్రే. 117
తేనాలిప్తం సిద్ధ్మం సప్తాహాద్వ్యేతి తిష్ఠతో ఘర్మే,
మాసాన్నవం కిలాసం స్నానం ముక్త్వా విశుద్ధతనోః. 118
(ఇతి సిద్ధ్మలేపః.)

వ్యా. చెంగల్వకోష్టు, కానుగఆకులు, మిరియాలు, మణిశిల, అన్నభేది, వీనిని సమభాగములుగ చేర్చి చూర్ణముచేసి యాచూర్ణమున నువ్వులనూనెలో కలిపి యొక రాగిపాత్రలో నేడుదినము లుంచి రోగి తొలుత వమనవిరేచనములచే శోధనము చేసి

కొని యాతైలమును శరీరమునకు బూసికొని యెండలోనుండునది. ఇత్తెరంగున నేడుదిన ములు చేసినచో సిధ్మకుష్ఠంబును, మాసముదినములు చేసికొనినచో నూతనముగ పుట్టిన కిలాసంబు (తెల్లపొడలు)ను నివర్తించును. దీని నుపయోగించునప్పుడు స్నానమును విడువవలెను.

కుష్ఠసామాన్యముగ నుపయోగింపదగిన తైలములు.

మూ. సర్షపకరఞ్జకోశాతకీనాం తైలాన్యథేఙ్గుదీనాం చ,
కుష్ఠేషు హితాన్యాహుః తైలం యచ్చాపి ఖదిరసారస్య. 119

వ్యా. ఆవనూనె, కానుగనూనె, చేదుబీరగింజలనూనె, గారకాయనూనె, చంద్ర గింజలనూనె, ఈయైదు తైలములును కుష్ఠము లన్నిటికిని చాల హితములుగ నుండును. (పైచెప్పినతైలములైదును కుష్ఠములయందు ఆహారపదార్థముల సంస్కరించుటకును, తైల యోగములయందు విశేషనిర్దేశము లేనిస్థలములయందును గ్రహింపనగునని భావము).

విపాదికాకుష్ఠహరయమకస్నేహ లేపము.

మూ. జీవన్తీ మఞ్జిష్ఠా దార్వీ కమ్పిల్లకః పయస్తుత్థం,
ఏష ఘృతతైలపాకః సిద్ధస్సిద్ధే చ సర్జరసః. 120
దేయస్సమధూచ్ఛిష్టః విపాదికా, తేన శామ్యతేఽభ్యక్తా,
చర్మైకకుష్ఠకిటిభం (మం) కుష్ఠం శామ్యత్యలసకం చ. 121
(ఇతి విపాదికాహరఘృతతైలే)

వ్యా. మనుబాల, మంజిష్ఠి, మ్రానిపసుపు, కంపిల్లకము, జిల్లేడుపాలు, మైలు తుత్తము, వీనిని కల్కముగ నూరి కలిపి నెయ్యి నూనె ఈరెంటియందునుకలిపి పక్వము చేసి పక్వమైనపిదప అందు సర్జరసము, మైనము, కలిపి పూసినయెడల యరికాళ్లు పగులు నట్టి విపాదికయను కుష్ఠము, శీఘ్రముగ నివర్తించును. మరియు దీనివలన చర్మకుష్ఠము, కిటిభకుష్ఠము, అలసకము, అనునవియు గూడ శమించును.

ఇచ్చట జీవన్తి మున్నగుకల్కద్రవ్యములు తైలమునను నాల్గవవంతు జేర్పనగును. తైలము సిద్ధమయినపిమ్మట జేర్పదగిన సర్జరసంబును మైనమును జేరి సాహచర్యమునుబట్టి కల్కమునకు సమానభాగముగ నుండవలయును. "ఘృతతైలపాక" అనుచోట ఘృతతైల ముల రెంటియొక్క పాకమని యర్థము. ఘృతమును తైలమును సమభాగములుగ నొకటిగ జేర్చి అందు పైజెప్పిన కల్కమును చేర్చి పక్వముచేయవలయునని భావము. తైలఘృత ములు రెండు నొకటిగ చేరుటవలన ఇది యమకస్నేహ మనబడును. "పయః తుత్థం"

యనుచోట యౌగికమైన జిల్లేడుపాలను గ్రహింపదగును. ఈవిషయమును అష్టాంగహృదయమున (19) పందొమ్మిదవ యధ్యాయమునందు ఇదే యోగమును చెప్పియున్నది. అచ్చట సర్వాంగసుందరవ్యాఖ్యానమున "క్షీరమత్ర అర్కం గ్రాహ్యం యౌగికత్వాత్ పృథగ్వైద్యవ్యవహారాచ్చ." (అష్టాంగ. అధ్యా. (19) శ్లో. 77-78.) యని వివరించియున్నది.

మణ్డలకుష్ఠహరలేపనులు.

మూ. కిణ్వం వరాహరుధిరం పృథ్వీకా సైన్ధవం చ లేపః స్యాత్,
లేపో యోజ్యః కుస్తుంబురూణి కుష్ఠం చ మణ్డలనుత్. 122
పూతీకదారుజటిలా పక్వసురా క్షౌద్రముద్గపర్ణ్యౌ చ,
లేపః సకాకనాసో మణ్డలకుష్ఠాపహః సిద్ధః. 123

వ్యా. సురాబీజము, అడవిపందిరక్తము, నల్లజీలకర్ర, సైంధవలవణము, దనియాలు, చెంగల్వకోష్టు, వీని నన్నిటిని నొకటిగ జేర్చి నూరి పూసినచో మండలకుష్ఠము నివర్తించును.

మరియు కానుగ, దేవదారుచెక్క, జటామాంసి, అన్నముచే సిద్ధము చేయబడిన సురయనుమద్యము, తేనె, అడవిపెసలు, కాకిదొండగడ్డ, వీని నన్నిటిని నూరి పూసిన యెడ మణ్డలకుష్ఠములు హరించును. (ఇచ్చట పక్వసుర యనగా పక్వాన్నసంధానముచే సిద్ధమయిన సురయని యర్థము. అనగా కలిసీళ్లు.)

కుష్ఠహరచిత్రకాదియోగములారు.

మూ. చిత్రకశోభాంజనకౌ గుడూచ్యపామార్గదేవదారూణి,
ఖదిరో ధవశ్చ లేపః, శ్యామా దన్తీ ద్రవన్తీ చ. 124
లాక్షారసాంజనైలాః పునర్నవా చేతి కుష్ఠినో లేపః,
దధిమణ్డయుతాః సర్వే దేయాః షణ్మారుతకఫకుష్ఠఘ్నాః. 125

వ్యా. చిత్రమూలము, మునగపట్ట (ఈరెండును యొకయోగము); తిప్పతీగె, ఉత్తరేణి, దేవదారు చెక్క (ఈమూడును చేరి యొకయోగము); చంద్ర, వెలిచంద్ర, (ఈరెండు చేరి యొకయోగము); నల్లతెగడ, దంతివేళ్లు, ప్రబ్బలివేళ్లు, (ఈమూడును చేరి యొక యోగము); లక్క, రసాంజనము, యేలకులు, (ఈమూడు చేరి యొకయోగము); తెల్లగలిజేరు (ఇది యొకటే యొకయోగము); ఈయారుయోగములను వేరువేరుగ నూరి పెరుగుమీది తేటనీటితో పులియబెట్టి పూసినచో వాతకఫకుష్ఠములు హరించును.

క్రిమికుష్ఠాదిహారలేపనము.

మూ. ఏడగజకుష్ఠసైన్ధవసౌవీరకసర్షపైః క్రిమిఘ్నైశ్చ,
క్రిమికుష్ఠమణ్డలాఖ్యం దద్రూకుష్ఠం చ శమముపైతి. 126

వ్యా. తగిరిశగింజలు, చెంగల్వకోష్టు, సైంధవలవణము, రేగుపట్ట, ఆవాలు, వాయువిడంగములు, వీని నన్నిటిని నూరి లేపనము చేసినచో క్రిములతోచేరిన కుష్ఠములు, మండలకుష్ఠము, దద్రుకుష్ఠము, ఇవి శమించును.

సిధ్మకుష్ఠహారలేపములు.

మూ ఏడగజః సర్జరసో మూలకబీజం చ సిధ్మకుష్ఠానాం,
కాంజికయుక్తం తు పృథక్ మతమిదముద్వర్తనం లేపః. 127

వ్యా. తగిరిశవిత్తులు, సర్జరసము (తెల్లగుగ్గిలము), ముల్లంగివిత్తులు, వీనిని వేర్వేరుగ నూరి పుల్లనిగంజిలో కలిపి యుద్వర్తనము చేసినను, పూతపూసినను సిధ్మకుష్ఠములు నశించును.

స్నానపానాదులకు వాసాత్రిఫలాదికషాయయోగములు.

మూ. వాసా త్రిఫలా పానే స్నానే చోద్వర్తనే ప్రలేపే చ,
బృహతీసేవ్యపటోలాః ససారిబా రోహిణీ చైవ. 128
ఖదిరాశ్వఘాతకకుభః రోహీతకలోధ్రకుటజధవనిమ్బాః,
సప్తచ్ఛదకరవీరాః శస్యన్తే స్నానపానేషు. 129

వ్యా. అడ్డసరమును, త్రిఫలములను కషాయముచేసి త్రాగుటకును; స్నానముచేయుటకును; ఉద్వర్తనమునకును, పూయుటకును కుష్ఠములయందుపయోగింపనగును. మరియు వాకుడు, వట్టివేరు, చేదుపొట్ల, సుగంధపాల, కటుకరోహిణి, చంద్ర, కొండగోగు, విరుమద్ది, ములుమోదుగపట్ట, లొద్దుగుపట్ట, కొడిశపట్ట, వెలిచంద్రపట్ట, వేపపట్ట, ఏడాకులపొన్నపట్ట, గన్నేరుపట్ట, ఈ ద్రవ్యముల ప్రత్యేకకషాయములు, స్నానమునకును, పానమునకును నుపయోగింపదగును.

పిత్తకుష్ఠహరప్రలేపము.

మూ జలవాప్యలోహకేసరపత్రప్లవచందనం మృణాళాని,
భాగోత్తరాణి సిద్ధం ప్రలేపనం పిత్తకఫకుష్ఠే. 130

వ్యా. కురువేరు, చెంగల్వకోష్టు, అగరుచెక్క, నాగకేసరములు, లవంగపత్రి, కైవర్తముస్తలు, శ్రీగంధము, తామరతూండ్లు ఈ ఎనిమిదిద్రవ్యములను ఒకదానికన్న

నొకటి ఒక్కొక్క భాగ మధికముగ నుండునట్లు చేర్చి నూరి పూసినచో పిత్తకఫకుష్ఠములు హరించును.

పిత్తకుష్ఠహరస్నానపానకషాయములు.

మూ. యష్ట్యాహ్వాలోధ్రపద్మకపటోలపిచుమర్ద (పిచుమన్ద) చన్దనరసాశ్చ,
స్నానే పానే చ హితాః సుశీతలాః పిత్తకుష్ఠిభ్యః.　　　　131

వ్యా. అతిమధురము, లొద్దుగుపట్ట, పద్మకము, చేదుపొట్ల, వేపపట్ట, చందనము, వీనిని వేరువేరుగ కషాయములు కాచి స్నానపానములకు పిత్తకుష్ఠరోగుల కుపయోగింపవలెను.

కుష్ఠహరములగుకొన్ని లేపములు.

మూ. ఆలేపనం ప్రియఙ్గుః హరేణుకా వత్సకస్య చ ఫలాని,
సాతివిషా చ ససేవ్యా సచన్దనా రోహిణీ కటుకా.　　　　132

వ్యా. ప్రేంకణము, రేణుకలు, కొడిసెపాలగింజలు, అతివస, వట్టివేళ్లు, చందనము, కటుకరోహిణి, వీనిని నూరి పూసినచో కుష్ఠములు హరించును.

మంటతో కూడిన కుష్ఠములకు ఘృతతైలలేపములు.

మూ. తిక్తఘృతైర్ధౌతఘృతైః అభ్యఙ్గో దహ్యమానకుష్ఠేషు,
తైలైశ్చన్దనమధుకప్రపౌణ్డరీకోత్పలయుతైశ్చ.　　　　133

వ్యా. మంటతో కూడిన కుష్ఠములయందు తిక్తఘృత (తిక్తద్రవ్యముల చేర్చి, సిద్ధము చేయబడిన ఘృత)ములచేతను, శతధౌత-సహస్రధౌతఘృతములచేతను అభ్యంగనము చేయుట చాల మంచిది. మరియు చందనము, అతిమధురము, పుండరీకమను గంధిద్రవ్యము, నల్లకలువగడ్డలు, వీనిని సమభాగముగ చేర్చి సిద్ధముచేయబడిన తైలములచే నభ్యంగనము చేసినను కుష్ఠములలో కల్గు మంట శమించును.

అవస్థాభేదముచే కుష్ఠహరలేపము.

మూ. క్లేదే ప్రపతతి చాఙ్గే దాహే విస్ఫోటకే సచర్మదలే,
శీతాః ప్రదేహసేకాః వ్యధో విరేకః ఘృతం తిక్తమ్.　　　　134

వ్యా. కుష్ఠములయందు నీరుగారుచు అవయవము లూడిపడుచున్నను, సర్వాంగములయందు మంటయు పిటికలును కల్గినను, చర్మము పగులుచున్నను, అట్టి కుష్ఠములయందు స్పర్శ-వీర్యముచే చల్లగనుండు ద్రవ్యముచే పట్టువేయుటయు, అట్టి ద్రవ్యము

లచే సిద్ధమైన కషాయాదులచే తడుపుటయు, సిరావ్యధనముచేసి రక్తమును వెడలించుటయు, విరేచనంబును, తిక్తఘృతము నుపయోగించుటయు చాల మంచిది.

—కుష్ఠములయందు ఖదిరాదిఘృతోపయోగము.—

మూ. ఖదిరఘృతం నిమ్బఘృతం దార్వీఘృతముత్తమం పటోలఘృతం,
కుష్ఠేషు రక్తపిత్తప్రబలేషు భిషగ్జితం సిద్ధమ్. 135

వ్యా. చంద్రచేవచే సిద్ధము చేయబడిన ఘృతంబును, వేపపట్టచే సిద్ధముచేయబడిన ఘృతంబును, మ్రానిపసుపుచే సిద్ధము చేయబడిన ఘృతంబును, చేదుపొట్లఆకుచే చేయబడిన ఘృతంబును, రక్తపిత్తములయందును, ప్రబలములుగా నుండు కుష్ఠములయందును మిగుల ప్రశస్తము లైయుండును. (ఇచ్చట "సారస్యాత్ఖదిరాదీనాం నిమ్బాదీనాం త్వచస్తథా, ఫలం తు దాడిమాదీనాం పటోలాదేః దళం తథా." అను వచనాంతరమునుబట్టి చంద్రనుండి చేవయు, వేపచెక్కయు, పొట్లచెట్టునుండి ఆకును, గ్రహింపవలయునని తెలియునది.)

—కుష్ఠములకు త్రిఫలాదిఘృతము.—

మూ. త్రిఫలాత్వచోఽర్ధపలికాః పటోలపత్రఞ్చ, కార్షికాః శేషాః,
కటురోహిణీ సనిమ్బా యష్ట్యాహ్వా త్రాయమాణా చ. 136
ఏష కషాయః సాధ్యో దత్వా ద్విపలం మసూరవిదళానాం,
సలిలాఢకేఽష్టభాగే శేషే పూతో రసో గ్రాహ్యః. 137
తే (తత్ర) కషాయేఽష్టపలే చతుష్పలం సర్పిషశ్చ పక్తవ్యం,
యావత్స్యాదష్టపలం శేషం, పేయం తతః కోష్ణమ్. 138
తద్వాతపిత్తకుష్ఠం వీసర్పం వాతశోణితం ప్రబలం,
జ్వరదాహగుల్మవిద్రధివిభ్రమవిస్ఫోటకాన్ హంతి. 139

వ్యా. త్రిఫలముల (కరక-తాడి-ఉసిరికకాయల) బెరడు ప్రత్యేకము అర్ధపలము, చేదుపొట్లాకు అర్ధపలము; కటుకరోహిణి, వేపపట్ట, అతిమధురము, కల్యాణుగ, ఇవి ప్రత్యేకము కర్షప్రమాణము, చిరుసెనగపప్పు రెండుపలములు వీని నన్నిటిని నలియగొట్టి ఒక ఆఢకపరిమితమైన (అరువదినాల్గుపలముల) నీళ్లలో చేర్చి యెనిమిదవపాలు (ఎనిమిదిపలములు)మిగుల కషాయము కాచి వడగట్టి ఆయెనిమిదిపలముల కషాయములో నాల్గుపలములు ఆవునెయ్యి కలిపి యెనిమిదిపలములు మిగులునట్లు పక్వముచేసి యాఘృతమును సుఖోష్ణముగ నున్నపుడు త్రాగవలెను.

ఇయ్యది:—వాత-పిత్తకుష్ఠములను, విసర్పమును, వాతరక్తమును, జ్వరము, తాపమును, గుల్మములను, విద్రధిని, భ్రమమును, విస్ఫోటములను హరించును.

(పైజెప్పిన కల్పనము గంగాధరసమ్మతమైనది. ఎట్టులన:—ఏష సలిలాఢకే, అష్టశరావే ద్వైగుణ్యాభావవివక్షాతస్సాధ్యః. అష్టభాగే అష్టపలే శేషే, పూతః వస్త్రపూతం కృత్వా, రసో గ్రాహ్యః. తత్ర-శరావమితే కషాయే, చతుష్పలం ఘృతస్య చతుష్పలం, పక్తవ్యం, శేషం తు అష్టపలం కార్యమ్." అని గంగాధరవ్యాఖ్య యున్నది. ఈవ్యాఖ్యానము ప్రకృతమునకు యథాశ్రుతమైన యర్థమును బోధించుచున్నది. ఈవ్యాఖ్యానము "తత్ర కషాయేఽష్టపలే" అనుపాఠము ననుసరించి యున్నది. "యావత్స్యాదష్టపలం శేషం,పేయం తతః కోష్ణం" అష్టపలశేషమును చెప్పుటచేత ఎనిమిదిపలములను కషాయమును నాల్గుపలములను చేర్చి పక్వముచేయునప్పుడు నాల్గుపలములు కషాయముతో చేరిన ఘృతము అష్టపలశిష్టముగ నుండవలెనని తెలిసెడి.

చక్రపాణిదత్తవ్యాఖ్యానమున:—ఆఢకమునకు "ప్రస్థాదిమానమారభ్య ద్విగుణం తు ద్రవార్ద్రయోః." అను పరిభాషానుసారముగ ద్వైగుణ్యమును కల్పించి ఆఢకద్వయపరిమిత (నూటయిరువదియెనిమిదిపలముల) జలమున కషాయము సిద్ధముచేసి, అష్టభాగశిష్టమైన (పదునారుపలముల)కషాయమున నాల్గుపలములు ఘృతమును చేర్చి అష్టపలావశిష్టముగ పక్వము చేయవలెనని చెప్పబడినది. ఈవ్యాఖ్యానమున "తే చ కషాయాష్టపలే శేషే" అనుచోట ద్వివచనాంతముగ జేసి రెండు కషాయాష్టపలములను, (ఎనిమిది పలములు) నాల్గుపలములు ఘృతము చేర్చి అష్టపలశిష్టమగునట్లు కాచవలెనని యర్థము. ఈద్వైగుణ్యకల్పమునకన్న యథాశ్రుతకల్పమే సమంజసమని తోచెడి. మరియు కుష్ఠములు మిగుల క్రూరము లగుటంజేసి మాత్రాధికసాధ్యములు కావున నీఘృతవిధానము ఉత్తమమాత్రగ చతుష్పలసమ్మితముగ చెప్పబడినది).

కుష్ఠాదులకు తిక్తషట్పలకఘృతము.

మూ. నిమ్బపటోలం దార్వీం దురాలభాం తిక్తరోహిణీం త్రిఫలాం,
కుర్యాదర్ధ (పలాంశాం) భాగాంకం పర్పటకం త్రాయమాణాఞ్చ.
సలిలాఢకసిద్ధానాం రసేఽష్టభాగస్థితే శ్రీ పేత్పూతే,
చన్దనకిరాతతిక్తకమాగధికాః త్రాయమాణాం చ. 141
ముస్తం వత్సకబీజం కల్కీకృత్వార్ధకార్షికాన్ భాగాన్,
నవసర్పిషశ్చ షట్పలమేతత్సిద్ధం (మేతత్తిక్తం) ఘృతం పేయమ్.

కుష్ఠజ్వరగుల్మార్శోగ్రహణీపాణ్డ్వామయశ్వయథుహారి,
పామావిసర్పపిటకాకండూమదగణ్డనుత్సిద్ధమ్. 143
(ఇతి తిక్తషట్పలకఘృతమ్.)

వ్యా. వేపపట్ట, చేదుపొట్లఆకు, మ్రానిపసుపు, దూలగొండివేరు, కటుకరోహిణి, త్రిఫలములబెరడు, పర్పాటకము, కలుక్రాగ, వీని ఒక్కొక్కటి యర్ధపలమువంతున చేర్చి ఒక ఆఢకపరిమితమైన (64 పలముల) నీళ్లలో వైచి (8) ఎనిమిదవపాలు మిగులునట్లు కషాయము కాచి వడగట్టి అందులో శ్రీగంధము, నేలవేము, పిప్పళ్లు, కలుక్రాగ, తుంగగడ్డలు, కొడిశగింజలు, వీనిని ఒక్కొక్కటి అర్ధకర్షము వంతున గ్రహించి నూరి కల్కముచేసి పైకషాయమున జేర్చి, అందు క్రొత్తనేతిని ఆరుపలములు చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యుంచునది. ఇది తిక్తషట్పలఘృత మనబడును. దీనిని సేవించినయెడల కుష్ఠములు, జ్వరములు, గుల్మములు, అర్శోరోగములు, గ్రహణీరోగములు, పాండురోగము, వాపులు, పామా(గజ్జి) కుష్టము, విసర్పరోగము, పిటికలు, దురద, మదము, గండమాలలు వీని నన్నిటిని హరించును.

ఇచ్చట "సర్పిశ్చాప్యనవం హితం" అను సామాన్యవచనముచేత ప్రాతనెయ్యి గ్రహించుట యుక్తమని తెలిసినను, యోగప్రభావముచే నీయోగమున క్రొత్తనెయ్యిని గ్రహించుట యుక్తమని ఈతంత్రకారులు "నవసర్పిషశ్చ" యని క్రొత్తనేతిని విశేషవిధిగ నిర్దేశించిరి.

మహాతిక్తకఘృతము.

మూ. సప్తచ్ఛదం ప్రతివిషాం శమ్యాకం తిక్తరోహిణీపాఠాం,
ముస్తముశీరం త్రిఫలాం పటోలపిచుమర్దపర్పటకమ్. 144
ధన్వియవాసం చన్దనముపకుల్యాం పద్మకం హరిద్రే ద్వే,
షడ్గ్రన్థాం సవిశాలాం శతావరీం శారిబే చోభే 145
వత్సకబీజం యా(వా)సాం మూర్వామమృతం కిరాతతిక్తఞ్చ,
కల్కాన్కుర్యాన్మతిమాన్యష్ట్యాహ్వం త్రాయమాణాఞ్చ. 146
కల్కశ్చాతుర్భాగో జలమష్టగుణం రసోఽమృతబలానాం,
ద్విగుణో ఘృతాత్ప్రదేయ స్తత్సర్పిః పాయయేత్సిద్ధమ్. 147
కుష్ఠాని రక్తపిత్తప్రబలాన్యర్శాంసి రక్తవాహీని,
వీసర్పమమ్లపిత్తం (రక్తపిత్తం) వాతాసృక్పాండురోగఞ్చ. 148

విస్ఫోటకాన్ సపామాన్ ఉన్మాదం కామలాం జ్వరం కణ్డూం,
హృద్రోగగుల్మపిడకాః అసృగ్దరం గణ్డమాలాంశ్చ. 149
హన్యాదేతత్సర్పిః పీతం కాలే యథా బలం సద్యః,
యోగశతైరప్యజితాన్మహావికారాన్మహాతిక్తమ్. 150

(ఇతి మహాతిక్తంఘృతం.)

వ్యా. ఏడాకులపొన్న, అతిపస, రేలపట్ట లేక గుజ్జు, కటుకరోహిణి, విషబొద్ది, తుంగగడ్డలు, వట్టివేరు, కరక-తాని-ఉసిరికకాయలు, చేదుపొట్ల, ఆకు, వేపపట్ట, పర్పాటకము, పిన్నదూలగొండి, చందనము, పిప్పళ్లు,పద్మకము, పసుపు, మ్రానిపసుపు, గంట్లకచోరములు, వెర్రిపుచ్చవేరు, చల్లగడ్డలు, సుగంధపాల, పెద్దసుగంధపాల, కొడిశపాలవిత్తులు, (అడ్డసరము,) పెద్దదూలగొండి, చాగపట్టలు, తిప్పతీగ, నేలవేము, అతిమధురము, కలుక్రానుగ, వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు ఆవునెయ్యి, నేతికెనిమిదింతలు నీళ్లు, నేతికి రెండింతలు ఉసిరికకాయలరసమును, వీని నన్ని నొకటిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము సిద్ధముచేయునది. ఇది మహాతిక్తకఘృతమనబడును. ఈఘృతమును యుక్తమైనకాలమున రోగియొక్క శరీరముయొక్కయు జఠరాగ్నియొక్కయు బలమును అనుసరించి సేవించినచో రక్తపిత్తముల యాధిక్యముగల కుష్ఠములు, రక్తము వెడలుచుండు అర్శోరోగములు, విసర్పరోగము, ఆమ్లపిత్తము, (రక్తపిత్తము) వాతరక్తము, పాండురోగము, విస్ఫోటకము, పామాకుష్ఠము, ఉన్మాదము, కామల, జ్వరము, దురద, హృద్రోగము, గుల్మములు, ప్రమేహపిటికలు, రక్తప్రదరము, గండమాల అను నీగొప్ప రోగము లన్నియు ఇతరములగు ననేకౌషధయోగములవలన నివర్తించకున్నను ఈఘృతము తప్పక శమింపజేయును.

కుష్ఠసామాన్యహరోపాయములు.

మూ. దోషే హృతేఽపనీతే రక్తే బాహ్యాన్తరే కృతే శమనే (వమనే),
స్నేహేచ కాలయుక్తే న కుష్ఠమను(అతి)వర్తతే సాధ్యమ్. 151

వ్యా. వమనవిరేచనమూలముగ దోషములు వెడలించుట, రక్తమోక్షణము, శరీరమునందలి బాహ్యాభ్యంతరములకు సంబంధించిన శమనచికిత్స, స్నేహపానము ఈచికిత్సలను ఆయాకాలములయందు విధ్యుక్తప్రకారము చేసినయెడ సాధ్యకోటిలో జేరిన కుష్ఠము తప్పక శమించును.

పానాభ్యంగాదులకు మహాఖదిరఘృతము.

మూ. ఖదిరస్య తులాః పఞ్చ శింశపాఽసనయోస్తులే,

తులార్ధాః సర్వ ఏవైతే కరఞ్జారిష్టవేతసాః. 152
పర్పటః కుటజశ్చైవ వృషః క్రిమిహరస్తథా,
హరిద్రే కృతమాలశ్చ గుడూచీ త్రిఫలా త్రివృత్. 153
సప్తపర్ణశ్చ సంక్షుణ్ణో దశద్రోణేషు వారిణః,
అష్టభాగావశేషస్తు కషాయమవతారయేత్. 154
ధాత్రీరసం చ తుల్యాంశం సర్పిషశ్చాఢకం పచేత్,
మహాతిక్తకకల్కైస్తు యథోక్తైః పలసమ్మితైః. 155
నిహన్తి సర్వకుష్ఠాని పానాభ్యఙ్గనిషేవణాత్,
మహాఖదిరమిత్యేతత్ పరం కుష్ఠం వికారనుత్. 156

(ఇతి మహాఖదిరం ఘృతమ్.)

వ్యా. చంద్రచేవ ఐదుతులములు, (ఐదువందలపలములు), ఇరుగుడుచెట్టుపట్ట నొకతులము (నూరుపలములు), వేగిసపట్టనొకతులము (నూరుపలములు), కానుగపట్ట, వేపపట్ట, ప్రబ్బలి, పర్పాటకము, కొడిశపాలపట్ట, అడ్డసరము, వాయువిడంగములు, పసుపు, మ్రానిపసుపు, రేలపట్ట, తిప్పతీగ, (త్రిఫలములు, తెగడ, ఏడాకులపొన్న, ఇది ఒక్కొక్కటి ($\frac{1}{2}$) అర్ధతులము లేక ((50) ఏబదేసి పలములు), వీని నన్నిటిని నొకటిగ జేర్చి నలియగొట్టి (10) పదిద్రోణముల (3840) మూడువేలయెనిమిదివందలనలుబదిపలముల) నీటిలో వేసి ఎనిమిదవపాలు (ఐదు ఆఢకములు) మిగులునట్లు కషాయముకాచి యాకషాయమును దించి వడియగట్టి ఆకషాయమునకు సమభాగములుగ ఉసిరికకాయలరసమును కలిపి అందు ఒక ఆఢకపరిమితమైన ఆవునేతిని కలిపి మహాతిక్తకఘృతమున చెప్పిన ఏడాకులపొన్న మొదలగు కల్కద్రవ్యములను ప్రత్యేకము నొక్కొకపలమువంతున జేర్చి కల్కము చేసి పైఘృతములో గలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసినచో నియ్యది మహాఖదిరఘృతమని చెప్పబడును. దీనిని పానమునకును అభ్యంగనమునకు నుపయోగించుట వలన కుష్ఠముల నన్నిటిని శీఘ్రముగ హరించును. (ఈఘృతయోగము అనార్షమని కొందరిమతము.)

క్రిమికుష్ఠములయందు స్నానాదియోగములు.

మూ. ప్రపతత్సు లసీకాప్రస్రుతేషు గాత్రేషు జన్తుజగ్ధేషు,
మూత్రం నిమ్బవిడఙ్గే స్నానం పానం ప్రదేహాశ్చ. 157
వృషకుటజసప్తపర్ణాః కరవీరకరఞ్జనిమ్బఖదిరాశ్చ,
స్నానే పానే లేపే క్రిమికుష్ఠనుదః సగోమూత్రాః. 158

వ్యా. కుష్ఠములయందు శరీరావయవములు శిథిలములై పురుగులచే తినబడి యూడి పడుచున్నపుడును, చర్మదోషమువలన అందలి నీరు గారుచున్నను, గోమూత్రమును, వేపపట్టను, వాయువిడంగములను స్నానమునకును పానమునకును పట్టువేయుటకును నుపయోగింపనగును.

మరియు అడ్డసరము, కొండిసెపాల, ఏడాకులపొన్న, గన్నేరు, కానుగుపట్ట, వేప, చంద్రపట్ట, వీనిని వ్యస్తములుగ నైనను సమస్తములుగ నైనను స్నాన-పాన-ప్రలేపముల కుపయోగించినయెడ క్రిమికుష్ఠముల హరించును.

పానాదులయందు విడంగోపయోగము.

మూ. పానాహారవిధానే ప్రసేచనే ధూపనే ప్రదేహే చ,
క్రిమినాశనం విడఙ్గం, విశిష్యతే కుష్ఠహా ఖదిరః. 159

వ్యా. వాయువిడంగములు పానములకును, ఆహారపదార్థము సంస్కారములయందును స్నానోదకమునందును, పొగవేయుటకును, పట్టువేయుటకును ఉపయోగించినచో కుష్ఠములలో సంభవించు క్రిముల హరించును. మరియు కుష్ఠహరద్రవ్యములలో చంద్ర మిక్కిలి ప్రశస్తముగ నుండును.

కుష్ఠహరములగు కొన్నియోగములు.

మూ. ఏడగజస్సవిడఙ్గః మూలాన్యారగ్వధస్య కుష్ఠానాం,
ఉద్దాలనం శ్వదన్తా గోఽశ్వవరాహోష్ట్రదన్తాశ్చ. 160
ఏడగజః సవిడఙ్గః రజనీద్వయరాజవృక్షమూలం చ,
కుష్ఠోద్దాలనమగ్ర్యం సపిప్పలీపాకలం యోజ్యమ్. 161

వ్యా. తగిరిశగింజలు, వాయువిడంగములు, రేలవేరుపట్ట, కుక్క గోవు గుఱ్ఱము పంది ఒంటె వీనిదంతములు, వీనిని ప్రలేపాదుల కుపయోగించినచో కుష్ఠహరము లగును. మరియు తగిరిశగింజలు, వాయువిడంగములు, పసుపు, మ్రానిపసుపు, రేలవేరుపట్ట, పిప్పళ్లు, చెంగల్వకోష్టు, వీని నన్నిటిని చేర్చి కుష్ఠములయందు లేపాదుల కుపయోగించిన కుష్ఠములు హరించును. (ఇంతదనుక కుష్ఠచికిత్సితము చెప్పబడినది.)

ఇంతదనుక కుష్ఠచికిత్సను చెప్పి కుష్ఠములబోలె త్వగ్దోషరూపమైన శ్విత్రచికిత్సిత మిక క్రింద చెప్పబడును:—

శ్విత్రచికిత్సాక్రమము.

మూ. శ్విత్రాణాంసవిశేషం(ప్రశమార్థం)యోక్తవ్యంసర్వతోవిశుద్ధానాం,
శ్విత్రే స్రంసనమగ్ర్యం మలపూరస ఇష్యతే సగుడః. 162

తం పీత్వా సుస్నిగ్ధః యథాబలం సూర్యపాదసన్తాపం,
సంసేవేత విరిక్తాః త్ర్యహం పిపాసుః పిబేత్ పేయామ్ 163

వ్యా. శ్విత్రము కలవారికి తొలుత వమనవిరేచనములచే శోధనము చేయించి పిమ్మట పూర్తిగ శుద్ధలక్షణముల గమనించి కుష్ఠములకు జెప్పిన చికిత్సాక్రమమును శ్విత్రములయందును గాఢముగ చేయనగును.

మరియు శ్విత్రమున తొలుత స్నేహనము చేయించి కుక్కత్తికాయలరసమున బెల్లమును కలిపి విరేచనములకై యిప్పించవలెను. ఇది శ్విత్రములయందు శ్రేష్ఠమైన విరేచనయోగము, ఆరసము త్రాగి బలానుసారముగ ఎండలో నుండవలెను. విరేచనములైనపిదప దప్పి కల్గినప్పుడు పేయయను గంజిని త్రాగవలెను.

(ఈ చికిత్సాప్రకరణమున నాయారోగముల నిదానలక్షణాదుల సంగ్రహముగ తొలుత చెప్పి పిమ్మట చికిత్సను వరుసగ జెప్పబడుచున్నది. ఈశ్విత్రమునకు మాత్రము తొలుత చికిత్సను జెప్పి పిమ్మట నిదానము చెప్పుటకు కారణమేమనః— కుష్ఠమునకు జెప్పిన చికిత్సాక్రమమే శ్విత్రమునకు ప్రాయికముగ నతిదేశింపబడును. కావున కుష్ఠ చికిత్సానంతరమే శ్విత్రచికిత్సను చెప్పినచో శీఘ్రస్ఫూర్తి యగును. నడుమ నిదానమును చెప్పినయెడ వ్యవహితమగు కావున తొలుత చికిత్సయే చెప్పబడెను.)

శ్విత్రములయందు కషాయపానము.

మూ శ్విత్రేఽఙ్గే యే స్ఫోటాః జాయన్తే కణ్టకేన తాన్ భిన్ద్యాత్,
స్ఫోటేషు విస్రుతేషు ప్రాతః ప్రాతః పిబేత్పక్షమ్. 164
మలపూమసనం ప్రియఙ్గుం శతపుష్పాం చామ్భసా సముత్క్వాథ్య,
పాలాశం వా క్షారం యథాబలం ఫాణితోపేతమ్. 165
యచ్చాన్యత్కుష్ఠఘ్నం శ్విత్రాణాం సర్వమేవ తచ్ఛస్తం,
ఖదిరోదకసంయుక్తం ఖదిరోదకపానమగ్ర్యం వా 166

వ్యా. శ్విత్రరోగికి శరీరమునందు బొబ్బ గల్గినచో వానినెల్ల ముండ్లచే భేదించి యందలి ద్రవమెల్ల స్రవించినపిదప, కుక్కత్తికాయలు, వేగిస, ప్రేంకణము, సదాప విత్తులు, వీనిని నలియగొట్టి నీళ్లు పోసి కషాయము కాచి ప్రతిదినంబును ఉదయము పూట త్రాగవలెను. లేక మోదుగాకులక్షారమును క్షారపాకవిధిప్రకారము క్షారము చేసి యాక్షారమును చక్కెరపాకమున (జీరాలో) కలిపి యైన త్రాగవలెను. ఇత్తెరంగున పదునైదుదినములు క్రమముగ చేయవలెను.

మరియు కుష్ఠహారములగు నితరకషాయాదులలో దేనినైనను, సేవించిన చాల మంచిది. చంద్రకషాయమున కుష్ఠహారములలో దేనినైన చేర్చి సేవించుట చాల ప్రశస్తము.

శ్విత్రములకు మనశ్శిలాదిలేపనము.

మూ. సమనశ్శిలం విడఙ్గం కాసీసం రోచనాం కనకపుష్పం,
శ్విత్రాణాం ప్రశమార్థం ససైన్ధవం లేపనం దద్యాత్. 167

వ్యా. మణిశిల, వాయువిడంగములు, అన్నభేది, గోరోచనము, రేలపట్టు, సైంధవలవణము, వీని నన్నిటిని నూరి లేపనముచేసినచో శ్విత్రములు శమించును.

శ్విత్రహారములగు కొన్ని లేపములు.

మూ. కదలీక్షారయుతం వా ఖరాస్థిదగ్ధం గవాం రుధిరయుక్తం,
హస్తిమదాధ్యుషితం వా మాలత్యాః కోరకక్షారమ్. 168
నీలోత్పలం సకుష్ఠం ససైన్ధవం హస్తిమూత్రపిష్టం వా,
మూలకబీజావల్గుజలేపః పిష్టో గవాం మూత్రే. 169
కాకోదుంబరికా వాసావల్గుజచిత్రకా గవాం మూత్రే,
పిష్టా మనఃశిలా వా సంయుక్తా బర్హిపిత్తే చ. 170
లేపః కిలాసహన్తా బీజాన్యావల్గుజాని లాక్షా చ,
గోపిత్తమఞ్జనే ద్వే పిప్పల్యః కాలలోహరజః. 171

వ్యా. గాడిదయెముకను కాల్చి బూడిదజేసి అందు అరటియాకులక్షారమును కలిపి ఆవునెత్తురు పోసి నూరి పూసినను; జాజి మొగ్గలను కాల్చి క్షారముచేసి ఏనుగ మదమునందు నానబెట్టి పూసినను; నల్లకలువలు, చెంగల్వకోష్ఠు, సైంధవలవణము వీనిని ఏనుగమూత్రమును పోసి నూరి పూసినను; ముల్లంగివిత్తులు, బావంచివిత్తులు, ఈరెంటిని ఆవుపంచితముతో నూరి పూసినను; కక్కుర్తి, బాపంచివిత్తులు, చిత్రమూలము, వీనిని ఆవుపంచితముతో నూరి పూసినను; మణిశిలను; నెమలిపిత్తద్రవమును నూరిపూసినను; బావంచివిత్తులు, కొయ్యలక్క; గోరోచనము, సౌవీరాంజనము, రసాంజనము, పిప్పళ్లు, ఉక్కురాపొడి, వీని గోరోచనద్రవమున నూరి పూసినను శ్విత్రకుష్ఠములు మానును.

శ్విత్రాసాధ్యత్వము.

మూ. శుద్ధ్యా శోణితమోక్షైః విరూక్షణైః భక్షణైశ్చ సక్తూనాం,
శ్విత్రం కస్యచిదేవ ప్రశామ్యతి క్షీణపాపస్య. 172

వ్యా. వమనవిరేచనాదిశోధనములు, రక్తమోక్షణము, రూక్షణము ప్రధానముగాగలపదార్థముల సేవించుట, సత్తుపిండి తినుట, ఇట్టి చికిత్సలచేత జన్మాంతరకృతంబగు శ్విత్రములను గల్గించు కర్మశేషము నశించిన యొకానొకనికి మాత్రము శ్విత్రము శమించును. (శ్విత్రము జన్మాంతరమున జేసిన పాపఫలములచే సంభవించు క్రూరమయిన కర్మవ్యాధి కావున అట్టి పాపశేషము నశించియున్నవానికి పైజెప్పినచికిత్సలచేత శ్విత్రము శమించునుగాని కర్మశేషము నశించకయున్నయెడ ఎన్నిచికిత్సలు చేసినను శమించదని భావము.)

శ్విత్రభేదములు.

మూ. దారుణం చారుణం శ్విత్రం కిలాసం నామభిస్త్రిభిః,
విజ్ఞేయం త్రివిధం తచ్చ త్రిదోషం ప్రాయశశ్చ తత్. 173
దోషే రక్తశ్రితే రక్తం తామ్రం మాంససమాశ్రితే,
శ్వేతం మేదశ్శ్రితే శ్విత్రం గురు తచ్చోత్తరోత్తరమ్. 174

వ్యా. దారుణము, అరుణము, కిలాసము, అనుపేర్లచే శ్విత్రము మూడువిధములుగ జెప్పబడును. ఈమూడు శ్విత్రములును ప్రాయికముగ త్రిదోషప్రకోపముచేతనే సంభవించును. మరియు దోషములు రక్తము నాశ్రయించి జనించిన శ్విత్రము రక్తవర్ణముగను, మాంసమునాశ్రయించి యున్నపుడు తామ్రవర్ణముగను, మేదస్సు నాశ్రయించి సంభవించినపుడు తెల్లని రంగుకల్గియు నుండును. ఈచెప్పబడిన రక్తతామ్రశ్వేతవర్ణములచే మూడువిధములయిన శ్విత్రములలో నొకదానికన్న నొకటి క్రూరమైయుండును.

శ్విత్రసాధ్య-అసాధ్యవిభాగలక్షణములు.

మూ. యత్పరస్పరతోఽభిన్నం బహు యద్రక్తలోమవత్,
యచ్చ వర్షగణోత్పన్నం తత్ శ్విత్రం నైవ సిద్ధ్యతి. 175
అరక్తలోమాతను యత్ పాణ్డునాతి చిరోత్థితం,
మధ్యావకాశే చోచ్ఛూనం శ్విత్రం తత్సాధ్యముచ్యతే. 176

వ్యా. శ్విత్రములయందలి మచ్చలు ఒండొంట కలిసియున్నను శరీరమునందు విశేషముగ మచ్చలు వ్యాపించి యున్నను, మచ్చలయందలి వెంట్రుకలు, యెఱ్ఱగనున్నను,

శ్విత్రము జనించి అనేకసంవత్సరములు గడచియున్నను, అట్టి శ్విత్రములు మిక్కిలి యసాధ్యములు.

మరియు శ్విత్రమునందలి రోమములు ఎఱ్ఱబడకున్నను, మచ్చలు సూక్ష్మముగ నున్నను, పాండువర్ణమైనను, స్వల్పకాలమున జనించినదైనను, మచ్చలొండొంట గలియక దూరదూరముగనున్నను, మచ్చలలో గుంట బడక నున్నతముగనున్నను, అట్టి శ్విత్రములు సాధ్యమగును. (శ్విత్రములు నైసర్గికముననే అసాధ్యములు గావున కృచ్ఛ్రసాధ్య మగునని యర్థము.)

మరియు వాగ్భటాచార్యులు "గుహ్యపాణితలోష్ఠేషు జాతమప్యచిరన్తనం" అని అసాధ్యలక్షణములను చెప్పిరి. గుహ్యస్థలమునందు, అరచేతులయందును, పెదవుల యందు,పుట్టిన శ్విత్రము కొద్దిరోజులుగ నున్నను అదియు నసాధ్యమే యగునని యర్థము.

శ్విత్రము జనించుటకు కారణములు.

మూ. వచాంస్యపథ్యాని కృతఘ్నభావో నిన్దా సురాణాం (గురూణాః) గురుధర్షణం చ, పాపక్రియా పూర్వకృతం చ కర్మ హేతుః కిలాసస్య విరోధి చాన్నమ్.

వ్యా. అసత్యములును, ఇతరులకు అప్రియములును, నగుమాటలు పలుకుట, ఇతరులు చేసినమేలు మరచి వారికి మరల నపకారముచేయుట, దేవతలను గురువులను నిందచేయుట, లేక తిరస్కరించి పలుకుట, ధర్మమునకు విరుద్ధములయిన పాపకృత్యముల జేయుట, (ఇవి యన్నియు ఈజన్మమున చేయబడిన కృత్యములు.) పూర్వజన్మమునచేసిన పాపకర్మములు, పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగ జేర్చి భుజించుట, ఇవి యన్నియు శ్విత్రములు జనించుటకు కారణములు. మరియు కుష్ఠాదిరోగములు సంభవించుకారణములు కొన్ని తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"గురుతల్పగదోషాచ్చ గవిమైథునదోషతః దుశ్చర్మా స్యాత్, అసౌ కుర్యాత్ గురుతల్పాతిదేశితః చాన్ద్రాయణం త్రయం కుర్యాత్ తతో దోషాత్ ప్రముచ్యతే" గురుభార్యలతోను, గోవులతోను, సంభోగించినచో కుష్ఠము, శ్విత్రము మున్నగు చర్మమును చెరచునట్టి వ్యాధులు సంభవించును. అట్టిదోషము నివర్తించుటకు మూడు చాంద్రాయణవ్రతములును గురుభార్యాగమనప్రాయశ్చిత్తమును చేసికొనవలయును.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః.—

మూ. హేతుర్ద్రవ్యం లిఙ్గం వివిధం యే యేషు చాధికా దోషాః,
కుష్ఠేషు దోషలిఙ్గం సమాసతో దోషనిర్దేశః.　　　　178

సాధ్యమసాధ్యం కృచ్ఛ్రం కుష్ఠం కుష్ఠాపహాశ్చ యే యోగాః,
సిద్ధాః, కిలాసహేతుర్లింగం గురులాఘవం తథా శాన్తిః. 179
ఇతి సంగ్రహః ప్రణీతో మహర్షిణా కుష్ఠనాశనేఽధ్యాయే,
స్మృతిబుద్ధివర్ధనార్థం శిష్యాయ హుతాశవేశాయ. 180

వ్యా. కుష్ఠములకు సంబంధించిన హేతువులు, ద్రవ్యము, లక్షణములు, ఆయా కుష్ఠములయందు అధికముగ నుండు దోషములవివరణము, కుష్ఠములయందు గల్గు దోష లక్షణములు, సంగ్రహముగ దోషనిర్దేశము,సాధ్య-అసాధ్య-కృచ్ఛ్రసాధ్య కుష్ఠ భేదములు, కుష్ఠముల హరించు సిద్ధయోగములు, కిలాస (శ్విత్ర)ము జనించుటకు కారణములు, వాని లక్షణములు, వాని గురులాఘవము, శ్విత్రచికిత్స, వీని నన్నిటిని మహర్షియగునాత్రేయులు తన శిష్యుడైన అగ్నివేశునకు జ్ఞాపకశక్తియు, బుద్ధియు వృద్ధినొందుటకై కుష్ఠ చికిత్సితమను నీయధ్యాయమును సంగ్రహముగ నుపదేశించెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సితస్థానే
కుష్ఠచికిత్సితం నామ సప్తమోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరక సంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున కుష్ఠచికిత్సిత మనునది యేడవ యధ్యాయము సమాప్తము.

అష్టమాధ్యాయము

అవతరణిక:—కుష్ఠమును బోలె రాజయక్ష్మంబును త్రిదోషజన్యము కావున కుష్ఠచికిత్సానంతరము రాజయక్ష్మనిదానము చెప్పబడును:—

మూ. అథాతో రాజయక్ష్మచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. కుష్ఠచికిత్సితమును జెప్పినపిదప కుష్ఠమును బోలె త్రిదోషములచే గల్గునట్టి రాజయక్ష్మమునకు చేరిన చికిత్సితమును భగవత్స్వరూపుడగు నాత్రేయు లుపదేశించిన దానికన్న న్యూనాతిరేకము కాకుండునట్లు వివరించెదనని యర్థము.

రాజయక్ష్మప్రాగుత్పత్తి, దానికి సంబంధించిన పురాణకథ.

మూ. దివౌకసాం కథయతామృషిభిర్వై శ్రుతా కథా,
కామవ్యసనసంయుక్తా పౌరాణీ శశినం ప్రతి. 3

రోహిణ్యామతిసక్తస్య శరీరం నానురక్షతః,
ఆజగామాల్పతామిన్దోః దేహః స్నేహపరిక్షయాత్. 4
దుహితౄణామసంయోగాత్ శేషాణాం చ ప్రజాపతేః,
క్రోధో నిశ్వాసరూపేణ మూర్తిమాన్ నిస్సృతో ముఖాత్. 5
ప్రజాపతేర్హి దుహితౄ రష్టావింశతిమంశుమాన్,
భార్యార్థం ప్రతిజగ్రాహ న చ సర్వాస్వవర్తత. 6
గురుణా తమవధ్యాతం భార్యాస్వసమవర్తినం,
రజః పరీతమబలం యక్ష్మా శశినమావిశత్. 7
సోఽభిభూతోఽతిమహతా(గురుణా)గురుక్రోధేన నిష్ప్రభః,
దేవదేవర్షిసహితో జగామ శరణం గురుమ్. 8
అథ చన్ద్రమసశ్శుద్ధాం మతిం బుద్ధ్వా ప్రజాపతిః,
ప్రసాదం కృతవాన్; సోమః తతోఽశ్విభ్యాం చికిత్సితః. 9
స విముక్తగ్రహశ్చన్ద్రో విరరాజ విశేషతః,
ఓజసా(తేజసా) వర్ధితోఽశ్విభ్యాం శుద్ధం సత్వమవాప చ 10
క్రోధో యక్ష్మా జ్వరః రోగ ఏకార్థో దుఃఖసంజ్ఞకం,
యస్మాత్ సరాజ్ఞః ప్రాగాసీత్ రాజయక్ష్మా తతో మతః. 11
స యక్ష్మా హుఙ్కృతోఽశ్విభ్యాం మానుషం లోకమాగతః,
లబ్ధ్వా చతుర్విధం హేతుం సమావిశతి మానవాన్. 12

వ్యా. మున్నొకకాలమున స్త్రీపురుషకామవ్యసనమునకు సంబంధించిన కథనొక దానిని చంద్రునకు సంబంధించి దేవతలు చెప్పికొనుచుండ నాకథ ఋషివర్యులచే జెప్పబడిన పురాణమూలముగ నిట్లు వినబడుచున్నది:—చంద్రుడు తన శరీరబలమును కాపాడక తనభార్యయైన రోహిణియం దధికమైనకామము కల్గి అత్యాసక్తిచే తనశక్తికి మీరి సంభోగించుటవలన శరీరమునందలి స్నేహరూపమైన శుక్రంబును ఓజస్సును నానాట క్షీణించెను. దానంజేసి (శరీరప్రధానధాతువులు క్షీణించుటవలన) శరీరము నానాట కృశించెను.

మరియు దక్షప్రజాపతికి కూతుండ్లుగానుండు అశ్విన్యాది నక్షత్రములు (అభిజిత్తుతోకూడి) ఇరువదెనిమిదియు చంద్రునకు భార్యలుగా నుండిరి. చంద్రుడును అట్టి

భార్యలందరియందును అనురాగము సమముగ నుంచక కేవలము ఒక్కరోహిణియందే కామాంధపూరితుడై విచ్చలవిడిగ తక్కినభార్యల ననాదరముచేసి రోహిణితో క్రీడా సంభోగముల సల్పుచునుండ తనకూతుండ్లకుకల్గిన పరాభవమునంజేసి దక్షప్రజాపతికి మితిమీరిన కోపావేశము కలిగెను. ఆకోపము దక్షునిముఖమునుండి నిశ్శ్వాసరూపమున బైలువెడలి రూపవంతమై దక్షప్రజాపతికోపమునకు పాత్రుడును, భార్యలందరియందు నొక్కతీరున నుండక యొక్కతెయందే యనురాగాతిశయముతో వర్తించువాడును, అతి సంభోగముచే కృశించి బలహీనుడును నగుచంద్రునియందు ప్రవేశించెను.

పిమ్మట చంద్రుండును గురుక్రోధముచే తనశరీరకాంతియు బొత్తుగ గోలుపోయి తనయవజ్ఞతచే తనకు సంభవించిన దుఃస్థితి నెరింగి పశ్చాత్తాపము నొంది దేవతల తోడను ఋషివర్యులతోడను గూడి దక్షుని చెంత జేరి శరణమువేడెను. పిమ్మట ప్రజాపతియు తన తప్పిదము నెరింగి పరితపించు చంద్రుని జూచి విశుద్ధమతి యని యెరింగి వానియం దనుగ్రహము కల్గియుండెను.

పిదప చంద్రుడు అశ్వినీదేవతలచే చికిత్స జేయబడి ప్రజాపతిక్రోధరూపయక్ష్మ రోగముచే విడువబడి మునుపటికన్న నధికముగ ప్రకాశించెను. అశ్వినీదేవతలచికిత్సచేత నోజస్సును తేజస్సును వృద్ధినొంది శుద్ధమైన మనస్సు బలమును బొందెను

మరియు క్రోధము, యక్ష్మము, జ్వరము, రోగము, దుఃఖము, అనుపదములు సమానార్థకము లై రోగసామాన్యమును బోధించును. (రాజు అన చంద్రుడు) ప్రజాపతి క్రోధరూపమైన యక్ష్మరోగము తొలుదొలుత చంద్రునకు సంభవించుటంజేసి "రాజయక్ష్మ"మని లోకమున (నాయుర్వేదమున) వ్యవహరింపబడును. ఆరాజయక్ష్మము అశ్వినీ దేవతలచే హుంకారారవమూలముగ ధిక్కరింపబడి చంద్రుని బాసి మనుష్యలోక (భూలోక)మున వ్యాపించెను. అయ్యది క్రింద చెప్పబడు నాల్గుకారణములను అవకాశముగ జేసికొని మానవుల నావహించి బాధింపసాగెను.

(ఇచ్చట స్నేహశబ్దముచేత శరీరమున సారభూతమైన యోజస్సును శుక్రంబును గ్రహింపబడును. మరియు నీప్రాగుత్పత్తి సూచకమైన యీకథాప్రస్తావముచే ధాతుక్షయము రాజయక్ష్మకు ప్రధానకారణంబనియు, భార్యలయందు ధర్మవిరుద్ధముగ నటించెనను కారణమును జెప్పియుండుటవలన, అధర్మము కూడ రెండవ కారణమనియు తెలిసెడి).

రాజయక్ష్మకారణములు నాల్గు.

మూ. అయథాబలమారమ్భం వేగసన్ధారణం క్షయం,
యక్ష్మణః కారణం విద్యాత్ చతుర్థం విషమాశనమ్. 13

వ్యా. తనబలమును మీరినపనులజేయుట, మలమూత్రాదివేగముల నిరోధించుట, శరీరమునందలి శుక్రము ఓజస్సు అను ప్రధానధాతువులు క్షీణించుట, విషమాశనము (అకాలమునందైనను, తానుభుజించవలసిన పరిమితికి న్యూనాధికముగనైనను భుజించుట), ఈనాల్గును రాజయక్ష్మమునకు కారణములు. (పైజెప్పినకారణములలో తొల్లింటివి మూడును విహారరూపములు, నాల్గవది యాహారమునకు సంబంధించినది, కావున నాల్గవది ప్రత్యేకముగ జెప్పబడినది.

మరియు కారణముల నిర్దేశించుటచేతనే నాల్గుకారణములని తెలియుచున్నను "చతుర్థం" అని నిర్దేశించినది సాహసాదియవాంతరభేదములచే కారణము లనేకములుగ నున్నను పైజెప్పిన నాల్గుభేదములలోనే యంతర్భూతములని తెలియుట కని యెరుంగునది).

సాహసముచే కల్గు రాజయక్ష్మరూపము.

మూ. యుద్ధాధ్యయనభారాధ్వలఙ్ఘనప్లవనాదిభిః,
పతనైరభిఘాతైర్వా సాహసైర్వా తథాఽపరైః. 14
అయథాబలమారమ్భైః జన్తోరురసి విక్షతే,
వాయుః ప్రకుపితో దోషా ఉదీర్యోభౌ ప్రధావతి. 15
స శిరస్థః శిరశ్శూలం కరోతి గలమాశ్రితః,
కణ్ఠోద్ధ్వంసం చ కాసం చ స్వరభేదమరోచకమ్. 16
పార్శ్వశూలం చ పార్శ్వస్థో, వర్చోభేదం గుదే స్థితః,
జృమ్భాం జ్వరం చ సన్ధిస్థః, ఉరస్థస్త్వోరసో రుజమ్. 17
క్షుణనాదురసః కాసాత్ కఫం ష్ఠీవేత్సశోణితం,
జర్జరేణోరసా కృచ్ఛ్రిమురశ్శూలాతిపీడితః. 18
(క్షుణనాచ్చోరసో రక్తం కాసమానః కఫానుగం,
జర్జరేణోరసా కృచ్ఛ్రిం ఉరశ్శూలీ నిరస్యతి)
ఇతి సాహసికో యక్ష్మా రూపైః ఏతైః ప్రపద్యతే,
ఏకాదశభిరాత్మజ్ఞో భజేత్తస్మాన్న సాహసమ్. 19

వ్యా. బలవంతులతో బాహుయుద్ధము (కుస్తీ) చేయుట, అమితముగ చదువుట, అధికమైన భారమును మోచుట, కాలువ మున్నగుదానిని దుమికి దాటుట, నీటిలో నీదుట, ఇవి మున్నగు కారణములచేతను; క్రిందపడుటచేతను, దెబ్బ తగులుటచేతను,

తనబలమును గుర్తింపక బలమును మీరి చేయబడిన యితరములగు వ్యాయామాది సాహస కృత్యములచేతను ఉరస్థ్సలమునం దభిఘాతముకలిగి, వాతము మిక్కిలి ప్రకోపమునొంది, పిత్తకఫముల రెంటిని రేపెట్టి ప్రకోపింపజేసి వానితో కూడ కలిసి శరీరమునందెల్ల నల్గెడల వ్యాపించును.

మరియు:—పైజెప్పినరీతిగ ప్రకోపించి వాతము శిరస్సున జేరి తలనొప్పిని, కంఠమున జేరి, గొంతురాపు దగ్గు కంఠస్వరభేదము అరోచకము అను నీకంఠము నాశ్రయించిన రూపములను, ఇరుప్రక్కలజేరి పార్శ్వశూలమును, గుదస్థానమున జేరి మలభేదమును (మలమున ద్రవము శుష్కించి యుండక లై వెడలుట), కీళ్లయందు జేరి జృంభ (ఒడలివిరుపులు ఆవలింతలు) జ్వరము అనురూపములను, రొమ్మున జేరి రొమ్మునొప్పిని, రొమ్మునం దభిఘాతము కల్గి దగ్గు కల్గుటవలన రొమ్ము పగులదీయునట్లు బాధ కల్గి రక్తముతో కూడిన కఫమును కష్టముచే వెడలించుచు రొమ్మునొప్పిని కల్గించును. ఇత్తెరంగున సాహసకృత్యముల జేయుటచే పైజెప్పిన పదునొకండురూపములుకల రాజయక్ష్మరోగము సంభవించును కావున, మానవుడు మనస్సును తనయధీనమున నుంచుకొని తనబలమున కనురూపములగుపనుల జేయ గడంగవలెనుగాని బలమునకు మీరిన కృత్యముల నొకప్పుడు జేయంజనదు. (ఇచ్చట తలనొప్పి, గొంతురాపు, దగ్గు, స్వరభేదము, అరోచకము, పార్శ్వశూలము, మలభేదము, జృంభ, జ్వరము, రొమ్మునొప్పి, కఫస్రావము, అనునవి సాహసమున గల్గినరాజయక్ష్మమునందు కల్గు పదునొకండు రూపములు. వీని వివరణమే పైని వివరింపబడినది యని యెరుంగునది.) ఇది సాహసముచే గల్గిన రాజయక్ష్మము.

వేగనిరోధజనితరాజయక్ష్మరూపము.

మూ. హ్రీమత్త్వాద్వా ఘృణిత్వాద్వా భయాద్వా వేగమాగతం,
వాతమూత్రపురీషాణాం నిగృహ్ణాతి యదా నరః. 20
తదా వేగప్రతీఘాతాత్ కఫపిత్తే సమీరయన్,
ఊర్ధ్వం తిర్యగధశ్చైవ వికారాన్ కురుతేఽనిలః. 21
ప్రతిశ్యాయం చ కాసం చ స్వరభేదమరోచకం,
పార్శ్వశూలం శిరశ్శూలం జ్వరమంసావమర్దనమ్. 22
అఙ్గమర్దం ముహుశ్ఛర్దిం వర్చోభేదం త్రిలక్షణం,
రూపాణ్యేకాదశైతాని యక్ష్మాయై రుచ్యతే మహాన్. 23

వ్యా. వాతమూత్రపురీషములు, వెడలనున్నప్పుడు వానివేగమును సిగ్గుచేనైనను, ఇతరులకు బాధకల్గు ననేకారణముచేనైనను, భయముచేనైనను, వెడలనీయక నిరో

ధించినయెడల అట్టివాతాదుల నిరోధించుటవలన వాతము మిగుల ప్రకోపమునొంది కఫ-పిత్తములరెంటిని రేపెట్టి ప్రకోపింపజేసి వానితో గూడి శరీరమునందు ఊర్ధ్వము గాను, అడ్డముగను, క్రిందుగను వ్యాపించి ఈ క్రింద చెప్పబడు పదునొకండురూపముల కల్గించును.

ప్రతిశ్యాయము (పీనసము), దగ్గు, స్వరభేదము, అరుచి, పార్శ్వశూలము, శిరః శూలము (తలనొప్పి), జ్వరము, మూపులయందు నొప్పి, ఒడలునొప్పి, పలుమారు వాంతి యగుట, త్రిదోషలక్షణములతో కూడిన పురీషభేదము అను నీపదునొకండు రూపము లతో కూడిన రాజయక్ష్మమును కల్గించును. ఇది వేగనిరోధజనిత రాజయక్ష్మము.

ధాతుక్షయజనితరాజయక్ష్మరూపము.

మూ. ఈర్ష్యోత్కంఠాభయత్రాసక్రోధశోకాతికర్శనాత్,
అతివ్యవాయానశనాత్ శుక్రమోజశ్చ హీయతే. 24
తతః స్నేహక్షయాద్వాయుర్వృద్ధో దోషావుదీరయన్,
ప్రతిశ్యాయం జ్వరం కాసం అఙ్గమర్దం శిరోరుజమ్. 25
శ్వాసం విడ్భేదమరుచిం పార్శ్వశూలం స్వరక్షయం,
కరోతి చాంసస న్తాపమేకాదశగదా నిమాన్. 26
లిఙ్గాన్యావేదయ న్త్యేతాన్యేకాదశమహాగదాన్,
సమ్ప్రాప్తం రాజయక్ష్మాణం క్షయాత్ప్రాణక్షయప్రదమ్. 27

వ్యా. ఈర్ష్య (సోకోర్వమి), ఉత్కంఠము (తొందరబాటు, భయము, ఉలిక పాటు, క్రోధము, దుఃఖము, కారణాంతరములచే శరీరమును కృశింపజేయుట, అధిక ముగ స్త్రీసంభోగముజేయుట, ఆహారము చేయకుండుట, ఈకారణములచేత శరీరము నందలి, శుక్రంబును, సారరూపమయిన ఓజస్సును క్షీణించును. స్నేహరూపమయిన శుక్ర ఓజస్సులు రెండును క్షీణించుటవలన వాతము మిక్కిలి వృద్ధినొంది ప్రకుపితమై కఫపిత్త ములరెంటిని ప్రకోపింపజేసి వానితో కూడి శరీరమున వ్యాపించి రాజయక్ష్మమును కల్గించును.

ఈరోగమునందు పీనస, జ్వరము, కాసము, అంగమర్దము, తలనొప్పి, శ్వాసము, పురీషభేదము, అరుచి, పార్శ్వశూలము, స్వరభేదము, మూపులయందు మంట, అను నీ పదునొకండు రూపములు గల్గును. ఈపదునొకండు లక్షణములును ప్రాణమును నశింప జేయునదియు, రోగములలో గొప్పదియు నగుధాతుక్షయమున గల్గిన రాజయక్ష్మరోగ మును సూచించును. ఇది ధాతుక్షయమున గల్గిన రాజయక్ష్మము.

—వి షమాశనజనితరాజయక్ష్మము.—

మూ॥ వివిధాన్యన్నపానాని వైషమ్యేణ సమశ్నతః,
జనయన్త్యామయాన్ ఘోరాన్విషమాన్మారుతాదయః. 28
స్రోతాంసి రుధిరాదీనాం వైషమ్యాద్విషమం గతాః,
రుద్ధ్వా రోగాయ కల్పన్తే పుష్యన్తి చ న ధాతవః. 29
ప్రతిశ్యాయం ప్రసేకఞ్చ కాసం ఛర్దిమరోచకం,
జ్వరమంసాభితాపఞ్చ ఛర్దనం రుధిరస్య చ. 30
పార్శ్వశూలం శిరఃశూలం స్వరభేదమథాపి చ,
కఫపిత్తానిలకృతం లిఙ్గం విద్యాద్యథాక్రమమ్. 31

వ్యా॥ పలుతెరంగులైన యన్నపానములను వానికి చెప్పియున్న విధి ననుసరింపక భుజించినయెడ వాతపిత్తకఫములు మూడును ప్రకోపమునొంది విషమముగ సంచరించుచు రసరక్తాదిధాతువులు వ్యాపించుట స్రోతస్సులను అడ్డగించి అట్టి స్రోతోనిరోధమువలన విషమంబులును, క్రూరంబులు నగురోగముల గల్గించుచు రాజయక్ష్మరోగమును గల్గించును. అట్టియెడ రక్తాదిస్రోతస్సులు అడ్డగింపబడి యుండుటవలన ధాతువులు పుష్టి నొందక క్షీణించును. ఈరాజయక్ష్మమునందు పీనసము, నోట కఫము వెడలుట, దగ్గు, వాంతి, అరోచకము, జ్వరము, మూపులయందు మంట, రక్తము వాంతియగుట, పార్శ్వశూలము, తలనొప్పి, స్వరభేదము, అను నీపదునొకండు లక్షణములును కఫపిత్తవాతములచే క్రమముగ గల్గును. (ఇచ్చట ప్రతిశ్యాయము (పీనస), ప్రసేకము (నోట కఫము వెడలుట), కాసము (దగ్గు), ఛర్ది (వాంతి), అరోచకము, అనునవి కఫముచే కల్గు లక్షణములు. పార్శ్వశూలము, శిరఃశూలము, స్వరభేదము అనునవి వాతముచే గల్గులక్షణములు. జ్వరము, అంసతాపము, రక్తవమనము అనునవి పిత్తమున గల్గు లక్షణములు.) ఇది విషమాశనమున గల్గురాజయక్ష్మము.

మూ॥ ఇతి వ్యాధిసమూహస్య రోగరాజస్య హేతుజం,
రూపమేకాదశవిధం హేతుశ్చోక్తశ్చతుర్విధః. 32

వ్యా॥ ఇత్తెరంగున అనేకరోగములతో గూడినదియు, రోగములకెల్ల ప్రధానమైనదియు నగు రాజయక్ష్మరోగమునకు ఆయాకారణములచే జనించిన ఏకాదశరూపభేదములును, నాలుగువిధములయిన కారణములును వేరువేరుగ ఆయాకారణభేదములనుబట్టి నాల్గుతెరంగుల విభజించి వివరింపబడినవి.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:— రాజయక్ష్మోత్పత్తికి సాహసము, వేగనిరోధము, ధాతుక్షయము, విషమాశనము అనునవి నాల్గును ముఖ్యకారణములని నిర్దేశించి ఆయాకారణములచే జనించిన రాజయక్ష్మములకు వేరువేరుగ పదునొకండు రూపభేదములను ఒక్కొకదానికి చెప్పబడినది. ఇట్లు చెప్పుటచేత ఒక్కొక కారణముచే జనించిన రాజయక్ష్మమునకును ఏకాదశరూపము లన్నియు పూర్తిగ నున్నచో నయ్యది సంపూర్ణలక్షణ మగునుగాని అందు కొన్ని మాత్ర మున్నచో సంపూర్ణలక్షణము గానేరదని తెలిసెడి. మరియు నీక్రింద "కాసో సతాపో వైస్వర్యం" అని యుపక్రమించి "యక్ష్మిణః షడిమాణివ" యని రాజయక్ష్మమునకు ఆరురూపములను "అంసపార్శ్వాభితాపశ్చ... రాజయక్ష్మణః" అని మూడులక్షణములను, రాజయక్ష్మము నుద్దేశించి చెప్పబడినవి. ఐనను అయ్యవి అసంపూర్ణరాజయక్ష్మలక్షణములుగాని సంపూర్ణము కానోపదని యెరుంగునది.

రాజయక్ష్మములకు సాహసాది నాలుగు కారణములచే నాల్గుతెరంగుల విభజించి ప్రత్యేకముగ పదునొకండు రూపభేదములు నిర్ణయింపబడినవి. ఈపదునొకండును నాల్గు విధములయిన రాజయక్ష్మములయందును ప్రాయికముగ నొకేవిధముగ కానంబడుచున్నది. అట్లుండి వేరువేరు కారణముల చెప్పుట యుక్తియుక్తము గాదు. ఈపక్షమునే యవలంబించి సుశ్రుతాచార్యులును ఇట్లుచెప్పెను:—"ఏకాదశానాం ఏకత్ర సాన్నిధ్యాత్త్రయుక్తితః, క్రియాణాం చావిభాగేను ప్రాగేకోత్పాదనేనచ. ఏకఏవ మతః శోషః సన్నిపాతాత్మకో గదః." (సు. ఉ. అ. 41) అని యొక్కటిగనే చెప్పిరి. అట్లుండ కారణభేదముచే నాల్గు తెరంగుల గల్పించి ఏకాదశరూపత్వమును వేరువేర చెప్పుట అనవసరమని కొందరు చెప్పెదరు. కాని ఈయాక్షేపణము సమంజసము కానేరదు. ఏలనన:— రాజయక్ష్మమునకు హేతువులును ఆహేతువులకు సంబంధించిన లక్షణములును, చికిత్సలును, నాల్గిటికిని వేరువేరుగ పరస్పరభిన్నములై కన్పట్టుచున్నవి. అందు సాహసాదిహేతువులకు నాల్గిటికిని వేరువేరుగ వివరణము పైని చూపబడినవి. లక్షణములును సాహసజయక్ష్మమున కంఠోధ్వంసము, రొమ్మునొప్పి, జృంభ, ఈమూడును; వేగనిరోధజయక్ష్మమున అంగమర్దము మాటిమాటికి వాంతియగుట, త్రిదోషలక్షణములతో గూడిన పురీషభేదము, ఈమూడును; క్షయజమున శ్వాసము, పార్శ్వశూలము, అంసతాపము అనునవిమూడును; విషమాశనజయక్ష్మమున రక్తవమనమును చెప్పబడినవి. ఈలక్షణములు పరస్పరభిన్నములుగ నున్నవియేగాని యేకరూపముల గావు. మరియు సాహసజయక్ష్మమున ప్రతిశ్యాయము చెప్పబడలేదు. తక్కిన మూటియందు ప్రతిశ్యాయము చెప్పబడియున్నది. కావున ఈనాల్గిటియందు పరస్పరలక్షణభేదములు కాననగును. చికిత్సయుం ఆయాకారణముల బట్టి పరస్పరభిన్నములుగనే కల్పింపవలసియుండును. కావున! రాజ

యక్ష్మ రోగమునందు హేతులక్షణములను వేరువేరుగ రూపించుట సమంజసమగును. మరియు వాగ్భటులు మున్నగు కొందరాచార్యులు "పీనసశ్వాసకాసాంస......రూపాణ్యేకాదశైతాని జాయన్తే రాజయక్ష్మణః." ఇవి మున్నగు వచనములచేత పరస్పరభేదముల జెప్పక యేకరూపముగనే చెప్పిరిగాని అయ్యది స్థూలదృష్టిచే వారు చెప్పిరి. ఇచ్చట సూక్ష్మదృష్టిచే వేరువేరుగ యేకాదశరూపత్వమును ఈతంత్రకారు డుపదేశించెను. మరియు యక్ష్మ సామాన్యముగ ఏకాదశరూపత్వము "కాసోఽంసతాపః.........రూపాణ్యేకాదశైతాని." అని స్థూలదృష్టిచేతను నిర్దేశించిరని యెరుంగునది.

రాజయక్ష్మసామాన్యపూర్వరూపము.

మూ. పూర్వరూపం ప్రతిశ్యాయో దౌర్బల్యం దోషదర్శనం,
అదోషేష్వపి భావేషు కాయే బీభత్సదర్శనమ్. 33
ఘృణిత్వమశ్నతశ్చాపి బలమాంసపరిక్షయః,
స్త్రీమద్యమాంసప్రియతా ప్రియతా చావగుణ్ఠనే. 34
మక్షికాఘుణకేశానాం తృణానాం పతనాని చ,
ప్రాయోఽన్నపానే, కేశానాం నఖానాం చాపి వర్ధనమ్ 35
పతత్రిభిః పతఙ్గైశ్చ శ్వాపదైశ్చాభిధర్షణం,
స్వప్నే కేశాస్థిరాశీనాం భస్మనశ్చాధిరోహణమ్. 36
జలాశయానాం శైలానాం వనానాం జ్యోతిషామపి,
శుష్యతాం క్షీయమాణానాం పతతాం యచ్చ దర్శనమ్. 37
ప్రాగ్రూపం బహురూపస్య తత్ జ్ఞేయం రాజయక్ష్మణః,

వ్యా. రాజయక్ష్మరోగము జనించుటకు ముందు ఈ క్రింద జెప్పబడు పూర్వరూపములు కానంబడును. తొలుదొలుత పడిసెము బట్టును. శరీరము బలహీనముగ నుండును. దోషములు లేని విషయములయందెల్ల దోషములు కనబడును. శరీరమునందు ఏవిధమయిన వికృతము లేకున్నను వికృతరూపమునే కానబడును. దీనత్వమునొందును. పూర్తిగ భుజించుచున్నను శరీరమునందలి బలమును మాంసమును నానాట క్షీణించును. స్త్రీలయందును, మద్యమాంసములయందును వాంఛ కలుగును. తలపై గుడ్డమొదలగు వానిచే ముసుగువేసుకొనుటయందు అభిలాష ఘాఢమును. అన్నపానపదార్థములయందు

ఈఁగలు, సాలెపురుగులు, వెండ్రుకలు, తృణములు, ఇవి పడియుండినట్లగపడును. గోళ్లును, వెండ్రుకలును అధికముగ పెరుగును. స్వప్నమునందు పక్షులు, పురుగులు, వ్యాఘ్రాది మృగములు మున్నగువానిచే బెదరింపబడును. వెండ్రుకలు, అస్థుల యొక్కయు, భస్మముయొక్కయు రాసులపైనెక్కినట్లు స్వప్నము గాంచును. జలముచే నిండియుండు గుంటలును, నీళ్లులేక ఎండినట్లుండును. పర్వతములు క్షీణించినట్లును, వనము లెండినట్లును, నక్షత్రములు క్రిందపడునట్లును స్వప్నములో చూచును. ఇవి యన్నియు బహురూపమైన రాజయక్ష్మరోగమునకు పూర్వరూపములు గావున నివి కానవచ్చినచో రాజయక్ష్మము రానున్నదని యెరుంగునది.

(ఇచ్చట ప్రతిశ్యాయము పూర్వరూపముగను రూపముగను చెప్పబడినది. అందు ఇతరపూర్వరూపములతో గూడియున్నప్పుడు పూర్వరూపమనియు, ఇతరరూపములతో గూడియున్నపుడు రూపమనియు నెరుంగునది. రోగసంప్రాప్తియనంతరము పూర్వరూపములన్నియు గానవచ్చినయెడ నయ్యది యరిష్టలక్షణమని "పూర్వరూపాణి సర్వాణి" (ఇంద్రియ-అ-౫) ఇంద్రియస్థానమున జెప్పబడినది. ఇచ్చట ప్రతిశ్యాయ మొక్కటియే వ్యాధిరూపములతో కలసియున్నను అట్టి యరిష్టలక్షణమున కవకాశము లేదని యెరుంగునది).

రాజయక్ష్మరూపములవివరణము, మలరక్షణావశ్యకత.

మూ॥ రూపం త్వస్య యథోద్దేశం నిర్దేక్ష్యామి (పరం శ్రుణు) సభేషజమ్.
యథా స్వేనోష్మణా పాకం శారీరా యాన్తి ధాతవః,
స్రోతసాం చ యథా స్వేన ధాతుః పుష్యతి ధాతుతః. 39
స్రోతసాం సన్నిరోధాచ్చ రక్తాదీనాం చ సంక్షయాత్,
ధాతూష్మణాం చాపచయాద్రాజయక్ష్మా ప్రవర్తతే. 40
తస్మిన్కాలే పచత్యగ్నిః యదన్నం కోష్ఠసంశ్రితం,
మలీభవతి తత్ప్రాయః కల్పతే కిఞ్చిదోజసే. 41
తస్మాత్పురీషం సంరక్ష్యం విశేషాద్రాజయక్ష్మిణః,
సర్వధాతుక్షయార్తస్య బలం తస్య హి విడ్బలమ్. 42

వ్యా॥ పిమ్మట పైననిర్దేశింపబడిన రాజయక్ష్మ రూపము లన్నియు వరుసగ వివరించి పిదపవానిచికిత్సయును నీక్రింద వివరింపబడును:—శరీరమునందలి రసాదిధాతువు ఆయా ధాతువునకు సంబంధించిన అవిరిచే (ధాత్వగ్నిచే) పాకముఁనొందును. పిమ్మట ఆయాధాతు

వులకు సంబంధించిన స్రోతోమార్గమున వ్యాపించుచుండును. అత్తరి నొకధాతువుచే వేరొండుధాతువు పుష్టినొందును. (మనుజుడు భుజించు షడ్రసవిశిష్టమయిన యాహార పదార్థములు కాయాగ్నిచే పాకమునొంది యందలిసారము తొలుత రసరూపము నొందును. అదియే రసధాతువు. ఈరసధాతువు తనయందలి వేడిమిచే పక్వమై రక్తరూప ముగ పరిణమించును. ఇత్తెరంగున రసము, రక్తము, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రము, అను సప్తధాతువులును ఒకదానిచే నొకటి యేర్పడును. పిమ్మట అట్టిక్రమము ననుసరించియే రసాదిక్రమముగ నొకధాతువువలన వేరొండుధాతువు పోషింపబడు చుండును).

అట్టియెడ ప్రకోపమునొందిన వాతాదిదోషములచే ధాతువుల స్రోతోమార్గ ములు అడ్డగింపబడుటవలనను, దానంజేసి ధాత్వగ్నులు క్షీణించుటవలనను, పైజెప్పిన రీతిగ రసాదిధాతువులు వేరొండుధాతువులను వ్యాపించి పుష్టినొందించ జాలకుండును. కావున రక్తాదిధాతువులు నానాట క్షీణదశనొందును. వానివలన రాజయక్ష్మరోగము సంభవించును.

మరియు నక్కాలమున యక్ష్మరోగి భుజించు నాహారపదార్థములను కోష్ఠము నందే పాచకాగ్ని పచింప జేసినను అయ్యది ప్రాయికముగ మలముగ నేర్పడునే గాని రసాదిధాతురూపముగ నొందజాలదు. ఐనను క్రొత్తకుండలో నీరు నింపినయెడ కొంచె కొంచెముగ నీరును చెమర్పుభంగి యాహారరసము ధాతువుల వ్యాపించి పోషింపకున్నను సూక్ష్మముగనైన దాని చెమ్మచే ధాతువులు స్వల్పముగనైన నుండనోపును. దానివలన శరీరమునందలి యోజస్సు సూక్ష్మరూపముగనై యెండ గల్గును.

కావున అట్టి పరిస్థితియందు రక్తాదిధాతువులు క్షీణించుటచే చాల బలహీనుడైన రోగికి ఏరోగమునందైనను మలము బలకరమై యుండును. అందును యక్ష్మరోగికి కేవ లము మలమునే నాధారముగ జేసికొని ప్రాణముల నిలచి యుండును. కావున యక్ష్మ రోగికి మలమును కాపాడుట ప్రధానకృత్యము.

రాజయక్ష్మరూపోత్పత్తిక్రమము.

మూ. రసః స్రోతఃసు రుద్ధేషు స్వస్థానస్థో వివర్ధతే (విదహ్యతే),
స ఊర్ధ్వం కాసవేగేన బహురూపః ప్రవర్తతే. 43
జాయన్తే వ్యాధయః చాతః షడేకాదశ వా పునః,
యేషాం సంఘాతయోగేన రాజయక్ష్మేతి కథ్యతే. 44

వ్యా. పైఁజెప్పినరీతిగ రక్తాదిధాతువుల స్రోతోమార్గములు ప్రకోపము నొందిన వాతాది దోషములచే అడ్డగింపఁబడినప్పుడు ఆహారసారరూపమయిన రసము వెడల తెరువు లేక తనకు స్థానమైన హృదయమునందే జేరి వృద్ధినొంది దగ్గుయొక్క వేగముచే పైకినెగఁగొట్టఁబడి శిరస్సు మున్నగు స్థానములయందు వ్యాపించి రాజయక్ష్మమునకు జెప్పఁబడిన పీనసము మున్నగు పదునొకండు రూపములైన వ్యాధులనైనను, ఆందారిటినైనను గల్గించును. అట్టి పదునొకండు వ్యాధుల రాశిరూపమైనది రాజయక్ష్మ మని పేర్కొనఁబడును.

రాజయక్ష్మమునందలి ఏకాదశ-షడ్రూపములు.

మూ. కాసోఽంసతాపో వైస్వర్యం జ్వరః పార్శ్వశిరోరుజా,
ఛర్దనం రక్తకఫయోః శ్వాసవర్చోగదోఽరుచిః. 45
రూపాణ్యేకాదశైతాని; యక్ష్మిణః షడిమాని వా,
కాసో జ్వరః పార్శ్వశూలం సర్వవర్చోగదోఽరుచిః. 46

వ్యా. కాసము, అంసతాపము, స్వరభేదము, జ్వరము, పార్శ్వశూలము, తలనొప్పి రక్తమును వాంతియగుట, కఫము వాంతియగుట, శ్వాసము, మలబద్ధకము, అరుచి, ఈపదునొకండును యక్ష్మరోగమునకు సంబంధించిన రూపములగును. లేక కాసము, జ్వరము, పార్శ్వశూల, స్వరభేదము, మలబద్ధకము, అరుచి, అనునీయాఱును రాజయక్ష్మమునకు రూపములగును.

రాజయక్ష్మసాధ్య అసాధ్యవిభాగము.

మూ. సర్వైరర్ధైస్త్రిభిర్వాపి లిఙ్గైర్మాంసబలక్షయే,
యుక్తో వర్జ్యః; చికిత్స్యస్తు సర్వరూపోఽప్యతోఽన్యథా. 47

వ్యా. పైఁజెప్పిన రాజయక్ష్మరోగమునందు రోగికి శరీరమునందలి మాంసంబును, బలంబును, క్షీణించియున్నయెడ రాజయక్ష్మము పైఁజెప్పిన పదకొండులక్షణములతోఁ గూడియున్నను, ఆరులక్షణములతోఁ గూడియున్నను, తుదకు మూఁడులక్షణములతోఁ గూడియున్నను అసాధ్యమగును గావున చికిత్సజేయక విడువందగును. ఆటుగాక రోగికి శరీరము మాంస-బలములును క్షీణించక యున్నయెడ తుదకు పదునొకండులక్షణములతోఁ గూడి పూర్ణలక్షణమైన రాజయక్ష్మరోగంబును సాధ్యముగనుండును. కావున అట్టిపరిస్థితియందు చికిత్సజేయందగును. (ఇచ్చట “త్రిభిః” అనుచోట పైఁజెప్పిన పదకొండులక్ష

ణములలో నేమూడు లక్షణములైన యున్నను అనియర్థము. కొందరు క్రిందజెప్పబడు "అంసపార్శ్వాభితాపశ్చ" అనెడిలక్షణములు మూడును గ్రహింపదగునని చెప్పెదరు.)

ప్రతిశ్యాయస్వరూపము, అన్వర్థత.

మూ. ఘ్రాణమూలే స్థితశ్శ్లేష్మా రుధిరం పిత్తమేవ వా,
మారుతాధ్మాతశిరసః మారుతం శ్యాయతే ప్రతి. 48
ప్రతిశ్యాయస్తతో ఘోరో జాయతే దేహకర్శనః,

వ్యా. వాతముచే పూరితమగు శిరస్సుకలవానికి ముక్కు మొదటనుండు శ్లేష్మంబైనను రక్తంబైనను శిరస్సుననుండు వాతమున కెదురుగ పైకిపోవును. దానివలన నియ్యది ప్రతిశ్యాయమని యన్వర్థముగ జెప్పబడును. ఇయ్యది మిక్కిలి క్రూరమై శరీరమును కృశింపజేయునది యగును.

రాజయక్ష్మపూర్వరూపమగు ప్రతిశ్యాయలక్షణము.

మూ తస్య రూపం శిరశ్శూలం గౌరవం ఘ్రాణవిప్లవః 49
జ్వరః కాసః కఫోత్క్లేశః స్వరభేదోఽరుచిః క్లమః,
ఇన్ద్రియాణామసామర్థ్యం యక్ష్మా చాతః ప్రజాయతే. 50

వ్యా. తలనొప్పి, తలబరువుగనుండుట, గంధమును గ్రహించు ఘ్రాణేంద్రియశక్తి నశించుట, జ్వరము, దగ్గు, నోట కఫము వెడలుట, స్వరభేదము, అరుచి, బడలిక, చక్షురాదీంద్రియములకు వానివాని పనులయందు సామర్థ్యము లేకుండుట, ఈలక్షణములు ప్రతిశ్యాయమునకు స్వరూపలక్షణములు. అట్టి ప్రతిశ్యాయమువలన యక్ష్మరోగము సంభవించును. (ఇయ్యది రాజయక్ష్మమునకు పూర్వరూపముగ జెప్పబడిన ప్రతిశ్యాయలక్షణము. ఇట్టి రూపములతో గూడిన ప్రతిశ్యాయమువలన రాజయక్ష్మము జనించునని భావము).

రాజయక్ష్మమునకు రూపమైన ప్రతిశ్యాయవివరణము.

మూ. పిచ్ఛిలం బహలం విస్రం హారితం శ్వేతపీతకం,
కాసమానో రసం యక్ష్మీ నిష్ఠీవతి కఫాఽనుగమ్. 51

వ్యా. యక్ష్మరోగముకలవాడు దగ్గునపుడు జిగటగను అధిక దుర్గంధముగను పసుపురంగు కల్గినదియు, లేక శ్వేతవర్ణంబైనను పచ్చని రంగైనను కల్గినదియు నగు కఫమును రసధాతువులో గూడి నోట వెడలును. (భుజింపబడినయాహారము పాచకాగ్నిచే పక్వమై దాన కల్గు నాహారసారరూపమైన రసము నిరుద్ధములగు ధాతుమార్గముల వెడలు

తెరవు లేక హృదయమునందు నిలచి కాసవేగముచే పైకి నెట్టబడి కఫరూపమైన నోటి నుండి పైజెప్పిన రంగులుకల్గి వెడలునని భావము.) ఇయ్యది "స ఊర్ధ్వం కాసవేగేన బహురూపః ప్రవర్తతే"అని నిర్దేశించిన రాజయక్ష్మరూపమునకు వివరణము.

రాజయక్ష్మరూపమైన జ్వరస్వరూపము.

మూ. అంసపార్శ్వాభితాపశ్చ సన్తాపః కరపాదయోః,
జ్వరస్సర్వాఙ్గగశ్చేతి లక్షణం రాజయక్ష్మణః.   52

వ్యా. అంసముల (మూపుల) యందును ఇరుప్రక్కలయందును హస్తపాదముల యందును మంటతో శరీరమునందెల్ల వ్యాపించియుండు జ్వరము రాజయక్ష్మరోగమునకు లక్షణమైయుండును. (రాజయక్ష్మరూపముగ జెప్పబడినజ్వరము ఈలక్షణములు కల్గి యుండునని భావము.) కొందరు పైజెప్పిన అంసపార్శ్వాభితాపము మున్నగు మూడు లక్షణములును రాజయక్ష్మమునకు జెందినదని చెప్పెదరు. ఇది చక్రపాణిదత్తవ్యాఖ్యాన సమ్మతము కాదు.

స్వరభేదవివరణము.

మూ. వాతాత్పిత్తాత్కఫాద్రక్తాత్ కాసవేగాత్సపీనసాత్,
స్వరభేదో భవేత్; వాతాద్రూక్షః క్షామశ్చలః ఖరః,   53
తాలుకణ్ఠపరిప్లోషః పిత్తాద్వక్తుమసూయతే,
కఫాద్భేదో విబన్ధశ్చ స్వరః ఖురఖురాయతే.   54
సన్నో రక్తవిబన్ధత్వాత్ స్వరః కృచ్ఛ్రాత్ప్రవర్తతే,
కాసాతియోగాత్ కషణః (కరుణః), పీనసాత్ కఫవాతికః   55
పార్శ్వశూలం త్వనియతం సజ్కో చాయాసలక్షణం,
శిరశ్శూలం ససన్తాపం యక్ష్మిణస్స్యాత్ సగౌరవమ్.   56

వ్యా. వాతము, పిత్తము, కఫము, రక్తము, కాసవేగము, పీనసము, అనునీకారణ ములచే స్వరభేదము సంభవించును. అందు వాతముచే జనించిన స్వరభేదమున కంఠస్వ రము కటువుగను హీనముగను చంచలముగను (వణకుకల్గియు), కఠినముగను ఉండును. పిత్తమున జనించిన స్వరభేదమున తాలువులయందును కంఠమునందును తాపము కల్గి మాట్లాడుటకును ఇచ్ఛ లేకుండును. కఫమున జనించిన స్వరభేదమున కంఠస్వరము అడ్డ పడి మంద్రముగ కంఠమున గురగురయనుశబ్దము కల్గి వెడలును. రక్తముచే జనించిన స్వరభేదమున రక్తము అడ్డగింపబడియుండుటవలన కంఠస్వరము మిక్కిలి కష్టముచే వెడ

లును. కాసవేగమున కల్గినస్వరభేదమున మిక్కిలి దీనస్వరముగ నుండును. పీనసమున బుట్టిన స్వరభేదమున పైజెప్పబడిన కఫవాతలక్షణములు కల్గియుండును. నియమము లేక ప్రక్కలయం దొకప్పుడు ముడుచుకొనినట్లును ఒకప్పుడు లాగబడినట్లు నుండును. మరియు రాజయక్ష్మము త్రిదోషజము కావున వాతముచే తలనొప్పియు పిత్తముచే సంతాపంబును, కఫముచే భారముగను ఉండును.

రక్తమిశ్రకఫము వాంతియగుటకు వివరణము.

మూ. అభిసన్నే (అతిఖన్నే) శరీరే తు యక్ష్మిణో విషమాశనాత్,
కణ్ఠాత్ప్రవర్తతే రక్తం శ్లేష్మా చోత్క్లిష్టసఞ్చితః. 57

వ్యా. యక్ష్మరోగికి విషమాశనము (భోజనవిధియందు జెప్పిన నియమము నతిక్రమించి భుజించుట)వలన శరీరము మిక్కిలి కృశించి యున్నపుడు కఫము సంచితమై పైకి వెడల నున్నపుడు రక్తముతో కూడ మిశ్రమై నోటినుండి వెడలును. (ఇది "సరక్తం కఫమస్యతి" అనులక్షణమునకు వివరణము.)

రక్తము వాంతియగుటకు వివరణము.

మూ. రక్తం విబద్ధమార్గత్వాత్ మాంసాదీన్నానుపద్యతే(న్నోపపద్యతే)
ఆమాశయస్థముత్క్లిష్టం బహుత్వాత్కణ్ఠమేతి చ. 58

వ్యా. శరీరమునందలి రక్తము మాంసాదిధాతువులయందు రక్తము ప్రవేశించు మార్గములు వాతకఫములచే నడ్డగింపబడుటవలన వెడలుతెరవు గానక ఆమాశయముననే యుండి వృద్ధినొంది మిక్కుటమై యుండుటంజేసి పైకి ఎగదట్టి కంఠమున జేరి వమన రూపముగ బైటవెడలును.

శ్వాసవిచ్ఛేదవివరణము.

మూ. వాతశ్లేష్మవిబద్ధత్వాదురసః శ్వాసమృచ్ఛతి,
దోషైరుపహతే చాగ్నౌ సపిచ్ఛమతిసార్యతే. 59

వ్యా. వాతకఫములు రొమ్మునజేరి శ్వాసము వెడలుమార్గము నడ్డగించి యుండుట వలన తీవ్రముగ శ్వాసము వెడలును. దోషములచే జాఠరాగ్ని ప్రతిహతమై మందగించియుండుటవలన ఆహారము చక్కగ జీర్ణించక జిగురుగ నుండుమలము అధికముగ వెడలును.

అరోచకవివరణము.

మూ పృథగ్దోషైః సమస్తైర్వా జిహ్వాహృదయసంశ్రితైః,
జాయతేఽరుచిరాహారే ద్విష్టైరర్థైశ్చ మానసైః. 60

కషాయతి క్తమధురై ర్విద్యాన్ముఖరసైః క్రమాత్,
వాతాద్యైరరుచిం జాతాం మానసీం దోషదర్శనాత్.　　61

వ్యా. వాతాదిదోషములు వేరువేరుగ నైనను, కలసియైనను, ప్రకోపమునొంది నాలుకయందును, హృదయమునందును చేరి అరోచకమును కల్గించును. మరియు మనస్సుకు విరుద్ధమై యింపుగాని యాహారములచే గూడ అరుచి కల్గును. అందు వాతముచే కల్గిన అరుచియందు నోరు వగరుకల్గియు, పిత్తారుచియందు చేదుగను కఫారుచియందు తీపి కల్గియు నుండును. మనస్సుసంబంధమైన అరోచకమున ఆహారపదార్థములయందు మనస్సుకు ద్వేషము పుట్టును. (ఇచ్చట వాతపిత్తకఫములచే వేరువేరుగ జనించుటచేతను, త్రిదోషసన్నిపాతముచే జనించుటచేతను అరోచకము నాల్గు తెరంగు లుండును. ఈ నాల్గిటియందును మనస్సుకింపుగాని యాహారపదార్థములను సేవించుట అరోచకమునకు కారణములగును. చికిత్సాప్రకరణమున ఈతంత్రకారుడును "చాతురో రోచకాః హాన్యుః వాతాద్యేకజసర్వజాః" అనువాక్యముచే ఏకదోషసాన్నిపాతికభేదముచే నాల్గు విధములుగనే చెప్పిరి.)

ఛర్ది (వాంతి) వివరణము.

మూ. అరోచకాత్కాసవేగాద్దోషోత్క్లేశాద్భయాదపి,
ఛర్దిర్యా సా వికారాణామన్యేషామప్యుపద్రవః.　　62

వ్యా. అరోచకమువలనను, దగ్గుయొక్క వేగమువలనను, దోషోద్రేకమువలనను భయమువలనను, కల్గిన ఛర్ది(వాంతి)రాజయక్ష్మరోగమున కొక్కదానికే గాక యితరములగు వెక్కిళ్లు మున్నగు రోగములకుకూడ నుపద్రవముగ నేర్పడును.

రాజయక్ష్మచికిత్సాక్రమము.

మూ. సర్వస్త్రిదోషజో యక్ష్మా దోషాణాం తు బలాబలం,
పరీక్ష్యావస్థితం వైద్యః శోషిణం సముపాచరేత్.　　63
ప్రతిశ్యాయే శిరశ్శూలే కాసే శ్వాసే స్వరక్షయే,
పార్శ్వశూలే చ వివిధాః క్రియాః సాధారణీః శృణు.　　64

వ్యా. రాజయక్ష్మము లన్నియు త్రిదోషప్రకోపముననే గల్గును. అందు వాతాది దోషములయొక్క తారతమ్యముచే బలాబలమును నిర్ణయించి రోగియొక్క అవస్థాభేదమునుపట్టి చికిత్స జేయనగును. అందప్రతిశ్యాయము, శిరశ్శూలము, కాసము, శ్వాసము, స్వరక్షయము, పార్శ్వశూల, అనునీయుపద్రవములయందు చేయదగిన వేరువేరు చికిత్స

లును, సాధారణచికిత్సలును, ఈ క్రింద వివరింపబడును. ఇచ్చట ప్రతిశ్యాయాదుల నారింటికి వేరువేరు చికిత్సలును అన్నిటికి చేరిన చికిత్సలును, ఈ క్రింద వివరింపబడునని "వివిధా క్రియా సాధారణీః" అనుపదములచే సూచింపబడినవి.

రాజయక్ష్మమున పీనసాదులచికిత్స.

మూ. పీనసే స్వేదమభ్యఙ్గం ధూమమనూ లేపనాని చ,
పరిషేకావగాహాంశ్చ యావకం (పానకం) వాట్యమేవ చ. 65
లవణామ్లకటూష్ణాంశ్చ రసాన్ స్నేహోపబృంహితాన్,
లావతిత్తిరిదక్షాణాం వర్తకానాం చ కల్పయేత్. 66
సపిప్పలీకం సయవం సకులత్థం సనాగరం,
దాడిమామలకోపేతం స్నిగ్ధమాజం రసం పిబేత్. 67
తేన షడ్వినివర్తంతే వికారాః పీనసాదయః,

వ్యా. రాజయక్ష్మరోగమునందు పీనసము శమించుటకు స్వేదమును అభ్యంగనము, ధూమపానము, లేపనములు, స్నానము, అవగాహస్నానము, యవాన్నము వీనిని సేవించుట ఉత్తమము. మరియు లవణఅమ్లకటురసములను, ఉష్ణవీర్యపదార్థములను, లావుకపిట్ట, తీతుకపిట్ట, కోడి, వెలిచపిట్ట, అనునీజంతువులమాంసములను, నెయ్యి మున్నగు స్నేహద్రవ్యములచే సంస్కరించి ఆహారమున కుపయోగింపబడును.

మరియు పిప్పళ్లు, యవలు, ఉలవలు, శొంఠి, దానిమ్మరసము, ఉసిరికకాయలు, వీనిచే స్నేహద్రవ్యములతో సంస్కరించబడిన మేకమాంసరసమును సేవించవలయును. వీనివలన పీనసము, శిరఃశూలము మున్నగురాజయక్ష్మోపద్రవము లారును శమించును.

యక్ష్మరోగమున యూషాదులు.

మూ. మూలకానాంకులత్థానాంయూషైర్వా సూపకల్పితైః(సంస్కృతైః)
యవగోధూమశాల్యన్నైః యథాసాత్మ్యముపాచరేత్,
పిబేత్ప్రసాదం వారుణ్యా జలం వా పాంచమూలికమ్. 69
ధాన్యనాగరసిద్ధం వా తామలక్యాథ వా శృతం,
పర్ణినీభి శ్చతసృభిస్తేన చాన్నాని కల్పయేత్. 70

వ్యా. ముల్లంగి, ఉలవలు, వీనియూషములను విధ్యుక్తప్రకారము సంస్కరించి సిద్ధముచేసి, యవాన్నమునైనను గోధూమాన్నమునైనను ఎఱ్ఱవరిబియ్యపు అన్నము

నైనను పైజెప్పిన యూషములతో జేర్చి రోగియొక్క సాత్మ్యమునకు తగినట్లు భుజింప జేసి యుపచరింపవలెను. మరియు వారుణియను మద్యముయొక్క తేటనైనను, పంచ మూలకషాయమునైనను త్రాగవలెను.

మరియు దనియాలు, శుంఠి, ఈరెండిటి కషాయముచేనైనను, నేలఉసిరిక కషాయముచేనైనను, పృశ్నిపర్ణీచతుష్టయమును (నేలపొన్న, కోలపొన్న, కారుపెసర, కారుమినుప) చేర్చి సిద్ధము చేయబడిన కషాయముచేనైనను సిద్ధముచేయబడిన యన్నమును యక్ష్మరోగికి పెట్టనగును.

శిరశ్శూలాదులయందు సంకరాదిస్వేదవిధులు.

మూ. కృసరోత్కారికామాషకులత్థయవపాయసైః,
సఙ్కరస్వేదవిధినా కణ్ఠం పార్శ్వమురశ్శిరః. 71
స్వేదయేత్ పత్రభఙ్గేన శిరశ్చ పరిషేచయేత్,
బలాగుడూచీమధుకశ్శృతైర్వా వారిభిస్సుఖైః. 72
బస్తమత్స్యశిరోభిర్వా నాడీస్వేదం ప్రయోజయేత్,
కణ్ఠే శిరసి పార్శ్వే చ పయోభిర్వా సవాతికైః. 73
ఔదకానూపమాంసాని సలిలం పాఞ్చమూలికమ్,
సస్నేహమారనాళం వా నాడీస్వేదే ప్రయోజయేత్. 74
జీవన్త్యాః శతపుష్పాయాః బలాయా మధుకస్య చ,
వచాయా వేసవారస్య విదార్యా మూలకస్య చ. 75
ఔదకానూపమాంసానాముపనాహాః సుసంస్కృతాః,
శస్యన్తే సచతుస్స్నేహాః శిరఃపార్శ్వాంసశూలినామ్. 76

వ్యా. కృసరము (నువ్వులు బియ్యము ఉద్దిపప్పు ఈమూడిటిని చేర్చి చేయబడిన పులగము), రొట్టెలు, ఉద్దిపప్పు, యవలు, పాయసము, వాతహరములగు చిగుళ్లు, వీని చేత సంకరస్వేదవిధిప్రకారము కంఠప్రదేశమునను ప్రక్కలయందును రొమ్ముపైని శిరస్సునందును చెమట పుట్టింపవలెను.

మరియు చిట్టాముట్టి, తిప్పతీగె, అతిమధురము (ఇప్పపట్ట), వీనికషాయముచే సుఖోష్ణముగ శిరస్సుపై తడపవలెను. మేకపోతుతలనైనను చేపలతలలనైనను నీళ్లుబోసి కాచి యానీటిచే విధ్యుక్తప్రకారము నాడీస్వేదము చేసి, గొంతు శిరస్సు పార్శ్వములు ఈస్థలములయందు ఆవిరి బట్టించి చెమట పుట్టించవలెను. మరియు జలజంతువులమాంస

మును, ఆనూపజంతువులమాంసములను, పంచమూలకషాయమును, స్నేహముతో గూడిన గంజిని, వీనిలో దేనినైనను నాడీస్వేదమున కుపయోగింపవలెను. మరియు—పాలకూర, సదాప, చిట్టాముట్టి, అతిమధురము, (లేక ఇప్ప), వస, వేసవారము, నేలగుమ్మడి, ముల్లంగి, వీనిలో దేనినైన కషాయము కాచి నాడీస్వేదమున కుపయోగించవలెను. జలజంతువులమాంసమును ఆనూపజంతువులమాంసములను విధ్యుక్తప్రకారము సంస్కరించి యుపనాహాస్వేదమున కుపయోగించవలెను. మరియు నుపనాహమునకు నెయ్యి నూనె వస (మూలగ) మజ్జ అనునీస్నేహచతుష్టయముచేత శిరస్సు పార్శ్వములు భుజశిరస్సులు ఈయవయవములయందు శూలకలవారికి ఉపనాహము చేయుటకు చాల ప్రశస్తము.

యక్ష్మమున కల్గు శిరశ్శూలాదులయందు లేపనములు.

మూ. శతపుష్పా సమధుకం కుష్ఠం తగరచన్దనే,
ఆలేపనం స్యాత్ సఘృతం శిరఃపార్శ్వాంసశూలనుత్. 77
బలా రాస్నా తిలాః సర్పిః మధుకం నీలముత్పలం,
పలఙ్కషా దేవదారు చన్దనం కేసరం ఘృతమ్ 78
వీరా బలా విదారీ చ కృష్ణగన్ధా పునర్నవా,
శతావరీ పయస్యా చ కత్తృణం మధుకం ఘృతమ్. 79
చత్వార ఏతే శ్లోకార్ధైః ప్రదేహాః పరికీర్తితాః,
శస్తాస్సంసృష్టదోషాణాం శిరః పార్శ్వాంసశూలినామ్. 80

వ్యా. సదాప, అతిమధురము, చెంగల్వకోష్టు, గ్రంథితగరము, చందనము, వీని నన్నిటిని నూరి నేతిలో కలిపి పట్టువేసినచో రాజయక్ష్మమున కల్గిన శిరశ్శూలంబును పార్శ్వశూలంబును అంసశూలంబును నివర్తించును.

మరియు—చిట్టాముట్టి, సన్నరాష్టము, నువ్వులు, అతిమధురము, నల్లకలువలు, వీనినన్నిటిని నూరి నేతిలో కలిపి పట్టుబెట్టినను;

పల్లేరు, దేవదారు, చందనము, నాగకేసరములు, వీనిని నూరి నేతిలో కలిపి పట్టు వేసినను; క్షీరకాకోళి, చిట్టాముట్టి, నేలగుమ్మడిగడ్డ, మునగపట్ట, వీనిని నూరి నేతిని గలిపి పట్టువేసినను; పిల్లిపీచర, క్షీరకాకోళి, కామంచిగడ్డి, అతిమధురము, వీనిని నూరి నేతితో కలిపి పట్టువేసినను, శిరశ్శూలము పార్శ్వశూలము, అంసశూలములు హరించును. మరియు పైని నొక్కొక యర్ధశ్లోకముచే జెప్పబడిన నాల్గుయోగములును దోషసంసర్గముచే గల్గిన శిరశ్శూలాదులయందును పట్టువేయుటకు చాల ప్రశస్తములు.

రాజయక్ష్మమున శిరశ్శూలాదులయందు రక్తమోక్షణము.

మూ. శృఙ్గాలాబుజలౌకోభిః ప్రదుష్టం వ్యధనేన వా,
శిరఃపార్శ్వాంసశూలేషు రుధిరం తస్య నిర్హరేత్. 81

వ్యా. శిరస్సునందును పార్శ్వములయందును అంసప్రదేశమునను తీవ్రమైన శూల (నొప్పి) కల్గినప్పుడు ఆప్రదేశమునందు విధ్యుక్తప్రకారము సిరావ్యధనము చేసి (కాటు బెట్టి) దుష్టరక్తమును కొమ్ములచేనైనను, సొరకాయబుఱ్ఱలచేనైనను, జెలగలచేనైనను వెడలింపవలెను.

ఇచ్చట శరీరమునందలి రక్తము పిత్తముచే దుష్టమైనయెడ జెలగల గరిపించియు, కఫముచే దుష్టమైనరక్తమును సొరకాయబుఱ్ఱచేతను, వాతముచే దుష్టమైనరక్తమును కొమ్ముచేతను పీల్చి విధ్యుక్తప్రకారము వెడలించవలెనని యెరుంగునది. ఈవిషయము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:—"పిత్తాన్వితం జలౌకోభిః, అలాబ్వా తు కఫాన్వితమ్, శోణితం వాతదుష్టం తు విషాణేనాశు నిర్హరేత్."

శిరశ్శూలాదిహరప్రలేపములు.

మూ. ప్రదేహస్సఘృతశ్శ్లేష్మః పద్మకోశీరచన్దనైః,
దూర్వామధుకమఞ్జిష్ఠా కేసరైర్వా ఘృతాప్లుతైః. 82
ప్రపౌణ్డరీకనిర్గుణ్డీ పద్మకేసరముత్పలం,
(ప్రపౌణ్డరీకం పద్మస్య కేసరం నీలముత్పలం,)
కశేరుకాః పయస్యా చ ససర్పిష్కం ప్రలేపనమ్. 83

వ్యా. పద్మకము, వట్టివేళ్లు, చందనము, వీనిని మెత్తగ నూరి ఆవునేతిలో కలిపి పూయుట మిగుల శ్రేష్ఠము. మరియు తెల్లనిగరిక, అతిమధురము, మంజిష్ఠి, నాగకేసరములు, వీనిని నూరి నేతిలో కలిపి నైనను పట్టువేయవలెను. పుండరీకమగు గంధద్రవ్యము; నల్లవావిలి, తామరపువ్వులయందలి కేసరములు, నల్లకలువలు, నమ్మదుంప (దీనిని నిమ్మటాయి యని సామాన్యులు చెప్పెదరు), క్షీరకాకోలి, వీనిని నూరి నేతిలో కలిపి పూయవలెను. (ఇచ్చట దట్టముగ పట్టువేసిన ప్రదేహమనియు; కొంచెము పలుచగ పట్టుబెట్టిన ప్రలేపమనియు భేదము నెరుంగునది.)

రాజయక్ష్మమున అభ్యంగము, పరిషేకము.

మూ. చన్దనాద్యేన తైలేన శతధౌతేన సర్పిషా,
అభ్యఙ్గః; పయసా సేకః శస్తశ్చ మధుకామ్బునా. 84

మాహేన్ద్రేణ సుశీతేన చన్దనాదిఘృతేన వా,
పరిషేకః ప్రయోక్తవ్యః ఇతి సంశమనీ క్రియా. 85

వ్యా. చందనాదితైలముచేనైనను శతధౌతఘృతముచేనైనను శరీరమున కభ్యంగనముచేయనగును. మరియు అతిమధురమునుచేర్చి శీతకషాయముగ జేసి పాలతో గూర్చి పరిషేకముచేయుట చాల మంచిది. లేక చల్లగనుండు మాహేంద్ర జలము(వర్షోదకము)చేనైనను, చందనాదిఘృతముచేనైనను, పరిషేకము చేయనగును. (పరిషేకమన జలాదులచే శరీరమును తడుపుట యని యర్థము) ఇంతదనుక చెప్పబడినది సంశమనరూపచికిత్స.

రాజయక్ష్మమున వమనవిరేచనవిధి.

మూ. దోషాఽధికానాం వమనం శస్యతే సవిరేచనం,
స్నేహస్వేదోపపన్నానాం సస్నేహం యన్నకర్శనమ్. 86
శోషీ ముఞ్చతి గాత్రాణి పురీషస్రంసనాదపి,
అబలాపేక్షిణీం మాత్రాం కిం పునః యో విరిచ్యతే. 87

వ్యా. రాజయక్ష్మమునందు దోషములు మిక్కిలి ప్రబలములై పైజెప్పిన శమనములచే శమించకున్నయెడ వానికి విధ్యుక్తప్రకారము తొలుత స్నేహస్వేదముల జేయించి శరీరమును కృశింపజేయక చెడగొట్టకయుండు వమనవిరేచనౌషధములతో దోషానుగుణముగ స్నేహద్రవ్యములను చేర్చి యట్టి మృదువగు నౌషధముచే వమనవిరేచనముల చేయించవలెను.

క్షయరోగపీడితుడు సాధారణముగ పురీషము కొంచెమధికముగ వెడలినను ఓరువజాలక శరీరమును వదలి మృతినందును. అట్లుండ శరీరబలమునకన్న నధికముగ విరేచనములైనచో వానిపరిస్థితి నేమని చెప్పనగును; కావున రోగియొక్క శరీరమునకు హానిని కల్గనీయక మృదు వీర్యములగు నౌషధములచేత యక్షరోగికి దోషము లుత్కటములుగ నున్నపుడు యుక్తియుక్తముగ వమనమునైనను విరేచనమునైనను చేయించవలెనని భావము.

యక్ష్మరోగమున కాసశ్వాసాదిహరసిద్ధయోగములు, అందు నస్యమునకు బలాది-ప్రపౌణ్డరీకాదిఘృతములు.

మూ. యోగాస్సంశుద్ధకోష్ఠానాం కాసే శ్వాసే స్వరక్షయే,
శిరఃపార్శ్వాంసశూలేషు సిద్ధానేతాన్ ప్రయోజయేత్. 88

బలావిదారిగన్ధాద్యైః విదార్యా మధుకేన వా,
సిద్ధం సలవణం సర్పిః నస్యం స్యాత్స్వర్యముత్తమమ్. 89
ప్రపౌణ్డరీకం మధుకం పిప్పలీ బృహతీ బలా,
క్షీరం సర్పిశ్చ తత్సిద్ధం స్వర్యం స్యాన్నావనం పరమ్. 90
శిరఃపార్శ్వాంసశూలఘ్నం కాసశ్వాసనిబర్హణమ్,
ప్రయుజ్యమానం బహుశో ఘృతం చోత్తరభక్తికమ్. 91

వ్యా. పైజెప్పిన వమనవిరేచనాదియోగములవలన పరిశుద్ధమయిన కోష్ఠముగల రాజయక్ష్మరోగముగలవారికి కాసము, శ్వాసము, స్వరక్షయము, శిరఃశూలము, పార్శ్వశూలము, అంసశూలము, అనునీయుపద్రవములయందు నీ క్రింద జెప్పబడు సిద్ధయోగములను ప్రయోగించునది:—చిట్టాముట్టి,విదారిగంధాదిగణమున చెప్పబడిన పఞ్చమూలములను చేర్చియైనను; నేలగుమ్మడి, అతిమధురము, వీనిని చేర్చియైనను; సిద్ధము చేయబడిన ఘృతమున సైంధవలవణము కొద్దిగ జేర్చి నశ్యము జేసినచో స్వరభేదము హరించి కంఠస్వరమును చక్కబరచును.

మరియు పుండరీకమను గంధద్రవ్యము, అతిమధురము, పిప్పళ్లు, వాకుడువేరు, చిట్టాముట్టి, వీనినన్నిటిని కల్కముచేసి పాలును జేర్చి సిద్ధముచేయబడిన ఘృతమును నస్యము చేసినయెడ శిరశ్శూలము, పార్శ్వశూలము, కాస-శ్వాసములు, వీనిని హరించును. మరియు, పైజెప్పిన ఘృతమును భోజనానంతరము పలుమారు సేవించిననో శిరఃశూలాదిరోగములు నశించును.

రాజయక్ష్మమున దశమూలాదిఘృతప్రయోగము.

మూ. దశమూలేన పయసా సిద్ధం మాంసరసేన చ,
బలాగర్భం ఘృతం సద్యో రోగానేతాన్ప్రబాధతే. 92
భక్తస్యోపరి మధ్యే వా యథాగ్న్యభ్యవచారితం,
రాస్నాఘృతం వా సక్షీరం సక్షీరం వా బలాఘృతమ్. 93

వ్యా. దశమూలకషాయమును ఆవుపాలను మాంసరసమును బలాకల్కమును చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయబడిన ఘృతమును భోజనోత్తరకాలమునందైనను భోజనమధ్యకాలమునందైనను జాఠరాగ్నికనుగుణముగ మాత్రను కల్పించి త్రాగినచో రాజయక్ష్మమున కల్గిన శిరశ్శూలాదులు అప్పుడే శీఘ్రముగ నివర్తించును. (ఇచ్చట దశమూలకషాయంబును పాలును మాంసరసంబును చేరి ఘృతమునకు నాల్గింత

లును, బలాకల్కము ఘృతమునకు నాల్గవపాలు నుండునట్లు చేర్చి ఘృతపాకవిధి ప్రకారము సిద్ధముచేయనగును. లేక "దశమూలేన పయసా" అని విశేషణముగ జేర్చునెడ దశమూలముల జేర్చి కాచబడిన పాలును, మాంసరసంబును ద్రవముగ జేర్పవలెనని యర్థము. ఈరెండు ద్రవములును సమభాగములుగ జేరి ఘృతమునకు నాలుగింతలుగ నుండవలెను.)

మరియు కాసచికిత్సితమున చెప్పబడు రాస్నాఘృతముసైనను, రాస్నాక్షీరముసైనను, వాతరక్తచికిత్సితమున జెప్పబడు బలాఘృతముసైనను బలాక్షీరముసైనను పైజెప్పిన విధనుగ భోజనానంతర, భోజనమధ్యకాలములయందు అగ్నిబలానుసారముగ సేవించినను పైజెప్పబడిన శిరశ్శూలాదులు నివర్తించును.

(ఇచ్చట కాసచికిత్సితమున "ద్రోణేఽపాం సాధయేద్రాస్నాం......సర్పిహోర్ధ్వానిలాన్ జయేత్." (చర-చి-అ-౧౮-శ్లో ౪౩-౪౬) అని చెప్పబడు రాస్నాదిఘృత-క్షీరయోగములను; వాతరక్తచికిత్సితమున "బలా శతావరీ రాస్నా...వాతార్తిఘ్నం శృతం పయః."(చి-అ-౨౯-శ్లో-౮౧)అని చెప్పబడిన బలాక్షీరమును; "బలామతిబలాం మేదాం ......కామలాజ్వరనాశనమ్." (చి-అ-౨౯-శ్లో౯౬-౯౮) అని చెప్పబడు బలాఘృతయోగమును "రాస్నాఘృతం వా......బలాఘృతం" అనువాక్యముచే గ్రహింపనగును. లేక పైజెప్పిన రాస్నాఘృతమును క్షీరముతో జేర్చియైనను, బలాఘృతమును క్షీరముతో జేర్చియైన నుపయోగింపవలెనని యర్థము.)

కాసాదిహరలేహ-స్నేహములు.

మూ. లేహాన్ కాసాపహాన్ స్వర్యాన్ శ్వాసహిక్కానిబర్హణాన్,
శిరఃపార్శ్వాంసశూలఘ్నాన్ స్నేహాంశ్చాతః పరం శృణు. 94

వ్యా. కాసము, స్వరభేదము, ఎక్కిళ్లు, శిరశ్శూలము, పార్శ్వశూలము, అంసశూలము, ఈయేడిటిని శమింపజేయు లేహములును, తైలఘృతాదిస్నేహములునను ఈ క్రిందజెప్పబడును.

ఖర్జూరాదిఘృతావలేహము.

మూ. ఘృతం ఖర్జూరమృద్వీకాశర్కరాక్షౌద్రసంయుతం,
సపిప్పలీకం వైస్వర్యకాసశ్వాసజ్వరాపహమ్. 95

వ్యా. ఖర్జూరపుకాయలు, ద్రాక్షపండు, శర్కర, ఈమూటిని ఘృతమున జేర్చి అందు తేనెను, పిప్పలిచూర్ణమును చేర్చి సేవించినచో స్వరభేదమును దగ్గును, శ్వాసమును హరించును.

దశమూలక్షీరఘృతము.

మూ. దశమూలశృతాత్క్షీరాత్ సర్పిర్యదుదియాన్నవం,
సపిప్పలీకం సక్షౌద్రం తత్పరం స్వరబోధనమ్. 96

వ్యా. దశమూలములను చేర్చి ఆవుపాలను కాచి దానినుండి వెన్నయెత్తి కాచి ఆక్రొత్తనేతియందు పిప్పలిచూర్ణమును, తేనెను కలిపి సేవించినచో, గొంతురాపును, శిరశ్శూల, పార్శ్వశూల, అంసశూలములను, కాసశ్వాసములను జ్వరమును హరించును.

పంచమూలక్షీరఘృతము.

మూ. శిరఃపార్శ్వాంసశూలఘ్నం కాసశ్వాసజ్వరాపహం,
పఞ్చభిః పఞ్చమూలైర్వా శృతాద్యదుదియాద్ఘృతమ్. 97

వ్యా. ఐదువిధములగు పంచమూలముల గణద్రవ్యముల జేర్చి పాలను కాచి యాపాలను చిలికి వెన్న తీసి నెయ్యిచేసి, అందు పైజెప్పినరీతిగ తేనెను పిప్పలిచూర్ణమును కలిపి సేవించినచో పైజెప్పబడిన స్వరభేదాదులారును శమించును.

పంచమూలఘృతము.

మూ. పఞ్చానాం పఞ్చమూలానాం రసే క్షీరచతుర్గుణే,
సిద్ధం సర్పిర్జయత్యేతద్యక్ష్మణః సప్తకం బలమ్. 98

వ్యా. మరియు పైజెప్పబడిన పంచమూలపంచకము చేర్చి కాచబడిన పాలనుండి తీయబడిన నేతిని ఐదువిధములైన పంచమూలములను కషాయము కాచి యాకషాయమును మూడుపాళ్లను ఒకపాలు క్షీరమును (ఈద్రవమునకు నాల్గవవంతు పైజెప్పినఘృతమును) చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యాఘృతమును అగ్నిబలానుసారము సేవించినయెడ రాజయక్ష్మమున కల్గులక్షణము లేడును శమించును. (ఇచ్చట ఘృతమునకు సమభాగము పాలును క్వాథము మూడుభాగములును చేరి ఘృతమునకు ద్రవము చతుర్గుణ మగునని యెరుంగునది. ఈవిషయము తంత్రాంతరమున నిట్లున్నది:—"దశమూలశృతాత్ క్షీరాజ్జాతం సర్పిర్నవం పిప్పలీమధుఘృతం యత్, పఞ్చపఞ్చమూలకక్వథితాదుత్థితం యత్ త్రిభాగక్వథితతుల్యపయస్కం పక్వమ్." మరియు ఎక్కుళ్లు రాజయక్ష్మరూపముల జేరకున్నను నుపద్రవరూపమని యిచ్చట చేర్చబడినది.)

కొన్నిలేహములు.

మూ. ఖర్జూరం పిప్పలీ ద్రాక్షా పథ్యా శృఙ్గీ దురాలభా,
త్రిఫలా పిప్పలీ ముస్తం శృఙ్గాటగుడశర్కరాః. 99

వీరా శటీ పుష్కరాఖ్యం సురసశ్శర్కరా గుడః,
నాగరం చిత్రకో లాజాః పిప్పల్యామలకం గుడః. 100
శ్లోకార్ధైర్విహితా నేతాః లిహ్యాన్నా మధుసర్పిషా,
కాసశ్వాసాపహాః స్వర్యాః పార్శ్వశూలాపహాం స్తథా. 101

వ్యా. ఖర్జూరపుకాయలు, పిప్పళ్లు, ద్రాక్షపండు, కరకకాయలు, కర్కాటకశృంగి; ఇవి చేరి యొకయోగము; దూలగొండి, త్రిఫలములు, పిప్పళ్లు, తుంగగడ్డలు, పొత్తిగడ్డ, బెల్లము, చక్కెర ఇవి యన్నియు చేరి యొకయోగము; క్షీరకాకోళి, కచోరములు, పుష్కరమూలము, నల్లతులసి, చక్కెర, బెల్లము, ఇవి యొకయోగము; శుంఠి, చిత్రమూలము, పరిపేలాలు, పిప్పళ్లు, ఉసిరికకాయలు, బెల్లము, ఇవి చేరి యొకయోగము; ఇత్తెరంగున నొక్కొక శ్లోకార్ధముచే జెప్పబడిన యైదుయోగములను వేరువేరుగ చూర్ణముచేసి తేనెను నేతిని కలిపి సేవించినచో నొక్కొకటియు కాస-శ్వాస-పార్శ్వశూలముల హరించును. గొంతురాపు మాని కంఠస్వరము చక్కబడును.

క్షయములకు సితోపలాదిచూర్ణము.

మూ. సితోపలాం తుగాక్షీరీం పిప్పలీం బహులాం త్వచం,
అన్త్యాదూర్ధ్వం ద్విగుణితం లేహయేన్మధుసర్పిషా. 102
చూర్ణితం ప్రాశయేత్ వా తత్ శ్వాసకాసకఫాతురం,
(శ్వాసకాసజ్వరాపహమ్.)
సుప్తజిహ్వారోచకినం అల్పాగ్నిం పార్శ్వశూలినమ్. 103

వ్యా. శీనాకల్కండ, తవక్షీరి (వెదురుప్పు), పిప్పళ్లు, ఏలకులు, దాల్చినిచెక్క, వీనిని కడపనుండు దాల్చినిచెక్కనుండి పైకి యొక్కొకదానిని విలోమముగ రెండింతలు చేర్చి చూర్ణము చేసి అందు నేతిని తేనెను కలిపి సేవించినచో శ్వాసకాసములు, కఫము, నాలుక మొద్దుబారెయుండుట, అరోచకము, అగ్నిమాంద్యము, ప్రక్కనొప్పి, ఇవి యన్నియు నిమ్మళించును. (ఇచ్చట దాల్చినిచెక్క యొకభాగంబును, రెండుభాగములు ఏలకులును, నాల్గుభాగములు పిప్పళ్లను, వెదురుప్పు ఎనిమిదిభాగములు, శీనాకల్కండ పదునారుభాగములును చేర్పవలెను.)

వాశా-శతావరీఘృతములయుపయోగము.

మూ. హస్తపాదాఙ్గదాహేషు జ్వరే రక్తే తథోర్ధ్వగే,
వాశాఘృతం శతావర్యా సిద్ధం వా పరమం హితమ్. 104

వ్యా. హస్తములయందును పాదములయందు తాపము కల్గినను, జ్వరమునందును, నోట రక్తము వెడలుచున్నను, రక్తపిత్తచికిత్సితమున జెప్పబడిన వాసాఘృతమునైనను, యోనివ్యాపచ్చికిత్సితమున చెప్పబడు శతావరీఘృతమునైనను సేవించుట చాల హితకరము.

రక్తపిత్తచికిత్సితమున "వాసాం సశాఖాం...ఆశ్వేవ నిహన్తి రక్తమ్" (చి. అ. ౪. శ్లో.౮౮) అని వాశాఘృతంబును; యోనివ్యాపచ్చికిత్సితమున "శతావరీమూలతులాః ......వాతపిత్తాత్మకాన్ జయేత్." (చి. అ. ౩౦. శ్లో.౬౩-౬౮. అని శతావరీఘృతంబును చెప్పబడినది.)

◄ దురాలభాదిఘృతము. ►

మూ. దురాలభాం శ్వదంష్ట్రాం చ చతస్రః పర్ణినీర్బలాం,
భాగాన్ పలోన్మితాన్ కృత్వా, పలం పర్పటకస్య చ. 105
పచేద్దశగుణే తోయే దశభాగావశేషితే,
రసే సుపూతే ద్రవ్యాణాం ఏషాం కల్కాన్ సమావపేత్. 106
శట్యాః పుష్కరమూలస్య పిప్పలీత్రాయమాణయోః,
తామలక్యాః కిరాతానాం తిక్తస్య కుటజస్య చ. 107
ఫలానాం సారిబాయాశ్చ సుపిష్టాన్ కర్షసమ్మితాన్,
తతస్తేన ఘృతప్రస్థం క్షీరద్విగుణితం పచేత్. 108
జ్వరం దాహం భ్రమం కాసం అంసపార్శ్వశిరోరుజం,
తృష్ణాం ఛర్దిమతీసారం ఏతత్సర్పిర్వ్యపోహతి. 109

వ్యా. దూలగొండి, పల్లేరు, పర్ణీచతుష్టయము (నేలపొన్న, కోలపొన్న, అడవి పెసర, కారుమినుము ఇవి పర్ణీచతుష్కము),చిట్టాముట్టి,పర్పాటకము,వీనిని ఒక్కొక్కటి నొక్కొకపలమువంతున జేర్చి అందు ఘృతమునకు పదింతలు నీళ్లుపోసి పదియవపాలు మిగులునట్లు కషాయముకాచి వడగట్టి యుంచుకొని అందు ఈక్రింద చెప్పబడు ద్రవ్యములను కల్కము చేసి చేర్చునది:—కచోరములు, పుష్కరమూలము, పిప్పళ్లు, కలుకానుగ, నేలఉశిరిక, నేలవేము, కొడిసెపాలవిత్తులు, సుగంధపాల, వీనిని ప్రత్యేకము కర్షమువంతున చేర్చి చక్కగ నూరి కషాయమున కలిపి అందు ప్రస్థపరిమితఘృతమును చేర్చి నేతికి రెండింతలు (రెండుప్రస్థములు) ఆవుపాలు కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యగ్నిబలానుసారముగ సేవించునది. దీనివలన జ్వరము, తాపము, భ్రమము,

కాసము, అంసములయందును పార్శ్వములయందును శిరస్సునందును కల్గుశూలము, దప్పి, వాంతి, అతిసారము, ఇవి యన్నియు నివర్తించును.

ఇచ్చట:—"దశగుణే తోయే దశభాగావశేషితే" అనుచోట ఘృతము ప్రస్థ పరిమితము కావున ఘృతమునకు పదింతలు (పదిప్రస్థములు) నీళ్లు బోసి పదియవపాలు (ఒకప్రస్థము) మిగుల కషాయము కాచవలెనని యర్థము. అట్లైనచో కషాయము ఘృతమునకు సమానముగ నుండును. అటుగాక క్వాథద్రవ్యములకు పదింతలని యర్థముచేసినచో ద్రవ్యములన్నియు చేరి యెనిమిదిపలములు కావున దానికి పదింతలు నీళ్లుబోసి పదియవవంతు మిగులుసరికి క్వాథము ఎనిమిదిపలములే యగును. అప్పుడు కషాయము ఘృతమునకు అర్థభాగమే యేర్పడును. కావున ఘృతమునకు దశగుణము జలమనుటయే సమంజసము. కషాయమును ద్విగుణితక్షీరమును జేరి ఘృతమునకు మూడింతలగును. ఇచ్చట విశేషవిధిచేత కల్కద్రవ్యద్రవభాగనిర్ణయ మేర్పడినది. జతూకర్ణతంత్రమునను ఈవిభాగమే సిద్ధాంతితము.

రాజయక్ష్మహరజీవంత్యాదిఘృతము.

మూ. జీవన్తీం మధుకం ద్రాక్షాం ఫలాని కుటజస్య చ,
శటీం పుష్కరమూలం చ వ్యాఘ్రీం గోక్షురకం బలామ్. 110
నీలోత్పలం తామలకీం త్రాయమాణాం దురాలభాం,
పిప్పలీం చ సమం పిష్ట్వా ఘృతం వైద్యో విపాచయేత్. 111
ఏతద్వ్యాధిసమూహస్య రోగేశస్య సముత్థితం,
రూపమేకాదశవిధం సర్పిరగ్ర్యం వ్యపోహతి. 112

వ్యా. మనుబాల, అతిమధురము, ద్రాక్షపండు, కొడిసెపాలవిత్తులు, కచోరములు, పుష్కరమూలము, వాకుడు, పల్లేరు, చిట్టాముట్టి, నల్లకలువలు, నేలఉసిరిక, కలుగానుగ, దూలగొండి, పిప్పళ్లు, వీని నన్నిటిని సమభాగములుగ చేర్చి కల్కము చేసి కల్కమునకు నాల్గింతలపరిమితికల ఘృతమున జేర్చి ఘృతమునకు నాల్గింతలు జలమును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యగ్నిబలానుసారముగ సేవించినచో పదునొకండురూపములతో గూడి రోగసమూహరూపంబును రోగరాజంబును నగు రాజయక్ష్మమును శమింపజేయును. ఇది మిక్కిలి శ్రేష్ఠమైన ఘృతము. (ఇచ్చట కల్కాదిపరిమాణము చెప్పలేదు. కావున సామాన్యపరిభాష ననుసరించి కల్కమునకు చతుర్గుణము ఘృతంబును, ద్రవము నిర్దేశించినందున "ద్రవేష్వనుక్తే జలమేవ దేయమ్" అను సామాన్యపరిభాషచేత నాల్గిం

తలు జలంబును జేర్చుట సమంజసము. కొందరాచార్యులు, కల్కద్రవ్యములక్వాథమును క్షీరమును రెంటిని పైయోగమువలెనే ద్రవముగ జేర్పవలెనని చెప్పెదరు. ప్రాచీన వ్యాఖ్యాతలు జలమును జేర్పవలెననియే చెప్పిరి.)

బలాదిఘృతము.

మూ. బలాం స్థిరాం పృశ్నిపర్ణీం బృహతీం సనిదిగ్ధికాం,
సాధయిత్వా, రసే తస్మిన్ పయో గవ్యం సనాగరమ్. 113
ద్రాక్షాఖర్జూరసర్పిర్భిః పిప్పల్యా చ శృతం సహ,
సక్షౌద్రం జ్వరకాసఘ్నం స్వర్యం చైతత్ ప్రయోజయేత్. 114
ఆజస్య పయసశ్చైవం ప్రయోగః; జాఙ్గలా రసాః,
యూషార్థే చణకాః ముద్గాః మకుష్ఠాశ్చోపకల్పితాః. 115

వ్యా. చిట్టాముట్టి, కోలపొన్న, ముయ్యాకుపొన్న, ములక, వాకుడు, వీనిని సమభాగములుగ చేర్చి కషాయము కాచి వడగట్టి యుంచునది. శుంఠి, ద్రాక్షపండు, ఖర్జూరపుకాయలు, పిప్పళ్లు, వీనిని కల్కముచేసి పైజెప్పిన క్వాథమున గలిపి ఆవుపాలను ఆవు నేతిని చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి అందు తేనె జేర్చి సేవించినచో రాజయక్ష్మమునందలి జ్వరంబును కాసంబును స్వరభేదంబును నశించును.

మరియు పైజెప్పిన ఘృతయోగముననే ఆవుపాలకు బదులు మేకపాలను చేర్చి ఘృతమును సిద్ధముచేసియు నుపయోగింపవచ్చును. (ఈఘృతయోగమున క్వాథంబును పాలును సమభాగముగ కలిసి ఘృతమునకు నాల్గింతలును శుంఠ్యాదిద్రవ్యములకల్కము ఘృతమునకు ఎనిమిదవవంతును జేర్పనగును.) మరియు జాంగలజంతువులమాంసరసంబులును, యూషమును సిద్ధముచేయుటకు సెనగలు పెసలు అడవిగోధుమలును ఉపయోగింపవలెను.

రాజయక్ష్మజ్వరశమనవిధి.

మూ. జ్వరాణాం శమనీయో యః పూర్వముక్తః క్రియావిధిః,
యక్ష్మిణాం జ్వరదాహేషు ససర్పిష్కః ప్రశస్యతే. 116

వ్యా. యక్ష్మరోగులకు జ్వరసంతాపములు కల్గినపుడు జ్వరచికిత్సితమున జెప్పబడిన శమనచికిత్సాక్రమమును ఘృతమును జేర్చి యుపయోగించుట చాల ప్రశస్తము.

శ్లైష్మికరాజయక్ష్మమున వమనవిధి.

మూ. కఫప్రసేకే బలవాన్ శ్లైష్మికః ఛర్దయేన్నరః,
పయసా ఫలయుక్తేన మధురేణ (మాధుకేన) రసేన వా. 117
సర్పిష్మతా యవాగ్వా వా వామనీయోపసిద్ధయా,
వాన్తోఽన్నకాలే లఘ్వన్నం ఆదదీత సదీపనమ్. 118
యవగోధూమమాధ్వీకసింధ్వరిష్టసురాసవాన్,
జాఙ్గలాని చ శూల్యాని సేవమానః కఫం జయేత్. 119

వ్యా. రాజయక్ష్మమునందు నోట కఫము అధికముగ వెడలునెడ అట్టి శ్లేష్మరోగము కలవాడు శరీరబలము కల్గియుండినయెడ మ్రంగకాయలను నూరి పాలతో కలిపియైనను, మధురరసద్రవ్యములతో మ్రంగకాయను కలిపియైనను, అట్టి వమనద్రవ్యముల చేర్చి యవాగువును సిద్ధముచేసి, అందు నెయ్యికలిపి యైనను త్రాగించి వమనము చేయించవలెను. వాంతియైనపిమ్మట అన్నముతినుకాలమున దీపనములగు శుంఠి మున్నగు ద్రవ్యములచే సంస్కరింపబడినదియు శీఘ్రముగ జీర్ణము కాగలదియు నగునన్నమును లఘువుగ భుజించవలెను. మరియు యవలు, గోధుమలు, మాధ్వీకమనుమద్యము, శీధుమద్యము, అరిష్టములు, సురామద్యము, ఆసవములు శూలములకు గ్రుచ్చి నిప్పున పక్వముచేయబడిన జాంగలజంతుమాంసములు, వీనిని సేవించినచో కఫము హరించును.

కఫప్రసేకోపచారములు.

మూ. శ్లేష్మణోఽతిప్రసేకేన వాయుః శ్లేష్మాణమస్యతి,
కఫప్రసేకం తం విద్వాన్ స్నిగ్ధోష్ణైనైవ నిర్జయేత్. 120
క్రియా కఫప్రసేకే యా వమ్యాం సైవ ప్రశస్యతే,
హృద్యాని చాన్నపానాని వాతఘ్నాని లఘూని చ. 121

వ్యా. కఫము అధికముగ నోట వెడలినయెడ వాతము శ్లేష్మముతో గలిసి కఫముకు వాంతిచేయును. అట్టి వాతసంబంధము కల్గిన కఫప్రసేకమును స్నిగ్ధంబును ఉష్ణవీర్యంబును నగు నౌషధాదులచే శమింపజేయనగును. మరియు కఫప్రసేకమునకు జెప్పిన చికిత్సనే వమనమునందును చేయుట ప్రశస్తము. మనస్సుకు రమ్యంబులును వాతహారంబులును తేలికగ జీర్ణము లగునవియు నగు నన్నపానముల నుపయోగించుట మంచిది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—యక్ష్మరోగమున రసరక్తవహాది స్రోతస్సులు అడ్డగింపబడి యుండుటచేత ఆహారసారభూతమైన రసము రక్తాదుల కలియుటకు

తెరవులేక ఆశయమునందే సంచితమై అయ్యది కఫ(గల్ల)రూపముగ మారి నిలచి యుండును. అయ్యది శ్వాసకాసవేగమునంజేసి యూర్ధ్వముఖముగ వెడలి కంఠమున జేరి నోటినుండి (ఉమ్మిరూపముగ) బైట వెడలును. ఇది కఫప్రసేక మనబడును. దీనిలక్షణమే "అతిఖిన్నే శరీరేతు—శ్లేష్మా చోత్క్లిష్టసంచితః" అని పైని వివరింపబడినది. అట్టి సంచితమైన కఫము(గల్ల) అరోచకము కాసవేగము మున్నగుకారణములచే వాంతియైన నయ్యది వమనమనబడును. దీనిలక్షణము "అరోచకాత్ కాసవేగాత్...ఛర్దిర్యాసా...ఉపద్రవః" అని పైని చెప్పబడినది. అట్టి కఫప్రసేకము కేవలము కఫమును ప్రధానముగజేసి జనించుటచేతను వాతమును ప్రధానముగజేసి జనించుటచేతను (అప్రధానంబును) రెండు తెరంగుల నుండును. అందు శ్లేష్మప్రధానమైనదానికి వమనాదిచికిత్స యుచితము. ఈచికిత్సయే "కఫప్రసేకే బలవాన్...కఫం జయేత్" అని పైని చెప్పబడినది. వాతప్రధానమైన కఫప్రసేకమునకు స్నిగ్ధోష్ణాదిచికిత్సచే శమింపజేయనగును. ఇది "శ్లేష్మణోఽతిప్రసేకేన...స్నిగ్ధోష్ణైరేవ నిర్జయేత్" అని చెప్పబడినది.

మరియు పైజెప్పిన వమనంబును కఫ-వాత-ప్రధానభేదములచే రెండు తెరంగులగును. అట్టి వమనభేదముల రెంటికిని కఫప్రసేకములకు జెప్పిన చికిత్సలనే దోషప్రాధాన్యమునుబట్టి చేయవలెనని "క్రియాకఫప్రసేకే యా వమ్యాం...లఘూని చ" అనువాక్యముచే నతిదేశింపబడినది.

రాజయక్ష్మమునందలి సారచికిత్స.

మూ. ప్రాయేణోపహతాగ్నిత్వాత్ సపిచ్ఛమతిసార్యతే,
ప్రాప్నోతి చాస్యవైరస్యం న చాన్నమభినన్దతి. 122
తస్యాగ్నిదీపనాన్యోగానతీసారనిబర్హణాన్,
వక్త్రశుద్ధికరాన్కుర్యాదరుచిప్రతిబాధకాన్. 123

వ్యా. రాజయక్ష్మరోగికి ప్రాయికముగ జాఠరాగ్ని మందగించియుండును కావున మలము జిగురుగ అనేకపర్యాయములు వెడలుచుండును. అందువలననే నోరు రుచితప్పి అన్నమునందు యిచ్ఛపొడమకుండును. అట్టియెడ జాఠరాగ్నిదీపింపజేయునదియు, అతిసారమును పోగొట్టునవియు, నోటిని శుభ్రపరచునవియు, అరోచకమును నివర్తింపజేయునవియు నగు ఔషధాదియోగములను ప్రయోగింపవలయును.

అతిసారహరయవాగుయోగములు.

మూ. సనాగరానిన్ద్రియవాన్ పాయయేత్తండులాంబునా,
సిద్ధాం యవాగూం జీర్ణే చ ఛాంగేరీతక్రదాడిమైః. 124

పాఠాం బిల్వం యవానీం చ పాతవ్యం తక్రసంయుతం,
దురాలభాశ్శృంగిబేరం పాఠా చ సురయా సహ. 125
జంబ్వామ్రమధ్యం బిల్వం చ సకపిత్థం సనాగరం,
పేయామణ్డేన పాతవ్యం అతీసారనివృత్తయే. 126

వ్యా. శుంఠి, కొడిసెపాలవిత్తులు, ఈరెంటిని చూర్ణముచేసి బియ్యపుకడుగునీటిలో కలిపి అతిసారరోగికి త్రాగించవలయును. అయ్యది జీర్ణమైనపిదప పులిచింతాకు మజ్జిగ పుల్లదానిమ్మవిత్తులు, వీనిని చేర్చి సిద్ధముచేసిన యవాగువును త్రాగించవలయును. చిరుబొద్ది, బిల్వము, ఓమము, వీనిని చూర్ణముచేసి మజ్జిగలో కలిపి త్రాగవలయును. దూలగొండి, అల్లము, చిరుబొద్ది, ఈమూటిని నూరి సురామద్యమును కలిపి త్రాగించవలయును. నేరెడుపప్పు, మామిడిపప్పు, మారేడువేరు, వెలగపండు, శొంఠి వీనిని జేర్చి పేయను, మండమును సిద్ధముచేసి త్రాగినచో అతిసారము నివర్తించును.

ఖడయూషములు.

మూ. ఏతానేవ చ యోగాం స్త్రీన్ పాఠాదీన్ కారయేత్ ఖడాన్, స
సూప్యధాన్యాన్ (సచుక్రధాన్యాన్) సస్నేహాన్ సామ్లాన్ సగ్రా
హిణాన్పరమ్. 127

వ్యా. పైజెప్పబడిన పాఠాది మూడుయోగములందును చెప్పబడిన ద్రవ్యములను వేరువేరుగ జేర్చి పెసలు మున్నగు పప్పుధాన్యములను, నేతిని, పులుపును గూడ పైయోగముల మూటియందు వేరువేరుగ జేర్చి మూడుఖడయూషములుగ చేర్చి త్రాగినచో విరేచనములను నిలుపును. ఇచ్చట ఖడయూషమన మజ్జిగ, పులిచింతాకు, మిరియాలు, జీలకర, చిత్రమూలము, దీనిని ఆమూయోగములయందు జెప్పబడిన ద్రవ్యములనుకూడ కలిపి పక్వముచేయబడిన గంజియని యెరుంగునది.

వేతసాదిసిద్ధకడయూషము.

మూ. వేతసార్జునజంబూనాం మృణాలీకృష్ణగన్ధయోః,
శ్రీపర్ణ్యా మదయన్త్యాశ్చ యూధికాయాశ్చ పల్లవాన్. 128
మాతులుఙ్గస్య ధాతక్యా దాడిమస్య చ కారయేత్,
స్నేహామ్లలవణోపేతాన్ ఖడాన్ సాంగ్రాహికాన్ పరమ్. 129
చాంగేర్యాశ్చుక్రికాయాశ్చ దుగ్ధికాయాశ్చ కారయేత్,
ఖడాన్ దధిసరోపేతాన్ ససర్పిష్కాన్ సదాడిమాన్. 130

వ్యా. ప్రబ్బలి, మద్ది, నేరుడు, తామరతూండ్లు, మునగ, అడవిగుమ్ముడు, మల్లె, మొల్ల, మాతులుంగము, ఆరెచెట్టు, దానిమ్మ ఈచెప్పబడిన చెట్లయొక్క చిగుళ్లను చేర్చి స్నేహద్రవ్యములను, పులుపును, ఉప్పును, చేర్చి ఖడయూషములను సిద్ధముచేయునది. ఈఖడయూషములు అతిసారము నిలుపుటకు చాల ప్రశస్తములు.

మరియు పులిచింతాకు, చుక్కకూర, పాలకూర, వీనిని చేర్చి పెరుగుమీది తేటను, నేతిని, దానిమ్మపులుసును కలిపి ఖడయూషముగ సిద్ధముచేసి సేవించినను, అతి సారముల నిలుపును.

వ్యంజనాదులు.

మూ. మాంసానాం లఘుపాకానాం రసాః సాంగ్రాహికైర్యుతాః,
వ్యఞ్జనార్థం ప్రశస్యన్తే భోజ్యార్థం రక్తశాలయః. 131

వ్యా. శీఘ్రముగ జీర్ణమగు గుణము గల మాంసములను మలమును నిరోధించు ద్రవ్యముల జేర్చి సంస్కరింపబడిన మాంసరసములు, వ్యంజనములకును ఎఱ్ఱవరిధాన్యపు బియ్యము భోజనమునకును నతిసారరోగికి నుపయోగింపనగును.

పానీయములు.

మూ. స్థిరాదిపఞ్చమూలేన పానే శస్తం శృతం జలం,
తక్రం సురా సచుక్రీకా దాడిమస్యాథ వా రసః. 132
ఇత్యుక్తం భిన్నశకృతాం దీపనం గ్రాహి భేషజం,

వ్యా. (ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు అనునవి స్థిరాది పఞ్చమూలములు. ఇవియే హ్రస్వపఞ్చమూలములు) ఈహ్రస్వపఞ్చమూలములను జేర్చి పానీయవిధిప్రకారము గాచబడిన జలమును, మజ్జిగయు, సురయనుమద్యము, చుక్కాకు, దానిమ్మరసము వీనిని జేర్చి సిద్ధముచేయబడిన మాంసరసమును అతిసార రోగులకు త్రాగుట కుపయోగించునది. ఇత్తెరంగున రాజయక్ష్మరోగమున గల్గు అతిసారమునకు దీపన, పాచన, సంగ్రాహకయోగములు వివరింపబడినవి.

యూషాదిభేదములు తంత్రాంతరమున నిట్లు చెప్పబడినవి:—"పిశితేన రసస్తత్ర, యూషో ధాన్యైః, ఖలః ఫలైః, మూలైశ్చ తిలకల్కామ్లప్రాయః కాంబలికః స్మృతః" మాంసము చేర్చి సిద్ధము చేయబడినది రసము. పెసరపప్పు మున్నగు పప్పుదినుసులు చేర్చి చేయబడినది యూషము. పండ్లరసమును చేర్చి చేయబడినది ఖడము. ముల్లంగి, తెలిక పిండి, పులుపు వీని చేర్చి చేయబడినది కాంబలికము.

అరోచకమును పోగొట్టుయోగములు.

మూ. పరం ముఖస్య వైరస్యనాశనం రోచనం శృణు. 133
ద్వౌ కాలౌ దన్తపవనం భక్షయేన్ముఖధావనమ్,
తద్వత్ప్రక్షాళయేదాస్యం ధారయేత్కబళగ్రహాన్. 134
పిబేద్ధూమం తతో మృష్టమద్యాద్దీపనపాచనం,
భేషజం పానమన్నం చ హితమిష్టోపకల్పితమ్. 135

వ్యా. పిమ్మట నోటియరుచిని పోనడచి రుచిపుట్టించు చికిత్సావిధాన మీక్రింద జెప్పబడును:—ప్రతిదినమునందును ఉదయసాయంకాలములయందు దంతములయందలి మలమును శుభ్రపరచు కానుగమున్నగు పుల్లలచే నమలి దంతధావనము చేసికొని తిక్త కటురసములు గల ద్రవ్యముల చేర్పబడిన జలముచేత నోరు శుభ్రముగ కడుగుకొనవల యును. పిమ్మట కబలగ్రహరూపమైన గండూషములను చేసి విధిప్రకారము ధూమపా నముచేయవలయును. పిమ్మట అగ్నిని దీపింపజేసి ఆహారమును పచింపజేయునట్టి ఔషధ మును సేవించి తనమనస్సు కింపైన పదార్థములచే గల్పింపబడిన యన్నపానములను సేవింపవలయును.

అరోచకహరములగు యోగములు.

మూ. త్వఙ్ముస్తమేలాధాన్యాని ముస్తమామలకం త్వచం,
దార్వీ త్వచో యవానీ చ తేజోహ్వా పిప్పలీ తథా. 136
యవానీ తింతిడీకం చ పఞ్చైతే ముఖధావనాః,
శ్లోకపాదేష్వభిహితా రోచనాః ముఖశోధనాః. 137

వ్యా. దాల్చినచెక్క, తుంగగడ్డలు, ఏలకులు, దనియాలు, ఈనాల్గునుచేరి యొక యోగము; తుంగగడ్డలు, ఉసిరికయొలుపు, దాల్చినచెక్క ఇవి చేరి యొకయోగము మ్రానిపసుపు, దాల్చినచెక్క, ఓమము ఇవి చేరి యొకయోగము; పిప్పళ్లు, చవ్యము, ఇవి చేరి యొకయోగము; ఓమము, చింతపండు ఇవి ఒకయొకయోగము, ఇత్తెరంగు నొక్కొక్క పాదముచే చెప్పబడిన యోగముల నైదిటిలో ఒక్కొక్కటియు రుచిని కల్గించునదియు, నోటిని శుభ్రపరచునదియు నగును.

ముఖశోధనఘుటికాదులు.

మూ. గుళి (టి) కాం ధారయేదాస్యే చూర్ణైర్వా శోధయేన్ముఖం
ఏషామాలోడితానాం వా ధారయేత్ కబలగ్రహాన్. 138

సురామాధ్వీకశీధూనాం తైలస్య మధుసర్పిషోః,
కబళాన్ ధారయేదిష్టాన్ క్షీరస్యేక్షురసస్య చ. 139

వ్యా. పైజెప్పిన ఐదుయోగములను గుటికలుగా చేసి నోటియం దుంచుకొనవల యును. లేక చూర్ణముచేసి యాచూర్ణముచే నోటిని శుభ్రముచేయనగును. లేక సురా మద్యము, మాధ్వీకము, శీధుమద్యము, తైలము, తేనె, నెయ్యి, పాలు, చెఱకురసము, వీనిలో తనకిష్టమైన ద్రవమునందు పైజెప్పిన యోగముల చూర్ణమును గలిపి కబలగ్రహ ముగా చేయవలయును. ఈయోగములవలన అరోచకము మానును.

అరుచ్యాదులకు యవానీషాడబచూర్ణము.

మూ. యమానీం తింతిడీకం చ నాగరం సామ్లవేతసం,
దాడిమం బదరం చామ్లం కార్షికం చోపకల్పయేత్. 140
ధాన్యసౌవర్చలాజాజీవరాంగం చార్ధకార్షికం,
పిప్పలీనాం శతం చైకం ద్వే శతే మరిచస్య చ. 141
శర్కరాయాశ్చ చత్వారి పలాన్యేకత్ర చూర్ణయేత్,
జిహ్వావిశోధనం హృద్యం తచ్చూర్ణం భక్తరోచనమ్. 142
హృత్ప్లీహపార్శ్వశూలఘ్నం విబన్ధానాహనాశనం,
కాసశ్వాసహరం గ్రాహి గ్రహణ్యర్శోవికారనుత్. 143
(ఇతి యవానీషాడబచూర్ణం.)

వ్యా. ఓమము, చింతాకు, శుంఠి, అమ్లవేతసము (పుల్లప్రబ్బలి), దానిమ్మబెరడు, పుల్లరేగుపండు, ఇవి ప్రత్యేకమొక్కొక్కకర్షము (కాలుపలము), దనియాలు, సౌవర్చ లవణము, జీలకర, లవంగపట్ట, ఇవి దినుసుకు అర్ధకర్షము, పిప్పళ్లు నూరు, మిరియాలు రెండువందలు, చక్కెర నాల్గుపలములు, వీనినన్నిటి నొకటిగ చేర్చి చూర్ణముచేసి సేవించినయెడ ఈచూర్ణము నాలుకను దోషము పోగొట్టి శుభ్రపరచును. మనస్సుకింపుగ నుండును. అన్నమునందు రుచిపుట్టించును. మరియు, రొమ్మునొప్పి, పార్శ్వశూలము, మలబద్ధకము, కాసశ్వాసములు, గ్రహణీదోషము, అర్శోరోగము, వీని నన్నిటిని పోగొట్టును, విరేచనముల నిలుపును. ఇది యవానీషాడబచూర్ణ మనబడును.

కాసశ్వాసాదులకు తాళీసాదిచూర్ణము.

మూ. తాళీశపత్రం మరిచం నాగరం పిప్పలీ శుభా,
యథోత్తరం భాగవృద్ధ్యా త్వగేలే చార్ధభాగికే. 144

పిప్పల్యష్టగుణా చాత్ర ప్రదేయా సితశర్కరా,
కాసశ్వాసారుచిహరం తచ్చూర్ణం దీపనం పరమ్. 145
హృత్పాణ్డుగ్రహణీదోషశోషప్లీహజ్వరాపహం,
వమ్యతీసారశూలఘ్నం మూఢవాతానులోమనమ్. 146
కల్పయేద్గుటికాం చైతత్ చూర్ణం పక్త్వా సితోపలైః,
గుటికా హ్యగ్నిసంయోగాచ్చూర్ణాల్లఘుతరాః స్మృతాః. 147
(ఇతి తాళీసాదిచూర్ణం గుటికాశ్చ)

వ్యా. తాళిసపత్రి ఒకభాగము, మిరియాలు రెండుభాగములు, శుంఠి మూడుభాగములు, మంచిపిప్పళ్లు నాల్గుభాగములు, దాల్చినచెక్క అర్ధభాగము, ఏలకులు అర్ధభాగము, శీనాకలకండ పిప్పళ్లకంటె ఎనిమిదింతలు ((32) ముప్పదిరెండుభాగములు) వీని నన్నిటిని చేర్చి విధ్యుక్తప్రకారము చూర్ణముచేసి సేవించునది. ఈచూర్ణమువలన కాసశ్వాసములు, అరోచకము, హృద్రోగము, పాండురోగములు, గ్రహణీరోగములు, వాపు, ప్లీహవృద్ధి, జ్వరము, వాంతి, అతిసారము, శూలము ఈరోగముల నన్నిటిని హరించును. మూఢవాతమును అనులోమముగ సంచరింపజేయును. అగ్నిని దీపింపజేయుటకు ఇది యుత్తమమైనది. మరియు నీచూర్ణము పైజెప్పిన. కండశర్కరను చూర్ణముచేసి చూర్ణమునకు సమానముగ నీళ్లు కలిపి పాకముపట్టి చూర్ణమును కలిపి మాత్రలుగను చేయనగును. ఈగుటికలు అగ్నియందు పక్వమగుటవలన మిక్కిలి లఘుత్వముకల్గి యుండును. (ఈయోగము శార్ఙ్గధరసంహితయందు "తాళీసం మరిచం శుంఠీ పిప్పలీ వంశలోచనా" అని యున్నది. దీనిననుసరించి వెదురుప్పును కొందరు చేర్చెదరు. హారీత జాతూకర్ణాద్యార్షగ్రంథములయం దీపాఠము కానరాదు).

— క్షయరోగికి మాంసోపయోగము. —

మూ. శుష్యతాం క్షీణమాంసానాం కల్పితాని విధానవిత్,
దద్యాన్మాంసాదమాంసాని బృంహణాని విశేషతః. 148
శోషిణే బార్హిణం దద్యాత్, బర్హిశబ్దేన చాపరాన్,
గృధ్రానులూకాంశ్చాషాంశ్చ విధివత్సూపకల్పితాన్. 149
కాకాంస్తిత్తిరిశబ్దేన, వర్మిశబ్దేన చోరగాన్,
భృష్టాన్మత్స్యాన్ శ్రిత్రశబ్దేన దద్యాత్ గణ్డూపదానపి. 150

లోపాకాం స్థూలనకులాన్ బిడాలాంశ్చోపకల్పితాన్,
సృగాలశాబాంశ్చ భిషక్ శశశబ్దేన దాపయేత్. 151
సింహాన్నృక్షాం స్తరక్షూంశ్చ వ్యాఘ్రా నేవం విధాం స్తథా,
మాంసాదాన్ మృగశబ్దేన దద్యాన్మాంసాభివృద్ధయే. 152
గజఖడ్గితురఙ్గాణాం వేసవారీకృతం భిషక్,
దద్యాన్మహిషశబ్దేన మాంసం మాంసాభివృద్ధయే. 153
మాంసేనోపచితాఙ్గానాం మాంసం మాంసకరం పరం,
తీక్ష్ణోష్ణలాఘువాచ్ఛ స్తం విశేషాన్మృగపక్షిణామ్. 154
మాంసాని యాన్యనభ్యాసాత్ అనిష్టాని ప్రయోజయేత్,
తేషూపదా; సుఖం భోక్తుం తథా శక్యాని తాని హి. 155
జానన్ జుగుప్సన్నైవాఽద్యాత్, జగ్ధం వా పునరుల్లి ఖేత్,
తస్మాచ్ఛద్మోపసిద్ధాని మాంసాన్యేతాని దాపయేత్. 156

వ్యా. శరీరమునందలి మాంసము నానాట క్షీణించి మిక్కిలి కృశించుచుండు రాజయక్ష్మరోగులకు మాంసమును తినునట్టి మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసములును శరీరమున మాంసమును బలియ జేయునవి కావున అట్టి జంతువులమాంసములను చక్కగ సంస్కరించి రోగిని తినిపించవలెను. అందును శరీరమునకు కండపుష్టిని కల్గించు మాంసములను వైద్యుడు గమనించి తినిపించవలెను. (మరియు నట్టి బృంహణము లగు మాంశములలో కొన్ని భక్షణార్హ్హములు కాకుండును; అట్టి మాంసములను కూడ భక్షింపదగిన జంతువులపేరు రోగికి క్రింద వివర్తించువిధముగచెప్పి పెట్టవలెను.)

క్షయరోగికి నెమలిమాంసమును తినిపించవలెను. ఇతరములగు గద్దలు గుడ్లగూబలు, భాసపక్షి, అనుపక్షులమాంసములను కూడ చక్కగ సంస్కరించి ఇది నెమలి మాంసమని రోగికి చెప్పి తినిపించవలెను. ఇత్తెరంగుననే కాకిమాంసమును తిత్తిరిమాంసమనియు, సర్పమాంసమును వర్మి(ములుగుచేప) మాంసమనియు, (వర్మి యనునది సర్పాకారముగ నుండు మత్స్యవిశేషము. ములుగు అని లోకమున దీనిని చెప్పెదరు). ఎట్టిలను వేయించి ఇవి మత్స్యముల ప్రేవులనియు, చెప్పి తినిపించవలెను.

మరియు లోపాకము (మెంట్రువ), పెద్దముంగిసలు, పిల్లులు, నక్కలు, వీనిమాంసములను చక్కగ సంస్కరించి కుందేటిమాంసమని చెప్పి తినిపించవలెను. సింహములు, ఎలుగుబంటులు, సివంగులు, పెద్దపులులు, ఇవిమున్నగుమాంసముల దినునట్టి మృగముల

మాంసములను జింకలమాంసమని చెప్పి రోగికి మాంసము వృద్ధినొందుటకై తినిపించవలెను. ఏనుగు, ఖడ్గమృగము, గుఱ్ఱము, వీనిమాంసమును చక్కగ వేసవారము చేసి సంస్కరించి ఎనుబోతుమాంసమని చెప్పి క్షయరోగికి తినిపించవలెను. ఏనుగు మున్నగుజంతువులు మాంసమును తినునవి కాకున్నను వానిమాంసము మాంసవర్ధకము కావున క్షయరోగికి తినిపించవలెను.

మరియు మాంసమును తినుటవలన పుష్టినొందినజంతువులమాంసము మనుజుల మాంసమును మిక్కిలి వృద్ధినొందించును. కావున మాంసాదమాంసములు క్షయరోగికి మిగుల ప్రశస్తములు. మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసములు తీక్ష్ణ-ఉష్ణ-లఘుగుణములు కల్గియుండును. (కావున చులకనగ జీర్ణమై బలమును కల్గించును) కావున క్షయరోగికి మిగుల ప్రశస్తములు. ఏజంతువులమాంసము తినుటకలవాటు లేకుండు టచే మనసుకు ఇంపు కాకుండునో అట్టి జంతువులమాంసమును అభ్యాసముననుండు నెమలి మున్నగువానిపేరును చెప్పి వాస్తవము రోగికి తెలుపక తినిపించినచో రోగి తినుట కిష్ట ముగ నుండును. అటుగాక ఆజంతువుల వాస్తవ్యమైన పేరు తెలిసినచో రోగి తినుట కిష్టపడడు. ఒకవేళ బలవంతముగ సేవగించుచు తిన్నను వెంటనే యింపుగాక వాంతియు నగును. కావున పైజెప్పినరీతిగ మారుచెప్పి మాంసములను చక్కగ సంస్కరించి యక్ష్మ రోగికి తినిపింపనగును.

ఇచ్చట వేసవారీకృతమన—ఎముకలు లేకుండు మాంసమును మెత్తగ నూరి ఆవిరిచే నుడికించి బెల్లమును పిప్పలిచూర్ణమును మిరియాల పొడిని కలిపి తిరుగబోత పెట్టబడినదని యర్థము. ఈవిషయము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"నిరస్థిపిశితం పిష్టం స్విన్నం గుడసమన్వితం, కృష్ణామరిచసంయుక్తం వేసవార ఇతి స్మృతః." 'ఉపధ' యన నొకదాని నింకొకటిగ మార్చి చెప్పుట యని యర్థము.

ప్రశస్తములగు మాంసములు.

మూ. బర్హితిత్తిరిదక్షాణాం హంసానాం సూకరోష్ట్రయోః,
ఖరగోమహిషాణాం చ మాంసం మాంసకరం పరమ్. 157

వ్యా. నెమలి, తీతుకపిట్ట, కోడి, హంస, పంది, ఒంటె, గాడిదె, వృషభము, ఎనుబోతు, ఈజంతువులమాంసము మాంసమును వృద్ధినొందించుటకు తక్కిన జంతువుల మాంసములకన్న మిగుల శ్రేష్ఠము.

క్షయరోగికి అష్టవిధజంతువులమాంసోపయోగక్రమము.

మూ. యోనిరష్టవిధా ప్రోక్తా మాంసానామన్నపానికే,
తాం పరీక్ష్య భిషగ్విద్వాన్ దద్యాన్మాంసాని శోషిణే. 158

వ్యా. సూత్రస్థానమునందలి యన్నపానవిధ్యధ్యాయమున మాంసములకు ప్రధానముగ నుత్పత్తికారణమైన జంతుసముదాయమును ప్రసహాము మున్నగుభేదములచే నెనిమిదివిధముల విభజించి వానిగుణాదులు వేరువేరుగ వివరింపబడినది. అట్టి భేదములు కల జంతుభేదములను పండితుడగు వైద్యవరుడు చక్కగ గుణాదుల బరీక్షించి క్షయరోగికి తత్తదనుగుణముగ నుపయోగింపవలెను.

(అన్నపానవిధ్యధ్యాయమున మాంసవర్గమున మాంసమునకు కారణములైనజంతువులను, ప్రసహాములు, భూమిశయములు, ఆనూపములు, వారిశయములు, వారిచరములు, జాంగలములు, విష్కిరములు, ప్రతుదములు అని యెనిమిదివిధములుగ విభజించి వానివానికి ప్రత్యేకగుణాదులు నిరూపింపబడినవి. ఆవిషయమంతయు సూత్రస్థానమునందలి యిరువదియేడవ యధ్యాయమున ౩౫-౮౬ శ్లోకములచే వివరింపబడినది. అచ్చట చూచునది.)

వాతశోషికుపయోగింపదగినమాంసములు.

మూ. ప్రసహాః భూశయానూపవారిజాః వారిచారిణః,
ఆహారార్థం ప్రదాతవ్యాః మాత్రయా వాతశోషిణే. 159

వ్యా. పైజెప్పిన యెనిమిదివిధములగు మృగపక్షిజాతులలో ప్రసహాములు, భూశయములు, ఆనూపములు, వారిజములు, జలచరములు, అనుజంతువులమాంసములను వాతాధికక్షయరోగికి ఆహారమునకై ఇప్పింపనగును.

కఫ-పిత్తశోషి కుపయోగింపదగినమాంసములు.

మూ. ప్రతుదా విష్కిరాశ్చైవ ధన్వజాశ్చ మృగద్విజాః,
కఫపిత్తపరీతానాం ప్రయోజ్యాః శోషరోగిణామ్. 160

వ్యా. ప్రతుదములు, విష్కిరములు, జాంగలజములు, అనుపక్షులయొక్కయు మృగములయొక్కయు మాంసములను కఫ-పిత్తము లధికముగగల క్షయరోగులకు ఆహారముగ నియ్యనగును.

భుజింపదగిన మాంసగుణములు.

మూ. విధివత్సూపసిద్ధాని మనోజ్ఞాని మృదూని చ,
రసవన్తి సుగన్ధీని మాంసాన్యేతాని భక్షయేత్. 161

వ్యా. విధ్యుక్తప్రకారము సంస్కరింపబడినవియు, మనసు కింపైనవియు, మెత్తనైనవియు, రసవంతములును, మంచిపరిమళము కల్గినవియు నగునట్లు పైజెప్పబడిన మాంసములను పక్వముజేసి (జఠరాగ్ని బలానుసారముగ) క్షయరోగి తినవలెను.

నని పైనిచెప్పబడినది. మద్యము తీక్ష్ణాదిగుణముల గల్గియుండుటవలన అట్టిగుణవిశేషములచే నిరోధింపబడిన స్రోతోమార్గముల దెరచును. పిదప నాహారరసము రసాది స్రోతోమార్గముల క్రమముగ వ్యాపింప వీలుండును. దానంజేసి రసాదిధాతువులు క్రమముగ వృద్ధినంది క్షయరోగము నివర్తించునని భావము).

క్షయహరఘృతప్రయోగములు.

మూ. మాంసాదమాంసస్వరసే సిద్ధాం సర్పిః ప్రయోజయేత్. 166
సక్షౌద్రం పయసా సిద్ధం సర్పిర్దశగుణేన వా,
సిద్ధం మధురకైర్ద్రవ్యైః దశమూలకషాయకైః. 167
క్షీరమాంసరసోపేతైః ఘృతం శోషహరం పరం,

వ్యా. మాంసమును తినునట్టి జంతువుల మాంసస్వరసమునుచేర్చి పక్వముచేయబడిన ఘృతమును తేనెకలిపి క్షయరోగి కుపయోగింపనగును. లేక ఘృతమునకు పదింతలు ఆవుపాలను చేర్చి సిద్ధముచేయబడిన ఘృతమునైన నుపయోగింపవలెను. మరియు మధురరసముకల ద్రవ్యముల కల్కమును దశమూలముల కషాయద్రవమును పాలను మాంసరసమును చేర్చి కాచబడిన ఘృతము క్షయముల హరించుటకు మిగుల శ్రేష్ఠమైనది.

ఇచ్చట మధురద్రవ్యములకల్కమును ఘృతమునకు నాల్గవపాలును, దశమూలకషాయమును ఘృతమునకు నాల్గింతలును, క్షీరమును ఘృతమునకు సమభాగంబును మాంసరసంబును సమభాగంబును జేర్చి ఘృతమును పక్వముచేయనగును. "ద్రవాంతరేణ యోగేతు క్షీరంస్నేహసమంవిదుః" అనువిశేషపరిభాషచేత ద్రవాంతరసంబంధ ముండుటంబట్టి క్షీరము ఘృతసమమని యెరుంగునది.

పిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః. 168
సయావశూకైః సక్షీరైః స్రోతసాం శోధనం ఘృతం,

వ్యా. పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, యవక్షారము, పాలు, వీనినిచేర్చి సిద్ధముచేయబడిన ఘృతము రసరక్తాదిధాతువుల నిరోధమును నివర్తింపజేయును. (ఇచ్చట కల్కాదిపరిమాణమును చెప్పలేదుకావున సామాన్యపరిభాషచేత పిప్పల్యాది ద్రవ్యములకల్కము ఘృతమునకు నాల్గవపాలును, ఘృతమునకు నాల్గింతలు క్షీరమును, జేర్పవలెను. మరియు కల్కగుణము ఘృతమునజేరుటకై జలమునుగూడ ఘృతమునకు నాల్గింతలు చేర్చవలెను. ఈవిషయము—"స్నేహపాకవిధౌ యత్ర క్షీరమేకస్తు

కథ్యతే, తోయాదీనా మనిర్దేశే క్షీరమేవ చతుర్గుణమ్" "దుగ్ధే దధ్ని రసే...కల్కస్య సమ్యక్పాకార్థం తోయమత్ర చతుర్గుణమ్" అనుపరిభాషలచే జెప్పబడినది. పాలను మాత్రము ద్రవముగ జెప్పిన స్నేహపాకములయందెల్ల నీపరిభాష నెరుంగునది.

క్షయహరరాస్నాదిఘృతము.

మూ. రాస్నా బలాగోక్షురక స్థిరావర్షాభుసాధితమ్. 169
జీవ న్తీపిప్పలీగర్భం సక్షీరం శోషనుత్ ఘృతం,

వ్యా. సన్నరాష్టము, చిట్టాముట్టి, పల్లేరు, ముయ్యాకుపొన్న, గలిజేరు వీనికషాయమును, మనుబాల, పిప్పళ్లు వీనికల్కమును పాలను చేర్చి సిద్ధముచేయబడిన ఘృతము క్షయముల హరించును.

ఇచ్చట రాస్నాదికషాయము నాల్గింతలును, పాలు ఘృతసమంబును కల్కము ఘృతమునకు నాల్గవవంతును జేర్చవలెను.

సిద్ధఘృతముల కనుపానములు.

మూ. యవాగ్వా వా పిబేన్మాత్రాం, లిహ్యాద్వా మధునా సహ. 170
సిద్ధానాం సర్పిషామేషాం అద్యాదన్నేన వా సహ,
శుష్యతా మేష నిర్దిష్టో విధిరాభ్యవహారికః. 171

వ్యా. పైజెప్పబడినఘృతములను జఠరాగ్ని బలానుసారముగ పరిమాణముగల్పించి యవాగువుతోనైనను, తేనెతోనైనను, అన్నముతోనైనను, జేర్చి సేవింపనగును. క్షయరోగపీడితులకు ఆహారవిధి యిత్తెరంగున నిర్దేశింపబడినది.

క్షయరోగికి బాహ్యోపచారములు.

మూ. బహిస్స్పర్శనమాశ్రిత్య వక్ష్యతేఽతఃపరం విధిః,
స్నేహక్షీరామ్బుకోష్ఠేషు స్వభ్యక్తమవగాహయేత్. 172
స్రోతోవిబన్ధమోక్షార్థం బలపుష్ట్యర్థమేవ చ,
ఉత్తీర్ణం మిశ్రకైస్స్నేహైః పునరాక్తైః సుఖైః కరైః. 173
మృద్నీయాత్సుఖమాసీనం సుఖం చోత్సాదయేన్నరం,

వ్యా. చికిత్స అన్తఃపరిమార్జనమనియు బహిఃపరిమార్జనమనియు రెండువిధములు. అందు ఔషధసేవనము మున్నుగు నంతఃపరిమార్జనము ఇంతదనుక చెప్పబడినది. ఇక బహిఃపరిమార్జనస్పర్శాదిరూపమైన అవగాహసంవాహనాది చికిత్సావిధి యీక్రింద చెప్పబడును.—

క్షయరోగికి తైలాదులచే నభ్యంగనము చేయించి యొకతొట్టిలో స్నేహములను పాలను జలమును బోసి నింపి యాజలమునం దవగాహనము చేయించవలెను. అట్లుచేసి నచో రసాదిస్రోతోమార్గములబంధమువలన శరీరమునకు పుష్టి కల్గును. తొట్టిలో నవ గాహనముచేసి లేచినపిదప అరచేతులకు మిశ్రకస్నేహమునుబూసికొని యొకసేవకుడు సుఖ ముగ కూర్చొనియుండు యక్ష్మరోగియొక్క శరీరమును సుఖస్పర్శముగ పిసికి శరీరముపై నుండు మలినమును రుద్ది వదలించవలెను. ఇత్తెరంగున పలుమారు మిశ్రకస్నేహమును పూసికొనుచు మర్దనముచేయవలెను.

ఉద్వర్తనమునకు జీవన్త్యాదిచూర్ణము.

మూ. జీవన్తీం శతవీర్యాం చ వికసాం సపునర్నవామ్. 174
అశ్వగన్ధామపామార్గం తర్కారీం మధుకం బలాం,
విదారీం సర్షపం కుష్ఠం తణ్డులానతసీఫలమ్. 175
మాషాంస్తిలాంశ్చ కిణ్వం చ సర్వమేకత్ర చూర్ణయేత్,
యవచూర్ణం ద్వి(త్రి)గుణితం దధ్నా యుక్తం సమాక్షికమ్. 176
ఏతదుత్సాదనం కార్యం పుష్టివర్ణబలప్రదం,
గౌరసర్షపకల్కేన కల్కైశ్చాపి సుగన్ధిభిః. 177
స్నాయాదృతుసుఖైస్తోయైః జీవనీయౌషధైః శ్రృతైః,

వ్యా. పాలకూర, తెల్లగరిక, మంజిష్ఠి, గలిజేరు, పెన్నేరుగడ్డ, ఉత్తరేణి, తక్కలి, అతిమధురము, చిట్టాముట్టి, నేలగుమ్మడు, ఆవాలు, చెంగల్వకోష్టు, వరిబియ్యము, అవిసెగింజలు, ఉద్దులు, నువ్వులు, సురాబీజము వీనినన్నిటిని సమభాగముగ జేర్చి మెత్తగ చూర్ణముచేసినయెడల చూర్ణమును పైచూర్ణమునకు రెండు(మూడు)భాగములుగ జేర్చి అందు పెరుగును కొంచెముగ తేనెను కలిపి దీనిచేత పైజెప్పినరీతిగ తొట్టిస్నానముచేసి యంగమర్దనముచేసిన రోగికి నలుగుపెట్టినయెడల శరీరపుష్టియు బలంబును కల్గును. మరియు తెల్లావాలకల్కముచేనైనను సుగంధద్రవ్యముల చూర్ణముచేనైనను నలుగుపెట్టి ఆయాఋతువున శీతోష్ణస్థితి కనుగుణముగ జీవనీయగణద్రవ్యముల చేర్చి కాచబడిన నీళ్లచేత స్నానము చేయవలెను.

ఇచ్చట పాలకూర, కాకోళి, క్షీరకాకోళి, మేద, మహామేద, అడవిపెసర, కారుమినుము, జీవకము, ఋషభకము, యష్టిమధుకము, ఇవి జీవనీయములని యెరుంగు నది. మరియు శరీరమునకు బలకరములగు ద్రవ్యములన్నియు జీవనీయములని చెప్ప బడును.

క్షయరోగికి భోజనవిధి.

మూ. గన్ధైస్సమాల్యైః వాసోభిః భూషణైశ్చ విభూషితః. 178
స్పృశ్యాన్ సంస్పృశ్య సంపూజ్య దేవతాస్సభిషగ్ద్విజాః,
ఇష్టవర్ణరసస్పర్శగన్ధవత్ పానభేషజమ్. 179
ఇష్టమిష్టై రుపహితం సుఖమద్యాత్ సుఖప్రదం,

వ్యా. పైజెప్పినరీతిగ స్నానముచేసి పరిశుద్ధుడైన క్షయరోగి శరీరమున చందనము పూసికొని పుష్పమాలికలను ధరించి నిర్మలమైన బట్టలగట్టి ఆభరణములను ధరించి స్పృశింపదగిన మంగళకరద్రవ్యములను స్పృశించి ఇష్టదేవతలను, వైద్యులను, బ్రాహ్మణులను, యథోచితముగ పూజించి తనమనస్సు కిష్టమైనవర్ణంబును, రసంబును, స్పర్శంబును, పరిమళంబునుగల్గి శరీరమునకు ఆరోగ్యరూపమైన, సుఖమునుకల్గించునదియు తనకిష్టులైన వారిచే వడ్డింపబడినదియు, నగుపానభోజనములను సుఖముగ భుజింపవలయును.

ఇచ్చట రోగియొక్క మనస్సు కనుకూలమైన ప్రవర్తనము యక్ష్మరోగమును దోషమును హరించును. గావున చేష్టలన్నిటియందును తనమనస్సు కనుకూలముగ నుండవలయునని పైవాక్యముచే విధింపబడినది. మరియు "సమ్పూజ్య దేవతాః సభిషగ్ద్విజాః" అని చెప్పుటచేత దైవవ్యపాశ్రయరూపమైనచికిత్సయు చెప్పబడినది.

రాజయక్ష్మరోగికి పథ్యములు.

మూ. సమాతీతాని ధాన్యాని కల్పనీయాని శుష్యతామ్. 180
లఘూన్యహీనవీర్యాణి స్వాదూని గన్ధవన్తి చ,
యాని ప్రహర్షకారీణి తాని పథ్యతమాని హి. 181
యచ్చోపదేక్ష్యతే పథ్యం (కించిత్) క్షతక్షీణచికిత్సితే,
యక్ష్మిణ స్తత్ప్రయోక్తవ్యం బలమాంసాభివృద్ధయే. 182

వ్యా. సంవత్సరము దాటి పాతవియగు ధాన్యములును, లఘుగుణము గలిగి తేలికగ జీర్ణమగునవియు, వీర్యము చెడకయుండునవియు నగుపదార్థములను క్షయరోగులకు ఆహారమునకై యుపయోగింపదగును. మిక్కిలి పథ్యములైనవియు, హితకరములగును. మరియు క్షతక్షీణచికిత్సితమున "యద్యత్సంతర్పణం శీతం......వ్యాధిం సాత్మ్యబలం తథా. (చి. అ. 11. శ్లో. 93, 94) అని యుపక్రమించి చెప్పబడిన క్షతక్షీణులకు పథ్యములన్నియు యక్ష్మరోగులకు పథ్యములై యుండును. అట్టి పథ్యాసేవనమువలన శరీరబలంబును మాంసంబును వృద్ధినొందును.

రాజయక్ష్మము నివర్తించుట కుపాయములు.

మూ. అభ్యఙ్గోత్సాదనైశ్చైవ వాసోభిరహతైః ప్రియైః,
యథర్తువిహితైః స్నానైః అవగాహైః విమార్జనైః. 183
వస్తిభిః క్షీరసర్పిర్భిః; మాంసైర్మాంసరసౌదనైః,
ఇష్టైర్మద్యైర్మనోజ్ఞానాం గన్ధానాముపసేవనైః. 184
సుహృదాం రమణీయానాం ప్రమదానాం చ దర్శనైః,
గీతవాదిత్రశబ్దైశ్చ ప్రియశ్రుతిభిరేవ చ. 185
హర్షణాశ్వాసనైర్నిత్యం గురూణాం సముపాసనైః,
బ్రహ్మచర్యేణ దానేన తపసా దేవతార్చనైః. 186
సత్యేనాచారయోగేన మఙ్గళ్యైరప్యహింసయా,
వైద్యవిప్రార్చనాచ్చైవ రోగరాజో నివర్తతే. 187

వ్యా. అభ్యంగనములు, ఉద్వర్తనములు, వస్త్రములు, ఆయాఋతువునకు విధింపబడిన స్నానములు, అవగాహస్నానములు, అంతఃపరిమార్జన-బహిఃపరిమార్జనములు, వస్తికర్మ, వీనినాచరించుట, క్షీరములను, ఘృతములను మాంసములను, మాంసరసములను, అన్నములు వీనినుపయోగించుట, మనస్సు కింపైనమద్యములు, మనోహరములగు సుగంధములు వీనిని సేవించుట; స్నేహితులను, చక్కనిరూపవతులగు స్త్రీలను చూచుట, సంగీతమును, వాద్యములను, ప్రియమైనవాక్యములను వినుట, మనస్సునకు హర్షమును గలిగించు పనులుజేయుట, ఊరడింపుమాటల వినుట, గురువుల సేవజేయుట, ఇంద్రియముల నిగ్రహించి బ్రహ్మచర్యము నవలంబించుట, పీడానివృత్తికరమైన దానముల జేయుట, తపస్సు జేయుట, ఇష్టదేవతల పూజించుట, సత్యములు బల్కుట, సదాచారము నవలంబించుట, మంగళకరమైన కృత్యముల జేయుట, హింసను మానుట, వైద్యులను బ్రాహ్మణులను పూజించుట, వీనియన్నింటిచే రోగరాజమైన యక్ష్మరోగము నివర్తించును.

రాజయక్ష్మహరమగుయిష్టి.

మూ. యయా ప్రయుక్తయా చేష్ట్యా రాజయక్ష్మా పురాజితః,
తాం వేదవిహితాం ఇష్టిం ఆరోగ్యార్థీ ప్రయోజయేత్. 188

వ్యా. మరియు వేదమునందు కామ్యములగు ఇష్టులలో చెప్పబడిన రాజయక్ష్మను నివర్తింపజేయు ఇష్టిని విధ్యుక్తప్రకారము చేసినచో రాజయక్ష్మము పూర్తిగ నివర్తిం

చును. ఇచ్చట "గన్థైః సమాసైర్యైః" అని యుపక్రమించి ఇంతదనుక చెప్పబడినది దైవవ్యపాశ్రయరూపమైన చికిత్సయని యెరుంగునది.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః:—

మూ. ప్రాగుత్పత్తిర్నిమిత్తాని ప్రాగ్రూపం రూపసంగ్రహః,
సమాసాత్ వ్యాసతశ్చోక్తం భేషజం రాజయక్ష్మణః. 189
నామహేతురసాధ్యత్వం సాధ్యత్వం కృచ్ఛ్రసాధ్యతా,
ఇత్యుక్తస్సంగ్రహః కృత్స్నో రాజయక్ష్మచికిత్సితే. 190

వ్యా. రాజయక్ష్మరోగమునకు సంబంధించిన ప్రాగుత్పత్తి, హేతువులు, పూర్వరూపము, ఏకాదశరూపములసంగ్రహము, సంగ్రహవిస్తరరూపమైన చికిత్సలు, రాజయక్ష్మ మను పేరుగల్గుటకు కారణము. సాధ్యాసాధ్యకృచ్ఛ్రసాధ్యభేదములు, ఇవి యన్నియు రాజయక్ష్మచికిత్సితమను నీయధ్యాయమున సంగ్రహరూపముగ చెప్పబడినది.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
రాజయక్ష్మచికిత్సితం నామ అష్టమోఽధ్యాయః.

ఇత్తెరంగున అగ్నివేశవిరచితంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమునందలి రాజయక్ష్మచికిత్సితమను నది అష్టమోధ్యాయము సమాప్తము.

నవమాధ్యాయము.

అవతరణిక:—రోగముల ప్రాగుత్పత్తిక్రమమున "హవిష్ప్రాశనాత్ మేహకుష్ఠానాం, భయోత్త్రాసశోకైః ఉన్మాదానాం, వివిధాశుచిసంస్పర్శాత్ అపస్మారాణాం" అని ప్రమేహకుష్ఠములను జెప్పినపిదప నున్మాదము చెప్పబడినది. అందును ఉన్మాదము మనోభిఘాతకారణమున జనించునది కావున దానిని వదలి కుష్ఠానంతరము కుష్ఠములబోలె త్రిదోషజన్యత్వసాజాత్యమునంజేసి రాజయక్ష్మచికిత్సితము చెప్పబడినది. పిదప ప్రాగుత్పత్తిక్రమానుసారముగ నున్మాదచికిత్సితము వివరింపబడును:—(ఇచ్చట అధ్యాయములవరుసలో ప్రాచీనముద్రితప్రతిలో భిన్నముగ నున్నది. అది వ్యాఖ్యానవిరుద్ధమని సూత్రస్థానముననే చెప్పబడినది).

మూ. అథాత ఉన్మాదచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. రాజయక్ష్మచికిత్సితమును జెప్పినపిదప నున్మాదచికిత్సితమును భగవత్స్వరూపుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించెదనని యర్థము.

—ఉన్మాదచికిత్సప్రారంభము.—

మూ. బుద్ధిస్మృతిజ్ఞానతపోనివాసః పునర్వసుః ప్రాణభృతాం శరణ్యః,
ఉన్మాదహేత్వాకృతిభేషజాని కాలేఽగ్నివేశాయ శశంస పృష్టః. 3

వ్యా. బుద్ధి, జ్ఞాపకశక్తి, జ్ఞానము, తపస్సు, వీనికన్నిటికిని ఉనికిపట్టైన ప్రాణులకందరకును రక్షకుడగు పునర్వసు వను నామాంతరముగల యాత్రేయులు ఉన్మాదమునకు సంబంధించినకారణములు, వానిలక్షణములు, వానిని శమింపజేయునౌషధములు, వీని నన్నిటిని చెప్పుమన తనశిష్యుడయిన యగ్నివేశులచే అడుగబడి సకాలము వరుసగ వాని నెల్ల నిట్లు చెప్పందొడంగెను.

—ఉన్మాదహేతువులు.—

మూ. విరుద్ధదుష్టాశుచిభోజనాని ప్రధర్షణం దేవగురుద్విజానాం,
ఉన్మాదహేతుర్భయహర్షపూర్వో మనోఽభిఘాతో విషమాశ్చ చేష్టాః.

వ్యా. పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యాదులనైనను, విషాదిదూషితమగునన్నమునైనను, మిక్కిలి దోషములను వృద్ధినొందించు నాహారములనైనను భుజించినను; అపరిశుద్ధమైన అన్నమును భుజించినను; దేవతలను, పూజ్యులగుగురువు మొదలైనపెద్దలను, బ్రాహ్మణులను ధిక్కరించినను; భయముచేనైనను, అధికసంతోషముచేనైనను, మనస్సునకు అభిఘాతము కల్గినను; విషమము అంగికాదిచేష్టలచేసినను ఉన్మాదము సంభవించును. ఇచ్చట భయహర్షశబ్దములచే క్రోధము ద్వేషము మున్నగు మనోవ్యాపారములన్నియు గ్రహింపబడును. క్రోధము మున్నగు మనోవృత్తి వ్యాపారములచే మనస్సున కభిఘాతము కల్గినప్పుడు భయము హర్షము మున్నుగ జేసికొని ఉన్మాదము సంభవించునని యైనను అర్థము చేయనగును. విరుద్ధాశనము మున్నగునవి యథాసంభవముగ ఉన్మాదకారణము లగును.

—ఉన్మాదసంప్రాప్తి.—

మూ. తైరల్పసత్వస్య మలాః ప్రదుష్టాః బుద్ధేర్నివాసం హృదయం

ప్రదూష్య, స్రోతాంస్యధిష్ఠాయ మనోవహాని ప్రమోహ
యన్త్యాశు నరస్య చేతః.

వ్యా. పైజెప్పినకారణములచేత ప్రకోపమునొందిన వాతాదిదోషములు స్వ
మైన సత్వగుణముగల మనుజునియొక్క బుద్ధికి ఉనికిపట్టైన హృదయమును దుష్టము
జేసి ఆహృదయస్థానమునందలి మనస్సును వ్యాపింపజేయుచుట్టిథమనులయొక్క స్రోతస
లను చెరచి మనుజునియొక్క మనస్సును మోహింపజేయును. (చిత్తభ్రమను గ
ంచును.)

ఉన్మాదసామాన్యరూపములు.

మూ. ధీవిభ్రమః సత్వపరిప్లవశ్చ పర్యాకులా దృష్టిరధీరతా చ,
అబద్ధవాక్త్వంహృదయంచశూన్యంసామాన్యమున్మాదగదస్యలిఙ్గ

వ్యా. చిత్తభ్రమము, సత్వగుణము, వ్యత్యస్తముగ మారుట, చూపు నిల్కడలే
నలుదెసల వ్యాపించుట, ధైర్యము లేకుండుట, మాట నిల్కడలేక **అసంబద్ధ**ముగ మా
లాడుట, హృదయస్థానమునందు ఏమియు దెలియక శూన్యముగనుండుట ఇవియన్ని
నున్మాదసామాన్యముగ గల్గులక్షణములు. (ఇచ్చట కొందరు ధీవిభ్రమాదులు ఉన్మా
మునకు సామాన్యముగ పూర్వరూపములనియు కొందరు సామాన్యలక్షణములని
వ్యాఖ్యానము చేసినారు.)

ఉన్మాదస్వరూపము.

మూ. స మూఢచేతా న సుఖం న దుఃఖం నాచారధర్మౌ కుత ఏవ శాన్తిం
విన్దత్యపాస్తస్మృతిబుద్ధిసంజ్ఞో భ్రమత్యయం చేత ఇతస్తతశ్చ.

వ్యా. అట్టి యున్మాదముగలవాడు చంచలమైనమనస్సుగలవాడై సుఖమునైనన
దుఃఖమునైనను, సదాచారమునైనను, ధర్మమునైనను, కొంచెమైన తెలిసికొనజాలడ
అట్టివానికి మనశ్శాంతి ఎట్లు కల్గును? (ఒకప్పుడును కల్గదనుట.) మరియు వాడు జ్ఞాప
శక్తియు, బుద్ధి, ఊహ, అను నీమనోవృత్తిజ్ఞానములను బొత్తుగలేనివాడై తనమనస్సు
సారథి గుఱ్ఱములను బలుతెరంగుల త్రిప్పుభంగి నిల్కడలేక పలుపోకల పోనిచ్చి త్రి
చుండును.

ఉన్మాదనిరుక్తి, ఆగన్తు-నిజభేదములు.

మూ. సముద్భ్రమం బుద్ధిమనః స్మృతీనాం ఉన్మాదమాగాన్తునిజో
మాహుః, తస్యోద్భవం పఞ్చవిధం పృథక్ తు వక్ష్యామి లిఙ్గా
చికిత్సితం చ.

వ్యా॥ బుద్ధి, మనస్సు, స్మృతి, అనువానియొక్క నిల్కడలేనిపరిస్థితి ఉన్మాదమన బడును. ఈయున్మాదము ఆగంతుకము, నైజము (వాతాదిదోషజన్యము), అను భేదముచే నైదువిధములుగనుండును. అట్టి యైదువిధములగు నున్మాదములకు వేరువేరులక్షణము లును, చికిత్సలును, ఈక్రింద వివరింపబడును. (ఇచ్చట వాత-పిత్త-కఫ-సన్నిపాత భేదములచే నాల్గువిధములుగను ఆగంతుకకారణములచే జనించినది ఐదవదియు చేరి యున్మాదములు ఐదుతెరంగు లగును. ఈయైదింటిలో సాన్నిపాతికము అసాధ్యమగుటచే చికిత్సానర్హమైనను ఛత్రన్యాయము ననుసరించి "పఞ్చవిధం...... చికిత్సితం చ" అని చెప్పబడినది.)

వాతజోన్మాదకారణము.

మూ॥ రూక్షాల్పశీతాన్నవిరేకధాతుక్షయోపవాసైరనిలోఽతివృద్ధః,
చిన్తాదిజు(తు)ష్టం హృదయం ప్రదూష్య బుద్ధిం స్మృతిం చాప్యుపహన్త్య శీఘ్రమ్. 9

వ్యా॥ జిడ్డులేక రూక్షముగనున్న అన్నమును తినుట, తాను భుజించుపరిమితి కన్నను స్వల్పముగ భుజించుట, చల్లనియన్నమును తినుట, విరేచనములగు ధాతు క్షయము, ఉపవాసము ఈకారణములచేత వాతము మిక్కిలి వృద్ధినొంది ప్రకుపితమై చింత మున్నగుకారణములచే దుష్టమైన హృదయమును చెరచి, బుద్ధిని, స్మృతిని, అతి శీఘ్రము నశింపజేయును.

వాతజోన్మాదలక్షణములు.

మూ॥ అస్థానహాసస్మితనృత్యగీతవాగఙ్గవిక్షేపణరోదనాని,
పారుష్యకార్శ్యారుణవర్ణతాశ్చ జీర్ణే బలం చానిలజస్యరూపమ్.

వ్యా॥ వాతోన్మాదముగలవాడు కారణములేకయే కటికనవ్వు నవ్వుచుండును. తనలో తానే చిరునవ్వు నవ్వుచుండును. నాట్యమాడును, సంగీతముపాడును, నోరును వికారముగ త్రిప్పుచుండును. హస్తపాదాద్యవయవములను పలుతెరంగుల వికృతములుగ త్రిప్పుచుండును. ఒకప్పుడు కారణములేకయే యేడ్చును. వానిశరీరము కర్కశమై గర గరలాడుచు కృశించి అరుణవర్ణము గల్గియుండును. అట్టి యున్మాదము ఆహారము జీర్ణ మగునప్పుడు ప్రబలముగ నుండును. ఇది వాతజోన్మాదలక్షణము.

పిత్తోన్మాదకారణములు, సంప్రాప్తి.

మూ॥ అజీర్ణకట్వమ్లవిదాహ్యశీతైః భోజ్యైః చితం పిత్తముదీర్ణవేగం,
ఉన్మాదమత్యుగ్రమనాత్మకస్య హృది శ్రితం పూర్వవదాశుకుర్యాత్.

వ్యా. అజీర్ణపదార్థములను కారము పులుపు గలపదార్థములను విదాహ(మ
పుట్టించు) పదార్థములను, మిక్కిలి వేడిగనుండుపదార్థములను భుజించుటవలన పిత్త
స్వస్థానముననే మిక్కిలి వృద్ధినొంది ప్రకుపితమై ఇంద్రియముల జయింపజాలని వ
జునియొక్క చింతాదిదూషితమైన హృదయమును జేరి వాతోన్మాదమువలె శీఘ్రమ
బుద్ధిని స్మృతిని జ్ఞానమును చెరచి వ్యత్యస్థముగ జేయును.

పైత్తికోన్మాదలక్షణము.

మూ. అమర్షసంరంభవినగ్నభావాః సన్తర్జనాభిద్రవణౌష్ణ్యరోషాః,
ప్రచ్ఛాయశీతాన్నజలాభిలాషః పీతా చ భాః పిత్తకృతస్య లిఙ్గ

వ్యా. ఓర్పులేకుండుట, ఆర్భాటముచేయుట, గుడ్డగోచి లేక దిగంబరుడై స
రించుట, ఒకరిని బెదరించుట, విధినియమములేక నలుదెసల పరుగెత్తుట, శరీరము వే
నుండుట, కారణములేకయే, కోపమువచ్చుట, నీడను చల్లనియన్నమును చల్లనినీళ్లకోర
శరీరము పచ్చగనుండుట ఇనియన్నియు పిత్తోన్మాదలక్షణములు. (ఈయున్మాదము క్రు
మైనది.)

కఫోన్మాదహేతువులు, సంప్రాప్తి.

మూ. సంపూరణైర్మన్దవిచేష్టితస్య సోష్మా కఫో మర్మణి సంప్రవృద్ధః, బు
స్మృతిం చాప్యుపహత్య చిత్తం ప్రమోహయన్సంజనయే
కారమ్.

వ్యా. మిక్కిలి తృప్తికరముగ భుజించుట విశేషముగ పనులుజేయకుండుట
కారణముచేత కఫము ప్రకోపముతో తనయందలి యూవిరితో కూడి మిక్కిలి బలిష్ఠ
హృదయస్థానమునజేరి బుద్ధిని స్మృతినిజెరచి మనస్సును పలుతెరంగుల భ్రమింపజేయు
నున్మాదమును కల్గించును.

కఫోన్మాదలక్షణము.

మూ. వాక్చేష్టితం మన్దమరోచకశ్చ నారీవివిక్తప్రియతాతి నిద్రా,
ఛర్దిశ్చ లాలా చ బలం చ భుక్తే నఖాదిశౌక్ల్యం చ కఫాత్మకస

వ్యా. కఫజోన్మాదముకలవాడు మాట్లాడుటయందును, పనులజేయుటయంద
మందుడై యుండును. అరోచకము కల్గును. స్త్రీలయందును, జనములేనిప్రదేశమ
నుండుటకును కోరికకల్గి యుండును. ఎల్లప్పుడును నిద్రయందాసక్తి కల్గియుండు
వాంతిజేయుచుండును. నోట జొల్లుకారుచుండును. భుజించినవెంటనే రోగము వ
నొందును, గోళ్లు, చర్మము, మున్నగునవి తెల్లబడియుండును. ఇది కఫజోన్మా
లక్షణము.

సాన్నిపాతికోన్మాదలక్షణము.

మూ. యస్సన్నిపాతప్రభవోఽతిఘోరః సర్వైస్సమస్తైస్స చ హేతుభిస్స్యాత్, సర్వాణి రూపాణి బిభర్తి తాదృక్ విరుద్ధభైషజ్య విధిర్వివర్జ్యః. 15

వ్యా. సన్నిపాతజోన్మాదముపైని వాతాదుల వేరువేరుగ జెప్పబడిన ప్రకోప కారణములచే వాతాదులు మూడు నొక్కుమ్మడి ప్రకోపమునందుటచే కల్గును. కావున ఆయున్మాదమున వాతికాద్యున్మాదములకు వేరువేరుగ జెప్పబడిన లక్షణములన్నియు కల్గియుండును కావున క్రూరమైనది. దానికి పరస్పరవిరుద్ధమగు చికిత్స జేయవలసియుండును. అట్టి చికిత్స పొసగదు కావున సాన్నిపాతికోన్మాదమును చికిత్స జేయక విడువందగును.

ఆగంతూన్మాదనిదానము.

మూ. దేవర్షిగన్ధర్వపిశాచయక్షరక్షః పిత్రూణాం అభిధర్షణాని,
ఆగన్తుహేతుః నియమవ్రతాదిమిథ్యాకృతం కర్మ చ పూర్వదేహే.

వ్యా. దేవతలు, ఋషులు, గంధర్వులు, పిశాచములు, బ్రహ్మరాక్షసులు, యక్షులు, రాక్షసులు, పితృదేవతలు అను నీగ్రహములచే భయపెట్టబడి ఆట్టిగ్రహములావేశించుట, నియమములను వ్రతములను విధి ననుసరించక వ్యత్యస్తముగ నాచరించుట, పూర్వజన్మమునందు చేయబడినకర్మశేషము ఇవియన్నియు నాగంతుక ఉన్మాదమునకు కారణములగును.

భూతోన్మాదసామాన్యలక్షణము.

మూ. అమర్త్యవాగ్విక్రమవీర్యచేష్టః జ్ఞానాదివిజ్ఞానబలాదిభిర్యః,
ఉన్మాదకాలోఽనియతశ్చ యస్య భూతోత్థమున్మాదముదాహరేత్తమ్.

వ్యా. మనుజులకు పైజెప్పబడిన దేవాదిగ్రహములయావేశముచే గల్గినయున్మాదములయందు మాటలును, బలంబును, శౌర్యంబును, ఆంగికాదిచేష్టలును మనుజులకు సాధారణముగ నుండునట్లుండక భిన్నముగ గన్పట్టును. తత్వజ్ఞానంబును శిల్పజ్ఞానంబును తనకు పూర్వములేకున్నను అట్టిజ్ఞానవిజ్ఞానములు కల్గియుండును. ఉన్మాదము జనించు కాలము నియమము లేకయుండును. ఈలక్షణములబట్టి భూతోన్మాదమని యెరుంగనగు ది.

దేవాదిగ్రహములు పురుషదేహమున నావహించువిధము.

మూ. అదూషయన్తః పురుషస్య దేహం దేవాదయః స్వైస్తుగుణప్రభావైః, విశన్త్యదృశ్యాః తరసా యథైవ చ్ఛాయాతపౌ దర్పణసూర్యకాన్తౌ. 13

వ్యా. దేవాదిగ్రహములు మనుజులశరీరమును విశేషముగ జెరుపక తమతమ స్వభావసిద్ధములగుగుణములచేతను ప్రభావముచేతను ఇతరుల కగపడకయే అద్దమున ప్రతిబింబంబును సూర్యకాంతపుమణియందు సూర్యకిరణంబులును ప్రవేశించుభంగి పురుషుని శరీరమున తటాలున శీఘ్రముగ ప్రవేశించి యావహించెదరు. (ఇచ్చట "అదూషయన్తః" అనుచోట నఞ్ కొంచెము అనునర్థమును చెప్పును. అనగ విశేషముగ మనుజునిశరీరమును జెరుపక యించుక చెరుపునని యర్థము.)

భూతోన్మాదప్రాప్తిసమయపూర్వరూపాదినిర్దేశము.

మూ. ఆఘాతకాలో హి సపూర్వరూపః ప్రోక్తో నిదానేఽథసురాదిభిశ్చ,
ఉన్మాదరూపాణిపృథఙ్నిబోధ కాలం చ గమ్యాంశ్చ పురుషాంశ్చ తేషామ్.

వ్యా. పైజెప్పబడిన దేవాదిభూతము లావహించుసమయంబును పూర్వరూపములును, నిదానస్థానమునం దేడవయధ్యాయమున జెప్పబడినవి. మరియు దేవాదిగ్రహముల యున్మాదమున గల్గులక్షణములు, అవి యావహించుతిథి మున్నగుకాలవిశేషములు, అట్టి గ్రహము లావహించుపురుషులు ఈవిశేషములన్నియు నీక్రింద సవిస్తరముగ వివరించి చెప్పబడును. వానివిశేషములనెల్ల చక్కగ గమనించి వినుమని శిష్యసంబోధనము. (భూతము లావహించుసమయము "ఉన్మాదయిష్యతామపి ఖలు దేవర్షి.........ఇత్యాఘాతకాలా వ్యాఖ్యాతా భవన్తి." (ని. అ. 7. సూ. ౧౬.) అనియు; "తత్ర దేవాదిప్రకోప.........ఉన్మాదాభినిర్వృత్తిః" అని పూర్వరూపంబులును వివరింపబడినవి.)

దేవగ్రహోన్మాదలక్షణము.

మూ. తద్యథా:—సౌమ్యదృష్టిం గమ్భీరమప్రధృష్ట (ష్య) మకోపనం
అస్వప్నభోజనాభిలాషిణం, అల్పస్వేదమూత్రపురీషవాచం(వాతం)
శుభగన్ధం ఫుల్లపద్మవదనమితి దేవోన్మత్తం విద్యాత్. 20

వ్యా. దేవగ్రహ మావహించియున్నమనుజుడు శాంతమైన దృష్టికల్గి యుండును. గంభీరమైన స్వభావంబును, ధైర్యంబును కల్గియుండును. కోపంబును నిద్రాభోజనములయందభిలాషయు లేకయుండును. చెమటయు మూత్రపురీషంబులును వాతంబును స్వల్పముగ వెడలును. మంచి పరిమళము కల్గియుండును. వానిముఖము వికసించిన కమలమును బోలి యుండును. ఈలక్షణములుగల్గిన దేవగ్రహావేశముచే గల్గినయున్మాదమని యెరుంగునది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—దేవత లెప్పుడును మనుష్యులతోకూడ నుండరు. మాటలాడరు. మనుష్యశరీరమును స్పృశింపరు. కావున నొకప్పుడును మనుష్య

శరీరమును స్పృశించి యావహించుట యసంభవము. కావున ఆదేవతలే మనుజుల నావహించి బాధించెదరని చెప్పువారికి భూతవిద్య బొత్తుగ తెలియదు. మరియు వాస్తవ్యమైనట్టి దేవతలసన్నిధిలో రక్తమాంసవసాదుల నాహారముగ జేసికొనుచు రాత్రులలో సంచరించుచు గ్రహరూపము నొందియుండు పరిచారకులు సంఖ్యాతీతముగ నుందురు. అట్టి క్రూరగ్రహములు బలి పూజాసత్కారాదుల నభిలషించి నిదానములజెప్పిన కారణాది సంవిధానము తటస్థపడినసమయమున నాయాగ్రహమునకు విహితమైనకాలమున మనుజులపై నావహించి పీడింపదొడంగును. అంతమాత్రముననే అట్టిగ్రహము లావహించి నపుడు దేవాదిలక్షణములు కానవచ్చినపుడు దేవాదిగ్రహములని లోకమున జెప్పుటయే కాని వాస్తవ్యముగ దేవాదులు మనుజుల నావహించుట యసంభవము. ఈవిషయమును సుశ్రుతాచార్యులిట్లుపదేశించిరి:—"న తే మనుష్యైస్సహ సంవిశన్తి, న వా మనుష్యాన్ క్వచిదావిశన్తి, యే త్వావిశన్తీతి వదన్తి మోహాత్ తే భూతవిద్యావిషయాదపోహ్యాః. తేషాం గ్రహాణాం పరిచారకా యే కోటీసహస్రాయుతపద్మసంఖ్యాః, అసృగ్వసామాంసభుజః సుభీమాః నిశావిహారాశ్చ తమావిశన్తి."

ఋషిగ్రహోన్మాదము.

మూ. గురువృద్ధసిద్ధర్షీణాం అభిశాపాఽభిచారాఽభిధ్యానాఽనురూప చేష్టాహారవ్యాహారం తైరున్మత్తం విద్యాత్. 21

వ్యా. గురువులు, వృద్ధులు, సిద్ధులు, ఋషులు వీరిని తిరస్కరించుటవలన వారు కోపించి శాపముబెట్టుటచేనైనను అభిచారతంత్రములచేనైనను ధ్యానించుటచేనైనను సంభవించినయున్మాదమునందు ఆయాశాపాదులు ఏయేరూపముగ నుండునో వాని కనురూపములగు ఆహారంబును చేష్టలును కల్గియుండును. ఆయాహారచేష్టాదులబట్టి గురువృద్ధాదికృతశాపాదులచే సంభవించిన యున్మాదములని యెరుంగునది.

పితృగ్రహోన్మాదము.

మూ. అప్రసన్నదృష్టిమపశ్యంతం నిద్రాళుం ప్రతిహతవాచం అనన్నాభిలాషం అరోచకాఽవిపాకపరీతం చ పితృభిరున్మత్తం విద్యాత్. 22

వ్యా. పితృగ్రహముచే నావహించినపురుషుడు కోపముతోకూడిన దృష్టి కల్గి యుండును. బాగుగ చూడకుండును. ఎల్లప్పుడు నిద్రబోవుచుండును. తడబడి మాట్లాడును. అన్నమునం దిచ్ఛలేకుండును. అరోచకంబును కల్గియుండును. భుజింపబడిన యాహారము జీర్ణము కాకుండును. ఈలక్షణములబట్టి పితృగ్రహమావేశించుటచే గల్గిన

యున్మాదమని యెరుంగునది. (ఇచ్చట అన్నము నోటికి రుచిగల్గియున్నను తిన నిచ్ఛలే కుండుట అనన్నాభిలాషము (అన్నద్వేషము) అన్నము తినుట కిచ్ఛకల్గియున్నను నోటికి రుచితప్పి యింపుగాకుండుట అరోచకమునని యీరెంటికిని భేదము నెరుంగునది.)

గంధర్వగ్రహోన్మాదలక్షణము.

మూ. (చణ్డం సాహసికం తీక్ష్ణం గమ్భీరమప్రధృష్యం)ముఖవాద్యనృత్య గీతాఽన్నపానస్నానమాల్యధూపగన్ధరతిం, రక్తవస్త్రబలికర్మహాస్య కథానుయోగప్రియం, శుభగన్ధం చ గన్ధర్వోన్మత్తం విద్యాత్.

వ్యా. హింసాస్వభావము, సాహసము, తీవ్రత, గంభీరస్వభావము, ఇతరులచే భయమునొందకుండుట, నోటివాద్యము గానము నృత్యము అన్నపానములు స్నానము పుష్పమాలికలు ధూపములు గంధము అనువానియందు మిక్కిలి ప్రీతికల్గియుండుట, రక్తవస్త్రముల ధరించుటయందును పూజావిధుల నాచరించుటయందును హాస్యము నందును కథలమాట్లాడుటయందును మిక్కిలి ప్రీతికల్గియుండుట, శరీరమున మంచిపరిమళము కల్గియుండుట ఈలక్షణము లున్నది గంధర్వగ్రహోన్మాదమని యెరుంగునది.

యక్షగ్రహోన్మాదలక్షణము.

మూ. అసకృత్ స్వప్నరోదనహాస్యం (హాసినం)నృత్తగీతవాద్యాకథాఽన్న పానమాల్యధూపగన్ధరతిం, రక్తవిప్లుతాక్షం, ద్విజాతివైద్యపరి వాదినం, రహస్యభాషిణం చ రక్షోన్మత్తం విద్యాత్. 24

వ్యా. రాక్షసగ్రహావేశముచే నున్మాదము కల్గినవాడు పలుమారు నిద్రబోవుచు ఏడ్చుచు నవ్వుచు నుండును. నృత్తము గీతము అన్నపానములు పుష్పమాలికలు ధూపము గంధము వీనియం దధికముగ నాసక్తికల్గియుండును. కన్నులెఱ్ఱనై కలకబారినట్లుండును. బ్రాహ్మణులతోడను వైద్యులతోడను కలహించును. రహస్యముగ మాట్లాడును. ఈలక్షణములబట్టి యక్షగ్రహోన్మాదమని యెరుంగునది.

రాక్షసగ్రహోన్మాదలక్షణము.

మూ. నష్టనిద్రం, అన్నపానద్వేషిణం, అనాహారమప్యతిబలినం, శస్త్ర-శోణిత-మాంస - రక్తమాల్యాఽభిలాషిణం, సంతర్జకం చ రాక్షసోన్మత్తం విద్యాత్. 25

వ్యా. నిదురబట్టకుండుట, అన్నపానములయందు ద్వేషముకల్గుట, ఆహారములేకున్నను అధికమైన బలము కల్గియుండుట, ఆయుధములయందును మాంసమునందును ఎఱ్ఱని

పుష్పమాలికయందును అభిలాషకల్గియుండుట, ఇతరుల బెదరించుట ఈలక్షణములు కల్గినది రాక్షసగ్రహోన్మాదమని యెఱుంగునది.

బ్రహ్మరాక్షసగ్రహోన్మాదలక్షణము.

మూ. ప్రహాసనృత్యప్రధానం దేవవిప్రవైద్యద్వేషాఽవజ్ఞాభిః స్తుతివేదమన్త్రశాస్త్రోదాహరణైః కాష్ఠాదిభిః ఆత్మపీడనేన చ బ్రహ్మరాక్షసోన్మత్తం విద్యాత్. 26

వ్యా. బ్రహ్మరాక్షసగ్రహము ఆవేశించినమనుజుడు బిగ్గరగ (కారణము లేకయే) నవ్వును. నృత్యముచేయును. దేవతలయందును బ్రాహ్మణులయందును వైద్యులయందును ద్వేషబుద్ధి కలిగినవారిని (వాదోపవాదములచే) అవమానము చేయుచుండును. స్తోత్రపాఠములను వేదములను మహామంత్రములను వ్యాకరణాదిశాస్త్రములను పలుమారు నుదహరించి యుచ్చరించును. కఱ్ఱలు మొదలగువానిచే శరీరమును బాదుకొనును. ఉపవాసాదులచే నాత్మకు బాధకల్గించుకొనును. ఈలక్షణములబట్టి బ్రహ్మరాక్షసగ్రహముచే గల్గినయున్మాదమని యెఱుంగునది.

పిశాచగ్రహోన్మాదలక్షణము.

మూ. అస్వస్థచిత్తం, స్థానమలభమానం, నృత్యగీతహాసినం, బద్ధాఽబద్ధప్రలాపినం, సఙ్కరకూటమలినరథ్యాచేల తృణాఽశ్మకాష్ఠాధిరోహణరతిం, భిన్నరూక్షస్వరం, (భిన్నరూక్షవర్ణస్వరం) నగ్నం, విధావన్తం, నైకత్రతిష్ఠన్తం, దుఃఖాన్యావేదయన్తం, నష్టస్మృతిం చ పిశాచోన్మత్తం విద్యాత్. 27

వ్యా. పిశాచగ్రహ మావేశించినవాడు చిత్తము స్వాధీనమున లేకుండును. తనకొకస్థానములేదని చెప్పును. నృత్యముచేయును, సంగీతముపాడును, కారణములేకయే నవ్వును. ఒకప్పుడు సంబంధముకలమాటలను మరియొకప్పుడు సంబంధములేనిమాటలను మాట్లాడును. ఒకప్పుడు అర్థములేనిమాటల వదరును. కుప్పదిబ్బలమీదను, మలినమైన మెట్టమీదను, త్రోవయందును, గుడ్డపేలికలమీదను, రాతిగుట్టమీదను, కొయ్యలగుట్టమీదను ఎక్కుటయం దిచ్ఛగల్గియుండును. పగిలిన కంచుగంటవలె రూక్షమైన (కఠినమైన) కంఠస్వరము కల్గియుండును. ఒకచోటనైన నిలుకడలేక నలుప్రక్కల దిరుగుచుండును. దుఃఖకరములగు విషయముల దెలుపుచుండును. గతించినవిషయములజ్ఞప్తి లేకుండును. ఈలక్షణములబట్టి పిశాచగ్రహోన్మాదమని యెఱుంగునది.

దేవగ్రహావేశయోగ్యపురుష-కాలములు.

మూ. తత్ర చౌక్షాచారం (శౌచాచారం) తపస్స్వాధ్యాయకోవిదం, నరం ప్రాయః శుక్లప్రతిపది త్రయోదశ్యాం చచ్ఛిద్రమవేత్య అభిధర్షయన్తి దేవాః. 28

వ్యా. పైజెప్పఁబడిన దేవాదిగ్రహములలో దేవగ్రహములు పరిశుద్ధమైన యాచారంబును తపస్సంపన్నుండును వేదాధ్యయనమును చక్కగ నెరింగినవాడు నగు పురుషుని, శుక్లపాడ్యమినాడైనను త్రయోదశినాడైనను ప్రాయికముగ సమయము నెరింగి యావేశించును. (ఇచ్చట శౌచాచారాదిసంపన్నుడు భూతావేశమునకు పాత్రుడగుట యుక్తముగాకున్నను పూర్వజన్మకృతకర్మపరిపాకవశమునంజేసి పాత్రుడగునని యెరుంగునది. మరియు శౌచాచారాదులు భూతావేశమున కర్హపురుషలక్షణములనియు, శుక్లప్రతిపదాదికాలము భూతావేశకాలమనియు నెరుంగునది. ఇత్తెరంగుననే క్రింద వివరణములయందును పురుష-కాలముల నెరుంగునది. "చౌక్షాచారం" అనుచోట "చౌక్షః-శుచిః, ఆచారోయస్య-సచౌక్షాచారః" అని చక్రపాణివ్యాఖ్యాన మున్నది.) ఇచ్చట 'ప్రాయః' అనుటవలన ఇతరకాలమునందును ఆవహించవచ్చునని యర్థము. ఇత్తెరంగుననే తక్కినస్థలములయందు నూహించునది.

ఋషిగ్రహావేశపురుష-కాలములు.

మూ. స్నానశుచివివిక్తసేవినం, ధర్మశాస్త్రశ్రుతివాక్యకుశలం ప్రాయః, షష్ఠ్యాం నవమ్యాం చ ఋషయః; (ధర్షయన్తి.) 89

వ్యా. స్నానమునందును పరిశుద్ధమందును ఏకాంతనివాసమునందును ఆసక్తికలిగి ధర్మశాస్త్రములను వేదములను చక్కగ నెరింగినవానిని షష్ఠినాడైనను నవమినాడైనను ఋషులు ప్రాయికముగ ఆవహించెదరు.

పితృగ్రహావేశపురుష-కాలములు.

మూ. మాతృ-పితృ-గురు-వృద్ధ-సిద్ధ-ఆచార్యోపసేవినం, ప్రాయో దశమ్యామమావాస్యాయాం చ పితరః; (ధర్షయన్తి.) 30

వ్యా. తలిదండ్రులను, గురువులను, పెద్దలను, సిద్ధులను, మంత్రములను విద్యను ఉపదేశించిన యాచార్యులను, సేవజేయువారిని, ప్రాయికముగ దశమినాడైనను అమావాస్యనాడైనను పితృగ్రహము లావేశించును.

గంధర్వగ్రహావేశపురుష-కాలములు.

మూ. గన్ధర్వాః స్తుతి-గీత-వాదిత్ర-రతిం, పరదారగన్ధమాల్యప్రియం, చౌక్షాచారం, ప్రాయో ద్వాదశ్యాం చతుర్దశ్యాం చ, (ధర్షయన్తి.) 31

వ్యా. స్తోత్రపాఠములయందును సంగీతమునందును వాద్యమునందును ఆసక్తికలవానిని పరస్త్రీలయందును గంధమాల్యములయందును ప్రీతికలవానిని సదాచారముకలవానిని ప్రాయికముగ ద్వాదశినాడైనను చతుర్దశినాడైనను గంధర్వగ్రహము లావహించును.

యక్షగ్రహావేశపురుష-కాలములు.

మూ. సత్వ బల రూప గర్వ శౌర్యయుక్తం, మాల్యాఽనులేపనహాస్యప్రియం, అతివాక్ప్రవణం, ప్రాయశ్శుక్లైకాదశ్యాం సప్తమ్యాం చ యక్షాః; (ధర్షయన్తి.) 32

వ్యా. సత్వగుణము, శరీరబలము, సౌందర్యము, గర్వము, శౌర్యము, ఈగుణములు కల్గినవానిని, పుష్పమాలికలయందును గంధాద్యనులేపనములయందును పరిహాసమునందును ప్రీతికలవానిని, అధికముగ మాటలాడువానిని యక్షగ్రహములు ప్రాయికముగ శుక్లైకాదశినాడైనను సప్తమినాడైనను యక్షగ్రహము లావహించును.

బ్రహ్మరాక్షసగ్రహావేశపురుష-కాలము.

మూ. స్వాధ్యాయతపోనియమోపవాస బ్రహ్మచర్యదేవయతిగురుపూజాఽరతిం, భ్రష్టశౌచం, బ్రాహ్మణమబ్రాహ్మణం వా బ్రహ్మవాదినం, శూరమానినం, దేవాగారసలిలక్రీడనరతిం ప్రాయః శుక్లపఞ్చమ్యాం పూర్ణచన్ద్రదర్శనే చ బ్రహ్మరాక్షసాః; (ధర్షయన్తి.)

వ్యా. వేదాధ్యయనము, తపశ్చరణము, నియమము, ఉపవాసవ్రతము, బ్రహ్మచర్యము, దేవ-యతి-గురు-పూజ వీనియందు మిక్కిలి యాసక్తికల్గియు శౌచాచారము లేకుండు బ్రాహ్మణునైనను తత్వవిచారము చేయునబ్రాహ్మణునైనను, తాను శూరుడని యభిమానము కల్గినవానినైనను ప్రాయికముగ శుక్లపంచమినాడైనను, పూర్ణచంద్రునితో గూడిన పూర్ణిమనాడైనను బ్రహ్మరాక్షసగ్రహము లావేశించును. మరియు దేవాలయములయందును జలమునందును క్రీడింప నాసక్తికలవానిని కూడ బ్రహ్మరాక్షసగ్రహము లావేశింపజూచును.

రాక్షస-పిశాచగ్రహముల యావేశకాలములు.

మూ. రక్షఃపిశాచాస్తు హీనసత్త్వం పిశునం(స్త్రైణం) (స్తేనం) లుబ్ధం శఠ
ప్రాయోద్వితీయాతృతీయాఽష్టమీషు; (ప్రాయః ఛ్ఛిద్రమవేక్ష
అభిధర్షయన్తి ద్వితీయాతృతీయాఽష్టమీషు).

వ్యా. సత్త్వగుణము లేకుండుట, కలహముల బెట్టుట, స్త్రీలోలుడగుట, (బంగ
దొంగలించుట), లుబ్ధత్వము, శఠత్వము, ఈగుణములు కలవానిని ద్వితీయ, తృతీయ
అష్టమి, ఈదినములయందు ప్రాయికముగ సమయముజూచి రాక్షసగ్రహంబులును పిశా
గ్రహంబులును ఆవేశించును. ("ఛ్ఛిద్రమవేక్ష్య" అనుచోట ఉచ్ఛిష్టాదిస్థలములయ
దుండుట మున్నగునపరిశుద్ధరూపములగు నపచారముల జూచి అట్టి అవకాశములయం
గ్రహము లావేశించునని యర్థము. ఈయర్థము పైవాక్యము లన్నిటియందును సమ
యించి యర్థము చేయునది.)

అనుక్తగ్రహసంగ్రహము.

మూ. ఇత్యపరిసంఖ్యేయానాం గ్రహాణామావిష్కృతతమాః, హ్యష్ట
వేతే వ్యాఖ్యాతాః.

వ్యా. ఉన్మాదములకు కారణభూతములగు గ్రహములు లెక్కకుడ నలవిగాక అ
మున గలవు; వానిలో ముఖ్యముగ స్ఫుటముగ గమనింపదగిన గ్రహముల నెనిమిదిమా
మిచ్చట భూతవిద్యాప్రస్తావమున వివరింపబడినవి.

అసాధ్యభూతోన్మాదము.

మూ. సర్వేష్వపి తు ఖల్వేషు యో హస్తావుద్యమ్య రోషసంరమ్భా
నిశ్శఙ్కం అన్యేష్వాత్మని వా నిపాతయేత్, స హ్యసాధ్యోజ్ఞేయ
తథా యస్సాశ్రునేత్రః, మేఢ్రప్రవృత్తరక్తః, క్షతజిహ
ప్రస్రుతనాసికః, ఛిద్యమానచర్మా, అప్రతిహన్యమానవా(వా)
సతతం వికూజన్, దుర్వర్ణస్తృషార్తః పూతిగన్ధశ్చ హింసా
న్మత్తో జ్ఞేయః, తం పరిత్యజేత్.

వ్యా. పైజెప్పబడిన భూతోన్మాదము లన్నిటియందును ఎవడు తనచేతుల రెం
పైకెత్తి కోపావేశముచేత భయ మించుకేనియు లేక యితరులపైనైనను పడవై చ
అట్టివానియున్మాదము సాధ్యము కానేరదు. మరియు కన్నుల నీరుగారుట, మేఢ్ర

నుండి రక్తముకారుట, నాలుక కొరికికొనుట, (లేక పుండగుట), ముక్కున ద్రవముస్రవిం చుట, ఒడలిపై చర్మమును తానే పగులదీసికొనుట, నోటి కడ్డులేక తనకిచ్చవచ్చినట్లు వదరుట, ఎల్లప్పుడును దూకలిడుట, శరీరవర్ణము చెడి మారుట, దప్పి యధికమగుట, శరీరముపై దుర్గంధముపుట్టుట, ఇట్టి లక్షణములుగల యున్మాదరోగి హింసింపగోరి యావ హించినభూతముచే నాక్రమింపబడినవాడు కావున అట్టి యున్మాదము అసాధ్యము, వానికి చికిత్స జేయంజనదు.

ఇచ్చట నీవివరణము నెరుంగునది.—పైజెప్పినరీతిగ భూతములు మనుజుల నావహించి యున్మాదమును కల్గించుటకు ఆభూతములయుద్దేశములు మూడువిధములు. మనుజుని హింసింపజూచుట, సంభోగసుఖముల ననుభవించుట, పూజాబలి మున్నగు వానియం దభిలాష, ఈమూటిలో చంపునుద్దేశముతో నావహించినభూతముచే గల్గిన యున్మాదమునందు రోగిని ఆభూతము తప్పక చంపును. కావున నది యసాధ్యము. ఆయున్మాదమే యిచ్చట "హింసార్థ్యున్మత్తః" అని నిర్దేశింపబడినది. హింసాభిలాషచే నావహించినభూతమువలన సంభవించినయున్మాదరోగి యనియర్థము. అట్టి యున్మాదరోగ మున పైజెప్పబడిన లక్షణములు కనబడును. ఇవియేకాక రోగినిచంపుటకు కావలసిన క్రూరకృత్యముల నన్నిటిని ఆభూతము నెరవేర్చి తుదకు రోగిని సమాప్తిచేయజూచును. దీనికి చికిత్స జేసియు లాభములేదు.

తక్కిన రెండువిధములఫలమును కోరి యావహించిన భూతోన్మాదములయందు ఆభూతముల యుద్దేశము నెరింగి క్రీడానుభవమును, పూజాదిసత్క్రియల నాచరించి నచో నాభూతములు తృప్తినంది తొలంగును. అప్పుడే యున్మాదము నివర్తించి మను జుడు సుఖించును. కావున అవిరెండును సాధ్యములు.

ఈవిషయమంతయు నిదానస్థానమున "త్రివిధం తూన్మాదకరాణాం భూతానా మున్మాదనే ప్రయోజనం. తద్యథా—హింసా, రతిః, అభ్యర్చనం చేతి, ... తమసాధ్యం విద్యాత్, సాధ్యావితరౌ" (నిదాన-అ. ౭. సూ. ౧౭) అని వివరముగ జెప్పబడినది. ఆవిషయమే యీక్రిందను చెప్పబడును.

రత్యర్చనాకామోన్మాదచికిత్స.

మూ॥ రత్యర్చనాకామోన్మాదినౌ తు భిషగభిప్రాయాచారాభ్యాం బుద్ధ్వా
తదఙ్గోపహారబలిమిశ్రేణ, మన్త్రభైషజ్యవిధినోపక్రమేత.	౬౭

వ్యా॥ సంభోగాదిక్రీడావిశేషములగోరుభూతము ఆవహించుటచే గల్గినయున్మా దము కలవాడు రతికామోన్మాది. బలిపూజాదిసత్కారములగోరుభూతము ఆవహించు

టచే గల్గినయున్మాదముకలవాడు అర్చనాకామోన్మాది. అట్టి యున్మాదములు కల వైద్యుడు ఆవహించియుండు భూతముయొక్క అభిప్రాయముచేతను ఆచారాదిచేష్టావిశేషములచేతను అభూతముయొక్క అభిలాష నెరింగి, ఆయభిలాషానుగుణముగ వర్తించుట చేతను పూజాదివిధుల నిర్వర్తించుటచేతను భూతముయొక్క అభిలషితమును నెరవేర్చి, పిమ్మట తత్తదనుకూలమగు ఔషధములచేతను మంత్రవిధులచేతను చికిత్స జేయ నుపక్రమించవలెను.

ఉన్మాదచికిత్సాక్రమము.

మూ. తత్రద్వయోరపి నిజాగన్తునిమిత్తయోః ఉన్మాదయోః,
సమాసవిస్తరాభ్యాం భేషజవిధిమనువ్యాఖ్యాస్యామః. 38

వ్యా. అందు నిజాగంతు భేదములచే రెండుతెరంగులైన యున్మాదరోగములకు సంగ్రహముగను విస్తృతముగను చికిత్సావిధాన మిక్రింద వివరింపబడును.

వాతోన్మాదచికిత్స, స్నేహపానము.

మూ. ఉన్మాదే వాతజే పూర్వం స్నేహపానం విశేషవిత్,
కుర్యాదావృతమార్గేతు సస్నేహం మృదుశోధనమ్. 39

వ్యా. వాతప్రకోపమునకల్గిన యున్మాదమునందు వాతవిశేషలక్షణముల నెరింగిన వైద్యుడు రోగికి తొలుత స్నేహపానము చేయించవలెను. వాతముయొక్క స్రోతోమార్గము అడ్డగింపబడియుండునెడ స్నేహద్రవ్యముతోగూడిన మృదువైన ఔషధముచే శోధనము చేయించవలెను.

ఇచ్చట వాతము మేదఃకఫములచేత నావరింపబడకుండునపుడు స్నేహపాన ముచితము. అటుగాక వాతము ఆవృతమై యున్నపుడు స్నేహపానముచేసినచో శూలమును అంగసుప్తిని వాపును వృద్ధినొందును. కావున వైద్యుడు వాతముఆవృతమా? అనావృతమా? అని గమనించి ఆవృతము కాకుండునపుడు స్నేహపానమును, కఫమేధస్సులచే వాతమార్గము నిరోధింపబడినపుడు స్నేహయుక్తమైన మృదుశోధనమును చేయవలెనని పైశ్లోకమున రెండువిధములుగా చికిత్స నిర్దేశింపబడినది. ఈయర్థమును సూచించుటకే "విశేషవిత్" అని వైద్యవిశేషణము చెప్పబడినది. నిరుద్ధవాతమున స్నేహపాననిషేధము సిద్ధిస్థానమున నిట్లు చెప్పబడినది:—"మేదః కఫాభ్యామనిలో నిరుద్ధః శూలాఙ్గసుప్తిశ్వయథూన్ కరోతి, స్నేహం నియుఞ్జన్నబుధస్తు తస్మై సంవర్ధయత్యేవ హితాన్ వికారాన్" (సిద్ధి-అ. ౧.)

కఫజ-పిత్తజోన్మాదములయందు చికిత్సాక్రమము.

మూ. కఫపిత్తోద్భవేఽప్యాదౌ వమనం సవిరేచనం,
స్నిగ్ధస్విన్నస్య కర్తవ్యం; శుద్ధే సంసర్జనక్రమః. 40
నిరూహం స్నేహవస్తిం చ శిరసశ్చ విరేచనం,
తతః కుర్యాద్యథాదోషం తేషాం భూయస్త్వమాచరేత్. 41

వ్యా. కఫముచేకల్గిన యున్మాదమున తొలుత స్నేహస్వేదవిధుల జేసి పిదప వమనంబును, పిత్తముచేగల్గిన యున్మాదమున స్నిగ్ధస్విన్నశరీరము కలవానికి తొలుత విరేచనంబును చేయించవలెను. శుద్ధకోష్ఠునకు పేయాదిసంసర్జనక్రమము ననుసరించి యాహారవిధి చేయనగును. పిమ్మట నిరూహవస్తిని స్నేహవస్తిని శిరోవిరేచనము దోషబలానుసారముగ చేయించవలెను. మరియు దోషము ప్రబలముగ నున్నచో నిరూహాదివస్తులను మాటిమాటికిని దోషములు శమించువరకును చేయనగును.

సంశోధనఫలము.

మూ. హృదిన్ద్రియశిరఃకోష్ఠే సంశుద్ధే వమనాదిభిః,
మనఃప్రసాదమాప్నోతి స్మృతిం సంజ్ఞాం చ విన్దతి. 42

వ్యా. హృదయంబును చక్షురాదీంద్రియంబులును శిరస్సును కోష్ఠంబును పైజెప్పిన వమన-విరేచన-శిరోవిరేచన-నిరూహ అనువాసనములను పంచకర్మములచే శుద్ధమైనయెడ మనస్సును నిర్మలమగును. దానంజేసి జ్ఞాపకశక్తియు జ్ఞానంబును కల్గును. (ఇచ్చట సంశోధనముచే శరీరమునందలి మనస్సునకు స్థానమైన హృదయము శుద్ధమైనపుడు మనస్సును శుద్ధమగునని యెరుంగునది.)

అపస్మారమున నంజనాదిప్రయోగము.

మూ. శుద్ధస్యాచారవిభ్రంశే తీక్ష్ణం నావనమఞ్జనం,
తాడనం చ మనోబుద్ధిదేహసంవేజనం (దేహసంతర్జనం) హితమ్.
యస్సక్తోఽవినయే పట్టైః సంయమ్య సుదృఢైస్సుఖైః,
అపేతలోహకాష్ఠాద్యే సంరోధ్యశ్చ తమోగృహే. 44

వ్యా. పైజెప్పిన శోధనచికిత్సచే నున్మాదను శమించక ఆచారమున భ్రంశముకల్గి యున్మాదమునవర్తించి యున్నయెడ తీక్ష్ణమైన నస్యంబును అంజనంబును ప్రయోగింపందగును. మరియు కొట్టుటయు, మనస్సునకును బుద్ధికిని శరీరమునకు ఉద్వేగము కల్గించుటయు, (బెదరించి భయపెట్టుటయు) హితకరము. అంతటను శమించక ఇతరులను కొట్టుట

మున్నగు క్రూరకృత్యముల జేయుచున్నయెడ వానిని గట్టిగాను సుఖస్పర్శంబులును నగు చర్మపట్టములచేత కాళ్లను చేతులను గట్టిగ కట్టి ఇనుపకమ్ములు కఱ్ఱలు మున్నగునవి లేని చీకటింటిలో నున్మాదరోగినిచేర్చి బైటరానీయక తలుపుమూసి యుంచవలెను.

తర్జనాద్యుపాయములు.

మూ. తర్జనం త్రాసనం దానం హర్షణం సాన్త్వనం భయం,
విస్మయో విస్మృతేర్హేతోః నయన్తి ప్రకృతిం మనః. 45

వ్యా. బెదరించుట, ఉలికిపడునట్లుచేయుట, వాడు కోరినదానినిచ్చుట, సంతోషముకల్గించుట, వానిమనసు కాశ్చర్యముకల్గుపనులజేయుట, మంచిమాటలచెప్పి యనునయించుట, భయపెట్టుట, ఇవియన్నియు బుద్ధిభ్రంశమును తొలగించి మనస్సును స్వభావస్థితికి దెచ్చును.

అపస్మారమున ప్రదేహాదులు.

మూ. ప్రదేహోత్సాదనాఽభ్యఙ్గధూమాః (పాః) పానం చ సర్పిషః,
ప్రయోక్తవ్యం మనోబుద్ధిస్మృతిసంజ్ఞా ప్రబోధనమ్. 46
సర్పిఃపానాదిరాగన్తోః మన్త్రాదిశ్చేష్యతే విధిః,
అతస్సిద్ధతమాన్ యోగాన్ శృణూన్మాదవినాశనాన్. 47

వ్యా. ప్రలేపములు, ఉద్వర్తనములు, అభ్యంగము, పొగవేయుట, (లేక పొగ పీల్చుట, ఘృతపానము, ఇవియన్నియు మనశ్శాంతిని బుద్ధిని జ్ఞాపకశక్తిని జ్ఞానమును కల్గించును. మరియు నాగన్తూన్మాదమున ఘృతపానాదివిధులును మంత్రతంత్రాదివిధానంబులును చేయనగును. ఇంతదనుక చికిత్సాక్రమము చెప్పబడినది. పిమ్మట ఉన్మాదహరములగు ఘృతాదిసిద్ధయోగములు ఈక్రింద వివరింపబడును.

ఉన్మాదహరహింగ్వాదిఘృతము.

మూ. హిఙ్గుసౌవర్చలవ్యోషైః ద్విపలాంశైః ఘృతాఢకం,
చతుర్గుణే గవాం మూత్రే సిద్ధమున్మాదనాశనమ్. 48

వ్యా. ఇంగువ, సౌవర్చలలవణము, త్రికటుకములు (శుంఠి పిప్పలి మిరియాలు), వీనిని రెండేసిపలములుగ గూర్చి నూరి కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు ఘృతమును ఘృతమునకు నాల్గింతలు గోమూత్రమును కలిపి ఘృతపాక విధిప్రకారము పక్వముచేసి యుపయోగించినయెడ నున్మాదమును హరించును.

కల్యాణఘృతము.

మూ. విశాలా త్రిఫలా కౌన్తీ (కాన్తా) దేవదార్వేలవాలుకం,
స్థిరా నతం రజన్యౌ ద్వే సారిబే ద్వే ప్రియఙ్గుకా. 49
నీలోత్పలైలామఞ్జిష్ఠా దన్తీదాడిమకేసరం,
తాలీసపత్రం బృహతీ మాలత్యాః కుసుమం నవమ్. 50
విడఙ్గం పృశ్నిపర్ణీం చ కుష్ఠం చన్దనపద్మకౌ,
అష్టావింశతిభిఃకల్కైః ఏతై రక్షసమన్వితైః 51
చతుర్గుణే జలే సమ్యక్ ఘృతప్రస్థం విపాచయేత్,
అపస్మారే జ్వరే కాసే శోషే మన్దేఽనలే క్షయే. 52
వాతరక్తే ప్రతిశ్యాయే తృతీయకచతుర్థకే,
ఛర్ద్యర్శోమూత్రకృచ్ఛ్రేషు విసర్పోపహతేషు చ. 53
కణ్డూపాణ్డ్వామయోన్మాదవిషమేహగదేషు చ,
భూతోపహతచిత్తానాం గద్గదానామచేతసామ్. 54
శస్తం స్త్రీణాం చ వన్ధ్యానాం ధన్యమాయుర్బలప్రదం,
అలక్ష్మీపాపరక్షోఘ్నం సర్వగ్రహవినాశనమ్. 55
కల్యాణకమిదం సర్పిః శ్రేష్ఠం పుంసవనేషు చ.

(ఇతి కల్యాణకం ఘృతమ్.)

వ్యా. పెద్దపాపర, త్రిఫలము (కరక తాని ఉసిరికకాయలు), రేణుకలు, దేవదారు, కూతురుబుడమ (నాగుదోస), ముయ్యాకుపొన్న, పిన్నయేలకులు, పసుపు, మ్రానిపసుపు, సుగంధపాల, నల్లసుగంధపాల, ప్రేంకణము, నల్లకలువలు, పెద్దయేలకులు, మంజిష్ఠి, దంతివేళ్లు, దానిమ్మబెరడు, నాగకేసరములు, తాళిసపత్రి, వాకుడు, జాజిమొగ్గలు, వాయువిడంగములు, నక్కతోకపొన్న, చెంగల్వకోష్టు, చందనము, పద్మకము, ఈయిరువదెనిమిదిటిని ప్రత్యేక మొక్కొకకర్షప్రమాణము (కాలుపలము) వంతున చేర్చి కల్కముచేసి యాకల్కమును ఒకప్రస్థపరిమితమైన(పదునారుపలములు)ఘృతమున చేర్చి ఘృతమునకు నాల్గింతలు(నాల్గుప్రస్థములు) జలమును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇది కల్యాణఘృతమని చెప్పబడును.

దీనిని అపస్మారము, జ్వరము, కాసము, శోషము(నంజు), అగ్నిమాంద్యము, క్షయము, వాతరక్తము, పీనసము, తృతీయ-చతుర్థకవిషమజ్వరములు, వాంతి, అర్శో

రోగము, మూత్రకృచ్ఛ్రము, విసర్పము, దురద, పాండురోగము, ఉన్మాదము, విషములు, మేహరోగములు, అను నీవ్యాధులయం దుపయోగింపనగును. మరియు భూతావేశముచే చిత్తభ్రమముకలవారికిని, గద్గదమైన కంఠస్వరముకలవారికిని, శరీరముపై ప్రజ్ఞతప్పి మూర్ఛనొందినవారికిని, సంతతిలేక గొడ్డుబోతులుగ నుండుస్త్రీలకును, ఈఘృతము చాల ప్రశస్తముగ నుండును. మరియు నీఘృతము ఆయువును శరీరబలమును వృద్ధినొందించును. అలక్ష్మిని పాపము రక్షోగ్రహబాధను తొలగించును. పలుతెరంగులైన గ్రహముల నన్నింటిని నాశమొందించును. సంతానము కల్గనివారికి పురుషసంతతిని కల్గించుట కిది మిగుల శ్రేష్ఠమైనది.

(ఇచ్చట త్రిఫలములు మూడును. ఒక్కొక్కటి కర్షప్రమాణముగ గ్రహింపనగును. కరక, తాని, ఉసిరిక ఈమూటికిని చేర్చి త్రిఫలములు అని సంజ్ఞ యేర్పడినది. ఈవిషయమును సుశ్రుతమునందు "హరీతక్యామలకవిభీతకాని త్రిఫలా" (సు. సూ. అ. 38.) అని త్రిఫలములన హరీతకీ, ఆమలకము, విభీతకము ఈమూటికిని సంజ్ఞయని పరిభాషాసూత్రమును చెప్పియున్నారు. మరియు నీతంత్రకారుడును "జరణాన్తేఽభయామేకాం ప్రాగ్భక్తే ద్వే విభీతకే, భుక్త్వా తు మధుసర్పిర్భ్యాం చత్వార్యామలకాని చ. ప్రయోజయేత్ సమామేకాం త్రిఫలాయా రసాయనమ్" (చి. అ. ౧) అనువాక్యముచేత కరక-తాని-ఉసిరికల మూటికి త్రిఫలమను సంజ్ఞను కంఠతః చెప్పియున్నారు. కావున నెచ్చటనైనను త్రిఫలశబ్దముచేత ఈమూటిసముదాయమే గ్రహింపబడును. ఇత్తెరంగుననే దశమూలశబ్దముచేతను, పఞ్చమూలశబ్దముచేతను ఆయాసాంకేతితమైన ద్రవ్యసముదాయమే గ్రహింపబడును.

పైజెప్పినరీతిగ సాంకేతితమైన త్రిఫలాదిశబ్దములను నిర్దేశించిన యోగములయందు పరిమాణమును అట్టి సాంకేతితద్రవ్యములలో ప్రత్యేకముగ నిర్ణయింపదగునా? లేక వేరువేరుద్రవ్యములకు నిర్ణయింపదగునా?యన్నచో భాగనిర్ణయ మిట్లెరుంగునది:— ఏస్థలమునందు ద్రవ్యమును ప్రధానముగజేసి నిర్ణయింపబడునో అచ్చట భాగము ఒక్కొక్క ద్రవ్యమునకును వేరువేరుగను గ్రహింపదగును. అట్లుగాక ప్రమాణమును ప్రధానముగజేసి నిర్దేశించినస్థలములయందు త్రిఫలాదిశబ్దములచేత ద్రవ్యసముదాయమునకే పరిమాణమును గ్రహింపవలయును. ఎట్లులన:—గుల్మచికిత్సితమున "నీలినీ త్రిఫలాం రాస్నాం.........పలికాని జలాఢకే" (చి. అ. ౫. శ్లో. ౧౦౬) అనుచోట నీలిన్యాదిద్రవ్యములు ప్రధానముగ నిర్దేశింపబడినవి. కావున త్రిఫలపదముచే బోధింపబడిన మూడుద్రవ్యములును తక్కినీలినిరాస్నాదులవోలె వేరువేరుగ నొక్కొక్కపలమును గ్రహింపవలయును.

మరియు "త్రిఫలాయాః త్రయోభాగాః త్రయః త్రికటుకస్య చ" (చి. అ. ౧౬.) "త్ర్యూషణా త్రిఫలాకల్కబిల్వమాత్రం" ఇవి మున్నగుస్థలములయందు భాగములు ప్రధానముగ నిర్దేశింపబడినవిగాని ద్రవ్యములు ప్రధానముగ నిర్దేశింపబడలేదు. కావున అచ్చట త్రిఫలాసముదాయముచేరి మూడుభాగములనియు త్రికటుకసముదాయము చేరి మూడుభాగములనియు అర్థము చేయవలయును. "త్రిఫలాయాః" యని షష్ఠీనిర్దేశముచేత "రాజ్ఞః పురుషః" ఇత్యాదిస్థలములవలె ద్రవ్యవాచకమైన త్రిఫలాశబ్దము అప్రధానము కావున ఇచ్చట సముదాయమునకు భాగనిర్ణయ మేర్పడును. ఇత్తెరంగున నే దశమూల, పఞ్చమూలాది సాంకేతికశబ్దములను ప్రయోగించినస్థలములయందును ప్రాధాన్యమునుబట్టి భాగనిర్ణయము అచ్చటచ్చట చేయందగును.)

మహాకల్యాణఘృతము.

మూ. ఏభ్య ఏవ స్థిరాదీని జలే పక్త్వైకవింశతిమ్. 56
రసే తస్మిన్పచేత్ సర్పిః గృష్టిక్షీరే చతుర్గుణే,
వీరాద్విమాషకాకోలీ స్వయంగుప్తర్షభర్ధిభిః. 57
మేదయా చ సమైః కల్కైః తత్స్యాత్కల్యాణకం మహత్,
బృంహణీయవిశేషేణ సన్నిపాతహరం పరమ్. 58

(ఇతి మహాకల్యాణకం ఘృతమ్.)

వ్యా. పైజెప్పబడిన కల్యాణయోగమునందు "స్థిరానతం" అనునది మొదలు "చన్దనపద్మకా" అనునంతవరకు చెప్పబడిన ద్రవ్యముల నిరువదియొక్కటి మాత్రము చేర్చి కషాయమును సిద్ధముచేసి వడగట్టి యాకషాయము నాల్గుపాళ్లును, తొలియీతయీనిన ఆవుయొక్కపాలు నాలుగుపాళ్లును ఘృతము నొక్కపాలును చేర్చి అందు క్షీరకాకోలి, మినుము, అడవిమినుము, కాకోలి, దూలగొండి, ఋషభకము, ఋద్ధి, మేద వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి కల్కముచేసి ఘృతమున కలిపి ఘృతపాకవిధి ననుసరించి పక్వముచేయునది. ఇది మహాకల్యాణఘృత మనబడును. ఈఘృతము పైజెప్పిన గుణములు గల్గుటయేకాక విశేషముగ శరీరపుష్టిని కల్గించును. సన్నిపాతముల నన్నిటిని హరించును.

కల్పనావిధి:—పైయోగమునచెప్పబడిన ఇరువదియెనిమిదికల్కద్రవ్యములలో తొలుత నేడుద్రవ్యములను వదలి "స్థిరానతం" అని చెప్పబడిన ముయ్యాకుపొన్న మొదలగు నిరువదియొక ద్రవ్యములను చేర్చి పదునారుప్రస్థముల నీళ్లుపోసి నాల్గవపాలు

(4 నాల్గు ప్రస్థములు) మిగులునట్లు కషాయముకాచి వడగట్టి యుంచుకొనునది. క్షీరకాకోలి మున్నగు ద్రవ్యము లెనిమిదియుఁ జేరి నాల్గుపలము లుండునట్లు ఒక్కొక్కదానిని రెండేసి కర్షములవంతు చేర్చి కల్కముచేసినచో ప్రస్థపరిమితమైన ఘృతమునకు నాల్గవవంతు కల్కమగును. ఈకల్కమును పైజెప్పినకషాయమును, (కషాయమునకు సమభాగమైన) ఆవుపాలను వీనినన్నిటి నొకటిగజేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయవలయును. ఇట్లు కల్పించినచో ఘృతమునకు నాల్గవపాలు కల్కంబును, నాలుగింతలు కషాయంబును, కషాయమునకు సమభాగము క్షీరంబును ఏర్పడును. మఱియు నిచ్చట కషాయమునకు భాగనిర్ణయము చెప్పకున్నను క్షీరసాహచర్యముచే క్షీరమునువోలె ఘృతమునకు చతుర్గుణ మని తెలియునది.

మహాపైశాచికఘృతము.

మూ. జటిలాం పూతనాం కేశీం చారటీం మర్కటీం వచాం,
త్రాయమాణాం జయాం వీరాం చోరకం కటురోహిణీమ్. 59
కాయస్థాం సూకరీం ఛత్రామతిఛత్రాం పలఙ్కషాం,
మహాపురుషదన్తాం చ వయఃస్థాం నాకులీద్వయమ్. 60
కటమ్భరాం వృశ్చికాలీం స్థిరాం చాహృత్య తైర్ఘృతం,
సిద్ధం చాతుర్థకోన్మాదగ్రహాపస్మారనాశనమ్. 61
మహాపైశాచికం నామ ఘృతమేతద్యథాఽమృతం,
బుద్ధిస్మృతికరం చైవ బాలానాం చాఙ్గవర్ధనమ్. 62
(ఇతి మహాపైశాచికం ఘృతమ్.)

వ్యా. జటామాంసి, కరక్కాయలు, గంధమాంసి, మునుగుదామర, దూలగొండి, వస, కలుక్రానుగ, చిరునెల్లి, క్షీరకాకోలి, కచోరములు, కటుకరోహిణి, తిప్పతీగ, నేలతాడిగడ్డలు, దనియాలు, సదాపవిత్తులు, గుగ్గిలము, పిల్లిపీచర, ఉసిరికకాయలు లేక (పిన్నయేలకులు), సన్నరాష్ట్రము, దుంపరాష్ట్రము, గొంతెమగోరు, తెలుమణిచెట్టు, ముయ్యాకుపొన్న, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి కల్కముచేసి కల్కమునకు నాల్గు భాగములు ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు జలమును జేర్చి పక్వము జేయునది. ఇది మహాపైశాచికఘృత మనబడును. అమృతమునుబోలి యుత్తమమైనది. దీనిని సేవించినచో చాతుర్థికజ్వరములును, ఉన్మాదములును, గ్రహములును, అపస్మారములును నశించును. బుద్ధియు, జ్ఞాపకశక్తియు కల్గును. పసిబాలులకు శరీరమును పెంచును.

లశునాదిఘృతము.

మూ. లశునానాం శతం త్రింశదభయా త్ర్యూషణాత్పలం,
గవాం చర్మమసీప్రస్థో ద్వ్యాఢకం క్షీరమూత్రయోః. 63
పురాణసర్పిషః ప్రస్థః ఏభిస్సిద్ధం ప్రయోజయేత్,
హిఙ్గుచూర్ణపలం శీతే దత్వా చ మధుమానికామ్. 64
తద్దోషాగన్తుసంభూతానున్మాదాన్విషమజ్వరాన్,
అపస్మారాంశ్చ హన్త్యాశు పానాభ్యఞ్జననావనైః. 65
(ఇతి లశునాద్యం ఘృతమ్.)

వ్యా. వెల్లుల్లిగడ్డలు (100) నూరు, కరక్కాయలు (30) ముప్పది, త్రికటుకములు (శుంఠి, పిప్పలి, మిరియాలు), చేరి ఒకపలము, ఆవులచర్మముయొక్కమసియొక ప్రస్థము, క్షీరము, మూత్రమును చేరి రెండాఢకములు, ప్రాతనెయ్యి యొకప్రస్థము, వీనినన్నిటిని చేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి అందు ఇంగువచూర్ణమును ఒకపలమును చేర్చి చల్లారినపిదప ఒక్కమానిక (యెనిమిదిపలములు) తేనెను కలిపి యుంచునది. ఇది లశునాద్యఘృతమని చెప్పబడును. దీనిని సేవించినచో త్రిదోషములచేతను, ఆగంతుక కారణములచేతను కల్గినయున్మాదములును, విషమజ్వరములును, అపస్మారములును, శీఘ్రముగ హరించును. ఈఘృతమును పానమునకును, అభ్యంగనమునకును, నస్యమునకు నుపయోగించునది. ఇచ్చట "త్ర్యూషణాత్పలం" అనుచో త్ర్యూషణద్రవ్యములు అప్రధానములుగ నిర్దేశింపబడినవిగాన త్రికటుకసముదాయము చేరి ఒకపలమని యర్థము చేయనగును.

ద్వితీయలశునాదిఘృతము.

మూ. లశునస్యావినష్టస్య తులార్ధం నిస్తుషీకృతం,
తదర్ధం దశమూలస్య ద్వ్యాఢకేఽపాం విపాచయేత్. 66
పాదశేషే ఘృతప్రస్థం లశునస్య రసం తథా,
కోలమూలకవృక్షామ్లమాతులుఙ్గార్ద్రకై రసైః. 67
దాడిమాంబుసురామస్తుకాఞ్జికైస్తైస్తదర్థికైః,
సాధయేత్త్రిఫలాదారులవణవ్యోషదీప్యకైః. 68
యమానీచవ్యహిఙ్గ్వమ్లవేతసైశ్చ పలార్థికైః,
సిద్ధమేతత్పిబేత్, శూలగుల్మార్శోజఠరాపహమ్. 69

బ్రధ్న పాణ్డ్వామయప్లీహా యోనిదోషజ్వర క్రిమీన్,
వాతశ్లేష్మామయాన్సర్వానున్మాదాంశ్చాపకర్షతి. 70
(ఇత్యపరం లశునాద్యం ఘృతమ్.)

వ్యా. చెడక రసవంతముగనుండు వెల్లుల్లిపాయలను పొట్టొలిచి యేబదిపలములును దశమూలములసముదాయము ఇరువదియైదుపలములును, రెండు ఆఢకముల (128 పలముల) నీళ్లలో వేసి నాల్గవపాలు (32 పలములు) మిగులునట్లు కషాయము కాచి వడకట్టి యుంచునది. ఒకప్రస్థము (16 పలములు) ఘృతమును చేర్చి, అందు వెల్లుల్లి పాయలరసము, రేగుపండ్లరసము, ముల్లంగిరసము, చింతపండురసము, మాదీఫలరసము, అల్లపురసము, దానిమ్మపండ్లరసము, సురామద్యముయొక్క పై తేట, పులిగంజి వీనిని ఒక్కొక్కదానిని కషాయమునకు అర్ధభాగముగ (ఒక్కొక్క ప్రస్థము) వంతున పై జెప్పిన ఘృతమున జేర్చి; అందు త్రిఫలములు, దేవదారుచెక్క, సైంధవలవణము, త్రికటుకములు, ఓమము, కురాసానియోమము, చవ్యము, ఇంగువ, అమ్లవేతసము వీనిని ప్రత్యేకము అర్ధపలమువంతు కల్కము చేసి చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇది యును లశునాదిఘృత మనబడును. దీనిని అగ్నిబలానుసారముగ సేవించినయెడ శూలము, గుల్మము, అర్శోరోగము, ఉదరరోగము (మహోదరము), బ్రధ్నము (అండవృద్ధి), పాండురోగము, ప్లీహావృద్ధి, యోనిదోషము, జ్వరములు, క్రిమిరోగములు, వాతశ్లేష్మ రోగములు, ఉన్మాదము వీనినన్నిటిని హరించును.

కొన్నిఘృతయోగములు.

మూ. హిఙ్గునా హిఙ్గుపర్ణ్యా చ, సకాయస్థపయస్థయా,
సిద్ధం సర్పిర్హితం, తద్వద్వయఃస్థాహిఙ్గురోచకైః. 71
కేవలం సిద్ధమేభిర్వా పురాణం పాయయేద్ఘృతం,
పాయయిత్వోత్తమాం మాత్రాం శ్వభ్రే,రుద్ధ్యాద్గృహేఽపి వా.

వ్యా. ఇంగువను, ఇంగువచెట్టుయొక్క ఆకులను చేర్చియైనను; సన్నయేలకులను, సరస్వతియాకును చేర్చియైనను; సన్నయేలకులను, ఇంగువను, సౌవర్చలలవణమును చేర్చియైనను పక్వముచేయబడిన ఘృతమును పానముచేసినచో నున్మాదములు హరించును. మరియు పైజెప్పినరీతిగ ద్రవ్యములను చేర్చి కాచబడిన ప్రాతనేతిసైనను, లేక కేవలము ప్రాతనేతినిమాత్రముసైనను ఉత్తమమాత్రగ త్రాగించి (త్రాగి) గోతియందైనను చీకటి యింటియందైనను ఉన్మాదరోగి నుంచవలెను.

పురాణఘృతగుణము.

మూ. విశేషతః పురాణం చ ఘృతం తం పాయయేద్భిషక్,
త్రిదోషఘ్నం పవిత్రత్వాత్ విశేషాద్గ్రహనాశనమ్. 72

వ్యా. మరియు నున్మాదరోగికి మిక్కిలి ప్రాతదియగుఘృతమును పలుమారు త్రాగించవలెను. అయ్యది మిక్కిలి పరిశుద్ధమగుటంజేసి వాతాదిత్రిదోషములను హరించును. విశేషముగ గ్రహముల పారందోలును.

దశవర్ష-శతవర్షస్థితపురాణఘృతములు, వానిగుణములు.

మూ. గుణకర్మాధికం పానాత్ ఆస్వాదాత్ కటుతిక్తకం,
ఉగ్రగన్ధం పురాణం స్యాత్ దశవర్షస్థితం ఘృతమ్. 73
లాక్షారసనిభం శీతం తద్ధి సర్వగ్రహాఽపహం,
మేధ్యం విరేచనేష్వగ్ర్యం ప్రపురాణమతః పరమ్. 74
నాఽసాధ్యం నామ తస్యాస్తి యత్స్యాద్వర్షశతస్థితం,
దృష్టం స్పృష్టమథాఘ్రాతం తద్ధి సర్వగ్రహాపహమ్. 75
అపస్మారగ్రహోన్మాదవతాం శస్తం విశేషతః,

వ్యా. పదిసంవత్సరములకాలము ప్రాతబడినఘృతము ఆస్వాదించినచో కటుతిక్తములుకల్గి తీవ్రమైన వాసనకల్గియుండును. దీనిని త్రాగినయెడ మిక్కిలి గుణప్రదమై చక్కగ పనిచేయును. దీనిని చూచుటకు లక్కద్రవమునుబోలె రంగుకల్గి శీతవీర్యము కల్గి సర్వగ్రహముల పారందోలుప్రభావముతో కూడియుండును. ఇదియే పురాణ ఘృతము.

అంతకుపై నూరుసంవత్సరములకాలము గడచినఘృతము ప్రపురాణఘృత మన బడును. ఇది మేధను (బుద్ధిని) దృఢపరచును. విరేచనద్రవ్యములలో నుత్తమము. ఈ ఘృతమునకు సాధింపరాని దెద్దియు నుండదు. దీనినిచూచినను తాకినను మూర్కొనినను సర్వగ్రహముల పారందోలును. కావున నిది అపస్మారము, గ్రహములు, ఉన్మాదము మున్నగు మానసికరోగములు కలవారికి చాల ప్రశస్తముగ నుండును.

ఉన్మాదమున కంజనాదివిధులు.

మూ. ఏతానౌషధయోగాన్వా విధేయత్వమగచ్ఛతి. 76
అఞ్జనోత్సాదనాలేపనావనాదిషు యోజయేత్,

వ్యా. పైజెప్పబడిన చికిత్సలచే నున్మాదము లొంగక నివర్తించకుండునెడ నీక్రింద చెప్పబడు నౌషధయోగములను అంజనమునకును, ఉద్వర్తనమునకును, ఆలేపనమునకును, నస్యము మున్నగువానిని చేయుట కుపయోగింపనగును.

ఉన్మాదమున శిరీషాదినస్య-అంజనములు.

మూ. శిరీషో మధుకం హిఙ్గు లశునం తగరం వచా. 77
కుష్ఠం చ బస్తమూత్రేణ పిష్టం స్యాన్నావనాఞ్జనం,

వ్యా. దిరిసెనపువిత్తు, అతిమధురము, ఉల్లిపాయలు, గ్రంథితగరము,వస, చెంగల్వకోష్టు, వీనిని మేకపంచితమునుబోసి నూరి యున్మాదరోగికి నస్యమును అంజనమును చేయవలెను.

ఉన్మాదమున నస్యాంజనములకు వ్యోషాదియోగము.

మూ. తద్వద్వ్యోషం హరిద్రే ద్వే మఞ్జిష్ఠాహిఙ్గుసర్షపాః. 78
శిరీషబీజం చోన్మాదగ్రహాఽపస్మారనాశనమ్,

వ్యా. త్రికటుకములు, పసుపు, మ్రానిపసుపు, మంజిష్ఠి, ఇంగువ, తెల్లావాలు, దిరిసెనపువిత్తు, వీనినన్నిటిని చేర్చి పైజెప్పినవిధముగ మేకపంచితమున నూరి కణికలుచేసి నస్య-అంజనములు చేసినయెడ నున్మాదంబును,గ్రహంబులును,అపస్మారంబును నివర్తించును.

అపామార్గాదిఅంజనము.

మూ. పిష్ట్వా తుల్యమపామార్గం హిఙ్గ్వాలం హిఙ్గుపత్రికామ్. 79
వర్తిస్స్యాత్ మరిచార్ధాంశా పిత్తాభ్యాం గోసృగాలయోః,
తయాఽఞ్జయేదపస్మారభూతోన్మాదజ్వరార్దితాన్. 80
భూతార్తానమరార్తాంశ్చ నరాంశ్చైవ దృగామయే,

వ్యా. ఉత్తరేణి, ఇంగువ, హరిదళము, హింగుపత్రి, వీనిని సమభాగములుగను గ్రహించి, వీనిసముదాయమున కర్ధభాగము మిరియాలును జేర్చి గోవుయొక్కయు నక్కయొక్కయు పిత్తద్రవముల జేర్చి నూరి వర్తి(కణిక)చేసి నీడ నెండించి కండ్లకు కలికము వేసినయెడ అపస్మారము భూతోన్మాదములు జ్వరములును నశించును. మరియు భూతావేశముకలవారును దేవగ్రహపీడితులు కంటిరోగములయందును పైజెప్పిన యంజనము నుపయోగించునది.

అంజనమునకు మరీచయోగము.

మూ. మరిచం చాతపే మాసం సపిత్తం స్థితమఞ్జనమ్. 81

వైకృతం పశ్యతః కార్యం దోషభూతహతస్మృతేః,

వ్యా. మిరియాలను గోపిత్తద్రవమున నానబెట్టి యొకమాసము ఎండలో (సూర్య పుటమున) బెట్టి కండ్లకు కలికము బెట్టినయెడ వాతాదిదోషప్రకోపముచేనైనను భూతావేశముచేనైనను స్మృతితప్పి యొడలెరుంగక యుండుట నివర్తించును. వికృతముగ వెఱ్ఱి చూపు చూచువారి కిది చాల మంచిది.

అపస్మారాదులయందు పానాదులకు సిద్ధార్థకాదియోగము.

మూ. సిద్ధార్థకో వచా హిఙ్గు కరఞ్జో దేవదారు చ. 82
మఞ్జిష్ఠా త్రిఫలా శ్వేతా కటభీత్వక్ కటుత్రికం,
సమాంశాని ప్రియఙ్గుశ్చ శిరీషో రజనీద్వయమ్. 83
బస్తమూత్రేణ పిష్టోఽయ మగదః పానమఞ్జనం,
నస్యమాలేపనం చైవ స్నానముద్వర్తనం తథా. 84
అపస్మారవిషోన్మాదకృత్యాఽలక్ష్మీజ్వరాపహః,
భూతేభ్యశ్చ భయం హన్తి రాజద్వారే చ శస్యతే. 85
సర్పిరేతేన సిద్ధం వా సగోమూత్రం తదర్థకృత్,

వ్యా. తెల్లావాలు, వస, ఇంగువ, కానుగవిత్తులు, దేవదారుచెక్క, మంజిష్ఠి, త్రిఫలములు, తెల్లదింటెన, జ్యోతిష్మతి (మెరపుతీగె-నల్లగుని) పట్ట, త్రికటుకములు, ప్రేంకణము, కానుగగింజలు, పసుపు, మ్రానిపసుపు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి మేకపంచితమున నూరియుంచునది. ఇయ్యది విషహరమగు నౌషధము. ఈయౌషధమును పానమునకును, అంజనమునకును, నస్యమునకును, ఆలేపనమునకును, స్నానోదకమున జేర్చుటకును, ఉద్వర్తన (నలుగుపెట్టుట) మునకును, ఉపయోగించినయెడ, అపస్మారము, విషము, ఉన్మాదము, అభిచారికప్రయోగములు, అలక్ష్మి, జ్వరము, భూతావేశము, వీని నన్నిటిని హరించును. దీనిని అంజనముగ నుపయోగించి రాజస్థానమునకు బోయినచో రాజు తనకు వశ్యుడై యుండి కార్యములన్నియు జయించకలడు.

మరియు పైజెప్పినద్రవ్యములను కల్కముగ జేర్చి ఘృతమునకు నాల్గింతలు గోమూత్రమును కలిపి పానాంజనాదుల కుపయోగించినను పైజెప్పిన యపస్మారాదుల హరించును.

వాత-కఫజోన్మాదమున ధూమపానవిధి.

మూ. ప్రసేకే పీనసే గన్ధైః ధూమవర్తిం కృతాం పిబేత్. 86

వై రేచనికధూమోక్తైః శ్వేతాద్యైశ్చా సహింగుభిః,
శల్లకోలూకమార్జారజమ్బూకవృకబస్తజైః. 87
మూత్రపిత్తశకృల్లోమనఖైః చర్మభిరేవ చ,
సేకాఞ్జనం ప్రధమనం నస్యం ధూమం చ కారయేత్. 88
వాతశ్లేష్మాత్మకే ప్రాయః;

వ్యా. ఉన్మాదరోగమునందు నోట జొల్లుకారుచున్నను, పీనసమునందును, సూత్రస్థానమున "గన్ధాశ్చాగరుపత్రాద్యాః" అని యుపక్రమించి చెప్పబడిన అగరు మున్నగు గంధద్రవ్యములచేనైనను, "శ్వేతాజ్యోతిష్మతీచైవ...... ధూమశ్శీర్ష విరేచనః" (సూ. అ. 5. శ్లో. 25) అని చెప్పబడినది. తెల్లదింటెన, మాల్కంగుని, మున్నగు శిరోవిరేచన ద్రవ్యములచేనైనను; ఇంగువనుకూడ చేర్చి విధ్యుక్తప్రకారము ధూమవర్తిని సిద్ధముచేసి పొగపీల్చవలయును. మరియు ముండ్లపంది, గుడ్లగూబ, పిల్లి, నక్క, తోడేలు, గొఱ్ఱె, ఈజంతువులయొక్క మూత్రము, పిత్తము, పురీషము (పేడ), రోమములు, గోళ్లు, చర్మము వీనిలో యథాసంభవముగ గ్రహించి సేకమునకును, అంజనమునకును, ధమననస్యమునకును పొగ వేయుటకును నుపయోగింపనగును. ఈధూమపానయోగమును ప్రాయికముగ వాతశ్లేష్మములచే గల్గినయున్మాదముల కుపయోగించునది.

పైత్తికోన్మాదమున తిక్తకాదిఘృతము.

మూ. పైత్తికే తు ప్రశస్యతే. 89
తిక్తకం జీవనీయం చ సర్పిః స్నేహశ్చ మిశ్రకః,
శీతాని చాన్నపానాని మధురాణి మృదూని చ (లఘూని చ). 90

వ్యా. పిత్తోన్మాదమునందు మహాతిక్తఘృతమునైనను, వాతరక్తచికిత్సితమున చెప్పబడిన జీవనీయఘృతమునైనను, గుల్మచికిత్సితమున చెప్పిన మిశ్రకస్నేహమునైనను, పానాదుల కుపయోగించునది. మరియు గుణవీర్యస్పర్శములచే శీతములగు మధురములైన యన్నపానములను, మృదువుగనుండు తేలికగ జీర్ణములగు నన్నపానాదుల నుపయోగింపదగును.

ఉన్మాదమున సిరావ్యధనవిధి.

మూ. శఙ్ఖకేశాన్తసంధౌ వా మోక్షయేత్ జ్ఞో భిషక్సిరాం,
ఉన్మాదే విషమే చైవ జ్వరేఽపస్మార ఏవ చ. 91

వ్యా. కణతలకును, తలవెంట్రుకలకును, సంధియందుండు సిరలు వ్యధనముచేసి రక్తమును విధ్యుక్తప్రకారము వెడలింపవలయును. ఈసిరావ్యధనమును ఉన్మాదము నందును, విషమజ్వరమునందును, అపస్మారమునందును చేయందగును. (ఇచ్చట సుశ్రుతమున చెప్పబడినవిధిప్రకారము సిరావ్యధనము చేయదగును.)

ఉన్మాదనివృత్త్యుపాయము.

మూ. ఘృతమాంసవితృప్తం వా నివాతే స్థాపయేత్సుఖం,
త్యక్త్వా మతిస్మృతిభ్రంశం సంజ్ఞాం లబ్ధ్వా ప్రముచ్య(బుధ్య)తే.

వ్యా. మరియు నున్మాదరోగికి ఘృతముతోకూడిన మాంసమును తృప్తిగబెట్టి గాలి లేకుండ నొకగదిలో సుఖముగ నుంచవలయును. అట్లు చేసినచో బుద్ధిభ్రంశమును, చిత్తభ్రమము, పూర్తిగ వదలి మంచిజ్ఞానముకలిగి యున్మాదముచే విడువబడును.

ఇచ్చట "నివృత్తవిషమద్యో యః.........సత్త్వవాన్ న స యుజ్యతే" అను శ్లోకముచేత నున్మాదరోగికి మాంసభక్షణమును నిషేధించి యున్నది. అట్లు "ఘృతమాంస వితృప్తం" అని మాంసభక్షణము విధించుట యెట్లు సంగతమగును? అన్నచో ఉన్మాద రోగమునందు అవస్థాభేదమునుబట్టి యొకసమయమున మాంసభక్షణ మావశ్యకమగునని ఇచ్చట విధింపబడినది. భయహర్షాదులు ఉన్మాదమునకు హేతువులుగనున్నను చికిత్సా ప్రస్తావమున "సాన్త్వనం హర్షణం భయం" అని భయాదులును అవస్థాభేదములచే పైజెప్పిన న్యాయము ననుసరించి యున్మాదనివర్తకములగును కావున ఇచ్చట మాంసభక్షణ విధి విరుద్ధముకాదని యెరుంగునది.

ఉన్మాదనివర్తనోపాయములు.

మూ. ఆశ్వాసయేత్సుహృద్వా తం వాక్యైః ధర్మార్థసంహితైః,
బ్రూయాదిష్టవినాశం వా దర్శయేదద్భుతాని వా. 93
బద్ధం సర్షపతైలాక్తం న్యసేద్వోత్తానమాతపే,
కపికచ్ఛ్వాథ వా తప్తైః లోహతైలజలైః స్పృశేత్. 94
కశాభిస్తాడయిత్వా వా సుబద్ధం విజనే గృహే,
రున్ధ్యాచ్చేతో హి విభ్రాన్తం ప్రజత్యస్య తథా శమమ్. 95

వ్యా. మిక్కిలి స్నేహితుడైన యాప్తుడు ధర్మార్థములతోకూడిన ప్రియవాక్యములచే నున్మాదరోగిని యూరడించవలెను. లేక వానికి చాల ప్రియమైనజనులైనను, వస్తువులైనను, పోయినవని వానికి చెప్పవలయును. మనస్సున కాశ్చర్యమును కల్గించువిషయ

ములనైన జూపవలయును. లేక ఆవనూనెను వానిశరీరమునకెల్ల పూసి కాలు
కదలకుండ గట్టిగ కట్టి కటికియెండలో వెలికిల పరుండబెట్టవలయును. లేక దురద
యాకును శరీరముపై పూయవలయును. లేక ఇనపఖడ్డీలనైనను, తైలమునైనను,
నైనను, మిక్కిలి వేడియగునట్లు నిప్పునకాచి వానిశరీరముపై తాకించవలయును.
లేనియింటియందు గుంజకు విరగకట్టి కొరడాలతో కొట్టవలయును. ఇట్టి యు
ములుజేసినయెడ నున్మాదరోగికి చెదరిపోయినమనస్సు మరల శాంతినొంది యథ
నుండును.

⟵ ఉన్మాదరోగికి మనశ్శాంతికై భయోపాయములు. ⟶

మూ. సర్పేణోద్ధృతదంష్ట్రేణ, దన్తైః సింహైర్గజైశ్చ తం,
త్రాసయేచ్ఛస్త్రహస్తైర్వా తస్కరైః శత్రుభిస్తథా.
అథ వా రాజపురుషా బహిర్నీత్వా సుసంయతం,
త్రాసయేయుర్వధేనైనం తర్జయన్తో నృపాజ్ఞయా
దేహదుఃఖభయేభ్యో హి పరం ప్రాణభయం స్మృతం,
తేన యాతి శమం తస్య సర్వతో విప్లుతం మనః.

వ్యా. మరియు పాములను వానికోరల నూడబెరికి చూపియైనను; సింహమ
ఏనుగలను, చూపియైనను; కత్తి మున్నగునాయుధముల చూపియైనను; దొంగలను
ల చూపియైనను; ఇదిగో నిన్ను చంపెదము అని యున్మాదరోగిని భయపెట్టవల
లేక యున్మాదరోగిని నిర్జనప్రదేశమునకు తీసికొనిపోయి గట్టిగ కట్టి రాజభటులు మ
గారియాజ్ఞ చొప్పున నిన్ను చంపెద మని భయపెట్టవలయును. ఇట్టి యుపాయ
యున్మాదరోగము శమించును.

లోకమున శరీరమునకు బాధకలిగించుపనులకంటె ప్రాణముల కపాయ
కల్గించుభయము మిక్కిలి గొప్పదిగావున అట్టి ప్రాణాపాయకరములగు నుపాయ
భయపెట్టినయెడ మనస్సు చంచలమై సిరంకుశముగ వ్యాపించుచున్నది మరల స
తమై శాంతినొందును. కావున పైజెప్పినరీతిగ ప్రాణభయమును చూపవలయునని భ

⟵ ఇష్టద్రవ్యనాశాదిజనితోన్మాదచికిత్స. ⟶

మూ. ఇష్టద్రవ్యవినాశాత్తు మనో యస్యోపహన్యతే,
తస్య తత్సదృశప్రాప్తిసాన్త్వాశ్వాసైః శమం నయేత్.
కామశోకభయక్రోధహర్షేర్ష్యాలోభసంభవాన్,
పరస్పరప్రతిద్వన్ద్వైరేభిరేవ శమం నయేత్.

వ్యా. తనకిష్టమైనవస్తువు నశించుటచే కల్గినయున్మాదమునందు వాస్తవముగ నాద్రవ్యమును మరల సంపాదింప తరముగాకున్నను దానికి సమానమైన వేరొండు దానిని వానికిచ్చి ఓర్పుచెప్పి సముదాయించినచో నయ్యది శమించును. మరియు, కామము, శోకము, భయము, క్రోధము, సంతోషము, ఈర్ష్య (ఓర్వలేనితనము), లోభము, అను నీ కారణములచేకల్గిన యున్మాదమును ఈకారణములలో నాయాదానికి విరుద్ధమైన వేరొండు కారణముచేతనే శమింపజేయనగును. (కామముచే కల్గినయున్మాదమును శోకమును కల్గించియు, భయముచే కల్గినయున్మాదమున క్రోధమును చూపియు ఇత్తెరంగున పరస్పరవిరుద్ధములైన మనోవ్యాపారముల గల్గించి మనశ్శాంతిని పొందింపవలయునని భావము. మరియు నున్మాదములు వాత-పిత్త-కఫ-సన్నిపాత-ఆగంతురూపములగు కారణములచే నైదువిధములని చెప్పబడినది. ఇచ్చట కామశోకాదికారణములచే మరికొన్ని యున్మాదముల జూపి చికిత్స విధింపబడుట యెట్టులన:—ఉన్మాదసామాన్యమున "భయహర్ష పూర్వో మనోభిఘాతః" అని భయాదులచే మనోభిఘాతము గల్గుట యున్మాదకారణమని చెప్పబడినది కావున అట్టి భయశోకాదులచే జనించు నున్మాదములకూడ సంగ్రహసూత్రమున నిర్దేశింపబడినవి. మరియు అట్టి భయశోకాదులు వాతప్రకోపములకు కారణములగుటంజేసి వానిచే గల్గు నున్మాదములన్నియు వాతోన్మాదముననే యంతర్భూతములగును. కావున ఐదున్మాదములను నియమమునకు భంగములేదని యెరుంగునది.)

ఉన్మాదచికిత్సాయుక్తి.

మూ. బుద్ధ్వా దేశం వయః సాత్మ్యం దోషం కాలం బలాబలే,
చికిత్సితమిదం కుర్యాదున్మాదే భూతదోషజే. 101

వ్యా. దేవాదిగ్రహములచేతను, వాతాదిదోషములచేతను సంభవించినయున్మాదములయందు జాంగలాదిదేశభేదమును, బాల్యాదివయోభేదమును, సాత్మ్యమును, శీతోష్ణకాలభేదమును, రోగియొక్క బలాబలమును వీనినన్నిటిని చక్కగ గమనించి పైజెప్పిన చికిత్సలలో తత్తదుచితమైన చికిత్సను చేయందగును.

దేవాదిగ్రహోన్మాదమున చికిత్సావిధానము.

మూ. దేవర్షిపితృగన్ధర్వైః ఉన్మత్తస్య తు బుద్ధిమాన్,
వర్జయేదంజనాదీని తీక్ష్ణాని క్రూరకర్మ చ. 102
సర్పిష్పానాది తస్యేహ మృదుభైషజ్యమాచరేత్,
పూజాం బల్యుపహారాంశ్చ మన్త్రాఞ్జనవిధీం స్తథా. 103

శాన్తికర్మేష్టిహోమాంశ్చ జపస్వస్త్యయనాని చ,
వేదోక్తాన్ నియమాంశ్చాపి ప్రాయశ్చిత్తాని చాచరేత్. 104
భూతానామధిపం దేవమీశ్వరం జగతః ప్రభుం,
పూజయన్ ప్రయతో నిత్యం జయత్యున్మాదజం భయమ్. 105

వ్యా. మరియు దేవతలు, ఋషులు, పితృదేవతలు, గంధర్వులు, అను నీగ్రహ భేదములచే గల్గినయున్మాదములయందు బుద్ధిమంతుఁడగు వైద్యుడు తీక్ష్ణమైన అంజనములు మున్నగువానిని తాడనము మొదలగు క్రూరమయినపనులను చేయంజనదు. అట్టి గ్రహములయందు ఘృతపానము మున్నగు మృదువైనయౌషధములును; పూజ, బల్యుపహారములు; మంత్రతంత్రవిధి, మృదువైన అంజనములు, శాంతికర్మలు, ఇష్టిహోమాదులు, జపతపంబులు, స్వస్తివాచనంబులు, వేదవిహితములగు నియమంబులు, ప్రాయశ్చిత్తంబులు మున్నగువానిని నాచరింపదగును.

మరియు సకలభూతముల కధిపతియు ప్రపంచములకెల్ల (శుభమునొనఁగూర్చి కాపాడువాడును అగుపరమేశ్వరుని నిశ్చలచిత్తముతో పూజించినయెడ వానియున్మాదముచే నొకప్పుడు భయము కలుగనేరదు.

భూతోన్మాదపహారదేవపూజాదివిధి.

మూ. రుద్రస్య ప్రమథా నామ గణా లోకే చరన్తి యే,
తేషాం పూజాం చ కుర్వాణ ఉన్మాదేభ్యః ప్రముచ్యతే. 106
బలిభిర్మంగలైర్హోమైరోషధ్యగదధారణైః,
సత్యాచారతపోజ్ఞానప్రదాననియమవ్రతైః. 107
దేవగోబ్రాహ్మణానాఞ్చ గురూణాం పూజనేన చ,
ఆగంతుః ప్రశమం యాతి సిద్ధైర్మన్త్రౌషధైస్తథా. 108

వ్యా. మరియు రుద్రసంబంధమైన ప్రమథగణములు, లోకమున సంచరించుచుందురు. ఆట్టి గణదేవతలను పూజించినయెడ నున్మాదమును నివర్తించును. మరియు బలులు, మంగళకరమైనకృత్యములు, హోమములు వీనిచేయుట, ఓషధులను, గ్రహముల నివర్తింపజేయుఔషధములను ధరించుట, సత్యము, ఆచారము, తపస్సు, పారమార్థికజ్ఞానము, దానము, నియమవ్రతములు, వీని నాచరించుట, దేవతలు, గోవులు, బ్రాహ్మణులు, గురువులు, వీరిని పూజించుట వీనిచేతనుకూడ ఆగంతూన్మాదము శమించును.

మరియు సిద్ధౌషధములచేతను, మంత్రములచేతనుగూడ నివర్తించును. (ఇచ్చట 'శాన్తికర్మేష్టిహోమాంశ్చ" అని యుపక్రమించి చెప్పబడినది దైవవ్యపాశ్రయరూపమయిన చికిత్సయని యెరుంగునది.)

ఉన్మాదము అనుక్తచికిత్సాతిదేశము.

మూ. యచ్చోపదేక్ష్యతే కిఞ్చిదపస్మారచికిత్సితే,
ఉన్మాదే తచ్చ కర్తవ్యం సామాన్యాద్ధేతుదూష్యయోః. 109

వ్యా. ఉన్మాదములకు హేతువులు, మనోభిఘాతము మున్నగునవి. దూష్యము హృదయము అపస్మారమునందును హేతుదూష్యము లివియే యగును. కావున అపస్మారము నుద్దేశించి క్రిందచెప్పబడుచికిత్సయు నున్మాదమునందును చేయదగియుండును.

ఉన్మాదము జనింపకుండు నుపాయము.

మూ. నివృత్తామిషమద్యో యో హితాశీ ప్రయతః శుచిః,
నిజాగన్తుభిరున్మాదైః సత్త్వవాన్న స యుజ్యతే. 110

వ్యా. మద్యమాంసముల వదలి పథ్యములేసి యాహారముల జేయుచు ఇంద్రియముల నిగ్రహించి పరిశుద్ధఆచారములు గల్గి మనస్సును సత్త్వప్రధానముగ నుంచుకొని యుండువానిని నిజాగంతూన్మాదములు నొకప్పుడును చెంద నేరవు.

విగతోన్మాదలక్షణము.

మూ. ప్రసాదశ్చేన్ద్రియార్థానాం బుద్ధ్యాత్మమనసాం తథా,
ధాతూనాం ప్రకృతిస్థత్త్వం విగతోన్మాదలక్షణమ్. 111

వ్యా. ఇంద్రియార్థములైన శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములును, బుద్ధి-ఆత్మ-మనస్సులును, నిర్మలముగనుండి (వికృతిజెందకయుండి) రసాదిధాతువులును, వాతాదిదోషములును, సమస్థితినున్నయెడ యున్మాదముచే విడువబడినవాడని యెరుంగునది.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్రశ్లోకః.—

మూ. ఉన్మాదానాం సముత్థానం లక్షణం సచికిత్సితం,
నిజాగన్తునిమిత్తానాముక్తవాన్ భిషగుత్తమః. 112

వ్యా. నిజాగంతుభేదములచే రెండుతెరంగులైన యున్మాదములయొక్క వేరువేరు

కారణములును,వానిలక్షణములును, చికిత్సలును, వైద్యశ్రేష్ఠుడైన అగ్నివేశుండు ఉన్మాద చికిత్సితమను నీయధ్యాయమునందు విపులముగ జెప్పెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ఉన్మాదచికిత్సితం నామ నవమోఽధ్యాయః.

ఇత్తెరంగున అగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున ఉన్మాదచికిత్సితమనునది నవమాధ్యాయము సమాప్తము.

దశమాధ్యాయము

అవతరణిక:—రోగములయొుద్యోత్పత్తిక్రమమున "భయోత్త్రాసశోకైః ఉన్మాదానాం, వివిధాశుచిసంస్పర్శాత్ అపస్మారాణామ్" (ని. అ. ౮) అని యున్మాదమును చెప్పినపిదప అపస్మారము చెప్పబడినది.

మరియు నున్మాదమునుబోలె నపస్మారంబును మానసికరోగము. కావున నీరెండు సంబంధములచే నున్మాదానంతరము అపస్మారచికిత్సితము చెప్పబడును.

మూ. అథాఽతోఽపస్మారచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ఉన్మాదచికిత్సితమును జెప్పినపిదప నపస్మారచికిత్సితము భగవత్స్వరూపుడగు నాత్రేయు డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరింపబడును.

అపస్మారసంజ్ఞావ్యుత్పత్తి.

మూ. స్మృతేరపగమం ప్రాహురపస్మారం భిషగ్విదః,
తమః ప్రవేశం బీభత్సచేష్టం ధీసత్వసంప్లవమ్. 3

వ్యా. బుద్ధియు సత్వగుణంబును నశించుటవలన తమోగుణం బధికమై చీకటిలో నున్నవానివలె నేమియు నెరుంగక నోట నురుగువెడలుట, అవయవవిక్షేపము మున్నగు బీభత్సచేష్టలతో గూడి శరీరముపై స్మృతిలేకుండు నవస్థావిశేషము అపస్మార మనబడును. (అంగవిక్షేపాదిబీభత్సచేష్టలతోగూడి శరీరముపై స్మృతితప్పి యొడలెరుంగకుండుట అపస్మారస్వరూపమని భావము. స్మృతియొక్క అపాయము అపస్మారము అని యన్వర్థసంజ్ఞ.) వాగ్భటాచార్యులును "స్మృత్యపాయో హ్యపస్మారః" అని యీయర్థము నేచెప్పిరి.

సుశ్రుతాచార్యు లిట్లు-అన్వర్థతను చెప్పెను:—"స్మృతిర్భూతార్థవిజ్ఞానమపస్తత్పరివర్జనే, అపస్మార ఇతి ప్రోక్తః తతోఽయం వ్యాధిరన్తకృత్." కడచినవిషయముల దలంచు మనశ్శక్తిని పోగొట్టునది యపస్మారమని ఫలితార్థము.

అపస్మారము సంభవించుపురుషులు.

మూ. విభ్రాన్తబహుదోషాణాం అహితాఽశుచిభోజినామ్ (జనాత్),
రజస్తమోభ్యాం విహతే సత్త్వే దోషావృతే హృది. 4
చిన్తాకామభయక్రోధశోకోద్వేగాదిభిస్తథా,
మనస్యభిహతే నృణాం అపస్మారః ప్రవర్తతే. 5

వ్యా. ఉన్మాదమున వ్యాపించు అనేకదోషములు కల్గినవారును అపథ్యంబులును అపరిశుద్ధంబులును నగు నాహారముల భుజించువారును నగుమనుజులకు, రజస్తమోగుణముల చేత సత్త్వగుణము అభిహతమై, వాతాదిదోషములచే హృదయము వ్యాపింపబడి, చింత, కామము, భయము, క్రోధము, శోకము, ఉద్వేగము మున్నగువానిచే మనస్సు అభిఘాతము నొందియున్నపుడు పైవివరింపబడిన యపస్మారము సంభవించును.

అపస్మారసంప్రాప్తి.

మూ. ధమనీభిః శ్రితా దోషాః హృదయం పీడయన్తి హి,
సమ్పీడ్యమానో వ్యథతే మూఢో భ్రాన్తేన చేతసా. 6
పశ్యత్యసన్తి రూపాణి పతతి ప్రస్ఫురత్యపి,
జిహ్వాక్షిభ్రూః స్రవల్లాలః హస్తౌ పాదౌ చ విక్షిపన్. 7
దోషవేగే చ విహతే సుప్తవత్ ప్రతిబుధ్యతే,

వ్యా. హృదయస్థానమునందలి సంజ్ఞావహములగు ధమనులతోగూడి వాతాది దోషములు హృదయమును బాధించును. దానంజేసి మనుజుడు చాల బాధనొంది చంచలమైన మనస్సుకలవాడై యేమియు నెరుంగక లేనివికృతరూపముల జూచుచు కాళ్లుచేతుల విదిర్చుచు క్రిందపడును. ఆసమయమున నోటనుండి జొల్లుకార్చుచు నాలుకను కన్నులను కనుబొమలను వికృతముగ గదలించుచు హస్తపాదములను పలుదెరంగుల గదలించుచు నుండును. దోషములవేగము శమించినపుడు నిదురమేల్కాంచి లేచినవానివలె తెలివివచ్చి తటాలున లేచును.

ఇచ్చట వాతాదిదోషముల ప్రకోపకారణము లున్మాదమునకు జెప్పినవియే యగును. కావున వేరువేరుగ జెప్పలేదు. ఈవిషయము తొమ్మిదవయధ్యాయాంతమున

"యచ్చోపదేక్ష్యతే కిఞ్చిత్......సామాన్యాద్ధేతు దూష్యయోః." అనువాక్యముచే తంత్రకారులు సూచించిరి.

వాగ్భటాచార్యులు:—"ఉన్మాదవత్ ప్రకుపితైః చిత్తదేహగతైః మలైః" అని ముక్తకంఠముగ నుడివిరి. మరియు నున్మాదమునకన్న విశేషములగు హేతువులు "అహితాశుచిభోజనాత్" అని రెండు కారణములు పైని నిర్దేశింపబడినవి.

చతుర్విధాపస్మారభేదములు, అందు వాతికాపస్మారలక్షణము.

మూ. పృథగ్దోషైస్సమస్తైశ్చ వక్ష్యతే స చతుర్విధః. 8
కమ్పతే ప్రదశేద్దన్తాన్ ఫేనోద్వామీ శ్వసిత్యపి,
పరుషారుణకృష్ణాని పశ్యేద్రూపాణి చానిలాత్. 9

వ్యా. వాత-పిత్త - కఫములచే వేరువేరుగను, మూడిటి(సన్నిపాతము)సముదాయముచేతను జనించుటంజేసి యపస్మారము నాల్గు తెరంగులగును. అందు వాతాపస్మారమున శరీరము వణకును. పెటపెట పండ్లుకొరకును. నోట నురుగు వాంతి యగును. శ్వాసము తీవ్రముగ వెడలును. అగపడువస్తువులన్నియు పరుషంబులుగను, అరుణవర్ణంబులుగను, కృష్ణవర్ణంబులుగను కనబడును. (స్మృతితప్పి మైమరచునప్పుడు పైజెప్పినలక్షణములు కల్గి తటాలున క్రిందపడునని యర్థము.)

పైత్తికాపస్మారలక్షణము.

మూ. పీతఫేనాఙ్గవక్త్రాక్షః పీతాసృగ్రూపదర్శనః,
సతృష్ణోష్ణా (ష్ణా) నలవ్యాప్తలోకదర్శీ చ పైత్తికః. 10

వ్యా. పిత్తాపస్మారమున స్మృతితప్పుసమయమున నోట పచ్చనినురుగు వెడలును. శరీరంబును ముఖంబును కన్నులును పచ్చగ నుండును. కంటికగపడునవియన్నియు రక్తవర్ణముకలిసిన పసుపురంగు కల్గియున్నట్లగపడును. దప్పియు శరీరము ఆవిరివెడలునట్లు నుండును. లోకమెల్ల నిప్పుచే నాకర్షింపబడినట్లగపడును. (ఈలక్షణములబట్టి పిత్తాపస్మారమని యెరుంగునది.)

శ్లైష్మికాపస్మారలక్షణము.

మూ. శుక్లఫేనాఙ్గవక్త్రాక్షః శీతో హృష్టాఙ్గజో గురుః,
పశ్యన్ శుక్లాని రూపాణి శ్లైష్మికో ముచ్యతే చిరాత్. 11

వ్యా. కఫాపస్మారమున నోట తెల్లనినురుగు వెడలును, శరీరంబును ముఖంబును కన్నులును తెల్లనై, శరీరము చల్లబడి గగుర్పాటుతోగూడి బరువై వస్తువులనన్నిటిని

తెల్లనిదిగ చూచుచు, స్మృతితప్పును. ఇది శ్లేష్మమున గల్గినయపస్మారము. ఈయపస్మారమున చాలకాలము శరీరము తెలియక పడియుండును. (ఇచ్చట "శ్లైష్మికో ముచ్యతే చిరాత్" అని విశేషవిధిగ నిర్దేశించుటవలన వాత-పిత్తాపస్మారములయందు శీఘ్రముగ నొడలెరుంగునని తెలిసెడి).

సాన్నిపాతికాపస్మారము, అపస్మారసాధ్యాఽసాధ్యవిభాగము.

మూ. సర్వైరేతైస్సమస్తైస్తు లిఙ్గైః జ్ఞేయస్త్రిదోషజః,
అపస్మారస్సచాఽసాధ్యః యః క్షీణస్యాఽనవశ్చ యః. 12

వ్యా. వాతాదులకు వేరువేరుగ పైజెప్పబడినలక్షణములన్నియు కల్గినది త్రిదోష (సన్నిపాత) ప్రకోపమున గల్గినయపస్మారమని యెరుంగునది. ఇయ్యది యసాధ్యము. మరియు ధాతువులు క్షీణించినవానికి సంభవించినదియు, చాలకాలమునుండి యనువర్తించి బాధించునదియు పైజెప్పిన నాల్గుభేదములలో నేయపస్మారమైనను అవియన్నియు నసాధ్యములగును.

అపస్మారము సంభవించుకాలనియమము.

మూ. పక్షాద్వా ద్వాదశాహాద్వా మాసాద్వా కుపితా మలాః,
అపస్మారాయ కుర్వన్తి వేగం కిఞ్చిదథాన్తరమ్. 13

వ్యా. ఆయాకారణములచే ప్రకోపమునొందినదోషములు పదునైదుదినములకొకతూరియైనను, పండ్రెండుదినములకొకతూరియైనను ఒకనెలకొకతూరియైనను వానివానివేగమును జూపి యపస్మారమును కల్గించును. ఒకవేళ పైజెప్పినకాలమునకు కొంచెము వెనుకముందుకూడ వేగమును జూపి యపస్మారమును కల్గించుటయు కలదు.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—వాతాదిదోషములు వానివాని ప్రకోపమునకు జెప్పియున్నకారణములచే ప్రకోపమునొందినను అప్పుడే వానివేగమునుజూపక, (భూమియందు విత్తనము లణగియున్నను వర్షముకురిసినను అంకురోత్పత్తికి నియతమైన శరత్ ఋతుకాలమును ప్రతీక్షించి నియతకాలముననే మొలకలెత్తుభంగి) యణగియుండి నియమితమగు పక్ష-ద్వాదశాహ-మాసకాలముపరకును ప్రతీక్షించియుండి ఆకాలమున వేగమును జూపి యపస్మారమును కల్గించును. ఆట్టికాలనియమము వ్యాధిప్రభావమునంజేసి కల్గినది. మరియు నొకపక్షమునకు పిత్తంబును, పండ్రెండుదినములకు వాతంబును, నెలదినములకు కఫంబును వేగమును జూపునని కొందరు తంత్రకారులు కాలనియమము చెప్పిరి. పైజెప్పినవిషయము తంత్రాంతరమున నిట్లున్నది:—"దేవే వర్షత్యపి యథా

భూమా బీజాని కానిచిత్, శరది ప్రతిరోహన్తి తథావ్యాధిసముచ్ఛ్రియాః." ఈతంత్రకారులును విషమజ్వరప్రస్తావమున నిట్లు చెప్పిరి:—"అధిశేతే యథా భూమిం బీజం కాలే చ రోహతి, అధిశేతే తథా ధాతుం దోషః కాలే చ కుప్యతి." (చి. అ. 3. శ్లోక. ౬౮).

అపస్మారచికిత్సాక్రమము, సామాన్యచికిత్స.

మూ. తైరావృతానాం హృత్స్రోతో మనసాం సంప్రబోధనం,
తీక్ష్ణైరాదౌ భిషక్ కుర్యాత్కర్మభిర్వమనాదిభిః. 14

వ్యా. అపస్మారరోగమునందు ప్రకుపితమైన దోషములచే నావరింపబడిన హృదయముయొక్కయు, మనస్సుయొక్కయు, స్రోతస్సులను (మనస్సు వ్యాపించుమార్గములు) దోషసంబంధములేక వానివ్యాపారములయందు చక్కగ ప్రవర్తింపజేయుటకై తీక్ష్ణములైన వమనవిరేచనాదులశోధనములచే తొలుత చికిత్సచేయవలెను.

వాతికాద్యపస్మారములకు సంశోధనము.

మూ. వాతికం వస్తిభూయిష్ఠైః పైత్తం ప్రాయో విరేచనైః,
శ్లైష్మికం వమనప్రాయైరపస్మారముపాచరేత్. 15

వ్యా. అందు వాతికాపస్మారమును వస్తిని ప్రధానముగా పలుచికిత్సలచేతను; పైత్తికాపస్మారమును విరేచనప్రధానమైనచికిత్సలచేతను, శ్లైష్మికాపస్మారమును వమనప్రధానచికిత్సలచేతను, తొలుత నుపచరించవలెను.

అపస్మారమునకు సంశమనయోగములు.

మూ. సర్వతః సువిశుద్ధస్య సమ్యగాశ్వాసితస్య చ,
అపస్మారవిమోక్షార్థం యోగాన్సంశమనాఞ్ఛృణు. 16

వ్యా. పైజెప్పినరీతిగ ఆమాదోషము ననుసరించి చేయబడిన సంశోధనములచే పూర్తిగ శుద్ధమయినకోష్ఠముగల అపస్మారరోగికి నేదదీరినపిదప ఆట్టి యపస్మారము నివర్తించుటకై సంశమనయోగములు నీక్రింద జెప్పబడును.

పఞ్చగవ్యఘృతము.

మూ. గోశకృద్రసదధ్యమ్లక్షీరమూత్రైః సమైర్ఘృతం,
సిద్ధం పిబేదపస్మారకామలాజ్వరనాశనమ్. 17

(ఇతి పఞ్చగవ్యం ఘృతమ్.)

అందు ఒక ప్రస్థపరిమితమైన ఆవునేతిని చేర్చి, ఆవుపేడరసము, ఆవుపెరుగు (పుల్లనివి), ఆవుపాలు, ఆవుపంచితము, వీనిని ఒక్కొక్కదాని ఘృతమునకు సమభాగముగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది.

ఇది మహాపంచగవ్యఘృత మనబడును. దీనిని ప్రతిదినమునందును సేవించినయెడ అమృతమునుబోలె అపస్మారము, ఉన్మాదము, వాపు, మహోదరము, గుల్మము, అర్శో రోగము, పాండురోగము, కామల, హలీమకము, అలక్ష్మీ, గ్రహావేశము, చాతుర్థిక జ్వరము వీనినన్నిటిని హరించును. (ఇచ్చట హలీమక మనునది పాండురోగభేదము. "ద్వే పఞ్చమూల్యౌ త్రిఫలాం" అనుచోట ద్రవ్యప్రధానముగ నిర్దేశింపబడినది కావున దశమూలములను, త్రిఫలములను ఒక్కొక్కద్రవ్యమును వేరువేరుగ కర్షప్రమాణము గ్రహించునది.)

బ్రాహ్మీఘృతము.

మూ. బ్రాహ్మీరసవచాకుష్ఠశఙ్ఖపుష్పీభిరేవ చ,
పురాణం ఘృతమున్మాదాలక్ష్మ్యపస్మారపాపనుత్. 25

వ్యా. మిక్కిలి ప్రాతదియయిన ఆవునేతిలో సరస్వతియాకు (పల్లారియాకు రసము, వస, చెంగల్వకోష్ఠు, శంఖపుష్పి,వీనిని చేర్చి పక్వముచేసినయెడ ఈఘృతము ఉన్మాదమును, అలక్ష్మిని, అపస్మారమును హరించును. (ఇచ్చట ద్రవకల్కములకు పరిమాణము చెప్పియుండలేదు కావున ఘృతమునకు నాల్గింతలు బ్రాహ్మీరసమును, వస మున్నగు కల్కద్రవ్యములు ఘృతమునకు నాల్గవపాలును చేర్చి ఘృతపాకవిధిప్రకారము చేయనగును.)

సైంధవాదిఘృతము.

మూ. ఘృతం సైన్ధవహిఙ్గుభ్యాం వార్షే బాస్తే చతుర్గుణే,
మూత్రే సిద్ధమపస్మారహృద్గ్రహామయనాశనమ్. 26

వ్యా. ప్రాత ఆవునెయ్యియందు సైంధవలవణము, ఇంగువ ఈరెంటిని కల్కముగను, ఒకసంవత్సరము వయసుగలమేకపోతుయొక్క మూత్రమును ఘృతమునకు నాల్గింతలుగను, చేర్చి తైలపాకవిధిగ పక్వముచేసి యుపయోగించినచో అపస్మారమును, హృద్రోగమును హరించును. (ఇచ్చట "స్త్రీణాం తీక్ష్ణం గవాం మూత్రం న తు పుంసాం తథావిధం, పిత్తాంశికాస్స్త్రియో యస్మాత్ సౌమ్యాస్తు పురుషాః స్మృతాః" అనుపారిభాషికవాక్యము ననుసరించి మూత్రము స్త్రీజాతిది గ్రహించవలసియున్నను ప్రకృతమున యౌగికమని యుద్దేశించి తంత్రకారులు "బాస్తే"అని పుంలింగమును నిర్దేశించెను కావున మేకపోతుయొక్కమూత్రమును ఈయోగమున గ్రహింపదగును.

వాతశ్లేష్మాపస్మారమునకు వచాదిఘృతము.

మూ. వచాశమ్యాకకైడర్యవయఃస్థాహింగురోచకైః,
సిద్ధం పలంకషాయుక్తైర్వాతశ్లేష్మాత్మకే ఘృతమ్. 27

వ్యా. వస, రేల, వేము, మ్రానిచెక్క, కాకోళి, ఇంగువ, సౌవర్చలవణము, గుగ్గిలము వీనిని కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు జలమును కలిపి పైకల్కమును ఘృతమునకు నాల్గవవంతు జేర్చి పక్వముచేసి సేవించినచో వాతంబును శ్లేష్మంబును అధికంబుగాగల అపస్మారము నివర్తించును.

అపస్మారమునకు జీవనీయఘృతము.

మూ. తైలప్రస్థం ఘృతప్రస్థం జీవనీయైః పలోన్మితైః,
క్షీరద్రోణే పచేత్సిద్ధమపస్మారవినాశనమ్. 28

వ్యా. ఒకప్రస్థము నువ్వులనూనె, ఒకప్రస్థము ఆవునెయ్యి, జీవనీయగణమున జెప్పబడిన ద్రవ్యములు ప్రత్యేక మొక్కొక్కపలమువంతు చేర్చి చేయబడినకల్కము ద్రోణపరిమితమైన ఆవుపాలు, వీనినన్నిటిని నొకటిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి సేవించినయెడల అపస్మారము నివర్తించును.

వాత-పిత్తఅపస్మారములకు కాశ్మర్యఘృతము.

మూ. కంసే క్షీరేక్షురసయోః కాశ్మర్యేఽష్టగుణే రసే,
కార్షికైః జీవనీయైశ్చ ఘృతప్రస్థం విపాచయేత్. 29
వాతపిత్తోద్భవం క్షిప్రం అపస్మారం నియచ్ఛతి,

వ్యా. చెరకురసము ఒకకంసము (ఆఢకము), ఆవుపాలు ఒక ఆఢకము, నేల గుమ్ముడురసము ఘృతమునకు ఎనిమిదింతలు (ఎనిమిదిప్రస్థములు) ఆవునెయ్యి ఒకప్రస్థము వీనినన్నిటిని నొకటిగ జేర్చి జీవనీయగణద్రవ్యములను ప్రత్యేక మొక్కొక్కకర్షము వంతున గ్రహించి కల్కముచేసి ఘృతమునకు నాల్గవవంతు కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి పానముచేసినచో వాతిక-పైత్తిక అపస్మారములను అతిశీఘ్రముగ హరించును.

పిత్తాపస్మారములకు ఘృతయోగములు.

మూ. తద్వత్కాశవిదారీక్షుకుశక్వాథశృతం ఘృతమ్. 30
మధుకద్విపలే కల్కే ద్రోణే చామలకే రసాత్,
తద్వత్సిద్ధో ఘృతప్రస్థః పిత్తాపస్మారభేషజమ్. 31

వ్యా. పల్లేరు, వస, కరక్కాయలు, తేలుమణిచెట్టు, జిల్లేడువేరు, ఆవాలు, జటామాంసి, తెల్లగరిక, సర్పాక్షి, ఇంగువ, కచోరములు, వెల్లుల్లిపాయలు, దుంప రాష్ట్రము, పిన్నపాపర, చెంగల్వకోష్టు, మాంసమునుతిను పక్షులయొక్క మలము వీనినన్ని టిని, కల్కముచేసి తైలమునకు నాల్గవవంతు చేర్చి, మేకపంచితమును తైలమునకు నాలుగుపాళ్లుచేర్చి తైలపాకవిధిగ పక్వముచేసియుంచునది. ఈతైలమును అభ్యంగనమును చేసికొనినయెడ అపస్మారము నివర్తించును.

మరియు, పైచెప్పినద్రవ్యములను చూర్ణముచేసి ధూపమునకు ప్రలేపమునకును నుపయోగింపనగును.

అపస్మారహరప్రదేహము, ధూపము.

మూ. పిప్పలీం లవణం శిగ్రుం హిఙ్గు హిఙ్గుశివాటికాం,
కాకోలీం సర్షపాన్ కాకనాసాం కైడర్యచన్దనే 37
శునస్కన్ధాస్థినఖరాన్పృష్ఠకాంశ్చేతి పేషయేత్,
బస్తమూత్రేణ పుష్యర్క్షే ప్రదేహః స్యాత్సధూపనః. 38

వ్యా. పిప్పళ్లు, సైంధవలవణము, మునగపట్ట, ఇంగువ, ఇంగూపత్రి, కాకోలి, ఆవాలు, కాకిదొండ, టేకువానిచెక్క, చందనము, కుక్కయొక్క మెడయందలియెము కలు, గోళ్లు, ప్రక్కటెముకలు వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి పుష్యమీనక్షత్రము నాడు నూరి శరీరముపైనపూసినను, లేక ధూపము వేసినను అపస్మారము నివర్తించును.

అపస్మారహరోద్వర్తనము.

మూ. అపేతరాక్షసీకుష్ఠపూతనాకేశిచోరకైః,
ఉత్సాదనం మూత్రపిష్టైర్మూత్రైరేవావసేచనమ్. 39
జలౌకశ్శకృతాతద్వద్దగ్ధైర్వా బస్తలోమభిః,
ఖరాస్థిభిర్హస్తినఖైస్తథా గోపుచ్ఛలోమభిః. 40

వ్యా. అపేతరాక్షసి (తులసి), చెంగల్వకోష్ఠు, వస, కచోరములు, వీనిని గోమూత్రమున నూరి శరీరమున కుద్వర్తనముచేసి గోమూత్రమున స్నానముచేయునది.

మరియు జలగలయొక్క మలము నైనను, మేకవెంట్రుకలు బూడిదచేసియైనను, గాడిదయెముకలు పొడియైనను, యేనుగగోళ్లనైనను, ఆవుతోకయందలి వెంట్రుకలు కాల్చియైనను శరీరమున కుద్వర్తనముచేసినయెడ అపస్మారము శమించును.

అపస్మారహరనస్యము.

మూ॰ కపిలానాం గవాం మూత్రం (పిత్తం) నావనం పరమం హితం,
శ్వసృగాలబిడాలానాం సింహాదీనాం చ శస్యతే. 41

వ్యా॰ కపిలవర్ణముగల ఆవుయొక్క మూత్రమునైనను, కుక్క, నక్క, పిల్లి, సింహము మున్నగు వానియొక్క మూత్రమునైనను అపస్మారరోగికి నస్యముచేయుట చాల ప్రశస్తము.

అపస్మారహర నావననస్య-నస్యయోగములు

మూ॰ భార్గీ వచా నాగదన్తీ శ్వేతా శ్వేతా (శత) విషాణికా,
జ్యోతిష్మతీ నాగదన్తీ పాదోక్తా మూత్రపేషితాః. 42
యోగాస్త్రయోఽతః షడ్బిన్దూన్ పఞ్చ వా నావయేద్భిషక్,
త్రిఫలావ్యోషపీతద్రుయవక్షారఫణిజ్జకైః. 43
శ్యామాపామార్గకారఞ్జఫలైర్గోమూత్రేఽథ బస్తజే,
సాధితం నావనం తైలం అపస్మారవినాశనమ్. 44

వ్యా॰ బారంగి, వస, కలిగొట్టువేరు, ఈమూటినైనను; తెల్లదింటెన, పిల్లిపీచర ఈరెంటినైనను; మాల్కంగుని, కలిగొట్టు, ఈరెంటినైనను; గోమూత్రమున నూరి అపస్మారరోగికి అయిదారుబిందువులు, ముక్కులో నస్యముచేయునది.

త్రిఫలములు, త్రికటుకములు, దేవదారు, యవక్షారము, మరువము, నల్లతెగడ, ఉత్తరేణివిత్తులు, కానుగవిత్తులు, వీనిని కల్కముచేసి ఈకల్కము నాల్గవవంతును, తైలమును, నాల్గుభాగములు మేకపంచితమును, వీనినన్నిటిని నొకటిగజేర్చి తైలపక్వముచేసి నావననస్యముచేసినయెడ నపస్మారము నశించును.

అపస్మారహరప్రథమననస్యము.

మూ॰ పిప్పలీ వృశ్చికాలీ చ కుష్ఠం చ లవణాని చ,
భార్గీ చ చూర్ణితం నస్తః కార్యం ప్రథమనం పరమ్. 45

వ్యా॰ పిప్పళ్లు, తేలుమణిచెట్టు, చెంగల్వకోష్టు, పంచలవణములు, బారంగి వీనినన్నిటిని చూర్ణముచేసి అపస్మారరోగమున నాసారంధ్రములనుండి పీల్చుట చాల ప్రశస్తము. ఇది ప్రథమననస్యము.

అపస్మారహరఅంజనవర్తులు.

మూ॰ కాయస్థాం శారదాన్ ముద్గాన్ ముస్తోశీరయవాంస్తథా,
సవ్యోషాన్బస్తమూత్రేణ పిష్ట్వా వర్తీః ప్రకల్పయేత్. 46

అపస్మారే తథోన్మాదే సర్పదష్టే గరార్దితే,
విషపీతే జలమృతే చైతాః స్యుః అమృతోపమాః. 47

వ్యా- కరక్కాయలు, పచ్చపెసలు, తుంగగడ్డలు, వట్టివేళ్లు, యవలు, త్రికటుకములు వీనిని మేకపంచితమున నూరి కణికలుగచేసి నీడలో నెండించి యుంచునది. అపస్మారము, ఉన్మాదము, పామువిషము, కృత్రిమవిషము, వీనియందును, విషపానము చేసినను, జలముచే చచ్చినను, వీనియన్నిటియందు పైజెప్పినవర్తులను, చాది కలికము వేసినచో అమృతమునువోలె తీవ్రమగుపని జేయును.

కొన్ని వర్త్యంజనములు.

మూ. ముస్తం వయస్థాం త్రిఫలాం కాయస్థాం హిఙ్గు శాద్వలం,
వ్యోషం మాషాన్ యవాన్మూత్రైః బాస్తమైషార్షభైస్త్రిభిః 48
పిష్ట్వా కృత్వా చ తాం వర్తిం అపస్మారే ప్రయోజయేత్,
కిలాసే చ తథోన్మాదే జ్వరేషు విషమేషు చ. 49

వ్యా- తుంగగడ్డలు, తిప్పతీగ, త్రిఫలములు, ఉసిరికకాయలు, కాకోలి, ఇంగువ, గరిక, త్రికటుకములు, మినుములు, యవలు, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి మేక, గొఱ్ఱె, వృషభము, ఈమూటియొక్కమూత్రములచేత నూరి వర్తిజేసి నీడనయెండించి యీవర్తిని అపస్మారము, కిలాసకుష్ఠము, ఉన్మాదము, విషమజ్వరములు వీనియందు అంజనమునకై యుపయోగింపనగును.

అపస్మారమున కొన్ని అంజన-ధూపప్రయోగములు.

మూ. పుష్యోద్ధృతం శునఃపిత్తం అపస్మారఘ్నమఞ్జనం,
తదేవ సర్పిషా యుక్తం ధూపనం పరమం మతమ్. 50
నకులోలూకమార్జారగృధ్రకీటాహికాకజైః,
తుణ్డైః (చూర్ణైః) పక్షైః పురీషైశ్చ ధూపనం కారయేద్భిషక్. 51

వ్యా- పుష్యనక్షత్రమునాడు కుక్కయొక్క పిత్తమును గ్రహించి కన్నులకు కలికమిడినచో నపస్మారము హరించును. మరియు అట్టి కుక్కపిత్తమును నేతితో గలిపి అపస్మారరోగికి ధూపమువేయుటయు చాల ప్రశస్తము. మరియు ముంగిస, గుడ్లగూబ, పిల్లి, గద్ద, తేలు మున్నగుకీటములు, పాము, కాకి, వీనిముక్కులను, లేక రెక్కలను, పురీషమును గ్రహించి యపస్మారరోగికి ధూపమువేయుట చాల మంచిది.

—॥ పైజెప్పిన చికిత్సాక్రమప్రయోజనము. ॥—

మూ. ఆభిః క్రియాభిస్సిద్ధాభిః హృదయం సమ్ప్రబుధ్యతే,
స్రోతాంసి చాపి శుధ్యన్తి తతః సంజ్ఞాం స విందతి. 52

వ్యా. పైజెప్పబడిన ఘృతప్రయోగాదిసిద్ధక్రియలచే నపస్మారరోగికి హృదయము తెలివినంది అందుండు సంజ్ఞావహస్రోతస్సులు పరిశుద్ధములగును. అంతట వాడు యథాస్థితిగ తెలివికల్గి యుండును.

—॥ అపస్మారమునందు అనుబంధచికిత్స. ॥—

మూ. యస్యాఽనుబన్ధస్త్వాగన్తుః దోషలిఙ్గాధికాకృతిః,
దృశ్యతే తస్య కార్యం స్యాత్ ఆగన్తూన్మాదభేషజమ్. 53

వ్యా. దోషములచేగల్గిన యపస్మారములందు ఆగంతుకారణములగు భూతావేశాదికారణములు అనుబంధములై యుండి వాతాదిదోషలక్షణములకన్న ఆగమరూపమైన భూతములలక్షణము లధికముగ కానవచ్చినచో, అట్టి యపస్మారమునకు ఆగంతూన్మాదమునకుజెప్పిన చికిత్సల జేయనగును.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—అపస్మారము వాత-పిత్త-కఫ-సన్నిపాత భేదములచే నాల్గువిధములు. ఈవిభాగమే "పృథగ్దోషైః సమస్తైశ్చ వక్ష్యతే స చతుర్విధః" (శ్లో. ౮) అని చికిత్సోపక్రమమున జెప్పబడినది. అష్టోదరీయాధ్యాయమునను రోగవిభాగములపరిగణనము జేయుంతరి:—"చత్వారోఽపస్మారాః" "చత్వారోఽపస్మారా ఇతి వాత-పిత్త-కఫ-సన్నిపాతనిమిత్తజాః" (సూ-అ-౧౯. వాక్యము. 3, ౨౫.) అని నాల్గువిధములుగనే వివరింపబడినది. కావున అపస్మారము దోషజమేకాని ఆగంతుజము కానేరదు. ఈవిషయమునే "అపస్మారో మహావ్యాధిః సస్యాద్దోషత ఏవతు" అని తంత్రాంతరమున దోషజత్వమే రూఢిగస్థిరపరచబడినది. ఇత్తెరంగున నపస్మారము కేవల దోషజమైనను, దానికి అనుబంధముగ భూతావేశరూపమైన యాగంతుకారణముగూడ నొకప్పుడు సంభవించును. కాని యున్మాదమునబోలె ప్రధానముగ సంబంధములేదు. (తొలుత దోషప్రకోపముచే వ్యాధిసంభవించి పిదప భూతసంబంధము కల్గి దానిలక్షణముల జూపును.) ఈవిషయమునే నిదానమున—"తేషా మాగన్తురనుబన్ధో భవత్యేవ, కదాచిత్,......తస్య విశేషవిజ్ఞానం యథోక్తలిఙ్గైః లిఙ్గాధిక్యం అదోషలిఙ్గానురూపం కించిత్." (నిదాన. అ. ౮. సూ. ౧౩.) అని యుపదేశించి మరియు ఆగంతురోగము దోషజమును, దోషమును ఆగంతువును పరస్పరముత్తరకాల మనుబంధముగ సంబంధించుటయు వ్యాధి సామాన్యమున కలదు. ఈవిషయమును, "ఆగన్తురన్వేతి నిజం వికారం

నిజస్తథాగన్తు మపి ప్రవృద్ధః......కర్మసమార భేత" (సూ. అ. ౧౯. శ్లో. ౩౯.) అని యుపదేశించిరి.

పైవివరణముచేత అపస్మారమున దోషజముననే అనుబంధ(అప్రధాన)రూపముగ ఆగంతులక్షణము లుండునుకాని ప్రధానముగ నున్మాదమునుబోలె ఆగంతువునే ప్రధానముగజేసి యపస్మారము జనించుటలేదని సిద్ధాంతితము. అట్టియెడ దోషలక్షణములకన్న నాగంతులక్షణములే యధికముగ గానవచ్చిననాడు అట్టి యాగంతువునకు ఆగంతూన్మాదమునకు జెప్పినచికిత్సలనే చేసి శమింపజేయవలెనని యీశ్లోకమున జెప్పబడినది. ఇత్తెరంగుననే యేవ్యాధియందైనను అనుబంధరూపముగ నున్నను ప్రబలలక్షణములతో గూడియుండునెడ ప్రధానవ్యాధికి విరోధములేకుండ అప్రధానమునకును చికిత్స చేయవలెను. ఈవిషయము "ప్రధానమవిరోధయన్" అని తంత్రాంతరమున జెప్పబడినది.

అగ్నివేశప్రశ్నము.

మూ. అనంతరమువాచేదమగ్నివేశః కృతాంజలిః,
భగవన్ ప్రాక్సముద్దిష్టః శ్లోకస్థానే మహాగదః. 54
అతత్వాభినివేశో యః తద్ధేత్వాకృతిభేషజం,
తత్ర నోక్తమతః శ్రోతుం ఇచ్ఛామి తదిహోచ్యతామ్. 55
శుశ్రూషవే వచః శ్రుత్వా శిష్యాయాహ పునర్వసుః,
మహాగదం సౌమ్య శృణు సహేత్వాకృతిభేషజమ్. 56

వ్యా. పైజెప్పినరీతిగ నుపదేశించిన గురువుతో అగ్నివేశుడు అంజలిబద్ధుడై యిట్లనియెను:—"ఓగురువర్యా! ఇంతకుమున్ను సూత్రస్థానమున రోగముల నిర్దేశించుతరి అతత్వాభినివేశము అనునట్టి మహాగదము నిర్దేశింపబడినది. ("ఏకో మహాగదః అతత్వాభినివేశః." (సూ. అ. ౧౯. శ్లో. ౮౯.) అని చెప్పబడినది.) దానికి సంబంధించిన హేతువులును, లక్షణములును, చికిత్సయు చెప్పబడలేదు. వానినెల్ల నినవలచెద నా కానతిండు" అని అడిగిన శిష్యునివాక్యము విని పునర్వసు మహాగదమును హేతు - లక్షణ - ఔషధ పూర్వకముగ వివరించి చెప్పెద వినుమని శిష్యునితో నిట్లు చెప్పందొడంగెను.

అతత్వాభినివేశహేతువులు, సంప్రాప్తి.

మూ. మలినాహారశీలస్య వేగాన్ప్రాప్తాన్నిగృహ్ణతః,
శీతోష్ణస్నిగ్ధరూక్షాద్యైర్హేతుభిశ్చాతిసేవితైః. 57
హృదయం సముపాశ్రిత్య మనోబుద్ధివహాః సిరాః,

దోషాః సందూష్య తిష్ఠన్తి రజోమోహావృతాత్మనః. 58
రజస్తమోభ్యాం వృద్ధాభ్యాం బుద్ధౌ మనసి చావృతే,
హృదయే వ్యాకులే దోషైరథ మూఢోఽల్పచేతసః. 59
విషమాం కురుతే బుద్ధిం నిత్యానిత్యే హితాహితే,
అతత్త్వాభినివేశం తమాహురాప్తా మహాగదమ్. 60

వ్యా. అపరిశుద్ధములైన ఆహారాదుల సేవించు స్వభావముకలవాడును, మలమూత్రాదివేగముల నిరోధించువాడును, నగువానికి శీతంబును, ఉష్ణంబును, రూక్షంబు నగు ఆహారాదుల విశేషముగ సేవించుటవలన వాతాదిదోషములు ప్రకోపమునొంది హృదయస్థానమున జేరి యచ్చటనుండు మనోబుద్ధి వహంబులగుసిరలను చెరచి రజస్తమోగుణము లధికముగా నున్నపుడు బుద్ధియందును మనస్సునందును దోషములు వ్యాపించి వానిమార్గముల నిరోధించును. అట్టియెడ హృదయము కలతనొందును. దానం జేసి నను జుడు అల్పజ్ఞానముకలవాడై నిత్యానిత్యవస్తువులవిషయమునను, హితాహితములవిషయమునను, వ్యత్యస్థమైన బుద్ధికలవాడై నిత్యమును అనిత్యంబుగను, అనిత్యంబును నిత్యముగను, హితమును అహితముగను, అహితమును హితముగను, వ్యత్యస్తముగ తలచుచుండును. ఇయ్యది అతత్త్వాభినివేశము అనుగొప్పవ్యాధి. (ఈవ్యాధియును ఉన్మాదాపస్మారములబోలె రజస్తమోగుణప్రాబల్యముచేత కల్గు మానసికరోగము.)

ఆతత్త్వాభినివేశచికిత్సాక్రమము.

మూ. స్నేహస్వేదోపపన్నం తం సంశోధ్య వమనాదిభిః,
కృతసంసర్జనం మేధ్యైరన్నపానైరుపాచరేత్. 61
బ్రాహ్మీస్వరసయుక్తం యత్ పంచగవ్యముదాహృతం,
తత్సేవ్యం శఙ్ఖపుష్పీ చ యచ్చ మేధ్యం రసాయనమ్. 62
సుహృదశ్చానుకూలాస్తం స్వాప్తాః ధర్మార్థవాదినః,
సంయోజయేయుర్విజ్ఞానధైర్యస్మృతిసమాధిభిః. 63

వ్యా. పైజెప్పిన మహాగదపీడితునకు తొలుత స్నేహస్వేదవిధులను విధ్యుక్తప్రకారము చేసి పిమ్మట నాయాదోషానుసారముగ వమనవిరేచనాదులచే సంశోధనమును చేసి సంసర్జనక్రమము ననుసరించి ఆహారవిధుల నిర్వర్తించవలయును. పిమ్మట పరిశుద్ధంబులు బుద్ధి నిర్మలముగ జేయునవియు నగు అన్నపానాదులచే నుపచరించవలయును. బ్రాహ్మీ ఘృతమును పైయధ్యాయమున జెప్పబడిన పంచగవ్యఘృతమును సేవింపనగును. శంఖపుష్పి మున్నగుబుద్ధిని వృద్ధినొందించు రసాయనముల సేవించవలయును.

మరియు వాని కనుకూలులును ఆప్తులు నగుమిత్రులు ధర్మార్థముల బోధించుచు విజ్ఞానమును, ధైర్యమును, స్మృతిని మనస్సున కేకాగ్రతను, వానికి కల్గించుచు మనస్సునకు కల్గిన వ్యత్యస్తజ్ఞానమును తొలగించి వాస్తవ్యజ్ఞానమును కల్గించవలయును. (అతత్వాభినివేశమున వస్తువులయొక్క వాస్తవ్యమైన జ్ఞానమును వదలి విరుద్ధములైన జ్ఞానమునందు మనస్సు ప్రవేశించుట యని యర్థము. ఇచ్చట ఈమహాగదము నుద్దేశించి చెప్పబడినగ్రంథము. సింధు కాశ్మీరాదిదేశములయందు వాడుకలో నున్నది. ఈగ్రంథము అనార్షమని కొందరివ్యాఖ్యాతల యభిప్రాయము. ఈతంత్రకారులు వ్యాధినిర్దేశమున "ఏకో మహాగదః అతత్వాభినివేశః." అని నిర్దేశించినప్రకారము దానిలక్షణరూపచికిత్సితముల నిరూపించుటయు నవసరము. కావున ఉన్మాదాపస్మారములబోలె మానసికమునుబోలె నియ్యది మానసికరోగమగుటంజేసి వానిచికిత్స జెప్పినవెంటనే దీనిచికిత్స వివరించుటయు సంగతమని మాయభిప్రాయము.)

అతత్వాభినివేశహరయోగములు.

మూ. ప్రయుంజ్యాత్ తైలలశునం పయసా వా శతావరీమ్,
బ్రాహ్మీరసం కుష్ఠరసం వచాం వా మధుసంయుతామ్. 64

వ్యా. మరియు వెల్లుల్లిపాయలతోకూడిన తైలముసైనను, పిల్లిపీచరరసముతో కూడిన పాలనైనను, సరస్వతియాకురసమును,చెంగల్వకోష్టురసమును, వేరువేరుగ పాలతో కలిపియైనను; వసను తేనెతో కూర్చియైనను, పైజెప్పిన మహావ్యాధియందు సేవించవలయును. ఇచ్చట పైజెప్పినవి ఐదుయోగములని యెరుంగునది.

అపస్మారమున రసాయనప్రయోగము.

మూ. దుశ్చికిత్స్యో హ్యపస్మారశ్చిరకారీ కృతాస్పదః,
తస్మాద్రసాయనైరేనం ప్రాయశః సముపాచరేత్. 65

వ్యా. అపస్మారము నుపేక్షించినచో చాలకాలమువరకు రూఢమూలమై బాధించుస్వభావముగలది. కావున కష్టముచే చికిత్సచేయవలసియుండును. అట్టిపరిస్థితియందు రసాయనయోగములచే తరచుగ నుపచరించవలయును.

అపస్మారమున జలాదులనుండి రక్షణావశ్యకత.

మూ. జలాగ్నిద్రుమశైలేభ్యో విషమేభ్యశ్చ తం సదా,
రక్షేదున్మాదినం చైవ సద్యః ప్రాణహరా హి తే. 66

వ్యా. జలము, అగ్ని, వృక్షములు, పర్వతములు ఇతరములగు నిమ్నోన్నతప్రదేశములు, ఇవియన్నియు తత్కాలమునసే ప్రాణముల కపాయము గల్గించునది కావున

ఉన్మాదాపస్మారములు కలరోగిని యెల్లప్పుడును పైజెప్పినజలాదులచెంత పోనీయక యెల్లప్పుడును కాపాడునది. (పైజెప్పిన వ్యాధులయందు స్వాధీనము తప్పియు, వ్యాధి ప్రకోపించుసమయము ఇయ్యది యని తెలియకుండుటయు సైజము. కావున అట్టిరోగులను తటాకము మున్నగుప్రదేశములకు పోనిచ్చినచో అట్టిసమయము వ్యాధిప్రకోపించి అపాయముగల్గించును కావున వానిని జలాదులచెంత చేరనీయక మెలకువతో గమనించవలయు నని ముఖ్యాభిప్రాయము.)

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. హేతుం కుర్వన్త్యపస్మారం దోషాః ప్రకుపితా యథా,
సామాన్యతః పృథక్త్వాచ్చ లిఙ్గం తేషాఞ్చ భేషజమ్ 67
మహాగదసముత్థానం లిఙ్గం చోవాచ సౌషధం,
మునిర్వ్యాససమాసాభ్యామపస్మారచికిత్సితే. 68

వ్యా. అపస్మారము జనించుకారణములు, ప్రకుపితములగు దోషములు, అపస్మారములగల్గించువిధము (సంప్రాప్తి), అపస్మారములకు సామాన్యవిశేషలక్షణములు, వాని సామాన్యవిశేషచికిత్సలు, మహాగదము జనించుటకు కారణములు, లక్షణములు, చికిత్స వీని నన్నిటిని వ్యాససమాసరూపముగ అపస్మారచికిత్సితమను నీయధ్యాయమున అగ్నివేశులు చెప్పెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
అపస్మారచికిత్సితం నామ దశమోఽధ్యాయః.

ఇత్తెరంగున అగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను ఆయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున అపస్మారచికిత్సితమనునది దశమోధ్యాయము సంపూర్ణము.

ఏకాదశాధ్యాయము.

అవతరణిక:—అపస్మారవేగముచే నిమ్నోన్నతప్రదేశములనుండి పడుటవలనను ఉరఃక్షతము కల్గవచ్చును. దానివలన క్షతక్షీణము సంభవింపవచ్చును. అట్టిసంబంధమును బట్టి యపస్మారమును చెప్పినపిదప క్షతక్షీణచికిత్సితము చెప్పబడును:—

మూ. అథాతః క్షతక్షీణచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. అపస్మారచికిత్సితమును జెప్పినపిదప క్షతక్షీణచికిత్సితము భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరింపబడును.

క్షతక్షీణచికిత్సితాధ్యాయప్రారంభము.

మూ. ఉదారకీర్తిః బ్రహ్మర్షిః ఆత్రేయః పరమార్థవిత్,
క్షతక్షీణచికిత్సార్థమిదమాహ చికిత్సితమ్. 3

వ్యా. అధికమైన కీర్తికలవాడును, బ్రహ్మర్షియు, పరమార్థమును తెలిసినవాడు నగు నాత్రేయమహర్షి క్షతక్షీణులచికిత్సను తెలుపుటకై అట్టి చికిత్సితమును తెలుపునట్టి యధ్యాయమును చెప్పందొడంగెను.

ఉరఃక్షతనిదానము, సంప్రాప్తి.

మూ. ధనుషాఽఽయస్యతోఽత్యర్థం భారముద్వహతో గురుమ్,
పతతో విషమోచ్చేభ్యో బలిభిస్సహ యుధ్యతః. 4
వృషం హయం వా ధావన్తం దమ్యం వాన్యం నిగృహ్ణతః,
శిలాకాష్ఠాశ్మనిర్ఘాతాన్ క్షిపతో నిఘ్నతః పరాన్. 5
అధీయానస్య వాత్యుచ్చైః దూరం వా వ్రజతో ద్రుతం,
మహానదీం వా తరతః హయైర్వా సహ ధావతః. 6
సహసోత్పతతో దూరం తూర్ణం చాతిప్రనృత్యతః,
తథాన్యైః కర్మభిః క్రూరైః భృశమభ్యాహతస్య చ. 7
విక్షతే వక్షసి వ్యాధిః బలవాన్ సముదీర్యతే,
స్త్రీషు చాతిప్రసక్తస్య రూక్షాఽల్పప్రమితాశినః. 8

వ్యా. బలవంతముగ ధనుస్సును లాగి మితిమీరి బాణప్రయోగము చేయుట మిక్కిలి యధికమైన భారమును మోయుట, మిట్టపల్లములుగా నుండుప్రదేశముల యందుపడుట, తనకన్న బలాధికులుగ నున్నవారితో మల్లయుద్ధముచేయుట, పరువిడు చున్న వృషభమునైనను, గుఱ్ఱమునైనను, ఇతరజంతువులనైనను, అడ్డగించి బలాత్కార ముగపట్టుట, మిక్కిలి మదించినయేనుగు మున్నగుబలవత్తరములైన జంతువుల నెదిరించి పోట్లాడుట; రాళ్లను, కట్టెలను ఒడిసెలరాళ్లను విసరుట; శత్రువులను కొట్టుట, మిక్కిలి బిగ్గరగ వేదము మున్నగువానిని జదువుట, మిక్కిలి వేగముతో చాలదూరము పరు విడుట, గొప్పనదులను ప్రవాహమునందు చేతులతో నీదికొనుచు దాటుట, వేగముగ పరు

విడుచుండుట, గుఱ్ఱములతోడ తాను పరువిడుట, శీఘ్రముగ నెగురుచు గంతులిడుట, లేక నాట్యమాడుట, ఇవి మున్నగు క్రూరములగుపనుల చేత నభిఘాతము కలిగినవానికి వక్షఃస్థలమున అభిఘాతము తగిలి కలుగును. అట్టి యభిఘాతము చేతను, స్త్రీసంచార మధికముగ నుండుటవలనను, రూక్షమయిన యాహారము భుజించుట చేతను, తాను భుజించుపరిమితికన్న స్వల్పముగ భుజించుట చేతను, కాలము నతిక్రమించి భుజించినను, లేక ఒక్కటేరసమును భుజించుట చేతను; బలవత్తరమైన ఈక్రిందచెప్పబడు క్షతక్షయమను నీవ్యాధి కల్గును.

క్షతక్షీణలక్షణములు.

మూ. ఉరో విరుజ్యతే తస్య భిద్యతేఽథ విభజ్యతే,
ప్రపీడ్యతే తతః పార్శ్వే శుష్యత్యఙ్గం ప్రవేపతే. 9
క్రమాద్వీర్యం బలం వర్ణో రుచిరగ్నిశ్చ హీయతే,
జ్వరో వ్యథా మనోదైన్యం విడ్భేదోఽగ్నివధాదపి. 10
దుష్టః శ్యావః సుదుర్గన్ధః పీతో విగ్రథితో బహుః,
కాసమానస్య చ శ్లేష్మా సరక్తః సంప్రవర్తతే. 11
స క్షతః క్షీయతేఽత్యర్థం తథా శుక్రౌజసోః క్షయాత్,

వ్యా. పైజెప్పిన ఉరఃక్షతమునందు రొమ్మునపగులదీయునట్లు నొప్పిపుట్టును. చీల్చువిధముగ బాధకల్గును. ఇరుప్రక్కలయందును గట్టిగ నొత్తిపట్టిన విధముగ బాధ కల్గును. శరీరము కృశించును, వణకును. శరీరమునందలి వీర్యము, బలము, శరీరబలము, వర్ణము, కాంతి, జఠరాగ్ని, ఇవియన్నియు వరుసగ నానాట బలముచెడి క్షీణించును. జ్వరము, మనస్సునందు వ్యథ, దీనభావము, ఇవి కల్గును. మలము జఠరాగ్ని మందగించియున్నను వ్యాధిస్వభావంబునంజేసి పలుమారు వెడలుచుండును. దగ్గినపుడు వాతాదులచే దుష్టంబును, శ్యామవర్ణంబును, లేక పీతవర్ణంబును, దుర్గంధంబును కల్గి చిక్కనైనకఫము రక్తముతోకూడి నోట వెడలుచుండును. ఇవి ఉరఃక్షతలక్షణములు. ఈరోగముగలరోగి శుక్రంబును, ఓజస్సును, క్షీణించుటవలన నానాట క్షీణించుచుండును.

క్షతక్షయపూర్వరూపము.

మూ. అవ్యక్తం లక్షణం తస్య పూర్వరూపమితి స్మృతమ్. 12

వ్యా. పైజెప్పిన లక్షణములన్నియు సంపూర్ణముగాక సూక్ష్మముగ గానవచ్చినచో నవియే పూర్వరూప మనబడును.

క్షతక్షయసామాన్యలక్షణములు.

మూ. ఉరోరుక్ శోణితచ్ఛర్దిః కాసో వైశేషికః క్షతే,
క్షీణే సరక్తమూత్రత్వం పార్శ్వపృష్ఠకటిగ్రహాః. 13

వ్యా. ఉరఃక్షతమునందు రొమ్మునొప్పితోఁగూడి రక్తము వాంతి యగును. దగ్గు విశేషముగ గల్గును. క్షీణమునందు రక్తముతోఁగూడిన మూత్రము వెడలును. ఇరుప్రక్కలయందును, నడుమునందును బిగపట్టినట్లు నొప్పికల్గును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ఉరఃక్షతమనియు, క్షతక్షీణమనియు నిచ్చట వ్యాధులు రెండువిధములు. అందు ఉరఃక్షతకారణంబు "ధనుషాయస్యతోఽత్యర్థం" అని చెప్పబడినది. అట్టి ఉరఃక్షతమును కారణముగ చేసి దానికి తోడుగ రూక్షాల్పాశనాది కారణములు గూడ కలసి క్షతక్షయము అనువ్యాధి యేర్పడును. ఈవ్యాధిలక్షణము "ఉరో విరుజ్యతే" అని యుపక్రమించి పూర్తిగ జెప్పబడినది. మరియు కొందరు ఈ వ్యాధిని ప్రత్యేకముగ క్షతము క్షయము అని రెండువిధములుగ విభజించి అందు "ఉరోరుక్......క్షతే" అనువాక్యముచేత క్షతలక్షణంబును, "క్షీణే సరక్తమూత్రత్వమ్." అనువాక్యముచేత క్షీణలక్షణములగునని వేరువేరుగ చెప్పిరి. మొత్తమున తొలుత నురఃక్షతము కల్గి దానంజేసి శుక్రంబున ఓజస్సును క్షీణించుటవలన శరీరధాతువులు క్షీణించినపుడు అదియే క్షతక్షయమని చెప్పుట సమంజసముగ నుండును.

క్షతక్షీణసాధ్యాసాధ్యలక్షణములు.

మూ. అల్పలిఙ్గస్య దీప్తాగ్నేః సాధ్యో బలవతో నవః,
పరిసంవత్సరో యాప్యః సర్వలిఙ్గస్తు వర్జయేత్. 14

వ్యా. జఠరాగ్నిదీప్తిగలిగి శరీరబలము చక్కగనుండి పైజెప్పినలక్షణములన్నియు గల్గక కొన్నిమాత్రము గల్గి నూతనముగ జనించిన క్షతక్షయము సాధ్యమైయుండును. అటుగాక ఒకసంవత్సరకాలము గడచి ఈవ్యాధికి చెప్పినలక్షణములన్నియు పూర్తిగ కల్గి జనించినక్షతక్షయము సాధ్యముకానేరదు కావున విడువందగును.

క్షతక్షయసామాన్యచికిత్సితము.

మూ. ఉరో మత్వా క్షతం లాక్షాం పయసా మధుసంయుతామ్,
సద్య ఏవ పిబేజ్జీర్ణే పయసాఽద్యాత్సశర్కరమ్. 15

వ్యా. ఉరఃక్షతముకల్గినవెంటనే లక్కను తేనెతోను పాలతోను గలిపి త్రాగవలయును. అది జీర్ణమైనపిదప పాలను చక్కెరను కలిపి ఆహారమును భుజించవలయును.

—క్షతక్షయమున విశేషచికిత్స.—

మూ. పార్శ్వవస్తిరుజీ చాల్పపిత్తాగ్నిస్తాం సురాయుతాం,
భిన్నవిట్కః సముస్తాతివిషా పాఠాం సవత్సకామ్. 16

వ్యా. క్షతక్షయరోగమున ఇరుప్రక్కలయందును, వస్తియందును, నొప్పికల్గి పిత్తంబును జఠరాగ్నియు స్వల్పముగ నున్నపుడు పైజెప్పిన లక్కను సురామద్యముతో కలిపి త్రాగవలయును. మరియు మలము అధికముగ వెడలుచున్నపుడు లక్కతో కూడ తుంగగడ్డలు, అతివస, చిరుబొద్ది, కొడిశపాలవిత్తులు వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి సేవింపనగును.

ఇచ్చట "సవత్సకా" మనుచోట "ద్వివత్సకా"మని కొందరు పఠించెదరు. అట్టియెడ కొడిశపాలను రెండుభాగములుగ చేర్చుకొనవలయునని యర్థము. కొందరు కొడిశపాలలో స్త్రీపురుషభేదములచే రెండుభేదములు కల్గియున్నదనియు, అందు తెల్లనిపువ్వులు కల్గినది పురుషజాతియనియు ఎఱ్ఱనిపువ్వులుగల్గి శ్యామవర్ణంబై మిక్కిలి చిన్నవియగు పువ్వులును కాయలును గల్గినది స్త్రీజాతియనియు అవిరెండును 'ద్వివత్సకా.'అనుపదముచే గ్రహింపబడునని చెప్పెదరు. వత్సకభేదము ఈతంత్రకారులు కల్పస్థానమున ఇట్లు చెప్పిరి:—"బృహత్ఫలః శ్వేతపుష్పః స్నిగ్ధపత్రః పుమాన్ భవేత్, శ్యామా చారుణపుష్పా స్త్రీ ఫలపుష్పై స్తథాణుభిః." (క. అ. ౫.)

—క్షతక్షయమున లాక్షాప్రయోగము.—

మూ. లాక్షాం సర్పిర్మధూచ్ఛిష్టం జీవనీయగణం సితాం,
త్వక్ క్షీరీం సమతాం క్షీరే పక్త్వా దీప్తానలః పిబేత్. 17

వ్యా. లక్క, తేనె, మైనము, జీవనీయగణద్రవ్యములు, చక్కెర, తవక్షీరి వీనిని నేతిలో కలిపి పాలను కూడ చేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి అగ్నిదీప్తి కల్గియుండునపుడు క్షతక్షయరోగి త్రాగవలయును.

—క్షతక్షయమున సంధానకక్షీరయోగము.—

మూ. ఇక్ష్వాలికాబిసగ్రన్థిపద్మకేసరచన్దనైః,
శృతం పయో మధుయుతం సంధానార్థం పిబేత్ క్షతీ. 18

వ్యా. రెల్లు, తామరకాడలు, గ్రంథితగరము, పద్మకేసరములు (తామరపువ్వులోనికేసరములు) చందనము, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి పాలలో గలిపి క్షీరపాక విధిగ పక్వముచేసి అందు తేనె కలిపి త్రాగినచో అభిఘాతముచే రొమ్ము పగిలియున్నయెడ దానిని చక్కపరచును.

క్షతక్షయమున యవచూర్ణయోగము.

మూ. యవానాం చూర్ణమాదాయ క్షీరసిద్ధం ఘృతప్లుతం,
జ్వరే దాహే సితాక్షౌద్రసక్తూన్వా పయసా పిబేత్. 19

వ్యా. క్షతక్షయమున జ్వరంబును రొమ్మునంటయు కల్గినప్పుడు యవలయొక్క-చూర్ణమును పాలలో కలిపి పక్వముచేసి అందు ఘృతమును చేర్చియైనను, సత్తుపిండిని పాలలో గలిపి అందు చక్కెరను, తేనెను కలిపియైనను త్రాగవలయును.

క్షతక్షయమున మధూకాద్యవలేహము.

మూ. మధూకమధుకద్రాక్షాత్వక్క్షీరీపిప్పలీబలాః,
కాసీ పార్శ్వాస్థిశూలీ చ లిహ్యాత్సఘృతమాక్షికాః. 20

వ్యా. ఇప్పపువ్వులు, అతిమధురము, ద్రాక్షపండు, తవక్షీరి (వెదురుప్పు), పిప్పళ్లు, చిట్టాముట్టి, వీనినన్నిటిని సమభాగములుగ చేర్చి కాసము, శ్వాసము, పార్శ్వశూల, అస్థిశూల, ఈయుపద్రవములతో కూడిన క్షతక్షయమునందు పైజెప్పిన చూర్ణమున నెయ్యి తేనె కలిపి సేవించునది.

క్షత-క్షయమున ఏలాదివటి.

మూ. ఏలాపత్రత్వచోఽర్ధాక్షాః పిప్పల్యర్ధపలం తథా,
సితామధుకఖర్జూరమృద్వీకాశ్చ పలోన్మితాః. 21
సంచూర్ణ్య మధునా యుక్త్వా గుడికాస్సంప్రయోజయేత్,
అక్షమాత్రాం తతశ్చైకాం భక్షయేన్నా దినే దినే. 22
కాసం శ్వాసం జ్వరం హిక్కాంచ్ఛర్దిం మూర్ఛాం మదం భ్రమం,
రక్తనిష్ఠీవనం తృష్ణాం పార్శ్వశూలమరోచకమ్. 23
శోషప్లీహాఢ్యమాత్రాంశ్చ స్వరభేదం క్షతం క్షయం,
గుటికా తర్పణీ వృష్యా రక్తపిత్తం చ నాశయేత్. 24
(ఇతి ఏలాదిగుటికా.)

వ్యా. ఏలకులు, లవంగపత్రి, లవంగపట్ట ఇవి ప్రత్యేకము అర్ధకర్షము; పిప్పళ్లు అరపలము; చక్కెర, అతిమధురము, ఖర్జూరపుకాయలు, ద్రాక్షపండు ఇవి ప్రత్యేకమొక్కొకపలము; ఇత్తెరంగున వీనినన్నిటి నొకటిగ జేర్చి చూర్ణముచేసి, కర్షప్రమాణము మాత్రలుగ తేనె కలిపి చేసి ప్రతిదినంబును పూటకు ఒక్కొకమాత్రవంతున సేవించునది.

దీనివలన కాసము, శ్వాసము, జ్వరము, ఎక్కిళ్లు, వాంతి, మూర్ఛ, మదము (తిక్కయెత్తినట్లుండుట), భ్రమము (ఒడలు తిరుగునట్లుండుట), నోట రక్తము నుమియుట, దప్పి, ప్రక్కనొప్పి, అరోచకము, ధాతుక్షయము, ప్లీహాభివృద్ధి, అఢ్యవాతము (ఊరుస్తంభవాతము), స్వరభేదము, ఉరఃక్షతము, క్షయము (క్షతక్షయము), ఇవి యన్నియు నశించును. మరియు నీగుటిక తర్పణము (ఆప్యాయతనొందించునవియు), వృష్యము నగును. (ఇచ్చట అఢ్యవాతమనుదానికి వాగ్భటాచార్యులు—"తమూరుస్తంభమిత్యాహుః అఢ్యవాత మదాపరే" (అష్టాంగ. ని. అ. ౧౫. శ్లో. ౫౧.) అని యూరుస్తంభమునకు అఢ్యవాత మనునది పర్యాయపదముగ జెప్పిరి. మాధవనిదానాదుల యందు నిట్లే యున్నది.) "మధునా యుక్త్వా" అని చెప్పుటవలన నెంత తేనె చేర్చి నచో మాత్రలుగచేయుటకు సౌకర్యముగ నుండునో అంత తేనె చేర్చవలెనని తెలిసెడి.

క్షతక్షయహరములగు కొన్నియోగములు.

మూ. రక్తేఽతివృత్తే దక్షాణ్ణాం యూషైస్తోయేన వా పిబేత్,
చటకాణ్ణారసం వాపి రక్తం వా చ్ఛాగజాఙ్గలమ్. 25
చూర్ణం పౌనర్నవం రక్తశాలితణ్డులశర్కరం,
రక్తష్ఠీవీ పిబేత్సిద్ధం ద్రాక్షారసపయోఘృతైః. 26

వ్యా. క్షతక్షయమున రక్త మధికముగ వెడలుచెడ కోడిగ్రుడ్డులోని రసమును యూషములతో కలిపి త్రాగవలెను. లేక ఊరపిచ్చుకగ్రుడ్డు రసముసైనను, మేక నెత్తురునైనను, జింక మున్నగు జాంగలజంతువుల రక్తమునైనను యూషములతో కలిపి త్రాగవలెను.

మరియు తెల్లగలిజేరువేళ్లు ఎఱ్ఱవరిపడ్లబియ్యము ఈరెంటిని చూర్ణముచేసి ద్రాక్షారసమును ఆవుపాలను నెయ్యిని చేర్చి పక్వముచేసి సేవించవలెను. (ఇచ్చట పునర్నవ-రక్తశాలితండులచూర్ణమును, చక్కెరను ద్రాక్షారసము పాలు ఈరెంటితో కలిపి పాకము పట్టి అందు (పైచూర్ణమును) కలిపి నెయ్యిచేర్చి అవలేహపాకముగ పక్వముచేసి సేవించునది. ఈవిధానమునే జతూకర్ణతంత్రమున నిట్లుచెప్పిరి:—"పునర్నవా రక్తశాలీ ద్రాక్షా సితాచూర్ణం పయోఘృతయుతం సిద్ధం.")

వాతహరయోగములు.

మూ. మధూకమధుకక్షీరసిద్ధం వా తణ్డులీయకం,
మూఢవాతస్త్వజామేదః సురాభృష్టం ససైన్ధవమ్. 27

క్షామః క్షీణః క్షతోరస్కస్త్వనిద్రః సబలేఽనిలే,
శృతక్షీరసరేణాద్యాత్ సక్షౌద్రఘృతశర్కరమ్. 28

వ్యా. ఇప్పపువ్వులు, అతిమధురము, చిఱ్ఱివేళ్లు వీనిని చూర్ణముచేసి పాలతో చేర్చి కాచి క్షతక్షయమున త్రాగవలెను. మూఢవాతమున మేకమేదస్సును సురామద్యమును చేర్చి వేయించి అందు సైంధవలవణమును చేర్చి సేవించవలెను. మరియు శరీరము కృశించి ధాతువులు క్షీణించి ఉరఃస్థలమున నభిఘాతముచేత క్షతమైయున్నపుడు నిద్ర పట్టక బాధపడుచున్నయెడ పాలుకాచి దానిమీగడలో తేనెను ఘృతమును చక్కెరను చేర్చి పైని పక్వముచేయఁబడిన మేకమాంసమును తినవలెను.

క్షతక్షయహరలేహము.

మూ. శర్కరాం యవగోధూమౌ జీవకర్షభకౌ మధు,
శృతక్షీరాఽనుపానం వా లిహ్యాత్ క్షీణః క్షతీ కృశః. 29

వ్యా. యవలు, గోధుమలు, జీవకము, ఋషభకము వీనిని చూర్ణముచేసి అందు చక్కెరను తేనెను కలిపి తిని కాగినపాలను అనుపానముగ త్రాగవలెను. క్షతక్షయమును కృశత్వమును హరించును.

మాంసరక్తవర్ధకయోగము.

మూ. క్రవ్యాదమాంసనిర్యూహం ఘృతభృష్టం పిబేచ్చ సః,
పిప్పలీక్షౌద్రసంయుక్తం మాంసశోణితవర్ధనమ్. 30

వ్యా. మాంసమును తినునట్టి పక్షిమృగాదులమాంసరసమును నేతితో పక్వముచేసి అందు పిప్పలిచూర్ణమును తేనెను కలిపి సేవించినచో క్షతక్షీణులకు కృశించినమాంసరక్తములు వృద్ధినొందును.

శుక్రవృద్ధికరఘృతము.

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థప్లక్షశాలప్రియఙ్గుభిః,
తాలమస్తకజమ్బూత్వక్ ప్రియాలైశ్చ సపద్మకైః. 31
సాఽశ్వకర్ణైః శృతాత్ క్షీరాత్ దద్యాజ్జాతేన సర్పిషా,
శాల్యోదనం క్షతోరస్కః క్షీణశుక్రశ్చ మానవః. 32

వ్యా. మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, జువ్విపట్ట, ఏపిపట్ట, ప్రేంకణము, తాటిచెట్టుకొసయందు లేతమోవు, నేరేడుపట్ట, చారపప్పు, పద్మకము, మద్దిపట్ట వీనినన్నిటిని

చేర్చి ఆవుపాలను కాచి అందుండి చిలికి తీయబడినవెన్నను కాచిననేతిని కలిపి యెఱ్ఱ వరిబియ్యపుఅన్నమును ఉరఃక్షతమునను శుక్రక్షయమునందును భుజింపవలెను.

—ఉరఃక్షతమున యష్ట్యాదిఘృతము.—

మూ. యష్ట్యాహ్వానాగబలయోః క్వాథే క్షీరసమం ఘృతం,
పయస్యాపిప్పలీవాంశీకల్కసిద్ధం క్షతే శుభమ్. 33

వ్యా. అతిమధురము, జిబిలిక ఈరెంటిని క్వాథవిధిప్రకారము కషాయముకాచి వడగట్టి యాకషాయమునకు సమభాగము క్షీరంబును ఈరెంటికిని నాల్గవవంతు ఆవునేతిని కలిపి, అందు పాలకూర పిప్పళ్లు వెదురుప్పు ఈమూటిని సమభాగములుగ గూర్చి చేయబడినకల్కమును ఘృతమునకు నాల్గవవంతును కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వము చేయబడినఘృతమును ఉరఃక్షతమున నుపయోగించుట చాల మంచిది.

—కోలాదిఘృతము.—

మూ. కోలలాక్షారసే తద్వత్ క్షీరాష్టగుణసాధితమ్,
కల్కైః కట్వఙ్గ(ఙ్గ)దార్వీత్వగ్వత్సకత్వక్ఫలైః ఘృతమ్ 34

వ్యా. రేగుచెక్క, లక్క ఈరెంటిని కషాయముకాచి యీకషాయమును ఘృతమునకు నాల్గింతలును, ఆవుపాలు ఘృతమునకు ఎనిమిదింతలును, పాలకు నాల్గవపాలు ఘృతమునుచేర్చి అందు దుందిలపుపట్ట, మ్రానిపసుపుపట్ట, కొడిసెపాలపట్ట, దానివిత్తులు ఈనాల్గిటిని సమభాగములుగ గూర్చి చేయబడినకల్కమును ఘృతమునకు నాల్గవవంతు కలిపి, ఘృతపాకవిధిగ పక్వముచేయబడిన ఘృతము ఉరఃక్షతమున నుపయోగించుట చాల ప్రశస్తము.

ఇచ్చట కోలలాక్షారసము ఘృతమునకు నాల్గింతలును, పాలు ఘృతమునకు ఎనిమిదింతలును, దుండిగము మున్నగువానికల్కము ఘృతమునకు నాల్గవపాలును చేర్చి పక్వము చేయనగును. లేక క్షీరము అష్టగుణమని చెప్పియున్నది కావున తత్సాహచర్యముచే కషాయంబును ఘృతమునకు అష్టగుణితముగ జేర్పనగును.

—అమృతప్రాశఘృతము.—

మూ. జీవకర్షభకౌ వీరాం జీవంతీం నాగరం శటీం,
చతస్రః పర్ణినీర్మేదే కాకోల్యౌ ద్వే నిదిగ్ధికే. 35
పునర్నవే ద్వే మధుకం సాత్మగుప్తాం శతావరీం,
ఋద్ధిం పరూషకం భార్గీం మృద్వీకాం బృహతీం తథా. 36

శృఙ్గాటకం తామలకీం పయస్యాం పిప్పలీం బలాం,
బదరాక్షోటఖర్జూరవాతామాభిషుకాణ్యపి. 37
ఫలాని చైవమాదీని కల్కాన్ కుర్వీత కార్షికాన్,
ధాత్రీరసవిదారీక్షుఛాగమాంసరసం పయః. 38
కుర్యాత్ప్రస్థోన్మితం తేన ఘృతప్రస్థం విపాచయేత్,
ప్రస్థార్ధం మధునః శీతే శర్కరార్ధతులాం తథా. 39
ద్వికార్షికాణి పత్త్రైలాహేమత్వఙ్మరిచాని చ,
(పలార్ధకం చ మరిచత్వగేలాపత్త్రకేసరాన్)
వినీయ చూర్ణితం తస్మాత్ లిహ్యాన్మాత్రాం సదా నరః; 40
అమృతప్రాశమిత్యేతన్నరాణామమృతం ఘృతం,
సుధామృతరసం ప్రాశ్యం క్షీరమాంసరసాశినా. 41
నష్టశుక్రక్షతక్షీణదుర్బలవ్యాధికర్శితాన్,
స్త్రీప్రసక్తాన్ కృశాన్ వర్ణస్వరహీనాంశ్చ బృంహయేత్. 42
కాసహిక్కాజ్వరశ్వాసదాహతృష్ణాస్రపిత్తనుత్,
పుత్రదం వమిమూర్చ్ఛాహృద్యోనిమూత్రామయాపహమ్. 43
(ఇత్యమృతప్రాశఘృతమ్.)

వ్యా. జీవకము, ఋషభకము, పెగ్గుమ్ముడు, మనుబాల, శుంఠి, కచోరాలు, ర్ణీచతుష్టయము (కోలపొన్న, ముయ్యాకుపొన్న, నక్కతోకపొన్న, అడవిమినుము), ంద, మహామేద, కాకోలి, క్షీరకాకోలి, పెద్దవాకుడు, చిన్నవాకుడు, గలిజేరు, యెఱ్ఱ లిజేరు, అతిమధురము, పెద్దదూలగొండి, పిల్లిపీచరగడ్డ, ఋద్ధి, చిట్టీత, గంటుబారంగి, క్షపండు, ములక (ములువంగ), నమ్మదంప (నిమ్మటాయలు), నేలయుసిరిక, నేల మ్ముడు, పిప్పళ్లు, చిట్టాముట్టి, రేగుపండ్లు, అక్రోటుపండు, ఖర్జూరపుపండు, బాదం ప్పు, భిషుక (పిస్తాపప్పు) ఈపండ్లను సమానగుణములైన (మధురస్నిగ్ధాదిగుణములుగల), రములగుపండ్లను పైజెప్పినద్రవ్యములను దినుసుకు ఒక్కొక్కకర్షమువంతున చేర్చి ల్కముచేయునది. మరియు, ఉసిరికకాయలరసము, నేలగుమ్ముడురసము, చెరకురసము, కపోతుమాంసరసము, పాలు ఈద్రవములను ఒక్కొక్కప్రస్థమువంతున జేర్చి అందు స్థపరిమితమైన ఆవునేతిని పైజెప్పినకల్కమును ఘృతమునకు నాల్గవవంతును చేర్చి ృతపాకవిధిప్రకారము పక్వముచేసి యుంచునది. ఈఘృతము చల్లారినపిదప అర్ధప్రస్థము

(8 పలములు) తేనె, అర్ధతులము (50 పలములు) పంచదారను కలిపి అందు లవంగ పత్రి, ఏలకులు, జాపత్రి, మిరియాలు, లేక (మిరియాలు, లవంగపట్ట, ఏలకులు, లవంగ పత్రి, నాగకేసరములు) వీనిని ఒక్కొక్కటి రెండేసికర్షముల (అర్ధపలము) వంతున చూర్ణముచేసి కలిపి సిద్ధముచేయునది. ఇయ్యది అమృతప్రాశఘృత మనబడును. దేవతలకు అమృతము ఎట్టిదో మనుజులకు ఈఘృతము అట్టిది. దీనిని ప్రతిదినమును తగుమైన ప్రమాణముతో సేవించుచు క్షీరమును, మాంసమును చేరినయాహారమును భుజించ వలయును.

ఇయ్యది శుక్రము క్షీణించినవారు, క్షతక్షీణులు, బలహీనులు, వ్యాధిచే కృశించినవారు, స్త్రీప్రచారముచే కృశించినవారు, శరీరవర్ణంబును, కంఠస్వరంబును చెడిన వారును, కాసము, ఎక్కిళ్లు, జ్వరము, శ్వాసము, తాపము, దప్పి, రక్తపిత్తము, వాంతి, మూర్ఛ, హృద్రోగము, యోనిరోగములు, మూత్రరోగులు అను నీవ్యాధులచే పీడింపబడినవారును, వీరికందరకును అమృతమునుబోలె శరీరమును పుష్టిని కాంతిని గలిగించి పైజెప్పిన కాస హిక్కాదిరోగముల నన్నిటిని హరించును. సంతానములేనివారికి శుక్ర ఆర్తవదోషములను హరించి సంతానము కలిగించును.

ఇచ్చట ద్రవములు అనేకములుగ నుండుటచేత "పఞ్చప్రకృతి యత్ర స్యుః ద్రవాణి స్నేహసంవిధౌ, తత్ర స్నేహసమాన్యాహుః." అనుపరిభాష ననుసరించి ఒక్కొక్కరసమును ప్రస్థపరిమితమైన ఘృతమునకు సమానముగ చేర్పనగును. ఈయర్థము పరిభాషాసిద్ధమయినను, ఆట్టిపరిభాషను దృఢపరచుటకై మరల "కుర్యాత్ప్రస్థోన్మితం" అని వాచనికముగ చెప్పబడినది. మరియు "ద్వికార్షికాణి.........మరిచాని చ." అనుచోట లవంగపత్రి మున్నగునని చేరి సముదాయము అర్ధపలముగ నుండవలయునని కొందరును, ప్రత్యేకము అర్ధపలమువంతున జేర్పవలయునని కొందరు చెప్పెదరు.

శ్వదంష్ట్రాదిఘృతము.

మూ. శ్వదంష్ట్రోశీరమఞ్జిష్ఠాబలాకాశ్మర్యకత్తృణం,
దర్భమూలం పృథక్పర్ణీం పలాశర్షభకౌ స్థిరామ్. 44
పలికం సాధయేత్తేషాం రసే క్షీరచతుర్గుణే,
కల్కైః స్వగుప్తాజీవన్తీమేదర్షభకజీవకైః. 45
శతావర్యృద్ధిమృద్వీకాశర్కరాశ్రావణీబిసైః,
ప్రస్థస్సిద్ధో ఘృతాద్వాతపిత్తహృద్రివ(హృద్భవ)శూలనుత్. 46

మూత్రకృచ్ఛ్రప్రమేహార్శః కాసశోషక్షయాపహః,
ధనుస్త్రీమద్యభారాధ్వఖిన్నానాం బలమాంసదః. 47

(ఇతి శ్వదంష్ట్రాదిఘృతమ్.)

వ్యా. పల్లేరు, వట్టివేరు, మంజిష్ఠి, చిట్టాముట్టి, గుమ్ముడు, కామంచిగడ్డి, దర్భవేళ్లు, కోలపొన్న, మోదుగ, ఋషభకము, నేలపొన్న (ముయ్యాకుపొన్న) వీనిని ప్రత్యేక మొక్కొకపలముపంతున గూర్చి క్వాథపరిభాషానుసారము నాలుగింతలు నీళ్లు పోసి నాల్గవపాలు మిగులునట్లు కషాయము సిద్ధముచేసి యాకషాయము ఆవుపాలు ఘృతమునకు నాల్గుభాగములు, ఒకప్రస్థము ఆవునెయ్యి వీనినన్నిటి నొకటిగ కలిపి అందు దూలగొండి, పాలకూర, మేద, ఋషభకము, జీవకము, పిల్లిపీచరగడ్డలు, ఋద్ధి, ద్రాక్షపండు, చక్కెర, బోడతరము, తామరకాడలు వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి యాకల్కమును ఘృతమునకు నాల్గవవంతు కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి సేవించినయెడ వాతపిత్తములచే గల్గినహృద్రోగమును శూలను హరించును. మరియు మూత్రకృచ్ఛ్రము, ప్రమేహము, అర్శోరోగము, కాసము, శోష, క్షయము వీనినన్నిటిని హరించును. ధనుస్సు నాకర్షించుటచేతను, స్త్రీసంభోగముచేతను, మద్యము నధికముగ త్రాగుటచేతను, త్రోవనడచుటచేతను, భారమును మోచుటచేతను, శరీరము మిక్కిలి కృశించినవారికి శరీరబలంబును మాంసంబును వృద్ధినొందును.

ఇచ్చట "నిక్షిప్య క్వాథయేత్తోయం క్వాథ్యద్రవ్యాచ్చతుర్గుణం, పాదశిష్టం గృహీత్వాతు స్నేహస్తే నైవ సాధయేత్." అను క్వాథపరిభాష ననుసరించి పైజెప్పిన శ్వదంష్ట్రాదిక్వాథ్యద్రవ్యములన్నియు చేరి పదునొకండుపలము లగునుకావున అందు నాల్గింతలు (నలువదినాల్గుపలములు) పలములు జలమును చేర్చి నాల్గవపాలు మిగుల కాచి అందు ప్రస్థపరిమితఘృతమును నాల్గుప్రస్థములు పాలును, నాల్గవవంతు కల్కమును చేర్పనగును.

మధుకాదిఘృతము.

మూ. మధుకాష్ట(మధూకాష్ట)పలద్రాక్షాప్రస్థక్వాథే ఘృతం పచేత్,
పిప్పల్యష్టపలే కల్కే ప్రస్థం, సిద్ధే చ శీతలే. 48
పృథగష్టపలం క్షౌద్రశర్కరాభ్యాం విమిశ్రయేత్,
సమం సక్తు క్షతక్షీణే రక్తగుల్మే చ తద్ధితమ్. 49

వ్యా. అతిమధురము ఎనిమిదిపలములును, ద్రాక్షపండు ఒకప్రస్థము (పదునారు పలములును) చేర్చి అందు నాల్గింతలు నీళ్లుబోసి నాల్గవవంతు మిగుల కషాయముకాచి

ఈకషాయమున ప్రస్థపరిమితమైన నెయ్యి చేర్చి, అందు పిప్పళ్లకల్కమును ఎనిమిదిపలములు కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసియుంచి చల్లబడినపిదప ఎనిమిదిపలములు తేనెను ఎనిమిదిపలములు చక్కెరను కలిపి ఘృతమునకు సమభాగముగ సత్తుపిండిని చేర్చి క్షతక్షీణమునందును రక్తగుల్మమునందును సేవించుట చాల హితకరము.

ఇచ్చట అతిమధురంబును ద్రాక్షపండును చేరి క్వాథ్యద్రవ్యములు ఒకటిన్నర ప్రస్థము (ఇరువదినాల్గుపలములు) అగును. అందు క్వాథపరిభాషానుసారముగ నాల్గింతలు (ఆరుప్రస్థములు) జలముచేర్చి పాదావశిష్టముగ కాచినకషాయము ఒకటిన్నరప్రస్థమగును. అందు ప్రస్థపరిమితఘృతమును, పిప్పలీకల్కమును ఎనిమిదిపలములును చేర్చి సిద్ధముచేసి చల్లనైనపిదప తేనెను చక్కెరను వేరువేరుగ నెనిమిదేసిపలములును, సత్తుపిండి ఘృతమునకు సమంబుగను చేర్చి సేవింపవలెనని యెరుంగునది.

ధాత్ర్యాదిఘృతము.

మూ. ధాత్రీఫలవిదారీక్షుజీవనీయరసైర్ఘృతం,
అజాగోపయసోశ్చైవ సప్తప్రస్థాన్ పచేద్భిషక్. 50
సిద్ధశీతే సితాక్షౌద్రద్విప్రస్థం వినయేచ్చ తత్,
యక్ష్మాఽపస్మారపిత్తాసృక్కాసమేహక్షయాపహమ్. 51
వయస్స్థాపనమాయుష్యం మాంసశుక్రబలప్రదం,
ఘృతం తు పిత్తేఽభ్యధికే లిహ్యాత్, వాతేఽధికే పిబేత్. 52
లీఢం నిర్వాపయేత్పిత్తం అల్పత్వాద్ధన్తి నాఽనలం,
ఆక్రామత్యనిలం పీతం ఊష్మాణం నిరుణద్ధి చ. 53

వ్యా. ఉసిరికపండ్లరసము, నేలగుమ్మడుగడ్డరసము, చెరకురసము, జీవనీయగణద్రవ్యములరసము (కషాయము), ఆవునెయ్యి, మేకపాలు, ఆవుపాలు ఈయేడిటిని వేరువేరు ఒక్కొక్కప్రస్థమంతున చేర్చి యేడుప్రస్థముల పరిమితిగల సముదాయమును ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి చల్లారినపిదప అందు చక్కెర పదునారుపలంబులును, తేనెను పదునారుపలంబులును కలిపి సేవించినయెడ రాజయక్ష్మమును, అపస్మారములను, రక్తపిత్తమును, కాసమును, ప్రమేహమును, క్షయములను హరించును. వయస్సును స్థిరముగ నిలుపును. ఆయువును వృద్ధినందించును. మాంసమును పుష్టినందించి శుక్రమును శరీరబలమును కల్గించును.

పైజెప్పబడిన ఘృతములను పిత్త మధికముగ నున్నపుడు నాకుటకు యోగ్యముగ నేరి యుండునపుడు మితపరిమాణము కల్పించి నాలుకతో నాకవలెను. అట్లు సేవించిన యెడ పిత్తమును శమింపజేసి పరిమాణము స్వల్పముగ నుండుటవలన జాఠరాగ్నిని చల్లార్పకుండును.

మరియు వాత ముత్కటముగ నుండునెడ ఘృతమును కరిగించి త్రాగుటకు యుక్తముగ నున్నపుడు అధికపరిమాణముతో త్రాగవలెను. అట్టి పానమువలన వాతమును శమింపజేసి వాతసంబంధముచే తీవ్రముగ జ్వలించుచుండు జాఠరాగ్నిని సమస్థితికి దెచ్చును. ఇదియే ఘృతపానవిధి సామాన్యముగ నెరుంగునది.

(లేక యీవిధముగ నర్థము చేయునది:—పైజెప్పబడిన అమృతప్రాశనాదిఘృతములు లేహయోగ్యములు (నాలుకతో నాకిన చప్పరించతగినవి.) పానయోగ్యములు (త్రాగుటకు యుక్తముగ ద్రవరూపములు)నని రెండువిధములు. అందు శర్కర, సత్తువు, తేనె, మున్నగువాని జేర్పమని చెప్పినవి లేహయోగ్యములు. వీనిని పిత్తాధికమున నుపయోగింపందగును. చక్కెర మున్నగువానిని చెప్పనిఘృతములు ద్రవరూపములగుటచే పానయోగ్యములుగ నుండును. వీనిని వాతప్రకోపమున నుపయోగించినచో వాతమును శమింపజేసి జాఠరాగ్నిని సమస్థితి నుంచును. అనియర్థము.)

1. క్షతక్షీణాదులకు సర్పిర్గుడములు.

మూ. క్షామక్షీణకృశాఙ్గానాం ఏతాన్యేవ ఘృతాని తు,
త్వక్క్షీరీశర్కరా(పిప్పలీ)లాజాచూర్ణైః స్త్ర్యానాని యోజయేత్.
సర్పిర్గుడాన్ సమధ్వంశాన్, జగ్ధ్వా చాను పయః పిబేత్,
రేతో వీర్యం బలం పుష్టిం తైరాశుతరమాప్నుయాత్. 55

వ్యా. పైజెప్పిన ఘృతయోగములయందు తవక్షీరి, చక్కెర, పేలాలు వీనిచూర్ణమును ఘృతము ముద్దయగునంత పరిమితముగ జేర్చి తవక్షీరి మున్నగుచూర్ణములకు సమభాగముగ తేనెను కూడ కలిపి యుండలుచేసిన నయ్యది సర్పిర్గుడ మనబడును. దీనిని శరీరము బడలియున్నపుడును, కృశించినపుడును, సేవింపనగును. వీనిని సేవించినవెంటనే ఆవుపాలను త్రాగవలెను. దీనివలన రేతస్సును వీర్యంబును బలంబును వెంటనే వృద్ధియగును. శరీరము శీఘ్రముగ పుష్టినందును.(ఇచ్చట గుడమన వటికాపర్యాయనామము. "తన్నామ వటికా వటీ, మోదకో వటికాపిణ్డీ గుడో వర్తి శ్చ కథ్యతే." అని పరిభాష.)

ఆసనుదాయ మొక్కటిగ కలిసి పేరి ముద్దయైనపిదప భుజపత్రి ఆకుతో కట్టి యుంచు నది.

ఆయౌషధము నొక్కపలము ఒకఉండవంతున ఉండలుజేసి పూట కొకటివం తున సేవించవలెను. ఆవుపాలనైనను మద్యమునైనను ఔషధమును తినినవెంటనే త్రాగ వలెను. ఇత్తెరంగున శోషము, కాసము, ఉరఃక్షతము, క్షయము, శ్రమముచేనైనను స్త్రీసంపర్కముచేనైనను భారము నధికముగ మోయుటచేనైనను శరీరము కృశించుట, రక్తము నుమియుట, తాపము, పీనసము, రొమ్ముపడిసెము, ప్రక్కశూల, తలనొప్పి, స్వరభేదము, వర్ణభేదము, అనునీవ్యాధులయందెల్ల సేవించుట చాల ప్రశస్తము.

ఇచ్చట జీవనీయగణమనః—మనుబాల, కాకోళి, క్షీరకాకోళి, మేద, మహా మేద, పిల్లపెసర, కారుమినుము, జీవకము, ఋషభకము, అతిమధురము, ఇవియన్నియు చేరినగణము. క్షీరిపంచకముః—"ఉదుమ్బరోవటో౽శ్వత్థో మధూకః ప్లక్ష ఏవచ, పఞ్చైతే క్షీరిణో వృక్షాః" అని చెప్పబడినది.

ఘృతకల్పనావిధిః—ఇచ్చట ఘృతపాకమున 'చతుర్గుణే ద్రవే సాధ్యం' అను సామాన్యపరిభాషానుసారముగ కషాయాదిద్రవములుచేరి ఘృతమునకు నాల్గింత లుండ వలెను. అందు ప్రధానమైనఘృతము ఆఢకపరిమితమని చెప్పబడినది. క్వాథము క్షీరద్వ యము విదారి-మాంసరసములును చేరినద్రవము ఆఢకఘృతమునకు నాల్గింతలు (నాల్గాఢక ములు)ఉండవలెను. చిట్టాముట్టి మున్నగు క్వాథద్రవ్యములసముదాయము పదుమూడు పలము లగును. అష్టమానజలపరిభాషానుసారముగ క్వాథ్యద్రవ్యములయందు ఎనిమిదింతలు జలము (నూటయిరువదిపలములు) పోసి ఘృతమునకు సమముగ నుండునట్లు (ఆఢకము మిగులునట్లు) కషాయముకాచవలెను. ఆవుపాలును మేకపాలును ఒక్కొకటి ఘృతసమాన భాగములుగ నుండవలెను. విదారీరసంబును లేక మాంసరసంబును జేరి ఘృతసమముగ నుండవలెను. ఇట్లు కూర్చినచో ఘృతమునకు చతుర్గుణము ద్రవమగును. అందు జీవనీయ ద్రవ్యముల నొక్కొకకర్షమువంతున కల్కముచేసి చేర్చునది. "కల్కశ్చరణమాత్రః" అని కల్కపరిమాణము చెప్పబడినది. కావున పరిభాష యనవసరము. ఇది సిద్ధాంతము.మరియు క్వాథకల్పనమున పక్షాంతరముల వ్యాఖ్యాతలు కనబరచియున్నారు. విస్తరభీతిచే నిట సిద్ధాంతమును మాత్రము జూపి యంతట విరమించినాడ. మరియు నిచ్చట సిద్ధమైన యౌషధమును భూర్జపత్రమున జుట్టినచో వీర్యాధికమగునని "భూర్జపత్రేణ వేష్ట యేత్" అని తంత్రకారు లుపదేశించిరి.

3. మూడవసర్పిర్గుడయోగము.

మూ. త్వక్ క్షీరీశ్రావణీద్రాక్షామూర్వార్షభకజీవకైః,
వీరర్ధిక్షీర కాకోళీబృహతీకపికచ్ఛుభిః. 62
ఖర్జూరఫలమేదాభిః క్షీరపిష్టైః పలోన్మితైః,
ధాత్రీవిదారీక్షురసప్రస్థైః ప్రస్థం ఘృతాత్పచేత్. 63
శర్కరార్ధతులాం శీతే క్షౌద్రార్ధప్రస్థమేవ చ,
దత్వా సర్పిర్గుడాన్ కుర్యాత్ కాసహిక్కాజ్వరాపహాన్. 64
యక్ష్మాణం తమకం శ్వాసం రక్తపిత్తం హలీమకం,
శుక్రనిద్రాక్షయం తృష్ణాం హన్యుః కార్శ్యం సకామలమ్. 65
(ఇతి తృతీయాః సర్పిర్గుటికాః.)

వ్యా. తవక్షీరి, బోడతరము, ద్రాక్షపండు, చాగ, ఋషభకము, జీవకము, నేలగుమ్మడిగడ్డ, ఋద్ధి, క్షీరకాకోళి, పెద్దములక, దూలకోవిలవిత్తులు, ఖర్జూరపుపండు, మేద, వీనిని ప్రత్యేకము పలమువంతున గ్రహించి ఒకప్రస్థము ఆవుపాలతో నూరి కల్కముజేసి, ఈకల్కమును ఉసిరికకాయలరసము ఒకప్రస్థంబును, నేలగుమ్మడిగడ్డరసము ఒకప్రస్థమును, చెరకురసము ఒకప్రస్థమును, ఒకప్రస్థము ఆవునేతిని ఒకటిగ కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి వడకట్టి చల్లారినపిదప అర్ధతులము(ఏబదిపలములు) చక్కెరను, అర్ధప్రస్థము (ఎనిమిదిపలములు) తేనెను పైఘృతమున కలిపి (అన్నియు నొకటిగ కలియునట్లు కవ్వముతో కలియబెట్టి) పైజెప్పినవిధముగ సర్పిర్గుడముల చేయనగును.

దీనిని సేవించినచో కాసము, ఎక్కిళ్లు, జ్వరము, రాజయక్ష్మము, తమకము, శ్వాసము, రక్తపిత్తము, హలీమకమను పాండుభేదము, శుక్రక్షయము, నిద్రానాశము, దప్పి, శరీరకార్శ్యము, కామల, అనునీవ్యాధుల నన్నింటిని హరించును.

4. నాల్గవసర్పిర్గుడయోగము.

మూ. నవమామలకం ద్రాక్షామాత్మగుప్తాం పునర్నవాం,
శతావరీం విదారీం చ సమఙ్గాం పిప్పలీం తథా. 66
పృథగ్దశపలాన్ భాగాన్ పలాన్యష్టౌ చ నాగరాత్,
యష్ట్యాహ్వసౌవర్చలయోః ద్విపలం మరిచస్య చ. 67

క్షీరతైలఘృతానాం చ త్ర్యాఢకే శర్కరాశతే,
క్వథితే; తాని చూర్ణాని దత్వా బిల్వసమాన్ గుడాన్. 68
కుర్యాత్; తాన్ భక్షయేత్ క్షీణః క్షతః శుష్కశ్చ మానవః,
తేన సద్యో రసాదీనాం వృద్ధ్యా పుష్టిం స విన్దతి. 69

(ఇతి చతుర్థసర్పిర్గుడాః.)

వ్యా. క్రొత్తఉసిరికపండ్లు, ద్రాక్షపండు, దూలగొండివిత్తులు, గలిజేరు, పిల్లిపీచర క్షలు, నేలగుమ్మడిగడ్డ, మంజిష్ఠి, పిప్పళ్లు, ఇవి ప్రత్యేకము పదేసిపలములు, శుంఠి ఐనిమిదిపలములు, అతిమధురము, సౌవర్చలలవణము ఈరెండును ఒక్కొకపలమువంతున రి రెండుపలములు, మిరియాలు ఒకపలము, (ఈభాగముల ప్రకారము వీనినన్నిటిని ార్చి యెండించి చూర్ణముచేసి వస్త్రగలితముచేసి యుంచుకొనునది); పాలు ఒకఆఢ ము (అరువదినాల్గుపలములు)ను, నువ్వులనూనె యొకఆఢకమును, ఆవునెయ్యి ఒకఆఢ మును చేరి మూడుఆఢకముల పరిమితమునందు నూరుపలములు చక్కెరచేర్చి చక్కగ క్వమై క్షీరభాగమంతయు చుండినపిదప పైజెప్పినచూర్ణమును కలిపి పక్వముచేసి దించి ల్లారినపిదప బిల్వ(ఒకపలము)పరిమితములుగ నుండలుచేసి పదిలముగ నుంచునది.

ఈసర్పిర్గుడములను క్షతక్షీణులును శరీరము శుష్కించినవారును అగ్నిబలాను ారముగ ప్రతిదినంబును పూటకొకటిపంతున తిన్నయెడ శరీరమునందలి రసాదిధాతువు ప్పుడె వృద్ధినొంది పుష్టిని పొందును. (ఇది నాల్గవసర్పిర్గుడయోగము).

ఇచ్చట "యష్ట్యాహ్వాసౌవర్చలయోః ద్విపలం" అన్నచోట యష్టి-సౌవర్చల ఐలు రెండును చేరి రెండుపలములని యర్థము. ఈవిషయము జతూకర్ణతంత్రమున:— ఘృతతైలపయస్త్ర్యాఢకే సితాంచ తులాం ప్రపాచ్య, ద్రాక్షావిదారీవృశ్చీవశతావరీ ష్ణాశుణ్ఠీబలాధాత్రీశ్చ దశపలికాః ప్రపాచయేత్ యష్ట్యాహ్వాం రుచకంచ పలికమ్" ను వాక్యముచే తెలిసెడి. మరియు "క్వథితే తాని చూర్ణాని దత్వా" అని చెప్పుటవలన ాలభాగము పూర్తిగ నిగిరి చక్కెర యుక్తమైన పాకమువచ్చినపిదప చూర్ణమును ఉపవలెనని తెలిసెడి. "బిల్వసమాన్" అనుచోట బిల్వమన నొకపలపరిమాణమని ర్థము. "బిల్వం పలమేవాత్ర కీర్త్యతే"అని పలపర్యాయముగ పరిభాష చెప్పి మున్నది.

౫. సర్పిర్మోదకయోగము (ఐదవది).

మూ. గోక్షీరాఽర్ధాఢకం సర్పిః ప్రస్థ, మిక్షురసాఢకం,
విదార్యాః స్వరసాత్ ప్రస్థం, రసాత్ప్రస్థం చ తైత్తిరాత్. 70

దద్యాత్; సిద్ధ్యతి తస్మింస్తు పిష్టానీక్షురసైరిమాన్,
మధూకపుష్పం కుడవం, ప్రియాలకుడవం తథా. 71
కుడవార్ధం తుగాక్షీర్యాః, ఖర్జూరాణాం చ వింశతిం,
పృథగ్విభీతకానాం చ పిప్పల్యాశ్చ చతుర్థికామ్. 72
త్రింశత్పలాని ఖణ్డాచ్చ మధూకాత్ కర్షమేవ చ,
తథాఽర్ధపలికాన్యత్ర జీవనీయాని దాపయేత్. 73
సిద్ధేఽస్మిన్ కుడవం క్షౌద్రం శీతే క్షిప్త్వాఽథ మోదకాన్,
కారయేన్మరిచాఽజాజీపలచూర్ణాఽవచూర్ణితాన్. 74
వాతాసృక్పిత్తరోగేషు క్షతకాసక్షయేషు చ,
శుష్యతాం క్షీణశుక్రాణాం రక్తే చోరసి సంస్థితే. 75
కృశదుర్బలవృద్ధానాం పుష్టివర్ణబలార్థినాం,
యోనిదోష-కృతస్రావహతానాం చాఽపి యోషితామ్. 76
గర్భార్థినీనాం, గర్భశ్చ స్రవేద్యాసాం, మ్రియేత వా,
ధన్యా బల్యా హితాస్తాభ్యః శుక్రశోణితవర్ధనాః. 77
(ఇతి సర్పిర్మోదకః.)

వ్యా. ఆవుపాలు అర్ధాఢకము (రెండుప్రస్థములు = ముప్పదిరెండుపలములు), ఆవునెయ్యి యొకప్రస్థము (పదునారుపలములు), చెరకురసము ఒకఆఢకము (అరువదినాల్గుపలములు = నాల్గుప్రస్థములు), నల్లనేలగుమ్మడిగడ్డస్వరసము ఒకప్రస్థము, తిత్తిరి (తీతువుపిట్ట) మాంసరసము ఒకప్రస్థము, ఇత్తెరంగున ద్రవములతో కూడిన ఘృతమును పక్వముచేయుచు పాకము ప్రారంభమున నీక్రింద చెప్పబడుద్రవ్యముల చూర్ణమును కలుపవలెను.

ఇప్పపువ్వులు ఒకకుడవము (నాల్గుపలములు), చారపప్పు ఒకకుడవము, తవక్షీరి అర్ధకుడవము (రెండుపలములు), ఖర్జూరపుకాయలు ఇరువది, తానికాయలు ఒకచతుర్థిక (ఒకపలము), పిప్పళ్లు ఒకపలము, కల్కండ ముప్పదిపలములు, అతిమధురము ఒకకర్షము (కాలుపలము), జీవనీయగణమున జెప్పబడినజీవన్తి (మనుబాల) మున్నగుద్రవ్యములు ప్రత్యేకము అర్ధపలము, ఈవిభాగప్రకారము అన్నిటిని చేర్చి చూర్ణముచేసి చెరకురసమున మెత్తగ నూరి, పైనిచెప్పినఘృతము పక్వమగునప్పుడు అందు చేర్చి, లేహపాకవిధిగ పక్వముచేసి దించి చల్లబడినపిదప అందు ఒకకుడవము తేనె కల్పి, మిరి

యాలు జీలకర ఈరెంటిని పలపరిమితమును చూర్ణముచేసి పైయౌషధమునచల్లి మోదకముల(మాత్రల)చేయవలెను.

ఈమోదకములు వాతరక్తపిత్తరోగములయందు సేవింపదగును. ఉరఃక్షతము కాసము క్షయము ఈవ్యాధులు నశించును. శుక్రము క్షీణించి శరీరము కృశించువారికి రొమ్మున రక్తము చేరియున్నపుడు విశేషముగ నుపయోగింపదగును. మరియు కృశించిన వారును, బలహీనులును, వృద్ధులును శరీరపుష్టిని బలమును శరీరవర్ణమును కోరువారును యోనిదోషముచేతను గర్భస్రావముచేతను బాధపడినస్త్రీలును, గర్భధారణమును కోరు స్త్రీలును, పలుమారు గర్భస్రావ మగుచుండుస్త్రీలును, బిడ్డలు బ్రతుకకుండుస్త్రీలును, వీరి కందరకును పైజెప్పబడిన మోదకములు చాల హితకరంబులును ప్రశస్తంబులునై యుండును. పురుషులకు శుక్రమును స్త్రీలకు శోణితమును వృద్ధినందించును. (ఇచ్చట జీవనీయద్రవ్యముల వివరణమును రెండవసర్పిర్గుడవ్యాఖ్యానమున జూచునది.)

వ్యవాయశోషి కుపచారము.

మూ. వస్తిదేశే, వికుర్వాణే స్త్రీప్రసక్తస్య మారుతే, వాతఘ్నాన్
బృంహణాన్ వృష్యాన్ యోగాంస్తస్య ప్రయోజయేత్. 78

వ్యా. అధికముగ స్త్రీసంభోగముచేయుటచే వాతము ప్రకోపమునొంది వస్తిప్రదేశమున శూల మున్నగుబాధల గల్గించుచున్నయెడ వాతహరంబులును శరీరపుష్టికరంబులును వృష్యంబులును నగునౌషధయోగముల నుపయోగించవలెను.

కాసజ్వరహరక్షీరపానము.

మూ. శర్కరాపిప్పలీచూర్ణైః సర్పిషా మాక్షికేణ చ,
సంయుక్తం వా శృతం క్షీరం పిబేత్కాసజ్వరాపహమ్. 79

వ్యా. ఆవుపాలలో చక్కెర పిప్పలిచూర్ణము తేనె వీనిని జేర్చి క్షీరపాకవిధి ప్రకారము పక్వముచేసి తాగిన క్షతక్షయమున కల్గినకాసంబును జ్వరంబును హరించును.

యూషములు.

మూ. ఫలామ్లం సర్పిషా భృష్టం విదారీక్షురసే శృతం,
స్త్రీషు క్షీణః పిబేద్యూషం జీవనం బృంహణం పరమ్. 80

వ్యా. నేలగుమ్మడిగడ్డరసమును చెరకుపాలను చేర్చి పక్వముచేయబడిన యూష

మున దానిమ్మపండ్లు మున్నగు వానిపులుపురసమును చేర్చి నేతితో తిరుగబోతపెట్టి త్రాగి నచో స్త్రీసంభోగముచే క్షీణించినవారికి బలంబును శరీరపుష్టియు కల్గును.

క్షతక్షీణులకు మంథము.

మూ. సక్తూనాం వస్త్రపూతానాం మన్థం క్షౌద్రఘృతాన్వితం, యవాన్న సాత్మ్యో(యావన్నసాత్మ్యః) దీప్తాగ్నిః క్షతక్షీణః పిబేన్నరః.

వ్యా. సత్తుపిండిని వస్త్రగళితము చేసి మంథమును చేసి అందు తేనెను నేతిని యథోచితముగ చేర్చి యవాన్నము అలవాటుకలవాడును అగ్నిదీప్తికలవాడును నగు క్షతక్షీణరోగి త్రాగవలెను. (మంథమన వేపుడుబియ్యమును సన్ననిపొడిచేసి చల్లనినీళ్లలో మిక్కిలి పలుచనయు ఘనంబును గాకుండునట్లు సిద్ధముచేసినది మంథ మనబడును. ఈ విషయము:—"సక్తవస్సర్పిషా యుక్తాః శీతవారిపరిప్లుతాః, అనత్యచ్ఛాఽతిసాన్ద్రాశ్చ మన్థ ఇత్యభిధీయతే." అని చెప్పబడినది.)

క్షతక్షీణులకు వ్యంజనములు.

మూ. జీవనీయోపసిద్ధం వా జాఙ్గలం ఘృతభర్జితం,
రసం ప్రయోజయేత్ క్షీణే వ్యఞ్జనార్థం సశర్కరమ్. 82

వ్యా. జీవనీయగణద్రవ్యముల జేర్చి జాంగలజంతువులమాంసమును సిద్ధముచేసి నేతితో వేయించి యామాంసమునైనను మాంసరసమునైనను చక్కెరకలిపి, ఆహారముతో గూడ వ్యంజనముగ చేర్చి క్షతక్షీణు లుపయోగింపవలెను.

క్షతక్షీణులకు క్షీరమాంసరసయూషములు.

మూ. గోమహిష్యశ్వనాగాజైః క్షీరైః మాంసరసై స్తథా, యవాన్నం (యథాన్నం) భోజయేద్యూషైః ఫలామ్లైః ఘృతసంస్కృతైః. 83

వ్యా. క్షతక్షయరోగముకలవారు ఆవుపాలనైనను, గేదెపాలనైనను, గుఱ్ఱము పాలనైనను, ఏనుగుపాలనైనను, మేకపాలనైనను, మాంసరసములనైనను, మాంసరసమును, పుల్లనిపండ్లరసమును చేర్చి నేతితో సంస్కరింపబడిన యూషములనైనను యవాన్న ముతో కలిపి భుజింపవలెను.

మందాగ్నులకు దీపనపాచనవిధి.

మూ. దీప్తేఽగ్నౌ విధిరేష స్యాత్, మన్దే దీపనపాచనః,
యక్ష్మిణాం విహితో గ్రాహీ భిన్నే శకృతి చేష్యతే. 84

వ్యా. క్షతక్షీణులకు జాఠరాగ్ని దీప్తముగ నున్నచో పైజెప్పబడిన ఘృతములను ఆహారవిధిని ఆచరింపదగును. అటుగాక జాఠరాగ్ని మందగించి యున్నయెడ యక్ష్మరోగచికిత్సితమున జెప్పబడిన దీపనపాచనముల సేవింపనగును. మలము పలుమారు వెడలునెడ యక్ష్మరోగమున జెప్పిన గ్రాహి (మలమును నిరోధించు) ఔషధముల సేవింపనగును.

అగ్నిమాంద్యాదులకు సైంధవాదిచూర్ణము.

మూ. పలికం సైన్ధవం శుణ్ఠీ, ద్వే చ సౌవర్చలాత్పలే,
కుడవాంశాని వృక్షామ్లం దాడిమం పత్రమర్జకాత్. 85
ఏకైకం మరిచాజాజ్యోః, ధాన్యకాద్ద్వే చతుర్థికే,
శర్కరాయాః పలాన్యత్ర దశ ద్వే చ ప్రదాపయేత్. 86
కృత్వా చూర్ణమతో మాత్రాం అన్నపానే ప్రయోజయేత్,
రోచనం దీపనం బల్యం పార్శ్వార్తిశ్వాసకాసనుత్. 87
(ఇతి సైన్ధవాదిచూర్ణమ్.)

వ్యా. సైంధవలవణము ఒకపలము, శుంఠి యొకపలము, సౌవర్చలలవణము రెండు పలములు, చింతపండు, దానిమ్మపండు, తెల్లగగ్గెరఆకు, ఇవి ప్రత్యేక మొక్కొకకుడవము, మిరియాలు ఒకపలము, జీలకర ఒకపలము, దనియాలు రెండుచతుర్థికము(పలము)లు, చక్కెర పండ్రెండుపలములు, ఈభాగప్రకారము అన్నిటిని చేర్చి చక్కగ చూర్ణముచేసి అగ్నిబలానుసారముగ పరిమాణము గల్పించి యన్నపానములయందు ప్రయోగింపనగును. దీనివలన నోటికి రుచిపుట్టును. అగ్ని దీపించును, శరీరబలము కల్గును పార్శ్వశూలయు శ్వాసంబును నివర్తించును.

ధాన్యకాదిషాడబచూర్ణము.

మూ. ఏకా షోడశికా ధాన్యాత్, ద్వే ద్వేఽజాజ్యజమోదయోః,
తాభ్యాం దాడిమవృక్షామ్లం ద్విర్ద్విః సౌవర్చలాత్పలమ్ 88
శుణ్ఠ్యాః కర్షం దధిత్థస్య మధ్యాత్ పఞ్చపలాని చ,
తచ్చూర్ణం షోడశపలే శర్కరాయాః విమిశ్రయేత్. 89
షాడబోఽయం ప్రదేయస్స్యాదన్నపానేషు పూర్వవత్,
మన్దానలే శకృద్భేదే యక్ష్మిణామగ్నివర్ధనమ్. 90
(ఇతి షాడబః.)

వ్యా. దనియాలు ఒకపలము, జీలకర రెండుపలములు, ఓమము రెండుపలములు, దానిమ్మపండు చింతపండు ఈరెండును ప్రత్యేకము పైజెప్పినరెండిటికిని ద్విగుణము (ఒక్కొకటి నాల్గేసిపలములు), సౌవర్చలలవణము ఒకపలము, శుంఠి ఒకకర్షము (కాలు పలము), వెలగపండులోనిగుజ్జు ఐదుపలములు వీనినన్నిటిని యెండించి చూర్ణముచేసి పదు నారుపలములచక్కెరలో కలిపి యీషాడబచూర్ణమును అన్నపానములయందు చేర్చి యుపయోగించునది. ఇచ్చట "తాభ్యాం దాడిమవృక్షామ్లం ద్విః ద్విః" అనుచోట తాభ్యాం-పైజెప్పినజీలకర ఓమములకంటె, 'ద్విః ద్విః' రెండేసిభాగములు, వృక్షామ్ల-దాడిమం-చింతపండును దానిమ్మపండును అని యర్థము. (ఒక్కొకటి నాలుగేసిపలములని ఫలితార్థము.) ఈభాగభేదమునే జతూకర్ణతంత్రమున నిట్లు చెప్పిరి:—"పలికే ధాన్యకరు చకే, ద్వౌజీరకదీప్యకౌ, శుణ్ఠ్యాశ్చ పలం, కపిత్థదాడిమవృక్షామ్లానాం కుడవమ్."

నాగబలాకల్పము.

మూ. పిబేన్నాగబలామూలం అర్ధకర్షవివర్ధితం,
పలం క్షీరయుతం మాసం క్షీరవృత్తిరనన్నభుక్. 91
ఏష ప్రయోగః పుష్ట్యాయుర్బలారోగ్యకరః పరః,
మణ్డూకపర్ణ్యాః కల్పోఽయం శుణ్ఠీమధుకయోస్తథా. 92

వ్యా. జిబిలికెపేళ్లు ఒకపలము గ్రహించి పాలలో నూరి కలిపి సేవించునది. పిదప దినమునకు అర్ధకర్షమువంతున హెచ్చించుచు నొకనెలదినములు క్రమముగ పాలతో నూరి కలిపి సేవించునది. దీనిని త్రాగునపుడు అన్నమునువదలి ఆహారమునకు బదులు పాలను మాత్రము త్రాగవలెను. ఈప్రయోగమువలన శరీరపుష్టియు, ఆయువును, బలం బును కల్గి ఆరోగ్యము కల్గును. ఆరోగ్యమునకు ఇది చాల యుత్తమము. మరియు నీకల్పము ననుసరించి వల్లారాకును, శుంఠిని, అతిమధురమునుకూడ నుపయోగింపనగును.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—పైజెప్పినరీతిగ దినమున కర్ధకర్షము వృద్ధి చేయుచు నొకమాసమగుసరికి పరిమాణము మితిమీరును. కావున సమంజసముగ దోచదు. కావున "అర్ధకర్షవివర్ధితం పలం, క్షీరయుతం, మాసం పిబేత్" అని అన్వయించవలెను. దినమున కర్ధకర్షమువంతున నారంభించి అర్ధకర్షముచొప్పున ఒకపలపరిమాణము అగు నంతవరకును వృద్ధిచేసి పిమ్మట ప్రతిదినము ఒకపలమువంతున నెలదినములు సేవించవలెనని యర్థము. ఈయర్థమునే సర్వాంగసుందరవ్యాఖ్యాతయు నభిప్రాయమును సూచించుచు నిట్లు చెప్పిరి:—"నాగబలామూలసపలం క్షీరయుతం పిబేత్, కిం భూతం? అర్ధకర్షాభివర్ధి

తమ్, మాసం యావత్ ఇతి కాలఉక్తః" ఈవ్యాఖ్యానమునుబట్టి పలపరిమాణమే పరమావధియని తేలినది. ఈపక్షమే యుక్తమము.

జతూకర్ణతంత్రమునను ఇట్లున్నది:—"నాగబలామూలం అర్ధకర్షవృద్ధ్యా పలమానం, మాసం పేయం, క్షీరమాత్రావృత్తినా" అర్ధకర్షప్రారంభమున దినవృద్ధిచే పలమైన పిదప పలప్రమాణమునే మాసదినములు సేవింపవలెనని యభిప్రాయము.

అనుక్తచికిత్సాసంగ్రహము.

మూ. యద్యత్సంతర్పణం శీతమతిదాహి హితం లఘు,
అన్నపానం నిషేవ్యం తత్ క్షతక్షీణైస్సుఖార్థిభిః. 93
యచ్చోక్తం యక్ష్మిణాం పథ్యం కాసినాం రక్తపిత్తినాం,
తచ్చ కుర్యాదవేక్ష్యాఽగ్నిం వ్యాధిం సాత్మ్యం బలం తథా. 94

వ్యా. సంతర్పణంబులును, శీతవీర్యముచే చల్లదనమును కల్గించునవియు, తాపమును కల్గింపకుండునవియు, లఘుగుణముకల్గి తేలికగ జీర్ణమగునవియు, నగు నన్నపానములన్నియు క్షతక్షీణులకు చాల హితకరములు కావున వానినెల్ల సేవింపనగును.

మరియు యక్ష్మరోగులకును కాసరోగులకును రక్తపిత్తరోగులకును పథ్యములుగ జెప్పిన యన్నపానాదులన్నియు క్షతక్షీణులకును హితములుగ నుండును. వానినన్నిటిని రోగియొక్క జాఠరాగ్నిబలమును, వ్యాధిపరిస్థితిని, రోగికి సాత్మ్యమును శరీరబలమును, చక్కగ గమనించి తత్తదనుసారముగ నుపయోగింపనగును.

క్షతక్షీణచికిత్సితావశ్యకత.

మూ. ఉపేక్షితే భవేత్తస్మిన్ అనుబన్ధో హి యక్ష్మణః,
ప్రాగేవాగమనాత్తస్య తస్మాత్తం త్వరయా జయేత్. 95

వ్యా. పైజెప్పబడిన క్షతక్షీణరోగము రాజయక్ష్మమున కనుబంధము; కావున దీనికి శీఘ్రముగ చికిత్సజేయక యుపేక్షించినచో యక్ష్మరోగము సంప్రాప్తమగును. కావున యక్ష్మరోగము వచ్చుట కవకాశమియ్యక అతిశీఘ్రముగనే చికిత్సచేయవలెను.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకౌ:—

మూ. క్షతక్షయసముత్థానం, సామాన్యపృథగాకృతిం,
అసాధ్య-యాప్య-సాధ్యత్వం, సాధ్యానాం సిద్ధిరేవ చ. 96

ఉక్తవాన్ జ్యేష్ఠశిష్యాయ క్షతక్షీణచికిత్సితే,
తత్త్వార్థవిత్ వీతరజస్తమోదోషః పునర్వసుః. 97

వ్యా. క్షతక్షయముయొక్క నిదానములు, దానిసామాన్యలక్షణములు, వేరువేరుగ (ఉరఃక్షత-క్షయములకు) లక్షణములు, అసాధ్య-యాప్య-సాధ్యలక్షణములు, సాధ్యము లగువానికి దగినచికిత్సలు, వీనినన్నింటిని తత్త్వార్థవేత్తయు, రజస్తమోదోషవినిర్ముక్తుండును, నగుపునర్వసువు తనజ్యేష్ఠశిష్యుడగు నగ్నివేశునకు క్షతక్షీణచికిత్సితమను నీయధ్యాయమున వివరముగ జెప్పెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
క్షతక్షీణచికిత్సితం నామ ఏకాదశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెఱంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమునందలి క్షతక్షీణచికిత్సితమనునది యేకాదశాధ్యాయము సమాప్తము.

ద్వాదశాధ్యాయము

అవతరణిక:—క్షతక్షీణమునకు "భృతమభ్యాహతస్య చ" అని అభిఘాతము కారణముగ జెప్పబడినది. శ్వయథువు కూడ మర్మోపఘాత మొకకారణముగ జెప్పబడినది. ఈరెంటికిని హేతువుచే సామ్యముండుటంజేసి క్షతక్షీణచికిత్సితమును జెప్పినపిదప శ్వయథు(వాపు)చికిత్సితము చెప్పబడును:—

మూ. అథాతశ్శ్వయథుచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. క్షతక్షీణచికిత్సితమును జెప్పినపిదప శ్వయథుచికిత్సితమును భగవత్స్వరూపుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించెదనని యర్థము.

శ్వయథునుగురించి యగ్నివేశుని ప్రశ్నను.

మూ. భిషగ్వరిష్ఠం సురసిద్ధజుష్టం మునీన్ద్రమాత్రేయ మగ్నివేశః,
మహాగదస్య శ్వయథోర్యథావత్ ప్రకోప-రూప-ప్రశమాన పృచ్ఛత్. 3

వ్యా. వైద్యశ్రేష్ఠుడును, దేవతలచేతను సిద్ధాదులచేతను సేవింపబడినవాడును, అత్రికుమారుడునగు నాత్రేయమహర్షిని, అగ్నివేశులు శ్వయథురోగమునకు సంబంధించిన హేతువులను, రూపమును, పూర్వరూపమును, క్రమముగ దాని ప్రశమనోపాయమును చెప్పుమని యడిగెను.

ఆత్రేయులు శోథమును వివరించుట.

మూ. తస్మై జగాదాఽగదవేదసిన్ధుప్రవర్తనాద్రిప్రవరోఽత్రిజస్తాం,
వాతాదిభేదాత్ త్రివిధస్య సమ్యక్ నిజానిజైకాఙ్గజసర్వజస్య. 4

వ్యా. ఆయుర్వేదమనుగంగానదిని లోకమున ప్రవర్తింపజేయుటకు హిమాలయమునుబోలిన యాత్రేయమహర్షి, నిజ-అనిజ (ఆగంతు)-ఏకాంగజ - సర్వాంగజరూపమైనదియు, వాతాదిదోషభేదములచే మూడువిధంబులున్నైన శోథరోగమునకు సంబంధించిన పైజెప్పబడిన హేతు-రూప-పూర్వరూప-చికిత్సలను అగ్నివేశునకు వివరముగ నిట్లు జెప్పందొడంగెను. ఇచ్చట ఆకాశగంగను భూమియందు వ్యాపింపజేయుటకు హిమాలయము ప్రధానప్రవర్తకుడైనవిధముగ నాయుర్వేదమును శిష్యపరంపరగ ప్రవర్తింపజేయుటకు ఆత్రేయులు ప్రవర్తకాచార్యులనియు "వేదసిన్ధుప్రవర్తనాఽద్రిప్రవరః." అనువిశేషముచే దెలుపబడినది. మరియు ఏకాంగజశబ్దముచేత అర్ధాంగజ-ఏకావయవజ శోఫంబును గ్రహింపబడును.

దోషజశోథ జనించుటకు కారణములు.

మూ. శుద్ధ్యామయాఽభక్తకృశాఽబలానాం క్షారామ్లతీక్ష్ణోష్ణగురూపసేవా, దధ్యామమృచ్ఛాకవిరోధిదుష్టగరోపసృష్టాన్ననిషేవణం చ.
అర్శాంస్యచేష్టా, న చ దేహశుద్ధిర్మర్మోపఘాతః, విషమాప్రసూతిః,
మిథ్యోపచారః ప్రతికర్మణాం చ, నిజస్య హేతుఃశ్వయథోః ప్రదిష్టః.

వ్యా. వమనవిరేచనాదిశోధముల నధికముగ జేసికొనుటచేనైనను, జ్వరాదిరోగములచేనైనను, భోజనముజేయక యుపవాసములచేనైనను శరీరము కృశించి బలము నానాట క్షీణించినవారికి శోఫ జనించును. మరియు క్షారము (కారము)ను పులుపునుకల ద్రవ్యములను, చిరకాలమునకు జీర్ణించుస్వభావముకల గురుద్రవ్యములను విశేషముగ సేవించుట; పెరుగును, పక్వముకానిపదార్థములను, మట్టిని, ఆకుకూరలను తినుట; మట్టిని తినుట, పరస్పరసంయోగముచే విరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగ జేర్చి తినుట, కీటాదులచే దుష్టమైన యన్నముకైనను విషదుష్టమైన యన్నమునైన భుజించుట, అర్శో

రోగము, పనులేమియులేక నిశ్చలముగనుండుట, యుక్తమైన కాలమున శరీరమును శోధనముజేయకుండుట, మర్మస్థలములయం దభిఘాతము కల్గుట, అకాలమునను అక్రమముగను ప్రసవించుట వమనాదిపంచకర్మలజేసికొనినప్పుడు వానినియమము ననుసరింపక యపథ్యములైన యాహారాదుల సేవించుట ఇవియన్నియు నిజ(దోషజ)శోథము జనించుటకు కారణములగును. (ఇచ్చట మర్మోపఘాతమున దోషములచే మర్మస్థలములయం దభిఘాతము కల్గుట యని యర్థము. బాహ్యహేతువులచే గల్గుమర్మోపఘాతము ఆగంతుశోథకు కారణమగును.)

ఆగంతుశోథకారణములు.

మూ. బాహ్యాస్త్వచో దూషయిత్వాఽభిఘాతః కాష్ఠాశ్మశస్త్రాగ్నివిషాయసాద్యైః, ఆగన్తుహేతుః.

వ్యా. కట్టెలు, రాళ్లు, ఆయుధములు, అగ్ని, విషము, ఇనుపమేకులు మున్నగు వానిచే గల్గినయభిఘాతము ఆగంతుశోథకు కారణము; ఇయ్యది శరీరమునందు పైభాగముననుండు త్వక్కును చెరచి శోథమునకు కారణమగును.

ఆశ్రయభేదముచే శోథభేదములు.

మూ. త్రివిధో నిజశ్చ సర్వార్ధగాత్రావయవాశ్రితత్వాత్. 7

వ్యా. పైజెప్పినరీతిగ నిజ-ఆగంతుభేదములచే రెండువిధములైన శోథయు సర్వశరీరము నాశ్రయించినదియు, అర్ధశరీరము నాశ్రయించినదియు, అవయవము నాశ్రయించినదియు నను భేదములచే మూడేసివిధములుగ నుండును. (ఆశ్రయభేదముచే నిజశోథయు, ఆగంతుశోథయు నొక్కొకటి మూడేసివిధముల నుండునని భావము. 'నిశ్చ' అనుచకారమువలన ఆగంతుశోథయు మూడువిధములని యర్థము.)

శోథసామాన్యసంప్రాప్తి.

మూ. బాహ్యాస్సిరాః ప్రాప్య యదా కఫాసృక్పిత్తాని సన్దూషయతీహ వాయుః, తైర్బద్ధమార్గః స తదా విసర్పన్ ఉత్సేధలిఙ్గం శ్వయథుం కరోతి. 8

వ్యా. పైజెప్పినకారణములచే వాతము ప్రకోపమునొంది వానివానికారణములచే ప్రకుపితములగు కఫ-రక్త-పిత్తములను శరీరబాహ్యస్థలమునందలి సిరలను జేర్చి అట్టిసిరలను చెరచి, కఫ-రక్త-పిత్తములచే మార్గ మడ్డగింపబడుటవలన ధారాళముగ సంచరింపనేరక చర్మముననే సంచరించుచు ఉత్సేధ (ఎత్తుగనుండుట) చిహ్నముగల శ్వయథువును

(వాపును) కల్గించును. (ఇచ్చట "ఉత్సేధలింగం" అనునది శోఫమునకు నియతలక్షణము. శరీరమున మామూలుపరిస్థితికన్న నున్నతముగ నుండునది శోఫమని యర్థము.)

శోఫవిశేషసంప్రాప్తి.

మూ. ఉరస్థితైరూర్ధ్వమధశ్చ వాయోః స్థానస్థితైః, మధ్యగతస్తు మధ్యే, సర్వాఙ్గగస్సర్వగతైః క్వచిత్స్థైః దోషైః క్వచిత్ స్యాత్ శ్వయథుస్తదాఖ్యః. 9

వ్యా. ప్రకోపించినదోషములు రొమ్మునచేరినయెడ రొమ్మునకు పైభాగమునందును, వాతమునకు స్థానమైన పక్వాశయమున జేరి శరీరమున క్రిందిభాగమునందును, ఉరస్స్థలమునకును పక్వాశయమునకు మధ్యమున జేరినపుడు శరీరమధ్యభాగమునందును, శరీరమునందెల్ల వ్యాపించియుండునపుడు సర్వశరీరమునందును, కంఠము తాలువు మున్నగు నేకదేశమున చేరి ఆయాస్థలములయందును శోఫమును కల్గించును. అట్టియెడ నాయాస్థలభేదమునుబట్టి ఆయాపేరుచే శోథము వ్యవహరింపబడును. (ఊర్ధ్వగత శోథము, అధశ్శోథము, మధ్యశోథము, సర్వాంగశోథము, ఏకాంగశోథము అని చెప్పబడును.)

శోఫపూర్వరూపములు.

మూ. ఊష్మాతథాస్యాద్దవథుస్సిరాణాంఆయామఇత్యేవచపూర్వరూపం,

వ్యా. వాపు జనించుటకు మునుమున్ను శరీరమున నావిరివెడలునట్లు వేడిగ నుండును. కన్నులనుండి వేడిగ నావిరి వెడలును. శోథజనించుస్థలమున సిరలు విశాలముగ వ్యాపించును. (ఇవియన్నియు శోథమునకు పూర్వరూపములు. దవథులక్షణము తంత్రాంతరమున "దవథుశ్చక్షురాదిభ్యః తీవ్రమూష్మప్రవర్తనమ్." అని చెప్పబడినది.)

శోఫలకు వాతికాదిభేదనిర్ణయము.

మూ. సర్వస్త్రిదోషోఽధికదోషలిఙ్గైః తచ్ఛబ్దమభ్యేతి భిషగ్గితం చ. 10

వ్యా. శోఫములన్నియు వాతపిత్తకఫముల మూడిటిప్రకోపమునచే కల్గును. ఐనను ఆమూడులలో నెయ్యది మిక్కిలి యధికముగ నుండునో, ఆశబ్దముచేత అట్టిశోఫము వ్యవహరింపబడును. (వాత మధికముగనుండుశోఫము వాతికమనియు, పిత్త మధికముగ నుండునది పైత్తికమనియు, కఫ మధికముగనుండునది శ్లైష్మికమనియు రెండేసిదోషము లధికముగ నుండునది వాత-పిత్త-వాతకఫ-పిత్తకఫజనితములనియు చెప్పబడునని భావము.)

మరియు నట్టిదోషాధిక్యమునుబట్టియే ఆయాశోఫకు దగినట్టులు చికిత్సయు విధింపబడును. (కావున శోఫములను దోషాధిక్యమును ఆయాలక్షణములబాహుళ్యమునుబట్టి నిర్ణయించి తత్తదనుగుణముగ చికిత్సచేయవలెనని భావము.)

శోథసామాన్యలక్షణములు.

మూ. సగౌరవం స్యాదనవస్థితత్వం సోత్సేధముష్మాథ సిరాతనుత్వం, సలోమహర్షాఽఙ్గవివర్ణతా చ సామాన్యలిఙ్గం శ్వయథోః ప్రదిష్టమ్. 11

వ్యా. వాపు మిగుల భారమై యున్నతంబై యొక్కచోటైనను నిల్కడలేకుండుట, వేడిగ నుండుట, సిరలు సన్నగిలి వ్యాపించుట, వాపుకల్గినచోట రోమములు నిట్రబొడిచియుండుట, శరీరము వర్ణముమారుట ఇవి వాపులన్నిటియందును సామాన్యములుగ నుండులక్షణములు.

వాతికశోఫలక్షణములు.

మూ. చలస్తనుత్వక్ పరుషోఽరుణోఽసితః ప్రసుప్తిహర్షార్తియుతోఽనిమిత్తః, ప్రశామ్యతి ప్రోన్నమతి ప్రపీడితో దివా బలీ చ శ్వయథుస్సమీరణాత్. 12

వ్యా. వాతప్రకోపమునగల్గిన శోఫము వాపు నిల్కడలేక చంచలముగ నుండును. వాపుకల్గినచోట చర్మము పలుచనై గరుకుబారి అరుణవర్ణంబైనను నల్లనిరంగైనను కల్గియుండును. చేతతాకినచో వాపుగలస్థలమున స్పర్శము నెరుంగకుండును. గల్లుగల్లు మను విధముగ బాధకల్గును. వాపు చికిత్సజేయకున్నను ఒకవేళ తనంతనే శమించి వేరొకవేళ ప్రకోపము నొందుచుండును. వాపుకల్గినస్థలమున వేలితో నదిమినయెడ గుంటబడి తనంతనే యుత్తరక్షణముల పైకుబుకును. పగటిపూట బలిష్ఠముగ నుండును. ఈలక్షణములు కలది వాతమున కల్గినశోఫమని యెరుంగునది.

ఇచ్చట "హర్షార్తియుతో నిమిత్తతః ప్రశామ్యతి." అనుపాఠము నవలంబించి వాతహరస్నేహోష్మాదులచే శమించునని యర్థముచేసెదరు. ఈయర్థమును వాగ్భటాచార్యులు "స్నిగ్ధోష్ణమర్దనైశ్శామ్యేత్" అని చెప్పిరి.

పైత్తికశోఫలక్షణము.

మూ. మృదుస్సగన్ధోఽసితపీతరాగవాన్ భ్రమజ్వరస్వేదతృషామదాన్వితః, య ఉష్యతే స్పర్శరుగక్షిరాగకృత్ సపిత్తశోథః భృశదాహపాకవాన్. 13

వ్యా. పిత్తముచే జనించినశోఫము మెత్తనై వాసనతో గూడి నల్లనిరంగైనను పచ్చనిరంగైనను, ఎరుపురంగైనను కల్గియుండును. భ్రమము, జ్వరము కల్గును. చెమట బట్టును. దప్పికల్గును. ఉష్మైత్తకాయతిన్న విధముగ తిక్కయెత్తినట్లుండును. తాకినప్పుడు మంటబుట్టును. నొప్పికల్గును. కన్ను లెఱ్ఱబారియుండును. మిక్కిలి మంటతో గూడి పుండగును. ఈలక్షణములుకల్గినవి పిత్తశోఫమని యెరుంగునది.

శ్లైష్మికశోఫలక్షణము.

మూ. గురుః స్థిరః పాణ్డురరోచకాన్వితః ప్రసేకనిద్రావమివహ్నిమాన్ద్య కృత్, స కృచ్ఛ్రజన్మప్రశమో నిపీడితో న చోన్నమేద్రాత్రిబలీ కఫాన్వితః. 14

వ్యా. కఫముచే జనించుశోఫ బరువుగను, గట్టిగను నుండును. పాండువర్ణముగల్గి అరోచకముతో కూడియుండును. నోట జొల్లుకారుచు అధికనిద్రకల్గి యొకసమయమున వాంతి యగుచుండును. అగ్ని మందగించును. శోఫము చాలకాలమునను వ్యాపించి చిర కాలముపరకు శమించక బాధించుచుండును. వాపుకలిగినచోట వ్రేలితో నదిమినయెడ గుంటబడి ఆగుంట పైకియుబకక నే యుండును. రాత్రివేళలయందు వాపు అధికముగ నుండును. ఈలక్షణములుగలది కఫముచే కల్గినదని యెరుంగునది. (రాత్రివేళలయందు స్రోతస్సులు అడ్డగింపబడియుండుటవలనను, చేష్టలదట్టియుండుటవలనను, శరీరమునందలి ద్రవము వృద్ధినొందును. కావున కఫాత్మకమైనశోఫ బలిష్ఠముగా నుండును. పగటియందు స్రోతోమార్గమును అడ్డులేకయుండుటచేతను, పనులయం దాసక్తులు గల్గియుండుట చేతను కఫము వృద్ధినొందకుండును కావున పగటిపూట తక్కువగ నుండును. వాతముచే జనించుశోఫము మాత్రము పగటిపూట బలిష్ఠముగ నుండునని యెరుంగునది.)

అసాధ్యశోఫలక్షణములు.

మూ. కృశస్య రోగైరబలస్య యో భవేత్, ఉపద్రవైర్వా వమిపూర్వకైర్యుతః, స హన్తిమర్మానుగతోఽథ రాజిమాన్ పరిస్రవేత్ హీనబలస్య సర్వగః. 15

వ్యా. రోగములచే శరీరము కృశించి బలము క్షీణించినవానికి గల్గినశోఫంబును, త్రిశోథీయాధ్యాయమున జెప్పబడినవాంతి మున్నగునుపద్రవములతో గూడినశోఫంబును, శరీరమునందలి మర్మస్థానములబుట్టిన శోఫంబును, రేఖలతో కూడినదియు, నీరుగారుచుండు శోఫంబును, బలహీనునకు శరీరమునందెల్ల వ్యాపించినశోఫంబును రోగిని చంపును. (అసాధ్యమనుట).

శోఫోపద్రవములు త్రిశోథీయమున నిట్లు చెప్పబడినవి:—"ఛర్దిశ్శ్వాసోఽరుచిస్తృష్ణా జ్వరోఽతీసార ఏవచ, సప్తికోఽషః సదౌర్బల్యః శోథోపద్రవసఙ్గ్రహః." (సూ. అ. ౧౮). వాంతి, శ్వాసము (ఆయాసము), అరుచి, దప్పి, జ్వరము, అతిసారము, స్పర్శము తెలియకుండుట, శరీరము శుష్కించుట, బలహీనము, ఇవియన్నియు శోథమున గల్గు నుపద్రవములు అని యర్థము. మరికొన్ని యసాధ్యలక్షణములు స్థలాంతరమున జూచునది.

సుఖసాధ్యశోఫలక్షణములు.

మూ. అహీనమాంసస్యయఏకదోషజఃనవోబలస్థస్యసుఖస్ససాధయేత్,

వ్యా. శరీరమునందలి మాంసము కృశించనివానికి జనించినది, ఏకదోషముచేతనే కల్గినదియు, చాలకాలము గడవక నూతనముగ నుండునదియు, మిక్కిలి బలిష్ఠునకు జనించినదియు నగుశోఫము సుఖసాధ్యమగును. పైజెప్పబడిన సుఖసాధ్యలక్షణములు పూర్తిగలేనిదిని కృచ్ఛ్రసాధ్యమని యెరుంగునది. (త్రిశోథీయాధ్యాయమున నిదానలక్షణాదులు విపులముగ జెప్పబడినవి.)

శోఫసామాన్యచికిత్సావిధి.

మూ. నిదానదోషర్తువిపర్యయక్రమైః ఉపాచరేత్తంబలదోషకాలవిత్.

వ్యా. శరీరవ్యాధ్యాదిబలమును వాతాదిదోషముల ఆమనిరామాదిభేదములను, శీతోష్ణరూపమై (వ్యాధ్యవస్థారూపమైన) కాలవిశేషమును చక్కగ దెలిసినవైద్యవరుడు, పైజెప్పినరీతిగ సుఖసాధ్యావస్థనుండు శోఫముయొక్క నిదానమునకును వాతాదిదోషదూష్యములకును ఋతువునకు విరుద్ధములగులంకణము మున్నగు చికిత్సలచే నుపచరించవలెను.

శోఫచికిత్సాక్రమము.

మూ. అథాఽఽమజం లఙ్ఘనపాచనక్రమైః,విశోధనై రుల్బణదోషమాదితః,
శిరోగతం శీర్షవిరేచనైరథో విరేచనై రూర్ధ్వహరైస్త
థోర్ధ్వగమ్. 17
ఉపాచరేత్; స్నేహభవం విరూక్షణైః, ప్రకల్పయేత్ స్నేహ
విధిం చ రూక్షజే, విబద్ధవిట్కేఽనిలజే నిరూహణం ఘృతం తు
పిత్తాఽనిలజే సతిక్తకమ్. 18

పయశ్చ మూర్ఛాఽరతిదాహతర్షితే విశోధనీయే తు సమూత్ర
మిష్యతే, కఫోత్థితం క్షారకటూష్ణసంయుతైః, సమూత్రతక్రాఽఽ
సవయుక్తిభిర్జయేత్. 19

వ్యా. ఆమావస్థనుండు దోషములచే గల్గినశోఫమును లంఘన-పాచనరూపములైన చికిత్సల తొలుత జేయవలెను. దోషములు ప్రబలములుగ నుండునెడ వమనవిరేచనాది శోధనములచే నాయాదోషానుసారముగ జేయవలెను. అందు శిరస్సుననుండు శోఫమునకు నస్యాదిప్రయోగమువలన శిరోవిరేచనముల జేయనగును. అధోగత(నాభికి క్రిందిభాగము నందలి శోఫమునకు విరేచనముల చేతను, ఊర్ధ్వగతశోఫమునకు వమనములచేతను చికిత్స జేయనగును. మరియు స్నేహద్రవ్యముల నుపయోగించుటచే గల్గినశోఫమునకు (దానికి విరుద్ధములగు) విరూక్షణములగు ఔషధాదులచేతను, విరూక్షణజనితమగుశోఫమునకు స్నేహవిధిచేతను చికిత్సచేయవలెను. (ఇది హేతువిపరీతచికిత్స).

మరియు మలము బద్ధగించియుండునపుడు శోఫము వాతికమైనచో నిరూహణ వస్తియు చేయనగును. వాతపిత్తముల ద్వంద్వముచే గల్గిన శోఫమునకు తిక్తద్రవ్యములగు నింబాదిద్రవ్యముల జేర్చి పక్వముచేయబడిన ఘృతము నుపయోగింపనగును. శోఫమున మూర్ఛయు అరతియు తాపంబును దప్పియు కల్గియున్నయెడ శోధనమునకై గోమూత్రముతోకూడి పక్వముచేయబడిన పాల నుపయోగింపనగును. కఫముచే జనించినశోఫము నందు క్షారకటురసంబులును ఉష్ణవీర్యంబును కలద్రవ్యములతోగూడిన మూత్రమును తక్రమును ఆసవములను యుక్తియుక్తముగ నుపయోగించి చికిత్సజేయవలెను.

శోఫములయందు విసర్జించవలసినయపథ్యములు.

మూ. గ్రామ్యాఽబ్జానూపం పిశితమబలం శుష్కశాకం నవాన్నం
గౌడం పిష్టాన్నం దధి తిలకృతం విజ్జలం మద్యమమ్లమ్,
ధానా వల్లూరం సమశనమథో గుర్వసాత్మ్యం విదాహి,
స్వప్నం చాఽరాత్రౌ శ్వయథు గదవాన్ వర్జయేన్మైథునం చ. 20

వ్యా. గ్రామములనుండు కోడి మున్నగుజంతువులయొక్కయు జలచరములగు మత్స్యాదులయొక్కయు, జలప్రాంతముననుండు జంతువులయొక్కయు మాంసంబులును, ఎండి సత్తుతీసినశాకములు, క్రొత్తబియ్యపుఅన్నంబును, బెల్లముతోగూడిన పూర్ణము బూరెలు మున్నగునవియు, పిండితోగూడిన యన్నంబును, పెరుగుఅన్నంబును నువ్వుల కుండియన్నంబును, చవ్వనినీళ్లును, పులిసినమద్యంబును, బొరుగులు (అటుకులు), ఎండిన

మాంసము (ఉప్పాచలు), సమశనము (పథ్యములను అపథ్యములను చేర్చి యొ
జేర్చి భుజించుట), గురుత్వమును కల్గించుపదార్థములు, అసాత్మ్యములగు (అలవా
లేని)పదార్థములు, విదాహిపదార్థములు, వీనిని సేవించుట పగటియందు నిదురిం
మైథునము, వీనినన్నిటిని శోఫరోగముకలవాడు విసర్జింపనగును. (పై జెప్పినవన్నియు
మునకు కారణములే యగుటంజేసి వర్జనీయములే యగును; ఐనను వీనిని విసర్జిం
యవశ్యకృత్యమని సూచించుటకై యిచ్చట వాచనికముగ జెప్పబడినదని యెఱంగు
ఈశ్లోకము కుసుమితలతావేల్లితవృత్తము).

[ఈతంత్రమున ఛందోవిషయమై చర్చించుటయప్రస్తుతమైనను పాఠభేదము
నర్థభేదము సంభవించుటవలన నించుక యీక్రింద విమర్శింపబడును:—పైకనినవృ
ధృతియను పదునెనిమిదవఛందంబునకు జేరినది. దీనిలక్షణమును "కుసుమితలతావేల్లి
త్తా, స్నౌ, యౌ, ఇన్ద్రియర్తుస్వరాః" అని పిఙ్గళాచార్యులు చెప్పియున్నారు.
కవీయమునను ఈలక్షణము ననుసరించియే చెప్పబడినది. ఈవృత్తమున మ-త-న-య-
య అనుగణములుండవలెను. ప్రకృతమూలమున "గ్రామ్యాబ్జానూపంపి శితమబలం...
మైథునం చ" అనునది పైగనబరచినలక్షణమునకు సరిగ నున్నది. అర్థమును సమంజసమ
నున్నది.

వాగ్భటాచార్యులును ఈశ్లోకమునే అనువదించిరి. కాని ముద్రితకోశముల
నపపాఠముగ గన్పట్టుచున్నది. ఎట్లులన:—

"గ్రామ్యానూపం పిశితమబలం శుష్కశాకం తిలాన్నం, గౌడం పిష్టాన్నం దధి
లవణం విజ్జలం మద్యమమ్లమ్, ధానా వల్లూరం సమశనమథో గుర్వసాత్మ్యం విదాహి
స్వప్నం రాత్రౌ శ్వయథుగదవాన్ వర్జయేన్మైథునం చ."

ఇచ్చట మొదటిపాదమున నొకయక్షరము తక్కువ. గణములు చెడినది. మూడ
నాల్గుపాదములును అదేరీతిగ నున్నది. ఇది యాచార్యునిలోపము కానేరదు. అంధపర
పరగా గల్గినయనాలోచితపాఠభేదము. సర్వాంగసుందరమునను "కుసుమితలతావేల్లిత
వృత్తం" అని వ్రాసి లక్షణమునుగూడ గనపరచిరి. అట్లుండ మూలకారుని తప్పుగ
దలచుట సాహసము. ముద్రాపకులపొరబాటు నుండవచ్చును.

ఈయపపాఠమునవచ్చిన చిక్కేమన:—అన్నిరోగములయందు (విషాదిరో
ములయందుదక్క) పగటినిద్రయు రాత్రిజాగరణంబును హితములుగావు. రాత్రి నిద్ర
నిషేధము ఎచ్చట నుండదు. అట్లుండ ఈపాఠమున "స్వప్నం రాత్రౌ"అని రాత్రి
నిద్రానిషేధముచేయుట అప్రశస్తము, అనర్థదాయకము. "స్వప్నం చాఽరాత్రౌ" అను

ప్రకృతపాఠమున అకార ప్రశ్లేషముచేత అరాత్రౌ-రాత్రికంటె భిన్నమైన పగటియందు, అని యర్థమగును. పగటినిద్ర మాత్రము నిషిద్ధమగును. కావున నీయపభ్రంశపాఠమును వదలి యీతంత్రకారులపాఠము ననుసరించి కోశములనన్నిటిని దిద్దికొనుట చాల ప్రశస్తము. విజ్ఞులు గమనించెదరుగాక!]

కఫజశోఫ చికిత్స.

మూ. వ్యోషం త్రివృత్తిక్తకరోహిణీ చ సాఽయోరజస్కాం త్రిఫలారసేన, పీతం కఫోత్థం శమయేత్తు శోఫం; గవ్యేన మూత్రేణ హరీతకీ చ. 21

హారీతకీనాగరదేవదారు సుఖాంబుయుక్తం సపునర్నవం వా, సర్వం పిబేత్త్రిష్వపి మూత్రయుక్తం స్నాతశ్చ జీర్ణే పయసాఽన్నమద్యాత్. 22

వ్యా. త్రికటుకములు, తెగడ, కటుకరోహిణి, వీనిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి యాకల్కమును, లోహసిందూరము(భస్మము)ను త్రిఫలములకషాయమును అనుపానముగ జేసి త్రాగినయెడ కఫముచే జనించినశోఫమును శమింపజేయును. లేక కరక కాయలకల్కమును గోమూత్రానుపానముచే త్రాగవలెను. కరకకాయలబెరడు, శుంఠి, దేవదారుచెక్క, గలిజేరు వీని చూర్ణమును సుఖోష్ణముగనుండు నీళ్లతోనైనను త్రాగవలెను. పైజెప్పబడినయోగములు మూటిని గోమూత్రమున కలిపి వాతాదిదోషముల మూటియందునుగూడ సేవింపనగును. ఆయౌషధము జీర్ణమైనపిదప స్నానముచేసి పాలతో కలిపి యన్నమును భుజింపవలెను.

వాతికశోఫశమన చికిత్స.

మూ. పునర్నవానాగరముస్తకల్కాన్ ప్రస్థేన ధీరః పయసాఽక్షమాత్రాన్, మయూరకం మాగధికాం సమూలాం సనాగరాం వా ప్రపిబేత్ సవాతే. 23

వ్యా. గలిజేరువేళ్లు, శుంఠి, తుంగగడ్డలు, వీని నొక్కొక్క కర్షముపంతున జేర్చి మెత్తగ నూరి కల్కముజేసి యొకప్రస్థపరిమితమగు నావుపాలతో కలిపి సగము మిగులునట్లు చుండ కాచి వాతికశోఫమున త్రాగవలెను. మరియు ఉత్తరేణివేరు, పిప్పళ్లు, పిప్పలిమూలము(మోడి), శుంఠి వీనిని పైజెప్పినరీతిగ నొక్కొక్కకర్షముపంతున చేర్చి కల్కముచేసి యొకప్రస్థము ఆవుపాలతో కలిపి అర్ధశేషముగ కాచి వాతశోఫమున

త్రాగవలెను. (ఇచ్చట ప్రస్థపరిమితమైన క్షీరము మాత్రాధికమగును కావున అర్థాంశము మిగులునట్లు కాచవలెను.)

వాతపిత్తశోఫశమనచికిత్స.

మూ. దన్తీత్రివృత్త్ర్యూషణచిత్రకైర్వా పయశ్శృతం దోషహరం పిబేన్నా, ద్విప్రస్థమాత్రం తు పలార్ధికైస్తైః అర్థావశిష్టం పవనే సపిత్తే. 24

వ్యా. దంతివేళ్లు, తెగడ, త్రికటుకములు, చిత్రమూలము, వీనిని ప్రత్యేకము అర్థపలమువంతున జేర్చి కల్కముచేసి రెండుప్రస్థములు ఆవుపాలతో కలిపి సగము మిగులునట్లు కాచి పిత్తముతోకూడిన వాతముచే గల్గిన శోఫమునం దుపయోగించునది (త్రాగవలెను). ఇచ్చట ఔషధద్రవ్యములకన్న క్షీరము ప్రమాణాధికమగును కావున క్షీరమును మితముగ జేర్చవలెనని కొందరు చెప్పెదరు.

కొన్ని శోఫశమనోపాయము.

మూ. సశుణ్ఠి పీతద్రురసం ప్రయోజ్యం శ్యామోరుబూకోషణసాధితంవా త్వగ్దారువర్షాభుమహౌషధైర్వా గుడూచికానాగరదన్తిభిర్వా.25
సప్తాహమాత్రం త్వథవాపి మాసం పయః పిబేత్ భోజనవారివర్జి గవ్యం సమూత్రం మహిషీపయోవా క్షీరాశనో మూత్ర మథో గవాం వా. 26
తక్రం పిబేద్వా గురుభిన్నవర్చాః సవ్యోషసౌవర్చలమాక్షికం చ, గుడాఽభయాం వా గుడనాగరం వా సదోషభిన్నామ విబద్ధవర్చాః. 27
విడ్వాతసంగే పయసా రసైర్వా ప్రాగ్భక్తమద్యాత్ ఉరుబూక తైలమ్, స్రోతోవిబన్ధేఽగ్నిరుచిప్రణాశే మద్యాన్యరిష్టాంశ్చ పిబేత్ సుజాతాన్. 28

వ్యా. శుంఠి, దేవదారుచెక్క, ఈరెంటికషాయమునైనను త్రాగవలెను. మరియు నల్లతెగడ, ఆముదపువేళ్లు, పిప్పళ్లు, (మిరియాలు), వీనిని కల్కమును ఒంటెపాలతో చేర్చియైనను; దాల్చినిచెక్క(లవంగపుపట్ట), దేవదారుచెక్క, గలిజేరువేళ్లు, శుంఠి, వీని చేర్చియైనను; తిప్పతీగె, శుంఠి, దంతివేళ్లు వీని చేర్చియైనను, ఒంటెపాలను పక్వముచేసి

యేడుదినములైనను ఒకనెలదినములైనను ఆహారమునకుబదులు సేవించుచు భోజనమును నీళ్లను విసర్జించియుండవలెను. మరియు ఆవుపాలతో గోమూత్రమును కలిపియైనను, గేదెపాలతో గోమూత్రమును కలిపియైనను, గోమూత్రమునైనను, పైజెప్పినరీతిగ నేడుదినములైనను ఒకమాసముదినములైనను సేవించుచు, పాలనే ఆహారముగ జేయుచు నుండవలెను.

మరియు గురుత్వముకల్గి మలము పలుచనై వెడలుచున్నపుడు త్రికటుకములను సౌవర్చలలవణమును వీనిని చూర్ణముచేసి మజ్జిగతో కలిపి అందు మితముగ తేనెజేర్చి పైజెప్పినరీతిగ త్రాగవలెను. దోషముతోగూడి ఆమమైనమలము బద్ధగించి వెడలుచున్నపుడు కరకకాయలచూర్ణమునైనను శుంఠిచూర్ణమునైనను బెల్లముతో గలిపి సేవించవలెను. మలంబును వాతంబును సరళముగ వెడలకుండునపుడు ఆముదమును ఆవుపాలతోనైనను, మాంసరసముతోనైనను చేర్చి భుజించుటకుముందు త్రాగవలెను. మరియు స్రోతస్సులు బంధింపబడి అగ్నిమాంద్యంబును అరుచియు కల్గినపుడు చక్కగ సిద్ధము చేయబడిన మద్యములను అరిష్టములను త్రాగవలెను.

శోఫాదులకు గండీరాద్యరిష్టము.

మూ. గణ్డీరభల్లాతకచిత్రకాంశ్చ వ్యోషం విడఙ్గం బృహతీద్వయం చ,
ద్విప్రస్థకం గోమయపావకేన ద్రోణే పచేత్కార్చిక (కాంజిక)
మస్తునస్తు. 29

త్రిభాగశేషం చ సుపూతశీతం ద్రోణేన తత్రాప్యకృతమస్తు
నా చ, సితోపలాయాశ్చ శతేన యుక్తం లిప్తే ఘటే చిత్రక
పిప్పలీనామ్. 30

వైహాయసే స్థాపితమూర్ధశాహోత్ర ప్రయోజయంస్తద్వినిహన్తి
శోఫాన్, భగన్దరాంశ్చ క్రిమికుష్ఠమేహాన్ వైవర్ణ్యకార్శ్యానిల
హిక్కనశ్చ. 31

(ఇతి గణ్డీరాద్యరిష్టమ్.)

వ్యా. ఏరుపంగ లేక(గురిజకూర), జీడిగింజలు, చిత్రమూలము, త్రికటుకములు, వాయువిడంగములు, వాకుడు, ములక వీనిని రెండుప్రస్థములు గ్రహించి కూర్చి కయ నెడు క్షీరవికృతియొక్క ద్రవమును ద్రోణపరిమితమున పైజెప్పినద్రవ్యములజేర్చి మూడవపాలు మిగులునట్లు ఏరుడుపిడకల మూటునపెట్టి పక్వముచేసి చల్లారినపిదప వడగట్టి

అందు సామాన్యమైన పెరుగుమీది తేటను ఒక ద్రోణపరిమితమును కూడ కలిపి నూరు పలముల కలకండను అందు కలిపి యుంచునది. ఒక క్రొత్తకుండకు చిత్రమూలమును పిప్పళ్లను నూరి లోపలపూసి యెండబెట్టి యాకుండలో పైజెప్పినయౌషధమును జేర్చి యాకుండను పదిదినములవరకు భూమికి తగలకుండునట్లు వ్రేలాడకట్టి యుంచి పిమ్మట నాయరిష్టమును బలానుసారముగ సేవించినయెడ శోఫలు నివర్తించును. మరియు భగంధరము, అర్శోరోగము, క్రిమిరోగము, కుష్ఠములు, ప్రమేహములు, వైవర్ణము(వర్ణము మారియుండుట)కృశత్వము, వాతముచే కల్గినయెక్కిళ్లు ఇవియన్నియు నశించును.

ఇచ్చట కూర్చికయని పెరుగునైనను, మజ్జిగనైనను, పాలతో సమభాగముగ కలిపి పక్వముచేసినయెడ పాలు విరిగి తేటగ నొకభాగమును ఘనపదార్థంబుగ నొక భాగంబుగను ఏర్పడును. అయ్యది పెరుగుతో జేసినది దధికూర్చికయనియు, మజ్జిగతో చేసినది తక్రకూర్చికయనియు పిలువబడును. దీనిలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"దధ్నా సహచ యత్పక్వం క్షీరం సదధికూర్చికా, తక్రేణ పక్వం యత్ క్షీరం సా భవేత్తక్రకూర్చికా." ఈయోగమున "కూర్చికవస్తునః" అనుపదముచేత దధికూర్చికయందలి తేటనీరు అని అర్థమగును. "ప్రాకృతవస్తునా చ" అనుచోట సాధారణమైన పెరుగుమీది తేట నీరు యని యర్థము.

శోఫాదులకు అష్టశతారిష్టము.

మూ. కాశ్మర్యధాత్రీమరిచాభయానాం ద్రాక్షాఫలానాం చ సపిప్పలీనామ్, శతం శతం జీర్ణగుడాత్తులాఞ్చ సంక్షుద్య కుమ్భే మధునా ప్రలిప్తే 32
సప్తాహముష్ణే ద్విగుణం తు శీతే స్థితం జలద్రోణయుతం పిబేన్నా, శోథాన్విబన్ధాన్కఫవాతజాంశ్చ నిహన్త్యరిష్టోఽష్టశతోఽగ్నికృచ్చ. 33

(ఇతి అష్టశతారిష్టః.)

వ్యా. నేలగుమ్మిడిగడ్డ, ఉసిరికకాయలబెరడు, మిరియాలు, కరకకాయలబెరడు, ద్రాక్షపండు, పిప్పళ్లు, ఈయేడుదినుసులును ఒక్కొక్కటి నూరేసిపలముల ప్రంతున చేర్చి అందు నూరుపలములు పాతబెల్లమును కలిపి మెత్తనగునట్లు దంచి తేనెపూసినకుండలో నునిచి అందు ఒక ద్రోణము నీళ్లుపోసి మూసి వాసనకట్టి యెండకాలమైనచో నేడుదినములును, శీతకాలమైనచో పదునాలుగుదినములును భద్రముగనుంచునది. ఈయరిష్టమును

అష్టశతారిష్ట మనబడును. దీనిని అగ్నిబలాద్యనుసారముగ సేవించినయెడ శోఫములన్నియు నివర్తించును. మరియు బలాదివిబంధములను, కఫవాతములచే కల్గినరోగములను హరించును. జఠరాగ్నిని దీపింపజేయును.

పునర్నవాద్యరిష్టము.

మూ. పునర్నవే ద్వే చ బలే సపాఠే దన్తీం గుడూచీమథ చిత్రకం చ,
నిదిగ్ధికాం చ త్రిఫలాని పక్త్వా ద్రోణావశేషే సలిలే తతస్తమ్. 34
పూత్వా రసం ద్వే చ గుడాత్పురాణాత్తులే మధుప్రస్థయుతం
సుశీతమ్, మాసం నిదధ్యాద్ఘృతభాజనస్థం పల్లో యవానాం
పరతస్తు మాసాత్. 35
చూర్ణీకృతైరర్ధపలాంశికైస్తం పత్రత్వగేలామరిచాంబులోహైః,
గన్ధాన్వితం క్షౌద్రఘృతప్రదిగ్ధే జీర్ణే పిబేద్వ్యాధిబలం
సమీక్ష్య. 36
హృత్పాండురోగం శ్వయథుం ప్రవృద్ధం ప్లీహజ్వరారోచక
మేహగుల్మాన్, భగన్దరం షడ్జఠరాణి కాసం శ్వాసం గ్రహణ్యా
మయకుష్ఠకణ్డూః. 37
శాఖానిలం బద్ధపురీషతాం చ హిక్కాం కిలాసం చ హలీ
మకం చ, క్షిప్రం జయేద్వర్ణబలాయురోజస్తేజోన్వితో మాంస
రసాన్నభోజీ. 38

(ఇతి పునర్నవాద్యరిష్టః.)

వ్యా. తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, చిట్టాముట్టి, పేరాముట్టి, చిరుబొద్ది, దంతి, తిప్పతీగ, చిత్రమూలము, ములక, వీనిని ప్రత్యేకము రెండేసిపలములవంతున చేర్చి నలియగొట్టి నాల్గుద్రోణములు నీటిలో వేసి ద్రోణమాత్రము మిగులునట్లు కషాయము కాచి వడగట్టియుంచుకొని అందు రెండుతులములు (రెండువందలపలములు) ప్రాతబెల్లము ను కలిపి ఒకప్రస్థము తేనెను చల్లారినపిదప పోసి నేతితో మాగినకుండలో పోసి యవధాన్యములరాశిలో పదిలముగ నొకమాసము నునిచి నెలదినములు గడచినపిదప అందు దాల్చినిచెక్క, ఆకుపత్రి, యేలకులు, మిరియాలు, కురువేరు, లోహచూర్ణము, వీనిని ప్రత్యేక మర్ధపలముచొప్పున గ్రహించి చూర్ణించి, పైయౌషధమున కలిపి నేతిని

తేనెను పూసిన యొక ప్రాంతకుండలో నునిచి రోగియొక్క వ్యాధిబలానుసారముగ సేవించునది.

దీనివలన హృద్రోగము, పాండురోగము, శోఫ, ప్లీహము, జ్వరము, అరోచకము, ప్రమేహములు, గుల్మములు, భగందరము, ఛిద్రోదరము, జలోదరము, దక్క తక్కిన ఉదరములారు, శ్వాసకాసములు, గ్రహణీరోగము, కుష్ఠము, దురద, హస్తపాదాదులయందుకలిగిన వాతరోగములు, మలబద్ధకము, ఎక్కిళ్లు, కిలాసకుష్ఠము, హలీమకము, ఈరోగముల నన్నిటిని హరించును. శరీరమునకు వర్ణమును కల్గించి బలమును, ఆయువును, ఓజస్సును, తేజస్సును, వృద్ధినొందించును. మరియు దీనిని సేవించునపుడు మాంసరసముతో కూడినయన్నమును భుజింపవలయును. ఇయ్యది పునర్నవాద్యరిష్ట మనబడును.

ఇచ్చట "ద్రోణావశేషే సలిలే" అనియుండుటచేత క్వాథము చతుర్థావశిష్టమయినది ద్రోణపరిమితమని తెలియుచున్నదిగాన నాల్గుద్రోణములు జలమున పునర్నవాదిక్వాథ్యద్రవ్యములను ప్రత్యేకము రెండేసిపలములవంతున చేర్చి చతుర్భాగావశేషముగ కషాయమును సిద్ధముచేయవలయును.

త్రిఫలాద్యరిష్టము.

మూ. ఫలత్రికం దీప్యకచిత్రకౌ చ సపిప్పలీలోహరజో విడఙ్గం, చూర్ణీకృతం కౌడవికం ద్విరంశం క్షౌద్రం పురాణస్య తులాం గుడస్య. 39
మాసం నిదధ్యాత్ ఘృతభాజనస్థం యవేషు తేనైవ నిహన్తి రోగాన్, యే చార్శసాం పాణ్డువికారిణాం చ ప్రోక్తా హితాః శోఫిషు తేఽప్యరిష్టాః 40

(ఇతి త్రిఫలాద్యరిష్టః.)

వ్యా. త్రిఫలములు, ఓమము, చిత్రమూలము, పిప్పళ్లు, ఉక్కురాపొడి, వాయువిడంగములు, వీనినన్నిటిని సమభాగములు చేర్చి రెండుప్రస్థములు పరిమితముండునట్లు చూర్ణముచేసి యాచూర్ణమునకు నాల్గింతలు (8 ప్రస్థములు) నీళ్లు పోసి నాలుగవపాలు (రెండుప్రస్థములు) మిగులునట్లు కషాయముకాచి యాకషాయమున రెండుకుడవములు తేనెయు, ప్రాతబెల్లము నూరుపలములును, కలిపి వీనినన్నిటిని నొక నేతితోమాగిన కుండలోపోసి పదిలముగ మూతమూసి ధాన్యపురాసిలో నొకనెలరోజులుంచి సేవించినచో పైజెప్పినహృద్రోగ పాండురోగాదులన్నియు శమించును.

మరియు అర్శోరోగహరములుగను పాండురోగహరంబుగను చెప్పబడిన అరి ష్టములన్నియు శోఫరోగములయందు చాల హితకరములై యుండును.

ఇచ్చట త్రిఫలములు మున్నగునవి యెనిమిది ద్రవ్యములను ప్రత్యేక మొక్కొక్క కుడవమువంతున ముప్పదిరెండుపలములు (రెండు ప్రస్థములు) అగును. ఈ ద్రవ్యచూర్ణము నకు నాలుగింతలు నీళ్లుపోసి చతుర్థాంశము మిగులకాచినచో రెండు ప్రస్థములు కషాయ మేర్పడును. ఈకషాయమును వడగట్టి అందు నూరుపలములు, ప్రాతబెల్లమును, రెండు కుడవములు తేనెను చేర్చవలయునని యెరుంగునది.

శోఫనాశకచూర్ణములు.

మూ. కృష్ణా సపాఠాగజపిప్పలీ చ నిదిగ్ధికా చిత్రకనాగరే చ,
సపిప్పలీమూలరజన్యజాజీ ముస్తం చ చూర్ణం సుఖతోయపీతమ్.
హన్యాత్త్రిదోషంచిరజంచశోఫం,కల్కశ్చభూనిమ్బమహౌషధస్య,
అయోరజస్త్ర్యూషణయావశూకచూర్ణం చ పీతం త్రిఫలా... 42

వ్యా. పిప్పళ్లు, చిరుబోద్ది, గజపిప్పళ్లు, ములక, చిత్రమూలము, శుంఠి, పిప్పలీ మూలము (మోడి)పసుపు, జీలకర, తుంగగడ్డలు, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి చూర్ణముచేసి సుఖోష్ణముగనుండు వేడినీళ్లతో పుచ్చుకొనిన త్రిదోషములచే నేర్పడి చిర కాలమునుండియు బాధించుచుండు శోఫముల హరించును. మరియును నేలవేము, శుంఠి, లోహభస్మము, త్రికటుకములు, యవక్షారము, వీనిని చూర్ణముచేసి త్రిఫలాకషాయ ముతో సేవించినను శోఫములు హరించును. (ఇచ్చట 'త్రిదోషజం' అనుచోట నాలు గులతో వేరువేరుగనైనను అన్నిటిచేనైనను సంభవించినశోఫము హరించునని యర్థము.)

శోఫాదులకు క్షారవటి.

మూ. క్షారద్వయం స్యాల్లవణాని చత్వార్యయోరజో వ్యోషఫలత్రికే చ, సపిప్పలీమూలవిడఙ్గసారం ముస్తాఽజమోదా... బిల్వమ్. 43

కలిఙ్గకాశ్చిత్రకమూలపాఠే యష్ట్యాహ్వయం ... పలాంశమ్, సహిఙ్గు కర్షం త్వణుశుష్కచూర్ణం ద్రోణం ... మూలకశుణ్ఠకానామ్. 44

స్యాద్భస్మనస్తత్ సలిలేన సాధ్యమాలోడ్య ...

గ్ధమ్, స్స్యానం తతః కోలసమాస్తు మాత్రాం కృత్వా సు
ష్కాం విధినోపయుంజ్యాత్.
ప్లీహోదరశ్విత్రహలీమకార్శః పాణ్డ్వామయాఽరోచకశోష శ
షాః, విషూచికాగుల్మగరాశ్మరీశ్చ సశ్వాసకాసాః ప్ర
దేత్సకుష్ఠాః.
(ఇతి క్షారగుటికా

వ్యా. సర్జక్షారము, యవక్షారము, లవణచతుష్టయము (సౌవర్చలలవణ
సైంధవలవణము, బిడాలవణము, ఔద్భిదలవణము), లోహచూర్ణము, త్రికటుకము
త్రిఫలములు, మోడి, వాయువిడంగములలోని విత్తనములు, తుంగగడ్డలు, ఓమ
దేవదారు, బిల్వము, కొడిసెపాలవిత్తులు, చిత్రమూలము, చిరుబొద్ది, అతిమధుర
అతివస, ఇవి ప్రత్యేక మొక్కొకపలము, ఇంగువ ఒకకర్షము, వీనినన్నిటిని మెత్తగను
చూర్ణముచేసి ముల్లంగి శుంఠి ఈరెండిటిని భస్మముజేసి యాభస్మమును ఒకద్రోణ
పైజెప్పినచూర్ణమును నాల్గింతలనీళ్లలోకలిపి ప్రొయిమీదబెట్టి గరిటెచే కలియద్రిప్పు
మాడకుండ ముద్దగ నగునంతవరకును వండవలెను. ఆయౌషధము ముద్దగ పక్వమైనపిద
రేగుపండంతేసి మాత్రలజేసి చక్కగ నెండించి యుంచునది. ఇది క్షారగుటిక య
బడును.

ఈగుటికను పూట కొకటివంతున తిన్నయెడ ప్లీహము, ఉదరము, శ్విత్రకుష్ఠ
హలీమకము, అర్శోరోగము, పాండురోగము, అరోచకము, శోషము, శోఫము, విష
చిక, గుల్మము, గరమనువిషము, అశ్మరియను మూత్రరోగము, శ్వాసకాసములు, కు
ములు, అను నీరోగముల నన్నింటిని హరించును.

ఇచ్చట లవణచతుష్కమనః—దీర్ఘం జీవితీయాధ్యాయమున "సౌవర్చలం సై
వంచ బిడమాద్భిదమేవచ సాముద్రేణ సహైతాని పఞ్చ స్యుర్లవణాని చ" (సూ. అ.
శ్లో. ౧౧) అని చెప్పబడిన పంచలవణములలో సాముద్ర మొక్కటిదక్క తక్కిననా
లవణములును గ్రహింపబడును. ఈవిషయము "ఏకద్విత్రిచతుః పఞ్చలవణాని క్ర
ద్భవేత్" అని తంత్రాంతరమున జెప్పబడినది.

శోఫాదులకు గుడార్ద్రకప్రయోగము.

మూ. ప్రయోజయేదార్ద్రకనాగరం వా తుల్యం గుడేనార్ధపలా
వృద్ధ్యా, మాత్రా పరం పఞ్చపలాని మాసం జీర్ణే పయోయూ
రసాశ్చ భక్తమ్.

గుల్మోదరార్శః శ్వయథుప్రమేహాన్ శ్వాసప్రతిశ్యాయాలసకావిపాకాన్, సకామలాశోషమనోవికారాన్ కాసం కఫం చైవ జయేత్ప్రయోగః. 48

(ఇతి గుడార్ద్రకప్రయోగః.)

వ్యా. పచ్చియల్లమును బెల్లమును సమభాగముగ చేరి అర్ధపలపరిమితముగ చేర్చి మెత్తగ దంచి మొదటిదినము సేవించునది. రెండవదినము మొదలు (అల్లము బెల్లము చేరి) దినమున కర్ధపలమువంతున హెచ్చించుచు అయిదుపలము లగువరకును ప్రతిదినము సేవించునది. పదిదినములకు ఐదుపలములగును. పదునొకండవదినము మొదలు ప్రతిదినము నైదుపలములే సేవించునది. ఇత్తెరంగున నొకమాసము సేవించునది. దీనిని సేవించునపుడు మందు జీర్ణమైనపిదప పాలను యూషములను మాంసరసములను చేర్చి యన్నము భుజింపనగును.

దీనిప్రయోగమువలన గుల్మములు, ఉదరములు, అర్శస్సు, శోఫ, ప్రమేహములు, శ్వాసము, పీనసము, అలసకము, అజీర్ణము, కామల, శోషము, మనోవికారములగు నపస్మారాదులు, కాసము, కఫము, ఇవియన్నియు నశించును. (ఇచ్చట "పంచపలాని" అల్లము బెల్లమును చేరి యర్ధపలముగ నుండునట్లు దినాభివృద్ధివంతున ఐదుపలములయిన యెడ అది పరిమాణమునకు పరమావధియని యర్థము. వేరువేరుగ నర్ధపలమును జేర్చునెడ మాత్రాధికమై రెండును చేరి పదిపలములు పరమావధియగును. మాత్రాధిక్యమునం జేసి యగ్ని బొత్తుగ చల్లారును. కావున రెండును చేరి యర్ధపలమనియు పరమావధి రెండును చేరి యైదుపలములనియు చెప్పుట సమంజసము).

అర్ద్రకరసప్రయోగము.

మూ. రసస్తథైవార్ద్రకనాగరస్య పేయోఽథ జీర్ణేపయసాఽన్నమద్యాత్,

వ్యా. మరియు పచ్చియల్లమును రసముదీసి యారసమును బెల్లమును అర్ధపలమువంతున పైజెప్పినరీతిగ దినాభివృద్ధిచేయుచు అదేరీతిగ నొకమాసము సేవించి జీర్ణమైన పిదప పాలతో నన్నము భుజించినను పైజెప్పినవ్యాధులన్నియు నివర్తించును.

శిలాజతుప్రయోగము.

మూ. జత్వశ్మజం (శిలాహ్వయం) చ త్రిఫలారసేన హన్యాత్త్రిదోషం శ్వయథుం ప్రసహ్య. 49

(ఇతి శిలాజతుప్రయోగః.)

వ్యా. శిలాజతువును త్రిఫలాకషాయముతో సేవించినచో త్రిదోషములచే కలిగినశోఫము నివర్తించును.

కంసహరీతకీయోగము.

మూ. ద్విపఞ్చమూలస్య పచేత్కషాయే కంసేఽభయానాం చ శతం గుడస్య, లేహే సుసిద్ధేఽథ వినీయ చూర్ణం వ్యోషం త్రిసౌగన్ధ్యముపాస్థితే చ. 50

ప్రస్థార్ధమాత్రం మధునస్సుశీతే కిఞ్చిచ్చ చూర్ణాదపి యావశూకాత్, ఏకాభయాం ప్రాశ్య తతశ్చ లేహాత్ శుక్తిం నిహన్తి శ్వయథుం ప్రవృద్ధమ్. 51

శ్వాసజ్వరాఽరోచకమేహగుల్మప్లీహత్రిదోషోదరపాణ్డురోగాన్,
కార్శ్యామవాతావసృగమ్లపిత్తవైవర్ణ్యమూత్రానిలశుక్రదోషాన్.
(ఇతి కంసహరీతకీ.)

వ్యా. ద్విపంచమూలములు (బిల్వవేరు, దుండిగపువేరు, గుమ్మడివేరు, కలిగొట్టువేరు, తక్కెలవేరు, (ఇవి మహాపంచమూలములు); ముయ్యాకుపొన్నవేరు, కోలపొన్నవేరు, వాకుడువేరు, పెద్దములకవేరు, పల్లేరువేరు, (ఇవి హ్రస్వపంచమూలములు) ఈ రెండుగణములును చేరి ద్విపంచమూలములు) ఆఢకపరిమితమును గ్రహించి అందు నాలుగాఢకములు నీళ్లుపోసి నాల్గవవంతు కంస-(అరువదినాల్గుపలముల) పరిమితము మిగుల కషాయముకాచి వడగట్టి యాకషాయమున నూరు కరకకాయలను, ఒకతులము (నూరుపలములు) బెల్లమును చేర్చి వండునది. అయ్యది పాకమువచ్చునపుడు త్రికటుకములచూర్ణమును నాల్గుపలములును, త్రిసుగంధ (లవంగపుపట్ట, లవంగపుపత్రి, ఏలకులు) చూర్ణమును రెండుపలములును కలిపి, లేహపాకముగ పక్వముచేసి చల్లారినపిదప అందు అర్ధప్రస్థము (ఎనిమిదిపలములు) తేనెచేర్చి, రెండుపలములు యవక్షారముచేర్చి పదిలముగ నుంచునది. (ఇది కంసహరీతకియని చెప్పబడును).

పైజెప్పిన యౌషధములోనుండు నొకకరకకాయను తిని, వెంటనే యాలేహమును నొకశుక్తి(అర్ధపలము) మాత్రమును ప్రతిపూటకు సేవించునది. దీనివలన శోఫము నివర్తించును. మరియు శ్వాసము, జ్వరము, అరోచకము, ప్రమేహములు, గుల్మములు, ప్లీహవృద్ధి, త్రిదోషములచేగల్గిన యుదరములు, పాండురోగములు, కృశత్వము, ఆమవాతము, వాతరక్తము, (రక్తపిత్తము), అమ్లపిత్తము, వివర్ణత్వము, మూత్రరోగము, వాతరోగములు, శుక్రదోషము వీనినన్నింటిని హరించును.

ఇచ్చట నీకల్పనావిధానము నెరుంగునది:—"కషాయే కంసే" అని సిద్ధమైనకషాయపరిమాణము చెప్పబడినది, కావున సామాన్యపరిభాష ననుసరించి ద్విపంచమూలముల సముదాయము(క్వాథ్యము)ను కంసపరిమాణము (అరువదినాల్గుపలములు)చేర్చి క్వాథ్యమునకు నాల్గింతలు (నాల్గుఆఢకములు) జలమునుచేర్చి చతుర్థభాగావశిష్టముగ క్వాథమును సిద్ధము చేయవలెను.

ఆక్వాథమున నూరుపలములు బెల్లమును జేర్చి పాకమువచ్చునపుడు త్రికటుకచూర్ణమును త్రిసుగంధచూర్ణమును చేర్చవలయును. ఈచూర్ణములకు పరిమాణమును చెప్పియుండలేదు కావున ఇతరస్థలముల చెప్పియుండున్యాయము ననుసరించి పరిమాణము నిర్ణయింపనగును. ఎట్లనగ:—అగస్త్యహరీతకీయోగమున "పిప్పలీచూర్ణం దద్యాత్ కుడవమాత్రయా"అని నూరుపలముల గుడపాకముచే సిద్ధమగుయోగమున కటుచూర్ణమును నాల్గుపలములుగ జెప్పబడినది. చ్యవనప్రాశనయోగమున "పిప్పలీ ద్విపలా దేయా"అని ఏబదిపలములపాకముచే సిద్ధమగుయోగమున పిప్పలిచూర్ణమును పరిమాణము రెండుపలములుగ జెప్పబడినవి. కావున నూరుపలమున గుడపాకముచే సిద్ధమగు నీయోగమందును పైన్యాయము ననుసరించి త్రికటుకచూర్ణమును నాల్గుపలములు చేర్చవలయును. మరియు చ్యవనప్రాశనయోగమున పరిమళమునకై జేర్చునట్టి చాతుర్జాతమునకు పలపరిమాణము జెప్పబడినది. తదనుసారముగ నిచ్చట సుగంధమునకై జేర్పబడుత్రిసుగంధము రెండుపలములపరిమితము జేర్పదగును. ఈన్యాయము ననుసరించి ఇతరస్థలములయందు కటుద్రవ్యములకు పరిమాణము జెప్పకుండునపుడు గుడాదిపాకము నూరుపలములకు నాల్గుపలములును సుగంధద్రవ్యములు నూటికి రెండుపలములవంతునను జేర్పవలయును. మరియు యవక్షారమునకు పరిమాణమును జెప్పక "కించిత్"అని చెప్పబడినది. కించిత్పరిమాణము అనగా త్రికటుకచూర్ణములో సగమని అర్థముచేసి చేర్పనగును. కొందరు "కించిత్" అనునది కర్షప్రమాణమునకు పర్యాయమని చెప్పెదరు.

శోఫములకు పటోలాదిఘృతము.

మూ. పటోలమూలామరదారుదన్తీ త్రాయన్తిపిప్పల్యభయావిశాలాః,
యష్ట్యాహ్వాయంతిక్తకరోహిణీచ సచన్దనాస్స్యాన్నిచులాస్సి దార్వీ.
కర్షోన్మితైస్తైః క్వథితః కషాయః ఘృతేన పేయః కుడవేన యుక్తః,
వీసర్పదాహజ్వరసన్నిపాతతృష్ణావిషాణి శ్వయథుం చ హన్తి. 54

వ్యా. చేదుపొట్లవేరు, దేవదారుచెక్క, దంతివేళ్లు, కలుత్రానుకపట్ట, పిప్పళ్లు, కరకకాయలు, పెద్దపాపర, అతిమధురము, కటుకరోహిణి, చందనము, నీరుప్రబ్బలి,

ఈద్రవ్యములను ప్రత్యేకము కర్షప్రమాణమువంతున చేర్చి యెనిమిదింతలు నీళ్లుపోసి నాల్గవపాలు మిగుల కషాయముకాచి అందు కుడవమాత్రము (నాల్గుపలములు) నేతిని కలిపి త్రాగినయెడ విసర్పము, తాపము, జ్వరము, సన్నిపాతము, డప్పి, విషములు, శోఫము, వీనినన్నింటిని హరించును.

ఇచ్చట:—"కర్షాదితః పలం యావత్ దద్యాత్ షోడశకం జలమ్, తతశ్చ కుడవం యావత్ తోషమష్టగుణం భవేత్." అనుపరిభాషానుసారముగ మూడుపలముల పరిమితమైన పటోలమూలాదిక్వాథ్యద్రవమున అష్టగుణజలమును (ఇరువదినాల్గుపల ములు) చేర్చి నాల్గవపాలు (ఆరుపలములు) మిగుల కషాయము కాచవలెను. అందు నాల్గుపలములు నేతినిచేర్చి త్రాగవలెను. చేదుపొట్ల మున్నగునవి పండ్రెండును కర్షము వంతునచేరి సముదాయము మూడుపలములు క్వాథ్యమగును.

చిత్రకాదిఘృతము.

మూ. సచిత్రకం ధాన్యయవాన్యజాజీ సౌవర్చలం త్ర్యూషణవేతసామ్లం,
బిల్వాత్ఫలం దాడిమయావశూకౌ సపిప్పలీమూలమథాపి
చవ్యమ్. పిష్ట్వాఽక్షమాత్రాణి జలాఢకేన పక్త్వా ఘృతప్రస్థమథ
ప్రయుంజ్యాత్! 55
ఆర్శాంసి గుల్మం శ్వయథుం చ కృచ్ఛ్రం నిహన్తి వహ్నించ
కరోతి దీప్తిమ్.

వ్యా. చిత్రమూలము, దనియాలు, ఓమము, జీలకర, సౌవర్చలలవణము, త్రికటుకములు, అమ్లవేతసము, మారేడుపండు, దానిమ్మకాయలు, యవక్షారము, పిప్పలిమూలము (మోడి), చవ్యము వీనిని ప్రత్యేకము కర్షమాత్రముగ గ్రహించి నూరి కల్కము చేసి యొకఆఢకజలమునచేర్చి నాల్గవవంతు మిగుల కషాయముకాచి అందు ప్రస్థపరిమిత ఘృతమునుచేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి ప్రతిదినము సేవించినచో నర్శో రోగంబులును, గుల్మంబును, కష్టసాధ్యమగు శోఫంబును హరించును. జాతరాగ్నిని దీపింప చేయును. (ఇచ్చట "బిల్వాత్ పలమ్" అని పఠించి బిల్వము పలప్రమాణమనియు తక్కినవి ప్రత్యేకము కర్షప్రమాణమనియు భాగభేదమును కొందరు చెప్పెదరు).

చిత్రకఘృతము.

మూ. పిబేద్ఘృతం వాఽష్టగుణామ్బుసిద్ధం సచిత్రకక్షారముదారవీర్యం,
కల్యాణకం వాఽపి సపఞ్చగవ్యంతిక్తం మహద్వాఽప్యథతిక్తంవా.

వ్యా. ఘృతమున చిత్రమూలమును యవక్షారమును (ఘృతమునకు నాల్గవవంతు) చేర్చి, ఘృతమునకు ఎనిమిదింతలు నీళ్లుపోసి ఘృతపాకవిధిగ కాచి సేవించునది. ఇది మిక్కిలి బలిష్ఠమైన వీర్యము కల్గినది. మరియు కల్యాణఘృతముసైనను, పంచగవ్య ఘృతముసైనను, తిక్తకఘృతముసైనను, మహాతిక్తకఘృతముసైనను సేవించినయెడ శోఫ మును హరించును.

చిత్రకఘృతయోగము.

మూ. క్షీరం ఘటే చిత్రకకల్కలిప్తే దధ్యాగతం సాధు విమథ్య తేన,
తజ్జంఘృతంచిత్రకమూలగర్భం తక్రేణసిద్ధంశ్వయథుఘ్నమగ్ర్యమ్
అర్శోఽతిసారాఽనిలగుల్మమేహాంశ్చైతన్నిహన్త్యగ్నిబలప్రదంచ,
(అర్శాంసి సామానిలగుల్మమేహాం స్తద్ధన్తిదీప్తంచకరోతివహ్నిం),
తక్రేణచాద్యాత్సఘృతేనతేనభోజ్యానిసిద్ధామథవాయవాగూమ్.
(ఇతి చిత్రకఘృతమ్.)

వ్యా. చిత్రమూలమువేరును నూరి కల్కముచేసి యాకల్కమును ఒకకుండలో ప్రక్కన పూసి (యెండించి) చక్కగ కాగినపాలను ఆకుండలో బోసి చేమిరిబెట్టి యుంచునది. అయ్యది చక్కగ పేరినపిదప కవ్వముతో చిలికి వెన్నదీసి కాచి యా నేతిని యామజ్జిగలో జేర్చి నేతికి నాల్గవవంతు చిత్రమూలకల్కమును కలిపి ఘృతపాక విధిగ పక్వముచేసిన నయ్యది చిత్రకఘృతము. ఇయ్యది శోఫమును హరించుటకు చాల శ్రేష్ఠమైనది.

మరియు అర్శోరోగంబులును, అతిసారంబును, వాతరోగంబులును, గుల్మంబు బును, ప్రమేహంబులును నివర్తించును. అగ్నికి బలమును కల్గించును మరియు దీనిని సేవించునప్పుడు పైజెప్పినరీతిగ సిద్ధముచేయబడిన మజ్జిగను జేర్చి భోజ్యముల నన్నిటిని పైజెప్పినరీతిగ పక్వముచేయబడిన పెరుగువలన నేర్పడిననేతిని జేర్చి సంస్కరించి భుజింపవలెను. లేక అట్టి మజ్జిగను నేతిని చేర్చి సిద్ధముచేయబడిన యవాగువును ఆహార ముగ జేయవలెను.

శోఫములయం దుపయోగ్యములగు యవాగువులు.

మూ. జీవన్త్యజాజీశటిపుష్కరాహ్వైః సకారవీచిత్రకబిల్వమధ్యైః,
సయావశూకైః బదరప్రమాణైః వృక్షామ్లయుక్తా ఘృతతైల
భృష్టా. 60

అర్శోఽతిసారాఽనిలగుల్మశోఫహృద్రోగమన్దాగ్ని హితా య
వాగూః, యా పఞ్చకోలైః (పఞ్చమూలైః) విధినైవ తేన
సిద్ధా భవేత్ సాచ సమా తయైవ. 61

వ్యా. మనుబాల, జీలకర, కచోరము, పుష్కరమూలము, నల్లజీలకర, (లేక ఓమము), చిత్రమూలము, మారేడుకాయలోనిగుజ్జు, యవక్షారము వీనిని ప్రత్యేకము ఒక్కొకదానిని బదరప్రమాణము (రెండుశాణములు-అర్ధకర్షము) వంతునజేర్చి చింత పండు పులుపును కలిపి, నేతితోను తైలము (నువ్వులనూనె)తోను తిరుగబోతబెట్టి పక్వముచేయబడిన యవాగువు నుపయోగించినచో నర్శోరోగంబులును, అతిసారంబులును, వాతవ్యాధులును, గుల్మంబులును, శోఫములును, హృద్రోగంబును, మందాగ్నియు హరించును. (పైజెప్పిన యవాగువును అర్శోరోగాదులయందు ఆహారముచేయుటకు చాల హితకరమని భావము.)

మరియు పంచకోలములను జీవంత్యాదిద్రవ్యములకు బదులుగ జేర్చి పైజెప్పిన రీతిగ సిద్ధముచేయబడిన యవాగువును పైజెప్పిన గుణముల గల్గియుండును.

శోఫరోగికి కులుత్థయూషాదులు.

మూ. కులుత్థయూషశ్చ సపిప్పలీకః మౌద్గశ్చ సత్ర్యూషణయావశూకః,
రసస్తథా విష్కిరజాఙ్గలానాం సకూర్మగోధాశిఖిశల్లకానామ్. 62
సువర్చికా గృఞ్జనకం పటోలం సవాయసీమూలకవేత్రనిమ్బం,
శాకార్థినాం శాకమితి ప్రశస్తం భోజ్యేపురాణశ్చ యవస్సశాలిః.

వ్యా. పిప్పలిచూర్ణముతోకూడిన ఉలవకట్టును, త్రికటుకములతోను యవక్షారముతోను కూడినపెసలకట్టును పైజెప్పినవ్యాధులయందు హితకరములు. మరియు కోడి మున్నగు విష్కిరపక్షులయొక్కయు, జాంగలజంతువులయొక్కయు, తాబేలు, ఉడుము, నెమలి, ముండ్లపంది అనుజంతువులయొక్కయు మాంసరసంబులును, శోఫరోగికి హితకరములు. మరియు ప్రొద్దుతిరుగుడుచెట్టుఆకు, ఉల్లిగడ్డలు, చేదుపొట్లాకు, కాచియాకు, ముల్లంగి, వెదురుమోవు, వేము ఇవియన్నియు శాకములగోరువారికి శాకములకై యుపయోగింపదగును. భుజించుటకు ప్రాతవియగు యవలయన్నంబును, రాజనములయన్నంబును శోఫరోగికి హితకరములు.

శోఫములకు అభ్యంజనాదిబాహ్యచికిత్సావిధానములు.

మూ. ఆభ్యన్తరం భేషజముక్తమేతత్; బహిర్హితం యచ్ఛృణు తద్వ

థావత్, స్నేహాన్ ప్రదేహాన్ పరిషేచనాని స్వేదాంశ్చ వాత
ప్రబలస్య కుర్యాత్. 64

వ్యా. ఇంతదనుక పానాదిరూపముగ శరీరాంతర్భాగమున నుపయోగింపదగు నౌషధాదిరూపమగు చికిత్స జెప్పబడినది. ఇంక శరీరమున పైకినుపయోగింపదగు నభ్యంగనాదివిధు లీక్రింద వివరింపబడును. (చికిత్స అంతఃపరిమార్జన మనియు బహిఃపరిమార్జన మనియు రెండువిధములు. అందు ఔషధములను ఆహారాదులను తత్తదనుగుణముగ నుపయోగించి శరీరము లోభాగము(కోష్ఠము)నందలి దోషములను శుభ్రపరచుట అంతఃపరిమార్జనము. అభ్యంగన స్వేదన ప్రలేపాదులచే శరీరమున బాహ్యమునందలి (చర్మగతములగు) దోషముల శమింపజేయుట బహిఃపరిమార్జనము. అందు అంతఃపరిమార్జనరూపమైన చికిత్సావిధానము ఇంతవరకును చెప్పబడినది. ఇంక బహిఃపరిమార్జనరూపమైన అభ్యంజనాదివిధి చెప్పబడునని భావము.)

వాతము ప్రబలముగనుండు శోఫములకు అభ్యంగనాదులకు స్నేహమును ప్రదేహములను, పరిషేకములను, స్వేదవిధులను ముఖ్యముగ జేయనగును.

వాతికశోఫయందు అభ్యంగతైలము.

మూ. శైలేయకుష్ఠాగురుదారుకాన్తీత్వక్పద్మకైలామ్బుపలాశముస్తైః,
ప్రియఙ్గుస్థౌణేయకహేమమాంసీతాలీసపత్రప్లవపత్రధాన్యైః. 65
శ్రీవేష్టకధ్యామకపిప్పలీభిః స్పృక్కానఖైశ్చైవ యథోపలాభం,
వాతాన్వితేఽభ్యంగముశన్తి తైలం సిద్ధంసుపిష్టైరపి చ ప్రదేహమ్.

వ్యా. రాతిపువ్వు, చెంగల్వకోష్ఠు, అగరు, దేవదారుచెక్క, రేణుకలు (తక్కోలాలు), లవంగపట్ట, పద్మకము, ఏలకులు, కురువేరు, మోదుగ, తుంగగడ్డలు, ప్రేంకణము, స్థౌణేయకము (మాచిపత్రి, పచ్చాకు), ఏలకులు, జటామాంసి, తాలీసపత్రి, నాగముస్తలు, లవంగపత్రి, దనియాలు, మద్దిపాలు, కామంచిగడ్డి, పిప్పళ్లు, స్పృక్కయనెడిగంధద్రవ్యము, నఖముచిప్పలు, ఈద్రవ్యములలో దొరికినంతవరకు చేర్చి నీళ్లుపోసి నూరి కల్కముచేసి నువ్వుల నూనెను విధ్యుక్తప్రకారము పక్వముచేసి వాతికశోఫయందు అభ్యంగనము చేయదగును. (ఇచ్చట పైజెప్పినద్రవ్యములను యథాసంభవముగ గ్రహించి కల్కముచేసి తైలమునకు నాల్గవవంతుచేర్చి ద్రవమునకై తైలమునకు నాల్గింతలునీళ్లుచేర్చి పక్వముచేయనగును. మరియు పైజెప్పినద్రవ్యములను నీళ్లుపోసి నూరి పట్టు వేయుటకు నుపయోగింపనగును.)

వాతికశోఫయందు స్నానజలము.

మూ. జలైశ్చ వాసార్కకరఞ్జశిగ్రు (జలై స్తథైరణ్డవృషార్కశిగ్రు)
కాశ్మర్యపత్త్రార్జకజైశ్చ సిద్ధైః, స్విన్నో మృదూష్ణైరవిత ప్తతో
యైః స్నాతశ్చ గన్ధైరనులేపనీయః. 67

వ్యా. అడ్డసరపాకు, జిల్లేడాకు, కానుగాకు, మునగాకు, పెద్దమ్మడియాకు, గన్నేర; ఈయాకుదినుసులను ముక్కముక్కగతొక్కి జలమునందువైచి యెండలో కాచి వాని యావిరిచే శరీరమున చెమటబుట్టించి యానీళ్లచే స్నానముచేయనగును. పిమ్మట అగరు మున్నగు గంధద్రవ్యములనూరి శరీరమున పూసికొనవలయును. (పైజెప్పినతైలము అభ్యంగనముచేసికొని శరీరమున చెమటబుట్టించి పైజెప్పినయాకులనుచేర్చి సిద్ధముచేయబడినజలముచే స్నానముచేయవలయునని భావము.)

పైత్తికశోఫలకు ప్రదేహాబాహ్యోపచారములు.

మూ. సవేతసాః క్షీరవతాం ద్రుమాణాంత్వచఃసమాంజిష్ఠలతామృణాలాః,
సచన్దనాః పద్మకవాలకౌచపైత్తే ప్రదేహాస్తు; సతైలపాకః. 68
ఆక్తస్య తేనామ్బురవిప్రతప్తం సచన్దనం సాభయపద్మకం చ,
స్నానే హితం క్షీరవతాం కషాయః క్షీరోదకం చన్దనలేపనం చ.

వ్యా. నీరుప్రబ్బలి, (అత్తి, మఱ్ఱి, జువ్వి, ఇప్ప, రావి, ఈయైదును క్షీరవృక్షములు). ఈయైదిటియొక్కపట్టలు, మంజిష్ఠి, తామరకాడలు, చందనము, పద్మకము, కురువేరు, వీనినన్నిటినిచేర్చి నూరి పిత్తమునజనించిన శోఫలకు పట్టువేయనగును.

మరియు పైజెప్పినద్రవ్యములనుచేర్చి విధ్యుక్తప్రకారము కషాయముచేసి తైలమునకు నాల్గింతలును, ఆద్రవ్యములనే కల్కముచేసి తైలమునకు నాల్గవపాలునుచేర్చి విధ్యుక్తప్రకారము తైలమును పక్వముచేయునది. ఆతైలము నభ్యంగనముచేసికొని చందనమును, వట్టివేరు, పద్మకము ఈమూటినిచేర్చి కాచబడినజలముచే నైనను, పైజెప్పిన క్షీరివృక్షములకట్టును జేర్చి కాచబడిన కషాయముచేనైనను, పాలతోకూడిన యుదకముచేనైనను స్నానముచేయుట చాల హితకరము. పిమ్మట చందనమును పూసికొనుటయు చాల మంచిది.

కఫజశోఫయందు ప్రలేపాదులు.

మూ. కఫే తు కృష్ణాసికతాపురాణపిణ్యాకశిగ్రుత్వగుమాప్రలేపః,
కులత్థశుంఠీజలమూత్రసేకః చన్దాగురుభ్యామనులేపనఞ్చ. 70

వ్యా. పిప్పళ్లు, ఇసుక, ప్రాతతెలికపిండి, మునగపట్ట, అవిసెవిత్తులు వీనిని చేర్చి నూరి పట్టువేయుటయు; ఉలవలు, శుంఠి ఈరెంటినిచేర్చి కాచబడిన జలముచేనైనను; గోమూత్రముచేనైనను; స్నానముచేయుటయు; గన్నేరుచెక్కను, అగరుచెక్కను, గంధముతీసి పూసికొనుటయు; కఫముచేజనించిన శోఫమునందు చాల హితకరములు.

శోఫలన్నిటియందును చేయదగినలేపములు.

మూ. విభీతకానాం ఫలమధ్యలేపః సర్వేషు దాహార్తిహరః ప్రదిష్టః,
యష్ట్యాహ్వాముస్తైః సకపిత్థపత్రైః సచన్దనైః తత్పిడకాను లేపః. 71

వ్యా. అన్నిశోఫలయందును తానికాయవిత్తులలోని పప్పును నూరి పట్టు వేయుట చాల మంచిది. ఈలేపము మంటను నొప్పిని పోగొట్టును. మరియు అతిమధురము, తుంగగడ్డలు, వెలగాకు, చందనము వీనినన్నిటిని నూరి శోఫచేగల్గిన పిటికలకు లేపనము చేయదగును.

శోఫలన్నిటియందును చేయదగినయుద్వర్తనము.

మూ. రాస్నావృషార్కత్రిఫలావిడఙ్గం శిగ్రుత్వచోమూషికపర్ణికా చ,
నిమ్బార్జకౌ వ్యాఘ్రనఖస్సుదూర్వాసువర్చలా తిక్తకరోహిణీచ.
సకాకమాచీ బృహతీ సకుష్ఠా పునర్నవా చిత్రకనాగరే చ,
ఉద్వర్తనం శోఫిషు మూత్రపిష్టం శస్తస్తథా మూలకతోయసేకః.

వ్యా. సన్నరాష్ట్రము, అడ్డసరము, జిల్లేడుపట్ట, త్రిఫలములబెరడు, వాయువిడంగములు, మునగపట్ట, ఎలుకచెవియాకు, వేపపట్ట, గగ్గెర, నఖమనెడి గంధద్రవ్యము, గరిక, ప్రొద్దుతిరుగుడుచెట్టుఆకు, కటుకరోహిణి, కాచియాకు, వాకుడాకు, చెంగల్వకోష్ఠు, గలిజేరు, చిత్రమూలము, శుంఠి వీనినన్నిటిని గోమూత్రమున నూరి శోఫసామాన్యముగ నలుగుపెట్టి తోముట చాల మంచిది. మరియు ముల్లంగియాకు చేర్చి కాచబడిన నీళ్లచే స్నానముచేయుట హితకరము. (ఈయోగములు శోఫసామాన్యముగ నుపయోగింప దగియుండును.)

ఏకాంగాదిశోఫభేదములవివరణము.

మూ. శోఫాస్తు గాత్రావయవాశ్రితా యే తే స్థానదూష్యాకృతినామభేదాత్, అనేకసంఖ్యాః, కతిచిచ్చ తేషాం నిదర్శనార్థం గదతో నిబోధ. (శృణు చోచ్యమానాన్.) 74

వ్యా. శరీరమునందలి ఆయాఅవయవముల నాశ్రయించి జనించుశోఫలు కంఠము మున్నగుస్థానములను, రసాదిధాతువులను, ఆకారమును, కంఠశాలూకాది నామభేదములనుబట్టి పలుతెరంగులై యుండును. అందు కొన్నిటిని మాత్రము ఉదాహరణమునిమిత్తము ఈక్రింద సంగ్రహముగ చూపెద వినుము. (ఇచ్చట పైజెప్పినస్థానాదిభేదములచే గలుగుశోఫభేదములను, శల్యతంత్రమున విశేషముగ జెప్పియున్నది. అందు కొన్నిటినిమాత్రము ఇచ్చట సంగ్రహించి వానిలక్షణములను చికిత్సయు సంగ్రహముగ తెలుపబడునని భావము.)

శిరశ్శోథ (ఉపశీర్షక) లక్షణము.

మూ. దోషాస్త్రయః స్వైః కుపితా నిదానైః కుర్వన్తి శోఫం శిరసః సుఘోరమ్,

వ్యా. వాతాదిదోషములు మూడును వానివానికి చెప్పియుండు కారణములచే ప్రకోపమునొంది శిరస్సునందు మిక్కిలి క్రూరమైన శోఫమును గలిగించును. దీనిని శిరశ్శోథమని యందురు. తంత్రాంతరమున దీనినే ఉపశీర్షకము అని చెప్పిరి.

కంఠశాలూకలక్షణము.

మూ. అన్తర్గలే ఘుర్ఘురికాన్వితం చ శాలూకముచ్ఛ్వాసనిరోధకారి. 75

వ్యా. కుత్తుకలోభాగమున గుఱ్ఱుగుఱ్ఱుమని ధ్వనితోకూడి శ్వాసమును వెడలనీయక నిరోధించునట్టి వాపుకల్గును. దీనిని శాలూకమను శోఫవ్యాధియని చెప్పెదరు.

బిడాలిక-వలయలక్షణములు.

మూ. గలస్య సన్ధౌ చిబుకే గలే చ సదాహరాగః శ్వసనాసు చోగ్రః (శ్వసనోచ్ఛ్వాసోగ్రః), శోఫో భృశార్తిస్తు బిడాలికా స్యాద్దన్యాద్గలే చేద్వలయీకృతా సా. 76

వ్యా. కుత్తుకకును నోటికిని సంధియందును, గడ్డమునకు క్రిందిభాగమునందైనను, కంఠమునందైనను, మంటతోకూడి యెఱ్ఱనిరంగుకలిగి ఉచ్ఛ్వాసనిశ్వాసములను అడ్డగించునట్టి క్రూరమైనశోఫము గలుగును. ఇయ్యది శ్వాసమును వెడలించునాడుల నాశ్రయించి త్రిదోషప్రకోపమున గల్గును. మిక్కిలి బాధను కల్గించును. దీనిని బిడాలికయని యందురు. ఇయ్యది కంఠమున వలయాకారముగ (ఉండవలె) నున్నచో రోగిని చంపును. (దీనికి వారలక్షణము సుశ్రుతమునం దిట్లు చెప్పబడినది:—"తం సర్వథైవాప్రతివార్యవీర్యం వివర్జనీయం వలయం వదన్తి." (సు. ని. అ. ౧౬.) ఇయ్యది త్రిదోషప్రకోపముచే కల్గినను దీనియందు రక్తపిత్తములే యధికముగ నుండును.)

తాలువిద్రధి-ఉపజిహ్వక-అధిజిహ్వకాలక్షణములు.

మూ. స్యాత్తాలువిద్రధ్యపిదాహరాగపాకాన్వితస్తాలుని సాత్రిదోషాత్,
జిహ్వోపరిష్టాదుపజిహ్వికా స్యాత్ కఫాదధస్తాదధిజిహ్వికా చ.

వ్యా. తాలువులయందు లోభాగమున మంటయు, ఎఱ్ఱనిరంగును, కల్గి కఫముతో కూడిన శోఫముకలిగి అయ్యది పక్వమై పుండగును. దీనిని త్రిదోషప్రకోపముచే జనించిన తాలువిద్రధియని యందురు. నాలుకకుపైభాగమున కఫప్రకోపముచే శోఫజనించును. ఇయ్యది యుపజిహ్వక యనబడును. అదేరీతిగ నాలుకకు క్రిందిభాగమున పుట్టినశోఫ అధిజిహ్వక మనబడును.

ఉపకుశ-దంతవిద్రధిలక్షణములు.

మూ. యో దన్తమాంసేషు తు రక్తపిత్తాత్ పాకో భవేత్ సోపకుశః
ప్రదిష్టః; స్యాద్దన్తవిద్రధ్యపి దన్తమాంసే శోఫః కఫాచ్ఛోణిత
సంచయోత్థః. 78

వ్యా. దంతమునకు చేరిన మాంసమందు రక్తపిత్తములవలన శోఫకల్గి పుండగును. అయ్యది ఉపకుశ మనబడును. ఆదంతమాంసములయందే కఫప్రకోపమున శోఫజనించును. ఇయ్యది రక్తము సంచితమై కల్గును. దీనిని దంతవిద్రధి యని చెప్పబడును.

గలగండ గండమాలాలక్షణములు.

మూ. గలస్య పార్శ్వే గలగణ్డ ఏకః స్యాద్గణ్డమాలా బహుభిస్తు గణ్డైః,
సాధ్యాః స్మృతాః; పీనసపార్శ్వశూలకాసజ్వరచ్ఛర్దియుతాస్త్వ
సాధ్యాః. 79

వ్యా. కంఠముయొక్క పార్శ్వభాగము గ్రంథిరూపముగ నొకశోఫ జనించును. ఇయ్యది గలగండ మనబడును. అట్టిమాంసగ్రంథులు అనేకములుగ పుట్టిన గండమాల యనబడును. ఈవ్యాధులు చికిత్సకు సాధ్యములై యుండును. మరియు పీనస, పార్శ్వశూల, కాసము, జ్వరము, వాంతి అను నీయుపద్రవములు కల్గియున్న యసాధ్యములగును. గలగండలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినవి:—"నిబద్ధశ్వయథుర్యస్య ముష్కవల్లమ్బతే గలే, మహాన్వాయది హ్రస్వో గలగణ్డం వా తమాదిశేత్." కంఠమునకు క్రిందిభాగమున వాపుకల్గి అండకోశమువలె వ్రేలుచున్న యెడ అయ్యది గలగండ మనబడును. ఇది చిన్నదిగనైనను పెద్దదిగనైనను నుండును అని యర్థము. మరియు దీనిని

వాతాదిదోషములచే వేరువేరుగ తంత్రాంతరమున జెప్పబడినది గ్రంథవిస్తరభీతిచే నిచ్చట వివరింపబడదు. పై జెప్పబడిన సాధ్యాసాధ్యలక్షణముల విభాగము శిరశ్శోఫాదులన్నిటి యందును గమనించునది.

పై జెప్పబడిన శోఫలకు సామాన్యచికిత్స.

మూ. తేషాం శిరాకాయశిరోవిరేకో ధూమః పురాణస్య ఘృతస్య
పానం, స్యాల్లఙ్ఘనం వక్త్రభవేషు చాపి ప్రఘర్షణం స్యాత్కబల
గ్రహాశ్చ. 80

వ్యా. పై జెప్పబడిన శోఫలన్నిటియందును సిరావ్యధనము, విరేచనము, శిరోవిరేచనము, ధూమపానము, ప్రాతదియగు ఘృతమును పానముజేయుట, లంకణము, ఇవి యన్నియు చికిత్సార్థము చేయదగును. అందును నోటిలోజనించు ఉపజిహ్వాక మున్నగు శోఫలయందు ఆయాదోషహరములగు చూర్ణాదులచే రుద్దుటయు, కబళగ్రహంబులును హితకరంబు లగును.

గ్రంథిలక్షణము.

మూ. అదైకదేశేష్వనిలాదిభిః స్యాత్ స్వరూపధారీ స్ఫురణః శిరాభిః,
గ్రన్థిర్మహామాసభవస్త్వనర్తిః మేదోభవః స్నిగ్ధతమశ్చలశ్చ. 81

వ్యా. శరీరమునందలి అవయవములలో నెచ్చటనైన నొకచోట వాతాదిప్రకోపముచే నాయాదోషలక్షణములతో కూడి గ్రంథిరూపముగ జనించును. అయ్యది సిరలతో సంబంధించియుండిన నదరుచుండును. మాంసము నాశ్రయించి జనించినయెడ గొప్పదియై బాధలేకయుండును. మేదస్సుకు సంబంధించియుండిన మిక్కిలి స్నిగ్ధమై కదలుచుండును.

గ్రంథిచికిత్స.

మూ. సంశోధితే స్వేదితమశ్మకాష్ఠైః సాఙ్గుష్ఠదణ్డైః విలయేదపక్వం,
విపాట్య చోద్ధృత్య భిషక్ సకోశం శస్త్రేణ,దగ్ధ్వా వ్రణవచ్చికిత్సేత్.
అదగ్ధ ఈషత్పరిశేషితశ్చ ప్రయాతి భూయోఽపి శనైర్వివృద్ధిం,
తస్మాదశేషః కుశలైః సమన్తాత్ ఛేద్యో భవేద్వీక్ష్య శరీరదేశాన్.

వ్యా. పై జెప్పిన గ్రంథులయందు రోగికి విధ్యుక్తప్రకారము విరేచనరూపమైన శోధన చికిత్స జేయించి పిమ్మట స్వేదవిధిప్రకారము గ్రంథిస్థలమున చెమటబుట్టించి

గ్రంథి పక్వముకాకుండునపుడు రాళ్లచేతను, కట్టెలచేతను, బొటనవ్రేలిచేతను, వేణుదండముచేతను నలిపి కరగునట్లు చేయవలయును. పిమ్మట శస్త్రముచే ఛేదించి దానినుండి దోషమును వెడలించి నిప్పుతో విధ్యుక్తప్రకారము కాల్చవలయును. పిమ్మట వ్రణములు మాన్పచేయుచికిత్సలను చేయదగును. దానిని ఛేదించునపుడు నిశ్శేషముగ ఛేదించవలయును. అటుగాక నిశ్శేషముగ ఛేదించకున్నను దాహకర్మచే కాల్చకున్నను అయ్యది మెలమెల్లగ నానాట వృద్ధినొందును. కావున నేర్పరులగువైద్యులు శరీరపరిస్థితిని దేశకాలాదులను చక్కగ పరిశీలించి గ్రంథిని నిశ్శేషముగ ఛేదించి కాల్చవలయును.

గ్రంథ్యుపద్రవము, చికిత్స.

మూ. శేషే కృతే పాకవశేన శీర్యాత్ తతః క్షతోత్థః ప్రసరేద్విసర్పః,
ఉపద్రవం తం ప్రవిచార్య తద్జ్ఞః తైర్భేషజైఃపూర్వతరైర్యథోక్తైః.
నివారయేదాదిత ఏవ యత్నాత్ విధానవిత్ స్వస్వవిధిం విధాయ,
తతః క్రమేణాస్య యథావిధానం వ్రణంవ్రణజ్ఞస్త్వరయాచికిత్సేత్.

వ్యా. పైజెప్పిన ప్రకారము ఛేదనముచేత చికిత్స జేయునపుడు గ్రంథిలో దోషము శేషించియున్నచో నయ్యది పక్వమై అందుండి ద్రవము స్రవించుచుండును. దానంజేసి విసర్పము వ్యాపించును. అట్టియుపద్రవము గల్గినపుడు ఆవిషయమును దెలిసిన వైద్యుడు చక్కగ గమనించి క్షతజవిసర్పమునకు జెప్పిన ఆయాచికిత్సలచే జాగ్రత్తతో చికిత్స జేయనగును. అట్టివిసర్పము వ్యాపింపకమునుపే దానిని రానీయక తగుయత్నముతో చికిత్స జేయవలయును. మరియు ఛేదనానంతరము విధ్యుక్తప్రకారము వ్రణచికిత్సావిధానము ననుసరించి వ్రణమును త్వరగా (విసర్పమురాకమునుపే) మాన్పవలయును.

అసాధ్యగ్రంథిలక్షణములు.

మూ. వివర్జయేత్కుక్ష్యుదరాశ్రితం చ తథా గలే మర్మణి సంశ్రితం చ,
స్థూలః ఖరశ్చాపి భవేద్వివర్జ్యో యశ్చాపి బాలస్థవిరాబలానామ్.

వ్యా. పైజెప్పిన గ్రంథులు కుక్షి, ఉదరము, కంఠము, మర్మస్థానము, ఈస్థలములయం దెచ్చట జనించినను అసాధ్యముకావున చికిత్స జేయక వదలవలయును. మరియు మిక్కిలిస్థూలముగను, కఠినముగను, ఉండునదియు అసాధ్యమగును. మరియు బాలులకును, ముసలివారికిని బలహీనులకును జనించిన గ్రంథియు నసాధ్యముకాన విడువందగును.

అర్బుదచికిత్సితాతిదేశము.

మూ. గ్రన్థ్యర్బుదానాం చ యతోఽవిశేషః ప్రదేశహేత్వాకృతిదోష

దూష్యైః, తతశ్చికిత్సేద్భిషగర్బుదాని విధానవిద్గ్రన్థిచికిత్సితేన. 87

వ్యా. గ్రంథులకును,అర్బుదములకును, అవిజనించుస్థానము, కారణములు, ఆకృతి, దోషములు, దూష్యములనుబట్టి పరస్పరభేదము గనబడదు కావున అర్బుదములకన్నిటికి గ్రంథులకు చెప్పినచికిత్సావిధానము ననుసరించియే చికిత్స జేయనగును. (అర్బుదలక్షణమును సుశ్రుతాచార్యు లిట్లు చెప్పిరి. "గాత్రప్రదేశే క్వచిదేవ దోషాః సంమూర్ఛితాః మాంసమభిప్రదూష్య, వృత్తం స్థిరం మన్దరుజం మహాన్తమసల్పమూలం చిరవృద్ధ్యపాకమ్, కుర్వన్తి మాంసోచ్ఛ్రయమత్యగాధం తదర్బుదమ్ శాస్త్రవిదో వదన్తి." (సు. ని. అ.౧౧.) అను నీలక్షణమునుబట్టి చూడ అర్బుదమునకు గ్రంథికిని ఈషద్భేదము గన్పట్టుచున్నను విశేషభేదము లేదని ఈతంత్రకారుని "అవిశేషః" అనుపదముచే సూచించెను.)

అలజ-అక్షత-విదారికాలక్షణములు, సామాన్యచికిత్స.

మూ. తామ్రా సశూలా పిటికా భవేద్యా సా చాఽలజీ నామ పరిస్రుతాగ్రా, శోఫోఽక్షతశ్చర్మనఖాన్తరే స్యాత్ మాంసాస్రదూషీ భృశశీఘ్రపాకః. 88

జ్వరాన్వితా వఙ్క్షణకక్షజా యా వర్తిః నిరర్తిః కఠినాయతా చ, విదారికా సా కఫమారుతాభ్యాం తేషాం యథాదోషముపక్రమస్స్యాత్. 89

వ్యా. తామ్రవర్ణంబును శూలతో కూడినదియు నగుపిటిక అలజి యనబడును. దానియగ్రమున ద్రవము స్రవించుచుండును. మరియు చర్మమునకును గోళ్లకును మధ్యభాగములయందు మాంసరక్తములను చెరచి శీఘ్రముగ పాకమునొందుస్వభావము కల శోఫము జనించును. ఇయ్యది అక్షతమని చెప్పబడును.

మరియు జ్వరముతోగూడి గజ్జలయందైనను చంకలయందైన మిక్కిలి కఠినమై బాధలేని శోఫము వర్తినిబోలె నిడుపుకల్గినది జనించును. ఇయ్యది విదారి (నేలగుమ్మడి గడ్డను) బోలె యుండుటవలన విదారిక.యనబడును. వాతకఫములచే నిది సంభవించును. ఇది మిక్కిలి కఠినమై నిడుపుగ నుండును. (మరియు "విదారీకందవత్ వృత్తా కఠినా చ విదారికా" అను తంత్రాంతరవచనముచేత నియ్యది నేలగుమ్మడిగడ్డబోలె గుండ్రనై కఠినముగ నుండునని తెలిసెడి.)

పైజెప్పబడిన అలజి-అక్షత-విదారికలనుశోఫములకు వానివానికి కారణములైన దోషములనుబట్టి తత్తదనుగుణముగ చికిత్స జేయనగును.

—ఆలజి మున్నగుమూటికిని విశేషచికిత్స.—

మూ. విస్రావణం పిణ్డికయోపనాహాః పక్వేషు చైవ వ్రణవచ్చికిత్సా,

వ్యా. మరియు పైజెప్పినశోఫముల మూటియందును నువ్వులపిండి ఆముదపుగింజల పిండి బియ్యపుపిండి మున్నగువాని నుడికించి కాపుడముబెట్టి కట్టుగట్టి పక్వమైనపిదప వ్రణములకు జేయుచికిత్సల జేయనగును.

—విస్ఫోటకాది పిటికాభేదములు, వానిలక్షణములు.—

మూ. విస్ఫోటకాః సర్వశరీరగాస్తు స్ఫోటాః సదాహజ్వరకర్ష యుక్తాః 90
యజ్ఞోపవీతప్రతిమాః ప్రభూతాః పిత్తాఽనిలాభ్యాం జనితాస్తు
కక్షాః, యాశ్చాపరాస్స్యుః పిడకాః ప్రకీర్ణాః స్థూలాణుమధ్యా
అపి పిత్తజాస్తాః. 91
క్షుద్రప్రమాణాః పిడకాశ్శరీరే సర్వాఙ్గగాస్సజ్వరదాహతృష్ణాః,
కణ్డూయుతాస్సాఽరుచిసప్రసేకాః రోమాన్తికాః పిత్తకఫా
త్ప్రదిష్టాః యాస్సర్వగాత్రేషు మసూరమాత్రాః మసూరికాః
పిత్తకఫాత్ప్రదిష్టాః. 92

వ్యా. మంటయు జ్వరంబును దప్పియు కల్గి సర్వశరీరంబునను వ్యాపించిన స్ఫోటములు (బొబ్బలు) కల్గినయెడ నయ్యవి విస్ఫోటము లనబడును. యజ్ఞోపవీతము శరీరముననుండు ప్రదేశమున దట్టముగ వ్యాపించియుండు బొబ్బలు కక్షము లనబడును. ఇయ్యవి వాతపిత్తములచే కల్గును.

మరియు శరీరమునందెల్ల పలుదెరంగుల కొన్ని స్థూలములుగ కొన్ని సూక్ష్మరూపములుగ నుండుమధ్యప్రదేశము గలబొబ్బలు కొన్ని జనించును. ఇవి పిత్తముచే గల్గును.

మరియు జ్వరంబును, మంటయు, దప్పియు, దురదయు, అరుచియు కల్గి, శరీరమునందెల్ల రోమకూపముల నాశ్రయించి జనించు సన్నబొబ్బలు రోమాంతికము లనబడును. ఇయ్యది పిత్తకఫములచే గల్గును. నీరు ప్రవించుచుండును.

అట్టి లక్షణములుకల్గి శరీరమునందెల్ల బటాణీలవంటి యాకారములుకల్గి జనించు బొబ్బలు మసూరిక లనబడును. ఇవియు పిత్తకఫములచే గల్గును.

—విస్ఫోటకాదిచికిత్స.—

మూ. వీసర్పశాన్త్యై విహితా క్రియా యా తాం తేషు కుర్యాచ్చ
హితాం విదద్యాత్. 93

వ్యా. పైజెప్పిన విస్ఫోట-కక్ష-రోమాంతిక-మసూరికలకు విసర్పశమనమునకై జెప్పినచికిత్సయు, కుష్ఠమునకు జెప్పినచికిత్సయు క్రమముగ జేయందగును.

బ్రధ్న భేదములు, వానిలక్షణములు.

మూ. బ్రధ్నో వృద్ధ్యనిలాద్యైర్వృషణే(స్వలిఙ్గైరన్త్రం నిరేతి ప్రవిశేన్ముహుశ్చ, మూత్రేణ పూర్ణం మృదుమేదసా చేత్ స్నిగ్ధం చ విద్యాత్కఠినం చ శోథమ్ 94

వ్యా. వాతపిత్తకఫములు వానివానికారణములచే ప్రకోపమునొంది కోశమునందుండు అంత్రము (నరము)నుచేరి వాపును కల్గించును. దానిచేత స్థూలమైన యాశోఫము గ్రంథిరూపమై గజ్జలయందుచేరి యచ్చటనుండి వృషణములకు వ్యాపించును. ఇత్తెరంగును పలుమారు వృషణములయందు చేరుచుండును. అట్టిగ్రంథిరూపమయిన అంత్రము బ్రధ్న మనబడును. ఇయ్యది వాతాదులకు వేరువేరుగ జెప్పినలక్షణములు కల్గియుండును. (అందు వాతలక్షణములు కల్గినది వాతికమనియు, పిత్తలక్షణములుకల్గినది పైత్తికమనియు, కఫలక్షణములు కల్గినది శ్లైష్మికమనియు, బ్రధ్నము దోషభేదములచే మూడుతెరంగులగును.) మరియు ఆబ్రధ్నము (శోఫ) మూత్రము నిరోధించుటచే కల్గినయెడ పూర్ణమై మెత్తగనుండును. మేదస్సుచే జనించినయెడ ప్రస్నిగ్ధమై (నునుపుగలిగి) కఠినముగ నుండును. (ఇత్తెరంగున బ్రధ్నము వాత-పిత్త-కఫ-మూత్ర-మేదస్సులచే వేరువేరుగ వానివానిలక్షణముతో కూడి జనించుటంజేసి యైదువిధములుగను, సుశ్రుతాచార్యులు రక్తజబ్రధ్నమును ఆరవదానినిగ జెప్పెను. ఇచ్చట రక్తజబ్రధ్నము పైత్తికముననే నంతర్భావముగ నీతంత్రకారుడు చేర్చెను.)

మరియు బ్రధ్నలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"అత్యభిష్యన్దిగుర్వన్నసేవానాన్నిచయం గతః, కరోతి గ్రన్థివచ్ఛోథం దోషో వంక్షణసన్ధిషు, జ్వరశూలాఙ్గసాదాఢ్యం తం బ్రధ్నమితి నిర్దిశేత్" స్రోతస్సులయందు ద్రవమును పుట్టించు పదార్థములను, అజీర్ణకరములగు పదార్థములను విశేషముగ తినుటచేత దోషములు ప్రకోపమునొంది గజ్జలసంధులయందు, గ్రంథిబోలె వాపునుకల్గించును. ఇయ్యది బ్రధ్నమని చెప్పబడును. దీనియందు జ్వరము, నొప్పి, శరీరము కృశించుట ఈలక్షణములు కల్గును. యని యర్థము.

బ్రధ్న చికిత్స.

మూ. విరేచనాభ్యఞ్జనిరూహలేపాః పక్వేషు చైవ వ్రణవచ్చికిత్సా,

స్యాన్మూత్రసేకః (స్యాద్మూత్రమేదః) కఫజం విపాట్య విశోధ్య
సీవ్యేత్ వ్రణవచ్చ పక్వమ్. 95

వ్యా. పైబ్రధ్నము పక్వము కాకుండునపుడు విరేచనము, అభ్యంజనము, నిరూహ వస్తి, పట్టువేయుట, అను నీచికిత్సలను వరుసగ చేయనగును. అయ్యది పక్వమైనపుడు వ్రణములకు చేయువిధముగ చికిత్స చేయవలయును. మరియుమూత్రనిరోధము జనించిన బ్రధ్నమును, కఫముచే జనించిన బ్రధ్నమును, శల్యతంత్రోక్తవిధి ప్రకారము శస్త్రముచే ఛేదించి యందుండుదోషమును నిశ్శేషముగ వెడలించి శుభ్రపరచి యథాప్రకారముగ నుండునట్లు కుట్టి పిదప వ్రణముల మాన్పుచికిత్సలను జేయనగును.

భగందరలక్షణము.

మూ. క్రిమ్యస్థిసూక్ష్మ(క్రిమేస్తృణాది)క్షణనవ్యవాయప్రవాహణాన్యు
త్కటకాశ్వపృష్ఠైః, గుదస్య పార్శ్వే పిడకా భృశార్తిః పక్వ
ప్రభిన్నా తు భగన్దరః స్యాత్. 96

వ్యా. గుదస్థానమున కీటాదులు కొరకుటచేనైనను అస్థులు ఎముకముక్కలు మున్నగువాని రాపిడిచేనైనను గాయమగుట, అధికముగ సంభోగముచేయుట, ముక్కుట, మిక్కిలి యున్నతములగు నాసనములపై గూర్చుండుట, గుఱ్ఱములవీపుపై నెక్కి సవారి చేయుట, ఈకారణములచేత గుదమునకు ప్రక్కన మిక్కిలి బాధతోగూడిన పిటిక జనించి మిగుల కష్టముచే పక్వమై పగులును. ఇయ్యది భగందర మనబడును.

ఇచ్చట "భగందారయతీతి భగందరః" అనువ్యుత్పత్తిచేత భగమును వస్తిని గుద స్థానమును పగులదీసి వాతమూత్రపురీషముల వ్రణమునుండి వెడలించు క్రూరవ్యాధి భగందరమని యన్వర్థముగ జెప్పబడినది. ఈవిషయమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పెను:—"భగందరః స సర్వశ్చ దారయత్యక్రియావతః, భగవస్తిగుదాంస్తేషు దీర్యమాణేషు భూరిభిః, వాతమూత్రశకృచ్ఛుక్రం ఖైః సూక్ష్మైః వమతిక్రమాత్"(అష్టాంగ-ఉత్తర-అ. ౨౮. శ్లో. ౪.) మరియు "దోషైః పృథగ్యుతైస్సర్వైః ఆగన్తుస్సోష్టమ స్మృతః" అని ఏకదోషజ-ద్విదోషజ-సన్నిపాత-ఆగంతుభేదములచే నెనిమిదివిధములుగ జెప్పిరి. అందును అది పక్వము కాకుండునెడ పిటిక యనియు, పక్వమైనయెడ భగందర మనియు రెండుతెరంగులగునని "అపక్వం పిటికామాహుః పాకప్రాప్తం భగందరమ్" అను వాక్యముచే జెప్పిరి. మరియు వీనిభేదము లన్నిటికిని వేరువేరు లక్షణములను అచ్చటనే జూచునది. విస్తరభీతిచే నిట వివరింపబడవయ్యె.

భగందరసామాన్యచికిత్స.

మూ. విరేచనం చైషణపాటనం చ విశుద్ధమార్గస్య చ తైలదాహః,
స్యాత్ క్షారసూత్రేణ సుపాచితేనచ్ఛిన్నస్యచాస్యవ్రణవచ్చికిత్సా.

వ్యా. పైజెప్పబడిన భగందరమునందు తొలుత విరేచనము శోధనముచేసి శలాకచే వ్రణముయొక్క వ్యాప్తిని శల్యతంత్రోక్తప్రకారము గమనించి పిమ్మట శస్త్రముచే పగులందీసి వ్రణముయొక్క మార్గమున పూయాదుల వెడలించి శుభ్రపరిచి తైలముచే కాల్చి, పిమ్మట శల్యతంత్రోక్తప్రకారము చక్కగ పక్వముచేయబడిన క్షారసూత్రముచేత (క్షారపువత్తిని ప్రయోగించుటచేత) వ్రణమునకు చెప్పిన చికిత్సాప్రకారము చికిత్సజేయ నగును. (ఇచ్చట వ్రణచికిత్సావిధానము శల్యతంత్రమున ప్రధానమైనది కావున, కాయచికిత్సా ప్రధానమైన యీతంత్రమున విస్తరముగ జెప్పబడదయ్యె).

శ్లీపదలక్షణము, చికిత్స.

మూ. జఙ్ఘాసు పిణ్డీప్రపదోపరిష్టాత్ స్యాత్ శ్లీపదం మాంసకఫాస్రదో
షాత్, సిరాకఫఘ్నశ్చ విధిస్సమగ్రః తత్రేష్యతే సర్షపలేపనం చ.

వ్యా. మాంసంబును కఫంబును రక్తంబును దుష్టములై పిక్కలయందలి మాంస పిండమును చెరచి మీగాలి పైభాగమున శోఫమును కల్గించును. ఇయ్యది శ్లీపదమని చెప్పబడును. ఈశోఫమునందు సిరావ్యధనముచే రక్తమోక్షణంబును, కఫహరచికిత్స లన్నియు, ఆవాలను నూరి పట్టువేయుటయు ప్రశస్తము.

శ్లీపదస్వరూపము తంత్రాంతరమున నిట్లున్నది:—"యస్సర్వజో వఙ్క్షణజో భృశార్తిః శోథో నృణాం పాదగతః క్రమేణ,తచ్ఛ్లీపదం స్యాత్" త్రిదోషప్రకోపముచే గజ్జలయందు శోఫకల్గి మిక్కిలి బాధతోగూడి క్రమక్రమముగ పాదములకు దిగ జారును. ఇయ్యది శ్లీపదమని చెప్పబడును.

జాలగర్దభలక్షణము.

మూ. మన్దాస్తు పిత్తప్రబలాః ప్రదుష్టాఃదోషాస్సుతీవ్రం తనురక్తపాకం,
కుర్వన్తి శోథం జ్వరతర్షయుక్తం విసర్పణం జాలకగర్ధభాఖ్యమ్. 99

వ్యా. ప్రబలమైన పిత్తము కలదోషములు మందముగ దుష్టములై కొంచెముగ రక్తము పాకముజెంది తీవ్రమైన శోఫమును కల్గించును. ఈశోఫము ఒకచోటినుండి

వేరొండుచోటికి వ్యాపించుస్వభావముకల్గి, జ్వరంబును దప్పియు కల్గించును. దీనిని జాల గర్దభమని చెప్పెదరు.

జాలగర్దభచికిత్స.

మూ. విలఙ్ఘనం రక్తవిమోక్షణం చ విరూక్షణం కాయవిశోధనం చ,
ధాత్రీప్రయోగాన్ శిశిరాన్ ప్రదేహాన్ కుర్యాత్సదా జాలక గర్దభస్య. 100

అనుక్తశోథపరీక్షాదిక్రమవిధి.

మూ. ఏవంవిధాంశ్చాప్యపరాన్ పరీక్ష్య శోథప్రకారాననిలాదిలిఙ్గైః,
శాన్తిం నయేద్దోషహరైర్యథాస్వం ఆలేపనచ్ఛేదనభేదదాహైః.

వ్యా. పైజెప్పబడిన శోఫములుగాక వీనికి సమానములైన యితరశోఫముల నన్నిటిని వాతాదులకు వేరువేరుగ చెప్పబడిన లక్షణములచే చక్కగ పరీక్షించి వాతాది దోషసంబంధమును నిర్ణయించి, ఆయాదోషములగు నాలేపనములచేతను ఛ్ఛేదనభేదనాది శస్త్రకర్మలచేతను, అగ్నికర్మముచేతను తత్తదుచితముగ చికిత్సజేసి శాంతి నొందించనగును.

అభిఘాతజ-విషజశోఫసంగ్రహము.

మూ. ప్రాయోఽభిఘాతాదనిలస్సరక్తః శోథం సరాగం ప్రకరోతి తత్ర,
వీసర్పనుత్ మారుతరక్తనుచ్చ, కార్యం విషఘ్నం విషజేచ కర్మ.

వ్యా. అభిఘాతమువలన వాతము దుష్టమై రక్తమునజేరి శోఫమును కల్గించును. ఆశోఫము ప్రాయికముగ నెరుపురంగుకల్గి యుండును. అట్టి యభిఘాతజశోఫమునందు విసర్పహరచికిత్సయు వాతహరచికిత్సయు చేయందగును. విషసంబంధముచే గల్గినశోఫమున విషహరచికిత్స చేయనగును.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః—

మూ. త్రివిధస్య దోషభేదాత్ సర్వాఽర్ధావయవగాత్రభేదాచ్చ,
శ్వయథోః ద్వి(వి) విధస్య తథా లిఙ్గాని చికిత్సితం చోక్తమ్. 102

వ్యా. వానిదోష భేదములచేతను సర్వాంగ-అర్ధాంగ-అవయవభేదములచేతను

మూాడేసివిధములైన శోఫములయొక్క నానావిధములైన లక్షణంబులును చికిత్సలును ఈశ్వయథుచికిత్సితమను నధ్యాయమున వివరింపబడినవి.

ఇత్యగ్ని వేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
శ్వయథుచికిత్సితం నామ ద్వాదశోఽధ్యాయః.

ఇత్తెరంగున నగ్ని వేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున శ్వయథుచికిత్సిత మనునది ద్వాదశాధ్యాయము సమాప్తము.

త్రయోదశాధ్యాయము.

అవతరణిక:—ఉదరరోగము శోఫభేదములలో చేరినది. కావున శోఫచికిత్సితమును జెప్పినపిదప నుదరచికిత్సితము చెప్పబడును:—

మూా. అథాత ఉదరచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. శోథచికిత్సితమును జెప్పినపిదప నుదరచికిత్సితము భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరింపబడును.

ఉదరరోగమునుద్దేశించి యగ్ని వేశులప్రశ్నము.

మూా సిద్ధవిద్యాధరాకీర్ణే కైలాసే నన్దనోపమే,
తప్యమానం తపస్తీవ్రం సాక్షాద్ధర్మమివ స్థితమ్. 3
ఆయుర్వేదవిదాం శ్రేష్ఠం భిషగ్విద్యాప్రవర్తకం,
పునర్వసుం జితాత్మానం అగ్ని వేశోఽబ్రవీద్వచః. 4
"భగవన్ ఉదరైర్దుఃఖైః దృశ్యన్తే హ్యర్దితా నరాః,
శుష్కవక్త్రాః కృశైర్గాత్రైరాధ్మాతోదరకుక్షయః 5
ప్రణష్టాఽగ్నిబలాహారాః సర్వచేష్టాస్వనీశ్వరాః,
దీనాః ప్రతిక్రియాఽభావాత్ జహతోఽసూననాథవత్. 6
తేషామాయతనం సంఖ్యాం ప్రాగ్రూపాకృతిభేషజం,
యథావచ్ఛ్రోతుమిచ్ఛామి గురుణా సమ్యగీరితమ్. 7

సర్వభూతహితాయర్షిః శిష్యైరేవం ప్రచోదితః,
సర్వభూతహితం వాక్యం వ్యాహర్తుముపచక్రమే. 8

వ్యా. సిద్ధవిద్యాధరగణవ్యాప్తమై నందనవనమునకు సమానమైన కైలాసమున తీవ్రమైనతపస్సు చేయుచున్నవాడును, ఆకారముతో కూడిన ధర్మముబోలె నున్నవాడును, వైద్యవిద్య నెరింగినవారిలో నగ్రగణ్యుడును, అట్టి యాయుర్వేదీయవైద్యవిద్యను లోకమున ప్రవర్తింపజేసినవాడును, ఇంద్రియముల నిగ్రహించి స్వాయత్తముగ నుంచుకొనినవాడును నగు పునర్వసువను నామాంతరముకల యాత్రేయులను అగ్నివేశు లిట్లు అడిగెను:—

"భగవత్స్వరూపుడగు నోగురువర్యా! లోకమున మిక్కిలి కష్టమును కల్గించు నుదరరోగములచే బీడింపబడిన మానవులు కృశించిన అవయవములును వాడబారి శుష్కించిన ముఖంబును, మిక్కిలి యుబ్బిన ఉదరంబును కుక్షియు కల్గినవారును, జాఠరాగ్నియు శరీరబలంబును ఆహారంబును నశించినవారును, సకలవ్యాపారములయందును చేయ సామర్థ్యముదక్కినవారును, దీనులునై కన్పట్టుచున్నారు. మరియు నీవ్యాధిపీడితులు కొందరు సమయమున దగినచికిత్స బడయమింజేసి యనదలై తుదకు ప్రాణముల గూడ గోల్పోవుచున్నారు.

అట్టి క్రూరములై ప్రాణాంతకరములగు నుదరరోగములకు సంబంధించిన కారణంబులును వానిసంఖ్యాభేదంబును, పూర్వరూపంబును, వానిలక్షణంబులును, చికిత్సయు వీనినన్నిటిని గురువర్యులగు మీరు చక్కగ జెప్పినచో వినగోరెదను." ఇత్తెరంగున శిష్యునిచే నడుగబడినవాడై ఋషివర్యుడగు నాత్రేయులు ప్రాణికోటికెల్ల హితమును కోరి యిత్తెరంగున జెప్పందొడంగెను. (ఇచ్చట శిష్యప్రశ్నమూలముగ నుదరవ్యాధికి ప్రధానముగనుండు కార్శ్యాదిస్వరూపలక్షణములు కొన్ని సూచింపబడెను).

ఉదరసంప్రాప్తి.

మూ. అగ్నిదోషాన్మనుష్యాణాం రోగసఙ్ఘాః పృథగ్విధాః,
మలవృద్ధ్యా ప్రవర్తన్తే విశేషేణోదరాణి తు. 9
మన్దేఽగ్నౌ మలినైర్భుక్తైః అపాకాద్దోషసఞ్చయః,
ప్రాణాఽగ్న్యపానాన్ సందూష్యమార్గాన్ బద్ధ్వాఽధరోత్తరాన్.
త్వఙ్మాంసాన్తరమాగమ్య కుక్షిమాధ్మాపయన్ భృశం,
జనయన్త్యుదరం, తస్య హేతుం శృణు సలక్షణమ్. 11

వ్యా. లోకమున మనుజులకు జాఠరాగ్ని మందగించుటవలన పలుతెరంగులైన రోగములు సంభవించును. మరియు వాతాదిదోషంబులును, పురీషాదిమలంబులును, అగ్ని మాంద్యమువలన మిక్కిలి వృద్ధినొందియు ననేకరోగముల గల్గించును. అందును ఉదర రోగములును ముఖ్యముగ గల్గించును.

జాఠరాగ్ని మందగించినప్పుడు మలినములైన యాహారములచేత (దోషముల గల్గించి విరుద్ధాద్యాహారములచేతను, ఆహారము చక్కగ జీర్ణము కాకుండుటచేతను, దోషంబులును మలంబులును మిక్కిలి వృద్ధినొంది ప్రాణవాతమును, జాఠరాగ్నిని, అపానవాతమును, బొత్తుగ చెరచి ఊర్ధ్వాధోమార్గముల రెంటిని అడ్డగించి శరీరమునందలి చర్మమునకును మాంసమునకు నడుమ వ్యాపించి కుక్షిని మిక్కిలి యుబ్బించి ఉదరవ్యాధిని కల్గించును. అట్టి యుదరవ్యాధియొక్క కారణములను, లక్షణములును చెప్పెద వినుము. వాగ్భటాచార్యులు "ఊర్ధ్వాధోధాతవో రుద్ధ్వా వాహినీరంబువాహినీ, ప్రాణాగ్న్యపానాన్ సందూష్య కుర్యుస్త్వఙ్మాంససన్ధిగాః ఆధ్మాప్య కుక్షిముదరం" అని యుదర సంప్రాప్తిని చెప్పిరి. వాతాదిదోషములు వానివానికారణములచే ప్రకోపమునొంది శరీరమునందలి జలమలములను ప్రవహింపజేయు స్రోతస్సులను క్రిందిభాగమునను పైభాగమునను నడ్డగించి ప్రాణవాతమును, తనంతట మందగించియుండు జఠరాగ్నిని, అపానవాతమును ఈమూటిని పూర్తిగ చెరిచి చర్మమాంసముల సంధిలోచేరి కుక్షిని యుబికించునని యర్థము. ఈవాక్యమువలన శరీరమునందలి ద్రవమును వహించునట్టినాడులమార్గములను కూడ దోషములు నడ్డగించునని తెలిసెడి.

ఉదరములగల్గించు కారణములు.

మూ. అత్యుష్ణలవణక్షారవిదాహ్యమ్లగరాశనాత్,
మిథ్యాసంసర్జనాద్రూక్షవిరుద్ధాశుచిభోజనాత్. 12
ప్లీహార్శోగ్రహణీదోషకర్షణాత్కర్మవిభ్రమాత్,
క్లిష్టానామప్రతీకారాత్ రౌక్ష్యాద్వేగవిధారణాత్. 13
స్రోతసాం దూషణాదామాత్సంక్షోభాదతిపూరణాత్,
అర్శోవాలశకృద్రోధాదంత్రస్ఫుటనభేదనాత్. 14
అతిసంచితదోషాణాం పాపం కర్మ చ కుర్వతాం,
ఉదరాణ్యుపజాయంతే మందాగ్నీనాం విశేషతః. 15

వ్యా. మిక్కిలి యుష్ణవీర్యంబులును, లవణరసంబులును, విదాహకరంబులును, అమ్లరసభూయిష్ఠంబులును నగునాహారపదార్థముల సేవించుట; గరము అనునట్టివిషము

సంబంధముకల్గుట; వమనవిరేచనాదులచే శోధనముశేసినపిదప సంసర్జనవిధి (పథ్యక్రమమును) విధ్యుక్తప్రకారముగాక వ్యతిరేకముగ జేయుట; రూక్షంబును, పరస్పరవిరుద్ధంబును, అపరిశుద్ధంబునైన యన్నాదుల భుజించుట; ప్లీహము, అర్శస్సు, గ్రహణీదోషము, అను నీవ్యాధులు కల్గినపుడు తగినచికిత్స లేమింజేసి శరీరము కృశించుట; వమనవిరేచనాది కర్మలను విధ్యుక్తముగకాక వ్యత్యస్తముగ జేసికొనుట; మిక్కిలి కష్టములకల్గించు క్రూరవ్యాధులకు తగినచికిత్స జేసికొనక యుపేక్షించుట; శరీరమున రౌక్ష్యగుణము నధికముగ సంబంధించియుండుట; మలమూత్రాదివేగముల నిరోధించుట; శరీరమునందలి స్రోతస్సులు చెడుట; ఆమదోషంబును బంధించియుండుట; శరీరమునకు మిక్కిలి సంచలనము కల్గుట, మితిమీరి పొట్టకు మిక్కుటముగ నాహారము నిండించుట; అర్శస్సులచేతను, వెంద్రుకలు మొదలగువానిచేతను, పురీషము నడ్డగింపబడుట, శరీరమునందలి ప్రేవులు పగులుట, ఈకారణములచేత మిక్కిలి దోషసంచయముగలవారికిని; క్రూరమైన పాపకర్మములచేయువారికిని ఉదరరోగములు సంభవించును. మరియు అగ్నిమందగించినవారికి విశేషముగ నీవ్యాధి కల్గును. (ఇచ్చట, "పాపం కర్మ చ కుర్వతామ్" అని చెప్పుటచేత జన్మాంతరకృతపాపకర్మము ఈవ్యాధికి కారణమగుటంజేసి ఇయ్యది మిక్కిలి క్రూరమై దుస్సాధ్యముగ నుండునని తెలిసెడి.

ఉదరరోగపూర్వరూపములు.

మూ. క్షున్నాశః స్వాద్వతిస్నిగ్ధగుర్వన్నం పచ్యతే చిరాత్,
భుక్తం విదహ్యతే సర్వం జీర్ణాఽజీర్ణం న వేత్తి చ. 16
సహతే నాతిసౌహిత్యమీషచ్ఛోఫశ్చ పాదయోః,
శశ్వద్బలక్షయోఽల్పేఽపి వ్యాయామే శ్వాసమృచ్ఛతి. 17
వృద్ధిః పురీషనిచయో రూక్షోదావర్తహేతుకా,
వస్తిసన్ధౌ రుగాధ్మానం వర్ధతే పాట్యతేఽపి చ. 18
ఆతన్యతే చ జఠరమపి లఘ్వల్పభోజనాత్,
రాజీజన్మ వలీనాశ ఇతి లిఙ్గం భవిష్యతామ్. 19

వ్యా. ఉదరరోగముకల్గుటకు మునుమున్ను అగ్ని మందగించియుండుటచేత ఆకలి పుట్టదు. మధురంబును, మిక్కిలి స్నిగ్ధంబును, గురుత్వము కల్గినదియునగు నన్నము చిరకాలమునకు జీర్ణమగును. భుజింపబడిన యాహారమంతయు విదగ్ధమగును. (విదగ్ధాజీర్ణమగుననుట.) మరియు నాయాహారము జీర్ణమైనదియు కానిదియు తెలియకుండును.

తాను మామూలుగ భుజించుపరిమాణముకన్న కొంచెమధికమయినను ఓర్వజాలకుండును. మీగాళ్లయందు కొంచెముగ వాపుగల్గును. శరీరబలము నానాట క్షీణించును. స్వల్పముగ పనిచేసినను రోజుపుట్టును. మలము నానాట వృద్ధినొంది బయటవెడలక నిలచియుండును. ఉదావర్తముకల్గి శరీరము రూక్షమగును. వస్తికిని నితరావయవములకును సంధియందు నొప్పిపుట్టును. కడుపు నానాట యుబ్బరించును. పొట్ట పగులదీయునట్లుండును. విశాలమగును. మిక్కిలి లఘువుగను కొంచెముగను భుజించినను కడుపు విశాలమగును. పొట్టపై నరములు స్ఫుటముగ కానవచ్చుచు రేఖలవలె నగపడును. మామూలుగ నుండుపొట్ట ముడుతలు మరగును. ఇవియన్నియు ఉదరరోగము గల్గుటకుమున్ను గన్పించు పూర్వరూపములని యెరుంగునది.

ఉదరసామాన్యసంప్రాప్తి.

మూ. రుద్ధ్వా స్వేదాంబువాహీని దోషాః స్రోతాంసి సంచితాః,
ప్రాణాగ్న్యపానాన్సందూష్య జనయన్త్యుదరం నృణామ్. 20

వ్యా. "అత్యుష్ణలవణం" అని యుపక్రమించి చెప్పినకారణములచే ప్రకోపమునొందినదోషములు మిక్కిలి వృద్ధినొంది శరీరమునందలి చెమటను ఉదకమును వ్యాపింపజేయునట్టి స్రోతోమార్గములను అడ్డగించి ప్రాణవాతమున జఠరాగ్నిని నపానవాతమును జెరచి యుదరరోగములు కల్గించును. (ఇది యుదరరోగసంప్రాప్తి. ఈసంప్రాప్తియే "మన్దేఽగ్నౌ......భృశమ్" అనువాక్యముచే జెప్పబడియున్నను ఇచ్చట "స్వేదాంబువాహీని స్రోతాంసిరుద్ధ్వా" అను విశేషవిషయమును చెప్పుటకై మరల చెప్పబడినగాని పునరుక్తము కానేరదు. కొందరు ముందుజెప్పబడినది ఉదరములన్నిటికి జేరిన సంప్రాప్తియనియు, ఇచ్చట చెప్పబడినది దోషజన్యములగునుదరములకు మాత్రము చేరిన సంప్రాప్తియనియు చెప్పెదరు.)

ఉదరరోగలక్షణములు.

మూ. కుక్షేరాధ్మానమాటోపః శోఫః పాదకరస్య చ,
మన్దోఽగ్నిః శ్లక్ష్ణగణ్డత్వం కార్శ్యం చోదరలక్షణమ్. 21

వ్యా. కడుపుబ్బియుండుట, కడుపులో గడబిడయనుశబ్దము కల్గియుండుట, మీగాళ్లయందును, మీచేతులయందును వాపుగల్గుట, జఠరాగ్ని మందగించుట, చెక్కిళ్లు నునుపుకల్గియుండుట, శరీరము కృశించుట ఇవియన్నియు ఉదరరోగసామాన్యలక్షణములు.

ఉదరరోగభేదము లెనిమిది.

మూ. పృథగ్దోషైః సమస్తైశ్చ ప్లీహబద్ధక్షతోదకైః,
సంభవన్త్యుదరాణ్యష్టౌ తేషాం లిఙ్గం పృథక్ శృణు. 22

వ్యా. ఉదరవ్యాధి వాతపిత్తకఫములచే వేరువేరుగను, త్రిదోషసన్నిపాతము చేతను, ప్లీహవృద్ధి, బద్ధగుదము, క్షతము, ఉదకము అను నీనాల్గుకారణములచే వేరు వేరుగ జనించుటచేతను ఎనిమిదివిధములగును. ఈయెనిమిదింటికిని వేరువేరులక్షణము లీక్రింద జెప్పబడును.

వాతోదరకారణములు; సంప్రాప్తియు.

మూ. రూక్షామ్లభోజనాయాసవేగోదావర్తకర్శనైః,
వాయుః ప్రకుపితః కుక్షిహృద్వస్తిగుదమార్గగః. 23
హత్వాఽగ్నిం కఫముద్ధూయ తేన రుద్ధగతిస్తతః,
ఆచినోత్యుదరం జన్తోః త్వఙ్మాంసాన్తరమాశ్రితః. 24

వ్యా. రూక్షగుణంబును అమ్లరసంబును కలపదార్థముల భుజించుట, శ్రమమును కల్గించుపనులజేయుట, మలమూత్రాదివేగముల నిరోధించుట, ఉదావర్తము, శరీరమును కృశింపజేయులంకణము మున్నగునవి ఈకారణములచే వాతము ప్రకోపించి, కుక్షి యందును హృదయమునందును వస్తియందును గుదమార్గమునను జేరి, జాఠరాగ్నిని మందగింపజేసి, కఫమును వృద్ధినొందించి యాకఫముచే నడ్డగింపబడిన మార్గముకలదియై చర్మమునకును మాంసమునకు సంధిలోజేరి యుదరమును వృద్ధినొందించును. (ఇచ్చట "కఫముద్ధూయ" అనుటచేత వాతము ప్రధానమై కఫము అప్రధానముగ నుండునని తెలిసెడి).

వాతోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి:—కుక్షి-పాణి-పాద-వృషణశ్వయథుః, ఉదర
విపాటనం, అనియతౌ చ వృద్ధిహ్రాసౌ, కుక్షిపార్శ్వశూలోదా
వర్తాఽఙ్గమర్ద-పర్వభేద-శుష్కకాస-కార్శ్య-దౌర్బల్య - అరోచక-
అవిపాకాః, అధోగురుత్వం, వాతవర్చోమూత్రసఙ్గః, శ్యావాఽ
రుణత్వం చ నఖనయనవదనత్వఙ్మూత్రవర్చసామ్, అపి చ ఉదరం
తన్వసితరాజీసిరాసన్తతమ్, ఆహతమాధ్మాతదృతిశబ్దవద్భవతి.
ఏతద్వాతోదరమితి విద్యాత్. 25

వ్యా. వాతోదరమునందు కుక్షి, చేతులు, పాదములు, వృషణములు ఈస్థలముల యందు శోఫకల్గును. జఠరము వృద్ధినొందుటయు తగ్గుటయు కాలనియమము లేకుండును. ఉదరము పగులునట్లు బిఱ్ఱబిగిసియుండును. కుక్షియందును ఇరుప్రక్కలయందును శూల మున గ్రుమ్మినట్లు పోటుకల్గును, ఉదావర్తంబును, ఒడలినొప్పులును, వ్రేళ్లగణుపుల యందు నొప్పియు, పొడిదగ్గును, శరీరకృశత్వంబును, బలహీనంబును, అరోచకంబును కల్గును. ఆహారము చక్కగ జీర్ణముకాదు. శరీరమునం దధోభాగమున బరువుగనుండును. అపానవాతంబును మలమూత్రంబులును బంధింపబడును. గోళ్లు, కన్నులు, ముఖము, చర్మము, మూత్రపురీషములు, ఇవియన్నియు శ్యామవర్ణములుగనైనను అరుణవర్ణము లుగనైన నుండును. మరియు నుదరము సూక్ష్మములై నల్లనైనరేఖలతోడను సిరలతోడను వ్యాప్తమై, వ్రేలితో తట్టినచో నీళ్లతో నిండియుండు తోలుతిత్తివలె ఖంగుమనుశబ్దము కల్గి బిఱ్ఱబిగిసి యుబ్బియుండును. ఈలక్షణములు కల్గినది వాతజనితోదరమని యెరుం గునది.

పైత్తికోదరకారణములు.

మూ. కట్వమ్లలవణాత్యుష్ణతీక్ష్ణాగ్న్యాతపసేవనైః,
విదాహ్యధ్యశనాఽజీర్ణైశ్చాశు పిత్తం సమాచితమ్. 26

ప్రాప్యాఽనిలకఫౌ రుద్ధ్వామార్గమున్మార్గమాసితం,
నిహన్త్యామాశయే వహ్నిం జనయత్యుదరం తతః. 27

వ్యా. కటు-అమ్ల-లవణరసములు కలపదార్థములను, మిక్కిలి యుష్ణవీర్యంబులును తీక్ష్ణగుణంబులునైన పదార్థములను భుజించుట; నిప్పుసెగనైనను ఎండలోనైన నుండుట, విదాహి(మంటబుట్టించు) ఆవాలు మున్నగువానిని విశేషముగ తినుట, అధ్యశనము (భుజించినతోడనె మరల భుజించుట), అజీర్ణముచేయుపదార్థముల భుజించుట, (లేక భుజింపబడిన యాహారము జీర్ణము గాకుండునపుడు మరల భుజించుట ఈకారణములచే పిత్తము ప్రకోపమునొంది వెంటనే వాతకఫముల జేరి స్రోతోమార్గముల నడ్డగించి మిక్కిలి యుత్కటమై (స్థలాంతరముల నుండుధాత్వగ్నులచెరచి, పిదప) ఆమాశయమున నుండు పాచకాగ్నిని నశింపజేసి యుదరరోగమును కల్గించును. (ఇచ్చట పిత్తము ప్రధానమై వాతకఫములు పిత్తమున కుపబలములుగ నుండును.)

పైత్తికోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి:—దాహ-జ్వర-తృష్ణా-మూర్ఛాఽతీసార-భ్రమాః,
కటుకాస్యత్వం, హారితహారిద్రత్వం చ నఖనయనవదనత్వఙ్మూత్ర

వర్చసాం; అపి చ ఉదరం నీలపీతహారిద్రహరితతామ్రరాజీసిరావనద్ధం, దహ్యతే, దూయతే, ధూప్యతే, ఊష్యతే, స్విద్యతే, క్లిద్యతే, మృదుస్పర్శం, క్షిప్రపాకం చ భవతి; ఏతత్పిత్తోదరమితి విద్యాత్. 28

వ్యా. పిత్తప్రకోపమున కల్గినయుదరరోగమున దాహంబును (మంటయు), జ్వరంబును, దప్పియు, మూర్ఛయు, అతిసారంబును, భ్రమంబును (ఒడలుతిరుగుట), కల్గును. నోరు చేదుగనుండును. గోళ్లు, కన్నులు, ముఖము, చర్మము, మూత్రపురీషములు, ఇవియన్నియు పచ్చనిరంగైనను పసుపురంగైనను కల్గియుండును. మరియు ఉదరము నీల-పీత-హారిద్ర-(పసుపురంగు) తామ్రవర్ణంబులు కలరేఖలును సిరలును వ్యాపించియుండును. తాపము కల్గియుండును. బాధకల్గియుండును. పొగ వెడలునట్లుండును. ఆవిరి వెడలునట్లుండును. చెమటబట్టును మెత్తగనుండును. తాకినచో మృదువుగనుండును. శీఘ్రముగ పక్వమగును. ఈలక్షణములు కల్గినది పిత్తోదరము.

శ్లైష్మికోదర కారణములు.

మూ. అవ్యాయామదివాస్వప్నస్వాద్వతిస్నిగ్ధపిచ్ఛిలైః,
దధిదుగ్ధౌదకానూపమాంసైశ్చాఽప్యతిసేవితైః. 29
క్రుద్ధేన శ్లేష్మణా స్రోతస్స్వావృతేష్వావృతోఽనిలః,
తమేవ పీడయన్ కుర్యాదుదరం బహిరన్త్రగః (రన్తరమ్.) 30

వ్యా. వ్యాయామము చేయకుండుట, పగటియందు నిదురించుట, మధురంబులును మిక్కిలి స్నిగ్ధంబులు నగుపదార్థముల భుజించుట, పెరుగును పాలను జలజంతువులయొక్కయు ఆనూపజంతువులయొక్కయు మాంసములను మితిమీరి యుపయోగించుట, ఈకారణములచే కఫము ప్రకోపమునొంది స్రోతోమార్గముల నడ్డగించును. దానంజేసి వాతము వెడలతెరవుగానక అంత్రములకు బాహ్యముగ నుండుప్రదేశమునజేరి కఫముతో గూడి యుదరమును కల్గించును.

శ్లైష్మికోదరలక్షణములు.

మూ. తస్య రూపాణిః—గౌరవాఽరోచకాఽవిపాకాఽఙ్గమర్దాః,సుప్తిః, పాణిపాదముష్కోరుశోఫః, ఉత్క్లేశనిద్రాకాసశ్వాసాః, శుక్లత్వం చ నఖనయనవదనత్వఙ్మూత్రవర్చసామ్; అపి చ ఉదరం శుక్ల

రాజీసిరాసన్తతం గురు స్తిమితం స్థిరం కఠినం చ భవతి; ఏతత్ శ్లేష్మోదరమితి విద్యాత్. 31

వ్యా. కఫజనితోదరమున శరీరము బరువుగ నుండును. అరోచకము కల్గును. ఆహారము జీర్ణముకాదు. ఒడలంతయు నొప్పికల్గియుండును. స్పర్శము దెలియకుండును. హస్తపాదములయందును వృషణములయందును తొడలయందును శోఫ కల్గును-వాంతి యగును. నిద్ర అధికమగును. కాసశ్వాసములు కల్గును. గోళ్లును, కన్నులును, ముఖంబును, చర్మంబును, మూత్రపురీషంబులును తెల్లగ నుండును. ఉదరము తెల్లని రేఖలచేతను సిరల చేతను ఆవరింపబడి బరువుకల్గి గొప్పదియై నిశ్చలమై కఠినముగ నుండును. ఈలక్షణ ములు కల్గినది శ్లేష్మోదరమని యెరుంగునది.

సాన్నిపాతికోదర కారణములు.

మూ. దుర్బలాగ్నే రపథ్యామవిరోధిగురుభోజనైః,
స్త్రీదత్తైశ్చ రజోరోమవిణ్మూత్రాస్థినఖాదిభిః. 32
విషైశ్చ మన్దైః వాతాద్యాః కుపితాస్సఞ్చయం త్రయః,
శనైః కోష్ఠే ప్రకుర్వన్తో జనయన్త్యుదరం నృణామ్. 33

వ్యా. జఠరాగ్ని మిక్కిలి మందగించియున్నపుడు అపథ్యములగు నాహారపదార్థము లను పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యాదిపదార్థములను, గురుపదార్థములను, భుజించుట వలనను; స్త్రీలు వారిసౌభాగ్యమునకై రజస్సు, రోమములు, మలమూత్రములు, అస్థులు, గోళ్లు మున్నగువాని పెట్టుటవలనను; మందవీర్యములగువిషముల (దూషీవిషము) వలనను; వాత-పిత్త-కఫములు మూడును సమకాలమున సమముగ ప్రకోపమునొంది కోష్ఠమున మెలమెల్లగ వ్యాపించుసంప్రాప్తిలో చెప్పినరీతిగ నుదరమును కలిగించును.

ఇచ్చట లోకమున నాడవారు పురుషులను స్వాయత్తముగ జేసికొని వారివలని సుఖము ననుభవించుటకై ఆర్తవము, రోమములు, మలమూత్రములు మున్నగువానిమూల మున కృత్రిమౌషధమును సిద్ధముచేసి పురుషులకు బెట్టుటకలదు.అయ్యది త్రిదోషప్రకోప మునకు కారణమై యుదరమును కలిగించునని "స్త్రీదత్తైశ్చ" అనువాక్యముచే చెప్పబడి నది. అట్టియౌషధమును ప్రాయికముగ స్త్రీలే యుపయోగపరచెదరు కావున "స్త్రీదత్తైః" అని చెప్పబడినదికాని ఇతరులు యెవ్వరైనను అట్టియౌషధమును ప్రయోగించినచో నదియును నుదరరోగకారణమగును. మరియు "విషైశ్చ మన్దైః" యనుచోట విషము నకు స్వాభావికమైన గుణములు మందగించియున్న విషమని యర్థము. అయ్యది దూషీ విష మనబడును. మరియు దూషీవిషలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—

"జీర్ణం విషఘ్నౌషధిభిర్హతం వా దావాగ్నివాతాతపశోషితం వా, స్వభావతో వా గుణవిప్రహీనం విషం హి దోషీవిషతాముపైతి." ఈవాక్యముచేత కారణాంతరములచేనైనను, స్వాభావికముగనైనను, వ్యవాయి మున్నగు తీవ్రగుణములు మందగించియుండునది దూషీవిషమనియర్థము. ఈదూషీవిషముచే నుదరరోగము కల్గునని "కుర్యాత్ప్రవృత్తిం జఠరస్య చాపి" అని తంత్రాంతరమున చెప్పబడినది. మరియు స్త్రీలు సౌభాగ్యార్థము ప్రయోగించు ఆర్తవాదులవలనను, జఠరము కల్గునని "సౌభాగ్యార్థం స్త్రియస్స్వేదం......జఠరం గ్రహణీ దోషా........లిఙ్గాని దర్శయేత్" అని మాధవనిదానమున చెప్పబడినది.

సాన్నిపాతికోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి:—సర్వేషామేవ దోషాణాం సమస్తాని లిఙ్గాన్యుపలభ్యన్తే; వర్ణాశ్చ సర్వే నఖాదిషు, ఉదరమపి నానావర్ణరాజీసిరాసంతతం భవతి. ఏతత్సన్నిపాతోదరమితి విద్యాత్. 34

వ్యా. సన్నిపాతోదరరోగమునందు వాతాదిదోషములచేగల్గిన ఉదరరోగములకు పైనివివరింపబడిన వేరువేరులక్షణములు అన్నియు కలసియుండును. నఖాదులయందు వేరువేరుగ జెప్పబడిన శుక్లపీతాదివర్ణములన్నియును కల్గియుండును. ఉదరంబును, శుక్లపీతాది నానావర్ణములతోకూడిన సిరలచే వ్యాప్తమైయుండును. ఈలక్షణములన్నియు కలది సన్నిపాతముచే కల్గినయుదరమని యెఱుంగునది.

ప్లీహావృద్ధికారణములు.

మూ. అశితస్యాతిసంక్షోభాత్ యానయానాతిచేష్టితైః,
అతివ్యవాయభారాధ్వవమనవ్యాధికర్శనైః. 35
వామపార్శ్వాశ్రితః ప్లీహా చ్యుతః స్థానాత్ప్రవర్తతే,
శోణితం వా రసాదిభ్యో వివృద్ధం తం వివర్ధయేత్. 36

వ్యా. ("గర్భస్యయకృత్ప్లీహానౌ శోణితజౌ." అను సుశ్రుతవాక్యమునుబట్టి మనుజులకు యకృత్తును, ప్లీహమును, రక్తధాతువువలన కలుగునని తెలిసెడి. అందు ప్లీహము శరీరమునందు ఎడమపార్శ్వముననుండు పరశుకాస్థులలో నెనిమిదవయస్థివరకు వ్యాపించి ఆరంగుళములనిడుపును, ఆరంగుళములవిస్తారమును, ఒకటిన్నరయంగుళములావును కల్గియుండును. ఇదియే ప్లీహముయొక్క స్వరూపము. యకృత్తు కుడిప్రక్క తొమ్మిదవయస్థివరకును వ్యాపించియుండును.)

మనుజుడు మిక్కుటముగ భుజించి గుఱ్ఱము మున్నగువాహనములపై నెక్కి సవారిచేయుట మొదలయిన యాదృచ్ఛికచేష్టలచే సంక్షోభమునొందినను, అధికముగ స్త్రీసంభోగమును జేయుట, త్రోవనడచుట, భారమును మోయుట, వమనము నధికముగ జేసికొనుట, జ్వరాదివ్యాధులచే శరీరము కృశించుట, ఇవి మున్నగుకారణములచేనైనను; శరీరమునందు వామభాగమున నాశ్రయించియుండు (పైవివరింపబడిన) ప్లీహము స్వస్థానమునుండి తొలగి నానాట వృద్ధినొందును. (పైజెప్పిన ప్రమాణముకన్న నధికము వృద్ధినొందును.) లేక రసాదిధాతువులచేతను, ఆహారవిహారాదులచేతను, రక్తము స్వప్రమాణమునకన్న నధికముగ వృద్ధినొంది పైజెప్పబడిన ప్లీహము స్వస్థానమునుండి తొలగకయున్నను నానాట వృద్ధినొందించును. ఇది ప్లీహాభివృద్ధిస్వరూపము.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ప్లీహాభివృద్ధికారణములు రెండు. అందు పైజెప్పిన సంక్షోభాదికారణములచే స్వస్థానమునుండి ప్లీహము తొలగుట యొకకారణము. రెండవది రసాదిధాతువులచే నతిమాత్రముగ వృద్ధినొందిన రక్తము కారణము. అందు సంక్షోభాదికారణములచే స్థానచ్యుతమైన ప్లీహముయొక్క వృద్ధవాత-పిత్త-కఫసన్నిపాత భేదములచే నాలుగువిధము లుండును. రక్తవృద్ధిచే కల్గినప్లీహాభివృద్ధి నొకటియు జేరి ప్లీహవృద్ధిభేదములు ఐదువిధముల నుండును. ఈభేదములనే సూత్రస్థానమున "పఞ్చ ప్లీహదోషాః ఇతి గుల్మే వ్యాఖ్యాతా" (సూ. అ ౧౯.) అని చెప్పబడినది. ఈయైదు విధములైన ప్లీహవృద్ధియును ఉదరరోగకారణమని యెరుంగునది. ప్లీహవృద్ధికి వాతాదులచే గల్గులక్షణభేదములు వాగ్భటాచార్యునిచే నిట్లు చెప్పబడినది:—"ఉదావర్తరుగానాహైః, మోహతృట్‌దహనజ్వరైః; గౌరవాఽరుచికాఠిన్యైః, విద్యాత్తత్ర మలాన్ క్రమాత్." వాతజప్లీహాభివృద్ధియందు ఉదావర్తము, నొప్పి, కడుపుబ్బరంబును; పిత్తజమున మోహము, దప్పి, మంటయు, జ్వరంబును; కఫజమున గురుత్వము, అరుచి, కాఠిన్యంబును కల్గునని యర్థము. ఈలక్షణములన్నియు కల్గినది సాన్నిపాతికము.

ప్లీహోదరసంప్రాప్తి.

మూ. తస్య ప్లీహా కఠినోఽష్ఠీలేవాదౌ వర్ధమానః కచ్ఛపసంస్థాన ఉపలభ్యతే, స చోపేక్షితః క్రమేణ కుక్షిం జఠరమగ్న్యధిష్ఠానం చ పరిక్షిపన్ ఉదరమభినిర్వర్తయతి. 37

వ్యా. పైజెప్పినవిధముగ వృద్ధినొందు ప్లీహము తొలుత నినుపదాకలివలె మిక్కిలి కఠినమై కొంతకాలమునకు తాబేలువలె చేత తాకినపుడు కనబడుచుండును. అట్టి పరిస్థితియందు ప్లీహవృద్ధిని చికిత్సచేయక యుపేక్షించినయెడ కుక్షిలో నానాట వృద్ధినొంది

అగ్నిస్థానమును చెరిచి యుదరమును కల్గించును. (ఈయర్థమునే వాగ్భటాచార్యు లిట్లు చెప్పెను:—"సోఽష్ఠీలే వాతికఠినః ప్రాక్, తతః కూర్మపృష్ఠవత్, క్రమేణ వర్ధమానశ్చ కుక్షౌ, ఉదరమావహేత్." (అ. ని. అ. ౧౨. శ్లో. ౨౮.)

ప్లీహోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి—దౌర్బల్యాఽరోచకాఽవిపాకవర్చో మూత్రగ్రహతమఃప్రవేశ పిపాసాఽఙ్గమర్ద ఛర్దిమూర్ఛాఽఙ్గసాద కాస శ్వాసమృదు జ్వరాఽఽనాహాఽగ్నినాశ కార్శ్యాఽఽస్యవైరస్య పర్వభేదకోష్ఠవాతశూలాని; అపి చ—ఉదరమరుణవర్ణం వివర్ణం వా, నీలహారితహారిద్ర రాజిమద్భవతి. ఏవమేవ యకృదపి దక్షిణ పార్శ్వస్థం కుర్యాత్, తుల్యహేతులిఙ్గౌషధత్వాత్ తస్య ప్లీహ జఠర ఏవాఽవరోధః ఇతి. ఏతత్ప్లీహోదరమితి విద్యాత్. 38

వ్యా. బలహీనము, అరోచకము, ఆహారము జీర్ణముకాకుండుట, మలమూత్రము వెడలక బద్ధగించుట, చీకటిలో నున్నవిధముగ నేమియు తెలియకుండుట, దప్పి, ఒడలి నొప్పులు, వాంతియగుట, మూర్ఛగ్రమ్ముట, శరీరము కృశించుట, నోటికి రుచితెలియ కుండుట, వ్రేలిగణుపులలో నొప్పిపుట్టుట, కోష్ఠమునందు వాతముచే శూలముకల్గుట, ఇవి యన్నియు ప్లీహోదరలక్షణములు, మరియు ప్లీహోదరమున నుదరము అరుణవర్ణముగ నైనను వివర్ణముగనైన నుండును. నీల-హారిత(పచ్చనిరంగు)-హారిద్రవర్ణములైన రేఖలును సిరలును వ్యాపించియుండును.

మరియు శరీరమునందలి కుడిప్రక్కనుండు(పైవివరించిన) యకృత్తుకూడ ప్లీహము బోలె వృద్ధినొంది అదేతీరున నుదరమును కల్గించును. ఆయుదరము ప్లీహోదరమునకు సమానములైన కారణములును లక్షణములును చికిత్సయు కల్గియుండును; కావున ప్లీహోదరము నందే యంతర్భూతమగును. కావున యకృదుదరమును వేరుగ పరిగణనము చేయలేదు. పైజెప్పబడిన లక్షణములు కల్గినది ప్లీహోదరమని తెలియందగును.

యకృదుదరమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి:—"ప్లీహవద్దక్షిణాత్పార్శ్వాత్ కుర్యాద్యకృదపి చ్యుతమ్." అనువాక్యమువలన కుడిప్రక్కనుండు యకృత్తుగూడ ప్లీహమునకు చెప్పిన సంక్షోభాదికారణములచే స్వస్థానమునుండి జారి అదేరీతిగ వృద్ధినంది యుదరమును కల్గించుననియు, ఇయ్యది యకృత్తు వృద్ధినొంది కల్గుటంజేసి యకృదుదరమని చెప్పబడుననియు తెలిసెడి. దీనినే మాధవనిదానమున "సవ్యాన్యపార్శ్వే యకృతి ప్రవృద్ధే

జ్ఞేయం యకృద్దాల్యుదరం తదేవ." అని యకృద్దాల్యుదరమను పేరున జెప్పిరి. ఈవృద్ధి యందు యకృత్తు భేదింపబడును. కావున యకృద్దాల్యుదరమని యన్వర్థముగ జెప్ప బడును.

బద్ధగుదోదరకారణములు.

మూ. పక్ష్మవాలైః సహాన్నేన భుక్తైః బద్ధాయనే గుదే,
ఉదావర్తైస్తథార్శోభిః అన్త్రసమ్మూర్ఛనేన వా. 39
అపానో మార్గసంరోధాత్ హత్వాఽగ్నిం కుపితోఽనిలః,
వర్చః పిత్తకఫాన్ రుద్ధ్వా జనయత్యుదరం తతః. 40

వ్యా. రెప్పవెండ్రుకలైనను ఇతరములగు వెండ్రుకలైనను, అన్నమును భుజించు నపుడు అన్నముతో గలిసి కుక్షిలో ప్రవేశించుటచేనైనను, ఉదావర్తము (వాతము ఊర్ధ్వ ముగ సంచరించుట)చేనైనను, అర్శస్సుల (గుదాంకురముల)చేనైనను మలమును ధరించు ప్రేగు మెలికబడుటచేనైనను, గుదమార్గము అడ్డగింపబడినపుడు అపానవాతము మార్గ నిరోధముచే వెడల తెరువుగానక ప్రకోపమునొంది జాఠరాగ్నిని అణచి, పురీషమును పిత్తమును కఫమును నిరోధించి ఉదరమును కల్గించును.

ఇచ్చట పక్ష్మవాతాదులు గుదమార్గనిరోధకారణము లనేకములుగనున్నను అపాన వాతప్రకోపమునకు మార్గనిరోధ మొక్కటియే కారణము కావున బద్ధగుదోదర మొక్క టియే యని యెరుంగునది.

బద్ధగుదోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి—తృష్ణా-దాహ-జ్వర-ముఖతాలు-శోషోరుసాదకా సశ్వాసదౌర్బల్యారోచకావిపాకవర్చో మూత్రసఙ్గాధ్మానచ్ఛర్ది క్షవథుశిరోహృన్నాభిగుదశూలాని;అపిచ—ఉదరం మూఢవాతం స్థిరమరుణం నీలరాజిసిరావనద్ధం అరాజికం వా, ప్రాయో నాభ్యుపరి గోపుచ్ఛవదభినిర్వర్తత ఇతి; ఏతద్బద్ధగుదోదరమితి విద్యాత్. 41

వ్యా. బద్ధగుదోదరమునందు దప్పియు, తాపమును, జ్వరమును కల్గును. ముఖం బును తాలువులును శుష్కించును. తొడలు కృశించును. కాసశ్వాసంబులును, బలహీ నంబును, అరోచకంబును, అజీర్ణంబును కల్గును. మలమూత్రములు సరళముగ వెడలక బద్ధ గించును. కడుపుబ్బును. వాంతి యగును. తుమ్ములు విశేషముగ వెడలును. శిరస్సునందును

హృదయమునందును నాభిస్థానంబునను గుదంబునను శూల కల్గును. మరియు నుదరము వాతము సంచరించక నిశ్చలమై కఠినంబును అరుణవర్ణంబును, నల్లని సిరలచేతను రేఖల చేతను ఆవరింపబడి యుండును, లేక రేఖలు లేకుండును. నాభికి పైభాగమున ప్రాయిక ముగ ఆవుతోకవంటి యాకారము కల్గియుండును. దీనిని గుదద్వార మడ్డగించుటచే గల్గుటంజేసి బద్ధగుదోదరమని చెప్పెదరు.

ఛిద్రోదరకారణములు, సంప్రాప్తియు.

మూ. శర్కరాతృణకాష్ఠాస్థికణ్టకై రన్నసంయుతైః,
భిద్యేతాన్త్రం యదా భుక్తైః జృమ్భయాత్యశనేన వా. 42
పాకం గచ్ఛేద్రసస్తేభ్యః ఛిద్రేభ్యః ప్రస్రవన్ బహిః,
పూరయన్ గుదమన్త్రం చ జనయత్యుదరం తతః. 43

వ్యా. చిన్నరాళ్లు, గడ్డిపోచలు, కొయ్యముక్కలు, ఎముకముక్కలు, ముండ్లు, ఇవిమున్నగునవి యన్నమున జేరియున్నపుడు దానిని గమనింపక, అట్టి శల్యములతో గూడిన యన్నమును భుజించినను, భుజించినతోడనే శరీరమును పెడమళ్లగచేసి నీల్గినను, పొట్టకు మిక్కుటముగ భుజించినను, ఆహారము కుక్షిలో ప్రవేశించుటకు మార్గమైన పెద్దప్రేగు పగులును. అయ్యది నానాట పుండగును. పిదప రంధ్రములుపడి వానినుండి యాహారరసము (పక్వముగాకయే) వెలుపలికి స్రవించి గుదమును అంత్రమును పూరించి యుదరమును కల్గించును.

ఈఛిద్రోదరసంప్రాప్తిని వాగ్భటాచార్యులిట్లు చెప్పిరి:—"తచ్ఛిద్రైశ్చ స్రవన్ బహిః, ఆమఏవ గుదాదేతి తతోఽల్పాల్పం సవిడ్రసః, తుల్యః కుణపగన్ధేన పిచ్ఛిలః పీత లోహితః, శేషశ్చాపూర్యజఠరం జఠరం ఘోరమావహేత్." పెద్దప్రేగురంధ్రములనుండి పక్వముగాని యాహారరసము గుదమార్గమునుండి కొంచెము కొంచెము బైటవెడలుననియు, అట్టిరసము దుర్గంధయుక్తముగ నుండుననియు, వెడలినరసముగాక జఠరమున నిలిచినరసము నానాట సంచితమై క్రూరమైనజఠరరోగమును కల్గించుననియు పైవాక్యముచే దెలిసెడి.

ఛిద్రోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి—తదధోనాభ్యాః ప్రాయోఽభివర్ధమానముద కోదరం భవతి యథాబలం చ దోషాణాం రూపాణి దర్శ యతి. అపి చ—ఆతురః సలోహిత-నీల-లోహిత-పిచ్ఛిల-కుణప గన్ధ్యామవర్చః ఉపవేశతే, హిక్కా-శ్వాస-కాస - తృష్ణా -

ప్రమేహ-అరోచక-అవిపాక - దౌర్బల్యపరీతశ్చ భవతి. ఏతత్
చ్ఛిద్రోదరమితి విద్యాత్. 44

వ్యా. ఈయుదరము ప్రాయికముగ నాభికి క్రిందిభాగమున వృద్ధినొంది జలోదరమునుబోలె వానిలక్షణములు కల్గియుండును. మరియు వాతపిత్త-కఫములలో నేదోషము ప్రబలముగ నుండునో ఆదోషలక్షణములు అధికముగ నగపడును. ఈవ్యాధిచే బీడింపబడినరోగి ఎరుపు నలుపు పసుపురంగులలో నొకరంగు కల్గినదియు జిగురుకల్గినదియు పీనుగవంటి దుర్గంధముకల్గినదియు నగుపక్వముగాని మలమును పలుమారు గుదమునుండి వెడలించును. ఎక్కిళ్లు, శ్వాసకాసములు, దప్పి, ప్రమేహము, అరోచకము, ఆహారము జీర్ణము కాకుండుట, బలహీనము వీనితో కూడియుండును. ఈలక్షణములు కల్గినది చ్ఛిద్రోదరమని యెరుంగునది. (పైజెప్పబడినరీతిగ రాళ్లు తృణములు మున్నగునవి గ్రుచ్చుకొనుటంజేసి పెద్దప్రేగున రంధ్రములుపడి దానివలన కల్గినది కావున ఛిద్రోదరమని యన్వర్థముగ జెప్పబడును. మరియు వాగ్భటాచార్యులు దీనిని—"ఛిద్రోదరమిదం ప్రాహుః పరిస్రావీతి చాపరే" అని పరిస్రావ్యుదరమనియు చెప్పిరి. మాధవనిదానమున—"ఏతత్పరిస్రావ్యుదరం ప్రదిష్టమ్" అని చెప్పబడినది.)

జలోదరనిదానము, సంప్రాప్తి.

మూ. స్నేహపీతస్య మన్దాగ్నేః క్షీణస్యాఽతికృశస్య వా,
అత్యమ్బుపానాన్నష్టేఽగ్నౌ మారుతః క్లోమ్ని సంస్థితః. 45
స్రోతస్సు రుద్ధమార్గేషు కఫశ్చోదకమూర్ఛితః,
వర్ధయేతాం తదేవామ్బు స్వస్థానాదుదరాయతౌ. 46

వ్యా. స్నేహపానము చేసినవాడును, జఠరాగ్ని మందగించినవాడును, ధాతువులు క్షీణించినవాడును, ఇతరకారణములచే శరీరము కృశించినవాడును చల్లనినీళ్లను విశేషముగ త్రాగినచో జాఠరాగ్ని నశించును. దానంజేసి వాతము ప్రకోపించి (హృదయమునకు దక్షిణపార్శ్వముననున్న) క్లోమమును చేరి యచ్చటనుండి యుదకమును వహించు స్రోతోమార్గముల నడ్డగించును. అట్టి జలసంచయముచే కఫంబును వృద్ధినొందును. ప్రకుపితములగు వాతకఫములు రెండును ఆజలమునే జలమున కుత్పత్తిస్థానమైన క్లోమమునందే వృద్ధినందించును. దానంజేసి యుదరము (జలోదరము) సంభవించును.

ఇచ్చట క్లోమస్వరూపము సుశ్రుతమున నిట్లున్నది:—"శోణితకఫప్రసాదజం హృదయమ్,......దక్షిణతో యకృత్ క్లోమ చ." ఈవాక్యముచేత హృదయమునకు దక్షిణభాగమున క్లోమ ముండునని తెలిసెడి. మరియు "స్రోతస్సు రుద్ధమార్గేషు" అను

చోట నుదకవహస్రోతోమార్గములని యర్థము. అట్టియుదకవహస్రోతస్సులకు క్లోమము మూలస్థానము. అట్టి జలమును వ్యాపింపజేయు స్రోతస్సుల నడ్డగించుసరికి జలము వెడల తెరవులేక స్వస్థానముననే వృద్ధిజెందును. అట్టి జలసంచయముచేత నుదరము వృద్ధినంది జలోదరముగ నేర్పడునని భావము. ఉదకవహస్రోతోమూల మిట్లు సుశ్రుతమున చెప్పబడినది:—"ఉదకవహే ద్వే, తయోర్మూలం తాలుక్లోమ చ"

మరియు జలోదరనిదానము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"వాన్తో విరిక్తోఽప్యథవా నిరూఢః పిబేజ్జలం శీతలమాశు తస్య, స్రోతాంసి దూష్యన్తి హి తద్వహాని ......దకోదరం పూర్వవదభ్యుపైతి." ఈవాక్యముచేత వమనాదిపంచకర్మముల జేసికొని యవస్థపడి చల్లనినీళ్లను త్రాగుటవలన స్రోతోమార్గములు చెడి యుదరము కల్గునని తెలిసెడి.

జలోదరలక్షణములు.

మూ. తస్య రూపాణి:—అనన్నకాంక్షా, పిపాసా, గుదస్రావ-శూల-శ్వాస-కాస-దౌర్బల్యాని; అపి చ:—ఉదరం నానావర్ణరాజి సిరాసన్తతం, ఉదకపూర్ణదృతిక్షోభసంస్పర్శం భవతి; ఏతత్ ఉదకోదరమితి విద్యాత్. 47

వ్యా. జలోదరమునందు అన్నమును భుజింప నభిలాష కలుగదు. దప్పి యధికమగును. గుదమునుండి ద్రవము స్రవించును. శ్వాసకాసంబులును బలహీనంబును కల్గును. మరియు నుదరము నానావర్ణములతోగూడిన రేఖలచేతను సిరలచేతను ఆవరింపబడి జలపూరితమైన తోలుతిత్తివలె నుండును జలము కొంచెము తగ్గియున్నపుడు కళబిళ యను శబ్దముతోకూడి కదలుచుండును. దీనిని జలోదరమని యెరుంగునది.

ఉదరములన్నియు జలోదరముగ మారువిధము.

మూ. తత్ర అచిరోత్పన్నం అనుపద్రవమ్, అనుదకప్రాప్తముదరం త్వరమాణశ్చికిత్సేత్, ఉపేక్షితానాం హ్యేషాం దోషాః స్రోతాంసి చ ఉపక్లేదయన్తి, స్వేదశ్చ బాహ్యేషు స్రోతస్సు ప్రతిహతగతిః తిర్యగవతిష్ఠమానః తదేవోదకమాప్యాయయతి; తత్ర పిచ్ఛోత్పత్తౌ మణ్డలముదరం గురు స్తిమితమాకోటితం అశబ్దం మృదుస్పర్శమపగతరాజీకమాక్రాన్తం నాభ్యామేవోపసర్పతి. తతోఽనన్తరముదకప్రాదుర్భావః. తస్య రూపాణి:—కుక్షేరతి

మాత్రవృద్ధిః, సిరాన్తర్ధానగమనం, ఉదకపూర్ణదృతిసంక్షోభ సంస్పర్శిత్వం చ. 48

వ్యా. పైజెప్పినయుదరములలో చిరకాలము గడవకుండునదియు, ఉపద్రవములు లేనిదియు, ఉదకములేనిదియు (జలోదరముకానిది), జలోదరరూపము నొందనిదియునగు నుదరరోగమును శీఘ్రమున చికిత్సజేయవలెను. (ఉపద్రవములు జనించక జలము చేరక మునుపే ప్రారంభముననే దినములు గడపక శీఘ్రముగ చికిత్సజేయవలెననుట.)

శీఘ్రముగ చికిత్సచేయక యుపేక్షించినయెడ దోషములు పరిపాకవిశేషమునం జేసి ద్రవముతోకూడి శరీరమునందలి స్రోతస్సులను ద్రవముకలవానినిగ జేయును. శరీరమున పైనున్న స్వేదరంధ్రములన్నియు మూసికొనియుండుటంజేసి చెమట మామూలుగ వెడల తెరవుగానక యడ్డగింపబడి వెనుకకు మరలి శరీరమునం దడ్డముగ వ్యాపించి కుక్షియందు మునుపే వాతాదిదోషములవలన వృద్ధినొందియున్నజలమును మరింత వృద్ధి నొందించును. మరియు నాయుదకమునందు పిచ్ఛ (అన్నము పక్వమగునపుడు పైభాగమున మీగడవలెనుండు స్నిగ్ధఘనపదార్థము, దానినిబోలిన ఘనపదార్థము పైజెప్పిన జలమున కల్గునని భావము.) కల్గినపుడు ఉదరము మండలాకారమై గొప్పదియై నిశ్చలమునై వ్రేలితో తట్టినను ధ్వనిలేక తాకినచో మెత్తగను రేఖలునులేక కుక్షియందెల్ల వ్యాపించి నాభిస్థానమున చేతితో నొత్తినయెడ జలము వేరొండుచోటికి బోవుచుండును. ఇత్తెరంగున జలము వ్యాపించి యుదరమున జలము పుట్టును.

ఈయుదరరోగమున కుక్షి మిక్కిలి వృద్ధినొందును. పొట్టపై వ్యాపించియుండు సిరలు కంటికి కగపడక మరగును. చేతతాకినయెడ జలపూరితమైన తోలుతిత్తివలె సంక్షోభము నొందును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—జలోదరమున దాని నిదానమున చెప్పిన ప్రకారము తోలుత జలము వృద్ధినొంది దానంజేసి యుదరము సంప్రాప్తమగును. ఈయుదరము వాతాదిదోషజనితోదరముల చికిత్సజేయక యుపేక్షించినచో వాతాదిదోషము పరిపాకవిశేషమునంజేసి జలరూపమునొంది స్వేదనిరోధమునంజేసి యాజలము నానాట వృద్ధినొంది పైజెప్పినప్రకారము సంప్రాప్తమగును.—కావున ఈరెంటికిని నిదానసంప్రాప్తులలో భేదముకల్గును. (జలోదరము జలమునే ప్రధానముగజేసి సంప్రాప్తమగును. ఈయుదరము వాతాద్యుదరముల చికిత్సజేయక యుపేక్షించినచో పైజెప్పినరీతిగ జలోదరరూపముగ మారినదని భావము.)

ఈయుదరమునే వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి:—"ఉపేక్షయా చ సర్వేషు దోషాః స్వస్థానతః చ్యుతాః, పాకాత్ ద్రవాః ద్రవీకుర్యుః.........సిరాన్తర్థానము దకజఠరోక్తం చ లక్షణమ్." ఈవాక్యముచేత పైజెప్పిన లక్షణములే గాక జలోదరమునకు జెప్పినలక్షణములు కూడ కల్గియుండునని తెలిసెడి.

జలోదరోపద్రవము.

మూ. తదా ఆతురముపద్రవాః స్పృశన్తి:—ఛర్ద్యతీసారతమకతృష్ణా
శ్వాసకాస హిక్కా దౌర్బల్య పార్శ్వశూలాఽరుచి స్వరభేద
మూత్రసఙ్గాదయః; తథావిధమచికిత్స్యం విద్యాత్ ఇతి. 49

వ్యా. పైజెప్పినరీతిగ వాతాద్యుదరములయందు పాకవిశేషమునంజేసి జలముపుట్టినపుడు వాంతి, అతిసారము, తమకశ్వాసము, దప్పి, శ్వాసకాసములు, ఎక్కిళ్లు, బలహీనము, పార్శ్వములయందు శూల, అరుచి, స్వరభేదము, మూత్రబంధము మున్నగు నుపద్రవములు కల్గును. ఈయుపద్రవములతో కూడినయుదరము అసాధ్యము కావున చికిత్సార్హము కాదు. (జాతోదకోదరమున పైయుపద్రవములు సంభవించినయెడ విషప్రయోగశస్త్రవిధానాదిదారుణచికిత్సలుచేయుట యుక్తముకాని కేవలము ఔషధప్రయోగమునకు సాధ్యముకాదని "అచికిత్స్య"మనువాక్యముచే జెప్పబడినది.)

ఉదరములలో కృచ్ఛ్రసాధ్యతారతమ్యవిభాగము.

భవన్తి చాత్ర:—

మూ. వాతాత్ పిత్తాత్ కఫాత్ప్లీహ్నః సన్నిపాతాత్తథోదకాత్,
పరమ్పరం కృచ్ఛ్రతరముదరం భిషగాదిశేత్. 50
పక్షాద్బద్ధగుదం తూర్ధ్వం సర్వం జాతోదకం తథా,
ప్రాయో భవత్యభావాయ ఛిద్రాన్త్రం చోదరం నృణామ్. 51

వ్యా. వాతోదరము, పిత్తోదరము, కఫోదరము, ప్లీహోదరము, సన్నిపాతోదరము, జలోదరము, అను నీయారును క్రమముగ నొకదానికన్న నొకటి బలవత్తరమై కృచ్ఛ్రసాధ్యముగ నుండును. మరియు బద్ధగుదోదరము పదునైదుదినములు గడచిన పిదప నసాధ్యమగును. తక్కిన వాతాద్యుదరములలో నేదియైనను పైజెప్పినరీతిగ జలము కలిగి జలోదరరూపముగ మారినయెడ నదియు ప్రాయికముగ నసాధ్యమగును. ఛిద్రాన్త్రోదరము పుట్టుకచేతనే యసాధ్యమగును.

ఇచ్చట "ప్రాయః" అనిచెప్పుటచేత బద్ధగుదోదరము పక్షముదినములు గడచినను నొకసమయమున కష్టముచే సాధింపదగియు నుండునని యర్థము. ఛిద్రోదరంబును, జాతోదకంబును, బద్ధగుదంబును నొకసమయమున విషశస్త్రాదిప్రయోగముచే మిక్కిలి పూసికతో చికిత్స చేసినయెడ నొకసమయమున సాధింపదగియుండునని భావము నెరుంగునది.

ఉదరమునం దసాధ్యలక్షణములు.

మూ. శూనాక్షం కుటిలోపస్థముపక్లిన్నతనుత్వచం,
బలశోణితమాంసాగ్నిపరిక్షీణం చ వర్జయేత్. 52

వ్యా. ఉదరరోగమునందు కన్నులుబ్బియున్నను, గుహ్యము వక్రముగనున్నను, చర్మము చెమటబట్టి పలుచనై యున్నను, శరీరమునందలి బలంబును, మాంసంబును, అగ్నియు క్షీణించియున్నను; అసాధ్యమగును. కావున చికిత్సజేయక విడువందగును. (ఉదరరోగసామాన్యముగ జఠరాగ్ని మందగించియుండుట సహజమైనను అయ్యది పూర్తిగ నశించినచో నసాధ్యలక్షణముగునని ఇచ్చట అగ్నిశబ్దము మరల చెప్పబడినది.)

ఉదరరోగోపద్రవములు, వానిచే నసాధ్యత్వము.

మూ. శ్వయథుః సర్వమర్మోత్థః శ్వాసో హిక్కారుచిః సతృట్,
మూర్ఛాచ్ఛర్దిరతీసారో నిహన్త్యుదరిణం నరమ్. 53

వ్యా. మర్మస్థానము లన్నిటియందును వాపుగల్గుట, శ్వాసములు, ఎక్కిళ్లు, అరుచి, దప్పి, మూర్ఛ, వాంతి, అతిసారము, (ఇవియన్నియు నుదరరోగమునందుగల్గు నుపద్రవములు) ఈయుపద్రవములు కల్గినయెడ నుదరరోగము మనుజుని చంపును.

ఉదరసామాన్యముగ కృచ్ఛ్రసాధ్యత్వము.

మూ. జన్మనైవోదరం సర్వం ప్రాయః కృచ్ఛ్రతమం మతం,
బలినస్తదజాతాంబుయత్నసాధ్యం నవోత్థితమ్. 54

వ్యా. పైజెప్పిన నుదరములన్నియు ప్రాయికముగ స్వభావముచేతనే కృచ్ఛ్రసాధ్యములగును. మరియు నవి బలిష్ఠులకు సంభవించినను, ఉదకము జనించుటకు ముందును, క్రొత్తగ సంభవించినదియు, ప్రయత్నపూర్వకముగ చికిత్స జేసినయెడ సాధింపదగియుండును.

అజాతోదకోదరలక్షణములు.

మూ. అజాతశోథమరుణం సశబ్దం నాతిభారికం,

సదా గుడగుడా యచ్చ శిరాజాలగవాక్షితమ్. 55
నాభిం విష్టభ్య పాయౌతు వేగం కృత్వా ప్రణశ్యతి,
హృన్నాభివఙ్క్షణకటీగుదప్రత్యేకశూలినః. 56
కర్కశం సృజతో వాతం నాతిమన్దే చ పావకే,
లోలస్యావిరసే(లాలయావిరసే)చాస్యేమూత్రేఽల్పేసంహతే విషః.
అజాతోదకమిత్యేతైర్లిఙ్గైర్విజ్ఞాయ తత్వతః,
ఉపాక్రమేద్భిషగ్దోషబలకాలవిశేషవిత్. 58

వ్యా. వాపులేకుండుట, యెఱ్ఱనిరంగుకలిగియుండుట, చేత తట్టినయెడ ఖంగను శబ్దము కలిగియుండుట, మిక్కిలి భారములేకుండుట యెల్లప్పుడును కుక్షిలో గుడగుడ యనుశబ్దము కల్గియుండుట, పొట్టపై సిరలు స్ఫుటముగ గానవచ్చుట, నాభిస్థానమున స్తంభింపజేసి గుదమున అపానవేగము జూపి మించుట, హృదయము, నాభిస్థానము, గెజ్జలు, నడుము, గుదప్రదేశము, ఈస్థలములయందు నొప్పికల్గుట, అపానవాతము ద్రవములేక కర్కశముగ వెడలుట, జఠరాగ్ని బొత్తుగ నశింపక కొంచెముగ మందగించియుండుట, నోట జొల్లుకారుచు అరోచకము లేకుండుట, మూత్రము స్వల్పముగ వెడలుట, మలము ద్రవములేక కొంచెముగ వెడలుట, ఈలక్షణములన్నియు నుదరరోగమున జలము పుట్టకుండునప్పుడు కానవచ్చును. కావున ఈలక్షణములబట్టి ఉదరరోగమున జలము కలగలేదని చక్కగ నెరింగి బలముయొక్కయు, కాలముయొక్కయు విశేషముల జక్కగ నెరింగి తత్తదనుగుణముగ వైద్యుడు చికిత్సజేయనగును.

ఉదరచికిత్స, అందు వాతోదరచికిత్సాక్రమము.

మూ. వాతోదరం బలవతః పూర్వం స్నేహైరుపాచరేత్,
స్నిగ్ధాయ స్వేదితాఙ్గాయ దద్యాత్స్నేహవిరేచనమ్. 59
హృతే దోషే పరిమ్లానం వేష్టయేద్వాససోదరం,
తథాస్యానవకాశత్వాద్వాయుర్నాధ్మాపయేత్పునః. 60
దోషాతిమాత్రోపచయాత్ స్రోతసాం సన్నిరోధనాత్,
సమ్భవత్యుదరం తస్మాత్ నిత్యమేవ విరేచయేత్. 61

వ్యా. వాతోదరమునందు బలిష్ఠుడగురోగికి తొలుత స్నేహవిధ్యుక్తప్రకారము స్నేహద్రవ్యములచే నుపచరించవలయును. స్నిగ్ధుడైనవెనుక చెమటబుట్టించి పిదప స్నేహ

ద్రవ్యములచే విరేచనము చేయించవలయును. అట్టి విరేచనముచేత దోషము వెడలినపిదప శరీరము (జఠరము) కొంచెము వాడియున్నపుడు గుడ్డచేత నుదరమును చుట్టవలయును. గుడ్డచే గట్టుటవలన వాతము పొట్టను మరల నుబికించుటకు నవకాశము గల్గకుండును. (కావున బట్టచే నుదరమును బిగగట్టవలయును.) కుక్షియందు దోషములు మిక్కిలి సంచితములగుటవలనను, స్రోతోమార్గము లడ్డగింపబడుటవలనను, ఉదరరోగము సంభవించును; కావున అట్టిదోషములు వెడలి స్రోతోమార్గములు అడ్డులేకుండుటకై తొలుత నుదరరోగికి తప్పక విరేచనముచేయించుట ముఖ్యము.

వాతోదరమున క్షీరపానవిధి.

మూ. శుద్ధం సంసృజ్య చ క్షీరం బలార్థం పాయయేత్తు తం,
ప్రాగుత్క్లేశాన్నివర్త్యం చ బలే లబ్ధే క్రమాత్పయః. 62

వ్యా. పైజెప్పినరీతిగ విరేచనముచే కోష్ఠము శుద్ధమయినవెనుక పేయాదిక్రమముచే నాహారవిధిజేసి రోగికి బలము కల్గుటకై పాలను త్రాగించవలయును. త్రాగించునపుడు శరీరమునకు బలము కలిగి యోకరింత వచ్చునంతలో పాలను త్రాగుట మానవలయును.

ఉదరరోగికి ఆస్థాపనవస్తిప్రయోగము.

మూ. యూషైరసై ర్వా మన్దామ్లలవణై రేధితానలం,
సోదావర్తం పునః స్నిగ్ధం స్విన్నమాస్థాపయేన్నరమ్. 63

వ్యా. పిమ్మట కొంచెముగ ఉప్పును, పులుపును చేర్చి పక్వముచేయబడిన యూషములను, మాంసరసములను ఉపయోగించి జాఠరాగ్ని వృద్ధినొంది వాతము ఊర్ధ్వముగ వెడలుచున్నపుడు మరల స్నేహస్వేదములచేసి పిమ్మట విధ్యుక్తప్రకారము ఆస్థాపనవస్తి ప్రయోగించవలయును.

వాతోదరరోగికి అనువాసనవస్తివిధి.

మూ. స్ఫురణాక్షేపసన్ధ్యస్థిపార్శ్వపృష్ఠత్రికార్తిషు,
దీప్తాగ్నిం బద్ధవిడ్వాతం రూక్షమప్యనువాసయేత్. 64

వ్యా. అవయవములు అదరుచు వణకుచున్నను, సంధులయందును, అస్థులయందును, పార్శ్వములయందును, వీపునందును, త్రికప్రదేశమునందును బాధకల్గియున్నపుడు అగ్నిదీప్తి కల్గి వాతపురీషములు బద్ధగించి రూక్షముగనున్నను, అనువాసనవస్తిని ప్రయోగింపవలయును,

—అనువాసనవస్తి.—

సూ. తీక్ష్ణాధోభాగయుక్తోస్య నిరూహో దాశమూలికః,
వాతఘ్నామ్లశృతైరణ్డతిలతైలానువాసనః (మ్). 65

వ్యా. రోగికి శరీరమునం దధోభాగమున తీక్ష్ణమైనబాధ కల్గినపుడు దశమూల కషాయముచే నిరూహవస్తి చేయవలయును. పిమ్మట వాతహరములైన ద్రవ్యములచేతను, ఆమ్లరసములచేతను, ఆముదముచేతను, నూనెచేతను అనువాసనవస్తిని చేయవలయును.

—వాతోదరమున శమనచికిత్స.—

సూ. అవిరేచ్యస్తు యం విద్యాత్ దుర్బలం స్థవిరం శిశుం,
సుకుమారం ప్రకృత్యాల్పదోషం వాఽథోల్బణానిలమ్. 66
తం భిషక్ శమనైః సర్పిర్యూషమాంసరసౌదనైః,
వస్త్యభ్యంగానుపానైశ్చ క్షీరైశ్చోపాచరేద్బుధః. 67

వ్యా. విరేచనముల జేయనర్హుడుకాని బలహీనుడును, ముసలివాడును, శిశువును, సుకుమారుడును, నగు నుదరరోగిని, వ్యాధిస్వభావముచేతనే స్వల్పదోషముకలరోగిని వాతము ప్రకోపించియున్నపుడు దోషశామకములైన ఘృతములచేతను, యూషముల చేతను, మాంసరసములచేతను, అన్నములచేతను, వస్తి-అభ్యంగ-అనువాసనములచేతను, క్షీరములచేతను నుపచరించి రోగికి వాతశమనము చేయించవలయును.

—పిత్తోదరచికిత్సాక్రమము.—

సూ. పిత్తోదరే తు బలినం పూర్వమేవ విరేచయేత్,
దుర్బలం త్వనువాస్యాదౌ శోధయేత్ క్షీరవస్తినా, 68
సంజాతబలకాయాగ్నిం పునః స్నిగ్ధం విరేచయేత్,
పయసా సత్రివృత్కల్కే నోరుబూకశృతేన వా. 69
సాతలాత్రాయమాణాభ్యాం శృతేనారగ్వధేన వా,
సకఫే వా సమూత్రేణ సహితే తిక్తసర్పిషా. 70
పునః క్షీరప్రయోగం చ వస్తికర్మ విరేచనం,
క్రమేణ ధ్రువమాతిష్ఠన్యుక్తః పిత్తోదరం జయేత్. 71

వ్యా. పిత్తోదరమునందు మిక్కిలి బలశాలి యగురోగికి తొలుతనే విరేచనమున ప్పించవలయును. లేక రోగి బలహీనుడుగనున్నచో తొలుతనే అనువాసనవస్తి ప్రయో

గించి క్షీరవస్తి ప్రయోగముచే దోషముల శోధించవలయును. క్షీరవస్తి ప్రయోగము వలన శరీరబలంబును, కాయాగ్నిబలంబున కల్గినవెనుక మరల స్నేహవిధిజేసి తెగడకల్కముతో కూడినపాలచేనైనను ఆముదమువేళ్లతో కూడి కాచబడిన పాలచేనైనను, సంబరేణు, కానుగ ఈరెంటితో చేర్చి కాచబడిన పాలచేనైనను, రేలజిగురును కాచబడిన పాలచేనైనను విరేచనము చేయించవలయును.

పిత్తోదరమున కఫము పిత్తముతో చేరియున్నయెడ గోమూత్రము పాలతో కలిపి పక్వముచేసి యాపాలచే విరేచనము చేయించవలయును. పిత్తోదరమున వాతము కలిసియున్నచో తెగడ మున్నగువానిని తిక్తద్రవ్యములను చేర్చి కాచబడిన పాలచేత విరేచనము చేయించవలయును. ఇత్తెరంగున తొలుత క్షీరప్రయోగవస్తికర్మ, విరేచనము అను నీక్రమమున వరుసగ చికిత్స నాచరించినచో పిత్తోదరము శాంతినొందును.

కఫోదరచికిత్సాక్రమము.

మూ. స్నిగ్ధం స్విన్నం విశుద్ధం తు కఫోదరిణమాతురం,
సంసర్జయేత్కటుక్షారయుక్తైరన్నైః కఫాపహైః. 72
గోమూత్రారిష్టపానైశ్చ చూర్ణాయస్కృతిభిస్తథా,
సక్షారైస్తైలపానైశ్చ శమయేత్తు కఫోదరమ్. 73

వ్యా. కఫోదరమున తొలుత రోగికి స్నేహపానమును, స్వేదవిధిని చేసి పిమ్మట వమనమునకు తక్కిన శోధనచికిత్సజేసి సంసర్జనవిధిప్రకారము కారముతోను నుప్పుతోను చేరి కఫహారములైన యన్నాద్యాహారములను చేయించవలయును. పిదప గోమూత్రమును, అరిష్టములను త్రాగించి; చూర్ణములు, అయస్కృతులు, క్షారములతోకూడిన తైలము వీనిని త్రాగించి కఫోదరమును శమింపచేయదగును.

సన్నిపాతోదరచికిత్స.

మూ. సన్నిపాతోదరే సర్వా యథోక్తాః కారయేత్క్రియాః,
సోపద్రవన్తు నిర్వృత్తం ప్రత్యాఖ్యేయం విజానతా. 74

వ్యా. సన్నిపాతముచే జనించిన యుదరమునందు వాతాద్యుదరములకు వేరువేరుగ జెప్పబడిన చికిత్సల నన్నిటిని వరుసగ జేయవలయును. మరియు నీయుదరవ్యాధి యుపద్రవములతోకూడి పుట్టినయెడ తెలివిగలవైద్యుడు చికిత్స జేయక విడువనగును.

ప్లీహోదరచికిత్స, ప్లీహోదరమున వాతాదిదోషలక్షణములు.

మూ. ఉదావర్తరుజానాహైః దాహమోహతృషాజ్వరైః,

గౌరవారుచికాఠిన్యైశ్చానిలాదీన్యథాక్రమమ్. 75
లిఙ్గైః ప్లీహ్న్యధికాన్దృష్ట్వా రక్తం చాపి స్వలక్షణైః,
(లిఙ్గైః ప్లీహ్న్యధికా తృష్ణా రక్తం చ పిత్తలక్షణైః,
విద్యాత్సమస్తైః సర్వైస్తు సన్నిపాతం తథా భిషక్.)
చికిత్సాం సంప్రకుర్వీత యథాదోషం యథాబలమ్. 76

వ్యా. ఉదావర్తము, నొప్పి, ఆనాహము, ఈమూటిచేత ప్లీహోదరమున వాత సంబంధము కల్గినదని యెరుంగునది. తాపము, మోహము, దప్పి, జ్వరము ఈలక్షణములు కల్గియున్న ప్లీహోదరమున పిత్తసంబంధము కల్గినదని యెరుంగునది. భారము, అరుచి, కాఠిన్యము ఈలక్షణములు కల్గినప్లీహోదరము కఫ మధికముగ నున్నదని యెరుంగునది. మరియు విధిశోణితీయాధ్యాయమున రక్తమునకు చెప్పిన విదాహము, దప్పి, వైరస్యము, శరీరగౌరవము, మూర్ఛ మున్నగురక్తలక్షణములు గన్పించిన ప్లీహోదరము రక్తాధిక్యముచే కల్గినదని యెరుంగునది. ఇత్తెరంగున ప్లీహోదరమున వాతాదులకుచెప్పిన ఆయా లక్షణములనుబట్టి వాత-పిత్త-కఫ-సన్నిపాత-రక్తసంబంధమును చక్కఁగ నెరింగి ఆయా దోషానుగుణముగ వైద్యుడు చికిత్స చేయవలయును. (ఇచ్చట అధికపాఠమునచెప్పిన "విద్యాత్సమస్తైః సర్వైస్తు సన్నిపాతం తథా భిషక్" అనువాక్యముచే వాతాదిదోషము లన్నియు కలిసినయెడ సాన్నిపాతికప్లీహోదరమనియు నెరుంగునది. మరియు రక్తలక్షణముల తంత్రాంతరమున నిట్లుచెప్పబడినది:—"విదాహం తృష్ణాం వైరస్యం గాత్రగౌరవం మూర్ఛాం").

ప్లీహోదరచికిత్సాక్రమము.

మూ. స్నేహం స్వేదం విరేకం చ నిరూహమనువాసనమ్,
సమీక్ష్య కారయేద్బాహౌ వామే వా వ్యధయేత్సిరామ్. 77
షట్పలం పాయయేత్సర్పిః పిప్పలీర్వా ప్రయోజయేత్,
సగుడామభయాం వాపి క్షారారిష్టగణాంస్తథా. 78
ఏష క్రియాక్రమః ప్రోక్తో యోగాన్సంశమనాన్ శృణు,

వ్యా. స్నేహము, స్వేదము, విరేచనము, నిరూహవస్తి, అనువాసనవస్తి, అను నీ చికిత్సలను ఆయాదోషానుసారముగ ప్లీహోదరమున చేయనగును. మరియు రక్తాధిక ప్లీహోదరమునందు ఎడమప్రక్క బాహువునందు సిరావ్యధనముచేసి రక్తమోక్షణము చేయనగును. షట్పలఘృతమును పానము చేయనగును. రసాయనప్రకరణమున జెప్పిన

వర్ధమానపిప్పలీయోగము ననుసరించి పిప్పళ్లను ప్రయోగింపనగును. బెల్లముతోకూడిన కరకక్కాయచూర్ణమునైనను, క్రిందజెప్పబడు క్షారములను అరిష్టములనైనను, యథా యోగ్యముగ నుపయోగింపవగును. ఇత్తెరంగున ప్లీహోదరమున చేయదగిన చికిత్సా క్రమము చెప్పబడినది. పిమ్మట నంశమనయోగములు నీక్రింద జెప్పబడును.

ఇచ్చట 'క్షారారిష్టగణాం స్తథా' అనుచోట గ్రహణ్యర్శోరోగచికిత్సితముల జెప్పబడు క్షారారిష్టగణంబులును, ఈక్రింద 'విడఙ్గం చిత్రకం' అని యుపక్రమించి చెప్పబడు క్షారయోగములును, 'రోహీతక' యని చెప్పబడునరిష్టంబులు గ్రహింపబడును.

ప్లీహోదరమున పిప్పల్యాదిచూర్ణము.

మూ. పిప్పలీ నాగరం దన్తీ చిత్రకం ద్విగుణాఽభయమ్. 79
విడఙ్గాంశయుతం చూర్ణం ఏతదుష్ణామ్బునా పిబేత్,

వ్యా. పిప్పళ్లు, శుంఠి, దంతివేళ్లు, చిత్రమూలము ఇవి ప్రత్యేక మొక్కొక భాగము, కరకకాయలు రెండుభాగములు, వాయువిడంగములు ఒకభాగము, వీనినన్నిటిని చూర్ణముజేసి వేడినీళ్ల ననుపానముగజేసి ప్లీహోదరమున త్రాగవలెను.

ప్లీహోదరహరక్షారపానము.

మూ. విడఙ్గం చిత్రకం శుణ్ఠీం సఘృతాం సైన్ధవం వచామ్. 80
దగ్ధ్వా కపాలే పయసా గుల్మప్లీహాపహం పిబేత్,

వ్యా. వాయువిడంగములు, చిత్రమూలము, శుంఠి, నెయ్యి, సైంధవలవణము, వస, వీనినన్నిటిని కుండపెంకులో నునిచి కాల్చి క్షారముచేసి పాలతో కలిపి త్రాగినచో గుల్మంబులును ప్లీహావృద్ధియు నశించును.

ప్లీహోదరములకు రోహితకారిష్టము.

మూ. రోహీతకలతానాం తు కాణ్డకానభయాజలే. 81
మూత్రే వా సునుయాత్తచ్చ సప్తరాత్రస్థితం పిబేత్,
కామలాగుల్మమేహార్శః ప్లీహసర్వోదరక్రిమీన్. 82
స హన్యాత్ జాఙ్గలరసైః జీర్ణే స్యాచ్చాత్ర భోజనమ్,

వ్యా. ములు మోదుగతీగెలను చిన్నచిన్నముక్కలుగ నరికి కరకకాయల కషాయముననైనను గోమూత్రముననైనను ఏడురాత్రులవరకు నానబెట్టి యారసమును త్రాగినచో కామలారోగము, గుల్మము, ప్రమేహము, అర్శస్సు, ప్లీహవృద్ధి, అన్నియుదర

ములు, క్రిములు, వీనినన్నిటిని హరించును. ఔషధము జీర్ణమైనపిదప జాంగలజంతు మాంసరసములతో నన్నమును భుజింపవలెను. (ఈయరిష్టసంధానము పరిభాషానుసారముగ జేయునది.)

ప్లీహోదరమునకు రోహితకఘృతము.

మూ. రోహీతకత్వచః కృత్వా పలానాం పఞ్చవింశతిమ్. 83
కోలద్విప్రస్థసంయుక్తం కషాయముపకల్పయేత్,
పలికైః పఞ్చకోలైస్తు తైస్సర్వైశ్చాపి తుల్యయా. 84
రోహీతకత్వచా పిష్టైః ఘృతప్రస్థం విపాచయేత్,
ప్లీహాఽతివృద్ధిం శమయత్యేతదాశు ప్రయోజితమ్. 85
తథా గుల్మోదరశ్వాసక్రిమిపాణ్డుత్వకామలాః,

వ్యా. ములుమోదుగపట్ట యిరువదియైదుపలములు, రేగుపండ్లు రెండుప్రస్థములు (ముప్పదిరెండుపలములు), ఈరెంటిని ఎనిమిదింతలనీళ్లలో జేర్చి నాల్గవపాలు మిగుల కషాయముకాచి వడగట్టి, అందు పంచకోలములు ప్రత్యేక మొక్కొకపలమును ఈయైదిటికి సమభాగము(ఐదుపలములు)ములు మోదుగపట్టను నూరి కల్కముచేసి కలిపి; ఒక ప్రస్థము (పదునారుపలములు) ఘృతమును చేర్చి (అన్నింటి నొకటిగగూర్చి) ఘృతపాక విధిప్రకారము పక్వముచేసి యాఘృతము నుపయోగించినయెడ నధికమైన ప్లీహావృద్ధిని శీఘ్రముగ హరించును.

మరియు పైనచెప్పబడిన ఘృతమువలన గుల్మము, ఉదరములు, శ్వాసము, క్రిమి రోగము, పాండురోగము, కామల, ఇవియన్నియు శమించును.

(ఇచ్చట క్వాథ్యద్రవ్యము ములుమోదుగ రేగును చేరి ఏబదియేడుపలములు. అందు అష్టగుణపరిభాష ననుసరించి నాల్గువందలు ఏబదియారుపలముల నీళ్లుబోసి క్వాథముచేయునది. చతుర్థావశిష్టకషాయము నూటపదునాల్గుపలములగును. అందు పంచకోలరోహితకకల్కమును పదిపలములును, ఒకప్రస్థము ఆవునేతిని కలిపి ఘృతపాకము చేయునది. ఈవివరణము చక్రపాణిదత్తవ్యాఖ్యలో నున్నది.)

ప్లీహోదరమునం దగ్నికర్మాదివిధి.

మూ. అగ్నికర్మ చ కుర్వీత భిషగ్వాతకఫోల్బణే. 86
పైత్తికే జీవనీయాని సర్పింషి క్షీరవస్తయః,

రక్తావసేకః సంశుద్ధిః క్షీరపానం చ శస్యతే. 87
యూషైర్మాంసరసైశ్చాపి దీపనీయసమాయుతైః,

వ్యా. ప్లీహోదరమున వాత-కఫములు అధికములుగ నున్నయెడ విధ్యుక్తప్రకారము అగ్నికర్మ చేయనగును. పిత్త మధికముగనున్నచో జీవనీయగణద్రవ్యముల జేర్చి సిద్ధములు చేయబడినఘృతంబులును, క్షారముతోగూడిన వస్తువుల ప్రయోగించుటయు, రక్తమోక్షణముచేయుటయు, శోధనంబును, క్షీరపానంబును మిగుల ప్రశస్తము. మరియు అగ్నిని దీపింపజేయుద్రవ్యముల జేర్చి పక్వముచేయబడిన యూషములను మాంసరసములను జేర్చి హితముగ నాహారమును చేయనగును.

యకృదుదరచికిత్సాఽతిదేశము.

మూ. యకృతి ప్లీహవత్సర్వం తుల్యత్వాద్భేషజం మతమ్. 88
లఘూన్యన్నాని సంసృజ్య దద్యాత్ ప్లీహోదరే భిషక్,

వ్యా. యకృదుదరము ప్లీహోదరమునకు సమానముగ నుండునుకావున ప్లీహోదరమునకు చెప్పినచికిత్సాదులన్నియు యకృదుదరమున హితకరములు.

మరియు మిక్కిలి తేలికగ జీర్ణములగు నన్నపానములను విధ్యుక్తప్రకారము సిద్ధముచేసి ప్లీహోదరరోగికి యథోచితముగ నుపయోగింపవలెను.

బద్ధగుదోదరచికిత్సాక్రమము.

మూ. స్విన్నాయ బద్ధోదరిణే మూత్రతీక్ష్ణౌషధాన్వితమ్. 89
సతైలలవణం దద్యాత్ నిరూహం సానువాసనమ్,
పరిస్రంసీని చాన్నాని తీక్ష్ణం చైవ విరేచనమ్. 90
ఉదావర్తహరం కర్మ కార్యం వాతఘ్నమేవ చ,

వ్యా. బద్ధగుదోదరరోగముగలవానికి తొలుత విధ్యుక్తప్రకారము స్వేదనవిధిచేసి (శరీరమున చెమటబుట్టించి,) మూత్రములను, తీక్ష్ణౌషధములను, తైలలవణములను, కూర్చినయౌషధముచే నిరూహానువాసనవస్తులను విధ్యుక్తప్రకారము చేయనగును. మరియు వాతము ననులోమముగ జేయునాహారములను, తీక్ష్ణములైన విరేచనౌషధములను నుపయోగించవలయును. మరియు ఉదావర్తహరంబును, వాతహరంబును నగుచికిత్సను చేయించవలయును.

ఇచ్చట నిరూహవస్త్యౌషధమునందు తైలలవణములు చేర్చుట నియతమైనను మరల నిచ్చట ''సతైలలవణం దద్యాత్'' అని చెప్పుటవలన తైలలవణములను నధికము

జేర్చవలయునని యెరుంగునది. మరియు "అనాస్థాప్యా.........బద్ధఛిద్రోదరీ" అని (అ. సూ. అ. 19. శ్లో. 5.) బద్ధచ్ఛిద్రోదరములయందు నిరూహావస్తి నిషేధింపబడినది. ఐనను కేవలము నిరూహసాధ్యావస్థయందున్నపుడు ఈవ్యాధులయందును నిరూహావస్తి చేయక తప్పదు. కావున నిచ్చట విధింపబడినది.

ఛిద్రోదరచికిత్సాక్రమము.

మూ. ఛిద్రోదరమృతే స్వేదాత్ శ్లేష్మోదరవదాచరేత్. 91
జాతం జాతం జలం స్రావ్యం ఏవం తద్యాపయేద్భిషక్,

వ్యా. ఛిద్రోదరమునందు స్వేదవిధి నొక్కదానినివిడచి తక్కిన శ్లేష్మోదరచికిత్సల నన్నిటిని చేయనగును. మరియు ఉదరమున అప్పుడప్పుడు మాటిమాటికి పుట్టుచున్న జలమును స్రవింపజేయుచు కాలము గడుపవలయును.

అసాధ్యఛిద్రోదరలక్షణములు.

మూ. తృష్ణాకాసజ్వరార్తం తు క్షీణమాంసాగ్నిభోజనమ్. 92
వర్జయేత్ శ్వాసినం తద్వచ్ఛూలినం దుర్బలేన్ద్రియం,

వ్యా. ఛిద్రోదరమునందు దప్పి, కాసము, జ్వరము, మాంసక్షయము, అగ్నినాశము, అన్నము హితములేకపోవుట, శ్వాసము, శూల, ఇంద్రియపాటవముచెడుట ఈలక్షణములు కల్గియున్నయెడ ఆట్టిరోగిని చికిత్సజేయక విడువందగును.

జలోదరచికిత్స.

మూ. అపాందోషహరాణ్యాదౌ ప్రదద్యాదుదకోదరే. 93
మూత్రయుక్తాని తీక్ష్ణాని వివిధక్షారవన్తి చ,
దీపనీయైః కఫఘ్నైశ్చ తమాహారైరుపాచరేత్. 94
ద్రవేభ్యశ్చోదకాదిభ్యో నియచ్ఛేదనుపూర్వశః,

వ్యా. జలోదరమునందు తొలుత జలదోషము హరించునట్టి మూత్రములతో కూడిన తీక్ష్ణౌషధములను, పలుతెరంగులైన క్షారములతోకూడిన యౌషధములను నుపయోగింపదగును. అట్టిరోగి అగ్నిదీపనము కల్గించునవియు, కఫహరంబులును, నగుద్రవ్యముల చేర్చి సంస్కరించబడిన యాహారములచే నుపచరించవలయును. మరియు ఉదకము మున్నగు ద్రవపదార్థములను నుపయోగింపనీయక అయలవాటునుండి నానాట మరలించవలయును.

ఉదరములన్నిటికి సామాన్యచికిత్స.

మూ. సర్వమేవోదరం ప్రాయో దోషసఙ్ఘాతజం మతమ్. 95
తస్మాత్ త్రిదోషశమనీం క్రియాం సర్వత్ర కారయేత్,
దోషైః కుక్షౌ హి సమ్పూర్ణే వహ్నిర్మన్దత్వమృచ్ఛతి. 96
తస్మాద్భోజ్యాని భోజ్యాని దీపనాని లఘూని చ,

వ్యా. ఉదరములన్నియు ప్రాయికముగ త్రిదోషసంఘాతముచేతనే సంభవించును; కావున నుదరము లన్నిటియందును త్రిదోషముల శమింపజేయు క్రియావిధానమునే చేయవలెను. మరియు త్రిదోషములు ప్రకోపమునొంది కుక్షిని నిండించుటవలన జాఠరాగ్ని మందగించును. కావున మందాగ్నిచేగల్గిన యుదరములయందును అగ్నిని దీపింపజేయునవియు తేలికగ జీర్ణమగునవియు నగునౌషధములను భోజనపదార్థములను ఉపయోగింపందగును.

ఉదరసామాన్యమున నాహారాదినియమము.

మూ. రక్తశాలీన్ యవాన్ముద్గాన్ జాఙ్గలాంశ్చ మృగద్విజాన్. 97
పయోమూత్రాసవారిష్టాన్ మధు శీధుం తథా సురాం,
యవాగూమోదనం వాపి యూషైరద్యాద్రసైరపి. 98
మన్దామ్లస్నేహకటుభిః పఞ్చమూలోపసాధితైః,

వ్యా. ఎఱ్ఱవరిధాన్యము, యవలు, పెసలు, జాంగలదేశమునందలి మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసములు, పాలు, గోమూత్రము, ఆసవములు, అరిష్టములు, మధుమద్యము, శీధుమద్యము, సురామద్యము, ఇవియన్నియు నుదరములన్నిటియందును నుపయోగింపనగును. మరియు కొంచెముగ పులుపును, ఉప్పును జేర్చి స్నేహద్రవ్యమును, కారమును కొంచెముగ జేర్చి పంచమూలద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడిన యూషముల తోడను మాంసరసములతోడను, యవాగువునైనను, అన్నమునైనను, కలిపి భుజించనగును.

ఉదరసామాన్యమున వర్జింపవలసినవి.

మూ. ఔదకానూపజం మాంసం శాకం పిష్టకృతం తిలాన్. 99
వ్యాయామాధ్వదివాస్వప్నం యానయానంశ్చ వర్జయేత్,
తథోష్ణలవణామ్లాని విదాహీని గురూణి చ. 100
నాద్యాదన్నాని జఠరీ తోయపానం చ వర్జయేత్,

౦ందును, ఆనూపదేశమునందును, పుట్టిన జంతువులమాంసంబును,
రలు), పిండితో చేయబడిన భక్ష్యాదులును, నువ్వులు, వ్యాయా
ట, పగటినిద్ర, గుఱ్ఱము మొదలగు వాహనములపై నెక్కి సవారి
ఉదరరోగి విసర్జించవలయును. మరియు ఉష్ణవీర్యంబును, లవణ-
ఎపుట్టించునవియు, గురుత్వము గల్గినదియు, నగు నాహారములను
యును. జలమును విశేషముగ త్రాగగూడదు.

నదరరోగమున దోషానుగుణముగ తక్రపానవిధి.

౦ హితం పానే స్వాదుతక్రమపేలవమ్. 101
౨రలవణై ర్యుక్తం తు నిచయోదరీ,
పిబేత్తక్రం పిప్పలీలవణాన్వితమ్. 102
ధుకోపేతం స్వాదుపిత్తోదరీ పిబేత్,
సైన్ధవాజాజీ వ్యోషయుక్తం కఫోదరీ. 103

చిలికి వెన్నయెత్తి మధురమై మిక్కిలి చిక్కన లేక ద్రవముగ
౦గమున పానమునకు హితముగ నుండును. మరియు సన్నిపాతో
ములను, కారమును, ఉప్పును, జేర్చిన మజ్జిగను పానముచేయుట
కలవారు పిప్పళ్లను, లవణమును చేర్చిన మజ్జిగను త్రాగవలయును.
చక్కెరను, అతిమధురచూర్ణమును చేర్చి తియ్యగనుండు మజ్జి
కఫోదరము కలవారు ఓమము, సైంధవలవణము, జీలకర, త్రికటు
౦స్కరింపబడిన మజ్జిగను త్రాగవలయును.

ప్లీహోదరమున తక్రపానము.

ఘతం తక్రం వ్యక్తామ్లం నాతిపేశలం,
౨చాశుంఠీశతాహ్వాకుష్ఠసైన్ధవైః. 104
్లీహోదరీ

) పులుపును, కొంచెము జిడ్డును కల్గియుండు మజ్జిగయందు తేనెను,
, సదాపను, చెంగల్వకోష్టు, సైంధవలవణము వీనిని జేర్చి సంస్క
లవాడు త్రాగవలయును.

౯దక-బద్ధ-ఛిద్రోదరములయందు తక్రపానము.

జాతం సవ్యోషం తూదకోదరీ,

బద్ధోదరీ తు హపుషాయమాన్యజాజిసైన్ధవైః 105
పిబేచ్ఛిద్రోదరీ తక్రం పిప్పలీక్షౌద్రసంయుతం,

వ్యా. జలోదరము కలవాడు చక్కగ చిలికి త్రికటుకచూర్ణముతో కూడినమజ్జిగను త్రాగవలయును. బోడతరము, ఓమము, జీలకర, సైంధవలవణము, వీనిచూర్ణమును జేర్చి సంస్కరించబడిన మజ్జిగను బద్ధగుదోదరము కలవాడు త్రాగవలయును. పిప్పలి చూర్ణమును, తేనెను, ఈరెంటిని చేర్చిన మజ్జిగను, ఛిద్రోదరరోగము కలవాడు త్రాగవలయును.

తక్రప్రాశస్త్యము.

మూ. గౌరవారోచకార్తానాం సమన్దాగ్న్యతిసారిణామ్. 106
తక్రం వాతకఫార్తానాం అమృతత్వాయ కల్పతే,

వ్యా. శరీరము బరువుగనుండుట, అరోచకము, అగ్నిమాంద్యము, అతిసారము, వాతకఫరోగములు, ఇవి కలవారికి మజ్జిగ అమృతమును బోలె మిక్కిలి హితకరమై యుండును.

ఉదరరోగమునందు అవస్థాభేదముచే నుపయోగింపదగిన క్షీరములు.

మూ. శోఫానాహార్తితృణ్మూర్ఛాపీడితే క్షీరభం పయః. 107
శుద్ధానాం క్షామదేహానాం గవ్యం ఛాగం సమాహిషం,

వ్యా. శోఫము (వాపు), ఆనాహము (కడుపుబ్బరము), దప్పి, మూర్ఛ, ఈయుపద్రవములుగలవారికి ఒంటెపాల నియ్యవలయును.

శోధనములజేసికొనినవారికిని, కృశించినశరీరముకలవారికిని, ఆవుపాలను, మేకపాలను, బఱ్ఱెపాలను ఇయ్యవలయును.

ఉదరరోగమున లేపనము.

మూ. దేవదారుపలాశార్కహస్తిపిప్పలిశిగ్రుకైః. 108
సాశ్వగన్ధైః సగోమూత్రైః ప్రదిహ్యాదుదరం సమైః,

వ్యా. దేవదారు, మోదుగ, జిల్లేడు, గజపిప్పళ్లు, మునగపట్ట, పెన్నేరుగడ్డ, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి గోమూత్రమున నూరి ఉదరరోగముకలవారికి పొట్టమీద పట్టువేయవలయును.

ఉదరరోగమున సేచనము.

మూ. వృశ్చికాలీం వచాం కుష్ఠం పఞ్చమూలీం పునర్నవామ్. 109
భూతీకం నాగరం ధాన్యం జలే పక్త్వావసేచయేత్,
పలాశం కత్తృణం రాస్నాం తద్వత్పక్త్వావగసేచయేత్. 110
మూత్రాణ్యష్టావుదరిణాం సేకే పానే చ యోజయేత్,

వ్యా. తేలుమణిచెట్టు, వస, చెంగల్వకోష్టు, పంచమూలములు, గలిజేరు, కామంచి గడ్డి, శుంఠి, దనియాలు, వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి నలియగొట్టి నీళ్లలో వేసి కాచి యానీళ్లచే పొట్టను తడుపవలయును. లేక స్నానము చేయవలయును. మరియు మోదుగ, ఆవురుగడ్డి, సన్నరాష్ట్రము, వీనిని చేర్చి కాచబడిన జలముచే స్నానము చేయవలయును. మరియు నెనిమిదివిధములయిన మూత్రములును ఉదరరోగముకలవారి ఉదరముపై తడుపుటకును, స్నానము చేయుటకును పానమునకును, విశేషముగ నుపయోగింపదగును.

ఇచ్చట అష్టమూత్రములని:—"అవిమూత్రమజామూత్రం గోమూత్రం మాహిషఞ్చ యత్, హస్తిమూత్రమథోష్ట్రస్య హయస్య చ ఖరస్య చ. ఇతి ప్రోక్తాని మూత్రాణి యథాసామర్థ్యయోగతః." గొఱ్ఱె-మేక, ఆవు, బఱ్ఱె, ఏనుగ, ఒంటె, గుఱ్ఱము, గాడిద ఈయెనిమిది జంతువులమూత్రమును చేరి అష్టమూత్రము లనబడును.

ఉదరహారిఘృతయోగములు.

మూ. రూక్షాణాం బహువాతానాం తథా సంశోధనార్థినామ్. 111
దీపనీయాని సర్పింషి జఠరఘ్నాని చక్ష్మహే,

వ్యా. మిక్కిలిరూక్షగుణంబును, అధికమైనవాతంబును, సంశోధనమునకు అర్హులును నగునుదరరోగుల కుపయోగింపతగిన అగ్నిదీపనంబులును, ఉదరహారంబులును అగు ఘృతయోగము లీక్రింద జెప్పబడును.

పంచకోలఘృతము.

మూ. పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః. 112
సక్షారైరర్ధపలికైః ద్విప్రస్థం సర్పిషః పచేత్,
కల్కైర్ద్విపంచమూలస్య తులార్ధస్వరసేన చ. 113
దధిమండాఢకోపేతం తత్సర్పిర్జఠరాపహం,
శ్వయథుం వాతవిష్టమ్భం గుల్మార్శాంసి చ నాశయేత్. 114

వ్యా. పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, యవక్షారము, ఇవి ప్రత్యేకము (ఒకొక్కటి) అర్ధపలమువంతున కల్కముచేసి యాకల్కమును రెండు ప్రస్థముల నేతిలో చేర్చి ఘృతపాకమును చేయవలయును. ఎట్లులన:—దశమూలము లను స్వరసముచేసి యాస్వరసమును యేబదిపలములు, పెరుగుమీది తేట ఒక అఢకము, ఒక ప్రస్థము ఆవునేతిని పైజెప్పిన పంచకోలకల్కమున మూడుపలములు వీనినన్నిటి నొక టిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయనగును. ఈఘృతమును అగ్నిబలానుసార ముగ సేవించినయెడ జఠరంబులును, వాపు, వాతముచే కల్గినమలబద్ధకము, గుల్మములు, అర్శోరోగము ఇవియన్నియు నశించును.

ఇచ్చట "సక్షారైరర్ధపలికైః ద్విః ప్రస్థసర్పిషః పచేత్" అని పాఠాంతర మున్నది. ఈపాఠము "ద్విః" అనుపదము "అర్ధపలికైః" అనుపదముతో చేర్చి పైజెప్పిన యారుద్రవ్యములును ద్విగుణితమైన యర్ధపలమువంతున (అనగా నొకొక్కపలము వంతున) జేర్చిన కల్కము ఆరుపలముల పరిమితమగును. ద్విశబ్దమును ప్రస్థశబ్దముతో కలిపిన రెండుప్రస్థములఘృతమని యర్థమగును. రెండుప్రస్థములఘృతము ఆరుపలములు పరిమితికల పంచకోలాదికల్క సముదాయమును చేర్చి పైజెప్పినరీతిగ దశమూలక్వాథ మును దధిమండమును కూడ చేర్చి ఘృతమును పక్వముచేయవలయునని సముదితార్థ మేర్పడును. ఈపక్షము నవలంబించి కాశ్మీరదేశమున "పలికైః పిప్పలీక్షారైః ద్విప్రస్థం సర్పిషః పచేత్" అనియే పఠించెదరు. జతూకర్ణతంత్రమునందును ఇట్లున్నది:—"దశ మూలతులార్ధరసే సక్షారైః పఞ్చకోలకైస్సార్థం ఘృతార్ధప్రస్థ సదధివస్త్వాఢకఉదర ఘ్నమ్" వీరిపక్షమున ఘృతము అర్ధప్రస్థమని చెప్పబడినది. ఈకల్పనావిధానమున కల్ప భేదములు, వ్యాధ్యాదులు బలాబలమును చూచి నిర్ణయింపనగునని మాయభిమతము.

నాగరాదిఘృతము.

మూ. నాగరత్రిఫలాప్రస్థం ఘృతతైలా (నాగరం త్రిపలం ప్రస్థం ఘృతతైలాత్) త్తథాఢకం, మస్తునః, సాధయిత్వైతత్ పిబే త్సర్వోదరాపహామ్. 115
కఫమారుత[illegible]మ్భూతే గుల్మే చైతత్ ప్రశస్యతే,

వ్యా. శుంఠి మూడుపలములు, (ఇది కల్కద్రవ్యము), ఘృతమును తైలమును కలిసి యొకప్రస్థము, పెరుగుమీద తేట యొకఆఢకము, వీనినన్నిటి నొకటిగ జేర్చి ఘృత పాకవిధిప్రకారము పక్వముచేసి పానముచేసినచో నుదరముల నన్నిటిని హరించును. మరియు నీఘృతము కఫవాతములచే కల్గినగుల్మమునందు నుపయోగించుటయు చాల ప్రశస్తము.

ఇచ్చట 'నాగరత్రిఫలాప్రస్థం' అని పాఠమున్నది. వాగ్భటాచార్యులు "నాగరం త్రిపలం, ప్రస్థం ఘృతతైలాత్, తథాఢకమ్, మస్తునః సాధయిత్వైతత్" అని చెప్పియున్నారు. దీనివ్యాఖ్యానమున సర్వాంగసుందరమున—"శుంఠ్యాః పలత్రయం, ప్రస్థం ఘృతతైలాత్, మస్తునః ఆఢకమ్, ఏతత్సాధయిత్వా" అన్నిచెప్పిరి. ఈపాఠమునే యనుసరించి ప్రకృతమూలమునకు వ్యాఖ్య వ్రాయబడినది.

చిత్రకఘృతము.

మూ. చతుర్గుణే జలే మూత్రే ద్విగుణే చిత్రకాత్పలే. 116
కల్కే సిద్ధం ఘృతప్రస్థం సక్షారం జఠరీ పిబేత్,

వ్యా. నాల్గుప్రస్థములు జలము, గోమూత్రము రెండుప్రస్థములు, చిత్రమూలము ఒకపలము, యవక్షార మొకపలము ఈరెండును కల్కము, ఆవునెయ్యి యొకప్రస్థము వీనినన్నిటి నొకటిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యుదరరోగముకలవారు పానముచేయదగును.

యవకోలాదిఘృతము.

మూ. యవకోలకులుత్థానాం పఞ్చమూలరసేన చ. 117
సురాసౌవీరకాభ్యాం చ సిద్ధం వాపి పిబేత్ ఘృతమ్,

వ్యా. యవలు, రేగుపండు, ఉలవలు, పంచమూలములు, వీనికషాయము; సురా మద్యము, సౌవీరకమను కాంజికము వీనిని చేర్చి పక్వముచేయబడిన ఘృతమును ఉదర రోగి పానముచేయవలెను.

(ఈఘృతయోగమున కల్కమును చెప్పియుండలేదు. కావున—"కల్కహీనస్తు యః స్నేహః తత్ర తోయం చతుర్గుణం." అనుపరిభాషాప్రకారము పైజెప్పినద్రవములు మూడును చేరి ఘృతమునకు నాల్గింతలుండునట్లు కల్పింపనగును.)

ఉదరరోగికి విరేచనవిధి.

మూ. ఏభిః స్నిగ్ధాయ సంజాతే బలే, శాన్తే చ మారుతే. 118
స్రస్తే దోషాశయే దద్యాత్ కల్పదిష్టం విరేచనం,

వ్యా. పైజెప్పినఘృతముల నుపయోగించుటచే కోష్ఠము స్నిగ్ధమై రోగికి బలము కల్గి వాతము శమించి పక్వాశయము బద్ధకములేక సడలియున్నపుడు కల్పస్థానమున చెప్పిన విధిప్రకారము విరేచనౌషధమును ఇప్పించవలెను.

ఉదరముల కన్నిటికిని పటోలాదిచూర్ణము.

మూ. పటోలమూలం రజనీం విడఙ్గం త్రిఫలాత్వచమ్. 119
కమ్పిల్లకం నీలినీం చ త్రివృతాం చేతి చూర్ణయేత్,
షడాద్యాః కార్షికానన్త్యాః త్రీంశ్చ ద్విత్రిచతుర్గుణాః 120
కృత్వా చూర్ణమతో ముష్టిం గవాం మూత్రేణ నా పిబేత్,
విరక్తో మృదు భుఞ్జీత భోజనం జాఙ్గలై రసైః. 121
మణ్డం పేయాం చ పీత్వా వా సవ్యోషం షడహం పయః,
శృతం పిబేత్, తతః చూర్ణం పిబేదేవం పునః పునః. 122
హన్తి సర్వోదరాణ్యేతత్ చూర్ణం జాతోదకాన్యపి,
కామలాం పాణ్డురోగం చ శ్వయథుం చాఽపకర్షతి. 123
పటోలాద్యమిదం చూర్ణం ఉదరేషు ప్రపూజితం,

వ్యా. చేదుపొట్లవేరు, పసుపు, వాయువిడంగములు, త్రిఫలముల (కరక-తాని-ఉసిరికకాయల) బెరడు, ఈయారును ప్రత్యేక మొక్కొకకర్షము; కంపిల్లకము రెండు కర్షములు, నీలివేరు మూడుకర్షములు, తెగడ నాల్గుకర్షములు, ఈభాగముల ప్రకారము పైద్రవ్యముల నన్నిటిని చేర్చి చూర్ణముచేసి అందొకపలపరిమితమును గోమూత్రానుపానముతో త్రాగవలెను. చక్కగ విరేచనమైనపిదప మండము పేయ విలేపి అనుయవాగువులలో దేనినైన నొకదానిని త్రాగి యది జీర్ణమైనపిదప జాంగలమాంసరసమును జేర్చి సంబావుబియ్యపుటన్నము మున్నగుదానిని లఘువుగ భుజించవలెను. పిమ్మట నారుదినములు త్రికటుకచూర్ణముచేర్చి కాచబడినపాలను మాత్రము త్రాగవలెను. ఇత్తెరంగున నారుదినములు గడపి మరుసటిదినమున మరల పైజెప్పినరీతిగ పటోలాదిచూర్ణమును ఆవుపంచితముతో జేర్చి త్రాగి నాటిదినమున మునుపటివలెనే మండపేయాదిపానముచేసి మాంసరసముతో నన్నమును భుజించి మరుసటిదినమునుండి యారుదినములు మునుపటివలెనే త్రికటుకచూర్ణముతో గూడినపాలను త్రాగవలెను. ఇత్తెరంగున పలుమారు త్రిప్పుచు పైచూర్ణమును సేవించినచో ఉదరరోగములు జలము పుట్టినవియైనను వానినన్నిటిని శమింపజేయును. మరియు కామల, పాండురోగము, శోఫము, ఈవ్యాధులను కూడ హరించును. ఈపటోలాదిచూర్ణము ఉదరరోగములన్నిటియందును చాల ప్రశస్తము.

గవాక్ష్యాదిచూర్ణము.

మూ. గవాక్షీం శఙ్ఖినీం దన్తీం తిల్వకస్య త్వచం వచామ్. 124

పిబేత్ ద్రాక్షాంబుగోమూత్రకోలకర్కంధుశీధుభిః,

వ్యా. పెద్దపాపర, కడిల, దంతి, తెల్లలొద్దుగుపట్ట, వస, వీనినన్నిటిని సమభాగము లుగగూర్చి చూర్ణముచేసి ద్రాక్షారసముతోనైనను, గోమూత్రముతోనైనను, రేగుపండ్లు, పెద్దరేగు వీనిరసముతోనైనను, శీధుమద్యముతోనైనను గూర్చి త్రాగినచో నుదరము లన్నియు నివర్తించును.

సర్వరోగములకు నారాయణచూర్ణము.

మూ. యవానీ హపుషా ధాన్యం త్రిఫలా చోపకుఞ్చికాః. 125
కారవీ పిప్పలీమూలం అజగన్ధా శటీ వచా,
శతాహ్వా జీరకం వ్యోషం స్వర్ణక్షీరీ సచిత్రకాః. 126
ద్వౌ క్షారౌ పౌష్కరం మూలం కుష్ఠం లవణపఞ్చకం,
విడఙ్గం చ సమాంశాని దన్త్యాః భాగత్రయం తథా. 127
త్రివృద్విశాలే ద్విగుణే సాతలా స్యాచ్చతుర్గుణా,
ఏతన్నారాయణం నామ చూర్ణం రోగగణాపహమ్. 128
నైతత్ప్రాప్యాతివర్తన్తే రోగాః విష్ణుమివాఽసురాః,
(ఇతి నారాయణచూర్ణః.)

వ్యా. ఓమము, బోడతరము, దనియాలు, త్రిఫలములు, పెద్దజీలకర్ర, నల్లజీలకర్ర, మోడి, వాయింట, కచోరములు, వస, సదాప, సన్నజీలకర్ర, త్రికటుకములు, స్వర్ణక్షీరి, చిత్రమూలము, యవక్షారము, సర్జక్షారము, పుష్కరమూలము, చెంగల్వకోష్టు, పంచలవణములు, వాయువిడంగములు, వీనినన్నిటిని సమభాగములుగను; దంతివేళ్లు, మూడుభాగములుగను; తెల్లతెగడ, పెద్దపాపర, ఈరెంటిని ప్రత్యేకము రెండేసిభాగములవంతునను, సంబరేణు నాలుగుభాగములుగను; వీనినన్నిటిని కలిపి చూర్ణముచేయునది. ఈచూర్ణమును ఆయారోగానుసారముగ ననుపానములచే నుపయోగించినయెడ రోగముల నన్నిటిని హరించును. ఇయ్యది విష్ణుదేవునిచెంత చేరినరాక్షసులబోలె రోగములనన్నిటిని హరించునది కావున నారాయణచూర్ణ మనబడును.

నారాయణచూర్ణమునకు వ్యాధ్యనుసారముగ ననుపానములు.

మూ. తక్రేణోదరిభిః పేయం గుల్మిభిర్బదరాంబునా. 129
ఆనద్ధవాతే సురయా వాతరోగే ప్రసన్నయా,
దధిమణ్డేన విట్సంగే దాడిమాంబుభిరర్శసైః. 130

పరికర్తే సవృతైాష్లు ముష్ణాంబుభిరజీర్ణకే,
భగందరే పాండురోగే శ్వాసే కాసే గలగ్రహే.
హృద్రోగే గ్రహణీదోషే కుష్ఠే మన్దేఽనలే జ్వరే,
దంష్ట్రావిషే మూలవిషే సగరే కృత్రిమే విషే.
యథార్హం స్నిగ్ధకోష్ఠేన పేయమేతద్విరేచనం,

వ్యా. మరియు పైజెప్పినచూర్ణమును ఉదరరోగమునందు మజ్జిగను, గుల్మ
మున రేగుపండ్లరసమును, ఆనాహవాతమున (కడుపుబ్బరమున) సురాసుద్యముతో
వాతరోగమున ప్రసన్నయనుమద్యమును, మలబద్ధమున పెరుగుమీదితేటను, అర్శో
మున దానిమ్మపండ్లరసమును, పరికర్తరోగమున చింతపండును, అనుపానముగజేసి
నగును. మరియు అజీర్ణరోగము, భగందరము, పాండురోగము, శ్వాసకాసములు
గ్రహము, హృద్రోగము, గ్రహణీరోగము, కుష్ఠము; అగ్నిమాంద్యము, జ్వరము, స
మున్నగువాని (జంగమ) విషము, మూలవిషము వేళ్లు మున్నగు స్థావరద్రవ్యములచే
విషము,) గరము (దూషీవిషము), కృత్రిమ (పెట్టుడుమందు మున్నగువాని) వి
ఈవ్యాధు లన్నిటియందును వేడినీళ్లలో కలిపి సేవించునది. మరియు దీనిని సేవించ
ముందు స్నేహపానముచే కోష్ఠమును స్నిగ్ధముగజేసికొని పైజెప్పినచూర్ణమును విరేచ
నకై సేవించినచో పైజెప్పినరోగముల నన్నిటిని విష్ణువు రాక్షసుల చెండాడుభంగి
లము చేయును.

హపుషాదిచూర్ణము.

మూ. హపుషాం కాఞ్చనక్షీరీం త్రిఫలాం కటురోహిణీమ్.
నీలినీం త్రాయమాణాం చ సాతలాం త్రివృతాం వచాం,
సైన్ధవం కాలలవణం పిప్పలీం చేతి చూర్ణయేత్.
దాడిమత్రిఫలామాంసరసమూత్రసుఖోదకైః,
పేయోఽయం సర్వగుల్మేషు ప్లీహ్ని సర్వోదరేషు చ.
శ్విత్రే కుష్ఠే సరుజకే సవాతే విషమాగ్నిషు,
శోథార్శః పాండురోగేషు కామిలాయాం హలీమకే.
వాతం పిత్తం కఫం చాశు విరేకాత్సంప్రసాదయేత్,
(ఇతి హపుషాదిచూర్ణ

వ్యా. బోడతరము, కాంచనక్షీరి (చిరుపాల లేక కంకుష్ఠము) త్రిఫలములు, క
రోహిణి, నీలివిత్తులు, కానుగ, సంబరేణు, తెల్లతెగడ, వస, సైంధవలవణము, బిడ

ణము, (నల్లనిఉప్పు), పిప్పళ్లు, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి చూర్ణముచేసి; దానిమ్మరసము, త్రిఫలాకషాయము, మాంసరసము, గోమూత్రము, సుఖోష్ణమైనవేడి నీళ్లు, వీనియనుపానములచే త్రాగినయెడ సర్వగుల్మములును, ప్లీహవృద్ధి, అన్నియుదర ములు, శ్విత్రకుష్ఠము, సామాన్య బాధతో కూడినకుష్ఠము, వాతముతోకూడిన విషమాగ్ని, శోఫము, అర్శోరోగము, పాండురోగము, కామల, హలీమకము, ఈవ్యాధులన్నిటి యందును సేవించినయెడ ఇవియన్నియు శమించును. మరియు ఈచూర్ణమువలన విరేచన ములై వాతపిత్తకఫములు మూడు శీఘ్రముగ శమించును.

నీలిన్యాదిచూర్ణము.

మూ. నీలినీం నిచులం వ్యోషం ద్వౌ క్షారౌ లవణాని చ. 137
చిత్రకం చ పిబేచ్చూర్ణం సర్పిషోదరగుల్మనుత్,
(ఇతి నీలిన్యాదిచూర్ణం.)

వ్యా. నీలిగింజలు, నీరుప్రబ్బలి, త్రికటుకములు, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు, చిత్రమూలము, వీనినన్నిటిని సమభాగములుగ కూర్చి చూర్ణముచేసి నేతిలో కలిపి త్రాగినయెడ ఉదరములన్నియు గుల్మములును నివర్తించును.

స్నుహీక్షీరఘృతము.

మూ. క్షీరద్రోణం సుధాక్షీరప్రస్థార్ధసహితం దధి, 138
జాతం విమథ్య తద్యుక్త్వా త్రివృత్సిద్ధం పిబేద్ఘృతం,
తథా సిద్ధం ఘృతప్రస్థం పయస్యష్టగుణే పిబేత్. 139
స్నుక్క్షీరపలకల్కేన త్రివృతా షట్పలేన చ,
గుల్మానాం గరదోషాణాం ఉదరాణాం చ శాన్తయే. 140
(ఇతి స్నుహీక్షీరఘృతమ్.)

వ్యా. ఒకద్రోణపరిమితమైన ఆవుపాలలో జెముడుపాలను అర్ధప్రస్థము (ఎనిమిది పలములు) చేర్చి కాచి తోడుబెట్టి అది పేరినపిదప నాపెరుగును కవ్వముతో చిలికి వెన్నతీసి యావెన్నను కాచిన నేతియందు తెల్లతెగడను ఘృతమునకు నాల్గవవంతు కల్కముచేసి చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యాఘృతమును పానము చేయవలయును. (ఈఘృతయోగమున ద్రవద్రవ్యము చెప్పలేదు కావున "ద్రవేఽప్యనుక్తే జలమేవ దేయం" అను సామాన్యపరిభాషచే ఘృతమునకు నాల్గింతలు జలమును జేర్చి

పక్వము చేయునది. లేక పైజెప్పినరీతిగ వెన్నను తీసినపిదప మిగిలియుండు మజ్జిగనైనను, ద్రవమునకు చేర్చుకొననగును.)

లేక పైజెప్పినరీతిగ వెన్నతీసి కాచబడినఘృతమునందు యెనిమిదింతలుపాలుచేర్చి, అందు జెముడుపాలు ఒకపలమును, తెల్లతెగడకల్కము ఆరుపలములును, చేర్చి క్షీరపాకవిధిగ పక్వముచేయబడిన ఘృతమును పానముచేయునది. ఇచ్చట పైజెప్పబడినప్రకారము జెముడుపాలుజేర్చి కాచబడినపాలనుండి యేర్పడినఘృతమును ఒకప్రస్థమును ఎనిమిదిప్రస్థములు ఆవుపాలను ఒకపలము జెముడుపాలను తెగడకల్కమును ఆరుపలములను చేర్చి ఘృతమును సిద్ధముచేయునది.

ఈఘృతపానమువలన గుల్మంబులును గర (పెట్టుడుమందు) దోషంబులును, ఉదరంబులును శమించును.

దధిమండఘృతము.

మూ. దధిమండాఢకే సిద్ధాత్ స్నుక్ క్షీరపలకల్కితాత్,
ఘృతప్రస్థం పిబేన్మాత్రాం తద్వజ్జఠరశాన్తయే. 141

వ్యా. ప్రస్థపరిమితమైన ఘృతమునందు పెరుగు తేటనీటిని ఆఢకపరిమితమును, జెముడుపాలు ఒకపలమును, కల్కముగ జేర్చుకొని ఘృతపాకవిధిగ పక్వముచేసి మితముగ త్రాగినచో నుదరరోగము శమించును. ఇచ్చట స్నుహిక్షీరము కల్కముగ జెప్పబడినది.

ఘృతపానానంతరము పేయాదిపానము.

మూ. ఏషాం చానుపిబేత్పేయాం పయో వా స్వాదు వా రసం,
ఘృతే జీర్ణే విరిక్తస్తు కోష్ణం నాగరశైః శృతమ్. 142
పిబేదంబు తతః పేయాం యూషం కౌలత్థకం తతః,

వ్యా. పైజెప్పిన ఘృతములను ఉదరరోగి త్రాగినవెంటనే పేయమను గంజినైనను, పాలనైనను, మధురముగ నుండుమాంసరసమునైనను, అనుపానముగ త్రాగవలయును. పిదప ఘృతము జీర్ణమై విరేచనముచేత దోషము వెడలినవెనుక శుంఠిని జేర్చి కాచబడి గోరువెచ్చగనుండు నీళ్లను త్రాగవలయును. పిమ్మట పేయమనుగంజినైనను, ఉలవలను చేర్చి సిద్ధముచేయబడినయూషము (కట్టు) నైనను, త్రాగవలయును. (ఇచ్చట ఘృతపానము చేసినవెంటనే కఫమునందు పేయమును, పిత్తమునందు పాలను, వాతమునందు మాంసరసమును ఆహారమున కనుపానముగ ప్రకృతిని యగ్నిని యనుసరించి త్రాగవలయునని కొందరియభిప్రాయము.)

ఘృతపానక్రమము.

మూ. పిబేద్రూక్షః త్ర్యహం త్వేవం పయోను ప్రతిభోజితః. 143
(భూయో వా ప్రతిభోజితః)
పునః పునః పిబేత్సర్పిః ఆనుపూర్వ్యా తథైవ చ,
కృతాన్యేతాని సిద్ధాని విదధ్యాత్ కుశలో భిషక్. 144
గుల్మానాం గరదోషాణాం ఉదరాణాం చ శాన్తయే,

వ్యా. స్నిగ్ధముగాక మిక్కిలి రూక్షమైన శరీరముగలవాడు పైజెప్పినరీతిగ పైవివరింపబడిన ఘృతయోగములను ఉపయోగించుచు పైజెప్పిన ఆనుపూర్వి ననుసరించి మాంసరసాదులను మాత్రము పానముచేయించవలయును. (అనగా మూడుదినములు ఘృత పానముచేసి పిదప మూడుదినములవరకు మాంసరసాదులను త్రాగవలయును. మరల ఘృత పానమును రసపానమునుచేసినచో ఉదరరోగములు శాంతినొందును.)

ఇత్తెరంగున పైజెప్పిన ఘృతయోగములను గుల్మమునకును, దూషీవిషములకును, ఉదరరోగములకును, శాంతికొరకు పలుమారుపయోగించునది. ఇచ్చట "రూక్షః" అని చెప్పుటచేత కేవలము రూక్షకోష్ఠులకే ఈఘృతయోగము నుపయోగింపదగునుగాని స్నిగ్ధ కోష్ఠులకు అర్హముకాదని తెలిసెడి.

ఆనాహహరఘృతము.

మూ. పీలుకల్కోపసిద్ధం వా ఘృతమానాహభేదనమ్. 145
గుల్మఘ్నం నీలినీసర్పిః స్నేహం వా మిశ్రకం పిబేత్,

వ్యా. మరియు గోగువిత్తులను కల్కముచేసి సిద్ధముచేయబడిన ఘృతము నుపయో గించినను కడుపుబ్బరమును హరించును. (ఈయోగమున ద్రవమును చెప్పియుండలేను, కావున ఘృతమునకు నాల్గింతలు జలమును, పీలుకల్కము నాల్గవపాలును గూర్చి ఘృత మును సిద్ధముచేయునది.)

మరియు గుల్మచికిత్సితమున చెప్పబడిన గుల్మహార నీలినీఘృతంబునైనను, మిశ్రక స్నేహమునైనను సేవించినచో ఉదరరోగికి కడుపుబ్బరము శాంతినొందును.

దోషశేషమున నుపయోగింపదగిన యోగములు.

మూ. క్రమాన్నిర్హృతదోషాణాం జాఙ్గలప్రతిభోజినామ్. 146
దోషశేషనివృత్త్యర్థం యోగాన్వక్ష్యామ్యతః పరం,

వ్యా. పైజెప్పబడిన ఘృతాదిప్రయోగములచే క్రమముగ దోషములు బైట వెడలి జాంగలమాంసాదులు భుజించి కొంచెముగ శరీరమునకును, అగ్నికిని,బలముకలవారికి విరేచనములచే దోషము పూర్తిగ వెడలక,కొంచెము నిలిచియున్నయెడ అట్టిదోషశేషము నివర్తించుటకై తగినయోగములు ఈక్రింద వివరింపబడును.

ఉదరరోగహరచిత్రకాదికల్కములు.

మూ. చిత్రకామరదారుభ్యాం కల్కం క్షీరేణ నా పిబేత్. 147
మాసంయుక్తస్తథా హస్తిపిప్పలీవిశ్వభేషజం,
విడంగం చిత్రకం దన్తీ చవ్యం వ్యోషం చ తైః పయః. 148
కల్కైః కోలసమైః పీత్వా ప్రవృద్ధముదరం జయేత్,

వ్యా. చిత్రమూలము, దేవదారుచెక్క, ఈరెంటిని కల్కముచేసి యావుపాలలో కలిపి యొకమాసము త్రాగవలయును. మరియు గజపిప్పళ్లు, శుంఠి ఈరెంటిని కల్కము జేసి పాలతో త్రాగవలెను. వాయువిడంగములు, చిత్రమూలము, దంతి, చవ్యము, త్రికటుకములు, వీనిని ప్రత్యేక మొక్కొక్కదానిని కోలము (అర్ధకర్షము) పరిమాణము వంతున చేర్చి కల్కముచేసి ఆకల్కమును, నాలుగుపలములపాలలో చేర్చి, నాల్గింతలు నీళ్లుపోసి క్షీరపాకవిధిగ పక్వముచేసి త్రాగినచో మిక్కిలి వృద్ధినొందిన యుదరము లన్నియు శమించును.

ఉదరహరత్రిఫలాదికషాయము.

మూ. పిబేత్కషాయం త్రిఫలాదన్తీరోహితకైశ్శృతమ్. 149
వ్యోషక్షారయుతం జీర్ణే రసైరద్యాత్తు జాఙ్గలైః,

వ్యా. త్రిఫలములు, దంతివేళ్లు, ములుమోదుగ, వీనిని సమభాగములుగ జేర్చి విధ్యుక్తప్రకారముగ కషాయముకాచి, అందు త్రికటుకచూర్ణమును యవక్షారమును చేర్చి త్రాగి, జీర్ణమైనపిదప జాంగలమాంసరసముమ జేర్చి యాహారమును భుజింపవలెను.

ఉదరహారములగు కొన్నియుపాయములు.

మూ. మాంసం వా భోజనం భోజ్యం సుధాక్షీరఘృతాన్వితమ్. 150
క్షీరానుపానం గోమూత్రేణాఽభయాం వా ప్రయోజయేత్,

వ్యా. జెముడుపాలను జేర్చి పైజెప్పినవిధముగ క్షీరమును పక్వముచేసి యందుండి సిద్ధముచేయఁబడిన ఘృతమును మాంసమునందును అన్నాద్యాహారమునందును జేర్చి ప్రతి

దినంబును భుజించునది. లేక కరకకాయలచూర్ణమును గోమూత్రమున కలిపి త్రాగి ఆవు పాలను వెంటనే త్రాగవలెను.

మూ. సప్తాహం మాహిషం మూత్రం క్షీరం చాఽనన్నభుక్పిబేత్. 151
మాసమౌష్ట్రం, పయశ్ఛాగం, త్రీన్ మాసాన్ వ్యోషసంయుతం,

వ్యా. ఏడుదినములు అన్నమును వర్జించి గేదెమూత్రమును గేదెపాలను త్రాగవలెను. లేక నెలదినములు అన్నమును వర్జించి యొంటెపాలను త్రాగుచు అదే ఆహారముతో నుండవలెను. లేక మేకపాలలో త్రికటుకచూర్ణమును కలిపి త్రాగుచు అన్నమును వదలి మూడుమాసములవరకు నుండవలెను.

ఉదరమున సహస్రహారీతక్యాద్యుపయోగము.

మూ. హారీతకీసహస్రం వా, క్షీరాశీ వా శిలాజతు. 152
శిలాజతువిధానేన గుగ్గులుం వా ప్రయోజయేత్,
శృఙ్గిబేరార్ద్రకరసః పానే క్షీరసమో హితః. 153
తైలం రసేన తేనైవ సిద్ధం దశగుణేన వా,
దన్తీద్రవన్తీఫలజం తైలం దూష్యోదరే హితమ్. 154
శూలానాహవిబన్ధేషు మస్తుయూషరసాదిభిః,

వ్యా. వేయికరకకాయలను (గోమూత్రమున భావనజేసి ఆవుపాలను అనుపానముగ జేసికొని యుదరరోగి సేవించవలయును. లేక శుద్ధిచేయబడిన శిలాజితువును సేవించుచు పాలను త్రాగుచుండవలయును. శుద్ధిచేయబడిన గుగ్గిలము శిలాజితువిధానము ననుసరించి క్షీరపానము జేయుచు నుపయోగింపవలయును. అల్లముయొక్కయు శుంఠియొక్క స్వరసమును క్షీరమునకు సమభాగముగ జేర్చి త్రాగినను నుదరరోగమున హితకరము. లేక తైలమునందు అల్లపురసమును పదింతలు చేర్చి పక్వముచేసియైనను, దూష్యోదరమున నుపయోగించనగును. మరియు నేపాళపుగింజలను, యెలుకచెవియాకును చేర్చి తైలమును సిద్ధముచేసి దూష్యోదరమున నుపయోగించుట యుక్తముగనుండును. (ఇచ్చట హారీతకీయోగమున వాగ్భటాచార్యులు "హారీతకీసహస్రం వా గోమూత్రేణ పయోనుపః" అని చెప్పియుండుటచేత కరకకాయలను గోమూత్రమున భావనచేసి యుపయోగించవలయునని భావము.) ఇచ్చట దూష్యోదరము అని సన్నిపాతోదరమని యర్థము. మరియు పైజెప్పిన తైలము శూలము, ఆనాహము, మలబద్ధకము, నీరోగనులయందు పెరుగుమీది తేట, యూషము, మాంసరసము మున్నగువానితో గూర్చి నుపయోగించునది.

అభ్యంగనాది తైలములు.

మూ. సరలామధుశిగ్రూణాం బీజేభ్యో మూలకస్య చ. 155
తైలాన్యభ్యఙ్గపానార్థం శూలఘ్నాన్యనిలోదరే,

వ్యా. సరళదేవదారుయొక్కయు,యెఱ్ఱమునగయొక్కయు, ముల్లంగియొక్కయు, విత్తులనుండి తీయబడిన తైలములను వాతోదరమునందు అభ్యంగనమునకును, పానమునకును నుపయోగించినచో వాతహరముగ నుండును.

ఉదరములయం దవస్థావిశేషమున ఆసవాద్యుపయోగము.

మూ. స్తైమిత్యారుచిహృల్లాసే మన్దేఽగ్నౌ మద్యపాయ చ. 156
అరిష్టాన్దాపయేత్ క్షారాన్ కఫస్త్యానస్థిరోదరే,
(శ్లేష్మణో విలయార్థం తు దోషం వీక్ష్య భిషగ్వరః). 157

వ్యా. ఉదరము చలింపకుండుట, అరుచి, హృల్లాసము, అగ్నిమాంద్యము ఇవి కలవారును; మద్యపానము చేయు నలవాటుకలవారును; అరిష్టములను నుపయోగించుకొనవలయును. మరియు కఫము ఘనీభవించి యుదరము కఠినముగ నున్నపుడు ఆట్టికఫము కరగి పలుచనగుటకు రోగియొక్కబలమును గమనించి క్షారముల నుపయోగించనగును.

ఉదరరోగమునకు పిప్పల్యాదిక్షారము.

మూ. పిప్పలీం తిల్వకం హిఙ్గు నాగరం హస్తిపిప్పలీం,
భల్లాతకం శిగ్రుఫలం త్రిఫలాకటురోహిణీమ్. 158
దేవదారు హరిద్రే ద్వే సరలాతివిషే వచామ్ (స్థిరామ్),
కుష్ఠం ముస్తం తథా పఞ్చ లవణాని ప్రకల్ప్య చ. 159
దధిసర్పిర్వసామజ్జతైలయుక్తాని దాహయేత్,
అన్తర్ధూమమతః క్షారాత్ బిడాలపదకం పిబేత్. 160
మదిరాదధిమణ్డోష్ణజలారిష్టసురాసవైః,
హృద్రోగం శ్వయథుం గుల్మం ప్లీహార్శోజఠరాణి చ. 161
విషూచికాముదావర్తం వాతాష్ఠీలాఞ్చ నాశయేత్,

వ్యా. పిప్పళ్లు, లొద్దుగుపట్ట, ఇంగువ, శుంఠి, గజపిప్పళ్లు, జీడిగింజలు, మునగవిత్తులు, త్రిఫలములు, కటుకరోహిణి, దేవదారుచెక్క, పసుపు, మ్రానిపసుపు, సరళదేవదారుపట్ట, అతివస, వస,చెంగల్వకోష్టు, తుంగగడ్డలు, పంచలవణములు వీనినన్నిటిని సమ

భాగములుగ కూర్చి అందు పెరుగు, నెయ్యి, వస, మజ్జ, నువ్వులనూనె వీనినన్నిటిని పై జెప్పినయౌషధముల కల్కము ముద్ద యగునంతపరిమాణమున చేర్చి యొకకుండలో బోసి పైన మూతమూసి బిగించి ప్రొయ్యిమీద నునిచి క్షారమగునట్లు వంటవేయునది. పక్వమైన యాక్షారమును అన్నమును భుజించినపిదప కర్షప్రమాణము ఈక్రిందచెప్పిన యనుపానములతో సేవించునది. మద్యము, పెరుగుమీదితేట, వేడినీళ్లు, అరిష్టములు, ఆసవములు వీనిలో నొకదానితో పైక్షారమును కూర్చి అగ్నిబలాద్యనుసారముగ త్రాగునది. దీనివలన హృద్రోగము, శోఫ, గుల్మము, ప్లీహము, అరోచకరోగము, ఉదరరోగము, విషూచి, ఉదావర్తము, వాతాష్ఠీల అను నీరోగముల నన్నిటిని హరించును.

జలోదరమునకు క్షారవటకములు.

మూ. క్షారం చాజకరీషాణాం స్రుతం మూత్రైర్విపాచయేత్. 162
కార్షికం పిప్పలీమూలం పఞ్చైవ లవణాని చ,
పిప్పలీం చిత్రకం శుంఠీం త్రిఫలాం త్రివృతాం వచామ్. 163
ద్వౌ క్షారౌ సాతలాం దన్తీం స్వర్ణక్షీరీం విషాణికాం,
కోలప్రమాణాం వటికాం పిబేత్సౌవీరసంయుతామ్. 164
శ్వయథావవిపాకే చ ప్రవృద్ధే చ దకోదరే,

వ్యా. మేకపెంటికలను కాల్చి క్షారముచేసి యాక్షారమును, గోమూత్రమున కలిపి తేటద్రవమును తీసికొని ఈద్రవమునందు మోడి, పంచలవణములు, పిప్పళ్లు, చిత్రమూలము, శుంఠి, త్రిఫలములు, తెగడ, వస, సర్జక్షారము, యవక్షారము, సంబరేణి, నేపాళపువిత్తులు, స్వర్ణక్షీరి (కంకుష్ఠము) ఒద్ది వీనినన్నిటిని ప్రత్యేకము ఒక్కొక్కకర్షము వంతున చేర్చి చూర్ణముచేసి ఈచూర్ణమును పైచెప్పిన గోమూత్రక్షారమున కలిపి ముద్ద యగునట్లు పక్వముచేయునది. ఆయౌషధమును రేగుపండంత మాత్రలనుచేసి సౌవీరకమును అనుపానముగజేసి పూటకొకటివంతున సేవించినయెడ శోఫము, అజీర్ణము హరించి మిక్కిలి వృద్ధిజెందినజలోదరము శాంతినొందును.

ఉదరములయందు యవాగ్వాదిఆహారము.

మూ. భావితానాం గవాం మూత్రే షష్టికానాం తు తండులైః. 165
యవాగూం పయసా సిద్ధాం ప్రకామం భోజయేన్నరం,
పిబేదిక్షురసం చాను జఠరాణాం నివృత్తయే. 166
స్వం స్వం స్థానం వ్రజన్త్యేవం తథా పిత్తకఫానిలాః,

వ్యా. అరువదినాళ్లసంబావుబియ్యమును గోమూత్రమున భావనచేసి యెండ నెండించి ఆయాబియ్యమును పాలతోఁజేర్చి యవాగువును పక్వముచేసి తృప్తిగ త్రాగి వలసినచో చెరకురసమును అనుపానముగ త్రాగినయెడ ఉదరవ్యాధులు నివర్తించి ప్రకోపము నొందియున్నవాతకఫపిత్తము వానివానిస్థానములయందు జేరును.

ఉదరములయం దుపయోగింపదగిన శాకాదులు.

మూ. శఙ్ఖినీ స్నుక్ త్రివృద్దన్తీచిరిబిల్వాదిపల్లవైః 167
శాకం గాఢపురీషాయ ప్రాగ్భక్తం దాపయేద్భిషక్,
(త్రివృతాశంకినీదన్తీసుధాపూతీకపల్లవైః,
శాకం పక్త్వా ప్రయుంజీత ప్రాగ్భక్తం గాఢవర్చసే.)
తతోఽస్మై శిథిలీభూతవర్చోదోషాయ శాస్త్రవిత్. 168
దద్యాన్మూత్రయుతం క్షీరం (క్షారం) దోషశేషహరం శివం,

వ్యా. కడిల, జెముడు, తెగడ, దంతి, కానుగ వీనియొక్క లేతచిగుళ్లను శాకముగ పక్వముచేసి ఉదరరోగికి పురీషము పిష్టముకట్టియుండినయెడ ఆహారమును భుజించుటకుమునుపు తినిపించవలయును. అది జీర్ణమై మలము సడలినపిదప మూత్రముతోఁగూడిన పాలనైనను, పైజెప్పబడిన క్షారమునైనను, త్రాగించినచో ఉదరరోగమునందలి దోషశేషము పూర్తిగ హరించును.

బిల్వక్షారతైలము.

మూ. పార్శ్వశూలముపస్తంభం హృద్గ్రహం చాపి మారుతం,
జనయేద్యస్య తం తైలం బిల్వక్షారేణ పాయయేత్. 169

వ్యా. ఉదరరోగికి వాతము ప్రకోపించి ప్రక్కనొప్పిని, స్తబ్ధత్వము, హృదయము పట్టుకొనినట్లుండుట, ఈయుపద్రవములు కల్గించినయెడ బిల్వకాయలను కాల్చి క్షారముచేసి యాక్షారోదకమున తైలమునకు నాల్గింతలు చేర్చి పక్వముచేసి యాతైలమును త్రాగించవలయును.

ఉదరహరక్షారతైలములు.

మూ. తథాగ్నిమన్థశ్యోనాకపలాశతిలనాలజైః. 170
బలాకదల్యపామార్గక్షారైః ప్రత్యేకశః స్రుతైః,
తైలం పక్త్వా భిషగ్దద్యాత్ ఉదరాణాం ప్రశాన్తయే. 171
నివర్తతే చోదరిణాం హృద్గ్రహశ్చానిలోద్భవః,

వ్యా. కూరనెల్లి, దుండిగము, మోదుగ, నువ్వుచెట్టుకాడలు, చిట్టాముట్టి, అరటి, ఉత్తరేణి వీనిని వేరువేరుగ క్షారముచేసి యాక్షారోదకమును జేర్చి తైలమును పక్వము చేసి యాక్షారతైలమును, ఉదరములు శమించుటకై త్రాగవలయును. ఈతైలపానము వాతముచే కల్గిన రొమ్ముపట్టువదలి యుదరము శాంతమగును.

ఇచ్చట క్షారపాకవిధి యిట్లెరుంగునది:—క్షారముచేయవలసి ఉత్తరేణి మున్నగు వానిని నిప్పున కాల్చి బూడిదచేసి యాభస్మమునకు నాల్గింతలు నీళ్లుపోసి నూరి యొక పాత్రమున వైచి యొకరాత్రియంత మూసియునిచి మరునాడుదయమున పైతేటనీటిని గ్రహించునది. ఇదియే క్షారకల్పనము. ప్రకృతమున క్షారముచేయతలచిన కూరనెల్లి మొదలగువానిని పైజెప్పినవిధముగ క్షారోదకమును సిద్ధముచేసికొని తైలమునకు నాల్గింతలు చేర్చి విధ్యుక్తప్రకారము చేయునది.

ఉదరములకు ఏరండతైలము.

మూ. కఫే వాతేన పిత్తేన తాభ్యాం వాఽప్యావృతేఽనిలే. 172
బలినః స్వౌషధయుతం తైలమైరణ్డజం హితం,

వ్యా. ఉదరరోగికి కఫము వాతముచేనైనను, పిత్తముచేనైనను, ఆవరింపబడి యున్నను లేక పిత్త-కఫములచే వాతము అడ్డగింపబడినను బలశాలియగునట్టిరోగి ఆయా దోషములను హరించునౌషధములతో కూడినయాముదము నుపయోగించుట చాల హితము.

ఉదరరోగము వస్తిప్రయోగము.

మూ. సువిరిక్తో నరో యస్తు పునరాధ్మాపితో భవేత్. 173
సుస్నిగ్ధైరమ్లలవణైః నిరూహైస్తముపాచరేత్,
సోప స్తమ్భోఽపి వా వాయురాధ్మాపయతి యం నరమ్. 174
తీక్ష్ణైః సక్షారగోమూత్రైర్వస్తిభిస్తముపాచరేత్,

వ్యా. ఉదరరోగి విరేచనమునకై యౌషధము నుపయోగించినపుడు చక్కగ విరేచనమైనను, మరల కడుపు మునుపటివలె యుబ్బరించియున్నయెడ స్నేహద్రవ్యముల తోడను, అమ్లలవణములతోడను కూడిన నిరూహవస్తులచే వాని నుపచరించవలయును.

మరియు కఫముచే నిరోధింపబడినవాతము ఉదరమును మరల నుబికించినచో క్షారముతోడను గోమూత్రముతోడను కూడిన తీక్ష్ణమైన వస్తులచే రోగి నుపచరించ వలయును.

ఉదరరోగమున విషప్రయోగము.

మూ. క్రియాంతివృత్తే జఠరే త్రిదోషే చాప్రశామ్యతి. 175
జ్ఞాతీన్ ససుహృద్దారాన్ బ్రాహ్మణాన్ నృపతీన్ గురూన్,
అనుజ్ఞాప్య భిషక్కర్మ విదధ్యాత్సంశయం బ్రువన్. 176
అక్రియాయాం ధ్రువోమృత్యుః క్రియాయాంసంశయోభవేత్,
ఏవమాఖ్యాయ తస్యేదమనుజ్ఞాతః సుహృద్గణైః. 177
పానభోజనసంయుక్తం విషమస్మై ప్రయోజయేత్,

వ్యా. ఉదరవ్యాధి కుక్షియందు జలము పుట్టుటవలన సామాన్యౌషధములకు అసాధ్యముగనున్నను, సన్నిపాతోదరము అసాధ్యస్థితి నున్నపుడును, వైద్యుడు రోగికి సంబంధించినజ్ఞాతులను, బంధువులను, స్నేహితులును, భార్య మున్నగువారిని, బ్రాహ్మణులను, ప్రభువులను, గురువులను వీరి నందరినిచేర్చి వారితో రోగి సంశయావస్థను నిట్లు చెప్పవలయును:—"ఈరోగికి ఇట్టి యవస్థయందు క్రూరమైనచికిత్స చేయకున్నచో చావు తప్పదు. విషప్రయోగము మున్నగు క్రూరచికిత్సను నాచరించినచో నొకవేళ బ్రతుకవచ్చును. కావున మరణము సంశయమౌను అని" వారికందరకును నచ్చచెప్పి వారియనుమతి వడసి రోగికి అన్నపానముల సంతృప్తిగ జేసి ఈక్రింద జెప్పబడినవిధముగ విషమును ప్రయోగింపవలయును. (ఇచ్చట జ్ఞాతులు మున్నగువారి నడిగి యనుమతివడయుటచే నొకవేళ రోగి మృతిజెందినను వైద్యునకు నపయశస్సు తప్పిపోవును. రాజానుమతి వడయుటవలన రాజదండనయు తప్పిపోవునని తెలియునది.)

ఉదరములయందు విషోపయోగమున గల్గుఫలము.

మూ. యస్మిన్వా కుపితస్సర్పో విసృజేద్ధి ఫలే విషమ్. 178
భోజయేత్తదుదరిణం ప్రవిచార్య భిషగ్వరః,
తేనాస్య దోషసంఘాతః స్థిరో లీనో విమార్గగః. 179
విషేణాశు ప్రమాథిత్వాత్ ఆశు భిన్నః ప్రవర్తతే,

వ్యా. సర్పము మిక్కిలి కోపముకల్గి దేనినైనను నొకపండును కొరికి దానియందు విషమును విడచినచో వైద్యుడు దానిని గమనించి చక్కగ విచారించి ఆపండును గోసి రోగికి తినిపించవలయును. ఆవిషముచేత రోగికి ఉదరమునందు స్థిరముగ పాదుకొని లీనమై విషమమార్గములచేరి యుండుదోషసంచయము విషము మిక్కిలి ప్రమాథిగుణము కల్గినదికావున అట్టివిషముచే ఛేదింపబడి వెడలును. (ఇచ్చట "సర్పః ప్రకుపితః" అని

చెప్పుటవలన సర్పమునకు కోపముగలిగినప్పుడే విషము తీవ్రముగ నుండునని తెలియదగినది. మరియు ఇట్టి క్రూరవ్యాధులయందు సర్పము మున్నగువానికోరలకు సంబంధించిన దంష్ట్రావిషమునె యుపయోగింపదగియుండును. ఈవిషబలము తంత్రాంతరమున నిట్లు చెప్పబడియున్నది:—"దూష్యోదరే బద్ధగుదే క్షతాన్త్రేచ జలోదరే,అపి దంష్ట్రావిషస్యైవ ప్రయోగో వై విశోధనే.")

ఉదరమున విషప్రయోగానంతరనియమము.

మూ. విషేణ హృతదోషస్తం శీతామ్బు పరిషేచితమ్. 180
పాయయేత భిషగ్దుగ్ధం యవాగూం వా యథాబలం,
త్రివృన్మణ్డూకపర్ణ్యోశ్చ శాకం సయవవాస్తుకమ్. 181
భక్షయేత్కాలశాకం వా స్వ(సు)రసోదకసాధితం,
నిరమ్లలవణస్నేహం స్విన్నాస్విన్నమనన్నభుక్. 182

వ్యా. పైజెప్పినరీతిగ విషయోగముచేత రోగికి దోషము హరించినపిదప రోగికి చల్లనినీళ్లచే శరీరమునంతయు తడియునట్లు స్నానముచేయించి పాలనైనను, యవాగువునైనను, రోగియొక్క యగ్నిబలానుసారముగ త్రాగించవలయును. పిమ్మట తెగడ, వల్లారియాకు, యవశాకము, చక్రవర్తికూర, కరివేపాకు, అను నీశాకములను వానిస్వరసమును, జలమును కూడ చేర్చి వండి పులుపు, ఉప్పు, చమురు, వీనిని చేర్పక పక్వముచేసి ఒక్క నెలవరకు అన్నమును వదలి ఈయాకుకూరను తినవలయును.

ఉష్ట్రక్షీరోపయోగము.

మూ. మాసమేకం తతశ్చైవ తృషితః స్వరసం పిబేత్,
ఏవం వినిర్హృతే దోషే శాకైర్మాసాత్పరం తతః. 183
దుర్బలాయ ప్రయుంజీత ప్రాణభృత్కారభం పయః.

వ్యా. పైజెప్పినరీతిగ నొకమాసము శాకాహారము జేయుచు దప్పియైనపుడెల్ల పైజెప్పిన శాకముల స్వరసమునే త్రాగుచు కాలము గడుపవలయును. అట్టి యాహారము వలన దోషము హరించినపిదప రోగి బలహీనుడై యున్నయెడ బలకరమైన యొంటె పాలను నుపయోగింపవలయును.

బద్ధ-ఛిద్రోదరములయందు శస్త్రచికిత్స.

మూ. ఇదస్తు శల్యహర్తౄణాం కర్మ స్యాద్దృష్టకర్మణామ్. 184

వామం కుక్షిం మాపయిత్వా నాభ్యధశ్చతురఙ్గులం,
మాత్రాయుక్తేన శస్త్రేణ పాటయేన్మతిమాన్భిషక్. 185
విపాట్యాన్త్రం తతః పశ్చాద్వీక్ష్య బద్ధక్షతాన్త్రయోః,
సర్పిషాఽభ్యజ్య కేశాదీనవమృజ్య విమోక్షయేత్. 186
మూర్ఛనాద్యచ్చ సంమూఢమన్త్రం తచ్చ విమోక్షయేత్,
ఛిద్రాణ్యన్త్రస్య తు స్థూలైః దంశయిత్వా పిపీలికైః 187
బహుశః సంగృహీతాని జ్ఞాత్వా ఛిత్వా పిపీలికాన్,
ప్రతియోగైః ప్రవేశ్యాన్త్రం ప్రేయైః సీవ్యేద్వ్రణం తతః. 188

వ్యా. శస్త్రచికిత్సలయందు ఆరితేరి చక్కనియనుభవముగల శల్యతంత్రజ్ఞులు ఈక్రింద జెప్పబడు చికిత్సను చేయ నర్హులు. అట్టి కుశలులగువైద్యులు బద్ధగుదోదరమునందును, ఛిద్రోదరమునందును, రోగియొక్క నాభికి క్రిందిభాగమున నాలుగంగుళముల చోటు వదలి అంతకు క్రిందకుక్షియందు నెడమప్రక్క మిక్కిలి వాడిగల శస్త్రముచేత చీల్చవలయును. చీల్చినపిదప అంత్రములను చక్కగ గమనించి బద్ధముగను (శల్యములచే నడ్డుపరుపబడినది), క్షతముగను (శల్యాదులచే రంధ్రములు పడియుండునది), నుండు ప్రేవును గమనించి నేతితో తడిపి వెంట్రుకలు మున్నగువానినందుండి మెల మెల్లగ విడదీయవలయును. ప్రేవులనుసవరించి క్రిందుమీదుగలేక యథాస్థితముగ నుండునట్లు పదిలముగ నుంచవలయును. మరియు రంధ్రములు పడియున్న ప్రేగులను గమనించి యారంధ్రములసమీపమున గండుచీమలను విడచి యారంధ్రములుగలచోట కరిపించవలయును. పిదప చీమలు రంధ్రములను మూసికొనునట్లు గట్టిగ కరచికొనినపిదప చీమతలలను మాత్రము త్రుంచి ప్రేగును మునుపటివలె నుండునట్లునిచి సన్ననిసూదులచే తాను ఛేదించినగాయమును ఎప్పటివలె నుండునట్లు కుట్టవలయును.

జాతోదకోదరములయందు శస్త్రప్రయోగము.

మూ. యథా జాతోదకం సర్వం ఉదరం వ్యథయేద్భిషక్,
వామపార్శ్వే త్వధో నాభేః నాడీం దత్వా చ గాలయేత్. 189
విస్రావ్య చ విమృజ్యైతత్ వేష్టయేద్వాససోదరమ్,
తథా వస్తివిరేకాద్యైః మ్లానం సర్వం చ వేష్టయేత్. 190

వ్యా. మరియు వాతాద్యుదరములయందును ఉపేక్షించుటచే నుదకము జనించినపుడును పైజెప్పినరీతిగ నాభికి నాల్గంగుళములకు క్రిందిభాగమున కుక్షియందు వామ

భాగమున చీల్చి యాద్వారమునుండి నాడీయంత్రమును కుక్షిలోనికి ప్రవేశింపజేసి కుక్షిలో చేరియుండుజలమును స్రవింపజేసి, శుభ్రముగ తుడిచి యుదరమును సన్నని గుడ్డచే జుట్టవలెను. మరియు నేయుదరమందైనను వస్తిప్రయోగము విరేచనము మున్నగు చికిత్సల జేసినప్పుడును ఉదరము వాడిత్గ్గి యున్నపుడును ఇదేతీరున గుడ్డచే నుదరమును జుట్టవలెను. (అట్లుచేసినచో మరల నుదరము పైకి నుబ్బకుండునని భావము).

—జలోదరమున శస్త్రచికిత్సానంతరము ఆహారనియమము.—

మూ. నిస్సృతే లఙ్ఘితః పేయామస్నేహలవణాం పిబేత్,
అతః పరన్తు షణ్మాసాన్ క్షీరవృత్తిర్భవేన్నరః. 191
త్రీన్మాసాన్ పయసా పేయాం పిబేత్, త్రీంశ్చాపి భోజయేత్,
శ్యామాకం కోరదూషం వా క్షీరేణాఽలవణం లఘు. 192
నరస్సంవత్సరేణైవం జయేత్ ప్రాప్తం జలోదరం,

వ్యా. పైజెప్పినరీతిగ శస్త్రప్రయోగమువలన జలోదరమునందలి జలమంతయు నిశ్శేషముగ బైలువెడలిన పిదప రోగికి లంకణముచేయించి, స్నేహలవణముల కొంచెముగ జేర్చి పక్వముజేయబడిన పేయను త్రాగించవలెను. పిమ్మట నారుమాసములవరకును అన్నమును వర్జించి కేవలము ఆవుపాలను మాత్రము నాహారము చేయుచుండవలెను. పిమ్మట మూడుమాసములు ఆవుపాలను చేర్చి కాచబడిన పేయ యనుగంజిని త్రాగు చుండవలెను. అటుపిమ్మట మూడుమాసములు (ప్రాతవియగు) చామలనైనను కొఱ్ఱలనైనను కొంచెముగ నుప్పును స్నేహమును చేర్చి సిద్ధముచేయబడిన యన్నమును ఆవుపాలతో జేర్చి లఘువుగ భుజించవలెను. ఇత్తెరంగున నొకసంవత్సరకాలము పైజెప్పినరీతిగ పథ్యాహారము జేయుచున్నయెడ జలోదరము నివర్తించును.

—ఉదరములయందు క్షీరోపయోగప్రాశస్త్యము.—

మూ. ప్రయోగాణాం చ సర్వేషాం అనుక్షీరం ప్రయోజయేత్. 193
దోషానుబన్ధరక్షార్థం బలస్థైర్యార్థమేవ చ.
ప్రయోగాఽపచితాఙ్గానాం హితం హ్యుదరిణాం పయః. 194
సర్వధాతుక్షయార్తానాం దేవానామమృతం యథా,

వ్యా. వివిధములైన చికిత్సల జేసినను అన్ని ప్రయోగములయందును చికిత్సజేసిన వెంటనే ఆవుపాలను రోగి కుపయోగింపనగును. క్షీరోపయోగమువలన శమించిన దోష

ములు మరల ననువర్తింపకుండును. శరీరమునందలి బలము స్థిరముగ నేర్పడును. ఆయాచికిత్సాప్రయోగములచే శరీరమునందలి రక్తమాంసములు శుష్కించి ధాతువులన్నియు బలముడిగి క్షీణించియున్నపుడు రోగులకు పాలు దేవతల కమృతమునుబోలె బలకరమై యుండును. కావున ముఖ్యముగ నుదరరోగముచే బాధితులకు క్షీరోపయోగము చాల ప్రశస్తమని భావము.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్రశ్లోకాః:—

మూ. హేతుం ప్రాగ్రూపమష్టానాం లిఙ్గం వ్యాససమాసతః,
ఉపద్రవాన్ గరీయస్త్వం సాధ్యాఽసాధ్యత్వమేవ చ. 195
జాతాఽజాతామ్బులిఙ్గాని చికిత్సాం చోక్తవానృషిః,
సమాసవ్యాసనిర్దేశైః ఉదరాణాం చికిత్సితే. 196

వ్యా. ఎనిమిదివిధములైన యుదరములకారణములును, పూర్వరూపములును సంగ్రహవిస్తరరూపముగను, వాని ఉపద్రవములు, వానిబలత్వతారతమ్యము, సాధ్యాఽసాధ్యః భాగము, జాతోదక-అజాతోదక లక్షణములు, వానిచికిత్స ఇవి యన్నియు సంగ్రహ-విస్తరనిర్దేశరూపముగ నీయుదరచికిత్సాధ్యాయమున ఋషివర్యులగు నగ్నివేశులచే వివరింపబడినది.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, చికిత్సాస్థానే
ఉదరచికిత్సితం నామ త్రయోదశోఽధ్యాయః

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున నుదరచికిత్సితమనునది త్రయోదశాధ్యాయము సమాప్తము.

చతుర్దశాధ్యాయము.

అవతరణిక:—అర్శోరోగము ఉదరరోగమునుబోలె త్రిదోషజన్యము. మరియు బద్ధగుదోదరనిదానమున "ఉదావర్తైస్తథాఽర్శోభిః......జనయన్త్యుదరం తతః." (అధ్యాయము. ౧౩. శ్లో. ౩౯.) అని అర్శస్సు బద్ధగుదోదరమునకు నిదానముగ జెప్పబడినది. కావున అట్టిసంబంధమునుబట్టి యుదరరోగచికిత్సానంతరము అర్శశ్చికిత్సితము చెప్పబడును:—(ఈయధ్యాయము చరకప్రతిసంస్కృతము.)

మూ. అథాఽతోఽర్శశ్చికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ఉదరరోగచికిత్సితమును భగవానుడగు నాత్రేయు డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండ వివరించి చెప్పెదనని యర్థము.

అర్శోరోగము నుద్దేశించి యగ్నివేశుని ప్రశ్నము.

మూ. ఆసీనం మునిమవ్యగ్రం కృతజాప్యం కృతక్షణం,
పృష్టవానర్శసాం యుక్తం (ముక్తిం) అగ్నివేశః పునర్వసుః. 3

వ్యా. ఇతరకార్యాసక్తిలేక జపతపంబుల దీర్చికొని యుక్తమైన సమయమున సుఖముగ గూర్చొనియున్న మునివర్యుడైన యాత్రేయులను పునర్వసువను నామాంతరముకల యగ్నివేశులు అర్శోరోగములకు సంబంధించిన ప్రకోపకారణము మున్నగువిషయముల నరయుటకై వివరించి చెప్పుమని యడిగెను.

అర్శోరోగవిషయవిభాగము.

మూ. ప్రకోపహేతుం సంఖ్యానం స్థానం లిఙ్గం చికిత్సితం,
సాధ్యాఽసాధ్యవిభాగం చ తస్మై తన్మునిరబ్రవీత్. 4

వ్యా. అర్శస్సులయొక్క యుత్పత్తికారణములు, సంఖ్య, స్వరూపము, లక్షణములు, చికిత్స, సాధ్య-అసాధ్యవిభాగము అను నీవిషయములను అగ్నివేశునకు ఆత్రేయమహర్షి యిట్లు చెప్పెను.

అర్శోరోగభేదవివరణము.

మూ. ఇహ ఖల్వగ్నివేశ! ద్వివిధాన్యర్శాంసి—కానిచిత్ సహజాని, కానిచిజ్జాతస్యోత్తరకాలజాని. తత్ర బీజం గుదవలీబీజోపతప్త మాయతనమర్శసామ్ సహజానామ్. తత్ర ద్వివిధో బీజోపతప్తౌ హేతుః—మాతాపిత్రోరపచారః, పూర్వకృతం చ కర్మ; తథాఽన్యేషామపి సహజానాం వికారాణామ్. తత్ర సహజాని సహజాతాని శరీరేణ, అర్శాంసీత్యధిమాంసవికారాః. 5

వ్యా. ఓయగ్నివేశా! అర్శస్సులు కొన్ని సహజములును (పుట్టుకతో కూడ జనించినవి), కొన్ని మనుజుడు పుట్టినవెనుక కొంతకాలమునకు మిథ్యాహారవిహారాదులవలన ప్రకోపమునొందిన వాతాదిదోషములచే కల్గినవియునై రెండుతెరంగుల నుండును. (అర్శ

స్సులు సహజములనియు, దోషజములనియుఁ రెండువిధములని యర్థము.) అందు శరీరోత్పత్తికి కారణమైన (తల్లిదండ్రుల) శుక్రార్తవరూపమైన బీజమునందలి గుదవలీప్రారంభక బీజభాగము తల్లిదండ్రుల మిథ్యాహారవిహారాదులచే ప్రకుపితములైన వాతాదిదోషములచే దుష్టమైయుండినయెడ అట్టిబీజభాగముతోఁగూడిన శుక్రార్తవరూపమైన బీజములు సహజార్శస్సులకు కారణమగును. అట్టి గుదవలీబీజభాగము దుష్టమగుటకు తలిదండ్రులు మిథ్యాహారవిహారరూపమైన యపచారముచేయుటయు, జన్మము నెత్తునట్టి యాపురుషుడు ముందటిజన్మమున జేసిన (సహజార్శోనిర్వర్తకమైన) కర్మవిశేషంబును కారణమగును.) అందు జన్మాంతరకృతకర్మవిశేషము అల్పబలముగ నున్నచో తలిదండ్రులయపచారము నపేక్షించి అట్టియపచారమువలన బలిష్ఠమై, వళులను గల్గించు బీజభాగమును చెరచుటకు సమర్థమగును. ఆటుగాక జన్మాంతరకర్మము మిక్కిలి బలిష్ఠముగ నుండునెడ తలిదండ్రులయపచారము నపేక్షింపకయే స్వతంత్రముగ కారణమగును.)

మరియు పైజెప్పిన బీజభాగదుష్టికారణములైన తల్లిదండ్రులయపచారంబును జన్మాంతరకృతకర్మవిశేషంబును కేవలము అర్శస్సులకే కాక యితర సహజరోగములకును కారణములగును. అట్టిరోగము లెవ్వియైనను పైజెప్పినరీతిగ బీజదోషమునంజేసి జన్మకాలముననే శరీరమున సంక్రమించి శరీరముతో గూడ పుట్టుటంజేసి సహజములని చెప్పబడును. అందు అధిమాంసరూపమై గుదవళులయందు మామూలుగ నుండవలసిన దానికన్న నధికముగ మాంసము పెరిగియుండునది అర్శస్సు లనబడును. (మాంసాంకురము లనుట.)

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—లోకమున గర్భోత్పత్తికి తలిదండ్రులశుక్రార్తవము ప్రధాన (ఉపాదాన)కారణమగును. అట్టి శుక్రశోణితములు భుజింపబడు మధురాదిషడ్రసభూయిష్ఠమైన యాహారముచే రసరక్తాదిధాతుక్రమముగ సంభవించును. ఈ విషయమునే వాగ్భటాచార్యు లిట్లుపదేశించిరి:—"సారస్తు సప్తభిర్భూయో యథా స్వం పచ్యతేఽగ్నిభిః, రసాద్రక్తం తతో మాంసం మాంసాన్మేదస్తతోఽస్థి చ, అస్థ్నో మజ్జా తతశ్శుక్రం శుక్రాద్గర్భః ప్రజాయతే." (అ. హృ. శా. అ. 3.) అట్టి గర్భోత్పాదకబీజమగు శుక్రశోణితసముదాయమునందు శరీరమునందలి యంగప్రత్యంగములలో నాయాయవయవవిశేషములగల్గించు సుసూక్ష్మాంశములు చేరియుండును. అట్టి బీజములో నేయవయవమును గల్గించు సూక్ష్మభాగము తల్లిదండ్రుల మిథ్యాహారవిహారములంజేసి ప్రకుపితములైన వాతాదిదోషములచే దుష్టమగునో అట్టి సూక్ష్మభాగముతో గూడిన బీజముచే గల్గినశిశువుకు ఆయంగమునకు సంబంధించినరోగము పుట్టుకతోడనే

తప్పక సంభవించును. ఈవిషయము శారీరమున నిట్లు చెప్పబడినది:—"యస్య యస్య హ్యావయవస్య బీజే బీజభాగే వా దోషాః ప్రకోపమాపద్యన్తే తం తమవయవం వికృతి రావిశతి." (చరక. శా. అ. ౪. సూ. ౪౫.) మరియు జనించు ప్రాణిపూర్వజన్మమున నేవ్యాధిజనించుటకు కారణభూతమగుకర్మమును జేసియుండునో అట్టి కర్మపరిపాకవశమునం జేసియు మనుజులకు పుట్టుకతోడనే ఆయారోగములు సంభవించును.

పైజెప్పినరీతిగ బీజదోషంబును పూర్వజన్మకృతకర్మంబును సహజదోషముల కన్నింటికిని కారణములగును. ప్రకృతమున గుదవళ్యారంభకబీజభాగము వాతాదిదోషదుష్టమగుటచేతను కర్మపరిపాకవశమునంజేసియు పుట్టుకతో గూడ నర్శోరోగము జనించినచో నయ్యది సహజార్శోరోగమని పేరొ్కనంబడును. అర్శోరోగహేతువగు కర్మవిశేష మిట్లు తంత్రాంతరమున జెప్పబడినది:—"దత్వాతు వేతనం యోఽధ్యేత్యాదాయాపిచ వేతనమ్, అధ్యాపయేచ్చ జుహుయాత్ జపేద్వార్శోయుతో భవేత్." జీతమిచ్చి వేదాధ్యయనముచేసినను, అధ్యయనము పాఠముచెప్పినను, కూలికి హోమముచేసినను అర్శోరోగము సంభవించునని భావము. ఇత్తెరంగున సహజార్శోరోగమునకు తలిదండ్రుల బీజదోషంబును జన్మాంతరకృతకర్మవిశేషంబును కారణములని నిరూపింపబడినది.

అర్శోరోగము జనించుస్థానములు, దూష్యములును.

మూ. సర్వేషాం చ అర్శసాం క్షేత్రం—గుదస్యాఽర్ధపఞ్చమాఙ్గుళావకాశే త్రిభాగాన్తరాస్తిస్రో గుదవళయః (క్షేత్రమితి దేశః), కేచిత్తు భూయాంసమేవ దేశముపదిశన్త్యర్శసామ్— శిశ్నమపత్యపథం గళతాలుముఖనాసికాకర్ణాఽక్షివర్త్మాని త్వక్చ. తదస్త్వధిమాంసదేశతయా, గుదవళీజానాం (ని) త్వర్శాంసీతి సంజ్ఞా తన్త్రేఽస్మిన్. సర్వేషాం చ అర్శసాం అధిష్ఠానం— మేదో మాంసం త్వక్చ. 6

వ్యా. నాల్గున్నర అంగుళము పరిమాణముకల గుదస్థానమునందలి యట్టి గుదపరిమాణములో మూడవవంతు (ఒకటిన్నరఅంగుళము) పరిమాణము మధ్యభాగము (ఒక్కొక్కదానికి) కలవళులు (ముడతలు) మూడును, పైజెప్పిన (నిజ-ఆగంతు) అర్శస్సులు జనించుటకు స్థానముగ నుండును. కొందరాచార్యులు శిశ్నంబును, ప్రసూతిమార్గంబును, కుత్తుకయు, తాలువులును, నోరును, నాసికయు, చెవులును, కనురెప్పలును, శరీరమునందలి

త్వక్కును అర్శస్సులు జనించుటకు స్థానములగునని యనేకస్థానముల జెప్పెదరు. అపత్య మార్గాదిస్థానముల బుట్టినవి కేవలము అధిమాంసములు (మాంసపుమొలకలు) అనియు, గుదస్థానమునందలి వళులమూటిలో బుట్టినమాంసాంకురములకు అర్శస్సులనియు నీతంత్రమున సంజ్ఞ. అట్టి యర్శస్సుల కన్నిటికిని మేదస్సును మాంసంబును చర్మంబును అధిష్ఠానము (దూష్యములు) అగును.

సహజార్శస్సులస్వరూప-వర్ణ భేదములు.

మూ. తత్ర సహజాన్యర్శాంసి కానిచిదణూని, కానిచిన్మహాన్తి, కానిచిద్దీర్ఘాణి, కానిచిద్ధ్రిస్వాని, కానిచిద్వృత్తాని, కానిచిద్విషమవిసృతాని, కానిచిదన్తఃకుటిలాని, కానిచిద్బహిఃకుటిలాని, కానిచిజ్జటిలాని, కానిచిదన్తర్ముఖాని; (తాని) యథాస్వం దోషానుబన్ధవర్ణాని. 7

వ్యా. ఆయర్శస్సులలో సహజార్శస్సులు కొన్ని చిన్నవిగను, కొన్ని పెద్దవిగను, కొన్ని నిడుదలుగను, మరికొన్ని పొట్టివిగను, కొన్ని గుండ్రముగను, కొన్ని వంకరటింకరగ వ్యాపించినవిగను, కొన్ని లోపలికి వంకరగ వంగినవియు, కొన్ని వెలుపలికి వంకరగ వంగినవియు, కొన్ని గరికవలె ననేకములుగ వేళ్లుబారి వ్యాపించినవియు, కొన్ని లోపలికి వ్యాపించినముఖములు (కొసలు) కల్గినవియు నైయుండును. మరియు నయ్యవి వాతాదిదోషములలో నేయేదోషమున కల్గియుండునో ఆయాదోషమునకు స్వాభావసిద్ధమైన నీలపీతాదివర్ణములు కల్గియుండును.

సహజార్శోలక్షణములు.

మూ. తైరుపహతః జన్మప్రభృతి భవత్యతికృశః వివర్ణః క్షామో, దీనః, ప్రచురవిబద్ధవాతమూత్రపురీషః,శర్కరాశ్మరీమాన్; తథాఽనియతవిబద్ధముక్తపక్వామశుష్కభిన్నవర్చాః,అన్తరాన్తరా శ్వేతపాణ్డుహరితపీతరక్తాఽరుణతనుసాన్ద్రపిచ్ఛిలకుణపగన్ధ్యామ పురీషోపవేశీ, నాభివస్తివంక్షణోద్దేశే ప్రచురపరికర్తికాన్వితః, సగుదశూలప్రవాహికాపరిహర్షప్రమేహప్రసక్తవిష్టమ్భాన్త్రకూజోదావర్తహృదయేన్ద్రియోపలేపః, ప్రచురవిబద్ధతిక్తామ్లోద్గారః, సుదుర్బలః, సుదుర్బలాగ్నిః, అల్పశుక్రః, క్రోధనో, దుఃఖోపచారశీలః, కాసశ్వాసతమక తృష్ణాహృల్లాసచ్ఛర్ద్యరోచకాఽవిపాకపీనస

క్షవథుపరీతః, త్రైమిరికః, శిరశ్శూలీ,క్షామభిన్నసన్నసక్తజర్జరస్వరః, కర్ణరోగీ,శూనపాణిపాదవదనాఽక్షికూటః,సజ్వరః, సాఙ్గమర్దః, సర్వపర్వాస్థిశూలీ చ, అన్తరాఽన్తరాపార్శ్వకుక్షివస్తిహృదయపృష్ఠత్రికగ్రహోపతప్తః, ప్రధ్యానపరః, పరమాలసశ్చేతి.

జన్మప్రభృత్యస్య గుదజైరావృతః మార్గోపరోధాత్ (గుదమార్గోపరోధాత్) వాయురపానః ప్రత్యాగోహన్ సమానవ్యానప్రాణోదానాన్ పిత్తశ్లేష్మాణౌ చ ప్రకోపయతి. ఏతే సర్వ ఏవ ప్రకుపితాః పఞ్చ వాయవః పిత్తశ్లేష్మాణౌ చ అర్శసమభిద్రవన్తః ఏతాన్వికారానుపజనయన్తి. ఇత్యుక్తాని సహజాన్యర్శాంసి. 8

వ్యా. పైజెప్పిన సహజార్శస్సులచే పీడింపబడిన మనుజుడు పుట్టిననాటంగోలె శరీరము మిక్కిలి కృశించి వర్ణము మారి మిక్కిలి బడలికజెంది మనస్సు దీనమై యుండును. అపానవాతంబును మూత్రపురీషంబులును మిక్కిలి వృద్ధినొంది బద్ధగింపబడి యుండును. మూత్రమున శర్కరయు అశ్మరియు కల్గియుండును. మలము ఒకవిధమైన నియమములేక యొకప్పుడు బద్ధగించియు, ఒకప్పుడు వెడలుచు నుండును. ఒకప్పుడు పక్వముగను వేరొకప్పుడు పక్వముకాకయు, ఒకప్పుడు ఎండియు మరియొకప్పుడు భిన్నముగను వెడలును. మరియు తెలుపు, పాండువర్ణము, ఆకుపచ్చనిరంగు, పసుపురంగు, రక్తవర్ణము, అరుణవర్ణము, అను నీవర్ణములు అప్పుడప్పుడును నియమములేక మారుచు, ఒకప్పుడు పలుచనయ్యును, ఒకప్పుడు చిక్కనయ్యును, ఒకప్పుడు జిగటగను, శవగంధము కల్గియు, పక్వముకాని మలము అప్పుడప్పుడును వెడలును. నాభియందును వస్తియందును గొజ్జలయందును కత్తెరతో కత్తిరించువిధముగ బాధ యధికముగ కల్గును. గుదస్థానమున శూలంబును, ప్రవాహికయును, రోగంబును, గగురుపాటును, ప్రమేహంబును, మలమూత్రబంధమును, ప్రేవులలోకూతలును, ఉదావర్తంబును, హృదయస్థానంబునను ఇంద్రియస్థానములయందును ఉపలేపంబును కల్గియుండును. మరియు చేదును పులుపును కలత్రేనుపులు విశేషముగ వెడలును. శరీరబలంబును అగ్నిబలంబును నశించును. శుక్రము క్షీణించును. క్రోధ మధికమగును. కష్టమును కల్గించు నుపచారములకు కారణమగును. కాసము, శ్వాసము, తమకశ్వాసము, దప్పి, ఓకళింతలు, వాంతి, అరోచకము, అజీర్ణము, పడిసెము, తుమ్ములు అను నీవ్యాధులు యథాసంభవముగ గల్గును. చీకటిలో నున్నట్లు కన్నులు కానరాకుండును. తలనొప్పి కల్గును. కంఠస్వరము హీనంబును పగిలిన

కంచు మ్రోగినవిధంబును, అద్భుతగిలినదియు, మిగులసూక్ష్మంబునునై దగ్గుత్తికతో వెడలును. చెవిలో కర్ణనాదము మొదలగు కర్ణరోగములు కల్గును. హస్తపాదములయందును మొగమునందును కన్గొనలయందును వాపుకల్గును. జ్వరంబును సర్వావయవములయందు నొప్పియు, సంధిబంధము లన్నిటియందును, అస్థులయందును పోటును పుట్టును. ఇరుప్రక్కలయందును, కుక్షియందును, వస్తియందును, హృదయమునందును, వీపునందును, త్రిక (వెన్నెముకకును పృష్ఠభాగమునకును సంధిప్రదేశ)మునందును, బిగదీసినట్టు లప్పుడప్పుడును నొప్పికల్గును. మనస్సున నేదో చింతింపుచు సామాన్యవిషయములయందు వ్యాపించకయుండును. పనులయందు మిక్కిలి మందుడై యుండును. (ఈలక్షణములన్నియు సహజార్శోరోగమున గల్గును).

మరియు:—ఈరోగికి పుట్టుక మొదలు జేసి గుదస్థానము మాంసాంకురములచే నావరింపబడియుండును; అట్లు గుదమార్గము అడ్డగింపబడుటవలన నపానవాతము బైట వెడలక వెనుకకు మరలి తక్కిన సమాన-వ్యాన-ప్రాణ-ఉదానవాతముల నాల్గిటిని, పిత్త - కఫములరెంటిని ప్రకోపము నందించును. ఇత్తెరంగున ప్రాణాదిభేదములచే నైదుతెరంగులైన వాతంబును పిత్తకఫంబులును ప్రకుపితములై పైజెప్పబడిన యుపద్రవముల గల్గించును. ఈరీతిగ సహజార్శోరోగలక్షణములు విస్తరముగ వివరింపబడినవి. (పైజెప్పిన రీతిగ ప్రాణాదిపంచవాతంబులును ప్రకోపించుటంజేసి వాతరోగంబులును, పిత్త - కఫ ప్రకోపమువలన పిత్తకఫరోగంబులును సమకాలమున వ్యాపించి అర్శోరోగము కలవానిని బాధించునని పైవివరణముచే నేర్పడును.)

దోషజార్శోనిదానము, సంప్రాప్తియు.

మూ. అత ఊర్ధ్వం జాతస్యోత్తరకాలజాని వ్యాఖ్యాస్యామః.—గురుమధురశీతాఽభిష్యన్ది విదాహి విరుద్ధాఽజీర్ణ ప్రమితాఽశనాఽసాత్మ్యభోజనాత్, గవ్యమాత్స్య వారాహమాహిషాఽజాఽవికపిశితభక్షణాత్, కృశశుష్కపూతిమాంసపైష్టికపరమాన్నక్షీర (మోదక) దధిమణ్డతిలగుడవికృతిసేవనాత్, మాషయూషేక్షురసపిణ్యాక పిణ్డాలుకశుష్కశాకశుక్తలశున కిలాటతక్రపిణ్డకబిస మృణాళశాలూకక్రౌఞ్చాదనకశేరుకశృఙ్గాటక తరూటవిరూఢ నవశూకశిమ్బీధాన్యామమూలకోపయోగాత్, గురుఫలశాకరాగహరితకమర్దకవసాశిరస్పద పర్యుషితపూతిశీతసఙ్కీర్ణాఽన్నాఽ

భ్యవహారాత్, మన్దకాతిక్రాన్తమద్యపానాత్, వ్యాపన్నగురు
సలిలపానాత్, అతిస్నేహపానాత్, అసంశోధనాత్, వస్తికర్మ
విభ్రమాత్, అవ్యాయామాత్, అవ్యవాయాత్, దివాస్వ
ప్నాత్, సుఖశయనాసనస్థోపసేవనాచ్చ ఉపహతాగ్నేః మలో
పచయో భవత్యతిమాత్రమ్;
తథోత్కటుకవిషమకఠినాసనసేవనాత్, ఉద్భ్రాన్తయానోష్ట్రయా
నాత్, అతివ్యవాయాత్, వస్తినేత్రాఽసమ్యక్ప్రణిధానాత్,
గుదక్షణనాత్, అభీక్ష్ణం శీతామ్బుసంస్పర్శాత్, చేలలోష్టతృణాది
ఘర్షణాత్, ప్రతతాఽతినిర్వాహణాత్, వాతమూత్రపురీషవేగోదీ
రణాత్, సముదీర్ణవేగవినిగ్రహాత్, స్త్రీణాం చామగర్భభ్రంశాత్,
గర్భోత్పీడనాత్, విషమప్రసూతిభిశ్చ ప్రకుపితో వాయు
రపానః, తం మలముపచితం అధోగమమాసాద్య గుదవలిష్వా
ధత్తే; తతస్తాస్వర్శాంసి ప్రాదుర్భవన్తి. 9

వ్యా. మనుజుడు జనించినపిదప దోషప్రకోపముచే గల్గునర్శోరోగము లీక్రింద వివరింపబడును:—గురుత్వము గల్గించునవియు మధురరసంబును, శీతవీర్యంబును: గల్గినవియు; అభిష్యందియు (రసవహంబులగు స్రోతస్సుల నడ్డగించి శరీరమున గురుత్వము గల్గించునది.) విదాహియు (మంటబుట్టించు ఆవాలు మున్నగునవి) నగునాహారపదార్థముల భుజించుట; పరస్పరసంయోగాదివిరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగ జేర్చి భుజించుట, జీర్ణము కాకుండునపుడు భుజించుట, తనకు కావలసిన పరిమితికన్న కొంచెముగ భుజించుట, తన కలవాటులేని పదార్థముల భుజించుట; గోవులు, మత్స్యములు, పందులు, ఎనుబోతులు, గొఱ్ఱెలు, పొట్టేళ్లు, అనూపజంతువులమాంసములను తినుట; కృశించిన జంతువులమాంసమునైనను ఎండినమాంసమునైనను, దుర్గంధముకలమాంసమునైనను తినుట; పిండితో చేయబడినభక్ష్యములను, పాయసమును, పాలను మోదకముల (కుడుముల)ను, పెరుగుమీగడను, నువ్వులనైనను, బెల్లమునైనను, జేర్చి చేయబడిన భక్ష్యాదులను సేవించుట; ఉద్దిపప్పుయూషము (కట్టు)ను, చెరకురసమును, తెలికపిండిని, పెండలపుగడ్డను, ఎండిన యాకుకూరలను, శుక్తమును (పులిగంజిని), ఉల్లిపాయలను, కిలాటమును (పాలలో పెరుగునుకలిపి పక్వము జేసిన నందేర్పడు ఘనభాగము కిలాటమనంబరగు), తక్రపిండమును (పైజెప్పినవిధముగ పాలలో మజ్జిగను కలిపి పక్వము జేసినచో నేర్పడు ఘనభాగము)ను;

తామరకాడలను, తామర మొదలగు వాని దుంపలను, క్రౌంచాదనమును, (స్వనామ ప్రసిద్ధము), కశేరుకమును (నమ్మదుంప=నిమ్మటాయి), శృంగాటకమును (సింగాణిదుంపలు), తరూటమును (స్వనామప్రసిద్ధము), మొలకలెత్తిన ధాన్యమును, క్రొత్తధాన్యమును, శూక ధాన్యమును, పెసలు, సెనగలు, మొదలగుకాయధాన్యములను; పచ్చిముల్లంగిని, వీనినెల్ల విశేషముగ సేవించుట; గురుగుణము కలపండ్లను, శాకములను, వ్యంజనములను, రాగము లను (చక్కెర మున్నగు మధురద్రవ్యముల జేర్చి సంస్కరింపబడి ద్రవరూపమైన ద్రాక్ష దానిమ్మరసముల గూర్చినద్రవరూపమైన పానకవిశేషము రాగమనబడును.) ఆకుకూరను, మర్దకమను శాకవిశేషమును, వస(మాంసస్నేహము)ను, జంతువులశిరస్సు, పాదముల యందలి మాంసమును, పర్యుషితాన్నమును (చలిదియన్నమును), దుర్గంధముతో గూడిన యన్నమును చల్లనియన్నమును, సంకీర్ణాన్నమును (విరుద్ధమాంసాదులతో గూడినయన్నము సంకీర్ణము), వీనిని విశేషముగ భుజించుట; మందీభూతములగు గుణాదుల గల్గి ప్రాతది యగుమద్యమును, చెడినదియు, గురుగుణము కల్గినదియు, నగు జలమును త్రాగుట; స్నేహ ద్రవ్యములను అధికముగ పానముచేయుట, వమన విరేచనాదిశోధనముల నవసరమైన పుడు ఆచరించక యుండుట, వస్తికర్మమును శాస్త్రవిధికి వ్యత్యస్తముగ జేసికొనుట, విధి ప్రకారము శరీరవ్యాయామమును జేయకుండుట, యుక్తకాలమున స్త్రీసంభోగము జేయ కుండుట, పగలు నిదురించుట, శరీరమునకు వివిధమైనవ్యాపారమును లేక శయ్యపై పరుండియైనను ఆసనములపై కూర్చొనియుండియైనను సుఖముగ నుండుట; ఈకారణము లచే జఠరాగ్ని మందగించి మలము విశేషముగ వృద్ధినొందును. (పైజెప్పినకారణములచే మలము వృద్ధినంది నానాటిమలముబైట పూర్తిగ వెడలక ప్రాతమలము సంచితమగునని భావము.)

మరియు:—మిక్కిలి యున్నతంబును, నిమ్నోన్నతంబును, కఠినంబును నైన పీట మున్నగునాసనములపై గూర్చొని యుండుట; సవారిచేయునపుడు పైకి నెగర వేయు గుఱ్ఱము మొదలగువానిపై నెక్కియైనను వెనుకకుముందుకు పలువిధముల కద లించు స్వభావముకల యొంటెలపై నెక్కియైనను సవారిచేయుట, అధికముగ స్త్రీ సంభోగముచేయుట, వస్తికర్మమును జేసికొనునపుడు వస్తియంత్రపుగొట్టమును విధ్యుక్త ప్రకారము గాక వ్యత్యస్తముగ గుదమున ప్రవేశింపజేయుట, గుదస్థానమున నొరపిడి కల్గుట, గుదస్థానమున చల్లనినీళ్లతో స్పర్శమధికముగ కల్గుట, బట్టలు, మట్టిపెళ్లలు, గడ్డి పోచలు మున్నగువానిచే గుదస్థానమున రాపిడి కల్గుట; మలమును విసర్జించునపుడు అధికముగను, మిక్కిలి దీర్ఘకాలముగను, బలాత్కారముగ ముక్కుట, అపానవాత - మూత్ర-పురీషములు వెడలనున్నపుడు వానిని వెడలనియ్యక వేగమును నిరోధించుట,

అయ్యవి వెడలుటకు వేగము జూపకున్నపుడు బలవంతముగ వాతమూత్రపురీషముల వెడలింపజూచుట, స్త్రీలకు గర్భము నవమాసములు పూర్తికాకుండునపుడే గర్భము జారి పడిపోవుట, గర్భమునకు సంఘర్షణము కల్గుట, ప్రసవకాలమున గర్భము క్రమముగ వెడలక క్రమము దప్పి విషమముగ ప్రసవమగుట, అనునీకారణములచేత నపానవాతము ప్రకోపము జెంది పైజెప్పినరీతిగ సంచితమైన మలమును అధోమార్గమున మరలించి గుద స్థానమునందలి వళులలో ముడతలతో జేర్చును. పిమ్మట దానంజేసి యాగుదవళులయందు అర్శస్సులు (గుదాంకురములు) కల్గును.

ఇచ్చట "స్త్రీణాం చామగర్భ......ప్రసూతిభిశ్చ" అని చెప్పిన కారణములు స్త్రీలకు మాత్రము సంబంధించినవనియు, తక్కిన ఉత్కటుకాసనాది కారణము లన్నియు స్త్రీపురుషసామాన్యముగ జెప్పబడినవనియు నెరుంగునది. మరియు "రాగహారితక" అను చోట రాగలక్షణము తంత్రాంతరమునందలి యీవాక్యముచే దెలిసెడి:— "సితామధ్వాది మధురో ద్రాక్షాదాడిమజో రసః, విరళశ్చేత్కృతో రాగః; సాన్ద్రశ్చేత్ షాడబస్స్మృతః." ద్రాక్షపండ్లరసమునందును, దానిమ్మపండ్లరసమునందును, చక్కెర తేనె మున్నగువానిని జేర్చి ద్రవరూపముగ జేయబడిన పానకము రాగమనియు, దానినే ముద్దయగునట్లు పక్వము చేసిన నయ్యది లేహరూపమై షాడబ మనబడుననియు నర్థము. రాగషాడబ పదముల ప్రసక్తి కల్గిన స్థలములయందెల్ల నీలక్షణము నెరుంగునది.

అర్శస్సామాన్యలక్షణములు.

మూ. సర్షపమసూరమాషముద్గమకుష్ఠకయవకలాయపిణ్డిటిణ్టికేరకేబుక
తిన్దుకకర్కన్ధుకాకణన్తికాబిమ్బీబదరకరీరోదుమ్బరఖర్జూర
జామ్బవగోస్తనాఙ్గుష్ఠకశేరుశృఙ్గాటకశృఙ్గీదక్షశిఖిశుకతుణ్డ
జిహ్వాపద్మముకుళకర్ణికాసంస్థానాని, సామాన్యాద్వాత-పిత్త-కఫ
ప్రబలాని. 10

వ్యా. వాత-పిత్త-కఫములు ప్రబలములుగ నుండి సంభవించిన గుదాంకురములు ఆవాలు, చిరుసెనగలు, ఉద్దులు, పెసలు, అడవిగోధుమలు, యవలు, బటానులు, బటానులజాతిలో జేరిన పిండియనుధాన్యపుగింజలు, టెంటికేర-వెణుతురుకాయలు, కెబుకము, తుమికికాయలు, రేగుకాయలు, గురిగింజలు, దొండపండు, పెద్దరేగుకాయలు, వెదురు మోవులు, మేడిపండ్లు, ఖర్జూరపుకాయలు, నేరేడుపండ్లు, ద్రాక్షపండ్లు, బొటనవ్రేలు, నమ్మదుంప (నిమ్మటాయి), నాగేటిచాలుండుప, వీనిని బోలినయాకారము కల్గియైనను; దుప్పియొక్కయు కోడియొక్కయు నెమలియొక్కయు చిలుకయొక్కయు ముఖము

లను నాలుకలను బోలినవైన నుండును. ఇయ్యవి వాత-పిత్త-కఫములు ప్రబలములుగ నుండి జనించిన యర్శస్సులకు సామాన్యములుగ నుండు ఆకృతిభేదములు.

అర్శోవిశేషలక్షణములు; అందు వాతికార్శోలక్షణములు.

మూ. తేషామయం విశేషః:—శుష్కమ్లానకఠినపరుషరూక్షశ్యావాని, తీక్ష్ణాగ్రాణి, స్ఫుటితముఖాని, విషమవిసృతాని, శూలాక్షేప తోదస్ఫురణచిమిచిమా సంహర్షపరీతాని, స్నిగ్ధోష్ణోపశయాని, ప్రవాహికాధ్మాన శిశ్నవృషణవస్తి వఙ్క్షణహృద్గ్రహాఽఙ్గమర్ద హృదయద్రవప్రబలాని, ప్రతతవిబద్ధవాతమూత్రవర్చాంసి, ఊరుకటీపృష్ఠత్రికపార్శ్వకుక్షివస్తిశూల శిరోఽభితాపక్షవథూ ద్గారప్రతిశ్యాయకాసోదావర్తాయామశోష శోథమూర్ఛాఽ రోచకముఖవైరస్యతైమిర్యకణ్డూనాసాకర్ణశఙ్ఖ శూలస్వరోప ఘాతకరాణి, శ్యావారుణపరుషనఖనయనవదన త్వఙ్మూత్రపురీషస్య వాతోల్బణాన్యర్శాంసీతి విద్యాత్. 11

వ్యా. పైసూత్రముచేత అర్శస్సులకు త్రిదోషసామాన్యముగ నుండు లక్షణములు చెప్పబడినవి. ఇక వానికి సంబంధించి వాతాదులచే వేరువేరుగ గల్గు లక్షణనిదానము లీక్రింద ప్రత్యేకముగ వివరింపబడును:—అందు వాతాధిక్యముచే గల్గిన యర్శస్సులు ఎండినవిగను వాడినవిగను కఠినములుగను కర్కశములుగను రూక్షములుగను శ్యామవర్ణములుగను వాడిగలకొనలు గల్గినవియు వంకరటింకరగను చిట్లినముఖములు కల్గినవిగను వ్యత్యస్తముగ వ్యాపించినవిగను నుండును. మరియు నవి పోటును కంపమును సూదుల గ్రుచ్చినరీతిగ బాధయు కల్గి అదరుచు చిమచిమలాడుచు అదరుపాటు గల్గియుండును. స్నిగ్ధంబులును ఉష్ణంబులును నగు ద్రవ్యముల యుపయోగముచే కొంచెము సుఖముగ నుండును. ప్రవాహికయనురోగము (బంకవిరేచనములను), కడుపుబ్బరమును, మేఢ్రమునందును వృషణములయందును వస్తి (మూత్రకోశము) యందును గెజ్జల యందును హృదయమునందును పట్టినట్టులు బాధను, ఒడలి నొప్పులను, హృదయమున ద్రవమును, వీని నన్నింటిని ప్రబలముగ గల్గించును. అపానవాతమును మూత్రపురీషములను మిక్కిలి బద్ధగించును. తొడలు నడుము వీపు త్రికము (వెన్నెముకకును నడుముకును సంధిభాగము) ఇరుప్రక్కలు కుక్షిమూత్రాశయము పొత్తికడుపు ఈస్థలముల యందు శూలమును కల్గించును. శిరస్సున సంతాపము, తుమ్ములు, త్రేనుపులు, పడిశము,

నగ్గు, ఉదావర్తము, ఆయామ (ఈడుపు) వాతము, ధాతుక్షయము, వాపు, మూర్ఛ, అరోచకము, నోటికి రుచి మారియుండుట, తిమిరమను నేత్రరోగము, దురద, ముక్కునందును చెవులయందును రెజ్జలయందును శూలము, స్వరభంగము, అను నీబాధల గల్గించును.

మరియు నీవాతార్శోరోగము కలవానికి గోళ్లు, కన్నులు, ముఖము (నోరు), చర్మము, మూత్రము, పురీషము, ఇనియన్నియు శ్యావారుణవర్ణంబులును కర్కశంబులు నైయుండును. పైజెప్పిన లక్షణముల నన్నిటిసిబట్టి వాతము ప్రబలముగ ప్రకోపము నొందుటచే గల్గిన యర్శస్సులని యెరుంగునది.

వాతార్శోనిదానము.

భవతశ్చాత్ర:—

మూ. కషాయకటుతిక్తాని రూక్షశీతలఘూని చ,
ప్రమితాల్పాశనం తీక్ష్ణమద్యమైథునసేవనమ్. 12
లఙ్ఘనం దేశకాలౌ చ శీతౌ వ్యాయామకర్మ చ,
శోకో వాతాతపస్పర్శః హేతుర్వాతార్శసాం మతః. 13

వ్యా. కషాయ-కటు-తిక్తరసములు కలపదార్థములను రూక్షంబులును శీతవీర్యంబులు నగుపదార్థములను భుజించుట, లఘుగుణము కల పదార్థముల దినుట, మిక్కిలి స్వల్పముగ భుజించుట, మిక్కిలి తీక్ష్ణమైన మద్యమును త్రాగుట, స్త్రీసంభోగము నధికముగ జేయుట, లంకణముండుట, ఈకారణములచేతను, స్వభావముచేతనే మిక్కిలి శీతముకల దేశకాలములయందును, దేహపరిశ్రమమును అధికముగ చేయుట, దుఃఖము గాలియు ఎండయు నధికముగ శరీరమునకు సోకుట, ఈకారణములచేతను వాతము ప్రకోపము నొంది యర్శోరోగమును కల్గించును.

ఇచ్చట ఆతపము (ఎండ) "ఆతపః కటుకో రూక్షః" అనువాక్యముచే రూక్ష గుణము కల్గియుండునని తెలియుచున్నది. కావున అట్టిరూక్షగుణముచే వాతమును ప్రకోపింపజేసి యర్శస్సులకు హేతువగునని యెరుంగునది.

పైత్తికార్శోలక్షణములు.

మూ. తత్ర యాని మృదుశిథిలసుకుమారాణి, అస్పర్శసహాని, రక్త-
పీత-నీలకృష్ణాని, స్వేదోపక్లేదబహులాని, విస్రగన్ధీని తనుపీతరక్త
స్రావీణి, రుధిరవహాని, దాహ - కణ్డూ - శూల-నిస్తోద - పాకవన్తి,

శీతోపశయాని సంభిన్న పీతహారితవర్చాంసి, పీత-విస్రగన్ధిప్రచుర విణ్మూత్రాణి, పిపాసా-జ్వర-తమక-సమ్మోహ-భోజనద్వేషకరాణి, పీతనఖ నయన త్వఙ్మూత్ర పురీషస్య పిత్తోల్బణాన్యర్శాంసీతి విద్యాత్. 14

వ్యా. పిత్తం బధికముగ ప్రకోపించి జనించిన యర్శస్సులు మెత్తనై శిథిలములై కోమలములుగ నుండును. స్పర్శము నోరువజాలకుండును. రక్తవర్ణంబైనను పచ్చని రంగైనను నీలవర్ణంబైనను నల్లనిరంగైనను కల్గియుండును. చెమటయు ద్రవంబును అధికముగ నుండును. ఆమగంధము కల్గియుండును. మిగుల సూక్ష్మాకారములై పచ్చనిరంగుతోనైనను ఎరుపుతోనైనను కూడిన ద్రవమును స్రవించును. లేక ఒకప్పుడు రక్తమును స్రవించుచుండును. మంటయు దురదయు పోటును శూలనొప్పియు కల్గి పక్వములై పుండగును. శీతస్పర్శముచే కొంచెము శమించుస్వభావము కల్గియుండును. ద్రవీభూతమై పచ్చనిరంగైనను ఆకుపచ్చని రంగైనను కల మలమును వెడలించును. మలమూత్రములు పీతవర్ణంబుతోకూడిన ఆమగంధంబును విశేషముగ కల్గియుండును. అట్టి యర్శస్సులచే పీడింపబడిన మనుజునకు దప్పియు జ్వరంబును కల్గును. చీకటిలోనున్నవిధముగ కన్నులు బూచులు గ్రమ్మును. మూర్ఛయు ఆహారముపై ద్వేషంబును కల్గును. వానిగోళ్లును కన్నులును చర్మంబును మూత్రపురీషంబులును పచ్చగ నుండును. ఈలక్షణములతో గూడినవి పిత్తాధిక్యముచే సంభవించిన యర్శస్సులని యెరుంగునది. (ఇచ్చట 'తనుపీతరక్త స్రావీణి' అనుచోట రక్తశబ్దమునకు ఎరుపురంగుకల ద్రవము అని యర్థము. 'రుధిరవహాని' అనుచోట కేవల రక్తమే స్రవించునవి యని యర్థము.)

పైత్తికార్శోనిదానము.

భవతశ్చాత్ర:—

మూ. కట్వమ్లలవణక్షారవ్యాయామాగ్న్యాతపప్రభాః,
దేశకాలావశిశిరౌ క్రోధో మద్యమసూయనమ్. 15
విదాహి తీక్ష్ణముష్ణం చ సర్వం పానాన్న భేషజం,
పిత్తోల్బణానాం విజ్ఞేయః ప్రకోపే హేతురర్శసామ్. 16

వ్యా. చేదు పులుపు లవణము కారము అను నీరసముల సేవించుట, దేహపరిశ్రమముచేయుట, నిప్పును ఎండను మిక్కిలి తీవ్రమైనకాంతిని సేవించుట, దేశంబును కాలంబును మిక్కిలి యుష్ణముగ నుండుట, కోపపడుట, మద్యపానముచేయుట, అసూయ

పడుట, విదాహకరంబును తీక్ష్ణంబులును ఉష్ణవీర్యంబులునైన అన్నపానౌషధంబుల సేవించుట ఇవియన్నియు పిత్తాధిక్యమునఁగల్గు అర్శస్సులకు కారణములగును.

శ్లైష్మికార్శోలక్షణములు.

మూ. తత్ర యాని ప్రమాణవన్త్యుపచితాని, శ్లక్ష్ణాని, స్పర్శసహాని (స్పర్శసుఖాని), స్నిగ్ధశ్వేతపాణ్డుపిచ్ఛిలాని, స్తబ్ధాని గురూణి, స్తిమితాని, సుప్తసుప్తాని, స్థిరశ్వయథూని, కణ్డూబహులాని, బహుప్రతతపిఞ్జర శ్వేతరక్తపిచ్ఛాస్రావీణి, గురుపిచ్ఛిలశ్వేత మూత్రపురీషాణి, రూక్షోష్ణోపశయాని, ప్రవాహికాతిమాత్రోత్థానవఙ్క్షణానాహవన్తి, పరికర్తికాహృల్లాసనిష్ఠీవికాకాసారోచక ప్రతిశ్యాయగౌరవచ్ఛర్దిమూత్రకృచ్ఛ్రశోషశోథపాణ్డురోగ శీతజ్వరాశ్మరీశర్కరాహృదయేన్ద్రియోపలేపాస్యమాధుర్యప్రమేహ కరాణి, దీర్ఘకాలానుబన్ధీని (దీర్ఘకాలానుశయాని), అతిమాత్రమగ్నిమార్దవక్లైబ్యకరాణి, ఆమవికారప్రబలాని, శుక్లనఖనయన వదనత్వఙ్మూత్రపురీషస్య శ్లేష్మోల్బణాన్యర్శాంసీతి విద్యాత్. 17

వ్యా. కఫం బధికముగ ప్రకోపించి కల్గినయర్శస్సులు మిక్కిలి యధికప్రమాణముకల్గి వృద్ధినొంది నునుపుకల్గి స్పర్శమునుగోరుచు స్పర్శముచే సుఖకరములై స్నిగ్ధంబులును శ్వేతపాండువర్ణంబులును పిచ్ఛిలంబులునై యుండును. మరియు నవి స్తంభించి స్థూలములై తడిబట్ట గప్పినవిధముగ జలములై శీతోష్ణాదిస్పర్శము నెరుంగక మొద్దుబారి కఠినమైనవాపును ప్రబలమైన దురదయుకల్గి, పింజర (తామ్రహరిత) వర్ణంబును శ్వేత రక్తవర్ణంబునై జిగటకల్గినద్రవమును అధికముగ నెడలేక స్రవించుచుండును. ఈవ్యాధి కలవానిమూత్రపురీషములు భారముకల్గి పిచ్ఛిలమై (జిగటతోఁగూడి గంజివలె నుండు ద్రవము శ్వేతవర్ణముతోఁగూడి వెడలును. రూక్షంబులును ఉష్ణస్పర్శంబునైన యుపచారాదులచే నవి ప్రకోపముదక్కి కొంచెము శాంతినొందును. మలప్రవృత్తియగునపుడు మిక్కిలి బలవంతముగ ముక్కుటచే గజ్జలయందు ఉబ్బియుండును. మరియు నీవ్యాధి యందు గుదము మున్నగుస్థానములయందు కత్తెరచే కత్తిరించినవిధముగ బాధ, హృల్లాసము (ఓకరింతలు), నోటద్రవము స్రవించుట, దగ్గు, అరోచకము, పడిసెము, శరీరము బరువుగనుండుట, వాంతి, మూత్రకృచ్ఛ్రము, ధాతుక్షయము, వాపు, పాండురోగము, చలిజ్వరము, అశ్మరి యనుమూత్రవ్యాధి, శర్కర (మూత్రమునందు కల్లుకల్లు), హృద

యమునందును ఇంద్రియములయందును జిగటకల్గియుండుట, నోట తీపి, ప్రమేహము
అను నీయుపద్రవములు పైజెప్పినయర్శస్సులచే గల్గును. మరియు నవి చిరకాలమువర
కును అనుసరించియుండి జాఠరాగ్నిని నానాట మందగింపజేసి పుంస్త్వమును చెడ
గొట్టును. అజీర్ణరోగములను ప్రబలముగ జేయును. ఈరోగముకలవానికి గోళ్లును
కన్నులు ముఖంబును చర్మంబును మూత్రపురీషంబులును తెల్లగనుండును. ఈలక్షణముల
బట్టి కఫప్రకోపమున జనించినయర్శస్సులని యెరుంగునది.

శ్లైష్మికార్శోనిదానము.

భవతశ్చాత్ర:—

మూ. మధురస్నిగ్ధశీతాని లవణామ్లగురూణి చ,
అవ్యాయామో దివాస్వప్నః శయ్యాసనసుఖే రతిః. 18
ప్రాగ్వాతసేవా శీతౌ చ దేశకాలావచిన్తనం,
శ్లైష్మికాణాం సముద్దిష్టం ఏతత్కారణమర్శసామ్. 19

వ్యా. మధురరసంబును స్నిగ్ధగుణంబును శీతవీర్యంబును కలపదార్థములను భుజిం
చుట, లవణ-అమ్లరసంబులును గురుగుణంబును కలపదార్థములభుజించుట, దేహపరిశ్రమ
మును బొత్తుగ జేయకుండుట, పగలు నిదురించుట, పరుండుటయందును కూర్చొని
యుండుటయందును సుఖము మరిగియుండుట, తూర్పుగాలిని సేవించుట, స్వభావము
చేతనే దేశకాలములు శీతలముగ నుండుట, మనస్సు చింతనావ్యాపారము బొత్తుగ
లేకుండుట ఇవియన్నియు కఫప్రకోపమునగల్గు అర్శస్సులకు కారణములగును.

ద్వంద్వజ-సాన్నిపాతికార్శోనిదానలక్షణములు.

మూ. హేతులక్షణసంసర్గాత్ విద్యాత్ ద్వన్ద్వోల్బణాని చ,
సర్వో హేతుస్త్రిదోషాణాం సహజైర్లక్షణైస్సమమ్. 20

వ్యా. వాతాదిదోషములలో రెండేసిదోషములు మిక్కుటముగ ప్రకోపించి
జనించిన ద్విదోషజ (వాతపిత్త-వాతకఫ-పిత్తకఫజ) అర్శోరోగములయందు ఆయా
రెండేసిదోషములకు వేరువేరజెప్పిన కారణములసంసర్గమును, ఆరెండిటికి వేరువేరుగ జెప్పిన
లక్షణముల సంసర్గమును గమనించి ద్వంద్వజార్శస్సుల నిర్ణయించునది. మరియు సమముగ
ప్రకుపితములగు త్రిదోషములచే గల్గినయర్శోరోగమున వాతాద్యర్శోరోగ ప్రకోపమ
నకు వేరువేరజెప్పిన కారణములన్నియు కలిసి హేతువులై యుండును. అట్టి సన్ని
పాతార్శోరోగమునందు సహజార్శోరోగమునకు జెప్పినలక్షణములు కల్గియుండును.

ఇచ్చట "ద్వన్ద్వోల్బణాని చ" అని చెప్పుటచేత ద్విదోషజములయందు రెండేసి దోషములు మిక్కుటముగ ప్రకోపము జెందుననియు, తక్కినదోషము వానికన్న కొంచెము తగ్గియున్నను వ్యాధికి నదియు కారణమగుననియు తెలియదగియున్నది.

అర్శోరోగపూర్వరూపములు.

మూ. విష్టమ్భోఽన్నస్య దౌర్బల్యం కుక్షేరాటోప ఏవ చ,
కార్శ్యముద్గారబాహుల్యం సక్థిసాదోఽల్పవిట్కతా. 21
గ్రహణీదోషపాణ్డ్వర్తేః ఆశఙ్కా చోదరస్య చ,
పూర్వరూపాణి నిర్దిష్టాన్యర్శసామభివృద్ధయే 22

వ్యా. భుజింపబడిన యాహారము ఆమాశయమున జేరి కదలకుండుట, బలహీనము, కుక్షిలో గుడగుడయనుశబ్దముకల్గుట, శరీరము కృశించుట, అధికముగ త్రేనుపులు వెడలుట, తొడలయందు నొప్పికల్గి కృశించుట, మలము కొంచెముగ వెడలుట, గ్రహణీరోగము, పాండురోగంబును ఉదరరోగంబును కల్గునేమో యని సందేహించుట కవకాశముకల్గుట ఇవియన్నియు నర్శోరోగముకల్గి వృద్ధినొందుటకు పూర్వరూపములు.

అర్శోరోగమునకు త్రిదోషజత్వనిర్ణయము.

మూ. అర్శాంసి ఖలు జాయన్తే నాఽసన్నిపతితైస్త్రిభిః,
దోషైః; దోషవిశేషాత్తు విశేషః కల్ప్యతేఽర్శసామ్. 23

వ్యా. పైజెప్పిన వాతికాద్యర్శోరోగములన్నియు వాతాదిత్రిదోషముల సన్నిపాతములేక యెక్కటైనను జనించుటలేదు. అయినను ఆదోషత్రయములో నేదోషము ప్రబలతరమైయుండునో ఆదోషవిశేషమునుబట్టి ఇయ్యది వాతికము, పైత్తికము, శ్లైష్మికము నని వ్యవహరింపబడును. (అర్శస్సు లన్నిటియందును త్రిదోషసంబంధము కల్గియేయుండును. అందేదోషలక్షణము లుత్కటముగ గాన్పించునో అయ్యది యాదోషముచే జనించినదని యూహింపవలెనని భావము. మరియు ద్వంద్వజములయందు రెండేసిదోషములు ప్రబలముగ నుండుననియు, సాన్నిపాతికమున మూడుదోషములును సమములుగ ప్రకోపించుననియు నెరుంగునది.)

అర్శోరోగము బలిష్ఠమనుటకు కారణము.

మూ. పఞ్చాత్మా మారుతః పిత్తం కఫో గుదవళిత్రయం,
సర్వ ఏవ ప్రకుప్యన్తి గుదజానాం సముద్భవే. 24

తస్మాదర్శాంసి దుఃఖాని బహువ్యాధికరాణి చ,
సర్వదేహోపతాపీని ప్రాయః కృచ్ఛ్రతమాని చ. 25

వ్యా. ప్రాణాదిభేదములచే నైదువిధములైన వాతంబును, ఆలోచకాదిభేదములచే నైదువిధములైన పిత్తంబును, అవలంబకాదిభేదములచే నైదుతెరంగులైన కఫంబును మిథ్యాహారవిహారాదులచే సమకాలమున ప్రకోపమునొంది వానివానికి నియమితములైన స్థానముల విడచి గుదస్థానమునందలి వళిత్రయమును (మూడుముడతలను) జేరి గుదస్థానమున పైజెప్పినలక్షణములతోగూడిన యంకురముల గల్గించును. అవియే యర్శస్సులని చెప్పబడును. అత్తెరంగున త్రిదోషములచే సంభవించుటంజేసి అర్శస్సులు శరీరమునందలి సర్వాంగములయందును పైజెప్పినరీతిగ పలుతెరంగులైన వ్యాధులగల్గించి సర్వశరీరమును బాధించుచు మిక్కిలి కష్టమును కల్గించును. కావుననే యివ్వి ప్రాయికముగ మిక్కిలి కృచ్ఛ్రసాధ్యములై యుండును.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—వాతము ప్రాణ-అపాన-సమాన-ఉదాన-వ్యానభేదములచే నైదుతెరంగులు. పిత్తము ఆలోచక-రంజక-సాధక-పాచక-భ్రాజకభేదములచే నైదువిధములు. కఫంబును అవలంబక-క్లేదక-బోధక-తర్పక-శ్లేష్మకభేదములచే నైదు తెరంగులు. ఇట్టి త్రిదోషభేదములు వానివానిస్థానములును వానివానికృత్యములును మున్నగువిషయములను వాగ్భటాచార్యులు దోషభేదీయమగు పదిరెండవయధ్యాయమున విపులముగ జెప్పబడినవి. ఇత్తెరంగున నైదేసిభేదములుకల వాతపిత్తకఫములు మూడును ఆయాదోషమును ప్రకోపింపజేయు మిథ్యాహారవిహారాదులచే నొక్కపెట్ట ప్రకోపము నంది వానివానిస్థానములవదలి గుదస్థానమునందలి మూడువళులలో వ్యాపించి యర్శోరోగముల గల్గించును. కావున నీరోగము శరీరమునంతల్ల నానావిధములగు వేదనల గల్గించి మిక్కిలి కష్టసాధ్యస్థితి నుండును. మరియు నీదోషములు నేకదేశమైన గుదస్థానమున జేరి యీరోగమును కల్గించినను సర్వశరీరవ్యాప్తములగు నైదేసిభేదములుకల త్రిదోషములచే నారంభింపబడినది కావున శరీరమునంతల్ల నానావిధబాధల గల్గింప సమర్థమైయుండును. కావుననే నీవ్యాధిస్వభావముచేతనే కృచ్ఛ్రతమమని చెప్పబడినది. కావుననే వాగ్భటాచార్యులును ఇయ్యది శత్రువుబోలె ప్రాణముల హింసించునని అర్శశ్శబ్దమునకు అన్వర్థసంజ్ఞను ఇట్లు చెప్పెను:—"అరివత్ప్రాణినో మాంసకీలకాః విశసన్తి యత్, అర్శాంసి తస్మా దుచ్యన్తే గుదమార్గనిరోధతః"

మరియు వాతపిత్తకఫములబోలె రక్తముకూడ నర్శోరోగమునకు కారణమగునని వాగ్భటాచార్యులు రక్తజార్శోలక్షణము నీరీతి చెప్పెను:—"రక్తోల్బణాః గుదే కీలాః

పిత్తాకృతిసమన్వితాః. వటప్రరోహసదృశాః గుఞ్జావిద్రుమసన్నిభాః, తేఽత్యర్థం దుష్టముష్ణం చ గాఢవిట్ప్రతిపీడితాః, స్రవన్తి సహసా రక్తం తస్య చాతి ప్రవృత్తితః, భేకాభః పీడ్యతే దుఃఖైః శోణితక్షయసంభవైః, హీనవర్ణబలోత్సాహః హతౌజాః కలుషేన్ద్రియః." (అ. హృ. ని. అ. 2. శ్లో. ౪౩. ౪౫.)

"దోషయన్తి ధాతూ నితి దోషాః" అనువ్యుత్పత్తిచేత వాతాదిదోషములబోలె రక్తంబును తక్కినధాతువులను చెరచునుగాన రక్తమునకును దోషసంజ్ఞ యోగసిద్ధము; కావున నదియుం రోగముల నన్నిటికిని కారణమగును. అయినను రక్తము పిత్తమునకు సమానగుణమగుటంజేసి ఆయావ్యాధులయందు పిత్తలక్షణములతోనే చరితార్థమగునని ఆయారోగనిదానములయందు రక్తజలక్షణము ప్రత్యేకముగ జెప్పుటలేదు. వాగ్భటాచార్యులు మాత్రము రక్తజార్శస్సున కొంచెము లక్షణభేదము ననుసరించి ప్రత్యేకముగ లక్షణమును చెప్పెను. సుశ్రుతులుమాత్రము రక్తమును వాతాదిత్రిదోషములతో సమానముగ లెక్కజేసి ద్వంద్వజములయందును వాతరక్త-పిత్తరక్త-కఫరక్తభేదముల మూటిని జేర్చి ద్వంద్వజార్శస్సులు ఆరువిధములగునని యిట్లు చెప్పెను:—"అర్శస్సు దృశ్యతే రూపం యదా వై దోషయోర్ద్వయోః, సంసర్గం తం విజానీయాత్ సంసర్గష్షడ్విధస్స్మృతః" చరకమున మాత్రము పిత్తజలక్షణములతోనే రక్తజము కూడ సమానమని తలంచి రక్తజార్శోలక్షణమును ప్రత్యేకముగ నుపదేశింపక 'రుధిరవహాని' అని సామాన్యముగ జెప్పి వాత-కఫానుబంధముకల రక్తార్శోలక్షణములను "తత్రానుబన్ధో ద్వివిధః శ్లేష్మణో మారుతస్య చ" (చి. ౧౭౦. శ్లో.) అని యుపక్రమించి లక్షణములను చికిత్సను వేరువేరుగ జెప్పెను. వాగ్భటులు మాత్రము—"రక్తోల్బణాః......పిత్తాకృతిసమన్వితాః" అని ప్రత్యేకలక్షణమును కూడ చెప్పెను.

అసాధ్యాఽర్శోభేదములు.

మూ. హస్తే పాదే ముఖే నాభ్యాం గుదే వృషణయోస్తథా,
శోథో, హృత్పార్శ్వశూలం చ యస్యాఽసాధ్యోఽర్శసోహి సః 26

వ్యా. అర్శోరోగము కలవానికి హస్తములయందును పాదములయందును ముఖమునందును నాభిస్థానమునందును వృషణములయందును వాపు కల్గి, హృదయమునందును ఇరుప్రక్కలయందును శూలనొప్పి కల్గినయెడ నారోగము అసాధ్యమగును.

మూ. హృత్పార్శ్వశూలం సమ్మోహః ఛర్దిరఙ్గస్య రుక్ జ్వరః,
తృష్ణా గుదస్య పాకశ్చ నిహన్యుర్గుదజాతురమ్. 27

వ్యా. మరియు హృదయమునందును ఇరుప్రక్కలను శూలనొప్పియు, వాంతియు, సర్వాంగమునందు నొప్పియు, జ్వరంబును, దప్పియు కల్గి గుదస్థానమున పుండైనచో నాయర్శోరోగిని తప్పక చంపును. (అసాధ్యమనుట.)

మూ. సహజాని త్రిదోషాణి యాని చాభ్యన్తరాం వలిం,
జాయన్తేఽర్శాంసి సంశ్రిత్య తాన్యసాధ్యాని నిర్దిశేత్. 28

వ్యా. పైజెప్పిన యర్శోభేదములలో సహజార్శస్సులును, త్రిదోషసన్నిపాతమున గల్గినవియు, గుదమునందు లోభాగమున నుండువళి నాశ్రయించి పుట్టినయర్శస్సులును, అసాధ్యములగును.

అసాధ్యములలో యాప్య-ప్రత్యాఖ్యేయవిభాగము.

మూ. శేషత్వాదాయుషస్తాని చతుష్పాదసమన్వితే,
యాప్యన్తే దీప్తకాయాగ్నేః ప్రత్యాఖ్యేయాన్యతోఽన్యథా.

వ్యా. పైజెప్పబడిన యసాధ్యార్శస్సులలో రోగికి జఠరాగ్ని మందగించక దీప్తమై వైద్యుడు, ఔషధద్రవ్యములు, పరిచారకులు, రోగి అను నాల్గుపాదములకును జెప్పియున్న సంపత్తు చక్కగా నుండి, రోగికి ఆయుశ్శేష మున్నచో నయ్యవి యాప్యములు (ఆయుశ్శేష మున్నంతవరకును తగునుపచారములచే కాలము గడుపగల్గినని) యగును. అటుగాక జాఠరాగ్ని మందగించి పాదచతుష్టయసంపత్తి లేనియెడ నవి ప్రత్యాఖ్యేయము లగును. (చికిత్స జేయజనదనుట).

కృచ్ఛ్రసాధ్యార్శస్సులు.

మూ. ద్వన్ద్వజాని ద్వితీయాయాం వలౌ యాన్యాశ్రితాని చ,
కృచ్ఛ్రసాధ్యాని తాన్యాహుః పరిసంవత్సరాణి చ. 30

వ్యా. దోషద్వయసంసర్గమున జనించినయర్శస్సులును, గుదమునందలి రెండవవళి యందు పుట్టినయర్శస్సులును, కృచ్ఛ్రసాధ్యములు. మరియు సాధ్యలక్షణములు కల్గియున్నను సంవత్సరకాలము అతిక్రమించి యనుసరించియుండు అర్శస్సులును కృచ్ఛ్రసాధ్యములగును.

సుఖసాధ్యార్శోలక్షణములు.

మూ. బాహ్యాయాన్తు వలౌ జాతాన్యేకదోషోల్బణాని చ,
అర్శాంసి సుఖసాధ్యాని నచిరోత్పతితాని చ. 31

వ్యా. గుదమునందలి బైటనుండు మూడవవళియందు పుట్టినయర్శస్సులును, ఒక దోషముమాత్రము అధికముగ ప్రకోపించిన యర్శస్సులును, శీఘ్రకాలముననే జనించిన యర్శస్సులును సుఖసాధ్యములుగ నుండును.

అర్శోరోగములకు శీఘ్రచికిత్సావశ్యకత.

మూ. తేషాం ప్రశమనే యత్నం ఆశు కుర్యాద్విచక్షణః,
తాన్యాశు హి గుదం బద్ధ్వా కుర్యుర్బద్ధగుదోదరమ్. 32

వ్యా. పైజెప్పిన యర్శోరోగములకు దగినచికిత్స జేయక యుపేక్షించినచో నానాట వృద్ధినొంది గుదమును అడ్డగించును. దానంజేసి బద్ధగుదోదరము సంభవించును; కావున నర్శోరోగములు సాధ్యావస్థ నున్నపుడే యుపేక్షింపక శీఘ్రముగ తగుచికిత్స చేయవలెను.

అర్శోరోగచికిత్సాక్రమము, అందు శస్త్ర-క్షార-అగ్నికర్మలు.

మూ. తత్రాహురేకే శస్త్రేణ కర్తనం హితమర్శసాం,
దాహం క్షారేణ చాప్యేకే, దాహమేకే తథాగ్నినా. 33
అస్త్యే(స్త్వే)తత్ భూరితన్త్రేణ ధీమతా దృష్టకర్మణా,
క్రియతే త్రివిధం కర్మ, భ్రంశ స్తత్ర సుదారుణః. 34

వ్యా. పైజెప్పబడిన యర్శస్సులను (శల్యతంత్రోక్తవిధిప్రకారము) శస్త్రముచే ఛేదించుట మిక్కిలి హితకరమని కొందరాచార్యులు చెప్పెదరు. మరికొందరు (క్షారవిధ్యుక్తప్రకారము) క్షారప్రయోగముచే కాల్చుట యుచితమనియు, ఇంక కొందరు (విధ్యుక్తముగ) అగ్నిచే కాల్చుట యుక్తమనియు శాసించిరి. అట్టి శస్త్రవిధానంబును, క్షారకర్మయు, అగ్నికర్మయు ననేకచికిత్సాతంత్రముల జక్కగనేర్చి, అట్టిచికిత్సలయందారితేరి ప్రత్యక్షముగ ఫలమును గాంచి మిక్కిలి కుశలమతియగువానిచే చేయదగియుండును. ఈత్రివిధకర్మములయందును కొంచెమైన పొరబాటు కల్గినచో మిక్కిలి ప్రమాదము సంభవించును. (కావున శాస్త్రపరిజ్ఞానంబును క్రియాకౌశలంబును అనుభవంబును కల్గినవైద్యవరుడు అట్టి చికిత్సను జేసినచో నుపయుక్తముగ నుండునని భావము).

శస్త్ర-క్షార-అగ్నికర్మలవ్యత్యాసమున గల్గునుపద్రవములు.

మూ. పుంస్త్వోపఘాతః, శ్వయథుః గుదే, వేగవినిగ్రహః,
ఆధ్మానం, దారుణం శూలం, వ్యథా, రక్తాతివర్తనమ్. 35

పునర్విరోహో రూఢానాం, క్లేదో భ్రంశో గుదస్య చ,
మరణం వా భవేచ్ఛీఘ్రం శస్త్రక్షారాగ్నివిభ్రమాత్. 36

వ్యా. పైజెప్పిన శస్త్రక్షారాగ్నికర్మల జేయుటలో పొరబాటుపడి వ్యతిరేకముగ జేసినచో దానంజేసి పుంస్త్వము (శుక్రపాటవము) చెడును. గుదస్థానమున వాపు కల్గును. వాతమూత్రపురీషములు వెడలక యడ్డుపడును. కడు పుబ్బరించును. కడుపులో క్రూరమైనశూల కల్గును. బాధ యధికమగును. రక్తము అధికముగ వెడలును. అర్శస్సులు శమించినను మరల మొలకలెత్తి వ్యాపించును. అవి జనించుస్థలమున కుళ్లును. గుదము స్వస్థానమునుండియు సడలిపోవును. ఒకసమయమున మరణము కూడ సంభవించును. (కావున మిగుల జాగరూకుడై శస్త్రక్షారాగ్నికర్మల చేయవలెనని భావము.)

అర్శస్సులకు సులభోపాయచికిత్స.

మూ. యత్తు కర్మ సుఖోపాయం అల్పభ్రంశమదారుణం,
తదర్శసాం ప్రవక్ష్యామి సమూలానాం నివృత్తయే. 37

వ్యా. అర్శస్సులకు సంబంధించినసులభోపాయముచే జేయదగినదియు భ్రంశమును కల్గింపనదియు, క్రూరముకాక సౌమ్యమైనదియు నగుచికిత్సను అయ్యవి మొదలంట నశించి మరల పొడసూపకుండుటకై తగినదిగ చెప్పెదనని భావము. (పైజెప్పిన శస్త్రక్షారాగ్నికర్మచే చికిత్సావిధానము కేవలము క్రూరమై శల్యతంత్రవైద్యము నై యుండును. ఈతంత్రము కేవలము కాయచికిత్సాప్రధానము కావున శస్త్రాదిచికిత్సావిధానమును విడచి సులభోపాయముగ నిర్వహింపదగిన చికిత్సాప్రణాళిక నీక్రింద వివరించెదనని తంత్రకారుని ప్రతిజ్ఞ.)

అర్శస్సులలో శుష్క-ఆర్ద్రభేదములు.

మూ. వాతశ్లేష్మోల్బణాన్యాహుః, శుష్కాణ్యర్శాంసి తద్విదః,
ప్రస్రావీణి తథార్ద్రాణి రక్తపిత్తోల్బణాని చ. 38

వ్యా. వాత-కఫము లుత్కటములై జనించినయర్శస్సులు తడిలేక యెండి యుండును. రక్తంబును పిత్తంబును అధికములుగనుండి సంభవించిన యర్శస్సులు తడికల్గి రక్తాదుల స్రవించుచుండును. (కఫజార్శస్సులును పిచ్ఛిలమైన ద్రవమును స్రవించునని చెప్పబడినది. అయినను పిత్తార్శస్సులు కేవల రక్తభూయిష్ఠమై రక్తమునే విశేషముగ స్రవించును. కావున ఆర్ద్రమని చెప్పబడినది. కఫజములు రక్తస్రావములేమింజేసి శుష్కములని చెప్పబడినది).

శుష్కార్శస్సులకు అభ్యంగ-స్వేదనచికిత్సలు.

మూ. తత్ర శుష్కార్శసాం పూర్వం ప్రవక్ష్యామి చికిత్సితం,
స్తబ్ధాని స్వేదయేత్పూర్వం శోఫశూలాన్వితాని చ. 39
చిత్రకక్షారబిల్వానాం తైలేనాభ్యజ్య బుద్ధిమాన్,
యవమాషకులుత్థానాం పులాకానాం చ పోటలైః. 40
గోఖరాఽశ్వశకృత్పిణ్డైః తిలకల్కైస్తుషైస్తథా,
వచాశతాహ్వాపిణ్డైర్వా సుఖోష్ణైః స్నేహసంయుతైః. 41
సక్తూనాం పిణ్డికాభిర్వా స్నిగ్ధానాం తైలసర్పిషా,
శుష్కమూలకపిణ్డైర్వా పిణ్డైర్వా కార్ష్ణగన్ధికైః. 42
రాస్నాపిణ్డైః సుఖోష్ణైర్వా సస్నేహైర్హాపుషైరపి,
ఇష్టకస్య ఖరాహ్వాయాః శాకైః గృఞ్జనకస్య వా. 43
అభ్యజ్య కుష్ఠతైలేన స్వేదయేత్పోటలీకృతైః,

వ్యా. పైజెప్పినరీతిగ ఆర్ద్ర-శుష్కభేదములలో శుష్కార్శస్సులకు తొలుత నీక్రింద చికిత్సాక్రమము చెప్పబడును.—

స్తంభించి వాపును పోటును కల్గియుండు అర్శస్సులకు చిత్రమూలము, యవక్షారము, మారేడు, ఈమూడిటి చేర్చి విధ్యుక్తప్రకారము సిద్ధము చేయబడిన తైలమును తొలుత బూసి యీక్రింద జెప్పబడువిధముగ స్వేదనము (ఆవిరిబట్టుట)ను చేయవలెను. ఎట్లులన:—యవలయొక్కయు ఉద్దులయొక్కయు ఉలవలయొక్కయు పొట్టునైనను, ఆవులయొక్కయు గాడిదెయొక్కయు గుఱ్ఱముయొక్కయు పేడనైనను, తెలికపిండినైనను, వరిగోధుమలపొట్టునైనను, వసను సదాపవిత్తులను పిండిజేసిన పిష్టమునైనను, వాతహర స్నేహద్రవ్యమును జేర్చి నిప్పుసెగను వెచ్చజేసి సుఖోష్ణముగ నున్నపుడు పట్టలో పొట్లముగ మూటగట్టి దానిచే గుదాంకురములపై కాపడము పెట్టి స్వేదనము చేయవలెను. లేక సత్తుపిండిని తైలము (నూనె)చేనైనను నేతిచేనైనను స్నిగ్ధముగ (జిడ్డుగలదానిగ) జేసియైనను వెచ్చజేసి పొట్లముకట్టి సుఖోష్ణముగ కాపడము పెట్టవలెను. లేక ఎండిన ముల్లంగిని నూరి ముద్దజేసియైనను, మునగపట్టను నూరి ముద్దజేసియైనను, సన్నరాష్ట్రమును నూరి ముద్దజేసి యైనను, బోడతరమును నూరి ముద్దజేసియైనను; తైలము మున్నగువానిచే

స్నిగ్ధముగ జేసి వెచ్చజేసి సుఖోష్ణముగ నున్నపుడు కాపడము పెట్టవలెను. లేక ఆవురు గడ్డినైనను, ఓమపు ఆకునైనను, ఉల్లిపాయల ఆకునైనను నూరి యుడికించి ముద్దజేసి సుఖోష్ణముగ నుండునపుడు చెంగల్వకోష్టును జేర్చి కాచబడిన తైలమును అర్శస్సులపై బూసి పైజెప్పిన పిష్టమును పొట్లముకట్టి కాపడము పెట్టవలెను.

అర్శస్సులకు అభ్యంగ-అవగాహములు.

మూ. వృషార్కైరండబిల్వానాం పత్రోత్క్వాథైశ్చ సేచయేత్. 44
మూలకత్రిఫలార్కాణాం వేణూనాం వరుణస్య చ,
అగ్నిమన్థస్య శిగ్రోశ్చ పత్రాణ్యశ్మన్తకస్య చ. 45
జలేనోత్క్వాథ్య శూలార్తం స్వభ్యక్తమవగాహయేత్,
కోలోత్క్వాథేఽథవా కోష్ణే సౌవీరకతుషోదకే. 46
బిల్వక్వాథేఽథవా తక్రే దధిమణ్డామ్లకాఞ్జికే,
గోమూత్రే వా సుఖోష్ణే తం స్వభ్యక్తమవగాహయేత్. 47
(శూలార్తముపవేశయేత్)

వ్యా. అడ్డసరపాకునైనను, జిల్లేడాకునైనను, ఆముదపాకునైనను, మారేడాకునైనను చేర్చి కషాయము కాచి యాకషాయముచేత అర్శస్సులను తడుపుచుండవలెను. మరియు ముల్లంగియాకును, త్రిఫలముల కరక-తాని-ఉసిరికలయాకులను, వెదురాకును, ఉలిమిరియాకును, కూరనెల్లియాకును, మునగాకును, ఆరెచెట్టుఆకు, ఈయాకులను యథాసంభవముగ నీళ్లలోజేర్చి కాచి యానీళ్లచే నభ్యంగస్నానమును జేయనగును. దీనిచేత నర్శస్సువలన కల్గినశూల(పోటు)నిమ్మళించును. లేక రేగాకును చేర్చి కాచబడిన గోరువెచ్చని కషాయమునందైనను, సౌవీరకము, తుషోదకము అనుకాంజికములయందైనను, బిల్వ(మారేడాకు)కషాయమునందైనను, మజ్జిగయందైనను, పెరుగుమీది తేట నీటియందైనను పులిగంజి నీళ్లయందైనను, గోమూత్రమునందైనను శూలపీడితుడగు నర్శోరోగికి నభ్యంజనముచేసి అవగాహనమును జేయనగును. (ఇచ్చట శూలనొప్పితో కూడిన యర్శోరోగికి గుదాంకురములకును గుదస్థానమునను పొత్తికడుపునందును తైలాదులనభ్యంగనమును (తైలముపూసి మర్దనమును)చేసి, పైజెప్పబడిన కషాయాదిద్రవములను ఒకతొట్టిలో బోసి యాద్రవము సుఖోష్ణముగ నుండునపుడు రోగిని నడుముపరకును మునిగియుండునటుల పైజెప్పిన కషాయాదిద్రవముచే నిండియున్న తొట్టిలో నుంచవలెను. ఇదియే అవగాహనమగును. దీనినే కటిస్నానమనియు చెప్పుదురు. ఈయర్థమును వాగ్భటాచార్యులు "స్వభ్యక్తపాయుజఘనమవగాహే నిధాపయేత్" అనువాక్య

ముచే స్పుటముగ జెప్పిరి. ఈమూలమునను "స్వభ్యక్తమవగాహయేత్" అనువాక్యమునకు పైజెప్పినదియే సమంజసమైన యర్థము. "శూలార్త ముపవేశయేత్" అనుపాఠమున పైజెప్పినయర్థము స్ఫుటముగనే యేర్పడును.)

అర్శస్సులకు ధూపనయోగములు.

మూ. కృష్ణసర్పవరాహోష్ట్ర జతుకాపృషదంశజాం,
వసామభ్యఞ్జనే దద్యాత్; ధూపనం చార్శసాం హితమ్. 48
నృకేశాః సర్పనిర్మోకో పృషదంశస్య చర్మ చ,
అర్కమూలం శమీపత్రం అర్శోభ్యో ధూపనం హితమ్. 49
తుమ్బురూణి విడఙ్గాని దేవదార్వక్షతాః ఘృతం,
బృహతీ చాశ్వగన్ధా చ పిప్పల్యః సురసా ఘృతమ్. 50
వరాహవృషవిట్ చైవ ధూపనం సక్తవో ఘృతం;
కుంజరస్య పురీషం తు ఘృతం సర్జరస స్తథా. 51

వ్యా. నాగుపాము, పంది, ఒంటె, చీకురాయిపిట్ట, పిల్లి ఈజంతువులవసను (మాంసమునందలి చమురును) అర్శస్సులకు అభ్యంజనమునకై యుపయోగించుట మంచిది ఈవసనే ధూపము వేయుటకును (పొగబట్టుటకును) ఉపయోగించుట చాల మంచిది. మరియు మనుజుని తలవెండ్రుకలు, నాగుపాము కుబుసము, పిల్లిచర్మము, జిల్లేడువేరు, జమ్మియాకు వీని నొకటిగజేర్చి ధూపము వేయుట మంచిది. తుంబురులు, వాయువిడంగములు, దేవదారుచెక్క, యవాక్షతలు, వీనిని చూర్ణముజేసి నేతితో కలిపి ధూపము వేయుట ప్రశస్తము. వాకుడువిత్తులు, పెన్నేరుగడ్డ, పిప్పళ్లు, తులసి, వీనిని మెత్తగనూరి నేతితో కలిపి ధూపము వేయవలెను. పందిమలము, ఎద్దుపేడ, సత్తుపిండి వీనిని నేతితో గూర్చి నూరి ధూపము వేయవలెను. ఏనుగుపురీషమును, మద్దిచెట్టుజిగురును నేతితో కలిపి ధూపము వేయవలెను.

అర్శస్సులకు ప్రలేపములు.

మూ. హరిద్రాచూర్ణసంయుక్తం సుధాక్షీరం ప్రలేపనం,
గోపిత్తపిష్టాః పిప్పల్యః సహరిద్రాః ప్రలేపనమ్. 52
శిరీషబీజం కుష్ఠం చ పిప్పల్యః సైన్ధవం గుడః,
అర్కక్షీరం సుధాక్షీరం త్రిఫలా చ ప్రలేపనమ్. 53

పిప్పల్యః చిత్రకశ్శ్యామా కిణ్వం మదనతణ్డులాః,
ప్రలేపః కుక్కుటశకృత్ హరిద్రాగుడసంయుతః. 54
దన్తీ శ్యామాఽమృతాసఙ్గః పారావతశకృద్గుడః,
ప్రలేపస్స్యాత్; గజాస్థీని నిమ్బా భల్లాతకాని చ 55
ప్రలేపస్స్యాత్; అలం కోష్ణం వాసన్తకవసాయుతం,
శూలశ్వయథుహృత్ యుక్తం చులూకీవసయాథవా. 56
అర్కం పయ(పత్రం)స్సుధాకాణ్డం కటుకాఽలాబుపల్లవాః,
కరఞ్జో బస్తమూత్రం చ లేపనం శ్రేష్ఠమర్శసామ్. 57

వ్యా. పసుపుపొడిని జెముడు పాలలో కలిపియైనను, గోరోచనమును పిప్పళ్లను పసుపును ఒకటిగ జేర్చి నూరి జెముడు పాలలో కలిపియైనను అర్శస్సులకు పట్టువేయవలెను. లేక దిరిసనపువిత్తనములు, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, సైంధవలవణము, బెల్లము, జిల్లేడు పాలు, జెముడు పాలు, త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), వీని నన్నింటి నొకటిగ జేర్చి నూరి యర్శస్సులకు పూసి పట్టువేయవలెను. పిప్పళ్లు, చిత్రమూలము, నల్లతెగడ, సురాబీజము, మ్రంగకాయలలోనిగింజలు, కోడిమలము, పసుపు, బెల్లము, వీని నన్నింటి నొకటిగ జేర్చి నూరి యర్శస్సులకు పూసి పట్టువేయవలెను. మరియు, దన్తి (నేర్వాళపుగింజలు), నల్లతెగడ, తిప్పతీగె, పావురములమలము, బెల్లము, వీని నొకటిగ గూర్చి నూరి పట్టువేయవలెను. ఏనుగు అస్థులు, వేపగింజలు, జీడిగింజలు, వీని నొకటిగ గూర్చి నూరి పట్టువేయవలెను. హరిదళమును ఒంటెమాంసపు చమురుతోనైనను, చులూకి యనెడుమత్స్యముయొక్క చమురుతోనైనను కూర్చి వెచ్చజేసి సుఖోష్ణముగ నున్నపుడు పూసి పట్టువేసినచో నర్శస్సులలో గల్గినశోథంబును పోటును హరించును. మరియు జిల్లేడుపాలు, జెముడుకాడలు, చేదుసొరచిగుళ్లు, కానుగపట్ట, గొరియల మూత్రము వీనినన్నింటిని ఒకటిగ నూరి పూసి యర్శస్సులకు పట్టువేయుట చాల శ్రేష్ఠము.

అభ్యంగాదిచికిత్సలచే గల్గుప్రయోజనము.

మూ. అభ్యఙ్గాద్యాః ప్రదేహాన్తాః య ఏతే పరికీర్తితాః,
స్తమ్భశ్వయథుకణ్డ్వార్తి శమనాస్తేఽర్శసాం మతాః. 58
ప్రదేహాన్తైరుపక్రాన్తాన్యర్శాంసి ప్రస్రవన్తి హి,
సఞ్చితం దుష్టరుధిరం, తతస్సమ్పద్యతే సుఖీ. 59

వ్యా. పైజెప్పబడిన అభ్యంగము మొదలుజేసి ప్రదేహమువరకుంగల చికిత్సావిధానములు స్తంభించి వాపుతోడను జిలతోడను బాధతోడను గూడిన యర్శస్సులను శమింపజేయును. (అర్శస్సులకుం గల స్తంభనమును వాపును దురదను పోటును శమింపజేయునని భావము). మరియు నట్టి యభ్యంగాదిచికిత్సల జేయుటచేత అర్శస్సులలో నానాట సంచితముగ జేరియున్న దుష్టరక్తమును స్రవించును. దానంజేసి రోగికిసుఖము కల్గును.

అర్శస్సులయందు రక్తమోక్షణోపాయము.

మూ. శీతోష్ణస్నిగ్ధరూక్షైర్హి న వ్యాధిరుపశామ్యతి,
రక్తే దుష్టే, భిషక్ తస్మాత్ రక్తమేవాఽవసేచయేత్. 60
జలౌకోభిః తథా శస్త్రైః సూచీభిర్వా పునః పునః,
అవర్తమానం రుధిరం రక్తార్శోభ్యః ప్రవాహయేత్. 61

వ్యా. అర్శోరోగమునందు గుదాంతరములలో రక్తము సంచితముగ జేరియుండు నపుడు శీతంబులును, ఉష్ణంబులును, రూక్షంబులును నగుచికిత్సలచే వ్యాధి శమింపనేరదు. కావున రక్తము చెడియున్నపుడు జలగల కరిపించియైనను, శస్త్రప్రయోగముచే నైనను, సూదులగ్రుచ్చియైనను రక్తపూరితములైన యర్శస్సులనుండి రక్తమును పలుమారు వెడలింపజేయవలెను. (పైజెప్పబడిన యభ్యంగాదిచికిత్సావిధానముచే నర్శస్సులనుండి దుష్టరక్తము వెడలకుండునెడ జలగలను, శస్త్రకర్మను, సూదులను ప్రయోగించి దానిమూలమున రక్తమును మాటిమాటికి వెడలింపవలెనని భావము).

అర్శోహరత్ర్యూషణాదిచూర్ణము.

మూ. గుదశ్వయథుశూలార్తం మన్దాగ్నిం పాయయేత్తు తం,
త్ర్యూషణం పిప్పలీమూలం పాఠాం హిఙ్గు సచిత్రకమ్. 62
సౌవర్చలం పుష్కరాఖ్యం అజాజీం బిల్వపేషి (శి) కాం,
బిడం యవానీం హపుషాం విడఙ్గం సైన్ధవం వచామ్. 63
తిన్త్రిడీకం చ మణ్డేన మద్యేనోష్ణోదకేన వా,
తథార్శోగ్రహణీదోషశూలానాహాద్విముచ్యతే 64

వ్యా. అర్శోరోగమునందు గుదస్థానమున వాపును, పోటును కల్గి అగ్ని మందగించియున్నచో నీక్రిందచెప్పబడు త్ర్యూషణాదిచూర్ణమును త్రాగించవలెను:—త్రికటుకములు, పిప్పలీమూలము (మోడి), చిరుబొద్దివేరు, ఇంగువ, చిత్రమూలము, సౌవర్చల

లవణము, పుష్కరమూలము (మెట్టదామర), జీలకర, మారేడుకాయపైబెరడు, బిడాలవణము, ఓమము, బోడతరము, వాయువిడంగములు, సైంధవలవణము, వస, చింతపండు వీనినన్నిటిని సమభాగములుగ కూర్చి చూర్ణముచేసి యాచూర్ణమును పెరుగుమీది తేటనీటితోనైనను, మద్యముతోనైనను, వేడినీళ్లతోనైనను కలిపి త్రాగినచో అర్శస్సులును, గ్రహణీరోగంబును, శూలయు, కడుపుబ్బరంబును నివర్తించును.

అర్శోరోగమున పాచనౌషధములు.

మూ. పాచనం పాయయేద్వా తత్ యదుక్తం హ్యతిసారికే,
(యద్వక్ష్యామ్యతిసారిణే)

వ్యా. మరియు పైజెప్పినరీతిగ నర్శోరోగమున జఠరాగ్ని మందగించియున్నపుడు అతిసారచికిత్సాధ్యాయమున జెప్పబడుపాచనౌషధములను త్రాగించవలెను.(ఇచ్చట పందొమ్మిదవయధ్యాయమున నతిసారచికిత్సావిధానమున "పిప్పలీ నాగరం ధాన్యం" అని యుపక్రమించి "వాతశ్లేష్మహరో హ్యేషః గణో దీపనపాచనః."(చి. అ. ౧౯) అని చెప్పబడు దీపనపాచనయోగముల నెరుంగునది) ఇచ్చట "యద్వక్ష్యామ్యతిసారిణే" అనుపాఠమే సమంజసము.

అర్శోహరహరీతకీ-త్రివృద్యోగములు.

మూ. సగుడామభయాం వాపి పాయయేత్పౌర్వభక్తికీమ్. 65
పాయయేద్వా త్రివృచ్చూర్ణం త్రిఫలారససంయుతమ్,
హృతే గుదాశ్రయే దోషే గచ్ఛన్త్యర్శాంసి (గుదజా
యాన్తి) సంక్షయమ్. 66

వ్యా. లేక కరకకాయలచూర్ణము బెల్లముతో గూర్చి ఉష్ణోదకము మున్నగుద్రవముల యనుపానముతో అన్నమును భుజించుటకుముందు (పరగడుపున) త్రాగించవలెను. లేక తెగడచూర్ణమును త్రిఫలములకషాయమున కలిపి త్రాగించవలెను. ఈపానముచేత గుదము నాశ్రయించియుండు (మలసంచయరూప)దోషము బైటవెడలి యర్శస్సులు నశించును.

అర్శోహరములగు కొన్నిప్రయోగములు.

మూ. గోమూత్రాధ్యుషితాం దద్యాత్ సగుడాం వా హరీతకీం,
హరీతకీం తక్రయుతాం, త్రిఫలాం వా ప్రయోజయేత్. 67

సనాగరం చిత్రకం వాశీధుయుక్తం ప్రయోజయేత్,
దాపయేచ్చవ్యయుక్తం వా శీధుం సాఽజాజిచిత్రకమ్. 68
సురాం సహపుషా పాఠాం దద్యాత్ సౌవర్చలాన్వితాం;
దధిత్థబిల్వసంయుక్తం, యుక్తం వా చవ్యచిత్రకైః. 69
భల్లాతకయుతం వాపి ప్రదద్యాత్తక్రతర్పణం,
బిల్వనాగరయుక్తం వా, యవాన్యా చిత్రకేణ చ. 70
చిత్రకం హపుషాం హిఙ్గుం దద్యాద్వా తక్రసంయుతం,
పఞ్చకోలయుతం వాపి తక్రమస్మై ప్రదాపయేత్. 71

వ్యా. కరకకాయలను గోమూత్రమున నొకరాత్రి యంతయు నూరబెట్టి మరు నాడుతీసి బెల్లముతో గూర్చి నూరి సేవింపనగును. మరియు కరకకాయలచూర్ణముసైనను, త్రిఫలములచూర్ణముసైనను మజ్జిగతో గూర్చి త్రాగవలెను. శుంఠిని చిత్రమూలమును చూర్ణము జేసి శీధుమద్యమున జేర్చి త్రాగవలెను. చవ్యము, జీలకర, చిత్రమూలము, ఈ మూడిటిని చూర్ణము జేసి శీధుమద్యమున కలిపి పానము జేయనగును. బోడతరము, చిరుబొద్ది, సౌవర్చలలవణము, ఈమూడిటిని చూర్ణము చేసి సుర యనుమద్యమున జేర్చి పానము జేయదగును. వెలగపండుగిజరును, బిల్వపండుగిజరును కూర్చియైనను, చవ్యమును చిత్రమూలమును చూర్ణము చేసి కూర్చియైనను, జీడిగింజల చూర్ణము గూర్చియైనను మజ్జిగను తర్పణమునకై త్రాగించవలెను. మరియు బిల్వకాయ గిజరును శుంఠిని చూర్ణము జేసియైనను, ఓమమును చిత్రమూలమును చూర్ణము చేసియైనను, మజ్జిగలో కలిపి త్రాగించవలెను. చిత్రమూలము, బోడతరము, ఇంగువ, ఈమూటిని చూర్ణము జేసి మజ్జిగలో కలిపి త్రాగించవలెను. లేక పంచకోలములచూర్ణమును మజ్జిగలో కలిపి త్రాగించవలెను.

ఇచ్చట 'పంచకోలయుతం' అనుచోట పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, అను నీయైదును పంచకోలశబ్దముచే గ్రహింపనగును. "పిప్పలీపిప్పలీమూలం చవ్యం చిత్రకనాగరమ్, పఞ్చకోలమిదం ప్రాహుః" అని పరిభాష.

అర్శోహరతక్రారిష్టయోగము.

మూ. హపుషాం కుఞ్చికాం ధాన్యం అజాజీం కారవీం శటీమ్,
పిప్పలీం పిప్పలీమూలం చిత్రకం హస్తిపిప్పలీమ్. 72
యవానీం చాఽజమోదాం చ చూర్ణితం తక్రసంయుతమ్,

మన్ద్వామ్లకటుకం విద్వాక్ స్థాపయేద్ఘృతభాజనే. 73
వ్యక్తామ్లకటుకం జాతం తక్రారిష్టం ముఖప్రియం,
ప్రపిబేన్మాత్రయా కాలేష్వన్నస్య తృషితస్త్రిషు. 74
దీపనం రోచనం వర్ణ్యం కఫవాతాఽనులోమనం,
గుదశ్వయథుకణ్డ్వార్తినాశనం బలవర్ధనమ్. 75

(ఇతి తక్రారిష్టః.)

వ్యా. బోడతరము, నల్లజీలకర, దనియాలు, జీలకర, సదాప, కచోరములు, పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, ఏనుగుపిప్పళ్లు, ఓమము, కురాసానియోమము, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి యాచూర్ణమును శేటమజ్జిగలో కలిపిన నయ్యది కొంచెముప్పును కారమును కల్గియుండును. పిమ్మట దానిని నేతితో మాగిన కుండలో బోసి మూతమూసి చీలమన్ను జేసి, అయ్యది బాగుగ పులుపెక్కి కారముగ నుండునందాక పదిలముగ నుంచునది. ఇయ్యది తక్రారిష్టమని చెప్పనగును. ఈతక్రారిష్ట మును అన్నమును భుజించుసమయమున మూడుకాలములయందు (భోజనమునకు మును ముందును, భోజనమధ్యకాలమునను, భోజనాంతమునను జేరి మూడుకాలములయందును) దప్పికల్గినపుడు మితమైన పరిమాణముతో త్రాగినచో నోటికి రుచిగనుండును. అగ్నిని దీపింపజేసి యాకలికల్గించును. అరోచకమును పోగొట్టును. శరీరమునకు మంచివర్ణమును కల్గించును. కఫమును వాతమును అనులోమముగ వ్యాపింపజేయును. అర్శోరోగమున గల్గినగుదస్థానమునందలి వాపును దురదను నొప్పి మున్నగుబాధలను హరించును. శరీరబల మును వృద్ధినందించును.

ఇచ్చట నీప్రక్రియావిధానము నెరుంగునది:— ఈయోగమున ఆవాప్యద్రవ్యము లగు బోడతరము మున్నగువానిచూర్ణమునకును ద్రవరూపమైన మజ్జిగకును పరిమాణము చెప్పబడలేదు. అయినను దీనికి క్రిందియధ్యాయమున గ్రహణీచికిత్సలో తక్రారిష్టయోగ మున జెప్పినరీతిగ వానిపరిమాణమును కల్పింపనగును. ఎట్టులనః—"యవాన్యామలకే పథ్యా మరిచం త్రిపలాంశికమ్. లవణాని పలాంశాని పంచ చైకత్ర చూర్ణయేత్, తక్రకంసాసుతం జాతం తక్రారిష్టం పిబేన్నరః." (చి. అ. ౧౫. శ్లో. ౧౨౦) ఇచ్చట తక్రము ఆఢక (అరువదినాల్గుపలముల) పరిమాణంబును, ఆవాప్యద్రవ్యములు పదునేడు పలములపరిమాణంబును చెప్పబడినది. ఈప్రమాణము ననుసరించి ప్రకృతతక్రారిష్టమున బోడతరము మున్నగు పండ్రెండుద్రవ్యములును సమభాగములుగ జేరి పదునేడుపల ములుగ గల్పించి, తక్రమును అరువదినాల్గుపలముల గల్పింపవలెను. ఈనిర్ణయము చక్రపాణిదత్త వ్యాఖ్యలో జెప్పబడినది.

మరియు వాగ్భటాచార్యులును అర్శశ్చికిత్సితాధ్యాయమున "ధాన్యోపకుంచి తౌ......తక్రారిష్టం పిబేజ్జాతం వ్యక్తామ్లకటుకా మతః" (అ. హృ. చి. అ. ౮. శ్లో. ౪౫. ౪౬.) అని తక్రారిష్టయోగమును జెప్పిరి. ఈమూలమునందును తక్రమునకును ఆవాప్యమునకును పరిమాణమును జెప్పియుండలేదు; కాని సర్వాఙ్గసుందరమున దీనివివరించుతరి "అత్ర చ తక్రే పలశతమాత్రే ధాన్యకాదీని పాలికాని దేయానీతి వృద్ధవైద్యవ్యవహారః" అని స్పష్టముగ జెప్పిరి. దీనినిబట్టి నూరుపలములు తక్రమును, ఆవాప్యద్రవ్యములు పండ్రెండును ప్రత్యేకము పలమువంతున జేరినసముదాయము పండ్రెండు పలములు ఆవాప్యచూర్ణంబును నుండవలెనని తెలియునది. ఈపరిమాణకల్పనమే సమంజసమని తోఁచెడి. విజ్ఞులు గమనింతురుగాక.

తక్రయోగము.

మూ. త్వచం చిత్రకమూలస్య పిష్ట్వా కుమ్భం ప్రలేపయేత్,
　　తక్రం వా దధి వా తత్ర జాతమర్శోహరం పిబేత్.　　76

వ్యా. చిత్రమూలపువేళ్లపైబెరడును మెత్తగ నూరి కుండ లోభాగమున బూసి యెండనిచ్చి యందు మజ్జిగనైనను పెరుగునైనను బోసి మూతమూసి యుంచునది. అయ్యది చక్కఁగ పులిసినపిదప దానిని అగ్నిబలానుసారముగ త్రాగినచో నర్శస్సులను హరించును.

వాత-కఫార్శస్సులయందు తక్రోపయోగప్రాశస్త్యము.

మూ. వాతశ్లేష్మార్శసాం తక్రాత్ పరం నాస్తీహ భేషజం,
　　తత్ప్రయోజ్యం యథాదోషం సస్నేహం రూక్షమేవ వా.　　77
　　సప్తాహం వా దశాహం వా పక్షం మాసమథాపి వా,
　　బలకాలవిశేషజ్ఞః భిషక్ తక్రం ప్రయోజయేత్.　　78

వ్యా. వాతమువలన కల్గినయర్శస్సులకును, శ్లేష్మమున కల్గిన యర్శస్సులకును తక్రమునకన్న మించినయౌషధము వేరొండులేదు. కావున అట్టి తక్రమును దోషానుసారముగ స్నేహముతోఁకూడిన (జిడ్డుకల)మజ్జిగనైనను, రూక్షమైన (జిడ్డులేని) మజ్జిగనైనను రోగికి నుపయోగించవలెను. (వాతార్శస్సులయందు వెన్నతోఁగూడిన జిడ్డుకలమజ్జిగను, కఫార్శస్సులయందు (వెన్నను వేరుపరిచి జిడ్డులేనిమజ్జిగను ఉపయోగించవలెనని "యథాదోషం" అనుటచే నెరుంగునది).

మరియు రోగియొక్క శరీరబలమును అగ్నిబలమును కాలవిశేషమును చక్కగ నెరింగినవైద్యుడు తత్తదనుగుణముగ నేడుదినముల కాలమైనను, పదిదినములైనను, పదునైదుదినములైనను, ఒకమాసమైనను పైజెప్పినదోషానుగుణమైన స్నిగ్ధ-రూక్షతక్రము నుపయోగింపవలెను.

అర్శస్సులయందు తక్రోపయోగక్రమము.

మూ. అత్యర్థమృదుకాయాగ్నేః తక్రమేవావచారయేత్,
సాయం వా లాజసక్తూనాం దద్యాత్తక్రావలేహికామ్. 79
జీర్ణే తక్రే ప్రదద్యాద్వా తక్రపేయాం ససైన్ధవాం,
తక్రానుపానం సస్నేహం తక్రౌదనమతః పరమ్. 80
యూషైర్మాంసరసైర్వాపి భోజయేత్తక్రసంయుతైః,
(యూషైః రసేన వాఽప్యూర్ధ్వం తక్రసిద్ధేన భోజయేత్). 81
కాలక్రమజ్ఞస్సహసా న చ తక్రం నివర్తయేత్,
తక్రప్రయోగో మాసాన్తః క్రమేణోపరమో హితః 82
అపకర్షో యథోత్కర్షః న త్వన్నాదపకృష్యతే,
శక్త్యాగమనరక్షార్థం దార్ఢ్యార్థమనలస్య చ 83
బలోపచయవర్ణార్థం ఏష నిర్దిశ్యతే క్రమః,

వ్యా. వాత-కఫములచే గల్గినయర్శస్సులరోగియందు వరుసగ స్నిగ్ధ(వెన్నతో గూడిన), రూక్ష(వెన్న నెత్తి జిడ్డులేకుండు) తక్రము నుపయోగింపవలెనని పైని నిర్దేశింపబడినది; అట్టియెడ అర్శోరోగికి జఠరాగ్ని మిక్కిలి మందగించియుండునపుడు (పూర్వాహ్ణము నందును, సాయంకాలమునందును ఆహారమునకు బదులుగ) మజ్జిగనే యుపయోగింపవలెను. అట్టి యుపయోగమువలన కొంచెముగ నగ్నిదీప్తి కల్గినయెడ ఉదయకాలమున మజ్జిగను మాత్రము ఆహారమునకు బదులుగ నుపయోగించి, సాయంకాలమున బొరుగుల పిండిని మజ్జిగలో కలిపి యగ్నిబలానుసారముగ తినిపించవలెను. ఇంకను కొంచెము కాయాగ్నిబలముకల్గినప్పుడు ప్రాతఃకాలమున మజ్జిగను మాత్ర ముపయోగించి, సాయంకాలమున మజ్జిగతో సిద్ధముచేయబడిన (విరళద్రవముగ కాచబడిన) పేయ యను గంజిని సైంధవలవణమును చేర్చి త్రాగించవలెను. ఇట్టి యుపయోగముచే నగ్ని వృద్ధినందిన యెడ మజ్జిగను జేర్చి పక్వము జేయబడినయన్నమును (అగ్నిబలానుసారముగ) బెట్టి, మజ్జిగను పానము జేయించవలెను. పిమ్మట మజ్జిగను జేర్చి పక్వము జేయబడిన యన్నమును

పెసలకట్టు మాంసరసము మున్నగు ద్రవములయందు మజ్జిగను కలిపి అట్టి ద్రవములతో గూడ భుజింపవలెను. (అగ్నిబలము ననుసరించి యెంత ఆహారము నియ్యదగియుండునో అట్టిపరిమితిలో కొంత తక్రసిద్ధమైన యన్నమును, తక్కినభాగమునకు మజ్జిగతో కూడిన యూషములనైనను మాంసరసములనైనను ఉపయోగింపవలెనని భావము.)

మరియు పైజెప్పినరీతిగ నుపయోగించునపుడు ఆహారకాలక్రమమును వైద్యుడు చక్కగ గమనించి నానాట అన్నమును కొంచెకొంచెముగ వృద్ధిచేయుచు మజ్జిగను నానాట తగ్గించవలెనుకాని తటాలున మజ్జిగను వదలి యన్నమును మాత్ర ముపయోగింపంజనదు. ఇత్తెరంగున క్రమక్రమముగ నానాట మజ్జిగను వృద్ధినందించుచు మరల నానాట తగ్గించుచు నొకమాసమునకు మజ్జిగను పూర్తిగ వదలి యన్నము నుపయోగించవలెను. మరియు ఆహారసమయమున మజ్జిగను ఏవిధముగ నెచ్చించుచుండెనో ఆక్రమముగనే మజ్జిగను తగ్గించవలెనుకాని తటాలున తగ్గింపరాదు. అట్టియెడ మజ్జిగను తగ్గించునపుడు ఆహారపరిమితిలో నెంతపరిమాణమును మజ్జిగను తగ్గించునో ఆపరిమాణమునకు బదులుగ నన్నపరిమాణమును వృద్ధిజేయుచు నుండవలెను, కాని ఆహారసముదాయపరిమితిని తగ్గింపకూడదు. ఇట్టి తక్రోపయోగక్రమము అగ్నికి బలముకల్గుటకును అట్టిశక్తిని కాపాడుటకును, అగ్ని మరల తగ్గక దృఢముగ నుండుటకును; శరీరమునకు బలముకల్గి నానాట వృద్ధినంది వర్ణోత్కర్షము కల్గుటకును నిర్ణయింపబడినది.

ఇచ్చట నీసంగ్రహము నెరుంగునది:—అర్శోరోగపీడితునకు జాఠరాగ్ని మిక్కిలి హీనబలముగ నుండునెడ ఉభయకాలమునను సాయంకాలమునను అన్నమునకు బదులుగ మజ్జిగనే త్రాగించవలెను. ఈవిషయము "అత్యర్థమృదుకాయాగ్నేః తక్రమేవావచారయేత్" అని యుపదేశింపబడినది. అట్టి య్యుపయోగమువలన కొంచెము అగ్నిదీప్తి కల్గినపుడు ప్రాతఃకాలమున మజ్జిగను మాత్రము ఆహారముగ త్రాగించి సాయంకాలము నందది జీర్ణించినపిదప మజ్జిగలో బొరుగులుపిండికలిపి లేహముగజేసి యాహారముగ నియ్యవలెను. దీనివలన నింకను కొంచెము అగ్నిదీప్తి వృద్ధినొందినపుడు ప్రాతఃకాలమున మజ్జిగను మాత్రము త్రాగించి సాయంకాలము అది జీర్ణమైనపిదప మజ్జిగనుజేర్చి మెతుకులు కొంచెముగ నుండునట్లు పక్వముచేయబడిన పేయ యనుగంజిలో సైంధవలవణముజేర్చి యాహారముగ నియ్యవలెను. ఇత్తెరంగున నానాట అగ్నిదీప్తి వృద్ధినందుకొలది తక్రమును జేర్చి పక్వముజేయబడిన యన్నమున నేతిని కలిపి మజ్జిగనే యనుపానముగజేసి సాయంకాలమున నాహార మియ్యవలెను. పిమ్మట మజ్జిగతో కూడిన యూషమును జేర్చిన తక్రసిద్ధాన్నమును, అటుపిమ్మట మజ్జిగతో కూడిన మాంసరసమును జేర్చినయన్నమును, వరుసగ నగ్నివృద్ధియగుకొలది సాయంకాలమున భోజనమునకు బెట్టవలెను. అప్పుడు ప్రాతఃకాలమున

మాత్రము మజ్జిగనే త్రాగింపవలెను. ఇత్తెరంగున నానాట నుపయోగించుచు అగ్నివృద్ధి యగుకొలది పేయ-యూష-మాంసరసములను మజ్జిగతో గూర్చి యనుపానముగ నుపయోగించుచు మజ్జిగలో పక్వమైనయన్నమును ఆహారమునకు నుపయోగింపవలెను. కాని తటాలున మజ్జిగను నిలిపి యన్నమును మాత్ర ముపయోగింపజనదు. ఇట్టి తక్రోపయోగ క్రమము నొకమాసమువరకును చేసి పిమ్మట మామూలుగ నాహారమును జేయవలెను. ఇట్టి క్రమాభ్యాసమున నానాట జాఠరాగ్ని వృద్ధినంది దృఢశక్తికల్గి శరీరబలంబును వర్ణోత్కర్షంబును కల్గునని భావము.

త్రివిధతక్రభేదములు, వానియుపయోగము.

మూ. రూక్షమర్ధోద్ధృతస్నేహం యతశ్చానుద్ధృతం ఘృతమ్. 84
తక్రం దోషాగ్నిబలవిత్ త్రివిధం తత్ప్రయోజయేత్,

వ్యా. పెరుగును కవ్వముచేత చక్కగ చిలికి యందుండువెన్నను పూర్తిగ తీసిన యెడ అట్టిమజ్జిగ రూక్షము (జిడ్డులేనిది) అనబడును. పెరుగును చిలికి యందలి వెన్నను సగపాలు వెలికిందీసిన నయ్యది అర్ధోద్ధృత మనబడును. పెరుగులో నీళ్లను కలపక చిలికి వెన్నను మాత్రము వెలిపరచకుండు చిక్కనిమజ్జిగ స్నిగ్ధ మనబడును. ఈమూడువిధములైన మజ్జిగలమూడిటిని వాతాదిదోషములను అగ్నిబలమును శరీరబలమును గమనించి తత్తదనుసారముగ నుపయోగించవలెను. (అందు కఫప్రకోపమునందును అగ్ని చాల మందగించియున్నపుడు బలము మిక్కలి హీనముగ నుండునపుడును రూక్షమగుమజ్జిగ నుపయోగించవలెను. పిత్తమునందును అగ్ని మధ్యమముగ నున్నపుడును మధ్యమబలము నందును అర్ధోద్ధృతమగు మజ్జిగ నుపయోగింపనగును. వాతమునందును అగ్ని బలవత్తరముగ నుండునపుడు పూర్ణమగుబలము కల్గియున్నపుడు స్నిగ్ధమైన మజ్జిగ నుపయోగింపవలెనని భావము).

అర్శోరోగమున తక్రపానముచే గల్గుగుణము.

మూ. హతాని న విరోహన్తి తక్రేణ గుదజాని తు. 85
భూమావపి నిషిక్తం తత్ దహేత్తక్రం తృణోలుపం,
కిం పునర్దీప్తకాయాగ్నేః శుష్కాణ్యర్శాంసి దేహినః. 86

వ్యా. మజ్జిగను భూమిపై పోసినయెడ నచ్చోటనుండు గడ్డిపోచలు పచ్చికమున్నగునవియు మాడి మరల మొలవవు; కావున మజ్జిగ నుపయోగించినచో అర్శోఽఙ్కురములును మాడి మరల మొలవకుండును. అందును అగ్నిదీప్తమై అర్శస్సులు శుష్కించియుండునపుడు అర్శస్సులు పూర్తిగ నశించుటకు సందియమే యుండదు.

తక్రపానముచే గల్గుగుణవిశేషములు.

మూ. స్రోతస్సు తక్రశుద్ధేషు రసస్సమ్యగుపైతి యః,
తేన పుష్టిః బలం వర్ణః ప్రహర్షశ్చోపజాయతే. 87
వాతశ్లేష్మవికారాణాం శతం చాపి నివర్తతే,
నాస్తి తక్రాత్పరం కిఞ్చిత్ ఔషధం కఫవాతజే. 88

వ్యా. మరియు మజ్జిగను త్రాగుటవలన వాతశ్లేష్మములచే నడ్డగింపబడిన రసాదిసంచారస్రోతోమార్గములు శుద్ధములై యడ్డుచేయకుండును. దానంజేసి యాహారరససారము స్రోతోమార్గముల మూలమున శరీరమునందెల్ల చక్కగ వ్యాపించును. దానివలన శరీరమునకు పుష్టియు, బలంబును, వర్ణంబును, మనస్సునకు సంతసంబును కల్గును. కావున మజ్జిగను త్రాగుటవలన ఎనుబదివాతరోగంబులును, ఇరువదికఫరోగంబులును పూర్తిగ నశించును. కావున కఫవాతజార్శోరోగములయందును, ఇతరరోగములయందును మజ్జిగకుమీరిన ఔషధము వేరొండులేదు.

అర్శోహరపేయాప్రయోగము.

మూ. పిప్పలీం పిప్పలీమూలం చిత్రకం హస్తిపిప్పలీం,
శృంగబేరమజాజీం చ కారవీం ధాన్యతుమ్బురుమ్. 89
బిల్వం కర్కటకం పాఠాం పిష్ట్వా పేయాం విపాచయేత్,
ఫలామ్లాం యమకైర్భృష్టాం తాం దద్యాత్ గుదజాపహామ్. 90

వ్యా. పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, ఏనుగుపిప్పళ్లు, శుంఠి, జీలకర, నల్లజీలకర, దనియాలు, తుంబురులు (కొతిమిరియాకు), లేతమారేడుపిందెలు, కర్కాటకశృంగి, చిరుబొద్ది, వీనినన్నిటిని మెత్తగ నూరి కల్కముచేసి యాకల్కమును బియ్యమును జేర్చి విధ్యుక్తప్రకారము పేయ యగుగంజిని కాచి, అందు దానిమ్మపండు మున్నగువానిరసమును పులుపునకు జేర్చి, యమకస్నేహముచే (నూనె నెయ్యియు కలిసి యమకము) తిరుగబోత మొదలగుసంస్కారమునుచేసి పానముచేసినచో గుదాంకురములు నశించును.

(ఇచ్చట "పేయా సిక్థసమన్వితా." అనుపరిభాషానుసారముగ కొద్దిగ మెతుకులుండునట్లు కాచబడినగంజి పేయ యని యెరుంగునది.)

అర్శోహరఖడయూషాదులు.

మూ. ఏతైశ్చైవ ఖడాన్ కుర్యాత్ ఏతైశ్చ విపచేజ్జలం,
ఏతైశ్చైవ ఘృతం సాధ్యం అర్శసాం వినివృత్తయే. 91

వ్యా. మరియు పైజెప్పబడిన పిప్పళ్లు మున్నగుద్రవ్యములను కల్కముజేసి చేర్చి ఖడయూషములనైనను, వానినిచేర్చి కాచబడిన జలమునైనను, ఈకల్కమును జేర్చి విధ్యుక్తప్రకారము పక్వముజేయబడిన ఘృతమునైనను అర్శోరోగి నుపయోగించినచో నవి నివర్తించును.

(పిప్పళ్లు మున్నగుద్రవ్యములను కల్కముగజేసి మజ్జిగలోకలిపి దానిమ్మ మున్నగు పండ్లరసమును పులుపును జేర్చి సిద్ధముచేసినది ఖడయూషము.)

అర్శోహరయవాగూపయోగము.

మూ. శటీపలాశసిద్ధం వా పిప్పల్ల్యా నాగరేణ వా,
దద్యాద్యవాగూం తక్రామ్లాం మరిచైరవచూర్ణితామ్. 92

వ్యా. కచోరములను మోదుగను చేర్చియైనను, పిప్పళ్లను శొంఠిని చేర్చియైనను, చేర్చి యవాగువును సిద్ధమును అందు పులుపుకై పులిమజ్జిగను జేర్చి, మిరియాలపొడిని కలిపి యుపయోగించినచో నర్శస్సులు హరించును. (మెతుకులు అధికముగ నుండునట్లు కాచబడినగంజి యవాగువు. "యవాగూర్బహు సిక్థాస్యాత్" అని పరిభాష.)

అర్శోహరయూషములు.

మూ. శుష్కమూలకయూషం వా యూషం కౌలుత్థమేవ వా,
దధిత్థబిల్వయూషం వా సకులుత్థమకుష్ఠకమ్. 93
ఛాగలం వా రసం (ఘృతం) దద్యాత్ యూషైరేతైర్విమిశ్రితం,
లావాదీనాం ఫలామ్లం వా సతక్రం గ్రాహిభిర్యుతమ్. 94

వ్యా. మరియు ఎండినముల్లంగినిచేర్చి పక్వముచేయబడిన యూషము (కట్టు) నైనను, ఉలవకట్టునైనను, వెలగపండును బిల్వకాయనుచేర్చి పక్వముచేయబడిన కట్టు నైనను, ఉలవలను అడవిపెసలను చేర్చి కాచబడిన కట్టునైనను ఉపయోగింపనగును. మరియు పైజెప్పినయూషములలో మేకపోతు మాంసరసమునైనను (నేతినైనను) కలిపి సేవింపనగును. మరియు లావుకపిట్ట మున్నగుపక్షులమాంసరసమున దానిమ్మ మొదలగుపండ్ల పులుసును, పుల్లనిమజ్జిగను, మలమును నిరోధించుగుణముకల ద్రవ్యములను చేర్చి యుప యోగింపనగును.

అర్శోరోగమున నుపయోగింపందగిన ధాన్యములు.

మూ. రక్తశాలిః మహాశాలిః కలమో లాఙ్గలస్సితః,
శారదః షష్టికశ్చైవ స్యాదన్నవిధిరర్శసామ్. 95

ఇత్యుక్తో భిన్నశకృతాం అర్శసాం చ క్రియాక్రమః,

వ్యా. ఎఱ్ఱవరి, పెద్దసంబావులు, సంబావులు, లాంగలములు (నాగలివలె వంకరగ నుండుగింజలు కలసంబావులు, దీనినే వంకసంబావులని లోకమున జెప్పెదరు.) తెల్లని రాజనములు, శారదము (శరత్కాలమున ఫలించు వరిధాన్యవిశేషము), అరువదినాళ్ల సంబావులు, ఈధాన్యములబియ్యమును అర్శోరోగముకలవారికి అన్నాదులకై యుపయోగింపదగును. పైవివరించిన క్రియాక్రమమంతయు మలము ద్రవీభూతమై ధారాళముగ వెడలుచుండు నర్శోరోగి నుద్దేశించి చెప్పబడినది.

మలబంధముకల యర్శోరోగికి వాతానులోమనచికిత్స.

మూ. యేఽత్యర్థం గాఢశకృతః తేషాం వక్ష్యామి భేషజమ్. 96
సస్నేహైః సక్తుభిర్యుక్తాం ప్రసన్నాం లవణీకృతామ్,
దద్యాత్ మత్స్యణ్డికాం పూర్వం భక్షయిత్వా సనాగరామ్. 97

వ్యా. అర్శోరోగమున మలము మిక్కిలి గట్టిపడి వెడలక బద్ధగించియుండు నపుడు వాతము అనులోమగతికల్గి మలమును సరళముగ వెడలుటకు దగినచికిత్స లీక్రింద వివరింపబడును:—

అట్టివానికి తొలుత మత్స్యణ్డిక (చక్కెరపాకవిశేషము)లో శుంఠిచూర్ణమును కలిపి తొలుత తినిపించి పిమ్మట నెయ్యి మొదలగుస్నేహములను చేర్చి పక్వముచేయబడిన సత్తుపిండిని మితముగ లవణమును చేర్చబడిన ప్రసన్నయను (వారుణి) మద్యమును త్రాగించవలెను. (వాగ్భటాచార్యులు "స్నేహాఢ్యైస్సక్తుభిర్యుక్తాం లవణాం వారుణీం పిబేత్." (అ. హృ. చి. అ. ౮.) అని చెప్పెను. కావున ప్రసన్నయనుపదమునకు తేటగనుండు వారుణీమద్యమని యర్థము.)

మలబంధమునకు నాగరాదిపానకము.

మూ. గుడం సనాగరం పాఠాం ఫలామ్లం పాయయేచ్ఛృతం,
గుడం ఘృతయవక్షారయుక్తం వాపి ప్రయోజయేత్. 98

వ్యా. మరియు మలబంధముకల యర్శోరోగికి బెల్లమును పానకముచేసి యందు శుంఠిని చిరుబొద్దిని చూర్ణముచేసి కలిపి దానిమ్మపండ్లు మున్నగువానిరసమును పులుపుకై చేర్చి త్రాగించవలెను. లేక బెల్లమున నేతిని యవక్షారమును కలిపి యుపయోగించవలెను.

యవాన్యాదియుక్తతక్రపానకము.

మూ. యవానీం నాగరం పాఠాం దాడిమస్య రసం గుడం,
సతక్రలవణం దద్యాత్ వాతవర్చోఽనులోమనమ్. 99

వ్యా. దనియాలు, శుంఠి, చిరుబొద్ది ఈమూడిటిని చూర్ణముచేసి బెల్లములో కలిపి యందు దానిమ్మరసమును కూడ చేర్చి మజ్జిగను బోసి మితముగ లవణమును జేర్చి పానకముచేసి త్రాగినచో వాతమును పురీషమును అనులోమముగ వెడలించును.

అర్శోహరపాఠాయోగము.

మూ. దుస్పర్శకేన బిల్వేన యవాన్యా నాగరేణ వా,
ఏకైకేనాపి సంయుక్తా పాఠా హన్త్యర్శసాం రుజమ్. 100

వ్యా. చిరు(విష)బొద్దిని దురదగొండితోనైనను, మారేడుకాయ గుజ్జుతోనైనను, ఓమముతోనైనను, శుంఠితోనైనను జేర్చి (ప్రతిదినము) సేవించినచో నర్శోరోగము నివర్తించును.

అర్శోరోగమున కరంజపల్లవోపయోగము.

మూ. ప్రాగ్భక్తం (ప్రాగ్భక్తాః) యమకే భృష్టాః సక్తుభిశ్చావచూర్ణితాః, కరఞ్జపల్లవాః దద్యాత్ వాతవర్చోఽనులోమనాః. 101

వ్యా. కానుగుచిగుళ్లను యమకస్నేహమును జేర్చి వాడ్చి సత్తుపిండిని కలిపి అన్నమును భుజించుటకు మునుముందు తిన్నచో అపానవాతమును అనులోమముగ జేసి మలమును వెడలించును.

అర్శోరోగమున మదిరాదిపానము.

మూ. మదిరాం వా సలవణాం, శీధుం సౌవీరకం తథా,
గుడ (ఘృతం) నాగరసంయుక్తం పిబేద్వా పౌర్వభక్తికమ్. 102

వ్యా. లవణముతోగూడిన మదిర యనుమద్యమునైనను, శుంఠిని బెల్లమును జేర్చబడిన శీధుమద్యమునైనను సౌవీరకమద్యమునైనను భుజించుటకుముందు త్రాగినచో వాతమనులోమమై మలప్రవృత్తియగును.

అర్శోరోగమున పిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పలీనాగరక్షారకారవీధాన్యజీరకైః,

ఫాణితేన చ సంయోజ్య ఫలామ్లం దాపయేద్ఘృతమ్. 103

వ్యా. పిప్పళ్లు, శుంఠి, యవక్షారము, నల్లజీలకర, దనియాలు, జీలకర వీనికల్కము
ను ఘృతమున ఆవునేతిలో జేర్చి, అందు చక్కెరపాకమును, దానిమ్మ మొదలగుపండ్ల
రసమును జేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి సేవించినచో మలబంధకము నివర్తించును.

ఈయోగమును వాగ్భటాచార్యులు—"పిప్పలి......దధ్నా చ సాధితం వాత
కృన్మూత్రవిదన్ధకృత్" (అ. హృ. చి. అ. ౮.) అని చెప్పెను. దీనిననుసరించి ప్రకృత
మున పిప్పలి మున్నగువానిని కల్కముగ జేసి పెరుగును పండ్లరసమును పరిభాషానుసార
ముగ జేర్చి చక్కెరపాకమున ఘృతము సిద్ధముచేయుట మంచిది. చక్రపాణిదత్త
వ్యాఖ్యానమున—"పిప్పలీ నాగరేత్యాదౌ అపక్వమేవ కేచిత్ ఘృతమిచ్ఛన్తి" అని
చెప్పిరి. ఈపక్షమున పిప్పల్యాదిచూర్ణమును ఘృతమున కలిపి సేవించవలెనని యెరుంగునది.

అర్శోహరపిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పలీపిప్పలీమూలం చిత్రకో హస్తిపిప్పలీ,
శృఙ్గిబేరయవక్షారౌ తైస్సిద్ధం వా పిబేత్ ఘృతమ్. 104

వ్యా. పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, ఏనుగుపిప్పళ్లు, శుంఠి, యవక్షారము,
వీనిని కల్కముజేసి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయబడిన ఘృతమును పానము
చేయునది. (ఇచ్చట పిప్పలి మున్నగుద్రవ్యములను కల్కముచేసి పెరుగును ద్రవమునకై
చేర్చి పరిభాషానుసారముగ ఘృతమును పక్వము చేయనగును. క్రిందచెప్పబడు యోగము
నలో దధిని చెప్పియున్నది కావున తత్సన్నియోగశిష్టమగుటచే నీయోగమున పెరుగును
చేర్చుట సమంజసము.)

కొన్నిఘృతయోగములు.

మూ. చవ్యచిత్రకసిద్ధం వా గుడక్షారసమన్వితం,
పిప్పలీమూలసిద్ధం వా సగుడక్షారనాగరమ్.
(గుడక్షారసమన్వితమ్.) 105
పిప్పలీ పిప్పలీమూల దధిదాడిమధాన్యకైః,
(దధినాగరధాన్యకైః,)
సిద్ధం సర్పిర్విధాతవ్యం వాతవర్చోవిబంధనుత్. 106

వ్యా. చవ్యము, చిత్రమూలము ఈరెంటిని కల్కముగచేర్చి పెరుగును ద్రవము
నకుజేర్చి సిద్ధముచేయబడిన ఘృతమున బెల్లమును యవక్షారమును (ప్రక్షేపన్యాయమును

సారముగ) సిద్ధఘృతమున జేర్చి సేవించునది. మరియు మోడినిమాత్రము కల్కముగ జేర్చి పెరుగును కలిపి సిద్ధముచేయబడిన ఘృతమునందు బెల్లమును యవక్షారమును శుంఠి చూర్ణమును (ప్రక్షేప్యముగ) కలిపియైనను సేవించదగును. లేక పిప్పళ్లు, మోడి శుంఠి ఈమూటిని కల్కముగగూర్చి పెరుగును దానిమ్మపండ్లరసమును ద్రవమునకు జేర్చి (విధ్యుక్త ప్రకారము) సిద్ధముచేయబడిన ఘృతము నుపయోగించునది. ఈఘృతముల నుపయోగించుటచేత వాతమును పురీషమును బద్ధకమును మాని సరళముగ వెడలును.

అర్శోరోగమున వాతానులోమనచవ్యాదిఘృతము.

మూ. చవ్యం త్రికటుకం పాఠాం క్షారం కుస్తుమ్బురూణి చ,
యవానీం పిప్పలీమూలం ఉభే చ బిడసైన్ధవే. 107
చిత్రకం బిల్వమభయాం పిష్ట్వా సర్పిర్విపాచయేత్,
శకృద్వాతాऽనులోమ్యార్థం జాతే దధ్ని చతుర్గుణే. 108
ప్రవాహికాం గుదభ్రంశం మూత్రకృచ్ఛ్రం పరిస్రవం,
గుదవంక్షణశూలం చ ఘృతమేతద్వ్యపోహతి. 109

వ్యా. చవ్యము, త్రికటుకములు, విషబొద్ది, యవక్షారము, దనియాలు, ఓమము, మోడి, బిడాలవణము, సైంధవలవణము, చిత్రమూలము, బిల్వకాయ, కరకకాయలు, వీనినన్నింటిని నూరి కల్కముగగూర్చి, చక్కగ పేరి పుల్లగనుండు పెరుగును ఘృతమునకు నాల్గింతలు జేర్చి (ఘృతపాకవిధిగ) పక్వముచేయునది. ఈఘృతమును ప్రయోగించిన యెడ పురీషమును అపానవాతమును అనులోమముగ వెడలింపజేయును. ప్రహితమను బంకవిరేచనమును, గుదభ్రంశమును, మూత్రకృచ్ఛ్రమును, రక్తస్రావమును, గుదస్థానము నందును గజ్జలయందును కల్గునొప్పిని హరించును. (ఇచ్చట ద్రవమును మాత్రము 'దధ్ని చతుర్గుణే' అని నిర్దేశించియున్నది. కల్కమును సామాన్యపరిభాషచే ఘృతమునకు నాల్గవవంతు జేర్చవలెనని యెరుంగునది.)

అర్శోరోగాదులకు చాంగేరీఘృతము.

మూ. నాగరం పిప్పలీమూలం చిత్రకో హస్తిపిప్పలీ,
శ్వదంష్ట్రా పిప్పలీ ధాన్యం బిల్వం పాఠా యవానికా. 110
చాఙ్గేరీస్వరసే సర్పిః కల్కైరేతైర్విపాచయేత్,
చతుర్గుణేన దధ్నా చ తత్ ఘృతం కఫవాతనుత్. 111

అర్శాంసి గ్రహణీదోషం మూత్రకృచ్ఛ్రం ప్రవాహికాం,
గుదభ్రంశార్తిమానాహం ఘృతమేతత్ వ్యపోహతి. 112

వ్యా. శుంఠి, పిప్పలీమూలము (మోడి), చిత్రమూలము, ఏనుగుపిప్పళ్లు, పల్లేరు, పిప్పళ్లు, దనియాలు, బిల్వఫలము, విషబొద్ది, ఓమము, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి కల్కము జేసి యాకల్కమునకు నాల్గింతలఘృతమును జేర్చి ఘృతమునకు నాల్గింతలు పులిచింతాకురసమును, నాల్గింతలు పెరుగును జేర్చి ఘృతపాకవిధి ప్రకారము పక్వము జేయునది. ఈఘృతము కఫమును వాతమును హరించును. మరియు నీఘృతమును సేవించినచో అర్శస్సులను, గ్రహణీదోషమును, మూత్రకృచ్ఛ్రమును, ప్రవాహికను (బంక విరేచనములను), గుదభ్రంశమును, గుదస్థానమునందలిబాధను, కడుపుబ్బరమును పోనడచును. (ఇచ్చట "చతుర్గుణేన దధ్నా చ" అను చకారమువలన చాంగేరీస్వరసంబును దధియు ప్రత్యేకము ఘృతమునకు నాల్గింత లుండవలెనని తెలిసెడి).

అర్శోరోగాదులకు వేరొకపిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పలీం నాగరం పాఠాం శ్వదంష్ట్రాం చ పృథక్ పృథక్,
భాగాన్ త్రిపలికాన్ కృత్వా కషాయముపకల్పయేత్. 113
గణ్డీరం పిప్పలీమూలం వ్యోషం చవ్యం చ చిత్రకమ్,
పిష్ట్వా కషాయేవినయేత్ పూతే ద్విపలికం(పూతేఽర్ధపలికం)భిషక్.
పలాని సర్పిషస్తస్మిన్ చత్వారింశత్ ప్రదాపయేత్,
చాంగేరీస్వరసం తుల్యం సర్పిషా దధి షడ్గుణమ్. 115
మృద్వగ్నినా తతస్సాధ్యం సిద్ధం సర్పిర్నిధాపయేత్,
తదాహారే విధాతవ్యం పానే ప్రాయోగికే విధౌ. 116
గ్రహణ్యర్శోవికారఘ్నం గుల్మహృద్రోగనాశనం,
శోథప్లీహోదరానాహమూత్రకృచ్ఛ్రజ్వరాపహమ్. 117
కాసహిక్కాఽరుచిశ్వాససూదనం పార్శ్వశూలనుత్,
బలపుష్టికరం వర్ణ్యం అగ్నిసన్దీపనం పరమ్. 118

వ్యా. పిప్పళ్లు, శుంఠి, విషబొద్ది, పల్లేరువేళ్లు ఈనాల్గిటిని ఒక్కొకదానిని మూడేసిపలములవంతున (కషాయచూర్ణమును)గూర్చి నలియకొట్టి అందు (నాల్గుప్రస్థములు (అరువదినాల్గుపలములు) నీళ్లుబోసి (నలుపదిపలములు మిగులునట్లు) కషాయమును సిద్ధముచేయునది. పిమ్మట ఏరువంగ, మోడి, త్రికటుకములు, చవ్యము, చిత్రమూలము,

వీనిని ప్రత్యేకము రెండేసిపలములవంతున గూర్చి పైజెప్పినకషాయమును వడగట్టుకొని యాకషాయమునజేర్చి నూరి కల్కముచేయునది. అందు నలువదిపలములు ఆవునెయ్యి చేర్చి, నేతికి సమభాగముగ (నలువదిపలములు) పులిచింతాకు స్వరసంబును, నేతికి ఆరింతలు (ఇన్నూటయిరువదిపలములు) పెరుగును గూర్చి యన్నిటి నొకటిగ కలియ గూర్చి మృద్వగ్నిచే (ఘృతపాకవిధి ప్రకారము) పక్వముచేసి యుంచుకొనునది.

ఈఘృతమును ఆహారములయందును, త్రాగుటకును, అనూచికిత్సాప్రయోగముల యందును (కాలబలాద్యనుసారముగ) నుపయోగింపవలెను. ఈఘృతము గ్రహణిదోషము, అర్శస్సులు, గుల్మములు, హృద్రోగము, శోఫము, ప్లీహాభివృద్ధి, ఉదరము, కడుపుబ్బరము, మూత్రకృచ్ఛ్రము, జ్వరము, కాసము, ఎక్కిళ్లు, అరుచి, శ్వాసము, పార్శ్వశూలము ఈరోగముల నన్నింటిని హరించును. శరీరమున బలమును పుష్టిని కల్గించును. శరీరకాంతిని కల్గించును. జఠరాగ్నిని చక్కగ దీపింపజేయును.

ఇచ్చట క్వాథచూర్ణమునకు మాత్రము పరిమితి చెప్పి కషాయపరిమాణము చెప్పి యుండలేదు. అయినను ఈఘృతము బహుద్రవ్యసాధ్యముగ నుండుటంబట్టి ఘృతమునకు సమానముగ నుండునట్లు కషాయమును కల్పింపవలెను. కావున పిప్పళ్లు మొదలగు క్వాథ్యద్రవ్యములు నాల్గును ప్రత్యేకముగ మూడేసిపలములవంతున పండ్రెండుపలములనుగూర్చి, అందు మూడుప్రస్థములు జలమునుబోసి ఘృతమునకు సమభాగముగ నలువదిపలములు మిగులునట్లు కల్పింపవలెను. ఆకషాయమున గండీరాదికల్కద్రవ్యములను రెండేసిపలముల వంతున నూరి కల్కముజేసి కలిపి నలువదిపలములు ఘృతమును, ఘృతసమముగ చాంగేరీ స్వరసమును, ఘృతమున కారింతలు పెరుగును కల్పి యన్నింటి నొకటిగగూర్చి ఘృత పక్వముచేయునది.

వాతానులోమనమునకు హరీతకీప్రయోగము.

మూ. సగుడాం పిప్పలీయుక్తాం ఘృతభృష్టాం హరీతకీం,
త్రివృద్దన్తీయుతాం వాపి భక్షయేదానులోమికామ్. 119
విడ్వాతకఫపిత్తానాం అనులోమ్యేఽథ నిర్వృతే,
గుదేఽర్శాంసి ప్రశామ్యన్తి పావకశ్చాభివర్ధతే. 120

వ్యా. కరకకాయలను నేతిలో వేయించి, అందు పిప్పళ్లను చూర్ణముచేసి కలిపి బెల్లముతోగూర్చి తినవలెను. లేక అట్టి కరకకాయలను తెగడను నేపాళమును కలిపి చూర్ణముజేసి బెల్లముతోగూర్చియైనను సేవింపనగును. దీనియుపయోగమువలన పురీషము,

వాతపిత్తకఫములును అనులోమగతినొంది మలములు వెడలును. దానివలన గుదస్థానము నందలి యర్శస్సులు శాంతినొందును. జాఠరాగ్ని దీపించి వృద్ధినొందును.

పురీషవాతములు బద్ధగించిన యర్శోరోగమున మాంసరసోపయోగము.

మూ. బర్హితిత్తిరిలావానాం రసానమ్లాన్ సుసంస్కృతాన్,
దక్షాణాం వర్తకానాం చ దద్యాద్విడ్వాతసంగ్రహే. 121

వ్యా. నెమలి, తీతువుపిట్ట, లావుకపిట్ట, కోడి, వెలిచెపిట్ట, ఈపక్షులమాంసరసములను దానిమ్మపులుసు మున్నగువానిగూర్చి విధిప్రకారము సంస్కరించి అర్శోరోగముల యందు మలంబును వాతంబును బద్ధగించియున్నపు డుపయోగించునది.

మలబద్ధకమున శాకోపయోగము.

మూ. త్రివృద్దన్తీపలాశానాం చాఙ్గేర్యాశ్చిత్రకస్య చ,
యమకే భర్జితం (సుభృష్టంయమకే)దద్యాత్ శాకం దధిసమన్వితమ్.

వ్యా. తెగడ ఆకు, నేపాళపుఆకు, పులిచింతాకు, చిత్రమూలపుఆకు, ఈయాకు కూరలను పెరుగునుగూర్చి నేతియందును నూనెయందును చక్కగ వాడిచి పక్వముజేసి యర్శోరోగికి మలము బద్ధగించియున్నపుడు ఉపయోగింపనగును.

అర్శోరోగికిశాకము.

మూ. ఉపోదికాం తణ్డులీయం వీరాం వాస్తుకపల్లవాన్,
సువర్చలాం సలోణీకాం యవశాకమవల్గుజమ్. 123
కాకమాచీం రుహాపత్రం మహాపత్రీం తథామ్లికాం,
జీవన్తీం శటిశాకం చ శాకం గృఞ్జనకస్య చ. 124
దధిదాడిమసిద్ధాని యమకే భర్జితాని చ,
ధాన్యనాగరయుక్తాని శాకాన్యేతాని దాపయేత్. 125

వ్యా. బచ్చలియాకు, చిఱ్ఱియాకు, ఏరుమద్దియాకు, చక్రవర్తికూర, ప్రొద్దుతిరుగుడుచెట్టుఆకు, పులిచింతాకు (లేక పావిలాకు) యవశాకము, బావంచియాకు, కాచియాకు, గరిక, ముయ్యాకుపొన్న, చుక్కకూర, పాలకూర, కచోరపుఆకు, నీరుల్లియాకు, ఈయాకులలో దేనినైన నొకటిని పెరుగును దానిమ్మపులుపును కలిపి యుడికించి, యమకస్నేహమును (నెయ్యి నూనె) గూర్చి వాడిచి, దనియాలను శుంఠిని చూర్ణముచేసి తిరుగబోతబెట్టి కలిపి యీకూరలను అర్శోరోగమున భోజనముతో సేవింపనగును.

వాతార్శస్సులయందు మాంసరసోపయోగము.

మూ. గోధాలోపాకమార్జారశ్వావి దుష్ట్రగవామపి,
కూర్మశల్లకయోశ్చైవ సాధయేచ్ఛాకవద్రసాన్. 126
రక్తశాల్యోదనం దద్యాత్ రసైస్తైర్వాతశాన్తయే,

వ్యా. మరియు ఉడుము, లోపాకమను జంతువిశేషము, పిల్లి, ముండ్లపంది, ఒంటె, ఎద్దు, తాబేలు, అడవిపంది, ఈజంతువులమాంసరసమును పైజెప్పినశాకములవలెనే పక్వముజేసి సంస్కరించి ఎఱ్ఱవరిబియ్యపుఅన్నమున పైజెప్పినశాకములను ఈమాంసరసములను భుజించినచో నర్శోరోగమున వాతము శమించును.

వాతార్శస్సునందు వాతానులోమనానుపానములు.

మూ. జ్ఞాత్వా వాతోల్బణం రూక్షం మన్దాగ్నిం గుదజాతురమ్. 127
మదిరాం శార్కరం జాతం శీధుం తక్రం తుషోదకం,
అరిష్టం దధిమణ్డం వా, శృతం వా శిశిరం జలమ్. 128
కణ్టకార్యా శృతం వాపి, శృతం నాగరధాన్యకైః,
అనుపానం భిషగ్దద్యాత్ వాతవర్చోఽనులోమనమ్. 129

వ్యా. అర్శోరోగపీడితునకు వాతము మిక్కిలి ప్రకోపించి కోష్ఠము రూక్షమై యగ్ని మందగించియుండునపుడు అట్టి లక్షణములను చక్కగ గమనించి మదిర యను మద్యమునైనను, చక్కెరతో సిద్ధముచేయబడిన శీధుమద్యమునైనను, మజ్జిగ (సిద్ధమైన) నైనను, తుషోదకమునైనను, క్రిందవివరింపబడు అరిష్టమునైనను, పెరుగుమీది తేట నీటినైనను, కాగి చల్లారినజలమునైనను, వాకుడువేరును చేర్చి కాచబడినజలమునైనను, శుంఠిని దనియాలను చేర్చి కాచబడిన జలమునైనను, ఆహారాదిసమయములయందు అనుపానముగ త్రాగింపవలెను. ఈయనుపానములచేత వాతమును పురీషమును అనులోమముగ జేసి వెడలించును.

అర్శస్సునందు ఉదావర్తాదుల కనువాసనవస్తి.

మూ. ఉదావర్తపరీతా యే యే చాత్యర్థం విరూక్షితాః,
విలోమవాతాః శూలార్తాః తేష్విష్టమనువాసనమ్ 130

వ్యా. అర్శోరోగమున వాతము ప్రతిలోమముగ పైకి సంచరించుచున్నను, కోష్ఠము శరీరమును మిక్కిలి రూక్షముగనున్నను, వాతము విలోమగతినొంది పక్షి

శూలచే పీడింపబడియున్నను అట్టి పరిస్థితియందు అనువాసనవస్తిని ఈక్రింద చెప్పబడు నౌషధముచే ననువాసనవస్తిని చేయుట చాల మంచిది.

అనువాసనవస్తివిధానము.

మూ. పిప్పలీం మదనం బిల్వం శతాహ్వాం మధుకం వచాం,
కుష్ఠం శటీం పుష్కరాఖ్యం చిత్రకం దేవదారుచ. 131
పిష్ట్వాతైలంవిపక్తవ్యంపయసాద్విగుణేనచ(ద్విగుణక్షీరసంయుతం.)
అర్శసాం మూఢవాతానాం తచ్ఛ్రేష్ఠమనువాసనమ్. 132
గుదనిస్సరణం శూలం మూత్రకృచ్ఛ్రం ప్రవాహికాం,
కట్యూరుపృష్ఠదౌర్బల్యం ఆనాహం వంక్షణాశ్రయమ్ 133
పిచ్ఛాస్రావం గుదే శోఫం వాతవర్చోవినిగ్రహం,
ఉత్థానం బహుశో యచ్చ జయేత్తచ్చానువాసనమ్. 134

వ్యా. పిప్పళ్లు, మ్రంగకాయ, మారేడుకాయగుంజు, సదాపవిత్తులు, అతిమధురము, వస, చెంగల్వకోష్టు, కచోరములు, పుష్కరమూలము (మెట్టదామర), చిత్రమూలము, దేవదారుచెక్క వీనినన్నిటిని సమభాగముగ గూర్చినసముదాయము తైలమునకు నాల్గవపాలుండునట్లు కల్కమునకుగాను సిద్ధముచేసి, తైలమునకు రెండింతలు పాలలో నూరి కలిపి తైలమునజేర్చి (తైలపాకవిధిప్రకారము) పక్వముజేసి, యాతైలముచేత వాతాధిక్యమునగల్గిన యర్శోరోగముకలవానికి (విధ్యుక్తప్రకారము) అనువాసనవస్తిని చేయుట మిగుల శ్రేష్ఠము.

మరియు నీవస్తిప్రయోగమువలన గుదభ్రంశంబును, శూలంబును, మూత్రకృచ్ఛ్రంబును, ప్రవాహికయు (బంకవిరేచనములు), కటిప్రదేశమునను తొడలయందును వీపునందును కల్గుబలహీనమును, గజ్జలలోకల్గు ఆనాహమును, గుదస్థానమున గంజివలెగల్గు స్రావంబును, గుదస్థానమునందలి శోఫమును, వాతపురీషములబంధమును, పలుమారు మొలచుచుండు అర్శోంకురములను వీనినన్నింటిని హరించును.

ఇచ్చట:—"యః స్నేహైర్దీయతే సస్యాదనువాసననామతః" అనువచనప్రకారము స్నేహద్రవ్యముచేజేయబడు వస్తికర్మము అనువాసనవస్తి యని యెఱుంగునది. అనువాసనవస్తి ప్రయోగవిధానమును వాగ్భటాచార్యులు వస్తివిధ్యధ్యాయమున "ఆస్థాప్యం స్నేహితం స్విన్నం......సకృదేవ ప్రయోజయేత్" (అ. హృ. అ. ౧౯. శ్లో. ౨౦-౫౫) అనుగ్రంథముచే వివరించి చెప్పిరి. ఆవిధానము నిచ్చట నతిదేశించుకొనునది.

మరియు వాగ్భటులును ఈయోగమును ఇదే యానుపూర్వి ననువదించిరి. సర్వాంగసుందరవ్యాఖ్యానమున "స్నేహసక్షీరమాంగల్యైః పాకో యత్రేరితః క్వచిత్, జలం చతుర్గుణం తత్ర బీజాదానార్థమావపేత్" అనుప్రమాణము ననుసరించి పాలతో గూడ స్నేహమునకు నాల్గింతలజలము చేర్చి పక్వముచేయవలెనని చెప్పిరి.

అర్శస్సులు స్తంభించినపుడు స్రావణమునకు లేపము.

మూ. అనువాసనికైః పిష్టైః సుఖోష్ణైః స్నేహసంయుతైః,
దార్వ్యన్తైః స్తబ్ధశూలాని గుదజాని ప్రలేపయేత్. 135
దిగ్ధాస్తైః ప్రస్రవన్త్యాశు శ్లేష్మపిచ్ఛాం సశోణితామ్,
కణ్డూః స్తమ్భః సరుక్ శోఫః స్రుతానాం వినివర్తతే. 136

వ్యా. మరియు పైని అనువాసనవస్తియోగమున జెప్పబడిన పిప్పలిమొదలు దేవదారువరకు ద్రవ్యములను పైజెప్పినరీతిగ పాలతో జేర్చి నూరి మెత్తగనుండు యాపిష్టమును అర్శోఙ్కురములనుండి ద్రవము బైటవెడల స్తంభించి పోటుకల్గియుండునపుడు వానిపై బూసినయెడ కఫముతో కూడిన జిగురువలె నుండుద్రవమును రక్తమును స్రవింపజేయును. అట్టిద్రవము స్రవించినపిదప దురదయు, స్తబ్ధత్వంబును, నొప్పియు, శోఫంబును నివర్తించును.

ఇచ్చట షడ్విరేచనశతాశ్రితీయాధ్యాయమున "రాస్నాసురదారు......అనువాసనోపగాని భవన్తి" (సూ. అ. ౪. సూత్రము. ౪౯) అని నిర్దేశింపబడిన అనువాసనక్వాథద్రవ్యగణమును గ్రహింపక ఇచ్చట "పిప్పలీం...దేవదారు చ" అని పైనినిర్దేశింపబడిన పిప్పల్యాదిద్రవ్యముల గ్రహింపవలెనని సూచించుటకై "దార్వ్యన్తైః" అని చెప్పబడినది. కావున పైజెప్పినద్రవ్యములనే గ్రహించునది.

మూ. నిరూహం వా ప్రయుఞ్జీత సక్షీరం దాశమూలికమ్,
సమూత్రస్నేహలవణం కల్కైర్యుక్తం ఫలాదిభిః. 137

వ్యా. దశమూలముల జేర్చి కషాయము కాచి యాకషాయమును పాలలో కలిపి అందు గోమూత్రమును, స్నేహద్రవ్యమును మ్రంగకాయ మున్నగు (ఆస్థాపనయౌగికములగు) వానికల్కమును సైంధవలవణమును విధ్యుక్తప్రకారము జేర్చి నిరూహవస్తిని ప్రయోగింపనగును.

ఇచ్చట "కషాయక్షీరతైలైర్యో నిరూహస్స నిగద్యతే" అనువచనప్రకారము కషాయమును పాలను తైలములను ఒకటిగ గూర్చి చేయబడినది నిరూహవస్తి యని

మెరుంగునది. మరియు నిరూహవస్తికల్పనమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పెను:— "క్వాథయేత్ వింశతిపలం ద్రవ్యస్యాష్టౌ పలానిచ, తతః క్వాథాచ్చతుర్థాంశం స్నేహం వాతే ప్రకల్పయేత్". (అ. హృ. సూ. అ. ౧౯. శ్లో. ౩౮) నిరూహవస్తికై చెప్పఁబడిన క్వాథ్యద్రవ్యసముదాయము ఇరువదిపలములను మ్రంగకాయల నెనిమిదిచేర్చి ఈ ద్రవ్యమునకు పదునారుభాగములు నీళ్లు బోసి నాల్గవపాలు మిగులునట్లు కషాయము కాచవలెను. ఆకషాయమున నాల్గవవంతు స్నేహద్రవ్యమును జేర్చి వస్తిప్రయోగము చేయవలెను. ఈ ప్రమాణమునుబట్టి ప్రకృతయోగమున దశమూలములు పదియు చేరిన సముదాయద్రవ్యము ఇరువదిపలములను, మ్రంగకాయల నెనిమిదిటిని గూర్చి అందు ద్రవ్యసముదాయమునకు నారువంతులు నీళ్లుబోసి నాల్గవపాలు మిగులునట్లు కషాయము కాచి అందును క్షీరమును గోమూత్రమును సైంధవలవణమును యథోచితముగను, కషాయమునకు నాల్గవవంతు స్నేహమును చేర్చి నిరూహవస్తిని విధ్యుక్తప్రకారము ప్రయోగింపవలెనని భావము.

అర్శోనాశకాభయారిష్టము.

మూ. హరీతకీనాం ప్రస్థార్ధం ప్రస్థమామలకస్య చ,
స్యాత్కపిత్థాద్దశపలం తతోఽర్ధా చేన్ద్రవారుణీ.　　138
విడఙ్గం పిప్పలీ లోధ్రం మరిచం సైలవాలుకం,
ద్విపలాంశం, జలస్యైతత్ చతుర్ద్రోణే విపాచయేత్.　　139
ద్రోణశేషే రసే తస్మిన్ పూతే శీతే సమావపేత్,
గుడస్య ద్విశతం తిష్ఠేత్ తత్పక్షం ఘృతభాజనే.　　140
పక్షాదూర్ధ్వం భవేత్పేయా తతో మాత్రా యథాబలం,
అస్యాఽభ్యాసాదరిష్టస్య గుదజా యాన్తి సంక్షయమ్.　　141
గ్రహణీపాణ్డుహృద్రోగప్లీహగుల్మోదరాపహాః,
కుష్ఠశోఫాఽరుచిహరః బలవర్ణాఽగ్నివర్ధనః.　　142
సిద్ధోఽయమభయారిష్టః కామలాశ్విత్రనాశనః,
కృమిగ్రన్థ్యర్బుదవ్యఙ్గరాజయక్ష్మజ్వరాన్తకృత్.　　143

(ఇత్యభయారిష్టః.)

వ్యా. కరకకాయలబెరడు అర్ధప్రస్థము (ఎనిమిదిపలములు), ఉసిరికకాయల బెరడు ఒకప్రస్థము, (పదునారుపలములు), వెలగకాయగుజ్జు పదిపలములు, పెద్దపాపర

ఐదుపలములు, వాయువిడంగములు, పిప్పళ్లు, లొద్దుగుపట్ట, మిరియాలు, కూతురుబుడమ (నూగుదోస) ఇవి ప్రత్యేకము రెండేసిపలములు; వీనినన్నింటిని పైనిచెప్పిన భాగప్రకారము కూర్చి నలియగొట్టి, నాల్గుద్రోణముల (పదునారుఆఢకముల-౧౦౨౪ పలముల) జలములో చేర్చి, ఒకద్రోణము (నాల్గవవంతు) మిగులునట్టులు చుండ కషాయముకాచి, చల్లారినసిదప వడగట్టి, అందు రెండువందలపలములు ప్రాతబెల్లమును జేర్చి, నేతితోమాగిన కుండలోబోసి (వాసెనగట్టి చీలమన్ను లేపనము జేసి) పదునైదుదినము లుంచునది. ఇది యభయారిష్టమని చెప్పబడును.

దీనిని పదునైదుదినములు కడచినపిమ్మట అగ్నిబలానుసారముగ తగుపరిమాణముచే సేవించుచున్నయెడ అర్శోంకురములు నశించును. మరియు గ్రహణీదోషము, పాండురోగము, హృదయరోగము, ప్లీహవృద్ధి, గుల్మములు, మహోదరము, కుష్ఠములు, శోఫములు, అరోచకము, ఈరోగములు హరించును. శరీరబలమును వర్ణమును జాఠరాగ్నిని నానాట వృద్ధినందించును. కామలారోగమును శ్విత్రమును నశింపజేయును. క్రిమిరోగమును గ్రంథులను అర్బుదమును వ్యంగము (మంగు)ను, రాజయక్ష్మమును, జ్వరమును హరించును. ఇదియే యభయారిష్టమని చెప్పబడును. (ఇచ్చట కరకకాయలను ఉసిరికకాయలను లోపలిగింజలనువిడదీసి బెరడునుమాత్రము అర్ధప్రస్థాదినియతప్రమాణముగ జేర్పనగును). వాగ్భటాచార్యులు ఈయభయారిష్టయోగమును చెప్పునపుడును ''పాదశేషే గుడాత్తులే, దత్వా ప్రస్థం చ ధాతక్యాః స్థాపయేద్ఘృతభాజనే''(అ. హృ. చి. అ. ౮; శ్లో. ౬౬) అని చెప్పెను. ఇందు ''ప్రస్థంతు ధాతక్యాః'' అని యధికముగ జెప్పబడినది. తక్కిన ప్రక్రియయంతయు ప్రకృతగ్రంథమునకన్న భేదము కానరాదు. దీనినిబట్టి బెల్లమును జేర్చునపుడు పదునారుపలములు ఆరెపువ్వును కూడ చేర్చవలెనని తెలిసెడి.

అర్శోహరదన్త్యరిష్టము.

మూ. దన్తీచిత్రకమూలానాం ఉభయోః పఞ్చమూలయోః,
భాగాన్ పలాంశాన్నాపోథ్య జలద్రోణే విపాచయేత్. 144
త్రిపలం త్రిఫలాయాశ్చ దలానాం తత్ర దాపయేత్,
రసే చతుర్థశేషే తు పూతే శీతే సమావపేత్. 145
తులాం గుడస్య; తత్తిష్ఠేత్ మాసార్థం ఘృతభాజనే,
తన్మాత్రయా పిబేన్నిత్యం అర్శోభ్యో విప్రముచ్యతే. 146

గ్రహణీపాణ్డురోగఘ్నం వాతవర్చోఽనులోమనం,
దీపనం చారుచిఘ్నం చ దన్త్యరిష్టమిదం విదుః.　　147

(ఇతి దన్త్యరిష్టః.)

వ్యా. దంతివేళ్లు, చిత్రమూలము, దశమూలములు, (కోలపొన్న, నక్కతోకపొన్న, వాకుడు, ములకపల్లేరు, మారేడు, కూరనెల్లి, దుండిగము, పాదర, గుమ్మడి, ఈరెండుపంచమూలములును చేరి దశమూలములు) ఈద్రవ్యములను ప్రత్యేక మొక్కొక పలమువంతున జేర్చి నలియగొట్టి యొకద్రోణపరిమితమైన (ఇన్నూట యేబదియారుపలముల) జలమున జేర్చి, అందు త్రిఫలముల (కరక-తాని-ఉసిరికకాయల) బెరడును మూడును చేరి మూడుపలములనుకూడ జేర్చి, నాల్గవపాలు (ఒక ఆఢకము-౬౪ పలములు) మిగులునట్లు చుండ కషాయముకాచి, చల్లారినపిదప వడగట్టి నేతితోమాగిన కుండలో బోసి, అందు నూరుపలములు పాతబెల్లమును కలిపి మూసి వాసెనగట్టి యొకపక్షమువరకును పదిలముగ నునిచి, పిదప నీయరిష్టమును అగ్నిబలానుసారముగ మాత్రగల్పించి ప్రతిదినంబును (అభయారిష్టమునువలె) సేవించుచున్నయెడ నర్శస్సులు నివర్తించును. మరియు గ్రహణీదోషమును పాండురోగమును హరించును. వాతమును పురీషమును అనులోమముగ వెడలించును. అగ్నిని దీపింపజేసి యరుచిని పోగొట్టును. ఇది దంత్యరిష్ట మనబడును.

ఇచ్చట దశమూలముల పదిటిని, త్రిఫలముల మూటిని యొక్కొకదానిని యొక్కొక పలమువంతున గూర్పనగును. కావున "త్రిఫలాయా దశానాం చ ప్రక్షిప్య త్రిపలం" అనుచోట త్రిఫలములు మూడును జేరిన సముదాయము మూడుపలములని యర్థము. ఈయభిప్రాయముచేతనే వాగ్భటాచార్యులు—"జలద్రోణే పచేద్దన్తీ దశమూలవరాఽగ్నికాన్, పాలికాన్" (అ. హృ; చి. అ. ౧. శ్లో. ౬౧.) అని నిర్దేశించిరి. మాన ప్రధానముగ నిర్దేశింపబడినది కావున త్రిఫలపరిమాణమును ప్రత్యేకముగ నొక్కొక పలము వంతున జేరినసముదాయము మూడుపలములగును.

ఆర్ద్రోహారఫలారిష్టము.

మూ. హారీతకీఫలం ప్రస్థం ప్రస్థమామలకస్య చ,
విశాలాయాః దధిత్థస్య పాఠాచిత్రకమూలయోః.　　148
ద్వే ద్వే పలే సమాపోథ్య ద్విద్రోణే సాధయేదపాం,
పాదావశేషే పూతే చ రసే తస్మిన్ప్రదాపయేత్.　　149
గుడస్యైకాం తులాం వైద్యః తత్ స్థాప్యం ఘృతభాజనే,

పక్షస్థితం పిబేదేనం గ్రహణ్యర్శోవికారనుత్. 150
హృత్పాణ్డురోగం ప్లీహానం కామలాం విషమజ్వరం,
వర్చోమూత్రానిలకృతాన్ విబన్ధానగ్ని మార్దవమ్. 151
కాసం గుల్మముదావర్తం ఫలారిష్టో వ్యపోహతి,
అగ్నిసన్దీపనో హ్యేషః కృష్ణాత్రేయేణ భాషితః. 152

(ఇతి ఫలారిష్టః.)

వ్యా. చక్కగ ముదిరి పండిన కరకకాయలబెరడు ఒకప్రస్థము (పదునారుపలములు), ఉసిరికకాయలబెరడు ఒకప్రస్థము, పెద్దపాపర, వెలగపండుగుజ్జు, విషబొద్ది వేరు, చిత్రమూలమువేరు, ఇవి ప్రత్యేకము రెండేసిపలములు, వీనినన్నింటిని నలియగొట్టి రెండుద్రోణముల (ఎనిమిదియాఢకముల) నీటిలో జేర్చి, నాల్గవవంతు మిగులునట్లు కషాయము కాచి చల్లారినపిదప వడగట్టి యందు నూరుపలములు ప్రాతబెల్లమును కలిపి నేతితో మాగినకుండలో బోసి, పదునైదుదినములవరకును వానెనగట్టి పదిలముగ నునిచి పిమ్మట అగ్నిబలాద్యనుసారముగ ప్రతిదినమును సేవించినయెడ గ్రహణిరోగంబులును అర్శస్సులును నివర్తించును. మరియు హృద్రోగంబును, పాండురోగంబును, ప్లీహవృద్ధియు, కామలారోగంబును, విషమజ్వరంబును, వాత-మూత్ర-పురీషబంధంబును, అగ్నిమాంద్యంబును, కాసంబును, గుల్మంబులును, ఉదావర్తంబును, ఈయరిష్టమును సేవించుటవలన నివర్తించును. మందగించిన జాఠరాగ్నిని దీపింపజేయును. ఇయ్యది ఫలారిష్టమని చెప్పంబడును. కృష్ణాత్రేయునిచే జెప్పబడినది.

ఇచ్చట వ్యాఖ్యానమున "హరీతకీత్యాదౌ ఫలశబ్దేన నిరస్థి హరీతకీం గ్రాహయతి' తేన నిరస్థి హరీతకీప్రస్థార్థం" అని చక్రపాణిదత్తుడు వివరించెను. దీనిప్రకారము కరకకాయలబెరడు అర్ధప్రస్థమని తేలినది; కాని మూలమున వాచనికమగు పరిమాణమును గ్రహించుటకు తగినప్రమాణము కనుబడలేదు. మరియు జతూకర్ణతంత్రమున "హరీతకీఫలప్రస్థః, ద్విగుణాహ్యామలక-కపిత్థ-పాఠా-ఇంద్రాః సచిత్రకాః గుడస్యచ శతద్వయమ్." అని యున్నది. దీనిప్రకారము కరకకాయబెరడు మాత్రము ఒకప్రస్థమనియు, తక్కిన ఉసిరిక మున్నగుద్రవ్యములు ద్విగుణముగ రెండేసిప్రస్థములనియు, గుడము రెండువందల పలములనియు పరిమాణము ఏర్పడుచున్నది. ఈతంత్రము ననుసరించి ప్రస్థపరిమితమైన హరీతకీఫలములకు తక్కినద్రవ్యములకు ద్విగుణంబును, గుడశతద్విగుణితంబును కల్పించవలసియున్నది. ప్రకృతమూలమున ఆమలకాదిద్రవ్యములకు జతూకర్ణతంత్రమున జెప్పిన పరిమాణమునకన్న అర్ధభాగము వాచనికముగ నున్నది. అపద్ధతిననుసరించి హరీతకి యర్ధ

స్థమని చెప్ప యుక్తియుక్తముగ నున్నదిగాని "హరీతకీఫలప్రస్థం" అను వాచనికమును
ంచుట సమంజసముగ కనబడదు. విజ్ఞులు గమనించెదరుగాక!

అర్శోహరశార్కరా(దురాలభా)రిష్టము.

మూ. దురాలభాయాః ప్రస్థస్స్యాత్ చిత్రకస్య వృషస్య చ,
పథ్యాఽఽమలకయోశ్చైవ పాఠాయా నాగరస్య చ. 153
దన్త్యాశ్చ ద్విపలాన్ భాగాన్ జలద్రోణే విపాచయేత్,
పాదావశేషే పూతే చ సుశీతే శర్కరాశతమ్. 154
ప్రక్షిప్య స్థాపయేత్కుమ్భే మాసార్ధం ఘృతభావితే,
ప్రలిప్తే పిప్పలీ చవ్యప్రియఙ్గుక్షౌద్రసర్పిషా. 155
తస్య మాత్రాం పిబేత్కాలే శార్కరస్య యథాబలం,
అర్శాంసి గ్రహణీదోషం ఉదావర్తమరోచకమ్. 156
శకృన్మూత్రానిలోద్గారవిబన్ధానగ్నిమార్దవం,
హృద్రోగం పాణ్డురోగం చ సర్వమేతేన సాధయేత్. 157

(ఇతి శార్కర (దురాలభ) అరిష్టః.)

వ్యా. దూలగొండి ఒకప్రస్థము, చిత్రమూలము, అడ్డసరము, కరకకాయలబెరడు ఉసిరికబెరడు, విషబొద్ది, శుంఠి, దంతివేళ్లు, ఇవి ప్రత్యేకము రెండేసిపలములు, వీనినన్నిటిని నలియగొట్టి యొకద్రోణపరిమితమగు జలమున జేర్చి నాల్గవపాలు మిగులునట్లు కషాయముకాచి వడగట్టి యుంచునది. పిదప పిప్పళ్లు, చవ్యము, ప్రేంకణము, వీనిని తేనె కలిపి నూరి నేతినికూడ కలిపి యీపిష్టమును నేతిలోమాగిన కుండకు లోభాగమున బూసి యెండించి పైజెప్పినకషాయము చల్లారినపిదప నీకుండలోబోసి అందు నూరుపలములు చక్కెరకలిపి వాసెనగట్టి మూసి పదునైదుదినములు పదిలముగ నుంచునది. పిదప శర్కరచే సిద్ధమైన యరిష్టమును అగ్నిబలానుసారముగ ప్రతిదినమును సేవించినచో అర్శస్సులు, గ్రహణిరోగము, ఉదావర్తము, అరోచకము, మలమూత్రవాతములయొక్కయు త్రేనుపులయొక్కయు బంధము, అగ్నిమాంద్యము, హృద్రోగము, పాండురోగము, అను నీరోగముల నన్నింటిని హరించును. ఇది శార్కరారిష్టమనియు, దురాలభారిష్టమనియు చెప్పబడును.

అర్శోరోగాదులకు కనకారిష్టము.

మూ. నవస్యామలకస్యైకాం కుర్యాజ్జర్జరితాం తులాం,

కుడవాంశాశ్చ పిప్పల్యో విడఙ్గం మరిచం తథా. 158
పాఠాం చ (యవాసః) పిప్పలీమూలం క్రముకం చవ్యచిత్రకౌ,
మఞ్జిష్ఠైల్వాలుకం లోధ్రం పలికానుపకల్పయేత్. 159
కుష్ఠం దారుహరిద్రాం చ సురాహ్వాం సారిబాద్వయం;
ఇన్ద్రాహ్వాం భద్రముస్తం చ కుర్యాదర్ధపలోన్మితమ్. 160
చత్వారి నాగపుష్పస్య పలాన్యభినవస్య చ,
ద్రోణాభ్యామమ్భసో ద్వాభ్యాం సాధయిత్వాఽవతారయేత్. 161
పాదావశేషే పూతే చ శీతే తస్మిన్ ప్రదాపయేత్,
మృద్వీకాద్వ్యాఢకరసం శీతం నిర్యూహసమ్మితమ్. 162
శర్కరాయాశ్చ భిన్నాయాః దద్యాద్ద్విగుణితాం తులాం,
కుసుమస్య రసస్యైకం అర్ధప్రస్థం నవస్య చ. 163
త్వగేలాప్లవపత్రామ్బుసేవ్యక్రముకకేసరాన్,
చూర్ణయిత్వా తు మతిమాన్ కార్షికానత్ర దాపయేత్. 164
తత్సర్వం స్థాపయేత్పక్షం సుచౌక్షే ఘృతభాజనే,
ప్రలిప్తే సర్పిషా కించిత్ శర్కరాగురుధూపితే. 165
పక్షాదూర్ధ్వమరిష్టోఽయం కనకో నామ విశ్రుతః,
పేయస్స్వాదురసో హృద్యః ప్రయోగాద్భక్తరోచనః. 166
అర్శాంసి గ్రహణీదోషం ఆనాహముదరం జ్వరం,
హృద్రోగం పాణ్డుతాం శోథం గుల్మం వర్చోవినిగ్రహమ్. 167
కాసం శ్లేష్మామయాంశ్చోగ్రాన్ సర్వానేవాఽపకర్షతి,
వలీపలితఖాలిత్యం దోషజం చ వ్యపోహతి. 168

(ఇతి కనకారిష్టః.)

వ్యా. చక్కగపండి క్రొత్తవియగు నుసిరికకాయలను దంచి విత్తనములను తీసిన యామక్కలు నూరుపలములు; పిప్పళ్లు, వాయువిడంగములు, మిరియాలు, (ఇవి ప్రత్యేక మొక్కొకకుడవము నాలుగేసిపలములు); విషబొద్ది, (లేక దురదగొండి), పిప్పలీమూలము (మోడి), పోకచెక్కలు, (పచ్చివి), చవ్యము, చిత్రమూలము,

ంజిష్టి, నూగుదోస, లొద్దుగు, ఇవి ప్రత్యేక మొక్కొకపలము; చెంగల్వకోష్టు, మ్రాని సుపు, దేవదారుచెక్క, సుగంధపాల, గూడపాల, పెద్దపాపర, భద్రముస్తలు ఇవి ప్రత్యేకము అర్థపలము; క్రొత్తవిలవంగములు నాలుగుపలములు; ఈభాగముల ప్రకారము నినన్నింటి నొకటిగజేర్చి దంచి కుండలోబోసి అందు రెండుద్రోణములు (ఎనిమిదిఆఢక ములు) నీళ్లుబోసి, నాల్గవవంతు (రెండు ఆఢకములు) మిగులునట్లు కషాయము కాచి ంచి చల్లారినపిదప వడగట్టి యుంచునది.

పిదప రెండుఆఢకముల పరిమితమైన ద్రాక్షపండ్లను రెండుద్రోణముల జలమును ోసి నాల్గవపాలు (రెండుఆఢకములు) మిగులునట్లు కషాయముకాచి, పైజెప్పినకషా యమునకు సమానభాగమైన యీద్రాక్షాకషాయమును పైకషాయముతోకూడ కలిపి, ందు రెండువందలపలములు చక్కెరను, అర్థప్రస్థము (ఎనిమిదిపలములు) క్రొత్తతేనెను లిపి; లవంగపుపట్ట, ఏలకులు, నాగముస్తలు, లవంగపత్రి, కురువేరు, వట్టివేరు, పోక చెక్కలు, నాగకేసరములు, వీనిని ప్రత్యేకము కర్షము (కాలుపలము) వంతున చేర్చి చూర్ణముచేసి పైజెప్పినయౌషధమున కలిపి; నేతితో మాగినకుండను శుభ్రముగ కడిగి ంచెముగ చక్కెరను నేతిని కలిపి కుండలోభాగమున పూసి అగరుధూపమువేసి పైజెప్పిన యౌషధసముదాయమును ఈకుండలోచేర్చి వాసెనగట్టి మూసి పదిలముగ పదునైదుదినము లుంచునది.

ఒకపక్షము గడిచినపిదప నీయది కనకారిష్టమని చెప్పబడును. ఇయ్యది మధుర రసముకల్గి మనోహరంబును హృదయమునకు బలకరంబు నగుచు. దీనిని ప్రతిదినంబును సేవించినయెడ అన్నమునందు అభిరుచి చక్కగ కల్గును. దీనివలన అర్శస్సులు, గ్రహణీ దోషము, కడుపుబ్బరము, ఉదరము, జ్వరము, హృద్రోగము, పాండురోగము, ధాతు క్షయముచేగల్గిన శరీరము కృశత్వము, గుల్మము, మలబద్ధకము, కాసము, కఫముచేగల్గిన క్రూరవ్యాధులు, వీనినన్నింటిని హరించును. మరియు వయోభేదముచే గల్గినశరీరము ందలి ముడతలను, వెండ్రుకలు నెరియుటను, వెండ్రుకలూడి తల బట్టకట్టుటను కూడ మాన్పును.

ఇచ్చట "మృద్వీకా ద్వ్యాఢకరసం శీతం నిర్యూహసమ్మితం" అనుచోట ద్రాక్షాకషాయము సిద్ధమైనది రెండాఢకములపరిమితమై పైజెప్పబడిన ఆమలకాది కషాయసమానభాగముగ నుండవలెనని యర్థము. ఆమలకాదికషాయంబును ఆఢకద్వయ పరిమితము కావున ద్రాక్షాకషాయము సిద్ధమైనదియు రెండాఢకములుగ నుండవలెను. ఈద్రాక్షాకషాయకల్పనమునకు క్వాథ్య-ద్రవములపరిమాణముల నిర్దేశించక సిద్ధక్వాథము

మాత్రము రెండాఢకములని చెప్పబడినది. కావున సామాన్యపరిభాషానుసారముగ క్వాథ్య ద్రవ్యమైన ద్రాక్షపండ్లు రెండుఆఢకములును, దానికి నాల్గుభాగములు (ఎనిమిదిఆఢకములు) జలంబును కూర్చి, పాల్గవవంతు మిగుల కషాయము సిద్ధముచేసినచో సిద్ధమైన కషాయము రెండుఆఢకములై పైజెప్పిన ఆమలకాదికషాయమునకు సమభాగముగ చేర్పడును.

అర్శస్సులయందు శౌచవిధి.

మూ. పత్త్రభఙ్గోదకైశ్శౌచం కుర్యాదుష్ణేన వామ్భసా,

వ్యా. మరియు వాతాదులచే సంభవించిన యర్శోరోగములయందు ఆయా దోషములహరించు గుణాదులుకల ఆకులనుజేర్చి కాచబడిన నీళ్లచేనైనను, కేవలము వేడి నీళ్లచేనైనను శౌచవిధి (గుదప్రక్షాళనమును) చేయనగును.

రక్తార్శశ్చికిత్సితము.

మూ. ఇతి శుష్కార్శసాం సిద్ధముక్తమేతచ్చికిత్సితమ్. 169
చికిత్సితమిదం సిద్ధం స్రావిణాం శృణ్వతః పరం,

వ్యా. ఇత్తెరంగున "తత్ర శుష్కార్శసాం పూర్వం ప్రవక్ష్యామి చికిత్సితమ్." అని యుపక్రమించి శుష్కార్శస్సులకు తగినచికిత్సావిధానము చెప్పబడినది. పిమ్మట నీక్రింద అర్ద్రభేదముచే జెప్పబడిన రక్తోల్బణములగు నర్శస్సులకు దగినచికిత్స వివరింపబడును. (ఇచ్చట పిత్తజార్శస్సులువలెనే రక్తజార్శస్సులును దుష్టమైనరక్తమును స్రవించుచుండును, కావున రక్తజార్శస్సులు 'స్రావిణాం' అనుపదముచే గ్రహింపబడునని యెరుంగునది.)

రక్తార్శోభేదములు.

మూ. తత్రాऽనుబన్ధో ద్వివిధః శ్లేష్మణో మారుతస్య చ. 170

వ్యా. అట్టి రక్తార్శస్సులయందు శ్లేష్మంబైనను వాతంబైనను అనుబంధముగ నుండును. (అట్టి యనుబంధముచే రక్తార్శస్సులు రెండుభేదములు కల్గియుండునని భావము.)

వాతానుబంధరక్తార్శోలక్షణములు.

మూ. విట్ శ్యావం కఠినం రూక్షం చాధో వాయుర్న వర్తతే,
తను చారుణవర్ణం చ ఫేనిలం చాసృగర్శసామ్. 171

కట్యూరుగుదశూలం చ దౌర్బల్యం యది చాధికం,
తత్రాఽనుబన్ధో వాతస్య హేతుర్యది చ రూక్షణమ్　　172

వ్యా. వాతమనుబంధముగగల రక్తార్శస్సులయందు మలము శ్యామవర్ణంబును కఠినంబును రూక్షంబునై యుండును. అపానవాతము వెడలదు. పలుచనై యరుణవర్ణంబును నురుగుతోఁగూడినదియు నగురక్తము అర్శస్సులనుండి వెడలును. నడుమునందును గుదస్థానంబునను శూలము కల్గును. అధికముగ బలహీనము కల్గును. అర్శస్సులు సంభవించినపుడు రూక్షతనుకల్గించు నాహారవిహారాదికారణములు తటస్థించినయెడ వాతము అనుబంధమై పైఁజెప్పినలక్షణముల గల్గించును.

కఫానుబన్ధరక్తార్శోలక్షణములు.

మూ. శిథిలం శ్వేతపీతం చ విట్ స్నిగ్ధం గురు శీతలం,
యదర్శసాం ఘనం చాసృక్ తన్తుమత్ పాణ్డు పిచ్ఛిలమ్.　　173
గుదం సపిచ్ఛం స్తిమితం గురు స్నిగ్ధం చ కారణం,
శ్లేష్మానుబన్ధో విజ్ఞేయః తత్ర రక్తాఽర్శసాం బుధైః.　　174

వ్యా. రక్తార్శస్సులయందు శ్లేష్మ మనుబంధముగ నున్నపుడు మలము శిథిలమై తెల్లనిరంగైనను పచ్చనిరంగైనను కల్గి స్నిగ్ధమై భారముకల్గి చల్లగనుండును. రక్తము ఘనీభవించి చిక్కనై తీగెలుసాగుచు పాండువర్ణంబై జిగటకల్గియుండును. గుదము పిచ్ఛిలమై జిడ్డుకల్గి స్తిమితమై (తడిగుడ్డగట్టినవిధముగ మొద్దుబారి) యుండును. అట్టి శ్లేష్మానుబంధమునకు గురుపదార్థంబులును స్నిగ్ధపదార్థంబులును కారణములగును. (పైఁజెప్పిన లక్షణములబట్టి రక్తార్శస్సులయందు కఫము అనుబంధముగ నున్నదని యెరుంగునది).

వాత-కఫానుబంధరక్తార్శోవ్యాధిచికిత్స.

మూ. స్నిగ్ధశీతం హితం వాతే రూక్షశీతం కఫానుగే,
చికిత్సితమిదం తస్మాత్ సమ్ప్రధార్య ప్రయోజయేత్.　　175

వ్యా. అందు వాతము అనుబంధముగ నున్నరక్తార్శస్సునందు స్నిగ్ధంబును శీతవీర్యంబును నగుచికిత్స హితముగ నుండును. కఫము అనుబంధముగ నుండురక్తార్శస్సునకు రూక్షగుణంబును శీతవీర్యంబు నైనచికిత్స యుక్తముగ నుండును. కావున అనుబంధమును చక్కగ గమనించి తత్తదుచితమైన చికిత్సను నిర్ణయించి యథోచితముగ చికిత్స జేయ నగును.

—౿ పిత్తకఫాధికరక్తార్శస్సులచికిత్స. ౿—

మూ. పిత్తశ్లేష్మాధికం మత్వా శోధనేనోపపాదయేత్,
స్రవణం చాప్యుపేక్షేత, లఙ్ఘనైర్వా సమాచరేత్. 176

వ్యా. రక్తార్శస్సులయందు పిత్తశ్లేష్మము లధికములుగ నున్నచో వాని గమనించి శోధనములచే చికిత్స జేయనగును. రక్తము స్రవించుచున్నచో దాని నాపుచేయక యుపేక్షించి తనంతట వెడలనీయవలెను. లేక లంఘనచికిత్సలనైన చేయవలెను.

—౿ దుష్టరక్తమును నిరోధించుటచే గల్గునుపద్రవములు. ౿—

మూ. ప్రవృత్తమాదావర్శోభ్యో యో నిగృహ్ణాత్యబుద్ధిమాన్,
శోణితం దోషమలినం తద్రోగాన్ జనయేద్బహూన్. 177
రక్తపిత్తం జ్వరం తృష్ణాం అగ్నిసాదమరోచకం,
కామలాం శ్వయథుం శూలం గుదవంక్షణసంశ్రయమ్ 178
కణ్డ్వరుః కోఠపిడకాః కుష్ఠం పాణ్డ్వాహ్వయం గదం,
వాతమూత్రపురీషాణాం విబన్ధం శిరసో రుజమ్. 179
స్తైమిత్యం గురుగాత్రత్వం తథాన్యాన్ రక్తజాన్ గదాన్,
తస్మాత్ స్రుతే దుష్టరక్తే రక్తసంగ్రహణం హితమ్. 180

వ్యా. (రక్తార్శస్సులయందు వాతాదిదోషములచే దుష్టమైనరక్తము స్రవించుచున్నచో వానిని ఆపుచేయక ధారాళముగ వెడలనియ్యవలెను.) అట్లు వెడలనీయక తొలుతనే యడ్డగించినచో ఆయాదోషమునకు సంబంధించిన యీక్రింద వివరింపబడు ననేకరోగములు సంభవించును. రక్తపిత్తము, జ్వరము, దప్పి, అగ్నిమాంద్యము, అరోచకము, కామల, వాపు, గుదమునను గజ్జలయందును శూలము, దురద, వ్రణము, దద్దులు, బొబ్బలు, కుష్ఠము, పాండురోగము, వాత-మూత్ర-పురీషములబంధము, తలనొప్పి, స్తబ్ధత్వము, ఒడలిభారము ఈవ్యాధులను, ఇవిగాక రక్తప్రకోపమునగల్గు నితరవ్యాధులను, అనేకము గల్గించును. కావున దుష్టమైనరక్తము పూర్తిగ నర్శస్సులనుండి తనంతట వెడలినపిదప అట్టిరక్తస్రావమును బంధించుచికిత్స చేయవలెను.

—౿ దుష్టరక్తస్రావము నుపేక్షించుటకు కాలనియమము. ౿—

మూ. హేతులక్షణకాలజ్ఞో బలశోణితవర్ణవిత్,
కాలం తావదుపేక్షేత యావన్నాత్యయమాప్నుయాత్. 181

వ్యా. మరియు హేతువులను, లక్షణములను, వర్షాదికాలవిశేషమును, దోష-రోగి-అగ్న్యాదిబలమును, రక్తముయొక్క వర్ణవిశేషమును, వీనినన్నింటిని చక్కగ నెరింగినవైద్యుండు వానినన్నిటిని బాగుగ గమనించి, రోగికి అర్శస్సులనుండి శుద్ధరక్తము వెడలునంతదనుక దుష్టరక్తస్రావము నుపేక్షించవలెను. (అట్టిదుష్టరక్తముచే పైజెప్పిన రోగములు గల్గనీయక దోషము పూర్తిగ నివర్తించునందాక రక్తమును ఆపక ఉపేక్షించవలెననుట).

రక్తస్రావమున పాచనాదిచికిత్స.

మూ. అగ్నిసన్దీపనార్థం చ రక్తసంగ్రహణాయ చ,
దోషాణాం పాచనార్థం చ పరం తిక్తైరుపాచరేత్. 182

వ్యా. దుష్టరక్తమంతయు పూర్తిగ వెడలినపిదప జఠరాగ్ని దీపించుటకును, రక్తస్రావము నిలుచుటకును, దోషములు పరిపక్వములగుటకును, తిక్తరసముకల ద్రవ్యములచే నుపచరించవలెను.

వాత-పిత్తదుష్టరక్తస్రావచికిత్స.

మూ. యత్తు ప్రక్షీణదోషస్య రక్తం వాతోల్బణస్య చ,
వర్తతే స్నేహసాధ్యం తత్ పానాఽభ్యఙ్గాఽనువాసనైః. 183
యత్తు పిత్తోల్బణం రక్తం ఘర్మకాలే ప్రవర్తతే,
స్తమ్భనీయం తదేకాన్తాత్ న చేద్వాతకఫానుగమ్. 184

వ్యా. ఆమదోషము పూర్తిగ హరించినవానికైనను, వాతాధిక్యము కలవానికైనను అర్శస్సులనుండి రక్తము స్రవించుచున్నచో నయ్యది స్నేహరూపమైన చికిత్సచే సాధింపదగియుండును; కావున ఘృతము మున్నగుస్నేహములను పానమునకును, అభ్యంగనమునకును, అనువాసనవస్తికిని యుపయోగించి చికిత్సచేయనగును. మరియు పిత్తాధికమైనరక్తము వాతకఫానుబంధము లేక గ్రీష్మకాలమున స్రవించినచో (దానిను పేక్షించినచో నపాయముకల్గును కావున) దానిని స్తంభనచికిత్సలచే నవశ్యము నిరోధించవలెను. (వాతకఫసంబంధము కల్గియున్నచో గ్రీష్మకాలమునందును లంఘనాదిచికిత్సల జేయనగును గాని స్తంభనము జేయదగదని భావము).

స్నిగ్ధరక్తస్రావమున కుటజత్వగాదికషాయములు.

మూ. కుటజత్వఙ్నిర్యూహః సనాగరః, స్నిగ్ధరక్తసఙ్గ్రహణః,
త్వక్ దాడిమస్య తద్వత్; సనాగరశ్చన్దనరసశ్చ. 185

వ్యా. కొడిసెపాలపట్టను శుంఠిని సమభాగముగ జేర్చి కషాయముకాచి వడగట్టి త్రాగినచో స్నిగ్ధముగ స్రవించురక్తమును బంధించును. మరియు దానిమ్మబెరడును చందనమును సమముగ జేర్చి కషాయముబెట్టి త్రాగినచో స్నిగ్ధమైన రక్తస్రావమును నిలుపును. లేక చందనమును శుంఠినిచేర్చి కషాయముబెట్టి త్రాగినను స్నిగ్ధరక్తస్రావము నివర్తించును.

ఇచ్చట—"పానీయం షోడశగుణం క్షుణ్ణే ద్రవ్యపలే క్షిపేత్, మృత్పాత్రే క్వాథయేత్, గ్రాహ్యమష్టమాంశావశేషితమ్." అను సామాన్యపరిభాషచేత కొడిసెపాల పట్ట మున్నగువాని నొకపలమును నలియగొట్టి పదునారింతలు నీళ్లుబోసి యెనిమిదవపాలు (రెండుపలములు) మిగులునట్లు కషాయముకాచి యగ్నిబలానుసారముగ పరిమాణము గల్పించి త్రాగవలెను. కల్కద్రవాది పరిమాణమున నిర్దేశించని క్వాథకల్పనములయం దెల్ల నీసామాన్యపరిభాషచేతనే కల్పించునది. (కొడిసెపాలపట్ట, దానిమ్మబెరడు, చందనము, ఈమూడిటి వేరువేరుగ చందనమును సమభాగముగ కల్పి మూడు కషాయయోగములుగ జేయునది.)

మూ. చన్దనకిరాతతిక్తకధన్వయవాసాః సనాగరాః క్వథితాః,
రక్తార్శసాం ప్రశమనాః దార్వీత్వగుశీరనిమ్బాశ్చ. 186

వ్యా. రక్తచందనము, నేలవేము, దూలగొండి, శుంఠి వీనిని సమభాగములుగ చేర్చి కాచబడిన కషాయమునైనను; మ్రానిపసుపుపట్ట, వట్టివేరు, వేపపట్ట, వీనిని సమములుగ జేర్చి కాచబడినకషాయమునైనను త్రాగినచో రక్తార్శస్సు నివర్తించును.

కఫరక్తస్రావమునకుటజాదికల్కము.

మూ. సాతివిషా కుటజత్వక్ ఫలం చ సరసాఞ్జనం మధుయుతాని,
రక్తాపహాని దద్యాత్, పిపాసవే తణ్డులజలేన. 187

వ్యా. అతివస, కొడిసెపాలపట్ట, కొడిసెపాలవిత్తులు, రసాంజనము, వీనిని సమభాగములుగ నూరి తేనెతోకలిపి సేవించిన రక్తార్శస్సు నివర్తించును. మరియు రక్తార్శస్సులయందు దప్పి యధికముగ నున్నయెడ పైజెప్పినవానిని బియ్యపుకడుగునీటిలో నూరి కల్కముజేసి త్రాగిన దప్పిమానును.

రక్తార్శస్సులకు కుటజాదిరసక్రియ.

మూ. కుటజత్వచోవిపాచ్యం పలశతమార్ద్రం మహేన్ద్రసలిలేన,
యావత్స్యాద్గతరసం తత్ ద్రవ్యం పూతో రసస్తతో గ్రాహ్యః.
మోచరసస్సమఙ్గః ఫలినీ చ సమాంశకైః(పలాంశికైః) త్రిభిస్తైశ్చ,
వత్సకబీజం తుల్యం చూర్ణితమత్ర ప్రదాతవ్యమ్. 189

పూతోత్క్వథితః సాన్ద్రః సరసో దార్వీప్రలేపనో గ్రాహ్యః,
మాత్రా కాలోపహితా రసక్రియైషా జయత్యసృక్స్రావమ్. 190
ఛాగలిపయసా పీతా పేయా మణ్డేన వా యథాగ్నిబలం,
జీర్ణౌషధశ్చ శాలీన్ పయసా ఛాగేన భుంజీత. 191
రక్తార్శాంస్యతిసారం రక్తం, సాసృక్ రుజో నిహన్త్యాశు,
బలవచ్చ రక్తపిత్తం రసక్రియైషా జయత్యుభయభాగమ్. 192

(ఇతి కుటజాదిరసక్రియా)

వ్యా. పచ్చిగనుండు కొడిసెపాలపట్టను నూరుపలములు నలియగొట్టి (యొక ద్రోణపరిమితమైన) వర్షధారాజలమునజేర్చి (ఎనిమిదవపాలు మిగులునట్లు) ఆద్రవ్యము పండి సారము పూర్తిగ కషాయమున చేరునంతదనుక కాచి యాకషాయమును వడకట్టి గ్రహించునది. పిదప బూరుగుబంక, మంజిష్ఠి, ప్రేంకణము, ఈమూటిని సమభాగములుగ ఒక్కొకపలమువంతున)ను, ఈమూడిటికిని సమభాగముగ (మూడుపలములు) కొడిసెపాలవిత్తులను మెత్తగ పొడిచేసి పైజెప్పిన కషాయమునజేర్చి, అయ్యది గరిటె కంటుకొని ఏక్కనగునందాక పాకముచేసి యుంచునది.

ఈరసక్రియను (లేహపక్వమైన యౌషధమును) కాల-అగ్ని-బలాద్యనుసారముగ నగుపరిమాణము గల్పించి మేకపాలనైనను పెరుగుమీఁదితేటనైనను అనుపానముగ సేవించినచో రక్తార్శస్సులయందలి రక్తస్రావమును శమింపజేయును. ఈయౌషధము జీర్ణమైన పిదప రాజనపుబియ్యపుటన్నమును మేకపాలతో భుజింపవలెను. మరియు నీయౌషధమును సేవించుటవలన రక్తార్శస్సులును, రక్తాతిసారంబును, రక్తముతోఁగూడిన యితరవ్యాధులును, బలిష్ఠమైన యూర్ధ్వగతరక్తపిత్తంబును, అధోగతరక్తంబును నివర్తించును.

ఇచ్చట కుటజకషాయమున జలపరిమాణము చెప్పకున్నను "ద్రోణేఽమ్భసః పలశతం కుటజత్వచోఽష్టభాగశేషమ్" అనుతంత్రాంతరప్రమాణము ననుసరించి నూరుపలములు కొడిసెపాలపట్టను ద్రోణపరిమితజలమునజేర్చి యష్టమాంశము మిగుల కాచవలెనని తెలిసెడి. 'సమాంశికైః' అనుచోట 'పలాంశికైః' అనుపాఠము వాగ్భటసమ్మతము. 'ముష్యంశకాన్'' అని వాగ్భటులు స్పష్టముగ జెప్పెను.

రక్తార్శస్సులకు నీలోత్పలాదిచూర్ణము.

మూ. నీలోత్పలం సమఙ్గా మోచరసశ్చన్దనం తిలా లోధ్రమ్,
పీత్వా ఛగలీపయసా భోజ్యం పయసైవ శాల్యన్నమ్. 193

ఛాగలిపయః ప్రయుక్తం నిహన్తి రక్తం సవాస్తుకరసం చ,
ధన్వవిహఙ్గమృగాణాం రసో నిరమ్లః కదమ్లో వాః. 194

వ్యా. నల్లకలువలు, మంజిష్టి, బూరుగబంక, చందనము, నువ్వులు, లొద్దుగు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి మేకపాలతో కలిపి త్రాగి, మేకపాలతో సంబావుబియ్యపు అన్నమును భుజించినయెడ రక్తార్శస్సులు నివర్తించును. మరియు చక్రవర్తికూరరసమున మేకపాలు కలిపి త్రాగినను, మరుభూమి నివసించు పక్షులయొక్కయు మృగములయొక్కయు మాంసరసమున కొంచెము పులుపుచేర్చియైనను, పులుపు చేర్పకయైనను త్రాగినచో రక్తస్రావము నివర్తించును.

అర్శోహరపాఠాదిచూర్ణము.

మూ. పాఠా వత్సకబీజం రసాఞ్జనం నాగరం యవాన్యశ్చ,
బిల్వమితి చార్శసై శ్చూర్ణితాని పేయాని శూలేషు. 195

వ్యా. విషబొద్ది, కొడిసెపాలవిత్తులు, రసాంజనము, శుంఠి, ఓమము, మారేడుపండు, వీనినన్నింటిని సమభాగములుగ చేర్చి చూర్ణముచేసి జలమున కలిపి త్రాగినచో నర్శోరోగములు నివర్తించును.

రక్తార్శస్సులకు దార్వ్యాదిఘృతము.

మూ. దార్వీం కిరాతతిక్తం ముస్తం దుస్పర్శకశ్చ రుధిరఘ్నం,
రక్తేఽతివర్తమానే శూలే చ ఘృతం విధాతవ్యమ్. 196

వ్యా. మ్రానిపసుపు, నేలవేము, తుంగగడ్డలు, దురదగొండి వీనిని కల్కముగజేర్చి పక్వముచేయబడిన ఘృతమును, రక్తార్శోరోగమున రక్తం బధికముగ వెడలునప్పుడును, పోటుకల్గినప్పుడు నుపయోగించినచో నవి నివర్తించును.

కుటజాదిఘృతము.

మూ. కుటజఫలవల్క కేసరనీలోత్పలలోధ్రధాతకీకల్కైః,
సిద్ధం ఘృతం విధేయం శూలే రక్తార్శసాం భిషజా. 197

వ్యా. కొడిసెపాలవిత్తులు, కొడిసెపాలపట్ట, నాగకేసరములు, నల్లకలువలు, లొద్దుగపట్ట, ఆరెపువ్వు, వీనిని సమభాగములుగ జేర్చి కల్కముచేసి పక్వము చేయబడిన ఘృతమును శూలముతోగూడిన రక్తార్శస్సులయం దుపయోగించునది.

ఇచ్చట నీఘృతయోగముల రెంటియందును కల్కముమాత్రము నిర్దేశింపబడినది కాని ద్రవమును జెప్పియుండలేదు. కావున "స్నేహసిద్ధౌ ద్రవేఽనుక్తే సర్వత్రామ్బు

శ్చతుర్గుణమ్" అనుసామాన్యపరిభాషచేత కల్కమునకు నాల్గింతలు ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు జలమునుచేర్చి ఘృతపాకవిధిప్రకారము సిద్ధము చేయనగును.

రక్తార్శోహరయావశూకాదియోగములు.

మూ. సర్పిస్సదాడిమరసం సయావశూకం శృతం జయత్యాశు,
రక్తం సశూల మథవా నిదిగ్ధికా దుగ్ధికాసిద్ధమ్. 198

వ్యా. ఆవునేతిలో యవక్షారమును ఘృతమునకు నాల్గవపాలును, దానిమ్మపండ్ల రసమును ఘృతమునకు నాలుగింతలును కలిపి పక్వముచేయబడిన ఘృతమునైనను; లేక వాకుడును పిన్నపాలను కల్కముచేసి ఘృతమున కలిపి నాలుగింతలు నీళ్లుచేర్చి పక్వము చేయబడిన ఘృతమునైనను ఉపయోగించినయెడ శూలతోకూడిన రక్తార్శస్సులు నివర్తించును.

రక్తార్శోహరపేయావిధానము.

మూ. లాజాపేయా పీతా సచుక్రికా, కేసరోత్పలైస్సిద్ధా,
హన్త్యాశ్వస్రస్రావం; తథా బలాపృశ్నిపర్ణీభ్యామ్. 199
హ్రీబేరబిల్వనాగరనిర్యూహే సాధితాం సనవనీతాం,
వృక్షామ్లదాడిమామ్లామమ్లీకామ్లాం సకోలామ్లామ్. 200

వ్యా. పులిచింతాకును నాగకేసరములను నల్లకలువలను వరిపేలాలను చేర్చి పేయావిధానక్రమముగ పక్వముచేయబడిన లాజపేయ యనుగంజిని త్రాగినచో రక్తార్శస్సులు నివర్తించును. మరియు చిట్టాముట్టిని కోలపొన్నను చేర్చి సిద్ధముచేయబడిన లాజపేయమునైనను, కురువేరు, బిల్వఫలము, శుంఠి, వీనికషాయమును కలిపి చింతపండునైనను, దానిమ్మరసమునైనను, పులిచింతాకునైనను, రేగుపండ్లనైనను పులుపుకుచేర్చి వెన్నను కలిపి సిద్ధముచేయబడిన లాజపేయమును త్రాగినను రక్తార్శస్సులు హరించును.

మూ. గృఞ్జనకసురాసిద్ధాం దద్యాద్యమకేన భర్జితాం పేయాం,
రక్తాతిసారశూలప్రవాహికాశోథనిగ్రహిణీమ్. 201

వ్యా. మరియు నీరుల్లిని సుర యనుమద్యమును చేర్చి సిద్ధముచేయబడిన పేయ యనుగంజిలో యమకస్నేహమునుచేర్చి తిరుగబోతపెట్టి యుపయోగించినచో రక్తాతిసారమును, శూలమును, ప్రవాహిక (బంకవిరేచనముల)ను, శోఫమును హరించును. (ఇచ్చట జెప్పబడిన పేయలన్నియు రక్తార్శోరోగమున కల్గిన రక్తస్రావ-శూలాదులను హరించునని భావము).

రక్తార్శోహరఖడయూషములు.

మూ. కాశ్మర్యామలకానాం సకర్బుదారాణ్ ఫలామ్లాంశ్చ,
గృఞ్జనకశాల్మలీనాం క్షీరిణ్యాశ్చుక్రికాయాశ్చ. 202
న్యగ్రోధశుఙ్గకానాం ఖడాంస్తథా కోవిదారపుష్పాణాం,
దధ్నస్సరేణ సిద్ధాన్ దద్యాద్రక్తే ప్రవృత్తేఽతి. 203

వ్యా. పెద్దగుమ్మడి, ఉసిరికకాయలు, దేవకాంచనము, దానిమ్మపండ్లు, వీనినిగూర్చి యైనను; నీరుల్లిగడ్డలు, బూరుగుచిగుళ్లు, పాలకూర, పులిచింతాకు, వీనిని గూర్చియైనను; మఱ్ఱియూడలు, ఎఱ్ఱకాంచనపుపువ్వులు, వీనినిగూర్చియైనను పెరుగుమీది తేటతో పక్వము చేయబడిన ఖడయూషములను, రక్తము అధికముగ వెడలునప్పుడు రక్తార్శస్సులయం దుపయోగింపవలెను.

ఇచ్చట "ఖడాంశ్చ" అనుచోట ఖడయూషములు అని యర్థము. "ఖండాంశ్చ" అనునది యపపాఠము. ఖడయూషవిధానము పరిభాషయం దిట్లు చెప్పబడినది:— "తక్రః కపిత్థచాఙ్గేరీ మరిచాజాజిచిత్రకైః, సుపక్వం ఖడయూషోఽయం" ఇచ్చట మజ్జిగకు బదులు పెరుగుమీది తేటను జేర్చి పైజెప్పిన కాశ్మరి మున్నగువాని నాయా యోగములను జేర్చి పక్వముజేసి జీలకర్ర మున్నగువానిని తిరుగబోతనిడి సిద్ధము చేయ నగును.

రక్తార్శోహరశాకములు.

మూ సిద్ధం పలాణ్డుశాకం తక్రేణోపోదికాం సబదరామ్లాం,
రుధిరస్రవే ప్రదద్యాత్ మసూరసూపం చ తక్రామ్లమ్. 204

వ్యా. నీరుల్లియాకుకూరను మజ్జిగలో పక్వముజేసియైనను, పచ్చలికూరను రేగు పండ్లరసమును జేర్చి పక్వముచేసియైనను, చిరుసెనగపప్పును మజ్జిగజేర్చి పక్వముచేయ బడిన సూపమునైనను, రక్తార్శస్సులయందు రక్తము వెడలునప్పుడు ఆహారమున జేర్చి యుపయోగింపనగును.

రక్తార్శస్సులయందు యూషరస-అన్నాహారములు.

మూ. పయసా శృతేన యూషైః మసూర(సతీన)ముద్గాఢకీమకుష్ఠానాం,
భోజనమద్యాదమ్లైః శాలిశ్యామాకకోద్రవజమ్. 205

వ్యా. చిరుసెనగపప్పు, (లంకలు), పెసలపప్పు, కందిపప్పు, అడవిపెసలపప్పు, ఈపప్పులలో దేనినైనను పాలుచేర్చి, దానిమ్మ మున్నగుపండ్లపులుపు రసమును కలిపి

క్వము చేయబడిన యూషరసములను (పప్పుకట్టులను), రాజనపుబియ్యము చేనైనను గామలబియ్యము చేనైనను వరిగల బియ్యముచేనైనను సిద్ధముచేయబడిన యన్నమున జేర్చి భుజించినచో రక్తార్శస్సులు శమించును.

ఆహారమున మాంసోపయోగము.

సూ. శశహారిణలావమాంసైః కపిఞ్జలైణేయకైః సుసిద్ధైశ్చ,
భోజనమద్యాద్దమ్లైః మధురై రీషత్సమరిచై ర్వా 206

వ్యా. కుందేలు, జింక, లావుకపిట్ట, కపింజలము, నల్లనిజింక, అను నీజంతువుల మాంసములను విధ్యుక్తప్రకారము చక్కగ పక్వముజేసి, అందు పులుపురసమును తీపును, కొంచెము మిరియాలను యథోచితముగ జేర్చి యన్నముతోకూడ కలిపి భుజించునది.

ఆహారమున మాంసరసోపయోగము.

సూ. దక్షశిఖితిత్తిరరసైః ద్వికకుదలోపాకజైశ్చ మధురామ్లైః,
అద్యాద్రసైరతివహేషు వార్శస్వనిలోల్బణశరీరః. 207

వ్యా. కోడి, నెమిలి, తీతువుపిట్ట, ద్వికదము (ఒంటె), తోడేలు, అను నీజంతువుల మాంసరసమును మధుర-అమ్లరసములను జేర్చి పక్వముజేసి, వాతాధిక్యముచే గల్గినయర్శస్సులయందు అధికముగ రక్తము స్రవించుచున్నయెడ పైజెప్పినమాంసరసమును జేర్చి యన్నమును భుజించునది. (మాంసరసమును 'సూపు' అని లోకమున వ్యవహరించెదరు.)

రక్తాతిప్రవృత్తియందు పలాండు (నీరుల్లి) ప్రయోగము.

సూ. రసఖడయూష (శాక) యవాగూసంయోగతః కేవలోఽథవా
జయతి, రక్తమతివర్తమానం వాతం చ పలాణ్డురుపయుక్తః. 208

వ్యా. నీరుల్లిగడ్డలను పైజెప్పబడిన మాంసరసములయందును, ఖడయూషముల యందును, (శాకములయందును), యవాగువులయందును చేర్చియైనను, లేక ప్రత్యేకముగనైనను ఉపయోగించినయెడ అధికముగ వెడలురక్తమును వాతమును హరించును.

మల-రక్తస్రావములయందు పలాండు (నీరుల్లి) ప్రయోగక్రమము.

సూ. ఛాగాన్తరాధితరుణం సరుధిరముపసాధితం బహుపలాణ్డు,
వ్యత్యాసాన్మధురామ్లం విట్ శోణితసంక్షయే దేయమ్. 209

వ్యా. మేకపిల్లయొక్క శరీరమధ్యభాగముననుండు మాంసమును రక్తమును కలిపి అందు నీరుల్లిగడ్డలను అధికముగచేర్చి మధురరసమును కలిపి యొకభాగమును, అమ్లరస

మును జేర్చి యొకభాగమును రెండువిధములుగ పక్వముచేయునది. అందు మలము అధికముగ వెడలునెడ తొలుత మధురపక్వమును, పిమ్మట అమ్లపక్వమును భుజించునది. రక్తము అధికముగ స్రవించి క్షీణించుచున్నయెడ తొలుత నమ్లపక్వమును, పిదప మధురపక్వమును భుజింపనగును. (ఇత్తెరంగున వ్యత్యాసముగ నుపయోగించినచో శమించును.)

రక్తార్శస్సులకు నవనీతాద్యభ్యాసయోగము.

మూ. నవనీతతిలాఽభ్యాసాత్, కేసరనవనీతశర్కరాభ్యాసాత్,
దధిసరమథితాఽభ్యాసాత్, అర్శాంస్యపయాన్తి రక్తాని. 210

వ్యా. వెన్నను నువ్వుల జేర్చియైనను; నాగకేసరములు, వెన్న, చక్కెర ఈ మూడిటిని కలిపియైనను, పెరుగుమీదిమీగడను నీళ్లను జేర్చక చిలికి యామజ్జిగనైనను పలుమారు నానాట నభ్యాసముగ నుపయోగించుచున్నచో రక్తజార్శస్సులు నివర్తించును.

రక్తార్శోహరనవనీతాదిప్రయోగము.

మూ. నవనీతఘృతం ఛాగం మాంసం చ, సషష్టికః, శాలిః,
తరుణశ్చ సురామణ్డః, తరుణీ చ సురా, నిహన్త్యస్రమ్. 211

వా. అప్పుడు వెన్నకరగపెట్టిన క్రొత్తనెయ్యి, మేకపోతుమాంసము, అరువదినాళ్ల సంబావుబియ్యము, రాజనములబియ్యము, క్రొత్తదియగు సురామండము, క్రొత్తదియగు సురామద్యము, ఇవియన్నియు రక్తార్శస్సులను హరించును.

రక్తార్శస్సులయందు వాతమునకాధిక్యము.

మూ. ప్రాయేణ వాతబహులాన్యర్శాంసి భవన్త్యతిస్రుతే రక్తే,
దుష్టేఽపి చ కఫపిత్తే తస్మాదనిలోఽధికో జ్ఞేయః. 212

వ్యా. అర్శస్సులయందు రక్తము అధికముగ స్రవించినయెడ నవి ప్రాయికము వాతాధికము లగును. కఫపిత్తములు దుష్టములైనను వానికన్న వాత మధికముగనుండును. కావున రక్తార్శస్సులయందు వాత మధికమని యెరుంగునది.

రక్త-పిత్తప్రబలార్శస్సులకు శీతక్రియావిధానము.

మూ. దృష్ట్వా తు రక్తపిత్తం ప్రబలం కఫవాతలిఙ్గమల్పం చ,
శీతాః క్రియాః ప్రయోజ్యా యథేరితా వక్ష్యతే చా(యా)న్యా.

వ్యా. అర్శోరోగమునందు రక్తపిత్తలక్షణములు మిక్కిలి బలిష్ఠములుగను, కఫవాతలక్షణములు స్వల్పముగను కనిపించినయెడ అట్టిపరిస్థితిని చక్కగ గమనించి పైజెప్పబడినవియు, నీక్రింద చెప్పబడునవియు నగుశీతప్రధానములగు పరిషేకాద్యుపచారక్రియల నుపయోగింపవలెను.

రక్తాతిప్రవృత్తియందు సేకవిధి.

మూ॥ మధుకం సపఞ్చవల్కం బదరీత్వగుదుమ్బరం ధనపటోలం,
పరిషేచనే విదధ్యాత్ వృషకకుభయవాసనిమ్బాంశ్చ.　　214

వ్యా. అతిమధురము, పంచవల్కములు, (మారేడు, దుండిగము, గుమ్మడి, కలిగొట్టు, తక్కెల అను నీపంచమూలములపట్టలు), రేగుచెట్టుపట్ట, అత్తిపట్ట, చేదుపొట్ల, అడ్డసరము, మద్దిపట్ట, దురదగొండి, వేపపట్ట, వీనిని యథాసంభవముగ గ్రహించి కషాయము కాచి సుఖోష్ణముగ నుండునపుడు అర్శస్సులను దడుపవలెను.

రక్తాధిక్యమున నవగాహనము.

మూ॥ రక్తేఽతివర్తమానే దాహే క్లేదేఽవగాహయేచ్చాపి,
మధుకమృణాళపద్మకచన్దనకుశకాశనిఃక్వాథే.　　215

వ్యా. రక్త మధికముగ స్రవించు నర్శోవ్యాధియందును, మంట యధికముగ నున్నప్పుడును, గుదప్రదేశద్రవము కల్గియున్నను, అతిమధురము, తామరకాడలు, పద్మకము, చందనము, కుశదర్భవేళ్లు, రెల్లుందర్భవేళ్లు, వీనినన్నిటిని చేర్చి కాచబడిన కషాయమున నవగాహనము (కటిపర్యంతము నీటిలో నుండునట్లు స్నానము) చేయించవలెను.

ఇక్షురసాద్యవగాహనము.

మూ. ఇక్షురసమధుకవేతస నిర్యూహే, శీతలే పయసి వా, తం,
అవగాహయేత్, ప్రదిగ్ధం పూర్వం శిశిరేణ తైలేన.　　216

వ్యా. పైజెప్పిన యుపద్రవములయందు శీతవీర్యములనుజేర్చి సిద్ధముచేయబడిన తైలమును గుదస్థానముననును పొత్తికడుపుమీదను చక్కగ బూసి యిక్షురసము (చెరకురసము) నందైనను, అతిమధురమును నీరుప్రబ్బలిని చేర్చి కాచబడిన కషాయమునందైనను, కొంచెము చల్లనైయుండు నీళ్లయందైనను పైజెప్పినరీతిగ నవగాహనమును చేయించునది.

రక్తార్శోహరధారాజలసేచనము.

మూ. దత్వాఘృతం సశర్కరముపస్థదేశే గుదే త్రికదేశే చ,

శిశిరజలస్పర్శసుఖా ధారా ప్రస్తమ్భినీ యోజ్యా. 217

వ్యా. గుహ్యప్రదేశమునందును గుదస్థానమునను త్రిక (నడుముకు క్రిందిసంధి స్థానము) మునందును చక్కెరను కలిపిన నేతిని పూసి, చల్లని నీళ్లధారను సుఖస్పర్శముగ నుండునట్లు ప్రయోగించిన తీవ్రముగ వెడలుచుండు రక్తమును నిలుపును. (ఇచ్చట 'స్పర్శసుఖా' అనుటచేత నీటిధార యోరువరాడనంత చల్లదనములేక స్పర్శసుఖముగ నుండునంత చల్లగ నుండవలెనని యర్థము.)

రక్తస్రావమున కదళీదళాదిచ్ఛాదనము.

మూ. కదళీదళైరభినవైః పుష్కరపత్త్రైశ్చ శీతజలసిక్తైః,
ప్రచ్ఛాదనం ముహుర్ముహురిష్టం పద్మోత్పలదళైశ్చ. 218

వ్యా. మిక్కిలి లేతవియగు అరటియాకులనైనను, తామరాకులనైనను, తామర-కలువపువ్వుల రేకులనైనను చల్లని నీళ్లలో తడిపి పైజెప్పిన గుహ్య-గుద-త్రికస్థలములయందు పలుమారు కప్పియుంచినయెడ రక్తార్శస్సునందు రక్తస్రావంబును మంటయు నివర్తించును.

దూర్వాఘృతాదిప్రలేపము.

మూ. దూర్వాఘృతప్రదేహాః శతధౌతసహస్రధౌతమపి సర్పిః,
వ్యజనపవనాః సుశీతాః రక్తస్రావం జయత్యాశు. 219

వ్యా. గరికను చేర్చి కాచబడిన ఘృతమునైనను, శతధౌతఘృతమునైనను, సహస్రధౌతఘృతమునైనను, గుదాదిస్థానములయందు పూసినను; నీళ్లచే తడుపబడి చల్లగ నుండు వీవనచే విసరి చల్లనిగాలి తగులునట్లుచేసినను రక్తస్రావమును మంటలు మున్నగు బాధలును నివర్తించును. (నేతిని నీళ్లయందైనను శీతవీర్యములగు కషాయద్రవములయందైనను చేర్చి నూరుమార్లు చిలికిన నయ్యది శతధౌతఘృతమనియు, వేయిపర్యాయములు చిలికిన నయ్యది సహస్రధౌతఘృతమనియు నెరుంగునది.)

రక్తార్శస్సులయందు దాహాదిశామక లేపములు.

మూ. సమఙ్గామధుకాభ్యాం, తిలమధుకాభ్యాం, రసాఞ్జనఘృతాభ్యాం,
సర్జరసఘృతాభ్యాంవా, నిమ్బఘృతాభ్యాం, మధుఘృతాభ్యాం చ.
దార్వీత్వక్ సర్పిర్భ్యాం, సచన్దనాభ్యాం అథోత్పలఘృతాభ్యాం,
దాహే క్లేదే చ గుదభ్రంశే గుదజాః ప్రతిసారణీయాస్స్యుః 221

వ్యా. మంజిష్ఠి, అతిమధురము, ఈరెంటిచేర్చి నూరినదైనను, నువ్వులను అతిమధురమును చేర్చి నూరినదైనను అర్శస్సులకు పూసినయెడ మంటయు, ద్రవంబును, గుదభ్రం

శంఖును నివర్తించును. మరియు రసాంజనము, వేపపట్ట, తేనె, మ్రానిపసుపుపట్ట, వీనిలో జేనినైన నొకదానిని నేతిలో కలిపియైనను, చందనమును నల్లకలువలను నేతిలో కలిపి యైనను అర్శస్సుకు పూసి ప్రతిసారణముజేసినయెడ పైజెప్పినమంట మున్నగునుపద్రవ ములు మానును. (పైజెప్పినయౌషధములను పూసి రుద్దినయెడ నయ్యది ప్రతిసారణ మన బడును. "లవణైః కటుచూర్ణైశ్చ ఘృష్యతే యద్వ్రణం బుధైః, ప్రతిసారః తతః ప్రోక్తః" అని పరిభాష.)

సంతర్పణ-అవపీడసేకములు.

మూ. ఆభిః క్రియాభిరథవా శీతాభిర్యస్య తిష్ఠతి న రక్తం,
తం కాలే స్నిగ్ధోష్ణైః మాంసరసైస్తర్పయేత్ మతిమాన్. 222
అవపీడకసర్పిర్భిః కోష్ణైః ఘృతతైలికైః తథాభ్యఙ్గైః,
క్షీరఘృతతైలసేకైః కోష్ణైస్తముపాచరేదాశు. 223

వ్యా. పైజెప్పబడిన ప్రతిసారణక్రియలచేతను, శీతోపచారములచేతను రక్త స్రావము నిలవనియెడ, వానికి స్నిగ్ధంబులును కొంచెముగ నుష్ణంబులునైన మాంసరసముల నిడి తృప్తినొందించవలెను. ఘృతముచేత నవపీడనము చేయనగును. (భుజించుటకు ముందును ఆహారము జీర్ణమగునప్పుడును ఘృతపానముచేసిన నయ్యది అవపీడకఘృత మన బడును.) మరియు కొంచెము వేడిగనుండు ఘృతములచేతను తైలములచేతను అర్శస్సులకు అభ్యంగనము చేయించనగును. కొంచెము వేడిగనుండు క్షీరముచేతను ఘృతముచేతను తైలముచేతను అర్శస్సులను తడుపుచుండవలెను. ఇట్టి యుపచారములచే రోగిని శీఘ్ర ముగ నుపచరించవలెను. (ఇచ్చట అవపీడనమన—"మాత్రజేషు చ పానేచ ప్రాగ్భక్తం శస్యతే ఘృతమ్, జీర్ణాన్తికం చోత్తమయా మాత్రయా యోజనాద్ద్వయమ్, అవపీడక మేతచ్చ సంజ్ఞితమ్" అని చెప్పబడిన లక్షణము నెరుంగునది.)

వాతాధికరక్తార్శస్సులయందు అనువాసన-పిచ్ఛావస్తిప్రయోగము.

మూ. కోష్ణేన వాతప్రబలే ఘృతమణ్డేనాఽనువాసయేచ్ఛీఘ్రం,
పిచ్ఛావస్తిం దద్యాత్ వస్తిం కాలే తస్యాఽథవా సిద్ధమ్. 224

వ్యా. అర్శస్సులయందు వాతము బలిష్ఠముగ నున్నపుడు తోడనే కొంచెము వేడిగనుండు ఘృతముచేనైనను, పెరుగుమీది తేటనీటిచేనైనను అనువాసనవస్తి ప్రయోగమును (విధ్యుక్తప్రకారము) చేయవలెను. లేక యథోక్తకాలమున క్రిందచెప్ప బడురీతిగ సిద్ధముచేయబడిన పిచ్ఛావస్తిని ప్రయోగింపనగును.

రక్తార్శోహరపిచ్ఛావస్తివిధానము.

మూ. యవాసకుశకాశానాం మూలం పుష్పం చ శాల్మలం,
న్యగ్రోధోదుమ్బరాశ్వత్థశుఙ్గాశ్చ ద్విపలోన్మితాః. 225
త్రిప్రస్థం సలిలస్యైతత్ క్షీరప్రస్థం చ సాధయేత్,
క్షీరశేషం కషాయం చ పూతం కల్కైర్విమిశ్రయేత్. 226
కల్కాః శాల్మలినిర్యాససమఙ్గాచన్దనోత్పలం,
వత్సకస్య చ బీజాని ప్రియఙ్గుః పద్మకేసరమ్. 227
పిచ్ఛావస్తిరయం సిద్ధః సఘృతక్షౌద్రశర్కరః,
ప్రవాహికాగుదభ్రంశరక్తస్రావజ్వరాపహః 228

వ్యా. దురదగొండివేళ్లు, దర్భగడ్డివేళ్లు, రెల్లుదర్భవేళ్లు, బూరుగపువ్వులు, మఱ్ఱియూడలు, అత్తియూడలు, రావియూడలు, ఇవి ప్రత్యేకము రెండేసిపలములవంతున గ్రహించి, అందు మూడు ప్రస్థములు జలమును, ఒకప్రస్థము ఆవుపాలును బోసి, పాలు మాత్రము మిగులునట్లు కషాయముకాచి వడగట్టి, అందు బూరుగబంక, మంజిష్ఠి, శ్రీగంధము, నల్లకలువలు, కొడిసెపాలవిత్తులు, ప్రేంకణము, తామరపువ్వులోని కేసరములు వీనిని ప్రత్యేకము కర్షప్రమాణమువంతునచేర్చి కల్కముచేసి కలిపి, సిద్ధము చేయనగును. పిమ్మట నెయ్యి, తేనె, చక్కెర, వీనిని పైజెప్పినద్రవమునజేర్చి విధ్యుక్తప్రకారము వస్తిప్రయోగము చేయవలెను. ఇయ్యది పిచ్ఛావస్తి యని చెప్పబడును. ఈవస్తిప్రయోగము వలన ప్రవాహిక, గుదభ్రంశము, రక్తస్రావము, జ్వరము వీనినన్నిటిని హరించును. (ఇచ్చట నిరూహవస్తికి చెప్పిన ఔషధపరిమాణమునకన్న తక్కువపరిమాణముతో జేయబడినది పిచ్ఛావస్తి యనబడును. ఇది నిరూహవస్తిలో భేదము.)

అనువాసనవస్తివిధానము.

ప్రపౌణ్డరీకం మధుకం పిచ్ఛా(పేష్యా)వస్తౌ యథేరితాః,
పిష్ట్వానువాసనం స్నేహం క్షీరద్విగుణితం పచేత్. 229

వ్యా. ప్రపౌణ్డరీకము, (పుండరీకమను గంధద్రవ్యము), అతిమధురము, పిచ్ఛావస్తియందు చెప్పబడిన (బూరుగబంక, మంజిష్ఠి, చందనము, నల్లకలువలు, కొడిసెపాలవిత్తులు, ప్రేంకణము, పద్మకేసరములు, అను నీ)కల్కద్రవ్యములు. వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు తైలమును, తైలమునకు రెండింతలు

ఆవుపాలను కలిపి పక్వముచేసి యాతైలముచే రక్తార్శోరోగికి అనువాసనవస్తి చేయవలెను.

అర్శోహరహ్రీబేరాదిఘృతము.

మూ. హ్రీబేరముత్పలం లోధ్రం సమఙ్గాచవ్యచన్దనం,
పాఠా సాఽతివిషా బిల్వం ధాతకీ దేవదారు చ. 230
దార్వీత్వక్ నాగరం మాంసీ ముస్తం క్షారో యవాగ్రజః,
చిత్రకశ్చేతి పేష్యాణి చాఙ్గేరీస్వరసే ఘృతమ్. 231
ఏకధ్యం సాధయేత్ సర్వం తత్సర్పిః పరమౌషధం,
అర్శోఽతిసారగ్రహణీపాణ్డురోగజ్వరేఽరుచౌ. 232
మూత్రకృచ్ఛ్రే గుదభ్రంశే వస్త్యానాహే ప్రవాహణే,
పిచ్ఛాస్రావేఽర్శసాం శూలే యోజ్యమేతత్ త్రిదోషనుత్. 233
(ఇతి హ్రీబేరాదిఘృతమ్.)

వ్యా. కురువేరు, నల్లకలువలు, లొద్దుగపట్ట, మంజిష్ఠి, చవ్యము, చందనము, విషబొద్ది, అతివస, మారేడుపట్ట, ఆరెపువ్వు, దేవదారుచెక్క, మానిపసుపుపట్ట, శుంఠి, జటామాంసి, తుంగగడ్డలు, యవక్షారము, చిత్రమూలము, వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నూరి చాంగేరీస్వరసమున (పులిచింతాకురసమున) కలిపి స్వరసమునకు నాల్గవపాలు ఆవునేతిని చేర్చి, అన్నింటి నొకటిగగూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసియుంచునది. ఈఘృతమును అర్శోరోగము, అతిసారము, గ్రహణిరోగము, పాండురోగము, జ్వరము, అరుచి, మూత్రకృచ్ఛ్రము, గుదభ్రంశము, వస్తియందుకల్గిన ఉబ్బరము, ప్రవాహిక (బంకవిరేచనములు), పిచ్ఛాస్రావము (గంజివలె జిగురుగనుండు ద్రవము స్రవించుట), అర్శస్సులయందు కలిగినపోటు, అను నీరోగములన్నిటియందును సేవింపదగును. ఇయ్యది త్రిదోషహారమై యర్శస్సులకు శ్రేష్ఠమైన యౌషధము.

ఇచ్చట ఘృతకల్పనమునకు ద్రవాదులకు పరిమితి విశేషవిధిగ జెప్పియుండలేదు కావున—"జలస్నేహౌషధానాంచ ప్రమాణం యత్ర నేరితమ్, తత్ర స్యాదౌషధాత్ స్నేహః, స్నేహాత్తోయం చతుర్గుణమ్" అనుసామాన్యపరిభాషానుసారముగ ప్రపౌండరీకాదికల్కద్రవ్యములను సమభాగములుగ కల్కముజేసి, కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు నాలుగింతలు పులిచింతాకుస్వరసమునుగూర్చి ఘృతమును పక్వముజేయునది.

సునిషణ్ణక-చాంగేరీఘృతము.

మూ. అవాక్పుష్పీ బలా దార్వీ పృశ్నిపర్ణీ త్రికంటకః,
న్యగ్రోధోదుమ్బరాశ్వత్థశుఙ్గాశ్చ ద్విపలోన్మితాః. 234
కషాయ ఏషాం; పేష్యాస్తు జీవన్తీ కటురోహిణీ,
పిప్పలీ పిప్పలీమూలం నాగరం సురదారు చ. 235
కలిఙ్గాః శాల్మలం పుష్పం వీరాచన్దనముత్పలమ్ (చన్దనమఞ్జనం),
కట్ఫలం చిత్రకో ముస్తం ప్రియఙ్గ్వతివిషా స్థిరాః. 236
పద్మోత్పలానాం కిఞ్జల్కాః సమఙ్గా సనిదిగ్ధికా,
బిల్వం మోచరసః పాఠా భాగాః కర్షసమన్వితాః. 237
చతుఃప్రస్థే ఘృతప్రస్థం కషాయమవతారయేత్,
త్రింశత్పలాని ప్రస్థోఽత్ర విజ్ఞేయో ద్విపలాధికః. 238
సునిషణ్ణకచాఙ్గేర్యోః ప్రస్థౌ ద్వౌ స్వరసస్య చ,
సర్వైరేతైర్యథోద్దిష్టైః ఘృతప్రస్థం విపాచయేత్. 239
ఏతదర్శస్స్వతీసారే రక్తస్రావే త్రిదోషజే,
ప్రవాహణే గుదభ్రంశే పిచ్ఛాసు వివిధాసు చ. 240
ఉత్థానే చాతిబహుశః శోథశూలే గుదాశ్రయే,
మూత్రగ్రహే మూఢవాతే మన్దేఽగ్నావరుచావపి. 241
ప్రయోజ్యం విధివత్సర్పిః బలవర్ణాఽగ్నివర్ధనమ్,
వివిధేష్వన్నపానేషు కేవలం వా నిరత్యయమ్. 242
(ఇతి సునిషణ్ణకచాఙ్గేరీఘృతమ్)

వ్యా. పెద్దసదాప, చిట్టాముట్టి, మ్రానిపసుపు, కోలపొన్న, పల్లేరు, మఱ్ఱిచిగుళ్లు, అత్తిచిగుళ్లు, రావిచిగుళ్లు, వీనిని ప్రత్యేకము రెండేసిపలములవంతున నాలుగుప్రస్థములు జలమునచేర్చి, నాల్గవపాలు మిగులునట్లు కషాయముకాచి యుంచునది; పాలకూర, కటుకరోహిణి, పిప్పళ్లు, మోడి, శుంఠి, దేవదారు, కొడిసెపాలవిత్తులు, బూరుగపువ్వులు, క్షీరకాకోళి, చందనము, కలువలు, కట్ఫలము (దేవమ్రానిచెక్క), చిత్రమూలము, తుంగగడ్డలు, ప్రేంకణము, అతివస, ముయ్యాకుపొన్న, తామరపువ్వులయొక్కయు నల్లకలువలయొక్కయు కేసరములు, మంజిష్ఠి, వాకుడు, మారేడుపట్టు, బూరుగబంక, విష

కొద్ది వీనిని ప్రత్యేకము కర్షప్రమాణమువంతునజేర్చి నూరి కల్కముచేసి పైజెప్పబడిన ప్రస్థమితమైన అవాక్పుష్పి మున్నగుకాష్ఠద్రవ్యమున నాల్గుప్రస్థముల జలముజేర్చి నాల్గవపాలు (ఒకప్రస్థము మిగులునట్లు కాచబడిన) కషాయమునజేర్చి అందు ఒక ప్రస్థము ఆవునేతిని, చెంచలికూరయొక్కయు పులిచింతాకుయొక్కయు స్వరసమును రెండుప్రస్థములునుచేర్చి (వీనినన్నిటి నొకటిగ కలిపి) ఘృతపాకవిధిప్రకారము ప్రస్థపరిమితమైన ఘృతమును పక్వము చేయనగును. (ఇచ్చట ప్రస్థమన ముప్పదిరెండుపలములని యెరుంగునది.)

ఈఘృతమును—అర్శోరోగము, అతిసారము, దోషత్రయముచే గల్గినరక్తస్రావము, ప్రవాహిక, గుదభ్రంశము, గంజినీళ్లవలె చిక్కనిద్రవము స్రవించునర్శస్సులు, పలుదెరంగులైన యర్శస్సులు, మాటిమాటికిని పలుదెరంగుల మొలచునట్టియర్శస్సులు, గుదస్థానమునకల్గిన వాపు, పోటు, మూత్రబంధము, వాతము నిశ్చలముగ బద్ధగించుట. అగ్నిమాంద్యము, అరోచకము, అను నీవ్యాధులయందెల్ల విధ్యుక్తప్రకారము సేవింపదగును. దీనివలన బలంబును జాఠరాగ్నియు శరీరవర్ణంబును వృద్ధినందును. మరియు పలుదెరంగులైన యన్నపానములయందు చేర్చియైనను, కేవలము ఘృతమునైనను నిరాతంకముగ నుపయోగింపందగును. (ఇయ్యది సునిషణ్ణకచాంగేరీఘృతమని చెప్పబడును.)

భవన్తి చాత్ర:—

మూ. వ్యత్యాసాన్మధురామ్లాని శీతోష్ణాని చ యోజయేత్,
నిత్యమగ్నిబలాపేక్షీ జయత్యర్శః కృతాన్ గదాన్.	243

వ్యా. జాఠరాగ్నిబలమునుకోరు అర్శోరోగికి మధుర-అమ్లద్రవ్యములను, శీత-ఉష్ణద్రవ్యములను వ్యత్యాసముగ మార్చిమార్చి ప్రతిదినంబు నుపయోగించినచో నానాట జాఠరదీప్తి కల్గి యర్శోరోగములు హరించును.

('వ్యత్యాసాత్' అన:—తొలుత మధురరసమును పిమ్మట నమ్లరసమును, తొలుత నమ్లరసమును పిమ్మట మధురరసమును; తొలుత శీతద్రవ్యములను పిమ్మట నుష్ణద్రవ్యములను, తొలుత నుష్ణద్రవ్యములను పిమ్మట శీతద్రవ్యములను; మార్చిమార్చి యుపయోగించవలెనని భావము.)

అర్శస్సునందగ్నిసంరక్షణావశ్యకత.

మూ. త్రయో వికారాః ప్రాయేణ యే పరస్పరహేతవః,
అర్శాంసి చాఽతిసారశ్చ గ్రహణీదోష ఏవ చ.	244

ఏషామగ్ని బలే హీనే వృద్ధిః వృద్ధే పరిక్షయః,
తస్మాదగ్ని బలం రక్ష్యం ఏషు త్రిషు విశేషతః.

వ్యా. అర్శోరోగము, అతిసారము, గ్రహణీదోషము అను నీమూడురోగ
లును ఒకదానికొకటి కారణములై యుండును. పరస్పరహేతుభూతములగు నీమూ
వ్యాధులును జాఠరాగ్నిబలహీనమైనపుడు వృద్ధినందును. జాఠరాగ్ని బలిష్ఠ
నున్నచో నశించును. కావున నీమూడువ్యాధులయందును విశేషముగ (ముఖ్యమ
నగ్నిబలమును కాపాడవలెను. (ఇచ్చట 'ఏషుత్రిషు విశేషతః' అని చెప్పుటవలన తక
వ్యాధు లన్నింటియందును అగ్నిబలమును కాపాడుటయు ముఖ్యమని తెలిసెడి.)

అర్శోరోగమున పథ్యోపయోగక్రమము.

మూ. భృష్టైశ్శాకైః యవాగూభిః యూషైర్మాంసరసైః ఖడైః,
క్షీరతక్రప్రయోగైశ్చ వివిధైర్గుదజాఞ్ జయేత్. 2
యద్వాయోరానులోమ్యాయ యదగ్నిబలవృద్ధయే,
అన్నపానౌషధద్రవ్యం తత్సేవ్యం నిత్యమర్శసైః. 2

వ్యా. ఈయధ్యాయమున నర్శస్సులకు హితముగ నుపదేశింపబడినరీతిగ పక
చేయబడిన శాకములను, యవాగువులను, యూషములను, మాంసములను, మాంసరస
లను, ఖడయూషములను క్షీరములను, తక్రములను, పలువిధములుగ నుపయోగిం
యెడ నర్శస్సులను సులభముగ జయింపనగును. మరియు, వాతములను అనులోమప
జేయునవియు, జఠరాగ్నిబలమును వృద్ధినందించునవియు నగు పైనిర్దేశింపబడిన య
పాన-ఔషధద్రవ్యములను అర్శోరోగముకలవారు నియతముగ నుపయోగింపవలెను

అర్శోరోగమున నుపయోగింపదగని యపథ్యములు.

మూ. యదతో విపరీతం స్యాత్ నిదానే యచ్చ దర్శితం,
గుదజాభిపరీతేన తత్సేవ్యం న కదాచన. 2

వ్యా. పైజెప్పినదానికి విరుద్ధముగ వాతమును ప్రతిలోమముగ జేయునవి
అగ్నినాశకంబులును, అర్శోరోగనిదానమున అర్శోరోగోత్పత్తికి కారణములుగ
బడినవియు, నగు అన్న-పాన-ఔషధద్రవ్యములను ఒకప్పుడును అర్శోరోగికి నుప
గింపంజనదు.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. అర్శసాం ద్వివిధం జన్మ పృథగాయతనాని చ,
స్థానసంస్థానలిఙ్గాని, సాధ్యాసాధ్యవినిశ్చయః. 249
అభ్యఙ్గాః, స్వేదనం, ధూమాః, సావగాహాః ప్రలేపనాః,
శోణితస్యావసేకశ్చ యోగాః దీపనపాచనాః. 250
పానాన్నవిధిరగ్ర్యశ్చ వాతవర్చోఽనులోమనః,
యోగాః సంశమనీయాశ్చ సర్పింషి వివిధాని చ. 251
వస్తయః, తక్రయోగాశ్చ వరారిష్టాః, సశర్కరాః,
శుష్కాణామర్శసాం శస్తాః, (శుష్కార్శసాం ప్రశమనాం)
స్రావిణాం లక్షణాని చ. 252
ద్వివిధం సానుబన్ధానాం తేషాం చేష్టం యదౌషధం,
రక్తసంగ్రహణాః క్వాథాః, పేష్యాశ్చ(పేయాశ్చ)వివిధాత్మకాః
స్నేహాహారవిధిశ్చాగ్ర్యో యోగాశ్చ ప్రతిసారణాః,
ప్రక్షాలనావగాహాశ్చ ప్రదేహాః సేచనాని చ. 254
అతివృత్తస్య రక్తస్య విఘాతవ్యం యదౌషధం,
తత్సర్వమిహ నిర్దిష్టం గుదజానాం చికిత్సితే. 255

వ్యా. అర్శస్సులకు సంబంధించిన రెండువిధములయిన పుట్టుకలు, వాని వేరువేరు స్థానములు, వేరువేరుస్వరూపములు, లక్షణములు, సాధ్యాసాధ్యనిర్ణయము, అభ్యంగములు, స్వేదనము, ధూమములు, అవగాహములు, ప్రలేపములు, రక్తావసేకము, దీపనపాచనయోగములు, వాతమును మలమును అనులోమముగ జేయు అన్నపానవిధులు, శమనయోగములు, పలుతెరంగులైన ఘృతయోగములు, వస్తులు, తక్రయోగములు, శ్రేష్ఠములగు అరిష్టములు, శర్కరారిష్టము, శుష్కార్శస్సులకు శమనోపాయములు, రక్తార్శోలక్షణములు, వాతాద్యనుబంధములచే రెండువిధములయిన రక్తార్శస్సులు, వానికనుకూలములగు రక్తస్రావమును నిలుపుక్వాథములు, పలుతెరంగులైన పేయావిధానములు, స్నేహఅవగాహవిధులు, ప్రతిసారణములు, ప్రక్షాలనవిధి, అవగాహనము, ప్రదేహములు, సేచనములు, రక్త మధికముగ స్రవించునపుడు చేయదగిన యౌషధ

ములు, ఈవిషయములన్నియు అర్శశ్చికిత్సితమను నీయధ్యాయమున వివరించి చెప్ప బడినవి.

ఇత్యగ్ని వేశకృతే తన్త్రే చరక ప్రతిసంస్కృతే, (దృఢబలసంపూరితే) చికిత్సాస్థానే అర్శశ్చికిత్సితం నామ చతుర్దశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున అగ్ని వేశకృతంబును, చరక ప్రతిసంస్కృతంబును నగు చరక సంహితయందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమునందలి అర్శశ్చికిత్సితమనునది పదునాలుగవ అధ్యాయము సమాప్తము.

[ఈచికిత్సాస్థానమున పదుమూడధ్యాయములుమాత్రము చరకునిచే సంస్కరింప బడినవి. తక్కుంగల పదునేడధ్యాయములును, కల్ప, సిద్ధిస్థానములు పూర్తిగను దృఢ బలునిచే సంస్కరింపబడినది. ఈవిషయమును చికిత్సాస్థానాంతమున దృఢబలు డిట్లు చెప్పెను:—"అస్మిన్ సప్తదశాధ్యాయాః, కల్పాః, సిద్ధయఏవచ, నాసాద్యన్తేఽగ్ని వేశస్య తన్త్రే చరకసంస్కృతే, తానేతాన్ కాపిలబలిః శేషాన్ దృఢబలోఽకరోత్. తన్త్రస్యాస్య మహార్థస్య పూరణార్థం యథాతథమ్." (చి. అ. 30 శ్లో. ౨౯౦) మరియు నీమూలవ్యాఖ్యానమున చక్రపాణిదత్తు డిట్లు వివరించెను:—"చికిత్సాస్థానే సప్తదశాధ్యాయాః, తే చ చరకసంస్కృతాన్ యక్ష్మచికిత్సితాన్తాన్ అష్టావధ్యాయాన్, తథా అర్శో-తీసార-విసర్ప-ద్వివ్రణీయ-మదాత్యయోక్తాన్ విహాయ జ్ఞేయాః." ఈవివరణమునుబట్టి చికిత్సాస్థానమున మొదటినుండి రాజయక్ష్మచికిత్సితాధ్యాయాంతము వరకుంగల యెనిమిదియధ్యాయంబులును, తక్కినభాగములో అర్శశ్చికిత్సితము (౧౪), అతిసారచికిత్సితము (౧౯), విసర్పచికిత్సితము (౨౧), ద్వివ్రణీయచికిత్సితము (౨౪), మదాత్యయచికిత్సితము (౨౫), అను నీయధ్యాయము లైదును జేరి పదుమూడధ్యాయ ములును చరకునిచే సంస్కరింపబడినవనియు; ఇవిదక్క తక్కిన పదునేడధ్యాయములును, కల్పసిద్ధిస్థానములు పూర్తిగను దృఢబలుఁడు సంస్కరించి, అగ్ని వేశకృతమై చరకప్రతి సంస్కృతమైన తంత్రమునందలి లుప్తమైన (దొరకని) భాగమును శేషపూరణముజేసె ననియు నేర్పడినది. దీనివివరణమంతయు స్థలాంతరమున విస్తరింపబడును. ఇదియే సిద్ధాం తము. ఈసిద్ధాంతమునుబట్టి యీయధ్యాయము చరకప్రతిసంస్కృతము.]

పఞ్చదశాధ్యాయము.

అవతరణిక:—పైయధ్యాయాంతమున "త్రయో వికారాః ప్రాయేణయే పరస్పర హేతవః, అర్శాంసి చాతిసారశ్చ గ్రహణీదోష ఏవ చ." అనుశ్లోకముచేత అర్శస్సులు గ్రహణీదోషమునకు కారణములగునని చెప్పబడినదిగాన అర్శశ్చికిత్సను చెప్పినపిమ్మట గ్రహణీదోషమునకు సంబంధించిన చికిత్స చెప్పబడును.

మూ. అథాతో గ్రహణీదోషచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. అర్శశ్చికిత్సితమును జెప్పినపిదప గ్రహణీదోషచికిత్సితమను నధ్యాయమును భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించెదనని యర్థము.

(ఇచ్చట గ్రహణీశబ్దముచేత గ్రహణిని (పెద్దప్రేగును) ఆశ్రయించిన యగ్ని కూడ గ్రహింపబడును. గ్రహణి నాశ్రయించియుండు జాఠరాగ్నికి సంబంధించిన దోషమునకు దగినచికిత్సితమును చెప్పెదనని యర్థము. ఈయర్థము ఆశ్రయమైనగ్రహణికిని, దాని నాశ్రయించినయగ్నికిని అభేదప్రతిపత్తిచే సిద్ధించును.)

అగ్నిస్వరూపము, కాయాగ్నిచే గల్గునుపకారము.

మూ. ఆయుర్వర్ణో బలం స్వాస్థ్యం ఉత్సాహోపచయౌ ప్రభా,
ఓజస్తేజోఽగ్నయః ప్రాణాశ్చోక్తాః దేహాగ్నిహేతుకాః 3

వ్యా. మనుజులకు (చేతనాధాతువునకు నశరీరమునకు సంబంధరూపమైన) ఆయువునకును, గౌరాదిశరీరవర్ణవిశేషమునకును, ఆరోగ్యరూపమైన స్వస్థతకును, ఉత్సాహము (కష్టసాధ్యములగు కార్యములయందును కల్గినయభినివేశము)నకును, ఉపచయము (శరీరపుష్టి)నకు, శరీరకాంతికిని, సర్వధాతుసారరూపమై హృదయమున ప్రాణమునకు ముఖ్యాధారముగ నుండు ఓజస్సుకును, తేజోరూపమైన శుక్రమునకును, పృథివ్యాది పంచభూతములకు సంబంధించిన యైదుభూతాగ్నులకును, రసరక్తాదిసప్తధాతువులకు సంబంధించిన సప్తవిధభూతాగ్నులకును, ప్రాణవాతమునకును వీనికన్నిటికిని గ్రహణి నాశ్రయించియుండు కాయాగ్ని ముఖ్యకారణమై యుండును. (పైజెప్పిన యాయువు మున్నగునవియన్నియు కాయాగ్నిని కారణముగ జేసికొని నిలిచియుండునని భావము.)

ఇచ్చట—"దృష్టిస్తేజోమయీ ప్రోక్తా, శుక్రం తేజశ్చ కేవలమ్, తస్మాద్దృష్టి బలాపేక్షీ తేజోవృద్ధిం సమాచరేత్." అను శాలాక్యతంత్రవాక్యమునుబట్టి తేజశ్శబ్ద

మునకు శుక్రమని యర్థము. "అగ్నయః" అనుచోట పంచభూతాత్మకమైన శరీరము నందలి పంచభూతములకు సంబంధించిన యూష్మరూపమగు పంచభూతాగ్నులును, రసరక్తాదిధాతువులయందలి యూష్మరూపమైన సప్తధాత్వగ్నులును జేరి పండ్రెండు విధములైన యగ్నులును గ్రహింపబడును. "ప్రాణాః" అనునది నిత్యబహువచనము, లేక ప్రాణాపానాదిపంచవాయువులని యర్థము జెప్పినను సమంజసము.

మరియు నీయధ్యాయమున గ్రహణీదోషశబ్దవాచ్యమయిన కాయాగ్నిదోషము నకు సంబంధించిన చికిత్సజెప్పుటకై కాయాగ్నిదోషములు మాత్రము వివరింపవలసి యున్నను, వికృతిజెందని స్వరూపము దెలిసినగాని వికృతరూపమును దెలిసికొన వలను పడదు; కావున తొలుత అవికృతమైన యగ్నిస్వరూపము చెప్పబడినది.

జాఠరాగ్ని నశించుటచే గల్గుహాని.

మూ. శాన్తేఽగ్నౌ మ్రియతే, యుక్తే చిరం జీవత్యనామయః,
రోగీ స్యాద్వికృతే, మూలమగ్నిస్తస్మాన్నిరుచ్యతే. 4

వ్యా. కాయాగ్నిదీప్తి లేక పూర్తిగ చల్లారినయెడ మనుజుడు (అక్షణముననే) మృతిజెందును. వికృతిజెందక సమస్థితి నున్నచో రోగములు లేక చాలకాలము జీవించి యుండును. అటుగాక వికృతిజెందిన(మంద - విషమ - తీక్ష్ణరూపములనొందిన)యెడ జ్వరాదిరోగములచే బాధింపబడును; కావున పైజెప్పిన యాయుష్యము మున్నగువాని కన్నిటికిని కాయాగ్ని మూలకారణమని చెప్పబడినది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—జాఠరాగ్ని విషమము, తీక్ష్ణము, మందము, సమము నని నాల్గుతెరంగుల నుండును. అందు వాత మధికముగ నున్నపుడు అగ్ని విషమ మగును. (ఆహారమును సమస్థితిగ పక్వముజేయక న్యూనముగ నొకప్పుడును, అధికముగ నొకప్పుడు పచింపజేయును. ఇదియే విషమాగ్ని). పిత్త మధికముగ నున్నపుడు మిగుల తీక్ష్ణముగ నుండును. కఫ మధికముగ నుండునెడ మందగించును. వాతాదిదోషములు మూడును విషమములుగాక సమస్థితి నున్నపుడు అగ్నియు పైజెప్పిన వికృతిజెందక సమస్థితినుండి యాహారమును విధ్యుక్తప్రకారము పచింపజేయును. ఇదియే సమాగ్ని యన బడును. అగ్ని విషమస్థితి నందుటకు దోషవైషమ్యమే కారణము. ఈవిషయమునే వాగ్భటాచార్యులు "తైర్భవేద్విషమస్తీక్ష్ణః మన్దశ్చాగ్నిః సమైస్సమః." (అ. హృ. సూ. అ. ౧) అని స్పష్టముగ జెప్పెను. ఈవివరణమునంతయు నీతంత్రకారుడు క్రింద వివరించి చెప్పెను.

ధాత్వాదిపోషణమునకు జాఠరాగ్ని కారణమనుట.

మూ. యదన్నం దేహధాత్వోజో బలవర్ణాదిపోషకం,
తత్రాగ్నిర్హేతు, రాహారాత్ న హ్యాపక్వాద్రసాదయః. 5

వ్యా. దేహమునందలి రసాదిధాతువులను, ప్రాణమున కాధారమై ధాతు సారాంశమైన యోజస్సును, శరీరబలము వర్ణము మున్నగువానిని నానాట వృద్ధినందించి పోషించునట్టి యేయాహారముకలదో అట్టి యాహారమునకు పైజెప్పినశక్తి కల్గుటకు జాఠరాగ్నియే కారణము. భుజింపబడినయన్నము మున్నగునాహారము జాఠరాగ్నిచే పక్వము గానియెడ అట్టి యాహారమువలన రసరక్తాదిధాతువులు పుట్టనేరవు; కావున జాఠరాగ్ని ధాతువులు మున్నగువాని పోషించుటకు కారణమగును. (ప్రతిదినమున భుజింపబడు నాహారరసమువలన శరీరమునందలి రసరక్తాదిధాతువులు పుష్టిజెందును. ఆయాహారము జాఠరాగ్నిచే పక్వముకానియెడ నాహారరసము జనించనేరదు. కావున జాఠరానలము ధాత్వాదిపోషకమని భావము.)

పాచకాగ్నిచే నాహారపాకక్రమము.

మూ. అన్నమాదానకర్మా తు ప్రాణః కోష్ఠం ప్రకర్షతి,
తద్ద్రవైర్భిన్నసంఘాతం, స్నేహేన మృదుతాం గతమ్. 6
సమానేనాఽవధూతోఽగ్నిః ఉదర్యః పవనోద్వహః (ఉదీర్ణః పవనేన తు)
కాలే భుక్తం సమం సమ్యక్ పచత్యాయుర్వివృద్ధయే. 7
ఏవం రసమలాయాన్నం ఆశయస్థమధస్స్థితః,
పచత్యగ్నిః, యథా స్థాల్యాం ఓదనాయాంబుతణ్డులమ్. 8

వ్యా. ఆహారమును గ్రహించువ్యాపారముకల ప్రాణవాతము నోటనుంచుకొన బడిన యన్నము కోష్ఠమునకు నాకర్షించి కోష్ఠమున (ఆమాశయమున) జేర్చును. అట్టి భుజింపబడిన యన్నము జలము ద్రవరూపములగు వ్యంజనములు మున్నగు ద్రవపదార్థములచే (ఘనీభూతమైనయన్నము) విడివిడిగ నుండునట్లు చేయబడును. పిదప స్నేహపదార్థ (నెయ్యి మున్నగువాని) సంబంధమునంజేసి మెత్తపడును. ఆకలి జనించినకాలమున పరిమాణమును ప్రకృతి మున్నగువానిని గమనించి యుక్తముగ భుజింపబడి, పైజెప్పినరీతిగ ప్రాణవాతముచే కోష్ఠమున జేర్పబడి ద్రవసంబంధముచే శిథిలమై స్నేహసంబంధముచేత మృదువై యామాశయముననుండు అన్నమును, పాచకాగ్నికి సమీపముననుండు సమానవాతముచే జ్వలింపజేయబడిన జాఠర (పాచక) అగ్ని క్రింద నుండియే మనుజునియాయువు వృద్ధినందుటకు చక్కగ పక్వముచేయును.

ఇత్తెరంగున ఆహారసారరూపమైన రసంబును మలంబును నేర్పడుటకై, లోకమున నొకపాత్రములో జలముతో కూడ జేర్చియుంచబడిన బియ్యమును ప్రాయిలోనుండు బాహ్యాగ్ని బాహ్యమగు గాలిసంబంధముచే నానాట రగిలి మండి (పైనుంచబడినదానిని) యన్నరూపమునొందునట్లు పచింపజేయువిధముగ, ఆమాశయమున జలాదిద్రవసంబంధము కల్గియుండు నాహారమును, దానికి క్రిందనుండు పాచకాగ్ని పచింపజేసి దాని సార మేర్పడునట్లు చేయునని సముదితార్థము. ఈవాక్యముచేత నాహారపరిణామము జెందించుటకు వాతంబును, ద్రవంబును, స్నేహంబును, కాలంబును, పాచకాగ్నికి సహాయ్యకరములై యుండునని తెలుపబడినది. ఈవిషయమునే శారీరస్థానమున— "ఆహారపరిణామకరాస్త్విమే భావాభవన్తి తద్యథా:—ఊష్మా,వాయుః, క్లేదః, స్నేహః, కాలః, సమయోగశ్చేతి." (శా. అ. ౬) అనువాక్యముచే నీతంత్రకారుడు స్ఫుటముగ జెప్పెను. (మరియు లోకమునం దగ్నికి పైకివ్యాపించుస్వభావము నైజము కావున ఆమాశయముననుండు ఆహారమును, దానిక్రిందనుండు పాచకాగ్ని పచించునని తెలియుటకై "ఆశయస్థమధస్థి నతః" అని చెప్పబడినది).

జాఠరాగ్నిపాకముచేగల్గు ఆవస్థిక త్రివిధవిపాకము.

మూ. అన్నస్య భుక్తమాత్రస్య షడ్రసస్య ప్రపాకతః, మధురాద్యాత్
(మధురాత్ప్రాక్) కఫోభావాత్ ఫేనభూత (భావ) ఉదీర్యతే. 9
పరం తు పచ్యమానస్య విదగ్ధస్యాఽమ్లభావతః,
ఆశయాచ్చ్యవమానస్య పిత్తమచ్ఛముదీర్యతే. 10
పక్వాశయం తు ప్రాప్తస్య శోష్యమాణస్య వహ్నినా,
పరిపిణ్డితపక్వస్య వాయుస్స్యాత్ కటుభావతః. 11

వ్యా. మధుర-అమ్ల-లవణ-తిక్త-కటు-కషాయములను నారురసములతో గూడిన యాహారమును భుజించినవెంటనే అయ్యది ఆమాశయముననుండియే పాచకాగ్నిసంబంధమువలన పచింపబడి తొలుదొలుత మధురముగ పాకముజెందును. అట్టి యాహారము యొక్క తొల్లింటి మధుర విపాకమువలన నురుగువలె ఘనీభవించిన పదార్థము పుట్టును. అదియే కఫము. (ఆకఫము ఆమాశయమును ప్రధానస్థానముగ జేసికొని యుండును. ఇది ఆహారపాకమునకు ప్రారంభావస్థ. ఈప్రారంభపాకమువలననే ఫేనరూపమైన యాహారరసము ఘనమై కఫరూపముగపరిణమించి యామాశయమున నుండునని భావము).

ఇత్తెరంగున నామాశయమున తొల్లింటి పాకావస్థనొందిన యాహారము ఆమాశయమునుండి వాతప్రేరణముచేత (క్రిందికి) జారుచు విదగ్ధమై (జాఠరాగ్నిసంబంధముచే

పక్వ-అపక్వరూపమునంది)అమ్లరూపముగ నగును. అట్టి యమ్లభావమువలన ద్రవరూపమై లేటనైన పిత్తము జనించును. (తొలుత పాకప్రారంభదశనొందిన యాహారము వాత ప్రేరితమై యామాశయమునుండి క్రిందికి (పిత్తస్థానమునకు) జేర్పబడి, పాచకాగ్నిచే మరల పచింపబడి అమ్లభావము నొందును. అట్టి యమ్లత్వము ఆహారము పక్వము అయ్యీ కాకయుండు అవస్థయందు కల్గును. ఆయవస్థయందు ఆహారమునుండి యమ్లరసరూపమైన ద్రవము జనించును. అదియే పిత్తద్రవము. అయ్యది పిత్తాశయమును ప్రధానముగ జేసి కొని యుండును. ఇదియే యాహారమునకు పచ్యమానావస్థ. ఇది యమ్లవిపాకస్వరూపము).

ఇత్తెరంగున పచ్యమానావస్థనొందిన యాహారము పిత్తాశయమునుండి (వాతము చేత) పక్వాశయమున జేర్పబడి పాచకాగ్నిచే మరల పచింపబడి ద్రవములేక శోషింప బడును. అట్టి పరిపాకమువలన ఆహారము చక్కగ పరిపక్వమై పిండాకారమై (సారము నంతయు వదలి) మలరూపమగును. అట్టి పక్వావస్థయందు అందుండి కటుస్వరూపమైన వాతము జనించును. (ఇదియే యాహారమునకు పక్వావస్థ. ఈయవస్థయందే ఆహారము కటువిపాకము జెందును. అట్టి కటువిపాకమున జనించినవాతము పక్వాశయమును ప్రధాన ముగ జేసికొని యుండును).

వివరణము:—పైజెప్పబడినది మూలమునకు సమంజసమైన యర్థము. ఆహారము పక్వాశయమున జేరినపుడు పాచకాగ్ని పక్వాశయమునకు పైభాగమున నుండుటంజేసి యధోభాగముననుండు నాహారమును ఎట్లు పచింపజేయును? అగ్నికి పైకివ్యాపించు శక్తియేకాని క్రిందికి వ్యాపించుస్వభావము లేదుకదా! అట్టియెడ "పక్వాశయం తు ప్రాప్తస్య శోష్యమాణస్య వహ్నినా" అని చెప్పినది యెట్లు సంగతము? అన్నచో— లోకమున పక్వముచేయబడినయన్నమున ద్రవము కొంచెముగ శేషించి చక్కగ పక్వము కాకుండునపుడు సిబ్బిరేకున నిప్పు నునిచి, యన్నముపాత్రపై నునిచినచో నాద్రవము నంతయు పీల్చి చక్కగ పక్వముచేయును. అత్తెరంగుననే పక్వమైన యాహారము పక్వాశయమున జేరినపుడు పైనున్న పాచకాగ్ని పక్వమైన యాహారమునందలి ద్రవ మును పీల్చును. దానివలన నాహారము చక్కగ పక్వమై సారమునంతటిని వదలి నిస్సార మైన మలరూపము నొందును. ఈభావమునే 'శోష్యమాణస్య వహ్నినా, పరిపిణ్డితపక్వస్య' అని తంత్రకారు లుపదేశించిరి.

మరియు భుజింపబడు షడ్రసవిశిష్టమైన యాహారమునకు జాఠరాగ్నిసంబంధ ముచే పాకము నొందునపుడు పాకావస్థ, పచ్యమానావస్థ, పక్వావస్థ, యని మూడు అవస్థాభేదములు కల్గును. అందు ఆహారము ఆమాశయమున జేరినవెంటనే కల్గుపాక

ప్రారంభదశ తొల్లింటిది. ఈయవస్థయందు పైజెప్పినరీతిగ తొలుత మధురముగ నాహారము పక్వమగును. ఇదియే యాహారమునకు మధురవిపాకము. దీనివలన కఫము కల్గును. (అభివ్యక్తమగును) అట్టి యాహారము పిత్తస్థానమున జేరి పాచకాగ్నిచే పరిపక్వమగును. ఇదియే పచ్యమానావస్థ. ఈయవస్థయందు ఆహారము అమ్లరూపముగ పరిణమించి పిత్తమును కల్గించును. ఇదియే అమ్లవిపాకము. పిమ్మట పైజెప్పినరీతిగ పక్వమైన యాహారము పక్వాశయమున జేరి యగ్నియొక్క వేడిమిచే రసమునంతటిని పీలువబడి మలరూపమగును. ఇది పక్వావస్థ. ఈయవస్థయందు ఆహారమునుండి కటుపదార్థము వెడలి వాతమును వృద్ధినందించును. ఇదియే కటువిపాకము. ఈచెప్పబడిన మధుర-అమ్ల-కటువిపాకములు మూడును పైనివివరించినరీతిగ నాహారపాకావస్థనుబట్టి కల్గినవికావున ఆవస్థికవిపాకములని చెప్పబడు. అందు ఆహారపాకప్రారంభమున కల్గు మధురవిపాకముచే నాతంబును, మధ్యవిపాకమైన యమ్లవిపాకముచే పిత్తంబును, కడపటిదియగు కటువిపాకముచే వాతంబును క్రమముగ కల్గునని తంత్రకారులు చెప్పిరి. ఈవిషయముచే వాగ్భటాది తంత్రకారులందరును—"వయోహోరాత్రిభుక్తానాం తేఽన్తమధ్య - ఆదిగాః క్రమాత్" ఇత్యాదివాక్యములచే నాహారముయొక్క పాకావస్థయందు అంతమున వాతంబును, మధ్యమున పిత్తంబును, ఆదియందు కఫంబును వృద్ధినొందునని చెప్పిరి. ఇది ఆవస్థికవిపాకవివరణము. ఈవివరణముచే మధురాదిషడ్రసవిశిష్టఆహారసముదాయముయొక్క పాక-పచ్యమాన-పక్వావస్థలయందు క్రమముగ మధురాదివిపాకము కల్గునని తేలినది.

మరియు మధురాదిషడ్రసములయొక్క పరిపాకాంతమున ఆహారసారము కిట్టముగను వేరువేరుగ నేర్పడుసమయమున విపాక మేర్పడునని చెప్పబడినది. అదియెట్టులనః—"కటుతిక్తకషాయాణాం విపాకః ప్రాయశః కటుః, అమ్లోఽమ్లం పచ్యతే స్వాదుః మధురం లవణస్తథా" చ. సూ. అ. ౨౬ శ్లో. ౮౮ కటుతిక్తకషాయరసములు ప్రాయికముగ కటువిపాకము జెందుననియు అమ్లరసము అమ్లముగానే విపాకము నొందుననియు మధురలవణరసములు తరచుగ మధురముగనే విపాకము జెందుననియు యర్థము. దీనిచేత ఆయారసములనుబట్టి జీర్ణాంతరము మధురాదివిపాకములు విభజింపబడును. ఈవిపాకము రసముల నాశ్రయించి నియతముగ సంభవించు నిష్ఠావిపాకమని యెరుంగునది. ఈనిష్ఠావిపాకము పాకానంతరము రస-మల-విభాగ మేర్పడుసమయకాలమున సంభవించునది.ఆవస్థికవిపాకము పాకప్రారంభాద్యవస్థాకాలమున సంభవించునది. కావున ఈరెంటికిని కాలభేదమునుపట్టి భేదము నెరుంగదగియున్నది. ఇచ్చట ఈవిపాకభేదవిషయమున వక్తవ్యాంశము విశేషముగ నుండును. విస్తరభీతిచే నింతట వ్రాయ విరమించితిని.

ఆహారముచే శరీరమునందలి పంచభూతగుణములపోషణక్రమము.

మూ. అన్నమిష్టం హ్యుపహి(కృ)తం ఇష్టైర్గన్ధాదిభిః పృథక్,
దేహే ప్రీణాతి గన్ధాదీన్ ఘ్రాణాదీ(ప్రాణాదీ)నిన్ద్రియాణి చ.

వ్యా. మనసుకు ఇంపై హితకరంబును, ప్రియంబులును హితంబులును నగు గంధ-రస-రూప-స్పర్శ-శబ్దములతో కూడినదియు నగునన్నమును భుజించినచో పాంచభౌతిక శరీరమునందలి పృథివ్యాది పంచభూతాంశములైన గంధరస-రూప-స్పర్శశబ్దములను, వరుసగ వేరువేర పోషించును. మరియు ఘ్రాణము, రసనము, దర్శనము, స్పర్శనము, శ్రోత్రము, అను నింద్రియములను కూడ వరుసగ తృప్తినందించి పోషించును.

(పృథివి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము, అను పంచభూతాంశములచే శరీరము ఏర్పడినది. కావుననే పాంచభౌతిక మైనది. అట్టియెడ మనస్సుకు ఇంపై హిత మైనదియు, ఇంపై హితమైన గంధరసాదులతో కూడినదియు నగు నాహారమును భుజించినచో శరీరమునందలి ఆయాభూతమునకు సంబంధించిన గంధాదులను, వానినిసంబంధించిన ఘ్రాణాదీంద్రియములను, పోషించి తృప్తినందించునని భావము.)

పంచవిధభౌతికాగ్నులవ్యాపారము.

మూ. భౌమాఽఽప్యాఽఽగ్నేయవాయవ్యాః పఞ్చోష్మాణః సనాభసాః,
పఞ్చాహారగుణాన్ స్వాన్ స్వాన్ పార్థివాదీన్ పచన్తి హి. 13

వ్యా. (పృథివి, అప్పు (జలము), తేజస్సు, వాయువు, ఆకసము, అనునీపంచభూతములయొక్క ఆయాభాగములు సమష్టిగ జేరి శరీరమేర్పడునని పైనజెప్పబడినది. అట్టి పంచభూతములకు సంబంధించిన యగ్నిగుణము వేరువేరుగ ఆయాభూతాంశములకు జేరియుండును. వానిలో భూమికి సంబంధించినది భౌమమనియు, జలమునకు సంబంధించినది ఆప్యమనియు, అగ్నికి సంబంధించినది ఆగ్నేయమనియు, వాయువునకు సంబంధించినది వాయువీయము (వాయవ్యము) అనియు, ఆకసమునకు సంబంధించినది నాభసమనియు చెప్పబడును. పాంచభౌతికశరీరమునందు ఆయాభూతమునకు సంబంధించిన ఈపంచాగ్నులును శరీరమునందలి ఆయాభూతభాగముతో గూడ చేరియే యుండును. మనుజులచే భుజింపబడు నాహారపదార్థములును పంచభూతవికారములయి యుండును.)

అట్టి పాఞ్చభౌతికశరీరమునందలి భౌమ-ఆప్య-ఆగ్నేయ-వాయవ్య-నాభసములను పఞ్చభూతాగ్నులును మనుజులచే భుజింపబడిన పఞ్చభూతవికారమయిన యాహారమునందలి ఆయాభూతమునకు సంబంధించిన పఞ్చభూతగుణములను వరుసగ పచింపజేయును. (భుజింపబడిన యాహారమునందలి పృథివీసంబంధమయిన గుణమును పార్థివా

గ్నియు, అగ్నిసంబంధమయిన గుణమును ఆగ్నేయాగ్నియు, ఇత్తెరంగున ఆయాభూత గుణమును ఆయాభూతాగ్ని క్రమముగ పచింపజేయునని భావము. ఈభూతాగ్నులు జాఠరాగ్నిపాకానంతరము అట్టి యాహారమునే మరల దానియందలి భూతగుణములను పైజెప్పినక్రమముగ పచింపజేయును.)

పాంచభౌతికగుణపోషణము.

మూ. యథా స్వం స్వం చ పుష్ణాతి దేహే ద్రవ్యగుణాః పృథక్,
పార్థివాః పార్థివానేవ శేషాః శేషాంశ్చ కృత్స్నశః. 14

వ్యా. పైజెప్పినరీతిగ తొలుత పాచకాగ్నిచే పచింపబడిన యాహారమునందలి పంచమహాభూతసంబంధమయిన గుణములను ఆయాభూతాగ్నులు యథాక్రమముగ పచింపజేసి ఆయాభూతమునకు చేరినగుణమును ఆయాభూతమునకుచేరిన భూతాగ్ని వృద్ధి నందించి పోషించుచుండును. ఎట్టులన:—భుజింపబడినయాహారమునందలి పృథివికి సంబంధించిన గంధాదిగుణములను పృథివికి సంబంధించిన భూతాగ్ని పైజెప్పినరీతిగ పాకమునొందించి పోషించును. జలమునకు సంబంధించిన స్నేహగుణమును జలమునకు సంబంధించిన భూతాగ్నియు, అగ్నికి సంబంధించిన యుష్ణగుణమును ఆగ్నేయభూతాగ్నియు, ఇత్తెరంగుననే తక్కిన భూతాగ్నులును పోషించును.

సప్తవిధధాత్వగ్నులవ్యాపారము.

మూ. సప్తభిర్దేహధాతారో ధాతవో ద్వివిధం పునః,
యథాస్వమగ్నిభిః పాకం యాన్తి కిట్టప్రసాదవత్ (తః). 15

వ్యా. పైజెప్పినరీతిగ జాఠరాగ్నిచేతను, పంచభూతాగ్నులచేతను, పచింపబడిన యాహారము, సారరూపముగను కిట్టరూపముగను ఏర్పడును. అట్టియాహారసారము శరీరమునందలి రసరక్తాదిసప్తధాతువులకు సంబంధించిన ధాత్వగ్నులచేత (ఆయాధాతుభాగముల) పచింపబడి ఆయాధాతువులకు సంబంధించినసారముగను, కిట్టముగను, వేరువేరుగ నేర్పడి శరీరమును ధరించుచు నుండును.

ఇచ్చట నీవివరము నెరుంగునది:—పైజెప్పినరీతిగ భుజింపబడిన యాహారము జాఠరాగ్నిచేతను, భూతాగ్నులచేతను, పచింపబడి; సారముగను, కిట్టముగను నేర్పడును. అట్టి యాహారసారము శరీరమునందలి రస-రక్త-మాంస-మేదః-అస్థి-మజ్జ-శుక్రము లను సప్తధాతువులకును జాఠరాగ్నిపాకక్రమముచే సంక్రమించిన ధాత్వగ్నులచే వేరువేరుగ పచింపబడుచు, ఆహారసారము రసధాతువునందలి యగ్నిచే పచింపబడి రసధాతువుగ

పరిణమించును. అట్టి రసధాతువునందలి రక్తధాతువునకు మూలమయిన సారము శరీరమునందలి రక్తధాతునిష్ఠమయిన యగ్నిచే పక్వమగును. ఇత్తెరంగున నాయాధాతునిష్ఠమయిన యగ్నిచే నాయాధాతువు పక్వమై రూపాంతరమునొంది మాంసాదిరూపముగ మారుచుండును. ఇదియే ధాత్వగ్నిపాకక్రమము.

రసాదిధాతూత్పత్తిపోషణక్రమము.

మూ. రసాద్రక్తం తతో మాంసం మాంసాన్మేదః, తతోఽస్థి చ,
అస్థ్నో మజ్జా, తతశ్శుక్రం శుక్రాద్గర్భః ప్రసాదజః. 16

వ్యా. (పైజెప్పినరీతిగ నాహారము పాచకాగ్నిచేతను పంచమహాభూతాగ్నుల చేతను తొలుత పచింపబడినప్పుడు ఆహారసారంబును కిట్టంబును వేరువేరుగ నేర్పడును.) అట్టియాహారసారము శరీరమునందలి రసధాతువు నాశ్రయించినధాత్వగ్నిచే పచింపబడి రక్తములకు మూలకారణమైన రసధాతువుగ పరిణమించును. ఇట్టి పరిణామక్రమముగ రసధాతుప్రసాదమువలన రక్తంబుగను, రక్తధాతు ప్రసాదమువలన మాంసంబుగను, మాంసధాతుప్రసాదమువలన మేదస్సును, మేదఃప్రసాదమువలన నస్థియు, అస్థిధాతు ప్రసాదమువలన మజ్జయు, మజ్జధాతుప్రసాదమువలన శుక్రధాతువును వరుసగ జనించును.

వివరణము:—పాచకభూతాగ్నులచే పచింపబడినయాహారమువలన ద్రవరూపమైన యాహారసారంబును, నీరసరూపమైన కిట్టంబును నేర్పడును. ఈయాహారసారరూపమైనద్రవమే రసాదిధాతువుల కన్నిటికిని ఉత్పాదకమైన మూలకారణము. అట్టి యాహారసారము శరీరమునందలి రసధాతువున జేరి రసధాతువునందలి యూష్మరూపమైన ధాత్వగ్నిచే పచింపబడి రక్తధాతువున కుత్పత్తికారణమైన సారముగ పరిణమించి శరీరమునందలి రసధాతువును పోషించును. ఇదియే రసధాతువు. అట్టి రక్తధాతుమూలకారణమైన రసధాతువు శరీరమునందలి రక్తము నాశ్రయించి యుండు ధాత్వగ్నిచే పచింపబడి మాంసధాతువునకు మూలకారణమైన రక్తధాతువుగ పరిణమించి రక్తముతో కూడ కలిసి దానిని పోషించుచుండును. ఇదియే రసధాతుసారపరిణామరూపమైన రక్తధాతువు. అట్టి రక్తధాతువు మాంసధాతునిష్ఠమైన భూతాగ్నిచే పచింపబడి మేదోధాతువునకు మూలకారణమైన సారముగ పరిణమించును. ఇది శరీరమునందలి మాంసముతో కూడ కలిసి దానిని పోషించుచుండును. ఇట్టి ధాతుపాకక్రమము ననుసరించి యేర్పడిన మేదస్సారమువలన నస్థులును, దానిసారమువలన మజ్జయు, దానిసారమువలన శుక్రంబును వరుసగ జనించి ఆయాధాతువుతో నేకీభవించి, ఆయాధాతువును పోషించి వృద్ధి

నందించుచుండును. అందుమజ్జధాతుసారరూపమైన శుక్రధాతువు శరీరమునందలి శుక్రధాతునిష్ఠమైన ధాత్వగ్నిచే పచింపబడి దానిసారరూపమైన గర్భరూపముగ పరిణమించును. గర్భోత్పత్తివివరణము స్థలాంతరమున జూచునది. ఇదియ సప్తధాతూత్పత్తిక్రమము.

పైజెప్పిన ధాతూత్పత్తివివరణమునే నగ్నిచిత్తను తంత్రకారు డిట్లు చెప్పెను:— "తత్రాహారాత్సారపూర్వం రసధాతుర్వివర్ధతే, రక్తం ధాతురసాచ్చైవ రక్తాఖ్యాన్మాంస మేవ చ, మేదోధాతుస్తతో మాంసాత్ అస్థ్యాఖ్యో మేదసస్తథా. మజ్జాధాతుస్తతో ఽస్థ్యాఖ్యాత్ మజ్జశ్శుక్రస్య సంభవః, శుక్రాత్పరం చ గర్భస్య సమ్భవః పరికీర్తితః." ఈవాక్యములవలన ఆహారసారరూపమైన రసము రసాదిధాతువుల కన్నిటికిని మూల కారణమగు రసధాతువుగ పరిణమించి శరీరమునందలి రసధాతువుతో జేరి దానివృద్ధి నందించు ననియు, ఇట్టి పరిణామక్రమమున రసరక్తాదిధాతువులు క్రమముగ ధాత్వంతర రూపముగ పరిణమించుచు శరీరమునందలి తనకు సజాతీయమైన ఆయాధాతువునం గలిసి దానిదానిని పోషించుచు వృద్ధినందించుననియు, కడపటి శుక్రధాతువువలన గర్భము కల్గుననియు నిష్కృష్టముగ నేర్పడినని.

మరియు పంచభూతాగ్నులచేతను పాచకాగ్నిచేతను పచింపబడిన యాహారము వలన ప్రసాదరూపమైన యాహారసారంబును నీరస(పిప్పి)రూపమైన కిట్టంబును (పురీషంబును) నేర్పడినట్లు, రసాదిధాతువులును ఆయాధాత్వగ్నులచే పైజెప్పినరీతిగ పచింపబడి సారముగను కిట్టముగను నేర్పడును. అట్టిసారమే ప్రసాదమనిచెప్పబడును.అట్టిప్రసాదము పైజెప్పినక్రమముగ ధాత్వంతరరూపముగ పరిణమించును. ఈయభిప్రాయమునే ప్రసాదజః" అని తంత్రమున జెప్పబడియె. ఆయాధాతువుల కిట్టరూపమైనభాగము మలరూపములగును. వీనివివరము "కిట్టమన్నస్య" అని యుపక్రమించి క్రింద వివరింపబడును. అందును శుక్రము నిర్మలమైన ధాతువుకాన ధాత్వగ్నిచే పచింపబడి ప్రసాదముగనే యేర్పడును గాని కిట్టభాగ మగుటలేదు. అట్టి శుక్రప్రసాదమువలననే గర్భము జనించును. ఈవిషయమే "శుక్రాద్గర్భః ప్రసాదజః" అని చెప్పబడినది. మరియు ధాత్వగ్నిపక్వమైనశుక్రముయొక్క కిట్టాంశమున శ్మశ్రువులు (మీసములు) జనించునని కొందరు చెప్పెదరు. ఈపక్షమున స్త్రీలకు గూడ శుక్రముండును కావున స్త్రీలకును శుక్రమలము వలన మీసము లుండవలసి వచ్చును. కావున నిది సమంజసము కానేరదు. స్త్రీలకును శుక్రముండును కాని అది పురుషులకు బోలె గర్భోత్పాదనసమర్థము కానోపదు. ఈ విషయము స్థలాంతరమున నిరూపితము.

మరియు శుక్రశోణితసంయోగమువలన గర్భమేర్పడునపుడు శుక్రశోణితములయందు రసరక్తాదిసప్తధాతువుల సుసూక్ష్మాంశువులు (వటబీజమునందు వృక్షభావంబును, పాలయందు ఘృతాదిభావంబులును లీనమైయుండునట్లు) చేరియుండును. అయ్యవి పైజెప్పిన రసరక్తాది పరిణామక్రమముచే నేర్పడుధాతువులవలన నానాట వృద్ధినొంది పోషింపబడును. కావున ఇచ్చట "ప్రసాదజాః" అనుచోట పోషింపబడును అని అర్థముగాని అపూర్వోత్పత్తియనియర్థము కాదు. ఈవిషయమంతయు వివిధాశితపీతీయాధ్యాయమున "పుష్యన్తి హ్యాహారరసాత్ రసరుధిరమాంసమేదోస్థిమజ్జశుక్రౌజాంసి" (సూ. అ. 28. సూ. 5) అనుచోట వివరింపబడినది. ఇచ్చట వివరింపబడిన విషయము లన్నియు అష్టాఙ్గహృదయశారీరస్థానమునందలి 3 వ యధ్యాయమున "అన్నస్యపక్తా పిత్తన్తు పాచకాఖ్యం పురేరితమ్." (అ. హృ. శా 3 శ్లో 49.) మొదలుచేసి చెప్పబడిన గ్రంథమున వ్యాఖ్యానావసరమునందు నాచే వివరింపబడినది. కావున నిచ్చట విరమించడమైనది.

ఉపధాతూత్పత్తిపోషణక్రమము.

మూ. రసాత్ స్తన్యం తతో (స్త్రియాః) రక్తం, అసృజః కణ్డరాః సిరాః,
మాంసాత్ వసా త్వచః షట్చ, మేదసః స్నాయుసమ్భవః. 17

వ్యా. పైజెప్పినరీతిగ ధాత్వగ్నిచే పచింపబడిన రసధాతుప్రసాదమునందలి యొకభాగమువలన స్త్రీలకు స్తన్యము (చనుబాలు) జనించును. జనించి రసధాతువుచేతనే పోషింపబడును. మఱియు నారసధాతుప్రసాదభాగమువలననే రజోరూపమయిన రక్తంబును జనించును. రక్తధాతుప్రసాదభాగమువలన కండరములును, సిరలును జనించును; జనించి పోషింపబడిన మాంసధాతువువలన వసయు (మాంసస్నేహము), ఆరుత్వక్కులును జనించి పోషింపబడును. మేదోధాతువువలన స్నాయువులు (సన్ననినరములు.) జనించి పోషింపబడును. ఇది యుపధాతూత్పత్తిక్రమము.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ధాతువులనియు, నుపధాతువులనియు, శరీరమునందలి ధాతువులు రెండువిధములు. అందు రసరక్తాదులేడును ఒకదానినొకటి పైజెప్పిన రీతిగపోషించుచు, శరీరమును ధరించునుకావున ధాతుశబ్దముచే చెప్పబడును. ఇచ్చట జెప్పబడిన స్తన్యము మొదలగునవి నితరధాతువులను పోషించు వ్యాపారము లేకయే శరీరమును పోషించును కావున ఉపధాతుశబ్దముచే వ్యవహరింపబడును. ఈవిషయమునే భోజుం డీరీతిని చెప్పెను:—"సిరాస్నాయురజః స్తన్యత్వచో గతివివర్జితాః, ధాతుభ్యశ్చోపజాయన్తే తస్మాత్త ఉపధాతవః." వేరొండుధాతువును కల్గించి పోషించు స్వభావముగల రసరక్తాదులు ధాతువులనియు ఇతరధాతువులను పోషించువ్యాపారము

లేక కేవలము శరీరమును మాత్రము పోషించునవి ఉపధాతువనియు భోజవాక్యముచే నేర్పడినది. శుక్రము ఓజోరూపమయిన ధాతువును కల్గించుటంజేసి ధాతువులలో పరిగణనము చేయబడినది.

ఇచ్చట "తతో రక్తం" అనుచోట స్త్రీలకు ప్రతిమాసమున వెడలు ఋతుశోణితము రసధాతుప్రసాదమువలన గల్గునని యర్థము. అయ్యది మిగుల మాత్రరూప మగుటంజేసి ఒక్క మాసమున కేర్పడును. ఈవిషయమునే సుశ్రుతాచార్యులు "ఏవం మాసేన రసః శుక్రీభవతి స్త్రీణాం చార్తవమ్" (సు. సూ. అ. ౧౪) అని చెప్పిరి.

అన్న-ధాతుపాకమున నేర్పడు కిట్టములవివరణము.

మూ॥ కిట్టమన్నస్య విణ్మూత్రం, రసస్య తు కఫోఽసృజః,
పిత్తం మాంసస్య ఖమలా మలః స్వేదస్తు మేదసః. 18
స్యాత్కిట్టం కేశలోమాస్థ్నో మజ్జ్ఞః స్నేహోఽక్షివిట్త్వచాం,
ప్రసాదకిట్టే ధాతూనాం పాకాదేవం విధర్చ్ఛతః. 19
పరస్పరోపసంస్తంభా ధాతుస్నేహపరమ్పరాః,
(పరస్పరోపసంస్తంభాత్ తత్తో దేహే పరస్పరమ్.)

వ్యా॥ పైజెప్పినరీతిగ పాంచభౌతికాహారము పాచకాగ్ని భూతాగ్నులచే పచింపబడి దానిసారము రసధాతువుగను, నీరసమైనది కిట్టముగను, నేర్పడును. అందు కిట్టభాగము పురీషముగను, మూత్రముగను, నేర్పడును. మరియు ధాత్వగ్నిచే పచింపబడిన యాహారరసము రసధాతువుగను, కిట్టభాగము కఫముగను నేర్పడును. ఇత్తెరంగుననే రక్తధాతువు పచింపబడి కిట్టము పిత్తముగ నేర్పడును. మాంసధాతువునకు కన్నులు, చెవులు, నాసారంధ్రములు మున్నగు మలభాగములుగ నేర్పడును. మేదస్సువలన స్వేదము (చెమట), కిట్టముగ నేర్పడును. అస్థులవలన వెండ్రుకలును, రోమములును కిట్టభాగములుగ నేర్పడును. మజ్జధాతువునుండి యేర్పడుకిట్టము కన్నులయొక్కయు, పురీషముయొక్కయు, చర్మముయొక్క స్నేహముగ (జిడ్డుగ) నుండును. ఇత్తెరంగున ధాతువుల యొక్క పాకమువలన ప్రసాదరూపమయినది ధాతురూపముగను, నీరసమైనభాగము మలరూపముగను రెండువిధములుగ నేర్పడును. (మరియు నీరెండును పాకవిశేషమున కల్గిన పరస్పరసంబంధమునంజేసి స్నేహముయొక్క పరంపర కల్గియుండును. రసధాతువు పక్వమయినపుడు దానిసారము (పాలయందు మీగడ కల్గువిధముగ) స్నేహరూపమయిన రక్తముకల్గును. రక్తము పక్వమై (మీగడనుండి వెన్న కల్గువిధముగ) అంతకన్న స్నిగ్ధమైనమాంసమగును. ఇత్తెరంగున ధాత్వగ్నిపాకమునంజేసి స్నేహపరంపర కల్గియుండు

ధాతువువంతున పరిణామమునొందుచు, రక్తధాతుపరిణామాహోరాత్రమునకు నాఱవ యహోరాత్రమున శుక్రధాతువుగ రసధాతువు పరిణమించుచునని కొందరాచార్యులు చెప్పెదరు.

ధాత్వగ్నిపాకకాలమునందు భోజ్యరూపములైన ధాతువులు ధాత్వంతరరూపముగ పరిణమించువ్యాపారము అవిచ్ఛిన్నముగ చక్రభ్రమణముబోలె జరుగుచుండును గాని యొకప్పుడును అట్టి పరిణామవ్యాపారమునకు విశ్రాంతి యుండదు. (కావున రసధాతువు రక్తముగను, అయ్యది మాంసముగను, ఇత్తెరంగున నెడలేక పరిణామము నొందుచునే యుండును కాని దీనికి కాలనియమము లేదని యీతంత్రకారుని సిద్ధాంతము.)

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—పాచకాగ్ని భూతాగ్నులచే తొలుత పచింపబడిన యాహారమునుండి సారమేర్పడును. అయ్యది శరీరమునందలి రసధాత్వగ్నిచే పచింపబడి రసధాతురూపముగ పరిణమించును, రసధాతువు రక్తధాత్వగ్నిచే పచింపబడి రక్తధాతురూపమగును. ఇత్తెరంగుననే రూపాంతరముగ పరిణమించునప్పుడు పచ్యమానధాతువు ఇంకొకధాతువునకు భోజ్యముగ నుండును. అట్టి భోజ్యధాతువులు పరిణామక్రమముగ శుక్రముగ మారుటకు కాలనియమమును కొందరాచార్యులు పలుతెరంగుల చెప్పిరి. అందు పరాశరు లిట్లు చెప్పిరి:—"ఆహారోఽద్యతనో యశ్చ శ్వో రసత్వం స గచ్ఛతి, శోణితత్వం తృతీయేఽహ్ని చతుర్థే మాంసతామపి, మేదస్త్వం పఞ్చమే షష్ఠే త్వస్థిత్వం సప్తమే వ్రజేత్, మజ్జత్వం శుక్రతామేతి దివసే త్వష్టమే నృణాం" వీరి మతమున ఆహారసారము ఏర్పడినదినము మొదలుజేసి ఒక్కొకదినమున కొక్కొకధాతువువంతున పరిణమించుచు నెనిమిదవదినమునకు ఆహారరసము శుక్రముగ పరిణమించునని తేలినది. రక్తధాతుపరిణామదినము మొదలు పరిణామక్రమమును వివక్షించినచో 'షడ్భిః కేచిత్' అనుపక్షమునకును ఈసిద్ధాంతమునకును భేదము కన్పట్టదు.

ఈపక్షముల కన్నిటికిని సమరసముగ నీతంత్రకారుడు "సన్తత్యా భోజ్యధాతూనాం పరివృత్తిస్తు చక్రవత్" అని కాలనియతిని చెప్పక పరివర్తనము మాత్రము అవిచ్ఛిన్నముగ జరుగుచునే యుండునని చెప్పిరి. అగ్న్యాదిసౌష్ఠవము బాగున్నప్పుడు ధాతుపరిణామక్రమము శీఘ్రముగ జరుగుచుండుననియు, అట్టి సౌష్ఠవము వ్యత్యస్తముగ మందప్రవృత్తమై యుండునపుడు కొంచెము మందప్రవృత్తిగ సాగుచుండుననియు, ఇత్తెరంగున కాలనియతి లేక విశ్రాంతినొందక ధాతుపరిణామము సాగుచునే యుండుననియు వీరిసిద్ధాంతము.

ధాతుపరిణామమునుద్దేశించి కొన్ని ప్రశ్నములు.

మూ. ఇత్యుక్తవన్తమాచార్యం శిష్యస్త్విదమచోదయత్,
రసాద్రక్తం విసదృశాత్ కథం దేహేఽభిజాయతే? 22
రసస్య చ న రాగోఽస్తి స కథం యాతి రక్తతాం?
ద్రవాద్రక్తాత్ స్థిరం మాంసం కథం తజ్జాయతే నృణామ్?. 23
ద్రవధాతోః స్థిరాన్మాంసాత్ మేదసస్సమ్భవః కథం?
శ్లక్ష్ణాభ్యాం మాంసమేదోభ్యాం ఖరత్వం కథమస్థిషు? 24
ఖరేష్వస్థిషు మజ్జా చ కేన స్నిగ్ధో మృదుస్తథా?
మజ్జశ్చ పరిణామేన యది శుక్రం ప్రవర్తతే. 25
సర్వదేహగతం శుక్రం ప్రవదన్తి మనీషిణః,
తథాస్థిమధ్యమజ్జశ్చ శుక్రం భవతి దేహినామ్. 26
ఛిద్రం న దృశ్యతేఽస్థ్నాం చ తన్నిస్సరతి వా కథమ్?
ఏవముక్తస్తు శిష్యేణ గురుః ప్రాహేదముత్తరమ్. 27

వ్యా. ఇత్తెరంగున ధాతుపరిణామక్రమము నుపదేశించిన గురువును (ఆత్రేయుని) శిష్యుడైన యగ్నివేశు లిట్లు ప్రశ్న జేసెను.—

రసధాతువు తెల్లగ నుండును కదా, దానికి విరుద్ధమై యెఱ్ఱనిరంగుకల రక్తధాతు వెట్లు సంభవించును? 1. ద్రవరూపమై (చలనస్వభావముకల) రక్తమువలన ఘనరూపమై నిశ్చలముగ నుండు మాంస మెట్లు కల్గును? 2. ద్రవరూపమైన రక్తమునుండియు, ఘనీభవించినమాంసమునుండియు, మేదస్సు ఎట్లు జనించును? 3. మృదువుగ నుండు మాంసమేదస్సులవలన కఠినమైన అస్థిధాతు వెట్లు పుట్టును? 4. కఠినములుగ నుండు అస్థులనుండి స్నిగ్ధంబును మృదువును నైన మజ్జ (మూలుగ) యెట్లు కల్గును? 5. మజ్జధాతు శుక్రముగ పరిణమించునని చెప్పబడినది; అట్టి శుక్రము శరీరమునందంతట వ్యాపించియుండునని యాచార్యు లందరును చెప్పెదరు; అస్థిమధ్యమున నుండు మజ్జచే సంభవించిన శుక్రము రంధ్రములులేని యస్థులనుండి యెట్లు బైలువెడలి శరీరమునందెల్ల వ్యాపించును? 6. మరియు నాశుక్రము వస్తియం దెట్లుస్రవించి చేరును? 7. ఇత్తెరంగున నడిగినశిష్యునకు ఆత్రేయు లీక్రిందివిధముగ నుత్తరముల జెప్పెను.

(ఇచ్చట "ఇత్యుక్తవన్తం" అని యుపక్రమించి "స్థలాన్నిమ్నమివోదకమ్" అనునంతవరకును ప్రశ్నోత్తరరూపముగ జెప్పబడిన పదునాల్గుశ్లోకములకును చక్రపాణి

దత్తవ్యాఖ్యాన మించుకేనియు కానరాదు; కావున నీభాగము ప్రక్షిప్తముగ ననార్ష ముగ నుండునని తోచెడి.)

1. రసధాతువు రక్తవర్ణము కల్గి రక్తముగ మారుటకు కారణము.

మూ. తేజో రసానాం సర్వేషాం మనుజానాం యదుచ్యతే,
పిత్తోష్మణస్స రాగేణ రసో రక్తత్వమృచ్ఛతి 28

వ్యా. మనుజులచే భుజింపబడిన మధురాది షడ్రసవిశిష్టమైన యాహారమునందలి సారరూపమైన రసము పక్వమగునపుడు పిత్తము (రంజకపిత్తము)నందలి యూష్మసంబంధ మున కల్గిన రక్తవర్ణముచేత ఎఱ్ఱనిరంగు కల్గి రక్తవర్ణముగ మారును. (కావున రసధాతు వునకు రక్తత్వము సంభవించును.)

2. రక్తము ఘనీభవించి మాంసధాతువగువిధము.

మూ. (శోణితం స్వాగ్నినా పక్వం వాయునా చ ఘనీకృతం,
తదేవ మాంసం జానీయాత్ స్థిరం భవతి దేహినామ్.)
వాయ్వమ్బుతేజసా రక్తం ఊష్మణా చాపి సంయుతమ్,
స్థిరతాం ప్రాప్య మాంసం స్యాత్

వ్యా. రక్తము శరీరమునందలి రక్తధాతునిష్ఠమైన ధాత్వగ్నిచే పక్వమై వాయువు యొక్కయు జలముయొక్కయు తేజోభాగముతోడను పిత్తముయొక్క యూష్మము తోడను కూడి రక్తవర్ణమును స్థిరత్వమును (ఘనీభావము) నొందును. పిత్తముయొక్క యూష్మముచేతను వాయువుయొక్కయు జలముయొక్కయు తేజస్సుచేతను రక్తము నందలి ద్రవభాగము కొంత శుష్కించి ఘనమైనమాంసముగ నగునని భావము.)

3 మాంసమువలన మేదస్సు కల్గువిధము.

స్వోష్మణా పక్వమేవ తత్. 29

మూ. స్వతేజోఽమ్బుగుణస్నిగ్ధోద్రిక్తం మేదోఽభిజాయతే,

వ్యా. మాంసము శరీరమునందలి మాంసధాత్వగ్నిచే పక్వమై తనయందలి తేజస్సు నకు జలభాగమునకును సంబంధించిన స్నిగ్ధగుణము అధికముగ కల్గి మేదస్సుగ పరిణ మించును.

4. మృదువైన మేదస్సువలన కఠినమైన యస్థిధాతువు కల్గువిధము.

మూ. పృథివ్యగ్న్యనిలాదీనాం సంఘాతః స్వోష్మణా (శ్లేష్మణా) కృతః. 30
ఖరత్వం ప్రకరోత్యస్య, జాయతేఽస్థి తతో నృణామ్,

వ్యా. మేదస్సు శరీరమునందలి మేదోధాతుగతధాత్వగ్నిచే పక్వముచేయబడు నపుడు పృథివి-అగ్ని-వాతము మున్నగు భూతసూక్ష్మాంశము లొకటిగ జేరి సంక్రమించి తనయందలి యూష్మముచే ఖరత్వమును కల్గియుండును; అట్టి ఖరీభూతమగు మేదస్సు వలన కఠినరూపమైన అస్థులు కల్గును.

5. అస్థిమధ్యమున మజ్జకల్గువిధము.

మూ. కరోతి తత్ర సౌషిర్యం అస్థ్నాం మధ్యే సమీరణః 31
మేదసః తాని పూర్యన్తే స్నేహో మజ్జా తతః స్మృతః,

వ్యా. అట్టి కఠినములగు నెముకలమధ్యభాగమున వాతము రంధ్రమును కల్గించును. మేదస్సునందలి స్నేహభాగము ఆరంధ్రములయందు జేరి నిండియుండును. అదియే మజ్జ రూపముగ పరిణమించును. (అట్టిస్నేహభావమువలన మజ్జ మిక్కిలి స్నిగ్ధంబును మృదువునై యుండును.)

6. శుక్రధాతువు శరీరమున వ్యాపించువిధము.

మూ. తస్మాన్మజ్జ్ఞస్తు యః స్నేహః శుక్రం సంజాయతే, తతః. 32
వాయ్వాకాశాదిభిః భావైః సౌషిర్యం జాయతేఽస్థిషు,
తేన స్రవతి తచ్ఛుక్రం నవాత్ కుమ్భాదివోదకమ్. 33
స్రోతోభిః స్యన్దతే దేహాత్ సమన్తాత్ శుక్రవాహిభిః,

వ్యా. అట్టి మృదుస్నిగ్ధమైన మజ్జధాతువువలన (ధాత్వగ్నిపాకవిశేషమునంజేసి) శుక్రము కల్గును. మరియు అస్థులయందు వాయువు ఆకాశము మున్నగు భూతముల యొక్క గుణములచేత ఎముకలయందు మిగుల సూక్ష్మరూపములైన రంధ్రములు కల్గింపబడును. అస్థిమధ్యమున నుండు రంధ్రమున కల్గిన శుక్రము సూక్ష్మరంధ్రములనుండి (క్రొత్తకుండలోనిజలము చెమర్చువిధముగ) స్రవించును. అట్లు స్రవించిన శుక్రమును శుక్రవాహినులగు సిరలు శరీరమునందెల్ల వ్యాపింపజేయును.

7. శరీరమున వ్యాపించిన శుక్రము వస్తియందు చేరువిధము.

మూ. హర్షేణోదీరితం వేగాత్ సంకల్పాచ్చ మనోభవాత్. 34
విలీనం ఘృతవద్వ్యాయామోష్మణా స్థానవిచ్యుతం,
వస్తౌ సమ్భృత్య నిర్యాతి స్థలాన్నిమ్నమివోదకమ్. 35

వ్యా. పైజెప్పినరీతిగ శరీరమునందెల్ల వ్యాపించియుండు శుక్రము స్త్రీసంభోగ విషయమైన మానసికసంకల్పములవలనను, అనురాగముచే గల్గిన హర్షాతిశయమునను

ప్రేరితమై, సంభోగరూపవ్యాయామముపలన నైన యూష్మముచే కరిగి (మెట్టస్థలమున నుండినసీళ్లు పల్లమునకు జేరునట్లు) వస్తియందు జేరి యుండును. (సామాన్యముగ సర్వశరీరమున వ్యాపించియున్న శుక్రము సంభోగకాలమున పైజెప్పినరీతిగ సంకల్పాది ప్రేరితమై వస్తియందు జేరి గర్భోత్పత్తికి కారణమగునని భావము. ఇత్తెరంగున పైజెప్పిన యేడు ప్రశ్నములకును వరుసగ నుత్తరములు చెప్పబడినవి.)

శరీరమునందేకదేశమున వ్యాధికల్గుటకు కారణము.

మూ. వ్యానేన రసధాతుర్హి విక్షేపోచితకర్మణా,
యుగపత్సర్వతోఽజస్రం దేహే విక్షిప్యతే సదా. 36
క్షిప్యమాణః స్వవైగుణ్యాత్ రసస్సజ్జతి యత్ర సః,
కరోతి వికృతిం తత్ర ఖే వర్షమివ తోయదః. 37
(తస్మిన్ వికారాన్ కురుతే వివర్షమివ తోయదః)
దోషాణామపి చైవం స్యాత్ ఏకదోష ప్రకోపణమ్,
(తత్ర దేశే ప్రకోపణమ్.)

వ్యా. ఆహారసారప్రసాదరూపమైన రసధాతువు ప్రేరణ మే యుచితమైన వ్యాపారముగగల వ్యానవాతముచే ప్రేరేపింపబడి రసవహస్రోతోమూలముగ శరీరమునందెల్ల నేకకాలమున యెడలేక సర్వకాలమునందును వ్యాపింపబడును. ఆవిధముగ వ్యాపించు సమయమున స్రోతస్సుయొక్క వైపరీత్యముచేత రసధాతువున కడ్డుకల్గి నిరోధింపబడి నప్పుడు ఎచ్చోట నయ్యది (రసధాతువు) చేరునో అచ్చట వ్యాధి సంభవించును. ఎట్టులన—(ఆకసమునందెల్ల మేఘము వ్యాపరించి యున్నను అందెచ్చట గాలిచే మేఘమునకు సంచలనము కల్గునో ఆచ్చోటనే వర్షము కురియును కాని తక్కినస్థలమునందెచ్చటను వర్షము కురియుటలేదు. అత్తెరంగుననే రసధాతువు వాతప్రేరితమై శరీరమునందెల్ల యెడలేక వ్యాపించుచున్నను, స్రోతోమార్గనిరోధముచే నెచ్చోట నిలబడియుండునో ఆచోట మాత్రము వ్యాధి సంభవించును కాని శరీరమునందెల్ల వ్యాధి కల్గనేరదని భావము.)

మరియు వాతపిత్తకఫములును శరీరమునందెల్ల వ్యాపించునపుడు ఎచ్చోట దానికి వైగుణ్యము కల్గి ప్రకుపితము లగునో ఆచోటనే వ్యాధిని కల్గించును.

ఇచ్చట "రసతీతి రసః" అనువ్యుత్పత్తిచేత ద్రవరూపములగు శరీరమునందలి ధాతువు లన్నియు రసశబ్దముచే గ్రహింపబడును. కావున శరీరమునందలి రసరక్తాదిద్రవరూపధాతువుల కన్నిటికిని పైజెప్పిన న్యాయము నన్వయించునది.

ఉక్తవిషయసంగ్రహము.

మూ. ఇతి భౌతిక-ధాత్వన్నపక్త్రాణాం కర్మ భాషితమ్. 38

వ్యా. ఇత్తెరంగున పృథివ్యాది పంచభూతములకు సంబంధించిన భూతాగ్ను లైదిటికిని, రసాదిధాతువు లేడిటికిని సంబంధించిన యేడుభూతాగ్నులకును, ఆహారమును పచింపజేయు పాచకాగ్నికిని (మొత్తమున పదుమూడు తెరంగులైన యగ్నులకును) సంబంధించిన వ్యాపారములు వేరువేరుగ వివరింపబడినది.

జాఠరాగ్నిప్రాధాన్యము.

మూ. అన్నస్య పక్తా సర్వేషాం పక్త్రాణామధిపో మతః,
తన్మూలాస్తే హి తద్వృద్ధిక్షయవృద్ధిక్షయాత్మకాః 39
తస్మాత్తం విధివద్యుక్తైః అన్నపానేన్ధనైర్హితైః,
పాలయేత్ ప్రయతస్తస్య స్థితౌ హ్యాయుర్బలస్థితిః. 40

వ్యా. పైవివరింపబడిన యగ్నులలోపల పాచకాగ్ని వృద్ధినొందినపుడును తక్కిన భౌతిక-ధాత్వగ్నులన్నియు వృద్ధినందియుండును. పాచకాగ్ని క్షీణించినయెడ తక్కిన యగ్నులన్నియు క్షీణించును. కావున తక్కిన యగ్నులన్నియు పాచకాగ్నిని ఆధారముగ జేసికొని యుండును. (ఒక వృక్షమునకు వేరు వృద్ధిక్షయములకు హేతువైనవిధముగ) పాచకాగ్ని తక్కిన యగ్నిభేదముల కన్నిటికిని మూలకారణమై యుండును. దానంజేసి అన్నియగ్నులకన్న పాచకాగ్ని ప్రధానమైనది. కావున ప్రధానమైన పాచకాగ్నిని అన్నపానవిధియందు చెప్పబడినరీతిగ హితకరములగు నన్నపానములనే సమిధలచేత మిక్కిలి జాగరూకుడై కాపాడవలెను. ఆజాఠరాగ్ని యుక్తమైన పరిస్థితియందున్నచో నాయువును శరీరబలంబును చక్కనిస్థితి నుండును. (కావున శరీరవర్ణాదులును దానినే యాధారముగ జేసికొని వర్తించును.)

గ్రహణీదోషమునకు ముఖ్యకారణము.

మూ. యో హి భుఙ్క్తే విధిం త్యక్త్వా గ్రహణీదోషజాన్ గదాన్,
స లౌల్యాల్లభతే శీఘ్రం; వక్ష్యన్తేఽతః పరన్తు తే. 41

వ్యా. అన్నపానవిధియందు చెప్పబడినవిధి ననుసరింపక బుద్ధిచాపల్యముచే తనకిచ్ఛవచ్చినవిధముగ నెవడు భుజించునో, అట్టివాడు శీఘ్రకాలముననే గ్రహణీదోషముచే గల్గు రోగములను తప్పక నొందును. అట్టి గ్రహణీదోషమున గల్గురోగము లీక్రింద వివరింపబడును.

ఇచ్చట గ్రహణియను స్థూలాంత్రము నాశ్రయించిన దోషమున గల్గిన నాల్గు విధములైన రోగములు "గ్రహణీదోషజాః గదాః" అను వాక్యముచే గ్రహింపబడును. అగ్నిమాంద్యము, అజీర్ణము మున్నగురోగంబులును గ్రహణి నాశ్రయించియే సంభవించును. అయినను గ్రహణీరూపమైన నాడియొక్క వైపరీత్యముచే గల్గు క్రింద జెప్పబడు నాల్గువిధములైన రోగములు మాత్రము ముఖ్యముగ నిచ్చట గ్రహింపబడును. కావుననే గ్రహణికి సంబంధించిన స్వాభావికవ్యాపారంబును, దాని దుష్ట-అదుష్టస్వరూపంబును, దుష్టిచే గల్గు నాల్గువిధములైన రోగలక్షణంబులును ఈక్రింద చెప్పబడును.

జాఠరాగ్నిదుష్టికి కారణములు, గ్రహణీసంప్రాప్తి.

మూ. అభోజనాదజీర్ణాఽతిభోజనాద్విషమాశనాత్,
అసాత్మ్యగురుశీతాతిరూక్షసన్దుష్టభోజనాత్. 42
విరేకవమనస్నేహవిభ్రమాత్ వ్యాధికర్శనాత్,
దేశకాలర్తువైషమ్యాత్ వేగానాం చ విధారణాత్. 43
దుష్యత్యగ్నిః, స దుష్టోఽన్నం న తత్ పచతి లఘ్వపి,
అపచ్యమానం శుక్తత్వం యాత్యన్నం విషరూపతామ్. 44

వ్యా. ఆకలి కల్గినప్పుడు భుజింపకుండుట, భుజించినయాహారము జీర్ణము కాకుండునపుడు మరల భుజించుట, తనకు కావలసిన పరిమితికన్న నధికముగ భుజించుట, కాలనియమము లేక తన కిచ్చవచ్చినపుడు భుజించుట (ఇదియే విషమాశనము). తనకు సాత్మ్యముకాని యాహారమును భుజించుట, గురుగుణములు గల పదార్థముల నైనను కేవలము శీతవీర్యములగు పదార్థములనైనను రూక్ష (జిడ్డులేని) పదార్థములనైనను దుష్ట పదార్థములనైనను భుజించుట, విరేక-వమన-స్నేహకర్మములను విధ్యుక్తప్రకారము చేయకుండుట, జ్వరాదిరోగములచే శరీరము కృశించుట, దేశంబును కాలంబును ఋతువులును వానివాని ధర్మములకు వ్యత్యస్తముగ నుండుట, వాత-మూత్ర-పురీషాదివేగముల నిరోధించుట, ఈకారణములచేత జాఠరాగ్ని చెడును. అయ్యది దుష్టమై అతిశీఘ్రముగ జీర్ణించుస్వభావము కల యాహారపదార్థములను కూడ పచింపనేరదు. పచింపబడని యాహారము పులిసి విషమును బోలె పలువెరంగులైన రోగముల గల్గించును. (ఇట్లు చెప్పుటచేత అజీర్ణభేదము లన్నియు అగ్నివైపరీత్యముననే గల్గునని చెప్పబడినది. అట్టి యజీర్ణభేదములు తంత్రాంతరమున నిట్లు పేర్కొనంబడినది:—"ఆమం విదగ్ధం విష్టంభం కఫ-పిత్తాఽ-నిలైః క్రమాత్, అజీర్ణం కేచిదిచ్ఛన్తి చతుర్థం రసశేషతః." కఫముచే

నామాజీర్ణంబును, పిత్తముచే విదగ్ధాజీర్ణంబును, వాతముచే విష్టంభాజీర్ణంబును, అవరరస శేషముచే రసశేషాజీర్ణంబును సంభవించునని యర్థము. అట్టి యజీర్ణ భేదములును ఇచ్చట "యాత్యన్నం విషరూపతామ్" అను వాక్యముచే సంగృహీతము. అగ్ని దుష్టమై యన్నమును పచించనపుడు అపక్వమైన యాహారము విషమునుబోలె పైజెప్పబడిన అజీర్ణ భేదములగూడ గల్గించునని తాత్పర్యము.

అజీర్ణసామాన్యలక్షణము.

మూ. తస్య లిఙ్గమజీర్ణస్య విష్టమ్భస్సదనం తథా,
శిరసో రుక్ చ మూర్చా చ భ్రమః పృష్ఠకటిగ్రహః. 45
జృమ్భాఽఙ్గమర్దస్తృష్ణా చ జ్వరశ్ఛర్దిః ప్రవాహణమ్,
అరోచకోఽవిపాకశ్చ;

వ్యా. పైజెప్పిన రీతిగ నగ్నిదోషముచే భుజింపబడినయన్నము పక్వము కాని యెడ నయ్యది కోష్ఠముననే చేరి కదలక స్తంభించి యుండును. తలనొప్పియు, మూర్ఛయు, భ్రమంబును (ఒడలు చక్రముపై నున్నవానివలె దిరుగుట), వీపునందును నడుమునందును పట్టినట్లు నొప్పియు కల్గును. ఆవలింతలును ఒడలివిరుపులును కల్గును. ఒడలినొప్పులును, దప్పియు, జ్వరంబును కల్గును. ప్రవాహికయను వ్యాధియు కల్గును. అరోచకము కల్గును. విపాకము చక్కగ కానేరదు.

పిత్తదుష్టాఽజీర్ణలక్షణము.

మూ. ఘోరమన్నవిషం చ తత్. 46
సంసృజ్యమానం పిత్తేన దాహం తృష్ణాం ముఖామయాన్,
(పిత్తేన సహ సంసృష్టం తృష్ణాదాహముఖామయాన్.)
జనయత్యమ్లపిత్తం చ పిత్తజాంశ్చాపరాన్ గదాన్. 47

వ్యా. పక్వము గాక మిగుల క్రూరమై విషతుల్యమైన యాహారము పిత్తముతో కలిసినయెడ హృదయము కంఠము మున్నగుస్థలముల మంట బుట్టించును. దప్పిని, ముఖరోగములను అమ్లపిత్తమును ఇతరములగు పిత్తరోగములను కల్గించును.

అమ్లపిత్తలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"అవిపాకక్లమోత్క్లేద తిక్తామ్లోద్గారగౌరవైః, హృత్కణ్ఠదాహారుచిభిశ్చామ్లపిత్తం వినిర్దిశేత్." విపాకము చక్కగ గాకుండుట, బడలిక, ఓకరింతలు, చేదుగను పుల్లగను త్రేనుపులు వెడలుట, శరీరము బరువుగ నుండుట, హృదయమునందును కంఠమునందును మంట బుట్టుట, అరుచి, ఈలక్షణములుకల్గినది యమ్లపిత్తమని భావము.

కఫదుష్టాజీర్ణలక్షణము.

మూ. యక్ష్మపీనసమేహాదీ౯ కఫజా౯ కఫసజ్గతమ్,

వ్యా. పక్వముకానియన్నము కఫముతో గూడినయెడ రాజయక్ష్మము, పీనసము, ప్రమేహము మున్నగు కఫరోగముల గల్గించును.

వాతదుష్టరసశేషాజీర్ణలక్షణము.

మూ కరోతి వాతసంసృష్టం వాతజాంశ్చ గదా౯ బహూ౯. 48
మూత్రరోగాంశ్చ మూత్రస్థం కుక్షిరోగాన్శకృద్గతమ్,
రసాదిభిశ్చ సంసృష్టం కుర్యాద్రోగా౯ రసాదిజా౯. 49

వ్యా. పైజెప్పబడిన పక్వముగానియన్నము వాతసంబంధము కల్గినయెడ వాత సంబంధమయిన యనేకరోగముల కల్గించును. మూత్రముతో కలసినయెడ మూత్రరోగములను, పురీషమున కలసినయెడ కుక్షిరోగమును కల్గించును. మరియు నాపక్వముకాని యన్నరసము రసరక్తాదిధాతువులతో కలిసినయెడ ఆయాధాతువునకు చెప్పిన రోగముల కల్గించును.

(ఇచ్చట "మూత్రరోగాంశ్చ" అని యుపక్రమించి చెప్పబడినది రసశేషాజీర్ణ లక్షణమని యెరుగునది.)

విషమ-తీక్ష్ణాగ్నిలక్షణములు.

మూ. విషమో ధాతువైషమ్యం కరోతి విషమం పచ౯,
తీక్ష్ణో మన్దేన్ధనో ధాతూ౯ విశోషయతి పావకః. 50

వ్యా. (ఇత్తెరంగున అజీర్ణలక్షణములు చెప్పి అగ్నిదోషలక్షణము క్రింద జెప్ప బడును. అగ్ని భేదనులు "వైర్భవేద్విషమ స్తీక్ష్ణః మన్దశ్చాగ్నిసమస్సమైః" (అ. సూ. అ. ౧.) అని వాగ్భటాచార్యులు విషమ-తీక్ష్ణ-సమ-మంద భేదములచే నాల్గుతెరంగుల జెప్పెను.)

అందు విషమాగ్ని యాహారమును వ్యత్యస్తముగ పాకమునొందించుచు, ధాతు వైషమ్యమును కల్గించును. (ఇది వాతముచే కల్గిన యగ్నిభేదము.) తీక్ష్ణమైన యగ్ని దానికి తగినట్టి యాహారము లేనిచో రసాదిధాతువులను శోషింపజేయును. (ఈయగ్ని పిత్తాధిక్యముచే గల్గును.) ఇచ్చట "మన్దేన్ధనః" అని చెప్పుటవలన తీక్ష్ణాగ్నికూడ తగిన యాహారమున్నయెడ ధాతువులను శోషింపక పోషించునని తెలిసెడిని.

సమాగ్నికృత్యము.

మూ॥ యుక్తం భుక్తవతో యుక్తో ధాతుసామ్యం సమం పచన్,

వ్యా॥ సమాగ్ని భుజింపబడిన యాహారమును వైషమ్యము లేక సమముగ పచనముచేసి ధాతువులను విషమస్థితి నొందనీయక సమస్థితి నుంచును. (ఈయగ్ని వాత-పిత్త-కఫములు మూడును సమస్థితి నుండునపుడు గల్గును గాన సమాగ్ని యనబడును.)

మందాగ్నికృత్యము గ్రహణీరోగసంప్రాప్తి.

మూ॥ దుర్బలో విదహత్యన్నం తద్యాత్యూర్ధ్వం అధోఽపి వా. 51
అధస్తు పక్వమామం వా ప్రవృత్తం గ్రహణీగదః,
ఉచ్యతే సర్వమేవాన్నం ప్రాయో హ్యస్య విదహ్యతే. 52
అతిసృష్టం విబద్ధం వా ద్రవం తదుపవేశ్యతే,

వ్యా॥ మందమయినయగ్ని చాల బలహీనమగుటవలన భుజింపబడిన యాహారమును కొంచెముగ పాకమునొందించును. ఇది కఫాధిక్యమున గల్గునగ్నిభేదము. అట్టి సగము పక్వముగను, సగము పక్వము గాకయు నుండునాహారము ఊర్ధ్వముగనైనను, అధోమార్గముగనైనను వెడలును. అందు పక్వాపక్వముగ నుండునది యధోమార్గమున వెడలినచో నయ్యది గ్రహణీరోగమని చెప్పబడును. పైజెప్పిన మందాగ్నిచేత భుజింపబడిన యాహారము ప్రాయికముగ విదగ్ధమగును. (పక్వాపక్వావస్థయందునని భావము.) మరియు నయ్యది స్వస్థానమునుండి బయలువెడలినను, యచ్చటనే బద్ధముగనుండినను, ద్రవరూపమై విదగ్ధావస్థనే యుండును. కావున నధోమార్గమున ద్రవరూపముగ వెడలు నప్పుడును విదగ్ధముగనే యుండునని భావము. (గ్రహణీరోగమునం దన్నమంతయు ప్రాయికముగ విదగ్ధమై ద్రవరూపముగ వెడలునని ఫలితార్థము.)

గ్రహణీరోగసామాన్యలక్షణము.

మూ॥ తృష్ణారోచకవైరస్యప్రసేకతమకాన్వితః. 53
శూనపాదకరః సాస్థిపర్వరుక్ ఛర్దనం జ్వరః,
లోహామగన్ధిస్తిక్తామ్ల ఉద్గారశ్చాస్య జాయతే. 54

వ్యా॥ గ్రహణీరోగమునందు దప్పి, అరోచకము, నోటికి రుచితెలియకుండుట, నోట నీరువెడలుట ఈలక్షణములు కల్గును. చీకటిలోనున్న ట్లేమియు తెలియకుండును. హస్తములయందును పాదములయందును వాపుకల్గును. అస్థులయందును కీళ్లయందును నొప్పి కల్గును. వాంతియు జ్వరంబును కల్గును. లోహముయొక్కయు ఆమరసముయొక్కయు గంధముతో కూడి చేదుగను పుల్లగను త్రేనుపులు వెడలును.

గ్రహణీరోగపూర్వరూపము.

మూ. పూర్వరూపస్తు తస్యేదం తృష్ణాలస్యం బలక్షయః,
విదాహోఽన్నస్య పాకశ్చ చిరాత్ కాయస్య గౌరవమ్. 55

వ్యా. అట్టి గ్రహణీరోగము కల్గుటకుముందు దప్పి కల్గును. పనులయందు ప్రాలుమాలిక కల్గును. శరీరబలము క్షీణించును. ఆహారము చిరకాలమున విదగ్ధముగ పాకము జెందును. శరీరము బరువుగ నుండును (ఇవి యన్నియు గ్రహణీరోగము కల్గుటకు ముందు సంభవించు పూర్వరూపములు.)

గ్రహణీస్వరూపము.

మూ. అగ్న్యధిష్ఠానమన్నస్య గ్రహణాద్గ్రహణీ మతా,
నాభేరుపరి సా హ్యగ్నిబలోపస్తమ్భబృంహితా. 56
అపక్వం ధారయత్యన్నం పక్వం సృజతి పార్శ్వతః,
దుర్బలాగ్నిబలా (త్) దుష్టా త్వామమేవ విముఞ్చతి. 57

వ్యా. జాఠరాగ్నికి ఆశ్రయమై భుజింపబడిన యాహారమును గ్రహించి ధరించు నాడి గ్రహణియనబడును. (ఆహారమును ధరించుటంజేసియే యిది గ్రహణి యని యన్వర్థముగ జెప్పబడునని భావము). అయ్యది నాభికి పైభాగమున నుండి యగ్నిబలము నాధారముగ జేసికొని బలము కల్గియుండును. అయ్యది పక్వముకాని యాహారమును ధరించును. పక్వమైన యాహారమును గుదముండువామపార్శ్వమునకు విసర్జించుచుండును. (ఇదియే గ్రహణికి స్వాభావికమైన వ్యాపారము). ఇయ్యది బలహీనమైన యగ్నిబలము కల్గినదై దుష్టమగును. (అగ్నిబలము తగ్గినపుడు గ్రహిణియు బలహీనమై చెడును. దీనిశక్తియు వ్యాపారంబును జాఠరాగ్నిపై నాధారపడియుండునని భావము.) దుష్టమైనపుడు పక్వముకానియాహారమునే విసర్జించును. (ఈగ్రహణి పూర్వరూపావస్థయందు పక్వాఽపక్వరూపముగ నుండు అన్నమును విసర్జించునని ముందు చెప్పబడినది. వ్యాధిరూపావస్థయందు అపక్వమునే విసర్జించునని యిచ్చట చెప్పబడినదని యెరుంగునది.)

గ్రహణీరోగభేదములు.

మూ. వాతాత్పిత్తాత్కఫాచ్చ స్యాత్ తద్రోగస్త్రిభ్య ఏవ చ,
హేతుం లిఙ్గం చికిత్సాం చ శృణు తస్య పృథక్ పృథక్. 58

వ్యా. పైజెప్పబడిన గ్రహణీరోగము వాతమువలనను, పిత్తమువలనను కఫమువలనను, త్రిదోషసన్నిపాతమువలనను జనించును. అట్టి నాల్గుభేదములకు వేరువేరుగ వాతాదిప్రకోపకారణములను, లక్షణములను, ప్రత్యేకచికిత్సలను వేరువేర నిచ్చుట చెప్పెద వినుము.

వాతికగ్రహణీరోగనిదానము.

మూ. కటుతిక్తకషాయాతిరూక్షశీతలభోజనైః,
ప్రమితాఽనశనాఽత్యధ్వవేగనిగ్రహమైథునైః. 59
కరోతి కుపితో మన్దమగ్నిం సంఛాద్య మారుతః,
(మారుతః కుపితో వహ్నిం సంఛాద్య కురుతే గదాన్)

వ్యా. కటు-తిక్త-కషాయరసములు కల యాహారమును భుజించుట, మిక్కిలి రూక్షంబును శీతలంబు నైన యన్నమును భుజించుట, అధికముగ భుజించుట, మిక్కిలి తక్కువగభుజించుట, లేక బొత్తుగ నాహారము తినకుండుట, అధికముగ త్రోవనడచుట, వాత-మూత్ర-పురీషాదివేగముల నిరోధించుట, అధికముగ స్త్రీసంభోగము చేయుట ఈకారణములచే వాతము ప్రకోపమునొంది జాఠరాగ్ని నావరించి కప్పి మందగింపజేయును.

వాతికగ్రహణీరోగలక్షణములు.

మూ. తస్యాన్నం పచ్యతే దుఃఖం శుక్తపాకం, ఖరాఙ్గతా. 60
కణ్ఠాస్యశోషః, క్షుత్తృష్ణా తిమిరం కర్ణయోస్స్వనః,
పార్శ్వోరువఙ్క్షణగ్రీవారుజోఽభీక్ష్ణం విషూచికా. 61
హృత్పీడా, కార్శ్యదౌర్బల్యం, వైరస్యం, పరికర్తికా,
గృద్ధిః సర్వరసానాం చ మనసస్సదనం తథా. 62
జీర్ణే జీర్యతి చాధ్మానం భుక్తే స్వాస్థ్యముపైతి చ,
సవాతగుల్మహృద్రోగప్లీహాశఙ్కీ చ మానవః 63
చిరాద్దుఃఖం ద్రవం శుష్కం తన్వామం శబ్దఫేనవత్,
పునః పునస్సృజేద్వర్చః, కాసశ్వాసాఽర్దితోఽనిలాత్. 64

వ్యా. పైజెప్పినరీతిగ వాతప్రకోపమున జాఠరాగ్ని మందగించినవానికి భుజింపబడిన యన్నము మిగుల కష్టముచే పులుపుగ పాకమునొందును, శరీరము జిడ్డు లేక కర

కరలాడుచుండును. కంఠంబును నోరును ద్రవము లేక యెండును. ఆకలియు డప్పియు నధికమగును. కన్నులు చీకటి గ్రమ్మినట్లుంటును. చెవులలో ధ్వని పుట్టును. ఇరుప్రక్కల యందును తొడలయందును గజ్జలయందును కంఠంబున (మెడయందు)ను అధికముగ నొప్పిపుట్టును. శరీరముపై సూదులచే బొడిచినవిధముగ బాధకల్గును. హృదయమున పట్టి నట్లు బాధ కల్గును. శరీరము కృశించి బలహీనమగును. నోటికి మధురాదిరసములు తెలి యదు. రంపముతో కోసినవిధముగ కడుపులో నారాటముగ నుండును. మధురాదిరసము లన్నిటియందును ఆసబోదమును. మనస్సు శక్తిలేక విసుకుజెంది యుండును. భుజింపబడిన యాహారము జీర్ణమయినప్పుడును జీర్ణమగుసమయమునను కడుపుబ్బరించును. అట్టిసమయ మున భుజించినచో కడుపుబ్బరము తగ్గి స్వస్థముగ నుండును. అట్టియెడ వాతరోగం బును గుల్మంబును హృద్రోగంబును ప్లీహంబును కల్గునేమో యని సందేహము కల్గును. ద్రవముగనైనను శుష్కముగనైన నుండి శబ్దముతోడను నురుగుతోడను కూడి పక్వము కానిమలమును చిరకాలమునకు మిక్కిలి కష్టముతో కొంచెము కొంచెముగ మాటిమాటి కిని వెడలును. కాసశ్వాసములు వానిని బాధించుచుండును. ఈలక్షణములు కల్గినది వాతముచే గల్గినగ్రహణీరోగమని యెరుంగునది.

పైత్తికగ్రహణీరోగనిదానము.

మూ. కట్వజీర్ణవిదాహ్యమ్లక్షారాద్యైః పిత్తముల్బణం,
అగ్నిమాప్లావయద్ధన్తి జలం తప్తమివానలమ్. 65

వ్యా. కటురసద్రవ్యమును, అజీర్ణకరద్రవ్యములను, విదాహి (మంటబుట్టించు ఆవాలు మున్నగునవి) ద్రవ్యములను, ఆమ్లరసము కలద్రవ్యములను, క్షారములు మున్నగు ద్రవ్యములను విశేషముగ భుజించినచో పిత్తము ప్రకోపమునొంది జాఠరాగ్నిని (జ్వలించుచుండు బాహ్యాగ్నిని జలము చల్లార్చువిధముగ) తడిపి చల్లార్చును. (ఇచ్చట పిత్తము అగ్నికి సమానగుణమైనను తనయందలి ద్రవభాగముచే నగ్నిని తడిపి బలహీనముగ జేయునని యెరుంగునది.)

పైత్తికగ్రహణీరోగలక్షణము.

మూ. సోఽజీర్ణం నీలపీతాభం పీతాభః సార్యతే ద్రవమ్,
పూత్యమ్లోద్గారహృత్కణ్ఠదాహారుచితృడర్దితః. 66

వ్యా. అట్టియగ్నివైగుణ్యమువలన జీర్ణముకానిదియు నీలవర్ణంబైనను పీతవర్ణం బైనను కల్గి ద్రవరూపమైన మలము వెడలును. అట్టియెడ దుర్గంధముతో కూడి పుల్లని

త్రేనుపులు వెడలును. హృదయమునందును కుత్తుకయందును మంట పుట్టును. అరుచియు, డప్పియును కల్గును.

కఫజగ్రహణీరోగనిదానము.

మూ. గుర్వతిస్నిగ్ధశీతాదిభోజనాదతిభోజనాత్,
భుక్తమాత్రస్య చ స్వప్నాత్ హన్త్యగ్నిం కుపితః కఫః. 67

వ్యా. గురుపదార్థములు, మిక్కిలి స్నిగ్ధపదార్థములు శీతవీర్యము గలపదార్థములు మున్నగువానిని భుజించినను, పరిమితికన్న నధికముగ భుజించినను, భుజించినవెంటనే నిదురబోయినను కఫము కుపితంబై జాఠరాగ్నిని చల్లార్చును.

కఫజగ్రహణీరోగలక్షణములు.

మూ. తస్యాఽన్నం పచ్యతే దుఃఖం హృల్లాసచ్ఛర్ద్యరోచకాః,
ఆస్యోపదేహమాధుర్య కాసష్ఠీవనపీనసాః 68
హృదయం మన్యతే స్త్యానం ఉదరం స్తిమితం గురు,
దుష్టో మధుర ఉద్గారః సదనం స్త్రీష్వహర్షణమ్. 69
భిన్నామశ్లేష్మసంసృష్టగురువర్చః ప్రవర్తనం,
అకృశస్యాపి దౌర్బల్యం ఆలస్యం చ కఫాత్మకే. 70

వ్యా. వానికి అన్నము మిక్కిలి కష్టముచే పచింపబడును. మరియు హృల్లాసము (ఓకరింతలు), వాంతియు అరోచకంబును కల్గును నోరు బంధనకల్గి తీపిగనుండును. కాసము కల్గును. నోట కఫము నుమియును. పడిసెముపట్టును. హృదయముపై తడిగుడ్డ గప్పినవిధముగ దోచును. ఉదరము నిశ్చలమై బరువుగ నుండును. దుష్టమై తీపికల్గిన త్రేనుపులు వెడలును. శరీరము కృశించును. స్త్రీసంభోగమునం దిచ్ఛబోడమదు. మలము ద్రవమై పక్వముగాక శ్లేష్మముతో గూడి భారము కల్గి వెడలును. శరీరము కృశించక యున్నను బలము చాల హీనముగ నుండును. పనులయందు ప్రాలుమాలిక కల్గును. (ఈ లక్షణములు కల్గినది కఫముచే జనించిన గ్రహణీరోగమని యెరుంగునది.)

మూ. యశ్చాగ్నిః పూర్వముద్దిష్టః రోగానీకే చతుర్విధః,
తం చాపి గ్రహణీదోషం సమవర్జం ప్రచక్ష్మహే. 71

వ్యా. విమానస్థానమునందలి రోగానీకాధ్యాయమున జాఠరాగ్ని విషమ-తీక్ష్ణ-మంద-సమభేదములచే నాల్గు తెరంగులని చెప్పబడినది; అట్టి యగ్ని భేదంబులలో సమాగ్ని యొకటి దక్క తక్కిన మూడువిధములగు నగ్ని భేదంబులును గ్రహణీదోషముగనే చెప్ప బడును అని యర్థము.

విమానస్థానమునందలి రోగానీకాధ్యాయమున "అగ్నిషు తు శారీరేషు చతుర్విధో విశేషో బలభేదేన భవతి. తద్యథా:—తీక్ష్ణో మన్దః సమో విషమశ్చేతి." (చ. వి. అ. ౬. సూ. ౧౩.) అని యుపక్రమించి చతుర్విధాగ్ని భేదములు వివరింపబడినవి. అందు సమాగ్నిదక్క తక్కిన మూడుభేదములును గ్రహణీదోషాంతర్భూతములని యిచ్చటను అతిదేశింపబడినవి. గ్రహణిని ప్రధానముగ జేసి చెప్పునట్టి యీప్రకరణమున వాని యంతర్భావము సమంజసము కాదు కావున నీశ్లోకము అనార్షమని కొందరి యభిప్రాయము. వాగ్భటాచార్యులును ఈశ్లోకార్థమునే "విభాగేఽజ్గస్య యే చోక్తాః విషమాద్యాః త్రయోఽగ్నయః, తేఽపి స్యుః గ్రహణీదోషాః సమస్తు స్వాస్థ్యకారణమ్." (అ. హృ. ని. అ. ౮. శ్లో. ౩౦.) అనుశ్లోకముచే నిరూపించిరి. కావున నిది యనార్షమని చెప్పుట యుక్తముగ దోపదు.

సాన్నిపాతికగ్రహణీరోగలక్షణము.

మూ॥ పృథగ్వాతాదినిర్దిష్టహేతులిజ్గసమాగమే,
త్రిదోషం నిర్దిశేత్తేషాం భేషజం శృణ్వతః పరమ్. 72

వ్యా. వాతాదిగ్రహణీరోగములకు వేరువేరుగ జెప్పబడిన హేతువులును లక్షణములును కలిసి యున్నయెడ నట్టి గ్రహణీరోగము సన్నిపాతమున గల్గినదనియెరుంగునది. పైజెప్పబడిన గ్రహణీదోషములకు వేరువేరుగ నీక్రింద చికిత్సితము జెప్పబడును.

గ్రహణీరోగచికిత్సాక్రమము, అందు వమనవిధి.

మూ. గ్రహణీమాశ్రితం దోషం విదగ్ధాహారమూర్ఛితం,
సవిష్టమ్భప్రసేకార్తివిదాహాఽరుచిగౌరవైః. 73
ఆమలిజ్గాన్వితం దృష్ట్వా సుఖోష్ణేనామ్బునోద్ధరేత్,
ఫలానాం వా కషాయేణ పిప్పలీసర్షపైస్తథా. 74

వ్యా॰ గ్రహణి నాశ్రయించినదోషము విదగ్ధముగ పాకముచెందిన యాహారముతోకూడి అట్టి యపక్వాహారము ఆమాశయముననే స్తంభించి బానిపలన నోటద్రవము వెడలుచు మంట పుట్టి అరుచి కల్గి గురుత్వముగ నున్నపుడు అట్టిదోషము ఆమలక్షణములతో కూడియున్నదని తెలిసికొని సుఖోష్ణజలముచేత ఆమాశయమునుండి వమనముచేయించి బయలువెడలించవలయును. లేక మంగఫలకషాయముచేనైనను, పిప్పళ్లను, ఆవాలను స్వరసముచేసి దానియుపయోగముచే నైనను వమనము చేయించి దోషమును వెడలించవలయును.

గ్రహణీరోగమున విరేచన-పాచనలంఘన-పాచన ప్రయోగము.

మూ. లీనం పక్వాశయస్థం వా ప్యామం స్రావ్యం సదీపనైః,
శరీరానుగతే సామే రసే లఙ్ఘనపాచనమ్. 75

వ్యా. అట్టి యామదోషము పక్వాశయసమీపమున చిక్కియున్నయెడ దానిని అగ్నినిదీపింపజేయు ఓమము మొదలగు ద్రవ్యములతో కూడిన విరేచన ఔషధములచే విరేచనరూపముగ వెడలించవలయును. మరియు నట్టి యామరసము శరీరమునందు వ్యాపించి యున్నచో నుపవాసరూపమైన లంఘనమును పాచనములను చేయించవలయును.

శుద్ధకోష్ఠునకు పేయాద్యుపయోగము.

మూ. విశుద్ధామాశయాయాస్మై పఞ్చకోలాదిభిః శృతం,
దద్యాత్పేయాది లఘ్వన్నం పునర్యోగాంశ్చ దీపనాన్. 76

వ్యా. పైజెప్పిన క్రియావిధానములచే ఆమాశయము శుద్ధముగ నున్నప్పుడు అట్టిరోగికి పంచకోలాదులను చేర్చి పక్వముచేయబడిన పేయ మున్నగు ద్రవరూపమయిన యాహారమును బెట్టి మరల యగ్నిని దీపింపజేయు యోగములచే నుపచరించవలయును.

వాతజగ్రహణీచికిత్స, అందు సర్పిష్పానము.

మూ. జ్ఞాత్వా తు పరిపక్వామం మారుతగ్రహణీగదం,
దీపనీయయుతం సర్పిః పాయయేత్సాల్పశో భిషక్. 77

వ్యా. పైజెప్పిన చికిత్సాక్రమముచేత వాతజగ్రహణీరోగమున ఆమదోషము పరిపక్వమైనదని లక్షణములచే గమనించి దీపనీయగణమున చెప్పబడిన యగ్నిసందీపనములగు పిప్పలి మున్నగుద్రవ్యచూర్ణముతో కూడిన నేతిని స్వల్పమాత్రచే త్రాగించవలయును. ఇచ్చట షడ్విరేచనశతాశ్రితీయమున చెప్పబడిన "పిప్పలీ పిప్పలీమూల చవ్యచిత్రకశృంగబేరామ్లవేతసమరిచాజమోదభల్లాతకాస్థిహిఙ్గునిర్యాసా ఇతి దశేమాని దీపనీయాని భవన్తి." అను దీపనీయగణద్రవ్యము నెరుంగునది.

వాతికగ్రహణియందు నిరూహవస్తిప్రయోగము.

మూ. కిఞ్చిత్సంధుక్షితే త్వగ్నౌ సక్తవిణ్మూత్రమారుతం,
ద్వ్యహం త్ర్యహం వా సంస్నేహ్య స్విన్నాభ్యక్తం నిరూహయేత్.

వ్యా. పైజెప్పిన దీపనీయఘృతపానముచేత జాఠరాగ్ని కొంచెము దీపించియున్నపుడు మల-మూత్ర - వాతములు సరళముగ వెడలక నిలచియున్నయెడ వానికి స్నేహద్రవ్యములచే రెండుమూడుదినములు విధ్యుక్తప్రకారము స్నేహనముచేసి పిదప వస్తివిధానమును ముందు స్వేదాభ్యంజనముల చేయించి పిదప నిరూహావస్తిని ప్రయోగించి మలమును వెడలించవలయును.

వాతికగ్రహణియందు విరేచనవిధి.

మూ. తత ఏరణ్డతైలేన సర్పిషా తైల్వకేన వా,
సక్షారేణానిలే శాన్తే స్రస్తదోషం విరేచయేత్. 79

వ్యా. నిరూహావస్తిప్రయోగానంతరము వాతము కొంచెము శాంతినొందియుండగా ఆముదముచేనైనను, తైల్వకఘృతముచేనైనను, సర్జక్షారమును చేర్చి యుపయోగించి విరేచనము చేయించవలయును.

వాతికగ్రహణియందు అనువాసనవస్తిప్రయోగము.

మూ. శుద్ధం రూక్షాశయం బద్ధవర్చసం చానువాసయేత్,
దీపనీయామ్లవాతఘ్నసిద్ధతైలేన మాత్రయా. 80

వ్యా. పైజెప్పినశోధనముచే కోష్ఠము శుద్ధమయి రూక్షముగ నుండుటవలన మరల మలబద్ధకము కల్గియున్నచో శుంఠి మొదలగు దీపనీయౌషధములను, అమ్లద్రవ్యములను, సన్నరాష్ట్రము మున్నగు వాతహరద్రవ్యములను సమభాగములుగ జేర్చి పక్వముజేయబడిన తైలముచేత అనువాసనవస్తిని ప్రయోగించవలయును.

వాతికగ్రహణియందు ఘృతాభ్యాసవిధి.

మూ. నిరూఢం చ విరిక్తం చ సమ్యక్చైవానువాసితమ్,
లఘ్వన్నప్రతిసంభుక్తం సర్పిరభ్యాసయేత్పునః. 81

వ్యా. పైజెప్పినరీతిగ నిరూహావస్తి నుపయోగించి పిదప విరేచనము చేయించి మరల ననువాసనవస్తిని ప్రయోగించి వానికి లఘ్వన్నంబాహారంబుగ నిడి పిదప నీక్రింద చెప్పబడుఘృతమును పానము చేయించవలయును.

వాతికగ్రహణికి దశమూలాదిఘృతము.

మూ. ద్వే పఞ్చమూలే సరలం దేవదారు సనాగరం,
పిప్పలీం పిప్పలీమూలం చిత్రకం హస్తిపిప్పలీం. 82

శణబీజం యవానోక్లానుక్లత్థాన్యుషవీం (రభీం) తథా,
పాచయేదారనాలేన దధ్నా సౌవీరకేన వా. 83
చతుర్భాగావశేషేణ పచేత్తేన ఘృతాఢకం,
స్వర్జికాయావశూకాఖ్యౌ క్షారౌ దత్వా చ యుక్తితః. 84
సైన్ధవౌద్భిదసాముద్రబిడానాం రోమకస్య చ,
ససౌవర్చలపాక్యానాం భాగాన్ద్విపలికాన్పృథక్. 85
వినీయ చూర్ణితాన్తస్మాత్ పాయయేత్ ప్రసృతం బుధః,
కరోత్యగ్నిం(గ్ని)బలం వర్ణం వాతఘ్నం భుక్తపాచనమ్. 86

(ఇతి దశమూలాద్యం ఘృతమ్.)

వ్యా. రెండుపంచమూలములు(దశమూలములు), సరళవృక్షముయొక్క వేరు, దేవదారుచెక్క, శుంఠి, పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, యేనుగపిప్పళ్లు, జనుపవిత్తనములు, యవలు, రేగులు, ఉలవలు, నల్లజీలకఱ్ఱ వీనినన్నిటిని సమభాగములుగ చేర్చి నలియకొట్టి ఆరినాళమునం దైనను, పెరుగునం దైనను, సౌవీరకమునం దైననుచేర్చి నాల్గవవంతు మిగులునట్లు కాచి యాద్రవమును ఒకఆఢకపరిమితమైన ఘృతమున కూర్చి అందు స్వర్జక్షారము, యవక్షారము ఈరెండుక్షారములను యథోచితముగ చేర్చునది. మరియు సైంధవలవణము, ఔద్భిదలవణము, సాముద్రలవణము, బిడాలవణము, సౌవర్చలవణము, పాక్యలవణము అను నీయేడులవణములను వేరువేరుగ రెండేసిపలములవంతున చూర్ణముచేసి పైచెప్పిన రీతిగ పక్వముచేయబడిన ఘృతమున కలిపి యాఘృతమును ప్రతిదినంబును పూటకు రెండేసిపలములవంతున పానముచేసినచో జాఠరాగ్నికి బలమును కల్గించును. శరీరంబునకు బలంబును, రంగును కల్గించును. వాతమును హరించును. భుజింపబడిన యాహారమును చక్కగ పచింపజేయును.

కల్పనాక్రమము.—ఇచ్చట ఘృతము ఆఢకము(అరువదినాలుగుపలములు) చెప్పబడినది. దీనికి ద్రవము సామాన్యపరిభాషచేత నాల్గింతలు చేర్చవలయునుగాని క్వాథ్యద్రవ్యములయిన దశమూలాదిద్రవ్యములు సమభాగముగ చేరి నాలుగాఢకములపరిమితమున రెండుద్రోణముల పరిమితమైన పైజెప్పబడిన ఆరనాళము మున్నగు ద్రవమున కలిపి నాలుగవవంతు (నాలుగాఢకములు) మిగులునట్లు కాచి ఆఢకపరిమితమైన ఘృతమున చేర్చి ఘృతపాకవిధి ననుసరించి పక్వముచేయునది. ఇత్తెరంగున సిద్ధమైనఘృతమును దించునపుడు పైజెప్పినలవణములను రెండేసిపలములవంతున చూర్ణముచేసి కలుపునది. క్షారములరెంటెనిమాత్రము స్వల్పపరిమాణముగ చేర్చునది. ఈవిషయమును "క్షారౌ

దత్వాచ యుక్తితః" అని మూలముననే చెప్పబడినది. జతూకర్ణతంత్రమున ఈయోగ మును నిట్లు చెప్పియున్నది.—"దశమూలం పఞ్చకోలం కులుత్థం సురభిం యవం, దేవ దారుం చ సరళం శణబీజంచ సాధయేత్, దధ్నా సౌవీరకేణైవ తేన పక్వే ఘృతాఢకే, ద్వే క్షారౌ సప్తలవణాన్యావపేత్ ద్విపలానితు." ఇచ్చట "పక్వే ఘృతాఢకే ద్వే క్షారౌ సప్తలవణాన్యావపేత్." అని చెప్పుటవలన పక్వమయిన ఘృతమునందు క్షార లవణముల జేర్చవలయునని తెలిసెడి.

దశమూలములన—మారేడు, దుండిగము, గుమ్మడి, కలిగొట్టు, తక్కిల, మునియ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు అను నీపదియునుచేర దశ మూలము లనబడును.

వాతికత్ర్యూషణాదిఘృతము.

మూ. త్ర్యూషణత్రిఫలాకల్కే బిల్వమాత్రే గుడాత్పలే,
సర్పిషోఽష్టపలం పక్త్వా మాత్రాం మన్దానలః పిబేత్. 87
(ఇతి త్ర్యూషణాద్యం ఘృతమ్.)

వ్యా. త్ర్యూషణము, (శుంఠి-పిప్పలి-మిరియాలు), త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), వీనిని సమభాగములచేర్చి యొకపలమగునట్లు కల్కముచేసి అందు నొక పలము బెల్లమును, ఎనిమిదిపలములు ఆవునేతిని కలిపి పక్వముచేసి తగుమైనపరిమితితో సేవించినయెడ మందాగ్ని దీప్తి కలిగియుండును.

వాతికగ్రహణికి పంచమూలాదిఘృతము.

మూ. పఞ్చమూలాఽభయావ్యోషపిప్పలీమూలసైన్ధవైః,
రాస్నాక్షారద్వయాఽజాజీవిడఙ్గశటిభిర్ఘృతమ్. 88
శుక్తేన మాతులుఙ్గస్య స్వరసేనార్ద్రకస్య చ,
శుష్కమూలకకోలామ్లచుక్రికాదాడిమస్య చ. 89
తక్రమస్తుసురామణ్డసౌవీరకతుషోదకైః,
కాఞ్జికేన చ, తత్పక్వం అగ్నిదీప్తికరం పరమ్. 90
శూలగుల్మోదరశ్వాసకాసాఽనిలకఫాపహం,
సబీజపూరకరసం సిద్ధం వా పాయయేత్ ఘృతమ్. 91
(ఇతి పఞ్చమూలాద్యం ఘృతమ్.)

వ్యా. మహాపంచమూలము (మారేడువేరు, దుండిగపువేరు, గుమ్మడివేరు, కలిగొట్టువేరు, తక్కోలవేరు ఇవి మహాపంచమూలము), కరకకాయలు, త్రికటుకములు, మోడి, సైంధవలవణము, సన్నరాష్ట్రము, సర్జక్షారము, యవక్షారము, జీలకర, వాయువిడంగములు, కచోరములు వీనినన్నిటిని సమభాగములజేర్చి ఘృతమునకు నాల్గవవం తగునట్లు చూర్ణముచేసి ఘృతమున కల్కముగగూర్చి, అందు శుక్తము (పులిగంజి), మాదీఫలరసము, అల్లపురసము, ఎండినముల్లంగిస్వరసము, రేగుపండ్లస్వరసము, పులిచింతాకురసము, దానిమ్మపండ్లరసము, మజ్జిగ, పెరుగుమీదిమీగడ, సుర మనుమద్యముమీది తేట, సౌవీరకము (పులిసిన కడుగునీళ్లు), తుషోదకము (కడుగునీళ్లు), కాంజికము, అను నీపదుమూడుద్రవములను ఒకొ్కకటి ఘృతమునకు సమభాగముగ నుండునట్లు చేర్చి, ఘృతపాకవిధిప్రకారము పక్వముజేయునది. దీనిని సేవించినచో జాఠరాగ్నిని మిక్కిలి వృద్ధినందించును. శూలమును, గుల్మములను, ఉదరములను, శ్వాసకాసములను, వాతమును హరించును. లేక పైజెప్పినపంచమూలాదికల్కమును మాదీఫలరసమునుమాత్రము చేర్చి ఘృతమును పక్వము చేసియైన నుపయోగించనగును. లేక పైజెప్పిన సిద్ధఘృతమునే మాదీఫలస్వరసానుపానమున సేవింపవలెను. (ఇచ్చట శుక్తమన—ఒక మంటికుండలో తేనెను బెల్లమును కలిని ఒకటిగ జేర్చి వాసెనగట్టి మూడుదినములు ధాన్యపుటమున నుంచిన పులిగంజి.)

ఈఘృతయోగమున ద్రవద్రవ్యములు పదుమూడుగ నున్నవి గనుక "ద్రవాణి యత్ర స్నేహేషు పఞ్చాదీని భవన్తి హి,...తత్ర స్నేహసమాన్యాహుః" అను విశేష పరిభాషచేత ఘృతసమభాగములుగ నొకొ్కకదానిని జేర్చి, సామాన్యపరిభాషానుసారము ఘృతమునకు నాల్గవవంతు కల్కమును జేర్చి పక్వము చేయనగును. మాదీఫలరసమును మాత్రముచేర్చు రెండవయోగమున రసము ఘృతమునకు నాల్గింతలు చేర్పనగును.

వాతికగ్రహణియందు అభ్యంజనమునకు పంచకోలాదితైలము.

మూ. సిద్ధమభ్యఞ్జనార్థం చ తైలమేతైః ప్రయోజయేత్,

వ్యా. మరియు పైజెప్పబడిన పంచమూలాదికల్కమును, శుక్తాదిద్రవములను జేర్చి తైలమును తైలపాకవిధిగ పక్వముచేసి యభ్యంజనమునకై వాతజగ్రహణియం దుపయోగించునది.

వాతికగ్రహణికి పంచమూలాదిచూర్ణము.

మూ. ఏతేషామౌషధానాం వా పిబేచ్చూర్ణం సుఖామ్బునా. 92
వాతే శ్లేష్మావృతే, సామే కఫే వా వాయునోద్ధతే,
(దద్యాచ్చూర్ణం పాచనార్థం అగ్నిసన్దీపనం పరమ్).
(ఇతి పంచమూలాద్యం చూర్ణం.)

వ్యా. గ్రహణీరోగమున వాతము కఫముచే నావరింపబడినప్పుడును, గ్రహణీరోగము ఆమముగనున్నను, గ్రహణీరోగమున కఫము వాతముతో కూడియున్నను, పై జెప్పబడిన మహాపంచమూలాదిద్రవ్యములను సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి సుఖోష్ణముగనుండు వేడినీళ్లతో సేవించనగును. (ఈచూర్ణోపయోగమున అగ్నిదీప్తి కల్గి యాహారమును పచింపజేయును.)

ఆమభేదములను తంత్రాంతరమున నిట్లు వివరించిరి:—"ఆమమన్నరసం కేచిత్ కేచిత్తు మలసఞ్చయం, ప్రథమాం దోషదుష్టిం చ కేచిదామం ప్రచక్షతే." పక్వము కాని యన్నరసము ఆమమని కొందరును, ఆమాశయమునం దగ్నిదౌర్బల్యముచే పక్వము గానియెడ చేరినమలసంచయము ఆమమని మరికొందరును, దోషములచే తొలుతకల్గిన దుష్టి ఆమమని కొందరును చెప్పెదరని యర్థము. మరియు భోజు లిట్లు చెప్పిరి:—"ఆమాశయస్థః కాయాగ్నేః దౌర్బల్యాదవిపాచితః, ఆద్యఆహారధాతుర్యః స ఆమఇతిసంజ్ఞితః" జాఠరాగ్ని బలహీనతచేత చక్కగ పక్వముకాని యాహారరసము ఆమాశయమున జేరియున్న నయ్యది యామమని యర్థము. ఈశ్వరసేను డిట్లుచెప్పెను—"ఏవమామాశయేఽప్యన్నం బహుసమ్యక్ నజీర్యతి, చీయమానం తదేవాన్నం కాలేనామత్వమాప్నుయాత్" ఆమాశయమున జేరినయన్నము అధికముగనున్నచో నయ్యది చక్కగ జీర్ణముకాక ఆమాశయమునందే సంచితమై యామత్వము నొందునని యర్థము. ఇచ్చట గ్రహణీరోగము నందు 'సామే' అనుచోట నీయామభేదములన్నియు సంగ్రహింపబడును.

పక్వ-అపక్వపురీషలక్షణము.

మూ. మజ్జత్యామా గురుత్వాత్ విట్ పక్వా తూత్ప్లవతే జలే. 93
వినాఽతిద్రవసంఘాతశైత్యశ్లేష్మప్రదూషణాత్,
పరీక్ష్యైవం పురా సామం నిరామం చామదోషిణమ్. 94
విధినోపాచరేత్సమ్యక్ పాచనేనేతరేణ వా,

వ్యా. గ్రహణీరోగికి పురీషము ఆమముగ నున్నచో నీటిలోనుంచిన నయ్యది ఆమదోషమున సంక్రమించినభారము కల్గియుండుటచే నీట మునుగును. పక్వము నొందినచో తేలికయై యుండుటంజేసి నీట తేలును. అట్టి పురీషము అతిద్రవంబును, అతి ఘనంబును, అతిశీతంబును, కఫదుష్టంబును కానియెడ నీట నుంచినపుడు ఆమమైనచో మునుగును, పక్వమైనచో తేలును. (పురీషము మిక్కిలి ద్రవముగ నున్నచో పక్వము కాకున్నను నీళ్లలో తేలును. మిక్కిలి ఘనీభవించియున్నచో పక్వమైనదియుకూడ జలమున మునుగును. శైత్యముచేతను శ్లేష్మముచేతను దూషితమైనమలము భారముచేత

పక్వమై యున్నను మునుగును; కావున మిక్కిలి ద్రవంబును ఘనంబునుకాని పురీషమును నీటిలో నునిచి పరీక్షించినయెడ పైజెప్పినరీతిగ పక్వాఽపక్వ భేదములు తెలియుననిభావము.)

ఇత్తెరంగున గ్రహణీదోషమున తొలుత పురీషమును పరీక్షించి ఆమనిరామభేదముల గనిపట్టి యామదోషమున్నచో విధ్యుక్తప్రకారము పాచనముచేనైనను, గ్రహణీదోషమునకు జెప్పబడిన యౌషధములచేనైనను చక్కగ చికిత్సజేయనగును.

చిత్రకాదిగుటికలు.

మూ. చిత్రకం పిప్పలీమూలం ద్వౌ క్షారౌ లవణాని చ. 95
వ్యోషం హిఙ్గ్వజమోదాం చ చవ్యం చైకత్ర చూర్ణితం,
గుడికా మాతులుఙ్గస్య దాడిమస్య రసేన వా. 96
కృతా విపాచయత్యామం దీపయత్యాశు చానలం,
(ఇతి చిత్రకాద్యా గుటికా.)

వ్యా. చిత్రమూలము, మోడి, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు, త్రికటుకము (శుంఠి, పిప్పళ్లు, మిరియాలు), ఇంగువ, ఓమము, చవ్యము వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి చూర్ణముచేసి మాదీఫలరసముచేనైనను పుల్లదానిమ్మరసముచేనైనను మెత్తగ మర్దనముచేసి గుటికలుగ చేసి యుపయోగించినచో నామమును పచింపజేయును. జాఠరాగ్నిని శీఘ్రముగ దీపింపజేయును.

(ఇచ్చట "లవణాని చ" అనుపదముచేత సౌవర్చలవణము, సైంధవలవణము, బిడాలవణము, ఔద్భిదలవణము, సాముద్రలవణము అను పంచలవణములను గ్రహించునది.)

గ్రహణీరోగమునం దామపాచనకషాయాదులు.

మూ. నాగరాఽతివిషా ముస్తక్వాథః స్యాదామపాచనః. 97
ముస్తాన్తకల్కః పథ్యా వా నాగరం చోష్ణవారిణా,
దేవదారువచాముస్తనాగరాతివిషాఽభయాః. 98
వారుణ్యామాసుతాస్తోయే కోష్ణే వాఽలవణాః పిబేత్,
వర్చస్యామే సశూలే చ పిబేద్వా దాడిమామ్బునా. 99

వ్యా. శుంఠి, అతివస, తుంగగడ్డలు ఈమూడిటి చేర్చి కషాయము కాచి త్రాగినయెడ ఆమమలాదులను పచింపజేయును. లేక పైజెప్పినమూడిటి కల్కచూర్ణమునైనను,

కరకకాయలబెరడును శుంఠిని కల్కముజేసియైనను సుఖోష్ణమైనజలముతో ననుపానముగ పుచ్చుకొనినను ఆమమును పచింపజేయును.

మరియు దేవదారుచెక్క, వస, తుంగగడ్డలు, శుంఠి, అతివస, కరకకాయబెరడు వీనిచూర్ణమును వారుణీమద్యమును జేర్చి యూరబెట్టి ఉప్పు చేర్చక వేడినీళ్లలో కలిపి త్రాగినచో ఆమమలము పక్వమగును. శూల నివర్తించును. లేక పైజెప్పినచూర్ణమును దానిమ్మపండ్లరసమును కలిపి త్రాగనగును.

మూ. బిడేన లవణం పిష్టం బిల్వం చిత్రకనాగరం,
సామే వా సకఫే వాతే కోష్ఠశూలకరే పిబేత్. 100

వ్యా. గ్రహణీరోగికి పురీషము పక్వముగాకున్నను, వాతకఫములతోకూడి కోష్ఠమున శూలబాధ కల్గియున్నను, బిడాలవణమును, మారేడువేరును, చిత్రమూలమును, శొంఠిని వీనినన్నిటిని నూరి పైజెప్పినరీతిగ పుల్లదానిమ్మరసమును కలిపి త్రాగవలయును.

(ఇచ్చట "బిడేన లవణమ్" అనుచోట "బిడేన ఉపలక్షితం లవణం = బిడాలవణం" అని సర్వాంగసుందరవ్యాఖ్యానమున నున్నదికావున బిడాలవణమని యర్థము.)

గ్రహణీరోగమున ఛర్ద్యాదిహారకలింగాదిచూర్ణము.

మూ. కలిఙ్గహిఙ్గ్వతివిషావచాసౌవర్చలాభయాః,
ఛర్ద్యర్శోగ్రన్థిశూలేషు పిబేదుష్ణేన వారిణా. 101
పథ్యాసౌవర్చలాజాజీచూర్ణం మరిచసంయుతం,

వ్యా. గ్రహణీరోగికి వాంతి, పురీషము, అర్శస్సులతోకూడి శూల కల్గియున్నపుడు కొడిశపాలవిత్తులు, ఇంగువ, అతివస, వస, సౌవర్చలవణము, కరక్కాయబెరడు వీనిని సమభాగముగ చేర్చి చూర్ణముచేసి వేడినీళ్లలో కలిపి మిరియాలచూర్ణము చేర్చి పానముచేయించనగును. మరియు కరక్కాయబెరడు, సౌవర్చలవణము, జీలకర వీనిని సమభాగములుగ చేర్చి చూర్ణముచేసి వేడినీళ్లలో కలిపి అందు కొంచెము మిరియాల చూర్ణము కలిపి త్రాగించవలయును.

వాతికగ్రహణియందు అభయాదిక్వాథము.

మూ. అభయాం పిప్పలీమూలం వచాం కటుకరోహిణీమ్. 102
పాఠాం వత్సకబీజాని చిత్రకం విశ్వభేషజం,
పిబేన్నిష్క్వాథ్య చూర్ణం వా కృత్వా కోష్ణేన వారిణా. 103
పిత్తశ్లేష్మాభిభూతాయాం గ్రహణ్యాం శూలనుద్ధితం,

వ్యా. కరక్కాయబెరడు, మోడి, వస, కటుకరోహిణి, విషబొద్ది, కొడిశపాల విత్తులు, చిత్రమూలము, శుంఠి వీనినన్నిటిని సమభాగములుగ చేర్చి కషాయము కాచి గ్రహణీరోగమున పిత్తశ్లేష్మములు ప్రబలముగ నుండునప్పుడు త్రాగవలయును. లేక పై జెప్పిన ద్రవ్యములను చూర్ణము చేసి సుఖోష్ణమయిన నీళ్లలో కలిపి త్రాగించినచో గ్రహణియందు కల్గినశూల నివర్తించును.

వాతికగ్రహణియందు అతివిషాదిక్వాథము.

మూ. సామే సాతివిషం వ్యోషం లవణక్షారహింగు చ. 104
నిఃక్వాథ్య పాయయేచ్చూర్ణం కృత్వా వా కోష్ణవారిణా,

వ్యా. పురీషము ఆమముగ నున్నచో అతివస, త్రికటుకములు (శుంఠి, పిప్పలి, మిరియాలు), సైంధవలవణము, యవక్షారము, ఇంగువ వీనినన్నిటిని సమభాగములుగ కషాయముకాచి త్రాగించవలయును. లేక వీనినన్నిటిని చూర్ణము చేసి సుఖోష్ణముగనుండు జలమున కలిపి త్రాగించవలయును.

(ఇచ్చట లవణమును మాత్రసిద్ధకషాయమున చేర్చునది.)

గ్రహణియందు కోష్ఠవాతహరపిప్పల్యాదిచూర్ణము.

మూ. పిప్పలీం నాగరం పాఠాం సారిబాం బృహతీద్వయమ్. 105
చిత్రకం కౌటజం బీజం లవణాన్యథ పఞ్చ చ,
తచ్చూర్ణం సయవక్షారం దధ్యుష్ణాంబుసురాదిభిః. 106
పిబేదగ్నివివృద్ధ్యర్థం కోష్ఠవాతహరం నరః,

వ్యా. పిప్పళ్లు, శుంఠి, విషబొద్ది, సుగంధపాల, వాకుడు, ములక, చిత్రమూలము, కొడిసపాలవిత్తులు, పంచలవణములు వీనినన్నిటిని సమభాగములుగ చేర్చి చూర్ణము చేసి అందు యవక్షారమును కలిపి పెరుగు, వేడినీళ్లు, సుర యనుమద్యము, కాంజికము (పులిగంజి), మొదలగువానిలో దేనియందైనను కలిపి త్రాగినచో జాఠరాగ్నిని వృద్ధినొందించి కోష్ఠమునందలి వాతమును హరించును.

మరీచాదిచూర్ణము.

మూ. మరిచం కుఞ్చికామ్లష్ఠావృక్షామ్లాః కుడవాః పృథక్. 107
పలాని దశ చామ్లస్య వేతసస్య పలార్ధికం,
(దశామ్లవేతసపలానిమాంశ్చాపి పలాంశికాః)
సౌవర్చలం బిడం పాక్యం యవక్షారః ససైన్ధవః. 108

శటీపుష్కరమూలాని హిఙ్గు హిఙ్గుశివాటికా,
తత్సర్వమేకతః సూక్ష్మం చూర్ణం కృత్వా ప్రయోజయేత్. 109
హితం వాతాభిభూతాయాం గ్రహణ్యామరుచౌ తథా,

వ్యా. మిరియాలు, నల్లజీలకర, (జీలకర), విషబొద్ది, చింతపండు ఇవి ప్రత్యేకము ఒక్కొక్క కుడవము (నాలుగేసి పలములు); అమ్లవేతసము పదిపలములు; సౌవర్చ లవణము, బిడాలవణము, పాక్యలవణము (అట్టుప్పు), యవక్షారము, సైంధవలవణము, కచోరములు, పుష్కరమూలము, ఇంగువ, హింగుపత్రి ఇవి ప్రత్యేకము అర్ధపలము పై జెప్పినభాగమువంతున వీనినన్నిటిని నొకటిగ జేర్చి మెత్తనిచూర్ణముగ చేసి యుపయోగించునది. ఈచూర్ణమును వాతికగ్రహణియందును, అరుచియందును ఉపయోగించినచో చాల హితకరముగ నుండును.

గ్రహణీరోగమునందు చతురమ్లాదిచూర్ణోపయోగము.

మూ. చతుర్ణాం ప్రస్థమమ్లానాం త్ర్యూషణాచ్చ పలత్రయం. 110
లవణానాం చ చత్వారి శర్కరాయాః పలాష్టకం,
సంచూర్ణ్య శాకసూపాన్నరాగాదిష్వవచారయేత్. 111
కాసాజీర్ణాఽరుచిశ్వాసహృత్పాణ్డ్వామయగుల్మనుత్,

వ్యా. చింతపండు, అమ్లవేతసము, దానిమ్మ, రేగు అను నీనాలుగు అమ్లద్రవ్యములు ఒక్కొక్కటి నాల్గేసి పలములవంతున చేరి సముదాయము ఒకప్రస్థము (పదునారుపలములు), త్రికటుకములు (శుంఠి, పిప్పలి, మిరియాలు) ప్రత్యేక మొక్కొక్క పలమువంతున చేరి మూడుపలములు, పంచలవణములును చేరి నాలుగుపలములు. (లేక సౌవర్చలవణము, సైంధవలవణము, బిడాలవణము, ఔద్భిదలవణము అనునాల్గులవణములును నొక్కొకపలమువంతున చేరి నాల్గుపలములు.) చక్కెర ఎనిమిదిపలములు వీనినన్నిటిని నొకటిగచేర్చి చూర్ణముచేసి ఈచూర్ణమును కూరలయందును, సూపములయందును, అన్నములయందును, యూషము, పానకము మొదలగుపానీయములయందు కలిపి యుపయోగించినచో దగ్గు, అజీర్ణము, అరుచి, శ్వాసము, హృద్రోగము, పాండురోగము, శూలరోగము ఇవియన్నియు శమించును.

ఇచ్చట "చతుర్ణాం ప్రస్థమమ్లానాం" అనుచోట "వృక్షామ్లమాతులుఙ్గామ్లబదరామ్లఅమ్లవేతసైః, చతురమ్లమిదం ప్రోక్తమ్" అని సాంకేతితమైన అమ్లచతుష్టయమును గ్రహించవలెనని కొందరు చెప్పెదరు. ఆపక్షమున దానిమ్మకు మాదీఫలములను చేర్పనగును. ఇంతియే భేదము.

యవాగూపయోగము.

మూ. చవ్యం త్వక్పిప్పలీమూలధాతకీవ్యోషచిత్రకాః. 112
కపిత్థం బిల్వమమ్ళప్తాం శాల్మలం హస్తిపిప్పలీం,
శిలోద్భేదం తథాజాజీం పిష్ట్వా బదరసమ్మితమ్ (భాగికమ్). 113
పరిభర్జ్య ఘృతే, దధ్నా యవాగూం సాధయేద్భిషక్,
రసైః కపిత్థచుక్రీకా వృక్షామ్లైర్దాడిమస్య చ. 114
సర్వాతిసారగ్రహణీగుల్మార్శః ప్లీహనాశనీ,

వ్యా. చవ్యము, లవంగపుపట్ట, పిప్పలీమూలము (మోడి), ఆరెపువ్వు, త్రికటుకములు, చిత్రమూలము, వెలగపండు, మారేడుపండు, విషబొద్ది, బూరుగబంక, ఏనుగపిప్పళ్లు, పాషాణభేది (రాతిపువ్వు), జీలకర ఇవి ప్రత్యేకముగ ఒక్కొక్కదానిని పరకపలమువంతున చేర్చి చూర్ణముచేసి నేతిలో వేయించి కల్కముచేసి యాకల్కమును పెరుగునుచేర్చి గంజికాచి ఆగంజియందు వెలగపండు, పులిచింతాకు, చింతపండు, దానిమ్మపండు వీనిరసములను కలిపి పక్వముచేసి సేవించినచో పలుతెరంగులైన అతిసారములును, గ్రహణీరోగములును, గుల్మంబులును, అర్శోరోగము, ప్లీహవృద్ధి వీనినన్నిటిని హరించును.

గ్రహణియందు ఆహారమునకు పంచకోలాదియూషములు.

మూ. పఞ్చకోలకయూషశ్చ మూలకానాం చ సోషణః. 115
స్నిగ్ధో దాడిమతక్రామ్లో జాఙ్గలః సంస్కృతో రసః,
క్రవ్యాదస్వరసః శస్తో భోజనార్థే సదీపనః. 116

వ్యా. పంచకోలములచే సిద్ధమయినయూషమునందును, ముల్లంగిచే సిద్ధమయినయూషమునందును, మిరియాలచూర్ణమును కలిపి నేతినిచేర్చి దానిమ్మరసమును, మజ్జిగను, పులుపుకుబదులు చేర్చియైనను; జాంగలజంతువులమాంసరసమును సంస్కరించియైనను; మాంసమును తినునట్టి జంతువులమాంసరసమునునైనను; భోజనమునకై యుపయోగించినచో జాఠరాగ్నిని దీపింపజేయును. మజ్జిగనైనను, పుల్లనిగంజియైనను, మద్యమునైనను, అరిష్టములనైనను, పానమునకై యుపయోగింపదగును.

తక్రగుణములు, గ్రహణ్యాదులయందు తక్రోపయోగప్రాశస్త్యము.

మూ. తక్రన్తు గ్రహణీదోషే దీపనగ్రాహిలాఘువాత్. 117

శ్లేష్మం మధురపాకిత్వాత్ న చ పిత్తం ప్రకోపయేత్,
కషాయోష్ణవికాసిత్వాత్ రౌక్ష్యాచ్చైవ కఫే హితమ్. 118
వాతే స్వాద్వమ్లసాన్ద్రత్వాత్ సద్యస్కమవిదాహి తత్,
తస్మాత్తక్రప్రయోగా యే జాఠరాణాం తథాఽర్శసామ్. 119
విహితా గ్రహణీదోషే సర్వాశస్తాన్ ప్రయోజయేత్,

వ్యా. మజ్జిగ లఘుగుణము కల్గియుండుటవలన జాఠరాగ్నిని దీపింపజేసి మల ప్రవృత్తిని నిలుపును; కావున గ్రహణీరోగమున నుపయోగించుటకు మిగుల శ్రేష్ఠముగ నుండును. మరియు మజ్జిగ అమ్లరసముకల్గియును మధురవిపాకము నొందుటవలన పిత్తమును ప్రకోపింపజేయదు. (ప్రకోపించియున్నపుడు శమింపచేయ నేరదు). వగరు రసంబును, ఉష్ణవీర్యంబును, వికాసి (శరీరమునంతట వ్యాపించు) గుణంబును, రూక్షగుణంబును కల్గియుండుటవలన కఫహరమై యుండును ; కావున కఫమున హితకరముగ నుండును. అప్పుడే చిలకబడినతక్రము కొంచెము తీపియు పులుపునుకల్గి చిక్కనై యుండుటవలన పచ్యమానావస్థయందు విదాహావిపాకము నొందదు; కావున వాతమునందును మిక్కిలి హితముగ నుండును. ఇత్తెరంగున త్రిదోషహరంబును పాచనదీపనంబును నగుతక్రమునకు సంబంధించిన ప్రయోగములు ఉదరరోగములయందును అర్శోరోగములయందును విశేషముగ నేవి చెప్పబడినవియో ఆయోగముల నన్నిటిని గ్రహణీరోగములయందును విశేషముగ నుపయోగింపనగును. (అప్పుడు చిలకబడినమజ్జిగ స్వాదు-అమ్ల-సాంద్ర గుణములు కల్గియుండుటంజేసి పచ్యమానావస్థయందు విదగ్ధముగ పాకమునొందదని "అవిదాహి తత్" అని నిర్దేశింపబడినది.)

గ్రహణిదోషమునకు తక్రారిష్టము.

మూ. యవాన్యామలకే పథ్యా మరిచం త్రిపలాంశకమ్. 120
లవణాని పలాంశాని పఞ్చ చైకత్ర చూర్ణయేత్,
తక్రకంసాసుతం (తక్రే తదాసుతం) జాతం తక్రారిష్టం పిబేన్నరః.
దీపనం శోథగుల్మార్శః క్రిమిమేహోదరాపహం,
(ఇతి తక్రారిష్టః.)

వ్యా. ఓమము, ఉసిరికకాయలయొలుపు, కరకకాయలబెరడు, మిరియాలు, ఇవి ప్రత్యేక మొక్కొకపలము పంచలవణములును ప్రత్యేక మొక్కొకపలము వీనినన్నిటి నొకటిగగూర్చి చూర్ణముచేసి, ఒకకాస (ఆఢక)పరిమితమగుమజ్జిగలో జేర్చి యొకకుండలో

బోసి మూసి వాసెనగట్టి పదిలముగ నుంచునది. అయ్యది చక్కగ పులిసినయెడ తక్రారిష్ట మనబడును. దీనిని త్రాగినచో జాఠరాగ్నిని దీపింపజేయును. శోథముల (నంజుల)ను, గుల్మములను, అర్శస్సులను, క్రిములను, ప్రమేహములను, ఉదరములను హరించును. (ఇంతదనుక వాతికగ్రహణీచికిత్స చెప్పబడినది.)

పైత్తికగ్రహణీచికిత్సాక్రమము, అందు వమన-విరేచనక్రమము.

మూ. స్వస్థానగతముత్క్లిష్టం అగ్నినిర్వాపకం భిషక్. 122
పిత్తం జ్ఞాత్వా విరేకేణ నిర్హరేత్ వమనేన వా,

వ్యా. పిత్తము స్వస్థానమున గ్రహణియందుండి యుద్రేకము జెంది, గ్రహణి నాశ్రయించియుండుజాఠరాగ్నిని (తనయందలి ద్రవభాగముచేత) చల్లార్చును. అట్టి యవస్థను వైద్యుడు గమనించి వమనవిరేచనములచే బైట వెడలించవలెను. (పచ్యమానావస్థయందు ఏర్పడు పిత్తద్రవము జాఠరాగ్నిని చల్లార్ప జూచును; కావున నయ్యది యూర్ధ్వభాగమున నున్నచో వమనముచేయించియు, అధోభాగమున నున్నచో విరేచనముచేయించియు దానిని బైటవెడలింపవలెనని భావము.)

పైత్తికగ్రహణియందు అగ్నిదీపనములైనయన్నపానములు.

మూ. అవిదాహిభిరన్నైశ్చ లఘుభిస్తిక్తసంయుతైః,
జాఙ్గలానాం రసైర్యూషైః ముద్గాదీనాం ఖడైరపి. 123
దాడిమామ్లైస్ససర్పిష్కైః దీపనగ్రాహిసంయుతైః,
తస్యాగ్నిం దీపయేచ్చూర్ణైః సర్పిర్భిశ్చాపి తిక్తకైః. 124

వ్యా. పైజెప్పినరీతిగ పిత్తమును వెడలించినపిదప విదాహావస్థ నొందించకయుండునవియు, తేలికగ జీర్ణమగుస్వభావము కల్గినవియు నగునన్నములతో తిక్తరసమును కలిపి వానిచేతను, దానిమ్మరసమును నేతిని జేర్చి పక్వముచేయబడిన జాంగలజంతుమాంసరసములచేతను, పెసలు మున్నగువానిచే సిద్ధముజేయబడిన ఖడయూషములను అగ్నిదీపనములనిరోధముచేయు ద్రవ్యములచే సంస్కరించి వానియుపయోగముచేతను, అగ్నిని దీపింపజేయవలెను. మరియు నగ్నిని దీపింపజేయు చూర్ణములను తిక్తకాదిసిద్ధఘృతములను ఉపయోగించి యగ్నిని దీపింపజేయవలెను.(ఇచ్చట "సర్పిర్భిశ్చాపి తిక్తకైః" అనుచోట కుష్ఠచికిత్సలో చెప్పబడిన తిక్తకఘృతములు రెండును, తిక్తద్రవ్యముల చేర్చి యథోచితముగ సిద్ధముచేయబడిన యితరఘృతములును గ్రహింపబడును.)

పైత్తికగ్రహణికి చందనాదిఘృతము.

మూ. చన్దనం పద్మకోశీరం పాఠాం మూర్వాం కుటంనటం,
షడ్గ్రన్థాశారివాస్ఫోతాస ప్తపర్ణాటరూషకాణ. 125
పటోలోదుమ్బరాశ్వత్థవటప్లక్షకపీతనాణ,
కటుకాం రోహిణీం ముస్తం నిమ్బఞ్చ ద్విపలాంశికమ్ (కాణ).126
ద్రోణేఽపాం సాధయేత్; పాదశేషే ప్రస్థం ఘృతాత్పచేత్,
కిరాతతిక్తేన్ద్రియవవీరామాగధికోత్పలైః 127
కల్కైరక్షసమైః పేయం తత్పిత్తగ్రహణీ గదే,
తిక్తకం యద్ఘృతం చోక్తం కౌష్ఠికే తచ్చ దాపయేత్. 128
(ఇతి చన్దనాద్యం ఘృతమ్.)

వ్యా. శ్రీగంధము, పద్మకము, వట్టివేరు, విషబొద్ది, చాగ, దుంఢిగపు (పెద్ద) మ్రానిచెక్క, వస, సుగందపాల, అడవిమల్లె, యేడాకులపొన్న, అడ్డసరపాకు, చేదుపొట్ల, అత్తిమ్రానిచెక్క, రావిచెక్క, మఱ్ఱిచెక్క, జువ్విచెక్క, కలజువ్విచెక్క, కటుకరోహిణి, తుంగగడ్డలు, వేపచెక్క ఇవి ఒక్కొక్కటి రెండేసిపలములు వీనినన్నిటిని నలియగొట్టి ద్రోణ (నాలుగు ఆఢకములు) పరిమితమైన జలమునచేర్చి నాల్గవపాలు (ఒకఆఢకము) మిగులునట్లు కషాయముకాచి యాకషాయమున ఒకప్రస్థము (పదునారు పలములు) ఘృతమునుచేర్చి అందు నేలవేము, కొడిశపాలవిత్తులు, కాకోళి, పిప్పళ్లు, నల్లకలువలు వీనిని ఒక్కొక్కదానిని ఒక్కొక్క కర్షప్రమాణమువంతునచేర్చి నూరి కల్కముగచేసి కల్పి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఈఘృతమును అగ్నిబలానుసారము పిత్తగ్రహణియందు పానము చేయదగును. మరియు కుష్ఠచికిత్సితమున "నిమ్బపటోలం......కుష్ఠజ్వరగుల్మార్శోగ్రహణీపాణ్డ్వామయశ్వయథుహారీ" (చ. చి. అధ్యాయము. 7. శ్లో. 140) అని చెప్పబడిన తిక్తకఘృతమునైనను, పానముచేయతగును.

ఘృతకల్పనము:—ఇచ్చట చందనాదిక్వాథ్యద్రవ్యములను ఒక్కొక పలమువంతున చేర్చి ద్రోణ (నాలుగాఢకములు) పరిమితమైనజలమున చేర్చి నాల్గవవంతు మిగులునట్లు కషాయము కాచినచో కషాయము ఒకఆఢక మేర్పడును. దానిని వడకట్టి అందు ఒక ప్రస్థము (పదునారుపలములు ఘృతమును చేర్చినయెడ క్వాథమునకు నాలుగవవంతు ఘృత మేర్పడును. అందు నేలవేము మున్నగునవి ప్రత్యేక మొక్కొక్కకర్షము (కాలు పలము) వంతున కల్కమును చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయనగును. ఇది హైమాలము ననుసరించియు పరిభాషానుసారముగను నేర్పడిన కల్పనావిధానము.

మరియు వాగ్భటాచార్యులు గ్రహణీచికిత్సితమున నీయోగమును ఈయూను పూర్వినే పఠించెను కాని "ప్రస్థఘృతాత్ పచేత్" అని యిచ్చట చెప్పబడిన ఘృతమాన మును మాత్రము చెప్పియుండలేదు. సర్వాంగసుందరవ్యాఖ్యానమున "అత్ర సర్పిః ప్రమాణం క్వాథాపేక్షయా ద్వాత్రింశత్పలాని కల్ప్యాని" (అ. హృ. వ్యా. చి. అ. 10. శ్లో. 41) అని ఘృతపరిమాణము ముప్పదిరెండుపలములని చెప్పిరి. ఈపక్షమున పాదావశిష్టమయిన క్వాథము ఘృతమునకు ద్విగుణితమగును. ఈతంత్రప్రకారము ప్రస్థ పరిమితఘృతమునకు క్వాథము నాలుగింత లేర్పడును. ఇదియే భేదము.

పైత్తికగ్రహణికి నాగరాదిచూర్ణము.

మూ. నాగరాదివిషే ముస్తం ధాతకీం చ రసాఞ్జనం,
వత్సకత్వక్ఫలం బిల్వం పాఠాం కటుకరోహిణీమ్. 129
పిబేత్సమాంశం తచ్చూర్ణం సక్షౌద్రం తణ్డులామ్బునా,
పైత్తికే గ్రహణీదోషే రక్తం యచ్చోపవేశ్యతే. 130
అర్శాంసి చ గుదే శూలం జయేచ్చైవ ప్రవాహికాం,
నాగరాద్యమిదం చూర్ణం కృష్ణాత్రేయేణ పూజితమ్. 131
(ఇతి నాగరాద్యం చూర్ణమ్.)

వ్యా. శుంఠి, అతివస, తుంగగడ్డలు, ఆరెపువ్వు, రసాంజనము, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు, మారేడుపట్ట, విషబొద్ది, కటుకరోహిణి వీనినన్నిటిని సమభాగములుగ చేర్చి మెత్తనిచూర్ణముగ చేసి బియ్యపుకడుగునీటిలో కలిపి అందు తేనెను చేర్చి పిత్త ముచే కల్గిన గ్రహణీరోగమునందును, రక్తవిరేచనమునందును, అర్శోరోగమునందును, త్రాగవలయును. మరియు దీనివలన గుదస్థానమున కల్గినశూలంబును, ప్రవాహికయు, హరించును. ఈనాగరాదిచూర్ణము కృష్ణాత్రేయులచే సాఖ్యముగ కొనియాడబడినది. (ఇచ్చట కృష్ణాత్రేయులన అగ్నివేశునకు గురువగు నాత్రేయులనియే యర్థము.)

పైత్తికగ్రహణికి భూనింబాదిచూర్ణము.

మూ. భూనిమ్బకటుకావ్యోషముస్తకేన్ద్రయవాన్సమాన్,
ద్వౌ చిత్రకాద్వత్సకత్వగ్భాగాన్ షోడశ చూర్ణయేత్. 132
గుడశీతామ్బునా పీతం గ్రహణీదోషగుల్మనుత్,
కామలాజ్వరపాణ్డుత్వమేహారుచ్యతిసారనుత్. 133
(ఇతి భూనిమ్బాదిచూర్ణం.)

వ్యా. నేలవేము, కటుకరోహిణి, శుంఠి, పిప్పలి, మిరియాలు, తుంగగడ్డలు, కొడిసెపాలవిత్తులు, ఇవియన్నియు నొక్కొకభాగముపంతున సమభాగములు. చిత్రమూలు రెండుభాగములు, కొడిసెపాలపట్ట పదునారుభాగనులు ఈభాగములవంతున పైజెప్పినవాని నన్నిటిని నొకటిగ చేర్చి చక్కగ చూర్ణముచేసి చల్లనినీటిలోకలిపి అందు కొంచెము బెల్లమున కలిపి త్రాగినచో గ్రహణీదోషములను, గుల్మములను, కామలను, జ్వరమును, పాండురోగమును, ప్రమేహములను, అరుచిని, అతిసారమును హరించును. (ఇచ్చట బెల్లమును పానకమువలె మితమైన తీపుకల్గునంత పరిమాణము చేర్చునది.)

పైత్తికగ్రహణికి వచాదిచూర్ణము.

మూ. వచామతివిషాం పాఠాం సప్తపర్ణం రసాఞ్జనం,
శ్యోనాకోదీచ్యకట్వఙ్గవత్సకత్వగ్దురాలభాః. 134
దార్వీం పర్పటకం పాఠాం (మూర్వాం) యవానీం మధుశిగ్రుకం,
పటోలపత్రం సిద్ధార్థాన్ యూథికాం జాతిపల్లవాన్. 135
జమ్బ్వామ్రబిల్వమధ్యాని నిమ్బశాఖఫలాని చ,
తద్రోగశమమన్విచ్ఛన్ భూనిమ్బాద్యేన యోజయేత్. 136
(ఇతి వచాద్యం చూర్ణం.)

వ్యా. వస, అతివస, విషబొద్ది, ఏడాకులపొన్న, రసాంజనము, పెద్దగింజలుగల దుండిగము, కురువేరు, చిన్నగింజలుగల దుండిగము, కొడిశపాలపట్ట, దురదగొండి, మ్రానిపసుపు, పర్పాటకము, చాగపట్ట, ఓమము, యెఱ్ఱమునగపట్ట, చేదుపొట్లాకు, తెల్లావాలు, అడవిమల్లె, జాజిచిగుళ్లు, నేరేడుపప్పు, మామిడిపప్పు, మారేడుగుజ్జు, వేపచిగుళ్లు, వేపకాయలు, వీని నన్నిటిని సమభాగములుగ చేర్చి చూర్ణముగ చేసి పైని భూనింబాదిచూర్ణమునకు చెప్పినరీతిగ బియ్యపుకడుగునీళ్లలో చేర్చి బెల్లమును కలిపి త్రాగినయెడ భూనింబాదిచూర్ణమున చెప్పినరీతిగ గ్రహిణిగుల్మములు మొదలగురోగములన్నియు శమించును.

పైత్తికగ్రహణియందు కిరాతతిక్తాదిచూర్ణము.

మూ. కిరాతతిక్తః షడ్గ్రన్థా త్రాయమాణా కటుత్రికం,
చన్దనం పద్మకోశీరం దార్వీత్వక్ కటురోహిణీ. 137
కుటజత్వక్ఫలం ముస్తం యవానీ దేవదారు చ,
పటోలనిమ్బపత్రైలాసౌరాష్ట్ర్యతివిషాత్వచః. 138

మధుశిగ్రోశ్చ బీజాని మూర్వాపర్పటకస్తథా,
తచ్చూర్ణం మధునా లేహ్యం పేయం మద్యైర్జలేన వా.   139
హృత్పాణ్డుగ్రహణీరోగగుల్మశూలారుచిజ్వరాన్,
కామలాం సన్నిపాతం చ ముఖరోగాంశ్చ నాశయేత్.   140

(ఇతి కిరాతతిక్తాద్యం చూర్ణం.)

వ్యా. నేలవేము, వస, కలుక్రానుగ, త్రికటుకములు, చందనము, పద్మకము, వట్టివేళ్లు, మ్రానిపసుపుచెక్క, కటుకరోహిణి, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు, తుంగగడ్డలు, ఓమను, దేవదారుచెక్క, చేదుపొట్ల, వేప, లవంగపత్రి, ఏలకులు, తువరిమన్ను, అతివస, లవంగపట్ట, ఎఱ్ఱమునగవిత్తులు, చాగపట్ట, పర్పాటకము; వీని నన్నిటిని సమభాగములుగ చేర్చి చూర్ణము చేసి తేనెలో కలిపి సేవించునది లేక మద్యములతోనైనను, నీళ్లతోనైనను కలిపి త్రాగునది. దీనివలన హృద్రోగము పాండురోగము, గ్రహణీరోగము, గుల్మములు, శూల, అరుచి, జ్వరము, కామల, త్రిదోషములసన్నిపాతము, ముఖరోగములు, ఇవియన్నియు హరించును. (ఇంతదనుక పైత్తికగ్రహణి చికిత్స చెప్పబడినది.)

కఫజగ్రహణీరోగచికిత్సాక్రమము, అందు శోధన-దీపనచికిత్స.

మూ. గ్రహణ్యాం శ్లేష్మదుష్టాయాం వమితస్య యథావిధి,
కట్వమ్లలవణక్షారైః తిక్తైశ్చాగ్నిం వివర్ధయేత్.   141

వ్యా. కఫముచే దుష్టమైన గ్రహణియందు విధ్యుక్తప్రకారము రోగికి తొలుత వమనము చేయించి, పిదప కారము, పులుపు, ఉప్పు, క్షారము, అనునీరసములు కలద్రవ్యముల నుపయోగించి క్రమముగ జాఠరాగ్నిని వృద్ధినందించవలెను.

కఫజగ్రహణియందు పానీయము.

మూ. పలాశం చిత్రకం చవ్యం మాతులుఙ్గం హరీతకీం,
పిప్పలీం పిప్పలీమూలం పాఠాం నాగరధాన్యకమ్.   142
కార్షికాణ్యుదకప్రస్థే పక్త్వా పాదావశేషితమ్,
పానీయార్థం ప్రయుఞ్జీత;

వ్యా. మోదుగ, చిత్రమూలము, చవ్యము, మాదీఫలములు, కరకకాయలబెరడు, పిప్పళ్లు, మోడి, చిరుబొద్ది, శుంఠి, దనియాలు, వీనిని ప్రత్యేక మొక్కొక కర్షము

వంతున జేర్చి నలియకొట్టి ఒక ప్రస్థపరిమితమైన జలమున చేర్చి నాల్గవవంతు మిగులు నట్లు కాచి యాకషాయమును త్రాగుటకు నీళ్లకు బదులుగ నుపయోగించవలెను.

కఫజగ్రహణీరోగమున యవాగ్వాది లఘ్వాహారములు.

మూ. యవాగూం తైశ్చ సాధయేత్. 143

శుష్కమూలకయూషేణ కౌలుత్థేనాథ వా పునః,

కట్వమ్లక్షారపటునా లఘూన్యన్నాని భోజయేత్. 144

వ్యా. పైజెప్పబడిన పలాశాదిద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడిన యవాగువును శ్లైష్మికగ్రహణిరోగి కాహారముగ నియ్యవలెను.

మరియు:—ఎండిన ముల్లంగిచే సిద్ధము చేయబడిన యూషమునైనను, ఉలవల జేర్చి సిద్ధముచేయబడిన యూషమునైనను, కటు-అమ్ల-క్షారముల జేర్చి సిద్ధమై యింద్రియోత్తేజకములును చులకనగ జీర్ణములగునవియు నైన యాహారములయందు చేర్చి భుజింపజేయనగును. (ఇచ్చట-"కట్వమ్లక్షారపటునా" అనుచోట కారము పులుపు ఉప్పును కలియుంటచేత ఇంద్రియముల తేటపరచుటకు సమర్థములగు నాహారములని యర్థము. "కట్వాదియోగాత్, పటునా ఇంద్రియోత్తేజకేన" అని చక్రపాణిదత్త వ్యాఖ్యానమున నున్నది.)

కఫజగ్రహణీరోగమున ఆహారానుపానములు.

మూ. అమ్లం చాఽనుపిబేత్తక్రం తక్రారిష్టమథాపి వా,

మదిరాం మధ్వరిష్టం వా నిగదం శీధుమేవ వా. 145

వ్యా. పైజెప్పిన రీతిగ తేలికయైన యాహారమును చేసినపిదప చక్కగ పులిసిన మజ్జిగను పానముచేయవలెను. లేక తక్రారిష్టమునైనను, మదిర యనుమద్యమునైనను, మధ్వరిష్టమునైనను, నిర్దోషమైన శీధుమద్యమునైనను అనుపానముగ త్రాగవలెను.

మధూకాసవము.

మూ. ద్రోణం మధూకపుష్పాణాం, విడఙ్గానాం తతోఽర్ధతః,

చిత్రకస్య తతోఽర్ధం స్యాత్, తథా భల్లాతకాఢకమ్. 146

మఞ్జిష్ఠాఽష్టపలం చైవ, త్రిద్రోణేఽపాం విపాచయేత్,

ద్రోణశేషం తు తచ్ఛీతం మధ్వర్ధాఢకసంయుతమ్. 147

ఏలామృణాళాఽగురుభిః చన్దనేన చ రూషితే,

కుమ్భే మాసస్థితం జాతం ఆసవం తం ప్రయోజయేత్. 148
గ్రహణీం దీపయత్యేషః బృంహణః కఫపిత్తజిత్,
(బృంహణోఽనిలరోగజిత్.)
శోథం కుష్ఠం కిలాసం చ ప్రమేహాంశ్చ ప్రణాశయేత్. 149
(ఇతి మధూకాసవః.)

వ్యా. ఒకద్రోణము (నాలుగాఢకములు) ఇప్పపువ్వులు, అర్ధద్రోణము (రెండాఢకములు) వాయువిడంగములు, దానికి సగము (ఒక ఆఢకము) చిత్రమూలము, జీడిగింజలు ఒక ఆఢకము, మంజిష్ఠి యెనిమిదిపలములు, ఈభాగప్రకారము వీని నన్నింటిని జేర్చి నలియగొట్టి, మూడుద్రోణముల పరిమితమైన జలమున జేర్చి, ఒకద్రోణము మిగులునట్లు కషాయముకాచి, అదిచల్లారినపిదప నందు అర్ధాఢకము (రెండుప్రస్థములు-ముప్పదిరెండుపలములు) తేనె కలిపి యుంచునది. పిమ్మట ఏలకులు, తామరతూండ్లు, అగరు, శ్రీగంధపుచెక్క, వీనిని సమభాగములుగ జేర్చి నూరి యొక క్రొత్తకుండలోభాగమున పూసి నీడ నెండించి యాకుండలో పైసిద్ధముచేయబడిన కషాయము బోసి వాసెనగట్టి యొకమాసమువరకును పదిలముగ నుంచునది. అయ్యది పులుపెక్కినపిదప నాయాసవము నుపయోగింపవలెను. ఈయాసవము గ్రహణిని దీపింపజేయును. శరీరమును పుష్టిగజేయును. కఫపిత్తముల హరించును. శోథము, కుష్ఠము, కిలాసమను క్షుద్రకుష్ఠము, ప్రమేహములు, అను నీరోగముల నన్నింటిని నశింపజేయును. (ఇది మధూకాసవమనబడును.)

ప్రకారాంతరముగ మధూకపుష్పాసవకల్పనము.

మూ. మధూకపుష్పస్వరసం శృతమర్ధక్షయీకృతం,
క్షౌద్రపాదయుతం శీతం పూర్వవత్సన్నిధాపయేత్. 150
తం పిబన్ గ్రహణీదోషాన్ జయేత్సర్వాన్ హితాశనః,
తద్వత్ ద్రాక్షేక్షుఖర్జూర(కాశ్మర్య)స్వరసాన్ ఆసుతాన్ పిబేత్.

వ్యా. ఇప్పపువ్వుల స్వరసమును కాచి సగము మిగిలియుండగ దించి చల్లారినపిదప దానికి నాల్గవవంతు తేనెను కలిపి, పైయోగమునజెప్పినరీతిగ ఏలకులు, చందనము, తామరకాడలు, అగరు, వీని సమభాగములుగ నూరి పూసి యెండింపబడిన క్రొత్తకుండలో బోసి యొకమాసమువరకును వాసెనగట్టి పదిలముగ నునిచి పులిసిన యాసవమును త్రాగి వాతాహారమును సేవించినచో గ్రహణీదోషముల నన్నిటిని జయించును.

మరియు ఈకల్పము ననుసరించి ద్రాక్షారసమును చెరకురసమును ఖర్జూరపుపండ్లస్వరసమును ఆసవసంధానము చేసి సేవించినయెడ గ్రహణీరోగము లన్నియు నివర్తించును.

కఫజగ్రహణికి దురాలభారిష్టము.

మూ. ప్రస్థౌ దురాలభాయాః ద్వౌ, ప్రస్థమామలకస్య చ,
ముష్టి చిత్రక-దన్త్యోర్ద్వే, ప్రత్యగ్రం చాఽభయాశతమ్. 152
చతుర్ద్రోణేఽమ్భసః పక్త్వా శీతం ద్రోణావశేషితం,
సగుడద్విశతం పూతం మధునః కుడవాయుతమ్. 153
తద్వత్ప్రియఙ్గోః పిప్పల్యాః విడఙ్గానాం చ చూర్ణితైః,
కుడవైః, ఘృతకుమ్భస్థం పక్షాజ్జాతం తతః పిబేత్. 154
గ్రహణీపాణ్డురోగార్శః కుష్ఠవీసర్పమేహనుత్,
స్వరవర్ణకరశ్చైషః రక్తపిత్తకఫాఽపహః. 155
(ఇతి దురాలభాసవః)

వ్యా. దురదగొండి రెండుప్రస్థములు (ముప్పదిరెండుపలములు), ఉసిరికకాయల బెరడు ఒకప్రస్థము, చిత్రమూలము దంతివేళ్లును (ఒక్కొకపలమువంతున చేరి) రెండు పలములు, నూరు క్రొత్తకరకకాయలబెరడు, ఈభాగముల ప్రకారము అన్నిటిని చేర్చి దంచి నాల్గుద్రోణముల నీళ్లలో చేర్చి, యొకద్రోణపరిమితకషాయము మిగులునట్లు చుండకాచి, వడగట్టి అందు రెండువందలపలములు బెల్లమును, ఒక కుడవము నాల్గుపల ములు) తేనెను కలిపి, పైజెప్పిన రీతిగ విలకులు మున్నగువానిపిష్టమును బూని యెండిం చిన నేతితో మాగిన కుండలో బోసి, అందు ప్రేంకణము, పిప్పళ్లు, వాయువిడంగములు, వీనిని ప్రత్యేకము ఒక్కొకకుడవము (నాలుగేసిపలముల) వంతున చూర్ణము చేసి కలిపి, మూసి వాసెనగట్టి యొకపక్షమువరకును పదిలముగ నుంచునట్లునిచి, పులుపైన పిదప త్రాగవలెను.

దీనిని సేవించినయెడ గ్రహణీదోషంబులను, పాండురోగములను, అర్శోరోగ మును, కుష్ఠములను, విసర్పములను, ప్రమేహములను హరించును. కంఠస్వరమును బాగు చేయును. మంచివర్ణమును కల్గించును. రక్తపిత్తమును కఫమును హరించును. ఇయ్యది దురాలభాసవమని చెప్పబడును.

మూలాసవవిధానము.

మూ. హరిద్రా పఞ్చమూలే ద్వే వీరర్షభకజీవకమ్,
ఏషాం పఞ్చ(పృథక్)పలాన్ భాగాన్ చతుర్ద్రోణేఽమ్భసః పచేత్.
ద్రోణశేషే రసే పూతే గుడస్య ద్విశతం భిషక్,
చూర్ణితాన్ కుడవాఽర్ధాంశాన్ ప్రక్షిపేచ్చ సమాక్షికాన్. 157
ప్రియఙ్గుముస్తమఞ్జిష్ఠావిడఙ్గమధుకప్లవాన్,
లోధ్రం శాబరకం చైవ మాసార్ధస్థం పిబేత్తు తత్. 158
ఏష మూలాసవస్సిద్ధః దీపనో రక్తపిత్తజిత్,
ఆనాహకఫహృద్రోగపాణ్డురోగాఽఙ్గసాదనుత్. 159

(ఇతి మూలాసవః.)

వ్యా. పసుపు, రెండువిధములైన పంచమూలములు (దశమూలములు), క్షీర కాకోళి, ఋషభకము, జీవకము, వీనిని ప్రత్యేకము ఐదేసిపలములవంతున జేర్చి దంచి నాల్గుద్రోణముల పరిమితమగు నీళ్లలో జేర్చి ద్రోణపరిమితము కషాయము మిగులునట్లు కషాయముకాచి వడగట్టి, అందు రెండువందలపలములు బెల్లమును కలిపి; ప్రేంకణము, తుంగగడ్డలు, మంజిష్ఠి, వాయువిడంగములు, అతిమధురము, నాగముస్తలు, లొద్దుగుపట్ట, తెల్లలొద్దుగుపట్ట, వీని నన్నిటిని ప్రత్యేకము అర్ధకుడవము (రెండేసిపలములు)వంతున చూర్ణముచేసి కలిపి, రెండుపలములు తేనెను కూడ జేర్చి, పైజెప్పినరీతిగ ఏలకులు మున్నగువాని పిష్టమును బూసి యెండించిన నేతితోమాగిన కుండలోబోసి మూసి వాసెనగట్టి పదునైదుదినములకాలము పదిలముగ నునిచి, పిమ్మట సేవించునది. ఇయ్యది మూలాసవమని చెప్పబడును.

దీనిని త్రాగినయెడ నగ్నిని దీపింపజేయును, రక్తపిత్తమును హరించును. మరియు కడుపుబ్బరము, కఫము, హృద్రోగము, పాండురోగము, శరీరకార్శ్యము, అనునీవ్యాధులను హరించును.

పిండాసవము.

మూ. ప్రాస్థికం పిప్పలీం పిష్ట్వా గుడం మధ్యం విభీతకాత్,
ఉదకప్రస్థసంయుక్తం యవపల్లే నిధాపయేత్. 160
తస్మాత్ పలం సుజాతాత్తు సలిలాఞ్జలిసంయుతమ్,
పిబేత్ పిణ్డాసవో హ్యేషః రోగానీకవినాశనః. 161

స్వస్థోఽప్యేవం పిబేన్మాసం నరః స్నిగ్ధరసాశనః,
ఇచ్ఛంస్తేషామనుత్పత్తిం రోగాణాం యేఽత్ర కీర్తితాః 162

(ఇతి పిణ్డాసవః.)

వ్యా. ఒక ప్రస్థపరిమితమైన పిప్పళ్లను తానికాయవిత్తులను చేర్చి నూరి చూర్ణము చేసి బెల్లమును కలిపి నేతితో మాగినకుండలో నునిచి ప్రస్థపరిమితము జలమును చేర్చి వాసెనకట్టి చీలమన్ను లేపనము జేసి ధాన్యపురాశిలో నునిచి, అయ్యది చక్కగ పులిసినపిదప నొకపలపరిమితమును అంజలి (నాల్గుపలముల) పరిమితజలమున జేర్చి ప్రతిదినంబును సేవించునది. ఇయ్యది పిండాసవమని చెప్పబడును. ఇది రోగముల నన్నిటిని హరించును. పైజెప్పబడిన రోగము లన్నియు నివర్తించుటయే గాక మరల పొడసూపకుండును. రోగములు లేక స్వస్థత నున్నప్పుడును ఈయాసవమును ప్రతిదినము సేవించుచున్నయెడ గ్రహణి మున్నగు రోగము లెన్నడును కల్గవు.

కఫజగ్రహణికి మధ్వరిష్టము.

మూ. నవే పిప్పలిమధ్వాక్తే కలశేఽగురుధూపితే,
మధ్వాఢకం జలసమం చూర్ణానీమాని దాపయేత్. 163
కుడవార్ధం విడఙ్గానాం పిప్పల్యాః కుడవం తథా,
చతుర్థకాంశాం త్వక్క్షీరీం కేసరం మరిచాని చ. 164
త్వగేలాపత్రకశటీక్రముకాఽతివిషాఘనమ్,
హరేణ్వేల్వాలు తేజోహ్వాపిప్పలీమూలచిత్రకాన్. 165
కార్షికాంస్తాన్ స్థితం మాసం అత ఊర్ధ్వం ప్రయోజయేత్,
మన్దం సన్దీపయత్యగ్నిం కరోతి విషమం సమమ్. 166
హృత్పాణ్డుగ్రహణీరోగకుష్ఠార్శః శ్వయథుజ్వరాన్,
వాతశ్లేష్మామయాంశ్చాన్యాన్ మధ్వరిష్టో వ్యపోహతి. 167

(ఇతి మధ్వరిష్టః)

వ్యా. పిప్పళ్లను తేనె బోసి నూరి యొక క్రొత్తకుండ లోపలిభాగమున దట్టముగ పూసి అగరుధూపముచే పొగబట్టి అందు అఢకపరిమితమగు తేనెను, దానికి సమభాగము జలమును పోయునది. మరియు వాయువిడంగములు అర్ధకుడవము (రెండుపలములు), పిప్పళ్లు ఒకకుడవము (నాల్గుపలములు), త్వక్క్షీరి (వెదురుప్పు), నాగకేసరములు, మిరియాలు, ఇవి ప్రత్యేకము చతుర్థిక (ఒక్కొకపలము); లవంగపుపట్ట, ఏలకులు, లవంగపుపత్రి, కచోరములు, పోకచెక్కలు, అతివస, తుంగగడ్డలు,

రేణకలు, నూగుదోసగింజలు, జ్యోతిష్మతి (మాల్కాంగిని), మోడి, చిత్రమూలము, ఇవి ప్రత్యేకముగ నొక్కొకకర్షము (కాలుపలము); వీని నన్నిటిని పైజెప్పబడిన భాగప్రకారము చేర్చి చూర్ణముచేసి, పైజెప్పిన కుండలోని ద్రవముతో కలిపి మూసి వానెనగట్టి యొకమాసమువరకును ధాన్యరాశిలో నునిచి, పిమ్మట నుపయోగించవలెను. ఇది మధ్వరిష్ట మనబడును. దీని నుపయోగించినయెడ మందమైన జాఠరాగ్నిని దీపింపజేయును. విషమాగ్నిని సమస్థితికి దెచ్చును. మఱియు హృద్రోగము, పాండురోగము, గ్రహణీరోగము, కుష్ఠములు, అర్శస్సులు, వాపు, జ్వరము, ఇతరములగు పలుదెరంగులైన వాతకఫరోగములు, వీనినన్నిటిని హరించును.

శ్లైష్మికగ్రహణియందు అగ్నివర్ధక పిప్పల్యాదిచూర్ణము.

మూ. సమూలాం పిప్పలీం క్షారౌ ద్వౌ పఞ్చ లవణాని చ,
మాతులుఙ్గాఽభయారాస్నా శటీమరిచనాగరమ్. 168
కృత్వా సమాంశం, తచ్చూర్ణం పిబేత్ప్రాతస్సుఖామ్బునా,
శ్లైష్మికే గ్రహణీదోషే బలవర్ణాఽగ్నివర్ధనమ్. 169

వ్యా. మోడి, పిప్పళ్లు, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు (సౌవర్చలలవణము, సైంధవలవణము, బిడాలవణము, ఔద్భిదలవణము, సముద్రలవణము), మాదీఫలము, కరకకాయలబెరడు, సన్నరాష్ట్రము, కచోరములు, మిరియాలు, శుంఠి, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముజేసి, శ్లేష్మముచే కల్గిన గ్రహణీరోగమున ప్రతిదినంబున నుదయకాలమున సుఖోష్ణమైన నీళ్లతో కలిపి సేవించినచో బలమును జాఠరాగ్నిని వృద్ధినందించును శరీరమునకు వర్ణోత్కర్షమును కల్గించును.

పిప్పల్యాదిఘృతము.

మూ. ఏతైరేవౌషధైస్సిద్ధం సర్పిః పేయం సమారుతే,
గౌల్మికే షట్పలం ప్రోక్తం భల్లాతకఘృతం చ యత్. 170

వ్యా. పైజెప్పబడిన మోడి మున్నగు ద్రవ్యములను కల్కముగ జేసి (కల్కమునకు నాల్గింతల ఘృతమును, ఘృతమునకు నాల్గింతల జలమునుచేర్చి) ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయబడిన ఘృతమును సేవించినను పైజెప్పిన గుణములు కల్గియుండును. మఱియు—గుల్మచికిత్సయందు చెప్పబడిన షట్పలఘృతమునైనను, భల్లాతకఘృతమునైనను సేవించినచో పైజెప్పిన బల-వర్ణ-అగ్నులు వృద్ధినందును.

ఇచ్చట గుల్మచికిత్సితమున చెప్పబడిన "షట్పలం హి పిబేత్సర్పిః......మారుత గుల్మినాం" "భల్లాతకానాం ద్విపలం......గ్రహణీరోగనాసనుత్." (చి. అ. 5.) అనియు చెప్పబడిన షట్పల-భల్లాతకఘృతయోగముల నెరుంగునది.

అగ్నిదీప్తికరక్షారఘృతము.

మూ. బిడం కాలోత్థలవణం సర్జికాయవశూకజమ్,
సప్తలాం కణ్టకారీం చ చిత్రకం చేతి దాహయేత్. 171
సప్తకృత్వః స్రుతస్యాఽస్య క్షారస్య ద్వ్యాఢకేన తు,
(క్షారస్యాఽర్ధాఢకేన చ.)
ఆఢకం సర్పిషః పక్త్వా పిబేదగ్నివివర్ధనమ్. 172
(ఇతి క్షారఘృతమ్)

వ్యా. బిడాలవణము, కాల (సౌవర్చల) లవణము (నల్లనియుప్పు), సర్జక్షారము, యవక్షారము, సంబరేణు, వాకుడు, చిత్రమూలము వీని నన్నిటి నొకటిగ జేర్చి నిప్పులో కాల్చి బూడిదె చేసి యాబూడిదెను జలమున కలిపి యేడుపర్యాయములు వడగట్టి యా క్షారజలమును రెండాఢకములను, ఆవునెయ్యి నొకయాఢకమును ఒకటిగ గూర్చి ఘృత పాకవిధిప్రకారము పక్వముచేసి పానముచేసిన జాఠరాగ్ని వృద్ధినొందును. ఇది క్షార ఘృతము.

ఇచ్చట ఘృతము ఆఢకపరిమితముగను, ద్రవరూపమైన క్షారోదకము రెండు ఆఢకములుగను పరిమితి చెప్పబడినది. వాగ్భటాచార్యులు "క్షారస్యాఽర్ధాఢకే పచేత్" (అ. హృ. చి. అ. ౧౦.) అని క్షారజలము అర్ధాఢకమని నిర్దేశించిరి. సర్వాంగసుందర వ్యాఖ్యానమున "సప్తవారానస్య క్షారస్య స్రుతస్య చార్ధాఢకే సర్పిషః ఆఢకం పచేత్." అని వివరింపబడినది. క్షారము నధికముగ జేర్చినయెడ ఘృతమున గుణాధిక్యము కల్గి తీవ్ర ముగ పనిచేయునని యెరుంగునది.

పిప్పల్యాదిక్షారము.

మూ. సమూలాం పిప్పలీం పాఠాం చవ్యేన్ద్రియవనాగరమ్,
చిత్రకాఽతివిషే హిఙ్గు శ్వదంష్ట్రాం కటురోహిణీమ్. 173
వచాం చ కార్షికం పఞ్చ లవణానాం పలాని చ,
దధ్నః ప్రస్థద్వయే తైలసర్పిషోః కుడవద్వయే. 174
చూర్ణీకృతాని (ఖండీకృతాని) నిష్క్వాథ్య శనైరన్తర్గతే రసే,

అన్తర్ధూమం తతో దగ్ధ్వా చూర్ణం కృత్వా ఘృతాప్లుతం. 175
పిబేత్పాణితలం తస్మిఞ్ జీర్ణే స్యాన్మధురాశనః,
వాతశ్లేష్మామయాన్ సర్వాన్ హన్యాద్విషగరాంశ్చ సః 176

వ్యా. పిప్పళ్లు, మోడి, చిరుబొద్ది, చవ్యము, కొడిసెపాలవిత్తులు, శుంఠి, చిత్రమూలము, అతివస, ఇంగువ, పల్లేరు, కటుకరోహిణి, వస ఇవి ప్రత్యేకముగ నొక్కొక కర్షము (కాలుపలము); లవణము లైదును ఒక్కొకపలమువంతున చేరి యైదుపలములు, ఈభాగముల ప్రకారము పైజెప్పినవాని నన్నింటి నొకటిగ చేర్చి చూర్ణముగ జేసియుంచునది; ఆవుపెరుగు రెండు ప్రస్థములును, నూనె రెండుకుడవములు (నాల్గుపలములు)ను, ఆవునెయ్యి రెండుకుడవములును ఈద్రవముల నన్నిటి నొకటిగ గూర్చి, ఇందు పైజెప్పిన చూర్ణమును కలిపి చక్కగ కాచి యాద్రవమంతయు చూర్ణముననే యిముడునట్లు మృద్వగ్నిచే పక్వము చేయునది.

పిమ్మట నాచూర్ణమును వెలికిం దీసి యొకశరావమున (మూకుటిలో)నునిచి పొగ బైటవెడలకుండునట్లు పైన నొక మూకుడు మూసి చీలమన్ను లేపనముచేసి యెండించి నిప్పుమీద బెట్టి పొగ లోపలనే యిమిడి భస్మమగునట్లు పక్వముచేసి చల్లబడినపిదప నా భస్మమును వెలికిం దీసి చక్కగ చూర్ణమగునట్లు నూరి, యాభస్మమును పాణికల (కర్ష) మాత్రము ప్రతిదినంబును సేవించుచు, నయ్యది జీర్ణమైనపిదప మధురరసముతో గూడిన యాహారమును భుజించవలెను. ఇత్తెరంగున సేవించినచో వాతకఫరోగము లన్నియు, విషము లన్నియు గరవిషంబును మానును. (ఇచ్చట "చూర్ణీకృతాని" అనుచోట చక్రపాణిదత్తవ్యాఖ్యయందు "ఖండీకృతానీతి—ఖండం ఖండం కృతాని" అని యున్నది. కావున ఖండీకృతాని అనుపాఠము వ్యాఖ్యానుగృహీతము.)

కఫజగ్రహణీహర భల్లాతకాదిక్షారము.

మూ. భల్లాతకం త్రికటుకం త్రిఫలాం లవణత్రయమ్,
అన్తర్ధూమం ద్విపలికం గోపురీషాగ్నినా దహేత్. 177
సక్షారః సర్పిషా పీతః భోజ్యే వాఽప్యవచూర్ణితః,
హృత్పాణ్డుగ్రహణీదోషగుల్మోదావర్తశూలనుత్. 178

వ్యా. జీడిగింజలు, త్రికటుకములు, త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయల మూడు), లవణత్రయము (సౌవర్చలవణము, సైంధవలవణము, బిడాలవణము), వీనిని ప్రత్యేకము రెండేసి పలములవంతున జేర్చి పైజెప్పినవిధముగ కాల్చి బూడిదచేసి యా

బూడిదెను బిళ్లచేసి యొకశరావమున నునిచి వేరొకశరావముచే మూసి చీలమన్ను లేపనము చేసి యావుపేడ పిడకల యగ్నితో పుటముబెట్టి క్షారముగ చేయునది. ఆక్షారమును నేతిలో కలిపి పానముచేయనగును. లేక భోజనపదార్థములలో జేర్చియైన తినవలెను. దీనివలన హృదయరోగంబును, పాండురోగంబును, గ్రహణీదోషంబును, గుల్మంబులును, ఉదావర్తంబును, శూలరోగంబును శమించును.

గ్రహణియందు దురాలభాదిక్షారయోగము.

మూ॥ దురాలభాం కరఞ్జౌ ద్వౌ సప్తపర్ణం సవత్సకమ్,
షడ్గ్రన్థాం మదనం మూర్వాం పాఠామారగ్వధం తథా. 179
గోమూత్రేణ సమాంశాని కృత్వా చూర్ణాని దాహయేత్,
దగ్ధ్వా చ తం పిబేత్ క్షారం గ్రహణీబలవర్ధనమ్. 180
(ఇతిక్షారః.)

వ్యా॥ దురదగొండి, కానుగ, కలుక్రానుగ, ఏడాకులపొన్న, కొడిసెపాలవిత్తులు, వస, మ్రంగకాయ, చాగపట్ట, ఉరుబొద్ది, రేల వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి, వీనికన్నిటికి సమభాగముగ గోమూత్రమును కలిపి నూరి నిప్పున కాల్చి క్షారముగ జేసి పైయోగమున జెప్పినవిధముగ నేతిలో కలిపి త్రాగినయెడ గ్రహణియందలి యగ్నికి బలమును వృద్ధినందించును.

గ్రహణీరోగమున నగ్నివర్ధకభూనింబాదిక్షారము.

మూ॥ భూనిమ్బం రోహిణీం తిక్తాం పటోలం నిమ్బపర్పటమ్,
దహేన్మాహిషమూత్రేణ క్షార ఏషోఽగ్నివర్ధనః. 181
(ఇతి ద్వితీయః క్షారః.)

వ్యా॥ నేలవేము, కటుకరోహిణి, చేదుపొట్ల, వేపపట్ట, పర్పాటకము వీని నన్నిటిని నిప్పున కాల్చి బూడిదె చేసి యాబూడిదెను చూర్ణమునకు సమభాగమైన బఱ్ఱెల మూత్రమున కలిపి ద్రవమంతయు చుండి క్షారమగునట్లు (క్షారపాకవిధిప్రకారము) పక్వముచేసి యాక్షారమును నేతితో చేర్చి త్రాగనగును.

అగ్నివర్ధకహరిద్రాదిక్షారము.

మూ॥ ద్వే హరిద్రే వచా కుష్ఠం చిత్రకః కటురోహిణీ,
ముస్తం చ బస్తమూత్రేణ దహేత్ క్షారోఽగ్నివర్ధనః. 182
(ఇతి తృతీయక్షారః.)

వ్యా. పసుపు, మ్రానిపసుపు, వస, చెంగల్వకోష్టు, చిత్రమూలము, కటుకరోహిణి, తుంగగడ్డలు వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నిప్పున గాల్చి యాబూడిదెను చూర్ణమునకు సమభాగముగ నుండు గోమూత్రమున కలిపి క్షారవిధిప్రకారము క్షారమును సిద్ధము చేసి నేతితో సేవించినయెడ నగ్ని వృద్ధినొందును. (ఈక్షారయోగముల రెండిటియందు మాత్రము దుగాలభాదిక్షారమునందువలె చూర్ణమునకు సమభాగముగ జేర్చి పక్వముచేయనగును.)

సుధాకాండాదిక్షారగుటికలు.

మూ. చతుష్పలం సుధాకాణ్డాత్, త్రిపలం లవణత్రయాత్,
వార్తాకీకుడవం, చార్కాత్ అష్టౌ ద్వే చిత్రకాత్పలే.　　183
దగ్ధాని, వార్తాకరసే గుళికా భోజనోత్తరాః,
భుక్తం భుక్తం పచన్త్యాశు కాసశ్వాసార్శసాం హితాః.　　184
విషూచికాప్రతిశ్యాయహృద్రోగశమనాశ్చ తాః,
ఇత్యేషా క్షారగుటికా కృష్ణాత్రేయేణ కీర్తితా.　　185
(ఇతి క్షారగుటికా.)

వ్యా. బొంతజెముడుకాడలు నాల్గుపలములు, సౌవర్చల-సైంధవ-బిడాలవణములు మూడును చేరి మూడుపలములు, చక్కగ పండి యెండిన వంకాయలు ఒక కుడవము (నాల్గుపలములు), జిల్లేడుపట్ట యెనిమిదిపలములు, చిత్రమూలము రెండుపలములు, ఈ భాగముల ప్రకారము వీని నన్నిటిని కూర్చి చూర్ణము చేసి నిప్పున గాల్చి, యాక్షారమును వంకాయలరసముతో కలిపి మెత్తగ నూరి గుటికలు చేయునది. ఈగుటికలను భోజనమును చేసినపిదప సేవించినచో భుజింపబడిన యాహారమును అతిశీఘ్రముగ పచింపజేయును. ఈగుటికలు కాసశ్వాసములయందును అర్శోరోగమునందును చాల హితకరములు. మరియు నివి విషూచిని, పీనసమును, హృద్రోగమును శమింపజేయును. ఈక్షారగుటికాయోగము కృష్ణాత్రేయులచే చాల ప్రశస్తముగ జెప్పబడినది.

వత్సకాదిక్షారము.

మూ. వత్సకాతివిషే పాఠాం దుస్స్పర్శాం హిఙ్గుచిత్రకమ్,
చూర్ణీకృత్య పలాశాగ్రక్షారే మూత్రస్రుతే పచేత్.　　186
ఆయసే భాజనే సాన్ద్రాత్ తస్మాత్కోలం సుఖామ్బునా,
మద్యైర్వా గ్రహణీదోషశోథార్శఃపాణ్డుమాన్ పిబేత్.　　187
(ఇతి చతుర్థక్షారః.)

వ్యా. కొడిసెపాలవిత్తులు, అతివస, చిరుబొద్ది, దూలగొండి, ఇంగువ, చిత్రమూలము వీని నన్నిటిని సమభాగములుగ చూర్ణముచేసి, మోదుగాకులను కాల్చి యాబూడిదెను గోమూత్రమున జేర్చి క్షారపాకవిధిప్రకారము సిద్ధముచేయబడిన యాక్షారోదకమున (పైజెప్పిన చూర్ణమును) కలిపి యొకయినుపపాత్రలో బోసి అయ్యది ఘనీభవించి చిక్కగ నగునందాక పక్వముచేసి, దానినుండి కోలమాత్రము (అర్ధకర్షపరిమితము) గ్రహించి చల్లనినీళ్లలో కలిపి సేవించనగును. లేక మద్యమునందైన కలిపి సేవింపనగును. దీనివలన గ్రహణీదోషంబును, శోఫంబును, అర్శస్సును, పాండురోగంబును శమించును.

త్రిఫలాదిక్షారము.

మూ త్రిఫలాం కటభీం చవ్యం బిల్వమధ్యమయోరజః,
రోహిణీం కటుకాం ముస్తం కుష్ఠం పాఠాం చ హిఙ్గు చ. 188
మధుకం ముష్కకయవక్షారౌ త్రికటుకం వచాం,
విడఙ్గం పిప్పలీమూలం స్వర్జికాం నిమ్బచిత్రకౌ. 189
మూర్వాఽజమోదేన్ద్రియవాన్ గుడూచీం దేవదారు చ,
కార్షికం, లవణానాఞ్చ పఞ్చానాం పలికాన్ పృథక్. 190
భాగాన్; దధ్ని త్రికుడవే ఘృతతైలేన మూర్ఛితం,
అన్తర్ధూమం శనైర్దగ్ధ్వా, తస్మాత్పాణితలం పిబేత్. 191
సర్పిషా; కఫవాతార్శోగ్రహణీపాణ్డురోగవాన్,
ప్లీహమూత్రగ్రహశ్వాసహిక్కాకాసక్రిమిజ్వరాన్. 192
శోషాఽతిసారౌ శ్వయథుం ప్రమేహానాహహృద్గ్రహాన్,
హన్యాత్ సర్వవిషం చైవ క్షారోఽగ్నిజననో వరః. 193
(హన్యాత్ సర్వవిషాణాం చ క్షారోఽయం శమనో వరః)
జీర్ణే రసైర్వా మధురైః అశ్నీయాత్ పయసాపి వా,

(ఇతి పఞ్చమః క్షారః.)

వ్యా. త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలబెరడు), కటభి (మాల్కంగిని), చవ్యము, మారేడుకాయలలోనిగుజ్జు, ఇనుమురాపొడి, కటుకరోహిణి, తుంగగడ్డలు, చెంగల్వకోష్టు, చిరుబొద్ది, ఇంగువ, అతిమధురము, మొక్కపుచెట్టుపట్ట, యవక్షారము, త్రికటుకము (శుంఠి, పిప్పలి, మిరియాలు), వస, వాయువిడంగములు, మోడి, స్వర్జ

క్షారము, వేపపట్ట, చిత్రమూలము, చాగపట్ట, ఓమము, కొడిసెపాలవిత్తులు, తిప్పతీగె, దేవదారుచెక్క ఇవి యన్నియు వేరువేరుగ నొక్కొకకర్షము; పంచలవణములును వేరువేరుగ నొక్కొకపలము, ఈభాగములవంతున పైజెప్పినవాని నన్నిటిని చూర్ణముచేసి యుంచునది. పిదప మూడుకుడవముల (పండ్రెండుపలముల)పరిమితమగు పెరుగును, తైలమును, నెయ్యియు (ఈరెండును చేరి మూడుకుడవములు) ఈమూడుద్రవముల నొకటిగ గూర్చి, ఇందు పైజెప్పిన చూర్ణమును కలిపి ద్రవమంతయు చూర్ణమునం దిముడునట్లు భావనచేసి, (పాకముచేసి) పెరుగు మున్నగుద్రవమంతయు చూర్ణమున నిమిడినపిదప నాచూర్ణమును ఒకశరావమున నునిచి పైన వేరొకశరావమును మూసి చీలమంటెని బూసి యెండించి మందాగ్నిలో నిడి దానిపొగ వెలికి వ్యాపింపకుండునట్లు చక్కగ వండి క్షారముగ (పైజెప్పిన పిప్పల్యాదిక్షారమును వలె) చేయునది.

అట్టి క్షారమును మెత్తగ నూరి దానిని పూటకు పాణితల-కర్ష (కాలుపలము) ప్రమాణమువంతున నేతిలో కలిపి త్రాగినయెడ కఫ-వాతములచే గల్గిన యర్శస్సులును, గ్రహణిరోగంబును, పాండురోగంబును, ప్లీహవృద్ధియు, మూత్రబంధంబును, శ్వాసంబును, ఎక్కిళ్లును, కాసంబును, క్రిమిరోగంబును, జ్వరంబును, శోషంబును, అతిసారంబును, వాపును, ప్రమేహంబులును, కడుపుబ్బరంబును, గొమ్ముపట్టును ఇవియన్నియు నశించును. పలుదెరంగులైనవిషముల రూపుమాపును. అగ్నిని వృద్ధినొందించుట కీక్షారము మిగుల శ్రేష్ఠమైనది. ఈయౌషధమును సేవించి అయ్యది జీర్ణమైనవెంటనే మధురరసమును జేర్చి పక్వము చేయబడిన మాంసరసములతోనైనను, పాలతోనైనను అన్నమును భుజింపవలెను. (ఇంతదనుక కఫజగ్రహణీచికిత్స పూర్తిగ చెప్పబడినది.)

సాన్నిపాతికగ్రహణీదోషచికిత్సాక్రమము.

మూ. త్రిదోషే విధివిద్వైద్యః పఞ్చకర్మాణి కారయేత్. 194
ఘృతక్షారాసవారిష్టాన్ దద్యాచ్చాగ్నివివర్ధనాన్,
క్రియా యా చానిలాదీనాం నిర్దిష్టా గ్రహణీం ప్రతి. 195
వ్యత్యాసాత్తాం సమస్తాం వా కుర్యాద్దోషవిశేషవిత్,

వ్యా. దోషత్రయప్రకోపమున గల్గిన(సాన్నిపాతిక)గ్రహణీదోషమునందు వమనము, విరేచనము, ఆస్థాపనము, అనువాసనము, నస్యవిధి (శిరోవిరేచనము), అను పంచకర్మములను రోగదేశకాలబలాదుల చక్కగ గమనించి, తత్తదనుగుణముగ విధ్యుక్త ప్రకారము చేయనగును.

మరియు నగ్నివర్ధకములగు పైజెప్పబడిన ఘృతములు, క్షారములు, ఆసవములు, అరిష్టములు మున్నగువానిని కాలాద్యనుగుణముగ నుపయోగింపవలెను.

మరియు వాతాదిజనిత గ్రహణీరోగముల నుద్దేశించి వేరువేరుగ జెప్పబడిన క్రియావిధానములను ఆయాదోషవిశేషముల జక్కగ గమనించి తత్తదనుగుణముగ మార్చి మార్చి చేయవలెను. లేక అట్టి క్రియాయోగములను (మూటికి వేరువేరుగ జెప్పినయోగములందలి ద్రవ్యాదులను) ఒకటిగ జేర్చి యైనను యుక్తియుక్తముగ నుపయోగింపనగును.

గ్రహణీరోగచికిత్సాసముచ్చయము.

మూ. స్నేహనం స్వేదనం శుద్ధిః లంఘనం దీపనం చ యత్. 196
చూర్ణాని లవణక్షారమధ్వరిష్టసురాసవాః,
వివిధాస్తక్రయోగాశ్చ దీపనానాం చ సర్పిషామ్. 197
గ్రహణీరోగిభిస్సేవ్యాః,

వ్యా. స్నేహనము, స్వేదనము (చెమటబట్టించువిధానము), వమనవిరేచనరూపమైన శోధనము, లంఘనము, అగ్నిదీపనము, చూర్ణములు, లవణములు, క్షారములు, మధ్వరిష్టములు, సురామద్యములు, ఆసవములు, పలుతెరంగులైన తక్రయోగములు, దీపనములగు ఘృతయోగములు అను వీనినన్నిటిని గ్రహణీరోగి సమయోచితముగ నుపయోగింపవలెను. (ఇది గ్రహణీరోగమున చికిత్సాసామాన్యసంగ్రహము.)

గ్రహణీరోగమునందవస్థావిశేషముచే దీపనచికిత్స.

మూ. క్రియాం చావస్థికీం శృణు,
ష్ఠీవనం శ్లైష్మికే రూక్షం దీపనం తిక్తసంయుతమ్. 198
సకృద్రూక్షం సకృత్ స్నిగ్ధం కృశే బహుకఫే హితం,
పరిక్షామం శరీరస్య దీపనం స్నేహసంయుతమ్. 199
దీపనం బహుపిత్తస్య తిక్తం మధురసంయుతం,
బహువాతస్య తు స్నేహలవణామ్లయుతం హితమ్. 200
సన్ధుక్షతి తథా వహ్నిః ఏషాం విధివదిన్ధనైః,

వ్యా. ఇత్తెరంగున వాత - పిత్త - కఫ - సన్నిపాతభేదములచే నాల్గుతెరంగులైన చికిత్సావిధానములు ఆయాదోషము నుద్దేశించి చెప్పబడినది. ఈగ్రహణీభేదము లన్నిటి

యందును మందాగ్ని ప్రధానముగ నుండును. కావున అన్నిటియందును అగ్నిని దీపింప జేయు చికిత్స ముఖ్యకర్తవ్యము. అట్టి చికిత్స ప్రతిపురుషునకును ఆయాదోషములను అవస్థాభేదము ననుసరించి భిన్నభిన్నముగ నుండును. అట్టి యవస్థావిశేషానుసారముగ చేయదగిన చికిత్సావిధానము పైగ్రంథముచే వివరింపబడును:—

అగ్నిమాంద్యము కల గ్రహణీరోగికి శ్లేష్మప్రకోపమువలన నోట కఫము వెడలు చుండునెడ రూక్షగుణంబును తిక్తరసంబును కల్గి యగ్నిని దీపింపజేయునట్టి యౌషధము నుపయోగించి యగ్నిని వృద్ధినందించవలెను. (కాని మధుర-అమ్ల-లవణాదిరసములను ఘృతములను ఉపయోగింపం జనదు.) మరియు కఫము మిక్కిలి ప్రకోపించి శరీరము కృశించి యుండు గ్రహణీరోగికి నొకప్పుడు రూక్షంబును ఒకపుడు స్నిగ్ధంబును ఉపయోగింప నగును. (కఫ మధికమై శరీరము కృశించియుండు అవస్థయందు కఫమును తగ్గించుటకై రూక్షౌషధమునే యుపయోగించినయెడ శరీరము మరింత కృశించును. బృంహణమునకై స్నిగ్ధమునే యుపయోగించునెడ కఫము విజృంభించును; కావున కఫహరమగు రూక్షౌషధము నుపయోగించి పిదప బృంహణమగు స్నిగ్ధౌషధము నుపయోగించుచు అగ్నిని దీపింపజేయవలెనని భావము.)

మరియు నట్టి కఫాధికకృశావస్థనుండు గ్రహణీరోగికి ఆమదోషమును పరీక్షించి అగ్నిదీపనములగు పంచకోలాది యుక్తమగు ఘృతమును దీపనమునకై యుపయోగింప నగును.

మరియు పిత్త మధికమై యగ్ని మందగించి యుండు గ్రహణీరోగికి మధుర రసంబును తిక్తరసంబును కల దీపనీయౌషధములచే నగ్నిని దీపింపజేయవలెను.

మరియు గ్రహణీరోగమున వాతము మిక్కుటముగ ప్రకోపమునొంది యగ్ని మందగించి యున్నచో స్నేహ-అమ్ల-లవణయుక్తమగు దీపనౌషధమును సిద్ధముచేసి యుపయోగింపనగును. పైజెప్పినరీతిగ నాయాయవస్థాభేదములను గుర్తించి తత్తదనుగుణముగ నౌషధాహారాదుల నుపయోగించునెడ జాఠరాగ్ని (యుక్తములగుసమిధలచే మందీభూతమగు బాహ్యాగ్ని రాజి జ్వలించునట్లు) నానాట క్రమక్రమముగ దీపించి దృఢమగును.

అగ్నిసందీపనములలో ఘృతమునకు ప్రాశస్త్యము.

మూ. స్నేహమేవ పరం విద్యాత్ దుర్బలాఽనలదీపనమ్. 201
నాఽలం స్నేహసమిద్ధస్య శమాయాన్నం సుగుర్వపి,

వ్యా. మిక్కిలి బలము క్షీణించియుండు జాఠరాగ్నిని దీపింపజేయుటకు స్నేహమే (ఘృతమే) మిగుల శ్రేష్ఠమైనది. అట్టి ఘృతముచేత జ్వలింపజేయబడిన జాఠరాగ్నిని చల్లార్చుటకు మిక్కిలి గురుత్వముకల యాహారంబును సమర్థము కానోపదు. కావున ఘృతము అగ్నిదీపనమునకు మిగుల శ్రేష్ఠమైనది. (లోకమున స్నేహద్రవ్యములచే దార్ఢ్యము నొందిన బాహ్యాగ్ని యెన్ని సమిధలనైనను దహింప సమర్థమగును. అత్తెరంగుననే జాఠరాగ్నియు ఘృతముచే బలము నొందినయెడ నెట్టి గురుపదార్థములనైన పచింపనోపునని భావము). ఇచ్చట స్నేహశబ్దముచేత ఘృతము మాత్రము ప్రకరణవశముచే గ్రహింపబడును.

అపక్వపురీషపాచనమునకు ఘృతపానవిధి.

మూ. మన్దాగ్నిరవిపక్వం తు పురీషం యోఽతిసార్యతే. 202
దీపనీయౌషధైర్యుక్తాం ఘృతమాత్రాం పిబేత్తు సః,
తయా సమానః పవనః ప్రసన్నో(ప్రశాన్తో) మార్గమాశ్రి(స్థి)తః
అగ్నేస్సమీపచారిత్వాత్ ఆశు ప్రకురుతే బలం,

వ్యా. గ్రహణీరోగికి అగ్ని మందగించి దానంజేసి చక్కగ పక్వముకాని పురీషము అధికముగ (పలుచనై విరేచనరూపమున) వెడలుచున్నయెడ దీపనీయగణమున చెప్పబడిన పిప్పలి మున్నగు అగ్నిసందీపనౌషధద్రవ్యములతో గూడిన ఘృతమును మితముగ త్రాగవలెను. అట్టి ఘృతపానముచేత అగ్నిసమీపమున నుండు సమానవాతము ప్రకోపముడిగి శాంతమై తనమార్గముననే యుండి జాఠరాగ్ని సమీపమున సంచరించుచుండుటవలన నగ్నికి బలమును శీఘ్రముగ గల్గించును.

ఇచ్చట 'అవిపక్వం' అనునది పురీషమునకు విశేషణము. అగ్ని బలహీనమగుటవలన పక్వముగాక ఆమముగ నుండుపురీషము విరేచనమగునెడ దీపనీయయుక్తమైన ఘృతపానము చేయవలెనని యర్థము. దీపనీయౌషధగుణములు స్నేహమున సంక్రమించుటం జేసి యగ్నిసందీపనంబును, స్నేహభాగముచే సమానవాతశమనంబును కల్గునని భావము. సమానవాతము శాంతమై స్వమార్గముననే సంచరించుచు అగ్నిసమీపమున నుండుటం జేసి తనకు స్వభావసిద్ధమైన యగ్నిసందీపనవ్యాపారమును చేయగల్గును. అగ్నిదీప్తమై పక్వముగాని (ఆమావస్థనుండు) పురీషమును పాకమునొందించును.

(ఇచ్చట దీపనీయశబ్దముచేత షడ్విరేచనశతాశ్రితీయమున 'పిప్పలీపిప్పలీమూల ......"దీపనీయాని భవన్తి" (చ. సూ. అ. ౪. సూ, ౭౯.) అని చెప్పబడిన దీపనీయౌషధముల గ్రహించునది.)

మలబంధమునందు పంచలవణఘృతోపయోగవిధి.

మూ. కాఠిన్యాద్యః పురీషం తు కృచ్ఛ్రాన్ముఞ్చతి మానవః. 204
సఘృతం లవణైర్యుక్తం నరోఽన్నావగ్రహం పిబేత్,
రౌక్ష్యాన్మన్దే పిబేత్సర్పిః తైలం వా దీపనైర్యుతమ్. 205

వ్యా. మరియు గ్రహణీరోగికి మలము మిగుల కఠినముగ నుండుటవలన మిక్కిలి కష్టముచే వెడలుచున్నయెడ పంచలవణముల జేర్చి పక్వముచేయబడిన ఘృతమును అన్నము మున్నగునాహారమున కూడ చేర్చి భుజింపనగును. (లవణముల జేర్చి పక్వముచేయబడిన ఘృతమును భోజనసమయమున నన్నముతో కూడ చేర్చి భుజింపవలెనని యర్థము.)

మరియు రూక్షగుణసంబంధముచే నగ్ని మందగించి యున్నయెడ దీపనీయములగు పిప్పలి శుంఠి మున్నగు ద్రవ్యముల జేర్చి సిద్ధము చేయబడిన ఘృతమునైనను తైలము నైనను త్రాగించవలెను.

స్నేహాధిక్యమున గల్గిన యగ్నిమాంద్యచికిత్స.

మూ. అతిస్నేహాత్తు మన్దేఽగ్నౌ చూర్ణారిష్టాసవా హితాః,

వ్యా. మిక్కిలి స్నేహముచే గల్గిన యగ్నిమాంద్యమున క్షారాదిచూర్ణములును అరిష్టములును ఆసవములును మిక్కిలి హితకరములగును.

ఉదావర్తజమందాగ్నిచికిత్స.

మూ. భిన్నే గుదోపలేపాత్తు మలే తైలసురాసవాః. 206
ఉదావర్తాత్తు మన్దేఽగ్నౌ నిరూహాః స్నేహవస్తయః,

వ్యా. గుదస్థానమున (శౌచము చక్కగ చేయకుండుటవలన) మలము చిక్కసడలి వెడలుచున్నయెడ తైలంబులును సురామద్యంబును ఆసవంబులును హితకరములు. మరియు నుదావర్తముచే నగ్ని మందగించి యున్నయెడ నిరూహవస్తులును స్నేహవస్తులును హితకరములు.

దోషవృద్ధిచే గల్గిన యగ్నిమాంద్యమునకు చికిత్స.

మూ. దోషవృద్ధ్యా తు మన్దేఽగ్నౌ శుద్ధో దోషవిధిం చరేత్. 207

వ్యా. వాతాదిదోషములు మిక్కిలి వృద్ధినందుటవలన కల్గిన మందాగ్నియందు ఆయాదోషానుసారముగ వమనవిరేచనాది శోధనములచే కోష్ఠమును శుద్ధముగ జేసి, పిదప నేదోషమువలన నగ్ని మందగించినదియో ఆదోషశామకముగ జెప్పబడిన చికిత్సావిధానము చేయవలెను.

వ్యాధివిశేషమున కల్గిన యగ్నిమాంద్యచికిత్స.

మూ. వ్యాధియుక్తస్య మన్దేఽగ్నౌ (తు) సర్పిరేవాగ్నిదీపనమ్,

వ్యా. ఇతరవ్యాధులచే పీడింపబడునప్పుడు అగ్ని మందగించి యున్నయెడ అగ్ని దీపనమునకు నేతినే యుపయోగించవలెను. (ఇచ్చట "వ్యాధియుక్తస్య" అనుదానికి బదులు "వ్యాధిముక్తస్య" అని వాగ్భటాచార్యులు చెప్పిరి. జ్వరాదిరోగవిముక్తునకు అగ్నిమాంద్యము కల్గినయెడ ఘృతపానమే యగ్నిదీపనమునకు హితముకాని వేరొండువిధమగు చికిత్స యుక్తము కాదని యర్థము.)

ఉపవాసముచే గల్గిన యగ్నిమాంద్యచికిత్స.

మూ. ఉపవాసాచ్చ మన్దేఽగ్నౌ యవాగూభిః పిబేత్ ఘృతమ్. 208
అన్నావపీడితం బల్యం దీపనం బృంహణం చ తత్,

వ్యా. ఉపవాస ముండుటచే జాఠరాగ్ని మందగించినయెడ నేతిని యవాగువులతో కలిపి భోజనమధ్యకాలమున త్రాగవలెను. అట్లు భోజనమధ్యమున ఘృతపానము చేసినచో నయ్యది బలకరంబును దీపనంబును బృంహణంబును నగును.

దీర్ఘకాలముగ ననుసరించిన యగ్నిమాంద్యచికిత్స.

మూ. దీర్ఘకాలప్రసఙ్గాత్తు క్షామక్షీణకృశాన్నరాన్. 209
ప్రసహానాం రసైః సామ్లైః భోజయేత్ పిశితాశినాం,
లఘుతీక్ష్ణోష్ణశోధిత్వాత్ దీపయన్త్యాశు తేఽనలమ్. 210
మాంసోపచితమాంసత్వాత్ తథాశుతరబృంహణం,

వ్యా. అగ్నిమాంద్యము చిరకాలమునుండి యనుసరించి యుండుటవలన (దానంజేసి యాహారరసము జీర్ణమై శరీరమునందు చక్కగ వ్యాపించక) బలహీనంబును కృశత్వంబును ధాతుక్షయంబును కలవారికి మాంసమును బలాత్కారముగ నాహారము చేయు జంతువుల మాంసరసములను (దానిమ్మపండ్లు మున్నగువానిరసముచే) పులుపు కల్గించి సంస్కరించి యామాంసరసముతో తేలికగ జీర్ణమగు నాహారమును భుజింపనగును. అట్టి ప్రసహాజంతువుల మాంసరసము తీక్ష్ణ-ఉష్ణగుణములును శోధనస్వభావంబును కల్గి యుండుటంజేసి శీఘ్రముగ జాఠరాగ్నిని దీపింపజేయును. మాంసాహారముచే వృద్ధినొందిన మాంసముతో కూడి శరీరము కల్గియుండుటవలన, కృశించినశరీరమును అతిశీఘ్రముగ పుష్టినందించును; (కావున మాంసమును తినుస్వభావముకలజంతువుల మాంసరసమును ఆహారముతో చేర్చి భుజింపవలెనని భావము.)

అభోజన-అతిభోజనములచే నగ్నిమాంద్యము కల్గువిధము.

మూ. నాఽభోజనేన కాయాగ్నిః దీప్యతే, నాఽతిభోజనాత్. 211
యథా నిరిన్ధనో వహ్నిః అల్పో వాఽతీన్ధనావృతః,

వ్యా. లోకమున బాహ్యాగ్ని ప్రబలముగ నున్నను దానిని జ్వలింపజేయుటకు కట్టెలు లేకున్నయెడ తనంతటనే చల్లారును. అగ్ని స్వల్పముగ నున్నయెడ దానిపై మితిమీరిన కట్టెల నుంచినయెడ ఆకట్టెలను దహింపజాలక బొత్తుగ చల్లారును. అత్తెరంగుననే జాఠరాగ్ని బలవత్తరముగ నున్నను దానికి ఆహారసంబంధము లేక భోజనమును మానినచో చల్లారును. లేక జాఠరాగ్ని అల్పబలముగ నున్నతరి ఆహారమును మిక్కుటముగ జేసినను అట్టి యాహారమును జీర్ణింపనేరక బొత్తుగ నశించును. (ఇత్తెరంగునన భోజనాఽతిభోజనములు అగ్ని నాశమునకు హేతువులగును.)

ఇచ్చట అభోజశబ్దముచేత భోజనము లేకుంటయు స్వల్పభోజనంబును గ్రహింపబడును. కావున అల్పభోజనంబును అగ్నిమాంద్యమునకు కారణమని యెరుంగునది.

అగ్నివృద్ధికి తగునట్లు ఆహారవిధి.

మూ. స్నేహాన్నవిధిభిశ్చిత్రైః (స్నేహాన్నపానైర్వివిధైః) చూర్ణాఽరిష్ట
సురాసవైః. సమ్యక్ప్రయుక్తైః భిషజా బలమగ్నేః ప్రవర్ధతే,
యథా హి సారదార్వగ్నిః స్థిరః సంతిష్ఠతే చిరమ్. 213
స్నేహాన్నవిధిభిస్తద్వత్ అన్తరగ్నిర్భవేత్ స్థిరః,
హితం జీర్ణే మితం చాశ్నన్ చిరమారోగ్యమశ్నుతే. 214
అవైషమ్యేణ ధాతూనాం అగ్నివృద్ధౌ యతేత నా,

వ్యా. స్నేహము (నెయ్యి)ను జేర్చి పలుతెరంగుల సంస్కరింపబడిన నానావిధాన్నపానములను చూర్ణములను ఆసవారిష్టములను బలాద్యనుసారముగను యుక్తియుక్తముగను వైద్యుడుపయోగించినచో జాఠరాగ్ని వ్యత్యయము లేక చక్కగ వృద్ధి నందును. లోకమున మంచి చేవగల్గిన చింతకట్టెలు చంద్రకట్టెలు మున్నగుసారవంతములైనవాని నాశ్రయించి జ్వలించుచుండు అగ్ని బలిష్ఠమై కొంచెమున చల్లారక దృఢముగ చాలకాలమువరకు నిలచి కట్టెల నన్నిటిని దహించుచుండును కదా? ఆవిధముగనే నెయ్యిమున్నగు స్నేహద్రవ్యములతో కూడి విధ్యుక్తప్రకారము సంస్కరించి సిద్ధముచేయబడిన యన్నపానాదులును ఆచరించినయెడ కాయాగ్నియు దృఢమై చాలకాలమువరకును ఆహారపదార్థముల పాకమునొందించుచు స్థిరముగ నుండును.

కావున హితంబును యుక్తమైన పరిమితి కల్గినదియు నగునాహారమును భుజించిన యెడ చిరకాలమువరకును ధాతువైషమ్యము లేక (ఆహారసంబంధములగు రోగముల పాల్పడక) ఆరోగ్యము నొందగల్గును. కావున ధాతువైషమ్యము లేక జాఠరాగ్ని వృద్ధి నందించుటకై మనుజుడు ఎల్లపుడును పూనికతో యత్నపరుడుగ నుండవలెను. (హిత మితాహారసేవనమువలన, ఒకవేళ కాలవైపరీత్యాదిజన్యరోగములు సంభవించునేమో కాని, ఆహారసంబంధవ్యాధులు కల్గవని ముఖ్యభావము.)

జాఠరాగ్ని భేదములు, అందు సమలక్షణము.

మూ. సమైర్దోషైస్సమో మధ్యే దేహస్యోష్మాఽగ్నిసంజ్ఞితః 215
పచత్యన్నం తదారోగ్యపుష్ట్యాయుర్బలవృద్ధయే.

వ్యా. వాతపిత్తకఫములను మూడుదోషములును న్యూనాతిరేకములు లేక వాని వానికి నియతమైన పరిస్థితి నుండునపుడు జాఠరాగ్నియు సమస్థితి నుండును. ఇదియే సమాగ్ని. సమస్థితి నున్న యాందోషములచే శరీరమధ్యమున కల్గిన యూష్మము అగ్ని యని చెప్పబడును. అట్టి సమాగ్ని భుజింపబడిన యాహారమును శరీరారోగ్యమునకును పుష్టికిని ఆయువునకును బలమునకును వృద్ధి కల్గించుటకై పచించును. (సమాగ్నిచే నాహారము సమముగ పక్వమై యట్టియాహారసారము శరీరమున వ్యాపించుటవలన ధాతుసారరూపమైన యారోగ్యంబును, పుష్టి-ఆయుః-బలములకు నానాట వృద్ధియు కల్గునని భావము.)

మంద-తీక్ష్ణ-విషమాగ్నిలక్షణములు.

మూ. దోషైర్మన్దోఽతివృద్ధో వా విషమైర్జనయేద్గదాన్. 216
వాచ్యం మన్దస్య తత్రోక్తం అతివృద్ధస్య వక్ష్యతే,

వ్యా. కఫపిత్త-వాతదోషములు విషమములైనయెడ వానిచే మంద-తీక్ష్ణ-విషమాగ్నులు వరుసగ నేర్పడును (కఫము విషమమై వృద్ధినందినచో మందాగ్నియు, పిత్త వృద్ధిచే తీక్ష్ణాగ్నియు, వాతవృద్ధిచే విషమాగ్నియు కల్గునని భావము.) పైజెప్పిన మూడు విధములైన యగ్నులలో మందాగ్ని నుద్దేశించి చెప్పవలసిన చికిత్సావిధానమంతయు చెప్పబడినది. ఇక నీక్రింద తీక్ష్ణాగ్ని నుద్దేశించి చికిత్సావిధానము చెప్పబడును.

అత్యగ్నియొక్క చికిత్సాక్రమము. అందు శమనోపాయములు.

మూ. నరే క్షీణకఫే పిత్తం కుపితం మారుతాఽనుగమ్. 217
స్వోష్మణా పావకస్థానే బలమగ్నేః ప్రయచ్ఛతి,

తదా లబ్ధబలో దేహే విరూక్షే సానిలోఽనలః. 218
పరిభూయ పచత్యన్నం తైక్ష్ణ్యాదాశు ముహుర్ముహుః,
పక్త్వాఽన్నం స తతో ధాతూన్ శోణితాదీన్ పచత్యపి. 219
తతో దౌర్బల్యమాతఙ్కాన్ మృత్యుం చోపనయేన్నరం,
భుక్తేఽన్నే లభతే శాన్తిం జీర్ణమాత్రే ప్రతామ్యతి. 220
తృట్ శ్వాసదాహమూర్ఛాద్యాః వ్యాధయోఽత్యగ్నిసమ్భవాః,

వ్యా. మనుజులకు కఫము క్షీణించి యున్నపుడు పిత్తము ప్రకోపమునొంది జాఠరాగ్ని సమీపవర్తియగును. వాతముతో కలిసి తనయందలి వేడిమిచేత జాఠరాగ్నికి స్థానమయిన ఆమాశయమునందలి అగ్నికి (పాచకాగ్నికి) అధికమైన బలమును కల్గించును. అట్టియెడ పిత్తముయొక్క యూష్ణముచేతను సమానవాతప్రేరణచేతను మిక్కిలి బలాధిక్యమునొందిన పాచకాగ్ని రూక్షమయినదేహమునందలి భుజింపబడిన యాహారము కొంచెమైనను లక్ష్యపెట్టక తనయందలి తీక్ష్ణగుణముచేత యెట్టియాహారమునైనను నతిశీఘ్రముగ మాటిమాటికి పచింపజేయుచుండును. అట్లు పచింపజేయుచు అంతట నిలువక అన్నము (ఆహారము) పచించిన వెంటనే రక్తాదిధాతువులను కూడ వరుసగ పచించును. అట్టి ధాతుపాకమువలన మనుజుడు చాల బలహీనతనొంది పలు తెరంగులైన (ధాతుక్షయమునకు సంబంధించిన) రోగములను పొంది తుదకు మృత్యువువాత బడును. అట్టి పరిస్థితియందు భుజించినవెంటనే మనుజుడు కొంచెము శాంతినొందును. అన్నము జీర్ణించిన వెంటనే మిక్కిలి బడలికనొందును. దానంజేసి దప్పి, శ్వాసము, తాపము, మూర్ఛ, మొదలగువ్యాధులు అట్టి యత్యగ్నివలన సంభవించును. (ఇదియే అత్యగ్ని, తీక్ష్ణాగ్ని, భస్మకాగ్ని యనియు చెప్పబడును.)

అత్యగ్నిశామకాహారాద్యుపచారములు.

మూ. తమత్యగ్నిం గురుస్నిగ్ధశీతైర్మధురవిజ్జలైః. 221
అన్నపానైర్నయేచ్ఛాన్తిం దీప్తమగ్నిమివాంబుభిః,

వ్యా. లోకమున మిక్కిలి తీవ్రముగ జ్వలించు అగ్నిని నీళ్లచేత శమింపజేయునట్లు గురుస్నిగ్ధగుణములును, శీతవీర్యంబులును, మధురరసంబును కల్గి ద్రవరూపములయిన యన్నపానముల నుపయోగించి పైజెప్పినతీక్ష్ణాగ్నిని శాంతినొందించనగును.

మూ. ముహుర్ముహురజీర్ణేఽపి భోజ్యాన్యస్యోపహారయేత్. 222
నిరిన్ధనోఽన్తరం లబ్ధ్వా యథైనం న విపాదయేత్,

పాయసం కృసరాం స్నిగ్ధం పైష్టికం గుడవైకృతమ్. 223
అదాత్తథౌదకానూపపిశితాని ఘృతాని చ,
మత్స్యాన్విశేషతః శ్లక్ష్ణాన్ స్థిరతోయచరాంస్తథా. 224
ఆవికం చ ఘృతం మాంసమద్యాదత్యగ్నినాశనమ్ (రాబలం),

వ్యా. పైజెప్పిన తీక్ష్ణాగ్ని గలమనుజునకు జాఠరాగ్ని ఆహారములేక సమయమ వేచియుండి రక్తాదిధాతువులను పాకమునొందించక యుండునట్లు, వానికి భుజించిన యాహారము పూర్తిగ జీర్ణము కాకముందే మాటిమాటికి భోజ్యపదార్థములను తినిపించ వలయును. మరియు పాయసము, కృసరము (పెసరపప్పు, నెయ్యి చేర్చి పక్వముచేసి చేయబడిన యన్నము.) నేతిలో పక్వముచేయబడిన పిండివంటకము, బెల్లము చేర్చి చేయబడిన భక్ష్యాదులు, చక్కగ బలిసి యుదకమునందును జలప్రాంతమునందును సంచ రించుచుండు జంతువులమాంసములు, మత్స్యములు, నిల్కడగ నిలచియుండు సరస్సుల మున్నగువానియందు సంచరించుచు మిక్కిలి కోమలములయిన జలజంతువుమాంసము చక్కగ బలిసిన పొట్టేలుమాంసము వీని నన్నిటిని యథాసంభవముగ అత్యగ్నితీక్ష్ణ శమించుటకై భుజింపనగును. (అత్యగ్నికలవాడు శరీరమున బలమువచ్చునందాక పైజెప్పి యాహారాద్యుపచారములను చేసికొనవలయును.) ఇచ్చట నిల్కడగనుండు జలముననుండు జంతువులు నిర్వ్యాపారముగ నుండుటంజేసి మిక్కిలి గురుత్వము కల్గి యుండునని యుద్దేశించి "స్థిరతోయచరాన్" అని చెప్పబడినది.

అత్యగ్నియందు యవాగూమున్నగుపానీయములు.

మూ. యవాగూం సమధూచ్ఛిష్టాం ఘృతం వా క్షుధితః పిబేత్. 225
గోధూమచూర్ణమంథం వా వ్యథయిత్వా శిరాం పిబేత్,
పయో వా శర్కరా సర్పిర్జీవనీయౌషధైః శృతమ్. 226
ఫలానాం తైలయోనీనామ్మృత్రుంచాశ్చ సశర్కరాః,
మార్దవం జనయన్త్యగ్నేః స్నిగ్ధా మాంసరసాస్తథా. 227
పిబేచ్ఛీతాంబునా సర్పిః మధూచ్ఛిష్టేన సంయుతం,
గోధూమచూర్ణం పయసా ససర్పిష్కం పిబేన్నరః. 228

వ్యా. తీక్ష్ణాగ్నికలవానికి ఆకలి తీవ్రముగ నున్నపుడు యవాగువునందు తేనెమైన మును కలిపి త్రాగించవలెను. లేక నేతిని త్రాగించవలెను. మరియు వానికి సిరావ్యధనమ చేసి గోధుమలను వేయించి పిండిచేసి అందు నెయ్యి కలిపి నీళ్లనుచేర్చి కొంచెము పలుచగ

చేసిన మంథమును త్రాగింపనగును. పాలయందు చక్కెరను నేతిని జీవనీయౌషధములను చేర్చి కాచి త్రాగవలెను. మరియు చమురుకలనువ్వులు మినుములు మున్నగువానిని రాతిమీద మెత్తగ నూరి చక్కెరకూడ చేర్చి ముద్దలుచేసి పక్వముచేసిన నయ్యది 'మృత్కుల్మాష, ఉత్కుల్మాష' అని చెప్పబడును. అట్టి భక్ష్యవిశేషముల నుపయోగించినయెడ జాఠరాగ్ని మార్దవమునొందును. లేక మాంసరసములయందు నేతిని కలిపి త్రాగినను అగ్ని మార్దవమును నొందును. లేక నేతిలో తేనెమైనమును కలిపి చల్లని నీళ్లతో కలిపి త్రాగవలెను. లేక గోధుమలపిండిని నేతిని పాలలో కలిపి త్రాగవలెను. (పైజెప్పిన యవాగ్వాదులను సాత్మ్యానుసారముగ నుపయోగించినచో అగ్నితీక్ష్ణత నుడిగి సమస్థితినందునని భావము.)

తీక్ష్ణాగ్నిశామక త్రిస్నేహోపయోగము.

మూ. ఆనూపరససిద్ధాన్ వా త్రీన్ స్నేహాన్ తైలవర్జితాన్,
పయసా సమ్మితం చాపి ఘనం త్రిస్నేహసంయుతమ్. 229

వ్యా. ఘృతము, తైలము (నువ్వులనూనె), వస (మాంసస్నేహము), మజ్జ (ఎముకలలోనుండు క్రొవ్వు), ఈనాల్గును స్నేహచతుష్టయము, అందు నూనెను వదలి తక్కిన ఘృత-వసా-మజ్జలను మూడుస్నేహములను అనూపజంతువులమాంసరసమును జేర్చి పక్వముచేసి త్రాగినను తీక్ష్ణాగ్నివేగము తగ్గును. మరియు పైజెప్పిన స్నేహముల మూటిని పెరుగున జేర్చి అందు పాలనుకూడ కలిపి త్రాగినను తీక్ష్ణాగ్ని శమించును.

తీక్ష్ణాగ్నిశామక స్తన్యోపయోగము.

మూ. నారీస్తన్యేన సంయుక్తాం పిబేదౌదుమ్బరీం త్వచం,
తాభ్యాం వా పాయసం సిద్ధం అద్యాదత్యగ్నిశాన్తయే. 230

వ్యా. అత్తిపట్టను చూర్ణము చేసి చనుబాలలో కలిపియైనను, చనుబాలను అత్తిపట్ట చూర్ణమును కలిపి సిద్ధముచేయబడిన పాయసమునైనను త్రాగినయెడ తీక్ష్ణాగ్ని శమించును. (ఇంతదనుక పైజెప్పినవిధానమంతయు తీక్ష్ణాగ్నికి శమనచికిత్స యని యెరుంగునది.)

తీక్ష్ణాగ్నియందు పిత్తశామకవిరేచనవిధి.

మూ. శ్యామాత్రివృద్విపక్వం వా పయో దద్యాద్విరేచనం,
అసకృత్పిత్తశాన్త్యర్థం పాయసప్రతిభోజనమ్. 231
ప్రసమీక్ష్య భిషక్ ప్రాజ్ఞః తస్మై దద్యాత్ విధానవిత్,

వ్యా. నల్లతెగడను తెల్లతెగడను చేర్చి పక్వముచేయబడినపాలను విరేచనము నకైయిప్పించి పాయసమును ఆహారముగ నిడినచో తీక్ష్ణాగ్నియందు పిత్తము శమించును,

ఇట్టివిరేచనమును అప్పుడప్పుడును పరిస్థితిని చక్కగ గమనించి తీక్ష్ణాగ్నికలవానికి తత్తదనుగుణముగ యుక్తియుక్తముగ నుపయోగింపదగును.

తీక్ష్ణాగ్నికి హితకరమైన విధానము.

మూ. యత్కించిన్మధురం మేధ్యం శ్లేష్మలం గురుభోజనమ్. 232
సర్వం తదత్యగ్నిహితం, భుక్త్వా ప్రస్వపనం దివా,

వ్యా. మధురరసంబును, మేదస్సును వృద్ధినందించునదియు, కఫమును వృద్ధినందించునదియు, గురుత్వము కల్గినదియు,నగు భోజనపదార్థ మెద్దియైనను అవియన్నియు తీక్ష్ణాగ్నికలవానికి మిక్కిలి హితకరము. మరియు భుజించినవెంటనే పగలు నిదురించుటయు చాల హితకరము.

మూ. మేధ్యాన్యన్నాని యోఽత్త్యగ్నౌ అప్రతాన్తః(శాన్తః)సమశ్నుతే.
న తన్నిమిత్తం వ్యసనం; లభతే పుష్టిమేవ చ,

వ్యా. తీక్ష్ణాగ్ని కలమనుజుడు తీవ్రమైన బడలిక .కలుగకమునుపే మేదస్సుకు హితకరములగు నన్నములను భుజించినయెడ, అట్టివానికి అత్యగ్నికి సంబంధించిన కష్టమును (మరణమును) ఒకప్పుడు పొందజాలడు. మరియు నట్టి మేదోవృద్ధికరములగు నాహారములవలన మిక్కిలి పుష్టినే పొందగలడు. (తీక్ష్ణాగ్నియందు ఆహారమును పూర్తిగ జీర్ణింపజేసి అగ్ని తన దీప్తిప్రకర్షముచే బడలిక కల్గించకమునుపే మేదోవర్ధకములగు నాహారముల భుజించినయెడ, అట్టి తీక్ష్ణాగ్ని యపకారమును జేయకుండుటయే కాక మిక్కిలి పుష్టిని కల్గించి యుపకారకమే యగుననిభావము.) ఇచ్చట "యోఽత్త్యగ్నౌ" అనుచోట "యః, అత్తి, అగ్నౌ" అని విభాగము. "యః, అగ్నౌ, అప్రతాన్తః, మేధ్యాని అన్నాని, అత్తి; (సః) తన్నిమిత్తం=తీక్ష్ణాగ్నినిమిత్తం, వ్యసనం, న అశ్నుతే; పుష్టిమేవ లభతే" అని సమన్వయము నెరుంగునది.

సమాగ్నిగుణములు.

మూ. కఫే వృద్ధే జితే పిత్తే మారుతే చాఽనలస్సమః. 234
సమధాతోః పచత్యన్నం పుష్ట్యాయుర్బలవృద్ధయే,

వ్యా. పైజెప్పిన మేధ్యాద్యాహారమువలన క్షీణించినకఫము వృద్ధినందును, ప్రకుపితమైన పిత్తము తీవ్రతనుడుగును. పిత్తమునకు సహకారియగు వాతంబును సమస్థితి నుండును. ఇత్తెరంగున వాతపిత్తకఫములు మూడును సమస్థితినొందినపుడు జాఠరానలంబును తీవ్రత నుడిగి సమస్థితి నందును. అట్టియెడ ధాతువులును సమత్వము నొందును.

అట్టి సమాగ్ని మనుజునకు పుష్టిని ఆయువును బలమును వృద్ధినొందించునిమిత్తము ఆహారమును చక్కగ పచింపజేయును.

సమశన-విషమాశన-అధ్యశనములస్వరూపము.

భవన్తి చాత్ర:—

మూ॥ పథ్యాఽపథ్యమిహైకత్ర భుక్తం సమశనం మతమ్. 235
విషమం బహు వాల్పం వాఽప్యప్రాప్తాఽతీతకాలయోః,
భుక్తం పూర్వాన్న శేషే తు పునరధ్యశనం మతమ్. 236
త్రీణ్యప్యేతాని మృత్యుం వా ఘోరాన్ వ్యాధీన్ సృజన్తి వా,

వ్యా॥ పథ్యమైన యన్నమును పథ్యము కాని యన్నమును ఒకటిగ జేర్చి (యేక కాలమున) భుజించిన నయ్యది సమశన మనబడును. (ఎఱ్ఱపరిబియ్యపుటన్నము పథ్యము, యవకాన్నము అపథ్యము, ఈరెండిటి నొకటిగ కలిపి భుజించిన నయ్యది సమశనము. ఇత్తెరంగుననే సమశనోదాహరణముల నెరుంగునది.)

మరియు తనకు వలసిన ప్రమాణమునకన్న నధికముగ నైనను తక్కువగనైనను భుజించినను, భోజనమునకు నియమితకాలమునకు ముందుగనైనను, కాలము నతిక్రమించియైనను (కాలనియతిలేక) భుజించిన నయ్యది విషమాశన మనబడును. ముందు భుజించినయన్నము పూర్తిగ జీర్ణము కాక శేషించి యున్నపుడు మరల భుజించిన నయ్యది అధ్యశన మనబడును. ఈమూడువిధములైన యశనములును మృత్యువు నొందించును, లేక క్రూరములగు నజీర్ణాదిరోగములనైన కల్గించును. (ఇచ్చట "ప్రసృష్టే విణ్మూత్రే......కాలసహిమతః." (అ. హృ. సూ. అ. ౮) అని వాగ్భటులు చెప్పిన భోజనకాలము నెరుంగునది.)

మూ॥ ప్రాతరాశే త్వజీర్ణేఽపి సాయమాశో న దుష్యతి. 237
దివా ప్రబుధ్యతేఽర్కేణ హృదయం పుణ్డరీకవత్,
తస్మిన్ విబుద్ధే స్రోతాంసి స్ఫుటత్వం యాన్తి సర్వశః. 238
వ్యాయామాచ్చ విహారాచ్చ విక్షిప్తత్వాచ్చ చేతసః,
న క్లేదముపగచ్ఛన్తి దివా తేనాఽస్య ధాతవః. 239
అక్లిన్నేష్వన్నమాసిక్తం అన్యత్రైషు న దుష్యతి,
అవిదగ్ధ ఇవ క్షీరే క్షీరమన్యద్విమిశ్రితమ్. 240
నైవ దూష్యతి తేనైవ సమం సమ్పద్యతే యథా,

రాత్రౌ తు హృదయే మ్లానే సంవృతేష్వయనేషు చ. 2
యాన్తి కోష్ఠే పరిక్లేదం సంవృతే దేహధాతవః,
క్లిన్నేష్వన్యదపక్వేషు తేష్వాసిక్తం ప్రదుష్యతి. 2
విదగ్ధేషు పయస్స్వన్యత్ పయస్తప్తమివార్పితం,
నైశేష్వాహారజాతేషు నావిపక్వేషు బుద్ధిమాన్. 2
తస్మాదన్యత్సమశ్నీయాత్ పాలయిష్యన్ బలాయుషీ,

వ్యా. ఉదయమున భుజింపబడిన యాహారము జీర్ణము గాకున్నను సాయంకాల
భోజనముచేయుట దోషావహము కాదు. ఏలయన:—మనుజులహృదయకమల
పగటియందు (తామరకమలము సూర్యరశ్మిచే వికసించి యుండువిధముగ) వికసిం
యుండును. హృదయము వికాసము నొందినపుడు దాని నాశ్రయించిన రసవహస్రో
తస్సు లన్నియు వివృతములై మార్గమున కడ్డులేక శరీరమునందెల్ల ధారాళముగ రసము
వ్యాపింపజేయుచుండును. మరియు పగటియందు మనుజులు వారిపనుల నిర్వర్తిం
వ్యాయామము కల్గియుండుటవలనను, అంగవిక్షేపణాదివ్యాపారములు కల్గియుండు
వలనను, మనస్సు తన వృత్తివ్యాపారములయందు వ్యాపించి యుండుటవలనను ధా
వులయందు ద్రవ మధికముగ లేక యుండును. అట్టియెడ (పాలు చక్కగ కాగకుం
నపుడు వేరుపాలను దానిలో కలిపిన నయ్యది యాపాలతో నేకీభవించి చెడకయుం
విధముగ) ధాతువులు వివృతములై యుండుతరి సాయంకాలమున (రాత్రియందు మ
భుజించినను (అట్టి యాహారము ముందటియాహారశేషముతో గూడి జీర్ణము కాగల
కావున) చెరుపు లేదు.

మరియు రాత్రియందు హృదయకమలము (తామరపువ్వుబోలె) ముకుళిం
యుండును. దానంజేసి స్రోతోమార్గములును మూసికొనియుండును. కోష్ఠంబును సంవృ
ముగనే యుండును. దానంజేసి రసాదిధాతుసంచారమార్గంబులును ముకుళిం
యుండును. అట్టియపక్వాహారరసముతో కూడినధాతువులకు ఇతరాహారసంబంధ
కల్గినయెడ, (కొంచెము వెచ్చబడి పూర్తిగ పక్వముకాని పాలయందు వేరుపాల
చేర్చినయెడ నయ్యది చెడువిధముగ) జీర్ణము గాక దూషితమగును. కావున రా
భుజింపబడిన యాహారము చక్కగ (పూర్తిగ) పక్వము గాకుండునపుడు మరల భుజిం
దగదు. కావున అగ్నిబలము ఆయువును కాపాడుకొన దలచిన మానవులు ఈనియ
మును గమనించి యాహారమును భుజింపవలెను. (భుజింపబడినయాహారము పక్వ
గాకుండునపుడు మరల భుజించుట యధ్యశనమని "భుక్తం పూర్వాన్నశేషే తు పునర

శనం మతమ్" అనువాక్యముచే నధ్యశనస్వరూపము పైనసామాన్యముగ చెప్పబడినది. పగటి యందు భుజింపబడిన యాహారము పూర్తిగ పక్వముగాక శేషించియున్నను రాత్రిభోజనము దోషావహము కాదనియు, రాత్రి భుజింపబడిన యాహారము శేషించి పూర్తిగ జీర్ణముకానియెడ మరల భుజించుట తప్పనియు "ప్రాతరాశేఽప్యజీర్ణే తు" అని యుపక్రమించి సదృష్టాంతముగ నియమింపబడినదని ఫలితార్థము నెరుంగునది.)

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః —

మూ. అన్తరగ్నిగుణా దేహం యథా ధారయతే చ సః. 244
యథాన్నం పచ్యతే యాంశ్చ యథాహారః కరోత్యపి,
యేఽగ్నయో, యాంశ్చ పుష్యన్తి యావన్తో యే పచన్తి యా.
రసాదీనాం క్రమోత్పత్తిః మలానాం తేభ్య ఏవ చ,
వృష్యాణామాశుకృద్ధేతుః ధాతుకాలోద్భవక్రమః. 246
రోగైకదేశకృద్ధేతుః, అన్తరగ్నిర్యథాఽధికః,
ప్రదుష్యతి యథా, దుష్టః యాన్ రోగాన్ జనయత్యపి. 247
గ్రహణీయా, యథాయచ్చ (సమాసాచ్చ) గ్రహణీదోషలక్షణం,
పూర్వరూపం, పృథక్చైవ వ్యఞ్జనం సచికిత్సితమ్. 248
చతుర్విధస్య నిర్దిష్టం, యథా చావస్థికీ క్రియా,
జాయతే చ యథాఽత్యగ్నిః, యచ్చ తస్య చికిత్సితమ్. 249
ఉక్తవానిహ తత్సర్వం గ్రహణీదోషకే మునిః,

వ్యా. జాఠరాగ్నిగుణములును జాఠరాగ్ని దేహమును ధరించువిధమును, అయ్యది యాహారమును పచింపజేయువిధమును, ఆహారము దేనిని యెట్లు కల్గించునదియు, భూతాగ్నిభేదములును, భూతాద్యగ్నులు దేనిని పోషించునదియు, అట్టి యగ్నుల సంఖ్యయు, ఏయగ్నులు దేనిని పచించునదియు, రసాదిధాతువులయుత్పత్తిక్రమంబును, రసాదులవలనను మలములయుత్పత్తిక్రమమును, వృష్యాదిద్రవ్యములు శీఘ్రముగ ధాతుపరిణామమునకు హేతువును, ధాతుపరిణామక్రమకాలనియమమును శరీరమునం దేకదేశమున రోగము జనించుటకు కారణమును, అగ్నిభేదములలో జాఠరాగ్నిప్రాధాన్యమును, జాఠరాగ్నిదుష్టమగువిధంబును, జాఠరాగ్నిదుష్టిచే నేరోగములు జనించునదియు,

గ్రహణీస్వరూపమును, గ్రహణీదోషలక్షణమును, గ్రహణీదోషపూర్వరూపంబును, గ్రహణీదోషముల నాల్గుభేదములకును వేరు వేరు లక్షణములును, వానికి వేరు వేరు చికిత్సలును, గ్రహణీదోషమున అవస్థాభేదము ననుసరించి చికిత్సావిధానమును, అత్యగ్నికల్గువిధమును, అత్యగ్నిచికిత్సాక్రమమును, ఈవిషయము లన్నియు గ్రహణీచికిత్సితమను నీయధ్యాయమున వివరించి చెప్పబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే
చికిత్సాస్థానే గ్రహణీచికిత్సితం నామ పంచదశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమునందలి గ్రహణీదోషచికిత్సితమనునది పదునైదవ యధ్యాయము సమాప్తము.

షోడశాధ్యాయము.

అవతరణిక—గ్రహణీదోషచికిత్సితాంతమున తీక్ష్ణాగ్నిస్వరూపమును జెప్పునపుడు పిత్తప్రాధాన్యము చెప్పబడినది. దానిం బోలె పాండురోగంబును పిత్తప్రధాన మగుటం జేసి గ్రహణీచికిత్సానంతరము పాండురోగచికిత్సితము చెప్పబడును.—

మూ. అథాతః పాణ్డురోగచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. గ్రహణీదోషచికిత్సితమును జెప్పినపిదప పాండురోగచికిత్సితమును అధికరించిన యధ్యాయము భగవానుడగునాత్రేయు డుపదేశించినదానికన్న న్యూనాతిరేకముకాకుండునట్లు వివరింపబడును.

ఈవ్యాధియందు హరితాదివర్ణభేదము లున్నను పాండువర్ణము ప్రధానముగ నుండుటంజేసి పాండురోగ మనబడును. ఈవిషయము సుశ్రుతమున నిట్లుచెప్పబడినది:— "సర్వేషు చైతేషు హి పాణ్డుభావః యతోఽధికోఽతః ఖలు పాణ్డురోగః" (సు. ఉ. అ. ४४.) అట్టి పాండురోగచికిత్సితమును దెల్పునధ్యాయము పాండురోగచికిత్సితమని యధ్యాయసంజ్ఞ. ఈయధ్యాయమున కామల-హలీమకము మున్నగు రోగముల చికిత్సితంబును చెప్పబడును. అవియును పాండురోగభేదములోనే చేరినవి యగుటం జేసి పాండురోగశబ్దముచేత సంగృహీతములు. లేక "పాండురోగాదీనాం చికిత్సితం-పాణ్డురోగచికిత్సితం" అను విగ్రహముచే నవియును పాండురోగశబ్దముచేతనే గ్రహింప

నగును. కావున కామలాదిచికిత్సా ప్రతిపాదనముచే ప్రతిజ్ఞాలోపము లేదని యెఱుం గునది.

పాండురోగభేదములు.

మూ. పాణ్డురోగాః స్మృతాః పఞ్చ వాతపిత్తకఫైస్త్రయః,
చతుర్థస్సన్నిపాతేన పఞ్చమో భక్షణాన్మృదః. 3

వ్యా. పాండురోగము వాత-పిత్త-కఫ-సన్నిపాతములచే వేరువేరుగ జనించుటం జేసి నాల్గుభేదములును, మృత్తును భక్షించుటచే గల్గునదియు నొకటియు జేరి యైదు భేదముల గల్గియుండును.

సూత్రస్థానమునందలి యష్టోదరీయాధ్యాయమున "పఞ్చ పాణ్డురోగా ఇతిః— వాత-పిత్త-కఫ-సన్నిపాత-మృద్భక్షణజాః" (సూ. అ. ౧౯. సూ. ౩౩.) అనువాక్యము చేతనే పాండురోగభేదము లైదని చెప్పబడినది. అయినను సుశ్రుతమున "పాణ్డ్వా మయోఽష్టార్థవిధః ప్రదిష్టః పృథక్ సమస్తైః యుగపచ్చ దోషైః" (సు. ఉ. అ. ౪౪) అని చెప్పబడిన చతుర్విధత్వమును నిరసించి పంచవిధత్వమును సూచించుటకై యిచ్చట మరల పాండురోగభేదములు పేర్కొనంబడినది. సుశ్రుతాచార్యులు మాత్రము మృద్భక్షణజమును సాన్నిపాతికమున కభిన్నతను దలచి వాతికాదిభేదముల నాల్గిటి మాత్రము చెప్పిరి. మరియు మాధవకరాది సంగ్రహగ్రంథకారులును ఈచరకమతాను సారముగనే వివరించిరి.

పాండురోగసామాన్యసంప్రాప్తి.

మూ. దోషాః పిత్తప్రధానాస్తు యస్య కుప్యన్తి ధాతుషు,
శైథిల్యం తస్య ధాతూనాం గౌరవం చోపజాయతే. 4
తతో వర్ణబలస్నేహాః యే చాన్యేఽప్యోజసో గుణాః,
వ్రజన్తి క్షయమత్యర్థం దోషదూష్యప్రదూషణాత్. 5
సోఽల్పరక్తోఽల్పమేదస్కః నిస్సారశ్శిథిలేన్ద్రియః,
వైవర్ణ్యం భజతే

వ్యా. వాత-పిత్తకఫములు పిత్తమును ప్రధానముగ జేసికొని (వానివాని ప్రకో పమునకు జెప్పినకారణములచే) ప్రకోపమునొంది ఏమనుజునిశరీరమునందలి రసరక్తాది ధాతువులయందు వ్యాపించునో ఆమనుజునకు శరీరమునందలిధాతువులు శిథిలములై (సారము లేమింజేసి) తొలుత బరువుగ నుండును. పిమ్మట పైజెప్పినరీతిగ దోషములచే

రసాది దూష్యములు (ధాతువులు) మిక్కిలి దూషితములగుటంజేసి శరీరవర్ణంబును బలంబును స్నేహాంశంబును ఓజస్సుకు సంబంధించిన దశవిధగుణంబులును మిక్కిలి క్షీణించును. అట్టిమనుజుడు రక్తంబును మేదస్సును మిక్కిలి స్వల్పముగ కలవాడై, ధాతుసారము ఇంచుకేనియు లేనివాడై చక్షురాదీంద్రియములపాటవము దక్కి శరీరమున వైవర్ణ్యము నొందును.

ఇచ్చట 'పిత్తప్రధానాః' అనుచోట పిత్తమును ప్రధానముగ జేసికొనిన వాతకఫములని యర్థము. వ్యక్తిగత బహుత్వవివక్షచే బహువచనము సంగతము. మరియు సారమనునది మనుజసామాన్యముగ త్వక్కు, రక్తము, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రము, సత్వమునని యెనిమిదివిధముల నుండును. వీనివివరణమంతయు విమానస్థానమున సారాణ్యష్టౌ పురుషాణాం బలప్రమాణవిశేషజ్ఞానార్థం ఉపదిశ్యన్తే. తద్యథా:—త్వగ్రక్తమాంసమేదోఽస్థిమజ్జశుక్రసత్వానీతి" (వి. అ. ౮. సూ. ౧౦౫) అని యుపక్రమించి వివరింపబడినవి. 'నిస్సారః' అనుపదమునకు పైజెప్పబడిన యెనిమిదివిధములైన ధాతుసారములు బొత్తుగ నశించి యుండునని యర్థము. రక్తంబును పిత్తంబును సమానజాతీయము లగుటవలన రక్తమును వృద్ధినందించవలసియున్నను రక్తోత్పాదకంబును పోషకంబునగు రసధాతువున రక్తపోషకాంశము పిత్తముచే క్షీణింపబడుటవలన రక్తమును వృద్ధినందించక క్షీణింపజేయును. మరియు పిత్తము శరీరవర్ణోత్కర్షమును కల్గించవలసియున్నను అయ్యది వికృతిజెందుటంజేసి వైవర్ణ్యమును కల్గించునని యెరుంగునది.

పాండురోగనిదానపూర్వకసంప్రాప్తి.

మూ. తస్య హేతుం శృణు సలక్షణమ్. 6
క్షారామ్లలవణాత్యుష్ణవిరుద్ధాఽసాత్మ్యభోజనాత్,
నిష్పావమాషపిణ్యాకతిలతైలనిషేవణాత్. 7
విదగ్ధేఽన్నే దివాస్వప్నాత్ వ్యాయామాత్ మైథునాత్తథా,
ప్రతికర్మర్తువైషమ్యాత్ వేగానాం చ విధారణాత్. 8
కామచిన్తాభయక్రోధశోకోపహతచేతసః,
సముదీర్ణం యదా పిత్తం హృదయే సమవస్థితమ్. 9
వాయునా బలినా క్షిప్తం సమ్ప్రాప్య ధమనీర్దశ,
ప్రపన్నం కేవలం దేహం త్వఙ్మాంసాన్తరమాశ్రితమ్. 10
ప్రదూష్య కఫవాతాసృక్ త్వఙ్మాంసాని కరోతి తత్,

పాణ్డుహారిద్రహరితాః దీర్ఘాః బహువిధాః త్వచి. 11
స పాణ్డురోగ ఇత్యుక్తః

వ్యా. పాండురోగమునకు హేతువులును లక్షణంబును నీక్రింద వివరింపబడును. క్షార-అమ్ల-లవణరసములు గల పదార్థములను మిక్కిలి వేడిగను ఉష్ణవీర్యములుగను ఉండు పదార్థములను భుజించుట, పరస్పరవిరుద్ధములుగ నుండు పదార్థముల భుజించుట, దేశకాలాదులకు సాత్మ్యములు కానిపదార్థముల భుజించుట, అనుములు ఉద్దులు తెలిక పిండి నువ్వులు నూనె వీనిని విశేషముగ నుపయోగించుట, భుజింపబడిన యన్నము విదగ్ధముగ పాకమునొందినపుడు పగటిపూట నిదురించుట, అట్టిసమయమున వ్యాయామమునైనను స్త్రీసంభోగమునైనను చేయుట, వమనాది పంచకర్మములను వానివిధి ననుసరింపక వ్యత్యస్తముగ చేసికొనుట, ఋతుచర్యాధ్యాయమున చెప్పబడిన ఆయాఋతువుల నాచరింపవలసినవిధానములకు వ్యత్యాసముగ నడుచుకొనుట, (లేక ఆయాఋతువులకు నియతములైన ఋతుధర్మములు వ్యత్యాసముగ మారియుండుట) వాతమూత్రపురీషాది వేగముల నిరోధించుట, కామము చింత భయము క్రోధము శోకము అనునీమానసిక వ్యాపారముల చేత మనస్సునకు అభిఘాతము కల్గుట, ఈకారణముల చేత పిత్తము ప్రకోపము నొంది హృదయస్థానమున జేరి, బలిష్ఠమైన వాతముచే నాకర్షింపబడి హృదయస్థానము నందలి పదిధమనుల జేరి వానిమూలమున శరీరమునందెల్ల వ్యాపించి శరీరమునందలి త్వక్కునకును మాంసమునకు మధ్యమున జేరి, కఫమును వాతమును రక్తమును చర్మమును మాంసమును చెరిచి, చర్మమున పాండువర్ణమును పసుపురంగును ఆకుపచ్చనిరంగును మున్నగు ననేకవర్ణముల గల్గించును. ఇయ్యది పాండురోగమని చెప్పబడును.

ఇచ్చట పాండుహారిద్రాదివర్ణవిశేషములు ఈవ్యాధియందు కల్గినను పాండువర్ణము ప్రధానమై యధికముగ నుండుటంజేసి పాండురోగమని చెప్పబడును. ఈవిషయమునే వాగ్భటాచార్యులు "పాణ్డుత్వం తేషు చాధికమ్, యతోఽతః పాణ్డురిత్యుక్తః సరోగః" (అ. హృ. ని. అ. ౧౩. శ్లో. 3) అని చెప్పిరి. మరియు పాండురోగమున మూడుదోషములును ప్రకోపముజెందియుండును కావున త్రిదోషజన్యము. అందు పిత్తము మాత్రము మిగుల బలిష్ఠమై తానే స్వాతంత్ర్యమును వహించి యితరదోషముల రెండిటిని కలిసికొని యీరోగమును కల్గించును. ఈవిషయమునే తంత్రకారులు "దోషాః పిత్తప్రధానాస్తు యస్య కుప్యన్తి ధాతుషు" అని యుపదేశించిరి. మరియు వాతము మిక్కిలి బలిష్ఠమై యాపిత్తమును హృదయాదిస్థానములయం దెల్ల వ్యాపింపజేయుట మున్నగు తనవ్యాపారముల మాత్రము పూర్తిగ సాగించుచు దోడ్పడునుగాని పిత్తమును బోలె పాండురోగ

మును గల్గింప పూర్ణమైనశక్తి కల్గియుండదు. కావుననే "వాయునా బలినా క్షిప్తం" అనునది సంగతమగును. ఇత్తెరంగున నీవ్యాధికి పిత్తము ముఖ్యకారణమైనను దోషహేతు విశేషములబట్టి వాతికాదిభేదములు కల్పింపబడినవి.

మరియు "హృదయేసమవస్థితమ్. వాయునాబలినాక్షిప్తం సమ్ప్రాప్య ధమనీర్దశ" అనుచోట శరీరమునందలి హృదయస్థానమున సర్వధాతుసారరూపమైన యోజస్సును వహించు పదిధమనుల జేరి దానిమూలమున సర్వశరీరమున వ్యాపించి రసాదిధాతువులను చెరచునని యర్థము. అట్టి ధమనులు అర్థేదశమహామూలీయాధ్యాయమున నీతంత్రకారులచే విస్తరముగ నిట్లు వివరింపబడినవి:—"తేన మూలేన మహతా మహామూలా మలా దశ, ఓజోవహాశ్శరీరేఽస్మిన్ విధమ్యన్తే సమన్తతః.........ధ్మానాద్ధమన్యః స్రవణాత్స్రోతాంసి సరణాత్సిరాః" (సూత్ర. అ. ౩౦. శ్లో. ౮-౧౨) ప్రకుపితమైన పిత్తము అట్టి సర్వధాతువులకు ప్రధానాశ్రయమై ప్రాణాధారమైన పదిధమనులయందును వ్యాపించి పాండురోగమును కల్గించునని ప్రకృతమూలమునకు ముఖ్యభావము.

—◎ పాండురోగపూర్వరూపములు. ◎—

మూ. తస్య లిఙ్గం భవిష్యతః,
హృదయస్పన్దనం రౌక్ష్యం స్వేదాఽభావః శ్రమస్తథా. 12

వ్యా. పాండురోగము జనించుటకు ముందు రొమ్ము అదరును. చర్మము జిడ్డులేక రూక్షముగ నుండును. చెమటబట్టదు. శ్రమము కల్గును. ఇవి పాండురోగమునకు పూర్వరూపములు. (మరియు—"అరుచిః పీతమూత్రత్వం స్వేదాభావోఽల్పవహ్నితా, సాదశ్శ్రమః" (అ. హృ. ని. అ. ౧౩) అని వాగ్భటాచార్యులు చెప్పిరి కావున అరుచియు, మూత్రము పచ్చనగుటయు, అగ్నిమాంద్యంబును పాండురోగమునకు పూర్వరూపములని యెరుంగునది.)

—◎ పాండురోగసామాన్యలక్షణములు. ◎—

మూ. సమ్భూతేఽస్మిన్ భవేత్సర్వః కర్ణక్ష్వేడీ హితానలః,
దుర్బలస్సదనోఽన్నద్విట్ శ్రమభ్రమనిపీడితః. 13
గాత్రశూలజ్వరశ్వాసగౌరవాఽరుచిమాన్నరః,
మృదితైరివ గాత్రైశ్చ పీడితోన్మథితైరివ. 14
శూనాక్షికూటో హరితః శీర్ణలోమా హతప్రభః,
కోపనశ్శిశిరద్వేషీ నిద్రాళుః ష్ఠీవనోఽల్పవాక్. 15

పిణ్డికోద్వేష్టకట్యూరుపాదరుక్సదనాని చ,
భవన్త్యారోహణాయాసః (భవన్త్యారోహణాయాసైః)
విశేషశ్చాత్ర వక్ష్యతే. 16

వ్యా. పైచెప్పబడిన సంప్రాప్తిప్రకారము సంభవించిన యీపాండురోగముకల వానికి చెవులలో ధ్వని కల్గును. జాఠరాగ్ని చల్లారును. బలహీనమై శరీరము కృశించును. అన్నము పేరుచెప్పినను సహింపక ద్వేషము పుట్టును. బడలిక కల్గును. చక్రముపై నున్న వానివలె నొడలు తిరుగును. శరీరమునందెల్ల శూలనొప్పి కల్గును. జ్వరము, శ్వాసము కల్గును. శరీరము బరువుగ నుండును. ఒకవేళ నన్నమునం దభిలాష కల్గినను నోటికి రుచింపదు. అవయవము లన్నియు విరుగకొట్టినట్లులును, గట్టిగ బిగపట్టబడినవిధముగను, మెలిబెట్టినరీతిగను బాధ కల్గియుండును. రెండుకన్నులకును సంధిస్థానమున వాపు కల్గును. పచ్చనిరంగు కల్గియుండును. వెండ్రుకలూడును. శరీరకాంతి చెడును. కారణము లేకయే కోపము కల్గును. చల్లనివస్తువులయందును శీతోపచారములయందును ద్వేషము పుట్టును. నిద్ర యధికమగును. నోట జొల్లుకారును. మాటలాడుటకు శక్తి తగ్గును. పిక్కలు మెలి పెట్టినవిధముగ నొచ్చును. నడుమునందును తొడలయందును పాదములయందును నొప్పి కల్గును. ఆయవయవములన్నియు కృశించును. కొంచెము ఎత్తుగనుండు ప్రదేశమున కెక్క వలెనన్న మిగుల నాయాసముగ నుండును. (ఈలక్షణములు పాండురోగము లన్నిటి యందును సామాన్యముగ నుండును.) మరియు వాతాదిపాండువులవిశేషకారణములును లక్షణంబులును ఈక్రింద చెప్పబడును. మరియు పిత్తప్రధానమైన యీరోగమున శీతాభిలాష కల్గవలసియున్నను వ్యాధిప్రభావముచే శీతద్వేషము కల్గునని యెరుంగునది).

పాండురోగవిశేషలక్షణములు, అందు వాతికపాండురోగలక్షణము.

మూ. ఆహారైరుపచారైశ్చ వాతలైః కుపితోఽనిలః,
జనయేత్ కృష్ణపాణ్డుత్వం తథా రూక్షోఽరుణాఙ్గతామ్. 17
అఙ్గమర్దం రుజం తోదం కమ్పం పార్శ్వశిరోరుజం,
వర్చశ్శోషాఽఽస్యవైరస్య శోఫానాహబలక్షయాన్. 18

వ్యా. వాతమును వృద్ధినందించు నాహారములచేతను ఉపచారములచేతను వాతము ప్రకోపమునొంది పాండురోగమును కల్గించును. అందు శరీరము నలుపుతో కూడిన పాండువర్ణముకల్గి రూక్షంబై యరుణవర్ణము కల్గియుండును. ఒడలు కట్టెలతో కొట్టి నట్లు నొప్పియు పోటును కల్గియుండును. వణకుసు ఇరుప్రక్కలయందును శిరంబునను నొప్పి కల్గును. పురీషము ద్రవము లేక శుష్కించును. నోటికి మధురాదిరసములరుచి

తెలియకుండును. శోఫము(నంజు) కల్గును. కడు పుబ్బరించును. శరీరబలము బొత్తుగ క్షీణించును. (పాండురోగసామాన్యముగ జెప్పిన కర్ణక్ష్వేడాదిలక్షణములు గాక యీ లక్షణములు విశేషములుగ నున్నచో నయ్యది వాతప్రకోపమున జనించిన పాండురోగ మని యెఱుంగునది).

పైత్తికపాండురోగనిదాన-లక్షణములు.

మూ. పిత్తలస్యాచితం పిత్తం యథోక్తైః స్వైః ప్రకోపణైః,
దూషయిత్వా తు రక్తాదీన్ పాణ్డురోగాయ కల్పతే. 19
స పీతో హరితాభో వా జ్వరదాహసమన్వితః,
తృష్ణా(ఛర్ది)మూర్ఛాపిపాసార్తః పీతమూత్రశకృన్నరః. 10
స్వేదనః శీతకామశ్చ న చాన్న మభినన్దతి,
కటుకాస్యో న చాస్యోష్ణం ఉపశేతేఽమ్లమేవ చ. 21
ఉద్గారోఽమ్లో విదాహశ్చ విదగ్ధేఽన్నేఽస్య జాయతే,
దౌర్గన్ధ్యం భిన్నవర్చస్త్వం దౌర్బల్యం తమ ఏవ చ. 22

వ్యా. పిత్తప్రకృతికలవానికిని పిత్తవర్ధకము లైనకారణములచే పిత్తము మిక్కిలి ప్రకోపమునొంది రక్తాదిధాతువులను చెడగొట్టి పాండురోగమును కల్గించును. అట్టి పిత్త పాండువుచే పీడింపబడినమనుజుడు పసుపురంగైనను పచ్చనిరంగైనను కల్గి జ్వరముచే తాపమునొందును. వానికి దప్పి యధికమై మూర్ఛగ్రమ్మును. వాంతియు దప్పియు నధిక మగును. వానిమూత్రంబును మలంబును పచ్చగనుండును. చెమట యధికముగ గ్రమ్మును. శీతోపచారములను శీతస్పర్శమును కోరుచుండును. ఆహారముపై నిచ్ఛబొడమదు. నోరు చేదుగనుండును. వీనికి ఉష్ణపదార్థంబులును పులుపుకల పదార్థంబులును సుఖమును కల్గింపదు. (ఉష్ణ-అమ్లములు పిత్తవర్ధకములు కావున వానిని సేవించినచో పిత్త ముత్కటమై వ్యాధిని నుమడింపజేయునని భావము. ఇది యపశయము). ఆహారము జాఠరాగ్నిచే పక్వ మగునపుడు విదగ్ధముగ పాకము (అమ్లపాకము) నొందును. అప్పుడు త్రేనుపులు పుల్లగ వెడలును. కడుపులో మంటపుట్టును. శరీరముపై దుర్గంధము కల్గును. మలము ద్రవముగ వెడలును, చాల బలహీనము కల్గును, కన్నులకు చీకటి గ్రమ్మిన ట్లుండును.

ఇచ్చట 'కటుకాస్యః' అనుచోట కటుశబ్దమునకు చేదు అని యర్థము. "యశ్చ నింబం పరశునా యశ్చైనం మధుసర్పిషా, యశ్చైనం గన్ధమాల్యాద్యైః సర్వత్ర కటురేవ సః" ఇది మన్నగు స్థలములయందు కటుశబ్దమునకు తిక్తరసవాచకముగ ప్రయో

గము కవిసమయసిద్ధముగ కనబడుచున్నది. కావున అప్రయుక్తము కానేరదు. ఇత్తెరంగుననే తంత్రకారులును కొన్నిస్థలములయందు తిక్తశబ్దమునకు బదులు కటుశబ్దమును ప్రయోగించియున్నారు.

మరియు:—పాండురోగము లన్నిటియందును "పిత్తప్రధానాః" అని చెప్పియుండుటచేత పిత్తమే కారణముగ నుండును. అయినను పిత్తము వాతాదిసాహాయ్యమును కోరక స్వవర్ధకములైన హేతువులచే మిక్కుటముగ ప్రకోపమునొంది పిత్తప్రకృతి కలవానికి పాండువును కల్గించును. అట్టియెడ పైజెప్పిన పిత్తలక్షణములు కానంబడునని విశేషము. కావుననే మూలమున 'పిత్తలస్యాచితం' అని చెప్పబడినదికాని, వాతకఫముల నుద్దేశించి "వాతలస్య, శ్లేష్మలస్య" అని ప్రత్యేకముగ జెప్పియుండలేదు. పిత్తపాండువునకు పిత్తప్రకృతియు కారణమగును. వాతకఫపాండువులకు వాతకఫప్రకృతులు కారణములు కానేరవని తంత్రకారుల యాశయము.

కఫజపాండురోగనిదాన-లక్షణములు.

మూ. వివృద్ధః శ్లేష్మలైశ్శ్లేష్మా పాణ్డురోగం స పూర్వవత్,
కరోతి, గౌరవం తన్ద్రాం ఛర్దిం శ్వేతాఽవభాసతామ్. 23
ప్రసేకం లోమహర్షం చ సాదం మూర్ఛాం భ్రమం క్లమం,
శ్వాసం కాసం తథాఽఽలస్యం అరుచిం వాక్స్వరగ్రహమ్. 24
శుక్లమూత్రాక్షివర్చస్త్వకటురూక్షోష్ణకామతాం,
శ్వయథుం మధురా(లవణా)స్యత్వం ఇతి పాణ్డ్వామయం కఫాత్.

వ్యా. కఫమును వృద్ధినందించు నాహారోపచారాదులచేత శ్లేష్మము వృద్ధినొంది సంప్రాప్తిలో చెప్పినవిధముగ రక్తాది ధాతువులను చెరిచి పాండురోగమును కల్గించును. అందు శరీరము బరువుగ నుండును. కునికిపాటు కల్గును. వమనములగును. చర్మము శ్వేతవర్ణము కల్గియుండును. నోట కఫము వెడలుచుండును. రోమాంచము కల్గును. శరీరము కృశించును. మూర్ఛ గ్రమ్మును. ఒడలు తిరుగును. బడలికయు శ్వాసకాసములునుకల్గును. పనులయం దుత్సాహము లేక ప్రాలుమాలికగ నుండును. అరుచి కల్గును, మాటలాడునపుడు నోరును కంఠస్వరంబును పట్టినట్లుండును. మలమూత్రంబులును కన్నులును తెల్లగ నుండును. కారంబును రూక్షగుణంబును ఉష్ణవీర్యంబును కల పదార్థముల కోరును. ఉష్ణస్పర్శమును కోరుచుండును. వాపు కల్గును. నోరు తీపి కల్గియుండును. (లేక ఉప్పగ నుండును. ఈలక్షణములు కల్గినది కఫమున జనించిన పాండురోగమని యెరుంగునది. (వాగ్భటులు "తన్ద్రాలవణవక్త్రత్వం" అని చెప్పిరి).

సాన్నిపాతికపాండునిదాన-లక్షణములు.

మూ. సర్వాన్నసేవినస్సర్వే దుష్టాః దోషాః త్రిదోషజం,
త్రిదోషలిఙ్గం కుర్వన్తి పాణ్డురోగం సుదుస్సహమ్.

వ్యా. వాతాదులకు ప్రత్యేకముగ జెప్పిన అన్నవిహారాది ప్రకారణములను
సేవించుటంజేసి వాత-పిత్త-కఫములు మూడు నొక్కుమ్మడి సమముగ ప్రకోపమునొ
త్రిదోషపాండురోగమును కల్గించును. దీనియందు వాతికాది పాండువుల మూ
వేరువేరుగ జెప్పిన లక్షణములన్నియు నేకకాలమున కల్గియుండును. ఇయ్యది మిక్కి
యొరువరాక దుస్సాధముగ నుండును.

మృజ్జపాండురోగసంప్రాప్తి, లక్షణములు.

మూ. మృత్తికాదనశీలస్య కుప్యత్యన్యతమో మలః,
కషాయా మారుతం పిత్తమూషరా, మధురా కఫమ్.
కోపయేన్మృద్రసాదీంశ్చ రౌక్ష్యాద్భుక్తం విరూక్షయేత్,
(విరూక్ష్యచ), పూరయత్యవిపక్వైవ స్రోతాంసి నిరుణద్ధి చ.
ఇన్ద్రియాణాం బలం హత్వా తేజోవీర్యౌజసీ తథా,
పాణ్డురోగం కరోత్యాశు బలవర్ణాగ్ని నాశనమ్.
శూనగణ్డాక్షికూటభ్రూః శూనపాన్నాభిమేహనః,
(శూనగండాక్షికూటభ్రూ నాభిపాదాగ్రమేహనః)
క్రిమికోష్ఠోఽతిసార్యేత మలం సాఽసృక్కఫాన్వితమ్.

వ్యా. మృత్తికను తినుస్వభావము కలవానికి వాతాదిదోషములలో నే
నొకటి ప్రకోపమునొందును; అందు కషాయ(వగరుకల)మృత్తిక వాతమును, కారమ
చౌటిమట్టి పిత్తమును, తీపికలమట్టి కఫమును ప్రకోపింపజేయును. ఆట్టి మృద్భక్ష
చేత నాయాదోషములు ప్రకోపించి పాండువును కల్గించును. మట్టియందలి రూ
గుణముచేత రసాదిధాతువులను భుజింపబడిన యాహారమును రూక్షములుగజేసి, భు
బడిన యామృత్తు పక్వముకాకయే ధాతువులు సంచరించుమార్గముల వ్యాపించి
మార్గమును నిరోధించును. మరియు చక్షురాదీంద్రియములబలమును తేజస్సును
మును ఓజస్సు వీనినన్నిటిని ధ్వంసము చేసి పాండురోగమును కల్గించును. ఈరోగ
బలంబును వర్ణంబును జాఠరాగ్నియు శీఘ్రముగ నశించును. మరియు నీవ్యాధియ
చెక్కిళ్లు, కన్నులసంధి, కనుబొమలు, బొడ్డు, మేహనము, ఈస్థలములయందు

కల్గును. కోష్ఠమున క్రిములు చేరి రక్తముతోడను కఫముతోడను కూడినమలము పలుమారు వెడలును. ఈలక్షణము కల్గినది మట్టిని తినుటచే గల్గిన పాండురోగమని యెరుంగునది.

ఈపాండురోగమునందును మృత్తిక ఊషరాదిభేదములు కల్గినది. క్రమముగ వాత-పిత్త-కఫములను ప్రకోపింపజేయు కారణముగ నగును. అయినను అట్టి మృత్తికను బట్టియే లక్షణంబులును; చికిత్సయు విలక్షణముగ నేర్పడియుండుటంజేసి మృత్తికయొ ఈపాండురోగమునకు ఉత్పాదకముకాని దోషములు కానేరవు. మరియు మృత్తిక ధాత్వాదులను రూక్షములుగ జేసి పక్వము కాకయే స్రోతోమార్గముల వ్యాపించి యడ్డగించి బలవర్ణాదుల నాశనముజేసి శోఫాదుల కల్గించునని చెప్పబడినది గాని వాతాదులు కారణములని చెప్పియుండలేదు. కావున మృజ్జపాండురోగమనుటకు విరోధము లేదు.

పాండురోగాఽసాధ్యలక్షణములు.

మూ. పాణ్డురోగశ్చిరోత్పన్నః ఖరీభూతో న సిధ్యతి,
కాలప్రకర్షాచ్ఛూనానాం(చ్ఛూనాఙ్గః) యశ్చ పీతాని పశ్యతి. 31
బద్ధాఽల్పవిట్కం సకఫం హరితం యోఽతిసార్యతే,
దీనశ్శ్వేతాఽతిదిగ్ధాఙ్గః ఛర్దిమూర్ఛాతృషాఽన్వితః 32
స నాస్త్యసృక్క్షయాద్యశ్చ పాణ్డుశ్శ్వేతత్వమాప్నుయాత్,
ఇతి పఞ్చవిధస్యోక్తం పాణ్డురోగస్య లక్షణమ్. 33

వ్యా. పాండురోగము తగినచికిత్స లేమింజేసి చిరకాలమునుండి యనుసరించి యుండునెడ నయ్యది మిగుల కఠినమై యసాధ్యమగును. మరియు చాలకాలము చికిత్స లేక యుండుటవలన ప్రబలమైన వాపుకల్గి కంటికగపడు వస్తుజాలమునెల్ల పచ్చనివిగ చూచుచున్నయెడ వానికి పాండురోగము అసాధ్యమగును. మరియు పాండురోగపీడితుడగు రోగికి కఫముతో గూడి పచ్చనైన మలము బద్ధగించి కొంచెముకొంచెముగ మాటిమాటికి వెడలుచు, మిక్కిలి బలహీనమై శరీరమంతయు మిక్కిలి తెల్లబడి, వాంతియు మూర్ఛయు దప్పియు కల్గినయెడ నారోగి బ్రతుకనేరడు. మరియు రక్తము బొత్తుగ క్షీణించుటవలన శరీరమంతయు తెల్లబడి, కన్నులును దంతమున కాధారముగ నుండు చిగుళ్లు (దంతమ్మాంసములు)ను గోళ్లును మలమూత్రములును కూడ మిక్కిలి తెల్లబడి యుండునెడ, అట్టిరోగి బ్రతుకనేరడు. ఇత్తెరంగున వాతాదిభేదములచే నైదువిధములైన పాండురోగముయొక్క లక్షణములు వివరింపబడినది.

మరియు పాణ్డురోగాసాధ్యలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—
"పాణ్డు దన్తనఖో యస్తు పాణ్డునేత్రశ్చ యో భవేత్, పాణ్డుసంఘాతదర్శీ చ పాణ్డు రోగీ వినశ్యతి" దీనియర్థము వ్యాఖ్యాతము.

కామలానిదాన-సంప్రాప్తి-లక్షణములు.

మూ. పాణ్డురోగీ చ యోఽత్యర్థం పిత్తలాని నిషేవతే,
తస్య పిత్తమసృఙ్మాంసం దగ్ధ్వా రోగాయ కల్పతే. 34
హారిద్రనేత్రస్స భృశం హారిద్రత్వఙ్నఖాననః,
రక్తపీతశకృన్మూత్రః భేకవర్ణో హతేన్ద్రియః. 35
దాహాఽవిపాక దౌర్బల్యసదనాఽరుచికర్శితః,
కామలా బహుపిత్తైషా కోష్ఠశాఖాశ్రయా మతా. 36

వ్యా. పాండురోగము కలమనుజుడు మిక్కుటముగ పిత్తమును వృద్ధినొందించు పదార్థములను అధికముగ సేవించినచో వానికి పిత్తము మిక్కిలి ప్రకోపమునొంది రక్త మాంసములను శోషింపజేసి కామలారోగమును కల్గించును. ఈరోగముచే పీడింపబడిన వానికన్నులును పసుపువలె పచ్చనై చర్మంబును గోళ్లును ముఖంబును పచ్చగ నుండును. మలమూత్రములు రక్తమును బోలె నెఱ్ఱగనైనను పచ్చగనైన నుండును. శరీరమంతయు శుష్కించి కప్పవలె నుండును. చక్షురాదీంద్రియము లన్నియు పాటవముడిగి వానివాని వ్యాపారముల చేయ సమర్థములు కాకుండును. మరియు తాపంబును, అజీర్ణంబును, బల హీనంబును, ఒడలినొప్పులును, అరుచియు వానిని మిక్కిలి బాధించును. ఈకామలా రోగము మిక్కుటమైన పిత్తము కోష్ఠమునందును శాఖల (రక్తాదిధాతువులు త్వక్కు శాఖ లనబడును) ను ఆశ్రయించి యుండుటచే గల్గును. (ఈ కామలారోగము పాండురోగ మున తగిన చికిత్సజేయక పిత్తవర్ధకములగు నపథ్యముల సేవించుటచే కల్గును.)

ఇచ్చట నీవివరణను నెరుంగునది:—కామలారోగము రెండువిధములు. అం దొకటి పాండురోగమున తగినచికిత్సజేయక యుపేక్షించి పిత్తమును వృద్ధినొందించు పులుపు మున్నగువానిని విశేషముగ సేవించినయెడ పిత్తము ప్రకోపించి కోష్ఠమునందును రక్తాదిధాతువులయందును చేరి కల్గింపబడునది. రెండవది పాండురోగము లేకున్నను పిత్తము ప్రకోపించి శాఖల (ధాతువుల) మాత్ర మాశ్రయించి జనించునది. ఈవిభాగ మునే వాగ్భటాచార్యులు "భవేత్పిత్తోల్బణస్యాఽసౌ పాణ్డురోగాదృతేఽపి చ." (అ. హృ. ని. అ. ౧౩.) అనువాక్యముచే జెప్పిరి. కొందరు వ్యాఖ్యాతలు "కామలా

బహుపిత్తైషా కోష్ఠశాఖాశ్రయా మతా." అను పైవాక్యముచేతనే రెండువిధములగు కామలాభేదములును ఈతంత్రకారునిచే సూచింపబడినదని చెప్పెదరు.

హారీతసంహితయందు కామల-కుంభకామల-హాలీమకములనుకూడ పాండురోగభేదములయందే అంతర్భావము చేసి యిట్లు చెప్పిరి:—"వాతేన పిత్తేన కఫేన చైవ త్రిదోష-మృద్భక్షణసంభవే చ, ద్వే కామలే చైవ హాలీమకశ్చ స్మృతోఽష్టధైవం ఖలు పాణ్డురోగః."

కుంభకామలాలక్షణము.

మూ. కాలాన్తరాత్ఖరీభూతా కృచ్ఛ్రా స్యాత్కుమ్భకామలా,

వ్యా. పైజెప్పబడిన కామలారోగమునకు తగినచికిత్స జేయక యుపేక్షించినచో నయ్యది మిగుల క్రూరమై (రూక్షభావమునొంది) కుంభకామల యనబడును. ఇది మిక్కిలి కృచ్ఛ్రసాధ్యము. (కామలావ్యాధియే అవస్థావిశేషమునంజేసి కోష్ఠముననే చేరిన నయ్యది కుంభకామల యనబడును. కుంభమన కోష్ఠము, అందు జనించినకామల కుంభకామల అని యన్వర్థసంజ్ఞచే నీయర్థము ఏర్పడును.)

మరియు సుశ్రుతమున "భేదస్తు తస్యాః ఖలు కుమ్భసాహ్వః శోథో మహాంస్తత్ర చ పర్వభేదః." అని చెప్పియున్నది. దీనివలన కుంభకామలయందు విశేషముగ వాపు కల్గియుండునని తెలిసెడి.

అసాధ్యకామలాలక్షణము.

మూ. కృష్ణపీతశకృన్మూత్రః (కృష్ణమూత్రశకృన్నేత్రః) భృశం శూనశ్చ మానవః. 37

సరక్తాక్షిముఖచ్ఛర్దివిణ్మూత్రో యశ్చ తామ్యతి,
దాహోఽరుచితృషానాహతన్ద్రామోహసమన్వితః. 38
నష్టాగ్నిసంజ్ఞః క్షిప్రం హి కామలావాన్ విపద్యతే,

వ్యా. కామలారోగపీడితునకు మలమూత్రములును (కన్నులును) నల్లగనైనను పచ్చగనైన నుండి మిక్కిలి వాపు కల్గినను; కన్నులును ముఖంబును ఎఱ్ఱనై, వాంతియు మలమూత్రంబులును రక్తవర్ణము కల్గి వెడలుచు మూర్ఛ కల్గినను; తాపంబును, అరుచియు, దప్పియు, కడుపుబ్బరంబును, కునికిపాటును, మూర్ఛయు కల్గినను; కాయాగ్ని బొత్తుగ నశించి యొడలెరుంగకున్నను, అట్టి కామలారోగి శీఘ్రముగనే మృతినొందును. (హాలీమకలక్షణ మీయధ్యాయముననే చికిత్సాంతమున జెప్పబడును.)

మరియు తంత్రాంతరమున కుంభకామలాఽసాధ్యలక్షణము వేరుగ నిట్లు నది:—"ఛర్ద్యరోచకహృల్లాసజ్వరక్లమనిపీడితః, నశ్యతి శ్వాసకాసార్తో కుమ్భకామలీ." కుంభకామలాపీడితునకు వాంతి, అరోచకము, ఓకలింతలు, బడలిక, శ్వాసకాసములు, విరేచనములు అను నీయుపద్రవములు కల్గినయెడ పని యర్థము.

పాండుకామలారోగసామాన్యచికిత్సాక్రమము, అందు శోధనము.

మూ॥ సాధ్యానామితరేషాన్తు ప్రవక్ష్యామి చికిత్సితమ్.
తత్ర పాణ్డ్వామయీ స్నిగ్ధః తీక్ష్ణైరూర్ధ్వానులోమికైః,
సంశోధ్యో మృదుభిః తిక్తైః కామలీ తు విరేచనైః.

వ్యా॥ పైనిర్దేశింపబడిన పాండురోగములలో సాధ్యములకు, కృచ్ఛ్రసా కును చికిత్సావిధాన మీక్రింద చెప్పబడును:—పాండురోగపీడితునకు తొలుత ప్రకారము స్నేహనముచేసి, కోష్ఠము స్నిగ్ధమై మృదువైనపిదప పాండురోగికి మునం దూర్ధ్వభాగమునందలి (ఆమాశయమునందలి) దోషముల హరించు లైన వమనౌషధములచే వమనములను, అనులోమకరములగు తీక్ష్ణములైన విరేచ ములచేత విరేచనములను చేయించవలెను. కామలారోగికిని స్నేహనముచేసి స్నిగ్ధమైనపిదప చేదురసముకల్గి మృదువైన విరేచనౌషధములచే విరేచనముల చేయించవలెను.

ఇచ్చట "ఊర్ధ్వానులోమికైః సంశోధ్యః" అనుచోట "ఊర్ధ్వగ హైః-వమనైః", "ఆనులోమికైః-వాతానులోమకరైః విరేచనైః" అని యన్వ కావున పాండురోగికి వమనములచేతను విరేచనములచేతనుకూడ శోధనముచేయ యెరుంగునది. గనుకనే కఫపాండురోగికి "కఫపాండుస్తు గోమూత్రక్లిన్నయుక్తా తకీం" అని విరేచనముకూడ క్రింద చెప్పబడును.

పాండు-కామలారోగములయందు శోధనానంతరము ఆహారము.

మూ॥ తాభ్యాం సంశుద్ధకోష్ఠాభ్యాం (సంశుద్ధకోష్ఠాయ) పథ్యాన్య దాపయేత్,
శాలీన్ సయవగోధూమాన్ పురాణాన్ యూషసంహితాన్
ముద్గాఢకీమసూరైశ్చ జాఙ్గలైశ్చ రసైర్హితైః,
యథాదోషం విశిష్టం చ తయోర్భైషజ్యమాచరేత్.

వ్యా. పైజెప్పినరీతిగ (వమనవిరేచనములచే) శుద్ధమైన కోష్ఠముకల పాండురోగికిని కామలారోగికిని (శోధనానంతరము) ఈక్రిందజెప్పబడు పథ్యములైన యన్నాదుల నాహారముగ నియ్యవలెను. ప్రాతవియగు ఎఱ్ఱవరివడ్లబియ్యము, యవలు, గోధుమలు, వీని యన్నమును సప్పుకట్టులు గూర్చియైనను, పెసలు, కందిపప్పు, చిరుసెనగపప్పు వీనిని గూర్చియైనను, జాంగలజంతువుల మాంసరసములతో గూర్చియైనను ఆహారముగ నియ్యవలెను. (ఇచ్చట "సంశుద్ధకోష్ఠాభ్యాం, తాభ్యాం-పాండు-కామలారోగిభ్యాం" అని యన్వయము. 'సంశుద్ధకోష్ఠాయ' అను పాఠమున 'తాభ్యాం' వమనవిరేచనములచేత, శుద్ధకోష్ఠము కలవానికి అని యర్థము.) పిమ్మట ఆయాదోషము ననుసరించి క్రింద చెప్పబడురీతిగ విశేషచికిత్సను పాండురోగ-కామలారోగములకు చేయనగును. (రోగసామాన్యముగ జేయదగినవిధానము క్లుప్తముగ జెప్పబడినది. విశేషచికిత్సితము ఆయాదోషాను సారముగ క్రింద చెప్పబడును. దానిని సక్రమముగ జేయవలెనని భావము.)

కామలా-పాండువులయందు స్నేహనమునకు పంచగవ్యాదిఘృతోపయోగము.

మూ. పఞ్చగవ్యం మహాతిక్తం కల్యాణకమథాపి వా,
స్నేహనార్థం ఘృతం దద్యాత్ కామలాపాణ్డురోగిణే. 43

వ్యా. మరియు కామలారోగికిని, పాండురోగికిని పంచగవ్యఘృతమునైనను, మహాతిక్తకఘృతమునైనను, కల్యాణకఘృతమునైనను స్నేహనమునకై తొలుత నుపయోగింపవలెను. (ఇచ్చట పాండురోగములయందు "పిత్తప్రధానాః" అని నిదానమున చెప్పినప్రకారము పిత్తము ప్రధానముగ నుండును. కావున అట్టి పిత్తమును శమింపజేయుటకై పంచగవ్యాదిఘృతములు తొలుత జెప్పబడినవి.)

పాండ్వాదులకు దాడిమాదిఘృతము.

మూ. దాడిమాత్కుడవో, ధాన్యాత్కుడవార్ధం, పలం పలమ్,
చిత్రకాత్ శృఙ్గబేరాచ్చ పిప్పల్యష్టమికా తథా. 44
తైః కల్కైః వింశతిపలం ఘృతస్య సలిలాఢకే,
సిద్ధం హృత్పాణ్డుగుల్మార్శఃప్లీహవాతకఫార్తినుత్. 45
దీపనం శ్వాసకాసఘ్నం మూఢవాతే చ శస్యతే,
దుఃఖప్రసవినీనాం చ వన్ధ్యానాం చైష గర్భదమ్. 46
(ఇతి దాడిమాద్యం ఘృతమ్).

వ్యా. దానిమ్మపండ్లబెరడు ఒకకుడపము (నాల్గుపలములు), దనియాలు అర్థకుడపము (రెండుపలములు), చిత్రమూలము ఒకపలము, శుంఠి యొకపలము, పిప్పళ్లు అష్టమిక (అర్థపలము), ఈభాగములవంతున వీనినన్నిటిని నూరి కల్కముచేసి ముప్పదిరెండు పలములు ఘృతమును, ఆఢకపరిమితము (నాల్గుప్రస్థములు) జలమును అన్నిటి నొకటిగ కూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యీఘృతము సేవించినచో హృద్రోగమును, పాండురోగమును, గుల్మములను, అర్శోరోగమును, ప్లీహరోగమును, వాతకఫరోగములను హరించును. అగ్నిని దీపింపజేయును. శ్వాసకాసముల హరించును. మూఢ (కోష్ఠమున నే బద్ధగించియుండు) వాతమును హరించును. కష్టముగ ప్రసవించువారికి మిక్కిలి హితకరము. వంధ్యాస్త్రీలకు గర్భమును కల్గించును. (ఇయ్యది దాడిమాదిఘృతమని చెప్పబడును.)

కటుకాదిఘృతము.

మూ. కటుకా రోహిణీ ముస్తం హరిద్రే వత్సకాత్ఫలం,
పటోలం చన్దనం మూర్వా త్రాయమాణా దురాలభా. 47
కృష్ణా పర్పటకో నిమ్బః భూనిమ్బో దేవదారు చ,
తైః కార్షికైః ఘృతప్రస్థః సిద్ధః క్షీరచతుర్గుణః. 48
రక్తపిత్తం జ్వరం దాహం శ్వయథుం సభగన్దరం,
అర్శాంస్యసృగ్దరం చైవ హన్తి విస్ఫోటకాం స్తథా. 49
(ఇతి కటుకాద్యం ఘృతమ్).

వ్యా. కటుకరోహిణి, తుంగగడ్డలు, పసుపు, మ్రానిపసుపు, కొడిసెపాలవిత్తులు, చేదుపొట్ల, చందనము, చాగపట్ట, కలుకానుగ, దురదగొండి, పిప్పళ్లు, పర్పాటకము, వేపచెక్క, నేలవేము, దేవదారుచెక్క వీనిని ప్రత్యేకము ఒక్కొకకర్షమువంతున చేర్చి కల్కముచేసి యొకప్రస్థపరిమితమైన ఘృతమును నాల్గుప్రస్థములు ఆవుపాలను కలిపి అన్నిటి నొకటిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి సేవించినయెడ రక్తపిత్తము, జ్వరము, తాపము, వాపు, భగందరము, అర్శస్సులు, రక్తప్రదరము, విస్ఫోటకములు ఇవియన్నియు శమించును.

పాండువులకు పథ్యాఘృతము.

మూ. పథ్యాశతరసే పథ్యావృన్తాఽర్ధశతకల్కవాన్,
ప్రస్థః సిద్ధో ఘృతా త్పేయః సపాణ్డ్వామయగుల్మనుత్. 50
(ఇతి పథ్యాఘృతమ్).

వ్యా. నూరుకరకకాయలబెరడును జలమునవైచి కషాయము కాచి యాకషాయమున ఏబదికరకకాయలతొడిమలను కల్కముగ నూరి కలిపి, అందొక ప్రస్థము ఆవునేతిని కలిపి, అన్నిటి నొకటిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యాఘృతమును తగినమాత్రతో ప్రతిదినంబును త్రాగినయెడ పాండురోగంబులును గుల్మంబులను నివర్తించును.

ఈఘృతయోగమున ఆవునెయ్యి ప్రస్థపరిమితమని చెప్పబడినది. సామాన్యపరిభాషచేత పథ్యాకషాయరూపమైన ద్రవము ఘృతమునకు నాల్గింత (నాల్గుప్రస్థము) లుండవలెను. కావున నూరు కరకకాయల బెరడున ఒకద్రోణపరిమితమైన జలమును బోసి నాల్గవవంతు మిగులునట్లు కషాయము కాచినయెడ నాల్గుప్రస్థములు పథ్యాక్వాథము ఘృతచతుర్గుణమగును. కావున ఒకప్రస్థము నెయ్యి, నాల్గుప్రస్థములు పథ్యాకల్కము, ఏబదికరకకాయలతొడిమలకల్కమును కల్పించి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయవలెనని యెరుంగునది.

పాండురోగమునకు దంతీఘృతము.

మూ. దన్త్యాశ్చతుష్పలరసే పిష్టైర్దన్తీశలాటుభిః,
తద్వత్ప్రస్థో ఘృతాత్సిద్ధః ప్లీహపాణ్డ్వర్తిశోఫజిత్.　　　　51
(ఇతి దన్తీఘృతమ్.)

వ్యా. నాల్గుపలముల దంతివేళ్ల (నేపాళపువేళ్లు)యందు నాల్గుప్రస్థములు నీళ్లు పోసి నాల్గవవంతు (ఒకప్రస్థము) మిగుల కషాయము కాచి అందు ప్రస్థపరిమితఘృతమును, నేపాళపుకాయలకల్కమును ఘృతమునకు నాల్గవవంతు (నాల్గుపలములు) చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి యుపయోగించినచో ప్లీహవృద్ధియు పాండురోగము, శోఫము వీనినన్నిటిని హరించును.

ఇచ్చట "దన్త్యాశ్చతుష్పలరసే" అనుచోట "దన్త్యాః, చతుష్పలస్య, రసే-క్వాథే" అని యన్వయము. నాల్గుపలముల పరిమితమైన దంతివేళ్లను చేర్చి సిద్ధముచేయబడిన కషాయమని యర్థము. అట్టి క్వాథము ఘృతమునకు సమభాగముగ ప్రస్థపరిమితముగ నుండవలెను. ఘృతమునకు నాల్గవవంతు కల్కము (పరిభాషానుసారముగ) చేర్చుట సమంజసము. క్వాథపరిమాణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"న కుమ్భకుడవక్వాథే ప్రస్థే, తత్కల్కసంయుతమ్, సర్పిః ప్రస్థం పచేత్, ప్లీహకామలాపాణ్డురోగనుత్" ఈవచనము ననుసరించియే పైమూలమునకు వ్యాఖ్య వివరింపబడినది. చక్రపాణిదత్తవ్యాఖ్యానమున "దన్త్యాః క్వాథః ఘృతాచ్చతుర్గుణః స్థాప్యః" అని క్వాథమునకు

చాతుర్గుణ్యమును చెప్పి పైని చెప్పబడిన తంత్రాంతరవచనప్రకారము ప్రస్థపరిమితము క్వాథమనియు పక్షాంతరముగ జెప్పిరి.

ద్రాక్షాఘృతము.

మూ. పురాణసర్పిషః ప్రస్థో ద్రాక్షార్ధప్రస్థసాధితః,
కామలాగుల్మపాణ్డ్వర్తిజ్వరమేహోదరాపహః. 52
(ఇతి ద్రాక్షాఘృతమ్.)

వ్యా. ప్రస్థపరిమితమైన ప్రాతనేతిని ద్రాక్షపండ్లు అర్ధప్రస్థము (ఎనిమిదిపలములు) ఘృతమునకు నాలుగింతలు జలమును చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వము చేసి త్రాగినచో కామల, పాండువు, జ్వరము, మేహము, ఉదరము వీని నన్నిటిని హరించును. (ఇచ్చట ద్రవమును చెప్పకుండుటచే 'ద్రవేఽప్యనుక్తే జలమేవ దేయం' అను సామాన్య పరిభాషచేతను ఘృతమునకు నాల్గింతలు జలమును జేర్పనగును.)

కామలాహరహరిద్రాదిఘృతము.

మూ. హరిద్రాత్రిఫలానిమ్బబలామధుకసాధితం,
సక్షీరం మాహిషం సర్పిః కామలాహరముత్తమమ్. 53
(ఇతి హరిద్రాదిఘృతమ్.)

వ్యా. పసుపు, త్రిఫలములు, వేపపట్ట, చిట్టాముట్టి, అతిమధురము వీనిని సమభాగములుగ జేర్చి కల్కముచేసి, కల్కమునకు నాల్గింతలు ఎనుపనేతిని (ఘృతమునకు నాల్గింతలు) ఆవుపాలను చేర్చి ఘృతపాకము చేసి యుపయోగించినచో నిది కామలను హరించుట కుత్తమముగ నుండును.

ఇచ్చట కల్కాదులకు పరిమితి చెప్పియుండలేదు కావున "జలస్నేహౌషధానాం చ ప్రమాణం యత్ర నోదితం, తత్ర స్యాదౌషధాత్ స్నేహః స్నేహాత్తోయం చతుర్గుణమ్" అను సామాన్యపరిభాషచేత ఘృతమునకు నాల్గవవంతు కల్కమును జేర్పనగును. మరియు ద్రవాంతరము లేక క్షీరమును మాత్రము నిర్దేశించి యుండుటవలన "స్నేహపాకవిధౌ యత్ర క్షీరమేకస్తు కథ్యతే, తోయాదీనామనిర్దేశే క్షీరమేవ చతుర్గుణమ్." అను విశేషపరిభాష ననుసరించి క్షీరమును ఘృతమునకు నాలుగింతలు జేర్పనగును.

పాండు-కామలాహరఘృతములు.

మూ. గోమూత్రే ద్విగుణే దార్వ్యాః కల్కాక్షద్వయ సాధితః,

దార్వ్యాః పఞ్చపలక్వాథే కల్కే కాలీయకే పరః. 54
మాహిషాత్ సర్పిషః ప్రస్థః పూర్వః పూర్వే, పరే పరః,

వ్యా. ప్రస్థపరిమితమైన బఱ్ఱెనేతిలో నేతికి రెట్టింత (రెండుప్రస్థములు) గోమూత్రమును, రెండుకర్షములపరిమితమైన మ్రానిపసుపు కల్కమును చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి పాండురోగమునం దుపయోగింపనగును.

మరియు ఐదుపలములపరిమితమైన మ్రానిపసుపునుచేర్చి క్వాథముచేసి యాక్వాథమును (రెండు ప్రస్థములు), మ్రానిపసుపు కల్కమును (రెండుకర్షములు) ఒకప్రస్థము బఱ్ఱెనేతిని ఒకటిగ కలిపి ఘృతపక్వముచేసి కామలారోగమున నుపయోగించునది. (ఇది రెండు ఘృతయోగములు. మొదటిది పాండువునకు, రెండవది కామలకును ఉపయోగింపవలెను. రెండవయోగమున మొదటి యోగసాహచర్యమునుబట్టి దానిప్రకారము ఘృతమునకు ద్విగుణము క్వాథమును, కర్షద్వయ కల్కమును చేర్పనగును. పైజెప్పబడిన ఘృతయోగము లన్నియు పాండురోగములయందు స్నేహనమునకై తత్తదనుసారముగ నుపయోగింపనగును).

పాండురోగమున విరేచనవిధి.

మూ. స్నేహైరేభిరుపక్రమ్య స్నిగ్ధం మత్వా విరేచయేత్. 55
పయసా మూత్రయుక్తేన బహుశః కేవలేన వా,

వ్యా. పై జెప్పబడిన ఘృతయోగముల నుపయోగించి పాండురోగికి కోష్ఠము స్నిగ్ధమై యున్న యెడ గమనించి పిదప విరేచనము చేయింపనగును. అందు ఆవుపాలలో గోమూత్రమును కలిపి యైనను, లేక ఆవుపాలమాత్రముచే నైనను పలుమారు విరేచనము చేయించవలెను.

పాండురోగమున దంతీఫలరసఫాంటము.

మూ. దన్తీఫలరసే కోష్ణే కాశ్మర్యాఞ్జలినా శృతమ్. 56
ద్రాక్షాఞ్జలిం మృదిత్వా వా దద్యాత్ పాణ్డ్వామయాపహం,

వ్యా. వేడిగనుండు నేపాళపుగింజలకషాయమున పెగ్గుమ్ముడుకాయ చూర్ణమును నాల్గుపలములు చేర్చియైనను, నలియకొట్టబడినద్రాక్షపండ్లు నాల్గుపలముల జేర్చియైనను వడగట్టి పాండురోగికి విరేచనమునకై త్రాగించవలెను (ఇచ్చట పైజెప్పిన చూర్ణమును కషాయమున జేర్చి ఫాంటవిధిప్రకారము చేయనగును).

మూ. ద్విశర్కరం త్రివృచ్చూర్ణం పలార్థం పైత్తికః పిబేత్. 57

కఫపాణ్డుస్తుగోమూత్రక్లిన్నయుక్తం(యుక్తాంక్లిన్నాం)హారీ

వ్యా. అర్ధపలము త్రివృచ్చూర్ణమును రెట్టింతల చక్కెరతో కలిపి చల్లని నీ
చేర్చి పిత్తపాండురోగి విరేచనమునకై త్రాగవలెను. కరకకాయలను గోమూత్ర
దుడకబెట్టి చూర్ణముచేసి గోమూత్రముతో కలిపి కఫజపాండురోగి విరేచన
త్రాగవలెను.

కామలారోగమునందు విరేచనమునకు ఆరగ్వధాదికల్కయోగము.

మూ. ఆరగ్వధం రసేనేక్షోః విదార్యామలకస్య చ.
సత్ర్యూషణం బిల్వపత్రం పిబేన్నా కామలాపహమ్,
దన్త్యర్ధపలకల్కం వా ద్విగుడం శీతవారిణా.
కామలీ త్రివృతాం వాపి త్రిఫలాయా రసైః పిబేత్,

వ్యా. రేలకాయలలోని జిగురు, త్రికటుకములు, మారేడాకు, వీనిని
కల్కముచేసి, చెరకురసముననైనను, ఉసిరికకాయలరసముననైనను కలిపి త్రాగి
కామలారోగమును హరించును. మరియు నేపాళపుగింజలను అర్ధపలము నూరి కల
చేసి చల్లని నీళ్లలో కలిపి చూర్ణమునకు రెండింతలు బెల్లమును కూడ చేర్చి త్రాగిన
కామల నివర్తించును. లేక తెగడను నూరి త్రిఫలాకషాయమున కలిపి త్రాగినను
లను హరించును.

పాండురోగాదులకు విశాలాదిఫాంటకషాయము.

మూ. విశాలాత్రిఫలాముస్తకుష్ఠదారుకలిఙ్గకాః.
కార్షికానర్ధకర్షాంశాం కుర్యాదతివిషాం తథా,
కర్షౌ మధురసాయాః ద్వౌ సర్వమేతత్సుఖామ్బునా.
మృదితం తం రసం పూతం పీత్వా లిహ్యాచ్చ మధ్వను,
కాసం శ్వాసం జ్వరం దాహం పాణ్డురోగమరోచకమ్.
గుల్మానాహామవాతాంశ్చ రక్తపిత్తం చ నాశయేత్,

వ్యా. చేదుపాపర, త్రిఫలములు, తుంగగడ్డలు, చెంగల్వకోష్ఠు, దేవదారుచె
కొడిసెపాలగింజలు, ఇవి ప్రత్యేకమొక్కొకకర్షప్రమాణము; అతివస అర్ధకర్షము,
పట్ట రెండుకర్షములు, ఈభాగములప్రకారము వీనినన్నిటిని ఒకటిగ గూర్చి చూ
జేసి సుఖోష్ణముగ నుండునీళ్లలో కలిపి మర్దనచేసి వడగట్టి యారసమును త్రాగి, వె
ళ్లే తేనెను నాకినయెడ కాసశ్వాసములు, జ్వరము, తాపము, పాండురోగము, అరోచ

గుల్మములు, కడుపుబ్బరము, వాతము, రక్తపిత్తము, అనునీరోగముల నన్నిటిని ధ్వంసము చేయును. (ఇచ్చట ఫాంటకల్పనము నీరీతి నెఱుంగునది:—"క్షుణ్ణే ద్రవ్యపలే సమ్యక్ జలముష్ణం వినిక్షిపేత్, మృత్పాత్రే కుడవోన్మానం తతస్తు స్రావయేత్పటాత్, స స్యాచ్చూర్ణద్రవః ఫాణ్టః తన్మానం ద్విపలోన్మితమ్" ఒకపలప్రమాణము కల్కద్రవ్యమును చక్కగ దంచి చూర్ణముచేసి యొకకుండలో బోసి నాల్గుపలములు వేడినీళ్లను కూడ కలిపి చక్కగ మర్దనము చేసి వడగట్టినయెడ నాచూర్ణమునుండి స్రవించిన రసము ఫాంటమనబడును. దీనిని రెండుపలములు సేవింపదగునని యర్థము. ఈపరిభాష ననుసరించి ప్రకృతమున ఫాంటమును కల్పించునది).

పాండురోగమునకు త్రిఫలాదిశీతకషాయములు.

మూ. త్రిఫలాయాః గుడూచ్యా వా దార్వ్యాః నిమ్బస్య వా రసమ్. 63
శీతం మధుయుతం ప్రాతః కామలార్తః పిబేన్నరః,

వ్యా. త్రిఫలములనైనను, తిప్పతీగెనైనను, మ్రానిపసుపునైనను, వేపపట్టనైనను (ఒకపలప్రమాణము) గ్రహించి మెత్తగ నలగగొట్టి యొకకుండపాత్రలో నునిచి అందు (ఆరుపలములు) చల్లనినీళ్లు పోసి యొకరాత్రి యంతయు నూరబెట్టి, మరునాడుదయమున దాని వడగట్టి యాశీతకషాయమున కొంచెముగ తేనెకలిపి త్రాగవలెను. ఇది పాండురోగమును హరించును.

(శీతకషాయకల్పనము తంత్రాంతరమున నిట్లుచెప్పబడినది:—"క్షుణ్ణం ద్రవ్యపలం సమ్యక్ షడ్భిర్నీరపలైః ప్లుతమ్, నిశోషితం హితం సస్యాత్ తథా శీతకషాయకః, తస్య మానం మతం పానే పలద్వయమితం బుధైః." ఈపరిభాషార్థము పైవ్యాఖ్యానమున జేర్పబడినది).

పాండురోగమున క్షీరపానవిధి.

మూ. క్షీరమాత్రం పిబేత్పక్షం గవ్యం మాహిషమేవ వా. 64
పాణ్డుర్గోమూత్రయుక్తం వా సప్తాహం త్రిఫలారసం,

వ్యా. ఆవుయొక్క పాలను మాత్రమునైనను, బఱ్ఱెయొక్క పాలను మాత్రమునైనను ప్రతిదినంబును పదునైదుదినములవరకును పాండురోగి త్రాగవలెను. లేక త్రిఫలాకషాయమును గోమూత్రమున కలిపి యేడుదినములవరకు ప్రతిదినంబును త్రాగవలెను.

పాండుశోథహరమాతులుంగాంకురఫాంటము.

మూ. తరుజాన్ జ్వలితాన్ మూత్రే నిర్వాప్యామృద్య చాఙ్కురాన్. 65

మాతులుజ్గస్య, తత్పూతం పాణ్డుశోథహారం పిబేత్,

వ్యా. మాదీఫలముచెట్టునందలి చిగుళ్లను నిప్పున కాల్చి గోమూత్రమున చల్లార్చి దానియందే చక్కగ పిసికి యారసమును వడగట్టి త్రాగినచో పాండురోగమును శోఫ (నంజు)ను హరించును.

పాండురోగమున స్వర్ణక్షీర్యాదియోగము.

మూ. స్వర్ణక్షీరీ త్రివృచ్ఛ్యామే భద్రదారు సనాగరమ్. 66
గోమూత్రాఞ్జలినా పిష్టం మూత్రే వా క్వథితం పిబేత్,
క్షీరమేభిశ్శృతం వాపి పిబేద్దోషానులోమనమ్. 67

వ్యా. స్వర్ణక్షీరి(కంకుష్ఠము), తెల్లతెగడ, నల్లతెగడ, దేవదారు, శుంఠి వీనిని సమభాగములుగ జేర్చి, అంజలి (నాల్గుపలముల) పరిమితమైన గోమూత్రమును బోసి నూరి వడగట్టిత్రాగినను; లేక పైజెప్పిన స్వర్ణక్షీరి మున్నగు ద్రవ్యములను గోమూత్రమున చేర్చి పక్వముచేసి త్రాగినను, లేక పైద్రవ్యములను చేర్చి కాచబడిన ఆవుపాలను త్రాగినను, వాతాదిదోషములను అనులోమముగ సంచరింపజేయును.

పాండురోగమున హరీతకీప్రయోగము.

మూ. హరీతకీం ప్రయోగేణ గోమూత్రేణాఽథ వా పిబేత్,
జీర్ణే క్షీరేణ భుఞ్జీత రసేన మధురేణ వా 68

వ్యా. కరకకాయలను పైజెప్పిన రీతిగ గోమూత్రాదులలో కలిపి నూరియైనను త్రాగించవలెను. అట్టికషాయాదులను త్రాగి అది జీర్ణమైనవెంటనే పాలతోనైనను, మధుర రసద్రవ్యముల గూర్చి పక్వముచేయబడిన మాంసరసముతోనైనను అన్నమును భుజింపనగును.

పాండురోగమున లోహచూర్ణయోగము.

మూ. సప్తరాత్రం గవాం మూత్రే భావితం వాఽప్యయోరజః,
పాణ్డురోగప్రశాన్త్యర్థం పయసా పాయయేద్భిషక్. 69

వ్యా. ఉక్కురాపొడిని గోమూత్రమునందు ఏడురాత్రులు భావనచేసిపాలతో కలిపి త్రాగించినచో పాండురోగములు శమించును. (భావనావిధి తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"దివా దివాతపే శుష్కం రాత్రౌ రాత్రౌ నివాసయేత్, శుష్కం చూర్ణీకృతం ద్రవ్యం సప్తాహం భావనావిధిః" భావనచేయవలసిన ద్రవ్యము రాత్రుల

యందు నియమిత ద్రవమునందు నానబెట్టి పగటిపూట ప్రతిదినంబును ఎండించవలెను. ఇట్లు ఏడుదినములు చేసిన నయ్యది భావన యనబడును. ఈపరిభాష ననుసరించి భావన చెప్పినస్థలములయందెల్ల నూహించునది).

—— పాండ్వాదులకు నవాయసచూర్ణము. ——

మూ. త్ర్యూషణత్రిఫలాముస్తవిడఙ్గచిత్రకాస్సమాః,
నవాయోరజసో భాగాః తచ్చూర్ణం క్షౌద్రసర్పిషా. 70
భక్షయేత్, పాణ్డుహృద్రోగకుష్ఠార్శఃకామలాపహం,
నవాయసమిదం చూర్ణం కృష్ణాత్రేయేణ భాషితమ్. 71
(ఇతి నవాయసచూర్ణమ్.)

వ్యా. త్ర్యూషణములు, (శుంఠి, పిప్పళ్లు, మిరియాలు), త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), వాయువిడంగములు, చిత్రమూలము, ఈతొమ్మిది ద్రవ్యములను సమభాగములుగను, ఉక్కురాపొడిని (వీనికన్నిటికిని సమముగ) తొమ్మిదిభాగములుగను కూర్చి సూక్ష్మచూర్ణముగ జేసి, తేనెను నేతిని కలిపి ప్రతిదినంబును తినవలెను. దీనివలన పాండురోగము, హృద్రోగము, కుష్ఠములు, అర్శోరోగము, కామలారోగము, ఇవి యన్నియు శమించును. ఇయ్యది కృష్ణాత్రేయులచే చెప్పబడిన నవాయసచూర్ణము

—— పాండురోగికి గుడనాగరాదిగుటికలు. ——

మూ. గుడనాగరమణ్డూరతిలాంశాన్ మానతస్సమాన్,
పిప్పలీద్విగుణాం కుర్యాత్ గుటికాం పాణ్డురోగిణే. 72

వ్యా. బెల్లము, శుంఠి, మండూరము (ప్రాతయినుపచిట్టెము), నువ్వులు, వీనినన్నిటిని సమభాగములుగను, వీని కన్నిటికిని ద్విగుణితముగ పిప్పళ్లను చేర్చి మెత్తగ నూరి మాత్రలుచేసి పాండురోగికి నిప్పింపనగును.

—— పాండ్వాదిరోగములకు మండూరవటకములు. ——

మూ. త్ర్యూషణం త్రిఫలాముస్తం విడఙ్గం చవ్యచిత్రకౌ,
దార్వీత్వఙ్మాక్షికో ధాతుః గ్రన్థికం దేవదారు చ. 73
ఏతాన్ ద్విపలికాన్ భాగాన్ చూర్ణం కుర్యాత్ పృథక్ పృథక్,
మణ్డూరం ద్విగుణం చూర్ణాత్ శుద్ధమఞ్జనసన్నిభమ్. 74
గోమూత్రేఽష్టగుణే పక్త్వా తస్మిం తత్ ప్రక్షిపేత్తతః,

ఉదుమ్బరసమాన్ కృత్వా వటకాంస్తాన్ యథాగ్నినా. 75
ఉపయుఞ్జీత, తక్రేణ సాత్మ్యం జీర్ణే చ భోజనం,
మణ్డూరవటకా హ్యేతే ప్రాణదాః పాణ్డురోగిణామ్. 76
కుష్ఠాన్యజీర్ణకం శోథం ఊరుస్తమ్భం కఫామయాన్,
అర్శాంసి కామలాం మేహం ప్లీహానం శమయన్తి చ. 77

వ్యా. త్రికటుకములు, త్రిఫలములు, తుంగగడ్డలు, వాయువిడంగములు, చవ్యము, చిత్రమూలము, ద్రానిపసుపుపట్టు, స్వర్ణమాక్షికము, మోడి, దేవదారుచెక్క, వీనిని ప్రత్యేకము రెండేసి పలములవంతున చేర్చి వేరువేరుగ మెత్తనిచూర్ణముగ జేసి యొకటిగకలిపి యుంచునది. పిమ్మట మండూరమును (ప్రాత యినుపచిట్టెమును) పైచూర్ణ సముదాయమునకు ద్విగుణము గ్రహించి (విధిప్రకారము శుద్ధిచేసి) కాటుకవలె మెత్తని చూర్ణము చేసి పైజెప్పబడిన చూర్ణసముదాయమున కంతటికిని యెనిమిదింత గోమూత్రమున (మండూరచూర్ణమును మాత్రము) కలిపి చక్కగ వండి, (అయ్యది వటకములు చేయుటకు దగినట్టు పాకమగుసమయమున) అందు పైజెప్పబడిన త్రికటుకాదిద్రవ్య చూర్ణమును కలిపి పక్వముచేసి అత్తికాయలంతేసి మాత్రల చేయునది. ఇయ్యది మండూరవటకము లనబడును.

ఈవటకములను మనుజుడు జాఠరాగ్నిబలానుసారముగ ప్రతిదినంబును సేవించుచు తనకలవాటుగనుండు ఆహారమును అవుమజ్జిగతో భుజించవలెను. ఈవటకములు పాండు రోగులకు ప్రాణము నిచ్చునవి. మరియు కుష్ఠము, అజీర్ణము, శోఫ(సంజు), ఊరుస్తంభ వాతము, కఫరోగములు, అర్శస్సులు, కామల, ప్రమేహము, ప్లీహావృద్ధి అను నీవ్యాధుల నన్నిటిని శమింపజేయును.

ఇచ్చట త్రికటుకములును త్రిఫలములును వేరువేరుగ నొక్కొక ద్రవ్యమును రెండేసి పలములవంతున భాగముల గల్పింపనగును. "మాక్షికో ధాతుః" అనుచోట సామాన్యవాచకమైనను "తాప్యం దార్వ్యాస్త్వచం" అని వాగ్భటాచార్యులు విశేషముగ జెప్పియుండుటవలన స్వర్ణమాక్షికము గ్రహింపనగును. మరియు "గోమూత్రే ఽష్టగుణే పక్త్వా" అనుచోట త్రికటుకాదిచూర్ణమునకును మండూరచూర్ణమునకును చేరి అష్టగుణితము గోమూత్రమని యర్థము. త్రికటుకాది ద్రవ్యములు పదునాలుగును రెండేసి పలములవంతున ఇరువదియెనిమిదిపలము లగును. దీనికి ద్విగుణిత మండూరము ఏబదియారుపలము లగును. త్రికటుకాది చూర్ణమును మండూరచూర్ణమును కలిసి యెనుబదినాల్గుపలములు సముదితచూర్ణమగును. దీనికి అష్టగుణితము గోమూత్రము ఈ

యర్థమును వాగ్భటాచార్యులు—"సర్వతోఽష్టగుణేఽథ తత్. పృథగ్వాపక్వే గో మాత్రే" (అ. హృ. చి. అ. ౧౬.) అని కంఠోక్తిగ చెప్పిరి. "యథాగ్నినా" అనుచోట "యథాగ్ని" అనునది క్రియావిశేషణము. "నా" అనునది పృథక్పదము.

పాండువులకు తాప్యాదిచూర్ణము.

మూ. తాప్యాద్రిజతురూప్యాఽయోమలాః పఞ్చపలాః పృథక్,
చిత్రకత్రిఫలావ్యోషవిడఙ్గైః పలికైస్సహ. 78
శర్కరాఽష్టపలోన్మిశ్రాః చూర్ణితా మధునాప్లుతాః,
అభ్యస్యాస్త్వక్షమాత్రా హి జీర్ణే నియమితాశినా. 79
కులుత్థకాకమాచ్యాదికపోతపరిహారిణా,

వ్యా. స్వర్ణమాక్షికము, శిలాజతువు, వెండికిట్టము (తారమాక్షికము), ఇనుపమలము (ఇనుపచిట్టెము), ఇవి ప్రత్యేకమొక్కొకటి యైదేసిపలములు; చిత్రమూలము, త్రిఫలములు, త్రికటుకములు, వాయువిడంగములు, ఇవి వేరువేరుగ నొక్కొకపలము, ఈభాగముల వంతున వీనినన్నిటి నొకటిగ చూర్ణముచేసి, అందు చక్కెర యెనిమిదిపలములు కలిపి కలియ మర్దించి పూటకు కర్షప్రమాణమువంతున తేనెతో కలిపి ప్రతిదినంబును అభ్యాసముగ సేవించునది. ఔషధము జీర్ణమైనపిదప హితమైన యాహారమును పథ్యనియమముగ భుజించినచో పైయోగమున జెప్పిన పాండువు మున్నగు రోగముల హరించును. మరియు ఉలవలు, కాచియాకు మున్నగు ఆకుకూరలు, పావురముల మాంసము వీనిని మానవలెను.

పాండువులకు యోగరాజరసాయనము.

మూ. త్రిఫలాయాస్త్రయో భాగాః, త్రయస్త్రికటుకస్య చ. 80
భాగాశ్చిత్రకమూలస్య విడఙ్గానాం తథైవ చ,
పఞ్చాశ్మజతునో భాగాః తథా రూప్యమలస్య చ. 81
మాక్షికస్య చ శుద్ధస్య లోహస్య రజసస్తథా,
అష్టౌ భాగాః సితాయాశ్చ, తత్సర్వం సూక్ష్మచూర్ణితమ్. 82
మాక్షికేణ ప్లుతం స్థాప్యం ఆయసే భాజనే శుభే,
ఉదుమ్బరసమాం మాత్రాం తతః ఖాదేద్యథాగ్నినా. 83
దినే దినే ప్రయుఞ్జీత జీర్ణే భోజ్యం యథేప్సితం,

వర్జయిత్వా కులుత్థాని కాకమాచీం కపోతకమ్.
యోగరాజ ఇతి ఖ్యాతః యోగోఽయమమృతోపమః,
రసాయనమిదం శ్రేష్ఠం సర్వరోగహరం శివమ్.
పాణ్డురోగం విషం కాసం యక్ష్మాణం విషమజ్వరం,
కుష్ఠాన్యజీర్ణకం మేహం శోషం శ్వాసమరోచకమ్.
విశేషాద్ధన్త్యపస్మారం కామలాం గుదజాని చ,

(ఇతి యోగరాజ

వ్యా. త్రిఫలము ప్రత్యేకము మూడుభాగములు, త్రికటుకములు ప్రత్యేక మూడుభాగములు, చిత్రమూలము మూడుభాగములు, వాయువిడంగములు మూ భాగములు, గోమూత్రశిలాజతువు, రూప్యమల రూపమైన శిలాజతువు, శుద్ధిచేయబ స్వర్ణమాక్షికము, ఉక్కురాపొడి, ఈనాల్గును ప్రత్యేకముగ నైదేసి భాగము చక్కెరయెనిమిదిభాగములు, ఈభాగముల ప్రకారము వీనినన్నిటి నొకటిగజేర్చి మె చూర్ణముగజేసి అందు చూర్ణమంతయు తడిసి ముద్దయగునంత తేనె కలిపి యొకయిన పాత్రలో పదిలముగ నునిచి, అందు మేడిపండంత మాత్రము పూటకు అగ్నిబలానుస ముగ తినవలెను. ప్రతిదినంబు నుపయోగించుచు నయ్యాదిజీర్ణమైన పిమ్మట నిచ్ఛాపథ్యమ నాహారముచేయనగును. ఉలవలను, కాచికూరను, పావురములమాంసమును మాత్ర బొత్తుగమానవలెను. ఇయ్యది యమృతతుల్యమైన యోగరాజమను ఔషధము. ఇయ్య సర్వరోగహరంబును శ్రేష్ఠమైనరసాయనంబు నగును. దీనియుపయోగమున పాండువు విషము, కాసము, రాజయక్ష్మము, విషమజ్వరము, కుష్ఠములు, అజీర్ణము, ప్రమేహమ శోషము (ధాతుక్షయము), శ్వాసము, అరోచకము, ఈరోగముల నన్నిటిని హరించు మరియు అపస్మారమును, కామలారోగమును, అర్శస్సులను విశేషముగహరించును.

ఇచ్చట:—"తథా రూప్యమలస్య చ" అనుచోట బంగరుమున్నగు ధాతువుల వెండిధాతువువలన పర్వతశిలలనుండి సారరూపముగ వెడలుకిట్టము గ్రహింపబడును. శిలాజతుభేదములలో నొకటి. ఈభేదములు రసాయనచికిత్సితమున:—"హేమాదా సూర్యసన్తప్తాః స్రవన్తి గిరిధాతవః......రూప్యస్య కటుకశ్శ్వేతః శీతస్స్వాదు విపచ్య ...పశ్చిమస్తువిశిష్యతే" (చి. అ. ౧. పా. ౩) అనివిపులముగజెప్పబడినది. కా నచ్చట వ్యాఖ్యజూచునది.

పాండ్వాదులకు శిలాజతుపటకములు.

మూ. కౌటజత్రిఫలానిమ్బపటోలఘననాగరైః.

భావితాని దశాహాని రసైః ద్విత్రిగుణాని వా,
శిలాజతుపలాన్యష్టౌ తావతీ సితశర్కరా. 88
త్వక్క్షీరీ పిప్పలీ ధాత్రీ కర్కటాఖ్యా పలోన్మితా,
నిదిగ్ధ్యాః ఫలమూలాభ్యాం పలం యుక్త్యా త్రిగన్ధకమ్. 89
చూర్ణితం మధునః కుర్యాత్ త్రిపలేనాఽక్షికాన్ గుడాన్;
దాడిమామ్బుపయః పక్షిరసతోయసురాసవాన్. 90
తాన్ భక్షయిత్వాఽనుపిబేత్, నిరన్నో భుక్త ఏవ వా,
పాణ్డుకుష్ఠజ్వరప్లీహతమకాఽర్శోభగన్దరాన్. [రోదరాన్,
పూతిహృచ్ఛుక్ర (హృద్రోగశుక్ర) మూత్రాఽగ్నిదోషశోషగ
కాసాఽసృగ్దరపిత్తాఽసృక్ శోథగుల్మగలామయాన్. 92
తే చ సర్వవ్రణాన్ హన్యుః, సర్వరోగహరాశ్శివాః,
((ఇతి శిలాజతువటకాః.)

వ్యా. కొడిసెపాలవిత్తులు, త్రిఫలములు, వేపపట్ట, చేదుపొట్ల, తుంగగడ్డలు, శుంఠి వీనిసమభాగములుగగూర్చి నలియగొట్టి నాలుగింతలునీళ్లుపోసి నాల్గవపాలుమిగుల కషాయముకాచి, అందు ఎనిమిదిపలములు శిలాజతువును పదిదినములవరకైనను, ఇరువది దినములవరకైనను, ముప్పదిదినములవరకైనను భావనచేయునది. భావనచే సంస్కరింప బడిన శిలాజతువునందు దానికి సమభాగములు (ఎనిమిదిపలములు) తెల్లచక్కెరను కలుపునది. మరియు తవక్షీరి (వెదురుప్పు), పిప్పళ్లు, ఉసిరికకాయలుబెరడు, కర్కాటక శృంగి వీనిని ఒక్కొకపలమువంతునను, వాకుడువేరును చెరియొకపలంబును చేర్చి మెత్తని చూర్ణముచేసి కలిపి, త్రిసుగంధమును (లవంగపుపట్ట, లవంగపత్రి, ఏలకులు) ఈమూటిని యుక్తియుక్తముగ (ఎంతపరిమితి చేర్చినచో పరిమళము కల్గునో అంతపరి మాణమును) చూర్ణముచేసి ఈచూర్ణసముదాయమును పైచెప్పిన శిలాజతువున చేర్చి యన్నింటి నొకటిగ మెత్తగ చూర్ణముచేసి, అందు మూడుపలములు మంచితేనె కలిపి కర్షప్రమాణమువంతున మాత్రలు చేయునది. ఈమాత్రలను పూట కొకటివంతున (అగ్నిబలానుసారముగ) భోజనమునకు ముందుగనైనను భుజించినయైనను సేవించి వెంటనే పుల్లదానిమ్మరసమునైనను, ఆవుపాలనైనను, పక్షులమాంసరసమునైనను, మంచినీళ్లనైనను, సురామద్యమునైనను, ఆసవమునైనను త్రాగవలెను. ఇట్లు సేవించినచో హృద్రోగము,

శుక్రదోషము, మూత్రరోగములు, అగ్నిదోషము, ధాతుక్షయరోగము, విషములు, ఉదరరోగము, కాసము, రక్తప్రదరము, రక్తపిత్తము, శోఫము, గుల్మము, కంఠరోగము వీనినన్నిటిని హరించును. మరియు నీవటకములు పలుదెరంగులైన వ్రణములను హరించును. రోగముల నన్నిటిని హరించి సౌఖ్యమును కల్గించును.

శిలాజతుభావనావిధానము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"తుల్యం గిరి జేన జలే చతుర్గుణే భావనౌషధం క్వాథ్యమ్, తత్క్వాథే పాదాంశే పూతోష్ణే ప్రక్షిపేత్ గిరిజమ్, తత్సమరసతాం యాతం సంశుష్కం ప్రక్షిపేద్రసే భూయః." భావనమునకుగా నిర్దేశింపబడిన కషాయమునకు జేర్పవలసిన క్వాథ్యద్రవ్యసముదాయమును శిలాజతువునకు సమభాగముగ గూర్చి క్వాథ్యమునకు నాల్గింతలజలమును చేర్చి నాల్గవవంతు మిగుల కషాయమును కాచవలెను. దానిని వడగట్టి వేడిగ నుండునపుడు శిలాజతువును కషాయమున నుంచవలెను. రాత్రియంతయు శిలాజతువున క్వాథసారము ఇముడున ట్లూరబెట్టి పగటియందు వెలికిందీసి చక్కగ నెండించవలెను. మరల కషాయమున వైచి రాత్రియం దూరబెట్టునది. ఇత్తెరంగున నియమితకాలమువరకును పలుమారు చేయనగును. ఇదియ భావనావిధి. ఈవిషయమునే యీతంత్రకారుడును ఇట్లు చెప్పెను:—"పీర్యోత్కర్షం పరంయాతి సర్వైరేకైకశోఽపివా, ప్రక్షిప్తోద్ధృతమప్యేతత్ పునస్తత్ప్రక్షిపేద్రసే కోష్ణే." (చి. అ. ౧ పా. 3 శ్లో. ౫౧).

ఈవిధానము ననుసరించి ప్రకృతయోగమున ఎనిమిదిపలముల శిలాజతువునకు సమానభాగముగ కొడిసెపాలవిత్తులు మున్నగు క్వాథ్యద్రవ్యములు సమభాగములుగ జేరిన సముదాయమును ఎనిమిదిపలములు జేర్చి అందు నాలుగింతలజలమును జేర్చి నాలవవంతు మిగుల క్వాథము జేసి అందు శిలాజతువున పైజెప్పినవిధముగ భావన జేయవలెనని యెరుంగునది. మరియు శిలాజతూత్పత్తిక్రమంబును వాసిభేదములును గుణాదులును, అయాదోషానుసారముగ ప్రత్యేకోపయోగంబును ప్రథమాధ్యాయమున రసాయన తృతీయపాదమున జూచునది.

పాండ్వాదులకు పునర్నవామండూరవటకములు.

మూ పునర్నవా త్రివృద్వ్యోషవిడఙ్గం దారు చిత్రకమ్. 93
కుష్ఠం హరిద్రే త్రిఫలా దన్తీ చవ్యం కలిఙ్గకాః,
పిప్పలీ పిప్పలీమూలం ముస్తం చేతి పలోన్మితమ్. 94
మణ్డూరం ద్విగుణం చూర్ణాత్, గోమూత్రే ద్వ్యఢకే పచేత్,

కోలవత్ గుటికాః కృత్వా తక్రేణాలోడ్య నా పిబేత్. 95
తాః పాండురోగాన్ ప్లీహానమర్శాంసి విషమజ్వరం,
శ్వయథుం గ్రహణీదోషం హన్యుః కుష్ఠం క్రిమీం స్తథా. 96
(ఇతి పునర్నవామణ్డూరమ్.)

వ్యా. గలిజేరు, తెగడ, త్రికటుకములు, వాయువిడంగములు, దేవదారు చెక్క, చిత్రమూలము, చెంగల్వకోష్టు, పసుపు, మ్రానిపసుపు, త్రిఫలములు, నేపాళపు వేళ్లు, చవ్యము, కొడిసెపాలవిత్తులు, పిప్పళ్లు, మోడి, తుంగగడ్డలు, వీనిని ప్రత్యేక మొక్కొక పలమువంతున చేర్చి చూర్ణముచేసి, యాచూర్ణసముదాయమునకు ద్విగుణముగ మండూర (పాతయినుపచిట్టెము) చూర్ణమును కలిపి రెండు అఢకముల గోమూత్రమును చేర్చి (వటికలజేయుట కనుకూలమగునట్లు) పాకముచేసి రేగుకాయలంతేసి (అర్ధకర్షప్రమాణముగ) మాత్రలుచేసి యుంచునది. ఈమాత్రను మజ్జిగలో కలిపి ప్రతిదినంబును త్రాగునది. దీనివలన పాండురోగములు, ప్లీహవృద్ధి, అర్శస్సులు, విషమజ్వరము, వాపు, గ్రహణీదోషము, కుష్ఠము, క్రిములు, ఇవియన్నియు నశించును. (ఇచ్చట తొలుత మండూర చూర్ణమును గోమూత్రమున వండుచు పక్వమగునప్పుడు తక్కిన పునర్నవాది చూర్ణమును కూడ చేర్చి పక్వము చేయనగును).

కామలా-పాండుహరచూర్ణములు.

మూ. దార్వీత్వక్ త్రిఫలా వ్యోషం విడఙ్గమయసో రజః,
మధుసర్పిర్యుతం లిహ్యాత్ కామలాపాండురోగవాన్. 97
తుల్యా అయోరజః పథ్యా హరిద్రాః క్షౌద్రసర్పిషా,
చూర్ణితాః కామలీ లిహ్యాత్; గుడక్షౌద్రేణ వాఽభయాః. 98

వ్యా. మ్రానిపసుపుపట్ట, త్రిఫలములు, త్రికటుకములు, వాయువిడంగములు, ఉక్కురాపొడి, వీనిని (సమభాగములుగ) గూర్చి చూర్ణముచేసి తేనెను నేతిని కలిపి సేవించినచో కామలారోగమును పాండువును హరించును. మరియు ఉక్కురాపొడిని కరకకాయలబెరడును పసుపును సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెను నేతిని కలిపి సేవించినను, కరకకాయలచూర్ణమును బెల్లముతోడను నేతితోడను కలిపి సేవించినను కామలారోగమును హరించును.

మూ. త్రిఫలా ద్వే హరిద్రే చ కటురోహిణ్యయోరజః,
చూర్ణితం క్షౌద్రసర్పిర్భ్యాం స లేహః కామలాఽపహః. 99

వ్యా. త్రిఫలములు, పసుపు, మ్రానిపసుపు, కటుకరోహిణి, ఇనుపరాపొడి, వీని నన్నిటిని సమభాగములుగగూర్చి; చూర్ణముచేసి తేనెను నేతిని కలిపి సేవించిన కామలా రోగమును హరించును.

కామలాదిహర ధాత్ర్యవలేహము (ద్రాక్షాదిలేహము).

మూ. ద్విపలాంశాం తుగాక్షీరీం నాగరం మధుయష్టికామ్,
ప్రాస్థికీం పిప్పలీం ద్రాక్షాం, శర్కరార్ధతులాం శుభామ్. 100
ధాత్రీఫలరసద్రోణే చూర్ణితం లేహవత్పచేత్,
శీతం మధుప్రస్థయుతం లిహ్యాత్ పాణితలం తతః. 101
హన్త్యేష కామలాం పిత్తం పాండుం కాసం హలీమకం,
(ఇతి ధాత్ర్యవ(ద్రాక్షాది)లేహః)

వ్యా. వెదురుప్పు, శుంఠి, అతిమధురము, ఈమూడును ప్రత్యేకము రెండేసి పలములు, పిప్పళ్లు ఒకప్రస్థము, ద్రాక్షపండ్లు ఒకప్రస్థము, ఈభాగములవంతున వీనినన్నిటిని గూర్చి చూర్ణముచేసి, ద్రోణపరిమితమైన యుసిరికపండ్లరసమునం దేబదిపలముల చక్కెరను పాకముబట్టి, అందు పైజెప్పినచూర్ణమును కలిపి లేహపక్వము చేయునది. అయ్యది చల్లారినపిదప ప్రస్థపరిమితము తేనెను కలిపి అగ్నిబలానుసారముగ కర్షప్రమాణము వంతున సేవించినయెడ కామలారోగమును, పిత్తపాండువును, కాసమును, హలీమకమును హరించును.

ఇచ్చట 'ప్రాస్థికీం' అనుపదము 'పిప్పలీం, ద్రాక్షాం' అనుపదములతో ప్రత్యేకముగ నన్వయించుటవలన పిప్పళ్లను ద్రాక్షపండును ఒక్కొకప్రస్థమని యర్థముచేయదగును. ఈవిషయము వాగ్భటాచార్యులు 'ద్రాక్షాప్రస్థం కణాప్రస్థం' (అ. హృ. చి. అ. ౧౬. శ్లో. ౩౦) అని స్ఫుటముగ జెప్పిరి.

పాండ్వాదులకు మండూరవటకము.

మూ. త్ర్యూషణం త్రిఫలా చవ్యం చిత్రకో దేవదారు చ. 102
విడఙ్గాన్యథ ముస్తం చ వత్సకం చేతి చూర్ణయేత్,
మణ్డూరతుల్యం తచ్చూర్ణం గోమూత్రేఽష్టగుణే పచేత్. 103
శనైః సిద్ధాస్తథా శీతాః కార్యాః కర్షసమా గుడాః,
యథాగ్ని భక్షణీయాస్తే ప్లీహపాణ్డ్వామయాఽపహాః. 104
గ్రహణ్యర్శోఽనుదశ్చైవ తక్రపాట్యాశినః స్మృతాః,
(ఇతి మణ్డూరవటకాః.)

వ్యా. త్రికటుకములు, త్రిఫలములు, చవ్యము, చిత్రమూలము, దేవదారుపట్ట, వాయువిడంగములు, తుంగగడ్డలు, కొడిసెపాలవిత్తులు, వీనిని సమభాగములుగ చూర్ణము చేయునది. ఈద్రవ్యసముదాయచూర్ణమునకు సమభాగముగ శుద్ధిచేయబడిన మండూరమును చూర్ణముచేసి దీనికి ఎనిమిదింతలు గోమూత్రమును కలిపి మందాగ్నిలో (కాటుకవలె నుండునట్లు) పక్వముచేయుచు పైజెప్పిన త్రికటుకాదిచూర్ణమును కలిపి వటుకముల జేయుట కనువుగ పక్వముచేసి చల్లారినపిదప కర్షపరిమితముగ మాత్రల చేయునది. ఈ వటుకములను జాఠరాగ్నిబలానుసారముగ ప్రతిదినము భక్షించినయెడ ప్లీహమును, పాండురోగమును, గ్రహణీదోషమును, అర్శోరోగమును హరించును. దీనిని సేవించునపుడు వేయించిన బియ్యముచే సిద్ధమైన యన్నమును మజ్జిగతో భుజింపనగును.

పాండువులకు గౌడారిష్టము.

మూ. మఞ్జిష్ఠా రజనీ ద్రాక్షా బలామూలాన్యయోరజః. 105
లోధ్రం చైతేషు గౌడస్స్యాత్ అరిష్టః పాండురోగిణాం,
(ఇతి గౌడోఽరిష్టః.)

వ్యా. మంజిష్ఠి, పసుపు, ద్రాక్షపండ్లు, చిట్టాముట్టివేళ్లు, ఇనుపరాపొడి, లొద్దుగుపట్ట, వీనినన్నిటిని చేర్చి కషాయముకాచి, అందు బెల్లమును చేర్చి విధ్యుక్తప్రకారము అరిష్టము సిద్ధముచేసిన నయ్యది గౌడారిష్టమని చెప్పబడును. ఈయరిష్టము పాండురోగులకు హితకరమై యుండును.

గ్రహణీపాండ్వాదులకు బీజకారిష్టము.

మూ. బీజకాత్ షోడశపలం, త్రిఫలాయాశ్చ వింశతిః. 106
ద్రాక్షాయాః పఞ్చ, లాక్షాయాస్సప్త, ద్రోణే జలస్య తత్,
సాధ్యం పాదావశేషే తు, పూతశేషే సమావపేత్. 107
శర్కరాయాస్తులాం, ప్రస్థం మాక్షికస్య చ, కార్షికం,
వ్యోషం వ్యాఘ్రనఖోశీరం క్రముకం సైలవాలుకమ్. 108
మధుకం కుష్ఠమిత్యేతత్ చూర్ణితం ఘృతభాజనే,
యవేషు దశరాత్రం తత్ గ్రీష్మే, ద్విః శిశిరే స్థితమ్. 109
పిబేత్తత్, గ్రహణీపాండురోగాఽర్శశ్శోథగుల్మనుత్,
మూత్రకృచ్ఛ్రాశ్మరీమేహకామలాసన్నిపాతజిత్. 110

బీజకారిష్ట ఇత్యేషః ఆత్రేయేణ ప్రకీర్తితః,

(ఇతి బీజకారిష్టః.)

వ్యా. బీజకము పదునారుపలములు, త్రిఫలములు ఇరువదిపలములు, ద్రాక్షపండు ఐదుపలములు, లక్క యేడుపలములు, వీనినన్నిటిని ద్రోణపరిమితజలమున వైచి నాల్గవ పాలు మిగుల కషాయము కాచి వడగట్టి, నేతితో మాగినకుండలో బోసి అందు నూరుపల ములు చక్కెరను, ఒక ప్రస్థము (పదునారుపలములు) తేనెను కలుపునది. మరియు త్రికటుకములు, నఖము చిప్పలు, వట్టివేళ్లు, పోకచెక్కలు, నూగుదోస, అతిమధురము, చెంగల్వకోష్టు, వీనిని ప్రత్యేకము ఒక్కొకకర్షముచొప్పున గూర్చి చూర్ణముచేసి పై జెప్పినద్రవమున కూడచేర్చి వాసెనగట్టి చీరమన్నుబూసి యవల ధాన్యరాశిలో గ్రీష్మ కాలమైనచో పదిదినములవరకును, శిశిరఋతువైనచో నిరువదిదినములవరకును (ధాన్య పుటమున) ఉనిచి పిదప నాయౌషధమును (అగ్నిబలాద్యనుసారముగ) తగిన పరిమాణ ముతో సేవించునది. దీనివలన గ్రహణీరోగంబును, పాండురోగంబును, అర్శస్సులును, గుల్మంబును మూత్రకృచ్ఛ్రంబును, అశ్మరియు, ప్రమేహంబులును, కామలారోగంబును, సన్నిపాతంబును శమించును. ఈబీజకారిష్టము ఆత్రేయమహర్షిచే చెప్పబడినది.

కామలాదులకు ధాత్ర్యరిష్టము.

మూ. ధాత్రీఫలసహస్రే ద్వే పీడయిత్వా రసం తు తమ్. 111
క్షౌద్రాఽష్టాంశేన సంయుక్తం, కృష్ణాఽర్ధకుడవేన చ,
శర్కరాఽర్ధతులోన్మిశ్రం పక్షం స్నిగ్ధఘటే స్థితమ్. 112
ప్రపిబేన్మాత్రయా ప్రాతః జీర్ణే హితమితాఽశనః,
కామలాపాండుహృద్రోగవాతాఽసృగ్విషమజ్వరాన్. 113
కాసహిక్కాఽరుచిశ్వాసాంశ్చైషోఽరిష్టః ప్రణాశయేత్,

(ఇతి ధాత్ర్యరిష్టః.)

వ్యా. చక్కగ పండిన పచ్చియుసిరికపండ్లు రెండువేలను నలుగగొట్టి (విత్తన ములదూరంబుచ్చి) గూటిలోకుక్కను చక్కగ పిండి స్వరసమును తీయునది. అందు స్వరసమునకు నెనిమిదవవంతు తేనెను, అర్ధకుడవము (రెండుపలములు) పిప్పలిచూర్ణమును, అర్ధతులము (ఏబదిపలములు) చక్కెరను కలిపి నేతిలో మాగిన కుండలో (పైని చెప్పిన యౌషధసముదాయమును) బోసి వాసెనగట్టి పైజెప్పినరీతిగ ధాన్యపుటమున పదునైదు దినములుంచి పిమ్మట అగ్నిబలాద్యనుగుణమాత్రతో నుదయకాలమున త్రాగవలెను. జౌష

ధము జీర్ణమైనపిదప పథ్యమైన యాహారమును మితముగ భుజింపనగును. ఇది ధాత్ర్యరిష్టము. ఇయ్యది కామలారోగము, పాండువులు, హృద్రోగము, వాతరక్తము, విషమజ్వరము, కాసము, ఎక్కిళ్లు, అరుచి, శ్వాసము, అను నీరోగముల నన్నిటిని నాశనము చేయును.

పాండు-కామలారోగములయందు ప్రశస్తపానీయము.

మూ. స్థిరాదిభిః శృతం తోయం పానాహారే ప్రశస్యతే.　　114
పాణ్డూనాం, కామలార్తానాం మృద్వీకామలకీరసః,

వ్యా. ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు, ఈయైదిటిని చేర్చి కాచబడిన జలమును పాండురోగులును; ద్రాక్షపండును, ఉసిరికకాయలను చేర్చి కాచబడిన జలమును కామలారోగులును పానమునకును ఆహారమునకు నుపయోగింపనగును. (లేక పానీయములయందును ఆహారద్రవ్యములయందును పైజెప్పిన రసముల జేర్చి యుపయోగింపవలెనని యర్థము)

ఇచ్చట "స్థిరాదిభిః" అనుపదముచేత "సాలపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీద్వయగోక్షురమ్, కనీయః పఞ్చమూలం స్యాత్" అని చెప్పబడిన హ్రస్వపంచమూలములు గ్రహింపబడును. వాగ్భటాచార్యులు "కనీయః పఞ్చమూలామ్బు......మృద్వీకామలకాద్రసః" (అ. హృ. చి. అ. ౧౬) అని స్ఫుటముగ జెప్పిరి.

పాండురోగమున దోషభేదముచే చికిత్సాకల్పనవిధానము.

మూ. పాండురోగప్రశాన్త్యర్థం ఇతి ప్రోక్తం మహర్షిణా.　　115
వికల్పమేతద్భిషజా పృథగ్దోషబలం ప్రతి,
వాతికే స్నేహభూయిష్ఠం పైత్తికే తిక్తశీతలమ్.　　116
శ్లైష్మికే కటుతిక్తోష్ణం (రూక్షోష్ణం) విమిశ్రం సాన్నిపాతికే,

వ్యా. ఇత్తెరంగున పాండురోగము శమించుటకు తగినచికిత్సావిధానము మహర్షియగునాత్రేయులచే నిర్దేశింపబడినది. శాస్త్రవేత్తయగు వైద్యుడు వాతపిత్తకఫముల బలాబలమును చక్కగ గమనించి ఆయాదోషానుసారము వేరువేరుగ చికిత్సితమును కల్పించి చికిత్సచేయనగును.

అందు వాతమున గల్గిన పాండురోగమున ఘృతమును విశేషముగను, పిత్తమున జనించినపాండురోగమునందు తిక్తరసప్రధానమై శీతగుణవీర్యములు కల యౌషధమును, కఫమున జనించిన పాండురోగమున కటుతిక్తరసంబులును (రూక్షగుణంబును) ఉష్ణవీర్యం

బును కలయౌషధమును ఉపయోగింపనగును. మరియు సన్నిపాతమున కల్గిన పాండు రోగమున వాతాదులకు వేరువేరుగ జెప్పిన యౌషధముల మిశ్రముగ జేసియు నుపయోగింపవలెను.

మృజ్జపాండురోగమున శోధనచికిత్స.

మూ. నిపాతయేచ్ఛరీరాత్తు మృత్తికాం భక్షితాం భిషక్. 117
యుక్తిజ్ఞః శోధనై స్తీక్ష్ణైః ప్రసమీక్ష్య బలాఽబలం,
శుద్ధకాయస్య సర్పింషి బలాధానాని యోజయేత్. 118

వ్యా. మృత్తికాభక్షణముచే గల్గిన పాండురోగము కలవానికి తొలుత శరీరమున (కోష్ఠమున) జేరియుండు మట్టిని మిక్కిలి తీక్ష్ణములగు జెముడుపాలు మ్రంగకాయ మున్నగు వమనవిరేచనౌషధముల నుపయోగించి కోష్ఠమునుండి బైట వెడలించవలెను. అట్టి శోధనమును రోగి జాఠరాగ్నిమున్నగువాని బలాబలమును చక్కగ గమనించి యుక్తియుక్తముగ ప్రయోగింపవలెను. అట్టిశోధనముచే శుద్ధమైన కోష్ఠముకల రోగికి బలకరములగు ఘృతముల నిప్పింపనగును.

మృజ్జపాండురోగహరవ్యోషాదిఘృతములు.

మూ. వ్యోషం బిల్వం హరిద్రే ద్వే త్రిఫలా ద్వే పునర్నవే,
ముస్తాన్యయోరజః పాఠా విడఙ్గం దేవదారు చ. 119
వృశ్చికాలీ చ భార్గీ చ సక్షీ(క్షా)రైస్తైః సమైర్ఘృతం,
సాధయిత్వా పిబేద్యుక్త్యా నరో మృద్దోషపీడితః. 120
తద్వత్కేసరయష్ట్యాహ్వాపిప్పలీక్షారశాద్వలైః,

వ్యా. త్రికటుకములు, మారేడువేరు, పసుపు, మ్రానిపసుపు, త్రిఫలములు, తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, తుంగగడ్డలు, ఇనుపరాపొడి, చిరుబొద్ది, వాయువిడంగములు, దేవదారుపట్ట, తేలుమణి, భారంగి, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి కల్కముచేసి, కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు సమభాగము ఆవుపాలను (నాల్గింతలు జలమును) చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి, దోష-అగ్నిబలాద్యనుసారముగ నుపయోగించినచో మట్టిని తినుటచే గల్గిన పాండురోగము శమించును.

మరియు నాగకేసరములు, అతిమధురము, పిప్పళ్లు, యవక్షారము, గరికవేళ్లు, వీనిని సమభాగములుగ కల్కము చేసి పైజెప్పినవిధముగ పాలను జలమును కూడ జేర్చి ఘృతమును పక్వముచేసి మృత్తికాభక్షణముచే గల్గిన పాండురోగమున నుపయోగించునది.

ఇచ్చట:—"స్వరసక్షీరమాంసైర్యః పాకో యత్రేరితః క్వచిత్, జలం చతుర్గుణం తత్ర వీర్యాధానార్థ మావపేత్" అను పరిభాషచేత క్షీరమును మాత్రము ద్రవమును చెప్పియుండుటవలన నాలుగింతలు జలమును చేర్పవలెనని యెరుంగునది. ఈవిషయమునే సర్వాంగసుందరవ్యాఖ్యానమున—"వ్యోషాదిభిః ఘృతాచ్చతుర్థాంశైః శృతం సమేన క్షీరేణ తచ్చతుర్గుణజలేన ఘృతం" (అ. హృ. చి. అ. ౧౬. శ్లో. ౩౭. వ్యాఖ్య) అని వివరించిరి.

మృద్భక్షణనివర్తనోపాయము.

మూ. మృద్భక్షణాదాతురస్య లౌల్యాదవినివర్తినః. 121

ద్వేష్యాఽర్థం భావితాం క్షామం దద్యాత్తద్దోషనాశనైః,

విడఙ్గైలాఽతివిషయా నిమ్బపత్రేణ పాఠయా. 122

వార్తాకైః కటురోహిణ్యా కౌటజైర్మూర్వయాఽపి వా,

వ్యా. పైజెప్పిన పాండురోగము కలమనుజుని మట్టిని తిననీయక నివర్తి చేయవలెను. దానియందలవాటువలన తినుటనుమానకున్నయెడ మట్టియందు ద్వేషము కల్గుటకై మట్టిదోషములను హరించు వాయువిడంగములు, ఏలకులు, అతివస, వేపాకు, చిరుబొద్ది, ములక, కటుకరోహిణి, కొడిసెపాలవిత్తులు, చాగపట్ట, అనునీద్రవ్యములచే దానిస్వాభావికగుణములు మారునట్లు భావనచేసి, అట్టి మృత్తికను వానికిచ్చి తినిపించియైన వానికి ద్వేషమును పుట్టించవలెను.

మృజ్జపాండురోగవిశేషచికిత్స.

మూ. యథాదోషం ప్రకుర్వీత భైషజ్యం పాండురోగిణామ్. 123

క్రియావిశేష ఏషోఽస్య మతో హేతువిశేషతః,

వ్యా. పాండురోగము నుద్దేశించి వాతాదిదోషానుసారముగ వేరువేరుగ జెప్పబడిన ఆయాచికిత్సితములనే మృజ్జపాండురోగమునందును ఆయాదోషప్రకోపమును వానిలక్షణములబట్టి చక్కగ గమనించి తత్తదనుసారముగ జేయనగును. ఇదియే మృజ్జపాండురోగమునకు హేతువిశేషములబట్టి చికిత్సావిశేషముని యార్షసమ్మతము.

(మృత్తికాభక్షణజనితపాండురోగమున మొదట కోష్ఠమునందలి సంచితమైన మృత్తిక వెడలించుటకై శోధనచికిత్స "నిపాతయేచ్ఛరీరాత్తు...యోజయేత్" అని చెప్పబడినది. "వాతికే స్నేహభూయిష్ఠం...సాన్నిపాతికే" అని ఆయాదోషమునకు సామాన్యచికిత్స వేరువేరుగ నిర్దేశింపబడినది. అట్టి దోషముల ననుసరించి చేయవలసిన

విశేషచికిత్సితములను పాండురోగమునకు చెప్పినవానినే మృజ్జపాండువందును బలాద్యను సారముగ జేయనగునని యీవాక్యముచే నతిదేశింపబడినదని సముదితార్థము).

శాఖాశ్రయకఫాధిక కామలాలక్షణము, చికిత్సితము.

మూ. తిలపిష్టనిభం యస్తు వర్చస్సృజతి కామలీ. 124
శ్లేష్మణా రుద్ధమార్గం తత్ పిత్తం కఫహరైర్జయేత్,

వ్యా. కోష్ఠముననుండు కఫము ప్రకుపితమై శాఖల నాశ్రయించి వ్యాపించు పిత్తమును నిరోధించినపుడు పిత్తము ప్రకుపితమై కామలారోగమును కల్గించును. అందు తెలికపిండితో సమానమైనపురీషము వెడలును. అట్టి పిత్తమునకు కఫహరంబులగు నౌషధములచే చికిత్స జేయనగును.

కఫవాతాధికకామలారోగము.

మూ. రూక్షశీతగురుస్వాదువ్యాయామైః వేగనిగ్రహైః. 125
కఫసమ్మూర్ఛితో వాయుః స్థానాత్పిత్తం క్షిపేద్బలీ,
హారిద్రనేత్రమూత్రత్వక్ శ్వేతవర్చాస్తదా నరః. 126
భవేత్ సాటోపవిష్టమ్భో గురుణా హృదయేన చ,
దౌర్బల్యాఽల్పాగ్నిపార్శ్వార్తిహిక్కాశ్వాసారుచిజ్వరైః. 127
క్రమేణాఽల్పేఽను సజ్యేత (బధ్యేత) పిత్తే శాఖాసమాశ్రితే,

వ్యా. రూక్షముగను, శీతవీర్యముగను, గురువుగను, మధురముగను నుండు నాహారముల భుజించుట, దేహపరిశ్రమము నధికముగ జేయుట, మలమూత్రాదివేగముల నిరోధించుట, ఇవి మున్నగుకారణములచేత వాతము ప్రకోపమునొంది కఫముతో గూడి బలిష్ఠమై కోష్ఠమునందలి (రంజక) పిత్తమును బైటికి వెడలించును. అట్టియెడ మనుజునకు కన్నులును మూత్రంబును చర్మంబును పచ్చనగును. మలము తెల్లగ వెడలును. కడుపులో గడబిడగ ప్రేవులు కూయును. మలము బద్ధగించును. హృదయమున బరువుగ నుండును. శరీరము బలహీనమగును. జఠరాగ్ని మందగించును. ఇరుప్రక్కల నొప్పియు, ఎక్కిళ్లును, అరుచియు, జ్వరంబునుకల్గును. ఈయుపద్రవములు పిత్తము శాఖాశ్రితమై స్వల్పముగ నున్నపుడు క్రమక్రమముగ సంభవించును (ఇచ్చట పిత్తము కోష్ఠమును వదలి శాఖల నాశ్రయించి యుండుటవలన మలమునకు వర్ణవిశేషము కల్గక తెల్లగనుండునని "శ్వేతవర్చాః" అను పదముచే తెలిసెడి).

కఫవాతాధికకామలాచికిత్స.

మూ. బర్హితిత్తిరిదక్షాణాం రూక్షామ్లైః కటుకైః రసైః. 128

శుష్కమూలకకౌలుత్థైః యూషైశ్చాన్నాని భోజయేత్,
మాతులుఙ్గరసం క్షౌద్రపిప్పలీమరిచాన్వితమ్. 129
సనాగరం పిబేత్పిత్తం తథాస్యైతి స్వమాశయం,

వ్యా. పైజెప్పిన రీతిగ కామలారోగపీడితునకు నెమలి, తీతువుపిట్ట, కోడి, అనునీపక్షులమాంసరసమును రూక్షగుణంబులును పులుపును కారమునుకల ద్రవ్యముల జేర్చి సంస్కరించి యూమాంసరసములతో గూర్చి యైనను, ఎండిన ముల్లంగిని చేర్చి పక్వము చేయబడిన ఉలవపప్పుకట్టుతో గూర్చి యైనను అన్నమును పెట్టవలెను. మరియు మాదీఫలరసమున తేనెను, పిప్పళ్లు, మిరియాలు, శుంఠి, ఈమూడిటి చూర్ణమును కలిపిత్రాగించవలెను. ఇట్టి చికిత్సవలన వృద్ధినందిన వాతకఫములుతగ్గి స్వప్రమాణముననుండి, క్షీణించిన పిత్తము వృద్ధినంది శాఖాదుల వదలి మరల కోష్ఠమునందు చేరును.

ఇచ్చట స్వస్థానమును వదలి రక్తాదిధాతువుల నాశ్రయించియుండు పిత్తమును వృద్ధినందించుటవలన నయ్యది ధాతువుల వదలి స్వస్థానమైన కోష్ఠమున మరల చేరును. ఈవిషయము నీతంత్రకారులు సూత్రస్థానమున నిట్లుపదేశించిరి:—"వృద్ధ్యాఽభిష్యన్దనాత్ పాకాత్ స్రోతోముఖవిశోధనాత్, శాఖాం ముక్త్వా మలాః కోష్ఠం యాన్తి వాయోశ్చ నిగ్రహాత్." (సూ. అ. ౨౮. శ్లో. ౩౨).

శాఖాశ్రయకామలాచికిత్సావిశేషము.

మూ. కటుతీక్ష్ణోష్ణలవణైః భృశామ్లైశ్చాప్యుపక్రమః. 130
ఆపిత్తరాగాచ్ఛకృతః వాయోశ్చాఽఽప్రశమాద్భవేత్,
స్వస్థానమాగతే పిత్తే పురీషే పిత్తరఞ్జితే. 131
నివృత్తోపద్రవస్యాఽస్య పూర్వః కామలికో విధిః,

వ్యా. మరియు అట్టి కామలారోగికి మలము పిత్తసంబంధమైన రంగుకల్గి వాతము శమించువరకును కటు-తీక్ష్ణ-ఉష్ణ-లవణములును మిక్కిలి పులుపునుకల యౌషధములచే చికిత్సచేయవలెను. అట్టి చికిత్సావిధానముచేత వాతము శమించి పిత్తము రక్తాదిధాతువుల వదలి స్వస్థానమైన కోష్ఠమున జేరి, పురీషము పిత్తసంబంధమునం జేసి స్వాభావికమైన రంగుకల్గియున్నపుడు వానికి పైజెప్పబడిన ప్రేవులరచుట, కడుపుబ్బరము, హృదయగౌరవము మున్నగు నుపద్రవములు నివర్తించును. వానికి కామలారోగమునకు జెప్పిన చికిత్సలను చేయనగును,

ఇచ్చట "తిలపిష్టనిభం" అని యుపక్రమించి 'వాయోశ్చాప్రశమాత్ భవేత్' అనునంతపరకును గల గ్రంథమున పిత్తము రసరక్తాదిధాతువుల (శాఖల) నాశ్రయించి జనించిన కామలారోగమునకు దగిన చికిత్సావిధానము చెప్పబడినది. అట్టి చికిత్సావిధానమున పిత్తము రక్తాదిధాతువుల వదలి మరల పిత్తము స్వస్థానమైన కోష్ఠమున జేరినపిదప కోష్ఠాశ్రితకామలారోగము నుద్దేశించి పైజెప్పినచికిత్సావిధానము చేయనగునని "స్వస్థానమాగతే పిత్తే...పూర్వః కామలికో విధిః" అనువాక్యముచే విధింపబడినదని యెరుంగునది.

హాలీమకలక్షణము.

మూ. యదా తు పాణ్డోర్వర్ణస్స్యాత్ హరితశ్యావపీతకః. 132
బలోత్సాహక్షయః తన్ద్రా మన్దాగ్నిత్వం మృదుజ్వరః,
స్త్రీష్వహర్షోఽఙ్గమర్దశ్చ శ్వాసస్తృష్ణాఽరుచిర్భ్రమః. 133
హాలీమకం తదా తస్య విద్యాదనిలపిత్తతః,

వ్యా. పాండురోగము కలవానికి శరీరము పచ్చనిరంగైనను శ్యామవర్ణంబైనను పసుపురంగైనను కల్గి, శరీరబలంబును పనులయం దుత్సాహంబును క్షీణించి, కునికిపాటు, అగ్నిమాంద్యము, స్వల్పమైన జ్వరంబును, స్త్రీసంభోగమునందు నిరుత్సాహంబును, ఒడలు నొప్పులును, శ్వాసంబును, దప్పియు, అరుచియు, భ్రమంబును కల్గినయెడ నయ్యది హాలీమకమని చెప్పబడును. ఇయ్యది వాత-పిత్తప్రకోపమున కల్గును.

ఈవ్యాధిని లాఘువకము, అలసకము, అనునామాంతరములచే కొందరు తంత్రకారులు వ్యవహరించిరి:—సుశ్రుతమున "జ్వరాఙ్గమర్దభ్రమదాహతన్ద్రాక్షయాన్వితో లాఘువకోఽలసశ్చ, తం వాతపిత్తాత్ హరిపీతనీలం హాలీమకంకేచిదుదాహరన్తి." (సు. ఉ. అ. ४४), మరియు వాగ్భటాచార్యులు దీనిలక్షణము నిట్లు చెప్పిరి:—"హరితశ్యావపీతత్వం...లోఢరం తం హాలీమకమ్, అలసం చేతి శంసన్తి" (అ. హృ. ని. అ. ౧౩. శ్లో. ౧౮) ఈవాక్యమునుబట్టి హాలీమకమునకు లోఢరమను నామాంతరమును మునివరులు చెప్పినట్లున్నది.

హాలీమకచికిత్స.

మూ. గుడూచీస్వరసక్షీరసాధితం మాహిషం ఘృతమ్ 134
స పిబేత్త్రివృతాం స్నిగ్ధో రసేనామలకస్య తు,
విరిక్తో మధురప్రాయం భజేత్పిత్తాఽనిలాపహమ్, 135

ద్రాక్షాలేహం చ పూర్వోక్తం సర్పింషి మధురాణి చ,
యాపనాన్ క్షీరవస్తీంశ్చ శీలయేత్సానువాసనాన్. 136
మార్ద్వీకాఽరిష్టయోగాంశ్చ పిబేద్యుక్త్యాఽగ్నివృద్ధయే,
కాసికం చాఽభయాలేహం పిప్పలీం మధుకం బలామ్,
పయసా చ ప్రయుఞ్జీత యథాదోషం యథాబలం. 137

వ్యా. హలీమకరోగముచే బాధితుడు తిప్పతీగెస్వరసమును ఆవుపాలను జేర్చి పక్వముచేయబడిన యెనుపనేతిని స్నేహనమునకై (కోష్ఠము స్నిగ్ధమగుటకై) తొలుత త్రాగవలెను. (ఇచ్చట ఘృతమును ఆవుపాలును సమభాగములుగ గూర్చి గుడూచీస్వరసమును ఘృతమునకు నాల్గుభాగములు జేర్చి ఘృతపాకము చేయునది).

అట్టిఘృతపానముచే కోష్ఠము మృదువైనపిదప తెగడచూర్ణమును ఉసిరికపండ్ల రసములో కలిపి విరేచనమునకై త్రాగవలెను. విరేచనముచే కోష్ఠము శుద్ధమైనవెంటనే మధురరసమును అధికముగ జేర్చి పిత్త-వాతముల హరించునాహారముల భుజింపనగును.

పిమ్మట పైని "ద్విపలాంశాం తుగాక్షీరీం......పాండుం కాసం హలీమకమ్" (శ్లో. ౧౦౦-౧౦౧) అని చెప్పబడిన ద్రాక్షాదిలేహమును, మధురద్రవ్యములతో పక్వముచేయబడిన ఘృతములను సేవింపనగును. మరియు క్షీరమును చేర్చి చేయబడిన యాపన (బలకరములైన) వస్తులను, అనువాసనవస్తులను పలుమారు అప్పుడప్పుడును విధ్యుక్తప్రకారము ప్రయోగించవలెను. జాఠరాగ్ని వృద్ధినొందుటకై ద్రాక్షామద్యమును అరిష్టయోగములను యుక్తియుక్తముగ త్రాగవలెను. కాసచికిత్సితమున జెప్పబడు హరీతకీ లేహమును సేవించుచు, పిప్పళ్లు, అతిమధురము, చిట్టాముట్టి, ఈమూడిటిచూర్ణమును ఆవుపాలలో గలిపి శరీరబలదోషాద్యనుసారముగ త్రాగవలెను.

ఇచ్చట 'కాసికం చాఽభయాలేహం' అనుచోట కాసచికిత్సితమున "దశమూలీ స్వయంగుప్తాం...అగస్త్యవిహితం శ్రేష్ఠం రసాయనమిదం శుభమ్"(అ.౧౮. శ్లో. ౫౭-౬౨) అని చెప్పబడు అగస్త్యహరీతకీరసాయనమునైనను, "హరీతకీయవక్వాథ... శ్వాసకాసనుత్" (అ. ౧౮. శ్లో. ౧౦౦) అని చెప్పబడు హరీతకీలేహమునైనను గ్రహింపనగును.

తత్ర శ్లోకాః—

మూ. పాణ్డోః పఞ్చవిధస్యోక్తం హేతులక్షణభేషజమ్,
కామలా ద్వివిధా తేషాం సాధ్యాఽసాధ్యత్వమేవ చ 138

తేషాం వికల్పో యశ్చాన్యః మహావ్యాధిర్హలీమకః,
తస్య చోక్తం సమాసేన వ్యఞ్జనం సచికిత్సితమ్.

వ్యా. ఐదువిధములైన పాండురోగముల హేతువులును, లక్షణంబులును, చికిత్సలును, కామల, కుంభకామల యను రెండుభేదములును, ఆట్టివ్యాధుల సాధ్యా సాధ్యలక్షణంబులును, వానియవస్థాభేదముచే చికిత్సాభేదకల్పనంబును, గొప్పదిం హలీమకముయొక్క లక్షణంబులును, దానిచికిత్సితంబును, ఇవి యన్నియు నీపాండురో చికిత్సితమను నధ్యాయమున సంగ్రహముగ జెప్పబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే, చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే,
చికిత్సాస్థానే, పాండురోగచికిత్సితం నామ షోడశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును, చరకునిచే ప్రతిసంస్కృతంబును చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపు భాగమునందు పాండురోగచికిత్సితమనునది పదునారవ యధ్యాయము.

సప్తదశాధ్యాయము.

అవతరణిక:—హిక్కాశ్వాసనిదానమును చెప్పుతరి "పాణ్డురోగాత్ మైచ్చవ ప్రవర్తేతే గదావిమౌ" అనువాక్యముచేత పాండురోగము కూడ హిక శ్వాసములకు హేతువుగ చెప్పబడినది; కావున ఆట్టిసంబంధమును బట్టి పాండురోగ త్సితమును చెప్పినపిదప హిక్కాశ్వాసచికిత్సితము చెప్పబడును.

మూ. అథాతో హిక్కాశ్వాసచికిత్సితం వ్యాఖ్యాస్యామః.
ఇతి హ స్మాహ భగవానాత్రేయః.

వ్యా. పాండురోగచికిత్సితమును చెప్పినపిదప (దాని కుపద్రవరూపమ హిక్కాశ్వాసములచికిత్సితము భగవానుడగు నాత్రేయమహర్షి యుపదేశించినద న్యూనాతిరేకము గాకుండునట్లు వివరింపబడును.

ఇచ్చట హిక్కాశ్వాసములు రెండును సమానకారణములచే జనించి సమానచి తము లైయుండుటంజేసి రెండు చికిత్సలు నొకయధ్యాయముననే చెప్పబడిన యెరుంగునది.

అగ్నివేశులు రోగములదారుణత్వము నుద్దేశించి ప్రశ్నచేయుట.

మూ. వేదలోకార్థతత్త్వజ్ఞం ఆత్రేయమృషిసత్తమం,
అపృచ్ఛత్సంశయం ధీమాన్ అగ్నివేశః కృతాఞ్జలిః.

యఏతే ద్వివిధాః ప్రోక్తాః త్రిదోషాః త్రిప్రకోపణాః,
రోగా నానాత్మకా స్తేషాం కస్కో భవతి దుర్జయః? 4

వ్యా. వేదములయొక్క వాస్తవ్యార్థమును లోకముయొక్క వస్తుతత్వమును చక్కగ నెరింగి ఋషులలో నుత్తముడగు నాత్రేయమునిపుంగవుని ప్రశస్తజ్ఞానవంతుడగు అగ్నివేశులు కేలుమోడ్చి యీక్రింద చెప్పబడువిధముగ ప్రశ్నజేసెను.—

మూడువిధములైన దోషప్రకోపణకారణములు కల్గినవియు, వాత-పిత్తకఫములను మూడుదోషములచే కల్గునవియు, మృదుక్రూరాదిభేదములచే రెండుతెరంగులునైన జ్వరాదిరోగములు పలుతెరంగులైయుండునని పైని చెప్పబడినది. అట్టిమృదుదారుణాది భేదములు కల నానావిధ రోగములలో నేయేరోగము మిక్కిలి దారుణమై చికిత్సచే సాధింపనలవిగాక (ప్రాణాంతకరముగ) యుండును? (అని యగ్నివేశులు ఆత్రేయుల నడిగెనని యర్థము.)

వివరణము:—రోగములు సామాన్య-అసామాన్యభేదములచేతను, సాధ్య-అసాధ్య రూపప్రభావభేదములచేతను, మృదు-దారుణరూపమైన బలభేదములచేతను, మనస్సు శరీరమను నధిష్ఠానభేదములచేతను, నిజ-ఆగంతుభేదములచేతను, ఆమాశయ-పక్వాశయములను ఆశ్రయభేదములచేతను రెండువిధము లగునని రోగానీకాధ్యాయమున నిట్లు చెప్పబడినది.—"ద్వేరోగానీకే భవతః......పక్వాశయసముత్థం చ"(చి.అ.ఉ.సూ.3.) మరియు నట్టిరోగములకు వాతపిత్తకఫములు కారణములనియు, త్రిదోషప్రకోపమునకు అసాత్మ్యేంద్రియార్థసంయోగము, ప్రజ్ఞాపరాధము, పరిణామమునను మూడును హేతువులైయుండునునియు నచ్చటనే చెప్పబడినది. ఇత్తెరంగున త్రివిధకారణములచే ప్రకోపము నొందిన త్రిదోషములచే వేరువేరుగను, అన్నిటిచేతను కల్గినరోగములు మృదు-దారుణ భేదములచే రెండుతెరంగులై జ్వరాదిరూపభేదములచే పలుతెరంగుల నుండునని చెప్పబడినది. అందు దారుణములని చెప్పబడిన శంఖకము అగ్నిరోహిణి మున్నగు క్రూరవ్యాధులలో నేయేరోగము మిక్కిలి దారుణమై యుండుననియగ్నివేశుల ప్రశ్నాభిప్రాయము.

—— హిక్కా-శ్వాసములు మిక్కిలి దారుణములని నిరూపించియుత్తరము చెప్పుట. ——

మూ. అగ్నివేశస్య తద్వాక్యం శ్రుత్వా మతిమతాం వరః,
ఉవాచ పరమప్రీతః పరమార్థవినిశ్చయమ్. ౫
కామం ప్రాణహరా రోగాః బహవో న తు తే తథా,
యథా శ్వాసశ్చ హిక్కా చ ప్రాణానాశు నికృన్తతః. ౬

అన్యైరప్యుపసృష్టస్య రోగైర్జన్తోః పృథగ్విధైః,
అన్తే సఞ్జాయతే హిక్కా శ్వాసో వా తీవ్రవేదనః.

వ్యా. పైజెప్పినరీతిగ నడిగిన యగ్నివేశులవాక్యమును విని జ్ఞానగరిష్ఠుడగు
యులు మిక్కిలి సంతుష్టచిత్తుడై వాస్తవార్థమును నిర్ణయించునట్టి యుత్తరము
సెప్పెను:—రోగములలో ప్రాణములహింసించునవి జ్వరము శంఖకము రోహిణి వ
నవి యనేకములు కలవు; కాని అయ్యవి శ్వాసమును హిక్కను (ఎక్కిళ్లను) బో
శీఘ్రముగ ప్రాణముల హింసింపనేరవు. (రోగము లన్నిటికన్న హిక్కాశ్వా
శీఘ్రముగ హింసించుననుట), మరియు జ్వరము అతిసారము మున్నగునితరరోగ
బాధింపబడుచుండు మానవునకు ప్రాణాంతకాలమున హిక్కయు శ్వాసంబును వి
తీవ్రమైన వేదనతో గూడి యీరెంటిలో నొకటియైనను తప్పక యుపద్రవరూ
సంభవించును. (కావున నీరోగములు రెండును క్రూరమైనవ్యాధులు మిక్కిలి
తమములని భావము).

హిక్కాశ్వాసములదోషసంబంధము, వానిప్రభావవిశేషము.

మూ. కఫవాతాత్మకావేతౌ పిత్తస్థానసముద్భవౌ,
హృదయస్య రసాదీనాం ధాతూనాం చోపశోషణౌ.
తస్మాత్సాధారణావేతౌ మతౌ పరమదుర్జయౌ,
మిథ్యోపచరితౌ క్రుద్ధౌ హతః ఆశీవిషావివ.

వ్యా. హిక్కాశ్వాసములు రెండును కఫవాతముల ప్రకోపముచే పిత్తస్థ
(ఆమాశయమున) జనించును. హృదయమును రసరక్తాదిధాతువులను శోషింపజే
ఇత్తెరంగున నీరెంటికిని ఉత్పాదకదోషసంబంధంబును ఉత్పత్తిస్థానంబును వానిక
లును ఏకములుగ నుండుటవలన చికిత్సితంబును ప్రాయికముగ సమానమైయు
స్వభావముచేతనే మిక్కిలి కష్టసాధ్యము లైయుండును. మరియు నివి యించు
అపథ్యములగు నుపచారముల జేసినయెడ క్రూరములగు సర్పములను బోలె
ప్రకోపమునొంది యతిశీఘ్రముగ చంపును. (జ్వరాదిరోగము లన్నియు మిథ్యో
ములచే మిక్కిలి యుత్కటములై హింసించునవియె, ఐనను హిక్కాశ్వాసములు
మాత్రము మిథ్యోపచారములచే ప్రకోపము నొందిన సర్పములు అతిశీఘ్రముగ
విధముగ మిథ్యోపచారముల సహింపక తక్కినరోగములకన్న శీఘ్రముననే చం
నని భావము. మరియు పిత్తమునకు ఉత్పత్తిస్థానసంబంధము మాత్రమేగాని కఫవ

బోలె నీవ్యాధులకు నుత్పాదకము కాదని యెరుంగునది. ఇచ్చట "హతః" అనుపదము "హన హింసాగత్యోః" అనుధాతువునకు లట్ ప్రథమపురుష ద్వివచనరూపము).

హిక్కాశ్వాసముల భేదములు.

మూ. పృథక్ పఞ్చవిధావేతౌ నిర్దిష్టౌ రోగసఙ్గ్రహే,
తయోశ్శృణు సముత్థానం లిఙ్గం చ సభిషగ్జితమ్. 10

వ్యా. ఈహిక్కాశ్వాసములు రెండును ఒక్కొకటి యైదేసి విధములుగ నుండునని యష్టోదరీయాధ్యాయమునందలి రోగసంగ్రహమున నిర్దేశింపబడినవి. అట్టి రోగముల యుత్పత్తికారణంబులును లక్షణంబులును చికిత్సితంబును వేరువేరుగ నీక్రింద వివరింపబడును.

అష్టోదరీయాధ్యాయమున నిట్లు చెప్పబడినది:—"పఞ్చ శ్వాసా ఇతి:—మహోర్ధ్వచ్ఛిన్నతమకక్షుద్రాః, పఞ్చహిక్కా ఇతి:—మహతీ, గమ్భీరా, వ్యపేతా, క్షుద్రా చాఽన్నజా చ" (సూ. అ. ౧౯). మహాశ్వాసము, ఊర్ధ్వశ్వాసము, ఛిన్నశ్వాసము, తమకశ్వాసము, క్షుద్రశ్వాసము నని శ్వాసములు ఐదువిధములనియు; మహతి, గంభీర, వ్యపేత, క్షుద్ర, అన్నజభేదములచే హిక్క యైదువిధములనియు నర్థము.

హిక్కాశ్వాసములనిదానము, అందు హిక్కాశ్వాసోత్పాదక వాతప్రకోపకారణములు.

మూ. రజసా ధూమవాతాభ్యాం శీతస్థానామ్బుసేవనాత్,
వ్యాయామాత్ గ్రామ్యధర్మాఽధ్వరూక్షాన్నవిషమాశనాత్. 11
ఆమప్రదోషాదానాహాత్ రౌక్ష్యాదత్యపతర్పణాత్,
దౌర్బల్యాన్మర్మణో ఘాతాత్ ద్వన్ద్వాచ్ఛుద్ధ్యతియోగతః. 12
అతీసారజ్వరచ్ఛర్దిప్రతిశ్యాయక్షతక్షయాత్,
రక్తపిత్తాదుదావర్తాద్విషూచ్యలసకాదపి. 13
పాణ్డురోగాద్విషాచ్చైవ ప్రవర్తేతే గదావిమౌ,

వ్యా. ధూళియు పొగయు నాసాదిరంధ్రములనుండి శరీరమున బ్రవేశించుట, శీతలప్రదేశమున నుండుట, చల్లనినీళ్లను విశేషముగ స్నానపానాదుల కుపయోగించుట, శరీరమునకు శ్రమమును కల్గించుపనుల విశేషముగ జేయుట, స్త్రీసంభోగమును విశేషముగ జేయుట, త్రోవనడచుట, రూక్షములగు నన్నముల భుజించుట, విషమాశనము (అకాలమున భుజించుట), ఆమదోషము, ఆనాహము కడుపుబ్బరము, శరీరము రూక్ష

ముగ (జిడ్డులేక)నుండుట, అపతర్పణమును (శరీరమును చుల్కనగచేయు లంకన
మున్నగువానిని) అధికముగ జేయుట బలహీనము, శరీరమునందలి మర్మప్రదేశములయ
దభిఘాతము కల్గుట, పరస్పరవిరుద్ధములగు వస్తువుల జేర్చి భుజించుట, వమనవిరేచనా
శోధనముల నధికముగ జేసికొనుట అను నీకారణములచేతను హిక్కాశ్వాసములు సం
వించును. మరియు,—అతిసారము, జ్వరము, వాంతి, పీనసము, ఉరఃక్షతము, ధా
క్షయము, రక్తపిత్తము, ఉదావర్తము, విషూచి, అలసకము, పాండురోగము, విషవ
అనునీరోగములచేత గూడ హిక్కాశ్వాసములు జనించును. (ఇచ్చట "రజసా ధూ
వాతాభ్యాం" అను గ్రంథము చేత ప్రాయికముగ హిక్కాశ్వాసోత్పాదకమైనవాతము
ప్రకోపింపజేయు గణము నిర్దేశింపబడినది).

హిక్కాశ్వాసోత్పాదక కఫప్రకోపకారణములు.

మూ. నిష్పావమాషపిణ్యాకతిలతైలనిషేవణాత్.
పిష్టశాలూకవిష్టమ్భివిదాహిగురుభోజనాత్,
జలజానూపపిశితదధ్యామక్షీరసేవనాత్.
అభిష్యన్ద్యుపచారాచ్చ శ్లేష్మలానాం చ సేవనాత్,
కణ్ఠోరసః ప్రతీఘాతాత్ విబన్ధైశ్చ పృథగ్విధైః.

వ్యా. అనుములు, ఉద్దులు, తెలికపిండి, నువ్వులు, నూనె, వీనిని విశేషము
సేవించినను; పిండితో జేయబడిన భక్ష్యాదులు, తామర మొదలగువానిదుంపలు, మ
మును బంధించు పదార్థములు, మంటబుట్టించు పదార్థములు, గురుత్వమును కల్గించ
పదార్థములు, నీటబుట్టిన మత్స్యాదులయొక్కయు, అనూపజంతువులయొక్కయు మాం
ములు, పెరుగు, పచ్చిపాలు, వీనిని విశేషముగ నుపయోగించినను; నాసారంధ్రము
మున్నగు స్రోతోమార్గముల ద్రవమును బుట్టించు నుపచారముల జేసికొనుటవలనన
కఫమును వృద్ధినొందించు పదార్థముల సేవించినను; కంఠమునందును ఉరస్సునందు
అభిఘాతము కల్గినను, మలమును బంధించు నితరకారణములచేతను హిక్కాశ్వాసము
కల్గును. (ఇచ్చట "నిష్పావమాష" అని యుపక్రమించి హిక్కాశ్వాసముల నుత్పా
మైన కఫప్రకోపహేతువులు ప్రాయికముగ జెప్పబడినవి. పైగ్రంథముచే జెప్పబడి
కారణములవలన వాతంబును, నిష్పావనిషేవణాదికారణములచే కఫంబును స్వతంత్రములు
ప్రకోపమునొంది క్రిందచెప్పబడు సంప్రాప్తిప్రకారము హిక్కాశ్వాసముల గల్గించున
ప్రకరణార్థము. ఈరెండుదోషములును పైజెప్పబడిన రీతిగ వానివాని కారణముల

ప్రకోపించి రెండునుంగలిసి స్వతంత్రములై హిక్కాశ్వాసముల కల్గించును కాని యొక దాని కొకటి యనుబంధము కాదని భావము. ఈదోషముల రెంటికిని వ్యాధిని కల్గించుటలో స్వాతంత్ర్యమును సూచించుటకైయే యీరెంటిని ప్రకోపింపజేయుకారణముల వేరువేరుగ విభజించి తంత్రకారులు చెప్పిరి).

హిక్కాశ్వాసముల సాధారణసంప్రాప్తి.

మూ. మారుతః ప్రాణవాహీని స్రోతాంస్యావిశ్య కుప్యతి,
ఉరస్థః కఫముద్ధూయ హిక్కాశ్వాసాన్ కరోతి సః. 17
ఘోరాన్ ప్రాణోపరోధాయ ప్రాణినాం పఞ్చ పఞ్చ చ,

వ్యా. పైజెప్పిన రజోధూమాది కారణములచే ప్రకోపమునొందినవాతము ప్రాణవహంబులగు స్రోతస్సులలో ప్రవేశించి ఉరస్థానమున జేరి, నిష్పావసేవనాదిస్వకారణములచే ప్రకుపితమైన కఫమును పైకి నెగురగొట్టి, మిక్కిలి ఘోరంబులును ప్రాణాంతకరంబులును నగు హిక్కల (ఎక్కిళ్లు) నైదిటిని శ్వాసముల నైదిటిని కల్గించును. (ఇది హిక్కాశ్వాసముల రెంటికిని సాధారణమైన సంప్రాప్తి. వేరువేరుగ సంప్రాప్తిక్రమము "ప్రాణోదకాన్నవాహీని" ఇత్యాదిగ్రంథముచే జెప్పబడును).

హిక్కాశ్వాసముల పూర్వరూపములు.

మూ. ఉభయోః పూర్వరూపాణి శృణు వక్ష్యామ్యతః పరమ్. 18
కణ్ఠోరసోర్గురుత్వం చ వదనస్య కషాయతా,
హిక్కానాం పూర్వరూపాణి కుక్షేరాటోప ఏవ చ. 19
ఆనాహః పార్శ్వశూలం చ పీడనం హృదయస్య చ,
ప్రాణస్య చ విలోమత్వం శ్వాసానాం పూర్వలక్షణమ్. 20

వ్యా. హిక్కాశ్వాసములు జనించుటకుముందు కల్గు పూర్వరూపములు (వేరువేరుగ) ఈక్రింద వివరింపబడును:—అందు కంఠమునందును ఉరస్సునందును బరువుగనుండుట, నోరు వగరు కల్గియుండుట, కుక్షిలో గడబిడ యనుచు ప్రేవులలో కూతలు బుట్టుట ఇవి ఎక్కిళ్లకు పూర్వరూపములు,కడుపుబ్బరము, ఇరుప్రక్కల నొప్పి, హృదయమున బాధ, ప్రాణవాతము విలోమముగ సంచరించుట, ఇవి శ్వాసములకు పూర్వరూపములు.

హిక్కాసంప్రాప్తి.

మూ. ప్రాణోదకాఽన్నవాహీని స్రోతాంసి సకఫోఽనిలః,
హిక్కాః కరోతి సంరుధ్య

వ్యా. పైజెప్పినరీతిగ ప్రకుపితవాతము ప్రకుపితంబైన కఫముతో గూడి ప్రాణవహంబులును, ఉదకవహంబులును, అన్నవహంబులును నగు రెండేసి సిరలను (వానిని శరీరమునందు ధారాళముగ వ్యాపింపనీయక) అడ్డగించి హిక్కలను కల్గించును. (ఇది హిక్కలకు ప్రత్యేకసంప్రాప్తి).

మహాహిక్కాలక్షణము.

మూ. తాసాం లిఙ్గం పృథక్ శ్రుణు. 21
క్షీణమాంసబలప్రాణతేజసః సకఫోఽనిలః,
గృహీత్వా సహసా కణ్ఠం ఉచ్చైర్ఘోషవతీం భృశమ్ 22
కరోతి సతతం హిక్కాం ఏక-ద్వి-త్రిగుణాంతథా,
ప్రాణః స్రోతాంసి మర్మాణి సంరుద్ధ్యోష్మాణమేవ చ 23
సంజ్ఞాం ముష్ణాతి గాత్రాణాం స్తమ్భం సఞ్జనయత్యపి,
మార్గం చైవాఽన్నపానానాం రుణద్ధ్యుపహతస్మృతేః. 24
సాఽశ్రువిప్లుతనేత్రస్య స్తబ్ధశఙ్ఖచ్యుతభ్రువః,
సక్తజల్పప్రలాపస్య నిర్వృత్తిం నాఽధిగచ్ఛతః. 25
మహామూలా మహావేగా మహాశబ్దా మహాబలా,
మహాహిక్కేతి సా నృణాం సద్యః ప్రాణహరా మతా. 26
(ఇతి మహాహిక్కా.)

వ్యా. పైజెప్పినరీతిగ సంప్రాప్తమైన హిక్కలకు వేరువేరుగ నీక్రింద లక్షణములు చెప్పబడును:—కఫముతో కూడిన వాతము శరీరమునందలి మాంసంబును బలంబును ఉత్సాహంబును తేజంబును క్షీణించిన మానవునకు కంఠమున వ్యాపించి మిక్కిలి ఘోషముతో కూడి ఒకటి-రెండు-మూడువేగములు కల హిక్కను ఎడలేక కల్గించును. అట్టియెడ ప్రాణవాతము స్రోతస్సులను కణతలు మున్నగు మర్మములను శరీరమునందలి యూష్మమును నిరోధించి, ప్రజ్ఞ దప్పించును. అవయవముల స్తంభింపజేయును. అన్నపానములమార్గమును నిరోధించును. శరీరముపై ప్రజ్ఞదప్పిన జ్ఞాపకశక్తి నశించును. కన్నులయందు నీరు గ్రమ్మును. కణతలు స్తంభించును. కనుబొమలు స్వస్థానమునుండి జారినట్లుండును. నోరు పట్టినట్లుండును. వ్యర్థముగ మాట్లాడును. ఈబాధలపడువానికి కొంచెమైనను సుఖముగ నుండ నవకాశము కల్గక హిక్క బాధించుచుండును. ఈలక్షణములు కలహిక్క గొప్పప్రభావంబును అధికమైనవేగంబును, గొప్పశబ్దంబును, అధికమైన

బలంబును కల్గియుండుటంజేసి మహాహిక్క యని యన్వర్థముగ జెప్పబడును. ఇయ్యది కల్గినవెంటనే ప్రాణముల హరించును.

(హిక్క యనునది స్వభావముచేతనే ప్రాణముల హింసించునది. ఈయర్థమునే యితరతంత్రకారులు—"సఘోషవా నాశు హినస్త్యసూన్యతః తతస్తు హిక్కేత్యభిధీయతే బుధైః." అని చెప్పిరి. "హిసి హింసాయాం" అనుధాతువువలన "హినస్తీతి హిక్కా" అనువ్యుత్పత్తిచేత నీయర్థము లభించునని వారియాశయము. అందును మహాహిక్క యనునది మిక్కిలి క్రూరమై యతివేగముగ హింసించునని "సద్యః ప్రాణహరా మతా" యని యాతంత్రకారులు చెప్పిరి.)

గంభీరహిక్కాలక్షణము.

మూ. హిక్క్యతే యః ప్రవృద్ధస్తు కృశో దీనమనా నరః,
జర్జరేణోరసా కృచ్ఛ్రం గమ్భీరమనునాదయన్. 27
సంజృమ్భన్ సంక్షిపంశ్చైవ తథాఙ్గాని ప్రసారయన్,
పార్శ్వే చోభే సమాయమ్య కూజన్ స్తమ్భరుగర్దితః. 28
నాభేః పక్వాశయాద్వాపి హిక్కా చాస్యోపజాయతే,
క్షోభయన్తీ భృశం దేహం నామయన్తీవ తామ్యతః 29
రుణద్ధ్యుచ్ఛ్వాసమార్గం తు ప్రణష్టబలచేతసః,
గమ్భీరా నామ సా తస్య హిక్కా ప్రాణాన్తికీ మతా. 30
(ఇతి గమ్భీరా హిక్కా.)

వ్యా. కృశించినశరీరంబును దీనమైన మనస్సును కలమనుజుడు ఎక్కిళ్ళవేగముచే రొమ్మును పగులదీయునట్లు బాధకలవాడై నీల్గుచును అవయవములను ముడుంచుచును, ఒకసమయమున చాచుచును, ఇరుప్రక్కల నిటునటు వంచుచును, కూకలిడుచు, శరీరస్తంబనముచేతను నొప్పిచేతను బాధపడుచు, వెక్కును. పైజెప్పిన బాధల గల్గించుచు నాభిస్థానమునుండి యైనను, పక్వాశయమునుండి యైనను, మిక్కిలి గంభీరమైన ధ్వనితో గూడి, శరీరమును పలువిధముల వణకించుచును, వంచుచును తీవ్రముగ నీహిక్క వెడలును. మరియు నిది ఉచ్ఛ్వాసము వెడలు త్రోవ నడ్డగించును. అట్టికాలమున మనుజునకు ప్రజ్ఞదప్పియు మూర్ఛగ్రమ్మియు శరీరబలము క్షీణించి తుదకు ప్రాణాంతకరమగును. ఇయ్యది మిక్కిలి శరీరాంతర్భాగమగు పక్వాశయమునుండియు నాభిస్థానమునుండియు వెడలుటచేతను, గంభీరధ్వని గల్గియుండుటంజేసియు గంభీరహిక్క యని చెప్పబడును.

వ్యపేతహిక్కాలక్షణము.

మూ. వ్యపేతా జాయతే హిక్కా యాఽన్నపానే చతుర్విధే,
ఆహారపరిణామాన్తే భూయశ్చ లభతే బలమ్.
ప్రలాపవమ్యతీసారతృష్ణార్తస్య విచేతసః,
జృమ్భిణో విప్లుతాక్షస్య శుష్కాస్యస్య వినామినః.
పర్యాధ్మాతస్య హిక్కా యా జత్రుమూలాదసన్తతా,
సా వ్యపేతేతి విజ్ఞేయా హిక్కా ప్రాణోపరోధినీ.
(ఇతి వ్యపేతా హిక్కా

వ్యా. భక్ష్య-భోజ్య-చోష్య-పానీయములను నాల్గువిధములైన యన్నపానము జాఠరాగ్నిసంబంధముచే జీర్ణదశకు ప్రారంభమగునపుడు (పైజెప్పినరీతిగ ప్రకోప నొందిన వాతకఫములచేత) హిక్క ఎక్కిళ్లు కల్గి, ఆహారము పూర్తిగ జీర్ణమగు మిక్కిలి బలమునొందును. ఈహిక్కయందు ప్రలాపము, వాంతి, అతిసారము, ద అనునీయుపద్రవములచే పీడితుడై రోగి ప్రజ్ఞదప్పి మైమరచియుండును. ఒడలివిరు కల్గును. కన్నుల నీరుగ్రమ్మును. నోట ద్రవము లేక యెండును. శరీరమును వెక్కిళ్లు వెడ నప్పుడు పలువిధములుగ వంచును. కడు పుబ్బరించును. ఈహిక్క జత్రుకమూలమును ప్రారంభించి మిగుల దీర్ఘము గాక వెడలును. ఇయ్యది యాహారము జీర్ణదశయం సంభవించుటంజేసి వ్యపేత యని చెప్పబడును. ఇదియును మిక్కిలి క్రూరమై ప్రాణమ హింసించును.

ఈహిక్కాలక్షణమును వాగ్భటు లిట్లు చెప్పిరి:—"చిరేణ యమళైర్వే ఆహారే యా ప్రవర్తతే, పరిణామోన్ముఖే, వృద్ధిం పరిణామే చ గచ్ఛతి....... యమళా వేగినీ హిధ్మా పరిణామవతీ చ సా" (అ. హృ. ని. అ. ౪. శ్లో. ౨౩-౨ ఈవాక్యమునుబట్టి యీహిక్క ఆహారము జీర్ణదశకు ప్రారంభించునపుడు పుట్టి, పూ జీర్ణమగుసరికి అప్పటప్పటికి వృద్ధినొంది బలిష్ఠమగుననియు, రెండేసి వెక్కిళ్లు జం వెడలుననియు, దానంజేసి యమళహిక్క యని యన్వర్థముగ జెప్పబడుననియు తెలి

క్షుద్రహిక్కాలక్షణము.

మూ. క్షుద్రవాతో యదా కోష్ఠాత్ వ్యాయామపరిఘట్టితః,
కణ్ఠే ప్రపద్యతే హిక్కాం తదా క్షుద్రాం కరోతి సః.
అతిదుఃఖా న సా చోరఃశిరోమర్మప్రబాధినీ,

వ్యాశ్వాసాఽన్న పానానాం మార్గమావృత్య తిష్ఠతి. 35
ాయస్యతో యాతి భుక్తమాత్రే చ మార్దవం,
ప్రవర్తతే పూర్వం తత ఏవ నివర్తతే. 36
యం క్లోమ కణ్ఠం చ తాలుకం చ సమాశ్రితా,
సా క్షుద్రహిక్కేతి నృణాం సాధ్యా ప్రకీర్తితా. 37
(ఇతి క్షుద్రహిక్కా.)

రమున కాయాసమును కల్గించుపనులవలన స్వల్పమైన వాతము కోష్ఠమునుండి కంఠమున జేరి స్వల్పమైన వెక్కిళ్లను కల్గిం క (మహాహిక్కబోలె) మిక్కిలి కష్టమును కల్గించుచు శిర ములను బాధింపనేరదు. ఉచ్ఛ్వాసముయొక్కయు అన్నపానముల ార్గమును నిరోధింపదు. శరీరమునకు ఆయాసము కల్గినప్పుడు వృద్ధి చినవెంటనే కొంచెమునివర్తించును. ఇయ్యది వ్యాయామముచే జనించును. ంతరముచేతనే మరల శమించు. మరియు నియ్యది హృదయమును మును తాలువులను ఆశ్రయించి మిక్కిలి వేగమును జూపక కొంచెముగ .. కావున క్షుద్రహిక్క యని చెప్పబడును. ఇది సాధ్యము. ఇచ్చట ఉదానవాతమని కొందరు చెప్పెదరు. వ్యాయామముచే విక్షిప్తమైన న జేరిహిక్కను కలుగజేయును. మరియొక వ్యాయామముచేత వాతము స్థానాంతరమున వ్యాపించి హిక్కను కల్గింపనోపదని "యతః ప్రవర్తతే అని చెప్పబడినది.)

అన్నజహిక్కాలక్షణము.

ాఽత్యభ్యవహృతైః పానాఽన్నైః పీడితోఽనిలః,
ం ప్రపద్యతే కోష్ఠాత్ మద్యైర్వాఽతిమదప్రదైః. 38
ఽతిరోషభాష్యాధ్వహాస్యభారాఽతివర్తనైః,
యః కోష్ఠగతో ధావన్ పానభోజ్యప్రపీడితః. 39
స్రోతస్సమావిశ్య కుర్యాద్ధిక్కాం తతోఽన్నజాం,
శనైరసంబద్ధం క్షువంశ్చాపి స హిక్కతే. 40
బాధాజననీ నేన్ద్రియాణాం ప్రబాధినీ,
క పీతే తథా భుక్తే శమం యాతి చ సాఽన్నజా. 41
(ఇత్యన్నజా హిక్కా.)

వ్యా. అన్నపానములను (విధి ననుసరింపక) మిక్కిలి తొందరతో సేవించినను, ప్రమాణమునకన్న మిక్కుటముగ భుజించినను, వాతము ప్రకుపితమై అట్టి యాహార సమ్మర్దముచే నభిహతమై కోష్ఠమునుండి యూర్ధ్వముగ వ్యాపించును. మరియు మిక్కిలి తీవ్రమైన మదమును కల్గించు మద్యమును త్రాగినను, అధికకోపము, అతి సంభాషణము, అధికముగ త్రోవనడచుట, అధికముగ నవ్వుట, అధికముగ భారమును మోచుట, పోర లాడుట, ఈకృత్యములను భుజించిన వెంటనే చేసినను, పానాహారములచే వాతముపీడింప బడి కోష్ఠమునుండి పైకి వ్యాపించును. అట్టివాతము ఉరస్సునను స్రోతోమార్గమునను జేరి వెక్కిళ్లను కల్గించును. అట్టిమానవుడు మెలమెల్లగ తుమ్ముతో కూడి వెక్కుచుండును. ఇయ్యది చాలకాలము అనుబంధించదు. మర్మములకును చక్షురాదీంద్రియములకును బాధ కల్గింపనోపదు. అప్పుడు జలమును త్రాగినను మధురపదార్థముల భుజించినను శమించును. ఇయ్యది (యాహారముచేనైన సమ్మర్దముచే గల్గినది కావున అన్నజహిక్కయని చెప్ప బడును.

ఇచ్చట సహసాన్నపానాదికారణములచేత వాతము ప్రకుపితమై యీహిక్కను కల్గించును, అయినను అన్నపానవ్యత్యయము కారణముగ జెప్పబడినది కావున అన్నజ మని చెప్పబడును. మరియు తీక్ష్ణరూక్షాద్యాహారములచే గూడ నీహిక్క జనించును. ఈవిషయమునే వాగ్భటులు "మరుత్తత్ర త్వరయాఽయుక్తిసేవితైః, రూక్షతీక్ష్ణఖరా సాత్మ్యైః అన్నపానైః ప్రపీడితః, కరోతి హిధ్మామరుజాం" (అ. హృ. ని. అ. ౪.)

—— హిక్కారోగసాధ్యాఽసాధ్యలక్షణములు, విభాగము. ——

మూ॥ అతిసఞ్చితదోషస్య భక్తచ్ఛేదకృశస్య చ,
వ్యాధిభిః క్షీణదేహస్య వృద్ధస్యాఽతివ్యవాయినః. 42
ఆసాం యా సా సముత్పన్నా హిక్కా హన్త్యాశు జీవితమ్,

వ్యా. దోషములు మిక్కిలి యధికముగ జేరియున్నవానికిని, అన్నద్వేషాదికారణ ముల నాహారము చేయకుండుటంజేసి కృశించినవానికిని, జ్వరాదిరోగములచే క్షీణించిన శరీరము కలవానికిని, ముసలివానికిని, అధికముగ స్త్రీసంభోగముచేసినవానికిని, పైజెప్ప బడిన యైదువిధములగుహిక్కలలో నేది సంభవించినను, అయ్యది శీఘ్రముగ జీవితమును చంపును.

మూ. యమికా చ ప్రలాపార్తితృష్ణామోహసమన్వితా. 43
అక్షీణశ్చాఽప్యదీనశ్చ స్థిరధాత్విన్ద్రియశ్చ యః,
తస్య సాధయితుం శక్యా యమికా హన్త్యతోఽన్యథా. 44

వ్యా. సాధ్యకోటిలోఁ జేరిన క్షుద్ర-అన్నజహిక్కలు జంటజంటగ రెండేసి వేగములు కల్గి వెడలినయెడ నయ్యది యమిక, అట్టి హిక్కలయందు ప్రలాపము, దప్పి, మూర్ఛయు కల్గినయెడ నట్టి క్షుద్ర-అన్నజహిక్కలును అసాధ్యము లగును. మరియు పైఁజెప్పిన రెండుహిక్కలును రెండేసి వేగములతోఁ వెడలుచున్నను, శరీరము క్షీణించక దీనతనొందక ధాతువులును ఇంద్రియములును స్థిరములుగ (వైకల్యము లేక) నున్నచోఁ నవిరెండును సాధ్యములగును. అటుగాక పైఁజెప్పినదానికి వ్యత్యయముగ శరీరకార్శ్యాదులు కల్గినయెడ మనుజుని తప్పక చంపును.

శ్వాససంప్రాప్తి.

మూ. యదా స్రోతాంసి సంరుధ్య మారుతః కఫపూర్వకః,
విష్వగ్వ్రజతి సంరుద్ధః తదా శ్వాసాన్ కరోతి సః. 45

వ్యా. ("రజసా ధూమవాతాభ్యాం" అని యుపక్రమించి చెప్పబడిన స్వకారణములచే ప్రకోపమునొందిన) వాతము, (నిష్పావసేవనాదిస్వకారణములచే ప్రకుపితమైన) కఫముతోఁ గూడి ప్రాణోదకవహంబులగు స్రోతస్సులను అడ్డగించి యెప్పుడు కఫముచే నడ్డగింపబడి శరీరమునందెల్ల పలుదెరంగుల వ్యాపించునో, అప్పుడు పైఁజెప్పబడిన యైదుతెరంగులైన శ్వాసరోగములను కల్గించును. (ఇది శ్వాసమునకు విశేషసంప్రాప్తి. "మారుతః ప్రాణవాహీని...హిక్కాః శ్వాసాన్ కరోతి చ" అని చెప్పబడిన సామాన్యసంప్రాప్తిని కూడ నిచ్చట నతిదేశించునది. 'మారుతః కఫపూర్వకః' అనుచోట కఫప్రధానమైన వాతమని యర్థము. 'సంరుద్ధః' అనుచోట కఫముచే నడ్డగింపబడి యని యర్థము. "కఫోపరుద్ధగమనః పవనో విష్వగాస్థితః" అని వాగ్భటులు పైవిషయమునే స్ఫుటముగ జెప్పిరి).

మహాశ్వాసలక్షణము.

మూ. ఉద్ధూయమానవాతో యః శబ్దవద్దుఃఖితో నరః,
ఉచ్చైశ్శ్వసితి, సంరుద్ధః మత్తర్షభ ఇవాఽనిశమ్. 46
ప్రణష్టజ్ఞానవిజ్ఞానః తథా విభ్రాన్తలోచనః,
వికృతాఽక్ష్యాననో బద్ధమూత్రవర్చా విశీర్ణవాక్. 47
దీనః ప్రశ్వసితం చాస్య దూరాద్విజ్ఞాయతే భృశం,
మహాశ్వాసోపసృష్టస్స క్షిప్రమేవ విపద్యతే. 48

(ఇతి మహాశ్వాసః)

వ్యా. ప్రాణవాతము కఫముచే నడ్డగింపబడుటంజేసి పైకి నెగురగొట్టబడి మిక్కిలి కష్టమును కల్గించుచు శబ్దముతో కూడి మిగుల దీర్ఘమై శ్వాసము పైకి వెడలును. అట్టి శ్వాసము స్వేచ్ఛగ సంచరించు మదపుటేనుగును నిరోధించినయెడ నయ్యది బుసకొట్టువిధముగ బుస్సుబుస్సుమని శబ్దము కల్గి తీవ్రముగ వెడలును. ఈశ్వాసము జనించినపుడు రోగికి సామాన్యవస్తుజ్ఞానంబును శాస్త్రజన్యజ్ఞానంబును బొత్తిగ నశించును. కన్నులు వికృతములై పలువెరంగుల కదులుచుండును. కన్నులును ముఖంబును చూడ వికృతములై యుండును. మలమూత్రములు బద్ధగించును. మాటలు కొతుకు పుట్టును. అట్టి పరిస్థితియందు రోగి దీనుడై యుండును. వానికి వెడలుశ్వాసము శబ్దముతో కూడియుండుటంబట్టి దూరమునకు వినబడును. ఈలక్షణములు కల్గినది మహాశ్వాసము. ఈశ్వాసము కల్గిన రోగి వెంటనే మరణమునొందును.

ఊర్ధ్వశ్వాసలక్షణము.

మూ. దీర్ఘం శ్వసితి యస్తూర్ధ్వం న చ ప్రత్యాహరత్యధః,
శ్లేష్మావృతముఖస్రోతః క్రుద్ధగన్ధవహార్దితః. 49
ఊర్ధ్వదృష్టిర్విపశ్యంశ్చ విభ్రాన్తాక్ష ఇతస్తతః,
ప్రముహ్యన్ వేదనార్తశ్చ శుష్కాస్యోఽరతిపీడితః. 50
ఊర్ధ్వశ్వాసే ప్రకుపితే హ్యధశ్శ్వాసో నిరుధ్యతే,
(ఊర్ధ్వశ్వాసే ప్రవృత్తే తు యశ్చాధశ్శ్వాసరోధభాక్,)
ముహ్యతస్తామ్యతశ్చోర్ధ్వం శ్వాసస్తస్యైవ హన్త్యసూన్. 51
(ఇత్యూర్ధ్వశ్వాసః.)

వ్యా. మనుజుడు కఫముచే నడ్డగింపబడిన నాసారంధ్రములు మున్నగు స్రోతస్సులు కలవాడై మిక్కిలి ప్రకుపితమైన వాతముచే బీడింపబడి యుచ్ఛ్వాసమును (ఎగయూపిరిని) మిగుల కష్టముచే నతిదీర్ఘముగ బైట వెడలించి మరల నాశ్వాసమును మరలించి క్రిందికి త్రిప్పలేకుండును. ఇయ్యది యూర్ధ్వశ్వాస మనబడును. ఈయూర్ధ్వశ్వాసము వెడలునప్పుడు కన్నులు రెప్పవాలక నిలువుగ్రుడ్లు పడి పలువిధముల దిరుగుచుండును. వికృతరూపముగ నిటునటు కన్నుల ద్రిప్పుచు వికృతముగనే చూచుచుండును. ఓరువరాని వేదనచే బాధపడుచు నోరు తెల్లబడి సకలవిషయములయందు నిచ్ఛ లేక మెయిమరచి మూర్ఛనొందును. శ్వాసము ఊర్ధ్వముగ ప్రకుపితమై వెడలునప్పుడు దానిని మరల నధోముఖముగ మరలనీయక యడ్డగించును. (కావున శ్వాసము క్రిందికి రానేరదని భావము). కన్ను మిన్ను కానరాక మూర్ఛనొందును. ఈయూర్ధ్వశ్వాసము

రోగిని శీఘ్రముగ చంపును. (తక్కినశ్వాసములయందు ఉచ్ఛ్వాసము ఊర్ధ్వముగ వెడలి మరల క్రిందికి నిశ్వాసరూపముగ వెడలి కోశమున జేరుచుండును. ఈశ్వాసమున పైకి వెడలిన శ్వాసము మరలకయే మాటిమాటికి వెనువెంట నూర్ధ్వముగనే వెడలుచుండును. కావున నియ్యది యూర్ధ్వశ్వాసమని యన్వర్థముగ జెప్పబడును.)

ఛిన్నశ్వాసలక్షణము.

మూ. యస్తు శ్వసితి విచ్ఛిన్నం సర్వప్రాణేన పీడితః,
న వా శ్వసితి దుఃఖార్తో మర్మచ్ఛేదరుగర్దితః. 52
ఆనాహస్వేదమూర్ఛార్తో దహ్యమానేన వస్తినా,
విప్లుతాక్షః పరిక్షీణః శ్వసన్ రక్తైకలోచనః. 53
విచేతాః పరిశుష్కాస్యో వివర్ణః ప్రలపన్నరః,
ఛిన్నశ్వాసేన విచ్ఛిన్నః స శీఘ్రం ప్రజహాత్యసూన్. 54
(ఇతి ఛిన్నశ్వాసః.)

వ్యా. ప్రాణము లన్నింటిచే మిక్కిలి పీడింపబడినవాడై విచ్ఛిన్నముగ (మరల వెడలుచుండు శ్వాసముతో సంబంధము లేక) శ్వాసమును విడుచుచుండును. లేక శ్వాసము వెడలక మర్మస్థానములయందు ఛేదింపబడినవిధముగ బాధకల్గి కడుపుబ్బరము చెమట వస్తియందు (మూత్రపుతిత్తియందు) నిప్పున కాల్చినవిధముగ మంట, కన్నుల నీరుగ్రమ్ముట, శరీరము కృశించుట, ఈయుపద్రవములతో కూడి మిక్కిలి కష్టముచే శ్వాసమును విడచును. అట్టియెడ ఒక్కకన్ను మాత్రము యెఱ్ఱనై యుండును. జ్ఞానము నశించును. నోట చెమ్మ లేక యుండును. శరీరవర్ణము మారును. సంబంధము లేని మాటల ప్రేలుచుండును. ఈలక్షణములుగలది ఛిన్నశ్వాసము. ఈఛిన్నశ్వాసముచేత సంధిబంధము లన్నియు శిథిలములై రోగి శీఘ్రము ప్రాణములు గోల్పోవును. (ఈశ్వాసము వెడలు నప్పుడు ఉచ్ఛ్వాసనిశ్వాసరూపముగ వెడలు శ్వాసములకు పరస్పరసంబంధము లేక యొకతూరి వెడలిన ఉచ్ఛ్వాసము క్రిందికి దిగునప్పుడు వెనువెంటనే శ్వాసము వెడలు చుండును. లేక రెండవతూరి శ్వాసము వెడలక బిగపట్టియుండును. దానంజేసి కడుపుబ్బ రము మున్నగు నుపద్రవములు కల్గును.) పైజెప్పిన మూఁడువిధములైన శ్వాసములును స్వభావముచేతనే యసాధ్యములు.

తమకశ్వాససంప్రాప్తి, లక్షణము.

మూ. ప్రతిలోమం యదా వాయుః స్రోతాంసి ప్రతిపద్యతే,
గ్రీవాం శిరశ్చ సంగృహ్య శ్లేష్మాణం సముదీర్య చ. 55

కరోతి పీనసం తేన రుద్ధో ఘుర్ఘురకం తథా,
అతీవ తీవ్రవేగం చ శ్వాసం ప్రాణప్రపీడకమ్. 56
ప్రతామ్యత్యతివేగాచ్చ కాసతే సన్నిరుధ్యతే,
ప్రమోహం కాసమానశ్చ స గచ్ఛతి ముహుర్ముహుః. 57
శ్లేష్మణ్యముచ్యమానే తు భృశం భవతి దుఃఖితః,
తస్యైవ చ విమోక్షాన్తే ముహూర్తం లభతే సుఖమ్. 58
అథాఽస్యోద్ధ్వసతే కణ్ఠః కృచ్ఛ్రాచ్ఛక్నోతి భాషితుం,
న చాపి నిద్రాం లభతే శయానః శ్వాసపీడితః. 59
పార్శ్వే తస్యావగృహ్ణాతి శయానస్య సమీరణః,
ఆసీనో లభతే సౌఖ్యముష్ణం చైవాభినన్దతి. 60
ఉచ్ఛ్రితాక్షో లలాటేన స్విద్యతా భృశమర్తిమాన్,
విశుష్కాస్యో ముహుః శ్వాసో ముహుశ్చైవావధమ్యతే. 61
మేఘామ్బుశీతప్రాగ్వాతైః శ్లేష్మలైశ్చాభివర్ధతే,
స యాప్యస్తమకశ్వాసః సాధ్యో వా స్యాన్నవోత్థితః. 62
(ఇతి తమకశ్వాసః.)

వ్యా. వాతము మిగుల ప్రకోపమునొంది వాతవహంబులగు స్రోతస్సులయందు (సిరలయందు) ప్రతిలోమముగ సంచరించుచు, శిరస్సునందును కంఠమునందును జేరి శ్లేష్మమును రేపెట్టును. ప్రకుపితమైన యాకఫమువలన గాఢమగు పడిసెముపట్టును. మరియు నట్టికఫముచే నాసారంధ్రములును, కంఠనాళంబును అడ్డగింపబడి వాతము నిరుద్ధమై గుఱ్ఱుగుఱ్ఱు మనుధ్వనికల్గి మిక్కిలి తీవ్రమైనశ్వాసమును వెడలించును. ఈశ్వాసము వెడలునప్పుడు ప్రాణవాతమునకు (యూపిరాడక) చాలబాధకల్గును. మూర్ఛనొందును. మిక్కిలివేగముతో దగ్గువెడలును. కఫముచే శ్వాసను వెడలుమార్గ మడ్డగింపబడును. మాటిమాటికి దగ్గుకల్గి యొడలెరుంగక కళదప్పును. దగ్గినప్పుడు శ్లేష్మము (కఫము) నోటినుండి బైటవెడలకున్నయెడ నూపిరాడక చాలకష్టము నొందును. అప్పుడు కఫము బైట వెడలినచో వెంటనే కొంతసేపు బాధతగ్గి సుఖముగనుండును. అట్టిశ్వాసవేగముచేత కుత్తుకలో నసపుట్టి రాపుకల్గి మిక్కిలికష్టముతో మాటలాడును. శయనముపై సుఖముగ పరుండినను, శ్వాసముచే పీడింపబడిన యామనుజుడు నిముసమాత్రమైనను నిదురబట్టక బాధపడును. మరియు పడకపై పరుండినసమయమున వాతవేగముచేత ఇరుప్రక్కలును

పైకియీడువబడిన ట్లుండును. కూర్చొనియున్నపుడు కొంచెము సుఖముగనుండును. ఎప్పుడుచూచినను వేడిగనుండుపదార్థములను కోరుచుండును. కన్నులు పైకెత్తి ముఖముపై చెమటగ్రమ్ముచు మిక్కిలి బాధకల్గి శ్వాసవేగముచేత నోటద్రవములేక యెండి మాటిమాటికి శ్వాసమునుపూరించుచు బుస్సుబుస్సుమని శ్వాసమును వెడలించును. ఈవ్యాధి మేఘముఁగావరించినపుడును, వర్షము కురియునప్పుడును, చలికాలమునందును, తూరుపుగాలి వీచునప్పుడును, కఫమువృద్ధినందించుపదార్థముల నుపయోగించినపుడును చాలవృద్ధి నొంది తీవ్రరూపము దాల్చును. ఇట్టిలక్షణములు గలది తమకశ్వాస మనబడును. (దీనినే లోకమున ఉబ్బసముఅని వ్యవహరించెదరు.) ఇయ్యది యాప్యము. (పథ్యముగ నాహారాదుల సేవించునెడ శరీరధారణపర్యంతము కాలము గడుప తగియుండును.) ఒకవేళ నీవ్యాధిజనించినవెంటనే తగుచికిత్స చేసినచో సాధ్యముగూడ నగును.

ప్రతమక-సంతమకశ్వాసలక్షణములు.

మూ॥ జ్వరమూర్ఛాపరీతస్య విద్యాత్ ప్రతమకం తు తత్,
ఉదావర్తరజోఽజీర్ణక్లిన్నకాయనిరోధజః. 63
తమసా వర్ధతేఽత్యర్థం శీతైశ్చాశు ప్రశామ్యతి,
మజ్జత స్తమసీ వాఽస్య విద్యాత్సంతమకం తు తత్. 64
(ఇతి ప్రతమకసంతమకశ్వాసౌ.)

వ్యా॥ పైజెప్పబడిన తమకశ్వాసమున జ్వరంబును మూర్ఛయు కల్గినయెడ నదియే ప్రతమకశ్వాస మనబడును. ఈవ్యాధి ఉదావర్తముచేతను ధూళిమున్నగునవి నాసాదిరంధ్రముల ప్రవేశించుటచేతను, అజీర్ణముచేతను, శరీరము తడసియుండుటచేతను, మలమూత్రాదివేగముల నిరోధించుటచేతను సంభవించును.

మరియు ప్రతమకశ్వాసమే చీకటిచేత వృద్ధినొందుచు, శీతోపచారములచే శాంతినొందుచు, చీకటిలోమునిగియున్నట్లు కన్నులుకానరాకున్న సంతమకశ్వాస మని చెప్పబడును. (ఇచ్చట ప్రతమక-సంతమకశ్వాసభేదములు తమకశ్వాసములోనే అంతర్భూతమగుటజేసి "పంచశ్వాసాః" అను పరిగణనమునకు విరోధములేదని యెరుంగునది.)

క్షుద్రశ్వాసలక్షణము.

మూ. రూక్షాయాసోద్భవః కోష్ఠే క్షుద్రో వాత ఉదీరయన్,
క్షుద్రశ్వాసో న సోఽత్యర్థం దుఃఖేనాఙ్గప్రబాధకః. 65
హినస్తి న స గాత్రాణి న చ దుఃఖో యథేతరే,
న చ భోజనపానానాం నిరుణద్ధ్యుచితాంగతిమ్. 66

నేన్ద్రియాణాం వ్యథాం నాపి కాఞ్చిదాపాదయేద్రుజం,
స సాధ్య ఉక్తో బలినః సర్వే చావ్యక్తలక్షణాః. 67

(ఇతి క్షుద్రశ్వాసః.)

వ్యా. జిడ్డులేక రూక్షములుగనుండు పదార్థములసేవించినను, శరీరమునకు శ్రమమునుకల్గించుపనులజేసినను కోష్ఠమునందలి వాతము కొంచెముగ ప్రకోపమునొంది పైకి వ్యాపించి క్షుద్రశ్వాసమును కల్గించును. ఇయ్యది శరీరమునకు మిక్కిలికష్టమును కల్గించి బాధింపదు. అవయవముల కష్టపెట్టదు. తక్కినమహాశ్వాసాదిరోగముల దుఃఖసాధ్యము కాదు. భోజనముయొక్కయు పానముయొక్కయు మార్గముల నిరోధించి మానివాటంకపరచి బాధింపదు. చక్షురాదీంద్రియములకు నెట్టిబాధను కల్గింపదు. ఇయ్యది స్వల్పకారణములచే జనించి శరీరమునకు మిగులకష్టమును కల్గింపక సులభప్రయత్నసాధ్య మగుటం జేసి క్షుద్రశ్వాసమని చెప్పబడును. ఇయ్యది సుఖసాధ్యము. తక్కిన (యసాధ్యములని చెప్పబడిన) మహాశ్వాస-ఊర్ధ్వశ్వాస-ఛిన్నశ్వాసములు మూడును, యాప్యమగు తమకశ్వాసంబును, మిక్కిలి బలశాలియగువానికి పూర్ణలక్షణములుగాక వానికి జెప్పనలక్షణములలో కొన్నిమాత్రముకల్గి జనించినయెడ నవియు సాధ్యములగును. (అసాధ్యములగు మహాశ్వాసాదులును పూర్వరూపదశయందే వానికి దగుచికిత్స జేసినయెడ సాధ్యములగునని భావము.)

హిక్కా-శ్వాసముల చికిత్సావిధానము.

మూ. ఇతి శ్వాసాస్సముద్దిష్టా హిక్కాశ్చైవ స్వలక్షణైః,
ఏషాం ప్రాణహరావర్జ్యాః, ఘోరా స్తే హ్యాశుకారిణః. 68
భేషజైస్సాధ్యయాప్యాంస్తు క్షిప్రం భిషగుపాచరేత్,
ఉపేక్షితా దహేయుర్హి శుష్కం కక్షమివానలః. 69

వ్యా. ఇత్తెరంగున నైదేసిభేదములు కల హిక్కా-శ్వాసములు వానివానిలక్షణములలో వేరువేరుగ వివరింపబడినవి. ఇందు సంపూర్ణలక్షణములతోగూడి ప్రాణహరములగు మహాశ్వాస-ఊర్ధ్వ-ఛిన్నశ్వాసములు మూడును చికిత్సచేయక విడువందగును. అవ్యాధి మిక్కిలిక్రూరములై యతిశీఘ్రముగ ప్రాణములహరించును. కావున ప్రత్యాఖ్యేయములు. తక్కిన సాధ్య-యాప్యములగు తమక-క్షుద్రశ్వాసములరెంటిని చికిత్స సకాలమున జేయక యుపేక్షించినచో (స్వల్పమైనయగ్నిని చల్లార్పక యుపేక్షించినయెడ ఎండినపిడుగుల కాల్చువిధముగ) శరీరమును దహింపజూచును. కావున నారెంటిని నుపేక్షింపక యతిశీఘ్రముగ చికిత్సచేయవలెను.

——హిక్కా-శ్వాసములకు చికిత్సైక్యము, దానికారణము.——

మూ. కారణస్థానమూలైక్యాత్ ఏకమేవ చికిత్సితం,
ద్వయోరపి యథాదృష్టమృషిభిస్తన్నిబోధత. 70

వ్యా. హిక్కా-శ్వాసములరెంటికిని బాహ్యకారణములైన యాహారవిహారాదులును నాభి మున్నగుస్థానంబులును మూలకారణములగు దోషంబులును ఒకటిగనుండుటంజేసి యీరెంటికిని చికిత్సయు నొకటిగనేయుండునని ఋషులుకనిపెట్టి నిశ్చయించిరి. అట్టి రెంటికి నేకరూపమైన చికిత్సావిధాన మీక్రింద జెప్పబడును.

——హిక్కా-శ్వాసములయందు స్వేదనవిధి.——

మూ. హిక్కా-శ్వాసార్దితం స్నిగ్ధైరాదౌ స్వేదైరుపాచరేత్,
ఆక్తం లవణతైలేన నాడీప్రస్తరసఙ్కరైః. 71

వ్యా. హిక్కా-శ్వాసములలో నొకదానిచే పీడింపబడినవానికి తొలుత సైంధవ లవణముతోగూడిన తైలముచే నభ్యంజనము (సర్వాంగమునందును) చేయించి (స్నిగ్ధశరీరుడైన పిదప) స్నిగ్ధములైనద్రవ్యములచే నాడీస్వేదమునైనను ప్రస్తరస్వేదమునైనను సంకరస్వేదమునైనను చేసి చెమటబుట్టించవలెను. (ఇచ్చట "తత్ర వస్త్రాన్తరితైః...... నాడీస్వేదః" సూ. అ. ౧౪. సూత్ర. ౪౧-౪౨-౪౩) అనుగ్రంథముచే స్వేదాధ్యాయమున జెప్పబడిన సంకర-ప్రస్తర-నాడీస్వేదవిధానముల నెరుంగునది.)

——స్వేదనముచే గల్గుగుణములు.——

మూ. తైరస్య గ్రథితశ్లేష్మా స్రోతస్స్వభివిలీయతే,
ఖాని మార్దవమాయాన్తి తతో వాతోఽనులోమతా. 72
యథాఽద్రికుఞ్జేష్వర్కాంశుతప్తం విష్యన్దతే హిమం,
శ్లేష్మా తప్తః స్థిరో దేహే స్వేదైర్విష్యన్దతే తథా. 73

వ్యా. స్రోతస్సులయందు గడ్డకట్టియుండు కఫము పైజెప్పిన స్వేదవిధిచేత (పర్వతమునందలి పొదలలో గడ్డకట్టియుండుమంచు సూర్యరశ్మిసోకినయెడ నావేడిచే కరగునట్లు) కరగును. దానంజేసి స్రోతోమార్గములైన నాసారంధ్రాదులు మార్దవము నొందును. పిమ్మట వాతము అనులోమముగ సంచరించును.

——స్వేదనానంతరము భోజనవిధి.——

మూ. స్విన్నం జ్ఞాత్వా తతస్తూర్ణం భోజయేత్ స్నిగ్ధమోదనం,
మత్స్యానాం సూకరాణాం వా రసైర్దధ్యుత్తరేణ వా. 74

వ్యా. పైజెప్పిన స్వేదనవిధిచేత సమ్యగ్యోగలక్షణములబట్టి స్వేదసమ్యగ్యోగమును గమనించి వెంటనే నెయ్యిమున్నగువానిచే స్నిగ్ధమైనయాహారమును మత్స్యములయొక్కయు పందులయొక్కయు మాంసరసములతోనైనను, పెరుగు పైతేటతోనైనను భుజింపవలెను. (ఇచ్చట స్నిగ్ధభోజనము వమనానుగుణమైనకఫము వృద్ధినొందుటకై చెప్పబడినది. కఫము వృద్ధినొందినచో శీఘ్రముగ వమనోన్ముఖమగునని యభిప్రాయము.)

హిక్కాశ్వాసములయందు వమనవిధి.

మూ. తతశ్శ్లేష్మణి సంవృద్ధే వమనం పాయయేత్తు తం,
పిప్పలీసైన్ధవక్షౌద్రైర్యుక్తం వాతాఽవిరోధి యత్. 75

వ్యా. పైజెప్పిన స్నేహవిధిచేత కరగి పలుచబడి స్నిగ్ధభోజనముచే కఫము వృద్ధినొందియున్నపుడు పిప్పళ్లు, సైంధవలవణము, తేనె, అను నీమూటితోకూడి వాతమును విరోధముకాకుండు వమనౌషధమును త్రాగించి వమనమును చేయించవలెను. (ఇచ్చట "వాతాఽవిరోధి" అని చెప్పుటచేత రూక్షతీక్ష్ణములైన యౌషధంబును అన్నపానంబులును వాతవర్ధకములు కావున నవి నిషిద్ధములని యెరుంగునది).

వమనముచే గల్గుగుణములు.

మూ. నిర్హృతే, సుఖమాప్నోతి స కఫే దుష్టవిగ్రహే,
స్రోతస్సు చ విశుద్ధేషు చరత్యవిహతోఽనిలః. 76

వ్యా. మిక్కిలి కష్టమునుకల్గించుకఫము వమనముచేత బైటవెడలినయెడ హిక్కాశ్వాసరోగి కొంచెము సుఖమునొందును. దుష్టకఫసంబంధము లేమింజేసి నిర్మలములుగనుండు స్రోతోమార్గములయందు అడ్డులేక వాతము ధారాళముగ సంచరించును.

హిక్కాశ్వాసములయందు ధూమపానవిధి.

మూ. లీనశ్చేద్దోషశేషస్స్యాత్ ధూమైస్తం నిర్హరేద్బుధః,

వ్యా. పైచెప్పినవమనముచేత దోషము నిశ్శేషముగ వెడలక యించుక స్రోతోమార్గములయందు లీనమైయుండునెడ నీక్రింద జెప్పబడుధూమపానముచేత బైట వెడలింపనగును. (దోషము కడుస్వల్పముగనున్నయెడ వమనము చేయించకయే ధూమపానముచేత వెడలింపవలెను. దోషము అధికముగ నున్నపుడు వమనముచేయించవలెనని యెరుంగునది.)

హిక్కాశ్వాసములయందు హారిద్రాదిధూమపానము.

మూ. హారిద్రం పత్రమేరణ్డమూలం లాక్షాం మనశ్శిలామ్. 77

సదేవదార్వ్వలం మాంసీం పిష్ట్వా వర్తిం ప్రకల్పయేత్,
తాం ఘృతాక్తాం పిబేద్ధూమం, యవై ర్వా ఘృతసంయుతైః. 78
మధూచ్ఛిష్టం సర్జరసం ఘృతం మల్లకసంపుటే,
కృత్వా ధూమం పిబేచ్ఛృఙ్గం వాలం వా స్నాయు వా గవామ్.
శ్యోనాకవర్ధమానానాం నాడీం కృత్వా కుశస్య వా,
పద్మకం గుగ్గులుం లోహం (లోధ్రం) శల్లకీం వాఘృతాప్లుతమ్.80

వ్యా. పసుపు, లవంగపత్రి, ఆముదపుచెట్టువేరు, లక్క, మనశ్శిల, దేవదారు, హారిదళము, జటామాంసి వీనినన్నిటిని సమభాగములుగగూర్చి (నీళ్లుబోసి మెత్తగ తెల్లనిగుడ్డపేలికకు బూసి యెండబెట్టి) వత్తివలె జుట్టి యావత్తిని నేతిలో తడిపి వెలిగించి యావత్తినుండి హిక్కాశ్వాసరోగి పొగ పీల్చవలెను. లేక యవలను నేతిలో చేర్చి తడిపి నిప్పునవైచి యాపొగనైన పీల్చనగును. మరియు మైనమును, గుగ్గిలమును (తెల్లగుగ్గిలమును), నేతిని ఒకటిగకలిపి యొకమట్టిప్రమిదలో నునిచి పైన మరియొకదాని మూసి రెంటిసందును బిగించి పైప్రమిదలో పొగపీల్చుటకు తగినట్లు రంధ్రము చేసి యారంధ్రమున ఆవుకొమ్మునైనను, తోకనైనను, స్నాయువు (రంధ్రము కలప్రేవు) నైనను, దుండిగపుమానికొయ్యతో చేయబడినగొట్టమునైనను, ఆముదపుకొయ్యగొట్టము నైనను, రెల్లుదర్భకాడనైనను నాడిగ, (పొగపీల్చుటకు దగినగొట్టముగ) నిమిడించి యాప్రమిదలసంపుటమున నిప్పునునిచి యాగొట్టమునుండి పొగపీల్చవలెను. మరియు పద్మకమునైనను, గుగ్గిలమునైనను, అగరుచెక్కపొడినైనను (లొద్దుగుచెక్కపొడినైనను)అందుగుచెక్కపొడినైనను నేతిలోతడిపి పైజెప్పినరీతిగ ప్రమిదలసంపుటమున నునిచి గొట్టము నుండి పొగ పీల్చవలెను.(ఇచ్చట ధూమపానవర్తివిధానము సూత్రస్థానమునందలి మాత్రాశితీయాధ్యాయమున ౨౨, ౨౩ శ్లోకముల జూచునది.)

ఇచ్చట మల్లకమన ప్రమిదయని యర్థము. అట్టిప్రమిదలను రెంటెని సంపుటము గా నొండొంట బోరగిల (నొకదానిపై రెండవదానిని) మూసి పొగ వెడలకుండునట్లు లోపలి సందుసంధిని బిగించి పైప్రమిదలో పొగపీల్చుటకు గొట్టము నిముడ్చుట కనువుగ రంధ్రముచేసి యారంధ్రమునుండి నిప్పు నునిచి దానిపై మధూచ్ఛిష్టము మున్నగునౌష ధముల నునిచి, రంధ్రమున నెద్దుకొమ్ము మొదలగు గొట్టమునునిచి యాగొట్టమునుండి పొగ పీల్చవలెనని యెరుంగునది. గొట్టముయొక్క పరిమాణము పదియంగుళములైనను లేక పదియంగుళములైన నుండవలెను. ఈవిషయము కాసచికిత్సితమున నిట్లు చెప్పబడి యున్నది. "దశాఙ్గులాన్మితాం నాడీం అథవాష్టాఙ్గులాన్మితామ్, శరావసంపుటచ్ఛిద్రే కృత్వా ((

జిహ్మాం విచక్షణః'' (చి. అ. ౧౮. శ్లో. ౬౬.) హిక్కా-శ్వాసములును కాసమునకు సమానములగుటంజేసి కాసమున జెప్పిన ధూమనాడీపరిమాణము గ్రహింపదగును.

స్వరక్షీణాదులచే గల్గిన హిక్కా-శ్వాసములచికిత్స.

మూ. స్వరక్షీణాఽతిసారాఽసృక్పిత్తదాహాఽనుబన్ధజాన్,
మధురస్నిగ్ధశీతాద్యైః హిక్కా-శ్వాసానుపాచరేత్. 81

వ్యా. స్వరక్షీణము, అతిసారము, రక్తపిత్తము, దాహము అనునీవ్యాధులచే వానికనుబంధముగ సంభవించిన హిక్కా-శ్వాసములకు మధురంబులును శీతవీర్యంబులును స్నిగ్ధంబులును పిచ్ఛిలాదిగుణంబులునైన యౌషధములచే చికిత్స చేయవలెను. (పైజెప్పిన స్వరక్షీణాదులు పిత్తప్రధానములు కావున అట్టిపిత్తమునకు శామకములగు మధురస్నిగ్ధాద్యౌషధాదులచే వానికనుబంధములుగ కల్గిన హిక్కా-శ్వాసములకు చికిత్స చేయవలెనని భావము.)

స్వేదానర్హులు, వారికి మృదుస్వేదవిధి.

మూ. న స్వేద్యాః పిత్తదాహార్తాః రక్తస్వేదాఽతివర్తినః,
క్షీణధాతుబలా రూక్షాః గర్భిణ్యశ్చాఽపి పిత్తలాః. 82
కోష్ణైః కామమురః కణ్ఠం స్నేహసేకైః సశర్కరైః,
ఉత్కారికోపనాహైశ్చ స్వేదయేన్మృదుభిః క్షణమ్. 83

వ్యా. పిత్తముచేతను దాహముచేతను పీడింపబడినవారును, రక్తంబును చెమటయు నధికముగ వెడలుచుండువారును, శరీరమునందలి రసరక్తాదిధాతువులైనను బలంబైనను క్షీణించినవారును, స్నిగ్ధముగాక రూక్షముగనుండు శరీరముకలవారును, గర్భిణీస్త్రీలును, పిత్తప్రకృతికలవారును స్వేదనమునకు అర్హులుకారు; అట్టివారికి హిక్కా-శ్వాసములు సంభవించినయెడ శర్కరతోగూడి సుఖోష్ణముగనుండు స్నేహములను సేచనముచేసి యైనను, మృదువులైన ఉత్కారిక-ఉపనాహస్వేదములచేనైనను, రొమ్ముపైనను కంఠము పైనను క్షణకాలముకాచి చెమటబుట్టింపవలెను. (ఇచ్చట 'కామం' అనిచెప్పుటచేత స్వేదము అవసరమైనచో పైజెప్పిన స్వేదానర్హులకును స్నేహసేకాదివిధిప్రకారము ఉరః-కంఠస్థలములయందు మాత్రము క్షణకాలము స్వేదనమును చేయవలెనని తెలిసెడి.)

వాగ్భటాచార్యులు ''అవశ్యం స్వేదనీయానాం అస్వేద్యానామపి క్షణమ్, స్వేదయేత్ ససితాక్షీరసుఖోష్ణస్నేహసేచనైః, ఉత్కారికోపనాహైశ్చ'' (అ. హృ. చి. అ. ౪. శ్లో. ౧౪.) అని చెప్పిరి. ఈవాక్యముచేత స్వేదానర్హులకుకూడ హిక్కా-శ్వాసములయందు మృదువుగ స్నేహవిధి యావశ్యకమని తెలిసెడి.

ఉత్కారికావిధి.

మూ. తిలోమామాషగోధూమచూర్ణైర్వాతహరైస్సహ,
స్నేహైశ్చోత్కారికా సామ్లైః సక్షీరైర్వా కృతా హితా. 84

వ్యా. నువ్వులు, అగసివిత్తులు, ఉద్దులు, గోధుమలు వీనిలో నొకదానిని చూర్ణము చేసి యందు వాతహరములగు ద్రవ్యములను చేర్చి స్నేహములు అమ్లములు క్షీరమును అనుద్రవములగలిపి ఉత్కారికోపనాహస్వేదము చేయనగును. (ఉత్కారిక యన అపూపవిశేషము. పైజెప్పిననువ్వులపిండి మున్నగుచూర్ణమున వాతహరద్రవ్యములను,నూనె మొదలగుస్నేహములను చేర్చి, పులిగంజి మున్నగుద్రవమునైనను పాలనైనను కలిపి యపూపమువలె జేసి సుఖోష్ణముగనుండునపుడు శరీరముపై నునిచి కట్టుగట్టిన నయ్యది యుత్కారికాస్వేదము. ఉపనాహస్వేదవిధి సూత్రస్థానమునందలి స్వేదాధ్యాయమున చూచునది.)

రూక్షస్వేదవిషయము.

మూ. నవజ్వరాఽఽమదోషేషు రూక్షస్వేదం విలఙ్ఘనం,
సమీక్ష్యోల్లేఖనం వాపి కారయేల్లవణామ్బునా. 85

వ్యా. నూతనజ్వరము (జ్వరప్రారంభము)నందును, ఆమదోషములయందును, రూక్ష స్వేదము చేయనగును. లేక లంఘనము చేయదగును. లేక దోషముల గమనించి ఉప్పు కలిపిననీళ్లను త్రాగించి వమనము చేయించవలెను.

వమనాద్యతియోగమునందు వాతశమనోపాయము.

మూ. అతియోగోద్ధతం వాతం దృష్ట్వా వాతహరైర్భిషక్,
రసాద్యైర్నాతిశీతోష్ణైః అభ్యఙ్గైశ్చ శమం నయేత్. 86

వ్యా. వమనాదుల యతియోగమునంజేసి వాతము మిక్కిలి వృద్ధినొందినయెడ వాతహరములగు మాంసరసాదులచేతను సమశీతోష్ణములుగ నుండు అభ్యంగములచేతను వాతమును శమింపజేయవలెను.

ఉదావర్తాదివాతశమనోపాయము.

మూ. ఉదావర్తే తథాధ్మానే మాతులుఙ్గాఽమ్లవేతసైః,
హిఙ్గుపీలుబిడైశ్చాన్నం యుక్తం స్యాదనులోమనమ్. 87

వ్యా. ఉదావర్తమునందును ఆధ్మానమునందును మాదీఫలరసము, అమ్లవేతసము, ఇంగువ, కొండగోగు, బిడాలవణము వీనితో గూడినయన్నమును భుజించినచో వాతము శమించి యనులోమముగ సంచరించును.

హిక్కా-శ్వాసములయందు నాల్గు అవస్థాభేదములు.

మూ. హిక్కా-శ్వాసామయీ హ్యేకః బలవాన్ దుర్బలోఽపరః,
కఫాధికస్తథైవైకః రూక్షో బహ్వనిలోఽపరః. 88

వ్యా. హిక్కా-శ్వాసములుకలరోగి అవస్థాభేదముచే నాల్గువిధముల నుండును:— అందు ఒకడు బలవంతుడు, వేరొకడు బలహీనుడు, ఒకడు కఫాధికుడు, మరియొకడు వాతాధికుడై రూక్షశరీరుడు. (బలవదవస్థ, దుర్బలావస్థ, రూక్షావస్థ, స్నిగ్ధావస్థయని హిక్కా-శ్వాసములయందు నాల్గువిధములైన యవస్థాభేదములు కలవు. అందు కఫమధికముగనుండునది స్నిగ్ధావస్థ. వాతంబధికముగనుండునది రూక్షావస్థ. ఈయవస్థాభేదములు నాల్గును చికిత్సాభేదమునకై చెప్పబడినది. అట్టిచికిత్సావిధాన మిాక్రిందచెప్పబడును అని భావము.)

{ హిక్కా-శ్వాసములయందు అవస్థాభేదముచే చికిత్సాభేదము; అందు కఫాధిక-బలవదవస్థాచికిత్స. }

మూ. కఫాధికే బలస్థే చ వమనం సవిరేచనం,
కుర్యాత్ పథ్యాశినే ధూమలేహాదిశమనం తతః. 89

వ్యా. హిక్కా-శ్వాసములయందు కఫమధికముగనున్నను, రోగి బలిష్ఠుడుగ నున్నను వమనవిరేచనములజేయించి పిమ్మట పథ్యములగు నాహారములనిడి పిదప ధూమపానము లేహములు మున్నగువానిని శమనమునకై యుపయోగింపవలెను.

రూక్ష-దుర్బలాఽవస్థలయందు చికిత్సావిధి.

మూ. వాతికాన్ దుర్బలాన్ బాలాన్ వృద్ధాంశ్చాఽనిలసూదనైః,
తర్పయేదేవ శమనైః స్నేహయూషరసాదిభిః. 90

వ్యా. వాతాధికావస్థయందును దుర్బలావస్థయందును బాలురకును వృద్ధులకును వాతహరములు శమనములునగు స్నేహములచేతను, యూషమును మాంసరసములు మున్నగువానిచేతను సంతర్పణమును చేయవలెను. (ఇచ్చట 'తర్పయేదేవ' అనిచెప్పుటచేత తర్పరూపమైనచికిత్స జేయనగుగాని సంశోధనాదిచికిత్స కూడదని భావము. మరియు బాలురధాతువులు సంపూర్ణములు కాకుండుటచేత, వృద్ధులుధాతువులు క్షీణించుచుండుట

చేతను బలహీనులు; కావున నిచ్చట బలహీనావస్థయందు చికిత్సకుదాహరణముగ జెప్పబడినది. ఇది అవస్థావిశేషమున జేయదగిన చికిత్సాసూత్రము.)

శోధనానర్హులకు శోధనముచేసిన గల్గుదోషము.

మూ. అనుత్క్లిష్టకఫాఽస్విన్నదుర్బలానాం విశోధనాత్,
వాయుర్లబ్ధాస్పదో మర్మ సంశోష్యాశు హరేదసూన్. 91

వ్యా. వాతము ఉద్రేకము జెందకుండువారికిని, స్వేదవిధిచేత శరీరమున చెమట బుట్టించకుండువారికిని, బలహీనులకును వమనాదిశోధనము నాచరించినచో వాతము ప్రకోపమునొంది హృదయాదిమర్మస్థానములయందలి స్నేహాంశమును శుష్కింపజేసి శీఘ్రముగ ప్రాణముల హరించును; (కావున నట్టివారలకు శోధనము చేయంజనదు.)

బలిష్ఠునకు శోధనము, బలహీనులకు బృంహణము.

మూ. దృఢాన్ బహుకఫాన్ తస్మాత్ రసైరానూపవారిజైః,
తృప్తాన్ విశోధయేత్ స్విన్నాన్; బృంహయేదితరాన్ భిషక్. 92
బర్హితిత్తిరిదక్షాశ్చ జాఙ్గలాశ్చ మృగా ద్విజాః,
దశమూలీరసే సిద్ధాః కౌలుత్థే వా రసే హితాః. 93

వ్యా. పైజెప్పినరీతిగ బలహీనులు మున్నగువారికి శోధనము చేసినచో నపాయకరముకావున అటుగాక బలిష్ఠులును కఫాధికులును నగువారికి తొలుత ఆనూపజంతువుల యొక్కయు జలచరజంతువులయొక్కయు మాంసములచే సిద్ధములైనరసములను (కఫము వమనోన్ముఖమగుటకై) తృప్తిగ భుజింపజేసి, స్వేదవిధిచే చెమట బుట్టించి పిమ్మట వమనములచే శోధనము (దోషనిర్హరణము) చేయనగును. ఇతరులను (బలహీనులను వాతాధికులను) బృంహణములచే వారికి బలమునుకల్గింపవలెను. అట్టి బృంహణమునకు నెమలి, తీతువుపిట్ట, కోడి, జాంగలదేశమునబుట్టిన మృగములు, పక్షులు, వీనిమాంసములను దశమూలముల కషాయమునందైనను ఉలవలయూషరసమునందైనను (మాంసరసవిధానముచే) పక్వముజేసి యుపయోగించుట చాలమంచిది.

హిక్కాశ్వాసహరయూషములు, అందు కులుత్థయూషవిధానము.

మూ. నిదిగ్ధికాం బిల్వమధ్యం కర్కటాఖ్యాం దురాలభాం,
త్రికణ్టకం గుడూచీం చ కులుత్థాంశ్చ సచిత్రకాన్. 94
జలే పక్త్వా రసః పూతః పిప్పలీఘృతభర్జితః,
ససాగరస్సలవణః స్యాద్యూషో భోజనే హితః. 95

వ్యా. వాకుడువేరు, మారేడుగుజ్జు, కర్కాటకశృంగి, దురదగొండివేరు, పల్లేరు, తిప్పతీగె, ఉలవపప్పు, చిత్రమూలము వీనినన్నిటిని జేర్చి యూషవిధానము ననుసరించి జలమున పక్వముజేసి, యారసమును వడగట్టి, పిప్పళ్లను చేర్చి పక్వముచేయ బడిన ఘృతముచే తిరుగబోత బెట్టి, అందు శుంఠిపొడిని ఉప్పును జేర్చి హిక్కాశ్వాస రోగులకు భోజనమున కుపయోగించునది. ఈయూషము మిక్కిలి హితకరము. (ఇచ్చట ఉలవలు ఈయూషమున ప్రధానద్రవ్యము కావున యూషవిధానమునకు వలసినంత జేర్పనగును. తక్కినద్రవ్యములు యూషకల్పనమున జెప్పినపరిమాణముతో జేర్పనగును.)

హిక్కాశ్వాసములకు ముద్గయూషవిధానము.

మూ. రాస్నాం బలాం పఞ్చమూలం హ్రస్వం ముద్గాన్ సచిత్రకాన్,
పక్త్వామ్భసి రసే తస్మిన్ యూషస్సాధ్యశ్చ పూర్వవత్. 96

వ్యా. సన్నరాష్ట్రము, చిట్టాముట్టి, హ్రస్వపంచమూలములు (ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, ములక, పల్లేరు), పెసలపప్పు, చిత్రమూలము వీనినన్నిటిని నీళ్లు పోసి యుడకబెట్టి యారసమును యూషవిధానముగ పైజెప్పినట్లు పక్వముజేసి హిక్కాశ్వాసములయం దుపయోగించునది. (ఇచ్చట రాస్నాదిద్రవ్యములను యూషమున కుచిత ప్రమాణముగ గ్రహించి కషాయము కాచి యారసమును వడగట్టి, అందు యూషమునకు కావలసినంత పెసలపప్పును జేర్చి పక్వముజేసి పైయోగమున జెప్పిన రీతిగ పిప్పలి చూర్ణము జేర్చి పక్వము చేయబడిననేతితో తిరుగబోతబెట్టవలెను. పక్వముచేయునపుడు శుంఠిపొడిని సైంధవలవణమును జేర్చవలెను.)

క్షారయూషము.

మూ. పల్లవాన్ మాతులుఙ్గస్య నిమ్బస్య కులకస్య చ,
పక్త్వా ముద్గాంశ్చ సవ్యోషాన్ క్షారయూషం విపాచయేత్. 97
దత్వా సలవణం క్షారం శిగ్రూణి మరిచాని చ,
యుక్త్యా సంసాధితో యూషః హిక్కాశ్వాసవికారనుత్. 98

వ్యా. మాదీఫలములచెట్లు చిగుళ్లను, వేపచిగుళ్లను, చేదుపొట్లచిగుళ్లను, పెసలును, త్రికటుకములును వీనినొకటిగచేర్చి పక్వముచేసి యారసమున క్షారయూషమును పక్వముచేయునది. అట్టిరసమున సైంధవలవణమును ఉత్తరేణి మున్నగుక్షారద్రవ్యముల చే సిద్ధమైనక్షారమును మునగవిత్తులను మిరియాలను పొడిచేసి యథోచితముగజేర్చి యూష విధిప్రకారము సిద్ధముచేసి యాహారమున నుపయోగించినచో హిక్కాశ్వాసములు నివర్తించును. (ఇది క్షారముతోగూడినయూషము కావున క్షారయూషమని చెప్పబడును.)

—— హిక్కా-శ్వాసముల హరించు కొన్నియూషములు. ——

మూ. కాసమర్దకపత్రాణాం యూషః శోభాఞ్జనస్య చ,
శుష్కమూలకయూషశ్చ హిక్కా-శ్వాసనివారణః. 99
సదధివ్యోషసర్పిష్కో యూషో వార్తాకజో హితః,

వ్యా. కసివెందాకునైనను, మునగాకునైనను, ఎండుముల్లంగినైనను కూర్చి సిద్ధము చేయబడిన పెసలు మున్నగువానియూషములు (కట్టులు)ను హిక్కా-శ్వాసముల హరించును. మరియు పెరుగును త్రికటుకములను వంకాయలను చేర్చి సిద్ధముచేయబడిన యూషంబును హిక్కా-శ్వాసములయందు హితకరముగ నుండును.

—— హిక్కా-శ్వాసములయందు హితకరములగునన్నములు. ——

మూ. శాలిషష్టికగోధూమయవాన్నాన్యనవాని చ. 100

వ్యా. రాజనములు, అరువదినాళ్లసంబావులు, గోధుమలు, యవలు, ఇవి ప్రాతవిగనున్నచో వీనిబియ్యముచే సిద్ధమైనయన్నములు హిక్కా-శ్వాసరోగులకు మిగుల హితకరములు.

—— హిక్కా-శ్వాసహరయవాగువులు. ——

మూ. హిఙ్గుసౌవర్చలాఽజాజీబిడపౌష్కరచిత్రకైః,
సిద్ధా కర్కటశృఙ్గ్యా చ యవాగూః శ్వాసహిక్కినామ్. 101

వ్యా. ఇంగువ, సౌవర్చలలవణము, జీలకర, బిడాలవణము, పుష్కరమూలను, చిత్రమూలము, కర్కాటకశృంగి వీనిని చేర్చి సిద్ధముచేయబడినయవాగువు (గంజి) హిక్కా-శ్వాసరోగులకు చాల హితకరము.

—— దశమూలాదిక్వాథసిద్ధయవాగువు. ——

మూ. దశమూలీ శటీ రాస్నా పిప్పలీమూలపౌష్కరైః,
శృఙ్గీతామలకీభార్గీ గుడూచీనాగరామ్బుభిః. 102
యవాగూం విధినా సిద్ధాం కషాయం వా పిబేన్నరః,
కాసహృద్గ్రహపార్శ్వార్తిహిక్కా-శ్వాసప్రశాన్తయే. 103

వ్యా. దశమూలములు, కచోరములు, సన్నరాష్ట్రము, పిప్పలిమూలము (మోడి), పుష్కరమూలము, కర్కాటకశృంగి, నేలయుసిరిక, భారంగి, తిప్పతీగె, శుంఠి వీనిని సమభాగములుగ జేర్చి నీళ్లుబోసి సగము మిగులునట్లు జలపాకవిధిప్రకారము కాచి వడ

గట్టి యాజలమున విధిప్రకారము పక్వముచేయబడిన యవాగువునైనను, దశమూలాదుల జేర్చి కాచబడిన కషాయమునైనను త్రాగినచో కాసము, హృదయమును పట్టినట్లు బాధ, పార్శ్వశూలము, హిక్కా-శ్వాసములు ఇవియన్నియు శమించును. ("కషాయం వా పిబేన్నరః" అనుచోట జలపానమునకు బదులుగ కషాయపానము విహితము. కావున దశమూలాదులను యథోచితముగ జలమున జేర్చి అర్ధభాగము శేషించునట్లు తేలిక కషాయము చేయు టుచితము.)

హిక్కా-శ్వాసరోగికి ఆహారోపయోగ్యములు.

మూ. పుష్కరాహ్వశటీవ్యోషమాతులుఙ్గాఽమ్లవేతసైః,
యోజయేదన్నపానాని ససర్పిర్గుడహిఙ్గుభిః. 104

వ్యా. పుష్కరమూలము, కచోరములు, త్రికటుకములు, మాదీఫలరసము, అమ్లవేతసము, నెయ్యి, బెల్లము, ఇంగువ ఈ ద్రవ్యములను అన్నపానములయందు జేర్చి హిక్కా-శ్వాసరోగికి నుపయోగింపందగును.

{ హిక్కా-శ్వాసములయందు పానీయములు, అందు దశమూల క్వాథాదిపానీయములు. }

మూ. దశమూలస్య వా క్వాథమథవా దేవదారుణః,
తృషితో మదిరాం వాపి హిక్కా-శ్వాసీ పిబేన్నరః. 105

వ్యా. హిక్కా-శ్వాసపీడితుడు దప్పికగలిగినపుడు దశమూలకషాయమునైనను, దేవదారుచెక్కకషాయమునైనను మదిరయను మద్యమునైనను త్రాగవలెను.

హిక్కా-శ్వాసశామకసురామండపానము.

మూ. పాఠాం మధురసాం రాస్నాం సరళం దేవదారు చ,
ప్రక్షాళ్య జర్జరీకృత్య సురామణ్డే నిధాపయేత్. 106
తం మణ్డలవణం కృత్వా భిషక్ప్రసృతసమ్మితమ్,
పాయయేత్తు తతో హిక్కా- శ్వాసశ్చైవోపశామ్యతి. 107

వ్యా. చిరుబొద్ది, చాగ, సన్నరాష్ట్రము, సరళవృక్షముయొక్క చెక్క, దేవదారు చెక్క వీనిని నీళ్లతో శుభ్రముగ కడిగి తునియలుగజేసి సురయను మద్యముయొక్క పైతేటలో (నొకరాత్రి) ఊరబెట్టి దానియందు కొంచెముగ లవణమును చేర్చి అందు ప్రసృతపరిమితము (రెండుపలములు, లేక చేరెడు) త్రాగవలెను. దీనివలన హిక్కా-శ్వాస

ములు శమించును. (వాగ్భటాచార్యులు "పాఠాం......నిశిస్థితం సురామణ్డేఽల్పలవణం పిబేత్ప్రసృతసమ్మితమ్" (అ. హృ. చి. అ. ౪.) అనిచెప్పిరి. కావున పైద్రవ్యములను ఒక రాత్రి సురామండమున నునిచి మరునాడు త్రాగవలెనని యెరుంగునది.)

ఆరనాళ-ఉష్ణాంబుపానీయములు.

మూ. హిఙ్గు సౌవర్చలం కోలం సమఙ్గాం పిప్పలీం బలాం,
మాతులుఙ్గరసే పిష్టమారనాళేన వా పిబేత్. 108
సౌవర్చలం నాగరం చ భార్గీస్వశర్కరాయుతం,
ఉష్ణామ్బునా పిబేదేతత్ హిక్కాశ్వాసవికారనుత్. 109

వ్యా. ఇంగువ, సౌవర్చలలవణము, రేగుపండ్లు, మంజిష్ఠి, పిప్పలి, చిట్టాముట్టి, వీనిని సమభాగములుగ గూర్చి మాదీఫలములరసమును బోసి నూరి కాంజికములో కలిపి త్రాగవలెను. మరియు సౌవర్చలలవణము, శుంఠి, భారంగి, వీనిని సమభాగములుగగూర్చి, ఈసముదాయమునకు రెట్టింతలు చక్కెర కలిపి చూర్ణముజేసి వేడినీళ్లలో కలిపి త్రాగినచో హిక్కాశ్వాసములు నివర్తించును.

హిక్కాశ్వాసహరభార్గ్యాదికల్కయుక్తపానీయములు.

మూ. భార్గీనాగరయోః కల్కం మరిచక్షారయోస్తథా,
పీతద్రుచిత్రకాస్ఫోతామూర్వాణాం చాఽమ్బునా పిబేత్. 110

వ్యా. గంటుభారంగిని శుంఠిని కల్కముజేసియైనను, మిరియములను యవక్షారమును కల్కముచేసియైనను, సరళదేవదారు చిత్రమూలము అడవిమల్లె చాగ ఈనాల్గిటిని చేర్చి కల్కముచేసియైనను, సుఖోష్ణముగనుండు నీళ్లలో కలిపి త్రాగినను హిక్కాశ్వాసములు నివర్తించును.

పిత్తానుబంధశ్వాసచికిత్స.

మూ. మధూలికా తుగాక్షీరీ నాగరం పిప్పలీ తథా,
ఉత్కారికా ఘృతే సిద్ధా శ్వాసే పిత్తాఽనుబన్ధజే 111

వ్యా. పిత్తము అనుబంధముగనుండి సంభవించిన శ్వాసమునందు పిన్నగోధుమలు, వెదురుప్పు, శుంఠి, పిప్పళ్లు, ఈద్రవ్యముల జేర్చి నేతిలో కాల్చబడిన కుడుముల నుపయోగించునది.

వాతానుబంధ-వాతపిత్తానుబన్ధశ్వాసచికిత్స.

మూ. శ్వావిధం శశమాంసం చ శల్లకస్య చ శోణితం,
పిప్పలీఘృతసిద్ధాని శ్వాసే వాతాఽనుబన్ధజే. 112
సువర్చలారసో దుగ్ధం, ఘృతం త్రికటుకాన్వితం,
శాల్యోదనస్యాఽనుపానం వాతపిత్తాఽనుగే హితమ్. 113

వ్యా. ఏదుపందిమాంసము, కుందేటిమాంసము, ఈరెంటిని సమభాగములుగ గూర్చి, పిప్పలిచూర్ణమును యథోచితముగ కలిపి కుడుములుగ జేసి, ఏదుపందిరక్తమును ఆవునేతిని సమభాగములగూర్చి దీనితో కుడుములను పక్వముజేసి వాత మనుబంధముగకల శ్వాసరోగమున నుపయోగించనగును.

మరియు ప్రొద్దుతిరుగుడుచెట్టుఆకురసము, పాలు, ఆవునెయ్యి, ఈమూటినొకటిగ జేర్చి, అందు త్రికటుకములచూర్ణమును కలిపి పక్వముచేసి యాఘృతమును రాజనపు బియ్యముచే సిద్ధమైనయన్నమున కనుపానముగ నుపయోగించినయెడ వాతపిత్తానుబంధమైనశ్వాసము నివర్తించును.

కఫపిత్తానుగశ్వాసచికిత్స.

మూ. శిరీషపుష్పస్వరసః సప్తపర్ణస్య వా పునః,
పిప్పలీమధుసంయుక్తః కఫపిత్తాఽనుగే మతః. 114

వ్యా కఫపిత్తములలో గూడినశ్వాసమునందు దిరిసెనపు పువ్వులస్వరసమునైనను, ఏడాకులపొన్నస్వరసమునైనను, పిప్పలిచూర్ణము తేనెను కలిపి సేవించుట చాల హితకరము.

హిక్కా-శ్వాసహరౌషధము.

మూ. మధుకం పిప్పలీమూలం గుడో గోఽశ్వశకృద్రసః,
ఘృతంక్షౌద్రంకాసహిక్కా-శ్వాసాఽభిష్యన్దినాంహితమ్(శుభమ్)

వ్యా. అతిమధురము, పిప్పలిమూలము (మోడి), బెల్లము, ఆవుపేడయొక్కయు గుఱ్ఱముపేడయొక్కయు రసము, నెయ్యి, తేనె, వీనినన్నిటి నొకటిగ కలిపి తినినయెడ కాసంబును, హిక్కా-శ్వాసంబులును శమించును.

హిక్కా-శ్వాసహరములగు కొన్ని యోగములు.

మూ. ఖరాశ్వోష్ట్రవరాహాణాం మేషస్య చ గజస్య చ,

శకృద్రసం బహుకఫే చైకైకం మధునా పిబేత్. 116
క్షారం చాఽప్యశ్వగన్ధాయాః లేహయేత్ క్షౌద్రసర్పిషా,

వ్యా. గాడిదె, గుఱ్ఱము, ఒంటె, పంది, పొట్టేలు, ఏనుగ, అనుసీజంతువులలో నొకదాని పేడరసమున తేనె కలిపి కఫము మిక్కిలి యధికముగ శ్వాసమున త్రాగించవలెను. మరియు పెన్నేరుగడ్డచెట్టుక్షారమున తేనెను నేతిని కలిపి నాకవలెను.

హిక్కా-శ్వాసములయందు శోధనోపాయములు.

మూ. మయూరపాదనాలం వా శాకలం శల్లకస్య వా. 117
శ్వావిజ్జాణ్డకచాషాణాం (శ్వావిద్రోహక, శ్వావిజ్జాహకభాషణాం)
రోమాణి కురరస్య వా,
శృఙ్గైకద్విశఫానాం వా చర్మాస్థీని ఖురాంస్తథా. 118
సర్వాణ్యేకైకశో వాపి దగ్ధ్వా క్షౌద్రఘృతాన్వితం,
చూర్ణం లీఢ్వా జయేత్కాసం హిక్కాం శ్వాసం చ దారుణమ్.
ఏతే హి కఫసంరుద్ధగతిప్రాణప్రకోపజాః,
తస్మాత్తన్మార్గశుద్ధ్యర్థం దేయా లేహా న నిష్కఫే. 120

వ్యా. నెమలిపాదమునందలిగోళ్లు, దానిపింఛమునందలికాడలు, ఏదుపందిశరీరమునందలిముండ్లయొక్క తునియలు, ఏదుపందియొక్కయు, మరుభూమియందు సంచరించు జాండకమనెడు మృగముయొక్కయు, పాలపిట్టయొక్కయు రోమములు పెన్నెడపులుగుయొక్కయీకలు ఒకగిట్టకల (చీలికలేక ఒకటిగనుండు గిట్టలుకల) గాడిదె గుఱ్ఱము మున్నగు జంతువులయొక్కయు రెండుగచీలినగిట్టలుకలగోవులు మహిషములు మున్నగు జంతువులయొక్కయు కొమ్ములు, వానిచర్మము, వానిగిట్టలు, వానియస్థులు అనుసీవస్తువులనన్నిటినైనను, కొన్నిటినైనను వానిలో నొక్కొకదానినైనను కాల్చి బూడిదె చేసి మెత్తగ చూర్ణముచేసి అందు తేనెను నేతిని కలిపి నాకినచో కాసమును హిక్కను క్రూరమైన శ్వాసమును హరించును.

మరియు హిక్కా-శ్వాస-కాసములు మూడును కఫము ప్రకోపించి ప్రాణవాతము సంచరించుమార్గమున జేరి యడ్డగించుటచే ప్రాణవాతము ప్రకోపించుటవలన కలుగును. కావున అట్టి కఫము హరించి ప్రాణవాతసంచారమార్గము శుద్ధమగుటకై పైజెప్పిన లేహముల నుపయోగింపవలెను; కాని కఫములేనివాడు వీనినుపయోగింపం జనదు.

హిక్కా-శ్వాసకాసములయందు శోధనావశ్యకత.

మూ. కాసినే చ్ఛర్దనం దద్యాత్ స్వరభఙ్గే చ బుద్ధిమాన్,
వాతశ్లేష్మహరైర్యుక్తం, తమకే తు విరేచనమ్. 121
ఉదీర్యతే భృశతరం మార్గరోధాద్వహజ్జలం,
యథా తథాఽనిలస్తస్య మార్గం నిత్యం విశోధయేత్. 122

వ్యా. హిక్కా-శ్వాసములయందు దగ్గుకల్గినవానికిని స్వరభంగమునందును బుద్ధిమంతుడగు వైద్యుడు వాత-కఫహరములగు ద్రవ్యములతో గూడిన వమనౌషధము నుపయోగింపవలెను. తమకశ్వాసమునందు అట్టియౌషధములతో గూడిన విరేచనౌషధము నుపయోగింపవలెను. అతివేగముగ ప్రవహించునట్టి జలమార్గము నడ్డగించినయెడ జలము ఎదురుతిరిగి పలుదెరంగులమార్గాంతరముల జేసికొనియైన ప్రవహింపదొడంగును కదా; అత్తెరంగుననే తనంత సంచరించుస్వభావము కలవాతముయొక్క సంచారమార్గమును కఫము అడ్డగించినచో వాతము ప్రకుపితమై ఎదురెక్కి పలుదెరంగుల సంచరించుచు హిక్కాదిరోగములతప్పక కల్గించును; కావున పైజెప్పినరీతిగ వమనవిరేచనములచే వాత సంచారమార్గమునందలి దోషముల వెడలించి శుభ్రపరచుట ముఖ్యకర్తవ్యము.

హిక్కా-శ్వాసములకు శట్యాదిచూర్ణము.

మూ. శటీచోరకజీవన్తీత్వఙ్ముస్తం పుష్కరాహ్వయం,
సురసం తామలక్యేలా పిప్పల్యగురు నాగరమ్. 123
వాలకం చ సమం చూర్ణం కృత్వాఽష్టగుణశర్కరమ్,
సర్వథా తమకే శ్వాసే హిక్కాయాఞ్చ ప్రయోజయేత్. 124

వ్యా. కచూరములు, పెద్దకచూరములు, మనుబాల, లవంగపుపత్రి, తుంగగడ్డలు, పుష్కరమూలము, తులసి, నేలయుసిరిక, ఏలకులు, పిప్పళ్లు, అగరు, శుంఠి, కురువేరు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి అందొక భాగమునకు ఎనిమిదింతలు చక్కెర కలిపి ఈచూర్ణమును తమకశ్వాసమునందును యెక్కిళ్లయందును పాన-భోజనాదులలో చేర్చి యుపయోగించునది. (ఇచ్చట శటిమున్నగు ద్రవ్యములను సమభాగములుగను, అందొకద్రవ్యమునకు అష్టగుణితముగ శర్కరను, చేర్చవలయునని చక్రపాణిదత్తవ్యాఖ్యానమున వివరింపబడినది. అష్టాంగహృదయమున "శర్కరాష్టగుణం చూర్ణం" అనుచోట వ్యానమువివరణము కనబడలేదు. కావున సముదాయమునకు అష్టగుణితము శర్కరయని వారి యభిమతముగ తోచుచున్నది).

హిక్కా-శ్వాసములకు, ముక్తాదిచూర్ణము.

మూ. ముక్తాప్రవాలవైడూర్యశంఖస్ఫటికమంజనం,
ససారగన్ధకాచార్కసూక్ష్మైలాలవణద్వయమ్. 125
తామ్రాయోరజసీరూప్యం ససౌగన్ధికసీసకమ్ (కశేరుకం),
జాతీఫలం శణాద్బీజం అపామార్గస్య తణ్డులాః 126
ఏషాం పాణితలం చూర్ణం తుల్యానాం క్షౌద్రసర్పిషా,
హిక్కాం శ్వాసం చ కాసం చ లీఢమాశు నియచ్ఛతి. 127
అఞ్జనాత్తిమిరం కాచం నీలికాం పుష్పకం తమః,
పల్యం (పిల్లం) కణ్డూమభిష్యన్దిం అర్మ చైవ ప్రణాశయేత్. 128
(ఇతి ముక్తాద్యం చూర్ణం.)

వ్యా. మంచిముత్యములు, పవడము, వైడూర్యము, శంఖము, స్ఫటికము, రసాంజనము, సారగంధము (స్ఫటికభేదము), కాచమణి, జిల్లేడు, చిన్నయేలకులు, సౌవర్చలవణము, సైంధవలవణము, తామ్రము, ఇనుపరాపొడి, వెండి, సౌగంధ్యమను మాణిక్యభేదము, సౌవీరాంజనము, జాజికాయ, జనుపవిత్తులు, ఉత్తరేణివిత్తులు, వీనినన్నిటిసమభాగములుగ చేర్చి మెత్తనిచూర్ణముగచేసి పూటకు కర్షప్రమాణమువంతున తేనెయందును, నేతియందును చేర్చి సేవించినచో దీనివలన హిక్కా-శ్వాసములు, కాసములు, శీఘ్రముగ నివర్తించును.

మరియు వీనిని మెత్తగ కాటుకవలె చేసి కన్నులకు అంజనముగ వేసిన కాచము, నీలిక, కంటిపువ్వులు, పిల్లము, కంటిదురద, అభిష్యందము, అర్మము, అను నేత్రరోగములన్నియు నివర్తించును. (ఇచ్చట ముత్యములు పవడములు మున్నగుద్రవ్యములు; వానివానికి చెప్పినశోధనాదులచే సంస్కరించి భస్మసిందూరాది రూపముగ వానివానివిధప్రకారము చేసి అట్టిభస్మసిందూరాదులను ఈయౌషధమున చేర్చుట మంచిది.)

హిక్కా-శ్వాసములకు శటీపుష్కరాదిచూర్ణము.

మూ. శటీపుష్కరమూలానాం చూర్ణమామలకస్య చ,
మధునా సంయుతం లేహ్యం చూర్ణం వా కాలలోహజమ్. 129

వ్యా. కచూరములు, పుష్కరమూలము, ఉసిరికకాయవొలుపు, వీనిని సమభాగములుగచేర్చి చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించినను, ఉక్కురాపొడిచూర్ణమున తేనెతో కలిపి సేవించినను హిక్కా-శ్వాసములు నిమ్మళించును.

హిక్కాహరప్రాశము.

మూ. సశర్కరాం తామలకీం ద్రాక్షాం గోఽశ్వశకృద్రసం,
తుల్యం గుడం నాగరం చ ప్రాశయేత్ నావయేత్తథా. 130

వ్యా. చక్కెర, నేలయుసిరిక, ద్రాక్షపండు, ఆవుపేడయొక్కయు, గుఱ్ఱపుపేడయొక్కయురసము; వీనినన్నిటి నొకటిగజేర్చి సేవించినను; శుంఠిచూర్ణమును, బెల్లమును సమభాగములుగ జేర్చి సేవించినను; లేక నస్యముగ చేసిన హిక్కాశ్వాసముల హరించును.

హిక్కానివర్తకనస్యప్రయోగములు.

మూ. లశునస్య పలాణ్డోర్వా మూలం గృఞ్జనకస్య వా,
నావయేచ్చన్దనం వాపి నారీక్షీరేణ సంయుతమ్. 131
సుఖోష్ణం ఘృతమణ్డం వా సైన్ధవేనావచూర్ణితం,
నావయేన్మాక్షికీం విష్ఠామలక్తకరసేన వా. 132
నారీక్షీరేణ సిద్ధం వా సర్పిర్మధురకైరపి,
పీతం నస్తో నిషిక్తం వా సద్యో హిక్కాం నియచ్ఛతి 133

వ్యా. వెల్లుల్లిగడ్డలనైనను, నీరుల్లిగడ్డలనైనను, ఎఱ్ఱనీరుల్లిగడ్డలనైనను నూరి చనుపాలలో కలిపి నస్యముచేసినను; చందనమును చనుపాలలో కలిపి నస్యముచేసినను; సుఖోష్ణముగనుండు నేతితోనైనను మీగడయందైనను సైంధవలవణచూర్ణమును కలిపి, నస్యము చేసినను; పెద్దయీగెలమలమును లాక్షారసమున జేర్చి నస్యముచేసినను; హిక్కాశ్వాసముల నివర్తిచేయును. మరియు జీవనీయగణమున జెప్పబడిన జీవకము మున్నగు ద్రవ్యములను చనుబాలనుచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేయబడినఘృతమును త్రాగినను నస్యముగ నుపయోగించినను హిక్కారోగము అప్పుడే నివర్తించును.

హిక్కాహరపయఃపానము, నస్యము.

మూ. సకృదుష్ణం సకృచ్ఛీతం వ్యత్యాసాత్ హిక్కినాం పయః,
పానే నస్తః క్రియాయాం వా శర్కరామధుసంయుతమ్. 134

వ్యా. ఆవుపాలయందు చక్కెరను తేనెను జేర్చి ఒకప్పుడు చల్లగను ఒకప్పుడు, వేడిగను మార్చి మార్చి త్రాగించినను, నస్యముచేసినను ఎక్కిళ్లు నివర్తించును.

హిక్కాహరఘృతము.

మూ. అధోభాగైర్ఘృతం సిద్ధం సద్యో హిక్కాం నియచ్ఛతి,
పిప్పలీమధుయుక్తౌ వా రసౌ ధాత్రీకపిత్థయోః. 135

యంన్నను, ప్రకృతిచేతనే రూక్షశరీరులును నైయున్నయెడ వారి కీక్రింద జెప్పంబడు ఘృతములను త్రాగింపవలెను.

హిక్కాశ్వాసహరదశమూలాదిఘృతము.

మూ. దశమూలరసే సర్పిః దధిమణ్డే చ సాధయేత్,
కృష్ణాసౌవర్చలక్షారవయస్థాహిఙ్గుచోరకైః. 140
కాయస్థయా చ, తత్పానాత్ హిక్కాశ్వాసౌ ప్రణాశయేత్,
(ఇతి దశమూలాద్యం ఘృతమ్)

వ్యా. దశమూలకషాయమును పెరుగుమీది మీగడను (ఈరెండునుచేరి ఘృతమునకు నాల్గింతలుండునట్లు) ఘృతమున జేర్చి, అందు పిప్పళ్లు, సౌవర్చలలవణము, యవక్షారము, ఉసిరికపప్పు, ఇంగువ, కచోరములు, కరకకాయలబెరడు, వీని నన్నిటిని సమభాగముగ జేర్చి కల్కముజేసి (ఘృతమునకు నాల్గవపా లుండునట్లు) కలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి (యగ్నిబలానుసారముగ) త్రాగినచో, హిక్కాశ్వాసముల హరించును. (ఇచ్చట:—"జలస్నేహౌషధానాం చ......చతుర్గుణమ్" అను సామాన్య పరిభాషచే కల్కద్రవాదిపరిమాణము నెరుంగునది).

హిక్కాశ్వాసాదిహర తేజోవత్యాదిఘృతమ్.

మూ. తేజోవత్యభయా కుష్ఠం పిప్పలీ కటురోహిణీ. 141
భూతికం పౌష్కరం మూలం పలాశశ్చిత్రకశ్శటీ,
సౌవర్చలం తామలకీ సైన్ధవం బిల్వపేశికా. 142
తాలీసపత్రం జీవన్తీ వచా తైరక్షసమ్మితైః,
హిఙ్గుపాదైర్ఘృతప్రస్థం పచేత్తోయే చతుర్గుణే. 143
ఏతద్యథాబలం పీత్వా హిక్కాశ్వాసౌ జయేన్నరః,
శోథానిలార్శోగ్రహణీహృత్పార్శ్వరుజ ఏవ చ. 144
(ఇతి తేజోవత్యాదిఘృతమ్.)

వ్యా. చవ్యము, కరకకాయలబెరడు, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, కటుకరోహిణి, కామంచిపూరి, పుష్కరమూలము, మోదుగవిత్తులు, చిత్రమూలము, గంధకచోరములు, సౌవర్చలలవణము, నేలయుసిరిక, సైంధవలవణము, మారేడుకాయలోనిగుజ్జు, తాళిసపత్రి, మనుబాల, వస, ఇవియన్నియు నొక్కొకకర్షమంతునను కర్షమున నాల్గవపంతు (శాణమాత్రము) ఇంగువను, చేర్చి కల్కముచేసి, యొకప్రస్థపరిమితమగు ఘృతమున

కలిపి ఘృతమునకు నాల్గింతలు జలమును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి యాఘృతమును బలాద్యనుసారముగ ప్రతిదినంబును త్రాగినయెడ హిక్కా-శ్వాసముల హరించును. మరియుం దీనిని త్రాగుటవలన శోఫములును, వాతంబును,అర్శస్సులును, గ్రహణీరోగంబులును, హృద్రోగంబును, పార్శ్వపునొప్పులును నివర్తించును.

ఇచ్చట "హిఙ్గుపాదైః" అనుచోట ఇతరద్రవ్యములకు జెప్పిన కర్షప్రమాణములో నాల్గవవంతు (శాణము) పరిమితముకల ఇంగువతో గూడిన తేజోవత్యాదిద్రవ్యకల్కమును జేర్చి, అని యర్థము. ఈవివరణమునే హారీతమున నిట్లు చెప్పిరి:—"తేజోవతీ...కల్కైస్తైరక్షసమ్మితైః, హిఙ్గుశాణేన సంయుక్తైః ఘృతప్రస్థం విపాచయేత్" ఇచ్చట ఇంగువ శాణమాత్రమని స్ఫుటముగ జెప్పబడినది.

శ్వాసహరమనశ్శిలాదిఘృతము.

మూ. మనశ్శిలాసర్జరసలాక్షారజనిపద్మకైః,
మఞ్జిష్ఠైలైశ్చ కర్షాంశైః ప్రస్థస్సిద్ధో ఘృతాద్ధితః. 145

(ఇతి మనశ్శిలాదిఘృతమ్.)

వ్యా. మణిశిల, సర్జరసము (తెల్లగుగ్గిలము), లక్కపసుపు, పద్మకము, మంజిష్ఠ, ఏలకులు, వీని ప్రత్యేకము కర్షప్రమాణమువంతున జేర్చి ఘృతమును ప్రస్థపరిమాణంబును (ఘృతమునకు నాల్గింతలనీళ్లును) కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి హిక్కా-శ్వాసములయందుపయోగించిన చాల హితకరముగ నుండును.

శ్వాసములకు జీవనీయాదిఘృతయోగములు.

మూ. జీవనీయోపసిద్ధం వా సక్షౌద్రం లేహయేత్ ఘృతం,
త్ర్యూషణం, దాధికం వాఽపి, పిబేద్వాసాఘృతం తథా. 146

వ్యా. జీవనీయగణమున జెప్పబడిన జీవకముమున్నగుద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడిన ఘృతమునైనను, తేనెను కూడ జేర్చి సేవించవలెను; మరియు కాసచికిత్సితమున జెప్పబడు త్ర్యూషణఘృతమునైనను, దాధికఘృతమునైనను, గుల్మచికిత్సితమున జెప్పబడిన వాశాఘృతమునైనను త్రాగిన శ్వాసమును హరించును.

ఇచ్చట "జీవకర్షభకౌ...జీవన్తీ మధుకమితి దశేమాని జీవనీయాని భవన్తి" (సూ. అ. ౪. సూ. ౨౪) అని చెప్పబడిన పదిద్రవ్యములు జీవనీయశబ్దముచే గ్రహింపనగును. మరియుం—"త్ర్యూషణం త్రిఫలాం ద్రాక్షాం......త్ర్యూషణంనామ విఖ్యాతం ఏతద్ఘృతమనుత్తమమ్" (చి. అ. ౧౮. శ్లో. ౩౯-౪౨) అని కాసచికిత్సితమున జెప్ప

బడిన త్ర్యూషణఘృతంబును, "వృషం సమూలామాపోథ్య......రక్తపిత్తజ్వరశ్వాసకాస హృద్రోగనాశనం" (చి. అ. ౫. శ్లో. ౧౩౭) అని గుల్మచికిత్సితమున జెప్పబడిన వాశాఘృతమును గ్రహించునది. మరియు వాగ్భటాచార్యులు "దాధికం, హపుషా దివా" (అ. హృ, చి. అ.౪.) అని చెప్పిరి కావున "హపుషా వ్యోష......యోన్యర్శోగ్రహణీ దోషశ్వాసకాసాఽరుచిజ్వరాన్, ...ఘృతమేతద్వ్యపోహతి" (చి. అ. ౫. శ్లో. ౭౧-౭౩) అని గుల్మచికిత్సితమున జెప్పబడిన హపుషాదిఘృతంబును శ్వాసములకు హితమని యెరుంగునది.

హిక్కా-శ్వాసములకు అనుక్తచికిత్సాసంగ్రహము.

మూ. యత్కించిత్కఫవాతఘ్నముష్ణం వాతాఽనులోమనం,
భేషజం పానమన్నం వా తద్ధితం శ్వాసహిక్కినే. 147

వ్యా. కఫవాతముల హరించునదియు, వాతమును అనులోమముగ సంచరింపజేయునదియు, ఉష్ణవీర్యంబునైన యౌషధమును అన్నపానములను సేవించుట హిక్కా-శ్వాసరోగపీడితునకు చాల హితకరము.

హిక్కా-శ్వాసములయందు శమన-బృంహణచికిత్సానియమము.

మూ. వాతకృద్వా కఫహరం, కఫకృద్వాఽనిలాఽపహం,
కార్యం నైకాన్తికం తాభ్యాం ప్రాయశ్శ్రేయోఽనిలాపహమ్.
సర్వేషాం బృంహణే హ్యల్పః శక్యశ్చ ప్రాయశో భవేత్,
నాత్యర్థం (నాఽవశ్యం, అవశ్యం) శమనేఽపాయః, భృశోఽ
శక్యశ్చ కర్శనే. 149
తస్మాత్ శుద్ధానశుద్ధాంశ్చ శమనైర్బృంహణైరపి,
హిక్కా-శ్వాసాఽర్దితాన్ జన్తూన్ ప్రాయశస్సముపాచరేత్. 150

వ్యా. వాతమును వృద్ధినొందించుచు కఫమును హరించు చికిత్సనైనను, కఫమును వృద్ధినందించుచు వాతమును హరించు చికిత్సనైనను, (ఈరెండిటిలో నొకదానినే) నియతముగ జేయజనదు. (హిక్కా-శ్వాసములయందు కఫవాతములు రెండును సమాన బలములుగ నుండును కావున నీరెంటిలో నొకదానిని వృద్ధినందించి యింకొకదానిని శమించునట్టిచికిత్సను నియతముగ చేయకూడదు; కాని వానిని రెంటిని మార్చి మార్చి చేయవచ్చునని భావము.)

మరియు నత్తెరంగున నారెండువిధములైనచికిత్సలను మార్చిమార్చి చేయునప్పు

డును ప్రాయికముగ వాతహరమైనచికిత్సనే యధికముగ జేయుట చాల మంచిది. ఏల యన ;—

హిక్కాశ్వాసరోగపీడితులకు బృంహణ (వాతహర) చికిత్స జేయుటవలన (వేరొకదోషము వృద్ధినొందుటవలన) రోగము వృద్ధినొందినను వేరొకరోగము కల్గినను అయ్యది ప్రాయికముగ నల్ప బలమై సుఖసాధ్యముగ నుండును. అటులనే శమనచికిత్స జేసినయెడ దానంజేసి యొకప్పుడు రోగవృద్ధియైనను ఇతరరోగములైనను సంభవించిన యెడ అయ్యది కొంచెము కష్టముచే సాధింపదగియుండును గాని మిక్కిలి యపాయ కరము కానోపదు. కర్షణరూపమైన లంఘనచికిత్స జేసినయెడ దాన జనించినరోగవృద్ధి యైనను ఇతరవ్యాధులైనను మిక్కిలి కష్టముల కల్గించి యసాధ్యములగును; కావున వమనాదిశోధనచికిత్సచే శుద్ధకోష్ఠునకును, శోధనము చేయకుండువానికిని హిక్కాశ్వాస ములయందు శమనములును బృంహణములును నగుఔషధాన్నవిహారాదులచే నుపచరించ వలెనుగాని లంఘనము నొకప్పుడును జేయంజనదని భావము. (ఇచ్చట "శుద్ధాన్, అశు ద్ధాంశ్చ, శమనైః, బృంహణైరపి" క్రమముగ నన్వయించి శోధనముచేసినవారికి శమ నంబును, శోధనముచేయనివారికి బృంహణంబును జేయదగునని కొందరు సెప్పెదరు. "సర్వేషాం బృంహణే హ్యల్పః" అనిచెప్పుటచేత, హిక్కాశ్వాసములయందు మాత్రము కాక యితరములగు జ్వరాదిరోగములయందును ఈన్యాయముననుసరించి శమనబృంహణ ముల నాచరించదగునని తంత్రకారులయభిప్రాయము.)

అధ్యాయవిషయసంగ్రహము.

మూ. దుర్జయత్వే సముత్పత్తౌ క్రియైకత్వే చ కారణం,
లిఙ్గం పథ్యం చ హిక్కానాం శ్వాసానాం చేహ దర్శితమ్. 151

వ్యా. హిక్కాశ్వాసములు కష్టసాధ్యములగుటకు కారణంబులును, అవిజనించు టకు హేతువులును, ఈరెంటికిని చికిత్సలు సమానములుగనుండుటకు కారణంబును, ఈరెంటిలక్షణంబులును, పథ్యములగునౌషధాదులును ఈహిక్కాశ్వాసచికిత్సితమను నధ్యాయమున చెప్పబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే,
చికిత్సాస్థానే, హిక్కాశ్వాసచికిత్సితం నామ సప్తదశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును నగుచరక సంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగ మున సప్తదశాధ్యాయము సమాప్తము.

అష్టాదశాధ్యాయము.

అవతరణిక:—హిక్కా-శ్వాసచికిత్సితమును జెప్పినపిదప వానితో సమానమైన చికిత్స కల్గినదియగుటంజేసి కాసమునకు చికిత్సితము చెప్పబడును.

మూ. అథాతః కాసచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. హిక్కా-శ్వాసములచికిత్సితమును జెప్పినపిదప వానితో సమానమైనచికిత్స కలకాసరోగచికిత్సితమును భగవానుడగునాత్రేయు లుపదేశించినదానికి న్యూనాతిరేకముగాకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

మూ. తపసా యశసా ధృత్యా ధియా చ పరయాన్వితః,
ఆత్రేయః కాసశాన్త్యర్థం ప్రాహ సిద్ధం చికిత్సితమ్. 3

వ్యా. ఉత్కృష్టమైనతపముచేతను, కీర్తిచేతను, ధారణాశక్తిచేతను, బుద్ధిచేతను కూడుకొనినమహర్షి ప్రవరుడగు నాత్రేయులు అగ్నివేశునుద్దేశించి కాసరోగశాంతికై తగినచికిత్సితమును అనుభవసిద్ధముగ నిట్లుపదేశించెను. (ఇచ్చట శిష్యప్రశ్నవాక్యము లేకున్నను ఆత్రేయోత్తరమునుబట్టి ప్రశ్నము అనుమేయము.)

కాసభేదములు.

మూ. వాతాదిజాస్త్రయో యే చ క్షతజః క్షయజస్తథా,
పఞ్చైతే స్యుః నృణాం కాసాః వర్ధమానాః క్షయప్రదాః. 4

వ్యా. వాత-పిత్త-కఫములచే వేరువేరుగ జనించునవి మూడును, ఉరఃక్షతమున జనించునదియు, ధాతుక్షయముచే జనించునదియుఁ జేరి కాసములు ఐదువిధములనుండును. ఈయైదువిధములైన కాసములును (ఉపేక్షించినచో) నానాట వృద్ధినొంది శరీరమునందలిరక్తాదిధాతువులు క్షీణించుటకును, తుదకు శరీరనాశమునకు కారణములగును.

ఇచ్చట క్షతజశబ్దముచేత ఉరఃక్షతపూర్వకరాజయక్ష్మమున కల్గుకాసంబును, క్షతక్షీణమునగల్గుకాసంబునుకూడ గ్రహింపబడును. మరియు క్షయజశబ్దముచేత రాజయక్ష్మసంబంధముచే ధాతువులు క్షీణించినపురుషులకు సంభవించుకాసంబును,జరాసంబంధముచే వృద్ధులకు సంభవించినధాతుక్షయమువలనగల్గిన కాసంబును గ్రహింపబడును. కావున కాసభేదములన్నియుఁ జేరి పైజెప్పినయైదువిధములలో నంతర్భూతములగునని యెరుంగునది. జ్వరసంతాపముచే గల్గినరక్తపిత్తము, మరల జ్వరమును కల్గించువిధముగ, ధాతుక్షయముచే గల్గినకాసముమరల ధాతుక్షయమునకు కారణమై మరింతధాతుక్షయమును కల్గిం

చును కావున "వర్ధమానాః క్షయప్రదాః" అనుపదము క్షయకాసమున కన్వయించినను ప్రత్యవాయము లేదని యెరుంగునది. ఈవిషయమును వాగ్భటాచార్యులు క్లుప్తముగ నిట్లు చెప్పిరి:—"పఞ్చ కాసాః స్మృతాః వాత-పిత్త-శ్లేష్మ-క్షత-క్షయైః, క్షయాయోపేక్షితాస్సర్వే, బలినశ్చోత్తరోత్తరమ్." (అ. హృ. ని. అ. 3. శ్లో. ౧౭.)

—○ కాసపూర్వరూపములు. ○—

మూ. పూర్వరూపం భవేత్తేషాం శూకపూర్ణగలాస్యతా,
కణ్ఠే కణ్డూశ్చ భోజ్యానాం అవరోధశ్చ జాయతే. 5

వ్యా. పైజెప్పినపంచవిధకాసములు జనించుటకు మునుముందు కుత్తుకయెందును, నోటియందును ముండ్లునిండినట్లు నస కల్గును. కంఠమున జిలపుట్టును. భుజింపదగినపదార్థములయందు అరుచిపుట్టును, లేక తిన నిచ్ఛ కల్గదు. ఇవియన్నియు కాసములు పూర్వరూపములు.

—○ కాససంప్రాప్తి. ○—

మూ. అధః ప్రతిహతో వాయుః ఊర్ధ్వస్రోతస్సమాశ్రితః,
ఉదానభావమాపన్నః కణ్ఠే సక్తః తథోరసి. 6
ఆవిశ్య శిరసః ఖాని సర్వాణి ప్రతిపూరయన్,
ఆభఞ్జన్నాక్షిపన్ దేహం హనుమన్యే తథాఽక్షిణీ. 7
నేత్రే పృష్ఠమురఃపార్శ్వే నిర్భుజ్య స్తమ్భయంస్తతః,
శుష్కో వా సకఫో వాపి కసనాత్కాస ఉచ్యతే. 8

వ్యా. వాతము స్వకారణములచే ప్రకోపమునొంది శరీరమునం దధోభాగమున ప్రతిహతమై మరలి వాతసంచారమార్గమునందుండి యూర్ధ్వశరీరమున వ్యాపించుచు (ఊర్ధ్వభాగమున వ్యాపించుస్వభావముకల) ఉదానవాతరూపము దాల్చి, కంఠమునందును రొమ్మునందును వ్యాపించుచు, శిరస్సునందలినోరు నాసారంధ్రములు మున్నగు రంధ్రముల జేరి, వానినన్నింటిని పూరించుచు, శరీరమును ముందుప్రక్కకువంచి కదలించుచు, తాలువులను, మెడకు వెనుకప్రక్కనరములను, కన్నులను, సంకోచింపజేసి, కన్నులను నీపును ఇరుప్రక్కలను స్తంభింపజేసి కదలించుచు, ద్రవములేక శుష్కముగనైనను, కఫముతో గూడియైనను, నోటినుండి బైటవెడలును. ఇయ్యది యూర్ధ్వముగ వ్యాపించి నోటినుండి బైటవెడలుటం జేసియు, ఉరఃకంఠాదుల బాధించుటంజేసియు కాసమని యన్వర్థముగ జెప్పబడును. ("కస గతిశాసనయోః" అనుధాతువునకు "కసతీతి కాసః"

అనువృత్తిచే కాసశబ్దమునకు పైయర్థము లభించును.) వాగ్భటులు "భిన్నకాంస్యోపమధ్వనిః" (అ. హృ. ని. అ. 3.) అనిచెప్పిరికావున పైజెప్పినరీతిగ బైట వెడలునప్పుడు పగిలినకంచుమ్రోగువిధముగ శబ్దముకల్గునని యెరుంగునది.

కాసభేదకారణము.

మూ. ప్రతిఘాతవిశేషేణ తస్య వాయోస్సరంహసః,
వేదనాశబ్దవైశిష్ట్యం కాసానాముపజాయతే. 9

వ్యా. పైజెప్పిన సంప్రాప్తి కాసములకన్నిటికి సమానముగ నున్నను, వాతమునకు ప్రతిఘాతమును కల్గించు కఫాదివిశేషముల చేతను, వేగమువిశేషమువలనను, దాన గల్గు బాధావిశేషమునందునను, అప్పుడు కంఠమున కల్గు శబ్దవిశేషమువలనను కాసములు వేరువేరురూపములుగ జెప్పబడును.

వాతికకాసమునకు కారణములు.

మూ. రూక్షశీతకషాయాఽల్పప్రమితాఽనశనం స్త్రియః,
వేగధారణమాయాసో వాతకాసప్రవర్తకః. 10

వ్యా. రూక్షంబులును, గుణవీర్యంబులచే శీతంబులును, కషాయ (వగరు)రసంబులును నగుపదార్థముల భుజించినను, తనకు కావలసినపరిమితికన్న నత్యల్పముగనైనను నియమితకాలము నతిక్రమించియైనను భుజించినను, లేక బొత్తుగ నాహారమును మాని యుండినను, తనశక్తికన్న నెక్కుడుగ స్త్రీసంభోగము చేసినను, మలమూత్రాదివేగముల నిరోధించినను, శరీరమున కాయాసమును కల్గించుపనుల జేసినను, వాతమును ప్రకోపింపజేయుచు. దానంజేసి కాసము సంభవించును. (ఇచ్చట ప్రమితాశనమున అతీతకాలభోజనమని యర్థము.)

వాతికకాసలక్షణము.

మూ. హృత్పార్శ్వోరశ్శిరశ్శూలస్వరభేదకరో భృశం,
శుష్కోరఃకణ్ఠవక్త్రస్య హృష్టలోమ్నః ప్రతామ్యతః. 11
నిర్ఘోషదైన్యస్తననదౌర్బల్యక్షోభమోహకృత్,
శుష్కకాసః కఫం శుష్కం కృచ్ఛ్రాన్ముక్త్వాఽల్పతాం వ్రజేత్.
స్నిగ్ధామ్లలవణోష్ణైశ్చ భుక్తపీతైః ప్రశామ్యతి,
ఊర్ధ్వవాతస్య జీర్ణేఽన్నే వేగవాన్ మారుతో భవేత్. 13

వ్యా. కాసము వెడలునప్పుడు హృదయమునందును ఇరుప్రక్కలయందును రొమ్మునందును శిరస్సునందును శూలమును, మిక్కిలి కంఠస్వరభేదమును కల్గించుచు వేగముతో వెడలును. మరియు వారోగికి కాసము వెడలునపుడు రొమ్మును కుత్తుకయు నోరును ద్రవములేక యెండును. రోమములు గగుర్పాటు కల్గియుండును. చీకటిలోనున్నవాని వలె నేమియు తెలియకుండును. మిక్కిలి దైన్యము కల్గును. మేఘగర్జనమువలె శబ్దముతోగూడి బలహీనమును గల్గించుచు శరీరమునెల్ల కుదిలించుచు మూర్ఛనొందించుచు శుష్కకాసము (పొడిదగ్గు) వెడలును. అట్టియెడ ద్రవములేక యెండినకఫము మిగుల కష్టముచే బైట వెడలినయెడ దగ్గు కొంచెము తగ్గును. మరియు స్నిగ్ధంబులును అమ్లరసంబులును లవణంబును ఉష్ణవీర్యంబులును నగునన్నపానముల సేవించినపుడును, దగ్గు శమించును. (ఇది వాతికకాసమున కుపశయము.) ఈరోగముకలవానికి భుజించినయన్నము జీర్ణమైనయెడ వెంటనే వాతము మిక్కిలివేగముగ కల్గి దగ్గు అధికమగును. (ఇది అనుపశయము.)

పైత్తికకాసనిదానము.

మూ. కటుకోష్ణవిదాహ్యామ్లక్షారాణామతిసేవనం,
పిత్తకాసకరం క్రోధః సన్తాపశ్చాగ్నిసూర్యజః. 14

వ్యా. కారముగలపదార్థములైనను, గుణవీర్యములచే నుష్ణములగుపదార్థములైనను, మంటపుట్టించుపదార్థములనైనను, అమ్లపదార్థములనైనను, యవక్షారము మున్నగు క్షారములనైనను విశేషము నుపయోగించుటచేతను, కోపముచేతను, నిప్పుయొక్కయు, సూర్యునియొక్కయు, సెగ సోకుటచేతను; పిత్తము ప్రకుపితమై కాసమును కల్గించును.

పైత్తికకాసలక్షణము.

మూ. పీతనిష్ఠీవనాక్షిత్వం తిక్తాస్యత్వం స్వరామయః,
ఉరోధూమాయనం తృష్ణా దాహో మోహోఽరుచిర్భ్రమః. 15
ప్రతతం కాసమానశ్చ జ్యోతీంషీవ చ పశ్యతి,
శ్లేష్మాణం పిత్తసంసృష్టం నిష్ఠీవతి చ పైత్తికే. 16

వ్యా. పైత్తికకాసమునందు పచ్చనిరంగుగలకఫము దగ్గినపుడు నోటినుండి వెడలును. కన్నులు పచ్చగనుండును. నోరు చేదుగనుండును. కంఠస్వరము మారును. రొమ్మున పొగ వెడలునట్లుండును. దప్పియు తాపంబును, మూర్ఛయు అరుచియు, కల్గును. ఒడలు తిరుగునట్లుండును. అధికముగ దగ్గు వచ్చునపుడు కన్నులకు నక్షత్రములు కనబడి

నట్లు బూచులు క్రమ్మును. పిత్తపసరుతో చేరిన కఫము నోటినుండి వెడలును. ఈలక్షణ ములుగలది పైత్తికకాసమనబడును.

ఇచ్చట నీకాసము కేవలము పిత్తముచే జనించినను ఉరస్సు, కంఠము మున్నగు కఫస్థానములయొక్క సంబంధమువలన పిత్తద్రవముతో కూడినకఫము నోటినుండి వెడలు నని యెరుంగునది.

కఫజకాసనిదానము.

మూ. గుర్వభిష్యన్దిమధురస్నిగ్ధస్వప్నాఽవిచేష్టనైః,
వృద్ధః శ్లేష్మానిలం రుద్ధ్వా కఫకాసం కరోతి హి. 17

వ్యా. చిరకాలమునకు జీర్ణించుస్వభావముగలపదార్థములనైనను, స్రోతోరంధ్రముల ద్రవమును పుట్టించుపదార్థములనైనను, మధురములనైనను, మిక్కిలి స్నిగ్ధములయిన పదార్థములనైనను భుజించుట; పగటియందు నిదురపోవుట, యేవిధమయినపనిని చేయక నిర్వ్యాపారముగనుండుట, ఈకారణములచేత కఫము మిక్కిలి వృద్ధినొంది ప్రకుపితమై వాతసంచారమార్గమును అడ్డగించి శ్లైష్మికకాసమును కల్గించును.

కఫజకాసలక్షణము.

మూ. మన్దాగ్నిత్వారుచిచ్ఛర్దిపీనసోత్క్లేశగౌరవైః,
లోమహర్షాస్యమాధుర్యక్లేదసంసదనైర్యుతమ్. 18
బహలం మధురం స్నిగ్ధం నిష్ఠీవతి ఘనం కఫం,
కాసమానో హ్యరుగ్వక్షః సంపూర్ణమివ మన్యతే. 19

వ్యా. అగ్నిమందగించుట, అరోచకము, వాంతియగుట, పడిసెముపట్టుట, ఓకరింతలు వచ్చుట, శరీరము బరువుగనుండుట, గగుర్పాటు, నోరుతీపికల్గియుండుట, స్రోతోమార్గములయందు ద్రవముపుట్టుట, ఒడలునొప్పులు, దగ్గినపుడు తీపికల్గి స్నిగ్ధమై ఘనీభవించిన కఫము అధికముగ వెడలుట, రొమ్మున స్వల్పముగ నొప్పికల్గి కఫముచే నిండియున్నట్లు తోచుట, ఈలక్షణములు కలది కఫముచే జనించినకాసమని యెరుంగునది. (ఇచ్చట "కఫాదురోల్పరుజ్మూర్ధ్ని" అని వాగ్భటులు చెప్పిరి కావున "అరుగ్వక్షః" అనుచోట రొమ్మున స్వల్పముగ బాధయుండునని యర్థము.)

క్షతజకాసనిదానము.

మూ. అతివ్యవాయభారాధ్వయుద్ధాశ్వగజవిగ్రహైః,
రూక్షస్యోరఃక్షతం వాయుః గృహీత్వా కాసమావహేత్. 20

వ్యా. అధికముగ స్త్రీసంభోగముచేయుట, బరువు మోచుట, త్రోవనడచుట, బలాధికులతో యుద్ధముచేయుట, గుఱ్ఱములతోను యేనుగులతోను నెదిరించి పోట్లాడుట, ఈకృత్యములను శరీరమున జిడ్డులేక రూక్షముగ నుండువాడు అధికముగ చేసిన యెడ వానికి రొమ్మున గాయపడును. అట్టియభిఘాతమునొంది యురఃస్థలమున వాతము ప్రకుపితమై చేరి కాసమును కల్గించును. (వాగ్భటాచార్యులు నిట్లు చెప్పెను:— "యుద్ధాద్యైః సాహసైః తైస్తైః.........వాయుః పిత్తేనానుగతో చలీకుపితః కురుతే కాసం" (అ. హృ. ని. అ. 3. శ్లో. ౨౮) ఈవాక్యముచేత ప్రకుపితమైన వాతము పిత్తముతో కూడి యురఃక్షతకాసము కల్గించునని తెలిసెడి.) మరియు నియ్యది వాతపిత్తములచే గల్గినను, పైజెప్పినకారణములచే రొమ్మునందభిఘాతమున గాయము కల్గినదాని వలన జనించుటంజేసి క్షతజకాసమున వేరుగ చెప్పబడినది.

క్షతజకాసలక్షణములు.

మూ. స పూర్వం కాసతే శుష్కం తతః ష్ఠీవేత్సశోణితం,
కణ్ఠేన రుజతాత్యర్థం విరుగ్ణేనేవ చోరసా. 21
సూచీభిరివ తీక్ష్ణాభిస్తుద్యమానేన శూలినా,
దుఃఖస్పర్శేన శూలేన భేదపీడాభితాపినా. 22
పర్వభేదజ్వరశ్వాసతృష్ణావైస్వర్యపీడితః,
పారావత ఇవాకూజన్ కాసవేగాత్ క్షతోద్భవాత్. 23

వ్యా. క్షతజకాసముచే పీడింపబడినమనుజునకు తొలుత ద్రవములేక యెండిన పొడిదగ్గు కల్గి పిమ్మట రక్తముతోకూడిన కఫము శుష్కించి నోట వెడలును. కుత్తుక యందు నోరువరాని మిక్కుటమైన నొప్పి కల్గును. రొమ్మున బ్రద్దలుగ పగులదీయునట్లు బాధ కల్గును. మిక్కిలి వాడిగల సూదులచే పొడిచినట్లు రొమ్మున పోటుపుట్టును. రొమ్మున చేత స్పృశించినను నోరువజాలని శూల నొప్పి గల్గి పగులగొట్టినవిధమున బాధ కల్గును. కీళ్లలో నొప్పియు, జ్వరంబును, శ్వాసంబును, దప్పియు కల్గును. కంఠస్వరము వికృతముగ మారి యుండును. ఇట్టి లక్షణముతో బాధపడుచుండురోగి బాధకోరువ జాలక కాసవేగముచేత పావురమువలె గొంతులో గుఱ్ఱుగుఱ్ఱుమని కూయుచు బాధ పడుచుండును. ఈలక్షణములుగలది క్షతజకాసమని యెరుంగునది. (ఈక్షతజకాసము సాహసజయక్ష్మరోగరూపమును జెప్పునప్పుడు "కణ్ఠోధ్వంసం చ" అని నొనిమిదవ యధ్యాయమున చెప్పబడినది.)

—• క్షయజకాసనిదానము. •—

మూ. విషమాసాత్మ్యభోజ్యాతివ్యవాయాద్వేగనిగ్రహాత్,
ఘృణినాం శోచతాం నృణాం వ్యాపన్నేఽగ్నౌ త్రయోమలాః.
కుపితాః క్షయజం కాసం కుర్యుర్దేహక్షయప్రదం,

వ్యా. విషమాశనము (తాను భుజించుపరిమితికన్న నెక్కువగనైనను, తక్కువగనైనను భుజించుట, లేక భోజనమునకు విహితమైనకాలమునకు వ్యత్యస్తముగ భుజించుట), తనకలవాటులేని శరీరతత్వమున కిమడకయుండు నాహారమును భుజించుట, తనశక్తికిమీరి స్త్రీసంభోగము చేయుట, మలమూత్రాదివేగము నిరోధించుట, మిక్కిలి జాలి కల్గియుండుటవలన నొరులకష్టముల చూచి దుఃఖించుట, ఇట్టికారణములచేత జఠరాగ్ని మందగించి వాతపిత్తకఫములు మూడును నేకకాలమున సమములుగ ప్రకోపము నొంది రసరక్తాదిధాతువులను వరుసగ క్షీణింపజేయును. దానంజేసి కాసము జనించును. ఇదియే క్షయజకాసము. దీనివలన దేహము నానాట క్షీణించి తుదకు శరీరపాతము కూడ నొకవేళ సంభవించును. ఇచ్చట వాగ్భటాచార్యులు "వాయుః ప్రధానాః కుపితాః ధాతవో రాజయక్ష్మిణః" అని చెప్పియుండుటచేత ఈక్షయజకాసము త్రిదోషములచే జనించినను వానిలో వాతము ప్రధానముగ నుండునని తెలియునది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—రాజయక్ష్మకారణముల జెప్పునపుడు "అయథాబలమారంభం వేగసన్ధారణంక్షయం యక్ష్మణః,కారణం విద్యాత్ చతుర్థం విషమాశనమ్" (చికిత్స. 8 అధ్యాయం.శ్లో. 13) అనువాక్యముచేత, సాహసము, వేగసంధారణము, ధాతుక్షయము, విషమాశనమునను నాలుగుకారణములచే రాజయక్ష్మము జనించునని చెప్పబడినది. ఆనాల్గువిధములయిన రాజయక్ష్మములయందును వేర్వేరుగ రూపముల జెప్పునపుడు సాహసజరాజయక్ష్మలక్షణమున "కణ్ఠోధ్వంసశ్చ కాసశ్చ స్వరభేదమరోచకమ్" అని కాసము లక్షణముగ నిర్దేశింపబడినది. వేగసంధారణజరాజయక్ష్మమును జెప్పునపుడును "ప్రతిశ్యాయం చ కాసం చ" అనియు, ధాతుక్షయజరాజయక్ష్మలక్షణమున "ప్రతిశ్యాయం జ్వరం కాసమ్" అనియు, విషమాశనజరాజయక్ష్మమున "ప్రతిశ్యాయం ప్రసేకశ్చ కాసం చ్ఛర్దిమరోచకమ్" అనియు, ఆయారాజయక్ష్మములయందును కాసము గూడ నొకలక్షణముగ రాజయక్ష్మమునకు నిర్దేశింపబడినది. అట్టి నాల్గువిధములయిన రాజయక్ష్మములలో కల్గునాల్గువిధములయిన కాసములలో సాహసజరాజయక్ష్మమునకల్గు కాసమునకు ఇచ్చట "అతివ్యవాయ" అని యుపక్రమించి చెప్పినది హేతులక్షణములగును. మరియు విషమాశనరాజయక్ష్మమున కల్గుకాసమునకు ఇచ్చట పైశ్లోకమున చెప్పబడినవిష

మాసాత్మ్యభోజనములు కారణమనియు, ధాతుక్షయజరాజయక్ష్మమున కల్గుకాసమునకు, అతిసంభోగము కారణమనియు, వేగసంధారణజరాజయక్ష్మమున కల్గుకాసమునకు వేగనిగ్రహము కారణమనియు, అట్టికారణములు "విషమాసాత్మ్యభోజ్యాతివ్యవాయాద్వేగనిగ్రహాత్" అని పైన జెప్పబడినదని యెఱుంగునది. అట్టికాసముల నాల్గిటియందును ఇచ్చట చెప్పబడినలక్షణములే రాజయక్ష్మమున కల్గియుండునని యూహించునది.

క్షయజకాసలక్షణములు.

మూ. దుర్గన్ధం హారితం రక్తం ష్ఠీవేత్పూయోపమం కఫమ్. 25
స్థానాదుత్ కాసమానశ్చ హృదయం మన్యతే చ్యుతం,
(కాసమానశ్చ హృదయం స్థానభ్రష్టమ్ స మన్యతే.)
అకస్మాదుష్ణశీతార్తో బహ్వాశీ దుర్బలః కృశః. 26
స్నిగ్ధాస్యముఖవర్ణత్వ క్ శ్రీమద్దర్శనలోచనః,
(ప్రసన్నస్నిగ్ధవదనః శ్రీమద్దశనలోచనః.)
పాణిపాదతలైః శ్లక్ష్ణైః సతతాసూయకో ఘృణీ. 27
జ్వరో మిశ్రాకృతిస్తస్య పార్శ్వరుక్పీనసోఽరుచిః,
భిన్నసంహాతవర్చస్త్వం స్వరభేదోఽనిమిత్తతః. 28

వ్యా. పైజెప్పిన క్షయజకాసమున దుర్గంధంబును, పచ్చనిరంగుతోకూడిన రక్తవర్ణంబును, లేక చీముతో సమానమయిన కఫము దగ్గినవుడు నోట వెడలును. తీవ్రముగ దగ్గువెడలునప్పుడు హృదయము స్వస్థానమునుండి జారిపడునట్లు తోచును. కారణములేకయే యొకప్పుడు చలిచేతను, ఒకప్పు డుష్ణముచేతను బాధపడుచుండును. మితిమీరి యాహారమును భుజించును. అట్లు భుజించినను బలహీనుడై నానాటశరీరము కృశించును. ముఖంబును, శరీరవర్ణంబును, చర్మంబును, మిగుల స్నిగ్ధమై స్వచ్ఛముగ నుండును. కన్నులు మిక్కిలికాంతియుక్తమై తేటగ నుండును. (ఈలక్షణములు వ్యాధిస్వభావముచే గల్గును). త్రిదోషలక్షణములు మిశ్రితమైన జ్వరము కల్గును. ఇరుప్రక్కలయందును నొప్పికల్గును. జలుబు పడిసెము పట్టును. అరుచి పుట్టును. కారణములేకయే మలము ఒకప్పుడు పలుచనయ్యును మరియొకప్పుడ ఘనమయ్యును వెడలును. నిమిత్తములేకయే కంఠస్వరము మారును. ఈలక్షణములు గల్గినది ధాతుక్షయజకాసమని యెఱుంగునది. (ఈకాసమే పైజెప్పినరీతిగ విషమాశన-ధాతుక్షయ-వేగసంధారణములచే గల్గురాజయక్ష్మములమూటియందును కల్గునని యెఱుంగునది.)

కాసములసాధ్యాఽసాధ్యవిభాగము.

మూ. ఇత్యేష క్షయజః కాసః క్షీణానాం దేహనాశనః,
సాధ్యో బలవతాం వా స్యాత్, యాప్యస్త్వేవం క్షతోత్థితః 29
నవౌ కదాచిత్సిధ్యేతామేతౌ పాదగుణాన్వితౌ,
స్థవిరాణాం జరాకాసః సర్వో యాప్యః ప్రకీర్తితః. 30
త్రీన్ సాధ్యాన్ సాధయేత్పూర్వాన్ పథ్యైర్యాప్యాంస్తుయాపయేత్,

వ్యా. పైజెప్పబడిన క్షయజకాసము ధాతువులు మిక్కిలి క్షీణించినవారికి సంభవించినచో దేహమును ధ్వంసము చేయును. (అసాధ్యమగునని భావము.) అయ్యది శరీరబలము పుష్టిగనున్నవారికి సంభవించినయెడ నొకసమయమున సాధ్యముగ నుండును. ఉరఃక్షతమున కల్గినకాసము యాప్యమగును. మరియు క్షయజ-క్షతజకాసములు రెండును వైద్యుడు, ఔషధము, పరిచారకుడు, రోగియునను పాదములనాల్గిటికిని చెప్పినగుణములు, కల్గి, నూతనముగ కల్గియుండుయెడ నొకసమయమున సాధ్యములును కావచ్చును. మరియు ముసలివారికి ముసలితనముచే ధాతువులు క్షీణించుటవలన సంభవించినకాస మెట్టిదైనను యాప్యమగును. కానిసాధ్యముకానోపదు. ఇట్లు చెప్పుటచేత జరాకృతధాతు క్షయమున గాక వాతాదిదోషములచే ముదుసలులకు సంభవించినకాసములు మాత్రము సాధ్యములని యెరుంగునది). అందు వాత-పిత్త-కఫజకాసములు మూడును, సాధ్యములు; కావున వానికి దగినచికిత్సచే సాధింపదగును. యాప్యములగుకాసముల మూటియందును వ్యాధికిని శరీరప్రకృత్యాదులకును దగినపథ్యాహారవిహారోపచారములచే నుపచరించుచు జీవితకాలవువరకును కాలము గడుపనగును.

కాసచికిత్సాక్రమము, అందు వాతికకాససామాన్యచికిత్స.

మూ. చికిత్సామత ఊర్ధ్వం తు శృణు కాసనిబర్హిణీమ్. 31
రూక్షస్యాఽనిలజం కాసం ఆదౌ స్నేహైరుపాచరేత్,
సర్పిర్భిర్వస్తిభిః పేయా యూషక్షీరరసాదిభిః. 32
వాతఘ్నసిద్ధైః స్నేహాద్యైః ధూమైర్లేహైశ్చ యుక్తితః,
అభ్యఙ్గైః పరిషేకైశ్చ స్నిగ్ధైః స్వేదైశ్చ బుద్ధిమాన్. 33
వస్తిభిర్బద్ధవిడ్వాతం శుష్కోర్ధ్వం చోర్ధ్వభక్తికైః,
ఘృతైస్సపిత్తం సకఫం జయేత్ స్నేహవిరేచనైః. 34

వ్యా. కాసహరచికిత్సితము ఈక్రింద వరుసగ జెప్పబడును. వినుము:—రూక్ష శరీరునకు (పిత్తకఫసంబంధములేక) వాతముచేత కల్గినకాసమున, తొలుత ఘృతములచే తను వాతహరద్రవ్యములను స్నేహములను చేర్చి సిద్ధముచేయబడిన వస్తి, పేయ, యూషములు, క్షీరములు, మాంసరసములు మున్నగు వానిచేతను, వాతహరద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడి స్నేహములతో గూడినధూమపానములచేతను, లేహములచేతను యుక్తి యుక్తముగ చికిత్సచేయనగును. అభ్యంగనము పరిషేకము స్నిగ్ధద్రవ్యములచే చేయబడిన స్వేదము మున్నగునుపచారముల చేయనగును. మరియు అపానవాతంబును మలంబును బద్ధగించియుండునెడ స్నేహభూయిష్ఠములగు వస్తులచే చికిత్స చేయనగును. శరీరము నందలి యూర్ధ్వభాగము శుష్కించి శుష్కకాసను వెడలునప్పుడును, భోజనానంతర ముపయోగింపదగిన ఘృతములచే నుపచరించవలెను. వాతము పిత్తముతోకూడి శరీరోర్ధ్వ భాగము శుష్కించియుండునెడ భోజనానంతరము స్నేహస్నేహపానము చేయించ వలెను. వాతముతో కఫముచేరియున్నయెడ ఊర్ధ్వభాగము శుష్కమైనపుడు స్నేహ విరేచనములచే చికిత్సచేయనగును.

వాతకాసహరకంటకారీఘృతము.

మూ. కణ్టకారీగుడూచీభ్యాం పృథక్ త్రింశత్పలాద్రసే,
ప్రస్థస్సిద్ధో ఘృతాద్వాతకాసనుద్వహ్నిదీపనః. 35

(ఇతి కణ్టకారీఘృతమ్.)

వ్యా. వాకుడుకషాయము ముప్పదిపలములును, తిప్పతీగెకషాయము ముప్పదిపల ములును, ప్రస్థపరిమితమైన (పదునారుపలముల) యావునేతిలో కలిపి ఘృతపాకవిధి ప్రకారము పక్వముచేసి యుపయోగించినయెడ వాతకాసమును హరించును. జాఠరా గ్నిని దీపింపజేయును.

శ్వాస-కాసాదిహరపిప్పల్యాదిఘృతము.

మూ. పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః,
ధాన్యపాఠావచారాస్నాయష్ట్యాహ్వాక్షారహిఙ్గుభిః. 36
కోలమాత్రైః ఘృతప్రస్థాత్ దశమూలీరసాఢకే,
సిద్ధాచ్ఛతుర్థికాం పీత్వా పేయామణ్డం పిబేదను. 37
తత్ శ్వాసకాసహృత్పార్శ్వగ్రహణీదోషగుల్మనుత్,
పిప్పల్యాద్యం ఘృతం చైతత్ ఆత్రేయేణ ప్రకీర్తితమ్. 38

(ఇతి పిప్పల్యాదిఘృతమ్.)

వ్యా. పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, దనియాలు, చిరుబొద్ది, వస, సన్నరాష్ట్రము, అతిమధురము, యవక్షారము, ఇంగువ, వీనిని ప్రత్యేక మొక్కొక కోల (అర్ధకర్షము—పరకపలము) ప్రమాణమువంతున చేర్చి నూరి కల్కముగ జేసి, ప్రస్థ పరిమితమైనఘృతమున జేర్చి, అందు దశమూలములకషాయమును ఒకఆఢకము కలిపి, ఘృత పాకవిధిప్రకారము పక్వము జేసి యాఘృతమును ఫూటకొకచతుర్థిక (పలము) వంతున త్రాగి వెంటనే పేయయను గంజి తేటను త్రాగినయెడ శ్వాసకాసములను, హృద్రోగ మును, ప్రక్కనొప్పులను, గ్రహణీదోషమును, గుల్మములను హరించును. ఈపిప్పల్యాది ఘృతము ఆత్రేయమహర్షిచే జెప్పబడినది. (కావున మిక్కిలి యుత్తమమని భావము).

కాసహరత్ర్యూషణాదిఘృతము.

మూ. త్ర్యూషణం త్రిఫలాం ద్రాక్షాం కాశ్మర్యాణి పరూషకం,
ద్వే పాఠే దేవదార్వృద్ధిం స్వగుప్తాం చిత్రకం శటీమ్. 39
బ్రాహ్మీం (వ్యాఘ్రీం) తామలకీం మేదాం కాకనాసాం శతావరీం
త్రికణ్టకం విదారీం చ పిష్ట్వా కర్షసమం, ఘృతాత్. 40
ప్రస్థం, చతుర్గుణే క్షీరే సిద్ధం కాసహరం పిబేత్,
జ్వరగుల్మాఽరుచిప్లీహాశిరోహృత్పార్శ్వశూలనుత్. 41
కామలాఽర్శోఽనిలాఽష్ఠీలాక్షతశోషక్షయాపహం,
త్ర్యూషణం నామ విఖ్యాతం ఏతద్ఘృతమనుత్తమమ్. 42
(ఇతి త్ర్యూషణాద్యం ఘృతమ్.)

వ్యా. త్రికటుకములు, త్రిఫలములు, ద్రాక్షపండు, పెగ్గుమ్మడు, చిట్టీత, విషబొద్ది, చిన్నవిషబొద్ది, దేవదారుచెక్క, ఋద్ధి, దూలగొండి, చిత్రమూలము, కచోరములు, సరస్వతి (వల్లారి)యాకు, (వాకుడు), నేలయుశిరిక, మేద, కాకిదొండ, పిల్లిపీచర, పల్లేరు, నేలగుమ్ముడు, వీనినన్నిటిని ప్రత్యేక మొక్కొక కర్షమువంతున జేర్చి నూరి కల్కముజేసి యొకప్రస్థపరిమితమగు నేతిలో కలిపి నాల్గురెట్లు ఆవుపాలను జేర్చి ఘృత పాకవిధిప్రకారము పక్వముజేసి యగ్నిబలానుసారముగ ప్రతిదినంబును త్రాగినయెడ కాసమును హరించును. మరియు నీఘృతసేవనమువలన జ్వరము, గుల్మములు, అరుచి, ప్లీహము, తలనొప్పి, హృదయశూలము, పార్శ్వశూలము, కామల, అర్శస్సులు, వాతాష్ఠీల, ఉరఃక్షతము, శోషము, క్షయము, అనునీవ్యాధులన్నియు శమించును. ఇయ్యది మిక్కిలి యుత్తమము. ప్రశస్తమునైన త్ర్యూషణాది ఘృతము. (ఈఘృతమే హిక్కా శ్వాస చికిత్సితమునను (౧౪౬. శ్లో) అపకర్షింపబడినది).

కాసహరరాస్నాదిఘృతము.

మూ. ద్రోణేఽపాం సాధయేద్రాస్నాం దశమూలీం శతావరీం,
పలికాం మానికాంశ్చాంస్తు కులుత్థాన్ బదరాన్ యవాన్. 43
తులార్థం చాఽజమాంసస్య పాదశేషేణ తేన చ,
ఘృతాఢకం సమక్షీరం జీవనీయైః పలోన్మితైః. 44
సిద్ధం తద్దశభిః కల్కైః నస్యపానాఽనువాసనైః,
సమీక్ష్య వాతరోగేషు యథావస్థం ప్రయోజయేత్. 45
పఞ్చ కాసాన్ శిరఃకమ్పం శూలం వఙ్క్షణయోనిజం,
సర్వాఙ్గైకాఙ్గరోగాంశ్చ సప్లీహోర్ధ్వాఽనిలాఞ్జయేత్. 46
(ఇతి రాస్నాదిఘృతమ్.)

వ్యా. సన్నరాష్ట్రము, దశమూలములు, పిల్లిపీచర, ఇవి ప్రత్యేక మొక్కొకపలము; ఉలవలు, రేగుపండ్లు, యవలు, ఇవి ప్రత్యేక మొక్కొకమానిక (ఎనిమిదేసిపలములు); లేక మాంసము అర్ధతులము (ఏబదిపలములు); ఈభాగములవంతున వీనినన్నిటిని ద్రోణ మాత్రజలమున జేర్చి నాల్గవపాలు (ఆఢకపరిమితము) మిగులునట్లు కషాయము కాచి, ఆఢకమాత్రఘృతమున కలిపి, అందు ఘృతమునకు సమభాగముగ (ఒకఆఢము) ఆవు పాలను, జీవనీయగణమున జెప్పబడిన జీవకముమున్నగు పదిద్రవ్యములను ఒక్కొకపలము వంతు జేర్చి నూరి కల్కము జేసి యాకల్కమును కూడకలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వము చేయునది. ఈఘృతమును నస్యమునకును, పానమునకును, అనువాసనవస్తికిని వాతరోగములయందు, ఆయాయవస్థాభేదముల ననుసరించి యుపయోగింపనగును. దీని వలన ఐదుకాసములును, శిరఃకంపమును (తలవణకు), గజ్జలయందును యోనియందును కల్గుశూలంబును, సర్వాంగ-ఏకాంగవాతంబులును, ప్లీహవృద్ధియు, ఊర్ధ్వశ్వాసంబును శమించును.

ఇచ్చట—షడ్విరేచనశతాశ్రితీయాధ్యాయమున జెప్పబడిన జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోళి, క్షీరకాకోళి, ముద్గపర్ణి (పిల్లపెసర), మాషపర్ణి (కారుమినుము), మనుబొాల, అతిమధురము, అను పదిద్రవ్యములను కల్కముగ నీఘృతయోగమున జేర్పవలెనని "జీవనీయైః పలోన్మితైః సిద్ధం తద్దశభిః కల్కైః" అనువాక్యముచే జెప్పబడినది. జీవనీయగణము "జీవకర్షభకౌ......జీవన్తీ మధుకమితి దశేమాని భవన్తి" (సూ. అ. ౪. సూత్ర. ౧౮) అని నిర్దేశింపబడినది.

కఫముతోగూడి వాతమున కల్గినకాసమునకు విడంగాదిచూర్ణము.

మూ. విడఙ్గం నాగరం రాస్నా పిప్పలీ హిఙ్గు సైన్ధవం,
భార్గీ క్షారశ్చ తచ్చూర్ణం పిబేద్వా ఘృతమాత్రయా. 47
సకఫేఽనిలజే కాసే శ్వాసహిక్కాహతాఽగ్నిషు,

వ్యా. వాయువిడంగము, శుంఠి, సన్నరాష్ట్రము, పిప్పళ్లు, ఇంగువ, సైంధవలవణము భారంగి, యవక్షారము, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి ఆయారోగములకును అగ్నిబలాదులకు దగినపరిమాణము చూర్ణమును మితమైన (చూర్ణమును కలుపుటకు దగినంత) నేతిలో కలిపి సేవింపదగును. దీనిని కఫముతో గూడి వాతమున కల్గిన కాసమునందును, శ్వాస-హిక్కా-వ్యాధులయందును, అగ్ని మందగించియున్నపుడును ఉపయోగింపదగును.

వాతకాసహరద్విక్షారాదిచూర్ణము.

మూ. ద్వౌ క్షారౌ పఞ్చకోలాని పఞ్చైవ లవణాని చ. 48
శటీనాగరకోదీచ్యకల్కం వా వస్త్రగాలితం,
పాయయేత ఘృతోన్మిశ్రం వాతకాసనిబర్హణమ్. 49

వ్యా. సర్జక్షారము, యవక్షారము, పంచకోలములు (పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి), పంచలవణములు (సౌవర్చలలవణము, సైంధవలవణము, బిడాలవణము, ఔద్భిదలవణము, సముద్రలవణము), కచోరములు, శుంఠి, కురువేరు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి వస్త్రగాలితముచేసి ఆవునేతిలో కలిపి త్రాగినయెడ వాతకాసమును హరించును.

వాతకాసహరదురాలభాదిచూర్ణము.

మూ. దురాలభాం శటీం ద్రాక్షాం శృఙ్గబేరం సితోపలాం,
లిహ్యాత్కర్కటశృఙ్గీం చ కాసే తైలేన వాతజే. 50

వ్యా. దూలగొండి, కచోరములు, ద్రాక్షపండు, శుంఠి, శీనాకల్కండ, కర్కాటకశృంగి, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముజేసి నువ్వులనూనెతో గలిపి వాతముచే జనించిన కాసమున నాకించవలెను.

వాతకాసహరదుస్స్పర్శాదిచూర్ణము.

మూ. దుస్స్పర్శాం పిప్పలీం ముస్తం భార్గీం కర్కటకీం శటీం,
పురాణగుడతైలాభ్యాం చూర్ణితం చాపి లేహయేత్. 51

వ్యా. దూలగొండి, పిప్పళ్లు, తుంగగడ్డలు, భారంగి, కర్కాటకశృంగి, గంధకచోరములు, వీనినన్నింటిని సమభాగములుగ చూర్ణముచేసి పాతబెల్లమును నువ్వుల నూనెను కలిపి వాతికకాసము కలవానికి నాకించవలెను.

కాసాదిహరవిడంగాదిచూర్ణము రెండవది.

మూ. విడఙ్గం సైన్ధవం కుష్ఠం వ్యోషం హిఙ్గు మనశ్శిలాం,
మధుసర్పిర్యుతం కాస-హిక్కా-శ్వాసం జయేల్లిహన్. 52

వ్యా. వాయువిడంగములు, సైంధవలవణము, చెంగల్వకోష్ఠు, త్రికటుకములు (శుంఠి-పిప్పలి-మిరియాలు), ఇంగువ, మనశ్శిల, వీనిని సమభాగములుగనూర్చి చూర్ణము జేసి తేనెను నేతిని కలిపి నాకించినయెడ కాసంబును, హిక్కా-శ్వాసంబులునుశమించును.

కాసాదిహరచిత్రకాద్యవలేహః.

మూ. చిత్రకం పిప్పలీమూలం వ్యోషం హిఙ్గు దురాలభాం,
శటీం పుష్కరమూలం చ శ్రేయసీం సురసాం వచామ్ 53
భార్గీం ఛిన్నరుహాం రాస్నాం శృఙ్గీం ద్రాక్షాం చ కార్షికాః,
కల్కానర్ధతులాక్వాథే నిదిగ్ధ్యాః, పలవింశతిమ్. 54
(కల్కాన్ నిదిగ్ధ్యర్ధతులాం నిష్క్వాథ్య పలవింశతిం),
దత్వా మత్స్యణ్డికాయాశ్చ, ఘృతాచ్చ కుడవం పచేత్,
సిద్ధం శీతం పృథక్ క్షౌద్రపిప్పలీకుడవాన్వితమ్. 55
చతుష్పలం తుగాక్షీర్యాః చూర్ణితం తత్ర దాపయేత్,
లేహయేత్ కాసహృద్రోగశ్వాసగుల్మనివారణమ్. 56
(ఇతి చిత్రకాదిలేహః.)

వ్యా. చిత్రమూలము, పిప్పళ్లమూలము (మోడి), త్రికటుకములు, ఇంగువ, దూలకోవిల, గంధకచోరములు, పుష్కరమూలము, చిరుబొద్ది, (లేక గజపిప్పలి) తులసి, వస, భారంగి, తిప్పతీగె, సన్నరాష్టము, కర్కాటకశృంగి, ద్రాక్షపండు,

ఈద్రవ్యములను ప్రత్యేకమొక్కొక కర్షమువంతున మెత్తనిచూర్ణముగ జేసి వస్త్రగళితము చేయునది. (ఇది కల్కచూర్ణము), వాకుడును చేర్చి కాచబడిన యేబది పలములకషాయమును వడగట్టి అందు పైజెప్పినకల్కచూర్ణమును, ఇరువదిపలములు ఖండశర్కరను చేర్చి పక్వముచేసి, యది పక్వమగునపుడు ఒకకుడవము (నాల్గుపలములు) ఆవునేతిని కలిపి, లేహపాకవిధిప్రకారము పక్వముజేసి దింపి చల్లారినపిదప నొకకుడవము (నాల్గుపలములు) తేనెను, పిప్పలీచూర్ణము ఒకకుడవమును, తవక్షీరి (వెదురుప్పు) నాల్గుపలములను చూర్ణముచేసికలిపి యుంచునది. ఈలేహమును అగ్నిబలానుసారము ప్రతిదినంబును సేవించినచో కాసంబును, హృద్రోగంబును, గుల్మంబులును నివర్తించును. (ఇచ్చట వాకుడుకషాయము సిద్ధమైనది అర్ధతులము (ఏబదిపలములు) జేర్చవలెనని 'అర్ధతులాక్వాథే నిదిగ్ధ్యాః' అని నిర్దేశింపబడినది. ఆక్వాథమును ఏబదిపలములు వాకుడును, రెండాఢకములు జలమున జేర్చి చతుర్థాంశము మిగులునట్లు కాచి యేబదిపలములు గ్రహింపనగును. ఈయోగమునే వాగ్భటాచార్యులును—"పచేద్వ్యాఘ్రీతులాం......శ్వాసకాసజిత్" (అ. హృ. చి. అ. 3. శ్లో. ౬౨. ౬౫) అని చెప్పిరి. కాని ద్రవ్యపరిమాణములో కొంచెము భేదించుచున్నది. అయినను ఫలమున సమానము.)

కాసాదిహరఅగస్త్యహరీతకీరసాయనము.

మూ. దశమూలీం స్వయంగుప్తాం శఙ్ఖపుష్పీం శటీం బలాం,
హస్తిపిప్పల్యపామార్గపిప్పలీమూలచిత్రకాన్. 57
భార్గీం పుష్కరమూలం చ ద్విపలాంశం, యవాఢకం,
హరీతకీశతం చైకం జలే పఞ్చాఢకే పచేత్. 58
యవే స్విన్నే కషాయం తం పూతం తచ్చాఽభయాశతం,
పచేద్గుడతులాం దత్త్వా, కుడవం చ పృథక్ ఘృతాత్. 59
తైలాత్ సపిప్పలీచూర్ణాత్ సిద్ధశీతే చ మాక్షికాత్,
లిహ్యాత్ ద్వే చాఽభయే నిత్యం అతః ఖాదేత్ రసాయనాత్.
తద్వలీపలితం హన్తి వర్ణాయుర్బలవర్ధనం,
పఞ్చ కాసాన్ క్షయం శ్వాసం హిక్కాం చ విషమజ్వరమ్. 61
హన్యాత్తథాఽర్శోగ్రహణీహృద్రోగాఽరుచిపీనసాన్,
అగస్త్యవిహితం శ్రేష్ఠం రసాయనమిదం శుభమ్. 62

(ఇత్యగస్త్యహారీతకీరసాయనమ్.)

వ్యా. దశమూలములు, దూలగోవిల, శంఖపుష్పి, గంధకచోరములు, చిట్టాముట్టి, గజపిప్పలి, ఉత్తరేణి, మోడి, చిత్రమూలము, భారంగి, పుష్కరమూలము, వీనిని ప్రత్యేకము రెండేసిపలంబులును, ఒకఆఢక (అరువదినాల్గుపలముల) పరిమితము యవలను, నూరుకరకకాయలను ఐదుఆఢకములపరిమితమగుజలమున జేర్చి, అందు చేర్చినయవలు చక్కగ నుడుకునందాక పక్వము జేయవలెనుయవలు ఉడికినపిదప నాకషాయమును వడగట్టి యుంచుకుని, ఆకషాయమున పక్వమైన నూరుకరకకాయలను, నూరుపలములు, బెల్లమును చేరి మరల వండవలెను. అది పాకము వచ్చునపుడు అందు ఆవునేతిని నువ్వులనూనెను, పిప్పలిచూర్ణమును, ప్రత్యేకమొక్కకుడవము (నాల్గేసి పలములవంతున) జేర్చి చక్కగ పక్వముచేసి దింపి చల్లారినపిదప నొకకుడవము తేనెకలిపి యుంచునది.

ఇట్లు సిద్ధమైనయూరసాయనమును తగుపరిమితిని తిని పూటకు రెండుకరకకాయలవంతున గ్రహించి ప్రతిదినంబును నమలి తినవలెను. దీనివలన ముదిమిచే గల్గిన శరీరమునందలిముడతలును వెండ్రుకలనెరపును నివర్తించి శరీరమునకు మంచి వర్ణముకల్గి శరీరబలంబును ఆయుపును వృద్ధినందును. మరియు పంచకాసములను, క్షయమును, హిక్కాశ్వాసములను, విషమజ్వరమును, అర్శస్సులను, గ్రహణీదోషమును, హృద్రోగమును, అరుచిని, పీనసమును హరించును. ఇయ్యది యగస్త్యమహర్షిచే జెప్పబడిన మిగుల శ్రేష్ఠమైన రసాయనము.

ఇచ్చట నీవిధానము నెరుంగునది. దశమూలాదిద్రవ్యములను పైజెప్పినభాగప్రకారము చేర్చి నలుగ దంచి యాకల్కచూర్ణమును ఆఢకపరిమితయవలను చక్కగ పండిననూరుకరకకాయలను ఐదుఆఢకములజలమునవైచి కషాయము కాచవలెను. అందలి యవలు పక్వమగుసరికి కషాయ నాల్గవపాలు మిగులును. అట్టిసమయమున చతుర్భాగావశిష్టమైన కషాయమును వడగట్టి, ఆకషాయమున పక్వమైన నూరుకరకకాయలను, వేరుగ నేర్పరిచి ప్రత్యేకముగ నొక్కకుడవపరిమితమైన నేతిని నూనెను కలిపి పక్వముగ వేచి యాకషాయముననే చేర్చి, అందు నూరుపలములు బెల్లమును కూడకలిపి మరలవండవలెను. అదిచక్కగ లేహపాకమగుసమయమున నాల్గుపలములు పిప్పలీచూర్ణమును కలిపి కొంచెము పక్వముచేసి పొయిమీదినుండి దింపి చల్లారినపిదప నాల్గుపలములు తేనెను కలుపవలెను. ఇట్లు సిద్ధమైన యూరసాయనమును అగ్నిబలానుసారముగ తిని అప్పుడే అందలికరకకాయల రెంటినికూడ నమలి తినవలెను. ఈవిషయము "లిహ్యాత్ ద్వే చాభయే నిత్యమతః ఖాదేత్ రసాయనాత్"అని స్ఫుటముగ జెప్పబడినది. ఇచ్చట కుడవమానమునకు ద్విగుణపక్షమునవలంబించి తైల-ఘృత-మాక్షికములను ప్రత్యేకము ఎనిమిదేసిపలములు చేర్చవలెననికొందరు చెప్పెదరు. తంత్రాంతరమున "మధునశ్చ పలాష్టకమ్"అని తేనెకు మాత్రము

పలాష్టకపరిమాణము చెప్పబడినది. మరియు ఘృతంబును తేనెయు సమానభాగములుగ నున్నను ద్రవ్యాంతరసంయోగముండుటచే విషతుల్యము కానేరదు. ఈరెండును ద్రవ్యాంతరసంయోగము లేక సమభాగములుగ జేరినప్పుడే విషమగునని యార్షసమ్మతము. స్థలాంతరములయందు నీన్యాయము నే గమనించునది.

వాతకాసహరసైంధవాదిచూర్ణయోగములు.

మూ. సైన్ధవం పిప్పలీం భార్ఙ్గీం శృఙ్గబేరం దురాలభాం,
దాడిమాఽమ్లేన కోష్ణేన బార్ఙ్గీనాగరమమ్బునా. 63
పిబేత్ ఖదిరసారం వా మదిరాదధిమస్తుభిః,
అథవా పిప్పలీకల్కం ఘృతభృష్టం ససైన్ధవమ్. 64

వ్యా. సైంధవలవణము, పిప్పళ్లు, భారంగి, శుంఠి, దూలగొండి, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణము చేసి పుల్లదానిమ్మరసముల కలిపి వాతికకాసమున త్రాగింపనగును. మరియు భారంగిని శుంఠిని సమములుగ చూర్ణము చేసి సుఖోష్ణముగ నుండు వేడినీళ్లలో కలిపి త్రాగినను, ఖదిరసారము(ఖైరసారము-చంద్రచేవ-కాచు)ను చూర్ణముచేసి మదిరయనుమద్యముతో నైనను, పెరుగుమీదిమీగడతో నైనను చేర్చి త్రాగినను; పిప్పళ్లను నేతిలో వేయించి చూర్ణము చేసి అందు కొంచెముగ ఉప్పును చేర్చి మదిరతో కలిపి త్రాగినను వాతకాసము నివృత్తించును.

కాసరోగమున ధూమపానము చేయవలసిన యవస్థాభేదములు.

మూ. శిరసః పీడనే స్రావే నాసాయాః హృది తామ్యతి,
కాసప్రతిశ్యాయవతాం ధూమం వైద్యః ప్రయోజయేత్. 65

వ్యా. తలబరువు తలనొప్పి మున్నగు శిరస్సంబంధములగు బాధలు కల్గినప్పుడును, పడిసెముబట్టి ముక్కున ద్రవము కారుచున్నను, హృదయమున బాధకల్గినను, కాస-పీనస రోగములుకలవారికి ధూమపానము జేయింపదగు. (కాసరోగమున తలనొప్పి మున్నగు బాధలు కల్గినయెడ ధూమపానము చేయదగునని భావము.)

కాసమున ధూమపానవిధి, ధూమపాననాడీపరిమాణము.

మూ. దశాఙ్గులోన్మితాం నాడీం అథవాఽష్టాఙ్గులోన్మితాం,
శరావసమ్పుటచ్ఛిద్రే కృత్వా జిహ్మాం విచక్షణః. 66
వైరేచనం ముఖేనైవ కాసవాన్ ధూమమాపిబేత్,
తమురః కేవలం ప్రాప్తం ముఖేనైవోద్వమేత్పునః, 67

వ్యా. పదియంగుళములమాత్రమైనను ఎనిమిదియంగుళమాత్రమైన పొడవుగల యొకగొట్టమును మూకుడుయొక్కసంపుటములో రంధ్రముచేసి యారంధ్రమున (గొట్టము) వంకరగ నుండునట్లు నునిచి కాసరోగముకలవాడు శిరోవిరేచకద్రవ్యములచే సిద్ధము చేయబడిన యౌషధమూలముగ నోటిచేతనే పొగ పీల్చవలెను. (చంద్ర రేగు మున్నగు వానికట్టెలచేనైన పొగ లేక గనగనలాడుచుండు నిప్పుకణికల నొకమూకుడులో నిండుగ పోసి అందు స్నేహముతో కూడిన కాసహరచూర్ణాదుల నునిచి నడుమ ద్వారము కల వేరొకమూకుడును బోరగిల మూసి, యారెండిటిసంధిని పొగ వెడలకుండునట్లు బంధించి, యాశరావసంపుటమున పైభాగమున కలరంధ్రమున పది, లేక యెనిమిదియంగుళముల పొడవుగల గొట్టమును, వంగియుండునట్లు పదిలముగనునిచి, దానినుండి నోటితో పొగను పీల్చవలెనని భావము. ఈయర్థమునే వాగ్భటాచార్యులును క్లప్తముగ నిట్లు చెప్పెను:— "శరావసమ్పుటచ్ఛిద్రే నాడీం న్యస్య దశాఙ్గుళామ్, అష్టాఙ్గుళాంవా వక్త్రేణ కాసవాన్ ధూమమాపిబేత్" (అ. హృ. సూ. అ. ౨౧.) మరియు 'ముఖేనైవ' అని చెప్పుటచేత నోటనుండియే పీలువనగునుగాని నాసారంధ్రములచే పీలువదగదని భావము.)

పైజెప్పినరీతిగ నోటిచేతనే పీలువబడినధూపము రొమ్మువరకును వ్యాపించినవెంటనే నోటినుండియే బైటవెడలింపనగును. (మరియు ధూమపానక్రమమును తస్యాశితీయాధ్యాయమున జూచునది.)

కాసమున ధూమపానముచే గల్గుగుణములు.

మూ. స హ్యస్య తైక్ష్ణ్యాత్ విచ్ఛిద్య శ్లేష్మాణమురసి స్థితం,
నిష్కృష్య శమయేత్కాసం వాతశ్లేష్మసముద్భవమ్. 68

వ్యా. పైజెప్పిన విధముగ కాసరోగమున ధూమపానము జేసినచో దానియందలి తీక్ష్ణత్వముచేత రొమ్మున ఘనీభవించి గడ్డకట్టియుండుకఫమును పెకలించి వాతశ్లేష్మముచే గల్గినకాసమును శమింపజేయును. (కావున పీలువబడినధూమమును రొమ్మువరకును వ్యాపింపజేసి నోటినుండియే వెడలింపవలెనని భావము.)

1. కాసహరమనశ్శిలాదిధూమపానము.

మూ. మనశ్శిలాఽఽలమధుకమాంసీముస్తేఙ్గుదైః పిబేత్,
ధూమం తస్యాఽను చ క్షీరం సుఖోష్ణం సగుడం పిబేత్. 69
ఏష కాసాన్ పృథగ్దోషసన్నిపాతసముద్భవాన్,
ధూమో హన్యాద్దసంసిద్ధాన్ అన్యైర్యోగశతైరపి. 70

వ్యా. మణిశిల, హరిదళము, అతిమధురము, జటామాంసి, తుంగగడ్డలు, గారకాయ, వీనిని సమభాగములుగ చూర్ణము జేసి స్నేహమునుకూడ కలిపి పైజెప్పినవిధి ప్రకారము ధూమపానము జేసి వెంటనే సుఖోష్ణముగనుండు పాలతో బెల్లమును మితముగ కలిపి త్రాగవలెను. వాతాదిదోషములచే వేరువేరుగ జనించిన కాసములును, సాన్నిపాతికమైన (క్షయజ) కాసంబును, అనేకములైన యితరౌషధములచే శమించకున్నను, ఈధూమపానముచే తప్పక శమించును.

ఇచ్చట తీక్ష్ణమగునీధూమపానముచే నొకవేళ యోజస్సునకు హానికల్గునేమో యని క్షీరపానము విధింపబడినది. మరియు సాన్నిపాతికకాసమును వేరుగ జెప్పకున్నను క్షయజకాసమున మూడుదోషములు ప్రకోపమునొందునుకావున దానినుద్దేశించి "సన్నిపాతసముద్భవాః" అని నిర్దేశింపబడినది. క్షయజము సాన్నిపాతికమనియే "సన్నిపాతభవో హ్యేషః క్షయకాసస్సుదారుణః, సన్నిపాతహితం తస్మాత్ సదా కార్యం భిషగ్జితమ్" (శ్లో. ౧౮౮) అను శ్లోకముచే తంత్రకారులు ముక్తకంఠముగ నుడివిరి. నిదానమును చెప్పునపుడును—"వ్యాపన్నేఽగ్నౌ త్రయో మలాః, కుపితాః క్షయజం కాసం కుర్యుర్దేహక్షయప్రదమ్" (శ్లో. ౨౮) అని శాసించిరి.

కాసహరప్రపౌండరీకాదిధూమపానము.

మూ. ప్రపౌణ్డరీకం మధుకం శార్ఙ్గేష్టాం సమనశ్శిలామ్,
మరీచం పిప్పలీం ద్రాక్షాం ఏలాం సురసమఞ్జరీమ్. 71
కృత్వా వర్తిం పిబేద్ధూమం క్షౌమచేలాఽనువర్తితాం,
ఘృతాక్తాం అను చ క్షీరం గుడోదకమథాపి వా. 72

వ్యా. ప్రపౌండరీకము (పుండరీకమను గ్రంథ్యవిశేషము), అతిమధురము, గురిగింజ, మణిశిల, మిరియాలు, పిప్పళ్లు, ద్రాక్షపండు, ఏలకులు, తులసిపువ్వులగుత్తులు, వీనిని సమభాగములుగ గ్రహించి నీళ్లుబోసి మెత్తగనూరి తెల్లనిపట్టుగుడ్డకుపూసి వత్తిచేసి యెండించి నేతిలో తడిపి ధూమపానవిధిప్రకారము ధూమమును పానము జేయనగును. వెంటనే పాలనైనను బెల్లపుపానకమునైనను త్రాగవలెను.

(ధూమవర్తివిధానము మాత్రాశితీయాధ్యాయమున 'పిష్ట్వాలిమ్పే చ్ఛరేషీకాం... ప్రాయోగికీం సుఖామ్" (సూ. అ. ౫, శ్లో. ౨౨-౨౩) అని చెప్పినదానిని చూచునది.)

2. కాసహరమనశ్శిలాదిధూమపానము.

మూ. మనశ్శిలైలామరిచతూరాఞ్జనకుటన్నటైః,

వంశలేఖనసేవ్యాల(వంశలోచనశైవాల)క్షౌమలక్తకరోహిషైః.
పూర్వకల్పేన ధూమోఽయం సానుపానే విధీయతే,

వ్యా. మణిశిల, ఏలకులు, మిరియాలు, యవక్షారము, రసాంజనము, తుంగముస్తలు, వెదురుప్పు, పట్టివేళ్లు, హరిదళము, తెల్లనిపట్టుగుడ్డ, లక్క, కామంచిగడ్డి, వీనినన్నిటిని మెత్తగనూరి పైయోగమున జెప్పినవిధముగ (పట్టుగుడ్డకు పూసి వత్తిజేసి యెండించి నేతిలో తడిపి నిప్పునంటించి ధూమపానవిధిప్రకారము) పొగ పీల్చునది. వెంటనే యనుపానంబును పాలనైనను పానకమునైనను చేయునది.

3, 4. మనశ్శిలాదిధూమపానయోగములు రెండు.

మూ. మనశ్శిలాలే తద్వచ్చ పిప్పలీనాగరైస్సహ. 74
త్వగ్గైంగుదీబృహత్యౌ ద్వే తాలమూలీ మనశ్శిలా,
కార్పాసాస్థ్యశ్వగన్ధా చ ధూమః కాసవినాశనః. 75

వ్యా. మణిశిల, హరిదళము, పిప్పళ్లు, శుంఠి, ఈనాల్గిటినైనను, లవంగపట్ట, గారకాయ, వాకుడుకాయలు, ములకకాయలు, తాటివేళ్లు, మణిశిల, పత్తివిత్తులు, పెన్నేరుగడ్డ, ఈద్రవ్యములనైనను పైజెప్పినవిధముగ నూరి వత్తిజేసి విధిప్రకారము ధూమపానము చేసినచో కాసమును హరించును.

వాతికకాసరోగమున పథ్యాహారములు.

మూ. గ్రామ్యాఽఽనూపౌదకైః శాలియవగోధూమషష్టికాన్,
రసైర్మాషాత్మగుప్తానాం యూషైర్వా భోజయేద్ధితాన్. 76

వ్యా. సంబావులయొక్కయు యవలయొక్కయు గోధుమలయొక్కయు అరువదినాళ్ల సంబావులయొక్కయు బియ్యముచే సిద్ధమైనయన్నమును, గ్రామమునబుట్టిన జంతువులయొక్కయు జలప్రాంతమునందలి జంతువులయొక్కయు జలజంతువులయొక్కయు మాంసములచే సిద్ధములగుమాంసరసములతోనైనను, ఉద్దిపప్పుచేతను దూలగొండిగింజలచేతను సిద్ధముచేయబడిన యూషములతోనైనను చేర్చి కాసరోగి భుజించినచో హితకరముగ నుండును.

వాతజకాసమున యవాన్యాది సిద్ధపేయాపానము.

మూ. యవానీ పిప్పలీబిల్వమధ్యనాగరచిత్రకైః,
రాస్నాఽజాజీపృథక్పర్ణీపలాశశటిపౌష్కరైః. 77

స్నిగ్ధాఽమ్లలవణాం సిద్ధాం పేయాంమనిలజే పిబేత్,
కటీహృత్పార్శ్వకోష్ఠార్తిశ్వాసహిక్కాప్రణాశినీమ్. 78

వ్యా. ఓమము, పిప్పళ్లు, మారేడుపండులోని గుంజు, శుంఠి, చిత్రమూలము, సన్నరాష్ట్రము, జీలకర, ముయ్యాకుపొన్న, మోదుగ, కచోరములు, పుష్కరమూలము, వీనినిజేర్చి పేయయనుగంజిని సిద్ధముచేసి అందు నేతిని, పులుపును, ఉప్పును జేర్చి వాతజకాసములయందు త్రాగునది. దీనివలననడుమునొప్పియు, హృదయశూలంబును, ప్రక్కనొప్పియు కడుపునొప్పియు హిక్కాశ్వాసములును నివర్తించును.

వాతకాసమున దశమూలసిద్ధపేయాపానము.

మూ. దశమూలరసే తద్వత్ పఞ్చకోలగుడాన్వితామ్,
సిద్ధాం సమతిలాం దద్యాత్ క్షీరే వాఽపి ససైన్ధవామ్. 79

వ్యా. దశమూలకషాయ పంచకోలములను బెల్లమును జేర్చి సిద్ధముచేయబడిన పేయ (గంజి) యైనను; పాలనుచేర్చి సిద్ధముచేయబడినగంజియందు నువ్వులను సైంధవలవణము జేర్చియైనను వాతజకాసమున త్రాగించవలెను. (పిప్పలి, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, ఇవి పంచకోలములు.)

వాతకాసహరమాంససిద్ధపేయాపానము.

మూ. మాత్స్యకౌక్కుటవారాహైః ఆమిషైర్వా ఘృతాన్వితాం,
సిద్ధాం ససైన్ధవాం పేయాం వాతకాసీ పిబేన్నరః. 80

వ్యా. మత్స్యములయొక్కయు, కోడియొక్కయు, పందియొక్కయు మాంసముల జేర్చి సిద్ధముచేయబడి సైంధవలవణమును నేతిని చేర్చి సంస్కరింపబడిన పేయను వాతకాసపీడితుడు త్రాగవలెను.

వాతకాసమున శాకాదులు.

మూ. వాస్తుకో వాయసీశాకం మూలకం సునిషణ్ణకం,
స్నేహాస్తైలాదయో భక్ష్యాః క్షీరేక్షురసగౌడికాః. 81
దధ్యారనాళాఽమ్లఫలప్రసన్నాపానమేవ చ,
శస్యతే వాతకాసే తు స్వాద్వమ్లలవణాని వా. 82

(ఇతి వాతకాసచికిత్సా)

వ్యా. చక్రవర్తియాకుకూర, కాచాకుకూర, కసివెందాకుకూర, ముల్లంగి, చెంచలాకుకూర, ఇవి శాకముల కుపయోగింపదగును. నువ్వులనూనె మున్నగు స్నేహంబులును,

పాలను చెరకురసమును బెల్లమును చేర్చి చేయబడిన భక్ష్యంబులును; పెరుగు, ఆరనాళము (పుల్లనిగంజి), దానిమ్మపండ్లు మున్నగుఫలములపుల్లనిరసము, ప్రసన్నయను మద్యము, మధుర-అమ్ల-లవణరసంబులును వాతకాసమున హితకరములుగ నుండును. (ఇత్తెరంగున 'రూక్షస్యానిలం కాసం' అని యుపక్రమించి వాతికకాసచికిత్స పూర్తిగ జెప్పబడినది.)

పైత్తికకాసచికిత్సాక్రమము, అందు వమనవిధి.

మూ. పైత్తికే సకఫే కాసే వమనం సర్పిషా హితం,
తథా మదనకాశ్మర్యమధూకక్వథితైర్జలైః. 83
యష్ట్యాహ్వఫలకల్కైర్వా విదారీక్షురసాయుతైః,
హృతదోష స్తతః శీతం మధురం చ క్రమం భజేత్. 84

వ్యా. కఫముతోగూడి పిత్తముచే జనించినకాసమునందు మ్రంగకాయ మున్నగు వమనద్రవ్యములతో గూడినఘృతము నుపయోగించి తొలుత వమనము చేయించవలెను. లేక మ్రంగకాయ, పెద్దగుమ్ముడు, అతిమధురము, ఈమూటిని (సమభాగములుగ) జేర్చి కాచబడినజలముచేనైనను, అతిమధురము, ఈరెంటిని కల్కముజేసి నేలగుమ్ముడిగడ్డరసమును చెరకురసమును కలిపినయీకల్కముచేనైనను త్రాగించి వమనము చేయించవలెను. ఈవమనముచేత కాసవేగమున వెడలుకఫము వెడలిన పిదప శీతవీర్యంబును మధురరసంబును కల పేయాదిక్రమమున సంసర్జనవిధి చేయనగును.(ఇచ్చట—ఉపకల్పనీయాధ్యాయమున "అథైనం సాయాహ్నే......ప్రకృతిభోజనమాగచ్ఛేత్"(సూ. అ. ౧౫. సూ. ౨౮) అని చెప్పబడిన పేయాదిక్రమసంసర్జనము, "మధురం చ క్రమం భజేత్" అని యను వదింపబడినదని యెరుంగునది.)

కఫసంబద్ధమైనపిత్తకాసమున విరేచనవిధి.

మూ. పైత్తే తనుకఫే కాసే త్రివృతాం మధురైర్యుతాం,
దద్యాత్, ఘనకఫే, తిక్తైః విరేకార్థే యుతాం భిషక్. 85

వ్యా. సూక్ష్మముగ కఫసంబంధముకల్గిన పిత్తకాసమునందును మధురద్రవ్యములతో కూడిన తెగడను విరేచనమునకై యియ్యనగును. కఫము అధికమై ఘనీభూతమైయుండు పిత్తకాసమున తిక్త ద్రవ్యములతోకూడిన తెగడను విరేచనమునకై యియ్యనగును.

విరేకానంతరము పేయాదిక్రమవిధి.

మూ. స్నిగ్ధశీత స్తనుకఫే రూక్షశీతః కఫే ఘనే,
క్రమః కార్యః; పరం భోజ్యైస్స్నేహైర్లేహైశ్చ శస్యతే. 86

వ్యా. పైజెప్పినరీతిగ విరేచనముచే కోష్ఠము శుద్ధమైనపిదప తనుకఫావస్థయందు స్నిగ్ధంబును శీతంబునైన పేయాదిక్రమంబును, కఫము ఘనముగనుండునవస్థయందు రూక్షంబును శీతంబునైన పేయాదిక్రమంబును ఆహారకాలమున నవలంబించవలెను. పేయాదిక్రమానంతరము క్రిందజెప్పబడు విధముగ భోజ్యములచేతను స్నేహములచేతను లేహములచేతను ఉపచరించుట చాల ప్రశస్తము.

పిత్తకాసహరలేహ్యయోగము లైదు.

మూ. శృఙ్గాటకం పద్మబీజం నీలీ సారాణి పిప్పలీ,
పిప్పలీముస్తయష్ట్యాహ్వద్రాక్షామూర్వామహౌషధమ్. 87
లాజాఽమృతఫలాద్రాక్షా త్వక్క్షీరీపిప్పలీ సితా,
పిప్పలీ పద్మకం ద్రాక్షా బృహత్యాశ్చ ఫలాద్రసః. 88
ఖర్జూరం పిప్పలీ వాంశీ శ్వదంష్ట్రా చేతి పఞ్చ తే,
ఘృతక్షౌద్రయుతాః లేహాః శ్లోకార్ధైః పిత్తకాసినామ్. 89

వ్యా. శృంగాటకము (సింగాణి (నామ)దుంపలు), తామరవిత్తులు, నీలికాయల రసము, పిప్పళ్లు, ఈనాల్గిటినైనను; పిప్పళ్లు, తుంగగడ్డలు, అతిమధురము, ద్రాక్షపండు, చాగపట్ట, శుంఠి, ఈయారిటినైనను; వరిపేలాలు, ఉసిరికకాయలవలుపు, ద్రాక్షపండు, వెదురుప్పు, పిప్పళ్లు, చక్కెర, ఈయారిటినైనను; పిప్పళ్లు, పద్మకము, ద్రాక్షపండు, ములకఫండ్లరసము, ఈనాల్గిటినైనను; ఖర్జూరపుకాయలు, పిప్పళ్లు, వెదురుప్పు, పల్లేరు, ఈనాల్గిటినైనను; సమభాగములుగ జేర్చి చూర్ణముచేసి నేతిని తేనెను కలిపి సేవించవలెను. ఇత్తెరంగున పైశ్లోకములలో నొక్కొక అర్ధశ్లోకమున జెప్పబడిన యైదుగణద్రవ్యములను దేనినైన సేవించినయెడ పిత్తకాసములు శమించును.

పిత్తకాసమున శర్కరాదిలేహ్యము.

మూ. శర్కరాచన్దనద్రాక్షామధుధాత్రీఫలోత్పలైః,
పైత్తే సముస్తమరిచస్సకఫే సఘృతోఽనిలే. 90

వ్యా. చక్కెర, చందనము, ద్రాక్షపండు, ఉసిరికకాయలబెరడు, నల్లకలువలు, వీని చూర్ణముచేసి తేనెలో కలిపి పిత్తకాసమున లేహము నిప్పింపనగును. మరియు నీ చూర్ణయోగమున తుంగగడ్డలను మిరియాలను కూడ చేర్చి చూర్ణముచేసి తేనెలో కలిపి కఫముతోకూడిన పిత్తకాసమున నుపయోగించునది. ఆయోగమునే వాతానుబంధమైనపిత్తకాసమున నేతిలో కలిపి సేవించవలెను.

మృద్వీకాదిలేహ్యము.

మూ. మృద్వీకాఽర్ధశతం త్రింశత్పిప్పలీః శర్కరాపలం,
లేహయేన్మధునా గోర్వా క్షీరపంచ శకృద్రసమ్. 91

వ్యా. ఏబదిద్రాక్షపండ్లును, ముప్పదిపిప్పళ్లును, ఒకపలము చక్కెరయు, వీని నొకటిగ నూరి తేనెలో కలిపి పిత్తకాసమున సేవించునది. లేక ఆవుపేడరసమును తేనెలో కలిపి నాకించి అన్నమునకు బదులు ఆవుపాలనే యాహారము చేయనగును.

(ఇచ్చట "గోర్వాక్షీరపంచశకృద్రసం" అనుచోట "గోః క్షీరపమితి—క్షీరమాత్రాశినమ్" అని చక్రపాణిదత్తవ్యాఖ్యానమున నున్నది. ఈవ్యాఖ్య ననుసరించియే పైనివివరింపబడినది. కొన్ని పాతముద్రణప్రతులయందు"గోర్వా క్షీరపస్య శకృద్రసమ్" అని యున్నది. వాగ్భటాచార్యులును 'క్షీరపస్య' అనుపాఠమునే చెప్పిరి. ఈపాఠము ననుసరించి సర్వాంగసుందరవ్యాఖ్యలో "గోర్వా వత్సస్య క్షీరపస్య—క్షీరవృత్తేః, శకృద్రసం మధునా లిహేత్." (అ. హృ. చి. అ. 3. 30. శ్లోకవ్యాఖ్య). ఈవ్యాఖ్యననుసరించి పాలుద్రాగుచుండు ఆవుదూడపేడరసమును తేనెలో కలిపి యుపయోగించవలెనని తెలిసెడి.)

కాసహరలేహ్యము.

మూ. త్వగేలావ్యోషమృద్వీకాపిప్పలీమూలపౌష్కరైః,
లాజాముస్తశటీరాస్నాధాత్రీఫలవిభీతకైః. 92
శర్కరాక్షౌద్రసర్పిర్భిః లేహః కాసవినాశనః,
శ్వాసం హిక్కాం క్షయం చైవ హృద్రోగం చ ప్రణాశయేత్.

వ్యా. లవంగపుపట్ట, ఏలకులు, త్రికటుకములు, ద్రాక్షపండు, మోడి, పుష్కరమూలము, వరిపేలాలు, తుంగగడ్డలు, కచోరములు, సన్నరాష్ట్రము, ఉసిరికకాయలు, తానికాయలు, పంచదార, తేనె, ఆవునెయ్యి, వీని సమభాగములుగగూర్చి చేయబడిన లేహము కాసమును హరించును. మరియు హిక్కాశ్వాసములను ధాతుక్షయమును హృద్రోగమును కూడ హరించును.

కాసహరపిప్పల్యాదిలేహము.

మూ. పిప్పల్యామలకం ద్రాక్షాం లాక్షాం లాజాం సితోపలాం,
క్షీరే పక్త్వా ఘనం శీతం లిహ్యాత్ క్షౌద్రాష్టభాగికమ్. 94

వ్యా. పిప్పళ్లు, ఉసిరికకాయలబెరడు, ద్రాక్షపండు, లక్క, వరిపేలాలు, శిలాకల్కండ, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణము జేసి ఆవుపాలలో నుడికించి లేహపక్వముగ ముద్దయై చల్లారినపిదప లేహమునకు నెనిమిదవవంతు తేనె కలిపి సేవించినచో పిత్తకాసము హరించును.

పిత్తకాసహరవిదార్యాదిరసపానము.

మూ. విదారీక్షుమృణాళానాం రసాః క్షీరం సితోపలాం,
పిబేద్వా మధుసంయుక్తం పిత్తకాసహరం పరమ్. 95

వ్యా. నేలగుమ్మడురసము, చెరకురసము, తామరకాడలరసము, ఆవుపాలు, ఈ ద్రవములను సమభాగముల్గ గూర్చి, అందు శిలాకల్కండపొడిని తేనెను కలిపి త్రాగినయెడ పిత్తకాసమును హరించును.

కఫాధికపిత్తకాసమున నాహారాదులు.

మూ. మధురైః జాఙ్గలరసైః శ్యామాకయవకోద్రవాః,
ముద్గాదియూషైః, శాకైశ్చ తిక్తకైర్మాత్రయా హితాః. 96
ఘనశ్లేష్మణి లేహాశ్చ (స్తు) తిక్తకా మధుసంయుతాః,

వ్యా. మిక్కిలి కఫముతోకూడి కఫము ఘనీభవించియుండు పిత్తకాసమునందు మధురముగనుండు జాంగలజంతుమాంసరసముతోనైనను, పెసలు మున్నగువానితో సిద్ధము చేయబడిన యూషములతోనైనను, చేదుగనుండు ఆకుకూరలతోనైనను, చామలయొక్కయు యవలయొక్కయు కొఱ్ఱలయొక్కయు అన్నమును జేర్చి మితమైన పరిమాణము భుజించుట పిత్తకాసమున చాలహితకరము. మరియు తిక్తరసము కలద్రవ్యములతో జేయబడిన లేహ్యపదార్థములను తేనెకూర్చి యుపయోగించుటయు హితకరము.

కఫము స్వల్పముగనుండు పిత్తకాసమున పథ్యాన్నపానములు.

మూ. శాలయస్స్నిగ్ధైః తనుకఫే షష్టికాశ్చ రసాదిభిః. 97
శర్కరామ్భోఽనుపానార్థం ద్రాక్షేక్షూణాం రసాః పయః,
సర్వం చ మధురం శీతం అవిదాహి ప్రశస్యతే. 98

వ్యా. కఫము స్వల్పముగనుండు పిత్తకాసమునందు రాజనంపుబియ్యము చేనైనను, అరువదినాళ్ల సంబావులబియ్యము చేనైనను స్నిగ్ధమైన యన్నమును మాంసరసములతో గూర్చి భుజించుట హితకరము, అనుపానమునకు శర్కరపానకమునైనను, ద్రాక్షపండ్ల

రసముసైనను, చెరకురసముసైనను, పాలనైన నుపయోగింపనగును. మరియు మధురసంబును, గుణవీర్యములచే శీతంబును, మంటబుట్టించకుండునదియునగు నన్నపానములన్నియు పిత్తకాసములయందు హితములుగనుండును.

పిత్తకాసమున కాకోల్యాది సిద్ధమాంసరసాదిపానము.

మూ. కాకోలీ బృహతీ మేదా యుగ్మైః సవృషనాగరైః,
పిత్తకాసే రసాః క్షీరం యూషాంశ్చాఽప్యుపకల్పయేత్　99

వ్యా. కాకోళి, క్షీరకాకోళి, వాకుడు, ములక, మేద, మహామేద, అడ్డసరము, శుంఠి, వీనిని చేర్చి సిద్ధముచేయబడిన మాంసరసములను పాలను యూషములను పిత్తకాసమునందు పానాదుల కుపయోగింపనగు. (ఇచ్చట 'యుగ్మైః' అనుపదము "ద్వన్ద్వాన్తే శ్రూయమాణం పదం ప్రత్యేకమనుసంబధ్యతే" అనున్యాయము ననుసరించి కాకోలి మున్నగుపదములతో ప్రత్యేక మన్వయించుటచే పైయర్థము లభించును.)

పిత్తకాసమున క్షీరపానవిధి.

మూ. శరాదిపఞ్చమూలస్య పిప్పలీద్రాక్షయో స్తథా,
కషాయేణ శృతం క్షీరం పిబేత్సమధుశర్కరమ్.　100

వ్యా. తృణపంచమూలములు (కుశదర్భ, రెల్లుదర్భ, కాకివెదురు, దర్భ, చెరుకు, ఈయైదిటివేళ్లు), పిప్పళ్లు, ద్రాక్షపండు, వీనిని సమభాగములుగ గ్రహించి నాలుగింత నీళ్లు బోసి నాల్గవపాలు మిగుల కషాయము కాచి, అందు (సమభాగముగ) ఆవుపాలు బోసి క్షీరపాకవిధిప్రకారము పక్వముచేసి యాక్షీరము చల్లారినపిదప తేనెను చక్కెరనుజేర్చి పిత్తకాసమున త్రాగవలెను. మరియు వాగ్భటాచార్యులు—"సాధితాం తేన పేయాం వా సుశీతాం మధునాన్వితాం" (అ. హృ. చి. అ. 3) అని చెప్పిరి. కావున పైజెప్పిన తృణపంచమూలాది ద్రవ్యములచే సిద్ధమైన కషాయమును చేర్చి సిద్ధము చేయబడిన పేయను గూడ నుపయోగింపదగునని యెరుంగునది.

పిత్తకాసమున స్థిరాదిసిద్ధక్షీరపానము.

మూ. స్థిరా సితాపృశ్నిపర్ణీ శ్రావణీబృహతీయుగైః,
జీవకర్షభకాకోలీ తామలక్యృద్ధిజీరకైః.　101
శృతం పయః పిబేత్కాసీ జ్వరీ దాహీ క్షతక్షయీ,

వ్యా. ముయ్యాకుపొన్న, చక్కెర, కోలపొన్న, బోడతరము, ములక, వాకుడు, జీవకము, ఋషభకము, కాకోళి, నేలయుసిరిక, బుద్ధి, జీలకర, వీనిని సమభాగములుగ

జేర్చి క్షీరపాకవిధిప్రకారము పక్వముచేయబడిన క్షీరమును త్రాగినచో కాసంబును, జ్వరంబును, తాపంబును, ఉరఃక్షతమున గల్గిన క్షయంబును శమించును.

ఇచ్చట "ద్రవ్యాదష్టగుణం క్షీరం క్షీరాత్తోయం చతుర్గుణమ్, క్షీరావశేషః కర్తవ్యః క్షీరపాకే త్వయం విధిః." అను పరిభాషాప్రకారము పైజెప్పబడిన ముయ్యాకుపొన్న మున్నగు ద్రవ్యములను సమభాగములుగ జేర్చి దానికి నెనిమిదింతలు ఆవుపాలను, పాలకు నాల్గింతలు జలమును జేర్చి పాలు మాత్రము మిగులునట్లు కాచి త్రాగవలెను. క్షీరపాకవిధిస్థలములయందెల్ల నీవిధానమునే యతిదేశించునది.

పిత్తకాసహర సర్పిర్గుడము.

మూ. తజ్జం వా సాధయేత్సర్పిః సక్షీరేక్షురసం భిషక్. 102
జీవకాద్యైః మధురకైః ఫలైశ్చాభిషుకాదిభిః,
కల్కైస్త్రికార్షికైః సిద్ధే పూతశీతే ప్రదాపయేత్. 103
శర్కరాపిప్పలీచూర్ణం త్వక్క్షీర్యా మరిచస్య చ,
శృఙ్గాటకస్య చావాప్య క్షౌద్రగర్భాన్ పలోన్మితాన్. 104
గుడాన్ గోధూమచూర్ణేన కృత్వా ఖాదేత్ హితాఽశనః,
శుక్రాఽసృగ్దోషశోషేషు కాసే క్షీణక్షతేషు చ. 105

వ్యా, పైజెప్పిన యోగప్రకారము ముయ్యాకుపొన్న మున్నగు ద్రవ్యముల జేర్చి పక్వముచేయబడిన క్షీరమును తోడుబెట్టి దానిని చిలికి యావెన్నచేసైన నేతియందు పాలను చెరకురసమును (రెండును సమముగచేరి ఘృతమునకు నాల్గింతలుగ నుండునట్లు) జేర్చి, అందు జీవనీయగణమున జెప్పబడిన జీవకాదిద్రవ్యముల పదిటిని, అభిషుకాది మధురఫలముల నాల్గిటిని ప్రత్యేకము మూడేసికర్షములవంతున కల్కముజేసి యాకల్కమును జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి సిద్ధమైనపిదప వడగట్టి చల్లారినపిదప, చక్కెర, పిప్పలిచూర్ణము, వెదురుప్పు, మిరియాలచూర్ణము, సింగాణిదుంపల చూర్ణమును, వీనిని నెయ్యి ముద్దయగునంతపరిమితిని కలిపి, తేనెను గోధుమపిండిని కలిపి, ఒక్కొక పలమువంతున గుడకములు చేసి యుపయోగించునది.

పైజెప్పిన గుడకములను సేవించుచు పథ్యముగ నాహారముల జేయుచున్నచో శుక్రదోషంబులును, ఆర్తవరక్తదోషంబులును, కాసంబులును, క్షతక్షీణంబును శమించును. (ఇది సర్పిర్గుడము.)

ఇచ్చట "జీవకాద్యైః మధురకైః ఫలైశ్చాభిషుకాదిభిః" అనుచోట జీవనీయ గణమున జెప్పబడిన జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోలి, క్షీరకాకోలి,

పిల్లపెసర, కారుమినుము, పాలకూర (మనుబాల), అతిమధురము అనుపద్రవ్యములును; 'వాతామాఽభిషు కాక్షోటమకూలకనికోచకాః'' (సూ. అ. ౨౭ శ్లో. ౧౫౫) అని నిర్దేశించబడిన అభిషుక, (పిస్తాపప్పు), అక్షోట (అక్రోడు), మకూలక, (అక్రోడుభేదము), నికోచకము, అను మధురఫలములు నాల్గును గ్రహింపనగును. జీవనీయగణము ''జీవకర్షభకౌ...జీవనీయాని భవన్తి'' (సూ. అ. ౪ సూ. ౨౮) అని చెప్పబడినది.

పిత్తకాసమున శర్కరాదిస్వరసపానము.

మూ. శర్కరానాగరోదీచ్యం కణ్టకారీం శటీం సమాం,
　　పిష్ట్వా రసం పిబేత్పూతం వస్త్రేణ ఘృతమూర్ఛితమ్. 106

వ్యా. చక్కెర, తుంగగడ్డలు, శుంఠి, కురువేరు, వాకుడు, కచోరములు, వీనిని సమభాగములుగ గూర్చి నీళ్లుబోసి నూరి కల్కముజేసి వస్త్రగళితముజేసి యాకల్కరసమున నేతిని కలిపి త్రాగినచో పిత్తకాసము శమించును.

పిత్తకాసహరఘృతము.

మూ. మహిష్యజాఽవిగోక్షీరధాత్రీఫలరసై (శ్శృ)తైః)స్సమైః,
　　సర్పిస్సిద్ధం పిబేద్యుక్త్యా పిత్తకాసనిబర్హణమ్ 107

(ఇతి పిత్తకాసచికిత్సా.)

వ్యా. ఎనుముపాలు, మేకపాలు, గొఱ్ఱెపాలు, ఉసిరికపండ్లరసము, ఆవునెయ్యి, వీనిని సమభాగములుగ గూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి అగ్నిబలాద్యనుసారముగ త్రాగినయెడ పిత్తకాసము నివర్తించును. (''పైత్తికే సకఫే కాసే'' అని యుపక్రమించి ఇంతదనుక పైత్తికకాసచికిత్స పూర్తిగ జెప్పబడినది).

కఫజకాసచికిత్సాక్రమము, అందు శోధనవిధి.

మూ. బలినం వమనైరాదౌ శోధితం కఫకాసినం,
　　యవాన్నైః కటురూక్షోష్ణైః కఫఘ్నైశ్చాప్యుపాచరేత్. 108

వ్యా. కఫముచే గల్గిన కాసరోగము కలవాడు శరీరము చక్కగనున్నచో వానికి తొలుత విధ్యుక్తప్రకారము శోధకచికిత్స జేసినపిదప చక్కగ శుద్ధకోష్ఠునిగ నెరింగి యవాన్నములచేతను కటు-రూక్ష-ఉష్ణగుణంబులును కఫహరంబులును నగు నాహారాదుల చేతను నుపచారముల చేయనగును.

కఫజకాసమున యూషములు.

మూ. పిప్పలీక్షారకైర్యూషైః కౌలుత్థైర్మూలకస్య చ,
లఘూన్యన్నాని భుఞ్జీత రసైర్వా కటుకాన్వితైః. 109
ధాన్వబైలరసైః స్నేహైః తిలసర్షపబిల్వజైః,

వ్యా. పిప్పళ్లు, యవక్షారము, వీనిని చేర్చి సంస్కరింపబడిన ఉలవకట్టుతోనైనను ముల్లంగిని చేర్చి సిద్ధముచేయబడిన యూషములతోనైనను, కారమును జేర్చి పక్వము జేయబడిన మాంసరసములతోనైనను, తేలికగ జీర్ణమగునన్నముల భుజింపనగును. మరియు జాంగలజంతువులయొక్కయు బొరియలలో నివసించు ఉడుము మొదలగు జంతువులయొక్కయు మాంసరసములను నువ్వులనూనెచేనైనను ఆవనూనెచేనైనను మారేడుగింజల నూనెచేనైనను సంస్కరించి, యామాంసరసములతో లఘ్వాహారమును జేయనగును.

కఫజకాసమునందు పానీయములు.

మూ. మధ్వమ్లాష్ణామ్బుతక్రం వా మద్యం వా నిగదం పిబేత్. 110
పౌష్కరారగ్వధం మూలం పటోలం త్రైర్నిశాస్థితం,
జలం మధుయుతం పేయం కాలేష్వన్నస్య వా త్రిషు. 111

వ్యా. లేనెను పులుపురసమును చేర్చబడినవేడినీళ్లనైనను మజ్జిగనైనను నిర్దుష్టమైన మద్యమునైనను త్రాగనగును. మరియు పుష్కరమూలమును రేలవేరును, చేదుపొట్లను, నలుగగొట్టి నీళ్లలో వేసి రాత్రియంతయు నాననిచ్చి ఉదయమున నాజలమును వడగట్టి యందు కొంచెముగ తేనెను కలిపి భుజించునపుడు ఆదియందును మధ్యకాలమునను అంతమునందును త్రాగవలెను.(ఇచ్చట సామాన్యపరిభాషచేత క్వాథమునకు నాలుగింతలు జలముజేర్చి నాల్గవపాలుమిగుల కషాయము కాచవలెను.)

కఫకాసహరకట్ఫలాదికషాయము.

మూ. కట్ఫలం కత్తృణం భార్గీం ముస్తం ధాన్యం వచాఽభయే,
శుణ్ఠీ పర్పటకం శృఙ్గీ సురాహ్వాం చ శృతం జలే. 112
మధుహిఙ్గుయుతం పేయం కాసే వాతకఫాత్మకే,
కణ్ఠరోగే ముఖే శూనే శ్వాసహిక్కాజ్వరేషు చ. 113

వ్యా. కాయఫలము, (టేకుమ్రానికాయలు), కామంచిగడ్డి, గంటుభారంగి, తుంగగడ్డలు, దనియాలు, వస, కరకకాయలు, శుంఠి, పర్పాటకము, కర్కాటకశృంగి, దేవదారుచెక్క, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి నలుగగొట్టి జలమున జేర్చి నాల్గవ పాలు మిగులకషాయముగాచి వడగట్టి అందు తేనెను ఇంగువపొడిని కలిపి వాతకఫముచే గల్గినకాసమునందు త్రాగనగును. మరియు కంఠరోగమునందును, ముఖమునకల్గినవాపునందును, హిక్కా-శ్వాసములయందును, జ్వరమునందును, పైజెప్పినకషాయమును త్రాగనగును.

కఫకాసహరపాఠాదిస్వరసము.

మూ. పాఠాం శుణ్ఠీం శటీం మూర్వాం గవాక్షీం ముస్తపిప్పలీం,
పిష్ట్వా ఘర్మాఽమ్బునా హిఙ్గుసైన్ధవాభ్యాం యుతాం పిబేత్. 114

వ్యా. చిరుబొద్ది, శుంఠి, కచోరములు, చాగ, పిన్నపాపర, తుంగగడ్డలు, పిప్పళ్లు వీనిని సమభాగములుగ జేర్చి వేడినీళ్లు బోసి నూరి వడగట్టి యాస్వరసమున ఇంగువను సైంధవలవణమును కొద్దిగ జేర్చి కఫకాసమున త్రాగవలెను.

నాగరాదిస్వరసము.

మూ. నాగరాఽతివిషే ముస్తం శృఙ్గీ కర్కటకస్య చ,
హరీతకీం శటీం చైవ తేనైవ విధినా పిబేత్. 115

వ్యా. శుంఠి, అతివస, తుంగగడ్డలు, కర్కాటకశృంగి, కరకకాయలబెరడు, కచోరములు, వీనిని సమభాగములుగ జేర్చి పైయోగమున జెప్పిన ప్రకారము (వేడినీళ్లు, బోసి నూరి వడగట్టి ఇంగువను సైంధవలవణమును జేర్చి) త్రాగనగును.

కఫజకాసహరకులుత్థకషాయము.

మూ. తైలభృష్టం చ పిప్పల్యాః కల్కాఽక్షం ససితోపలం,
పిబేద్వా శ్లేష్మకాసఘ్నం కులుత్థరససంయుతమ్. 116

వ్యా. పిప్పళ్లను నూనెలో వేయించి చూర్ణముచేసి యులవకషాయముననొకకర్ష పరిమితమును చేర్చి శీనాకల్కండచూర్ణమును కూడ కలిపి త్రాగినయెడ కఫజకాసమును హరించును.

కఫజకాసహరకాసమర్దాదిస్వరసము.

మూ. కాసమర్దాఽశ్వవిట్ భృఙ్గరాజవార్తాకజో రసః,
సక్షౌద్రః కఫకాసఘ్నః సురసస్యాసితస్య చ, 117

వ్యా. కసివెంద, గుజ్జుపుపేడ, గుంటకలగర,ములక, నల్లతులసి, వీనిని నలుగ దంచి స్వరసముదీసి యందు తేనె కలిపి త్రాగిన కఫజకాసము హరించును.

వాతానుబంధకఫజకాసహరదేవదార్వ్యాదిలేహ్యయోగములు.

మూ. దేవదారు శటీ రాస్నా కర్కటాఖ్యా దురాలభా,
పిప్పలీ నాగరం ముస్తం పథ్యాధాత్రీసితోపలాః. 118
మధుతైలయుతావేతౌ లేహౌ వాతానుగే కఫే,

వ్యా. దేవదారుచెక్క, గంధకచోరములు, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, దూలగొండి, వీనిని సమభాగములుగ జేర్చి చూర్ణముజేసియైనను; పిప్పళ్లు, శుంఠి, తుంగ గడ్డలు, కరకకాయబెరడు, ఉసిరికకాయలబెరడు, శీనాకల్కండ, వీనిని సమభాగములుగగూర్చి చూర్ణముచేసియైనను; అందు తేనెను నూనెను కలిపి నాకినయెడ వాతము అనుబంధముగనుండుకఫమునకల్గినకాసము నివర్తించును. (ఇచ్చట రెండుశ్లోకార్ధములచే జెప్పబడినద్రవ్యములు రెండుయోగములు.)

కఫజకాసహరపిప్పల్యాదిచూర్ణయోగములు.

మూ. పిప్పలీ పిప్పలీమూలం చిత్రకో హస్తిపిప్పలీ. 119
పథ్యా తామలకీ ధాత్రీ భద్రముస్తా చ పిప్పలీ,
దేవదార్వభయా ముస్తం పిప్పలీవిశ్వభేషజమ్. 120
విశాలా పిప్పలీ ముస్తం త్రివృతా చేతి లేహయేత్,
చతురో మధునా లేహాన్ కఫకాసహరాన్ భిషక్. 121

వ్యా. పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, ఏనుగుపిప్పళ్లు; (ఇది యొకయోగము) కరకకాయలబెరడు, నేలయుసిరిక, ఉసిరికకాయలబెరడు; భద్రముస్తలు; (ఇది రెండవ యోగము), దేవదారుచెక్క, కరకకాయలబెరడు, తుంగగడ్డలు, పిప్పళ్లు, శుంఠి; (ఇది మూడవయోగము), పెదపాపర, పిప్పళ్లు, తుంగగడ్డలు, తెగడ, (ఇది నాల్గవయోగము), ఈనాల్గుయోగములయందు జెప్పబడినద్రవ్యములను సమభాగములుగ వేరువేరుగ గూర్చి చూర్ణములుజేసి తేనెలో కలిపి నాకినయెడ కఫజకాసమును హరించును.

వాతకఫకాసహరసౌవర్చలాదిచూర్ణము.

మూ. సౌవర్చలాఽభయాధాత్రీపిప్పలీక్షారనాగరం,
చూర్ణితం సర్పిషా వాతకఫకాసహరం పిబేత్. 122

వ్యా. సౌవర్చలలవణము కరకకాయలబెరడు, ఉసిరికకాయలబెరడు, పిప్పళ్లు, యవక్షారము, శుంఠి, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి నేతిలోఁ కలిపి సేవించినయెడ వాతకఫకాసమును హరించును.

వాతకఫకాసాదులకు దశమూలాదిఘృతము.

మూ. దశమూలాఢకే ప్రస్థం ఘృతస్యాఽక్షసమైః పచేత్,
పుష్కరాహ్వాశటీబిల్వసురసవ్యోషహిఙ్గుభిః. 123
పేయానుపానం తత్పేయం కాసే వాతకఫాత్మకే,
శ్వాసరోగేషు సర్వేషు కఫవాతాత్మకేషు చ 124
(ఇతి దశమూలాద్యం ఘృతమ్.)

వ్యా. ఆఢక (నాల్గుప్రస్థముల) పరిమితమైన దశమూలకషాయమున నొకప్రస్థ (పదునారుపలముల) పరిమితమగు ఆవునెయ్యి చేర్చి, అందు పుష్కరమూలము, కంధకచోరములు, బిల్వవేరు, తులసివేరు, త్రికటుకములు (శుంఠి-పిప్పలి-మిరియాలు), ఇంగువ, వీనిని ప్రత్యేక మొక్కొకకర్షమువంతునచేర్చి చూర్ణముచేసి కలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యీఘృతమును వాతకఫజకాసమునందు (అగ్నిబలాద్యనుసారముగ) ప్రతిదినంబును పేయానుపానముతోఁ సేవించునది. మరియు కఫవాతముచే జనించిన శ్వాసరోగము లన్నిటియందు నీఘృతమును సేవింపదగు.

ఇచ్చట దశమూలములు—మారేడు, దుండిగము, గుమ్మడి, కలిగొట్టు, తక్కెల, ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు, ఇవి. ఈపదింటివేళ్లను చేరినసముదాయము నొకఆఢకపరిమితమును నలియఁగొట్టి నాలుగాఢకములనీళ్లలోఁ జేర్చి చతుర్థాంశము మిగులునట్లు క్వాథముచేసినచో "క్వాథః క్వాథ్యసమో మతః" అనుపరిభాషాఽనుసారము క్వాథ్యమునకుసమముగ నొకఆఢకము క్వాథమేర్పడును. ఆక్వాథమున ప్రస్థపరిమితమైన ఘృతమునుచేర్చినచో క్వాథము ఘృతమునకు చతుర్గుణమగును. అందు పుష్కరమూలాదికల్కద్రవ్యములను ప్రత్యేకము కర్షమువంతున క్వాథమున నూరి కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయనగును. ఘృతపాకవిధులయందెల్ల సామాన్యముగ నిదేప్రక్రియ ననుసరింపవలెను.

సర్వకాసాదులయందును కంటకారీఘృతము.

మూ. సమూలఫలపత్రాయాః కణ్టకార్యా రసాఢకే,
ఘృతప్రస్థం బలావ్యోషవిడఙ్గశటిచిత్రకైః. 125

సౌవర్చలయవక్షారపిప్పలీమూలపౌష్కరైః,
వృశ్చీరబృహతీపథ్యాయవానీదాడిమర్ధిభిః. 126
ద్రాక్షాపునర్నవాచవ్యదురాలభ్యామ్లవేతసైః,
శృఙ్గీతామలకీభార్గీరాస్నాగోక్షురకైః పచేత్. 127
కల్కైః తత్సర్వకాసేషు హిక్కాశ్వాసేషు శస్యతే,
కణ్టకారీఘృతం హ్యేతత్ కఫవ్యాధినిషూదనమ్. 128

(ఇతి కణ్టకారీఘృతమ్.)

వ్యా. వాకుడుచెట్లను సమూలముగ (వేళ్లు కాయలు ఆకులు మున్నగువానితో గూడ) గ్రహించి దంచి రసముతీసి యాస్వరసము ఒకఆఢకముపరిమితమున నొకప్రస్థము ఆవునేతిని కలిపి, అందు చిట్టాముట్టివేరు, త్రికటుకములు, వాయువిడంగములు, గంధకచోరములు, చిత్రమూలము,సౌవర్చలలవణము,యవక్షారము, పిప్పలీమూలము(మోడి), పుష్కరమూలము, వృశ్చీరము (తెల్లగలిజేరు), పెద్దములక, కరకకాయలబెరడు, ఓమము, దానిమ్మబెరడు, ఋద్ధి, ద్రాక్షపండు, ఎఱ్ఱగలిజేరు, చవ్యము, దూలగొండి, అమ్లవేతసము, కర్కాటకశృంగి, నేలయుసిరిక, గంటుభారంగి, సన్నరాష్ట్రము, పల్లేరువేళ్లు, వీనినన్నిటిని సమభాగములుగజేర్చి ఘృతమునకు నాల్గవవంతు(నాల్గుపలములు)అగునట్లు చేర్చి కల్కము చేసి కలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి యుంచుకొనునది. ఈఘృతమును అగ్నిబలాద్యనుసారముగ సేవించినయెడ కాసములనన్నిటిని హిక్కాశ్వాసముల నన్నింటిని హరించును. ఇయ్యది కఫవ్యాధిహరమైన కంటకార్యాది ఘృతమని ప్రశస్తిజెందినది. (ఇచ్చట సామాన్యపరిభాషచేత బలాదిసముదాయకల్కము ప్రస్థపరిమితమైన ఘృతమునకు నాలవవంతు నాల్గుపలము లుండవలెను. వాకుడుస్వరసము వలనుపడనియెడల ఆఢకపరిమితమైన వాకుడును సమూలముగ గ్రహించి చిదుకగొట్టి నాలుగాఢకములు నీళ్లుబోసి యాఢకశేషముగ కాచినకషాయమును జేర్పనగును.)

కఫజకాస-హిక్కా-శ్వాసములకు కులుత్థాదిఘృతము.

మూ. కులుత్థరసయుక్తం వా పఞ్చకోలశృతం ఘృతం,
పాయయేత్కఫజే కాసే హిక్కాశ్వాసే చ శస్యతే. 129

(ఇతి కులుత్థాదిఘృతమ్.)

వ్యా. ఉలవచెట్లను పైజెప్పినరీతిగ సమూలముగ్రహించి రసముదీసి యారసమునకు నాల్గవపాలు ఘృతమును, ఘృతమునకు నాల్గవపాలు పంచకోలములకల్కమును జేర్చి

ఘృతమును పక్వముజేసి కఫముచే గల్గిన కాసమునందును హిక్కాశ్వాసములయందును సేవించుట చాల ప్రశస్తము. (పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, ఇవి పంచకోలములు.)

కఫజకాసమున ధూమపానవిధి.

మూ. ధూమాంస్తానేవ దద్యాచ్చ యే ప్రోక్తా వాతకాసినాం,
కోశాతకీఫలాన్మధ్యం పిబేద్వా సమనశ్శిలమ్. 130

వ్యా. వాతకాసచికిత్సితమున "మనశ్శిలాలమధుక......ధూమః కాసవినాశనః" (శ్లో. ౬౯. ౭౫) అని చెప్పబడిన ధూమపానయోగములను కఫజకాసమునందును ఉపయోగించనగును. మరియు చేదుబీరకాయ నడుమనుండుగుంజును మణిశిలను జేర్చి విధ్యుక్తప్రకారము ధూమపానము చేయదగును.

కఫకాసమున నుపద్రవమైన తమకశ్వాసచికిత్స.

మూ. తమకః కఫకాసే తు స్యాచ్చేత్ పిత్తాఽనుబన్ధజః,
పిత్తకాసక్రియాం తత్ర యథాఽవస్థం ప్రయోజయేత్. 131

వ్యా. కఫమున జనించినకాసమున పిత్తము ననుబంధముగ జేసి తమకశ్వాసము (ఉపద్రవరూపముగ) సంభవించినయెడ నాయాయవస్థావిశేషమునకు దగినట్లు పిత్తకాసమునకు జెప్పినచికిత్సను జేయనగు.

వాతాద్యనుబంధకాసచికిత్స.

మూ. వాతే కఫానుబన్ధే తు కుర్యాత్కఫహరీం క్రియాం,
పిత్తానుబన్ధయోర్వాతకఫయోః పిత్తనాశినీమ్. 132

వ్యా. కాసరోగమున కఫము వాతమున కనుబంధముగ నధికముగ నున్నచో కఫకాసహరమగు చికిత్సను చేయనగును. వాతకఫములు పిత్తమున కనుబంధములుగ నున్నయెడ (పిత్తము ప్రధానముకావున) పిత్తకాసహరచికిత్సను జేయనగును.

వాతశ్లేష్మకాసచికిత్స.

మూ. ఆర్ద్రే విరూక్షణం శుష్కే స్నిగ్ధం వాతకఫాత్మకే,
కాసేఽన్నపానం కఫజే సపిత్తే తిక్తసంయుతమ్. 133

(ఇతి కఫజకాసచికిత్సా.)

వ్యా. వాతకఫములచే గల్గినకాసమునందు ఆర్ద్రముగ (కొంచెము కఫముతోగూడి)

కాసము వెడలుచున్నయెడ రూక్షములగు నౌషధ-అన్న-పానాదులు హితకరములు. కాసము శుష్కముగ(పొడిదగ్గు) వెడలుచున్నయెడ స్నిగ్ధంబులగు నౌషధాన్నపానములు హితములు. పిత్తముతోగూడిన కఫకాసమున తిక్తరసముతోగూడిన యన్నపానాదులు హితకరములు. (ఇత్తెరంగున "బలినంవస్రై రాదౌ" అని యుపక్రమించి యింతదనుక కఫజ కాసచికిత్సితము సక్రమముగ జెప్పబడినది.)

క్షతజకాసచికిత్స.

మూ. కాసమాత్యయికం మత్వా క్షతజం త్వరయా జయేత్,
మధురైర్జీవనీయైశ్చ బలమాంసవివర్ధనైః. 134

వ్యా. క్షతజకాసము మిక్కిలి యపాయకరము, కావున దానిని చక్కగ నెరింగి మధురంబులును జీవనీయంబులును శరీరమున బలమాంసముల వృద్ధినందించునవియు నగు నౌషధాహారాదులచే నతిశీఘ్రముగ చికిత్సజేసి శమింపజేయవలెను.

క్షతజకాసమునకు పిప్పల్యాదిలేహము.

మూ. పిప్పలీమధుకం పిష్టం కార్షికం ససితోపలం,
ప్రాస్థికం గవ్యమాజం చ క్షీరమిక్షురసస్తథా. 135
యవగోధూమమృద్వీకాచూర్ణమామలకాద్రసః,
తైలం చ ప్రసృతాంశాని తత్సర్వం మృదునాఽగ్నినా. 136
పచేల్లేహం ఘృతక్షౌద్రయుక్తః స క్షతకాసహా,
శ్వాసహృద్రోగకార్శ్యేషు హితో వృద్ధేఽల్పరేతసి. 137

వ్యా. పిప్పళ్లు, అతిమధురము, శీనాకల్కండ, ఈమూడిటిచూర్ణము ప్రత్యేక మొక్కొకకర్షము; ఆవుపాలు, మేకపాలు, చెరకురసము, ఇవి యొక్కొకప్రస్థము; యవలు, గోధుమలు, ద్రాక్షపండు, వీనిచూర్ణంబులును, ఉసిరికకాయలస్వరసంబును, నువ్వులనూనెయు ప్రత్యేకము రెండేసిపలములు, వీనినన్నిటి నొకటిగ జేర్చి మృదువైన యగ్నిచే లేహపాకముగ పక్వముచేసి, యందు ఆవునేతిని తేనెను కలిపి సేవించినయెడ కాసశ్వాసములను హరించును. హృద్రోగమునందును, శరీరము కృశించినప్పుడును, వృద్ధులకును, రేతస్సు మిక్కిలిస్వల్పముగనున్నపుడును ఇయ్యది చాల హితముగ నుండును.

క్షతజకాస సామాన్యచికిత్స.

మూ. క్షతకాసాఽభిభూతానాం వృత్తిస్స్యాత్ పిత్తకాసికీ,
క్షీరసర్పిర్మధుప్రాయా సంసర్గే తు విశేషణమ్. 138

వ్యా. క్షతజకాసముచే పీడింపబడినవారికి పిత్తకాసమునకు చెప్పినచికిత్సనే జేయనగును. అందును క్షీరంబును ఘృతంబును మధురంబును అధికముగ చికిత్స విశేషముగ జేయనగును. వాతపిత్తాదిసంసర్గము కల్గియున్న క్షతజకాసమునందు ఈక్రిందచెప్పబడు క్రమము ననుసరించి చికిత్సచేయనగును. (ఇచ్చట 'వృత్తిః' అన చికిత్సయని యర్థము.)

క్షయకాసమునందవస్థానుసారముగ చికిత్సావిధి.

మూ. వాతపిత్తార్దితేఽభ్యఙ్గః గాత్రభేదే ఘృతైర్హితః,
తైలైర్వాతహరైర్రోగఘ్నైః పీడ్యమానే చ వాయునా. 139
హృత్పార్శ్వార్తిషు పానం స్యాత్ జీవనీయస్య సర్పిషః,

వ్యా. క్షతజకాసమునందు వాత-పిత్తములచే సంబంధము కల్గియున్నను దానంజేసి శరీరమున నొప్పికల్గియున్నను ఘృతములచే నభ్యంగనముచేయుట చాల హితకరము వాతమునకు సంబంధించినబాధలు కల్గినపుడు వాతహరములగు తైలములచే నభ్యంగనము చేయనగును. హృదయమునందును ఇరుప్రక్కలయందును నొప్పికల్గియున్నయెడ వాతరక్తచికిత్సితమున జెప్పబడు జీవనీయఘృతమును పానము జేయనగును. (ఇచ్చట వాతరక్తచికిత్సితమున "ద్వే పఞ్చమూలే వర్షాభూ......పార్శ్వశూలం క్షయంకాసం......సర్వాఙ్గైకాఙ్గరోగాశ్చ మూత్రసఙ్గం చ నాశయేత్......జీవనీయమిదం సర్పిః" (అ. ౨౯. శ్లో. ౬౧—౭౦.) అని చెప్పబడిన జీవనీయఘృతము నెరుంగునది.)

క్షతజకాసమున కృశశరీరునకు చికిత్స.

మూ. సదాహం కాసినో రక్తం ష్ఠీవతః సబలేఽనలే. 140
మాంసోచితేభ్యః క్షామేభ్యో లావాదీనాం రసా హితాః,
తృష్ణార్తానాం పయశ్ఛాగం శరమూలాదిభిశ్శృతమ్. 141

వ్యా. క్షతజకాసమునందు రొమ్మున మంటతోకూడి దగ్గినపుడు రక్తము నోటనుమియుచున్నయెడ శరీరము కృశించియున్నను జాఠరాగ్ని బలిష్ఠముగ నున్నపుడు మాంసాహారము అలవాటుగనున్నవారికి లావుకపిట్ట మున్నగుపక్షులమాంసరసములు హితకరములు. దప్పి యధికముగనున్నచో శరాదితృణపంచమూలములజేర్చి కాచబడిన మేకపాలను త్రాగించవలెను. (కుశదర్భ, రెల్లుదర్భ, కాకివెదురు, దర్భ, చెరకు ఈయైదిటివేరు మూలములు తృణపంచమూలములు.)

క్షతజకాసమున రక్తస్రావమునకు చికిత్స.

మూ. రక్తే స్రోతోభ్య ఆస్యాద్వాఽప్యాగతే క్షీరజం ఘృతం,

నస్యం పానం యవాగూర్వా శ్రాన్తే క్షామే హతానలే. 142
స్తమ్భాయామేషు మహతీం మాత్రాం వా సర్పిషః పిబేత్,
కుర్యాద్వా వాతరోగఘ్నం పిత్తరక్తావిరోధి యత్. 143

వ్యా. రొమ్ము పుండగుటవలన నాసాదిస్రోతోమార్గములనుండియైనను, నోటనుండియైనను, రక్తము బయలువెడలుచున్నయెడ పాలనుండి తీయబడిన వెన్నచే కల్గిన ఘృతమును నస్యముచేయుటయు, త్రాగుటయు హితము. మరియు బడలియున్నను, శరీరము కృశించియున్నను, జాఠరాగ్ని మందగించియున్న యవాగువులను పానముచేయనగును. శరీరము స్తంభించి బిగదీసినట్లున్నచో ఘృతమును ఒకయహోరాత్రమునకు జీర్ణమగునంత గొప్పపరిమాణముచేత త్రాగింపనగును. మరియు పిత్తమునకును రక్తమునకు విరోధముకాక వాతమును మాత్రము హరించునట్టి చికిత్స జేయనగును. (ఇచ్చట "మహతీం మాత్రాం" అన్నచోట ప్రాయికముగ యెనిమిదిపలముల ప్రమాణమును గ్రహించునది.)

క్షతజకాసమున ధూమపానవిధి.

మూ. నివృత్తే క్షతదోషే తు కఫే వృద్ధే ఉరఃక్షతే (ఉరఃశిరః),
దాల్యతే కాసినో యస్య స ధూమాన్నా పిబేదిమాన్. 144

వ్యా. రొమ్మున ఉరఃక్షతముచే కల్గినవ్రణము పైజెప్పిన చికిత్సలచే మాని కఫము వృద్ధినొంది రొమ్మునందును శిరస్సునందును పగులగొట్టినట్లు బాధ కల్గినయెడ ఆట్టి క్షతజకాసమున నీక్రింద జెప్పబడు ధూమముల పానముచేయుట హితము. (ఇచ్చట "ధూమాన్నా" అని ఛేదము.)

క్షతజకాసమున మేదాదిధూమపానము.

మూ. ద్వే మేదే మధుకం ద్వే చ బలే తైః క్షౌమలక్తకైః,
వర్తిర్తైర్ధూమమాపీయ జీవనీయఘృతం పిబేత్. 145

వ్యా. మేద, మహామేద, అతిమధురము, చిట్టాముట్టి, పేరాముట్టి, లక్క- వీనిని నీళ్లుపోసి మెత్తగ నూరి తెల్లని పట్టుగుడ్డకు పూసి వత్తినిచేసి యెండించి నేతిలో తడిపి విధ్యుక్తప్రకారము పొగపీల్చి జీవనీయద్రవ్యములచే సిద్ధమయిన ఘృతమును వెంటనే పానముచేయనగును.

క్షతజకాసమున మనశ్శిలాదిధూమపానము.

మూ. మనశ్శిలా పలాశాజగన్ధా త్వక్క్షీరినాగరైః,

భావయిత్వా పిబేత్ క్షౌమం అను చేక్షుగుడోదకమ్. 146

వ్యా. మణిశిల, మోదుగ, వాయింట, వెదురుప్పు, శుంఠి వీనినన్నిటిని సమభాగములుగగూర్చి నూరి తెల్లపట్టుగుడ్డను ఒకరాత్రియంతయు నానబెట్టి వత్తిచేసి మండించి విధ్యుక్తప్రకారము యావత్తినుండి ధూమము పానముచేయునది. వెంటనే చెరకురసమునైనను, బెల్లముపానకమునైనను త్రాగవలయును.

క్షతజకాసమున వటశృంగాదిధూమపానము.

మూ. పిష్ట్వా మనశ్శిలాం తుల్యాం ఆర్ద్రయా వటశృఙ్గయా,
ససర్పిష్కం పిబేద్ధూమం తిత్తిరిప్రతిభోజనమ్. 147

వ్యా. మణిశిలను, పచ్చిదియగు మఱ్ఱియూడను సమములుగ చేర్చి నూరి అందు నెయ్యి చేర్చి తెల్లపట్టుగుడ్డకు పూసి వత్తిచేసి విధ్యుక్తప్రకారము ధూమపానము చేయదగును. వెంటనే తీతువుపిట్ట మాంసరసమును త్రాగవలయును.

క్షతజకాసమున జీవనీయాదిధూమపానము.

మూ. భావితం జీవనీయైర్వా కులిఙ్గాణ్డరసాయుతైః,
క్షౌమం ధూమం పిబేత్ క్షీరం శృతం చాయోగుడైరను. 148

(ఇతి క్షతజకాసచికిత్సా.)

వ్యా. జీవనీయగణద్రవ్యములు నూరి అందు ఊరపిచ్చుక గ్రుడ్లరసమును జేర్చి తెల్లనిపట్టుగుడ్డకు పూసి వత్తిచేసి దానిని కాల్చి ధూమపానము చేయవలయును. పిమ్మట ఇనుపగుండ్లను కాల్చి దానిజ్వాలయందు కాచబడిన యావుపాలను త్రాగవలయును. (ఇంతదనుక "కాసమాత్యైకమత్వా" అని యుపక్రమించి క్షతజకాసచికిత్స అవస్థాద్యనుసారముగ చెప్పబడినది.)

క్షయజకాసచికిత్సాక్రమము.

మూ. సంపూర్ణరూపం క్షయజం దుర్బలస్య వివర్జయేత్,
నవోత్థితం బలవతః ప్రత్యాఖ్యాయాచరేత్క్రియామ్ 149

వ్యా. మిక్కిలి బలహీనమైనవానికి సంపూర్ణలక్షణములతో కూడి సంభవించిన ధాతుక్షయజకాసమును చికిత్సజేయక విడువవలయును. అట్టికాసము శరీరబలము క్షీణించక యున్నవానికి క్రొత్తగ (చాలకాలము గడవక జనించియున్నచో కుదురుట కష్టమని చెప్పి చికిత్సజేయ నుపక్రమించవల్లయును.)

—— క్షయజకాసమున బృంహణదీపనావశ్యకత. ——

మూ. తస్మై బృంహణమేవాదౌ కుర్యాదగ్నేశ్చ దీపనం,
బహుదోషాయ సస్నేహం మృదు దద్యాద్విరేచనమ్. 150

వ్యా. క్షయమువలన జనించినకాసమునందు శరీరమునకు పుష్టిని బలమును కల్గించు బృంహణచికిత్సను, జాఠరాగ్నిని దీపింపజేయుచికిత్సను, మొట్టమొదట చేయదగును· దోషము మిక్కిలి యధికముగ నున్నయెడ స్నేహములతోకూడి మృదువైన విరేచనమును నీక్రిందచెప్పబడువిధముగ చేయదగును.

—— క్షయజకాసమున మృదుశోధనవిధి. ——

మూ. శమ్పాకేన (శమ్యాకేన) త్రివృతయా మృద్వీకారసయుక్తయా,
తిల్వకస్య కషాయేణ విదారీస్వరసేన చ. 151
సర్పిః సిద్ధం పిబేద్యుక్త్యా క్షీణదేహో విశోధనమ్,
(హితం తద్దేహబలయోరస్య సంరక్షణం మతమ్.) 152

వ్యా. శరీరము కృశించి బలహీనుడుగనుండు క్షయజకాసరూపికి రేలజిగురుతో నైనను, తెగడకషాయముతోనైనను, ద్రాక్షపండ్లస్వరసముతోనైనను, లొద్దుగుచెక్కకషాయముతోనైనను, నేలగుమ్మడుస్వరసముతోనైనను గూర్చి విధిప్రకారము పక్వముచేయబడిన ఘృతమును దేశకాలబలాద్యనుసారముగ త్రాగి విరేచనము చేయించనగును. ఈశోధనము దేహమునకును, బలమునకును, హానికలిగించక కాపాడుచు దోషమును వెడలించును. కావున మిక్కిలి హితకరము.

—— క్షయజకాసమున కర్కట్యాదిఘృతము. ——

మూ. పిత్తే కఫే చ సంక్షీణే పరిక్షీణేషు ధాతుషు,
ఘృతం కర్కటకీక్షీరద్విబలాసాధితం పిబేత్. 153

వ్యా. క్షయజకాసమునందు పిత్తకఫములును, రసాదిధాతువులును క్షీణించియున్నపుడు కర్కాటకశృంగి, పాలు, చిట్టాముట్టి, పేరాముట్టి వీనినిచేర్చి కాచబడిన ఘృతము త్రాగించునది.

—— క్షయజకాసమున విదార్యాదిఘృతము. ——

మూ. విదారీభిః కదమ్బైర్వా తాలసస్యైస్తథా శృతం,
ఘృతం పయశ్చ మూత్రస్య వైవర్ణ్యే కృచ్ఛ్రనిర్గమే. 154

వ్యా. క్షయజకాసరోగికి మూత్రము స్వాభావికమైన వర్ణమును మారి మిక్కిలి కష్టముచే వెడలుచున్నయెడ నేలగుమ్మడిగడ్డలతోనైనను, కడిమిపట్టతోనైనను, తాటి పండ్లతోనైనను చేర్చి పక్వముచేయబడిన ఆవునేతినైనను, ఆవుపాలనైనను త్రాగించ వలయును.

మూ. శూనే సవేదనే మేఢ్రే పాయౌ సశ్రోణివంక్షణే,
ఘృతమణ్డేన మధునా(లఘునా)ఽనువాస్యో మిశ్రకేణ వా. 155
జాఙ్గలైః ప్రతిభుక్తస్య వర్తకాద్యా బిలేశయాః,
క్రమశః ప్రసహాశ్చైవ ప్రయోజ్యాః పిశితాశినః 156
ఔష్ణ్యాత్ ప్రమాథిభావాచ్చ స్రోతోభ్యశ్చ్యావయన్తి తే,
కఫం శుద్ధైశ్చ తైరుః పుష్టిం కుర్యాత్సమ్యగ్వహన్రసః. 157

వ్యా. క్షతజకాసరోగికి మేఢ్రము, గుదము, పిఱ్ఱలు, గజ్జలు ఈస్థలములయందు వాపుకల్గి భాధకల్గి యున్నయెడ ఘృతమండము, (నేతిమీద కట్టియుండు సన్ననిపొర), తేనె ఈరెంటితోనైనను, లేక మిశ్రక (నేతిని నూనెను సమభాగములుగ చేర్చి స్నేహ ముతోనైనను, అనువాసనవస్తిని విధ్యుక్తముచేసి జింక మొదలగు జాంగలజంతువుల మాంసములతో భోజనము నిప్పించవలయును. లేక వర్తకము (వెలిచెపిట్ట) మున్నగు పక్షులయొక్కయు, బిలములయందుండు ఉడుము మున్నగు జంతువులయొక్కయు, మాంసమును తినునట్టి పెద్దపులి మొదలగు ప్రసహాజంతువులయొక్కయు మాంసములను క్రమక్రమముగ నిడవలయును. ఈయాహారమువలన మాంసములు ప్రమాథిగుణమును, ఉష్ణగుణమును కల్గియుండుటవలన స్రోతోమార్గముల నడ్డగించియుండు కఫమును వెడ లించును. పిదప రసాదిధాతువులు వ్యాపించు స్రోతోమార్గములు శుద్ధములై యుండుట వలన భుజించబడిన యాహారాదిరసము శరీరమునందంతట అడ్డములేక వ్యాపించి శరీర మునకు పుష్టిని కల్గించును.

ఇచ్చట ప్రమాథి యన "స్రోతాంసి దోషలిప్తాని ప్రమథ్య వివృణోతి యత్, ప్రవిశ్య సౌక్ష్మ్యాత్ తైక్ష్ణ్యాచ్చ తత్ప్రమాథీతి సంజ్ఞితమ్" అనుప్రమాణముచేత సూక్ష్మ తీక్ష్ణగుణములు కల్గియుండుటవలన దోషము వ్యాపించియుండు స్రోతోమార్గములయందు ప్రవేశించి దోషములను పోగొట్టి స్రోతస్సులను శుద్ధిపరచునది ప్రమాథి యనబడును.

క్షయజకాసహర ద్విపఞ్చమూలాదిఘృతము.

మూ. ద్విపఞ్చమూలీ త్రిఫలా చవికా భార్గిచిత్రకైః,
కులుత్థపిప్పలీమూలపాఠాకోలయవైర్జలే 158

శృతైర్నాగరదుస్స్పర్శాపిప్పలీశటిపౌష్కరైః,
కల్కైః కర్కటశృఙ్గ్యా చ సమైః సర్పిర్విపాచయేత్. 159
సిద్ధేఽస్మింశ్చూర్ణితౌ క్షారౌ ద్వౌ పఞ్చలవణాని చ,
దత్వా యుక్త్యా పిబేన్మాత్రాం క్షయకాసనిపీడితః. 160

(ఇతి ద్విపంచమూలాదిఘృతమ్.)

వ్యా. మహాపంచమూలములు, హ్రస్వపంచమూలములు (దశమూలములు) త్రిఫలములు, చవ్యము, గంటుభారంగి, చిత్రమూలము, ఉలవలు, మోడి, చిరుబొద్ది, రేగుపండ్లు, యవలు వీనిని సమభాగములుగ కూర్చి నలుగగొట్టి నాలుగింతలజలమున చేర్చి నాల్గవపాలు మిగులునట్లు కషాయముకాచి అందు శుంఠి, దూలగొండి, పిప్పళ్లు, కచోరములు, పుష్కరమూలము, కర్కాటకశృంగి వీనిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి ఈకల్కమునకు నాల్గింతలు ఆవునేతిని చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి దించి చల్లబడినవెనుక అందు యవక్షారము, సర్జక్షారము, పంచలవణము వీనిని యథోచితముగ చూర్ణముచేసి కలిపి యుంచుకొని అగ్నిబలానుసారముగ క్షయజ కాసరోగపీడితుడు త్రాగవలయును.

ఇచ్చట కల్పనము—ద్రవస్నేహకల్కములకు ఇచ్చట ప్రమాణము చెప్పియుండ లేదు. కావున సామాన్యపరిభాష ననుసరించి, శుంఠ్యాదికల్కద్రవ్యములు సమములుగ జేర్చి కల్కముచేసి యాకల్కమునకు నాల్గింతలు ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు క్వాథద్రవమును చేర్చి ఘృతపక్వమును చేయునది. సిద్ధమయిన ఘృతమున క్షారద్వయ మును, పంచలవణములును, చూర్ణముచేసి యాఘృతమున లవణరసము మితముగ నుండు నట్లు చేర్చవలయును. ఈవిషయమునే "దత్వా యుక్త్యా" అని తంత్రకారులు సూచించిరి. "జలస్నేహౌషధానాం చ" అను సామాన్యపరిభాష ఇచ్చట నెరుంగునది. దశ మూలవివరణమును స్థలాంతరమున జెప్పబడినది.

గుడూచ్యాదిఘృతము.

మూ. గుడూచీం పిప్పలీం మూర్వాం హరిద్రాం శ్రేయసీం వచాం,
నిదిగ్ధికాం కాసమర్దం పాఠాం చిత్రకనాగరమ్. 161
జలే చతుర్గుణే పక్త్వా పాదశేషేణ తత్సమం,
సిద్ధం సర్పిః పిబేద్గుల్మశ్వాసార్తిక్షయకాసనుత్. 162

(ఇతి గుడూచ్యాదిఘృతమ్.)

వ్యా. తిప్పతీగె, పిప్పళ్లు, చాగ, పసుపు, సన్నరాష్ట్రము, వస, వాకుడు, కసివెంద, చిరుబొద్ది, చిత్రమూలము, శుంఠి ఈద్రవ్యములను సమభాగములుగ గూర్చి, నాల్గింతలు నీళ్లుపోసి నాల్గవపాలు మిగుల కషాయముకాచి వడగట్టి, యాక్వాథమునకు సమభాగముగ ఆవునేతిని కలిపి, ఘృతపాకవిధిగ పక్వముచేసి, అగ్నిబలాద్యనుసారముగ త్రాగినచో గుల్మంబులును, శ్వాసంబులును, ధాతుక్షయమున కల్గినకాసంబును నివర్తించును.

కాసమర్దాదిఘృతము.

మూ. కాసమర్దాఽభయాముస్తపాఠాకట్ఫలనాగరైః,
పిప్పలీకటుకాద్రాక్షాకాశ్మర్యసురసైస్తథా. 163
అక్షమాత్రైః ఘృతప్రస్థం క్షీరద్రాక్షారసాఢకే,
పచేత్ శోషజ్వరప్లీహసర్వకాసహరం శివమ్. 164

వ్యా. కసివెంద, కరకకాయలబెరడు, తుంగగడ్డలు, చిరుబొద్ది, కాయఫలము (టేకుకాయలు), శుంఠి, పిప్పళ్లు, కటుకరోహిణి, ద్రాక్షపండు, నేలగుమ్మడి, తులసి వీనిని ప్రత్యేకముగ నొక్కొక కర్షప్రమాణమువంతున గూర్చి కల్కముజేసి యొకప్రస్థపరిమితమైన ఘృతమున జేర్చి, అందు ఆవుపాలు ఒక ఆఢకంబును, ద్రాక్షపండ్లరసము ఒక ఆఢకంబును కలిపి ఘృతపాకవిధిగ పక్వముజేసి సేవించునది. దీనివలన ధాతుశోషంబును, జ్వరంబును, ప్లీహంబును, కాసంబులన్నియు నివర్తించును. ఇది కాసమర్దాదిఘృతము.

క్షయజకాసమునకు కొన్నిక్షీరయోగములు.

మూ. ధాత్రీఫలైః క్షీరసిద్ధైః సర్పిర్వాఽప్యవచూర్ణితం,
ద్విగుణే దాడిమరసే విపక్వం వ్యోషసంయుతమ్. 165
పిబేదుపరి భక్తస్య యవక్షారఘృతం నరః,
పిప్పలీగుడసిద్ధం వా ఛాగక్షీరయుతం ఘృతమ్. 166

వ్యా. పాలయందు చక్కగ పండిన యుసిరికకాయల నుడికించి యెండించి చూర్ణముజేసి యాచూర్ణమును జేర్చి సిద్ధముచేయబడిన ఘృతమును పానము జేయనగును. ఘృతమునకు రెట్టింతలు దానిమ్మపండ్లరసమును కలిపి త్రికటుకములచూర్ణమును కలిపి పక్వము చేయబడిన ఘృతమును పానము జేయనగును. యవక్షారమును జేర్చి పక్వముజేయబడిన ఘృతమును భుజించినపిదప పానము జేయనగును. పిప్పళ్లను బెల్లమును ఘృతమున జేర్చి ఘృతమునకు నాలుగింతల మేకపాలను కలిపి పక్వముచేయబడిన ఘృతమును పానము చేయునది.

—— క్షయజకాసమున ఘృతపానముచే గల్గుగుణము. ——

మూ. ఏతాన్యగ్నివివృద్ధ్యర్థం సర్పీంషి క్షయకాసినాం,
స్యుర్దోషబద్ధకోష్ఠోరఃస్రోతసాం చ విశుద్ధయే. 167

వ్యా. పైజెప్పబడిన ఘృతములను క్షయకాసరోగికి అగ్నిబలాద్యనుసారముగ గ్రాగించినయెడ జాఠరాగ్ని వృద్ధినంది కఫముచే నిరోధింపబడిన కంఠంబును కోష్ఠంబును ఉరఃస్థలంబును స్రోతస్సులును శుద్ధమై కఫనిరోధము లేకయుండును. (కావున నీఘృతములను జఠరాగ్నిబలమును రోగిబలమును గమనించి ఆయాయవస్థానుగుణముగ నుపయోగింపనగును).

—— శ్వాసకాసహరహరీతకీలేహము. ——

మూ. హరీతకీర్యవక్వాథద్వ్యాఢకే వింశతిం పచేత్,
స్విన్నా మృదిత్వా తా స్తస్మిన్ పురాణం గుడషట్పలమ్. 168
దద్యాన్మనశ్శిలాకర్షం కర్షార్ధం చ రసాఞ్జనాత్,
కుడవార్ధం చ పిప్పల్యాః సలేహః శ్వాసకాసనుత్. 169
(ఇతి హరీతకీలేహః.)

వ్యా. యవలను జేర్చి క్వాథము చేయబడిన రెండాఢకములకషాయమున నిరువది కరకకాయల నునిచి వండి యవి చక్కగ నుడికినపిదప వెలికిందీసి మెత్తగ దంచి విత్తుల దూరంబుచ్చి, అందు అరుపలములు ప్రాతబెల్లమును ఒకకర్షము మణిశిలను, అర్ధకర్షము రసాంజనమును, అర్ధకుడవము (రెండుపలములు) పిప్పళ్లను, చూర్ణముచేసి కలిపి లేహపక్వముగ జేయనగును. ఈలేహము శ్వాసకాసముల హరించును.

కల్పము—రెండాఢకములపరిమితమగు యవలయందు ఎనిమిదియాఢకములు జలమును జేర్చి నాల్గవపాలు మిగుల కషాయముకాచిన నాకషాయము క్వాథ్యసమమగును. ఆకషాయమును వడగట్టి యందిరువదికరకకాయలు చేర్చి కాయలు మెత్తగ నుడుకునంత వరకు వండి కాయలను పిసికి విత్తనముల దీసి మరల నాకషాయముననే వైచి, పైజెప్పిన ప్రకారము ప్రాతబెల్లమును మనశ్శిలారసాంజనచూర్ణమును చేర్చి లేహపాకవిధిప్రకారము మరల వండవలెను. ఈయోగమును వాగ్భటులు చెప్పిరికాని అందు "ప్రస్థోన్మితే యవక్వాథే వింశతిః విజయాః...పచేద్భూయ స్సలేహః శ్వాసకాసనుత్." (అ. హృ, చి. అ. ౩ శ్లో. ౧౬౭) అని చెప్పిరి. వీరిమతమున యవక్వాథము సిద్ధమైనది ప్రస్థపరిమితమని భేదము కన్పట్టుచున్నది. సర్వాంగసుందరమున "రసాఞ్జనకర్షార్ధం దత్వా అస్మిన్ క్వాథే పునః పచేత్" అని యున్నదికావున అన్నిటిని యథోక్తముగ నాకషాయముననే చేర్చి మరల లేహపాకము చేయవలెనని తెలిసెడి

కాసహరచూర్ణయోగములు.

మూ. శ్వావిధస్వాచయో దగ్ధాః సఘృతక్షౌద్రశర్కరాః,
శ్వాసకాసహరా బర్హిపాదౌ వా క్షౌద్రసర్పిషా. 170
ఏరణ్డపత్రక్షారం వా వ్యోషతైలగుడాన్వితం,
లిహ్యాత్ ఏతేన విధినా సురసైరణ్డపత్రజమ్. 171
ద్రాక్షాపద్మకవార్తాకపిప్పలీః క్షౌద్రసర్పిషా,
లిహ్యాత్ త్ర్యూషణచూర్ణం వా పురాణగుడసర్పిషా. 172

వ్యా. ముండ్లపందియొక్క ముండ్లనైనను, నెమలియాకలకాడలనైనను, నిప్పున కాల్చి బూడిదజేసి అందు మొదటియోగమున నేతిని, తేనెను, చక్కెరను కలిపియు, రెండవయోగమున తేనెను, నేతిని కలిపి సేవించునది. మరియు ఆముదపాకును కాల్చి త్రికటుకములచూర్ణము, ప్రాతబెల్లమును, నూనెను, చేర్చి సేవించునది. ఇత్తెరంగున నే తులసిని ఆముదపాకును చేర్చి క్షారముచేసి యాక్షారము పైజెప్పినరీతిగ త్రికటుకచూర్ణమును నూనెను, బెల్లమును కలిపి సేవించునది. మరియు ద్రాక్షపండు, పద్మకము, (తామర తుత్తులు) వాకుడు, పిప్పళ్లు వీనిని సమభాగములుగ జేర్చి తేనెను ఆవునేతిని కలిపి సేవించునది. లేక త్రికటుకములను చూర్ణముచేసి ప్రాతబెల్లమును నేతిని కలిపి సేవించనగును.

చిత్రకాదిచూర్ణము.

మూ. చిత్రకం త్రిఫలాజాజీకర్కటాఖ్యా కటుత్రికం,
ద్రాక్షాం చ క్షౌద్రసర్పిర్భ్యాం లిహ్యాదద్యాద్గుడేన వా. 173

వ్యా. చిత్రమూలము, కరక-తాని-ఉసిరికకాయలు, జీలకర, కర్కాటకశృఙ్గి, త్రికటుకములు, ద్రాక్షపండు వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి తేనెను ఆవునేతిని కలిపియైనను, బెల్లముతో చేర్చియైనను సేవించునది.

పద్మకాదిలేహము.

మూ. పద్మకం త్రిఫలాం వ్యోషం విడఙ్గం సురదారు చ,
బలాం రాస్నాం చ తుల్యాని సూక్ష్మచూర్ణాని కారయేత్. 174
సర్వైరేభిః సమం చూర్ణైః పృథక్ క్షౌద్రం ఘృతం సితాం,
విమథ్య లేహయేల్లేహం సర్వకాసహరం శివమ్. 175

(ఇతి పద్మకాదిలేహః)

వ్యా. పద్మకము, త్రిఫలములు, త్రికటుకములు, వాయువిడంగములు, దేవదారు, చిట్రాముట్టి, సన్నరాష్టము, వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి మెత్తని చూర్ణముగచేసి వస్త్రకళితముచేసి ఈచూర్ణమునకు సమభాగములుగ తేనెను, ఆవునేతిని కలిపి అన్నియు నొకటిగ కలియునట్లు చక్కగ కలిపి లేహమువలె చేయునది. ఈలేహమును బలానుసారముగ సేవించినయెడ కాసముల నన్నిటిని హరించును. (ఇచ్చట తేనె, నెయ్యి, చక్కెర ఈమూడును వేరువేరుగ చూర్ణమునకు సమభాగములై యుండవలయును.)

కాసహరజీవంత్యాదిచూర్ణము.

మూ. జీవన్తీం మధుకం పాఠాం త్వక్క్షీరీం త్రిఫలాం శటీమ్,
ముస్తైలే పద్మకం ద్రాక్షాం ద్వే బృహత్యౌ వితున్నకమ్. 176
సారివాం పౌష్కరం మూలం కర్కటాఖ్యాం రసాఞ్జనమ్,
పునర్నవాం లోహరజస్త్రాయమాణాం యవానికామ్. 177
భార్గీం తామలకీమృద్ధిం విడఙ్గం ధన్వయాసకమ్,
క్షారచిత్రకచవ్యామ్లవేతసవ్యోషదారు చ. 178
చూర్ణీకృత్య సమాంశాని లేహయేత్ క్షౌద్రసర్పిషా,
చూర్ణాత్పాణితలం, పఞ్చ కాసానేతత్ వ్యపోహతి. 179

వ్యా. మనుబాల, అతిమధురము, చిరుబొద్ది, వెదురుప్పు, త్రిఫలములు, గంధకచోరములు, తుంగగడ్డలు, ఏలకులు, పద్మకము, ద్రాక్షపండు, ములక, వాకుడు, దనియాలు, సుగంధపాల, పుష్కరమూలము, కర్కాటకశృంగి, రసాంజనము, తెల్లగలిజేరు, ఇనుపరాపొడి, కానుగ, ఓమము, గంటుభారంగి, నేలయుసిరిక, ఋద్ధి, వాయువిడంగములు, దూలగొండి, యవక్షారము, చిత్రమూలము, చవ్యము, అమ్లవేతసము (పుల్లప్రబ్బలి), త్రికటుకములు, దేవదారుచెక్క వీనినన్నిటిని సమభాగములుగ కూర్చి మెత్తని చూర్ణముచేసి యుంచుకొని అందు పూట కొకకర్ష ప్రమాణమువంతున తేనెను నేతిని కలిపి సేవించునది. దీనివలన పంచకాసములును శమించును.

కాసహరమరిచాదిచూర్ణము.

మూ. లిహ్యాన్మరిచచూర్ణం వా సఘృతక్షౌద్రశర్కరమ్,
(సర్వకాసహరం శ్రేష్ఠం లేహం కాసార్దితో నరః). 180
బదరీపత్రకల్కం వా ఘృతభృష్టం ససైన్ధవమ్,
స్వరభేదే (స్వరోపఘాతే)చ కాసే చ లేహమేతం ప్రయోజయేత్.

క్షీరాదులు.

మూ. వాతఘ్నౌషధనిష్క్వాథం క్షీరం యూషాఁ రసానపి,
వైష్కిరప్రతుదాఁ బైలాఁ దాపయేత్ క్షయకాసినే. 186

వ్యా. వాతహరములగు నౌషధముల చేర్చి పక్వముచేయబడిన క్వాథంబును, పాలును, యూషంబులును, మాంసరసంబులును, క్షయజకాసమున నుపయోగింపదగును. మరియు విష్కిరములు (కోడి మున్నగుజంతువులు), ప్రతుదములు (ముక్కుతో పొడిచి యాహారమును తినుపక్షులు), బైలములు (బిలములలోనుండు ఉడుము మొదలగుజంతువులు), వీనిమాంసములచేత సిద్ధమయిన మాంసరసములను క్షయకాసరోగికి నుపయోగింపదగును.

ధూమపానములు.

మూ. క్షతకాసే చ యే ధూమాః సానుపానాః నిదర్శితాః,
క్షయకాసేఽపి తానేవ యథావస్థం ప్రయోజయేత్. 187

వ్యా. క్షతజకాసచికిత్సమున "ద్వే మేధే మధుకం ద్వే చ" అని యుపక్రమించి ధూమపానయోగములును, వానికి నిర్దేశింపబడిన యనుపానములును క్షయజకాసమున కూడ ఆయాయవస్థానుసారముగ నుపయోగించునది.

క్షయజకాసమున దీపనాద్యుపయోగావస్థ.

మూ. దీపనం బృంహణం చైవ స్రోతసాం చ విశోధనం,
వ్యత్యాసాత్ క్షయకాసిభ్యో బల్యం సర్వం హితం భవేత్. 188

వ్యా. క్షయజకాసరోగముచే పీడితులకు దీపనము, బృంహణము స్రోతోవిశోధనమును నగు మూడువిధములయిన చికిత్సలను వ్యత్యాసము (నొకటిని మార్చి మరియొకదానిని) నుపయోగించుట చాల ముఖ్యము. మరియు బలకరంబును హితంబునైన ఔషధాన్నపానములన్నియు హితముగ నుండును. (కావున రోగియొక్క బలాబలము చక్కగ గమనించి బలమునకు హాని కలుగనీయక పైజెప్పిన బృంహణాదులను ఆయాయవస్థకు దగునట్లు సమయోచితముగ మార్చుచు చికిత్సజేయవలయునని ముఖ్యభావము.)

కాసములలో బలతారతమ్యములు.

మూ. సన్నిపాతభవోఽప్యేష క్షయకాసః సుదారుణః,
సన్నిపాతహితం తస్మాత్ సదా కార్యం భిషగ్జితమ్. 189

దోషానుబద్ధయోగాచ్చ హరేద్రోగబలాబలం,
కాసేష్వేషు గరీయాంసం జానీయాదుత్తరోత్తరమ్. 190

వ్యా. ఈక్షయజకాసము త్రిదోషముల సన్నిపాతముచే కల్గును; కావున నియ్యది క్రూరమయినది. దానంజేసి త్రిదోషసన్నిపాతమునకు హితమగుచికిత్సను ఎప్పుడును చేయదగును. అట్టి త్రిదోషములలో అనుబంధానుబంధ్యముల చక్కగ గమనించి తత్తదనుకూలముగ రోగబలాబలమును అనుసరించి చికిత్సజేయుచు రోగమును శమింపజేయవలయును. మరియు పైజెప్పిన కాసభేదము లైదిటిలో నుత్తరోత్తరము నొకదానికన్న నొకటి బలవత్తరమైనదని యెరుంగునది.

కాససామాన్యముగ చికిత్సాసంగ్రహము.

మూ. భోజ్యం పానాని సర్పింషి లేహాశ్చ సహపానకైః(పాచనకాని చ),
క్షీరం సర్పిర్గుడాః ధూమాః కాసభైషజ్యసఙ్గ్రహః 191

వ్యా. భోజ్యములు (భుజింపదగిన యాహారములు), పానములు, (యూషాది పానయోగ్యద్రవములు), ఘృతములు, లేహములు, పానకములు, (పాచనములు, క్షీరము, సర్పిర్గుడములు, ధూమపానములు ఇవియన్నియు కాసరోగమున చెప్పబడిన భైషజ్యములు. ఇది కాసరోగచికిత్సాసంగ్రహము.

(మరియు వాగ్భటాచార్యులు:—"కాస-శ్వాస-క్షయ-చ్ఛర్ది-హిధ్మాశ్చాన్యోన్యభేషజైః" (అ. హృ. చి. అ. ౪. శ్లో. ౫౬) అని చెప్పిరి. కావున కాసము, శ్వాసము, క్షయము, ఛర్ది, ఎక్కిళ్లు, అను నీవ్యాధులకు జెప్పిన చికిత్సలను ఒకదానిచికిత్సల నింకొకదానికి సమయోచితముగ మార్చుకొనవచ్చునని తెలిసెడి.)

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః—
మూ. సంఖ్యా, నిమిత్తం, రూపాణి, సాధ్యాసాధ్యత్వమేవ చ,
కాసానాం భేషజం ప్రోక్తం గరీయస్త్వఞ్చ కాసినః. 192

వ్యా. కాసరోగముయొక్క సంఖ్యాభేదములు, అవి జనించుకారణములు, వాని స్వరూపలక్షణములు, సాధ్యాసాధ్యభేదములు, వానికి చేయదగిన యౌషధములు, పంచవిధకాసములలో తారతమ్యభేదము, ఇవియన్నియు కాసచికిత్సను నీయధ్యాయమున వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే,
చికిత్సాస్థానే, కాసచికిత్సితం నామ అష్టాదశోఽధ్యాయః.

ఇత్తెరంగున అగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబు నగు చరకసంహితమను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమునందలి దృఢబలసంపూరితభాగమున కాసచికిత్స మనునది పదునెనిమిదవయధ్యాయము సంపూర్ణము.

ఏకోనవింశాధ్యాయము.

అవతరణిక:—జాఠరాగ్ని మందగించుటచే గ్రహణీదోషము కల్గును. అతిసారంబును జాఠరాగ్నిమాంద్యమే కారణముగ జేసి సంభవించును. కావున గ్రహణీచికిత్సానంతరము జెప్పదగియున్నను, గ్రహణీ చికిత్సానంతరమున తీక్ష్ణాగ్నినిరూపణమున దానికి పిత్తప్రాధాన్యము జెప్పబడినది; అట్టిపిత్తప్రాధాన్యప్రస్తావవశమునంజేసి పిత్తప్రధానమైన పాండురోగచికిత్సితంబును, తదనుబంధముగ హిక్కా-శ్వాసాది చికిత్సితములును చెప్పబడినవి. పిదప నగ్నిమాంద్యరూపకారణ సాజాత్యమునంజేసి క్రమప్రాప్తమైన యతిసారచికిత్సితము నిరూపింపబడును. (ఈయధ్యాయము చరకప్రతిసంస్కృతము)

మూ. అథాతోఽతిసారచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. కాసచికిత్సితమును జెప్పినపిదప నతిసారచికిత్సితము భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండునట్లు వివరింపబడును.

అతీసారము నుద్దేశించి యగ్నివేశుని ప్రశ్నము.

మూ. భగవన్తం ఖల్వాత్రేయం. కృతాహ్నికం, హుతాగ్నిహోత్రం, ఆసీనమృషిగణపరివృతం, ఉత్తరే హిమవతః పార్శ్వే వినయాదుపేత్య అభివాద్య చ అగ్నివేశః ఉవాచ.— భగవన్! అతీసారస్య ప్రాగుత్పత్తి-నిమిత్త-లక్షణోపశమాని ప్రజాఽనుగ్రహార్థమాఖ్యాతుమర్హసీతి. 3

వ్యా. హిమాలయమునందు త్తరభాగమున భగవత్స్వరూపుడును త్రికాలజ్ఞానవంతుడును నగు నాత్రేయులు (ఒకసమయమున) జపతపాద్యాహ్నికకృత్యముల నెరవేర్చి, అగ్నుల విధ్యుక్తప్రకారము వ్రేల్చి, ఋషిగణపరివృతుడై సుఖముగ గూర్చునియుండ

నామునివర్యుని శిష్యుడగునగ్ని వేశులు మిక్కిలి వినయముతో దగ్గఱి యభివాదనమొనర్చి యిట్లడిగెను:—త్రికాలజ్ఞానవేత్తలగు నోగురువర్యా! అతిసారముయొక్క ప్రాగుత్పత్తి క్రమమును, దానియుత్పత్తికారణమును, లక్షణములను అయ్యది శమించుటకు దగిన చికిత్సితమును, లోకమునందలి ప్రజల ననుగ్రహించుటకై యానతిండని యాత్రేయుల నడిగెను.

—అతీసారమునకు ప్రాగుత్పత్తినిరూపణము.—

మూ. అథ భగవాన్ పునర్వసురాత్రేయః తదగ్ని వేశవచనమనునిశమ్య, ఉవాచ.—శ్రూయతామగ్ని వేశ! సర్వమేతదఖిలేన వ్యాఖ్యాయ మానమ్.— ఆదికాలే ఖలు యజ్ఞేషు పశవః సమాలభనీయాః బభూవుర్నాలమ్భాయ ప్రక్రియన్తేస్మ.తతో దక్షయజ్ఞం ప్రత్యవర కాలం మనోః పుత్రాణాం నరిష్యన్నాభాగేక్ష్వాకునృగశర్యాత్యా దీనాం క్రతుషు పశూనామేవాఽభ్యనుజ్ఞానాత్ పశవః ప్రోక్షణ మవాపుః. అతశ్చ ప్రత్యవరకాలం వృషఘ్రేణ దీర్ఘసత్రేణ యజతా పశూనామలాభాత్ గవామాలమ్భః ప్రవర్తితః. తం దృష్ట్వా ప్రవ్యథితా భూతగణాః; తేషాం చోపయోగాత్ ఉపా కృతానాం గవాం గౌరవాత్ ఔష్ణ్యాత్ అసాత్మ్యత్వాత్ అశ స్తోపయోగాచ్చ ఉపహతాగ్నీనాం, ఉపహతమనసాం చ అతీ సారః పూర్వముత్పన్నః వృషఘ్రయజ్ఞే. 4

వ్యా. పిమ్మట భగవానుడగునాత్రేయుడు అగ్ని వేశునివచనమును విని యోయగ్ని వేశా! నీవు అతిసారము నుద్దేశించి యడిగినవిషయముల నన్నిటిని వివరించి చెప్పెద వినుమని యిట్లు చెప్పందొడంగెను:—

చిరకాలమునకు పూర్వము (కృతయుగమున) ప్రాచీనులు యాగములజేయు నప్పుడు యజ్ఞసంబంధములైనపశువులను (యజ్ఞార్థమైనభాగములు మున్నగువానిని) యూపమునకు కట్టి ప్రోక్షణమును మాత్రముచేసి వదలివేయుచుండిరికాని వానిహోమ మునకైన హవిస్సును గ్రహించుటకై వానిచంపుటలేదు. ఇట్లు జరుగుచుండ కొంతకాల మునకు దక్షయాగము జరిగిన కొలదికాలమునకు పిమ్మట మనువుకుమారులైన నరిష్యం తుడు, నాభాగుడు, ఇక్ష్వాకువు, నృగుడు, శర్యాతి, మున్నగురాజవరులు క్రతువుల జేయుటరి యజ్ఞీయపశువుల(భాగముల)ను యూపమున గట్టి జలముచే ప్రోక్షించి

(అంతట వానిని విడువక) వేదములయందు "యజ్ఞములయందు హోమార్థముగ పశువుల హింసించుట దోషావహము కాదు" అనువేదప్రమాణవచనానుజ్ఞనొంది హోమార్థమై పశువుల హింసించుచుండిరి. పిమ్మట కొంతకాలమునకు పృషధ్రుడను రాజర్షి చిరకాలమునకు పూర్తికాగల (దీర్ఘసత్రమును) యాగమును జేయదొడంగి, అత్తరి యాగమునకు వలసినపశువులు (ఛాగములు)దొరకమింజేసి గోవులను పశువుగ గ్రహించి వానిని వేద విధ్యుక్తముగ సంజ్ఞపనము (సంహారము) చేసి యాగమును సాగించుచుండెను. అట్టి గోసంహారము మిగుల క్రూరకృత్యమని భూతగణంబులు తలంచి మనస్సున గుందుచు దుఃఖింపసాగెను.

అత్తెరంగున నుపాకరణముచేసి యజ్ఞమునకై సంహరింపబడిన గోవులమాంసము నుపయోగించి భూతగణములు గోమాంసమునందలి గురుత్వము ఉష్ణము అనుగుణముల వలనను, అట్టిగోమాంసము అలవాటున లేమింజేసియు, దానియుపయోగము అప్రశస్తమగుటంజేసియు, (ఈ కారణముల నాల్గిటివలన) జఠరాగ్నిబలంబును మనశ్శక్తియు నశించి అక్కాలమున నతిసారము కల్గెను.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—"న హింస్యాత్సర్వాణి భూతాని" అనువిధి వాక్యముచేత జీవహింస నిషిద్ధమైనను యాగముల హోమార్థమైచేయు పశుహింస దోషావహము కాదనియు, అట్టియాగములవలన ననంతపుణ్యమును లోకోపకారంబును కల్గుననియు వేదములు పలువిధముల నుద్ఘోషించుచున్నవి. ఇంతియేకాక అట్టియాగముల యందు హవిష్యమునకై సంజ్ఞపనము చేయబడుపశువులపరంపరకు నుత్తమలోకములు సంప్రాప్తములగునని వేదములయం దిట్లు శాసింపబడినది:—"దైవ్యాశ్శమితారఆరభధ్వం ...అన్వేనంమాతామన్యంతాఽనుపితాఽను భ్రాతాఽనుసఖాసయూధ్యః. ఉదీచీనాం అస్య పదో నిధత్తాత్, సూర్యం చక్షుర్గమయతాత్, అన్తరిక్షమసుం, దిశశ్శ్రోత్రం, పృథివీం శరీరం" ఇట్టి వేదప్రమాణవచనములచే యాగములయందు పశుహననము దోషావహము కాదని తెలియుటయెగాక తుదకు యాగకర్తకును, యజ్ఞీయపశువులకును ఉత్తమగతి కల్గునని తెలియుచున్నది. కావున నిచ్చట మనుపుత్రుల యాగవిధానమున పశుహింస దుష్టమని యెంచదగదు. ఈవిషయమై చాల విమర్శింపవలసియున్నను అప్రస్తుతాంశ మగుటచే సూచనామాత్రముగ జూపబడినది.

ఈప్రాగుత్పత్తినిరూపణముచేత గుర్వాదిపదార్థముల భుజించుటయు, ఉష్ణ-అసాత్మ్య-అశస్తభోజనంబును దుఃఖ-ఉద్వేగాదులచే మనస్సుకుపఘాతము కల్గుటయు జాఠరాగ్నినాశమునకు కారణములై తన్మూలముగ నతీసారహేతువులగునని తెలుపబడినది.

ఈవిషయము "తేషాం చోపయోగాత్......ఉపహతమనసాం చాతీసారః పూర్వ ముత్పన్నః" అనువాక్యముచే సూచింపబడినది. (అతీసారసంఖ్యాభేదము అష్టోదరీయాధ్యాయమున "షడతీసారా ఇతి—వాత-పిత్త-కఫ-సన్నిపాత-భయ-శోకజాః" (సూ. అ. ౧౯. సూ. ౧౧) అని నిర్దేశించబడినదిగావున నిచ్చట జెప్పబడదు).

వాతికాఽతిసారనిదాన-సంప్రాప్తులు.

మూ. అథాఽవరకాలం వాతలస్య వాతాతపవ్యాయామాఽతిమాత్ర నిషేవిణః, రూక్షాఽల్పప్రమితాఽశినః, తీక్ష్ణ-మద్య-వ్యవాయనిత్యస్య ఉదావర్తయతశ్చ వేగాన్, వాయుః ప్రకోపమాపద్యతే పక్తా చోపహన్యతే, స వాయుః కుపితోఽగ్నావుపహతే, మూత్రస్వేదౌ పురీషాశయముపహృత్య, తాభ్యాం పురీషం ద్రవీకృత్య, అతీసారాయ ప్రకల్పతే. 5

వ్యా. వాతప్రకృతికలమనుజుడు గాలిని ఎండను వ్యాయామమును అధికముగ సేవించినను; రూక్షములగు నన్నపానముల సేవించినను, తాను భుజించుపరిమితికన్న తక్కువగ భుజించినను, భోజనమునకు విధింపబడినకాలము నతిక్రమించి భుజించినను, మిక్కిలి తీక్ష్ణములగుమద్యముల నిరంతరము సేవించినను, అధికముగ స్త్రీసంభోగము చేసినను, మలమూత్రాదివేగముల నధికముగ బలాత్కారముచేసి ప్రేరేపించినను, (ఇట్టికారణములచే) వాతము ప్రకోపించును. జాఠరాగ్ని మందగించును. ఇత్తెరంగున ప్రకోపము నొంది వాతము జాఠరాఽనలము మందగించియున్నపుడు శరీరమునందలి మూత్రమును చెమటను పురీషాశయమున (పక్వాశయమున) జేర్చి యారెండుద్రవముల సంబంధముచే పురీషమును ద్రవముగజేసి, అతిసారమును కల్గించును. (ఇచ్చట "వాతలస్య" అని చెప్పుటచేత వాతప్రకృతికలవాడు, వాతమును వృద్ధినందించు వాతాతపాదిసేవనము చేసినచో వాతము మిగుల ప్రకోపమునొంది అతిసారమును కల్గించుసామర్థ్యము అధికముగ గల్గియుండునని యర్థము. కావున పిత్త-కఫప్రకృతులకు కూడ వాతాతపాదికారణములచే వాతము ప్రకోపమునొంది పైజెప్పినరీతిగ నతిసారమును కల్గించునని యెరుంగునది. ఇత్తెరంగుననే పిత్తప్రకృతికలవారికి క్రింద జెప్పబడుకారణములచే పిత్తము ప్రకోపించి అతిసారమును కల్గించుటకు బలవత్తరముగ నుండుననియు,కఫప్రకృతులకు కఫంబును బలవత్తరముగ నుండుననియు నెరుంగునది. ప్రకృతి యేదియైనను వాతపిత్తకారణములకు వేరువేరుగ జెప్పినకారణములచే వాతాద్యతిసారములు జనించుననియు; ఆయాప్రకృతి కలవారికి ఆయాదోషమునగల్గు నతిసారమును కల్గింపసామర్థ్యమెక్కుడుగ నుండుననియు ముఖ్యభావము.)

వాతికాతిసారరూపములు, అందు వాతిక-ఆమాతిసారలక్షణములు.

మూ. తస్య రూపాణి.— విజ్జల (విడ్జల) విప్లుతమవసాది రూక్షం ద్రవం సశూలమామగన్ధమీషచ్ఛబ్దమశబ్దం వా విబద్ధమూత్ర వాతమతిసార్యతే పురీషమ్; వాయుశ్చాన్తః కోష్ఠే సశబ్దశూల స్తిర్యక్చరతి విబద్ధఇత్యామాఽతిసారో వాతాత్. 6

వ్యా. వాతాతిసారమున పురీషము పక్వముకాని ద్రవముతో గూడి వ్యాపించు స్వభావము కల్గినదియు, పుడమింబడినపుడు భూమియందే యిమిడి లీనమగునదియు, జిడ్డు లేక రూక్షంబును, ద్రవంబును, శూల(నొప్పి)తోకూడినదియు, ఆమమైనదుర్గంధము కల్గినదియునై కొంచెము శబ్దముకల్గియైనను, శబ్దము లేకయైనను, మూత్రమును అపానవాతమును బద్ధగించి యధికముగ వెడలును. అట్టియెడ వాతము గడబిడశబ్దముతో గూడి నొప్పిని కల్గించుచు బైటవెడలక బద్ధగించి కోష్ఠములోభాగముననే యడ్డముగ నిటునటు సంచరించుచుండును. ఇవి వాతమువలన గల్గిన యామాతిసారలక్షణములు.

పక్వవాతాతిసారలక్షణములు.

మూ. పక్వం వావిబద్ధమల్పాఽల్పం సశబ్దం సశూలఫేనపిచ్ఛాపరికర్తికం, హృష్టరోమా వినిశ్వసన్ శుష్కముఖః కట్యూరుత్రికజానుపృష్ఠ పార్శ్వశూలీ భ్రష్టగుదో ముహుర్ముహుర్వి గ్రథితముపవేశ్యతే, పురీషం వాతాత్; తమాహురను గ్రన్థిక (త) మిత్యేకే వాతాఽను గ్రన్థితవర్చస్త్వాత్. 7

వ్యా. మరియు వాతాతిసారమున మలము పక్వమై వెడలునెడ నురుగు జిగురును కల్గి, గుదస్థానమున రంపముతో కోసినవిధముగ బాధయు నొప్పియుకల్గి శబ్దముతోగూడి మిగుల కొంచెము కొంచెముగ బద్ధగించి వెడలును. అట్టియెడ రోగిమేన గగురుపొడిచి బుసకొట్టుచు ద్రవములేక నోరెండి, నడుము తొడలు నడుమునకు క్రిందిసంధిభాగము, మోకాలికి క్రిందిభాగము వీపు ఇరుప్రక్కలు ఈస్థలములయందు నొప్పికల్గి గుదము స్వస్థానమును వదలి జారి బాధపడుచు వాతనుచే నుండలుగ భేదింపబడిన మలమును పైజెప్పినలక్షణములతోగూడి మాటిమాటికిని వెడలించును. ఇది పక్వమైన యామాతిసారలక్షణము. దీనిని వాతముచే ఘనీభవించి యుండలుగనుండు మలము వెడలుటంజేసి అనుగ్రథితమనియు కొందరు చెప్పెదరు.

పిత్తాఽతిసారనిదానము.

మూ. పిత్తలస్య పునః అమ్లలవణకటుకక్షారోష్ణ తీక్ష్ణాఽతిమాత్రనిషేవిణః, ప్రతతాఽగ్ని సూర్యసన్తాపోష్ణమారుతోపహత గాత్రస్య, క్రోధేర్ష్యాబహుళస్య, పిత్తం ప్రకోపమాపద్యతే, తత్ర ప్రకుపితం ద్రవత్వాదూష్మాణముపహత్య పురీషాశయవిసృతం ఔష్ణ్యాత్ ద్రవత్వాత్ సరత్వాచ్చ భిత్వా పురీషం అతిసారాయ ప్రకల్పతే 8

వ్యా. పిత్తప్రకృతికలమనుజుడు పులుపు-ఉప్పు-కారము అనురసములు కలపదార్థములనైనను క్షారములనైనను, ఉష్ణతీక్ష్ణగుణంబులనైనను, మితిమీరి సేవించినను; నిప్పుయొక్కయు సూర్యునియొక్కయు సంతాపము చేతను వేడిగాలితాకుడుచేతను శరీరమునకధికముగ స్పర్శము కల్గియున్నను మితిమీరినకోపంబును ఈర్ష్యయు (సోకోర్వమి) నధికముగకల్గియున్నను, అట్టివానికి పిత్తము అధికముగ ప్రకోపమునొందును; ప్రకుపితమైనయాపిత్తము తనయందలి ద్రవగుణముచేత శరీరమునందలి జాఠరాగ్నిరూపమైనయుష్ణమును చల్లార్చి, పురీషాశయమున జేరి, తనయందలి ఉష్ణము ద్రవము సరము (సంచారస్వభావము) అనుగుణములచేత పురీషమును భేదించి ద్రవీభూతముగజేసి బైటవెడలింపజేయుచు నతిసారమును కల్గింప సమర్థమగును. (ఇచ్చట పిత్తము అగ్నికి సమానగుణముగనుండుటచే జాఠరాగ్నిని వృద్ధినొందించవలసియున్నను,తనయందలి ద్రవభావముచే నగ్నినాశకమగునని "ద్రవత్వాత్ ఊష్మాణముపహత్య" అని సహేతుకముగ జెప్పబడినది.)

పిత్తాఽతిసారలక్షణములు.

మూ. తస్య రూపాణి—హారిద్రం హారితం, నీలం, కృష్ణం, రక్తపిత్తోపహితం, అతిదుర్గన్ధమతిసార్యతే పురీషమ్. తృష్ణాదాహస్వేదమూర్ఛాశూలబ్రధ్నసంతాపపాకపరీతః, ఇతి పిత్తాతిసారః 9

వ్యా. పిత్తప్రకోపమునగల్గిన యతిసారమున పసుపురంగు, ఆకుపచ్చనిరంగు, నీల-కృష్ణవర్ణములు, వీనిలోనొకరంగుకల్గి, పిత్తపసరుతో కలిసిన రక్తముతోకూడి, మిక్కిలి దుర్గంధమైనపురీషము పలుమారు వెడలును. అట్టియెడ రోగి దప్పి, మంట, చెమట, మూర్ఛ, నొప్పి, గుదస్థానమునమంట, అనునీయుపద్రవములతో బాధపడుచుండును. గుదకాండమున పుండగును. ఈలక్షణములుకల్గినది పిత్తాతిసారమని యెరుంగునది.

శ్లేష్మాఽతిసారనిదానము.

మూ. శ్లేష్మలస్య తు గురుమధురశీతస్నిగ్ధోపసేవినః, సమ్పూరకస్య, అచిన్తయతః, దివాస్వప్నపరస్య అలసస్య, శ్లేష్మా ప్రకోపమాపద్యతే,

సస్వభావాత్ గురుమధురశీతస్నిగ్ధః ప్రస్తోఽగ్నిముపహత్య సౌమ్య స్వభావాత్ పురీషాశయముపహత్యోపక్లేద్య పురీషం అతి సారాయ కల్పతే. 10

వ్యా. శ్లేష్మప్రకృతికలవాడు గురుగుణంబును మధురరసంబును శీతవీర్యంబును స్నిగ్ధంబునైన యాహారముల నధికముగ సేవించినను, ఇంచుకైనను కొరంతలేక మిక్కుటముగ భుజించుఅలవాటు కల్గియున్నను, అట్టిభోజనము చేసియు చింతనరూపమైన మనోవ్యాపారములేక, పగటియందు నిద్రబోవుచున్నను, ఏవిధమైన వ్యాయామములేక అలసుడై యున్నను, అట్టికారణములచేత శ్లేష్మము ప్రకోపము నొందును. ప్రకుపితమైన యాశ్లేష్మము తనకు స్వాభావికములైన గురుమధురశీతస్నిగ్ధగుణములు పైజెప్పిన గురుమధురాద్యాహారములచే మరింత బలిష్ఠములై యుండ, అగ్నికివిరుద్ధమై తనకు స్వభావసిద్ధమైన సౌమ్యస్వభావమువలన జాఠరాగ్నిని చల్లార్చి, పురీషాశయమున జేరి పురీషమును ద్రవముగజేసి యతిసారమును కల్గించును. (ఇచ్చట "పురీషాశయం ఉపహత్య" అను చోట "హన హింసాగత్యోః" అనుగత్యర్థకమైన హనధాతువునకు ల్యబంతమున 'ఉపహత్య' అని రూపముకావున పురీషాశయమునకు పోయి అనునర్థము సంగతము.)

శ్లేష్మాతిసారలక్షణములు.

మూ తస్య రూపాణి — స్నిగ్ధం, శ్వేతం, పిచ్ఛిలం, తన్తుమదామం, గురు, దుర్గన్ధం, శ్లేష్మోపహితం, అనుబద్ధశూలమల్పాల్పం, అభీక్ష్ణమతిసార్యతే సప్రవాహికమ్ గురూదరగుదవస్తి వంక్షణదేశః, కృతేఽప్యకృతసంజ్ఞః, సలోమహర్షః సోత్క్లేశో నిద్రాలస్యపరీతః, సదనోఽన్న ద్వేషీ చేతి శ్లేష్మాఽతిసారః. 11

వ్యా. శ్లేష్మప్రకోపమున గల్గిన యతిసారమున స్నిగ్ధంబును శ్వేతవర్ణంబును పిచ్ఛిలంబును (జిగురుగను), తీగెలుసాగునదియు, పక్వముకానిదియు, భారముకల్గినదియు, దుర్గంధభూయిష్ఠంబును, కఫముతో కూడినదియునగు పురీషము శూలముతో గూడి కొంచెము కొంచెముగ మాటిమాటికి వెడలును. మలము వెడలునపుడెల్ల విశేషముగ ముక్కవలసియుండును. అట్టియెడ రోగి కుదరంబును గుదంబును వస్తియు (మూత్రాశయంబు)ను, గెజ్జలును, (ఈప్రదేశములు) మిక్కిలి బరువుగనుండును. మలము తనంతట వెడలినను దాని నెరుంగకుండును (వానికి తెలియకయే తనంతట మలప్రవృత్తియగుచుండునని భావము). రోమహర్షము కల్గును. ఓకరింతలు కల్గును. నిదురకల్గి పనులయందుత్సాహములేకుండును,

అగ్ని చాల మందగించును. అన్నమున ద్వేషబుద్ధికల్గును. ఈలక్షణములు కల్గినది శ్లేష్మాతి సారమని యెరుంగునది.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—వాతాతిసారమునందుమాత్రము ఆమలక్షణములు వేరుగ జెప్పబడినది; పిత్త-కఫాతిసారములకు మాత్రము అట్టి ఆమలక్షణముల వేరుగ జెప్పియుండలేదు. ఐనను వాతాతిసారమునకు జెప్పినవిడ్జలత్వాది ఆమలక్షణములనే పిత్తకఫములయందు నూహించునది. చక్రపాణితంత్రమునను ఈవిషయమునే యిట్లు చెప్పిరి.—"వాతాఽతిసారస్సామశ్చ సశూలః ఫేనిలస్తనుః, శ్యావస్సశబ్దో దుర్గన్ధః విబద్ధోఽల్పాల్పఏవ చ, ఏవం పిత్తకఫే సామమతీసారం వినిర్దిశేత్" ఈవాక్యమున వాతాతిసారమునకు ఆమలక్షణముల జెప్పి, ఆలక్షణములే పిత్తకఫములకును అతిదేశింపబడినవి. ఈయుద్దేశముచేతనే ప్రకృతతంత్రకారులును ప్రత్యేకముగ జెప్పక వదలిన ట్లూహింపదగియున్నది.

సాన్నిపాతికాఽతిసారనిదానము.

మూ. అతిశీతస్నిగ్ధరూక్షోష్ణగురుఖరకఠిన విషమవిరుద్ధాఽసాత్మ్యభోజనాత్, అభోజనాత్, కాలాఽతీతభోజనాత్, యత్కిఞ్చిదభ్యవహరణాత్, ప్రదుష్టమద్యపానీయపానాత్, అతిమద్యపానాత్, అసంశోధనాత్, ప్రతికర్మణాం విషమగమనాత్, అనుపచారాత్, జ్వలనాదిత్యపవనసలిలాఽతిసేవనాత్, అస్వప్నాత్, అతిస్వప్నాత్, వేగవిధారణాత్, ఋతువిపర్యయాత్, అయథాబలమారమ్భాత్, భయశోకచిత్తోద్వేగాతియోగాత్, కృమిశోషజ్వరాఽర్శోవికారాతికర్షణాద్వా వ్యాపన్నాఽగ్నేః త్రయో దోషాః ప్రకుపితాః భూయ ఏవాఽగ్నిముపహత్య, పక్వాఽఽశయమనుప్రవిశ్య, అతీసారం సర్వదోషలిఙ్గం జనయన్తి. 12

వ్యా. శీతవీర్యమును, స్నిగ్ధ-రూక్ష-ఉష్ణ-గురు-కఠినగుణంబులును కలపదార్థముల నధికముగ భుజించుట, విషమముగ భుజించుట, పరస్పరసంయోగాదులచే విరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగ జేర్చి భుజించుట, దేశదోషాదులకును శరీరతత్వమునకును సాత్మ్యములుకానియాహారముల భుజించుట, ఆహారమును భుజించక యుపవాసముండుట, భోజనమునకు నియమితమైనకాలము నతిక్రమించి భుజించుట, పథ్యాపథ్యముల గలిపి భుజించుట, ఇట్టి యాహారముల జేసినను; చెడినమద్యమును జలమును త్రాగినను, మద్యము

మితిమీరిత్రాగినను, వమనవిరేచనాదులచే నియమితప్రకారము ఆయాసమయములయందు శోధనముచేసికొనకయున్నను, శోధనాదిపంచకర్మములను విధ్యుక్తమునకు విరుద్ధముగ నాచరించుట, అట్టిపంచకర్మముల జేసికొనినప్పుడు ఆహారాద్యుపచారములను విధ్యుక్త ప్రకారము చేయకున్నను, నిప్పుసెగ ఎండ గాలి జలము వీనిస్పర్శ మధికముగకల్గియుండి నను, రాత్రిపూట నిదురమేల్కాంచినను,అధికముగ నిద్రపోయినను, మలమూత్రాదివేగ ముల నిరోధించినను, ఆయాఋతువులయందుండవలసిన శీతోష్ణాదిఋతుధర్మములు మారి యున్నను, (లేక ఆయాఋతువులకు నియమింపబడిన యాహారవిహారాదుల వ్యత్యస్త ముగ జేసినను,) తనబలమునకు మిక్కుటమైన (సాహస) కృత్యముల జేసినను, భయంబును దుఃఖంబును చిత్తోద్రేకంబును అధికముగ కల్గినను, క్రిమిరోగము శోషజ్వరము అర్శో రోగము అనునీవ్యాధులచే శరీరము మిక్కిలి కృశించినను, ఈకారణములచేత జాఠరాగ్ని మందగించి దానిమూలముగ వాతాదిదోషములు మూడును ప్రకోపమునొంది, జాఠ రాగ్నిని బొత్తుగచెరిచి, పక్వాశయమున జేరి, మూడుదోషములచే గల్గినయతిసారములకు వేరువేరుగ జెప్పబడినలక్షణములన్నిటితో కూడినయతిసారమును కల్గించును. (ఇచ్చట పైజెప్పబడిన దోషప్రకోపణశీతాతిసేవనాది కారణములలో నాయాదోషప్రకోపకార ణములచే నాయాదోషములు యథాసంభవముగ ప్రకోపము నొంది అతిసారకారణము లగునని యెరుంగునది.)

సన్నిపాతాతిసారవిశేషలక్షణములు, కృచ్ఛ్రసాధ్యత్వము.

మూ. అపి చ శోణితాదీన్ ధాతూనతిప్రకృష్టం (అతిప్రదుష్టాన్) దూష యన్తో ధాతుదోషస్వభావకృతానతీసారవర్ణానుపదర్శయన్తి.— తత్ర శోణితాదిషు ధాతుష్వతిప్రవృద్ధేషు హారిద్రహారితనీలమా ఞ్జిష్ఠమాంసధావనసన్నికాశం రక్తం కృష్ణం శ్వేతం వరాహమేద స్సదృశం అనుబద్ధవేదనమవేదనం వా సమాసవ్యాసాత్ ఉప వేశ్యతే శకృత్, గ్రథితమామం సకృత్; సకృదపి పక్వం అనతి క్షీణమాంసశోణితబలో మన్దాగ్నిః విహతముఖరసశ్చ; తాదృశ మాతురం కృచ్ఛ్రసాధ్యం విద్యాత్. 13

వ్యా. మరియు పైజెప్పినకారణసంకరముచే ప్రకుపితములైన వాతాదిదోషములు మూడును శరీరమునందలి రక్తాదిధాతువులను మిక్కిలి దుష్టములుగజేసి అట్టిధాతువులు చెడుటచే నతిసారమున నీక్రిందజెప్పబడు దోషధాతువులకు స్వాభావికములగువర్ణములను కల్గించును.—

అందు శోణితము మున్నగుధాతువులు త్రిదోషములచే దుష్టములై మిక్కిలివృద్ధి నొందియున్నపుడు పసుపురంగు, ఆకుపచ్చనిరంగు, నలుపు, మంజిష్ఠికషాయపురంగు, మాంసమునుకడిగినసీళ్లరంగు, రక్తవర్ణము, కృష్ణవర్ణము, తెలుపు, పందిమేదస్సుతో సమానమైన వర్ణము, ఈవర్ణములుకల్గి; బాధతోఁగూడియైనను బాధలేకయైనను, మలము గ్రంథివలె కఠినమై పక్వముగాక యొకప్పుడు వెడలును. మరియొకప్పుడు శరీరమునందలి మాంసరక్తబలములు మిక్కిలి క్షీణించక యగ్ని మందగించి నోటికి రుచి తెలియకయుండి పైజెప్పిన రంగులతోఁ గూడినమలము పక్వమై వెడలును. అట్టి యతిసారమున వైలక్షణములన్నియు కలిసియైనను, ఒకసమయమున వానిలోఁ వేరువేరుగ కొన్నిమాత్రము కలిసియైనను (ఏకరూపము కాక) మలము వెడలుచుండును. ఈలక్షణములతోఁ గూడిన సన్నిపాతాఽతిసారము కృచ్ఛ్రసాధ్యమగును.

ఆసాధ్యవిశేషలక్షణములు.

మూ. ఏభిర్వర్ణైః అతిసార్యమాణం సోపద్రవమాతురం అసాధ్యోఽయమితి ప్రత్యాచక్షీత; తద్యథా:—పక్వశోణితాభం, యకృత్ఖణ్డోపమం, మేదోమాంసోదకసన్నికాశం, దధిఘృతమజ్జతైలవసాక్షీరవేసవారాభం, అతినీలం, అతిరక్తం, అతికృష్ణం, ఉదకమివాఽచ్ఛం, పునర్మేచకాభమతిస్నిగ్ధం, హరిత-నీల-కషాయవర్ణం, కర్బురమావిలం, పిచ్ఛిలం, తన్తుమదామం, చన్ద్రికోపగతం, అతికుణపపూతిపూయగన్ధ్యామామత్స్యగన్ధి, మక్షికాకా(క్రా)న్తం కుథితబహుధాతుస్రావం, అల్పపురీషం, అపురీషం వా, అతిసార్యమాణం; తృష్ణాదాహజ్వరభ్రమతమకహిక్కాశ్వాసాఽనుబన్ధం, అతివేదనమవేదనం వా, స్రస్తపక్వగుదం, పతితగుదవళిం, ముక్తనాళం, అతిక్షీణబలమాంసశోణితం, సహసోపరతవికారం, అతిసారిణమచికిత్స్యం విద్యాత్; ఇతి సన్నిపాతాఽతిసారః. 14

వ్యా. మరియు సన్నిపాతాఽతిసారమున నీక్రింద జెప్పబడు వర్ణములతోడను తృష్ణాదాహాద్యుపద్రవములతోడను కూడి మలప్రవృత్తి యగుచున్నయెడ నయ్యది యసాధ్యము; కావున అట్టిరోగికి చికిత్సజేయంజనదు. ఆలక్షణము లెవ్వియన:—పక్వముచేయబడినరక్తము, యకృత్తుయొక్కఖండము, మేదస్సును మాంసమును కడిగినసీళ్లు, వీనినిబోలినరంగులుకల్గియైనను; పెరుగు నెయ్యి మజ్జ (ఎముకలలోనిక్రొవ్వు) పాలు వేసవారము అనువాని బోలియైనను, మిక్కిలి నీలవర్ణము కల్గియైనను, మిక్కిలి రక్తవర్ణంబైనను కృష్ణ

వర్ణంబైనను కల్గియైనను, నీళ్లవలె తేటగనైనను, నెమలిపురికన్నుబోలె చిత్రవర్ణముగనైనను, మిక్కిలి జిడ్డుకల్గియైనను, పచ్చరంగును నీలంబును కషాయవర్ణంబును నొకటిగ కలిసియైనను, అనేకవర్ణములు కలిసియైనను, కలకబారియైనను, పిచ్ఛిలముగనైనను, తీగెలుసాగుచు నామముగనైనను, తెల్లనితళుకులుకల్గియైనను, పురీషము వెడలుట, మరియు శవముయొక్కయు చీముయొక్కయు దుర్గంధంబైనను, ఆమగంధంబైనను, చేపలదుర్గంధమైనను, అధికముగ కల్గియుండుట, అట్టిమలముపై నీగెలు ఆసగొని వ్రాలుచుండుట, అనేకధాతువులు కుళ్లి మలమునగలిసి స్రవించుట, పురీషము కొద్దిగనుండుట, లేక పురీషము బొత్తుగ లేకుండుట; దప్పి, మంట, జ్వరము, భ్రమము, మైకము, ఎక్కిళ్లు, శ్వాసము, అనునీయుపద్రవము లనుబంధముగనుండుట; వేదన (బాధ) మిక్కిలి యధికముగనైనను, బొత్తుగ లేకయైననుండుట; గుదముజారి పుండై యుండుట, గుదమునందలి వళులు స్వస్థానము నుండి జారియుండుట, గుదకాండము పట్టువదలియుండుట, శరీరమునందలి రక్తమాంసములు మిక్కిలి క్షీణించియుండుట, అతిసారమున గల్గులక్షణములు వికారములన్నియు ప్రయత్నము లేకయే తమంతట తటాలున నివర్తించుట, ఈలక్షణములును సన్నిపాతాతిసారమున కల్గును. అట్టిలక్షణములు కల్గినయతిసారరోగికి చికిత్స జేయంజనదు. ఇత్తెరంగున సన్నిపాతాతిసారలక్షణములు పూర్తిగ వివరింపబడియె.

సన్నిపాతాతిసారచికిత్సాకాలనియమము.

మూ. తమసాధ్యతామసంప్రాప్తం చికిత్సేత్; యథాప్రధానోపక్రమేణ
హేతూపశయదోషవిశేషపరీక్షయా చేతి. 15

వ్యా. (సన్నిపాతాతిసారమున సామాన్యముగ దోషత్రయమునకు వేరువేరజెప్పబడినలక్షణములన్నియు మిశ్రములుగ నుండునని "అతిసారం సర్వదోషలిఙ్గం జనయన్తి" అని సామాన్యముగ జెప్పబడినది. పిమ్మట "అపి చ దోషాదీన్" అని యుపక్రమించి సన్నిపాతాతిసారమునందు వాతాదిదోషములయొక్కయు రక్తాదిధాతువులయొక్కయు స్వభావముచే గల్గువర్ణాదిభేదములను వివరించుచు, అట్టివర్ణాదిభేదములచే కృచ్ఛ్రసాధ్యావస్థాభేదమును, ప్రత్యాఖ్యేయావస్థాభేదమును నిరూపింపబడినవి. అట్టియెడ నతిసారము అసాధ్యావస్థకు మారకమునుపే చికిత్స జేయవలెనని యీవాక్యముచే జెప్పబడినది.)

పైజెప్పిన రెండువిధములైనయవస్థలలో సన్నిపాతాతిసారము అసాధ్యావస్థనొందకమునుపే చికిత్స జేయుట ముఖ్యము. అందు త్రిదోషములు ప్రకోపమునొందియున్నను వానిలో ప్రధానమైన దోషమును హేతువులబట్టియు ఉపశయానుపశయమూలముగను దోషముయొక్క విశేషలక్షణములబట్టియు పరీక్షించి నిర్ణయించి, అట్టి ప్రధానదోషానుసారముగ చికిత్స జేయవలెను.

ఆగంతుజాతిసారలక్షణములు.

మూ. ఆగన్తూ ద్వావతీసారౌ మానసౌ భయశోకజౌ,
తత్తయోర్లక్షణం వాయోః యదతీసారలక్షణమ్.   16

వ్యా. ఆగంతుకాతిసారములు రెండు. అందొకటి మనోదోషమైన భయముచేతను రెండవది శోకముచేతను కల్గును. ఈరెండతీసారములును వాతాఽతిసారలక్షణములే కల్గి యుండును. (ఇచ్చట భయశోకములు రెండును మనస్సంబంధములగు దోషములు కావున మానసికాతిసారము వేరని భ్రమింపదగదు.)

మూ. మారుతో భయశోకాభ్యాం శీఘ్రం హి పరికుప్యతి,
తయోః క్రియా వాతహారీ హర్షణాశ్వాసనాని చ.   17
ఇత్యుక్తాః షడతీసారాః, సాధ్యానాం సాధనం త్వతః,
ప్రవక్ష్యామ్యనుపూర్వేణ యథావత్తన్నిబోధత.   18

వ్యా. భయముచేతను, శోకముచేతను, వాతము (తక్కినకారణములకన్న) నతి శీఘ్రముగ, ప్రకోపము నొందును. (కావున నారెంటియందు వాతాతిసారులకు చెప్పిన లక్షణములే కల్గియుండునని భావము.) దానంజేసి భయశోకాతిసారముల రెంటికిని వాతహారంబులగుచికిత్సలను, మనస్సుకు సంతోషమును గల్గించుటయు, నూరడించుటయు చికిత్సలగును. ఇత్తెరంగున నుద్దేశప్రకారము ఆరువిధములయిన యతిసారభేదములు నిరూపింపబడినవి. అందు సాధ్యావస్థనుండు నతిసారములకు చికిత్సాక్రమము వరుసగ నీక్రింద వివరింపబడును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—మానసికములగు భయశోకకారణములచే నాగంతుకాతిసారము జనించుననియు అయ్యవి వాతాతిసారలక్షణములనే కల్గియుండు ననియు పైన జెప్పబడినవి. అట్టియెడ వాతాతిసారము లక్షణముచేతనే యీరెండును గతార్థమగుచుండ వేరుగనెంచుకు చెప్పవలె నన్నచో, నీరెంటికిని వాతాతిసారమునకు చెప్పినచికిత్సలే కాక హర్షణాశ్వాసనరూపచికిత్సకూడ చేయవలసియుండును కాన నట్టి చికిత్సాభేదమునకై వేరుగచెప్పబడినది. మరియు వాతము నితరములగుమిథ్యాహారాదులచే సామాన్యముగ ప్రకోపించినను, భయశోకములచేత నతిశీఘ్రముగ ప్రకోపమునొంది యతితీవ్రముగ పనిచేయును కావున లక్షణభేదంబును వేరుగ గన్పట్టుచున్నది. ఈవిషయ మునే తంత్రకారులు ''శీఘ్రం హి పరికుప్యతి'' అనియు ''హర్షణాశ్వాసనాని చ''ననియు సూచించిరి. మరియు సన్నిపాతాతిసారమున భయశోకములు కారణములుగ జెప్పబడి

నవిగాని నయ్యది యితరకారణములతోఁగూడి యుండునుగాన నీరెంటికి సన్నిపాతనంతర్భావము జెప్పంజనదు. ఈరెండును (భయశోకజనులు) సమానలక్షణములై యున్నను, భయముచే కల్గినదానియందు ఆశ్వాసనంబును, శోకజమున హర్షణంబును చికిత్సలై యుండును. కావున వేరువేరుగ చెప్పబడినవి.

మరియు సుశ్రుతమున "తైస్తైర్భావైః శోచితోఽల్పాశనస్య బాష్పోష్మావై వహ్నిమావిశ్య జన్తోః" అని యుపక్రమించి శోకజమును వేరుగ జెప్పబడినది. అదియు ఇచ్చట సన్నిపాతనతిసారమున నంతర్భూతమగును. అచ్చటనే అన్నాజీర్ణాతిసారము ప్రత్యేకముగ చెప్పబడినది. అదియు నిచ్చట సాన్నిపాతికముననే అంతర్భూతమగును కావున అట్టి భేదములును నీతంత్రముననే సంగృహీతమని యెరుంగునది.

అతిసారచికిత్సాక్రమము, ఆందావస్థయందు చికిత్సావిధి.

మూ. దోషాః సన్నిచితా యస్య విదగ్ధాహారమూర్ఛితాః,
అతీసారాయ కల్పన్తే భూయస్తాన్సంప్రవర్తయేత్. 19
న తు సంగ్రహణం దేయం పూర్వమామాతిసారిణే,
విబధ్యమానాః ప్రాగ్దోషా జనయన్త్యామయాన్ బహూన్. 20
దణ్డకాఽలసకాధ్మానగ్రహణ్యర్శోగదాం స్తథా,
శోథపాణ్డ్వామయప్లీహకుష్ఠగుల్మోదరజ్వరాన్. 21
తస్మాదుపేక్షేతోత్క్లిష్టాన్ వర్తమానాన్ స్వయం మలాన్,
కృచ్ఛ్రం వా వహతాం దద్యాదభయాం సంప్రవర్తినీమ్. 22

వ్యా. అతిసారమునందు దోషములు విదగ్ధము, విష్టబ్ధము, ఆమము, రసశేషము, అనునాల్గువిధములయిన అజీర్ణములచే మిక్కిలి బలిష్ఠములై యున్నపుడు అట్టి పరిస్థితియందు విరేచనమును బంధించుచికిత్స జేయక తనంతటదోషమంతయు వెడలునట్లు తొలుత యుపేక్షించి యుండవలయును. ఒకవేళ విరేచనములు బద్ధగించి యగుచున్నపుడు ధారాళముగ వెడలింపజేయవలయును. కాని బంధించుచికిత్స చేయజనదు. అటుగాక ప్రారంభముననే ఆమావస్థయందున్న అతిసారమును బంధించినచో దోషములు కోష్ఠముననే బద్ధగింపబడి పలుతెరంగులయిన రోగముల కలిగించును అందు దండకము, అలసకము, ఆధ్మానము (కడుపుబ్బరము), గ్రహణీదోషము, అర్శోరోగము, వాపు, పాండురోగము, ప్లీహావృద్ధి,కుష్ఠము,గుల్మము, ఉదరము, జ్వరము, అనునీరోగములు సంభవించును. కావున దోషములుతనంతట ఆమావస్థయందు తనంతట సరళముగ వెడలుచున్న

యెడల కొంతవరకు బంధించు చికిత్స జేయక యుపేక్షించి యుండవలయును. ఒకవేళ బద్ధగించి మిక్కిలి కష్టముతో మలము వెడలుచున్నయెడ అప్పుడు కరకకాయలచే సిద్ధమయినయౌషధము నుపయోగించి మలము ధారాళముగ వెడలునట్లు చేయవలయును. ఇచ్చట "న తు సఙ్గ్రహణం పూర్వం" అని ఆమాతిసారమున తొలుత బంధనచికిత్స చేయక యుపేక్షించి దోషము వెడలిన వెనుక బంధనచికిత్స చేయదగునని తెలిసెడి.

మూ. తయా ప్రవాహితే దోషే ప్రశామ్యత్యుదరామయః,
జాయతే దేహలఘుతా జఠరాగ్నిశ్చ వర్ధతే. 23

వ్యా. పైజెప్పినరీతిగ ఆమాతిసారమున దోషమంతయు తొలుత బయలువెడలిన యెడ ఉదరమున గల్గుబాధలు శమించును. శరీరము చులకనగును. జాఠరాగ్ని వృద్ధి నొందును. (ఈచికిత్స దోషములుఅట్టియు బలిష్ఠమై శరీరబలము చక్కగనుండువారికి చేయదగును.)

—మధ్య-అల్పదోషములయందు దీపన-పాచన-లంఘనములు.—

మూ. ప్రమథ్యాం మధ్యదోషాణాం దద్యాద్దీపనపాచనీం,
లంఘనం చాల్పదోషాణాం ప్రశస్తమతిసారిణామ్. 24

వ్యా. అతిసారమునందు దోషములు ఉత్కటములుగాక మధ్యబలములుగ నున్నపుడు, అగ్నిని దీపింపజేసి ఆహారమును పచింపజేయుకషాయమునుపయోగించి చికిత్స చేయదగును. అట్టిదోషములు స్వల్పముగ నున్నయెడ అతిసారరోగికి లంఘనముచేయుంట చాల ప్రశస్తము. ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ఆమాతిసారమున ఆమదోషముమిక్కిలి బలవత్తరమై రోగి బలిష్ఠుడుగ నున్నపుడు తొలుత విరేచనౌషధములచే దోషముల పూర్తిగ వెడలించి బంధనచికిత్స చేయదగును. ఆమదోషము బలిష్ఠమై రోగి బలహీనముగనున్నయెడ తొలుత బంధనచికిత్స చేయక ఆమదోషము వెడలునంత దనుక నుపేక్షించి పిమ్మట బంధనము చేయదగును. ఇది ఆమదోషము బలిష్ఠముగ నుండునవస్థనుపట్టి చికిత్సావిధానము. మరియు ఆమదోషము మధ్యమముగ నున్నపుడు దీపనపాచనాద్యౌషధములచే సిద్ధముచేయబడినకషాయము నుపయోగించి తొలుత నగ్నిని దీపింపజేసి పిమ్మట బంధనము చేయదగును. ఆమదోషము మిగుల స్వల్పముగనున్నపుడు తొలుత లంఘనము చేయించి పిమ్మట బంధనచికిత్స చేయనగును. ఇత్తెరంగున ఆమదోషము బలతారతమ్యమును బట్టి చికిత్సావిధానము నెరుంగునది.

—అతిసారమునకు దోషానుసారముగ ప్రమథ్య(కషాయ)కల్పనము.—

మూ. పిప్పలీనాగరం ధాన్యం భూతీకమభయా వచా,

హ్రీబేరం భద్రముస్తాని బిల్వం నాగరధాన్యకమ్. 25
పృశ్నిపర్ణీ శ్వదంష్ట్రా చ సమఙ్గా కణ్టకారికా,
తిస్రః ప్రమథ్యా విహితాః శ్లోకార్ధైరతిసారిణామ్. 26

వ్యా. పిప్పళ్లు, శుంఠి, దనియాలు, కామంచిగడ్డి, కరక్కాయలు, వస, వీనిని సమభాగములుగ జేర్చి నూరి పక్వముచేసి యెనిమిదింతలు నీళ్లుపోసి నాల్గవపాలు మిగులునట్లు ప్రమథ్యకషాయముగ జేసి కఫాతిసారమున నుపయోగించునది. మరియు కురువేరు, తుంగగడ్డలు, బిల్వవేరు, శుంఠి, దనియాలు, వీనిని సమభాగములుగ జేర్చి పైజెప్పిన ప్రమథ్యవిధానముగ కషాయమునుచేసి పిత్తాతిసారమున నుపయోగించునది. ముయ్యాకుపొన్న, పల్లేరు, మంజిష్ఠి, వాకుడు, వీనిని సమభాగములుగ కూర్చి ప్రమథ్యకషాయముగ చేసి వాతాతిసారమున నుపయోగించునది. ఇత్తెరంగున పైజెప్పిన మూడర్ధశ్లోకములచే జెప్పబడినద్రవ్యములను వేరువేర మూడుకషాయయోగముల కల్పించి క్రమముగ కఫ-పిత్త-వాతాతిసారములయందు వరుసగ త్రాగింపవలయునని భావము.

ఇచ్చట ప్రమథ్యవిధానము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"ప్రమథ్యా, ప్రోచ్యతే ద్రవ్యపలకల్కాత్ శృతాత్, తోయేఽష్టగుణితే తస్యాః పానమాహుః పలద్వయమ్" ద్రవ్యకల్కమున కెనిమిదింతలు జలముచేర్చి యెనిమిదవపాలు మిగులునట్లు కాచబడినది ప్రమథ్యమని యర్థము.

అతిసారమున పానీయజలసంస్కారము.

మూ. వచాప్రతివిషాభ్యాం వా ముస్తపర్పటకేన వా,
హ్రీబేరశృఙ్గవేరాభ్యాం పక్వం వా పాయయేజ్జలమ్. 27

వ్యా. వస, అతివస, ఈరెంటిచేనైనను; తుంగగడ్డలు, పర్పాటకము, ఈరెంటిచేనైనను; కురువేరు, శుంఠి, ఈరెంటిచేనైనను; పైజెప్పిన ప్రమథ్యముగ కల్కముచేసి కషాయముకాచి పైజెప్పినక్రమముగ కఫ-పిత్త-వాతాతిసారులకు త్రాగించునది.

అతిసారమునందు హితాన్నసేవనము.

మూ. యుక్తేఽన్నకాలే క్షుత్క్షామం లఘూన్యన్నాని భోజయేత్,
తథా స శీఘ్రమాప్నోతి రుచిమగ్నిబలంబలమ్. 28

వ్యా. అతిసారరోగికి అన్నమును భుజించవలసినకాలమున ఆకలి తీవ్రముగ కల్గినయెడల లఘుగుణము కల్గి శీఘ్రముగ జీర్ణములగు నాహారములను భుజింపచేయనగును.

అట్లుచేసినయెడ యారోగినోటికి శీఘ్రముగ రుచితెలిసి జఠరాగ్నిబలమును, శరీరబలమును శీఘ్రముగ నొందగలడు.

అతిసారమున తక్రాదిపానములు.

మూ. తక్రేణావన్తిసోమేన యవాగ్వా తర్పణేన వా,
సురయా మధునా చాదౌ యథాసాత్మ్యముపాచరేత్. 29
యవాగూభిర్విలేపీభిః ఖడైర్యూషై రసోదనైః,
దీపనగ్రాహిసంయుక్తైః క్రమశ్చ స్యాదతః పరమ్. 30

వ్యా. పైజెప్పినరీతిగ లఘ్వాహారమును భుజించినపిదప మజ్జిగనైనను, పులిగంజినైనను, యవాగూనైనను, బొరుగులనీళ్లనైనను, సురయను మద్యమునైనను, మధుమద్యమునైనను, వారివారియలవాటు ననుసరించి యుపయోగించవలయును. మరియు యవాగువులచేతను విలేపియనుగంజిచేతను, ఖడయూషములచేతను, మాంసరసములతో కూడిన యన్నములచేతను నుపచరించవలయును. అట్టి యవాగూ మున్నగువానిని సిద్ధము చేయునపుడు దీపనీయగణమునను, గ్రాహిగణమునను చెప్పబడిన ద్రవ్యముల గూర్చి సంస్కరించి యుపయోగించునది.పిమ్మట చికిత్సాక్రమము నవలంబింపవలయును.(ఇచ్చట షడ్విరేచనశతాశ్రితీయమున 'పిప్పలీపిప్పలీమూల...దీపనీయాని భవన్తి" "ప్రియఙ్గ్వనన్తాస్థి...పురీషసఙ్గ్రహణీని భవన్తి" (సూ. అ. ४.) అని చెప్పబడిన దీపనీయ-పురీషగ్రాహిగణములను "దీపనగ్రాహిసంయుక్తైః" అనుపదముచే గ్రహింపదగును.)

అతిసారమున నన్నపానములయందు జేర్పదగినద్రవ్యగణము.

మూ. శాలిపర్ణీం పృశ్నిపర్ణీం బృహతీం కణ్టకారికాం,
బలాం శ్వదంష్ట్రాం బిల్వాని పాఠాం నాగరధాన్యకమ్. 31
శటీం పలాశం హపుషాం వచాం జీవకపిప్పలీం,
యవానీం పిప్పలీమూలం చిత్రకం హస్తిపిప్పలీమ్. 32
వృక్షామ్లం దాడిమామ్లం చ సహిఙ్గుబిడసైన్ధవం,
ప్రయోజయేదన్నపానే విధినా సూపకల్పితమ్. 33
వాతశ్లేష్మహరో హ్యేషః గణో దీపనపాచనః,
గ్రాహీ బల్యో రోచనశ్చ తస్మాచ్ఛస్తోఽతిసారిణామ్. 34

వ్యా. ముయ్యాకుపొన్న, కోలపొన్న, ములక, వాకుడు, చిట్టాముట్టి, పల్లేరు, మారేడు, చిరుబొద్ది, శుంఠి, దనియాలు, కంధకచోరములు, మోదుగ, బోడతరము,

వస, జీవకము, పిప్పళ్లు, ఓమము, మోడి, చిత్రమూలము, గజపిప్పలి, చింతపండు, దానిమ్మరసము, ఇంగువ, బిడాలవణము, సైంధవలవణము, ఈ ద్రవ్యము గణము. వాతకఫ హరంబును అగ్నిని దీపింపజేసి యాహారమును పచింపజేయునదియు నగును. మలమును వెడలనీయక నిరోధించును, బలమును కల్గించును, ఆహారమున రుచికల్గించును. కావున నీ గణద్రవ్యములను యథోచితముగ యవాగ్వాద్యన్నపానములయందు జేర్చి సంస్కరించి అతిసారరోగి కుపయోగింపనగును.

అతిసారమునకు యూష-ఖడయూషములు.

మూ. ఆమే పరిణతే యస్తు విబద్ధమతిసార్యతే,
సశూలపిచ్ఛమల్పాఽల్పం బహుశః స ప్రవాహికమ్. 35
యూషేణ మూలకానాం తం బదరాణామథాపి వా,
ఉపోదికాయాః క్షీరిణ్యాః యవాన్యా వాఽస్తుకస్య వా. 36
సువర్చలాయాశ్చఞ్చోర్వా శాకేనాఽవల్గుజస్య వా,
శట్యాః కర్కోటకానాం వా జీవన్త్యాః చిర్భటస్య వా. 37
లోణికాయాః సపాఠాయాః శుష్కశాకేన వా పునః,
దధిదాడిమసిద్ధేన బహుస్నేహేన భోజయేత్. 38

వ్యా. అతిసారమున ఆమము పక్వమైనపుడు శూలముతోగూడి జిగురుగ కొంచెము కొంచెముగ మాటిమాటికి పలుమారు ప్రవాహికముతో గూడి ప్రవర్తియగుచున్నచో ముల్లంగిని చేర్చి సిద్ధమైన యూషముతోనైనను, రేగుపండ్లను చేర్చి చేయబడిన యూషముతోనైనను అధికముగ స్నేహమును (నేతిని) చేర్చి సంస్కరించి యాహారము చేయవలెను. మరియు దుంపబచ్చలి, మనుబాల, ఓమము, చక్రవర్తికూర, ప్రొద్దుతిరుగుడు (సూర్యకాంతము)చెట్టు, ఎలుకజీడికూర, బావంచియాకు, కచోరములు, గుమ్మడి, మనుబాల, దోస, పులిచింతాకు, చిరుబొద్ది, అనునీశాకములలో వేనినైనను పెరుగును దానిమ్మరసమును చేర్చి పక్వముజేసి నేతిని అధికముగ జేర్చి సంస్కరించి యాహారతో చక్కగ పక్వముచేయబడిన యూషములనైనను ఖడయూషములనైనను ఆహారము చేయనగును.

ప్రవాహికాలక్షణము సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"వాయుర్వివృద్ధో నిచితం బలాసం నుదత్యధస్తాత్ అహితాశనస్య, ప్రవాహతోఽల్పం బహుశోమలాక్తం ప్రవాహికాం తాం ప్రవదన్తి తద్జ్ఞాః" (సు. ఉ. అ. ౪౦.) (వాతమువృద్ధినొంది

సంచితమైనకఫమును ముక్కినప్పుడెల్ల కొంచెముగ మలముతోగూడి పలుమారు బైటవెడలు చున్న నయ్యది ప్రవాహికమని చెప్పబడును.)

ప్రవాహికాహారఖడయూషము.

మూ. కల్కస్స్యాత్ బాలబిల్వానాం తిలకల్కశ్చ తత్సమః,
దధ్నస్సరోఽమ్లః స్నేహాఢ్యః ఖడో హన్యాత్ ప్రవాహికామ్. 39

వ్యా. లేతమారేడుపిందెలకల్కము నువ్వులకల్కమును సమభాగములుగ గూర్చి పెరుగుమీది తేటలో కలిపి అందు దానిమ్మరసమును జేర్చి నేతిని మరింత కలిపి సంస్కరింపబడిన ఖడయూషమును త్రాగినయెడ ప్రవాహిక (బంకవిరేచనములు) శమించును.

అతిసారరోగికి మలక్షయాదులయందు ధాన్యయూషము.

మూ. యవానాం ముద్గమాషాణాం శాలీనాం చ తిలస్య చ,
కోలానాం బాలబిల్వానాం ధాన్యయూషం ప్రకల్పయేత్. 40
ఐకధ్యం యమకే భృష్టం దధిదాడిమసాధితం,
వర్చఃక్షయే శుష్కముఖం శాల్యన్నం తేన భోజయేత్. 41

వ్యా. యవలు, పెసలపప్పు, ఉద్దిపప్పు, ఎఱ్ఱవరిధాన్యపుబియ్యము, నువ్వులు, రేగుపండ్లు, లేతమారేడుపిందెలు, వీనిని వేరువేరుగ కల్కముగజేసి యాకల్కములను సమభాగములుగ నన్నింటి నొకటిగకలిపి, నూనెను నేతిని చేర్చి వేయించి, అందు పెరుగును దానిమ్మపండ్లరసమును కలిపి తిరుగబోతబెట్టి సంస్కరించిన నయ్యది ధాన్యయూషమనబడును. దీని అతిసారరోగికి పురీషము క్షీణించి ముఖము శుష్కించియున్నపుడు ఎఱ్ఱవరిబియ్యపు అన్నమున గూర్చి భోజనమిడవలెను. (ఇచ్చట యవలు మున్నగువాని నన్నింటిని కల్కములుగజేసి యన్నింటెని సమభాగములుగ కలిపి పైజెప్పిన ప్రకారము యూషమును గల్పింపవలెను. ఈవిషయమును వాగ్భటాచార్యులు "కోలానాం బాలబిల్వానాం కల్కైః శాలియవస్య చ, ముద్గమాషతిలానాం చ ధాన్యయూషం ప్రకల్పయేత్... తేన భోజయేత్" (అ. హృ. అ. ౯. శ్లో. ౭౯.) అని స్పష్టముగ జెప్పిరి.

క్షీణమలాతిసారరోగికి ఆహార-వ్యంజనములు.

మూ. దధ్నస్సరం వా యమకే భృష్టం సగుడనాగరం,
సురాం వా యమకే భృష్టాం వ్యఞ్జనార్థే ప్రదాపయేత్. 42
ఫలామ్లం యమకే భృష్టం యూషం గృఞ్జనకస్య వా,

లోపాకరసమమ్లం వా స్నిగ్ధామ్లం కచ్ఛపస్య వా. 43
బర్హితిత్తిరిదక్షాణాం వర్తకానాం తథా రసాః,
స్నిగ్ధామ్లాః శాలయశ్చాగ్ర్యాః వర్చఃక్షయరుజాపహాః. 44

వ్యా. మరియు పెరుగుమీదిమీగడను యమకస్నేహమున (నూనె నెయ్యి చేరి యమకస్నేహము) పక్వముచేసి అందు బెల్లమును శుంఠిపొడిని కలిపి దానినైనను; యమకస్నేహముతో పక్వముచేయబడిన సురయను మద్యమునైనను; వ్యంజనమునకై (అన్నముతో కలిపి భుజింపదగినసూపము, పచ్చడులు మున్నగుసాధకములు) యుపయోగింపదగును. మరియు వెల్లుల్లిని చేర్చి పక్వముచేయబడినయూషమున దానిమ్మపండ్లు మున్నగువాని పులుపురసమును జేర్చి పక్వముచేసి ఆయూషమునైనను; లోపాకమను జంతువుయొక్క మాంసరసమున దానిమ్మపులుపు చేర్చియైనను, తాబేటిమాంసరసమున నెయ్యిని పులుపురసమును జేర్చి పక్వముచేసియైనను, నెమలి తీతువుపిట్ట కోడి వెలిచెపిట్ట అనునీజంతువులమాంసరసములను పులుపును నేతిని చేర్చి పక్వముచేసి వానినైనను, వ్యంజనములకై యుపయోగించునది. మిక్కిలి శ్రేష్ఠములైన రాజనములు మున్నగు ధాన్యములు అన్నమున కుపయోగించునది. ఇట్టి వ్యంజనంబులును అన్నంబులును మలక్షయముచే కల్గిన యతిసారములను హరించుటకు మిగుల శ్రేష్ఠములు.

క్షీణమలాతిసారరోగికి మాంసరసయుక్తభోజనము.

మూ. అన్తరాధిరసం పూత్వా రక్తం మేషస్య చోభయం,
పచేద్దాడిమసారామ్లం సధాన్యస్నేహనాగరమ్. 45
ఓదనం (భోజనం) రక్తశాలీనాం తేనాద్యాత్, ప్రపిబేచ్చ తత్,
తథా వర్చఃక్షయకృతైః వ్యాధిభిర్విప్రముచ్యతే. 46

వ్యా. పొట్టేలుయొక్క మాంసరసమును రక్తమును గ్రహించి రెంటిని నొకటిగ కలిపి పుల్లదానిమ్మపండ్లరసమును కూడ కలిపి పక్వముచేసి దనియాలను శుంఠిని పొడిచేసి నేతితో సంస్కరించి కలిపి యారసమును ఎఱ్ఱవరిబియ్యముచే సిద్ధమైనయన్నమున జేర్చి భుజించి యారసమునే త్రాగవలెను. దీనిని సేవించినయెడ మలక్షయముచే సంభవించు ముఖశోషము, దౌర్బల్యము, ఉదావర్తము, మున్నగురోగములు నివర్తించును.

అతిసారమున గుదభ్రంశ చికిత్స.

మూ. గుదనిస్సరణే శూలే పానమమ్లస్య సర్పిషః,
ప్రశస్యతే నిరామాణాం అథ వాప్యనువాసనమ్. 47

వ్యా. అతిసారమున ఆమదోషము లేక గుదము జారి నొప్పియు పోటును కల్గియున్నయెడ నమ్లరసముల జేర్చి సిద్ధముచేయబడిన (క్రింద జెప్పబడు) ఘృతమును త్రాగుటయు, అనువాసనవస్తి జేసికొనుటయు మిగుల ప్రశస్తము.

గుదభ్రంశమునకు చాంగేరీఘృతము.

మూ. చాఙ్గేరీకోలదధ్యమ్లనాగరక్షారసంయుతం,
ఘృతముత్క్వథితం పేయం గుదభ్రంశరుజాపహమ్. 48
(ఇతి చాఙ్గేరీఘృతమ్.)

వ్యా. పులిచింతాకురసము, రేగుపండ్లరసము, పుల్లనిపెరుగు ఈమూడుద్రవములును కలిసి ఘృతమునకు నాలుగింతలుగ జేర్చి, శుంఠిచూర్ణమును యవక్షారమును కల్కముగ (ఘృతమునకు నాల్గవపాలు) గూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి త్రాగిన గుదభ్రంశంబును దానగల్గినబాధలును శమించును.

గుదభ్రంశమునకు చవ్యాదిఘృతము.

మూ. సచవ్యపిప్పలీమూలం సవ్యోషబిడదాడిమం,
పేయమమ్లం ఘృతం యుక్త్యా సధాన్యాఽజాజిచిత్రకమ్. 49
(ఇతి చవ్యాదిఘృతమ్.)

వ్యా. చవ్యము, మోడి, త్రికటుకములు, బిడాలవణము, దానిమ్మబెరడు, దనిమాలు, జీలకర, చిత్రమూలము ఈపదిద్రవ్యములను సమభాగములుగ గూర్చి నూరి కల్కముజేసి, కల్కమునకు నాల్గింతలఘృతమును పైయోగమునజెప్పిన పులిచింతాకుస్వరసము, రేగుపండ్లరసము, పెరుగును సమముగజేర ఘృతమునకు నాల్గింతలు ద్రవముగను జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముజేసి అతిసారరోగికి గుదభ్రంశమున అగ్నిబలాద్యనుసారముగ యుక్తియుక్తముగ నుపయోగించునది.

ఈఘృతయోగములయందు "జలస్నేహౌషధానాం చ ప్రమాణం యత్ర నేరితమ్, తత్ర స్యాదౌషధాత్స్నేహః స్నేహాత్తోయం చతుర్గుణమ్" అనుసామాన్యపరిభాష చేత కల్క-ఘృత-ద్రవపరిమాణము క్రమముగ నొకటికన్న నొకటి చతుర్గుణమని యెఱుంగునది. అనుక్తపరిమాణస్థలములయందెల్ల నీన్యాయముచేత నే స్నేహాదిమానకల్పనము నెఱుంగునది. మరియు పైజెప్పినయోగమున చవ్యాదిద్రవ్యములు పదియు కల్కములు తంత్రాంతరమున "పఞ్చకోలబిడాఽజాజీధాన్యదాడిమవేతసైః, పచేదమ్లం ఘృతం తద్వన్నాగరక్షారసంయుతమ్" అని యీయోగము కొంచెముభేదముతో జెప్పబడినది.

గుదభ్రంశమునం దనువాసనవస్తికి దశమూలాదిస్నేహములు.

మూ. దశమూలోపసిద్ధం వా సబిల్వమనువాసనం,
శతాహ్వాశటిబిల్వైర్వా వచయా చిత్రకేణ వా. 50
(ఇతి గుదభ్రంశే అనువాసనమ్.)

వ్యా. దశమూలములతో మారేడువేరును జేర్చి కల్కము జేసి పక్వము జేయబడిన స్నేహమునైనను, సదాపవిత్తులను, గంధకచోరములను బిల్వవేరును జేర్చి పక్వముచేయ బడిన స్నేహమునైనను, వసను, చిత్రమూలమును కల్కముగ జేర్చి పక్వము జేయబడిన స్నేహమునైనను, గుదభ్రంశమునం దనువాసనవస్తి కుపయోగించునది. (ఇచ్చట ద్రవ మును జూపకుండుటచే జలమును జేర్చి స్నేహపాకము జేయవలెను. ఈవిషయము "ద్రవే ష్వనుక్తే జలమేవ దేయం" అనుపరిభాషచే దెలిసెడి.)

(వస్తి (మేక మున్నగుజంతువులమూత్రపుతిత్తి)యందు కషాయాదులనింపి దాని మూలమున గుదద్వారమునుండి శరీరములో నౌషధమును ప్రయోగించుట వస్తికర్మము. అందు తైలఘృతాదిస్నేహములను చేర్చి చేయబడునది అనువాసనవస్తి. "యస్స్నేహో ర్దీయతే సస్యాదనువాసననామకః" అని నిర్దేశింపబడినది. గుదభ్రంశమున విహితమగువస్తి విధానమున పైజెప్పబడిన దశమూలాదిసిద్ధస్నేహములమూటిని యుపయోగించనగునని యర్థము. మరియు అనువాసనవస్తివిధులయందు ప్రాయికముగ తైలమే జెప్పబడియుం డుటవలన నిచ్చటను దశమూలాదిసిద్ధతైలములనే యుపయోగింపవలెనని కొందరియభి మతము. ఇచ్చట ఘృతప్రకరణమున జెప్పబడినది కావున ప్రకరణవశమునం జేసి ఘృతము నుపయోగింపదగునని మరికొందరియాశయము.) వాగ్భటాచార్యులు "ప్రవాహణే గుద భ్రంశే......శృతం తైలం ఘృతం వాప్యనువాసయేత్" (అ. హృ. చి. అ. ౮.) అని ఘృతతైలముల రెండిటిని చెప్పిరి.)

గుదభ్రంశమునకు ప్రవేశవిధి.

మూ. స్తబ్ధభ్రష్టగుదే పూర్వం స్నేహస్వేదౌ ప్రయోజయేత్,
సుస్విన్నం మృదు భూతం చ పిచునా సమ్ప్రవేశయేత్. 51

వ్యా. అతిసారమున గుదము స్వస్థానమునుండి వెలుపలికి జారి స్తంభించియున్న యెడ తొలుత గుదమునకు తైలముచే మర్దనముచేసి స్వేదనమునుచేసి అయ్యది మెత్తబడిన పిదప గుదముపై ఘనముగనుండు గుడ్డపేలికలచే మూసి లోపలికి ప్రవేశింపజేసి స్వస్థాన మున జేర్చవలెను.

అతిసారమున వాతబంధనాదినివర్తకక్షీరపానవిధి.

మూ. విబద్ధవాతవర్చాస్తు బహుశూలప్రవాహికః,
సరక్తపిచ్ఛః తృష్ణార్తః క్షీరసౌహిత్యమర్హతి. 52

వ్యా. అతిసారమున అపానవాతంబును మలంబును బద్ధగించి అధికమైన పోటు కల్గి అధికముగముక్కుచు, రక్తముతోకూడి బంక విరేచనము వెడలుచున్నయెడ మిక్కిలి దాహముకల్గినప్పుడు ఆవుపాలను తృప్తిగ త్రాగవలెను.

ధారోష్ణక్షీరపానము.

మూ. యమకస్యోపరి క్షీరం ధారోష్ణం వా పిబేన్నరః,
శృతమేరణ్డమూలేన బాలబిల్వేన వా పయః (పునః) 53
ఏవం క్షీరప్రయోగేణ రక్తం పిచ్ఛా చ శామ్యతి,
శూలం ప్రవాహికా చైవ విబన్ధశ్చోపశామ్యతి. 54

వ్యా. పైజెప్పినరీతిగ నతిసారమున విబంధశూలాదులు కల్గినప్పుడు, తొలుత యమక (నూనెను నేతిని ఒకటిగ కలిపి) స్నేహమును త్రాగించి వెంటనే ధారోష్ణమైన (అప్పుడుపిండి వేడిగనుండు) యావుపాలను త్రాగించవలెను. ఆవుపాలలో నాముదపు వేరును చేర్చి కాచియైనను, లేతమారేడుకాయను చేర్చి కాచియైనను త్రాగింపనగును. ఇత్తెరంగున పాలను త్రాగించినయెడ రక్తంబును బంకయు విరేచనములగుట మానును. నొప్పి శమించును. ముక్కుడము నిలుచును. మలవాతములు బంధమువదలి ధారాళముగ వెడలును.

పిత్తాఽతిసారచికిత్సాక్రమము, అందు లంఘనపాచనములు.

మూ. పిత్తాఽతిసారం పునః నిదానోపశయాకృతిభిః, ఆమాన్వయముప
లభ్య, యథాబలం లఙ్ఘనపాచనాభ్యాం ఉపాచరేత్. 55

వ్యా. పిత్తాతిసారమున అతిసారోత్పత్తికారణములచేతను, ఉపశయాపశయములచేతను, స్వరూపలక్షణములబట్టియు పరీక్షించి, అయ్యది ఆమసంబంధము కల్గియున్నట్లు స్పష్టముగ దెలిసినయెడ దోషములయొక్కయు రోగియొక్కయు బలమును గమనించి, తదనుసారముగ లంఘనౌషధముచేనైనను, ఆహారమును పచింపజేయుచికిత్సచేనైనను ఉపచరించవలెను.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—చికిత్సాసామాన్యముగ ఆమాతిసారమునందు ఆమదోషముల వెడలించుటకై విరేచనము విధింపబడినది. ఈవిషయము "దోషాస్సన్ని

చితాయస్య......భూయస్థాన్, సంప్రవర్తయేత్, న తు సజ్గ్రహణం దేయం" అని చెప్పబడినది. పిత్తము సర (స్రవించు) స్వభావముకల్గినది కావున, దాన జనించిన పిత్తాతిసారమున ఆమము వెడలునిమిత్తము రేచనమును ప్రయోగించినచో నతియోగరూపమైన వ్యాపత్తు సంభవించునని యుద్దేశించి, దానికపవాదముగ లంఘనపాచనరూపచికిత్స పైవాక్యముచే విధింపబడినది. పిత్తాతిసారమున సామావస్థయందు తొలుత లంఘనపాచనములనే చేయవలెనుగాని సామాన్యవిధిప్రకారము దోషనిర్హరణము చేయజనదని ముఖ్యభావము.

పిత్తాతిసారమున దప్పికి పానీయకషాయములు.

మూ. తృష్యతస్తు ముస్తపర్పటకోశీరసారిబాచన్దనకిరాతతిక్తకోదీచ్య వారిభిరుపచారః. 56

వ్యా. పిత్తాతిసారరోగికి దప్పికల్గినయెడ తుంగగడ్డలు, పర్పాటకము, వట్టివేళ్లు, సుగంధపాల, మంచిగంధము, నేలవేము, కురువేరు, వీనిని చేర్చి కాచబడినకషాయముల ద్రాగించి యుపచరింపనగును.

పిత్తాతిసారమున యవాగ్వాద్యాహారసంసర్జనము.

మూ. లఙ్ఘితస్య చాహారకాలే బలాఽతిబలా శూర్పపర్ణీ శాలిపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీ కణ్టకారికా శతావరీ శ్వదంష్ట్రా నిర్యూహ సంయుక్తేన, యథాసాత్మ్యం యవాగూమణ్డాదినా తర్పణాదినా వా క్రమేణోపచారః. 57

వ్యా. పిత్తాతిసారము, ఆమావస్థయందు పైజెప్పినరీతిగ లంఘనముచేసిన పిదప ఆహారము చేయుసమయమున చిట్టాముట్టి, పేరాముట్టి, అడవిపెసర, మయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, ములక, పిల్లిపీచర, పల్లేరు, వీటిని చేర్చి సిద్ధముచేయబడినకషాయమున యవాగువు-మండ-పేయాది రూపములయినగంజిని సిద్ధముచేసి శరీరముయొక్క సాత్మ్యముననుసరించి సంతర్పణమయిన యాహారమును పేయాదిక్రమముగ పెట్టి నుపచరించునది. (ఇచ్చట పైజెప్పిన బలాది ద్రవ్యములలో యథాసంభవము గ్రహించి షడఙ్గవిధానముగ జలమును సిద్ధముచేసి యాజలమునుచేర్చి యవాగ్వాదులును విద్యుక్తప్రకారము పక్వముచేసి యథాక్రమముగ సాత్మ్యానుసారము నుపయోగించునది.

పిత్తాతిసారమున యూషాదిపానము.

మూ. ముద్గమసూరహరేణుమకుష్ఠకాఢకీయూషైర్వా, లావకపిఞ్జలశశ

హారిద్రైణకాలపుచ్ఛకరసైః ఈషదమ్లైరనమ్లైర్వా క్రమశోఽగ్నిం సంధుక్షయేత్. 58

తా. మరియు పెసలు, చిరుసెనగలు, రేణుకలు, అడవిపెసలు, కందులు, వీనిలో దేనినైననొకదానిని చేర్చి పక్వముచేయబడిన యూషములనైనను, లావుకపిట్ట, కపింజలము, [illegible], [illegible], [illegible], పొదలఇఱ్ఱి, అనునీజంతువులమాంసరసములనైనను; అందు కొంచెముగ దానిమ్మరసము, మొదలగు అమ్లరసములను చేర్చియైనను; అమ్లరసములచేర్పకనైనను; [illegible] పిత్తాతిసారరోగికి యుపయోగించి నానాట జాఠరాగ్నిని రగులునట్లు [illegible].

పిత్తాతిసారమున దీపనీయాదిప్రయోగము.

మూ. అనుబన్ధే త్వస్య దీపనీయపాచనీయోపశమనీయసఙ్గ్రాహణీయాన్ యోగాన్ ప్రయోజయేదితి. 59

తా. పైజెప్పినచికిత్సాక్రమమున క్రమముగ చేసినను, పిత్తాతిసారము నివర్తించక అనుసరించి [illegible] బాధించుచున్నయెడ నీక్రిందజెప్పంబడు దీపనీయ-పాచనీయ-ఉపశమనీయ-సంగ్రాహణీయ యోగముల నుపయోగించవలయును.

పిత్తాతిసారహరౌషధము.

[illegible]:—

మూ. [illegible] పిష్ట్వావత్సకస్య ఫలత్వచం,
[illegible] తణ్డులోదకసంయుతమ్. 60

తా. [illegible], కొడిశపాలవిత్తులు, కొడిశపాలపట్ట ఈమూటిని సమభాగములుగ చేర్చి [illegible] బియ్యపుకడుగునీటిలో కలిపి అందు తేనెను కూర్చి త్రాగినచో పిత్తాతిసారము [illegible].

పిత్తాతిసారహరయోగములు.

మూ. [illegible] ముస్తం వత్సకః సరసాఞ్జనః,
[illegible] హరిద్రాత్వక్ హ్రీబేరం సదురాలభమ్. 61
చన్దనఞ్చ మృణాలఞ్చ నాగరం లోధ్రముత్పలం,
[illegible] మోచరసో లోధ్రం సమఙ్గా కమలోత్పలమ్. 62

ఉత్పలం ధాతకీపుష్పం దాడిమత్వఙ్మహౌషధం,
కట్ఫలం నాగరం పాఠా జమ్బ్వామ్రాస్థిదురాలభాః. 63
యోగాః షడేతే సక్షౌద్రాః తణ్డులోదకసంయుతాః,
పేయాః పిత్తాతిసారఘ్నాః శ్లోకార్ధేన నిదర్శితాః. 64

వ్యా. నేలవేము, తుంగగడ్డలు, కొడిశపాలవిత్తులు, రసాంజనము, (ఇవియొక యోగము) మారేడు, మ్రానిపసుపు, లవంగపట్ట, కురువేరు, దూలగొండి (ఇవి రెండవ యోగము); శ్రీగంధము, తామరతూండ్లులేక (వట్టివేళ్లు), శుంఠి, లొద్దుగచెక్క, నల్లకలువలు (ఇవి చేరి మూడవయోగము); నువ్వులు, బూరుగబంక, లొద్దుగు, మంజిష్ఠి లేక (కాచు), తామరపువ్వులు, నల్లకలువలు, (ఇవి చేరి నాల్గవయోగము); నల్లకలువలు, ఆరెపువ్వు, దానిమ్మకాయబెరడు, శుంఠి, (ఇవి చేరి ఐదవయోగము); కాయఫలము (లేక లేకు), శుంఠి, చిరుబొద్ది, మారేడువిత్తులు, మామిడిపప్పు; దూలగొండి (ఇవిచేరినది ఆరవ యోగము); పైజెప్పబడిన శ్లోకార్ధముచే నేర్పడినయోగముల నారింటిని వేరువేరుగ ఆయాయోగములయందలి ద్రవ్యములను సమభాగములుగ కూర్చి నూరి కల్కములచేసి బియ్యపుకడుగునీటిలో కలిపి అందు తేనె చేర్చి త్రాగించినయెడ పిత్తాతిసారమును హరించును.

పిత్తాతిసారమున ఆహారోపయోగవిధి.

మూ. జీర్ణౌషధానాం శస్యన్తే యథాయోగప్రకల్పితైః,
రసైః సాంగ్రాహికైర్యుక్తాః పురాణా రక్తశాలయః. 65

వ్యా. పైజెప్పినయౌషధయోగములను సేవించిపిదప నయ్యది జీర్ణమైనపుడు ఆయాయోగముల ననుసరించి సిద్ధముచేయబడిన మాంసరసములతోడను, మలప్రవృత్తిని బద్ధగించునౌషధద్రవ్యములతోడ సిద్ధముచేయబడిన పేయాదులతోడను ప్రాఁత యగు నెఱ్ఱపరిబియ్యముచే సిద్ధమగునన్నమును భుజియింపవలెను.

పిత్తాతిసారమున క్షీరప్రయోగము.

మూ. పిత్తాతిసారో దీప్తాగ్నేః క్షిప్రం సముపశామ్యతి,
అజాక్షీరప్రయోగేణ బలం వర్ణశ్చ వర్ధతే. 66

వ్యా. పిత్తాతిసారరోగికి జఠరాగ్నిదీప్తి కల్గియున్నపుడు మేకపాలను త్రాగించినచో శీఘ్రముగ అతిసారము శమించును. శరీరబలంబును, కాంతియువృద్ధినొందును.

పిత్తాతిసారమున మృదువిరేచనవిధి.

మూ. బహుదోషస్య దీప్తాగ్నేః సప్రాణస్య న తిష్ఠతి,
పైత్తికో యద్యతీసారః పయసా తం విరేచయేత్. 67
పలాశఫలనిర్యూహం పయసా పాయయేత తం,
తతోఽనుపాయయేత్ కోష్ణం క్షీరమేవ యథాబలమ్. 68
ప్రవాహితే తేన మలే ప్రశామ్యత్యుదరామయః,
పలాశవత్ ప్రయోజ్యా వా త్రాయమాణా విశోధినీ. 69

వ్యా. అగ్నిదీప్తికల్గి దోషము బలిష్ఠమైయున్న వానికి పిత్తాతిసారము శమించకున్న యెడ పాలచేత వానికి మృదువిరేచనము చేయించదగును. ఆవుపాలయందు మోదుగ విత్తులకషాయముచేర్చి విరేచనమునకై త్రాగి వెంటనే కొంచెము వేడిగనుండు ఆవుపాలను అగ్నిబలానుసారముగ త్రాగించవలయును. ఈక్షీరప్రయోగముచేత మలముబయలు వెడలి అతిసారమునగల్గు కడుపులోని వికారములు శమించును. ఈకల్పము ననుసరించియే మోదుగవిత్తులకు బదులు త్రాయమాణవిత్తులను కషాయముబెట్టి యాకషాయముతో పాలను కలిపి విరేచనమునకై యుపయోగింపదగును.

పిత్తాతిసారమున అనువాసనవస్తివిధి.

మూ. సంసర్గ్యాం క్రియమాణాయాం శూలం యద్యనువర్తతే,
స్రుతదోషస్య తం శీఘ్రం యథావదనువాసయేత్. 70
శతపుష్పావరీభ్యాం చ పయసా మధుకేన చ,
తైలపాదం ఘృతం సిద్ధం సబిల్వమనువాసనమ్. 71

వ్యా. పైజెప్పినరీతిగ విరేచనరూపశోధనముచే దోషము వెడలినపిదప పేయాది క్రమమును ననుసరించి సంసర్జనమును చేసినప్పుడును కుక్షిలో శూలకల్గి యనుసరించియున్న యెడ ఆట్టిసమయమున విధ్యుక్తప్రకారము అనువాసనవస్తి ప్రయోగింపదగును.

సదాపవిత్తులు, పిల్లిపీచర, అతిమధురము, బిల్వపువేరు,వీనిని సమభాగములుగగూర్చి కల్కముచేసి నాల్గవవంతునూనెతో కూడినఘృతముచేర్చి ఘృతమునకు నాల్గింతలు ఆవుపాలను కల్పి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి ఈఘృతముచేత అనువాసనవస్తిని విధ్యుక్తప్రకారము చేయదగును. (ఇచ్చట సదాపమున్నగు కల్కద్రవ్యములకల్కము నకు నాల్గింతలు స్నేహమును, స్నేహమునకు నాల్గింతలుపాలును కలిపి విధ్యుక్తప్రకారము పక్వముచేయునది.)

పిత్తాతిసారమున పిచ్ఛావస్తివిధి.

మూ. కృతానువాసనస్యాస్య కృతసంసర్జనస్య చ,
వర్తతే యద్యతీసారః పిచ్ఛావస్తిరతః పరమ్. 72

వ్యా. అనువాసనవస్తిని చేసి తదనుసారముగ పేయాదిసంసర్జనమును చేసినపిదప ఇంకను అతిసారము నివర్తించక అనుసరించియున్నయెడ క్రిందజెప్పబడువిధి ప్రకారము పిచ్ఛావస్తిని ప్రయోగించవలయును.

పిచ్ఛావస్తిప్రయోగక్రమము.

మూ. పరివేష్ట్య కుశైరార్ద్రైరార్ద్రవృన్తాని శాల్మలేః,
కృష్ణమృత్తికయాఽఽలిప్య స్వేదయేత్ గోమయాగ్నినా. 73
సుశుష్కాం మృత్తికాం జ్ఞాత్వా తాని వృన్తాని శాల్మలేః,
శృతే పయసి మృద్నీయాదాపోథ్యోలూఖలే తతః 74
పిణ్డం ముష్టిసమం ప్రస్థే తత్ పూతం తైలసర్పిషా,
యోజితం మాత్రయా యుక్తం కల్కేన మధుకస్య చ. 75
వస్తిమభ్యక్తగాత్రాయ దద్యాత్ప్రత్యాగతే తతః,
స్నాత్వా భుంజీత పయసా జాఙ్గలానాం రసేన వా. 76

వ్యా. పచ్చిదిగనుండుబూరుగపువ్వులయొక్క కాడలనుగ్రహించి యొకటిగజేగి పచ్చిదర్భలచే దానిపై జుట్టి దర్భలపైన నల్లనిమట్టిని కలిపి లేపనముచేసి పిడకలగ్నియం దునిచి పుటము వేయునది. దానిపైనిపూయబడినమట్టి చెమ్మలేకయెండినపుడు వానిని పైలికిం దీసి యాబూరుగపువ్వులతొడిమలు చక్కగ నుడికియున్నయెడ దానిని రోటిలోనునిచి మెత్తగ దంచి ముద్దచేసి, నీళ్లతో కలిపి పక్వముచేయబడిన ప్రస్థపరిమితమైన ఆవుపాల యందు పైజెప్పినపిష్టమును ముష్టిపరిమితమును, (ఒకపలపరిమాణముగ కలిపి చక్కగకలియు నట్లు మర్దనముచేసి వడియగట్టి అందు నూనెను, నేతిని తగుపరిమాణముతో కలిపి అతిమధు రము కల్కమునుకూడ మితముగచేర్చి యాద్రవమును వస్తిలోనుంచి, రోగికి శరీరము అభ్యఙ్గనముచేయించి వస్తిప్రయోగమును చేయునది. ఆవస్తిఔషధము కోష్ఠమునుండి బయటవెడలినపిదప స్నానముచేసి పాలతోడను జాంగలజంతువులమాంసరసములతోడను భోజనముచేయవగును. (ఇచ్చట, సిద్ధమైనద్రవమున నూనెను నేతిని ద్రవము స్నిగ్ధ మగునంతపరిమాణంబును, అతిమధురకల్కము ద్రవము కొంచెము ఘనమగునంతపరిమితిగ నుండవలెను.

—— పిచ్ఛావస్తిప్రయోగమున గల్గుగుణములు. ——

మూ. పిత్తాతిసారజ్వరశోథగుల్మాజీర్ణాతిసారగ్రహణీప్రదోషాన్,
జయత్యయం శీఘ్రమతిప్రవృద్ధాన్ విరేచనాస్థాపనయోశ్చ వస్తిః.

వ్యా. పైజెప్పిన వస్తిప్రయోగమువలన పిత్తాతిసారము, జ్వరము, శోథము (వాపు), గుల్మము, పక్వావస్థయందుండు అతిసారము, గ్రహణీదోషము, ఇవి మిక్కిలి వృద్ధినొందియున్నను వీనినన్నిటి శీఘ్రముగ శమింపజేయును. విరేచనముచేతను ఆస్థాపనవస్తిప్రయోగముచేతను కల్గు అతియోగాదివ్యాపత్తులను అన్నిటిని శమింపజేయును.

—— రక్తాతిసారనిదాన-లక్షణములు. ——

మూ. పిత్తాఽతిసారీ యస్త్వేతాం క్రియాం ముక్త్వా నిషేవతే,
పిత్తలాన్యన్నపానాని తస్య పిత్తం మహాబలమ్. 78
కుర్యాద్రక్తాతిసారం తు రక్తామాశు ప్రదూషయేత్,
తృష్ణాం శూలం విదాహం చ గుదపాకం చ దారుణమ్. 79

వ్యా. పిత్తాతిసారముచే పీడింపబడినవాడు పైజెప్పిన చికిత్సాక్రమమును చేసికొనక వదలి, పిత్తమును వృద్ధినొందించునన్నపానముల సేవించుచుండిన, వానికి పిత్తము మిగుల ప్రకోపమునొంది బలవత్తరమై రక్తమును శీఘ్రముగ చెరిచి రక్తాతిసారమును కల్గించును, అట్టి రక్తాతిసారమున దప్పి యధికమగును. నొప్పియు మంటయు మిగుల తీవ్రమై గుదము పుండగును.

ఇచ్చట పిత్తాతిసారమున పథ్యమును క్రమముగ నాచరింపక పిత్తవృద్ధికరములగు నన్నపానాదుల సేవించుటచే రక్తము పిత్తముచే దుష్టమై యధికముగ వెడలును. అయ్యాది రక్తాతిసారమనిచెప్పుటచేత పిత్తాతిసారమే రక్తాతిసారముగ పరిణమించుననియు, అయ్యాది పిత్తాతిసారానంతరము జనించుననియు నేర్పడినది; కాని పిత్తము మిక్కిలి ప్రకోపము నొంది రక్తమును చెరిచినప్పుడు పిత్తాతిసారముతో సంబంధము లేకయే రక్తాతిసారము, (పాండురోగములేకున్నను కామలారోగము స్వతంత్రముగ జనించునట్లు) స్వతంత్రముగ గూడజనించునని యెరుంగునది. అట్టిరక్తాతిసారమునకు నుత్కటముగ వృద్ధినొందినపిత్తమే కారణమగును. కావున దానిని, వేరుగ పరిగణనము చేయక 'షడతీసారాః' అని పరిగణనముచేసినది సంగతము. కావున స్వోక్తివ్యాఘాతము కాదని యెరుంగునది.

—— రక్తాతిసారమున మేకపాలనుపయోగించుట. ——

మూ. తత్ర చ్ఛాగం పయః శస్తం శీతం సమధుశర్కరమ్,

పానార్థం భోజనార్థం చ గుదప్రక్షాళనే తథా. 80

వ్యా. రక్తాతిసారమునందు త్రాగుటకును, భోజనానుపానమునకును, గుదస్థానమున కడుగుటకును మేకపాలను కాచి చల్లార్చి యందు తేనెను చక్కెరను కలిపి యుపయోగించుట చాల ప్రశస్తము.

రక్తాతిసారమున భోజనము.

మూ. ఓదనం రక్తశాలీనాం పయసా తేన భోజయేత్,
రసైః పారావతాదీనాం ఘృతభృష్టైస్సశర్కరైః. 81

వ్యా. రక్తాతిసారమున ఎఱ్ఱవరిబియ్యపుటన్నమును మేకపాలతోనైనను, పావురము మున్నగువానిమాంసరసమును నేతితో పక్వముచేసి చక్కెర కలిపి యామాంసరసములతోనైనను భుజింపజేయవలెను.

రక్తాతిసారమున మాంసరసములు.

మూ. శశపక్షిమృగాణాం చ శీతానాం ధన్వచారిణాం,
రసై రనమ్లైస్సఘృతైః భోజయే త్తం సశర్కరైః. 82
రుధిరం మార్గమాజం వా ఘృతభృష్టం ప్రశస్యతే,

వ్యా. కుందేలు, పక్షులు, మృగములు, ఇవి శీతవీర్యముకల్గి జాంగలదేశమున సంచరించుచున్నయెడ నట్టిజంతువుల మాంసరసమున పులుపున చేర్చక, నేతితో పక్వముచేసి నేతిని కూడ కలిపి పైజెప్పిన శాల్యోదనమునగూర్చి, భోజనముచేయదగును. మరియు జింక రక్తమునైనను మేకపోతురక్తమునైనను నేతితో పక్వముచేసి చక్కెరను కూడ కలిపి భుజించుట ప్రశస్తము.

రక్తాతిసారమున యూషాదిపానము.

మూ. కాశ్మర్యఫలయూషో వా కిఞ్చిదమ్లస్సశర్కరః. 83
నీలోత్పలం మోచరసం సమఙ్గాపద్మకేసరం,
అజాక్షీరయుతం దద్యాత్ జీర్ణే చ పయసౌదనమ్. 84
దుర్బలం పాయయిత్వా వా తస్యైవోపరి భోజయేత్,
ప్రాగ్భక్తం నవనీతం వా దద్యాత్సమధుశర్కరమ్. 85

వ్యా. గుమ్మడిపండురసమును జేర్చి పక్వముచేయబడిన యూషమున కొంచెము, బాసిమ్మపండ్లు మొదలగువాని పులుపురసమును చేర్చి చక్కెరనుకూడకలిపి రక్తాతిసారము

కలవానికి త్రాగించవలెను. మరియు—నల్లకలువలు, బూరుగబంక, మంజిష్ఠి, తామర పువ్వులలోని కింజల్కములు, వీనిని చూర్ణము చేసి మేకపాలలో కలిపి త్రాగించి, అయ్యది జీర్ణమైనవెంటనే మేకపాలతో నన్నమును భుజింపజేయవలెను. రోగి బలహీనుడుగనున్న యెడ పైజెప్పినరీతిగ పాలు ద్రాగించి అప్పుడే భోజనము చేయించవలెను. లేక బలహీనత యందు వెన్నలో తేనెను చక్కెరను కలిపి భోజనమునకు మునుమున్ను తినిపించి యప్పుడే భుజింపవలెను.

రక్తాతిసారమున ఘృతప్రాశము.

మూ. ప్రాశ్య క్షీరోత్థితం సర్పిః కపిఞ్జలరసాశనః,
త్ర్యహాదారోగ్యమాప్నోతి పయసా క్షీరభుక్తథా. 86

వ్యా. పాలనుండి చిలికి తీయబడినవెన్నను కాచి దానగల్గునేతిని తిని యూర పిచ్చుకలమాంసరసమును పాలతో కలిపి యాహారము చేయుచున్నను, లేక పాలనే యాహారముగ జేయుచున్నను మూడుదినములకు రక్తాతిసారము నివర్తించి యారోగ్యము నొందును.

రక్తాతిసారమున శతావరీకల్కపానము.

మూ. పీత్వా శతావరీకల్కం పయసా క్షీరభుగ్జయేత్,
రక్తాతిసారం, పీత్వా వా తయా సిద్ధం ఘృతం నరః. 87

వ్యా. పిల్లిపీచరగడ్డలను పాలతో నూరి కల్కముజేసి పాలలో కలిపి త్రాగి పాలనే ఆహారముగ జేయుచున్నను, పిల్లిపీచరగడ్డలరసమును కల్కమును జేర్చి పక్వము చేయబడిన ఘృతమును త్రాగి పాలను ఆహారముగ జేయుచున్నను రక్తాతిసారము నివర్తించును.

రక్తాతిసారహరకుటజఘృతము.

మూ. ఘృతం యవాగూమణ్డేన కుటజస్య ఫలైశ్శృతం,
పేయం తస్యాఽనుపాతవ్యా పేయా రక్తోపశాన్తయే. 88

వ్యా. కొడిసెపాలవిత్తుల జేర్చి పక్వము చేయబడినఘృతమును యవాగూమండముతో కలిపి త్రాగి వెంటనే పేయను త్రాగినచో రక్తాతిసారము శమించును.

రక్తాతిసారహరదారుహరిద్రాదిఘృతము.

మూ. త్వక్చ దారుహరిద్రాయాః కుటజస్య ఫలాని చ,
పిప్పలీ శృఙ్గబేరం చ ద్రాక్షా కటుకరోహిణీ. 89

షడ్భిరేతైశ్శృతం సిద్ధం పేయామణ్డావచారితం,
అతీసారం జయేచ్ఛీఘ్రం త్రిదోషమపి దారుణమ్. 90

వ్యా. మ్రానిపసుపుపైబెరడు, కోడిసెపాలవిత్తులు, పిప్పళ్లు, శుంఠి, ద్రాక్షపండు, కటుకరోహిణి, ఈయారిటిని సమభాగములుగ గూర్చి కల్కముజేసి ఆవునేతిలో గూర్చి విధిప్రకారము పక్వముచేయబడిన ఘృతమును పేయ, మండము అనుగంజితో గూడ కలిపి త్రాగినయెడ త్రిదోషములచే గల్గు క్రూరమైన యతిసారంబును అతిశీఘ్రముగ నివర్తించును. (ఇచ్చట "షడ్భిరేతైశ్శృతం" అని చెప్పుటవలన పైజెప్పిన యారిటిని తప్పక చేర్చవలెనని యర్థము.)

రక్తాతిసారమున కృష్ణమృత్తికాదియుతతండులోదకపానీయము.

మూ. కృష్ణమృత్ మధుకం శఙ్ఖం రుధిరం తణ్డులోదకం,
పీతమేకత్ర సక్షౌద్రం రక్తసఙ్గ్రహణం పరమ్. 91

వ్యా. నల్లనిమట్టి, అతిమధురము, శంఖభస్మము, ఈమూడిటిని చూర్ణముచేసి రక్తమునందును బియ్యపుకడుగునీళ్లయందును కలిపి తేనెను గూడ చేర్చి త్రాగినచో నిది రక్తాతిసారమును నిలుపుటకు ఉత్తమమైనయౌషధము.

రక్తాతిసారమున ప్రియంబగుకల్కపానము.

మూ. పీతః ప్రియఙ్గుకాకల్కః సక్షౌద్రస్తణ్డులామ్బునా,
రక్తస్రావం జయేచ్ఛీఘ్రం ధన్వమాంసరసాశినః. 92

వ్యా. ప్రేంకణపుచెక్కచూర్ణమును తేనెతోనూరి కల్కముజేసి బియ్యపుకడుగు నీటిలో కలిపి త్రాగి జాంగలజంతువులమాంసరసమునే యాహారముగభుజించుచున్న రక్తాతిసారము శీఘ్రముగ నివర్తించును.

రక్తాతిసారహరతిలకల్కపానము.

మూ. కల్కస్తిలానాం కృష్ణానాం శర్కరాపఞ్చభాగికః,
ఆజేన పయసా పీతః సద్యో రక్తం నియచ్ఛతి. 93

వ్యా. నల్లని నువ్వులను నాల్గుభాగములను మెత్తగ మేకపాలతోనూరి కల్కము చేసి అందు నువ్వులకల్కమునకు నాల్గవపాలకు సమానభాగముగ (ఐదవభాగముగ) చక్కెరచేర్చి మేకపాలతో కలిపి త్రాగినచో రక్తాతిసారమును శీఘ్రముగ నివర్తించును. నాల్గుభాగములు నువ్వులకల్కము, ఐదవభాగము చక్కెర కలుపవలెను. (ఈవిషయ

ము నే జతూకర్ణ తంత్రమున "కృష్ణతిలాన్ శర్కరాపాదికాన్ ఛాగీపయసా" అని చెప్పియున్నది.)

రక్తాతిసారహరవత్సకబీజరసము, చందనకల్కము.

మూ. పలం వత్సకబీజస్య శ్రపయిత్వా రసం పిబేత్,
యో రసాశీ జయేచ్ఛీఘ్రం సపైత్తం జఠరామయమ్. 94
పీత్వా సశర్కరాక్షౌద్రం చన్దనం తణ్డులామ్బునా,
దాహతృష్ణాప్రమేహేభ్యో రక్తస్రావాచ్చ ముచ్యతే. 95

వ్యా. ఒకపలము కొడిసెపాలవిత్తులను కషాయము కాచి త్రాగి మాంసరసమును ఆహారముగ జేసినయెడ పిత్తముచేకల్గిన రక్తాతిసారము శీఘ్రముగ నివర్తించును. మరియు చందనచూర్ణమును బియ్యపుకడుగునీళ్లతో నూరి కల్కముచేసి చక్కెరను తేనెను కూడ కలిపి త్రాగినయెడ తాపంబును (మంటయు), దప్పియు, ప్రమేహంబులును, రక్తాతిసారంబును నివర్తించును.

గుదపాకమునందు సేచనము.

మూ. గుదే బహుభిరుత్థానైః యస్య పిత్తేన పచ్యతే,
సేచయేత్తం సుశీతేన పటోలమధుకామ్బునా. 96
పఞ్చవల్కమధూకానాం రసైరిక్షురసైః ఘృతైః,
ఛాగైర్గవ్యైః పయోభిర్వా శర్కరాక్షౌద్రసంయుతైః. 97

వ్యా. పలుమారు విరేచనములగుటవలన పిత్తప్రకోపమునంజేసి గుదస్థానమున పుండైనచో చేదుపొట్లను అతిమధురమును కషాయము కాచి చల్లార్చి యాకషాయముచే గుదస్థానమును తడుపుచు కడుగుచుండవలెను.

మరియు పంచవల్కములయొక్కయు (మఱ్ఱి, అత్తి, రావి, ప్రబ్బలి, జువ్వి, అను నీయైదిటిపట్టలుచేరి పంచవల్కములు), అతిమధురముయొక్కయు కషాయములచేనైనను, చెరకురసముచేనైనను, ఘృతముచేనైనను, చక్కెరను తేనెనుకలిపిన ఆవుపాలచేనైనను, మేకపాలచేనైనను, తడుపుచున్నను గుదస్థానమున కల్గినపుండు మానును.

(ఇచ్చట "సేకే చతుర్గుణం ద్రవ్యాత్ జలమష్టావశేషితమ్" అనుపరిభాషనుబట్టి పంచవల్కాదులకు నాల్గింతలుజలమును చేర్చి యెనిమిదవపాలు మిగులునట్లు కషాయము కాచనగును. సేకకషాయస్థలములయందెల్ల నీపరిభాషచే కషాయమును సిద్ధము చేయనగును.)

అతిసారమునందలి గుదపాకమున లేపాదులు.

మూ. ప్రక్షాలనానాం కల్కైర్వా ససర్పిష్కైః ప్రలేపయేత్,
ఏషాం వా సుకృతైః చూర్ణైః తం గుదం ప్రతిసారయేత్. 98
ధాతకీలోధ్రచూర్ణైర్వా సమాంశైః ప్రతిసారయేత్,
తథా స్రవతి నో రక్తం గుదం తైః ప్రతిసారితమ్ 99
పక్వతాం ప్రశమం యాతి వేదనా చోపశామ్యతి,

వ్యా. గుదస్థానమున పుండైనపుడు గుదప్రక్షాళనకషాయమునకై పైని చెప్పబడిన చేదుపొట్ల మున్నగువానిని మెత్తగ నూరి చూర్ణముచేసి అందు నెయ్యి కలిపి పుండైన గుదస్థానమున పూయవలయును. లేక చేదుపొట్ల మొదలగు నీద్రవ్యములనే మెత్తని చూర్ణముగ చేసి గుదస్థానమున చల్లవలయును. మరియు ఆరెపువ్వులను లొద్దుగుపట్టను సమభాగములుగ చూర్ణముచేసి పైజెప్పినరీతిగ గుదస్థానమున చల్లవలయును. ఈ చికిత్సచేత గుదస్థానమునుండి రక్తము స్రవించదు. పుండును దాన గల్గు బాధలన్నియు శమించును.

రక్తాతియోగమున గుదసేచనవిధి.

మూ. యథోక్తైః సేచనైః శీతైః శోణితేఽతిస్రవత్యపి 100
గుదవంక్షణకట్యూరు సేచయేత్ ఘృతభావితం,
చన్దనాద్యేన తైలేన శతధౌతేన సర్పిషా. 101
కార్పాససంగృహీతేన సేచయేత్ గుదవంక్షణౌ,

వ్యా. పైజెప్పబడిన చల్లనికషాయాదులచే ప్రక్షాళనముచేసినను రక్తవిరేచనము నిలువక అధికముగ స్రవించుచున్నయెడ గుదస్థానమునందును, గజ్జలయందును, తొడల యందును, నేతినిపూసి పైజెప్పిన కషాయాదులచే సేచనముచేసి కడుగవలయును. పిమ్మట చందనాదితైలమునైనను, శతధౌతఘృతమునైనను, ప్రత్తితో తడిపి గుదస్థానము, గజ్జల యందును, తొడలయందును పూయవలయును. (ఇచ్చట ఆయావ్యాధికి తగిన యౌషధ ములచే సిద్ధమయిన కషాయాదిద్రవములయందు ఘృతమును చేర్చి కవ్వముతో నూరు పర్యాయములు చిలికిన నందేర్పడుఘృతము శతధౌతమని యెరుంగునది.)

రక్తాతిసారమున రక్తాతిప్రవృత్తియందు పిచ్ఛ-అనువాసనవస్తిప్రయోగము.

మూ. అల్పాల్పం బహుశో రక్తం సశూలముపవేశ్యతే. 102

యదా వా యుర్విబద్ధశ్చ కృచ్ఛ్రం చరతి వా న వా,
పిచ్ఛా వస్తిం తదా తస్య యథోక్తముపకల్పయేత్. 103
ప్రపౌణ్డరీకసిద్ధేన సర్పిషా చానువాసయేత్,

వ్యా. రక్తాతిసారమున కొంచెము కొంచెముగ రక్తము నొప్పితోకూడి పలుమారు వెడలుచున్నను, అధికముగ రక్తము వెడలుచున్నను, అపానవాతము బంధింపబడి కష్టముగ వెడలుచున్నను, బొత్తుగ వెడలకున్నను, అట్టియవస్థయందు "పరివేష్ట్య కుశైరార్ద్రై...... జాఙ్గలానాం రసేన వా" (శ్లో. ౭౩—౭౬.) అని పైనచెప్పబడిన పిచ్ఛావస్తిని ప్రయోగింపదగును. పిదప ప్రపౌండరీకమును చేర్చి పక్వముచేయబడిన ఘృతముచే విధ్యుక్త ప్రకారము అనువాసనవస్తిని ప్రయోగింపదగును. (ప్రపౌండరీకమన పుండరీకమను గ్రంథద్రవ్యవిశేషము.)

చిరకాలానువృత్తాతిసారమున స్నేహసేచనావశ్యకత.

మూ. ప్రాయశో దుర్బలగుదాః చిరకాలాతిసారిణః. 104
తస్మాదభీక్ష్ణశస్తేషాం గుదే స్నేహం ప్రయోజయేత్,

వ్యా. చిరకాలముపరకు అతిసారము శమించక అనుసరించియుండువారికి గుదస్థానము చాల బలహీనమైయుండును. కావున అట్టి పరిస్థితియందు ప్రత్తిని ఘృతము, తైలము మున్నగు స్నేహములయందు తడిపి భావనచేసి గుదస్థానమున మాటిమాటికి ప్రయోగించుచుండవలయును.

వాతప్రాబల్యమున వస్తికర్మప్రాశస్త్యము.

మూ. పవనోఽతిప్రవృత్తో హి స్వస్థానే లభతేఽధికమ్. 105
బలం తస్య సపిత్తస్య జయార్థే వస్తిరుత్తమః,

వ్యా. విరేచనము లధికముగ నగుటవలన వాతము పక్వాశయము కటిప్రదేశము మున్నగు స్వస్థానములయందు మిక్కిలి యధికముగ బలమునొందును. అట్టివాతంబును పిత్తంబును శమించుటకై వస్తిప్రయోగము మిక్కిలి యుత్తమముగనుండును.

రక్తాతిసారమున శతావరీఘృత-నవనీతోపయోగము.

మూ. రక్తం విట్సహితం పూర్వం పశ్చాద్వా యోఽతిసార్యతే. 106
శతావరీఘృతం తస్య లేహార్థముపకల్పయేత్,
శర్కరార్ధాంశికం లీఢం నవనీతం నవోద్ధృతమ్. 107
క్షౌద్రపాదం జయేచ్ఛీఘ్రం తం వికారం హితాశినః,

వ్యా. అతిసారమునందు రక్తము మలముతో కూడియైనను, మలము వెడలుటకు ముందుగనైనను, వెనుకనైనను పలుమారు నధికముగ వెడలుచున్నయెడ యోనివ్యాపత్తు చికిత్సయందు చెప్పబడిన శతావరీఘృతమున రోగికి నాకించవలయును. లేక అప్పుడు చిలికి క్రొత్తగతీయబడిన వెన్నయందు వెన్నకు సమభాగముగ శర్కరను నాల్గవభాగము తేనెను కలిపి నాకి హితముగ పథ్యాహారముచేసినయెడ అట్టి రక్తాతిసారము శీఘ్రముగ నివర్తించును. ఇచ్చట యోనివ్యాపత్సికిత్సయందు "శతావరీమూలతులాశ్చతస్రః... వాతపిత్తాత్మకాన్ జయేత్" (చికిత్స. అ. ౩౦. శ్లోకం. ౬౪—౬౮.) అని చెప్పబడు శతావరీఘృతమును అనుకర్షించునది.

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థశుఙ్గానాపోథ్య వాసయేత్. 108
అహోరాత్రం జలే తప్తే ఘృతం తేనామ్భసా పచేత్,
తదర్ధశర్కరాయుక్తం లిహ్యాత్ సక్షౌద్రపాదికమ్. 109
అధో వా యది వా ఉర్ధ్వం యస్య రక్తం ప్రవర్తతే,

వ్యా. మఱ్ఱిచిగుళ్లు, అత్తిచిగుళ్లు, రావిచిగుళ్లు ఈమూటిని సమభాగములుగ చేర్చి నలియగొట్టి చక్కగ కాచబడిన వేడినీళ్లలో నునిచి యొకయహోరాత్రము నానబెట్టి యాజలమును వడియగట్టి అందు ఆవునేతిని చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి పిదప ఘృతమున కర్ధభాగము చక్కెరను, నాలుగవవంతు తేనెను గలిపి యుంచునది. ఈఘృతమును అధోమార్గముగనైనను, ఊర్ధ్వమార్గముగనైనను రక్తము వెడలుచున్న యెడల అగ్నిబలానుసారముగ సేవించునది.

రక్తాతిసారమున పిత్తవర్ధకాహారనిషేధము.

మూ. యస్త్వేవం దుర్బలో మోహాత్ పిత్తలాన్యేవ సేవతే. 110
దారుణం స వలీపాకం ప్రాప్య శీఘ్రం విపద్యతే,

వ్యా. ఇత్తెరంగున పిత్తాతిసారచికిత్స చెప్పబడినది. అట్టి యతిసారముచే జఠరాగ్ని శరీరబలము మిక్కిలి క్షీణించియున్నపుడు పైనియమము ననుసరించక పిత్తమును వృద్ధినందించుపదార్థములను నజ్ఞానంబునంజేసి సేవించుచున్నయెడ వానికి గుదమునందు వళులయందు క్రూరమైన పుండుకల్గి అతిశీఘ్రముగ నాపత్తునొందును. ఇంతదనుక పిత్తాతిసారచికిత్స చెప్పబడినది.

కఫాతిసారచికిత్సాక్రమము, అందు లంఘనపాచనవిధి.

మూ. శ్లేష్మాతిసారే ప్రథమం హితం లఙ్ఘనపాచనమ్. 111
యోజ్యశ్చామాతిసారఘ్నం యథోక్తో దీపనో గణః,

వ్యా. శ్లేష్మాతిసారమున తొలుత లంఘనమును పాచనౌషధముల బ్రయోగించవల యును. పిదప ఆమాతిసారమునందు "శాలిపర్ణీ పృశ్నిపర్ణీ" అని యుపక్రమించి చెప్ప బడిన దీపనీయగణద్రవ్యములను అన్నపానాదివిధులయం దుపయోగింపదగును. ఇచ్చట వాతాతిసారమున "శాలిపర్ణీ పృశ్నిపర్ణీం......గణో దీపనపాచనః" (30—33) అని చెప్పబడిన దీపనపాచనగణద్రవ్యములను అన్నపానములయందు నుపయోగింపవలెనని యెఱుంగునది.

కఫాతిసారమున లంఘనానంతరము చికిత్సావిధి.

మూ. లఙ్ఘితస్యానుపూర్వ్యాం చ కృతాయాం న నివర్తతే. 112
కఫజో యద్యతీసారః కఫఘ్నైస్తముపాచరేత్,

వ్యా. పైజెప్పినవిధిప్రకారము లంఘనము చేయించి పేయాదిక్రమము నాచ రించినను, నతిసారము నివర్తింపకున్నయెడ అట్టి కఫాతిసారమున నీక్రింద చెప్పబడు కఫ హరౌషధములచే చికిత్సచేయదగును.

శ్లేష్మాతిసారమున నాల్గుకషాయయోగములు.

మూ. బిల్వం కర్కటికా ముస్తమభయావిశ్వభేషజమ్. 113
వచా విడఙ్గం భూతీకం ధాన్యకం దేవదారు చ,
కుష్ఠం సాతివిషా పాఠా చవ్యం కటుకరోహిణీ. 114
పిప్పలీ పిప్పలీమూలం చిత్రకం హస్తిపిప్పలీ,
యోగాః శ్లోకార్ధవిహితాః చతురస్తాన్ ప్రయోజయేత్. 115
శృతాః శ్లేష్మాతిసారేషు కాయాగ్నిబలవర్ధనాః,

వ్యా. మారేడుపిందెలు, కర్కాటకశృంగి, తుంగగడ్డలు, కరక్కాయబెరడు, శుంఠి, ఈయైదిటినైనను; వస, వాయువిడంగములు, కామంచిగడ్డి, దనియాలు, దేవ దారుచెక్క, యీయైదిటినైనను; చెంగల్వకోష్టు, అతివస, చిరుబొద్ది, చవ్యము, కటుక రోహిణి, ఈయైదిటినైనను; పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, గజపిప్పళ్లు ఈనాల్గిటి నైనను; (పైజెప్పినశ్లోకార్ధములచే నేర్పడు నాల్గుయోగములును విధ్యుక్తముగ వేరువేరుగ కషాయము కాచి శ్లేష్మాతిసారములయందు త్రాగించినయెడ జాఠరాగ్నిని శరీరబలమును వృద్ధినొందించును.

కఫాతిసారహర అజాజ్యాదిచూర్ణము.

మూ. అజాజీమసితాం పాఠాం నాగరం మరిచాని చ. 116

ధాతకీ ద్విగుణం దద్యాత్ మాతులుఙ్గరసాప్లుతం,

వ్యా. జీలకర, పిప్పళ్లు, చిరుబొద్ది, శుంఠి, మిరియాలు ఇవి యొక్కొక్కభాగము ఆరెపువ్వు రెండుభాగములు వీనినన్నిటి నొకటిగ జేర్చి చూర్ణముచేసి, మాదీఫలరసమునకలిపి కఫాతిసారమున సేవించునది.

రసాంజనాదిచూర్ణము.

మూ. రసాఞ్జనం సాతివిషం కుటజస్య ఫలాని చ. 117
ధాతకీద్విగుణం దద్యాత్పాతుం సక్షౌద్రనాగరం,

వ్యా. రసాంజనము, అతివస, కొడిశపాలవిత్తులు, శుంఠి, ఇవి ఒక్కొక్కభాగము ఆరెపువ్వు రెండుభాగములు ఇత్తెరంగున వీనినన్నిటిని కల్కముచేసి మాదీఫలరసమునకలిపి తేనెను కూడ చేర్చి త్రాగవలయును.

కఫాతిసారమున ఖడయూషములు.

మూ. ధాతకీనాగరీబిల్వం లోధ్రం పద్మస్య కేసరమ్. 118
జమ్బ్వాత్వక్ నాగరం ధాన్యం పాఠా మోచరసో బలా,
సమఙ్గా ధాతకీ బిల్వమధ్యం జమ్బ్వామ్రయోస్త్వచః 119
కపిత్థాని విడఙ్గాని నాగరం మరిచాని చ,
చాఙ్గేరీకోలతక్రామ్లాం శ్చతురస్తాన్కఫోత్తరే. 120
శ్లోకార్థవిహితాన్దద్యాత్ సస్నేహలవణాన్ ఖడాన్,

వ్యా. ఆరెపువ్వు, శుంఠి, మారేడుపిందెలు, లొద్దుగుచెక్క, తామరపువ్వునందలి కేసరములు, ఈయైదిటినైనను; నేరేడుపట్ట, శుంఠి, దనియాలు, చిరుబొద్ది, బూరుగు బంక, చిట్టాముట్టి, యీయారిటినైనను; మంజిష్ఠి, ఆరెపువ్వు, మారేడుగుజ్జు, నేరేడుపట్ట, మామిడిపట్ట, ఈయైదిటినైనను; వెలగపండుగుజ్జు, వాయువిడంగములు, శుంఠి, మిరియాలు, ఈనాల్గిటినైనను; పులిచింతాకురసము, రేగుపండ్లరసము, పులిమజ్జిగ వీనితో కూడ చేర్చి ఖడయూషములను సిద్ధముచేసి యందు నేతిని ఉప్పును యథోచితముగ కలిపి కఫాతిసారమున త్రాగవలయును. (ఇచ్చట ఒక్కొక్క శ్లోకార్థముచే చెప్పబడిన ద్రవ్యములను నొక్కొక్కగణముగ చేసి నాల్గుఖడయూషయోగములని యెరుంగునది.

కఫజాతిసారమున కపిత్థసేవనము.

మూ. కపిత్థమధ్యం లీఢ్వా తు సవ్యోషక్షౌద్రశర్కరమ్. 121

కట్ఫలం మధుయుక్తం వా ముచ్యతే జఠరామయాత్,

వ్యా, వెలగకాయగుంజును త్రికటుక (శుంఠి, పిప్పళ్లు, మిరియాల) చూర్ణముతో కలిపి అందు చక్కెరను, తేనెను కలిపి నాకినయెడ నతిసారము నివర్తించును. లేక కాయఫలమును చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించినను అతిసారమున కల్గిన కడుపునొప్పి శమించును.

—◎ కఫాతిసారమున పిప్పల్యాదిచూర్ణము. ◎—

మూ. కణాం మధుయుతాం పీత్వా తక్రం పీత్వా సచిత్రకమ్. 122
జగ్ధ్వా వా బాలబిల్వాని, ముచ్యతే జఠరామయాత్,

వ్యా. పిప్పళ్లను చూర్ణముచేసి తేనెతో కలిపి త్రాగినను, చిత్రమూలమును నూరి పుల్లనిమజ్జిగలో కలిపి త్రాగినను, లేతమారేడుపిందెలను నమలి తిన్నను కఫజాతిసారము నివర్తించును.

—◎ కఫాతిసారమున బాలబిల్వాదిచూర్ణము. ◎—

మూ. బాలబిల్వం గుడం తైలం పిప్పలీం విశ్వభేషజమ్. 123
లిహ్యాద్వాతే ప్రతిహతే సశూలస్సప్రవాహికః,

వ్యా. లేతమారేడుపిందెలు, బెల్లము, నూనె, పిప్పళ్లు, శుంఠి, వీనినన్నిటిని సమభాగములుగగూర్చి నూరి లేహ్యముగజేసి నాకినయెడ కఫాతిసారమున వాతము బద్ధగించి శూలముతోగూడి ముక్కుచు ప్రవర్తులగుచున్న నయ్యది శమించును.

—◎ కఫాతిసారమున భోజనవిధి. ◎—

మూ. భోజ్యం మూలకషాయేణ వాతఘ్నైశ్చోపసేవనైః. 124
వాతాఽతిసారవిహితైః యూషైర్మాంసరసైః ఖడైః,

వ్యా. ముల్లంగిని చేర్చి పక్వముచేయబడిన యూషముతోడను, వాతహరములగు వ్యంజనములతోడను, వాతాతిసారమున విధింపబడిన యూషములు, మాంసరసములు, ఖడయూషములు మున్నగువానితోడను భోజనకాలమున నాహారముల భుజింపవలెను.

—◎ కఫాతిసారమున సమ్లఘృతోపయోగము. ◎—

మూ. పూర్వోక్తమమ్లసర్పిర్వా షట్పలం వా యథాబలమ్. 125
పురాణం వా ఘృతం దద్యాత్ యవాగూమణ్డమిశ్రితమ్,

వ్యా. మరియు కఫాతిసారమున ముందు చెప్పబడిన అమ్ల (చాంగేరీ) ఘృతమునైనను, షట్పలఘృతమునైనను, ప్రాతనేతినైనను, యవాగులయందును, మండముల

(ఇచ్చట సిద్ధిస్థానమున "దశమూలంబలాం రాస్నాం, సర్వవాత...వికారనుత్" (సిద్ధి-అ-౪. శ్లో. ౭) అని చెప్పబడు అనువాసనయోగ్యబిల్వతైలము గ్రహింపబడును.)

మూ. స్వేస్థానే మారుతోఽవశ్యం వర్ధతే కఫసంక్షయే. 130
స వృద్ధస్సహసా హన్యాత్ తస్మాత్తం త్వరయా జయేత్,

వ్యా. అతిసారములన్నిటియందును చికిత్సావిధానముచే కఫము క్షీణించినపుడు (స్నేహము బొత్తుగ లేకపోవుటవలన పక్వాశయమున వ్యాపించినవాతము శరీరము రూక్షమగుటంజేసి అవశ్యముగ స్వస్థానమున వృద్ధినొందును; అట్లు వృద్ధినందినవాతము (శీఘ్రకారిస్వభావము కల్గియుండుటంజేసి) అతిశీఘ్రముగ రోగిని చంపును; కావున కఫము క్షీణించినపుడు వెంటనే వాతహరచికిత్సను తప్పక చేయవలెను.

(అతిసారములన్నిటియందును పక్వాశయమున వాతము వ్యాపించి వృద్ధినొందియేయుండును. కఫము క్షీణించినపుడు మరింత వృద్ధినంది శరీరమునందెల్ల నిరంకుశముగ వ్యాపించును. అట్టియెడ స్నేహప్రధానమైన అనువాసనవస్తి మున్నగుచికిత్సను చేసినయెడ శరీరము స్నిగ్ధమగును. అట్టి స్నేహసంబంధముచే రూక్షప్రధానమైనవాతము శమించి వ్యాపకము తగ్గియుండునని భావము.)

సాన్నిపాతికాఽతిసారచికిత్సాక్రమము.

మూ. వాతస్యాఽనుజయేత్ పిత్తం పిత్తస్యాఽనుజయేత్ కఫమ్. 131
త్రయాణాం వా జయేత్పూర్వం యో భవేద్బలవత్తరః,

వ్యా. మరియు త్రిదోషములును సమములుగ ప్రకోపించి జనించిన సన్నిపాతాతిసారమునందు తొలుత వాతమును హరించుచికిత్స జేసి వాతము శమించినపిదప పిత్తమును శమింపజేయనగును. పిత్తముశమించినపిమ్మట కఫమును శమింపజేయవలెను. అందు త్రిదోషములలో తారతమ్యమున్నపుడు పైజెప్పినక్రమమునే యపేక్షించక వానిలో నెద్ది బలవత్తరముగ నుండునో దానికే తొలుత చికిత్సచేయవలెను.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—సన్నిపాతజ్వరమునందు దోషములుమూడును ప్రకోపించియున్నపుడు మూడుదోషములను సమకాలమున హరించు నౌషధములేదు కావున, అట్టియెడ జ్వరమున కుత్పత్తిస్థానమైన యామాశయము కఫమునకును ముఖ్యస్థానముకావున, తొలుతజ్వరస్థానమున (ఆమాశయమున) ప్రధానమైనకఫమునకు చికిత్స జేసి, పిదప పిత్తమునకును, అటుపిమ్మట వాతమునకును వరుసగ చికిత్సచేయవలెనని— "సంసృష్టాన్ సన్నిపతితాన్...కఫస్థానానుపూర్వ్యా వా సన్నిపాతజ్వరం జయేత్"

(చి. అ. 3.) అనువాక్యముచే జెప్పబడినది. ఈవిషయమే భేలసంహితయందును ఇట్లు చెప్పబడినది:—"సన్నిపాతజ్వరే పూర్వం కుర్యాదామకఫాపహమ్, పశ్చాచ్ఛ్లేష్మణి సంక్షీణే శమయేత్పిత్తమారుతౌ" ప్రకృతమున అట్టిన్యాయము ననుసరించి సన్నిపాతాతిసారమునందును కఫానుపూర్వచికిత్సజేయక తొలుత వాతహరచికిత్సజేసి, పిత్తకఫములకు పిమ్మట చికిత్సజేయవలెనని "వాతస్యాను" అనువాక్యముచే విధింపబడినదని యెరుంగునది. ఈచికిత్సానుపూర్వినే వాగ్భటాచార్యులు నిట్లుపదేశించెను:—"వాయోరనన్తరం పిత్తం పిత్తస్యానన్తరం కఫం, జయేత్పూర్వం త్రయాణాం వా భవేద్యో బలవత్తరః" (అ. హృ. చి. అ. ౯. శ్లో. ౧౨౧.)

మూ. ప్రాగుత్పత్తినిమిత్తాని లక్షణం సాధ్యతా న చ. 132
క్రియా చావస్థికీ సిద్ధా నిర్దిష్టా హ్యతిసారిణాం,

వ్యా. అతిసారరోగముయొక్క ప్రాగుత్పత్తి(విప్రకృష్టకారణ)క్రమంబును, సన్నికృష్టకారణంబులును, ప్రత్యేకలక్షణంబులును, సాధ్య-అసాధ్యవిభాగంబులును, వానియవస్థానుసారముగ చికిత్సాక్రమంబును, సిద్ధయోగంబులును, (ఇవియన్నియు) నీయతిసారచికిత్సాధ్యాయమున నిర్దేశించి చెప్పబడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే, చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే, చికిత్సాస్థానే, అతిసారచికిత్సితం నామ ఏకోనవింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమున పందొమ్మిదవయధ్యాయము సంపూర్ణము.

వింశాధ్యాయము.

అవతరణిక:—శరీరమునందు అధోమార్గమైనగుదంబును ఊర్ధ్వమార్గమైనముఖంబు (నోరు)ను ప్రధానమార్గములు. అందు అధోమార్గముననుండి దోషము లధికముగ వెడలు నతిసారమునకు చికిత్స పైయధ్యాయమున జెప్పబడినది. పిమ్మట నూర్ధ్వమార్గదోషాతిప్రవృత్తిరూపచ్ఛర్దిచికిత్సిత మీయధ్యాయమున జెప్పబడును.

మూ. అథాతశ్ఛర్దిచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. అతిసారచికిత్సితమును జెప్పినపిదప చ్ఛర్దిచికిత్సితమును భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండ వివరించి చెప్పెదనని యర్థము.

ఛర్దినుద్దేశించి యగ్నివేశునిప్రశ్నము.

మూ. యశస్వినం బ్రహ్మతపోద్యుతిభ్యాంజ్వలన్తమగ్న్యర్కసమప్రభావం,
పునర్వసుం భూతహితే నివిష్టం పప్రచ్ఛ శిష్యోఽత్రిజమగ్నివేశః 3

వ్యా. ప్రశస్తమైన కీర్తికలవాడును, తత్వజ్ఞానముయొక్కయు, తపస్సుయొక్కయు తేజోవిశేషముచే ప్రకాశించువాడును, అగ్నికిని, సూర్యునకును సమానమయినప్రభావముకలవాడును, ప్రపంచమునందలి ప్రాణికోటులకు హితము చేయుటయందు అభినివేశముకలవాడును, అత్రికుమారుడును, పునర్వసువను నామాంతరముకలవాడునగు నాత్రేయమహర్షిని శిష్యుడైనయగ్నివేశుడు యీక్రిందచెప్పబడువిధముగ నడిగెను.

మూ. యాశ్ఛర్దయః పఞ్చ పురాత్వయోక్తారోగాధికారే భిషజాంవరిష్ఠ!
తాసాంచికిత్సాంసనిదానలిఙ్గాంయథావదాచక్ష్వనృణాంహితార్థమ్.

వ్యా. ఓగురువర్యా! యింతకుమున్ను అష్టోదరీయాధ్యాయమున రోగసంఖ్యాభేదమును చెప్పుతరి ఛర్దులు ఐదువిధములని నిర్దేశింపబడినవి. ఆయైదిటికి వేరువేరుగ నిదానమును లక్షణములను చికిత్సలను యథాక్రమముగ మనుజులకు హితమునకై చెప్పవలయునని ప్రార్థించెద (అని యగ్నివేశుడు ఆత్రేయులనడిగెనని భావము.) ఇచ్చట "పఞ్చ చ్ఛర్దయ ఇతి:—ద్విష్టాన్నసంయోగ-వాత-పిత్త-కఫ-సన్నిపాతోద్రేకాత్మికాః" (చ. సూ. అ.౧౯. శ్లో.౧౯.) అనినిర్దేశింపబడినదాని ననువదించి శిష్యుడు ప్రశ్నచేసెను.

ఆత్రేయప్రతివచనము.

మూ. తదగ్నివేశస్య వచో నిశమ్య ప్రీతో భిషక్శ్రేష్ఠ ఇదం జగాద,
యాశ్ఛర్దయః పఞ్చ పురామయోక్తాస్తా విస్తరేణ బ్రువతో నిబోధ.

వ్యా. వైద్యులలో మిగుల ప్రశస్తిగాంచిన నాత్రేయమహర్షి వైజెప్పిన యగ్నివేశవాక్యమునువిని చాల ప్రీతచిత్తుడై ఓయగ్నివేశా! యింతకుముందు ఐదువిధములుగ నాచే నిర్దేశింపబడిన ఛర్దులను విస్తరించి నేను చెప్పెదను. సావధానముతో వినుము అని యాత్రేయులు చెప్పదొడంగెను.

ఛర్దిభేదములు.

మూ. దోషైః పృథక్ త్రిప్రభవాః చతస్రః (చతుర్థీ) ద్విష్టార్థయోగాదపి పఞ్చమీ స్యాత్,

వ్యా. వాతపిత్తకఫములు అనుమూడుదోషములచే వేరువేరుగను, మూడుదోషములసన్నిపాతముచేతను కల్గిన ఛర్దులు నాలుగును, మనస్సునకు ఇంపుగాని పదార్థముల శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములయొక్క సంబంధమున గల్గినచర్ది యైదవదియు కలిసి ఛర్ది భేదము లైదుగనుండును.

ఛర్ది యనుశబ్దము "ఛద-అపవారణే, అర్ద హింసాయాం" అనురెండుధాతువులచే నిష్పన్నమైనది, కావున నోటియందు వ్యాపించి, శరీరావయవముల బాధించుచు దోషమును బైటవెడలించువ్యాధివిశేషమని యన్వర్థముగ జెప్పబడును. (వమనమని భావము.)

ఛర్దిరోగపూర్వరూపములు.

మూ. తాసాం హృదుత్క్లేశకఫప్రసేకౌ ద్వేషోఽశనే చైవ హి పూర్వరూపమ్. 6

వ్యా. అట్టి ఛర్దిరోగములు కల్గుటకు మునుమున్ను హృదయమున నుత్క్లేశము ఆశయముననుండుదోషము వమనమున కభిముఖమై యొకరింతలు కల్గును. నోట కఫము కారుచుండును. ఆహారముపై నేవగింపు కల్గును. (ఇవిచ్ఛర్దిరోగమునకు పూర్వరూపములు.)

వాతికచ్ఛర్దినిదానము, సంప్రాప్తి.

మూ. వ్యాయామతీక్ష్ణౌషధ శోకరోగభయోప వాసాద్యతికర్శితస్య,
వాయుర్మహాస్రోతసి సమ్ప్రవృద్ధః ఉత్క్లేశ్య దోషాన్ తత ఊర్ధ్వమస్యన్. 7
అమాశయోత్క్లేశకృతాం చ మర్మ ప్రపీడయన్ ఛర్దిముదీరయేత్తు,
(క్రుద్ధో మహాస్రోతసి మాతరిశ్వా దోషాన్ సముత్క్లిశ్య తదూర్ధ్వమస్యన్, ఆమాశయోద్రేకకృతాం చ మర్మ ప్రపీడయన్ ఛర్దిముదీరయేచ్చ,)

వ్యా. వ్యాయామము (శరీరమున కాయాసముగల్గించుపనుల) నధికముగ జేసినను, మిక్కిలి తీక్ష్ణములగు నౌషధముల సేవించినను, శోకము రోగము భయము ఉపవాసము మున్నగుకృత్యముల జేసినను శరీరము మిక్కిలి కృశించినవానికి కోష్ఠమున వాతము మిగుల ప్రకోపమునొంది అందలి దోషములను పైకి పెకలించి యచ్చటనుండి పైకి వెడలింపుచు హృదయమర్మమును బాధింపుచు ఛర్దిని (వమనమును) కల్గించును. మరియు నామాశయమున నుత్క్లేశమును కల్గించు (వేళ్లు మున్నగువానిచే పెకలించు) వారికిని పైజెప్పినరీతిగ వాతము ప్రకోపమునొంది హృదయమర్మమును బాధించుచు వమనమును కల్గించును.

వాతికచ్ఛర్దిలక్షణములు.

మూ. హృత్పార్శ్వపీడాముఖశోషమూర్ధనాభ్యర్తికాసస్వరభేదతోదైః.
ఉద్గారశబ్దప్రబలం సఫేనం విచ్ఛిన్నకృష్ణం తనుకం కషాయం,
కృచ్ఛ్రేణ చాల్పం మహతా చ వేగే నాఽఽర్తోఽనిలాత్ ఛర్ద
యతీహ దుఃఖం. 9

వ్యా. పైజెప్పినరీతిగ వాతప్రకోపమున గల్గి ఛర్దిరోగమునందు హృదయము నందును, ఇరుప్రక్కలయందును నొప్పికల్గును. నోరెండును. శిరస్సునందును నాభిస్థానమునను నొప్పి కల్గును. దగ్గు కల్గును. కంఠస్వరముమారి కుత్తుకయందును ఒడలియందును సూదులగ్రుచ్చినవిధముగ బాధ కల్గును. వమనము వెడలునపుడు మిక్కిలి ప్రబలమైనశబ్దముతోగూడి నురుగుతో కలిసి కొద్దిగనలుపుగల్గి పలుచనై వగరుతో గూడిన దుష్టద్రవము కొంచెము కొంచెముగ ప్రబలమైన వేగముతోగూడి మిగుల కష్టముచే బాధించుచు వెడలును. (ఈలక్షణములుకల్గినది వాతికచ్ఛర్దియని యెరుంగునది.)

పైత్తికచ్ఛర్దినిదానము, సంప్రాప్తి.

మూ. అజీర్ణకట్వమ్లవిదాహ్యశీతైః ఆమాశయే పిత్తముదీర్య వేగం,
రసాయనీభిః విసృతం ప్రపీడ్య మర్మోర్ధ్వమాగమ్య వమిం కరోతి.

వ్యా. భుజించినయాహారము జీర్ణముకాకుండునపుడు మరల భుజించినను, కటు-అమ్లరసముల విశేషముగ సేవించినను, విదాహకరములును ఉష్ణవీర్యంబులును నగుపదార్థములసేవించినను, ఆమాశయమునందలి పిత్తము ప్రకోపమునొంది యందలి పిత్తద్రవమును శీఘ్రముగ రసమును వహించునాడులను బాధించి హృదయమర్మమునకు పైభాగమున వ్యాపింపజేసి వాంతిని కల్గించును.

పైత్తికచ్ఛర్దిలక్షణములు.

మూ. మూర్ఛా పిపాసా ముఖశోషమూర్ధతాల్వక్షిసన్తాపతమోభ్ర
మార్తః, పీతం భృశోష్ణం హరితం సతిక్తం ధూమ్రం చ పిత్తేన
వమేత్ సదాహమ్. 11

వ్యా. పిత్తముచే కల్గినచ్ఛర్దియందు మూర్ఛ, దప్పి, నోట ద్రవములేక యెండుట, శిరస్సు తాలువులు కన్నులు ఈస్థలములయందు మంట, చీకటిలోనున్నట్లు కన్నులుకానరాకుండుట, ఒడలు తిరుగుట, ఈలక్షణములు కల్గును. పసుపురంగైనను ఆకుపచ్చనివర్ణంబైనను కల్గి, చేదై ధూమ్రవర్ణమై మిక్కిలి వేడిగనుండునపుడు వాంతియగును.

మధురాదిసర్వరసముల ప్రతిదినంబును సేవించుట పథ్యమే యగునుకాని వ్యాధిజనకము కానోపదు. కావున 'సర్వరసాన్' అనుదానికి మధురాదిరసములని యర్థము చేయదగదు. వాగ్భటాచార్యులు "నిత్యం సర్వరసాభ్యాసః స్వస్వాధికమృతావృతౌ" (అ. హృ. సూ. అ. 3.) అనియు, "సర్వరసాభ్యాసో బలకారణమ్" అనియు, సర్వరసాభ్యాసము హితకరమని స్ఫుటముగ జెప్పిరి.

మూ. శూలాఽవిపాకాఽరుచిదాహతృష్ణాశ్వాస ప్రమోహా ప్రబలా ప్రసక్తం, ఛర్ది స్త్రిదోషాత్ లవణాఽమ్లనీలసాన్ద్రోష్ణరక్తం వమతాం నృణాం స్యాత్. 15

వ్యా. సన్నిపాతముచే గల్గినచ్ఛర్దియందు కడుపులో నొప్పి పుట్టును. భుజింపబడిన యాహారము జీర్ణముకాదు. అరోచకము మంట దప్పి శ్వాసము మైకంబును ప్రబలముగ కల్గును. అధికముగ రక్తముతోగూడి ఉప్పును పులుపునుకల్గి నీలవర్ణంబును రక్తవర్ణంబునై చిక్కగనుండు ద్రవము నిరంతరముగ వాంతియగును.

ఛర్దిఅసాధ్యలక్షణములు.

మూ. విట్స్వేదమూత్రాఽమ్బువహాని వాయుః స్రోతాంసి సంరుద్ధ్య, యదోర్ధ్వమేతి, ఉత్సన్నదోషస్య సమాచితం తం దోషం సముద్ధూయ నరస్య కోష్ఠాత్. 16

విణ్మూత్రయో స్తత్సమవర్ణగన్ధం తృట్ శ్వాసహిక్కార్తియుతం ప్రసక్తం, ప్రచ్ఛర్దయేద్దుష్టమివాతివేగాత్ తయాఽర్దితశ్చాశు వినాశమేతి. 17

వ్యా. ఛర్దిరోగమునందు వాతము మిగుల ప్రకోపమునొంది శరీరమునందలి మలమును చెమటను మూత్రమును జలమును ప్రవహింపజేయు స్రోతోమార్గముల నిరోధించి యెప్పుడు పైకి వ్యాపించునో అప్పుడు శరీరమునందలి మల-స్వేద-మూత్ర జలములు వ్యాపించుటకు త్రోవలేమింజేసి స్వస్థానముననే సంచితమగును. అట్టి సంచితదోషమును ఊర్ధ్వముగ వ్యాపించువాతము మలమూత్రకోశములనుండియు కోష్ఠమునుండియు నూర్ధ్వముగ నెగురగొట్టి వమనమును కల్గించును. అట్టి వమనము మలమూత్రాద్యాశయములు వాతముచే దుష్టములగుటవలన మలమూత్రములతో సమానమైనవర్ణంబును గంధంబును కల్గి మిక్కిలి వేగముతో వెడలును. అట్టియెడ దప్పియు, హిక్కాశ్వాసంబులును, నొప్పియు, కల్గి నిరంతరముగ సంబంధించియుండును. అట్టివమనముచే పీడింపబడినమనుజుడు శీఘ్రముగ మృతినొందును. (అసాధ్యమనుట.)

ఆగంతుకఛర్దిలక్షణము.

మూ. ద్విష్టప్రతీపాఽశుచిపూత్యమేధ్యబీభత్సగన్ధాఽశనదర్శనైశ్చ,
యచ్ఛర్దయేత్ తప్తమనా మనోఘ్నైః ద్విష్టార్థసంయోగభవా
మతా సా. 18

వ్యా. మనస్సుకు వికారమును కల్గించునట్టియు, ద్వేషమును పుట్టించునట్టియు, సాత్మ్యమునకు విపరీతంబును, అపరిశుద్ధంబును, దుర్గంధముతో కూడినవియు, మలినములును, మనస్సున కేవగింపుకల్గించునదియు, నగుపదార్థములయొక్క గంధము మూర్కొనుటచేతను అదుష్టములైన భోజ్యపదార్థములను తిన్నను, అట్టి యింపుగానిపదార్థములను చూచినను, (వానిగుణాదుల విన్నను, వానిస్పర్శము శరీరమునకు కల్గినను) మనస్సునకు యేవగింపుకల్గి దానంజేసి వాంతియగును. ఇయ్యది ద్విష్టార్థసంయోగముచే కల్గిన ఛర్దియగును.

లోకమున ప్రతిమానవునకును కొన్నివస్తువులయందు ప్రీతిలేక ద్వేషము పుట్టును. అట్టిద్వేషము ఆయావస్తువులయందు నియతముగ గల్గక కొందరికి ప్రీతిని పుట్టించునవియు, కొందరికి ద్వేషమును కల్గించునవియై యుండును. ఎట్లనగా:—మత్స్యమాంసాదులను అలవాటుగ భుజించువారికి వానియందు దర్శనస్పర్శనాదులచే ప్రీతికల్గును కాని ద్వేషము పుట్టదు. అలవాటులేనివారికి అట్టివస్తువులయందు దర్శనస్పర్శనాదులచేత ద్వేషబుద్ధి కల్గి మనస్సుకు ఏవగింపుపుట్టి యాకారణముచే తప్పక వాంతియగును. కావున ఏమనుజునకు ఏయేవస్తువులయందు దర్శనాదులచే నేవగింపుపుట్టునో అయ్యవి ద్విష్టములగును. వానిసంబంధమువలన వమనము కల్గును. కావున నియ్యది ద్విష్టార్థసంయోగజమని చెప్పబడును. (ఈఛర్దియందు ద్విష్టార్థసంబంధము కల్గియున్నను వాతాదిదోషములు సంబంధించియుండును కాన అందు ఏదోషలక్షణ మధికముగ గానవచ్చునో దానికి తగినచికిత్స చేయవలయును.)

అసాధ్యచ్ఛర్దిలక్షణము.

మూ. క్షీణస్య యా ఛర్దిరతిప్రవృద్ధా సోపద్రవా శోణితపూయయుక్తా,
సచన్ద్రికాం తాం ప్రవదన్త్యసాధ్యాం సాధ్యాం చికిత్సేదనుప
ద్రవాం చ. 19

వ్యా. శరీరమునందలి రసరక్తాదిధాతువులు క్షీణించినవానికి జనించిన ఛర్దియు, యెడతెగక సర్వకాలమునందును వెడలుచున్న ఛర్దియు, పైజెప్పిన నుపద్రవములతో కూడిన

ఛర్దియు, రక్తముతోడను చీముతోడనుకూడి వెడలునట్టిఛర్దియు,శరీరమునందలి మేదస్సు క్రొవ్వు మొదలగు స్నేహపదార్థములతోకూడి వెడలునట్టిఛర్దియు నసాధ్యమగును. ఇట్టి యసాధ్యలక్షణములు లేక యుపద్రవములతోకూడక సాధ్యావస్థలోనుండుఛర్దికి నీక్రింద జెప్పబడుక్రమమున చికిత్స జేయనగును. (ఇచ్చట నుపద్రవములు "విట్స్వేదమూత్రాం బువహాని" అని యుపక్రమించి చెప్పబడినవి.)

ఛర్దిచికిత్సాక్రమము, అందు లంఘనవిధి.

మూ. ఆమాశయోత్క్లేశభవా హి సర్వాః ఛర్ద్యో మతాః లఙ్ఘనమేవ తస్మాత్, ప్రాక్కారయేన్మారుతజాం విముచ్య సంశోధనం వా కఫపిత్తహారి. 20

వ్యా. ఛర్దులన్నియు ఆమాశయమునుండి యుద్రేకముచే కల్గును. కాన తొలుత లంఘనమునే జేయనగును. అందును వాతముచే కల్గిన ఛర్దియందు మాత్రము లంఘనము చేయదగదు. లేక ఛర్దులన్నిటియందును కఫపిత్తహరములయిన సంశోధనముచేయుట యుక్తము. (ఇచ్చట సంశోధనశబ్దముచే వమనవిరేచనములు రెండును గ్రహింపబడును. కొందరు ప్రతిలోమచికిత్స ననుసరింపవలయునని విరేచనము మాత్రమే చేయదగునని చెప్పెదరు. మరియు దోషము స్వల్పముగ నున్నపుడు లంఘనచికిత్సయు బలిష్ఠముగ నున్నపుడు శోధనచికిత్సయు చేయదగును.)

ఛర్దిరోగమున శోధనము, అందు విరేచనము.

మూ. చూర్ణాని లిహ్యాత్ మధునాభయానాం, హృద్యాని వా యాని విరేచనాని, మద్యైః పయోభిశ్చ యుతాని యుక్త్యా నయత్యధో దోషముదీర్ణమూర్ధ్వమ్. 21

వ్యా. కరకకాయలబెరడుచూర్ణమును తేనెతో కలిపి విరేచనమునకై నాకించవలెను. లేక హృదయమునకు హితకరంబులును, విరేచనకరంబులును నగుద్రవ్యములను చూర్ణములుచేసి యాచూర్ణములను మద్యములతోనైనను, పాలతోనైనను కలిపి యుక్తియుక్తముగ త్రాగించవలెను. ఈచికిత్సచేత నూర్ధ్వముగ వెడలుదోషమును మరలించి అధోమార్గమున వెడలునట్లుచేయును.

ఛర్దిరోగమున బలతారతమ్యముచే వమన-శమనచికిత్సావిధి.

మూ. వల్లీఫలాద్యైర్వమనం పిబేద్వా, యో దుర్బలస్తం శమనైశ్చికిత్సేత్,

వ్యా. రోగి బలిష్ఠుడుగనున్నయెడ వల్లీఫలము (దేవదాళి చేదుసొరకాయ చేదు

బీరకాయ) మున్నగువానిచే విధ్యుక్తప్రకారము వమనము చేయించవలెను. రోగి బల హీనస్థితినున్నపుడు శోధనముగాక దోషములను సమస్థితినుంచు శమనచికిత్స చేయదగును.

ఇచ్చట సంశమనమన "న శోధయతి యద్దోషాన్ సమాన్నోదీరయత్యపి, సమీకరోతి విషమాన్ తత్సంశమనముచ్యతే" అను పుష్కలావతవచనప్రకారము దోషముల శోధించకయు సమస్థితినుండుదోషముల రేపెట్టకయు విషమస్థితినుండుదోషములమాత్రము శమింపజేయుచికిత్సయని యెరుంగునది. ఫలాద్యై అనుపదముచేత సిద్ధిస్థానమున ఫలమాత్రావస్తిసిద్ధియందు "కఫపిత్తహరం పరం ఫలేష్వథ జీమూతకమాహ శౌనకః" (సిద్ధి. అ. ౧౧.) అని యుపక్రమించి చెప్పబడిన దేవదాళి చేదుసొర, చేదుబీరమున్నగు వమన ద్రవ్యములు గ్రహింపబడును.

ఛర్దిరోగమున మాంసరసభక్ష్యభోజ్యములు.

మూ. రసైర్మనోజ్ఞైః లఘుభిర్విశుష్కైః భక్ష్యైస్సుభోజ్యైః వివిధైశ్చ
పానైః. 22

వ్యా. మరియు మనసుకింపైన మాంసరసములచేతను, తేలికగ జీర్ణమగునవియు, నేతిలో కాల్చబడినవియు నగుభక్ష్యములచేతను, భోజ్యములచేతను, పలువెరంగులైన పానీయములచేతను రోగి నుపచరించవలెను.

ఛర్దిరోగమున మాంసరస-యూషములు.

మూ. సుసంస్కృతాస్తిత్తిరిబర్హిలావరసాః వ్యపోహన్త్యనిలప్రవృత్తామ్,
ఛర్దిం, తథా కోలకులుత్థధాన్యబిల్వాదిమూలాఽమ్లయవైశ్చ
యూషః. 23

వ్యా. తీతువుపిట్ట, నెమలి, లావుకపిట్ట, వీనిమాంసరసములను విధ్యుక్తప్రకారము చక్కగ సంస్కరించి యాహారాదులయం దుపయోగముచేసినయెడ వాతప్రకోపమున కల్గినఛర్ది శమించును. మరియు రేగుపండ్లను ఉలవలను దనియాలను మారేడు మున్నగు వానివేళ్లను, దానిమ్మ మున్నగువానిరసమును యవలను జేర్చి సిద్ధముచేయబడినయూషమును త్రాగినను వాతికచ్ఛర్దిని హరించును.

వాతికచ్ఛర్దియందు ఘృతోపయోగము.

మూ. వాతాత్మికాయాం హృదయద్రవార్తః నరః పిబేత్సైన్ధవవద్ఘృతంతు
సిద్ధం తథాధాన్యకనాగరాభ్యాందధ్నా చ తోయేన చ దాడిమస్య.

వ్యోషేణ యుక్తాం లవణైస్త్రిభిశ్చ ఘృతస్య మాత్రామథవా విద ధ్యాత్, స్నిగ్ధాని హృద్యాని చ భోజనాని రసైః సయూషైః దధిదాడిమామ్లైః.　　25

వ్యా. వాతమున జనించిన ఛర్దిరోగమున హృదయము శ్రమనొందించుపనుల జేసినవానివలె సంక్షోభమునొందియున్నయెడ సైంధవలవణమునుచేర్చి కాచబడిన ఘృతమును త్రాగవలెను. మరియు దనియాలను శుంఠిని, పెరుగును, పుల్లదానిమ్మపండ్లరస మును సమభాగములుగ ఘృతమున జేర్చి పక్వముచేయబడిన ఘృతమునైనను, శుంఠి, పిప్పలి, మిరియాలను, సైంధవలవణమును, బిడాలవణమును, సౌవర్చలలవణమును సమ భాగములుగగూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయబడిన ఘృతమునైన అగ్నిబలా ద్యనుసారముగ త్రాగినయెడ పైజెప్పిన వాతికఛర్ది నివర్తించును. మరియు పెరుగును, దానిమ్మరసమును జేర్చి సిద్ధముచేయబడిన మాంసరసములను యూషములను కలిపి స్నిగ్ధం బులును హృదయమునకు హితంబులునైన యన్నాదుల భుజించినను వాతికచ్ఛర్ది నివ ర్తించును.

పైత్తికఛర్దిచికిత్సాక్రమము, అందు సంశోధనము.

మూ. పిత్తాత్మికాయామనులోమనార్థం ద్రాక్షావిదారీక్షురసైః త్రివృత్ స్యాత్, కఫాశయస్థం త్వతిమాత్రవృద్ధం పిత్తం హరేత్స్వాదుభి రూర్ధ్వమేవ.　　26

వ్యా. పిత్తప్రకోపమున జనించిన ఛర్దిరోగమునందు దోషమును అనులోమముగ వెడలించుటకై ద్రాక్షపండు, నేలగుమ్మడు, చెరకు వీనిరసములతో తెగడచూర్ణమును కలిపి విరేచనమునకై యుపయోగించనగును. పిత్తము కఫస్థానమునకు పైభాగమున (రొమ్మున) చేరి మిక్కిలి వృద్ధినొందియున్నయెడ మధురములైన ద్రవ్యములచే వమనముచేయించి దోషమును హరింపజేయునది.

పైత్తికఛర్దిరోగికి శోధనానంతరము ఆహారవిధి.

మూ. శుద్ధాయ కాలే మధుశర్కరాభ్యాం లాజైశ్చ మన్థాయది వాఽపి పేయామ్, ప్రదాపయేత్, ముద్గరసేన వాపి శాల్యోదనం జాఙ్గ లజైరసైర్వా.　　27

వ్యా. పైజెప్పిన వమనవిరేచనరూపమయిన శోధనములను చేసినపిమ్మట యాహార కాలమునందు పరిపేలాలతో విధ్యుక్తప్రకారము మంథమునుచేసి అందు తేనెను చక్కె

రను చేర్చి త్రాగించవలయును. లేక (జఠరాగ్ని మందముగ నున్నపుడు) అట్టి వరిపేలాలతోనైనను, పెసలకట్టుతోనైనను, పేయయను ద్రవమును సిద్ధముచేసి యాహారకాలమున త్రాగింపనగును. లేక జాంగలమాంసరసములచే రాజనంపుబియ్యపుటన్నమును భుజింపచేయనగును. (ఇచ్చట మంథమన "సక్తవః సర్పిషా యుక్తాః శీతవారిపరిప్లుతాః, అనత్యచ్ఛాతిసాన్ద్రాశ్చ మన్థ ఇత్యభిధీయతే" అనువచనము ననుసరించి పేలపిండిని నేతిలో కలిపి నీళ్లుపోసి మిక్కిలి పలుచనయు ఘనంబును కాకుండునట్లు సిద్ధముచేయబడిన ద్రవరూపాహారమని యెరుంగునది.)

కొన్ని ఛర్దిహరయోగములు.

మూ. సితోపలామాక్షికపిప్పలీభిః కుల్మాషలాజాయవసక్తుగృఞ్జాన్, [త్.
ఖర్జూరమాంసాన్యథ నారికేలం ద్రాక్షామథో వా బదరాణి లిహ్యా

వ్యా. కుల్మాషములు(యవలపిండిని నీళ్లయావిరిచేనుడికించి చేయబడిన భక్ష్యవిశేషములు),వరిపేలాలు, యవలచే చేయబడిన సత్తుపిండి, గృంజము (గంజితోకూడిన యవాన్నము) ఖర్జూరపండులోనిగుంజు,టెంకాయలోని కొబ్బెర, ద్రాక్షపండు, రేగుపండులోని గుంజు వీనిలోదేనినైనను, శీనాకల్కండతోనైనను తేనెతోనైనను, పిప్పళ్లతోనైనను కలిపి సేవించునది. (ఇచ్చట కుల్మాషము మున్నగువానిని శీనాకల్కండ మున్నగువానిలో దేనితోనైనను కూర్చిసేవించినను పిత్తముచే జనించినఛర్ది నివర్తించునని భావము.)

పైత్తికచ్ఛర్దిహరచూర్ణములు.

మూ. స్రోతోజలాజోత్పలకోలమజ్జచూర్ణానిలిహ్యాన్మధునాఽభయాశ్చ,
కోలాస్థిమజ్జాఞ్జనమక్షికావిట్ లాజాసితామాగధికాకణాన్వా. 29

వ్యా. స్రోతోంజనము, వరిపేలాలు, నల్లకలువలు, రేగుపండ్లలోనిపప్పు, కరక్కాయబెరడు వీనిని సమభాగములుగ చేర్చి చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించినను; రేగుపండ్లలోనిపప్పు, సౌవీరాంజనము, తేనెటీగలమలము, వరిపేలాలు, చక్కెర, పిప్పళ్లలోనిగింజలు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెతోకలిపి సేవించినను; పిత్తముచే జనించినఛర్ది శమించును.

పైత్తికఛర్దిహరశీతకషాయయోగములు.

మూ. ద్రాక్షారసం వాపి పిబేత్సుశీతంమృద్భృష్టలోష్టప్రభవం జలం వా,
జమ్బ్వామ్రయోః పల్లవజం కషాయం పిబేత్సుశీతం మధుసంయుతం వా. 30

వ్యా. ఛర్దిరోగమున పానీయమునకు ద్రాక్షపండ్లరసమునైనను, వేపుడుచట్టిలో ఇసుకను వేసి వేయించి దానిని పారబోసి కాగుచుండు నాచట్టిలో నీళ్లుపోసి చల్లారిన యానీళ్లనైనను, మామిడిచిగుళ్లను నేరేడుచిగుళ్లను చేర్చి కాగిచల్లారిన యాకషాయము నైనను తేనెతోకూర్చి త్రాగవలయును.

ముద్గాదిసిద్ధశీతకషాయము.

మూ. నిశి స్థితం వారి సముద్గకృష్ణం సోశీరధాన్యం చణకోదకం వా,
గవేధుకామూలజలం గుడూచ్యా జలం పిబేదిక్షురసం పయోవా.

వ్యా. పెసరపప్పును, పిప్పళ్లను చూర్ణముచేసి నీళ్లలోనునిచి యొకరాత్రియంతయు నానబెట్టి యానీళ్లనైనను; వట్టివేళ్లను, దనియాలను, కొట్టివేసి రాత్రి నానపెట్టబడిన జలమునైనను, సెనగలను నీటియందువేసి యొకరాత్రి నానబెట్టి యాజలమునైనను, అడవిగోధుమలవేళ్లనైనను, తిప్పతీగనైనను, నీళ్లలోనానబెట్టి యాశీతకషాయమునైనను, చెరకురసమునైనను, పాలనైనను త్రాగవలయును.

తృష్ణా-వమిహరతండులోదకపానీయము.

మూ. సేవ్యం పిబేత్కాంచనగైరికం వా సవాలకం తణ్డులధావనేన,
ధాత్రీరసేనోత్తమచన్దనం వా తృష్ణావమిఘ్నాని సమాక్షికాణి.

వ్యా. వట్టివేళ్లను, కాంచనగైరికము (బంగారురంగుకావిరాయి)ను, ఈరెంటిని కురువేరును చేర్చి బియ్యపుకడుగునీళ్లలో పుచ్చుకొనవలయును. లేక తెల్లనిగంధమును ఉసిరికపండ్లరసములో కలిపి త్రాగవలయును. పైజెప్పిన శీతకషాయయోగము లన్నిటియందును యథోచితముగ తేనెను చేర్చి పుచ్చుకొనదగును. ఇవియన్నియు దప్పిని వాంతిని శమింపజేయును. (ఇచ్చట శీతకషాయవిధి తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"క్షుణ్ణం ద్రవ్యపలం సమ్యక్ షడ్భిర్నీరపలైః ప్లుతం, నిశోషితం హిమస్సస్స్యాత్ తథా శీతకషాయకః.")

పైత్తికచ్ఛర్దిహరచందనాదిచూర్ణము.

మూ. కల్కం తథా చన్దనసేవ్యమాంసీద్రాక్షోత్తమావాలకగైరికాణాం,
శీతాంబునాగైరికశాలిచూర్ణం మూర్వాం తథా తణ్డులధావనేన.

వ్యా. చందనము, చవ్యము, జటామాంసి, ఉత్తమమైనద్రాక్షపండు, కురువేరు, కావిరాయి వీనిని చూర్ణముచేసి చల్లనినీళ్లతోనైనను; కావిరాయి, ఎఱ్ఱవరివడ్లబియ్యము

ఈరెంటినైనను, చాగపట్టనైనను, చూర్ణముచేసి బియ్యపుకడుగునీళ్లలోనైనను కలిపి త్రాగవలయును.

కఫజచికిత్సాక్రమము, అందు వమనవిధి.

మూ. కఫాత్మికాయాం వమనం ప్రశస్తం సపిప్పలీసర్షపనిమ్బతోయైః,
పిణ్డీతకైః సైన్ధవసంప్రయుక్తైర్వమ్యాంకఫామాశయశోధనార్థమ్.

వ్యా. కఫముచే జనించినఛర్దియందు పిప్పళ్లు, ఆవాలు, వేపపట్ట, వీనిని సమభాగములుగ జేర్చి కషాయము పెట్టి యాకషాయమున మ్రంగచెక్కను, సైంధవలవణమునుకలిపి యాకషాయముచేత వమనముచేయించనగును. ఇట్టివమనచికిత్సచేత కఫంబును, కఫస్థానమయినయామాశయంబును శుద్ధమగును.

కఫజచ్ఛర్దియందు భోజనవిధి.

మూ. గోధూమశాలీన్సయవాన్పురాణాన్యూషైః పటోలామృతచిత్రకాణాం, వ్యోషస్య నిమ్బస్య చ తక్రసిద్ధైర్యూషైః ఫలామ్లైః కటుభిస్తథాఽద్యాత్. 35

వ్యా. ప్రాతవియగు గోధుమలు, ఎఱ్ఱవరిబియ్యము, యవలు వీనిచే పక్వముచేయబడినయన్నమును, చేదుపొట్ల, తిప్పతీగె, చిత్రమూలము, వీనినిచేర్చి సిద్ధముచేయబడిన యూషములతోనైనను; త్రికటుకములు, వేపపట్ట, వీనినిచేర్చి సిద్ధముచేయబడిన మజ్జిగతోనైనను; దానిమ్మపండ్లరసము, చేదుపొట్ల మున్నగువానిరసమునుచేర్చి సిద్ధముచేయబడిన యూషములతోనైనను భుజింపదగును. ఇచ్చట గోధుమలును యవలును మధురత్వము కల్గియుండుటచే కఫకరములైనను ప్రాతవి కఫకరములుకావు. కావున నిచ్చట యౌగికము లగును. ఈవిషయము సీతంత్రకారుడు "ప్రాయః శ్లేష్మలం మధురమన్యత్ర మధునః పురాణాచ్చ శాలియవగోధూమాత్" (సూ. అ. ౨౭.) అని చెప్పెను.

కఫజచ్ఛర్దియందు వ్యంజనములు, పానీయములు.

మూ. రసాంశ్చ శూల్యానిచజాంగలానాంమాంసాని జీర్ణాన్మధుశీధ్వరిష్టాన్
రాగాంస్తథా షాడబపానకాని ద్రాక్షాకపిత్థైః ఫలపూరకైశ్చ.

వ్యా. జాంగలదేశమునపుట్టిన జంతువులయొక్క మాంసరసములను, శూలమున గ్రుచ్చి పక్వముచేయబడినమాంసములను, వ్యంజనములకై చేర్చుకొనదగును. ప్రాతవియగు మధ్వాసవమును, శీధువనుమద్యమును, అరిష్టములను; ద్రాక్షపండ్లను, వెలగపండ్లను, మాదీ

ఫలరసమునుచేర్చి సిద్ధముచేయబడినరాగములు, షాడబములు, పానకములు. అనుపానీయములను; భోజనసమయమున పానమునకై చేర్చుకొనవలయును. (రాగ-షాడబ-పానకవివరణము స్థలాంతరమున జూచునది.)

కఫజచ్ఛర్దిహరముద్గాదిచూర్ణయోగములు.

మూ. ముద్గాన్ మసూరాన్ చణకాన్ కలాయాన్ భృష్టాన్ యుతాన్నాగరమాక్షికాభ్యాం, లిహ్యాత్తథైవ త్రిఫలావిడఙ్గచూర్ణం, విడఙ్గప్లవయోరథోవా (రసోవా). 37

వ్యా. పెసలు, చిరుసెనగలు, సెనగలు, బటానులు, వీనిని సమములుగ జేర్చి వేయించి పొడిచేసి అందు శుంఠిపొడిని తేనెను కలిపి తినవలెను. అత్తెరంగుననే త్రిఫలములను వాయువిడంగములను సమభాగములుగ చూర్ణముచేసియైనను, వాయువిడంగములను తుంగగడ్డలను చూర్ణముజేసియైనను తేనెతో కలిపి సేవించవలెను.

ఛర్దినిగ్రహజాంబవాదిచూర్ణయోగములు.

మూ. సజాంబ్వవం వా బదరామ్లచూర్ణం (బదరస్య చూర్ణం) ముస్తాయుతాం కర్కటకస్య శృఙ్గీం, దురాలభాం వా మధుసమ్ప్రయుక్తాం లిహ్యాత్కఫచ్ఛర్దివినిగ్రహార్థమ్. 38

వ్యా. నేరేడువిత్తులను రేగువిత్తులను చూర్ణముచేసియైనను, తుంగగడ్డలను కర్కాటకశృంగిని చూర్ణముచేసియైనను, దూలగొండివిత్తులచూర్ణమునైనను తేనెతో కలిపి సేవించినచో వమనమును నివర్తింపజేయును.

ఛర్దిహరమనశ్శిలాదిచూర్ణయోగములు.

మూ. మనశ్శిలాయాః ఫలపూరకస్య రసైః, కపిత్థస్య చ పిప్పలీనామ్, క్షౌద్రేణ చూర్ణం మరిచైశ్చ యుక్తం లిహన్ జయేత్ ఛర్దిమదీర్ఘవేగామ్. 39

వ్యా. మణిశిలచూర్ణమును మాదీఫలరసమునకలిపి అందు మిరియాలపొడిని తేనెను చేర్చి సేవించినను, పిప్పళ్లచూర్ణమును వెలగపండ్లరసమునగూర్చి,అందు మిరియాలచూర్ణమును కలిపి తేనెతోగూర్చి సేవించినను, మిక్కిలి వేగముతోగూడిన (కఫమునజనించిన) ఛర్దిరోగము శమించును.

సాన్నిపాతికఛర్ది చికిత్సావిధి.

మూ. యైషా పృథక్త్వేన మయా క్రియోక్తా తాం సన్నిపాతేఽపి సమస్య

(సమీక్ష్య)బుద్ధ్యా, దోషర్తురోగాఽగ్నిబలాన్యవేక్ష్య ప్రయోజయేచ్ఛాస్త్రవిదప్రమత్తః. 40

వ్యా. ఈచ్ఛర్ది చికిత్సయందు వాతపిత్తకఫముల నుద్దేశించి వేరువేరుగ చెప్పబడిన చికిత్సితములను, త్రిదోషముల ప్రకోపమునకల్గిన సాన్నిపాతికచ్ఛర్దియందును వాతాది దోషములయొక్కయు, శిశిరాదిఋతువులయొక్కయు రోగముయొక్కయు, జాఠరాగ్నియొక్కయు బలములను చక్కగగమనించి తత్తదనుగుణముగ పైజెప్పిన చికిత్సల సమ్మేళముచేసి, (మూడుదోషములలో ప్రధానముగనుండుదోషమునకు విరోధము లేకుండునట్లు శాస్త్రవేత్తయగువైద్యవరుడు చికిత్సను కల్పించి చికిత్సచేయనగును.

ద్విష్టార్థసంబంధముచే గల్గినచ్ఛర్ది చికిత్స.

మూ. మనోఽభిఘాతే తు మనోఽనుకూలాః వాచస్సమాశ్వాసనహర్షణాని, లోకప్రసిద్ధాశ్శ్రుతయో వయస్యాః శృఙ్గారికాశ్చైవ హితా విహారాః. 41

వ్యా. మనసుకు ఇంపుగానివస్తువులసంబంధము (ఇంద్రియార్థములైన శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములలో నాయాయింద్రియములకు సంబంధము) కల్గుటవలన మనస్సు వికృతిజెంది, దానగల్గినచ్ఛర్దియందు మనస్సుకనుకూలములగు (ఇంపైన) మాటలచెప్పుట, ఊరడించుట, సంతోషమును కల్గించుట, లోకమున ప్రసిద్ధములుగనున్న ఆఖ్యానక-ఆఖ్యాయిక-ఇతిహాసములు మున్నగుచరిత్రముల వినిపించుట, వానిమనసుకు హితులగుస్నేహితులు గోష్ఠిగచేరియుండుట, శృంగారరసమునకు సంబంధించి వనవిహారాదిచేష్టలజేయుట, ఇవి యన్నియు హితకరములుగనుండును.

ద్విష్టార్థసంబంధముచేనైన చ్ఛర్దినివర్తకగంధాదులు.

మూ. గన్ధావిచిత్రామనసోఽనుకూలాః మృత్పుష్పశుక్తామ్లఫలాదికానామ్, శాకాని భోజ్యాన్యథ పానకాని సుసంస్కృతాఃషాడబరాగలేహాః. యూషా రసాః కామ్బలికాః ఖడాశ్చ మాంసానిధానా వివిధాశ్చ భక్ష్యాః, ఫలానిమూలానిచగన్ధవర్ణరసైరుపేతాని వమిం జయన్తి.

వ్యా. మనసుకు చిత్రములై యింపైన మట్టి, పుష్పములు, శుక్తము మున్నగు పుల్లనివస్తువులు, మంచివాసనగల పండ్లు మున్నగువానిపరిమళములును, మనసుకింపైన శాకంబులును,భోజ్యపదార్థంబులును, చక్కగ సంస్కరించి సిద్ధముచేయబడినపానకములు షాడబములు రాగములు లేహములు (పచ్చడులు) యూషములు మాంసరసములు

కాంబలికములు ఖడయూషములు మాంసములు బొరుగులు పలుదెరంగులైనభక్ష్యములు మున్నగువ్యంజనాదులును మనసుకింపైన గంధ-వర్ణ-రసములు కలఫలమూలాదులును, ఇవి యన్నియు మనోఽభిఘాతముచే గల్గినఛర్దిని శమింపజేయును.

(లోకమున నేదైనబాహ్యకారణములచే మనసుకేవగింపుకల్గి వాంతియగుచున్నపుడు ఎండలో కాలియుండుమట్టిపెళ్లపై నీళ్లుబోసి దానిగంధమును మూర్కొనుటయు, సువాసనకలపుష్పములను పులుపుకల్గిన ద్రవపదార్థములను నిమ్మపండు మున్నగుఫలములను మూర్కొనుటయు వాడుకకలదు. దానివలన వాంతినిలచుటయు కలదు. ఆవిషయమునే "గంధా విచిత్రా మనసోనుకూలా మృత్పుష్పశుక్తామ్లఫలాదికానాం" అనువాక్యముచే నుపదేశించిరని యెరుంగునది.)

ఇష్టార్థసంబంధరూపమైన చికిత్సాసంగ్రహము.

మూ. గన్ధం రసం స్పర్శమథాపి శబ్దం రూపం చ యద్యత్ ప్రియమప్యసాత్మ్యమ్, తదేవ దద్యాత్ ప్రశమాయ తస్యాః తజ్జో హి రోగః సుఖమేవ జేతుమ్. 44

వ్యా. మనసుకు ఏవగింపుపుట్టించు గంధరసాదులసంబంధముచేగల్గినవమనమునందు, అట్టిరోగికి మనసుకు చాలప్రియములుగనుండు గంధ-రస-స్పర్శ-శబ్ద-రూపములు ఎవ్వి కలవో అయ్యవి వానికి అసాత్మ్యముగనున్నను, ఆమాగంధరసాదులచేగల్గిన ఛర్దిరోగము శమించుటకై వానికుపయోగింపవలెను. ఒకవేళ అట్టియసాత్మ్యము నుపయోగించుటవలన నితరరోగమేదైన జనించినను, అయ్యది సులభోపాయముచేతనే సాధింపదగియుండును. (ప్రధానమైన వమనరూపమైనవ్యాధి, ప్రియములైన గంధరసాదులచే నివర్తించినపిదప, అసాత్మ్యగంధరసాద్యుపయోగమునంజేసి రోగాంతరము జనించినను అయ్యది యప్రధానమగుటవలన సులభసాధ్యమే యగునని భావము).

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ఘ్రాణేంద్రియమునకు మనుజునకప్రియమైన దుష్టగంధముతో సంబంధముకల్గినను, రసనేంద్రియమునకు మనుజునకప్రియమైన రసముతో సంబంధముకల్గినను, స్పర్శనేంద్రియమునకు అప్రియమైనవస్తువుతో స్పర్శము కల్గినను, శ్రవణేంద్రియమునకు అప్రియమైనశబ్దముతో సంబంధముకల్గినను, చక్షురింద్రియమునకు అప్రియమైనరూపముతో సంబంధముకల్గినను, అట్టియింద్రియములకు ప్రేరకమైనమనస్సు వికృతిజెంది, దానివలన వమనరోగము కల్గును. అట్టియెడ నేయింద్రియమునకు సంబంధించిన తన్మాత్రతో మనసుకు ఏవగింపుకల్గినదియో అట్టియింద్రియమునకు

ప్రియమైనసంబంధమును కల్గించిన దానజనించిన మనోవికృతి నివర్తించి ఛర్దియు శమించును. కావున అట్టికారణమును గమనించి ఆయాయింద్రియము లప్రియములైన, గంధాదులసంబంధము గల్పించిన దానగల్గుఛర్ది నివర్తించును. ఇది హేతువిపరీతచికిత్స, ఒకవేళ చికిత్సార్థమై యాశ్రయింపబడిన గంధరసాదులు అసాత్మ్యములై దానివలన నితరవ్యాధిజనించినను అయ్యదియు ప్రధానముకావున సుఖసాధ్యముగనుండును; కావున ప్రత్యవాయజనకము కానోపదు. ఈవిషయమునే "ప్రియమప్యసాత్మ్యమ్, తదేవ దద్యాత్ ప్రశమాయ తస్యాః; తజ్జో హి రోగః సుఖమేవ జేతుమ్" అని తంత్రకారులుపదేశించిరి. ఇట్టి గంధరసాదిసంబంధరూపచికిత్సితమే 'మనోఽభిఘాతేతు' అని యుపక్రమించి పైని చెప్పబడినది.

ఛర్దిరోగమునం దుపద్రవములకు చికిత్స.

మూ. ఛర్ద్యుత్థితానాం చ చికిత్సితాత్ స్వాత్ చికిత్సితం కార్యముపద్రవాణాం, అతిప్రవృత్తాసు విరేచనస్య కర్మాఽతియోగే విహితం విధేయమ్. 45

వ్యా. ఛర్దిరోగమున కుపద్రవరూపముగ నితరరోగములు జనించినయెడ నాయారోగములు శమించుటకై చెప్పబడిన ఆయాచికిత్సల జేయదగును. వాంతులు మిక్కిలి యధికముగ వెడలుచున్నయెడ విరేచనాతియోగమున జెప్పబడిన స్తంభనాదిచికిత్సను జేయనగును.

మూ. వమిప్రసఙ్గాత్ పవనోఽప్యవశ్యం ధాతుక్షయాద్వృద్ధిముపైతి తస్మాత్, చిరప్రవృత్తాస్వనిలాపహాని కార్యాణ్యుపస్తమ్భనబృంహణాని. 46

సర్పిర్గుడాః క్షీరవిధిర్ఘృతాని కల్యాణకత్ర్యూషణజీవనాని,
వృష్యాః తథామాంసరసాస్సలేహాః చిరప్రసక్తాం చ వమింజయన్తి.

వ్యా. వమనము నిలువక చాలకాలమువరకు ననుసరించి వెడలుచున్నయెడ రసాది ధాతువులు క్రమముగ క్షీణించును. దానంజేసి వాతంబును అవశ్యము మిక్కుటముగ వృద్ధినొందును. కావున వమనము చిరకాలమువరకు వెడలుచున్నయెడ వాతమనువమనములను స్తంభింపజేయునవియు, వాతహారంబులును, ధాతువుల వృద్ధినందించి పుష్టినికల్గించునవియు నగుచికిత్సల జేయనగును. మరియు నట్టిగుణములగల్గించు సర్పిర్గుడములును, క్షీర

విధులును, కల్యాణఘృతంబును, త్ర్యూషణఘృతంబును, జీవనీయఘృతంబును, వృష్య యోగంబులును, మాంసరసంబులును, చ్యవనప్రాశాదిలేహంబులును, ఉపయోగింపం దగును. వీనిని సేవించుటవలన చిరకాల మనుసరించియుండు వాంతులును శమించును.

మరియు వమనాతియోగహరమంథవిధి తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"అఞ్జనం చన్దనోశీరమజ్జాసృక్శర్కరోదకమ్, లాజచూర్ణైః పిబేన్మన్థం అతియోగహరం పరమ్" చందనము, వట్టివేరు, మజ్జ, రక్తము, చక్కెర వీనిని కలిపినజలమున అంజనమును, వరిపేలాలపిండిని కలిపి చేయబడినమంథము వమనాతియోగమును హరించునని యర్థము.

అధ్యాయవిషయసంగ్రహము.

మూ. హేతుం సంఖ్యాం లక్షణముపద్రవాన్ సాధ్యతాం చ యోగాంశ్చ, ఛర్దీనాం ప్రశమార్థం ప్రాహ చికిత్సితం మునివర్యః. 48

వ్యా. ఛర్దిరోగము జనించుటకు కారణము వానిసంఖ్య, లక్షణములు, ఉపద్రవములు, సాధ్యాసాధ్యవిభాగము, ఛర్దిని శమింపజేయు చికిత్స, ఈవిషయముల నన్నిటిని మునిపుంగవుడు ఈచ్ఛర్దిచికిత్సితాధ్యాయమున చెప్పెను.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే, చికిత్సాస్థానే, ఛర్దిచికిత్సితం నామ వింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమున ఛర్ది చికిత్సితమనునది వింశాధ్యాయము సమాప్తము.

ఏకవింశాధ్యాయము.

అవతారిక—పైయధ్యాయమున జెప్పబడిన ఛర్దివేగమును నిరోధించిన యెడ దానివలన విసర్పంబును జనించునని నవేగాన్ధారణీయాధ్యాయమున నిట్లు చెప్పబడినది–"కణ్డూకోఠారుచివ్యఙ్గ.........శ్వయథ్వాల్పాసవీసర్పాః ఛర్దినిగ్రహజా గదాః"(సూత్ర అ. ౭. శ్లో. ౧౮.) అట్టిసంబంధమునుబట్టి ఛర్దిచికిత్సితమును జెప్పినపిదప విసర్పచికిత్సితము చెప్పబడును.—(ఈయధ్యాయము చరకప్రతిసంస్కృతము.)

మూ. అథాతో విసర్పచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ఛర్ది చికిత్సితమును జెప్పినపిదప విసర్పచికిత్సితమును జెప్పునట్టి యధ్యాయమును వివరించి యాత్రేయమహర్షి యుపదేశించినదానికి న్యూనాతిరేకము గాకుండునట్లు చెప్పెదనని యర్థము.

విసర్పమును గూర్చి ప్రశ్నావతరణము.

మూ. కైలాసే కిన్నరాకీర్ణే బహుప్రస్రవణౌషధే,
పాదపైర్వివిధైః స్నిగ్ధైః నిత్యం కుసుమసమ్పదా. 3
వహద్భి(వమద్భిః)ర్మధురాన్ గన్ధాన్ సర్వతస్సవ్యభ్యలఙ్కృతే,
విహరన్తం జితాత్మానం ఆత్రేయమృషివన్దితమ్. 4
మహర్షిభిః పరివృతం సర్వభూతహితే రతం,
అగ్నివేశో గురుం కాలే వినయాదిదముక్తవాన్. 5

వ్యా. కిన్నరులచే సేవింపబడినదియు, పలుదెరంగులైన యూటనీళ్లచేతను ఓషధులచేతను వ్యాప్తమైనదియు, ఎల్లపుడును కుసుమభరితములగుటచే రమ్యమైనగంధముతోగూడి సుందరములైన వృక్షములచే నలంకరింపబడినదియునగు కైలాసమున తనకడ్డులేక స్వేచ్ఛగ సంచరించువాడును; ఇంద్రియవ్యాపారముల జయించినవాడును, ఋషిపుంగవులచే నమస్కృతుండును, గొప్పఋషివర్యులచే బరివేష్టితుండును, సకలప్రాణులకు నెల్లపుడు హితమునుకోరువాడును, తనకు గురువునైన యాత్రేయమహర్షికి మిక్కిలి వినయముతో నమస్కరించి యగ్నివేశుడు ఉచితమైనసమయమును కనిపెట్టి యిట్లు ప్రశ్నజేసెను.

విసర్పమునుగూర్చి యగ్నివేశుని ప్రశ్నములు.

మూ. భగవన్ దారుణం రోగం ఆశీవిషవిషోపమం,
విసర్పన్తం శరీరేషు దేహినాముపలక్షయే. 6
సహసైవ నరాస్తేన పరీతాః శీఘ్రకారిణా,
వినశ్యన్త్యనుపక్రాన్తాః తత్ర నస్సంశయో మహాన్. 7
స నామ్నా కేన విజ్ఞేయః? సంజ్ఞితః కేన హేతునా ?,
కతిభేదః ? కియద్ధాతుః ? కిం నిదానః ? కిమాశ్రయః ? 8

సుఖసాధ్యః కృచ్ఛ్రసాధ్యో జ్ఞేయో యశ్చాఽనుపక్రమః,
కథం ? కైర్లక్షణైః ? కిఞ్చ భగవన్ ! తస్య భేషజమ్. 9

వ్యా. "భగవత్స్వరూపుడగు నోగురువర్యా! లోకమున మనుజులశరీరమున సర్వ విషమునుబోలె పలుతెరంగుల నతిశీఘ్రముగ వ్యాపించు మిగుల క్రూరమైనవ్యాధి యొకటి కన్పట్టుచున్నయది. శీఘ్రముగ పనిచేయుస్వభావముగల యీవ్యాధిచే నాక్రమింపబడిన మనుజులకు వెంటనే చికిత్సజేయకున్నయెడ నతిశీఘ్రముగ మృతినొందుచున్నారు. అట్టి యీక్రూరవ్యాధివిషయమై నాకు గొప్పసంశయము. ఎద్దియన—పైజెప్పినరీతిగ వ్యాపించు నీవ్యాధికి పేరెద్ది? 1; దీనికి నిర్ణీతమైనపేరు ఏకారణముచే కల్గినది? 2; ఈ రోగము ఎన్నిభేదములు కల్గినది? 3; రోగములెల్ల దోషదూష్యరూపములగు ధాతువులను కారణములుగ గల్గియుండునుకదా, ఈరోగము అట్టిదోషదూష్యములలో నెన్నిధాతువులను కారణములుగ గల్గియుండును? 4; (ఈరోగమునకు దోషదూష్యము లెవ్వియనుట); దీనికి నిదానమెద్ది? 5; దీనికాశ్రయమెద్ది? 6; ఈవ్యాధిభేదములలో సుఖసాధ్య కృచ్ఛ్రసాధ్య ప్రత్యాఖ్యేయభేదముల నెట్లు తెలిసికొనవలెను? 7; ఈవ్యాధిభేదములను ఏలక్షణములచే తెలియదగును, (ఈవ్యాధిభేదములకు వేరువేరులక్షణము లెవ్వి యనుట)? 8; దీనికి చికిత్సయేది? 9;" అని యిత్తెరంగున నగ్నివేశులు ప్రశ్నజేసెనని పైశ్లోకముతో నన్వయము.

వ్యాధిసముదాయములో వ్యంగము, తిలకాలకము మున్నగు కొన్నివ్యాధులు చికిత్స జేయకున్నను కొంతకాలమునకు తమంతటనే శమించుస్వభావము కల్గియుండును. కొన్నిరోగములు (ప్రమేహములు గుల్మములు మున్నగునవి) తగుచికిత్స జేసినను తాత్కాలికముగ శమించినట్లు కనుబడి చిరకాలమునకు మరల పొడసూపి చంపుస్వభావము కల్గియున్నవి. ఈవ్యాధి యటుగాక, సంభవించినతోడనే చికిత్సచేయక జాగుచేసినచో నతిశీఘ్రమునుగ తప్పక చంపునని సర్వవిషసాదృశ్యముచేతను, 'సహసైవ' అనువాక్యముచేతను స్ఫుటముగ జెప్పబడినది. కావున నతిశీఘ్రముగ ప్రాణహరమైన యీవ్యాధి కించుకేనియు కాలహరణముచేయక త్వరితముగ చికిత్స చేయవలెనని భావము.

ఆత్రేయప్రతివచనము.

మూ. తదగ్నివేశస్య వచశ్శ్రుత్వాత్రేయః పునర్వసుః,
యథావదఖిలం సర్వం ప్రోవాచ మునిసత్తమః. 10

వ్యా. పైజెప్పినవిధముగనడిగిన యగ్నివేశులవాక్యమును పునర్వసువను నామాంతరముకల ఋషివర్యుడైన యాత్రేయులు విని, యాప్రశ్నములకన్నిటికిని వరుసగ బదులు ఈక్రింద జెప్పబడువిధముగ జెప్పందొడంగెను.

1-2 విసర్పవ్యాధినామము, అట్టిపేరు గల్గుటకు కారణంబును.

మూ. వివిధం సర్పతియతో విసర్పస్తేన స స్మృతః,
పరిసర్పోఽథవా నామ్నా సర్వతః పరిసర్పణాత్. 11

వ్యా. పైజెప్పినవ్యాధి శరీరమునందు పలుదెరంగుల (ఒకనియమములేక క్రిందుగనైనను, ఊర్ధ్వముగనైనను, అడ్డముగనైనను స్ఫోటములు శోఫము మున్నగు రూపభేదములుగల్గి) వ్యాపించుటంజేసి విసర్పమనియు, శరీరమునందంతటను దేశనియమములేక యిచ్చవచ్చినస్థలములయందెల్ల వ్యాపించుటంజేసి పరిసర్పమనియు రెండునామములచే జెప్పబడును. "వివిధం సర్పతీతి-విసర్పః, పరితః (సర్వత్ర శరీరే) సర్పతీతి పరిసర్పః." అనువ్యుత్పత్తిచే నన్వర్థనామములని యెరుంగునది. (ఇది వ్యాధినామ మెద్ది? పేరుకు కారణమేమి? అను రెండుప్రశ్నముల కుత్తరము).

3. విసర్పరోగభేదములు.

మూ. స చ సప్తవిధో దోషైః విజ్ఞేయస్సప్తధాతుకః,
పృథక్ త్రయః త్రిభిశ్చైకో విసర్పో ద్వన్ద్వజాః త్రయః. 12
వాతికః పైత్తికశ్చైవ కఫజస్సాన్నిపాతికః,
చత్వార ఏతే వీసర్పాః, వక్ష్యన్తే ద్వన్ద్వజాస్త్రయః. 13
ఆగ్నేయో వాతపిత్తాభ్యాం, గ్రన్థ్యాఖ్యః కఫవాతజః,
యస్తు కర్దమకో ఘోరః స పిత్తకఫసమ్భవః. 14

వ్యా. అట్టి విసర్పము దోషభేదముచే ఏడుధాతువులు కారణములుగగల్గి యేడువిధముల నుండును. అందు వాత-పిత్త-కఫములచే వేరువేరుగ జనించినవి మూడును, మూడుదోషముల సన్నిపాతముచే జనించినది యొకటియు, వాతాదిదోషయసంసర్గముచే జనించినవి మూడును కలిసి విసర్పభేదము లేడువిధములుగ నుండును. అందు వాతముచే జనించినది వాతికము, పిత్తమున జనించినది పైత్తికము, కఫముచే గల్గినది కఫజము, త్రిదోషముల నేకకాలమున ప్రకోపమునొందుటచే కల్గినది సాన్నిపాతికము, ఇవినాల్గు; ద్వంద్వజములలో వాతపిత్తములచే గల్గినది యాగ్నేయము, కఫవాతములచే గల్గినది గ్రంథివిసర్పము, పిత్తకఫములచే గల్గినది కర్దమకమునని చెప్పబడు ద్వంద్వజములు మూడును చేరి విసర్పభేదములు ఏడువిధములనుండును. అందు కర్దమకము మిక్కిలి క్రూరమైనది. (ఇచ్చట వాత-పిత్త-కఫములు వికృతి జెందినపుడు శరీరమును చెరచును కావున దోషములని చెప్పబడు). ఇది 'కతి భేదః?' అను మూడవప్రశ్నమున కుత్తరము.

4. విసర్పోత్పత్తికి ప్రారంభక కారణములు.

మూ. రక్తం లసీకా త్వఙ్మాంసం దూష్యం దోషాస్త్రయో మలాః,
విసర్పాణాం సముత్పత్తౌ విజ్ఞేయాః సప్తధాతవః. 15

వ్యా. రక్తము, లసీక (త్వగ్గతమైనద్రవము), చర్మము, మాంసము అను నీదూష్యములు నాల్గును; మలరూపములైన (దుష్టములైనపుడు శరీరమును మలినముగ జేయునట్టి) వాత-పిత్త-కఫములను మూడుదోషములును చేరి సప్తధాతువులును విసర్పరోగముల యుత్పత్తికి (ఆరంభక) కారణములగును. (ఇది "కియద్ధాతుః" అను నాల్గవప్రశ్నమున కుత్తరము).

ఇచ్చట 'దోషాః త్రయః' అనుటచేతనే వాత-పిత్త-కఫములని యర్థమగుచున్నను 'మలాః' అనియు చెప్పుటవలన నీవ్యాధియందు దోషము మిక్కిలి ప్రకుపితములై శరీరమును అత్యంతమలినముగ జేయునని యర్థము. మరియు వాతాదులు మూడును శరీరమును (దుష్టములైనపుడు) చెరచుస్వభావము కల్గియుండుటవలన దోషములనియు, మలినముగ జేయుటవలన మలములనియు, సామ్యావస్థయందు శరీరమును ధరింపజేయుటంజేసి ధాతువులనియు, తంత్రకారులు చెప్పెదరు. ఈవిషయము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది.—"శరీరదూషణాద్దోషాః మలినీకరణాన్మలాః, ధారణాద్ధాతవశ్చ స్యుః వాతపిత్తకఫాస్త్రయః." మరియు, కుష్ఠమునందు—"వాతాదయస్త్రయో దుష్టాః త్వగ్రక్తం మాంసమమ్బుచ, దూషయన్తి సకుష్ఠానాం సప్తకో ద్రవ్యసఙ్గ్రహః." (చి. అ. ౭ శ్లో. ౯) అనుశ్లోకముచే వాతాదులు మూడును త్వగ్రక్తమాంసలసీకములును చేరి యేడును ఆరంభక కారణములని చెప్పబడినది. అచ్చట జెప్పినయారంభక కారణములు స్థిరములై చాలకాలమునకు కుష్ఠముల గల్గించుననియు, ఈవిసర్పమునందు అతిశీఘ్రముగ పలుదెరంగుల సంచరించు స్వభావముగల్గి, అతిశీఘ్రమున వ్యాధిని కల్గించుననియు భేదము నెరుంగునది.

5. విసర్పసామాన్యనిదానము (హేతువులు)

మూ. లవణామ్లకటూష్ణానాం రసానామతిసేవనాత్,
దధ్యమ్లమస్తుశుక్తానాం సురాసౌవీరకస్య చ. 16
వ్యాపన్నబహుమద్యోష్ణరాగషాడబసేవనాత్,
శాకానాం హరితానాం సేవనాచ్చ విదాహినామ్. 17
కూర్చికానాం చ కిలాటానాం సేవనాన్మన్థకస్య చ,
దధ్నః శాణ్డాకిపూర్వాణాం ఆసుతానాం చ సేవనాత్. 18

1-2 విసర్పవ్యాధినామము, అట్టిపేరు గల్గుటకు కారణంబును.

మూ. వివిధం సర్పతియతో విసర్ప స్తేన స స్మృతః,
పరిసర్పోఽథవా నామ్నా సర్వతః పరిసర్పణాత్. 11

వ్యా. పైజెప్పినవ్యాధి శరీరమునందు పలుదెరంగుల (ఒకనియమములేక క్రిందుగనైనను, ఊర్ధ్వముగనైనను, అడ్డముగనైనను స్ఫోటములు శోఫము మున్నగు రూపభేదములుగల్గి) వ్యాపించుటంజేసి విసర్పమనియు, శరీరమునందంతటను దేశనియమములేక యిచ్చవచ్చినస్థలములయందెల్ల వ్యాపించుటంజేసి పరిసర్పమనియు రెండునామములచే జెప్పబడును. "వివిధం సర్పతీతి-విసర్పః, పరితః (సర్వత్ర శరీరే) సర్పతీతి పరిసర్పః." అనువ్యుత్పత్తిచే నన్వర్థనామములని యెరుంగునది. (ఇది వ్యాధినామ మెద్ది? పేరుకు కారణమేమి? అను రెండుప్రశ్నముల కుత్తరము).

3. విసర్పరోగభేదములు.

మూ. స చ సప్తవిధో దోషైః విజ్ఞేయస్సప్తధాతుకః,
పృథక్ త్రయః త్రిభిశ్చైకో విసర్పో ద్వన్ద్వజాః త్రయః. 12
వాతికః పైత్తికశ్చైవ కఫజస్సాన్నిపాతికః,
చత్వార ఏతే వీసర్పాః, వక్ష్యన్తే ద్వన్ద్వజాస్త్రయః. 13
ఆగ్నేయో వాతపిత్తాభ్యాం, గ్రన్థ్యాఖ్యః కఫవాతజః,
యస్తు కర్దమకో ఘోరః స పిత్తకఫసమ్భవః. 14

వ్యా. అట్టి విసర్పము దోషభేదముచే ఏడుధాతువులు కారణములుగ గల్గి యేడు విధముల నుండును. అందు వాత-పిత్త-కఫములచే వేరువేరుగ జనించినవి మూడును, మూడుదోషముల సన్నిపాతముచే జనించినది యొకటియు, వాతాదిదోషయసంసర్గముచే జనించినవి మూడును కలిసి విసర్పభేదము లేడువిధములుగ నుండును. అందు వాతముచే జనించినది వాతికము, పిత్తమున జనించినది పైత్తికము, కఫముచే గల్గినది కఫజము, త్రిదోషముల నేకకాలమున ప్రకోపమునొందుటచే కల్గినది సాన్నిపాతికము, ఇవినాల్గు; ద్వంద్వజములలో వాతపిత్తములచే గల్గినది యాగ్నేయము, కఫవాతములచే గల్గినది గ్రంథివిసర్పము, పిత్తకఫములచే గల్గినది కర్దమకమునని చెప్పబడు ద్వంద్వజములు మూడును చేరి విసర్పభేదములు ఏడువిధములనుండును. అందు కర్దమకము మిక్కిలి క్రూరమైనది. (ఇచ్చట వాత-పిత్త-కఫములు వికృతి జెందినపుడు శరీరమును చెరచును కావున దోషములని చెప్పబడు). ఇది 'కతి భేదః?' అను మూడవప్రశ్నమున కుత్తరము.

4. విసర్పోత్పత్తికి ప్రారంభక కారణములు.

మూ. రక్తం లసీకా త్వఙ్మాంసం దూష్యం దోషాస్త్రయో మలాః,
విసర్పాణాం సముత్పత్తౌ విజ్ఞేయాః సప్తధాతవః. 15

వ్యా. రక్తము, లసీక (త్వగ్గతమైనద్రవము), చర్మము, మాంసము అను నీదూష్యములు నాల్గును; మలరూపములైన (దుష్టములైనపుడు శరీరమును మలినముగ జేయునట్టి) వాత-పిత్త-కఫములను మూడుదోషములును చేరి సప్తధాతువులును విసర్పరోగముల యుత్పత్తికి (ఆరంభక) కారణములగును. (ఇది "కియద్ధాతుః" అను నాల్గవప్రశ్నమున కుత్తరము).

ఇచ్చట 'దోషాః త్రయః' అనుటచేతనే వాత-పిత్త-కఫములని యర్థమగుచున్నను 'మలాః' అనియు చెప్పుటవలన నీవ్యాధియందు దోషము మిక్కిలి ప్రకుపితములై శరీరమును అత్యంతమలినముగ జేయునని యర్థము. మరియు వాతాదులు మూడును శరీరమును (దుష్టములైనపుడు) చెరచుస్వభావము కల్గియుండుటవలన దోషములనియు, మలినముగ జేయుటవలన మలములనియు, సామ్యావస్థయందు శరీరమును ధరింపజేయుటంజేసి ధాతువులనియు, తంత్రకారులు చెప్పెదరు. ఈవిషయము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది.—"శరీరదూషణాద్దోషాః మలినీకరణాన్మలాః, ధారణాద్ధాతవశ్చ స్యుః వాతపిత్తకఫాస్త్రయః." మరియు, కుష్ఠమునందు—"వాతాదయస్త్రయో దుష్టాః త్వగ్రక్తం మాంసమమ్బుచ, దూషయన్తి సకుష్ఠానాం సప్తకో ద్రవ్యసఙ్గ్రహః." (చి. అ. ౭ శ్లో. ౯) అనుశ్లోకముచే వాతాదులు మూడును త్వగ్రక్తమాంసలసీకములును చేరి యేడును ఆరంభక కారణములని చెప్పబడినది. అచ్చట జెప్పినయారంభక కారణములు స్థిరములై చాలకాలమునకు కుష్ఠముల గల్గించుననియు, ఈవిసర్పమునందు అతిశీఘ్రముగ పలుదెరంగుల సంచరించు స్వభావముగల్గి, అతిశీఘ్రమున వ్యాధిని కల్గించుననియు భేదము నెరుంగునది.

5. విసర్పసామాన్యనిదానము (హేతువులు)

మూ. లవణాఽమ్లకటూష్ణానాం రసానామతిసేవనాత్,
దధ్యమ్లమస్తుశుక్తానాం సురాసౌవీరకస్య చ. 16
వ్యాపన్నబహుమద్యోష్ణరాగషాడబసేవనాత్,
శాకానాం హరితానాం సేవనాచ్చ విదాహినామ్. 17
కూర్చికానాం చ కిలాటానాం సేవనాన్మన్దకస్య చ,
దధ్నః శాణ్డాకిపూర్వాణాం ఆసుతానాం చ సేవనాత్. 18

తిలమాషకులుత్థానాం తైలానాం పైష్టికస్య చ,
గ్రామ్యానూపౌదకానాం చ మాంసానాం లశునస్య చ. 19
ప్రక్లిన్నానామసాత్మ్యానాం విరుద్ధానాం చ సేవనాత్,
అత్యాదానాత్ దివాస్వప్నాదజీర్ణాఽధ్యశనాత్ క్షతాత్. 20
క్షతబన్ధప్రపతనాత్ ఘర్మకర్మాఽతిసేవనాత్,
(వధబన్ధపతనాత్ దంష్ట్రాదన్తనఖక్షతాత్)
విషవాతాగ్నిదోషాచ్చ విసర్పాణాం సముద్భవః. 21
ఏతైర్నిదానైః వ్యామిశ్రైః కుపితా మారుతాదయః,
దూష్యాన్ సన్దూష్య రక్తాదీన్ విసర్పన్త్యహితాశినామ్. 22

వ్యా. ఉప్పు, పులుపు, కారము, అనురసముల నధికముగ సేవించుట; పుల్లని పెరుగు, పెరుగుమీదిమీగడ, శుక్తము, సురయనుమద్యము, సౌవీరకమను కాంజికము, అనువాని నధికముగ సేవించుట; చెడినమద్యమును సేవించుట, అధికమద్యపానముచేయుట, ఉష్ణమును కల్గించురాగములనైనను షాడబములనైనను సేవించుట, తాపమును బుట్టించు హరితశాకవర్గమున జెప్పబడిన అల్లము మున్నగుశాకముల సేవించుట, కూర్చికములను (పాలలో సమభాగముగ పెరుగునైనను మజ్జిగనైనను చేర్చి పక్వముచేయబడిన ద్రవములను), కిలాటములను (అట్లు పక్వముచేయబడిన కూర్చికలో ఘనపదార్థము, జున్ను), మందకమును (తోడుపెట్టబడి చక్కగ పేరకుండు పెరుగును) అధికముగ సేవించుట, శాండాకి మున్నగువానిని సేవించుట, నువ్వులు, ఉద్దులు, ఉలవలు, తైలములు, పిండితో జేయబడినభక్ష్యములు, వీనిని సేవించుట; గ్రామములనుండుకోడి మున్నగుజంతువులయొక్కయు, జలప్రాంతమున నుండుజంతువులయొక్కయు, జలముననుండు మత్స్యాదులయొక్క మాంసములను, వెల్లుల్లిని అధికముగ సేవించుట, కుళ్లినమాంసాదులను, శరీరమునకు ఇమడని యాహారపదార్థములసేవించుట, సంయోగాదివిరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగ చేర్చి భుజించుట, తాను భుజించుపరిమితికన్న నధికముగ భుజించుట, పగటియందు నిదురించుట, ముందుదినము భుజించినయాహారము చక్కగ జీర్ణము కాకుండునపుడు మరల భుజించుట, భుజించినవెంటనే మరల భుజించుట, హృదయమున నభిఘాతముచే పుండగుట, దంతనఖాదులచే గాయములు కల్గుట, బంధనాదులచే నొరిబిడికల్గుట, ఎండలోనుండుట, పనులనధికముగచేయుట, విషసంబంధముకల గాలియొక్కయు అగ్నియొక్కయు స్పర్శముకలుగుట, ఈకారణములచే విసర్పములు సంభవించును.

పైజెప్పినకారణములలో కొన్ని మిశ్రములై కల్గుటవలన వాతాదిదోషములు ప్రకోపమునొంది పైజెప్పిన రక్త-లసీక-త్వక్కు-మాంసము, అనుదూష్యముల చెరిచి వానితోగూడి అపథ్య సేవనము చేయువారిశరీరమున పలుతెరంగుల వ్యాపించును. (ఇది "కిం నిదానః" (ఈవ్యాధికి నిదాన మెద్ది) యనునైదవప్రశ్నమున కుత్తరము.)

శాండాకిస్వరూపము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"శాణ్డాకీ సంధితాజ్ఞేయా మూలకైస్సర్షపాదిభిః" (ముల్లంగియందు నీళ్లుపోసి పసుపు, ఆవాలు, ఇంగువ, సైంధవలవణము, జీలకఱ్ఱ, శుంఠి మున్నగువానిచూర్ణముమ కలిపి యొక కుండలోబోసి మూతబెట్టి చీలమన్నుచే సంధి బిగించి మూడునాల్గుదినములకు నుంచిన నయ్యది శాండాకి యని యర్థము.)

6. విసర్పముల కాశ్రయములు.

మూ. బహిః శ్రితః శ్రితశ్చాన్తస్తథా చోభయసంశ్రితః,
విసర్పో బలమేతేషాం జ్ఞేయం గురు యథోత్తరమ్.　　23

వ్యా. విసర్పము శరీరమునందలి బహిఃప్రదేశమైన రక్తాదిశాఖల నాశ్రయించి జనించునది యొకటి. శరీరమునందలి కోష్ఠాదుల నాశ్రయించినది వేరొకటి. అట్టి యంతర్బహిః ప్రదేశముల రెండిటి నాశ్రయించినది మరియొకటి. (ఇత్తెరంగున నాశ్రయ భేదములచే మూడువిధములుగ నుండును.) అందు క్రమముగ నొకదానికన్న నొకటి బలవత్తరముగ నుండును. (బహిరాశ్రయమునకంటె నంతరాశ్రయంబును, దానికన్న నుభయాశ్రయంబును బలిష్ఠముగ నుండునని భావము).

(శరీరమునందలి మూడువిధములైన ప్రదేశముల నాశ్రయించి విసర్పము జనించును. అందు రక్తాదిధాతువులును త్వక్కును శాఖ లనబడును.) అట్టి బహిర్మార్గములైన శాఖల నాశ్రయించినది బహిరాశ్రయము. శరీరాంతర్భాగమైన కోష్ఠము (ఆమ-పక్వాశయములకును మూత్రాశయమునకును ఆశ్రయమై కంఠమువరకును వ్యాపించియుండు మహాస్రోతస్సు) నాశ్రయించి జనించినది అంతరాశ్రయము. ఈరెండిటి నాశ్రయించినది యుభయాశ్రయము. ఈమూడిటిలో నొకదానికన్న నొకటి బలవత్తరమని ముఖ్యభావము. ఇది "కిమాశ్రయః" అను నారవప్రశ్నమున కుత్తరము.

7. విసర్పమున కాశ్రయములబట్టి సాధ్యాసాధ్యవిభాగము.

మూ. బహిర్మార్గాశ్రితం సాధ్యం అసాధ్యముభయాశ్రితం,
విసర్పం దారుణం విద్యాత్ సుకృచ్ఛ్రం త్వన్తరాశ్రయమ్.　　24

వ్యా. పైజెప్పినరీతి నాశ్రయభేదముచే మూడువిధములైన విసర్పములలో బహిర్మార్గము నాశ్రయించినది సాధ్యము. ఉభయమార్గముల నాశ్రయించినది యసాధ్యము. అంతర్మార్గము నాశ్రయించినది కృచ్ఛ్రసాధ్యము. (ఇది సుఖసాధ్యాదిలక్షణము లెవ్వి యను నేడవప్రశ్నమున కుత్తరము.

విసర్పముల కాశ్రయభేదవివరణము.

మూ. అన్తః ప్రకుపితా దోషాః విసర్పన్త్యన్తరాశ్రయే,
బహిర్బహిః ప్రకుపితాః, సర్వత్రోభయసంశ్రితాః. 25

వ్యా. అంతరాశ్రయవిసర్పమున ప్రకుపితములైన దోషములు శరీరాంతర్భాగమైన కోష్ఠమున వ్యాపించి విసర్పమును కల్గించును. అట్టిదోషములు రక్తాదిశాఖల నాశ్రయించి వ్యాపించి బహిరాశ్రయమును కల్గించును. అంతర్బహిర్మార్గముల రెంటియందును వ్యాపించి యుభయాశ్రయమును కల్గించును.

అన్తరాశ్రయవిసర్పలక్షణము.

మూ. మర్మోపఘాతాత్ సమ్మోహాత్ అయనానాం విఘట్టనాత్,
తృష్ణాతియోగాద్వేగానాం విషమాణాం ప్రవర్తనాత్. 26
విద్యాద్విసర్పమన్తర్జమాశు చాగ్నిబలక్షయాత్,

వ్యా. అంతర్విసర్పమునందు హృదయాదిమర్మస్థానములయం దభిఘాతముకల్గినట్లు వ్యథయు, మూర్ఛయు, అయనమార్గములయందు సంఘర్షణంబును, అధికముగదప్పియు, మలమూత్రాదివేగములు విషమములుగ ప్రవర్తించుటయు, శీఘ్రముగ జాఠరాగ్నినాశంబును శరీరబలనాశంబును కల్గును. ఈలక్షణములబట్టి యంతర్విసర్పమని యెరుంగునది.

బహిరాశ్రయవిసర్పలక్షణము.

మూ. అతో విపర్యయాద్బాహ్యం అన్యైర్విద్యాత్స్వలక్షణైః. 27

వ్యా. పైజెప్పినలక్షణములు లేక యీక్రిందజెప్పబడు వాతాదివిసర్పలక్షణములు మాత్రము కల్గినది బాహ్యవిసర్పమని యెరుంగునది. (అంతరాశ్రయవిసర్పమునకు జెప్పిన మర్మోపఘాతాదిలక్షణములు లేక కేవలము వాతాదివిసర్పములకు జెప్పినలక్షణములు మాత్రము కల్గినది బాహ్యవిసర్పము. ఈరెంటిలక్షణములు మిశ్రములుగ నున్నయెడ నుభయాశ్రయమని యర్థాల్లబ్ధము.

విసర్పసామాన్యముగ నసాధ్యలక్షణములు.

మూ. యస్య సర్వాణి లిఙ్గాని బలవద్యస్య కారణమ్,
యస్య చోపద్రవాః కష్టాః, మర్మగో యశ్చ హన్తి సః 28

వ్యా. ఆంతరాశ్రయ-బహిరాశ్రయలక్షణములన్నియు కల్గినవిసర్పంబును, ప్రబలములగు కారణములచే జనించినవిసర్పంబును, కష్టములగు నుపద్రవములతోఁగూడిన విసర్పంబును, మర్మస్థలముల జనించినవిసర్పంబును, మనుజుని తప్పక చంపును. (అసాధ్యమని భావము).

౭. వాతికవిసర్పనిదానము.

మూ. రూక్షోష్ణైః కేవలైర్వాయుః పూరణైర్వా సమావృతః,
ప్రదుష్టో దూషయన్ దూష్యాన్ విసర్పతి యథాబలమ్. 29

వ్యా. రూక్షగుణంబును ఉష్ణవీర్యంబును కలపదార్థములసేవించుటచేత, వాతము సంచరించుమార్గము ఇతరదోషములచే నిండి యడ్డగింపబడుటచేతను వాతము మిక్కిలి దుష్టమై ప్రకోపించి రక్తాదిదూష్యముల చెరచి శరీరమున స్వేచ్ఛగ వ్యాపించి విసర్పమును కల్గించును. (ఇచ్చట రూక్షాదిసేవనచే వాతము స్వతంత్రముగను, మార్గనిరోధముచే పరతంత్రముగను వాతము ప్రకోపమునొందును. మఱియుం నుష్ణము వాతవర్ధకము గాకున్నను రూక్షయుక్తమై వాతప్రకోపణమగునని యెఱుంగునది).

వాతికవిసర్పలక్షణము.

మూ. తస్య రూపాణి:—భ్రమదవథుపిపాసానిస్తోదశూలాఽఙ్గమర్దోద్వేష్టనకమ్పజ్వరతమకకాసాఽస్థిసన్ధిభేద విశ్లేషణలేపనాఽరోచకాఽవిపాకాః, చక్షుషో రాకులత్వం, అస్రాగమనం, పిపీలికాసఞ్చార ఇవచాఽఙ్గేషు; యస్మింశ్చాఽవకాశే విసర్పో విసర్పతి(విసర్పోఽనుసర్పతి) సోఽవకాశః శ్యావాఽరుణాభాసః శ్వయథుమాన్, నిస్తోదభేదశూలాయామసఙ్కోచహర్షస్ఫురణైరతిమాత్రం ప్రపీడ్యతే; అనుపక్రాన్తశ్చోపచీయతే శీఘ్రభేదైః స్ఫోటకైః తనుభిరరుణాభైః శ్యావైర్వా, తనువిశదారుణాఽల్పాస్రావైః; విబద్ధవాతమూత్ర పురీషశ్చ భవతి, నిదానోక్తాని చాస్య నోపశేరతే. విపరీతాని చోపశేరతే ఇతి వాతవిసర్పః. 30

వ్యా. వాతముచే గల్గినవిసర్పమున భ్రమము (చక్రముపై నున్నవానివలె నొడలు తిరుగుట) దవథువు (కన్నులు మొదలగువానియందు మంట), దప్పి, సూదులబొడిచిన విధముగ చురుకుచురుక్కను బాధ, శూలమున గ్రుమ్మినరీతి పోటు, ఒడలినొప్పులు, హస్తపాదాదులయందు కొంకరలుబోవుట, వణకు, జ్వరము, మైకము, దగ్గు, అస్థులయందును కీళ్లయందును పగులదీయువిధముగ బాధ, కీళ్లు తొలగినవిధముగ బాధ, సందులయందు కంపము, అరుచి, ఆహారము జీర్ణముకాకుండుట, కన్నులు కలకబారియుండుట, కన్నీరుగారుట, అవయవములపై చీమలు పారుకాడినవిధముగ నుండుట, అను నీలక్షణములు కల్గియుండును. మరియు నేప్రదేశమున విసర్పము వ్యాపించునో ఆప్రదేశమున శ్యామవర్ణంబును అరుణవర్ణంబును కల్గి వాపుకల్గును. ఆవాపు వ్యాపించినప్రదేశములయందెల్ల సూదులబొడిచినట్లు పోటును శూలమున గ్రుమ్మినట్లు బాధయు కల్గును. ఈడువబడినట్లును ముడువబడినట్లును బాధకల్గును. అచ్చోట రోమములు గగురుపొడిచి యదరుచుండును. ఈబాధలెల్ల విసర్పము వ్యాపించుస్థలములయందెల్ల గల్గుచుండును. దీనికి వెంటనే తగుచికిత్స జేయనియెడ శీఘ్రముగ పగులునవియు, సూక్ష్మాకారంబులును, అరుణవర్ణంబైనను శ్యామవర్ణంబైనను కల్గినవియు, పలుచనై తేటనై యెరుపుకల్గినద్రవమును కొంచెముగ స్రవించునవియు, నగుబొబ్బలచే నావరింపబడును. అట్టిరోగికి అపానవాత-మూత్ర-పురీషంబులు బద్ధగించును. దీనికి నిదానముగ జెప్పబడిన రూక్షోష్ణాదిద్రవ్యములు మున్నగువానిని సేవించినచో మరింత వృద్ధినొందును. వానికి విరుద్ధగుణములైన స్నిగ్ధశీతాదిద్రవ్యముల యుపయోగముచేత కొంచెము శమించును. (ఇది యుపశయానుపశయరూపముగ పరీక్షించువిధము) ఈలక్షణములన్నియు వాతవిసర్పమున కల్గును.

పిత్తవిసర్పనిదానము.

మూ. పిత్తముష్ణోపచారేణ విదాహ్యమ్లాశనైశ్చితం,
దూషాన్ సన్దూష్య ధమనీః (మార్గాంశ్చ) పూరయన్ వై విసర్పతే.

వ్యా. ఉష్ణవీర్యంబులును ఉష్ణగుణంబులు నగు నన్నపానాద్యుపచారముల చేతను, విదాహకరములును అమ్లరసంబులు నగు నన్నాదుల భుజించుటచేతను పిత్తము ప్రకోపించి రక్తాదిదూష్యముల చెరచి శరీరమునందలి ధమనుల పూరించి పలుదెరంగుల వ్యాపించి విసర్పమును కల్గించును.

ఇచ్చట ''ధమనీః పూరయన్'' అనునది పిత్తవిసర్పమున నే చెప్పబడినను తక్కిన విసర్పములయందును సామాన్యముగ నన్వయింపవలెను. ''సమానేష్వన్యేషు ఏకత్రాభిహితో

విధిః అన్యత్రాప్యనుసఞ్జనీయః" అనున్యాయము ననుసరించి వీసర్పసామాన్యవిధిగ జెప్పబడిన యీవాక్యమును తక్కిన విసర్పములయందును అన్వయించుటచే నన్నిటియందును ధమనులను దోషము పూరించునని యెరుంగునది. ఇది సామాన్యవిధియైనను విసర్పములన్నియు పిత్తప్రధానము లగుటంజేసి పిత్తవిసర్పమున జెప్పబడినది.

పిత్తవిసర్పలక్షణములు.

మూ. తస్య రూపాణి:—జ్వరతృష్ణామూర్ఛా మోహచ్ఛర్ద్యరోచకోఽఙ్గభేదః స్వేదోఽతిమాత్రం అన్తర్దాహః ప్రలాపః శిరోరుక్ చక్షుషోరాకులత్వమస్వప్నమరతిః భ్రమః శీతవాతవారితర్షోఽతిమాత్రం హరితహారిద్రనేత్రమూత్రవర్చస్త్వం హరితహారిద్రరూపదర్శనం చ; యస్మింశ్చావకాశే విసర్పోఽనుసర్పతి, సోఽవకాశః తామ్రహరితహారిద్రనీలకృష్ణరక్తానాం వర్ణానామన్యతమం పుష్యతి; సోత్సేధైశ్చ అతిమాత్రం దాహసమ్భేదనపరీతైః స్ఫోటైరుపచీయతే తుల్యవర్ణస్రావైః చిరపాకైశ్చ నిదానోక్తాని చాస్య నోపశేరతే, విపరీతాని చోపశేరతే, ఇతి పిత్తవిసర్పః. 32

వ్యా. పిత్తమున జనించినవిసర్పమున—జ్వరము, దప్పి, మూర్ఛ, మైకము, వాంతి, అరోచకము, ఒడలినొప్పులు, అధికముగ చెమట, శరీరాంతర్భాగమున నధికమైనమంట, ప్రలాపము (సంబంధములేక వదరుట), తలనొప్పి, కన్నులు కలకబారుట, నిదురబట్టకుండుట, అన్నిటియందును ఆసక్తిలేకుండుట, ఒడలుతిరుగుట, చల్లనిగాలిని జలము అధికముగ కోరుట, కన్నులును మూత్రంబును పురీషంబును ఆకుపచ్చనిరంగైనను పసుపురంగైనను కల్గియుండుట, కండ్లకగపడువస్తువులన్నియు ఆకుపచ్చనిరంగుగనైనను పచ్చగనైనను కనబడుట ఈలక్షణములు కల్గును.

మరియు:—శరీరమునం దేప్రదేశమున విసర్పము వ్యాపించుచుండునో ఆస్థలమెల్ల తామ్రవర్ణము ఆకుపచ్చనిరంగు నీలవర్ణము నలుపు ఎరుపు అను నీవర్ణములలో నేదైన నొకరంగు వృద్ధినొందుచుండును. ఉన్నతములై మంటయు పగులదీయునట్లు బాధయు నధికముగ గల్గిన బొబ్బలచే వ్యాప్తమై వానినుండి బొబ్బ లేరంగు కల్గియుండునో అట్టిరంగు కలద్రవము స్రవించుచుండును. ఆస్ఫోటములు చిరకాలమునకుపక్వములగును. ఈవిసర్పమునకు చెప్పిననిదానములైన నుష్ణోపచారాదులచే మరింత వృద్ధినందును.

అందుకు విపరీతగుణములైన శీతాదులచే కొంచెము శమించును. ఇట్టిలక్షణముల గల్గినది పిత్తవిసర్పమని యెఱుంగునది.

శ్లైష్మికవిసర్పనిదానము.

మూ. స్వాద్వమ్లలవణస్నిగ్ధగుర్వన్నస్వప్నసంచితః,
కఫః సందూషయన్ దూష్యాన్ కృచ్ఛ్రమఙ్గే విసర్పతి. 33

వ్యా. మధుర-అమ్ల-లవణరసములును, గురుగుణముకల యన్నాదుల భుజించుట చేతను, పగటియందు నిదురించుటచేతను మిక్కిలి వృద్ధినొందినకఫము ప్రకుపితమై రక్తాదిదూష్యములను చెరిచి కఫజవిసర్పము కల్గించును. ఈవిసర్పము శరీరమునందు మెల మెల్లగ చిరకాలమునకు వ్యాపించును.

శ్లైష్మికవిసర్పలక్షణములు.

మూ. తస్య రూపాణి—శీతకః శీతకజ్వరో గౌరవం నిద్రా తన్ద్రాఽరోచకో మధురాస్యత్వమాస్యోపలేపో నిష్ఠీవికా ఛర్దిరాలస్యం స్తైమిత్య మగ్నినాశో దౌర్బల్యం చ; యస్మింశ్చావకాశే విసర్పోఽను సర్పతి సోఽవకాశః శ్వయథుమాన్ పాణ్డుర్నాతిరక్తః స్నేహ సుప్తిస్తంభగౌరవైరన్వితోఽల్పవేదనః, కృచ్ఛ్రపాకైశ్చిరకారిభిః బహులత్వగుపలేపైః స్ఫోటైః శ్వేతపాణ్డుభిరనుబధ్యతే; ప్రభిన్న స్తు శ్వేతం పిచ్ఛిలం తంతుమద్ఘనమనుబద్ధం స్నిగ్ధమాస్రావం స్రవ త్యూర్ధ్వం చ గురుభిః స్థిరైః జాలావతతైః, స్నిగ్ధైర్బహులత్వగుప లేపైః వ్రణైరనుబధ్యతేఽనుషఙ్గీ చ భవతి; శ్వేతనఖనయనవదనత్వ ఙ్మూత్రవర్చస్త్వం, నిదానోక్తాని చాస్య నోపశేరతే, విపరీతాని చోపశేరతే. ఇతి శ్లేష్మవిసర్పః. 34

వ్యా. శ్లేష్మమునగల్గినవిసర్పమునకు శరీరము చల్లగనుండును. చలితో కూడిన జ్వరము కల్గును. శరీరము బరువుగ నుండును. నిద్రయు, కునికిపాటును కల్గును. నోరు రుచి తెలియక తీపికల్గి జిగటగ నుండును. నోట ద్రవము నుమియుచు, వాంతియు నగును. పనులయం దలసటకల్గి జడముగ నుండును. జఠరాగ్ని మందగించును. చాల బల హీనము కల్గును. మరియు ఈవిసర్పము యేస్థలమునందు వ్యాపించునో ఆస్థలమునం దెల్ల వాపుకల్గి పాండువర్ణంబైనను, కొంచెముగ రక్తవర్ణంబైనను కల్గియుండును. చమురు

పూసినవిధముగ జిడ్డుకల్గి స్పర్శను నెరుంగక స్తంభించి బరువుగ నుండును. బాధమాత్రము కొద్దిగ నుండును. అట్టివాపు కల్గినచోట తెల్లనిరంగైనను, పాండువర్ణంబైనను కల్గినబొబ్బలు వ్యాపించును. అట్టి బొబ్బలు మిగుల కష్టముచే చిరకాలమునకు పక్వములై చాలకాలమునకు బాధకల్గించును. ఆబొబ్బలపై చర్మము ఘనమై జిగటకల్గియుండును. అట్టి విసర్పము పగిలినపుడు శ్వేతవర్ణముగను, పిచ్ఛిలముగను, తీగలుసాగునదియు ఘనీభవించినదియు, చాలకాలము అనుబంధించునవియు, జిడ్డుతో కూడినదియు నగుద్రవమును స్రవించును. శరీరమునం దూర్ధ్వభాగమున వ్రణములు వ్యాపించును. అట్టివ్రణములు చాల గొప్పవిగను, కఠినములుగను, జల్లెడకంతలవంటి రంధ్రములచే వ్యాపించినదిగను, జిడ్డుకల్గినవియు, ఘనమైన చర్మముతోకూడి జిగటకల్గినవియు నైయుండును. ఈవిసర్పము చాలకాలము అనుసరించియుండును. ఈరోగముచే పీడింపబడినవానికి గోళ్లును, కన్నులును, ముఖంబును, చర్మంబును, మలమూత్రములు తెల్లగనైయుండును. దీనికి నిదానముగ జెప్పబడిన మధురాదియాహారములచే నియ్యది మరింత వృద్ధినొందును. అట్టి నిదానమునకు విరుద్ధమయినవానిచే కొంచెము శాంతమునొందును. ఈలక్షణములు కలవి శ్లేష్మవిసర్పమని యెరుంగునది.

వాతపిత్తజవిసర్ప (అగ్నివిసర్ప) నిదానము.

మూ. వాతపిత్తం ప్రకుపితమతిమాత్రం స్వహేతుభిః,
పరస్పరం లబ్ధబలం దహద్గాత్రం ప్రసర్పతి. 35

వ్యా. వాతపిత్తములు రెండును వానివానికి వేరువేరుగ పైజెప్పబడిన కారణములసంసర్గముచే రెండు నేకకాలమున మిక్కిలి ప్రకుపితములై యొకదానిచే నొకటి బలమునొంది శరీరమును దహించుచు (మంటబుట్టించుచు) పలుతెరంగుల వ్యాపించి విసర్పమును కల్గించును. ఇయ్యది యగ్నివిసర్పమని చెప్పబడును.

వాతపిత్తజవిసర్ప (అగ్నివిసర్ప) లక్షణములు.

మూ. తదుపతాపాదాతురః సర్వశరీరమఙ్గారైరివ ఆకీర్యమాణం మన్యతే, ఛర్ద్యతీసారమూర్ఛాదాహ మోహజ్వరతమకారోచకాస్థిసన్ధిభేద తృష్ణాఽవిపాకాఙ్గభేదాదిభిశ్చాభిభూయతే, యం యం చావకాశం విసర్పోఽనుసర్పతి సోఽవకాశః శాన్తాఙ్గారప్రకాశోఽతిరక్తో వా భవతి, అగ్నిదగ్ధప్రకారైశ్చ స్ఫోటైరుపచీయతే, స శీఘ్రగత్వాదాశ్వేవ మర్మానుసారీ భవతి, మర్మణి చోపతప్తే పవనోఽతి

బలో భిన త్త్వగ్జౌన్యతిమాత్రం, ప్రమోహాయతి సంజ్ఞాం హిక్కా
శ్వాసౌ జనయతి, నాశయతి నిద్రాం,సనష్టనిద్రః ప్రమూఢసంజ్ఞో
వ్యథితచేతాః, న క్వచన సుఖముపలభతే, అరతిపరీతః స్థానాదాస
నాత్ శయ్యాం క్రాన్తుమిచ్ఛతి. క్లిష్టభూయిష్ఠశ్చాశు నిద్రాం
భజతి, దుర్బలో దుఃఖప్రబోధశ్చ భవతి, తమేవంవిధమగ్ని
విసర్పపరీతమచికిత్స్యం విద్యాత్. 36

వ్యా. పైజెప్పినరీతిగ సంప్రాప్తమయి అగ్నివిసర్పముచే పీడితుడగురోగి అట్టి సంతాపమువలన శరీరమునందంతటను నిప్పుకణములు జల్లినట్లు తలచును. (ఓరువరాని మంట కలుగునని యర్థము.) వాంతి, విరేచనము, మూర్ఛ, శరీరాంతర్భాగమున మంట, అజ్ఞానము, జ్వరము, మైకము, అరోచకము, అస్థులయందు కీళ్లయందును పగులదీయు నట్లు బాధ, దప్పి, అజీర్ణము, ఒడలెల్ల పగులదీయునట్లు నొప్పి ఇవి మున్నగునుపద్రవము లచే చాల బాధనొందును. మరియు నేయేప్రదేశమున నీవిసర్పము సంచరించుచుండునో ఆస్థలమెల్ల చల్లార్పబడిన నిప్పు (బొగ్గు)వలె మిక్కిలి నల్లగనయినను, రక్తవర్ణముగనైన నుండును. మరియు నాస్థలములయందు నిప్పునకాలినవిధముగ నుండుబొబ్బలచే వ్యాపిం చును. ఈవ్యాధి వాతాగ్నిసంబంధము కల్గుటచే నతిశీఘ్రముగ వ్యాపించుస్వభావముకల్గి శీఘ్రముగనే మర్మస్థలములయందు వ్యాపించును. మర్మస్థానములయందు ఈవ్యాధిచే సంతాపము గల్గినప్పుడు వాతము మిక్కిలి బలిష్ఠమై అవయవములన్నిటిని భేదించును. శరీరముపై ప్రజ్ఞను తప్పించి చిత్తభ్రమము కల్గించును. వెక్కిళ్లను శ్వాసమును పుట్టిం చును. నిద్రను నాశమునొందించును. అట్టిరోగి నిదురపట్టక శరీరముపై ప్రజ్ఞదప్పి మనస్సు కలతనొంది ఒకచోటనయిన ఒకనిముసమయిన సుఖము నొందనేరడు. అన్నివిష యములయందును ప్రీతిలేక నిలబడియున్నపుడును, కూర్చొనియున్నపుడును, శయనించు టకే ప్రయత్నపడుచుండును. ఇట్టికష్టములచే చాల బాధపడి శీఘ్రముగ గాఢనిద్రను బొందును. అట్టి నిద్రయందు చాల బలమంతయు నుడిగి నిదుర మేల్కొలిపినను మేల్కొ నక దీర్ఘనిద్ర పొందును. ఇట్టిలక్షణములుగలదే అగ్నివిసర్పమని చెప్పబడును. దీనిచే బాధితుడగురోగికి చికిత్స చేయంజనదు. ఈవిసర్పమున ''మర్మోపఘాతాత్'' అని చెప్ప బడిన అంతరాశ్రయవిసర్పలక్షణములన్నియు గల్గియుండును గాన నియ్యది ప్రత్యా ఖ్యేయమని యెరుంగునది.)

కఫపిత్తజవిసర్ప (కర్దమవిసర్ప) నిదానము.

మూ. కఫపిత్తం ప్రకుపితం బలవత్ స్వేన హేతునా,

విసర్పత్యేకదేశే తు ప్రక్లేదయతి దేహినమ్.	37

వ్యా. కఫపిత్తములు రెండును బలిష్ఠములగు వానివానికారణములచే మిక్కిలి ప్రకోపమునొంది శరీరమునం దెచ్చటనైన నొకప్రదేశమున విసర్పము కల్గించును. అట్టి విసర్పముకల్గునప్పుడే శరీరమును కుళ్లజేయును. ఇది కఫపిత్తసంసర్గముచే గల్గినకర్దమమను విసర్పము.

కఫపిత్తజవిసర్ప (కర్దమవిసర్ప) లక్షణములు.

మూ. తద్వికారాః—శీతజ్వరః, శిరోగురుత్వం దాహః, స్తైమిత్యం, అఙ్గావసదనం, నిద్రా,తన్ద్రా, మోహోఽన్నద్వేషః ప్రలాపోఽగ్నినాశః, దౌర్బల్యమస్థిభేదో మూర్ఛా, పిపాసా స్రోతసాం ప్రలేపో జాడ్యమిన్ద్రియాణాం ప్రాయోపవేశనమఙ్గవిక్షేపోఽఙ్గమర్దోఽరతిరౌత్సుక్యం చోపజాయతే; ప్రాయశ్చామాశయే విసర్పత్యలసకమేకదేశగ్రాహీ చ యస్మింశ్చావకాశే విసర్పో విసర్పతి, సోఽవకాశో రక్తపీతపాణ్డుపిడకావకీర్ణ ఇవ, మేచకాభః కాలో మలినః స్నిగ్ధో బహూష్మా, గురుః స్తిమితవేదనః శ్వయథుమాంశ్, గమ్భీరపాకో నిరాస్రావః, శీఘ్రక్లేదః, స్విన్నక్లిన్నపూతిమాంసత్వక్ క్రమేణాల్పరుక్, పరామృష్టోఽవదీర్యతే; కర్దమ ఇవావపీడితోఽన్తరం ప్రయచ్ఛత్యుపక్లిన్నపూతిమాంసత్యాగీ; సిరాస్నాయుసందర్శీ, కుణపగన్ధీ చ భవతి, సంజ్ఞాస్మృతిహన్తా చ; తం కర్దమవిసర్పపరీతమచికిత్స్యం విద్యాత్.	38

వ్యా. కఫపిత్తము రెండిటి ప్రకోపమునగల్గిన విసర్పమునందు శీతజ్వరము కల్గును. తల బరువుగనుండును. మంటబుట్టును. శరీరము మొద్దుబారి యుండును. శరీరము కృశించును. నిద్రయు కునికిపాటును చిత్తభ్రమంబును కల్గును. అన్నముపై ద్వేషము కల్గును. అర్థములేనిమాటల మాట్లాడును. జాఠరాగ్ని నశించును. బలము తగ్గును. అస్థులలో పగుల దీయునట్లు నొప్పిపుట్టును. మూర్ఛ గ్రమ్మును, దప్పి యధికమగును. నాసాదిస్రోతోరంధ్రములయందు జిగటకల్గును. చక్షురాదీంద్రియములు తమతమవ్యాపారముల జేయుటయందు మందముగ నుండును. పక్వముగాని మలము తరుచుగ వెడలును. అవయవములను పలువిధంగులు విదర్చును. శరీరమునందు నొప్పికల్గును. చేసియుండమను ఆసక్తిలేకనుండును.

శరీరమున శక్తిలేకున్నను మనస్సున నుత్సాహముమాత్రము కల్గియుండును. మరియు నీ విసర్పము ప్రాయికముగ నామాశయమునందుకల్గి మెల్లగ వ్యాపించును. నీకదేశమున నే యుండునుగాని పలువిధముల స్థలాంతరములకు జనదు.

మరియు నీవిసర్పము ఏస్థలమునందునో ఆప్రదేశము రక్త-పీత-పాండువర్ణంబులైన బొబ్బలచే వ్యాప్తమై కప్పురంగును మలినంబునై నెమలిపురికన్నువలె చిత్రవర్ణమై జిడ్డు కల్గి యుండును. తాకినయెడ మిక్కిలి వేడికల్గియుండును. బరువుగనుండును. స్వల్ప మైన బాధకల్గును. వాపుకల్గును. మిక్కిలి లోతున పక్వమగును. ద్రవము స్రవించదు. శీఘ్రముగ కుళ్లును. చర్మముపై చెమటబట్టి కుళ్లి కంపెత్తినమాంసము కల్గియుండును. అది నానాట కుళ్లుటవలన బాధనుడిగి చేత తాకినయెడ పగులును. చేత పీడించినచో లోపల కుళ్లి దుర్గంధమైన బురుదవంటిమాంస మూడిపడును. అట్టియెడ లోపలనుండుసిర లును స్నాయువులును కనంబడుచుండును. పీనుగకంపు కల్గియుండును. ఈలక్షణములు కల్గినది కర్దమవిసర్ప మనబడును. ఈవ్యాధి యసాధ్యముకావున రోగికి చికిత్సజేయం జనదు.

కఫవాతజవిసర్ప(గ్రంథివిసర్ప)నిదానలక్షణములు.

మూ. స్థిరగురుకఠినమధురశీతస్నిగ్ధాఽన్నపానాఽభిష్యన్దిసేవినాం, అవ్యాయామాదిసేవినామ్, అప్రతికర్మశీలానాం, శ్లేష్మా వాయుశ్చప్రకోపమాపద్యతే, తావుభౌ దుష్టప్రవృద్ధావతిబలౌ ప్రదూష్య దూష్యాన్ విసర్పాయ కల్పేతే. తత్ర వాయుః శ్లేష్మణా విబద్ధమార్గః తమేవ శ్లేష్మాణం అనేకధా భిన్దన్ క్రమేణ గ్రన్థిమాలాం కృచ్ఛ్రపాకసాధ్యాం కఫాశయే సఞ్జనయతి, ఉత్పన్నరక్తస్య వా ప్రదూష్య రక్తం సిరాస్నాయుమాంసత్వగాశ్రితం గ్రన్థీనాం మాలాం కురుతే, తీవ్రరుజానాం స్థూలానాం అణూనాం వాదీర్ఘవృత్తరక్తానామ్. 39

వ్యా. స్థిరగురు-కఠినగుణంబులును, మధురరసంబులును, శీతవీర్యంబులును, స్నిగ్ధంబులునైన యన్నపానముల సేవించినను, స్రోతోమార్గముల ద్రవమును బుట్టించుపదార్థముల సేవించినను, శరీరపరిశ్రమమును విధ్యుక్తప్రకారము చేయకున్నను, వమనవిరేచనాదిపంచకర్మముల వానివానికి నియతకాలమున జేయకున్నను, శ్లేష్మంబును వాతంబును సమకాలమున ప్రకోపమునొందును. అవిరెండును నొకదానిచే నొకటి దుష్టములై మిక్కిలి

వృద్ధినొంది యెక్కుడుబలముకల్గి రక్తాదిదూష్యములను చెరచి గ్రంథివిసర్పమును కల్గింప సమర్థములగును.

అందు వాతము ప్రకుపితమైన కఫముచే నడ్డగింపబడి, తనమార్గమున కడ్డుపడిన యాకఫమును పలువిధముల తునియలుగ భేదించును. పిదప మిగుల కృచ్ఛ్రసాధ్యమైన గ్రంథులను కఫాశయమున వరుసగ కల్గించును. మరియు తొలుతనే వృద్ధినొందినరక్తము కలమనుజునియొక్క సిరలను స్నాయువులను మాంసమును త్వక్కును ఆశ్రయించినరక్తమును చెరచి గ్రంథులను మాలికవలె వరుసగ గల్గించును. అట్టిగ్రంథిమాల తీవ్రమైన బాధకల్గి గొప్పవిగనైనను సూక్ష్మాకారములుగనైనను దీర్ఘములుగనైనను గుండ్రములుగనైన ఎఱ్ఱనిరంగు కల్గియుండును. ఇది గ్రంథివిసర్పము.

గ్రంథివిసర్పోపద్రవములు.

మూ. తదుపతాపాత్ జ్వరాఽతీసారకాసహిక్కాశ్వాసశోషప్రమోహ వైవర్ణ్యాఽరోచకాఽవిపాకప్రసేకచ్ఛర్ది మూర్ఛాఽఙ్గభఙ్గ నిద్రారతిసదనాద్యాః ప్రాదుర్భవన్త్యుపద్రవాః; స ఏతైరుపద్రుతః సర్వకర్మణాం విషయమతిపతితో వివర్జనీయో భవతి ఇతి గ్రన్థివిసర్పః.

వ్యా. ఈవిసర్పమున జ్వరము, అతిసారము, కాసము, హిక్కాశ్వాసములు, శోషము, మైకము, వివర్ణత్వము, అరోచకము, అజీర్ణము, నోట ద్రవము స్రవించుట, వాంతి, మూర్ఛ, అవయవములు పగులదీయునట్లు నొప్పి, నిద్ర, అరతి, కృశత్వము మున్నగునుపద్రవములు కల్గును. అట్టి యుపద్రవములతో కూడినగ్రంథి విసర్పము శోధన శమనాదిచికిత్సలకు, అన్నిటికి దూరమయినది కావున చికిత్సజేయక విడువందగును. (అసాధ్యమని భావము.)

ఉపద్రవరోగస్వరూపము.

మూ. ఉపద్రవస్తు ఖలు రోగోత్తరకాలజో రోగాశ్రయో రోగ ఏవ స్థూలోఽణుర్వా, రోగాత్ పశ్చాజ్జాయతే ఇత్యుపద్రవః. తత్ర ప్రధానో వ్యాధిః వ్యాధేః గుణ (ణీ) భూత ఉపద్రవః; తస్య ప్రాయః ప్రధానప్రశమే ప్రశమో భవతి. స తు పీడాకరో భవతి పశ్చాదుత్పద్యమానో వ్యాధిపరిక్లిష్టశరీరత్వాత్ తస్మాదుపద్రవం త్వరమాణోఽభిబాధేత.

వ్యా. ఉపద్రవమనః—జ్వరాదిరోగములలో నేదైన నొకరోగము కల్గినపిదప నట్టిరోగమునాశ్రయించి (ఆరోగము యొకకారణముచేతనే) గొప్పదిగనైనను సూక్ష్మముగనైన (తొలుత గల్గినరోగము వ్యాపించియుండుసమయముననే) కల్గినవ్యాధియే యుపద్రవ మనబడును. ఒకరోగము కల్గినపిదప జనించుటంజేసి యుపద్రవమని యన్వర్థముగ జెప్పబడును. ('ఉప (వ్యాధ్యుత్పాదసమీపే కాలే) ద్రవతి ఉపైతి, ఇతి ఉపద్రవః'' అనువ్యుత్పత్తిచేత పైజెప్పిన యన్వర్థసంజ్ఞ యేర్పడునని భావము.)

అందు తొలుత సంభవించినది ప్రధానమైనవ్యాధి. పిమ్మట దాని నాశ్రయించి యప్రధానముగ కల్గినరోగ ముపద్రవము. అట్టి యప్రధానరూపమైన యుపద్రవరోగము, తొలుత ప్రధానముగబుట్టినవ్యాధికి చికిత్సజేయ నయ్యది శమించినచో (ఉపద్రవంబును) తనంతనే ప్రాయికముగ శమించును. (తొలుతబుట్టిన ప్రధానవ్యాధి యే దోషప్రకోపముచేగల్గునో, దానినాశ్రయించిన యుపద్రవంబును అట్టిదోషముననే గల్గును. కావున ప్రధానవ్యాధికి చికిత్సజేసినయెడ దానితోగూడనే యుపద్రవంబును (ఏకకారణజనితము కావున) శమించునని భావము.)

మరియు అట్టియుపద్రవము వెనుకసంభవించుటచే నప్రధానముగనున్నను, ప్రధానవ్యాధిచే చాలకష్టబడిన శరీరముకలరోగికి సంభవించినదియగుటంజేసి రోగికి మరింతబాధకల్గింప సమర్థమగును. కావున అట్టియుపద్రవమునకు మూలభూతమైన ప్రధానవ్యాధి శామకచికిత్సామూలమున త్వరితముగ చికిత్సజేయవలెను.

ఇచ్చట ''రోగాశ్రయో రోగఏవ'' అని నియమించుటవలన ప్రధానరోగోత్తరకాలమున రోగమధ్యమున బుట్టినరోగమే యుపద్రవమనబడునుగాని రోగోత్పత్తి సమయముననేబుట్టిన శిరశ్శూలసంతాపాదులు ఉపద్రవములు కానేరవు. అవియన్నియు రోగమునకు స్వరూపలక్షణములే యగునని భావము. మరియు కొన్నిరోగములకు లక్షణములుగ జెప్పబడినవి కొన్ని రోగోత్పత్త్యనంతరముకూడ కాదాచిత్కముగ సంభవించినను అయ్యవికూడ నావ్యాధికి లక్షణములే యగును కాని యుపద్రవములు కానేరవు. (వ్యాధిలక్షణములలో పరిగణింపబడినవానిలో కొన్ని యొకవేళ వ్యాధి మధ్యకాలమున సంక్రమించినను నవి వ్యాధిలక్షణమగునేకాని యుపద్రవము కాదనుట.)

'రోగాశ్రయః' అనుటచేత ప్రధానరోగము నాశ్రయించి ప్రధానరోగకారణముచేతనే కల్గినది యుపద్రవమగునుకాని వేరొండుకారణముచేత వ్యాధి మధ్యమున కల్గిన రోగానంతరము నుపద్రవము కానోపదు. ఎట్టులన గలగండరోగము కల్గినపుడు జ్వరమునకుజెప్పిన కారణములచే మధ్యకాలమునబుట్టిన జ్వరము గలగండమున కుపద్రవముకాదు. ఇత్తెరంగుననే తక్కినవానికి నూహించునది.

మరియు 'రోగ ఏవ' అనిచెప్పుటచేత ప్రధానరోగమున కనుబంధముగ జనించిన రోగమే యుపద్రవమగునుకాని, ప్రధానరోగమునకు కాలాంతరమునగల్గు నవస్థాభేద ముపద్రవము కానేరదు. ఎట్టులన:—తొలుత జనించిన వ్రణశోథము కొంతకాలమునకు వ్రణరూపముగ పరిణమించిన నయ్యది శోథమునకు రూపాంతరమే యగును కాని యుపద్రవము కాదు. అవస్థారూపముగ వచ్చువ్యాధి ప్రధానవ్యాధికే తప్పక సంభవించునవస్థయగును. (ఉపద్రవరూపమగువ్యాధికి అవశ్యము సంభవించునని నియమము లేదని భావము.)

మరియు కొన్నిసమయములయందు అనేకరోగములు కూడ నేకకాలముననే సంప్రాప్తించుటయు కలదు. అయ్యది బలవత్తరకారణసంకరముచే గల్గిన వ్యాధిసంకరమని యెరుంగునది. పైజెప్పినవివరణమునే సుశ్రుతాచార్యులు "తత్ర ఔపసర్గికో నామ యః పూర్వోత్పన్నం వ్యాధిం జఘన్యకాలజాతో వ్యాధిః ఉపసృజతి, స ఉపద్రవః" (సు. సూ. అ. ౩౫.) అని స్పష్టముగ నుపదేశించిరి.

మరియు "తస్య ప్రాయః......భవతి" అని చెప్పుటవలన నొకసమయమున ప్రధానవ్యాధి చికిత్సచేతనే యుపద్రవముశమింపక యుత్కటమగునెడ నట్టియుపద్రవమునకు స్వతంత్రచికిత్సయు జేయదగునని ప్రాయశ్శబ్దముచే ననుగ్రహించిరి. అట్టిచికిత్స ప్రధానవ్యాధికి విరుద్ధము కాకుండవలెను. దీనినే "ప్రధాన మవిరోధయన్" అని స్థలాంతరమున జెప్పిరి. ఈయుపద్రవవివరణమంతయు చికిత్సాసౌకర్యమునకై చెప్పబడినది.

సన్నిపాతవిసర్పలక్షణములు.

మూ. సర్వాయతనసముత్థం, సర్వలిఙ్గవ్యాపినం సర్వధాత్వనుసారిణం, ఆశుకారిణం, మహాత్యయికమితి సన్నిపాతవిసర్పం, అచికిత్స్యం విద్యాత్. 42

వ్యా. వాతాదివిసర్పములకు వేరువేరుగ జెప్పబడిన కారణములన్నింటిచేత వానికి జెప్పిన లక్షణములన్నింటితో గూడి విసర్పములకు జెప్పిన రక్తాదిధాతువుల నాల్గిటినేగాక తక్కిన మేదోమజ్జాదులతో గూడిన సర్వధాతువుల ననుసరించి వ్యాపించిన విసర్పము సాన్నిపాతికము. ఇయ్యది తక్కినవానికన్న నతిశీఘ్రముగ వ్యాపించు స్వభావముగల్గి మిక్కిలి యసాధ్యమగును; కావున చికిత్సజేయంజనదు. (ఇచ్చట విసర్పసామాన్యముగ "రక్తం లసీకా త్వఙ్మాంసం......సప్తధాతవః" అని సప్తధాతువులు ఆశ్రయములుగ

జెప్పబడినవి. సన్నిపాతమున దోషములు మిక్కుటముగ దుష్టములై పైనియమము నతిక్రమించి యితరధాతువులకూడ నాశ్రయించి జనించునని "సర్వధాత్వనుసారిణం" అను పదముచే సూచింపబడినది. వాగ్భటాచార్యులును "సర్వజో లక్షణైస్సర్వైః సర్వధాత్వతిసర్పణః" (అ. హృ. ని. అ. ౧౩. శ్లో. ౬౪.) అని యీవిషయమునే జెప్పిరి.)

విసర్పసాధ్యాసాధ్యవిభాగవివరణము.

మూ. తత్ర వాత-పిత్త-శ్లేష్మనిమిత్తా విసర్పాస్త్రయః సాధ్యా భవన్తి. అగ్ని
కర్దమాఖ్యౌ పునరనుపసృష్టే మర్మణి, అనుగతే వా సిరాస్నాయు
మాంసక్లేదే, సాధారణక్రియాభిరుభావేవ అభ్యస్యమానౌ
ప్రశాన్తిమాపద్యేయాతామ్; అనాదరోపక్రాన్తః పునః తయో
రన్యతరో హన్యాద్దేహమాశ్వేవ ఆశీవిషవత్. తథా గ్రన్థివిసర్ప
మజాతోపద్రవం ఆరభేత చికిత్సితుమ్; ఉపద్రవోపద్రుతం త్వేనం
పరిహరేత్. సన్నిపాతజస్తు సర్వధాత్వనుసారిత్వాత్, ఆశుకారి
త్వాత్, విరుద్ధోపక్రమత్వాచ్చ, అసాధ్యం విద్యాత్. 43

వ్యా. పైజెప్పబడిన విసర్పములలో వాత-పిత్త-కఫములచే వేరువేరుగ జనించినవి (ఏకదోషజములు) మూడును వానివాని చికిత్సలచే సాధింపదగియుండును. ద్వంద్వజవిసర్పములలో (వాతపిత్తసంసర్గముచేగల్గిన) అగ్నివిసర్పంబును, (కఫపిత్తములచే గల్గిన) కర్దమవిసర్పంబును, ప్రధానములగు హృదయాదిమర్మముల వ్యాపించకయు, సిరలయొక్కయు స్నాయువులయొక్కయు మాంసముయొక్కయు క్లిన్నద్రవము ప్రవించకయు నున్నయెడ, అట్టిదోషముల రెంటికిని సాధారణముగనుండు చికిత్సలచే మిక్కిలి మెలకువతో చాలకాలము విడువక చికిత్సజేసినయెడ శాంతినొందును. అట్టిచికిత్సలయందు గమనము పూర్తిగలేక పొరబడి వ్యత్యస్తముగ చేసినయెడ నవియు నసాధ్యములై యారెండిటిలో నేదైనను సర్పమునుబోలె శీఘ్రముగ రోగిని చంపును.

(వాత-కఫములసంసర్గముచే గల్గిన) గ్రంథివిసర్పము 'జ్వరాతీసార' అని చెప్పబడినజ్వరము మున్నగునుపద్రవములు కలుగకముందుగనే చికిత్సజేయ నుపక్రమింపదగు. (అట్టి యవస్థయందు సాధ్యమనుట). అటుగాక యుపద్రవముల గూడియున్నయెడ నసాధ్యమగును గాన చికిత్స జేయంజనదు.

సన్నిపాతమునగల్గిన విసర్పము రసాదిధాతువుల నన్నిటి నాశ్రయించి జనించుటవలనను, శీఘ్రముగ వ్యాపించి కష్టపెట్టుస్వభావము కల్గియుండుటచేతను, వాతాదిదోష

ములకు పరస్పరవిరుద్ధములగు చికిత్సలచే నుపక్రమింపవలసియుండుటంజేసియు మిక్కిలి యసాధ్యమగును. (ఇచ్చట "కైర్లక్షణైః జ్ఞేయః" (విసర్పవ్యాధిభేదముల వేరువేరులక్షణములెవ్వి?) యను నెనిమిదవప్రశ్నమునకు, "రూక్షోష్ణైః కేవలైః" అని యుపక్రమించి చెప్పబడినగ్రంథ ముత్తరమని యెరుంగునది.)

విసర్పచికిత్సాప్రారంభము.

మూ. తత్ర సాధ్యానాం సాధనమనువ్యాఖ్యాస్యామః. 44

వ్యా. పైజెప్పబడిన విసర్పభేదములలో సాధ్యములుగ పరిగణింపబడిన విసర్పములకు దగుచికిత్స యీక్రింద వివరించి చెప్పబడును. (ఇది మొదలు విసర్పచికిత్సితమెద్ది? యను తొమ్మిదవప్రశ్నమున కుత్తరము.)

విసర్పచికిత్సాక్రమము, అందు లంఘనాదిసంగ్రహము.

మూ. లఙ్ఘనోల్లేఖనే శస్తే తిక్తకానాం చ సేవనం,
కఫస్థానగతే సామే రూక్షశీతైః ప్రలేపయేత్. 45
పిత్తస్థానగతేఽప్యేతత్ సామే కుర్యాచ్చికిత్సితం,
శోణితస్యాఽవసేకం చ విరేకం చ విశేషతః. 46
మారుతాశయసంభూతేఽప్యాదితస్స్యాద్విరూక్షణం,
రక్తపిత్తాఽన్వయేఽప్యాదౌ స్నేహనం న హితం మతమ్. 47
వాతోల్బణే తిక్తఘృతం పైత్తికే చ ప్రశస్యతే,
లఘుదోషే; మహాదోషే పైత్తికే స్యాద్విరేచనమ్. 48
న ఘృతం బహుదోషాయ దేయం యన్న (తం చ) విరేచయేత్,
తేన దోషోఽప్యుపస్తబ్ధః త్వఙ్మాంసరుధిరం పచేత్. 49
తస్మాద్విరేకమేవాదౌ శస్తం విద్యాద్విచక్షణః,
రుధిరస్యాఽవసేకం చ తద్ధ్యస్యాశ్రయసంజ్ఞితమ్. 50

వ్యా. కఫస్థానమైన శరీరోర్ధ్వభాగమున వ్యాపించిన ఆమదోషముతో కూడిన విసర్పమున తొలుత లంఘనవమనములను చేయించి తిక్తరసముతో కూడిన ద్రవ్యముల సేవించుటయు, రూక్షగుణంబును శీతవీర్యంబు నగునౌషధముల లేపనముచేయుటయు ప్రశస్తము. పిత్తస్థానమైన శరీరమధ్యమున జేరి ఆమదోషయుక్తమైనను అట్టి విసర్పమున రక్తమోక్షణంబును విరేచనమును విశేషచికిత్సగ జేయనగును. వాతస్థానమైన శరీరమునం

దధోభాగమున పక్వాశయమునకు క్రిందిభాగమున జనించిన విసర్పమున తొలుత విరూక్షణరూపమైనచికిత్సను చేయవలెను. రక్తపిత్తములవలన కల్గిన విసర్పమునందును స్నేహనరూపమైనచికిత్స హితకరము కానేరదు. వాతమధికముగ నుండువిసర్పముననను, స్వల్పదోషముగ నుండు పిత్తవిసర్పముననను, తిక్తక (తిక్తరసద్రవ్యముల జేర్చబడిన) ఘృతము నుపయోగింపవలెను. ప్రబలమైన పిత్తముచే జనించిన (పైత్తిక) విసర్పమున విరేచనౌషధము నియ్యవలెను. అటుగాక అధికదోషయుక్తమైన పైత్తికవిసర్పమున విరేచనకరముకాని ఘృతము నుపయోగించినయెడ దోషము లోపలనే స్తంభించి త్వక్కును మాంసమును రక్తమును కూడ పచింపజేయును. కావున బహుదోషయుక్తమైన పైత్తికవిసర్పమున తొలుత విరేచనము నుపయోగించుటచే చాలప్రశస్తము. మరియు విసర్పమునకు రక్తము ముఖ్యమైన యాశ్రయము కావున తొలుత రక్తమోక్షణము చేయించుట ప్రశస్తము. (రక్తమోక్షణముచేత విసర్పమున కాశ్రయమైన రక్తము వెడలినచో దాని నాశ్రయించిన విసర్పంబును శమించునని భావము.)

విసర్పచికిత్సావివరణము.

మూ. ఇతి వీసర్పనుత్ ప్రోక్తం సమాసేన చికిత్సితం,
ఏతదేవ పునస్సర్వం వ్యాసతస్సంప్రవక్ష్యతే. 51

వ్యా. ఇత్తెరంగున విసర్పహారమగు చికిత్స (దోషదూష్యాదిభేదముల ననుసరించి విభజించి) సంగ్రహముగ చెప్పబడినది. ఇదియే పైవిభాగక్రమము ననుసరించి విస్తరముగ నీక్రింద వివరించి చెప్పబడును.

కఫ-పిత్తజవిసర్పమున వమనౌషధయోగము.

మూ. మదనం మధుకం నిమ్బం వత్సకస్య ఫలాని చ,
వమనం సమ్ప్రదాతవ్యం విసర్పే కఫపిత్తజే. 52

వ్యా. కఫపిత్తములచే వేరువేరుగనైనను రెండిటిసంసర్గముచేనైనను జనించిన విసర్పమున మ్రంగకాయ, అతిమధురము, వేపపట్ట, కొడిసెపాలవిత్తులు వీనిని ఏకముగ జేర్చి వమనము చేయించుటకై యుపయోగింపవలెను.

మూ. పటోలపిచుమర్దాభ్యాం పిప్పల్యా మదనేన చ,
విసర్పే వమనం శస్తం తథా చేన్ద్రయవైః సహ. 53
యాంశ్చ యోగాన్ ప్రవక్ష్యామి కల్పేషు కఫపిత్తినాం,
విసర్పిణాం ప్రయోజ్యాస్తే దోషనిర్హరణాః శివాః. 54

వ్యా. చేదుపొట్ల, వేపచిగుళ్లు, పిప్పళ్లు, మ్రంగకాయ, కొడిశపాలవిత్తులు, వీని నన్నిటి నొకటిగ జేర్చి కఫపిత్తవిసర్పములయందు వమనమునకై యుపయోగించునది. మరియు కల్పస్థానమున కఫపిత్తరోగుల నుద్దేశించి దోషముల వెడలించుటకై యేయోగములు చెప్పబడునో వానినికూడ కఫపిత్తవిసర్పరోగుల కుపయోగించుట చాల మంచిది.

విసర్పమున శమనకషాయయోగములు, అందు ముస్తాదియోగములు మూడు.

మూ. ముస్తనిమ్బపటోలానాం చన్దనోత్పలయోరపి,
శారిబామలకోశీరముస్తానాం వా విచక్షణః. 55
కషాయాన్పాయయేత్ వైద్యః సిద్ధాన్ వీసర్పనాశనాన్,

వ్యా. తుంగగడ్డలు, వేపపట్ట, చేదుపొట్ల, ఈమూడిటినైనను; చందనము, నల్ల కలువలు, ఈరెండిటినైనను; సుగంధపాల, ఉసిరికకాయలబెరడు, వట్టివేళ్లు, తుంగగడ్డలు, ఈనాల్గిటినైనను; సమభాగములుగ గూర్చి వేరువేరుగ విధ్యుక్తప్రకారము కషాయమును సిద్ధముచేసి త్రాగించినయెడ విసర్పములు శమించును. (ఇవి మూడు కషాయయోగములు.)

విసర్పమున కిరాతతిక్తాదికషాయము.

మూ. కిరాతతిక్తకం లోధ్రం చన్దనం సదురాలభమ్. 56
నాగరం పద్మకింజల్క ముత్పలం సవిభీతకం,
మధుకం నాగపుష్పం చ దద్యాద్వీసర్పశాన్తయే. 57

వ్యా. నేలవేము, లొద్దుగుపట్ట, శ్రీగంధము, దూలగొండి, శుంఠి, తామరపువ్వులోని కేసరములు, నల్లకలువలు, తానికాయబెరడు, అతిమధురము, నాగకేసరములు, వీని నన్నిటిని సమభాగములుగ కూర్చి కషాయము కాచి విసర్పము శమించుటకై త్రాగింపనగును.

విసర్పమున ప్రపౌండరీకాదికషాయము.

మూ. ప్రపౌణ్డరీకం మధుకం పద్మకింజల్కముత్పలం,
నాగపుష్పం చ లోధ్రం చ తేనైవ విధినా పిబేత్. 58

వ్యా. పౌండరీకమను గంధద్రవ్యము, అతిమధురము, తామరపువ్వులోని కేసరములు, నల్లకలువలు, నాగకేసరములు, లొద్దుగుపట్ట, వీని నన్నిటిని సమభాగములుగ చేర్చి పైజెప్పినరీతిగ కషాయము కాచి విసర్పరోగమున త్రాగవలయును.

విసర్పమున ద్రాక్షాదిశీతకషాయము.

మూ. ద్రాక్షాం పర్పటకం శుంఠీం గుడూచీం ధన్వయాసకం,
నిశాపర్యుషితం దద్యాత్ తృష్ణావీసర్పశాన్తయే. 59

వ్యా. ద్రాక్షపండు, పర్పాటకము, శుంఠి, తిప్పతీగ, దూలగొండి, వీనిని సమ భాగములుగ జేర్చి మెత్తగ నలియగొట్టి కల్కమున కారింతలు జలమును బోసి ఒక రాత్రియంతయు నూరపెట్టి యాశీతకషాయను త్రాగినయెడ దప్పియు విసర్పంబును శమించును. ఇచ్చట "క్షుణ్ణాం ద్రవ్యఫలం సమ్యక్ షడ్భిర్నీరపలైః ప్లుతం, నిశోషితం హిమః సస్యాత్ తథా శీతకషాయకః" అను పరిభాష ననుసరించి శీతకషాయవిధి నెరుంగునది.

విసర్పమున పటోలాదిశీతకషాయము.

మూ. పటోలం పిచుమర్దం చ దార్వీం కటుకరోహిణీం,
యష్ట్యాహ్వాం త్రాయమాణాం చ దద్యాద్వీసర్పశాన్తయే. 60

వ్యా. చేదుపొట్ల, వేపపట్ట, మ్రానిపసుపు, కటుకరోహిణి, అతిమధురము, క్రానుగ పట్ట, వీనిని సమభాగములుగ గూర్చి పైజెప్పినరీతి శీతకషాయముచేసి యిచ్చినయెడ విస ర్పము శాంతపడును.

విసర్పమున పటోలాదిక్వాథకషాయము.

మూ. పటోలాదికషాయం వా పిబేత్త్రిఫలయా సహా,
మసూరవిదలైర్యుక్తం ఘృతమిశ్రం ప్రదాపయేత్. 61

వ్యా. పైజెప్పబడిన పటోలాదికషాయద్రవ్యములతో కూడ త్రిఫలములను, చిరుసెనగలబద్దలను కూడ పైజెప్పినకషాయమున చేర్చి కషాయము కాచి యందు నేతిని యథోచితముగ జేర్చి విసర్పరోగికి త్రాగింపనగును. ఇచ్చట "మసూరవిదలైః" అను చోట చిరుసెనగల బద్దపప్పు అని యర్థముగాని "విదళ" శబ్దమునకు తెగడయని యర్థము కాదు. ఆయర్థమున స్త్రీలింగనిర్దేశ ముండవలసివచ్చును.

విసర్పమున పటోలపత్రాదికషాయము.

మూ. పటోలపత్రముద్గానాం రసమామలకస్య చ,
పాయయేత ఘృతోన్మిశ్రం నరం వీసర్పపీడితమ్. 62

వ్యా. చేదుపొట్లఆకు, పెసలు, ఉసిరికకాయలబెరడు వీనిని సమభాగములుగ కషా యము కాచి అందు ఆవునేతిని చేర్చి విసర్పపీడితునకు త్రాగింపనగును.

విసర్పహరఘృతములు, అందు మహాతిక్తఘృతోపయోగము.

మూ. యచ్చ సర్పిర్మహాతిక్తం పిత్తకుష్ఠనిబర్హణం,
నిర్దిష్టం, తదపి ప్రాజ్ఞో దద్యాద్వీసర్పశాన్తయే. 63

వ్యా. కుష్ఠచికిత్సితమున చెప్పబడిన పిత్తకుష్ఠహర మహాతిక్తఘృతమును పిత్తవిసర్పము శమించుటకై యుపయోగింపదగును. (ఇచ్చట కుష్ఠచికిత్సితమున "సప్తచ్ఛదం ప్రతివిషాం......వీసర్పమమ్లపిత్తం......మహావికారాన్ మహాతిక్తం" (చి. అ. ౭. శ్లో. ౧౪౪—౧౫౦) అని చెప్పబడిన మహాతిక్తఘృతము నెఱుంగునది.)

త్రాయమాణాఘృతోపయోగము.

మూ. త్రాయమాణాఘృతం సిద్ధం గౌల్మికే యదుదాహృతం,
విసర్పాణాం ప్రశాన్త్యర్థం దద్యాత్తదపి బుద్ధిమాన్. 64

వ్యా. మరియు గుల్మచికిత్సితమున జెప్పబడిన త్రాయమాణాఘృతమును విసర్పములు శమించుటకై యుపయోగింపనగును. (ఇచ్చట గుల్మచికిత్సితమున "జలే దశగుణే సాధ్యం......వీసర్పం పైత్తికం జ్వరం......హన్యాదేతత్ ఘృతోత్తమమ్" (చి. అ. ౫. శ్లో. ౧౧౮—౧౨౧) అని చెప్పబడిన త్రాయమాణాఘృతము నెఱుంగునది.)

ఇంతదనుక చెప్పబడిన కషాయాదియోగములు విరేచనమున కర్హములుకాని విసర్పరోగులకు శమనమునకై యుపయోగింపదగును.

విసర్పమున విరేచనవిధి, అందు త్రివృచ్చూర్ణోపయోగము.

మూ. త్రివృచ్చూర్ణం సమాలోడ్య సర్పిషా పయసాపి వా,
ఘర్మాఽమ్బునా వా సంయోజ్య మృద్వీకానాం రసేన వా. 65
విరేకాఽర్థం ప్రయోక్తవ్యం సిద్ధం వీసర్పనాశనం,

వ్యా. తెల్లతెగడచూర్ణమును నేతిలోనైనను, పాలలోనైనను, వేడినీళ్లలోనైనను, ద్రాక్షపండ్లరసములోనైనను గూర్చి కలియబెట్టి విసర్పము శమించుటకై విరేచనమున కియ్యవలెను.

కొన్ని విరేచనయోగములు.

మూ. త్రాయమాణాశృతం వాపి పయో దద్యాద్విరేచనమ్. 66
త్రిఫలారససంయుక్తం సర్పిస్త్రివృతయా సహ,
ప్రయోక్తవ్యం విరేకార్థం విసర్పజ్వరనాశనం, 67

వ్యా. కానుగను ఆవుపాలలో కలిపి పక్వముజేసి విరేచనమునకై త్రాగింపనగును. మరియు తెగడచూర్ణమును త్రిఫలాకషాయమున కలిపి అందు నేతిని చేర్చి విరేచనము నకై యుపయోగించినయెడ వీసర్పంబును జ్వరంబును శమించును.

విసర్పమునం దామలకరసోపయోగము.

మూ. రసమామలకానాం వా ఘృతమిశ్రం ప్రదాపయేత్,
స ఏవ గురుకోష్ఠాయ త్రివృచ్చూర్ణయుతో హితః. 68
దోషే కోష్ఠగతే భూయః ఏతత్కుర్యాచ్చికిత్సితం,

వ్యా. ఉసిరికకాయలరసమున ఘృతమును జేర్చి విసర్పరోగికి త్రాగించవలెను. రోగి క్రూరకోష్ఠము కల్గియుండునెడ పైజెప్పిన యుసిరికకాయలరసమున తెగడచూర్ణ మును కలిపి త్రాగింపవలెను.

పైజెప్పిన చికిత్సను దోషము కోష్ఠమున జేరియున్నతరి ప్రాయికముగ నుపయో గింపనగును.

విసర్పమున రక్తమోక్షణవిధి.

మూ. శాఖాదుష్టే తు రుధిరే రక్తమేవాదితో హరేత్. 69
భిషగ్వాతాన్వితం రక్తం విషాణేన వినిర్హరేత్,
పిత్తాఽన్వితం జలౌకోభిః, కఫాన్వితమలాబుభిః. 70
యథాసన్నం వికారస్య వ్యధయేదాశు వా సిరాం,
త్వఙ్మాంసస్నాయుసంక్లేదః రక్తక్లేదాద్ధి జాయతే. 71

వ్యా. శాఖాశ్రయములైన దోషములచేత రక్తము దుష్టమైనయెడల తొలుత రక్తమునే వెడలించవలెను. అట్టి దుష్టరక్తము వాతముతో కూడి చెడియున్నయెడ జింక మొదలగువాని కొమ్ముచే నారక్తమును వెడలించవలెను. అయ్యది పిత్తముతో కూడి యున్నచో జలగల కరిపించి వెడలించవలెను. కఫముతో కూడియుండునెడ సొరకాయ బుఱ్ఱలచే వెడలించవలెను. మరియు రక్తమోక్షణము చేయునప్పుడు విసర్పము వ్యాపిం చిన ప్రదేశమునకు సమీపముననున్న సిరను శీఘ్రముగ వ్యధనము చేసి రక్తమును వెడ లించవలెను. రక్తము చెడినయెడ వెంటనే చర్మంబును మాంసంబును స్నాయువులును వరు సగ చెడును. (కావున రక్తము చెడినయెడ అతిశీఘ్రముగ పైజెప్పినవిధముగ చెడినరక్తము నకు చేరియున్న సిరను వేధించి దుష్టరక్తమును వెడలించవలెనని భావము. రక్తమోక్షణ విధి శల్యతంత్రవైద్యమని యిట వివరింపబడదయ్యె.

విసర్పమున శరీరమున వెలుపల చేయదగిన ప్రలేపాదిచికిత్స.

మూ. అన్తశ్శరీరే సంశుద్ధే (ఏవం నిర్హృతదోషాణాం) దోషే త్వఙ్మాంస సంశ్రితే, ఆదితో వాఽల్పదోషాణాం క్రియాబాహ్యా ప్రవక్ష్యతే. 72

వ్యా. పైజెప్పిన విరేచన-రక్తమోక్షణములచే దోషము బైటవెడలి శరీరాంతర్భాగము శుద్ధమైనపిదప దోషము త్వక్కును మాంసమును ఆశ్రయించి యుండునెడ చేయదగిన బాహ్యక్రియ (శరీరముపైని చేయదగిన ఆలేపనము సేచనము మున్నగు చికిత్స) యిక్రింద జెప్పబడును. మరియు నీబాహ్యచికిత్సారూపమైన యాలేపాదులు దోషములు బలిష్ఠము గాక స్వల్పముగ నున్నపుడు శోధనచికిత్స జేయకయే తొలుత గూడ చేయదగును. (ఇచ్చట శోధనము అంతః పరిమార్జనమనియు, ఆలేపాదులు బహిః పరిమార్జనమనియు నెరుంగునది.)

వాత-పిత్తవిసర్పహర ప్రలేపములు, అందు ఉదుంబరత్వగాది ప్రలేపము.

మూ. ఉదుమ్బరత్వఙ్మధుకం పద్మకిఞ్జల్కముత్పలం,
నాగపుష్పం ప్రియఙ్గుశ్చ ప్రదేహస్సఘృతో హితః. 73

వ్యా. అత్తిపట్ట, యష్టిమధుకము, తామరపువ్వులలోని కేసరములు, నల్లకలువలు, నాగకేసరములు, ప్రేంకణము వీని నన్నిటిని సమములుగ గూర్చి నూరి నేతినిగూడ కలిపి పట్టువేయదగును.

న్యగ్రోధపాదాదిప్రలేపము.

మూ. న్యగ్రోధపాదాః తరుణాః కదలీగర్భసంయుతాః,
బిసగ్రన్థిశ్చ లేపస్స్యాత్ శతధౌతఘృతాప్లుతః. 74

వ్యా. లేతవియగు మఱ్ఱియూడలు, అరటిమ్రానిలోపలనుండు బొంది, తామర గడ్డలు, వీనినొకటిగ గూర్చి నూరి శతధౌత (నూరుపర్యాయములు చిలికిన) ఘృతమును కలిపి పట్టువేయనగును.

కాలీయాదిప్రలేపము.

మూ. కాలీయం మధుకం హేమ వన్యం చన్దనపద్మకౌ,
ఏలా మృణాళం ఫలినీ ప్రలేపః స్యాద్ఘృతాప్లుతః. 75

వ్యా. కాలీయము (నల్లనికాడలు కల గంధద్రవ్యము), అతిమధురము, నాగకేసరచూర్ణము, తుంగగడ్డలు (కైవర్తముస్తలు), చందనము, పద్మకము, ఏలకులు,

తామరకాడలు, ప్రేంకణము వీని నన్నిటిని గూర్చి మెత్తగ నూరి నేతితో కలిపి పట్టు వేయనగును.

(ఇచ్చట "హేమ-నాగకేసరచూర్ణం; వన్యం-కైవర్తముస్తమ్" అని చక్రపాణి వ్యాఖ్యలో నున్నది.)

శాద్వలాది ప్రలేపము.

మూ. శాద్వలం చ మృణాళం చ శంఖం చన్దనముస్తకం,
వేతసస్య చ మూలాని ప్రదేహస్స్యాత్ సతణ్డులః. 76

వ్యా. గరిక, తామరకాడలు, శంఖము, చందనము, తుంగగడ్డలు, నీరుప్రబ్బలి వేళ్లు, వరిబియ్యము వీనినన్నిటిని జేర్చి నూరి నేతితో కలిపి పట్టువేయనగును.

సారిబాది ప్రలేపము.

మూ. సారిబా పద్మకిఞ్జల్క-ముశీరం నీలముత్పలం,
మఞ్జిష్ఠా చన్దనం లోధ్రం అభయా చ ప్రలేపనమ్. 77

వ్యా. సుగంధపాల, తామరపువ్వులోని కేసరములు, వట్టివేళ్లు, నల్లకలువలు, మంజిష్ఠి, చందనము, లొద్దుగ, కరకకాయలు, వీనినన్నిటిని కూర్చినూరి పట్టువేయవలెను.

నలదాది ప్రలేపము.

మూ. నలదం చ హరేణుశ్చ లోధ్రం మధుకపద్మకౌ (మధుకముత్పలం),
దూర్వా సర్జరసశ్చైవ సఘృతం స్యాత్ప్రలేపనమ్. 78

వ్యా. వట్టివేళ్లు, రేణుకలు (తక్కోలాలు), లొద్దుగ, అతిమధురము, పద్మకము, గరిక, సర్జరసము (మద్దిచెట్టుపాలు, దీనిని పాలమడ్డియనియు లోకమున చెప్పెదరు). వీని నన్నిటిని నూరి నేతితో కలిపిన పటుకయనగును.

యావకాది ప్రలేపము.

మూ. యావకాః సక్తవశ్చైవ సర్పిషా సహ యోజితాః,
ప్రదేహో మధుకం వీరా సఘృతా యవసక్తవః. 79

వ్యా. యవల సత్తుపిండిని నేతితో కలిపి యైనను, అతిమధురమును, నల్లనినేల గుమ్మడిగడ్డను, యవలసత్తుపిండిని యొకటిగ నూరి నేతిలో కలిపి యైనను పట్టువేయవలెను.

బలాదిప్రలేపము.

మూ. బలాముత్పలశాలూకం వీరామగురుచన్దనం,
కుర్యాదాలేపనం వైద్యో మృణాళం చ బిసాన్వితమ్. 80

వ్యా. చిట్టాముట్టి, నల్లకలువదుంపలు, నల్లని నేలగుమ్మడిగడ్డ, అగరు, చందనము, పట్టివేళ్లు, తామరకాడలు, వీనినన్నిటిని గూర్చి నూరి నేతితో కలిపి పట్టువేయవలెను. (ఇచ్చట "వీరా-విదారీకందః, మృణాళం-ఉశీరం" అని చక్రపాణివ్యాఖ్య).

కొన్ని ప్రలేపములు.

మూ. యవచూర్ణం సమధుకం సఘృతం చ ప్రలేపనం,
హారేణవో మసూరాశ్చ సముద్గాశ్శ్వేతశాలయః. 81
పృథక్ పృథక్ ప్రదేహాస్స్యుః సర్వే వా సర్పిషా సహ,

వ్యా. యవలపిండిని అతిమధురమును గూర్చి నూరి నేతిలో కలిపి పట్టువేయవలెను. మరియు హారేణువులు (గుండ్రనిసెనగలు (బటానులు), చిరుసెనగలు, పెసలు, తెల్లనిరాజనములబియ్యము వీని వేరువేరుగ నైనను, అన్నిటి నొకటిగ గూర్చియైనను నూరి పట్టువేయనగును. (ఇచ్చట—"హారేణవః-వర్తులకలాయాః" అని వ్యాఖ్య, బటానులని యర్థము).

కొన్ని ప్రలేపయోగములు.

మూ. పద్మినీకర్దమః శీతో మౌక్తికం పిష్టమేవ వా. 82
శఙ్ఖః ప్రవాళః శుక్తిర్వా గైరికం వా ఘృతాప్లుతం,
ప్రపౌణ్డరీకం మధుకం బలా శాలూకముత్పలమ్. 83
(పృథగేతే ప్రదేహాశ్చ హితాః జ్ఞేయాః విసర్పిణాం,)

వ్యా. తామరకొలనులో నుండు చల్లనిబురుద, మంచిముత్యములు, శంఖము, పవడములు, ముత్యపుచిప్పలు, గైరికము (కావిరాయి), ప్రపౌండరీకము, (పుండరీకమను గ్రంథ్యము), అతిమధురము, చిట్టాముట్టి, తామరదుంపలు, నల్లకలువలు, వీనిని వేరువేరుగ నీళ్లతో నూరి నేతిలో కలిపి పట్టువేసినచో విసర్పమునకు చాల హితకరములుగ నుండును. (పైజెప్పినవానిలో నొక్కొకటిని ఒక్కొక ప్రలేపయోగముగ గల్పించునది).

న్యగ్రోధపత్రాదిప్రలేపములు.

మూ. న్యగ్రోధపత్రం దుగ్ధికా సఘృతం స్యాత్ప్రలేపనం,

బిసాని చ మృణాళం చ; సఘృతాశ్చ కశేరుకాః. 84
శతావరీవిదార్యోశ్చ కన్దౌ ధౌతఘృతాప్లుతౌ,
శైవాలం నలమూలాని గోజిహ్వా వృషకర్ణికా. 85
ఇన్ద్రాణిశాకం సఘృతం శిరీషత్వగ్బలాఘృతం,
(దేయం వా దాహశాన్తయే.)

వ్యా. మఱ్ఱియూడలను పిన్నమనుబాలను చేర్చి ఘృతమున కలిపి యైనను; తామర కాడలను వట్టివేళ్లను నూరి నేతిలో కలిపియైనను; నమ్మదుంపలను నూరి నేతిలో కలిపి యైనను; పిల్లిపీచరగడ్డలను నేలగుమ్మడిగడ్డను నూరి శతధౌతఘృతమున కలిపి యైనను; పట్టువేయవలెను. మరియు పాచితీగెలు, కిక్కసగడ్డివేళ్లు, కర్పూరపుబెండ (ఎద్దునాలిక చెట్టు), ఎలుకచెవియాకు, నల్ల వావిలియాకు, వీనిని గూర్చి నూరి నేతిలో కలిపియైనను; దిరిసెనపుపట్టను, చిట్టాముట్టిని నూరి నేతిలో కలిపియైనను పట్టువేయనగును.

న్యగ్రోధాదికల్కప్రలేపము.

మూ. న్యగ్రోధోదుమ్బరప్లక్షవేతసాఽశ్వత్థపల్లవైః 86
త్వక్కల్కైః బహుసర్పిర్భిః శీతైరాలేపనం హితం,

వా. మఱ్ఱి, అత్తి, జువ్వి, ప్రబ్బలి, రావి, అనునీవృక్షములయొక్క చిగుళ్లను పట్టలను ఒకటిగ జేర్చి మెత్తగ నూరి, కల్కముచేసి అందు నేతిని అధికముగ కలిపి పట్టు వేయవలెను.

దోషానుసారముగ ప్రలేపవిభాగము.

మూ. ప్రదేహాః సర్వ ఏవైతే వాతపిత్తోల్బణే శుభాః,
(రక్తపిత్తోల్బణే హితాః) 87
సకఫే తు (కఫజే తు) ప్రవక్ష్యామి ప్రదేహానపరాన్ హితాన్,

వ్యా. పైని "ఉదుమ్బరత్వఙ్మధుకం" అని యుపక్రమించి చెప్పబడిన ప్రలేప యోగంబులన్నియు వాత-పిత్తోల్బణములైన విసర్పములయందు హితకరములు. కఫముచే గల్గిన విసర్పములకు హితకరములైన ప్రలేపయోగము లీక్రింద వివరింపబడును.

ఇచ్చట పైజెప్పబడిన ప్రలేపము లన్నియు వాత-పిత్తములచే వేరువేరుగ నైనను రెండును కలిసియైనను సంభవించిన విసర్పములకు లేపములు చెప్పబడినవి. కఫ సంబంధమైన విసర్పములకు ప్రలేపము లీక్రిందజెప్పబడునని దోషానుసారముగ విభజింప

బడినది. కొందరు పైజెప్పబడిన యోగములను కూడ కఫహరములుగ నన్వయించి చెప్పె దరు. 'కఫజే తు' 'అపరాః' అను విభాగముచే పృథగ్విషయముగ స్ఫుటముగనే తెలియుచున్నది. వాగ్భటాచార్యులును—"త్రిఫలా పద్మకోశీరం... లేపశ్శ్లేష్మవిసర్పహః" (అ. హృ. చి. అ. ౧౮) అని యుపక్రమించి యీ క్రింది యోగములనే కఫహర ములుగ జెప్పెను. కావున క్రింద జెప్పబడునవియే కఫజవిసర్పహరములని చెప్పుట సమంజసము.

కఫజవిసర్పహరప్రలేపములు, అందు త్రిఫలాదిప్రలేపము.

మూ. త్రిఫలాం పద్మకోశీరం సమఙ్గాం కరవీరకమ్. 88
నలమూలాన్యనన్తాం చ ప్రదేహానుపకల్పయేత్,

వ్యా. త్రిఫలములు, పద్మకము, వట్టివేళ్లు, మంజిష్ఠి, గన్నేరు, కిక్కిసగడ్డివేళ్లు, మాచెనకొమ్ములు, (లేక గరిక), వీని నన్నిటిని కూర్చి నూరి కఫజవిసర్పమున పట్టువేయ వలెను.

ఖదిరాదిప్రలేపము.

మూ. ఖదిరం సప్తపర్ణం చ ముస్తమారగ్వధం ధవమ్. 89
కురణ్టకం దేవదారు దద్యాదాలేపనం భిషక్,

వ్యా. చండ్ర, కానుగుపట్ట, తుంగగడ్డలు, రేలఆకు, వెలిచండ్ర, పచ్చగోరంట, దేవదారుచెక్క, వీనినిగూర్చి నూరి పట్టువేయునది.

ఆరగ్వధాదిప్రలేపయోగములు.

మూ. ఆరగ్వధస్య పత్రాణి త్వచం శ్లేష్మాతకస్య చ. 90
ఇన్ద్రాణిశాకం కాకాహ్వాం శిరీషకుసుమాని చ,
శైవాలం నలమూలాని వీరాం గన్ధప్రియఙ్గుకామ్. 91
త్రిఫలాం మధుకం వీరాం శిరీషకుసుమాని చ,
ప్రపౌణ్డరీకం హ్రీబేరం దార్వీత్వఙ్మధుకం బలామ్. 92
పృథగాలేపనం కుర్యాత్ ద్వన్ద్వశస్సర్వశోఽపి వా,

వ్యా. రేలచిగుళ్లు, విరిగిపట్ట, (ఈరెండును చేరియొకయోగము); నల్లవావిలి యాకు, కాకిదొండ, దిరిసెనపువ్వులు, (ఈమూడు నొకయోగము); పాచి (నాచు) తీగెలు, కిక్కిసగడ్డివేళ్లు, నల్లనేలగుమ్ముడుగడ్డ, ప్రేంకణము, (ఇవి యొకయోగము); త్రిఫలములు, అతిమధురము, నల్లనేలగుమ్మడిగడ్డ, దిరిసెనపువ్వులు, (ఇవి యొకయోగము);

పుండరీకమను గంధద్రవ్యము, కురువేరు, మ్రానిపసుపుపట్ట, అతిమధురము, చిట్టాముట్టి, (ఇవి యొకయోగము); ఈయోగములను వేరువేరుగనైనను, రెండేసియోగముల నొకటిగ చేర్చియైనను, అన్నిటినిగూర్చియైనను నూరి పట్టువేయవలెను.

ప్రలేపములయందు దోషానుసారముగ విశేషము.

మూ. ప్రదేహాస్సర్వ ఏవైతే దేయాస్స్వల్పఘృతాప్లుతాః 93
వాతపిత్తోల్బణే యే తు ప్రదేహాస్తేఘృతాధికాః,

వ్యా. కఫజవిసర్పము నుద్దేశించి పైని "త్రిఫలాం పద్మకోశీరం" అని యుపక్రమించి చెప్పబడిన ప్రలేపములన్నియు కొంచెముగ నేతితోఁగూర్చి యుపయోగింపం దగును. వాత-పిత్తోల్బణవిసర్పముల నుద్దేశించి "ఉదుమ్బరస్య త్వఙ్మధుకం" అని యుపక్రమించి చెప్పబడిన ప్రలేపములన్నియు నేతిని అధికముగ జేర్చి యుపయోగింపనగును.

అగ్నివిసర్పహరలేప-సేకములు.

మూ. ఘృతేన శతధౌతేన ప్రదిహ్యాత్ కేవలేన చ. 94
ఘృతమణ్డేన శీతేన పయసా మధుకామ్బునా,
పఞ్చవల్కకషాయేణ సేచయేత్ శీతలేనవా. 95
వాతాసృక్పిత్తబహుళం విసర్పం బహుశో భిషక్,

వ్యా. వాతంబును రక్తంబును పిత్తంబును అధికముగకల (అగ్ని) విసర్పమున శతధౌతఘృతమునుమాత్రము పట్టువేయదగును. మరియు పేరిన నేతిమీది మండముచేనైనను, పాలచేనైనను, అతిమధురమునుచేర్చి కాచబడిన కషాయముచేనైనను పంచవల్కముల (మఱ్ఱి మొదలగువానిపట్టల) కషాయమునైనను, తడుపవలెను. (చల్లగనుండు పైజెప్పినద్రవములచే విసర్పము వ్యాపించినస్థలమును శుభ్రముగ మాటిమాటికి కడుగవలెనని యర్థము).

ఇచ్చట పంచవల్కమనః—"న్యగ్రోధోదుమ్బరాశ్వత్థప్లక్షవేతస వల్కలైః, సర్వైరేకత్రసంయుక్తైః పఞ్చవల్కలముచ్యతే" అని తంత్రాంతరవాక్యముచే, మఱ్ఱి, అత్తి, రావి, జువ్వి, ప్రబ్బలి అను నైదువృక్షములపట్టల కూటమియని యెఱుంగునది.

వాగ్భటాచార్యులును:—"శతధౌతఘృతేనాగ్నిం ప్రదిహ్యాత్, కేవలేన వా, సేచయేత్...రసేన వా" (అ. హృ. చి. అ. ౧౮) అని అగ్నివిసర్పమునకు ఇచ్చట చెప్పినయోగములనే లేపములగు చెప్పిరి.

విసర్పవ్రణములకు సేచనాదులు.

మూ. సేచనాస్తే ప్రదేహా యే త ఏవ ఘృతసాధనాః. 96
తే చూర్ణయోగాః వీసర్పవ్రణానామవచూర్ణనాః,

వ్యా. పైనివిసర్పముల నుద్దేశించి యేయేవిసర్పములకు ఏయేప్రలేపయోగములు చెప్పబడెనో ఆయాయోగముల ద్రవ్యములనే సేచనజలమును సిద్ధముచేయుటకును, ఘృతముల సాధించుటకు కల్కాదులకును, వ్రణాలేపనచూర్ణములకును గ్రహించి ఆయా విసర్పముల కుపయోగించునది.

విసర్పములయందు వ్రణరోపణాదులు.

మూ. దూర్వాస్వరససిద్ధం చ ఘృతం స్యాత్ వ్రణరోపణమ్. 97
దార్వీత్వక్ మధుకం లోధ్రం కేసరం చాఽవచూర్ణనం,
పటోలః పిచుమర్దశ్చ త్రిఫలా మధుకోత్పలే. 98
ఏతత్ ప్రక్షాళనం సర్పిః వ్రణచూర్ణం ప్రలేపనం,

వ్యా. గరికస్వరసమును జేర్చి సిద్ధముచేయబడిన ఘృతమును వ్రణము నార్పుటకై యుపయోగింపనగును. మ్రానిపసుపుపట్ట, అతిమధురము, లొద్దుగుపట్ట, నాగకేసరములు వీనినన్నిటినిగూర్చి చూర్ణముచేసి విసర్పవ్రణమును మాన్పుటకై యుపయోగింపవలెను. మరియు చేదుపొట్ల, వేపపట్ట, త్రిఫలములు, అతిమధురము, నల్లకలువలు, వీనినన్నిటిని విసర్పవ్రణముల కడుగుకషాయములకు, వ్రణములమాన్పు ఘృతములకును, వ్రణములపై జల్లు చూర్ణమునకును, పట్టువేయుటకు నుపయోగింపదగును.

విసర్పమునందు ప్రలేపనియమములు, అందు రక్తపిత్తవిసర్పమున విధి.

మూ. ప్రదేహాస్సర్వ ఏవైతే కర్తవ్యాః సమ్ప్రసాదనాః. 99
క్షణే క్షణే ప్రయోక్తవ్యాః పూర్వముద్ధృత్య లేపనమ్,
అథావనోద్ధృతే పూర్వే ప్రదేహా బహుశోఽఘనాః. 100

వ్యా. విసర్పములయందు రక్తదోషము పిత్తమును శుభ్రపరిచి శమింపజేయుటకై యుపయోగించు ప్రలేపము లన్నిటిని తొలుతవేసినపట్టు చెమ్మఆరకుండ పచ్చిగనున్న ప్పుడే దానిని కడుగకయే తీసి వేరుపట్టు వేయుచుండవలెను. మరియు నది ఘనముగాక పలుచనగ నుండునట్లు ప్రతిక్షణమున వెనువెంటనే పలుమారు వేయుచుండవలెను,

కఫజవిసర్పమున ప్రలేపనవిధి.

మూ. దేయాః ప్రదేహాః కఫజే పర్యాథానోద్ధృతే ఘనాః,
త్రిభాగాఽఙ్గుష్ఠమాత్రస్స్యాత్ ప్రలేపః కల్కపేషితః. 101
నాతిస్నిగ్ధో న రూక్షశ్చ న పిణ్డో న ద్రవస్సమః,

వ్యా. కఫమునగల్గిన విసర్పమున తొలుత వేసినపట్టు చెమ్మ బాగుగ నెండినపిదప దానిని విడదీసి మరల ఘనముగ పట్టువేయవలెను. మరియు ప్రలేపౌషధమును నూరి కల్కముజేసి బొటనవ్రేలిలో మూడవవంతు ఘనము కల్గియుండునట్లు పట్టువేయవలెను. మరియు నాకల్కము మిక్కిలి స్నిగ్ధంబును మిక్కిలి రూక్షంబునుగాక ముద్దగను మిక్కిలి పలుచగను లేక సమముగ ద్రవముకల్గి యుండవలెను.

ప్రలేపనమున కొన్నినియమములు.

మూ. న చ పర్యుషితం లేపం కదాచిదవచారయేత్. 102
న చ తేనైవ లేపేన పునర్జాతు ప్రలేపయేత్,
క్లేదవీసర్పశూలాని సోష్ణభావాత్ ప్రవర్తయేత్. 103
లేపో హ్యుపరి పట్టస్య కృతః స్వేదయతి వ్రణం,
స్వేదజాః పిటకాస్తస్య కణ్డూశ్చైవోపజాయతే. 104
ఉపర్యుపరి లేపస్య లేపో యద్యవచార్యతే,
తానేవ దోషాన్ జనయేత్ పట్టస్యోపరి యాన్ కృతః. 105
అతిస్నిగ్ధోఽతిద్రవశ్చ లేపో యద్యవచార్యతే,
త్వచి న శ్లిష్యతే సమ్యక్ న దోషం శమయత్యపి. 106
తన్వాలిప్తం న కుర్వీత సంశుష్కో హ్యపుటాయతే,
న చౌషధిరసో వ్యాధిం ప్రాప్నోత్యపిచ శుష్యతి. 107
తన్వాలిప్తేన యే దోషాః తానేవ జనయేద్భృశం,
సంశుష్కః పీడయేద్వ్యాధిం నిస్స్నేహో హ్యవచారితః. 108

వ్యా. ప్రలేపమునకైన కల్కద్రవ్యములను నూరి కొంతకాలము జాగుచేసి దానిని ప్రలేపమున కుపయోగింపంజనదు. (నూరినవెంటనే పట్టువేయవలెననుట), తొలుత వేసినపట్టును విడదీసి దానినే మరల పట్టువేయజనదు. అయ్యది మిక్కిలి వేడెక్కియుండును కావున నాస్థలమున కుళ్లి వ్రణము స్థలాంతరమునకు వ్యాపించి పోటు మున్నగుబాధలు అధికముగ కల్గును.

మరియు వ్రణముపైని గుడ్డనునిచి దానిపై పట్టువేసినచో నావిరిచే చెమటబట్టి యచ్చోట బొబ్బలులేచి దురదయు కల్గును, కావున వ్రణములమీద గుడ్డ మొదలు దానినునిచి దానిమీద పట్టువేయజనదు.

మరియు తొలుత వేసినపట్టును విడదీయక దానిమీదనే మరల పట్టువేసినను పైజెప్పినరీతిగ నావిరిచేత చెమటబట్టి బొబ్బలు లేచి బాధించును. కల్కమున స్నేహద్రవ్యముల నధికముగ జేర్చినను, మిక్కిలి ద్రవముగ జేసినను, ఆకల్కౌషధము చర్మముపై చక్క నంటకుండును. దానంజేసి దోషమును శమింపజాలదు. దట్టముగాక పలుచగ పట్టువేసినయెడ ఎండి యూడిపోవును. దానంజేసి యౌషధము యొక్కసారము వ్యాధి గల్గినస్థలమున వ్యాపింపక వ్యాధిని శమింప సమర్థము కానేరదు. స్నేహమును బొత్తుగ చేర్చకయే పట్టువేసినయెడ ద్రవమంతయు శీఘ్రముగ నెండి వ్యాధిని శమింపనేరదు. (కావున పైజెప్పినరీతిగ విధ్యుక్తప్రకారము పట్టువేయవలెనని భావము).

విసర్పమునం దన్నపాననియమములు.

మూ. అన్నపానాని వక్ష్యామి విసర్పాణాం నివృత్తయే,
లఙ్ఘితేభ్యో హితో మన్థో రూక్షః సక్షౌద్రశర్కరః. 109
మధురః కిఞ్చిదమ్లో వా దాడిమామలకాన్వితః,
సపరూషకమృద్వీకః సఖర్జూరః శృతామ్బునా. 110
తర్పణైర్యవశాలీనాం సస్నేహా చావలేహికా,
జీర్ణే పురాణశాలీనాం యూషైర్భుఞ్జీత భోజనమ్. 111

వ్యా. ఇంతదనుక విసర్పహరచికిత్సితము చెప్పబడినది. పిదప విసర్పమున హితకరములగు నన్నపానములు వివరింపబడు:—విసర్పములయందు లంకణము చేయించినవారికి నెయ్యి మున్నగుస్నేహముల జేర్పక సిద్ధము చేయబడినదియు, తేనెను చక్కెరను కలుపుటచే తీపికల్గినదియు, దానిమ్మరసమునైనను ఉసిరికపండ్లరసమునైనను కొంచెముగ పులుపుకై జేర్పబడినదియు, ఈతపండ్లను ద్రాక్షపండ్లను ఖర్జూరపుపండ్లను జేర్చి పక్వము చేయబడిన మంథమును (సత్తుపిండిని), కాచబడిన వేడినీళ్లతో కలిపి త్రాగించవలెను. పిమ్మట యవలయొక్కయు రాజనములయొక్కయు బొరుగులపిండియందు నేతిని చేర్చి ముద్దజేసి యవలేహనముగ నిప్పించవలెను. అయ్యది జీర్ణమైనపిదప ప్రాతవియగురాజనములయన్నమును యూషములతో గూర్చి భుజింప జేయవలెను.

విసర్పహరయూషాదికల్పనము.

మూ. ముద్గాన్ మసూరాంశ్చణకాన్ యూషార్థముపకల్పయేత్,

అనమ్లాన్ దాడిమామ్లాన్ వా పటోలామలకైస్సహ. 112
జాఙ్గలానాం చ మాంసానాం రసాం స్తస్యోపకల్పయేత్,
రూక్షాన్ పరూషకద్రాక్షా దాడిమామలకాన్వితాన్. 113

వ్యా. యూషములగల్పించుటకై పెసలనైనను, చిరుసెనగలనైనను, సెనగలనైనను జేర్చి విధ్యుక్తప్రకారము సిద్ధముచేయనగును. మరియు నాయూషములయందు పులుపు చేర్చకయైనను దానిమ్మపండ్లపులుపును చేర్చియైనను, పొట్లను ఉసిరికకాయలను కూడ చేర్చి పక్వము చేయనగును. మరియు జాంగలజంతువులమాంసరసములను స్నేహమును జేర్పక యీతపండ్లను దానిమ్మపండ్లరసమును ఉసిరికకాయలరసమును కూడ చేర్చి రూక్షములుగ పక్వముచేసి యాహారముతో గూడ నుపయోగింపందగును. (ఇచ్చట 'రూక్షాన్' అనుపదముచేత రూక్షగుణముకల జంతుమాంసములరసములును, స్నేహమును జేర్పక సంస్కరింపబడిన మాంసరసములును గ్రహింపదగును).

విసర్పమున నాహారార్థమై యుపయోజ్యధాన్యాదులు.

మూ. రక్తాశ్శ్వేతాః మహాహ్వాశ్చ శాలయష్షష్టికైస్సహ,
భోజనార్థే ప్రశస్యన్తే పురాణాస్సుపరిస్రుతాః. 114
యవగోధూమశాలీనాం సాత్మ్యాన్యేవ ప్రదాపయేత్,
యేషాం నాత్యుచితశ్శాలిః నరా యే చ కఫాఽధికాః. 115

వ్యా. ప్రాతవియగు ఎఱ్ఱనిరాజనములును, తెల్లనిరాజనములును, పెద్దసంబావులును, అరువదినాళ్లసంబావులును భోజనమునకై కఫాధికవిసర్పరోగుల కుపయోగింపందగును. పైజెప్పిన ధాన్యములబియ్యమును శుభ్రముగ నీళ్లతో కడిగి వండి గెంజినివార్చి యుపయోగింపందగును. మరియు యవలు గోధుమలు రాజనములు అను నీమూటిలో నెవరికి నేది యలవాటుగ నుండునో వారికి దానినే యుపయోగింపందగును. మరియు వరిబియ్య మలవాటులేనివారికిని కఫప్రకృతి యధికముగ నుండువారికిని యవలును గోధుమలును ఉపయోగింపందగును. (ఇచ్చట యవలును గోధుమలును మధురరసములైనను "సర్వం మధురం కఫకరం, అన్యత్ర పురాణాచ్ఛాలి-యవ-గోధూమాత్" అను ప్రమాణముచే నవి ప్రాతవియగునెడ కఫమున విరోధముచేయక విసర్పములకు హితకరములని యెరుంగునది).

విసర్పమున వర్జనీయములు.

మూ. విదాహీన్యన్నపానాని విరుద్ధం స్వపనం దివా,
క్రోధవ్యాయామసూర్యాఽగ్నిప్రవాతాంశ్చ వివర్జయేత్. 116

వ్యా. తాపమునుబుట్టించు నన్నపానములును, పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగఁజేర్చి భుజించుటయు, పగటినిద్రయు, క్రోధంబును, శరీరమున కాయాసమును కల్గించుపనులును, ఎండవేడియు, నిప్పువేడిమియు, ప్రబలమైన గాలితాకుడును, వీనినన్నిటిని విసర్పరోగపీడితులు విడువవలెను.

విసర్పమున దోషానుసారముగ చికిత్సావిభాగము.

మూ. కుర్యాచ్చికిత్సితాదస్మాత్, శీతప్రాయాణి పైత్తికే,
రూక్షప్రాయాణి కఫజే స్నైహికాన్యనిలాత్మకే. 117
వాతపిత్తప్రశమనమగ్నివీసర్పిణే హితం,
కఫపిత్తప్రశమనం ప్రాయః కర్దమసంజ్ఞితే. 118

వ్యా. పైచెప్పిన చికిత్సావిధానములో శీతప్రాయములుగ నుండుచికిత్సితములను పిత్తముచేగల్గిన విసర్పమునందు చేయదగును. కఫమునగల్గిన విసర్పమున రూక్షప్రాయములగుచికిత్సలను, వాతమున జనించినవిసర్పమున మిక్కిలి స్నిగ్ధములగుచికిత్సలను చేయదగును. మరియు నగ్నివిసర్పమున వాతపిత్తశామకచికిత్సలను, కర్దమవిసర్పమున కఫపిత్తహరచికిత్సలను ప్రాయికముగ నుపయోగింపవలెను.

గ్రన్థి (వాతకఫజ) విసర్పచికిత్సాక్రమము.

మూ. రక్తపిత్తోత్తరం దృష్ట్వా గ్రన్థివీసర్పమాదితః,
రూక్షణైర్లఙ్ఘనైస్సేకైః ప్రదేహైః పాఞ్చవల్కలైః. 119
సిరామోక్షైః జలౌకోభిః వమనైస్సువిరేచనైః,
ఘృతైః (శృతైః) కషాయతిక్తైశ్చ కాలజ్ఞస్సముపాచరేత్. 120

వ్యా. రక్తంబును పిత్తంబును మిక్కిలి యుత్కటముగ వృద్ధినొందిన గ్రంథివిసర్పమున తొలుత రూక్షణక్రియలు, లంఘనములు, పరిషేకములు, పంచవల్కలముల ప్రలేపములు, సిరామోక్షణములు, జలగలచే రక్తమోక్షణము, వమనవిరేచనములు, కషాయతిక్తరసద్రవ్యముల కషాయములు, (లేక ఘృతములు), అను నీచికిత్సలను దేశకాలాదులను రోగిపరిస్థితిని చక్కగ గమనించి తత్తదుచితముగ చేయవలెను.

గ్రంథివిసర్పమున శోధనము.

మూ. ఊర్ధ్వం చాఽధశ్చ శుద్ధాయ రక్తే చాఽప్యవసేచితే,
వాతశ్లేష్మహరం కర్మ గ్రన్థివీసర్పిణే హితమ్. 121

వ్యా. గ్రంథివిసర్పరోగికి తొలుత శరీరమునందలి యూర్ధ్వభాగమున నుండు దోషమును వమనముచేతను, క్రిందిదోషమును విరేచనముచేతను వెడలించి, పిదప రక్తమోక్షణముచేయించి, పిమ్మట వాతకఫముల హరించునట్టి చికిత్సనుచేయుట చాల హితకరము.

—— గ్రంథివిసర్పశూలహరస్వేదనము. ——

మూ. ఉత్కారికాభిరుష్ణాభిరుపనాహాః ప్రశస్యతే,
స్నిగ్ధాభిర్వేసవారైర్వా గ్రన్థివీసర్పశూలినామ్. 122

వ్యా. గ్రంథివిసర్పమున నొప్పికల్గియున్నయెడ ఉష్ణవీర్యములై వాతకఫహరద్రవ్యములచే సిద్ధముచేయబడిన ఉత్కారికలచేనైనను స్నిగ్ధములైన వేసవారములచేనైనను ఉపనాహము చేయవలెను. (ఇచ్చట నుత్కారికోపనాహమన ఔషధములను ముద్దగనూరి యావిరిచే నుడికించి యాపిష్టముచే దట్టముగ పట్టువేయుట యని యర్థము).

—— గ్రంథివిసర్పమున సేచనము. ——

మూ. దశమూలోపసిద్ధేన తైలేనోష్ణేన సేచయేత్,
కుష్ఠతైలేన చోష్ణేన పాక్యక్షారయుతేన చ. 123
గోమూత్రైః పత్రనిర్యూహైః ఉష్ణైర్వా పరిషేచయేత్,

వ్యా. దశమూలముల జేర్చి పక్వముచేయబడిన వేడిగనుండు ఘృతముచేనైనను, చెంగల్వకోష్టును జేర్చి సిద్ధముచేయబడి యుష్ణముగనుండు తైలమునైనను, క్షారపాకవిధిప్రకారము పక్వముచేయబడిన క్షారోదకముతోగూడిన తైలముచేనైనను, గోమూత్రముచేనైనను, ఆముదపుఆకుమున్నగువాని జేర్చి కాచబడినకషాయముచేనైనను, విసర్పగ్రంథిని తడుపవలెను. పైజెప్పబడిన ద్రవములు సుఖోష్ణముగ నున్నపు డుపయోగింపవలెను.

—— గ్రంథివిసర్పమున ప్రలేపనములు. ——

మూ. సుఖోష్ణయా ప్రదిహ్యాద్వా పిష్టయా చాశ్వగన్ధయా. 124
శుష్కమూలకకల్కేన నక్తమాలత్వచాపి వా,
విభీతకత్వచాం వాపి కల్కేనోష్ణేన లేపయేత్. 125

వ్యా. పెన్నేరుగడ్డను మెత్తగనూరి యుడికించి సుఖోష్ణముగ నున్నపుడు విసర్పగ్రంథిపై దట్టముగ పట్టువేయవలెను. లేక యెండుముల్లంగిగడ్డలనైనను, కానుగపట్ట

నైనను, తాండ్రచెట్టుపట్టనైనను, మెత్తగనూరి కల్కముచేసి యుడికించి సుఖోష్ణముగ నున్నపుడు గ్రంథిపైని దట్టముగ పట్టువేయనగును.

బలాదిప్రలేపము.

మూ. బలాం నాగబలాం పథ్యాం భూర్జగ్రన్థిం విభీతకం,
వంశపత్త్రాణ్యగ్నిమన్థం కుర్యాద్గ్రన్థిప్రలేపనమ్. 126

వ్యా. చిట్టాముట్టి, జిబిలిక, కరకకాయలు, భుజపత్రి, తానికాయబెరడు, వెదురాకు, కూరనెల్లి, వీనినన్నిటిని గూర్చి నూరి విసర్పగ్రంథికి పట్టువేయనగును.

దంత్యాదిప్రలేపము.

మూ. దన్తీ చిత్రకమూలత్వక్ సుధార్కపయసీ గుడః,
భల్లాతకాస్థికాసీసం లేపో భిన్ద్యాచ్ఛిలామపి. 127
బహిర్మార్గస్థితం గ్రన్థిం కిం పునః కఫసమ్భవం,

వ్యా. నేపాళపుగింజలు, చిత్రమూలమువేరుపట్ట, జెముడుపాలు, జిల్లేడుపాలు, బెల్లము, జీడిగింజలు, అన్నభేది, వీనినన్నిటిని గూర్చి నూరి పూసినయెడ రాతినైనను పగులదీయును. ఇక శరీరమునందలి బాహ్యామార్గమున కఫముచే సంభవించిన గ్రంథిని భేదించునని వేరుగ జెప్పవలెనా? (తప్పక భేదించుననుట).

గ్రంథివిసర్పాభేదనచికిత్స.

మూ. దీర్ఘకాలస్థితం గ్రన్థిం భిన్ద్యాద్వా భేషజైరిమైః. 128
మూలకానాం కులత్థానాం యూషైః సక్షారదాడిమైః,
గోమూత్రాన్నైః యవాన్నైర్వా సశీధుమధుశర్కరైః. 129
సక్షౌద్రైః వారుణీమణ్డైః మాతులుఙ్గరసాన్వితైః,
త్రిఫలాయాః ప్రయోగైశ్చ పిప్పలీక్షౌద్రసంయుతైః. 130
ముస్తభల్లాతసక్తూనాం ప్రయోగైః మాక్షికస్య చ,
దేవదారుగుడూచ్యోశ్చ ప్రయోగైర్గిరిజస్య చ. 131
ధూమైర్విరేకైశ్శిరసః పూర్వోక్తైః గుల్మభేదనైః,
అయోలవణపాషాణహేమతామ్రప్రపీడనైః. 132

వ్యా. విసర్పగ్రంథి శాంతపడక చాలకాలమువరకును అనుసరించి బాధించుచున్నయెడ నీక్రిందజెప్పబడు చికిత్సావిధానములచే భేదింపవలెను:—యవక్షారమును దానిమ్మ

పండ్లరసమును జేర్చి పక్వము జేయబడిన ముల్లంగియూషములతోనైనను, ఉలవకట్టులతోనైనను, గోధుమాన్నము యవాన్నమును భుజింపజేయవలెను. మరియు చక్కెరను తేనెను జేర్చిన శీధుమద్యమునైనను, తేనెను మాదీఫలరసమును కలిపిన వారుణీమద్యమునైనను త్రాగింపనగును. త్రిఫలచూర్ణమును పిప్పలిచూర్ణమును తేనెతో కలిపి తినిపించవలెను. కుష్ఠచికిత్సితమున జెప్పబడిన ముస్తసక్తుయోగమునైనను,రసాయనమున జెప్పబడిన భల్లాతకసక్తువునైనను, ధాతుమాక్షికమునైన నుపయోగింపందగును. దేవదారుచెక్కను తిప్పతీగెను చూర్ణముచేసి తేనెతో కలిపియైన నుపయోగింపనగును. శిలాజతువునైన నుపయోగింపదగును. మరియు ధూమపానములను నస్యప్రయోగముచే శిరోవిరేచనము చేయించవలెను. గుల్మచికిత్సితమున జెప్పబడిన గ్రంథిభేదనోపాయములను, ఇనుము లవణము రాయి బంగరు రాగి వీనిని కాల్చి యొత్తడము కాపుడము పెట్టవలెను. (ఇట్టిచికిత్సావిధానములచే కఠినమైన గ్రంథిని భేదింపవలెనని యర్థము).

ఇచ్చట:—కుష్ఠచికిత్సితమున జెప్పబడిన "ముస్తం వ్యోషం త్రిఫలా...... చూర్ణం తర్పణభాగైః నవభిః సంయోజితం సమధ్వాజ్యమ్,...వినిహన్తి" (చి. అ. ౭. శ్లో. ౬౧-౬౭) అనుముస్తాదిసక్తుచూర్ణంబును; "భల్లాతకసర్పిః......భల్లాతకసక్తవః... భల్లాతవిధానముక్తమ్"(చి. అ. ౧. పాద.3) అని చెప్పబడిన భల్లాతకసక్తుయోగంబును, "ముస్త-భల్లాతసక్తూనాం" అనుపదముచే గ్రహింపబడును. మరియు "పూర్వోక్తైః గుల్మభేదనైః" అనుపదముచేత గుల్మచికిత్సితమున జెప్పబడిన భేదనోపాయముల గ్రహించునది.

——గ్రంథివిసర్పమున దాహవిధి.——

మూ. ఆభిః క్రియాభిస్సిద్ధాభిః వివిధాభిర్బలీ స్థిరః,
గ్రన్థిః పాషాణకఠినః యదా నైవోపశామ్యతి. 133
అథాస్య దాహః క్షారేణ శరైః హేమ్నాఽథవా హితః,
(లోహేన వా హితః.)
పాకిభిః పాచయిత్వా వా పాటయిత్వా సముద్ధరేత్. 134

వ్యా. పైజెప్పబడిన పలువిధంగులైన సిద్ధక్రియలచేత మిక్కిలి కఠినమై బలిష్ఠమైన విసర్పగ్రంథి రాతివలె కఠినమై శమించకుండునెడ క్షారముచేనైనను, నిప్పునకాల్చబడిన యినుపఖడ్డీలచేనైనను, బంగరుఖడ్డీలచేనైనను విసర్పగ్రంథిని కాల్చి భేదింపవలెను. లేక గ్రంథుల పచింపజేయునట్టి యౌషధములముద్దచే పచింపజేసి పక్వమైన పిదప శస్త్రముచే భేదించి గ్రంథిని వెలికిం దీయవలెను.

గ్రంథివిసర్పమున రక్తమోక్షణము.

మూ. మోక్షయేద్బహుశశ్చాస్య రక్తముత్క్లేశమాగతం,
పునశ్చాపహృతే రక్తే వాతశ్లేష్మజిదౌషధమ్. 135
ధూమో విరేకశ్శిరసః స్వేదనం పరిమర్దనమ్,
అప్రశామ్యతి దోషే చ పాచనం వా ప్రశస్యతే. 136

వ్యా. విసర్పగ్రంథియందు రక్తము అధికముగ చెడియున్నయెడల అట్టిచెడ్డరక్తము రక్తమోక్షణవిధిప్రకారము వెలికిందీసి పిమ్మట వాతశ్లేష్మము హరించునట్టి చికిత్సలను మరల చేయవలయును. మరియు గ్రంథిని భేదించినపిదప ధూమము శిరోవిరేచనకరమయిన నస్యము స్వేదనము మర్దనము మున్నగువిధుల మరల జేయవలయును. అట్టిచికిత్సలచే గూడ దోషము పూర్తిగ హరించనియెడల మరల దోషమును పచింపజేయునట్టి బాహ్యోపచారములను ఓషధీప్రయోగములను చేయవలయును.

విసర్పగ్రంథియందు వ్రణోపచారము.

మూ. ప్రక్లిన్నం దాహపాకాభ్యాం భిషక్ శోధనరోపణైః,
బాహ్యైశ్చాభ్యన్తరైశ్చైవ వ్రణవత్సముపాచరేత్. 137

వ్యా. పైజెప్పిన దాహకర్మచేతను పాచనక్రియచేతను, విసర్పగ్రంథియందలి దోషము పక్వమైనపిదప అట్టిదోషము వెడలించునవియు వ్రణములనార్పునవియు నగు బాహ్యక్రియలచేతను, అభ్యంతరౌషధములచేతను, వ్రణములకు చికిత్స జేయువిధముగ చికిత్స జేయుచు నుపచరించవలయును.

విసర్పగ్రంథియందు వ్రణమునుమాన్పుచికిత్స, అందు కంపిల్లకాదితైలము.

మూ. కంపిల్లకం విడంగాని దార్వీ కారఞ్జకం ఫలం,
పిష్ట్వా తైలం విపక్తవ్యం గ్రన్థివ్రణచికిత్సితమ్. 138
ద్వివ్రణీయోపదిష్టేన కర్మణా చాప్యుపాచరేత్,
దేశకాలవిభాగజ్ఞో వ్రణాన్వీసర్పజాన్ బుధః. 139

(ఇతి గ్రన్థివీసర్పచికిత్సా.)

వ్యా. కంపిల్లకము, వాయువిడంగములు, మ్రానిపసుపు, కానుగకాయలు, వీనిని నూరి కల్కముచేసి కూర్చి విధ్యుక్తప్రకారము తైలమును పక్వముచేసి యీతైలమును విసర్పగ్రంథిచేనైన వ్రణమును మాన్పుటకై లేపనాదులచేయనగును. మరియు ద్వివ్ర

ణీయాధ్యాయమున నుపదేశింపబడు వ్రణరోపణ (వ్రణములమాన్పు) చికిత్సావిధాన ముచే దేశకాలాదిపరిస్థితుల చక్కగమనించి విసర్పముచే గల్గినవ్రణములను మాన్పుటకై యుపయోగింపనగును. (ఇచ్చట ద్వివ్రణీయాధ్యాయమున "న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ" (చికి. 25) అని యుపక్రమించి చెప్పబడినవ్రణరోపణాదివిధులనన్నిటిని గ్రహించునది).

గలగండచికిత్సావిధానము.

మూ. య ఏవ విధిరుద్దిష్టో గ్రన్థీనాం వినివృత్తయే,
స ఏవ గలగణ్డానాం కఫజానాం నివృత్తయే. 140
గలగణ్డాస్తు వాతోత్థా యే కఫానుగతా (బలా) నృణాం,
ఘృతక్షీరకషాయాణామభ్యాసాన్న భవన్తి తే. 141

వ్యా. ఇచ్చట విసర్పగ్రంథులనుద్దేశించి యేచికిత్స విధింపబడినదియో ఆచికిత్సా విధానమునే కఫముచే జనించి గలగండముల నివర్తించుటకు నుపయోగింపదగును. మరియు కఫ మనుబంధమయి వాతమును ప్రధానముగ చేసి సంభవించిన గలగండములకు అట్టికఫవాతహరములగు ఘృతక్షీరకషాయముల నభ్యాసముగ నుపయోగించుచున్నయెడ నయ్యవి నివర్తించును. (ఇచ్చట 'గలగండానాం" అని బహువచననిర్దేశముచేత గండ మాలలు కూడ గ్రహింపబడును. కావున గలగండమునకు అతిదేశించిన విసర్పచికిత్సితమే గండమాలలకును చేయదగునని యెరుంగునది).

విసర్పమునందు రక్తమోక్షణప్రాధాన్యము.

మూ. యానీహోక్తాని కర్మాణి విసర్పాణాం నివృత్తయే,
ఏకతస్తాని సర్వాణి రక్తమోక్షణమేకతః. 142
విసర్పో న హ్యసంసృష్టో రక్తపిత్తేన జాయతే,
తస్మాత్సాధారణం సర్వముక్తమేతచ్చికిత్సితమ్. 143
విశేషో దోషవైషమ్యాన్న చ నోక్తః సమాసతః,
సమాసవ్యాసనిర్దిష్టాం క్రియాం విద్వానుపాచరేత్. 144
(సమాసవ్యాసనిర్దేశైః ఉక్తం చైతచ్చికిత్సితం,)

వ్యా. విసర్పములు శమించుటకై చెప్పబడినచికిత్సలన్నిటికంటెను రక్తమోక్షణము ప్రధానమైనదిగనుండును. ఏవిసర్పమునందైనను రక్తపిత్తములసంసర్గములులేక జనించుట లేదుకావున దోషసాధారణముగ రక్తమోక్షణ ముఖ్యముగ జెప్పబడినది. మరియు

తక్కిన చికిత్సలన్నియు దోషవిశేషము ననుసరించి సంగ్రహముగను విస్తరముగను నిర్దేశింపబడినది. అట్టి సమాసవ్యాసరూపమైన చికిత్సావిధానమున విద్వాంసుడగుపండితుడు గమనించి తత్తదనుసారముగ చికిత్సచేయనగును.

అధ్యాయవిషయసంగ్రహము.

భవన్తి చాత్ర:—

నిరుక్తం (క్తిః) నామభేదాశ్చ దోషా దూష్యాణి హేతవః,
ఆశ్రయో మార్గతశ్చైవ విసర్పగురులాఘవమ్. 145
లిఙ్గాన్యుపద్రవా యే చ యల్లక్షణ ఉపద్రవః,
సాధ్యత్వం, న చ, సాధ్యానాం సాధనఞ్చ యథాక్రమమ్. 146
ఇతి పిప్రశ్నవే సిద్ధం అగ్నివేశాయ ధీమతే,
పునర్వసురువాచేదం విసర్పాణాం చికిత్సితమ్. 147

వ్యా. విసర్పశబ్దనిర్వచనము, నామము, విసర్పభేదములు, విసర్పమునకు సంబంధించినదోషములు, దూష్యములును; విసర్పకారణములు, ఆశ్రయభేదములు, విసర్పము వ్యాపించుమార్గముల ననుసరించి గురులాఘవనిర్ణయము, ఆశ్రయభేదముచే కల్గులక్షణములు, విసర్పమున కల్గునుపద్రవములు, నుపద్రవసామాన్యలక్షణములు, విసర్పసాధ్యాసాధ్యవిభాగము, సాధ్యములయినవిసర్పములకు చికిత్సాక్రమము, అను నీవిషయములన్నియు అగ్నివేశునిప్రశ్నానుసారముగ పునర్వసువను నాత్రేయమహర్షిచే విసర్పిచికిత్సితమను నీయధ్యాయమున వివరించి చెప్పబడినది.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసంపూరితే,
చికిత్సాస్థానే, విసర్పచికిత్సితం నామైకవింశోఽధ్యాయః.

ఇత్తెరంగున అగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నైనచరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమున విసర్పచికిత్సితమనునది ఇరువదియొకటవ యధ్యాయము సమాప్తము.

ద్వావింశాధ్యాయము.

అవతరణిక:—విసర్పమున తృష్ణ యుపద్రవరూపముగ విశేషముగ సంభవించును కావున, విసర్పచికిత్సితమును జెప్పిన పిదప తృష్ణాచికిత్సితము చెప్పబడును:—

మూ. అథాతస్తృష్ణారోగచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. విసర్పచికిత్సితమును జెప్పినపిదప దానికుపద్రవరూపమైన తృష్ణారోగమునకు దగిన చికిత్సను భగవానుడగు నాత్రేయులుపదేశించినదానికి న్యూనాతిరేకము గాకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

తృష్ణాచికిత్సితప్రారంభము.

మూ. జ్ఞానప్రశమతపోభిః ఖ్యాతోఽత్రిసుతో జగద్ధితేఽభిరతః,
తృష్ణానాం ప్రశమార్థం చికిత్సితం ప్రాహ పఞ్చానామ్. 3

వ్యా. తత్త్వజ్ఞానముచేతను శాంతిచేతను చాంద్రాయణాది తపోవిశేషములచేతను మిక్కిలి ప్రశస్తిగాంచిన యాత్రేయమునిపుంగవుడు లోకమున కుపకారముచేయుటయం దాసక్తికలవాడై యైదువిధములుగ నిర్దేశింపబడిన తృష్ణాభేదములకై దిటికిని శమనోపాయ రూపమైన చికిత్సను ఈక్రింద వివరింపబడురీతిగ నుపదేశించెను.

(అష్టోదరీయాధ్యాయమున రోగభేదముల పరిగణనముచేయుతరి "పఞ్చ తృష్ణా ఇతి:— వాత-పిత్త-ఆమ-క్షయ-ఉపసర్గాత్మికాః" (సూ. అ. ౧౯. సూ. ౧౮) అని తృష్ణ దప్పియైదువిధములుగ నిర్దేశింపబడినది. అట్టితృష్ణాభేదములైదును (తక్కినకాస హిక్కాదిరోగములవలెనసాధ్యభేదములు లేక) సాధ్యములై చికిత్సావిషయగోచరము లని "తృష్ణానాం ప్రశమార్థం చికిత్సితం ప్రాహ పఞ్చానాం" అనువాక్యముచే జెప్ప బడినది. చికిత్సితమన చికిత్సావిధాయకగ్రంథమని యర్థము. అట్టిచికిత్సితము నిదానపరి జ్ఞానపూర్వకముగ నుండవలెను కావున చికిత్స ననుసరించిన నిదానంబును చికిత్సితపదము చేతనే సంగ్రహింపబడునని యెరుంగునది).

తృష్ణారోగనిదాన-సంప్రాప్తులు.

మూ. క్షోభాద్భయాచ్ఛ్రమాదపి శోకాత్క్రోధాద్విలఙ్ఘనాన్మద్యాత్,
క్షారాఽమ్లలవణకటుకోష్ణరూక్షశుష్కాన్నసేవాభిః. 4

ధాతుక్షయ-గదకర్షణ-వమనాఽద్యతియోగసూర్యసన్తాపైః,
పిత్తాఽనిలౌ ప్రవృద్ధౌ సౌమ్యాన్ ధాతూంశ్చ శోషయతః. 5
రసవాహినీశ్చ నాడీః (ధమనీః) జిహ్వామూల్యగలతాలుకక్లోమ్నః,
సంశోష్య నృణాం దేహే కురుత స్తృష్ణాం మహాబలావేతౌ. 6
పీతం పీతం హి జలం శోషయతస్తావతో న యాతి శమం,
ఘోరవ్యాధికృశానాం ప్రభవత్యుపసర్గభూతా సా. 7

వ్యా. మనస్సుకు సంక్షోభము కల్గుట, భయము, శ్రమము, దుఃఖము, కోపము, ఉపవాసమునుండుట, మద్యపానముచేయుట, కారము, పులుపు, ఉప్పు, చేదు, అనుసీరసములుగలపదార్థములను భుజించుట; స్పర్శముచేతను, వీర్యముచేతను ఉష్ణముయినపదార్థము భుజించుట; రూక్షమయిన (జిడ్డులేని), పదార్థముల భుజించుట, ద్రవములేకయెండిన అన్నమును భుజించుట, రసాదిధాతువులు క్షీణించుట, జ్వరాదిరోగములచే శరీరము కృశించుట, వమనవిరేచనాదులు అధికముగనగుట సూర్యునివేడిమి యధికముగ సోకుట, ఈకారణములచేత పిత్తవాతములు రెండును వృద్ధినొంది ప్రకుపితములై శరీరమునందలి సౌమ్యములయినకఫమును ఉదకములను వహించుధాతువులు తొలుత ద్రవములేక శోషింపజేసి పిదప రసధాతువును శరీరమున వ్యాపింపజేయునాడులను, నాలుకయొక్క మొదటిభాగముకుత్తుకను, తాలువులను, క్లోమమును, వీనినన్నిటిని పరసగ ద్రవములేక యెండించి మిక్కిలి బలిష్ఠములగు వాతపిత్తములు రెండును మనుజులయొక్క శరీరమును తృష్ణను (దప్పిని) కల్గించును. మరియు నావాతపిత్తములు రెండును అట్టి దప్పికల్గినప్పుడు మాటిమాటికి జలమును త్రాగుచున్నను అట్టిజలమును అప్పటికప్పుడే యెండించుచుండును. దానంజేసి యీదప్పి శమింపనేరదు. మరియు క్రూరమయిన విషూచిమున్నగువ్యాధులచే కృశించినవారికి ఈతృష్ణావ్యాధి యుపద్రవరూపముగను సంభవించును.

ఇచ్చట భయసంక్షోభాదికారణములలో కొన్ని వాతమును వృద్ధినొందించునవియు, కొన్ని వాతపిత్తముల రెండింటిని వృద్ధినొందించునవియు నైయున్నవి. అందు వానివాని కారణముల ప్రత్యేకముగ నూహించునది. "పిత్తాఽనిలౌ ప్రవృద్ధౌ" అని యుపక్రమించి తృష్ణాసామాన్యముగసంప్రాప్తి చెప్పబడినది కావున తృష్ణాభేదములన్నిటియందును వాతపిత్తములు రెండును ప్రధానకారణములై యుండును. మరియు శారీరస్థానమున "ఇచ్ఛా ద్వేషాత్మికా తృష్ణా సుఖదుఃఖాత్ప్రవర్తతే,తృష్ణా చ సుఖదుఃఖానాం కారణం పునరుచ్యతే" (శా. అ. ౧. శ్లో. ౧౩౪) అను గ్రంథమునఁ సుఖదుఃఖములవలనఁ ఇచ్ఛా

ద్వేషరూపమయిన మానసికతృష్ణావ్యాధియొకటి చెప్పబడినది అట్టితృష్ణ ఇచ్చట గ్రహింప బడదని యభిప్రాయముచే "నృణాం దేహీ కురుత స్తృష్ణాం మహాబలావేతౌ" అని నిర్దే శింపబడినది. సుఖముచేకల్గిన ఇచ్ఛారూపమయినతృష్ణయు దుఃఖముచేకల్గినద్వేషరూప మయినతృష్ణయు మానసికములు ఇచ్చట చెప్పబడినది శరీరమునందలిదోషమును కారణ ముగ జేసి జనించినదిగాన దేహజమనియు పరస్పరభేదము తెలియంగునది.

మరియు మనుజులకు స్వాభావికముగ జనించు తృష్ణయందును వాతపిత్తములే ప్రారంభకారణములై యుండును. ఐనను అట్టినైసర్గికమైనతృష్ణ యథోచితద్రవపానము చేత శమించును. రోగరూపమయిన ఈతృష్ణయందు మాటిమాటికి నీళ్లుత్రాగుచున్నను శమించక బాధించుచుండునని పరస్పరభేదము తెలియంగునది. ఈవిషయమునే "పీతం పీతం హి జలం శోషయతస్తావతో న యాతి శమం" అని వివరించి చెప్పబడినది. "ఘోర వ్యాధికృశానాం" అనువాక్యముచే నుపద్రవరూపమయిన తృష్ణాసంప్రాప్తి నిర్దేశింప బడినది.

తృష్ణారోగపూర్వరూపము, స్వరూపలక్షణము.

మూ. ప్రాగ్రూపం ముఖశోషః స్వలక్షణం సర్వదామ్బుకామిత్వం,
తృష్ణానాం సర్వాసాం లిఙ్గానాం లాఘవమపాయః. 8

వ్యా. తృష్ణారోగము జనించుటకుముందు నోట ద్రవములేక యెండును. తృష్ణా రోగభేదములకు నీక్రింద వేరువేరుగా జెప్పబడులక్షణములు స్వల్పముగ కనుబడును. అందు కొన్నిలక్షణములు బొత్తుగలేకయు నుండును. ఇవియే తృష్ణారోగమునకు పూర్వ రూపము మరియు యెల్లప్పుడును మాటిమాటికి త్రాగుచున్నను జలమును కోరుచుండు టయే తృష్ణావ్యాధికి నియతమైన స్వరూపలక్షణము.

ఇచ్చట జ్వరమునకు సంతాపంబును శోథరోగమునకు ఉన్నతముగ నుండుటయు నెట్లు నియతమైనస్వరూపలక్షణములై యుండునో అట్లేరంగునసే జలకామిత్వము తృష్ణా వ్యాధికి నవ్యభిచరితమైన స్వరూపలక్షణమని యెరుంగునది. ముఖశోషంబును ఆయాతృష్ణా వ్యాధిలక్షణములు స్వల్పముగ కన్పడుటయు పూర్వరూపములగును. ఈవిషయమునే "అవ్యక్తం లక్షణం తస్యాః పూర్వరూపమితి స్మృతమ్" అని స్థలాంతరమున చెప్ప బడినది.

ఇచ్చట కొందరు "ప్రాగ్రూపం ముఖశోషః స్వరక్షయః సర్వదామ్బుకామిత్వం"

అని పఠించెదరు. ఈపాఠము స్వరూపలక్షణము చెప్పియుండలేదు. లేక ముఖశోషస్వరక్షయములు పూర్వరూపమనియు సర్వదాఽమ్బుకామిత్వము స్వలక్షణమనియు విభజించి తృష్ణలన్నిటియందనుకల్గులక్షణములు స్వల్పముగనుండినయెడ రోగవిముక్తిలక్షణమనియు "లాఘవమపాయః" అనువాక్యముచే సూచింపబడినది. తృష్ణకు చెప్పిన స్వలక్షణములన్నియు పూర్తిగ నొకప్పుడు జ్వరాదిరోగలక్షణములవలె బొత్తిగ నివర్తించుటలేదు. ఏలయన మనుజులకు స్వాభావికమయినతృష్ణ (దప్పి) విడుపకయుండునుగాన పూర్తిగ నివర్తించక అట్టితృష్ణాలక్షణములు కొంచెముగనివర్తించుటయే వ్యాధివిముక్తలక్షణమని "లాఘవమపాయః" అనుపదముచే సూచింపబడినది.

తృష్ణారోగోపద్రవములు.

మూ. ముఖశోషస్వరభేదభ్రమసన్తాపప్రలాపసంస్తంభాన్,
తాల్వోష్ఠకణ్ఠజిహ్వాకర్కశతాం చిత్తనాశం చ. 9
జిహ్వానిర్గమమరుచిం బాధిర్యం మర్మదూయనం సాదం,
తృష్ణోద్భూతా కురుతే, పఞ్చవిధాం లిఙ్గతః శృణు తామ్. 10

వ్యా. నోటద్రవములేక యెండుట, కంఠస్వరము మారుట, ఒడలు తిరుగుట, సంతాపము, వ్యర్థముగ మాటలాడుట, శరీరము స్తంభించుట, తాలువులును పెదవులును, కంఠంబును, నాలుకయు, కరకరలాడుచుండుట; మనస్సుకేమియు తోచకుండుట, నాలుక లోనికి లాగికొనిపోవుట, నోటరుచి తెలియకుండుట, చెవులు వినబడకుండుట, మర్మస్థలములయందు బాధకల్గుట, శరీరము కృశించుట, వీనినన్నిటిని తృష్ణారోగము కల్గించును. మరియు తృష్ణారోగము ఐదింటిని ప్రత్యేకలక్షణము లీక్రింద చెప్పబడును.

ఇచ్చట ముఖశోషాదులు తృష్ణారోగమునకు నుపద్రవములుగ కల్గునని "తృష్ణోద్భూతా కురుతే"అని యుపదేశింపబడినది. ఇదియే తృష్ణావ్యాధికి లక్షణములని కొందరు చెప్పెదరు. అట్టియెడ ప్రత్యేకముగ నుపద్రవములు చెప్పబడలేదు. విషయసంగ్రహమున "సోపద్రవాం చ పఞ్చానాం" అని యుపద్రవములను కూడ నిర్దేశించుట సంగతము కాకుండును కావున పైజెప్పిన ముఖశోషాదులు వ్యాధ్యవస్థయందు సామాన్యముగ వృద్ధినొంది వ్యాధిలక్షణములుగ నుండుననియు, అయ్యవి యుత్కటముగ వృద్ధినొందిన నాడు ఉపద్రవరూపము లగుననియు చెప్పుట సమంజసమని తోచెడిని.

వాతజతృష్ణాసంప్రాప్తిః

మూ. అబ్ధాతుం దేహస్థం కుపితః పవనో యదా విశోషయతి,
తస్మిన్ శుష్కే శుష్యత్యబలస్తృష్యత్యథ విశుష్యన్. 11

వ్యా. పైజెప్పబడిన స్వకారణములచే ప్రకోపమునొందినవాతము శరీరమునందలి పలుదెరంగులనుండు ద్రవరూపములగు ధాతువులను ఎండించినపుడు మనుజుడు బలహీనుడై తానును శుష్కించును. దానంజేసి మానవుడు దప్పికగల్గియుండును.

వాతజతృష్ణాలక్షణములు.

మూ. నిద్రానాశః శిరసో భ్రమస్తథా శుష్కవిరసముఖతా చ,
స్రోతోఽవరోధ ఇతి చ స్యాల్లిఙ్గం వాతతృష్ణాయాః. 12

వ్యా. వాతముచే గల్గినతృష్ణయందు నిదురబట్టదు. తల తిరుగునట్లుండును, నోట ద్రవములేక యెండును, నాసికాదిస్రోతోరంధ్రములు బిగదీసియుండును. ఇవియన్నియు వాతికతృష్ణాలక్షణములు.

పిత్తజతృష్ణాసంప్రాప్తిః

మూ. పిత్తం మతమాగ్నేయం కుపితం చేత్తాపయత్యపాం ధాతుం,
స న్తప్తస్స హి జనయేత్తృష్ణాం దాహోల్బణాం నృణామ్. 13

వ్యా. పిత్తము ఆగ్నేయాంశప్రధానమైనది; అట్టి పిత్తము స్వకారణములచే కుపితమై శరీరమునందలియబ్ధాతువులను తాపమునొందించును. పిత్తముచే తాపమునొందిన యబ్ధాతువు తీవ్రమైన తాపముతోగూడిన తృష్ణను మనుజులకు కల్గించును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది.—శారీరస్థానమునందలి శరీరసంఖ్యాశారీరమున "యత్ ద్రవసరమందస్నిగ్ధమృదుపిచ్ఛిలం రసరుధిరవసాకఫపిత్తమూత్రస్వేదాది తదాప్యం రసో రసనం చ" (శా. అ, 2) అనువాక్యముచే పిత్తము జలవికారమని చెప్పబడినది. వెంటనే "యత్పిత్తమూష్మా యో యా చ భాః, శరీరే తత్సర్వమాగ్నేయం రూపం దర్శనం చ" (శా. అ. 2) అనువాక్యముచేత పిత్తము ఆగ్నేయమనియు చెప్పబడినది. ఈరెండువాక్యములబట్టి పిత్తమున జలగుణంబులును అగ్నిగుణంబులును మిశ్రముగ నున్నదనియు, దానంజేసి పిత్తము సౌమ్యాగ్నేయ స్వరూపమనియు స్ఫుటమగుచున్నది. అయినను పిత్తము ఆగ్నేయగుణబాహుళ్యముగనుండునని తలంచి "పిత్తం మత

మాగ్నేయం" అని యిచ్చట చెప్పబడినది. మరియు సౌమ్యాగ్నేయాదివికారముల పరిగణించునపుడును ఆగ్నేయవికారములతో పిత్తవికారములను జేర్చి చెప్పియున్నది. కావున పిత్తము ఉభయాత్మకమైనను ఆగ్నేయగుణబహుళమని యెఱుంగునది. అట్టి యాగ్నేయ గుణభూయిష్ఠమైనపిత్తము స్వకారణములచే ప్రకుపితమై పైజెప్పినరీతిగ తృష్ణారోగమును గల్గించునని ముఖ్యభావము.

పిత్తజతృష్ణాలక్షణములు.

మూ. తిక్తాస్యత్వం శిరసో దాహః, శీతాఽభినన్దతా మూర్ఛా,
పీతాఽక్షిమూత్రవర్చస్త్వమాకృతిః పిత్తతృష్ణాయాః. 14

వ్యా. పిత్తముచే గల్గినతృష్ణయందు నోరు చేదుగనుండును, తల మంట బుట్టును, చలవగోరును, మూర్ఛ గ్రమ్మును, కన్నులును మూత్రంబును మలంబును పచ్చగనుండును. ఇవియన్నియు పిత్తమునగల్గిన తృష్ణాలక్షణములు.

ఆమజతృష్ణాసంప్రాప్తి.

మూ. తృష్ణాయాఽఽమప్రభవాసాఽప్యాగ్నేయాఽఽమపిత్తజనితత్వాత్

వ్యా. ఆమముచే గల్గినతృష్ణయు ఆగ్నేయమే యగును. ఏలయన అయ్యది ఆమపిత్తముచే గల్గినదియగుటంజేసి యాగ్నేయమే యగును. (పక్వముకాని యాహారరసము అడ్డగించుటచే పిత్తము వృద్ధినొంది ప్రకుపితమై తృష్ణను కల్గించును. అట్టియెడ ఆమము మార్గనిరోధమాత్రముచే నీతృష్ణకు కారణమైనను, అట్టి నిరోధముచే ప్రకుపితమైనపిత్తమున జనించుటంజేసి ఆమజతృష్ణయు నాగ్నేయమే యగునని భావము. మరియు ఆమముతో సమానచికిత్సయు, ఆమముతో సమానములగులక్షణంబులును కలకఫంబును ఆమశబ్దముచే (లక్షణయా) గ్రహింపబడును. ఆమసముద్భవ (ఆమముతో సమానచికిత్సాలక్షణములుకల కఫముచే జనించిన) తృష్ణారోగంబును ఆగ్నేయము (పైజెప్పినరీతిగ నాగ్నేయమగును) అనియు నర్థము. ఈయర్థము చెప్పుటచేత సుశ్రుతమున జెప్పబడిన కఫజతృష్ణయు నీతంత్రకారునిచే నాగ్నేయాంతర్భూతముగ గ్రహింపబడినదికావున "పంచ తృష్ణాః" అనునియమమునకు భంగములేదని యెఱుంగునది. మరియు వాతపిత్తములురెండును తృష్ణకు కారణములైనను ఇచ్చట నామజతృష్ణయందు పాచనక్రియకు కారణమైన పిత్తము ప్రధానముకావున అట్టిపిత్తమును ప్రధానముగజేసి "ఆమపిత్తజనితత్వాత్" అని చెప్పబడినది. ఆహారమును పచించుటయందు పిత్తము ప్రధానమని సూత్ర

స్థానమున నిట్లు చెప్పబడినది:—"దర్శనం పంక్తిరూష్మా చ క్షుత్తృష్ణాదేహమార్దవమ్, ప్రభాప్రసాదౌ మేధా చ పిత్తకర్మాఽవికారజమ్." (సూ. అ. ౧౮).

ఆమజతృష్ణాలక్షణము.

మూ. లిఙ్గం తస్యాశ్చాఽరుచిరాధ్మానకఫప్రసేకౌ చ. 15

వ్యా. ఆమముచే జనించిన తృష్ణయందు నోరుచియు, కడుపుబ్బరంబును కల్గును. నోట కఫము స్రవించును.

క్షయజతృష్ణాలక్షణము.

మూ. దేహో రసజోఽమ్బుభవో రసశ్చ తస్య క్షయాచ్చ తృష్యేత్తు,
దీనస్వరః ప్రతామ్యన్ సంశుష్కహృదయగలతాలుః. 16

వ్యా. దేహము రసధాతువువలన పుట్టినది. అట్టిరసము పంచభూతములతో జేరిన జలభాగమున కల్గును. అట్టిజలరూపమైన రసధాతువు క్షీణించుటవలన తృష్ణను (దప్పిని) కల్గించును. ఈతృష్ణయందు కంఠస్వరము దీనముగనుండును. మైకము గ్రమ్మును. హృదయంబును కుత్తుకయు తాలువులును తడిలేక యెండును.

వివరణము:—మనుజుడు పాంచభౌతికమై మధురాదిషడ్రసవిశిష్టమైన యాహారము భుజించినచో నయ్యది జాఠరానలముచే పక్వమై దానివలన యాహారసారరూపమైనద్రవము కల్గును. ఆయాహారసారరూపమైనద్రవము రక్తాదిధాతువులకన్నిటికి నుత్పాదకమైనరసధాతువుగ పరిణమించును. రసధాతువువలన రక్తంబును దానివలన మాంసంబును కల్గుచు, వరుసగ శుక్రపర్యంతమైన ధాతువులుగ మారును.(ఈయుత్పత్తిక్రమమే స్థలాంతరమున విస్తరింపబడియున్నది) కావున అట్టి ధాతూత్పత్తికి ప్రధానమైనది రసధాతు వగును. ఆరసధాతువుకు పైజెప్పినక్రమమున నాహారరసము కారణము. అయ్యది జలరూపము. పైనిదానమునజెప్పిన కారణములచే ద్రవరూపమైన రసధాతువు శుష్కించినపుడు, ద్రవరూపమై రసధాతువునకు సమానజాతీయమైనజలమునే కోరుచుండును. (రసక్షయమయినపుడు దానికి కారణమైనజలము క్షీణించును. అట్టియెడ మనుజుడు జలమునే యెడలేక కోరుచుండుట సహజమనిభావము.) ఈవిషయమునే సుశ్రుతు లిట్లుపదేశించిరి:—"దోషధాతుమలక్షీణో బలక్షీణోఽపి మానవః, స్వయోనివర్ధనం యత్తదన్నపానం ప్రకాంక్షతి" (సు. సూ. అ. ౧౫) దోష-ధాతు-మలంబులైనను శరీరబలంబైనను క్షీణించినమానవునకు అట్టిధాత్వాదులలో నెయ్యది క్షీణించియుండునో, దానిని

వృద్ధినొందించుచున్న పానములయందు మిక్కిలి కోరిక పుట్టునని యర్థము.) ప్రకృతమున రసధాతువు క్షీణించినపుడు రసధాతువునకు వర్ధకమైనజలమును విశేషముగ కోరును. ఈ విషయమునే తంత్రకారులు "తస్య క్షయాచ్చ తృష్యేత్తు" అని స్పష్టముగ జెప్పిరి.

ఉపసర్గజతృష్ణాలక్షణము.

మూ. భవతి ఖలు యోపసర్గాత్తృష్ణా సా శోషిణీ కష్టా,
జ్వరమేహక్షయశోషశ్వాసాద్యుపసృష్టదేహానామ్. 17

వ్యా. జ్వరము, ప్రమేహము, క్షయము, శోషము, శ్వాసకాసములు మున్నగు రోగములచే బాధింపబడినవారికి నుపద్రవరూపముగ సంభవించిన తృష్ణ ఉపసర్గజమని చెప్పబడినది. ఈతృష్ణయందు జలమును మాటిమాటికి త్రాగుచున్నను దప్పి యణగక ద్రవము ఎండుచునే యుండును; కావున నిది మిక్కిలి కష్టసాధ్యమగును. (ఇత్తెరంగున నుద్దేశప్రకారము వాత-పిత్త-ఆమ-అన్నక్షయ - ఉపసర్గాత్మకములైన తృష్ణాభేదము లైదును ప్రత్యేకముగ వివరింపబడినవి. మరియు సుశ్రుతమున—"తిస్రస్స్మృతాస్తాః క్షతజా చతుర్థీ క్షయాత్తథా హ్యామసముద్భవా చ స్యాత్సప్తమీ భక్తనిమిత్తజా చ" (సు. ఉ. అ. ౪౮) అని తృష్ణాభేదములు నిర్దేశింపబడినవి. ఇందు కఫజ-క్షతజ-అన్నజ భేదములధికముగ జెప్పబడినవి.అందు కఫజ అన్నజతృష్ణాభేదములు ఆమజతృష్ణాయందును, క్షతజము ఉపసర్గాత్మకమందును అంతర్భూతములగునని యీతంత్రకారులు పంచతృష్ణాభేదముల నిరూపించిరి).

అసాధ్యతృష్ణావిభాగము.

మూ. సర్వాస్త్వతిప్రసక్తాః రోగకృశానాం వమిప్రసక్తానాం,
ఘోరోపద్రవయుక్తాః తృష్ణాః మరణాయ విజ్ఞేయాః. 18

వ్యా. పైజెప్పబడిన తృష్ణలలో నెద్దియైనను మిక్కిలి యుత్కటముగ నున్నచో నయ్యది యసాధ్యమగును. మరియు రోగములచే కృశించినవారికి సంభవించినదియు, వాంతితో కూడినదియు, మిక్కిలి బాధల గల్గించునుపద్రవముల గూడినదియు, నసాధ్యములై ప్రాణాంతకరములగును.

అబ్ధాతుశోషమున గల్గు తృష్ణాస్వరూపము.

మూ. నాఽగ్నిం వినా హి తర్షః పవనాద్వా తౌ హి శోషణే హేతూ,
అబ్ధాతోరతివృద్ధౌ; అపాం క్షయే తృష్యతేనరో హి. 19

వ్యా. శరీరమునందలి యబ్ధాతువులను (ద్రవరూపములగు రసాదిధాతువులను) శోషింపజేయుటకు, అగ్నిస్వరూపమైనపిత్తంబును శోషణస్వభావముకలవాతంబును వృద్ధినొందినచో నవిరెండును కారణములగును. అట్టిప్రకుపితములైన వాతపిత్తములచే శరీరమునందలిద్రవరూపములగు ధాతువులు ద్రవములేక యెండినయెడ మనుజుడు దప్పికల్గి విశేషముగ జలమునే కోరుచుండును. కావున అగ్నిస్వరూపమైన పిత్తంబును వాతంబును సంబంధించక తృష్ణావ్యాధి కల్గనేరదు. (కావున తృష్ణాభేదము లన్నిటియందును అబ్ధాతుశోషకములైన పిత్తవాతములు కారణములగును. దీనిచేత అబ్ధాతుశోషజరూపతృష్ణాభేదంబును సంగృహీతమని యెరుంగునది).

ఆహారభేదమునగల్గు తృష్ణాస్వరూపము.

మూ. గుర్వన్నపయఃస్నేహైః సమ్మూర్ఛద్భిః విదాహకాలే చ,
యస్తృష్యేత్ వృతమార్గే తత్రాప్యనిలానలౌ హేతూ. 20

వ్యా. గురుత్వమును కల్గించు నాహారములభుజించినను, పాలను, స్నేహద్రవ్యములను అధికముగ భుజించుటవలనను అయ్యవి పాకమునొందుచు నొండొంటకలయునప్పుడు వాతము ప్రకుపితమగును. అట్టియాహారముయొక్క విదగ్ధపాకావస్థయందు పిత్తము ప్రకోపమునొందును. అట్టిప్రకుపితములైన వాతపిత్తములు శరీరమునందలి ద్రవమును వ్యాపింపచేయు స్రోతోమార్గముల నడ్డగించినప్పుడు దప్పికల్గును. అట్టి తృష్ణావ్యాధికిని వాతపిత్తములే కారణములగును. (ఇచ్చట భుజించబడినయాహారమంతయు పక్వమై యేకీభవించునపుడు కల్గుతృష్ణకు వాతంబును, విదగ్ధపాకావస్థయందు కల్గుతృష్ణకు పిత్తంబును కారణములగును. కావున అట్టి తృష్ణాభేదములకును వాతపిత్తజములయందే యంతర్భావమని భావము).

మద్యజతృష్ణాస్వరూపము.

మూ. తీక్ష్ణోష్ణరూక్షభావాన్మద్యం పిత్తానిలౌ ప్రకోపయతి,
శోషయతోఽపాం ధాతుం తావేవహి మద్యశీలానామ్. 21

వ్యా. మద్యమునందలి తీక్ష్ణ-ఉష్ణ-రూక్ష-గుణములచే పిత్తవాతములు రెండును ప్రకోపమునొందును. కావున మద్యమును విశేషముగ త్రాగునలవాటుకలవారికి పైజెప్పినరీతి ప్రకోపమునొందిన వాతపిత్తములు అబ్ధాతువులను శోషింపజేయును. దానంజేసి తృష్ణారోగము సంభవించును. ఇదియే మద్యజతృష్ణయగును. దీనికిని వాతపిత్తములే కారణములగును. (కాన తద్భేదములచేతనే యీతృష్ణాభేదమును సంగృహీతమగును.

తృష్ణారోగోపశయము.

మూ. తప్తాస్వివ సికతాసు హి తోయమాశు శుష్యతి క్షిప్తం,
తేషాం సంతప్తానాం హిమజలపానాద్భవతి శర్మ.	22

వ్యా. పైజెప్పిన తృష్ణారోగము లన్నిటియందును అబ్ధాతువులు ద్రవము లేక శుష్కించియుండుటంజేసి జలమును పలుమారు త్రాగుచుండినను(యెండతీవ్రముచే కాలియుండు నిసుకలో నీళ్లు పోసినపుడు ఆనీరంతయుం చుండిపోవువిధముగ) త్రాగబడిన జలమంతయు నెండిపోవుచుండును కావున అట్టిసంతాపముగలవారికి చల్లనినీళ్లను త్రాగించినచో సుఖముకల్గును. (ఇది తృష్ణారోగమునకుపశయము).

శీతోపచారజతృష్ణాస్వరూపము.

మూ. శిశిరస్నాతస్యోష్మా రుద్ధః కోష్ఠం ప్రపద్య తర్షయతి,
తస్మాన్నోష్ణక్లాన్తో భజేత సహసా జలం శీతమ్.	23

వ్యా. ఎండలో సంచరించుటచేత శరీరము బడలి చాలవేడికల్గియున్నపుడు చల్లనినీళ్లయందు స్నానముచేసినయెడ శరీరముపై వ్యాపించియున్న వేడియంతయు రోమరంధ్రమార్గములచేనడ్డగింపబడి వెనుకకుమరలి కోష్ఠమున చేరును. అట్టిసంతాపమువలన దప్పియధికముగకల్గును.(ఇదియు పిత్తముచే జనించునది. కావున ఉష్ణముచేత బడలియున్నపుడు వెంటనే స్నానపానాదులకు చల్లనినీళ్లనుపయోగింపజనదు. కొంతసేపువిశ్రమించి శరీరము వేడితగ్గినపిదప శీతజలము నుపయోగింపందగునని భావము).

పైజెప్పినయబ్ధాతుశోషణాదితృష్ణల సామాన్యలక్షణములు.

మూ. లిఙ్గం సర్వాస్వేతాస్వనిల-క్షయ-పిత్తజం భవత్యథ తు,
పృథగాగమాచ్చికిత్సితమతః ప్రవక్ష్యామి తృష్ణానామ్.	24

వ్యా. "నాగ్నిం వినాపి తర్షః" అని యుపక్రమించి పైనినిర్దేశింపబడిన తృష్ణలయందు వాతలక్షణంబులును, ధాతుక్షయలక్షణంబులును, పిత్తలక్షణంబులును కల్గియుండును. లక్షణములచే సమానములుగ నున్నను ఆయాతృష్ణ జనించుటకు కారణములు వేరువేరుగనుండుటంజేసి వానివానికి (ఆయాకారణభేదములబట్టి) వేరు వేరు చికిత్సితమును జెప్పెదను.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—"గుర్వన్నపయః స్నేహైః" అనిచెప్పబడిన అన్నసంమూర్ఛనజతృష్ణకును వాత-పిత్తములు కారణములుగ జెప్పబడినవి. కావున దీని యందు వాతపిత్తలక్షణములే ప్రాయికముగనుండును. "తీక్ష్ణోష్ణరూక్షభావాత్" అని చెప్పబడిన అబ్ధాతుక్షయజతృష్ణయందును వాతపిత్తములు కారణములై యుండును; కావున దీనియందు క్షయజతృష్ణాలక్షణంబులు కానబడును. "శిశిరస్నాతస్యోష్ణా" అని చెప్పబడిన శీతగ్లానజతృష్ణయందు పిత్తము కారణమగును కావున పైత్తికలక్షణములు కన బడును. ఈవిషయమే "లింగం సర్వాస్వనిలక్షయపిత్తజం భవతి" అనిక్షప్తముగ జెప్ప బడినది.

మరియు వానిలక్షణములు సామాన్యముగ నున్నను కారణములు వేరువేరుగ నుండుటంబట్టి యట్టి కారణానుగుణముగ వేరువేరు చికిత్సలు చెప్పబడునని 'పృథగా గమాత్' అసనిర్దేశింపబడినది. ఇచ్చట "ఆగచ్ఛత్యస్మాదితి ఆగమః" అనువిగ్రహముచేత వ్యాధి జనించుటకు కారణము ఆగమశబ్దవాచ్యమని యెరుంగునది.

తృష్ణారోగసామాన్యచికిత్స; అందు ఐంద్రజలపానము.

మూ. అపాం క్షయాద్ధి తృష్ణా సంశోష్య నరం ప్రణాశయేదాశు,
తస్మాదైన్ద్రం తోయం సమధు పిబేత్, తద్గుణం వాఽన్యత్. 25
కిఞ్చిత్తువరాఽనురసం తను లఘు శీతం సుగన్ధి సురసం చ,
అనభిష్యన్ది చ యత్తత్ క్షితిగతమప్యైన్ద్రవత్ జ్ఞేయమ్. 26

వ్యా. తృష్ణయందు అబ్ధాతువు (శరీరమునందలి ద్రవభాగము) శుష్కించుట వలన మనుజుని శీఘ్రముగచంపజాలును; కావున అట్టిశుష్కించిన ధాతువున ద్రవముకు కల్గించుటకై యంతరిక్షమువనే క్రింద పడనీయక వర్షధారలనుండి గ్రహింపబడిన (యైంద్ర)జలమును కొంచెముగ తేనెను కలిపి త్రాగవలెను. అట్టి యంతరిక్షజలములేని నాడు దానితో సమానమైనగుణముకలజలముసైన త్రాగవలెను.

మరియు నంతరిక్షమునుండి పుడమిపయిం బడినజలంబును మిగుల స్వల్పముగ కషాయరసముకల్గి స్వచ్ఛముగ తేలికయై చల్లనై మనసుకు ప్రతికూలమైన గంధమును నాలుకకు రుచినిచెరచురసంబును లేకయు, స్రోతోరంధ్రముల ద్రవమును పుట్టించకయు (జలుబుచేయకయు) నుండు నెడ నయ్యది యంతరిక్షజలమునకు సమానగుణమైయుండును. (దీనిని తృష్ణారోగమున త్రాగుటకు నైంద్రజలమునకు బదులుగ నుపయోగింపదగునని భావము).

ఇచ్చట ననిష్టగంధములేనిది సుగంధియనియు, మధురాదిరసములు వ్యక్తముగ లేక రసనేంద్రియమునకింపైనది సురసమనియు చెప్పబడును. ఈవిషయమున సుశ్రుతాచార్యు లిట్లు చెప్పిరి:—"అనిష్టగంధతా గంధదోషః" "వ్యక్తరసతా రసదోషః" (సు. సూ. అ. ౪౫) జలమునందిష్టముకానిగంధము కల్గియుండుట గంధమునకు సంబంధించిన దోష మనియు, మధురాదిరసములు వ్యక్తములుగ కానవచ్చినచో రసమునకు సంబంధించిన దోషమనియు నర్థము.

తృష్ణారోగమున పానీయములు.

మూ. శృతశీతం ససితోత్పలమథ వా శరపూర్వపఞ్చమూలేన,
లాజాసక్తుసితాహ్వామధుయుతమైన్ద్రేణ వా మన్థ్యమ్. 27
(లాజానాం సక్తూనాం సమధుసితం మన్థమైన్ద్రేణ),
వాట్యం వాఽఽమయవానాం శీతం మధుశర్కరాయుతం దద్యాత్,

వ్యా. (కుశదర్భవేళ్లు, రెల్లు దర్భవేళ్లు, కాకివెదురువేళ్లు, దర్భవేళ్లు, చెరకువేళ్లు, ఈయైదును చేరి శరాదిపంచమూలములనియు తృణపంచమూలములనియు చెప్పబడును.) ఈశరాదిపంచమూలములను సమభాగములుగగూర్చి నీళ్లకాచి చల్లగ చల్లార్చి యందు శీనాకల్కండను చేర్చి దప్పియందు త్రాగవలెను. లేక పేలాలసత్తుపిండిని అంతరిక్షజల మునకలిపి యందు చక్కెరను తేనెను యథోచితముగకలిపి త్రాగవలెను. పచ్చియవలను కొంచెముగ వేయించి మంథముగ సిద్ధముచేసి చల్లారినపిదప అందు తేనెను చక్కెరనుకలిపి త్రాగింపనగును.

తృష్ణాహర-అన్నపానాదులు.

మూ. పేయాం వా శాలీనాం దద్యాద్వా కోరదూషాణామ్. 28
పయసా శృతేన భోజనమథవా మధుశర్కరాయుతం యోజ్యం,
పారావతాదికరసైః ఘృతభృష్టైర్వాఽప్యలవణామ్లైః. 29
తృణపఞ్చమూలముజ్ఞాతకైః ప్రియాలైశ్చ జాఙ్గలాస్సుకృతాః,
శస్తా రసాః పయో వా తైస్సిద్ధం శర్కరామధుమత్. 30

వ్యా. రాజనంపుబియ్యముచేసైనను కొఱ్ఱలచేసైనను సిద్ధముచేయబడిన పేయ యును గంజిని త్రాగవలెను. లేక పైజెప్పిన బియ్యముచే నన్నమును సిద్ధముచేసి యందు

తేనెను చక్కెరను చేర్చి కాగిచల్లారినపాలతో భుజింపనగును. లేక పావురములుమున్నగు పక్షులమాంసరసమును ఉప్పును పులుపును కొంచెముగ జేర్చి నేతితో తిరగబోతబెట్టిసిద్ధము చేసి యామాంసరసముతో నన్నమును భుజింపనగును. తృణపంచమూలములను ముంజాత మను శాకవిశేషమును చారపప్పును చేర్చి సిద్ధముచేయబడిన జాంగలమాంసరసంబులను, ఆద్రవ్యములజేర్చి కాచి పక్వముజేసి చక్కెరను తేనెను కలిపినపాలను చేర్చి భుజించుట చాల హితము.

ఇచ్చట శాలిధాన్యంబును కొఱ్ఱలును ప్రాతవి హితకరములు. ఈవిషయమును వాగ్భటాచార్యులు "యవాగూశ్శాలిభిస్తద్వత్కోద్రవైశ్చ చిరంతనైః......సిద్ధేన భోజనమ్" (అ. హృ, చి. అ. ౬. శ్లో. ౬౨) అనుగ్రంథము స్ఫుటముగ జెప్పెను. మరియు—ముంజాతమనునది స్వనామఖ్యాతశాకవిశేషము. దీనిగుణాదులను వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి:—"ముఞ్జాతం వాతపిత్తజిత్.స్నిగ్ధం శీతం గురుస్వాదు బృంహణం శుక్రకృత్పరమ్" (అ. హృ, సూత్ర. అ. ౬. శ్లో. ౧౨) అని దీనిని శాకవర్గమధ్యమున పఠించియున్నది. కావున శాకవిశేషమని తోచెడి. "ముంజ దర్భ" అని వ్యాఖ్యానము చేయుట యప్రశస్తము.

అభ్యంగ-అవగాహములు.

మూ. శతధౌతఘృతేనాక్తః పయః పిబేత్ శీతతోయమవగాహ్య,
ముద్గమసూరచణకజాః రసాస్తు భృష్టా ఘృతే దేయాః. 31

వ్యా. శతధౌతఘృతముచే శరీరమునకును శిరస్సునకును అభ్యంగనము చేసికొని చల్లనినీళ్లయందు మునిగి స్నానముచేసి పాలను త్రాగవలెను. లేక పెసలపప్పునైనను చిరుసెనగపప్పునైనను సెనగపప్పునైనను నేతిలో వేయించి కట్టుజేసి యారసమును త్రాగవలెను.

తృష్ణాహరపాన-అభ్యంగన-సేక-నస్యములు.

మూ. మధురైస్సజీవనీయైః శీతైశ్చ సతిక్తకైః శృతం క్షీరం,
పానాభ్యఙ్గనసేకేష్విష్టం మధుశర్కరాయుక్తమ్. 32
తజ్జం వా ఘృతమిష్టం పానాఽభ్యఙ్గేషు నస్యమపి చ స్యాత్,
వారిపయస్సశర్కరముష్ట్రా్యా అపి నస్యమిక్షురసః. 33

వ్యా. మధురరసముగల ద్రవ్యములను జీవనీయగణమున జెప్పబడిన ద్రవ్యములను శీతవీర్యముగల ద్రవ్యములను తిక్తరసద్రవ్యములను చేర్చి కాచబడినపాలలో తేనెను చక్కెరనుకలిపి త్రాగుటకును అభ్యంగమునకును సేకమునకునుపయోగింపందగును. మరియు పైజెప్పిన మధురాది ద్రవ్యముల జేర్చి కాచబడిన పాలనుండి తీయబడిన వెన్నవలనబుట్టిన ఘృతమునైనను పాన-అభ్యంగన-నస్యముల కుపయోగింపనగును. మరియు స్త్రీలచనుబాల యందైనను ఒంటెపాలయందైనను చక్కెరను కలిపి నస్యముచేయదగును. లేక చెరకు రసమునైన నస్యము చేయదగును. (ఇచ్చట జీవనీయశబ్దముచేత—"జీవకర్షభకౌ మేదా మహామేదా కాకోళీ క్షీరకాకోళీ, ముద్గమాషపర్ణ్యౌ జీవన్తీమధుకమితి, దశేమాని జీవనీయాని భవంతి" (సూ. అ. ౪) అని చెప్పబడిన జీవనీయగణము గ్రహించునది).

తృష్ణారోగమున తాలుశోషహరగండూషములు.

మూ. క్షీరేక్షురసగుడోదకసితోపలాక్షౌద్రశీధుమార్ద్వీ(ధ్వీ)కైః,
వృక్షామ్లమాతులుఙ్గైః గణ్డూషాః తాలుశోషఘ్నాః. 34

వ్యా. పాలు, చెఱకురసము, బెల్లపుపానకము, కల్కండపానకము, తేనె, శీధుమద్యము, ద్రాక్షపండ్లరసముచేనైనమద్యము, చింతపండుపులుపురసము, మాదీఫలరసము, ఈద్రవముల చేత గండూషముచేసినయెడ తృష్ణారోగమునగల్గిన తాలుశోషము (తాలువులు ద్రవములేకయెండుట)ను హరించును.

ఇచ్చట గండూషమనః—"అసంచారముఖే పూర్ణే గణ్డూషః; కబలశ్చరఃత్తుద్రవేణ గణ్డూషః; కల్కేన కవలస్మృతః" అనుపరిభాషనుబట్టి ద్రవరూపమైన యౌషధమును నోటనిండుకు కదలించుటకు వలనుపడకుండున ట్లుంచుకొనుటయని యెరుంగునది.

తృష్ణాహరప్రలేపములు.

మూ. జమ్బ్వామ్రాతకబదరీవేతసపఞ్చవల్కపఞ్చామ్లైః,
మూర్ధ్నిసుఖ శిరఃప్రలేపాః సఘృతా మూర్ఛాభ్రమతృషాఘ్నాస్స్యుః.

వ్యా. నేరేడు, కొండమామిడి, రేగు, ప్రబ్బలి అనునీనాల్గువృక్షములపట్టనైనను; పంచవల్కలముల (మఱ్ఱి, అత్తి, రావి, జువ్వి, ప్రబ్బలి అనునవిచేరి పంచవల్కలములు) పట్టలనైనను; పంచామ్లముల (రేగుపండ్లపులుపు, పులిచింతాకురసము మాదీఫలరసము, పుల్లప్రబ్బలి, దానిమ్మపండ్లరసము) రసములచేర్చి నూరి యందు నేతిని కలిపి, హృదయ

స్థానముననుం, ముఖముననుం, శిరస్సునను పూసినయెడ మూర్ఛయుం, భ్రమంబును, దప్పియు శమించును.

ఇచ్చట "న్యగ్రోధోదుమ్బరాశ్వత్థప్లక్షవేతసవల్కలైః, సర్వైరేకత్ర సంయుక్తైః పఞ్చవల్కలముచ్యతే" అని పంచవల్కలములును; "కోలామ్లం చుక్రికామ్లం చ మాతులుఙ్గామ్లమేవ చ, చతురమ్లమితి ప్రోక్తం, పఞ్చామ్లం తు సదాడిమమ్" అని పంచామ్లములు తంత్రాంతరమున జెప్పబడినది గ్రహించునది.

త్రృష్ణాహరదాడిమాదిలేపములు.

మూ. దాడిమదధిత్థలోధ్రైః సవిదారీబీజపూరకైశ్శిరసః,
లేపో గౌరామలకైః ఘృతారనాళయుతైశ్చ హితః. 36
శైవలపఙ్కామ్బురుహైః సామ్లైస్సఘృతైశ్చ సక్తుభిర్లేపః,

వ్యా. దానిమ్మపండ్లరసము, వెలగపండ్లగుంజు, లొద్దుగు, నేలగుమ్మడి, మాదీఫలరసము, పచ్చియుసిరికకాయలు, వీనినన్నిటిని గూర్చి నూరి కల్కముజేసి, అందు నేతిని ఆరనాళము జేర్చి శిరస్సున లేపనముజేసినయెడ త్రృష్ణారోగము శమించును. మరియు జలమునందలి పాచితీగెలు, బురుద, తామరపువ్వులు, వీనిని నూరి అందు దానిమ్మరసము మున్నగువానిపులుపును చేర్చియైనను; సత్తుపిండియందు పులుపును నేతిని కలిపియైనను శిరస్సున పట్టువేసినయెడ దప్పి శమించును.

త్రృష్ణాహరశీతోపచారములు.

మూ మస్త్వారనాళవసన-కమలార్ద్రమణిహారసంస్పర్శాః. 37
శిశిరామ్బుచన్దనార్ద్రస్తనతటపాణితలసంస్పర్శాః,
క్షౌమార్ద్రాభివసనానాం వరాఙ్గనానాం ప్రియాణాం చ. 38
హిమవద్దరీవనసరిత్సరోఽమ్బుజపవనేన్దుపాదశిశిరాణాం,
రమ్యశిశిరోదకానాం (రమ్యోదకశిశిరాణాం) స్మరణం చ కథాశ్చ,
త్రృష్ణాఘ్నాః. 39

వ్యా. మీగడను గంజిని జేర్చి తడుపబడినగుడ్డను, కమలములను, తడిసినమణిహారములను, స్పృశించుటయు; తడిసినపట్టుబట్టలగట్టికొని చాలప్రీతిపాత్రములగు యువతుల నాలింగనాదులచే స్పృశించుటయు, పన్నీరు మొదలగు చల్లనిద్రవముల చేతను

చందనముచేతను తడిసి చల్లనైన పైఁజెప్పినస్త్రీలయొక్క స్తనప్రదేశమును హస్తములను స్పృశించినను దప్పి శమించును. మరియు—హిమవత్పర్వతమునందలిగుహలు, వనములు, ప్రవాహములు, సరస్సులు, వానియందలికమలములు, చల్లనిగాలి, చంద్రకిరణములు, చల్లనైనవస్తువులు, రమ్యమైనచల్లనినీళ్లు కలప్రదేశములు, వీనిస్మరించుటయు, వీనికిసంబంధించిన కథలవినుటయు దప్పిని శమింపఁజేయును. (ఇంతదనుక జెప్పఁబడిన యైంద్రజలపానాదిచికిత్సలన్నియు తృష్ణారోగసామాన్యముగ నిర్దేశింపబడినవి.)

తృష్ణారోగమున విశేషచికిత్స, అందు వాతజతృష్ణాచికిత్సితము.

మూ॥ వాతఘ్నమన్నపానం మృదు లఘు శీతంచ వాతతృష్ణాయాః,
క్షయకాసనుచ్ఛృతక్షీరఘృతమూర్ధ్వవాతక్షయతృష్ణాఘ్నమ్. 40
స్యాజ్జీవనీయసిద్ధం క్షీరఘృతం వాతపిత్తజే తర్షే,

వ్యా॥ వాతముచే కల్గినతృష్ణయందు వాతహరములగు నన్నపానంబులును, మృదు-లఘు-శీతగుణములు కలయన్నపానాదులును హితకరములగును. క్షయజకాసములహరించునట్టి ద్రవ్యముల జేర్చి కాచబడినక్షీరంబును ఘృతంబు నుపయోగించినయెడ శ్వాసమును క్షయమును తృష్ణను హరించును. జీవనీయగణద్రవ్యములచే సిద్ధమైనక్షీరమును ఘృతమును వాతపిత్తములచే గల్గిన తృష్ణయం దుపయోగించునది.

పైత్తికతృష్ణయందు జలపానవిధి.

మూ॥ పైత్తే ద్రాక్షాచన్దనఖర్జూరోశీరమధుయుతం తోయమ్. 41
లోహితశాలితణ్డులఖర్జూరపరూషకోత్పలద్రాక్షాః,
మధుపక్వలోష్టమేవ చ జలే స్థితం శీతలం పేయమ్. 42

వ్యా॥ ద్రాక్షపండు, చందనము, ఖర్జూరపుకాయలు, వట్టివేళ్లు, ఈద్రవ్యములను చేర్చి యూరబెట్టబడిన చల్లనినీళ్లయందు యథోచితముగ తేనెను చేర్చి, పిత్తమునకల్గిన దప్పియందు త్రాగనగును. మరియు—ఎఱ్ఱవరిబియ్యము ఖర్జూరపుపండు, చిట్టీతపండు, నల్లకలువలు, ద్రాక్షపండు, తేనె, వీనినన్నిటిని చల్లనినీళ్లలో జేర్చి, అందు క్రొత్తకుండపెంకును ఎఱ్ఱగ నిప్పునకాల్చివైచి యాజలను చల్లబడినపిదప పైత్తికతృష్ణయందు త్రాగవలెను.

పైత్తికతృష్ణకు తండులోదకపానీయము.

మూ॥ లోహితశాలిప్రస్థః సలోధ్రమధుకాఞ్జనోత్పలైః క్షుణ్ణైః, పక్వామ

లోష్ట్రజలమధు సమాయుతో (పక్వామలోష్టమధుజలసమా
యుతో) మృణ్మయే పేయః. 43

వ్యా. ఎఱ్ఱవరిబియ్యము ఒక ప్రస్థమును, లొద్దుగచెక్క అతిమధురము రసాంజనము నల్లకలువలు, ఇవియన్నియు చేరి నాల్గుపలములు, వీనినన్నిటిని జేర్చి ముక్కముక్కలుగ దంచి నాల్గింతలనీళ్లలో కలిపి, యొకకుండలోబోసి, అందు కుండ పెంకును నిప్పునకాల్చిక వేసి తేనెకలిపి యొకరాత్రియంతయు మూసియునిచి మరునాడు ఆజలమును తేటగ నుండునట్లు వడగట్టి త్రాగినయెడ పిత్తజతృష్ణారోగము శమించును.

ఇచ్చట తండులోదకవిధానము ననుసరించి ఎఱ్ఱవరిబియ్యమును ప్రస్థపరిమితమును బద్దలుగ పగులగొట్టి అందు, లొద్దుగ మున్నగు ద్రవ్యములను నలుగగొట్టి బియ్యమునకు నాల్గవవంతుకలిపి యొక్కక్రొత్తకుండలోబోసి యీసముదాయమునకు నాల్గింతలజలమును బోసి కుండ పెంకును నిప్పునకాల్చికయే అందుచేర్చి మితముగ తేనె కలిపి యొకరాత్రి యంతయు నూరబెట్టి మరునాడు త్రాగవలెను. ఈకల్పనము తంత్రాంతరమున నిట్లు చెప్ప బడినది:—"తణ్డులం కణశః కృత్వా పలం గ్రాహ్యం హి తణ్డులాత్, చతుర్గుణం జలం దేయం తణ్డులోదకకర్మణి, శీతకషాయమానేన తణ్డులోదకకల్పనా."

పైత్తికతృష్ణయందు పానీయము.

మూ. వటమాతులుఙ్గవేతసపల్లవకుశకాశమూలయష్ట్యాహ్వైః,
సిద్ధేఽమ్భస్యగ్నినిభాం కృష్ణమృదం కృష్ణసికతాం వా. 44
తప్తాని నవకపాలాన్యథవా నిర్వాప్య పాయయేత్తోఽచ్ఛం,
ఆపాకశర్కరం వాఽ(ఆపాకమధుశర్కరమ) మృతవల్ల్యుదకం
తృషాం హన్తి. 45

వ్యా. మఱ్ఱిచిగుళ్లు, మాదీఫలవృక్షముయొక్కచిగుళ్లు, ప్రబ్బలిచిగుళ్లు, కుశదర్భ వేళ్లు, రెల్లుదర్భవేళ్లు, అతిమధురము, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి నలుగగొట్టి యందు నీళ్లుబోసి కుండలో జేర్చి నాల్గవపాలు మిగులునట్లు పక్వముచేసి, నల్లనిమట్టి నైనను, నల్లనియిసుకనైనను, క్రొత్తకుండపెంకులనైనను నిప్పుతోసమానముగనుండునట్లు కాల్చి పైజెప్పినకషాయములో వైచి చల్లారిన పిదప తేటగనుండు నాజలమును వడగట్టి త్రాగవలెను. తిప్పతీగెను జలమున వైచి కొంచెముగ కాచి యందు తేనెను చక్కెరను

కలిపి త్రాగినయెడ దప్పిని హరించును. (ఇచ్చట "పానీయే కార్షికం ద్రవ్యం ప్రస్థార్ధం పాదశేషితమ్" అనుపానీయకల్పనాపరిభాషానుసారము కల్పింపనగును.)

ఇచ్చట "తప్తాని నవకపాలాన్యథవా" అనుచోట 'నరకపాలాని' అనునవపాఠము చిరంతనముద్రితప్రతియందు కానవచ్చినది. చక్రపాణిదత్తవ్యాఖ్యానమున "నవకపాలాని-నూతనశరావాదిఖండాః" అని వివరించియున్నది. కావున 'నర' అను పాఠము సమంజసముకాదని స్ఫుటముగ తేలుచున్నది. ఈవ్యాఖ్యనైన సరకుసేయక 'నర' పాఠము నవలంబించి "మనుష్యునియొక్క పుఱ్ఱెయెముకలనుగాని ఎఱ్ఱగకాల్చి చల్లార్చి యాజలమును వడబోసికొని త్రాగవలయును" అని వ్యాఖ్యానముచేయుట మిక్కిలి జుగుప్సాకరము, నింద్యము, అశ్లీలము, హాస్యాస్పదంబును.

పిత్తజతృష్ణాహరశీతకషాయములు.

మూ. క్షీరవతాం మధురాణాం శీతానాం శర్కరామధువిమిశ్రాః,
శీతకషాయాః మృద్భృష్టసంయుతాః పిత్తతృష్ణాఘ్నాః. 46

వ్యా. అత్తి, జువ్వి, రావి, మున్నగుక్షీరి(పాలుగల)వృక్షములయొక్క పట్టలనైనను, మధురరసముగలద్రవ్యములనైనను, గుణవీర్యములచే శీతములైనద్రవ్యములనైనను విధ్యుక్తప్రకారము శీతకషాయములుగ సిద్ధముచేసి అందు నిప్పునకాల్చబడినమట్టిపెళ్లలను వేసి వడగట్టి చక్కెరను తేనెను చేర్చి త్రాగినయెడ పిత్తమున గల్గినదప్పి శమించును. (ఇచ్చట కషాయద్రవ్యములను మెత్తగ నలుగగొట్టి యారింతలనీళ్లలో కలిపి రాత్రియంతయు నానబెట్టిన నయ్యది శీతకషాయమని యెరుంగునది.)

ఆమజతృష్ణాచికిత్స.

మూ. వ్యోషవచాభల్లాతకతిక్తకషాయాః తథాఽఽమతృష్ణాఘ్నాః,
యచ్చోక్తం కఫజాయాం వమ్యాం, తచ్చైవ కార్యం స్యాత్. 47

వ్యా. త్రికటుకములు, వస, జీడిగింజలు, తిక్తరసద్రవ్యములు, వీనినిచేర్చి సిద్ధమైనకషాయములు ఆమజతృష్ణను శమింపజేయును. మరియు కఫముచే జనించినవమనమునకు జెప్పినచికిత్సయు ఆమజనితతృష్ణయందును చేయదగును.

కఫానుబంధతృష్ణయందు వమనవిధి.

మూ. స్తంభాఽరుచ్యవిపాకాలస్యచ్ఛర్దిషు కఫానుగాం తృష్ణామ్,

జ్ఞాత్వా దధిమధుతర్పణలవణోష్ణజలైః వమనమిష్టమ్. 48

వ్యా. శరీరము స్తంభించి అరుచికల్గి జీర్ణముగాక ఆలస్యంబును వాంతియు కల్గియున్నయెడ కఫము అనుబంధముగ గలతృష్ణయని యెరింగి, పెరుగు తేనె సత్తుపిండి ఉప్పు జలము, వీనియందు వమనౌషధమును (మ్రంగకాయను) కలిపి వమనము చేయించవలెను. (ఆమజతృష్ణయందు కఫము అనుబంధముగనున్నపుడు పైజెప్పినరీతిగ వమనముచే కఫమును బైటవెడలించవలెనని భావము.)

మూ. దాడిమమ్లఫలం వాఽప్యన్యత్ సకషాయమథ లేహం,
పేయమథవా హారిద్రామ్బుశర్కరాక్షౌద్రసంయుక్తమ్. 49

వ్యా. దానిమ్మపండ్లరసమున మ్రంగకాయచూర్ణమును కలిపియైనను లేక కషాయరసము కలయుసిరికకాయలు మున్నగుపానిరసమునైనను మ్రంగకాయచూర్ణమునుకలిపి లేహ్యముగజేసి సేవించవలెను. లేక పసుపును నీళ్లలో కలిపి కాచి యందు చక్కెరను తేనెయు కలిపి త్రాగినను కఫజతృష్ణ శమించును.

అథ ధాతుక్షయజతృష్ణాచికిత్సా.

మూ. క్షయకాసేన తు తుల్యా క్షయతృష్ణా యా గరీయసీ నృణాం,
క్షీణక్షతశోషహితైః తస్మాత్తాం భేషజైశ్శమయేత్. 50

వ్యా. ధాతుక్షయమునకల్గినతృష్ణరోగము క్షయకాసమును బోలె చాలగొప్పదిగనుండును. కావున క్షతక్షీణులకును శోషరోగులకును జెప్పిన బృంహణాద్యౌషధములచే నట్టిదప్పిని శమింపజేయవలెను.

మద్యపానజశిశిరస్నానజతృష్ణాచికిత్సా.

మూ. పానతృషార్తః పానం త్వర్ధోదకమమ్లలవణగన్ధాఢ్యం,
శిశిరస్నాతః పానం మద్యామ్బు, గుడామ్బు వా, తృషితః. 51

వ్యా. మద్యమును మితిమీరిత్రాగుటవలనకల్గిన తృష్ణారోగమున మద్యమునకు సమభాగముగ చల్లనినీళ్లకలిపి దానిమ్మపండ్లరసమును ఉప్పును సుగంధద్రవ్యములను జేర్చి త్రాగ

వలెను. మరియు ఎండగొట్టుబడినవెంటనే చల్లనినీళ్లలో స్నానముచేయుటచే గల్గినదప్పి యందు మద్యమును జలమునుచేర్చియైనను, బెల్లపుపానకమునైనను త్రాగవలెను.

ఉపవాసాదులచేగల్గిన తృష్ణారోగములచికిత్స.

మూ. భక్తోపరోధతృషితః స్నేహతృషార్తోఽథవా తనుయవాగూం,
ప్రపిబేత్ గురుణా తృషితః భుక్తేన తదుద్ధరేత్ భుక్తమ్. 52
మద్యాంబు వాఽమ్బుకోష్ణం బలవాంస్తృషితఃసముల్లిఖేత్పీత్వా,

వ్యా. అన్నమును నిరోధించి భుజించకుండుటచే బడలి దప్పికల్గినపుడును, స్నేహ మును విశేషముగ నుపయోగించుటచే గల్గినదప్పియందును పలచగకాచబడినయవాగువను గంజని త్రాగవలెను. మరియు గురుగుణముకలయాహారమును భుజించుటచే దప్పికల్గిన యెడ అపుడు భుజింపబడినయాహారమును వాంతిజేసి బయిటవెడలింపవలెను. రోగి బలి ష్ఠుడుగ నున్నయెడ సగము మద్యమును సగము నీళ్లను కలిపియైనను, కొంచెము వేడిగ నుండుజలమునైనను త్రాగించి వాంతి చేయించవలెను.

తృష్ణారోగమున మంథపానీయము.

మూ. మాగధికావిశదముఖః సశర్కరం వా పిబేన్మన్థమ్. 53

వ్యా. పైజెప్పినరీతిగ వాంతిచే నాహారమును వెడలించి నోట జిగురులేక విశద ముగనుండుటకై పిప్పలిచూర్ణముతో గూడినజలముచే పుక్కిలించి పిమ్మట మంథమున చక్కెరను కలిపి త్రాగవలెను.

మంథకల్పనము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:—'సక్తవః సర్పిషాభ్యక్తాః శీతోదకపరిప్లుతాః, నాతిద్రవో నాతిసాన్ద్రో మంథ ఇత్యభిధీయతే" వరిపేలాలపిండిని నేతితో తడిపి చల్లనినీళ్లలో కలిపి మిగులచిక్కగను తేటగను కాకుండునట్లు సిద్ధముచేయ బడినది మంథమనబడును. ఈలక్షణమునే యితరస్థలములయందును గమనించునది.

తృష్ణారోగమున తాలుశోషచికిత్స.

మూ. బలవాంస్తు తాలుశోషే పిబేద్ఘృతం తృష్యమద్యాచ్చ,
సర్పిర్భృష్టం క్షీరం మాంసరసాంశ్చాఽబలస్నిగ్ధాన్. 54

అతిరూక్షదుర్బలానాం తర్షం శమయేత్ నృణామిహాశు పయః,
ఛాగో వా ఘృతభృష్టః శీతో మధురో రసో హృద్యః. 55

వ్యా. తాలువులు తడిలేకయెండినయెడ రోగి బలిష్ఠుడుగ నున్నచో తృష్ణారోగమున హితకరములగు సౌవర్చాదులతోగూడ ఘృతమును చేర్చి త్రాగవలెను. తృష్ణారోగమున హితములైన యాహారాదులయందును ఘృతమును జేర్చి భుజింపనగును. మరియు అట్టి తాలుశోషమునందు రోగి బలహీనుడైయున్నయెడ నేతిని చేర్చి సంస్కరించి పక్వము చేయబడిన పాలను, స్నిగ్ధములగు మాంసరసములను త్రాగవలెను. మరియు మిక్కిలి రూక్షమై బలహీనమైనశరీరముకలవారికిని కలిగినదప్పిని పాలు అతిశీఘ్రముగ శమింపజేయును. మరియు మేకపోతుమాంసరసమున మధురంబులును శీతవీర్యంబులునైన ద్రవ్యములజేర్చి పక్వముజేసి నేతితో సంస్కరించి యుపయోగించినయెడ హృదయమునకు హితంబును రూక్షదుర్బలులకు దప్పిని హరించునదియు నగును.

ఇచ్చట 'తృష్యమద్యాచ్చ' అనుచోట "తృష్యం, అద్యాత్" అని చ్ఛేదము. తృష్ణారోగమున హితమైనది 'తృష్యము'. అట్టియాహారమును తినవలెనని యర్థము. 'తృషే హితం-తృష్యం' అని వ్యుత్పత్తి నెరుంగునది. తాలుశోషమున ఘృతము "తృష్ణా మూర్ఛా పరీతాశ్చ గర్భిణ్యస్తాలుశోషిణః" (సూ. అ. ౧౩) అని తాలుశోషమున నిషేధింపబడి నది. అయినను తృష్ణారోగానుకూలద్రవ్యములతో జేర్చి ఘృతము నుపయోగించినచో ప్రభావవిశేషమునంజేసి హితకరమగునని యిచ్చట విశేషవిధిగ నుపదేశింపబడినదని యెరుంగునది.

స్నిగ్ధాన్నజతృష్ణా చికిత్స.

మూ. స్నిగ్ధేఽన్నే భుక్తే యా
తృష్ణా స్యాత్ తాం గుడాంబునా శమయేత్,

వ్యా. మిక్కిలి స్నిగ్ధమైనయాహారమును భుజించుటవలన కలిగినతృష్ణారోగమును చల్లగనుండు బెల్లపుపానకమును త్రాగించినచో శమించును.

ఉపసర్గజతృష్ణాచికిత్స, శీత-ఉష్ణజలోపయోగవిషయములు.

మూ. తర్షం మూర్ఛాభిహతస్య రక్తనిష్ఠీవనేన హర్తా స్యాత్. 56

తృట్ దాహమూర్ఛా (ఛర్ద్యమ్లదాహమూర్ఛా) భ్రమక్లమ
మదాత్యయాస్రవిషపిత్తే,
శస్తం స్వభావశీతం; శృతశీతం సన్నిపాతేఽమ్భః.
హిక్కా-శ్వాసనవజ్వరపీనసఘృతపీతపార్శ్వగలరోగే,
కఫవాతకృతే స్త్యానే సద్యశ్శుద్ధే చ హితముష్ణమ్. 58
పాణ్డూదరపీనసమేహగుల్మమన్దాఽనలాఽతిసారేషు,
ప్లీహ్ని చ తోయం న హితం; కామమసహ్యే పిబేదల్పమ్. 59

వ్యా. మూర్ఛారోగపీడితునకు దప్పికల్గినయెడ రక్తపిత్తహరములగు చికిత్సల జేయనగును. మరియు వాంతి, అమ్లపిత్తము, తాపము, మూర్ఛ, భ్రమము, క్లమము (బడలిక), మదాత్యయము, రక్తదోషము, విషము, పిత్తము, అను దానిచే గల్గినరోగములు, ఈవ్యాధులయందెల్ల దప్పి యుపద్రవరూపముగ కల్గినపుడును సామాన్యముగ దప్పికల్గినపుడును స్వభావముచేతనే చల్లగనుండుజలమును త్రాగవలెను. సన్నిపాతజ్వరములయందు కాగి చల్లారినజలమును త్రాగవలెను.

మరియు:—ఎక్కిళ్లు, శ్వాసము, నవజ్వరము, పీనసము, (ఈరోగములయందును), ఘృతము త్రాగినపుడును, పార్శ్వశూలమునందును గలరోగమునందును, కఫవాతరోగములయందును, కఫము ఘనీభవించియున్నపుడును, వమనాదిశోధనచికిత్సల జేసికొనినప్పుడును చక్కగ కాగి వేడిగనుండుజలమును త్రాగుట మంచిది.

పాండురోగమునందును, ఉదరరోగమునందును, పడిసెముపట్టినప్పుడును, ప్రమేహములయందును, గుల్మరోగమునను, జాఠరాగ్ని మందగించినపుడును, అతిసారమునందును, ప్లీహవృద్ధియందును, దప్పికల్గినయెడ జలమును త్రాగకుండుట చాలమంచిది. ఒకవేళ దప్పిగోరువ వలనుపడక తీవ్రముగనున్నపుడు జలమును కొంచెముగ త్రాగవలెను.

తృష్ణారోగశమనావశ్యకత.

మూ. పూర్వామయాతురస్సన్ దీనస్తృష్ణార్దితో జలం కాంక్షన్,
న లభేత స చేన్మరణం ఆశ్వేవాప్నుయాద్దీర్ఘరోగం వా. 60
తస్మాద్ధాన్యామ్బు పిబేత్ తృష్యన్ రోగీ సశర్కరాక్షౌద్రం,
యద్వా తస్యాన్యత్ స్యాత్సాత్మ్యం రోగస్య తచ్చేష్టమ్. 61

తస్యాం వినివృత్తాయాం తజ్జన్యోపద్రవః సుఖం జేతుం,
తస్మాత్తృష్ణాం పూర్వం జయేద్బహుభ్యోఽపి రోగేభ్యః. 62

వ్యా. మనుజునకు తొలుత నొకరోగము సంభవించి బాధపడుచున్నపుడు దప్పి తీవ్రమై జలమును కోరుచున్నయెడ త్రాగుటకు జలమును బొత్తుగనియ్యనిచో శీఘ్రముగ మరణమునొందును, లేక దీర్ఘరోగము సంభవించును. కావున రోగపీడితునకు దప్పి తీవ్రముగనున్నపుడు దనియాలకషాయమున చక్కెరను తేనెను కలిపి త్రాగించవలెను. లేక అప్పుడు బాధించురోగమునకు వ్యతిరేకము గాకుండునదియు దప్పిననణచునదియునగు నితరద్రవములు అన్నపానములు మున్నగువాని నుపయోగింపనగును. అట్టిపానీయాద్యుపయోగముచేత దప్పి శమించినపిదప, నొకవేళ పానీయోపయోగమునంజేసి వేరొండు రోగము సంభవించినను, అయ్యది సులభోపాయముచేతనే సాధింపందగియుండును. కావున నుపద్రవము లెన్ని కల్గియున్నను తొలుత దప్పిను పేక్షింపక శీఘ్రముగ తగుపానీయాదులచేత శమింపజేయుట ముఖ్యకర్తవ్యము.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః.—

మూ. హేతూ యథాగ్నిపవనౌ కురుతః సోపద్రవం చ షణ్ణాం నామ్,
తృష్ణానాం పృథగాకృతిరసాధ్యతా సాధనం చోక్తమ్. 63

వ్యా. ఐదువిధములైన తృష్ణలకు కారణములైన వాతపిత్తములు తృష్ణరోగమును కల్గించువిధంబును, తాలుశోషము మున్నగు తృష్ణోపద్రవంబులును, అట్టి తృష్ణారోగముల వేరువేరులక్షణంబులును, సాధ్యాఽసాధ్యభేదంబులును, వానిచికిత్సయు నీతృష్ణారోగ చికిత్సితాధ్యాయమున విస్తరముగ చెప్పబడినది.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసమ్పూరితే
చికిత్సాస్థానే తృష్ణారోగచికిత్సితం నామ ద్వావింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయనునాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమున తృష్ణారోగచికిత్సితమనునది యిరువదిరెండవయధ్యాయము సమాప్తము.

త్రయోవింశాధ్యాయము.

అవతరణిక:—తృష్ణారోగమున చికిత్సితమంతయు శీతోపచారమునే ప్రధానముగ జేసి యుండును. విషచికిత్సితమునను శీతోపచారమే ప్రధానముగ నుండును; కావున తృష్ణారోగచికిత్సితమును జెప్పినపిదప విషచికిత్సితము చెప్పబడును:—

మూ. అథాతో విషచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. తృష్ణాచికిత్సితమును జెప్పినపిదప విషచికిత్సితమును భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికి న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

విషచికిత్సితవిషయనిర్దేశము.

మూ. ప్రాగుత్పత్తిం గుణాన్ యోనిం వేగాన్ లిఙ్గాన్యుపక్రమాన్,
విషస్య బ్రువతస్సమ్యక్ అగ్నివేశ! నిబోధ మే. 3

వ్యా. "ఓయగ్నివేశా! విషముయొక్క తొల్లింటియుత్పత్తిని (1) దానిగుణములను, (2) దానికాశ్రయమును అధిష్ఠానమును, (3) దానివేగములను, (4) దాని లక్షణములను, (5) (విషము శరీరమున వ్యాపించినప్పుడు దాన గల్గు లక్షణములును, అన్నాదులయందు గలసి యున్నపుడు కల్గు లక్షణములును లింగశబ్దముచే గ్రహింపబడును) విషమునకు సంబంధించిన చికిత్సలను, (6) ఈవిషయముల నన్నింటిని చక్కగ వివరించి చెప్పెద వినుము" అని అగ్నివేశుని సంబోధించి యాత్రేయు లుపదేశించెను.

ఇచ్చట 'నాఽపృష్టా గురవో వదన్తి' అనున్యాయము ననుసరించి యాత్రేయప్రతివచనముచే శిష్యుడు పైజెప్పినవిషయములనే యడిగియుండునని ప్రశ్నమూహింపదగినది. మరియు రోగాధికారమున తక్కినరోగముల నన్నిటిని పరిగణించునపుడు విషమును సూత్రించి యుండలేదు. ఐనను మదభేదములను మాత్రము 'చత్వారో మదాః' (సూ. అ. ౧౯) అని చెప్పియుండుటంజేసి, అట్టి మదకారణమైన విషము కూడ సంగ్రహింపబడును కావున విషము కూడ సూత్రితమనే యెరుంగునది.

విషముయొక్క ప్రాగుత్పత్తి.

మూ. అమృతార్థం సముద్రే తు మథ్యమానే సురాసురైః,
జజ్ఞే ప్రాగమృతోత్పత్తేః పురుషో ఘోరదర్శనః. 4

దీప్తతేజాః చతుర్దంష్ట్రః హరికేశోఽనలేక్షణః,
జగద్విషణ్ణం తం దృష్ట్వా తేనాఽసౌ విషసంజ్ఞితః.
(విషం తత్తు విషాదనాత్)

వ్యా. దేవతలును రాక్షసులును కలిసి యమృతముకొరకు సముద్రమును తరచునపుడు అమృతము పుట్టుటకు ముందు, మిక్కిలి ప్రకాశించు తేజస్సు కలవాడును, నాల్గుకోరలు కలవాడును, పింగళవర్ణములైన వెండ్రుకలు కలవాడును, నిప్పులు రాలు కన్నులుగలవాడును, భయంకరమైన రూపముకలవాడును నగు నొకపురుషుడు తొలుదొలుత జనించెను. భయంకరాకారుడగు నతనిం గాంచి జగమునంగల ప్రజలందరు నేమియుం దోచక నివ్వెరపడి విషణ్ణచిత్తులై యుండిరి. ఆకారణమునం జేసి (విషణ్ణులగుటవలన) విషశబ్దముచే నాభయంకరపురుషుడు పిలువంబడియె ("విషాదజనకత్వాత్ విషః" అనువ్యుత్పత్తిచేత చూచుజనుల కందరకును విషాదమును కల్గించుటంజేసి విషశబ్దముచే నన్వర్థముగ జెప్పబడునని భావము.)

విషాధిష్ఠానములు రెండు.

మూ. జఙ్గమస్థావరాయాం తత్ యోనౌ బ్రహ్మా న్యయోజయత్,
తదంబుసమ్భవం తస్మాత్ ద్వివిధం పావకోపమమ్. 6
అష్టవేగం దశగుణం చతుర్వింశత్యుపక్రమం,

వ్యా. పైజెప్పినవిషమును జంగమ (గమనస్వభావముకల జంతువుల) రూపమైన యోనియందును (ఉత్పత్తిస్థానమునందును), స్థావరవస్తురూపమైన యోనియందును ఆశ్రయించి యుండుమని యాజ్ఞచేసెను. అట్టి జంగమస్థావరయోనిభేదములచే రెండు తెరంగులైన విషంబును నీటియందు (సముద్రోదకమునందు) తొలుత బుట్టినది. పిమ్మట స్థావరజంగమరూపములగు ద్వివిధయోనులయందుండుమని నియోగింపబడినది. కావున నీకారణములచే రెండువిధముల నుండునని భావము. మరియు నిది యగ్నితో సమానమైన గుణములు కల్గియుండును. ఈవిషము మనుజులశరీరమున వ్యాపించునపుడు ఎనిమిదివిధములైన వేగముల జూపును. పదిగుణముల గల్గియుండును. ఇరువదినాల్గు చికిత్సాభేదములు కల్గియుండును. (విషమునకు స్థావర-జంగమరూపములైన రెండధిష్ఠానములును, ఎనిమిదివేగములును, పదిగుణంబులును, ఇరువదినాల్గు చికిత్సోపాయంబులును, అగ్నితో సమానమైన తీవ్రతయు కల్గియుండునని భావము.) ఇచ్చట చెప్పబడిన విషవేగము లెనిమిదియు మనుజులనుద్దేశించి చెప్పబడినది. పశ్వాదులకు వేగములు నాల్గువిధములని చెప్పబడును.

విషమునకు కాలవిశేషముచే ప్రకోప-శమములు.

మూ. తద్వర్షాస్వమ్బుయోనిత్వాత్ సంక్లేదం గుడవద్గతమ్ 7
సర్పత్యమ్బుధరాపాయే తదగస్త్యో నిహన్తి చ,
ప్రయాతి మన్దవీర్యత్వం విషం తస్మాద్ఘనాత్యయే. 8

వ్యా. విషము పైజెప్పినరీతిగ నీటివలన బుట్టుటంజేసి వర్షాకాలమున బెల్లమువలె ద్రవీభూతమగుచు వ్యాపించును. వర్షకాలము వెళ్లినవెంటనే (శరత్కాలమున) అగస్త్యులు (తనప్రభావముచే) శమింపజేయును. కావుననే మేఘాడంబరము లేని శరత్కాలమున విషము మందవీర్యమై (తనశక్తినుడిగి) యుండును.

జంగమవిషాధిష్ఠానములు.

మూ. సర్పాః కీటోన్దురా లూతాః వృశ్చికాః గృహగోధికాః,
జలౌకా మత్స్యమణ్డూకాః కణభాః (శలభాః) సకృకణ్టకాః. 9
శ్వ-సింహ-వ్యాఘ్ర-గోమాయు-తరక్షు-నకులాదయః,
దంష్ట్రిణో యే, విషం తేషాం దంష్ట్రోత్థం జఙ్గమం మతమ్. 10

వ్యా. సర్పములు, పురుగులు, ఎలుకలు, సాలెపురుగులు, తేళ్లు, బల్లులు, జలగలు, మత్స్యములు, కప్పలు, కణురీగెలు, తొండలు, (ఊసరవల్లులు), కుక్కలు, సింహములు, పులులు, నక్కలు, సివంగులు, ముంగిసలు, ఇవి మున్నగు కోరలు కలజంతువులును జంగమములు. వానికోరలవలన బుట్టినవిషము జంగమవిషమని చెప్పబడును.

ఇచ్చట నుద్దేశమున "ప్రాగుత్పత్తిం గుణాన్ యోనిః వేగాన్ లిఙ్గాన్యనుక్రమాత్" అని ప్రాగుత్పత్తినిర్దేశానంతరము గుణములు నిర్దేశింపబడినవి. కావున ప్రాగుత్పత్తిని చెప్పినవెంటనే గుణముల వివరించుట న్యాయ్యము. అయినను గుణములకాశ్రయమైన విషమున కధిష్ఠాంతముల రెంటిని వివరించి పిదప గుణముల వివరించుట సమంజసమని తలంచి తంత్రకారులు విషాధిష్ఠానముల నుపదేశించిరి. విషము గుణములచే తన ప్రభావమును జూపును. కావున అట్టి గుణప్రాశస్త్యమును సూచించుటకై యుద్దేశస్థలమున గుణముల నధిష్ఠానమునకు ముందు నిర్దేశించిరి.

మరియు కీటలూతాదిజంతువులు కోరలు కల్గినవి గాకున్నను సర్పశ్వాదసింహాదులకోరలు గలవాని ప్రధానముగ జేసి దంష్ట్రిశబ్దముచే (ఛత్రిన్యాయమున) గ్రహింపబడును. 'దంష్ట్రోత్థం' అనుచోటను ఈన్యాయము ననుసరించియే లూతాదివిషములు కూడ గ్రహింపబడును. మరియు సుశ్రుతాచార్యులు జంగమవిషాధిష్ఠానముల వివరించునపుడు

"జఙ్గమస్య విషస్యోక్తాన్యధిష్ఠానాని షోడశ" అని యుపక్రమించి యిట్లు చెప్పెను:— "తత్ర దృష్టినిశ్వాసదంష్ట్రానఖమూత్రపురీష శుక్రలాలాఽఽర్తవముఖ సందంశవిశర్ధిత గుదాస్థి పిత్తశూకశవానీతి" (సు. కల్ప. అ. 3. సూ. ౬.) దృష్టి, నిశ్వాసము, కోరలు, గోళ్లు, మూత్రము, పురీషము, శుక్రము, నోటిద్రవము, ఆర్తవము, నోటికాటు, అపానము, గుదము, అస్థి, పిత్తము, శూకము (ముల్లు), శవము, అను నీపదునారును జంగమ రూపములైనజంతువుల నాశ్రయించినవి. జంగమవిషమున కధిష్ఠానము లగునని యర్థము. ఈపదునారింటివిభాగంబును ప్రత్యేకలక్షణంబులును సుశ్రుతమునసే విస్తరింపబడినది. ఈతంత్రము కాయచికిత్సాప్రధాన మగుటంజేసి యగదతంత్రవక్తవ్యాంశమును కేవలము సంగ్రహరూపముగ నిట జెప్పెనని యెరుంగునది. సుశ్రుతవాక్యమున 'శుక్రలాలారార్తవ' అని 'అర' శబ్దమును జేర్చి పాదాంతరము గాననగును. 'అర' యన తోక. వృశ్చికాదులు ఆరవిషమని యర్థము. వానితోకయందలి ముల్లున విషముండును కావున శూక శబ్దముచేతనే గతార్థమగును కావున 'అర' అనుపాఠ మనవసరమని డల్హణ వ్యాఖ్య నున్నది.

స్థావరవిషాధిష్ఠానములు.

మూ. ముస్తకం పౌష్కరం క్రౌఞ్చం వత్సనాభం వలాహకం,
కర్కటం కాలకూటం చ కరవీరకసంజ్ఞకమ్. 11
పాలకేన్ద్రాయుధం తైలం మేదకం కుశపుష్పకం,
రోహిషం పుణ్డరీకం చ లాఙ్గలక్యఞ్జనాభకమ్. 12
సఙ్కోచం మర్కటం శృఙ్గీవిషం హాలాహలం తథా,
ఏవమాదీని చాన్యాని మూలజాని స్థిరాణి చ. 13

వ్యా. ముస్తకము, పౌష్కరము, క్రౌంచము, వత్సనాభము (వసనాభి), వలాహకము, కర్కటము, కాలకూటము, కరవీరకము (గన్నేరువేళ్లలో నుండునది), పాలకము, ఇంద్రాయుధము, తైలము (తైలమునకు జేరిన విషభేదము), మేద (చ) కము, కుశపుష్పము, రోహిషము, పుండరీకము, లాంగలకము (పొత్తిగడ్డ), అంజనాభకము, సంకోచము, మర్కటము, శృంగీవిషము, హాలాహలము, ఇవి మున్నగు నామభేదములు కలవిషములు చెట్లయొక్క దుంపలు ఆకులుమున్నగువాని నాశ్రయించి యుండును. కావున నవి యన్నియు స్థావరవిషభేదములని యెరుంగునది.

వివరణము:—పైజెప్పిన ముస్తకాదివిషములలో కొన్నిచెట్లయొక్క దుంపలను, కొన్ని ఆకులు, కాయలు, పుష్పములు, పట్ట, బొంతజెముడు మున్నగువాని పాలు, రసము,

బంక, వేళ్లు, ధాతువులు (రసపాషాణాదులు), ఇవి మొదలగువానిని ఆశ్రయించి యుండును. కావున స్థావరవిషము లగును. ఈవివరణమును సుశ్రుతాచార్యు లిట్లు చెప్పిరి:—"మూలం పత్త్రం ఫలం త్వక్ క్షీరం సారఏవచ, నిర్యాసో ధాతవశ్చైవ కన్దశ్చ దశమస్స్మృతః" (సు. కల్ప. అ. ౨.) ఈతంత్రకారులు ప్రాయికముగ కంద ములయందే విషముండునని యుద్దేశించి 'మూలజాని' అని పత్త్రాదులకు గూడ నుప లక్షకముగ నిర్దేశించిరి.

మరియు—అట్టి స్థావరవిషమునకు ముస్తక పౌష్కరాది నామభేదములు ఆయాదేశమునం దలవాటునుబట్టి విషముయొక్క రూపాదిభేదములబట్టియు కల్గినట్లున్నది. అట్టినామభేదములచే సామాన్యముగ గ్రహింపనలవికాకున్నది. శబరకిరాతాదులవలన నీనామభేదములు కొంతవరకును తెలిసికొన దగియుండును. ఈముస్తకాదివిషప్రత్యేక లక్షణంబులు మున్నగునవి సుశ్రుతమున విస్తరముగ జెప్పబడినవి.

గరవిషము, దానిలక్షణము.

మూ. గర(పరం)సంయోగజం చాన్యత్ గరసంజ్ఞం గదప్రదం,
కాలాన్తరవిపాకిత్వాత్ న తదాశు హరత్యసూన్. 14

వ్యా. గరమను విషమును సిద్ధము జేయుటకై చేర్పబడు ద్రవ్యములు గరమన బడును. అట్టి ద్రవ్యములయొక్క సంయోగమున గల్గినవిషము గరమని తంత్రకారులు చెప్పెదరు. ఇయ్యది శీఘ్రముగ జీర్ణముగాక చాలకాలమునకు జీర్ణమగును; కావున తక్కిన విషములబోలె శీఘ్రముగ ప్రాణముల హింసించక నానాట రక్తాదిధాతువుల జెరచుచు పాండువు ప్లీహము గుల్మము అతిసారము మున్నగు క్రూరవ్యాధుల గల్గించును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—గరమను విషము స్థావరజంగమరూపములైన విషముచేతనే సంభవించును కావున ప్రత్యేకముగ నుద్దేశింపక అధిష్ఠానభేదముచే స్థావర జంగమభేదములు రెండు మాత్రము నిర్దేశింపబడినవి. సుశ్రుతులును 'స్థావరం జఙ్గమం యచ్చ కృత్రిమం చాపి యద్విషమ్' (సు. కల్ప. అ. ౨) అనువాక్యముచేత ద్రవ్య సంయోగముచే గల్గిన కృత్రిమరూపమైన విషమును ద్వివిధాంతర్గతముగనే చెప్పిరి. మరియు ద్రవ్యసంయోగముచే జనించినవిషము గరమని "గరసంయోగజం చాన్యత్" అనువాక్యముచే జెప్పబడినది. అయ్యది నిర్విషద్రవ్యసంయోగముచే జనించినయెడ గరమనియు, విషముతోకూడిన ద్రవ్యముల సంయోగమున కల్గినది కృత్రిమ మనియు రెండు తెరంగులు.

ఈవిషయము కాశ్యపసంహితయం దిట్లున్నది:—"సంయోగజం చ ద్వివిధం తృతీయం విషముచ్యతే, గరం స్యాదవిషం తత్ర సవిషం కృత్రిమం మతమ్." ఈతంత్రకారుడును—"దంష్ట్రావిషే మూలవిషే సగరే కృత్రిమే విషే" (చి. అ. ౧) అను వాక్యముచే జెప్పిరి.

మరియు దూషీవిషలక్షణము సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"యత్ స్థావరం జఙ్గమకృత్రిమం వా దేహాచ్ఛేషం యదనిర్గతం వా, జీర్ణం విషఘ్నౌషధిభిర్హతం వా దావాగ్నివాతాతపశోషితం వా. స్వభావతో వా గుణవిప్రహీణం విషం హి దూషీ విషతాముపైతి." (సు. కల్ప. అ. ౨) విషహరంబులగు నౌషధములచే నొద్ధత్యముడిగి కొంచెముగ శేషించి యుండు విషంబును, కార్చిచ్చు గాలి ఎండ మున్నగువాని తాకుడుచే మందవీర్యమైన విషంబును, తనకు స్వాభావికములగు వ్యవాయి వికాసి మున్నగు గుణములు తగ్గియున్నను, లేక స్వభావముచేతనే తనగుణములలో కొన్ని లోపించి యున్నను, అట్టివిషము జంగమ-స్థావర-కృత్రిమవిషములలో నెద్దియైనను దూషీవిషమని యర్థము. ఈదూషీవిషంబును పైజెప్పిన స్థావరజంగమగరవిషములలో నేదియైనను పై జెప్పిన కారణములచే మందమైన రూపాంతరమగును కావున నామూటియందే యంతర్భూతమని యెరుంగునది.

జంగమవిషలక్షణములు.

మూ. నిద్రాం తన్ద్రాం క్లమం దాహం సపాకం(దాహమపాకం) లోమహర్షణం, శోఫం చైవాతిసారం చ జనయేజ్జఙ్గమం విషమ్. 15

వ్యా. నిద్ర, కునికిపాటు, బడలిక, తాపము అజీర్ణము, రోమహర్షము, శోఫ, అతిసారము, వీని నన్నిటిని జంగమవిషము కల్గించును.

స్థావరవిషలక్షణములు.

మూ. స్థావరం తు జ్వరం హిక్కాం దన్తహర్షం గలగ్రహం,
ఫేనవమ్యరుచిశ్వాసమూర్ఛాశ్చ జనయేత్ విషమ్. (భృశమ్.) 16

వ్యా. స్థావరవిషము జ్వరమును ఎక్కిళ్లను దంతహర్షమును కల్గించును. కంఠమును బిగపట్టును. నురుగుతో గూడిన వాంతిని, అరోచకమును, శ్వాసమును, మూర్ఛను కల్గించును. (ఈచెప్పబడిన స్థావర-జంగమవిషలక్షణములు విషవేగము లన్నిటియందును సామాన్యముగ జెప్పబడినవి.)

స్థావర-జంగమవిషములు ఒకదాని నొకటి శమింపజేయుననుట.

మూ. జఙ్గమం స్యాదధోభాగం ఊర్ధ్వభాగం తు మూలజం,

(జఙ్గమం స్యాదూర్ధ్వభాగం అధోభాగం తు మూలజం,)
తస్మాత్ దంష్ట్రా(దంష్ట్రి)విషంమౌలం హన్తిమౌలం చ దంష్ట్రిజమ్.

వ్యా. జంగమవిషము శరీరమునం దధోభాగమున వ్యాపించును. స్థావరవిషము శరీరమునం దూర్ధ్వభాగమున వ్యాపించును. ఇత్తెరంగున జంగమస్థావరవిషములు పరస్పర విరుద్ధమార్గముల సంచరించుటంజేసి జంగమవిషము స్థావరవిషమును, స్థావరవిషము జంగమ విషమును హరించును.

అష్టవిధవిషవేగములు, వాని ప్రత్యేకలక్షణములు.

మూ. తృణ్మోహద న్తహర్ష ప్రసేకవమథుక్లమాః భవన్త్యాద్యే,
వేగే రసప్రదోషాత్ అసృక్ప్రదోషాద్ద్వితీయే తు. 18
వైవర్ణ్యభ్రమవేపథుమూర్ఛాజృమ్భాఙ్గచిమిచిమాతమకాః(తజ్ఞాః.)
దుష్టపిశితాత్తృతీయే మణ్డలకణ్డూశ్వయథుకోఠాః. 19
వాతాదిజాశ్చతుర్థే దాహచ్ఛర్ద్యఙ్గశూలమూర్ఛాద్యాః,
నీలాదీనాం తమసశ్చ దర్శనం పఞ్చమే వేగే. 20
షష్ఠే హిక్కాభఙ్గః స్కన్ధస్య తు సప్తమేఽష్టమే మరణం,
నృణామ్;

(స్థావరజంగమరూపమైన విషము శరీరమున వాతప్రేరితమై రసాదిధాతువుల నొక్కొకదాని నతిక్రమించుచు ధాత్వంతరమున వ్యాపించుటయే విషవేగమని చెప్పబడును. ఈవిషయమును సుశ్రుతు లిట్లుపదేశించిరి:—"ధాత్వన్తరేషు యాస్సప్త...తత్తు వేగాన్తరం స్మృతమ్" (సు. కల్ప. అ. ౪) అట్టి విషవేగము లీక్రింద వివరింపబడును).

వ్యా. విషము ఎనిమిదివేగములు కల్గియుండునని "అష్టవేగం దశగుణం" అను వాక్యముచే నిర్దేశింపబడినది. అందు మొదటివేగమున రసధాతువుతో వ్యాపించి చెరిచి విషవేగమును జూపును. ఈవేగమున దప్పియు, మూర్ఛయు కల్గును. దంతములు జలదరించును. నోట నీరుగారును. వాంతియగును. బడలిక కల్గును. రెండవవేగమున రక్తము చెడి శరీరము వివర్ణమగును. ఒడలు తిరుగును. శరీరమున కంపము పుట్టును. మూర్ఛ గ్రమ్మును. ఒడలివిరుపులును ఆవలింతలును కల్గును. శరీరమునం దెల్ల చిమచిమయను జిల బుట్టును. కన్నుల చీకటి గ్రమ్మిన ట్లుండును. మూడవవేగమున మాంసమున విషము వ్యాపించి చెరచును. దానంజేసి శరీరముపై పొడలును, జిలయు, వాపును, దద్దురులును కల్గును. నాల్గవవేగమున విషము మేదస్సున వ్యాపించి దానిం జెరచును. దానంజేసి

వాతాదిదోషముల రోగంబులును, తాపంబును, వాంతియు, ఒడలియందు శూలమున గ్రుచ్చినట్లు పోటును, మూర్ఛయు మున్నగు నుపద్రవములుకల్గును. ఐదవవేగమున విషము అస్థులయందు వ్యాపించి వానిం జెరచును. దానివలన కంటికి నీలరక్తాదివర్ణములు కనబడును. మూర్ఛ గ్రమ్మును. ఆరవవేగమున మజ్జయందు వ్యాపించి దానిం జెరిచి ఎక్కిళ్లను కల్గించును. ఏడవవేగమున శుక్రమున విషమువ్యాపించి భుజశిరస్సులను పట్టుసడలించును. ఎనిమిదవ వేగమున సప్తధాతువుల నన్నిటి నతిక్రమించి శరీరమునందెల్ల పూర్తిగ వ్యాపించి మరణము నొందించును. ఈయెనిమిదివిధములైన విషవేగంబులును మనుజ సామాన్యముగ సంభవించును.

ఇచ్చట చతుర్థాదివిషవేగములకు దూష్యములగు మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రములనునవి నిర్దేశింపబడకున్నను వరుసన నూహించుకొనునది. మరియు 'నీలాదీనాం' అను నాదిశబ్దముచేత రక్తాదివర్ణంబులును గ్రహింపబడును. సుశ్రుతమున సప్తకలావ్యాప్తి ననుసరించి సప్తవిషవేగములు నిరూపింపబడినవి. ఇచ్చట సప్తకలాతిక్రమరూపమైన యెనిమిదవవేగమును నిరూపించి అట్టివేగమున మరణము సంభవించునని నిర్దేశింపబడినది. ఈ యెనిమిదవవేగమున విషము సప్తధాతువుల నతిక్రమించి ఐతవిషము హృదయమునను దష్టవిషము దంశమునను జేరి మరణము నొందించును.

పశ్వాదులకు కల్గు విషవేగములు.

మూ. చతుష్పదాం స్యాచ్చతుర్విధః; పక్షిణాం త్రివిధః. 21
సీదత్యాద్యే భ్రమతి చ చతుష్పదో వేపతే తతశ్శూన్యః (శూనః),
మన్దాహారో మ్రియతే శ్వాసేన హి చతుర్థవేగే తు. 22
ధ్యాయతి విహగః ప్రథమే వేగే ప్రభ్రామ్యతి ద్వితీయే తు,
స్రస్తాఙ్గశ్చ తృతీయే విషవేగే యాతి పఞ్చత్వమ్. 23

వ్యా. నాల్గుపాదములు కల పశువులు మృగములు మున్నగు జంతువులకు స్థావరజంగమరూపమగువిషముచే గల్గినవేగములు నాల్గువిధములుగ నుండును. పక్షులకు విషవేగము మూడువిధముల నుండును. (ఈజంతువు కిట్టి విషభేదసంకోచము అవి యల్పసత్వములగుటవలన కల్గినది). అందు చతుష్పాదజంతువులు మొదటివిషవేగమున శరీరము కృశించి గిరగిర దిరుగుచుండును. రెండవవేగమున వడవడ వణంకుచు నొడలెరుంగక యుండును. (లేక శరీరమెల్ల వాచును). మూడవవేగమున నాహారము ముట్టదు. నాల్గవ వేగమున శ్వాసము పుట్టి చచ్చును. మొదటివేగమున పక్షులు చింతతో నున్నట్లు

వ్యా. విషము, లాఘవము, రూక్షము, ఆశు (శీఘ్రకారిగుణము), విశదము, వ్యవాయి (తొలుత శరీరమునందెల్ల నీటియందుంచబడిన తైలబిందువువలె వ్యాపించు స్వభావము), తీక్ష్ణము (గాటుకల్గియుండుట), వికాసి, సూక్ష్మము, ఉష్ణము, స్ఫుటముగ దెలియరానిరసము, అను నీపదిగుణములును కల్గియుండునని యాయుర్వేదవేత్తలచే జెప్పబడినది.

విషగుణముల ప్రత్యేకకృత్యములు.

మూ. రౌక్ష్యాద్వాతమ్, ఔష్ణ్యాత్పిత్తం, సౌక్ష్మ్యాదసృక్ప్రకోపయతి;
కఫమవ్యక్తరసత్వాదన్నరసాంశ్చాఽనువర్తతే శీఘ్రమ్. 25
శీఘ్రం వ్యవాయిభావాత్ ఆశు వ్యాప్నోతి కేవలం దేహమ్,
తీక్ష్ణత్వాన్మర్మఘ్నం; ప్రాణఘ్నం తద్వికాసిత్వాత్. 26
దురుపక్రమం లఘుత్వాత్; వైశద్యాత్ స్యాదసక్తగతిదోషం;
దోషస్థానప్రకృతీః ప్రాప్యాఽన్యతమం హ్యుదీరయతి. 27

వ్యా. విషము రూక్షగుణము కల్గియుండుటచే వాతమును, ఉష్ణగుణమువలన పిత్తమును, సూక్ష్మగుణమువలన రక్తమును ప్రకోపింపజేయును. (రక్తము సూక్ష్మమార్గముల ననుసరించి వ్యాపించు స్వభావము కల్గినది. అట్టి సూక్ష్మగుణము విషమునందు నుండుటం జేసి సూక్ష్మమార్గమున సంచరించు రక్తమునం గలిసి ప్రకోపింపజేయునని భావము). మరియు విషము అవ్యక్తరసమగుటవలన (అవ్యక్తరసమైన జలముతో సమానరూపమగు) కఫమును వృద్ధినందును. అట్టి యవ్యక్తరస మగుటచేతనే యాహారమునందలి మధురాది రసముల నతిశీఘ్రముగ ననువర్తించి యుండును. (అవ్యక్తరసమైన జలము ఆహారమునందలి మధురాదిరసములను గంధాదులను గ్రహించి యన్నమున వ్యాపించి యేకమగువిధముగ విషంబును అవ్యక్తరస మగుటవలన యాహారమునందలి రసాదులతో నేకీభవించి యతి శీఘ్రముగ నన్నమును చెరచును. దానంజేసి భుజింపబడినయన్నమును విషదూషితమై చెడునని భావము. ఇదియే యోగవాహిత్వము). శీఘ్రముగ వ్యాపించుగుణమువలనను వ్యవాయి (జీర్ణము గాకమునుపే శరీరమున వ్యాపించు స్వభావము కలది) యగుటవలనను శరీరమునందెల్ల నతిశీఘ్రముగ వ్యాపించును. తీక్ష్ణగుణమువలన హృదయాదిమర్మస్థానములను చెరచును. (హృదయాది మర్మములు మిగుల సౌమ్యములై మృదుత్వము కల్గియుండును కావున వానికి విరుద్ధమైన తీక్ష్ణగుణము కల్గియుండుటవలన విషము హృదయము కణతలు మున్నగు మర్మస్థలముల వ్యాపించి చెరచునని భావము). వికాసి (సంధిబంధములను శిథిలములుగ జేసి హింసించుస్వభావము కల్గినది) యగుటవలన ప్రాణముల

హింసించును. లఘుత్వము కల్గియుండుటవలన చికిత్స జేయ వలనుపడదు. లఘుత్వమువలన నొకచోటనైన నిల్కడ లేకుండును. అట్టియెడ నౌషధముతో సంబంధము కల్గుట దుస్తరము. కావున నట్టియవస్థయందు చికిత్స కార్యకరణసమర్థము కానేరదని భావము). విశదగుణము కల్గియుండుటవలన దోషముల నంటకయే శరీరమున వ్యాపించును. (జిగురు కల్గిన వస్తువు పిచ్ఛిలము. ఇది వేరొకదానితో నంటికొనును. దీనికి విరుద్ధముగ (జిగురు లేక) నుండునది విశదము. విషము అట్టివిశదగుణము కల్గియుండుటంజేసి దోషదూష్యాదుల నంటకయే వ్యాపించునని భావము). పైజెప్పినరీతిగ వాతాదిదోషములయందు నియతమైన గమనము లేక ఆయాదోషములకు స్థానములైన ఆశయములయందును వాతాదిప్రకృతులను వ్యాపించి దోషములలో నెద్దానినైన ప్రకోపింపజేసి ఆయాదోష లక్షణముల జూపును.

ఇచ్చట విషమునకు సంబంధించి పైజెప్పబడిన రూక్షాదిగుణములు వానివానికి సంబంధించి నియతమైన విరుద్ధవ్యాపారముల మాత్రము చేయునుగాని అనుకూలములగు వ్యాపారముల జేయుటలేదు. ఇది విషముయొక్క స్వభావము. కావుననే విషము రౌక్ష్యాదిగుణములచే వాతాదిదోషముల వృద్ధినొందించునుగాని కఫాదిదోషముల శమించుటలేదు.

మరియు సూక్ష్మాదిగుణలక్షణముల నిట్లెరుంగునది—"దేహస్య సూక్ష్మచ్ఛిద్రేషు విశేద్యత్సూక్ష్మముచ్యతే" శరీరమునందలి మిగుల సూక్ష్మములగు రోమరంధ్రములు మున్నగువానియందు ప్రవేశించి వ్యాపించునది సూక్ష్మము. "పూర్వం వ్యాప్యాఖిలం కాయం తతః పాకం చ గచ్ఛతి, వ్యవాయీ తత్" తొలుత శరీరమునంతెల్ల పూర్తిగ వ్యాపించి కాలానంతరమున జీర్ణమగునది వ్యవాయి. "సన్ధిబన్ధాంస్తు శిథిలాన్ యత్కరోతి వికాసి తత్, విశ్లేష్యౌజశ్చ ధాతుభ్యః" శరీరమునందలి కీళ్లను సడలించి ప్రాణాధారమైన యోజస్సును ధాతువులనుండి విడదీయునది వికాసి. ఇట్టి క్రూరములగు గుణముల గల్గియుండుటవలన విషము ప్రాణహరమగును. మరియు పైజెప్పబడిన లఘ్వాదిగుణములు పదియును జంగమస్థావర విషసామాన్యముగ నుండును. ఈవిషయమునే సుశ్రుతులిట్లు స్ఫుటముగ జెప్పిరి:—"సర్వాణి కుశలైః జ్ఞేయాన్యేతాదిదశభిర్గుణైః, రూక్షముష్ణం స్థావరం జఙ్గమం యచ్చ కృత్రిమం చాపి యద్విషం, సద్యోవ్యాపాదయేత్తత్తు జ్ఞేయం దశగుణాన్వితమ్." (సు. కల్ప. అ. ౨)

వాతస్థానగతవిషలక్షణములు.

మూ. స్యాద్వాతికస్య వాతస్థానే కఫపిత్తలిఙ్గమీషత్తు,
తృణ్మోహారతి (తృణ్మోహాఽరుచి) మూర్ఛాగలగ్రహచ్ఛర్దిఫేనాది.

వ్యా. వాతప్రకృతి కలవానికిని విషము వాతస్థానములగు పక్వాశయముమున్న
స్థానములయందు వ్యాపించినపుడును కఫపిత్తములకు జెప్పిన లక్షణములు స్వల్పముగ
దప్పి, తెలివితప్పుట, అరతి (దేనియందు నిచ్ఛ లేకుండుట), మూర్ఛ, గలగ్రహ
(కుత్తుక బిగబట్టుట), వాంతి, నోట నురుగువెడలుట మున్నగు వాతలక్షణము లధికముగ
కల్గును. (ఇచ్చట "కఫపిత్తలింగమీషత్తు" అని చెప్పుటవలన కఫపిత్తములకు జెప్పిన లక్ష
ములు స్వల్పముగ నుండుననియు, వాతమునకు సంబంధించిన స్థానమును ప్రకృతిని
దప్పి మోహము మున్నగు వాతలక్షణములు మెండుగ నుండుననియు నెరుంగునది. ఇ
రంగుననే తక్కిన కఫపిత్తముల రెండిటికిని యూహించునది).

పిత్తస్థానగతవిషలక్షణములు.

మూ. పిత్తాశయస్థితం పైత్తికస్య కఫవాతయోః విషం తద్వత్,
తృట్కాసజ్వరవమథుక్లమదాహతమోఽతిసారాది.

వ్యా. విషము పిత్తాశయములగు నాభిమున్నగుస్థానముల వ్యాపించినపుడు
పిత్తప్రకృతి కలవానికిని కఫవాతములకు జెప్పినలక్షణములు కొద్దిగను దప్పి, కాస
జ్వరము, వాంతి, బడలిక, తాపము, మూర్ఛ, అతిసారము మున్నగు పిత్తలక్షణము
మెండుగను కల్గును.

కఫస్థానగత విషలక్షణములు.

మూ. కఫదేశగం కఫస్య చ దర్శయేద్వాతపిత్తయోశ్చేషత్,
లిఙ్గం శ్వాసగలగ్రహకణ్డూలాలావమథ్వాది.

వ్యా. విషము కఫస్థానములగు ఆమాశయము మున్నగుప్రదేశములయం
వ్యాపించినను కఫప్రకృతి కలవానికిని వాతపిత్తపిత్తలక్షణములను స్వల్పముగ
శ్వాసము, గలగ్రహము, జిలయు, నోట చొంగవెడలుట, వాంతి మున్నగు కఫలక్షణ
లధికముగను సంభవించును. (ఇచ్చట "కఫస్య చ" అను చకారమువలన కఫప్రకృతికి
యర్థము చేయనగును. మరియు విషము మద్యమును త్రిదోషముల ప్రకోపింపజేయుచు
ఐనను అందు స్థానవిశేషమును ప్రకృతివిశేషమును బట్టి విషము స్థానవిశేషమునకు సం
ధించినదోషలక్షణముల విశేషముగ జూపుననియు, తక్కినదోషములలక్షణముల కొ
జూపుననియు నెరుంగునది.

దూషీవిషలక్షణములు.

మూ. దూషీవిషం తు శోణితదుష్ట్యారుః కిటిభకోఠలిఙ్గం చ,
విషమ్యైకైకం దోషం సన్దూష్య హరత్యసూనేవమ్.

వ్యా. దూషీవిషము రక్తమును జెరిచి బొబ్బలను కిటిమములను (కణుదురీగెలు కుట్టినపుడు గల్గు దద్దురులవంటి దద్దురులను) కోఠములను (మండలాకారములైన పొడలను) కల్గించును. మరియు నీవిషము వాతాదిదోషములలో నొక్కొకదానిని విశేషముగ చెరచుచు, వాతాదులకు వేరువేరుగ "స్యాద్వాతికస్య" అని యుపక్రమించి చెప్పబడిన లక్షణములు కలిగి తుట్టతుదకు ప్రాణముల హరించును.

మరియు దూషీవిషలక్షణము స్థలాంతరమున నిట్లు చెప్పబడినది:—"దూషితం దేశకాలాది దివాస్వప్నై రభీక్ష్ణశః, యస్మాద్దూషయతే ధాతూన్ తస్మాద్దూషీవిషం స్మృతమ్" స్థావరజంగమకృత్రిమభేదములచే మూడు తెరంగులైన విషములలో నెద్దియైన దేశకాలాది వైపరీత్యముచే నైనను, పవలు నిదురించుటచే నైనను దూషితమై శరీరముననే యిమిడియుండి ప్రకుపితమై శరీరమునందలి రసరక్తాదిధాతువులను చెరచునది దూషీవిషమని యర్థము. మరియు దూషీవిషలక్షణము సుశ్రుతమున ఆమాశయాది స్థానభేదమునుబట్టి విశేషలక్షణములు "తేనార్దితో భిన్నపురీషవర్ణః" (సు. కల్ప. అ. ౨) అని యుపక్రమించి వివరింపబడినది. విస్తరభీతిచే నిట ననువదింపబడలేదు.

అసాధ్యవిషలక్షణములు.

మూ. క్షరతి విషతేజసాఽసృక్ తత్తాని నిరుధ్య మారయతి జన్తుం,
పీతం మృతస్య హృది తిష్ఠతి దష్టవిద్ధయోః దంశదేశే స్యాత్. 32

వ్యా. విషము శరీరమున వ్యాపించునపుడు విషమునందలి తేజోభాగముచే శరీరమునుండి స్రవించును. మరియు నావిషము స్రోతోమార్గముల నిరోధించి ప్రాణిని చంపును. మరియు విషపానముచే ప్రాణికి శరీరమునందెల్ల వ్యాపించియున్న విషము చచ్చినపిదప ముహూర్తకాలమునకు హృదయమున జేరును. సర్పాదిజంతువు కరచుటచే గల్గినవిషము చచ్చినపిదప కాటునందే చేరును. విషముచే పూయబడిన బాణము మున్నగు నాయుధముల గ్రుచ్చుటచే జచ్చినజంతువునకు చచ్చినపిదప గాయము తగిలినస్థలమునందే చేరును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—విషము శరీరమున రసాదిధాతుక్రమముగ వ్యాపించుచు నొకధాతువునుండి వేరొకధాతువున వ్యాపించునపుడు ఒక్కొకవిధమైన వేగమును (తనశక్తిని) జూపును. ఇట్లు రస-రక్త-మాంస-మేదః-అస్థి-మజ్జ-శుక్రములను నేడుధాతువులయందును వ్యాపించుచు నేడువిధములైన వేగముల జూపి, తుట్టతుదకు హృదయమున వ్యాపించుచు నెనిమిదవ వేగమును జూప గడంగును. అట్లు హృదయమున వ్యాపించిన వెంటనే తప్పక మృతి నొందును. కావున హృదయమున విషము వ్యాపింపక

మును పే యచ్చోట వ్యాపింపకుండుటకు దగు చికిత్స నరయుటకై యిచ్చట "పీతం మృతస్య...దంశే స్యాత్" అని చెప్పబడినది. మరియు హృదయమున విషము వ్యాపింపక ముందును, వాతప్రాబల్యమున మనుజుడు చచ్చినట్లును కనబడును. అట్టియెడ నసాధ్యలక్షణములు లేనిచో హృదయమునకు విషమును వ్యాపించనీయక తగుచికిత్సా విధానము నాచరించి హృదయమును కాపాడినచో వానిని బ్రతికింప సాధ్యమగును. ఈవిషయము కాశ్యపసంహితయం దిట్లు చెప్పబడినది:—"మృత ఇవ చేన్మర్త్యస్స్యాత్ అసాధ్యలిఙ్గైర్విహీనశ్చ, స జీవయితుం శక్యః కృత్వా చైతన్య హృదయరక్షా చేత్."

మరికొన్ని యసాధ్యవిషలక్షణములు.

మూ॥ నీలౌష్ఠదన్తశైథిల్య కేశపతనాఙ్గభఙ్గవిక్షేపాః,
శిశిరైర్న లోమహర్షః నాఽభిహతే దణ్డరాజీ స్యాత్. 33
క్షతజం క్షతాచ్చ నాయాత్యేతాని భవన్తి మరణలిఙ్గాని,
ఏభ్యోఽన్యథా చికిత్స్యాః తేషాం చోపక్రమాఞ్ఛృణు మే.

వ్యా. విషము వ్యాపించినవానికి పెదవులు నల్లబడుట దంతములు సడలి శిథిలములగుట, వెండ్రుక లూడుట, ఒడలు పగులుట, అవయవముల పలుచెరంగుల విదర్చుట, శిశిరోపచారములచే రోమహర్షము కల్గకుండుట, కట్టెతో బాదినపుడు శరీరముపై వాత యేర్పడకుండుట, పాము మున్నగునవి కరిచిన కాటునుండి రక్తము కారకుండుట, ఈలక్షణములు కల్గినయెడ నట్టివిషబాధితుడు మృతి జెందును. అట్టి యసాధ్యలక్షణములు లేనివారికి చికిత్స జేయందగును. అట్టిచికిత్సావిధానము లీక్రింద వివరింపబడును.

విషహరములగు నిరువదినాల్గు చికిత్సాభేదములు.

మూ॥ మన్త్రాఽరిష్టోత్కర్తననిష్పీడన చూషణాఽగ్నిపరిషేకాః,
అవగాహరక్తమోక్షణవమనవిరేకోపధానాని. 35
హృదయావరణాఽఞ్జననస్య ధూమలేహౌషధప్రశమనాని (ప్రథమనాని,) ప్రతిసారణం ప్రతివిషం సంజ్ఞాసంస్థాపనం లేపః. 36
మృతసఞ్జీవనమేవ చ వింశతిరేతే చతుర్భిరధికాః,
స్యురుపక్రమా, యథా యే యత్ర యోజ్యాః శృణుతథా తాన్.

వ్యా. మంత్రప్రయోగము (1), అరిష్టబంధనము (2), ఉత్కర్తనము (పాము మున్నగునవి కరచినకాటును కత్తిరించుట) (3), నిష్పీడనము (కాటుగలస్థలమున గట్టిగ నలిపి విషమును వెడలించుట) (4), చూషణము (కరచినకాటునుండి గొట్టము మున్నగు

వానిమూలమున విషమును పీల్చుట), (5) కాటున నిప్పుచే కాల్చుట (6), పరిషేకము (నీళ్లలో స్నానముచేయుట) (7), అవగాహనము (జలముచే నిండిన తొట్టి మున్నగు వానిలో మునిగి స్నానముచేయుట) (8), రక్తమోక్షణము (9), వమనము (10), విరేచనము (11), ఉపధానము (విషము తలకెక్కకుండుటకై శిరస్సున నౌషధము నుపయోగించుట) (12), హృదయావరణము (హృదయమును కాపాడుటకైన యౌషధప్రయోగము) (13), అంజనము (14), నస్యము (15) ధూమము నుపయోగించుట (16), లేహములు (17), ఔషధములు (18), శమనము (19), ప్రతిసారణము (కాటున చూర్ణాదుల నునిచి రుద్దుట) (20), ప్రతివిషము (విరుద్ధగుణముగల వేరొండువిషమును ప్రయోగించుట) (21), శరీరమున ప్రజ్ఞ చెడకుండ కాపాడుట, లేక ప్రజ్ఞ దప్పిన మరల ప్రజ్ఞను కల్గించుట (22), లేపములు (23). మృతసంజీవనయోగము (24), అను నివి యన్నియు కలిసి విషచికిత్సితములు ఇరువదినాల్గువిధము లగును. ఈచికిత్సలలో దేనిని యేకాలమున నెట్లుపయోగించునదియు నీక్రింద వివరముగ జెప్పబడును.

ఇచ్చట విషచికిత్సలలో మంత్రరూపమైనది ప్రభావాతిశయముచే ప్రధానమైనది. మంత్రప్రభావాతిశయము సుశ్రుతాచార్యులచే నిట్లుపదేశింపబడెను:— దేవబ్రహ్మర్షిభిః ప్రోక్తాః మన్త్రాః సత్యతపోమయాః, భవన్తి నాన్యథా, క్షిప్రం విషం హన్యుః సుదుస్తరమ్. విషం తేజోమయైః మన్త్రైః సత్యబ్రహ్మతపోమయైః, యథా నివార్యతే క్షిప్రం ప్రయుక్తైర్న తథౌషధైః.'' సు. కల్ప. (అ. ౫. శ్లో. ౭. ౮) దేవర్షులచేతను బ్రహ్మర్షులచేతను ప్రకాశింపజేయబడిన మంత్రములు సత్య-తపస్స్వరూపము లైయుండును. కావున నవి యొకప్పుడును వ్యర్థములుగావు. అట్టి ప్రభావము కలమంత్రములుదుస్సాధమైన విషమునుగూడ అతిశీఘ్రముగహరించును. అట్టి ప్రభావము కల మంత్రప్రయోగమువలన విషము హరించునట్లు ఔషధప్రయోగములు శమింప నేరవు. కావున విషమునకు మంత్రప్రయోగము ప్రధానమనిభావము. మరియు అరిష్టమన పాముకరచినవెంటనే ఆవిషమును వ్యాపింపనీయక నరికట్టువిధానము. ఇయ్యది మంత్రప్రయోగరూపంబును, దారము మున్నగువానిచే రక్షాబంధరూపంబునై రెండువిధముల నుండును. అరిష్టబంధనవిధానమును సుశ్రుతులు ఇట్లు చెప్పిరి:—''సర్పేణ వేవాదితః సర్పైః శాఖాదష్టస్య దేహినః, దంశస్యోపరి బధ్నీయాత్ అరిష్టాశ్చతురఙ్గులే. ప్లోతచర్మాన్తవల్కానాం మృదునాన్యతమేన చ,న గచ్ఛతి విషం దేహం అరిష్టాభిర్నివారితమ్.'' (సు. కల్ప. అ. ౫. శ్లో. ౧-౨) సర్పజాతిలో నేసర్పమైనను కాళ్లుచేతులు మున్నగు శాఖలయందు కరచినను కరచినచోటుకు నాలుగంగుళముల పైభాగమున గుడ్డపేలికతో

సైనను మెత్తనిచెట్టుపట్టనారతో సైనను కరచినవెంటనే కట్టు కట్టవలెను. దీనివలన విషము శరీరమున వ్యాపించక నిలబడును. (ఇదియే అరిష్టబంధము.)

మరియు మంత్రప్రయోగమువలన సర్పవిషము అతిశీఘ్రముగ నివర్తించుచుండు విషయము ఇక్కాలంబునను పామరసాధారణముగ గూడ ననుభవసిద్ధము కావున మంత్రప్రభావవిషయమై యేరికిని సంశయింప నవకాశముండదని నాయభిప్రాయము.

{ దంశవిషచికిత్స, అందు విషమును నిరోధించుటకై యరిష్టబంధ-నిష్పీడనాదిచికిత్సలు. }

మూ. దంశాత్తు విషం దష్టస్యాఽవిసృతం వేణికాం భిషగ్బద్ధ్వా,
నిష్పీడయేద్భృశం దంశముద్ధరేన్మర్మవర్జం వా. 38
తం దంశం వా చూషేత్ ముఖేన యవచూర్ణపాంసుపూర్ణేన,

వ్యా. పాము కరచినప్పుడు కాటునుండి విషము శరీరమున నల్గెడల వ్యాపించకముందుగనే (గుడ్డపేలిక మున్నగువానిచేత) తొలుత (నభిమంత్రించి) కట్టు కట్టవలెను. (దానివలన విషము కాటుననే నిలబడును). పిమ్మట కరచిన కాటును గట్టిగ బిగబట్టి నలిపి విషమును వెడలించవలెను. లేక కాటున కత్తిరించి విడదీసి పారంబుచ్చనగును. మర్మస్థలంబున మాత్రము ఈచెప్పబడినపీడన, ఉద్ధరణములు చేయదగదు. లేక కాటుననుండువిషమును వైద్యుడు నోటియందు యవచూర్ణమును ధూళిని నిండించుకొని నోటితో పీల్చవలెను. (ఇచ్చట నోటికి విషసంస్పర్శము లేకుండుటకై యవలపిండిని ధూళిని నోటనుంచుకొనవలెనని చెప్పబడినది.)

మరియు నిచ్చట ఔషధాదుల నిర్దేశించక యరిష్టబంధనము మాత్రము చెప్పబడినది కావున మంత్రప్రయోగపూర్వకముగ నరిష్టబంధనము చేయవలెనని తెలిసెడి. దీనినే లోకమున 'లింగము' అని చెప్పెదరు. మంత్రపూర్వకమైన యరిష్టబంధనమును సుశ్రుతు లిట్లు నుడివిరి:—"అరిష్టామపి మన్త్రైశ్చ బధ్నీయాన్మన్త్రకోవిదః, సా తు రజ్జ్వాదిభిర్బద్ధా విషప్రతికరీ మతా." (సు. కల్ప. అ. ౫. శ్లో. ౬).

[ఈయరిష్టబంధనము సర్పదష్టునకు శరీరమున చేయకున్నను మంత్రవేత్త భిన్నదేశమున నున్నను కరచినవాని నామగోత్రముల చెప్పి తంత్రీవార్తమూలమున మంత్రవేత్తకు దెలిపినచో వారుండుస్థలముననే యభిమంత్రించి యేదైననొకచెట్టుకు గుడ్డపేలికను కట్టెదరు. వెంటనే విషపీడితుడు సుఖమునొందును. ఇది యీకాలమునను ప్రత్యక్షముగ జూచుచున్నాము. కావున మంత్రప్రభావము అమేయము.]

దంశవిషమున రక్తమోక్షణము.

మూ. ప్రచ్ఛనశృఙ్గజలౌకావ్యధనైస్స్రావ్యం తతో రక్తం. 39
రక్తే విషప్రదుష్టే దుష్యేత్ప్రకృతిః తతస్త్యజేత్ప్రాణాన్,
తస్మాత్ప్రఘర్షణైరసృగవర్తమానం ప్రవర్త్యం స్యాత్. 40

వ్యా. (పాము మున్నగునవి కరచినకాటున శలాకు మున్నగువానిచే కాటుచేసి యైనను, విషము వ్యాపించినసిరలను వేధించి యైనను గొట్టములచేత నందుండి రక్తమును వెడలించవలెను. లేక జలగల కరిపించి యైన రక్తమును స్రవింపజేయవలెను.) శరీరము నందలి రక్తము విషసంబంధమునంజేసి చెడినయెడ శరీరముయొక్కయు ధాతువు మున్నగు వానియొక్కయు స్వభావము చెడును. దానంజేసి ప్రాణంబులును పోవును. కావున రక్తము వెడలకున్నయెడ ప్రఘర్షణముచేనైన (పత్రచూర్ణాదులచే రుద్దుటవలనను) రక్తమును వెడలించవలెను. (ఇది రక్తమోక్షణమను తొమ్మిదవ చికిత్సాభేదము. విషచికిత్స యందు చికిత్సాక్రమము వరుసగ జెప్పియుండలేదు. కావున క్రమచికిత్స నవలంబించక విషప్రాబల్యమునుబట్టి సమయోచితచికిత్సను జేయదగునని యెరుంగునది.)

సర్పవిషమునకు ప్రతిసారణచికిత్స, శీతప్రసేకము.

మూ. త్రికటుగృహధూమరజనీపఞ్చలవణరోచనాః (చోరకాః) సవార్తాకాః, ఘర్షణమతిప్రవృత్తే వటాదిభిశ్శీతలైర్లేపః. 41
రక్తం హి విషాధానం వాయురివాగ్నేః ప్రదేహసేకైస్తత్,
శీతైః స్కన్దతి తస్మిన్ స్కన్నే వ్యపయాతి విషవేగః. 42
విషవేగాన్మదమూర్ఛావిషాదహృదయద్రవాః ప్రవర్తన్తే,
శీతైర్నివర్తయేత్తాన్ వీజ్యశ్చాలలోమహర్షాత్స్యాత్. 43

వ్యా. త్రికటుకములు, కరిదూపము, పసుపు, పంచలవణములు, గోరోచనము, వంగ, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి పాము మొదలగునవి కరచిన కాటుపై నునిచి రుద్దవలెను. దీనివలన రక్తము వెడలి విషము నివర్తించును. (ఇది ప్రతిసారరూపమయిన ఇరువదియవ చికిత్సాభేదము.) మరియు విషము రక్తముతో కలసి శరీరమునందెల్ల తీవ్రముగ వ్యాపింపనున్నయెడ మఱ్ఱిపట్ట మున్నగు శీతలద్రవ్యములచే పట్టువేయవలయును.

శరీరమునందలి రక్తము గాలి యగ్నిని వ్యాపింపజేయువిధముగ విషమును శరీరమునందెల్ల తీవ్రముగ వ్యాపింపజేయును. విషమునకు సాయపడు రక్తము ప్రలేపనము

చల్లనినీళ్లచే సేచనము, మున్నగు శీతోపచారములచేత గట్టబడి కదలకుండును. అయ్యది కదలకున్నప్పుడు విషంబును శరీరమున వ్యాపింపనేరదు. (కావున పైజెప్పిన ప్రలేపాదుల చేయవలయునని యర్థము.) విషవేగమువలన మదము, మూర్ఛ, మనస్సు, క్లేశము, హృదయద్రవంబును (హృదయమున బాధ) కలుగు. అట్టియెడ శీతోపచారములచేత పైజెప్పిన యుపద్రవములను గల్గనియ్యక నివర్తింపదగును. మరియు రోమహర్షము కల్గునంతవరకు వీవనలచే గాలి సోకునట్లు విసరవలయును.

ఇచ్చట "ప్రఘర్షణ" మన ప్రతిసారణమని యర్థము. ప్రతిసారణవిధానము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"లవణైః కటుచూర్ణైశ్చ ఘృష్యతే యద్వ్రిణం బుధైః, ప్రతిసారః తతః ప్రోక్తః" చూర్ణాదులచే కాటు మున్నగు వ్రణములపై రుద్దుట ప్రతిసారణమని యర్థము. మరియు సర్వవిషహారములలో రక్తమోక్షణము ముఖ్యమని సుశ్రుతాచార్యు లిట్లు చెప్పెను:—"సమన్తతత్సిరాదంశాత్ విధ్యేత్తు కుశలో భిషక్, శాఖాగ్రే వా లలాటేవా వేధ్యాస్తా విసృతే విషే, రక్తే నిర్హ్రియమాణే తు కృత్స్నం నిర్హ్రియతే విషమ్, తస్మాత్ విస్రావయేద్రక్తం సా హ్యస్య పరమా క్రియా." (సు.కల్ప.అ.౫) విషము శరీరమునందెల్ల వ్యాపించియున్నతరి, కాటునకు నల్గెడల వ్యాపించియున్నపుడు రక్తవాహినులగు సిరలను వేధించవలయును. లేక కాళ్లు చేతులు మున్నగు శాఖలయొక్క అగ్రభాగమునందైనను, నుదుటియందైనను సిరలను వేధించి (గ్రుచ్చి) రక్తమును స్రవింపచేయవలయును. రక్తము స్రవించినయెడల దాని సాహాయ్యమున వ్యాపించువిషమంతయు నారక్తముతోగూడ నిశ్శేషముగ వెడలిపోవును. కావున విషము శరీరమున తీవ్రముగ వ్యాపించి యున్నపుడు రక్తమోక్షణమే యుక్తమయిన చికిత్స యని భావము.

ఛేదనాదిచికిత్సలచే విషము నివర్తించువిధము.

మూ. తరురివ మూలచ్ఛేదాద్దంశచ్ఛేదాన్న వృద్ధిమేతి విషం,
ఆచూషణమానయనం, జలస్య సేతుర్యథా తథాఽరిష్టాః. 44
త్వఙ్మాంసగతం దాహో దహతి విషం, స్రావణం హరతి రక్తాత్.
పీతం వమనైస్సద్యో హరేద్విరేకైః;

వ్యా. పాము కరిచిన వెంటనే కాటున చ్ఛేదించి విడదీసినయెడ (వృక్షము వ్రేళ్లను ఛేదించినప్పుడు మొదలంట నెండువిధముగ) విషము వ్యాపింపకయే నిశ్శేషమగును. మరియు విషమును నోటితో పీల్చినయెడ విషమంతయు బైటవెడలును. పైజెప్పిన మంత్రపూర్వకముగ నరిష్టబంధనము చేసినయెడ విషము శరీరమున వ్యాపించక

(పారుచుండు జలము అడ్డముగ కట్ట కట్టుటచే నిలబడు భంగి) కట్టుబడి కాటుననే హరించును. నిప్పుచే కాటున కాల్చినయెడ చర్మమునను మాంసమునను చేరిన విషమును దహించి నిశ్శేషముగ జేయును. రక్తమును (సిరావ్యధనముచే) వెడలించినయెడ రక్తమున చేరియుండు విషమును హరించును. మరియు విషమును పానము జేసినయెడ అట్టి విషమును తొలుతనే వమనవిరేచనములచే వెడలించవలెను.

విషమునకు ద్వితీయవేగమునందు చేయదగిన చికిత్స.

మూ. ద్వితీయే తు. 45

ఆదౌ హృదయం రక్ష్యం తస్యావరణం పిబేద్యథాలాభం,
మధుసర్పిర్మజ్జపయో (మజ్జానం) గైరికమథ గోమయరసం వా. 46
ఇక్షుం సుపక్వమథ వా (దక్షం సపక్షమథ వా) కాకం నిష్పీడ్య
తద్రసంవరణం, ఛాగాదీనాం వాఽసృక్ భస్మమృదం వా పిబేదాశు.

వ్యా. విషముయొక్క రెండవవేగమున చికిత్సల కన్నిటికి ముందుగ హృదయమును కాపాడవలెను. హృదయమున విషముచే బాధ కల్గకుండుటకై యీ క్రింద చెప్పబడు హృదయావరణౌషధయోగములలో దొరికిన యౌషధము నెద్దానినైన త్రాగవలెను:— తేనె, నెయ్యి, మజ్జ (మూలగ), ఆవుపాలు, గైరికము (కావిరాయి), వీని నొకటిగ జేర్చి యైనను, ఆవుపేడరసమునైనను, పక్వము చేయబడిన చెరకురసముతో నైనను, కాకిని కాల్చి దానిమాంసరసమును పిండి దానితోనైనను, మేకపోతు మున్నగువాని రక్తముతోనైనను, నల్లనిపుట్టమట్టిని బూడిదెను కలిపి త్రాగింపవలెను. (ఇది హృదయమునకు బలము నిచ్చి కాపాడు ఔషధయోగములు. ఈవిషయమును సుశ్రుతు లిట్లు చెప్పిరి:— "పాయయేతాఽగదాంస్తాంస్తాన్ క్షీరక్షౌద్రఘృతాదిభిః, తదలాభే హితా వా స్యాత్ కృష్ణా వల్మీకమృత్తికా." (సు. కల్ప. అ. ౫) ఈవాక్యముచేత విషహరములగు నౌషధములను క్షీరాదిద్రవములలో కలిపి త్రాగవలెననియు, ఔషధములు లేనియెడ నల్లని పుట్టమట్టిని కలిపి త్రాగవలెననియు తెలిసెడి.)

విషముయొక్క తృతీయాదివేగములకు చికిత్స.

మూ. క్షారోఽగదస్తృతీయే శోఫహరైర్లేఖనైః (శోథహరైశ్ఛర్దనం)
సమధ్వమ్బు, గోమయరసశ్చతుర్థే వేగే సకపిత్థమధుసర్పిః. 48
కాకాణ్డశిరీషాభ్యాం స్వరసేనాశ్చ్యోతనాఞ్జనే నస్యం,

స్యాత్ పఞ్చమేఽథ షష్ఠే సంజ్ఞాయాః స్థాపనం కార్యమ్. 49
గోపిత్తయుతా రజనీ మఞ్జిష్ఠామరిచపిప్పలీపానం,
విషపానం దష్టానాం, విషపీతే దంశనం చాన్తే. 50

వ్యా. విషముయొక్క మూడవవేగమున క్రింద జెప్పబడు క్షారాగదము నుప యోగింపనగును. శోఫమును హరించునవియు వమనకరంబులును నగు నౌషధములతో కొంచెము తేనెను కలిపి త్రాగించి వమనమును చేయించవలెను. నాల్గవవేగమున ఆవుపేడ రసమున వెలగపండురసమును తేనెను నేతిని కలిపి త్రాగించవలెను. ఐదవవేగమున కాకాండమను శింబీధాన్యవిశేషమును దిరిసెనపుగింజలను జేర్చి స్వరసము జేసి యాస్వర సముచేత ఆశ్చ్యోతనమును అంజనమును నస్యమును చేయనగును. ఆరవవేగమున గోరో చనమును పసుపును చేర్చి స్వరసము చేసి శరీరముపై ప్రజ్ఞ దప్పకుండుటకై యాశ్చ్యో తనమును అంజనము నస్యమును చేయవలెను. మరియు మంజిష్ఠి, మిరియాలు, పిప్పళ్లు, ఈమూడింటిని స్వరసముచేసి త్రాగించవలెను. (ఐదు-ఆరు వేగములయందు ప్రజ్ఞ తప్పి మైకము గ్రమ్మును కావున నారెండువేగములయందును కాకాండశిరీషస్వరము మున్నగు వానిచే నాశ్చ్యోతన-అంజన-నస్యముల చేసియు, మంజిష్ఠాదిస్వరసమును త్రాగించియు చికిత్స జేసినయెడ మైకము గ్రమ్మదని భావము. ఇది సంజ్ఞాస్థాపనరూపమైన యిరువది రెండవచికిత్స.)

మరియు విషము కడపటి ధాతువున వ్యాపించుటచే కల్గిన యేడవవేగమున పాము కరచినవానికి (స్థావరరూపమైన) విషమును త్రాగించవలెను. విషమును త్రాగిన వానికి సప్తమవేగమున పామును కరిపించవలెను. (ఇది ప్రతివిషప్రయోగరూపమైన యిరువదియొకటవ చికిత్స. ఈచికిత్సనే "జఙ్గమం స్యాదధోభాగం ఊర్ధ్వభాగం తు మూలజమ్, తస్మాద్దంష్ట్రావిషం మూలం, హన్తి మూలం చ దంష్ట్రజమ్." (శ్లో. ౧౭) అను వాక్యముచే సహేతుకముగ జెప్పిరి. మరియు విషము ఇంకొకవిషముతో సమానగుణవీర్య ముగ నున్నను స్థావరవిషము జంగమవిషమును హరించుటయు, జంగమవిషము స్థావరవిష మును హరించుటయు విషనిష్ఠప్రభావముచే సంభవించునని యెరుంగునది. ఈవిషయ మును సుశ్రుతాచార్యులు "విషం విషఘ్నముక్తం యత్ ప్రభావస్తత్ర కారణమ్," అనువాక్యముచే స్ఫుటముగ దెలిపిరి.)

ఇచ్చట ఆశ్చ్యోతనమన—కషాయము, తేనె, ఆసవము, స్నేహద్రవ్యములు మున్నగుద్రవములను కన్నుల దెరచి కంటినడుమ మూడంగుళములయెత్తునుండి బొట్టుగ విడుచుట యని యెరుంగునది. ఈవిషయము తంత్రాంతరమున నిట్లున్నది—"ఉన్మీలి

తేఽక్షిణి దృష్ట్యర్థే బిన్దుభిః ద్వ్యఙ్గుళాద్ధితమ్, క్వాథక్షౌద్రాసవస్నేహబిన్దూనాం యత్తు పాతనమ్. యద్వ్యఙ్గుళోఽస్మితే నేత్రే ప్రోక్తమాశ్చ్యోతనం హి తత్." (పరిభాష).
క్షారాగదము—"తరుణపలాశక్షారం......సముపయుక్తాః" (శ్లో. ౧౦౧-౧౦౪) అనువాక్యముచే క్రింద చెప్పబడును.

విషముయొక్క యెనిమిదవ వేగమున మృతసంజీవనయోగములు.

మూ. శిఖిపిత్తార్థయుతం స్యాత్ పలాశబీజమగదో మృతేషు వరః,
వార్తాకుఫాణితాఽగారధూమగోపిత్తనిమ్బం వా. 51
గోపిత్తయుతైర్గులికాః సురసాగ్రన్థిద్విరజనీమధుకుష్ఠైః,
(సురసోగ్రాద్విరజనీమధుకుష్ఠైః.)
శస్తాఽమృతేన తుల్యా శిరీషపుష్పకాకాణ్డకరసైర్వా. 52
కాకాణ్డసురసగవాక్షీపునర్నవావాయసీశిరీషఫలైః,
ఉద్బన్ధనవిషజలమృతే లేపౌషధినస్యపానాని. 53
(లేపాఞ్జననస్యపానాని.)

వ్యా. (విషము పైజెప్పినరీతిగ రసాదిసప్త ధాతువులయందును వరుసగ నొక్కొక ధాతువునందు వ్యాపించుచు నొక్కొకవేగమును జూపును. ఈయేడువిధములగు వేగములకు వరుసగ చికిత్స పైగ్రంథముచే జెప్పబడినది. అష్టమవేగమున విషము స్థావరమైనచో హృదయమునందును, జంగమమైనచో కాటునందును జేరి తుదకు మరణము నొందించును. (ఈవిషయము "అష్టమే మరణమ్" (శ్లో. ౨౦) అని చెప్పబడినది) అట్టి విషవేగమున జేయదగిన మృతసంజీవన (చచ్చినవాని బ్రతికించు) ఔషధయోగములీక్రింద చెప్పబడును.)

ఎనిమిదవ విషవేగమున మృతునిబోలె చేష్టల దక్కియుండునపుడు నెమలిపిత్తము నొకభాగమును, దానికి సగపాలు మోదుగవిత్తనమును కలిపినూరి యుపయోగించవలెను. మరియు వంగవిత్తనములు, అర్ధపాకముగ కాచబడినచెరకురసము, కరిదూపము, గోరోచనము, వేపపట్ట, వీనిని జేర్చి నూరి గుళికలు చేసి యుపయోగింపనగును. లేక గోరోచనము, తులసి, మోడి, పసుపు, మ్రానిపసుపు, చెంగల్వకోష్టు, వీనిని గోపిత్త (గోరోచన) రసముతోనైనను, దిరిసెనపుపువ్వులరసముచేనైనను పెద్దవేప (లేక కాకిదొండ) రసముచేనైనను, నూరి మాత్రలుచేసి యుపయోగించవలెను. లేక కాకిదొండ; తులసి,

పెద్దపాపర (చేదుపుచ్చ), గలిజేరు, కాచియాకు, దిరిసెనపువిత్తనము వీనిని సమభాగములుగ గూర్చియైన నుపయోగించవలెను. పైజెప్పిన యోగములను ఉద్బంధనము (ఉరి వేసికొనుట) చేనైనను, విషము చేనైనను, జలముచేనైనను బాధపడిచచ్చుటకు సిద్ధముగ నున్నపుడు (అట్టివారికి ప్రాణాంతపరిస్థితియందు) లేపములకును, శిరస్సున కాటుచేసి దాని మూలమున నుపయోగించుటకును, నస్యమునకును, (అంజనమునకును) పానమునకును సమయోచితముగ నుపయోగింపవగును. ఇవి యమృతమును బోలె ప్రాణదాయకముగ నుండును. (ఇది మృతసంజీవనమను నిరువదినాల్గవ చికిత్స).

ఇచ్చట 'ఉపధి' యన నుపధానము. ఇయ్యది చికిత్సాపరిగణనమున "మన్త్రారిష్ట ......విశేషోపధానాని" (శ్లో. 3౫) అని పదిరెండవ చికిత్సగ చెప్పబడినది. శిరస్సున కాకపాదమువలె శస్త్రముచే చీల్చి యౌషధమునిడుటయే యుపధి, ఉపధానమనబడును. ఈవిధానమును సుశ్రుతు లిట్లు చెప్పిరి:—"తీక్ష్ణశస్త్రేణ మూర్ధని. కుర్యాత్కాకపదం చర్మ సాసృగ్వా పిశితం క్షిపేత్." (సు. కల్ప. అ. ౫.) మరియు తంత్రాంతరమునను "బ్రహ్మద్వారవికీర్ణలోహితలవే గుఞ్జైకమాత్రం దదేత్" అని యీవిధానము చెప్పబడినది. [ఈనవనాగరకకాలమున నాంగ్లేయచికిత్సావిధానమునను అతిప్రాచీనమగు నీపద్ధతి నవలంబించి శలాకములు మున్నగుసాధనముల మూలమున నౌషధమును రక్తమున ప్రవేశింపజేసి చికిత్సజేసెదరు. దీనిని "ఇన్‌జక్షన్" అని చెప్పెదరు. ఈవిధానము స్మృతి తప్పి ఔషధప్రయోగమునకు అవకాశము లేక కుట్టాపిరితో నుండుపరిస్థితియందు ఔషధప్రయోగమునకు చాల సులభోపాయము.)

విషహరమృతసంజీవనయోగము.

మూ. స్పృక్కాప్లవస్థౌణేయకాంతీశైలేయరోచనాతగరం,
ధ్యామకకుఙ్కుమమాంసీసురసాఽగ్రేలాలకుష్ఠఘ్నమ్. 54
బృహతీ శిరీషపుష్పం శ్రీవేష్టకపద్మచారటివిశాలాః,
సురదారుపద్మకేసరసావరకమనశ్శిలాకౌన్త్యః. 55
జాత్యర్కపుష్పరసరజనీద్వయహిఙ్గుపిప్పలీలాక్షాః,
జలముద్గపర్ణిచన్దనమధుకమదనసిన్ధువారాశ్చ. 56
శమ్యాకలోధ్రమయూరకగన్ధఫలానాకులీవిడఙ్గాశ్చ,
పుష్యే సంహృత్య సమం పిష్ట్వా గులికాః విధేయాస్స్యుః 57
సర్వవిషఘ్నో జయకృత్ విషమృతసఞ్జీవనో జ్వరనిహన్తా,
ప్రేమువిలేపనధారణధూమగ్రహణైః గృహస్థశ్చ. 58

భూతవిషజన్త్వలక్ష్మీకార్మణమన్త్రాగ్న్యశన్యరీన్ హన్యాత్,
దుస్స్వప్నస్త్రీదోషానకాలమరణామ్బుచౌరభయమ్. 59
ధనధాన్యకార్యసిద్ధిః శ్రీపుష్ట్యాయుర్వివర్ధనో ధన్యః,
మృతసఞ్జీవన ఏషః ప్రాగమృతాత్ బ్రహ్మణా విహితః. 60
(ఇతి మృతసఞ్జీవనోఽగదః)

వ్యా. స్పృక్క-యను గంధద్రవ్యము, నాగముస్తలు, స్థౌణేయకమను గంధద్రవ్యము (మాచిపత్రి, పచ్చాకు), కాంక్షి (సౌరాష్ట్రమృత్తిక), రాతిపువ్వు, గోరోచనము, గ్రంథితగరము, కామంచిగడ్డి, కుంకుమపువ్వు, జటామాంసి, తులసిదళములు, ఏలకులు, హారిదళము, చంద్రచేవ, ములక, దిరిసెనపువ్వులు. శ్రీవేష్టము (దేవదారు బంకతో చేయబడిన ధూపద్రవ్యము), పద్మకము (పద్మకాష్ఠము), చారటి (కాశ్మీరదేశపు తామర), ఏటిపుచ్చకాయ, దేవదారుచెక్క- తామరపువ్వులలోని కేసరములు, తెల్ల లొద్దుగు, మణిశిల, రేణుకలు, జాజిపువ్వులు, జిల్లేడుపువ్వులు, (ఈరెండు పుష్పముల రసము), పసుపు, మ్రానిపసుపు, ఇంగువ, పిప్పళ్లు, లక్క-, కురువేరు, అడవిపెసర, శ్రీగంధము, అతిమధురము, మ్రంగకాయ, వావిలి, రేలజిగురు, లొద్దుక, ఉత్తరేణి, ప్రేంకణము, సన్నరాష్ట్రము, వాయువిడంగములు, వీని నన్నిటిని పుష్యనక్షత్రమునాడు సమభాగములుగ గ్రహించి యన్నిటి నొకటిగ గూర్చి నూరి గుళికలుగ జేయవలెను. ఇది మృతసంజీవనగుటిక లనబడును.

ఈగుటికల నుపయోగించినయెడ విషముల నన్నింటిని హరించును. జయమును కల్గించును. విషముచే జచ్చినవారిని బ్రతికించును. జ్వరముల హరించును. దీనిని ఆఘ్రాణించుటకును, శరీరముపై బూయుటకును, శరీరమున ధరించుటకును, ధూమమును గ్రహించుటకును, ఇంటిలో నుంచుటకును ఉపయోగింపనగును. అట్టియుపయోగమువలన భూతంబులును, విషజంతువులును, అలక్ష్మియు, కార్మణంబును (ఇతరుల కాపత్తు కల్గుటకై చేయబడు మంత్రప్రయోగము) అభిచారికమంత్రప్రయోగాదిభయంబును, అగ్నిభయంబును, అశని (పిడుగు) భయంబును, దుస్స్వప్నదోషంబును, స్త్రీలచే ప్రయోగింపబడు గరవిషమున గల్గిన దోషంబులును, అకాలమరణంబును, నీటిభయంబును, చోరభయంబును, వీని నన్నిటిని హరించును. ధనధాన్యసమృద్ధి కల్గి, సంపత్తును ఆయువును, శరీరపుష్టియు నానాట వృద్ధినొందియుండును. ఈమృతవనయోగము అమృతము ప్రాదుర్భవించుటకుమునుపు (అట్టియమృతమువలన కల్గు సుగుణముల నొందుటకై) బ్రహ్మచే

నిర్ణయింపబడినది. (ఇట్లు చెప్పుటచేత నియ్యది యమృతమును బోలె లోకోత్తరగుణముల కల్గియుండునని భావము.)

విషమున దోషహరచికిత్స.

మూ. మంత్రైర్థమనీబన్ధోఽపమార్జనం కార్యమాత్మరక్షా చ,
దోషస్య విషం యస్య స్థానే స్యాత్తం జయేత్పూర్వమ్ 61

వ్యా. పాము మున్నగు విషజంతువులు కరిచినవెంటనే పట్టుగుడ్డపేలిక మున్నగు హానిని మంత్రములచే నభిమంత్రించి (పైజెప్పిన యరిష్టబంధనవిధిప్రకారము) కాటునకు పైభాగమున ధమనులను బిగియకట్టవలెను. ఇది అపమార్జనము (విషమును ధమనులనుండి పైకి వ్యాపింపనీయక యనులోమముగ హరింపజేయుపద్ధతి) దీనిని మంత్రములచేతనే చేయవలెను. అట్టిమంత్రములచేతనే భూతాద్యావేశము లేకుండునట్లు ఆత్మరక్షయు చేయదగును. పిమ్మట విషము ఏదోషముయొక్క స్థానమున జేరునో ఆస్థానమునకు సంబంధించిన దోషమును శమింపచేయనగును.

వాతాదిస్థానగతవిషచికిత్స.

మూ వాతస్థానే స్వేదో దధ్నా నతకుష్ఠకల్కపానం చ,
ఘృతమధుపయోఽమ్బుపానాఽవగాహసేకాశ్చ పిత్తస్థే. 62
క్షారోఽగదః కఫస్థానగతే స్వేదస్తథా సిరావ్యధనం,

వ్యా. విషము వాతమునకు స్థానములగు పక్వాశయాది స్థానముల జేరినయెడ విధ్యుక్తప్రకారము స్వేదనము చేయనగును. గంధితగరమును చెంగల్వకోష్టును కల్కము జేసి పెరుగులో కలిపి త్రాగించవలెను. విషము పిత్తస్థానమున జేరినయెడ ఘృతమును తేనెను జలమును త్రాగించవలెను. అవగాహనమును పరిషేకమును చేయనగును. కఫస్థానమున జేరినయెడ క్రింద "తరుణపలాశక్షారం" అని యుపక్రమించి చెప్పబడు క్షారాగదము నుపయోగించి స్వేదవిధియు సిరావ్యధనంబును చేయనగును.

స్వేదాధ్యాయమున "కషాయమద్యనిత్యానాం...విషమద్యవికారిణామ్,......న స్వేదమవతారయేత్" (సూ. అ. ౧౪ శ్లో. ౧౬-౧౭) అనువాక్యముచేత విషమున స్వేదవిధి నిషిద్ధము. అయినను అవస్థావిశేషమునుబట్టి యిచ్చట విశేషవిధిగ జెప్పబడినదని యెరుంగునది. మరియు నిరువదినాల్గు విషచికిత్సాభేదములలో స్వేదవిధి ప్రత్యేకముగ పరిగణనము చేయకున్నను అగ్నికర్మభేదముచేతనే సంగ్రహింపబడినదని యెరుంగునది. ఇత్తెరంగుననే ఉపశమనశబ్దముచేత పేయ మున్నగు భోజనాదివిధియు సంగ్రహింపబడినది కావున పరిగణనము చేయకుండుట ప్రత్యవాయకరము కాదు.

—● రక్తగతదూషీవిషచికిత్స. ●—

మూ. దూషీవిషేఽథ ర క్తస్థితే సిరాకర్మ పఞ్చవిధమ్. 63
భేషజమేవం కల్ప్యం భిషగ్విదాఽఽలక్ష్య సర్వదా సర్వం,
స్థానం జయేద్ధి పూర్వం స్థానస్థస్యాఽవిరుద్ధం చ. 64

వ్యా. దూషీవిషము రక్తమున జేరినపుడు సిరావ్యధనంబును, వమన-విరేచనాది పంచవిధశోధనకర్మంబులును చేయదగును. వైద్యవేత్తయగు పండితుడు ఎల్లెడలను దోష స్థానముల చక్కగ గమనించి దోషస్థానానుగుణముగ నౌషధమును ఆయాదోషస్థానముగ జేరినవిషమునకు విరోధము కల్గనీయక కల్పించి, ఆయాస్థానమునకు సంబంధించిన దోషమును తొలుత హరింపజేయవలెను.

—● విషహరమగు ఉపధానమను చికిత్స. ●—

మూ. విషదూషితవిషమార్గః స్రోతస్సంరోధరుద్ధవాయుస్తు,
మృత ఇవ శ్వసేన్మర్త్యః స్యాదసాధ్యలిఙ్గైర్విహీనశ్చ. 65
చర్మకషాయాః కల్కం బిల్వసమం మూర్ధ్ని కాకపదమస్య,
కృత్వా దద్యాత్కటభీకటుకట్ఫలప్రధమనం చ. 66
ఛాగం గవ్యం మాహిషం వా మాంసం కౌక్కుటమేవ వా,
దద్యాత్కాకపదే తస్మిన్ తతస్సఙ్క్రమతే విషమ్. 67
(ఛాగగవ్యమాహిషావికకౌక్కుటాబ్జమాంసాని,
దద్యాత్కాకపదోపరి మర్త్యే విషేణైవ చ సహసా.)

వ్యా. కఫమార్గములు విషముచే చెడి దానంజేసి స్రోతోమార్గములయందు వాతమును సంచరించనీయక యడ్డుపరిచినయెడ మనుజుడు చచ్చినవానివలె శ్వాసమును విడచుచు పెదిమెలు నల్లబడుట మున్నగు (ముందు చెప్పబడిన) నసాధ్యలక్షణములు లేకుండినచో, వానియొక్క శిరస్సున కాకిపాదమువంటి యాకారముగ కాటుబెట్టి పుండుచేసి, అందు సంబరేణుకల్కము నొకపలము నునిచి, మెరపుతీగె (మాల్కంగిని), త్రికటుకములు, కాయఫలము, వీనిని చూర్ణముచేసి ప్రథమమున నస్యమును చేయవలెను. (ఈచికిత్సచే మైకము నివర్తించును).

పిమ్మట రక్తము కారుచుండు మేకపోతుమాంసమునైనను, జింకమాంసమునైనను, ఎద్దుమాంసమునైనను, ఎనుబోతుమాంసమునైనను, కోడిమాంసమునైనను, శిరమునందలి

కాకపదాకారమైన వ్రణమున బెట్టినచో శరీరమునందు వ్యాపించిన విషము ఆమాంస మున సంక్రమించును. (ఇది ఉపధానమను పదిరెండవ చికిత్సాభేదము.) ఈచికిత్సను సుశ్రుతు లిట్లు చెప్పిరి:—"తీక్ష్ణశస్త్రేణ మూర్ధ్ని చ, కుర్యాత్కాకపదం చర్మ సాసృగ్వా పిశితం క్షిపేత్" (సు. కల్ప. అ. ౫).

ఇచ్చట ప్రధమనమన నస్యభేదము. దీనిలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడి నది:—"షడఙ్గులౌద్వివక్త్రాయా నాడీచూర్ణం తయా ధమేత్, తీక్ష్ణం కోలమితం వక్త్రవాతైః ప్రధమనం హి తత్" ఆరంగుళములనిడుపును రెండుప్రక్కల నిడుపుగ రంధ్రము కల బొంగువెదురు మున్నగు గొట్టమున తీక్ష్ణమగు నౌషధచూర్ణము నర్ధకర్షప్రమాణము నునిచి నోటితో నూది నాసారంధ్రములలో నెక్కించుట ప్రధమననస్యమని యర్థము.

విషమునం దవస్థాభేదముచే నస్యవిధి.

మూ. నాసాక్షికర్ణజిహ్వాకణ్ఠనిరోధేషు కర్మ నస్తస్స్యాత్,
వార్తాకుబీజపూరజ్యోతిష్మత్యాదిభిః పిష్టైః 68

వ్యా. నాసారంధ్రంబులును, కన్నులును, చెవులును, నాలుకయు, కంఠంబును నిరోధింపబడి స్తంభించి యున్నయెడ వాకుడువిత్తులు, మాదీఫలములచెక్కలు, జ్యోతిష్మతి (మాల్కంగిని), మున్నగు నస్యద్రవ్యములను చూర్ణముచేసి నస్యమును చేయవలెను.

ఇచ్చట మద్విరేచనశతాశ్రితీయాధ్యాయమున "జ్యోతిష్మతి" క్షవక...ఇతి దశేమాని శిరోవిరేచనోపగమాని భవన్తి" (సూ. అ. ౪) అను వాక్యముచే జెప్పబడిన శిరోవిరేచనగణమును గ్రహించునది.

దేవదార్వాద్యంజనము.

మూ. అఞ్జనమక్ష్ణ్యుపరోధే కర్తవ్యం బస్తమూత్రపిష్టైస్తు,
దారువ్యోషహరిద్రాకరవీరకరఞ్జనిమ్బసురసైస్తు. 69

వ్యా. కన్నులు కానరాకున్నయెడ దేవదారుచెక్క, త్రికటుకములు, పసుపు, గన్నేరు, కానుగ, వేము, తులసి వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి గొఱ్ఱెలమూత్రమున నూరి కన్నులలో కలికముచేయవలెను. (ఈయంజనముచేత స్మృతి తప్పియున్న వానికి ప్రజ్ఞ కలుగును).

విషమునకు గంధహస్తియను నగదౌషధము.

మూ. శ్వేతా వచాఽశ్వగన్ధాహిఙ్గ్వమృతాకుష్ఠసైన్ధవే లశునం,
సర్షపకపిత్థమధ్యం టుంటుకమూల కరఞ్జబీజాని. 70

వ్యోషం శిరీషపుష్పం ద్విరజన్యౌ వంశలోచనఞ్చ సమం,
పిష్ట్వాజస్య మూత్రేణ గోఽశ్వపిత్తేన సప్తాహమ్. 71
వ్యత్యాసభావితోఽయం నిహన్తి శిరసిస్థితం విషం క్షిప్రం,

వ్యా. జ్యోతిష్మతి (ఎక్కుడుతీగ) వస, పెన్నేరుగడ్డ, ఇంగువ, తిప్పతీగ, చెంగల్వకోష్టు, సైంధవలవణము, వెల్లుల్లి, ఆవాలు, వెలగకాయలోనిగుంజు, పెద్దమానిచెక్క, కానుగవిత్తులు, త్రికటుకములు, దిరిసెనముపువ్వులు, పసుపు, మ్రానిపసుపు, వెదురుప్పు వీని నన్నిటిని సమభాగములుగ చేర్చి మేకపంచితము చేర్చి నూరి యాపిష్టము నొకదినమున గోరోచనరసమునందును, మరుసటిదినము గుఱ్ఱపుపిత్తరసమునందును భావనచేయునది. ఇత్తెరంగున గోరోచనమునందును, అశ్వపిత్తమునందును, మార్చిమార్చి భావనచేయుచు నేడుదినములవరకు భావన చేయవలయును. ఈయౌషధము కండ్లకు కలికము వేసిన తలకెక్కియుండు విషమును నతిశీఘ్రముగ హరించును. (ఈయౌషధమును మాత్రలుగ సిద్ధముచేయనగును).

గంధహస్తిచే నివర్తించు రోగములు.

మూ. సర్వజ్వరభూతగ్రహవిషూచికాజీర్ణమూర్ఛార్తీః. 72
ఉన్మాదాపస్మారౌ కాచపటలనీలికాశిరోదోషాన్,
శుష్కాక్షిపాకపిల్లార్బుదార్శకణ్డూతమోదోషాన్. 73
క్షయదౌర్బల్యమదాత్యయపాణ్డుగదాంశ్చాఞ్జనాత్తథా మోహాన్
లేపాద్విషదిగ్ధక్షతలీఢదష్టపీతవిషఘాతీ. 74
అర్శస్స్వానద్ధేషు చ గుదలేపో యోనిలేపనం స్త్రీణాం,
మూఢే గర్భే దుష్టే లలాటలేపః ప్రతిశ్యాయే 75
వృద్ధౌ (దద్రౌ) కిటిభే కుష్ఠే శ్విత్రవిచర్చికాదిషు లేపః,
గజ ఇవ తరూన్ విషగదాన్నిహన్త్యగదగన్ధహస్త్యేషః. 76
(ఇతి గన్ధహస్తినామాఽగదః.)

వ్యా. మరియు పైజెప్పినయౌషధము కంటికి అంజనము నుపయోగించినయెడ, సర్వజ్వరములు, భూతములు, గ్రహములు, విషూచీ, అజీర్ణము, మూర్ఛారోగము, ఉన్మాదము, అపస్మారము, అనునీరోగంబులును; కాచము, పటలము, నీలికా, శిరస్సునందలి దోషములు, శుష్కాక్షిపాకము, పిల్లము, నేత్రార్బుదము, అర్శము, కన్నులజిల; తమో

దోషము (రేజీకటి) అను నీనేత్రరోగంబులును; క్షయము, బలహీనము, మదాత్యయము, పాండురోగము, మోహము, (తెలివి తప్పుట) అను నీరోగంబులును; నివర్తించును.

మరియు నీయౌషధమును పూసినయెడ విషముతో కూడినబాణము మున్నగు నాయుధములచే కల్గిన గాయములును, విషజంతువులు నాకుటచేతను, కరచుటచేతను, కల్గిన విషంబును; త్రాగబడిన విషంబును నివర్తించును. అర్శస్సులు (గుదాంకురములు) స్తంభించియున్నపుడు ఈయౌషధమును చాది పూయవలయును. స్త్రీలకు మూఢగర్భ రోగమున యోనికి లేపనము చేయవలయును. విషపడిశము పట్టియున్నపుడు నుదుట పట్టువేయవలయును. దద్రుకుష్ఠమునందును, కిటిభకుష్ఠమునందును, శ్విత్రమునందును, విచర్చికా మున్నగు కుష్ఠములయందును, లేపనము చేయవలయును. పైజెప్పిన విధముగ ఆయావ్యాధికి తగినట్లు నీయౌషధము నుపయోగించినచో పైజెప్పిన విషరోగముల నన్నిటిని మదపుటేనుగు వృక్షములను వ్రేళ్లతో పెకలించువిధముగ నిర్మూలముచేయును. దానంజేసియే యీయౌషధము అగదగంధహస్తి యని చెప్పబడినది.

—॥ మహాగంధహస్తియోగము. ॥—

మూ॥ పత్త్రాగురుముస్తైలా నిర్యాసాః పఞ్చ చన్దనం స్పృక్కా,
త్వఙ్నలదోత్పలవాలకహరేణుకోశీరవ్యాఘ్ర(వన్య) నఖాః. 77
సురదారుకనకకుఙ్కుమధ్యామకకుష్ఠప్రియఙ్గవస్తగరం,
పఞ్చాఙ్గాని శిరీషాత్ వ్యోషాలమనశ్శిలాఽజాజ్యః. 78
శ్వేతాకటభీ కరఞ్జౌ రత్నోఘ్నీ సిన్ధువారికా రజనీ,
సురసరసాఞ్జనగైరికమఞ్జిష్ఠానిమ్బనిర్యాసాః. 79
వంశత్వగశ్వగన్ధా హిఙ్గు దధిత్థాఽమ్లవేతసం లాక్షా,
మధుమధుకసోమరాజీవచారుహరోచనాతగరమ్. 80
అగదోఽయం వైశ్రవణాయాఖ్యాతస్త్ర్యమ్బకేణ షట్పఞ్జః,
అప్రతిహతప్రభావః ఖ్యాతో మహాగన్ధహస్తీతి. 81
పిత్తేన గవాం పేష్యా గుళికాః కార్యాస్తు పుష్యయోగేణ,
పానాఞ్జనప్రలేపైః ప్రసాదయేత్సర్వకర్మాణి. 82

వ్యా॥ లవంగపుపత్రి, కృష్ణాగురు, తుంగగడ్డలు, ఏలకులు, పఞ్చనిర్యాసములు (ఐదువిధములయిన జిగుర్లు), మంచిగంధము, స్పృక్కయనెడి గంధద్రవ్యము, లవంగపు పట్ట, తెల్లవట్టివేళ్లు, నల్లకలువలు, కురువేరు, రేణుకలు, వట్టివేరు, వన్యనఖము (నఖపు

చిప్పలు అనుసుగంధద్రవ్యము), దేవదారుచెక్క, నాగకేసరములు, కుంకుమపువ్వు, కామంచిగడ్డి, చెంగల్వకోష్టు, ప్రేంకణము, గ్రంథితగరము, దిరిసెనపుచెట్టుయొక్క ఆకు, పట్ట, వేరు, కాయ, పువ్వులు, (ఇవి చేరి పంచాంగములు), త్రికటుకములు, హరిదళము, మణిశిల, జీలకర, తెల్లదింటెన, కానుగ, తెల్లావాలు, వావిలి, పసుపు, తులసి, రసాంజనము, గైరికము (కావిరాయి), మంజిష్ఠ, వేపబెరడు, తవక్షీరి, పెన్నేరుగడ్డ, ఇంగువ, వెలగపట్ట, అమ్లవేతసము (పుల్లప్రబ్బలి), లక్క, తేనె, అతిమధురము, బావంచివిత్తులు, వస, గరిక, గోరోచనము, తగరము (నందివర్ధనభేదము), ఈయరువదిద్రవ్యములను సమభాగములుగ గూర్చి గోరోచనరసముచేత నూరి పుష్యమీనక్షత్రమునాడు మాత్రలు చేసి యుంచుకొనునది. ఈయౌషధయోగము ఈశ్వరునిచేత కుబేరున కుపదేశింపబడినది. అరువదిద్రవ్యములతో కూడిన ఈయౌషధరాజమును పానమునకును, అంజనమునకును, ప్రలేపనమునకు నుపయోగించుచు చికిత్సాకృత్యము లన్నిటిని సాధింపగలడు.

(ఇచ్చట "పఞ్చ నిర్యాసాః" అనుచోట అత్తి, మఱ్ఱి, రావి, ప్రబ్బలి, జువ్వి, అను నీయైదిటియొక్క బంకయని యెఱుంగునది.)

మహాగంధహస్త్యుపయోగక్రమము.

మూ. పిల్లం కణ్డూం తిమిరం రాత్ర్యన్ధ్యం కాచమర్బుదం పటలం,
హన్తి సతతప్రయోగాత్ హితమితపథ్యాశినాం పుంసామ్. 83
విషమజ్వరానజీర్ణాన్ దద్రుం కణ్డూం విషూచికాం పామాం,
విషమూషికలూతానాం సర్వేషాం పన్నగానాం చ.
ఆశు విషం నాశయతి సమూలజమధకన్దజం సర్వమ్. 84
ఏతేన లిప్తగాత్రః సర్పాన్ గృహ్ణాతి భక్షయేచ్చ విషం,
కాలపరీతోఽపి నరో జీవతి నిత్యం నిరాతఙ్కః. 85
ఆనద్ధే గుదలేపః యోనౌ లేపశ్చ మూఢగర్భాణాం,
మూర్ఛార్తిషు చ లలాటే ప్రలేపనమాహుః ప్రధానతమమ్. 86
భేరీమృదఙ్గపటహాన్ ఛత్రాణ్యమునా తథా ధ్వజపతాకాః,
లిప్త్వాఽహివిషనిరస్త్యై ప్రధ్వనయేద్దర్శయేన్మతిమాన్. 87
యత్ర చ సన్నిహితోఽయం న తత్ర బాలగ్రహాః న రక్షాంసి,
న చ కార్మణవేతాలాః వహన్తి నాథర్వణా మన్త్రాః. 88

సర్వగ్రహా న తత్ర ప్రభవన్తి న చాగ్నిశస్త్రనృపచౌరాః,
లక్ష్మీశ్చ తత్ర భజతే యత్ర మహాగన్ధహస్త్యస్తి. 89

వ్యా. మరియు పైఁజెప్పిన యౌషధరాజమును నిరంతరముగ కన్నుల కంజనము నిడినచో పిల్లము, కంటిదురద, తిమిరము, రేజీకటి, కాచము, నేత్రార్బుదము, పటలము, అను నేత్రవ్యాధుల నన్నిటిని హరించును. దీని నుపయోగించునపుడు హితంబును మితంబును పత్థ్యకరంబు నైనయాహారమును భుజింపనగును. దీనిని పానాంజనాదిరూపముగ నుపయోగించినయెడ విషమజ్వరములను, అజీర్ణములను, దద్రుకుష్ఠమును, దురదను, విషూచిని, పామా (గజ్జి) కుష్ఠమును, విషముతోఁగూడిన మూషకములయొక్కయు సాలెపురుగులయొక్కయుఁ బలుదెరంగులైన సర్పములయొక్కయు విషములను, మూలములయందును కందములయందునుం గల విషముల నన్నింటిని అతిశీఘ్రముగ హరించును.

మరియు నీయౌషధమును శరీరముపైఁ బూసికొనినయెడ సర్పములను చేత పట్టుకొనగల్గును. విషమును తినగలడు. (దానివలన నపాయము గల్గదనుట). వానికి మృత్యుకాలము సన్నిహితమైయున్నను చాలకాలము జరావ్యాధివిముక్తుఁడై జీవించియుండును.

మరియు మలము బంధించి యున్నవానికి గుదస్థానమునను, మూఢగర్భము కల స్త్రీకి యోనిద్వారమునందును యీయౌషధమును పూయవలెను. మూర్ఛారోగములయందు నీయౌషధమును ముఖ్యముగ నుదుట పట్టువేయవలెను.

భేరి, మద్దలము, పటహము (తమ్మట), అనువాద్యములకును, యీయౌషధమును బూసి వాయించినను, గొడుగులకును ధ్వజములకును బూసి చూపించినను, సర్పవిషము నివర్తించును. ఈయౌషధమున్నస్థలమున బాలగ్రహంబులును, రాక్షసగ్రహంబులును చేరవు. కార్మణమంత్రతంత్రప్రయోగంబులును, భేతాళంబులును, అథర్వణమంత్రములచేనైన యాభిచారికప్రయోగంబులును ఈయౌషధమున్నచోట చేరవు. గ్రహబాధయు అగ్నిభయంబును శస్త్రాస్త్రభయంబును రాజభయంబును చోరభయంబును ఒకప్పుడు కల్గనేరదు. ఈమహాగంధహస్తియను మహౌషధమున్నచోట లక్ష్మి నిరంతరముగ నివసించును.

మహాగంధహస్తిని సిద్ధముచేయుటకు మంత్రము.

మూ. పిష్యమాణ ఇమం చాత్ర సిద్ధం మన్త్రముదీరయేత్:—
"మమ మాతా జయా నామ జయో నామేతి మే పితా. 90
సోఽహం జయజయాపుత్రో విజయోఽథ జయామి చ,
నమః పురుషసింహాయ విష్ణవే విశ్వకర్మణే. 91

సనాతనాయ కృష్ణాయ భవాయ విభవాయ చ,
తేజో వృషాకపేస్సాక్షాత్ తేజో బ్రహ్మేన్ద్రయోర్యమే. 92
యథాహం నాఽభిజానామి వాసుదేవపరాజయం,
మాతుశ్చ పాణిగ్రహణం సముద్రస్య చ శోషణమ్. 93
అనేన సత్యవాక్యేన సిధ్యతామగదో హ్యయం,
"హిలిమిలిసంస్పృష్టే రక్ష సర్వభేషజోత్తమే స్వాహా" 94
(లిహిలిహి, మిలిమిలి, సంస్పృష్టేరక్షరక్షసర్వభేషజోత్తమేస్వాహా)
(ఇతి మహాగన్ధహస్తీ నామాఽగదః)

వ్యా. పైజెప్పిన మహాగంధహస్తియోగమున జెప్పబడిన యరువదిద్రవ్యములను ఒకటిగగూర్చి పుష్యనక్షత్రముతో గూడిన శుభదినమున చూర్ణముచేసి యాచూర్ణమును కల్వమున వేసి యందు గోరోచనరసమును బోసి "మమ మాతా...స్వాహా" అను మంత్రమును జపించుచు చక్కగ నూరి మాత్రలు చేసి యుంచుకొని పైజెప్పినవిధముగ నుపయోగించవలెను.

విషోపద్రవములచికిత్స, అందు శ్వాసజ్వరాదిహర ఋషభకాదిపానము.

మూ. ఋషభకజీవకభార్గీమధుకోత్పలధాన్యకేసరాజాజ్యః,
ససితగిరికోలమధ్యాః పేయాః శ్వాసజ్వరాదిహరాః 95

వ్యా. ఋషభకము, జీవకము, గంటుభారంగి, అతిమధురము, నల్లకలువలు, దనియాలు, నాగకేసరములు, జీలకర, తెల్లపువ్వులు పూచు విష్ణుక్రాంతము, రేగుపండ్లగుజ్జు వీని నన్నిటిని సమభాగములుగ జేర్చి నూరి త్రాగినయెడ విషప్రకోపమున గలిగిన శ్వాసము జ్వరము మున్నగు నుపద్రవముల హరించును. ఇచ్చట "సితగిరి" అనుపదను నకు "సితగిరిః=శ్వేతాపరాజిత" అని చక్రపాణిదత్త వ్యాఖ్యానములో నున్నది. తెల్ల పువ్వుల పూచు విష్ణుక్రాంతమని యర్థము.

హింగ్వాదిచూర్ణపానము.

మూ. హిఙ్గు చ కృష్ణాయుక్తం కపిత్థరసయుక్తమగ్ర్యలవణం చ,
సమధుసితౌ పాతవ్యౌ జ్వరహిక్కాశ్వాసకాసఘ్నౌ. 96

వ్యా. ఇంగువను, పిప్పళ్లను, చేర్చియైనను; సైంధవలవణమును, వెలగపండ్లరసమున గూర్చియైనను; తేనెను, పంచదారను గలిపి త్రాగినచో విషమువలన గలిగిన జ్వరమును హిక్కాశ్వాసమును, కాసమును హరించును.

విషమున గల్గిన వమన-హిక్కలకు లేహ-ధూమపానములు.

మూ. లేహః కోలాస్థిమజ్జాంజనలాజోత్పలమధుఘృతై ర్వమ్యామ్,
బృహతీద్వయాఢకీపత్ర ధూమవర్తిస్తు హిక్కాఘ్నీ. 97

వ్యా. రేగుపండ్లగింజలోనిపప్పు, రసాంజనము, వరిపేలాలు, నల్లకలువలు, వీని నన్నిటిని సమముగ గూర్చి నూరి తేనెను నేతిని గలిపి సేవించినయెడ విషమువలన కలిగిన వాంతి నివర్తించును. మఱియు వాకుడు, ములక, కందులు, లవంగపుపత్రి వీని నన్నిటిని చేర్చి నూరి విధ్యుక్తప్రకారము వర్తిని జేసి ధూమపానము చేసినయెడ యెక్కిళ్లను హరించును. ఇచ్చట ధూమవర్తివిధానము, స్థలాంతరమున చెప్పబడినదానిని చూచుకొనునది.

విషహారధూపము.

మూ. శిఖిబర్హబలాకాస్థీని సర్షపాశ్చన్దనం చ ఘృతయుక్తం,
ధూమో గృహశయనాసనవస్త్రాదిషు శస్యతే విషనుత్. 98

వ్యా. నెమలిపింఛము, తెల్లకొక్కెరయొక్క యెముకలు, ఆవాలు, చందనము, వీని నన్నిటిని చేర్చి చూర్ణముచేసి నేతిలో కలిపి ధూమము వేసి యాపొగను, యింటి యందును, పడకలయందును, పీఠములయందును, వస్త్రములయందును వ్యాపింపచేసిన యెడ విషమును హరించును.

సర్వవిషహరధూమాగదము.

మూ. ఘృతయుక్తైనతకుష్ఠే భుజగపతిశిరః శిరీషపుష్పైశ్చ,
ధూమోఽగదః స్మృతోఽయం సర్వవిషఘ్నః శ్వేయథుహృచ్చ.

వ్యా. గ్రంథితగరము, చెంగల్వకోష్టు, రెండుశిరస్సులుగలసర్పముయొక్క శిరస్సు, దిరిసెనపువ్వు, వీని నన్నిటిని నొకటిగ జేర్చి నేతిలో కలిపి పొగపట్టినయెడ శూలలన్ని టిని, దాన కల్గు వాపును హరించును. ఇది ధూమాగదము.

విషహారధూమము.

మూ. జతుసేవ్యపత్రగుగ్గులుభల్లాతకకకుభపుష్పసర్జరసాః,
శ్వేతా చ ధూమ ఉరగాఽఽఖుకీటవస్త్రక్రిమినుదగ్ర్యః. 100

వ్యా. లక్క, వట్టివేళ్లు, లవంగపత్రి, గుగ్గిలము, జీడిగింజలు, ఏరుమద్దిపువ్వులు, సర్జరసము (మద్దిపాలు), (లేక తెల్లగుగ్గిలము) తెల్లదింటెన వీనినన్నిటిని చూర్ణముచేసి

ధూపము వేసినయెడ పాములను, ఎలుకలను, సాలెపురుగులు మున్నగు విషపురుగులను గుడ్డలయందలి చీరపేలు. మున్నగు క్రిములను హరించును. ఇది మిగుల శ్రేష్ఠమయిన ధూమము.

విషహరక్షారాగదవటకములు.

మూ॥ తరుణపలాశక్షారం స్రుతం పచేచ్చూర్ణితైః సహ సమాంశైః,
లోహితమృద్రజనీద్వయశుక్లసరసమఞ్జరీమధుకైః. 101
లాక్షాసైన్ధవమాంసీహరేణుహిఙ్గుద్విసారిబాకుష్ఠైః,
సవ్యోషైర్బాహ్లీకైః దర్వీవిలేపనం ఘట్టయేద్యావత్. 102
సర్వవిషశోథగుల్మత్వగ్దోషార్శోభగన్దరప్లీహ్నః,
శోథాపస్మారక్రిమిభూతస్వరభేదపాండుగదాన్. 103
మన్దాగ్నిత్వం కాసం సోన్మాదం నాశయేయురథ పుంసాం,
గులికాశ్ఛాయాశుష్కాః కోలసమాస్తాః సముపయుక్తాః 104
(ఇతి క్షారాగదః.)

వ్యా॥ లేతమోదుగుచెట్టుపుల్లలకాల్చి బూడిదచేసి క్షారపాకవిధ్యుక్తప్రకారముగ క్షారోదకముచేసి పుచ్చుకొనునది. ఎఱ్ఱని కావిరాయిమట్టి, పసుపు, మ్రానిపసుపు, తెల్లతులసియొక్క పువ్వుగొత్తులు, అతిమధురము, లక్క, సైంధవలవణము, జటామాంసి, రేణుకలు, ఇంగువ, సుగంధపాల, పెద్దసుగంధపాల (మామెనగొమ్ములు, చెంగల్వకోష్టు, త్రికటుకము, కుంకుమపువ్వు, వీని నన్నిటిని సమభాగములుగ కూర్చి చూర్ణముచేసి పైజెప్పినక్షారోదకమున చేర్చి పక్వముచేయునది. గరిటతో కలియపెట్టుచు పక్వము చేయునపుడు గరిటెకు ఔషధము నంటుకొనునంత కాలము వండి దించునది. ఆయౌషధమును రేగుపండునంతేసి గుళికలగజేసి నీడన యెండించి యుపయోగించునది. ఇది క్షారాగదమని చెప్పబడును. దీని నుపయోగించుటవలన పలుతెరంగులైన విషములచే గల్గిన వాపులు, శోఫలు, గుల్మములు, చర్మదోషముచే గల్గు గజ్జి మున్నగురోగములు, అర్శోరోగము, భగందరము, ప్లీహవృద్ధి, శోఫము (నంజు), అపస్మారము, క్రిములు, భూతావేశము, కంఠస్వరభేదము, పాండురోగము, అగ్నిమాంద్యము, కాసము, ఉన్మాదము, అను నీవ్యాధుల నన్నిటిని నాశముచేయును.

మూ॥ విషపీతదష్టవిద్ధేష్వేతద్దిగ్ధే చ వాచ్యముద్దిష్టం,
సామాన్యతః; పృథక్త్వాన్నిర్దేశమతశ్శృణు యథావత్. 105

వ్యా. ఇంతదనుక విషపానమునకును, పాము మున్నగునవి కరచుటచే కల్గిన విషమునకును, విషముచే పూయబడిన బాణము మున్నగునవి గ్రుచ్చుకొనుటచే కల్గిన విషమునకును సంబంధించిన లక్షణంబులును, చికిత్సలును సామాన్యముగ చెప్పబడినవి. ఈ క్రింద అట్టి విషపీతాదులకు సంబంధించిన లక్షణములును, చికిత్సలును వేరువేరుగ నిర్దేశింపబడును.

ఆహారాదిపరీక్షావశ్యకత.

మూ. రిపుయుక్తైర్భోజ్య నృభృత్యైః స్వైభ్యైః, స్త్రీభ్యోఽథ వాభయం నృపతేః,
ఆహారవిహారగతః తస్మాత్పేప్యాన్పరీక్షేత. 106

వ్యా. పరిపాలించురాజునకు తనకు శత్రువుతో కూడిన భృత్యుడు మున్నగు మనుజులవలనను, స్త్రీలవలనను, ఆహారవిహారములకు సంబంధించిన ప్రాణభయము. కల్గును కావున తాను ఆహారవిహారముల నాచరించుతరి తనకు సేవకులుగా నుండు వంటవాడు మున్నగు వారిని తొలుత నీ క్రింద జెప్పినవిధముగ పరీక్షించవలయును. (శత్రుపక్షమున జేరిన సేవకులును తమకు సౌభాగ్యమును గోరు స్త్రీలును రాజునకు అన్నపానములయందును, సాధనపదార్థములయందును విషమును కలిపి యుపయోగించెదరు, కావున సేవకులు మున్నగువారిని ఆహారాదులను క్రిందజెప్పబడులక్షణములచే గమనింపవలెనని భావము).

విషము పెట్టినవానిలక్షణములు.

మూ. అత్యర్థశఙ్కితస్స్యాత్ బహువాగథవాఽల్పవాగ్విగతలక్ష్మీః,
ప్రాప్తః ప్రకృతివికారం విషప్రదాతా నరో జ్ఞేయః. 107

వ్యా. విషమును పెట్టిన మనుజుడు ఏపని జేయుటకును మిక్కిలి సందేహించును. సంబంధము లేక తనకిచ్చవచ్చినట్లు మాట్లాడును. లేక శంకతో గూడి జంకి కొద్దికొద్దిగ మాట్లాడును. వానిముఖతేజస్సు ప్రకృతియును మారియుండును. ఈలక్షణములబట్టి విషము పెట్టినవానినిగ నరయునది.

విషయుక్తాన్నపరీక్ష, దానిలక్షణము.

మూ. దృష్ట్వైవం న తు సహసా భోజ్యం కుర్యాత్తదన్న(గ్ర)మగ్నౌ తు,
స విషం హి ప్రాప్యాఽన్నం బహూన్ వికారాన్ భజత్యగ్నిః.108
శిఖి బర్హవిచిత్రార్చిః తీక్ష్ణోఽక్షమకుణపధూమశ్చ,
(తీక్ష్ణోక్షమకుణపగన్ధిశ్చ; తీక్ష్ణస్సరూక్షగన్ధిశ్చ)

స్ఫుటతి చ సశబ్దమేకావర్తో విహితార్చిరపి చ స్యాత్. 109
పాత్రస్థం చ వివర్ణం భోజ్యం స్యాన్మక్షికాంశ్చ మారయతి,
క్షామస్వరాంశ్చ కాకాః కుర్యాత్, విరజేచ్చకోరాక్షీ. 110

వ్యా. తనకు మామూలుగ వంటజేసి వడ్డించు వంటవాడు సేవకుడు మున్నగు పరిచారకులు పైజెప్పిన లక్షణములతో గూడి మామూలుకన్న విలక్షణముగ మార్పుజెంది యున్నపుడు వారు పెట్టిన యాహారపదార్థమును (అన్నమును) తొందరపడి భుజింపం జనదు. మరియు నాయన్నమును నిప్పుతో నుంచవలెను. అప్పు డాయన్నము విషయుక్తమైయున్నచో నగ్నియందు అనేకవికృతరూపములు కనబడును:—నిప్పులోనిజ్వాల నెమలిపురివలె చిత్రవర్ణముకల్గి జ్వలించును. అట్టిజ్వాల మిక్కిలి తీక్ష్ణమై యోరువ శక్యము గాకుండును. పీనుగకంపుతో గూడినపొగ వెడలును. చిటచిట యను శబ్దముతో గూడి నిప్పుకణములు పగులును. ఒక్కతూరి సుడి తిరిగి నిప్పు చల్లారును. ఆవిషయుక్తాన్నమును పాత్రలో నుంచినచో వర్ణము మారియుండును. దానిపై సీగెలు వ్రాలినచో చచ్చును. కాకులు చూచినచో కంఠధ్వని క్షీణించును. చకోరపుపక్షులు చూచినచో వానికన్ను లెఱ్ఱనగును.

విషముకలిసిన పానీయమును పరీక్షించువిధము.

మూ. పానే నీలా రాజీ వైవర్ణ్యం స్యాం చ నేక్షతే ఛాయామ్,
పశ్యతి వికృతామథ వా లవణాక్తే ఫేనమాలా స్యాత్. 111

వ్యా. పానార్హములగు జలము మున్నగుద్రవములయందు విషమును కలిపినయెడ నల్లని రేఖలు కల్గియుండును. రంగు మారియుండును. దానియందు తననీడ కనబడదు. లేక వికృతరూపముగ కనబడును. విషయుక్తజలము మద్యము మున్నగుపానీయములలో లవణమును కలిపినయెడ నురుగు కట్టును.

విషయుక్తాన్నపానములచే గల్గు లక్షణములు.

మూ. పానాఽన్నయోస్సవిషయోః గన్ధేన శిరోరుక్ హృదిచ మూర్ఛాచ
స్పర్శేన పాణిశోథః సుప్త్యఙ్గులిదాహతోదనఖభేదాః. [ర్ణా చ,
ముఖగేత్వోష్ఠ (ముఖతాల్వోష్ఠ) చిమిచిమాజిహ్వాగురునాజడావివ
ద్విజహర్ష హనుస్తమ్భాఽఽస్యదాహలాలాగళవికారాః. 113

వ్యా. పైజెప్పినరీతిగ విషయుక్తములైన పానీయములయొక్కయు అన్నముయొక్కయు వాసన నాసారంధ్రములకు సోకినయెడ శిరస్సునందును హృదయమునందును నొప్పి పుట్టును. మూర్ఛగ్రమ్మును. అట్టి యన్నపానములను చేత తాకినయెడ చేతుల

యందు వాపు పుట్టును. స్పర్శజ్ఞానము నశించును. వ్రేళ్లయందు మంటయు సూదుల గ్రుచ్చినవిధముగ పోటును కల్గును. గోళ్లు పగులు, అట్టియన్నపానము నోటికి తగిలిన వెంటనే చిమచిమ యని జిలపుట్టును. నాలుక వాచి రుచిని గ్రహించుశక్తి యుడిగి వర్ణము మారియుండును. దంతహర్షము కల్గును. అంకిళ్లు స్తంభించును. నోట మంటబుట్టి జొల్లు కారును. గొంతురాపు మున్నగు కంఠరోగములు కల్గును.

ఆమాశయగతవిషదుష్టాన్నపానలక్షణములు.

మూ. ఆమాశయం ప్రవిష్టే వైవర్ణ్యం స్వేదసదనముత్క్లేదః,
దృష్టిహృదయోపరోధో బిన్దుశ్చైవాఙ్గే చాఙ్గమ్. 114

వ్యా. విషముతో గూడిన యన్నపానములు ఆమాశయమున జేరినయెడ శరీర వర్ణము మారును. చెమటబట్టి యొడలు నొచ్చును. జఠరాగ్ని మందగించును. వాంతి యగునట్లుండును. కంటిచూపు తెలియదు. హృదయమున పట్టుపట్టినట్లుండును. శరీరము నందెల్ల చుక్కలు పుట్టును.

విషదుష్టాన్నపానములు పక్వాశయమున జేరుటచే గల్గులక్షణములు.

మూ. పక్వాశయం తు యాతే మూర్ఛామదమోహదాహబలనాశాః,
తన్ద్రాకార్శ్యం చ విషే పాణ్డుత్వం చోదరస్థే స్యాత్. 115

వ్యా. విషయుక్తమైన యన్నపానములు పక్వాశయమున జేరినయెడ మూర్ఛ కల్గును. తిక్కయెత్తిన ట్లుండును. జ్ఞానము చెడును. తాపము కల్గును. శరీరబలము నశించును. మైకము గ్రమ్మును. శరీరము కృశించును. ఉదరమున జేరినప్పుడు పాండు రోగము కల్గును.

విషదుష్టదంతకాష్ఠము, దాన గల్గుబాధలు.

మూ. దన్తపవనస్య కూర్చో వశీర్యతే దన్తోష్ఠమాంసశోఫశ్చ,
కేశచ్యుతిశ్శిరోరుగ్గ్రన్థయశ్చ సవిషేఽథ శిరోఽభ్యఙ్గే. 116

వ్యా. దంతధావనము చేయుటకు సాధనమైన దంతకాష్ఠము కుంచిక మున్నగునవి విషసంబంధము కల్గియున్నయెడ నయ్యవి విచ్చిపోవును. దానిచే పలుదోమినయెడ దంతములకును పెదవులకును సంబంధించిన మాంసమున వాపు కల్గును. విషముతో గూడిన తైలముచే నభ్యంగనము చేసికొనినయెడ వెండ్రుక లూడును. తలనొప్పి కల్గును. తలగ్రంథులు పుట్టును.

విషదుష్టాఽఞ్జనాద్యుపయోగమున గల్గునుపద్రవములు.

మూ. దుష్టేఽఞ్జనేఽక్షిదాహస్రావాఽత్యుపదేహశోథరాగాశ్చ,

ఖాద్యైరాఢ్యా కోష్ఠః, స్పృశ్యైస్త్వగ్ధాప్యతే దుష్టైః. 117

వ్యా. కన్నుల కుపయోగించు అంజనమున విషసంబంధము కల్గియున్నయెడ కన్నుల మంటపుట్టి నీరుకారును. కంటిలోపల మాంసము పెరుగును. రెప్పలపై వాచును. కన్ను లెఱ్ఱబడును. మరియు విషదుష్టభోజ్యపదార్థములచే కోష్ఠంబును, స్పర్శనార్హము లగుగంధాదులచే చర్మంబును తొలుత చెడును.

విషయుక్తస్నానాదులచే గల్గునుపద్రవములు.

మూ. స్నానాఽభ్యఙ్గోత్సాదనవస్త్రాలఙ్కారవర్ణకైర్దుష్టైః,

కణ్డ్వార్తికోఠపిటకారోమోద్గమచిమిచిమాశోథాః. 118

ఏతే కరచరణదాహాతోదక్లమా విపాకాశ్చ,

భూపాదుకాశ్వగజపర్యఙ్కేతుశయనాఽఽసనైర్దుష్టైః. 119

వ్యా. విషయుక్తములైన జలమున స్నానముచేసినను, తైలాదులచే నభ్యంగనము చేసికొనినను నలుగుపిండి మున్నగువానిచే శరీరమును మర్దించినను, వస్త్రములను భూషణముల ధరించినను, శరీరమునకు వర్ణోత్కర్షమును కల్గించు చూర్ణాదుల నుపయోగించినను, శరీరముపై దురదయు, నొప్పియు, పిడకలును, రోమాంచంబును కల్గును. చిమచిమ యను బాధతో గూడిన వాపు కల్గును. మరియు విషయుక్తమైన భూమిపై గూరుచున్నను, పాదుకల ధరించినను విషసంబంధముగల జీనికల గుఱ్ఱమును ఏనుగులు మున్నగు వానిపై నెక్కి సవారిచేసినను, అట్టి కవచమును తొడిగినను, ధ్వజముల నుపయోగించినను శయ్యలపై బరుండినను, ఆస్తరణములపై గూర్చున్నను, దానంజేసి పైజెప్పబడిన దురద మున్నగునుపద్రవంబులు కల్గును. కాలుసేతుల మంటపుట్టును. పోటు కల్గును. కరచరణాదులు కమలి పుండగును.

విషదుష్టమాల్యాదులు, దానగల్గు నుపద్రవములు.

మూ. మాల్యమగన్ధం ఘ్రాయతి శిరోరుజా లోమహర్షకరమ్,

స్తమ్భయతి ఖాని, నాసాముపహన్తి, దర్శనం చ ధూమః. 120

కూపతటాకాదిజలం దుర్గన్ధం సకలుషం వివర్ణం చ,

పీతం. శ్వయథుం కోఠాన్ పిడకాశ్చ కరోతి మరణం చ. 121

వ్యా. పుష్పమాలికలు విషయుక్తము లైనచో నవి వాడును. వానిని శిరమున జుట్టినయెడ తలనొప్పియు రోమహర్షంబును కల్గును. విషయుక్తమైన పొగ సోకినయెడ శరీరమునందలి నాసాదిరంధ్రముల స్తంభింపజేయును. ఘ్రాణేంద్రియమునకు గంధమును

గ్రహించుశక్తియు, దర్శనేంద్రియమునకు రూపాదుల గ్రహించు సామర్థ్యంబును నశించును. మరియుబావులు గుంటలు మున్నగు జలాశయములజలము విషముతో గూడిన యెడ నీళ్లు దుర్గంధముతో గూడి కలకబారి వివర్ణమగును. అట్టిజలమును త్రాగినయెడ వాపును బొబ్బలను పొడలను కల్గించి తుదకు చంపును.

ఆమాశయ-చర్మగతవిషచికిత్స.

మూ. ఆదావామాశయగే వమనం, త్వక్స్థే ప్రదేహసేకాది,
కుర్యాద్భిషక్చికిత్సాం దోషబలం చైవ హి సమీక్ష్య. 122

వ్యా. "ఖాద్యైరాదౌ కోష్ఠః, స్నానైర్వస్త్రాద్యైస్తు దుష్టైః" అనువాక్యముచే పైచెప్పినప్రకారము విషయుక్తములైనయాహారాదిభోజ్యపదార్థములచే నామాశయము చెడినపుడు తొలుత వమనము చేయించవలెను. స్నానాభ్యంగాదులచే చర్మము దుష్టమైనప్పుడు ప్రలేపములు, ప్రసేకము మున్నగు (బహిఃపరిమార్జనరూపమైన) చికిత్సలను జేయనగును. అట్టిచికిత్సలను రోగియొక్కయు దోషములయొక్కయు బలమును గమనించి చేయనగును.

మూ. ఇతి మూలవిషవిశేషాః ప్రోక్తాః శృణు జఙ్గమస్యాతః,
సవిశేషచికిత్సితమేవాదౌ తత్రోచ్యతే తు సర్పాణామ్. 123

వ్యా. ఇత్తెరంగున మూల(స్థావర)విషమునకు జేరిన లక్షణాదుల విశేషములు వివరింపబడినవి. ఇక నీక్రింద జంగమవిషమునకు సంబంధించిన విశేషములును చికిత్సితంబును చెప్పబడును. అందును సర్పములయొక్క విశేషంబును చికిత్సయు తొలుత చెప్పబడును.

సర్పభేదములు, వానిచే త్రిదోషప్రకోపక్రమము.

మూ. ఇహ దర్వీకరః సర్పో మణ్డలీ రాజిమానితి,
త్రయో యథాక్రమం వాత-పిత్త-శ్లేష్మప్రకోపణాః. 124
(దర్వీకరా మణ్డలినో రాజిమన్తస్తథైవ చ,
సర్పా యథాక్రమం వాత-పిత్త-శ్లేష్మప్రకోపణాః.)

వ్యా. దర్వీకరములు, మండలి, రాజిమంతములను సర్పములు మూడుజాతులు. అందు దర్వీకరములు వాతమును, మండలిసర్పములు పిత్తమును, రాజిమంతములు శ్లేష్మమును వరుసగ ప్రకోపింపజేయును.

దర్వీకరాది సర్పలక్షణములు.

మూ. దర్వీకరః ఫణీ జ్ఞేయః, మణ్డలీ మణ్డలాఽఫణః,

బిన్దులేఖో విచిత్రాఙ్గః పన్నగస్స్యాత్తు రాజిమాన్. 125

వ్యా. పడిగె కల్గినసర్పము దర్వీకర మనబడును. మండలి యనుసర్పము శరీరముపై పొడలవంటి మచ్చలుకల్గి చిన్నపడిగె కల్గియుండును. రాజీమంతమనుసర్పము చిత్రవర్ణములగు సన్ననిచుక్కలును నిడుపులైన గీతలును కల్గిన శరీరము కల్గినదిగ నుండును. (ఇచ్చట "మండలీమండలాఽఫణః" అనుచోట 'అఫణః' అనిచ్ఛేదము. నఞ్, ఈషదర్థకము. చిన్నపడిగె కలది మండలి యనుసర్పమని ఫలితార్థము. ఈవిషయము "జ్ఞేయాః మణ్డలినోఽభోగాః" (అ. హృ, ఉ. అ. ౩౬) అని వాగ్భటాచార్యులు చెప్పిరి. "అభోగాః—అల్పభోగాః" అని సర్వాంగసుందరవ్యాఖ్యాన మున్నది.) మరియు దర్వీకరాది సర్పజాతుల మూటిలో నొక్కొకటియందు నవాంతరభేదములు సుశ్రుతాది తంత్రములయందు చెప్పబడినవి. కాయచికిత్సాప్రధానమైన యీతంత్రమునందు వివరింపబడలేదని యెరుంగునది.)

దర్వీకరాదివిషప్రత్యేకలక్షణములు.

మూ. విశేషాద్రూక్షకటుకమమ్లోష్ణం స్వాదు శీతలం,
విషం యథాక్రమం తేషాం తస్మాద్వాతాదికోపనమ్. 126

వ్యా. పైజెప్పిన త్రివిధసర్పములలో దర్వీకరములవిషము కటురసంబును రూక్షగుణంబును అధికముగ గల్గియుండును. మండలిసర్పములవిషము అమ్లరసంబును ఉష్ణగుణవీర్యంబులును అధికముగ గల్గియుండును. రాజిమంతములవిషము మధురరసంబును శీతగుణవీర్యంబులును అధికముగ కల్గియుండును. పైజెప్పినరీతిగ వేరువేరుగ రసగుణములు కల్గియుండుటచేతనే దర్వీకరవిషము వాతమును, మండలివిషము పిత్తమును, రాజిమంతముల విషము కఫమును వరుసగ ప్రకోపింపజేయును.

విషము సామాన్యముగ త్రిదోషముల బ్రకోపించునది యైనను పైజెప్పిన క్రమముగ నాయావిషము ఆయాదోషమును విశేషముగ ప్రకోపింపజేయుననియర్థము. మరియు విషము జలమునుబోలె నవ్యక్తరసమైనను కటుకాదిరసంబులును రూక్షాదిగుణంబులును అందు సుసూక్ష్మములుగ నుండునని యభిప్రాయముచే జెప్పబడినది.

దర్వీకరదంశలక్షణము.

మూ. దర్వీకరకృతో దంశః సూక్ష్మదంష్ట్రాపదోఽసితః,
నిరుద్ధరక్తః కూర్మాభో వాతవ్యాధికరో మతః. 127

వ్యా. దర్వీకరసర్పముచే కరచినకాటు సూక్ష్మములగుకోరలగుర్తులు కల్గి నల్లగ నుండును. రక్తము స్రవించక తాబేలువంటి వాపుకల్గి వాతవ్యాధుల గల్గించును.

మండలిదంశలక్షణము.

మూ. పృథ్వర్పితః సశోథశ్చ దంశో మణ్డలినా కృతః,
పీతాభః పీతరక్తశ్చ సర్వపిత్తవికారకృత్. 128

వ్యా. మండలిసర్పము కరిచిన కాటులో కోరలగంటులు మిగుల లోతునకు దిగి యుండును. వాపుగల్గి పచ్చనై పచ్చనిరంగుకలరక్తముతో గూడియుండును. ఆవిషము పిత్తవ్యాధులనన్నిటిని కల్గించును.

రాజిమంతదంశలక్షణము.

మూ. కృతో రాజిమతా దంశః పిచ్ఛిలః స్థిరశోఫకృత్,
స్నిగ్ధః పాణ్డుశ్చ సాంద్రాఽసృక్ శ్లేష్మవ్యాధిసమీరణః 129

వ్యా. రాజిమంత మనుసర్పముచే కరవబడినకాటు జిగురుగను గట్టిగ నుండు వాపు కల్గియు, స్నిగ్ధంబును, పాండువర్ణంబును, ఘనీభవించిన (చిక్కనైన) రక్తము కల్గియు నుండును. ఈవిషము కఫవ్యాధుల గల్గించును.

సర్పములలో స్త్రీ-పురుష-నపుంసకలక్షణములు.

మూ. వృత్తభోగో మహాకాయః శ్వసన్నూర్ధ్వేక్షణః పుమాన్,
స్థూలమూర్ధా సమాజ్గశ్చ స్త్రీ; త్వతస్స్యాద్విపర్యయాత్. 130
క్లీబః;

వ్యా. పురుషజాతిసర్పము గుండ్రనైన పడగయు దీర్ఘమైన శరీరంబును కల్గి యుండును. తీవ్రముగ బుసకొట్టును. కన్నులు శిరస్సున మీదిభాగమున నుండును. స్త్రీజాతిసర్పముతల స్థూలమైయుండును. శరీరము మిక్కిలి లావును సన్నమునుగాక సమస్థితి నుండును. పైజెప్పినలక్షణములకు విరుద్ధముగ నుండునది నపుంసకజాతి సర్పము.

(ఇచ్చట స్త్రీపురుషాదిభేదములు విషముయొక్క తీవ్రభేదము తెలియుటకును, తదనుగుణముగ చికిత్స కల్పించుటకును జెప్పబడినది).

స్త్రీ-పురుష-నపుంసకసర్పదష్టలక్షణములు.

మూ. త్రసత్యధోదృష్టిః స్వరహీనః ప్రకమ్పతే,
స్త్రియా దష్టః; విపర్యస్తైరేతైః పుంసా నరో మతః. 131
వ్యామిశ్రలిజ్గైరేతైస్తు క్లీబదష్టం నరం వదేత్,

ఇత్యేతదుక్తం సర్పాణాం స్త్రీపుంక్లీబనిదర్శనమ్. 133

వ్యా. పైజెప్పబడిన స్త్రీపురుషాదిసర్పములలో స్త్రీసర్పము కరచినచో మనుజుడు మిక్కిలి భయపడును. క్రిందచూచుచు కంఠస్వరము క్షీణించి వణకుచుండును. పురుష

కరచినప్పుడు మనుజునకు పైజెప్పినలక్షణములకు విరుద్ధలక్షణములుఁ కల్గియుండును.
కసర్పముకరచినయెడ మనుజుడు పైజెప్పబడినలక్షణములు రెండును మిశ్రములుగ
ను. ఇత్తెరంగున స్త్రీ-పురుష-నపుంసకసర్పలక్షణంబులును, వానిచే కరవబడిన మనుజ
బులును వేరువేరుగ జెప్పబడినవి.

గర్భిణి-ప్రసూతసర్పములు కరచిన విషలక్షణములు.

పాణ్డువక్త్రస్తు గర్భిణ్యా శూనౌష్ఠోఽప్యసితేక్షణః,
జృమ్భాక్రోధోపజిహ్వార్తః; సూతయా రక్తమూత్రవాన్. 133

వ్యా. గర్భములో నున్నసర్పము కరచినవానికి ముఖము పాండువర్ణముగ
ను. పెదవులు వాచును. కన్నులు నల్లబడును. అప్పుడే ప్రసవించినసర్పము కరచిన
శివలింత లధికముగ వెడలును. కోప మధికమగును. చిరినాలుక పెద్దదియగును.
మెఱ్ఱనై వెడలును.

గోధా(ఉడుము)విషలక్షణము.

సర్పోగౌధేరకో నామ గోధాయాం(గోధాఖ్యః)స్యాచ్చతుష్పదః,
కృష్ణసర్పేణ తుల్యస్స్యాత్ నానా స్యుర్మిశ్రజాతయః. 134

వ్యా. ఉడుమునకు బుట్టిన సర్పము గౌధేరమనియు గౌధేయమనియు చెప్ప
దీనికి నాల్గుకాళ్లుండును. ఇయ్యది కృష్ణసర్పమునకు సమానమైన విషము కల్గి
ను. మిశ్రజాతిసర్పములు పలుదెరంగు లైయుండును.

(గోధయన ఉడుము. దానికి బుట్టినది గౌధేరమను సర్పభేదము. ఉడుము దర్వీ
కృష్ణసర్ప)జాతికిని ఇతరసర్పజాతులకును కల్గుకలయికచే కల్గినసర్పవిశేషము. ఇదియే
యని చెప్పబడును. దానిసంతతి యంతయు 'గౌధేర, గౌధేయ, గౌధార'
ములచే జెప్పబడును. ఈసంతతిలో జేరిన సర్పము లన్నిటికిని మొదటియుత్పత్తికి
ఐ కృష్ణసర్పము కావున దానింబోలె క్రూరమైనవిషము కల్గియుండునని భావము.
ప్రధానములగు దర్వీకర-మండలి-రాజిమంతములను మూడుసర్పజాతుల పరస్పర
యనంజేసి కల్గిన సర్పములు సంకరజాతులగు. ఇవి నానారూపములుఁగ నుండును.
ంబులు సంకరసర్పభేదములబట్టి వానిలక్షణములే సంకరములుగ కలిసియుండును.
రమును కారణముగ జేసియే యివి త్రిదోషముల ప్రకోపింపజేయును. ఈవిష
వాగ్భటాచార్యు లిట్లు సంగ్రహముగ జెప్పిరి:—"వ్యన్తరాస్విద్యాదేతేషామేవ
త్. వ్యామిశ్రలక్షణాస్తే హి సన్నిపాతప్రకోపణాః" (అ. హృ. ఉ. అ. ౩౬.
సంకరజాతిసర్పములు వ్యంతరము లనబడును.)

దంశభేదములు.

మూ. గా(గూ)ఢసమ్పాదితం వృత్తం పీడితం లమ్బితాఽర్పితం,
సర్పితం చ భృశాఽఽబాధం దంశా యేఽన్యే న తే భృశాః. 135

వ్యా. మిక్కిలి లోతున దిగునట్లు కరవబడిన కాటును, వర్తులముగ నుండు కాటును, కోరల బిగబట్టి కరవబడిన కాటును, కోరల నన్నిటిని గ్రుచ్చిన కాటును, కోరలచే గీచబడినకాటును, మిక్కిలి బాధను కల్గించును. ఇవిగాక తక్కినవి యెట్టికాటులైనను మిక్కిలి బాధను కల్గింపనేరవు.

సర్పములకు వయోభేదముచే విషతీవ్రత్వము.

మూ. తరుణాః కృష్ణసర్పాస్తు, గోనసాః స్థవిరా స్తథా,
రాజిమన్తో వయోమధ్యే భవన్త్యాశీవిషోపమాః. 136

వ్యా. కృష్ణసర్పములు (దర్వీకరములు) బాల్యమునందును, గోనసములు (మండలిసర్పములు) ముసలితనమునందును, రాజిమంతములు యౌవనదశయందును ఆశీవిషముల (దృష్టినిశ్వాసవిషములైనసర్పముల)బోలె మిగుల తీవ్రమైనవిషమును కల్గియుండును. (గోనసము, అన కొండచిలువ).

సర్పములయొక్క కోరలభేదము.

మూ. సర్పదంష్ట్రాశ్చతస్రస్తు తాసాం వామాధరా సితా,
పీతా వామోత్తరా దంష్ట్రా రక్తా శ్యావాధరోత్తరా. 137

వ్యా. సర్పములకు కోరలు ఇరుప్రక్కలయందును పైభాగమునను క్రిందిభాగమునను, చేరి నాలుగుకోర లుండును. (అందు పైభాగమునం దిరుప్రక్కల నొక్కొక్కటియు క్రిందిభాగమునం దొక్కొక్కటియు నుండును.) ఈనాలుగుకోరలలో యెడమవైపున క్రిందిభాగమునం దుండుకోర తెల్లగ నుండును. యెడమవైపున పైభాగమున నుండుకోర పచ్చగనుండును. కుడివైపున క్రిందనుండు కోర యెఱ్ఱగనుండును. పైనుండు కోర శ్యామవర్ణముగ నుండును.

పాముకోరలభేదముపట్టి విషపరిమాణనిర్ణయము.

మూ. యస్మాత్త్రిః పతతే బిన్దుర్గోవాలాత్ సలిలోద్ధృతాత్,
వామాధరాయాం దంష్ట్రాయాం తస్మాత్త్రం స్యాదహేర్విషమ్.
ఏక-ద్వి-త్రి-చతుర్వృద్ధిర్విషభాగోత్తరోత్తరాః,
సవర్ణాస్తత్కృతా దంశా బహూత్తరవిషాః భృశాః. 139

వ్యా. అవుతోకనుండు వెంట్రుక నొకటి నీళ్లలో వైచి పైకి యెత్తినపుడు దాని నుండి క్రిందికి జారు నీటిబిందువంతటి పరిమితి గలవిషము పాముయొక్క యెడమ వైపున క్రిందిభాగమున నుండుకోరలో నుండును. తక్కిన మూడుకోరలలో నెడమవైపున పైభాగమునందు పై జెప్పిన రెండుబిందువుల పరిమితి గలవిషంబును కుడివైపున క్రింద నున్నకోరలో మూడుబిందువుల పరిమితిగలవిషమును మీదనున్నకోరలో నాలుగుబిందువుల పరిమితిగల విషమును వరుసగ నుండును. అట్టికోరలచేత కరచునప్పుడు ఏకోరతో కాటుపెట్టునో యాకాటున యాకోరకు చెప్పినవిషపరిమాణంబును దానికి పై జెప్పబడిన విధంబును కల్గియుండును, అట్టికోరల విషాధిక్యతనుపట్టియే యొకదానికన్న నొకటి మిక్కిలి బాధాకరముగ నుండును.

వివరణము—పై వివరించిన ప్రకారము మూడువిధములైన సర్పములలో దర్వీకరదంశము నల్లగ నుండుననియు, మండలిదంశము, పచ్చగ నుండుననియు, రాజీమంత దంశము పాండువర్ణముగ నుండుననియు, "దర్వీకరకృతో దంశః......శ్లేష్మవ్యాధిసమీరణః" (127-129) అను గ్రంథముచే చెప్పబడినది. ఇచ్చట కోరలయొక్క నాలుగుభేదములనుపట్టి నాలుగువిధములయినరంగులు నిర్దేశింపబడినవి. దీనినిపట్టి పై జెప్పిన సర్పభేదములలో నన్నిటియందును దంష్ట్రాభేదము ననుసరించి ఇచ్చట చెప్పబడిన నాలుగు విధములయినరంగులును కలసియే యుండుననని చెప్పవలసి యున్నది. ఇది పరస్పరవిరుద్ధమున్నచో నీవ్యవస్థ నెఱుంగునది. విషము కాటునందు మాత్రము నున్నపుడు ఆయాకోరలను నియమితమైన వర్ణములు ఆయాకోరలచే కల్గినకాటునందు కల్గియుండును. ఇచ్చట విషము శరీరమున వ్యాపించినప్పుడు వాతాదిప్రకోపము ననుసరించి దర్వీకరాదులకు జెప్పబడిన ఆయారంగులు ఆయా దంశమున కల్గియుండును. ఎట్లనన—దర్వీకరము కరచినప్పుడు కరచినతోడనే దానికాటున ఏకోరతో కరచునో యాకోరకు చెప్పినరంగు ఆకాటున నుండును. పిదప నావిషము శరీరముపై వ్యాపించునప్పు డాదర్వీకరసర్పమునకు నిర్దిష్టమైన నలుపు కల్గి వాతమును ప్రకోపింప చేయును. మండలివిషము కరచినప్పుడు కోరలకు చెప్పినరంగు తొలుత కల్గియుండి పిదప శరీరమున వ్యాపించి పిత్తము ప్రకోపించినపుడు పచ్చనిరంగు కల్గియుండును. రాజీమంతము కరచినప్పుడు తొలుత కోరకు సంబంధించిన రంగు కల్గియుండి శరీరమున వ్యాపించి శ్లేష్మము ప్రకోపించునపుడు రాజీమంతమునకు నిర్దిష్టమైన పాండువర్ణము కల్గియుండును. అని వ్యవస్థ నెఱుంగునది. సర్పభేదముపట్టి చెప్పినవర్ణభేదము వాతపిత్తశ్లేష్మములకు సంబంధించినదని భావము. ఈవివరణము తంత్రాంతరమున "దంశే స్వే తే వర్ణాః సంపర్కాద్దోషజే విస్మృతే" అను వాక్యముచే స్పష్టముగ జెప్పబడినది.

కీటోత్పత్తికారణము, వానిభేదములు.

మూ. సర్పాణామేవ విణ్మూత్రాత్కీటాః స్యుః కీటసంమతాః,
దూషీవిషాః ప్రాణహరా ఇతి సంక్షేపతో మతాః. 140

వ్యా. సర్పములయొక్క మలమూత్రములవలన పలుతెరంగులైన కీటకములు పుట్టును. అయ్యవి దూషీవిషములు (కాలాంతరమున బాధకల్గించు విషము కల్గినవి), ప్రాణహరములు (కుట్టినవెంటనే సర్పములబోలె తీవ్రముగ ప్రాణములు హింసించును), అని సంక్షేపముగ రెండుతెరంగుల జెప్పబడును.

ఇచ్చట "విణ్మూత్రాత్" అని చెప్పినవి యుపలక్షణముగాన సర్పములయొక్క శుక్రము, శవము, దుర్గంధము, అండములును కూడ కీటముల కుత్పత్తికారణ మగునని యెరుంగునది. ఈవిషయము సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"సర్పాణాం శుక్రవిణ్మూత్ర శవపూత్యణ్డసంభవాః, వాయ్వగ్న్యంబుప్రకృతయః కీటాస్తు వివిధాః స్మృతాః" (సు. కల్ప. అ. 8. సూ ౧).

దూషీవిషకీటదష్టలక్షణములు.

మూ. గాత్రం రక్తం సితం కృష్ణం శ్యావం వా పిడకాన్వితం,
సకణ్డూదాహవీసర్పపాకి స్యాత్కుథితం తథా. 141
కీటైర్దూషీవిషైర్దష్టం

వ్యా. దూషీవిషములగు కీటములచే కరువబడిన శరీరము ఎరుపు, నలుపు, తెలుపు, శ్యామవర్ణము, అనునీరంగులలో నేదైన నొకవర్ణము కల్గియుండును. బొబ్బలతో కూడి యుండును. దురదయు మంటయు కల్గి విషము శరీరమున పలుతెరంగున వ్యాపించును. శరీరమునం దచ్చటచ్చట బొబ్బలు లేచి కుళ్లును.

ప్రాణహరకీటదష్టలక్షణములు.

మూ. లిఙ్గం ప్రాణహరం శృణు,
సర్పదష్టే యథా శోథః వర్ధతే సోగ్రగన్ధ్యసృక్. 142
దంశోఽక్షిగౌరవం మూర్ఛా సరుగార్తః శ్వసిత్యపి,
తృష్ణాఽరుచిహారీతశ్చ భవేద్దూషీవిషార్దితః. 143

వ్యా. ప్రాణహరములగు కీటకములు కరచినయెడ పాము కరచినవిధముగ కరచిన చోట శోథము (వాపు) వృద్ధినొందును. మిక్కిలి తీవ్రమైన వాసనతో కూడి రక్తము వెడలును. కన్నులు బరువుగ నుండును. మూర్ఛగ్రమ్మును. మిక్కిలి తీవ్రమైనబాధతో

కూడి శ్వాసము వెడలును. దప్పియు, అరోచకంబును తీవ్రమగును. అట్టిలక్షణములబట్టి ప్రాణహారమగు దూషీవిషముచే బాధితునిగ నెరుంగునది.

దూషీవిషలూతాదష్టవిషలక్షణములు.

మూ. దంశస్య మధ్యే యత్కృష్ణశ్యావం వా జాలకావృతం,
దగ్ధాకృతి భృశం పాకిక్లేదశోథజ్వరాన్వితమ్. 144
దూషీవిషాభిర్లూతాభిః తం దష్టమితి నిర్దిశేత్,

వ్యా. దూషీవిషములయిన సాలెపురుగులు కరచినపుడు అవి కరచినచోట కాటు నడిమి నల్లని రంగైనను, శ్యామవర్ణంబైనను కల్గియుండును. సన్నని రంధ్రములు అనేకము లుండును. కాటున అగ్నిచే కాల్చినట్లు మంటకల్గి పుండగును. ద్రవముతో మాంసము కుళ్లును. జ్వరము కల్గును. ఈలక్షణములుబట్టి దూషీవిషములగు సాలెపురుగులగు సాలెపురుగులచే కరువబడెనని యెరుంగునది.

ప్రాణహరలూతాదష్టవిషలక్షణము.

మూ. సర్వాసామేవ తాసాం చ దంశే లక్షణముచ్యతే. 145
శోఫః శ్వేతా సితా రక్తాః పీతా వా పిడకాః జ్వరః,
ప్రాణాన్తకో భవేచ్ఛ్వాసః దాహహిక్కాశిరోగ్రహాః. 146

వ్యా. పైజెప్పబడిన సాలెపురుగులు కరచినప్పుడు కాటున వాపుకల్గి శ్వేతవర్ణంబును, నలుపును, ఎరుపును, పసుపును, ఈరంగులలో నొకరంగుతో కూడిన బొబ్బలు కల్గి జ్వరము వ్యాపించి తీవ్రమయిన శ్వాసంబును, మంటయు, యెక్కిళ్లును, తల నొప్పియు కల్గినయెడ అట్టిలూతావిషము ప్రాణాంతకమైనదని యెరుంగునది.

(లూతాభేదములు పదునారువిధములుగ నుండును. అందు ఎనిమిదిభేదములు కృచ్ఛ్రసాధ్యములు, త్రిమండలామునగుభేదములు ఎనిమిదియు నసాధ్యములు. ఈపదు నారిటి నామరూపలక్షణభేదంబులును, ప్రాగుత్పత్తి ప్రకారంబును సుశ్రుతమున "వక్ష్యామి లూతాప్రభవం పురాణమ్" (సు. కల్ప. అ. ౮) అని యుపక్రమించి వివరింపబడినది. కాయచికిత్సాప్రధానమగు నీ తంత్రమున వానివివరణము అప్రధాన మగుటంజేసి యీతంత్రకారు లుపేక్షించెను.)

దూషీవిషాఖుదష్టలక్షణములు.

మూ. ఆదంశాచ్ఛోణితం పాణ్డు మండలాని జ్వరోఽరుచిః,
లోమహర్షశ్చ దాహశ్చాఽప్యాఖుదూషీవిషార్దితే. 147

వ్యా. దూషీవిషము (మందవీర్యవిషము)కల యెలుకలు కరచినయెడ కాటునుండి పాండువర్ణమైన రక్తము వెడలును. శరీరముపైని మండలాకారములైన పొడలు పుట్టును. జ్వరము కల్గును. అరుచియు, రోమహర్షణమును, మంటయు కల్గును.

అసాధ్యమూషికాదష్టవిషలక్షణములు.

మూ. మూర్ఛాంగశోథవైవర్ణ్యక్లేదశబ్దాశ్రుతిజ్వరాః,
శిరోగురుత్వం లాలాసృక్ ఛర్దిశ్చాఽసాధ్యమూషికైః. 148

వ్యా. అసాధ్యమైనవిషముగలయెలుకలు కరచినపుడు మూర్ఛయు, వొడలియందు వాపును, వివర్ణతయు కలుగును. కాటున ద్రవము పుట్టి చీముపట్టును. ఈవిషముచే బాధింపబడినవానికి చెవులు వినబడదు. జ్వరము వచ్చును. తల బరువుగ నుండును. నోట జొల్లుకారును. రక్తము వాంతియగును.

కృకలాసక (తొండలేక ఊసరవిల్లి)యొక్క విషలక్షణము.

మూ. శ్యావత్వమథ కార్ష్ణ్యం వా నానావర్ణత్వమేవ వా,
మోహః పురీషభేదశ్చ దష్టే స్యాత్కృకలాసకైః. 149

వ్యా. తొండయైనను, ఊసరవిల్లియైనను కరచినచో వానిశరీరమెల్ల శ్యామవర్ణంబుగ నైనను, నల్లనిరంగు కల్గియైనను, అనేకవర్ణముల కల్గియైన నుండును, మూర్ఛ గ్రమ్మును, విరేచనమగును.

తేలుయొక్క విషలక్షణము.

మూ. దహత్యగ్నిరివాదౌ తు భినత్తీవోర్ధ్వమాశు చ,
వృశ్చికస్య విషం యాతి దంశే పశ్చాత్తు తిష్ఠతి. 150

వ్యా. తేలు కుట్టినప్పుడు తొలుత నిప్పున కాల్చినవిధముగ మంట పుట్టును. పిమ్మట నతిశీఘ్రముగనే శరీరమున పగులదీయునట్లు కుట్టినచోటినుండి పైకి వ్యాపించును. ఇత్తెరంగున తేలువిషము శరీరమున వ్యాపించి కొంతకాలమునకు కుట్టినచోటికి దిగియచ్చట నుండును.

తేలువిషముయొక్క అసాధ్యలక్షణము.

మూ. దష్టోఽసాధ్యస్తు హృత్ (వృక్) ఘ్రాణరసనోపహతో నరః,
మాంసైః పతద్భిరత్యర్థం వేదనార్తో జహాత్యసూన్. 151

వ్యా. కన్నులు, హృదయము, ముక్కు, నాలుక, యీస్థలములయందు తేలు కుట్టినయెడ విష మసాధ్యమగును. మరియు శరీరమునందలి మాంసము శిథిలమై యూడి

పడుచున్నను బాధ మిక్కిలి యధికమైనను మనుజులు ప్రాణముల శీఘ్రముగ వదలుదురు.

కణభదష్టవిషలక్షణము.

మూ. విసర్పశ్శ్వయథుశ్శూలం జ్వరశ్ఛర్దిరథాపి చ,
లక్షణం కణభైర్దష్టే దంశశ్చైవ విశీర్యతే. 152

వ్యా. కణభములు (కణుదురీగెలు) కరచినయెడ వాపు కల్గి అయ్యది మిక్కిలి తీవ్రమైన పోటుతో కూడి శరీరమున నల్గెడల విసర్పమును బోలె వ్యాపించును. జ్వరంబును వాంతియు కల్గును. కరచినకాటు పగులును.

కణభభేదములు సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"త్రికణ్టకః కుణీ చాపి హస్తికక్షోఽపరాజితః, చత్వార ఏతే కణభాః వ్యాఖ్యాతాస్తీవ్రవేదనాః." (సు. కల్ప. అ. ౮).

ఉచ్చిటింగదష్టవిషలక్షణము.

మూ. హృష్టరోమోచ్చిటింగేన స్తబ్ధలిఙ్గోఽభృశార్తిమాన్,
దష్టః శీతోదకేనేవ సిక్తాన్యఙ్గాని మన్యతే. 153

వ్యా. ఉచ్చిటింగమనుతేలు కరిచినయెడ రోమాంచము కల్గును. గుహ్యాము స్తంభించి మిక్కిలి బాధ కల్గును. శరీరమునందెల్ల చల్లనినీళ్లను చల్లినవిధముగ జడమై యుండును. ("ఉచ్చిటింగాఖ్యో వృశ్చికః" అని సర్వాఙ్గసుందరవ్యాఖ్యలో వృశ్చికభేదము ఉచ్చిటింగమని చెప్పబడినది).

మండూకదష్టవిషలక్షణము.

మూ. ఏకదంష్ట్రార్దితః శూనః సరుక్స్యాత్ పీతకః సతృట్,
ఛర్దిర్నిద్రా చ మణ్డూకైః సవిషైర్దష్టలక్షణమ్. 154

వ్యా. విషముతో కూడినకప్ప కరచిన కాటున నొక్క కోర మాత్రము గ్రుచ్చియుండును. దానివిషముచే బాధితునకు నొప్పితో కూడి శరీరము వాచును. శరీరము పచ్చగ నుండును. దప్పికల్గును. వాంతి యగును. నిద్ర వచ్చును.

మత్స్య-జలౌకాదష్టవిషలక్షణములు.

మూ. మత్స్యాస్తు సవిషాః కుర్యుః దాహశోఫరుజస్తథా,
కణ్డూం శోథం జ్వరం మూర్ఛాం సవిషాస్తు జలౌకసః. 155

వ్యా. విషముతో గూడిన చేపలచే కరవబడినవానికి మంట కల్గును. వాపుపుట్టును. నొప్పి కల్గును. మరియు విషముతో గూడినజలగలు కరిచినయెడ దురదయు వాపును జ్వరంబును మూర్ఛయు కల్గును.

బల్లి, జెఱ్ఱి, దోమలు, వీనివిషలక్షణములు.

మూ. దాహతోదస్వేదశోథకరీ తు గలగోడికా,
(విదాహం శ్వయథుం తోదం స్వేదం తు గృహగోధికా,)
దంశే స్వేదం రుజం దాహం కుర్యాచ్ఛతపదీవిషమ్. 156
కణ్డూమాన్మశకైరీషత్ శోథస్స్యాన్మన్దవేదనః,
అసాధ్యకీటసదృశమసాధ్యమశకక్షతమ్. 157

వ్యా. గలగోడిక(విషముతో గూడినబల్లి)కరచినయెడ మంటయు పోటును చెమటయు వాపును కల్గును. విషముతో గూడిన యడవిజెఱ్ఱి కరచినయెడ కాటున చెమట బట్టును. నొప్పియు మంటయు పుట్టును. దోమలు కుట్టినయెడ దురదయు కొంచెముగ వాపును కల్గును. కొంచెముగ నొప్పి పుట్టును. కొండదోమలవిషము అసాధ్యముగ నుండును. వానిలక్షణములను అసాధ్యకీటలక్షణములబట్టి యెఱుంగునది.

దోమకాటువిషలక్షణములు.

మూ సద్యః ప్రస్రావిణీ శ్యావా దాహమూర్ఛాజ్వరాన్వితా,
పిడకా మక్షికాదంశే తాసాం తు స్థగికాఽసుహృత్. 158

వ్యా. విషముతో గూడిన యీగ కరచినయెడ వెంటనే కుట్టినచోట శ్యామవర్ణమైన బొబ్బలేచి యందుండి నీరు స్రవించుచుండును. మంట పుట్టును. మూర్ఛయు జ్వరంబును కల్గును. స్థగికయను జాతిలో చేరినయీగ కరిచినయెడ దానివిషము ప్రాణముల హరించును.

(సుశ్రుతమునందు "మక్షికాః కాంతారికా, కృష్ణా, పిఙ్గళికా, మధూలికా, కషాయీ, స్థగికా చేత్యేవం షట్" (సు. కల్ప. అ. ౮) అని మక్షికాభేదము లారుగ జెప్పబడినవి. అందు స్థగికయనునది ప్రాణహరంబని యిచ్చట నిర్దేశింపబడినది).

స్థానాదివిశేషముచే సర్పవిషాఽసాధ్యత్వము.

మూ. శ్మశానచైత్యవల్మీకయజ్ఞాశ్రమసురాలయే,
పక్షసన్ధిషు మధ్యాహ్నే సాఽర్ధరాత్రేఽష్టమీషు చ. 159

న సిధ్యన్తి నరా దష్టాః పాషణ్డాయతనేషు చ,
దృష్టి-శ్వాస-మల-స్పర్శవిషైః ఆశీవిషై స్తథా. 160
వినశ్యన్త్యాశు సమ్ప్రాప్తాః దష్టాః సర్వేషు మర్మసు,

వ్యా. శ్మశానము, చైత్యము (గ్రామదేవతానివాసమునకై గ్రామమధ్యమున నిర్ణయించిన గొప్పవృక్షము), పుట్ట, యజ్ఞముల సల్పుప్రదేశము, ఋష్యాదులు నివసించు ఆశ్రమస్థలములు, దేవాలయము, ఈస్థలవిశేషములయందు పాము కరచినను; అమావాస్య పూర్ణిమ, మధ్యాహ్నము, అర్ధరాత్రి, అష్టమి, అనునీకాలవిశేషములయందు పాము కరిచినను; కాపాలికులు మున్నగు పాషండులయొక్క యాలయములయందును పాము కరిచినను; అట్టి సర్పవిషము కుదరనేరదు. మరియు, దృష్టి, నిశ్వాసము, మలము, అను వానియందు విషముకల సర్పములు ఆశీవిషము లనబడును. అట్టియాశీవిషసర్పములచే కరవబడినవారికి సర్వవిధములైన చికిత్సల జేసినను విషము నివర్తించక శీఘ్రముగనే మృతినొందెదరు.

ఇచ్చట 'దృష్టిశ్వాస' అని చెప్పినది ఆశీవిషసర్పస్వరూపలక్షణము. ఈలక్షణము తంత్రాంతరమున—"దృష్టినిశ్వాసాదిభిర్ది వ్యాస్సర్పాః ఆశీవిషాః, ఆశుకారిత్వాత్" అని చెప్పబడినది.

సర్పవిషము తీవ్రముగ వృద్ధినొందు కారణములు.

మూ. (యేన కేనాపి సర్పేణ సమ్భవస్సర్వ ఏవ చ.) 161
భీతమత్తాఽబలోష్ణక్షుత్తృషార్తే వర్ధతే విషం,
విషం ప్రకృతికాలౌ చ తుల్యౌ ప్రాప్యాఽల్పమన్యథా.
(ప్రాణాల్పమన్యథా.) 162

వ్యా. మనుజుడు భయమునొంది యున్నను, మద్యము మున్నగువానిచే మత్తునొందియున్నను, బలహీనుడుగ నున్నను, ఉష్ణముచేనైనను ఆకలిచేనైనను పీడితుడై యున్నను, అట్టివాని నేవిధమైన సర్పము కరిచినను విషము మిక్కిలి తీవ్రమై వృద్ధి నొందును. మనుజుని ప్రకృతియు కాలంబును విషమునకు సమానగుణములుగ నున్నను అప్పు డేవిధమైనసర్పము కరచినను దానివిషము మిగుల తీవ్రమై వృద్ధినొందును. అటు గాక కాలంబును ప్రకృతియు విషమునకు విరుద్ధగుణములుగ నున్నచో విషము స్వల్పముగ నుండును. (మనుజుని ప్రకృతి యుష్ణంబును కాలము గూడ నుష్ణంబు నైయున్న యెడ విషము స్వభావముచేతనే యుష్ణప్రధానము, కావున ప్రకృతికాలములు విషము

నకు సమానగుణము లగును. అట్టియెడ విషము ఎట్టిదైనను మిగుల తీవ్రమగుననియు; అటుగాక మనుజుడు కఫప్రకృతియు కాలము శీతంబు నైయున్నయెడ విషమునకు విరుద్ధ గుణంబు లగుటంజేసి తీవ్రత నుడుగుననియు భావము).

మందవిషసర్పములు.

మూ. వారివిప్రహతాః క్షీణాః భీతా నకులనిర్జితాః,
వృద్ధా బాలాస్త్వచో ముక్తాః సర్పా మన్దవిషాః స్మృతాః 163
సర్వదేహాశ్రితం క్రోధాద్విషం సర్పో విముఞ్చతి,
తదేవాహారహేతోర్వా భయాద్వా న ప్రముఞ్చతి. 164

వ్యా. నీళ్లచే గొట్టబడిన సర్పంబులును, కృశించిన సర్పంబులును, భయపడిన సర్పంబులును, ముంగిసలచే పోట్లాడి తప్పించుకొనిన సర్పంబులును, ముసలిపాములును, పసిపాములును, కుబుసమును వదలిన సర్పంబులును, ఇవి యన్నియు తీవ్రము దక్కి స్వల్పమైనవిషము కల్గియుండును. సర్పములు కోపము కల్గినప్పుడు తనశరీరమునందెల్ల వ్యాపించి యుండువిషమును కాటున విడచును. అయ్యది యాహారమును తినియున్నపుడును, భయపడి యున్నపుడును, విషమును పూర్తిగ విడువదు. (కావున పైజెప్పిన కారణములచే విషము స్వల్పముగ నుండునని భావము).

గోనససర్పములు (కొండచిలువలు) ముసలితనమున విషము వృద్ధినొంది యుండునని "గోనసాః స్థవిరా స్తథా...భవన్త్యాశీవిషోపమాః" (శ్లో. ౧౩౬) అనువాక్యముచే పైని చెప్పబడినదికావున ఇచ్చట "వృద్ధాః" అనుపదముచేత గోనసములు దక్క తక్కినసర్పములకే యన్వయించునది. మరియు సర్పములకు విషము శరీరమునందెల్ల (మనుజులకు శుక్రమునుబోలె) వ్యాపించి యుండును. అయ్యది కోపోద్రేకమునం జేసి కోరలయందు సంక్రమించి కాటున విడువబడును. కోపము లేక భయపడి యుండు సమయమున కోరలయందు మాత్రము స్వల్పముగనుండువిషమునే విసర్జించును. కావున భయపడిన సర్పములకు విషము స్వల్పముగ నుండును.

కీటాదివిషములకు వాతాదిదోషవ్యవస్థ.

మూ. వాతోల్బణవిషాః ప్రాయః ఉచ్చిటిఙ్గాః సవృశ్చికాః,
వాతపిత్తోల్బణాః కీటాః శ్లైష్మికాః కణభాదయః. 165

వ్యా. ఉచ్చిటింగములను వృశ్చికభేదములను, సాధారణమైన వృశ్చికజాతియు, వాతాధికమైన విషమును ప్రాయికముగ కల్గియుండును. లూత మున్నగు కీటకములు వాత

పి త్తము లధికముగాగకల విషముతో కూడి యుండును. కణభములు (కణుదురీగలు) మున్నగునవి కఫాధికమైన విషమును కల్గియుండును.

విషమున వాతాదిలింగములబట్టి చికిత్సావిధానము.

మూ. యస్య యస్య హి దోషస్య లిఙ్గాధిక్యాని లక్షయేత్,
తస్య తస్యౌషధైః కుర్యాద్విపరీతగుణైః క్రియామ్.   166

వ్యా. విషము వ్యాపించినప్పుడు అట్టివిషముచేత నేయేదోషమునకు సంబంధించిన లక్షణము లధికముగ కనబడునో ఆయాదోషమునకు విరుద్ధగుణములయిన యౌషధములచే చికిత్స జేయనగును.

వాత-పి త్త-కఫోల్బణవిషలక్షణములు.

మూ. హృత్పీడోర్ధ్వానిలః స్తంభః సిరాయామోఽస్థిపర్వరుక్,
ఘూర్ణనోద్వేష్టనం గాత్రశ్యావతా వాతికే విషే   167
సంజ్ఞానాశోష్ణనిశ్వాసౌ హృద్దాహః కటుకాస్యతా,
దంశా(మాంసా)వదరణం శోథో రక్తపీతశ్చ పైత్తికే.   168
వమ్యరోచకహృల్లాసప్రసేకోత్క్లేశగౌరవైః,
సశైత్యముఖమాధుర్యైః విద్యాచ్ఛ్లేష్మాధికం విషమ్.   169

వ్యా. వాతాధికమైన విషము శరీరమున వ్యాపించియున్నపుడు రొమ్మునొప్పియు ఊర్ధ్వశ్వాసమును కల్గును. శరీరము స్తంభించును. నరములు లాగును. ఎముకలయందును కీళ్లయందును నొప్పి పుట్టును. శరీరము వణకును, అవయవములు కొంకరలు పోవును. శరీరమంతయు శ్యామవర్ణముగ నుండును.

పిత్తాధికవిషమున ప్రజ్ఞ తప్పును. నిశ్వాసము వేడికల్గి వెడలును రొమ్మున మంట పుట్టును. నోరు చేదుగనుండును. కుట్టినస్థలమునందును, మాంసమునందును పగులదీయునట్లు బాధ కల్గును. (లేక బ్రద్దలుగ పగులును.) యెరుపును పసుపురంగును కల వాపు కరచినస్థలమున పుట్టును.

శ్లేష్మాధికమైనవిషమున వాంతియగును. నోరు అరుచి కల్గియుండును. ఓకరింతలు వచ్చును. నోట జొల్లు కారును. వాంతియగును. శరీరము బరువుగ నుండును చల్లబడును. నోరు తీపికల్గియుండును.

వాతోల్బణవిషచికిత్స.

మూ. ఖండేన చ ప్రణాలేపః తైలాభ్యఞ్జశ్చ వాతికే,
స్వేదో నాడీపులాకాద్యైః బృంహణాశ్చ విధిర్హితః.   170

వ్యా. వాతాధికవిషమున చందనముచేత వ్రణమునకు పట్టువేయవలయును. నువ్వులనూనెచే నభ్యంగనము చేయించవలయును. గల్లపొట్టు మున్నగువానిచే నాడీ స్వేదనమును చేయవలయును. శరీరమునకు బలము కల్గించు బృంహణము చేయనగును. (వాగ్భటమున "పిణ్యాకేన వ్రణాలేపః" అని యున్నది. నువ్వులతెలికపిండిని పట్టువేయ వలెనని యర్థము.)

పిత్త-కఫోల్బణవిషచికిత్స.

మూ. సుశీతైః స్తంభయేత్సేకైః ప్రదేహైశ్చాపి పైత్తికం,
లేఖనచ్ఛేదనస్వేదవమనైః శ్లైష్మికం జయేత్. 171

వ్యా. పిత్తాధికవిషమున మిక్కిలి చల్లగనుండు సేకములచేతను, పట్టులచేతను విషమును వ్యాపింపనీక స్తంభింపచేయవలయును. శ్లేష్మాధికవిషమున లేఖనము ఛేదనము స్వేదనముచేసి వమనము చేయించవలయును.

సర్వవిషసామాన్యముగ శీతక్రియావిధి.

మూ. విషేష్వపి చ సర్వేషు సర్వస్థానగతేషు చ,
అవృశ్చికోచ్చిటిఙ్గేషు ప్రాయః శీతో విధిర్హితః. 172

వ్యా. ఉచ్చిటింగములు, వృశ్చికములు తక్క తక్కిన యితరజంతువులవిషము లన్నిటియందును అట్టివిషము ఏస్థానమున వ్యాపించియున్నను మిక్కిలి శీతప్రధానమైన చికిత్సను చేయుట చాల హితకరము.

వృశ్చికవిషచికిత్స.

మూ. వృశ్చికే స్వేదమభ్యఙ్గం ఘృతేన లవణేన చ,
సేకాంశ్చోష్ణాన్ ప్రయుఞ్జీత భోజ్యం పానం చ సర్పిషః. 173
ఏతదేవోచ్చిటిఙ్గేఽపి ప్రతిలోమం చ పాంశుభిః,
ఉద్వర్తనం సుఖాంబూష్ణైస్తథావచ్ఛాదనం ఘనైః. 174

వ్యా. తేలు కుట్టినవిషమున చెమటపట్టించి నేతితో సైంధవలవణముతోను అభ్యంగనస్వేదనమును చేయవలయును. వేడిగనుండు జలము ఆరనాళము మున్నగువానిచేత సేకములు చేయించవలయును. ఘృతముతో కూడిన ఆహారమును ఘృతపానమును చేయనగును. ఉచ్చిటింగవిషమునందును పైజెప్పిన చికిత్సనే చేయనగును. మరియు మట్టిచేత ప్రతిలోమముగ రుద్దవలయును. వేడినీళ్లలో ధూళి మున్నగువానిని కలిపి సుఖోష్ణముగ నున్నపుడు దట్టముగ పట్టువేయవలయును.

వెఱ్ఱికుక్క మున్నగునవి కరచిన విషలక్షణము.

మూ. శ్వా త్రిదోషప్రకోపాత్తు తథా ధాతువిపర్యయాత్,
శిరోఽభితాపి లాలా స్రావ్యధోవక్త్రస్తథా భవేత్. 175
అన్యేఽప్యేవం విధా వ్యాలాః కఫవాతప్రకోపణాః,
హృచ్ఛిరోరుగ్ జ్వరస్తమ్భతృషా మూర్ఛాకరా మతాః. 176

వ్యా. వెఱ్ఱికుక్క కరచినయెడ వాతాది త్రిదోషములు ప్రకోపించును. సంజ్ఞావహధాతువులు విరుద్ధములగును. దానంజేసి శిరస్సునందు సంతాపము కల్గును. నోట జొల్లు కారును. తల క్రిందికివంచుకొని యుండును. మరియు విషముతో కూడిన నక్క శివంగి క్రూరజంతువులు పిచ్చెత్తినపుడు వానిచే కరవబడినవానికి కఫవాతములను ప్రకోపింపజేయును. దానంజేసి హృదయమునందును, శిరస్సునందును నొప్పి కల్గును. జ్వరము వచ్చును. శరీరము స్తంభించును. దప్పియు మూర్ఛయు కల్గును.

సవిష-నిర్విషదంశలక్షణములు.

మూ. కణ్డూనిస్తోదవైవర్ణ్యసుప్తిక్లేదోపశోషణం,
విదాహరాగరుక్పాతః శోఫో గ్రన్థినికుఞ్చనమ్. 177
దంశావదరణం స్ఫోటాః కర్ణికామణ్డలాని చ,
జ్వరశ్చ సవిషే లిఙ్గం విపరీతన్తు నిర్విషే. 178

వ్యా. విషముతో కూడిన కీటములు మున్నగు పైజెప్పబడిన జంతువులు కరచినయెడ జిల, పోటు, వర్ణముమారుట, స్పర్శజ్ఞానము తెలియకుండుట, కాటున ద్రవము కల్గి కుళ్లుట, ద్రవము లేక యెండుట, మంట, యెరుపుకల్గుట, నొప్పితోకూడి పుండగుట, వాపు, శరీరమున గ్రంధులు వ్యాపించుట, కరచినకాటున పగులుట, బొబ్బలు కల్గుట, దుర్మాంసము పెరుగుట, పొడలు కల్గుట, జ్వరము, ఈలక్షణము లన్నియు కల్గును. పైజెప్పిన కుక్కనక్క మొదలగు జంతువులు విషము లేకుండి కరచినయెడ యీలక్షణములు కలుగవు.

అవస్థానుసారముగ విషచికిత్స.

మూ. తత్ర సర్వే యథావస్థం ప్రయోజ్యాః స్యురుపక్రమాః,
పూర్వోక్తాః విధిమన్యఞ్చ యథావత్ బ్రువతః శృణు. 179

వ్యా. పైజెప్పిన లక్షణములయందు ఆయాయవస్థ ననుసరించి తత్తదనుగుణముగ పైజెప్పబడిన ఇరువదినాల్గు చికిత్సలలో నెద్దానినైన చేయదగును. మరియు నాచికిత్సలుగాక విశేషవిధిగ పైజెప్పబడు చికిత్సావిధానమును వ్యవస్థానుసారముగ చేయదగును.

హృదయవిదాహ, ప్రసేకములయందు విషచికిత్స.

మూ. హృద్విదాహే ప్రసేకే వా విరేకవమనం భృశమ్,
యథావస్థం ప్రయోక్తవ్యం శుద్ధే సంసర్జనక్రమః. 1[illegible]

వ్యా. విషము వ్యాపించుటవలన హృదయమునందు మంటకల్గి నోట [illegible] కారుచున్నయెడ అవస్థానుగుణముగ వమనమునైనను, విరేచనమునైనను, తీవ్రమ[illegible] చేయించవలయును. దానిచే కోష్ఠము శుద్ధమయిన పిదప పేయాది సంసర్జనక్రమ[illegible] ననుసరించి యాహారమును సేవింపదగును.

శిరోగత-నేత్రగతవిషచికిత్స.

మూ. శిరోగతే విషే నస్తః కుర్యాన్మూలాని బుద్ధిమాన్,
బన్ధుజీవస్యభార్గ్యాశ్చ సురసస్యా సితస్య చ. 1[illegible]
దద్యాత్ కాకమయూరాణాం మాంసాసృక్ మస్తకే క్షతే,
ఉపధేయమధో దష్టస్యోర్ధ్వదష్టస్య పాదయోః. 1[illegible]
పిప్పలీమరిచక్షారవచాసైన్ధవశిగ్రుకాః,
పిష్టా రోహితపిత్తేన ఘ్నన్త్యక్షిగతమఞ్జనాత్. 1[illegible]

వ్యా. నక్క కుక్క మున్నగువానివిషము శిరంబున చేరియున్నయెడ మం[illegible] వేళ్లు, గంటుభారంగి, నల్లతులసివేళ్లు, వీనిచే నస్యమును చేయించవలెను. మరియు [illegible] మునం దధోభాగమున కరవబడినవానికి శిరస్సునందును, ఊర్ధ్వశరీరమున కరవబడినవా[illegible] అరికాళ్లయందును కాటు చేసి యావ్రణమున కోడియొక్కయు కాకియొక్క[illegible] నెమలియొక్కయు రక్తముతో కూడిన పచ్చిమాంసము నుంచవలెను. పైజెప్పినజంతు[illegible] విషము కండ్లలో వ్యాపించినయెడ పిప్పళ్లు, మిరియాలు, యవక్షారము, వస, సైంధవ[illegible] ణము, మునగపట్ట, వీని నన్నిటిని రోహితమను మత్స్యముయొక్క పిత్తము చేర్చి నూ[illegible] కన్నులలో కలికము వేయవలెను.

ఆమాశయాదిగతవిషచికిత్స.

మూ. కపిత్థమామం ససితక్షౌద్రం కణ్ఠగతే విషే,
లిహ్యాత్ ఆమాశయగతే తాభ్యాం చూర్ణపలం నతాత్. 18[illegible]
విషే పక్వాశయగతే పిప్పలీం రజనీద్వయమ్,
మఞ్జిష్ఠాం చ సమం పిష్ట్వా గోపిత్తేన నరః పిబేత్. 18[illegible]

రక్తం మాంసం చ గోధాయాః శుష్కం చూర్ణీకృతం హితమ్,
విషే రసగతే పానం కపిత్థరససంయుతమ్. 186
శేలోర్ద్దాలత్వగగ్రాణి బాదరౌదుమ్బరాణి చ,
కటభ్యాశ్చ పిబేద్రక్తగతే మాంసగతే పిబేత్. 187
సక్షౌద్రం ఖదిరారిష్టం కౌటజం మూలమమ్భసా,
సర్వేషు చ బలే ద్వే తు మధూకం మధుకం నతమ్. 188

వ్యా. కంఠమున విషము చేరియున్నయెడ పచ్చివెలగకాయగుజ్జులో చక్కెరను తేనెను కలిపి నాకించవలెను. విషము ఆమాశయమున చేరియున్నయెడ పలపరిమితమైన గ్రంథితగరమును చూర్ణముచేసి తేనెను చక్కెరను కలిపి సేవించునది. విషము పక్వాశయమున చేరినపుడు పిప్పళ్లు, పసుపు, మ్రానిపసుపు, మంజిష్ఠ, వీనిని సమభాగములుగ గూర్చి గోరోచనమున నూరి త్రాగునది. విషము రసధాతువున జేరినపుడు ఉడుము యొక్క మాంసమును రక్తమును ఎండించి చూర్ణముచేసి వెలగకాయరసమున కలిపి త్రాగించవలెను. రక్తధాతువున విషము చేరియున్నపుడు విరిగిచెట్టుయొక్కయు రేగుచెట్టు యొక్కయు అత్తిచెట్టుయొక్కయు, ఎక్కుడుతీగెయొక్కయు వేళ్లనుపట్టలను చిగుళ్లను సమభాగములుగ గూర్చి నూరి కల్కముచేసి నీళ్లలో కలిపి త్రాగవలెను. విషము మాంసమున జేరినపుడు చండ్రవేరును వేపవేరును కొడిసెపాలవేరును నీళ్లు పోసి నూరి త్రాగించవలెను. చిట్టాముట్టివేరును పేరాముట్టివేరును ఇప్పవేరును అతిమధురమును గ్రంథితగరమును సమభాగములుగ గూర్చి నీళ్లుపోసి నూరి పైజెప్పిన శిరోగతాది అవస్థాభేదములన్నిటియందును త్రాగనగును.

కఫాధికవిషమున పిప్పల్యాది-చూర్ణప్రతిసారణము.

మూ. పిప్పలీం నాగరం (మరిచం) క్షారం నవనీతేన మూర్ఛితమ్,
కఫే భిషగుదీర్ణే తు విదధ్యాత్ప్రతిసారణమ్. 189

వ్యా. పిప్పళ్లు, శుంఠి, యవక్షారము, వీనిని చూర్ణముచేసి వెన్నలో కలిపి విషము కఫస్థానమున నున్నపుడు కరచినచోటున నునిచి రుద్దవలెను.

కొన్ని విషహరసిద్ధయోగములు.

మూ. మాంసీకుఙ్కుమపత్రత్వగ్రజనీనతచన్దనైః,
మనశ్శిలావ్యాఘ్రనఖసురసైరమ్బుపేషితైః. 190
పానవస్యాఞ్జనాలేపాః సర్వశోథవిషాపహాః,

వ్యా. జటామాంసి, కుంకుమపువ్వు, లవంగపత్రి, లవంగపట్ట, పసుపు, గ్రంథిత
రము, గంధముచెక్క, మణిశిల, వ్యాఘ్రనఖ మనెడు గంధద్రవ్యము, తులసి, వీని న
టిని కూర్చి నీళ్లుబోసి మెత్తగ నూరి పానమునకును నస్యమునకును అంజనమునకును
మునకు నుపయోగించినచో పలుతెరంగులైన శోఫములును సర్వవిషములును నివర్తించు

సర్వవిషహరయోగము.

మూ. చన్దనం తగరం కుష్ఠం హారిద్రే ద్వే త్వగేవ చ. 19
మనశ్శిలా తమాలశ్చ రసః కైసర ఏవ చ,
శార్దూలస్య నఖశ్చైవ సుపిష్టం తణ్డులామ్బునా. 19
హన్తి సర్వవిషాణ్యేవ వజ్రివజ్రమివాఽసురాన్,

వ్యా. చందనము, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, పసుపు, మ్రానిపసుపు, లవం
పత్రి, మణిశిల, కానుగపట్ట, నాగకేసరములరసము, వ్యాఘ్రనఖమనెడుగంధద్రవ్య
వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి బియ్యపుకడుగునీరు బోసి మెత్తగ నూరి త్రా
నచో విషముల నన్నిటి నింద్రునివజ్రాయుధము రాక్షసుల సమయించుభంగి హరించున

సర్వవిషహరపాన-నస్య-అంజనములు.

మూ. రసే శిరీషపుష్పస్య సప్తాహం మరిచం సితమ్. 19
భావితం సర్పదష్టానాం నస్యపానాఽఞ్జనే హితమ్,

వ్యా. తెల్లమిరియాలను దిరిసనపువ్వులరసమునం దేడుదినములు భావనచేసి పా
కరిచినవారికి నస్యమునకు పానమునకు కండ్లలో కలికము వేయుటకును ఉపయోగించి
యెడ సర్పవిషము నివర్తించును.

సర్పవిషహరపానము.

మూ. ద్విపలం నతకుష్ఠాభ్యాం ఘృతక్షౌద్రచతుష్పలమ్. 19
అపి తక్షకదష్టానాం పానమేతత్సుఖప్రదమ్,

వ్యా. గ్రంథితగరమును చెంగల్వకోష్టును చేరి రెండుపలములను చూర్ణముచే
నెయ్యియు తేనెయు చేరి నాల్గుపలముల పరిమితమున కలిపి త్రాగినయెడ తక్షకమ
మహాసర్పము కరిచినను సుఖముగ విషము నివర్తించును.

దర్వీకరసర్పవిషహరపాన-అంజనములు.

మూ. సిన్ధువారస్య మూలం చ శ్వేతా చ గిరికర్ణికా. 19
పానం దర్వీకరైర్దష్టే నస్యం సమధుపాకలమ్,

వ్యా. వావిలివేళ్లు, తెల్లనిపువ్వులు కల విష్ణుక్రాంతము, (లేక తెల్లదింటెన) వీనిని నూరి త్రాగించి, చెంగల్వకోష్టు తేనెతో చాది కలికము వేసినయెడ దర్వీకర (కృష్ణసర్ప) విషము నశించును.

మండలిసర్పవిషహరయోగము.

మూ. మఞ్జిష్ఠా మధుయష్టీ చ జీవకర్షభకౌ సితా. 196
కాశ్మర్యం వటశుఙ్గాని పానం మణ్డలినాం విషే,

వ్యా. మంజిష్టి, అతిమధురము, జీవకము, ఋషభకము, నేలగుమ్మడు, మఱ్ఱియూడలు, వీనిని సమభాగములుగ కూర్చి నూరి చక్కెర చేర్చి త్రాగినయెడ మండలి (కొండచిలువ) సర్పవిషము శాంతపడును.

రాజీమంతసర్పవిషహరయోగము.

మూ. వ్యోషం సాతివిషం కుష్ఠగృహధూమో హరేణుకా. 197
తగరం కటుకా క్షౌద్రం హన్తి రాజీమతాం విషమ్,

వ్యా. త్రికటుకములు, అతివస, చెంగల్వకోష్టు, కరిదూపము, రేణుకలు, గ్రంథి తగరము, కటుకరోహిణి, వీని నన్నిటిని సమభాగములు గూర్చి చూర్ణము చేసి తేనెతో కలిపి సేవించినయెడ రాజీమంతము లనెడు సర్పములవిషమును హరించును.

అన్ని సర్పవిషములకును పానము.

మూ. గృహధూమం హరిద్రే ద్వే సమూలం తణ్డులీయకమ్. 198
అపి వాసుకినా దష్టః పిబేన్మధు (దధి) ఘృతాప్లుతమ్,

వ్యా. కరిదూపము, పసుపు, మ్రానిపసుపు, చిర్రికూరసమూలము, వీనిని నూరి తేనెను నేతిని చేర్చి త్రాగినయెడ వాసుకి యను సర్పరాజము కరచినను విషము నివర్తించును.

కీటవిషహరచికిత్స.

మూ. క్షీరివృక్షత్వగాలేపః శుద్ధే కీటవిషాపహః. 199
ముక్తాలేపోదరశ్శోథదాహతోదజ్వరాపహః,

వ్యా. కీటవిషములందు తొలుత వమనవిరేచనరూపశోధనముల చేసి పిమ్మట అత్తి, రావి, జువ్వి, మఱ్ఱి, కలజువ్వి అను సీక్షీరివృక్షములయొక్క పట్టను నూరి పూసినయెడ విషమును హరించును. ముత్యములను నూరి పట్టువేసినయెడ కీటవిషముచే కల్గిన వాపు మంట పోటు జ్వరము వీటినన్నిటిని పోగొట్టును.

—— లూతావిషహరచికిత్స. ——

మూ. చన్దనం పద్మకోశీరం శిరీషః సిన్ధువారికా. 200
క్షీరశుక్లనతం కుష్ఠం పాటలోదీచ్య సారిబాః,
శేలుస్స్వరసపిష్టోఽయం లూతానాం సార్వకార్మికః. 201
(యథాయోగం ప్రయోక్తవ్యః సమీక్ష్యాలేపనాదిషు.)

వ్యా. శ్రీగంధము, పద్మకము (పద్మకాష్ఠము,) వట్టివేరు, దిరిసెనము, వావిలివేరు నేలగుమ్మిడివేరు, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, పాదిరివేళ్లు, కురువేరు, సుగంధపాల వేరు, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి విరిగిచెట్టు ఆకుయొక్క స్వరసము పోసి నూరి లూతా(సాలెపురుగుల)విషమున సమయోచితముగ ఆలేపనము, నస్యము, పానము మున్నగు చికిత్సల కుపయోగించిన విషమును హరించును.

—— లూతావిషహరపానయోగము. ——

మూ. మధూకం మధుకం కుష్ఠం శిరీషోదీచ్యపాటలాః,
సనిమ్బసారిబాః క్షౌద్రాః పానం లూతావిషాపహమ్. 202

వ్యా. ఇప్పపట్ట, అతిమధురము, చెంగల్వకోష్టు, దిరిసెనపుపట్ట, కురువేరు పాదిరివేళ్లు, వేపపట్ట, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నూరి చక్కెరయు తేనెయు కలిపి త్రాగినయెడ లూతావిషమును హరించును.

—— కీటలూతావిషమున కర్ణికాపాతనయోగము. ——

మూ. కుసుమ్భపుష్పం గోదన్తః స్వర్ణక్షీరీ కపోతవిట్,
దన్తీ త్రివృత్ సైన్ధవం చ కర్ణికాపాతనం తయోః. 203

వ్యా. కుసుంబపుష్పము, హరిదళము, కంకుష్టము, పావురములమలము, నేపాళపు వేళ్లు, తెల్లతెగడ, సైంధవలవణము, వీనినన్నిటిని కూర్చి నూరి సాలెపురుగులయొక్కయు కీటములయొక్కయు కాటున పెట్టినయెడ అవి కరచుటచే కల్గిన కర్ణిక (దుర్మాంసము) యూడిపోవును.

—— కీటలూతాదంశమునందలి వ్రణహరచికిత్స. ——

మూ కటభ్యర్జునశైరీష శేలుక్షీరిద్రుమత్వచః,
కషాయకల్కచూర్ణాస్స్యుః కీటలూతావ్రణాపహాః. 204

వ్యా. యెక్కుడుతీగ (మాల్కంగుని) పట్ట, మద్దిపట్ట, దిరిసెనపుపట్ట, విరిగిపట్ట అత్తి రావి మున్నగు క్షీరివృక్షములయొక్క పట్టలు, వీనినన్నిటిని గూర్చి కషాయముగ

సైనను, కల్కముగనైనను, చూర్ణముగనైనను సిద్ధముచేసి కీటములు సాలెపురుగులు కరచుటచే కల్గిన వ్రణములకు ప్రక్షాళనము మున్నగువాని కుపయోగించిన వ్రణములు మానును.

మూషకవిషచికిత్స.

మూ. త్వచం చ నాగరం చైవ సమాంశం శ్లక్ష్ణపేషితమ్,
వేయముష్ణాంబునా సర్వం మూషికాణాం విషాపహమ్. 205

వ్యా. దాల్చినిచెక్క, శుంఠి యీరెంటిని సమభాగములుగ గూర్చి నూరి వేడినీళ్లలో కలిపి త్రాగినయెడ యెలుకలవిషమును హరించును.

వృశ్చికాదివిషహరాఽగదయోగము.

మూ. కుటజస్య ఫలం పిష్టం తగరం జాలమాలినీ,
తిక్తేక్ష్వాకుశ్చ యోగోఽయం పానప్రథమనాదిభిః. 206
వృశ్చికోన్దురులూతానాం సర్పాణాం చ విషం హరేత్,
సమానో హ్యమృతేనాయం గరాజీర్ణఞ్చ నాశయేత్. 207
సర్వేఽగదా యథాదోషం ప్రయోజ్యాః సుః త్రికణ్టకే,

వ్యా. కొడిసెపాలగింజలు, గ్రంథితగరము, జాలామాలిని, చేదుసొర, వీని నన్నిటిని సమభాగములుగ కూర్చి చూర్ణముచేసి పానమునకును, నస్యము మొదలైనవానికిని నుపయోగపరచిన తేలువిషము, ఎలుకవిషము, సాలెపురుగులవిషము, సర్పవిషము వీటి నన్నిటిని హరించును. మరియు నీయోగము అమృతమును బోలి విషముల నన్నిటిని హరించును. గరము(పెట్టుడుమందు)చే కల్గిన అజీర్ణము నివర్తించును. పైజెప్పిన విషహరములగుయోగముల నన్నిటిని త్రికంటకకీటవిషమునందు ఆయాదోషముల ననుసరించి యుపయోగింపదగును. (త్రికంటకమనునది కీటవిశేషము. సుశ్రుతమున "ఏకజాతీన తస్మార్ధ్వం కీటాన్ వక్ష్యామి భేదతః,... త్రికంటకః కుణీ చాపి హస్తికక్షోఽపరాజితః. చత్వార ఏతే" (సు. కల్ప. అ. ౮) అని చెప్పబడినది).

వృశ్చికవిషహరాగదము.

మూ. కపోతవిణ్మాతులుఙ్గం శిరీషకుసుమాద్రసః. 208
శక్షీన్యార్కం పయః శుంఠీ కరఞ్జో మధు వార్శికే,

వ్యా. పాపురములమలము, మాదీఫలము, దిరిసెనపువ్వులరసము, కడిలచెట్టుపట్ట, జిల్లేడుపాలు, శుంఠి, కానుగపట్ట, తేనె, వీని నన్నిటిని కూర్చి నూరి లేపాదులకుపయోగించిన తేలువిషము నివర్తించును.

భేక-మత్స్యవిషహరచికిత్స.

మూ. శిరీషస్య ఫలం పిష్టం స్నుహీక్షీరేణ దార్దురే. 209
మూలాని శ్వేతభణ్డీనాం వ్యోషం సర్పిశ్చ మత్స్యజే,

వ్యా. దిరిసెనపువిత్తులను నూరుకొని జెముడుపాలతో కలిపి పూసినచో కప్పవిషము హరించును. తెల్ల విష్ణుక్రాంతముయొక్క వేళ్లను త్రికటుకములను నూరి నేతిలో కలిపి మత్స్యములు కరచుటచే కల్గిన విషమున నుపయోగించునది.

జలగలు మున్నగువానివిషచికిత్స.

మూ. కీటదష్టక్రియాస్సర్వా సమానాః స్యుర్జలౌకసామ్. 210
వాతపిత్తహరీ చాపి క్రియా ప్రాయః ప్రశస్యతే,
వార్శ్చికో హ్యుచ్చిటిఙ్గస్య కణభస్య(శలభస్య)ఔన్దురోగదః. 211

వ్యా. కీటదష్టవిషమునకు చెప్పిన చికిత్సావిధానము లన్నియు జలగలు కరచిన విషమునకు నుపయోగింపదగును. మరియు వాతపిత్తములను హరించు చికిత్సావిధానమును జలగలవిషమునకు చేయుట మిగుల ప్రశస్తము. మరియు వృశ్చికవిషమునకు చెప్పిన చికిత్సయు ఉచ్చిటిఙ్గవిషమునకును కణుదురీగవిషమునకును ఎలుకలవిషమునకును నుపయోగింపదగును.

విశ్వంభరాదికీటవిషహరాఽగదము.

మూ. వచాం వంశత్వచం పాఠాం నతం సురసమఞ్జరీం,
ద్వే బలే నాకులీ కుష్ఠం శిరీషం రజనీద్వయమ్. 212
గుహామతిగుహాం శ్వేతామజగన్ధాం శిలాజతు,
కత్తృణం కటభీం క్షౌరం గృహధూమం మనశ్శిలామ్. 213
రోహీతకస్య పిత్తేన పిష్ట్వా తు పరమోఽగదః,
నస్యాఞ్జనాదిలేపేషు హితో విశ్వమ్భరాదిషు. 214

వ్యా. వస, త్వక్క్షీరి, చిరుబొద్ది, గ్రంథితగరము, తులసి పూగొత్తులు, చిట్టాముట్టి, పేరాముట్టి,సర్పాక్షి, లెక సన్నరాష్ట్రము, చెంగల్వకోష్ఠు, దిరిసెనము,పసుపు మ్రానిపసుపు,

కోలపొన్న, ముయ్యాకుపొన్న, తెల్లదింటెన, వాయింట, శిలాజితు, కిక్కసగడ్డి, మాల్కంగుని, యవక్షారము, కరిదూపము, మణిశిల, వీనినన్నిటిని సమభాగములుగకూర్చి రోహితకమను మత్స్యముయొక్క పిత్తమును కలిపి నూరి నస్యమునకును, అంజనమునకును, ఆలేపము మున్నగు క్రియావిధానములయందు నుపయోగించినచో విశ్వంభరా మున్నగు కీటములయొక్క విషమును హరించును. ఇయ్యది మిగుల శ్రేష్ఠమయిన విషహరౌషధము. (విశ్వంభరాది త్రయోదశకీటభేదములు సుశ్రుతమున నిట్లు వివరింపబడినది:—"విశ్వమ్భరః......త్రయోదశైతే సౌమ్యాస్స్యుః కీటాః శ్లేష్మప్రకోపణాః" (సు.కల్ప. అ. ౮) విశ్వాంభరాది కీటభేదములు పదుమూడును కఫప్రకోపకరములు.)

జెఱ్ఱివిషమును హరించుచికిత్స.

మూ. స్వర్జికాఽజశకృత్క్షారస్సురసాఽఽఘాక్షిపీడకః,
మదిరామణ్డసంయుక్తో హితశ్శ్వేతపదీవిషే.　　　　215

వ్యా. స్వర్జికాలవణము, మేకపెంటికలు, యవక్షారము, తులసి, అక్షిపీడకమను శింబీవిశేషము, వీనినన్నిటిని నూరి మదిరయను మద్యముయొక్క మీఁది తేటలో కలిపి కంటిలో నునిచి రుద్దినయెడ జెఱ్ఱివిషమును హరించును. (ఇచ్చట—అక్షిపీడకమన—"శ్వేతపీతశిమ్బీభేదః" అని చక్రపాణివ్యాఖ్యలో నున్నది. "అక్షి పీడయిత్వా యద్రసోఽక్ష్ణి ధీయతే సోఽక్షిపీడోఽక్షిపీడకః" అని గంగాధరకృత జల్పకల్పతరు వ్యాఖ్యలో నున్నది.)

బల్లివిషమునకు చికిత్స.

మూ. కపిత్థమక్షిపీడోఽర్కబీజం త్రికటుకం తథా,
కరఞ్జో ద్వే హరిద్రే చ గలగోడ్యా(గృహగోధా)విషం జయేత్.

వ్యా. వెలగకాయలోని గుజ్జు, అక్షిపీడకమను శింబీభేదము, జిల్లేడువిత్తులు, త్రికటుకములు, కానుగువిత్తులు, పసుపు, మ్రానిపసుపు, వీని నన్నిటిని ఉపయోగించినచో బల్లివిషమును హరించును.

సర్వవిషహరయోగము.

మూ. కాకాణ్డరససంయుక్తో విషాణాం తణ్డులీయకః,
ప్రధానో బర్హిపిత్తేన తద్వద్వాయసపీలుకః.　　　　217

వ్యా. కాకిదొండరసముతో కూడిన చిఱ్ఱివేళ్లును, నెమలిపిత్తముతో కూడిన నల్లతుమికిచెక్కయు సర్వవిషములకును ప్రధానమైనయౌషధముగ నుండును.

—౼ సర్వవిషములకు పంచశిరీషాగదము. ౼—

మూ. శిరీషఫలమూలత్వక్పుష్పపత్త్రైః సమైర్ఘృతైః,
శ్రేష్ఠః పఞ్చశిరీషోఽయం విషాణాం ప్రవరో వధే. 218
(ఇతి పఞ్చశిరీషోఽగదః.)

వ్యా. దిరిసెనపుకాయలు, దానివేరు, దానిపట్ట, పువ్వులు, ఆకులు, ఈయైదిటిని సమభాగములుగ గూర్చి నూరి చూర్ణముజేసి నేతిని వీని కన్నిటికిని సమముగ గూర్చిన నియ్యది పంచశిరీషాగదయోగ మనబడును. ఇయ్యది విషముల కన్నిటికిని మిగుల శ్రేష్ఠమైన యౌషధము.

—౼ చతుష్పద-ద్విపదజంతువిషహరౌషధము. ౼—

మూ. చతుష్పద్భిః ద్విపద్భిర్వా నఖదన్తక్షతం తు యత్,
శూయతే పచ్యతే చాపి స్రవతి జ్వరయత్యపి. 219
సోమవల్కోఽశ్వకర్ణశ్చ గోజిహ్వా హంసపద్యపి,
రజన్యౌ గైరికం లేపః నఖదన్తవిషాఽపహః. 220

వ్యా. పిల్లి మొదలగు నాలుగుపాదములజంతువులైనను, కోతులు అడవిమనుష్యులు మున్నగు రెండుకాళ్లుకల జంతువులైనను గోళ్లచేతను దంతములచేతను కరచినయెడ గాయమువాచి పక్వమై యందుండి పూయాదులు స్రవించి జ్వరము కల్గును. అట్టియెడ వెలిచంద్రచేవ, మద్దిచెక్క, ఎద్దునాలుకచెట్టుపట్ట, హంసపాది (చెప్పుతట్టాకు), పసుపు, మ్రానిపసుపు, గైరికము (కావిరాయి) వీని నన్నిటిని చేర్చి నూరి లేపముచేసినయెడ పైజెప్పిన నఖదంతములచే కల్గినవిషమును హరించును.

—౼ శంకావిషము, దానకల్గులక్షణములు. ౼—

మూ. దురన్ధకారే విద్ధస్య (దష్టస్య) కేనచిద్విషశఙ్కయా,
విషోద్వేగాత్ జ్వరశ్ఛర్దిః మూర్ఛాదాహోఽపి వా భవేత్. 221
గ్లానిర్మోహోఽతిసారశ్చాప్యేతత్ శఙ్కావిషం స్మృతం (మదం,)

వ్యా. గాఢమైన చీకటిలో విషము లేకుండు నేజంతువుచే నైనను కరవబడినయెడ విషమున్నదేమో యను శంకచే గల్గినవిషము శంకావిషము. అద్దాని వేగమునం జేసి వాంతియు జ్వరంబును మూర్ఛయు తాపంబును కల్గును. బడలికయు, మైకంబును, అతిసారంబును కల్గును. ఇయ్యది శంకావిషలక్షణము. (వాస్తవ్యముగ విషము లేకున్నను

విషముండుననుసంశయముచే మనసున భీతి జెంది శంకాప్రభావమునం జేసి విషమునందు వలె జ్వరము మున్నగు లక్షణములు కల్గునని భావము).

శంకావిషమునకు చికిత్సితము.

మూ. చికిత్సితమిదం తస్య కుర్యాదాశ్వాసయన్ బుధః. 222

సితా వైగన్ధికో ద్రాక్షా పయస్యా మధుకం మధు,

పానం సమన్త్రపూతాంబు ప్రోక్షణం సాన్త్వహర్షణమ్ 223

వ్యా. అట్టి శంకావిషపీడితుని మంచిమాటలచే నూరడించుచు నీక్రింద చెప్పబడు చికిత్సితమును చేయవలెను—చక్కెర, శుద్ధిచేయబడిన గంధకము, ద్రాక్షపండు, క్షీరకాకోళి, అతిమధురము, తేనె, వీనిని జలమున జేర్చి యభిమంత్రించిన జలమును త్రాగుటయు, మంత్రింపబడిన పరిశుద్ధజలముచే ప్రోక్షించుటయు, మంచిమాటలచే నూరడించుటయు పైజెప్పిన శంకావిషమున హితముగ నుండును.

విషపీడితులకు హితకరములైన యన్నములు.

మూ. శాలయష్షష్టికాశ్చైవ కోరదూషాః ప్రియఙ్గవః.

భోజనార్థే ప్రశస్యన్తే, లవణార్థే చ సైన్ధవం,

వ్యా. శాలిధాన్యంబులును, అరువదినాళ్లసంబావులును, వరగలును, కొఱ్ఱలును, అన్నమునకై విషబాధితు లుపయోగించవలెను. ఉప్పు నుపయోగించుటకై సైంధవలవణము నుపయోగింపవలెను.

విషపీడితులకు హితములైన శాకములు.

మూ. తణ్డులీయకజీవన్తీవార్తాకసునిషణ్ణకాః. 224

చుచ్చూర్మణ్డూకపర్ణీ చ శాకం చ కులకం హితం,

వ్యా. చిఱ్ఱికూర, పాలకూర, వంగకాయలు, పులిచింతాకు, లేక (చుక్కకూర) యెలుకచెవియాకు, సరస్వతియాకు, చేదుపొట్ల, (లేక కాకర) ఇవి యన్నియు విషపీడితునకు శాకములకై యుపయోగించుట మంచిది.

విషపీడితులకు హితములైన యూషమాంసరసములు.

ధాత్రీ దాడిమమిశ్రార్థే యూషా ముద్గహరేణుభిః. 225

రసాశ్చైణశిఖిశ్వావిల్లావతిత్తిరపార్షతాః,

విషఘ్నౌషధసంయుక్తా రసా యూషాశ్చ సంస్కృతాః. 226

అవిదాహీని చాన్నాని విషార్తానాం భిషగ్జితం,

వ్యా. ఆహారపదార్థములయందు పులుపు చేర్చుటకై యుసిరికకాయలరసమును పుల్లదానిమ్మరసమును చేర్చుట మంచిది. పెసలు, హారేణుకలు చేర్చి చేయబడిన యూషములును, జింకలు, నెమళ్లు, శల్యమృగములు, లావుకపిట్టలు, తీతువుపిట్టలు, పొడలయిఱ్ఱి (దుప్పి), ఈజంతువులమాంసరసములను విషహరౌషధముల జేర్చి సంస్కరింపబడిన మాంసరసములును యూషములును, విదాహకరములు గాని యన్నంబులును విషపీడితులకు చాల హితకరములై యుండును.

విషపీడితులు విసర్జింపవలసినవి.

మూ. విరుద్ధాఽధ్యశనక్రోధక్షుద్భయాయాసమైథునమ్. 227
వర్జయేద్విషముక్తోఽపి దివాస్వప్నం విశేషతః,

వ్యా. అకాలభోజనము, (లేక పరస్పరసంయోగాదులచే విరుద్ధములగు క్షీరమత్స్యాదుల జేర్చి భుజించుట), అధ్యశనము (భుజించినవెంటనే మరల భుజించుట), క్రోధము, ఆకలిని నిరోధించుట, భయపడుట, శరీరమునకు శ్రమమును కల్గించు పనుల జేయుట, స్త్రీసంభోగము, వీనినన్నిటిని విషపీడితుడు విషముహరించినను కొంతకాలము విడువవలెను. మరియు పవటినిద్రను బొత్తుగవిడిచియుండుట ముఖ్యకర్తవ్యము.

పశ్వాదులకు కల్గిన దష్టవిషలక్షణములు

మూ. ముహుర్ముహుశ్శిరోన్యాసః శోథస్స్రస్తోష్ఠకర్ణతా (శుష్కోష్ఠ
కర్ణతా,) జ్వరః స్తబ్ధాఽక్షిగాత్రత్వం హనుకమ్పోఽఙ్గమర్దనమ్.
రోమాఽపగమనం గ్లానిః అరతిర్వేవథుర్భ్రమః,
చతుష్పదాం భవత్యేతత్ దష్టానామిహ లక్షణమ్. 230

వ్యా. నాల్గుకాళ్లుకలపశువులు మున్నగు జంతువులను పాము మున్నగు విషజంతువులు కరిచినయెడ నయ్యది మాటిమాటికిని తలను వణకించును. శరీరమున వాపు కల్గును. పెదవులును చెవులును పట్టు దప్పి సడలి వ్రేలుచుండును. (లేక ద్రవము లేక శుష్కించును), జ్వరము కల్గును, కన్నులును శరీరంబును స్తంభించి యుండును. దవుడలు వణకును, ఒడలంతయు నొప్పిపుట్టును. శరీరమునందలి రోమము లూడును. బడలియుండును. అరతి కల్గును. కంపము కల్గును. శరీరము చుట్టి తిరిగి పడును. ఇవియన్నియు పాము మున్నగువానిచే కరవబడిన పశ్వాదులకు కల్గు లక్షణములు.

పశ్వాదులవిషమునకు చికిత్స.

మూ. దేవదారు హరిద్రే ద్వే సరలం చన్దనాగరు (సురసం చన్దనాగరు),
రాస్నా గోరోచనాఽజాజీ గుగ్గుల్వ్యోతురసో నతమ్. 231
చూర్ణం ససైన్ధవాఽనన్తం గోపిత్తమధుసంయుతమ్,
చతుష్పదానాం దష్టానాం అగదస్సార్వకార్మికః. 232

వ్యా. దేవదారుచెక్క, పసుపు, మ్రానిపసుపు, సరళపు చెట్టుచెక్క, గంధపుచెక్క, అగరుచెక్క, సన్నరాష్ట్రము, గోరోచనము, జీలకర, గుగ్గిలము, గ్రంథితగరము, సైంధవలవణము, సుగంధపాల, వీని నన్నిటిని సమములుగ గూర్చి చూర్ణముచేసి చెరకురసమున కలిపి, అందు గోపిత్తమును తేనెను చేర్చిన, నియ్యది విషపీడితములగు పశ్వాదుల చికిత్సలన్నిటి కుపయోగింపదగినయౌషధము.

గరవిషప్రయోగము, దాని గల్గులక్షణములు.

మూ. సౌభాగ్యార్థం స్త్రియః స్వేదరజోనానాఽఙ్గజాన్ మలాన్,
శత్రుప్రయుక్తాంశ్చ గరాన్ ప్రయచ్ఛన్త్యన్నమిశ్రితాన్. 233
తైస్స్యాత్ పాణ్డుః కృశోఽల్పాగ్నిః గరశ్చాస్యోపజాయతే,
మర్మప్రధమనాధ్మానం శ్వయథుం హస్తపాదయోః. 234
జఠరం గ్రహణీదోషం యక్ష్మాణాం విషమజ్వరం,
(జఠరం గ్రహణీరోగో యక్ష్మా గుల్మః క్షయో జ్వరః,)
ఏవంవిధస్య చాన్యస్య వ్యాధేర్లిఙ్గాని దర్శయేత్. 235
స్వప్నే మార్జారగోమాయువ్యాళాన్ సనకులాన్ కపీన్,
ప్రాయః పశ్యతి నద్యాదీన్ శుష్కాంశ్చ సవనస్పతీన్. 236
కాలశ్చ గౌరమాత్మానం స్వప్నే గౌరశ్చ కాలకం,
వికర్ణనాసికం వాపి ప్రపశ్యేత్ విహతేన్ద్రియః. 237

వ్యా. స్త్రీలు తమభర్తలను స్వాధీనముగజేసికొని సుఖము ననుభవించ నుద్దేశించి తమశరీరావయవములయందలి చెమటను బుతురక్తమును ఇతరములగు మలములను జేర్చి యౌషధమును సిద్ధముచేసి యన్నము మున్నగు భోజ్యపదార్థములలో కలిపి తమభర్తలకు పెట్టెదరు. మరియు శత్రువులుగ నుండు రాజులును జంతువులశల్యములు స్వల్పవీర్య

ములగువిషద్రవ్యములను జేర్చి యన్నాది భోజ్యపదార్థముల కలిపి వంటవారు భృత్యులు మున్నగువారి మూలమున శత్రువులకు బెట్టెదరు. ఇదియే గరమని చెప్పబడును.

అట్టి గరవిషమును తినుటవలన పాండురోగము, కృశత్వము కల్గును. మరియు నట్టిగరము క్రింద జెప్పబడు రోగరూపముగ పరిణమించును—మర్మస్థలములయందు మథించినవిధముగ బాధయు, కడుపుబ్బరంబును, కాలుసేతులయందు వాపును, మహోదరంబును, గ్రహణీరోగంబును, రాజయక్ష్మంబును, విషమజ్వరంబును కల్గును. మరియు నిట్టిలక్షణములు రోగాంతరంబులును సంక్రమించును. అట్టిరోగికి స్వప్నములలో పిల్లులు, నక్కలు, పులులు, ముంగిసలు, కోతులు, ఈజంతువులు కనబడును. నదులు నీళ్లులేకయు, చెట్లు ఎండియు, స్వప్నమున కనబడును. తనశరీరము నల్లగ నున్నను గౌరవర్ణముగ నున్నట్లును, గౌరవర్ణము కల్గియుండు నెడ నల్లగ నున్నట్లును (వ్యత్యస్తముగ) స్వప్నమున కనబడును. తనశరీరమును చెవులు ముక్కులు లేనట్లును తోచును. ఇట్టి వ్యత్యాసము ఇంద్రియముల పాటవము చెడుటచే సంభవించును. (ఈలక్షణములబట్టి గరపీడితుడని నిర్ణయింపవలెనని భావము.)

పైజెప్పిన గరభేదమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పెను:—"సౌభాగ్యార్థం స్త్రియో భర్త్రే రాజ్ఞే వాఽరాతిచోదితాః, గరమాహారసంపృక్తం యచ్ఛన్త్యాసన్నవర్తినః. నానాప్రాణ్యఙ్గజమలవిరుద్ధౌషధిభస్మనామ్, విషాణాం చాఽల్పవీర్యాణాం యోగో గర ఇతి స్మృతః." (అ-హృ, ఉ. అ. 35)

గరవిషచికిత్స, అందు వమనప్రయోగము.

మూ॥ తమవేక్ష్య భిషక్ ప్రాజ్ఞః పృచ్ఛేత్కిం కైః కదా సహ,
జగ్ధమిత్యుపగమ్యాశు ప్రదద్యాత్ వమనం భిషక్. 238
సూక్ష్మం తామ్రరజస్తస్మై సక్షౌద్రం హృద్విశోధనమ్,

వ్యా॥ పైజెప్పిన లక్షణములు కలరోగిని జూచి జ్ఞానవంతుడగు వైద్యుడు 'నీవెప్పుడు ఎవరితో కూడి యేమి తింటివి' అని యడిగి, వాడు చెప్పునట్టిమాటలవలన గరవిషము ప్రయోగింపబడినట్లు తోచినయెడ వెంటనే వానికి మిగుల సూక్ష్మముగనుండు రాగిరాపొడిని తేనెలో కలిపి యిచ్చి వమనముల జేయించినచో హృదయము శుద్ధమగును.

గరవిషమున స్వర్ణభస్మప్రయోగము.

మూ. శుద్ధే హృది తతశ్శాణం హేమచూర్ణస్య దాపయేత్. 239

హేమ సర్వవిషాణ్యాశు గరాంశ్చ వినియచ్ఛతి,
న సజ్జతే హేమపాఙ్గే విషం పద్మదలేఽమ్బువత్. 240

వ్యా. పైజెప్పిన వమనముచే హృదయము శుద్ధమయినపిదప శాణపరిమితమైన స్వర్ణభస్మము నియ్యవలయును. స్వర్ణభస్మము పలుతెరంగులైన విషములను, గరరూపమయినవిషమును, శీఘ్రముగ హరించును. మరియు స్వర్ణమును సేవించినవారికి శరీరమున యెట్టివిషమయినను (తామరాకులో జలమంటనిభంగి) అంటకుండును.

సర్వవిషహరనాగదంత్యాదిఘృతము.

మూ. నాగదన్తీ త్రివృద్దన్తీ ద్రవన్తీస్నుక్పయఃఫలైః,
సాధితం మాహిషం సర్పిః సగోమూత్రాఢకం హితమ్. 241
సర్పకీటవిషార్తానాం గరార్తానాం చ శాన్తయే,

వ్యా. పెద్దపాపర, తెగడ, దంతివేళ్లు, ఎలుకచెవిచెట్టు వేళ్లు, జెముడుపాలు, మ్రంగకాయ, వీనిని బఱ్ఱెనేతిలో చేర్చి, అందు ఆఢకపరిమితము గోమూత్రము కలిపి ఘృతపాకవిధిప్రకారము, పక్వముచేసి, ఈఘృతము నుపయోగించినయెడ సర్పముల యొక్కయు కీటములయొక్క విషంబును, గరవిషంబును శమించును. (ఇచ్చట నాగదంతీమున్నగువానిని కల్కముచేసి ప్రస్థపరిమితమైన బఱ్ఱెనేతిలో నాల్గవవంతుగ చేర్చి గోమూత్రమును ద్రవమునకై ఆఢకపరిమితమున చేర్చి ఘృతమును సిద్ధముచేయునది.

విషాదరోగహర అమృతఘృతము.

మూ. శిరీషత్వక్ త్రికటుకం త్రిఫలాం చన్దనోత్పలే. 242
ద్వే బలే సారిబాఽఽస్ఫోతాసురభీనిమ్బపాటలాః,
బన్ధుజీవాఢకీ మూర్వా వాసా సురసవత్సకౌ. 243
పాఠాం కోలాశ్వగన్ధార్కమూలయష్ట్యాహ్వపద్మకౌ,
విశాలాం బృహతీం లాక్షాం కోవిదారం శతావరీమ్. 244
కటభీదన్త్యపామార్గౌ పృశ్నిపర్ణీ రసాఞ్జనం,
శ్వేతభణ్డాశ్వఖురకౌ కుష్ఠదారుప్రియంగుకౌ. 245
విదారీం మధుకాత్ సారం కరఞ్జస్య ఫలత్వచం,
రజన్యౌ లోధ్రమఞ్జిష్ఠాంశం పిష్ట్వా సాధ్యం ఘృతాఢకమ్ 246
తుల్యామ్బుభాగగోమూత్రత్ర్యాఢకేతద్విషాపహం,

అపస్మారక్షయోన్మాదభూతగ్రహగరోదరమ్. 247
పాణ్డురోగాన్క్రిమీన్గుల్మాన్ప్లీహోరుస్తంభకామలాః,
హనుస్కంధగ్రహాదీంశ్చ పానాభ్యఞ్జననావనైః. 248
హన్యాత్సంజీవయేచ్చాపి విషోద్బన్ధమృతాన్నరాన్,
నామ్నేదమమృతం సర్వవిషాణాం స్యాద్ఘృతోత్తమమ్. 249
(ఇత్యమృతఘృతం.)

వ్యా. దిరిసెనపుపట్ట, త్రికటుకములు, త్రిఫలములు, చందనము, నల్లకలువలు, చిట్టాముట్టి, పేరాముట్టి, సుగంధపాల, అడవిమల్లె, గన్నేర, వేపపట్ట, పాదిరిపట్ట, మంకెన, కందులు, చాగపట్ట, అడ్డసరము, తెల్లతులసి, కొడిసెపాలవిత్తులు, చిరుబొద్ది, ఊడుగపట్ట, పెన్నేరుగడ్డ, తెల్లజిల్లేడువేరు, యష్టిమధుకము, పద్మకాష్ఠము, వెఱ్ఱిపుచ్చ, వాకుడు, లక్క, దేవకాంచనము, పిల్లితేగలు, యెక్కుడుతీగ, దంతివేళ్లు, ఉత్తరేణివేళ్లు, కోలపొన్న, రసాంజనము, గులిమిడి, సెమ్మిపట్ట, చెంగల్వకోష్టు, దేవదారుచెక్క, ప్రేంకణము, నేలగుమ్ముడు, అతిమధురపుపాలు, కానుగకాయలు, కానుగపట్ట, పసుపు, మ్రానిపసుపు, లొద్దుగుపట్ట, వీని నన్నిటిని ఒక్కొక్కదానిని ఒక్కొక కర్షమువంతున గూర్చి నూరి కల్కముచేసి ఆఢకపరిమితమైన ఘృతమునఁజేర్చి, అందు మేకలయొక్కయు గోవులయొక్కయు మూత్రమును మూఁడాఢకములను దీనికి సమముగ మూఁడాఢకములు జలమును గూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసిన నయ్యది యమృతఘృతమని చెప్పబడును.

ఈఘృతమును పానమునకును, అభ్యంగనమునకును, నస్యమునకు నుపయోగించిన యెడ అపస్మారము, క్షయము, ఉన్మాదము, భూతావేశములు, గ్రహములు, గరవిషము, మహోదరము, పాండురోగము, క్రిమిరోగము, గుల్మరోగము, ప్లీహవృద్ధి, ఊరుస్తంభవాతము, కామలారోగము, హనుగ్రహము (అంకిళ్లు పట్టికొనువాతవ్యాధి) స్కంధగ్రహము (మూపులు స్తంభించువాతము), ఇవి మున్నగువ్యాధుల నన్నిటిని నిర్మూలము చేయును. విషముచేతను, ఉరిబోసుకొనుటచేతను, చచ్చినవారి వెంటనే నస్యాదుల నుపయోగించినచో బ్రతికించును. కావుననే నియ్యది అమృతఘృతమని పేరుచే నుతికెక్కి నానావిధవిషములను హరింప కల్గియుండును.

సర్పాదినివర్తనోపాయము.

భవన్తి చాత్ర:—

మూ. ఛత్రీ ఝర్ఝరపాణిశ్చ చరేద్రాత్రౌ తథా దివా,

తచ్ఛాయాశబ్దవిత్రస్తాః ప్రణశ్యన్త్యాశు పన్నగాః. 250

వ్యా. మనుజుడు పగటియందు గొడుగును రాత్రియందు ఝర్ఝరి యనువాద్యమును వాయించుచు సంచరించినయెడ పగటియందు గొడుగుయొక్క నీడను చూచియు, రాత్రియందు వాద్యధ్వనిని వినియు సర్పములు భయపడి పారిపోవును. కాన సర్పముచే వానికి నపాయము కలుగ నేరదు.

పాము కరచినవెంటనే చేయదగిన చికిత్స.

మూ. దష్టమాత్రో దశేదాశు తం సర్పం లోష్టమేవ వా,
ఉపర్యరిష్టాం బధ్నీయాత్ దంశం ఛిన్ద్యాద్దహేత్తథా. 251

వ్యా. పాము కరిచినవెంటనే కరవబడినమనుజుడు ఆపామునే కరువవలెను. పాముదొరకనియెడ మట్టిపెళ్లనయినను కొరకవలయును. మరియు పాముకరచినతోడనే కాటుకు పైభాగమున పైజెప్పినరీతిగ అభిమంత్రించబడిన గుడ్డపేలిక మున్నగువానిచే గట్టిగ బిగకట్టి కాటును ఛేదించి కొరివితో కాల్చవలయును. అట్లు చేసినయెడ విషము పైకి వ్యాపించక శాంతపడును.

విషహారమణ్యాదిధారణము.

మూ. వజ్రం మరకతస్సారః పిచుకో విషమూషికాః,
కర్కేతనః సర్పమణిః వైడూర్యం గజమౌక్తికమ్. 252
ధార్యం గరమణిర్యాశ్చ వరౌషధ్యో విషాపహాః,
ఖగాశ్చ శారికాక్రౌఞ్చ శిఖిహంసశుకాదయః. 253

వ్యా. వజ్రము, మరకతము, సారము, పిచుకము, విషమూషిక యన విషహారమైనమణివిశేషము, కర్కేతనము, (పద్మరాగము), సర్పములశిరస్సున నుండుమణి, వైడూర్యము, యేనుగుకుంభస్థలమునందలి ముత్యములు ఇవి మున్నగువిషహారములగు మణివిశేషములను, విషహారములగు ఓషధివిశేషములను ధరించినయెడ విషమువలని బాధ కలుగదు. మరియు గోరువంకలు, క్రౌంచపుపక్షులు, నెమళ్లు, హంసలు, చిలుకలు మున్నగు విషహారములయిన పక్షులను ఇండ్లలో సాకి యుంచుకొన్నయెడ పాము మున్నగువిషజంతువులు చేరవు.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః—

మూ. ఇతీదముక్తం ద్వివిధస్య విస్తరైః బహుప్రకారం విషరోగభేషజం,

అధీత్య విజ్ఞాయ తథా ప్రయోజయన్ ప్రజేద్విషాణామవిష
హ్యాతాం బుధః. 254

వ్యా. ఇత్తెరంగున రెండువిధములయి (స్థావర-జంగమభేదములచే) న విషముల యొక్క విస్తరముచే నానావిధభేదములును, వానిచే గల్గిన విషరోగములను, ఆయా విషమునకుదగిన చికిత్సాభేదములను ఈవిషచికిత్సాధ్యాయమున వివరింపబడినది. ఈవిష యముల నన్నిటిని చక్కగ చదివి తెలిసికొని తత్తదుచితముగా నుపయోగించుకొను నెడ యట్టివానిని విషముతో చేరిన యాపత్తు నొకప్పుడును బాధింపనేరదు.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే,
దృఢబలసంపూరితే చికిత్సాస్థానే విషచికిత్సితం నామ
త్రయోవింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నైన చరక సంహిత యను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమునందలి దృఢబలసంపూరితభాగ మున విషచికిత్సిత మనునది ఇరువదిమూడవ యధ్యాయము సమాప్తము.

చతుర్వింశాధ్యాయము.

(ఈయధ్యాయము చరకప్రతిసంస్కృతము.)

అవతరణిక:—విషమునుబోలె మద్యంబును మోహ (అజ్ఞాన) జనకము. మరియు విషరోగమును బోలె మదాత్యయంబును కేవలగుణములచేతనే కల్గును. కావున అట్టి సాజాత్యమునుబట్టి విషచికిత్సితమును జెప్పినపిదప మదాత్యయచికిత్సితము చెప్పబడును:—

మదాత్యయచికిత్సితప్రారంభము.

మూ. అథాతో మదాత్యయచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. విషచికిత్సితమును జెప్పినపిదప విషమునకు సమానగుణమైన మద్యపానముచే గల్గు మదాత్యయమునకు దగుచికిత్సలను భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

మద్యప్రశంస.

మూ. సురైస్సురేశసహితైః యా సురా (పురా) పరిపూజితా,
సౌత్రామణ్యాం హూయతే యా కర్మభిర్యా ప్రతిష్ఠితా. 3

మదమును కల్గించునది యను సామాన్యమయిన యొకలక్షణమువలన నేకరూపముగ మద్యమని వ్యవహరింపబడును. మద్యమున కుత్పత్తికారణములు ధాన్య-ఫల-మూల-సార-పుష్ప-పత్త్ర-కాణ్డ-త్వక్-శర్కర-యనుద్రవ్యములు తొమ్మిదియని సూత్రస్థానమున వివరింపబడినది. (అట్టికారణభేదములచే సురయనునది పలుతెరంగులైయున్నను అన్నిటియందును సామాన్యముగ మదరూపలక్షణము ఏకవిధముగ నుండుటవలన మద్యమనేపదముచేత చెప్పబడునని భావము.)

మూ. యా దేవానమృతం భూత్వా స్వధా భూతా పితౄంశ్చ యా,
సోమో భూత్వా ద్విజాతీన్ యా యుక్తే శ్రేయోభిరుత్తమైః.

వ్యా. మరియు నీసుర అమృతమున కధిష్ఠానమయిన దేవతారూపమునంది దేవతలకును స్వధాశబ్దవాచ్యమైన దేవతారూపము నొంది పితృదేవతలకును, సోమరూపము నొంది బ్రాహ్మణాది ద్విజులకును మిగుల నుత్తమములైన శుభము లొనగూర్చుచుండును. (ఇచ్చట సోమయాగప్రధానమయిన యజ్ఞముల నాచరించువారికి కేవల మైహిక సుఖములే గాక స్వర్గాద్యుత్తమలోకప్రాప్తిరూపమయిన పారత్రికసౌఖ్యమును కల్గించుటకు సోమరూపమైన మద్యమే కారణమైనదని కొనియాడబడినది. ఈవిషయమును గీతాచార్యులును నిట్లుపదేశించిరి:— "త్రైవిద్యా మాం సోమపాః పూతపాపాః యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే, తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోకం అశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్." (భగవద్గీత.)

సురాప్రాశస్త్యము.

మూ. ఆశ్వినం యా మహాత్తేజో బలం సారస్వతం చ యా,
వీర్యమైన్ద్రఞ్చ యా సిద్ధా సోమః సౌత్రామణౌ చ యా. 8
శోకారతిభయోద్వేగనాశినీ యా మహాబలా,
యా ప్రీతిర్యా రతిర్యా వాక్ యా పుష్టిర్యా చ నిర్వృతిః. 9

వ్యా. మరియు నీసుర అశ్వినీదేవసంబంధమయిన గొప్ప తేజోరూపమయి యుండును. వేదసంబంధమయిన మంత్రబలరూపమైయుండును. ఇంద్రసంబంధమైన వీర్యరూపము నొందియుండును. సౌత్రామణి యను యాగవిశేషమున సోమరూపము నొందియుండును. అట్టియీసుర శోకమును, అరతిని, భయమును, ఉద్వేగమును పోగొట్టునదియు, మహత్తరమైన బలమును కల్గించునదియునై ప్రీతిని, రతిని, వాక్కును, పుష్టిని, నిరతిశయసుఖమును, వరుసగ నానారూపముల బొంది కల్గించుచుండును.

సురాపానప్రశంస

మూ. యా సురా సురగన్ధర్వయక్షరాక్షసమానుషైః,
రతిః సురేత్యభిహితా తాం సురాం విధినా పిబేత్. 10

వ్యా. మరియు నియ్యాది దేవతలు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, మనుష్యులు అనువారందరిచేతను; ప్రీతిని కల్గించునట్టిది సురయని కొనియాడబడినది. అట్టి విశేషగుణములు గల సురయను మద్యమున నీక్రింద చెప్పబడువిధి ననుసరించి పానము చేయదగును.

ఇచ్చట "సురైః సురేశసహితైః" అని యుపక్రమించి మద్యముయొక్క యుత్కృష్టతయు దాన గల్గు గుణవిశేషంబులును పరిశుద్ధతయు, మున్నగునవి స్తుతిరూపముగను, సహేతుకముగను చెప్పబడినవి. అవియన్నియు విధివిహితప్రకారము చేయబడిన సురాపానమువలన కల్గునని యెరుంగునది. ఈవిషయమునే యుపసంహారమున "తాం సురాం విధినా పిబేత్" అని తంత్రకారు లుపదేశించిరి.

సురాపానవిధి.

మూ. శరీరకృతసంస్కారః శుచిరుత్తమగన్ధవాన్,
ప్రావృతో నిర్మలైః వస్త్రైః యథర్త్వాద్దామగన్ధిభిః. 11
విచిత్రవివిధస్రగ్వీ రత్నాభరణభూషితః,
దేవద్విజాతీన్సంపూజ్య స్పృష్ట్వా మఙ్గళముత్తమమ్. 12
దేశే యథర్తుకే శస్తే కుసుమప్రకరీకృతే,
సంవాససమ్మతే (సరసాసమ్మతే) ముఖ్యే ధూపసంమోదబోధితే. 13
సోపధానే సుసంస్తీర్ణే విహితే శయనాసనే,
ఉపవిష్టోఽథ వా తిర్యక్ స్వశరీరసుఖే స్థితః. 14
సౌవర్ణై రాజితైశ్చాపి తథా మణిమయైరపి,
భాజనైర్విమలైశ్చాన్యైః సుకృతైశ్చ పిబేత్సదా. 15

వ్యా. మద్యమును పానముచేయ తలచినవాడు బాహ్యములగు స్నానవస్త్రాదులచేతను, అభ్యంతరములగు ప్రకృతి మున్నగువానికి అనుగుణములైన స్నిగ్ధోష్ణాది గుణములతో కూడిన యన్నపానాదులచేతను తన శరీరమునకు సంస్కారము చేసుకొని పరిశుద్ధమయిన మనస్సు కలవాడై మిగుల శ్రేష్ఠములయిన వాసనద్రవ్యములచే పరిమళముతో

కూడి స్వచ్ఛములైన ఆయాబుతువునకు అనుగుణములైన వస్త్రములధరించి చిత్రవర్ణములు గల్గి పలు తెరంగులైన పుష్పమాలికలను, రత్నస్థగితమైన యాభరణములను ధరించి దేవతలను బ్రాహ్మణులను యథోచితముగ పూజించి మంగళకరమైన ద్రవ్యములను స్పృశించి ఆయాబుతువునకు తగిన శీతోష్ణపరిస్థితిచే ప్రశస్తంబును పుష్పములచే వ్యాప్తంబును వసించుటకు యోగ్యంబును పరిమళయుక్త ధూపములచే వ్యాపించినదియు తలగడలతో కూడిన శయనాసనములచే వ్యాప్తమైనదియు నగు ప్రదేశమున సుఖముగ కూర్చొని యైనను, తనశరీరమునకు సుఖముగ నుండునట్లు శయ్యపై కొంచెముగ నొరగియైన నుండి బంగరు వెండిగిన్నెలచేనైనను, మణులతో చేయబడిన పాత్రలచేనైనను, నిర్మలములై రమ్యముగ చేయబడిన నితరములగు పాత్రలచేనైనను, పైజెప్పబడిన నిర్దుష్టమైనమద్యమును త్రాగవలయును.

మద్యపానమున విశేషవిధి.

మూ. రూపయౌవనమత్తాభిః శిక్షితాభిర్విశేషతః,
వస్త్రాభరణమాల్యైశ్చ భూషితాభిర్యథర్తుకైః. 16
శౌచానురాగయుక్తాభిః ప్రమదాభిరితస్తతః,
సంవాహ్యమాన ఇష్టాభిః పిబేన్మద్యమనుత్తమమ్. 17

వ్యా. మరియు రూపముచేతను, యౌవనముచేతను, మదించినవారు, సమయోచితములగు నుపచారముల జేయుట కలవాటుపడినవారును, ఆయాబుతువునకు తగినట్లు వస్త్ర-ఆభరణ-పుష్పమాలికలచే నలంకరింపబడినవారును, పరిశుద్ధతయు అనురాగంబును కలవారును అగు స్త్రీలచేత నిరుప్రక్కల వారిహస్తములచే విలాసార్థమై పట్టుకొనబడి మనస్సు కింపుగ వారితో కూడి సంచరించుచు మద్యమును త్రాగవలయును.

మద్యపానపూర్వనియమములు.

మూ. మద్యానుకూలైర్వివిధైః ఫలైర్హరితకైః శుభైః,
లవణైర్గంధపిశునైః అవదంశైర్యథర్తుకైః. 18
భృష్టైర్మాంసైర్బహువిధైః భూజలామ్బరచారిణాం,
పౌరోగవర్గవిహితైః భక్ష్యైశ్చ వివిధాత్మకైః. 19
పూజయిత్వా సురాన్పూర్వం ఆశిషః ప్రాక్ప్రయుజ్య చ,
ప్రదాయ సజలం మద్యం అర్థిభ్యో వసుధాతలే. 20

(పిబేత్సంపూజ్య విబుధానాశిషస్సమ్ప్రయుజ్య చ,
ప్రదాయ యజనం చాగ్రే త్వర్థిభ్యః పృథివీతలే.)

వ్యా. మరియు మద్యమున కనుకూలమయిన గుణాదులు కల్గి పలుతెరంగులైన పండ్లను, ఆకుకూరలను, ఉప్పుతో కూడి పరిమళయుక్తములై ఆయాఋతువున కనుగుణ మగు నూరుగాయలను, భూమియందు సంచరించు కోడి మున్నగు జంతువులయొక్కయు, జలచరములయిన మత్స్యాదులయొక్కయు, మింట సంచరించు పక్షులయొక్కయు, పలు తెరంగులైన మాంసములను చక్కగ సంస్కరించి పక్వముచేయబడినవానిని పాకశాస్త్రమును చక్కగ నెరింగిన వంటవారిచే పలువిధములుగ చేయబడిన భక్ష్యములను, వీని నన్నిటిని సిద్ధముచేసికొని తొలుత నిష్టదేవతలను పూజించి యట్టి దేవతానుగ్రహము బడసి మద్యము నభిలషించువారికి తొలుత నొసంగి దేవతాప్రీతిగ కొంతమద్యమును భూమిపై నునిచి పిదప పైజెప్పినవ్యంజనముల నప్పుడప్పు డుపయోగించుకొనుచు సంతుష్టచిత్తుడై మద్యమును త్రాగవలయును. (ఇచ్చట "పౌరోగవర్గ" అన వంటవారని యర్థము.)

(ఇచ్చట "శరీరకృతసంస్కారః" అనుశ్లోకము మొదలుజేసి మద్యపానవిధి యింత దనుక చెప్పబడినది. ఈవిషయమునే వాగ్భటాచార్యులును "స్నాతః ప్రణమ్య...పిబేన్మద్యమ్" (అ. హృ. చి. అ. ౭ శ్లో. ౭౫-౮౫) అనుగ్రంథముచే విపులముగ జెప్పిరి.)

వాతప్రకృతి ననుసరించి మద్యపానవిధి.

మూ. అభ్యఙ్గోత్సాదనస్నానవాసోధూపానులేపనైః,
స్నిగ్ధోష్ణైర్భావితశ్చాన్నైర్వాతికో మద్యమాచరేత్. 21

వ్యా. వాతప్రకృతికలమనుజుడు తైలాదులచే నభ్యంగనము చేసికొని, నలుగులు బెట్టికొని, స్నాన మాచరించి, వస్త్రములచేతను, ధూపములచేతను, చందనాద్యనులేపనములచేతను శరీరసంస్కారము చేసుకొని స్నిగ్ధంబులును ఉష్ణంబులు నైన భోజ్యపదార్థముల భుజించి, పిమ్మట మద్యము పానము చేయదగును.

పిత్తప్రకృత్యనుగుణ మద్యపానవిధి.

మూ. శీతోపచారైర్వివిధైర్మధురస్నిగ్ధశీతలైః,
పైత్తికో భావితశ్చాన్నైః పిబన్మద్యం న సీదతి. 22

వ్యా. పిత్తప్రకృతికలమనుజుడు పలుతెరంగులైన శీతోపచారములు చేసికొని మధురంబులును, స్నిగ్ధంబులును, శీతవీర్యములు నైన యన్నపానములచే ఆభ్యంతరసంస్కారము చేసికొని విధ్యుక్తప్రకారము మద్యమును పానముచేసినయెడ చాల గుణవత్తరమైయుండును.

కఫప్రకృతియందు మద్యపానవిధి.

మూ. ఉపచారైరశిశిరైః యవగోధూమభుక్పిబేత్,
శ్లైష్మికో ధన్వజైః మాంసైః మద్యం మరిచకైస్సదా. 23

వ్యా. కఫప్రకృతికలమనుజుడు ఉష్ణములయిన జలాదులచే స్నానాభ్యంగాద్యుపచారముల చేసికొని యవలయొక్కయు గోధుమలయొక్కయు యన్నమును భుజించి జాంగలజంతువులమాంసమును మిరియములపొడిచే సంస్కరించి వాని నుపయోగించుచు మద్యమును పానము చేయదగును.

సామాన్యమైన యుపపత్తి కలవారికి మద్యపాననియమము.

మూ. విధిర్వసుమతామేష భవిష్యద్విభవాశ్చ యే,
యథోపపత్తికైర్మద్యం పాతవ్యం మాత్రయా హితమ్. 24

వ్యా. మద్యపానమును గూర్చి పైజెప్పబడినవిధానమంతయు మిక్కిలి ద్రవ్యవంతులుగ నున్నవారికే పలనుపడును కావున వారి నుద్దేశించి చెప్పబడినవి. అట్టివైభవము లేనివారలు వారివారి యుపపత్తికి తగినసంవిధానమును చేసికొని తగినపరిమాణముతో హితమయినమద్యమును త్రాగవలయును.

వాత-పిత్త-కఫాధికులకు హితకరమద్యములు.

మూ. వాతికేభ్యో హితం మద్యం ప్రాయో గౌడికపైష్టికం,
కఫపిత్తాధికేభ్యస్తు మార్ద్వీకం మాధవం చ యత్. 25

వ్యా. వాతప్రకృతి కలవారికి గుడముచే సిద్ధమైన (గౌడిక) మద్యంబును, పైష్టిక (పిష్టముచే సిద్ధమైన)మద్యంబును, హితముగ నుండును. కఫం బధికముగ కలవారికి మాధవ (తేనెతో సిద్ధమైన) మద్యంబును, పిత్తంబధికముగ కలవారికి మార్ద్వీక (ద్రాక్షపండ్లతో సిద్ధమైన) మద్యంబును హితకరములు. (ఇచ్చట "కఫపిత్తాధికేభ్యః" అనుదానికి "మార్ద్వీకం మాధవం" అనుపదములు విపర్యయముగ "కఫాధికేభ్యః మాధవం, పిత్తాధికేభ్యః మార్ద్వీకం" అని యన్వయించునది).

మద్యమున గుణ-దోషములు కలిసియుండుటకు కారణము.

మూ. బహుద్రవ్యం బహుగుణం బహుకర్మమదాత్మకం,
గుణైర్దోషైశ్చ తన్మద్యం ఉభయం చోపలక్ష్యతే. 26

వ్యా. మద్యము అనేకద్రవ్యములచే సిద్ధము చేయబడినది. కావున ననేకములగు లఘుసూక్ష్మాదిగుణములు కల్గియుండును. కావుననే లేఖనదీపనాదికర్మల ననేకముల

జేయును. మదమును (మత్తును) కల్గించునది. పైజెప్పినవిధముగ ద్రవ్యగుణాదు లనేకములు మిశ్రములై చేరియుండుటవలన గుణములతోడను దోషములతోడను గూడి యుభయాత్మకమై కనపట్టును. (కొందరికి యౌగికమగుటం జేసి గుణకరంబుగను, కొందరికి యౌగికము కామింజేసి దోషకరంబుగను పరిణమించునని యర్థము. మరియు క్రింద జెప్పబడు మూడువిధములైన మదములలో ప్రథమమదమున గుణకరంబును, రెండుమూడు మదములయందు దోషకరంబు నైయుండును).

{ విధ్యుక్తముగ సేవింపబడిన మద్యగుణములు, విధినతిక్రమించి సేవింపబడిన మద్యమున గల్గుదోషములును. }

మూ. విధినా మాత్రయా కాలే హితైరన్నైర్యథాబలం,
ప్రహృష్టో యః పిబేన్మద్యం తస్య స్యాదమృతం యథా. 27
యథోపేతం పునర్మద్యం ప్రసఙ్గాద్యేన పీయతే,
రూక్షవ్యాయామనిత్యేన విషవద్యాతి తస్య తత్. 28

వ్యా. మద్యమును మద్యపానము నుద్దేశించి పైని చెప్పబడిన విధిప్రకారము తగిన పరిమాణముతో హితములైన యన్నాదుల సేవించి వారివారిబలానుగుణముగ సంతుష్టచిత్తుడై మద్యమునకు యుక్తమైనకాలమున త్రాగినయెడ నయ్యది యమృతమువలె శరీరమునకు బలము పుష్టి మున్నగుగుణములగల్గించును. మరియు రూక్షాహారములను చేయుచు శరీరవ్యాయామమును నిరంతరము చేయువాడు శ్రేష్ఠముకాని మద్యమును త్రాగినను, మితిమీరి పలుమారు మద్యమును త్రాగినను, అయ్యది విషమును బోలె ప్రాణాంతకరమగును.

మద్యముచే మదము కల్గువిధము.

మూ. మద్యం హృదయమావిశ్య స్వగుణైరోజసో గుణాన్,
దశభిర్దశ సంక్షోభ్య చేతో నయతి విక్రియామ్. 29

వ్యా. మద్యమును త్రాగినప్పుడు వెంటనే (యోజస్సునకు స్థానమైన) హృదయమున జేరి, తనయందలి (మద్యమునందలి) లఘూష్ణాది దశగుణములచే నోజస్సునందలి గురుశీతాదిగుణములను పదిటిని చెరిచి చిత్తమునకు వికారమును కల్గించును.

మద్యమునందలి పదిగుణములు.

మూ. లఘూష్ణతీక్ష్ణసూక్ష్మాఽమ్లవ్యవాయ్యాశుగమేవ చ,
రూక్షం వికాసి విశదం మద్యం దశగుణం స్మృతమ్. 30

వ్యా. లఘుత్వము (తేలిక), ఉష్ణము (వేడి), తీక్ష్ణత్వము, సూక్ష్మము, అమ్ల
(పులుపు), వ్యవాయి (జీర్ణముకాకయే వ్యాపించుస్వభావము), ఆశు (శీఘ్రకారి), రూక్ష
(జిడ్డులేకుండుట), వికాసి (తైలబిందువు నీటిలో వ్యాపించునట్లు విస్తరించుస్వభావ
విశదము (విడివిడిగ నుండుస్వభావము), అనునీపదిగుణములును మద్యమున చేరియుండు

ఓజస్సునందలి పదిగుణములు.

మూ. గురు శీతం మృదు శ్లక్ష్ణం బహలం మధురం స్థిరం,
ప్రసన్నం పిచ్ఛిలం స్నిగ్ధం ఓజో దశగుణం స్మృతమ్.

వ్యా. గురుత్వము, శీతము (చల్లదనము), మృదుత్వము (మెత్తన), శ్లక్ష్ణము, బహ
లము, మాధుర్యము, స్థిరత్వము, ప్రసన్నత, పిచ్ఛిలము (జిగురు కల్గియుండుట), స్నిగ్ధ
(జిడ్డు), అను నీపదిగుణంబులును ఓజస్సున చేరియుండును.

మద్యగుణములు ఓజోగుణముల జెరచువిధము.

మూ. గురుత్వం లాఘవాత్ శైత్యమౌష్ణ్యాత్ అమ్లస్వభావతః,
మాధుర్యం మార్దవం తైక్ష్ణ్యాత్ ప్రసాదం చాశుభావనాత్
రౌక్ష్యాత్ స్నేహం వ్యవాయిత్వాత్ స్థిరత్వం శ్లక్ష్ణతామపి,
వికాసిభావాత్ పైచ్ఛిల్యం వైశద్యాత్ సాన్ద్రతాం తథా.
సౌక్ష్మ్యాత్ మద్యం నిహన్త్యేవ మోజసః స్వగుణైర్గుణాన్,

వ్యా. మద్యమునందలి లఘుగుణమువలన నోజస్సునందలిగురుత్వమును హరించ
ఇత్తెరంగుననే ఉష్ణగుణమువలన శీతంబును, అమ్లరసము (పులుపు) మాధుర్యంబును,
గుణమువలన మార్దవమును, శీఘ్రకారిత్వమువలన ప్రసాదగుణమును, రూక్షగుణము
స్నిగ్ధత్వమును, వ్యవాయి (వ్యాపించు) గుణమువలన స్థిరత్వంబును, వికాసిస్వభా
వలన శ్లక్ష్ణతను, విశదస్వభావమువలన పిచ్ఛిలత్వంబును, సూక్ష్మగుణమువలన సా
త్వంబును వరుసగ నోజోగుణములు విషగుణములచే చెడును.

ఇచ్చట చెప్పబడినగుణములలో వికాసిత్వము ఆశుగత్వము మున్నగు కొన్ని
ములు వింశతిగుణములలో చెప్పబడలేదు. అయినను గుణము లనంతము లగుటవలన
గూడ గుణములనియే చెప్పబడును. వింశతిగుణపరిగణనమున ప్రవ్యక్తతరముగ న
నవియే సుప్రసిద్ధముగ చేర్కొనబడినవి యని యెరుంగునది.

మద్యపానాధిక్యముచే మదము కల్గువిధము.

మూ. సత్వం తదాశ్రయం చాశు సంక్షోభ్య జనయేన్మదమ్.

రసవాతాది(రసధాత్వాది)మార్గాణాం సత్త్వబుద్ధీన్ద్రియాత్మనామ్,
ప్రధానస్యౌజసశ్చైవ హృదయం స్థానముచ్యతే. 35
అతిపీతేన మద్యేన విహతేనౌజసా చ తత్,
హృదయం యాతి వికృతిం తత్రస్థా యే చ ధాతవః. 36

వ్యా. పైజెప్పిన రీతిగ మద్యము తనయందలి గుణములచేత ఓజస్సునందలి గుర్వాది గుణములను చెరిచి, అట్టియోజస్సు నాశ్రయించియుండు సత్త్వమును (మనస్సును) సంక్షోభమునొందించి మదమును కల్గించును.

మరియు రసాదిధాతువులకును వాతాదిదోషములకును శరీరమున సంచరించుటకు మార్గములైన పది ధమనులకును, మనస్సు బుద్ధి చక్షురాదీంద్రియములు చేతనాధాతు రూపమైన యాత్మ అనువానికిని, (ప్రాణమునకు ముఖ్యాధారమగుటంజేసి) ప్రధానమైన యోజస్సుకును హృదయము స్థానము. మద్యమును అధికముగ (మితిమీరి) త్రాగుటవలన నోజస్సుచెడినయెడ దానికాశ్రయభూతమగు హృదయంబును, అట్టి హృదయమునాధార ముగ జేసికొనియుండు సత్వము బుద్ధి ఇంద్రియములు మున్నగుధాతువులును స్వాభావిక గుణములు మారి వికృతిజెందును. (ఇత్తెరంగున మద్యపానాధిక్యముచే మదము కల్గునని భావము.)

వివరణము:—సకలప్రాణులకును హృదయము ముఖ్యాధారము. ఎట్లనన— బాహువులు మున్నగు షడంగములతో కూడినశరీరంబును, విజ్ఞానంబును, చక్షురాదీంద్రియములును, శబ్దాదితన్మాత్రములును, సుఖాదిగుణములతో కూడినయాత్మయు, మనస్సును, మనస్సుకు విషయమైన సంకల్పంబును, హృదయము నాధారముగ జేసికొనియుండును. అట్టిహృదయము పైజెప్పిన భావముల నన్నిటిని (ఇంటికాధారభూతమైన స్తంభము ఆయింటికి సంబంధించిన పైసామానును ధరించి యుండునట్లు) ధరించియుండును. మరియు జీవాత్మకు ముఖ్యాధారమైన ఓజస్సునకును ముఖ్యస్థానమై యుండును. ఈవిషయమునే అర్థేదశమహామూలీయమున తంత్రకారు లిట్లు చెప్పిరి:—"షడఙ్గమఙ్గం విజ్ఞానం ఇంద్రియాణ్యర్థపఞ్చకమ్, ఆత్మా చ సగుణశ్చేతః చిన్త్యఞ్చ హృది సంశ్రితమ్. ప్రతిష్ఠార్థం హి భావానాం ఏషాం హృదయమిష్యతే, గోపానసీనామాగార కర్ణికే వార్థచిన్తకైః. ....తత్పరస్యౌజసస్థానం తత్రచైతన్యసఙ్గ్రహః." (సూ. అ ౩౦ శ్లో. ౪-౬) ఇత్తెరంగున ప్రాణమునకు ముఖ్యాధారమై యోజస్సు హృదయము నాశ్రయించి యుండును.

అట్టి హృదయాశ్రయమైన యోజస్సునందలి గుర్వాదిగుణములను మద్యము తన యందలి లఘ్వాదిగుణములచే హరింపజేయును. మద్యమునందలి పదిగుణంబులును, ఓజో

స్నిగ్ధగుణములకు విరుద్ధములు గాన "వృద్ధిస్సమానస్సర్వేషాం విపరీతైర్విపర్యయః" యను న్యాయప్రకారము ఓజోగుణములను చెరచును. దానంజేసి యోజస్సు బలహీనమై వికృతి జెందినపుడు అట్టియోజస్సు నాశ్రయించియుండు సత్వము, బుద్ధి, ఇంద్రియములు మున్నగుధాతువు లన్నియు వికృతిజెందును. దానంజేసి మదాత్యయము కల్గును. ఇదియే మదాత్యయసంప్రాప్తిక్రమము.

మదము మూడు తెరంగు లగుట కుపపత్తి.

మూ. ఓజస్యభిహతే పూర్వః హృది చ ప్రతిబోధితే,
మధ్యమోఽభిహతేఽల్పే చ, విహతే తూత్తమో మదః. 37

వ్యా. మద్యమును విధ్యుక్తప్రకారము మితముగ సేవించినయెడ ఓజస్సు అభిఘాతము గల్గకుండును. అట్టియెడ హృదయము నాశ్రయించి యుండు మనస్సు బుద్ధి మొదలగునవి ప్రబోధము నొందియుండును. ఇది మొదటి మదము. అట్టిమద్యమువలన ఓజస్సుకు స్వల్పముగ సంక్షోభము కల్గినయెడ మధ్యమమదము కల్గును. ఓజస్సుకు పూర్తిగ నభిఘాతము కల్గినప్పుడు ఉత్తమమదము కల్గును.

పైష్టికమద్యమున గుణవిశేషము.

మూ. నైవం విఘాతం జనయేత్ మద్యం పైష్టికమోజసః,
వికాశిరూక్షవిశదా గుణాస్తత్ర హి నోల్బణాః. 38

వ్యా. పిష్టముచే సిద్ధమయిన మద్యమునందు మిక్కిలి యుద్రేకమును కల్గించు వికాసిరూక్షవిశదగుణములు మూడును లేవు కావున ఓజస్సును అత్యుత్కటముగ చెరుపనేరదు. కావున పైష్టికమద్యము పైజెప్పిన యుత్తమమదమును గలిగింపనేరదు.

మదసామాన్యలక్షణము.

మూ. హృది మద్యగుణావిష్టే హర్షస్తర్షో రతిస్సుఖం,
వికారాశ్చ యథాసత్వం చిత్రా రాజసతామసాః. 39
జాయన్తే మోహనిద్రాన్తా మద్యస్యాతినిషేవణాత్,
స మద్యవిభ్రమో నామ్నా మద ఇత్యభిధీయతే. 40

వ్యా. మద్యముయొక్క గుణములు హృదయమున వ్యాపించినపుడు హర్షము (సంతోషము), తర్షము (అభిలాషము), రతి (అనురాగము), సుఖము, అనునవి కల్గును. మరియు ఆయాప్రకృతి ననుసరించి రజోగుణమునకును, తమోగుణమునకును సంబంధించిన

ఆయావికారములు కల్గును. అట్టి వికారములు మోహము (మూర్ఛ), నిద్రయు, సంతముగ కల్గియుండును. ఇవి మద్యము నధికముగ సేవించుటవలన కల్గును. మద్యముచే కల్గిన నీచిత్తవిభ్రమము మదమని చెప్పబడును. (ఇచ్చట రాజసగుణము కల్గినవారికి రాజసదోషమునకు వికారములును, తమోగుణము ప్రకృతిగాగలవారికి తామసదోషమునకు సంబంధించిన వికారములును సంభవించునని యెరుంగునది.)

మదత్రైవిధ్యము.

మూ॥ పీయమానస్య మద్యస్య విజ్ఞాతవ్యా స్త్రయో మదాః,
ప్రథమో మధ్యమోఽన్త్యశ్చ లక్షణై స్తాన్ప్రచక్ష్మహే. 41

వ్యా॥ త్రాగబడిన మద్యమువలన ప్రథమ-మధ్యమ-ఉత్తమభేదములచే మూడు విధములయిన మదములు సంభవించును. ఆమూటికిని ప్రత్యేకలక్షణములు నీక్రింద చెప్పబడును. ఆలక్షణములబట్టి మదభేదములు వేరువేరుగ నెరుంగదగియుండును.

ప్రథమమదలక్షణము.

మూ॥ ప్రహర్షణః ప్రీతికరః పానాన్నగుణదర్శకః,
వాద్యగీతప్రహాసానాం కథానాఞ్చ ప్రవర్తకః. 42
న చ బుద్ధిస్మృతిహరో విషయేషు న చాక్షమః,
సుఖనిద్రాప్రబోధశ్చ ప్రథమః సుఖదో మదః. 43

వ్యా॥ మద్యపానముచే కల్గిన ప్రథమమదమున మనస్సుకు సంతోషంబును, ప్రీతియు కల్గును. అన్నపానగుణములను చక్కగ తెలిసికొనగల్గియుండును. వాద్యముల వాయించుటయందును, సంగీతము పాడుటయందును, నవ్వుటయందును, కథలు చెప్పుటయందును, ఉత్సాహము కల్గించును. బుద్ధిని, జ్ఞాపకశక్తిని చెరుపదు. చక్షురాదీంద్రియవ్యాపారములకు బలము చెడదు. సుఖముగ నిద్రపట్టి సకాలమున మేల్కొనగల్గియుండును. ఇట్టి లక్షణములు గలది ప్రథమమదము. ఇయ్యది సుఖమును గల్గించును.

ద్వితీయమదలక్షణము.

మూ॥ ముహుః స్మృతిర్ముహుర్మోహో వ్యక్తా సజ్జతి వాఙ్ముహుః,
యుక్తాయుక్తప్రలాపశ్చ ప్రచలాయనమేవ చ. 44
స్థానపానాన్నసాంకథ్యయోజనా సవిపర్యయాః,
లిఙ్గాన్యేతాని జానీయాదావిష్టే మధ్యమే మదే. 45

వ్యా. మధ్యమమదము కల్గినప్పుడు మనుజుడు మాటిమాటికి జ్ఞాపకశక్తియు, యజ్ఞానంబును కల్గియుండును. (ఈరెండును నియతము లేక కొంతకాలము జ్ఞాపకశక్తి కల్గియు, కొంతకాలము యజ్ఞానముచే జ్ఞాపకశక్తిలేకయు, పలుమారు చిత్తవృత్తి మారుచుండునని యర్థము.) మాటలు ఒకప్పుడు స్ఫుటముగను, కొంతసేపవ్యక్తముగను మారుచు, నోట స్ఫుటముగ వెడలక పట్టుబడినట్లు వెడలును. యుక్తముగనైనను, యుక్తముగాకయైనను, తనకిచ్చవచ్చినట్లు అసంబద్ధముగ మాటలాడును. కారణము లేకయే తనకు తోచినవిధముగ పరుగిడుచుండును. తననివాసస్థలమును తాను సేవించి యన్నపానగుణాదులును వ్యత్యస్థముగ చెప్పుచుండును. కథలను అసంబద్ధముగ గూర్చి వ్యత్యస్తముగనే చెప్పుచుండును. మధ్యమమదము వ్యాపించిన మనుజునకీలక్షణములు కల్గియుండును.

మధ్యమ-ఉత్తమమదసంధ్యవస్థ.

మూ. మధ్యమం మదముత్క్రమ్య మదమ(మా)ప్రాప్య చోత్తమం,
న కిఞ్చిన్నాశుభం కుర్యుః నరా రాజసతామసాః 46
కో మదం తాదృశం విద్వానున్మాదమివ దారుణం,
గచ్ఛేదధ్వాన మస్వస్థం బహుదోషమివాధ్వగః. 47

వ్యా. పైజెప్పిన మధ్యమమదము నతిక్రమించి ఉత్తమమదమును పొందకయుండు మధ్యమావస్థయందు చెడ్డపనులను ఒక్కనిమిషకాలమైన జేయకయుండరు. రాజసతామసగుణములను మిశ్రములుగనుండు మనుజులు ఆట్టి మధ్యమావస్థయందు నెట్టిసాహసకృత్యములనయినను, ఎట్టి యకృత్యములనైనను, చేయుచునే యుందురు. ఉన్మాదమును బోలి మిక్కిలి క్రూరమైన యీమదమును జ్ఞానవంతుడగు నేమనుజుడు పొందనుద్యమించును? ఎట్టితెలివిలేనివాడైనను నిర్బాధకమైన త్రోవను వదలి మిగుల కష్టభూయిష్ఠమై ప్రాణాంతకమైన మార్గమున నడువ నిచ్చగొనడు గదా! కావున నెట్టివాడైనను మిక్కిలి దారుణమైన తృతీయమదమును పొందకూడదని భావము.

తృతీయమదలక్షణము.

మూ. తృతీయన్తు మదం ప్రాప్య భగ్నదార్వివ నిష్క్రియః,
మదమోహావృతమనాః జీవన్నపి మృతైః సమః. 48
రమణీయార్ న విషయాన్న వేత్తి న సుహృజ్జనం,
యదర్థం పీయతే మద్యం రతిం తాం చ నవిన్దతి. 49
కార్యాకార్యం సుఖం దుఃఖం లోకే యచ్చ హితాహితం,

యదవస్థో న జానాతి కోఽవస్థాం తాం వ్రజేద్బుధః. 50
స దూష్యః సర్వభూతానాం నిన్ద్యశ్చాగ్రాహ్య ఏవ చ,
వ్యసనిత్వాదుదర్కే చ స దుఃఖం వ్యాధిమశ్నుతే. 51

వ్యా. మనుజుడు మూడవ మదమును పొందినపుడు మదమువలన కల్గిన యజ్ఞానముచే నావరింపబడిన మనస్సు కలవాడై అంగచలనాది వ్యాపారముల నన్నింటి నుడిగి తమోగుణవ్యాప్తిచే నేమియు నెరుంగక తుదకు తెగనరకబడిన చెట్టువలె క్రిందపడియుండును. అట్టి యవస్థయందు మనుజుడు జీవమాత్రాఽవశిష్టుడై యుండియు చచ్చినవారితో సమానుడై యుండును. అట్టి మనుజుడు రమ్యములైన విషయములను, తనకమిత్రులైన జనమును ఎరుంగజాలడు. ఏవిషయమునందు ప్రీతి గల్గి మద్యమును త్రాగునో అట్టి ప్రీతినికూడ నొందజాలడు. అట్టి యవస్థయందు కార్యాకార్యములను, సుఖదుఃఖములను హితాఽహితములను ఇంచుకేనియు నెరుంగజాలడు. అట్టి దోషబహుళమైన యవస్థను ఏమానవుడు పొందును? ఆమనుజుడు లోకమున నందరకు దూషింపదగినవాడును నిందాపాత్రుడును, గ్రహింపదగనివాడును నగును. మరియు ఉత్తరకాలమున పొందదగిన (పారలౌకిక)సుఖమునకును దూరుడై వ్యసనాక్రాంతుడగును. ఇంతియగాక మిగుల క్రూరమైన మదాత్యయమనువ్యాధి నొందును.

వివరణము:—ఇచ్చట మద్యపానముచే గల్గుమదము ప్రథమ - మధ్యమ-ఉత్తమ భేదములచే మూడువిధముల నుండునని "పీయమానస్య మద్యస్య" అని యుపక్రమించి వానిని సప్రపంచముగ ప్రత్యేకలక్షణాదులు నిరూపింపబడినవి. అట్టి మదములు సత్వగుణప్రధానులుగ నున్నవారికి ప్రథమమదంబును, రాజసగుణము కలవారికి మధ్యమమదంబును, తమోగుణము కలవారికి తృతీయమదంబును వరుసగ కల్గునని గుణభేదమును బట్టి నిర్ణయింపబడినది. అందును రాజసతామసగుణములు మిశ్రములుగ నుండువారికి మధ్యమమదమునకును తృతీయమదమునకు మధ్యమావస్థరూపమైన మిశ్రమదము కల్గునని "మధ్యమం మదముత్క్రమ్య...బహుదోషమివాధ్వగః" అను వాక్యముచే సదృష్టాంతముగ చెప్పబడినది. ఇయ్యది మధ్యమమదమును దాటి తృతీయమదము పూర్ణలక్షణయుక్తము గాకయుండు మధ్యమావస్థ యగుటంజేసి తృతీయమదప్రారంభకమగు పూర్వరూపమగును కాని మదాంతరము కాదని యుద్దేశించి యీతంత్రకారులు సత్వాదిగుణత్రయమూలమున మూడుమదము లనియే స్వసిద్ధాంతమును జెప్పిరి.

వాగ్భటాచార్యులును ఈమతమునే యవలంబించి మధ్యమ-ఉత్తమమదసంధి రూపముగ నిర్ణయించి యిట్లు చెప్పిరి:—"మధ్యమోత్తమయోః సన్ధిం ప్రాప్య సా రజసతా

మసః, నిరఙ్కుశ ఇవ వ్యాళః న కఞ్చిన్నాచరేజ్జడః." (అ. హృ. ని. అ. ౬) తృతీయ మదలక్షణమును "నిశ్చేష్టశ్శవవచ్ఛేతే......పాపతరాం దశామ్" అని ప్రత్యేకముగ నే చెప్పిరి. సుశ్రుతాది తంత్రకారులు నీమతమునే యవలంబించిరి. నిదానసంగ్రహకర్త యగు మాధవకరుడు మాత్రము మదభేదముల నాల్గువిధముల జెప్పుచు పైజెప్పిన మధ్యమావస్థను తృతీయమదముగ విభజించి "గచ్ఛేదగమ్యాన్......మదే తృతీయే పురుషోఽస్వతన్త్రః" అని తృతీయమదలక్షణమును; "చతుర్థే తు మదే...స్వవశః కృతీ" అని చతుర్థమదలక్షణమును వేరువేరుగ జెప్పిరి. మరియు నీవిషయమై మాచే రచియింపబడిన మాధవనిదానవ్యాఖ్యానమున సవిస్తరముగ నిరూపింపబడినది.

మద్యసామాన్యదోషములు.

మూ. "ప్రేత్య చేహ చ యచ్ఛ్రేయః శ్రేయో మోక్షే చ యత్పరం,
మనస్సమాధౌ తత్సర్వం ఆయత్తం సర్వదేహినామ్. 52
మద్యేన మనసశ్చాఽస్య సంక్షోభః క్రియతే మహాన్,
మహామారుతవేగేన తటస్థస్యేవ శాఖినః. 53
మద్యప్రసక్తం తం చాఽజ్ఞాః మహాదోషం మహాగదం,
సుఖమిత్యభిగచ్ఛన్తి రజోమోహపరాజితాః 54
మద్యోపహతవిజ్ఞానాః వియుక్తాః సాత్త్వికైర్గుణైః,
శ్రేయోభిః విప్రయుజ్యన్తే మదాన్ధాః మదలాలసాః. 55
మద్యే మోహో భయం శోకః క్రోధో మృత్యుశ్చ సంశ్రితః,
సోన్మాదమదమూర్ఛాయాః సాఽపస్మారాఽపతానకాః. 56
యత్రైకః స్మృతివిభ్రంశః తత్ర సర్వమసాధువత్,"
ఇత్యేవం మద్యదోషజ్ఞాః మద్యం గర్హన్తి యత్నతః. 57

వ్యా. "లోకమున మానవుల కందరకును అభిలషితమైన యైహికసుఖంబును, పారలౌకికసుఖంబును, పరమశ్రేయోరూపమైన మోక్షంబును, తుదకు లౌకికవ్యవహారంబు లన్నియును కూడ మనస్సుయొక్క యేకాగ్రతకు అధీనముగ నుండును. (మనస్సు చంచలము గాక ఏకాగ్రత కల్గియుండినగాని యుక్తాఽయుక్తవివేకపూర్వముగ పైజెప్పిన వ్యాపారముల నిరపాయముగ జేయ వలనుపడదు. కావున సకలకృత్యములకును మనోనిశ్చయ మావశ్యకమని భావము.) అట్టి మనస్సునకు మద్యము మిక్కిలి సంక్షోభమును కల్గించి తొత్తుగ చెడగొట్టును. నదీతీరమున నుండు గొప్పవృక్షమును మిక్కిలి వేగముకల

ప్రచండవాతము అతలకుతలముగ చలింపజేసి క్రిందుమీదు చేయుఁతీరున మద్యము తనయందలి తీవ్రగుణములచేత చీకాకుపరిచి నిల్కడ లేక పలుపోకల బోవునట్లు చేయును. ఇత్తెరంగున ప్రబలమైన దోషములను కల్గి మోహాదిమానసికవ్యాధుల కన్నిటి కిని ముఖ్యకారణమైన మద్యపానము లోకమున రజస్తమోదోషములకు లోనైన జ్ఞాన హీనులు కొందరు మిక్కిలి సుఖమును కల్గించునదియని నిరంతరముగ జేయ గడంగెదరు. అట్టి తెలివిలేనిమూఢులు మద్యపానముచే జ్ఞానవిజ్ఞానములు బొత్తుగ నశించి సాత్విక గుణములచే విడువబడి మదప్రభావముచే కన్నుమిన్నెరుంగక మదమునందే మిక్కిలి యాసగొని తుదకు ఇహపరసుఖములకు దూరులగుదురు.

మరియుఁ మోహము (అజ్ఞానము), భయము, శోకము, క్రోధము, మృత్యువు (అకాలమరణము), ఇవి యన్నియు మద్యము నాశ్రయించి యుండును. ఉన్మాదము, మదము, మూర్ఛ, అపస్మారము, అపతానకము నను నీమానసికవ్యాధు లన్నియుం మద్యము వలన కల్గును. ఇంతియేకాక అకృత్యము లన్నియుఁ నొకబుద్ధి భ్రంశమును ముఖ్యస్థానముగ జేసికొని యుండును.” ఇత్తెరంగున మద్యమునందలి దోషముల మాత్రము తెలిసికొనిన వారు మిక్కిలి పూనికతో మద్యమును సామాన్యముగ నిందించెదరు.

యుక్తియుక్తముగ మద్యమును సేవించినయెడ కల్గుగుణములు.

మూ॥ సత్యమేతే మహాదోషాః మద్యస్యోక్తాః న సంశయః,
అహితస్యాఽతిమాత్రస్య పీతస్య విధివర్జితమ్. 58
కిన్తు మద్యం స్వభావేన యథైవాన్నం తథాఽమృతమ్. 59
ప్రాణాః ప్రాణభృతామన్నం తదయుక్త్యా నిహన్త్యసూన్,
విషం ప్రాణహరం తచ్చ యుక్తియుక్తం రసాయనమ్. 60

వ్యా॥ పైజెప్పబడిన మద్యమునందలి గొప్పదోషము లన్నియు అహితమైన మద్య పానమునను అధికముగ మితిమీరి త్రాగబడిన మద్యమునను మద్యపానవిధి నతిక్రమించి వ్యత్యస్తముగ త్రాగబడిన మద్యమునకు సంబంధించి నిశ్చయముగనే యుండును; కాని మద్యము అన్నమును బోలె స్వభావముచేత నమృతమునకు సమానముగ నుండును. సకల ప్రాణులకును ప్రాణమునుబోలె ప్రాణములకు ముఖ్యముగ నాధారమైనది; అట్టియన్నమును విధి ననుసరింపక భుజించినయెడ ప్రాణముల హింసించును. విషము స్వభావముచేతనే ప్రాణహరమైనను యుక్తియుక్తముగ తగిన ప్రమాణమును గల్పించి సేవించునెడ రసా యనమగును. (కావున మద్యమును విధ్యుక్తప్రకారము తగినపరిమాణమును కల్పించి దేశకాలదేహప్రకృతిదోషదూష్యాదుల ననుసరించి తత్తదనుగుణముగ సేవించునెడ

మిక్కిలి శ్రేష్ఠముగ నుత్సాహాదుల కల్గించును. అటుగాక వ్యత్యస్తముగ తనకిచ్చవచ్చిన రీతిగ తప్పత్రాగినయెడ పైజెప్పఁబడిన మహాదోషముల కన్నిటికిని ముఖ్యకారణ మగునది నిశ్చయమని భావము. రసాయనమున—"విషస్య తు తిలం దద్యాత్" (చి. అ. ౧) అని తిలప్రమాణముగ విషమును అభ్యాసము చేసినయెడ రసాయనమని విధింపబడినది. అత్తెరంగుననే మద్యమును విధ్యుక్తముగ సేవించిన గుణోత్తరమగునని ముఖ్యతాత్పర్యము.)

మూ॥ హర్షమూర్జం ముదం పుష్టిం ఆరోగ్యం పౌరుషం పరం (బలం),
యుక్త్యా పీతం కరోత్యాశు మద్యం మదసుఖావహమ్. 61

వ్యా. మద్యమును యుక్తియుక్తముగ త్రాగినయెడ శరీరమునకు సంబంధించిన యుత్సాహమును, బలమును, మనస్సుకు సంతోషమును, శరీరపుష్టిని, ఆరోగ్యమును, పౌరుషమును (శుక్రవృద్ధిని) వీని నన్నిటిని సుఖకరమైన ప్రథమమదమున నతిశీఘ్రముగ గల్గించును. (ఇచ్చట మద్యము జీర్ణమైన కొంతకాలమునకు గుణమును గల్గించు తక్కిన ద్రవ్యములవలె కాక త్రాగిన వెంటనే (జీర్ణము కాకమునుపే) హర్షము మున్నగు మంచి గుణముల గల్గించునని 'కరోత్యాశు' అనుపదముచే సూచింపబడినది.)

మూ. రోచనం దీపనం హృద్యం స్వరవర్ణప్రసాదనం,
ప్రీణనం బృంహణం బల్యం భయశోకశ్రమాపహమ్. 62
స్వాపనం నష్టనిద్రాణాం మూకానాం వాగ్విబోధనం,
బోధనం చాఽతినిద్రాణాం విబద్ధానాం విబన్ధనుత్. 63
వధబన్ధపరిక్లేశదుఃఖానాం చాప్యబోధనం,
మదోత్థానాం చ రోగాణాం మద్యమేవ ప్రబాధకమ్. 64
రతిర్విషయసంయోగే ప్రీతిసంయోగవర్ధనం,
అపి ప్రవయసాం మద్యం ఉత్సవామోదకారకమ్. 65
పఞ్చస్వర్థేషు కాన్తే(మ్యే)షు యా రతిః ప్రథమే మదే,
యూనాం వా స్థవిరాణాం వా తస్యా నాస్త్యుపమా భువి. 66
బహుదుఃఖహతస్యాఽస్య శోకేనోపహతస్య చ,
విశ్రామో జీవలోకస్య మద్యం యుక్త్యా నిషేవితమ్. 67

వ్యా. మద్యమును క్రింద జెప్పబడురీతి యుక్తియుక్తముగ త్రాగినయెడ— రుచిని పుట్టించును. అగ్నిని దీపింపజేయును. హృదయమునకు బలమును కల్గించి హిత

ముగ నుండును. కంఠస్వరమును శరీరవర్ణమును నిర్మలముగ జేయును. ప్రీతిని కల్గించును. శరీరమును పుష్టినందించి బలమును కల్గించును. భయమును దుఃఖమును శరీరశ్రమమును పోగొట్టును. నిదురబట్టకుండువారికి నిద్ర కల్గించును. మూగవానివలె మాటలాడ నేరని వారికి వాగ్ధోరణి కల్గించి చక్కగ మాట్లాడ జేయును. అధికముగ నిద్రబోవువారిని సకాలమున మేల్కొలుపును. మలమూత్రాదులు బద్ధగించి యుండునెడ వెడలించును. బంధుగులు మున్నగువారి వధచేతను బంధముచేతను శరీరక్లేశముచేతను కల్గిన దుఃఖమును మనసుకు తెలియనీయక యుత్సాహమును కల్గించును. మరియు మద్యపానముచే సంభవించిన రోగముల కన్నిటికిని మద్యమే (తనయందలి ప్రభావముచేత) నివర్తించునది యగును. ఆసక్తిని కల్గించును. మద్యమును త్రాగునపుడు శబ్దాదివిషయములయం దాసక్తి కల్గియున్నచో నట్టిశబ్దాదుల గ్రహించుటయందు ప్రీతిని కల్గించి పలుమారు వానిని గ్రహించుటకే యుత్సాహమును పురిగొల్పుచుండును. వయసు చెల్లినముసలివారికిని మనసునం దుత్సాహమును సంతోషమును కల్గించును.

మరియు యౌవనవంతులకైనను ముసలులకైనను ఇంద్రియార్థములైన శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములైన దిటియందును ప్రీతిని కల్గించుటకు మద్యపానముచేనైన ప్రథమమదమును బోలినసాధనము వేరొండు లేదు. (మద్యపానముచే గల్గిన ప్రథమ మదము యౌవనవంతులనైనను వృద్ధులనైనను శబ్దస్పర్శాదుల గ్రహించుటకు పురిగొల్పు విషయమున మిగుల శ్రేష్ఠమైనదని యర్థము.) అనేకదుఃఖములచే మనస్సు కళ్ళిఘాతము కల్గినవారికిని మానసికమైన శోకముచే పీడితులకును మనస్సు విశ్రాంతి కల్గుటకు యుక్తి యుక్తముగ సేవింపబడినమద్యము ప్రశస్తమైన స్థానమై యుండును.

ఇచ్చట—అతిచింతనాదిమనోవ్యాపారములచే నిద్రబట్టకుండువారికి నిద్రకు భంగకరమైన మనోవ్యాపారమును మరపించి నిద్ర తెచ్చుననియు, అధికముగ నిద్రబోవు వారికి నిద్రకు కారకమైన మనస్సు వ్యాపింపజేయు స్రోతోమార్గమునకు కల్గిన యడ్డును వదలించి మనస్సును బహిర్ముఖముగ స్రోతోమార్గముల నుండు వ్యాపింపజేయుటం జేసి నిదురనుండి మేల్కొలుపుననియు, "స్వాపనం నష్టనిద్రాణాం" "బోధనం చాతి నిద్రాణాం" అని చెప్పబడినది. మరియు మద్యము ప్రభావమునం జేసి మద్యపానముచే గల్గిన వ్యాధుల నివర్తింపజేయుశక్తి కల్గియుండునని "మదోత్థానాం రోగాణాం మద్యమేవ ప్రబాధకమ్" అని చెప్పబడినది. మద్యపానముచే గల్గినరోగములకు మద్యమును త్రాగుట హేతువిపరీతార్థకారిచికిత్స యగును. అయ్యది ప్రభావకృతమని భావము.

యుక్తిస్వరూపము.

మూ. అన్న-పాన-వయో-వ్యాధి-బల-కాలత్రికాణి షట్,
త్రీన్ దోషాన్ త్రివిధం సత్వం జ్ఞాత్వా మద్యం పిబేత్సదా. 68
తేషాం త్రికాణామష్టానాం యోజనా యుక్తిరుచ్యతే,
యయా యుక్త్యా పిబన్ మద్యం మద్యదోషైః న యుజ్యతే. 69

వ్యా. అన్నము, పానము, వయస్సు, వ్యాధి, బలము, కాలము, అనునవి యారును వేరువేర మూడేసి భేదములు కల్గియుండును: అట్టి మూడేసి భేదములతో గూడిన యన్నపానాదుల నారిటిని, శుద్ధ-రాజస-తామస భేదములచే మూడువిధములైన సత్త్వము (మనస్సు)ను చక్కగ గమనించి మద్యమును పానముచేయనగును. ప్రత్యేకము మూడేసి భేదములు కల యన్నపానాదుల నెనిమిదిటిని మద్యమును గుణాదుల ననుసరించి చేర్చుట యుక్తి యనబడును. అట్టి యుక్తియుక్తముగ గూర్చి త్రాగబడిన మద్యము నుద్దేశించి ("మద్యే మోహో భయం......మృత్యుశ్చ సంశ్రితః" అని) చెప్పబడిన దోషముల నొకప్పుడు నొందడు. (ఇది మూలమునకు అనుగుణమైన యర్థము).

వివరణము:—అన్నంబును పానంబును వాత-పిత్త - కఫకరంబు లనుభేదములచే వేరువేరుగ మూడేసివిధముల నుండును. బాల్యము, యౌవనము, వార్ధక్యమునని వయస్సు మూడువిధములు. మృదు-మధ్య-తీవ్ర భేదములచే వ్యాధియు మూడువిధములు. ప్రవర-అవర-మధ్యను భేదములచే బలంబును మూడువిధములు. శీత-ఉష్ణ-వర్షాది భేదములచే కాలము మూడువిధములు. ఇత్తెరంగున ప్రత్యేకము మూడేసిభేదములతో కూడిన యన్నపానాదులను, వాత-పిత్త-కఫముల మూడిటిగుణములను, శుద్ధ-రాజస-తామసభేదములచే మూడు విధములైన మనస్సును, ప్రత్యేకముగ నొక్కొకదానిని గమనించి మద్యమునకు పైజెప్పిన యన్నాదిభేదములకును పరస్పరవిరుద్ధముగ (ప్రతిద్వంద్విగ) యోజించి చేర్చుటయే యుక్తి. అది యెట్టులన:—వాతకరమైన యన్నమును భుజించి వాతహరమగుమద్యమును త్రాగనగును. పిత్తకరమగు నన్నము నుపయోగించి పిత్తహరమగు మద్యమును, కఫకరాహారము నుపయోగించి కఫహరమద్య ముపయోగింపందగును. ఇత్తెరంగుననే వాతపిత్త-కఫకరములగు పానీయముల నుపయోగించి వరుసగ వాత-పిత్త-కఫహరములగు మద్యముల త్రాగనగును. మరియు బాల్యమునందును వృద్ధత్వమునందును తీక్ష్ణమగు మద్యమును త్రాగదగదు. యౌవనమున మాత్రము తీక్ష్ణమద్యమును కూడ త్రాగవచ్చును. (ఇది వయోభేదముల బట్టి యోజనము). మూడువిధములైన వ్యాధులలో మృదువ్యాధ్యవస్థయందు తీక్ష్ణోష్ణ మద్యమును పానము జేయదగును. మరియు శీతకాలమున తీక్ష్ణోష్ణమద్యమును, ఉష్ణకాల

మున శీతమధురమద్యమును, వర్షాకాలమున స్నిగ్ధంబును దీపనంబు నైనమద్యమును త్రాగవలెను. (ఇది కాలము నపేక్షించిన యోజనవిధము). వాతమునందు వాతహరములగు స్నిగ్ధోష్ణగుణములు కల గౌడికాదిమద్యంబులును, పిత్తమున శీతమధురములైన శార్కరాది మద్యంబులును,కఫమున రూక్షతీక్ష్ణగుణములుకల మాధవాది మద్యంబులును ఉపయోగింపందగును. (ఇది దోషానుగుణయోజనము.) దోషములకు జెప్పిన క్రమమే వాత-పిత్త-కఫప్రకృతుల మూటికిని యుక్తముగ నుండును. మరియు సాత్వికమున మద్యమును భూయిష్ఠముగను, రాజస-తామసములయందు మిగుల స్వల్పముగను త్రాగవలెను. (ఇది సత్వము ననుసరించిన యోజనావిధి).

ఈవివరింపబడిన ప్రకారము ప్రత్యేకము మూడేసివిధములైన అన్నపానాదుల నెనిమిదింటికిని అనుగుణముగ మద్యమును కల్పించి యుపయోగించుట యోజనము. యుక్తియు నగునని భావము.

యుక్తియుక్తమద్యపానప్రయోజనము.

మూ. మద్యస్య చ గుణాన్ సర్వాన్ యథోక్తాన్ స సమశ్నుతే,
ధర్మార్థయోరపీడాయై నరస్సత్త్వగుణోచ్ఛ్రితః　　　70

వ్యా. మరియు యుక్తియుక్తముగ మద్యపానము చేసినయెడ పైజెప్పబడిన మద్యదోషముల బొరయకుండుటయేకాక సత్వగుణము మిగుల ప్రబోధమునొంది ధర్మార్థములకు నించుకేనియు బాధ కల్గనీయక, మద్యము నుద్దేశించి "రోచనం దీపనం"అని యుపక్రమించి చెప్పబడిన గుణముల నన్నిటిని పొందగలరు.

మద్యము సాత్వికాదిప్రకృతుల దెలుపువిధము.

మూ. సత్త్వాని తు ప్రబుధ్యన్తే ప్రాయశః ప్రథమే మదే,
ద్వితీయేఽవ్యక్తతాం యాంతి మధ్యే చోత్తమమధ్యయోః.　　　71
సస్యసంబోధకం వర్షం హేమప్రకృతిదర్శకః,
హుతాశః సర్వసత్త్వానాం మద్యన్తూభయకారకమ్.　　　72
ప్రధానావరమధ్యానాం రూపాణాం వ్యక్తిదర్శకః,
యథాగ్నిరేవం సత్త్వానాం మద్యం ప్రకృతిదర్శకమ్.　　　73

వ్యా. మద్యపానముచే గల్గిన ప్రథమమదమునందు మనస్సులు ప్రబోధము నొందును. ద్వితీయమదమునందును కొంచెముగ నవ్యక్తస్థితినందును. మధ్యమోత్తమమద

ముల మధ్యమావస్థయందు పూర్తిగ నవ్యక్తనుగును. ఉత్తమమదమున నంతకన్న పూర్తిగ నవ్యక్తదశ నొందును.

మరియు లోకమున వర్షము(కురిసినచో)పలుదెరంగులైన పైరులను (విత్తనములను) అంకురింపజేసి యభివ్యక్తముగ జేయును (మొలిపించును). అగ్ని బంగరుయొక్క శుద్ధ-అశుద్ధరూపమైన స్వభావగుణమును తెలుపును. మద్యమొక్కటి మాత్రము మనుజుల సత్త్వమును ప్రబోధమునొందించి, బంగరుయొక్క (ప్రధానావరమధ్యరూపముల నగ్ని దెలుపుకరణి) మనస్సుయొక్క యుత్తమ-మధ్యమ-అధమప్రకృతులను మదభేదములచే దెలుపును. ప్రథమమదమున మనస్సుకు (వర్షము సస్యముల నంకురింపజేయుకరణి) ప్రబోధమును కల్గించి, ద్వితీయతృతీయమధ్యమమదావస్థలయందు మనస్సుకు రాజసతామసగుణములతారతమ్యముచే నుత్తమ-మధ్యమ-అధమప్రకృతులను (అగ్ని బంగరుకు సంబంధించిన యుత్తమ-మధ్యమ-అధమరూపముల దెలుపుభంగి) స్ఫుటముగ వ్యక్తపరచును. కావున మద్యమొక్కటియే మనస్సుకు ప్రబోధముకు కల్గించునదియు, గుణతారతమ్యమును దెల్పునదియు నగును. ఈయర్థమునే 'మద్యస్తూభయకారకమ్' అనుపదముచే తంత్రకారులు చెప్పిరి).

సాత్త్వికపానలక్షణము.

మూ. సుగన్ధిమాల్యగన్ధర్వం సుప్రణీతమనాకులం,
మిష్టాన్నపానవిశదం సదా మధురసఙ్కథమ్. 74
సుఖప్రపాణం (ప్రమాణం) సుమదం హర్షప్రీతివివర్ధనం,
స్వన్తం సాత్త్వికమాపానం న చోత్తమమదప్రదమ్ 75
వైగుణ్యం సహసా యాన్తి మద్యదోషైర్న సాత్త్వికాః,
మద్యం హి బలవత్సత్త్వం గృహ్ణాతి సహసా నతు. 76
(సహసా నాఽవగృహ్ణాతి మద్యం సత్త్వబలాధికమ్.)

వ్యా. మంచి పరిమళముకల పుష్పమాలికల ధరించి సంగీతము పాడుచు త్రాగబడినదియు, చక్కగ సిద్ధము చేయబడినదియు, నిర్మలమైనదియు, రసవంతములగు నన్నపానసంబంధమునంజేసి శుభ్రమైనదియు, నిరంతరముగ మనస్సుకు రమ్యములైన కథాప్రసంగమును కల్గించునదియు, సుఖముగ నుండుసమయమున త్రాగబడినదియు, త్రాగినపిమ్మట సుఖముగనుండు ప్రథమమదమును కల్గించునదియు, మనస్సుకు సంతోషమును ప్రీతిని వృద్ధినందించునదియు, మదాంతమున మోహమూర్ఛాదులు కల్గనీయక శుభమును కల్గించునదియు, నగు మద్యపానము సత్త్వగుణభూయిష్ఠమని యెరుంగునది. మరియు

నీసాత్త్వికపానమున ఉత్తమ (తృతీయ) మదము ఒకప్పుడును కొంచెమైన కల్గదు. సాత్త్వికగుణముకలవారు మద్యమునకు చెప్పబడిన దోషములచే శీఘ్రముగ మనోవైకల్యము నొందరు; (కావున నుత్తమమదమునకు జెప్పిన వికారములు కల్గవనుట). మరియుం బలిష్ఠమైన సత్త్వగుణమును మద్యము శీఘ్రముగ చెరుప నేరదు. (సత్వగుణము కేవలము ప్రకాశాత్మకమైనది. మద్యము మోహమును (చిత్తవికారమును) కల్గించునది. అట్టియెడ సత్వగుణము ప్రబలముగ నుండుటవలన మనస్సును పైజెప్పిన సాత్త్వికమద్యమును త్రాగినపుడు వికృతినొందింప నేరదని భావము.)

రాజసపానలక్షణము.

మూ. సౌమ్యాఽసౌమ్యకథాప్రాయం విశదావిశదం క్షణాత్,
చిత్రం రాజసమాపానం (మాపన్నం) ప్రాయేణాఽస్వస్తకా(మా)కులమ్ 77

వ్యా. కొంచెము సౌమ్యముగను కొంచెము సౌమ్యము కాకయు మిశ్రముగ నుండు విషయములతోఁగూడిన కథాప్రసంగముల జేయించునదియు, కొంచెము ప్రసన్నముగను కొంచెము ప్రసన్నము కాకయుఁ నుండు మాటలతోఁ గూడి, కొంచెము సంబద్ధముగను కొంచెము అసంబద్ధముగను మాటలాడించునదియు, ప్రాయికముగ నంతమున మోహాదులచే దుఃఖమును కల్గించునదియు, కలుష మైనదియు నగు మద్యపానము రాజసము (రజోగుణభూయిష్ఠము) అని యెరుంగునది. (ఇచ్చట సౌమ్యాఽసౌమ్యవిశదాఽవిశదాది విరుద్ధధర్మములు కలిసియుండుటవలన చిత్రమని చెప్పబడినది).

తామసపానలక్షణము.

మూ. హర్షప్రీతికథాఽపేతం అతుష్టం పానభోజనే,
సమ్మోహక్రోధనిద్రాన్తం ఆపానం తామసం స్మృతమ్. 78

వ్యా. సంతోషమును ప్రీతిని కల్గించు కథలను ప్రసంగించక మనస్సుకు సంక్షోభమును కల్గించు విషయముల వదరునట్లు చేయునదియు, పానభోజనములచే సంతుష్టిని కల్గించనిదియు, అంతమున మోహమును క్రోధమును నిద్రను కల్గించునదియు నగు మద్యపానము తామసము (తమోగుణభూయిష్ఠము) అని యెరుంగునది.

మద్యపానమున విడువవలసిన సహచరులు.

మూ. ఆపానే సాత్త్వికాన్ బుద్ధ్వా తథా రాజసతామసాన్,
జహ్యాత్సహాయాన్ యైః పీత్వా మద్యదోషానుపాశ్నుతే. 79

వ్యా. పానము చేయువా రొకగోష్ఠిగ కూడినపుడు అందు పై జెప్పబడిన లక్షణములచే సాత్త్వికాదిపానముల జేయువారిని చక్కగ గమనించి, రాజస-తామసపానముల జేయువారి సహవాసమును బొత్తుగమాని, సాత్త్వికపానము చేయువారితో కలిసి యుండవలెను. అటుగాక రాజసతామసపానము చేయువారితో జేరినయెడ వారిసహవాసమును బట్టి వారు చేయురీతిగనే మద్యమును త్రాగవలసివచ్చును. దానంజేసి పానాధిక్యమున గల్గు ద్వితీయతృతీయమదములకు జెప్పిన దోషములపాల బడవలసివచ్చును. కావున వారితో కలియక సాత్త్వికపానాధికారులతో గలియవలెనని భావము.

మద్యపానమునకై చేర్చుకొనదగిన స్నేహితులు.

మూ. సుఖశీలాః సుసంభాషాః సుముఖాః సమ్మతాస్సతాం,
కలాస్వబాహ్యాః విశదాః విషయగ్రహణాశ్చ యే 80
పరస్పరవిధేయాః యే యేషామైక్యం సుహృత్తయా,
ప్రహర్షప్రీతిమాధుర్యైః ఆపానం వర్ధయన్తి యే. 81
ఉత్సవాదుత్సవతరం యేషామన్యోఽన్యదర్శనం,
తే సహాయాః సుఖాః పానే తైః పిబన్ సహ మోదతే. 82

వ్యా. ఇతరులకు సుఖమును కల్గించు మంచిస్వభావముకలవారును, యోగ్యమైన మంచిమాటల సంభాషించువారును, చూచుటకు ప్రియమైన యాకారము కలవారును, పండితులగు సత్పురుషులకు ఇష్టులును, శాస్త్రచోదితపద్ధతులకు బాహ్యులు కాక అట్టి పద్ధతుల నవలంబించువారును, దోషరహితులును, శాస్త్రాది సమ్మతములగు విషయముల జెప్పినయెడ వానిని చక్కగ గ్రహించువారును, స్నేహభావముచే నొకరితో నొకరు కలిసి మెలసి యొండొరులకు విధేయులుగ నుండువారును, పానముచే గల్గిన ప్రసన్నతను సంతోషముచేతను ప్రీతిచేతను మృదుస్వభావముచేతను వృద్ధినొందించువారును, స్నేహితు లొకరినొకరు చూచుకొనినప్పుడు అట్టి పరస్పరసందర్శనము పండుగలో మిక్కిలి యుత్తమమైన పండుగ యని భావించి యానందించువారును నగు స్నేహితులు సత్త్వగుణస్వభావము కలవారు; వారు పానముసేయునెడ సహాయులుగ నున్నచో సుఖమును కల్గింతురు. (పానాధిక్యముచేనైన దోషములబారి పడనీయక సాత్త్వికమదమునకు జెప్పిన గుణముల నొందించి సుఖంపజేయ గల్గుదురని భావము). అట్టి స్నేహితులతో గూడి మద్యమును త్రాగినచో వారిం గలిసి యానందము నొందెదరు.

సుసహాయుల గూడి మద్యపానము చేసినయెడ ప్రాశస్త్యము.

మూ. రూపగన్ధరసస్పర్శైః శబ్దైశ్చాపి మనోరమైః,

పిబన్తి సుసహాయా యే తే వై సుకృతిభిస్సమాః. 83
పఞ్చభిర్విషయైరిష్టైః ఉపేతైః మనసః ప్రియైః,
దేశే కాలే పిబేన్మద్యం ప్రహృష్టేనాఽన్తరాత్మనా. 84

వ్యా. కంటికింపైన రూపముతోడను, ఘ్రాణమునకు హితమైన సువాసనతోడను, నోటికింపైన రసంబుతోడను, తాకిన సుఖమైన చందనాదులస్పర్శముతోడను, వీనులకు వింపైన గీతవాద్యాదిశబ్దములతోడను కూడి, పైజెప్పిన సాత్వికస్వభావముకల మిత్రబృందముతో గలిసి యెవరు మద్యపానమును చేసెదరో, వారు మిక్కిలి పుణ్యముజేసిన వారితో సమానులుగ నుందురు. మరియు, మనస్సునకు ప్రీతిని బుట్టించునవియును చక్షురాదీంద్రియములకు గోచరములై సమీపించి యున్నవియు, తన కిష్టమైనవియు నగు రూపరసగంధస్పర్శశబ్దములనెడు నింద్రియార్థము లైదిటితో గూడి మిక్కిలి సంతోషముతో గూడిన మనస్సుకలవాడై యుక్తములైన దేశకాలములయందు (తదనుగుణముగ) మద్యమును త్రాగవలెను.

మద్యపానముచే చిరకాలమునకు మదమునొందువారు.

మూ. స్థిరసత్త్వశరీరా యే పూర్వాన్నా మద్యపాన్వయాః,
బహుమద్యోచితా యే చ మాద్యన్తి సహసా న తే. 85

వ్యా. చంచలము గాక స్థిరమైన మనస్సును దృఢమైన శరీరమును కలవారును, మద్యమును త్రాగుటకు ముందే యన్నమును భుజించినవారును, వంశపరంపరగ మద్యము త్రాగువారివంశమున బుట్టినవారును, పలుదెరంగులైన మద్యమును పానముజేయుటకు అలవాటుబడినవారును, వీరందరును శీఘ్రముగ మద్యముచే మదము పొందజాలరు. ఇచ్చట మద్యపాన మలవాటైయున్నవారిసంతతిని బుట్టినవారికి మద్యము సాత్మ్యమై యుండును, కావున వారికి (విషమున బుట్టినజంతువునకు విషమువలనబాధకల్గకుండురీతిగ) మద్యపానముచే మదము కల్గనేరదని "మద్యపాన్వయాః" అనుపదముచే సూచింపబడినది).

శీఘ్రముగ మదము నొందువారు.

మూ. ప్రాజ్ఞద్యాః క్షుత్పిపాసార్తాః దుర్బలా వాతపైత్తికాః,
రూక్షాఽల్పప్రమితాహారాః విస్తబ్ధాస్సత్త్వదుర్బలాః. 86
క్రోధినోఽనుచితాః క్షీణాః పరిశ్రాన్తా మదక్షతాః,
స్వల్పేనాపి మదం శీఘ్రం యాన్తి మద్యేన మానవాః. 87

వ్యా. భుజించుటకు ముందుగనే మద్యము త్రాగినవారును, ఆకలిదప్పులచే పీడింపబడినవారును, బలహీనులును, వాత-పిత్తముల ప్రకోపంబైనను ప్రకృతులైనను కలవారును, రూక్షమైన యాహారమును భుజించినవారును, మిక్కిలి కొంచెముగ భుజించు నలవాటు కల్గినవారును, భోజనము లేకయే యుపవాసము జేసినవారును, మలము బద్ధగించి యుండువారును, మిక్కిలి బలహీనమైన మనస్సు కలవారును, కోపోద్రేకము కలవారును, మద్యముత్రాగుట కలవాటులేనివారును, శరీరమున ధాతువులు క్షీణించిన వారును, మిక్కిలి బలిసినవారును, మదముచే నభిఘాతము నొందినవారును, వీరందరును మిక్కిలి కొంచెముగ మద్యపానము చేసినను అతిశీఘ్రముగ మదమునొందెదరు. (ఇంత వరకును మద్యపానముచే గల్గు గుణంబులును దోషంబులును సవిస్తరముగ జెప్పబడినది.)

మదాత్యయనిదాన-లక్షణ-చికిత్సలసంగ్రహము.

మూ. ఊర్ధ్వం మదాత్యయస్యాతః సమ్భవం స్వస్వ లక్షణం,
అగ్నివేశ చికిత్సాం చ ప్రవక్ష్యామి యథాక్రమమ్. 88

వ్యా. పిమ్మట మదాత్యయమున కుత్పత్తికారణంబులును, ఆయామదాత్యయముల ప్రత్యేకలక్షణంబులును, వానివానికి దగిన చికిత్సలును వరుసగ నీక్రింద జెప్పబడును.

వాతికమదాత్యయనిదానము.

మూ. స్త్రీశోకభయభారాధ్వకర్మభిః యోఽతికర్శితః,
రూక్షోఽల్పప్రమితాశీ చ యః పిబత్యతిమాత్రయా. 89
రూక్షం పరిణతం మద్యం నిశి నిద్రాం నిహత్య చ,
కరోతి తస్య తచ్ఛీఘ్రం వాతప్రాయం మదాత్యయమ్. 90

వ్యా. అధికముగ స్త్రీసంభోగము చేయుట, శోకము, భయము, అధికముగ భారమును మోచుట, త్రోవనడచుట, పనులజేయుట, ఇవిమున్నగు కారణములచే మిక్కిలి కృశించినవాడును; రూక్షముగ (జిడ్డులేక) నుండునాహారమునైనను, అతిస్వల్పముగనైనను భుజించినవారును, ఉపవాసమున్నవారును రూక్షగుణము కల్గి పాతదియగు మద్యము నధికముగ త్రాగి రాత్రి నిదురలేకుండ జెడ వారికి వాతం బధికముగ కలమదాత్యయమును చేయును.

ఇచ్చట 'వాతప్రాయం' అని చెప్పుటవలన మదాత్యయము లన్నియు త్రిదోష ప్రకోపముచే గల్గుననియు అందు వాతమధికముగనున్నది వాతికమదాత్యయమనియు నెరుంగదగును. ఇత్తెరంగుననే "పిత్తప్రాయం, కఫప్రాయం" అనుచోటను ఎరుంగునది.

ఈవిషయమును వాగ్భటాచార్యులు—"సర్వేఽపి సర్వైర్గాయస్తే వ్యపదేశస్తు భూయసా" (అ. హృ. ని. అ. ౬) అనువాక్యముచే జెప్పిరి. ఈతంత్రకారులును:—
"విషస్య యే గుణా దృష్టాః...తస్మాత్త్రిదోషజం లిఙ్గం సర్వత్రాపి మదాత్యయే" అను నీక్రింది గ్రంథముచే సహేతుకముగ నిరూపించిరి.

వాతికమదాత్యయలక్షణము.

మూ. హిక్కాశ్వాసశిరఃకమ్పపార్శ్వశూలప్రజాగరైః,
విద్యాద్బహుప్రలాపస్య వాతప్రాయం మదాత్యయమ్. 91

వ్యా. హిక్క(ఎక్కిళ్లు), శ్వాసము, తలవణకు, ప్రక్కశూల, నిదురబట్టకుండుట, తనకిచ్చవచ్చినట్లు అర్థములేని మాటల వదరుట, ఈలక్షణములు కల్గియున్న నయ్యది వాతం బధికముగ నుండు మదాత్యయమని యెఱుంగునది.

పైత్తికమదాత్యయనిదానము.

మూ. తీక్ష్ణోష్ణం మద్యమమ్లం చ యోఽతిమాత్రం నిషేవతే,
అమ్లోష్ణతీక్ష్ణభోజీ చ క్రోధనోఽగ్న్యాతపప్రియః 92
తస్యోపజాయతే పిత్తాత్ విశేషేణ మదాత్యయః,
స తు వాతోల్బణస్యాశు ప్రశమం యాతి హన్తి వా. 93

వ్యా. పులుపును ఉష్ణగుణమును తీక్ష్ణగుణమును కల్గియుండు నాహారపదార్థముల భుజించినవాడు తీక్ష్ణగుణమును ఉష్ణవీర్యమును అమ్లరసంబును కల్గిన మద్యమును త్రాగినను, మిక్కిలి కోపోద్దీపితుడై మద్యమును త్రాగినను, అగ్నిచేతను ఎండతాకుడుచేతను శరీరమున వేడి కల్గియున్నపుడు మద్యమును అధికముగ త్రాగినను, వానికి పిత్తం బధికముగ ప్రకోపించి మదాత్యయమును కల్గించును. మరియు నీపైత్తికమదాత్యయము వాతం బధికముగ నున్నవానికి సంభవించినయెడ (వెంటనే చికిత్సజేసినచో) శీఘ్రముగ శమించును. (లేక యుపేక్షించినచో శంఖకరోహిణీరోగములబోలె) శీఘ్రముగ చంపును.

పైత్తికమదాత్యయలక్షణములు.

మూ. (లక్షణాని భవన్త్యస్య యాని తాని నిబోధ మే),
తృష్ణాదాహజ్వరస్వేదమూర్ఛాఽతీసారవిభ్రమైః,
విద్యాద్ధరితవర్ణస్య పిత్తప్రాయం మదాత్యయమ్. 94

వ్యా. పిత్తం బధికముగ నుండు మదాత్యయమున డప్పి యధికమగును. శరీరముపై మంట పుట్టును. జ్వరము వచ్చును. చెమట బట్టును. మూర్ఛ గ్రమ్మును. అతిసారము

కల్గును.) తిరుగుచుండు చక్రముపై నున్నవానివలె శరీరము దిరుగును. శరీరము పచ్చగ నుండును. ఈలక్షణములంబట్టి పిత్తం బధికముగనుండు మదాత్యయమని యెరుంగునది.

శ్లైష్మికమదాత్యయనిదానము.

మూ॥ తరుణం మధురప్రాయం గౌడం పైష్టికమేవ వా,
మధురస్నిగ్ధగుర్వాశీ యః పిబత్యతిమాత్రయా. 95
అవ్యాయామదివాస్వప్నశయ్యాసనసుఖే రతః,
మదాత్యయం కఫప్రాయం స శీఘ్రమధిగచ్ఛతి. 96

వ్యా॥ మధురరసంబును స్నిగ్ధగురుగుణంబులును కల యాహారమును భుజించిన వాడును, శరీరవ్యాయామము జేయకుండువాడును, పగలు విశేషముగ నిద్రించువాడును, పరుండుటయందును నిర్వ్యాపారముగ కూర్చొనియుండుటయందును సుఖము మరిగిన వాడును, క్రొత్తదియు తీపి యధికముగ కల్గిన మద్యముసైనను బెల్లముచేతను పిష్టము చేతను సిద్ధముచేయబడిన మద్యముసైనను మితిమీరి త్రాగినయెడ, వానికి కఫంబధికమైన మదాత్యయము శీఘ్రముగ సంభవించును.

శ్లైష్మికమదాత్యయలక్షణములు.

మూ॥ ఛర్ద్యరోచకహృల్లాసతన్ద్రాస్తైమిత్యగౌరవైః,
విద్యాచ్ఛీతపరీతస్య కఫప్రాయం మదాత్యయమ్. 97

వ్యా॥ కఫజమదాత్యయము కలవానికి వాంతియు, అరోచకంబును, ఓకరింతలును కల్గును. మైకము గ్రమ్మును. శరీరముపై తడిగుడ్డ గప్పినవిధముగ జడమై బరువుగను చల్లబడియు నుండును. ఈలక్షణములచే కఫాధికమదాత్యయమని యెరుంగదగును.

మద్యము త్రిదోషముల ప్రకోపింపజేయుటకు కారణము.

మూ॥ విషస్య యే గుణా దృష్టాః సన్నిపాతప్రకోపణాః,
త ఏవ మద్యే దృశ్యన్తే విషే తు బలవత్తరాః. 98
హన్త్యాశు హి విషం కిఞ్చిత్ కిఞ్చిద్రోగాయ కల్పతే,
యథా విషం తథైవాన్త్యో జ్ఞేయో మద్యకృతో మదః. 99
తస్మాత్త్రిదోషజం లిఙ్గం సర్వత్రాపి మదాత్యయే,
దృశ్యతే రూపవైశేష్యాత్ పృథక్త్వం చాస్య(పి) లక్ష్యతే. 100

వ్యా. విషమునకు సంబంధించిన గుణములు పది యేవి కలవో ఆగుణములే మద్యమునకు కలవు. అయ్యవి సన్నిపాతమును ప్రకోపింపజేయునవి. అట్టిగుణములు విషమునకును మద్యమునకును సామాన్యముగ నున్నను విషమున మాత్రము మిక్కిలి ప్రబలములై యుండును. అట్టిగుణములు కల్గి పలుతెరంగులైన విషములలో నొకటి చంపును. ఇంకొకటి రోగముల గల్గించును. అత్తెరంగుననే మద్యంబును తృతీయమదము కల్గినప్పుడు చంపును. ఒకసమయమున రోగముల గల్గించును. మద్యము విషముబోలె వాతాది త్రిదోషముల లక్షణములను మదాత్యయము లన్నిటియందును కనబరచును. ఐనను అట్టి త్రిదోషలక్షణములలో నేదోషలక్షణములు ప్రబలములై యధికముగ గనబడునో, ఆమదాత్యయము ఆదోషముచే జనించినదని వేరుగ వ్యవహరింపబడును.

మదాత్యయసామాన్యలక్షణములు (సాన్నిపాతికమదాత్యయలక్షణము).

మూ. శరీరదుఃఖం బలవత్ సమ్మోహో హృదయవ్యథా,
అరుచిః ప్రతతా(స్తతం)తృష్ణా జ్వరశ్శీతోష్ణలక్షణః. 101
శిరఃపార్శ్వాస్థిసన్ధీనాం విద్యుత్తుల్యా చ వేదనా,
(వేదనా విశతే యథా)
జాయతేఽతిబలా జృమ్భా స్ఫురణం లేపనం శ్రమః. 102
ఉరోవిబన్ధః కాసశ్చ హిక్కా-శ్వాసః ప్రజాగరః,
శరీరకమ్పః కర్ణాక్షిముఖరోగః త్రికగ్రహః. 103
ఛర్ద్యతీసారహృల్లాసాః వాతపిత్తకఫాత్మకాః,
భ్రమః ప్రలాపో రూపాణాం అసతాం చైవ దర్శనమ్. 104
తృణభస్మలతాపర్ణపాంసుభిశ్చావపూరణం,
ప్రధర్షణం విహఙ్గైశ్చ భ్రాన్తచేతాస్సమన్యతే. 105
వ్యాకులానామశస్తానాం స్వప్నానాం దర్శనాని చ,
మదాత్యయస్య రూపాణి సర్వాణ్యేతాని లక్షయేత్. 106

వ్యా. శరీరమునం దియ్యది యని చెప్పశక్యముగానిబాధ అధికమైన చిత్తభ్రమము, హృదయమున వేదన, అరుచి, తీవ్రమై యెడలేని దప్పి, చలిజ్వరము, శిరస్సునందును ఇరుప్రక్కలయందును ఎముకలయందును కీళ్లయందును మెరపుబోలె తటాలున క్షణకాలము పోటు మున్నగుబాధ కల్గుట, ప్రబలమైన యావలింతలు, శరీరమునం దేకదేశ

మున అదరుట, అవయవములలో నెందైన కంపము కల్గుట, బడలిక, రొమ్ము పట్టినట్లుండుట, కాసము, ఎక్కిళ్లు, శ్వాసము, నిదురబట్టకుండుట, శరీరమంతయు వణకుట, చెవుల యందును కన్నులయందును ముఖమునందును ఆయారోగములు కల్గుట, వెన్నెముకకు క్రింది సంధియందు నొప్పి, వాంతి, అతిసారము, గుండెదడ, ఇవి యన్నియు మదాత్య యము లన్నింటియందును త్రిదోషప్రకోపముచే సామాన్యముగ గల్గును.

మరియు మదాత్యయపీడితుడు చక్రముపై నున్నవానివలె నొడలు తిరుగును. తన కిచ్చవచ్చినట్లు వ్యర్థముగను అసంబద్ధముగను వదరుచుండును. వాస్తవ్యముగ లేని రూపములను చూచినట్లు భ్రమించును. భూమిపైనుండు గడ్డిపోచలను బూడిదెను తీగె లను ఆకులను ధూళిని చేతులతో నూడిచి శరీరముపై జల్లికొనును. చిత్తము భ్రమించి చీకాకుబడి పక్షులచే బెదరింపబడినట్లు తలంచి భయము నభినయించును. సంకులములై యప్రశస్తములైన స్వప్నముల గాంచును. ఇవియు గూడ మదాత్యయమున సామాన్య ముగ గల్గు లక్షణములు. (ఇదియే సాన్నిపాతికమదాత్యయలక్షణంబునగును).

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—"మదాత్యయమన— మద ఏవ ఆత్యయికః— మదాత్యయః" అను విగ్రహముచేత మదమే వ్యాధిరూపముగ మారినది మదాత్యయ మని సంజ్ఞ చేయబడినది. అట్టి మదము వాత-పిత్త-కఫ-సన్నిపాతభేదములచే నాల్గుతెరం గుల నుండునని అష్టోదరీయాధ్యాయమున వ్యాధిభేదముల వివరించుతరి నిట్లు చెప్పబడి నది:—"చత్వారోఽపస్మారాః ఇతి- వాత-పిత్త - కఫ-సన్నిపాతనిమిత్తజాః...చత్వారో మదాః......అపస్మారైర్వ్యాఖ్యాతాః" (సూ. అ. ౧౯. సూ. ౨౫) వాతాదిభేదముల జనించిన మదరూపమైన మదాత్యయంబును నాల్గువిధములుగ నేయుండుట యావశ్యకము. మరియు "యశ్చ మద్యమదః ప్రోక్తః విషజో రౌధిరశ్చ యః, సర్వ ఏతే మదాన ర్తే వాతపిత్తకఫత్రయాత్" (సూ. అ. ౨౪. శ్లో. 3౪) అనువాక్యముచేత మదము త్రిదోషప్రకోపము లేక జనించదని చెప్పబడినది. నాల్గుతెరంగులైన మదాత్యయములలో వాతికాదిమదాత్యయములకు వేరు వేరుగ లక్షణముల జెప్పి సాన్నిపాతికమదాత్యయ లక్షణము "శరీరదుఃఖం" అని యుపక్రమించి పైగ్రంథముచే జెప్పబడినది. ఇదియె మదాత్యయసామాన్యలక్షణంబునగును. ఈవిషయమును చక్రపాణిదత్తుడును వ్యాఖ్యాన మున నిట్లు చెప్పిరి:—"శరీరదుఃఖమిత్యాదినా సర్వమదాత్యయస్య సామాన్యం లక్షణం బ్రూతే. కిం వా త్రిదోషమదాత్యయస్యైవ లక్షణమ్."

మదాత్యయమున దోషాధిక్యమునుబట్టి చికిత్సావిధి.

మూ. సర్వం మదాత్యయం విద్యాత్ త్రిదోషమధికం తు యం,
దోషం మదాత్యయే పశ్యేత్ తస్యాదౌ ప్రతికారయేత్. 107

వ్యా. మదాత్యయము లన్నియు త్రిదోషములచే జనించును. ఐన నందు ఏదోష మధికముగ గనబడునో ఆదోషమునకు తొలుత చికిత్స జేయవలెను.

సమత్రిదోషప్రకోపమున చికిత్సాక్రమము.

మూ. కఫస్థానానుపూర్వ్యా చ క్రియా కార్యా మదాత్యయే,
పిత్తమారుతపర్యన్తః ప్రాయేణ హి మదాత్యయః. 103

వ్యా. త్రిదోషములును సమములుగ ప్రకోపమునొందియుండు మదాత్యయమున తొలుత కఫస్థానగతదోషమునకు చికిత్స చేసి పిదప పిత్తమునకు వాతమునకును చికిత్స చేయవలెను. ఏలనన:—మదాత్యయమున తరుచుగ తొలుత కఫంబును పిమ్మట పిత్తవాతంబులును ప్రబలము లగును. (కావున దోషములు సమములుగ ప్రకుపితము లైనపుడు కఫమునకు తొలుత చికిత్స చేసి పిదప పిత్తవాతములకు చికిత్స జేయనగునని భావము.) ఇచ్చట త్రిదోషములు సమముగ నున్నపుడు పైచికిత్స చెప్పబడినది. ఈవిషయమును వాగ్భటులు:—"కఫస్థానానుపూర్వ్యా వా తుల్యదోషే మదాత్యయే" (అ. హృ. చి. అ. ౭) అని చెప్పిరి.

మదాత్యయమునకు మద్యోపయోగవిధి.

మూ. మిథ్యాతిహీనపీతేన యో వ్యాధిరుపజాయతే,
సమపీతేన తేనైవ స మద్యేనోపశామ్యతి. 109
జీర్ణామమద్యదోషాయ మద్యమేవ ప్రదాపయేత్,
ప్రకాంక్షాలాఘవే జాతే యద్యదస్మై హితం భవేత్. 110
సౌవర్చలానుసంవిద్ధం శీతం సబిడసైన్ధవం,
మాతులుఙ్గార్ద్రకోపేతం జలయుక్తం ప్రమాణవిత్ (వత్) 111

వ్యా. మిథ్యాయోగముగ (విధివిపరీతముగ) నైనను, అతియోగముగ (ప్రమాణాతీతముగ) నైనను, హీనయోగముగ (తక్కువ పరిమాణముగ) నైనను మద్యమును సేవించుటచే కల్గిన మదాత్యయమునందు ఏజాతిలో చేరిన మద్యమును త్రాగుటచే మదాత్యయము సంభవించెనో ఆజాతికి జేరిన మద్యమును యుక్తియుక్తముగను సమయోగముగను మరల నుపయోగించినచో నామదాత్యయము శమించును. మరియు నట్టి మదాత్యయమున మద్యమునందలి యామదోషము జీర్ణమైన పిదప నాహారమునం దిచ్ఛ బొడమి శరీరము చులకన కల్గియుండుతరి వానికి హితమై యలవాటుగను శీతవీర్యము

గను నున్న మద్యమున సౌవర్చలలవణమును బిడాలవణమును సైంధవలవణమును మాదీ ఫలరసమును అల్లపురసమును జలమును యథోచితముగ జేర్చి, విధ్యుక్తముగను సమ యోగముగను త్రాగించినయెడ హీనమిథ్యాదియోగముగ త్రాగబడిన మద్యముచే గల్గిన మదాత్యయము శమించునని భావము.

ఇచ్చట నీవిషయము నెరుంగునది—మద్యపానవిషయమున సమయోగలక్షణ మును వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి:—"యావద్దృష్టేర్న సమ్భ్రాన్తిః యావన్న క్షోభతే మనః, తావదేవ విరన్తవ్యం మద్యాదాత్మవతా సదా" (అ. హృ. చి. అ. 7. శ్లో. 78) కండ్లు తిరగకయు, మనస్సు వికృతిచెందకయు, నుండునంతకు మునుపే మద్య పానమునుండి విరమించవలెను. ఇదియే సమయోగము. మద్యపానముచే మనస్సు సంక్షో భము జెందినపిమ్మట కూడ పానము చేయుచుండునెడ నతియోగమగును. తక్కువగ పానముచేసినచో హీనయోగమగును. కాల-దేశ-దోష-ప్రకృత్యాదుల ననుసరింపక విధి విరుద్ధముగ త్రాగిన నయ్యది మిథ్యాయోగమగును. అందు సమయోగముచే మద్యపాన మునకు జెప్పినసుగుణము లన్నియు కల్గును. హీన-మిథ్యా-తియోగములచే మదాత్య యము సంభవించును. అట్టి మదాత్యయమున నేమద్యముచే నయ్యది జనించునో ఆజాతికి జేరిన మద్యమును విధ్యుక్తప్రకారము సమయోగముగ త్రాగవలెను. అదియును జీర్ణదశ యందు సౌవర్చలాదిసహితముగ సేవింపదగు. దానంజేసి మిథ్యాయోగమున గల్గిన మదాత్యయము సమయోగముచే శమించును. మద్యము విషమును బోలె తీక్ష్ణాదిగుణములు కల్గియుండునని చెప్పబడినది. కావున అట్టి తీక్ష్ణాదిగుణములతో గూడిన మద్యమే సమయోగప్రభావమునంజేసి దాని శమింపగల్గునుగాని వేరొండు చికిత్స పొసగదని భావము. అందును ఏజాతిమద్యముయొక్క హీన-మిథ్యా-తియోగములచే రోగము కల్గునో ఆజాతిమద్యమునే సమయోగముగ నుపయోగింపవలెనని "సమపీతేన తేనైవ" అనువాక్యముచే జెప్పబడినది.

మదాత్యయమున మద్యోపయోగము, దాన గల్గుగుణము.

మూ. తీక్ష్ణోష్ణేనాఽతిమాత్రేణ పీతేనాఽమ్లవిదాహినా,
మద్యేనాఽన్నరసోత్క్లేదో విదగ్ధః క్షారతాం గతః. 112
అన్తర్దాహం జ్వరం తృష్ణాం ప్రమోహం విభ్రమం మదం,
జనయత్యాశు తచ్ఛాన్త్యై మద్యమేవ ప్రదాపయేత్. 113
క్షారో హి యాతి మాధుర్యం శీఘ్రమమ్లోపసంహితః,
శ్రేష్ఠమమ్లేషు మద్యం చ యైర్గుణైస్తాన్ పరం శృణు. 114

మద్యస్యాఽమ్లస్వభావస్య చత్వారోఽనురసాః స్మృతాః,
మధురశ్చ కషాయశ్చ తిక్తః కటుక ఏవ చ. 115
గుణాశ్చ దశ పూర్వోక్తాః తైశ్చతుర్దశభిర్గుణైః,
సర్వేషాం మద్యమమ్లానాం ఉపర్యుపరి తిష్ఠతి 116

వ్యా. తీక్ష్ణోష్ణగుణంబులును, అమ్లరసంబును కల్గి విదాహావస్థను కల్గించు స్వభావముకలమద్యమును అధికముగ పానముచేయుటవలన భుజింపబడిన యన్నముయొక్క రసము విదాహావస్థ నొంది క్షారరసముగ పరిణమించును. దానివలన శరీరాంతర్భాగమున తాపంబును జ్వరంబును దప్పియు మోహంబును చిత్తభ్రమంబును మదంబును కల్గును. అయ్యది శమించుటకై శీఘ్రముగ మద్యమునే యిప్పించవలెను. మద్యము అమ్లరసప్రధానమగుటవలన పైజెప్పిన రీతిగ విదగ్ధమై క్షారత్వము నొందినయాహారరసము మధురముగ పరిణమించును. (క్షారము అమ్లరసముతో కలిసినయెడ శీఘ్రముగ మాధుర్యమునొందును).

మరియు నమ్లరసద్రవ్యములలో మద్యము కడుంగడు శ్రేష్ఠమైనది. ఏలనన:— మద్యము పుట్టుకలోనే యమ్లస్వభావము కల్గినది. దానికి మధుర-కషాయ-తిక్త-కటురసములు నాల్గును అనురసములుగ నుండును. పైజెప్పబడిన లఘుతీక్ష్ణాదిగుణములు పదియును మద్యమునం దిమిడియుండును. ఇత్తెరంగున నాలు గుపరసంబులును పదిగుణంబులును చేరి పదునాల్గుగుణంబులును కల్గి యమ్లస్వభావముకలమద్యము అమ్లరసద్రవ్యము లన్నింటికంటె మిక్కిలి యుత్తమోత్తమం బైయుండును. (కావున నట్టి గుణాదులు కలమద్యము మద్యాతిపానముచే గల్గిన యాహారరసక్షారపరిపాకమును మధురముగ మార్చి దాన గల్గు దోషముల నన్నిటిని శమింపజేయునని సముదితాశయము.) ఈవిషయమునే వాగ్భటాచార్యులును—"తీక్ష్ణోష్ణాద్యైః పురా ప్రోక్తైః దీపనాద్యైః తథా గుణైః, సాత్మ్యత్వాచ్చ తదేవాస్య ధాతుసామ్యకరం పరమ్." (అ. హృ. చి. అ. ౭. శ్లో. ౯) అని స్పష్టముగ జెప్పెను.)

మూ. మద్యోత్క్లిష్టేన దోషేణ రుద్ధః(క్రుద్ధః) స్రోతస్సు మారుతః,
కరోతి వేదనాం తీవ్రాం శిరస్యస్థిషు సన్ధిషు. 117
దోషవిష్యన్దనార్థం హి తస్మై మద్యం విశేషతః,
వ్యవాయి తీక్ష్ణోష్ణతయా దేయమమ్లేషు(మద్యేషు) సత్స్వపి. 118
స్రోతోవిబన్ధనున్మద్యం మారుతస్యాఽనులోమనం,
రోచనం దీపనం చాగ్నేః అభ్యాసాత్సాత్మ్యమేవ చ. 119

రుజస్స్రోతస్వరుద్ధేషు(ఉరస్స్రోతస్సు శుద్ధేషు) మారుతే చానులోమితే,
నివర్తన్తే వికారాశ్చ శామ్యత్యస్య మదోదయాః. 120

వ్యా. మద్యపానమువలన నుత్క్లేశమునొందిన దోషముచే స్రోతోమార్గము లడ్డగింపబడినప్పుడు వాతము తనకు సంచారమార్గము లేమింజేసి విశేషముగ ప్రకోపము నొంది శిరస్సునందును కీళ్లయందును తీవ్రమైన నొప్పిని కల్గించును. అట్టియెడ నమ్లరసముకల యితరౌషధము లనేకము లున్నను, వ్యవాయి (వ్యాపించుస్వభావము) తీక్ష్ణోష్ణ గుణములు కలమద్యమునే స్రోతస్సుల నడ్డగించిన దోషమును ద్రవింపజేసి వెడలించుటకై యుపయోగింపనగును. మరియు మద్యము స్రోతోమార్గముల విబంధమును పోగొట్టును. దానంజేసి వాత మనులోమముగ సంచరించును. రుచిని అగ్నిదీపనమును కల్గించును. అభ్యాసముచే శరీరతత్వమునకు సాత్మ్యము నై యుండును. (కావున మద్యమునే యుపయోగింపవలె ననుట.) పైజెప్పినరీతిగ స్రోతోబంధము నివర్తించి వాత మనులోమముగ సంచరించునెడ మదముచే గల్గు తాపము మున్నగురోగము లన్నియు నివర్తించును.

వాతోల్బణమదాత్యయచికిత్స, అందు మద్యపానరూపమైన చికిత్స.

మూ॥ బీజపూరకవృక్షామ్లకోలదాడిమసంయుతం,
యవానీహపుషాఽజాజీశృఙ్గిబేరాఽవచూర్ణితమ్. 121
సస్నేహైస్సక్తుభిర్యుక్తం అవదంశై ర్విరోచితం,
దద్యాత్సలవణం మద్యం పైష్టికం వాతశాన్తయే. 122

వ్యా. వాతం బధికముగ నుండు మదాత్యయమున పిష్టముచే సిద్ధమైన మద్యమునందు మాదీఫలరసమును చింతపండురసమును రేగుపండ్లరసమును పుల్లదానిమ్మపండ్లరసమును జేర్చి; ఓమము, బోడతరము, జీలకర, శుంఠి, వీనిని సమభాగములుగ చూర్ణముచేసి కలిపి; నేతితో కూడిన సత్తుపిండిని కూడ చేర్చి, కొంచెము సైంధవలవణమును కలిపి త్రాగించవలెను. మరియు నామద్యమును త్రాగునప్పుడు యౌగికమైన శూల్యాదిమాంసమును (శూలమున గ్రుచ్చి నిప్పులలో పక్వముచేయబడిన మాంసమును) అవదంశమునకు (త్రాగునపుడు నంచుకొనుటకు) ఉపయోగించవలెను. ఈయవదంశముచే మద్యపానమున రుచికల్గును. (అవదంశమన—అన్నపానాదుల నుపయోగించునపుడు రుచికల్గుటకై నడుమనడుమ నుపయోగింపబడు ఊరగాయలు పచ్చడులు మున్నగునవి యని యెరుంగునది.)

వాతోల్బణమదాత్యయమున హితములగు మాంసరసాదులు.

మూ. దృష్ట్వా వాతోల్బణం లింగం రసైశ్చైనముపాచరేత్,
లావతిత్తిరిదక్షాణాం స్నిగ్ధామ్లైశ్శిఖినామపి. 123
పక్షిణాం మృగమత్స్యానాం ఆనూపానాం చ సంస్కృతైః,
భూశయప్రసహానాం చ రసైః శాల్యోదనేన చ. 124
స్నిగ్ధోష్ణలవణామ్లైశ్చ వేసవారైర్ముఖప్రియైః,
చిత్రైర్గోధూమికైశ్చాన్నైః వారుణీమణ్డసంయుతైః. 125
పిశితార్ద్రకగర్భాభిః స్నిగ్ధాభిః పూపవర్తిభిః,
మాషపూపలికాభిశ్చ వాతికం సముపాచరేత్. 126

వ్యా. మదాత్యయమునందు వాతలక్షణంబులు మెండుగ గనబడినయెడ లావుక పిట్ట, తీతువుపిట్ట, కోడి, నెమలి, ఆనూపదేశమునందలి పక్షులు, మృగములు, జలచరములగు మత్స్యములు, పుడమిలోనిబొరియల నివసించు జంతువులు, ప్రసహములు(బలాత్కారముగ నాహారమును లాగికొనుజంతువులు), అను నీజంతువులమాంసరసములను, స్నేహద్రవ్యము లను ఉష్ణవీర్యములగు ద్రవ్యములచేతను లవణముచేతను దానిమ్మమున్నగువానిరసముల చేతను చక్కగ సంసర్కించి వానితో గూడ రాజనంపుబియ్యపు టన్నమును భుజింపజేయ నగును. మరియు నోటికింపైన గోధుమలతో సిద్ధముచేయబడిన చిత్రాన్నములచేతను, వేసవారముతో గూడిన వారుణీ మద్యములచేతను, మాంసమును శుంఠిని కలిపి నేతితో పక్వముచేయబడిన వర్తియొక్క యాకారముగ చేయబడిన యపూపములచేతను, ఉద్దిపప్పుతో చేయబడిన వడలు మున్నగు భక్ష్యవిశేషములచేతను ఆట్టి మదాత్యయరోగికి నుపచరించవలెను. (పైజెప్పినరీతిగ మద్యమును త్రాగించి మాంసరసాదులచే నుపచరించ వలెనని భావము).

వాతాధికమదాత్యయమున హితములగు మాంసాదులు.

మూ. నాతిస్నిగ్ధం న చామ్లేన యుక్తం సమరిచార్ద్రకం,
మేద్యం ప్రాగుదితం మాంసం దాడిమస్వరసేన వా. 127
పృథక్ త్రిజాతకోపేతం సధాన్యమరిచార్ద్రకం,
రసప్రలేపి సంపూపైః(రసప్రలేహయూషైశ్చ)సుఖోష్ణైస్సంప్రదాప
యేత్. 128

వ్యా. వాతాధికమదాత్యయమునందు పైజెప్పబడిన లావాదిజంతువులమాం
లలో దేనినైనను మేదస్సుకు హితమైనదానిని నెయ్యిమొదలగుస్నేహమును కొద్దిగ
పులుపును బొత్తుగ జేర్చక, మిరియాలను శుంఠిని చేర్చి, పులుపుకై దానిమ్మపండ్లరస
కొద్దిగ జేర్చి సిద్ధముచేసి యైనను; లేక త్రిజాతకములను (దాల్చినచెక్క ఏలకులు ల
పత్రి,) దనియాలు, మిరియాలు, శుంఠి, వీనిని గూర్చి మాంసరసమును కూడ
లేహ్యరూపముగ జేసియైనను, లేక సుఖోష్ణముగ నుండు యూషముగ సిద్ధమ
యైన నుపయోగింపందగును. ఏమాంసమైనను మేదస్సుకు హితకరముగ నుండవలెను.

వాతాధికమదాత్యయమున హితములగు పానీయములు.

మూ. భుక్తే తు(న) వారుణీ మద్యం దద్యాత్పాతుం పిపాసవే,
దాడిమస్య రసం వాపి జలం వా పాఞ్చమూలికమ్.
ధాన్యనాగరతోయం చ దధిమణ్డమథాపి వా,
అమ్లకాఞ్జికమణ్డం వా శుక్తోదకమథాపి వా.

వ్యా. పైజెప్పిన విధిప్రకారము భుజించునపుడు దప్పి కల్గినయెడ వా
మద్యమునైనను, దానిమ్మపండ్లరసమునైనను, పంచమూలముల జేర్చి పానకపాం
ప్రకారము కాచబడిన జలమునైనను, దనియాలను శుంఠిని చేర్చి కాచబడిన
నైనను, పెరుగుమీదితేటనీటినైనను, పులిగంజితేటనైనను, శుక్తోదకమునైనను త్ర
వలెను.

మూ. కర్మణానేన సిద్ధేన వికార ఉపశామ్యతి,
మాత్రాకాలప్రయుక్తేన బలం వర్ణశ్చ వర్ధతే.

వ్యా. పైజెప్పబడిన చికిత్సావిధానమును ఆహారాదినియమములను పరి
కాలాద్యనుసారముగ నుపయోగించినచో వాతాధికమదాత్యయముచే గల్గిన వికా
లన్నియు శమించి బలంబును వర్ణంబును వృద్ధినొందును.

వాతాధికమదాత్యయమున హితోపచారములు.

మూ. రాగషాడబసంయోగైః వివిధైః భక్తరోచనైః,
పిశితైః శాకపిష్టాన్నైః యవగోధూమశాలిభిః.
అభ్యఙ్గోత్సాదనైః స్నానైః ఉష్ణైః ప్రావరణైః ఘనైః,
ఘనైరగురుపఙ్కైశ్చ ధూపైశ్చాగురుజైర్ఘనైః.

నారీణాం యౌవనోష్ణానాం నిర్దయైరుపగూహనైః,
శ్రోణ్యూరుకుచభారైశ్చ సంరోధోష్ణసుఖావహైః. 134
శయనాచ్ఛాదనైరుష్ణైః ఉష్ణైశ్చాన్తర్గృహైస్సుఖైః,
మారుతప్రబలః శీఘ్రం ప్రశామ్యతి మదాత్యయః. 135

వ్యా. రాగములు షాడబములు అను పానకములసంబంధముచేతను, అన్నమునకు రుచిని కల్గించు పలువెరంగులైన మాంసవిశేషములచేతను, శాకములతో గూడిన పిష్టముచే చేయబడిన భక్ష్యాదులచేతను, యవలు గోధుమలు రాజనములు అనుధాన్యములచే సిద్ధములైన యన్నములచేతను, అభ్యంగనములచేతను, నలుగుపెట్టుటచేతను, కొంచెముగ నుష్ణమైనపానములచేతను, దట్టమైన బట్టల గట్టుటచేతను, అగరుచందనమును దట్టముగ పూయుటచేతను అగరుధూపమును దట్టముగ వేయుటచేతను, యౌవనోద్రేకముచే నుష్ణమైన ప్రకృతికలవారును, పిరుదులును తొడలును స్తనంబులును దట్టములై క్రిక్కిరిసియుండు ప్రౌఢాంగనలయొక్క సుఖకరంబులును ఉష్ణకరంబులునైన నిర్దయాలింగనములచేతను, ఉష్ణములగుశయ్యలచేతను పరుపులచేతను, గర్భగృహనివాసముచేతను ఉపచరించినయెడ వాతాధికమదాత్యయము శీఘ్రముగ శమించును.

పిత్తాధికమదాత్యయచికిత్స, అందు మద్యపానము.

మూ. భవ్యఖర్జూరమృద్వీకాపరూషకరసైర్యుతం,
సదాడిమరసం శీతం సక్తుభిశ్చావచూర్ణితమ్. 136
సశర్కరం శార్కరం వా మార్ద్వీకమథవాఽపరం,
దద్యాద్బహూదకం కాలే పాతుం పిత్తమదాత్యయే. 137

వ్యా. పిత్తం బధికముగనుండు మదాత్యయమున తీయని ద్రాక్షపండ్లు ఖర్జూరపు పండ్లు ద్రాక్షపండ్లు అనుసీఫలములరసముతో కూడినదియు, దానిమ్మపండ్లరసముతో కూడినదియు, సత్తుపిండిని చేర్చబడినదియు, చక్కెరతో కూడినదియు నగు శార్కర (చక్కెరతో సిద్ధముచేయబడిన) మద్యమునైనను, మార్ద్వీకద్రాక్షారసముతో సిద్ధముచేయబడిన మద్యమునైనను, లేక వేరొండు మద్యమునైనను జలము నధికముగ జేర్చి సకాలమున త్రాగించవలెను.

పిత్తాధికమదాత్యయమున అన్నపానములు.

మూ. శశాన్ కపిఞ్జలానేణాన్ లావానిసితపుచ్ఛకాన్,
మధురామ్లాన్ ప్రయుంజీత భోజనే శాలిషష్టికాన్. 138

పటోలయూషమిశ్రం వా ఛాగలం కల్పయేద్రసం,
సతీనముద్గమిశ్రం వా దాడిమామలకాన్వితమ్. 139
ద్రాక్షామలకఖర్జూరపరూషకరసేన వా,
కల్పయే త్తర్పణాన్ యూషాన్ రసాంశ్చ వివిధాత్మకాన్. 140

వ్యా. పిత్తాధికమదాత్యయమున కుందేటిమాంసము, ఊరపిచ్చుకమాంసము, జింకమాంసము, లావుకపిట్టమాంసము, కాలపుచ్ఛము(నల్లనితోకకలజింకలో భేదము)ల మాంసము, అనునీమాంసములను మధురరసమును పులుపును చేర్చి పక్వముచేసి యారసముతో కూడిన రాజనంపుటన్నమునైనను అరువదినాళ్లసంబావుల యన్నమునైనను భోజనమునకై యుపయోగింపనగును. లేక పొట్లకాయలయూషముతో కూడిన మేకపోతుమాంసరసమునైన వ్యంజనమునకై యుపయోగింపనగును. మరియు బటాణులనైనను పెసలనైనను దానిమ్మపండ్లరసమును ఉసిరికపండ్లరసమును కలిపి పక్వముచేసియైన నుపయోగింపనగును. ద్రాక్షపండ్లయొక్కయు ఉసిరికపండ్లయొక్కయు ఖర్జూరపు పండ్లయొక్కయు చిట్టీతపండ్లయొక్కయు రసములను గూర్చి సత్తుపిండితో గూడిన యూషములనైనను పలువెరంగులైన మాంసరసములనైనను సిద్ధముచేసి యన్నమునందను పానముగ గల్పింపనగును.

—తృడ్విదాహాయుక్తపిత్తాధికమదాత్యయమున వమనవిధి.—

మూ. ఆమాశయస్థముత్క్లిష్టం కఫపిత్తం మదాత్యయే,
విజ్ఞాయ బహుదోషస్య దహ్యమానస్య తృష్యతః. 141
(తృడ్విదాహాన్వితస్య చ)
మద్యం ద్రాక్షారసం తోయే(యం) దత్త్వా తర్పణమేవ వా,
నిశ్శేషం వామయేచ్ఛీఘ్రం ఏవం రోగాద్విముచ్యతే. 142
కాలే పునస్తర్పణాద్యం క్రమం కుర్యాత్పిపాసితే,
తేనాఽగ్నిర్దీప్యతే తస్య దోషశేషాన్నపాచకః. 143

వ్యా. పిత్తాధికమదాత్యయమున ఆమాశయమున నుండు కఫపిత్త (రస) ములు ఉద్రేకమునొంది స్వస్థానమునుండి చలించి పైకి పెకలించుచున్నయెడ దోషము మిక్కిలి యధికమై కోష్ఠమున మంట పుట్టి దప్పి యధికముగ నుండునెడ, అట్టి లక్షణముల గమనించి, ద్రాక్షారససిద్ధమైన మద్యమును నీళ్లు కలిపి సత్తుపిండిని తర్పణమునకై కలిపి త్రాగించి దోషమంతయు నిశ్శేషముగ వెడలునట్లు శీఘ్రముగ వాంతిచేయించవలెను. ఇట్లు వాంతి

చేయించుటవలన మదాత్యయము నివర్తించును. పిమ్మట సాహారకాలమునం దాహారముసై నిచ్చు బొడమియున్నయెడ సత్తుపిండి మున్నగు తర్పణమునుకూడ చేర్చి పేయాదిసంసర్జన క్రమమును (వమనవిధ్యుక్తముగ) అనుసరించి యాహారమునిడవలెను. ఈచికిత్సచేత జాఠరాగ్ని దీపించి దోషశేషమును ఆహారమును పచింపజేయును.

—॥ పిత్తాధికమదాత్యయమున కాసరక్తనిష్ఠీవాదిహరచికిత్స. ॥—

మూ. కాసే సరక్తనిష్ఠీవే పార్శ్వస్తనరుజాసు చ,
తృష్యతే సవిదాహే చ సోత్క్లేశే హృదయోరసి. 144
గుడూచీభద్రముస్తానాం పటోలస్యాఽథవా భిషక్,
రసం సనాగరం దద్యాత్ తిత్తిరిప్రతిభోజనమ్. 145
(తైత్తిరైః ప్రతిభోజనమ్)

వ్యా. పిత్తాధికమదాత్యయమున రక్తము నుమియునట్టి కాసంబును, పార్శ్వముల యందును స్తనములయందును నొప్పియు, మంటతో కూడిన దప్పియు కల్గి, రొమ్మునందును హృదయమునందును దోషము వృద్ధినొంది యున్నయెడ తిప్పతీగెయొక్కయు భద్రముస్తలయొక్కయు రసము (కషాయము) నైనను, చేదుపొట్లరసము (కషాయము) నైనను, శుంఠిచూర్ణముతో కలిపి యిప్పించి, తీతువుపిట్టమాంసముతో కూడ నన్నమును భుజింపచేయనగును.

—॥ మదాత్యయమున గల్గిన దప్పికి చికిత్స. ॥—

మూ. తృష్యతే చాతిబలవత్ వాతపిత్తే సముద్ధతే,
దద్యాద్ద్రాక్షారసం పాతుం శీతం దోషాఽనులోమనమ్. 146
జీర్ణే సమధురామ్లేన చ్ఛాగమాంసరసేన తత్,
భోజనం భోజయేన్మద్యం అనుతర్షం చ పాయయేత్. 147
అనుతర్షస్య మాత్రా సా యయా నో దూష్యతే మనః,
తృష్యతే మద్యమల్పాల్పం ప్రదేయం స్యాద్వ్యహ్లాదకమ్ 148
తృష్ణా యేనోపశామ్యేత మదం యేన చ నాప్నుయాత్,
పరూషకాణాం పీలూనాం రసం శీతమథాపి వా. 149
పర్ణినీనాం చతసృణాం పిబేద్వా శిశిరం జలం,
ముస్తదాడిమలాజానాం తృష్ణాఘ్నం వా పిబేద్రసమ్. 150

కోలదాడిమవృక్షామ్లచుక్రీకాచుక్రికారసః,
పఞ్చామ్లకో ముఖాలేపః సద్యస్తృష్ణాం నియచ్ఛతి. 151

వ్యా. మదాత్యయమున మిక్కిలి తీవ్రముగ దప్పి కల్గి వాతపిత్తములు మిక్కిలి ప్రకోపము నొందినయెడ చల్లగను వాతాదిదోషముల ననులోమముగ జేయునదియు నగు ద్రాక్షారసమును త్రాగించవలెను. అది జీర్ణమైనపిదప మధురామ్లరసముల జేర్చి పక్వము చేయబడిన మేకపోతుమాంసరసమును కలిపినయన్నమును భుజింపవలెను. భోజనసమయమున దప్పి కల్గినయెడ మద్యమును కొంచెము కొంచెముగ అనుపానముగ త్రాగవలెను. అట్టి యనుపానమును మనస్సు వికృతిజెందకుండునంత పరిమాణము గల్పించి మద్యమును త్రాగవలెను. మరియు దప్పి యధికముగ నున్నయెడ మద్యమున జలము నధికముగ జేర్చి, దప్పి శమించి మదమున కవకాశము గల్గనీయక తగుపరిమాణముతో నప్పుడప్పుడు త్రాగవలెను.

మరియు చిట్టీత కొండగోగు ఈరెంటిని శీతకషాయముగ జేసి యారసముతైన పర్ణీచతుష్టయముయొక్క శీతకషాయముతైనను, తుంగగడ్డలు, దానిమ్మ, ఏలాలు, వీనిని చేర్చి సిద్ధముచేయబడిన శీతకషాయముతైనను దప్పిని హరించుటకై త్రాగవలెను.

మరియు దప్పి మిక్కిలి తీవ్రముగ నున్నప్పుడు రేగుపండ్లు, దానిమ్మపండ్లు, చింతపండు, పులిచింతాకు, చుక్కకూర, అనునీపంచామ్లములరసము నొకటిగ గూర్చి నోటికి బూసినయెడ శీఘ్రముగ దప్పిని శమింపచేయును. ("ఇచ్చట పర్ణినీనాం చతసృణాం" అనుచోట కోలపొన్న, నేలపొన్న, ముయ్యాకుపొన్న, నక్కతోకపొన్న అనునవి నాల్గును చేరి పర్ణీచతుష్టయమని యెరుంగునది.)

పిత్తజమదాత్యయహరశిశిరోపచారాదులు.

మూ. శీతలాన్యన్నపానాని శీతశయ్యాసనాని చ,
శీతవాతజలస్పర్శాః శీతాన్యుపవనాని చ. 152
క్షౌమపద్మోత్పలానాం చ మణీనాం మౌక్తికస్య చ,
చన్దనోదకశీతానాం స్పర్శాశ్చన్ద్రాంశుశీతలాః. 153
హేమరాజతకాంస్యానాం పాత్రాణాం శీతవారిభిః,
పూర్ణానాం హిమపూర్ణానాం దృతీనాం పవనాహతాః. 154
సంస్పర్శాశ్చన్దనార్ద్రాణాం నారీణాం చ సమారుతాః,
చన్దనానాం చ ముఖ్యానాం శస్తాః పిత్తమదాత్యయే 155

(సంస్పర్శశ్చన్దనార్ద్రాణాం స్త్రీణాం పిత్తమదాత్యయే)
శీతవీర్యం యదన్యచ్చ తత్సర్వం వినియోజయేత్.

వ్యా. (గుణ-వీర్య-స్పర్శములచే) శీతలములగు నన్నపానములు, చల్లనైయుండు శయనాసనములును, చల్లగనుండు గాలియొక్కయు జలముయొక్కయు స్పర్శములును, ఎండ సోకక చల్లనినీడగల యుద్యానవనములును, చందనోదకముచే చల్లనైన పట్టుబట్టల యొక్కయు తామరకమలములయొక్కయు నల్లకలువలయొక్కయు మణులయొక్కయు ముత్తెములయొక్కయు చంద్రునికిరణములచే చల్లనైనస్పర్శంబులును, చల్లనినీళ్లచే నిండిన బంగరుపాత్రములయొక్కయు వెండిపాత్రములయొక్కయు, కంచుపాత్రముల యొక్కయు మంచునీళ్లచే నిండి గాలి తాకుడుచే చల్లబడిన తోలుతిత్తులయొక్కయు స్పర్శంబులును, చందనమును పూసికొని తడియైన శరీరము కల్గి యౌవనవతులగు స్త్రీల సంస్పర్శంబులును, గాలితోగూడి మిగుల ప్రశస్తములగు చందనములయొక్క స్పర్శంబును, పిత్తమదాత్యయమునందు మిగుల ప్రశస్తములై యుండును. మరియు నివిగాక శీతవీర్యము కల యాహారవిహారాదు లన్నియు పిత్తమదాత్యయమున మిగుల శ్రేష్ఠములై యుండును. (ఇచ్చట 'హిమపూర్ణానాం దృతీనాం సంస్పర్శాశ్చ' అని చెప్పుటచేత ఇప్పటి యాంగ్లేయ చికిత్సాపద్ధతియందు ఆచరణముననున్న మంచుగడ్డ (ఐస్) నుపయోగించుటయు పురాతన చికిత్సాపద్ధతిలో నాచారమున నున్నట్లు తెలియుచున్నది.)

మదాత్యయమున కల్గిన తాపమునకు శమనోపాయము.

మూ. కుముదోత్పలపత్రాణాం సిక్తానాం చన్దనామ్బునా. 156
హితాః స్పర్శాః మనోజ్ఞానాం దాహే మద్యసముత్థితే,

వ్యా. మదాత్యయమున శరీరముపై మంట పుట్టినయెడ తెల్లకలువలయొక్కయు నల్లకలువలయొక్కయు రేకులను చందనోదకముచే తడిపి దాని స్పర్శమును శరీరముపై సోకునట్లు శరీరముపై కప్పినయెడ మంట శమించును.

మూ. కథాశ్చ వివిధాశ్చిత్రాః (చిత్రాః) శబ్దాశ్చ శిఖినాం శివాః. 157
తోయదానాఞ్చ శబ్దా హి శమయన్తి మదాత్యయమ్,

వ్యా. విచిత్రములగు పురాతనకథలును, నెమళ్లయొక్క కర్ణసుఖములయిన ధ్వనులును, మేఘగర్జనయొక్క ధ్వనులును, మదాత్యయమున కల్గు బాధల శమింపజేయును.

మూ. జలయన్త్రాభివర్షీణి వాతయన్త్రవహాని చ. 158
కల్పనీయాని భిషజా దాహే ధారాగృహాణి చ,

వ్యా. మదాత్యయమున శరీరమునకు తాపము కల్గినప్పుడు జలయంత్రములచే నుదకమును వెదజల్లుననియు, గాలిని వ్యాపింపజేయు యంత్రములతో కూడినవియుం నగు ధారాగృహములను (జలధారలతో కూడిన జలవిశేషము) రమ్యములుగ కల్పించి దాహ పీడితునియం దుంచినచో తాపము శమించును. (ఇచ్చట జలయంత్ర వాతవహాయంత్ర ప్రస్తావముచేత చిరంతనకాలమునందును ఇప్పటి నవనాగరీకకాలమునందు నూత్నముగ నిర్మింపబడిన జలప్రణాళికలు (కొళాయిలు) గాలిని వ్యాపింపజేయు గొట్టములు మున్నగు నవి యుండినట్లు యూహింప దగియున్నది.)

మదాత్యయమున గల్గు శరీరతాపమునకు ప్రలేపాదులు.

మూ. ఫలినీసేవ్యలోధ్రామ్బుహేమపత్రకుటన్నటమ్ 159
కాలీయకరసోపేతం దాహే శస్తం ప్రలేపనమ్,
బదరీపల్లవోత్థశ్చ తథైవారిష్టకోద్భవః 160
ఫేనిలాయాశ్చ యః ఫేనః తైర్దాహే లేపనం శుభం,
సురా సమణ్డా దధ్యమ్లం మాతులుఙ్గరసో మధు. 161
సేకే ప్రదేహే శస్యన్తే దాహఘ్నాస్సామ్లకాఞ్జికాః,
పరిషేకావగాహేషు వ్యఞ్జనానాం చ సేవనే. 162
శస్యతే శిశిరం తోయం దాహతృష్ణాప్రశాన్తయే,

వ్యా. ప్రేంకణపుచెక్క, వట్టివేళ్లు, లొద్దుగు, కురువేరు, నాగకేసరములు, తుంగగడ్డలు, వీని నన్నిటిని పచ్చని చందనముయొక్క రసమును పోసి నూరి పట్టువేసిన యెడ మద్యపానముచే కల్గిన యొడలిమంట శమించును.

మరియు రేగుచిగుళ్లనైనను, వేపచిగుళ్లనైనను, కుంకుడుకాయలనైనను, నీళ్లలో వైచి కవ్వముచే చిల్కినయెడ నురుగు తేలును. ఆనురుగును శరీరముపై పట్టువేసినయెడ మద్యపానమున కల్గిన మంట శమించును.

మరియు సురయనెడి మద్యమునైనను, దానిపై తేటనైనను, పుల్లనిపెరుగునైనను, మాదీఫలరసమునైనను, తేనెనైనను, శరీరమున మంటపుట్టినప్పుడు తడుపుటకును పట్టు వేయుటకును నుపయోగించుట చాల ప్రశస్తము. పై జెప్పిన ద్రవములను పుల్లనికాంజిక మున కలిపి సేకాదుల కుపయోగించుట చాల హితకరము.

మరియు స్నానమునకును, శరీరముపై చల్లుటకును, శాకాదుల దడుపుటకును చల్లనినీళ్లను నుపయోగించుట చాల ప్రశస్తము. దీనివలన తాపము, దప్పియుం శమించును.

(మరియు వాగ్భటాచార్యులు మద్యపానముచే కల్గు తాపవిషయమై యిట్లు చెప్పిరి:—"త్వచం ప్రాప్తశ్చ పానోష్మా పిత్తరక్తాభిమూర్ఛితః, దాహం ప్రకురుతే ఘోరం తత్రాతిశిశిరో విధిః. అశామ్యతి రసైః తృప్తే రోహిణీం వ్యధయేత్సిరామ్" (అ. చి. అధ్యా. ౭) మద్యముయొక్క యుష్ణము చర్మము నాశ్రయించి పిత్తరక్తములతో కలసి మిక్కిలి దారుణమైన మంటను శరీరముపైనెల్ల కల్గించును. అట్టియెడ మిక్కిలి శీతములైన యుపచారముల చేయనగును. అట్టి శీతోపచారములచే శమింపకున్నయెడ రోగికి మాంసరసమును తృప్తిగ పానముచేయించి శరీరమునందలి రోహిణి యనుసిరను వేధించి రక్తమోక్షణము చేయనగునని యర్థము.)

మూ. మాత్రాకాలప్రయుక్తేన కర్మణానేన శామ్యతి.　　163
ధీమతో వైద్యవశ్యస్య శీఘ్రం పిత్తమదాత్యయః,

వ్యా. పైజెప్పిన చికిత్సావిధానమును, పరిమాణమును, కాలదేశాదులును, చక్కగ గమనించి యుపయోగించునెడ బుద్ధిమంతుడును వైద్యునకువశుడై చెప్పినదాని నతిక్రమించక పథ్యసేవనాదుల నాచరించువాడును అగురోగికి పిత్తముచే కల్గిన మదాత్యయము అతిశీఘ్రముగ నివర్తించును.

కఫాధికమదాత్యయచికిత్స.

మూ. ఉల్లేఖనోపవాసాభ్యాం జయేత్కఫమదాత్యయమ్.　　164
తృష్యతే సలిలం చాస్మై దద్యాత్ హ్రీబేరసాధితం,

వ్యా. కఫము అధికముగ నుండు మదాత్యయమునతోలుత సామాన్యముగ వమనముచేతను, ఉపవాసముచేతను చికిత్స చేయనగును. దప్పి యధికముగ నున్నపుడు కురువేరును చేర్చి కాచబడిన జలమును త్రాగుటకై యిప్పించవలయును.

కఫాధికమదాత్యయమున పాచనపానీయసేవనము.

మూ. బలయా పృశ్నిపర్ణ్యా వా కణ్టకార్యాఽథవా శృతమ్.　　165
సనాగరాభిస్సర్వాభిః జలం వా శృతశీతలం,
దుఃస్పర్శేన సముస్తేన ముస్తపర్పటకేన వా.　　166
జలం ముస్తైః శృతం వాపి దద్యాద్దోషవిపాచనం,
ఏతదేవ చ పానీయం సర్వత్రాపి మదాత్యయే.　　167
నిరత్యయం పీయమానం పిపాసాజ్వరనాశనం,

వ్యా. చిట్టాముట్టినైనను, కోలపొన్ననైనను, వాకుడునైనను, చేర్చి కాచబడిన జలమును కఫాధికమదాత్యయమున త్రాగింపనగును. లేక చిట్టాముట్టి మొదలగు మూటి తోడను శుంఠిని కూడ చేర్చి జలమును కాచి చల్లార్చి త్రాగింపనగును. మరియు దురదగొండిని తుంగగడ్డలను చేర్చియైనను, తుంగగడ్డలను పర్పాటకమును చేర్చియైనను, లేక తుంగగడ్డలు మాత్రము చేర్చియైనను కాచబడిన జలమును చల్లార్చి త్రాగించినచో దోషము పరిపక్వమగును. ఈపానీయమును మదాత్యయము లన్నిటియందును త్రాగుట కుపయోగించినను నిర్బాధకముగ దప్పిని జ్వరమును శమింపజేయును.

కఫాధికమదాత్యయమున శార్కరాదిమద్యపానము.

మూ. నిరామం కాఙ్క్షితం కాలే సక్షౌద్రం పాయయేత్తు తమ్. 168
శార్కరం మధు వా జీర్ణం అరిష్టం శీధుమేవ వా,
రూక్షతర్పణసంయుక్తం యవానీనాగరాన్వితమ్. 169
(రూక్షం తర్పణసంయుక్తం యావాన్నం వా ప్రదాపయేత్),

వ్యా. కఫం బధికముగ నుండు మదాత్యయమున ఆమదోషము లేక యుండు నపుడు ప్రాతదియగు శార్కర (చక్కెరతో చేయబడిన) మద్యముననైనను, తేనెతో చేయబడిన మద్యముననైనను, అరిష్టమను మద్యముననైనను, శీధుమద్యముననైనను, రూక్షగుణముగల తర్పణ (సత్తుపిండి మొదలగు చూర్ణమును) ఓమము, శుంఠి చూర్ణమును కలిపి తేనెను చేర్చి రోగి కిష్టమయిన మద్యమును త్రాగించవలయును.

కఫాధికమదాత్యయమున సాహారవిధి.

మూ. యావగోధూమికం చాన్నం రూక్షయూషేణ భోజయేత్,
కులుత్థానాం సుశుష్కాణాం మూలకానాం రసేన వా. 170
తనునాల్పేన లఘునా కట్వమ్లేనాల్పసర్పిషా,
పటోలయూషమమ్లం వా యూషమామలకస్య వా. 171
ప్రభూతకటుసంయుక్తం సయవాన్నం ప్రదాపయేత్,
వ్యోషయూషమథామ్లం వా యూషం వా సామ్లవేతసమ్. 172
ఛాగమాంసరసం రూక్షమమ్లం వా జాఙ్గలం రసం,

వ్యా. పైజెప్పినరీతిగ శార్కరాది మద్యమును త్రావి అది జీర్ణమై యాకలి కల్గినప్పుడు యవాన్నము నైనను, గోధుమాన్నము నైనను, రూక్షగుణముగలయూష ముతో చేర్చి భుజింపవలయును. మరియు తేటగను, కొంచెము కటు అమ్లరసముల చేర్చ

బడినదిగను స్వల్పమగు నేతిని గల్పినదియు నగు ఉలవకట్టుతో నైనను, ఎండిన ముల్లంగిని చేర్చిచేయబడిన కట్టుతోనైనను, పులుపును చేర్చిన చేదుపొట్లను కూడ చేర్చి సిద్ధముచేయబడిన యూషమునైనను, ఉసిరికకాయలరసమును చేర్చిన యూషమునైనను, అధికముగ కారము చేర్చి సిద్ధముచేయబడిన యవాన్నమునైనను భుజింపవలయును. లేక త్రికటుకములను, అమ్లరసమును చేర్చి సిద్ధముచేయబడిన యూషమునైనను, అమ్లవేతసముతో కూడిన యూషమునైనను, రూక్షముగ నుండు మేకపోతు మాంసరసమునైనను, అమ్లరసముతో కూడిన జాంగలజంతుమాంసరసము నైనను యవాన్నముఁ గలిపి భుజింపనగును.

కఫాధికమదాత్యయమున మాంసోపయోగము.

మూ. స్థాల్యాం వాథ కపాలే వా భృష్టం నిర్ద్రవ(నీరజ)వర్తితమ్. 173
కట్వమ్లలవణం మాంసం భక్షయేన్మృణుయాన్మధు,

వ్యా. మాంసమును మట్టిపిడతలో నైనను, మంటిపెంకులోనైనను ఉనిచి కారమును, పులుపును ఉప్పును చేర్చి ద్రవము లేకుండునట్లువేచి మద్యపానము చేసినపుడు తినవలయును. (ఇచ్చట కపాలపదమునకు 'పుర్రె' అని యర్థముచేసి 'మనుష్యునియొక్క పుర్రెయందుగాని' అని యొకవ్యాఖ్యాత వ్రాసెను. ఈతనివ్రాత అనాలోచితము, అప్రశస్తము, అశ్లీలము.)

కఫాధికమదాత్యయమున మాంసోపయోగవిధి.

మూ. వ్యక్తమారీచకం మాంసం మాతులుఙ్గరసాన్వితమ్. 174
ప్రభూతకటుసంయుక్తం యవానీనాగరాన్వితం,
భృష్టం దాడిమసారామ్లం ఉష్ణయూషోపవేష్టితమ్. 175
యథాగ్ని భక్షయేత్ కాలే ప్రభూతార్ద్రకపేషితం,
పిబేచ్ఛ నిగదం మద్యం కఫప్రాయే మదాత్యయే. 176

వ్యా. మాంసమున మిరియాలపొడిని విశేషముగ జేర్చి మాదీఫలరసమును కొద్దిగ చేర్చి పక్వముచేసియైనను నుపయోగింపదగును. అధికముగ కారమును, ఓమమును, శుంఠిని, దానిమ్మరసమును, చేర్చి వేయించబడిన మాంసమును అల్లము నధికముగ చేర్చి ఉష్ణమైన యూషమును కలిపి నూరి ముద్దచేసి జాఠరాగ్నిబలానుసారముగ నామాంసమును తిని పైజెప్పిన శార్కరాదిమద్యమును పానముచేయవలయును. దీనివలన కఫాధికమయిన మదాత్యయము శాంతినొందును.

కఫాధికమదాత్యయమునం దష్టాంగలవణప్రయోగము.

మూ. సౌవర్చలమజాజీ చ వృక్షామ్లం సామ్లవేతసం,
త్వగేలామరిచాఽర్ధాంశం శర్కరాభాగయోజితమ్. 177
ఏతల్లవణమష్టాఙ్గం అగ్నిసన్దీపనం పరం,
మదాత్యయే కఫప్రాయే దద్యాత్ స్రోతోవిశోధనమ్. 178
ఏతదేవ పునర్యుక్త్యా మధురామ్లైర్ద్రవీకృతం,
గోధూమాన్న యవాన్నానాం మాంసానాం చాఽతిరోచనమ్.

వ్యా. సౌవర్చలలవణము, జీలకర, చింతపండు, అమ్లవేతసము (పుల్లప్రబ్బలి), ఇవి ప్రత్యేక మొక్కొకభాగము; లవంగపుపట్ట, ఏలకులు, మిరియాలు ఇవి యొక్కొకటి యర్ధభాగము, చక్కెర యొక్కభాగము; ఇత్తెరంగున వీనినెనిమిదిటి నొకటిగ గూర్చి చూర్ణముచేసిన నయ్యది యష్టాంగలవణమని యన్వర్థముగ జెప్పబడును. ఇయ్యది యగ్ని సందీపనమునకు మిగుల శ్రేష్ఠమైనది. దీనిని కఫాధికమదాత్యయమున నుపయోగించినచో స్రోతోమార్గములను శుద్ధముగ జేయును. మరియు దీనిని మధురరసముచేతను దానిమ్మ పులుసు మున్నగు నమ్లరసములచేతను యుక్తియుక్తముగ ద్రవముగ జేసి యాహార పదార్థములయందుచేర్చి భుజించునపు డుపయోగించినచో గోధూమ-యవాన్నములకును పలుతెరంగులైన మాంసములకును రుచిని కల్గించును.

ద్రాక్షచే సిద్ధమైన రాగము.

మూ. పేషయేత్కటుకైర్యుక్తాం శ్వేతాం బీజవివర్జితామ్,
మృద్వీకాం మాతులుఙ్గస్య దాడిమస్య రసేన వా. 180
సౌవర్చలైలామరిచైః అజాజీభృఙ్గదీప్యకైః,
స రాగః క్షౌద్రసంయుక్తః శ్రేష్ఠో రోచనదీపనః 181

వ్యా. (కాశ్మీరదేశమున ప్రసిద్ధిగాంచిన) తెల్లనిపెద్ద పచ్చద్రాక్షపండ్లను విత్తనము లూడదీసి దానితో శుంఠి పిప్పలి మిరియాలను యథోచితముగ కలిపి, మెత్తగ నూరి యందు మాదీఫలరసమును, దానిమ్మపండ్లరసమును బోసి, అందు సౌవర్చలలవణమును ఏలకులను మిరియాలను జీలకరను గుంటగలగరను ఓమమును వీని నన్నిటిని చూర్ణముచేసి కలిపి, తేనెను కూడ చేర్చిన నయ్యది శ్రేష్ఠమైన రాగమనబడును. ఇయ్యది రుచిని బుట్టించి జాఠరాగ్నిని దీపింపచేయును. (తెల్లద్రాక్ష కాశ్మీరదేశమున ప్రసిద్ధిజెందిన పెద్దద్రాక్ష యని యెరుంగునది.)

మూ. మృద్వీకాయాః విధానేన కారయేత్కారవీమపి,
శుక్తమత్స్యండికోపేతం రాగం దీపనపాచనమ్. 182

వ్యా. పై జెప్పబడిన పెద్దద్రాక్షవిధానప్రకారము పిన్నద్రాక్షను కూడ రాగముగ సిద్ధముచేయునది. అందును శుక్తమును పులిసిన మద్యమును చక్కెరపాకమును గూర్చి సిద్ధముచేయనగును. ఇదియును అగ్నిని దీపింపజేసి యాహారమును జీర్ణింపజేయును.

కొన్నిరాగకల్పనములు.

మూ. ఆమ్రామలకపేశీనాం రాగాన్ కుర్యాత్ పృథక్ పృథక్,
ధాన్యసౌవర్చలాఽజాజీకారవీమరిచాన్వితాన్. 183
గుడేన మధుయుక్తేన వ్యక్తామ్లలవణీకృతాన్,
తై రన్నం రోచతే దిగ్ధం సమ్యగ్భుక్తం చ జీర్యతి. 184

వ్యా. మామిడిటెంకెలలోని పప్పులను, ఉసిరిక పప్పులను వేరువేరుగ గ్రహించి అందు దనియాలు, సౌవర్చలలవణము, జీలకర, ఓమము, మిరియాలు, వీనిచూర్ణమును కలిపి నూరి, బెల్లమును తేనెను కలిపి పులుపును లవణమును అధికముగ (వ్యక్తముగ తెలియునట్లు) కలిపి ద్రాక్షకు చెప్పిన విధిప్రకారము రాగముల సిద్ధముచేయునది. వీనిని కలిపి యన్నమును భుజించినచో చక్కగ జీర్ణమగును. రుచ్యముగ నుండును.

కఫాధికమదాత్యయ శామకోపచారములు.

మూ. రూక్షోష్ణేనాఽన్నపానేన స్నానేనాఽశిశిరేణ చ,
వ్యాయామలఙ్ఘనాభ్యాం చ యుక్త్యా జాగరణేన చ. 185
కాలయుక్తేన రూక్షేణ స్నానేనోద్వర్తనేన చ,
ప్రాణవర్ణకరాణాం చ ప్రఘర్షాణాం చ సేవయా. 186
సేవయా వసనానాం చ గురూణామగురోరపి,
సజ్యోచోష్ణసుఖాఙ్గీనాం అఙ్గనానాం చ సేవయా. 187
సుఖశిక్షితహస్తానాం స్త్రీణాం సంవాహనేన చ,
మదాత్యయః కఫప్రాయః శీఘ్రమేవోపశామ్యతి. 188

వ్యా. రూక్షగుణంబులును ఉష్ణవీర్యంబులు నగు నన్నపానముల సేవించుట, ఉష్ణస్పర్శమైన వేడినీళ్లు మున్నగువానిచే స్నానముచేయుట, శరీర పరిశ్రమమును చేయుట, లంకణముండుట, యుక్తియుక్తముగను కాలోచితముగను నిదుర మేల్కొంచి

యుండుట, ఆయాకాలమునకు యోగికంబును రూక్షగుణయుక్తంబులైన నలుగుపిండి మున్నగువానిచే నలుగుపెట్టికొని స్నానముచేయుట, శరీరబలకరంబును వర్ణకరంబును నగు సంఘర్షణమును (రాయిడిని) సేవించుట, దట్టములైన బట్టల ధరించుట, అగురుధూపమును సేవించుట, ఆలింగనములచే నుష్ణమును సుఖముగ కల్గించు స్త్రీల సేవించుట, చక్కగ నేర్చిన స్త్రీలచే జేయబడు సంవాహనముల జేయించికొనుట, ఈయుపచారములచేత కఫాధికమైన మదాత్యయము శీఘ్రముగ శమించును. (సంవాహనములన హస్తపాదాద్యవయవములను చేతులతో బట్టి సుఖకరముగ మర్దించుట యని యర్థము.)

సాన్నిపాతికమదాత్యయచికిత్సాకల్పనము.

మూ. యదిదం కర్మనిర్దిష్టం పృథక్ దోషబలం ప్రతి,
సన్నిపాతే దశవిధే తద్వికల్ప్యం భిషగ్విదా. 189
యస్తు దోషవికల్పజ్ఞః యశ్చౌషధివికల్పవిత్,
స సాధ్యాన్ సాధయేత్ వ్యాధీన్ సాధ్యాఽసాధ్యవిభాగవిత్.

వ్యా. వాత-పిత్త-కఫముల మూటియొక్క ప్రకోపమునకల్గు మదాత్యయమునందు ఆట్టి త్రిదోషములలో నొక్కొకదోషము ప్రబలముగ ప్రకోపించిన మదాత్యయముల మూడిటికిని వేరువేరుగ చికిత్సావిధానము పైని చెప్పబడినది. తక్కిన ద్వ్యల్బణాది సన్నిపాతభేదముల పదిటియందును ఏకోల్బణ సన్నిపాతములకు వేరువేరుగ జెప్పబడిన రెండేసి చికిత్సలను మిశ్రములుగ గల్పించి వైద్యవరుడు చికిత్సచేయవలెను. (వాత-పిత్తముల రెండును బలాధికములైయున్న మదాత్యయమున వాతాధికమదాత్యయమునకును పిత్తాధికమదాత్యయమునకు వేరువేరుగ జెప్పిన చికిత్స లన్నియు చేయవలెను. ఇత్తెరంగుననే తక్కినవానికి చికిత్సాద్వయసంసర్గకల్పనమును దోషాధిక్యానుసారముగ నెరుంగునది.)

మరియు దోష వికల్పభేదములను, ఔషధివికల్పభేదములను సాధ్యాసాధ్యభేదములను చక్కగ నెరింగిన వైద్యవరుడు పైజెప్పినరీతిగ దోషముల తారతమ్యమున కనుగుణముగ నౌషధమును కల్పించి సాధ్యావస్థనుండు రోగముల చక్కగ గమనించి చికిత్స చేయనగును.

వివరణము—మదాత్యయము లన్నియు త్రిదోషసన్నిపాతముననే కల్గునని "తస్మాత్త్రిదోషజం లిఙ్గం సర్వత్రాపి మదాత్యయే, దృశ్యతే రూపవైశేష్యాత్ పృథక్త్వం చాస్య లక్ష్యతే" (శ్లో. ౧౦౦) అనువాక్యముచే చెప్పబడినది. అట్టి సాన్నిపాతికమదా

త్యయమున నేదోషము మిక్కిలి బలిష్ఠముగ నుండునో అట్టి యేకదోషప్రాబల్యమునుబట్టి వాతిక-పైత్తిక-శ్లైష్మికమదాత్యయభేదములు మూడువిధములుగ నిర్ణయించి వానికి ప్రత్యేకలక్షణంబులును, వేరువేరుగ చికిత్సలును పైగ్రంథముచే చెప్పబడినవి. అవి మూడును ఏకోల్బణసన్నిపాతభేదములు.

ఏకోల్బణ సన్నిపాతములు మూడుగాక ద్వ్యల్బణ-హీన-మధ్య-అధిక-సమదోష సన్నిపాతభేదముల పదిటియందును చికిత్సావిధానము "యదిదం కర్మ నిర్దిష్టం" అనుశ్లోకముచే నిర్దేశింపబడినది. ఆసన్నిపాతభేదము లెవ్వియన:—వాత మధికముగను, పిత్తశ్లేష్మములు మధ్యమములుగ నుండు సన్నిపాతమదాత్యయ మొకటి. వాతపిత్తము లధికముగను, శ్లేష్మము మధ్యమముగనుండు సన్నిపాతమదాత్యయము రెండవది. వాతము మధ్యమముగను, పిత్తకఫములు అల్పములుగ నుండు సన్నిపాత మదాత్యయము మూడవది. వాతమధికముగను, పిత్తకఫములు స్వల్పములుగ నుండు సన్నిపాతమదాత్యయము నాల్గవది. వాతపిత్తము లధికముగను, పిత్తకఫములు మధ్యమములుగ నుండుసన్నిపాత మదాత్యయము ఐదవది. వాతము స్వల్పముగను, పిత్తకఫములు మధ్యమములుగ నుండు సన్నిపాతమదాత్యయము ఆరవది. వాత-పిత్త-కఫములు మూడును స్వప్రమాణమునకన్న నధికముగ నుండు సన్నిపాతమదాత్యయము ఏడవది. వాతాది త్రిదోషములును మధ్యములుగ నుండు సన్నిపాతమదాత్యయము ఎనిమిదవది. వాతాదిత్రిదోషములును స్వల్పబలములుగ ప్రకుపితములై యుండు సన్నిపాతమదాత్యయము తొమ్మిదవది. వాతము స్వల్పముగను, పిత్తము మధ్యమముగను కఫము అధికముగ నుండు సన్నిపాతమదాత్యయము పదియవది.

ఈవివరమే సర్వాంగసుందరవ్యాఖ్యానమున శ్లోకరూపముగ నిట్లు చెప్పబడినది:— "ఉత్కృష్టేన యదా త్వేకః మధ్యేన ద్వౌ, తదాదిమః; ఉత్కృష్టేన యదా ద్వౌ తు, మధ్యేనైకో ద్వితీయకః; ఏకో మధ్యేన దోషస్స్యాత్, ద్వావల్పేన తృతీయకః; ఉత్కృష్టేనైక ఏవ స్యాత్, అల్పేన ద్వౌ చతుర్థకః; ఉత్కృష్టేన యదా ద్వౌతు, అల్పేనైకశ్చ పఞ్చమః; ఏకోఽల్పేన తు మధ్యేన ద్వౌ దోషావితి షష్ఠకః; ఉత్కృష్టాస్సమస్తాస్స్యుః ఏవం భవతి సప్తమః; మధ్యేన సర్వేఽపి యదా తదా భవతి చాష్టమః; అల్పేన సర్వేఽపి యదా తదా తు నవమస్స్మృతః, అల్పేనైకో మధ్యేనైకస్తదాత్వన్య ఇతి స్ఫుటాః, సన్నిపాతస్య మునినా దశభేదాః ప్రకీర్తితాః."

ఈ పదిసన్నిపాతభేదములతో నేకోల్బణసన్నిపాతభేదములు మూడును చేరిన పదుమూడు సన్నిపాతము లగునని యెఱుంగునది. ఏకోల్బణసన్నిపాతములకు వేరువేరుగ

జెప్పబడిన చికిత్సలను తక్కినసన్నిపాతముల పదిటియందును పైజెప్పబడిన దోషముల బలతారతమ్యమునుబట్టి తత్తదనుగుణముగ కల్పించి చికిత్సచేయనగునని ముఖ్యభావము.

మదాత్యయమున మనస్సు హర్షమును కల్గించునుపకరణములు.

మూ. వనాని రమణీయాని సపద్మాస్సలిలాశయాః,
విశదాన్యన్నపానాని సహాయాశ్చ ప్రహర్షణాః. 191
మాల్యాని గన్ధయోగాశ్చ వాసాంసి విమలాని చ,
గాన్ధర్వశబ్దాః కాన్తాశ్చ గోష్ఠ్యశ్చ హృదయప్రియాః. 192
సంకథాహాస్యగీతానాం విశదాశ్చైవ యోజనాః,
ప్రియాశ్చానుగతా నార్యో నాశయన్తి మదాత్యయమ్. 193

వ్యా. మనస్సుకు మిక్కిలి రమ్యములగు నుద్యానవనములు, తామరకమలములతో గూడిన సరోవరములు, పరిశుభ్రములగు నన్నపానములు మిక్కిలి మనస్సుకుల్లాసమును కల్గించు స్నేహితులు, పుష్పమాలికలు, పరిమళద్రవ్యములు, నిర్మలములైన వస్త్రములు, మనస్సుకు మిగుల రమ్యములైన సంగీతమును వినుట, మనస్సుకు మిక్కిలి ప్రీతిని బుట్టించువారితో గూడియుండుట, హాస్యమునకును సంగీతమునకును సంబంధించిన కథల మాట్లాడుట, మనస్సుకు నిర్మలతను కల్గించువిషయముల పర్యాలోచనముచేయుట, తనకు ప్రీతిపాత్రములైన ప్రియురాండ్ర గలిసి యుండుట, ఇవి యన్నియు మదాత్యయమును నిశ్శేషముగ నివర్తింపజేయును.

మదాత్యయమున మనోహర్షణావశ్యకత.

మూ. నాఽక్షోభ్య హి మనో మద్యం శరీరమవిహత్య చ,
కుర్యాన్మదాత్యయం తస్మాత్ ఏష్టవ్యా హర్షణీ క్రియా. 194

వ్యా. మద్యము తొలుత మనస్సున సంక్షోభమును కల్గించి వికారమునొందించి పిమ్మట శరీరమును బాధించి మదాత్యయమును కల్గించును; కావున ఏవిధముననైన మనస్సుకు హర్షమును ఉల్లాసమును కల్గించుటకై ప్రయత్నము చేయవలెను. (పైజెప్పబడిన యుద్యానాదిపరికరములను తత్తదుచితముగ నుపయోగించుచు మనస్సుకు హర్షమును కల్గించుట మదాత్యయమునకు ముఖ్యమైన చికిత్సయని భావము.)

మదాత్యయమున క్షీరోపయోగవిధి

మూ. ఆభిః క్రియాభిస్సిద్ధాభిః శమం యాతి మదాత్యయః,
న చేత్, మద్యవిధిం ముక్త్వా క్షీరమస్య ప్రయోజయేత్. 195

వ్యా. పైజెప్పబడిన సిద్ధక్రియలచే మదాత్యయము శమించకుండునెడ మద్య ప్రయోగరూపమైన చికిత్సను మాని క్షీరమును ప్రయోగించునది.

మదాత్యయమున క్షీరోపయోగముచే గల్గు ప్రయోజనము.

మూ. లఙ్ఘనైః పాచనైః దోషశోధనైః శమనైరపి,
విమద్యస్య కఫే క్షీణే జాతే దౌర్బల్యలాఘవే. 196
తస్య మద్యవిదగ్ధస్య వాతపిత్తాధికస్య చ,
గ్రీష్మోపతప్తస్య తరోః యథా వర్షం తథా పయః. 197
పయసాఽభిహృతే రోగే బలే జాతే నివర్తయేత్,
క్షీరప్రయోగం మద్యం చ క్రమేణాఽల్పాల్పమాచరేత్. 198

వ్యా. పైని చికిత్సావిధానమున జెప్పబడిన లంకణములచేతను; పాచనౌషధ ప్రయోగములచేతను, వమనవిరేచనరూపదోషశోధనములచేతను, శమనౌషధాదులచేతను మద్యదోషము కొంతమట్టుకు శమించి కఫము క్షీణించి శరీరమున బలహీనము కల్గి తేలికయైయుండునపుడు, మద్యపానముచే బాధితుడై వాతపిత్తము లధికముగ నున్నవానికి పాల నుపయోగించుట చాల మంచిది. అట్టి పరిస్థితియందు పాలను త్రాగించినచో గ్రీష్మకాలమునం దెండతాపముచే చాల హీనస్థితినుండు వృక్షమునకు వర్షమును బోలె మదాత్యయరోగికి ప్రాణసంరక్షణమును కల్గించి బలమును పుష్టిని కల్గించును.

పాల నుపయోగించుటచేత మదాత్యయరోగము నిశ్శేషముగ నివర్తించి శరీరమునకును మనస్సునకును బలము కల్గినపిదప క్షీరపానమును మాని, మద్యమును మాత్రము క్రమక్రమముగ నానాట కొంచెము కొంచెముగ త్రాగుచుండవలెను. (నానాట తగ్గించవలెనని యర్థము.)

ఇచ్చట నీవిషయము నెఱుంగునది:—"స్వాదు శీతం మృదు స్నిగ్ధం బహలం శ్లక్ష్ణపిచ్ఛిలమ్, గురు మన్దం ప్రసన్నం చ గవ్యం దశగుణం పయః. తదేవం గుణమేవౌజః సమానాదభివర్ధయేత్" అను వాక్యము చేత ఆవుపాలగుణాదులు చెప్పబడినవి. దీనివలన ఆవుపాలు మాధుర్యశీతాదిదశగుణముల గల్గినదనియు, నయ్యది యోజస్సునకు సమానగుణమగుటంజేసి యోజస్సును వృద్ధినందించుననియు స్ఫుటముగ తెలిసెడి. మద్యపానమునం జేసి యోజస్సు చాలక్షీణించి యుండునపుడు మద్యమునకు విరుద్ధగుణంబును, ఓజస్సునకు సమానగుణంబును నగు గవ్యము నుపయోగించినయెడ "వృద్ధిస్సమానైస్సర్వేషాం విపరీతైర్విపర్యయః"అను న్యాయప్రకారము మద్యమునకు విరుద్ధగుణమగుపాలు మద్యమునకల్గిన రోగమును శమింపజేసి, సమానగుణమైన యోజస్సును వృద్ధినొందించును. కావున మదా

త్యయమునం దావుపాల నుపయోగించుట చాల ప్రశస్తము. ఈవిషయమునే వాగ్భటాచార్యులును—"మద్యక్షీణస్య హి క్షీణం క్షీరమాశ్వేవ పుష్యతి, ఓజస్తుల్యం గుణైస్సర్వైః విపరీతం తు మద్యతః" (అ. హృ.చి. అ. ౭. శ్లో. ౪౯)అనువాక్యముచే. స్పష్టముగ చెప్పిరి.

మదాత్యయము నివర్తించినవెంటనే అధికమద్యపాననిషేధము.

మూ. విచ్ఛిన్నమద్యస్సహసా యోఽతిమాత్రం నిషేవతే,
ధ్వంసకో వి(ట్)క్షయశ్చైవ రోగస్తస్యోపజాయతే. 199
వ్యాధ్యుపక్షీణదేహస్య దుశ్చికిత్స్యతమౌ హి తౌ,
తయోర్లిఙ్గం చికిత్సా చ యథావదుపదేక్ష్యతే. 200

వ్యా. మదాత్యయమున మద్యపానమును వదలి యుండినవాడు మరల వెంటనే మద్యమును అధికముగ త్రాగినయెడ దానంజేసి ధ్వంసకము, విట్క్షయము అనువ్యాధులు సంభవించును. ఆవ్యాధులు రెండును మదాత్యయరోగముచే శరీరము క్షీణించినవానికి కల్గినయెడ మిక్కిలి క్రూరము చికిత్సాసాధ్యము కానేరదు. (కావున మదాత్యయము నివర్తించినపిదప కొంచెము కొంచెముగ నానాట మద్యమును త్రాగవలెనని భావము.) ధ్వంసక-విట్క్షయలక్షణంబులును చికిత్సయు నీక్రింద నుపదేశింపబడును.

ధ్వంసకలక్షణము.

మూ. శ్లేష్మప్రసేకః కణ్ఠాస్యశోషః శబ్దాఽసహిష్ణుతా,
తన్ద్రానిద్రాఽతియోగశ్చ జ్ఞేయం ధ్వంసకలక్షణమ్. 201

వ్యా. ధ్వంసకరోగమున నోట కఫము కారును, కుత్తుకయు నోరును ద్రవము లేక యెండును. ఏవిధమైనశబ్దమును విన సహింపకుండును. కునికిపాటును నిద్రయు నధికముగ కల్గును.

విట్క్షయలక్షణము.

మూ. హృత్కణ్ఠరోగః సమ్మోహః ఛర్దిరఙ్గరుజాజ్వరః,
తృష్ణా కాసః శిరశ్శూలం ఏతత్ విట్క్షయలక్షణమ్. 202

వ్యా. విట్క్షయమను రోగమున హృద్రోగంబును,కంఠరోగంబును, మూర్ఛయు, వాంతియు, ఒడలినొప్పులును, జ్వరంబును, దప్పియు, కాసంబును, తలనొప్పియు కల్గును.

ధ్వంసక-విట్ క్షయ చికిత్స.

మూ. తయోః కర్మ తదేవేష్టం వాతికే యన్మదాత్యయే,
తౌ హి ప్రక్షీణదేహస్య జాయతే దుర్బలస్య వై. 203
వస్తయః సర్పిషః పానం ప్రయోగః క్షీరసర్పిషోః,
అభ్యఙ్గోద్వర్తనస్నానాన్యన్నపానం చ వాతనుత్. 204
ధ్వంసకో విట్ క్షయశ్చైవ కర్మణానేన శామ్యతి,

వ్యా. పైజెప్పిన రోగములు రెండును వ్యాధ్యాదులచే శరీరము కృశించి బలము నశించినవారికే సంభవించును కాన నారెంటికిని వాతిక మదాత్యయమునకు చెప్పిన చికిత్సనే చేయుట మంచిది. మరియు వాతహారములగు వస్తులను, పాలు త్రాగుటయు, క్షీరమును, ఘృతము నుపయోగించుటయు, అభ్యంగమును, ఉద్వర్తనస్నానంబులును, వాతహారము లగు నన్నపానంబులును, యుక్తముగ నుండును. ఈచికిత్సావిధానముచేత ధ్వంసకవిట్ క్షయరోగములు రెండును శాంతినొందును.

యుక్తమద్యసేవనముచే మదాత్యయము కల్గదనుట.

మూ. యుక్తమద్యస్య మద్యోత్థో న వ్యాధిరుపజాయతే. 205

వ్యా. మద్యపానమునకు చెప్పినవిధినియమముల నాశ్రయించి దేశకాలసాత్మ్యాద్యనుగుణముగ యుక్తపరిమాణముతో మద్యమును సేవించినయెడ దానివలన సంభవించు మదాత్యయరోగము కలుగ నేరదు.

మద్యపాననివృత్తిచే గల్గు నుత్తమగుణము.

మూ. నివృత్తస్సర్వమద్యేభ్యో నరో యశ్చ జితేన్ద్రియః,
శారీరమానసైర్ధీమాన్ వికారైర్న స యుజ్యతే. 206

వ్యా. నానావిధములయిన మద్యముల నన్నిటిని మానవుడు ఇంద్రియముల తన వశముగ నుంచుకొని త్రాగుటను బొత్తుగ మాని యున్నయెడ అట్టి మనుజుడు మద్యపానముచే సంభవించు శారీరమానసిక వ్యాధులచే నొకప్పుడును బాధింపబడడు. (ఇచ్చట "శారీరమానసైః" యనుపదముచేత ప్రకరణమునుపట్టి మద్యపానముచే సంభవించు శారీరమానసవ్యాధులు మాత్రము సంభవింపనేరవని యర్థము. ఇట్లు చెప్పుటచేత కారణాంతరముచే సంభవించు శారీరమానసవికారములకు మద్యపానము వదలుట నివర్తకము కానేరదని భావము.)

అధ్యాయవిషయసంగ్రహము.

మూ. తత్ర శ్లోకాః—

యత్ప్రభావా భగవతీ సురా, పేయా యథా చ సా,
యద్ద్రవ్యా, యస్య యా చేష్టా, యోగం చాపేక్షతే యథా.
యథా మదయతే, యైశ్చ గుణైర్యుక్తా మహాగుణా,
యో మదో, మదభేదాశ్చ యే, త్రయస్స్వస్వలక్షణాః. 208
యే చ మద్యకృతా దోషా, గుణా యే చ మదాత్మకాః,
యచ్చ త్రివిధమాపానం, యథాసత్వాచ్చ లక్షణమ్. 209
యే సహాయాస్సుఖాః పానే, (యేచ) చిరక్షిప్రమదా నరాః,
మదాత్యయస్య యో హేతు, ర్లక్షణం, యత్ యథా చ యత్.
మద్యం మదోత్థితాన్రోగాన్ హన్తి యశ్చ క్రియాక్రమః,
సర్వం తదుక్తమఖిలం మదాత్యయచికిత్సితే. 211

వ్యా. మద్యముయొక్క ప్రభావము, మద్యమును త్రాగవలసినవిధము, మదోత్పత్తికి కారణమైన ద్రవ్యనిర్ణయము, వాతాదిప్రకృతి ననుసరించి హితములగు నాయా మద్యవిభాగము. ఎట్టియోగమున మద్యము నపేక్షించునదియు, మద్యము మదమును కల్గించువిధము, మద్యమునందలిగుణములు, మదలక్షణము, మదభేదములు, ఉత్తమ-మధ్యమ-అధమ భేదములచే మూడువిధములయిన మదములయొక్క వేరువేరు లక్షణములు, మద్యపానమున కల్గుదోషములు, మద్యముయొక్క గుణములు, సత్వ-రజ-స్తమోగుణములకు సంబంధించి మూడువిధములయిన పానభేదములు, వాని ప్రత్యేకలక్షణములు మద్యపానమునకు యోగ్యులైన సహాయులు, చిరకాలమునకును శీఘ్రముగను మదమునొందు వారి నిర్ణయము, మదాత్యయము కల్గు కారణములు, మదాత్యయలక్షణములు, మద్యపానమున గల్గించు రోగములను మద్యము శమింపజేయువిధము, మదాత్యయములకు వేరువేరు చికిత్సాక్రమము ఈవిషయము లన్నియు మదాత్యయచికిత్సితమను నీయధ్యాయమున అగ్నివేశునిచే వివరించి చెప్పబడినది.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే,
దృఢబలసంపూరితే చికిత్సాస్థానే మదాత్యయచికిత్సితం నామ
చతుర్వింశోఽధ్యాయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహిత యను నాయుర్వేదతంత్రమునందలి దృఢబలసంపూరితచికిత్సాస్థానమున మదాత్యయ చికిత్సిత మనునది యిరువదినాల్గవయధ్యాయము.

పంచవింశాధ్యాయము.

(ఈయధ్యాయంబును చరకప్రతిసంస్కృతము)

అవతరణిక:—మద్యపానముచే మత్తుగొనిన సమయమున పదాతిరేకమునం జేసి యొడలెరుంగక పడుటవలన నొకవేళ గాయములు తగిలి వ్రణము సంభవించును. కావున నట్టి వ్రణచికిత్సితమును దెలుపుటకై మదాత్యయచికిత్సానంతరము ద్వివ్రణీయాధ్యాయము చెప్పబడును:—

మూ॥ అథాతో ద్వివ్రణీయచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. మదాత్యయచికిత్సితమును చెప్పినపిదప ద్వివ్రణీయ (రెండువిధములయిన వ్రణములకు సంబంధించిన) చికిత్సితమును భగవానుడగు నాత్రేయు డుపదేశించినదానికి న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

ద్వివ్రణీయము నుద్దేశించి యగ్నివేశుని ప్రశ్నము

మూ. పరావరజ్ఞమాత్రేయం గతమానమదవ్యథం,
అగ్నివేశో గురుం కాలే వినయాదిదమబ్రవీత్. 3
భగవన్పూర్వముద్దిష్టౌ ద్వౌ వ్రణౌ రోగసంగ్రహే,
తయోర్లిఙ్గం చికిత్సాం చ వక్తుమర్హసి శర్మద. 4

వ్యా. పరమశ్రేయోరూపమయిన మోక్షమును, లౌకికద్రవ్యసముదాయమును, చక్కగ నెరింగినవాడును, అభిమానమును, అహంకారమును, ఆధ్యాత్మికాదిబాధను వదలినవాడును, తనకు గురువర్యుడునగు నాత్రేయబుషి నుద్దేశించి అగ్నివేశుడు మిక్కిలి వినయముతో కూడి యుక్తమయిన కాలమున "లోకమునకెల్ల సుఖమును కలిగించు భగవత్స్వరూపుడయిన నోగురువర్యా! ఇంతకుముందు అష్టోదరీయాధ్యాయమున రోగములయొక్క భేదముల తెల్పుతరి "ద్వౌ వ్రణావితి, నిజశ్చ, ఆగన్తుజశ్చ" అని వ్రణములు నిజాగంతుభేదములచే రెండువిధముల నుండునని నిర్దేశింపబడినది. ఆ రెంటికి సంబంధించిన హేతులక్షణములను చికిత్సను చెప్ప వేడెద" నని యడిగెను.

ఆత్రేయప్రతివచనము.

మూ. ఇత్యగ్నివేశస్య వచో నిశమ్య గురురబ్రవీత్,
యౌ వ్రణౌ పూర్వముద్దిష్టౌ నిజశ్చాగన్తురేవ చ. 5
శ్రూయతాం విధివత్సౌమ్య తయోర్లిఙ్గం చ (స)భేషజం,

వ్యా. పైజెప్పినరీతిగ నడిగిన యగ్నివేశునివాక్యమును విని గురువగు నాత్రే యుండు ఇట్లు చెప్ప దొడంగెను:—ఇంతకుమున్ను నిజాగంతుభేదములచే రెండు తెరంగు లుగ నిర్దేశింపబడిన వ్రణభేదములకు లక్షణములును చికిత్సయు వివరించి చెప్పెద వినుము.

వ్రణద్వైవిధ్యము.

మూ. నిజశ్శరీరదోషోత్థః ఆగన్తుర్బాహ్యహేతుజః. 6

వ్యా. నిజమనియు, ఆగంతుకమనియు వ్రణములు రెండువిధములు. అందు శరీరమునందలి వాతాదిదోషములయొక్క ప్రకోపమువలన కల్గినది నిజవ్రణము. బహిర్ఖ్యాతములగు కారణములచే జనించినది ఆగంతుకవ్రణము.

ఆగంతువ్రణనిదానలిఙ్గములు.

మూ. వధబన్ధప్రపతనాత్ దంష్ట్రాదన్తనఖక్షతాత్,
ఆగన్తవో వ్రణాః, తద్వద్విషస్పర్శాగ్నిశస్త్రజాః. 7
మన్త్రాగదప్రలేపాద్యైర్భేషజైర్హేతుభిశ్చ తే,
లిఙ్గైకదేశైర్నిర్దిష్టా విపరీతా నిజైర్వ్రణాః. 8

వ్యా. చంపునుద్దేశముతో శత్రువులు మున్నగువారు నరుకుట, బంధించుట, ఉన్నతమైన స్థలమునుండి క్రిందబడుట క్రూరజంతువులయొక్క కోరలచేతను, దంతములచేతను, గోళ్లచేతను గాయములు తగులుట; విషముయొక్కయు, నిప్పుయొక్కయు స్పర్శము కల్గుట, ఆయుధములచే దెబ్బలు తగులుట ఇవి మున్నగు బాహ్యకారణములచే ఆగంతుకములు జనించును.

మరియు మంత్రప్రయోగములు, విషౌషధములు, ప్రలేపములు మున్నగునోషధులచేతను ఆగంతురూపమయిన కారణములచేతను; కొన్ని లక్షణములచేతను, ఆగంతుక వ్రణములు నిజవ్రణములకంటె భిన్నములుగ నిర్దేశింపబడినవి.

నిజాగంతుకవ్రణములు రెండును నేకరూపముగ నున్నను, ఆగంతుకవ్రణములకు బాహ్యరూపములగు వధబంధనాదిహేతువులును, ఔషధములును, చికిత్సయు, నిజమునకన్న భిన్నములుగ నుండును. మరియు ఆగంతుకవ్రణమునందు పతనాదికారణములు సంభవించినతోడనే బాధ కల్గి, పిమ్మట వాతాదిదోషలక్షణములు కనబడును. నిజవ్రణములయందు తొలుత వాతాదులు వానివాని కారణములచే ప్రకోపమునొంది పిమ్మట నాయాదోషమునకు సంబంధించిన పోటు, మంట, మున్నగుబాధల కల్గించును

కావున లక్షణములయందు నీరెంటికి కొంచెము మార్పు కల్గియుండునని "లిఙ్గైకదేశైః" అనుపదముచే సూచింపబడినది.

ఆగంతువ్రణచికిత్సాసంగ్రహము.

మూ. వ్రణానాం నిజహేతూనాం ఆగన్తూనామశామ్యతాం,
కుర్యాద్దోషబలాపేక్షీ నిజానామౌషధం యథా. 9

వ్యా. ఆగంతువ్రణములు వానికి నిర్ణయింపబడిన మంత్రప్రయోగాది చికిత్సలచే శమించకుండునెడ అయ్యవి వాతాదిదోషసంబంధము కల్గినవని తెలిసి, నిజవ్రణముల నుద్దేశించి యీక్రింద జెప్పబడు చికిత్సలచే ఆగంతువ్రణములకును ఆయాదోషముల బలాబలముల ననుసరించి చికిత్సచేయవలెను.

నిజవ్రణసంప్రాప్తి.

మూ. యథా స్వైః హేతుభిర్దుష్టాః వాతపిత్తకఫా నృణాం,
బహిర్మార్గం సమాశ్రిత్య జనయన్తి నిజాన్ వ్రణాన్. 10

వ్యా. వాత-పిత్త-కఫములు ఆయాదోషమునకు జెప్పబడిన కారణములచే ప్రకోపమునొంది శరీరమునందలి బాహ్యామార్గములైన చర్మమాంసాదుల నాశ్రయించి నిజవ్రణములను కల్గించును.

ఇచ్చట "యథా స్వైర్హేతుభిర్దుష్టాః" అనుటవలన వాతాదిప్రకోపములకు వేరువేరుగ జెప్పిన కారణములే ఆయావ్రణోత్పత్తికిని కారణములగును కాని ప్రత్యేక కారణములు లేవని తెలిసెడి. మరియు వాతాదులు వానివానికి నియతములగు కారణములచే ప్రకోపము నొందుటంజేసి స్వతంత్రములని తెలుపబడినది.

వాతికవ్రణలక్షణము.

మూ. స్తబ్ధః కఠినసంస్పర్శః మన్దస్రావోఽతితీవ్రరుక్,
తుద్యతే స్ఫురతి శ్యావో వ్రణో మారుతసమ్భవః. 11

వ్యా. వాతముచే గల్గిన వ్రణము స్తంభించి చేత తాకినచో కఠినముగ నుండును. పూయాదులను కొంచెముగ స్రవించును. పోటు నొప్పి మున్నగుబాధలు మిక్కిలి తీవ్రముగ గల్గియుండును. సూదులతో గ్రుచ్చినవిధముగ పోటు గల్గి యదరుచుండును. శ్యామవర్ణము కల్గియుండును. (ఈలక్షణములబట్టి వాతికవ్రణమని యెరుంగునది.)

వాతికవ్రణచికిత్సాసంగ్రహము.

మూ. సమ్పూరణైః స్నేహపానైః స్నిగ్ధైస్స్వేదోపనాహనైః,
ప్రదేహైః పరిషేకైశ్చ వాతవ్రణముపాచరేత్. 12

వ్యా. సంపూరణములు (సంతర్పణము), స్నేహపానము, స్నిగ్ధములైన స్నేహవిధులు, స్నిగ్ధములగు నుపనాహములు (కట్టు కట్టుట), స్నిగ్ధద్రవ్యములచే పట్టువేయుట, స్నిగ్ధములగు పరిషేకములు, అనునీచికిత్సలచే వాతికవ్రణము నుపచరించవలెను.

పైత్తికవ్రణలక్షణము.

మూ. తృష్ణామోహజ్వరస్వే(క్లే)దదాహదుష్ట్యవదారణైః,
వ్రణం పిత్తకృతం విద్యాత్ గన్ధైస్స్రావైశ్చ పూతికైః. 13

వ్యా. పిత్తముచే కల్గినవ్రణమునందు దప్పియు మైకంబును జ్వరంబును కల్గును. ఒడలిపై చెమట పుట్టును. వ్రణమున మంట పుట్టి చెడి పగులదీయువిధముగ బాధ కల్గును. దుర్గంధమైన పూయాదుల స్రవము కల్గియుండును. ఈలక్షణములబట్టి పిత్తమున కల్గిన వ్రణమని యెరుంగునది.

పైత్తికవ్రణచికిత్సాసంగ్రహము.

మూ. శీతలైర్మధురైస్తిక్తైః ప్రదేహపరిషేచనైః,
సర్పిష్పానైర్విరేకైశ్చ పైత్తికం శమయేత్ వ్రణమ్. 14

వ్యా. పిత్తముచే కల్గిన వ్రణమునందు చల్లనైనవియు, మధురతిక్తరసంబులునైన ద్రవ్యములచే పట్టువేయుట, తడుపుట, ఘృతపానము, విరేచనము, అనునీచికిత్సలచే వ్రణమును శమింపజేయవలయును.

కఫజవ్రణలక్షణము.

మూ. బహుపిచ్ఛో గురుః స్నిగ్ధః స్తిమితో మన్దవేదనః,
పాణ్డువర్ణోఽల్పసంక్లేదః చిరకారీ కఫవ్రణః. 15

వ్యా. కఫముచే కల్గిన వ్రణము అధికమైన చీముకల్గి పెద్దదిగను, స్నిగ్ధముగను, మొద్దుబారియు నుండును. బాధ కొద్దిగ కల్గి పాణ్డువర్ణమై స్వల్పముగ ద్రవము కల్గియుండును. చాలకాలమునకు అనువర్తించి బాధించును. ఈలక్షణములు కలది కఫజవ్రణమని యెరుంగునది.

కఫజవ్రణచికిత్సాసంగ్రహము.

మూ. కషాయకటురూక్షోష్ణైః ప్రదేహపరిషేచనైః,
కఫవ్రణం ప్రశమయేత్ తథా లఙ్ఘనపాచనైః(శోధనైః)　16

వ్యా. కషాయకటురసంబులును, రూక్షోష్ణంబులునైన యౌషధములచే ప్రలేపనమును, పరిషేచనమును చేసి కఫజవ్రణమును శమింపజేయవలయును. మరియు లంఘనమును పాచనమును చేయనగును. (ఇచ్చట సుఖబోధమునకై వాతాదివ్రణచికిత్సలు వేరువేరుగ సూత్రరూపమున దెలుపబడినదని యెరుంగునది.)

వ్రణభేద-పరీక్షాదిసంగ్రహము.

మూ. తౌ ద్వౌ నానాత్వభేదేన నిరుక్తౌ వింశతిర్వ్రణాః,
తేషాం పరీక్షా త్రివిధా ప్రదుష్టా ద్వాదశ స్మృతాః.　17
స్థానాన్యష్టౌ తథా గన్ధాః పరిస్రావాశ్చతుర్దశ,
షోడశోపద్రవా దోషాశ్చత్వారో వింశతిస్తథా.　18
తథా చోపక్రమాస్సిద్ధాః షట్త్రింశత్సముదాహృతాః,
విభజ్య(విభావ్య)మానాన్శృణు మే సర్వానేతాన్యథేరితాన్.　19

వ్యా. పైజెప్పబడిన నిజాగంతుభేదములచే రెండుతెరంగులైన వ్రణములును, పలుతెరంగులైన యవాంతరభేదములచే నిరువదితెరంగుల నుండును. మరియు, నావ్రణములకు సంబంధించిన పరీక్షించువిధములు మూడుతెరంగులును, పండ్రెండు దుష్టలక్షణములును, వ్రణములు జనించుస్థానము లెనిమిదియు, ఎనిమిదివిధము లయిన గంధములును, పదునాల్గువిధములయిన స్రావభేదములును, పదునారు విధములయిన యుపద్రవములును, ఇరువదినాల్గుదోషములును, ముప్పదియారుతెరంగులైన చికిత్సాభేదములును, కల్గియుండును. ఇవి యన్నియు వేరువేరుగ విభజించి యీక్రింద చెప్పబడును.

ఇరువదివ్రణభేదములవివరణము

మూ. కృత్యోత్కృత్యస్తథా దుష్టోఽదుష్టో మర్మస్థితోఽన చ,
సంవృతో దారుణ స్స్రావీ సవిషో విషమస్థితః　20
ఉత్సఙ్గ్యుత్సన్న ఏవాఖ్యు వ్రణాన్విద్యాద్విపర్యయాత్,
ఇతి నానాత్వభేదేన నిరుక్తా వింశతిర్వ్రణాః.　21

వ్యా. కృత్యము (ఛేదనాదిచికిత్సలచే సాధింపదగినది), ఉత్కృత్యము. (ఛేదనాది చికిత్సల జేయకయే మాన్పదగినది), దుష్టము, అదుష్టము (దుష్టము కానిది), మర్మస్థితము (మర్మస్థానముల జనించినది), మర్మేతరస్థానమున పుట్టినది, సంవృతము, (ద్వారమును మూసికొనియుండునది), వివృతము (ద్వారమును తెరచికొని యుండునది,) దారుణము (క్రూరమయినది), దారుణము కానిది, స్రావి (పూయాదుల స్రవించునది), స్రావము లేనిది, సవిషము, నిర్విషము, విషమస్థితము (విషమముగనుండునది), సమస్థితము, ఉత్సంగి (పైకి యుబికి యుండునది), క్రిందికి అణగి యుండునది, ఉత్సన్నము, (మాంసము పెరిగి యుండునది.), మాంసము పెరగక యుండునది, అనుసీయాకారాది భేదములచే వ్రణములు నిరువది భేదముల కల్గియుండును. (ఇచ్చట మొదట కృత్య, అకృత్య, దుష్ట, అదుష్ట, మర్మస్థిత, మర్మేతరస్థిత భేదములారు సవిపర్యయముల జేర్చి నిర్దేశింపబడినవి. పిదప సంవృతాది భేదము లేడును వానివానివిపర్యయములతో కూడి పదునాల్గు భేదములగును. ఇవి యన్నియు కలసి గుణభేదము లిరువది యని యెరుంగునది. ఈవిషయమునే తంత్రకారులు "వ్రణాన్ద్విద్వాద్విపర్యయాత్......వింశతి ర్వ్రణాః" అని చెప్పిరి.)

త్రివిధపరీక్షావిభాగము.

మూ. దర్శనప్రశ్నసంస్పర్శైః పరీక్షా త్రివిధా స్మృతా,
వయోవర్ణశరీరాణామిన్ద్రియాణాఞ్చ దర్శనాత్. 22
హేత్వర్తిసాత్మ్యాగ్నిబలం పరీక్ష్యం వచనాద్బుధైః,
స్పర్శాన్మార్దవశైత్యే చ పరీక్ష్యే సవిపర్యయే. 23

వ్యా. దర్శనము (ప్రత్యక్షముగ చూచుట), ప్రశ్నము (రోగియొక్క గుణాదుల నడుగుట), సంస్పర్శనము (చేత తాకుట), నని పరీక్ష మూడువిధములు. అందు రోగియొక్క వయస్సును, వర్ణమును, శరీరపరిస్థితిని, చక్షురాదీంద్రియములపరిస్థితిని, దర్శనముచే పరీక్షించవలయును. వ్యాధి జనించుటకు కారణములును, బాధావిశేషములును, రోగికి సాత్మ్యములు, (అలవాటులోనుండువిషయములును), జాఠరాగ్ని బలాబలములును, రోగిని నడిగి పరీక్షించవలయును. కాఠిన్యమును, మృదుత్వమును, చల్లదనమును, వేడిని, చేతితో స్పృశించి పరీక్షింపదగును.

ఇచ్చట చక్షురాదీంద్రియములు, చక్షుర్గోచరములు కాకున్నను, ఇంద్రియాధిష్ఠానములయిన గోళములు చక్షుర్గోచరములవును కావున వానిని దర్శనముచే పరీక్షించవలయునని యర్థము. మరియు జాఠరాగ్నిపరిస్థితి రోగియొక్క జీర్ణ భేదమునుపట్టి

యనుమానముచే గమనింపవలసియుండును. అయినను రోగిని ప్రశ్నించియు తెలిసికొన దగియుండునని యిచ్చట చెప్పబడినది.

పండ్రెండు దుష్టవ్రణములవివరణము

మూ॥ శ్వేతోఽవసన్నవర్త్మాఽతిస్థూలవర్త్మాఽతిపిఞ్జరః,
నీలశ్శ్యావోఽతిపిడకో రక్తః కృష్ణోఽతిపూతికః 24
రౌప్యః కుమ్భీముఖశ్చేతి ప్రదుష్టాః ద్వాదశ వ్రణాః,
చతుర్వింశతిరుద్దిష్టా దోషాః కల్పాన్తరేణ వై॥ 25

వ్యా॥ శ్వేతము, (తెల్లనిరంగుకలది), అవసన్నవర్త్మము, (వ్రణముపై చర్మము సన్నగిలియుండునది), స్థూలవర్త్మము, చర్మము (మిక్కిలి స్థూలమై యుండునది), అతిపింజరము (మిక్కిలి పచ్చనిరంగుకలది), నీలిరంగుకలది, శ్యామవర్ణముకలది, దట్టమైన బొబ్బలు కలది, రక్తవర్ణమైనది, మిక్కిలి నలుపుకలది, అతిపూతికము, (అధికమైన చీముకలది), రౌప్యము, (మాన్పదగినది), కుంభీముఖము (కుండమూతివలె పైకి యుబికినద్వారముకలది), అని యిత్తెరంగు దుష్టవ్రణములు పండ్రెండు విధములుగ నుండును. మరియు నీచెప్పబడిన పండ్రెండు దుష్టవ్రణభేదములును దుష్టికి కారకములగు స్నాయుక్లేదాదిదోషముల ఇరువదినాల్గిటి సంబంధమును జేసి యిరువదినాల్గువిధముల భేదములు కల్గియుండును.

ఎనిమిది వ్రణస్థానముల వివరణము.

మూ॥ త్వక్సిరామాంసమేదోఽస్థిస్నాయుమర్మాంతరాశ్రయాః,
వ్రణస్థానాని నిర్దిష్టాన్యష్టావేతాని సఙ్గ్రహే. 26

వ్యా॥ చర్మము, సిరలు, (సన్ననినరములు), మాంసము, మేదస్సు, అస్థులు, స్నాయువులు, మర్మములు, అంతరాశ్రయము (కోష్ఠము) ఈయెనిమిదియును వ్రణములకు స్థానములగును.

అష్టవిధగంధవిభాగము.

మూ॥ సర్పిస్తైలవసాపూయరక్తశ్యావామ్లపూతికాః,
వ్రణానాం వ్రణగన్ధజ్ఞైః అష్టౌ గన్ధాః ప్రకీర్తితాః. 27

వ్యా॥ నేతియొక్కవాసన, నూనెవాసన, మాంసరసముయొక్క వసాగంధము, చీముయొక్క వాసన, రక్తగంధము, శ్యావగంధము, (పెరుగుమున్నగునవి రాగిమున్నగు

వానితో చేరినపుడు కల్గు చిలుమువాసన) లేక శావగంధము (పీనుగకంపు), అమ్లగంధము (పులిసినవాసన), పూతిగంధము (కుళ్లువాసన), ఈయెనిమిదివిధములయిన గంధములును వ్రణములయొక్క అవస్థాభేదములచే కల్గును.

పదునాలుగు వ్రణస్రావములవివరణము.

మూ. లసీకాజలపూయాసృక్ హారిద్రారుణపిఙ్జరాః,
కషాయనీలహరితస్నిగ్ధరూక్షసితాఽసితాః. 28
ఇతి రూపైస్సముద్దిష్టా వ్రణస్రావాశ్చతుర్దశ,

వ్యా. లసీక, (త్వగ్గతమైనసీరు), జలము, చీము, రక్తము, పచ్చనిద్రవము, అరుణవర్ణమైన ద్రవము, పింజలవర్ణముగలద్రవము, కషాయవర్ణముగలద్రవము, నీలవర్ణముగల ద్రవము, ఆకుపచ్చనిద్రవము, జిడ్డుతోకూడినద్రవము, జిడ్డు లేక రూక్షమయినద్రవము, నల్లని ద్రవము, తెల్లనిద్రవము, ఇట్లు రూపభేదములచే పదునాలుగువిధములయినద్రవములు వ్రణములనుండి స్రవించునవి.

పదునారువ్రణోపద్రవములవివరణము.

విసర్పః పక్షఘాతశ్చ సిరాస్తమ్భోఽపతానకః. 29
మోహోన్మాదవ్రణరుజో జ్వరస్తృష్ణా హనుగ్రహః,
కాసశ్ఛర్దిరతీసారో హిక్కాశ్వాసస్సవేపథుః. 30
షోడశోపద్రవాః ప్రోక్తాః వ్రణానాం వ్రణచిన్తకైః,

వ్యా. విసర్పము, పక్షాఘాతము,శిరాస్తంభము (నరములు స్తంభించు వాతవ్యాధి) అపతానకము, మోహము (మూర్ఛ, మైకము) ఉన్మాదము, వ్రణబాధలు, జ్వరము, దప్పి, హనుగ్రహవాతము, కాసము, వాంతి, అతిసారము, ఎక్కిళ్లు, శ్వాసము, వణకు, అను నీపదునారును వ్రణమునకు సంబంధించిన యుపద్రవములని వ్రణలక్షణములు తెలిసినవారు చెప్పెదరు.

వ్రణము దుష్టమగుటకు నిరువదినాల్గుకారణములవివరణము.

మూ. చతుర్వింశతిరుద్దిష్టా దోషాః కల్పాన్తరేణ చ,
స్నాయుక్లేదాత్, సిరాక్లేదాత్,గామ్భీర్యాత్, క్రిమిభక్షణాత్.
అస్థిభేదాత్, సశల్యత్వాత్, సవిషత్వాచ్చ, సర్పణాత్,
నఖకాష్ఠప్రభే(తో)దాచ్చ చర్మ, లోమా(తి)భిఘట్టనాత్. 32
మిథ్యాబన్ధాత్, అతిస్నేహాత్, అతిభైషజ్యకర్షణాత్,

అజీర్ణాత్, అతిభుక్తాచ్చ, విరుద్ధాఽసాత్మ్యభోజనాత్. 33
శోకాత్, క్రోధాత్, దివాస్వప్నాత్, వ్యాయామాత్,
మైథునాత్తథా, వ్రణాః న ప్రశమం యాన్తి నిష్క్రియత్వాచ్చ,
దేహినామ్. 34

వ్యా. స్నాయువులు కుళ్లుట, సిరలు కుళ్లుట, వ్రణము మిక్కిలి లోతున పొడ సూపుట, వ్రణమున క్రిములు చేరి తినుట, ఎముకలు విరుగుట, వ్రణమున ముండ్లు ఇనుపముక్కలు మొదలగు శల్యములు చేరియుండుట, వ్రణమున విషము చేరియుండుట, వ్రణము పలుతెరంగుల శరీరముపై వ్యాపించుట, వ్రణము గోళ్లు కట్టెలు మొదలగు వానిచే భేదింపబడుట, చర్మముయొక్క రాపిడి గల్గుట, రోమములు వొరిసికొనుట, విధి విరుద్ధముగ వ్రణములకు కట్టుకట్టుట, స్నేహముల నధికముగ నుపయోగించుట, చూర్ణము మొదలగు నౌషధములచే నధికముగ ఘర్షణము చేయబడుట, అజీర్ణము, అధికముగ భుజించుట, విరుద్ధాహారములు భుజించుట, సాత్మ్యములు కాని యాహార ములు భుజించుట, శోకము, క్రోధము, పగలు నిదురించుట, దేహపరిశ్రమము నధిక ముగ చేయుట, స్త్రీసంభోగము చేయుట, వ్రణమునకు తగినచికిత్స చేయక యుపేక్షించుట, అను నీయిరువదినాలుగును వ్రణములకు సంబంధించిన దోషములు. ఈదోషముల సంబంధమువలన వ్రణములు శమింప నేరవు.

వ్రణములకృచ్ఛ్రసాధ్యత్వకారణములు.

మూ. పరిస్రావాచ్చ గన్ధాచ్చ దోషాచ్చోపద్రవైస్సహ,
వ్రణానాం బహుదోషాణాం కృచ్ఛ్రత్వం చోపజాయతే. 35

వ్యా. పైజెప్పబడిన పరిస్రావభేదములవలనను, గంధమువలనను, దోషభేదము వలనను, విసర్పము మున్నగు నుపద్రవములవలనను, ననేకదోషములు గల వ్రణములు కష్టసాధ్యముగ నగును.

సుఖసాధ్యవ్రణములు.

మూ. త్వఙ్మాంసజః సుఖే దేశే తరుణస్యాఽనుపద్రవః,
ధీమతోఽభినవః కాలే సుఖసాధ్యః స్మృతో వ్రణః. 36

వ్యా. చర్మమునైనను మాంసమునైనను ఆశ్రయించి జనించిన వ్రణంబును, మర్మములేని సుఖమైన స్థలమున నుపద్రవములు లేక యౌవనవంతునకు సంభవించిన

వ్రణంబును, జితాత్ముడైనవానికి నూతనముగ జనించిన వ్రణంబును, సుఖమైన కాలమున (హేమంతశిశిరఋతువులయందు) బొడమిన వ్రణంబును సుఖసాధ్యమగును.

కృచ్ఛ్రసాధ్య-అసాధ్యవ్రణములు.

మూ. గుణైరన్యతమైర్హీనః తతః కృచ్ఛ్రో వ్రణః స్మృతః,
సర్వైర్విహీనో విజ్ఞేయ స్త్వసాధ్యో నిరుపక్రమః. 37

వ్యా. పైజెప్పబడిన సుఖసాధ్యలక్షణములలో కొన్ని లేకున్న నయ్యది కృచ్ఛ్రసాధ్యమగును. ఆగుణము లన్నియుం లేనియెడల నసాధ్యమైయుండును, కావున చికిత్స జేయదగదు. (ఇచ్చట ''నిరుపక్రమః'' అనుటవలన ప్రత్యాఖ్యేయరూపాసాధ్యమని యర్థము.)

వ్రణచికిత్సలలో శోధనచికిత్స, దానిప్రాధాన్యము.

మూ. వ్రణానామాదితః కార్యం యథాసన్నం విశోధనం,
ఊర్ధ్వభాగైః అధోభాగైః శస్త్రైర్వస్తిభిరేవ చ. 38
సద్యశ్శుద్ధశరీరాణాం ప్రశమం యాన్తి హి వ్రణాః,

వ్యా. వ్రణము లన్నిటియందు తొలుత శరీరమునం దూర్ధ్వభాగశోధనములైన వమనములచే నైనను, అథోభాగశోధనములగు విరేచనములచేనైనను, వ్రణశోధకములగు ఛేదనాదిశస్త్రచికిత్సలచేనైనను, వస్తిప్రయోగములచేనైనను వ్రణమునకు సన్నిహితముగ శోధనమును చేయనగును. అట్టి శరీరశోధనముచే శుద్ధమైన శరీరము కలవారికి వ్రణములు వెంటనే శాంతినొందును. (ఇచ్చట 'యథాసన్నం' అని చెప్పుటవలన శరీరమునం దూర్ధ్వభాగమున వ్రణము లున్నచో వమనరూపశోధనంబును, అధశ్శరీరమున నున్నచో విరేచనరూపశోధనంబును, చేయవలెనని తెలిసెడి.) మరియు నుద్దేశక్రమము ననుసరించి ముప్పదియారు చికిత్సాభేదముల వివరింపవలసియున్నను, అన్నిటిలో శోధన చికిత్స ప్రధానమని తెలుపుటకై తొలుత శోధనము చెప్పబడినది.

ముప్పదియాఱువ్రణచికిత్సాభేదముల వివరణము.

మూ. యథాక్రమమతశ్చోర్ధ్వం శృణు సర్వానుపక్రమాన్. 39
శోఫఘ్నం, షడ్విధం చైవ శస్త్రకర్మావపీడనం,
నిర్వాపణం ససన్ధానం స్వేదశ్శమనమేషణమ్. 40
శోధనా రోపణీయా చ కషాయా, సప్రలేపనా,

ద్వే తైలే, తద్గుణే (ద్వే తైలే చ ఘృతే) పత్రం, ఛాదనే
ద్వే చ, బన్ధనే. 41
భోజ్య ముత్సాదనం దాహః ద్వివిధః సావసాదనః,
కాఠిన్యమార్దవకరే ధూపనాలేపనే శుభే. 42
వ్రణావచూర్ణనం వర్ణ్యం రోపణం లోమరోహణం,
ఇతి షట్త్రింశదుద్దిష్టాః వ్రణానాం సముపక్రమాః 43

వ్యా. వ్రణములకు సంబంధించిన చికిత్సలు ముప్పదియారని పైన నిర్దేశింపబడినది. ఆచికిత్సల వరుసగ నీక్రింద వివరించి, యథాక్రమముగ వానివిధానము లన్నియు చెప్పబడును:—శోఫఘ్నము (వ్రణశోఫముల హరించుచికిత్స) (1), పాటనాది భేదములచే నారువిధములైన శస్త్రకర్మములు [పాటనము (2), వ్యధనము (3), ఛేదనము (4), లేఖనము(5), ప్రచ్ఛనము (6), సీవనము (7)] అవపీడనము (వ్రణములయందలి చీమును వెడలించుటకై కల్కలేపనాదిరూపము) (8), నిర్వాపణము (వ్రణములయందలి మంటయు వేడియు శమించుటకైన యుపాయము) (9), సంధానము (శిథిలములైన మాంసమును సంధిబంధాదుల నొకటిగ జేర్చునుపాయము) (10); స్వేదము (చెమటబుట్టించుట) (11), శమనము (బాధను శమింపజేయుచికిత్స) (12), ఏషణము (శలాకాదులచే వ్రణమునందలిదోషమును గమనించుట) (13), శోధనకషాయము (14), శోధనలేపము (15), రోపణకషాయము (16), రోపణలేపము (17), శోధనతైల-ఘృతములు (18), రోపణతైల-ఘృతములు(19),పత్రము (వ్రణప్రచ్ఛాదనమునకైనఆకులు) (20), ఛాదనము (ఆకులచే వ్రణమునుగప్పుట, ఇదిబాహ్యాచ్ఛాదనము)(21),అంతరాచ్ఛాదనము (22), సవ్యబంధనము (23), దక్షిణబంధనము (24), భోజ్యము (25), ఉత్సాదనము (వ్రణమున మాంసము హరించుటచే పల్లము పడియున్నయెడ మరల మాంసము నుబికించి సమస్థితికి దెచ్చుచికిత్స) (26), అవసాదనము (వ్రణములో దుర్మాంసము ఎదిగియున్నయెడ దానిని కరగించి సమస్థితికి దెచ్చుచికిత్స) (27), స్నేహదాహకర్మ (28), రూక్షదాహకర్మ (29), కాఠిన్యకరధూపనము (30), మార్దవకరధూపనము (31), కాఠిన్యకరాలేపనము, (32), మార్దవకరాలేపనము (33), త్వగ్ఘనసావచూర్ణనము (34), రోపణ (సవర్ణకర) అవచూర్ణనము (35), లోమరోహణావచూర్ణనము (36), అనునవి ముప్పదియారును వ్రణములకు చికిత్సాభేదములు.

ఇచ్చట 'ద్వే తైలే తద్గుణే' అనుచోట స్నేహసామాన్యవాచకమైన తైలశబ్దము చేత తైలఘృతములు రెండును గ్రహింపబడును. ఇవిరెండును ప్రత్యేకము శోధనరోపణ

భేదములచే రెండేసి భేదములవంతున నాల్గువిధములుగ నైనను, శోధనరోపణ క్రియా భేదముల మాత్రమును వివక్షించి రెండుచికిత్సలుగనే చెప్పబడినది. ఇచ్చట జూపిన సంఖ్యాక్రమము ననుసరించియే వరుసగ చికిత్సలును చెప్పబడును.

1. "శోఫఘ్ను" చికిత్సాక్రమము, అందు రక్తమోక్షణము.

మూ. పూర్వరూపం భిషగ్బుద్ధ్వా వ్రణానాం శోఫమాదితః,
రక్తావసేచనం కుర్యాత్ అజాతవ్రణశాన్తయే 44

వ్యా. వ్రణములు జనించుటకుముందుగ శోఫ జనించును; కావున నయ్యది వ్రణములకు పూర్వరూపమగును. అట్టి పూర్వరూపావస్థను తొలుత నెరింగి విధ్యుక్త ప్రకారము జలగలు మున్నగువానిమూలముగ రక్తమోక్షణము చేయనగును. అటుచేసిన యెడ వ్రణముగ పరిణమించక మునుపే శమించును. (ఈశోఫచికిత్స వ్రణములు కల్గకుండుటకై చేయబడునది కావున వ్రణచికిత్సలో జేరినది యగును.)

వ్రణశోఫములయందు శోధన-లంఘనములు.

మూ. శోధయేద్బహుదోషాంస్తు, స్వల్పదోషాన్ విలఙ్ఘయేత్,
పూర్వం కషాయైస్సర్పిర్భిః జయేద్వా మారుతోత్తరమ్. 45

వ్యా. వ్రణశోఫలయందు దోషములు మిక్కిలి బలిష్ఠములుగ నున్నవారికి వమన విరేచనరూపశోధన చికిత్స చేయనగును. దోషములు స్వల్పములుగ నున్నయెడ లంకణముచేయించవలెను. వాతము బలిష్ఠముగ నున్నయెడ తొలుత వాతహరములగు కషాయముల త్రాగించియు ఘృతముల నుపయోగించియు శమింపజేయవలెను.

శోఫహరపంచవల్కలప్రలేపము.

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థప్లక్షవేతసవల్కలైః,
ససర్పిష్కైః ప్రలేపస్స్యాత్ శోఫనిర్వాపణః పరమ్. 46

వ్యా. మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, జువ్విపట్ట, ప్రబ్బలిపట్ట, వీని నైదిటిని చూర్ణముచేసి నేతిలో కలిపి పట్టు వేసినచో వ్రణశోఫను శమింపజేయును. (ఇవి పంచ వల్కలము లనబడును.)

శోఫహరవిజయాదిప్రదేహము.

మూ. విజయా మధుకం పీరా బిసగ్రన్థిః శతావరీ,
నీలోత్పలం నాగపుష్పం ప్రదేహస్స్యాత్సచన్దనః. 47

వ్యా. చిట్టాముట్టి, అతిమధురము, క్షీరకాకోళి, తామరగడ్డ, పిల్లిపీచరగడ్డ, నల్లకలువలు, నాగకేసరములు, శ్రీగంధము, వీని నన్నిటిని నూరి దట్టముగ పట్టువేసిన వ్రణశోఫము శమించును.

—శోఫహరప్రదేహము, ఆహారంబును.—

మూ. సక్తవో మధుకం సర్పిః ప్రదేహస్స్యాత్సశర్కరః,
అవిదాహీని చాన్నాని శోఫే భేషజముత్తమమ్. 48

వ్యా. సత్తుపిండి, అతిమధురము, నెయ్యి, చక్కెర, వీని నన్నిటిని మెత్తగ నూరి పట్టువేసిన వ్రణశోథమును హరించును. మరియు తాపమును కల్గించకుండునట్టి యాహారములు వ్రణశోఫలయందు మిగుల శ్రేష్ఠమైన యౌషధముగ నుండును.

—శోఫము పక్వమగుట కుపనాహస్వేదవిధి.—

మూ. స చేదేవముపక్రాన్తః శోఫో న ప్రశమం వ్రజేత్,
తస్యోపనాహైః పక్వస్య పాటనం హితముచ్యతే 49

వ్యా. వ్రణశోఫము పైజెప్పబడిన చికిత్సలచే శమించకున్నయెడ నీక్రింద జెప్పంబడునుపనాహముల (ఉష్ణముగను దట్టముగ నుండు ప్రలేపముల) చేత చికిత్సచేసి, పక్వమైనపిదప శస్త్రములచే పాటనము చేయుట మంచిది. (పాటనమన పక్వమైన వ్రణమును పగులదీయుట యని యర్థము.)

—శోథమున కుపనాహము.—

మూ తైలేన సర్పిషా వాపి తాభ్యాం వా సక్తుపిణ్డికా,
సుఖోష్ణా శోఫపాకార్థం ఉపనాహః ప్రశస్యతే. 50
సతిలాసాఽతసీబీజా దధ్యమ్లా సక్తుపిణ్డికా,
సకిణ్వకుష్ఠలవణా శస్తా స్యాదుపనాహనే. 51

వ్యా. సత్తుపిండి నుడికించి అందు తైలమునైనను నేతినైనను రెంటినైనను కలిపి సుఖోష్ణముగ నున్నపుడు శోఫ కల్గినస్థలమున బిళ్లగచేసి యునిచి శోఫము పక్వమగుటకై కట్టుగట్టుట చాల ప్రశస్తము.

మరియు సత్తుపిండియందు నువ్వులను అగసినిత్తులను మెత్తగనూరి కలిపి, అందు పుల్లనిపెరుగును సురాబీజమును ఉప్పును కలిపి వ్రణశోఫముపై నునిచి కట్టుగట్టుట చాల ప్రశస్తము. (ఇచ్చట "ఉపనహ్యతే(బధ్యతే) చర్మపట్టాదినా ఉపనాహః" అను

వ్యుత్పత్తిచేత పిండి మొదలగువాని నునిచి చర్మము గుడ్డమొదలగువానిచే కట్టుగట్టుట యుపనాహ మని యెరుంగునది) ఇత్తెరంగున "శోథయేద్బృహందోషాస్తు" అని యుప క్రమించి శోఫహరమను మొదటి వ్రణచికిత్స చెప్పబడినది).

పచ్యమాన-పక్వశోఫలక్షణములు.

మూ. రుగ్దాహరాగతోదైశ్చ విదగ్ధం శోఫమాదిశేత్,
జలవస్తిసమస్పర్శం సమ్పక్వం పీడితోన్నతమ్. 52

వ్యా. వ్రణశోఫము పక్వమునొందుచున్నపుడు నొప్పియు మంటయుకల్గి యెఱ్ఱనై సూదులతో పొడిచినట్లు పోటు కల్గును. (ఈలక్షణములచే వ్రణశోఫము పాకావస్థ నొందుచున్నదని యెరుంగునది). మరియు వ్రణశోఫమును తాకినయెడ నీళ్లతో నిండిన తోలుతిత్తివలె నుండి వ్రేలితో నొత్తినపుడు అణగి మరల పైకినుబికిన నయ్యది పక్వ మైనదని యెరుంగునది.

పక్వమైనవ్రణమును భేదించు నౌషధగణము.

మూ ఉమాఽఖో గుగ్గులుః సౌధం పయో, దక్షకపోతయోః,
విట్, పలాశభవః క్షారః హేమక్షీరీ మకూలకః. 53
ఇత్యుక్తో భేషజగణః పక్వశోఫప్రభేదనః,
సుకుమారస్య, కృచ్ఛ్రస్య శస్త్రం తు పరముచ్యతే. 54

వ్యా. అగసి, గుగ్గిలము, జెముడుపాలు, కోడిమలము, పావురములమలము, మోదుగక్షారము, కంకుష్ఠము, నేపాళము, ఈద్రవ్యము లన్నియు వ్రణశోఫము పక్వమై యుండునపుడు దానిని పగులదీయును. ఈద్రవ్యములను సుకుమారశరీరులుగ నుండు వారికి వ్రణభేదనమునకై యుపయోగింపనగును. సుకుమారులు కానివారికి శస్త్రకర్మము శ్రేష్ఠమగును. (కష్టమునకోరువజాలని సుకుమారులకు పైజెప్పిన శోధముల భేదించు అగసి మున్నగు ద్రవ్యములచే వ్రణశోఫమును పగులునట్లు చేయవలెననియు, బాధకోరువజాలిన వారికి క్రింద జెప్పంబడు శస్త్రకర్మచే వ్రణశోఫమును పగులదీయవలెననియు భావము. ఇవి రెండును పరిపక్వమై వ్రణముగ పరిణమించు శోఫమును పగులంజేయునుపా యములు.)

షడ్విధశస్త్రకర్మవివరణము.

మూ. పాటనం వ్యధనం చైవ ఛేదనం లేఖనం తథా,
ప్రచ్ఛన్నం సీవనం చైవ షడ్విధం శస్త్రకర్మ తత్. 55

వ్యా. పాటనము (పగులదీయుట), వ్యధనము (గ్రుచ్చుట), ఛేదనము (రెండుగ ఛేదించుట), లేఖనము (గీచుట), ప్రచ్ఛనము (కొంచెముగ చీల్చుట), సీవనము (చీలికలై యుండుదాని నొండొంట జేర్చి కుట్టుట), నని శస్త్రకర్మములు ఆరువిధములు. (త్రిస్రైషణీయాధ్యాయమున "శస్త్రప్రణిధానం పునః ఛేదనభేదన........జలౌక సశ్చేతి (సూ. అ. ౧౧) అని శస్త్రకర్మములు పదునొకండువిధములుగ జెప్పబడినవి. అం దధికములుగ నుండు దారణాదులును, ఈయారిటిలో నంతర్భూతము లగును. కావున స్వోక్తివిరోధము లేదని యెరుంగునది.)

2. పాటనకర్మోపయోగము.

మూ. నాడీవ్రణాః పక్వశోథాః తథా క్షతగుదోదరం,
అన్తశ్శల్యాశ్చ యే శోఫాః (దేశాః) పాట్యాస్తే తద్విధాశ్చ యే.

వ్యా. నాడీవ్రణములును, (నారికురుపులు), పక్వములైన శోఫములును, క్షతోదరంబును, బద్ధగుదోదరంబును, ఇనుపముక్కలు ముండ్లు మున్నగు శల్యములు లోపల చేరి యుండు శోఫలును, (అంతశ్శల్యములు కలస్థలంబులును), ఇవి యన్నియు పాటనమునకు (పగులదీయుటకు) అర్హము లైనవి. మరియు వీనికి సమానములైన యితరవ్రణంబులును పాటనార్హము లగును.

3. వ్యధనకర్మోపయోగము.

మూ. దకోదరాణి సమ్పక్వాః గుల్మా యే, యే చ రక్తజాః,
వ్యధ్యాః శోణితరోగాశ్చ విసర్పపిడకాదయః. ౭7

వ్యా. జలోదరములు, పాకావస్థనొందిన గుల్మములు, రక్తగుల్మములు విధిశోణీయాధ్యాయమున జెప్పబడిన దుష్టరక్తముచే గల్గినవిసర్పము ప్రమేహపిడకలు మున్నగు రోగములు, ఇవి యన్నియు వ్యధనమునకు అర్హములగును.

ఇచ్చట వ్యధనమన సిరలను గ్రుచ్చి యందుండి రక్తము మున్నగు చెడుద్రవమును వెడలించుట యని యర్థము. మరియు విధిశోణితీయాధ్యాయమున—"తతశ్శోణితజా రోగాః......విజ్ఞేయాశ్శోణితాశ్రయాః"(సూ. అ. ౨౪. శ్లో. ౧౨-౧౬) అని చెప్ప బడిన రక్తము నాశ్రయించి సంభవించు రోగములు 'శోణితరోగాశ్చ' అనుపదముచే గ్రహింపబడును. వీనికి సామాన్యచికిత్సయు "స్రావణం శోణితస్య వా" అని యచ్చ టనే నిర్దేశింపబడినది.

4. ఛేదనకర్మోపయోగము.

మూ. ఉద్వృత్తాన్ స్థూలపర్యన్తాన్ ఉత్సన్నాన్ కఠినాన్ వ్రణాన్
అర్శః ప్రభృత్యధిమాంసం ఛేదనేనోపపాదయేత్, 58

వ్యా. మిక్కిలి పైకినుబికియుండు వ్రణంబులును, అంచులయందు వాచి స్థూలముగ నుండువ్రణంబులును, వ్రణములోని మాంసము పైకి పెరిగియుండు వ్రణంబులును, కఠినములుగ నుండు వ్రణంబులును, అర్శస్సు మున్నగు అధిమాంస (అధికముగ మాంసము పెరిగిన గుదాంకురములు) రూపము లైన వ్యాధులును, ఛేదనరూపమైన శస్త్రకర్మము నుపయోగింప దగియుండును.

5-6. లేఖన-ప్రచ్ఛనకర్మోపయోగము.

మూ. కిలాసాని సకుష్ఠాని లిఖేల్లేఖ్యాని బుద్ధిమాన్,
వాతాసృక్ గ్రన్థిపిడకాః సకోఠా రక్తమణ్డలమ్. 59
కుష్ఠాన్యభిహతం చాఙ్గం శోథాంశ్చ ప్రచ్ఛయేద్భిషక్,

వ్యా. లేఖనమునకు తగిన యవస్థనుండు కిలాసమును కుష్ఠములను లేఖనము చేయదగును. మరియు వాతరక్తము, గ్రంథులు, పిటకలు, కోఠములు, రక్తముచే గల్గిన మండలకుష్ఠను, ఇతరకుష్ఠములు, అవయవములయందు దెబ్బతగులుటవలన కల్గిన కదుములు, వాపులు ఇవి యన్నియు ప్రచ్ఛనము చేయదగును.

7. సీవనకర్మోపయోగము.

మూ. సీవ్యం కుక్ష్యుదరాద్యం తు గమ్భీరం యద్విపాటితమ్. 60
ఇతి షడ్విధముద్దిష్టం శస్త్రకర్మ మనీషిభిః,

వ్యా. మహోదరము మున్నగు వ్యాధులయందు దోషమును వెడలించుటకై కుక్షి మున్నగుప్రదేశములయందు మిక్కిలి లోతుకు తెగునట్లుపాటనము చేసినయెడ, అట్టి చీలువబడిన చోట నొండొంట చీలికలు కలియుటకై సీవనమును చేయదగును. (రెండుచీలికల నొకటిగ చేర్చి కుట్టవలెననుట). ఇత్తెరంగున నారువిధములగు శస్త్రకర్మల నుపయోగింపదగిన విషయములు వివరింపబడినవి.

8. అవపీడనము (వ్రణమునందలి ద్రవమును వెడలించుచికిత్స.

మూ. సూక్ష్మాననాః కోష (శ) వన్తః యే వ్రణాః తాన్ ప్రపీడయేత్. 61
కలాయాశ్చ మసూరాశ్చ గోధూమాస్సహరేణవః,
కల్కీకృతాః ప్రశస్యన్తే నిస్స్నేహాః వ్రణపీడనే. 62

వ్యా. వ్రణములు మిగుల సూక్ష్మమైనరంధ్రము కల్గి వ్రణము సంచివలె విస్తారముగ లోపల వ్యాపించి యుండునపుడు లోపలనుండుచీము మున్నగు దుష్టద్రవము ధారాళముగ బైట వెడలుటకై చేయబడు వ్రణలేపాది చికిత్స ప్రపీడనము, అవపీడనము నని చెప్పబడును. అట్టి సూక్ష్మరంధ్రములు కల వ్రణములకు బటాణిలు, చిరుసెనగలు, గోధుమలు, రేణుకలు, వీనిని కల్కములుగ జేసి స్నేహద్రవ్యముల జేర్పక వ్రణపీడనమునకై యుపయోగించుట చాల ప్రశస్తము. (పైజెప్పిన ద్రవ్యములను స్నేహముల జేర్చకయే నూరి కల్కముగ జేసి యుండికించి వ్రణద్వారముండుస్థలమును మాత్రము వదలి, వ్రణము వ్యాపించి యున్నంతవరకును పట్టువేయదగును. ఇది అవపీడనమను ఎనిమిదవ చికిత్స.)

9. నిర్వాపణ (మంటను శమింపజేయు) చికిత్స.

మూ. శాల్మలీత్వక్ బలా మూలం తథా న్యగ్రోధపల్లవాః,
న్యగ్రోధాదికముద్దిష్టం బలాదికమథాపి వా. 63
ఆలేపనం నిర్వపణం తద్విద్యాత్తైశ్చ సేచనమ్,
(తద్విధానైశ్చ సేచనమ్)
సర్పిషా శతధౌతేన పయసా మధుకామ్బునా. 64
నిర్వాపయేత్ సుశీతేన రక్తపిత్తోత్తరాన్ వ్రణాన్,

వ్యా. (వ్రణమునందలి మంటను ఉష్ణంబును శమింపజేయు చికిత్స నిర్వాపణము) బూరుగచెట్టుపట్ట, చిట్టాముట్టివేరు, మఱ్ఱిచిగుళ్లు, ఈమూడిటినైనను; శోఫహరచికిత్సితమున "న్యగ్రోధోదుమ్బరా... పరమ్" "విజయా...సచందనః" (శ్లో. ౪౬. ౪౭) అని చెప్పబడిన పంచవల్కలములనైనను, బలాది ద్రవ్యములనైనను నూరి కల్కము జేసి వ్రణమునందలి మంట శమించుటకై పట్టువేయుటకును సేచనమునకు నుపయోగింపనగును.

మరియు శతధౌతఘృతముచేనైనను, ఆవుపాలచేనైనను, అతిమధురకషాయముచేనైనను, పిత్తాధిక వ్రణములకు పరిషేకము చేసినచో దాహాదులు శమించును. (ఇది నిర్వాపణమను తొమ్మిదవచికిత్స.)

10. సంధానచికిత్స.

మూ. లమ్బాని వ్రణమాంసాని ప్రలిప్య మధుసర్పిషా. 65
సన్దధీత సమం వైద్యః బన్ధనైశ్చోపపాదయేత్,

తాన్ సమాన్ సుస్థితాన్ జ్ఞాత్వా ఫలినీలోధ్రకట్ఫలైః. 66
సమఙ్గాధాతకీయుక్తైః చూర్ణితైరవచూర్ణయేత్,
పఞ్చవల్కలచూర్ణైర్వా శుక్తిచూర్ణసమాయుతైః. 67
ధాతకీలోధ్రచూర్ణైర్వా తథా రోహన్తి తే వ్రణాః,

వ్యా. (వ్రణమునందలి శిథిలములై వ్రేలుచుండు మాంసాదుల నొకటిగ కలియుటకై చేయుచికిత్స సంధానము) అట్లు శిథిలములై వ్రేలుచుండు వ్రణమాంసములకు తేనెను నేతిని పూసి యొండొంట సమముగ జతపరిచి యవి మరల విడిపోకయుండునట్లు కట్టుగట్టి యుంచవలెను. మాంసము లొండొంటకలిసి యతికి సమస్థితి నున్నవానిని చక్కగ గమనించి, ప్రేంకణము, లొద్దుగుచెక్క, టేకుమ్రానిచెక్క, మంజిష్ఠి, ఆరెపువ్వు, వీని నన్నిటిని చూర్ణముచేసి వ్రణముపై చల్లవలెను. మరియు మఱ్ఱి, అత్తి, రావి, జువ్వి, ప్రబ్బలి, అను నీయైదిటిపట్టలను చూర్ణముచేసి యందు శుక్తిచూర్ణమును కలిపియైనను, ఆరెపువ్వు, లొద్దుగు, ఈరెండిటిచూర్ణమునైనను వ్రణముపై చల్లవలెను. ఈచికిత్సచేత శిథిలములైనమాంసము లేకములై వ్రణము మానును.

అస్థిభంగ-సంధివిశ్లేషములకు సంధానచికిత్స.

మూ. అస్థిభగ్నం చ్యుతం సన్ధిం సన్దధీత సమం పునః. 68
సమేన సమభఙ్గేన కృత్వాఽన్యేన విచక్షణః,
స్థిరైః కబలికాబన్ధైః కుశికాభిశ్చ సంస్థితమ్. 69
పట్టైః ప్రభూతసర్పిష్కైః బధ్నీయాదచలం సుఖం,

వ్యా. శరీరావయవమునందలి యెముకలు విరిగినను, మోచేతులు మోకాళ్లు మొదలగువానికీళ్లు జారి తొలగినను, విరిగినయెముకలను ఒండొంట జేర్చి చక్కగనుండు నంగముతో సమానముగ నుండునట్లు జతపరిచియు, తొలగిన కీలును మునుపటివలె సమముగ (చక్కగ నుం.కు వేరొకయంగముతో సమానముగ) నుండునట్లమర్చి, మరియు కబలికమనియు కుశికమనియు (శల్యతంత్రమున) సుప్రసిద్ధములగు బంధనవిధిప్రకారము కట్టుగట్టి, దానిపై నేతిని అధికముగ బూసి నేతితో తడపబడిన దృఢమైన బట్టలచే కదలకుండునట్లు బిగకట్టవలెను(ఇచ్చట కబలికా-కుశికాబంధనములు సుశ్రుతమున జెప్పబడినవి.)

అస్థిభంగాదులయందు పథ్యనియమము.

మూ. అవిదాహిభిరన్నైశ్చ పైష్టికైస్తముపాచరేత్. 70

గ్లానిర్హి న హితా తస్య సన్ధివిశ్లేషకారికా,

వ్యా. పైజెప్పినరీతిగ కట్టు గట్టినపిదప విదాహకరములగు మిరపకాయలు ఆవాలు మున్నగువానిని వదిలి మధురాది యుక్తములగు నన్నములను పిండితో జేయబడిన భక్ష్యములను ఆహారముగ భుజింపవలెను. అస్థిభంగాదులచే బాధితునకు కొంచెము కూడ బడలిక కల్గినయెడ సమముగ జేర్పబడిన సంధిబంధములు చక్కగ కలియక సడలును. (కావున కారమును జేర్పక యాహారమును భుజింపవలెనని భావము.)

అస్థిభంగాదులయుపద్రవచికిత్స.

మూ. విచ్యుతాభిహతాఙ్గానాం విసర్పాదీనుపద్రవాన్. 71
ఉపాచరేత్ (ఉపక్రమేత్)యథాకాలంకాలజ్ఞఃస్వాచ్చికిత్సితాత్,

వ్యా. మరియు అస్థిభంగము సంధివిశ్లేషములచే బాధితులకు విసర్పము పక్షాఘాతము మున్నగు వ్రణోపద్రవములు సంభవించినయెడ ఆయుపద్రవములకు వాని వానికి ప్రత్యేకముగ నిర్దేశింపబడిన ఆయాచికిత్సలను ఆయాకాలములయందు వైద్యవరుడు చేయవలెను. (ఇది సంధానమను పదియవ వ్రణచికిత్స.)

11. స్వేదరూపమైన వ్రణచికిత్స.

మూ. శుష్కా మహారుజః స్తబ్ధాః యే వ్రణా మారుతోత్తరాః 72
స్వేద్యాః సఙ్కరకల్పేన తే స్యుః కృసరపాయసైః,
గ్రామ్య-బైలాఽమ్బుజాఽనూపైః వేసవారైశ్చ సంస్కృతైః 73
ఉత్కారికాభిశ్చోష్ణాభిః సుఖీ స్యాత్ వ్రణిత స్తథా,

వ్యా. వాతం బధికముగ గల వ్రణములు రూక్షములై ద్రవములేక శుష్కించి మిక్కిలి బాధతో గూడి స్తంభించి కఠినములై యుండును. అట్టివ్రణములకు సంకరస్వేదమునకు జెప్పిన విధిప్రకారము వేడిగనుండు కృసరము (నువ్వులను ఉద్దిపప్పును బియ్యము నొకటిగ జేర్చి పక్వముచేయబడిన యన్నము) చేసైనను, పాయసముచేసైనను, గ్రామముల నివసించు జంతువులయొక్కయు, బిలములనుండు జంతువులయొక్కయు, జలచరములయొక్కయు మాంసములచేసైనను, సంస్కరింపబడిన వేసవారములచేసైనను, ఉత్కారిక(పిడుచకుడుము)లచేసైనను, కాపడముబెట్టి స్వేదవిధ్యుక్తప్రకారము చెమట బుట్టింపవలెను. అట్లు చేసినచో వ్రణరోగము కలవానికి సుఖము కల్గును.

సంకరస్వేదస్వరూపము స్వేదాధ్యాయమున నిట్లు చెప్పబడినది:—"తత్ర వస్త్రాంతరితైః అవస్త్రాంతరితైర్వా పిణ్డైః యథోక్తైః ఉపస్వేదనం సఙ్కరస్వేద ఇతి విద్యాత్"

(సూ. అ. ౧౪. సూ. ౪౧) అయాస్వేదవిధికి జెప్పబడిన ఔషధద్రవ్యములను పక్వము జేసి ముద్దజేసి దానిచే కాపడముబెట్టి చెమట బుట్టించుట సంకరస్వేదము. వ్రణములు వాతాధిక్యమునం జేసి రూక్షములై కఠినముగ నున్నపుడు అయ్యవి మెత్తబడుటకై స్వేదవిధి చేయనగును. ఇచ్చట ఎముకలు లేక మెత్తనిమాంసమును సంస్కరించిన నయ్యది వేసవారమని యెరుంగునది.

వ్రణములయందు రుగ్దాహశమనలేపము.

మూ. సదాహా వేదనావన్తో యే వ్రణాః మారుతోత్తరాః 74
తేషాముమాం తిలాంశ్చైవ భృష్టాన్ పయసి నిర్వృతాన్,
తేనైవ పయసా పిష్ట్వా కుర్యాదాలేపనం భిషక్. 75

వ్యా. మంటయు నొప్పియు నధికముగనుండు వాతాధికమునందు వ్రణములకు అగసివిత్తులను నువ్వులను వేయించి యాపుపాలయందు బోసి చల్లార్చి యాపాలను కలిపి నూరి వ్రణములపై పట్టువేయవలెను.

శూలహరస్నేహశర్కరలేపము.

మూ. బలా గుడూచీ మధుకం పృశ్నిపర్ణీ శతావరీ,
జీవన్తీ శర్కరా క్షీరం తైలం మత్స్యవసా ఘృతమ్. 76
సంసిద్ధా సమధూచ్ఛిష్టా శూలఘ్నీ స్నేహశర్కరా,

వ్యా. చిట్టాముట్టి, తిప్పతీగె, అతిమధురము, కోలపొన్న, పిల్లిపీచరగడ్డ, మనుబాల, చక్కెర, పాలు, తైలము, మత్స్యములవస, నెయ్యి, మైనము వీనిని చేర్చి ఉత్కారికల (పిడుచకుడుములుగ) సిద్ధముచేసిన నియ్యది స్నేహశర్కర యనబడును. దీనిచే స్వేదవిధిచేసిన వ్రణమునందలి పోటు మున్నగుబాధల హరించును.

ఇచ్చట చిట్టాముట్టి మొదలు మనుబాలవరకుంగల ద్రవ్యములను మెత్తగ నూరి, యందు చక్కెర, పాలు, నూనె, మత్స్యవస, ఘృతము, మైనము, అనువానిని సమభాగములుగ గూర్చి కలిపి కుడుములుగ జేసి సుఖోష్ణముగ నున్నపుడు వ్రణముపై బెట్టి కట్టవలెను. లేక చిట్టాముట్టి మున్నగుద్రవ్యములను కల్కముజేసి తైల-మత్స్యవస-ఘృతములతో కలిపి, నాలుగింతలు పాలుజేర్చి పక్వముజేసి, స్నేహమునకు నాల్గవపంతు మైనమును కలుపునది. ఈ స్నేహము చక్కెరతో గూడి ఘనీభవించి యుండుటంజేసి స్నేహశర్కరయని వ్యవహరింపబడును.

వ్రణములకు పరిషేకస్వేదము.

మూ. ద్విపఞ్చమూలక్వథితేనాఽమ్భసా పయసాఽథ వా (మస్తునాథ వా.)
సర్పిషా వా సతైలేన కోష్ణేన పరిషేచయేత్,

వ్యా. దశమూలములను చేర్చి కాచబడి సుఖోష్ణముగనుండు జలముచేనైనను, పాలచేనైనను, ఘృతముచేనైనను, తైలముచేనైనను వ్రణమును తడిపి శుభ్రముచేసిన వ్రణమునందలి బాధలు నివర్తించును. (ఇది పరిషేకస్వేదము. ఇయ్యది స్వేదమను పదునొకండవ వ్రణచికిత్స.)

12. వ్రణములకు దాహశూలశమనలేపము.

మూ. యవచూర్ణం సమధుకం సతిలం సహసర్పిషా. 78
దద్యాదాలేపనం కోష్ణం దాహశూలోపశాన్తయే,

వ్యా. యవలు, నువ్వులు, అతిమధురము వీనిని చూర్ణముచేసి నేతిని చేర్చి యుడికించి సుఖోష్ణముగ నున్నపుడు పట్టువేయవలెను. దీనివలన వ్రణమునందలి మంటయు పోటును శమించును.

రుగ్దాహశమన ఉపనాహము.

మూ. ఉపనాహాశ్చ కర్తవ్యాః సతిలో ముద్గపాయసః. 79
రుగ్దాహయోః ప్రశమనః వ్రణేష్వేవ విధిర్హితః,

వ్యా. నువ్వులను పెసలపప్పును చేర్చి పాయసముచేసి వ్రణములపై బూసి కట్టుగట్టినచో నొప్పియు మంటయు శమించును. (ఇది శమనమను పండ్రెండవచికిత్స.)

13. ఏషణకర్మవిధి.

మూ. సూక్ష్మాననా బహుస్రావాః కోశవన్తశ్చ యే వ్రణాః. 80
న చ మర్మాశ్రితాః తేషా మేషణం హితముచ్యతే,

వ్యా. వ్రణములు తోలుతిత్తివలె పైకుబికి లోపల చీము మున్నగు ద్రవము లధికముగ నుండి మిగుల సూక్ష్మముగ స్రవించుచుండునపుడు వానిని శలాకాదులచే వెదకి గమనించుట యేషణము. అట్టి వ్రణముల గమనించి చీము మున్నగువానిని వెడలించుట హితకరము. వ్రణములు మర్మస్థలముల నాశ్రయించి యుండునెడ వానికి మాత్రము ఏషణచికిత్స జేయదగదు.

—— ఏషణద్వైవిధ్యము, దానిప్రత్యేకోపయోగము. ——

మూ. ద్వివిధామేషణీం విద్యాత్ మృద్వీం చ కఠినామపి. 81
ఔద్భిదైర్మృదుభిః నాలైః లోహానాం వా శలాకయా,
గమ్భీరే మాంసలే దేశే పాట్యం లౌహశలాకయా. 82
ఏష్యం విద్యాద్వ్రణం నాలైః విపరీతమథో భిషక్,

వ్యా. ఏషణకర్మ మృదు-కఠినభేదములచే రెండుతెరంగులు. అందు మృదువుగ నుండు పుడకలు మున్నగువానిచే చేయబడునది మృదువు, కఠినములైన ఇనుపసలాకులచే చేయబడునది కఠినము. మిక్కిలి లోతులో మాంసలస్థలమున కల్గి పాటనమునకు దగిన వ్రణమును శలాకములచే నేషణము చేయదగును. మాంసలము కాని ప్రదేశమున పైభాగమున నే కల్గిన వ్రణమును మృదువైన నాళములచే నేషణము చేయదగును. (ఇది ఏషణమను పదమూడవ వ్రణచికిత్స.)

—— అశుద్ధవ్రణములు, వానికి శోధనవిధి. ——

మూ. పూతిగన్ధాన్ వివర్ణాంశ్చ బహుస్రావాన్ మహారుజః. 83
వ్రణానశుద్ధాన్ విజ్ఞాయ శోధనైస్సముపాచరేత్,

వ్యా. దుర్గంధముతో కూడిన వ్రణంబులును, వివర్ణములుగ నుండు వ్రణంబులును, పూయాదుల నధికముగ స్రవించు వ్రణంబులును, మిక్కిలి తీవ్రమైన బాధకల వ్రణంబులును, అశుద్ధములు; వానిని చక్కగ గమనించి శోధనౌషధములచే చికిత్సచేయనగును. (ఈశోధనము కషాయ-ఆలేపభేదములచే రెండువిధములు.)

—— 14. వ్రణశోధనకషాయము. ——

మూ. త్రిఫలా ఖదిరో దార్వీ న్యగ్రోధాదిః (న్యగ్రోధాఽఽది) బలా కుశః.
నిమ్బకోలకపత్రాణి కషాయాః శోధనా మతాః,

వ్యా. త్రిఫలములు, చండ్ర, పసుపు, న్యగ్రోధాది (పంచవల్కల) ద్రవ్యములు, (మఱ్ఱి మున్నగువానిపట్టలు), చిట్టాముట్టి, దర్భవేళ్లు, వేపచిగురు, వీనికషాయములు వ్రణములను శుద్ధములుగ జేయును. (పైజెప్పిన ద్రవ్యములను యథాలాభముగ గ్రహించి కషాయము గాచి యశుద్ధవ్రణముల కడుగుటకై యుపయోగింపవలెనని భావము. ఇది పదునాల్గవవ్రణచికిత్స.)

15. వ్రణశోధనలేపము.

మూ. తిలకల్కస్సలవణో ద్వే హరిద్రే త్రివృద్ఘృతమ్. 85
మధుకం నిమ్బపత్రాణి ప్రలేపో వ్రణశోధనః,

వ్యా. నువ్వులు, పసుపు, మ్రానిపసుపు, తెగడ, అతిమధురము, వేపాకు, వీనిని నూరి కల్కముచేసి అందు సైంధవలవణమును, నేతిని కలిపి పట్టువెట్టినయెడ వ్రణము నందు దోషములు హరించి శుద్ధమగును. (ఇది పదునైదవ వ్రణచికిత్స.)

శుద్ధవ్రణలక్షణము.

మూ. నాతిరక్తో నాతిపాణ్డుర్నాతిశ్యావో న చాతిరుక్. 86
న చోత్సన్నో న చోత్సఙ్గీ శుద్ధో రోప్యః పరం వ్రణః,

వ్యా. మిక్కిలి రక్తవర్ణంబును, మిక్కిలి పాండువర్ణంబును, శ్యామవర్ణంబును కాక, మిక్కుటమైన బాధ లేక, మిక్కిలి పైకుబ్బినదియు, ఇరుపార్శ్వములగుం దున్నతముగాక యుండు వ్రణము శుద్ధమైనదని యెరుంగునది. అట్టి శుద్ధవ్రణమును క్రింద జెప్పబడురోపణచికిత్సచే మాన్పదగును.

16. వ్రణరోపణకషాయము.

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థకదమ్బప్లక్షవేతసాః. 87
కరవీరార్కకుటజాః కషాయాః వ్రణరోపణాః,

వ్యా. మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, కడిమిపట్ట, జువ్విపట్ట, ప్రబ్బలిపట్ట, గన్నేరుపట్ట, జిల్లేడుపట్ట, కొడిసెపాలపట్ట, వీనికషాయములు వ్రణములను మాన్పును. (ఇచ్చట బహువచనము "కషాయాః" అని నిర్దేశించియుండుటచేత న్యగ్రోధాదులును వేరువేరుగనైనను, యథాసంభవముగ గూర్చియైనను కషాయములచేసి యుపయోగింపదగునని తెలిపెడి; ఇది పదునారవ వ్రణచికిత్స.)

17. వ్రణరోపణలేపము.

మూ. చన్దనం పద్మకిఞ్జల్కం దార్వీత్వఙ్జీలముత్పలమ్. 88
మేదే మూర్వా సమఙ్గా చ యష్ట్యాహ్వం వ్రణరోపణం,
ప్రపౌణ్డరీకం జీవన్తీ గోజిహ్వా ధాతకీ బలా. 89
రోపణం సతిలం దద్యాత్ప్రలేపం సఘృతం వ్రణే,

వ్యా. చందనము, తామరపువ్వులోని కేసరములు, మ్రానిపసుపుపట్ట, నల్లకలువలు
మేద, మహామేద, చాగిపట్ట, మంజిష్ఠి, అతిమధురము, వీని నన్నిటిని కూర్చి నూరి
కల్కముచేసి వ్రణములు మానుటకు పట్టువేయనగును.

మఱియు ప్రపౌండరీకమను గంధద్రవ్యము, మనుబాల, గోజిహ్వ (యెద్దు
నాలుకచెట్టు), ఆరెపువ్వు, చిట్టాముట్టి, నువ్వులు, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి
నూరి నేతితో కలిపి పట్టువేసినను వ్రణముల మాన్పును (ఇది పదునేడవ వ్రణచికిత్స.)

18. వ్రణశోధన తైల-ఘృతయోగములు.

మూ॥ కమ్పిల్లకం విడఙ్గాని వత్సకం త్రిఫలాం బలామ్. 90
పటోలం పిచుమర్దం చ లోధ్రం ముస్తం ప్రియఙ్గుకమ్,
ఖదిరం ధాతకీం సర్జమేలామగురుచన్దనే. 91
పిష్ట్వా సాధ్యం భవేత్తైలం తత్పరం వ్రణశోధనం,

వ్యా. కంపిల్లకము, వాయువిడంగములు, కొడిసెపాల, త్రిఫలములు, చిట్టాముట్టి
చేదుపొట్ల, వేపపట్ట, లొద్దుగపట్ట, తుంగగడ్డలు, ప్రేంకణము, చంద్ర, ఆరెపువ్వు
సర్జరసము, ఏలకులు, అగరు, చందనము, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నూరి
కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు, తైలమును, (నువ్వులనూనెను) తైలమునకు
నాల్గింతలు నీళ్లను కలపి తైలపాకవిధి ప్రకారము పక్వముచేయబడిన తైలము వ్రణముల
శుభ్రముచేయును. (మరియు పైజెప్పిన ద్రవ్యములను చేర్చి విధ్యుక్తప్రకారము
పక్వముచేయబడినఘృతంబును వ్రణశోధనమగును. ఇది పదునెనిమిదవ చికిత్స.)

19. వ్రణరోపణ తైల-ఘృతములు.

మూ. ప్రపౌండరీకం మధుకం కాకోల్యౌ ద్వే చ చన్దనే. 92
సిద్ధమేతైస్సమైస్తైలం పరం స్యాద్వ్రణరోపణం,

వ్యా. ప్రపౌండరీకము, అతిమధురము, కాకోళి, క్షీరకాకోళి, శ్వేతచందనము
రక్తచందనము, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి పరిభాషానుసారముగ
సిద్ధముచేయబడిన తైలము వ్రణముల మాన్పును. (ఈద్రవ్యములచే సిద్ధముచేయబడి
ఘృతంబును వ్రణరోపణం బగును.)

వ్రణరోపణతైల-ఘృతము, రెండవపద్ధతి.

మూ. దూర్వాస్వరససిద్ధం వా తైలం కమ్పిల్లకేన వా. 9
దార్వీత్వచశ్చ కల్కేన ప్రధానం వ్రణరోపణం,

వ్యా. గఱికయొక్క స్వరసమును, కంపిల్లకము, మ్రానిపసుపుపట్ట, ఈరెంటి యొక్క కల్కమును చేర్చి విధ్యుక్తప్రకారము పక్వముచేయబడిన తైలము వ్రణముల మాన్పుటకు ప్రధానమైయుండును. (మరియు పైజెప్పిన విధినను సరించి పక్వముచేయ బడిన ఘృతంబును వ్రణరోపణమగును.) (పైయోగములు రెండును చేరి పందొమ్మిదవ చికిత్స.)

శోధన-రోపణఘృతోపయోగవిధి.

మూ. యేనైవ విధినా తైలం ఘృతం తేనైవ సాధయేత్. 94
రక్తపిత్తోత్తరం దృష్ట్వా రోపణీయం వ్రణం భిషక్,

వ్యా. పైజెప్పిన తైలవిధి ననుసరించి శోధనఘృతమును, రోపణఘృతమును, సిద్ధముచేసి అందు రక్తపిత్తాధికమైన వ్రణముల మాన్పుటకు రోపణఘృతము నుపయోగింపదగును. (తక్కినవానిని వాతకఫవ్రణముల కుపయోగింపవలెనని భావము.)

ఇచ్చట శోధనము నుద్దేశించియు, రోపణము నుద్దేశించియు తైలయోగములు రెండువిధములుగ జెప్పబడినవి. అట్టి శోధనరోపణతైలయోగములనే శోధనరోపణ ఘృతయోగములుగ గూడ సిద్ధముచేసి, అందు రోపణఘృతములను మాత్రము రక్త పిత్తాధికములైన వ్రణములయొక్క రోపణమునకై యుపయోగింపవలెనని పైశ్లోకముచే విధింపబడినది. ఇత్తెరంగున ఘృత-తైల-రూపములగు శోధనరోపణభేదములచే నాల్గు తెరంగులున్నను స్నేహసామాన్యత ననుసరించి తైలఘృతభేదములను వేరువేరుగ గణింపక శోధనరోపణరూపచికిత్సాభేదములు రెండుమాత్రము గ్రహింపబడినది. కావున చికిత్సలు ముప్పదియారువిధములు అనుపరిగణనమునకు హానిలేదని యెఱుంగునది. ఇది చక్రపాణి దత్తవ్యాఖ్యానసమ్మతము.

20. 21. 22. వ్రణప్రచ్ఛాదనపత్రము, ప్రచ్ఛాదనభేదములు రెండును.

మూ. కదమ్బార్జుననిమ్బానాం పాటల్యాః పిప్పలస్య చ. 95
వ్రణప్రచ్ఛాదనే విద్వాన్పత్రాణ్యర్కస్య చాదిశేత్,

వ్యా. కడిమి, మద్ది, వేము, కలిగొట్టు, రావి, జిల్లేడు, అనునీచెట్లయొక్క ఆకులను వ్రణముల కప్పుటకై గ్రహింపదగును. (ఇచ్చట పైశ్లోకముచేత వ్రణములపై నాచ్ఛాదనము జేయుటకు పత్రములు మాత్రము నిర్దేశింపబడినది. ఆచ్ఛాదనము వ్రణాంతర్భాగమున చేయబడునది ఆభ్యంతరమనియు, వ్రణమునకు పైభాగమున చేయు నది బాహ్యమనియు రెండువిధముల నుండును. చికిత్సాభేదముల పరిగణనము చేయు

నప్పుడు పత్రనిర్దేశము మాత్రము నొకచికిత్స యనియు, ఛాదనకర్మ బాహ్య-అభ్యంతర భేదములచే రెండుచికిత్సలనియు "పత్రం ప్రచ్ఛాదనే" అను వాక్యముచే నిర్దేశింపబడి నది. చక్రపాణిదత్తవ్యాఖ్యయందును "పత్రం ఏక ఉపక్రమః; ఛాదనం తు ద్వివిధం బాహ్యాభ్యంతరభేదేన" అని వివరింపబడినది. కావున ఛాదనపత్రము, బాహ్యాభ్యంతర భేదములచే రెండుతెరంగులై ఛాదనములును చేరి మూడుచికిత్సలుగ గ్రహింపవలెను.)

23. 24. ద్వివిధబంధనములు.

మూ. వార్క్షోఽథ వాఽఽజినః క్షౌమః పట్టో వ్రణహితః స్మృతః 96
బన్ధశ్చ ద్వివిధశ్శస్తో వ్రణానాం సవ్యదక్షిణః,

వ్యా. వృక్షములయొక్క నారచే చేయబడిన గుడ్డనైనను, జింకమొదలగువాని యొక్క రోమములచే నేయబడిన కంబళినైనను, పట్టుగుడ్డనైనను, వ్రణముల గట్టుటకు గ్రహించుట మంచిది. అట్టిగుడ్డచేత వ్రణములను సవ్యముగనైనను, దక్షిణముగనైనను, మార్చి బంధనము చేయనగును. అట్టిభేదములచే సవ్యబంధమనియు, దక్షిణబంధమనియ బంధనము రెండుభేదములు కల్గియుండును.

25. భోజననియమము, అందు వర్జ్యములు.

మూ. లవణామ్లకటూష్ణాని విదాహీని గురూణి చ. 97
వర్జయేదన్నపానాని వ్రణీ మైథునమేవ చ,

వ్యా. ఉప్పు, పులుపు, కారము, అనునీరసములు కల్గినవియు, గుణవీర్యములచే నుష్ణంబును, విదాహకరంబులును, గురుత్వమును కల్గించునవియు నగు నన్నపానములను స్త్రీసంభోగమును వ్రణపీడితుడు వర్జించవలయును.

వ్రణితునకు హితకరాన్నపానములు.

మూ. నాతిశీతగురుస్నిగ్ధమవిదాహి యథావ్రణమ్. 98
అన్నపానం వ్రణహితం హితం చాస్వపనం దివా,

వ్యా. మిక్కిలి శీతంబును, గురుత్వము కల్గినదియు, స్నిగ్ధంబును కాక వ్రణమునకు విదాహమును కల్గించక యుండు అన్నపానంబులును, పగలు నిదురించక యుండుటయు, వ్రణితునకు చాల హితకరములు. (ఇది భోజ్యమను నిరువదియైదవ చికిత్స).

26. ఉత్సాదన (నిమ్నవ్రణోత్థాపన) చికిత్స.

మూ. స్తన్యాని జీవనీయాని బృంహణీయాని యాని చ. 99
ఉత్సాదనార్థం నిమ్నానాం వ్రణానాం తాని కల్పయేత్,

వ్యా. వ్రణములు మిక్కిలి లోతునకు వ్యాపించి వ్రణస్థలము పల్లముగనున్న
యెడ నందు మాంసము వృద్ధినొంది సమస్థితికి వచ్చుటకై స్తన్యమును గల్గించునదియు,
జీవనీయగణమున చెప్పబడిన ద్రవ్యములును, బృంహణద్రవ్యములును నుపయోగింప
దగును. (ఇచ్చట స్తన్య-జీవనీయ-బృంహణీయగణములను షడ్విరేచనశతాశ్రితీయా
ధ్యాయమున జెప్పబడినవానిని గ్రహించునది. ఇది ఉత్సాదనమను నిరువదియారవ
చికిత్స.)

27. అవసాదనము (దుర్మాంసహరచికిత్స.

సూ. భూర్జగ్రన్థ్యశ్మ కాసీసమధో భాగాని గుగ్గులుః. 100
వ్రణాఽవసాదనం తద్వత్ కలవిజ్కకపోతవిట్,

వ్యా. వ్రణములయందు దుర్మాంసము పెరిగి పైకుబికి యుండు నెడ నవి హరించి
సమస్థితికి వచ్చుటకై భుజపత్రి, గ్రంథితగరము, ధాతుకాసీసము, విరేచనకరంబులగు
తెగడ మున్నగునవి, గుగ్గిలము, పిచ్చుకయొక్కయు పావురముయొక్కయు మలము,
వీనిని లేపనము చేయదగును.

28. 29. దాహకర్మ, దాహకర్మార్హవ్రణములు.

సూ. రుధిరేఽతిప్రవృత్తే తు ఛిన్నే చ్ఛేద్యేఽధిమాంసకే. 101
కఫగ్రన్థిషు గణ్డేషు వాతస్తబ్ధాఽనిలార్తిషు,
గూఢపూయలసీకేషు గమ్భీరేషు స్థిరేషు చ. 102
క్లిష్టేషు (సుప్తేషు) చాఽఙ్గదేశేషు కర్మాగ్నేః సంప్రశస్యతే,

వ్యా. వ్రణములయందు రక్తము అధికముగ వృద్ధినంది స్రవించుచున్నను, ఛేద
నార్హమైన యధి మాంసమును ఛేదించినప్పుడును, కఫముచే గల్గినగ్రంథులయందును,
గండమాలలయందును, వాతముచే స్తంభించిన వాతరోగములయందును, వ్రణము లోప
లనే యణగి చీమును లసీకయు (వ్రణద్రవంబును) బైట వెడలకున్నను, మిక్కిలి
లోతుగ వ్యాపించి యుండు వ్రణములయందును, కఠినములైన వ్రణములయందును,
రెండుగ కత్తిరించబడిన అవయవప్రదేశములయందును, అగ్నికర్మను చేయుట చాల
ప్రశస్తము.

దాహకర్మద్వివిధభేదములు.

సూ. మధూచ్ఛిష్టేన తైలేన మజ్జ-క్షౌద్ర-వసా-ఘృతైః. 103
తప్తైర్వా వివిధైర్లోహైః దహేత్ దాహవిశేషవిత్,

వ్యా. మైనము, తైలము, మజ్జ, తేనె, వస, ఘృతము, వీనిని నిప్పున కాచియైనను, పలుదెరంగులైన లోహముల కాచియైనను పైజెప్పిన దాహకర్మార్హములగు వ్రణాదుల కాల్పవలెను. (ఇచ్చట "దాహవిశేషవిత్" అని చెప్పుటచేత దాహకర్మకు సంబంధించిన విశేషముల పూర్తిగ నెరింగిన వైద్యుడే దాహకర్మను చేయవలెనుగాని సామాన్యులు చేయదగరని యర్థము నెరుంగునది.) స్నేహ-రూక్ష భేదములచే దాహకర్మ రెండువిధములు. అందు మైనము మున్నగువానిచే చేయబడునది స్నిగ్ధము, లోహముచే చేయబడునది రూక్షము.

ద్వివిధదాహకర్మోపయోగము.

మూ. రూక్షాణాం సుకుమారాణాం గమ్భీరాన్ మారుతోత్తరాన్.
దహేత్ స్నేహమధూచ్ఛిష్టైః, లోహైః క్షౌద్రైస్తతోన్యథా,

వ్యా. రూక్షమైన శరీరము కలవారికిని, సుకుమారులకును, మిక్కిలి లోతుగ వ్యాపించిన వ్రణములకును, వాతం బధికముగ కల వ్రణములకును, స్నేహములచేనైనను మైనముచేనైనను దాహకర్మను చేయదగును. వీనికి వ్యతిరేకముగ స్నిగ్ధశరీరులకును, సుకుమారులు కానివారికిని, పైభాగముననే వ్యాపించిన వ్రణములకును, పిత్తకఫాధిక వ్రణంబులకును, కాల్చబడిన లోహములచే నైనను, తేనెచే నైనను దాహము చేయవలెను.

దాహకర్మానర్హవిషయములు.

మూ. బాలదుర్బలవృద్ధానాం గర్భిణ్యాః రక్తపిత్తినామ్. 105
తృష్ణాజ్వరపరీతానాం అబలానాం విషాదినాం,
నాఽగ్నికర్మోపదేష్టవ్యం స్నాయుమర్మవ్రణేషు చ. 106
సవిషేషు చ శల్యేషు నేత్రకుష్ఠవ్రణేషు చ,

వ్యా. బాలులు, వృద్ధులు, బలహీనులు, గర్భిణీస్త్రీలు, రక్తపిత్తరోగులు, దప్పిచేనైనను జ్వరముచే నైనను బాధింపబడినవారు, పుట్టుకతో బలము లేనివారు, విషమును తినినవారు, వీరికందరకును అగ్నికర్మ చేయంజనదు. మరియు స్నాయువులయందును మర్మములయందును బొడమిన వ్రణములయందును, విషముతోడను శల్యముల (ఇనుపమేకులు మున్నగునవి) తోడను కూడిన వ్రణములయందును, నేత్రములయందును కుష్ఠములయందును సంభవించిన వ్రణములయందును దాహకర్మ చేయంజనదు.

క్షారప్రయోగవిధి.

మూ. రోగదోషబలాపేక్షీ మాత్రాకాలాఽగ్నికోవిదః. 107
శస్త్రకర్మాఽగ్నికృత్యేషు క్షారమప్యవచారయేత్,

వ్యా. ఔషధముయొక్క పరిమాణమును, కాలభేదమును అగ్నికర్మవిధానమును చక్కగ తెలిసిన వైద్యవరుడు, శస్త్రకర్మను అగ్నికర్మను చేయవలసిన వ్రణములయందు, రోగములయొక్కయు దోషములయొక్కయు బలాఽబలముల జక్కగ గమనించి తత్తదనుసారముగ విధ్యుక్తప్రకారము క్షారప్రయోగమును కూడ చేయదగును. (వ్రణచికిత్సల పరిగణనము చేయునపుడు క్షారకర్మను చెప్పియుండలేదు; అయినను శస్త్రాగ్నికర్మలు చేయుపనినే క్షారకర్మయు చేయును కావున వానిలో నంతర్భూతమని యెరుంగునది).

30. 31. ద్వివిధధూపములు.

మూ. కఠినత్వం వ్రణా యాన్తి గన్ధైస్సారైశ్చ ధూపితాః. 108
సర్పిర్మజ్జవసాధూపైః శైథిల్యం యాన్తి హి వ్రణాః,
రుజస్స్రావాశ్చ గన్ధాశ్చ కృమయశ్చ వ్రణాశ్రితాః. 109
శైథిల్యం మార్దవం వాఽపి ధూపనేనోపశామ్యతి,

వ్యా. చందనము మున్నగు బంధద్రవ్యములచేతను, సర్జరసము మున్నగు సారములచేతను వ్రణమునకు ధూపము వేసినయెడ మెత్తబడియుండు వ్రణములు బిరుసెక్కును. నెయ్యి, మజ్జ, వస అను స్నేహద్రవ్యములచే వ్రణములకు పొగబట్టినయెడ కఠినమై స్తంభించియుండు వ్రణములు శిథిలములై మెత్తబడును. మరియు నీరెండువిధములయిన ధూపముచేత వ్రణములయందలి బాధలు నివర్తించును. పూయాదిస్రావము నిలచును. దుర్గంధము నివర్తించును. వ్రణముల నాశ్రయించిన క్రిములు నశించును. కఠినముగ నుండువ్రణములు మృదువుగను, మృదువుగ నుండువ్రణములు కఠినముగ నగును.

32. వ్రణకాఠిన్య-మార్దవకరఉన్మర్దన (లేపము.)

మూ. లోధ్రన్యగ్రోధశుఙ్గాని ఖదిరస్త్రిఫలాఘృతమ్. 110
ప్రలేపో వ్రణకాఠిన్యసౌకుమార్యప్రసాధకః,

వ్యా. లొద్దుగచెక్క, మఱ్ఱియూడలు, చండ్రచేవ, త్రిఫలములు, వీనిని చూర్ణముచేసి వ్రణములపై పూసి మర్దనము చేసినయెడ కఠినముగ నుండు వ్రణములు, మృదువుగను, మెత్తగనుండు వ్రణములు కఠినముగను అగును.

33. వ్రణమార్దవకర ఉన్మర్దన(లేప)ము.

మూ. సరుజః కఠినాః స్తబ్ధాః నిరాస్రావాశ్చ యే వ్రణాః 111
యవచూర్ణైస్ససర్పిష్కైర్బహుశస్తాన్ప్రలేపయేత్,

వ్యా. మిక్కిలి బాధతోకూడి స్తంభించి కఠినములై పూయాదుల స్రవించక యుండు వ్రణములకు యవలపిండిని నేతిలో కలిపి పలుమారు పూయుచుండవలయును.

వ్రణతర్పణాలేపము.

మూ. ముద్గషష్టికశాలీనాం పాయసైర్వా యథాక్రమమ్. 112
సఘృతైర్జీవనీయైర్వా తర్పయేత్తానభీక్ష్ణశః,

వ్యా. మరియు పైజెప్పిన పరిస్థితి నుండు వ్రణములకు పెసలు, అరువదినాళ్ల సంబావుబియ్యము రాజనంపుబియ్యము, వీనినిచేర్చి పాయసము చేసి యీపాయసమున ఘృతమును చేర్చి పలుమారు పూయుచుండవలయును, లేక జీవనీయగణద్రవ్యములను నూరి నేతిలో కలిపి తర్పణమునకై పట్టువేయనగును.

34. త్వక్ జననావచూర్ణము, (వ్రణములపై చర్మమును కల్గించుచూర్ణము.)

మూ. కకుభోదుమ్బరాశ్వత్థలోధ్రజామ్బవకట్ఫలైః. 113
త్వచమాశ్వేవ గృహ్ణన్తి త్వక్చూర్ణైశ్చూర్ణితా వ్రణాః,

వ్యా. మద్ది, అత్తి, రావి, లొద్దుగు, నేరేడు, టేకు, అనునీచెట్లయొక్క పైపట్టను, మెత్తని చూర్ణముగజేసి, శుద్ధమైన వ్రణములపై చల్లినయెడ నతిశీఘ్రముగ వ్రణములపై చూర్ణము కరిగి శీఘ్రముగ మానును.

వ్రణములకు చర్మకరచూర్ణలేపము.

మూ. మనశ్శిలాలమఞ్జిష్ఠాలాక్షా చ రజనీద్వయమ్. 114
ప్రలేపస్సఘృతక్షౌద్రస్త్వగ్విశుద్ధికరః పరః,

వ్యా. మణిశిల, హరిదళము, మంజిష్ఠి, లక్క, పసుపు, మ్రానిపసుపు, వీనినన్నిటిని చూర్ణముచేసి నేతిని తేనెను కలిపి వ్రణములపై పూసిన చర్మమునందలి దోషములు నివర్తించి క్రొత్తచర్మమును కల్గించును.

35. సవర్ణకరచూర్ణలేపము.

మూ. అయోరజస్సకాసీసత్రిఫలాకుసుమాని చ. 115
కరోతి లేపః కృష్ణత్వం సద్య ఏవ నవత్వచి,

వ్యా. ఇనుపరాపొడి, కాసీసము (అన్నబేది) త్రిఫలాకుసుమములు (కరక-తాని-ఉసిరికచెట్లయొక్క పువ్వులు), వీనిని చూర్ణము చేసి నేతియందైనను, తేనెయందైనను, కలిపి వ్రణముపై పూసినయెడ అప్పుడే క్రొత్తగ పుట్టుచుండు చర్మము తెలుపును వదలి నల్లబడును.

సవర్ణకరచూర్ణలేపము రెండవది.

మూ. కాలీయకనతామ్రాస్థిహేమకాలారసోత్తమైః 116
లేపస్సగోమయరసః సవర్ణీకరణః పరః,

వ్యా. మ్రానిపసుపు, గ్రంథితగరము, మామిడిపప్పు, మంజిష్ఠి, పాదరసము, వీని నన్నిటిని కూర్చి చూర్ణముచేసి ఆవుపేడరసములో కలిపి వ్రణములపై పూసిన వ్రణము నందలి మచ్చ మాసి, శరీరముతో సమానమైన వర్ణము కల్గును.

సవర్ణకరచూర్ణలేపము మూడవది.

మూ. ధ్యామకాశ్వత్థనిచులమూలం లాక్షా సగైరికా. 117
సహేమశ్చామృతాసజ్జః కాసీసం చేతి వర్ణకృత్,

వ్యా. కామంచిగడ్డి, రావి, ప్రబ్బలివేరు, లక్క, కావిరాయి, నాగకేసరములు, మైలుతుత్తము, అన్నభేది వీనిని నూరి లేపనము చేసిన వ్రణముచే కల్గినమచ్చ శరీరముతో సమానమైన వర్ణము కల్గియుండును.

36. లోమముల మొలిపించు అవచూర్ణనము.

మూ. చతుష్పదానాం త్వగ్లోమఖురశృఙ్గాస్థిభస్మనా. 118
తైలాక్తా చూర్ణితా భూమిర్భవేల్లోమవతీ పునః,

వ్యా. నాలుగుకాళ్లుగలజంతువులయొక్క చర్మమును, వెండ్రుకలను, గిట్టలను, కొమ్ములను, నిప్పున కాల్చి బూడిదచేసి యాభస్మమును నువ్వులనూనెలో కలిపి మానిన వ్రణముయొక్క మచ్చపై పూసినను, లేక చూర్ణమును పూసినను మచ్చపైని వెండ్రుకలు మరల మొలచును.

(వ్రణావచూర్ణనమన వ్రణముపై చూర్ణము నుపయోగించు చికిత్స. ఇయ్యది త్వగ్జననము (క్రొత్తచర్మమును కల్గించునది), వర్ణకరము (వ్రణములేచిన స్థలమున శరీరసమవర్ణమును కల్గించునది), లోమజననము. (మచ్చలపై రోమముల గల్గించునది), నని మూడువిధములు. ఇవి "వ్రణావచూర్ణనం వర్ణ్యం రోపణం లోమరోహణమ్" (౪౨ శ్లో) అనువాక్యముచే మూడుచికిత్సలుగ నిర్దేశింపబడినవి).

వ్రణోపద్రవచికిత్సావిధి.

మూ. షోడశోపద్రవా యే చ వ్రణానాం పరికీర్తితాః. 119
తేషాం చికిత్సా నిర్దిష్టాః యథాస్వం స్వే చికిత్సితే,

వ్యా. వ్రణముల కుపద్రవములైన విసర్పము మున్నగు పదునారింటికిని నాయా వ్యాధినుద్దేశించి ఆయా చికిత్సాభాగమునందు చెప్పబడిన వానివాని చికిత్సలనే చేసి శాంతింప చేయనగును. (ఇత్తెరంగున నిర్దేశక్రమానుసారముగ ముప్పదియారువిధములైన వ్రణచికిత్సలు వరుసగ జెప్పబడినవి).

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. ద్వౌ వ్రణౌ వ్రణభేదాశ్చ పరీక్షా దుష్టిరేవ చ. 120
స్థానాని గన్ధాః స్రావాశ్చ సోపసర్గాః క్రియాశ్చ యాః,
వ్రణాధికారే సప్రశ్నమేతన్నవకముక్తవాన్,
మునిర్వ్యాససమాసాభ్యాం అగ్నివేశాయ ధీమతే. 121

వ్యా. రెండువిధములగు వ్రణములు, ఆరెండిటి యవాంతరభేదములు, పరీక్షా క్రమము, వ్రణములకు సంబంధించిన దోషములు, వ్రణములు జనించుస్థానములు, వాని గంధవిశేషములు,స్రావభేదములు, ఉపద్రవములు, చికిత్సలు అను నీతొమ్మిదివిషయములను వ్రణము నధికరించి చెప్పబడిన యీచికిత్సాధ్యాయమున సంగ్రహరూపముగను విస్తరరూపముగను ఆత్రేయులు అగ్నివేశున కుపదేశించెను.

అధ్యాయసమాప్తి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే,
దృఢబలసంపూరితే చికిత్సాస్థానే ద్వివ్రణీయచికిత్సితం నామ
పఞ్చవింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున అగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరక సంహితయను ఆయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమున ద్వివ్రణీయచికిత్సితమనునది యిరువదియైదవ యధ్యాయము.

షడ్వింశాధ్యాయము.

అవతరణిక:—ద్విసంఖ్యావశిష్టమైన నిజాగంతు వ్రణరోగములచికిత్సల చెప్పు ద్వివ్రణీయ చికిత్సితాధ్యాయమును చెప్పినపిదప సంఖ్యాసాజాత్యమును బట్టి శిరో-వస్తి-హృదయమర్మముల మూడిటికి సంబంధించినరోగములకు జేరిన చికిత్సల వివరింపబడును. (ఈయధ్యాయముల పౌర్వాపర్యమునకు రోగములసంఖ్యాక్రమము కారణము.)

త్రిమర్మీయాధ్యాయప్రారంభము.

మూ అథాతస్త్రిమర్మీయచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ద్వివ్రణీయచికిత్సితమును జెప్పినపిదప శిరస్సు, వస్తి, హృదయము, అను నీమూఁడు మర్మములయందు సంభవించు రోగములకు దగినచికిత్సల బోధించు త్రిమర్మీయచికిత్సితాధ్యాయమును వివరించి చెప్పెదనని యర్థము. (ఇచ్చట "త్రిమర్మీయ రోగానధికృత్య కృతం చికిత్సితం త్రిమర్మీయచికిత్సితం" అనువిగ్రహముచేత మూఁడు మర్మములయందు సంభవించు రోగములచికిత్స నధికరించి చెప్పబడు అధ్యాయము త్రిమర్మీయచికిత్సితమని యధ్యాయసంజ్ఞ నెఱుంగునది.)

వస్తి-హృదయ-శిరస్సులను మర్మములప్రాధాన్యము.

మూ సప్తోత్తరం మర్మశతం యదుక్తం శరీరసంఖ్యామధికృత్య తేభ్యః,
మర్మాణి వస్తిం హృదయం శిరశ్చ ప్రధానభూతాని వదన్తి తజ్జ్ఞాః.
ప్రాణాశ్రయాత్ (౯) తాని హి పీడయన్తో
వాతాదయోఽసూనపి పీడయన్తి,
తత్సంశ్రితానామనుపాలనార్థం
మహాగదానాం శృణు సౌమ్య! రక్షామ్. 4

వ్యా. శరీరసంఖ్య శరీరమున శరీరవిభాగముల వివరించునప్పుడు ఆవివరణము వలన నేర్పడిన నూటయేడు మర్మములలో వస్తి, హృదయము, శిరస్సు, అను మూఁడు మర్మములును ప్రాణములకు ఆశ్రయము లైయుండుటవలన ప్రధానములని మర్మముల జక్కఁగ దెలిసిన వైద్యవరులు చెప్పెదరు. ప్రాణముల కాశ్రయములైన యామర్మముల మూఁటిని ప్రకుపితములగు వాతపిత్తకఫములు బాధించినచో వాని నాశ్రయించిన ప్రాణములకూడ బాధించును. (లోకమున నొక గోడకు శైథిల్యము కల్గినప్పుడు ఆగోడపై వ్రాయబడియుండు చిత్రపు ప్రతిమకును హాని కల్గును కదా; ఆతీరుననే ప్రాణముల కాశ్రయములైన వస్తి మున్నగు మర్మములకు వాతాదిదోషములవలన బాధ సంభవించి నపుడు వానినాధారముగ జేసికొనియుండు ప్రాణములకును హాని సంభవించునని భావము.)

కావున ప్రాణముల కాధారములును గొప్పవ్యాధులకు ఆశ్రయములును నగు వస్త్యాదిమర్మముల మూఁడిటిని (రోగముల బారిపడనీయక) కాపాడువిధమును జెప్పెద వినుమని యర్థము.

మర్మత్రయప్రాధాన్యము నీతంత్రకారులు త్రిమర్మీయసిద్ధియం దిట్లుపదేశిం చిరి:—"సప్తోత్తరం మర్మశతం అస్మిన్ శరీరే స్కంధ శాఖాశ్రితమగ్నివేశ......తత్ర శాఖాశ్రితేభ్యో మర్మభ్యః స్కంధాశ్రితాని గరీయాంసి శాఖానాం తదాశ్రితత్వాత్, స్కంధాశ్రితేభ్యోఽపి హృద్వస్తిశిరాంసి, తన్మూలత్వాచ్ఛరీరస్య" (సిద్ధి. అ. ౯)

ఇచ్చట 'మహాగదానాం' అనుచోట 'మహాన్తః గదాః యేషు తే' అను విగ్రహముచేత గొప్పవ్యాధుల కాశ్రయములైన మర్మము లనియర్థము. లేక 'తత్సంశ్రితానాం, అనుపాలనార్థమ్' "వస్త్యాది మర్మముల నాశ్రయించి యందు ప్రాణముల కాపాడుటకై", 'మహాగదానాం రక్షాం' "వస్త్యాదుల నాశ్రయించి సంభవించు విసర్పము మున్నగు గొప్పవ్యాధులయొక్క చికిత్సను వినుము" అనినైన నన్వయించవచ్చును. ఈయన్వయమున రక్షాపదమునకు చికిత్సయని యర్థము.

వస్తిమర్మమునాశ్రయించి కల్గువ్యాధులలో ఉదావర్తనిదాన-సంప్రాప్తులు.

మూ. కషాయతిక్తోషణరూక్షభోజ్యైః
సన్ధారణాఽభోజన(ణోదీరణ)మైథునైశ్చ,
పక్వాశయే కుప్యతి చేదపానః
స్రోతాంస్యధోగాని బలీ స రుద్ధ్వా. 5
కరోతి విణ్మారుతమూత్రసఙ్గం
క్రమాదుదావర్తమతస్సుఘోరమ్,

వ్యా. కషాయ-తిక్త-కటురసములును రూక్షంబులు నగు పదార్థముల భుజించినను, మలమూత్రాదివేగముల నిరోధించినను, భోజనముచేయక యుపవాసమున్నను, అధికముగ స్త్రీసంభోగము చేసినను పక్వాశయమునందలి యపానవాతము ప్రకోపము నొందును. అట్టియెడ ప్రబలమైన వాతము శరీరమునందలి నాభికి క్రిందిభాగమున నుండు స్రోతోమార్గముల నడ్డగించి పురీషమును అపానవాతమును మూత్రమును బైట వెడలనీయక నిరోధించును. దానంజేసి వెంటనే మిగుల క్రూరమైన యుదావర్తమును కల్గించును.

ఇచ్చట కషాయతిక్తాదులచే నపానవాతము దుష్టమై దానివలననే అపానవాతము బైట వెడలకుండునని "మారుతమూత్రసంగం" అని చెప్పబడినది. మనోనిగ్రహమునకు మనస్సే కారణమైనవిధమున అపానవాతము దుష్టమై తనకు తానే బైటవెడలకుండును, కావున వాతసంగమునకు దుష్టవాతమే కారణమగునని యెరుంగునది.

ఉదావర్తలక్షణము.

మూ. రుక్ వస్తిహృత్కుక్ష్యుదరేష్వభీక్ష్ణం
సపృష్ఠపార్శ్వేష్వతిదారుణా స్యాత్. 6

ఆధ్మానహృల్లాసవికర్తికాశ్చ
　　తోదోఽవిపాకశ్చ సవస్తిశోథః,
వర్చోఽప్రవృత్తిః జఠరే చ గణ్డా
　　న్యూర్ధ్వంచ వాయుర్విహతో గుదే స్యాత్. 7
కృచ్ఛ్రేణ శుక్రస్య చిరాత్ప్రవృత్తిః
　　స్యాద్వా తనుస్స్యాత్ ఖరరూక్షశీతా,

వ్యా. వస్తియందును, హృదయమునందును, కుక్షియందును, ఉదరమునందును, వీపునందును, ఇరుప్రక్కలయందును, మిక్కిలి క్రూరమైన నొప్పి యెడలేక కల్గుట, కడుపుబ్బరము, హృల్లాసము (ఓకరింతలు), కర్తరిచే కత్తిరించినవిధముగ బాధ, పోటు, అజీర్ణము, వస్తియందువాపు, ఇవి యన్నియు నుదావర్తమున కల్గును. మరియు మలము బైటవెడలదు, ఉదరముపై గ్రంథులు కల్గును. అపానవాతము గుదస్థానమునం దడ్డగింప బడి పైకి వ్యాపించును. అట్టియెడ శుక్రము చాలకాలమునకు మిగుల కష్టముచే వెడలును లేక మిక్కిలి రూక్షముగను కఠినముగను రూక్షముగను శీతముగను మిగుల స్వల్పముగను వెడలును.

ఉదావర్తమున కల్గురోగములు.

మూ. తతశ్చ రోగాః జ్వరమూత్రకృచ్ఛ్ర
　　ప్రవాహికాహృద్గ్రహణీప్రదోషాః. 8
వమ్యాన్ధ్యబాధిర్యశిరోఽభితాప
　　వాతోదరాఽష్ఠీలమనోవికారాః,
తృష్ణాఽస్రపిత్తాఽరుచిగుల్మకాస
　　శ్వాసప్రతిశ్యార్దితపార్శ్వరోగాః. 9
అన్యే చ రోగాః బహవోఽనిలోత్థాః
　　భవన్త్యుదావర్తకృతాస్సుఘోరాః,

వ్యా. పైజెప్పిన యుదావర్తమువలన జ్వరము, మూత్రకృచ్ఛ్రము, ప్రవాహిక, రొమ్మునొప్పి, గ్రహణీదోషము, వాంతి, అంధత్వము, చెవుడు, తలమంట, వాతోదరము, అష్ఠీల యనువాతరోగము, మనోవికారము, దప్పి, రక్తపిత్తము, అరుచి, గుల్మము, కాస శ్వాసములు, పీనసము, ఆర్దితవాతము, ప్రక్కశూల, ఈరోగంబులును, వాతముచే గల్గిన యితరక్రూరరోగము లనేకములును సంభవించును.

ఉదావర్త చికిత్సాక్రమము.

మూ. చికిత్సితం చాస్య యథావదూర్ధ్వం
ప్రవక్ష్యతే తచ్ఛృణు చాగ్నివేశ!. 10
తం తైలశీతజ్వరనాశనాక్తం
స్నేహైర్యథోక్తైః ప్రవిలీనదోషం,
ఉపాచరేత్ వర్తి-నిరూహవస్తి-
స్నేహైః విరేకైరనులోమనాన్నైః. 11

వ్యా. ఉదావర్తరోగముచే పీడింపబడినరోగికి శీతజ్వరహరమగు అగుర్వాది తైలమును బూసి, శీతజ్వరహరములగు స్వేదవిధులను చేసి, దోషములు మార్దవమునొందిన పిదప ఫలవర్తులను, నిరూహవస్తులను, స్నేహములను, విరేచనవిధులను చేసి; వాతమును అనులోమముగ జేయు నన్నపానములచే నుపచరించవలెను.

ఉదావర్తమున ఫలవర్తివిధానము.

మూ. శ్యామాత్రివృన్మాగధికాం సదన్తీం
గోమూత్రపిష్టాం దశభాగమాషాం,
సనీలికాం ద్విర్లవణాం గుడేన
వర్తిం కరాఙ్గుష్ఠనిభాం విదధ్యాత్. 12
పిణ్యాకసౌవర్చలహిఙ్గుభిర్వా
ససర్షపత్ర్యూషణయావశూకైః,
క్రిమిఘ్నకమ్పిల్లకశఙ్ఖినీభిః
సుధాఽర్కజక్షీరగుడైర్యుతాభిః. 13
స్యాత్పిప్పలీసర్షపరాధవేశ్మ
ధూమైః సగోమూత్రగుడైశ్చ వర్తిః,
శ్యామాఫలాఽలాబుకపిప్పలీనాం
నాడ్యాఽథవా తత్ ప్రథమేత్తు చూర్ణమ్. 14

వ్యా. నల్లతెగడ, తెల్లతెగడ, పిప్పళ్లు, నేపాళపుగింజలు (లేక వేళ్లు), నీలివేళ్లు, వీనిని ఒక్కొకభాగమువంతునను, పది భాగములు ఉద్దులను, రెండుభాగములు సైంధవ లవణమును గూర్చి గోమూత్రమును బోసి మెత్తగనూరి అందు యథోచితము బెల్లమును

కూడ కలిపి చేతిబొటనవ్రేలంతలావు కల్గియుండునట్లు వర్తిని (కణికను) చేయనగును. మరియు నువ్వులపిండి, సౌవర్చలలవణము, ఇంగువ, ఆవాలు, త్రికటుకములు, యవక్షారము,వీనిని సమభాగములుగ గ్రహించి నూరి వర్తిచేయుట కనుకూలముగ నుండునంత బెల్లమును ఉద్దులను చేర్చి నూర్చి వర్తిని చేసి యుపయోగింపనగును. లేక వాయువిడంగములు, కంపిల్లకము, శంఖపుష్పి, వీనిని జెముడుపాలను జిల్లేడుపాలను బోసి నూరి బెల్లమును కలిపి వర్తిని చేసి యుపయోగింపనగును. లేక పిప్పళ్లు ఆవాలు, మ్రంగకాయ, కరిదూపము, వీని నన్నిటిని గోమూత్రమున నూరి బెల్లమును కలిపి వర్తిచేసి యుపయోగించవలెను. లేక నల్లతెగడ, మ్రంగకాయలు, చేదుసార, పిప్పళ్లు వీని నన్నిటిని చూర్ణము చేసి గొట్టముతో గుదద్వారమునుండి లోనికి బోవునట్లు ఊది ప్రయోగించవలెను.

ఫలవర్తిప్రయోగము.

మూ. రక్షోఘ్నతుమ్బ్యాకరహాటకృష్ణాచూర్ణం సజీమూతకసైన్ధవం వా,
స్నిగ్ధే గుదే తాన్యనులోమయన్తి నరస్యవర్చోఽనిలమూత్రసఙ్గమ్.

వ్యా. ఆవాలు, చేదుసొర, మ్రంగకాయ, పిప్పళ్లు, చేదుబీర, సైంధవలవణము, వీని నన్నిటిని, సమభాగములుగగూర్చి చూర్ణముచేసి గుదమున స్నేహద్రవ్యమును బూసి గొట్టమున నునిచి గుదద్వారమునుండి లోనికి బోవునట్లు ఊదవలెను.

ఇచ్చట పైజెప్పిన యోగముల ప్రకారము వర్తిని (కణికను) బొటనవ్రేలిలావు కల్గియుండునట్లు సిద్ధముచేసికొని, గుదద్వారమున ఆముదము మున్నగు తైలమును బూసి పైజెప్పిన వర్తిని గుదద్వారమునుండి యెక్కించవలెను. అత్తెరంగుననే పైజెప్పబడిన చూర్ణముల రెంటిని గుదద్వారమునుండి లోనికి పోవునట్లు గొట్టముమూలముగ నూది ప్రయోగించవలెను. ఇదియే ఫలవర్తిప్రయోగమని చెప్పబడును. దీనిప్రయోగమువలన వాతము అనులోమగతి నొందును. దానంజేసి మల-మూత్రవాతములు బద్ధకము వదలి సరళముగ వెడలును. ఈఫలవర్తివిధానము పరిభాషయం దిట్లు చెప్పబడినది:—"ఘృతాభ్యక్తే గుదే క్షిప్తా శ్లక్ష్ణా స్యాఙ్గుష్ఠసన్నిభా, మలప్రవర్తినీవర్తిః ఫలవర్తిశ్చ సాస్మృతా."

ఉదావర్తమున నిరూహవస్తిప్రయోగము.

మూ. తేషాం విఘాతే తు భిషగ్విదధ్యాత్
స్వభ్యక్తసుస్విన్నతనోర్నిరూహమ్,
ఊర్ధ్వానులోమౌషధమూత్రతైల
క్షారాఽమ్లవాతఘ్నయుతం సుతీక్ష్ణమ్. 16

వాతేఽధికేఽమ్లం లవణం సతైలం
క్షీరేణ పిత్తే తు కఫే సమూత్రం,
స మూత్రవర్చోఽనిలసఙ్గమాశు
గుదం సిరాశ్చ ప్రగుణీకరోతి. 17

వ్యా. పైజెప్పబడిన వర్తిప్రయోగముచే నుదావర్తము శమించి మలమూత్రాది బంధకము నివర్తించకున్నయెడ రోగికి తొలుత నభ్యంజనమును చేయించి స్వేదవిధిచేసి, ఊర్ధ్వముగనుండు దోషముల ననులోమముగ జేయునట్టి స్వభావముకల ఔషధములను, మూత్రములను, తైలములను, క్షారములను, అమ్లరసద్రవ్యములను, వాతహరౌషధములను చేర్చి, మిక్కిలి తీక్ష్ణమైన నిరూహవస్తిని ప్రయోగించవలెను.

అందు వాతమధికముగ నున్నయెడ అమ్లలవణములతో కూడిన తైలమును చేర్చియు, పిత్త మధికముగ నున్నయెడ ఆవుపాలచేతను, కఫమధికముగ నున్నయెడ గోమూత్రమును చేర్చియు నిరూహవస్తిని ప్రయోగించవలెను. నిరూహవస్తి మలమూత్రవాతముల బద్ధకమును వెంటనే వదలించి, గుదమును దాని నాశ్రయించిన సిరలను నిర్దుష్టములుగ జేయును

ఉదావర్తమునం దన్నపానవిధి.

మూ. త్రివృత్సుధాపత్రతిలాదిశాక
గ్రామ్యౌదకానూపరసైర్యవాన్నం,
అన్యైశ్చ సృష్టాఽనిలమూత్రవిడ్భిః
అద్యాత్ ప్రసన్నాగుడశీధుపాయీ. 18

వ్యా. ఉదావర్తరోగి తెగడఆకు, జెముడాకు, నువ్వులు మున్నగువానిశాకములతోడను, గ్రామ్య-ఔదక-ఆనూపజంతువులమాంసరసముతోడను యవాన్నమును భుజింపవలెను. మరియు వాతమూత్రపురీషములను వెడలింపజేయు నితరపదార్థములతో గూడ యవాన్నమును భుజింపవలెను. దప్పి యెత్తినయెడ మద్యము పైతేటనైనను, బెల్లముచే సిద్ధముచేయబడిన శీధుమద్యమునైనను అన్నమున కనుపానముగ త్రాగవలెను.

ఉదావర్తమున విరేచనవిధి.

మూ. భూయోఽనుబన్ధే తు భవేద్విరేచ్యః
మూత్రప్రసన్నాదధిమణ్డశుక్తైః,

స్వస్థం తు పశ్చాదనువాసయే త్తం
రౌక్ష్యాద్ధి సజ్గోఽనిలవర్చసో శ్చేత్ 19

వ్యా. పైజెప్పినవిధముగ నిరూహవస్తి ప్రయోగము చేసినను ఉదావర్తము శమించక అనుసరించియే యున్నయెడ గోమూత్రముతో నైనను సురామద్యము పైతేటతో నైనను పెరుగుమీది తేటతో నైనను శుక్తముతో నైనను విరేచనౌషధమును కలిపి త్రాగించి విరేచనము చేయించవలెను. పిమ్మట స్వస్థతనుండుసమయమున నొకవేళ రూక్షత వలన వాతపురీషములు బద్ధగించి యున్నయెడ అనువాసనవస్తిని ప్రయోగించవలెను.

ఇచ్చట నిరూహవస్తిని చేసినవెంటనే విరేచనము చేయించనియెడ కోష్ఠము శూన్యముగ నుండుటంజేసి శరీరమును కృశింపజేయును, కావున నిరూహవస్తిని చేసిన పిదప నేడుదినములు పథ్యాహారమును చేయుచుండి, పిమ్మట విరేచనము చేయించవలెను. విరేచనమునకు పిమ్మట వస్తిప్రయోగమునకు నిదియే నియమము. ఈవిషయమును సిద్ధిస్థానమున నీతంత్రకారు లిట్లుపదేశించిరి:—"నరో విరిక్తస్తు నిరూహదానం వివర్జయేత్ సప్తదినాన్యవశ్యమ్,శుద్ధో నిరూహేణ విరేచనం చ, తద్ధ్యస్య శూన్యం వికషేచ్ఛరీరమ్." (సిద్ధి. అ. ౧ శ్లో. ౨౬).

ఉదావర్తాదిహరహింగ్వాదిచూర్ణపానము.

మూ. ద్విరుత్తరం హిఙ్గువచాగ్నికుష్ఠం (వచాసకుష్ఠం)
సువర్చికా చైవ విడఙ్గచూర్ణం,
సుఖామ్బునానాహ విషూచికార్తి (విలమ్బికార్శో)
హృద్రోగగుల్మోర్ధ్వసమీరణఘ్నమ్. 20

వ్యా. ఇంగువ, వస, చిత్రమూలము, చెంగల్వకోష్టు, స్వర్జక్షారము, వాయువిడంగములు, వీనిని ఒకటికన్న నొకటి ద్విగుణితముగ (రెండేసిభాగములుగ) నుండునట్లు భాగముల గల్పించి చేర్చి చూర్ణము చేసి సుఖోష్ణముగ నుండుజలమున కలిపి త్రాగిన విషూచిక, (అర్శోరోగము), హృద్రోగము, గుల్మము, ఉదావర్తము, అనుసిరోగముల నన్నిటిని హరించును.

వచాదిచూర్ణము.

మూ. వచాఽభయాచిత్రకయావశూకాః
సపిప్పలీకాఽతివిషాః సకుష్ఠాః,

ఉష్ణాఽమ్బునానాహవిమూఢవాతా
పీత్వా జయేదాశు రసౌదనాశీ. 21

వ్యా. వస, కరకకాయలబెరడు, చిత్రమూలము పట్ట, యవక్షారము, పిప్పళ్లు, అతివస, చెంగల్వకోష్ఠు, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి వేడినీళ్లలో కలిపి త్రాగి మాంసరసముతో నన్నమును భుజించినయెడ కడుపుబ్బరము, మూఢవాతము శమించును.

హింగూగ్రగంధాదిచూర్ణము.

మూ. హిఙ్గూగ్రగన్ధాబిడశుణ్ఠ్యజాజీ హరీతకీపుష్కరమూలకుష్ఠం,
యథోత్తరం భాగవివృద్ధమేతత్ప్లీహోదరాజీర్ణవిషూచికాసు. 22

వ్యా. ఇంగువ ఒకభాగము, ఓమము రెండుభాగములు, బిడాలవణము మూడు భాగములు, శుంఠి నాలుగుభాగములు, జీలకఱ్ఱ అయిదుభాగములు, కరకకాయల బెరడు ఆరుభాగములు, పుష్కరమూలము ఏడుభాగములు, చెంగల్వకోష్ఠు ఎనిమిది భాగములు, వీనినన్నిటిని పైజెప్పినభాగములు ప్రకారము చేర్చి చూర్ణముచేసి సుఖోష్ణ జలమున కలిపి త్రాగినచో ప్లీహావృద్ధి, ఉదరరోగము, అజీర్ణము, విషూచికా అనునీరోగములు శమించును.

ఉదావర్తహరలఘుపంచమూలాదిఘృతము.

మూ. స్థిరాదివర్గస్య పునర్నవాయాః
శమ్పాకపూతీకకరఞ్జయోశ్చ,
సిద్ధః కషాయే ద్విపలాంశికానాం
ప్రస్థో ఘృతాత్ స్యాత్ ప్రతిరుద్ధవాతే. 23

వ్యా. హ్రస్వపంచమూలములు, (ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు) గలిజేరు, రేల, పూతీకకరంజము, (దుర్గంధముతో కూడిన కానుగ), వీనిని ప్రత్యేకము రెండేసిపలముల వంతున గూర్చి కషాయము కాచి అందు ప్రస్థపరిమితము ఘృతమును చేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యాఘృతమును అపానవాతము బంధింపబడినపుడు సేవించినయెడ బాధ నివర్తించును.

ఆనాహహరపంచలవణచూర్ణోపయోగము.

మూ. ఫలం చ మూలం చ విరేచనోక్తం
హిఙ్గ్వర్కమూలం దశమూలమగ్ర్యం,

స్నుక్చిత్రకశ్చైవ పునర్నవా చ
　　తుల్యాని, సర్వైర్లవణాని పఞ్చ. 24
స్నేహైస్సమూత్రైస్సహ జర్జరాణి
　　శరావసన్ధౌ విపచేత్సులిప్తే,
పక్వం సుపిష్టం లవణం తదన్నైః
　　పానైస్తథాఽఽనాహరుజాఘ్నమద్యాత్. 25

వ్యా. విరేచనప్రస్తావమున చెప్పబడిన విరేచనకరములగు ఫలములు, మూలములును, ఇంగువ, జిల్లేడుపాల్లు, దశమూలములు, జెముడు, చిత్రమూలము, గలిజేరు, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి వీని నన్నిటికి సమభాగముగ పంచలవణములను చేర్చునది. పైజెప్పిన ద్రవ్యములను చేర్చి అందు ఘృతము మున్నగు స్నేహములను, గోమూత్రమును కలిపి నూరి పెళ్లచేసి యొకశరావమున నునిచి వేరొకశరావముచే మూతమూసి సంధికి చీలమన్ను లేపనముచేసి పుటమువేయునది. పక్వమైన యాలవణమును చూర్ణము చేసి యన్నపానములయందు చేర్చి భుజించినయెడ కడుపుబ్బరంబును, ఉదావర్తమున గల్గు బాధలును నివర్తించును. ఇచ్చట దశమూలములు స్థలాంతరమున వివరింపబడినది.

ఇచ్చట దీర్ఘంజీవితీయాధ్యాయమున "హస్తిదన్తీ హైమవతీ... ప్రయోజ్యాస్తా విరేచనే" అని చెప్పబడిన విరేచనకరములగు మూలములును, "శంఖిన్యతవిడఙ్గాని... తాన్యుక్తాని విరేచనే...ఫలాన్యేకోనవింశతిః" (చ. సూ. అ. శ్లో. ౭౭-౮౫) అని చెప్పబడిన విరేచనకరఫలంబులును, "ఫలం చ మూలం చ విరేచనోక్తం" అనువాక్యముచే యథాసంభవముగ గ్రహింపదగును. లేక కల్పస్థానమున విరేచనయోగములయందు చెప్పబడిన ఫలమూలములైనను గ్రహింపనగును.

ఆనాహలక్షణము, చికిత్స.

మూ. హృత్స్తంభమూర్ధామయగౌరవాభ్యాం ఉద్గారసఙ్గేన సపీనసేన,
　　ఆనాహమామప్రభవం జయేత్తు ప్రచ్ఛర్దనైః లఙ్ఘనపాచనైశ్చ. 26

వ్యా. హృదయము స్తంభించియుండుట, తలనొప్పి మున్నగు శిరోవ్యాధులు, శరీరమంతయు బరువుగనుండుట, త్రేనుపులు ధారాళముగ వెడలక యడ్డుపడుట, పడిశము, ఈలక్షణములు కల్గి యామదోషమువలన ఆనాహము సంభవించును. వానికి వమనములచేతను, లంఘనముచేతను, పాచనౌషధములచేతను, చికిత్స చేయవలయును. (ఇచ్చట నుదావర్తమే హేతులక్షణవిశేషములచే నానాహమని చెప్పబడును.)

ఉదావర్తగుల్మాదులయం దేరండతైలోపక్రమము.

మూ. గుల్మోదరబ్రధ్నార్శః ప్లీహోదావర్తయోనిశుక్రగదే,
మేదః కఫసంసృష్టే మారుతరక్తేఽవగాఢే చ 27
గృధ్రసి పక్షవధాదిషు విరేచనార్హేషు వాతరోగేషు,
వాతే విబద్ధమార్గే మేదః కఫపిత్తరక్తేన. 28
పయసా మాంసరసైర్వా త్రిఫలారసయూషమూత్రమదిరాభిః,
దోషానుబన్ధయోగాత్ ప్రశస్తమేరణ్డజం తైలమ్ 29

వ్యా. గుల్మము, ఉదరము, బ్రధ్నము (గజ్జలలోని నరము వాచురోగము), అర్శస్సు, ప్లీహము, ఉదావర్తము, యోనిరోగములు, శుక్రరోగములు, మేదస్సుతోడను కఫముతోడను కూడిన వాతరక్తము, గంభీరవాతరక్తము, గృధ్రసీవాతము పక్షవధము మున్నగు విరేచనముల కర్హములయిన వాతరోగములు, ఈరోగములయందును; మేదస్సుచేతను కఫముచేతను పిత్తరక్తములచేతను వాతసంచారమార్గ మడ్డగింపబడినప్పుడును, ఆముదమును పాలతోనైనను, మాంసరసములతోనైనను, త్రిఫలాకషాయముతోనైనను, యూషములతోనైనను, గోమూత్రముతోనైనను, మదిరయను మద్యముతో నైనను, కూర్చి, ఆయాదోషానుబంధము ననుసరించి యుక్తియుక్తముగ నుపయోగించుట చాల ప్రశస్తము.

ఏరండతైలము వాతమును హరించువిధము.

మూ. తద్వాతనుత్ స్వభావాత్ సంయోగవశాత్ విరేచనాచ్చ జయేత్
మేదోఽసృక్పిత్తకఫోన్మిశ్రాఽనిలరోగజిత్తస్మాత్. 30

వ్యా. ఆముదము స్వభావముచేతనే వాతమును హరించును. పైజెప్పబడిన పాలు మున్నగువాని సంయోగమువలనను, దానంజేసి విరేచనము లగుటంజేసియు, మేదస్సు రక్తము పిత్తము కఫము అనువానితోగూడిన వాతమును హరించును.

ఏరండతైలమాత్రనియమము.

మూ. బలకోష్ఠవ్యాధివశాత్ ఆపఞ్చపలా భవేన్మాత్రా,
మృదుకోష్ఠాఽల్పబలానాం సహభోజ్యం తత్ర యోజ్యం స్యాత్.
(ఇత్యుదావర్తచికిత్సా.)

వ్యా. మరియు రోగియొక్క బలమును కోష్ఠభేదమును వ్యాధిపరిస్థితిని గమనించి తదనుగుణముగ ఏనుపలములవరకును పరిమాణమును కల్పించి యాముదము నుపయోగింప

వలెను. మృదుకోష్ఠము కలవారికిని, అల్పబలము కలవారికిని భోజనపదార్థములతో గూర్చి యుపయోగింపనగును. (ఇత్తెరంగున వస్తిమర్మము నాశ్రయించి జనించు వ్యాధులలో నుదావర్తవ్యాధిచికిత్సితము చెప్పబడినది.)

వస్త్యాశ్రయరోగములలో మూత్రకృచ్ఛ్రములు, వానినిదానము.

మూ. వ్యాయామతీక్ష్ణౌషధరూక్షమద్య
ప్రసఙ్గనిత్యద్రుతపృష్ఠయానాత్
ఆనూపమత్స్యాఽధ్యశనాత్, అజీర్ణాత్
స్యుర్మూత్రకృచ్ఛ్రాణి నృణామిహాష్టౌ. 32

వ్యా. దేహపరిశ్రమము నధికముగ జేయుట, తీక్ష్ణములగు నౌషధములను రూక్షంబగుమద్యమును అధికముగ నెడలేక సేవించుట, ఎల్లప్పుడును అతివేగముగ పరువిడుట, గుఱ్ఱములు మున్నగు వాహనములపై నెక్కి సవారిచేయుట, ఆనూపజంతుమాంసములను, మత్స్యములను, అధికముగ తినుట; భుజించినతోడనే మరల భుజించుట, అజీర్ణకరములగు పదార్థముల భుజించుట, ఈకారణములచే మూత్రకృచ్ఛ్రములు ఎనిమిది సంభవించును.

మూత్రకృచ్ఛ్రసంప్రాప్తి.

మూ. పృథఙ్మలాః స్వైః కుపితాః నిదానైః
సర్వేఽథ వా కోపముపేత్య వస్తౌ,
మూత్రస్య మార్గం పరిపీడయన్తి
యదా తదా మూత్రయతీహ కృచ్ఛ్రాత్. 33

వ్యా. వాతాదిదోషములు వానివానికి నిదానములుగ పైజెప్పబడిన కారణముల వేరువేరుగనైనను అన్నియు కలిసియైనను ప్రకోపము నొంది వస్తియందు (మూత్రాశయమున) జేరి మూత్రము వెడలుమార్గమును నిరోధించి బాధించినయెడ మిగుల కష్టముచే మూత్రమును వెడలించును.

1. వాతికమూత్రకృచ్ఛ్రలక్షణము.

మూ. తీవ్రా హిరుగ్వఙ్క్షణవస్తిమేఢ్రే
స్వల్పం ముహుర్మూత్రయతీహ వాతాత్,

వ్యా. వాతముచే జనించన మూత్రకృచ్ఛ్రమునందు గజ్జలయందును, మూత్రాశయమునందును, మేఢ్రమునందును, మిక్కిలి తీవ్రమైన నొప్పి పోటు మున్నగుబాధతో గూడి మాటిమాటికి కొంచెము కొంచెముగ మూత్రము వెడలును.

2. పైత్తికమూత్రకృచ్ఛ్రలక్షణము.

మూ. పీతం సరక్తం సరుజం సదాహం
కృచ్ఛ్రాన్ముహుర్మూత్రయతీహ పిత్తాత్. 34

వ్యా. పిత్తముచే కల్గిన మూత్రకృచ్ఛ్రమునందు పచ్చనిరంగు కల్గి రక్తముతో కూడి తీవ్రమైన మంటయు పోటును కల్గి మిక్కిలి కష్టముచే పలుమారు మూత్రము వెడలును.

3. కఫజమూత్రకృచ్ఛ్రలక్షణము.

మూ. వస్తేస్సలిఙ్గస్య గురుత్వశోథౌ
మూత్రం సపిచ్ఛం కఫమూత్రకృచ్ఛ్రే,

వ్యా. కఫముచే కల్గిన మూత్రకృచ్ఛ్రమున వస్తియందును, మేఢ్రమునందును, వాపు కల్గి బరువై, మూత్రము చిక్కనై కలకబారి మిక్కిలి కష్టముతో పలుమారు వెడలును.

4. సాన్నిపాతికమూత్రకృచ్ఛ్రలక్షణము.

మూ. సర్వాణి రూపాణి తు సన్నిపాతా
ద్భవన్తి తత్కృచ్ఛ్రతమం హి కృచ్ఛ్రమ్. 35

వ్యా. వాతాదులకు ప్రత్యేకముగ చెప్పినకారణము లన్నిటిచే మూడుదోషములును సమకాలమున ప్రకోపమునొంది వస్తియందు చేరి వాతికాది మూత్రకృచ్ఛ్రములకు వేరువేరుగ చెప్పబడిన లక్షణము లన్నిటితో కూడి మూత్రమును మిగుల కష్టముచే వెడలించును. ఇయ్యది సాన్నిపాతికమూత్రకృచ్ఛ్రము. ఇది మిగుల కష్టసాధ్యమై యుండును.

అశ్మరీసంప్రాప్తిః భేదములు.

మూ. విశోషయేద్వస్తిగతం సశుక్రం
మూత్రం సపిత్తం పవనః కఫం వా,
యదా తదాఽశ్మర్యుపజాయతే తు
క్రమేణ పిత్తేష్వివ రోచనా గోః. 36

వ్యా. వాతము ప్రకోపమునొంది వస్తియందు చేరి వస్తిద్వారము నడ్డగించి కేవలమూత్రమునైనను, శుక్రముతో కూడిన మూత్రమునైనను, ద్రవరూపమయిన పిత్తముతో కూడిన మూత్రమునైనను, కఫముతో కూడిన మూత్రమునైనను, (తన

యందలి శోషణస్వభావముచే) శోషింప జేయును. అట్లు శోషింపబడినమూత్రమున గోవుయొక్క పిత్తమున గోరోచనము కల్గువిధమున మూత్రమునందు కఠినమయిన యుండ కల్గును. ఇయ్యది యశ్మరి యనబడును.

ఇచ్చట నీనిర్ణయము నెరుంగునది:—ప్రకోపమునొందినవాతము, మూత్ర ద్వారము నడ్డగించి మూత్రమును మూత్రము శోషింపజేసినయెడ నయ్యది మూత్రాశ్మరి యనబడును. అట్టి యశ్మరీరోగము వాత-పిత్త-కఫ-శుక్ర భేదములచే నాల్గుతెరంగుల నుండును. అందు వాతము మూత్రమును మూత్రము శోషింపజేసినపుడు కల్గినది వాతా శ్మరి. ఇత్తెరంగుననే పిత్త-కఫ-శుక్రములతో వాతము వేరువేరుగ చేరి శుష్కింపజేసి నపుడు కల్గునది వరుసగ పిత్త-కఫ-శుక్రాశ్మరులని చెప్పబడును. ఇత్తెరంగు అశ్మరీరోగము వాతాదిభేదములచే నాల్గుతెరంగులని యెరుంగునది.

ఈక్రమము ననుసరించియే వాగ్భటాచార్యులును ఇట్లుపదేశించెను:—"యదా వాయుర్ముఖం వస్తేః ఆవృత్య పరిశోషయేత్, మూత్రం సపిత్తం సకఫం సశుక్రం వా యదా క్రమాత్.సంజాయతేఽశ్మరీ ఘోరా పిత్తాద్గోరివ రోచనా,శ్లేష్మాశ్రయా చ సర్వా స్యాత్" (అ. హృ. ని. అ. ౯. శ్లో. ౬) ఈవాక్యముచేత పైజెప్పినరీతి వాతాదిక్రమమున జనించిన యశ్మరీభేదములు నాల్గిటియందు నొకదానికన్న నొకటి మిక్కిలి దారుణముగ నుండుననియు, అన్నిటియందును శ్లేష్మముయొక్క సంబంధము కల్గియే యుండుననియు తెలియుచున్నది. కఫప్రాధాన్యమునే సుశ్రుతాచార్యులును ఇట్లు చెప్పిరి:—"సంహన్త్యాపో యథా దివ్యాః మారుతోఽగ్నిశ్చ వైద్యుతః,తద్వద్బలా సం వస్తిస్థ ఊష్మా సంహన్తి సానిలః" (సు. ని. అ. 3) బాహ్యవాతంబును విద్యుత్సం బంధమయిన అగ్నియు కలిసి దివ్యోదకమును శోషింపజేసి యందు ఘనపదార్థమైన వడ గండ్లను కల్గించు విధముగ శరీరమునందలి వాతము పిత్తముయొక్క వేడితో కలిసి వస్తి యందలి కఫమును శోషింపజేసి ఘనీభవించునట్లు చేయును. అదియే యశ్మరి యని యర్థము. ఈవాక్యమునుపట్టి అశ్మరీభేదము లన్నిటియందును త్రిదోషసంబంధము పూర్తిగ నున్నట్లు తేలుచున్నది. అయినను అందు వాతాదిదోషప్రాబల్యమునుబట్టి నాల్గు తెరంగుల నుండునని యెరుంగునది. (ఇచ్చట వాతాశ్మరి కదంబ పుష్పసదృశమై మూడు పారల గల్గియుండుననియు, పిత్తాశ్మరి నునుపు కల్గి కఠినముగ నుండుననియు, కఫశుక్ర ములచే మృదువుగ నుండుననియు దోషవిభాగము నెరుంగునది).

అశ్మరీలక్షణము.

మూ. కదమ్బపుష్పాకృతిరశ్మతుల్యా
శ్లక్ష్ణా త్రిపుట్యప్యథవాపి మృద్వీ,

మూత్రస్య చేన్మార్గముపైతి రుధ్వా
మూత్రం రుజం తస్య కరోతి వస్తౌ. 37

వ్యా. అట్టి అశ్మరి యను మూత్రమునందలి యుండ కడిమిపువ్వులతో సమానమైన కాంతియు ఆకృతియు కల్గి రాతివలె కఠినముగను, నునుపుకల్గి మూడుపుటముల (పొరల)తో కూడినదిగను, లేక మెత్తగ నుండును. అట్టి యశ్మరి మూత్రముయొక్క మార్గమున జేరినపుడు మూత్రమును బైటవెడలనీయక యడ్డగించి వస్తియందు తీవ్రమైన నొప్పిని పోటును పుట్టించును.

5. అశ్మరీజమూత్రకృచ్ఛ్రలక్షణము.

మూ. ససేవనీమేహనవస్తిశూలం
విశీర్ణధారం చ కరోతి మూత్రమ్,
మృద్నాతి మేఢ్రం సతు వేదనార్తః
ముహుశ్శకృన్ముఞ్చతి, మేహనే చ. 38
క్షోభాత్ క్షతే, మూత్రయతీహ సాసృక్
తస్యాస్సుఖం మేహతిచ వ్యపాయాత్,

వ్యా. పైజెప్పినరీతిగ అశ్మరి మూత్రద్వారమున జేరి మూత్రము నడ్డగించినపుడు మేఢ్రమునందలి సేవనియను నరమునందును, మేఢ్రమునందును, వస్తియందును తీవ్రమైన శూలము కల్గి మూత్రము ధారగ వెడలక చీలికలై వెడలును. అట్టిరోగి బాధకోరువజాలక మేఢ్రమును చేత మర్దించి బలవంతముగ మూత్రము వెడలింప ప్రయత్నము చేసినయెడ మూత్రమునకు మారుగ పురీషము కొంచెము కొంచెముగ నప్పుడప్పుడు వెడలును. (కాని మూత్రము మాత్రము సరళముగ వెడలదు). మేఢ్రమును పిసుకుటచే గల్గిన యభిఘాతమునంజేసి మేఢ్రమున గాయముపడి పుండై రక్తముతోకూడిన మూత్రము మిగుల కష్టముచే కొంచెము కొంచెముగ వెడలును. అడ్డుపడియుండు అశ్మరి మర్దనాభిఘాతమువలన మేఢ్రమునుండి యూడి పడినయెడ బాధలేక మూత్రము వెడలును. (ఇది అశ్మరీనిరోధముచే గల్గినది కావున అశ్మరీజమూత్రకృచ్ఛ్రము. వాతికాద్యశ్మరులన్నిటియందును మూత్రకృచ్ఛ్ర మేకరూపముగనే యుండును కావున నిది యొకటియే యగును.)

7. శర్కరాస్వరూపము, శర్కరాజమూత్రకృచ్ఛ్రము.

మూ. ఏషాశ్మరీ మారుతభిన్నమూర్తిః
స్యాత్ శర్కరామూత్రపథాత్ క్షరన్తీ. 39

వ్యా. పైని వివరింపబడిన స్వరూపముకల యశ్మరి వాతముచే పలువిధములుగ భేదింపబడి తుత్తునియలై మూత్రమార్గమునుండి పోటు మున్నగుబాధల గల్గించి మిక్కిలి కష్టముతో బైట వెడలును. (వాతముచే భేదింపబడిన యశ్మరీఖండములు శర్కరయని యర్థము. ఈవిషయమునే తంత్రాంతరమున నిట్లు చెప్పిరి:—"అశ్మర్యేవ తు శర్కరా అణుశో వాయునాభిన్నా" అశ్మరి యనునది ధారాళముగ మూత్రముతో కూడ నొకప్పుడు బైటవెడలక మూత్రము నడ్డగించియే యుండును. శర్కర యనునది చిక్కముక్కలుగ నుండుటంజేసి వాత మనులోమముగ నుండుతరి మూత్రముతో కలిసి బైటవెడలును. వాతము ప్రతిలోమముగ సంచరించునపుడు బైటవెడలక మూత్రము నడ్డగించును. ఇదియే యీరెంటికిని భేదము. ఇది శర్కరాజమూత్రకృచ్ఛ్రము.)

మూ. (రేతోఽభిఘాతాఽభిహతస్య పుంసః
ప్రవర్తతే యస్య తు మూత్రకృచ్ఛ్రం
స్యాద్వేదనా వంక్షణవస్తిమేఢ్రే
తస్యాఽతిశూలం వృషణాతివృత్తే. 40
శుక్రేణ సంరుద్ధగతిప్రవాహః
మూత్రం స కృచ్ఛ్రేణ విముఞ్చతీహ
తమణ్డయోః స్తబ్ధమితి బ్రువన్తి
రేతోఽభిఘాతాత్ ప్రవదన్తి కృచ్ఛ్రమ్.) 41

వ్యా. శుక్రమును వెడలనీయక నిరోధించుటచేత పురుషులకు మూత్రము మిగుల కష్టముచే వెడలును. ఈమూత్రకృచ్ఛ్రమునందు గజ్జలయందును వస్తియందును మేఢ్రమునందును అధికముగ బాధ కలుగును. మరియు వృషణములయందు మూత్రము శుక్రముచే నడ్డగింపబడిన సరళముగ వెడలక మిగుల కష్టముచే వెడలును. ఈవ్యాధిని అండస్తంభమనియు శుక్రముయొక్క యభిఘాతముచే కల్గిన కృచ్ఛ్రము (శుక్రాభిఘాతజకృచ్ఛ్రము) అనియు చెప్పెదరు. (ఈరెండుశ్లోకములును ఆనార్షమని తోచెడిని).

8. శుక్రజమూత్రకృచ్ఛ్రసంప్రాప్తి, లక్షణము.

మూ. శుక్రం మలాశ్చైవ పృథక్ పృథక్ వా
మూత్రాశయస్థాః ప్రతివారయన్తి,
తదావ్యాహతం మేహనవస్తిశూలం
మూత్రం సశుక్రం కురుతే విబద్ధమ్. 42

స్తబ్ధశ్చ శూనో భృశవేదనశ్చ
తుద్యేత వస్తిః వృషణే చ తస్య,

వ్యా. వాతాదిదోషములు వేరువేరుగ నైనను అన్నియు కలిసియైనను ప్రకోపమునొంది మూత్రము వెడలుమార్గమున జేరి శుక్రమును నిరోధించును. దానంజేసి మేఢ్రమునందును వస్తియందును శూలను కల్గించును. అట్టియెడ మూత్రము శుక్రముతో గూడి మిగుల కష్టముచే వెడలును. ఈవ్యాధియందు మేఢ్రము స్తంభించి వాపు గల్గి మిక్కిలి బాధతో గూడియుండును. వస్తియందును వృషణములయందును సూదుల గ్రుచ్చినవిధముగ పోటు పుట్టును. (ఇది శుక్రనిరోధమున కల్గిన మూత్రకృచ్ఛ్రము).

రక్తజమూత్రకృచ్ఛ్రసంప్రాప్తి, లక్షణము.

మూ. క్షతాభిఘాతాత్ క్షతజం క్షయాద్వా
ప్రకోపితం వస్తిగతం విబద్ధమ్. 43
తీవ్రార్తమూత్రేణ సహాఽశ్మరీత్వం
ఆయాతి తస్మిన్నతి సఞ్చితే చ,
ఆధ్మాతతాం విందతి గౌరవం చ
వస్తిర్లఘుత్వం చ వినిస్సృతేఽస్మిన్. 44
(ఇతి మూత్రకృచ్ఛ్రనిదానం).

వ్యా. మూత్రమును వహించు స్రోతోమార్గమున ముల్లు మొదలగువానిచే గాయము తగులుటచే నైనను, అభిఘాతము కల్గుటచేనైనను, శుక్రక్షయముచేనైనను రక్తము ప్రకోపమునొంది వస్తియందు చేరి నిరోధింపబడి మిక్కిలి తీవ్రమైన బాధతో గూడి మూత్రముతోకూడ మిగుల కష్టముచే వెడలును. అయ్యది బైట వెడలక నానాట చేరియున్నయెడ నానాట ఘనీభవించి అశ్మరిని బోలె కఠినమగును. అట్టియెడ దానిచే మూత్రద్వారము అడ్డగింపబడి వస్తిమూత్రముచే పూరితమగును. దానంజేసి బరువుగ నుండును. అయ్యది మూత్రమున కలిసి బైట వెడలినప్పుడు చులకనగ నుండును. (ఇత్తెరంగున "స్యుర్మూత్రకృచ్ఛ్రాణి నృణా మిహాష్టౌ" అను నిర్దేశానుసారముగ నెనిమిది విధములైన మూత్రకృచ్ఛ్రముల లక్షణములు వేరువేరుగ జెప్పబడినవి).

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—అష్టోదరీయాధ్యాయమున రోగభేదముల నిర్దేశించుతరి "అష్టౌ మూత్రాఘాతా ఇతి, వాత-పిత్త-కఫ-సన్నిపాత-అశ్మరీ-శర్కరా-శుక్ర-శోణితజా ఇతి" (సూ. అ. ౧౯. సూ. ౫) అని మూత్రాఘాతము వాతాది

కారణభేదములచే నెనిమిదివిధములుగ నుండునని నిర్దేశింపబడినది, కాని మూత్రకృచ్ఛ్రములు వేరుగ నిర్దేశింపబడలేదు. మూత్రాఘాతమున మూత్రము శోషించును. లేక మూత్రము బైటవెడలక అడ్డగింపబడును. మూత్రకృచ్ఛ్రమున పైజెప్పినరీతిగ నడ్డుపడిన మూత్రము మిక్కిలి కష్టముచే ననేకబాధల గల్గించుచు పలుమారు బైటవెడలును. అందును మూత్రాఘాతమున బాధలు స్వల్పముగను, మూత్రకృచ్ఛ్రమున బాధ లధికముగ నుండును. ఇంతమాత్రము భేదమే కాని తక్కిన లక్షణము లన్నియు రెంటికి సమానములని యుద్దేశించి సూత్రస్థానమున నిర్దేశింపబడిన మూత్రాఘాతభేదములనే మూత్రకృచ్ఛ్రములుగ నిట నిర్దేశించి వానిలక్షణముల వరుసగ నీతంత్రకారుడు వివరించెను.

సుశ్రుతులు మాత్రము ఈరెంటికిని వేరువేరుగ నధ్యాయముల రెంటిచే వివరించి చెప్పెను. ఈపద్ధతి నవలంబించి వాగ్భటాదితంత్రకారులును వేరుగనే యీరెంటిని వివరించిరి. ఎవ రెట్లు చెప్పినను ఈరెంటికిని నిదానలక్షణాదులు సమానము లనుట నిర్వివాదాంశము. ఈయుద్దేశముచేతనే యీతంత్రకారులును రూపలక్షణాదుల నేకముగనే యుపదేశించిరి.

మూత్రకృచ్ఛ్రచికిత్సితము, అందు వాతికమూత్రకృచ్ఛ్రచికిత్స.

మూ. అభ్యఞ్జనస్నేహనిరూహవస్తిస్నేహోపనాహోత్తరవస్తిసేకాన్,
స్థిరాదిభిర్వాతహరైశ్చ సిద్ధాన్ దద్యాద్రసాంశ్చానిలమూత్రకృచ్ఛ్రే.

వ్యా. వాతముచే కల్గిన మూత్రకృచ్ఛ్రమునందు స్థిరాది హ్రస్వపంచమూలములను అచ్చటచ్చట వాతహరములుగ జెప్పబడిన ద్రవ్యములను చేర్చి సిద్ధములుచేయబడిన తైలాదులచే నభ్యంగము, స్నేహము, నిరూహవస్తి, స్నేహద్రవ్యములచే నుపనాహము, ఉత్తరవస్తి, సేకము, వాతహరద్రవ్యముల జేర్చి పక్వముచేయబడిన మాంసరసములు వీనిని తత్తదుచితముగ నుపయోగించి చికిత్స చేయనగును.

వాతికమూత్రకృచ్ఛ్రహరద్విపంచమూలాదిఘృతము.

మూ. పునర్నవైరణ్డశతావరీభిః
పత్తూరవృశ్చీరబలాఽశ్మభిద్భిః,
ద్విపఞ్చమూలేన కులుత్థకోల
యవైశ్చ తోయోత్క్వథితే కషాయే.

తైలం వరాహర్క్షవసా ఘృతం చ
తైరేవ కల్కైర్లవణైశ్చ సాధ్యం,
తన్మాత్రయాశు ప్రతిహన్తి పీతం
శూలాన్వితం మారుతమూత్రకృచ్ఛ్రమ్. 47

వ్యా. గలిజేరు, ఆముదపువేరు, పిల్లిపీచరగడ్డలు, ఉత్తరేణి, తెల్లగలిజేరు, చిట్టాముట్టివేరు, పాషాణభేది (పిండిబొద్ది), ద్విపంచమూలములు (దశమూలములు), ఉలవలు, రేగువేళ్లు, యవలు, వీనినన్నిటిని జలమున జేర్చి నాల్గవపాలు మిగుల కషాయము కాచి, నువ్వులనూనెను, అడవిపంది క్రొవ్వును, ఎలుగుబంటిక్రొవ్వును, ఘృతమును చేరి కషాయమునకు నాల్గవపా లగునట్లు చేర్చి, పైజెప్పబడిన గలిజేరు మున్నగుక్వాథ్యద్రవ్యములను పంచలవణములను కల్కముచేసి స్నేహమునకు నాల్గవపాలు కలిపి స్నేహపాకవిధి ప్రకారము పక్వముచేసి యీఘృతమును అగ్నిబలాద్యనుసారముగ మాత్ర కల్పించి త్రాగినచో తీవ్రమైన శూలతో గూడిన వాతజమూత్రకృచ్ఛ్రమును హరించును.

వాతికమూత్రకృచ్ఛ్రమున నుపనాహస్వేదము.

మూ. ఏతాని చాన్యాని వరౌషధాని పిష్టాని శస్తాన్యపి చోపనాహే,
స్యుర్లాభతస్తైలఫలాని చైవ స్నేహామ్లయుక్తాని సుఖోష్ణవన్తి 48

వ్యా. పైజెప్పబడిన క్వాథ్యద్రవ్యములను, వీనికి సమానగుణములై వాతహరములైన యితరద్రవ్యములను దొరకినవట్టుకు చేర్చి యైనను, చమురుతో గూడిన నువ్వుకాయలు అగసికాయలు మున్నగువాని నైనను, మెత్తగ నూరి, యందు ఆముదము మున్నగు స్నేహములను, పులిమజ్జిగ పుల్లని నీళ్లు మున్నగుద్రవములను చేర్చి యుడికించి సుఖోష్ణముగ జేసి యుపనాహస్వేదమున కుపయోగించిన వాతిక మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

(వాగ్భటాచార్యులు "ద్రవ్యాణ్యేతాని పానాన్నే తథా పిణ్డోపనాహనే" (అ. హృ. చి. అ. ౧౧) అని చెప్పెను. పైజెప్పిన ద్రవ్యములను అన్నపానములయందును ఉపనాహ (కట్టుగట్టుట) స్వేదమునకు జేర్పదగునని వీరియాశయము.) ఇది వాతికమూత్రకృచ్ఛ్రచికిత్స.

పైత్తికమూత్రకృచ్ఛ్రచికిత్సితము.

మూ. సేకాఽవగాహాః శిశిరాః ప్రదేహాః
గ్రైష్మో విధిః వస్తిపయోవిరేకాః,

ద్రాక్షావిదారీక్షురసైః ఘృతైశ్చ
కృచ్ఛ్రేషు పిత్తప్రభవేషు కార్యాః. 49

వ్యా. పిత్తజమూత్రకృచ్ఛ్రమునందు గుణవీర్యస్పర్శములచే మిక్కిలి శీతములుగ నుండు పరిషేకములును,అవగాహనంబులును, ప్రదేహంబులును, గ్రీష్మఋతువునకు చెప్పబడిన విధానంబులును మిక్కిలి హితకరములు. మరియు ద్రాక్షపండ్లరసము, గుమ్మడిరసము, చెరకురసము, ఘృతము, పాలుఅను నీద్రవములచే వస్తికర్మమును విరేచనములను చేయించవలెను.

ఇచ్చట తస్యాశితీయాధ్యాయమున "స్వాదుశీతం ద్రవం స్నిగ్ధమన్నపానం తదా హితమ్" (సూ. అ. ౬.) అని యుపక్రమించి చెప్పబడిన గ్రీష్మఋతుసంబంధములగు నాహారవిహారాదు లన్నియు హితకరములని 'గ్రైష్మో విధిః' అని నిర్దేశింపబడినది.

పైత్తికమూత్రకృచ్ఛ్రమున శతావర్యాదికషాయము.

మూ. శతావరీకాశకుశశ్వదంష్ట్రా
విదారిశాలీక్షుకశేరుకాణాం,
క్వాథం సుశీతం మధుశర్కరాభ్యాం
యుక్తం పిబేత్పైత్తికమూత్రకృచ్ఛ్రీ. 50

వ్యా. పిల్లిపీచరగడ్డలు, రెల్లుదర్భవేళ్లు, కుశదర్భవేళ్లు, సన్నపల్లేరు, నేలగుమ్మడిగడ్డ, వరివైరువేళ్లు, చెరకువేళ్లు, నమ్మదుంపలు (నిమ్మటారి) వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నాల్గవపాలు మిగులునట్లు కషాయము కాచి, అందు తేనెను చక్కెరను యథోచితముగ కలిపి చల్లార్చి త్రాగినయెడ పిత్తముచే గల్గిన మూత్రకృచ్ఛ్రము శమించును.

పైత్తికమూత్రకృచ్ఛ్రమున కొన్నికషాయయోగములు.

మూ. పిబేత్కషాయం కమలోత్పలానాం
శృఙ్గాటకానామథ వా విదార్యాః,
దణ్డైరకాణాం (దణ్డోత్పలానాం) అథవాపి మూలం
పూర్వేణ కల్పేన తథాఽమ్బు శీతమ్. 51

వ్యా. తామరదుంపలు కలువదుంపలనైనను, సింగాణిదుంపలనైనను, నేలగుమ్మడిదుంపనైనను, పాషాణభేదివేళ్లనైనను పైజెప్పినరీతిగ క్వాథముచేసి, అందుచల్లారినపిదప

తేనెను చక్కెరను కలిపి త్రాగవలెను. లేక పైజెప్పినవానిని చల్లని నీళ్లలో నునిచి శీత
కషాయవిధిప్రకారము నానబెట్టి త్రాగవలెను.

పిత్తజమూత్రకృచ్ఛ్రహరవిర్వారుబీజాదికల్కము.

మూ. ఏర్వారుబీజం త్రపుసాత్ కుసుమ్భాత్
సకుఙ్కుమస్స్యాత్ వృషకశ్చ పేయః,
ద్రాక్షారసేనాఽశ్మరిశర్కరాసు
సర్వేషు కృచ్ఛ్రేషు ప్రశస్త ఏషః. 52

వ్యా. ద్రాక్షపండ్లను జలమున వైచి పిసికి జలమును వడగట్టి యాజలములో
నక్కదోసవిత్తులను దోసవిత్తులను కుసుమవిత్తులను అడ్డసరమును చూర్ణముచేసి కలిపి,
అందు కుంకుమపువ్వును కూడ చేర్చి త్రాగిన మూత్రకృచ్ఛ్రము లన్నియు అశ్మరియు
శర్కరామూత్రకృచ్ఛ్రంబును నివర్తించును. మూత్రకృచ్ఛ్రము లన్నిటియందును ఇది
మిగుల శ్రేష్ఠముగ నుండును.

రెండవకల్కము.

మూ. ఏర్వారుబీజం మధుకం సదారు (దార్వీ)
పైత్తే పిబేత్తణ్డులధావనేన,
దార్వీం తథై వామలకీరసేన
సమాక్షికాం పిత్తకృతే తు కృచ్ఛ్రే. 5

వ్యా. నక్కదోసవిత్తులు, అతిమధురము, మ్రానిపసుపు, వీనిని సమభాగములుగ
చూర్ణముచేసి, బియ్యపుకడుగు నీళ్లలో కలిపి పిత్తజమూత్రకృచ్ఛ్రమున త్రాగనగును.
మరియు మ్రానిపసుపుపొడిని ఉసిరికకాయలరసమున కలిపి, అందు తేనెను చేర్చి పిత్త
మూత్రకృచ్ఛ్రమున త్రాగవలెను. (ఇంతదనుక పైత్తికమూత్రకృచ్ఛ్రచికిత్స.)

కఫజమూత్రకృచ్ఛ్రచికిత్సితము.

మూ. క్షారోష్ణతీక్ష్ణౌషధమన్నపానం
స్వేదో యవాన్నం వమనం నిరూహః,
తక్రం సతిక్తౌషధసిద్ధతైలం
అభ్యఙ్గపానం కఫమూత్రకృచ్ఛ్రే. 5

వ్యా. కఫముచే గల్గిన మూత్రకృచ్ఛ్రమునందు క్షారంబును ఉష్ణవీర్యంబు
తీక్ష్ణగుణంబును కల యౌషధములును, అట్టి యన్నపానంబును, స్వేదవిధియు, య

స్నంబును, వమనవిధియు, నిరూహవస్తులును, తిక్తరసము కల ఔషధముల జేర్చి సంస్కరింపబడిన మజ్జిగను త్రాగుటయు, అట్టి తైలములచే నభ్యంగనంబును, మిగుల హితముగ నుండును.

కఫజమూత్రకృచ్ఛ్రమున వ్యోషాదిచూర్ణపానము

మూ. వ్యోషం శ్వదంష్ట్రాత్రుటి సారసాస్థి (క్రిమిమారకాస్థి)
కోలప్రమాణం మధుమూత్రయుక్తం,
పిబేత్ త్రుటిం క్షౌద్రయుతాం కదళ్యా
రసేన కైడర్యరసేన వాపి. 55

వ్యా. త్రికటుకములు, పల్లేరు, పిన్నయేలకులు, తామరవిత్తులు, వీనిని సమభాగములుగ చూర్ణముచేసి గోమూత్రమున కలిపి యందు తేనెను చేర్చి కఫజమూత్రకృచ్ఛ్రమున త్రాగవలెను. లేక పిన్నయేలకులను చూర్ణము చేసి అరటిగడ్డ రసముననైనను టేకుపట్టరసముననైనను కలిపి తేనె చేర్చి త్రాగినను కఫజమూత్రకృచ్ఛ్రము శమించును.

మూ. తక్రేణ యుక్తం శితివారకస్య బీజం పిబేత్ కృచ్ఛ్రవినాశహేతోః,
పిబేత్తథా తణ్డులధావనేన ప్రవాళచూర్ణం కఫమూత్రకృచ్ఛ్రే.
సప్తచ్ఛదారగ్వధకేబుకైలాధవం కరఞ్జం కుటజం గుడూచీం,
పక్త్వా జలే తేనపిబేద్యవాగూం సిద్ధం కషాయం మధుసంయుతం వా.

వ్యా. కానుకగింజలను మెత్తగ చూర్ణముచేసి మజ్జిగలో కలిపి త్రాగినను, మూత్రకృచ్ఛ్రము శమించును. లేక పగడపు భస్మమును, బియ్యపుకడుగు నీళ్లలో కలిపి కఫజమూత్రకృచ్ఛ్రమున త్రాగవలెను.

మరియు ఏడాకులపొన్న, రేల, కెబుకము (కురువేరు), ఏలకులు, చండ్రచేవ, కానుగుపట్ట, కొడిసెపాల విత్తులు, తిప్పతీగ, వీనిని నీళ్లతో చేర్చి కాచి యాకషాయమును యవాగువున కలిపి త్రాగవలెను. లేక పైజెప్పిన కషాయమున తేనె కలిపి త్రాగినను మూత్రకృచ్ఛ్రము శమించును. (ఇది కఫజమూత్రకృచ్ఛ్రచికిత్సావిధానము.)

సాన్నిపాతికమూత్రకృచ్ఛ్రచికిత్స.

మూ. సర్వం త్రిదోషప్రభవే తు వాయోః
స్థానానుపూర్వ్యా ప్రసమీక్ష్య కార్యం,

త్రిభ్యోఽధికే ప్రాగ్వమనం కఫే స్యాత్
పిత్తే విరేకః పవనే తు వస్తిః. 58

(ఇతి మూత్రకృచ్ఛ్రచికిత్సా.)

వ్యా. వాతాదిత్రిదోషములును సమములుగ ప్రకోపమునొందిన సన్నిపాతముచే గల్గిన మూత్రకృచ్ఛ్రమున పైజెప్పిన చికిత్సల నన్నిటిని చేయనగును. అందును వాత స్థానమునకు తొలుత చికిత్సజేసి పిదప తక్కిన స్థానముల కనుగుణముగ చికిత్స చేయ వలెను. మరియు వాతాది త్రిదోషములలో నొక్కొకటి యధికముగనుండు సన్నిపాత ములలో కఫం బధికముగ నున్నపుడు కఫమును ప్రధానమైన వమనంబును, పిత్తం బధిక ముగ నున్నపుడు (పిత్తమునకు ప్రధానమైన) విరేచనంబును, వాతం బధికముగ నున్న పుడు (వాతమునకు ప్రధానమైన) వస్తికర్మంబును తొలుత చేయనగును. (సన్నిపాత మూత్రకృచ్ఛ్రమున త్రిదోషములును సమములుగ ప్రకోపము నొందియున్నను వాతస్థాన మునకు తొలుత చికిత్స చేసి, పిదప తక్కినదోషములకు చికిత్స చేయవలెను. విషమ సన్నిపాతమున దోషాధిక్యమును బట్టి ఆయాదోషమునకు ప్రధానమైన వమన - విరేచన- వస్తిచికిత్సల జేయవలెను.) ఇత్తెరంగున మూత్రకృచ్ఛ్రచికిత్స చెప్పబడినది.

అశ్మరీచికిత్సితము.

మూ. క్రియా హితా సాశ్మరిశర్కరాభ్యాం
కృచ్ఛ్రే యథైవేహ కఫాఽనిలాభ్యాం,
కార్యాఽశ్మరీభేదనపాతనాయ
విశేషముక్తం శృణు! కర్మ సిద్ధమ్. 59

వ్యా. అశ్మరిచేతను శర్కరచేతను సంభవించిన మూత్రకృచ్ఛ్రమునందు పైని కఫమున బుట్టిన మూత్రకృచ్ఛ్రమునకు చెప్పిన చికిత్సను వాతికమూత్రకృచ్ఛ్రమునకు జెప్పిన చికిత్సను వరుసగ చేయనగును. మరియు అశ్మరిని భేదించి బైటవెడలింపజేయు టకు దగినచికిత్స యీక్రింద చెప్పబడును.

వాతాశ్మరికి పాషాణభేదాదిచూర్ణము, ఘృతంబును.

మూ. పాషాణభేదం వృషకం శ్వదంష్ట్రా
పాఠాఽభయావ్యోషశఠీనికుమ్భాః,
హింస్రాఖరాశ్వాశితివారకాణాం
ఏర్వారుకాణాం త్రపుసస్య బీజమ్. 60

ఉత్కృష్ఛికా హింగు సవేతసామ్లం
స్యాత్ ద్వే బృహత్యౌ హపుషా వచా చ,
చూర్ణం పిబేదశ్మరి భిత్ విపక్వం
సర్పిశ్చ గోమూత్రచతుర్గుణం తైః 61

వ్యా. పాషాణభేది (పిండిబొద్ది) వేళ్లు, అడ్డసరము, పల్లేరు, చిరుబొద్ది, కరక కాయలబెరడు, త్రికటుకములు, కచోరములు, నేపాళపువేళ్లు, జటామాంసి, ఓమము, ఉత్తరేణిగింజలు, నక్కదోసవిత్తులు, పెద్దదోసవిత్తులు, జీలకర, ఇంగువ, అమ్లవేతసము, వాకుడు, ములక, బోడతరము, వస, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి యాచూర్ణ మును జలానుపానముతో త్రాగినను; లేక యాద్రవ్యమును కల్కముచేసి, కల్కమునకు నాల్గింత ఘృతమున జేర్చి, ఘృతమునకు నాల్గింత గోమూత్రమును కలిపి ఘృతపాకవిధి ప్రకారము పక్వముచేయబడిన ఘృతమును త్రాగినను అశ్మరిని భేదించును.

—— వాతాశ్మరికి శ్వదంష్ట్రాదిమూలకల్కము. ——

మూ. మూలం శ్వదంష్ట్రేక్షురకోరుబూకాత్
క్షీరేణ పిష్టం బృహతీద్వయాచ్చ,
ఆలోడ్య దధ్నా మధురేణ పేయం
దినాని సప్తాఽశ్మరిభేదనాని. 62

వ్యా. పల్లేరువేళ్లు, నీరుగొబ్బివేళ్లు, ఆముదపువేళ్లు, వాకుడువేళ్లు, ములకవేళ్లు, వీనిని సమభాగములుగ గూర్చి ఆవుపాలు బోసి నూరి తీపిగలపెరుగుతో కలిపి త్రాగునది. ఇత్తెరంగున నేడుదినములు త్రాగిన అశ్మరిని కరుగజేయును.

—— అశ్మరీశర్కరలకు పునర్నవాదికల్కము. ——

మూ. పునర్నవాయోరజనీశ్వదంష్ట్రా ఫల్గుప్రవాళాశ్చ సదర్భపుష్పాః,
క్షీరామ్బుమద్యేక్షురసైః సుపిష్టం పేయం భవేదశ్మరిశర్కరాసు.

వ్యా. గలిజేరు, లోహభస్మము, పసుపు, పల్లేరువేళ్లు, బ్రహ్మమేడిచిగుళ్లు, దర్భ పుష్పములు (రెల్లుపువ్వులు),వీనిని సమభాగములుగగూర్చి ఆవుపాలతోనైనను జలముతో నైనను, మద్యముతోనైనను, చెరకురసముతోనైనను కలిపి మెత్తగ నూరి కలిపి త్రాగిన యెడ అశ్మరియు శర్కరయు శమించును.

అశ్మరికి త్రుట్యాదిచూర్ణము.

మూ. త్రుటిం సురాహ్వాం (శతాహ్వాం) లవణాని పఞ్చ
యవాగ్రజం కున్దురుకాశ్మభేదౌ,
కమ్పిల్లకం గోక్షురకస్య బీజం
ఏర్వారుబీజం త్రపుసస్య బీజం. 64
చూర్ణీకృతం చిత్రకహిఙ్గుమాంసీ
యవానితుల్యం త్రిఫలాద్విభాగం,
అమ్లైరశుక్తైః రసమద్యయూషైః
పేయం హి గుల్మాశ్మరిభేదనార్థమ్. 65

వ్యా. ఏలకులు, దేవదారుచెక్క, పంచలవణములు, యవక్షారము, కుందురుష్క మను గంధద్రవ్యము, పాషాణభేది, కంపిల్లకము, పల్లేరువిత్తులు, నక్కదోసవిత్తులు, దోస విత్తులు, చిత్రమూలము, ఇంగువ, జటామాంసి, ఓమము, ఇవి యన్నియు సమభాగములు, త్రిఫలములు రెం.ఓభాగములు, ఇత్తెరంగున వీనినన్నింటిని గూర్చి చూర్ణముచేసి, యా చూర్ణమును శుక్తమొక్కటి దక్క తక్కిన పులిగంజి మున్నగు పుల్లనిద్రవములలో నెద్దానితోనైనను, మాంసరసముతోనైనను, మద్యముతోనైనను, యూషములతోనైనను కలిపి త్రాగిన అశ్మరిని గుల్మమును భేదించును.

ఇచ్చట అమ్లశబ్దము చేతనే మద్యంబును గ్రహింపబడినను అయ్యది వస్తిశోధ నంబును అశ్మరిని భేదించునదియు నగుటచే ప్రధానమని తెలుపుటకై మరల చెప్పబడి నది. మరియు "అశుక్తైరితి శుక్తవర్జితైః, కాఞ్జికాదిభిః" అని చక్రపాణిదత్తవ్యాఖ్యాను సారముగ "అమ్లైరశుక్తైః" అను పాఠము సమంజసము కాని, "అమ్లైస్సశుక్తైః" అను పాఠము అనార్షము.

శిగ్రుమూలకల్కము.

మూ. బిల్వప్రమాణో ఘృతతైలభృష్టో
యూషః కృతః శిగ్రుకమూలకల్కాత్,
శీతోఽశ్మభిత్ స్యాత్ దధిమణ్డయుక్తః
పేయః ప్రకామం లవణేన యుక్తః. 66
జలేన శోభాఞ్జనమూలకల్కః
శీతో హితశ్చాశ్మరిశర్కరాసు,

వ్యా. మునగవేరును నూరి కల్కముచేసి దానిచే యూషమును సిద్ధముచేసి ఘృతమునైనను తైలమునైనను తిరుగబోతబెట్టి యందు పలమాత్రమును చల్లారినపిదప గ్రహించి పెరుగుమీది తేటతో కలిపి లవణమునుజేర్చి త్రాగినయెడ అశ్మరిని ఛేదించును. మరియు మునగవేరును నూరి కల్కముచేసి చల్లనిజలమున జేర్చి త్రాగినచో అశ్మరిని శర్కరను ఛేదించును.

మూత్రకృచ్ఛ్రములకు యవక్షారోపయోగము.

మూ. సితోఫలా వా సమయావశూకా
కృచ్ఛ్రేషు సర్వేష్వపి భేషజం స్యాత్. 67

వ్యా. శీతాకల్కండను యవక్షారమును సమభాగములుగ గూర్చి జలమున కలిపి త్రాగినను సర్వమూత్రకృచ్ఛ్రములందును చక్కగ పనిచేయును.

అశ్మరీభేదనోపాయము.

మూ. పీత్వాథ మద్యం విగదం రథేన
హయేన వా శీఘ్రజవేన యాయాత్,
తైశ్శర్కరా ప్రచ్యవతేఽశ్మరీ తు
శామ్యేన్న చేత్ శల్యవిదుద్ధరేత్తామ్. 68

వ్యా. రోగమును కల్గించక శుభ్రమైనదిగనుండు మద్యమును యుక్తియుక్తముగ త్రాగి రథముపైనైనను, మిక్కిలి వేగముగ పరువిడు గుఱ్ఱముపైనైనను, ఎక్కి శీఘ్రముగ నతివేగముతో సవారిచేసినయెడ శరీరము కదలి మూత్రనాళమున కడ్డుపడియుండు శర్కర జారి యూడిపడును. అశ్మరియు శమించును. పైచెప్పిన చికిత్సావిధానముచేత నశ్మరి బైటవెడలి శమించకున్నచో శల్యశాస్త్రవిధానమును చక్కగ నెరింగినవైద్యవరుడు దానిని విడదీయవలెను.

శుక్రజమూత్రకృచ్ఛ్రచికిత్స.

మూ. రేతోఽభిఘాతప్రభవే తు కృచ్ఛ్రే
సమీక్ష్య దోషం ప్రతికర్మ కుర్యాత్,
కార్పాసమూలం వృషకాశ్మభేదా
బలా స్థిరాదీని గవేధుకా చ. 69
వృశ్చీర ఐన్ద్రీ చ పునర్నవా చ
శతావరీ మధ్వసనాఖ్యపర్ణ్యౌ,

తత్క్వాథసిద్ధః పవనే రసస్స్యాత్;
పిత్తేఽధికే క్షీరమథాపి సర్పిః. 70
కఫే చ యూషాధికమన్నపానం;
సంసర్గజే సర్వహితః క్రమస్స్యాత్,

వ్యా. శుక్రముయొక్క అభిఘాతమువలన కల్గిన యశ్మరియందు వాతాదిదోష సంబంధమును చక్కగ గమనించి ఆయాదోషానుసారముగ నీక్రింద చెప్పబడువిధముగ చికిత్స చేయవలెను.

అందు వాతమధికముగ నున్నచో పత్తివేళ్లు, అడ్డసరము, పాషాణభేది, చిట్టాముట్టి, స్థిరాది(హ్రస్వ)పంచమూలములు, అడవిగోధుమలు, తెల్లగలిజేరు, ఏటిపుచ్చవేళ్లు, ఎఱ్ఱగలిజేరు, పిల్లిపీచర, మధుపర్ణి (తిప్పతీగె), అసనపర్ణీ (తెల్లదింటెన), వీనిని సమభాగములుగ పరిభాషానుసారముగ క్వాథముచేసి యాకషాయముతో సిద్ధముచేయబడిన మాంసరసము నుపయోగించునది. శేతోనిరోధముచే కల్గిన పైత్తికమూత్రకృచ్ఛ్రమున పైజెప్పిన ద్రవ్యముల చేర్చి చేయబడిన కషాయముతో క్షీరమునైనను, ఘృతమునైనను, సిద్ధముచేసి యుపయోగించునది. కఫం బధికమైనచో పైజెప్పిన క్వాథముతో కూడిన యూషముల నైనను, యన్నపానములనైనను నుపయోగింపనగును. రెండేసి దోషములు సంసర్గము కల్గియున్నయెడ పైని వాతాదిదోషములకు వేరువేరుగ జెప్పబడినవానిని మిళితముగ జేసి దోషసంసర్గానుసారముగ చికిత్స చేయనగును.

శుక్రజమూత్రకృచ్ఛ్రమున సురాద్యుపయోగము.

మూ. ఏవం న చేచ్ఛామ్యతి తస్య యుఞ్జ్యా
త్సురాం పురాణాం మధుకాసవం వా. 71
విహఙ్గమాంసాని చ బృంహణాని
వస్తీంశ్చ శుక్రాశయశోధనార్థం,
శుద్ధస్య తృప్తస్య చ వృష్యయోగాః
ప్రియానుకూలాః ప్రమదా విధేయాః. 72

వ్యా. పైజెప్పిన చికిత్సచేత శుక్రజమూత్రకృచ్ఛ్రము శమింపకున్నయెడ ప్రాతదియగు సురయను మద్యమునైనను, మధ్వాసవమునైనను నుపయోగింపదగును. మరియు పక్షులయొక్క మాంసమును, బృంహణమునకును, శుక్రాశయము పరిశుద్ధమగుటకై వస్తులను ప్రయోగించవలయును. శుక్రాశయము శుద్ధమై వృష్యములగు యోగములచే తృప్తి

నొందిన పిదప మిక్కిలి ప్రీతికలవారును అనుకూలురును నగుయౌవనవతులతో సంబంధము కల్గించవలయును.

రక్తజమూత్రకృచ్ఛ్రమునకు చికిత్స.

మూ. రక్తోద్భవే తూత్పలనాలతాలకాసేక్షువాలేక్షుకశేరుకాణి,
పిబేత్సితాక్షౌద్రయుతాని ఖాదేదిక్షుం విదారీం త్రపుసాని చైవ.

వ్యా. రక్తముచే కల్గినమూత్రకృచ్ఛ్రమునందు నల్లకలువలకాడలు, తాటిచెట్టులోని లేతమోవు, తెల్లచెరుకు, పాలేక్షు (చెరకులోనిభేదము), నమ్మదుంపలు వీనిరసమున చక్కెర తేనెను కలిపి త్రాగవలయును. లేక చెరకును, నేలగుమ్మడిగడ్డను, దోసకాయలును, నమలి తినవలయును. లేక వీనిరసమునైనను త్రాగవలయును.

రక్తజమూత్రకృచ్ఛ్రమున శ్వదంష్ట్రాదిఘృతము.

మూ. ఘృతం శ్వదంష్ట్రాస్వరసేన సిద్ధం క్షీరేణ చైవాష్టగుణేన పేయం,
స్థిరాదికానాం కతకాదికానాం ఏకైకశో వా విధినైవ తేన. 74

వ్యా. ఏనుగుపల్లేరు స్వరసమును ఘృతమునకు సమముగ జేర్చి ఆవుపాలను ఘృతమునకు ఎనిమిదిభాగములును, చేర్చి పక్వముచేయబడిన ఘృతమును త్రాగవలయును. లేక స్థిరాదిహ్రస్వపంచమూలములయొక్క స్వరసమును, మధురస్కంధమున చెప్పబడిన కతకాది (చిల్లగింజలు మొదలగు) గణద్రవ్యముల స్వరసమును, పైజెప్పినరీతిగ ఘృతమున కలిపి పక్వముచేయబడిన ఘృతము నుపయోగింపదగును. ఈరెండుగణములలో వేరువేరుగ నైనను, చేర్చి పక్వము చేసియైన నుపయోగింపదగును.

రక్తజమూత్రకృచ్ఛ్రమున వస్తిప్రయోగము.

మూ. క్షీరేణ వస్తిర్మధురౌషధైస్స్యా
త్తైలేన వా స్వాదుఫలోత్థితేన,
యన్మూత్రకృచ్ఛ్రే విహితస్తు పైత్తే
కార్యస్తు తచ్ఛోణితమూత్రకృచ్ఛ్రే. 75

వ్యా. మధురములగు నౌషధగణద్రవ్యముల చేర్చబడిన క్షీరముచేనైనను, అతిమధురము, అకోడు, మున్నగు మధురఫలములను జేర్చి సిద్ధముచేయబడిన తైలముచేనైనను, వస్తికర్మ చేయవలయును. మరియు పిత్తముచే కల్గిన మూత్రకృచ్ఛ్రమునకు జెప్పిన చికిత్సావిధాన మంతయు రక్తజమూత్రకృచ్ఛ్రమునందును చేయదగును.

మూత్రకృచ్ఛ్రమునందు వర్జ్యములు.

మూ. వ్యాయామసన్ధారణశుష్కరూక్ష
పిష్టాన్నవాతార్కకరవ్యవాయాన్,
ఖర్జూరశాలూరకపిత్థజమ్బూ
బిసం కషాయం నరసం భజేత. 76

వ్యా. వ్యాయామము, మలమూత్రవాతాదివేగముల నిరోధించుట, యెండిరూక్షములయిన భక్ష్యములను పిండివంటకములను తినుట, గాలిని, యెండను సేవించుట, స్త్రీసంభోగము చేయుట, ఖర్జూరపుకాయలను, తామర మొదలగువాని దుంపలను, వెలగకాయలను, నేరేడుపండ్లను, తామరకాడలను, వగరురసమును, వీనినన్నిటిని మూత్రకృచ్ఛ్రము, అశ్మరి మొదలగు రోగములు కలవారు త్యజించవలయును.

(ఇత్తెరంగున వస్తిమర్మము నాశ్రయించిన ఉదావర్త-మూత్రకృచ్ఛ్ర చికిత్సితములు విస్తరముగ జెప్పబడినవి).

హృదయమర్మాశ్రితరోగనిదానము, అందు హృద్రోగ కారణములు.

మూ. వ్యాయామతీక్ష్ణాతివిరేకవస్తి
చిన్తాభయత్రాసగదాతిచారాః,
ఛర్ద్యామసన్ధారణకర్శనాని
హృద్రోగకర్తౄణి తథాఽభిఘాతః. 77

వ్యా. వ్యాయామము నధికముగ జేయుట, తీక్ష్ణగుణము కల ద్రవ్యముల సేవించుట, అధికముగ విరేచనములగుట, వస్తికర్మము నధికముగ జేసికొనుట, అధికముగ చింతించుట, భయము, మనసు కుద్వేగము కల్గుట, జ్వరాదిరోగములయందు వ్యత్యస్తముగ చికిత్స జేసికొనుట, వాంతులగుట, అజీర్ణము, మలమూత్రాది వేగముల నిరోధించుట, వ్యాధులు మున్నగు కారణములచే శరీరము కృశించుట, ఇవియన్నియు హృద్రోగము జనించుటకు కారణములు. (హృద్రోగములు వాత-పిత్త-కఫ-సన్నిపాత-క్రిమి కారణములచే జనించుటంజేసి యైదువిధములనుండునని అష్టోదరీయాధ్యాయమున 'పఞ్చశిరోరోగాః... వాత-పిత్త-కఫ-సన్నిపాత-క్రిమిజాఇతి, పఞ్చహృద్రోగాః, ఇతి శిరోరోగైర్వ్యాఖ్యాతాః' (సూ. అ. ౧౯ సూ. ౨౧) అని నిర్దేశింపబడినది. కియన్తశ్శిరసీయాధ్యాయమున 'శోకోపవాసవ్యాయామ' (సూ. అ. ౧౭ సూ. 30) అని యుపక్రమించి యీయైదిటికిని నిదానలక్షణాదులును వేరువేరుగ చెప్పబడినవి. ఐనను ఇచ్చట చికిత్సాప్రస్తావవశమునంజేసి వాని నిదానాదులు సంగ్రహముగ నిర్దేశింపబడినదని యెరుంగునది).

హృద్రోగసామాన్యలక్షణములు, లేక ఉపద్రవములు.

మూ. వైవర్ణ్యమూర్ఛాజ్వరకాసహిక్కా-
శ్వాసాస్యవైరస్యతృషాప్రమోహాః,
ఛర్దిః కఫోత్క్లేశరుజోఽరుచిశ్చ
హృద్రోగజాః స్యుః వివిధాస్తథాన్యే. 78

వ్యా. శరీరమున వర్ణము మారుట, మూర్ఛ, జ్వరము, దగ్గు, హిక్కా-శ్వాసములు, నోట రుచి తెలియకుండుట, దప్పి, మైకము, వాంతి, నోట కఫము వెడలుట, నొప్పి మున్నగుబాధలు కల్గుట, అరోచకము, ఇవి మున్నగు పలుదెరంగులైన రోగములు హృద్రోగమువలన కల్గును.

ఇచ్చట "హృద్రోగజాః" అని చెప్పుటవలన నీరోగములు హృద్రోగము జనించినపిదప దానఁగల్గు నుపద్రవము లని తెలిసెడి. లేక "హృద్రోగేణ సమం జాయన్త ఇతి హృద్రోగజాః" అని విగ్రహము వివక్షించి హృద్రోగము సంభవించునపుడే కూడ పుట్టునవి యని యర్థముచేయునెడ హృద్రోగమునకు సామాన్యలక్షణములు వైవర్ణ్యాదులని చెప్పఁదగును.

వాతికాదిహృద్రోగముల వేరువేరులక్షణములు.

మూ. హృచ్ఛూన్యభావద్రవశోషభేద
స్తమ్భాస్సమోహాః పవనాద్విశేషః;
పిత్తాత్తమోదూయనదాహమోహాః
సన్త్రాసతాపజ్వరపీతభావాః. 79
స్తబ్ధం గురు స్యాత్ స్తిమితం చ మర్మ
కఫాత్ ప్రసేకజ్వరకాసతన్ద్రాః,
విద్యాత్ త్రిదోషం త్వపి సర్వలిఙ్గం
తీవ్రార్తితోదం క్రిమిజం సకణ్డూమ్. 80

వ్యా. వాతజహృద్రోగమున హృదయమున నేదియు దోచక శూన్యముగ నుండును. ద్రవము శోషించును. పగులదీయునట్లు బాధ కల్గును. హృదయము స్తంభించి యుండును, మూర్ఛ గ్రమ్మును, పిత్తమున జనించిన హృద్రోగమున మైకము గ్రమ్మును, కంపము కల్గును, మంట పుట్టును, మూర్ఛ గ్రమ్మును, భయము పుట్టును, తాపంబును

జ్వరంబును కల్గును, శరీరము పచ్చబడును, కఫమున గల్గిన హృద్రోగమున హృదయము స్తంభించును, బరువుగ నుండును, తడపబడినట్లు జడముగ నుండును, నోట జొల్లు కారును, జ్వరంబును కాసంబును కునికిపాటును కల్గును, సన్నిపాతహృద్రోగమున త్రిదోషములకును వేరువేర జెప్పినలక్షణములు మిశ్రములుగ నుండును. క్రిమిజహృద్రోగమున మిగుల తీవ్రమైన నొప్పియు పోటును కల్గి, గులగులయని జిల గల్గియుండును.

హృద్రోగచికిత్స.

మూ. తైలం ససౌవీరకమస్తు తక్రం
వాతే ప్రదేయం లవణం సుఖోష్ణం,
మూత్రాంబుసిద్ధం లవణైశ్చ తైలం
ఆనాహగుల్మార్తిహృదామయఘ్నమ్. 81

వ్యా. సౌవీరకమను కాంజికము, పెరుగుమీఁది తేట, మజ్జిగ, నువ్వులనూనె, వీనిని సమభాగములుగ గూర్చి సైంధవలవణమును జేర్చి పక్వము జేసి వాతికహృద్రోగమున త్రాగించవలెను. మరియు తైలమునకు సమభాగముగ జలమును, సమభాగము గోమూత్రంబును లవణముల ఒకటిగ గూర్చి పక్వముచేసి త్రాగినచో ఆనాహంబును గుల్మంబును హృద్రోగంబును శమించును.

వాతికహృద్రోగహరపునర్నవాదితైలము.

మూ. పునర్నవాం దారు సపఞ్చమూలం
రాస్నాం యవాన్ బిల్వకులుత్థకోలం,
పక్త్వా జలే తేన విపాచ్య తైలం
అభ్యఙ్గపానేఽనిలహృద్గదఘ్నమ్. 82

వ్యా. గలిజేరు, దేవదారు, పంచమూలములు, సన్నరాష్ట్రము, యవలు, మారేడు, ఉలవలు, రేగు, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నాలుగింత జలమున వైచి నాల్గవపాలు మిగులునట్లు కషాయము గాచి, దానికి నాల్గవపాలు తైలమును కలిపి విధ్యుక్తప్రకారము పక్వముజేసి, యాతైలమును అభ్యంగనమునకును పానమునకును ఉపయోగించినయెడ వాతముచే గల్గిన హృద్రోగమును హరించును.

వాతికగుల్మాదిహరహరీతక్యాదిఘృతము.

మూ. హరీతకీనాగరపుష్కరాహ్వైః
వయఃకయస్థా లవణైశ్చ కల్కైః,

సహింగుభిః సాధితమగ్ర్యసర్పిః
గుల్మే సహృత్పార్శ్వగదేఽనిలోత్థే. 83

వ్యా. కరకకాయలు, శుంఠి, పుష్కరమూలము, వయఃస్థ (తిప్పతీగె), కాయస్థ ఉసిరికకాయలు, పంచలవణములు, ఇంగువ, వీనిని కల్కము జేసి ఘృతపాకవిధిప్రకారము సిద్ధముచేయబడిన ఘృతము వాతముచే గల్గిన గుల్మమునందును హృద్రోగమునందును పార్శ్వశూలమునందు నుపయోగింపందగును.

ఇచ్చట తిప్పతీగెస్వరసమును ఉసిరికకాయలస్వరసమును ప్రత్యేకము ఘృతమునకు సమభాగములుగ గూర్చి, తక్కిన హరీతక్యాదిద్రవ్యములకల్కమును ఘృతమునకు నాల్గవవంతు కలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వము చేయనగును. ఇది చక్రపాణిదత్త వ్యాఖ్యానుగృహీతకల్పనము. మరియు "వయః కయస్థా" అనుచోట వయఃస్థా, కయస్థా (కాయస్థ), అని సమన్వయము చేయునది. 'కాయస్థా' అనుటకు బదులు ఛందోభంగ భయముచే 'కయస్థ' యని హ్రస్వోచ్చారణము ఆర్షము.

మూ. సపుష్కరాహ్వం ఫలపూరమూలం
మహౌషధం శట్యభయా చ కల్కాః,
క్షారామ్బుసర్పిః లవణైర్విమిశ్రాః
స్యుర్వాతహృద్రోగవికర్తికాఘ్నాః. 84

వ్యా. పుష్కరమూలము, మాదీఫలవృక్షముయొక్క వేళ్లు, శుంఠి, కచోరములు, కరకకాయలబెరడు, వీనిని కల్కముచేసి యీకల్కమును క్షారోదకమును ఘృతమును లవణమును ఒకటిగ కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యుపయోగించినచో వాతమున గల్గిన హృద్రోగంబును, హృదయమున కత్తిరించిన విధముగ గల్గు బాధయు నివర్తించును.

వాతికహృద్రోగమునకు పౌష్కరమూలాది క్వాథపానము.

మూ. క్వాథః కృతః పౌష్కరమాతులుఙ్గ
పలాశభూతీకశటీసురాహ్వైః,
సనాగరాఽజాజివచాయవానీ
క్షారస్సుఖోష్ణో లవణాశ్చ పేయః. 85

వ్యా. పుష్కరమూలము, మాదీఫలపువేళ్లు, మోదుగచెక్క, కామంచిపూరి, కచోరములు, దేవదారుచెక్క, వీనిని సమభాగములుగ గూర్చి క్వాథముచేసి అందు

శుంఠి, జీలకర, వస, ఓమము, యవక్షారము, పంచలవణములను వీనిని కల్కముచేసి కలిపి సుఖోష్ణముగ నున్నపుడు త్రాగిన వాతికహృద్రోగము శమించును.

హృదయశూలాదులకు పథ్యాదికల్కపానము.

మూ. పథ్యాశటీపౌష్కరపఞ్చకోలాత్
సమాతులుఙ్గాత్ యమకేన కల్కః,
గుడప్రసన్నాలవణైశ్చ భృష్టో
హృత్పార్శ్వపృష్ఠోదరయోనిశూలే 86

వ్యా. కరకకాయలబెరడు, కచోరములు, పుష్కరమూలము, పంచకోలములు (పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి), మాదీఫలములు, వీనిని సమభాగములుగ గూర్చి యమకస్నేహముతో (నెయ్యి నూనె సమములుగ గూడినస్నేహముతో) వేయించి నూరి కల్కముచేసి, మద్యముపై తేటలో కలిపి, అందు బెల్లమును లవణమును కలిపి త్రాగినయెడ హృదయమునందును పార్శ్వములయందును వీపునందును ఉదరమునందును యోనియందును కల్గిన శూల నివర్తించును. (ఇచ్చట "పిప్పలీపిప్పలీమూలం చవ్యచిత్రకనాగరమ్, పఞ్చకోలమిదం ప్రాహుః" అనుపారిభాషికపంచకోలముల నెరుంగునది.)

త్ర్యూషణాదిఘృతము.

మూ. స్యాత్త్ర్యూషణం ద్వే త్రిఫలే సపాఠే
నిదిగ్ధికా గోక్షురకా బలే ద్వే,
ఋద్ధిస్త్రుటిస్తామలకీ స్వగుప్తా
మేదే మధూకం మధుకం స్థిరా చ. 87
శతావరీ జీవకపృశ్నిపర్ణ్యౌ
ద్రవ్యైరిమైరక్షసమైః సుపిష్టైః,
ప్రస్థం ఘృతస్యేహ పచేద్విధిజ్ఞః
ప్రస్థేన దధ్నా త్వథ మాహిషేణ. 88
మాత్రాం పలం చార్ధపలం పిచుం వా
ప్రయోజయేన్మాక్షికసమ్ప్రయుక్తాం,
శ్వాసే సకాసే త్వథ పాణ్డురోగే
హలీమకే హృద్గ్రహణీప్రదోషే. 89

వ్యా. త్రికటుకములు, త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), స్వాదుత్రిపలములు (ద్రాక్షపండు, ఖర్జూరపుపండు, గుమ్మడిపండు), చిరుబొద్ది, వాకుడు, పల్లేరు, చిట్టాముట్టి, పేరాముట్టి, బుద్ధి పిన్నయేలకులు, నేలయుసిరిక, దూలగొండి, మేద, మహామేద, ఇప్ప, అతిమధురము, కోలపొన్న, పిల్లిపీచర, జీవకము, ముయ్యాకుపొన్న, వీనిని ప్రత్యేకము కర్షప్రమాణమువంతున గూర్చి మెత్తగ నూరి కల్కముచేసి, ఒకప్రస్థపరిమితమైన ఘృతమున జేర్చి, ప్రస్థపరిమితమైన యెనుపపెరుగును కూడ కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది.

ఈఘృతమును ఒకపలము, అరపలము, లేక అక్ష (కాలుపలము) పరిమాణముగ గ్రహించి, అందు తేనెను కలిపి ప్రతిదినంబును సేవించవలెను. ఇయ్యది శ్వాసకాసములయందును, పాండురోగమునందును, హాలీమకమునందును, హృద్రోగమునందును, గ్రహణిరోగమునందును విశేషముగ నుపయోగింపందగును.

(ఇచ్చట 'ద్వే త్రిఫలే' అనుచోట రెండవ త్రిఫలములు మధురత్రిఫలములని యెరుంగునది. ('ద్రాక్షాఖర్జూరకాశ్మర్యఫలానీతి ఫలత్రయం' అని పరిభాష) ఇంతదనుక వాతికహృద్రోగచికిత్స.

పైత్తికహృద్రోగచికిత్స.

మూ. శీతాః ప్రదేహాః పరిషేచనాని
తథా విరేకో హృది పిత్తదుష్టే,
ద్రాక్షా సితాక్షౌద్రపరూషకైః స్యాత్
శుద్ధే తు పిత్తాపహమన్నపానమ్. 90

వ్యా. పిత్తజహృద్రోగమునందు శీతప్రధానములుగ నుండు ద్రవ్యములచే ప్రలేపములను పరిషేకములను చేయదగును. విరేచనౌషధములయందు ద్రాక్షపండును చక్కెరను తేనెను ఈతపండ్లను కలిపి మృదువిరేచనము చేయవలెను. విరేచనములచే కోష్ఠము శుద్ధమైన పిదప పిత్తహరంబులగు నన్నపానముల సేవింపనగును.

పిత్తజహృద్రోగమున కల్కాదులు.

మూ. యష్ట్యాహ్వకాతిక్తకరోహిణీభ్యాం
కల్కం పిబేచ్చాపి సితాజలేన,
(పిష్ట్వా పిబేచ్చాపి సితాజలేన
యష్ట్యాహ్వయం తిక్తకరోహిణీం చ)

క్షతే చ సర్పీంషి హితాని, సర్పి
ర్గుడాశ్చ యే తాః ప్రసమీక్ష్య సమ్యక్. 91
దద్యాద్భిషక్ ధన్వరసాంశ్చ గవ్య
క్షీరాశినాం పిత్తహృదామయేషు,
తైరేవ సర్వైః ప్రశమం ప్రయాన్తి
పిత్తామయాః శోణితసంశ్రయా యే. 92

వ్యా. అతిమధురము, కటుకరోహిణి, ఈరెండిటిని జలముతో నూరి కల్కముజేసి చక్కెర కలిపి పిత్తజహృద్రోగమున త్రాగవలెను. మరియు క్షతక్షీణరోగమునకు జెప్పిన ఘృతంబులును, సర్పిర్గుడంబులును, రోగియొక్క బలకాలాదుల జక్కగ గమనించి యుపయోగింపందగును. మరియు జాంగలమాంసరసములను పిత్తజహృద్రోగము కల వారు త్రాగి పాలతో నన్నమును భుజింపవలెను. అట్టి చికిత్సలచే పిత్తము కల్గినరోగంబులును రక్తముచే కల్గినరోగంబులును శమించును.

ద్రాక్షాదిఘృతము.

మూ. ద్రాక్షాబలాశ్రేయసి శర్కరాభిః
ఖర్జూరవీరర్షభకోత్పలైశ్చ,
కాకోళిమేదాయుగజీవకైశ్చ
క్షీరేణ సిద్ధం మహిషీఘృతం స్యాత్. 93

వ్యా. ద్రాక్షపండ్లు, చిట్టాముట్టి, సన్నరాష్ట్రము, చక్కెర, ఖర్జూరపుపండు, మనుబాల, ఋషభకము, నల్లకలువలు, కాకోళి, మేద, మహామేద, జీవకము, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి కల్కము చేసి బఱ్ఱెనేతితో కలిపి ఆవుపాలను కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయబడినఘృతమును పిత్తమున కల్గిన హృద్రోగమున సేవించునది.

పిత్తజహృద్రోగమున కశేరుకాదిఘృతయోగము.

మూ. కశేరుకాశైవలశృఙ్గబేర
ప్రపౌణ్డరీకం మధుకం బిసస్య,
గ్రన్థిశ్చ సర్పిః పయసా పచేత్తైః
క్షౌద్రాన్వితం పిత్తహృదామయఘ్నమ్. 94

వ్యా. నమ్మదుంప, పాచితీగెలు, అల్లము, ప్రపౌండరీకమను గ్రథ్యము, అతి మధురము, తామరగడ్డ, వీనిని సమభాగములుగ కల్కముచేసి కల్కమునకు నాల్గింత ఘృతమును చేర్చి, ఘృతమునకు సమభాగము ఆవుపాలు కలిపి విధ్యుక్తముగ పక్వము చేయబడిన ఘృతమున నాల్గవవంతు తేనె కలిపి సేవించిన పిత్తజహృద్రోగము శమించును.

—— హ్రస్వపంచమూలాదిసిద్ధఘృతము. ——

మూ. స్థిరాదికల్కైః పయసా చ సిద్ధం ద్రాక్షారసేనేక్షురసేన వాపి,
సర్పిర్హితం స్వాదుఫలేక్షుజాశ్చ రసాస్సశీతాః హృది పిత్తదుష్టే.

వ్యా. ఘృతమునందు స్థిరాది (హ్రస్వ) పంచమూలకల్కము కలిపి యందు ఆవుపాలనైనను, ద్రాక్షపండ్లరసమునైనను, చెరకురసమునైనను ఘృతమునకు సమముగ గూర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి పిత్తజహృద్రోగమున సేవింపదగును. మరియు ద్రాక్షపండు మున్నగు మధురరసముకల పండ్లయొక్క స్వరసమునైనను, చెరకు రసమునైనను పిత్తాజహృద్రోగములయందు త్రాగనగును. (ఇది పిత్తజహృద్రోగచికిత్స).

—— కఫజహృద్రోగచికిత్సాక్రమము. ——

మూ. స్విన్నస్య వాన్తస్య విలఙ్ఘితస్య క్రియా కఫఘ్నీ కఫమర్మరోగే,

వ్యా. కఫముచే జనించిన హృద్రోగమున తొలుత స్వేదవిధిని వమనమును చేయించి, లంఘనముచేసి పిదప కఫహరమగు చికిత్సావిధానము చేయదగును.

—— కఫజహృద్రోగమునం దన్న పానములు. ——

మూ. కౌలుత్థధాన్యైశ్చ రసైర్యవాన్నం
పానాని తీక్ష్ణాని చ శజ్కరాణి (సశర్కరాణి.) 96

వ్యా. ఉలవలకట్టుతో దనియాలను చేర్చి పక్వముచేసి దానితో యవాన్నమును భుజింపవలెను. తీక్ష్ణద్రవ్యములతో గూడిన పానములును కఫజహృద్రోగమున సుఖకరములగును.

—— కఫజహృద్రోగమున చూర్ణయోగములు. ——

మూ. మూత్రే శృతాః కట్ఫలశృఙ్గిబేర
పీతద్రుపథ్యాతివిషాః ప్రదేయాః,
కృష్ణాశటీపుష్కరమూలరాస్నా
వచాభయానాగరచూర్ణకం చ. 97

వ్యా. కాయఫలము, శుంఠి, మ్రానిపసుపు, కరకకాయబెరడు, అతివస, వీనిని సమభాగములు గూర్చి గోమూత్రమున నుడుకబెట్టి యెండించి చూర్ణముచేసి యుపయోగించదగును. మరియు పిప్పళ్లు, కచోరములు, పుష్కరమూలము, సన్నరాష్ట్రము, వస, కరకకాయబెరడు, శుంఠి వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి కఫజహృద్రోగమున నుపయోగించునది.

కఫజహృద్రోగహరలేహము.

మూ. ఉదుమ్బరాశ్వత్థవటార్జునాఖ్యే
పాలాశరోహీతకఖాదిరే చ,
క్వాథే త్రివృత్త్ర్యూషణచూర్ణసిద్ధో
లేహః కఫఘ్నోఽశిశిరామ్బుయుక్తః. 98

వ్యా. అత్తి, రావి, మఱ్ఱి, మద్ది, మోదుగ, ములుమోదుగ, చండ్ర వీనిచెక్కలను సమభాగములుగ గూర్చి పరిభాషానుసారముగ నాల్గవపాలు మిగులునట్లు కషాయము కాచి, అందు తెగడను, త్రికటుకములును చూర్ణముచేసి లేహపాకవిధిప్రకారము లేహముచేసి అగ్నిబలానుసారముగ వేడినీళ్లను అనుపానముగ జేసి సేవించినయెడ కఫముచే జనించిన హృద్రోగము శమించును.

ఇచ్చట''ద్రవం చతుర్గుణం దద్యాత్''అనుపరిభాష ననుసరించి తెగడ మున్నగు చూర్ణమునకు నాల్గింతలు ఉదుమ్బరాది సిద్ధక్వాథమును చేర్చి చూర్ణమునకు రెట్టింత బెల్లమునైనను, చక్కెరనైనను చేర్చి లేహపాకము చేయదగును.

కఫజహృద్రోగమున శిలాజతుమున్నగురసాయనయోగములు.

మూ. శిలాహ్వయం వా భిషగప్రమత్తః
ప్రయోజయేత్కల్పవిధానదృ(ది)ష్టం,
ప్రాశం తథాఽగస్త్యమతాపి లేహం
(ప్రాశ్యా తథాఽగస్త్య హరీతకీ చ)
రసాయనం బ్రాహ్మ మథామలక్యా. 99

వ్యా. మరియు కఫజహృద్రోగమునందు శిలాజతువును, కరప్రచతీయరసాయన పాదమున చెప్పబడిన కల్పమున చెప్పబడిన కల్పము ననుసరించి విధ్యుక్తప్రకారము

సేవింపదగును. మరియు రసాయనప్రకరణమున చెప్పబడిన చ్యవనప్రాశమును, అగస్త్య ప్రోక్తఅగస్త్యహరీతకీలేహమును కరప్రచతీయరసాయనమున చెప్పబడిన ఆమలకరసాయనమును బ్రాహ్మీరసాయనమును విధ్యుక్తప్రకారము సేవింపదగును. (ఇది కఫజహృద్రోగచికిత్స.)

సాన్నిపాతికహృద్రోగచికిత్సావిధి.

మూ. త్రిదోషజే లఙ్ఘనమాదితః స్యాత్
అన్నం చ సర్వేషు హితం విధేయం,
హీనాతిమధ్యత్వమవేక్ష్య చైవ
కార్యం త్రయాణామపి కర్మ శస్తమ్. 100

వ్యా. త్రిదోషప్రకోపమున కల్గిన హృద్రోగమునందు తొలుత లంఘనము చేయదగును. త్రిదోషములకును హితముగ చెప్పబడిన అన్నపానవిధి ననుసరించి మిశ్రముగ చేయనగును. అందును వాతాదిదోషముల మూటిలో హీనాధిక-మధ్యరూపమయిన తారతమ్యమును చక్కగ గమనించి ఆయాదోషానుసారముగ నాహారాదివిధుల గల్పింపదగును.

ఇచ్చట త్రిదోషప్రకోపమునందు రోగమునకు ప్రధానాశ్రయమయిన హృదయము కఫమునకు స్థానమగుటంజేసి అట్టి కఫమును జయించుటకై తొలుత లంఘనము విధింపబడినది. పిమ్మట వాతాదిదోషములతారతమ్యము ననుసరించి ఆయాదోషములకు వేరువేరు జెప్పబడిన యాహారౌషధముల గల్పింపవలయునని ముఖ్యభావము.

సన్నిపాతహృద్రోగమున దోషాధిక్యమునుబట్టి చికిత్స.

మూ. భుక్తేఽధికం, జీర్యతి శూలమల్పం
జీర్ణే స్థితం చేత్సురదారుకుష్ఠం,
సతిల్వకం ద్వే లవణే విడఙ్గ
ముష్ణామ్బునా సాతివిషం పిబేత్సః. 101

వ్యా. సాన్నిపాతిక హృద్రోగమునందు భుజించినవెంటనే శూలమధికమై జీర్ణమగునపుడు స్వల్పముగనుండి జీర్ణమైనపిదప శమించియున్నయెడ నయ్యది కఫాధిక హృద్రోగమని యెరుంగునది. అట్టియెడ దేవదారుచెక్క, చెంగల్వకోష్టు, లొద్దుగుచెక్క, సౌవర్చలవణము సైంధవలవణము అను లవణద్వయము, వాయువిడంగములు, అతివస,

వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి వేడినీళ్ల నను పానముగ జేసికొని త్రాగ వలయును.

హృద్రోగమున దోషాధిక్యమునుబట్టి విరేచనవిధి.

మూ. జీర్ణేఽధికే స్నేహవిరేచనం స్యా
త్ఫలైర్విరేచ్యో యది జీర్యతి స్యాత్,
త్రిష్వేవ కాలేష్వధికే తు శూలే
తీక్ష్ణం హితం మూలవిరేచనం స్యాత్. 102

వ్యా. భుజింపబడిన యాహారము జీర్ణమయినవెంటనే హృదయమున శూలమధికముగ నయినయెడ నయ్యది వాతాధిక హృద్రోగమని యెరుంగునది. అట్టియెడ ఆముదము మున్నగు స్నేహద్రవ్యములచే విరేచనము చేయించుట మంచిది. మరియు ఆహారము జీర్ణమగునప్పుడు శూలమధికమైనయెడ నయ్యది పిత్తాధికమని యెరుంగునది. అట్టియెడ ద్రాక్షపండ్లు మొదలగు ఫలములచే మృదువిరేచనము నుపయోగించునది. భుజింపబడిన యాహారము జీర్ణమగు సమయమునందును, జీర్ణముకాకముందును, జీర్ణమయిన పిమ్మటను కూడ హృదయమున శూలము ఏకరీతిగ బాధించుచున్నయెడ నయ్యది సమముగ ప్రకోపమునొందిన త్రిదోషముచే కల్గినదని తెలియందగును. అట్టియెడ తెగడవేళ్లు మున్నగు తీక్ష్ణద్రవ్యములచే విరేచనము చేయించుట మిగుల హితకరము.

హృద్రోగమున శోధనావశ్యకత.

మూ, ప్రాయోఽనిలో రుద్ధగతిః ప్రకుప్య
త్యామాశయే శోధనమేవ తస్మాత్,
కార్యం తథా లఙ్ఘనపాచనం చ.

వ్యా. హృద్రోగము లన్నిటియందును వాతము నడ్డగింపబడినదియై ప్రకోపము నొంది ఆమాశయమున చేరియుండును. కావున త్రిదోషప్రకోపమునజనించిన హృద్రోగములయందు ఆమాశయమునందు వాతమును జయించుటకై తొలుత విరేచనమును చేయించవలయును. పిమ్మట లంఘనపాచనముల చేయనగును. (వాతహరచికిత్సలలో వస్తికర్మ విధానము చెప్పబడినను ఆమాశయమును శుద్ధముగ జేయుటకై ఇచ్చట విరేచనము విధింపబడినదని యెరుంగునది.

క్రిమిజహృద్రోగచికిత్స.

మూ. సర్వం క్రిమిఘ్నం కృమిహృద్గదే చ. 103

(ఇతి హృద్రోగచికిత్స.)

వ్యా. క్రిములచే సంభవించిన హృద్రోగమునందు వ్యాధితరూపీయము క్రిమిహారములుగ జెప్పబడిన చికిత్సలు చేయవలయును. ఇచ్చట విమానస్థానమునందలి వ్యాధితరూపీయాధ్యాయమున "చికిత్సితం తు ఖల్వేషాం" అని యుపక్రమించి చెప్పబడిన క్రిమిచికిత్సావిధానము నెరుంగునది. (ఇంతదనుక హృదయమర్మము నాశ్రయించిన రోగముల చికిత్స చెప్పబడినది.)

శిరోమర్మము నాశ్రయించినరోగములు, వానిచికిత్సలు.

(అధ్యాయప్రారంభమున "మర్మాణి వస్తిం హృదయం శిరశ్చ ప్రధానభూతాని" అని మర్మములలో ప్రధానములుగ నిర్దేశింపబడిన మూటిలో వస్తిహృదయమర్మముల రెంటిని ఆశ్రయించిన రోగములును వానిచికిత్సలును వేరువేరుగ వివరింపబడినవి. పిమ్మట ప్రధానభూతమలయిన శిరోమర్మము నాశ్రయించిన రోగములును వాని చికిత్సలును క్రింద వివరింపబడును. అందు అట్టి మర్మమునాశ్రయించిన రోగములలో పీనసము ప్రధానము. అనేకరోగములకు హేతువైనది. ఈవిషయమునే శాలాక్యతంత్రమున నిట్లుపదేశించిరి:—"భూయిష్ఠం వ్యాధయః సర్వే ప్రతిశ్యాయనిమిత్తజాః, తస్మాద్రోగః ప్రతిశ్యాయః పూర్వమేవోపదిశ్యతే" శిరోరోగము లన్నియు ప్రతిశ్యాయ (పీనస)మును కారణముగ జేసికొని సంభవించును. కావున నియ్యది శిరోరోగముల కన్నిటికిని ప్రధానమని భావము.

మరియు రాజయక్ష్మచికిత్సితమున ప్రతిశ్యాయము విస్తరముగ జెప్పబడినది. అయినను అచ్చట రాజయక్ష్మమునకు పూర్వరూపముగ జెప్పబడెను. ఇచ్చట స్వతంత్రముగ జెప్పబడునని విశేషము నెరుంగునది. పైజెప్పినరీతిగ శిరోరోగము లన్నిటియందును ప్రధానమగుటవలన ప్రతిశ్యాయము తొలుత చెప్పబడును.)

ప్రతిశ్యాయనిదానము.

మూ॥ సంధారణాజీర్ణరజోఽతిభాష్యక్రోధర్తువైషమ్యశిరోఽభితాపైః,
ప్రజాగరాతిస్వపదామ్బుశీతైః అవశ్యయా మైథునబాష్పధూమైః.
సంస్త్యానదోషే శిరసి ప్రవృద్ధో వాయుః ప్రతిశ్యాయముదీరయేత్తు,

వ్యా. మలమూత్రాదివేగముల నిరోధించుట, అజీర్ణకరములగు ఆహారముల భుజించుట, దుమ్ము మొదలగునవి నాసాదిరంధ్రములయందు ప్రవేశించుట, అధికముగ మాటలాడుట, క్రోధము, ఋతుధర్మము వ్యత్యస్తముగ నుండుట, లేక ఋతుచర్యాధ్యాయమున చెప్పబడిన ఆయాఋతుచర్యలను వ్యత్యస్తముగ నాచరించుట, శిరస్సునందభిఘాతముచే తాపము గల్గుట, రాత్రులయందు నిదుర మేల్కాంచి యుండుట,

పగటియం దధికముగ నిదురించుట, చల్లని జలము నుపయోగించుట, మంచులో సంచరించుట, స్త్రీసంభోగము నధికముగ జేయుట, దుఃఖముచే కన్నీళ్లు కార్చుట ఈకారణములచేత శిరస్సునందలి దోషములు మూడును ప్రకోపించి ఘనీభవించును. అందు వాతము మిక్కిలి వృద్ధినొంది ప్రతిశ్యాయమనురోగమును కల్గించును.

పీనససామాన్యలక్షణము తంత్రాంతరమున నిట్లుచెప్పబడినది:—"మస్తులుఙ్గో చితః శ్లేష్మా యదా పిత్తాఽవిదహ్యతే, తదాసృక్పిచ్ఛిలం నాసా బహుసింఘాణకం స్రవేత్. సకణ్డూదాహపాకం చ తంతవిద్యాద్ధిపీనసం." శిరమునందలి మెదడుకు సంబంధించిన శ్లేష్మము పిత్తముచే తపింపబడి రక్తముతో కూడి పిచ్ఛిలమై నాసారంధ్రములనుండి యెడలేక స్రవించుచుండును. అట్టియెడ దురదయు మంటయు గల్గి నాసారంధ్రములు పుండగును. ఇవియే ప్రతిశ్యాయస్వరూపము.

వాతికాదిపీనసముల వేరువేరులక్షణములు.

మూ. ఘ్రాణార్తితోదౌ క్షవథుర్జలాభస్రావోఽనిలాత్స్వరమూర్ధరోగః
నాసాగ్రపాకజ్వరవక్త్రశోషతృష్ణోష్ణపీతస్రవణాని పిత్తాత్,
కాసారుచిస్రావఘనప్రసేకాః కఫాద్గురుః స్రోతసి చాపి కణ్డూః 106
సర్వాణి రూపాణి తు సన్నిపాతాత్స్యుః పీనసే తీవ్రరుజేఽతిదుఃఖే,

వ్యా. వాతముచే గల్గినపీనసమునందు నాసారంధ్రములలో నొప్పియు సూదులు పొడిచినట్లు పోటును గల్గును. తుమ్ములు వెడలును, నీళ్లవలె పలుచనైన ద్రవము ముక్కుల నుండి కారును. కంఠధ్వని మారును, తల నొచ్చును.

పిత్తమున గల్గిన పీనసమునందు ముక్కు కొనన పుండగును. జ్వరమువచ్చును. నోరు తడిలేక యెండును. దప్పి కల్గును. పచ్చనిరంగు కల్గి వేడిగ నుండుద్రవము ముక్కులనుండి స్రవించును.

కఫముచే కల్గిన పీనసమునందు దగ్గు, అరుచియు కల్గును. నాసారంధ్రములనుండి చిక్కనైన ద్రవము స్రవించును. నోట చిక్కనైన జొల్లుకారును. నాసారంధ్రముల యందు తీవ్రమైన దురదకల్గును.

సన్నిపాతమున కల్గిన పీనసమునందు వాతాదులకు వేరువేరుగ జెప్పిన లక్షణము లన్నియుం కల్గును. మిక్కిలి కష్టమును కల్గించు తీవ్రమైనబాధలు కల్గును. (అష్టోదరీయాధ్యాయమున రోగభేదముల నుద్దేశించుతరి "చత్వారః ప్రతిశ్యాయాః వాత-పిత్త-కఫ-సన్నిపాతనిమిత్తజా" అని (సూ. 19 అధ్యాయమున) నిర్దేశించబడిన పీనసభేదముల నాల్గిటికిని ఇచ్చట లక్షణముల చెప్పబడినవి.)

దుష్టప్రతిశ్యాయము దాన గల్గురోగములును.

మూ. సర్వోతివృద్ధోహితభోజనాత్తు దుష్టప్రతిశ్యాయ ఉపేక్షితస్స్యాత్
తతస్తు రోగాః క్షవథుశ్చ నాసాశోషః ప్రతీనాహపరిస్రవౌ చ,
ఘ్రాణస్యపూతిత్వమపీనసశ్చ సపాకశోథార్బుదపూయరక్తాః. 108
అరూంషి శీర్ష శ్రవణాక్షిరోగఖాలిత్యహర్యర్జునలోమభావాః,
తృట్ శ్వాసకాసజ్వరరక్తపిత్తవైస్వర్యశోషాశ్చ తతో భవన్తి.

వ్యా. పైజెప్పిన పీనసరోగములయందు తగిన చికిత్స జేయక యుపేక్షించి అపథ్యములగు నన్నపానాదుల సేవించుటవలన యవి మిక్కిలి దుష్టములగును. దానం జేసి తుమ్ము లధికముగ వెడలును. నాసారంధ్రములు ద్రవము లేక యెండును. నాసారంధ్రములు బిగదీసి బలవంతముగ కొంచెము ద్రవము స్రవించును. నాసారంధ్రములు పుండగును. మరియు శోథము, నాసార్బుదము కల్గును. నాసారంధ్రములనుండి చీమును రక్తమును వెడలును. బొబ్బలు లేచును. శిరోరోగంబులును, కర్ణరోగంబులును, నేత్రరోగంబులును సంభవించును. తలవెంట్రుక లూడి బట్టకట్టును. లేక వెంట్రుకలు పచ్చగనైనను, తెల్లగనైనను, వర్ణము మారియుండును. దప్పియు శ్వాసకాసంబులును, జ్వరంబును, రక్తపిత్తంబును, స్వరభేదంబును, శోషంబును, పైజెప్పిన దుష్టప్రతిశ్యాయము వలన కల్గును. (ఇచ్చట శిరోరోగశబ్దముచేతనే ముఖరోగము కూడ సంగృహీతమని యెరుంగునది.)

దుష్టపీనసలక్షణములు.

మూ. రోథాభిఘాతస్రవశోషపాకైః
ఘ్రాణం యుతం యశ్చ న వేత్తి గన్ధం,
దుర్గన్ధి చాస్యం బహుళః ప్రకోపి
దుష్టప్రతిశ్యాయముదాహరేత్తమ్. 110

వ్యా. పైజెప్పబడిన దుష్టప్రతిశ్యాయమున నాసారంధ్రములు బిగదీసి శ్వాస మడ్డగింపబడును. అట్టి యభిఘాతముతో కూడి ద్రవము స్రవించును. ముక్కులు శోషించి పుండగును. ఘ్రాణేంద్రియము గంధమును గ్రహింపనేరదు. నోరు దుర్గంధము కల్గియుండును. కారణము లేకయే రోగము పలుమారు ప్రకోపము నొందును. ఈలక్షణములు కల్గినది దుష్టప్రతిశ్యాయమని చెప్పబడును. (దీనినే విషపడిసెమని చెప్పెదరు.

మరియు "మూర్ఛన్తి చాత్ర కృమయో దీర్ఘస్నిగ్ధసితాణవః" అను వాగ్భటవాక్య ప్రకారము సన్నని పురుగులు నాసారంధ్రములలో కల్గునని తెలిసెడి.)

క్షవథులక్షణము.

మూ. సంస్పృశ్యమర్మాణ్యనిలస్తు మూర్ధ్ని విష్వక్పథస్థః క్షవథుం కరోతి,

వ్యా. వాతము ప్రకోపమునొంది శిరస్సునందలి మార్గము లన్నిటియందును వ్యాపించి నాసికయందలి మర్మముల జేరి నాసారంధ్రములనుండి గొప్ప శబ్దముతో గూడి బైట వెడలును. అయ్యది క్షవథువని చెప్పబడును.

క్షవథులక్షణమును మాధవకరు లిట్లు చెప్పెను:—"ఘ్రాణాశ్రితే మర్మణి సమ్ప్రదుష్టః యస్యానిలో నాసికయా నిరేతి, కఫానుజాతో బహులోఽతిశబ్దః తం రోగమాహుః క్షవథుం విధిజ్ఞాః"(మాధ-నాసారోగము) నాసిక నాశ్రయించిన శృంగాటకమను మర్మమునందు వాతము దుష్టమై కఫముతో గలసి మిక్కిలి శబ్దమును గల్గించుచు నాసారంధ్రములనుండి బైట వెడలును. దీనిని క్షవథు (తుమ్ము) రోగమని చెప్పెదరు అని యర్థము. ఈవాక్యముచేత కఫము వాతము చేరియుండునని తెలిసెడి. (ఘ్రాణమును శ్రోత్రములను నేత్రములను తృప్తినందించు సిరలు చేరునట్టి నాసామూలస్థానము శృంగాటకమర్మమని యెరుంగునది.)

నాసాశోషణలక్షణము.

మూ. క్రుద్ధస్స సంశోష్య కఫం తు నాసాశృంగాటకఘ్రాణవిశోషణం చ.

వ్యా. వాతము ప్రకోపమునొంది కఫమును ద్రవము లేక యెండించి నాసారంధ్రములయందును శృంగాటకమను నాసామర్మమునను ద్రవమును శుష్కింపజేయును. ఇయ్యది నాసాశోషణమను నాసికారోగము. (వాగ్భటాచార్యులు—"శూకపూర్ణాభనాసాత్వం కృచ్ఛ్రాదుచ్ఛ్వసనం తతః" (అ. హృ. ఉ. అ. ౧౯) అని చెప్పిరి. కావున నీరోగమున నాసారంధ్రములయందు ముండ్లు నిండియుండునట్లు బాధయు కల్గి నిశ్వాస వాతము చాల కష్టముతో వెడలునని తెలిసెడి).

ప్రతీనాహలక్షణము.

మూ. ఉచ్ఛ్వాసవాతం తు కఫస్సవాతో
రున్ధ్యాత్ప్రతీనాహముదాహరేత్తమ్,

వ్యా. కఫము ప్రకుపితమై వాతముతో గలిసి నాసారంధ్రముల నడ్డగించును. దానంజేసి ఉచ్ఛ్వాసము మిగుల కష్టముచే వెడలును. ఇయ్యది ప్రతీనాహమను నాసారోగము. (దీనిని వాగ్భటాచార్యులు నాసానాహమని చెప్పిరి).

—— పరిస్రవలక్షణము. ——

మూ. యో మస్తులుఙ్గాద్ఘనపీతపక్వః కఫస్స్రవేద్దేష పరిస్రవస్తు. 112
(ఘ్రాణాద్ఘనః పీతసితస్తనుర్వా దోషస్స్రవేత్ స్రావముదాహరేత్తం)

వ్యా. శిరస్సునందలి బుద్ధికి స్థానమైన మస్తిష్కము (మెదడు) నుండి కఫము ఘనీభవించి పచ్చనిరంగు కల్గి పక్వమై నిరంతరముగ స్రవించిన నయ్యది పరిస్రవమను నాసారోగ మనబడును. (వాగ్భటమున "విశేషాన్నిశి జాయతే" అని యుండుటవలన నీస్రావము రాత్రులయందు మిక్కుటముగ నుండునని తెలిసెడి).

—— పూతినస్యలక్షణము. ——

మూ. వైవర్ణ్యదౌర్గన్ధ్యముపేక్షయా తు
స్యాత్ పూతినస్యం శ్వయథుః భ్రమశ్చ,

వ్యా. పై జెప్పబడిన స్రావమును చికిత్సజేయక యుపేక్షించినచో కఫము వివర్ణమై దుర్గంధము కల్గి నాసారంధ్రములనుండియు నోటినుండియు వెడలును. దీనివలన నాసికయందు వాపును భ్రమంబును కల్గును. ఇయ్యది పూతినస్యమను నాసారోగమని చెప్పబడును. (ఈరోగమును పూతినాసమని వాగ్భటులు చెప్పిరి.)

—— అపీనసలక్షణము. ——

మూ. ఆనహ్యతే యస్య విశుష్యతే చ
ప్రక్లిద్యతే ధూప్యతి చాపి నాసా. 113
న వేత్తి యో గన్ధరసాంశ్చ జన్తుః
జుష్టం వ్యవస్యేత్తమపీనసేన,
తం చానిలశ్లేష్మభవం వికారం
బ్రూయాత్ప్రతిశ్యాయసమానలిఙ్గమ్. 114

వ్యా. నాసారంధ్రములు బిగదీసి ద్రవము శుష్కించి కుళ్లి పొగవెడలువిధముగ బాధను కల్గించును. అట్టియెడ ముక్కునకు వాసనయు నోటికి మధురాదిరసంబులును (రుచియు) తెలియదు. ఈలక్షణములు కలవ్యాధి అపీనసమని చెప్పబడు. ఇయ్యది వాతకఫములచే జనించును. మరియు నిది ప్రతిశ్యాయమునకు సమానములైన లక్షణముల గల్గియుండును.

ఈవ్యాధిలక్షణములను వాగ్భటాచార్యులు ఇట్లు చెప్పెను:—"కఫః ప్రవృద్ధో నాసాయాం రుద్ధ్వా స్రోతాంస్యపీనసమ్. కుర్యాత్సఘుర్ఘురం శ్వాసం పీనసాధిక వేదనమ్,

అవేరివ స్రవత్యస్య ప్రక్లిన్నా తేన నాసికా,అజస్రం పిచ్ఛిలం పీతం పక్వం సింఘాణకం ఘనమ్'' (అ. హృ. ఉ. అ. ౧౯.) ఈవాక్యమునుబట్టి యీవ్యాధియందు కఫము వృద్ధి నొంది నాసారంధ్రముల నడ్డగించుటచేత శ్వాసము గుఱుగుఱుమనుశబ్దముతో కూడి వెడలుననియు, దుష్టమైన నాసామలము ముక్కులనుండి యెడలేక గొట్టెలకు కారు విధముగ ముక్కున కారుచుండుననియు, పీనసమునకంటె నధికమైన బాధ కల్గుననియు తెలిసెడి.

ఘ్రాణపాకలక్షణము.

మూ. సదాహరాగశ్శ్వయథుస్సపాకః
స్యాత్ ఘ్రాణపాకోఽపి చ రక్తపిత్తాత్,

వ్యా. నాసికలయందు మంటయు రక్తవర్ణంబును కల్గినశోఫము జనించి పుండైన నయ్యది ఘ్రాణపాకమను నాసారోగము. ఇయ్యది రక్తపిత్తములచే జనించును.

నాసాశ్వయథులక్షణము.

మూ. ఘ్రాణాశ్రితాసృక్ప్రిభృతీన్ ప్రదూష్య
కుర్వన్తి నాసాశ్వయథుం మలాశ్చ. 115

వ్యా. వాతాదిదోషములు ప్రకోపమునొంది నాసాపుటము నాశ్రయించిన రక్తమాంసాదుల చెరిచి నాసాపుటమున వాపును కల్గించును. ఇయ్యది నాసాశ్వయథువను నాసారోగము.

నాసార్బుదలక్షణము.

మూ. ఘ్రాణే తథోచ్ఛ్వాసగతిం నిరుధ్య
మాంసాప్రదోషాదపి చార్బుదాని,

వ్యా. వాతాదిదోషములు ప్రకుపితములై నాసారంధ్రముల జేరి రక్తమాంసముల చెరిచి ఉచ్ఛ్వాసనిశ్వాసముల వెడలనీయక నిరోధించి నాసార్బుదముల గల్గించును. (ఈనాసార్బుదములయందు వాతాదిదోషముల సామాన్యలక్షణములబట్టి దోషభేదముల నిర్ణయించునది. ఈవిషయమునే వాగ్భటులు ''అర్శోఽర్బుదాని విభజేద్దోషలిఙ్గై ర్యథాయథమ్''(అ. హృ. ఉ. అ. ౧౯.) అను వాక్యముచే జెప్పిరి.)

పూయరక్తలక్షణము.

మూ. ఘ్రాణాత్ ప్రవేద్వా శ్రవణాన్ముఖాద్వా
పిత్తాక్తమస్రం త్వపి పూయరక్తమ్. 116

వ్యా. నాసారంధ్రములనుండి యైనను, చెవులనుండియైనను, నోటినుండియైనను పిత్తద్రవముతో కూడినరక్తము స్రవించుచున్నయెడ నయ్యది పూయరక్తమని చెప్ప బడును.

ఈవ్యాధి లక్షణమును వాగ్భటు లిట్లు చెప్పెను:—"నిచయాదభిఘాతాద్వా పూయాసృఙ్నాసికా స్రవేత్, తత్పూయరక్తమాఖ్యాతం శిరోదాహరుజాకరమ్." (అ. హృ. ఉ. అ. ౧౯.) ఈవాక్యమువలన నీవ్యాధి సన్నిపాతముచేనైనను అభిఘాతముచేనైనను కల్గుననియు, శిరస్సునందు మంటను నొప్పిని కల్గించుననియు, చీముతో కూడిన రక్తము వెడలుననియు తెలిసెడి.

అరూంషికాదీప్తలక్షణములు.

మూ. కుర్యాత్సపిత్తః పవనస్త్వగాదీన్ సన్దూష్య చారూంషి సపాకవన్తి,
నాసా ప్రదీప్తేవ నరస్య యస్య దీప్తం తు తం రోగముదాహరన్తి.

వ్యా. పిత్తముతో కూడిన వాతము చర్మము మున్నగువాని చెరచి నాసారంధ్రములయందు బొబ్బల కల్గించును. అయ్యది పక్వములై పుండగును. ఇయ్యది అరూంషిక యనబడును. (ఇయ్యది శిరస్సున కల్గును.)

మరియు రక్తదోషమువలన నాసారంధ్రములయందు నిప్పునకాల్చినవిధముగ మంటపుట్టిన నయ్యది దీప్తమను నాసారోగమని యెరుంగునది.

అరూంషికాలక్షణము తంత్రాంతరమున క్షుద్రరోగప్రకరణమున నిట్లు చెప్ప బడినది:—"అరూంషి బహువక్త్రాణి బహుక్లేదాని మూర్ధ్నితు, కఫాసృక్క్రిమికోపేన నృణాం విద్యాదరూంషికా" (మా. ని.) ఈవాక్యముచే నివి కఫ-రక్త-క్రిమిప్రకోపముచే శిరస్సున కల్గునని తెలిసెడి. ఈనాసారోగములలో జెప్పిన యరూంషిక యనునదియు శిరస్సుకు సంబంధించియే కల్గునని చెప్పవలసియున్నది. ఈవిషయమునే చక్రపాణిదత్తవ్యాఖ్యానమున "కుర్యాత్సపిత్త ఇత్యాదినా అరూంషికా మాహ; సాతు శిరోభవా జ్ఞేయా" అని చెప్పియున్నది. వాగ్భటులును "కపాలే క్లేదబహులాః పిత్తాసృక్శ్లేష్మజన్తుభిః, కఝ్రు సిద్ధాకఫనిభాః పిటికాస్స్యురరూంషికాః" (అ. హృ. ఉ అ. ౨౩) అని చెప్పిరి. నాసికారోగములలో నీతంత్రకారులు దీనిని పఠించిరి. మరియు దుష్టప్రతిశ్యాయముచే గల్గు రోగములను "తతస్తు రోగాః క్షవథుశ్చ......అరూంషి, శీర్షశ్రవణాక్షి...తతో భవన్తి" అని పరిగణనము చేయునప్పుడు దీప్తమనురోగమును వేరుగ జెప్పియుండలేదు. వాగ్భటాదులు దీప్తమను రోగమును నాసారోగములలో జెప్పియున్నారు. వీని కన్నిటికిని సమంజసముగ నీతంత్రకారుల యాశయ మిట్లు లూహింప

దగియున్నది—శిరస్సున జనించిన యరూంషికారోగమునందు నాసారంధ్రములలో నిప్పున కాల్చిన విధముగ మంట బుట్టినయెడ నదియే దీప్తమనియు చెప్పబడునని యీ తంత్రకారుల యభిమతముగ నుండనోపును.

(ఇత్తెరంగున పీనసరోగనిదానంబును, దాన గల్గు నాసారోగములనిదానంబును వివరించి చెప్పబడినది.)

శిరోరోగనిదానము; లక్షణములును.

మూ. భృశార్తిశూలం స్ఫురతీహ వాతాత్
పిత్తాత్సదాహార్తి కఫాద్గురు స్యాత్,
సర్వైస్త్రిదోషం క్రిమిభిస్తు కణ్డూః
దౌర్గన్ధ్యతోదార్తియుతం శిరస్స్యాత్. 118
(ఇతి శిరోరోగనిదానమ్)

వ్యా. వాతముచే జనించిన శిరోరోగమున మిక్కిలి తీవ్రమైన నొప్పియు శూలమున గ్రుచ్చినవిధముగ పోటును కల్గి శిరస్సు అదరుచుండును. పిత్తమున కల్గిన శిరోరోగమున మంటయు నొప్పియు తీవ్రముగ గల్గును. కఫముచే కల్గిన శిరోరోగమున తల మిక్కిలి బరువుగ నుండును. త్రిదోషములచే గల్గిన శిరోరోగమున వాతాదులకు వేరువేరుగ చెప్పబడిన లక్షణము లన్నియు కల్గును. క్రిములచే గల్గిన శిరోరోగమున తలయందు దురదయు, దుర్గంధంబును, సూదులబొడిచినవిధముగ పోటును, నొప్పియు కల్గును.

అష్టోదరీయాధ్యాయమున రోగముల పరిగణనము చేయుతరి "పఞ్చ శిరోరోగా ఇతి పూర్వోద్దేశమభిసమస్య వాత-పిత్త-కఫ-సన్నిపాత-క్రిమిజా ఇతి" (సూ. అ. ౧౯. సూ. ౨౧.) అని యైదువిధములని చెప్పబడినది. వాని కైదిటికిని యిచ్చట సామాన్య లక్షణము వేరువేరుగ నిర్దేశింపబడినది.

మరియు నీప్రకరణమున ప్రతిశ్యాయమున గల్గిన శిరోరోగలక్షణముల జెప్ప నుద్దేశించి పైశ్లోకమున వేరువేరుగ లక్షణము చెప్పబడినది; అయినను నీలక్షణములే స్వతంత్రముగ జనించిన శిరోరోగములయందును కల్గియుండునని యెరుంగునది. క్రింద జెప్పబడు ముఖరోగాదిలక్షణములను ఇత్తెరంగుననే యెరుంగునది.

ముఖరోగనిదానము, అందు వాతికముఖరోగలక్షణము.

మూ. ముఖామయే మారుతజే తు శోష
కార్కశ్యరౌక్ష్యాణి చలాః రుజశ్చ,

కృష్ణారుణం నిష్పతనం సశీతం
ప్రస్రంసనస్పన్దనతోదభేదాః. 119

వ్యా. (ముఖరోగములు వాత-పిత్త-కఫ-సన్నిపాతభేదములచే నాల్గువిధములుగ అష్టోదరీయాధ్యాయమున నిర్దేశింపబడినవి. వానివేరువేరులక్షణము లిచ్చట వివరింపబడును.)

వాతముచే గల్గిన ముఖరోగమున నోట ద్రవములేక యెండి గరకు గల్గి రూక్షముగ నుండును. నొప్పి పోటు మున్నగుబాధలు నియమము లేక యుండును. నోరు నల్లగ నైనను అరుణవర్ణముగ నైన నుండును. నోట జొల్లు కారుచుండును. చల్లబడి సడలి చలించుచు సూదుల గ్రుచ్చినవిధముగను పగులదీయురీతిని బాధ కల్గియుండును.

పైత్తికముఖరోగలక్షణము.

మూ. తృష్ణాజ్వరస్ఫోటకతాలుదాహాః (దాహాపాకాః)
ధూమాయనం చాప్యవదీర్ణతా చ,
పిత్తాత్సమూర్ఛా వివిధా రుజశ్చ
వర్ణాశ్చ శుక్లారుణవర్ణవర్జ్యాః. 120

వ్యా. పిత్తముచే గల్గిన ముఖరోగమున దప్పియు, జ్వరంబును, స్ఫోటకములును, దౌడవులయందు మంటయు కల్గును. నోట పొగవెడలున ట్లుండును. ముఖము పగులున ట్లుండును. మూర్ఛ గ్రమ్మును. నొప్పి పోటు మున్నగు పలుదెరంగులైన బాధలును, శుక్ల-అరుణవర్ణములు దక్క తక్కిన నీలపీతాది వర్ణంబులును కల్గియుండును.

కఫజముఖరోగలక్షణము.

మూ. కణ్డూర్గురుత్వం సితవిజ్జలత్వం స్నేహోఽరుచిర్జాడ్యకఫప్రసేకౌ,
ఉత్క్లేశమన్దానలతా చ తన్ద్రా రుజశ్చ మన్దాః కఫవక్త్రరోగే. 121

వ్యా. కఫముచే గల్గిన ముఖరోగమున నోట దురద కల్గి బరువుగ నుండును. నోట తెల్లనిజొల్లు కారును. నోటిలో నాముదము పూసినవిధముగ జిడ్డు కల్గియుండును. అరోచకము కల్గి జడముగ (మొద్దుబారి) యుండును. కఫము వెడలును. ఓకరింతలు కల్గును. జఠరాగ్ని మందగించును. కునికిపాటు కల్గును. బాధలు మందములుగ నుండును.

సాన్నిపాతికముఖరోగలక్షణము.

మూ. సర్వాణి రూపాణి తు వక్త్రరోగే భవన్తియస్మిన్ సతు సర్వజస్స్యాత్,

వ్యా. పైజెప్పబడిన వాతాదిముఖరోగ లక్షణము లన్నియు కల్గియున్నయెడ నయ్యది సన్నిపాతమున జనించిన ముఖరోగమని యెరుంగునది.

అనుక్తముఖరోగసంగ్రహము.

మూ. సంస్థానదూష్యాకృతినామభేదా
చ్ఛైతే చతుష్షష్టివిధా భవన్తి. 122
శాలాక్యతన్త్రేఽభిహితాని తేషాం
నిమిత్తరూపాకృతిభేషజాని,
యథాప్రదేశం తు చతుర్విధస్య
క్రియాం ప్రవక్ష్యామి ముఖామయస్య. 123
(ఇతి ముఖరోగనిదానమ్.)

వ్యా. ముఖరోగములు వాతాదిదోషభేదములచేతను సన్నిపాతముచేతను జనించునవి నాల్గువిధముల నుండునని వాని ప్రత్యేకలక్షణములు పైని వివరింపబడినవి. అయ్యవి వానికి సంబంధించిన యోష్ఠాది స్థానభేదములచేతను, రక్తాది దూష్యభేదములచేతను, లక్షణములచేతను, శీతాదిదంతపుష్పకాదినామభేదములచేతను, అరువదినాల్గువిధముల నుండును. వానికారణంబులును, స్వరూపంబులును, లక్షణంబులును, వానిచికిత్సలును వేరువేరుగ విస్తరించి శాలాక్యతంత్రమున విపులముగ జెప్పబడినవి. ఇచ్చట చికిత్సావిధానమున పైజెప్పబడిన నాల్గువిధములగు ముఖరోగములకు మాత్రము చికిత్స చెప్పబడును. (ఈతంత్రము కాయచికిత్సాప్రధానము కావున శాలాక్యతంత్రవక్తవ్యాంశమగు ముఖరోగచికిత్సితము ప్రకరణపరిపూర్తికై సంగ్రహముగ జెప్పబడునని యీతంత్రకారులయాశయము. సుశ్రుతమున ముఖరోగములు అరువదియైదు విధములుగ నిరూపింపబడినవి. ఇచ్చట విదేహమతానుసారముగ నరువదినాల్గని చెప్పబడినది. ఇది ముఖరోగనిదానము.)

అరోచకనిదానము.

మూ. వాతాదిభిశ్శోకభయాఽతిలోభక్రోధైర్మనోఘ్నాశనగన్ధరూపైః,
అరోచకాస్స్యుః

వ్యా. వాత-పిత్త-కఫములచేతను, శోకము, భయము, అతిలోభము, క్రోధము, అనుకారణములచేతను, మనసుకింపుకాని పదార్థముల భుజించుట, గంధము నాఘ్రాణించుట అట్టిరూపముల జూచుట అనునీకారణములచే నరోచకములు కల్గును.

అరోచకంబును ముఖరోగములలో నంతర్భూతము కావున వానిని దానమిచ్చట చెప్పబడినదని యెరుంగునది. మరియు రాజయక్ష్మనిదానమందును అరోచకము వివరింప బడినది. అయినను ఇచ్చట భయశోకాదికారణములచే గల్గునరోచకములు విశేషముగ జెప్పబడును కావున పునరుక్తము కానేరదు.

వాతాదిదోషజారోచకముల లక్షణములు.

మూ. పరిహృష్టదన్తః కషాయవక్త్రశ్చ మతోఽనిలేన. 124
కట్వమ్లముష్ణం విరసం చ పూతి పిత్తేన విద్యాల్లవణం చ వక్త్రం,
మాధుర్యపైచ్ఛిల్యగురుత్వశైత్యవిబద్ధసమ్బద్ధయుతం కఫేన

వ్యా. వాతముచే గల్గిన యరోచకమునందు పండ్లు పులిసి నములుటకు సాధ్యము కాకుండును. నోరు వగరు కల్గియుండును పిత్తమున కల్గిన యరోచకమున నోరు చేదు గను పుల్లగను వేడిగనుండి మధురాదిరసముల నెరుంగజాలక దుర్గంధము కల్గి యుంండును. కఫముచే గల్గినయరోచకమున నోరు ఉప్పగనైనను తీపిగల్గియైన నుండును. నోట జిగట గల్గి మొద్దుబారి రుచినెరుంగక చల్లబడియుండును. నోరుపట్టినట్లుండి, భుజింపబడిన యాహారము సరళముగ లోన ప్రవేశించక యడ్డుపడియుండును.

భయశోకాదిజ-సాన్నిపాతికారోచకలక్షణములు.

మూ. అరోచకే శోకభయాతిలోభ
క్రోధాద్యహృద్యాఽశనగన్ధజే స్యాత్,
స్వాభావికం వక్త్రమథాఽరుచిశ్చ
త్రిదోషజేనైకరసం భవేత్తు 126
(ఇత్యరోచకనిదానమ్.)

వ్యా. దుఃఖము, భయము, అతిలోభము (భోజ్యపదార్థములయందధికమైనయాస) క్రోధము (శత్రుదర్శనాదులచే గల్గిన మనః ప్రజ్వలనము), ఇవి మున్నగు కారణముల చేతను, మనసు కింపుగాని యపరిశుద్ధములగు పదార్థముల భుజించుటచేత, అట్టి గంధా దులనాఘ్రాణించుటచేతను కల్గిన యరోచకమున నోరు మామూలుగ రసగ్రహణశక్తికి హాని లేకుండును గాని యాహారపదార్థములయందు రుచి తప్పి నోటికింపు లేకుండును. (ఇది యాగంతుకారోచకము.)

మరియు త్రిదోషసన్నిపాతమున గల్గిన యరోచకమున వాతాదులకు వేరువేరుగ జెప్పబడిన రసము లన్నియు మిశ్రములుగ నుండును. దానం జేసి యాహారము రుచింపదు. (ఇది యరోచకనిదానము.)

కర్ణరోగనిదానము, అందు వాతికలక్షణము.

మూ. నాదోఽతిరుక్ కర్ణమలస్య శోషః

స్రావస్తనుశ్చాఽశ్రవణం చ వాతాత్,

వ్యా. వాతముచే గల్గిన కర్ణరోగమున చెవులలో ధ్వని కల్గును. పోటు అధికముగ కల్గును. చెవులలోనిమలము శోషించును. చెవులలో పలుచని చీముకారును. చెవులకు శబ్దము వినబడదు. (ఈలక్షణములు కల్గినది వాతికకర్ణరోగమని యెరుంగునది.)

పైత్తికకర్ణరోగలక్షణము.

మూ. శోఫస్సరాగో దరణం విదాహః సపీతపూతిశ్రవణం చ పిత్తాత్.

వ్యా. పిత్తమున కల్గిన కర్ణరోగమున శోఫము కల్గును. చెవు ఎఱ్ఱగ నుండును. పగులదీయునట్లు బాధకల్గును. అధికమై మంట కల్గును. చెవులనుండి పచ్చనై దుర్గంధముతో కూడినద్రవము స్రవించును.

కఫజకర్ణరోగలక్షణము.

మూ. వైశ్రుత్యకణ్డూస్థిరశోథశుక్లస్నిగ్ధస్రుతిః శ్లేష్మభవేఽల్పరుక్చ,

వ్యా. కఫముచే గల్గినకర్ణరోగమున చెవులకు శబ్దము వినబడదు. చెవులలో దురద కల్గును. కఠినమైనవాపు కల్గి శుక్లవర్ణంబును స్నిగ్ధంబునైన చీము స్రవించును. బాధ స్వల్పముగ నుండును.

సాన్నిపాతికకర్ణరోగలక్షణము.

మూ. సర్వాణి రూపాణి తు సన్నిపాతాత్

స్రావశ్చ తత్రాఽధికదోషవర్ణః. 123

(ఇతి కర్ణరోగనిదానమ్.)

వ్యా. సన్నిపాతమున కల్గిన కర్ణరోగమున వాతికాదులకు వేరువేరుగ చెప్పిన లక్షణము లన్నియు కల్గును. మరియు వాతాదిదోషములలో నేదోషము అధికముగ నుండునో ఆదోషమునకు చెప్పిన రంగుతో కూడిన ద్రవము స్రవించును. (ఇది కర్ణరోగనిదానము.)

శాలాక్య తంత్రమున కర్ణరోగములు ఇరువదియెనిమిది విధములుగ జెప్పబడినవి. అవియన్నియు పైజెప్పిన నాల్గుభేదములలోనే యంతర్భూతములగునని యీతంత్రకారులు నాల్గువిధములుగ నేచెప్పిరి. అష్టోదరీయాధ్యాయమునను "చత్వారః కర్ణరోగాః" అనియే నిర్దేశింపబడినది.

నేత్రరోగనిదానము, అందు వాతికనేత్రరోగలక్షణము.

మూ. అల్పస్తు రాగోఽనుపదేహవాంశ్చ
సతోదభేదోఽనిలజాక్షిరోగే,
(ఆల్పాఽశ్రురాగాఽనుపదేహతాశ్చ
ప్రస్పన్దతోదాఽతిరుజశ్చ వాతాత్.)

వ్యా. వాతముచే సంభవించిన నేత్రరోగమునందు కన్నులు కొంచెముగ నెరుపు కల్గి కంటిపుసి లేక యుండును. కంటిలో నదరుపాటును పోటును తీవ్రమైన నొప్పియుం కల్గియుండును.

పైత్తికనేత్రరోగలక్షణము.

మూ. పిత్తాత్సదాహోఽతిరుజస్సరాగః పీతోపదేహః సుభృశోష్ణవాహీ.

వ్యా. పిత్తజనేత్రరోగమున మంటయు అధికమైన నొప్పియుం కల్గును, కన్నులు ఎరుపు కల్గి పచ్చనిపుసితో కూడి మిక్కిలి వేడిగ నుండు కన్నీళ్లు కారును.

కఫజ-సాన్నిపాతికనేత్రరోగలక్షణములు.

మూ. శుక్లోపదేహం బహుపిచ్ఛిలాశ్రు
నేత్రం కఫాత్ స్యాత్ గురుతా సకణ్డూః,
సర్వాణి రూపాణి తు సన్నిపాతాత్

వ్యా. కఫముచే గల్గిన నేత్రరోగమున కంటిపుసి తెల్లగనుండును. జిగట కల కన్నీరు అధికముగ వెడలును. కన్నులు బరువుగ జిలకల్గియుండును. సన్నిపాతమున కల్గిన నేత్రరోగమున వాతాది నేత్రరోగములకు వేరువేరుగ జెప్పబడినలక్షణము లన్నియు కల్గియుండును.

(అష్టోదరీయాధ్యాయమున "చత్వారః కర్ణరోగాః" (సూ. అ. ౧౯) అని నిర్దేశింపబడిన ప్రకారము కర్ణముల నాల్గిటి లక్షణంబులును పైగ్రంథముచే చెప్ప బడినది.)

అనుక్తనేత్రరోగసంగ్రహము.

మూ. నేత్రామయాష్షణ్ణవతిస్తు భేదాత్. 130
తేషామభివ్యక్తిరభిప్రదిష్టా
శాలాక్యతన్త్రేషు చికిత్సితం చ,

పరాధికారేతు న విస్తరోక్తిః
శస్తేతి తేనాత్ర న నః ప్రయాసః. 131

(ఇతి నేత్రరోగనిదానమ్.)

వ్యా. ఈతంత్రమునం దుద్దేశించిన ప్రకారము నేత్రరోగభేదముల నాల్గిటికిని వేరువేరు లక్షణములు చెప్పబడినవి. మరియు నీరోగములు అభిష్యందాదిభేదములచే తొంబదియారు విధములగును. వానిస్వరూపలక్షణాదులును చికిత్సితములును విస్తరముగ శాలాక్యతంత్రములయందు నిరూపించుట యుక్తము కాని, కాయచికిత్స నధికరించి (ప్రధానముగ జేసి) చెప్పుచుండు నీతంత్రమున విస్తరించుట ప్రశస్తము కాదని వాని వివరణవిషయమై శ్రద్ధతీసికొన లేదని యర్థము.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—నేత్రరోగముల భేదము విషయమై యాతంత్రకారుల యభిప్రాయములు భిన్నభిన్నములుగ కానంబడుచున్నది. సుశ్రుతాచార్యులు "తైస్త్రిభిః త్రింశదుక్తాస్తే......షట్సప్తతిర్నేత్రరోగాః సంగ్రహేణ ప్రకీర్తితాః" అని డెబ్బదియారు నేత్రరోగముల జెప్పిరి. విదేహులును ఈమతానుగుణముగ డెబ్బదియారు నేత్రరోగములనే చెప్పిరి. సాత్యకి యెనుబది నేత్రరోగముల నిరూపించిరి. కరాలుడు—"వింశతిస్సప్తవర్త్మస్థాః, నవసన్ధౌ ప్రకీర్తితాః, త్రయోదశతు శుక్లస్థాః, షడ్రోగాః కృష్ణభాగజాః, వింశతిః పఞ్చ దృష్టిస్థాః, షోడశైవ చ సర్వగాః" అని తొంబదియారు నేత్రరోగముల పరిగణనము చేసి చెప్పిరి. ఈమతములలో కరాళమతము ననుసరించి యీతంత్రకారులును "నేత్రామయాః షణ్ణవతిస్తు భేదాత్" అని తొంబదియారువిధములనియే సంగ్రహమున జూపిరి అని తోచెడి. (ఇది నేత్రరోగనిదానము.)

ఖాలిత్య-పలితలక్షణములు.

మూ. తేజోఽనిలాద్యైస్సహ కేశభూమిం
దగ్ధ్వాశు కుర్యాత్ ఖలతిం నరస్య,
కిఞ్చిత్తు దగ్ధ్వా పలితాని కుర్యాత్
హరిత్ప్రభత్వం చ శిరోరుహాణామ్. 132

వ్యా. శరీరమునందలి యుష్ణము వాతాదిదోషములతో గూడి తలయందు వెండ్రుకలు మొలచు ప్రదేశమును పూర్తిగ తపింపజేసి వెండ్రుకల నూడజేయును. దానం జేసి తల బట్టగట్టును. ఇది ఖలతి యని చెప్పబడును. అట్టి యుష్ణము వెండ్రుకలప్రదే

శమును కొంచెముగ తపింపజేసిన వెండ్రుకలు తెల్లబడి నెరియును. ఈరోగము పలితమన బడును. లేక వెండ్రుకలు పింగళవర్ణము లగును. ఇదికూడ పలితమున జేరినది. (ఇచ్చట "తేజస్సవాతం" అను పాఠాంతరమున తేజశ్శబ్దమునకు పిత్తమని యర్థము.)

మూ. ఇత్యూర్ధ్వజత్రూత్థగదైకదేశః
తన్త్రే నిబద్ధోఽయమశూన్యతార్థం,
అతఃపరం భేషజసంగ్రహం తు
నిబోధ సంక్షేపత ఉచ్యమానమ్. 133

(ఇత్యూర్ధ్వజత్రూత్థగదైకదేశః
ప్రోక్తః చికిత్సాం తు పరం నిబోధ,
విస్తారతస్సఙ్గ్రహతశ్చ సమ్యక్
యథాక్రమం సౌమ్య మయోచ్యమానమ్.)

(ఇతి ఖాలిత్యరోగనిదానమ్.)

వ్యా. ఇత్తెరంగున జత్రువునకు (కంఠమునకు క్రిందిభాగమున నుండు సంధిప్రదేశమునకు) పైనుండు నాసిక కన్నులు మున్నగు నవయవములకు జేరిన వ్యాధులలో నేక దేశము (సంగ్రహముగ) జెప్పబడినది. అట్టి సంగ్రహము కాయచికిత్సాప్రధానమైన నీతంత్రమునందు శల్యశాలాక్యాద్యష్టాంగములకు లోపము లేక యుండుటకై సూచనా మాత్రముగ జెప్పబడినది. అట్టి జత్రూర్ధ్వగతరోగములకు చికిత్సయు నిదానక్రమము ననుసరించి వరుసగ సంగ్రహరూపముగనే యీక్రింద వివరింపబడును. (ఇత్తెరంగున శిరోమర్మాశ్రయరోగముల నిదానము చెప్పబడినది.)

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ఆయుర్వేదమునకు శల్యశాలాక్యాదులు అంగము లెనిమిది. ఈయెనిమిదిటిలో నొక్కొక యంగమును ప్రధానముగ గ్రహించి ఆయాతంత్రకారులు తంత్రముల రచించుచు ప్రధానముగ గ్రహింపబడిన యంగమును మాత్రము విస్తరముగ వివరించి తక్కిన యంగముల నుపసర్జనముగ నంగలోపము లేకుండుటకై చెప్పుట సంప్రదాయము. ఆపద్ధతి నవలంబించియే యీతంత్రకారులును కాయచికిత్సను ప్రధానముగ జేసి వివరించుచు లోపము లేకుండుటకై తక్కిన శల్యశాలాక్యాద్యంగములను సంగ్రహముగ నుపదేశించిరి. ఈవిషయమునే అచ్చటచ్చట 'పరాధికారేషు న విస్తరోక్తిః' ఇది మున్నగు వాక్యములచే తంత్రకారులు స్వాభిప్రాయమును సూచించిరి. శల్యతంత్రాదిప్రధానములగు నితరతంత్రములయందును తక్కిన యంగములును క్లుప్తముగ జెప్పబడి యున్నవి.

మరియు ప్రాచీనముద్రితప్రతులలో పైని జెప్పబడిన నాసాదిరోగనిదానముల చెప్పుచు ఆయానిదానముల క్రిందనే ఆయాచికిత్సలను గూడ చేర్చి ముద్రించియున్నది. కాని యీయానుపూర్వి యార్షసమ్మతముగ దోచదు:— ఈ త్రిమర్మీయచికిత్సితమున వస్తిమర్మమునకు చేరిన రోగముల నిదానమును జెప్పి వరుసగ వానిచికిత్సలను చెప్పి, హృదయమర్మము నాశ్రయించిన రోగములనిదానమును చెప్పి, దాని క్రిందనే వానిచికిత్సలను చెప్పియున్నది. ఆపద్ధతి ననుసరించి శిరోమర్మమునకు జేరిన వ్యాధుల కన్నిటికిని నిదానముల జెప్పి, పిమ్మట చికిత్సలు చెప్పుట సమంజసము. ఈవిషయమును తంత్రకారులే "ఇత్యూర్ధ్వజత్రూర్ధ్వ......సంక్షేపత ఉచ్యమానమ్" అను పైశ్లోకముచే స్ఫుటముగ దెలిపిరి. చక్రపాణియు తనవ్యాఖ్యానమున "రోధాభిఘాతే త్యాద్యనా దుష్టప్రతిశ్యాయాదీనా మర్ధునలోమపర్యన్తానాం క్రమేణ లక్షణాన్యాహ" నాసాదిరోగనిదాన ప్రారంభమున నవతారిక జూపెను. వానిచికిత్సాప్రారంభమునను "అస్యైతేషాం క్రమ చికిత్సాభిధీయతే" అని చెప్పెను. ఈవ్యాఖ్యానమును బట్టియు నాసాదిరోగనిదానానంతరము వరుసగ చికిత్సల జెప్పినట్లే స్ఫుటమగుచున్నది. కావున నీపాఠక్రమమే సమంజసము.

శిరోమర్మవ్యాధిచికిత్సితము, అందు వాతికపీనసచికిత్స.

మూ. వాతాత్సకాసవైస్వర్యే సక్షారం పీనసే ఘృతం,
పిబేద్రసం పయశ్చోష్ణం స్నైహికం ధూమమేవ వా. 134

వ్యా. దగ్గుతోడను స్వరభేదముతోడను గూడి వాతముచే గల్గిన పీనసమునందు యవక్షారముతో గూడిన ఘృతమును, మాంసరసమును, వేడిగ నుండుపాలను త్రాగవలెను. స్నేహద్రవ్యములచే సిద్ధముచేయబడిన ధూమమును పీల్చవలెను.

వాతికపీనసమున స్నైహికధూమపానము.

మూ. శతాహ్వాత్వగ్బలామూలం శ్యోనాకైరణ్డబిల్వజం,
సారగ్వధాం పిబేద్వర్తిం మధూచ్ఛిష్టవసాఘృతైః 135
అథవా సఘృతాన్ సక్తూన్ కృత్వా మల్లకసంపుటే,
నవప్రతిశ్యాయవతాం ధూమం వైద్యః ప్రయోజయేత్. 136

వ్యా. సదాపవిత్తులు, దాల్చినిచెక్క, చిట్టాముట్టివేళ్లు, దుండిగపుచెక్క, ఆముదపుగింజలు, బిల్వవేళ్లు, రేలవేళ్లు, వీని నన్నిటిని నూరి, అందు మైనమును నేతిని వసను చేర్చి ధూమవర్తిని సిద్ధముచేసి విధ్యుక్తప్రకారము ధూమపానము చేయునది. మరియు సత్తు

పిండిని నేతితో గూర్చి గుడ్డయొక్క సంపుటమున నునిచి దానిమూలమున పొగపీల్చ వలెను. ఈధూమపానమును ప్రతిశ్యాయము ప్రారంభమున నుండునపుడు వైద్యుడు చేయించవలెను.

వాతికపీనసమున స్వేదవిధి.

మూ. శఙ్ఖమూర్ధలలాటార్తౌ పాణిస్వేదోపనాహనం,
స్వభ్యక్తే క్షవథుస్రావరోధాదౌ సఙ్కరాదయః. 137

వ్యా. వాతమున కల్గిన ప్రతిశ్యాయమునందు కణతలయందును శిరస్సునందును నుదుటియందును నొప్పి కల్గి యున్నయెడ పాణిస్వేదమును ఉపనాహస్వేదమును చేయవలెను. తుమ్ములు వెడలుచున్నను, ముక్కున ద్రవము కారుచున్నను, ముక్కులు బిగబట్టి శ్వాస మడ్డగింపబడి యున్నను, ఇట్టిపరిస్థితులయందు అభ్యంజనముచేయించి సంకరప్రస్తరాదిస్వేదముల విధ్యుక్తప్రకారము చేయవలెను. (ఇచ్చట రోధశబ్దముచే ప్రతీనాహమను నాసారోగము గ్రహింపబడును).

వాతికపీనసమున నస్యచూర్ణము.

మూ. క్షవమాశ్చ రోహిషాఽజాజీవచాతర్కారిచోరకాః,
త్వక్పత్రమరిచైలానాం చూర్ణా వా సోపకుఞ్చికాః. 138

వ్యా. కామంచిగడ్డి, జీలకర, వస, తక్కోల, కచోరములు, లవంగపుపట్ట లవంగపుపత్రి, మిరియాలు, ఏలకులు, నల్లజీలకర, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి దాని నాఘ్రాణించుచున్నచో పైజెప్పిన బాధలు నివర్తించి పీనసము శమించును.

తైలనస్యము.

మూ. స్రోతశ్శృఙ్గాటనాసాక్షిశోషే తైలం చ నావనం,

వ్యా. నాసాదిరంధ్రములయందలి స్రోతస్సులును శృంగాటకమును ముక్కులును, కన్నులును ద్రవము లేక యెండినయెడ నీక్రింద చెప్పబడు తైలముచే నస్యము చేయవలెను. (ఇచ్చట నాసారంధ్రమున నుండి ఘ్రాణేంద్రియమునకు తృప్తి నొందించు సిరలును శ్రోత్రనేత్రములకు తృప్తినందించు సిరలును చేరునట్టి సంధిస్థానము శృంగాటకమను మర్మమని యెరుంగునది).

అణుతైలకల్పనావిధానము.

మూ. ప్రభావ్యాఽఽజే తిలాన్ క్షీరే తేన పిష్టాం స్తదూష్మణా. 139

మస్తస్విన్నాం పయఃప్రాహ్యచూర్ణాం స్తేనైవ పీడయేత్,
దశమూలస్య నిష్కాథే రాస్నామధుకకల్కవత్. 140
సిద్ధం ససైన్ధవం తైలం దశకృత్వోఽణు తత్ స్మృతం,

వ్యా. నువ్వులను మేకపాలయందు తొలుత నానబెట్టి (భావనచేసి) పిదప మేకపాలయందే మెత్తగ నూరి, యాపిష్టమునకు నాల్గవపాలు అతిమధురచూర్ణమును చేర్చి మేకపాలయొక్క యావిరిచే కొద్దిగ నుడికించి, మేకపాలను చేర్చి పిసికి మర్దనచేసి యాపిష్టమునుండి తైలమును తీయవలెను. ఆతైలమునకు నాలుగింతలు దశమూలకషాయమును, సన్నరాష్ట్రమును అతిమధురమును సైంధవలవణమును కల్కముచేసి తైలమునకు నాల్గవపాలును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇత్తెరంగున పదిపర్యాయములు పైజెప్పిన దశమూలక్వాథమును రాస్నాదికల్కమును కలుపుచు పక్వముచేసిన నయ్యది అణుతైల మనబడును. దీనిని పైజెప్పిన నాసాస్రోతస్సులు ముస్నగువాని శోషమునందు నస్యమున కుపయోగింపనగును.

ఇచ్చట నీతైలము భావనవిశేషముచేతను మర్దనమువలనను, అనేకపర్యాయములు పక్వమగుటవలనను మిగుల చులకన కల్గి సూక్ష్మరూపములగు స్రోతోమార్గములయందు వ్యాపించుప్రభావము కల్గియుండుటంజేసి అణుతైలమని యన్వర్థముగ చెప్పబడును. ఈవిషయమును విదేహు డిట్లు చెప్పెను:—"భావనాత్ పాచనాద్వాపి తైలానామణుతైలతా, మర్దనాదపి సర్వేషాం దేహానామణుతైలతా".

వాతికపీనసమున నాస్థాపనవస్తివిధి.

మూ. స్నిగ్ధస్యాస్థాపనై ర్దోషం నిర్హరేత్ వాతపీనసే. 141

వ్యా. మరియు వాతపీనసమునందు రోగికి తొలుత స్నేహవిధిచే స్నిగ్ధకోష్ఠునిగ చేసి పిమ్మట ఆస్థాపనవస్తిప్రయోగముచే దోషమును వెడలించవలెను.

వాతికపీనసమునం దాహారవిహారాదినియమము.

మూ. స్నిగ్ధాఽమ్లోష్ణైశ్చ లఘ్వన్నం గ్రామ్యాదీనాం రసైర్హితం,
ఉష్ణామ్బునా స్నానపానే ని వాతోష్ణప్రతిశ్రయః. 142
చిన్తావ్యాయామవాక్చేష్టా వ్యవాయవిరతో భవేత్,
వాతజే పీనసే ధీమా నిచ్ఛన్నే వాత్మనో హితమ్. 143

వ్యా. వాతజపీనసముచే బాధితుడు స్నిగ్ధంబులును అమ్లంబులును ఉష్ణవీర్యంబులును లఘుగుణంబులును నగు పదార్థములతోడను, గ్రామ్యాదిజంతువుల మాంసరసంబుల

తోడను హితమై తేలికగ జీర్ణమగు నన్నమును భుజింపవలెను. స్నానమునకును పానమునకును వేడినీళ్ల నుపయోగింపనగును. గాలి లేక ఉష్ణముగనుండు గృహములలో నివసించవలెను.

మరియు—చింత, వ్యాయామము, వాక్కునకు సంబంధించిన సంభాషణరూపచేష్ట, స్త్రీసంభోగము, అనునీవ్యాపారములను తనకు హితమును కోరు వాతికపీనసరోగి విసర్జించవలెను.

పైత్తికపీనసచికిత్స.

మూ. పైత్తే సర్పిః పిబేత్సిద్ధం (పిబేత్తిక్తం) శృఙ్గబేరశృతం పయః,
పాచనార్థం పిబేత్ పక్వే కార్యం మూర్ధని రేచనమ్. 144

వ్యా. పిత్తముచేగల్గిన పీనసమున (ఆమావస్థ నున్నపుడు) అల్లమును చేర్చి పక్వము చేయబడిన ఘృతమునైనను, పాలనైనను పాచనమునకై త్రాగవలెను. పీనసము పక్వముగ నున్నయెడ శిరోవిరేచనము చేయించవలెను.

పక్వపీనసమున శిరోవిరేచనతైలనస్యము.

మూ. పాఠాద్విరజనీమూర్వాపిప్పలీజాతిపల్లవైః,
దన్త్యా చ సాధితం తైలం నస్యం స్యాత్ పక్వపీనసే. 145

వ్యా. చిరుబొద్ది, పసుపు, మ్రానిపసుపు, చాగ, పిప్పళ్లు, జాజిచిగుళ్లు, నేపాళపువేళ్లు, వీనినిచేర్చి పక్వముచేయబడిన తైలమును పక్వపీనసమున శిరోవిరేచనమునకై నస్యము చేయవలెను.

పూయరక్తాదిచికిత్స.

మూ. పూయాస్రే రక్తపిత్తఘ్నాః కషాయా నావనాని చ,
పాకదాహాఢ్యరూక్షేషు శీతా లేపాః ససేచనాః. 146
ఘ్రేయ (స్నేహా) నస్యోపచారాశ్చ కషాయాః స్వాదుశీతలాః,

వ్యా. పూయరక్తమునందు రక్తపిత్తచికిత్సితమున జెప్పబడిన రక్తపిత్తహరకషాయములును నస్యములును హితకరములగును. మరియు నాసారంధ్రములయందు పుండై యధికముగ మంటగల్గి రూక్షముగ నున్నపుడు శీతలంబులగు లేపంబులును సేచనంబులును ఘ్రేయంబులును నస్యంబులును ఉపచారంబులును హితకరములు. మధురంబులును శీతంబులును నగుకషాయముల నుపయోగించుట చాల హితము.

పీనసమున విరేచనవిధి.

మూ. మన్దపిత్తే ప్రతిశ్యాయే స్నిగ్ధైః కుర్యాద్విరేచనమ్. 147

వ్యా. పిత్తము మందముగ నుండు ప్రతిశ్యాయమున స్నిగ్ధములగు నౌషధములచే విరేచనము చేయించవలెను.

పైత్తికపీనసమునం దాహారనియమము.

మూ. ఘృతం క్షీరం యవాః శాలిర్గోధూమాః జాఙ్గలా రసాః,
శీతామ్లాః తిక్తశాకాని యూషా ముద్గాదిభిర్హితాః. 148

వ్యా. ప్రతిశ్యాయమున ఘృతము, క్షీరము, యవలు, రాజనములబియ్యము, గోధుమములు, జాంగలజంతువులమాంసరసములు, శీతవీర్యంబులును అమ్లరసంబులును నగు వ్యంజనాదులు, చేదుకలశాకములు, పెసలు మున్నగువాని జేర్చి సిద్ధముచేయబడిన యూషములు. ఇవి యన్నియు నాహారమున కుపయోగించుట చాల హితకరముగ నుండును. (ఇది పైత్తికపీనసచికిత్స).

కఫజపీనసచికిత్స.

మూ. గౌరవారోచకేష్వాదౌ లఙ్ఘనం కఫపీనసే,
స్వేదాస్సేకాశ్చ పాకార్థం లిప్తే శిరసి సర్పిషా. 149
లశునం ముద్గచూర్ణేన వ్యోషక్షారఘృతైర్యుతం,
దేయం కఫఘ్నవమనముత్క్లిష్టశ్లేష్మణే హితమ్. 150

వ్యా. కఫముచే జనించిన పీనసమున తల బరువై ఆరోచకము కల్గియున్నయెడ తొలుత లంకణము చేయించవలెను. పీనసము పక్వమగుటకై శిరస్సున నేతిని బూసి స్వేదముల చేసి పరిషేకముల జేయనగును. మరియు వెల్లుల్లిపాయలతో పెసలపిండిని త్రికటుకచూర్ణమును యవక్షారము నేతిని కలిపి యియ్యవలెను. మరియు శ్లేష్మము బైటవెడలనున్నపుడు కఫహరములగు నౌషధములచే వమనము చేయించుట హితకరము.

అపీనసాదినాసారోగములయందు శిరోవిరేచనము.

మూ. అపీనసే పూతినస్యే ఘ్రాణస్రావే సకణ్డుకే,
ధూమశ్శస్తోఽవపీడశ్చ కటుభిః కఫపీనసే. 151

వ్యా. అపీనసము, పూతినస్యము, పరిస్రవము, అనునాసారోగములయందును, నాసారంధ్రములయందు జిల కల్గినపుడును, కఫజపీనసమునందును, మిరియాలు పిప్పళ్లు మున్నగు కటుద్రవ్యములచూర్ణముచేత ధూమపానమును అవపీడనస్యమును చేయవలెను.

ఇచ్చట అవపీడనస్యము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"కల్కైరవ పీడస్తు తీక్ష్ణైర్మూర్ధవిరేచనమ్" మిక్కిలి తీక్ష్ణములగు ద్రవ్యకల్కాదులచే శిరోవిరేచనము చేయుట అవపీడనమని యర్థము.

నాసారోగములయందు తీక్ష్ణశిరోవిరేచనము.

మూ. మనశ్శిలా వచా వ్యోషం విడఙ్గం హిఙ్గు గుగ్గులుః,
చూర్ణో ఘ్రేయః ప్రధమనం కటుభిశ్చ ఫలైస్తథా. 152

వ్యా. మరియు మణిశిల, వస, త్రికటుకములు, వాయువిడంగములు, ఇంగువ, గుగ్గిలము, మిరియాలు, పిప్పళ్లు మున్నగు కటుకద్రవ్యములు, వీని నన్నిటిని చూర్ణముచేసి ప్రధమననస్యమును చేయవలెను. (తీక్ష్ణద్రవ్యములచూర్ణమును గొట్టమునుండి నాసారంధ్రములచే పీల్చుట ప్రధమననస్యము).

కఫజపీనసమున భార్గ్యాదితైలనస్యము.

మూ. భార్గీమదనతర్కారీసురసాజివిపాచితే,
మూత్రే లాక్షా వచా లమ్బా విడఙ్గం కుష్ఠపిప్పలీ. 153
కృత్వా కల్కం కరఞ్జం చ తైలం తైస్సార్షపం పచేత్,
పాకాన్ముక్తే ఘనే నస్యం ఏతన్మేదోనిభే కఫే 154

వ్యా. గంటుభారంగి, మ్రంగకాయలు, తక్కెల, తులసి మున్నగు ద్రవ్యములను గోమూత్రమున చేర్చి కాచి వడగట్టి, దీనికి నాల్గవపాలు ఆవనూనె కలిపి, అందు లక్క, వస, చేదుసొర, వాయువిడంగములు, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, కానుగుపట్ట, వీనిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి తైలమునకు నాల్గవవంతు కలిపి తైలపాకవిధి ప్రకారము పక్వముచేసి, యీతైలమును కఫము పరిపక్వమై నాసారంధ్రములనుండి పట్టువదలి జారి ఘనీభవించి మేదస్సుతో సమముగ నున్నపుడు నస్యమునకై యుపయోగింపవలెను.

కఫజపీనసమున వమనవిధి.

మూ. స్నిగ్ధస్య వ్యాహతే వేగే చ్ఛర్దనం కఫపీనసే,
వమనీయశృతక్షీరతిలమాషయవాగునా. 155

వ్యా. కఫజపీనసము పైజెప్పినచికిత్సావిధానముచే వేగము తగ్గియుండునప్పుడు రోగికి కోష్ఠమును స్నిగ్ధముగజేసి మ్రంగకాయ మున్నగు వమనద్రవ్యముల జేర్చి

పక్వము చేయబడిన క్షారము చేతను,క్షి తిలలను ఉద్దులను చేర్చి పక్వము చేయబడిన యవాగువుచేతను వమనము చేయించవలెను.

కఫజపీనసమున నన్నపానములు.

మూ. వార్తాకకులకవ్యోషకులుత్థాఢకీముద్గజాః,
యూషాః కఫఘ్నమన్నం చ శస్తముష్ణామ్బునేచ(వ)నమ్. 156

వ్యా. వంకాయలు, చేదుపొట్ల, త్రికటుకములు, ఉలవలు, కందులు, పెసలు, వీనిని చేర్చి సిద్ధముచేయబడిన యూషములును, కఫహారమైన యన్నంబును, వేడినీళ్లను స్నానపానముల కుపయోగించుటయు కఫజపీనసమున చాల ప్రశస్తము.

దుష్టప్రతిశ్యాయ-నాసార్బుదాదిచికిత్స.

మూ. సర్వజిత్ పీనసే దుష్టే కార్యం శోఫే చ శోఫజిత్,
క్షారోఽర్బుదాఽధిమాంసేషు క్రియా శేషేష్వవేక్ష్య చ. 157
(ఇతి పీనసనాసారోగచికిత్సా.)

వ్యా. త్రిదోషప్రకోపముచే జనించిన దుష్టపీనసమునందు పైజెప్పిన చికిత్సల నన్నిటిని మిశ్రముగ జేయనగును. నాసారంధ్రములయందు శోఫకల్గినయెడ శోఫనాశక చికిత్సలజేయవలెను. మరియు నాసికయందు అర్బుదంబును అధిమాంసంబును కల్గినయెడ విధ్యుక్తప్రకారము క్షారము నుపయోగింపవలెను. తక్కిన అరూంషిక మున్నగు నాసా రోగములయందు తత్తదనుగుణముగ చికిత్సల గమనించి చేయవలెను. (ఇత్తెరంగున పీనస-నాసారోగములచికిత్సలు వివరించి చెప్పబడినవి).

శిరోరోగచికిత్స, అందు వాతికశిరోరోగచికిత్సాక్రమము.

మూ. వాతికే శిరసో రోగే స్నేహాన్ స్వేదాన్ సనావనాన్,
పానాఽన్నముపనాహాంశ్చ కుర్యాద్వాతామయాఽపహాన్. 158

వ్యా. వాతముచే గల్గిన శిరోరోగమున వాతహారములగు స్నేహవిధులను స్వేదములను, నస్యములను చేయవలెను. మరియు వాతహారములగు నన్నపానములను, వాతహారద్రవ్యములచే నుపనాహములను కూడ చేయవలెను.

వాతికశిరోరోగమునం దుపనాహస్వేదము.

మూ. తైలభృష్టైరగుర్వాద్యైః సుఖోష్ణైరుపనాహనం,
జీవనీయైః సుమనసా మత్స్యైర్మాంసైశ్చ శస్యతే. 159

వ్యా. అగరు మున్నగు ద్రవ్యములను నూనెలో వేయించి సుఖోష్ణముగ జేసి యుపనాహాస్వేదము చేయవలెను. మరియు జీవనీయగణద్రవ్యములచేతను జాజిపువ్వులచేతను మత్స్యములచేతను మాంసములచేతను ఉపనాహము చేయుట ప్రశస్తము.

వాతికశిరోరోగహరనస్యతైలము.

మూ. రాస్నాస్థిరాదిభిస్సిద్ధం సక్షీరం నస్యమర్తినుత్,
తైలం రాస్నాద్వికాకోలీశర్కరాభిరథాపి వా. 160

వ్యా. సన్నరాష్ట్రము, స్థిరాది(హ్రస్వ)పంచమూలములు, వీనిని కల్కముచేసి ఆవుపాలను చేర్చి పక్వముచేయబడిన తైలమును నస్యము చేసినయెడ శిరోరోగముల శమింపజేయును.

లేక సన్నరాష్ట్రమును, కాకోళిని, క్షీరకాకోళిని చేర్చి కల్కముచేసి యాకల్కమును చక్కెరను చేర్చి ఆవుపాలు కలిపి సిద్ధముచేయబడిన తైలమునైనను వాతికశిరోరోగమున నస్యముచేయదగును.

నస్యమునకు తైలయోగములు.

మూ. బలామధూకయష్ట్యాహ్వావిదారీచన్దనోత్పలైః,
జీవకర్షభకద్రాక్షాశర్కరాభిశ్చ సాధితః. 161
ప్రస్థస్తైలస్య సక్షీరో జాఙ్గలార్ధతులారసే,
నస్యం సర్వోర్ధ్వజత్రూత్థవాతపిత్తామయాపహమ్. 162

వ్యా. చిట్టాముట్టి, ఇప్పపట్ట, అతిమధురము, నేలగుమ్మడి, చందనము, నల్లకలువలు, జీవకము, ఋషభకము, ద్రాక్షపండు, చక్కెర, వీనినన్నిటిని కల్కముచేసి, ప్రస్థపరిమితమగు తైలమున నాల్గవపాలు(నాల్గుపలములు)గ కలిపి, అందు తైలమునకు సమభాగము ఆవుపాలను జాంగలజంతువులమాంసరసమును ఏబదిపలములును కలిపి, తైలపాకవిధిప్రకారము పక్వముచేసి, యాతైలమును నస్యముగ నుపయోగించినచో మెడకొంకులకు పైభాగమున వాతపిత్తములచే జనించిన రోగముల నన్నిటిని శమింపజేయును.

ఊర్ధ్వజత్రురోగములకు మాయూరఘృతము.

మూ. దశమూలబలారాస్నాత్రిఫలామధుకైస్సహ,
మయూరం పక్షపిత్తాన్త్రశకృత్తుణ్డాఙ్ఘ్రివర్జితమ్. 163
జలే పక్త్వా ఘృతప్రస్థం తస్మిన్ క్షీరసమం పచేత్,

మధురైః కార్షికైః కల్కైః శిరోరోగార్దితాపహమ్.
కర్ణాక్షినాసికాజిహ్వాతాల్వాస్యగళరోగనుత్,
మాయూరమితి విఖ్యాతం ఊర్ధ్వజత్రుగదాఽపహమ్.

(ఇతి మాయూరఘృత

వ్యా. దశమూలములు, చిట్టాముట్టి, సన్నరాష్ట్రము, త్రిఫలములు, అతిమధుర
వీని ప్రత్యేకము మూడేసి పలములవంతున జేర్చునది. నెమలిని దాని యీకలను
మును ప్రేగులను మలమును మూతిని కాళ్లను ఛేదించి పారవైచి శుభ్రమైన తక్కి
మాంసమును మాత్రము పైజెప్పిన ద్రవ్యసముదాయముతో జేర్చి, అన్నిటిని చేర్చినస
దాయమును క్వాథ్యముగ నుంచుకొని, అందు ద్రోణపరిమితజలమును జేర్చి, నా
పాలు (నాలుగుప్రస్థములు) మిగులునట్లు కషాయము కాచి వడగట్టి, అందు
ప్రస్థము ఆవునేతిని, నేతికి సమభాగము ఆవుపాలను కలిపి, అందు మధురగణ (జీవనీ
గణ) ద్రవ్యముల పదిటిని ప్రత్యేక మొక్కొక కర్షప్రమాణమువంతున కల్కము
కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇది మాయూరఘృత మనబడు
ఈఘృతము శిరోరోగముల నన్నిటిని తాపమును హరించును. మరియు మెడకొంకు
పైభాగమున కల్గు కర్ణరోగములను, నేత్రరోగములను, నాసారోగములను, జిహ్వారో
ములను, తాలురోగములను, ముఖరోగములను, కంఠరోగములను కూడ హరించు
జత్రూర్ధ్వగతరోగముల నన్నిటిని శమింపజేయనిది ప్రశస్తమైనది.

కల్పనము:—ఇచ్చట దశమూలాదిద్రవ్యములను ప్రత్యేకము మూడేసిపలవ
వంతున చేర్చునది. పైజెప్పినరీతిగ పక్షాదిరహితమైన మయూరమాంసమును కూడ చే
నచో క్వాథ్యసముదాయము అరువదినాలుగుపలము లగునట్లు క్వాథ్యపరిమాణము కలి
చునది. అందు ద్రోణపరిమితమైన జలమును చేర్చి సామాన్యపరిభాషానుసారమ
నాల్గవపాలు మిగుల క్వాథము చేసినయెడ నాలుగుప్రస్థములు కషాయము అవ
మగును. అందు ప్రస్థపరిమితమైన ఘృతమును, ఘృతమునకు సమముగ క్షీరమును,
నీయగణద్రవ్యముల పదిటిని ప్రత్యేకము కర్షప్రమాణమువంతునచేర్చి చేయబడిన కల్
మును కల్పి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇది పరిభాషానుసారమై
కల్పనాక్రమము.

లేక సామాన్యపరిభాష ననుసరించి దశమూలాదిద్రవ్యంబులును నెమలి మాం
బును వేరువేరు సమభాగములుగ జేరి యాఢకపరిమితమైన క్వాథ్యమును, కల్పించి, అం
ద్రోణపరిమితజలమును చేర్చి పాదాంశము మిగుల కషాయము కాచినచో నాల్గు

ములు క్వాథ మేర్పడును. అంచు క్వాథమునకు నాల్గవవంతు (ప్రస్థపరిమితమగు) ఘృత మును, ఘృతమునకు సమభాగము క్షీరమును జేర్చి ప్రత్యేకము కర్ష పరిమితమైన జీవనీయ గణద్రవ్యములకల్కమును కలిపి ఘృతపాకము చేయునది. (దశమూల, జీవనీయగణ ద్రవ్యములు స్థలాంతరమున వివరింపబడినది).

మరియు వాగ్భటాచార్యులును ఈయోగమును చెప్పిరికాని అందు త్రిఫలముల చెప్పియుండలేదు. క్వాథ్యద్రవ్యపరిమాణము మాత్రము "దశమూలబలారాస్నామధుకై స్త్రిఫలైర్యుతమ్" అని నిర్దేశింపబడినది. ఇచ్చటను "త్రిఫలా" అనుచోట, "త్రిఫలైః" అనుపాఠ మున్నచో మతభేదము కన్పట్టదు.

మూ. ఏతేనైవ కషాయేణ ఘృతప్రస్థం విపాచయేత్,
చతుర్గుణేన పయసా కల్కైరేభిశ్చ కార్షికైః. 166
జీవన్తీత్రిఫలామేదామృద్వీకర్ధిపరూషకైః,
సమఙ్గాచవికాభార్గీకాశ్మరీసురదారుభిః. 167
ఆత్మగుప్తామహామేదా తాలఖర్జూరమ స్తకైః,
మృణాలబిసశాలూకశృఙ్గీజీవకపద్మకైః. 168
(మృణాలబిసఖర్జూరమధుకైశ్చ సజీరకైః)
శతావరీవిదారీక్షుబృహతీసారిబాయుగైః,
మూర్వాశ్వదంష్ట్రర్షభకశృఙ్గాటకకసేరుకైః. 169
రాస్నాస్థిరాతామలకీసూక్ష్మైలాశటిపుష్కరైః,
పునర్నవాతుగాక్షీరీకాకోలీధన్వయాసకైః. 170
ఖర్జూరా (మధుకా) క్షోటవాతామముఞ్జాతాభిషుకైరపి,
ద్రవ్యైరేభిర్యథాలాభం పూర్వకల్పేన సాధితమ్. 171
నస్యే పానే తథాభ్యఙ్గే వస్తౌ చైవ ప్రయోజయేత్,
శిరోరోగేషు సర్వేషు కాసే శ్వాసే చ దారుణే. 172
మన్యాపృష్ఠగ్రహే శోషే స్వరభేదే తథార్దితే,
యోన్యసృక్శుక్రదోషేషు శస్తం వన్ధ్యాసుతప్రదమ్. 173
ఋతుస్నాతా తథా నారీ పీత్వా పుత్రం ప్రసూయతే,
మహామాయూరమిత్యేతద్ఘృతమాత్రేయపూజితమ్. 174
(ఇతి మహామాయూరఘృతమ్.)

వ్యా. పైయోగమున చెప్పబడిన దశమూలాదిద్రవ్య మయూరమాంసముల
సిద్ధమయిన కషాయమున ప్రస్థపరిమితమైన ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు క్షీ
మును నీక్రింద జెప్పబడు జీవన్త్యాది ద్రవ్యకల్కమును చేర్చి ఘృతమును పక్వ
చేయునది. కల్కద్రవ్యములు—మనుబాల, త్రిఫలములు, మేద, ద్రాక్షపండు, బు
చిట్టీతపండు, మంజిష్ఠి, చవ్యము, గంటుభారంగి, పెద్దగుమ్ముడు, దేవదారు, దురదగొం
మహామేద, తాటిచెట్టుయొక్కయు ఖర్జూరపుచెట్టుయొక్కయు కొనయందుండు
మోవు, తామరకాడలు, తామరగడ్డ, కర్కాటకశృఙ్గి, జీవకము, పద్మకాష్ఠము,
కీచరగడ్డ, తెల్లనేలగుమ్మిడిగడ్డ, చెరకు, వాకుడు, పిన్నసుగంధపాల, పెద్దసుగంధపా
చాగ, పల్లేరు, ఋషభకము, పరికెగడ్డ, నమ్మదుంప, సన్నరాష్ట్రము, ముయ్యాకుపొన
నేలయుశిరిక, పిన్నయేలకులు, కచోరములు, పుష్కరమూలము, గలిజేరు, తవక్షీ
(వెదురుప్పు), కాకోలి, రేగటిదూలగోవిల, ఖర్జూరపుపండు, అక్రోడుపండు, బా
పప్పు, ముంజాతమను పుష్పశాకము, అభిషుకము, (అనుఫలవిశేషము), అనునీద్ర
ములలో దొరికినమట్టుకు, ప్రత్యేకము ఒక్కొక్క కర్షమువంతున చేర్చి కల్కము
పైజెప్పిన క్వాథక్షీరములతో కూడిన ఘృతమున కలిపి, ఘృతపాకవిధిప్రకారము పక్వ
చేసిన ఇయ్యది మహామాయూరఘృతమని ఆత్రేయులచే కొనియాడబడినది.

ఈఘృతము నస్యమునకును, పానమునకును, అభ్యంగనమునకును వస్తికర్మకును,న
యోగించునది. శిరోరోగములయందును, మిక్కిలి క్రూరమైన శ్వాసకాసలయందు
మన్యాస్తంభమునందును, వీపునొప్పియందును, శోషమునందును, స్వరభేదమునందు
అర్దితవాతమునందును, యోనిరోగములయందును, శుక్రార్తవదోషములయందును,
యోగించుట చాలప్రశస్తము. సంతానము లేనిస్త్రీ ఋతుస్నాన మయినపిదప ఋ
దినములలో నీఘృతము త్రాగినయెడ వంధ్యాదోషమువదలి పుత్రోత్పత్తి యగును. ఇచ్చ
"యథాలాభం" యనుపదము కల్కద్రవ్యములకు మాత్రము నన్వయించుటచేత జీవ
మున్నగు కల్కద్రవ్యములలో దొరికినంతమట్టుకు చేర్చవలెనని యర్థము. క్వాథ్యద్ర
ములు మాత్రము పూర్వయోగసిద్ధమగుటవలన క్వాథ్యములవిషయమై ఈపద
నన్వయింపదగదు.

మూ. ఆఖుభిః కుక్కుటైర్హంసైః శశైశ్చాపి హి బుద్ధిమాన్,
కల్పేనానేన విపచేత్ సర్పిరూర్ధ్వగదాపహమ్. 1

వ్యా. పైయోగములలో జెప్పబడిన దశమూలాదిక్వాథ్యద్రవ్యములలో నెమ
మాంసమునకు బదులుగ పందికొక్కుమాంసమునైనను కోడిమాంసమునైనను హంస

నైనను కుంచేటినైనను జేర్చి క్వాథముచేసి, అందు పైజెప్పిన కల్కమునుజేర్చి ఆకల్ప విధిప్రకారముగనే ఘృతమును పక్వముచేసి నస్యాదుల కుపయోగించినచో పైజెప్పిన గుణముల గల్గించును.

పైత్తికశిరోరోగచికిత్స.

మూ. పైత్తే ఘృతం పయః సేకాః శీతా లేపాః సనావనాః,
జీవనీయాని సర్పీంషి పానాన్నం చాపి పిత్తనుత్. 176

వ్యా. పిత్తమున కల్గిన శిరోరోగమున ఘృతంబును, క్షీరంబును, శీతలంబు లైన సేచనంబులును, లేపంబులును, నస్యంబులును, జీవనీయద్రవ్యములచే సిద్ధములగు ఘృతంబులును, పిత్తహరములగు నన్నపానంబులును హితకరములు.

పైత్తికశిరోరోగమున లేపపరిషేకములు.

మూ. చన్దనోశీరయష్ట్యాహ్వాబలావ్యాఘ్రనఖోత్పలైః,
క్షీరపిష్టైః ప్రదేహః స్యాత్ శృతైర్వా పరిషేచనమ్. 177

వ్యా. చందనము, వట్టివేళ్లు, అతిమధురము, చిట్టాముట్టి, పులిగోరుచెట్టువేరు, వీని నన్నిటిని చేర్చి ఆవుపాలతో నూరి పట్టువేసినను, పై జెప్పిన ద్రవ్యములను చేర్చి కాచబడిన పాలచే పరిషేకము (స్నానము) చేసినను, పిత్తజశిరోరోగము శమించును.

పైత్తికశిరోరోగమున శిరోవిరేచననస్యము.

మూ. త్వక్పత్రశర్కరాకల్కః సుపిష్టస్తణ్డులామ్బునా,
కార్యోఽవపీడసర్పిశ్చ నస్యం తస్యాఽనుపైత్తికే. 178

వ్యా. లవంగపుపట్ట, లవంగపుపత్రి, చక్కెర, వీనిని బియ్యపుకడుగునీళ్లు పోసి మెత్తగ నూరి అవపీడనస్యము చేసి, పిదప నేతిని నస్యము చేయనగును.

ఘృతనస్యయోగము.

మూ. యష్ట్యాహ్వాచన్దనానన్తాక్షీరసిద్ధం ఘృతం హితం,
నావనం శర్కరాద్రాక్షామధూకైర్వాపి పైత్తికే. 179

వ్యా. అతి మధురము, చందనము, సుగంధపాల, వీని నన్నిటిని క్షీరమును చేర్చి పక్వముచేయబడినఘృతమునైనను, చక్కెర, ద్రాక్షపండు, అతిమధురము, వీనిని చేర్చి సిద్ధముచేయబడిన ఘృతమునైన పిత్తమున కల్గిన శిరోరోగమునందు నస్యముచేయవలెను.

కఫజశిరోరోగచికిత్స.

మూ. కఫజే స్వేదితం ధూమనస్యప్రధమనాదిభిః,

శుద్ధం ప్రలేపపానాన్నైః కఫఘ్నైస్సముపాచరేత్. 180

వ్యా. కఫముచే కల్గిన శిరోరోగమున తొలుత స్వేదనము చేసి ధూమపానము నస్యము ప్రధమననస్యము మున్నగువానిచే చికిత్స చేసి శుద్ధమైన పిదప కఫహరములైన యౌషధద్రవ్యములచే ప్రలేపనము చేతను అన్నపానముల చేతను ఉపచరించవలెను.

శిరోరోగమున దాహ-రక్తమోక్షణములు.

మూ. పురాణసర్పిషః పానైః తీక్ష్ణైర్వస్తిభిరేవ చ,

కఫానిలోత్థితే దాహః శేషయోః రక్తమోక్షణమ్. 181

వ్యా. మరియు కఫజశిరోరోగమున ప్రాతదియగు ఘృతము నుపయోగించుట చేతను, తీక్ష్ణౌషధములచే గల్పింపబడిన వస్తిప్రయోగముచేతను చికిత్స చేయవలెను. మరియు కఫముచేతను వాతముచేతను సంభవించిన శిరోరోగమున విధ్యుక్తప్రకారము నిప్పున కాల్చబడిన శలాకాదులచేత లలాటశంఖప్రదేశములయందు రక్షపెట్టవలెను. తక్కిన రక్తజ-సన్నిపాతజశిరోరోగముల రెంటియందును రక్తమోక్షణము చేయవలెను.

(దాహవిధానము సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"శిరోరోగాధిమన్థప్రభృతిషు భ్రూలలాటశఙ్ఖప్రదేశేషు దహేత్" (సు. సూ. అ. ౧౨) ఈవాక్యముచేత శిరోరోగమునందు కనుబొమలయందును నుదుటియందును కణతలయందును కాలువ నగునని తెలిసెడి.)

ధూమపానవిధి.

మూ. ఏరణ్డనలదక్షౌమగుగ్గుల్వగురుచన్దనైః,

ధూమవర్తిం పిబేద్గన్ధైః అకుష్ఠతగరైస్తథా. 182

వ్యా. ఆముదపువిత్తులు, వట్టివేళ్లు, పట్టుగుడ్డ, గుగ్గిలము, అగరు, చందనము, వీనిచే ధూమవర్తిని సిద్ధముచేసి విధ్యుక్తప్రకారము ధూమపానము చేయనగును. లేక చెంగల్వకోష్టు గ్రంథితగరము దక్క తక్కినఅగరు మున్నగు సుగంధద్రవ్యములచే వర్తిని సిద్ధముచేసి దానిమూలమున ధూమపానము చేయనగును.

ఇచ్చట గంధద్రవ్యములలో చేరిన చెంగల్వకోష్టువు గ్రంథితగరము ఈరెండును ధూమవర్తిలో చేరినయెడ శిరస్సునందలి మస్తులుంగమును కరగించి స్రవింపజేయును. కావున "అకుష్ఠతగరైస్తథా" అని నిషేధింపబడినది. ఈవిషయము శాలాక్యతంత్రమున నిట్లు చెప్పబడినది:—"నతకుష్ఠే స్రావయతః ధూమవర్తిప్రయోజితే, మస్తులుఙ్గం

ప్రకర్షేణ తస్తాత్తైనైవ యోజయేత్" ఈవిషయమును గమనింపక "సకుష్ఠతగరైస్తథా" అని కల్పితమైన పాఠము అనార్షము.

సాన్నిపాతికశిరోరోగచికిత్స.

మూ. సన్నిపాతభవే కార్యా సన్నిపాతహితా క్రియా,

వ్యా. సన్నిపాతముచే కల్గినశిరోరోగమున వాతాదిదోషములకు వేరువేరుగ జెప్పిన చికిత్సల నన్నిటిని మిశ్రముగ చేయనగును.

క్రిమిజశిరోరోగచికిత్స.

మూ. క్రిమిజే చైవ కర్తవ్యం తీక్ష్ణం మూర్ధవిరేచనమ్. 183

వ్యా. క్రిములచే గల్గిన శిరోరోగమున తీక్ష్ణమైన యౌషధములచే శిరోవిరేచనమును చేయవలెను.

క్రిమిజరోగహరనస్యాదులు.

మూ. త్వగ్గ్రన్థివ్యాఘ్రకరజవిడఙ్గనవమాలికాః,
అపామార్గఫలం బీజం నక్తమాలశిరీషయోః. 184
కుష్ఠకోఽశ్మన్తకో బిల్వం హారిద్రా హిఙ్గు యూథికా,
ఫణిజ్జకశ్చ తైస్తైలం అవిమూత్రే చతుర్గుణే. 185
సిద్ధం స్యాన్నావనం; చూర్ణం చైషాం ప్రధమనం హితం,
ఫలం శిగ్రుకరఞ్జాభ్యాం సవ్యోషం చాఽవపీడకః 186
కషాయః స్వరసః క్షారః చూర్ణం కల్కోఽవపీడకః,

(ఇతి శిరోరోగచికిత్సా.)

వ్యా. లవంగపుపట్ట, నేపాలపువేళ్లు వ్యాఘ్రనఖమనెడు గంధద్రవ్యము (నఖముచిప్పలు), వాయువిడంగములు, జాజిపువ్వులు, ఉత్తరేణిగింజలు, కానుగవిత్తులు, దిరిసెనపువిత్తులు, నల్లావాలు, కొండపిండిచెట్టువేరు, మారేడువేరు, పసుపు, ఇంగువ, మొల్ల, మరువము, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి, కల్కమునకు నాలుగింత నూనెతో చేర్చి, అందు తైలమునకు నాల్గింత మేకల మూత్రమును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి యాతైలమును నస్యమున కుపయోగింపనగును. లేక పైజెప్పిన కల్కద్రవ్యములను చూర్ణముచేసి యైనను క్రిమిజశిరోరోగమున ప్రధమననస్యమున కుపయోగింపవలెను.

మరియు మునగవిత్తులను కానుగవిత్తులను త్రికటుకములను కషాయము యైనను, స్వరసము చేసియైనను, క్షారముగ చేసియైనను, చూర్ణము చేసియైనను, క చేసియైనను అవపీడన నస్యమునకు క్రిమిజశిరోరోగమున నుపయోగించునది.

ముఖరోగచికిత్సాక్రమసంగ్రహము.

మూ. శుక్తతిక్తకటుక్షౌద్రకషాయైః కవలగ్రహాః.
ధూమః ప్రధమనం శుద్ధిః అధః చ్ఛర్దనలఙ్ఘనం,
భోజ్యం చ ముఖరోగేషు యథాస్వం దోషనుద్ధితమ్.

వ్యా. ముఖరోగములయందు శుక్తమును(పులిసిన మద్యమును), తిక్తకటురస గల కషాయములు, తేనె, వగరురసము గలద్రవము, అను నీయౌషధములచే గ్రహంబును, ధూమపానంబును, ప్రధమననస్యంబును, విరేచనరూపమయిన కాయశోధనంబును, వమనరూపమయిన శోధనంబును, లంఘనంబును, ఆయాదో హరించు నన్నపానంబులును, తత్తద్దోషానుసారముగ నుపయోగించుట హితము.

ఇచ్చట కబలగ్రహమున ఔషధద్రవ్యములు కల్కముగ నూరి ముద్దచేసి యందు కదలించుటకు అనుకూలముగ నుండునంత పరిమాణమును నోటనుంచు యని యెరుంగునది. ఈవిషయము "కల్కేనకబలస్స్మృతః సుఖం సంచార్యతే సామాత్రాకబలేహితా" అని పరిభాషచే చెప్పబడినది. ప్రధమననస్యమన— మున్నగు తీక్ష్ణద్రవ్యచూర్ణమును గొట్టమునందునిచి నాసారంధ్రములచే పీల్చుట తీక్ష్ణనస్య మనబడును.

ముఖరోగములయందు పిప్పల్యాదికబలగ్రహము.

మూ. పిప్పల్యగురుదార్వీత్వగ్యవక్షారరసాంజనం,
పాఠాం తేజోవతీం పథ్యాం సమభాగం విచూర్ణయేత్.
ముఖరోగేషు సర్వేషు సక్షౌద్రం తద్విధారయేత్,
శీధుమాధవమాధ్వీకైః శ్రేష్ఠోఽయం కబలగ్రహః.

వ్యా. పిప్పళ్లు, అగరు, మ్రానిపసుపుపట్ట, యవక్షారము, రసాంజనము, చిరి మాల్కంగుని, కరకకాయబెరడు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణ అందు తేనెను కలిపి శీధుమద్యమునైనను, మాధవమద్యమునైనను, మాధ్వీకమద్యము కలిపి ముద్దచేసి కబలగ్రహముచేయుట ముఖరోగములయందు చాల ప్రశస్త నుండును.

రక్తస్రావహరదంతఘర్షణచూర్ణము.

మూ. తేజోహ్వామభయామేలాం సమఙ్గాం కటుకాం ఘనం,
పాఠాం జ్యోతిష్మతీం లోధ్రం దార్వీం కుష్ఠం చ చూర్ణయేత్.
దన్తానాం ఘర్షణం రక్తస్రావకణ్డూరుజాపహం,

వ్యా. పిన్నయెక్కుడుతీగె, కరకకాయబెరడు, ఏలకులు, మంజిష్ఠి, కటుకరోహిణి, తుంగగడ్డలు, చిరుబొద్ది, జ్యోతిష్మతి (పెద్దయెక్కుడుతీగె), లొద్దుగపట్ట, మ్రానిపసుపుపట్ట, చెంగల్వకోష్టు, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి, చూర్ణముచేసి దంతములపై రుద్దిన పండ్లనుండి రక్తస్రావమును దురదను పండ్లనొప్పిని హరించును.

కంఠరోగమునందు పంచకోలాదిగుటికలు.

మూ. పఞ్చకోలకతాలీసపత్త్రైలామరిచత్వచః. 192
పలాశముష్కకక్షారయవక్షారాశ్చ చూర్ణితాః,
గుడే పురాణే ద్విగుణే క్వథితే గుడికాః కృతాః. 193
కర్కన్ధుమాత్రాః సప్తాహం స్థితా ముష్కకభస్మని,
కణ్ఠరోగేషు సర్వేషు ధార్యాస్స్యురమృతోపమాః 194

వ్యా. పఞ్చకోలములు, తాలీసపత్రి, ఏలకులు, మిరియాలు, లవంగపుచెక్క, మోదుగక్షారము, మొక్కపుచెట్టు క్షారము, యవక్షారము, వీనినన్నిటిని సమభాగములుగ చూర్ణముచేసి ప్రాతబెల్లమును పాకముపట్టి అందు పైచూర్ణమును కలిపి రేగుపండంత మాత్రలుగ చేసి మొక్కపుచెట్టు ఆకులచే నైనభస్మమునం దేడుదినములునిచి, పిమ్మట కంఠరోగము లన్నిటియందును ఒక్కొక్కటి నోటనుంచుకొనినయెడ అమృతమునుబోలె కంఠరోగముల నన్నిటిని శమింపజేయును.

(పంచకోలములనః—పిప్పలి, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి.)

గలరోగహరకాలకచూర్ణము.

మూ. గృహధూమో యవక్షారః పాఠా వ్యోషం రసాఞ్జనం,
తేజోహ్వా త్రిఫలా లోధ్రం చిత్రకశ్చేతి చూర్ణితమ్. 195
సక్షౌద్రం ధారయేదేతద్గలరోగవినాశనం,
కాలకం నామ తచ్చూర్ణం దన్తాస్యగలరోగనుత్. 196

(ఇతి కాలకచూర్ణమ్)

వ్యా. కరిదూపము, యవక్షారము, చిరుబొద్ది, త్రికటుకములు, రసాంజ
మాల్కంగుని, త్రిఫలములు, లొద్దుగుచెక్క, చిత్రమూలముపట్ట, వీనినన్నిటిని
భాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెతో కలిపి నోటనుంచుకొనిన గళరోగ
నన్నిటిని హరించును. ఇది కాలకచూర్ణమనబడును. దంతరోగములయందును, ముఖ
ములయందును, కంఠరోగములయందును దీని నుపయోగింపనగును. (ఈయోగ
సుశ్రుతాచార్యులు నిట్లు చెప్పెను:—"పాఠా రసాంజనం వ్యోషం తేజోహ్వా
లాగ్నికః, గృహధూమో యవక్షారః శస్తం చూర్ణం తు కాలకమ్" కొందరు
నకు బదులు లోహమను పాఠమును చెప్పెదరు.)

కంఠరోగములయందు పీతకచూర్ణము.

మూ. మనఃశిలాయవక్షారో హరితాలం ససైన్ధవం,
దార్వీత్వక్చేతి తచ్చూర్ణం మాక్షీకేణ సమాయుతమ్.
మూర్ఛితం ఘృతమణ్డేన కణ్ఠరోగేషు ధారయేత్,
ముఖరోగేషు చ శ్రేష్ఠం పీతకం నామ కీర్తితమ్.
(ఇతి పీతకచూర్ణ

వ్యా. మణిశిల, యవక్షారము, హరిదళము, సైంధవలవణము, మ్రానిప
పట్ట, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెలో కలిపి యుండలుగ చేసి
మీది పైమీగడలో భావనచేసి ముఖరోగములయందు నోట నుంచుకొనవలెను. ఇం
పీతకచూర్ణమని చెప్పబడును. ముఖరోగములయందు చాల ప్రశస్తమయినది.

మృద్వీకాదిచూర్ణము.

మూ. మృద్వీకా కటుకా వ్యోషం దార్వీత్వక్త్రిఫలాఘునం,
మూర్ఛితం ఘృతమణ్డేన కణ్ఠరోగేషు ధారయేత్.
(ఇతి మృద్వీకాదిచూర్ణ

వ్యా. ద్రాక్షపండు, కటుకరోహిణి, త్రికటుకములు, మ్రానిపసుపుపట్ట, త్రి
ములు, తుంగగడ్డలు, వీనిని సమభాగములుగ చూర్ణముచేసి నేతిపైతేటయందు భ
జేసి కంఠరోగములయందు నోట నుంచుకొనునది.

పాఠాదిచూర్ణము.

మూ. పాఠా రసాఞ్జనం మూర్వాం తేజోహ్వాతి చ చూర్ణితం,
క్షౌద్రయుక్తం విధాతవ్యం గలరోగే భిషగ్జితమ్.
యోగాస్త్వేతే త్రయః ప్రోక్తా వాతపిత్తకఫాపహాః,

వ్యా. చిరుబొద్ది, రసాంజనము, చాగపట్ట, మాల్కంగుని వీనిని సమభాగములుగ చూర్ణము చేసి తేనెతో కలిపి నోట నుంచుకొనిన గళరోగముల నన్నిటిని శమింపఁ జేయును. పైఁజెప్పఁబడిన యోగములలో కాలక, పీతక, మృద్వీకాచూర్ణయోగములు మూటిలో నొక్కొక్కటియు వాతపిత్తకఫములు మూటిని హరించునవి యైయుండును.

(ఇచ్చట "మృద్వీకా—పాఠా" అనుచూర్ణయోగములు రెంటి నొక్కటిగ గూర్చినయెడ "యోగాస్త్వేతే త్రయః ప్రోక్తా" అను వాక్యమునకు సమంజసముగ నుండును వ్యాఖ్యయందును "కాలాదయః త్రయో యోగా త్రిదోషహరాః"అని చెప్ప బడినది.)

కంఠరోగహరక్వాథములు.

మూ. కటుకాతివిషా పాఠా దార్వీముస్తకలిఙ్గకాః,
గోమూత్రక్వథితాః పేయాః కణ్ఠరోగవినాశనాః. 201

వ్యా. కటుకరోహిణి, అతివస, చిగుబొద్ది, మ్రానిపసుపు, తుంగగడ్డలు, కొడిశపాలపట్ట, (లేక విత్తులు), వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నాలుగింతల గోమూత్రమున నాల్గవపాలు మిగుల క్వాథము చేసి త్రాగినచో కంఠరోగములు హరించును. (ఇచ్చట "గోమూత్రక్వథితాః" అని బహువచనముండుటచేత కటుకరోహిణి మున్నగు వానిని వేరువేరుగ గోమూత్రమున క్వథితము చేసి ఒక్కొక్కయోగముగ నుపయోగింపవలయునని తోఁచుచున్నది.)

ముఖరోగాదులకు దార్వీరసక్రియ.

మూ. స్వరసః క్వథితో దార్వ్యాః ఘనీభూతో రసక్రియాః,
సక్షౌద్రా ముఖరోగాస్రృక్ దోషనాడీవ్రణాపహా. 202

వ్యా. మ్రానిపసుపు నూరి స్వరసము చేసి యాస్వరసమును, ఘనీభావమందునట్లు పాకము చేసిన నయ్యది రసక్రియ యనబడును. దీనిని తేనెలో కలిపి యుపయోగించినచో ముఖరోగములును, రక్తదోషములును, నాడీవ్రణములును హరించును.

తాలుశోషమున సర్పిష్పానవిధి.

మూ. తాలుశోషే త్వతృష్ణస్య సర్పిరౌత్తరభక్తికం,
నావనం మధురాః స్నిగ్ధాః శీతాశ్చైవ రసా హితాః. 203

వ్యా. దప్పిలేనిదానికి కేవలము తాలుశోషముమాత్రము సంభవించినయెడ అట్టి తృష్ణారహితతాలుశోషమున భోజనానంతరము ఘృతపానము చేయఁదగును. మరియు

నస్యమును మధురములును స్నిగ్ధములును, శీతవీర్యములునైన, మాంసరసములు హితములుగ నుండును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—స్నేహాధ్యాయమున "సంశోధనాద్భృతే యేషాం............తృష్ణామూర్ఛాపరీతాశ్చ గర్భిణ్యస్తాలుశోషిణః............న స్నేహ్యాః" సూ. అ. ధా. 13 శ్లో. 56. అనునీ వాక్యముచే తృష్ణారోగమునందును, తాలుశోషమునందును, స్నేహపానము నిషేధింపబడినది. ఇచ్చట అట్టినిషేధమునకు ప్రతిప్రసవముగ ఔత్తరాభక్తికి ఘృతపానము (భోజనానంతరము చేయదగిన ఘృతపానము), విధింపబడినది. అందును "అతృష్ణస్య" అని చెప్పుటవలన నీఘృతపానము తృష్ణారహితమైన తాలుశోషమునందు మాత్రము చేయదగునుగాని తృష్ణాయుక్త తాలుశోషము సామాన్యవిధిచేతనే నిషిద్ధమని యెరుంగునది. ఇది మూలమునకు సమరసమైన యర్థము. "అతృష్ణస్య" యనుచోట "సతృష్ణస్య, సుతృష్ణస్య" అను పాఠములు ఆర్షసమ్మతములు కావు. వాగ్భటాచార్యులును "అతృష్ణస్య" అనుపాఠమునే చెప్పిరి.

ముఖపాకమున సిరావ్యధనాదిచికిత్స.

మూ. ముఖపాకే సిరాకర్మ శిరఃకాయవిరేచనం,
మూత్రతైలఘృతక్షౌద్రక్షీరైశ్చకబలగ్రహాః. 204
సక్షౌద్రాస్త్రిఫలాపాఠామృద్వీకాజాతిపల్లవాః,
కషాయతిక్తకాశ్శీతాః క్వాథాశ్చ ముఖధావనాః. 205

వ్యా. ముఖపాకరోగము (నోటపుండు) నందు, తాలువులయందును, నాలుకయందును సిరావ్యధనము చేయవలయును. పిదప శిరోవిరేచనమును, కాయవిరేచనమును చేయదగును. మూత్రముచేతను, తైలముచేతను, ఘృతముచేతను, తేనెచేతను, పాలచేతను, కబలధారణముచేయదగును. త్రిఫలములు, చిరుబొద్ది, ద్రాక్షపండు, జాజిచిగుళ్లు, మొదలగువానిని తేనెతో కూర్చి కబలగ్రహముల నుపయోగింపదగును. కషాయతిక్తరసంబులును, శీతవీర్యంబులు నైనక్వాథములు, నోటిని శుభ్రముగ చేయును. (ఇచ్చట సిరావ్యధనవిధి సుశ్రుతోక్తము ననుసరించునది.)

ఖదిరాదివటి, తైలంబును.

మూ. తులాం ఖదిరసారస్య ద్విగుణామరిమేదసః,
ప్రక్షాల్య జర్జరీకృత్య చతుర్ద్రోణేఽమ్బసః పచేత్. 206
ద్రోణశేషం కషాయం తం పూత్వా భూయః పచేచ్ఛనైః,

తత స్తస్మిన్ ఘనీభూతే చూర్ణీకృత్యాక్షభాగికమ్. 207
చన్దనం పద్మకోశీరం మఞ్జిష్ఠా ధాతకీ ఘనం,
ప్రపౌణ్డరీకం యష్ట్యాహ్వాత్వగేలాపద్మకేసరమ్. 208
లాక్షాం రసాఞ్జనం మాంసీ త్రిఫలాలోధ్రవాలకం,
రజన్యౌ ఫలినీమేలాం సమఙ్గాం కట్ఫలం వచామ్. 209
యవాసాగురుపత్త్రఙ్గగైరికాఞ్జనమావపేత్,
లవఙ్గనఖకక్కోలజాతికోశాన్పలోన్మితాన్. 210
కర్పూరకుడవం చాపి క్షిపేచ్ఛీతేఽవతారితే,
తతస్తు గులికాః కార్యాః శుష్కాశ్చాస్యే విధారయేత్. 211
తైలం చానేన కల్కేన కషాయేణ చ సాధయేత్,
దన్తానాం చలనభ్రంశసౌషిర్యక్రిమిరోగనుత్. 212
ముఖపాకాస్యదౌర్గన్ధ్యజాడ్యారోచకనాశనం,
స్రావోపలేపపైచ్ఛిల్యవైస్వర్యగలశోషనుత్. 213
దన్తాస్యగలరోగేషు సర్వేష్వేతత్పరాయణం,
(ఖదిరాదిగుటీకేయం తైలం చ ఖదిరాదికమ్.) 214

(ఇతి ఖదిరాదిగుటికా తైలం చ.)

వ్యా. నూరుపలములు ఖదిరసారమును (కాచును), రెండువందలపలములు నల్లతుమ్మపట్టను శుభ్రముగ నీళ్లలో కడిగి చిన్నముక్కలుగ ఖండించి చిదుకగొట్టి నాల్గు ద్రోణముల పరిమితమైన జలమున వైచి, ద్రోణమాత్రము (నాల్గవపాలు) మిగులునట్లు కషాయముకాచి, వడగట్టి యాకషాయమును మరల మందాగ్నిలో మెల్లమెల్లగ కాచవలెను. అయ్యది చిక్కనగు సమయమున—చందనము, పద్మకాష్ఠము, వట్టివేళ్లు, మంజిష్ఠి, ఆరెపువ్వు, తుంగగడ్డలు, ప్రపౌండరీకమనుగంధద్రవ్యము, అతిమధురము, లవంగపుపట్ట, ఏలకులు, తామరపువ్వులయందలికేసరములు, లక్క, రసాంజనము (సుర్మారాయి), జటామాంసి, త్రిఫలములు, లొద్దుగపట్ట, కురువేరు, పసుపు, మ్రానిపసుపు, ప్రేంకణపుచెక్క, సన్నయేలకులు, ముణుగుదామర, టేకుమ్రానిపట్ట, వస, దూలగొండి, అగరు, రక్తచందనము, గైరికము (కావిరాయి), సౌవీరాంజనము, అనుసీద్రవ్యములను ఒక్కొకకర్ష ప్రమాణమువంతున చేర్చి మెత్తని చూర్ణముచేసి, పైజెప్పినరీతిగ పక్వమగుచుండు కషాయమున కలిపి లేహపాకవిధిప్రకారము పక్వముచేసి దింపి, చల్లబడిన పిదప

అందు లవంగములు, నఖము చిప్పలు, తక్కోలములు, జాజికాయ, (జాజికాయపత్రి), వీనిని దినుసుకొక్కొకపలమువంతున చూర్ణముచేసి కలిపి, కుడవపరిమితమైన (నాల్గుపలములు) పచ్చకర్పూరమును కూడ చేర్చి, (అన్నియు నొకటిగ కలియునట్లు కలియబెట్టి) గుళికలు చేసి నీడనే యెండించి నోట నుంచుకొనవలెను. (ఇయ్యది ఖదిరసారాదిగుటిక యనబడును.)

మరియు పైజెప్పిన ఖదిరసారాదికషాయమున నాల్గవవంతు నువ్వులనూనెను, చందనాది కల్కద్రవ్యములను చేర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి, లవంగము మున్నగు నావాపద్రవ్యములను కలిపియుంచుకొనునది. (ఇయ్యది ఖదిరసారాదితైల మన బడును).

ఈగుటికలను తైలమును ఉపయోగించుటవలన దంతములు కదలుటయు, ఊడుటయు, దంతములయందు రంధ్రములు ఏర్పడుటయు, క్రిమిదంతరోగంబును, ముఖపాకంబును (నోటిపుండును), నోటికంపును, నోటికి రుచి తెలియక మొద్దుబారియుండుటయు, అరోచకంబును, నోట జొల్లుకారుటయు, నోరు పిచ్ఛిలముగ నుండుటయు, జిగట కల్గియుండుటయు, కంఠస్వరము మారియుండుటయు, కుత్తుకలో ద్రవము లేకయుండుటయు ఇవి యన్నియు నివర్తించును. మరియు దంతరోగములయందును ముఖరోగములయందును కంఠరోగములయందును తక్కినముఖరోగము లన్నిటియందును ఈ గుటికలను తైలమును చాల ప్రశస్తమగు నౌషధము. ఇది ఖదిరాది గుటికలనియు, ఖదిరాదితైలమనియు చెప్పబడును.

(ఈయోగమే వాగ్భటాచార్యులచే జెప్పబడెను. కాని అందు "ఖదిరసారాత్ ద్వేతులే, పచేద్వల్కాత్తులాం చారిమేదసః" (అ. హృ. ఉ. అ. ౨౨) అని ఖదిరసార, అరిమేదముల పరిమాణము దీనికి వ్యత్యస్తముగ జెప్పబడినది.)

అరోచకచికిత్సాసంగ్రహము.

మూ. అరుచౌ కబలగ్రాహాః ధూమాస్సముఖధావనాః,
మనోజ్ఞమన్నపానం చ హర్షణాశ్వాసనాని చ. 215

వ్యా. అరోచకమునందు కబలగ్రహంబులును, ధూమపానంబులును, ముఖమును శుభ్రపరుచువిధానంబులును, మనసు కింపైన యన్నపానంబులును, మనసుకు హర్షమును కల్గించు పనులును, ఆశ్వాసనంబులును చేయనగును.

వాతికాద్యరోచకములచికిత్స.

మూ. కుష్ఠసౌవర్చలాఽజాజీశర్కరామరిచం బిడం,

ధాత్ర్యేలాపద్మకోశీరపిప్పల్యుత్పలచన్దనమ్. 216
లోధ్రం తేజోవతీ పథ్యా త్ర్యూషణం సయవాగ్రజం,
ఆర్ద్రిదాడిమనిర్యాసశ్చాజాజీశర్కరాయుతః. 217
సతైలమాక్షికాస్త్వేతే చత్వారః కబలగ్రహాః,
చతురోఽరోచకాన్ హన్యుః వాతాద్యేకజసర్వజాన్. 218

వ్యా. చెంగల్వకోష్టు, సౌవర్చలలవణము, జీలకర, చక్కెర, మిరియాలు, బిడా
ము వీనిని సమభాగములుగ చూర్ణముచేసి తైలమును తేనెను కలిపి వాతముచే జనిం
యరోచకమున కబలగ్రహము చేయనగును.

ఉసిరికకాయలబెరడు, ఏలకులు, పద్మకాష్ఠము, వట్టివేళ్లు, పిప్పళ్లు, నల్లకలువలు,
నము వీనిని సమభాగములుగ జేర్చి చూర్ణముచేసి తైలమాక్షికముల కలిపి పిత్తజా
కమున కబలగ్రహము చేయనగును.

లొద్దుగుపట్ట, మాల్కంగుని, కరకకాయలబెరడు, త్రికటుకములు, యవక్షారము
సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి నూనెను తేనెను కలిపి కఫమున గల్గిన
చకమున కబలగ్రహము చేయనగును.

అల్లపురసము, దానిమ్మరసమును, జీలకర, చక్కెర వీని నొకటిగ గూర్చి అందు
నెను తేనెను కలిపి సన్నిపాతమున కల్గిన యరోచకమున కబలగ్రహము చేయనగును.
ంగున పైజెప్పబడిన నాల్గు అర్ధశ్లోకములచే నైన నాల్గుయోగములను వరుసగ
-పిత్త-కఫ-సన్నిపాతారోచకముల నాల్గిటియందును కబలగ్రహముల కుపయోగించ
ని భావము.

అరోచకహరద్రవ్యములు.

౦. కారవీమరిచాజాజీద్రాక్షావృక్షామ్లదాడిమం,
సౌవర్చలం గుడః క్షౌద్రం సర్వారోచకనాశనమ్. 219

వ్యా. నల్లజీలకర, మిరియాలు, జీలకర, ద్రాక్షపండు, చింతపండు, దానిమ్మ
ంవిత్తులు, సౌవర్చలలవణము, బెల్లము, తేనె ఇవి యన్నియు నరోచకముల నన్ని
శమింపజేయును.

అరోచకమున శోధనవిధి.

౦. వస్తిం సమీరణే, పిత్తే విరేకం వమనం కఫే,

కుర్యాచ్ఛుద్ధ్యనుకూలాని హర్షణం చ మనోఘ్న జే. 220
(ఇత్యరోచకచికిత్సా.)

వ్యా. వాతికారోచకమున వస్తికర్మయు, పైత్తికమున విరేచనంబును, కఫజమున వమనంబును శోధనమునకై యుపయోగింపవలెను. మనసు కింపుగాని దర్శనాదులచే మనసు కేవగింపు కల్గి, దాన జనించిన యరోచకమునందు మనస్సుకు హర్షమును కల్గించు నౌషధ అన్నవిహారాదుల నాచరించవలెను.

కర్ణరోగచికిత్సాసంగ్రహము.

మూ. కర్ణశూలే తు వాతఘ్నీ హితా పీనసవత్క్రియా,
ప్రదేహాః పూరణం నస్యం పాకస్రావే వ్రణక్రియాః. 221
భోజ్యాని చ యథాదోషం కుర్యాత్ స్నేహాంశ్చ పూరణాన్,

వ్యా. కర్ణశూలమునందు పీనసరోగమునకు వలె వాతహరమైన చికిత్సావిధానము హితముగ నుండును. మరియు ప్రలేపములు కర్ణపూరణము, నస్యమును కూడ హితముగ నుండును. కర్ణపాకమునందును, స్రావమునందును, వ్రణమునకు చెప్పిన శోధనరూపణాది చికిత్సలు హితకరములు. ఆయాదోషము ననుసరించి యన్నపానవిధుల నాచరించదగును స్నేహద్రవ్యములచే కర్ణపూరణము చేయదగును.

కర్ణశూలహర తైలము.

మూ. హిఙ్గుతుమ్బురుశుణ్ఠీభిః తైలం తు సార్షపం పచేత్. 222
ఏతద్ధి పూరణం శ్రేష్ఠం కర్ణశూలనివారణం,

వ్యా. ఇంగువ, తుంబురులు, శుంఠి ఈమూటిని కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు ఆవనూనెను, నూనెకు నాల్గింతలు జలమును చేర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేసిన నీతైలము చెవిపోటునందు చెవిలో పోసినయెడ నివర్తించును.

కర్ణశూలహారకర్ణపూరణతైలము.

మూ. దేవదారువచాశుణ్ఠీశతాహ్వాకుష్ఠసైన్ధవైః 22
తైలం సిద్ధం బస్తమూత్రే కర్ణశూలనివారణం,

వ్యా. దేవదారుచెక్క, వస, శుంఠి, సదాపవిత్తులు, చెంగల్వకోష్ఠు, సైంధవలవణము వీనిని కల్కముచేసి ఆవనూనెలో చేర్చి నూనెకు నాల్గింతలు మేకమూత్రము చేర్చి తైలమును పక్వముచేసి చెవిలో నింపిన చెవిపోటు నిమ్మళించును.

కర్ణశూలహరతైలము.

మూ. వరాటకాన్సమాహృత్య దహేన్మృద్భాజనే నలే. 224
తద్భస్మ శ్చ్యోతయేత్ (స్రావయేత్) తేన గన్ధతైలం విపాచయేత్,
రసాంజనస్య శుణ్ఠ్యాశ్చ కల్కాభ్యాం కర్ణశూలనుత్. 225

వ్యా. గవ్వలను తెచ్చి క్రొత్తకుండలో నునిచి కాల్చి బూడిదచేసి యాభస్మమును వస్త్రగళితముచేసి, అగరు మున్నగు సుగంధద్రవ్యములను కల్కముచేసి గవ్వల భస్మమును కూడ కలిపి రసాంజనము శుంఠిని గూడ కల్కముచేసి తైలమున కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి యాతైలమును చెవిలో బోసికొనిన కర్ణశూలము నివర్తించును.

బాధిర్యాదులకు క్షారతైలము.

మూ. శుష్కమూలక (బాలమూలక) శుంఠీనాంక్షారో హింగుమహౌషధం,
శతపుష్పా వచా కుష్ఠం దారు శిగ్రు రసాఞ్జనమ్. 226
సౌవర్చలయవక్షారస్వర్జికోద్భిదసైన్ధవం,
భూర్జగ్రన్థిబిడం ముస్తం మధుశుక్తం చతుర్గుణమ్. 227
మాతులుఙ్గరసశ్చైవ కదల్యా రస ఏవ చ,
సర్వైరేతైర్యథోద్దిష్టైః క్షారతైలం విపాచయేత్. 228
(తైలమేతద్వ్యపక్తవ్యం కర్ణశూలహరం పరమ్)
బాధిర్యం కర్ణనాదశ్చ పూయస్రావశ్చ దారుణః,
క్రిమయః కర్ణశూలం చ పూరణాదస్య నశ్యతి. 229
(పూరణాదస్య తైలస్య క్రిమయః కర్ణమాశ్రితాః,
క్షిప్రం ప్రణాశం గచ్ఛన్తి కృష్ణాత్రేయస్య శాసనాత్
క్షారతైలమిదం శ్రేష్ఠం ముఖదన్తామయాపహమ్.)

వ్యా. చక్కగ నెండిన ముల్లంగిగడ్డలను తునియలుగ చేసి క్షారవిధిప్రకారము నిప్పున కాల్చి క్షారముచేసి, యాక్షారము ఇంగువ, శుంఠి, సదాప, వస, చెంగల్వకోష్టు, దేవదారు, మునగపట్ట, రసాంజనము, సౌవర్చలలవణము, యవక్షారము, సర్జక్షారము, ఔద్భిదలవణము, సైంధవలవణము, భుజపత్రి, గ్రంథితగరము, బిడాలవణము, తుంగగడ్డలు వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి నూరి కల్కముచేసి, యాకల్కమునకు

వ్యా. కావిరాయి, సైంధవలవణము, తుంగగడ్డలు, గోరోచనము, వీనిని
క్రియ చేసియైనను; ప్రేంకణము, మనశ్శిల ఈరెంటిని తేనెతో కలిపి రసక్రియ
యైనను, కఫముచే కల్గిన నేత్రరోగమునందు కనురెప్పలపై పట్టువేయనగును.

మరియు సన్నిపాతమున కల్గిన నేత్రరోగమునందు వాతాది నేత్రరోగము
వేరువేరుగ చెప్పబడిన ప్రలేపద్రవ్యముల నన్నిటిని చేర్చి కనురెప్పలపై పట్టువేయనగు

వాతిక-పైత్తిక నేత్రరోగములకు ఆశ్చ్యోతనము.

మూ. పక్ష్మణ్యస్పృశ్యతా కార్యం సమ్పక్వే త్వం జనం త్ర్యహాత్. 2
ఆశ్చ్యోతనం మారుతజే క్వాథో బిల్వాదిభిర్హితః,
కోష్ణః సైరణ్డతర్కారీబృహతీమధుశిగ్రుభిః. 2
మృద్వీకాదార్వీమంజిష్ఠాలాక్షాద్వీమధుకోత్పలైః,
క్వాథస్సశర్కరః శీతః పూరణం రక్తపిత్తనుత్. 2

వ్యా. నేత్రరోగములు మూడుదినములకు పక్వమైన పిదప ఆశ్చ్యోతన
నంజనమును చేయవలెను. అట్టి యంజనమునుచేయునపుడు చేతితో కనురెప్పల నంట
చేయవలెను.

వాతముచే కల్గిన నేత్రరోగములయందు బిల్వాదిగణద్రవ్యములను, ఆము
వేళ్లను, తక్కెలవేళ్లను, ములకవేళ్లను, ఎఱ్ఱమునగపట్టను చేర్చి సిద్ధముచేయ
సుఖోష్ణకషాయముతో నాశ్చ్యోతనమును చేయవలెను. ద్రాక్షపండు, మ్రానిప
మంజిష్ఠి, లక్క, ఇప్పపట్ట, అతిమధురము, నల్లకలువలు వీనిని సమభాగములుగ గు
క్వాథముచేసి అందు చక్కెరను కలిపి చల్లారినపిదప కన్నులయందు నింపిన పి
చేతను రక్తముచేతను గల్గిన నేత్రరోగములు శమించును.

ఇచ్చట నేత్రరోగములు సామాన్యముగ మూడుదినములకు పక్వమగునని య
శించి 'త్ర్యహాత్' అని నిర్దేశింపబడినది. మరియు ఆశ్చ్యోతనస్వరూపము తంత్రా
మున నిట్లు చెప్పబడినది:—"ఉన్మీలితేఽక్ష్ణి దృక్మధ్యే బిన్దుభిః ద్వ్యఙ్గుళాద్ధితమ్, క
క్షౌద్రాసవస్నేహబిన్దూనాం యత్తు పాతనమ్, యద్వ్యఙ్గులోన్మీలితే నేత్రే ప్రోక్తమాశ్చ్యో
తనం హి తత్" కన్నుల తెరచి రెండంగుళముల యెత్తునుండి కషాయము మ
ద్రవములను కంటినడుమ విడచుట ఆశ్చ్యోతనమని యర్థము. పక్వాక్షిరోగలక్ష
తంత్రాంతరమున నిట్లుచెప్పబడినది:—"ప్రస్తవ ర్తతా చాక్ష్ణోః సంరమ్భశ్శుప్రశా
మన్దవేదనతా కణ్డూః పక్వాక్షిగదలక్షణమ్."

కఫజ-సాన్నిపాతికనేత్రరోగములయం దాశ్చ్యోతనము.

మూ. నాగరత్రిఫలాముస్తనిమ్బవాసారసః కఫే,
కోష్ణమాశ్చ్యోతనం మిశ్రైః ఔషధైస్సాన్నిపాతికే. 239

వ్యా. శుంఠి, త్రిఫలములు, తుంగగడ్డలు, వేపపట్ట, అడ్డసరము, వీనిని సమభాగములుగ గూర్చి క్వాథముచేసి కఫజనేత్రరోగమునందు ఆశ్చ్యోతనము చేయునది. మరియు వాతికాదినేత్రరోగములకు వేరువేరుగ చెప్పిన యౌషధములను మిశ్రములుగ జేసి సాన్నిపాతిక నేత్రరోగమునం దాశ్చ్యోతనమును చేయనగును.

వాతికనేత్రరోగహరవర్తి.

మూ. బృహత్యేరణ్డమూలత్వక్ శిగ్రోః పుష్పం ససైన్ధవం,
అజాక్షీరేణ పిష్టం స్యాత్ వర్తిర్వాతాక్షిరోగనుత్. 240

వ్యా. వాకుడువేరుపట్ట, ఆముదపువేరుపట్ట, మునగపువ్వులు, సైంధవలవణము, వీనిని సమభాగములుగ గూర్చి మేకపాలతో నూరి వర్తిని (కణికను) చేసి కన్నులకు కలికము వేసిన వాతముచే గల్గిన నేత్రరోగములను హరించును.

పైత్తికనేత్రరోగహరవర్తి.

మూ. సుమనఃకోరకాశ్శఙ్ఖః త్రిఫలా మధుకం బలా,
పిత్తరక్తాఽపహా వర్తిః పిష్టా దివ్యేన వారిణా. 241

వ్యా. జాజిమొగ్గలు, శంఖచూర్ణము, త్రిఫలములు, అతిమధురము, చిట్టాముట్టి, వీనిని సమభాగములుగ గూర్చి దివ్యోదకము (వర్షధారాజలము)చే మెత్తగ నూరి కణిక చేసి కన్నులలో కలికము వేసిన పిత్తముచేతను రక్తముచేతను కల్గిన నేత్రరోగముల హరించును.

కఫజనేత్రరోగహరవర్తి.

మూ. సైన్ధవం త్రిఫలా వ్యోషం శఙ్ఖనాభిః సముద్రజః,
ఫేనః శైలేయకం సర్జో వర్తిః శ్లేష్మాక్షిరోగనుత్. 242

వ్యా. సైంధవలవణము, త్రిఫలములు, త్రికటుకములు, శంఖముననలోభాగమున నుండు చిన్నశంఖము, సముద్రపునురుగు, శిలాజతువు, సర్జరసము, వీనిని సమభాగములుగ గూర్చి మెత్తగ నూరి కణికచేసి కన్నులలో కలికము వేసిన కఫముచే గల్గిన నేత్రరోగముల హరించును.

సాన్నిపాతికనేత్రరోగహర అమృతాదివర్తి.

మూ. అమృతాహ్వా బిసం బిల్వం పటోలం ఛాగలం శకృత్,
ప్రపౌణ్డరీకం యష్ట్యాహ్వాం దార్వీం కాలాఽనుసారిబా. 24
ఏషామష్టపలాన్ భాగాన్ సుధౌతాన్ జర్జరీకృతాన్,
తోయే పక్త్వా రసే పూతే భూయః పక్వే రసే ఘనే. 24
కర్షం చ శ్వేతమరిచాత్ జాతీపుష్పాన్న వాత్పలం,
చూర్ణం క్షిప్త్వా కృతా వర్తిః సర్వఘ్నో దృక్ప్రసాదనీ. 24

వ్యా. తిప్పతీగె, తామరకాడలు, బిల్వవేరు, చేదుపొట్ల, మేకపేడ, పౌండరీ
మనుగంధద్రవ్యము, అతిమధురము, మ్రానిపసుపు, పీతచందనము, వీనిని ప్రత్యేకవ
ఎనిమిదేసి పలములవంతున భాగముల గల్పించి శుభ్రముగ నీళ్లతో కడిగి నలుగగొ
నాలుగింతనీళ్లలో బోసి నాల్గవపాలు మిగుల కషాయము కాచి వడగట్టి, మర
పొయ్యిమీద పక్వముచేయునది. అయ్యది చక్కగ పక్వమగునపుడు అందు మున
విత్తులు ఒకకర్షమును, క్రొత్తజాజిపువ్వులు ఒకపలమును మెత్తగ చూర్ణముచేసి కలి
మైనమువలె పక్వముగజేసి గుళికలుగ చేసి నీడనెండించునది. దీనిని కండ్ల కుపయోగించి
త్రిదోషజనేత్రరోగములన్నియు నివర్తించి దృష్టిని నిర్మలముగజేయును. (ఇచ్చ
"శ్వేతమరిచం—శ్వేతశోభాఞ్జనబీజమ్" అని చక్రపాణిదత్తవ్యాఖ్యలో నున్నద
తెల్లమిరియాలు అని చెప్పుట సమంజసముగ నున్నది.)

సర్వాక్షిరోగహరవర్తి.

మూ. శఙ్ఖప్రవాళవైడూర్యలౌహతామ్రప్లవాఽస్థిభిః,
స్రోతోజశ్వేతమరిచైః వర్తిః సర్వాక్షిరోగనుత్. 24

వ్యా. శంఖము, పగడములు, వైడూర్యము, ఇనుము, రాగి, నీరుకోడియెముకలు
స్రోతోంజనము (సుర్మారాయి), తెల్లమిరియాలు, వీనిని నూరి గుటికలుచేసి నేత్రరో
ముల కుపయోగించిన నేత్రరోగములన్నియు నివర్తించును.

కాచాదిహరచూర్ణాంజనము.

మూ. శాణార్ధం మరిచాత్ ద్వౌ చ పిప్పల్యర్ణవఫేనయోః,
శాణార్ధం సైన్ధవాత్ శాణానవసౌవీరకాఞ్జనాత్. 24
పిష్టం సుసూక్ష్మం చిత్రాయాం చూర్ణాఞ్జనమిదం శుభం,
కణ్డూకాచకఫార్తానాం మలానాం చ విశోధనమ్. 24

వ్యా. మిరియాలు అర్ధశాణము, పిప్పళ్లు రెండుశాణములు, సముద్రపునురుగు రెండుశాణములు, సైంధవలవణము అర్ధశాణము, సౌవీరకాంజనము తొమ్మిదిశాణములు, ఈభాగముల వంతున వీనినన్నిటిని చేర్చి చిత్రానక్షత్రమునాడు మెత్తగ కాటుకవలె నూరి చూర్ణము చేసి కండ్ల కంజనముచేసిన కండ్ల దురదయు, కాచరోగంబులును, కఫముచే గల్గిన నేత్రరోగంబులును శమించును. కంటిమలములను శుద్ధముగ జేయును.

తిమిరాదిహరచూర్ణాంజనము.

మూ. బస్తమూత్రే త్ర్యహం స్థాప్యం ఏలాచూర్ణం(బిడచూర్ణం)
సుభావితం, చూర్ణాఽఞ్జనం హి తైమిర్యక్రిమిపిల్లమలాపహమ్.

వ్యా. ఏలకులను చూర్ణముచేసి మేకమూత్రమున మూడుదినము లూరబెట్టి యెండించి చూర్ణముచేసి కండ్ల కంజనమువేసిన తిమిరము, క్రిమిరోగము, పిల్లము అను నేత్రరోగములు శమించి కన్నులమలమును హరించును.

తిమిరాదిహరవర్తి.

మూ. సౌవీరమఞ్జనం తుత్థం తాప్యో ధాతుః మనశ్శిలా,
చక్షుష్యా మధుకం లోహాః మణయః పౌష్పమఞ్జనమ్. 250
సైంధవం సౌకరీదంష్ట్రా కతకం చాఞ్జనం శుభం,
తిమిరాదిషు చూర్ణం వా వర్తిర్వేయమనుత్తమా. 251

వ్యా. సౌవీరాంజనము, మైలుతుత్తము, తాప్యము, (తాపీనదిలో బుట్టిన మాక్షికధాతువిశేషము), మణిశిల, అడవియేలవలు, అతిమధురము, లోహములు, మణులు, పుష్పాంజనము, సైంధవలవణము, అడవిపందికోరలు, చిల్లగింజ, వీనినన్నిటిని చేర్చి మెత్తగ నూరి చూర్ణముగనైనను, వర్తిగ (గుళికగ) నైనను చేసిన నియ్యది తిమిరాది నేత్రరోగముల కన్నిటికిని యుత్తమమైన యౌషధముగ నుండును.

తిమిరాదిహరసుఖావతీవర్తి.

మూ. కతకస్య ఫలం శంఖః సైన్ధవం త్ర్యూషణం సితా,
ఫేనో రసాఞ్జనం క్షౌద్రం విడఙ్గాని మనశ్శిలా. 252
కుక్కుటాణ్డకపాలాని వర్తిరేషా వ్యపోహతి,
తిమిరం పటలం కాచం మలం చాశు సుఖావతీ. 253

(ఇతి సుఖావతీవర్తిః.)

నస్యైస్తైలైశ్శిరోవక్త్రప్రలేపైశ్చాప్యుపాచరేత్,

వ్యా. ఖాలిత్యము (తలవెండ్రుకలూడి బట్టగట్టుట) నందును, ఫలితము (వెం్ర
కలు తెల్లబడుట) నందును, శరీరమున ముడతలుబడునప్పుడును, వెండ్రుకలు పచ్చ
నప్పుడును, తొలుత శోధనచికిత్సను (వమనరూపమైనచికిత్సను) చేసి, పిదప నస్య
చేతను, తైలములచేతను, శిరస్సునందును ముఖమునందును ప్రలేపముల చేయుటచే
చికిత్స చేయవలెను.

ఖాలిత్యమునకు నస్యము.

మూ. సిద్ధం విదారీగన్ధాద్యైః జీవనీయైరథాపి చ. 2
నస్యం స్యాదణుతైలం వా ఖాలిత్యపలితాపహం,

వ్యా. విదారిగంధాదిగణద్రవ్యములనైనను, జీవనీయగణద్రవ్యములనైన
సిద్ధము చేయబడిన తైలముచే నస్యముచేయించినను, లేక నాసారోగచికిత్సలో చె
అణుతైలముచేనైన నస్యము చేయించినను ఖాలిత్యంబును పలితంబును నివర్తించును.

ఇచ్చట:—"ప్రభావ్యాజే తిలాన్ క్షీరే......తత్స్మృతమ్" (శ్లో. ౧
౧౮౦). అని చెప్పబడిన అణుతైలమును గ్రహించునది.

పలితహరనస్యము.

మూ. క్షీరాత్ సహాచరాత్ భృఙ్గరాజాచ్చ సురసాద్ధ్రివాత్.
ప్రస్థైస్తు కుడవస్తైలాత్ యష్ట్యాహ్వాపలకల్కితః,
సిద్ధశ్శిలాసమే భాణ్డే మేషశృఙ్గాదిషు స్థితః.
నస్యం స్యాత్ భిషజా సమ్యక్ యోజితం పలితాపహం,

వ్యా. ఆవుపాలు, గోరంటాకురసము, గుంటకలగరాకురసము, తులసియాకుర
అనునీద్రవములు ఒక్కొక ప్రస్థము, నువ్వుల నూనె యొకకుడవము (నాల్గుపలము
అతిమధురము కల్కము ఒకపలము, వీనినన్నిటి నొకటిగ గూర్చి తైలపాకవిధి ప్రకా
పక్వముచేసి యాతైలమును రాతితోచేయబడిన పాత్రమునందైనను పొట్టేలుకొమ
నైన నుంచుకొని నస్యముచేసినయెడ పలితరోగము నివర్తించును.

పలితహరలేపము.

మూ. భిషజా క్షీరపిష్టౌ వా దుగ్ధికా కరవీరకా.
ఉత్పాట్య పలితే దేయా తావుభౌ పలితాఽపహా,

వ్యా. పిన్నపాలను గన్నేరు నొకటిగ కలిపి మేకపాలతో నూరి నెరసినవెండ్రుకల నూడదీసి యచ్చోట బూసిన వెండ్రుకలు నెరయుట మానును.

పలితమునకు నస్యతైలము.

మూ. మార్కవస్వరసాత్ క్షీరాత్ ద్విప్రస్థం మధుకాత్ పలమ్. 267
తైః పచేత్ కుడవం తైలాత్ తన్నస్యం పలితాపహం,

వ్యా. భృంగరాజస్వరసము ఒకప్రస్థమును, ఆవుపాలు ఒకప్రస్థమును, అతి మధురకల్కము నొకపలమును, నాల్గుపలములు నూనెను కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి నస్యము చేసిన పలితమును హరించును.

పలితమునకు మహానీలతైలము.

మూ. ఆదిత్యవల్ల్యా మూలాని కృష్ణసైరేయకస్య చ. 268
సురసస్య చ పత్రాణి పత్రం కృష్ణశణస్య చ,
మార్కవః కాకమాచీ చ మధుకం దేవదారు చ. 269
పృథగ్దశపలాంశాని పిప్పల్యస్త్రిఫలాఽఞ్జనం,
ప్రపౌణ్డరీకం మఞ్జిష్ఠా లోధ్రం కృష్ణాఽగురూత్పలమ్. 270
ఆమ్రాస్థి కర్దమః కృష్ణో మృణాళం రక్తచన్దనం,
నీలీభల్లాతకాస్థీని కాసీసం మదయన్తికా. 271
సోమరాజ్యసనః శస్త్రం కృష్ణా పిణ్డీతచిత్రకౌ,
పుష్కరార్జునకాశ్మర్యాణ్యామ్రజమ్బూఫలాని చ. 272
పృథక్పఞ్చ పలాంశాని తైః పిష్టైరాఢకం పచేత్,
వైభీతకస్య తైలస్య ధాత్రీరసచతుర్గుణమ్. 273
కుర్యాదాదిత్యపాకం వా యావచ్ఛుష్కో భవేద్రసః,
లోహపాత్రే తతః పూతం సంశుద్ధముపయోజయేత్. 274
పానే నస్యక్రియాయాం చ శిరోఽభ్యఙ్గే తథైవ చ,
ఏతచ్చక్షుష్యమాయుష్యం శిరసస్సర్వరోగనుత్. 275
మహానీలమితి ఖ్యాతం పలితఘ్నమనుత్తమం,

(ఇతి మహానీలతైలమ్.)

వ్యా. ప్రొద్దుతిరుగుడుచెట్టుయొక్క వేళ్లు, నల్లగోరింటవేళ్లు, తులసియాకు,
జనుములయాకు, గుంటకలగర, కాచి, అతిమధురము, దేవదారుచెక్క, ఇవి యొక్కొ
పదేసిపలములు, పిప్పళ్లు, త్రిఫలములు, సుర్మారాయి, పౌండరీకమను గంధద్రవ
మంజిష్ఠి,లొద్దుగుపట్ట,కృష్ణాగరు,నల్లకలువలు, మామిడిముట్టెలలోని పప్పు,నల్లనిబురుద
తామరదుంపలు, రక్తచందనము, నీలివిత్తనములు, జీడిగింజలు, అన్నభేది, అడవి
బావంచివిత్తులు, వేగిస, ఉక్కరాపాడి, నల్లని ప్రంగచెట్టుపట్ట, నల్లని చిత్రమూ
పుష్కరమూలము, మద్దిపట్ట, నేలగుమ్మడు, మామిడిపండ్లు, నేరేడుపండ్లు, ఇవి వేరు
నైదేసి పలములు; పైజెప్పిన భాగములవంతున నన్నిటిని జేర్చి నూరి కల్కము
తానికాయల నూనె నొకయాఢకపరిమితమును కలిపి, తైలమునకు నాలుగింతలు ఉ
కాయలరసమును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయనగును. లేక యెం
తైలమునందలి రసమంతయు చుండునట్లునిచి, పక్వమైన పిదప శుభ్రముగ వడియ
పానమునకు నస్యమునకును శిరస్సున కభ్యంగనము చేసికొనుటకు నుపయోగించన
ఇయ్యది నేత్రములకు హితకరంబును, ఆయువును వృద్ధినందించునదియు, శిరోరోగ
నన్నిటిని హరించునదియు నగు మహానీలతైలమని చెప్పబడును. పలితమును హరిం
కిది యుత్తమ మైనతైలము.

(ఈతైలయోగమున కల్కపరిమాణము అధికముగ తంత్రకారులచే విధింపబ
కావున ఉత్సర్గపరిభాష ననుసరింపక యీయపవాదశాస్త్రము ననుసరించి యథోక్త
గ్రహింపనగును. మరియు నీయోగమున బహువచననిర్దేశముచేతనే కల్కద్రవ్యప
వేరువేరుగ భాగనిర్ణయ మేర్పడుచున్నను "పృథగ్దశపలాంశాని పిప్పలీత్రిఫలాఽఞ్జ
అని 'పృథక్' అనుపదమును చెప్పుటవలన త్రిఫలములు మూడును కూడ వేరు
పదేసిపలముల గ్రహింపవలెనని తంత్రకారుల యభిప్రాయము. దీనిచేత పరిమాణ
ప్రధానముగజేసి నిర్దేశించు స్థలములయందు త్రిఫల-దశమూలాదులను సముదాయ
ములు గ్రహింపవలెననియు, ద్రవ్యప్రధాననిర్దేశస్థలమున త్రిఫలాదివస్తుసము
మునకు వేరువేరు భాగకల్పనమనియు తంత్రకారులయాశయమని యెరుంగునది.)

పలితాదులకు ప్రతిమర్శనస్యము.

మూ. ప్రపౌణ్డరీకమధుకపిప్పలీచన్దనోత్పలైః.
కార్షికైస్తైలకుడవో ద్విగుణామలకీరసః,
సిద్ధః సప్రతిమర్శస్స్యాత్ సర్వమూర్ధగదాపహః.
(పలితఘ్నో విశేషేణ కృష్ణాత్రేయేణ భాషితః,)

వ్యా. ప్రపౌండరీకము, అతిమధురము, పిప్పళ్లు, చందనము, నల్లకలువలు, వీనిని ప్రత్యేక మొక్కొకకర్ష మువంతున గూర్చి నూరి కల్కముజేసి, నాల్గుపలముల నూనెలో కలిపి, తైలమునకు రెట్టింతలు యుసిరికకాయలరసమును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి ప్రతిమర్శమను నస్యమున కుపయోగించినచో శిరోరోగము లన్నియు నివర్తించును. ఈతైలము పలితమును విశేషముగ హరించునని కృష్ణాత్రేయులచే జెప్పనంబడినది.

ప్రతిమర్శనస్యస్వరూపము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"ప్రతిమర్శనస్య మాత్రా తు ద్విద్విబిన్దుమితా మతా, ప్రత్యేకశో నాసికయోః స్నేహానేతి వినిశ్చితమ్." నస్యమునకు నిర్ణీతములగు తైలము ఘృతము మున్నగు ద్రవౌషధములను ఒక్కొక నాసారంధ్రమునను రెండేసి బిందువులవంతున ప్రయోగించిన నస్యాది ప్రతిమర్శనస్యమని యర్థము. (ఈసంజ్ఞ ప్రయోగింపబడు నౌషధపరిమాణము వలన కలిగినదని యెరుంగునది.)

పలితహరముఖాలేపము.

మూ. క్షీరం ప్రియాలయష్ట్యాహ్వే జీవకాద్యో గణస్తిలాః. 278
కృష్ణా వక్త్రే ప్రలేపస్స్యాత్ హరిలోమనివారణః,

వ్యా. చారపప్పు, అతిమధురము, జీవకాదిగణద్రవ్యములు, నువ్వులు, పిప్పళ్లు, వీనినన్నిటిని గూర్చి యావుపాలతో నూరి ముఖమునకు బూసికొనిన పింగళవర్ణము కల్గి యుండు వెండ్రుకలు నల్లబడును.

కేశరంజనప్రలేపము.

మూ. తిలాస్సామలకాశ్చైవ కిఞ్జల్కో మధుకం మధు. 279
బృంహయేద్రఞ్జయేచ్చైతత్ కేశాన్ మూర్ధప్రలేపనాత్,

వ్యా. నువ్వులు, ఉసిరికకాయలబెరడు, తామరకమలములలోని కేసరములు, అతిమధురము, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి మెత్తగ తేనె బోసి నూరి తలకు పూసినయెడ వెండ్రుకల కుదుళ్లకు బలమును కల్గించి వృద్ధినందించి తెల్లబడిన వెండ్రుకల నల్లగ జేయును.

కేశరంజనప్రలేపము, రెండవది.

మూ. పచేత్తైన్దవయుక్తామ్రైః అయశ్చూర్ణం సతణ్డులమ్. 280
తేనాఽఽలిప్తం శిరశ్శుద్ధం అస్నిగ్ధముషితం నిశి,
తతః ప్రాతః త్రిఫలాక్వాథం స్యాత్కృష్ణమృదుమూర్ధజమ్. 281

వ్యా. సైంధవలవణమును, ఇనుపరాపొడిని,బియ్యమును సమభాగములుగ గూర్చి మెత్తని చూర్ణముగజేసి శుక్తము మున్నగు ద్రవముల కలిపి యుడికించి, శిరస్సున నూనె జిడ్డు లేక శుభ్రముగ నుండునట్లు స్నానముచేసిన పిదప పైజెప్పిన యౌషధమును బూసి రాత్రియంతయు నూరున ట్లునిచి, మరుసటిదినముదయమున త్రిఫలముల జేర్చి కాచబడిన నీళ్లచే శుభ్రముగ కడిగిన వెండ్రుకలు నల్లబడి మెత్తనై చక్కగ పెరుగును.

కేశరంజన ప్రలేపము, మూడవది.

మూ. అయశ్చూర్ణోఽమ్లపిష్టశ్చ రాగస్త్రిఫలో వరః,

వ్యా. ఇనుపరాపొడిని త్రిఫలములను సమములుగ గూర్చి అమ్లరసద్రవముల కలిపి మెత్తగ నూరి వెండ్రుకలకు పూసిన నెరసిన వెండ్రుకలు నల్లబడి వృద్ధినొందును. ఇయ్యది వెండ్రుకలకు రంగునుకల్గించుటకు ప్రశస్తమైన యౌషధము.

అనుక్తచికిత్సాసంగ్రహము.

మూ. కుర్యాచ్ఛేషేషు రోగేషు క్రియాం స్వాం స్వాచ్చికిత్సితాత్,
శేషేష్వాదా చ నిర్దిష్టా సిద్ధా చాన్యా ప్రవక్ష్యతే. 282

వ్యా. ఇత్తెరంగున పీనసరోగమువలన సంభవించు నుపద్రవరూపముగ నిర్దేశింపబడిన వ్యాధులలో పలితముపరకుంగలరోగములకు నిదానక్రమానుసారముగ చికిత్స చెప్పబడినది. తక్కుంగల దప్పి, శ్వాసకాసములు, జ్వరము, రక్తపిత్తము, అను పీనసోపద్రవములకు, ఆయాస్వతంత్రరోగముల చికిత్సితములలో జెప్పబడిన ఆయా రోగ చికిత్సలను చేయనగును. మరియు వస్తి-హృదయ-శిరోరూపములగు మర్మముల మూడిటి యందు జనించురోగముల నుద్దేశించి యిచ్చట చెప్పబడినవి గాక తక్కిన (త్రిమర్మ సంబంధములగు) రోగములకు ఈత్రిమర్మీయచికిత్సితమున వాతాదిదోషసంబంధమును జెప్పక సామాన్యముగ జెప్పబడిన చికిత్సలను ఆయారోగములకు చేయనగును. మరియు నిచ్చట చెప్పబడిన త్రిమర్మీయ రోగములకు సిద్ధిస్థానమున త్రిమర్మీయసిద్ధియను తొమ్మిదవయధ్యాయమున జెప్పబడు చికిత్సల నాచరింపందగును.

స్వరభేదచికిత్స, అందు వాతికస్వరభేదచికిత్స.

మూ. సర్పింష్యుపరిభక్తాని స్వరభేదేఽనిలాత్మకే,
తైలైశ్చతుష్ప్రయోగైశ్చ బలారాస్నామృతాహ్వయైః. 283
బర్హితిత్తిరిదక్షాణాం పంచమూలశృతాన్ రసాన్,
మాయూరం క్షీరసర్పిర్వా పిబేత్త్ర్యూషణమేవ వా. 284

వ్యా. వాతముచే గల్గిన స్వరభేదమునందు ఆహారమును భుజించిన పిదప ఘృత పానము చేయుట చాలప్రశస్తము. మరియు వాతవ్యాధిచికిత్సితమున చెప్పబడు బలా తైలమును రాస్నాతైలమును అమృతాతైలమును పానము అభ్యంగము గండూషము వస్తికర్మము అను నాల్గువిధములగు చికిత్సలయందు నుపయోగించవలెను. మరియు పంచమూలముల జేర్చి పక్వముచేయబడిన నెమలియొక్కయు తీతువుపిట్టయొక్కయు కోడియొక్కయు మాంసరసములను, (ఈయధ్యాయమున శిరోరోగచికిత్సలో చెప్ప బడిన) మాయూరఘృతమును, క్షీరమును, (కాసచికిత్సితమున చెప్పబడిన త్ర్యూషణ ఘృతమును త్రాగవలెను.

ఇచ్చట వాతవ్యాధిచికిత్సితమున "బలాశతం గుడూచ్యాశ్చ......వాతవ్యాధి వినాశనమ్" (చి. అ. ౨౮) అని చెప్పబడిన బలాతైలమును "రాస్నాసహస్రనిర్యూహే ...అనిలార్తినుత్" (చి. అ. ౨౮) అని చెప్పబడు రాస్నాతైలమును; "తులాః పఞ్చ గుడూచ్యాస్తు......తైలాగ్ర్యమమృతాహ్వయమ్" (చి. అ. ౨౮) అని చెప్ప బడు అమృతాతైలమును; పానాభ్యంజనగండూషవస్తివిధానములకు గ్రహించునది. మరియు "వాతికే శిరసో రోగే...గలరోగనుత్." మాయూరమితి విఖ్యాతం ఊర్ధ్వజత్రుగదాపహమ్" అని యీయధ్యాయమున జెప్పబడిన మాయూరఘృతమును; కాసచికిత్సితమున "త్ర్యూషణం త్రిఫలాం......త్ర్యూషణం నామ విఖ్యాతం ఏతద్ఘృతమనుత్తమమ్" (చి. అ. ౧౮. శ్లో. ౩౬. ౩౭) అని చెప్పబడిన త్ర్యూషణాది ఘృతమును పానమునకు గ్రహించునది.

"చతుష్ప్రయోగైః" అను పదముచేత పాన-అభ్యంగ-గండూష-వస్తిప్రయోగ ములు నాల్గును గ్రహింపబడును.

మరియు ప్రతిశ్యాయముచే జనించు రోగముల నిర్దేశించునపుడు "వైస్వర్యశో షాశ్చ తతో భవన్తి" అని స్వరభేదము నిర్దేశింపబడినది. కాని వాతాదిభేదలక్షణములు వివరింపబడలేదు. ఐనను రాజయక్ష్మ చికిత్సితమున—"వాతాత్పిత్తాత్కఫాత్ రక్తాత్ కాసవేగాత్సపీనసాత్, స్వరభేదో భవేత్." (చి. అ. ౮. శ్లో. ౫౩) అని యుపక్ర మించి చెప్పబడిన వాతాదిస్వరభేదలక్షణముల గ్రహించునది. చికిత్సలు అచ్చటనే చెప్పబడినను ఈప్రకరణమున నధికృతంబగుటచేత మరల విస్తారముగ చెప్పబడినది.

పైత్తికస్వరభేదచికిత్స.

సూ. పైత్తికే తు విరేకస్స్యాత్ పయశ్చ మధురైః శృతం,
సర్పిర్గుడాఘృతం తిక్తం జీవనీయం వృషస్య వా. 285

వ్యా. పిత్తముచే కల్గిన స్వరభేదమున విరేచనము చేయించి, మధురద్రవ్యముల జేర్చికాచి సిద్ధముచేయబడిన పాలను త్రాగవలెను. మరియు క్షతక్షీణచికిత్సితమున జెప్ప బడిన సర్పిర్గుడములను, తిక్తద్రవ్యముల జేర్చి, పక్వముచేయబడిన ఘృతమును, వాత రక్తచికిత్సితమున జెప్పబడుజీవనీయఘృతమును, రక్తపిత్తచికిత్సితమున చెప్పబడిన వాశా ఘృతమును ఉపయోగింపందగును.

(ఇచ్చట క్షతక్షీణచికిత్సితమున "బలా విదారీ హ్రస్వా చ......శస్తాః పార్శ్వ శిరశ్శూలే భేదే చ స్వరవర్ణయోః" (చి. అ. ౧౧. శ్లో. ౫౬. ౬౧) అని యుపక్ర మించి చెప్పబడిన సర్పిర్గుడయోగములను: వాతరక్తచికిత్సితమున "ద్వే పఞ్చమూలే వర్షాభూ......జీవనీయమిదం సర్పిః వృష్యం వన్ధ్యాసుతప్రదమ్" (చి. అ. ౭. శ్లో. ౦౦) అని చెప్పబడినవాశాఘృతయోగమును గ్రహించునది.)

కఫజస్వరభేదచికిత్స.

మూ. కఫజే స్వరభేదే తు తీక్ష్ణం మూర్ధవిరేచనం,
విరేకో వమనం ధూమః యవాన్నకటుసేవనమ్. 286
చవ్యభార్గ్యభయావ్యోషక్షారమాక్షీకచిత్రకాః,
లిహ్యాద్వా పిప్పలీపథ్యే జీర్ణం మద్యం పిబేచ్చ సః. 287

వ్యా. కఫముచే గల్గిన స్వరభేదమున తీక్ష్ణమైన యౌషధముచే శిరోవిరేచనమును కాయవిరేచనవమనములను,ధూమపానమును,కటురసవ్యంజనముతో గూడిన యవాన్నమును సేవింపదగును. మరియు చవ్యము, భారంగి, కరకకాయలబెరడు, త్రికటుకములు, యవ క్షారము, చిత్రమూలము, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించవలెను. లేక పిప్పళ్లను కరకకాయలను చూర్ణముచేసి యైనను తేనెతో కలిపి సేవించి ప్రాతమద్యమును వెంటనే త్రాగవలెను.

రక్తజస్వరభేదచికిత్స.

మూ. రక్తజే స్వరభేదే తు సఘృతాః (సంస్కృతాః) జాఙ్గలా రసాః,
ద్రాక్షావిదారీక్షురసాః సఘృతక్షౌద్రశర్కరాః 288
యచ్చోక్తం క్షయకాసఘ్నం తచ్చ సర్వం చికిత్సితం,
పిత్తజస్వరభేదఘ్నం సిరావేధశ్చ రక్తజే. 289

వ్యా. రక్తముచే కల్గిన స్వరభేదమున జాంగలజంతువులమాంసరసములను ఘృత మును చేర్చి యుపయోగింపనగును. మరియు ద్రాక్షపండ్లరసమును, నేలగుమ్మడిగడ్డరసమును, చెరకురసమును, అందు నేతిని తేనెను చక్కెరను కలిపి త్రాగవలెను.

మరియు క్షయజకాసహరమైన చికిత్సయు, పిత్తజస్వరభేదమునకు జెప్పబడిన చికిత్సయు, సిరావ్యధనంబును రక్తజస్వరభేదమున నుపయోగింపదగును.

సాన్నిపాతికస్వరభేదచికిత్స.

మూ. సన్నిపాతే హితాః సర్వాః క్రియా న తు సిరావ్యధః,
ఇత్యుక్తం స్వరభేదస్య సమాసేన చికిత్సితమ్. 290

(ఇతి స్వరభేదచికిత్సా.)

వ్యా. సన్నిపాతమున కల్గిన స్వరభేదమున వాతికాదులకు పైని వేరువేరుగ చెప్పబడిన చికిత్సల నన్నిటిని చేయదగును. సిరావ్యధనమును మాత్రము చేయంజనదు. ఇత్తెరంగున స్వరభేదచికిత్సితము సంగ్రహముగ జెప్పబడినది.

ఉక్త-అనుక్తచికిత్సాసంగ్రహము.

భవన్తి చాత్ర:—

మూ. వాతపిత్తకఫాః నృణాం వస్తిహృన్మూర్ధసంశ్రయాః,
తస్మాత్తత్స్థానసామీప్యాత్ హర్తవ్యా వమనాదిభిః. 291

వ్యా. శరీరమునందలి వాత-పిత్త-కఫములు మూడును క్రమముగ వస్తియందును హృదయమునందును శిరస్సునందును ఆశ్రయించి నియతముగ నుండును. (వాతము వస్తియందును, పిత్తము హృదయమునందును, కఫము శిరస్సునందును ఆశ్రయించి యుండుననుట). కావున వాతాదిస్థానముల సమీపమును బట్టియు ఆయాస్థానమునుబట్టియు నాదోషమునకు జెప్పిన వమనాదికర్మలచే చికిత్స జేయనగును. (వాతమునకు వస్తికర్మయు, పిత్తమునకు విరేకంబును, కఫమునకు వమనంబును నియతమైన చికిత్స యగును. కావున, వాతాదులు ప్రకోపమునొంది స్థానాంతరమున జేరునపుడు, అయ్యది యేస్థానమున జేరునో ఆస్థానమున నియతముగ నుండు దోషమునకు విధించిన వమనాది చికిత్సలచే సామీప్యమునుబట్టి యుపచరించుట యుక్తమని భావము).

త్రిదోషములు విరోధములేకుండుటకు కారణము.

మూ. అధ్యాత్మలోకో వాతాద్యైః లోకో వాతరవీన్దుభిః,
పీడ్యతే ధార్యతే చైవ వికృతాఽవికృతైస్తథా. 292
విరుద్ధైరపి న త్వేతే గుణైర్ఘ్నన్తి పరస్పరం,
దోషాస్సహజసాత్మ్యత్వాత్ విషం ఘోరమహీనివ. 293

వ్యా. గాలియు, సూర్యుడును, చంద్రుడును వానివానికి స్వభావసిద్ధములగు ధర్మములు మిక్కుటముగ నైనను తక్కువగ నైనను ఉన్నచో జగత్తునకు బాధకల్గించును,

అటుగాక స్వాభావికములగు శీతోష్ణాదిధర్మములు న్యూనాతిరేకము లేక సమస్థితి నుండు నెడ మూడును కలిసి జగమునకు ఆధారభూతమై చెడనీయక పోషించును. అత్తెరంగున నే వాత-పిత్త-కఫములు మూడును స్వప్రమాణమునకన్న న్యూనాతిరేకము లైనచో జీవలోకమును జ్వరాదిరోగముల గల్గించి బాధించును. సమస్థితి నున్నయెడ ప్రాణికోటిని పోషించును.

మరియు నీ వాతపిత్తకఫములు మూడును పరస్పరవిరుద్ధములగు గుణములు కల్గియున్నను, అయ్యవి శరీరముతో కూడ పుట్టి సాత్మ్యము లైయుండుటంజేసి (సర్పమునకు స్వభావసిద్ధమై శరీరముతోడ పుట్టిన క్రూరమైనవిషము సర్పములను చంపకుండువిధముగ) యొకదాని నింకొకటి విరుద్ధగుణములచే హరింపనేరవు. (దోషములు మూడును బాహ్యవాతాదిసాదృశ్యమునుబట్టి వాతము 'గాలిని బోలె లాఘువాదిగుణములు కల్గినదియనియు, పిత్తము సూర్యునిబోలె తీవ్రగుణములు కల్గినది యనియు, కఫము చంద్రునిబోలె శీతాదిగుణములు కల్గినదియనియు తెలిసెడి. మరియు శ్లేష్మము స్నేహపైచ్ఛిల్యగౌరవాది గుణములు కల్గినది. వాతము ఈగుణములకు విరుద్ధములైన రౌక్ష్యలాఘువాదిగుణముల కల్గియుండును. అట్టి విరుద్ధగుణములు కల్గియున్నను నయ్యవి సహజసాత్మ్యము లగుటంజేసి పరస్పరము హానినొందక వానివానికృత్యముల జేయుచు సమస్థితియందును శరీరమును పోషించును. వికృతి జెందినపుడు శరీరమును రోగములచే బాధించును. అని ముఖ్యభావము.)

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః—

మూ. త్రిమర్మజానాం రోగాణాం నిదానాకృతిభేషజం,
విస్తరేణ పృథగ్దిష్టం త్రిమర్మీయే చికిత్సితే. 294

వ్యా. త్రిమర్మీయచికిత్సితమను నీయధ్యాయమున వస్తి, హృదయము, శిరస్సు అనునీ ప్రధానమర్మముల మూటియందును సంభవించు రోగములనిదానంబులును, లక్షణంబులును, చికిత్సలును వేరువేర విస్తరముగ వివరింపబడినవి.

ఇత్యగ్నివేశకృతే తంత్రే చరకప్రతిసంస్కృతే దృఢబలసంపూరితే
చికిత్సాస్థానే త్రిమర్మీయచికిత్సితం నామ
షడ్వింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును, చరకప్రతిసంస్కృతంబును, నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమున సూత్రస్థానమునందలి దృఢబలసంపూరితభాగమున త్రిమర్మీయచికిత్సిత మనునది యిరువదియారవ యధ్యాయము.

సప్తవింశాధ్యాయము.

అవతరణిక:—త్రిమర్మీయచికిత్సితమున ననేకరోగములు పంచకర్మసాధ్యములుగ గనబడుచున్నవి. అట్టిరోగముల చికిత్సావిధానమును వివరించునపుడు, వానికి విరుద్ధముగ పంచకర్మములచే సాధింపరాని యూరుస్తంభమనువ్యాధి తంత్రకారునికి స్మృతిపథగోచరమై యట్టి యూరుస్తంభచికిత్సితము నిచ్చట చెప్పదొడంగెను. లోకమున పరస్పర విరుద్ధములుగ నుండువస్తువులలో నొకదాని చూచునపుడు దానికి విరోధిగ నుండు వేరొండువస్తువు జ్ఞప్తికివచ్చుట సాజము:—ముంగిసను చూచినప్పుడు దానికివిరోధియగు సర్పము జ్ఞప్తికివచ్చును కదా? ఆతీరున పంచకర్మసాధ్యరోగముల దలంచుటచే పంచకర్మాసాధ్యమగు నూరుస్తంభము ఆచార్యునకు స్మృతిపథారూఢమై దానిచికిత్సితమును వెంటనే యీక్రింద వివరించెను.

అధ్యాయప్రారంభము.

మూ. అథాత ఊరుస్తమ్భచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. త్రిమర్మీయచికిత్సితమును జెప్పినపిదప నూరుస్తంభచికిత్సితమును భగవానుడగు నాత్రేయు డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

అగ్నివేశునిప్రశ్నము.

మూ. శ్రియా పరమయా బ్రాహ్మ్యా పరయా చ తపశ్శ్రియా,
అహీనం చన్ద్రసూర్యాభ్యాం సుమేరుమివ పర్వతమ్. 3
(అహీనపూర్వం చన్ద్రార్కాదిభ్యో మేరుమివాఽచలమ్)
ధీధృతిస్మృతివిజ్ఞానజ్ఞానకీర్తిక్షమాలయం,
అగ్నివేశో గురుం కాలే సంశయం పరిపృష్టవాన్. 4

వ్యా. మిగుల శ్రేష్ఠమైన బ్రహ్మతేజస్సుతోడను, తపస్సంపత్తితోడను నిరంతరముగ కూడికొని, చంద్రసూర్యులతో నెడలేక కూడియుండు మేరువును బోలినవాడును, బుద్ధియు, ధారణాశక్తియు, జ్ఞానవిజ్ఞానంబులును, కీర్తియు, ఓర్పును కలవాడును, గురువర్యుడును నగునాత్రేయునింగని యుక్తమైన సమయమున నగ్నివేశులు తనకు గల్గిన సంశయము నిట్లడుగం దొడంగెను.

మూ. భగవన్! పఞ్చకర్మాణి సమస్తాని పృథక్తథా,
నిర్దిష్టాన్యామయానాం హి సర్వేషామేవ భేషజమ్. 5
దోషజోఽస్త్యామయః కశ్చిత్ యస్య తాని భిషగ్వర!
న స్యుశ్శక్తాని శమనే సాధ్యస్య క్రియయా సతః? 6
"అస్త్యూరుస్తమ్భః" ఇత్యుక్తే గురుణా తస్య కారణం,
సలిఙ్గభేషజం భూయః పృష్టస్తేనాఽబ్రవీద్గురుః 7

వ్యా. త్రికాలజ్ఞానసంపన్నుడును వైద్యవరుడును నగు నోగురువర్యా! వమన విరేచనాది పంచకర్మములును వేరువేరుగను అన్నియు కలిసియు సకలరోగములకును చికిత్స యగునని నిర్దేశింపబడినది. అట్టి పంచకర్మములచే శమింపజేయ వలనుపడనివ్యాధి, సాధ్యావస్థలో జేరినదోషజవ్యాధులలో నెద్దియైన నొకటి కలదా? యని యడుగ నూరుస్తంభమను వ్యాధి పంచకర్మములచే శమింపనిది యొకటి కలదని గురువు చెప్పెను. అయ్యది జనించుటకు కారణములను దానిలక్షణములను చికిత్సను చెప్పుమని మరల నగ్నివేశు లడుగ గురువర్యులగు నాత్రేయు లిట్లు చెప్పందొడంగెను.

ఊరుస్తంభనిదానము, సంప్రాప్తియు.

మూ. స్నిగ్ధోష్ణలఘు(గురు)శీతాని జీర్ణాఽజీర్ణే సమశ్నతః,
ద్రవశుష్కదధిక్షీరగ్రామ్యానూపౌదకామిషైః. 8
పిష్టవ్యాపన్నమద్యాతిదివాస్వప్నప్రజాగరైః,
లఙ్ఘనాఽధ్యశనాయాసభయవేగవిధారణైః. 9
స్నేహోచ్చామం చితం కోష్ఠే వాతాదీన్ మేదసా సహ,
రుద్ధ్వాశు గౌరవాదూరూ యాత్యధోగైః సిరాదిభిః. 10
పూరయన్ సక్థిజఙ్ఘోరు దోషో మేదోబలోత్కటః,
అవిధేయపరిస్పన్దం జనయత్యల్పవిక్రమమ్. 11
మహాసరసి గమ్భీరే పూర్ణేఽమ్బు స్తిమితం యథా,
తిష్ఠతి స్థిరమక్షోభ్యం తద్వదూరుగతః కఫః. 12
గౌరవాయాస(మ)సఙ్కోచదాహరుక్సుప్తికమ్పనైః,
భేదస్ఫురణతోదైశ్చ యుక్తో దేహం నిహన్త్యసూన్. 13
ఊరూ శ్లేష్మా సమేదస్కో వాతపిత్తేఽభిభూయ తు,
స్తమ్భయేత్ స్థైర్యశైత్యాభ్యాం ఊరుస్తమ్భస్తతస్స్మృతః. 14

వ్యా. భుజింపబడినయాహారము కొంచెముగ జీర్ణమై యజీర్ణశేష ముండునట్టి యవస్థయందు స్నిగ్ధోష్ణములును, లఘుశీతంబులును; ద్రవ-శుష్కంబులును నగు పరస్పర విరుద్ధగుణాదులు కల పదార్థములను ఒకటిగ జేర్చి భుజించినను; పెరుగు పాలు, గ్రామ్య-అనూప-ఔదకజంతువులమాంసముల నొకటిగ గూర్చి భుజించినను, పిండితో జేయబడిన భక్ష్యాదులను చెడినమద్యమును అధికముగ త్రాగినను, పగటియం దధికముగ నిద్రపోయినను, రాత్రులయందు నిదురమేల్కొంచియున్నను, ఉపవాసము జేసినను, భుజించిన వెంటనే మరల భుజించినను, శరీరమునకు శ్రమనుకల్గించు పనుల విశేషముగ జేసినను, భయపడినను, మలమూత్రవాతాదివేగముల నిరోధించినను, స్నేహము నధికముగ త్రాగినను, (ఈకారణములచేత) రసశేషరూపమైన యామరసము కోష్ఠమున నానాట సంచితమై నిలచి వృద్ధినొంది మేదస్సుతోకూడి వాతపిత్తకఫమార్గములను అడ్డగించి యాత్రిదోషములతో గూడి గురుత్వముచేత హృదయమునుండి క్రిందికి వ్యాపించుసిరలయందును ధమనులయందును వ్యాపించి శీఘ్రముగ నాసిరాధమనులమూలముగ క్రిందికి దిగజారి, మేదస్సుయొక్క బలముచేత మరింత బలమునొంది తొడలయందును పిక్కలయందును పూరించును. దానంజేసి స్పర్శము స్వాధీనమున లేక చలనాది వ్యాపారముల జేయ సామర్థ్యము లేకుండును. అట్టియెడ (మిక్కిలి లోతుకల సరస్సున జలము పరిపూర్ణముగ నిండియున్నపుడు అట్టిజలము నిశ్చలముగ కదలకుండువిధముగ) తొడలయందు నిండియుండు కఫము సంచలనము లేక నిల్కడగ నిలచి స్థిరముగ నుండును. అట్టియెడ మిక్కిలి భారమై ఆయాసమును సంకోచమును మంటను నొప్పిని కల్గించును. స్పర్శజ్ఞానము డుగును. కంపము కల్గును. పగులదీయునట్లు బాధయు కల్గును. అదరును, ఇట్టి బాధల గల్గించి శరీరమును ప్రాణములను హింసించును. మరియు కఫము మేదస్సుతో గూడి వాతపిత్తముల ధిక్కరించి యుత్కటమై తనయందలి స్థిరత్వశీతగుణములచేత తొడలను స్తంభింపజేయును. (ముడుచుటకును చాచుటకును వలనుపడకుండ జేయును.) కావున నీవ్యాధి యూరుస్తంభమని యన్వర్థముగ జెప్పబడునని భావము.

ఇచ్చట కఫంబును మేదస్సును సమానగుణము లగుటంజేసి కఫము మిక్కిలి వృద్ధినొంది బలిష్ఠమై వాతపిత్తములు కలిసి యున్నను వానిరెండిటిని తిరస్కరించి యూరువులను తనయందలి స్థైర్యశీతగుణములచేత స్తంభింపజేయును. ఈవిషయమునే తంత్రకారులు "ఊరూ శ్లేష్మా సమేదస్కః" అనుశ్లోకముచే నుపదేశించిరి. మరియు వాగ్భటాచార్యులు "తమూరుస్తమ్భమిత్యాహుః ఆఢ్యవాతమథాపరే" (అ. హృ. ని. అ. ౧౫) అని చెప్పిరి. కావున నీవ్యాధికి ఆఢ్యవాతమని నామాంతరము కూడ నున్నట్లు తెలిసెడి.

ఊరుస్తంభపూర్వరూపము.

మూ. ప్రాగ్రూపం ధ్యాననిద్రాఽతి స్తైమిత్యాఽరోచకజ్వరాః,
లోమహర్షశ్చ ఛర్దిశ్చ జంఘోర్వోస్సదనం తథా. 15

వ్యా. ఊరుస్తంభము కలుగుటకుముందు మనుజున కధికముగ చింతారూపమైన మనోవ్యాపారము కల్గును. అధికముగ నిద్రవచ్చును. శరీరము మొద్దుబారి జడముగ నుండును. అరోచకంబును జ్వరంబును కల్గును. గగుర్పాటు కల్గును. వాంతి యగును. పిక్కలయందును తొడలయందును నొప్పి పుట్టును. (ఇవి యన్నియు నూరుస్తంభమునకు పూర్వరూపములని భావము.)

ఊరుస్తంభమున స్నేహప్రయోగముచే గల్గుదోషము.

మూ. వాతశఙ్కిభిరజ్ఞానాత్ తస్య స్యాత్ స్నేహనాత్పునః,
పాదయోస్సదనం సుప్తిః కృచ్ఛ్రాదుద్ధరణం తథా. 16

వ్యా. పైజెప్పబడిన యూరుస్తంభము వాతవ్యాధి యని పొరబాటుపడి వాతమును హరించుటకై స్నేహమును పానాభ్యంగాదుల కుపయోగించినయెడ పాదములయందు తీవ్రమైన నొప్పి కల్గి స్పర్శమును బొత్తుగ నెరుంగకుండును. కాలు పైకెత్తుటకు మిగులకష్టముగ నుండును. (ఇచ్చట సంప్రాప్తియందు చెప్పబడిన సుప్తి-సంకోచాదుల బట్టి వాతవ్యాధి యని శంక కల్గునని భావము.)

ఊరుస్తంభలక్షణము.

మూ. జఙ్ఘోరుగ్లానిరత్యర్థం శశ్వచ్చాదాహవేదనే,
పదం చ వ్యథతే న్యస్తం శీతస్పర్శం న వేత్తి చ. 17
సంస్థానే పీడనే గత్యాం చాలనే చాప్యనీశ్వరః,
అన్యనేయౌ హి సమ్భగ్నౌ ఊరూపాదౌ చ మన్యతే. 18

వ్యా. ఊరుస్తంభమునందు పిక్కలయందును తొడలయందు తీవ్రమైన బాధ కల్గును. కాళ్లయందు మాటిమాటికి కొంచెముగ మంటయు నొప్పియు కల్గును. పాదములను క్రింద నునిచినయెడ బాధకల్గును. చల్లనిస్పర్శము కొంచెమైన తెలియబడదు. పాదములను సమముగ క్రింద నుంచుటకును, పీడనమునకును, నడచుటకును, కదలించుటకును సామర్థ్యము లేక, కాళ్లను తొడలును తనశరీరమునకు సంబంధము లేక వేరొకరిదానిని మోసికొని పోవుచున్నట్లు తలచును. (ఇది యూరుస్తంభస్వరూపలక్షణము.)

అటుగాక దోషములు ఊరువులయందు వ్యాపించి సరశ్లేష్మామముచేతను మేదస్సుచేతను నిరోధింపబడి స్థిరముగనిలచియుండు దోషములనుపైజెప్పిన వమన-విరేచన-వస్తికర్మములు వెడలింపనేరవు. కావున శోధనము ఊరువులయందు వ్యాపించిన దోషములను వెడలింప సమర్థము కానోపదు.

మరియు వాతస్థానమైన పిక్కలయందును ఊరువులయందును జేరిన దోషములు వాతము స్తంభించియుండుటవలనను, వాతమునందలి శీతగుణమువలనను, (మిక్కిలి లోతున నుండు జలమును మిట్ట కెక్కించి ప్రవహింపజేయ వలనుపడనిభంగి) శరీరము నందు క్రిందిభాగమైన యూరువుల నుండుదోషముల పైకి వ్యాపింపజేసి వెడలింప వమన-విరేచన వస్తిరూపశోధనము సమర్థము కానోపదు.

ఇచ్చట స్నేహనశబ్దముచేత పానాభ్యంగరూపస్నేహనంబును స్నేహములతో నిర్వర్తింపబడు అనువాసనవస్తియు గ్రహింపబడును. విరేచనశబ్దముచేత నిరూహవస్తియు గ్రహింపబడును. నస్యము ఊరుగతదోషముల వెడలింప ప్రసక్తము కాదు కావున నయ్యదియు నీరోగమున నకించిత్కరమని వేరుగ గ్రహింపబడలేదు.

ఊరుస్తంభచికిత్సాక్రమము.

మూ. తస్య సంశమనం నిత్యం క్షపణం శోషణం తథా,
యుక్త్యపేక్షీ భిషక్కుర్యా దధికత్వాత్కఫామయోః. 25

వ్యా. ఊరుస్తంభమునకు శమనంబును, ముఖ్యముగ చేయనగును, కఫంబును ఆమ రసంబును మిక్కిలి యధికములుగ నుండుటవలన, ఆరెంటిని పూర్తిగ నశింపజేయు చికిత్సను, ద్రవమును శోషింపజేయుచికిత్సను యుక్తి ననుసరించి చేయనగును. కానిశోధనము నొకప్పుడు చేయదగదని భావము.

ఊరుస్తంభమున పథ్యాహారములు.

మూ. సదా రూక్షోపచారాయ యవశ్యామాకకోద్రవాన్,
శాకై రలవణై ర్దద్యాత్ జలతైలోపసాధితైః. 26
సునిషణ్ణకనిమ్బార్కవేత్రాగ్రవ్యాధపల్లవైః,
వాయసీవాస్తుకై రన్యైః తిక్తైశ్చ కులకాదిభిః. 27

వ్యా. ఎల్లప్పుడు రూక్షములగు నుపచారముల చేసికొనుచున్న రోగికి నీరు చెంచలియాకు, వేపచిగుళ్లు, జిల్లేడుచిగుళ్లు, పేముచిగుళ్లు, రేలచిగుళ్లు, కాచియాకు, చెంచలియాకు, కాకరకాయలు మున్నగు చేదుప్రధానముగ గల శాకములను ఉప్పు

చేర్చక నీళ్లలో నుడికించి తైలముచే తిరుగబోతపెట్టి పక్వము చేయబడిన కూరలతో యవాన్నమును చామలయన్నమును కొఱ్ఱలయన్నమును భుజింపజేయవలెను.

—◎ ఊరుస్తంభహరక్షారాదిప్రయోగము. ◎—

మూ. క్షారాఽరిష్టప్రయోగాశ్చ హరీతక్యాస్తథైవ చ,
మధూదకస్య పిప్పల్యాః ఊరుస్తమ్భవినాశనః. 28

వ్యా. యవక్షారము మున్నగు క్షారములు, అరిష్టములు, కరకకాయలు, తేనెతో కూడినజలము, పిప్పళ్లు, వీనిని యథాయోగముగ ప్రయోగించినచో నూరుస్తంభమును హరించును.

—◎ ఊరుస్తంభహరచూర్ణయోగములు. ◎—

మూ. సమఙ్గాం శాల్మలీం బిల్వం మధునా సహ నా పిబేత్,
తథా శ్రీవేష్టకోదీచ్యదేవదారునతాన్యపి. 29
చన్దనం ధాతకీం కుష్ఠం తాలీసం నలదం తథా,

వ్యా. మంజిష్ఠి, బూరుగబంక, మారేడు, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెలో కలిపి సేవించినను; దేవదారుబంక, కురువేరు, దేవదారుచెక్క, గ్రంథితగరము, చందనము, ఆరెపువ్వు, చెంగల్వకోష్టు, తాలిసపత్రి, వట్టివేరు, వీనిని చూర్ణము చేసి తేనెతో కలిపి త్రాగినను ఊరుస్తంభము శమించును.

—◎ ఊరుస్తంభనాశకకల్కయోగములు. ◎—

మూ. ముస్తం హరీతకీం లోధ్రం పద్మకం తిక్తరోహిణీమ్. 30
దేవదారుహరిద్రే ద్వే వచాం కటుకరోహిణీం,
పిప్పలీం పిప్పలీమూలం సరలం దేవదారు చ. 31
చవ్యం చిత్రకమూలాని దేవదారు హరీతకీం,
భల్లాతకం సమూలాం చ పిప్పలీం పఞ్చ తాః పిబేత్. 32
సక్షౌద్రానర్ధశ్లోకోక్తాన్ కల్కానూరుగ్రహాపహాన్,

వ్యా. తుంగగడ్డలు, కరకకాయలబెరడు, లొద్దుగపట్ట, పద్మకాష్ఠము, కటుకరోహిణి, ఈద్రవ్యములనైనను; దేవదారుచెక్క, పసుపు, మ్రానిపసుపు, వస, కటుకరోహిణి, ఈద్రవ్యములనైనను; పిప్పళ్లు, మోడి, సరళమను వృక్షముయొక్క చెక్క, దేవదారుచెక్క, ఈద్రవ్యములనైనను; చవ్యము, చిత్రమూలపువేళ్లు, దేవదారుచెక్క,

కరకకాయల జెరడు, ఈద్రవ్యములనైనను; జీడిగింజలు, మోడి, పిప్పళ్లు, ఈద్రవ్యముల నైనను, మెత్తగనూరి కల్కముచేసి తేనెతో కలిపి త్రాగినను ఊరుస్తంభమును హరించును. ఇచ్చట పైజెప్పబడిన శ్లోకములలో ,నైదర్ధశ్లోకములచే జెప్పబడి ద్రవ్యగణముల నైదిటిని వేరువేరుగ నైదుకల్కములుగ గల్పించి యుపయోగింపవలెను.

ఊరుస్తంభహరచూర్ణ యోగములు.

మూ. శార్జ్గేష్టాం మదనం దన్తీ వత్సకస్య ఫలం వచాం (త్వచామ్.) 33
మూర్వామారగ్వధం పాఠాం కరఞ్జం కులకం తథా,
పిబేన్మధుయుతం తుల్యం చూర్ణం వా వారిణాప్లుతమ్. 34
సక్షౌద్రం దధిమణ్డైర్వాప్యూరుస్తమ్భవినాశనం,

వ్యా. గురిగింజ, మ్రంగకాయ, నేపాళపువేళ్లు, కొడిసెపాలవిత్తులు, వస, చాగపట్ట, రేలపట్ట, చిరుబొద్ది, కానుగపట్ట, కాకరవేళ్లు, వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణము చేసి నీళ్లలో కలిపి, అందు తేనెను చేర్చి త్రాగవలెను. లేక పైజెప్పిన చూర్ణమును పెరుగుమీది తేటనీటితో కలిపి తేనె చేర్చి యైనను త్రాగవలెను. దీనిచేత నూరుస్తంభము నివర్తించును.

మూర్వాదిచూర్ణము.

మూ. మూర్వామతివిషాం కుష్ఠం చిత్రకం కటురోహిణీమ్. 35
పూర్వవత్; గుగ్గులుం మూత్రే రాత్రిస్థితమథాపి వా,

వ్యా. చాగపట్ట, అతివస, చెంగల్వకోష్ఠు, చిత్రమూలము, కటుకరోహిణి వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి పైని చెప్పబడిన యోగమువలె నీళ్లలో కలిపి తేనె గూర్చి త్రాగవలెను. గుగ్గిలమును రాత్రియంతయు గోమూత్రమున నూరబెట్టి చూర్ణముచేసి నీళ్లలో కలిపి తేనె గూర్చి త్రాగినను ఊరుస్తంభమును హరించును.

స్వర్ణక్షీర్యాదిచూర్ణము.

మూ. స్వర్ణక్షీరీమతివిషాం ముస్తం తేజోవతీం వచామ్ 36
సురాహ్వాం చిత్రకం కుష్ఠం పాఠాం కటుకరోహిణీం,
లేహయేన్మధునా చూర్ణం సక్షౌద్రం వా జలాప్లుతమ్. 37

వ్యా. కంకుష్ఠము, అతివస, తుంగగడ్డలు, ఎక్కుడుతీగె, వస, దేవదారు, చిత్రమూలము, చెంగల్వకోష్టు, చిరుబొద్ది, కటుకరోహిణి, వీనినన్నిటిని చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించవలెను, లేక నీళ్లలో కలిపి తేనెను చేర్చి త్రాగవలెను.

ప్రియంగ్వాదిచూర్ణయోగములు.

మూ. ఫలీం వ్యాఘ్రనఖం హేమ పిబేద్వా మధుసంయుతం,
త్రిఫలాం పిప్పలీం ముస్తం చవ్యం కటుకరోహిణీమ్. 38
లిహ్యాద్వా మధునా చూర్ణం ఊరుస్తమ్భార్దితో నరః,

వ్యా. ప్రేంకణము, పులిగోరుచెట్టువేరు, నాగకేసరములు, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెతో చేర్చి నీళ్లతో కలిపి త్రాగవలెను. మరియు త్రిఫలములు, పిప్పళ్లు, తుంగగడ్డలు, చవ్యము, కటుకరోహిణి, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించవలెను. ఈచూర్ణములవలన నూరుస్తంభము శమించును.

ఊరుస్తంభమునం దవస్థానుసారముగ చికిత్సావిధి.

మూ. అపతర్పణజశ్చేత్స్యాత్ దోషస్సన్తర్పయేద్ధితమ్. 39
యుక్త్యా జాఙ్గలజైర్మాంసైః పురాణైశ్చైవ శాలిభిః,

వ్యా. అపతర్పణముచే కల్గిన యూరుస్తంభమున జాంగలమాంసములచేతను ప్రాతరాజనముల బియ్యపుటన్నముచేతను రోగికి సంతర్పణము చేయవలెను. (ధాతువులకు పుష్టినొందించవలె ననుట.)

ఊరుస్తంభమున వాతమును శమించుచికిత్స.

మూ. రూక్షణాద్వాతకోపశ్చేత్ నిద్రానాశార్తిపూర్వకః. 40
స్నేహస్వేదక్రమస్తత్ర కార్యో వాతామయాపహః,

వ్యా. రూక్షణరూపమైన చికిత్సచేత వాతము ప్రకోపించిన నిదురబట్టక బాధ కల్గినయెడ స్నేహము స్వేదము మున్నగు వాతహరమైన చికిత్సాక్రమము నాచరింపదగును. (ఇచ్చట రూక్షణముచే ప్రకుపితమైన వాతమును శమింపజేయుటకై స్నేహనాదిచికిత్స అవస్థానుసారముగ విధింపబడినది కావున సామాన్యముగ విధింపబడిన స్నేహనిషేధమునకు విరోధము లేదని యెరుంగునది.)

ఆవస్థికదోషహరతైలము.

మూ. పీలుపర్ణీ పయస్యా చ రాస్నా గోక్షురకో వచా. 41
సరళాఽగురుపాఠాశ్చ తైలమేభిర్విపాచయేత్,
సక్షౌద్రం ప్రసృతం తస్మాదఞ్జలిం వాఽపి నా పిబేత్. 42

వ్యా. చాగ, మనుబాల, సన్నరాష్ట్రము, పల్లేరు, వస, తెగడ, అగరు, చిరుబొ
వీని నన్నిటిని సమభాగములుగగూర్చి కల్కముచేసి, కల్కమునకు నాల్గింతలు నూనెయు
నూనెకు నాలుగింతలు జలమును గూర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి, అం
ప్రసృత (రెండుపలముల) పరిమితమైనను, అంజలి (నాల్గుపలముల) పరిమితమైన
తైలమును గ్రహించి తేనె కలిపి త్రాగవలెను. (ఇచ్చట సామాన్యపరిభాషచే తైలకల్ప
సెరుంగునది.)

కుష్ఠాదితైలము.

మూ. కుష్ఠశ్రీవేష్టకోదీచ్యసరళం దారు కేసరం,
అజగన్ధాఽశ్వగన్ధా చ తైలం తైస్సార్షపం పచేత్.
సక్షౌద్రం మాత్రయా తచ్చాప్యూరుస్తమ్భార్దితః పిబేత్,

వ్యా. చెంగల్వకోష్టు, శ్రీవేష్టమను గంధద్రవ్యము (దేవదారుబంకతో జే
గంధద్రవ్యవిశేషము), కురువేరు, సరళవృక్షముయొక్క వేరు, దేవదారుచెక్క, న
కేసరములు, ఓమము, పెన్నేరుగడ్డ, వీనిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి య
నూనె నాల్గుభాగములును, నూనెకు నాల్గుభాగములు జలమును జేర్చి తైలమును పక్వ
చేసి నాల్గవవంతు తేనెను కలిపి తగిన మాత్రతో సేవించిన నూరుస్తంభము శమించును

మూ (రౌక్ష్యోన్ముక్త ఊరుస్తమ్భాత్ తతశ్చ స విముచ్యతే.)

వ్యా. పైజెప్పబడిన తైలములను సేవించినయెడ రూక్షోపచారములచే గ
వాతప్రకోపము శమించి యూరుస్తంభంబును శమించును.

సైంధవాదితైలము.

మూ. ద్వే పలే సైన్ధవాత్ పఞ్చ శుణ్ఠ్యాః గ్రన్థికచిత్రకాత్,
ద్వే ద్వే భల్లాతకాస్థీని వింశతిః ద్వే తథాఢకే.
ఆరనాళాత్ పచేత్ ప్రస్థం తైలస్యైతైరపత్యదం,
గృధ్రస్యూరుగ్రహార్శోఽర్తిసర్వవాతవికారనుత్.

వ్యా. సైంధవలవణము రెండుపలములు, శుంఠి ఐదుపలములు, గ్రంథితగర
రెండుపలములు, చిత్రమూలము రెండుపలములు, జీడిగింజలు ఇరువది, వీని నన్ని
కల్కముచేసి ప్రస్థపరిమిత తైలమున జేర్చి అందు రెండాఢకములు ఆరన
మును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఈతైలము నుపయోగిం
యెడ సంతానము కల్గును. మరియు గృధ్రసీవాతము, ఊరుస్తంభము, అర్శోవా

వాతవ్యాధు లన్నియు నీతైలోపయోగమువలన శమించును. (ఇచ్చట "భల్లాతకాస్థీని వింశతిః" అనుచోట గింజలు ఇరువది యని యర్థము.)

అష్టకట్వరతైలము.

మూ. పలాభ్యాం పిప్పలీమూలనాగరాదష్టకట్వరః,
తైలప్రస్థస్సమో దధ్నా గృధ్రస్యూరుగ్రహాపహః. 47
(ఇత్యష్టకట్వరతైలమ్.)

వ్యా. పిప్పళ్లను మోడియు శుంఠియు చేరిన సముదాయము రెండుపలములను కల్కముచేసి ప్రస్థపరిమితమైన నూనెతో జేర్చి, అందు తైలమునకు నెనిమిది భాగములు (ఎనిమిదిప్రస్థములు) మజ్జిగను, ఒకప్రస్థము పెరుగును గూర్చి అన్నింటి నొకటిగ కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి, యుపయోగించిన గృధ్రసీవాతంబును, ఊరుస్తంభంబును నివర్తించును. ఇది అష్టకట్వరతైల మనబడును.

ఊరుస్తంభమున శ్లేష్మహరప్రలేపాదిబాహ్యచికిత్స.

మూ. ఇత్యాభ్యన్తరముద్దిష్టం ఊరుస్తమ్భస్య భేషజం,
శ్లేష్మణః క్షపణం త్వన్యత్ బాహ్యం శృణు చికిత్సితమ్. 48

వ్యా. ఇత్తెరంగున నూరుస్తంభమునకు సంబంధించిన అభ్యంతర (పానాదిరూపముగ శరీరమునందలి యంతర్భాగమున నుపయోగింపదగిన) ఔషధము చెప్పబడినది. ఊరుస్తంభమునకు ప్రధానకారణమైన కఫమును హరించునట్టి బాహ్య (శరీరమునందలి పైభాగమున ప్రలేపాదిరూపముగ నుపయోగింపదగిన) ఔషధములు ఈక్రింద వివరింపబడును.

కఫహరఉత్సాదనము.

మూ. వల్మీకమృత్తికామూలం కరఞ్జస్య ఫలం త్వచం,
ఇష్టకానాం తతశ్చూర్ణైః కుర్యాదుత్సాదనం భృశమ్. 49

వ్యా. పుట్టమట్టి, కానుగవేరు, కానుగవిత్తులు, కానుగపట్ట వీనినన్నిటిని చూర్ణముచేసి, అందు ఇటికెరాతిపొడిని కలిపి శరీరముపై రుద్దిన నూరుస్తంభమున కఫము నశించి బాధ నివర్తించును.

కఫనాశకోద్వర్తనము.

మూ. మూలైర్వాప్యశ్వగన్ధాయాః మూలైరర్కస్య వా భిషక్,
పిచుమర్దస్య వా మూలైః అథ వా దేవదారుణః. 50

క్షౌద్రసర్షపవల్మీకమృత్తికాసంయుతైర్భిషక్,
గాఢముత్సాదనం కుర్యాత్ ఊరుస్తమ్భే ప్రలేపనమ్. 51

వ్యా. పెన్నేరుగడ్డలనైనను, జిల్లేడువేళ్లనైనను, వేపవేళ్లనైనను, దేవదారువేళ్లనైనను మెత్తగ చూర్ణముచేసి, తేనెయు ఆవాలను పుట్టమట్టిని కలిపి మెత్తగ నూరి యూరుస్తంభమున శరీరముపై నలుగుపెట్టి గాఢముగ రుద్దవలెను. పైజెప్పిన యౌషధముచే పట్టు వేయవలెను.

ఊరుస్తంభహర ప్రలేపము, సేచనము.

మూ॥ దన్తీద్రవన్తీసురసాసర్షపైశ్చాపి బుద్ధిమాన్,
తర్కారీశిగ్రుసురసావిశ్వావత్సకనిమ్బజైః. 52
పత్రమూలఫలైస్తోయం శృతముష్ణం చ సేచయేత్,

వ్యా. దంతి (నేపాళపు) వేళ్లు, ద్రవంతి (పెద్దనేపాళపు) వేళ్లు, తులసి, ఆవాలు వీనిని నూరి పట్టువేయవలెను. మరియు తక్కెల, మునగ, తులసి, శుంఠి, కొడిసెపాల, వేము వీనియొక్క ఆకులను వేళ్లను కాయలను (యథాసంభవముగ) జేర్చి నీళ్లు కాచి వేడిగ నున్నపుడు స్నానముచేసిన నూరుస్తంభము నివర్తించును.

కొన్ని ప్రలేపములు.

మూ. పిష్టస్తు సర్షపం మూత్రేఽధ్యుషితం స్యాత్ ప్రలేపనమ్. 53
వత్సకస్సురసం కుష్ఠం గన్ధస్తుమ్బురుశిగ్రుకౌ,
హింస్రాఽర్కమూల(హిఙ్గ్వర్కమూల)వల్మీకమృత్తికాః
సకుతేరకాః. 54
దధిసైన్ధవసంయుక్తం కార్యమేతైః ప్రలేపనం,
ఊరుస్తమ్భవినాశాయ భిషజా జానతా క్రమమ్. 55

వ్యా. ఆవాలను గోమూత్రము పోసి నూరి రాత్రియం దూరపెట్టి మరునాడు పట్టువేయవలెను. మరియు కొడిసెపాలవిత్తులు, తులసి, చెంగల్వకోష్టు, అగరు మున్నగు గంధద్రవ్యము, తుంబురులు (గంధద్రవ్యవిశేషము), మునగపట్ట, జటామాంసి (ఇంగువ), జిల్లేడువేరు, పుట్టమట్టి, నల్లగగ్గెర (నల్లతులసి), వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి మెత్తగ నూరి, అందు పెరుగును సైంధవలవణమును కలిపి పట్టువేయవలెను. ఈ ప్రలేపములచేత నూరుస్తంభము శమించును.

ఊరుస్తంభహరసేక-ప్రలేపములు.

మూ. శ్యోనాకం ఖదిరం బిల్వం బృహత్యౌ సరలాఽసనౌ,
శోభాఞ్జనకతర్కారీశ్వదంష్ట్రాసురసాఽర్జకాః. 56
అగ్నిమన్థకరఞ్జౌ చ జలేనోత్క్వాథ్య సేచయేత్,
ప్రలేపో మూత్రపిష్టైర్వాఽప్యూరుస్తమ్భనివారణః. 57

వ్యా. పెద్దమ్రానిచెక్క, చంద్రచెక్క, మారేడువేళ్లు, ములక, వాకుడు, సరస దేవదారుచెక్క, వేగిచెట్టుపట్ట, మునగపట్ట, తక్కెల, పల్లేరు, తులసి, నల్లతులసి, కూర నెల్లి, కానుగపట్ట వీని నన్నిటిని సమములుగ గూర్చి క్వాథముచేసి యాకషాయముచే తడుపవలెను. లేక పైజెప్పిన ద్రవ్యముల నన్నిటిని గోమూత్రమున నూరి పట్టువేసినను ఊరుస్తంభము నివర్తించును.

ఊరుస్తంభమును హరించువిహారములు.

మూ. కఫక్షయార్థం శక్యేషు వ్యాయామేష్వనుయోజయేత్,
స్థలాన్యాక్రామయేత్ కల్యం శర్కరాస్సికతాస్తథా. 58
ప్రతారయేత్ ప్రతిస్రోతః నదీం శీతజలాం శివాం,
సరశ్చ విమలం శీతం స్థిరతోయం పునఃపునః. 59
తథా విశుష్కేఽస్య కఫే శాన్తిమూరుగ్రహో వ్రజేత్,

వ్యా. ఊరుస్తంభరోగపీడితుని వాడు నెరవేర్చుటకు తగిన వ్యాయామ (శరీర మునకు శ్రమమును కల్గించు) కృత్యముల జేయుటకై పురికొల్పవలెను. ప్రాతఃకాలమున వానిని మిట్టప్రదేశములయందును, రాళ్లు విశేషముగ కల్గిన ప్రదేశములయందును, ఇసుక దిబ్బలయందును నడిపించవలెను. చల్లని నీళ్లుకల్గి మొసళ్లు మొదలైన క్రూరజంతువులు లేక సుఖముగ సంచరింపదగిన నదీప్రవాహమున నెదురీదునట్లు చేయ వలెను. పాచితీగెలు మున్నగునవి లేక శుభ్రమై మిక్కిలి చల్లనైన జలము కల్గి ప్రవ హించక స్థిరముగ నిల్కడకల్గిన సరోవరములయందును అవగాహనముచేసి పలుమారు ఈతకొట్టునట్లు చేయవలెను. ఈవ్యాయామకృత్యములచేత నూరువులయందు వ్యాపించి ఘనీభవించిన కఫము కరగి యెండి, దాన గల్గిన యూరుస్తంభము శాంతినొందును.

ఇచ్చట జలమున నీదునపుడు జలసంబంధమునం జేసి కఫము వృద్ధినొందవలసి యున్నను శరీరమునకు ఆయాసము కల్గుటవలనను, శరీరముపై వ్యాపించియున్న యూష్మము జలసంబంధమునం జేసి లోపలికి మరలి యడగియుండుటం జేసియు కఫము

శుష్కించునని యెరుంగునది. మరియు జలమునం దీదుట కఫమునకు సమానగుణకర క్రియ యైనను కఫశోషణరూపఫలమును కల్గించునది కావున సుఖకరమయి యాచరణయోగ మగును. ఈవిషయము నీతంత్ర కారుడు "భవేత్కదాచిత్కార్యాపి విరుద్ధాఽభిమత క్రియా" (చి. అ. 30) అని యోనివ్యాపచ్చికిత్సితమున నుపదేశించిరి. ఇది విప తార్థకారిచికిత్స యని భావము.

అనుక్తచికిత్సాసంగ్రహము.

మూ. శ్లేష్మణః క్షపణం యత్స్యాత్ న చ మారుతమావహేత్,
(న చ మారుతకోపనమ్) 6
తత్సర్వం సర్వదా కార్యం ఊరుస్తమ్భస్య భేషజం,
శరీరం బలమగ్నిం చ కార్యైషా రక్షతా క్రియా. 6

వ్యా. ఊరుస్తంభమున వాతమును ప్రకోపింపజేయకయే శ్లేష్మమును నశింపజేయు నట్టి ఔషధ-ఆహారవిహారములన్నియు సెడలేక చేయుట యూరుస్తంభమునకు చికిత్స యగును. మరియు నీవ్యాధికి చికిత్స జేయునపుడు శరీరమును శరీరబలమును జాఠరా గ్నిని చెడనీయక కాపాడుచు మిక్కిలి మెలకువతో చికిత్స చేయనగును.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకః—

మూ. హేతుః ప్రాగ్రూపలిఙ్గాని కర్మాఽయోగ్యత్వకారణం,
ద్వివిధం భేషజం చోక్తం ఊరుస్తమ్భచికిత్సితే. 6

వ్యా. ఊరుస్తంభము జనించుకారణములు, పూర్వరూపము, లక్షణములు, ఊరు స్తంభమున పంచకర్మములు చేయదగదనుటకు కారణములు, బాహ్య - అభ్యంతరరూపమ లైన యౌషధములు, ఇవి యన్నియు నూరుస్తంభచికిత్సితమను నీయధ్యాయమున చెప బడినవి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే దృఢబలసమ్పూరితే
చికిత్సాస్థానే ఊరుస్తమ్భచికిత్సితం నామ
సప్తవింశోఽధ్యాయః.

ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగుచరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమునం దూరు స్తంభచికిత్సితమనునది సప్తవింశాధ్యాయము సమాప్తము.

అష్టావింశాధ్యాయము.

అవతరణిక:—ఊరుస్తంభచికిత్సితమున "రూక్షణాద్వాతకోపశ్చేత్" అని యూరుస్తంభమున రూక్షణముచే వాతము ప్రకోపించినచో దానికి తగిన స్నేహనాది చికిత్స చెప్పబడినది. అట్టి వాతప్రకోపప్రస్తావమునం జేసి యూరుస్తంభచికిత్సితానంతరము వాతవ్యాధిచికిత్సితము చెప్పబడును:—

అధ్యాయప్రారంభము.

మూ. అథాతో వాతవ్యాధిచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1

ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. ఊరుస్తంభచికిత్సితానంతరము వాతవ్యాధిచికిత్సితమును భగవానుడగు నాత్రేయుఁ డుపదేశించినదానికన్న న్యూనాతిరేకము లేకుండునట్లు వివరించి చెప్పెదనని యర్థము.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—వాతవ్యాధిశబ్దమునకు "వాత ఏవ వ్యాధిః వాతవ్యాధిః" అని విగ్రహమును వివక్షించినయెడ వాతమే ఆమాదూష్యముల జేరి సర్వాఙ్గ-ఏకాఙ్గవాతాదిరూపమునొంది పలుదెరంగులైన బాధల గల్గించునది వాతవ్యాధి యని యర్థము. లేక 'వాతాత్ వ్యాధిః=వాతవ్యాధిః' అని విగ్రహమును వివక్షించునెడ, వాతదోషమువలన దోషదూష్యసమ్మూర్ఛనవిశేషరూపమై సర్వాఙ్గ-ఏకాఙ్గాదిరూపమైన వ్యాధి వాతవ్యాధి యని యర్థము. జ్వరాదిరోగములును వాతముచే కల్గినను, అయ్యవి వాతముచే గాక పిత్తకఫములచేగూడ సంభవించును. వాతవ్యాధి మాత్రము కేవలము వాతముచేతనే సంభవించునది యగుటంజేసి వాతవ్యాధి యని వ్యవహరింపబడును. గాని కఫపిత్తములచే గూడ సంభవించు జ్వరాదిరోగములకు వాతవ్యాధి వాతవ్యాధిశబ్ద వాచ్యత్వము లేదని యెరుంగనది.

వాతముయొక్క నైజస్వభావము.

మూ. వాయురాయుర్బలం వాయుః వాయుర్ధాతా శరీరిణాం,
వాయుర్విశ్వమిదం సర్వం ప్రభుర్వాయుశ్చ కీర్తితః. 3

వ్యా. వికృతి జెందక సమస్థితినుండు శారీరవాతము (మనుజులకు శరీర-ఇంద్రియ-సత్వ-ఆత్మసంయోగరూపమైన యాయుష్యమునకు ప్రధాన మగుటంజేసి) యాయుస్స్వరూపముగ నుండును. శారీరమానసబలంబునకును కారణమగుటంజేసి బలమనియు చెప్పబడును. శరీరధారణమునకు ముఖ్యకారణము. ఈ ప్రపంచమంతయు వాయు వ్యాపించి

యుండుటంజేసి విశ్వరూపమనియు, ప్రపంచమున కాధారమగుటంజేసి ప్రభువనియ చెప్పబడును.

వాతము ఆయువునకు హేతువగుటకు కారణము.

మూ॥ అవ్యాహతగతిర్యస్య స్థానస్థః ప్రకృతౌ స్థితః,
వాయుస్స్యాత్ సోఽధికం జీవేత్ వీతరోగః సమాశ్శతమ్.

వ్యా. లోకమునం దేరికి వాతము తనసంచారమార్గమున కడ్డులేక స్వభావసిద్ధమై సంచారము కల్గి, వాతమునకు నియమితమైన స్థానమునందే న్యూనాతిరేకములు లే సమస్థితినుండునో అట్టిమానవుడు రోగపీడితుడు కాక నూరువత్సరములకు నధికముగ సుఖముగ జీవించును.

ప్రాణాదివాతభేదములు.

మూ. ప్రాణోదానసమానాఖ్యవ్యానాఽపానైః స పఞ్చధా,
దేహం తన్త్రయతే సమ్యక్ స్థానేష్వవ్యాహతశ్చరన్.

వ్యా. పైజెప్పిన గుణములు కలవాతము ప్రాణము, ఉదానము, సమానము వ్యానము, అపానము నని నైదుభేదములు కల్గి, వానివాని కీక్రిందవేరువేరు చెప్పబడ స్థానములయం దయ్యది యడ్డులేక సంచరించుచు శరీరమును చక్కగ ధరించును.

ప్రాణవాతస్థానములు, కృత్యములును.

మూ. స్థానం ప్రాణస్య మూర్ధోరః కణ్ఠ(కర్ణ)జిహ్వాస్యనాసికాః,
ష్ఠీవనక్షవథూద్గారశ్వాసాహారాది కర్మ చ.

వ్యా. ఐదువిధములైన వాతములలో ప్రాణవాతమునకు శిరస్సును కంఠంబు నాలుకయు నోరును నాసికయు స్థానములు. ష్ఠీవనము (నోటిద్రవము నుమియుట తుమ్ముట, ఉద్గారము (త్రేనుపుల వెడలించుట), నిశ్వాసమును వెడలించుట, ఆహారము లోనికి ప్రవేశింపజేయుట, ఇవిమున్నగుక్రియలను ప్రాణవాతము చేయును. (ఇచ్చ 'ఆహారాది' అను ఆదిశబ్దముచేత ఆహారధారణము మున్నగుకృత్యములు ప్రాణవాతమున సంబంధించినదని యెరుంగునది.)

ఉదానవాతస్థానములు, దానికృత్యములును.

మూ. ఉదానస్య పునః స్థానం నాభ్యురః కణ్ఠ ఏవ చ,
వాక్ప్రవృత్తిః ప్రయత్నోర్జో బలవర్ణాది కర్మ చ.

వ్యా. ఉదానవాతమునకు నాభియు, రొమ్మును, కంఠంబును స్థానములు. అయ్యది సంభాషణమును, కార్యములయందు ప్రయత్నమును, ఉత్సాహమును, శరీరబలమును, శరీరవర్ణము మున్నగువానిని కల్గించును. (ఇచ్చట ప్రాణ-ఉదానవాతముల రెంటికిని ఉరస్సు స్థానమగుటవలన సమానస్థానములైనను వానివానికృత్యములు వేరు వేరుగ నుండుటంజేసి (ఒకయింటిలో కాపురముండు మాలాకారునకును కుమ్మరివానికిని స్థానము సమానముగ నున్నను కృత్యభేదములచే నామభేదములు కల్గువిధముగ) నామభేదములచే వ్యవహరింపబడునని యెరుంగునది.)

సమానవాతస్థానములు, దానికృత్యములు.

మూ. స్వేదదోషాम्బువాహీని స్రోతాంసి సమధిష్ఠితః,
అంతరగ్నేశ్చ పార్శ్వస్థః సమానోఽగ్నిబలప్రదః.		8

వ్యా. సమానవాతము శరీరమునందలి చెమటను వాతాదిదోషములను, జలమును, వ్యాపింపజేయుచునట్టి స్రోతోమార్గములయందును, కాయాగ్నికి సమీపమునను చేరియుండి జాఠరాగ్నికి బలమును కలిగించి వృద్ధినొందించుచుండును.

మరియు నీసమానవాతము కాయాగ్నికి సమీపమున ముఖ్యముగనుండి కోష్ఠమునందంతటను సంచరించుచు భుజింపబడిన యాహారమును గ్రహించి జాఠరాగ్నిచే పచింపజేసి విభజించి శరీరమునం దధోభాగమున చేర్చును. ఈవిషయమునే వాగ్భటులు నిట్లు చెప్పిరి:—"సమానోఽగ్నిసమీపస్థః కోష్ఠే చరతి సర్వతః, అన్నం గృహ్ణాతి పచతి విరేచయతి ముఞ్చతి."

మరియు స్రోతోవిమానము "నిస్వేదవహానాం స్రోతసాం మేదో మూలం రోమకూపాశ్చ" అని చెప్పబడిన స్వేదోవహస్రోతస్సులను, "ఉదకవహానాం స్రోతసా తాలుమూలం క్లోమచ" అని చెప్పబడిన ఉదకవహస్రోతస్సులను నెరుంగునది. వాతాదిదోషములు స్రోతస్సు లన్నింటియందును వ్యాపించి శరీరమునందంతట సంచరించునని "వాతపిత్తశ్లేష్మణాం పునః సర్వశరీరచరాణాం సర్వాణి స్రోతాంసి అయనభూతాని" అనువాక్యముచే అచ్చటనే చెప్పబడినది.

వ్యానవాతస్థానములు, దానికృత్యములు.

మూ. దేహం వ్యాప్నోతి సర్వం తు వ్యానశ్శీఘ్రగతిర్నృణాం,
గతిప్రసారణాక్షేపనిమేషాదిక్రియస్సదా.		9

వ్యా. వ్యానవాతము అతిశీఘ్రమైన గమనము కల్గి శరీరమునందంతట వ్యాపించి నడచుట, ప్రసారణము (కాళ్లుచేతులు మున్నగునవయవములను చాచుట ముడుచుట

మున్నగునవి) ఆక్షేపము (చలనము), రెప్పలు మూయుట, తెరచుట మున్నగు వ్యాపారముల నెల్లప్పుడు చేయుచుండును.

అపానవాతస్థానములు, దానికృత్యములు.

మూ. వృషణౌ వస్తిమేఢ్రం చ నాభ్యూరూ వంక్షణౌ గుదం,
అపానస్థానమన్త్రస్థః శుక్రమూత్రశకృన్తి చ. 10
సృజత్యార్తవగర్భౌ చ యుక్తాః స్థానస్థితాశ్చ తే,
స్వకర్మ కుర్వతే దేహో ధార్యతే తైరనామయః. 11

వ్యా. అపానవాతము వృషణములను, వస్తిని (మూత్రాశయమును), మేఢ్రమును, (గుహ్యమును), నాభిని, తొడలను, గజ్జలను, గుదమును, ఆంత్రమును (ప్రేవులను) ఆశ్రయించియుండి శుక్రమూత్రపురీషములను, ఋతురక్తమును, గర్భమును, ఆయామార్గములనుండి బైటవెడలించును.

పైజెప్పబడిన ప్రాణాదివాతము లైదును వికృతిజెందక సమస్థితిని వానివానికి పైని కనుబరచబడిన స్థానములయందు నియతముగ నున్నయెడ వానివానికి చెప్పబడిన కృత్యముల జేయును. దానంజేసి అట్టిపంచాత్మకమైన వాతభేదములచే మనుజుడు రోగములు లేక శరీరమున ధరించి సుఖముగ నుండగలడు.

విగుణవాతము చేయుకృత్యము.

మూ. విమార్గస్థాః హ్యయుక్తా వా రోగైః స్వస్థానకర్మజైః,
శరీరం పీడయన్త్యేతే ప్రాణానాశు హరన్తి చ. 12
సఙ్ఖ్యామప్యతివృత్తానాం తజ్జానాం హి ప్రధానతః,
అశీతిర్నఖభేదాద్యా రోగాసూత్రే నిదర్శితాః. 13
తానుచ్యమానాన్పర్యాయైస్సహేతూపక్రమాన్శృణు,
కేవలం వాయుముద్దిశ్య స్థానభేదాత్తథాఽఽవృతమ్ 14

వ్యా. పైజెప్పబడిన ప్రాణాదివాతములు వానివానికి చెప్పబడిన మార్గములను వదలి ఇతరమార్గముల సంచరించినను, సమస్థితి నుండక వికృతిజెందినను, వానివానికి చెప్పబడిన శిరస్సు మున్నగుస్థానములకును క్షీవనాదికృత్యములకును సంబంధించినరోగములను అనేకముల కల్గించి శరీరమును బాధించును. అట్టివ్యాధులు మిక్కిలి బలవత్తరములయినయెడ యారోగముల చేతనే మనుజుని చంపును.

ఆయ్యవి సంఖ్యాతీత మైయుండినను ఈరోగములను సంగ్రహించి నఖభేదము మున్నగునామభేదములచే నెనుబదివిధముల నున్నదని సంగ్రహించి ప్రధానముగ సూత్రస్థానమున (మహారోగాధ్యాయమున) నిర్దేశింపబడినవి.

ఆరోగములనే ఇచ్చట పర్యాయనామాంతరములచే జూపుచు వానికారణములును, లక్షణములును, ఆయావ్యాధికి చేయదగిన చికిత్సలును ఈక్రింద వివరించబడును. మరియు కేవలము వాతమును మాత్ర ముద్దేశించి వానిస్థానభేదములబట్టియు పిత్తాద్యావరణభేదములబట్టియు సంభవించు వాతవ్యాధులుమాత్రము ఈప్రకరణమున చెప్పబడును.

ఇచ్చట వాతమునుమాత్ర ముద్దేశించి ప్రాణాదిభేదములును స్థానభేదములచే నిర్ణయింపబడినవి కాన అట్టి స్థానభేదములను వానివాని క్రియాభేదములను అనుసరించి ప్రాణాదివాతప్రకోపముచే కల్గువ్యాధులు మాత్రము చెప్పబడుననియు, ఆవరణభేదముచే గల్గులక్షణములును చెప్పబడుననియు భావము.

వాతవ్యాధినిదానము.

మూ. రూక్షశీతాఽల్పలఘ్వన్నవ్యవాయాఽతిప్రజాగరైః,
విషమాదుపచారాచ్చ దోషాఽసృక్స్రవణాదతి. 15
లఙ్ఘనప్లవనాత్యధ్వవ్యాయామాతివిచేష్టితైః,
ధాతూనాం సంక్షయాచ్చిన్తాశోకరోగాఽతికర్శనాత్. 16
దుఃఖశయ్యాసనాత్ క్రోధాత్ దివాస్వప్నాద్భయాదపి,
వేగసన్ధారణాదామాత్ అభిఘాతాదభోజనాత్. 17
మర్మాఘాతాద్గజోష్ట్రాశ్వశీఘ్రయానాఽపతంసనాత్,
దేహే స్రోతాంసి రిక్తాని పూరయిత్వాఽనలో బలీ. 18
కరోతి వివిధాన్ వ్యాధీన్ సర్వాఙ్గైకాఙ్గసంశ్రితాన్,

వ్యా. రూక్షశీతగుణములు కలపదార్థములను భుజించుట, తనకు కావలసిన పరిమితి కన్న తక్కువగ భుజించుట, అధికముగ స్త్రీసంభోగము చేయుట, రాత్రులయం దధికముగ నిదురమేల్కాంచుట, ఉపచారములను వ్యత్యస్తముగ జేసికొనుట, శరీరమునందలి కఫపిత్తములనైనను రక్తమునైనను అధికముగ వెడలించుట, లంకణముండుట, మిట్టపల్లములుగనుండు ప్రదేశములయందు ఎగిరిదుముకుట, అధికముగ త్రోవనడచుట, శరీరవ్యాయామము నధికముగ జేయుట, ఆంగికాదిచేష్టల (వ్యాపారముల) నధికముగ జేయుట,

శరీరమునందలి రక్తాదిధాతువులు క్షీణించుట, చింతచేనైనను దుఃఖముచేనైనను జ్వరాది రోగములచేనైనను మిక్కిలి శరీరము కృశించుట, శరీరమునకు కష్టమును కల్గించువిషమ స్థితినుండు శయ్యలపై బరుండుట, లేక అట్టియాస్తరణములపై గూర్చుండుట, కోపము, పగటిపూట నిదురించుట, భయపడుట, వాతమలమూత్రాదివేగముల నిరోధించుట, ఆమరసము శేషించియుండుట, శరీరమున కభిఘాతముకలుగుట, ఆహారమును భుజించక యుపవాసముండుట, కణతలు మున్నగు మర్మస్థలములయందు అభిఘాతము కల్గుట, ఏనుగలు ఒంటెలు గుఱ్ఱములు మున్నగువానిపై నెక్కి మిక్కిలి వేగముగ పరువిడుట, వానిపై నెక్కి సవారిచేయునపుడు క్రిందపడుట, ఈకారణములచేత వాతము ప్రకోపమునొంది బలవత్తరమై స్నేహాదిగుణవిహీనములైన స్రోతస్సులను పూరించి సర్వాంగములను ఏకాంగములను ఆశ్రయించిన వాతరోగములను కల్గించును.

ఇచ్చట "గజోష్ట్ర...అపతంసనాత్" అనుచోట ఏనుగులు మున్నగువాహనములపై నెక్కి యతివేగముతో సవారిచేయుటవలననైన శరీరమునందలి ధాతువులు కృశించుటవలన వాతము ప్రకోపించునని యర్థముకూడ చెప్పదగును. అపతంసశబ్దమునకు కర్షణమనునర్థమును ఖరనాదమున నిట్లు చెప్పబడినది:—"విలిఖత్యతితైక్ష్ణ్యాద్యత్ స్మృతముల్లేఖనం హి తత్, వికర్షత్యతిధాతూన్ యత్ తచ్చోక్తమవ(ప)తంసనమ్." తీక్ష్ణగుణముచే శరీరమునందలి ధాతువులను లేఖనముచేయునది యుల్లేఖనమనియు, ధాతువుల కృశింపజేయునది అప(అవ)తంసనమనియు నర్థము.

వాతవ్యాధిపూర్వరూపము.

మూ. అవ్యక్తం లక్షణం తేషాం పూర్వరూపమితి స్మృతమ్. 19
ఆత్మరూపం తు తద్వ్యక్తం అపాయో లఘుతా పునః,

వ్యా. వాతవ్యాధులకు చెప్పినలక్షణములు సూక్ష్మములుగ నగపడినచో నయ్యది వాతవ్యాధులకు పూర్వరూపమని యెరుంగునది. మరియు ఆలక్షణములే స్ఫుటములుగా గానవచ్చినచో వాతవ్యాధికి స్వరూపలక్షణమనియు, అట్టితీవ్రలక్షణము లుడిగి శరీరము చుల్కనైయున్నయెడ వ్యాధినివృత్తియనియు నెరుంగునది.

వాతవ్యాధిసామాన్యరూపము, ప్రకుపితవాతకృత్యములు.

మూ. సఙ్కోచః పర్వణాం స్తమ్భో భేదోఽస్థ్నాం పర్వణామపి. 20
లోమహర్షః ప్రలాపశ్చ పాణిపృష్ఠశిరోగ్రహః,
ఖాఞ్జపాఙ్గుల్యకుబ్జత్వం శోషోఽఙ్గానామనిద్రతా. 21

గర్భశుక్రరజోనాశః స్పన్దనం గాత్రసుప్తతా,
శిరోనాసాక్షిజత్రూణాం గ్రీవాయాశ్చాపి హుణ్డనమ్. 22
భేదస్తోదార్తిరాక్షేపః మోహశ్చాయాస ఏవ చ,
ఏవంవిధాని రూపాణి కరోతి కుపితోఽనిలః. 23
హేతుస్థానవిశేషాచ్చ భవేద్రోగవిశేషకృత్,

వ్యా. శరీరమునందలి సంధిబంధములు స్తంభించి కదలకుండుట, లేక సంకుచితములై ముడుచుకొనియుండుట, కీళ్లును ఎముకలును పగులుట, శరీరమునందలి రోమములు జలదరించి స్తంభించుట, సంబంధము లేక మాట్లాడుట, చేతులును వీపును శిరస్సును పట్టుబట్టి లాగబడినట్లుండుట, అవయవములు కుంటియగుట, గూను, శరీరము యుక్తముగ పెరుగక పొట్టియగుట, చేతులు కాళ్లు ముఖము మున్నగు నవయవములు శుష్కించుట, నిదురబట్టకుండుట, గర్భంబును శుక్రంబును ఋతురక్తంబును నశించుట, హస్తపాదాదులు వణకుట, శరీరమున స్పర్శము తెలియక మొద్దుబారియుండుట, శిరస్సు నాసాపుటము కన్నులు కంఠమూలము మెడ అను నీయవయవములు లోపలికి లాగబడుట, గొడ్డలిచే చీలువబడినట్లును సూదుల బొడిచినట్లును బాధకల్గుట, ఆక్షేపము శరీరావయవములు మాటిమాటికిని కుదిలించినట్లు వణకుట, మూర్ఛగ్రమ్ముట, ఆయాసము, ఇవి మున్నగురోగములను ప్రకోపమునొందిన వాతము కల్గించును. మరియు పిత్తావరణము మున్నగుకారణ భేదములబట్టియు, కోష్ఠము మున్నగుస్థానవిశేషములబట్టియు తత్తదనుగుణముగ నాయారోగవిశేషముల గల్గించును.

ఇచ్చట చెప్పబడిన పర్వసంకోచము మున్నగునవి వాతవ్యాధిసామ్యలక్షణములగును. ఇవియే స్వతంత్రములుగ ప్రత్యేకవ్యాధులు నగును. ఇత్తెరంగుననే జ్వరాదిరోగములకు లక్షణములుగ జెప్పబడినక్రమము, అరతి వివర్ణత్వము మున్నగులక్షణంబులును స్వతంత్రవ్యాధులుగ జనించుటయు కలదు. ఈవిషయమునే నిదానస్థానమున తంత్రకారు లిట్లు చెప్పిరి.—

"జ్ఞానార్థం యానిచోక్తాని వ్యాధిలిఙ్గాని సఙ్గ్రహే, వ్యాధయస్తే తదాత్వేతు లిఙ్గానీష్టాని నామయాః" (ని. అ. ౮. శ్లో. ౪౪) దీనివివరమంతయు నచ్చటనే చూచునది.

కోష్ఠగతప్రకుపితవాతలక్షణము.

మూ. తత్ర కోష్ఠాశ్రితే దుష్టే నిగ్రహో మూత్రవర్చసోః. 24
బ్రధ్నహృద్రోగగుల్మార్శః పార్శ్వశూలం చ మారుతే,

వ్యా. వాతము దుష్టమై కోష్ఠము నాశ్రయించినయెడ మలమూత్రములు బైట వెడలక బంధింపబడును. అండకోశమునకు సంబంధించిన నరము వాచును. హృదయ రోగంబును గుల్మంబును అర్శోరోగంబును పార్శ్వశూలంబును సంభవించును.

◆ సర్వాంగకుపితవాతలక్షణము. ◆

మూ. సర్వాఙ్గకుపితే వాతే గాత్రస్ఫురణభఞ్జనే. 25
వేదనాభిః పరీతశ్చ స్ఫుటన్తీవాఽస్యసన్ధయః,

వ్యా. సర్వశరీరమున వ్యాపించినవాతము ప్రకోపమునొందినపుడు శరీరమునం దచ్చటచ్చట నదరును. పగులును. సంధిబాధములు పలుదెరంగులైన బాధలతో గూడి పగులునట్లుండును.

◆ గుదస్థితకుపితవాతలక్షణము. ◆

మూ. గ్రహో విణ్మూత్రవాతానాం శూలాధ్మానాఽశ్మశర్కరాః. 26
జఙ్ఘోరుత్రికపాత్పృష్ఠరోగశోషా గుదస్థితే,

వ్యా. గుదమునందలి వాతము ప్రకోపము నొందినపుడు మలమూత్రంబులును అపానవాతంబును బంధింపబడును. శూలంబును, కడుపుబ్బరంబును మూత్రద్వారమున రాయియు శర్కరయు కల్గును. పిక్కలకును తొడలకును కటిభాగమునకు క్రిందిసంధికిని వీపుకును సంబంధించినరోగములు కల్గును. ఈప్రదేశములయందు వాపును కల్గును.

◆ ఆమాశయప్రకుపితవాతలక్షణము. ◆

మూ. హృన్నాభిపార్శ్వోదరరుక్ తృష్ణోద్గారవిసూచికాః. 27
కాసః కణ్ఠాస్యశోషశ్చ శ్వాసశ్చామాశయస్థితే,

వ్యా. ఆమాశయమునందలివాతము ప్రకోపించినయెడ హృదయమునందును నాభిస్థానమునను ఇరుప్రక్కలయందును ఉదరమునందును నొప్పికల్గును. దప్పియు, త్రేనుపులును, విషూచియు, కాసంబును సంభవించును. కుత్తుకయు నోరును ద్రవములేక యెండును. శ్వాసము వెడలును.

◆ పక్వాశయస్థకుపితవాతలక్షణము. ◆

మూ. పక్వాశయస్థోఽన్త్రకూజం శూలాటోపౌ కరోతి చ 28
కృచ్ఛ్రమూత్రపురీషత్వం ఆనాహం త్రికవేదనాం,

వ్యా. పక్వాశయమున నుండువాతము ప్రకోపించినయెడ ప్రేవులలో కూతలు పుట్టి శూలనొప్పికల్గును. గడబిడశబ్దము పుట్టును. మూత్రపురీషములు మిక్కిలి కష్టముతో వెడలును. కడుపుబ్బును. త్రికస్థానమున (వెన్నెముకకు క్రిందిసంధిలో) బాధకల్గును.

ఇంద్రియగత-త్వగ్గతవాతలక్షణములు.

మూ. శ్రోత్రాదిష్విన్ద్రియవధం కుర్యాద్దుష్టసమీరణః. 29
త్వగ్రూక్షా స్ఫుటితా సుప్తా కృశా కృష్ణా చ తుద్యతే,
ఆతన్యతే సరాగా చ పర్వరుక్ త్వక్స్థితేఽనిలే. 30

వ్యా. ప్రకుపితవాతము శ్రోత్రము నేత్రములు మున్నగునింద్రియస్థానముల జేరినపుడు ఏయేయింద్రియమున చేరునో ఆయాయింద్రియములను చెరిచి ఆయాయింద్రియముయొక్క శక్తిని నశింపజేయును.

మరియు ప్రకుపితవాతము త్వక్కున చేరిన నయ్యది రూక్షమై పగులును. స్పర్శము నెరుంగలేకుండును. చర్మము కృశించి నల్లబడి సూదులబొడిచినవిధముగ పోటుపుట్టును. ఎఱ్ఱగనైన నుండును. గణుపులయందు నొప్పిపుట్టును. చర్మము విస్తరించును. (ఇచ్చట త్వక్ శబ్దమునకు రసధాతువని యర్థము.)

రక్తగతవాతలక్షణము.

మూ. రుజస్తీవ్రాః ససన్తాపాః వైవర్ణ్యం కృశతాఽరుచిః,
గాత్రే చారూంషి భుక్తస్య స్తమ్భశ్చాఽసృగ్గతేఽనిలే. 31

వ్యా. వాతము ప్రకుపితమై రక్తమున జేరినచో మంటయు మిగుల తీవ్రములైన నొప్పి పోటు మున్నగుబాధలును కల్గును. శరీరమున స్వాభావికమైన వర్ణము మారి వికృతరూపము కల్గును. శరీరము కృశించును. అరుచి కల్గును. శరీరముపై బొబ్బలు లేచి పుండగును. భుజించినవెంటనే శరీరము స్తంభించును.

మాంస-మేదోగతప్రకుపితవాతలక్షణము.

మూ. గుర్వఙ్గం తుద్యతేఽత్యర్థం దణ్డముష్టిహతం తథా (యథా),
సరుక్ శ్రమిత(స్తిమిత)మత్యర్థం మాంసమేదోగతేఽనిలే. 32

వ్యా. వాతము మాంసమునందును మేదస్సునందును ప్రకోపమునొంది చేరినప్పుడు శరీరము బరువై కట్టెలచేతను పిడికిలిచేతను కొట్టబడినవిధముగ బాధయు, తీవ్రమైన పోటును కల్గును. శరీరముపై తడిగుడ్డ గప్పినవిధముగ మొద్దుబారియుండును. (ఇచ్చట మాంస-మేదోగతవాతములకు లక్షణములు సమానములు.)

మజ్జ-అస్థికుపితవాతలక్షణము.

మూ. భేదోఽస్థిపర్వణాం సన్ధిశూలం మాంసబలక్షయః,
అస్వప్నః సన్తతారుక్చ మజ్జాఽస్థికుపితేఽనిలే. 33

వ్యా. మజ్జయందును అస్థులయందును ప్రకుపితవాతము చేరినపుడు అస్థుల యందును కీళ్లయందును పగులఁదీయునట్లు బాధయు, సంధులయందు శూలమున పొడిచినట్లు పోటును కల్గి, శరీరమునందలి మాంసంబును బలంబును క్షీణించును. నిదుర బట్టదు. నిరంతరముగ నొప్పి కల్గును. (ఇచ్చట అస్థి-మజ్జల రెంటికిని లక్షణములు సమానములుగ జెప్పబడినవి. వివిధాశితపీతీయమునం దస్థిమజ్జలదుష్టిలక్షణములు వేరువేరుగ జెప్పబడినవి. ఆవిశేషలక్షణముల గూడ గ్రహించునది. ఇత్తెరంగుననే మాంసమేదోదుష్టిలక్షణములను వేరువేరుగ జెప్పబడినవాని విశేషముల గమనించునది.)

శుక్రగతకుపితవాతలక్షణము.

మూ. క్షిప్రం ముఞ్చతి బధ్నాతి శుక్రం గర్భమథాపి చ,
వికృతిం జనయేచ్చాపి శుక్రస్థః కుపితోఽనిలః. 34

వ్యా. శుక్రగతవాతము ప్రకోపించినచో శుక్రమునుగర్భమును శీఘ్రముగ వెడలించును. ఒకసమయమున బైటవెడలనీయక బంధించును. లేక శుక్రమునకు గర్భమునకును సంబంధించినవ్యాధుల గల్గించును.

ఇచ్చట శుక్రశబ్దముచేత శోణితము గూడ గ్రహింపబడును. గర్భోత్పత్తికి కారణమైన శుక్రశోణితము వాతముచే దుష్టమైనయెడ గర్భమును శీఘ్రముగ వెడలించును. లేక ప్రసవనియతకాలమునకు నధికకాలము కూడ ప్రసవము కానీయక బంధించును. లేక గర్భస్థశిశువునకు అంగవైకల్యాది వికృతరూపమును కల్గించుననియు నెఱుంగునది.

స్నాయుగతకుపితవాతలక్షణము.

మూ. బాహ్యాభ్యన్తరమాయామం ఖల్లిం కుబ్జత్వమేవ చ,
సర్వాఙ్గైకాఙ్గరోగాంశ్చ కుర్యాత్ స్నాయుగతోఽనిలః. 35

వ్యా. శరీరమునందలి స్నాయువులను (సన్ననినరములను) ఆశ్రయించి వాతము ప్రకోపమునొందినయెడ బాహ్యాయామము, అంతరాయామమును, ఖల్లీవాతము, కుబ్జవాతము, సర్వాంగవాతము, ఏకాంగవాతము అనువాతరోగములను కల్గించును. (ఇచ్చట సిరాగతవాతలక్షణములుగ జెప్పబడిన బాహ్యాయామాదివ్యాధిలక్షణములు క్రిందచెప్పబడును.)

సిరాగతకుపితవాతలక్షణము.

మూ. శరీరం మన్దరుక్ శోఫం శుష్యతి స్పన్దతే తథా,
సుప్తాస్తన్వ్యో మహత్యోవా సిరాః వాతే సిరాగతే. 36

వ్యా. శరీరమునందలి సిరల నాశ్రయించి ప్రకుపితమైన వాతమున శరీరమున స్వల్పముగ నొప్పియు వాపును కల్గును. శరీరము శుష్కించి యదరును. సిరలు మిగుల సన్నగనైనను లావుగనైన నగును. చలనము లేకుండును.

సంధిగతకుపితవాతలక్షణము.

మూ. వాతపూర్ణదృతిస్పర్శః శోథస్సన్ధిగతేఽనిలే,
ప్రసారణాకుఞ్చనయోః ప్రవృత్తిశ్చ (అప్రవృత్తిః) సవేదనా. 37

వ్యా. సంధుల(కీళ్ల)యందు చేరినవాతము ప్రకుపితమైనపుడు సంధులయందు తాకినయెడ గాలితో నిండిన తోలుతిత్తివలె నుండు వాపుకల్గును. కాళ్లచేతులను చాచునపుడును ముడుచునపుడు బాధకల్గును. ఒకసమయమున ప్రసారణాదులకును సాధ్యము కాకుండును.

మూ. ఇత్యుక్తం స్థానభేదేన వాయోర్లక్షణమేవ చ,

వ్యా. ఇత్తెరంగున కోష్ఠాదిస్థానభేదముచే గల్గువాతలక్షణములు వేరువేరుగ జెప్పబడినవి.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—వాతవ్యాధిని నిర్దేశించునపుడు ప్రకుపితమైనవాతము కోష్ఠముమున్నగుస్థానముల నాశ్రయించినయెడ నాయాస్థానవిశేషములబట్టి వాతము తత్తదనుగుణముగ కొన్నివ్యాధుల గల్గించి బాధించుననియు, వానిలో కొన్ని మిక్కిలి బలిష్ఠములగువ్యాధులు ప్రాణముల గూడ హింసించుననియు, వాతము పిత్తాదులచే తనసంచారమార్గమును అడ్డగించుటచే కొన్నివ్యాధుల గల్గించుననియు నిర్దేశించి వానినన్నిటి నీక్రింద వివరించెనని—"విమార్గస్థాః హ్యయుక్తా వా...ప్రాణానాశు హరన్తి చ...కేవలం వాయుముద్దిశ్య స్థానభేదాత్తథా శృణు." అనువాక్యముచే తంత్రకారులు నిర్దేశించిరి. అందు స్థానభేదముచే గల్గు వాతలక్షణములు "తత్ర కోష్ఠాశ్రితే" అని యుపక్రమించి యింతదనుక వివరింపబడినవి. పిదప బలిష్ఠములై ప్రాణాంతకరములగు అర్దితవాతాదిక్రూరవ్యాధు లీక్రింద వివరింపబడును. పిత్తాద్యావరణముచే ప్రకోపము నొందిన వాతలక్షణములు "లిఙ్గం పిత్తావృతే" అని యుపక్రమించి చెప్పబడును.

మరియు వాతము ప్రకోపించుటకు ముఖ్యకారణములు రెండు. అందొకటి ధాతుక్షయము, రెండవది మార్గావరణము. దీనిని తంత్రకారులే "వాయోర్ధాతుక్షయా త్కోపోమార్గస్యావరణేన చ" అని యాక్రిందనే చెప్పెదరు.

అర్దితవాతలక్షణములు.

మూ. అతివృద్ధశ్శరీరార్ధం ఏకం వాయుః ప్రపద్యతే,
యదా తదోపశోష్యాఽసృక్ బాహుం పాదం చ జాను చ. 38
తస్మిన్ సఙ్కోచయత్యర్ధే ముఖం జిహ్మం కరోతి చ,
వక్రీకరోతి నాసాభ్రూలలాటాక్షిహనూ స్తథా. 39
తతో వక్త్రం వ్రజత్యాస్యే భోజనం వక్రనాసికమ్,
స్తబ్ధం నేత్రం కథయతః క్షవథుశ్చ నిగృహ్యతే. 40
దీనా జిహ్మా సముత్క్షిప్తా కలా (అబలా, అఫలా) సజ్జతి చాస్య వాక్,
దన్తాశ్చలన్తి బాధ్యేతే శ్రవణౌ, భిద్యతే స్వరః. 41
పాద (పార్శ్వ) హస్తాక్షిజఙ్ఘోరుశఙ్ఖశ్రవణగణ్డరుక్,
అర్ధే తస్మిన్ ముఖార్ధే వా కేవలే స్యాత్ తదర్దితమ్ 42

వ్యా. వాతము మిక్కిలి యుత్కటముగ వృద్ధినొంది ప్రకుపితమై శరీరమునందలి కుడియెడమభాగములలో నొకభాగమున జేరినపుడు ఆభాగమునందలి రక్తమును చక్కగ వ్యాపింపనీయక శోషింపజేసి యాపార్శ్వమున హస్తమును పాదమును తొడను సంకోచింపజేయును. ఆభాగమునందు ముఖమునం దర్ధభాగము వంకరగ నీడ్చుకొనును. మరియు నాభాగమునందే ముక్కును కనుబొమను నుదుటిని కంటిని దవుడనుకూడ వంకరగ జేయును. అట్టియెడ నోట నుంచుకొనబడిన యాహారమును ముక్కు వంకరగనై నోరు ఒకప్రక్క కొరగియుండుటవలన నొకప్రక్కగనే గ్రహించును. అట్టి యాహారంబును నాప్రక్కనుండియే నోట ప్రవేశించును. మాటలాడునప్పుడును ముక్కు వంకరగనుండును. కన్ను స్తంభించియుండును. తుమ్ము సరళముగ వెడలక యడ్డుపడి నిలచును. మాటలాడునపుడు నూట దీనమై (గంభీరత లేక) వక్రమై త్వరితముగల్గి అవ్యక్తముగ కొతుకుకల్గి వెడలును. దంతములు కదలును. చెవులరెంటియందును నొప్పి కల్గును. కంఠస్వరము మారును. వాతము వ్యాపించిన భాగమునందలి కాళ్లు చేతులయందును, కంటియందును, పిక్కయందును, తొడయందును, కణతయందును, చెవియందును, గడ్డమునందును నొప్పికల్గును. లేక ముఖమాత్రమునం దర్ధభాగమున నొప్పి కల్గును. ఇయ్యది అర్దితవాతమని చెప్పబడును.

ఈవ్యాధి శరీరమునం దర్ధభాగమున వ్యాపించునదియైనను వ్యాధిప్రభావమునం జేసి రెండుచెవులయందును నొప్పికల్గునని "బాధ్యేతే శ్రవణౌ" అని చెప్పబడినది. మరియు నియ్యది శరీరమునం దర్ధభాగమున సంభవించుటం జేసి అర్ధాంగవాతమునకు సమానముగనున్నను, ఈవ్యాధియందు పైజెప్పబడినలక్షణములన్నియు పూర్తిగ నుండుననియు, అర్ధాంగవాతమున కొన్నిలక్షణములు మాత్ర ముండుననియు భేదము నెరుంగునది. మరియు నర్ధాంగవాతమున బాధ యెడలేక నిరంతరముగ నుండును. అర్దితవాతమున వాతవేగకాలమున మాత్ర మప్పుడప్పుడు బాధకల్గును.

మరియు నీవ్యాధిని చెప్పునపుడు వాగ్భటులు "జత్రోరూర్ధ్వం రుజా తీవ్రా శరీరార్ధేఽథ రేఽపి వా, తమాహురర్దితం కేచిత్ ఏకాయామమథాఽపరే" (అ. హృ. ని. అ. ౧౫. శ్లో. ౩౬) అని చెప్పిరి. ఈవాక్యమునుబట్టి ఈవ్యాధి కంఠమునకు పైభాగమునందైనను, శరీరమునందునిలువున సగభాగమునందైనను, లేక బొడ్డుకు క్రింది భాగమునందైనను తీవ్రమైన బాధకల్గుననియు, ఈయర్దితవాతమును ఏకాయామమని కొందరు చెప్పెదరనియు తెలిసెడి. మరియు నీవ్యాధివిశేషలక్షణములు కొన్ని మాధవనిదానవ్యాఖ్యానమున మాచే వివరింపబడినవి. వాని నచ్చట గమనించునది.

అంతరాయామలక్షణము.

మూ. మన్యే సంశ్రిత్య వాతోఽన్తః యదా నాడీః ప్రపద్యతే,
మన్యాస్తమ్భం తదా కుర్యాత్ అన్తరాయామసంజ్ఞితమ్. 43
అన్తరాయమ్యతే గ్రీవా మన్యా చ స్తభ్యతే భృశమ్,
దన్తానాం దంశనం లాలా పృష్ఠాక్షేపః శిరోగ్రహః
(పృష్ఠాయామః శిరోగ్రహః) 44
జృమ్భా వదనసఙ్గశ్చాఽప్యన్తరాయామలక్షణమ్,
(ఇత్యుక్తస్త్వన్తరాయామో బహిరాయామ ఉచ్యతే). 45

వ్యా. మెడకు వెనుకప్రక్క నిరుపార్శ్వములనుండు పెద్దనరములు మన్యాశబ్దముచే జెప్పబడును. అట్టి నరములను వాతము చేరి ప్రకోపమునొంది శరీరమునందలి నాడులలో వ్యాపించినపుడు మన్యలను స్తంభింపజేయును. దానంజేసి మెడను లోప్రక్కకు లాగి వంచి మెడనరములను స్తంభింపజేయును. అట్టియెడ పండ్లు పటపట కొరుకును. నోట జొల్లుకారును. వీపు ముందుకు వంగును. తల నొప్పిపుట్టును. ఒడలువిరుపులును ఆవలింతలును కల్గును. నోరు పట్టుపట్టినట్లుండును. ఇది అంతరాయామమను

మన్యాస్తంభము (ఇచ్చట కొందరు మన్యాస్తంభము అంతరాయామమునకు పూర్వరూప మని చెప్పెదరు.)

బాహ్యాయామలక్షణము.

మూ. పృష్ఠమన్యాశ్రితాః బాహ్యాః శోషయిత్వా సిరాః బలీ,
వాయుః కుర్యాద్ధనుస్తమ్భం బహిరాయామసంజ్ఞకమ్. 46
చాపవన్నామ్యమానస్య పృష్ఠతో నీయతే శిరః,
ఉర ఉత్క్షిప్యతే మన్యాస్తబ్ధా గ్రీవాఽవమృద్యతే. 47
దన్తానాం దంశనం జృమ్భా లాలాస్రావశ్చ వాగ్గ్రహః,
జాతవేగో నిహన్త్యేషః వైకల్యం వా ప్రయచ్ఛతి. 48

వ్యా. వాతము మిక్కిలి బలిష్ఠమై వీపున వ్యాపించియుండు మెడనరముల యందును వీపునందలి బాహ్యమున వ్యాపించియుండు సిరలయందును జేరి, వానిని శోషింపజేసి బహిరాయామమను మన్యాస్తంభమును కల్గించును. ఈవ్యాధియందు వీపు ధనుస్సువలె వెనుకప్రక్కకు వంగును. శిరంబును వెనుక వీపుప్రక్క కీడుపబడును. రొమ్ము పైకి యుబుకును. మెడనరములు ముందుప్రక్కకు వంగక స్తంభించును. మెడ స్తంభించి నొచ్చును. పండ్లను కొరుకును. ఒడలివిరుపులును ఆవలింతలును కల్గును. నోట జొల్లుకారుచు మాట సరళముగ వెడలక పట్టినట్లుండును. ఈవ్యాధి మిక్కిలి తీవ్రమై రోగిని చంపును. లేక అవయవములకు వైకల్యమునైన కల్గించును.

ఇచ్చట సిరాశబ్ద ముపలక్షణము కావున వీపునందలి సిరలను స్నాయువులను కండరములను కూడ శోషింపజేసి వాతము వెనుకప్రక్కకు లాగి ధనుస్సువలె వంచునని యర్థము. ఈవిషయము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"మహాహేతుః బలీ వాయుః సిరాస్సస్నాయుకణ్డరాః. మన్యాపృష్ఠాశ్రితాః బాహ్యాః సంశోష్యాయామ యేద్భృశః."

మరియు వాగ్భటాచార్యులు:—'దన్తాస్యస్యే చ వైవర్ణ్యం ప్రస్వేదస్స్రస్తగాత్రతా, బాహ్యాయామం ధనుస్తమ్భం బ్రువతే వేగినం చ తమ్" (అ. హృ. ని. అ. ౧౫. శ్లో. ౨౮) అని చెప్పిరి. (దంతములయందును నోటియందును వైవర్ణ్యంబును, చెమటయు కల్గి, అవయవములు శిథిలములై యుండుననియు, ఈవ్యాధి శరీరము వెనుప్రక్కకు వంగుటంజేసి బాహ్యాయామమనియు, విల్లువలె వంగి స్తంభించుటంజేసి ధనుస్తంభమనియు, మిక్కిలి వేగముగ బాధించుటంజేసి. వేగియనియు చెప్పబడును.)

హనుగ్రహవాతలక్షణము.

మూ. హనుమూలే స్థితో బన్ధాత్ సంస్రయత్యనిలో హనూ,
వివృతాస్యత్వమథ వా కుర్యాత్ స్తమ్భమవేదనమ్. 49
హనుగ్రహం చ సంస్తభ్య హనుం (నూ) సంవృతవక్త్రతామ్,

వ్యా. వాతము ప్రకోపించి తాలువులకీళ్లయందు జేరి తాలువులను వాని సంధినుండి సడలించి నోరు తెరచికొనునట్లు చేసి మూయుటకు వలనుపడక స్తంభింపజేయును. లేక మూసికొనియున్న నోరును తెరచుటకు వీలుపడనీయక కీళ్లను స్తంభింపజేయును. ఈరెండువిధములగు వ్యాధిని హనుస్తంభమని చెప్పబడును.

ఆక్షేపకవాతలక్షణము.

మూ. ముహురాక్షిపతి క్రుద్ధో గాత్రాణ్యాక్షేపకోఽనిలః. 50
పాణిపాదం చ సంశోష్య సిరాస్స్నాయుకణ్డరాః,

వ్యా. వాతము ప్రకోపమునొంది శరీరమునందలి ధమనులలోను స్నాయుకండరములలోను జేరి అవయవముల నన్నిటిని మాటిమాటికి కదలించును. హస్తపాదముల శోషింపజేయును. ఇయ్యది యాక్షేపకవాతమని చెప్పబడును. (ఇయ్యది పలుమారు అవయవముల నాక్రమించుటం జేసి యాక్షేపకమని యన్వర్థముగ జెప్పబడును.)

దండకవాతలక్షణము.

మూ. పాణిపాదశిరఃపృష్ఠశ్రోణీః స్తభ్నాతి మారుతః. 51
దణ్డవత్ స్తబ్ధగాత్రస్య దణ్డకస్సోఽనుపక్రమః,

వ్యా. పైజెప్పినరీతిగ సిరాస్నాయుకండరములజేరినవాతము మిక్కిలి ప్రకోపమునొంది కాళ్లను చేతులను శిరస్సును వీపును పిరుదులను దండమువలె కదలనీయక స్తంభింపజేయును. ఇయ్యది దండకవాతమని చెప్పబడును. ఇయ్యది యసాధ్యము.

అర్దితాదివాతములకు వేగనియమము.

మూ. స్వస్థస్స్యాదర్దితాద్యానాం ముహుర్వేగే గతే గతే. 52
పీడ్యతే పీడనైస్తైస్తైః భిషగేతాన్ వివర్జయేత్,

వ్యా. పైజెప్పబడిన అర్దితవాతము మొదలుజేసి దండకవాతమువరకుంగల వాతవ్యాధులయందు అప్పుడప్పుడును అవస్థానుసారముగ వేగము గల్గుచు నివర్తించుచుండును. అట్టియెడ వేగము లేనప్పుడు బాధ నివర్తించి స్వస్థత నొందును. అటుగాక

బాధాజనకములగు నాయాకారణములచేత సెడలేక బాధకల్గునప్పుడు అవియన్నియు నసాధ్యములగును. కావున వైద్యవరుడు వానిని చికిత్స్యమాని విడువందగును.

(అర్దిత-హనుస్తంభాది వాతవ్యాధులయందు వాతము పీడాకరములగు కొన్ని కారణములు కల్గినప్పుడు మాత్రము వేగము జూపి లేనప్పుడు శమించియున్నయెడ నవి యన్నియు నర్దితవాతభేదములో నంతర్భూతములనియు, అటుగాక నిరంతరము బాధించు చున్నయెడ హనుస్తంభాదినామాంతరములచే జెప్పబడుననియు నవస్థాభేదమునుబట్టి నియమము నెరుంగునది.

సర్వాంగ-ఏకాంగవాతలక్షణములు.

మూ. హత్వైకం మారుతః పక్షం దక్షిణం వామమేవ వా. 53
కుర్యాచ్చేష్టానివృత్తిం హి రుజం వాక్ స్తమ్భ(సంగ)మేవ చ,
గృహీత్వార్ధం శరీరస్య సిరాః స్నాయూర్విశోష్య చ. 54
పాదం సఙ్కోచయత్యేకం హస్తం వా తోదశూలకృత్,
ఏకాఙ్గరోగం తం విద్యాత్ సర్వాఙ్గం సర్వదేహజమ్. 55
(పవనాత్ కుశలో భిషక్.
సర్వాఙ్గరోగం తద్వచ్చ సర్వదేహానుగే౽నిలే)

వ్యా. వాతము ప్రకోపమునొంది శరీరమునందు అర్ధభాగమునందలి కుడిప్రక్క నైనను ఎడమప్రక్కనైనను సగభాగమున వ్యాపించి యాభాగమునందలి సిరలను స్నాయువులను శోషింపజేసి చలనాద్యాంగికవ్యాపారముల జేయ వలనుపడకుండునట్లు నిశ్చేష్టముగ జేయును. లేక తీవ్రమైన నొప్పి పోటు మున్నగుబాధల నాభాగమున గల్గించును. ఆపార్శ్వమున నందలి హస్తపాదములను సంకోచింపచేయును. (ముడుచు కొనజేయును). నొప్పియు పోటును కల్గును. ఇయ్యది యేకాంగవాతమని చెప్పబడును. (ఈవ్యాధిని వాగ్భటాచార్యులు "ఏకాఙ్గరోగంతం కేచిత్ అన్యే పక్షవధం విదుః" (అ. హృ. ని. అ. ౧౫. శ్లో. ౪౦) అనువాక్యముచే ఏకాంగవాతమనియు పక్షవధ మనియు జెప్పిరి.)

మరియు పైజెప్పినవిధముగ ప్రకోపించినవాతము శరీరమునందెల్ల పూర్తిగ వ్యాపించి సిరాస్నాయువుల శోషింపజేసి శరీరమునందలి సంధిబంధముల నన్నిటిని కదలించి అవయవములనన్నిటిని నిశ్చేష్టములుగ జేసిన నయ్యది సర్వాంగవాత మనబడును.

గృధ్రసీవాతలక్షణము.

మూ. స్ఫిక్పూర్వా కటిపృష్ఠోరుజానుజఙ్ఘాపదం క్రమాత్,
గృధ్రసీ స్తమ్భరుక్తోదైః గృహ్ణాతి స్పన్దతే ముహుః. 56
వాతాత్ వాతకఫాత్తన్ద్రాగౌరవాఽరోచకాన్వితా,

వ్యా. వాతము ప్రకోపమునొంది తొలుత పిరుదులకు పైభాగమునను, పిమ్మట నడుము వీపు తొడలు మోకాళ్లు పిక్కలు పాదములు అను నీయవయవముల యందును వరుసగ వ్యాపించుచు, స్తంభము (స్తంభించుట)ను నొప్పిని పోటును వరుసగ కల్గించును. అట్టియెడ మాటిమాటికిని పైజెప్పినస్థలములయందు అదరుపాటు కల్గును. ఈలక్షణములు కల్గినది కేవలము వాతముచేతనే కల్గినగృధ్రసీవాతవ్యాధి. మరియు నయ్యది కఫముతోగూడిన వాతముచే కల్గినయెడ పైజెప్పినలక్షణములతోకూడ కునికిపాటును గురుత్వంబును అరోచకమును కల్గును.

అష్టోదరీయాధ్యాయమున "ద్వే గృధ్రస్యామితి:—వాతాత్, వాతకఫాచ్చ" (సూ. అ. ౧౯.) అని వాత-వాతకఫభేదములచే గృధ్రసీవాతము రెండువిధములని నిర్దేశింపబడినది. ఆరెండుభేదములకు నిచ్చట లక్షణములు వేరువేర వివరింపబడినవి.

మరియు వాగ్భటాచార్యులు ఈవ్యాధిలక్షణము నిట్లు చెప్పిరి:—"పార్ష్ణిప్రత్యంగుళీనాం యాకణ్డరా మారుతార్దితా, సక్థ్యుత్క్షేపం నిగృహ్ణాతి గృధ్రసీం తాం ప్రచక్షతే." (అ. హృ. ని. అ. ౧౫) చీలమండ కభిముఖముగ వ్యాపించియుండు అంగుళుల కండరములలో వాతముచేరి నొప్పికల్గించి తొడలను పైకెత్తనీయక నిరోధించినచో నయ్యది గృధ్రసీవాతమని యర్థము. ఈతంత్రకారుడు చెప్పిన పైలక్షణములకును దీనికి భేదము కన్పట్టుచున్నది.

ఖల్లీవాతలక్షణము.

మూ. ఖల్లీ తు పాదజఙ్ఘోరుకరమూలావమోటనీ 57

వ్యా. వాతము ప్రకోపించి పాదములయందును పిక్కలయందును తొడలయందును మణికట్టునందును వ్యాపించి (యచ్చటి సిరల బంధించి) చలనాదివ్యాపారముల జేయ నిరోధించిన నయ్యది ఖల్లీవాతమని చెప్పబడును. (గృధ్రసీవాతముననే బాధ మిగుల తీవ్రముగ నున్న నదియే ఖల్లీవాతమని వాగ్భటులు చెప్పిరి)

అనుక్తవాతరోగసంగ్రహణము.

మూ. స్థానానామనురూపైశ్చ లిఙ్గైశ్శేషాన్వినిర్దిశేత్,

వ్యా. ఈ వాతరోగములుదక్క తక్కిన నఖభేదాదివాతరోగములను ఆయాస్థానముల కనురూపములైన చిహ్నములబట్టి ఆయావ్యాధిలక్షణముల నిర్ణయింపదగును.

మహారోగాధ్యాయమునందు "తత్రాదౌ వాతవికారా ననువ్యాఖ్యాస్యామః, తద్యథా—నఖభేదశ్చ, విపాదికా చ, పాదశూలశ్చ......అనవస్థితత్వం చేతి ఆశీతి ర్వాతవికారాః" (సూ. అ. ౨౦. సూ. ౧౪) అని యెనుబదివాతరోగములు క్లుప్తముగ నిర్దేశింపబడినవి. అందు కొన్ని నామాంతరములచే నిచ్చట జూపుచు వానిలక్షణములును జెప్పబడినవి. ఇచ్చట చెప్పబడిన వాతరోగములుదక్క తక్కిన నఖభేద-పాదశూలాది వ్యాధులలక్షణములను ఆయాపదములయర్థమునుబట్టి (గోళ్లు పగిలినది నఖభేదము, పాదములయందు కల్గుశూల-పాదశూలము, ఇవి మున్నగునర్థమున కనుగుణముగ) ఆయారోగలక్షణముల నిర్ణయింపనగునని "స్థానానామనురూపైశ్చ లిఙ్గైః" అని సంగ్రహముగ జెప్పబడినదని యెఱుంగునది.

మూ. సర్వేష్వేతేషు సంసర్గం పిత్తాద్యైరుపలక్షయేత్. 58

వ్యా. పైజెప్పబడిన వాతవ్యాధులయం దన్నిటియందును పిత్తము, కఫము, రక్తము, పురీషము, మున్నగుదోషదూష్యసంసర్గమును వానివానిలక్షణములబట్టి యూహించునది.

వాతప్రకోపమునకు ముఖ్యకారణద్వయము.

మూ. వాయోర్ధాతుక్షయాత్కోపః మార్గస్యావరణేన చ (వా),
వాతపిత్తకఫా దేహే సర్వస్రోతోఽనుసారిణః. 59
వాయురేవ హి సూక్ష్మత్వాత్ ద్వయోస్తత్రాప్యుదీరణః,
కుపితస్తౌ సముద్ధూయ తత్ర తత్ర క్షిపన్ గదాన్. 60
కరోత్యావృతమార్గత్వాత్ రసాదీంశ్చోపశోషయేత్,

వ్యా. శరీరమునందలి సారరూపమైన ధాతువులు క్షీణించుటవలనను, వాతసంచారమార్గములను పిత్తకఫాదు లడ్డగించుటచేతను వాతమునకు ప్రకోపము కల్గును. మరియు వాత-పిత్త-కఫములు మూడును శరీరమునందలి స్రోతస్సులం దన్నిటియందును అనుసరించియే యుండును. అందును వాతము మిగుల సూక్ష్మరూపమగుటంజేసి తక్కిన పిత్తకఫములరెంటిని ప్రేరేపించును. (కావున వాతము స్వతంత్రమనియు, పిత్తకఫములు వాతమునకు అధీనములనియు నర్థము). అట్టి స్వాతంత్ర్యశక్తి కల్గి ప్రధానమైన వాతము

ప్రకోపమునొందినపుడు వాతపిత్తము లనువానిచే తనసంచారమార్గము లడ్డగింపబడి యున్నను పిత్తకఫములను నతిక్రమించి ఆయాస్థలములకు నిరసించుచు రసాదిధాతువుల శోషింపచేయుచు నాయారోగముల గల్గించును.

పిత్తావృతవాతలక్షణము.

మూ. లిఙ్గం పిత్తాఽఽవృతే దాహః తృష్ణా శూలం భ్రమ స్తమః (క్లమః)
కట్వమ్లలవణోష్ణైశ్చ విదాహశ్శీతకామితా,

వ్యా. వాతము పిత్తముచే నావరింపబడినయెడ తాపంబును దప్పియు శూల నొప్పియు భ్రమంబును కల్గును. చీకటిలో నున్నట్లు మైకము గ్రమ్మును. లేక బడలిక కల్గును. కారము పులుపు లవణము ఉష్ణవీర్యములును నగుపదార్థముల సేవించుటచే తాప మధికమగును. విశేషముగ చల్లదనమును గోరును.

కఫావృతవాతలక్షణము.

మూ. శైత్యగౌరవశూలాని కట్వాద్యుపశయోఽధికమ్. 62
లఙ్ఘనాయాసరూక్షోష్ణకామితా చ కఫావృతే,

వ్యా. వాతము కఫముచే నావరింపబడినప్పుడు శరీరమున చల్లదనంబును భారంబును శూలంబును కల్గును. కటురసము మున్నగు కఫహరములచే శమించును. లంకణ మును, శరీరమున కాయాసమును కల్గించుపనులను రూక్షములను ఉష్ణపదార్థములను విశేషముగ కోరును.

రక్తావృతవాతలక్షణము.

మూ. రక్తావృతే సదాహార్తిః త్వఙ్మాంసాఽన్తరజే భృశమ్. 63
భవేత్సరాగః శ్వయథుః జాయన్తే మణ్డలాని చ,

వ్యా. వాతము రక్తముచే నావరింపబడినప్పుడు చర్మమాంసములకు నడుమ మంటయు నొప్పియు కల్గును. ఎఱ్ఱనిరంగుతోగూడిన వాపుకల్గును. మండలాకారములైన పొడలు కల్గును.

మాంసావృతవాతలక్షణము.

మూ. కఠినాశ్చ వివర్ణాశ్చ పిడకాశ్శ్వయథు స్తథా. 64
హర్షః పిపీలికానాం చ సఞ్చార ఇవ మాంసగే,

వ్యా. వాతము మాంసముచే నావరింపబడినప్పుడు శరీరమున కఠినంబులును వివర్ణంబును నగుపిటికలును వాపును కల్గును. హర్షము(గగుర్పాటు) కలుగును. శరీరముపై చీమలు సంచరించునట్లు గులగుల యనుబాధ కల్గును. (రక్తమాంసాదిగతవాతలక్షణములు "రుజాస్తీవ్రాః ససన్తాపాః......అసృగతేఽనిలే" (శ్లో-3౧) ఇదిమున్నగు వాక్యములచే చెప్పబడినను ఇచ్చట రక్తమాంసాద్యావృతవాతలక్షణములు చెప్పబడినవి, కావున పరస్పరభేదము నెరుంగునది.)

మేదోవృతవాతలక్షణము.

మూ. చలస్స్నిగ్ధో మృదుశ్శీతః శోథోఽఙ్గేష్వరుచి స్తథా. 65
ఆఢ్యవాత ఇతి జ్ఞేయః స కృచ్ఛ్రో మేదసా వృతః,

వ్యా. వాతము మేదస్సుచే నావరింపబడినప్పుడు శరీరావయవములపై చంచలంబును స్నిగ్ధంబును మృదువును శీతంబును నగుశోఫము కలుగును. నోటి కరుచికల్గును. ఇయ్యది ఆఢ్యవాతమని చెప్పబడును. మేదస్సుచే నావృతమైన యీవాతము మిగుల కృచ్ఛ్రసాధ్యముగ నుండును.

అస్థ్యావృతవాతలక్షణము.

మూ. స్పర్శమస్థ్నాఽఽవృతే తూష్ణం పీడనం చాభినన్దతి. 66
సంభజ్యతే సీదతి చ సూచీభిరివ తుద్యతే,

వ్యా. వాతము అస్థిచే నావరింపబడినప్పుడు ఉష్ణస్పర్శమును పిసికించుకొనుటను కోరుచుండును. పగులదీయునట్లు బాధయు కల్గును. శరీరము కృశించును. సూదుల గ్రుచ్చినవిధముగ పోటుపుట్టును.

మజ్జావృతవాతలక్షణము.

మూ. మజ్జాఽఽవృతే వినామస్స్యాత్ (వినమతి)జృమ్భణం పరివేష్టనమ్.
శూలన్తు పీడ్యమానే చ పాణిభ్యాం లభతే సుఖం,

వ్యా. వాతము మజ్జచే నావరింపబడినప్పుడు అస్థులు వంగును. ఆవలింతలు వెడలును. అవయవములు మెలిపెట్టినవిధముగ బాధకల్గును. శూలమున గ్రుమ్మినట్లు పోటు కల్గును. చేతులతో పిసికినయెడ బాధ కొంచెము సుఖముగ నుండును.

శుక్రావృత-అన్నావృతవాతలక్షణములు.

మూ. శుక్రావేగోఽతివేగో వా నిష్ఫలత్వం చ శుక్రగే. 68
భుక్తే కుక్షౌ చ రుక్ జీర్ణే శామ్యత్యన్నావృతేఽనిలే,

వ్యా. వాతము శుక్రముచే నావరింపబడినయెడ శుక్రవేగము కల్గదు. (శుక్రము బైటవెడలదు) లేక శుక్రము అధికముగ పలుమారు వెడలును. అట్టిశుక్రము గర్భమును గల్గింప సమర్థము కానోపదు.

అన్నముచే నావరింపబడినప్పుడు భుజించినవెంటనే కడుపులో నొప్పికల్గును. ఆహారము జీర్ణమైనప్పుడు నొప్పి శమించును.

మూత్ర-పురీషావృతవాతలక్షణములు.

మూ. మూత్రాఽప్రవృత్తిరాధ్మానం వస్తౌ మూత్రావృతేఽనిలే. 69
వర్చసోఽతివిబన్ధోఽధః స్వే స్థానే పరికృన్తతి,
వ్రజత్యాశు జరాం స్నేహః భుక్తే చానహ్యతే నరః. 70
చిరాత్పీడితమన్నేన దుఃఖం శుష్కం శకృత్ సృజేత్,
శ్రోణీవంక్షణపృష్ఠేషు రుగ్విలోమశ్చ మారుతః. 71
అస్వస్థం హృదయం చైవ వర్చసా త్వావృతేఽనిలే,

వ్యా. వాతము మూత్రముచే నావరింపబడినప్పుడు మూత్రము సరళముగ వెడలదు. వస్తి (మూత్రపుతిత్తి) యుబ్బును. మరియు పురీషముచే వాత మావరింపబడినప్పుడు పురీషము బైటవెడలక బద్ధగించును. వాతమునకు స్వస్థానమైన పక్వాశయము నందు కత్తెరచే కత్తిరింపబడినట్లు బాధకల్గును. ఆహారమునందలి స్నేహభాగము శీఘ్రముగ జీర్ణమగును. భుజించినవెంటనే కడుపుబ్బరించును. ఆహారముచే పీడింపబడినపురీషము శుష్కించి చిరకాలమునకు మిగుల కష్టముచే బైటవెడలును. పిరుదులయందును గజ్జల యందును వీపునందును నొప్పిపుట్టును. వాతము విలోమముగ సంచరించును. హృదయమున స్వస్థతలేక బాధకల్గును.

వాతవ్యాధి సాధ్యాఽసాధ్యవిభాగము.

మూ. సన్ధిచ్యుతిః(గాత్రశ్లేషః)హనుస్తమ్భః కుఞ్చనం కుబ్జతాఽర్దితః. 72
పక్షాఘాతోఽఙ్గసంశోషః పఙ్గుత్వం ఖుడవాతతా,
స్తమ్భనం చాఢ్యవాతశ్చ రోగా మజ్జాస్థిగాశ్చ యే. 73
ఏతే స్థానస్య గామ్భీర్యాత్ యత్నాత్సిద్ధ్యన్తి వా న వా,
నవాన్ బలవతస్త్వేతాన్ సాధయేన్నిరుపద్రవాన్. 74

వ్యా. సంధిచ్యుతి (కీళ్లుసడలిన) వాతరోగము, హనుస్తంభము, సిరాకుంచనము (సిరలకు సంకోచమును కల్గించువాతము), కుబ్జవాతము (గుజ్జారితనము), అర్దితవాతము,

పక్షఘాతము, అంగసంశోషము (అవయవముల శుష్కింపజేయువాతము), పంగ
వాతము, ఖుడవాతము (చీలమండను కదలనీయక జేయువాతము), అవయవము
స్తంభింపజేయు (ఆక్షేపక) వాతము, ఆఢ్యవాతము, ఇవిగాక మజ్జయందును అ
యందును నిరోధింపబడుటచే గల్గిన వాతరోగములును, ఈరోగములు సంభవించుస్థా
ములు మిగుల శరీరమునందలి లోభాగమున జనించునవి యగుటంజేసి మిక్కిలి పూనికతో
(జ్ఞానవంతుడగు వైద్యుడు) చికిత్సజేసినచో నొకసమయమున నివర్తించును. ఒకవే
నసాధ్యముగ నగును. మరియు నీవ్యాధులు బలిష్ఠునకు సంభవించి ప్రారంభదశయం
దేయుపద్రవములు సంభవించక మునుపు చికిత్సజేసినచో నొకవేళ నివర్తించును. (అట
గాక బలహీనునకు జనించి ప్రాతబడి యుపద్రవములతో కూడియుండునెడ బొత్తుగ
సాధ్యములు కావని భావము.)

ఇచ్చట చెప్పబడిన వాతవ్యాధులలో కొన్నిలక్షణముల వివరింపబడనివి కలవు
వానిని ఆయానామస్థానాదిభేదములచే తెలియవలెనని తంత్రకారులు "స్థానానామన
రూపైశ్చ లిఙ్గైః శేషాన్ వినిర్దిశేత్" అని యతిదేశించిరి కావున స్థానాదిభేదములబట్టి
నిర్ణయించుకొనునది. మరియు నీవాతవ్యాధ్యుపద్రవములు ఈయధ్యాయాంతమున
"హృద్రోగో విద్రధిః......ముపేక్షణాత్" అని చెప్పబడును. ఇత్తెరంగున నుద్దేశాను
సారముగ స్థానభేదముచే గల్గు వాతవ్యాధులకును, మిక్కిలి బాధాకరములగు బలిష్ఠము
లైన యర్దితాదివాతవ్యాధులకును, పిత్తాద్యావరణవాతాదులకు వేరువేరుగ లక్షణాదుల
వివరింపబడినవి.)

వాతవ్యాధిసామాన్యచికిత్స, అందు స్నేహస్వేదవిధులు.

మూ. క్రియామతఃపరం సిద్ధాం వాతరోగాఽపహాం శృణు,
కేవలం నిరుపస్తమ్భమాదౌ స్నేహైరుపాచరేత్. 75
వాయుం సర్పిర్వసాతైలమజ్జపానైః నరం తతః,
స్నేహక్లాన్తం సమాశ్వాస్య పయోభిస్స్నేహయేత్పునః. 76
యూషైః గ్రామ్యౌదకానూపరసైర్వా స్నేహసంయుతైః
పాయసైః కృసరైః సామ్లలవణైరనువాసనైః. 77
నావనైస్తర్పణైశ్చాన్యైః (న్యైః) సుస్నిగ్ధం స్వేదయేత్తతః,
స్వభ్యక్తం స్నేహసంయుక్తైః నాడీప్రస్తరసఙ్కరైః. 78
తథాన్యైర్వివిధైః స్వేదైః యథాయోగముపాచరేత్,

వ్యా. వాతరోగనిదానలక్షణాదులు పైనివివరింపబడినవి; పిదప నట్టివాతరోగ హారమగు చికిత్సావిధాన మీక్రింద వివరింపబడును:—

ఇతరదోషసంబంధము లేకయు పిత్తకఫాదులచే నావరింపబడక శుద్ధముగ నుండు నదియునగు కేవల వాతమునందు స్నేహప్రాయములగు చికిత్సలచే నుపచరించవలెను:— అందు తొలుత ఘృతము, వస, తైలము, మజ్జ, అనుస్నేహములను త్రాగించవలెను. అట్టి స్నేహపానముచే బడలియున్నవానికి కొంచెము సేదదీర్చికొనినపిదప నావుపాలను త్రాగించుటచే స్నేహనమును చేయించవలెను. దానివలన కొంచెము బలము కల్గినపిదప యూషములను గ్రామముల నివసించుజంతువులయొక్కయు నీటబుట్టినజంతువుల యొక్కయు జలప్రాంతముననుండు జంతువులయొక్కయు మాంసరసములను ఘృతమును కలిపి యుపయోగింపవలెను. పాయసము, అమ్లలవణములతో గూడిన కృసరము, అను వాసనవస్తి, నస్యములు, ధాతువుల నాప్యాయతనందించునన్నములు, నీనిని యథోచిత ముగ నుపయోగించి స్నిగ్ధకోష్ఠుడై బలముకల్గిన యారోగికి స్నేహములచే శరీరమున కభ్యంగమును చేయించి, స్నేహద్రవ్యములతో గూడిన నాడీస్వేదముచేతను ప్రస్తరస్వేదము చేతను సంకరస్వేదముచేతను, ఇతరములగు కుటీస్వేదము భూస్వేదము మున్నగు స్వేదముల చేతను స్వేదవిధ్యుక్తప్రకారము స్వేదనముచేసి యుపచరించవలెను.

(ఇచ్చట వాతహరములలో తైలము ముఖ్యమైనదియైనను ఘృతము పుట్టుక మొదలు సాత్మ్యమై యుండుటంజేసి నిరుపాధికముగ నుండునని ప్రధానముగ జేసి "సర్పిర్వసామజ్జపానైః" అని తొలుతనిర్దేశింపబడినది స్నేహస్వేదవిధులను సూత్ర స్థానమునందలి పదుమూడుపదునాలుగధ్యాయముల జూచునది.)

స్నేహ-స్వేదకర్మలచే గల్గుగుణములు.

మూ. స్నేహాక్తం స్విన్నమఙ్గం తు వక్రం స్తబ్ధమథాపి వా. 79
శనైర్నామయితుం శక్యం యథేష్టం శుష్కదారువత్,

వ్యా. వాతప్రకోపమునంజేసి వక్రముగనైనను స్తంభించినదియైన నుండునవయవ మును స్నేహాభ్యంగనముచేసి స్వేదవిధిచే స్విన్నముగ జేసినయెడ నాశరీరమును (ఎండిన కొయ్యనువలె) మెలమెల్లగ తనకిచ్చవచ్చినట్టులు వంచుటకు యుక్తముగ నుండును. (లోక మున ఎండి వంకరటెంకరగ నుండుకఱ్ఱలను ఆముదమును బూసి నిప్పున కాచినయెడ మెత్తబడి వంకరను సరిగదిద్దుటకు వంగును. అత్తెరంగుననే స్నేహమును పానముచేయుట చేతను అభ్యంజనముచేయుటచేతను బాహ్యాంతర్భాగముల స్నిగ్ధమైన శరీరమునకు స్వేద

విధిజేసిన శరీరంబును కోష్ఠంబును మెత్తబడి, వాతప్రకోపమునగల్గిన వక్రత్వస్తబ్ధత్వములు నివర్తించి యథాస్థితి నుండునని భావము.)

స్వేదనగుణము.

మూ. హర్షతోదరుజాయామశోథస్తమ్భగ్రహాదయః. 80

స్విన్నస్యాశు ప్రశామ్యన్తి మార్దవం చోపజాయతే,

వ్యా. వాతవ్యాధిపీడితునకు స్వేదకర్మను చేసి చెమటబుట్టించినచో వాతప్రకోపమున కల్గినహర్షము, తోదము(సూదుల బొడిచినవిధముగ గల్గుపోటు),నొప్పి, లాగిపట్టినవిధముగ గల్గుబాధ, శోఫము, స్తంభము, బిగదీసి కీళ్లు కదలకుండుట ఇవి మున్నగుబాధలు శమించి శరీరము మృదువగును.

స్నేహగుణము.

మూ. స్నేహశ్చ ధాతూన్ సంశుష్కాన్ పుష్ణాత్యాశు ప్రయోజితః 81

బలమగ్నిబలం పుష్టిం ప్రాణాంశ్చాప్యభివర్ధయేత్,

వ్యా. పానాభ్యంగనములకు స్నేహము నుపయోగించినచో నయ్యది శుష్కించిన రసరక్తాదిధాతువులకు పుష్టిని కల్గించును. శరీరబలమును, అగ్నిబలమును, శరీరపుష్టిని కల్గించి వృద్ధినందించి, ప్రాణములకు సుఖమును కల్గించి పనులయందు సామర్థ్యమును కల్గించును.

స్నేహస్వేదవిధులచే వాతహరత్వము.

మూ. అసకృత్తం పునస్స్నేహైః స్వేదైశ్చాప్యుపపాదయేత్. 82

తథా స్నేహమృదౌ కోష్ఠే న తిష్ఠన్త్యనిలామయాః,

వ్యా. పైజెప్పినరీతిగ గుణములుకల్గిన స్నేహస్వేదవిధులచే వాతరోగికి చికిత్స చేసినయెడ కోష్ఠము మృదుత్వమునొందును. దానంజేసి వానికోష్ఠమున వాతరోగము నిలువక పూర్తిగ శమించును. కావున వాతరోగికి స్నేహస్వేదములను మాటిమాటికిని చేయించుట ముఖ్యమైనచికిత్స యని భావము.

వాతవ్యాధియందు విరేచనవిధి.

మూ. యద్యనేన సదోషత్వాత్ కర్మణా న ప్రశామ్యతి. 83

మృదుభిః స్నేహసంయుక్తైః ఔషధైస్తం విశోధయేత్,

వ్యా. పైజెప్పబడిన స్నేహస్వేదరూపమైన చికిత్సావిధానముచే (నయ్యాదిదోషయుక్తముగ నుండుటవలన) వాతవ్యాధి శమించకున్నయెడ మృదువైన (కొండగోగువేళ్లు మున్నగు) విరేచనౌషధములలో స్నేహద్రవ్యమును కూడ చేర్చి వానిచే విరేచనము చేయించవలెను.

ఇచ్చట చికిత్సాప్రారంభమున "కేవలం నిరుపస్తమ్భం" అని చెప్పుటచేత ఇతరదోషసంబంధంబును వానిచే నిరోధంబును లేనివాతము నుద్దేశించి యీచికిత్సావిధానము చెప్పబడును. అట్టియెడ 'సదోషత్వాత్' అనుపదమునకు 'ఇతరదోషసంబంధము కల్గియుండుటవలన' అనునర్థము సమంజసము కాదు; కావున పైజెప్పబడిన చికిత్స యౌగికము కానియెడ నీక్రిందజెప్పబడు శోధనము చేయవలెనని యర్థము చేయనగును.

వాతరోగికి మృదువిరేచనమునకు స్నేహపానము.

మూ. ఘృతం తిల్వకసిద్ధం వా సాతలాసిద్ధమేవ వా.　　　　84
పయస్యైరణ్డతైలం వా పిబేద్దోషహరం శివం,

వ్యా. లొద్దుగుచెక్కను చేర్చి పక్వముచేయబడిన ఘృతమునైనను, సంబరేణును చేర్చి కాచబడిన ఘృతమునైనను, ఆవుపాలను చేర్చిన యాముదమునైనను త్రాగినయెడ విరేచనమై సంచితములైన దోషముల హరించును. వాతము ననులోమగతి నందించును. శరీరమునకు సుఖమును కల్గించును.

వాతరోగికి వాతానులోమనవిధి.

మూ. స్నిగ్ధామ్లలవణోష్ణాద్యైః ఆహారైర్హి మలశ్చితః　　　　85
స్రోతో బద్ధ్వాఽనిలం రున్ధ్యాత్ తస్మాత్తమనులోమయేత్,

వ్యా. స్నిగ్ధగుణంబును అమ్లరసంబును లవణరసంబును ఉష్ణవీర్యంబును మున్నగు నన్నపానములచే సంచితమైనమలము స్రోతస్సుల నడ్డగించి వాతసంచారమార్గమును అడ్డగించును. కావున, పైజెప్పిన విరేచనములచే దోషమును వెడలించినయెడ వాతము బద్ధకమువదలి యనులోమముగ సంచరించును.

(చికిత్సాప్రారంభమున వాతము నిరుద్ధము కాకున్నను పైజెప్పబడిన స్నేహప్రధానమగు స్నేహస్వేదవిధులయందు స్నిగ్ధ-అమ్లాద్యాహారములచే మలము సంచితమై వాతమును నిరోధించును; దానంజేసి వాతము ప్రతిలోమముగ నగును, దానంజేసి వాతవ్యాధి శమించకుండును; కావున నట్టియెడ స్నేహస్వేదవిధులచే వ్యాధి శమించకుండు సమయమున నిచ్చట చెప్పబడిన తిల్వకాదిస్నేహపానము చేసినచో మృదువుగ విరేచనమై

సంచితమైనమలము వెడలి వాతమున కనులోమగమనము కల్గును. దానంజేసి వ్యా
శమించునని భావము. ఈవిషయమునే "యద్యనేన సదోషత్వాత్" అనువాక్యము
కనబరిచి మృదువిరేచనము విధింపబడినది.)

వాతరోగికి నిరూహవస్తివిధి.

మూ. దుర్బలో యోఽవిరేచ్యస్స్యాత్ తం నిరూహైరుపాచరేత్.
పాచనైర్దీపనీయైర్వా భోజనైస్తద్యుతైర్నరం,

వ్యా. రోగి చాల బలహీనుడగుటవలన విరేచనమున కర్హుడుకానియెడ వాని
నాహారమును పచింపజేయునవియు అగ్నిని దీపింపజేయునవియు నగు కషాయాద్యౌష
ములచే నిరూహవస్తిని చేయనగును. మరియు నట్టిపాచనదీపనము లగుద్రవ్యములతో
గూడిన యాహారమును భుజింపజేయనగును.

వాతరోగికి శోధనానంతరము స్నేహస్వేదవిధి.

మూ. సంశుద్ధస్యోత్థితే చాగ్నౌ స్నేహస్వేదౌ పునర్హితౌ.
స్వాద్వమ్లలవణస్నిగ్ధైః ఆహారైస్సతతం పునః,
నావనైర్ధూమపానైశ్చ సర్వానేవోపపాదయేత్.

వ్యా. పైజెప్పబడిన శోధముచే కోష్ఠము శుద్ధమై దీపనపాచనములచే నగ్నిదీ
కల్గి యున్నపుడు మరల స్నేహస్వేదవిధుల జేయుట చాల హితకరము. పిమ్మట మధు
అమ్ల-లవణరసంబులును, స్నిగ్ధంబులు నగు నాహారములచేతను, నస్యములచేతను, ధూ
పానములచేతను వాతరోగికి చికిత్స చేయవలెను.

మూ. ఇతి సామాన్యతః ప్రోక్తం వాతరోగచికిత్సితం,

వ్యా. ఇత్తెరంగున వాతవ్యాధికి స్థానాదివిశేషభేదముల నపేక్షించక సామా
చికిత్స చెప్పబడినది. స్థానాదిభేదము ననుసరించి విశేషచికిత్స యీ క్రింద చెప్పబడును

వాతవ్యాధివిశేషచికిత్స అందు; కోష్ఠగతవాతచికిత్స.

మూ. విశేషతస్తు కోష్ఠస్థే వాతే క్షారం (క్షీరం) పిబేన్నరః.
పాచనైర్దీపనైర్యుక్తైః అమ్లైర్వా పాచయేన్మలాన్,

వ్యా. కోష్ఠమున వాతము చేరి కల్గిన వాతవ్యాధియందు యవక్షారమును జలమ
చేర్చి త్రాగవలెను. మరియు పాచనంబులును దీపనంబులు నగుద్రవ్యములతో గూ
యమ్లరసములను త్రాగించి మలములను పచింపజేయవలెను.

ఇచ్చటి అగ్ర్యాధికారమున "యావశూకః స్రంసనీయ-పాచనీయ-అర్శోఘ్నా నామ్" (సూ. అ. ౨౫. సూ. ౪౨) అనువాక్యముచే దీపనీయములలో యవక్షారము ప్రధానముగ చెప్పబడినది కావున నిచ్చట క్షారశబ్దముచే యవక్షారమును గ్రహించుట యుక్తము. లేక గ్రహణ్యాదులయందు దీపనములుగ నిర్దేశింపబడిన క్షారములనైన గ్రహింపదగును.

గుద-పక్వాశయాదిగతవాతచికిత్స.

మూ. గుదపక్వాశయస్థే తు కర్మోదావర్తనుద్ధితమ్. 90
ఆమాశయస్థే శుద్ధస్య యథాదోషహరీః క్రియాః,
సర్వాఙ్గకుపితేఽభ్యఙ్గో వస్తయః సానువాసనాః. 91

వ్యా. వాతము గుదమునందును పక్వాశయమునందును జేరి ప్రకోపమునొందిన యెడ నుదావర్తహరములుగ జెప్పబడిన చికిత్సలు హితములుగ నుండును. ఆమాశయమున వాతము చేరినపుడు తొలుత శోధనముచే దోషమును వెడలించి ఆయాదోషమునకు దగినచికిత్సల జేయనగును. వాతము సర్వాంగమున జేరి ప్రకోపమునొందినపుడు అభ్యంగనంబును వస్తికర్మమును అనువాసనవస్తియు హితకరములు.

రసాదిధాతుగతవాతచికిత్స.

మూ. స్వేదాఽభ్యఙ్గాఽవగాహాశ్చ హృద్యం చాన్నం త్వగాశ్రితే,
శీతాః ప్రదేహాః రక్తస్థే విరేకో రక్తమోక్షణమ్. 92
విరేకో మాంసమేదస్థే నిరూహాశ్శమనాని చ,
బాహ్యాఽభ్యన్తరతః స్నేహైః అస్థిమజ్జగతం జయేత్. 93

వ్యా. వాతము త్వక్కును (రసధాతువును) ఆశ్రయించి ప్రకోపమునొందినయెడ స్వేదనవిధియు, అభ్యంగనంబును, అవగాహంబును, హృదయమున కనుకూలమైన యన్నంబును హితములుగ నుండును. రక్తమున జేరినప్పుడు స్పర్శ-వీర్యములచే శీతములైన ద్రవ్యముల ప్రలేపముచేయుటయు, విరేచనంబును, రక్తమోక్షణంబును హితకరములు. మాంసమునందును మేదస్సునందును వాతము ప్రకోపించినపుడు నిరూహవస్తులును, దోషశమనంబులును హితకరములు. వాతము అస్థులయందును మజ్జయందును జేరినపుడు, శరీరముపైని స్నేహములచే నభ్యంగాదులజేయుటయు, లోపలకు స్నేహపానము చేయుటయు వాతహరమగును.

శుక్రగతవాతచికిత్స.

మూ. హర్షోఽన్నపానం శుక్రస్థే బలశుక్రకరం హితం,
విబద్ధమార్గం దృష్ట్వా వా శుక్రం దద్యాద్విరేచనమ్. 94
విరక్తప్రతిభుక్తస్య పూర్వోక్తాం కారయేత్క్రియాం,

వ్యా. వాతము శుక్రమున జేరి ప్రకోపమునొందినయెడ మనస్సునకు హర్షమును కల్గించుటయు, బలమును శుక్రమును వృద్ధినందించు నన్నపానంబులును మిగుల హితకరములు. అందును శుక్రము వెడలుమార్గమును అడ్డగించియున్నపుడు విరేచనము చేయించి, విరక్తునకు చెప్పినపద్ధతి ననుసరించి భోజనవిధిని చేసినవానికి పైజెప్పిన మనోహర్షణంబును, బలశుక్రకరంబులగు నన్నపానంబులును మరల చేయవలెను.

వాతశుష్కగర్భచికిత్స.

మూ. గర్భే శుష్కే తు వాతేన బాలానాం చాపి శుష్యతామ్. 95
సితాకాశ్మర్యమధుకైః వాతముత్థాపనే పయః,

వ్యా. వాతప్రకోపముచేత గర్భము శుష్కించినను, బాలురు నానాట శుష్కించుచున్నను పుష్టిని కల్గించుటకై చక్కెరను నేలగుమ్మడిగడ్డను అతిమధురమును చేర్చి కాచబడినపాలను త్రాగించుట చాల హితకరము. దీనిచేత పుష్టికల్గును.

హృదయ-నాభిస్థానముల ప్రకుపితమైన వాతచికిత్స.

మూ. హృది ప్రకుపితే సిద్ధమంశుమత్యా పయో హితమ్. 96
మత్స్యాన్ నాభిప్రదేశస్థే సిద్ధాన్ బిల్వశలాటుభిః,

వ్యా. వాతము హృదయమున జేరి ప్రకోపమునొందినయెడ మయ్యాకుపొన్నను చేర్చి కాచబడినపాలను త్రాగవలెను. నాభిస్థానమున జేరిన వాతమున బిల్వకాయలచేర్చి పక్వముచేయబడిన మత్స్యముల నుపయోగించవలెను. (ఇచ్చట నాభిస్థానప్రకుపితవాతమును నిర్దేశించకున్నను అచ్చట కల్గుశూలాదులబట్టి యెరుంగునది.)

సిరాగతవాతచికిత్స.

మూ. వాయునా వేష్ట్యమానే తు గాత్రే స్యాదుపనాహనమ్. 97
తైలం సఙ్కుచితేఽభ్యఙ్గః మాషసైన్ధవసాధితం,

వ్యా. వాతము సిరలయందుచేరి ప్రకోపమునొంది శరీరమునందట్టి సిరలచే జుట్టబడియున్నచో వాతహరములగు నౌషధములచే నచ్చోట కట్టుకట్టవలెను. వాతము

అవయవములలో జేరి ప్రకుపితమై అవయవముల ముడుచుకొనునట్లు చేసినచో మినుము లను సైంధవలవణమును సమభాగములుగ గూర్చి పక్వముచేయబడిన తైలమును పూసి యభ్యంగనము చేయవలెను.

శిరోగతవాతచికిత్స.

మూ. బాహుశీర్షగతే నస్యం పానం చౌత్తరభక్తికమ్. 98
వస్తికర్మ త్వధో నాభేః శస్యతే చావపీడకః,

వ్యా. బాహువులయందైనను శిరస్సునందైనను వాతము చేరినయెడ (స్నేహ ములతో) నస్యమునుచేసి స్నేహపానమును చేయవలెను. నాభికి క్రిందిభాగమున (పొత్తి కడుపున) వాతము చేరియున్నయెడ అవపీడకమను ఘృతపానము చేయవలెను. (తొలుత నేతిని త్రాగి వెంటనే భుజించిన నయ్యది యవపీడక మనబడును).

ఇచ్చట "తత్ర కోష్ఠాశ్రితే దుష్టే......ఇత్యుక్తం స్థానభేదేన వాయోర్లక్షణ మేవచ" (౨౮. ౩౭. శ్లో)అనుగ్రంథముచే వాతమునకు కోష్ఠాదిస్థానభేదములవలన గల్గు లక్షణములు వేరువేరుగ నిర్దేశింపబడినవి. అట్టి స్థానభేదక్రమము ననుసరించి చికిత్సలు పైగ్రంథముచే వివరింపబడినవని యెరుంగునది.

అర్దితవాతచికిత్స.

మూ. అర్దితే నావనం మూర్ధ్ని తైలం తర్పణమేవ చ. 99
నాడీస్వేదోపనాహాశ్చాప్యానూపపిశితైర్హితాః,

వ్యా. అర్దితవాతమునందు నస్యమును, శిరస్సునందు తైలాభ్యంగనమును, కన్నులు చెవులు వీనియందు తైలమును పోసి సంతర్పణమును చేయవలెను. మరియు నాడీస్వేద మును ఉపనాహస్వేదమును జలప్రాంతమున నుండుజంతువులమాంసములచే చేయవలెను.

పక్షాఘాత (పక్షవధ) గృధ్రసీవాతచికిత్స.

మూ. స్వేదనం స్నేహసంయుక్తం పక్షాఘాతే విరేచనమ్. 100
అన్తరా కణ్డరా గుల్ఫం (గుల్ఫయోః) సిరావస్త్యగ్నికర్మ చ,
గృధ్రసీషు ప్రయుఞ్జీత

వ్యా. పక్షాఘాతమునందు స్నేహద్రవ్యములచే స్నేహమును స్వేదవిధినిచేసి, స్నేహయుక్తమైన విరేచనమును చేయించవలెను. మరియు గృధ్రసీవాతమునందు కండర ములకును చీలమండకును నడుమనుండు సిరలను వ్యధనముచేసి, వస్తికర్మను అగ్నికర్మను చేయవలెను.

ఖల్లీవాతచికిత్స.

మూ. ఖల్ల్యాం తూష్ణోపనాహనమ్. 101
పాయసైః కృసరైర్మాంసైః శస్తం తైలఘృతాన్వితైః,

వ్యా. ఖల్లీవాతమునందు పాయసమునందును కృసరమునందును మాంసమునందును తైలఘృతములజేర్చి వేడిగనుండునపుడు వానిచే నుపనాహము చేయవలెను.

హనుగ్రహవాతచికిత్స.

మూ. వ్యాత్తాననే హనుం స్విన్నాం అఙ్గుష్ఠాభ్యాం ప్రపీడ్య చ. 102
ప్రదేశినీభ్యాం చోన్నామ్య చిబుకోన్నామనం హితం,
స్రస్తం స్వం గమయేత్ స్థానం స్తబ్ధం స్విన్నం వినామయేత్.

వ్యా. హనుగ్రహవాతమున అంకిళ్లు సడలి నోరు తెరచికొనియున్నచో దవుడలకు స్నేహమును బూసి చెమటబుట్టించి బొటనవేళ్లచే గట్టిగ నొక్కిపట్టి, బొటనవ్రేళ్లకు ప్రక్కనుండు చూపుడువ్రేళ్లచే జారినదవుడను పైకెత్తి గడ్డమును పైకి నొక్కి కీళ్లనొండొంట చేర్పనగును. నోరు మూయబడి తెరచుటకు వీలుగాక స్తంభించియున్నచో స్వేదముచేసి తెరవవలెను.

అనుక్తవాతవ్యాధివిశేషచికిత్సాసంగ్రహము.

మూ. ప్రత్యేకం స్థానదూష్యాదిక్రియావైశేష్యమాచరేత్,
(క్రియాం సర్వత్ర కారయేత్)

వ్యా. ఇచ్చట చెప్పబడని వాతవ్యాధిచికిత్సలను వాతమునకు జేరిన పక్వాశయాదిస్థానవిశేషములను రసరక్తాదిదూష్యములను పిత్తాద్యావరణభేదములను ఆయాలక్షణములచే చక్కగ గమనించి తత్తదనుగుణముగ నాయావిశేషచికిత్సల నిర్ణయించి యాచరింపదగును.

వాతవ్యాధిసామాన్యచికిత్స.

మూ. సర్పిస్తైలవసామజ్జసేకా(పానా)భ్యఙ్జనవస్తయః. 104
స్నిగ్ధాః స్వేదాః నివాతం చ స్థానం ప్రావరణాని చ,
రసాః పయాంసి భోజ్యాని స్వాద్వమ్లలవణాని చ. 105
బృంహణం యచ్చ తత్సర్వం ప్రశస్తం వాతరోగిణాం,

వ్యా. ఘృతము, తైలము, వస, మజ్జ, అను స్నేహములను సేకమును అభ్యంజనమును, వస్తికర్మను చేయుటయు, స్నేహద్రవ్యముల గూర్చి చేయబడిన స్వేదములును, గాలిలేని ప్రదేశమున నుండుటయు, ఉల్లుతో చేయబడిన కంబళ్లు మున్నగువానిని గప్పికొనుటయు, మాంసరసంబులును, పాలును, మధుర-అమ్ల-లవణరసభూయిష్ఠములైన భోజ్యపదార్థంబులును, బృంహణమగు (శరీరమునకు పుష్టినికల్గించు) ఔషధాన్నవిహారాదులన్నియు వాతరోగపీడితులకు చాల ప్రశస్తములుగ నుండును. (కావున వానినన్నింటిని వ్యాధిస్వభావాదులను, దేశకాలసాత్మ్యాదులను చక్కగ గమనించి తత్తదనుగుణముగ యుక్తియుక్తముగ నుపయోగింపనగునని భావము.)

వాతవ్యాధిహరబలాదస్థిమాంసములు.

మూ. బలాయాః పఞ్చమూలస్య దశమూలస్య వా రసే 106
అజశీర్షాఽమ్బుజానూపమాంసాదపిశితైః పృథక్,
సాధయిత్వా రసాన్ స్నిగ్ధాన్ దధ్యమ్లవ్యోషసంస్కృతాన్. 107
భోజయేద్వాతరోగార్తం తైర్వ్యక్తలవణైర్నరం,
ఏతైరేవోపనాహాంశ్చ పిశితైస్సమ్ప్రకల్పయేత్. 108
ఘృతతైలయుతైస్సామ్లైః క్షుణ్ణైస్స్విన్నైరనస్థిభిః,

వ్యా. చిట్టాముట్టి, పంచమూలములు, దశమూలములు, ఈమూడిటిని వేరువేరుగ క్వాథకల్పనాప్రకారము కషాయముల సిద్ధముచేసికొని మేకపోతు తలమాంసమునైనను, నీటపుట్టిన జంతువులమాంసమునైనను, అనూపజంతువుల మాంసమునైనను, మాంసాద (మాంసమును తినునట్టి పులిమొదలగుజంతువుల మాంసమునైనను, పైజెప్పిన మూడుకషాయములలో నొక్కొక్కదానియందు వేరువేరుగ జేర్చి పక్వముచేసి యామాంసరసములలో నేతినిచేర్చి పెరుగును, దానిమ్మపండ్లరసము మున్నగు నమ్లరసములను, త్రికటుకములనుచేర్చి సంస్కరించి సిద్ధముచేయబడిన మాంసరసములలో లవణమును విశేషముగ చేర్చి వానిని యన్నాదులలో కలిపి వాతరోగపీడితునకు భుజింపచేయవలయును మరియు పైజెప్పిన మాంసములను మెత్తగ దంచి యుడకపెట్టి యెముకల వేరుపరచి యందు ఘృతమును తైలమును, పులుపుగసమును చేర్చి వాతరోగము కలవానికి యుపనాహముల గల్పింపవలయును.

ఇచ్చట మాంసరసకల్పననుకొన బల-పఞ్చమూల-దశమూలకషాయముల మూటిలో నొక్కొక్కదానియందు నజశీర్ష - అంబుజ - అనూప - మాంసజంతువులమాంసములను

నొక్కొక్కదానిని చేర్చి మాంసరసముల వేరువేరుగ పక్వముచేయునది. అట్లుచేసినచో పండ్రెండుమాంసరసముల భేదములగునని యెరుంగునది.

వాతవ్యాధిహరావగాహము.

మూ॥ పత్రోత్క్వాథపయస్తైలద్రోణ్యస్స్యాదవగాహనే. 109
స్వభ్యక్తానాం ప్రశస్యన్తే సేకాశ్చానిలరోగిణాం,

వ్యా. వాతహరములైన యాకులను చేర్చి కాచబడిన కషాయమునైనను, పాలనైనను, తైలములనైనను, తొట్టిలోపోసి వాతరోగికి శరీరమునందెల్ల తైలముచే నభ్యంగనముచేయించి యాతొట్టిలో నవగాహనము చేయించుట ప్రశస్తము, లేక పైచెప్పిన కషాయాదులచే స్నానము చేయించవలయును.

వాతవ్యాధిహరస్వేదాభ్యంగములు.

మూ॥ ఆనూపౌదకమాంసాని దశమూలం శతావరీమ్. 110
కులుత్థాన్బదరాన్మాషాన్ తిలాన్ రాస్నాం యవాన్బలాం,
వసాదధ్యారనాలాద్యైః సహ కుమ్భ్యాం విపాచయేత్. 111
నాడీస్వేదం ప్రయుఞ్జీత పిష్టైశ్చాప్యుపనాహనం,
తైశ్చ సిద్ధం ఘృతం తైలం అభ్యఙ్గం పానమేవ చ. 112

వ్యా. ఆనూపజంతువులయొక్కయు ఉదకముననుండు జంతువులయొక్కయు మాంసములు, దశమూలము, పిల్లిపీచర, ఉలవలు, రేగుపండ్లు, మినుములు, నువ్వులు, సన్నరాష్ట్రము, యవలు, చిట్టాముట్టి, ఈద్రవ్యములను సమభాగములుగ గూర్చి వస, పెరుగు పులిగంజి ఈమూటియందును కలిపి యొకకుండలో చేర్చి పక్వముచేయునది. దీని యావిరిచేత విధ్యుక్తప్రకారము నాడీస్వేదము చేయదగును. లేక పైజెప్పినద్రవ్యముల వసాదిద్రవములలో చేర్చి నూరి వాతరోగికి బాధకలిగినస్థలమున యాపిష్టముచే కట్టుకట్టవలయును. మరియు నాద్రవ్యములను కల్కముగ చేర్చి పైజెప్పినద్రవముల కూడ కలిపి తైలమునైనను, ఘృతమునైనను, పక్వముచేసి యభ్యంగనమునకును పానమునకును నుపయోగించునది.

వాతరోగికుపనాహస్వేదము.

మూ॥ ముస్తం కిణ్వం తిలాః కుష్ఠం సురాహ్వాం లవణం నతం,
దధిక్షీరచతుస్స్నేహైః సిద్ధం స్యాత్ ఉపనాహనమ్. 113

వ్యా. తుంగగడ్డలు, సురాబీజము, నువ్వులు, చెంగల్వకోష్ఠు, దేవదారుచెక్క, సైంధవలవణము, గ్రంథితగరము, వీనినన్నిటిని సమభాగములుగ కూర్చి, అందు పెరుగును, ఆవుపాలను, నేయి-నూనె-వస-మజ్జ అను నాలుగుస్నేహములను కూడ కలిపి పక్వముచేసి వాతరోగి కుపనాహనమును చేయునది.

వాతరోగమునం దుపనాహవిధి.

మూ. ఉత్కారికావేసవారక్షీరమాషతిలౌదనైః,
ఏరణ్డబీజగోధూమయవకోలస్థిరాదిభిః. 114
సస్నేహైః సరుజం గాత్రం ఆలిప్య బహులం భిషక్,
ఏరణ్డపత్రైః బధ్నీయాత్ రాత్రౌ కల్యం విమోక్షయేత్. 115
క్షీరామ్బునా తతస్సిక్తం పునశ్చైవోపనాహితం,
ముఞ్చేద్రాత్రౌ దివాబద్ధం చర్మభిశ్చ సలోమభిః. 116

వ్యా. ఉత్కారిక(పిండి మొదలగు వానిని నీటిమావిరిచే నుడికించి చేయు భక్ష్య విశేషము) వేసవారము (మాంసమును యెముకలు మొదలయినవి లేకుండ శుద్ధముచేసి మెత్తగ నూరి యుడికించబడిన పిష్టము), క్షీరము, మినపపిండి, నువ్వులపిండి, అన్నము, ఆముదపుగింజలు, గోధుమపిండి, యవలపిండి, పంచకోలములు, హ్రస్వపంచమూలములు, ఇవి మున్నగువానియందు ఆముదము మున్నగు స్నేహముల జేర్చి యుడికించి వాతవ్యాధిచే బాధకలిగిన అవయవములపైని దట్టముగ పూసి దానిపై ఆముదపాకులనుంచి కట్టుకట్టవలయును. ఇత్తెరంగున రాత్రియందు కట్టినదానిని మరుసటియుదయమున విడదీసి పాలచేతను, నీళ్లచేతను తడిపి శుభ్రముగ కడిగి మరల పైజెప్పినరీతిగ పట్టువేసి రోమములతో కూడిన చర్మముచే కట్టుకట్టవలయును. ఇత్తెరంగున పగలు కట్టినకట్టును రాత్రియు రాత్రియందు కట్టినకట్టును పగటియందును విడదీసి పలుమారు కట్టుచుండవలయును.(ఇది యుపనాహస్వేదవిధి.)

వాతవ్యాధిహరములగు కొన్ని ప్రలేపములు, ఉపనాహములు.

మూ. ఫలానాం తైలయోనీనాం అమ్లపిష్టాన్సుశీతలాన్,
ప్రదేహానుపనాహాంశ్చ గన్ధైర్వాతహరైరపి. 117
పాయసైః కృసరైశ్చైవ కారయేత్స్నేహసంయుతైః,

వ్యా. నూనెమొదలగు తైలములకు నుత్పత్తికారణమైన నువ్వులు, ఆముదాలు, అగసివిత్తులు, మున్నగువానిని కాంజికము మున్నగు పుల్లనిద్రవముల చేర్చి మెత్తగ నూరి

యుడికించి చల్లారినపిదప నాపిష్టముచే ప్రదేహములను (పట్టులను), ఉపనాహములను, చేయదగును. మరియు వాతహరములయిన అగరు మున్నగు గంధద్రవ్యములను, పాయసములను, కృసరములను, స్నేహద్రవ్యములతో కూర్చి ప్రలేపమునకును, ఉపనాహమునకును నుపయోగింపనగును. (ఇచ్చట మిగుల దట్టముగ పట్టువేసిన నుపనాహమనియు దానికన్న కొంచెము పలుచగ పూయబడినది ప్రదేహమనియు భేదము నెరుంగునది.

మూ. రూక్షశుద్ధాఽనిలార్తానాం అతః స్నేహాన్ప్రచక్ష్మహే. 118
వివిధాన్వివిధవ్యాధిప్రశమాయామృతోపమాన్,

వ్యా. రూక్షశరీరులును, కేవలము వాతమాత్రముచేతనే బాధితులు నగువారికి పలుతెరంగులైన వాతవ్యాధుల శమింపజేయ నమృతతుల్యంబులైన నానావిధస్నేహయోగములు నీక్రింద చెప్పబడును.

దశమూలాదిఘృతము.

మూ. ద్రోణేఽమ్భసః పచేద్భాగాన్ దశమూలాచ్చతుష్పలాన్. 119
యవకోలకులుత్థానాం భాగైః ప్రస్థోన్మితైస్సః,
పాదశేషే రసే పిష్టైః జీవనీయైః సశర్కరైః. 120
తథాఖర్జూరకాశ్మర్యద్రాక్షాబదరఫల్గుభిః,
సక్షీరైః సర్పిషః ప్రస్థః సిద్ధః కేవలవాతనుత్. 121
నిరత్యయః ప్రయోక్తవ్యః పానాభ్యంజనవస్తిషు,

వ్యా. దశమూలములు నాలుగుపలములు; యవలు, రేగువిత్తులు, ఉలవలు ఇవి ప్రత్యేకము ఒక్కొక్కప్రస్థము; వీనిని ద్రోణపరిమితమైన జలమున చేర్చి నాల్గవవంతు మిగుల కషాయము కాచి యాకషాయమును, జీవనీయగణద్రవ్యములను, చక్కెరను, ఖర్జూరపుకాయలను, నేలగుమ్మడిని, ద్రాక్షపండ్లను, రేగుపండ్లను, బ్రహ్మమేడిపట్టను, వీనినన్నిటి కల్కమును; ప్రస్థపరిమితమైన ఘృతమున చేర్చి ఘృతమునకు సమభాగము ఆవుపాలను కూడ కల్పి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యాఘృతమును పానమునకును, అభ్యంగనమునకును, వస్తికిని యుపయోగించినయెడ నిరపాయముగ కేవలవాతమును హరించును.

వాతరోగహరచిత్రకాదిఘృతము.

మూ. చిత్రకం నాగరం రాస్నాం పౌష్కరం పిప్పలీం శటీమ్. 122
పిష్ట్వా విపాచయేత్సర్పిః వాతరోగహరం పరం,

వ్యా. చిత్రమూలము, శుంఠి, సన్నరాష్టము, పుష్కరమూలము, పిప్పళ్లు, కచోరములు వీని నన్నిటిని నూరి కల్కముచేసి ఘృతమున జేర్చి విధిప్రకారము ఘృతపాకము చేసి పానాభ్యంగనాదుల కుపయోగించినచో వాతరోగముల హరించును. (ఇచ్చట చిత్రకాదిద్రవ్యకల్కమునకు నాల్గుభాగములు ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు జలమును చేర్చి పక్వముచేయునది. కల్కాదులకు పరిమితి చెప్పనిచోట్ల నీసామాన్యపరిభాషానుసారముగ కల్క-స్నేహ-ద్రవములపరిమాణము నెరుంగునది. మరియు "ద్రవేష్వనుక్తే జలమేవ దేయమ్" అనుపరిభాష ననుసరించి కషాయాదిద్రవమును చెప్పనిచోట పానమునకై జలమును చేర్చునది.)

శిరోగతవాతరోగమున నస్యము.

మూ. బలాబిల్వశృతే క్షీరే ఘృతమణ్డం విపాచయేత్. 123
తస్య శుక్తిః ప్రకుఞ్చో వా నస్యం మూర్ధగతేఽనిలే,

వ్యా. చిట్టాముట్టివేరును బిల్వవేరును చేర్చి కాచబడిన పాలలో నేతిమీది మీగడను చేర్చి కాచి, యాఘృతమునం దర్ధపలమునైనను ఒకపలమునైనను శిరోగత వాతరోగము కలవానికి నస్యము చేయవలెను. (ఇది బృంహణనస్యము.)

వాతవ్యాధిహరదశమూలాదిసిద్ధస్నేహము.

మూ. గ్రామ్యానూపౌదకానాం తు భిత్వాఽస్థీని పచేజ్జలే. 124
తం స్నేహం దశమూలస్య కషాయేణ పునః పచేత్,
జీవకర్షభకాఽఽస్ఫోతావిదారీకపికచ్ఛుభిః. 125
వాతఘ్నైః జీవనీయైశ్చ కల్కైః ద్విక్షీరభాగికం,
తత్సిద్ధం నావనాఽభ్యఙ్గాత్ తథా పానాఽనువాసనాత్. 126
సిరాపర్వాఽస్థికోష్ఠస్థం ప్రణుదత్యాశు మారుతం,
యే స్యుః ప్రక్షీణమజ్జానః క్షీణశుక్రౌజసశ్చ యే. 127
బలపుష్టికరం తేషాం ఏతత్ స్యాదమృతోపమం,

వ్యా. గ్రామముల నుండు జంతువులయొక్కయు జలజంతువులయొక్కయు జలప్రాంతమున నుండుజంతువులయొక్కయు నెముకలను చీల్చి తునియలు చేసి నీళ్లలో చేర్చి యుడికించినచో నందుండి వెడలు చమురును గ్రహించి; అందు దశమూలకషాయమును; జీవకము, ఋషభకము, అడవిమల్లె, నేలగుమ్మడు, దురదగొండి, (ఈద్రవ్యములను) వాతహరములగు నితరద్రవ్యములను, జీవనీయ (బలమును కల్గించు) గణద్రవ్యము

లను కల్కముచేసి యాకల్కమును స్నేహమునకు రెండింతలు పాలను కూడ క
పక్వముచేసి, నస్యమునకును, అభ్యంగమునకును, పానమునకును, అనువాసనవస్తికిని యం
యోగించునది. దీని నుపయోగించుటవలన సిరాగతవాతంబును, కీళ్లయందు కల్గినవా
రోగంబును, కోష్ఠగతవాతంబును శమించును. మరియు మజ్జయు ఓజస్సును శుక్రంబు
క్షీణించినవారికి బలంబును శరీరపుష్టియు కల్గును. ఇయ్యది వాతవ్యాధిపీడితులకు అమృ
మునుబోలె సుఖకరమైయుండును.

వాతవ్యాధిహరనక్రాదివసాప్రయోగము.

మూ. తద్వత్సిద్ధా వసా నక్రకూర్మమత్స్యచులూకజా. 1
ప్రత్యగ్రా విధినాఽనేన నస్యపానేషు శస్యతే,

వ్యా. నక్రము (పెనుగును లాగుమొసలి), తాబేలు, మత్స్యము, చులూకవ
(మొసలిజాతిలో చేరిన జలజంతువు), అనునీజంతువుల క్రొత్తవసను పైని చెప్పబడ
రీతిగ బలాబిల్వసిద్ధక్షీరమును చేర్చి పక్వముచేసి యాస్నేహమును నస్యమునకును పా
మునకును వాతవ్యాధియందుపయోగించుట చాల ప్రశస్తము.

సిరామజ్జాదిగతవాతవ్యాధికి మహాస్నేహము.

మూ. ప్రస్థస్స్యాత్ త్రిఫలాయాస్తు కులుత్థకుడవద్వయమ్. 1
కృష్ణగన్ధాత్వగాఢక్యోః పృథక్పఞ్చపలం భవేత్,
రాస్నాచిత్రకయోర్ద్వే ద్వే దశమూలం పలోన్మితమ్. 1
జలద్రోణే పచేత్ పాదశేషే ప్రస్థోన్మితం పృథక్,
సురారసాలదధ్యమ్లసౌవీరకతుషోదకమ్. 1
కోలదాడిమవృక్షామ్లరసం తైలం వసాం ఘృతం,
మజ్జానం చ పయశ్చైవ జీవనీయపలాని షట్. 1
కల్కం దత్వా మహాస్నేహం సమ్యగేనం విపాచయేత్,
సిరామజ్జాఽస్థిగే వాతే సర్వాఙ్గైకాఙ్గరోగిషు. 1
వేపనాక్షేపశూలేషు తదభ్యఙ్గే ప్రయోజయేత్,

వ్యా. త్రిఫలములు ఒకప్రస్థము (పదునారుపలములు), ఉలవలు రెండుకుడ
ములు (ఎనిమిదిపలములు), మునగపట్ట ఐదుపలములు, కందులు ఐదుపలములు, స
రాష్ణము రెండుపలములు, చిత్రమూలము రెండుపలములు, దశమూలములు ఒకపలవ

ఈభాగముల ప్రకారముగ పైజెప్పిన ద్రవ్యములను ద్రోణపరిమితమైన జలమున చేర్చి సాల్గవపాలు (ఒకఆఢకము) మిగులునట్లులు కషాయముకాచి, అందు సురామద్యము, ఆరనాళము (కాంజికము), పులిసినపెరుగు, సౌవీరకము, తుషోదకము, రేగుపండ్లరసము, పుల్లదానిమ్మరసము, చింతపండురసము, నువ్వులనూనె, వస, నెయ్యి, మజ్జ, పాలు వీనిని ఒక్కొక్కదానిని ఒక్కొక్క ప్రస్థపరిమితముగ చేర్చి జీవనీయగణద్రవ్యములను ఆరు పలములు కల్కము చేసి కలిపి స్నేహపాకవిధిప్రకారము చక్కగా పక్వముచేయునది. ఇది మహాస్నేహమనబడును. వీనిని సిరలయందును, మజ్జయందును, అస్థులయందును కల్గు వాతవ్యాధులయందును, సర్వాంగ-ఏకాంగ వాతరోగములయందును, కంపవాతమునందును, ఆక్షేపకవాతమునందును శూలముతో కూడిన వాతరోగమునందు అభ్యంగనమునకై యుపయోగింపనగును.

ఇచ్చట పొట్టొలిచిన పచ్చి గోధుమలను కుండలో పోసి అందు గంజిమొదలగు ద్రవములను, జలమును చేర్చి మూతమూసి కొన్నిదినము లుంచిన పులుపెక్కిన యా జలము కాంజికమనియు; పొట్టుతో కూడినయవలను దంచి కుండలో పోసి పైజెప్పిన రీతిగ ద్రవమును జేర్చి యుంచిన నయ్యది తుషోదకమనియు; అత్తెరంగుననే పొట్టొలిచినయవలనైనను, గోధుమలనైనను, వేయించి పైజెప్పినరీతిగ సిద్ధముచేయబడినవి సౌవీరకమనియు నెరుంగునది. వీనిలక్షణము తంత్రాంతరమున నిట్లుచెప్పబడినది:—"ఆరనాళన్తు గోధూమైః ఆమైస్స్యాన్నిస్తుషీకృతైః" "తుషోదకం యవై రామైః సతుషైశ్శకలీకృతైః" "సౌవీరన్తు యవై రామైః పక్వై ర్వా నిస్తుషైః కృతమ్."

—— వాతములకు నిర్గుండ్యాదితైలము. ——

మూ. నిర్గుణ్డ్యా మూలపత్త్రాభ్యాం గృహీత్వా స్వరసం తతః. 134
తేన సిద్ధం సమం తైలం నాడీకుష్ఠానిలార్తిషు,
హితం పామాపచీనాం చ పానాభ్యంజనపూరణమ్. 135
కార్పాసాస్థికులత్థానాం రసే సిద్ధం చ వాతనుత్,

వ్యా. తెల్లవావిలివ్రేళ్లను ఆకులను నలుగగొట్టి స్వరసము తీసి యారసమునకు సమముగ నువ్వుల నూనెను కలిపి విధిప్రకారము తైలము కాచి దానిని నాడీవ్రణముల యందును, కుష్ఠములయందును, వాతవ్యాధులయందును, తీటయందును అపచీవ్రణముల యందును, పాన-అభ్యంజన-పూరణములకు నుపయోగించునది. మరియు పత్తివిత్తులును ఉలవలను చేర్చి క్వాథము చేసి దానికి సమముగ నువ్వుల నూనెను చేర్చి పక్వముచేసి యుపయోగించిన వాతవ్యాధుల హరించును.

వాతములకు మూలకస్వరసాది తైలము.

మూ. మూలకస్వరసే క్షీరసమే స్థాప్యం త్ర్యహం దధి. 136
తస్యామ్లస్య త్రిభిః ప్రస్థైః తైలప్రస్థం విపాచయేత్,
యష్ట్యాహ్వాశర్కరారాస్నాలవణార్ద్రికనాగరైః. 137
సుపిష్టైః పలికైః పానాత్ తదభ్యఙ్గాచ్చ వాతనుత్,

వ్యా. ముల్లంగిగడ్డలరసము ఒక ప్రస్థము, దానికి సమభాగము ఆవుపాలు, పెరుగు ఒక ప్రస్థము ఈమూటిని యొకకుండలో పోసి మూడుదినములు వానెనకట్టి పదిలముగ నుంచునది. పులిసినయాద్రవము మూడుప్రస్థములును నువ్వులునూనె యొక్కప్రస్థమును చేర్చి అందు అతిమధురము, చక్కెర, సన్నరాష్ట్రము, సైంధవలవణము, అల్లము, శుంఠి వీనిని ప్రత్యేక మొక్కొక్కపలమువంతున గ్రహించి మెత్తగ నూరి కల్కముచేసి తైల పాకవిధిప్రకారము పక్వముచేయునది. ఈతైలమును త్రాగినను, అభ్యంగనము చేసినను వాతవ్యాధి నివర్తించును.

వాతవ్యాధులకు పంచమూలాది తైలము.

మూ. పఞ్చమూలకషాయేణ పిణ్యాకం బహువార్షికమ్. 138
పక్త్వా తస్య రసం పూత్వా (పక్త్వాంభసి రసే తస్మిన్)
తైలప్రస్థం విపాచయేత్,
పయసాష్టగుణేనైతత్ సర్వవాతవికారనుత్. 139
సంసృష్టే శ్లేష్మణా చైతత్ వాతే శస్తం విశేషతః,

వ్యా. హ్రస్వపంచమూలములను జలమున చేర్చి క్వాథపరిభాషానుసారముగ నాల్గవపాలు మిగుల కషాయము కాచి ఆకషాయమున అనేకవత్సరములు గడచి ప్రాతది యైన నువ్వులతెలికపిండిని చేర్చి మరల కాచి యారసమును వడకట్టి, అందు నువ్వుల నూనెను ఒకప్రస్థమును కలిపి నూనెకుయెనిమిదింతలు ఆవుపాలను చేర్చి తైలపాకవిధి ప్రకారము పక్వముచేసి యాతైలమును పానాభ్యంగనాదుల కుపయోగించిన వాత వ్యాధు లన్నియు నివర్తించును. మరియు శ్లేష్మముతో గూడిన వాతవ్యాధియందు ఈ తైలమును విశేషముగ నుపయోగింపదగు.

ఇచ్చట పంచమూలకషాయమును తెలికపిండిని చేర్చి కాచబడినజలమును వేరు వేరుగ తైలమున చేర్చవలయునని కొందరు చెప్పెదగు. ఈపద్ధతి ప్రకృతిమూలమునకు సమన్వితము కాదు కావున ప్రశస్తము కాదు. జతూకర్ణతంత్రమున నీపద్ధతినే యవలం

బించి యిట్లు చెప్పిరి:—"పిణ్యాకం బహువార్షికమ్ క్షీరాదిసలిలే పచేత్, రసే తస్మిన్ అష్టగుణేన పయసా తైలం సాధ్యం" వాగ్భటాచార్యులు పంచమూలములను, పిణ్యాకమును వేరువేరుగ కషాయము చేయవలెనని యిట్లు చెప్పెను:—"జీర్ణం పిణ్యాకం పఞ్చమూలం పృథక్చ క్వాథ్యం, క్వాథాభ్యాం ఏకతస్తైలమాభ్యాం క్షీరాదష్టాంశం...... విశేషాత్."

వాతవ్యాధులకు యవకోలాది తైలము.

మూ. యవకోలకులుత్థానాం శ్రేయస్యాశ్శుష్కమూలకాత్. 140
బిల్వాచ్చాఞ్జలిమేకైకం ద్రవైరమ్లైర్విపాచయేత్,
తేన తైలం కషాయేణ ఫలామ్లైః కటుభిస్తథా. 141
పిష్టైస్సిద్ధం మహావాతైరార్తశ్శీతే ప్రయోజయేత్,

వ్యా. యవలు, రేగుపండ్లవిత్తులు, ఉలవలు, కరకకాయబెరడు, ఎండినముల్లంగిగడ్డలు, మారేడువేరు వీనిని యొక్కొక్కటి నాలుగేసి పలములవంతున పుల్లనిగంజి మున్నగు పులిసినద్రవములతో చేర్చి క్వాథపరిభాషానుసారముగ కషాయము కాచి కషాయమునకు నాలుగవపాలు తైలమును, దానిమ్మపండ్లు మున్నగుఫలములను, కటురసము ప్రధానముగగల ద్రవ్యములను నూరి కల్కముచేసి తైలమునకు నాల్గవవంతు కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి చల్లారిన పిదప యాతైలమును పానాభ్యంగనాదుల కుపయోగించినయెడ అర్దితవాతము మున్నగు గొప్పవాతవ్యాధులు నివర్తించును.

సర్వవాతములకు తైలయోగములు.

మూ. సర్వవాతవికారాణాం తైలాన్యన్యాన్యతశ్శృణు. 142
చతుష్ప్రయోగాణ్యాయుష్కబలవర్ణకరాణి చ,
రజశ్శుక్రప్రదోషఘ్నాన్యపత్యజనినాని చ. 143
నిరత్యయాని సిద్ధాని సర్వదోషహరాణి చ,

వ్యా. వాతవ్యాధుల కన్నిటికిని సంబంధించి సిద్ధయోగము లైన సహాచరాది తైలయోగములు నీక్రింద వివరింపబడును. ఆతైలయోగము లన్నియు పానము, అభ్యంగనము, నస్యము, అనువాసనము, అను నాలుగువిధములయిన చికిత్సావిధానమునకు యోగ్యములుగ నుండును. శరీరబలమును, వర్ణమును, ఆయువును కల్గించి వృద్ధినొందిం

చును. స్త్రీలయొక్క ఆర్తవమునకును, పురుషుల శుక్రమునకును సంబంధించినదో
ముల హరించి సంతానమును కల్గించును. ఈసిద్ధయోగముల నుపయోగించుట వ
నితరబాధ లెవ్వియును కల్గనేరవు. వాతాదిదోషముల నన్నిటిని హరించునట్టి సి
యోగములు.

వాతవ్యాధులకు సహచరతైలము.

మూ. సహచరతులాయాశ్చ రసే తైలాఢకం పిచేత్. 14
మూలకల్కాద్దశపలం పయోదత్వా చతుర్గుణం,
సిద్ధేఽస్మిన్ శర్కరాచూర్ణాత్ అష్టాదశపలం భిషక్. 14
వినీయ దారుణేష్వేతత్ వాతవ్యాధిషు యోజయేత్,

వ్యా. నూరుపలములపరిమితమైన గోరింటవేళ్లరసమున ఆఢకపరిమితమైన నువ్వు
నూనెను కలిపి ఆగోరింటవేళ్ల కల్కమును పదిపలములను కూడ చేర్చి తైలమున
నాల్గింతలు (నాలుగాఢకములు) ఆవుపాలను కలిపి తైలపాకవిధి ననుసరించి పక్వ
చేయునది. సిద్ధమయిన ఈతైలమునందు పదునెనిమిదిపలములు శీనాకల్కండపొ
కలిపి మిగుల క్రూరమయిన వాతవ్యాధులయం దుపయోగించునది.

శ్వదంష్ట్రాతైలము.

మూ. శ్వదంష్ట్రాస్వరసప్రస్థౌ ద్వౌ సమౌ పయసా సహ. 1
షట్పలం శృఙ్గిబేరస్య గుడస్యాఽష్టపలం తథా,
తైలప్రస్థం విపక్వం తైః దద్యాత్ సర్వాఽనిలార్తిషు. 1
జీర్ణే తైలే చ దుగ్ధేన పేయా కల్పః ప్రశస్యతే,

వ్యా. పల్లేరుయొక్క స్వరసము రెండుప్రస్థములు, ఈస్వరసమునకు సమభాగ
(రెండుప్రస్థములు) ఆవుపాలు, (ఇదిశ్రవము) శుంఠి యారుపలములు, బెల్లము ఎని
పలములు, (ఇది కల్కము) నువ్వులనూనె యొక ప్రస్థము, వీని నన్నిటి నొకటిగ గూ
తైలపాకవిధిగ పక్వముచేసి వాతవ్యాధు లన్నిటియందు త్రాగనగును. ఈతైలమును త్రా
జీర్ణమైనపిదప పాలతో కలిపిన యవాగువును త్రాగుట చాల ప్రశస్తము.

బలాతైలము.

మూ. బలాశతం గుడూచ్యాశ్చ పాదం రాస్నాఽష్టభాగికమ్.
జలాఢకశతే పక్త్వా దశభాగస్థితే రసే,
దధిమస్త్విక్షునిర్యాసశుక్తైః తైలాఢకం సమైః.

పచేత్ సాజపయోఽర్ధాంశైః, కల్కైరేభిః పలోన్మితైః,
శటీ సరళదార్వేలా మఞ్జిష్ఠాఽగురుచన్దనైః. 150
పద్మకాతివిషాముస్తశూర్పపర్ణీహరేణుభిః,
యష్ట్యాహ్వాసురసవ్యాఘ్రనఖర్షభకజీవకైః. 151
పలాశరసకస్తూరీనలికాజాతికోశకైః,
స్పృక్కాకుఙ్కుమశైలేయ జాతీకటుఫలామ్బుభిః. 152
త్వచా కున్దురుకర్పూర (త్వక్చన్దనైలాకర్పూర)
తురుష్కశ్రీనివాసకైః,
లవఙ్గనఖకక్కోలకుష్ఠమాంసీప్రియఙ్గుభిః. 153
స్థౌణేయతగరధ్యామవచామదనపల్లవైః (మదనకప్లవైః),
సనాగకేసరైః సిద్ధే క్షిపేచ్చాఽత్రావతారితే. 154
పత్రకల్కం తతః పూతం విధినా తత్ప్రయోజయేత్,
శ్వాసం కాసం జ్వరం హిక్కాం (మూర్ఛాం) ఛర్దిం గుల్మాన్ క్షతం
క్షయమ్. 155
ప్లీహశోషావపస్మారం అలక్ష్మీం చ ప్రణాశయేత్,
బలాతైలమిదం శ్రేష్ఠం వాతవ్యాధివినాశనమ్. 156
అగ్నివేశాయ గురుణా కృష్ణాత్రేయేణ భాషితం,
(ఇతి బలాతైలమ్)

వ్యా. చిట్టాముట్టివేళ్లు నూరుపలములు, దీనికినాల్గవవంతు తిప్పతీగె (ఇరువదియైదుపలములు), చిట్టాముట్టికి నెనిమిదవపాలు సన్నరాష్ట్రము (పండ్రెండున్నరపలము), ఈద్రవ్యములను నూరు ఆఢకములజలమున వైచి పదియవభాగము (పదియాఢకములు) మిగులునట్లు కషాయముకాచి వడగట్టి యుంచుకొని, అందు పెరుగుమీదిమీగడను, చెరకురసమును, శుక్తమనుపులిగంజిని, నువ్వులనూనెను ప్రత్యేక మొక్కొకయాఢకము వంతునను (సమభాగములుగను) తైలమునకు అర్ధభాగము (అర్ధాఢకము) మేకపాలను కలిపి; అందు—కచోరములు, సరళదేవదారుచెక్క, ఏలకులు, మంజిష్ఠి, అగరుచెక్క, చందనపుచెక్క, పద్మకాష్ఠము, అతివస, తుంగగడ్డలు, అడవిపెసర, అడవిమినుము, రేణుకలు, అతిమధురము, తులసి, వ్యాఘ్రనఖము (పులిగోరుచెట్టు, లేక గంధద్రవ్య

విశేషము), ఋషభకము, జీవకము, మోదుగుబంక, కస్తూరి, లతాకస్తూరి, జాజికాయల పైబెరడు (జాపత్రి), స్పృక్కయను గంధద్రవ్యము, కుంకుమపువ్వు, రాతిపువ్వు, జాజికాయ, పెద్దఏలకుల్లానిచెక్క, కురువేరు, లవంగపుపట్ట, కుందురు (పరంగిసాంబ్రాణి, కుందురుగుగ్గులు అను గంధద్రవ్యము), పచ్చకర్పూరము, (లేక కర్పూరము), తురుష్కమనెడు గంధద్రవ్యము, శ్రీనివాసకము (సరళదేవదారుబంక), లవంగములు, నఖము చిప్పలు, తక్కోలములు, చెంగల్వకోష్ఠు, జటామాంసి, ప్రేంకణము, స్థౌణేయకమను గంధద్రవ్యము (మాచిపత్రి), గ్రంథితగరము, ధ్యామకము (కామంచిగడ్డి), వస, ప్రింగచెట్టుచిగుళ్లు, (లేక ప్రింగకాయ, కైవర్తముస్తలు) నాగకేసరములు, ఈద్రవ్యములను ప్రత్యేక మొక్కొకపలమువంతునగూర్చి కల్కముచేసి కలిపి, (పైజెప్పిన క్వాథాదిద్రవములను తైలమును కల్కమును అన్నింటి నొకటిగగూర్చి), తైలపాకవిధి ప్రకారము పక్వముచేసి దింపినపిదప అకుపత్రికల్కమును (సుగంధమునకై) కలిపి వడ కట్టియుంచునది.

ఈతైలమును విధిప్రకారము అభ్యంగాదుల కుపయోగించినచో శ్వాసకాసంబులను, జ్వరమును, ఎక్కిళ్లను, వాంతిని, గుల్మములను, ఉరఃక్షతమును, ధాతుక్షయమును, ప్లీహమును, శోభమును, అపస్మారమును, అలక్ష్మిని, పూర్తిగ హరించును. ఈతైలము వాతవ్యాధులను హరించుటకు మిగుల శ్రేష్ఠమైనది. ఇయ్యది గురువైన కృష్ణాత్రేయులచే తనశిష్యుడగు నగ్నివేశున కుపదేశింపబడిన **బలాతైలము.**

ఇచ్చట బలాదిస్నేహకషాయకల్పనమున "జలాఢకశతే పక్త్వా దశభాగస్థితే రసే" అని చెప్పుటచేత బలాదిక్వాథ్యములను నూరుఆఢకములపరిమితమైన జలమున చేర్చి పదియవభాగము మిగుల క్వాథముచేయవలెనని స్ఫుటముగ తెలియుచున్నది. పదియవ భాగము పదియాఢకము లగును. పెరుగునేట, చెరకురసము శుక్తమును ప్రత్యేకము తైలమునకు సమములైనయెడ మూడుఆఢకములగును. మేకపాలు అర్ధాఢకము, ఇవియన్నియు చేరి ద్రవము పదుమూడున్నరయాఢకములును, తైల మొకయాఢకమును చేర్చి, కచోరములు మున్నగుద్రవ్యముల నొక్కొకపలమువంతునచేర్చి కల్కముచేసి కలిపి తైలపాకము చేయవలెనని సముదితార్థము.

ఈకల్పనమున ద్రవము తైలమునకు పదుమూడుభాగములకన్న నధికముగ నగును. వాగ్భటాచార్యులు "శతభాగస్థితే రసే" (అ. హృ. చి. అ. ౨౧) అని చెప్పిరి. ఈపక్షమున కషాయము ఆఢకపరిమితంబును తక్కినద్రవములు నాల్గునుచేరి తైలమునకు నాలుగింతలకన్న కొంచెము అధికమగును. సర్వాంగసుందరవ్యాఖ్యయందు——"ఏతచ్చ జలాఢకశతే పక్త్వా, ఆఢకమాత్రస్థితే క్వాథే, దధ్యాదిభిస్తుల్యైః తైలాఢకం, అజాక్షీరస్యా

ఉద్ధాథకం, శయ్యాదిభిః పలాన్ని తైః పచేత్” అని వివరింపబడినది. ఈభాగకల్పనము సమంజసమని తోచెడి. ఈపద్ధతి ననుసరించి ప్రకృతమూలమునను “శతభాగస్థితే రసే” అనుపాఠమును అవలంబించుట చాల యుక్తియుక్తమని నాయభిమతము. ఒకవేళ ముద్రాపణమున నీపాఠము ‘శత’ అనుచోట ‘దశ’ అని పొరబాటుపడియుండునేమో!

మరియు నిచ్చట కర్పూరము మున్నగుగంధద్రవ్యములను తైలము సిద్ధమైనపిదప దింపి చల్లారినవెనుక చేర్పనగును. ఈవిషయమును “క్షిపేచ్చాత్రావతారితే, పత్రకల్కం తతః పూతం” అని సూచించిరి. తంత్రాంతరమునందు నిట్లుచెప్పబడినది:—“చూర్ణస్వరస పుష్పాణాం సిద్ధశీతేఽవతారితే, దీయతే గన్ధవృద్ధ్యర్థం పత్రకల్కో మనీషిభిః.” ఈవచనముచేత గంధప్రధానమైన తైలమున వాసనద్రవ్యములను తైలాదులు చల్లారినపిదప జేర్పవలెనని తెలిసెడి.

అమృతాదితైలము.

మూ. అమృతాయాః తులాః పఞ్చ ద్రోణేష్వష్టస్వపాం పచేత్. 157
పాదశేషే సమక్షీరం తైలస్య ద్వ్యాఢకం పచేత్,
ఏలామాంసీనతోశీరసారివాకుష్ఠచన్దనైః. 158
బలాతామలకీమేదా శతపుష్పర్ద్ధిజీవకైః,
(శతపుష్పా బలా మేదా మహామేదర్ద్ధిజీవకైః,)
కాకోలీక్షీరకాకోలీశ్రావణ్యతిబలానఖైః. 159
మహాశ్రావణిజీవన్తీవిదారీకపికచ్ఛుభిః,
శతావరీమహామేదాకర్కటాఖ్యావహారేణుభిః. 160
వచాగోక్షురకైరణ్డరాస్నాకాలాసహాచరైః,
వీరాశల్లకిముస్తత్వక్పత్రర్షభకవాలకైః. 161
సహైలాకుఙ్కుమస్పృక్కాత్రిదశాహ్వాశ్చ కార్షికైః,
మంజిష్ఠాయాస్త్రికర్షేణ మధూకాష్టపలేన చ. 162
కల్కైః తత్ క్షీణవీర్యాగ్నిబలసంమూఢచేతసః,
ఉన్మాదారత్యపస్మారైరార్తాంశ్చ ప్రకృతిం నయేత్. 163
వాతవ్యాధిహరం శ్రేష్ఠం తైలాగ్ర్యమమృతాహ్వయం,
కృష్ణాత్రేయేణ గురుణా భాషితం వైద్యపూజితమ్. 164
(ఇత్యమృతాద్యం తైలం.)

వ్యా. తిప్పతీగ అయిదునూర్లుపలములను నలియగొట్టి ఎనిమిదిద్రోణములజలమున వైచి నాల్గవపాలు (రెండుద్రోణములు) మిగులునట్లుకాచి యాకషాయమున రెండాఢక ములు నువ్వులనూనెను, తైలమునకు సగము (రెండాఢకములు) ఆవుపాలను చేర్చి, అందు ఏలకులు, జటామాంసి, గ్రంథితగరము, వట్టివేళ్లు, సుగంధపాల, చెంగల్వకోష్టు, గంధపు చెక్క, చిట్టాముట్టి, నేలయుసిరిక, మేద, సదాపవిత్తులు, ఋద్ధి, జీవకము, కాకోలి, క్షీరకాకోలి, బోడతరము, పేరాముట్టి, నఖముచిప్పలు, పెద్దబోడతరము, మను బాల, నేలగుమ్మడి, దూలగొండి, పిల్లిపీచర, మహామేద, కర్కాటకశృంగి, రేణుకలు, వస, పల్లేరు, ఆముదపువేళ్లు, సన్నరాష్ట్రము, నల్లసుగంధిపాల, గోరింటవేళ్లు, పిన్నపాపర, జీడిగింజలు, తుంగగడ్డలు, లవంగపుపట్ట, లవంగపుపత్రి, ఋషభకము, కురువేరు, ఏలకులు, కుంకుమపువ్వు, స్పృక్కయను గంధద్రవ్యము, దేవదారుచెక్క, ఇవి ఒక్కొక్కటి ఒక్కొక్కకర్షము; మంజిష్ఠి మూడుకర్షములు, అతిమధురము ఎనిమిదిపలములు, వీని నన్నిటిని నూరి కల్కముచేసి కలిపి(పైజెప్పిన క్వాథతైలకల్కముల నన్నిటి నొకటిగ జేర్చి) తైలపాకవిధిప్రకారము తైలమును సిద్ధముచేయునది. దీని నుపయోగించుటవలన శరీర బలంబును, అగ్నిబలంబును క్షీణించినవారికి బలమును కల్గించును. ప్రజ్ఞతప్పినవారికి తెలివికల్గించును. ఉన్మాదము, అరతి, అపస్మారము, అను నీవ్యాధులచే పీడితులను, పైవ్యాధుల నివర్తింపజేసి సుఖము నొందించును. ఇయ్యది అమృతాదితైలమని చెప్ప బడును. వాతవ్యాధుల హరించుటకిది మిగుల శ్రేష్ఠమయినది. ఆయుర్వేదమునకు గురువైన కృష్ణాత్రేయులచే నుపదేశింపబడి వైద్యవరులచే పూజింపబడినది.

(ఈతైలయోగమున అమృతాక్వాథము 8 ఆఢకములును క్షీరము రెండాఢక ములును చేరి ద్రవము పదియాఢకములగును. రెండాఢకముల పరిమితమైన తైలమున పైజెప్పినద్రవమును ఏలాదిద్రవ్యకల్కమును చేర్చి తైలపాకమును సిద్ధముచేయునది.)

రాస్నాతైలము.

మూ. రాస్నాసహస్రనిర్యూహే తైలద్రోణం విపాచయేత్,
గన్ధైర్హైమవతైః పిష్టైః ఏలాద్యైర్వ్యాన్నిలార్తినుత్. 165

(ఇతి రాస్నాతైలమ్.)

వ్యా. వేయిపలముల సన్నరాష్ట్రమును నాల్గింతలజలమున జేర్చి పాల్గవపాలు, (వేయిపలములు) మిగులునట్లు కషాయముకాచి, అందు ద్రోణ (నాలుగాఢకములు) నువ్వులనూనెను, హిమాచలమునపుట్టిన అగరు, చెంగల్వకోష్టు మున్నగుగంధద్రవ్యములను పైని అమృతాదితైలయోగమున కల్కద్రవ్యములుగ చెప్పబడిన ఏలకులు జటామాంసి

మున్నగుద్రవ్యములను నూరి కల్కముచేసి కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇది రాస్నాతైల మనబడును. దీని నుపయోగించిన వాతవ్యాధుల నన్నిటిని హరించును.

అశ్వగంధాది తైలములు.

మూ. కల్కోఽయమశ్వగన్ధాయాం ప్రసారణ్యాం బలాద్వయే,
క్వాథకల్కపయోభిర్వా బలాదీనాం పచేత్పృథక్.　　166

వ్యా. రాస్నాతైలమున చెప్పబడిన కల్పప్రకారము పెన్నేరుగడ్డను, గొంతెమగోరును, చిట్టాముట్టిని, పేరాముట్టిని ఈనాల్గిటిని వేరువేరుగ పైజెప్పిన రాస్నాకషాయమువలె క్వాథములచేసికొని, అందుపైజెప్పిన యేలాది కల్కమును, ఆవుపాలను, తైలమును చేర్చి తైలయోగములను వేరువేరుగ సిద్ధముచేయునది. లేక అశ్వగంధాదులను నాల్గిటిని వేరువేరుగ క్వాథములచేసి, అందు ఆయాక్వాథమును కల్కముచేసి కలిపి ఆవుపాలను తైలమును చేర్చి తైలపాకవిధిప్రకారము తైలముల నాల్గిటిని సిద్ధముచేయునది.

మూలకాది తైలము.

మూ. మూలకస్వరసక్షీరం తైలం దధ్యమ్లకాంజికం,
తుల్యం విపాచయేత్కల్కైర్బలాచిత్రకసైన్ధవైః.　　167
పిప్పల్యతివిషారాస్నాచవికాగురుశిగ్రుకైః,
భల్లాతకవచాకుష్ఠశ్వదంష్ట్రావిశ్వభేషజైః.　　168
పుష్కరాహ్వాశటీబిల్వాశతాహ్వానతదారుభిః,
తత్సిద్ధం పీతమత్యుగ్రాన్ హన్తి వాతాత్మకాన్ గదాన్.　　169
(ఇతి మూలకాద్యం తైలమ్.)

వ్యా. ముల్లంగిగడ్డలరసము, ఆవుపాలు, నువ్వులనూనె, పెరుగు, పుల్లనిగంజి వీని నన్నిటిని సమభాగములుగగూర్చి, అందు చిట్టాముట్టి, చిత్రమూలము, సైంధవలవణము, పిప్పళ్లు, అతివస, సన్నరాష్ట్రము, చవ్యము, కృష్ణాగరు, మునగపట్ట, జీడిగింజలు, వస, చెంగల్వకోష్టు, పల్లేరుకాయలు, శుంఠి, పుష్కరమూలము, కచోరములు, మారేడువేరు, సదాపవిత్తులు, గ్రంథితగరము, దేవదారుచెక్క, వీనినన్నిటిని సమభాగములుగగూర్చి, కల్కముచేసి తైలమునకు నాల్గవవంతు కల్కమును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వము చేయునది. దీనిని త్రాగినయెడ మిక్కిలి క్రూరములగు వాతవ్యాధులన్నియు నివర్తించును. ఇయ్యది మూలకాదితైల మనబడును.

వృషమూలాది తైలము.

మూ. వృషమూలగుడూచ్యోశ్చ ద్విశతస్య శతస్య చ,
చిత్రకాత్ సాఽశ్వగన్ధాచ్చ క్వాథే తైలాఢకం పచేత్. 170
సక్షీరం వాయునా భగ్నే దద్యాజ్జర్జరితే తథా,
ప్రాక్తైలావాపసిద్ధం చ భవేదేతద్గుణోత్తరమ్. 171
(ఇతి వృషమూలాదితైలం)

వ్యా. అడ్డసరపువేళ్లు, తిప్పతీగె, ఈరెండును వేరువేరుగ నూరుపలముల వంతున చేరి రెండువందలపలములును; చిత్రమూలము, పెన్నేరుగడ్డ ఈరెండును వేరువేరుగ ఏబదిపలములవంతున చేరి నూరుపలములును; నాలుగింతలజలమున చేర్చి నాల్గవపాలు మిగుల కషాయముకాచి యీకషాయమున ఒకఆఢకము నువ్వులనూనెను, తైలమునకు సమభాగము ఆవుపాలనుచేర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి పానాదుల కుపయోగించిన యెడ వాతవ్యాధిచే బ్రద్దలుగ పగులగొట్టినవిధముగను, తుత్తునియలుగ ఛేదింపబడినవిధముగను కల్గుబాధలు నివర్తించును.

మరియు పైజెప్పిన వృషమూలాదికషాయముతోకూడ మూలకాదితైలమున చెప్పబడిన, చిట్టాముట్టి, చిత్రమూలము మున్నగుద్రవ్యముల కల్కమునుకూడ కలిపి సిద్ధము చేయబడినతైలము మిక్కిలి గుణాధికమై యుండును. ఇది వృషమూలాదితైలము.

మూలక (రాస్నాది) తైలము.

మూ. రాస్నాశిరీషయష్ట్యాహ్వాశుణ్ఠీసహాచరామృతాః,
శ్యోనాకదారుశమ్పాకహయగన్ధాత్రికణ్టకాః. 172
ఏషాన్దశపలాన్భాగాన్కషాయముపకల్పయేత్,
తతస్తేన కషాయేణ సర్వగన్ధైశ్చ కార్షికైః. 173
దధ్యారనాలమూషామ్బు(మ్లు)మూలకేక్షురసైః శుభైః,
పృథక్ప్రస్థోన్మితైస్సార్థం తైలప్రస్థం విపాచయేత్. 174
ప్లీహామూత్ర(పార్శ్వ)గ్రహశ్వాసకాసమారుతరోగనుత్,
ఏతన్మూలకతైలాఖ్యం (రాస్నాతైలమితి ఖ్యాతమ్) వర్ణాయుర్బలవర్ధనమ్. (ఇతి మూలక(రాస్నాది)తైలమ్.) 175

వ్యా. సన్నరాష్ట్రము, దిరిసెనపువేరు, అతిమధురము, శుంఠి, గోరింటవేరు, తిప్పతీగవేరు, పెద్దమ్రానువేరు, దేవదారువేరు, ఏలవేరు, పెన్నేరుగడ్డ, పల్లేరువేళ్లు వీనిని ప్రత్యేకము పదేసిపలములవంతున భాగములగల్పించి ఈక్వాథ్యసముదాయమునకు నాలుగింతలు జలము చేర్చి నాల్గవపాలు మిగుల కషాయమును సిద్ధముచేయునది. ఈకషాయమున బలాతైలమున చెప్పబడినయేలకులు మున్నగు గంధద్రవ్యములను ప్రత్యేక మొక్కొక్క కర్షము వంతున కూర్చి కల్కము చేసి, ఈకల్కమును పెరుగు, కాంజికము, మినుములు కషాయమును, ముల్లంగి స్వరసము, చెరకురసము, అను నీద్రవములను ఒక్కొక్క ప్రస్థము వంతున కలిపి ప్రస్థపరిమితమైన తైలమును కూడ కలిపి (వీనినన్నిటి నొకటిగ గూర్చి), తైలపాకవిధిప్రకారము తైలమును పక్వముచేయునది. దీని నుపయోగించుటవలన ప్లీహమును, మూత్రబంధమును, శ్వాస-కాసములును, వాతవ్యాధుల నన్నిటిని హరించును. ఇయ్యది సన్నరాష్ట్రము మున్నగు మూలములను (వేళ్లను) చేర్చి సిద్ధము చేయబడినది కావున మూలకతైల మనియు, సన్నరాష్ట్రమును మొదలుగ చెప్పియుండుటవలన రాస్నాతైలమనియు చెప్పబడును. ఇయ్యది శరీరవర్ణమును, ఆయువును, బలమును మిక్కిలి వృద్ధి నొందించును.

యవకోలాది తైలయోగములు.

మూ. యవకోలకులుత్థానాం మత్స్యానాం శిగ్రుబిల్వయోః,
రసేన మూలకానాం చ తైలం దధిపయోఽన్వితమ్. 176
సాధయిత్వా భిషగ్దద్యాత్ సర్వవాతామయాపహం,
లశునస్వరసే సిద్ధం తైలమేభిశ్చ వాతనుత్. 177

వ్యా. యవలు, రేగుపండ్లు, ఉలవలు, మత్స్యములు, మునగపట్ట, మారేడుపట్ట, వీనికషాయమును, ముల్లంగిస్వరసమును, పెరుగును, పాలును తైలమున సమభాగములుగ గూర్చి విధ్యుక్తప్రకారము తైలమును పక్వముచేసి యుపయోగించినచో వాతరోగముల నన్నిటిని హరించును. మరియు పైయోగమున జెప్పబడిన యవలు మున్నగువానికషాయమును మూలకస్వరసాదులను తెల్లగడ్డలస్వరసమును తైలమున జేర్చి పక్వముచేసి యుపయోగించినను వాతరోగముల హరించును.

పైజెప్పబడిన తైలయోగములవిశేషగుణములు.

మూ. తైలాన్యేతాన్యృతుస్నాతామజ్జనాం పాయయేత చ,
పీతాన్యేతమేషాం హి వన్ధ్యాపి జనయేత్సుతమ్. 178

వ్యా. సహాచర తైలము మొదలుచేసి పైజెప్పబడిన తైలములలో నెద్దానినైన ఋతుస్నానము చేసినస్త్రీకి త్రాగించినయెడ నాస్త్రీ గొడ్రాలైనను సంతతిబడయును. (స్త్రీపురుషులరజశ్శుక్రములు వాతముచే దుష్టమైనయెడ సంతానమునకు భంగము కలుగును. అందును స్త్రీలకు రజస్సును గర్భాశయంబును వాతముచే దుష్టమైనప్పుడు శోణితము గర్భోత్పత్తికి సమర్థము కాక స్త్రీలకు వంధ్యాత్వము సంభవించును. అట్టియెడ నీతైలముల పానాదుల కుపయోగించుటవలన ఆర్తవసంబంధమైన వాతదోషము శమించి, వంధ్యాత్వము తొలగి పుత్రోత్పత్తి కల్గునని భావము.)

వాతవ్యాధిహరములగునితర తైలయోగములు.

మూ. యచ్చ శీతజ్వరే తైలం అగుర్వాద్యముదాహృతం,
అనేకశతశ స్తచ్చ సిద్ధం స్యాద్వాతరోగనుత్. 179
వక్ష్యన్తే యాని తైలాని వాతశోణితకేఽపి చ,
తాని చాఽనిలశాన్త్యర్థం సిద్ధికామః ప్రయోజయేత్. 180

వ్యా. జ్వరచికిత్సితమున శీతజ్వరము నుద్దేశించి చెప్పబడిన తైలమును అచ్చట చెప్పబడిన తైలవిధానము ననుసరించియే యనేకపర్యాయములు మాటిమాటికి పక్వము చేసి యా తైలమును పానాదుల కుపయోగించినను వాతరోగముల నన్నిటిని హరించును. (ఇచ్చట జ్వరచికిత్సితమున 'అగురుకుష్ఠతగర' అని యుపక్రమించి చెప్పబడిన అగుర్వాది తైలము నెరుంగునది.) మరియుం వాతహరచికిత్సితమున చెప్పబడు సుకుమార-మధుపర్ణ్యాది అమృతాది తైలములు మున్నగు తైలములును వాతరోగములు శమించుటకై విశేషముగ నుపయోగింపనగును. (ఇచ్చట వాతరక్తచికిత్సితమున (౨౯. అ.) చెప్పబడిన సుకుమార తైలము, మధుపర్ణ్యాదితైలము మున్నగు తైలయోగముల నెరుంగునది).

వాతహరౌషధములలో తైలమునకు ప్రాశస్త్యము.

మూ. నాస్తి తైలాత్పరం కిఞ్చిత్ ఔషధం మారుతాఽపహం,
వ్యవాయ్యుష్ణగురుస్నేహాత్ సంస్కారాద్బలవత్తరమ్. 181
గణైర్వాతహరై స్తస్మాత్ శతశోఽథ సహస్రశః,
సిద్ధం క్షిప్రతరం హన్తి సూక్ష్మమార్గస్థితాన్ గదాన్. 182

వ్యా. వాతరోగమును హరించుటకు తైలము దక్క వేరొండు ఔషధము లేదు. ఏలయన:— తైలమునందు వ్యవాయి (తొలుత శరీరమున వ్యాపించి పిమ్మట జీర్ణమగునది), ఉష్ణము, గురుత్వము, స్నిగ్ధత్వము, అనుగుణములు (వాతగుణములకు విరుద్ధములైనవి)

నైజముగ నుండుటవలన వాతమున కల్గినరోగములు సూక్ష్మమార్గముల జేరి యున్నను, ఆచ్చట వ్యాపించివానిని హరింప సమర్థమై యుండును. మరియు తైలము వస్త్వంతర సంయోగరూపమైన సంస్కారమును అనువర్తించి యుండును. కావున వాతహరములగు ద్రవ్యగుణముల జేర్చి పలుమారు సిద్ధముచేసినయెడ నతిశీఘ్రముగ సూక్ష్మమార్గముల నుండు వాతవ్యాధులనెల్ల హరింపగల్గును. (కావున వాతహరౌషధములలో తైలమును బోలిన వేరొండు ఔషధము లేదనుట.)

పిత్తాదిసంసృష్టవాతచికిత్స.

మూ. క్రియా సాధారణీ సర్వా సంసృష్టే చాపి శస్యతే,
వాతే పిత్తాదిభిః స్రోతస్స్వావృతేషు విశేషతః. 183

వ్యా. వాతవ్యాధిచికిత్సాప్రారంభమున వాతాసాధారణముగ జెప్పబడిన సామాన్యచికిత్సను వాతమున కితరదోషసంసర్గము కల్గినప్పుడును పిత్తాదులు స్రోతస్సుల నావరించినపుడు చేయుట చాల ప్రశస్తము. అందును స్రోతస్సులను పిత్తాదు లావరించిన వాతసామాన్యచికిత్స విశేషముగ చేయనగును.

పిత్తావృతవాతచికిత్స.

మూ. పిత్తావృతే విశేషేణ శీతాముష్ణాం తథా క్రియాం,
వ్యత్యాసాత్కారయేత్ సర్పిర్జీవనీయం చ శస్యతే. 184

వ్యా. స్రోతోమార్గము పిత్తముచే నావరింపబడినప్పుడు శీతరూపమైన చికిత్సను చేసి వెంటనే ఉష్ణరూపమైనచికిత్సను, మరల నుష్ణమును చేసి శీతక్రియను మార్చి మార్చి వ్యత్యాసముగ చేయుచుండవలెను. మరియు జీవనీయగణద్రవ్యముల జేర్చి సిద్ధముచేయబడిన ఘృతము నుపయోగించుటయు చాల ప్రశస్తము.

పిత్తావృతవాతమునం దాహారాదులు.

మూ. ధన్వమాంసం యవాశ్శాలిః యాపనాః క్షీరవస్తయః,
విరేకః క్షీరపానం చ పఞ్చమూలీబలాశృతమ్. 185
మధుయష్టిబలాతైలఘృతక్షీరైశ్చ సేచనం,
పఞ్చమూలకషాయేణ కుర్యాద్వా శీతవారిణా. 186

వ్యా. జాంగలజంతువులమాంసంబును, యవలును, రాజనంపుబియ్యంబును ఆహారమున కుపయోగింపనగును. మరియు (సిద్ధిస్థానమున చెప్పబడు) యాపనవస్తులను, క్షీర

వస్తులను, విరేచనౌషధంబును ప్రయోగించుటయు, పంచమూలములను చిట్టాముట్టిని చేర్చి కాచబడిన యూపుపాలను త్రాగుటయు, అతిమధురమును చిట్టాముట్టిని చేర్చి కాచబడిన తైలముచేనైనను ఘృతముచేనైనను క్షీరముచేనైనను తడుపుటయు, లేక పంచమూలకషాయముచేనైనను చల్లనినీళ్లచేనైనను తడుపుటయు, పిత్తముచే వాతమార్గ మడ్డగింపబడినప్పుడు మిక్కిలి హితకరము.

కఫావృతవాతచికిత్స.

మూ. కఫావృతే యవాన్నాని జాఙ్గలాః మృగపక్షిణః,
స్వేదా స్తీక్ష్ణాః నిరూహాశ్చ వమనం సవిరేచనమ్. 187
జీర్ణం సర్పిః తథా తైలం తిలసర్షపజం హితం,

వ్యా. వాతము కఫముచే నావరింపబడినప్పుడు యవాన్నంబును, జాంగలదేశము నందలి మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసంబులును, తీక్ష్ణములగు స్వేద విధులును, నిరూహవస్తిని ప్రయోగించుటయు, వమనవిరేచనంబులును, ప్రాత నెయ్యియు, నువ్వులయొక్కయు ఆవాలయొక్కయు తైలంబులును మిక్కిలి హితకరములు.

కఫపిత్తసంసృష్టవాతచికిత్స.

మూ. సంసృష్టే కఫపిత్తాభ్యాం పిత్తమాదౌ వినిర్జయేత్,

వ్యా. వాతము కఫపిత్తముల రెండింటితో సంసర్గము కల్గియున్నపుడు తొలుత పిత్తమునకు చికిత్సచేసి శాంతమైనపిదప కఫమునకు చికిత్సచేయవలెను. (కఫమునకన్న పిత్తము శీఘ్రకారికావున తొలుత పిత్తమును శమింపజేసి పిమ్మట కఫమునకు చికిత్సచేయ వలెనని భావము.)

స్థానవిశేషమునుబట్టి వాతచికిత్సావిధి.

మూ. ఆమాశయగతం మత్వా (దృష్ట్వా) కఫం వమనమాచరేత్. 188
పక్వాశయే విరేకం తు పిత్తే సర్వత్రగే తథా,
స్వేదైర్విష్యన్దితః శ్లేష్మా యదా పక్వాశయే స్థితః. 189
పిత్తం వా దర్శయేల్లిఙ్గం వస్తిభిస్తౌ వినిర్హరేత్,

వ్యా. (వాతానుబంధమైన) కఫము ఆమాశయమున చేరినపుడు వమనరూపమైన చికిత్స చేయనగును. (కఫము వాతమున కనుబంధముగ నున్నను ఆమాశయము కఫస్థాన మగుటంజేసి కఫనిర్హరణమునకై స్థానానుగుణమైన వమనము చేయనగునని భావము.) మరియు నట్టి కఫము పక్వాశయమున చేరియున్నయెడ విరేచనము చేయించవలెను,

పిత్తము పక్వాశయమున చేరియున్నను స్థానాంతరమున చేరియున్నను (వాతమున కను బంధమైనపుడు) విరేచనమును చేయించుట యుక్తము.

మరియు స్వేదవిధిచే కఫము పలుచనై కరగి పక్వాశయమున చేరియున్నపుడును, పిత్తము పక్వాశయముననుండి తన లక్షణముల జూపుచున్నను అట్టి కఫపిత్తములను వస్తి ప్రయోగములచే వెడలించవలెను.

శ్లేష్మానుబంధవాతచికిత్స.

మూ. శ్లేష్మణానుగతం వాతం ఉష్ణైర్గోమూత్రసంయుతైః. 190
నిరూహైః, పిత్తసంసృష్టం నిర్హరేత్ క్షీరసంయుతైః,
మధురౌషధసిద్ధైశ్చ తైలైస్తం అనువాసయేత్. 191

వ్యా. శ్లేష్మతో కలసిన వాతమున గోమూత్రముతో కూడిన యుష్ణవీర్యములగు పదార్థములచే సిద్ధముచేయబడిన నిరూహవస్తులచే చికిత్సచేయనగును. అట్టివాతము పిత్తముతో కూడినపుడు పాలతోకూడిన నిరూహవస్తుల ప్రయోగించవలయును. మరియు మధురద్రవ్యముల చేర్చి పక్వముచేయబడిన తైలములచే అనువాసనవస్తి ప్రయోగము చేయనగును.

శిరోగతవాతచికిత్స.

మూ. శిరోగతే తు సకఫే ధూమనస్యాది కారయేత్,
హృతే పిత్తే కఫే యస్స్యాదురస్స్రోతోఽనుగోఽనిలః. 192
సశేషః స్యాత్ క్రియా తత్ర కార్యా కేవలవాతికీ,

వ్యా. కఫముతో కూడిన వాతము శిరస్సున చేరియున్నయెడ ధూమపానము, నస్యము మున్నగు చికిత్సల జేయనగును. పైజెప్పిన చికిత్సావిధానముచే వాతమున కనుబంధమయిన కఫమును, పిత్తమును వెడలినపిదప కేవలము వాతమునుమాత్రము శమింపక సశేషమై యురస్సునందును స్రోతస్సులయందును చేరియున్నయెడ కేవలము వాతమునకు మాత్రము చెప్పియుండుచికిత్స చేయనగును.

రక్తావృతవాతచికిత్స.

మూ. శోణితేనావృతే కుర్యాద్వాతశోణితకీం క్రియామ్. 193

వ్యా. వాతము రక్తముచే నావరించి యున్నపుడు వాతరక్తమునకు చెప్పబడు చికిత్సావిధానము చేయనగును.

ఆమ-మాంసాద్యావృతవాతచికిత్స.

మూ. ప్రమేహవాతమేదోఘ్నమామవాతే ప్రయోజయేత్,
స్వేదాభ్యఙ్గరసక్షీరస్నేహాః మాంసావృతే హితాః. 194
మహాస్నేహోఽస్థిమజ్జస్థే పూర్వవద్రేతసావృతే,
అన్నావృతే తదుల్లేఖః పాచనం దీపనం లఘు. 195
మూత్రలాని తు మూత్రేణ స్వేదాః సోత్తరవస్తయః,
శకృతా తైలమేరణ్డం స్నిగ్ధోదావర్తవత్క్రియాః. 196

వ్యా. వాతము ఆమరసముతో కూడి యున్నపుడు ప్రమేహమును, వాతమును, మేదస్సును హరించునట్టి చికిత్స లన్నిటిని చేయదగును. వాతము మాంసముచే నావరింపబడినపుడు స్వేదమును, అభ్యంగమును, మాంసరసములును, క్షీరమును, స్నేహములను నుపయోగింపదగును. అస్థిచేతను, మజ్జచేతను నావరింపబడినపుడు పైజెప్పబడిన మహాస్నేహమును అభ్యంగాదులకు నుపయోగింపదగును. శుక్రముచే నావరింపబడినపుడు శుక్రగత వాతమునకు చెప్పినచికిత్సల చేయనగును. వాతము అన్నముచే నావరింపబడినపుడు అట్టి యన్నమును వమనము చేయించి నాహారమును పచింపచేయునదియు, అగ్నిని దీపింపచేయునదియు, లఘుగుణంబును నగు నౌషధాదులచే చికిత్సచేయనగును. మూత్రముచే నావరింపబడిన యెడ మూత్రమును వృద్ధినొందించు నౌషధములను, స్వేదములను, ఉత్తరవస్తులను ప్రయోగింపవలయును. పురీషముచే నావరింపబడినపుడు ఏరండతైలమును నుపయోగింపదగును. మరియు ఉదావర్తమునకు చెప్పిన స్నేహమును వస్తులు మున్నగునవి యుపయోగింపదగును.

ఇచ్చట "మహాస్నేహోఽస్థిమజ్జస్థే పూర్వవద్రేతసాఽఽవృతే" అనుచోట 'ప్రస్థస్త్రిఫలాయాస్తు......తదభ్యఙ్గే ప్రయోజయేత్" (శ్లో ౧౭౯-౧౩౩) అని చెప్పబడిన మహాస్నేహమును "హర్షోన్నపానం శుక్రస్థే" శ్లో.౯౮) అని యుపక్రమించి చెప్పబడిన శుక్రస్థవాతచికిత్సను గ్రహించునది.

స్వస్థానబలానుసారముగ చికిత్సావిధి.

మూ. స్వస్థానస్థో బలీ దోషః ప్రాక్తం స్వైరౌషధైర్జయేత్,
వమనైర్వా విరేకైర్వా వస్తిభిః శమనేన వా. 197

వ్యా. వాతాదిదోషములలో నేదియైనను దానికి నియమితమైన స్థలమున నుండి నచో మిక్కిలి బలిష్ఠముగ నుండును. కావున తొలుత నాయాదోషమునకు సంబం

ధించిన యౌషధములచే వమనములనైనను, విరేకములనైనను, వస్తిప్రయోగమునైనను, చేసి శమింపచేయనగును. అట్టిశోధనమును చేయ నర్హము కానియెడల ఆయాదోషమునకు సంబంధించిన శమనచికిత్సనైన చేయనగును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—వాతపిత్తకఫములు మూడు నియతమైన వానివాని స్థానములయం దున్నపుడు బలవత్తరము లగును. అట్టియెడ ఆమూటిలో నేదైన నొకదోషము ప్రకుపితమై ఇతరదోషస్థానమున చేరినపుడు ఆస్థానమునందలి దోషమును దానికి విహితమైన చికిత్సచే శమింపజేసి పిదప ప్రకోపమునొందిన దోషమునకు చికిత్స చేయవలయును. ఎట్టులన:—ప్రకోపమునొందిన వాతము కఫముతో కూడి కఫమునకు స్వస్థానమైన ఆమాశయమున చేరినపుడు తొలుత ఆస్థానమునందలి కఫమును వమనముచే వెడలించియైనను, లేక శమనచికిత్సచే శమనము చేసియైనను, పిదప ఆస్థానమునకు చేరిన వాతమునకు చికిత్సచేయవలయును. ఇత్తెరంగుననే పిత్తస్థానమున చేరినపుడు పిత్తమునకు చేరిన విరేకంబును వాతస్థానమున చేరినపుడు వస్తిప్రయోగంబున చేసి ఆయాస్థానమునకు సంబంధించినదోషములను శమింపచేయవలయునని భావము.

ఉక్తవిషయసంగ్రహము.

మూ. ఇత్యుక్తమావృతే వాతే పిత్తాదిభిర్యథాయథమ్,

వ్యా. ఇత్తెరంగున పిత్తకఫాదులచే నావరింపబడిన వాతమునకు ఆయాయావరణభేదము ననుసరించి తత్తదనుకూలమైన చికిత్స వివరింపబడినది.

ప్రాణాదిపంచవాతముల పరస్పరావరణము.

మూ. మారుతానాం హి పఞ్చానాం అన్యోన్యావరణే శృణు. 198
లిఙ్గం వ్యాససమాసాభ్యాముచ్యమానం మయాఽనఘ,
ప్రాణో వృణోత్యుదానాదీన్ప్రాణం వృణ్వన్తి తేఽపి చ. 199
ఉదానాద్యాస్తథాన్యోన్యం సర్వ ఏవ యథాక్రమమ్,
వింశత్యావరణాన్యేతాన్యేషాం పరస్పరమ్. 200
మారుతానాం హి పఞ్చానాం తాని సమ్యక్ప్రతర్కయేత్,

వ్యా. ప్రాణము, ఉదానము, వ్యానము, సమానము, అపానము, అని ఐదువిధము లయిన వాతములకును ఒకదానినొకటి నావరించుటచే గల్గు లక్షణములను వేరు వేరుగ విస్తరించియు సంగ్రహముగను నీక్రింద జెప్పబడును.

అందు ప్రాణవాతము తక్కిన యుదానాది నాల్గువాతములను ఆవరించును. ఇత్తెరంగుననే ఉదానాది వాతములు నాల్గును ఒక్కొక్కటి ప్రాణవాతము నావరించును.

ఉదానాదివాతములు నాల్గును పైజెప్పినవిధముననే ఒకదాని నొకటి నావరించును. ఇత్తెరంగున నావరణభేదములు ఇరువది యగును. మరియు నందును ఉల్బణాదిభేదములచే పరస్పరమావరించుటవలన అనేకభేదము లగును. అట్టియావరణభేదములను ఐదువిధము లయిన వాతములయొక్క లక్షణములబట్టి వేరువేరుగ నూహింపవలెను.

వివరణము—ప్రాణవాతము ఉదానాదివాతముల నాల్గిటిని నావరించినపుడు (1) ప్రాణవృత-ఉదానవాత, (2) ప్రాణావృత-వ్యానవాతము, (3) ప్రాణావృత సమాన వాతము, (4) ప్రాణావృత అపానవాతము అని నాల్గువిధములగును.

మరియు ప్రాణవాతమును తక్కిన యుదానాదివాతములు ఒక్కొక్కటి యావ రించుట ఉదానావృతప్రాణవాతము (5), (6) వ్యానావృతప్రాణవాతము, (7) సమానా వృతప్రాణవాతము, (8) అపానావృతప్రాణవాతమని నాల్గు తెరంగులు.

ఇత్తెరంగుననే యుదానవాతమును తక్కిన మూడు వాతములును వేరువేరుగ నావరించుటవలన (9) వ్యానావృత ఉదానవాతము, (10) సనావృత ఉదానవాతము, (11) అపానావృత ఉదానవాతము, అని మూడువిధములు. ఇత్తెరంగుననే ఉదాన వాతముచే వ్యానాదివాతములు మూడును నావరించుటవలన (12) ఉదానావృత వ్యాన వాతము, (13) ఉదానావృతసమానవాతము, (14) ఉదానావృత అపానవాతమునని మూడువిధములు. మరియు వ్యానవాతము తక్కిన రెండువాతములచే వేరువేరు నావ రించుటవలన (15) వ్యానావృతసమానవాతము, (16) వ్యానావృతఅపానవాతము అని రెండువిధములుగను, సమానఅపానములచే వ్యానము ఆవరింపబడుటవలద (17) సమానా వృతవ్యానము (18) అపానావృతవ్యానము నని రెండువిధములు. సమానవాతముచే అపానవాతము ఆవరించుటవలన (19) సమానావృత అపానంబును, అపానముచే సమా నము ఆవరించుటవలన (20) అపానావృతసమానమనియు నగును. ఇత్తెరంగున ప్రాణాది పంచవాతములయొక్క పరస్పరావరణముచే కల్గునావరణవాతములు ఇరువదివిధములని యెరుంగునది. మరియు పైజెప్పిన యావరణభేదములలో రెండేసి వాతభేదములు చేరిన యావరణభేదములును ద్వ్యుల్బణ ఏకోల్బణాదిభేదములచేతను ఆవరణభేదము లనేకము లగును. ఈవిషయమునే "ద్వ్యుల్బణానాం పరస్పరమ్ మారుతానాం పఞ్చానాం తాని సమ్యక్ప్రతర్కయేత్" అను వాక్యముచే తంత్రకారులు సూచించిరి.

ప్రాణావృతవ్యానవాతలక్షణము, చికిత్స.

మూ. సర్వేన్ద్రియాణాం శూన్యత్వం జ్ఞాత్వా స్మృతిబలక్షయమ్. 201
వ్యానే ప్రాణావృతే లిఙ్గం కర్మ తత్రోర్ధ్వజత్రుకమ్,

వ్యా॰ ప్రాణవాతముచే వ్యానవాత మావరింపబడినప్పుడు చక్షురాదీంద్రియ వ్యాపారము లుడుగును. జ్ఞాపకశక్తియు శరీరబలంబును క్షీణించును. అట్టియెడ కంఠ మునకు పైభాగమునందలి చేయదగిన చికిత్స యుక్తముగనుండును.

వ్యానావృతప్రాణవాతలక్షణము, చికిత్స.

మూ. స్వేదోఽత్యర్థం లోమహర్షః త్వగ్దోషః సుప్తగాత్రతా. 202
ప్రాణే వ్యానావృతే తత్ర స్నేహయుక్తం విరేచనమ్,

వ్యా॰ ప్రాణవాతము వ్యానవాతముచే నావృతమైనప్పుడు శరీరముపై నధికముగ చెమటపట్టును. లోమహర్షము కల్గును. చర్మము దుష్టమై దాన సంభవించు వ్యాధులు కల్గును. శరీరము స్పర్శజ్ఞానము నెరుంగకుండును. అట్టియెడ స్నేహద్రవ్యముతో గూడిన విరేచనౌషధము సేవించవలెను.

ప్రాణావృతసమానవాతలక్షణము, చికిత్స.

మూ. ప్రాణావృతే సమానే స్యుః జడగద్గదమూకతాః. 203
చతుష్ప్రయోగాశ్శస్యన్తే స్నేహాస్తత్ర సయాపనాః,

వ్యా॰ సమానవాతము ప్రాణవాతముచే నావరింపబడినప్పుడు మందుడై యేమియు నెరుంగజాలడు. గద్గదస్వరముతో మాటలాడును. మాటరాక మూగయగును. అట్టియెడ పాన-అభ్యంజన-నస్య-అనువాసనవస్తులను స్నేహద్రవ్యములచే చేయుటయు (కల్పస్థాన మున చెప్పబడు) యాపనవస్తుల ప్రయోగించుటయు నుచితము.

సమానావృత-అపానవాతలక్షణము, చికిత్స.

మూ సమానేనావృతేఽపానే గ్రహణీపార్శ్వహృద్గదాః. 204
శూలం చామాశయే, తత్ర దీపనం సర్పిరిష్యతే,

వ్యా॰ అపానవాతము సమానవాతముచే నావరింపబడినయెడ గ్రహణీరోగం బును, ఇరుప్రక్కల నొప్పియు, హృదయరోగంబును, ఆమాశయమున శూలనొప్పియు కల్గును. అట్టియెడ అగ్నిని దీపింపజేయు ఘృతము నుప యోగింపనగును.

ప్రాణావృత-ఉదానవాతలక్షణము, చికిత్స.

మూ. శిరోగ్రహః ప్రతిశ్యాయః నిశ్వాసోచ్ఛ్వాససఙ్గ్రహాః. 205
హృద్రోగో ముఖశోషశ్చాఽప్యుదానే ప్రాణసంవృతే,
తత్రోర్ధ్వభాగికం కర్మ కార్యమాశ్వాసనం తథా. 206
కర్మ,

వ్యా. ఉదానవాతము ప్రాణవాతముచే నావరింపబడినప్పుడు తలనొప్పియు, పడిసంబును కలుగును. నిశ్వాస-ఉచ్ఛ్వాసములు సరళముగ వెడలక బంధింపబడును. హృద్రోగము కల్గును. నోట ద్రవములేక యెండును. అప్పుడు కంఠమునకు పైభాగమున చేయదగిన శిరోవిరేచనము నస్యము స్నేహపానము మున్నగు చికిత్స చేయవలెను. శరీరమున కాయాసమును గల్గింపక సేదదీర్చుటకు దగిన చికిత్సయుం చేయనగును.

ఉదానావృతప్రాణవాతలక్షణము, చికిత్స.

మూ. ఓజోబలవర్ణానాం నాశో మృత్యురథాపి వా,
ఉదానేనావృతే ప్రాణే, తం శనైశ్శీతవారిణా. 207
సిఞ్చేత్, ఆశ్వాసయేచ్చైనం, సుఖం చైవోపపాదయేత్,

వ్యా. ప్రాణవాతము ఉదానవాతముచే నావరింపబడినప్పుడు శరీరమునందలి యోజస్సును బలంబును వర్ణంబును నశించును. ఒకవేళ మరణము కూడ సంభవించును. అట్టిరోగిని చల్లనినీళ్లచే మెలమెల్లగ తడుపుచు నూరడించి, వానికి సుఖమును కల్గించు నుపాయముల చేయవలెను.

ఉదానావృత-అపానవాతలక్షణము, చికిత్స.

మూ. ఊర్ధ్వగేనావృతేఽపానే ఛర్దిశ్వాసాదయో గదాః. 208
స్యుర్వాతే, తత్ర వస్త్యాది భోజ్యం చైవాఽనులోమనమ్,

వ్యా. శరీరమునం దూర్ధ్వముగ వ్యాపించు (ఉదాన) వాతముచేత (అధోగమనము కల) అపానవాతము ఆవరింపబడినప్పుడు వాంతి, శ్వాసము, కాసము, హిక్క మున్నగు వ్యాధులు సంభవించును. అట్టియెడ వస్తికర్మంబును, వాతము ననులోమముగ (క్రిందికి) సంచరింపజేయగల్గిన యాహారంబులు నుపయోగింపందగును.

అపానావృత-ఉదానవాతలక్షణము, చికిత్స.

మూ. మోహోఽల్పోఽగ్నిరతీసారః ఊర్ధ్వగేఽపానసంవృతే. 209
వాతే స్యాత్, వమనం తత్ర దీపనం గ్రాహి చాఽశనమ్,

వ్యా. ఉదానవాతము అపానవాతముచే నావరింపబడిన యెడ మూర్ఛ గ్రమ్మును. జఠరాగ్ని మందగించును. అతిసారము కల్గును. ఆరోగికి వమనముచేయించి అగ్నిని దీపింప చేయునదియు, మలమును నిరోధించునదియు దోషముల శమింపచేయునదియు నగు నాహారముల నుపయోగింపవలెను.

వ్యానావృత-అపానవాతలక్షణము, చికిత్స.

మూ. వమ్యాధ్మానముదావర్తగుల్మార్తిపరికర్తికాః.   210
లిఙ్గం వ్యానావృతేఽపానే తం స్నిగ్ధైరనులోమయేత్,

వ్యా. అపానవాతము వ్యానవాతముచే నావృతమైనపుడు వమనమగును. కడుపుబ్బరించును. ఉదావర్తంబును గుల్మంబును కల్గును కత్తిరించినవిధముగ కోతపుట్టును. ఈవాతమును స్నిగ్ధములగు నౌషధాదులచేత ననులోమముగ సంచరింపజేయవలెను.

అపానావృతవ్యానవాతలక్షణము, చికిత్స.

మూ. అపానేనావృతే వ్యానే భవేద్విణ్మూత్రరేతసామ్.   211
అతిప్రవృత్తిః, తత్రాపి సర్వం సంగ్రహణం మతమ్,

వ్యా. వ్యానవాతము అపానవాతముచే నావరింపబడినప్పుడు పురీషంబును మూత్రంబును రేతస్సును అధికముగ వెడలును. అప్పుడు మలమూత్రరేతస్సులను అధికముగ వెడలనీయక ఆపుటకై గ్రాహి (అగ్నిని దీపింపజేసి ఆహారమును పచింపజేసి ద్రవమును శుష్కింపజేయు) ఔషధములను ఆహారములను ఉపయోగింపవలెను.

గ్రాహ్యౌషధలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"దీపనం పాచనం యత్స్యాత్ ఉష్ణత్వాద్ద్రవశోషణమ్, గ్రాహీ తచ్చ యథా శుణ్ఠీ జీరకా గజపిప్పలీ."

సమానావృతవ్యానవాతలక్షణము, చికిత్స.

మూ. మూర్ఛా తన్ద్రా ప్రలాపోఽఙ్గసాదోఽగ్న్యోజోబలక్షయః.   212
సమానేనావృతే వ్యానే, వ్యాయామో లఘుభోజనమ్,

వ్యా. వ్యానవాతము సమానవాతముచే నావృతమైనపుడు మూర్ఛయు, కునికిపాటును కల్గును, అసంబద్ధముగ మాటలాడును. శరీరము కృశించును. కాయాగ్నియు ఓజస్సును శరీరబలంబును నశించును. అట్టియెడ శరీరవ్యాయామంబును, స్వల్పముగ భుజించుటయు హితముగ నుండును.

ఉదానావృతవ్యానవాతలక్షణము, చికిత్స.

మూ. స్తబ్ధతాఽల్పాఽగ్నితాస్వేదః చేష్టాహానిః నిమీలనమ్.   213
ఉదానేనావృతే వ్యానే, తత్ర పథ్యం మితం లఘు,

వ్యా. ఉదానవాతముచే వ్యానవాత మావరింపబడినపుడు అవయవములు స్తంభించును. జాఠరాగ్ని మందగించును. శరీరముపై చెమట బట్టును. ఆంగికవ్యాపారములకు

హానికల్గును. కండ్లు మూయబడును. అప్పుడు తేలికయైన పదార్థముల మితముగభుజించుట హితకరము.

అనుక్తావరణవాతలక్షణ-చికిత్సానిర్దేశము.

మూ. పఞ్చానోన్యావృతానేవం హాతాన్ బుధ్యేత లక్షణైః. 214
ఏషాం స్వకర్మణాం హానిః వృద్ధిర్వా వరణే మతా,
యథాస్థూలం సముద్దిష్టం ఏతదావరణేష్టకమ్. 215
సలిఙ్గభేషజం సమ్యక్ బుధానాం బుద్ధివృద్ధయే,

వ్యా. ఇత్తెరంగున ప్రాణ-ఉదాన-వ్యాన-సమాన-అపాన భేదములచే నైదువిధములైన వాతములును ఒకదానితో నొకటి యావరింపబడుటచే గల్గు భేదముల (పండ్రెండును) వానివానికి వేరువేరుగ జెప్పబడిన లక్షణముల బట్టి యెరుంగునది.

మరియు ఒకవాతము ఇంకొకవాతముచే నావరింపబడినప్పుడు ఆవాతము నియతముగ జేయు కృత్యములకు హానియైనను వృద్ధియైనను కల్గును. ఇది వాతావరణ సామాన్యముగ స్థూలభావముచే నుద్దేశింపబడిన లక్షణము. ఈస్థూలభావముగ జెప్పబడిన యావరణసామాన్యలక్షణముచేతనే పైని చెప్పబడిన పండ్రెండు ఆవరణవాతములు గాక తక్కిన యెనిమిది యావరణవాతములకును వేరువేరు లక్షణములను, తత్తదనుగుణములగు చికిత్సలను చక్కగ నూహించుటకై యచ్చట నిర్దేశింపబడినది.

ఇచ్చట నొకవాతము ఇంకొకవాతముచే నావరింపబడినప్పుడు ఆవరింపబడిన వాతము దుర్బలములగుటవలన స్వకార్యముల జేయనేరక యుండును. ఒకసమయమున నయ్యది నిరోధమునంజేసి ప్రకోపించినయెడ తనకృత్యములను అధికముగ జేయును. ఈవిషయమునే "కర్మణాం హానిః, వృద్ధిర్వా" అని తంత్రకారులు నిర్దేశించిరని యెరుంగునది.

వాతము రూపవంతము కాదని వాతకలాకలీయమున చెప్పబడినది. అట్టియెడ వాతమునకు అవాంతరభేదములెట్లు కల్గును? నిరవయవమైన వాతమునకు సమానజాతీయమైన యితరవాతముచే నిరోధ మెట్లు కల్గును? అను ప్రశ్నములు కల్గును. దానికిట్లుత్తరము చెప్పనగును:—'అసఙ్ఘాతవన్తం' అని వాతకలాకలీయమున చెప్పినదానికి తక్కినసామాన్యద్రవ్యములవలె కఠినమైనరూపము లేక కేవలము స్పర్శమాత్రగ్రాహ్య సూక్ష్మరూపము కల్గినదని యర్థముచక్షుర్గ్రాహ్యమైన ఘనరూపము లేకున్నను స్పర్శగ్రాహ్యసూక్ష్మరూపము వాతమునకు కలదనియే భావము. అట్టి సూక్ష్మరూపమైనవాతము స్థానభేదములబట్టియు, కృత్యభేదములం జేసియు ప్రాణాది యవాంతరభేదములు కల్గియుండును, వానిలో నొక

దానిచే నింకొకదానికి నిరోధము కల్గినప్పుడు, పిత్తకఫాదులయావరణమున గల్గువిధము గనే ప్రకోపము కల్గును. లోకమున బాహ్యావాతమునందును ఇట్టి వైకృతమును జూచుచున్నాము. ఒకముఖముగ సంచరించు గాలికి దానికి ప్రతిలోమముగ సంచరించు నింకొక గాలిలో నభిఘర్షణము కల్గినప్పుడు సుడిగాలిగ మారి దిరదిర దిరుగుచుండుట యందరకును ప్రత్యక్షము కదా. అత్తెరంగుననే ప్రాణాదివాతములలో నొండొంట నావరణము కల్గినప్పుడు అట్టి సంఘర్షణముచే ప్రకోపము కల్గుట విరుద్ధముకాదని యెరుంగునది.

—— ఉక్తానుక్తఆవృతవాతచికిత్సానియమము. ——

మూ. స్థానాన్యవేక్ష్య వాతానాం వృద్ధిం హానిం చ కర్మణామ్. 216
ద్వాదశావరణాన్యన్యాన్యభిలక్ష్య భిషగ్జితమ్,
కుర్యాదభ్యఞ్జనస్నేహపానవస్త్యాదిసర్వశః (నస్యపానాదిసర్వతః.)
క్రమముష్ణమనుష్ణం వా వ్యత్యాసాదవచారయేత్,

వ్యా. పైని లక్షణములచే నిర్దేశింపబడిన పండ్రెండు ఆవరణవాతములకును ప్రత్యేకముగ లక్షణముల నిర్దేశింపకుండు సెనిమిదియావరణవాతములకును వానివాని స్థానములను వానివానికి నిర్ణీతములగు కృత్యములయొక్క హానివృద్ధులను చక్కగ గమనించి తత్తదనుగుణముగ అభ్యంజనము, స్నేహపానము, నస్యము, వస్తికర్మము మున్నగు చికిత్సలను చేయనగును. మరియు వానివాని స్థానాదిభేదములను గమనించి ఉష్ణరూపమయిన చికిత్సాక్రమమును, శీతరూపమయిన చికిత్సాక్రమమును, తత్తదనుగుణముగ మార్చుచు చికిత్సకుడు పొరబాటుబడక చికిత్స జేయవలయును. (ఇచ్చట వాతమునకు ఉష్ణరూపమయిన చికిత్సాక్రమమే యౌగికముగ నున్నను ఆనాశయాదిస్థానభేదమును రక్తాదిదూష్యములను అనుసరించి అట్టిశీతోష్ణక్రమమును వ్యత్యాసముగ మార్చుచు చికిత్స చేయుట యుచితమని చెప్పబడినది.)

—— ప్రకుపితప్రాణాదివాతములను స్వస్థానములజేర్చువిధము. ——

మూ. ఉదానం యోజయేదూర్ధ్వం అపానం చానులోమయేత్. 218
సమానం సమయేచ్చైవ త్రిధా వ్యానం తు యోజయేత్,
ప్రాణో రక్ష్యశ్చతుర్భ్యోఽపి స్థానే హ్యస్య స్థితిర్ధ్రువా. 219
స్వం స్థానం గమయేదేవం వృతాన్ఏతాన్విమార్గగాన్,

వ్యా. పైజెప్పినరీతిగ ప్రాణాదివాతములకు అన్యోన్య ఆవరణముచే ప్రకోపము కల్గి ఇతరస్థానముల వ్యాపించినపుడు ఆట్టి ప్రకుపితవాతమును వానివానికి నియతమైన

స్వస్థానమును వమనవిరేచనాది చికిత్సావిధానములచే జేర్పవలయును. అందు ప్రకుపిత మైన యుదానవాతమును శరీరమునం దూర్ధ్వభాగమున జేర్పనగును. అపానవాతమును అనులోమనరూపమయిన చికిత్సను జేసి శరీరమునం దధోభాగమున జేర్పవలయును. సమానవాతమును శరీరమధ్యమున జేర్పనగును. వ్యానవాతమును శరీరమునం దంతట వ్యాపించునది గావున ఊర్ధ్వభాగముననుు, అధోభాగముననుు, శరీరమధ్యప్రదేశమునను జేర్పవలయును. ప్రాణవాతమునకు తక్కినయుదానాదివాతములచే నావరణము గల్గి నపుడు వానిచే దీనికి హాని కల్గనీయక స్వస్థానమున జేర్చి మిగుల ప్రయత్నముతో కాపాడవలయును. ప్రాణవాతము ముఖ్యముగ హృదయస్థానముననుండి ప్రాణి జీవిం చుట ప్రధాన మగుటవలన అట్టి ప్రాణవాతమును హాని కల్గనీయక మిగుల జాగరూక తతో కాపాడవలయును. ఇత్తెరంగున నావృతవాతములను ఇతరమార్గములసంచారము నుండి తగుచికిత్సలచే మరలించి వానివాని స్థానమున జేర్పవలయును.

పిత్తావృతప్రాణవాతలక్షణము.

మూ. మూర్ఛా దాహో భ్రమశ్శూలం విదాహశ్శీతకామితా. 220
ఛర్దనం చ విదగ్ధస్య ప్రాణే పిత్తసమావృతే,

వ్యా. ప్రాణవాతము పిత్తముచే నావరింపబడినపుడు మూర్ఛ గలుగును, మంట పుట్టును, ఒడలు తిరుగును, శూలనొప్పి కల్గును, ఆహారము విదగ్ధపాకము నొందును, శీతోపచారముల కోరును, విదగ్ధపాకము నొందిన యాహారరసము వాంతియగును.

కఫావృతప్రాణవాతలక్షణములు.

మూ. ష్ఠీవనం క్షువథూద్గారనిశ్శ్వాసోచ్ఛ్వాససఙ్గ్రహాః. 221
ప్రాణే కఫావృతే రూపాణ్యరుచిశ్ఛర్దిరేవ చ,

వ్యా. ప్రాణవాతము కఫముచే నావరింపబడినపుడు నోట కఫము నుమియును. తుమ్ములును, త్రేనుపులును, నిశ్శ్వాసోచ్ఛ్వాసంబులును సరళముగ వెడలక నిరోధింప బడును. అరుచి కల్గును. వాంతి యగును ఇచ్చట పిత్తకఫములు రెండును కలసి ప్రాణ వాతము నావరించినపుడు పైజెప్పిన వేరువేరులక్షణములు కలిసి యుండునని సంసర్గ లక్షణముల నెరుంగునది. ఇత్తెరంగుననే క్రిందజెప్పబడువానికెల్ల సంసర్గావరణలక్షణముల నూహించునది.

పిత్తావృతఉదానవాతలక్షణము.

మూ. మూర్ఛాద్యాని చ రూపాణి దాహో నాభ్యురసః క్లమః. 222
ఓజోభ్రంశశ్చ సాదశ్చాప్యుదానే పిత్తసంవృతే,

వ్యా. ఉదానవాతము పిత్తముచే నావరింపబడినపుడు పైజెప్పబడిన మూర్ఛ మున్నగు లక్షణములును, నాభియందునురొమ్మునందును మంటయు, బడలికయు కల్గును. శరీరమునందలి యోజస్సునకు హానికల్గును. శరీరము కృశించును.

కఫావృత ఉదానవాతలక్షణము.

మూ. ఆవృతే శ్లేష్మణోదానే వైవర్ణ్యం వాక్స్వరగ్రహః 223
దౌర్బల్యం గురుగాత్రత్వం అరుచిశ్చోపజాయతే,

వ్యా. ఉదానవాతము శ్లేష్మముచే నావరింపబడినపుడు శరీరము వివర్ణమునగును. వాక్కును, కంఠస్వరమును పట్టినట్లుండును. శరీరము బలహీనమై బరువుగనుండును. అరోచకము కల్గును.

పిత్తావృతసమానవాతలక్షణము.

మూ. అతిస్వేదస్తృషా దాహో మూర్ఛా చ అరుచి(అరతి) రేవచ. 224
పిత్తావృతే సమానే స్యాత్ ఉపఘాతస్తథోష్మణః,

వ్యా. సమానవాతము పిత్తముచే నావరింపబడినపుడు శరీరముపై చెమట నధికముగ పట్టును. దప్పి యధికమగును. మంట పుట్టును. మూర్ఛ గ్రమ్మును. అరుచి కల్గును. శరీరముపై వేడి తగ్గును. (ఇచ్చట సమానవాతము పిత్తముచే నావరింపబడినపుడు అట్టివాతము జాఠరాగ్నిని రగిలింపజేయు స్వకార్యమును చేయనేరకుండును కాన అగ్ని మందగించును. దానంజేసి శరీరముపై యూష్మంబును తగ్గునని యెరుంగునది.

కఫావృతసమానవాతలక్షము.

మూ. అస్వేదో వహ్నిమాన్ద్యం చ లోమహర్షస్తథైవ చ. 225
కఫావృతే సమానే స్యాత్ గాత్రాణాం చాతిశీతతా,

వ్యా. సమానవాతము కఫముచే నావరించియున్నపుడు శరీరమునం దవయవము లన్నియు మిక్కిలి చల్లగనుండును. చెమటపట్టదు. జాఠరాగ్ని మందగించును రోమహర్షము కల్గును.

పిత్తావృతవ్యానవాతలక్షణములు.

మూ. వ్యానే పిత్తావృతే తు స్యాత్ దాహః సర్వాఙ్గగః క్లమః. 226
గాత్రవిక్షేపసఙ్గశ్చ ససన్తాపస్సవేదనః,

వ్యా. వ్యానవాతము పిత్తముచే నావరింపబడినపుడు శరీరమునందెల్ల మంట బుట్టును. బడలిక కల్గును. శరీరమంతయు వణకును. సంధు లన్నియు బిగసి మంటయు నొప్పియు కల్గియుండును.

కఫావృతవ్యానవాతలక్షణము.

మూ. గురుతా సర్వగాత్రాణాం సర్వసన్ధ్యస్థిజా రుజః. 227
వ్యానే కఫావృతే లిఙ్గం గతిసఙ్గస్తథాధికః,

వ్యా. వ్యానవాతము కఫముచే నావరింపబడినపుడు అవయవము లన్నియు బరువుగ నుండును. కీళ్లయందును, ఎముక లన్నిటియందును నొప్పి కల్గును. నడచుటకు సాధ్యముగాక మిక్కిలి బాధకల్గును.

పిత్తావృతఅపానవాతలక్షణము.

మూ. హారిద్రమూత్రవర్చస్త్వం తాపశ్చ గుదమేఢ్రయోః. 228
లిఙ్గం పిత్తావృతేఽపానే రజసశ్చాతివర్ధనం,

వ్యా. అపానవాతము పిత్తముచే నావరింపబడినపుడు మలమూత్రములు పచ్చ నగును. గుదమునందును మేఢ్రమునందు మంటపుట్టును. స్త్రీలకు బుతురక్తము అధికముగ వెడలును.

కఫావృతఅపానవాతలక్షణము.

మూ. భిన్నామశ్లేష్మసంసృష్టగురువర్చః ప్రవర్తనమ్. 229
శ్లేష్మణా సంవృతేఽపానే కఫమేహస్య చాగమః,

వ్యా. అపానవాతము కఫముచే నావరింపబడినయెడ పలుచబడినదియు, ఆమశ్లేష్మములతో కూడినదియు, బరువు కల్గినదియు నగు పురీషము వెడలును. కఫముచే కల్గిన ప్రమేహవ్యాధి సంభవించును.

పిత్తకఫమిశ్రావరణలక్షణములు.

మూ. లక్షణానాన్తు మిశ్రత్వం పిత్తస్య చ కఫస్య చ. 230
ఉపలక్ష్య భిషగ్విద్వాన్మిశ్రమావరణం వదేత్,

వ్యా. పైజెప్పబడిన ప్రాణాదివాతములకు పిత్తకఫముల మిశ్రముచే నావరణములు కల్గినపుడు ఆరెంటికిని వేరువేరుగ జెప్పబడిన లక్షణములు మిశ్రములుగ గనబడును ఆలక్షణములబట్టి కఫపిత్తముల రెంటిచే నాయావాతము ఆవరింపబడినదని సంసృష్టఆవరణ భేదములను పండితుడగు వైద్యవరుడు నిర్ణయించుకొనవలయును.

మూ. యద్యస్య వాయోర్నిర్దిష్టం స్థానం తత్రేతరౌ స్థితౌ. 231
దోషౌ బహువిధాన్ వ్యాధీన్ దర్శయేతాం యథానిజాన్,

వ్యా. ఏవాతమునకు ఏది స్థానమని నిర్దేశింపబడినదియో ఆస్థానమున తక్కిన పిత్తకఫములు రెండును చేరినయెడ నాదోషములకు సంబంధించిన నానావిధరోగముల గల్గించును.

ప్రాణ-ఉదానవాతములప్రాధాన్యము.

మూ. ఆవృతం శ్లేష్మపిత్తాభ్యాం ప్రాణం చోదానమేవ చ. 232
గరీయస్త్వేన పశ్యన్తి భిషజశ్శాస్త్రచక్షుషః,
విశేషాజ్జీవితం ప్రాణే ఉదానే సంశ్రితం బలమ్. 233
స్యాత్ తయోః పీడనాత్ హానిః ఆయుషశ్చ బలస్య చ,

వ్యా. ప్రాణవాతంబైనను ఉదానవాతంబైనను, కఫముచే నైనను, పిత్తముచే నైనను ఆవరింపబడినయెడ దానిని యితరావరణవాతములకంటె మిక్కిలి యధికముగ శాస్త్రజ్ఞులగు వైద్యవరులు గమనించెదరు. అందు మనుజులయాయుఃవు ప్రాణమునకును, బలము ఉదానవాతమునకును అధీనములుగ నుండును. కావున అట్టి ప్రాణ-ఉదానవాతములకు ఇతరదోషావరణము కల్గినప్పుడు ఆయుష్యమునకును బలమునకు హాని కల్గును. (దానంజేసి యితరావరణవాతములకన్న ప్రాణ-ఉదానవాతముల యావరణము మిక్కిలి యధికమైనదియు, ముఖ్యముగ గమనింపదగినది యని వైద్యవరులు చెప్పెదరని భావము.)

ఆవృతవాతము లసాధ్యము లగుటకు కారణములు.

మూ. సర్వేఽప్యేతేఽపరిజ్ఞాతాః పరిసంవత్సరాస్తథా. 234
ఉపేక్షణాదసాధ్యాస్స్యుః అథవా దురుపక్రమాత్ (మాః),

వ్యా. పైజెప్పబడిన యావరణవాతము లన్నియు వానిస్థానాదిభేదములచే వాని లక్షణముల జక్కగ గమనించకున్నను, చక్కగ వాని నెరింగియు చికిత్స చేయక యుపేక్షించుటవలన చాలకాలము గడచి ప్రాతబడినను,మిక్కిలి యసాధ్యము లగును. లేక కష్టసాధ్యముగ నైన నగును.

ఆవృతవాతము నుపేక్షించుటచే గల్గునుపద్రవములు.

మూ. హృద్రోగో విద్రధిః ప్లీహా గుల్మోఽతీసార ఏవ చ. 235
భవన్త్యుపద్రవాస్తేషాం ఆవృతానాముపేక్షణాత్,

తస్మాదావరణం వైద్యః పవనస్యోపలక్షయేత్. 236
పఞ్చాత్మకస్య వాతేన పిత్తేన శ్లేష్మణాపి వా,
భిషగ్గితమతస్సమ్యక్ ఉపలక్ష్య సమాచరేత్. 237

వ్యా. ఆవృతవాతములను చక్కగ గమనించి సకాలమున దగిన చికిత్స జేయక యుపేక్షించినచో హృద్రోగము, విద్రధి, ప్లీహావృద్ధి, గుల్మము, అతిసారము, అనునీ రోగము లుపద్రవములుగ సంభవించును. కావున ప్రాణాదిభేదములచే నైదువిధములగు వాతములకు ఆవరణమును వైద్యుడు ముఖ్యముగ గమనింపవలెను.

మరియు పంచాత్మకమైన వాతమునకు ప్రాణాదివాతభేదముచేనైనను, పిత్తముచే నైనను, కఫముచేనైనను కల్గిన యావరణమును వైద్యుడు వానివానిలక్షణములపట్టి చక్కగ గమనించి యందుకు దగినచికిత్సితమును చేయవలెను.

పంచవాతముల యావరణములయందు చికిత్సావిధి.

మూ. అనభిష్యన్దిభిః స్నిగ్ధైః స్రోతసాం శుద్ధికారకైః,
కఫపిత్తావిరుద్ధం యత్ యచ్చ వాతానులోమనమ్. 238
సర్వస్థానావృతేఽప్యాశు తత్కార్యం మారుతే హితం,

వ్యా. అభిష్యందిస్వభావము లేక స్నిగ్ధములై స్రోతస్సులను శుద్ధములుగ జేయునౌషధాదులచే పైజెప్పిన సర్వధాత్వావృతవాతములకు చికిత్స చేయవలెను. మరియు వాతము సర్వస్థానములయం దావరింపబడి యున్నను కఫపిత్తములకు విరుద్ధము కానిదియు, వాతము ననులోమముగ జేయునదియు నగు నౌషధాదులను అతిశీఘ్రముగ నుపయోగించి చికిత్స చేయనగును. (రసవహంబులగు సిరల నడ్డగించి శరీరమునకు గురుత్వమును కల్గించుద్రవ్యము అభిష్యంది యనబడును. అటుగాక దీనికి విరుద్ధగుణము కల్గినది యనభిష్యంది యని యెరుంగునది.)

మూ. యాపనాః వస్తయః ప్రాయో మధురాస్సానువాసనాః. 239
ప్రసమీక్ష్య బలాధిక్యం మృదు వా స్రంసనం హితం,
రసాయనానాం సర్వేషాముపయోగః ప్రశస్యతే. 240
శైలస్య జతునోఽత్యర్థం పయసా గుగ్గులోస్తథా,
లేహం వా భార్గవప్రోక్తం అభ్యసేత్ క్షీరభుజ్నరః. 241
అభయామలకీయోక్తం ఏకాదశసితాశతం,
(అభయామలకీయోక్తా నేకాదశమితాశనః,)

వ్యా॰ మరియు కల్పస్థానమున చెప్పబడు యాపనవస్తులను, మధురద్రవ్యముల జేర్చి చేయబడును. వస్తులను, అనువాసనవస్తులను తరుచుగ ప్రయోగింపవలెను. వ్యాధి బలాధికముగ నుండునెడ గమనించి మృదువైన విరేచనౌషధముచే విరేచనము చేయవలెను. మరియు రసాయనప్రకరణమున జెప్పబడిన రసాయనముల నన్నిటి నుపయోగించుటయు, శిలాజతువు నైనను గుగ్గిలము నైనను పాలతో నుపయోగించుటయు మిక్కిలి ప్రశస్తము. మరియు నభయామలకీయమను రసాయనపాదమున భార్గవవంశ సంజాతుడగు చ్యవను నుద్దేశించి చెప్పబడిన చ్యవనప్రాశమను రసాయనలేహమును ప్రతి దినంబును క్షీరాహారము భుజించుచు నభ్యాసము చేయవలెను. మరియు నభయామలకీయమున మొదట చెప్పబడిన పదునొకండువందలపలముల చక్కెరతో కూడిన బ్రాహ్మ రసాయనమును మితాహారము చేయుచు సేవింపనగును.

[ఇచ్చట 'భార్గవప్రోక్తం' అనుచోట భార్గవుడను యౌగికనామాంతరము చ్యవనునకు కలదు కావున చ్యవను నుద్దేశించి చెప్పబడిన చ్యవనప్రాశమని సమంజసమైన యర్థము. ఆయుర్వేదసముత్థానీయమను రసాయనపాదమున "భార్గవః చ్యవనః కామీ... పునర్యువా" (చి. అ. ౧ పాద, ౪ శ్లో. ౪౫) అనువాక్యముచే భార్గవుడను నామాంతరము చ్యవనునకు కలదని తెలిసెడి. అభయామలకీయమున "బిల్వోఽగ్నిమన్థః...... పునర్యువా" (చి. అ. ౧ పా. శ్లో. ౬౨-౭౨) అని చెప్పబడిన చ్యవనప్రాశయోగము నెరుంగునది. మరియు అభయామలకీయరసాయన పాదమున "పఞ్చానాం పఞ్చమూలానాం...సితోపలాసహస్రం చ చూర్ణితం తులయాధికమ్...ఇష్టాక్ సమశ్నుతే" (చి. అ. ౧ పా. ౧ శ్లో. ౪౧-౫౭) అనుగ్రంథముచే చెప్పబడిన పదునొకండునూరుల పలముల పరిమితమైన చక్కెరను చేర్చి సిద్ధమగు బ్రాహ్మరసాయనము నెరుంగునది. బ్రాహ్మరసాయనములు రెండు. అందు మొదటిరసాయనము నెరుంగుటకై "ఏకాదశ సితాశతమ్" అని విశేషవిధిగ తంత్రకారులు నిర్దేశించిరి. వాగ్భటాచార్యులును ఈ యర్థమునే "లేహో వా భార్గవస్తద్వత్ ఏకాదశసితాశతః" (అ. హృ. చి. అ. ౨౨ శ్లో. ౬౫) అనువాక్యముచే జెప్పిరి.]

మరియు యాపనవస్తిస్వరూపము తంత్రాంతరమున నిట్లున్నది:—"క్షౌద్రాజ్యక్షీర తైలానాం ప్రసృతం ప్రసృతం భవేత్, హాపుషాసైన్ధవాక్షాంశః వస్తిస్స్యాత్ యాపనః పరః" తేనె, నెయ్యి, పాలు, నూనె వీనిని ప్రత్యేక మొక్కొక ప్రసృతంబును, బోడతరమును సైంధవలవణము నొక్కొకకర్షమును గూర్చి చేయబడినది. యాపనవస్తియని యర్థము.

అపానావృతవాతచికిత్స.

మూ. అపానేనావృతం సర్వం దీపనం గ్రాహి భేషజమ్. 242
వాతానులోమనం యచ్చ పక్వాశయవిశోధనం,

వ్యా. అపానవాతముచే తక్కిన వాతము లావరింపబడినపుడు అగ్నిని దీపింప జేయునదియు, మలమును ద్రవింపజేయునదియు, వాతము ననులోమముగ జేయునదియు, పక్వాశయమును శోధించునదియు నగు చికిత్సావిధాన మంతయు చేయనగును.

అనుక్తవాతావరణచికిత్సాసంగ్రహము.

మూ. ఇతి సంక్షేపతః ప్రోక్తం ఆవృతానాం చికిత్సితమ్. 243
ప్రాణాదీనాం భిషక్కుర్యాత్ వితర్క్య స్వయమేవ తత్,
పిత్తావృతే తు పిత్తఘ్నైః మారుతస్యావిరోధిభిః 244
కఫావృతే కఫఘ్నైస్తు మారుతస్యానులోమనైః,

వ్యా. ఇత్తెరంగున ప్రాణాదివాతములకు పరస్పరావరణము కల్గినప్పుడు చేయదగిన చికిత్సావిధి సంగ్రహరూపముగ జెప్పబడినది. దీనిని చక్కగ గమనించి ఆయాయావరణ భేదమునకు దగినచికిత్సను స్వయముగ గల్పించి అనుక్తావరణ భేదముల కన్నిటికిని చికిత్స చేయనగును.

మరియు నట్టి ప్రాణాదివాతములు పిత్తముచే నావరింపబడినపుడు వాతమునకు విరోధము కల్గనీయక పిత్తమును హరించు చికిత్సలచే నుపచరింపనగును. కఫముచే నావరింపబడినపుడు వాతము ననులోమముగ సంచరింపజేయునవియు కఫహరంబులును నగు నౌషధాదులచే చికిత్స చేయనగును.

వాతాదిక్షయవృద్ధ్యాదిపరిజ్ఞానావశ్యకత.

మూ. లోకే వాయ్వర్కసోమానాం దుర్విజ్ఞేయా యథా గతిః. 245
తథా శరీరే వాతస్య పిత్తస్య చ కఫస్య చ,
క్షయం వృద్ధిం సమత్వం చ తథైవావరణం భిషక్. 246
విజ్ఞాయ పవనాదీనాం న ప్రముహ్యతి కర్మసు,

వ్యా. లోకమున వాతముయొక్కయు సూర్యునియొక్కయు చంద్రునియొక్కయు గతిభేదము నరయుట మిగుల కష్టము. అత్తెరంగుననే శరీరమునందలి వాత-పిత్త-కఫములయొక్క గమన భేదము తెలిసికొనుటకు చాల కష్టముగ నుండును.

కావున అట్టి వాత-పిత్త-కఫములయొక్క క్షయమును వృద్ధిని సమత్వమును ఆవరణభేదమును చక్కగ నెరింగినచో చికిత్సావిధానములయం దొకప్పుడును వైద్యుడు పొరబాటు పడడు.

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః—

మూ. పఞ్చాత్మనః స్థానవశాత్ శరీరే
స్థానాని కర్మాణి చ దేహధాతోః,
ప్రకోపహేతుః కుపితశ్చ రోగాన్
స్థానేషు చాన్యేషు వృతోఽవృతశ్చ 247
ప్రాణేశ్వరః ప్రాణభృతాం కరోతి
క్రియా చ తేషామఖిలా నిరుక్తా,
తాం దేశకాలర్తుబలాన్యవేక్ష్య
ప్రయోజయేత్ శాస్త్రమతానుసారీ. 248

వ్యా. శరీరమునందలి స్థానభేదముచే నైదువిధములై వికృతి జెందక శరీరధారకమగు వాతముయొక్క స్థానంబులును, అట్టివాతముయొక్క కర్మములును, అట్టివాతము ప్రకోపించుటకు కారణములును, ప్రకుపితమైనవాతము వానివానిస్థానములయం దుండియు, ఇతరస్థానముల జేరియు, ఆవరింపబడియు, ఆవరింపబడకయు నానారోగముల కల్గించువిధంబును, వానివాని ప్రత్యేకలక్షణంబులును, వానికన్నిటికిని వేరువేరు చికిత్సలును, ఈవాతవ్యాధిచికిత్సితమనునధ్యాయమున చెప్పబడినవి. అట్టిచికిత్సను దేశము కాలము ఋతువు రోగముయొక్కయుః రోగియొక్కయుః బలమమున్నగువానిని శాస్త్రమతము నవలంబించినవైద్యుడు చక్కగ గమనించి చేయదగును.

అధ్యాయసమాప్తి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసమ్పూరితే
చికిత్సాస్థానే వాతవ్యాధిచికిత్సితం నామ
అష్టావింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబునునగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమునందలి దృఢబలసంపూరితభాగమున వాతవ్యాధి చికిత్సితమను నిరువదియెనిమిదవ యధ్యాయము సంపూర్ణము.

ఏకోనత్రింశాధ్యాయము.

అవతరణిక:—వాతరక్తము కూడ వాతవ్యాధిభేదములతో చేరినది. మరియు రక్తావృతవాతమునకు చికిత్స జెప్పునపుడు "శోణితేనావృతే కుర్యాత్ వాతశోణితకీం క్రియామ్" అని వాతరక్తచికిత్స యతిదేశింపబడినది. అట్టి సంబంధమునుపట్టి వాతవ్యాధిచికిత్సానంతరము వాతరక్తచికిత్స చెప్పబడును.

వాతశోణితచికిత్సితాధ్యాయప్రారంభము.

మూ. అథాతో వాతశోణితచికిత్సితం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. వాతవ్యాధిచికిత్సితమును చెప్పినపిదప (వాతవ్యాధిభేదములలో చేరిన) వాతశోణితమునకు చికిత్సితమును దెల్పునధ్యాయమును భగవానుడగు నాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండ వివరించి చెప్పెదనని యర్థము. (వాతరక్తములచే జనించిన వ్యాధి వాతరక్తము. లేక వాతరక్తములయొక్క యవస్థాంతరరూపమైన వ్యాధి వాతరక్తము అని వాతరక్తమున కన్వర్థసంజ్ఞ నెరుంగునది.)

వాతరక్తము నుద్దేశించి యగ్నివేశుని ప్రశ్నము.

మూ. హుతాగ్నిహోత్రమాసీనమృషిమధ్యే పునర్వసుం,
పృష్టవాన్ గురుమేకాగ్రమగ్నివేశోఽగ్నివర్చసమ్. 3
అగ్నిమారుతతుల్యస్య సంసర్గస్యాఽనిలాఽసృజోః,
హేతులక్షణభైషజ్యాన్యథాస్మై గురురబ్రవీత్. 4

వ్యా. అగ్నిహోత్రమును (అగ్నిలో హోమము జేయదగిన హవిస్సును) హోమము చేసి ఋషివర్యులగోష్ఠిలో సుఖముగ నేకాగ్రత కల్గి కూర్చొనినవాడును, అగ్నితో సమానమైన బ్రహ్మవర్చస్సు కలవాడును, గురువర్యుడు నగు నాత్రేయుని, అగ్నివేశులు అగ్నివాతసంసర్గమును బోలె మిగుల క్రూరమైన వాతరక్తసంసర్గరూపమైన వాతరక్తవ్యాధియొక్క హేతువులను లక్షణములను చికిత్సను (చెప్పుమని) అడిగెను. పిమ్మట వానిన్నిటిని గురువగు నాత్రేయుం డిట్లు చెప్పెను.

వాతరక్తనిదానము, సంప్రాప్తియు.

మూ. లవణాఽమ్లకటుక్షారస్నిగ్ధోష్ణాజీర్ణభోజనైః,
క్లిన్నశుష్కాఽమ్బుజానూపమాంసపిణ్యాకమూలకైః. 5

కులుత్థమాషనిష్పావశాకాదిపలలేక్షుభిః,
దధ్యారనాళసౌవీరశుక్తతక్రసురాసవైః. 6
విరుద్ధాఽధ్యశనక్రోధ దివాస్వప్న ప్రజాగరైః,
ప్రాయశస్సుకుమారాణాం మిష్టాఽన్నసుఖభోజినామ్. 7
('మిష్టాన్న రసభోజినామ్', 'మిథ్యాహారవిహారిణామ్')
అచఙ్క్రమణశీలానాం కుప్యతే వాతశోణితం,
అభిఘాతాదశుద్ధ్యా చ ప్రదుష్టే శోణితే నృణామ్. 8
కషాయకటుతిక్తాల్పరూక్షాహారాదభోజనాత్,
హయోష్ట్రయానయానామ్బుక్రీడాప్లవనలఙ్ఘనైః. [హాత్,
ఉష్ణే చాత్యధ్వవైషమ్యాత్ (గమనాత్) వ్యవాయాద్వేగనిగ్ర
వాయుర్వివృద్ధో వృద్ధేన రక్తేనావారితః పథి. 10
కృత్స్నం సన్దూషయేద్రక్తం తత్ జ్ఞేయం వాతశోణితం,
ఖుడం వాతబలాసాఖ్యం ఆఢ్యవాతం చ నామభిః. 11

వ్యా॥ ఉప్పును పులుపును చేదును కారమును కలపదార్థముల విశేషముగ భుజించినను, స్నిగ్ధపదార్థములైనను గుణవీర్యములచే నుష్ణములగుపదార్థములైనను, జీర్ణముకాని స్వభావముకల పదార్థములైనను విశేషముగభుజించినను, కుళ్లినమాంసము నైనను ఎండినమాంసమునైనను జలజంతువులమాంసమునైనను జలప్రాంతముల నివసించు జంతువుల మాంసమునైనను భుజించినను, ఉలవలు ఉద్దులు అనుములు ఆకుకూరలు మున్నగువాని భుజించినను, సాధారణముగ మాంసమును చెఱకురసమును విశేషముగ నుపయోగించినను, పెరుగు, ఆరనాళ మనుకాంజికము, సౌవీరకము, పులిసినగంజి, పులి మజ్జిగ, సురామద్యము, ఆసవము, అను నీద్రవద్రవ్యముల విశేషముగ నుపయోగించినను, సంయోగాదులచే పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యాదుల నొకటిగజేర్చి భుజించినను, భుజించినవెంటనే (జీర్ణము కాకముందు) మరలభుజించినను, అధికముగ కోపపడినను, పగలు నిదురించినను, రాత్రులయందు నిదురమేల్కొనియున్నను, (ఈకారణములచేత) వాతరక్తము సంభవించును. మరియు పుట్టుక మొదలుచేసి సుకుమారముగ నుండువారికిని, మధురభూయిష్ఠమైన యన్నమును సుఖముగ భుజించువారికిని, అట్టిభోజనముచేసి సంచారములేక యుండువారికిని పైచెప్పిన లవణామ్లసేవనాది కారణములచే నీవాత

రక్తము ప్రాయికముగ సంభవించును. (ఇచ్చట లవణరససేవనము మున్నగునవి వాతరక్తోత్పత్తికి కారణములుగ జెప్పబడినను అట్టికారణములచే రక్తము దుష్టమై వాతరక్తోత్పత్తికి కారణమగునని యెరుంగునది. వాతరక్తోత్పత్తికి కారణమైన రక్తదుష్టిమూలముగ వాతరక్తోత్పత్తికి లవణాదులు కారణములగునని ముఖ్యభావము.)

మరియు పైజెప్పిన కారణములచే దుష్టమైన రక్తము అభిఘాతమువలనను, వమనవిరేచనాది శోధనము చేయవలసినతరుణమున శోధనమును చేసికొనకుండుటవలనను మనుజులకు రక్తము మరింత ప్రకోపము నొందియున్నపుడు; కషాయకటుతిక్తరసముల సేవించుటవలనను, అల్పాహారమువలనను, రూక్షాహారమువలనను, ఉపవాసముచేతను, గుఱ్ఱములు ఒంటెలు మున్నగువాహనములపై నెక్కి సవారిచేయుటవలనను నీటియం దీదుటచేతను, పైకి గంతులిడుటచేతను, కాలువలు మున్నగువాని దాటుటచేతను, ఉష్ణకాలమున త్రోవనడుచుటచేతను, స్త్రీసంభోగమువలనను, వాతమూత్రపురీషాదివేగముల నిరోధించుటచేతను, (ఈకారణములచేత) వృద్ధినందిన వాతము, పైజెప్పినరీతిగ మిక్కిలి (స్వకారణములచే) ప్రకోపమునొందినరక్తముచే తాను సంచరించు స్రోతోమార్గమున నడ్డగింపబడి (మరింత ప్రకుపితమై) యారక్తమును పూర్తిగ చెరచును. అయ్యది వాతరక్తమని చెప్పబడును. ఈవ్యాధిని ఖుడవాతమనియు (కీళ్లయందు సంభవించునది), వాతబలాసమనియు, ఆఢ్యవాతమనియు కొందరాచార్యులు చెప్పెదరు. (ఖుడమన సంధి - సంధిస్థలముల జనించుటంజేసి ఖుడవాతము, ఈవ్యాధియందు రక్తముచే నావృతమైన వాతము బలాధికమగుటంజేసి వాతబలాసము, ప్రాయికముగ బలాఢ్యుల కిది సంభవించుటం జేసి ఆఢ్యవాతము నని చెప్పబడును.)

ఇచ్చట లవణరసాదిసేవనమును అభిఘాతఅశుద్ధులును రక్తదుష్టికారణములు, కషాయకటుసేవనాదులు వాతప్రకోపకారణములు. అట్టికారణములను వేరువేరుగ నిర్దేశించుటచేత రక్తంబును వాతంబును స్వతంత్రంబులుగ ప్రకుపితములై రెండునుంగలిసి వాతరక్తమును కల్గించునని తంత్రకారుల యాశయము.

వాతరక్తము శరీరమున వ్యాపించుక్రమము.

మూ. తస్య స్థానం కరౌ పాదౌ అఙ్గుళ్యః సర్వసన్ధయః,
కృత్వాదౌ హస్తపాదే తు మూలం దేహే విధావతి. 12
సౌక్ష్మ్యాత్ సర్వసరత్వాచ్చ పవనస్యాఽసృజస్తథా,
తద్ద్రవత్వాత్సరత్వాచ్చ దేహం గచ్ఛన్ సిరాయనైః. 13
పర్వస్వభిహతం క్షుబ్ధం వక్రత్వాదవతిష్ఠతే,

స్థితం పిత్తాదిసంసృష్టం తాస్తాః సృజతి వేదనాః. 14
కరోతి దుఃఖం తేష్వేవ తస్మాత్ప్రాయేణ సన్ధిషు,
భవన్తి వేదనాః తాస్తాః అత్యర్థం దుస్సహా నృణామ్. 15

వ్యా. పైజెప్పబడిన వాతరక్తమునకు హస్తములును, పాదములును, వ్రేళ్లును, శరీరమునందలి సంధులు (కీళ్లును)ను స్థానములు. అందు హస్తపాదములను తొలుత ముఖ్యస్థానముగ జేసికొని వ్యాపించి వాతరక్తములు రెండును శరీరమునందలి సూక్ష్మమార్గముల సంచరించుస్వభావమును అన్నిస్థలములయందు వ్యాపించుస్వభావంబును కల్గియుండుటంజేసి శరీరమునందెల్ల పలువెరంగుల వ్యాపించును. మరియు నయ్యాది ద్రవరూపంబును సరంబును (ప్రసరించుస్వభావము కలది) నగుటంజేసి శరీరమునందలి సిరలరూపములైన మార్గములనుండి శరీరమునందెల్ల సంచరించుచు గణుపులు వక్రములగుటవలన నచ్చుట వానినిరోధముచే సరళముగ వెడలక యభిఘాతమునొంది యచ్చుటనే (గణుపులయందు) నిలబడును. పిదప నచ్చోట కారణాంతరములచే చేరియుండు పిత్తముతోనైనను కఫముతోనైనను సంబంధముకల్గి ఆయాదోషమునకు సంబంధించిన నొప్పి పోటు మంట మున్నగు నానాబాధలను గణుపులయందు గల్గించును. దానంజేసి సంధిబంధములయందెల్ల మిక్కిలి యోరువరానిబాధలు మనుజులకు సంభవించును.

ఇచ్చుట కరపాదములు వాతరక్తమునకు స్థానములని చెప్పుటచేత వ్రేళ్లు కూడ స్థానములని యర్థమగుచున్నను, వ్రేళ్లయందు గణుపులు అధికముగ నుండుటవలన అట్టి వ్రేళ్లు వాతరక్తమునకు విశేషముగ స్థానమగునని తెలియుటకై 'అఙ్గుళ్యః' అని ప్రత్యేకముగ నిర్దేశింపబడినది.

వాతరక్తపూర్వరూపములు.

మూ. స్వేదోఽత్యర్థం నవా కార్ష్ణ్యం స్పర్శాఽజ్ఞత్వం క్షతేఽతిరుక్,
సన్ధిశైథిల్యమాలస్యం సదనం పిడకోద్గమః. 16
జానుజఙ్ఘోరుకట్యంసహస్తపాదాఙ్గసన్ధిషు,
నిస్తోదః స్ఫురణం భేదః గురుత్వం సుప్తిరేవ చ. 17
కణ్డూస్సన్ధిషు రుగ్భూత్వా భూత్వా నశ్యతి చాఽసకృత్,
వైవర్ణ్యం మణ్డలోత్పత్తిః వాతాసృక్పూర్వలక్షణమ్. 18

వ్యా. వాతరక్తము జనించుటకుముందు శరీరముపై విశేషముగ చెమట బట్టును. లేక బొత్తిగ చెమటబట్టకుండును. శరీరమునందెల్ల నల్లనిరంగుకల్గి స్పర్శము తెలియ

కుండును. గోట గిల్లినచో నొప్పి యధికముగ నుండును. శరీరమునందలి సంధిబంధము సడలి పనులయం దుత్సాహము లేకుండును. శరీరము కృశించి సన్నని పొక్కులు లేచును. మోకాళ్లు పిక్కలు తొడలు నడుము భుజశిరస్సులు కాళ్లుచేతులు, అనునీయంగముల యందును, వానిసంధులయందును, సూదుల బొడిచినవిధముగ పోటును, అదరుపాటును కలిగి పగిలి బరువుగనుండి స్పర్శజ్ఞానము లేకుండును. మరియు సంధులయందు దురదయు నొప్పియు మాటిమాటి కప్పుడప్పుడును కలిగి తనంతనే శమించుచుండును. శరీరమున వర్ణము మారి పొడలు కల్గును. ఇవియన్నియు వాతశోణితమునకు ముందుకల్గు పూర్వ రూపములు.

(కుష్ఠపూర్వరూపములు చెప్పునపుడు 'స్పర్శాజ్ఞత్వమతి స్వేదః నవా......కుష్ఠ లక్షణ మగ్రజమ్'' (చి. అ. ౭. శ్లో. ౧౧-౧౨) అనువాక్యము చెప్పబడినవి. ప్రాయిక ముగ నీవాతరక్తమునందును చెప్పబడినవి. అయినను కుష్ఠమునందు పూర్వరూపములన్నియు సంభవించుననియు, ఈవ్యాధియందు కొన్ని మాత్రము కల్గుననియు భేదము నెరుంగునది. మరియు వాగ్భటాచార్యులును "భవిష్యతః కుష్ఠసమం" (అ. హృ. ని. అ. ౧౬) అని యుపక్రమించి కుష్ఠపూర్వరూపము లీవ్యాధియందును కల్గుననియే చెప్పిరి.)

వాతరక్తద్వైవిధ్యము.

మూ. ఉత్తానమథ గమ్భీరం ద్వివిధం తత్ప్రచక్షతే,
త్వఙ్మాంసాశ్రయముత్తానం గమ్భీరం త్వన్తరాశ్రయమ్. 19

వ్యా. వాతరక్తము ఉత్తానమనియు గమ్భీరమనియు రెండువిధములు. అందు చర్మమాంసముల నాశ్రయించి సంభవించునది యుత్తానము. లోపలనుండు మేదస్సు అస్థి మజ్జశుక్రములను శరీరములోపలిభాగమున (లోతున) నుండు ధాతువుల నాశ్రయించి సంభవించునది గంభీరము.

ఉత్తానవాతరక్తలక్షణము.

మూ. కణ్డూదాహరుగాయాస(మ)తోదస్ఫురణకుఞ్చనైః,
అన్వితా శ్యావరక్తా త్వక్ బాహ్యే తామ్రా తథేష్యతే. 20

వ్యా. శరీరమునందు రక్తమాంసముల నాశ్రయించి జనించిన(యుత్తాన)వాత రక్తమున చర్మమునందు దురదయు మంటయు కల్గి ముడుచుకొనియుండును. సూదుల గ్రుచ్చినట్లు పోటునుకల్గి యదరుచుండును. సంకుచితమగును. ఈలక్షణములతో కూడిన చర్మము శ్యామరక్తవర్ణంబును, తామ్రవర్ణంబునై యుండును.

గమ్భీరవాతరక్తలక్షణము.

మూ. గమ్భీరేశ్వయథుః స్తబ్ధః కఠినోఽన్తర్భృశార్తిమాన్,
శ్యావస్తామ్రోఽథవా దాహతోదస్ఫురణపాకవాన్. 21
రుగ్విదాహాన్వితోఽభీక్ష్ణం వాయుః సన్ధ్యస్థిమజ్జసు,
ఛిన్దన్నివ చరత్యన్తః వక్రీకుర్వంశ్చ వేగవాన్. 22
కరోతి ఖఞ్జం పఙ్గుం వా శరీరే సర్వతశ్చరన్,

వ్యా. (మేదస్సు మున్నగు శరీరాంతర్ధాతువుల నాశ్రయించి జనించుటచే) గంభీర వాతరక్తమున స్తంభించినదియు, కఠినంబును, లోభాగమున మిక్కిలి బాధకల్గినదియు, శ్యామవర్ణంబైనను తామ్రవర్ణంబైనను కల్గునదియు, మంటయు పోటును అదరుపాటును కల్గి, పక్వమై మిక్కిలినొప్పియుమంటయు కల్గినదియు నగువాపు కల్గును. ప్రకుపితమైన వాతము కీళ్లయందును అస్థులయందును మజ్జయందును విశేషముగ సంచరించుచు ఛేదించు విధముగ బాధకల్గించి శరీరమునందు లోభాగముననే సంచరించి మిక్కిలి వేగముతో గూడి అవయవములను వక్రములుగ జేయుచు, ఖంజ-పంగువాతములను కల్గించును. ఈవ్యాధులు వాతము శరీరమునందంతట సంచరించునప్పుడు కల్గును.

ఇచ్చట వాతము నడుమున జేరి యొకకాలియందు మాత్రము చేరి యాతొడ యందలి కండరములను లాగిపట్టి నడువ వలనుపడక ముడుచుకొనునట్లుచేసిన నయ్యది ఖంజవాతమనియు, రెండుతొడలయందు జేరి రెండిటికండరముల నేకకాలమున లాగిపట్టి నడువ వీలులేక జేసిన నయ్యది పంగువాతమనియు నెరుంగునది. ఈలక్షణముల వాగ్భటు లిట్లు చెప్పెను:—"వాయుః కట్యాం స్థితః సక్థ్నః కణ్డరామాక్షిపేద్యదా, తదా ఖఞ్జో భవేజ్జన్తుః, పఙ్గుః సక్థ్నోః ద్వయోరపి." (అ. హృ. ని. అ. ౧౫. శ్లో. ౪౫)

ఉభయాశ్రయవాతరక్తలక్షణము.

మూ. సర్వైర్లిఙ్గైశ్చ విజ్ఞేయం వాతాసృగుభయాశ్రయమ్. 23

వ్యా. పైని యుత్తానగంభీరములకు వేరువేరుగ జెప్పబడిన లక్షణములన్నియు మిశ్రముగ గనుబడినయెడ, చర్మమాంసములను మేదస్సు మున్నగుధాతువులను కూడ నాశ్రయించిన వాతశోణితమని యెరుంగునది.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—అష్టోదరీయాధ్యాయమున "ద్వివిధం వాతరక్తమితి.—గమ్భీర ముత్తానంచ." (సూ. అ. ౧౯. సూ. ౭౮) అనువాక్యముచే వాతరక్తము రెండువిధములనియే నిర్దేశింపబడినది. అయినను ఆరెండులక్షణముల మిశ్రముచే

నుభయాశ్రయమగునుగాన విశేషలక్షణాంతరము లేదని యుద్దేశించి వేరుగ జెప్పబడ లేదు.

మరియు సుశ్రుతాచార్యులు వాతరక్తమునుద్దేశించి యిట్లుచెప్పెను:—"ద్వివిధం వాతశోణిత ముత్తాన మవగాఢం చేతి ఏకే భాషన్తే; తత్తు న సమ్యక్, కస్మాత్? కుష్ఠ వదుత్తానం భూత్వా, కాలాన్తరేణాఽవగాఢీ భవతి" (సు. చి. అ. ౫) వాతరక్తము కుష్ఠమునుబోలె తొలుత చర్మమాంసములయందు పొడసూపి యుపేక్షించుటచే కాల క్రమముగ మేదస్సు అస్థిమున్నగుశరీరమునందు లోభాగముననుండు ధాతువులలో నానాట వ్యాపించును; కావున కొందరు ఉత్తానగంభీరభేదములచే వాతరక్తము రెండు విధములని చెప్పునది యసంగతమని సుశ్రుతవాక్యము నర్థము. ఈపద్ధతినే యనుసరించి వాగ్భటాచార్యులును ఇట్లు చెప్పిరి:—"త్వఙ్మాంసాశ్రయముత్తానం తత్పూర్వం జాయతే, తతః. కాలాన్తరేణ గమ్భీరం సర్వాన్ ధాతూనభిద్రవత్" (అ. హృ, ని. అ. ౧౬. శ్లో. ౮) ఈవాక్యముచే గూడ వాతరక్తము తొలుత చర్మమాంసముల జనించి, చికిత్సజేయక యుపేక్షించినచో కాలాంతరమునకు మేదస్సు మున్నగుధాతువుల నాశ్రయించి గంభీరమగుననియే తేటబడుచున్నది. సుశ్రుతమతమున వాతరక్తము ఏకరూపమే యని నిర్ణయించుచు ద్వివిధమని చెప్పుట యుక్తముకాదని సహేతుకముగ నిరసించిరి.

ఆర్ష మతములలో పరస్పరవిరోధముండుట యసంభవముకావున నిట్లు సమాధానము చెప్పనగును:—వాతరక్తము తొలుత త్వఙ్మాంసముల జనించి కాలాంతరమున సర్వధాత్వాశ్రితమై గంభీరమగును కావున త్వఙ్మాంసములయందే జనించి యంతట నచ్చటనే నిల్కడగనుండు, ఉత్తానవాతరక్తము వేరుగ నొకటిలేదు, అని సుశ్రుతాభిప్రాయము. చరకాచార్యులు త్వఙ్మాంసముల జనించునది యుత్తానమనియు, ధాతువుల నన్నిటి నాశ్రయించినది గంభీరమనియు చెప్పిరికాని త్వఙ్మాంసములలోజనించి నిల్కడగ నచ్చటనే యుండు వాతరక్త ముత్తానమని చెప్పియుండలేదు. కావున చరక-అగ్నివేశులకు మతభేదములు విరుద్ధముగ లేవని యెరుంగునది.

వాతాధికాదివాతరక్తవివరణము.

మూ. తత్ర వాతాధికే వా స్యాత్ రక్తే పిత్తే కఫేఽపి వా,
సంసృష్టేషు సమస్తేషు యచ్చ తచ్ఛృణు లక్షణమ్. 24

వ్యా. పైజెప్పబడిన రెండువిధములైన వాతరక్తములలో వాతంబైనను, రక్తంబైనను, పిత్తంబైనను, కఫంబైనను సంసృష్టమై యధికముగ నున్నను, లేక, వాత-రక్త-

పి త్త-కఫములు నాల్గును సమానములుగ బలాధికములై కలిసియున్నను కల్గులక్షణముల వేరు వేరుగ నీక్రింద జెప్పబడును.

వాతాధికవాతరక్తలక్షణము.

మూ. విశేషతస్సిరాయామశూలస్ఫురణతోదనం,
శోథస్య కార్ష్ణ్యం రౌక్ష్యం చ శ్యావతా వృద్ధిహానయః　　25
ధమన్యఙ్గుళిసన్ధీనాం సఙ్కోచోఽఙ్గగ్రహోఽతిరుక్,
కుఞ్చనస్తమ్భనే శీతప్రద్వేషశ్చానిలేఽధికే.　　26

వ్యా. వాతరక్తమున సంసృష్టమైనవాత మధికముగ నున్నపుడు శరీరమునందలి సిరలు విస్తరించును. అచ్చటచ్చట శూలనొప్పియు కల్గును. అదరును. సూదులగ్రుచ్చిన విధముగ పోటు కల్గును. వాపునల్లనై రూక్షమై శ్యామవర్ణంబైనను కల్గి వృద్ధినొందుచు తనంతనే శమించుచు నుండును. ధమనులును వ్రేళ్లయందలికీళ్లును ముడుచుకొనును. అవయవములు లాగిపట్టి నొప్పియుకల్గును. అవయవములు ముడుచుకొని స్తంభించి (కదలక) యుండును. చల్లనిపదార్థములయందు స్పర్శమునందును ద్వేషము కల్గును. ఈలక్షణములబట్టి వాతాధికవాతరక్తమని యెరుంగునది.

రక్తాధికవాతరక్తలక్షణము.

మూ. శ్వయథుః భృశరుక్ తోదః (రక్తే శోథోఽతిరుక్ తోదః)
తామ్రశ్చిమిచిమాయతే,
స్నిగ్ధరూక్షైశ్శమం నైవ కణ్డూక్లేదాన్వితోఽసృజి (భృశమ్.) 27

వ్యా. రక్తం బధికముగ కల వాతరక్తమున మిక్కిలి బాధతో కూడినదియు తామ్రవర్ణంబు నైనవాపు కల్గును. చిమచిమలాడుచుండును. స్నిగ్ధంబులును రూక్షంబులును నగునౌషధాదులచే శమింపక వృద్ధినందును. శరీరమునజిలపుట్టి గోకినపుడు ద్రవము స్రవించును.

పిత్తాధికవాతరక్తలక్షణము.

మూ. విదాహో వేదనా మూర్ఛా స్వేదస్తృష్ణా మదో భ్రమః,
రాగః పాకశ్చ భేదశ్చ శోషశ్చోక్తాని పైత్తికే.　　28

వ్యా. పిత్తం బధికముగ కల వాతరక్తమునందు మిగుల తీవ్రమైనమంట పుట్టును. నొప్పి యధికమగును. మూర్ఛ గ్రమ్మును. చెమట యధికమగును. దప్పి యధికమగును. తిక్కయెత్తిన ట్లుండును. చక్రముపై నున్నవానివలె నొడలు తిరుగున ట్లుండును. వాపు ఎఱ్ఱనై పుండుకల్గి పగులదీయునట్లు బాధకల్గి యుండును.

కఫాధికవాతరక్తలక్షణము.

మూ. స్తైమిత్యం గౌరవం స్నేహః సుప్తిర్మన్దా చ రుక్ కఫే,

వ్యా. వాతరక్తమున కఫం బధికముగ నున్నపుడు తడిగుడ్డగప్పినవిధముగ శరీర బరువై చమురుపూసినవిధముగ జిడ్డుకల్గి స్పర్శజ్ఞానము దెలియకుండును. నొప్పి మం ముగ నుండును.

ద్వంద్వజ-సన్నిపాతజ వాతరక్తలక్షణములు.

మూ. హేతులక్షణసంసర్గాత్ విద్యాత్ ద్వన్ద్వత్రిదోషజమ్. 2

వ్యా. పైని వాతాదిసంసృష్టవాతరక్తములకు వేరువేరుగ జెప్పబడిన కారణము లోను, లక్షణములలోపలను రెండేసికారణముల సంసర్గముచేగల్గి రెండేసిదోషలక్షణము కలిసి యున్నయెడ, అట్టి రెండేసిదోషముల సంసర్గముచే కల్గిన వాతరక్తములని ద్వంద్వ ముల నెరుంగునది. మరియు వాత-రక్త-పిత్త-కఫములు నాల్గును కలిసి, జనించిన వాతర మును, అన్నికారణములయొక్కయు అన్నింటిలక్షణములయొక్కయు సంసర్గమును యెరుంగునది.

ఇచ్చట వాతరక్తము వాత-రక్త-పిత్త-కఫములచే వేరువేరుగను, రెండేసిదోషమ సంసర్గముచేతను, అన్నింటిసంసర్గముచేతను కల్గునని యెరుంగునది. మరియు పైజెప్ప లక్షణములు ఉత్తానగంభీరభేదములచే రెండుతెరంగులైన వాతరక్తములకు దోషాధి మును సామాన్యముగ జెప్పబడినది.

వాతరక్త సాధ్యాఽసాధ్యవిభాగము.

మూ. ఏకదోషానుగం సాధ్యం నవం యాప్యం ద్విదోషజం,
త్రిదోషజమసాధ్యం స్యాత్ యస్య చ స్యురుపద్రవాః.

వ్యా. ఒక్కదోషము మాత్రము అనుసరించి సంభవించిన వాతరక్తము నూ ముగనున్నచో సాధ్యమగును. రెండుదోషములసంసర్గమున కల్గినది యాప్యము. మూ దోషములచే కల్గినది యసాధ్యము. మరియు నీక్రిందచెప్పబడు నుపద్రవములతో గూ నది యేకదోషజమైనను అసాధ్యము.

వాతరక్తోపద్రవములు, ఉపద్రవములబట్టి సాధ్యాసాధ్యవిభాగము.

మూ. అస్వప్నాఽరోచకశ్వాసమాంసకోథశిరోగ్రహాః,
మూర్ఛాయమదరుక్తృష్ణాజ్వరమోహప్రలేపకాః.

హిక్కా పాఙ్గుల్య వీసర్ప పాకతోద భ్రమక్లమాః,
అఙ్గులీవక్రతాస్ఫోటదాహమర్మగ్రహార్బుదాః. 32
ఏతైరుపద్రవైర్వర్జ్యం మోహేనైకేన వాపి యత్,

వ్యా. నిదురబట్టకుండుట, అరోచకము, శ్వాసము, మాంసముకుళ్లుట, తలలాగిపట్టి బాధకల్గుట, మూర్ఛగ్రమ్ముట, మదము (తిక్కయెత్తినట్లుండుట) తీవ్రమైననొప్పి, దప్పి యధికమగుట, జ్వరము, మైకము, వణకు, ఎక్కిళ్లు, అవయవములు లాగికొని కుంటి యగుట, విసర్పము, ఈవ్యాధివ్యాపించినచోట పుండగుట, పోటు, ఒడలుతిరుగుట, బడలిక, వ్రేళ్లు వంకరగనగుట, లేక పగులుట, మంట, మర్మస్థలములయందు పట్టినట్లు బాధ కల్గుట, అర్బుదంబులగు వ్రణములు, ఇవియన్నియు వాతరక్తమున కుపద్రవములు. ఈయుపద్రవములు కల్గియున్నను, మోహము ఒక్కటిమాత్రము కల్గియున్నను సాధ్యముగ జెప్పబడిన వాతరక్తంబును అసాధ్యమగును; కావున చికిత్సజేయక విడువందగును.

మూ. సంప్రస్రావి వివర్ణం చ స్తబ్ధమర్బుదకృచ్చ యత్. 33
వర్జయేచ్చైవ సఙ్కోచకరమిన్ద్రియతాపనం,
అకృత్స్నోపద్రవం యాప్యం సాధ్యం స్యాన్నిరుపద్రవమ్. 34

వ్యా. వాతరక్తము కల్గినచోట పగిలి ద్రవము స్రవించుచున్నను,శరీరవర్ణమునకు విపరీతమైనవర్ణము కల్గియున్నను, స్తంభించియున్నను, అర్బుదమును కల్గించిన వాతరక్తంబును, అవయవముల ముడుచుకొనిన వాతరక్తంబును,చక్షురాదీంద్రియములకు తాపమును కల్గించు వాతరక్తంబును అసాధ్యము. పైజెప్పినయుపద్రవములలో కొన్నిమాత్రము కల్గినవాతరక్తము యాప్యము. ఉపద్రవములు లేకుండునది సాధ్యమగును.

(ఇచ్చట త్రిదోషములకు జెప్పినలక్షణములన్నియు పూర్తిగాక కొన్నిమాత్రము కల్గి నూతనముగజనించిన త్రిదోషజవాతరక్తము సాధ్యమనియుద్దేశించి "ఖజేన మథితా పేయా వాతరక్తే త్రిదోషజే" అని చికిత్సను తంత్రకారులు విధించిరని యెరుంగునది.)

ప్రాణహానికరమైన వాతరక్తస్వరూపము.

మూ. రక్తమార్గం నిహన్త్యాశు శాఖాసన్ధిషు మారుతః,
నివిశ్యాన్యోన్యమావార్య(మాబాధ్య) వేదనాభిర్హరేదసూన్.

వ్యా. వాతరక్తమునందు వాతము ప్రకుపితమై హస్తపాదాదిశాఖలసంధుల యందుచేరి శరీరమున వ్యాపించు రక్తముయొక్క సంచారమార్గమును నిరోధించును. మార్గనిరోధముచే మరింత ప్రకుపితమైనరక్తము వాతసంచారమార్గమును నిరోధించును.

ఇత్తెరంగున నొకటితోనొకటి యావరింపబడిన వాతరక్తము వానికిసంబంధించినబాధల కల్గించి ప్రాణముల హరించును.

వాతరక్తమున రక్తమోక్షణవిధి.

మూ. తత్ర ముఞ్చేదసృక్ శృఙ్గజలౌకసూచ్యలాబుభిః,
ప్రచ్ఛనైర్వా సిరాభిర్వా యథాదోషం యథాబలమ్. 36

వ్యా. పైజెప్పినపరిస్థితియందుండు వాతరక్తమున కొమ్ములచేనైనను, జలగల ప్రయోగించియైనను, సూదులచేనైనను,సొరకాయబుఱ్ఱలచేనైనను,కాటువేసి శలాకలచేనైనను, సిరావ్యధనముచేనైనను దుష్టరక్తమును వెడలించవలెను. అందును ఆయాదోషమును బలమును చక్కగగమనించి తత్తదనుసారముగ రక్తమును వెడలించవలెను.

వాతరక్తమున రుగ్దాహాదులయందు రక్తమోక్షణవిధి.

మూ. రుగ్దాహశూలతోదార్తాత్ (రుగ్దాహతోదరాగార్తాత్) అసృక్
స్రావ్యం జలౌకసా,
శృఙ్గైస్తుమ్బైర్హరేత్ సుప్తికణ్డూచిమిచిమాయనాత్. 37
దేశాద్దేశం వ్రజత్ స్రావ్యం సిరాభిః ప్రచ్ఛనేనవా,

వ్యా. వాతరక్తరోగమున నొప్పి, మంట, పోటు, సూదులతో గ్రుచ్చినవిధముగ బాధ, ఈబాధలు కలిగినస్థలమునుండి జలగల గరిపించి ఈదుష్టరక్తమును స్రవింపచేయవలయును. వాతరక్తము వ్యాపించినస్థలమున స్పర్శము తెలియక మొద్దుబారియున్నపుడు దురదకల్గియున్నను, చిమచిమయను బాధకల్గియున్నను, ఈస్థలమునుండి కొమ్ములచేనైనను; సొరకాయబుఱ్ఱలచేనైనను రక్తమును స్రవింపచేయవలయును. వాతరక్తము ఒకచోటనైన నిల్కడలేక ఒకచోటినుండి మరియొకచోటికి సంచరించుచున్నయెడ సిరలనుండియైనను, శలాకలచేనైనను, దుష్టరక్తమును స్రవింపచేయవలయును. (ఇత్తెరంగున రక్తమోక్షణమును చేసినయెడ వాతమును నిరోధించినరక్తము వెడలుటంజేసి వాతము ప్రకోపముడిగి వ్యాధిశమించునని యెరుంగునది.

రక్తస్రావాధిక్యమున కల్గునుపద్రవములు.

మూ. అంగగ్లానౌ న తు స్రావ్యం రూక్షే వాతోత్తరే చ యత్. 38
గమ్భీరం శ్వయథుం స్తంభం కమ్పం స్నాయుసిరామయాన్,
గ్లానిం చాపి ససంకోచాం కుర్యాద్వాయురసృక్ క్షయాత్. 39

ఖాఞ్జ్యాదీన్ వాతరోగాంశ్చ మృత్యుంచాత్యపసేచనాత్,
కుర్యాత్తస్మాత్ప్రమాణేన స్నిగ్ధాద్రక్తం వినిర్హరేత్.　　40

వ్యా. శరీరము బడలియున్నపుడు రక్తమును స్రవింపచేయ దగదు. వాత మధికమై రక్తము మిగుల రూక్షగుణము కల్గియున్నపుడు అట్టిరక్తము కూడ స్రవింప దగదు. మరియు రక్తమును అధికముగ స్రవింపచేసినయెడ శరీరమునందు లోభాగమున వాపును కల్గించును. అవయవములను స్తంభింపజేయును. కంపము గలుగును. స్నాయువునకును సిరలకును సంబంధించినవ్యాధులు సంభవించును. అవయవములు ముడుచుకొని శుష్కించును. ఖంజత్వము మున్నగువాతరోగముల కల్గించును. ఒకసమయమున మరణమునుకూడ కల్గించును. కావున శరీరము స్నిగ్ధముగనున్న ప్రదేశమునుండి మితముగ రక్తమును వెడలించవలయును.

వాతరక్తసామాన్యచికిత్సాక్రమము.

మూ. విరేచ్యః స్నేహయిత్వాఽఽదౌ స్నేహయుక్తైర్విరేచనైః,
రూక్షైర్వా మృదుభిః శస్తం అసకృత్ వస్తికర్మ చ.　　41
సేకాభ్యఙ్గప్రదేహాన్న స్నేహాః ప్రాయోఽవిదాహినః,
వాతరక్తే ప్రశస్యన్తే,

వ్యా. వాతరక్తరోగికి తొలుత స్నేహములచే స్నిగ్ధకోష్ఠము గలవానినిగ జేసి స్నేహములతోకూడిన విరేచనౌషధములచే విరేచనము చేయించవలయును. (శరీరము మిక్కిలి స్నిగ్ధముగ నున్నపుడు) రూక్షములును, మృదుగుణంబులును నయినయౌషధములచే విరేచనము చేయించనగును. మరియు వస్తికర్మను, సేకమును, అభ్యంగనమును, ప్రలేపములును, ఆహారములను, స్నేహములను నుపయోగింపవలయును. అట్టిసేకాదులను మిక్కిలి విదాహకరములు కాకుండునౌషధాదులను నుపయోగించుట వాతరక్తమున మిగుల ప్రశస్తము. (ఇచ్చట విరేచనవిధియందు కొంచెము స్నిగ్ధముగనున్నప్పుడు స్నేహయుక్తమయిన యౌషధముచేతను మిక్కిలి స్నిగ్ధముగనున్నపుడు మృదురూక్షౌషధముల చేతను, విరేచనము చేయించవలయునని విభాగము నెరుంగునది. మరియు తీక్ష్ణౌషధములచే విరేచనము చేయించునెడ వాతము ప్రకోపించునని భయముచేత మృదువిరేచనము విధింపబడినది.)

వాతరక్తవిశేషచికిత్స.

మూ.　　　　　విశేషం తు నిబోధ మే.　　　　　42

బాహ్యమాలేపనాఽభ్యఙ్గపరిషేకోపనాహనైః,
విరేకాస్థాపనస్నేహపానైః గమ్భీరమాచరేత్. 43

వ్యా. వాతరక్తసామాన్యముగ చికిత్సాక్రమము పైని చెప్పబడినది. విశేషచికిత్స యీక్రింద చెప్పబడును:—ఉత్తానవాతరక్తమున ఆలేపనములు, అభ్యంగనము, పరిషేకము, అవగాహనము ననువానిచే చికిత్స చేయనగును. గంభీరవాతరక్తమునకు విరేచనౌషధములచేతను, ఆస్థాపనవస్తి ప్రయోగముచేతను, స్నేహపానముచేతను చికిత్స చేయనగును.

వాతాధికవాతరక్తచికిత్సాసంగ్రహము.

మూ. సర్పిస్తైలవసామజ్జాపానాభ్యఞ్జనవస్తిభిః,
సుఖోష్ణైరుపనాహైశ్చ వాతోత్తరముపాచరేత్. 44

వ్యా. వాతాధికమైన వాతరక్తమున ఘృతము తైలము వస మజ్జయు ననుస్నేహములను పానమునకు అభ్యంగనమునకును వస్తికర్మకును చేర్చి చికిత్స చేయనగును. మరియు సుఖోష్ణములుగ నుండునుపనాహములను కూడ చేయనగును.

పిత్తాధికవాతరక్తచికిత్స.

మూ. విరేచనైః ఘృతక్షీరపానైః సేకైః సవస్తిభిః,
శీతైర్నిర్వాపణైశ్చాపి రక్తపిత్తోత్తరం జయేత్. 45

వ్యా. రక్తంబైనను పిత్తంబైనను అధికముగనుండు వాతరక్తమున విరేచనౌషధములచేతను, ఘృత-క్షీరపానములచేతను, సేకములచేతను, వస్తిప్రయోగముచేతను, మంటను చల్లార్చు శీతలోపచారములచేతను చికిత్సజేసినయెడ శమించును.

కఫాధికవాతరక్తచికిత్స.

మూ. వమనం మృదు నాత్యర్థం స్నేహసేకౌ విలఙ్ఘనం,
కోష్ణలేపాశ్చ శస్యన్తే వాతరక్తే కఫోత్తరే. 46

వ్యా. కఫాధికవాతరక్తమున మిక్కిలి మృదువుగాకుండు వమనౌషధముచే వమనము చేయించవలెను. స్నేహమును పరిషేకమును లంఘనమును చేయనగును. కొంచెముగ నుష్ణములగునౌషధములచే లేపముల చేయనగును.

కఫవాతాధికవాతరక్తచికిత్సాసంగ్రహము.

మూ. కఫవాతోత్తరే శీతైః ప్రలిప్తే వాతశోణితే,
దాహశోథరుజాకణ్డూవివృద్ధిః స్తమ్భనాద్భవేత్. 47

రక్తపిత్తోత్తరే చోష్ణైః దాహః క్లేదోఽవదారణం,
భవేత్తస్మాద్భిషగ్దోషబలంబుద్ధ్వాఽఽచరేత్క్రియామ్. 48

వ్యా. వాతరక్తమున కఫమైనను వాతంబైనను అధికముగ నున్నపుడు చల్లగనున్న యౌషధముచే పట్టువేసినయెడ బైటవెడలుచుండు ఆవిరిని వెడలనీయక స్తంభింప జేయుటవలన మంటను వాపును నొప్పిని దురదను మిక్కిలి వృద్ధినొందించును; కావున శీతములగు ప్రలేపముల చేయదగదు. (కావుననే వాత-కఫాధిక వాతరక్తములయందు "సుఖోష్ణైరుపనాహయేత్, కోష్ణలేపాశ్చ శస్యన్తే" అని సుఖోష్ణముగనుండు ప్రలేపము విధింపబడినది.)

మరియు రక్తంబైనను పిత్తంబైనను అధికముగనుండు వాతరక్తమున నుష్ణములగు ప్రలేపముల జేసినయెడ మంటయు క్లేదంబును అధికమై పగులును; (కావున శీతములగు ప్రలేపముల చేయవలెను). కావున వైద్యుడు వాతరక్తమునందు దోషములయొక్క బలాబలములను చక్కగ గమనించి తదనుసారముగ చికిత్స చేయనగును. (వాతకఫములయం దుష్ణక్రియను, రక్త-పిత్తాధికములయందు శీతప్రధానచికిత్సను, మిశ్రములయందు మిశ్రచికిత్సను చేయవలెనని భావము.)

వాతరక్తమున వర్జ్యములు.

మూ॥ దివాస్వప్నం ససన్తాపం వ్యాయామం మైథునం తథా,
కటూష్ణం గుర్వభిష్యన్ది లవణామ్లం చ వర్జయేత్. 49

వ్యా. పగటియందు నిదురించుట, ఎండ నిప్పుసెగ మున్నగు వేడిపోకుట, దేహపరిశ్రమముచేయుట, సంభోగముచేయుట, కటురసంబును ఉష్ణవీర్యంబును గురుగుణంబును కలపదార్థములను, అభిష్యందిపదార్థములను, లవణ-అమ్లరసములను సేవించుట, వీని నన్నిటిని వాతరక్తరోగపీడితులు విసర్జించవలెను.

వాతరక్తమునం దాహారోపయోగ్యములు.

మూ. పురాణా యవగోధూమనీవారాః శాలిషష్టికాః,
భోజనార్థం రసార్థం వా విష్కిరప్రతుదాః హితాః. 50
ఆఢక్యశ్చణకాః ముద్గాః మసూరాస్సమకుష్ఠకాః,
యూషార్థం బహుసర్పిష్కాః ప్రశస్తా వాతశోణితే. 51

వ్యా. ప్రాతవియగు యవలును, గోధుమములును, నీవారములును, రాజనములును, అరువదినాళ్లసంబావులును వాతరక్తమునందు భోజనమునకై యుపయోగింపదగును.

మాంసరసమునకై కోడి మున్నగు విష్కిరములయొక్కయు ప్రతుదములను జంతువుల యొక్కయు మాంసముల నుపయోగింపదగును. కందులు, సెనగలు, పెసలు, చిరుసెనగలు, అడవిపెసలు, అను నీపప్పుదినుసుల జేర్చి యూషముల సిద్ధముచేసి, అందు విశేషముగ నేతిని కలిపి యుపయోగించుట వాతరక్తమున చాలయుపయోగము.

వాతరక్తమున హితములగు శాకములు, క్షీరములు.

మూ. సునిషణ్ణకవేత్రాగ్రకాకమాచీశతావరీ,
వాస్తుకోపోదికాశాకం శాకం సౌవర్చలం తథా. 52
ఘృతమాంసరసైర్భృష్టం శాకసాత్మ్యాయ దాపయేత్,
వ్యఞ్జనార్థం తథా గవ్యం మాహిషాజం పయో హితమ్. 53

వ్యా. నీరుచెంచలి, వేత్రాగ్రము (పేముచిగురు), కాచికూర, పిల్లిపీచరకూర, చక్రవర్తికూర, దుంపబచ్చలియాకు, ప్రొద్దుతిరుగుడుచెట్టు ఆకుకూర, ఈశాకములకు ఘృతమును మాంసరసమును చేర్చి పక్వముచేసి శాకములు అలవాటునకల వాతరక్తరోగికి వ్యంజనములకై యుపయోగింపనగును. మరియు ఆవుపాలును బఱ్ఱెపాలును హితకరములుగ నుండును.

(ఇచ్చట వ్యంజనమన—అన్నముతో కలిపి భుజించుటకు దగిన కూరలని యెఱుంగునది.)

మూ. ఇతి సంక్షేపతః ప్రోక్తం వాతరక్తచికిత్సితం,
ఏతదేవ పునస్సర్వం వ్యాసతస్సమ్ప్రవక్ష్యతే. 54

వ్యా. ఇత్తెరంగున వాతరక్తచికిత్సితము సంగ్రహించి క్లుప్తముగ జెప్పబడినది. ఈచికిత్సయే యిాక్రింద విస్తరించి వివరముగ చెప్పబడును.

వాతరక్తహరశ్రావణ్యాదిఘృతము.

మూ. శ్రావణీక్షీరకాకోలీ జీవకర్షభకైస్సమైః,
సిద్ధం సమధుకైస్సర్పిః సక్షీరం వాతరక్తనుత్. 55

వ్యా. బోడతరము, క్షీరకాకోళి, జీవకము, ఋషభకము, అతిమధురము, వీనిని సమభాగములుగ నూర్చి కల్కముచేసి (కల్కమునకు నాలుగింత) ఘృతమును, (ఘృతమునకు నాలుగింతలు) ఆవుపాలనుకలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి యుపయోగించిన వాతరక్తమును హరించును. (ఇచ్చట ద్రవాంతరము లేక క్షీరమును మాత్రము

చెప్పుటవలన "క్షీరపాకవిధౌ యత్ర క్షీరమేకన్తు కథ్యతే, తోయాదినామనిర్దేశే క్షీర మేవ చతుర్గుణం" అను పరిభాష ననుసరించి క్షీరమును ఘృతమునకు నాల్గింత చేర్ప వలెను.

వాతరక్తహరబలాదిఘృతము.

మూ. బలామతిబలాం మేదాం ఆత్మగుప్తాం శతావరీం,
కాకోలీం క్షీరకాకోలీం రాస్నామృద్ధిం చ పేషయేత్. 56
ఘృతం చతుర్గుణక్షీరం తైస్సిద్ధం వాతరక్తనుత్,
హృత్పార్శ్వరోగవీసర్పకామలాజ్వరనాశనమ్ 57

వ్యా. చిట్టాముట్టి, పేరాముట్టి, మేద, దూలగొండి, పిల్లిపీచరగడ్డ, కాకోలి, క్షీరకాకోలి, సన్నరాష్ట్రము, బుద్ధి, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి నూరి కల్కము చేసి, కల్కమునకు నాల్గింతలుఘృతమును, ఘృతమునకు నాల్గింతలు ఆవుపాలనుకలిపి ఘృత పాకవిధిగ పక్వము చేయబడినఘృతము వాతరక్తమును హరించును. మరియు హృద్రోగ మును ప్రక్కనొప్పులను, విసర్పమును, కామలారోగమును, జ్వరమునుకూడ హరించును.

వాతరక్తహరపారూషకఘృతము.

మూ. త్రాయన్తికా తామలకీ ద్వికాకోలీ శతావరీ,
కశేరుకాకషాయేణ కల్కైరేభిః పచేద్ఘృతమ్. 58
దత్వా పరూషకద్రాక్షా కాశ్మర్యేక్షురసాన్ సమాన్,
పృథగ్విదార్యాః స్వరసం తథా క్షీరం చతుర్గుణమ్. 59
ఏతత్ప్రయోగికం సర్పిః పారూషకమితి స్మృతం,
వాతరక్తే క్షతే క్షీణే వీసర్పే పైత్తికే జ్వరే. 60
(ఇతి పారూషకం ఘృతమ్.)

వ్యా. కానుక, నేలయుసిరిక, కాకోళి, క్షీరకాకోళి, పిల్లిపీచరగడ్డ, వీనిని సమ భాగములుగ గూర్చి కల్కము చేసి ఈకల్కమును నాల్గింతల ఘృతమున కలిపి, అందు నమ్మదుంపకషాయమును, చిట్టీతపండ్లరసమును, ద్రాక్షపండ్లరసమును, గుమ్మడిరసమును, చెరకురసమును, నేలగుమ్మడిరసమును, ఒక్కొకటి ఘృతమునకు సమానభాగములుగను, ఘృతమునకు నాల్గింతలు ఆవుపాలను కలిపి, (అన్నిటి నొకటిగ గూర్చి) ఘృతపాకవిధి ప్రకారము పక్వము చేసిన నయ్యది పారూషకఘృత మనబడును. దీనిని వాతరక్తము

నందును, ఉరఃక్షతమునందును, ధాతుక్షీణమునందును, విసర్పమునందును, పిత్తజ్వరము నందును నియతముగ ప్రతిదినంబు నుపయోగింపందగును.

ఇచ్చట కానుగు నున్నగుద్రవ్యములను సమభాగములుగ గూర్చి కల్కముచేసి, కల్కమునకు నాల్గింతలఘృతమును, నమ్మదుంపకషాయమును చిట్టీతమున్నగువాని నాల్గురసములను, పాలగుమ్మడిరసమును, ఒక్కొకదానిని వేరువేరు ఘృతమునకు సమములుగను, ఘృతమునకు నాల్గింతలు ఆవుపాలను, వీనినన్నిటి నొకటిగ జేర్చి ఘృతపాకవిధిప్రకారము పక్వము చేయనగును.

ఈఘృతయోగము జతూకర్ణతంత్రమున నిట్లున్నది:—"తుల్యైరసైః పరూషకకాశ్మర్యకకశేరుకావిదారీ ద్రాక్షేక్షూణాం, చతుష్కే పయసి, ద్వికాకోలీతామలకీశతావర్యః పిష్ట్వా వ్యపచేద్ఘృతమ్; ప్రాయేణ తద్వాతాసృ వీసర్పజ్వరజిత్ సర్పిః పరూషకం నామ" ఈయోగమున కానుగును మాత్రము చెప్పియుండలేదు.

పంచమూలాది (జీవనీయ)ఘృతము.

మూ. ద్వే పఞ్చమూలే వర్షాభూమేరణ్డం సపునర్నవం,
ముద్గపర్ణీం మహామేదాం మాషపర్ణీం శతావరీమ్. 61
శఙ్ఖపుష్పీమవాక్పుష్పీం రాస్నామతిబలాం బలాం,
పృథక్ ద్విపలికాం కృత్వా జలద్రోణే విపాచయేత్. 62
పాదశేషే సమాః క్షీరధాత్రీక్షుఛాగలాః రసాః,
ఘృతాఢకేన సంయోజ్య శనైర్మృద్వగ్నినా పచేత్. 63
కల్కేనావాప్య మేదే ద్వే కాశ్మర్యఫలముత్పలం,
త్వక్క్షీరీం పిప్పలీం ద్రాక్షాం పద్మబీజం పునర్నవామ్. 64
నాగరం క్షీరకాకోలీం పద్మకం బృహతీద్వయం,
వీరాం శృఙ్గాటకం భవ్యమురుమాణం నికోచకమ్. 65
ఖర్జూరాక్షోటవాతామముఞ్జాతాఽభిషుకాంస్తథా,
ఏతైః ఘృతాఢకే సిద్ధే క్షౌద్రం శీతే ప్రదాపయేత్. 66
సమ్యక్సిద్ధం చ విజ్ఞాయ సుగుప్తం సన్నిధాపయేత్,
కృతరక్షావిధిం చోక్షే ప్రాశయేదక్షసమ్మితమ్. 67
పాణ్డురోగం జ్వరం హిక్కాం స్వరభేదం భగన్దరం,
పార్శ్వశూలం క్షయం కాసం ప్లీహానం వాతశోణితమ్. 68

క్షయశోషమపస్మారం అశ్మరీం శర్కరాం తథా,
సర్వాఙ్గైకాఙ్గరోగాంశ్చ మూత్రసఙ్గం చ నాశయేత్. 69
బలవర్ణకరం ధన్యం వలీపలితనాశనం,
జీవనీయమిదం సర్పిః వృష్యం వన్ధ్యాసుతప్రదమ్. 70

వ్యా. రెండువిధములైన పంచమూలములు (మారేడు, దుండిగము, మున్నగు మహాపంచమూలములును; ముయ్యాకుపొన్న మొదలగు హ్రస్వపంచమూలములును చేరి ద్విపంచమూలములు), తెల్లగలిజేరు, ఆముదపువేళ్లు, ఎఱ్ఱగలిజేరు, అడవిపెసర, మహామేద, అడవిమినుము, పిల్లిపీచర, శంఖపుష్పి, అడవిసదాప, సన్నరాష్ట్రము, పేరాముట్టి చిట్టాముట్టి, వీనిని ప్రత్యేకము రెండేసిపలములవంతున గూర్చి (చిదుగకొట్టి) ద్రోణమాత్రజలమున జేర్చి నాల్గవపాలు (ఆఢకపరిమితము) మిగుల కషాయము కాచి (వడగట్టి) యందు ఆఢకపరిమితమైన ఆవునేతిని; ఆవుపాలు, ఉసిరికపండ్లరసము, చెరకురసము, మేకపోతుమాంసరసము, ఈద్రవములను ప్రత్యేకము ఘృతమునకు సమానభాగములుగను కలిపి; మేద, మహామేద, పెద్దగుమ్మడిపండ్లు, నల్లకలువలు, వెదురుప్పు, పిప్పళ్లు, ద్రాక్షపండు, తామరవిత్తులు, గలిజేరు, శుంఠి, క్షీరకాకోలి, పద్మకాష్ఠము, వాకుడు, ములక, వృద్ధి, పరికెదుంప, గజపిప్పి, ఉరుమాణము అనుఫలవిశేషము, ఊడుగవేళ్లు,(లేక పండ్లు), ఖర్జూరపుపండ్లు, అక్రోడుపప్పు, బాదమువిత్తులు, ముంజాతము, అభిషుకము, అనునీద్రవ్యములన్నియు సమభాగములుగ జేరి ఘృతమునకు నాల్గవపాలుగ నుండునట్లు భాగముల గల్పించి నూరి కల్కము చేసి కలిపి, మందాగ్నిచే ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి, చల్లారినపిదప తేనెను కలిపి చక్కగ కలియబెట్టి సిద్ధమైన యాఘృతమును గాలిమున్నగు వానిచే నభిఘాతము కల్గకుండునట్లు చాల భద్రముగ నుంచునది. శుభలగ్నమున విధ్యుక్తప్రకారము రక్షావిధానము చేసి పూటకు కర్షప్రమాణమువంతున అగ్నిబలాద్యనుసారముగ సేవింపనగును.

పైజెప్పిన విధిప్రకారము ఈఘృతము సేవించుటవలన పాండురోగము, జ్వరము, ఎక్కిళ్లు, కంఠస్వరభేదము, భగందరము, ప్రక్కనొప్పి, క్షయము, కాసము, ప్లీహావృద్ధి, వాతరక్తము, క్షయముచే కల్గినశోఫ, అపస్మారము, అశ్మరి, శర్కరామేహము, సర్వాంగవాతములు, ఏకాంగవాతములు, మూత్రబంధము, అనునీరోగములనెల్ల హరించును. శరీరబలమును వర్ణమును కల్గించును. ముసలితనముచే కల్గిన వలీపలితముల నివర్తిచేసి సుఖమును కల్గించును. శుక్రమును వృద్ధినందించి సంభోగశక్తిని పూర్తిగ కల్గించి బలకర

ముగనుండును. పంతతికల్గని స్త్రీకి పుత్రసంతతిని కల్గించును. ఇయ్యది శ్రేష్ఠమైన ఘృతము. గురువగు నాత్రేయులచే నగ్నివేశున కుపదేశింపబడిన జీవనీయఘృతము.

(ఈఘృతయోగమున కల్కపరిమాణము చెప్పలేదు కావున మేదాదిద్రవ్యము లన్నియు సమములుగ చేరి ఘృతమునకు నాల్గవవంతు (ప్రస్థపరిమితము) అగునట్లు కూర్చి కల్కము చేసి చేర్పనగును.)

వాతరక్తహరద్రాక్షాఘృతము.

మూ. ద్రాక్షామధు(ధూ)కతోయాభ్యాం సిద్ధం వా ససితోపలం,
పిబేద్ఘృతం తథా క్షీరం గుడూచీస్వరసే శృతమ్. 71

వ్యా. ద్రాక్షపండ్లను అతిమధురమును చేర్చి కషాయము కాచి యాకషాయమును చేర్చి పక్వము చేయబడినఘృతమున తెల్లచక్కెర కలిపి త్రాగినను, దురదగొండి స్వరసమును కలిపి పక్వముచేయబడిన క్షీరమును త్రాగినను వాతరక్తము శమించును.

జీవకాదిసిద్ధస్నేహము.

మూ. జీవకర్షభకౌ మేదామృశ్యప్రోక్తాం శతావరీం,
మధుకం మధుపర్ణీం చ కాకోలీద్వయమేవ చ. 72
ముద్గమాషాఖ్యపర్ణిన్యౌ దశమూలం పునర్నవాం,
బలాఽమృతావిదారీశ్చ సాఽశ్వగన్ధాఽశ్మభేదకాః. 73
ఏషాం కషాయకల్కాభ్యాం సర్పిస్తైలం చ సాధయేత్,
లాభతశ్చ వసామజ్జాధాన్వప్రాతుదవైష్కిరమ్. 74
చతుర్గుణేన పయసా తత్సిద్ధం వాతశోణితం,
సర్వదేహాశ్రితం హన్తి వ్యాధీన్ ఘోరాంశ్చ వాతజాన్. 75

వ్యా. జీవకము, ఋషభకము, మేద, పేరాముట్టి, పిల్లిపీచర, అతిమధురము, మధుపర్ణి (పుల్లవెలగ), కాకోలి, క్షీరకాకోలి, అడవిపెసర, అడవిమినుము, దశమూలములు, గలిజేరు, చిట్టాముట్టి, తిప్పతీగె, నేలగుమ్మడి, పెన్నేరుగడ్డ, పాషాణభేది, వీని చేర్చి కాచబడినకషాయమును; వీనికల్కమును చేర్చి, ఘృతమును తైలమును కలిపి, అందు వసను (మాంసస్నేహమును), మజ్జను, జాంగలజంతువులయొక్కయు ప్రతుదము యొక్కయు, విష్కిరములయొక్కయు మాంసమును, వీనిలో దొరికినంతమట్టుకును చేర్చి స్నేహమునకు నాల్గింతలు ఆవుపాలనుకలిపి స్నేహపాకవిధిప్రకారము స్నేహమును సిద్ధము

చేసి యుపయోగించిన దేహమునందెల్ల వ్యాపించిన వాతరక్తంబును, వాతముచే కల్గిన క్రూరవ్యాధులును శమించును.

కల్పనము:—ఘృతమును తైలమును సమభాగములుగ జేర్చి,అందుజీవకము మొదలు పాషాణభేదివరకు చెప్పబడిన ద్రవ్యములచే సిద్ధమైన కషాయమును స్నేహమునకు నాల్గింతలును, అట్టి క్వాథ్యద్రవ్యముల కల్కము నే స్నేహమునకు నాల్గవపాలును, ఆవుపాలు స్నేహమునకు నాల్గింతలును కలిపి, వసను మజ్జను జాంగలాది జంతుమాంసరసమును యథాలాభముగ జేర్చి స్నేహపాకవిధిప్రకారము పక్వముచేయనగును. ఇది సామాన్యపరిభాషాను సారమైన కల్పనము.

ఇచ్చట వ్యాఖ్యానమున:—"ఋశ్యప్రోక్తా-అతిబలా, మధుపర్ణీ-వికజ్కతః," అని యున్నది. మరియు ప్రతుదములన మాంసము మున్నగు నాహారపదార్థములను ముక్కున బొడిచితినునట్టి చిలుకలు గోరువంకలుమున్నగు పక్షిజంతువులనియు, భూమిపై కాళ్లచే గీచి కీటాదుల తినునట్టి కోడి నెమలి మున్నగుజంతువులు విష్కిరములనియు నెరుంగునది.

—◎ త్రిదోషజవాతరక్తమునకు స్థిరాదితైలము, ఘృతంబును. ◎—

మూ. స్థిరా శ్వదంష్ట్రా బృహతీ సారిబా సశతావరీ,
కాశ్మర్యాత్మగుప్తా చ వృశ్చీరో ద్వే బలే తథా. 76
ఏషాం క్వాథే చతుఃక్షీరే పృథక్ తైలం పృథక్ ఘృతం,
మేదా శతావరీ యష్టి జీవ న్తీ జీవకర్షభై ః. 77
పక్త్వా మాత్రా తతః క్షీర త్రిగుణాఽధ్యర్ధశర్కరా,
ఖజేన మథితా పేయా వాతరక్తే త్రిదోషజే. 78

వ్యా. ముయ్యాకుపొన్న, పల్లేరు, వాకుడు, సుగంధపాల, పిల్లిపీచరగడ్డ, పెద్ద గుమ్మడి, దురదగొండి, వృశ్చీరము, చిట్టాముట్టి, పేరాముట్టి వీనిని సమభాగములుగగూర్చి క్వాథము చేయునది. మేద, పిల్లిపీచర; అతిమధురము, పాలకూర, జీవకము, ఋషభకము, వీనిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి, కల్కమునకు నాల్గింతలు నువ్వుల నూనెను, నూనెకు నాల్గింతలు పైజెప్పినకషాయమును, కషాయమునకు నాల్గింతలు ఆవుపాలను కల్పి యన్నిటి నొకటిగ జేర్చి తైలపాకవిధిప్రకారము తైలమును పక్వము చేయునది.

మరియు పైజెప్పిన క్వాథకల్కక్షీరములనుచేర్చి ఘృతమునుకూడ తైలవిధిప్రకారము వేరుగ పక్వము చేయనగును. ఇత్తెరంగున వేరువేరుగ సిద్ధములైన తైలఘృతముల

రెంటియందును తగుపరిమాణముగ గ్రహించి దానికి మూడుభాగములు ఆవుపాలను, అర్ధ భాగము చక్కెరను కూడ కలిపి కవ్వముచే నన్నియు నొకటిగ కలియునట్లు చిలికి, త్రిదోషములచే గల్గిన వాతరక్తమునందు త్రాగనగును. (తైలఘృతముల రెంటిని చేర్చి మాత్ర గల్పింపవలెను.)

ఇచ్చట స్థిరాదిద్రవ్యములను క్వాథపరిభాషానుసారముగ కషాయము కాచి, సామాన్యపరిభాష ననుసరించి నాల్గవపాలు తైలమును, తైలమునకు నాల్గవపాలు మేద మున్నగువానికల్కమును, ఉక్తపరిమాణప్రకారము కషాయమునకు నాల్గింతలు పాలను చేర్చి తైలమును పక్వము చేయనగుచు. ఇత్తెరంగుననే ఘృతమును వేరుగ పక్వము చేయునది. (త్రిదోషజవాతరక్త మసాధ్యంబైనను సంపూర్ణలక్షణము కానప్పుడు ఒకసమయమున సాధింపదగునని యీచికిత్స విధింపబడినది.)

వాతరక్తహరపానములు.

మూ. తైలం పయశ్శర్కరాం చ పాయయేద్వా సుమూర్ఛితం,
సర్పిస్తైలవసాక్షౌద్రైః మిశ్రం వాపి పిబేత్పయః. 79

వ్యా. తైలమును పాలను చక్కెరను ఒకటిగ సమభాగములుగగూర్చి కలియబెట్టి వాతరక్తమున త్రాగవలెను. నెయ్యిని నూనెను వసను తేనెను పాలలో కలిపి త్రాగినను వాతరక్తమును హరించును.

వాతరక్తరోగహరక్షీరపానము.

మూ అంశుమత్యా శృతః ప్రస్థః పయసో ద్విసితోపలః,
పానే ప్రశస్యతే తద్వత్పిప్పలీనాగరైశ్శృతః. 80

వ్యా. ముయ్యాకుపొన్నను ప్రస్థపరిమితమైన పాలతోచేర్చి కాచి యందు రెండు పలములు చక్కెర కలిపి వాతరక్తరోగమున త్రాగుట ప్రశస్తము. మరియు పిప్పళ్లను శుంఠిని క్షీరప్రస్థమున కలిపి కాచి రెండుపలములు చక్కెర కలిపియైనను త్రాగుట మంచిది.

వాతరక్తహరబలాదిసిద్ధక్షీరము.

మూ. బలా శతావరీ రాస్నా దశమూలైస్సపీలుభిః,
శ్యామైరణ్డస్థిరాభిశ్చ వాతార్తిఘ్నం శృతం పయః. 81
ధారోష్ణం మూత్రయుక్తం వా క్షీరం దోషానులోమనం,

వ్యా. చిట్టాముట్టివేరు, పిల్లిపీచరగడ్డలు, దుంపరాష్ట్రము, దశమూలములు, పీర గోగు, నల్లతెగడ, ఆముదపువేళ్లు, ముయ్యాకుపొన్న వీనినన్నిటిని సమభాగములుగగూర్చి యావుపాలలో కలిపి కాచి త్రాగిన వాతరోగములు నిష్కళించును.

మరియు ధారోష్ణమైన యావుపాలలో గోమూత్రమును కలిపి త్రాగినను వాతాదిదోషముల ననులోమముగ జేయును. (ఇచ్చట ధారోష్ణమన:— పాలను పిండు నపుడే స్వాభావికముగ వేడిగనుండుపాలు. దీని 'ధారోష్ణమమృతోపమ్' అని వాగ్భటులు ప్రశంసించిరి.)

వాతరక్తమున దోషాధిక్యము ననుసరించి విరేచనౌషధయోగములు.

మూ. పిబేద్వా స త్రివృచ్చూర్ణం పిత్తరక్తావృతాఽనిలః.	82
క్షీరేణైరణ్డతైలం వా ప్రయోగేణ పిబేన్నరః,
బహుదోషో విరేకార్థం జీర్ణే క్షీరౌదనాశనః.	83

వ్యా. పిత్తముచేనైనను రక్తముచేనైనను వాతము ఆవరింపబడిన వాతరక్తము నందు ధారోష్ణక్షీరమున తెగడచూర్ణమును కలిపి త్రాగవలెను. లేక ఆముదమును పాలలో కలిపి దోషము ప్రబలముగనున్న వాతరక్తమున విరేచనమునకై త్రాగవలెను. అయ్యది జీర్ణమైనపిదప పాలతో నన్నమును భుజించవలెను.

విరేచనమున కభయాకషాయాదులు.

మూ. కషాయమమృతానాం వా(అభయానాంవా)ఘృతభృష్టంపిబేన్నరః,
క్షీరాఽనుపానం త్రివృతా చూర్ణం ద్రాక్షారసేన వా.	84

వ్యా. కరకకాయలను కషాయము కాచి దానిని నేతితో కలిపి సంస్కరించి త్రాగవలెను. లేక తెగడచూర్ణమును క్షీరానుపానముతోనైనను, ద్రాక్షపండ్లరసము నను పానముగ జేసియైనను త్రాగవలెను.

విరేచనమున కాశ్మర్యాదికషాయము.

మూ. కాశ్మర్యం త్రివృతాం ద్రాక్షాం త్రిఫలాం సపరూషకాం,
శృతం పిబేద్విరేకాయ లవణక్షౌద్రసంయుతమ్.	85

వ్యా. గుమ్మడి, తెగడ, ద్రాక్షపండు, త్రిఫలములు, చిట్టీత వీనిని సమభాగములుగ గూర్చి కషాయము కాచి అందు సైంధవలవణమును తేనెను కలిపి దోషము బలిష్ఠముగ నున్న వాతరక్తమున విరేచనమునకై త్రాగవలెను.

త్రిఫలాధాత్ర్యాదికషాయములు.

మూ. త్రిఫలాయాః కషాయం వా పిబేత్ క్షౌద్రేణ సంయుతం,
ధాత్రీహరిద్రాముస్తానాం కషాయం వా కఫాధికః. 86

వ్యా. మరియు త్రిఫలాకషాయమున తేనెను కలిపియైనను, ఉసిరికకాయలను పసుపును తుంగగడ్డలను సమముల గూర్చి కషాయముకాచి యందు తేనె కలిపియైనను త్రాగవలెను.

అనుక్తవిరేచనయోగములసంగ్రహము.

మూ. యోగైశ్చ కల్పవిహితైః అసకృత్తం విరేచయేత్,
మృదుభిః స్నేహసంయుక్తైః జ్ఞాత్వా వాతం మలావృతమ్. 87

వ్యా. మరియు వాతరక్తమున వాతము పిత్తాదులచే నావరింపబడియున్నపుడు పైజెప్పిన విరేచనయోగములుగాక కల్పస్థానమున జెప్పబడిన మృదువిరేచనౌషధయోగములలో ఘృతము మున్నగు స్నేహములనుకూడ కలిపి యుపయోగించి పలుమారు విరేచనముల జేయించవలెను.

వాతరక్తమున వస్తిప్రయోగప్రాశస్త్యము.

మూ. నిర్హరేద్వా మలం తస్య న ఘృతైః క్షీరవస్తిభిః,
నహి వస్తిసమం కిఞ్చిత్ వాతరక్తచికిత్సితమ్. 88

వ్యా. వాతరక్తమున మలము లావరించియున్నపుడు ఘృతముతో కూడి క్షీరప్రధానములగు వస్త్యౌషధములచే వస్తిప్రయోగముచేసి మలమును వెడలించవలెను. వాతరక్తమునకు వస్తితో సమానమైన చికిత్స వేరొండు లేదు. (కావున పైజెప్పినరీతిగ వస్తిప్రయోగము చేయవలెననుట.)

వాతరక్తమున నిరూహ-అనువాసనవస్తివిధి.

మూ. వస్తివంక్షణపార్శ్వోరుపర్వాఽస్థిజఠరార్తిషు,
ఉదావర్తే చ శస్యన్తే నిరూహాస్సానువాసనాః. 89
దద్యాత్తైలాని చేమాని వస్తికర్మణి బుద్ధిమాన్,
నస్యాఽభ్యఞ్జనసేకేషు దాహశూలోపశాన్తయే. 90

వ్యా. వాతరక్తరోగమునందు వస్తి, గజ్జలు, ఇరుప్రక్కలు, కీళ్లు, అస్థులు, కడుపు అను నీస్థలములయందు బాధకల్గినను, వాతము పైకి వ్యాపించియున్నను నిరూహ

వస్తులును అనువాసనవస్తులును చాల ప్రశస్తములు. అట్టి వస్తిప్రయోగమునకును, నస్య-అభ్యంజన-సేచనములకును, మంటయు శూలమును శమించుటకై యీక్రింద జెప్పబడు తైలముల నుపయోగించవలెను.

వాతరక్తమున వస్త్యాదులకు మధుయష్ట్యాదితైలము.

మూ. మధుయష్ట్యాస్తులాయాస్తు కషాయే పాదశేషితే,
తైలాఢకం సమక్షీరం పచేత్ కల్కైః పలోన్మితైః. 91
శతపుష్పావరీమూర్వాపయస్యాఽగురుచన్దనైః,
స్థిరాహంసపదీమాంసీద్వి మేదామధుపర్ణిభిః. 92
కాకోలీక్షీరకాకోలీతామలక్యృద్ధిపద్మకైః,
జీవకర్షభజీవన్తీత్వక్పత్రనఖబాలకైః. 93
ప్రపౌణ్డరీకమఞ్జిష్ఠాసారిబైన్ద్రీవితున్నకైః,
చతుష్ప్రయోగాత్తద్ధన్తి తైలం మారుతశోణితమ్. 94
సోపద్రవం సాఙ్గశూలం సర్వగాత్రాఽనుగం తథా,
వాతాఽసృక్పిత్తదాహార్తిజ్వరఘ్నం బలవర్ణకృత్. 95
(ఇతి మధుయష్ట్యాదితైలమ్.)

వ్యా. నూరుపలములు అతిమధురమును (నాల్గాఢకముల) జలమున జేర్చి నాల్గవపాలు (ఆఢకపరిమితము) మిగుల కషాయము కాచి, అందు నువ్వులనూనె నొకయాఢకమును తైలసమభాగముగ క్షీరమును, ఈక్రింద జెప్పబడు ద్రవ్యముల నొక్కొకపలము వంతున చేర్చి చేయబడినకల్కమును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయవలెను. కల్కద్రవ్యములు:—సదాపవిత్తులు, పిల్లిపీచర, చాగ, పాలకూర (మనుబాల), అగరు, చందనము, మయ్యాకుపొన్న, హంసపది, జటామాంసి, మేద, మహామేద, అతిమధురము (ఖర్జూజదోస); కాకోలి, క్షీరకాకోలి, నేలయుశిరిక, బుద్ధి, పద్మకాష్ఠము, జీవకము, ఋషభకము, పిన్నమనుబాల, లవంగపుపట్ట, లవంగపుపత్రి, నఖముచిప్పలు, కురువేరు, ప్రపౌండరీకము (గంధద్రవ్యవిశేషము), మంజిష్ఠి, సుగంధపాల, పిన్నపాపర, దనియాలు వీనిని ప్రత్యేక మొక్కొకపలమువంతున గూర్చి మెత్తగ నూరి కల్కముచేసి పై జెప్పినతైలమున కలిపి పక్వము చేయనగును. (హంసపాది యనునది స్వనామప్రసిద్ధము. హంసకాలివంటి యాకులు కల్గి భూమిపై బ్రాకునది.)

ఈతైలమును పానము, అభ్యంజనము, నస్యము, వస్తి, అను నీనాల్గువిధములైన చికిత్స కుపయోగించినయెడ ఉపద్రవములతోడను ఒడలునొప్పులతోడను శూలము

తోడను కూడినవాతరక్తమును, పిత్తమును మంటను నొప్పిని జ్వరమును హరించును. శరీరమునకు బలమును వర్ణమును కల్గించును. ఇది మధుయష్ట్యాదితైలమని చెప్పబడును. (ఇచ్చట నూరుపలములు అతిమధురమున నాల్గాఢకములు జలమును జేర్చి నాల్గవపాలు మిగుల క్వాథముచేసినయెడ ఆఢకపరిమితతైలమునకు సమానముగ క్వాథమగును.)

సుకుమారతైలము.

మూ. మధుకస్య శృతం ద్రాక్షా ఖర్జూరాణి పరూషకం,
మధూకౌదనపాక్యో చ ప్రస్థం ముఞ్జాతకస్య చ. 96
కాశ్మర్యాఢకమిత్యేతత్ చతుర్ద్రోణే పచేదపాం,
శేషేఽష్టభాగే పూతే చ తస్మింస్తైలాఢకం పచేత్. 97
తథాఽఽమలకకాశ్మర్యవిదారీక్షురసైః సమైః,
చతుర్ద్రోణేన పయసా కల్కం దత్వా పలోన్మితమ్. 98
కదమ్యామలకాక్షోటపద్మబీజకశేరుకం,
శృఙ్గాటకం శృఙ్గబేరం లవణం పిప్పలీం సితామ్. 99
జీవనీయైశ్చ సంసిద్ధం క్షౌద్రప్రస్థేన సంసృజేత్,
నస్యాఽభ్యఞ్జనపానేషు వస్తౌ చాపి నియోజయేత్. 100
వాతవ్యాధిషు సర్వేషు మన్యాస్తమ్భే హనుగ్రహే,
సర్వాఙ్గైకాఙ్గవాతే చ క్షతక్షీణే క్షతజ్వరే. 101
సుకుమారకమిత్యేతత్ వాతాఽస్రామయనాశనం,
స్వరవర్ణకరం తైలం ఆరోగ్యబలపుష్టిదమ్. 102
(ఇతి సుకుమారతైలమ్.)

వ్యా. అతిమధురము నూరుపలములు, ద్రాక్షపండ్లు, ఖర్జూరపుపండ్లు, చిట్టీత పండ్లు, మధుకము (నీటియందుపుట్టిన యిప్పచెట్టు) ఓదనపాకి (చిట్టాముట్టి), ముంజాతము (స్వనామప్రసిద్ధము), ఇవి యొక్కొకటిప్రస్థ (పదునారుపలముల) పరిమితములు, పెద్దగుమ్మడి యొకఆఢకము, ఈభాగములవంతున వీనినన్నిటిని నాల్గుద్రోణముల పరిమితమైన జలమున వైచి యెనిమిదవపాలు (రెండాఢకములు) మిగుల కషాయము కాచి వడగట్టి, అందు ఆఢకపరిమితమైన నువ్వులనూనెను, ఉసిరికకాయలరసమును, గుమ్మడికాయల రసమును, నేలగుమ్మడిదుంపలరసమును, చెరకురసమును, ప్రత్యేకమొక్కొకఆఢకమువంతున

కలిపి, నాల్గుద్రోణములు ఆవుపాలను, క్రిందచెప్పబడు ద్రవ్యముల నొక్కొకపలము వంతున గూర్చినకల్కమునుకూడ కలిపి తైలపాకవిధిప్రకారము పక్వము చేయనగును.

కల్కద్రవ్యములు:—కడిమి, ఉసిరికకాయలబెరడు, అక్రోడు, తామరవిత్తులు, నమ్మదుంపలు, శృంగాటకము (పరికెగడ్డ), శుంఠి, సైంధవలవణము, పిప్పళ్లు, చక్కెర, జీవకము మున్నగు జీవనీయగణద్రవ్యములు పది, వీనినన్నింటి నొక్కొకపలమువంతున కల్కముచేసి పైజెప్పిన కషాయాదిద్రవములతో గూడినతైలమున కలిపి తైలపాకవిధి ప్రకారము తైలమును సిద్ధముచేసి చల్లారినపిదప నొకప్రస్థము తేనెను కూడ కలిపి పదిలముగ నుంచునది.

ఈతైలమును వాతవ్యాధు లన్నిటియందును, మన్యాస్తంభను, హనుగ్రహ వాతము, సర్వాంగవాతము, ఏకాంగవాతము, క్షతక్షీణము, ఉరఃక్షతముచే గల్గినజ్వరము అను నీవ్యాధులయందు పానమునకును, అభ్యంజనమునకును, నస్యమునకును, వస్తిప్రయోగమునకును ఉపయోగింపదగును, ఇది సుకుమారతైల మనబడును. వాతరక్తరోగమును పూర్తిగ హరించును. కంఠస్వరమును శరీరకాంతిని బలమును పుష్టినికల్గించి యారోగ్యము నొనగూర్చును.

(ఇచ్చట జీవనీయగణమున చెప్పబడిన జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోలి, క్షీరకాకోలి, ముద్గపర్ణి, మాషపర్ణి, పాలకూర, అతిమధురము అను నీపదిద్రవ్యములను 'జీవనీయైః' అనుపదముచే గ్రహింపవలెను.

అమృతాదితైలము.

మూ. గుడూచీం మధుకం హ్రస్వం పఞ్చమూలం పునర్నవాం,
రాస్నా మేరణ్డమూలం చ జీవనీయాని లాభతః. 103
పలానాం శతకైర్భాగైః బలాపఞ్చశతం తథా,
కోలబిల్వయవాన్ మాషాన్ కులుత్థాంశ్చాఢకోన్మితాన్. 104
కాశ్మర్యాణాం సుశుష్కాణాం ద్రోణం ద్రోణశతేఽమ్భసి,
సాధయేజ్జర్జరం ధౌతం చతుర్ద్రోణం చ శేషయేత్. 105
తైలద్రోణం పచేత్తేన దత్వా పఞ్చగుణం పయః,
పిష్ట్వా త్రిపలికం చైవ చన్దనోశీరకేసరమ్. 106
పత్త్రైలాఽగురుకుష్ఠాని తగరం మధుయష్టికాం,
మఞ్జిష్ఠాఽష్టపలం చైవ తత్సిద్ధం సార్వయౌగికమ్. 107

వాతరక్తే క్షతక్షీణే భారార్తే క్షీణరేతసి,
లేపనాక్షేపభగ్నానాం సర్వాఙ్గైకాఙ్గరోగిణామ్. 108
యోనిదోషమపస్మారమున్మాదం ఖఞ్జపఙ్గుతాం,
హన్యాత్ ప్రసవనం (పుంసవనం) చైతత్ తైలాగ్ర్యమమృతాహ్వాయమ్. 109

(ఇత్యమృతాద్యం తైలమ్.)

వ్యా. తిప్పతీగె, అతిమధురము, ముయ్యాకుపొన్న, హ్రస్వపంచమూలములు, తెల్ల గలిజేరు, దుంపరాష్ట్రము, ఆముదపువేళ్లు, కాకోలి మున్నగు జీవనీయగణద్రవ్యములలో దొరికినంతమట్టుకును ఇవి యొక్కొకటి నూరేసిపలములు; చిట్టాముట్టి యైదువందలపలములు, రేగు,మారేడు,యవలు, ఉద్దులు, ఉలవలు ఇవి యొక్కొకటి యొక్కొక ఆఢకము (అరువదినాల్గుపలములు), ముక్కలుగ జేసి ద్రవములేక యెండింపబడిన పెద్దగుమ్మడికాయ యొక ద్రోణము (నాలుగాఢకముల పరిమితము), ఈభాగముల ప్రకారము పైజెప్పబడిన ద్రవ్యముల గ్రహించి ముక్కలుజేసి శుభ్రముగ నీళ్లచే కడిగి చితుకగొట్టి, నూరుద్రోణములపరిమితమైన జలమున వైచి నాల్గుద్రోణములు (పదునారు ఆఢకములపరిమితము) మిగులునట్టులు క్వాథముచేసి వడగట్టి, అందు ద్రోణమాత్రము (నాలుగాఢకములు) నువ్వులనూనెను, నూనెకు ఐదింతలు (ఐదుద్రోణములు) ఆవుపాలను, క్రిందచెప్పబడు చందనము మున్నగుకల్కద్రవ్యములను నూరి కలిపి తైలవిధిప్రకారము పక్వము చేయునది.

కల్కద్రవ్యములు:—చందనము, వట్టివేళ్లు, నాగకేసరములు, లవంగపుపత్రి, ఏలకులు, అగరు, చెంగల్వకోష్టు, గ్రంథితగరము, అతిమధురము వీని నొక్కొకపలము వంతునను; మంజిష్ఠ ఎనిమిదిపలములను గ్రహించి పైజెప్పిన క్షీరాదిద్రవములబోసి నూరి కల్కముచేసి పైజెప్పబడిన కషాయాదియుక్తతైలమున కలిపి తైలమును సిద్ధము చేయ నగును. ఈతైలము పాన-అభ్యంజన-నస్య-వస్తికర్మ లన్నిటియందును యోగికముగ నుండును.

ఈతైలమును వాతరక్తమునందును, క్షతక్షీణమునందును, భారమును మోయుటచే బాధితుడైనపుడును, శుక్రము క్షీణించినపుడు నుపయోగింపందగును. మరియు కంపవాతము, ఆక్షేపకవాతము, పక్షవధము, సర్వాంగవాతము, ఏకాంగవాతము, అనునీవాతరోగపీడితులకు నుపయోగింపందగును. యోనిదోషమును, అపస్మారమును, ఉన్మాదమును, ఖంజవాతమును, పంగుత్వమును హరించును. స్త్రీలు ఋతుస్నానమైనపిదప దీనిని

సేవించినయెడ పుత్రోత్పత్తి కల్గును. ఇయ్యది అమృతాది తైలమని శ్రేష్ఠమైనదిగ చెప్ప బడును.

మహాపద్మతైలము.

మూ. పద్మ వేతసయష్ట్యాహ్వఫేనిలాపద్మకోత్పలైః,
పృథక్పఞ్చపలైః దర్భబలాచన్దనకింశుకైః 110
జలే శృతైః పచేత్తైలప్రస్థం సౌవీరసమ్మితం,
లోధ్రకాలీయకోశీరజీవకర్షభకేసరైః. 111
మదయన్తీలతాపత్రపద్మకేసరపద్మకైః,
ప్రపౌణ్డరీకకాశ్మర్యమాంసీమేదాప్రియఙ్గుభిః. 112
కుఙ్కుమస్య పలార్ధేన మఞ్జిష్ఠాయాః పలేన చ,
మహాపద్మమిదం తైలం వాతాఽసృగ్జ్వరనాశనమ్. 113
(ఇతి మహాపద్మం తైలమ్.)

వ్యా. తామరపువ్వులు, ప్రబ్బలి, అతిమధురము, ఫేనిల (దుంపబచ్చలి), పద్మ కాష్ఠము, నల్లకలువలు, దర్భవేళ్లు, చిట్టాముట్టివేళ్లు, చందనము, మోదుగపట్ట, వీనిని ప్రత్యేకము ఐదేసిపలములవంతున కూర్చి నాల్గింతలు జలముచేర్చి నాల్గవపాలు మిగుల క్వాథముచేసి, అందు ఒకప్రస్థమాత్రము తైలమును, సౌవీరకోదకమును తైలమునకు సమం బుగను చేర్చి, అందు లొద్దుగుపట్ట, మ్రానిపసుపు, (లేక నల్లని గంధద్రవ్యవిశేషము), వట్టివేళ్లు, జీవకము, ఋషభకము, నాగకేసరములు, అడవిమల్లెతీగలు, లవంగపత్రి, తామరపువ్వులలోనికేసరములు, పద్మకాష్ఠము, ప్రపౌండరీకమను గంధద్రవ్యము, పెద్ద గుమ్మడి, జటామాంసి, మేద, ప్రేంకణము, వీనిని ప్రత్యేక మొక్కొకకర్షమువంతునను, అర్ధపలము కుంకుమపువ్వును, ఒకపలము మంజిష్ఠిని (వీనినన్నిటిని) కల్కముచేసి కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసిన నియ్యది మహాపద్మతైల మనబడును. దీనిని పానా భ్యంజననస్యవస్తుల కుపయోగించిన వాతరక్తంబును జ్వరంబును శమించును.

కల్పనము:—పద్మము మున్నగుక్వాథ్యద్రవ్యములను చతుర్గుణజలమున పాదశిష్ట ముగ క్వాథముచేసి అందు ప్రస్థము (పదునారుపలములు) తైలమును, తైలమునకు సమము సౌవీరకమను కాంజికమును, కలిపి, లొద్దుగుమొదలు ప్రేంకణమువరకుంగల పదునారు కల్కద్రవ్యములను ప్రత్యేక మొక్కొకకర్షము (కాలుపలము) వంతున కల్కముచేసి కలిపి పక్వముచేసి, సిద్ధమైనపిదప కుంకుమపువ్వు రెండుకర్షములు (అర్ధ

పలము)ను, మంజిష్ఠి నొకపలమును కలుపవలెను. ఈకల్పనమున కల్కము ప్రస్థపరిమిత తైలమునకు నాల్గవవంతు (నాల్గుపలములు) అగును. ఈయభిప్రాయము చేతనే చక్రపాణి దత్తవ్యాఖ్యలో—"లోధ్రాదిభిః కార్షికైః కుంకుమం చ ద్వికార్షికం" అనివ్రాసిరి. అటు గాక అన్నిటిని రెండేసి కర్షములవంతున జేర్చునెడ కల్కపరిమాణము తైలార్ధమునకును అధికమగును, కావున పైకల్పనమే సమంజసము.

ఖుడ్డాక(లఘు)పద్మకతైలము.

మూ. పద్మకోశీరయష్ట్యాహ్వరజనీ క్వాథసాధితం,
స్యాత్పిష్టైస్సర్జమఞ్జిష్ఠావీరాకాకోలిచన్దనైః. 114
ఖుడ్డాకపద్మకమిదం తైలం వాతాస్రదాహనుత్,

వ్యా. పద్మకాష్ఠము, వట్టివేళ్లు, అతిమధురము, పసుపు వీనిని సమభాగములుగ గూర్చి నాలుగింతలజలమునకూర్చి నాల్గవపాలు మిగుల కషాయముకాచి, కషాయమునకు నాల్గవపాలు తైలమును కలిపి;అందు వేగిచెట్టుపట్ట, మంజిష్ఠి, బుద్ధి, కాకోలి, చందనము ఈద్రవ్యములను సమభాగములుగ గూర్చి నూరి కల్కముచేసి తైలమునకు నాల్గవవంతు కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఈతైలము వాతరక్తమును తాపమును హరించును. ఇది ఖుడ్డాకపద్మకతైల మనంబడును. ఖుడ్డాకమన స్వల్పమని యర్థము. అల్పపద్మకతైలమని తైలమునకు వైద్యవ్యవహారయోగ్యమని భావము.

(ఇచ్చట ద్రవ-స్నేహ-కల్కములకు పరిమితిచెప్పనందున "జలస్నేహౌ... ఔషధాత్ స్నేహః స్నేహాత్తోయం చతుర్గుణమ్" అను సామాన్యపరిభాషచే పరిమాణము చెప్పబడినది.)

యష్టిమధుకతైలము.

మూ. శతేన యష్టిమధుకాత్ సాధ్యం దశగుణం పయః. 115
తస్మిం స్తైలే చతుర్ద్రోణే మధుకస్య ఫలేన తు,
సిద్ధం మధుకకాశ్మర్యరసైర్వా వాతరక్తనుత్. 116

వ్యా. నూరుపలములు అతిమధురమును దీనికి పదింతలైన (వేయిపలములు) ఆవు పాలతోగూర్చి నాల్గవపాలు మిగుల కాచి యాపాలలో నాల్గుద్రోణములు తైలమును ఒకపలము అతిమధురకల్కమును కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేయనగును. లేక అతిమధురమును నెద్దగుమ్మడికాయరసమును చేర్చి తైలమును సిద్ధముచేయునది. దీని నుపయోగించిన వాతరక్తమును హరించును.

శతపాకమధుపర్ణీతైలము.

మూ. మధుపర్ణ్యాః పలం పిష్ట్వా తైలప్రస్థం చతుర్గుణే,
క్షీరే సాధ్యం శతం కృత్వా తదేవం మధుకాచ్ఛతే. 117
సిద్ధం దేయం త్రిదోషే స్యాత్ వాతాస్రే శ్వాసకాసనుత్,
(విషోన్మాదవాతాస్రశ్వాసకాసనుత్)
హృత్పాణ్డురోగవీసర్పకామలాదాహనాశనమ్. 118
(ఇతి శతపాకమధుపర్ణీతైలమ్.)

వ్యా. అతిమధురమును ఒకపలమాత్రము నూరి కల్కముచేసి యొకప్రస్థపరిమితమైన తైలమున కలిపి తైలమునకు నాలుగింతలు (నాల్గుప్రస్థములు) ఆవుపాలను కూడ చేర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇత్తెరంగున నూరుపర్యాయములు (ఒకపలము అతిమధురమును నాల్గింతలు ఆవుపాలను చేర్చుచు) అతైలమునే పక్వముచేసి సిద్ధముచేయునది. దీనిని త్రిదోషముచే కల్గిన వాతరోగమున పానాభ్యంగాదుల కుపయోగింపనగును. మరియు హృద్రోగంబును, పాండువులును, విసర్పంబును, కామలయు, తాపంబును ఈతైలోపయోగమున శమించును. (ఇచ్చట 'మధుకాచ్ఛతే సిద్ధం' అని చెప్పుటచేత తప్పక నూరుపర్యాయములు పక్వముచేసినదియే శ్రేష్ఠమని తెలిసెడి.)

సహస్రపాక-శతపాకబలాతైలము.

మూ. బలాకషాయకల్కాభ్యాం తైలం క్షీరసమం పచేత్,
సహస్రం శతవారం వా (సహస్రశతపాకం వా)
వాతాసృగ్వాతరోగనుత్. 119
రసాయనమిదం శ్రేష్ఠం ఇన్ద్రియాణాం ప్రసాదనం,
జీవనం బృంహణం స్వర్యం శుక్రాసృగ్దోషనాశనమ్. 120
(ఇతి సహస్రపాక-శతపాకబలాతైలమ్.)

వ్యా. చిట్టాముట్టివేళ్ల కషాయమునకు సమభాగము తైలమును, తైలమునకు నాల్గవవంతు బలాకల్కమును, సమముగ నావుపాలను చేర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేయునది. ఇత్తెరంగున బలాకల్కకషాయములను మాటికిమాటికిని చేర్చుచు వేయిమారులైనను నూరుపర్యాయములైనను కాచబడిన యీతైలము నుపయోగించినచో వాతరక్తంబును ఇతరవాతరోగములను హరించును. మరియు నీతైలము రసాయనంబును చక్షు

రాదీంద్రియములకు బలకరంబును, శరీరమునకు బలమును పుష్టిని కల్గించునదియు నగును. కంఠస్వరమునకు హితకరము. శుక్రముయొక్కయు ఆర్తవముయొక్కయు దోషముల హరించును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—పైజెప్పబడిన ప్రకారము నొకతైలమును కల్కకషాయముల జేర్చుచు నూరువేయిపర్యాయములు కాచునెడ తైలము నానాట శుష్కించి తగ్గిపోవును, కావున తైలమునకు నాల్గవపాలు బలాకల్కమును, వేయి భాగములైనను నూరుభాగములైనను బలాకషాయమును ఏకకాలమున చేర్చి విధ్యుక్త ప్రకారము ఒకపర్యాయమే కాచినతైలము గుణాధికమగునని కొందరు చెప్పెదరు. క్షీరమును చేర్చుటవలన క్షీరనిష్ఠమైన స్నేహము పాకపర్యాయములయందెల్ల తైలమున సంక్రమించును. కావున తైలము క్షీణించదు. మరియు పాకము సన్నిహితమై ద్రవశేషమించుకయున్నపుడే తైలకల్కములను వేరుచేసి కాచుచున్నయెడ స్నేహము క్షీణించదు. కావున ఆచార్యమతము సమంజసమని యెరుంగునది. ఈయుద్దేశముచేతనే "సహస్రం శతవారం వా" అని కంఠోక్తిగ తంత్రకారు లుపదేశించిరి.

గుడూచ్యాదితైలము.

మూ. గుడూచీరసదుగ్ధాభ్యాం తైలం ద్రాక్షారసేన వా,
సిద్ధం మధుకకాశ్మర్యరసైర్వా వాతరక్తనుత్. 121

వ్యా. తిప్పతీగెస్వరసమును పాలను చేర్చి యైనను, ద్రాక్షపండ్లరసమును గూర్చి యైనను, అతిమధురమును నేలగుమ్మడిని చేర్చి కాచబడిన కషాయమును గూర్చియైనను, విధ్యుక్తప్రకారము పక్వముచేయబడిన తైలము వాతరక్తమును శమింపజేయును.

ఇచ్చట తైల-ద్రవములకు పరిమితి చెప్పలేదుకావున సామాన్యపరిభాష ననుసరించి ద్రవమునకు నాల్గవపాలు తైలమునుచేర్చి పక్వము చేయవలెను. (ఈతైలయోగము కల్కరహితము.)

ఆరనాళతైలము.

మూ. ఆరనాళాఢకే తైలం పాదసర్జరసం శృతం,
ప్రభూతే మథితం తోయే జ్వరదాహార్తినుత్పరమ్. 122

వ్యా. ఆఢకపరిమితమగు ఆరనాళమను కాంజికము (కలినీళ్లు)న నాల్గవపాలు నూనెను సర్జరసమును కూడ కలిపి పక్వముచేసి సిద్ధమైన యాతైలమును అధికమైన జలమున కలిపి కవ్వముతో చిలికి యాతైలము నుపయోగించిన వాతరక్తమున కల్గుజ్వరమును మంటను నొప్పిని హరించును.

ఇచ్చట 'సర్జరసం శృతమ్' అనుచోట 'ఘృతమ్' అనుపాఠము కొన్ని ప్రాచీన ముద్రితకోశముల నున్నది. ఇది యపపాఠము:—ఈయోగమునే యిదేశ్లోకమును వాగ్భటులును చెప్పియున్నారు. ఈశ్లోకవ్యాఖ్య (సర్వాంగసుందరి)లో నిట్లున్నది:—"కాఞ్జికస్యాఢకే, తైలం చతుర్థభాగం సర్జరసం యస్మిన్, పక్వం, ప్రభూతే జలే మథితం పరం జ్వరదాహార్తినుత్" (అ. హృ. వ్యా, చి, అ. ౨౨). ఈవ్యాఖ్యనుబట్టియు తైలముమాత్రమని తెలియదగుగాని ఘృతయోగము కానరాదు. కావున ఘృతమనుపాఠము సర్వథా అనార్షము.

అండతైలము.

మూ. సమధూచ్ఛిష్టమాఞ్జిష్ఠం ససర్జరససారిబం,
పిణ్డాతైలం తదభ్యఙ్గాత్ వాతరక్తరుజాపహమ్.　　　　123

(ఇతి పిణ్డాతైలమ్.)

వ్యా. నువ్వులనూనెలో మైనము, మంజిష్ఠి, సర్జరసము, సుగంధపాల, వీనిని సమభాగములుగకూర్చి కల్కము చేసి తైలమునకు నాల్గవవంతు కలిపి, తైలమునకు నాల్గింతలు జలమునుచేర్చి తైలపాకవిధిప్రకారము పక్వముచేసిన నది పిండతైల మనబడును. దీనిని వాతరక్తము వ్యాపించినచోట పూసినచో బాధ శమించును.

ఇచ్చట మైనము మున్నగువానిని కల్కముగజేసి, ద్రవమును విశేషముగ చెప్పియుండలేదుకావున"ద్రవేఽప్యనుక్తే జలమేవ దేయమ్"అనుపరిభాష ననుసరించి నాల్గింతలుజలమునుచేర్చి తైలమును సిద్ధముచేయనగును. మరియు జతూకర్ణతంత్రాంతరమున— "కాఞ్జికసర్జరసశృతం ఖజితం బహుసా జలేన సిక్థకసర్జరసైర్యుక్తమభ్యఞ్జనమ్" అనియున్నది. పైజెప్పిన యారనాళసర్జరససిద్ధతైలమున మైనమును సర్జరసమును కలిపి నిందుకు నీళ్లుబోసి చిలికిన, నయ్యది ముద్దయగును కావున నిది పిండతైల మనబడునని ఈ వాక్యముచే తెలిసెడిని. సర్వాంగసుందరవ్యాఖ్యయు నీపద్ధతినే తెలుపుచున్నది. ("దద్యాత్తైలాని చేమాని......దాహశూలోపశాన్తయే" అని యుపక్రమించి పిండతైలమువరకును వాతరక్తమున పానాదుల కుపయోగింపదగిన తైలయోగములు చెప్పబడినవి.)

వాతరక్తమున పరిషేకములు.

మూ. దశమూలశృతం క్షీరం సద్యశ్శూలనివారణం,
పరిషేకోఽనిలప్రాయే తద్వత్కోష్ణేన సర్పిషా.　　　　124

వ్యా. వాతరక్తరోగమున శూల మధికముగ నున్నపుడు దశమూలముల చేర్చి కాచబడిన ఆవుపాలచే పరిషేకముచేసినయెడ అప్పుడే శూలము నివర్తించును. మరియు వాతరక్తమున వాతం బధికముగ నున్నయెడ సుఖోష్ణముగ నుండుఘృతముచేత పరిషేకము చేయనగును.

(పరిషేకమన—బాధకల్గినప్రదేశమున కషాయము మున్నగు ద్రవములచే తడుపుటయని యర్థము. దశమూలము లనేకస్థలములయందు వివరింపబడినవి, కావున నచ్చట జూచునది.)

వాతాధికవాతరక్తమున పరిషేకములు.

మూ. స్నేహైర్మధురసిద్ధైర్వా చతుర్భిః పరిషేచయేత్,
స్తమ్భాక్షేపకశూలార్తం కోష్ణైః దాహే తు శీతలైః. 125
తద్వద్గవ్యాఽఽవికచ్ఛాగైః క్షీరైస్తైలవిమిశ్రితైః,
క్వాథైర్వా జీవనీయానాం పఞ్చమూలస్య వా భిషక్. 126

వ్యా. వాతరక్తమున స్తంభించుటచేనైనను ఆక్షేపకవాతముచేనైనను శూలనొప్పిచేనైనను బాధింపబడినవానికి మధురరసప్రధానములగు జీవనీయగణమునందలి కాకోలిక్షీరకాకోలి మున్నగు పదిద్రవ్యముల చేర్చి పక్వముచేయబడిన సుఖోష్ణముగనుండు ఘృతము తైలము వస మజ్జ యనునాల్గుస్నేహములచే పరిషేకము చేయనగును. మంట యధికముగ నున్నచో పైజెప్పినస్నేహములను చల్లగజేసి పరిషేకము చేయనగును.

మరియు ఆవుపాలను గొఱ్ఱెపాలను మేకపాలను సమములుగ కూర్చి, అందు నువ్వులనూనెను కలిపియైనను, కాకోలి మున్నగుజీవనీయద్రవ్యములకషాయముచేనైనను, లఘుపంచమూలములక్వాథములచేనైనను సుఖోష్ణముగ నున్నపుడు పరిషేకము చేయనగును. అందును మంట అధికముగ నున్నపుడు చల్లారిన పైద్రవములచే పరిషేకము చేయనగును.

(ఇచ్చట "పఞ్చమూలస్య వా లఘోః" అని వాగ్భటులు చెప్పిరి. కావున లఘుపంచమూలముల గ్రహించుట సమంజసము.)

వాతరక్తమున తాపశమనోపాయములు.

మూ. ద్రాక్షేక్షురసమద్యాని దధిమస్త్వమ్లకాఞ్జికం,
సేకార్థే తణ్డులక్షౌద్రశర్కరామ్బు చ శస్యతే. 127

కుముదోత్పలపద్మాద్యైః మణిహారైస్సచన్దనైః,
శీతతోయానుగైర్దాహే ప్రోక్షణం స్పర్శనం హితమ్. 128

వ్యా. వాతరక్తమున తాప మధికముగ నున్నపుడు ద్రాక్షపండ్లరసము, చెరకు రసము, మద్యము, పెరుగు, పెరుగుమీఁదిమీఁగడ, అమ్లకాంజికము (పుల్లనిగంజి), బియ్యపు కడుగునీళ్లు, తేనెతోకలిసిననీళ్లు, చక్కెరకలిపిన నీళ్లు అను నీద్రవములచే తడుపుట చాల హితకరము. మరియు తెల్లని తామరపువ్వులు కలువలు తామరకమలములు మున్నగు పుష్పములతోనైనను, చంద్రకాంతము మున్నగుమణులయొక్క హారములతోనైనను, చందనముతోనైనను కూడిన చల్లని నీళ్లను చల్లవలెను. లేక అట్టి పుష్పాదులను చల్లగ నుండునీళ్లచే తడిపి బాధకల్గినస్థలమున తాకించుటయు హితకరము.

దాహశమనశీతోపచారములు.

మూ. చన్ద్రపాదామ్బుసంసిక్తే క్షౌమపద్మదళచ్ఛదే,
శయనే పులినస్పర్శశీతమారుతవీజితే. 129
చన్దనార్ద్రస్తనకరాః ప్రియా నార్యః ప్రియంవదాః,
స్పర్శశీతాః సుఖస్పర్శాః ఘ్నన్తి దాహం రుజం క్లమమ్. 130

వ్యా. మంచునీళ్లచే తడుపబడినదియు, పట్టుబట్టలచేనైనను తామరరేకులచేనైనను గప్పబడినదియు, నదీప్రాంతమునందలి యిసుకదిబ్బలతాఁకుడుచే చల్లబడినగాలి వ్యాపించినదియు నగుశయనముపై బరుండి; చందనమును పూసికొనుటచే తడిసినహస్తములను స్తనంబులును గలవారును, మనసు కింపుగనుండువిషయముల నాడ్లాడువారును, స్పృశించినచో చల్లగను సుఖముగనుండు శరీరముకలవారును నగుప్రియురాండ్రనాలింగనస్పర్శనాదుల చేసినచో వాతరక్తరోగమున కల్గిన సర్వాంగతాపంబును, నొప్పియు బడలికయు నివర్తించును.

పిత్త-రక్తాధికవాతరక్తమున దాహాదిశామకప్రలేపములు.

మూ. సరాగే సరుజే దాహే రక్తం విస్రావ్య లేపయేత్,
మధుకాఽశ్వత్థత్వక్క్షీరోదుమ్బరశాద్వలైః. 131
జలజైః యవచూర్ణైర్వా సయష్ట్యాహ్వపయోఘృతైః,
సర్పిషా జీవనీయైర్వా పిష్టైర్లేపోఽర్తిదాహనుత్. 132

వ్యా. వాతరక్తమున శరీరము ఎఱ్ఱనై నొప్పియు మంటయు కల్గియున్నయెడ తొలుత రక్తమును స్రవింపజేసి యీక్రిందచెప్పబడు పట్టువేయవలెను:—అతిమధురము,

రావిచెట్టుపట్ట, జటామాంసి, కాకోళి, అత్తిపట్ట, గరిక, వీనిని మెత్తగనూరి పట్టువేయవలెను. లేక తామరపువ్వులు, యవలపిండి, అతిమధురము, వీనిని పాలను నేతిని కూర్చి మెత్తగ నూరియైనను, జీవనీయగణద్రవ్యములైన కాకోళి మున్నగుద్రవ్యములను నూరి నేతిలో కలిపియైనను పట్టువేసినచో వాతరక్తమునందలి నొప్పియు మంటయునివర్తించును.

దాహశామకతిలాదిపిష్టప్రలేపము.

మూ. తిలాః ప్రియాలో మధుకం బిసం (ఏలాప్రియాలమధుకబిసం)
మూలం చ వేతసాత్,
ఆజేన పయసా పిష్టః ప్రలేపో దాహరాగనుత్. 133

వ్యా. నువ్వులు, చారపప్పు, అతిమధురము, తామరకాడలు, నీరుప్రబ్బలివేరు, వీనినన్నిటిని సమభాగములుగగూర్చి మేకపాలతో నూరి పూసినయెడ వాతరక్తమున కల్గినయెరుపును మంటయు నివర్తించును.

దాహాదిశామకప్రపౌండరీకాదిప్రలేపము.

మూ. ప్రపౌణ్డరీకమంజిష్ఠాదార్వీమధుకచన్దనైః,
సితోపలైరకాసక్తుమసూరోశీరపద్మకైః 134
లేపో రుగ్దాహవీసర్పరాగశోఫనివారణః,
పిత్తరక్తోత్తరే త్వేతే,

వ్యా. ప్రపౌండరీకము, మంజిష్టి, మ్రానిపసుపు, అతిమధురము, చందనము, శీనాకల్కండ, కాకివెదురుబియ్యముచే చేయబడిన సత్తుపిండి, చిరుసెనగలు, వట్టివేళ్లు, పద్మకాష్ఠము, వీనినన్నిటిని సమభాగములుగగూర్చి నూరి లేపనముచేసినయెడ పిత్తరక్తము లధికముగ కలవాతరక్తమున కల్గిననొప్పియు, మంటయు, విసర్పంబును, ఎరుపురంగును, శోఫంబును నివర్తించును. "సదాహే సరుజే రక్తే" అని యుపక్రమించి యీ చెప్పబడిన ప్రలేపములన్నియు పిత్తంబైనను రక్తంబైనను అధికముగనుండు వాతరక్తమున చేయందగును. (అందును తొలుత రక్తమోక్షణముచేసి పిమ్మట ఆయాయుపద్రవమునకు దగినట్టులు ఆయాప్రలేపమును చేయవలెను.)

వాతాధికవాతరక్తమున ఉపనాహప్రలేపములు.

మూ. లేపాన్ వాతోత్తరే శృణు. 135
వాతఘ్నైస్సాధితః స్నిగ్ధః సక్షీరో ముద్గపాయసః,
(కృసరో ముద్గపాయసః)

తిలసర్షపపిణ్డైర్వాఽప్యుపనాహో రుజాపహః.　　136

వ్యా. వాతాధికవాతరక్తమున నుపయోగింపదగిన ప్రలేపము లీక్రింద చెప్పబడును:—వాతహరంబులగు నౌషధములను పాలను పెసలపప్పున చేర్చి పక్వముచేయబడిన పాయసమున నేతిని చేర్చియైనను, నువ్వులను ఆవాలను నూరి ముద్దచేసి దానిచేనైనను వాతాధికవాతరక్తమునం దుపనాహము చేయనగును. దీనిచే నొప్పి మున్నగు బాధలు శమించును.

(ఇచ్చట నుపనాహమన మిక్కిలి దట్టముగ పూతపూసి దానిపై చర్మము మున్నగు వానిచే నావిరిని బైటపోనీయక కప్పియుంచుటయని యెరుంగునది. పలుచగ పూయబడినది ప్రలేపము.)

స్తంభాదిహరమాంసోపనాహము.

మూ. ఔదకప్రసహానూపవేసవారాస్సుసంస్కృతాః,
జీవనీయౌషధై స్స్నేహయుక్తాస్స్యురుపనాహనే.　　137
స్తమ్భతోదరుగాయామ(స)శోథాఙ్గగ్రహనాశనాః,
జీవనీయౌషధైస్సిద్ధా సపయస్కా వసాపి వా.　　138

వ్యా. ఉదకమునపుట్టిన జంతువులమాంసమునైనను, ప్రసహ (బలాత్కారముగ నాహారమును లాగి తిను) జంతువులమాంసమునైనను, ఆనూప (జలప్రాంతమున నివసించు) జంతువులమాంసమునైనను, జీవనీయౌషధముల జేర్చి పక్వముచేసి, స్నేహముల జేర్చి సంస్కరించి, వేసవారములుగ సిద్ధముచేసి, వానిచే నుపనాహముచేసినచో, వాతరక్తమునకల్గిన స్తంభము, పోటు, నొప్పి, లాగిపట్టినట్లుండుట, వాపు, అవయవములుపట్టినట్లుండుట, ఈయుపద్రవములన్నియు నివర్తించును.

మరియు పైజెప్పినజంతువులవసను జీవనీయౌషధములచేర్చి పాలను కలిపి సిద్ధముచేసి యుపనాహముచేసినను, పైజెప్పబడిన యుపద్రవములు శమించును.

(వేసవారమన—మాంసమునం దెముకలులేక శుభ్రపరిచి మెత్తగ నూరి యావిరిచే నుడికించి పిప్పళ్లు మిరియాలు మున్నగువాని జేర్చి సంస్కరింపబడినమాంసము.)

స్తంభనాదిహరప్రలేపము.

మూ. ఘృతం సహచరాన్మూలం జీవన్తీ చ్ఛాగలం పయః,
లేపః పిష్టాస్తిలాస్తద్వత్ భృష్టాః పయసి నిర్వృతాః.　　139

వ్యా. గోరంటవేరును మనుబాలవేరును మేకపాలను నేతిని చేర్చి నూరి పట్టువేసి నను, నువ్వులను వేయించి మేకపాలలో చల్లార్చి నూరి పట్టువేసినను పైజెప్పబడిన స్తంభము మున్నగునుపద్రవములు నివర్తించును.

శూలహర ఉమాదిపిష్టలేపము.

మూ. క్షీరపిష్టముమా లేపమేరణ్డస్య ఫలాని చ,
కుర్యాచ్ఛూలనివృత్త్యర్థం శతాహ్వామనిలేఽధికే. 140

వ్యా. వాతాధికవాతరక్తరోగమున శూలనొప్పి కలిగినయెడ అగసివిత్తులనైనను, ఆముదపువిత్తులనైనను, సదాపవిత్తులనైనను పాలను చేర్చి నూరి నొప్పికలిగినచోట పట్టు వేసినచో నివర్తించును.

వాతరక్తాదులకు మహాస్నేహము.

మూ. సమూలాఽగ్రచ్ఛదైరణ్డక్వాథే ద్విప్రాస్థికం పృథక్,
ఘృతం తైలం వసా మజ్జా చానూపమృగపక్షిణామ్. 141
కల్కార్థే జీవనీయాని గవ్యం క్షీరమథాజకం,
హరిద్రోత్పలకుష్ఠైలాశతాహ్వాఽశ్వహనచ్ఛదాః (వరుణచ్ఛదాః).
బిల్వమాత్రాః పృథక్ పుష్పం కాకుభం చాపి సాధయేత్,
మధూచ్ఛిష్టపలాన్యష్టౌ దద్యాత్ శీతేఽవతారితే. 143
శూలేనైషోఽర్దితాఙ్గానాం లేపస్సన్ధిగతేఽనిలే,
వాతరక్తే చ్యుతే భగ్నే ఖఞ్జే కుబ్జే చ శస్యతే. 144

వ్యా. ఆముదపువేళ్లను దానిచిగుళ్లను క్వాథ్యముగ నుంచుకొని క్వాథవిధి ప్రకారము కషాయము కాచి, యందు నేతిని, నువ్వులనూనెను, అనూపదేశమునందలి మృగములయొక్కయు పక్షులయొక్కయు వసను మజ్జను వేరువేరుగ రెండేసిప్రస్థముల వంతున జేర్చి, జీవనీయగణమునందలి కాకోలి మున్నగుద్రవ్యములను, పసుపు, నల్లకలు వలు, చెంగల్వకోష్టు, ఏలకులు, సదాపవిత్తులు, గన్నేరాకు, మద్దిపువ్వులు, వీనిని ఒక్కొక దాని నొక్కొకపలమువంతున గూర్చి కల్కముచేసి కలిపి, స్నేహములకు సమభాగముగ మేకపాలనుకూడ కలిపి (యన్నింటి నొకటిగగూర్చి) స్నేహపాకవిధిప్రకారము పక్వము చేసి సిద్ధమైనపిమ్మట దింపి చల్లారినపిమ్మట మైనమును ఎనిమిదిపలములను పైజెప్పినసిద్ధ స్నేహమున కలిపి యుంచునది.

ఈస్నేహమును సంధిగతవాతరోగమునందు కల్లుశూలయందును, వాతరక్తము నందును, నీళ్లు తొలగినప్పుడును, సంధిభంగమైనపుడును, ఖంజ-కుబ్జవాతములయందును పూయుట కుపయోగింపనగును. పైజెప్పినవ్యాధుల కిది చాల ప్రశస్తమైనది.

కల్పనము—ఇచ్చట స్నేహములు వేరువేరుగ రెండేసిప్రస్థములవంతున నాల్గును చేరి యెనిమిదిప్రస్థములగును. సామాన్యపరిభాషచే స్నేహమునకు నాల్గింతల క్వాథద్రవ ముండవలెనుకావున నాల్గవపాలు మిగుల కాచిన యేరండక్వాథము స్నేహమునకు మూడింత లుండునట్లు కషాయమును కాచవలెను. "ద్రవాన్తరేణ యోగే తు క్షీరం స్నేహసమం విదుః" అను పరిభాష ననుసరించి మేకపాలను స్నేహములకు సమముగ జేర్పనగును. అట్టియెడ క్వాథక్షీరములు రెండును చేరినద్రవము స్నేహమునకు చతుర్గుణ మగును. జీవనీయాదికల్కద్రవ్యములను ఉక్తమానానుసారముగ నొక్కొకపలమువంతున జేర్చి నూరి కల్కము చేయనగును. ఇత్తెరంగున నెనిమిదిప్రస్థముల పరిమితమైన స్నేహ చతుష్టయమును నాల్గింతల కషాయాదిద్రవమున జేర్చి, జీవనీయాదికల్కమును కలిపి స్నేహపాకవిధిప్రకారము స్నేహమును సిద్ధముచేసి, అయ్యది చల్లారినపిదప నెనిమిది పలములు మైనమునుచేర్చి కలిపి యుపయోగించవలెను.

కఫాధికవాతరక్తచికిత్స, అందు అభ్యంజనము.

మూ. శోఫగౌరవకణ్డ్వాద్యైః యుక్తే త్వస్మిన్ కఫోత్తరే,
మూత్రక్షారసురాపక్వం ఘృతమభ్యఞ్జనే హితమ్. 145

వ్యా. కఫాధికవాతరక్తమున వాపును గురుత్వంబును (బరువు), దురదయు మున్నగునుపద్రవములు కల్గియున్నయెడ గోమూత్రమును యవక్షారమును సురామద్య మునుచేర్చి పక్వముచేయబడిన ఘృతముచే నభ్యంజనముచేయుట హితకరము.

కఫాధికవాతరక్తమున సేక-అభ్యంగములకు పద్మకాదిఘృతము.

మూ. పద్మకం త్వక్ సమధుకం సారిబా చేతి తైర్ఘృతం,
సిద్ధం సమధుయుక్తం స్యాత్ సేకాభ్యఙ్గే కఫోత్తరే. 146

వ్యా. పద్మకాష్ఠము, లవంగపుపట్ట, అతిమధురము, సుగంధపాలవేరు వీనిని సమ భాగములుగూర్చి కల్కముచేసి,కల్కమునకు నాల్గింతలు ఘృతమును, ఘృతమునకు నాల్గింతలు జలమును కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి, కఫాధికవాతరక్తమున సేక-అభ్యంగముల కుపయోగింపదగును.

కఫాధికవాతరక్తమున క్షారోదకాదిపరిషేకము.

మూ. క్షారస్తైలం గవాం మూత్రం (క్షీరం తైలం ఘృతం మూత్రం)
జలం చ కటుకైశ్శృతం,
పరిషేకే ప్రశంసన్తి వాతరక్తే కఫోత్తరే. 147

వ్యా. కటురసద్రవ్యములను చేర్చి కాచబడిన ఆవుపాలును, (క్షారోదకంబును) తైలంబును, గోమూత్రంబును కఫాధికవాతరక్తమున పరిషేకమునకై యుపయోగించుట చాల ప్రశస్తము.

కఫాధికవాతరక్తమునకు లేపములు.

మూ. లేపస్సర్షపనిమ్బార్కహింస్రాక్షీరతిలైర్హితః,
శ్లేష్మస్సిద్ధః కపిత్థత్వక్ ఘృతక్షీరైః ససక్తుభిః. 148
గృహధూమో వచా కుష్ఠం శతాహ్వో రజనీద్వయం,
ప్రలేపశ్శూలనుత్ వాతరక్తే వాతకఫోత్తరే. 149
తగరం త్వక్ శతాహ్వైలా కుష్ఠం ముస్తం హరేణుకా,
దారు వ్యాఘ్రనఖం చామ్లపిష్టం వాతకఫాస్రనుత్. 150
మధుశిగ్రోర్హితం తద్వత్ బీజం ధాన్యామ్లసంయుతం,
ముహూర్తం లిప్తమమ్లైశ్చ సిఞ్చేత్ వాతకఫోత్తరమ్. 151

వ్యా. ఆవాలు, వేపపట్ట, జిల్లేడుపట్ట, జటామాంసి, నువ్వులు వీనిని సమభాగములుగ గూర్చి ఆవుపాలతో నూరి వాతాధికవాతరక్తమున ప్రలేపముచేయుట చాల హితకరము. వెలగపట్టను, ఘృతమును, క్షీరమును, సత్తుపిండిని చేర్చి నూరి యుడికించి ప్రలేపముచేయుట మిగుల శ్రేష్ఠము. మరియు కరిధూపము, వస, చెంగల్వకోష్టు, సదాప విత్తులు, పసుపు, మ్రానిపసుపు వీనినన్నిటిని గూర్చి నూరి పట్టువేసినచో వాతకఫాధిక వాతరక్తమున కల్గినశూలనొప్పి నివర్తించును.

గ్రంథితగరము, లవంగపుపట్ట, సదాపవిత్తులు, ఏలకులు, చెంగల్వకోష్టు, తుంగ గడ్డలు, రేణుకలు, దేవదారుచెక్క, వ్యాఘ్రనఖము వీనిని సమభాగములుగూర్చి పుల్లని గంజిపోసి నూరి పట్టువేసిన వాతకఫాధికవాతరక్తము శమించును.

ఎఱ్ఱమునగవిత్తులను పుల్లనికడుగునీళ్లుపోసి నూరి ముహూర్తకాలము శరీరమునకు పూసియుంచి పుల్లనిగంజి తడుపుచున్న వాతకఫాధికవాతరక్తమును హరించును.

వాతరక్తహరత్రిఫలాదికల్కము.

మూ. త్రిఫలావ్యోషపత్రైలాత్వక్ క్షీరీ చిత్రకం వచాం,
విడఙ్గం పిప్పలీమూలం రోమశం వృషకత్వచమ్. 152
ఋద్ధిం తామలకీం చవ్యం సమభాగాని పేషయేత్,
కల్కం లిప్తమయస్పాత్రే (కల్కైర్లిప్త్వాయసీం పాత్రీం)
మధ్యాహ్నే భక్షయేత్తతః. 153
వర్జయేద్దధిశుక్తాని క్షారం వైరోధికాని చ,
వాతాస్రే సర్వదోషేఽపి హితం శూలార్దితే పరమ్. 154

వ్యా. త్రిఫలములు, త్రికటుకములు, లవంగపుపత్రి, ఏలకులు, వెదురుప్పు, చిత్రమూలము, వస, వాయువిడంగములు, మోడి, రోమశము—జటామాంసి (లేక తెల్లనివస), అడ్డసరపుపట్ట, ఋద్ధి, నేలయుసిరిక, చవ్యము వీని సమభాగములుగ గూర్చి మెత్తగ నూరి కల్కముచేసి యాకల్కమును ఉదయకాలమున ఇనుపపాత్రకు లోభాగమున పూసి మధ్యాహ్నమునం దాకల్కమును గ్రహించి భక్షించవలెను. దీనిని సేవించునపుడు పెరుగును, పులిసినగంజి మున్నగువానిని, కారమును, పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యాదులను విడువవలెను. ఇయ్యది త్రిదోషములచే కల్గినవాతరక్తమునను శూలమునందును మిగుల హితకరముగ నుండును. (ఇచ్చట "రోమశం-కాసీసం" అని చక్రపాణిదత్తవ్యాఖ్య యున్నది. ఈయోగమున కాసీసము అయౌగికమని తోచెడి.)

వాతరక్తహరత్రిఫలాదికల్కము.

మూ. బుద్ధ్వా స్థానవిశేషాంశ్చ దోషాణాం చ బలాఽబలం,
చికిత్సితమిదం కుర్యాత్ ఊహాఽపోహావికల్పవిత్. 155

వ్యా. ఇత్తెరంగున వాతరక్తచికిత్సితము విపులముగ జెప్పబడినది. ఊహాపోహావికల్పపరిజ్ఞానమును చక్కగదెలిసినవైద్యవరుడు వాతరక్తము జనించు స్థానవిశేషములను, వాతాదిదోషములయొక్క బలాఽబలములను చక్కగ గమనించి తత్తదనుకూలముగ చికిత్సను కల్పించి చికిత్సచేయవలెను.

వాతరక్తమున అవస్థానుసారముగ చికిత్సావిధి.

మూ. కుపితే మార్గసంరోధాత్ మేదసో వా కఫస్య వా,
అతివృద్ధ్యా(ద్ధే)ఽనిలే నాఽఽదౌ శస్తం స్నేహనబృంహణమ్.

వ్యాయామశోధనాఽరిష్టమూత్రపానైః విరేచనైః,
తక్రాఽభయాప్రయోగైశ్చ శమయేత్కఫమేదసీ. 157

వ్యా. మేదస్సైనను కఫమైనను మిక్కిలి వృద్ధినొంది వాతసంచారమార్గమును నిరోధించుటవలన వాతరక్తవ్యాధియందు వాతము మిక్కిలి ప్రకోపమునొంది యున్న యెడ, అట్టి వృద్ధినొందిన కఫమేదస్సులను వ్యాయామముచేతను, శోధనములచేతను, అరిష్టములను మూత్రములను త్రాగుటచేతను, విరేచనములచేతను, తక్రమును కరకకాయల నుపయోగించుటచేతను తొలుత శమింపచేయవలెను, కాని వాతశాంతికై స్నేహనముల నైనను బృంహణములనైనను ఉపయోగింపజనదు. (వాతప్రకోపమునకు కారణములైన కఫమేదస్సులు పైజెప్పిన వ్యాయామాదులచే శమించినయెడ వాతసంచారమార్గమును నిరోధించుట యుడుగును. దానంజేసి వాతము శమించును. కావున తొలుత స్నేహన బృంహణముల చేయక వ్యాయామాదులనే యాచరింపవలెనని భావము.)

మూ. బోధివృక్షకషాయన్తు ప్రపిబేన్మధునా సహ,
వాతరక్తం జయత్యాశు త్రిదోషమపి దారుణమ్. 158
పురాణయవగోధూమశీధ్వరిష్టసురాసవైః,
శిలాజతుప్రయోగైశ్చ గుగ్గులోర్మాక్షికస్య చ. 159

వ్యా. మరియు పైజెప్పినరీతిగ వాతరక్తమున వాతము ప్రకోపించినపుడు రావి పట్టకషాయమున తేనె చేర్చి త్రాగవలెను. దీనిచేత త్రిదోషముచే జనించి మిక్కిలి క్రూరమైన వాతరక్తంబును శమించును. మరియు ప్రాతవి యగుయవలను, గోధుమలను, శీధు-అరిష్టమద్యములను, సురామద్యమును, ఆసవములను, శిలాజతువును, గుగ్గిలమును, తేనెను, ప్రయోగించినయెడ కఫమేదస్సులు శమించి వాతరక్తము నిమ్మళించును.

మూ. గమ్భీరే రక్తమాక్రాన్తం స్యాచ్చేత్ తద్వాతవజ్జయేత్,
పశ్చాద్వాతే క్రియాం కుర్యాత్ వాతరక్తప్రసాదనీమ్. 160

వ్యా. గంభీరవాతరక్తమున (మాంసము మున్నగుశరీరమునందు లోతుననుండు ధాతువుల నాశ్రయించిన వాతరక్తమున) వాతముచే రక్తము ఆక్రమింపబడి యున్న యెడ తొలుత వాతవ్యాధికి చెప్పినచికిత్సచేసి శమింపచేయవలెను. (ఇచ్చట వాతమే బలిష్ఠముగ నుండుటంజేసి వాతహరచికిత్స చేయవలెనని భావము.)

ఇత్తెరంగున కఫమేదోహరచికిత్సచే కఫమేదస్సులు హరించి, వాతచికిత్సచే వాతము శమించినపిదప వాతము పూర్తిగ హరించుటకై వాతరక్తమునకుజెప్పిన చికిత్సా విధానమును చేయవలెను.

మూ. రక్తపిత్తాఽతివృద్ధ్యా తు పాకమాశు నియచ్ఛతి,
భిన్నం స్రవతి వా రక్తం విదగ్ధం పూయమేవ వా. 161
తయోః క్రియా విధాతవ్యా భేదశోధనరోపణైః,
కుర్యాదుపద్రవాణాం చ క్రియాం స్వాం స్వాచ్చికిత్సితాత్. 162

వ్యా. వాతరక్తవ్యాధియందు రక్తంబైనను పిత్తంబైనను వృద్ధినొంది వాతరక్తమును శీఘ్రముగ పాకము నొందించును. అట్టియెడ పగిలి రక్తము కారును. లేక విశేషముగ పాకమునొందినచో చీమును స్రవించును. అట్టి రక్తపిత్తములచే గల్గినపాకముల యందు భేదనము శోధనము రోపణము నను వ్రణచికిత్సల జేయనగును.

మరియు వాతరక్తమున గల్గు నాయాయుపద్రవములకు స్వతంత్రరూపముగ నుండు నాయావ్యాధులకు చెప్పిన చికిత్సల నే యుపద్రవములకును చేయనగును.

—అధ్యాయవిషయసంగ్రహము.—

మూ. హేతుః స్థానాని మూలం చ యత్స్యాత్ ప్రాయేణ సన్ధిషు,
కుప్యతి ప్రాక్చ తద్రూపం ద్వివిధస్య చ లక్షణమ్. 163
పృథక్ భిన్నస్య లిఙ్గం చ దోషాధిక్యముపద్రవాః,
సాధ్యం యాప్యమసాధ్యం చ క్రియా సాధ్యస్య చాఖిలా. 164
వాతరక్తస్య నిర్దిష్టా సమాసవ్యాసతస్తథా,
మహర్షిణాఽగ్నివేశాయ తథైవావస్థికీ క్రియా. 165

వ్యా. వాతరక్తము జనించుటకు కారణములు, అది జనించుస్థానములు, అయ్యది ప్రాయికముగ సంధులయందు ప్రకోపమునొందుటకు కారణములు, వాతరక్తపూర్వరూపములు, ఉత్తాన-గంభీరభేదములచే ద్వైవిధ్యము; ఆరెండుభేదములకును వేరువేరులక్షణములు, దోషాధిక్యముచే వేరువేరు లక్షణములు, వానియుపద్రవములు, సాధ్య-యాప్య-అసాధ్యలక్షణములు, సాధ్యావస్థనుండు వాతరక్తమునకు చికిత్స, వాతరక్తమునకు అవస్థావిశేషమునుబట్టి చికిత్సావిధానము, ఇవియన్నియు సంగ్రహరూపముగను, విస్తారరూపముగను ఈవాతరక్తచికిత్సిత మనునధ్యాయమున ఋషివర్యుడగు నాత్రేయులచే నగ్నివేశున కుపదేశింపబడినది.

—అధ్యాయసమాప్తి.—

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే, దృఢబలసమ్పూరితే
చికిత్సాస్థానే వాతశోణితచికిత్సితం నామ
ఏకోనవింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమున చికిత్సాస్థానమునందలి దృఢబలసంపూరితభాగమున వాతరక్తచికిత్సితమనునది యేకోనత్రింశాధ్యాయము సమాప్తము.

త్రింశాధ్యాయము.

అవతరణిక:—"నహి వాతాదృతే యోనిః నారీణాం సమ్ప్రదుష్యతి" అనువాక్యముచే వాతసంబంధము లేక స్త్రీలకు యోనిదోషము కల్గుటలేదని చెప్పబడినది. కావున వాతరక్తచికిత్సానంతరము యోనివ్యాపచ్చికిత్సితము చెప్పబడును.

—అధ్యాయప్రారంభము.—

మూ. అథాతో యోనివ్యాపచ్చికిత్సితమధ్యాయం వ్యాఖ్యాస్యామః. 1
ఇతి హ స్మాహ భగవానాత్రేయః. 2

వ్యా. వాతరక్తనిదానమును చెప్పినపిదప యోనివ్యాపత్తుయొక్క చికిత్సితమును దెల్పునధ్యాయమును భగవాను డగునాత్రేయు లుపదేశించినదానికన్న న్యూనాతిరేకము గాకుండ వివరించి చెప్పెదనని యర్థము. (స్త్రీలయోనికి సంబంధించినరోగములు యోనివ్యాపత్తు లనబడును.)

—అగ్నివేశునిప్రశ్నము.—

మూ. దివ్యతీర్థౌషధిమతః చిత్రధాతుశిలావతః,
పుణ్యే హిమవతః పార్శ్వే సురసిద్ధర్షిసేవితే. 3
విహరన్తం తపోయోగాత్ తత్త్వజ్ఞానార్థదర్శినం,
పునర్వసుం జితాత్మానం అగ్నివేశోఽనుపృష్టవాన్. 4
భగవన్! యదపత్యానాం మూలం నార్యః పరం నృణాం,
తద్విఘాతో గదైశ్చాసాం క్రియతే యోనిమాశ్రితైః. 5

తస్మాత్ తేషాం సముత్పత్తిం ఉత్పన్నానాం చ లక్షణం,
సౌషధం శ్రోతుమిచ్ఛామి ప్రజానుగ్రహకామ్యయా. 6

వ్యా. ౧౦౧ మున్నగు నానావిధదివ్యతీర్థములతోడను, బ్రహ్మసువర్చల మున్నగు దివ్యౌషధులతోడను, చిత్రవర్ణములైన గైరికాదిధాతువులతోడను కూడిన హిమాచలముయొక్క దేవతలచేతను సిద్ధులచేతను ఋషివర్యులచేతను సేవింపబడి పరమపావనమైనపార్శ్వమున విహరించువాడును, తపఃప్రభావమునంజేసి వస్తుతత్త్వముల జక్కగ నెరింగినవాడును, జితేంద్రియుడును నగునాత్రేయులను శిష్యుడైనయగ్నివేశు డిత్తెరంగున నడిగెను:—

భగవత్స్వరూపుడైన యోగురువర్యా! లోకమున మనుజులకు సంతానమునకు ముఖ్యకారణభూతులు స్త్రీలు; అట్టిస్త్రీలకు కల్గుసంతానమునకు వారియోనినాశ్రయించిన రోగములు విఘ్నమును కల్గించుచున్నవి. అట్టి సంతానవిచ్ఛేదమునకు కారణములైన యోనిరోగములయొక్క యుత్పత్తికారణములను, వానిలక్షణములను, చికిత్సితములను వినగోరెద. లోకముననుండు ప్రజలహితమును గోరి వానిం జెప్పవేయని యాత్రేయుల నడిగెను.

ఆత్రేయప్రతివచనము.

మూ. ఇతి శిష్యేణ పృష్టస్తు ప్రోవాచర్షివరోఽత్రిజః,
వింశతిః వ్యాపదో యోనేః నిర్దిష్టా రోగసఙ్గ్రహే. 7
మిథ్యాచారేణ తాః స్త్రీణాం ప్రదుష్టేనార్తవేన చ,
జాయన్తే బీజదోషాచ్చ దైవాచ్చ శృణు తాః పృథక్. 8

వ్యా. యోనిరోగములగూర్చి పైజెప్పినరీతిగ శిష్యునిచే ప్రశ్నజేయబడిన యాత్రేయులు ఇట్లు బదులుసెప్ప దొడంగెను:—

యోనివ్యాపత్తులు ఇరువదివిధములుగ రోగసంగ్రహమున (అష్టోదరీయాధ్యాయమున) నిర్దేశింపబడినవి. అయ్యవి మిథ్యాహారవిహారములచేతను, ఆర్తవదోషముచేతను, పుత్రోత్పత్తికి కారణమైన శుక్రశోణితరూపబీజమునందలి దోషముచేతను, జన్మాంతరకృతకర్మపరిపాకముచేతను (యోనివ్యాపత్తులు) సంభవించును. వానిని వేరువేరుగ వివరించెద వినుము. (అని యగ్నివేశునుద్దేశించి యాత్రేయుడు చెప్పెనని భావము.)

(ఇచ్చట అష్టోదరీయాధ్యాయమున "వింశతిః యోనివ్యాపదః ఇతి—వాతికీ... వ్యాపదః" (సూ. అ. ౧౯. సూ. ౩౮,) అని నిర్దేశింపబడిన వివరణము నెరుంగునది.)

1. ఇరువదివిధములైన యోనివ్యాపత్తుల ప్రత్యేకలక్షణములు, అందు వాతికీలక్షణము.

మూ. వాతలాహారచేష్టాయాః వాతలాయాః సమీరణః,
వివృద్ధో యోనిమాశ్రిత్య యోనేస్తోదం సవేదనమ్. 9
స్తమ్భం పిపీలికాసృప్తిమివ కర్కశతాం తథా,
కరోతి సుప్తిమాయాసం వాతజాం శ్చాపరాన్ గదాన్. 10
సా స్యాత్ సశబ్దరుక్ఫేన తనురూక్షార్తవాఽనిలాత్,

వ్యా. వాతప్రకృతికలస్త్రీ వాతమును వృద్ధినందించు పదార్థముల నాహారమునకై యుపయోగించినను, వాతమునువృద్ధినొందించు విహారాదిచేష్టలజేసినను వాతము మిక్కిలి వృద్ధినొంది (ప్రకుపితమై) యోనిలోచేరి యోనియందు సూదులచేబొడిచినరీతి పోటును నొప్పిని కల్గించి స్తంభింపజేయును. చీమలు పారాడినవిధముగ గులగులమని జిలపుట్టును. యోని కఱకుబారి స్పర్శము నెరుంగక బాధను కల్గించును. ఇంతియకాక వాతప్రకోపమునకల్గు నాయారోగముల గల్గించును. ఈవ్యాధికలస్త్రీకి శబ్దముతోడను నొప్పితోడను నురుగుతోడను కూడి రూక్షమైనరక్తము యోనినుండి సూక్ష్మముగ (ఆర్తవకాలము కాని సమయమునందును) పలుమారు వెడలును.

ఇచ్చట పైలక్షణములతోగూడిన రక్తము అనార్తవకాలమందును స్రవించునని చెప్పుటవలన నియ్యది వాతికప్రదరరూపమైన యోనివ్యాపత్తని యెరుంగునది. ఇట్లేరంగు ననే క్రింద చెప్పబడు పైత్తికశ్లైష్మికములయందును పైత్తికశ్లైష్మికప్రదరరూపములైన యోనివ్యాపత్తులని యెరుంగునది.

2. పైత్తికీలక్షణము.

మూ. వ్యాపత్కట్వమ్లలవణక్షారాద్యైః పిత్తజా భవేత్. 11
దాహపాకజ్వరోష్ణార్తా నీలపీతాఽసితార్తవా,
భృశోష్ణకుణపస్రావా యోనిస్స్యాత్పిత్తదూషితా. 12

వ్యా. కటు-అమ్ల-లవణరసములును క్షారములును మున్నగువాని నధికముగ సేవించుటవలన పిత్తము ప్రకోపమునొంది యోనివ్యాపత్తును కల్గించును. ఈవ్యాధిచే పీడింపబడినస్త్రీకి తాపము కల్గును. యోనియందు పుండగును. జ్వరంబును ఉష్ణంబును వ్యాపించును. ఆర్తవము నీలవర్ణంబైనను పచ్చనిరంగైనను, నల్లనిరంగైనను కల్గి మిక్కిలి వేడి కల్గి పీనుగవంటి దుర్గంధము కల్గి (యనార్తవ (ఋతుమతి కాని)సమయమునందును) పలుమారు వెడలుచుండును. ఇయ్యది పిత్తమున గల్గిన యోనివ్యాపత్తని యెరుంగునది.

3. శ్లైష్మికీలక్షణము.

మూ. కఫోఽభిష్యన్దిభిర్వృద్ధః యోనిం చేద్దూషయేత్ స్త్రియాః,
స కుర్యాత్పిచ్ఛిలాం శీతాం కణ్డుగ్రస్తాఽల్పవేదనామ్. 13
పాణ్డువర్ణాం తథా పాణ్డు పిచ్ఛిలార్తవవాహినీం,

వ్యా. అభిష్యందిపదార్థముల సేవింపుటంజేసి కఫము మిక్కిలి వృద్ధినొంది (ప్రకుపితమై) స్త్రీయొక్క యోనిస్థానమున జేరినపుడు యోని పిచ్ఛిలంబును, చల్లనైనదియు, దురదచే వ్యాప్తంబును, స్వల్పముగ బాధను కల్గినదియు, పాండువర్ణంబును నగును. మరియు నందుండి పాండువర్ణంబును, పిచ్ఛిలంబును నైన ఋతురక్తము (అనార్తవ కాలమునందును) పలుమారు స్రవించుచుండును. ఇయ్యది శ్లైష్మికి (కఫప్రకోపమునగల్గిన) యోనివ్యాపత్తని యెరుంగనగును.

4. సాన్నిపాతిక యోనివ్యాపత్తులక్షణము.

మూ. సమశ్నన్త్యాః రసాన్ సర్వాన్ దూషయిత్వా త్రయో మలాః 14
యోనిగర్భాశయస్థాః స్వైః యోనిం యుఞ్జన్తిలక్షణైః,
సా భవేద్దాహశూలార్తా శ్వేతపిచ్ఛిలవాహినీ. 15

వ్యా. వాతాదిత్రిదోషమును వేరువేరుగ ప్రకోపింపజేయు నాయారసమును అన్నిటిని సమకాలమున నధికముగ భుజించుస్త్రీకి త్రిదోషంబులును సమకాలమున ప్రకోపమునొంది యోనియందును గర్భాశయమునందును జేరి, ఆయాదోషముచే గల్గిన వ్యాపత్తులకు వేరువేరుగ జెప్పబడిన లక్షణములతో గూడిన యోనివ్యాపత్తును కల్గించును. ఇయ్యది సాన్నిపాతికయోనివ్యాపత్తని యెరుంగునది. మరియు నీయోనివ్యాపత్తునందు శ్వేతవర్ణంబును పిచ్ఛిలంబు నైన ఋతురక్తము యోనియందు మంటను పోటును కల్గించి విశేషముగ స్రవించును.

5. రక్తయోనియను యోనివ్యాపత్తులక్షణము.

మూ. రక్తపిత్తకరైర్నార్యా రక్తం పిత్తేన దూషితం,
అతిప్రవర్తతే యోన్యాం లబ్ధే గర్భేఽపి సాఽసృజా(సాఽప్రజా).

వ్యా. రక్తమును పిత్తమును కూడ వృద్ధినొందించు నాహారవిహారాదులచేత రక్తంబును పిత్తంబును మిక్కిలి వృద్ధినొందును. అట్టియెడ పిత్తముచే రక్తము దుష్టమై స్త్రీ గర్భవతిగ నున్నపుడును యోనినుండి పలుమారు అప్పుడప్పుడును రక్తము అధికముగ

స్రవించుచుండును. ఇయ్యది రక్తదోషముచే గల్గిన రక్తప్రదరమని యెరుంగునది. ర
బధికముగ వెడలుటంజేసి రక్తయోని యనియు చెప్పబడును.

ఇచ్చట "లబ్ధే గర్భేఽపి సాఽప్రజా" అనుపాఠమున "పైజెప్పినరీతిగ ర
అధికముగ వెడలుటవలన గర్భము రానేరదు. ఒకవేళ గర్భము కల్గినను అప్పుడు ర
అధికముగ వెడలుటవలన గర్భము సంపూర్ణము కాక నడుమనే విచ్ఛిన్నమగును
సంతతి కల్గనేర"దని యర్థము. లోకమున గర్భమునుధరించిన కొందరు స్త్రీలకు అట్టి
యమున రక్త మధికముగ స్రవించుచున్నను గర్భము నిరపాయముగ వృద్ధినొంది స
మున సుఖముగ ప్రసవించి, వారిసంతతి యవిచ్ఛిన్నముగ వృద్ధినందుటను ప్రత్యక్ష
జూచుచున్నాము. కావున 'అప్రజా' అనుపాఠము ననుసరించి వ్రాసినయభిప్రాయ
ప్రాయికమని యెరుంగునది.

6. అరజస్కాలక్షణము.

మూ. యోనిగర్భాశయస్థం చేత్ పిత్తం సన్దూషయేదసృక్,
సాఽరజస్కా మతా కార్శ్యవైవర్ణ్యజననీ భృశమ్.

వ్యా. యోనియందును గర్భాశయమునందును పిత్తము చేరి యందలి రక్తమ
చెరిచినయెడ ఋతురక్తము యథాకాలమున బైటవెడలక శరీరము కృశించి పట్ట
మారియుండును. ఇయ్యది అరజస్కయను యోనివ్యాపత్తని చెప్పబడును.

7. అచరణాలక్షణము.

మూ. యోన్యామధావనాత్కణ్డూం జాతాః కుర్వన్తి జన్తవః,
సా స్యాదచరణా, కణ్ద్వా తయాఽతినర కాంక్షిణీ.

వ్యా. యోనిని శుభ్రముగ నీటిచే కడగకుండుటవలన నందు క్రిములు
మిక్కిలి తీవ్రమైనజిలను పుట్టించును. అట్టి దురదచేత స్త్రీ (సంభోగనిమిత్తమై)
షుల నధికముగ కోరుచుండును. ఇయ్యది అచరణయను యోనివ్యాపత్తని చెప్పబ
(ఈవ్యాధిని వాగ్భటాచార్యులు విప్లుతయని చెప్పిరి.)

8. అతిచరణాలక్షణము.

మూ. పవనోఽతివ్యవాయేన శోఫ-సుప్తి-రుజః స్త్రియాః,
కరోతి కుపితో యోనౌ సా చాఽతిచరణా మతా.

వ్యా. స్త్రీలు మితిమీరి సంభోగమును చేయుటవలన (అట్టి యభిఘాతమ
జేసి) వాతము ప్రకోపమునొంది యోనియందు శోఫమును స్పర్శమును దెలియక

టను తీవ్రమైనబాధను కల్గించును. ఇయ్యది (సంభోగము నధికముగ నాచరించుటచేత కల్గుటంజేసి) అతిచరణయను యోనివ్యాపత్తని చెప్పబడును.

9. ప్రాక్చరణాలక్షణము.

మూ. మైథునాదతిబాలాయాః పృష్ఠకట్యూరువంక్షణమ్,
రుజన్ దూషయతే యోనిం వాయుః ప్రాక్చరణా హి సా. 20

వ్యా. మిక్కిలి పసిదియైనస్త్రీ మితిమీరి సంగమమును చేసినయెడ వాతము మిక్కిలి ప్రకోపమునొంది వీపునందును నడుమునందును తొడలయందును గజ్జల యందును తీవ్రమైన బాధకల్గించుచు యోనిని దుష్టముగజేయును. ఇయ్యది పురుష సంయోగమునకు యుక్తముకాని బాల్యముననే అధికముగ మైథునము నాచరించుటవలన కల్గుటంజేసి ప్రాక్చరణయను యోనివ్యాపత్తని యన్వర్థముగ చెప్పబడును.

10. ఉపప్లుతాలక్షణము.

మూ. గర్భిణ్యాః శ్లేష్మలాభ్యాసాత్ ఛర్దినిశ్శ్వాసనిగ్రహాత్,
వాయుః క్రుద్ధః (వృద్ధః) కఫం యోనిం ఉపనీయ ప్రదూషయేత్,
పాణ్డుం సతోదమాస్రావం శ్వేతం స్రవతి వా కఫం,
కఫవాతామయవ్యాప్తా సా స్యాత్ యోనిరుపప్లుతా. 22

వ్యా. గర్భవతిగ నుండుస్త్రీ కఫమును వృద్ధినొందించు నాహారవిహారములను నిరం తరముగ నలవాటుచేయుచున్నను, వమనమును నిశ్వాసమును వెడలనీయక నిరోధించి నను వాతము మిగుల ప్రకోపమునొంది కఫమును యోనియందు చేర్చి యోనిని చెరచును. దానంజేసి పాండువర్ణంబైనను తెల్లనిరంగైనను కలకఫమునైనను ద్రవమునైనను స్రవింప జేయును. అట్టియెడ యోనియందు పోటును కఫ-వాతరోగంబులును వ్యాపించును. అట్టి కఫవాతరోగముల యోని బాధింపబడుటంజేసి యియ్యది యుపప్లుతయను యోని వ్యాపత్తు అని చెప్పంబడును.

11. పరిప్లుతాలక్షణము.

మూ. పిత్తలాయాః నృసంవాసే క్షవథూద్గారధారణాత్,
పిత్తసమ్మూర్ఛితో వాయుః యోనిం దూషయతి స్త్రియాః. 23
శూనా స్పర్శాక్షమా సార్తిః నీలపీతమసృక్ స్రవేత్,
శ్రోణివంక్షణపృష్ఠార్తిజ్వరార్తాయాః పరిప్లుతా. 24

వ్యా. పిత్తం బధికముగనుండు స్త్రీ పురుషునితో సంభోగముచేయుసమయమున తుమ్ములను త్రేనుపులను నిరోధించినయెడ మిక్కిలి వృద్ధినొందియుండు పిత్తముతో గూడినవాతము ప్రకోపమునంది యోనిని చెరచును. దానంజేసి యోని వాచి చేత తాకినను స్పర్శమునోరువజాలక, బాధతో గూడి నీలవర్ణంబైనను పచ్చనిరంగైనను కలరక్తమును స్రవించును. అట్టియెడ పిరుదులయందును గజ్జలయందును వీపునందును నొప్పి కల్గును, జ్వరము వ్యాపించును. ఇయ్యది పరిప్లుతయను యోనివ్యాపత్తని చెప్పబడును.

12. ఉదావర్తినీలక్షణము.

మూ. వేగోదావర్తనాద్యోనిం ఉదావర్తయతేఽనిలః,
సా రుగార్తా రజః కృచ్ఛ్రేణోదావృత్తం (త్య) విముఞ్చతి. 25
ఆర్తవే సా విముక్తే తు తత్క్షణం లభతే సుఖం,
రజసో గమనాదూర్ధ్వం జ్ఞేయోదావర్తినీ బుధైః. 26

వ్యా. రక్తము వెడలనున్నపుడు దానిని వెడలనీయక నిరోధించుటవలన వాతము ప్రకోపించి యోనిని ఉదావృత్తవాతము కలదానినిగ (యోనియందలివాతము పైకి వ్యాపించునట్లు) చేయును. అట్టియెడ యోనియందు మిక్కిలి తీవ్రమైన వేదనకల్గి, పైకి వ్యాపించినరక్తమును మిగుల కష్టముచే విసర్జించును. ఇత్తెరంగున కష్టముచే ఋతురక్తము వెడలినపిదప క్షణకాలము స్త్రీ సుఖమునొందును. ఈవ్యాధియందు ఆర్తవము పైజెప్పిన రీతిగ విలోమగమనము కలిగి పైకి వ్యాపించుటవలన ఉదావర్తినియని యన్వర్థముగ చెప్పబడు యోనివ్యాపత్తు అని యెరుంగునది.

13. కర్ణికాలక్షణము.

మూ. అకాలే వాహమానాయాః గర్భేణ పిహితోఽనిలః,
కర్ణికాం జనయేద్యోనౌ శ్లేష్మరక్తేన మూర్ఛితః. 27
రక్తమార్గాఽవరోధిన్యా సా తయా కర్ణినీ మతా, .

వ్యా. గర్భవతియైనస్త్రీ ప్రసవసమయముకాని యితరకాలమున అట్టిగర్భమును వెడలించుటకై బలాత్కారముగ ముక్కినయెడ వాతము గర్భముచే నడ్డగింపబడి ప్రకుపితమై శ్లేష్మముతోడను రక్తముతోడను కూడి యోనియందు కర్ణికను (తామరపువ్వులోనుండు గుండ్రని యవయవవిశేషమువంటి యాకారమును) కల్గించును. అయ్యది రక్తమార్గమును నిరోధించును. అట్టికర్ణిక కల్గినవ్యాపత్తు కర్ణినియని యన్వర్థముగ జెప్పబడును.

14. పుత్రఘ్నీలక్షణము.

మూ. రౌక్ష్యాద్వాయుర్యదా గర్భం జాతం జాతం వినాశయేత్. 28
దుష్టశోణితజం నార్యాః పుత్రఘ్నీ నామ సా మతా,

వ్యా. వాతమును ప్రకోపింపజేయు నాహారాదులచే వాతము మిగుల ప్రకోపము నొంది స్త్రీలయొక్క పుత్రోత్పాదకమైన ఆర్తవశోణితమును చెరచి అట్టిస్త్రీలకు గర్భము కల్గినప్పుడు తనయందలి రూక్షగుణాధిక్యముచేత శిశువును చంపును. ఇత్తెరంగున పలుమారు పుట్టుచుండు శిశువులనెల్ల చంపుచుండును. ఈవ్యాధి పుత్త్రుల చంపునట్టిదికాన పుత్రఘ్నియని యన్వర్థముగచెప్పబడు యోనివ్యాపత్తని యెరుంగునది. (ఇచ్చట పుత్రోత్పాదనహేతువైన శోణితము వాతముచే చెడుట ఈవ్యాధికి ముఖ్యకారణము.)

15. అంతర్ముఖీలక్షణము.

మూ. వ్యవాయమతితృప్తాయా భజన్త్యా స్త్వన్నపీడితః. 29
వాయుర్మిథ్యాస్థితాఙ్గాయాః యోనిస్రోతసి సంస్థితః,
వక్రయత్యాననం యోన్యాస్సాస్థిమాంసానిలార్తిభిః. 30
భృశార్తిర్మైథునాశక్తా యోనిరన్తర్ముఖీ మతా,

వ్యా. పరిమితికి మిక్కుటముగ తృప్తిగ భుజించినస్త్రీ హెచ్చుతగ్గులుగనుండు ప్రదేశమున వ్యత్యస్తముగ పరుండి పురుషునితో సంభోగము చేసినయెడ భుజింపబడిన యాహారముచే వాతము పీడింపబడి యోనియొక్క స్రోతోమార్గమున జేరి అందలి అస్థులను, మాంసములను వాతసంబంధమయిన బాధలను కల్గించుచు యోనియొక్క ముఖమును వక్రముగ చేసి లోనికి ప్రవేశింపజేయును. అట్టియెడ మిక్కిలి తీవ్రమైనబాధ కల్గి సంభోగానర్హమగును. ఇది అంతర్ముఖియను యోనివ్యాపత్తు.

16. సూచీముఖీలక్షణము.

మూ. గర్భస్థాయాః స్త్రియా రౌక్ష్యాద్వాయుర్యోనిం ప్రదూషయన్.
మాతృదోషాదణుద్వారం కుర్యాత్సూచీముఖీ తు సా,

వ్యా. గర్భోత్పత్తికి కారణభూతురాలయిన తల్లియొక్క ఆర్తవము వాతముయొక్క రూక్షగుణముచే దుష్టమైనయెడ అట్టియార్తవముచేత సంభవించిన గర్భమునందలి శిశువుయొక్క యోనిద్వారము వాతము తనరౌక్ష్యగుణముచే శోషింపజేసి అట్టియవయవమును మిక్కిలి సూక్ష్మమయినద్వారముకలదానినిగ చేయును. ఇయ్యది సూదిని

బోలె మిగుల సూక్ష్మద్వారమై యుండుటంజేసి సూచీముఖియని యన్వర్థముగ చెప్పబడును. ఈవ్యాధి తల్లియొక్క దోషమువలన గర్భమునందలి స్త్రీశిశువుకు సంభవించును.

17. శుష్కయోనిలక్షణము.

మూ. వ్యవాయకాలే రుద్ధస్య వేగాన్ ప్రకుపితోఽనిలః. 32
కుర్యాద్విణ్మూత్రసంగార్తిం శోషం యోనిముఖస్య చ,

వ్యా. సంభోగకాలమున స్త్రీ మలమూత్రాదివేగముల నిరోధించి యున్నయెడ అట్టి వేగనిరోధముచే వాతము ప్రకుపితమై మలమూత్రముల నడ్డగించి యోనిని ముఖమున ద్రవములేక శుష్కింపచేయును. ఇయ్యది శుష్కయోనియను యోనివ్యాపత్తని యెఱుంగునది.

18. వామినీలక్షణము.

మూ. షడహాత్ సప్తరాత్రాద్వా శుక్రం గర్భాశయం గతమ్. 33
సరుజం నీరుజం వాపి యా స్రవేత్సా తు వామినీ,

వ్యా. ఋతుస్నానముచేసిన స్త్రీ పురుషునియొక్క శుక్రమును గర్భాశయమున చేరినపిదప వాతము ప్రకోపమునొంది ఆఱు యేడుదినములకు లోపల బాధతోకూడియైనను, బాధలేకయైనను స్రవింపజేయును. ఈయోనివ్యాపత్తు వామిని (గ్రహింపబడిన శుక్రమును వెడలించునది) యని యన్వర్థముగ చెప్పబడినది.

19. షండీలక్షణము.

మూ. బీజదోషాత్తు గర్భస్థమారుతోపగతాశయా. 34
నృద్వేషిణ్యస్తనీ చైవ షణ్ఢీ స్యాదనుపక్రమా,

వ్యా. గర్భోత్పత్తికారణమైన తల్లియొక్క ఆర్తవమునందలి గర్భాశయోత్పాదనభాగము వాతముచే దుష్టమైనయెడ అట్టిశోణితముచే జనించిన స్త్రీశిశువునకు గర్భాశయము చెడును. దానంజేసి యాస్త్రీశిశువు పురుషునియం దభిలాషలేక సంభోగేచ్ఛయే బొత్తుగ లేకయు, స్తనములు పొడమకయు నుండును. ఈయోనివ్యాపత్తు షండి యని చెప్పబడును. (ఈవ్యాధియు తల్లియొక్క బీజదోషమువలన కల్గును.)

20. మహాయోనిలక్షణము.

మూ. విషమం దుఃఖశయ్యాయాం మైథునాత్కుపితోఽనిలః. 35
గర్భాశయస్య యోన్యాశ్చ ముఖం విష్టంభయేత్స్త్రియాః,

అసంవృతముఖీ సార్తిః రూక్షఫేనాస్రవాహినీ. 36
మాంసోత్సన్నా మహాయోనిః పర్వవంక్షణశూలినీ,

వ్యా. సంభోగకాలమున స్త్రీ శరీరమునకు కష్టమును కల్గించు శయ్యపైనుండి వ్యత్యస్తముగ సంభోగము చేసినయెడల వాతము ప్రకోపమునొంది స్త్రీయొక్క గర్భాశయనుయొక్కయు యోనియొక్కయు ద్వారమును పెద్దదిగ విస్తరింపజేయును. దానంజేసి యాద్వారము మరల యథాస్థితముగ మూసికొనకయుండును. మిక్కిలి బాధ కల్గును. అందుండి రూక్షమగు నురుగును రక్తమును వెడలుచుండును. మాంసము వెలుపలికివచ్చియుండును. కీళ్లయందును, గజ్జలయందును మిక్కిలి తీవ్రమైనపోటు కల్గును. ఈయోనివ్యాపత్తు మహాయోనియని యవ్యక్తముగ జెప్పబడును.

యోనివ్యాపత్తులచే గల్గు రోగవిశేషములు.

మూ. ఇత్యేతైర్లక్షణైః ప్రోక్తాః వింశతిర్యోనిజాః గదాః. 37
న శుక్రం ధారయత్యేభిః దోషైర్యోనిరుపద్రుతా,
తస్మాద్గర్భం న గృహ్ణాతి స్త్రీ గచ్ఛత్యామయాన్బహూన్. 38
గుల్మార్శః ప్రదరాదీంశ్చ వాతాద్యైశ్చాతిపీడనం,

వ్యా. ఇత్తెరంగున "వింశతిర్వ్యాపదోయోనే" అని నిర్దేశింపబడిన యిరువదివిధములయిన యోనివ్యాపత్తురోగములు వానిని ప్రత్యేకలక్షణములచే వివరించి చెప్పబడినది. ఈవ్యాధులచే నుపద్రవమునొందినయోని గర్భోత్పత్తికికారణమైన శుక్రమును గ్రహించి ధరింపనేరదు. కావున ఈవ్యాధిపీడితురాలగుస్త్రీ యెుకప్పుడును గర్భమును ధరింపజాలదు. మరియు గుల్మము, అర్శోరోగము యోనివ్యాపత్తుకు సమానమైన రక్తప్రదరము మున్నగు రోగములను పొంది, వాతపిత్తకఫములచేనైన నానావిధబాధల ననుభవించుచు చాలకష్టముపడును.

ఇచ్చట "దోషైర్యోనిరుపద్రుతం" అనుచోట దోషశబ్దము రోగసామాన్యవాచకము. ఈవిషయమునే విమానస్థానమున "దోషా హ్యాపిచ రోగశబ్దం......... లభన్తే;.........తత్ర దోషేషు చైవ వ్యాధిషు చ రోగశబ్దస్సమానః" (వి. అ. 6. సూత్ర. 5.) అని చెప్పబడియున్నది. మరియు రక్తప్రదరరోగము యోనివ్యాపత్తులలో అంతర్భూతమయినదని కొందరు చెప్పెదరు. కొందరు రక్తప్రదరము యోనివ్యాపత్తులకన్న వేరైనదనియే చెప్పిరి. ఈమతము నవలంబించియే మాధవకరుడు రక్తప్రదరనిదానమును ప్రత్యేకముగ చెప్పెను.

వ్యా. వ్యాపత్తు లన్నిటియందును మిక్కిలి మృదువులగు వమనవిరేచనాది పంచకర్మలచేతను స్త్రీకి నుపచరించి, విధ్యుక్తముగ స్నేహస్వేదములచేసి శరీరమునందలి బాహ్యాభ్యంతరములయందును అంతట శుద్ధమైనపిదప నాస్త్రీకి క్రిందచెప్పబడు చికిత్సావిధానమును చేయనగును. (ఇచ్చట "పంచభిః" అనుపదము చికిత్సా సామాన్యమున కుపలక్షణము కావున యోనివ్యాపత్తునందు చేయబడు చికిత్సలన్నియు మృదువుగ నుండవలెను కాని తీక్ష్ణముగ నుండదగదని యర్థము. మరియు వమనాది పంచకర్మలును శరీరమునందలి బాహ్యాంతర్భాగముల కంతటికి నుపకారకమును కావున యోనిగతరోగముల శమింపజేయుటకును సమర్థములగునని యెరుంగునది).

వాతికయోనివ్యాపచ్చికిత్స.

మూ. వాతవ్యాధిహరం కర్మ వాతార్తానాం సదా హితం,
ఔదకానూపజైర్మాంసైః క్షీరైస్సతిలతణ్డులైః. 47
సవాతఘ్నౌషధైర్నాడీకుమ్భీస్వేదైరుపాచరేత్,
అక్తాం లవణతైలేన సాశ్మప్రస్తరసంకరైః. 48
స్విన్నాం కోష్ణామ్బుసిక్తాఙ్గీం వాతఘ్నైర్భోజయేద్రసైః,

వ్యా. వాతముచే కల్గినయోనివ్యాపత్తు పీడితులగువారలకు వాతవ్యాధిహరమగు చికిత్సావిధానము ఎల్లప్పుడును హితకరమై యుండును. యెట్లనగా:—నువ్వులను, తండులములను, వాతహరంబులగు నౌషధములను చేర్చి పక్వముచేయబడిన ఉదకమున నుండు జంతువులయొక్కయు, ఆనూప జంతువులయొక్కయు మాంసములచేనైనను; ఆవుపాలచేనైనను; నాడీస్వేదములను, కుమ్భీస్వేదములను విధ్యుక్తప్రకారముగ చేసి యుపచరించవలయును. మరియు సైంధవలవణముతో కూడి తైలమును శరీరమునకుపూసి అశ్మఘన-ప్రస్తర-సఙ్కరస్వేదములను చేయవలయును. ఇత్తెరంగున స్వేదవిధిని చేసిన పిదప శరీరమునందంతట గోరువెచ్చనినీటిచే స్నానము చేయించి వాతహరములగు ద్రవ్యములచే సిద్ధముచేయబడిన మాంసరసములతో భుజింప చేయవలయును.

వాతికయోనిరోగమునకు బలాదితైలము.

మూ. బలాద్రోణద్వయక్వాథే ఘృతతైలాఢకం పచేత్. 49
(ఘృతతైలాఢకద్వయం).
స్థిరాపయస్యాజీవన్తీవీరర్షభకజీవకైః,
శ్రావణీపిప్పలీముద్గపీలుమాషాఖ్యపర్ణిభిః. 50

శర్కరాక్షీరకాకోలీకాకనాసాభిరేవ చ,
పిష్టైశ్చతుర్గుణక్షీరే సిద్ధం పేయం యథాబలమ్. 51
వాతపిత్తకృతాన్రోగాన్హత్వా గర్భం దధాతి తత్,

వ్యా. చిట్టాముట్టికషాయము రెండుద్రోణములు, నెయ్యి యొకద్రోణము, నువ్వుల నూనె యొకద్రోణము, వీని నొకటిగ జేర్చి, అందు ముయ్యాకుపొన్న, పిన్నమనుబాల, పాలకూర, కాకోళి, ఋషభకము, జీవకము, పెద్దబోదతరము, పిప్పళ్లు, అడవిపెసర, దొండ, అడవిమినుము, చక్కెర, క్షీరకాకోళి, కాకిదొండ, వీని నన్నిటిని సమభాగ ములుగ చేర్చి స్నేహమునకు నాల్గవవంతుండునట్లు పరిమాణముకల్పించి నూరి కల్కము చేసి పైజెప్పిన ఘృతమునకలిపి స్నేహమునకు నాల్గింతలు ఆవుపాలనుచేర్చి స్నేహపాక విధిప్రకారము పక్వముచేయునది. ఈఘృతమును రోగికి బలానుసారముగ త్రాగించిన యెడ వాతపిత్తముచేకల్గిన రోగములనన్నిటిని హరించి గర్భమును ధరించును.

ఇచ్చట క్వాథకల్పనమున చిట్టాముట్టిని ద్రోణద్వయ పరిమితముగ నుంచుకొని దానికి చతుర్గుణముగ జలమునుచేర్చి నాల్గవవంతు (రెండుద్రోణములు) క్వాథము మిగులునట్లు సిద్ధము చేయనగును. ముయ్యాకుపొన్న మొదలగు కల్కద్రవ్యములన్నియుం చేరి స్నేహమునకు నాల్గవవంతు పరిమితమగునట్లు కల్పింపనగును. ఇయ్యది సామాన్యపరి భాషానుసారమైన కల్పనము.

యోనిరోగమునకు కాశ్మర్యాదిఘృతము.

మూ. కాశ్మర్యత్రిఫలాద్రాక్షాకాసమర్దపరూషకైః 52
పునర్నవాద్విరజనీకాకనాసాసహాచరైః,
శతావర్యా గుడూచ్యాశ్చ ప్రస్థమక్షసమైః ఘృతాత్. 53
సాధితం యోనివాతఘ్నం గర్భదం పరమం పిబేత్,

వ్యా. పెద్దగుమ్ముడు, త్రిఫలములు, ద్రాక్షపండు, కసివింద, చిట్టీత, గలిజేరు, పసుపు, మ్రానిపసుపు, కాకిదొండ, ములుగోరింట, పిల్లిపీచర, తిప్పతీగె వీనిని ప్రత్యేక మొక్కొక్కకర్షమువంతున చేర్చి ప్రస్థపరిమితమైన ఆవునేతిలో కలిపి ఘృతపాకవిధి ప్రకారము పక్వముచేసి పానముచేసిన యోనికి సంబంధించిన వాతరోగముల నన్నిటిని శమింపజేసి గర్భమును కల్గించును. (ఇచ్చట ద్రవమును నిర్దేశించకుండుటవలన "ద్రవే ష్యనుక్తే జలమేవదేయం" అను పరిభాషననుసరించి ఘృతమునకు చతుర్గుణము జలమును చేర్చి పక్వము చేయునది.)

యోనిరోగమున పిప్పల్యాద్యుపయోగము.

మూ. పిప్పలీకుఞ్చికాజాజీ (కింశుకాజాజీ) వృషకం సైన్ధవం వచామ్. 54
యవక్షారాజమోదే చ శర్కరాం చిత్రకం తథా,
పిష్ట్వా సర్పిషి భృష్టాని పాయయేత ప్రసన్నయా. 55
(పిష్ట్వా ప్రసన్నయాఽఽలోడ్య ఘృతభృష్టాని దాపయేత్.)
యోనిపార్శ్వార్తిహృద్రోగగుల్మార్శోవినివృత్తయే,

వ్యా. పిప్పళ్లు, నల్లజీలకఱ్ఱ, తెల్లజీలకఱ్ఱ, అడ్డసరము, సైంధవలవణము, వస, యవక్షారము, ఓమము, చక్కెర, చిత్రమూలము, వీనినన్నిటిని సమభాగములుగ గూర్చి నేతిలో వేయించి మెత్తగ చూర్ణము చేసి మద్యము పైతేటలో గలిపి అగ్నిబలానుసారముగ సేవించినయెడ యోనిశూలంబును, పార్శ్వశూలంబును, హృద్రోగమును, గుల్మము, నర్శోరోగము, అనునీవ్యాధుల నన్నిటిని హరించును.

యోనిరోగమునకు వృషాదికల్కపానములు.

మూ. వృషకం మాతులుఙ్గస్య మూలాని మదయన్తికామ్. 56
పిబేత్సలవణైర్మద్యైః పిప్పలీకుఞ్చికే తథా.
రాస్నాశ్వదంష్ట్రావృషకైః పిబేచ్ఛూలే శృతం పయః. 57

వ్యా. అడ్డసరము, మాదీఫలవృక్షముయొక్క వేళ్లు, మల్లెవేళ్లు, వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసియైనను; పిప్పళ్లను, నల్లజీలకఱ్ఱను సమభాగములుగ గూర్చి చూర్ణము చేసియైనను; మద్యమున గలిపి సైంధవలవణమును అందు చేర్చి త్రాగవలయును. మరియు సన్నరాష్ట్రము, పల్లేరు, అడ్డసరము, ఈమూటిని సమభాగములుగ గూర్చి పాలలో కలిపి కాచి త్రాగవలయును. దీనిచేత యోనిశూలము నివర్తించును.

యోనిరోగమునందు పరిషేకము.

మూ. గుడూచీత్రిఫలాదన్తీక్వాథైశ్చ పరిషేచయేత్,

వ్యా. తిప్పతీగె, త్రిఫలములు, దంతివేళ్లు వీనిని సమభాగములుగ గూర్చి క్వాథము చేసి సుఖోష్ణముగ యోనికి సేచనము చేసినయెడ యోనిశూలను హరించును.

యోనిశూలహరపిచుధారణము.

మూ. సైన్ధవం తగరం కుష్ఠం బృహతీ దేవదారు చ. 58
సమాంశైస్సాధితం కల్కైః తైలం ధార్యం రుజాపహమ్,

వ్యా. సైంధవలవణము, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, పెద్దములక, దేవదారు చెక్క వీనిని సమభాగములుగ గూర్చి కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు నువ్వుల నూనెను చేర్చి తైలమునకు నాల్గింతలు జలమును చేర్చి తైలపాకవిధిప్రకారము తైలమును సిద్ధము చేసి యందు ప్రత్తిని తడిపి యోనియం దుంచినయెడ యోనిశూలమును హరించును. (ఇచ్చట వాగ్భటాచార్యులు "తైలాత్పిసాధితం ధార్యః పిచుర్యోనౌ రుజాపహః" అని చెప్పియుండుటవలన నియ్యది పిచుధారణమని తెలిసెడి.)

యోనిరోగములయందు పిచుధారణమునకు గుడూచ్యాదితైలము.

మూ. గుడూచీమాలతీరాస్నాబలామధుకచిత్రకైః. 59
నిదిగ్ధికాదేవదారుయూథికాభిశ్చ కార్షికైః,
తైలప్రస్థం గవాం మూత్రే క్షీరే చ ద్విగుణే పచేత్. 60
వాతార్తాయాః పిచుం దద్యాత్ యోనౌ చ ప్రణయేత్తతః,

వ్యా. తిప్పతీగె, జాజిపువ్వులు, సన్నరాష్ట్రము, చిట్టాముట్టి, అతిమధురము, చిత్రమూలము, వాకుడు, దేవదారుచెక్క, అడవిమల్లె వీనిని ప్రత్యేక మొక్కొక్క కర్షమువంతున కూర్చి కల్కముచేసి ప్రస్థపరిమితమైన తైలమున చేర్చి తైలమునకు సమభాగము, గోమూత్రమును, రెండింతలు ఆవుపాలను కలిపి తైలపాకవిధిప్రకారము తైలమును సిద్ధముచేసి వాతముచే కల్గిన యోనివ్యాపత్తు కల్గిన స్త్రీకి యోనియందు పైజెప్పిన తైలములో తడుపబడిన ప్రత్తిని యుంచునది. లేక యోనియందు పైచెప్పిన తైలమును గూర్చి ఉత్తరబస్తిని విధిప్రకారము ప్రయోగింపనగును.

వాతికయోనిరోగములకు సేకాదివిధి.

మూ. వాతార్తానాం చ యోనీనాం సేకాభ్యఙ్గపిచుక్రియాః. 61
(ఉష్ణాః స్నిగ్ధాః ప్రకర్తవ్యాః తైలాని స్నేహనాని చ.)

వ్యా. వాతప్రకోపముచేనైన యోనిరోగములు గలస్త్రీలకు యోనిస్థానమున ఉష్ణంబును స్నిగ్ధంబును నైన కషాయస్నేహాదులచేత సేకమును, అభ్యంజనమును, పిచుధారణమును చేయవలయును. స్నేహనమునకై పైజెప్పిన తైలములను నుపయోగింపదగును.

వాతాదియోనిరోగములయందు కల్కప్రయోగము.

మూ. హింస్రాకల్కం తు వాతార్తాః కోష్ణమభ్యజ్య ధారయేత్,

పఞ్చవల్కస్య పిత్తార్తా, శ్యామాదీనాం కఫాతురా. 62

వ్యా. వాతజయోనివ్యాపత్తునందు సుఖోష్ణముగ నున్నతైలమును యోనికి పూసి జటామాంసికల్కమును అందుంచవలయును. పిత్తముచేనైన యోనివ్యాపత్తున పఞ్చవల్కములకల్కమును నుంచవలయు. కఫజయోనివ్యాపత్తునందు రోగభిషిగ్జితీయాధ్యాయమున చెప్పబడిన శ్యామాదిగణద్రవ్యముల కల్కము చేసి యుంచవలయును. (ఇచ్చట రోగభిషగ్జితీయాధ్యాయమున (వి. అ. ౮) "శ్యామాత్రివృత్ చతురఙ్గుళ" అని యుపక్రమించి చెప్పబడినద్రవ్యములు 'శ్యామాదీనాం' అనుపదముచే గ్రహింపబడును. రావి, జువ్వి, అత్తి, మఱ్ఱి, ప్రబ్బలి అను నీయైదిటిపట్టలును చేరి పంచవల్కము లని చెప్పబడును.)

పిత్తజయోనిరోగములచికిత్సావిధానము.

మూ. పిత్తలానాం తు యోనీనాం సేకాభ్యఙ్గపిచుక్రియాః,
శీతాః పిత్తహరాః కార్యాః స్నేహానార్థం ఘృతాని చ. 63
(పిత్తఘ్నౌషధసిద్ధాని కార్యాణి భిషజా తథా),

వ్యా. పిత్తముచే గల్గిన యోనిరోగములయందు శీతస్పర్శంబులును, పిత్తహరంబులును నగునౌషధములచే సేకమును అభ్యంగమును పిచుక్రియయును చేయనగును. స్నేహమునకై పిత్తహరౌషధములచే సిద్ధములైన ఘృతముల నుపయోగింపనగును.

యోనిరోగాదులకు బృహచ్ఛతావరీతైలము.

మూ. శతావరీమూలతులాః చతస్రః సంప్రపీడయేత్. 64
రసేన క్షీరతుల్యేన పచేత్తేన ఘృతాఢకం,
జీవనీయైశ్శతావర్యా మృద్వీకాభిః పరూషకైః. 65
పిష్టైః ప్రియాలైశ్చాక్షాంశైః ద్వియష్టిమధుకైః భిషక్,
సిద్ధే శీతే చ మధునః పిప్పల్యాశ్చ పలాష్టకమ్. 66
సితాదశపలోన్మిశ్రాత్ లిహ్యాత్ పాణితలం తతః.
యోన్యసృక్శుక్రదోషఘ్నం వృష్యం పుంసవనం చ తత్. 67
క్షతం క్షయం రక్తపిత్తం కాసం శ్వాసం హలీమకం,
కామలాం వాతరక్తం చ వీసర్పం హృచ్ఛిరోగ్రహమ్. 68
ఉన్మాదార్త్యపస్మారాన్ వాతపిత్తాత్మకాన్ జయేత్,
(ఇతి బృహచ్ఛతావరీఘృతమ్)

వ్యా. పిల్లిపీచరగడ్డలను నాల్గుతులములు (నాల్గువందలపలములు) గ్రహించి చక్కగ నలుగగొట్టి రసముచు పిండి యారసమునకు సమానముగ నావుపాలను కలిపి యీ రెంటిని అష్టకపరిమితమైన ఆవునేతిలో కలిపి, అందు—జీవనీయగణద్రవ్యములు, పిల్లి పీచర, ద్రాక్షపండు, చిట్టీతపండు, మొరళి, యష్టిమధుకద్వయము (నీటబుట్టిన అతిమధురము, మెట్టలోబుట్టిన అతిమధురము), ఈద్రవ్యములను ప్రత్యేక మొక్కొక కర్షము వంతున గూర్చి నూరి కలిపి ఘృతపాకవిధిప్రకారము పక్వముచేసి, చల్లారినపిదప నందు ఎనిమిదిపలములు తేనెను, ఎనిమిదిపలములు పిప్పలిచూర్ణమును, పదిపలములు చక్కెరను కలిపి, యాఘృతమును పూట కొకకర్షప్రమాణమువంతున సేవించునది.

దీనివలన యోనిదోషములును, ఆర్తవదోషంబులును, శుక్రదోషంబులును నివర్తించును. శుక్రమును వృద్ధినందించి సంభోగశక్తిని కల్గించును. పురుషప్రజను కల్గించును. ఉరఃక్షతము, క్షయము, రక్తపిత్తము, కాసశ్వాసములు, హలీమకము, కామల, వాతరక్తము, విసర్పము, రొమ్మునొప్పి, తలనొప్పి, ఉన్మాదము, అరతి, అపస్మారము, వాత పిత్తములచే గల్గిన వీనినన్నిటిని హరించును.

ఇచ్చట—షడ్విరేచనశతాశ్రితీయమున "జీవకర్షభకౌ మేదా......జీవనీయాని భవన్తి." (సూత్ర. అ. ౪. సూ. ౹౨) అని చెప్పబడిన జీవనీయగణమును గ్రహించునది. మరియు 'ద్వియష్టిమధుకైః' అనుపదమునకు జలజ-స్థలజభేదములచే రెండుతెరంగులైన యష్టిమధుకమని యర్థము. లేక తక్కిన కల్కద్రవ్యములను కర్షప్రమాణమువంతున గ్రహించి యష్టిమధుకమును మాత్రము రెండుకర్షములపరిమితిని గ్రహింపనగునని యైన నర్థము నెరుంగనగును.

యోనిరోగమునందు జీవనీయక్షీరఘృతపానము.

మూ. ఏవమేవ క్షీరసర్పిః జీవనీయోపసాధితమ్. 69

గర్భదం పిత్తలానాం చ యోనీనాం స్యాద్భిషగ్జితం,

వ్యా. ఇత్తెరంగుననే జీవనీయగణద్రవ్యములను కల్కముగ జేసి క్షీరమును పక్వముచేసి యందుండి వెడలిన ఘృతమును పైజెప్పిన శతావరీకల్పప్రకారము సిద్ధము చేయబడిన ఘృతము నుపయోగించినయెడ నయ్యది గర్భమును కల్గించును. పిత్తముచే గల్గిన యోనిరోగముల నన్నిటిని హరించును.

ఇచ్చట ఆవుపాలలో జీవనీయగణద్రవ్యములను కల్కముగ జేర్చి పక్వముచేసి యాపాలనుండి కల్గినఘృతమును అష్టకపరిమితమును గ్రహించి, అందు నాల్గువందలపల

ముల శతావరినుండి రసమును తీసి కలిపి పైజెప్పినశతావరీఘృతకల్పప్రకారము కల్కాదుల జేర్చి ఘృతమును సిద్ధము చేయవలెను. ఈకల్పనము చక్రపాణిదత్తవ్యాఖ్యానమున నిట్లున్నది:—"ఏవమేవేత్యాదౌ శతావరీచతుశ్శతరసమేవేత్యర్థః, క్షీరోత్థితం సర్పిః క్షీరసర్పిః జీవనీయాన్యత్ర కల్కాః." వాగ్భటాచార్యులును ఇదేశ్లోకమును పఠించియున్నారు.సర్వాంగసుందరవ్యాఖ్యానమున—"అనేనైవ క్రమేణ క్షీరం సర్పిర్వా జీవనీయైః పక్వం గర్భదం, పిత్తజానాం చ రోగాణాం పరం హితమ్" అని యున్నది. ఈ వ్యాఖ్యానప్రకారము జీవనీయగణద్రవ్యముల కల్కముగగూర్చి క్షీరమునైనను ఘృతమునైనను పక్వముచేయవలెనని తెలిసెడి. ఈకల్పనమె సమంజసమని తోచెడి.

శ్లేష్మజయోనిరోగచికిత్స, అందు వర్తిప్రయోగము.

మూ. యోన్యాం శ్లేష్మప్రదుష్టాయాం వర్తిస్సంశోధనీ హితా. 70
వారాహే బహుశః పిత్తే భావితైర్ల(ర్న క్తకైః) క్తకైః కృతా,
భావితం పయసార్కస్య యవచూర్ణం ససైన్ధవమ్. 71
వర్తిః కృతా ముహుర్ధార్యా తతః సేచ్యా సుఖామ్బునా,
పిప్పల్యా మరిచైర్మాషైః శతాహ్వాకుష్ఠసైన్ధవైః. 72
వర్తిస్తుల్యా ప్రదేశిన్యా ధార్యా యోనివిశోధనీ,

వ్యా. కఫముచే దుష్టమైన యోనిరోగములయందు సంశోధనవర్తిని ఉపయోగించుట చాల హితము:—గుడ్డపేలికలను పందిపిత్తమున అనేకపర్యాయములు భావనచేసి వత్తిచేసి యోనియందుంచునది. యవలపిండిని జిల్లేడుపాలలో భావనచేసి అందు సైంధవలవణమును కలిపి వర్తిచేసి యోనియందుంచి సుఖోష్ణమయినజలముచే తడుపవలయును. మరియుం పిప్పళ్లు, మిరియాలు, ఉద్దులు, సదాపవిత్తులు, చెంగల్వకోష్టు, సైంధవలవణము వీని నన్నిటిని సమభాగములుగ గూర్చి నీళ్లతో నూరి చూపుడువ్రేలికి సమానమైనలావు అంతియె పొడవు కల్గియుండు వర్తిని చేసి యోనియం దుంచినయెడ దోషముల నన్నిటిని శుభ్రపరచును. (ఇచ్చట "భావితైర్లక్తకైః" అనుచోట "నక్తకైః" అనుపాఠాంతరము ప్రాచీనముద్రితప్రతియందు గనబడుచున్నది. వర్తినిర్మాణమునకు గుడ్డపేలికలు ఆవశ్యకము కాన ఈపాఠమే సమంజసము. "సమా నక్తకకర్పటౌ" అను నిఘంటువును పట్టి గుడ్డపేలిక యని యర్థము.)

యోనిరోగములకు ఉదుంబరాదితైలము.

మూ. ఉదుమ్బరశలాటూనాం ద్రోణమబ్ద్రోణసంయుతమ్. 73

సపఞ్చవల్కకులకమాలతీనిమ్బపల్లవమ్,
నిశాం స్థాప్యజలే తస్మిం స్తైలప్రస్థం విపాచయేత్. 74
లాక్షాధవపలాశత్వక్ నిర్యాసైః శాల్మలేన చ,
పిష్టైస్సిద్ధస్య తైలస్య పిచుం యోనౌ నిధాపయేత్. 75
సశర్కరైః కషాయైశ్చ శీతైః కుర్వీత సేచనం,
పిచ్ఛిలా వివృతా కాలదుష్టా యోనిశ్చ వారుణా. 76
సప్తాహాచ్ఛుద్ధ్యతి క్షిప్ర మపత్యం చాపి విన్దతి,

వ్యా. అత్తికాయలు, పఞ్చవల్కలములు, నల్లతుమ్మపట్ట, జాజిమొగ్గలు, వేప చిగుళ్లు ఇవి యన్నియు సమభాగములుగ చేరి ద్రోణపరిమితముగ నుండునట్లు గూర్చి అందు ద్రోణపరిమితజలమును పోసి యొకరాత్రి యంతయు నూరపెట్టి యాశీతజలమును ప్రస్థమైన నువ్వులనూనెను కలిపి, అందు లక్క, చంద్రచెక్క, మోదుగపట్ట, మోదుగబంక, బూరుగబంక ఇవి యన్నియు సమభాగములుగ జేరి తైలమునకు నాల్గవవంతుగ నుండునట్లు గూర్చి కల్కముచేసి (పైజెప్పిన తైలమున) కలిపి తైలపాకవిధి ప్రకారము పక్వముచేసి యాతైలమున ప్రత్తిని తడిపి యోనియందుంచునది. పిదప పైజెప్పిన ఉదుమ్బర, పంచవల్కాది ద్రవ్యములను చేర్చి సిద్ధముచేయబడిన శీతకషాయమున చక్కెర కలిపి యాకషాయముచేత దడిపి శుభ్రముగ కడుగవలయును. దీనిచేత పిచ్ఛిలమై, వివృతమై (మూసికొనగల్గు) చాలకాలమునుండి దుష్టమై మిక్కిలి క్రూరముగనుండు యోనిదోషము శమించును. పైజెప్పిన రీతిగ యేడుదినములు చికిత్సచేసిన యెడ నతిశీఘ్రముగ యోనిదోషము లన్నియు నివర్తించి నిర్దుష్టమై సంతతి కల్గును.

యోనిరోగములకు ఉదుంబరతైలము, రెండవది.

మూ. ఉదుమ్బరస్య దుగ్ధేన షట్ కృత్వో భావితాత్తిలాత్. 77
తైలం క్వాథేన తస్యైవ సిద్ధం ధార్యం చ పూర్వవత్,

వ్యా. నువ్వులను అత్తిపాలయందు ఆరుమార్లు భావనచేసి యానువ్వులనుండి తియ్యబడిన నూనెను అత్తిపట్టయొక్క క్వాథమున చేర్చి విధిప్రకారము తైలమును పక్వముచేసి యాతైలమున తడుపబడిన వర్తిని పైయోగమున చెప్పిన ప్రకారము యోనియందుంచినయెడ యోనిదోషము లన్నియు నివర్తించును. ఇచ్చట భావనయన రాత్రియందు ద్రవమున నానబెట్టి పగటియందు యెండించునది భావనయని పేరు. ఈ విషయము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"దివాదివాఽఽతపే శుష్కం రాత్రిం రాత్రౌ నివాసయేత్."

యోనిరోగములకు ధాతక్యాదితైలము.

మూ. ధాతక్యామలకీపత్రస్రోతోజమధుకోత్పలైః. 78
జమ్బ్వామ్రమధ్యకాసీసలోధ్రకట్ఫలతిన్దుకైః,
సౌరాష్ట్రికాదాడిమత్వగుదుమ్బరశలాటుభిః. 79
అక్షమాత్రైరజామూత్రే క్షీరే చ ద్విగుణే పచేత్,
తైలప్రస్థం పిచుం దద్యాత్ యోనౌ చ ప్రణయేత్తతః. 80
కటీపృష్ఠత్రికాభ్యఙ్గం స్నేహవస్తిం చ దాపయేత్,
పిచ్ఛిలాస్రావిణీ యోనిః విప్లుతోపప్లుతా తథా. 81
ఉత్తానా చోన్నతా శూనా సిధ్యేత్ సస్ఫోటశూలినీ,

వ్యా. మేకలమూత్రము రెండుప్రస్థములును, ఆవుపాలు రెండుప్రస్థములును, నువ్వులనూనె యొకప్రస్థమును (వీని నన్నింటిని) ఒకటిగ కలిపి, అందు ఆరెపువ్వు, ఉసిరికాకు, స్రోతోంజనము (సుర్మారాయి) అతిమధురము, నల్లకలువలు, నేరేడువిత్తులలోని పప్పు, మామిడివిత్తులపప్పు, కాసీసము (అన్నభేది), లొద్దుగుచెక్క, టేకుమ్రానిపట్ట, నల్లతుమికిపట్ట, సౌరాష్ట్రమృత్తిక (తువరిమన్ను), దానిమ్మకాయలబెరడు, అత్తికాయలు వీనిని ప్రత్యేకమొక్కొకకర్షప్రమాణమువంతున చేర్చి నూరి కల్కముచేసి కలిపి తైలపాకవిధిప్రకారము పక్వముచేసి యాతైలమును పిచుధారణమునకును ఉత్తరవస్తికిని యోనిలో నుపయోగించునది.

మరియు ఈతైలమును కటిప్రదేశమునందును వీపునందును వెన్నెముకకు క్రింది సంధియందును అభ్యంగనము చేయుటకును, స్నేహవస్తిప్రయోగమునకును ఉపయోగింపదగును. దీనివలన పిచ్ఛిలముగ నుండు యోనిరోగంబును, రక్తమును స్రవించు యోనిరోగంబును, విప్లుత-ఉపప్లుతయను యోనిరోగంబులును, యోని బైటవెడలినదియు, ఉన్నతమైనదియు, వాచినదియు నగు యోనిరోగంబులు, బొబ్బలతో గూడి పోటు కల్గిన యోనిరోగంబులును నివర్తించును.

యోనిప్రక్షాలనవిధి.

మూ. కరీరధవనిమ్బార్కవేణు (రేణు) కోశామ్రజామ్బవైః. 82
జిఙ్గినీవృషమూలానాం క్వాథైః మార్ద్వీకశీధుభిః,
సశుక్తైర్ధావనం మిశ్రైః యోన్యాస్రావవినాశనమ్. 83

కుర్యాత్ సతక్రగోమూత్రయుక్తైర్వా త్రిఫలారసైః,
పిప్పల్యయోరజః పథ్యాప్రయోగా మధునా హితాః. 84

వ్యా. వెణుతురుచెట్టుపట్ట, వేపపట్ట, జిల్లేడుపట్ట, వెదురాకు, అంబాళము (నల్ల మామిడి), నేరేడుపట్ట, మంజిష్ఠి, అడ్డసరపువేరు వీనిని సమభాగములుగ గూర్చి క్వాథము చేసి యాక్వాథముతో తేనెను, శీధుమద్యమును, కాంజికమును గూర్చి యోని ప్రక్షాళనము చేసిన యోనినుండి స్రవించు ద్రవము హరించును. లేక త్రిఫలాకషాయమున పులిమజ్జిగను కలిపి యోనిప్రక్షాలనము చేయనగును. పిప్పళ్లు, ఇనుపరాపొడి, కరక కాయలు వీనిని చూర్ణముచేసి తేనెతో కలిపి సేవించుట చాల హితకరము.

యోనిరోగములయందు వస్తిప్రయోగము.

మూ. శ్లేష్మలాయాం కటుప్రాయాస్సమూత్రా వస్తయో హితాః,
పిత్తే సమధురక్షీరాః, వాతే తైలామ్లసంయుతాః,

వ్యా. శ్లేష్మముచే జనించిన యోనిరోగములయందు కటురసమును ప్రధానముగ జేసి గోమూత్రముచేత వస్తిప్రయోగమును చేయనగును. పిత్తజయోనిరోగములయందు మధురద్రవ్యములతో కూడినక్షీరములను, వాతికయోనిరోగములయందు ఆమ్లరసముతో కూడిన తైలమును కూర్చియు వస్తిప్రయోగమును చేయనగును.

సాన్నిపాతికయోనిరోగచికిత్స.

మూ. సన్నిపాతసముత్థాయాః కర్మ సాధారణం హితమ్. 85

వ్యా. త్రిదోషసన్నిపాతముచే కల్గిన యోనివ్యాపత్తునందు వాతాదిదోషజయోని వ్యాపత్తులకు వేరువేరుగ జెప్పబడిన చికిత్సలను మిశ్రముగ జేసి చికిత్సజేయుట చాల హితకరము.

రక్తయోని (అసృగ్దర) చికిత్సావిధి.

మూ. రక్తయోన్యామసృగ్వర్ణైరనుబన్ధం సమీక్ష్య చ,
తతః కుర్యాద్యథాదోషం రక్తస్థాపనమౌషధమ్. 86

వ్యా. రక్తయోనియను (రక్తమును స్రవించు యోనిరోగము) వ్యాధియందు వెడలునట్టి రక్తముయొక్క నీలపీతాదివర్ణభేదములచే నాయాదోషసంబంధమును చక్కగ గమనించి తత్తద్దోషానుసారముగ పైజెప్పబడిన వస్త్యాదికర్మలచే చికిత్సజేసి పిమ్మట ఆయాదోషానుసారముగ రక్తమును వెడలనీయక నిలుపునట్టి చికిత్సను చేయనగును.

వాతికరక్తప్రదరచికిత్స.

మూ. తిలచూర్ణం దధి ఘృతం ఫాణితం సౌకరీ వసా,
క్షౌద్రేణ సంయుతం పేయం వాతాసృగ్దరనాశనమ్. 87
వరాహస్య రసో మేధ్యః సకౌలుత్థోఽనిలాధికే.

వ్యా. నువ్వులపిండి, పెరుగు, నెయ్యి, ఫాణితము (చక్కెరపాకము), పందివస వీని నన్నిటిని తేనెలో కలిపి త్రాగినయెడ వాతాధిక్యముచే కల్గిన రక్తప్రదరమును హరించును. మరియు పందిమాంసరసమున ఉలవలపిండిని కలిపి త్రాగినను వాతాధికరక్తప్రదరము శమించును.

పైత్తికరక్తప్రదరచికిత్స.

మూ. శర్కరాక్షౌద్రయష్ట్యాహ్వానాగరైర్వా యుతం దధి. 88
పయస్యోత్పలశాలూకబిసకాలీయకామ్బుదం,
సపయఃశర్కరాక్షౌద్రం పైత్తికేఽసృగ్దరే పిబేత్. 89

వ్యా. చక్కెర, తేనె, అతిమధురము, శుంఠి వీనిని పెరుగులో కలిపియైనను; పెద్దమనుబాల, నల్లకలువలు, తామర నున్నగువానిదుంపలు, కాడలు, మ్రానిపసుపు, లేక నల్లని చందనము, తుంగగడ్డలు వీని నన్నిటిని నూరి పాలలో కలిపి, అందు చక్కెరను, తేనెను చేర్చి యైనను; పిత్తముచే కల్గిన రక్తప్రదరమున త్రాగవలయును.

యోనిరోగాదులకు పుష్యానుగచూర్ణము.

మూ. పాఠాజమ్బ్వామ్రయోర్మధ్యం శిలోద్భేదం రసాంజనం,
అమ్బష్ఠా శాల్మలీశ్లేషం సమఙ్గాం వత్సకత్వచమ్. 90
బాహ్లీకాతివిషే బిల్వం ముస్తం లోధ్రం సగైరికం,
కట్వఙ్గం మరిచం శుంఠీం మృద్వీకాం రక్తచందనమ్. 91
కట్ఫలం వత్సకానన్తాం ధాతకీం మధుకార్జునం,
పుష్యేణోద్ధృత్య తుల్యాని సూక్ష్మచూర్ణాని కారయేత్. 92
తాని క్షౌద్రేణ సంయుజ్య పిబేత్తణ్డులవారిణా,
అర్శస్సు చాతిసారేషు రక్తం యచ్చోపవేశ్యతే. 93
దోషాగన్తుకృతా యే చ బాలానాం తాంశ్చ నాశయేత్,
యోనిదోషం రజోదోషం శ్వేతం నీలం సపీతకమ్. 94

స్త్రీణాం శ్యావారుణం యచ్చ ప్రసహ్యా వినివర్తయేత్,
చూర్ణం పుష్యానుగం నామ హితమాత్రేయపూజితమ్. 95
(ఇతి పుష్యానుగచూర్ణమ్).

వ్యా. చిరుబొద్ధి, నేరేడుపప్పు, మామిడిపప్పు, శిలాజిత్తు, రసాంజనము, బలుసు, బూరుగుబంక, మంజిష్ఠి, కొడిసెపాలపట్ట, కుంకుమపువ్వు, అతివస, మారేడుపట్ట, తుంగ గడ్డలు, లొద్దుగుపట్ట, కావిరాయి, దుండిలముపట్ట, మిరియాలు, శుంఠి, ద్రాక్షపండు, రక్తచందనము, లేపుచెట్టుపట్ట, కొడిసెపాలగింజలు, తీటకసివింద, ఆరెపువ్వులు, అతిమధురము, కడిమిపట్ట అనునీయోషధుల నన్నిటిని పుష్యమాసమునందలి పుష్యనక్షత్రమునాడు సమభాగములుగ గ్రహించి మిక్కిలి సూక్ష్మచూర్ణముగ జేసి (వస్త్రగళితముచేసి) బియ్యపుకడుగులో కలిపి, అందు కొంచెము తేనెను కలిపి త్రాగవలెను.

ఈచూర్ణోపయోగమువలన అర్శస్సులయందును అతిసారములయందును వెడలు రక్తస్రావంబును, బాలురకు దోషములచే నైనను ఆగంతుకారణములచేనైనను సంభవించు రోగములును శమించును. మరియు స్త్రీలకు సంభవించు యోనిరోగంబులును, శ్వేతవర్ణంబును, నీలవర్ణంబును, పీతవర్ణంబును, శ్యామవర్ణంబును, అరుణవర్ణంబును నైన రజోదోషంబును ఇవి యన్నియు పూర్తిగ నివర్తించును. ఇయ్యది పుష్యానుగచూర్ణమని యాత్రేయమహర్షిచే మిగుల ప్రశస్తముగ కొనియాడబడినది. కావున పైజెప్పిన వ్యాధులన్నిటియందును మిక్కిలి హితకరముగ నుండును.

ఇచ్చట పాఠ, అంబష్ఠాశబ్దములు ఏకవస్తువునకు పర్యాయనామములుగ నున్నను వానిలో రెండుభేదములుగ నుండువానిని గ్రహింపవలెనని "పాఠేత్యాదౌ అంబష్ఠా పాఠాభేదః." అనువాక్యముచే చక్రపాణి వివరించెను. మరియు ఏకవస్తువాచకములైన పర్యాయపదములు ఒక్కయోగముననే రెండుసారులు నిర్దేశించినయెడ అట్టిద్రవ్యమును రెట్టింత (ద్విగుణముగ) గ్రహింపవలెననియు చెప్పి, ఈవిషయమున ప్రమాణవచనము నిట్లుచూపిరి:—"ఘృతే తైలే చ యోగే చ యద్ద్రవ్యం పునరుచ్యతే, భాగతో ద్విగుణం తద్ధి గ్రహణీయం మనీషిభిః." మరియు "బాహ్లీకం-కుంకుమం" అనివ్యాఖ్యానముచేసిరి. కావున బాహ్లీకశబ్దముచే కుంకుమపువ్వు గ్రహింపదగును. మరియు ఈయోషధులను పుష్యయోగమునాడు గ్రహించినచో నదృష్టరూపమైన ప్రభావముచే దోషనివర్తక మగునని "పుష్యేణోద్ధృత్య తుల్యాని" అనువాక్యముచే తంత్రకారు లుపదేశించిరి.

రక్తప్రదరహరములగు కొన్నియోగములు.

మూ. తణ్డులీయకమూలం తు సక్షౌద్రం తణ్డులామ్బునా,
రసాఞ్జనం చ లాక్షాం చ ఛాగేన పయసా పిబేత్. 96
పత్త్రకల్కౌ ఘృతే భృష్టౌ రాజాదనకపిత్థయోః,
పిత్తాఽనిలహరౌ పైత్తే సర్వథైవాస్రపిత్తజిత్. 97
మధుకం త్రిఫలాం లోధ్రం ముస్తం సౌరాష్ట్రికాం మధు,
మద్యైర్నిమ్బగుడూచ్యౌ వా కఫజేఽసృగ్దరే పిబేత్. 98

వ్యా. చిఱ్ఱిమేళ్లను నూరి బియ్యపుకడుగునీళ్లలో కలిపి అందు తేనె కూర్చి యోని రోగములయందును రక్తప్రదరమునందును త్రాగవలెను. మరియు రసాంజనమును లక్కను మేకపాలతో నూరి త్రాగినను హితముగ నుండును. మెరళియాకునైనను వెలగాకునైనను కల్కముచేసి నేతితో వేయించి సేవించిన పిత్తవాతములచే కల్గిన ప్రదరముల హరించును. కేవల పిత్తముచే కల్గిన రక్తప్రదరమునందు రక్తపిత్తమునకు జెప్పిన చికిత్సలన్నియు హితకరములు. అతిమధురము, త్రిఫలములు, లొద్దుగు, తుంగగడ్డలు, సౌరాష్ట్రమృత్తిక (తువరిమన్ను), వీనిని సమభాగములు చూర్ణముచేసి మద్యములో కలిపి కొంచెము తేనెను చేర్చి త్రాగినను, వేపపట్టను తిప్పతీగను చూర్ణముచేసి మద్యముతో కలిపి త్రాగినను కఫముచే గల్గిన రక్తప్రదరము శమించును.

పైత్తికరక్తప్రదరమున విరేచనాదిచికిత్స.

మూ. విరేచనం మహాతిక్తం పైత్తికేఽసృగ్దరే పిబేత్,
హితం గర్భపరిస్రావే యచ్చోక్తం తచ్చ కారయేత్. 99

వ్యా. పిత్తముచే గల్గిన రక్తప్రదరమునందు తెగడమున్నగు విరేచనౌషధములను సేవించుటయు, కుష్ఠచికిత్సితమున జెప్పబడిన మహాతిక్తఘృతమును త్రాగుటయు హితముగ నుండును. మరియు గర్భస్రావమునకు జెప్పబడిన చికిత్సావిధానమంతయు హితముగ నుండును.

ఇచ్చట కుష్ఠచికిత్సితమున "సప్తచ్ఛదం ప్రతివిషాం...హృద్రోగగుల్మపిడకాః అసృగ్దరం గణ్డమాలాం చ హన్యాదేతత్సర్పిః పీతం కాలే యథాబలం సద్యః......మహాతిక్తమ్" (చి. అ. ౭. శ్లో. ౧౪౪—౧౫౦.) అని చెప్పబడిన మహాతిక్తఘృతమును; శారీరస్థానమునందలి జాతిసూత్రీయమున (ఎనిమిదవయధ్యాయమున) జెప్పబడిన గర్భస్రావచికిత్సితమును ఎరుంగునది.

రక్తయోన్యాదియోనిరోగములకు కాశ్మర్యాదిఘృతవస్తివిధి.

మూ. కాశ్మర్యకుటజక్వాథసిద్ధముత్తరవస్తినా,
రక్తయోన్యరజస్కానాం పుత్రఘ్న్యాశ్చ హితం ఘృతం. 100

వ్యా. పెద్దగుమ్ముడును కొడిసెపాలక్వాథమును చేర్చి పక్వముచేయబడిన ఘృతముచేత ఉత్తరవస్తిని ప్రయోగించినయెడ రక్తయోని, అరజస్క, పుత్రఘ్ని యను యోనిరోగములు శమించును.

అరజస్కాయోనిరోగమునకు మృగాదిరక్తపానము.

మూ. మృగాఽజాఽవివరాహాసృగ్దధ్యమ్లఫలసర్పిషా(దధ్యమ్లక్షౌద్ర సర్పిషా),
అరజస్కా పిబేత్సిద్ధం జీవనీయైః పయోఽపి వా.

వ్యా. అరజస్కయను యోనిరోగమునందు జింక, మేకలు, గొఱ్ఱెలు, పందులు, అనుజంతువుల రక్తమును పెరుగుతోనైనను, దానిమ్మ మున్నగు పండ్లరసముతోనైనను, నేతితోనైనను కలిపి త్రాగవలెను. మరియు జీవనీయగణద్రవ్యముల జేర్చి కాచబడిన పాలనైనను త్రాగుట హితము.

కర్ణిన్యాదియోనిరోగములయం దుత్తరవస్తివిధి.

మూ. కర్ణిన్యచరణాశుష్కయోనిప్రాక్చరణాసు చ,
కఫవాతే చ దాతవ్యం తైలముత్తరవస్తినా. 102

వ్యా. కర్ణిని, అచరణ, శుష్కయోని, ప్రాక్చరణ అను యోనివ్యాపత్తులయందును, కఫవాతముచే కల్గిన యోనిరోగములయందును పైజెప్పిన జీవనీయగణద్రవ్యముల చేర్చి సిద్ధముచేయబడిన తైలమును ఉత్తరవస్తిప్రయోగముచే నుపయోగింపదగును.

అచరణాయోనిరోగమునకు చికిత్స.

మూ. గోపిత్తే మత్స్యపిత్తే వా క్షౌమం త్రిస్సప్తభావితమ్,
మధునా కిణ్వచూర్ణం వా దద్యాదచరణాపహం. 103
స్రోతసాం శోధనం కణ్డూక్లేదశోఫహరం చ తత్,

వ్యా. పట్టుగుడ్డను గోపిత్తమునందైనను, మత్స్యపిత్తమునందైనను ఇరువదియొక పర్యాయను భావనచేసి యోనియం దుంచినను, సురాబీజమును చూర్ణముచేసి తేనెతో కలిపి యైనను యోనియం దుంచినను అచరణయను యోనిరోగమును హరించును. పైజెప్పిన చికిత్స స్రోతోమార్గమును శుద్ధముగ జేసి, దురదను క్లేదమును శోఫమును హరించును.

—⊙ ప్రాక్చరణ-అతిచరణ, అను యోనిరోగముల చికిత్స. ⊙—

మూ. వాతఘ్నైః శతపాకైశ్చ తైలైః ప్రాగతిచారిణీ. 104
ఆస్థాప్యా చానువాస్యా చ స్వేద్యా చాऽనిలసూదనైః,
స్నేహద్రవ్యైః తథాహారైః ఉపనాహైశ్చ యుక్తితః. 105
శతాహ్వాయవగోధూమకిణ్వకుష్ఠప్రియఙ్గుభిః,
బలాఖుపర్ణికాశ్రాహ్వైః సంయావో ధారణః స్మృతః. 106

వ్యా. ప్రాక్చరణ, అతిచరణ అను యోనిరోగములయందు వాతహరంబును నూరుపర్యాయములు పక్వముచేయబడిననియుఁ నగు తైలములచే ఆస్థాపన - అనువాసనవస్తుల చేసి, వాతహరములగు స్నేహద్రవ్యములచేతను ఆహారములచేతను ఉపనాహములచేతను యుక్తియుక్తముగ స్వేదనమును చేయవలెను. పిదప సదాపవిత్తులు, యవలు, గోధుమలుఁ, సురాబీజము, చెంగల్వకోష్ఠు, ప్రేంకణము, చిట్టాముట్టి, ఎలుకచెవియాకు, టేకు వీనిని నూరి ఆవిరిచే నుడికించి ముద్దచేసి యోనియం దుంచవలెను. దీనిచేత నిలువకుండు బీజము నిలుచును. (ఇచ్చట 'శ్రాహ్వైః' అనుచోట శ్రీశబ్దముచేత పర్ణికా శబ్దసాహచర్యమునం జేసి 'శ్రీపర్ణికా' యని యన్వయించవలెను. టేకుమ్రాను అని యర్థము.)

—⊙ వామిని-ఉపప్లుతయను యోనిరోగముల చికిత్స. ⊙—

మూ. వామిన్యుపప్లుతానాం చ స్నేహస్వేదాదికః క్రమః,
కార్యః, తతస్స్నేహపిచుః తతస్సన్తర్పణం భవేత్. 107

వ్యా. వామిని, ఉపప్లుత అను యోనిరోగములయందు విధ్యుక్తప్రకారము స్నేహస్వేదాదివిధుల వరుసగ చేసి, పిమ్మట స్నేహముచే తడుపబడిన పిచువును యోనియందునిచి, పిమ్మట సంతర్పణరూపమైన పరిషేకాదివిధుల చేయవలెను.

—⊙ విప్లుతయను యోనిరోగమునకు చికిత్స. ⊙—

మూ. సల్లకీజిఙ్గినీజమ్బ్వాధవత్వక్పఞ్చవల్కలైః,
కషాయైస్సాధితస్స్నేహః (హా) పిచుస్స్యాత్ విప్లుతాపహః. 108

వ్యా. అందుగుచెట్టుపట్ట, మంజిష్ఠి, నేరేడుపట్ట, చంద్రపట్ట, పంచవల్కలములు (అత్తి, రావి, జువ్వి, మఱ్ఱి, ప్రబ్బలి, ఈయైదిటిపట్టలు), వీని నన్నిటిని చేర్చి కాచబడిన కషాయములచే సిద్ధమైన తైలాదిస్నేహములలో దూదిని తడిపి యోనియం దుంచిన విప్లుతయను యోనివ్యాపత్తును హరించును.

౼ కర్ణినియను యోనిరోగమున కుష్ఠాదివర్తిధారణము. ౼

మూ. కర్ణిన్యాం వర్తికా కుష్ఠపిప్పల్యర్కాగ్రసైన్ధవైః
బస్తమూత్రకృతా ధార్యా సర్వం చ శ్లేష్మనుద్ధితం, 109

వ్యా. కర్ణినియను యోనిరోగమున చెంగల్వకోష్టు, పిప్పళ్లు, జిల్లేడుచిగుళ్లు, సైంధవలవణము వీని నన్నిటిని గొఱ్ఱెపంచితమున నూరి కణికచేసి యోనియం దుంచవలెను. మరియు శ్లేష్మహారమైన చికిత్సావిధానమంతయు నీరోగమున హితకరమగును.

౼ ఉదావర్తాదియోనిరోగముల చికిత్స. ౼

మూ. త్రైవృతం స్నేహనం స్వేదః గ్రామ్యానూపౌదకాః రసాః,
దశమూలపయోవస్తిశ్చోదావర్తాఽనిలార్తిషు. 110
త్రైవృతేనానువాస్యా చ వస్తిశ్చోత్తరసంజ్ఞితః,
ఏతదేవ మహాయోన్యాం స్రస్తాయాం చ విధీయతే. 111

వ్యా. ఉదావర్తినియను యోనివ్యాపత్తునందును, వాతముచే కల్గిన రోగమునందును స్నేహనమునకై తెగడను చేర్చి పక్వముచేయబడిన నెయ్యి, నూనె, వస యను స్నేహముల నుపయోగింపనగును. గ్రామములయందలి జంతువులయొక్కయు, జలప్రాంతమునందుండు జంతువులయొక్కయు, ఉదకమునందలి జంతువులయొక్కయు మాంసరసములను స్వేదవిధి నుపయోగింపవలెను. దశమూలముల జేర్చి సిద్ధముచేయబడిన పాలచే వస్తికర్మ చేయనగును. తెగడను చేర్చి పక్వముచేయబడిన స్నేహముచే ననువాసనవస్తిని ఉత్తరవస్తిని చేయవలెను.

మరియు మహాయోనియను యోనిరోగమునందును, స్రస్త (స్వస్థానమునుండి జారిన) మాంసముకల మహాయోనివ్యాధియందును పైజెప్పిన తెగడతో గూర్చి సిద్ధము చేయబడిన స్నేహములచేతనే అనువాసనవస్తి-ఉత్తరవస్తుల చేయవలెను.

౼ మహాయోనిచికిత్స, అందు స్నేహపూరణము. ౼

మూ. వసాఋక్షవరాహాణాం (వరాహకుక్కుటవసా) ఘృతం చ మధురైశ్శృతమ్,
పూరయిత్వా మహాయోనిం బధ్నీయాత్ క్షౌద్రలక్తకైః 112

వ్యా. మహాయోనియను రోగమున ఎలుగుబంటియొక్కయు అడవిపందులయొక్కయు వసను ఘృతమును మధురద్రవ్యములచేర్చి విధిప్రకారము పక్వముచేసి యా స్నేహమును యోనిలో నిండించి పట్టుగుడ్డపేలికచే కట్టుకట్టి యుంచవలెను.

ప్రస్తయోనికి వేసవారబంధనము.

మూ. ప్రస్రస్తాం సర్పిషాభ్యజ్య క్షీరస్విన్నాం ప్రవేశ్య చ,
బధ్నీయాద్వేశవారస్య పిణ్డేనాఽఽమూత్రకాలతః 113

వ్యా. మరియు పైజెప్పిన మహాయోనివ్యాధియందు యోనిలోని మాంసము బైట వెడలియున్నయెడ ఘృతముచే తడిపి విధ్యుక్తప్రకారము పాలచే స్వేదవిధినిచేసి వెలుపలయుండుమాంసమును లోనికి యుక్తియుక్తముగ స్వస్థానమునజేర్చి మాంసముచే సిద్ధమైన వేశవారపుముద్దను యోనియందునిచి పైజెప్పినరీతిగ పట్టుగుడ్డపేలికచే కట్టుకట్టి మూత్రము వెడలింపవలసిన కాలమువరకు నుంచవలెను. (ఇచ్చట మాంసము అస్థిఖండములులేక యుండునట్లు సిద్ధముచేసినది వేసవారమని యెరుంగునది. మరియు మహాయోనివ్యాధిలక్షణములయందు ఒకవేళ యోని వక్రమై అందుండి మాంసము బైటికివెడలునని చెప్పబడినది. అట్టియోనివ్యాపత్తున సామాన్యము త్రివృత్ స్నేహముచే ననువాసన-ఉత్తరవస్తుల చేయవలెనని "ఏతదేవ మహాయోన్యాం ప్రస్తాయాం చ విధీయతే" అని నిర్దేశింపబడినది. ప్రస్తావస్థయందు పైజెప్పబడిన ఘృతమునైనను వేసవారమునైనను యోనిని యథాస్థితముగజేర్చి యందుంచవలెనని విధింపబడినది).

యోనివ్యాపత్తు లన్నిటియందును వాతశామకచికిత్సావిధి.

మూ యచ్చ వాతవికారాణాం కర్మోక్తం తచ్చ కారయేత్,
సర్వవ్యాపత్సు మతిమాన్ మహాయోన్యాం విశేషతః. 114
న హి వాతాదృతే యోనిః వారీణాం సంప్రదుష్యతి,
శమయిత్వా తమన్యస్య కుర్యాద్దోషస్య భేషజం. 115

వ్యా. యోనివ్యాపత్తు లన్నిటియందును వాతరోగములకు చెప్పినచికిత్సను సామాన్యముగ చేయనగును. అందును హాయోనియందు వ్యాపత్తునందు విశేషముగ చేయవలెను. వాతసంబంధములేక స్త్రీలకు యోనిరోగముకల్గదు. కావున యోనిరోగసామాన్యముగ వాతశామకచికిత్సచే తొలుత వాతము శమింపజేసి పిమ్మట తక్కిన పిత్తకఫములకు దగినచికిత్సావిధానము చేయవలెను.

రక్తప్రదరరోగమునకు కల్కాదులు.

మూ. రోహీతకాన్మూలకల్కం పాణ్డురేఽసృగ్దరే పిబేత్,
జలే నామలకీబీజం కల్కం వా సతిలామధుమ్. 116

మధునాఽఽమలకాచ్చూర్ణం రసం వా లేహయేచ్చ తాం (లేహయేత్సితే). 117

న్యగ్రోధత్వక్కషాయేణ లోధ్రకల్కం తథా పిబేత్,
ఆస్రావే క్షౌమపట్టం వా భావితం తేన ధారయేత్. 118

వ్యా. పాండువర్ణమైన రక్తప్రదరరోగమునందు ములుమోదుగవేళ్లను నూరి కల్కముచేసి త్రాగవలెను. ఉసిరికకాయపప్పులను నువ్వులను నీళ్లతో నూరి కల్కము చేసి, అందు తేనె కలిపి త్రాగవలెను. నెల్లికాయల చూర్ణమునైనను రసమునైనను తేనెలో కలిపి సేవించవలెను. మఱ్ఱిపట్టకషాయమున లొద్దుగుపట్టచూర్ణమును కలిపి త్రాగవలెను. ఆట్టిరక్తము అధికముగ స్రవించుచున్నయెడ పట్టుగుడ్డను పైజెప్పిన మఱ్ఱిపట్ట కషాయమున పలుమారు తడిపి భావనచేసి యోనియం దుంచవలెను.

రక్తప్రదరమున స్రావమునిలచుటకు చికిత్స.

మూ. ప్లక్షత్వక్చూర్ణపిణ్డం వా ధారయేన్మధునా కృతం,
యోన్యాం స్నేహాక్తయా లోధ్రప్రియఙ్గుమధుకస్య వా. 119

ధార్యా మధుకృతా వర్తిః కషాయాణాం చ సర్వశః,
స్రావచ్ఛేదార్థమభ్యక్తాం ధూపయేద్వా ఘృతాప్లుతైః. 120

సరళాగుగ్గులుయవైః సతైలకటుమత్స్యకైః,

వ్యా. మరియు పైజెప్పిన ప్రదరమునందు స్త్రీయొక్క యోనికి స్నేహములచే నభ్యంగనముచేసి (పూసి) పిదప జువ్విపట్టచూర్ణమును తేనెలో కలిపి ముద్దచేసి యోనియం దుంచునది. లేక లొద్దుగుపట్ట, ప్రేంకణపుచెట్టుపట్ట, అతిమధురము, అత్తి, మఱ్ఱి మున్నగు పగరుకల చెట్లయొక్కపట్టలు, వీని నన్నిటిని తేనెతో నూరి వర్తి (కణిక) జేసి యోనిలో ధరించవలెను. మరియు రక్తస్రావము నిలచుటకు చమురుచే యోనిలో పూసి దేవదారు బంకను, గుగ్గిలమును, యవలను, చేదుగనుండు శఫరి (పక్కెలు) అనుమత్స్యములను చూర్ణముచేసి, నేతిలోను నూనెలోను తడిపి దానిచే పొగబట్టవలెను.

యోనిపైచ్ఛిల్యనివర్తక కాసీసాదిచూర్ణము.

మూ. కాసీసం త్రిఫలా కాఙ్క్షీ సమఙ్గామ్రాస్థిధాతకీ. 121
పైచ్ఛిల్యే క్షౌద్రసంయుక్తః చూర్ణో వైశద్యకారకః,

వ్యా. కాసీసము (అన్నభేది), త్రిఫలములు, తువరిమన్ను, మంజిష్ఠి, మామిడి పప్పు, ఆరెపువ్వు, వీని నన్నిటిని సమభాగములుగ చూర్ణముచేసి తేనెలో కలిపి యుపయోగించినచో పిచ్ఛిలముగ (జిగటకల్గి) నుండు యోని జిగటమానును.

ప్రదరమున స్రావమునుబంధించు పలాశాదిచూర్ణము.

మూ. పలాశసర్జజమ్బ్వాత్వక్సమఙ్గామోచధాతకీ. 122
సపిచ్ఛిలా పరిక్లిన్నా_స్తమ్భనః కల్క_ ఇష్యతే,

వ్యా. మోదుగపట్ట, వేగిపట్ట, నేరేడుపట్ట, మంజిష్ఠి, మోచరసము, ఆరెపువ్వు, వీనిని సమభాగములుగగూర్చి కల్కముచేసి యుపయోగించిన పిచ్ఛిలమై స్రవించు రక్తమును బంధించును.

కర్కశయోనిమృదూకరణోపాయము.

మూ. _స్తబ్ధానాం కర్కశానాం చ కార్యం మార్దవకారకమ్. 123
ధారయేద్వేసవారం వా పాయసం కృసరం తథా,

వ్యా. మరియు యోనిరోగములయందు యోని స్తంభించి కఠినముగ నున్నపుడు వేసవారమునైనను, పాయసమునైనను, కృసరమునైనను యోనిలో ధరించినయెడ యోని మెత్తబడును.

యోనిదుర్గంధనివర్తనచికిత్స.

మూ. దుర్గన్ధానాం కషాయస్స్యాత్తైవరః కల్క_ ఏవ వా. 124
చూర్ణం వా సర్వగన్ధానాం పూతిగన్ధాపకర్షణం,

వ్యా. యోనిదుర్గంధముగనుండునపుడు నీరుదుగింజల కషాయమునైనను, కల్కమునైనను, పలుదెరంగులైన సుగంధద్రవ్యముల చూర్ణమునైనను యోనిలో ధరించినయెడ దుర్గంధము నివర్తించును.

నిర్దుష్టయోనికి గర్భము కల్గుననుట.

మూ. ఏవం యోనిషు శుద్ధాసు గర్భం విన్దన్తి యోషితః. 125
అదుష్టే ప్రాకృతే బీజే జీవోపక్రమణే సతి,

వ్యా. పైజెప్పబడిన చికిత్సావిధానముచేత పైజెప్పిన యోనివ్యాపత్తులన్నియు శమించి యోని పరిశుద్ధమై నిర్దుష్టముగనుండి, శుక్రశోణితరూపమైన బీజంబును నిర్దు

ష్టమై స్వాభావికముగ నుండవలసిన గుణములుకల్గి, పూర్వజన్మకృత సుకృతపరిపాకవిశే షము జీవమును కల్గింప ననుకూలముగ నుండుచెడ అట్టిస్త్రీ గర్భమునుధరించును. (ఇచ్చట గర్భధారణమునకు క్షేత్రమైనస్త్రీలయోనియు, బీజరూపమైనశుక్రార్తవంబులును నిర్దుష్టముగనున్నను స్త్రీ పురుషులకు పూర్వజన్మకృత కర్మవాసనావిశేషము గర్భోత్పా దనమున కనుగుణముగనున్నగాని గర్భధారణము కల్గనేరదని "జీవోపక్రమణే సతి" అను వాక్యముచే తంత్రకారు లుపదేశించిరి.)

శుక్రదోషచికిత్సాసంగ్రహము.

మూ. పఞ్చకర్మవిశుద్ధస్య పురుషస్యాపి చేన్ద్రియమ్. 126
పరీక్ష్య వర్ణైర్దోషాణాం దుష్టం తద్ఘ్నైః ఉపాచరేత్,

వ్యా. వమనవిరేచనాది సంశోధనపంచకర్మములచే శుద్ధశరీరుడగు రోగియొక్క యింద్రియమును (శుక్రమును) చక్కగ పరీక్షించి, అయ్యది తెలుపు నలుపు మున్నగు రంగులు కల్గియున్నయెడ వాతాదిదోషములచే దుష్టమైనదని యెరింగి, ఆయాదోషముల హరించు చికిత్సలచే నుపచరించవలెను.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—స్త్రీయొక్క శోణితంబును యోనియు గర్భా శయంబును, పురుషునియొక్క శుక్రంబును దోషదుష్టము కాకయుండినచో అట్టిస్త్రీ పురుషుల పరస్పరసంగమముచే నుత్పన్నమైన శుక్రశోణితము లొండొంట కలిసి గర్భా శయమున ప్రవేశించిన నయ్యది గర్భోత్పత్తికి కారణమగునని శారీరస్థానమున "పురు షస్య అనుపహతరేతసః స్త్రియాశ్చ అప్రదుష్టయోని-శోణితగర్భాశయాయాః యదా భవతిసంసర్గః......తదా గర్భో భవతి" (శా. అ.౩. సూ. ౩.) అనువాక్యముచే చెప్ప బడినది. తదనుసారముగ గర్భోత్పత్తికి విఘాతుకమైన యోనిదోషములును, వానిచికిత్సి తంబును పైని వివరింపబడినవి. పిదప గర్భోత్పత్తికి ఘాతుకమైన శుక్రదోషములును, వానిచికిత్సితంబును పైశ్లోకముచే సంగ్రహముగ చెప్పబడినది.

భవన్తి చాత్ర:—

మూ. సలిఙ్గా వ్యాపదో యోనేః సనిదానచికిత్సితాః. 127
ఉక్తా విస్తరశః సమ్యక్ మునినా తత్త్వదర్శినా,

వ్యా. ఇత్తెరంగున యోనివ్యాపత్తులు ఇరువదియును వానివాని లక్షణముల తోడను చికిత్సలతోడను తత్త్వజ్ఞానియగు ఆత్రేయమహర్షి చేత విపులముగ చర్చించి చక్కగ వివరింపబడినవి.

శుక్రదోషములనుద్దేశించి యగ్నివేశుని ప్రశ్నములు.

మూ. పునరేవాగ్నివేశస్తు పప్రచ్ఛ భిషజాం వరమ్,
ఆత్రేయముపసఙ్గమ్య శుక్రదోషాస్త్వయానఘ. 128
రోగాధ్యాయే సముద్దిష్టాః హ్యష్టౌ పుంసామశేషతః,
తేషాం హేతుం భిషక్ఛ్రేష్ఠ! దుష్టాఽదుష్టస్య చాకృతిం. 129
చికిత్సితం చ కార్త్స్న్యేన క్లైబ్యం యచ్చ చతుర్విధమ్,
ఉపద్రవేషు యోనీనాం ప్రదరో యశ్చ కీర్తితః. 130
తేషాం నిదానం లిఙ్గం చ చికిత్సాం చైవ తత్త్వతః, 131
సమాసవ్యాసభేదేన ప్రబ్రూహి (బ్రూహి నో) భిషజాం వర!,
తస్మై శుశ్రూషమాణాయ ప్రోవాచ మునిపుఙ్గవః. 132

వ్యా. అగ్నివేశులు పైజెప్పబడిన (గర్భోత్పత్తికి విఘాతుకములగు) యోని వ్యాపత్తులయొక్క లక్షణ చికిత్సితముల జక్కగ విని మరల నాత్రేయుల నుద్దేశించి నమస్కరించి యిట్లడుగందొడంగెను:—"వైద్యవరుడగు నోగురువర్యా! రోగాధ్యాయమున శుక్రదోషములు పురుషులకు ఎనిమిదివిధములుగ సంభవించునని మీచే నిర్దేశింపబడినవి. అట్టి శుక్రదోషములు జనించుటకు కారణంబులును, దుష్ట-అదుష్టశుక్రలక్షణంబులును, వానిచికిత్సితమును, నాల్గుతెరంగులైన క్లీబత్వ (నపుంసకత్వ)మును, వానిచికిత్సితమును, యోనిరోగముల కుపద్రవముల నిర్దేశించునపుడు—"తస్మాద్గర్భం న గృహ్ణాన్తి...... గుల్మార్శః ప్రదరాదీంశ్చ" అని నిర్దేశింపబడిన ప్రదరరోగముయొక్క నిదాన-లక్షణ-చికిత్సితంబులును వీని నన్నిటిని సంగ్రహముగను విస్తరముగను వినగోరెద చెప్పుము" అని యగ్నివేశులడుగ వాని నన్నిటిని ఆత్రేయు లిట్లు వివరించి చెప్పందొడంగెను.(అష్టోదరీయాధ్యాయమున "అష్టౌ రేతో దోషాః......అవసాది చేతి" (సూ. అ. ౧౯. సూ. ౭) అని నిర్దేశింపబడిన శుక్రదోషముల నెరుంగునది.)

ఇచ్చట శుక్రదోషములు వాజీకరణముచేతనే చికిత్స జేయదగియుండును కావున వాజీకరణాధ్యాయముచేతనే శుక్రదోషచికిత్సితము గతార్థము. క్లైబ్యము, దానిభేదములును, శారీరమున ("కస్మాద్ద్విరేతాః పవనేన్ద్రియో వా......ఇత్యేవమష్టౌ వికృతిప్రకారాః కర్మాత్మకానాముపలక్షణీయాః." (శా. అ. ౨. శ్లో. ౧౭—౨౧.) అను గ్రంథముచేత) నిర్దేశింపబడినవి. ప్రదరంబును దానిచికిత్సయు యోనివ్యాపచ్చికిత్సావ

సరమున నే (''రోహితకాన్మూలకల్కం పాణ్డురేఽసృగ్ధరే పిబేత్.'' అని యుపక్రమించి) వివరింపబడినది. కావున నీవిషయముల వివరించుచు ''పునరేవాఽగ్ని వేశస్తు'' అని యుపక్రమించి చెప్పబడినగ్రంథము అనార్ష మని కొందరాచార్యులు చెప్పెదరు. మరికొందరు పైజెప్పిన విషయములు ఇంతకుమున్ను సంగ్రహముగ జెప్పి, వానినే వివరించి చెప్పుటకై తంత్రకారులు చెప్పిరికావున అనార్షము కాదని చెప్పెదరు. ఈవివరణమును చక్రపాణి దత్తుడు నిరూపించి ''ఏవమస్యార్షత్వవివాదేఽపి కాశ్మీరాదిదేశానుమతత్వాత్ కిఞ్చి ద్వ్యాకరణం కుర్మః''అని వ్రాసిరి. ఈవాక్యమును పరికించినచో చక్రపాణివ్యాఖ్యానము నకు ముందుగనే యీయార్షాఽనార్ష విచారము కాశ్మీరాదిదేశపాఠభేదములయం దున్న దని స్పష్టమగుచున్నది. విజ్ఞులు గమనించెదరుగాత!

పురుషునిశుక్రము గర్భోత్పత్తికి బీజమనుట.

మూ. బీజం యస్మాత్ వ్యవాయే తు (షు) హర్షయోనిసముత్థితం,
శుక్రం పౌరుషమిత్యుక్తం తస్మాద్వక్ష్యామి తచ్ఛృణు 133

వ్యా. స్త్రీసంభోగకాలమున హర్షాతిశయమును కారణముగజేసి పుట్టినశుక్రము గర్భమునకు పురుషచిహ్నములకు కారణమైయుండునని చెప్పబడినది. కావున పురుషుని శుక్రంబును గర్భోత్పత్తికి హేతువగును. కావున అట్టి శుక్రమునకు సంబంధించిన గుణ దోషాదుల వివరించెద వినుము.

దుష్టశుక్రము గర్భోత్పాదకసమర్థము కాదనుట.

మూ. యథా బీజమకాలామ్బుకృమికీటాదిదూషితం,
న విరోహతి సన్దుష్టం తథా శుక్రం శరీరిణామ్. 134

వ్యా. లోకమున అకాలమున నాటబడినవిత్తనంబును, జలము, పురుగులు మున్నగు వానిచే చెరుపబడిన విత్తనంబును మొలచుటకు సమర్థముకాక చెడును. అత్తెరంగుననే ఈక్రింద చెప్పబడు అతివ్యవాయాదికారణములచే చెడినశుక్రంబును గర్భోత్పాదనసమర్థము కానోపదు.

శుక్రము చెడుటకు కారణములు.

మూ అతివ్యవాయాత్ వ్యాయామాత్ అసాత్మ్యానాం చ సేవనాత్,
అకాలే వాఽప్యయోనౌ వా మైథునం న చ గచ్ఛతః. 135

రూక్షతి క్తకషాయాఽతిలవణామ్లోష్ణసేవనాత్,
నారీణామరసజ్ఞానాం గమనాత్ జరయా తథా. 136
(నారీణామరసజ్ఞత్వాత్ స్రవణాత్ జరయా తథా),
చిన్తాశోకాదవిస్రమ్భాత్ శస్త్రక్షారాగ్నివిభ్రమాత్,
భయాత్క్రోధాదభీచారాత్ (అతీసారాత్) వ్యాధిభిఃకర్శితస్యచ.
వేగాఘాతాత్ క్షతాచ్చాపి ధాతూనాం సంప్రదూషణాత్,
దోషాః పృథక్ సమస్తా వా ప్రాప్య రేతోవహాస్సిరాః. 138
శుక్రం సన్దూషయన్త్యాశు తద్వక్ష్యామి విభాగశః,

వ్యా. మైథునము నధికముగ (తనశక్తికి మిక్కుటముగ) చేయుట, దేహపరిశ్రమము నధికముగచేయుట, తనకు సాత్మ్యములుకాని యాహారవిహారాదుల సేవించుట, అకాలమునందైనను, ఇతరయోనుల (పశ్వాదిజంతుయోనుల) యందైనను మైథునము సేయుట, మైథునార్హమైన వయసున బొత్తుగ మైథునము సేయకుండుట, (శుక్రమును నిరోధించుట) రూక్షగుణంబును తిక్త-కషాయ-లవణ - అమ్లరసంబులును ఉష్ణగుణంబును అధికముగకల ద్రవ్యములను అధికముగసేవించుట, శృంగారాదిరసముల దెలియక మూఢలైనస్త్రీలతో రమించుట, ముసలితనము, చింత, శోకము, విశ్వాసము లేనిస్త్రీలతో రమించుట, భయము, క్రోధము, అభిచారము (మంత్రతంత్రాదిక్రియలు), (లేక అతిసారము), శస్త్రక్షార-అగ్నికర్మలను వ్యస్తముగ నాచరించుట, జ్వరాదిరోగములచే శరీరము కృశించుట, శుక్రవేగమును నిరోధించుట, క్షతము (శుక్రము వెడలుమార్గమున గాయము తగులుట), రసాదిధాతువులు చెడుటకు కారణములైనవాని నాచరించుట, ఈకారణముల చేత వాతాదిదోషములు వేరువేరుగనైనను అన్నియు కలిసియైనను ప్రకోపమునొంది శుక్రమును వహించుసిరలను చేరి వెంటనే శుక్రమును చెరచును. వానిలక్షణాదులను వేరువేరుగ విస్తరించి అట్టి దుష్టశుక్రమును వాతాదిదోషవిభాగపూర్వకముగ జెప్పెద.

ఎనిమిది శుక్రదోషములు.

మూ. ఫేనిలం తను రూక్షం చ వివర్ణం పూతి పిచ్ఛిలమ్. 139
అన్యధాతూపసంసృష్టం అవసాది తథాష్టమమ్,

వ్యా. ఫేనిలము (నురుగుతో కూడియుండుట), తను (పలుచబడియుండుట), రూక్షము (జిడ్డులేక శుష్కించియుండుట), వివర్ణము (స్వాభావికమైన శ్వేతవర్ణము మారి నీలపీతాదివర్ణములు కల్గియుండుట), పూతి (దుర్గంధముకల్గియుండుట), పిచ్ఛిలము

(మిక్కిలి జిగటకల్గియుండుట), ఇతరములగు రసరక్తాదిధాతువులతో కలిసియుండుట, అవసాది (వాతముచే నిరుద్ధమై కష్టముగ వెడలుట), అనునవి యెనిమిదియు వాతాది దోషసంబంధమున గల్గు శుక్రదోషములు.

వాతదుష్టశుక్రలక్షణము.

మూ. ఫేనిలం తను రూక్షం చ కృచ్ఛ్రేణాల్పం చ మారుతాత్. 140
భవత్యుపహతం శుక్రం న తత్ గర్భాయ కల్పతే,

వ్యా. వాతముచే చెడిన శుక్రము ఫేనిలమై పలుచబడి రూక్షమైయుండును. మిక్కిలి కష్టముచే స్వల్పముగ వెడలును. ఇయ్యది గర్భోత్పత్తికి సమర్థము కానోపదు.

పిత్తదుష్టశుక్రలక్షణము.

మూ. సనీలమథ వా పీతం అత్యుష్ణం పూతిగన్ధి చ. 141
దహల్లిఙ్గం వినిర్యాతి శుక్రం పిత్తేన దూషితం,

వ్యా. పిత్తముచే దుష్టమైన శుక్రము నీలవర్ణమైనను పీతవర్ణమైనను కల్గి మిక్కిలి వేడితో గూడి దుర్గంధమై లింగమును దహించునట్లు మంటతో గూడి వెడలును.

కఫదుష్టశుక్రలక్షణము.

మూ. శ్లేష్మణా బద్ధమార్గం తు భవత్యత్యర్థపిచ్ఛిలమ్. 142

వ్యా. కఫముచే శుక్రమును వెడలించుమార్గము అడ్డగింపబడినపుడు శుక్రము (అట్టి శ్లేష్మసంబంధమునం జేసి) మిక్కిలి జిగట కల్గి యుండును.

అభిఘాతజశుక్రదోషము.

మూ. స్త్రీణామత్యర్థగమనాత్ అభిఘాతాత్ క్షతాదపి,
శుక్రం ప్రవర్తతే జన్తోః ప్రాయేణ రుధిరాన్వయమ్. 143

వ్యా. అధికముగ స్త్రీలతో రమించినను, గుహ్యమునం దభిఘాతము కల్గినను, గాయమైనను, మనుజునకు శుక్రము ప్రాయికముగ రక్తముతో కూడి వెడలును.

అవసాదిశుక్రదోషము.

మూ. వేగసన్ధారణాచ్ఛుక్రం వాయునా విహతం పథి,
కృచ్ఛ్రేణ యాతి గ్రథితం అవసాది తథాఽష్టమమ్. 144
ఇతి దోషాస్సమాఖ్యాతాః శుక్రస్యాష్టౌ సలక్షణాః,

వ్యా. శుక్రము వెడలనున్నపుడు వెడలనీయక నిరోధించినచో శుక్రము వెడలు మార్గమున నే వాతముచే నిరోధింపబడి గ్రంథిరూపమై చిరకాలమునకు బైటవెడలును. ఇయ్యది అవసాదియను యెనిమిదవ శుక్రదోషము. ఇత్తెరంగున శుక్రదోషము లెనిమిదియు నుద్దేశప్రకారము వివరింపబడినవి.

నిర్దుష్టశుక్రలక్షణము.

మూ. స్నిగ్ధం ఘనం పిచ్ఛిలం చ మధురం చాఽవిదాహి చ. 145
రేతశ్శుద్ధం విజానీయాత్ శ్వేతం స్ఫటికసన్నిభం,

వ్యా. పరిశుద్ధమైన శుక్రము స్నిగ్ధముగను, పిచ్ఛిలముగను, చిక్కనైయుండును, తీపికల్గియు, మంట లేకయు, శుద్ధస్ఫటికమును బోలె శ్వేతవర్ణంబు నైయుండును. (ఇట్టి లక్షణములు కలశుక్రము దోషరహితమని యర్థము). ఇచ్చట శుక్రప్రసంగవశముచే శుద్ధశుక్రస్వరూపంబును చెప్పబడినది.

శుక్రదోషసామాన్యచికిత్స.

మూ. వాజీకరణయోగైస్తైః ఉపయోగసుఖైర్హితైః. 146
రక్తపిత్తహరైర్యోగైః యోనివ్యాపదికైస్తథా,
దుష్టం యదా భవేచ్ఛుక్రం తదా తత్ సముపాచరేత్. 147
ఘృతం చ జీవనీయం యత్ చ్యవనప్రాశ ఏవ చ,
గిరిజస్య ప్రయోగశ్చ రేతోదోషా నపోహతి. 148

వ్యా. పైజెప్పినరీతిగ శుక్రము దుష్టమైనపుడు ఉపయోగించుటకు సుఖముగ నుండునవియు, హితకరంబులును నగు వాజీకరణయోగములచేతను, రక్తపిత్తహరములగు యోగములచేతను, యోనివ్యాపత్తుకు చెప్పబడిన యోగములచేతను ఉపచరించవలెను. మరియు జీవనీయఘృతమును, చ్యవనప్రాశరసాయనమును, శిలాజతుప్రయోగంబును శుక్రదోషముల హరించును.

వాతాదిదుష్టశుక్రచికిత్సావిధానము.

మూ. వాతాఽన్వితే హితాశ్శుక్రే నిరూహాస్సానువాసనాః,
అభయామలకీయం చ పైత్తే శస్తం రసాయనమ్. 149
(బ్రాహ్మామాలకీయం చ పైత్తే శస్తం విరేచనమ్,)

మాగధ్యమృతలోహానాం త్రిఫలాయా రసాయనం,
కఫోత్థితం శుక్రదోషం హన్యాద్భల్లాతకస్య చ. 150

వ్యా. శుక్రము కఫముచే దుష్టమైనపుడు నిరూహ-అనువాసనవస్తులను విధ్యుక్త ప్రకారము ప్రయోగింపవలెను. పిత్తముచే దుష్టమైనపుడు రసాయనప్రథమపాదమున ("అథామలకవిభీతకీనాం" అని యుపక్రమించి చెప్పబడిన) అభయామలకీయరసాయనయోగముల నుపయోగించుట చాల ప్రశస్తము. (లేక బ్రాహ్మ-ఆమలకరసాయనముల నుపయోగించుటయు, విరేచనము చేయించుటయు ప్రశస్తము). కఫముచే కల్గిన శుక్రదోషమున పిప్పలిరసాయనమును, అమృత (ఆమలక) రసాయనమును, లోహరసాయనమును, త్రిఫలరసాయనమును, భల్లాతక రసాయనమును ఉపయోగించినచో శమించును. ఈరసాయనయోగము లన్నియు రసాయనాధ్యాయమున (చి.౧ అధ్యాయమున) చూచునది.

అన్యధాతుసంసృష్టశుక్రదోషచికిత్స.

మూ. యదన్యధాతుసంసృష్టం శుక్రం తద్వీక్ష్య యుక్తితః,
యథాదోషం ప్రయుఞ్జీత దోషధాతుభిషగ్జితమ్. 151

వ్యా. శుక్రము తదితరములైన రక్తాదిధాతువులతో కూడియున్నయెడ చక్కగా గమనించి సంసృష్టలగు ధాతువులకును వాతాదిదోషములకును తగినట్లు యుక్తియుక్తముగా చికిత్సచేయనగును.

శుక్రదోషసామాన్యముగా హితములు.

మూ. సర్పిః పయో రసాః శాలిః యవగోధూమషష్టికాః,
ప్రశస్తాః శుక్రదోషేషు వస్తికర్మ విశేషతః. 152

వ్యా. నెయ్యి, పాలు, మాంసరసములు, రాజనములబియ్యపుటన్నము, యవలు, గోధుమలు, అరువదినాళ్లసంబావులు, ఇవియన్నియు శుక్రదోషము లన్నిటియందును మిగుల ప్రశస్తములు. వస్తికర్మ చేయుటయు అన్నిటికన్న మిగుల ప్రశస్తము.

మూ. ఇత్యష్టశుక్రదోషాణాం మునినోక్తం చికిత్సితం,
రేతోదోషోద్భవం క్లైబ్యం యస్మాచ్ఛుద్ధ్యైవ సిద్ధ్యతి. 153
తతో వక్ష్యామి తే సమ్యక్ అగ్నివేశ యథాతథమ్,

వ్యా. ఇత్తెరంగున నెనిమిదివిధములైన శుక్రదోషంబులును వానిచికిత్సలును వేరువేరుగ చెప్పబడినవి. అట్టిశుక్రదోషముచే కల్గిన నపుంసకత్వము శుక్రము పైజెప్పిన చికిత్సితముచే శుద్ధమైనయెడ నివర్తించును. పిదప క్లీబలక్షణము నీక్రింద వివరించెద.

క్లైబ్యసామాన్యనిదానము.

మూ. బీజధ్వజోపఘాతాభ్యాం జరయా శుక్రసంక్షయాత్. 154
క్లైబ్యం సమ్పద్యతే తస్య శృణు సామాన్యలక్షణం,

వ్యా. బీజోపఘాతముచేతను, మేఢ్రము శిథిలమగుటచేతను, ముసలితనముచేతను, శుక్రము క్షీణించుటచేతను క్లీబత్వము సంభవించును. (పైని చెప్పిన నాల్గుకారణభేదములచే క్లీబత్వము నాల్గుతెరంగు లగునని భావము). దానిసామాన్యలక్షణమును వినుము.

క్లైబ్యసామాన్యలక్షణము.

మూ. సఙ్కల్పప్రవణో నిత్యం ప్రియాం వశ్యామపి స్త్రియమ్. 155
న యాతి లిఙ్గశైథిల్యాత్ కదాచిద్యాతి వా యది,
శ్వాసార్తః స్విన్నగాత్రశ్చ మోఘసఙ్కల్పచేష్టితః. 156
మ్లానశిశ్నశ్చ నిర్వీర్యః (నిర్బీజః) స్యాదేతత్ క్లైబ్యలక్షణం,
సామాన్యలక్షణం హ్యేతత్ విస్తరేణ ప్రచక్ష్యతే. 157

వ్యా. క్లైబ్యముచే బాధితుడైనమనుజుడు నిత్యంబును స్త్రీసంభోగవిషయకములగు సంకల్పము (కోరిక)లు కల్గి, తనకు వశ్యురాలైన స్త్రీ సన్నిహితముగ నున్నను, లింగ మున్నతి జెందక శిథిలమై యుండుటవలన స్త్రీతో సంభోగము చేయనేరడు. ఒకవేళ రమించినను వానికి శ్వాసమధికమై యొడలెల్ల చెమట పుట్టును. తాను సంకల్పించినవిధముగ సంభోగము చేయ సామర్థ్యము లేక తాను కోరిన కోరికలన్నియుం వ్యర్థమై శిశ్నము బిగిచెడి శుక్రము పాడమక నిశ్చేష్టితమగును. ఇది నపుంసకత్వమునకు సామాన్యలక్షణము. విశేషలక్షణము లీక్రింద వేరువేరుగ వివరింపబడును.

1. బీజోపఘాతజక్లైబ్యనిదాన-లక్షణములు.

మూ. శీతరూక్షాల్పసంక్లిష్టవిరుద్ధాజీర్ణభోజనాత్,
(విషమాఽసాత్మ్యభోజనాత్,)
శోకచిన్తాభయత్రాసాత్ స్త్రీణాం చాత్యర్థసేవనాత్. 158
అభిచారాదవిస్రమ్భాత్ రసాదీనాం చ (వాతాదీనాంచ)సంక్షయాత్,
వాతాదీనాం చ వైషమ్యాత్ తథైవాఽనశనాత్ శ్రమాత్. 159

నారీణామరసజ్ఞత్వాత్ పఞ్చకర్మాపచారతః,
బీజోపఘాతాద్భవతి పాణ్డువర్ణస్సుదుర్బలః. 160
అల్పప్రాణోఽల్పహర్షశ్చ ప్రమదాసు భవేన్నరః,
హృత్పాణ్డురోగతమకకామలాశ్రమపీడితః. 161
ఛర్ద్యతీసారశూలార్తః కాసజ్వరనిపీడితః.
బీజోపఘాతజం క్లైబ్యం,

వ్యా. శీతవీర్యంబులును రూక్షగుణంబులును కల పదార్థముల భుజించుట, తనకు వలసినపరిమితికన్న స్వల్పముగ భుజించుట, క్లిష్ట (చెడిన) పదార్థములను, విరుద్ధపదార్థములను భుజించుట, అజీర్ణపదార్థముల భుజించుట, లేక జీర్ణము కాకుండునపుడు మరల భుజించుట, శోకము, చింత, భయము, మనసుకుద్వేగము, స్త్రీసంభోగమును మితిమీరి యాచరించుట, దుష్టములగు మంత్రతంత్రాదిప్రయోగములు, రసాదిధాతువులు క్షీణించుట, (లేక వాతాదిదోషములు క్షీణించుట),) చనవులేని స్త్రీలతో రమించుట, వాతాదిదోషములు విషమములగుట, ఆహారమును భుజించకుండుట, శరీరమునకు శ్రమమును కల్గించుపనుల నధికముగ జేయుట, తాను రమించునట్టి స్త్రీలు రసజ్ఞత లేక మూఢులుగ నుండుట, వమనాదిపంచకర్మములను విధివిపరీతముగ జేయుట, (లేక అట్టి పంచకర్మముల జేసికొనినపుడు పథ్యసేవనాదినియమముల వ్యత్యస్తముగ జేయుట), ఈకారణములచే బీజరూపమైన శుక్రము చెడును. దానంజేసి మనుజునిశరీరము పాండువర్ణమగును. శరీరబలము నశించును. శుక్రము పాటవము చెడి స్త్రీసంభోగమున వాంఛయు ఉత్సాహంబును తగ్గును. దానంజేసి సంభోగశక్తియు నడుగంటును. హృద్రోగంబును పాండురోగంబును తమకశ్వాసంబును కామలారోగంబును శరీరశ్రమంబును సంభవించును. వమనంబును అతిసారంబును శూలరోగంబును కాసంబును జ్వరంబును వానిని బాధించును. ఈలక్షణములు కల్గినది బీజోపఘాతముచే కల్గిన క్లీబత్వము. (ఇచ్చట "రసాదీనాం చ సంక్షయాత్" "వాతాదీనాం చ" అనుపాఠము చక్రపాణిదత్తవ్యాఖ్యాసమ్మతము.)

2. ధ్వజభంగక్లైబ్యనిదానము.

మూ. ధ్వజభఙ్గకృతం శృణు. 162
అత్యమ్లలవణక్షారవిరుద్ధాఽసాత్మ్యభోజనాత్,
అత్యమ్బుపానాద్విషమాత్ పిష్టాన్నగుడభోజనాత్. 163

దధిక్షీరానూపమాంససేవనాత్ వ్యాధికర్శనాత్,
కన్యానాం చైవ గమనాత్ అయోనిగమనాదపి. 164
దీర్ఘరోగాం (రోమ్ణీం) చిరోత్సృష్టాం తథైవ చ రజస్వలాం,
దుర్గన్ధాం దుష్టయోనిం చ తథైవ చ పరిస్రుతామ్. 165
ఈదృశీం ప్రమదాం మోహాత్ యో గచ్ఛేత్ కామహర్షితః,
చతుష్పదాఽభిగమనాత్ శేఫసశ్చాఽభిఘాతతః. 166
అధావనాద్వా మేఢ్రస్య శస్త్రదన్తనఖక్షతాత్,
కాష్ఠప్రహారనిష్పేషాత్ శూకానాం చాఽతిసేవనాత్. 167
రేతసశ్చ ప్రతీఘాతాత్ ధ్వజభఙ్గః ప్రవర్తతే,
(భవన్తి యాని రూపాణి తస్య వక్ష్యామ్యతః పరమ్)

వ్యా. ధ్వజభంగముచే కల్గిన క్లైబ్యము నీక్రింద వివరించెద:—మిక్కిలి పులుపును ఉప్పును కారంబును కలపదార్థముల భుజించుట, పరస్పరవిరుద్ధంబులును అసాత్మ్యంబులు నగుపదార్థముల భుజించుట, అధికముగ జలమును త్రాగుట, అకాలమున భుజించుట, పిండిచే చేయబడిన యన్నమును బెల్లముచే చేయబడిన భక్ష్యములను విశేషముగ భుజించుట, పెరుగును పాలను అనూపజంతువులమాంసమును అధికముగ సేవించుట, ఇతరవ్యాధులచే శరీరము కృశించుట, పుష్పిణికాకయుండు కన్యకలతో రమించుట, యోనికాక ఇతరసాధనములతో మైథునము చేయుట, దీర్ఘకాలముగ రోగపీడితయైన స్త్రీతో నైనను, (మిక్కిలి నిడుదలైనరోమములుకల స్త్రీతోనైనను), చిరకాలమునుండి సంగమమును మానియున్న స్త్రీతో నైనను, రజస్వలగానుండు స్త్రీతోనైనను, దుర్గంధమైన (భగముకల) స్త్రీతోనైనను, వాతాదులచే దుష్టమైన యోనికల స్త్రీతో నైనను, దుష్టమైన ద్రవమును స్రవించు స్త్రీతోనైనను, అజ్ఞానమువలన కామోద్దీపితుడై సంభోగము చేసినను; పశువులు మున్నగు నాలుగుకాళ్ల జంతువులతో మైథునము చేసినను, మేఢ్రమున కభిఘాతమును కల్గించినను; మేఢ్రమును శుభ్రముగ కడుగకున్నను, మేఢ్రమున శస్త్రములు దంతములు గోళ్లు మున్నగువానితో గాయము కల్గినను, మేఢ్రమునకు కొయ్యలచే దెబ్బతగిలినను, చేతులు మున్నగువానిచే మర్దించినను, మేఢ్రమును వృద్ధినందించుటకై చేయబడు శూకమనుఔషధము నధికముగ లేపనము చేసినను, శుక్రమును (యుక్తకాలమున వెడలనీయక నిరోధించినను, ఈకారణములచేత ధ్వజభంగము కల్గును. (మేఢ్రము బిగిచెడునని భావము.)

(జలమున సంచరించుచు కప్పవలెనుండు విషజంతువు శూకము, అట్టివిషజంతువును చేర్చి చేయబడిన యౌషధమును లింగము చాల వృద్ధినొందుటకై పూసెదరు. అట్టి యౌషధము నధికముగ నుపయోగించుటచే ధ్వజభంగము సంభవించునని యిచ్చట "శూకానాం చాఽతిసేవనాత్" అని చెప్పబడినది).

అట్టి ధ్వజభంగముచే గల్గిన క్లైబ్యలక్షణము లీక్రింద వివరింపబడును.

ధ్వజభంగజ క్లైబ్యలక్షణము.

మూ. శ్వయథుర్వేదనా మేఢ్రే రాగశ్చైవోపలక్ష్యతే. 168
స్ఫోటాశ్చ తీవ్రాః జాయన్తే లిఙ్గపాకో భవత్యపి,
మాంసవృద్ధిర్భవేచ్చాస్య వ్రణాః క్షిప్రం భవన్త్యపి. 169
పులాకోదకసఙ్కాశః స్రావః శ్యావారుణప్రభః,
వలయీకురుతే చాపి కఠినశ్చ పరిగ్రహః. 170
జ్వరస్తృష్ణా భ్రమో మూర్ఛా చ్ఛర్దిశ్చాస్యోపజాయతే,
రక్తం కృష్ణం స్రవేచ్చాపి నీలమావిలలోహితమ్. 171
అగ్నినేవ చ దగ్ధస్య తీవ్రో దాహస్సవేదనః,
వస్తౌ వృషణయోర్వాపి సీవన్యాం వంక్షణేషు చ. 172
కదాచిత్ పిచ్ఛిలో వాపి పాణ్డుస్రావశ్చ జాయతే,
శ్వయథుర్జాయతే మన్దస్తిమితోఽల్పపరిస్రవః. 173
చిరాచ్చ పాకం వ్రజతి శీఘ్రం చాఽథ ప్రముచ్యతే,
జాయన్తే క్రిమయశ్చాపి క్లిద్యతే పూతిగన్ధి చ. 174
విశీర్యతే మణిశ్చాస్య మేఢ్రం ముష్కావథాపి చ;
ధ్వజభఙ్గకృతం క్లైబ్యం ఇత్యేతత్సముదాహృతమ్. 175
వతం(ఏవం) పఞ్చవిధం కేచిత్ ధ్వజభఙ్గం ప్రచక్షతే,

వ్యా. మేఢ్రమునందు వాపును, పోటును కల్గి యెఱ్ఱగ నుండుట; (ఇది వాతిక క్లైబ్యము). లింగముపై పుండ్లై బొబ్బలు కల్గి తీవ్రమైనబాధ కల్గును. (ఇది పైత్తిక క్లైబ్యము.) మేఢ్రముపై మాంసము వృద్ధినొంది శీఘ్రముగ వ్రణములు జనించుట, శ్యామవర్ణంబైనను, అరుణవర్ణంబైనను కల్గి గంజినీళ్లవలె నుండుద్రవము మేఢ్రమునుండి స్రవించుట, మేఢ్రముపై నుండుచర్మము కఠినముగను విస్తృతంబునై మేఢ్రముచుట్టును

వలయాకారముగ వ్యాపించుట (ఇయ్యది శ్లైష్మికము.) జ్వరము, దప్పి, భ్రమము,మూర్ఛ, వాంతి, ఈలక్షణములు కల్గి నీలవర్ణంబును, కలుషంబును, లోహితవర్ణంబును, లేక కృష్ణ వర్ణంబును, నగు రక్తము స్రవించుట; (ఇది రక్తజము.) మేఢ్రమునందు నిప్పున కాల్చిన విధముగ తీవ్రమైన మంటయు, నొప్పియు కల్గుట; అట్టివేదన వస్తియందైనను, వృషణ ముల యందైనను, సీవనియందైనను, గజ్జలయందైనను, సంభవించుట; ఒకప్పుడు పిచ్ఛిల ముగను, ఒకప్పుడు పాండువర్ణముగ నుండు ద్రవము స్రవించుట; మందముగను, చిక్క నైనదిగను నుండు ద్రవము స్రవించుట వాపు, చిరకాలమునకు మేఢ్రమునందు పుండై శీఘ్రముగ అవయవమును నశింపజేయుట, అట్టి వ్రణమున క్రిములు కల్గి కుళ్లి, దుర్గంధము కల్గి మేఢ్రమునందు మణియు, వృషణంబును చిందరవందరగ శిథిలమై యూడిపడుట; (ఇది సాన్నిపాతికము.) ఈలక్షణములుకల క్లైబ్యము ధ్వజభంగముచే (మేఢ్రనాశముచే) కల్గిన క్లీబత్వము (నపుంసకత్వము) అని యెఱుంగునది. కొందరా చార్యులు క్లైబ్యమునకు కారణమైన ధ్వజభంగము పైజెప్పిన వాతాదిలక్షణములచే నైదువిధముల నుండునని చెప్పెదరు.

ఇచ్చట ధ్వజభంగమన ఉపదంశమను గుహ్యరోగవిశేషము. అయ్యది పైజెప్పిన క్లైబ్యమువలె వాతాదిభేదములచే నైదువిధములుగ నుండునని "ఏతం పంచవిధం" అను వాక్యమున కర్థము. ఈవిషయమునే గంగాధరకృత జల్పకల్పతరువ్యాఖ్యానమున నిట్లు చెప్పబడినది.——"ఏతం ధ్వజభఙ్గముపదంశం కేచిత్ పంచవిధం ప్రచక్షతే."

ఈప్రకరణమున ఉపదంశరోగనిదానలక్షణచికిత్సలు ప్రత్యేకముగ జెప్పబడ లేదు. ఐనను ధ్వజభంగశబ్దమునకు ఉపదంశమని యర్థము పైవ్యాఖ్యానమున తేలు చున్నది. అట్టి యుపదంశమును వాతికాదిభేదములచే నైదువిధములుగ నుండునని పై లక్షణములనే యతిదేశించుచు మతాంతరముగ నీతంత్రకారు డుపదేశించెను. వాగ్భటా చార్యులు "ఉపదంశోఽత్ర పంచధా పృథగ్దోషైః సరుధిరైః సమస్తైశ్చ'.....వరణం క్రిమిసంభవః." (అ. హృ. ఉ. అ. 33 శ్లో. ౧-౮) అనుగ్రంథముచేత పంచవిధోప దంశములను వివరించెను. మాధవకరుడును వాగ్భటానుసారముగ ఉపదంశములను వివ రించి చెప్పెను. ఈతంత్రమునందును పైవివరణమునుపట్టి ఉపదంశలక్షణము ఉక్తప్రాయ మని యెఱుంగదగును.

3. జరాసంభవ క్లైబ్యనిదాన-లక్షణము.

మూ. క్లైబ్యం జరాసంభవం హి ప్రవక్ష్యామ్యథ తచ్ఛృణు. 176
జఘన్యమధ్యప్రవరం వయస్త్రివిధముచ్యతే,

అతిప్రవయసాం శుక్రం ప్రాయశః క్షీయతే నృణామ్. 177
రసాదీనాం సంక్షయాచ్చ తథైవావృష్యసేవనాత్,
బలవీర్యేన్ద్రియాణాం చ క్రమేణైవ పరిక్షయాత్. 178
పరిక్షయాదాయుషశ్చాప్యనాహారాచ్ఛ్రమాత్క్లమాత్,
జరాసంభవజం క్లైబ్యం ఇత్యేతైర్హేతుభిర్నృణామ్. 179
జాయతే; తేన సోఽత్యర్థం క్షీణధాతుస్సుదుర్బలః,
వివర్ణో విహ్వలో దీనః క్షిప్రం వ్యాధిమథాశ్నుతే. 180
ఏతజ్జరాసంభవం హి,

వ్యా. జరాసంభవమైన(ముసలితనముచే కల్గిన) క్లైబ్యము నీక్రింద వివరించెద:— మనుజులకు శతసంవత్సరపరిమితమైన ఆయుష్యమున వయస్సు జఘన్యము, మధ్యమము, ప్రవరము, అని మూడువిధములుగ విభక్తమైయుండును. అందు మిక్కిలి వయస్సు చెల్లినవృద్ధులకు శుక్రము ప్రాయికముగ క్షీణించును. మరియు మనుజులకు శరీరమునందలి రసాదిధాతువులు క్షీణించుటవలనను, వృష్యయోగముల సేవించకుండుటవలనను, బలంబును, వీర్యంబును, ఇంద్రియంబును, వయోధర్మమునుపట్టి నానాట క్రమేణ కృశించుటవలనను, ఆయుష్యము క్షీణించుటవలనను, ఆహారము విసర్జించుటవలనను, శరీరపరిశ్రమముచేతను, బడలికవలనను, శుక్రము నానాట క్షీణించి ముసలితనమును కారణముగ చేసికొని క్లైబ్యము సంభవించును. అట్టియెడ శరీరమునందలి ధాతువులును బలహీనములైయుండును. శరీరవర్ణము మారును. సంభోగశక్తి నశించును. మిక్కిలి దీనభావము నొందును. ఇతరవ్యాధులచే నతిశీఘ్రముగ పీడింపబడును. ఇయ్యది ముసలితనముచే కల్గిన క్లైబ్యమని యెరుంగునది.

ఇచ్చట "ప్రాయశః క్షీయతే నృణామ్" అనుచోట ప్రాయశ్శబ్దముచేత సారవంతమైన శుక్రము కలవారికిని, వృష్యయోగముల సేవించినవారికిని, ముసలితనమునందును శుక్రము క్షీణించక యొకప్పుడు శుక్రము పుష్టికల్గియుండునని తెలిసెడి.

4. శుక్రక్షయజ క్లైబ్యనిదాన-లక్షణములు.

మూ. చతుర్థం క్షయజం శృణు,
అతీవ చిన్తనాచ్చైవ శోకాత్ క్రోధాద్భయాత్తథా. 181
ఈర్ష్యోత్కణ్ఠామదోద్వేగాత్ (మనఃక్షోభాత్)
సదా విశతి యో నరః.

కృశో వా సేవతే రూక్షం అన్నపానం తథౌషధమ్. 182
దుర్బలప్రకృతిశ్చైవ నిరాహారో భవేద్యది,
అసాత్మ్య(అథాఽల్ప)భోజనాచ్చాపి హృదయే యో వ్యవస్థితః.
రసః ప్రధానధాతుర్హి క్షీయేతాశు, తతో నృణాం,
రక్తాదయశ్చ క్షీయన్తే ధాతవస్తస్య దేహినః. 184
శుక్రాఽవసానాః, తేభ్యోఽపి శుక్రం ధామ పరం మతం,
చేతసో వాఽతిహర్షేణ వ్యవాయం సేవతేఽతి యః. 185
తస్యాశు క్షీయతే శుక్రం తతః ప్రాప్నోతి సంక్షయం,
ఘోరం వ్యాధిమవాప్నోతి మరణం వా స గచ్ఛతి. 186
శుక్రం తస్మాద్విశేషేణ రక్ష్యమారోగ్యమిచ్ఛతా,

వ్యా. శుక్రక్షయముచే గల్గిన నాల్గవ క్లైబ్య మీక్రిందచెప్పబడును:—మిక్కిలి చింతనముచేయుట, శోకము, క్రోధము, భయము, ఈర్ష్య (సోర్ఖోర్వమి), ఉత్కంఠ (ప్రియమైనవస్తువును సంపాదించుటయందు తొందరపాటు). ఈకారణములచే మనస్సు సంక్షోభము నొంది యెల్లప్పుడును తిక్కయెత్తిన ట్లున్నను శరీరము రోగాదికారణాంతర ములచే కృశించి యున్నపుడు మిక్కిలి రూక్షములగు నన్నపానముల నైనను ఔషధ ముల నైనను సేవించినను, పుట్టుకతోనే బలహీనమైన ప్రకృతి కల్గియున్నను, ఆహార మును బొత్తుగ వర్జించి యున్నను, తనకు శరీరప్రకృతికి నిమడని యాహారమును భుజించి నను, ఈకారణములచేత మనుజుల హృదయమున నుండు రక్తధాతువుల కన్నిటికిని (ఉత్పాదకమై) ప్రధానమైన రసధాతువు శీఘ్రముగ క్షీణించును. అట్టి రక్తాదిధాతువుల కుత్పత్తికారణమైన రసధాతువు క్షీణించుటం జేసి (దాన సంభవించు) తక్కిన రక్త-మాంస-మేదోఽస్థి-మజ్జ-శుక్ర ధాతువు లన్నియు వరుసగ నానాట క్షీణించును. లేక సంభోగవిషయమైన మనోఽభిలాష మిక్కిలి యధికమగుటవలన మనుజుడు స్త్రీసంభోగ మును మితిమీరి యాచరించినను శుక్రము అతిశీఘ్రముగ నశించును. అట్టియెడ మను జుడు శుక్రమువరకుం గల ధాతువు లన్నియు బొత్తుగ క్షీణించి మిగుల క్రూరమైన వ్యాధిని పొందును. లేక తుదకు మరణమును కూడ పొందును. (ఇదియే శుక్రక్షయజ క్లైబ్యము). కావున నారోగ్యమును కోరు మనుజుడు మిక్కిలి జాగరూకుడై శుక్రము నెంతమాత్రమును చెడనీయక కాపాడుకొనవలెను.

మూ. ఏవం నిదానలిఙ్గాభ్యాముక్తం క్లైబ్యం చతుర్విధమ్. 187

కేచిత్ క్లైబ్యే త్వసాధ్యే ద్వే ధ్వజభఙ్గక్షయోద్భవే,
వదన్తి; శేఫసశ్ఛేదాత్ వృషణోత్పాటనేన చ. 188

వ్యా. ఇత్తెరంగున నుద్దేశప్రకారము నాల్గువిధములైన క్లైబ్యములనిదానంబులును లక్షణంబులును వేరువేరుగ వివరించి చెప్పబడినవి.

కొందరాచార్యులు ఈక్రింద చెప్పబడురీతిగ సంభవించిన ధ్వజభంగమువలనను శుక్రక్షయమువలనను సంభవించిన క్లైబ్యములు అసాధ్యములని చెప్పెదరు:—అందు మేఢ్రమును ఛేదించుటవలనను వృషణముల పెకలించి విడదీయుటవలనను ధ్వజభంగము సంభవించును. (దీనివలన కల్గిన క్లైబ్యము అసాధ్యము.)

వివరణము.—ధ్వజభంగలక్షణముల జెప్పునప్పుడు "శ్వయథుర్వేదనా మేఢ్రే... ఏవం పఞ్చవిధం కేచిత్ ధ్వజభఙ్గం ప్రచక్షతే." (౧౬౯-౧౭౪ శ్లో) అను గ్రంథముచే నైదువిధములుగ ధ్వజభంగము చెప్పబడినది. అందు సన్నిపాతధ్వజభంగలక్షణములలో "విశీర్యతే మణిశ్చాస్య మేఢ్రం ముష్కావథాపి చ." అని సాన్నిపాతికమున మేఢ్రములును వృషణములు క్రిములచే రూపు లేక చెడునని చెప్పబడినది. అన్నిసాన్నిపాతిక ధ్వజభంగమున కల్గిన క్లైబ్యము అసాధ్యమని "శేఫసః చ్ఛేదాత్, వృషణోత్పాటనేన చ." అనువాక్యముచే ననువదింపబడినదని యెరుంగనది.

బీజదోషజనితశుక్రక్షయజక్లైబ్యలక్షణము.

మూ. మాతాపిత్రోర్బీజదోషాత్ అశుభైశ్చాకృతాత్మనః,
గర్భస్థస్య యదా దోషాః ప్రాప్య రేతోవహాస్సిరాః. 189
శోషయన్త్యాశు తన్నాశాత్ రేతశ్చాప్యుపహన్యతే,
తత్ర సమ్పూర్ణసర్వాఙ్గః స భవత్యపుమాన్ పుమాన్. 190

వ్యా. తల్లితండ్రులయొక్క శుక్రశోణితరూపమైన (గర్భోత్పత్తి) బీజమునకు సంబంధించిన దోషముచే నైనను, గర్భమునందలిశిశువు పూర్వజన్మమున చేసిన దుష్కర్మములచే నైనను వాతాదిదోషములు ప్రకోపము నొంది, గర్భమునందలి శిశువుయొక్క శుక్రవహస్రోతస్సులలో చేరి, శోషింపజేయును. దానంజేసి యాశిశువునకు శుక్రము పుట్టకయే నశించును. ఆశిశువు పురుషుడును, పురుషున కుండవలసిన యంగము లన్నియు సంపూర్ణముగ (నేవిధమైన కొరంతయు లేక) నుండినవాడయ్యును, స్త్రీసంభోగమునకు వలసిన శుక్రము లేమింజేసి, (అట్టి సామర్థ్యము లేక) నపుంసకు డగును.

(ఇదియును గర్భమునం దున్నపుడే బీజదోషమునం జేసి శుక్రము నశించినది కావున పుట్టుకతో కూడ సంభవించిన శుక్రక్షయజ క్లైబ్యము.)

ఇచ్చట బీజదోషమన గర్భోత్పత్తికి ఉపాదానకారణమైన తలిదండ్రుల శుక్ర శోణితరూపమైన బీజముననే సంక్రమించిన వాతాదిదోషసంబంధము. శిశువు పూర్వజన్మమున శుక్రోత్పత్తికి భంగకరముగ జేసినకర్మ సంచితము. ఈరెండుకారణములచేత వాతాది దోషములు శిశువునకు శుక్రవహములగు స్రోతస్సులలో జేరి శుక్రమును శోషింప జేయును. దానంజేసి యాశిశువు పుట్టునప్పుడే నపుంసకుడుగ పుట్టును. ఈబీజదోషవివరణమంతయు నర్శశ్చికిత్సితమున—"ఇహ ఖల్వగ్నివేశ! ద్వివిధాన్యర్శాంసి......... తథా అన్యేషామపి సహజానాం వికారాణాం" (చి. అ. ౧౪. సూ. ౫) అనువాక్యమును వివరించునపుడు మాచే విస్తరముగ జెప్పబడినది. కావున నచ్చట జూచునది.

మరియు శుక్రవహస్రోతస్సులు సుశ్రుతమున నిట్లు చెప్పబడినవి:—శుక్రవహే ద్వే, తయోర్మూలం స్తనే వృషణౌ చ." (సుశ్రుత. శా. అ. ౯ సూ. ౨౨) శుక్రవహములగు స్రోతస్సులు రెండు. వానికి స్తనములును వృషణములును మూలస్థానములు. అని యర్థము.

మూ. ఏతే త్వసాధ్యాః వ్యాఖ్యాతాః సన్నిపాతసముచ్ఛ్రియాత్,
చికిత్సితమతస్తూర్ధ్వం సమాసవ్యాసతశ్శృణు. 191

వ్యా. పైజెప్పబడిన క్లైబ్యములలో సన్నిపాతముచే గల్గినవి యసాధ్యములు. క్లైబ్యమునకు చేయదగిన చికిత్సితము సంగ్రహముగను విస్తరముగను ఈక్రింద వివరింపబడును.

శుక్రదోషజక్లైబ్యసామాన్యచికిత్స.

మూ. శుక్రదోషేషు నిర్దిష్టం భేషజం యన్మయానఘ!
క్లైబ్యోపశాన్తయే కుర్యాత్ క్షీణక్షతహితం చ యత్. 192
వస్తయః క్షీరసర్పింషి వృష్యయోగాశ్చ యే మతాః,
రసాయనప్రయోగాశ్చ సర్వానేతాన్ ప్రయోజయేత్. 193
సమీక్ష్య దేహదోషాగ్నిబలం భేషజకాలవిత్,
వ్యవాయహేతుజే క్లైబ్యే తథా ధాతువిపర్యయాత్.
(భేషజం ధాతువర్ధనమ్). 194

దైవవ్యపాశ్రయం చైవ భేషజం చాఽభిచారకే,
సమాసేనైతదుద్దిష్టం భేషజం క్లైబ్యశాన్తయే. 195

వ్యా. శుక్రదోషముల నుద్దేశించి చెప్పబడిన చికిత్సితంబును, ధాతుక్షయమునకును ఉరఃక్షతమునకును చెప్పబడిన చికిత్సితంబును క్లైబ్యసామాన్యముగ నుపయోగింపనగును. మరియు పైజెప్పిన వ్యాధుల నుద్దేశించి చెప్పబడిన వస్తులును, క్షీరయోగములును, ఘృతయోగములును, వృష్యయోగములును, రసాయనప్రయోగంబులును, ఇవి యన్నియు రోగియొక్క దేహముయొక్కయు వాతాదిదోషములయొక్కయు జాఠరాగ్నియొక్కయు బలమును, శీతవర్షాదికాలస్వభావమును చక్కగ గమనించి తత్తదనుగుణముగ నుపయోగింపవలెను.

మరియు అతిసంభోగమును కారణముగజేసి దోషవైషమ్యముచే గల్గిన క్లైబ్యమునందును పైజెప్పిన చికిత్సలను ధాతువుల వృద్ధినందించునౌషధములను బలకాలాద్యనుసారముగ నుపయోగింపనగును. అభిచారదోషమునంజేసి (మంత్రప్రయోగాదులవలన) సంభవించిన క్లైబ్యమునకు తత్తద్దోషనివర్తక దేవోపాసనము మున్నగు చికిత్సను చేయవలెను. ఇత్తెరంగున క్లైబ్యనివర్తక చికిత్సితము సామాన్యముగ నిర్దేశింపబడినది.

ఇచ్చట "వ్యవాయహేతుజే క్లైబ్యే" అనుటవలన బీజదోషముచే గల్గిన సహజక్లైబ్యము అసాధ్యము కావున తదితరమగు శుక్రక్షయముచే గల్గిన క్లైబ్యము నుద్దేశించి యిచ్చట చికిత్స చెప్పబడినది యని తెలిసెడి.

క్లైబ్యవిశేషచికిత్స, అందు బీజోపఘాతజ క్లైబ్యచికిత్స.

మూ. విస్తరేణ ప్రవక్ష్యామి క్లైబ్యానాం భేషజం పునః,
సుస్విన్నస్నిగ్ధగాత్రస్య స్నేహయుక్తం విరేచనమ్. 196
అన్నాశనం తతః కుర్యాత్ అథవాఽఽస్థాపనం పునః,
ప్రదద్యాత్ మతిమాన్ వైద్యః తతస్తమనువాసయేత్. 197
పలాశైరణ్డముస్తాద్యైః పశ్చాదాస్థాపయేత్తతః,
వాజీకరణయోగాశ్చ పూర్వం యే సముదాహృతాః. 198
భిషజా తే ప్రయోజ్యాస్స్యుః క్లైబ్యబీజోపఘాతజే,

వ్యా. మరియు క్లైబ్యమునకు చికిత్స యీక్రింద విస్తరముగ జెప్పబడును. బీజోపఘాతముచే సంభవించిన క్లైబ్యమున తొలుత విధ్యుక్తప్రకారము స్నేహస్వేద విధుల చేసి స్నిగ్ధగాత్రుడైనవానికి స్నేహద్రవ్యముతోగూడిన విరేచనౌషధము నుపయోగింపవలెను. చక్కగ విరేచనములైన పిదప నన్నము నాహారమునకు పెట్టవలెను. లేక స్నేహస్వేదవిధుల నిర్వర్తించినపిదప నాస్థాపనవస్తిని ప్రయోగించి, పిమ్మట అనువాసన వస్తిని ప్రయోగించి, పిదప సిద్ధస్థానమున చెప్పబడు ఆముదపువేళ్లు మున్నగువానిచేతను, తుంగగడ్డలు మున్నగువానిచేతను మరల నాస్థాపనవస్తిని ప్రయోగింపవలెను. పిమ్మట వాజీకరణమున జెప్పబడిన యోగములను బలాద్యనుసారముగ నుపయోగింపనగును.

ఇచ్చట—"ఏరండమూలపలాశ......అపత్యకామానామ్." (సిద్ధి. అ. ౧౭) ముస్తోశీరబలారగ్వధ......సద్యోబలజననో రసాయనశ్చేతి." (సిద్ధి. అ. ౧౬) అని చెప్పబడు వస్తియోగములు రెండును "పలాశైరణ్డముస్తాద్యైః." అనుపదముచే గ్రహింపనగును.

ధ్వజభంగకృత క్లైబ్యచికిత్స.

మూ. ధ్వజభఙ్గకృతం క్లైబ్యం జ్ఞాత్వా తస్యాఽఽచరేత్ క్రియాం. 199
ప్రదేహాన్ పరిషేకాంశ్చ కుర్యాద్వా రక్తమోక్షణమ్,
స్నేహపానం చ కుర్వీత సస్నేహం చ విరేచనమ్. 200
అనువాసం తతః కుర్యాత్ అథవాఽఽస్థాపనం పునః,
వ్రణవచ్చ క్రియాస్సర్వాః తతః కుర్యాద్విచక్షణః. 201

వ్యా. ధ్వజభంగముచే కల్గిన క్లీబత్వమును వానిలక్షణములచే చక్కగ గమనించి దానికి ఈక్రింద చెప్పబడు విధముగ చికిత్స చేయవలయును. విధ్యుక్తప్రకారము ప్రలేపాదులను, పరిషేకములను చేసి రక్తమోక్షణమును చేయదగును. స్నేహపానమును, స్నేహముతో కూడిన విరేచనౌషధమును పలుమారు నుపయోగింపదగును. పిదప అనువాసనవస్తినైనను, ఆస్థాపనవస్తినైనను, దోషబలానుసారముగ పలుమారుచేసి వ్రణమునకు చెప్పినచికిత్సల నన్నిటిని పరిస్థితినిపట్టి చేయనగును.

జరాసంభవ-క్షయజక్లైబ్యముల చికిత్స.

మూ. జరాసమ్భవజే క్లైబ్యే క్షయజే చైవ కారయేత్,
స్నేహస్వేదోపపన్నస్య సస్నేహం శోధనం హితం. 202

క్షీరసర్పిర్వృష్యయోగాః వస్తయశ్చైవ యాపనాః,
రసాయనప్రయోగాశ్చ తయోర్భేషజముచ్యతే. 203
విస్తరేణైతదుద్దిష్టం క్లైబ్యానాం భేషజం మయా (పరమ్),

వ్యా. ముసలిశనముచే కల్గిన క్లైబ్యమునందును, శుక్రక్షయముచే కల్గిన క్లైబ్యము నందును, రోగికి తొలుత స్నేహస్వేదవిధుల నిర్వర్తించి స్నేహముతో కూడిన శోధనౌషధము నుపయోగించుట చాల హితకరము. మరియు క్షీరఘృతంబులును, వృష్యయోగంబులును, యాపనవస్తులును, రసాయనప్రయోగంబులును, యుక్తములగు చికిత్సితము లైయుండును. ఇత్తెరంగున నాలుగువిధములయిన క్లైబ్యములకు తగిన చికిత్సలు నాచే విస్తరముగ చెప్పబడినవి. ఇచ్చట యాపనవస్తివిధానము భావప్రకాశమున నిట్లు చెప్పబడినది:—"క్షౌద్రాజ్యక్షీరతైలానాం ప్రసృతం ప్రసృతం భవేత్,హాపుషా సైన్ధవాక్షాంశః వస్తి స్యాద్యాపనః పరః." (భా. ప్ర. పూర్వఖండము ప్రకరణము. శ్లో.163.)

రక్తప్రదరసామాన్యనిదానము, దాని నిరుక్తి.

మూ. యః పూర్వముక్తః ప్రదరః శృణు హేత్వాదిభిస్తు తమ్. 204
యాత్యర్థం సేవతే నారీ లవణామ్లగురూణి చ,
కటూన్యథ విదాహీని స్నిగ్ధాని పిశితాని చ. 205
గ్రామ్యౌదకాని మేధ్యాని కృశరాం పాయసం దధి,
శుక్తమస్తుసురాదీని భజన్త్యాః కుపితోఽనిలః. 206
రక్తం ప్రమాణముత్క్రమ్య గర్భాశయగతాస్సిరాః,
రజోవహాస్సమాశ్రిత్య రక్తమాదాయ తద్రజః. 207
యస్మాద్వివర్ధయత్యాశు రసభావాద్విమానతా,
(రసభావాద్విమార్గతః, రక్తపిత్తం సమారుతమ్)
తస్మాదసృగ్దరం ప్రాహురేతత్తన్త్రవిశారదాః. 208
రజః ప్రదీర్యతే యస్మాత్ ప్రదరస్తేన స స్మృతః,

వ్యా. ఇంతకుముందు యోనివ్యాపత్తులకు ఉపద్రవరూపముగ నిర్దేశింపబడిన ప్రదరరోగమునకు కారణములు మున్నగునవి యీక్రింద వివరింపబడును:—ఏస్త్రీ లవణ-అమ్ల-రసములు గల పదార్థములను, గురుపదార్థములను, కటురసంబులును, విదాహకరంబులును నగుపదార్థములను, స్నిగ్ధపదార్థములను, గ్రామములయందును, ఉదకములయందును,

సంచరించునవియు, మేదస్సును వృద్ధినొందించునదియు నగు మాంసములను క్రసరము (పులగము)ను, పాయసమును, పెరుగును, పులిగంజిని, మీగడను, సురామొదలగు మద్యములను, మితిమీరి సేవించునో అట్టిస్త్రీకి వాతము ప్రకోపమునొంది రక్తమును ఉత్కటముగ వృద్ధినొందించి గర్భాశయమునందలి ఋతురక్తమును వహించుసిరలయందు చేర్చి యందలి ఋతురక్తమును (యితరరక్తసంబంధముచేత) మిక్కిలి వృద్ధినొందించును. ఋతురక్తము సమానరూపమయిన ఇతరరక్తసంబంధమునంజేసి మిక్కిలి వృద్ధినొందును గాన ఈ వ్యాధి అసృగ్దరమని వైద్యతంత్రకారులు చెప్పెదరు.

మరియు రక్తముచేత రజోరూపమయిన ఋతురక్తము వృద్ధినొందుటవలన నీ వ్యాధి ప్రదరమనియు చెప్పబడును. ఈవ్యాధి అసృగ్దరము, రక్తప్రదరము అని రెండు నామములచే చెప్పబడును. "రక్తం ప్రదీర్యతే విస్తారితో భవతీతి రక్తప్రదరః." అను వ్యుత్పత్తిచేత పైశబ్దమును ఈవ్యాధియందు వ్యవహరింపబడును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—యోనివ్యాపత్తుచికిత్సితమున నుపద్రవముల నిర్దేశించునపుడు "స్త్రీ గచ్ఛత్యామయాన్బహూన్, గుల్మార్శః ప్రదరాదీశ్చ." (శ్లో. ౩౮.) అని యోనివ్యాపత్తున కుపద్రవముగ ప్రదరరోగము నిర్దేశింపబడినది. మరియు రక్తయోనిచికిత్సావసరమున అసృగ్దరము రక్తయోనిభేదములుగనే జేర్చి చెప్పబడినది. అచ్చట సంగ్రహరూపముగ చెప్పబడుటంజేసి విస్తరించి చెప్పుటకై మరల నిచ్చట వివరింపబడియెనని యెరుంగునది.

రక్తప్రదరవిశేషలక్షణములు.

మూ. సామాన్యతస్సముద్దిష్టం కారణం లిఙ్గమేవ చ. 209
చతుర్విధం వ్యాసతస్తు వాతాద్యైస్సన్నిపాతతః,
అతఃపరం ప్రవక్ష్యామి హేత్వాకృతిభిషగ్జితమ్. 210

వ్యా. పైజెప్పబడిన ప్రదరరోగమునకు సంబంధించి సామాన్యకారణంబును, సామాన్యలక్షణంబును పైని నిర్దేశింపబడినది. అట్టిరోగము వాతాదిభేదములచేతను, సన్నిపాతముచేతను జనించుటంజేసి నాల్గువిధముల నుండును. ఆనాల్గిటికిని వేరువేరు లక్షణములును, కారణములును, చికిత్సలును ఈక్రింద విస్తరముగ వివరింపబడును.

వాతికప్రదరనిదానము, లక్షణంబును.

మూ. రూక్షాదిభిర్మారుతస్తు రక్తమాదాయ పూర్వవత్,
కుపితః ప్రదరం కుర్యాత్, లక్షణం తస్య మే శృణు! 211

ఫేనిలం తను రూక్షం చ శ్యావం చాఽరుణమేవ చ,
కింశుకోదరసఙ్కాశం సరుజం వాథ నీరుజమ్. 212
కటీవంక్షణహృత్పార్శ్వపృష్ఠశ్రోణిషు మారుతః,
కురుతే వేదనాం తీవ్రాం ఏతద్వాతాత్మకం విదుః. 213

వ్యా. వాతవర్ధకములగు రూక్షాద్యాహారవిహారములచే వాతము ప్రకోపమునొంది రక్తముతో కలిసి యారక్తమును గర్భాశయమునందలి యార్తవవహస్రోతస్సుల జేరి పై జెప్పినరీతిగ ప్రదరమును కల్గించును. అట్టియెడ రక్తము నురుగుతో గూడి పలుచనై రూక్షంబును, శ్యామారుణవర్ణంబును లేక మోదుగపువ్వులోపలి రంగువంటి రంగు కల్గినదియు నై నొప్పితో కూడియైనను బాధ లేక యైనను వెడలును. నడుమునందును, గజ్జలయందును, హృదయమునందును, ఇరుప్రక్కలయందును, వీపునందును, పిరుదులయందును వాతము తీవ్రమైన బాధను కల్గించును. ఈలక్షణములు కల్గినది వాతప్రకోపముచే గల్గిన ప్రదరమని యెరుంగునది.

పైత్తికప్రదరనిదానము, లక్షణంబును.

మూ. అమ్లోష్ణలవణక్షారైః పిత్తం ప్రకుపితం యదా,
పూర్వవత్ప్రదరం కుర్యాత్ పైత్తికం, లిఙ్గతశ్శృణు. 214
సనీలమథ వా పీతం అత్యుష్ణమసితం తథా,
నితాన్తరక్తం స్రవతి ముహుర్ముహురథార్తిమత్. 215
దాహరాగతృషామోహజ్వరభ్రమసమాయుతం,
అసృగ్దరం పైత్తికం స్యాత్;

వ్యా. అమ్ల-క్షారరసంబులును ఉష్ణవీర్యంబును కల పదార్థముల విశేషముగ సేవించుటచేత పిత్తము ప్రకోపమునొంది పైజెప్పినరీతిగ పైత్తికరక్తప్రదరమునుకల్గించును. అట్టియెడ నీలవర్ణంబైనను పీతవర్ణంబైనను నల్లని రంగైనను కల్గి మిక్కిలి వేడి కల్గినరక్తము బాధతో కూడి మిక్కిలి యధికముగ మాటిమాటికిని వెడలును. అట్టియార్తవము బట్టలకు తగిలిన ఎఱ్ఱనై రంగు మాయక యుండును. మంటయు, దప్పియు, మూర్ఛయు, జ్వరంబును, భ్రమంబును కల్గును. ఈలక్షణములు కల్గినది పిత్తముచే కల్గిన రక్తప్రదరమని యెరుంగునది.

శ్లైష్మికరక్తప్రదరనిదానము, లక్షణము.

మూ. శ్లైష్మికం తు ప్రవక్ష్యతే. 216
గుర్వాదిభిర్హేతుభిశ్చ పూర్వవత్ కుపితః కఫః,
ప్రదరం కురుతే తస్య లక్షణం తత్త్వతశ్శృణు. 217
పిచ్ఛిలం పాణ్డువర్ణం చ గురు స్నిగ్ధం చ శీతలం,
ప్రవత్యసృక్ శ్లేష్మలం చ ఘనం మన్దరుజాకరమ్. 218
ఛర్ద్యరోచకహృల్లాసశ్వాసకాససమన్వితం,

వ్యా. కఫవర్ధకములగు గుర్వాదిపదార్థముల సేవించుట మున్నగుకారణములచే కఫము వృద్ధినంది ప్రకుపితమై పైజెప్పినరీతిగ ప్రదరమును కల్గించును. ఈప్రదరమున పిచ్ఛిలంబును, పాండువర్ణంబును, బరువైనదియు, స్నిగ్ధంబును, శీతలంబును, శ్లేష్మముతో కూడినదియు, చిక్కనైనదియు, నగు బుతురక్తము స్వల్పమైన బాధను కల్గించుచు వెడలును. అట్టియెడ వాంతియు, అరోచకంబును, ఓకరింతలును, శ్వాసకాసంబులును కల్గును. ఇయ్యది శ్లేష్మముచే జనించిన రక్తప్రదరము.

సాన్నిపాతికప్రదరనిదానము, సామాన్యలక్షణము.

మూ. వక్ష్యతే క్షీరదోషాణాం సామాన్యమిహ కారణమ్. 219
యత్తదేవ త్రిదోషస్య కారణం ప్రదరస్య తు,
త్రిలిఙ్గసంయుతం విద్యాత్ నైకావస్థమసృగ్దరమ్ 220

వ్యా. ఈక్రింద జెప్పబడు క్షీరదోషములకు కారణములు సాన్నిపాతికప్రదరమునకు గూడ కారణ మగును. అట్టి సాన్నిపాతిక ప్రదరరోగమునకు వాతాదులప్రదరములకు వేరువేరుగ జెప్పిన లక్షణము లన్నియు కలిసి యొకవిధమయిన వ్యవస్థ లేక అప్పటప్పటికి లక్షణములు మారుచుండును. ఇది సాన్నిపాతిక ప్రదరమునకు సామాన్యలక్షణము.

అవస్థావిశేషముచే సాన్నిపాతికప్రదరలక్షణవిశేషములు.

మూ. నారీ త్వతిపరిక్లిష్టా యదా ప్రక్షీణశోణితా,
సర్వహేతుసమాచారాత్ అతివృద్ధస్తదాఽనిలః. 221
రక్తమార్గేణ సృజతి ప్రత్యనీకబలం కఫం,
దుర్గన్ధం పిచ్ఛిలం పీతం విదగ్ధం పిత్తతేజసా. 222

వసాం మేదశ్చ యావద్ధి సముపాదాయ వేగవాన్
సృజత్యపత్యమార్గేణ సర్పిర్మజ్జవసోపమమ్. 223
శశ్వత్స్రవత్యథాస్రావం తృష్ణాదాహజ్వరాన్వితాం,
క్షీణరక్తాం దుర్బలాం చ తామసాధ్యాం వివర్జయేత్. 224

వ్యా. మిక్కిలి బడలికనొంది శరీరమునందలి ఋతురక్తమును క్షీణించియున్న స్త్రీ వాతాదిదోషముల మూటిని వృద్ధినొందించును. ఆహారవిహారములను చేసినయెడల దోషము లన్నియు ప్రకోపించును. అందు వాతము మిక్కిలి దుష్టమై కఫముయొక్క మార్గమును నిరోధించినయెడ దానంజేసి బలిష్ఠమయి దుర్గంధంబును, పిచ్ఛిలంబు నైన కఫమును ఋతుశోణితమును వెడలుమార్గమును చేర్చి వెడలించును. ఒకసమయమున ప్రకుపితమైన వాతము వసయును, మేదస్సును, వహించు నాడుల చేరినయెడ పిత్తముయొక్క వేడిచే మిక్కిలి తపింపబడిన వసను, మేదస్సును, ప్రసూతిమార్గమున చేరి నేతిని, మజ్జను బోలిన ద్రవమును రక్తమార్గమునుండి వెడలజేయును. అట్టియెడ ఆస్రావము అధికముగ వెడలును. ఈవ్యాధి గలస్త్రీ దప్పియు, తాపంబును, జ్వరంబును కల్గి శరీరమునందలి రక్తము బొత్తుగ క్షీణించి చాల బలహీనస్థితి నుండును. ఇట్టియవస్థ నొందిన రక్తప్రదర మసాధ్యమగును. కావున విడువందగును.

శుద్ధార్తవలక్షణము.

మూ. మాసాన్నిష్పిచ్ఛదాహార్తి పఞ్చరాత్రానుబన్ధి చ,
నైవాతిబహు నాత్యల్పమార్తవం శుద్ధమాదిశేత్. 225
గుంజాఫలసవర్ణం చ పద్మాలక్తకసన్నిభం,
ఇంద్రగోపకసంకాశమార్తవం శుద్ధమాదిశేత్. 226

వ్యా. ఋతురక్తము పిచ్ఛిలము దాకి మంటయు నొప్పియు లేక ఐదురాత్రులు అనుబంధముగ నుండి మిక్కిలి యధికముగను, అల్పముగను కాక మితమయిన పరిమాణము కల్గి మాసమున కొకతూరి వెడలుచున్నయెడ నయ్యది శుద్ధమయిన ఋతుశోణిత మని యెరుంగునది. మరియు ఇంద్రగోపపురుగువలె వంటిరంగైనను, గురిగింజవంటి రంగైనను, యెఱ్ఱతామరపువ్వువంటి రంగైనను, లత్తుకవంటి రంగైనను కల్గిన యార్తవము శుద్ధమయినదని తెలియందగునది. (ఇచ్చట చెప్పబడిన వర్ణభేదములు ప్రకృతిభేదముల ననుసరించి సంభవించునని తెలియందగును.)

ప్రదరచికిత్సావిధానము.

మూ. యోనీనాం వాతలాద్యానాం యదుక్తమిహ భేషజం,
చతుర్ణాం ప్రదరాణాం చ తత్సర్వం కారయేద్భిషక్. 227
రక్తాతిసారిణాం యచ్చ తథా శోణితపిత్తినాం,
రక్తార్శసాం చ యత్ప్రోక్తం భేషజం తచ్చ కారయేత్. 228

వ్యా. వాతికాదియోనివ్యాపత్తులకు నాల్గిటికి వేరువేరుగ చెప్పబడిన చికిత్సలు నాల్గును వాతికాదిభేదములచే నాల్గు తెరంగులైన ప్రదరముల నాల్గింటికిని యథాక్రమముగ చేయునది. మరియు రక్తాతిసారమునకును, రక్తపిత్తమునకును, రక్తార్శస్సులకును చెప్పబడిన చికిత్స లన్నియు ప్రదరరోగమునందును చేయదగియుండును.

స్తన్యదోషాదివివరణము.

మూ. ధాత్రీస్తనస్తన్యసంపదుక్తా విస్తరతః పురా,
స్తన్యసఞ్జననం చైవ స్తన్యస్య చ విశోధనమ్. 229
వాతాదిదుష్టే లిఙ్గం చ క్షీణస్య చ చికిత్సితం,
తత్సర్వముక్తం యే త్వష్టౌ క్షీరదోషాః ప్రకీర్తితాః. 230
వాతాదిష్వేవ తాన్విద్యాచ్ఛాస్త్రచక్షుర్భిషక్తమః,
త్రివిధాస్తు యతశ్శిష్యాస్తతో వక్ష్యామి విస్తరమ్. 231

వ్యా. శిశువునకు పాలిచ్చుదాదికి ఉండవలసిన లక్షణంబులును, స్తన-స్తన్యముల కుండవలసిన రూపగుణాదులును, స్తన్యముకు కల్గించు ఔషధములును, స్తన్యమును శుభ్రపరచు విధానంబును, వాతాదిదుష్ట స్తన్యలక్షణంబులును, స్తన్యము క్షీణించినపుడు చేయుచికిత్సలును, ఇవియు విస్తరముగ శారీరస్థానమున చెప్పబడినవి. మరియు ఎనిమిదివిధములుగ నిర్దేశింపబడిన క్షీరదోషంబులును, వాతాదిదోషభేదములయందే యంతర్భూతము లగును. శాస్త్రమున చక్కని పరిజ్ఞానముకల వైద్యవరుడు ఆవివరణమును బట్టియే చక్కగ గమనింపదగును. శాస్త్రాభ్యాసకు లగుశిష్యులు ఉత్తమ-మధ్యమ-అధమ-భేదములచే మూడుతెరంగుల నుందురు. అట్టి శిష్యులలో మందమతులగు శిష్యులకు సులభముగ తెలియుటకై ఇచ్చట మరల వానిని వివరించి చెప్పెదనని యర్థము.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—శారీరస్థానమున "అథాతో ధాత్రీపరీక్షా ముపదేక్ష్యామః." అని యుపక్రమించి "క్షీరజననాని" (శా. అ. ౮. శ్లో. ౧౩౧—౧౩౯) అనుగ్రంథముచేత పాలిచ్చుదాది కుండవలసిన గుణంబులును, స్తన -

స్తన్యముల కుండవలసిన గుణసంపత్తును, స్తన్యజనన-స్తన్యశోధనద్రవ్యంబులును, వాతాది దుష్టస్తన్యలక్షణంబులును, వాని వేరుచికిత్సలును, ఇవి యన్నియు సంగ్రహముగ చెప్పబడినవి. మరియు అష్టోదరీయాధ్యాయమున "అష్టౌ క్షీరదోషా ఇతి—వైవర్ణ్యం, వైగన్ధ్యం, వైరస్యం, పైచ్ఛిల్యం, ఫేనసఙ్ఘాతః, రౌక్ష్యం, గౌరవమ్, అతిస్నేహశ్చేతి." (సూ. అ. ౧౯. సూ. ౬) అను సూత్రముచే నిర్దేశింపబడిన స్తన్యదోషము లెనిమిదియు వాతాదిదోషభేదములయందే యంతర్భూతము లగును. వానిని మరల త్రివిధశిష్యులకు సుఖబోధమునకై మరల విస్తరించి యిచ్చుట చెప్పబడునని ముఖ్యభావము.

స్తన్యదోషనిదానము.

మూ. అజీర్ణాఽసాత్మ్యవిషమవిరుద్ధాఽత్యర్థభోజనాత్,
లవణామ్లకటుక్షారప్రక్లిన్నానాం చ సేవనాత్. 232
మనశ్శరీరసన్తాపాత్, అస్వప్నాన్నిశి చిన్తనాత్,
ప్రాప్తవేగప్రతీఘాతాత్, అప్రాప్తోదీరణేన చ. 233
పరమాన్నం గుడకృతం కృశరాం దధి మన్దకమ్ (మత్స్యకం),
అభిష్యన్దీని మాంసాని గ్రామ్యానూపౌదకాని చ. 234
భుక్త్వా భుక్త్వా దివాస్వప్నాత్ మద్యస్యాఽతినిషేవణాత్,
అనాయాసాదభీఘాతాత్ క్రోధాచ్చాతజ్క్షకర్శనైః. 235
దోషాః క్షీరవహాః ప్రాప్య సిరాః స్తన్యం ప్రదూష్య చ,
కుర్యురష్టవిధం భూయో దోషతస్తాన్నిబోధ మే. 236

వ్యా. ఆహారము జీర్ణము కాకుండునపుడు భుజించుట, సాత్మ్యములు కాని పదార్థముల భుజించుట, కాలనియమము నతిక్రమించి భుజించుట, విరుద్ధపదార్థముల భుజించుట, పరిమితికన్న నధికముగ భుజించుట, లవణ-అమ్ల-కటు-క్షార-రసములు కలపదార్థములను, క్లిన్నపదార్థములను భుజించుట, మనస్సునకును శరీరమునకును సంతాపము కల్గుట, రాత్రులయందు నిదుర లేకుండుట, మితిమీరి యోచించుట, మలమూత్రాదులు వెడలుటకై వేగము జూపినప్పుడు వానివేగమును నిరోధించుట, అయ్యవి వేగము జూపకుండుతరి వానిని వెడలింప బలాత్కారము చేయుట, పరమాన్నమును బెల్లముతో చేయబడిన భక్ష్యములను, కృసరము (పులగము)ను, పెరుగును, మందకమును మజ్జిగను, అభిష్యంది పదార్థములను, గ్రామములయందును జలప్రాంతముననను జలముననను నివసించుజంతువుల మాంసములను విశేషముగ సేవించుట; భుజించినవెంటనే పగలు నిదురించుట, మద్యము

నధికముగ సేవించుట, శరీరమున కాయాసము నించుకేనియు కల్గనీయక నిశ్చేష్టితముగ నుండుట, అభిఘాతము కల్గుట, కోపబడుట, వ్యాధులచే శరీరము కృశించుట, ఈకారణములచేత వాతపిత్తకఫములు ప్రకోపమునొంది స్త్రీలచనుబాలను వహించుసిరలం జేరి, చనుబాలను చెరిచి యెనిమిదివిధములగు స్తన్యదోషములను కల్గించును. అట్టి వైవర్ణ్యాది స్తన్యదోషములు వాతాదిదోషసంబంధము ననుసరించి వేరువేరులక్షణము లీక్రింద వివరింపబడును.

స్తన్యవహస్రోతస్సులు సుశ్రుతాచార్యులచే నిట్లు చెప్పబడినవి:—"ఏతాస్వేవ స్త్రీణామపరాణి త్రీణి, ద్వే స్తనయోః, అధస్తాత్ రక్తవహం చ." (సు. శా. అ. ౯. సూ. ౯.) "ద్వే స్తన్యం స్త్రియాః వహతః స్తనసంశ్రితే." (సు. శా. అ. ౯. సూ. ౪.)

దోషసంబంధముచే గల్గు అష్టవిధస్తన్యదోషములు.

మూ. వైరస్యం ఫేనసఙ్ఘాతో రౌక్ష్యం చేత్యనిలాత్మకే,
పిత్తాత్ వైవర్ణ్యదౌర్గన్ధ్యే, స్నేహపైచ్ఛిలగౌరవమ్. 237
కఫాద్భవతి,

వ్యా. ఎనిమిది స్తన్యదోషములలో వైరస్యము (క్షీరమునందలి స్వాభావికమైన రుచి మారియుండుట), ఫేనసంఘాతము (నురుగు ఘనీభవించి యుండుట), రౌక్ష్యము (జిడ్డు లేకుండుట), అను నీమూడు స్తన్యదోషములు వాతసంబంధముచే గల్గును. వైవర్ణ్యము (వర్ణము మారుట), దుర్గంధము, ఈరెండు దోషంబులును పిత్తసంబంధముచే గల్గును. స్నేహము (జిడ్డు), పైచ్ఛిల్యము (జిగట గల్గియుండుట), గౌరవము (బరువు), ఈమూడుదోషంబులు కఫసంబంధముచే గల్గును.

వాతిక స్తన్యదోషములు మూడు,
అందు వైరస్యయుక్తస్తన్యపానమున గల్గులక్షణము.

మూ. రూక్షాద్యైరనిలః స్వైః ప్రకోపణైః,
క్రుద్ధః క్షీరాశయం ప్రాప్య రసం స్తన్యస్య దూషయేత్. 238
విరసం వాతసంసృష్టం కృశీభవతి తత్పిబన్,
న చాస్య స్వదతే క్షీరం కృచ్ఛ్రేణ చ వివర్ధతే. 239

వ్యా. వాతమును ప్రకోపింపజేయు రూక్షాదిగుణములు కల పదార్థములను సేవించుటవలన వాతము ప్రకోపించి క్షీరమున కాశ్రయమైన స్తనముల జేరి చనుబాల

యందలి స్వాభావికమైన రసమును చెరుచును. దానం జేసి చనుబాలయందు రుచి మారును. అట్టి వాతముచే విరసమైన చనుబాలను త్రాగిన శిశువు నానాట కృశించును. అట్టి క్షీరము బిడ్డకు రుచింపక త్రాగుటకు ఇచ్చగొనడు. దానం జేసి శిశువు మిగుల కష్టముచే వృద్ధినొందును.

ఫేనసంఘాతదోషయుక్తస్తన్యపానమున గల్గులక్షణము.

మూ. తత్రైవ వాయుః కుపితః స్తన్యమన్తర్వ్యలోడయన్,
కరోతి ఫేనసఙ్ఘాతం తత్తు కృచ్ఛ్రాత్ప్రవర్తతే. 240
తేన క్షామస్వరో బాలః బద్ధవిణ్మూత్రమారుతః,
వాతికం శీర్షరోగం వా పీనసం వాఽధిగచ్ఛతి. 241

వ్యా. వాతము పైజెప్పినరీతిగ రూక్షాది స్వవర్ధకహేతువులచే ప్రకోపమునొంది స్తనముల జేరి స్తన్యమును లోపలనే కలియపెట్టును. అట్టి సంక్షోభమునం జేసి స్తన్యమున నురుగు చేరును. అట్టి స్తన్యము మిగుల కష్టముచే బైటవెడలును. అట్టి నురుగుతో కూడినపాలను బిడ్డ త్రాగినయెడ కంఠస్వరము హీనమగును. మల-మూత్ర-అపానవాతములు సరళముగ వెడలక బద్ధగించును. వాతరోగంబైనను శిరోరోగంబైనను పడిసంబైనను శిశువునకు సంభవించును.

రౌక్ష్యదోషయుక్తస్తన్యపానముచే గల్గు లక్షణము.

మూ. పూర్వవత్ కుపితః స్తన్యే స్నేహం శోషయతేఽనిలః,
రూక్షం తత్పిబతో రౌక్ష్యాత్ బలహ్రాసః ప్రజాయతే. 242

వ్యా. వాతము పైజెప్పినరీతిగ ప్రకుపితమై (తనయందలి రూక్షగుణ మధికమగుటం జేసి) చనుబాలయందలి స్నేహభాగమును శోషింపజేయును. అట్టి రూక్షగుణము కల పాలను త్రాగుశిశువునకు స్నిగ్ధము లేక రూక్షతవలన బలము నానాట తగ్గును. (ఇత్తెరంగున వాతముచే సంభవించు వైరస్య-ఫేనసంఘాత-రౌక్ష్యములను స్తన్యదోషముల మూడిటి లక్షణముల నెరుంగునది.)

పిత్తకృతస్తన్యదోషములు రెండు,
అందు వైవర్ణ్యదోషయుక్తస్తన్యపానముచే గల్గులక్షణము.

మూ. పిత్తముష్ణాదిభిః క్రుద్ధం స్తన్యాశయమభిప్లుతం,
కరోతి స్తన్యవైవర్ణ్యం నీలపీతాఽసితాదికమ్. 243

వివర్ణగాత్రః స్విన్నస్స్యాత్ తృష్ణాళుః ఖిన్నవిట్ శిశుః,
నిత్యముష్ణశరీరశ్చ నాభినన్దతి తం స్తనమ్. 244

వ్యా. ఉష్ణము మున్నగు పిత్తవర్ధక కారణములచే పిత్తము మిక్కిలి ప్రకుపితమై స్తనముల జేరి వేడిని కల్గించి స్తన్యమున నీలవర్ణము పచ్చనిరంగు నలుపు మున్నగు వర్ణాంతరముల గల్గించును. అట్టి స్వాభావికవర్ణమును మారి వర్ణాంతరము నొందిన చనుబాలను త్రాగినశిశువుకు శరీరము వివర్ణమగును. వాని శరీరమున చెమటబట్టును. వానికి దప్పి యధికముగ నుండును. మలము భిన్నమై కొంచెము కొంచెముగ వెడలును. వానిశరీరము ఎల్లప్పుడు మిక్కిలి వేడిగ నుండును. ఆశిశువు అట్టిచనుబాలు ద్రావ నిచ్చగొనడు.

దౌర్గంధ్యదోషయుక్తస్తన్యపానముచే గల్గులక్షణము.

మూ. పూర్వవత్ కుపితే పిత్తే దౌర్గన్ధ్యం క్షీరమృచ్ఛతి,
పాణ్డ్వామయః తత్పిబతః కామలా చ భవేచ్ఛిశోః 245

వ్యా. పైజెప్పినరీతిగ నుష్ణాదిపిత్తవర్ధకకారణములచే పిత్తము ప్రకుపితమై స్తన్యమున జేరి చనుబాలలో దుర్గంధమును కల్గించును. అట్టి దుర్గంధమైన పాలను త్రాగినశిశువుకు పాండురోగంబును కామలారోగంబును సంభవించును. (పైజెప్పబడిన వైవర్ణ్య-దౌర్గంధ్యములు రెండును పిత్తముచే గల్గిన స్తన్యదోషములు.)

కఫజస్తన్యదోషములు మూడు, అందు అతిస్నేహస్తన్యదోషము.

మూ. క్రుద్ధో గుర్వాదిభిః శ్లేష్మా క్షీరాశయగతః స్త్రియాః,
స్నేహాన్వితత్వాత్ తత్ క్షీరం అతిస్నిగ్ధం కరోతి తు. 246
ఛర్దనః కున్థనస్తేన లాలాళుః జాయతే శిశుః,
నిత్యోపదిగ్ధైః స్రోతోభిః నిద్రాక్లమసమన్వితః. 247
శ్వాసకాసపరీతస్తు ప్రసేకతమకాన్వితః,

వ్యా. కఫవర్ధకములగు గురు-స్నిగ్ధ-పైచ్ఛిల్యాదిగుణములు కలద్రవ్యముల నుపయోగించుటచేత కఫము వృద్ధినంది ప్రకుపితమై స్త్రీయొక్క స్తన్యాశ్రయములం జేరి తన యందలి యధికమైన స్నిగ్ధగుణముచేత స్వభావముచేతనే స్నిగ్ధమైన చనుబాలను మరింత మిక్కుటముగ స్నిగ్ధ మగునట్లు చేయును. అతిస్నిగ్ధమైన యీచనుబాలను త్రాగిన బాలునకు వాంతి యగును. వానికడుపులో చేరిన పాలు చెడును. నోట జొల్లుగారును. వాని స్రోతోరంధ్రములయం దెల్లపుడును చెమ్మ గల్గియుండును. సొమ్మసిలి యెల్లప్పుడును

నిద్రించుచుండును. శ్వాసకాసములచే బాధింపబడుచు నోట ద్రవము స్రవించుచు మైకము కల్గియుండును.

పైచ్ఛిల్యదోషయుక్తస్తన్యపానముచే గల్గులక్షణము.

మూ. అభిభూయ కఫః స్తన్యం పిచ్ఛిలం కురుతే యదా. 248
లాలాళుః శూనవక్త్రాక్షిః జడస్స్యాత్ తత్పిబన్ శిశుః,

వ్యా. పైజెప్పినరీతిగ ప్రకుపితమైన కఫము స్తన్యమును చెరచి తనయందలి పిచ్ఛిలత్వముచే పిచ్ఛిలముగ (జిగురు అధికముగ) చేయును. అట్టిపాలను ద్రావినశిశువునకు అధికముగ నోట జొల్లుకారును. ముఖంబును కన్నులును వాచును. చురుకుదనము లేక శిశువు జడుడుగ నుండును.

గురుత్వదోషయుక్తస్తన్యపానమున గల్గులక్షణము.

మూ. కఫః క్షీరాశయగతః గురుత్వాత్ క్షీరగౌరవమ్. 249
కరోతి గురు తత్ పీత్వా బాలో హృద్రోగ(తద్రోగ)మృచ్ఛతి,
అన్యాంశ్చ వివిధాన్ రోగాన్ కుర్యాత్ క్షీరసమాశ్రయాన్.
క్షీరే వాతాదిభిః దుష్టే సమ్భవన్తి తదాత్మకాః,

వ్యా. పైజెప్పిన రీతిగ కఫము ప్రకోపించి క్షీరమున కాశ్రయస్థలమున జేరి తనయందలి గురుత్వముచేత చనుబాలయందును గురుత్వమును (భారమును) కల్గించును. అట్టి గురుత్వము కలక్షీరమును త్రాగినశిశువునకు హృద్రోగంబును, ఇతరములగు క్షీరము నాశ్రయించిన కఫరోగంబులును సంభవించును. మరియు పైజెప్పిన రీతిగ వాత-పిత్త-కఫములచే స్తన్యము దుష్టమైనపుడు పైజెప్పిన రోగములే గాక వాతాదులకు సంబంధించిన ఆయారోగములు బాలులకు సంభవించును.

(పైజెప్పిన మూడు స్తన్యదోషలక్షణంబులును కఫమునకు సంబంధించినవని యెరుంగునది. ఇత్తెరంగున నుద్దేశప్రకారము స్తన్యదోషముల కెనిమిదింటికిని వాతాదివిభాగంబులును ప్రత్యేకలక్షణంబులును వివరింపబడినవి.)

స్తన్యదోషచికిత్స, అందు స్తన్యశోధనమునకు ధాత్రీ చికిత్సితము.

మూ. తత్రాదౌ స్తన్యశుద్ధ్యర్థం ధాత్రీం స్నేహోపపాదితామ్. 251
సంస్వేద్య విధివద్వైద్యః వమనేనోపపాదయేత్,

వ్యా. పైజెప్పబడిన స్తన్యదోషములచే స్తన్యము చెడి యున్నపుడు అట్టిదోషములు నివర్తించి శుద్ధమగుటకు తొలుత పాలిచ్చు తల్లికి విధ్యుక్తప్రకారము స్నేహ

పానము అభ్యంగనముచే స్నిగ్ధముగ జేసి, విధివిహితముగ స్వేదనముచేసి, పిమ్మట వమనము చేయించవలెను.

స్తన్యదోషశోధనమునకు వమనౌషధము.

మూ. వచాప్రియఙ్గుయష్ట్యాహ్వఫలవత్సకసర్షపైః. 252
కల్కైః నిమ్బపటోలానాం క్వాథైస్సలవణైర్వమేత్,

వ్యా. వస, ప్రేంకణము, అతిమధురము, మంగకాయ, కొడిసపాల, ఆవాలు, వీని కల్కములచే నైనను, వేపపట్టయొక్కయు, చేదుపొట్లయొక్కయు క్వాథములచేనైనను, అందు లవణమును చేర్చి వమనము చేయించవలెను.

స్తన్యదోషశోధనవిరేచనవిధి.

మూ. సమ్యగ్వాన్తాం యథాన్యాయం కృతసంసర్జనాం తతః. 253
దోషకాలబలాపేక్షీ స్నేహయిత్వా విరేచయేత్,

వ్యా. పైజెప్పిన యౌషధముచే చక్కగ వమనమైనపిదప పేయాదిసంసర్జన క్రమముచే నాహారవిధిని నిర్వర్తించి, పిదప మరల స్నేహనమును చేసి, పిదప దోషమును కాలమును బలమును చక్కగ గమనించి తదనుసారముగ నీక్రింద జెప్పబడు నౌషధముచే విరేచనము చేయించనగును.

స్తన్యదోషశోధనవిరేచనౌషధము.

మూ. త్రివృతామభయాం వాపి త్రిఫలారససంయుతామ్. 254
పాయయేన్మధుసంయుక్తాం అభయాం వాపి కేవలాం,
పాయయేన్మూత్రసంయుక్తాం విరేకార్థం చ శాస్త్రవిత్. 255

వ్యా. తెగడచూర్ణమునైనను, కరకకాయలచూర్ణమునైనను త్రిఫలాకషాయమున కలిపి, అందు తేనెను చేర్చి, విరేచనమునకై త్రాగించవలెను. లేక కరకకాయలచూర్ణమును మాత్రము గోమూత్రమున కలిపి త్రాగింపవలెను.

శోధనానంతరమాహారవిధి.

మూ. సమ్యగ్విరిక్తాం మతిమాన్ కృతసంసర్జనాం పునః,
తతో దోషావశేషఘ్నైః అన్నపానైరుపాచరేత్. 256

వ్యా. పైజెప్పిన యౌషధముచే చక్కగ విరేచనమైనపిదప సంసర్జనవిధిప్రకారము పథ్యసేవనము చేసిన పిదప దోషశేషమును హరించునట్టి (యీక్రింద జెప్పబడు) అన్నపానములచే నుపచరించవలెను.

స్తన్యశోధనములైన యాహారములు.

మూ. శాలయష్షష్టికా వా స్యుః శ్యామాకా భోజనే హితాః,
ప్రియఙ్గవః కోరదూషా యవా వేణుయవాస్తథా. 257
వంశవేత్రకలాయాశ్చ శాకార్థే స్నేహసంస్కృతాః,
ముద్గాన్నసూరాన్యూషార్థే కులుత్థాంశ్చ ప్రకల్పయేత్. 258
నిమ్బవేత్రాగ్రకులకవార్తాకామలకైః శృతాన్,
సవ్యోషసైన్ధవాన్యూషాన్ దాపయేత్ స్తన్యశోధనాన్. 259

వ్యా. రాజనములు, అరువదినాళ్ల సంబావులు, చామలు, కొఱ్ఱలు, ఆరుకలు, యవలు, వెదురుబియ్యము, ఈధాన్యములను స్తన్యదోషముల శమింపజేయుటకై యన్నమున కుపయోగించవలయును.

మరియు వెదురుమోవులు, పేముచిగుళ్లు, కలాయశాకము, వీనిని స్నేహద్రవ్యముల చేర్చి సంస్కరించి శాకములుగ నుపయోగింప దగును. పెసలు, చిరుసెనగలు, ఉలవలు, వీనిని వేప, పేముచిగుళ్లు, చేదుపొట్ల, వంకాయలు, ఉసిరికకాయలు, వీనిని కూడ చేర్చి యూషములుగ పక్వముచేసి, యందు త్రికటుకచూర్ణమును, సైంధవలవణమును చేర్చి పాలిచ్చుస్త్రీలకు సేవింపజేసిన స్తన్యమునందలి దోషముడిగి శుద్ధమగును.

స్తన్యశోధనములయిన మాంసములు, పానీయములు.

మూ. శశాన్ కపిఞ్జలానేణాన్ సంస్కృతాంశ్చ ప్రకల్పయేత్,
శార్ఙ్గేష్టాసప్తపర్ణత్వక్ అశ్వగన్ధాశృతం జలమ్. 260
పాయయేతాథ వా స్తన్యశుద్ధయే రోహిణీశృతం.

వ్యా. కుందేళులయొక్కయు, ఊరబిచ్చుకలయొక్కయు, జింకలయొక్కయు మాంసమును, విధ్యుక్తప్రకారము పక్వముచేసి తిరుగబాత మున్నగువానిచే సంస్కరించి స్తన్యశోధనమునకు సేవింపదగును. మరియు శార్ఙ్గేష్ట(గినియ)యేడాకులపొన్నపట్ట, పెన్నేరుగడ్డ, వీనిని చేర్చి కాచబడిన జలమునయినను, కటుకరోహిణి చేర్చి కాచబడిన జలమునయినను త్రాగవచ్చును. స్తన్యము శుద్ధమగును.

స్తన్యశోధన క్వాథములు.

మూ. అమృతాసప్తపర్ణత్వక్ క్వాథం చైవ సనాగరమ్. 261
కిరాతతిక్తకక్వాథం శ్లోకపాదేరితాన్పిబేత్,

త్రీన్నేతాః స్తన్యశుద్ధ్యర్థం, ఇతి సామాన్యభేషజమ్. 262
కీర్తితం స్తన్యదోషాణాం, పృథగన్యన్ని బోధత,

వ్యా. తిప్పతీగె, యేడాకులపట్ట, ఈరెంటిని చేర్చి చేయబడిన క్వాథమునైనను; శొంఠికషాయమునైనను; నేలవేముకషాయమునైనను త్రాగవలయును. ఈచెప్పబడిన శ్లోకపాదముల మూఁడిటియందు కల ద్రవ్యములను వేరువేరుగ జేర్చి సిద్ధముచేయబడిన కషాయముల మూటిని త్రాగినచో స్తన్యదోషములు నివర్తించును. ఇత్తెరంగున స్తన్యదోషసామాన్యముగ చికిత్స చెప్పబడినది. ఈక్రింద స్తన్యదోషముల వేరువేరుగ నుద్దేశించి యథావిధము చెప్పబడును.

వాతికస్తన్యదోషములచికిత్స, అందు వైరస్యదోషచికిత్స.

మూ. పాయయేద్విరసక్షీరాం ద్రాక్షామధుకసారిబాః. 263
శ్లక్ష్ణపిష్టాం పయస్యాం చ సమాలోడ్య సుఖామ్బునా,
పఞ్చకోలకులుత్థైశ్చ పిష్టై రాలేపయేత్ స్తనమ్. 264
శుష్కే ప్రక్షాల్య నిర్దుహ్యాత్తథా స్తన్యం విశుధ్యతి,

వ్యా. స్తన్యము రసము చెడి విరసముగ నున్నపుడు ద్రాక్షపండు, అతిమధురము, సుగంధపాల, క్షీరకాకోలి, వీనిని మెత్తగ నూరి చల్లనినీళ్లలో కలిపి త్రాగించవలయును. మరియు పఞ్చకోలములను ఉలవలను చేర్చి మెత్తగ నూరి స్తనములకు పూసి, చక్కగ యెండినపిదప నీళ్లతో శుభ్రముగ కడిగి, అప్పుడు కలిగియుండు పాలను నిశ్శేషముగ పిండినయెడ స్తన్యమునందలి వైరస్యదోషము నివర్తించును.

ఫేనసంఘాతస్తన్యదోషచికిత్స.

మూ. ఫేనసంఙ్ఘాతవత్ క్షీరం యస్యాస్తాం పాయయేత్ స్త్రియమ్. 265
పాఠానాగరశార్ఙ్గేష్ఠామూర్వాః పిష్ట్వా సుఖామ్బునా,
అంజనం నాగరం (తగరం)దారు బిల్వమూలం ప్రియఙ్గవః. 266
స్తనయోః పూర్వవత్ కార్యం లేపనం క్షీరశోధనం,

వ్యా. స్తన్యమున నురుగు చేరి ఘనీభవించి యున్నపుడు చిరుబొద్ది, శుంఠి, గినియచాగ వీనిని సమభాగములుగ కూర్చి మెత్తగ నూర్చి సుఖోష్ణముగ నీళ్లలో కలిపి త్రాగింపవలయును. మరియు శోతోంజనము, శుంఠి లేక(గంధితగరము)దేవదారు, మారేడువేరు, ప్రేంకణము వీని నన్నిటిని మెత్తగ నూరి పైజెప్పినరీతిగ పట్టువేసి యెండిన

పిదప శుభ్రముగ కడిగి క్షీరమును పిండినయెడ పాలయందలి ఫేనసంఘాతదోషము నివర్తించి శుద్ధమగును.

ఫేనసంఘాతమునకు రెండవచికిత్స.

మూ. కిరాతతిక్తకం శుంఠీం సామృతాం క్వాథయేద్భిషక్. 267
తం క్వాథం పాయయేద్ధాత్రీం స్తన్యదోషనిబర్హణం,
స్తనౌ చాలేపయేత్పిష్టైర్యవగోధూమసర్షపైః. 268

వ్యా. నేలవేము, శుంఠి, తిప్పతీగ వీనిని క్వాథముచేసి పాలిచ్చు స్త్రీకి త్రాగించవలయును. పిదప యవలను, గోధుమలను, ఆవాలను, మెత్తగ నూరి పైజెప్పినరీతిగ స్తనములకు పూయవలయును. దీనిచేతను స్తన్యమునందలి ఫేనసంఘాతదోషము నివర్తించును.

రౌక్ష్యస్తన్యదోషచికిత్స.

మూ. షడ్విరేకాశ్రితీయోక్తైః ఔషధైః స్తన్యశోధనైః,
రూక్షక్షీరా పిబేత్ క్షీరం తైర్వా సిద్ధం ఘృతం పిబేత్. 269
పూర్వవత్ జీవకాద్యం చ పఞ్చమూలం ప్రలేపనం,
స్తనయోః సంవిధాతవ్యం సుఖోష్ణం స్తన్యశోధనమ్. 270

వ్యా. షడ్విరేచనశతాశ్రితీయమున చెప్పబడిన స్తన్యశోధనగణమునందలి యౌషధములను (యథాసంభవముగ జేర్చి కాచబడిన క్షీరమునైనను, ఘృతమునైనను త్రాగినయెడ స్తన్యమునందలి రౌక్ష్యదోషము శమించును. మరియు జీవనీయగణద్రవ్యములనైనను, పఞ్చమూలములనైనను, మెత్తగ నూరి యుడికించి సుఖోష్ణముగ నున్నప్పుడు పైజెప్పినరీతిగ స్తనములకు పట్టువేసినను, స్తన్యమునందలి రూక్షదోషము నివర్తించి శుద్ధమగును.

ఇచ్చట షడ్విరేచనశతాశ్రితీయమున "పాఠామహౌషధ...... స్తన్యశోధనాని భవన్తి" (చ. సూ. అ. ౪. సూ. ౪౧) అని చెప్పబడిన స్తన్యశోధనగణద్రవ్యముల నెరుంగునది. (ఇంతదనుక వాతముచే కల్గిన స్తన్యదోషముల మాటికి వేరువేరుగ చికిత్స చెప్పబడినది.)

పైత్తికస్తన్యదోషములచికిత్స, అందు పైవర్ణ్యనాశకయష్టిమధుకాదికల్కము.

మూ. యష్టీమధుకమృద్వీకాపయస్యా సిన్దువారికాః,
శీతామ్బునా పిబేత్కల్కం క్షీరవైవర్ణ్యనాశనమ్. 271

వ్యా. అతిమధురము, ద్రాక్షపండు, మనుబాల, వావిలి, వీనిని సమభాగములుగ గూర్చి నూరి కల్కముచేసి చల్లనినీళ్లతో కలిపి త్రాగినచో చనుబాలలో కల్గిన నీల పీతాదివైవర్ణ్యము నివర్తించును.

వైవర్ణ్యస్తన్యదోషహరద్రాక్షాదికల్కలేపము.

మూ. ద్రాక్షామధుకకల్కేన స్తనౌ చాస్యాః ప్రలేపయేత్,
ప్రక్షాళ్య వారిణా చైవ నిర్దుహ్యాత్తౌ పునః పునః. 272

వ్యా. ద్రాక్షపండ్లను, అతిమధురమును నూరి కల్కముచేసి పాలిచ్చుస్త్రీయొక్క స్తనములకు పూసి యెండినపిదప నీళ్లచే కడుగవలెను. పిదప స్తనములయందలి పాలను నిశ్శేషముగ పిండవలెను. ఇత్తెరంగున పలుమారు చేసిన చనుబాలయందలి వైవర్ణ్య దోషము నశించును.

దౌర్గంధ్యస్తన్యదోషమునకు విషాణికాదికల్కము.

మూ. విషాణికాఽజశృఙ్గ్యౌ చ త్రిఫలాం రజనీం వచాం,
పిబేచ్ఛీతాంబునా పిష్ట్వా క్షీరదౌర్గన్ధ్యనాశినీమ్. 273

వ్యా. కర్కాటకశృంగి, అజశృంగి (దుష్టపు ఆకు), త్రిఫలములు, పసుపు, వస, వీని నన్నిటిని చల్లనినీళ్లతో నూరి కల్కముచేసి త్రాగిన చనుబాలలో కల్గిన దుర్గంధము నశించును.

దౌర్గంధ్యహర అభయాదిచూర్ణావలేహము.

మూ. లిహ్యాద్వాఽప్యభయాచూర్ణం సవ్యోషం మాక్షికప్లుతం,
క్షీరదౌర్గన్ధ్యనాశార్థం ధాత్రీ పథ్యాశినీ తథా. 274

వ్యా. కరకకాయలను త్రికటుకములను చూర్ణముచేసి తేనెలో కలిపి పాలిచ్చు స్త్రీ సేవించి పథ్యాహారము చేసినయెడ చనుబాలలో కల్గిన దుర్గంధము నశించి శుద్ధ మగును.

దౌర్గంధ్యస్తన్యదోషనాశకప్రలేపములు.

మూ. సారిబోశీరమఞ్జిష్ఠాశ్లేష్మాతకకుచన్దనైః,
పత్రాంబుచన్దనోశీరైః స్తనౌ చాస్యాః ప్రలేపయేత్. 275

వ్యా. సుగంధపాలవేరు, వట్టివేళ్లు, మంజిష్ఠి, విరిగిచెట్టుపట్ట, రక్తచందనము, వీని నైనను; లవంగపత్రి, కురువేరు, చందనము, వట్టివేళ్లు, వీనినైనను మెత్తగ నూరి స్తన

ములకు పట్టువేసి యెండినపిదప నీళ్లతో కడిగి పాలను నిశ్శేషముగ పిండినచో స్తన్యము నందలి దుర్గంధదోషము నశించి శుభ్రమగును. (ఇత్తెరంగున పిత్తముచే గల్గు వైరస్య-దౌర్గంధ్య స్తన్యదోషముల రెండిటిచికిత్స చెప్పబడినది).

కఫజస్తన్యదోషచికిత్సితము, అందు స్నిగ్ధదోషహారకల్కము.

మూ. స్నిగ్ధక్షీరా దారుముస్తపాఠాః పిష్ట్వా సుఖామ్బునా,
పీత్వా ససైన్ధవాః క్షిప్రం క్షీరశుద్ధిమవాప్నుయాత్.   276

వ్యా. చనుబాలయందు అతిస్నిగ్ధదోషము కలస్త్రీ దేవదారుచెక్క, తుంగగడ్డలు, చిరుబొద్ది వీనిని మెత్తగ నూరి, యందు సైంధవలవణమును కలిపి త్రాగినయెడ స్నిగ్ధ దోషము నశించి శుద్ధమగును.

పిచ్ఛిలదోషహారకల్కములు.

మూ. పాయయేత్ పిచ్ఛిలక్షీరాం శార్ఙ్గేష్ఠామభయాం వచామ్,
ముస్తనాగరపాఠాశ్చ పీతాః స్తన్యవిశోధనాః.   277
తక్రారిష్టం పిబేద్వాపి యదుక్తం గుదజాపహం,

వ్యా. స్తన్యము పిచ్ఛిలముగ నున్నపుడు గినియ, కరకకాయలు, వస, తుంగ గడ్డలు, శుంఠి, చిరుబొద్ది, వీనిని మెత్తగ నూరి కల్కము చేసి నీళ్లలో కలిపి త్రాగ వలెను. మరియు అర్శశ్చికిత్సితమున చెప్పబడిన తక్రారిష్టమునైనను త్రాగవలెను. దీనిచేత పిచ్ఛిలదోషము హరించి స్తన్యము శుద్ధమగును.

ఇచ్చట అర్శశ్చికిత్సితమున "హపుషాం కుఞ్చికాం ధాన్యం......కణ్డ్వార్తినాశనం బలవర్ధనమ్" (చి. అ. ౧౪. శ్లో. ౭౨-౭౬) అని చెప్పబడిన తక్రారిష్టయోగము నెరుంగునది.

స్నేహ-పైచ్ఛిల్యదోషహర విదార్యాదిలేపము.

మూ. విదారీబిల్వమధుకైః స్తనౌ చాస్యాః ప్రలేపయేత్.   278

వ్యా. నేలగుమ్మడిగడ్డ, మారేడువేరు, అతిమధురము, వీనిని మెత్తగ నూరి స్తనములకు బూసి యెండినపిదప శుభ్రముగ కడిగి పాలను పిండిన పైజెప్పిన స్నేహ-పైచ్ఛిల్య స్తన్యదోషములు నశించును.

గురుత్వదోషహరకషాయములు.

మూ. త్రాయమాణాఽమృతానిమ్బపటోలత్రిఫలాశృతం,
గురుక్షీరా పిబేదాశు స్తన్యదోషవిశుద్ధయే. 279

వ్యా. కానుగుపట్ట, తిప్పతీగె, వేపపట్ట, చేదుపొట్ల, త్రిఫలములు, వీనిని సమభాగములు గూర్చి కషాయము కాచి త్రాగిన క్షీరమునందలి గురుత్వ (భారము) దోషము నశించి శుద్ధమగును.

గురుత్వహర పిప్పలీమూలాదికల్కము.

మూ. పిబేద్వా పిప్పలీమూలచవ్యచిత్రకనాగరం,

వ్యా. మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, వీనిని నూరి కల్కముచేసి త్రాగినను గురుత్వదోషము నశించి స్తన్యము శుద్ధమగును.

గురుత్వస్తన్యదోషహరలేపములు.

మూ. బలానాగరశార్ఙ్గేష్టా మూర్వాభిర్లేపయేత్ స్తనౌ. 280
పృశ్నిపర్ణీపయస్యాభ్యాం స్తనౌ చాస్యాః ప్రలేపయేత్,

వ్యా. చిట్టాముట్టి, శుంఠి, గినియ, చాగపట్ట, వీనిని నూరి స్తనములకు లేపనము చేసినను; ముయ్యాకుపొన్న, మనుబాల, ఈరెంటిని నూరి స్తనములకు బూసినను గురుత్వస్తన్యదోషము హరించును. (ఈచెప్పబడిన చికిత్సలు కఫజస్తన్యదోషములను హరించునవియని యెఱుంగునది.)

మూ. అష్టావేతే క్షీరదోషాః హేతులక్షణభేషజైః. 281
నిర్దిష్టాః క్షీరదోషోత్థాః తథోక్తాః కేచిదామయాః,

వ్యా. ఇత్తెరంగున నెనిమిదివిధములైన క్షీరదోషంబులును, అవి జనించుటకు కారణములును, ప్రత్యేకలక్షణంబులును, వేరువేరు చికిత్సలును చెప్పబడినవి. మరియు నట్టి క్షీరదోషమువలన దానిని త్రాగునట్టి బాలురకు సంభవించు కొన్నిరోగంబులును నిర్దేశింపబడినవి.

బాలరోగచికిత్సాక్రమము.

మూ. దోషదూష్యమలాశ్చైవ మహతాం వ్యాధయశ్చ యే. 282
త ఏవ సర్వే బాలానాం మాత్రా త్వల్పతరా మతా,
నివృత్తిర్వమనాదీనాం మృదుత్వం పరతన్త్రతామ్. 283

వాక్చేష్టయోరసామర్థ్యం వీక్ష్య బాలేషు శాస్త్రవిత్,
భేషజం స్వల్పమాత్రం తు యథావ్యాధి ప్రయోజయేత్. 284

వ్యా. వాతాదిదోషంబులును, రక్తమాంసాదిదూష్యంబులును, పురీషమూత్రస్వేదాదిమలంబులును, జ్వరాదిరోగంబులును వయసుచే గొప్పవారగువారి కుండునవియే బాలురకు నుండును. కాని అట్టిదోషదూష్యాదులు బాలురకు మాత్రము స్వల్పపరిమాణము కల్గియుండును. (కావున వారికిం గల దోషదూష్యాదిప్రమాణానుగుణముగ నౌషధములకు పరిమాణము మిగుల స్వల్పముగ గల్పించి మిక్కిలి మెలకువతో నుపయోగింపవలెనని భావము.)

మరియు—బాలురు మిక్కిలి సుకుమారులును పరతంత్రులు నైయుందురు. దానం జేసి కాగ్వ్యాపారమునందును, అంగచాలనాదిచేష్టలయందును సామర్థ్యము దక్కియుందురు. అట్టియెడ శోధనరూపములైన వమనవిరేచనాది పంచకర్మములను బాలురకు చేయక విడువందగును. శమనరూపమైన యౌషధమును మాత్రము వారికిం గల దోష - దూష్య - రోగబలాదులను పరిమాణమును చక్కగ గమనించి తదుచితపరిమితితో నాయావ్యాధులకు తగిన ట్లుపయోగింపం దగును.

(బాలురు స్వతంత్రవృత్తులును పరతంత్రవృత్తులు నై వయోభేదము ననుసరించి యుందురు. అందు పరతంత్రులుగ నుండునవస్థయందును, మిక్కిలి సుకుమారులుగ నున్నపుడును వమనాదిచికిత్సల బొత్తుగ మానవలెను. కొంచెము స్వతంత్రత కల్గియున్నపుడు వమనాదులను మృదువులగు నౌషధములచే బలానుసారముగ చేయదగును. మరియు శమనౌషధమును శిశువులయొక్క వాక్చేష్టలసామర్థ్యమును కనుగొని తదుచితముగ స్వల్పపరిమాణమును గల్పించి ఆయావ్యాధికి దగిన ట్లుపయోగింపవలెనని సముదితార్థము.)

బాలోపయోగ్యౌషధవిశేషములు.

మూ. మధురాణి కషాయాణి క్షీరవన్తి మృదూని చ,
ప్రయోజయేత్ భిషక్ బాలే మతిమానప్రమాదతః. 285

వ్యా. బాలురవిషయమై మధురంబులును, కషాయరసంబులును, పాలతో కూడినవియు మృదుగుణంబులును నైన యౌషధములను వైద్యవరుడు మిక్కిలి మెలకువతో దోషదూష్యాదిపరిస్థితిని చక్కగ గమనించు పొరబాటు లేక యుపయోగింపవలయును.

బాలురకు నిషిద్ధములగు నౌషధాన్నపానములు.

మూ. అత్యర్థస్నిగ్ధరూక్షోష్ణమమ్లం కటువిపాకి చ,
గురు చౌషధపానాన్నమేతద్బాలేషు గర్హితమ్. 286

వ్యా. మిక్కిలి స్నిగ్ధంబులును, రూక్షంబులును గుణవీర్యంబులచే నుష్ణంబులును, అమ్లరసంబులును, కటువిపాకంబులును, గురుత్వము గల్గినవియు నగు నౌషధములను, అన్నపానములను బాలురకు నొకప్పుడు నుపయోగింప జనదు.

బాలరోగచికిత్సాసంగ్రహము.

మూ. సమాసాత్సర్వరోగాణామేతద్బాలేషు భేషజం,
నిర్దిష్టం శాస్త్రవిద్వైద్యైః ప్రవివిచ్య ప్రయోజయేత్. 987

వ్యా. ఇత్తెరంగున బాలురకు సంభవించు జ్వరాదిరోగముల కన్నిటికిని చికిత్స సంగ్రహముగ నిర్దేశింపబడినది. శాస్త్రపరిజ్ఞానముగల విద్వద్వైద్యుడు నట్టిచికిత్సల నన్నిటిని సామాన్యవ్యాధులకు తగినట్లు విభజించి యుక్తియుక్తముగ నుపయోగింపదగును.

ఇచ్చట స్తన్యదోషముల నిరూపించునపుడు అట్టి దుష్టస్తన్యదోషముచే బాలురకు సంభవించు రోగములు నిర్దేశింపబడినవి. పిమ్మట నాబాలరోగములకు వలసిన చికిత్స "దోషదూష్యమలాశ్చైవ" అని యుపక్రమించి సంగ్రహముగ చెప్పబడినదని యెరుంగునది. (మరియు నిచ్చట "అత్యర్థస్నిగ్ధ......ప్రయోజయేత్" అని చెప్పబడిన శ్లోకములు రెండును అనార్షములను విషయమును వివాదగ్రస్తమని చక్రపాణిదత్తవ్యాఖ్యానమున నున్నది.)

చికిత్సితస్థానప్రాశస్త్యము.

భవన్తి చాత్ర:—

మూ. ఇతి సర్వవికారాణాముక్తమేతచ్చికిత్సితం,
స్థానమేతద్ధి తన్త్రస్య రహస్యం పరముత్తమమ్ (ముచ్యతే). 288

వ్యా. ఇత్తెరంగున జ్వరాదిరోగముల కన్నిటికిని వలసిన చికిత్సితము విస్తరముగ నీస్థానమున చెప్పబడినది. (కావున నీతంత్రమునందు ఈచికిత్సితస్థానము మిక్కిలి పరమ రహస్యమై యుత్తమోత్తమముగ నుండును. ఈచికిత్సాస్థానమున మిక్కిలి యుపయోగింప దగిన చికిత్స లన్నియు విస్తరముగ చెప్పబడుటంజేసి దీనిని పాపిష్ఠులుగ నుండు వారికి చెప్పదగదు కాని సద్గుణవిశిష్టులగు శిష్యులకు మాత్రము చెప్పదగునని "రహస్యం" అనుపదముచేత తంత్రకారు లుపదేశించిరి. "సర్వవికారాణాం" అనుటచేత ఈస్థానమున అనుక్తమైన రోగములకును తత్తదనుగుణములుగ దోషదూష్యాదుల నిర్ణయించి తత్త దుచితముగ చికిత్సలను కల్పింపదగునని సూచితము.)

ఈతంత్రమున దృఢబలసంపూరితవిషయవిభాగము.

మూ. అస్మిన్న సప్తదశాధ్యాయాః కల్పాః సిద్ధయ ఏవ చ,
నాసాద్యన్తేఽగ్నివేశస్య తన్త్రే చరకసంస్కృతే. 289
తానేతాన్కాపిలబలిః శేషాన్దృఢబలోఽకరోత్,
తన్త్రస్యాస్య మహార్థస్య పూరణార్థం యథాతథమ్. 290

వ్యా. అగ్నివేశకృతంబును చరకునిచే ప్రతిసంస్కృతంబును నగు నీయాయుర్వేద తంత్రమునందలి చికిత్సాస్థానమున పదునేడధ్యాయంబులును, కల్పసిద్ధిస్థానంబులు పూర్తిగను దొరకలేదు. అట్టి లోపించిన భాగమును (చికిత్సయందలి పదునేడధ్యాయంబులును, కల్పస్థానమునందలి పండ్రెండధ్యాయములును, సిద్ధిస్థానమునందలి పండ్రెండధ్యాయములును చేరి నలువదియొక యధ్యాయములను), పంచనదపురవాస్తవ్యులగు కపిలబలియను వారికి పుత్రుడైన 'దృఢబలుడు' అనువాడు పూర్తిగావించి, మిక్కిలి విశేషాంశములతో గూడి ప్రశంసార్హమైన యీతంత్రమును సంపూర్తి చేసెను.

ఇచ్చట నీవిమర్శనము నెరుంగునది:—భరద్వాజునకు శిష్యుడైన యాత్రేయుని వలన నగ్నివేశులు ఆయుర్వేదమును పూర్తిగ నుపదేశమునొంది, తానుపదేశమునొందిన దానికి న్యూనాతిరేకము లేకుండునట్లు ఆయుర్వేదతంత్రమును రచియించెను. ఈవిషయమును అగ్నివేశులు ప్రతియధ్యాయమునందును "ఇతి హ స్మాహ భగవానాత్రేయః" అనువాక్యముచే సూచించెను.

అగ్నివేశకృతంబైన యీతంత్రమును చరకులను నామాంతరముకల వ్యాకరణ మహాభాష్యకర్తయగు పతంజలి సంస్కరించి చరకసంహిత యనుపేర నెలకొల్పెను. ఆయ్యది కొన్ని కారణాంతరములచే చివరభాగమున కొంతభాగము లుప్తమై తంత్రము సంపూర్ణముగ లభింపకుండుతఱి, అట్టిలోపమును నివర్తింప నుద్దేశించి పంచనదపురవాస్తవ్యుడును, కపిలబలపుత్రుండును నగు దృఢబలుడను మహనీయుండు లోపించిన తంత్రభాగమును రచించి పూర్తిగావించెను. తాను లుప్తపూరణము చేసినభాగమునే "అస్మిన్ సప్తదశాధ్యాయాః...పూరణార్థం యథాతథమ్" అను శ్లోకములచే తాను నిర్దేశించెను.

అగ్నివేశకృతమై చరకప్రతిసంస్కృతమైన తంత్రమునందలి చికిత్సాస్థానమున పదునేడధ్యాయములు తనకు చిక్కలేదని కంఠోక్తిగ నుడివెను. ఆయధ్యాయము లేవి యన—చికిత్సాస్థానమున ప్రథమాధ్యాయము మొదలు రాజయక్ష్మ చికిత్సితాంతము వరకుం గల యధ్యాయము లెనిమిదియుం, తక్కినభాగమునంగల అర్శశ్చికిత్సితము (౧౪),

అతిసారచికిత్సితము (౧౯), విసర్పచికిత్సితము (౨౧), ద్వివ్రణీయచికిత్సితము (౨౫), మదాత్యయచికిత్సితము, అనునీయధ్యాయములు పదుమూడు దక్క తక్కిన పదునేడధ్యాయములును, కల్పసిద్ధిస్థానంబులు పూర్తిగను దృఢబలప్రతిసంస్కృతమని యెరుంగునది.

ఈనిర్ణయము నే యిశ్లోకముల వ్యాఖ్యానమున చక్రపాణిదత్తు డిట్లుచెప్పెను:—"అస్మిన్ చికిత్సాస్థానే సప్తదశాధ్యాయాః, తే చ చరకసంస్కృతాన్ యక్ష్మచికిత్సితాన్తాన్, అష్టావధ్యాయాన్, తథా అర్శోఽతీసారవిసర్పద్వివ్రణీయ మదాత్యయాన్ విహాయ జ్ఞేయాః." ఈవ్యాఖ్యానమునుబట్టి పైగనబరచిన యధ్యాయములు పదుమూడును చరకప్రతిసంస్కృతము లనియు, తక్కుం గల పదునేడధ్యాయములును, చికిత్సాస్థానమున దృఢబలప్రతిసంస్కృతములై చికిత్సాస్థానము లుప్తపూరణము (దృఢబలునిచే) గావింపబడియెననియు స్పష్టమగుచున్నది. ఇదియే సిద్ధాంతము. ఇట్టి యధ్యాయవిభాగవిషయమై ప్రమాణాంతరము లనేకములు గలవు. అవి యన్నియుం స్థలాంతరమున వివరింపబడును. విస్తరభీతిచే నిట నావివరణము విడువంబడియె.

అనుక్తరోగములకు చికిత్సాతిదేశము.

మూ. రోగా యేఽప్యత్ర నోద్దిష్టాః బహుత్వాన్నామరూపతః,
తేషామప్యేతదేవ స్యాత్ దోషాదీన్ వీక్ష్య భేషజమ్. 291

వ్యా. రోగము లనంతము లగుటంజేసి ఈచికిత్సాస్థానమున చికిత్సానిమిత్తమై నామరూపభేదములచే నిర్దేశింపబడని యేరోగములు లోకమున కలవో, అట్టిరోగముల కన్నిటికిని యీచికిత్సితమున జెప్పబడిన చికిత్సనే వానిదోషదూష్యనిదానముల నీక్రింద జెప్పబడువానిని చక్కగ గమనించి చేయదగును. (రోగముల కంతములేదు. కావున సంఖ్యాతీతము లైయుండును. దానంజేసి వాని నన్నింటిని నిర్దేశించి నామరూపభేదములచే వివరింప నేరికి నలవికానిపని. కావున నీస్థానమున నామరూపభేదములచే నిర్ణయింపబడక యుండు వ్యాధులకును ఇచ్చట చెప్పబడిన చికిత్సితమే యుక్తముగ నుండును. అట్టిరోగములకు వానిలక్షణములబట్టి దోషములను రక్తాదిధాతువులను వాని యుత్పత్తికారణములను చక్కగ గమనించి యీక్రింద జెప్పబడువిధముగ దోషాది ప్రత్యనీకమైన చికిత్సను కల్పింపవలెనని భావము.)

ఉక్తాఽనుక్తరోగములకు దోషాదివిపరీతచికిత్సాతిదేశము.

మూ. దోషదూష్యనిదానానాం విపరీతం హితం ధ్రువం,
ఉక్తాఽనుక్తాన్ గదాన్ సర్వాన్ సమ్యగ్యుక్తం నియచ్ఛతి. 292

వ్యా. వాతాదిదోషములకును, రక్తాదిదూష్యములకును, ఆయావ్యాధులకు నిదానముతైన రూక్షాదులకును వ్యస్తముగ నైనను అన్నింటికినైనను విపరీతముగను హితముగ నుండునౌషధమును ఈక్రింద జెప్పబడు దేశకాలాదులకు సమ్యగ్యుక్తముగ నుపయోగించిన నాయౌషధము ఈచికిత్సితమున జెప్పబడిన జ్వరాదిరోగములను, అనుక్తములగు రోగముల నన్నింటిని తప్పక శమింపజేయును. (ఈచికిత్సితమున నామరూపములచే నిర్దేశింపబడిన జ్వరాదిరోగములకు, దోషదూష్యనిదానములకు విపరీతంబును హితంబునైన యౌషధము చెప్పబడినది; అట్టియౌషధమునే యిచ్చట జెప్పబడనిరోగములకు జేరిన దోషదూష్యనిదానముల జక్కగ గమనించి వానికి విపరీతమగు నౌషధమును గల్పించి సమ్యగ్యుక్తముగ నుపయోగించినయెడ నారోగముల నన్నింటిని తప్పక నివర్తిపరచునని భావము.)

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—సకలరోగములకును కారణములు ప్రకోపమునొందిన వాతాదిదోషములు. అట్టి వాతాదిప్రకోపమునకు కారణము వాతాదులకు సమానగుణములైన యాహారవిహారాదులు. ఇవియే నిదానశబ్దముచే జెప్పబడును. అట్టి నిదానమునకు విపరీతగుణాదులు దోషములకును విపరీతమే యగును. ఎట్లులన—రూక్షగుణముచే ప్రకోపము నొందినవాతమునకు స్నేహగుణముకల నిదానము విపరీతమే యగును. అట్టియెడ దోషవిపరీత మని చెప్పిన చాలును. నిదానశబ్దము ప్రత్యేకముగ నెందుకు? అన్నచో:—వాతము స్వప్రకోపణనిదానములైన గుణాదు లన్నిటిచే ప్రకోపము నొందినపుడు, అట్లు సర్వాత్మనా విపరీతమైన తైలము నుపయోగింపదగును. అట్లుగాక వాతము కేవలము శీతగుణము మాత్రముచే ప్రకోపము నొందియున్నయెడ సర్వదా విరుద్ధమైన తైలమును వదలి నిదానమై వాతవర్ధకమైన శీతగుణమునకు మాత్రము విరుద్ధమైన ఉష్ణగుణము కల యౌషధము నుపయోగింపవలెను. ఇత్తెరంగుననే దోషము ఎట్టి నిదానగుణాదులచే నేయంశమున వృద్ధినొందునో, అట్టి వృద్ధినొందిన దోషాంశమునకు విరుద్ధమైన యౌషధమునే యుపయోగింపనగునని శాసించుటకై "దోషదూష్యనిదానానాం విపరీతం" అని తంత్రకారులు చెప్పిరి. ఈవిషయమునే విమానస్థానమున "శీతేనోష్ణకృతాన్ రోగాన్ శమయన్తి భిషగ్విదః." (వి. అ. 3) అని చెప్పిరి.

మరియు—దోషదూష్యనిదానవిపరీతమనుటచేత దోషదూష్యనిదానసముదాయార్థమైన రోగంబును గ్రహింపబడును. ఇట్లు చెప్పుటచేత వ్యాధివిపరీతంబును ఉక్తప్రాయము. విపరీతశబ్దముచేత విపరీతార్థకారియు గ్రహింపబడును. ఈవివరణమునుబట్టి అనుక్తరోగములకు దోషదూష్యనిదానాదుల పరిస్థితిని ఆయాలక్షణములచేచక్కగ గమనించి అట్టి దోషాదులకును వ్యాధులకును విపరీతగుణంబులును విపరీతార్థకరంబులును నగు

{ 1. దేశ (శరీర)మునకు సంబంధించి యౌషధమునకు సమ్యగ్యోగము, దాని కుదాహరణము. }

మూ. ఆస్యాదామాశయస్థాన్ హి రోగాన్, నస్తశ్శిరోగతాన్,
గుదాత్ పక్వాశయస్థాంశ్చ హన్త్యాశు దత్తమౌషధం
(హన్త్యాశుతరమౌషధమ్.) 294
శరీరావయవోత్థేషు విసర్పపిడకాదిషు,
యథాదేశం(దోషం) ప్రదేహాది శమనం స్యాద్విశేషతః. 295

వ్యా. రోగియొక్క నోటినుండి యుపయోగింపబడిన వమనాద్యౌషధములు ఆమాశయమునందలి రోగములు మిక్కిలి శీఘ్రముగ హరించును. (నోటికి ఆమాశయము సన్నిహితప్రదేశము కావున నోటినుండి యుపయోగింపబడిన వమనాద్యౌషధము శీఘ్రముగ నామాశయమున జేరి యందలి దోషములను అతిశీఘ్రముగ వెడలింపజేయునని భావము. ఇత్తెరంగుననే తక్కినవానికిని అర్థము నెరుంగునది.)

మరియు—నాసారంధ్రములనుండి ప్రయోగింపబడిన నస్యాద్యౌషధములు శిరోగతరోగములను, గుదమునుండి ప్రయోగింపబడిన వస్తి మున్నగు నౌషధములు ఆమాశయమునందలి వ్యాధులను అతిశీఘ్రముగ హరించును. (ఇది అంతఃపరిమార్జనరూపమైన యౌషధప్రయోగము.)

మరియు శరీరమునందలి పైభాగమున (చర్మమున) కల్గిన విసర్పము, పిడకలు మున్నగు రోగములయందు ఆయారోగము కల్గినయంగమున (ప్రదేశమున) ప్రలేపము, పరిషేకము, ఉపనాహము మున్నగువాని నుపయోగించినచో నాయావ్యాధులు అతిశీఘ్రముగ శమించును. (ఇది బహిఃపరిమార్జనరూపభేషజప్రయోగము. ఈ గ్రంథముచేత అంతఃపరిమార్జన-బహిఃపరిమార్జనరూపచికిత్సాప్రయోగమునకు దేశసమ్యగ్యోగ ముదహరింపబడినది.)

కాలమునకు సంబంధించిన సమ్యగ్యోగము, అందు షడ్విధకాలవిభాగము.

మూ. దీనాతురౌషధవ్యాధిజీర్ణలిఙ్గర్త్వవేక్షణమ్,
కాలం విద్యాత్

వ్యా. దీనము, (రోగియొక్క బలాదులనుబట్టి యౌషధోపయోగ్యకాలము), ఔషధము నుపయోగింప దగినకాలము, వ్యాధివిశేషమునకు సంబంధించి యౌషధోపయోగ్యకాలము, జీర్ణావస్థలక్షణములబట్టి యౌషధోపయోగ్యకాలము, వసంతాదిఋతు

భేదములబట్టి యౌషధోపయోగ్యకాలము అను భేదములచే కాలము ఆరువిధములుగ నుండును. (అట్టి యారువిధములైన దినాదిభేదములబట్టి తత్తదుచితముగ వేరువేర నిర్ణయింపబడిన కాలము నపేక్షించి యుపయోగింపబడిన యౌషధము సమ్యగ్యోగయుక్తమని చెప్పబడును. ఇది కాలమును గమనించి యౌషధోపయోగరూపసమ్యగ్యోగము.)

దినాపేక్షితకాలసమ్యగ్యోగము.

మూ. దినాపేక్షః పూర్వాహ్ణే వమనం యథా. 296

వ్యా. పూర్వాహ్ణమున వమనౌషధమును సేవింపవలెనని విధింపబడినది. ఇది దినము నపేక్షించిన యౌషధకాలము. (అట్టి కాలమున నుపయోగింపబడిన వమనౌషధము దినరూపకాలము నపేక్షించి సమ్యగ్యుక్తమగును. ఇత్తెరంగుననే తక్కినవాని కన్నిటికిని లక్షణసమన్వయము నెరుంగునది.)

"ప్రాయః పిత్తకఫోద్రేకే విరేకవమనార్థయోః, లేఖనార్థం చ భైషజ్యం ప్రభాతేఽనన్నమాహరేత్" అని తంత్రాంతరమున విధింపబడినది. వమనాదులకు విధింపబడిన కాలము దినరూపమని యెరుంగునది.

రోగ్యపేక్షాకాలకృతసమ్యగ్యోగము.

మూ. రోగ్యపేక్షో యథా ప్రాతః నిరన్నో బలవాన్ పిబేత్,
భేషజం లఘుపథ్యాన్నైః యుక్తమద్యాత్తు దుర్బలః. 297

వ్యా. బలశాలిగ నుండురోగి ప్రాతఃకాలముననే పరగడుపున నౌషధమును సేవించి భుజింపక యుండవలెను. రోగి బలహీనుడుగ నున్నయెడ ప్రాతఃకాలముననే యౌషధమును సేవించి పథ్యంబులైన వ్యంజనాదులతో లఘువైన యన్నమును భుజించవలెను. ఇచ్చట రోగియొక్క బలాఽబలములను గమనించి యౌషధకాలము విధింపబడినది. కావున నియ్యది రోగ్యపేక్షకాలము.

ఔషధకాలవిభాగము.

మూ. భైషజ్యకాలో భుక్తాదౌ, మధ్యే, పశ్చాత్, ముహుర్ముహుః,
సాముద్గం, భక్తసంయుక్తం, గ్రాసే, గ్రాసాన్తరే దశ. 298

వ్యా. భోజనమునకు ముందు కాలము (ఇయ్యది ప్రాతఃకాలమున నిరాహారముగ నుండుకాలము, భోజనసమయమునకు సన్నిహితమైన ముందటికాలము, అను భేదములచే రెండువిధములుగ గ్రహింపదగిన యౌషధకాలములు), భోజనమధ్యకాలము (ఈ కాలమున సగము ఆహారమును భుజించి నడుమ నౌషధమును సేవించి,అప్పుడే తక్కిన సగమునాహార

మును భుజింపదగును. ఇదియే భోజనమధ్యకాలము), భోజనము నానంతరకాలము,(ఇదియు ప్రాతర్భోజనోత్తరకాలము, సాయంభోజనోత్తరకాలము నని రెండు కాలములుగ గ్రహింప నగును). భోజనసమయమున మాటిమాటికి నౌషధము నుపయోగించుకాలము, సాముద్గము, భోజనమునకు ముందును భుజించినపిమ్మటను ఔషధమునుపయోగింప దగినకాలము. ముందు ఔషధమును సేవించి వెంటనే యాహారమును భుజించి మరల నప్పుడే యౌషధమును సేవించవలెను. (ఈయౌషధకాలము భోజనమునకు ముందును వెనుకను ఆహారమునకు సంపుటమునుబోలె గ్రమ్మియుండుటంజేసి సాముద్గ మనబడును). అన్నముతో కూడ నౌషధమును సంస్కారాది రూపముగ జేర్చి భుజించిన నీయౌషధకాలము భక్తసంయుతము. అన్నమును భుజించునపుడు ప్రతికబళమున నందాహారమును జేర్చి యుపయోగించిన నాయౌషధకాలము గ్రాసశబ్దముచే చెప్పబడినది. ఒక కబళమును తిని ఔషధమును సేవించి వేరొకకబళమును తినుచు నిట్లు పలుమారు ప్రతికబళమునకును మధ్యకాలమున నౌషధము నుపయోగించిన నయ్యది గ్రాసాంతరకాలము. ఇత్తెరంగున నౌషధోపయోగ్యకాలము పదివిధములుగ నుండును. (ఈకాలములలో నేయేకాలమున నేవిధముగ నౌషధము విహితమైయుండునో ఆవిధి ననుసరించి యుపయోగించుటయే యౌషధకాలకృతసమ్యగ్యోగ మనబడును. వీని కుదాహరణములు క్రింద జెప్పబడును.)

ఔషధకాలముల కుదాహరణము.

మూ. అపానే విగుణే పూర్వం, సమానే మధ్యభోజనమ్,
వ్యానే తు ప్రాతరశితం, (వ్యానేఽన్తే ప్రాతరాశస్య)
ఉదానే భోజనోత్తరమ్. 299
వాయౌ ప్రాణే ప్రదుష్టే తు గ్రాసగ్రాసాన్తరిష్యతే,
శ్వాసకాసపిపాసాసు త్వవచార్యం ముహుర్ముహుః. 300
సాముద్గం హిక్కినే దేయం, లఘునాఽన్నేన సంయుతం,
సంభోజ్యం చౌషధం భోజ్యైః విచిత్రైరరుచౌ హితమ్. 301

వ్యా. అపానవాతము ప్రకుపితమైనపుడు అన్నమును భుజించుటకు ముందును, సమానవాతము ప్రకోపమునొందినపుడు భోజనమధ్యకాలమునను, వ్యానవాతము ప్రకుపితమైనపుడు భోజనమునకు ముందుకాలమునను, ఉదానవాతము ప్రకోపించినపుడు భోజనానంతరంబును, ఔషధము నుపయోగింపవలెను. మరియు ప్రాణవాతము ప్రకోపించినపుడు ప్రతిగ్రాసమునందైనను, కబళములకు మధ్యకాలమునందైనను ఔషధమును

సేవింపనగును. శ్వాస-కాసములయందును దప్పియందును ఔషధమును భుజించునపుడు పలుమారు ఔషధము నుపయోగింపవలెను. (ఇది "ముహుర్ముహుః" అను కాలమున కుదాహరణము). ఎక్కిళ్లు కలవానికి భోజనమునకు ముందును భుజించినవెనుకను ఔషధము నియ్యవలెను. (ఇది సాముద్గకమున కుదాహరణము). లేక తేలికయైన యవాగువు మున్నగు నాహారపదార్థములతో నౌషధమును కలిపియైనను, సంస్కారరూపముగ జేర్చియైన నుపయోగింపదగును. (ఇది భక్తసంయుతమను కాలమున కుదాహరణము). అరోచకమున చిత్రమైన రుచికల భోజ్యపదార్థములయందు ఔషధమును కలిపి యుపయోగింపవలెను. (ఇదియును భుక్తసంయుతమను కాలమున కుదాహరణము. ఇత్తెరంగున విధింపబడిన కాలము ననుసరించి యుపయోగింపబడిన యౌషధము ఔషధకాలమునకు సంబంధించి సమ్యగ్యుక్తమని యెరుంగునది.)

రోగమునకు సంబంధించిన యౌషధకాలము.

మూ॥ జ్వరే పేయాః కషాయాశ్చ క్షీరం సర్పిర్విరేచనం,
షడహే షడహే దేయం కాలం వీక్ష్యాఽఽమయస్య చ. 302

వ్యా. జ్వరమునందు పేయలను (యవాగువులను), కషాయములను, క్షీరమును, ఘృతమును, విరేచనౌషధమును, వీనిని వరుసగ జ్వరప్రారంభదినము మొదలుజేసి యొక్కొకదాని నారేసి దినములవంతున జ్వరముయొక్క అవస్థావిశేషకాలమును చక్కగ గమనించి యుపయోగింపందగును. (ఇది వ్యాధియొక్క అవస్థావిశేషమునకు జేరినకాలమును అపేక్షించి చెప్పబడినదికావున వ్యాధికాలము ననుసరించిన సమ్యగ్యోగమున కుదాహరణము.)

జీర్ణకాలలక్షణములబట్టి సమ్యగ్యోగము.

మూ. క్షుద్వేగమోక్షౌ లఘుతా విశుద్ధిర్జీర్ణలక్షణం,
తదా భేషజమాదేయం స్యాద్ధి, దోషవదన్యథా. 303

వ్యా. ఆకలి చక్కగ కల్గుట; మలమూత్రాదులు యథాకాలమున బద్ధము లేక సరళముగ వెడలుట, శరీరము తేలిక యైయుండుట, త్రేనుపులు ఆహారరససంబంధము లేక శుద్ధముగ వెడలుట, ఇవి యాహారము జీర్ణమైనపుడు కల్గులక్షణములు. ఈలక్షణములబట్టి జీర్ణదశను చక్కగ గమనించి అట్టి జీర్ణకాలమున నౌషధము నుపయోగింపనగును. అటుకాక అజీర్ణకాలమునం దౌషధమును ప్రయోగించినచో చెరుపు కల్గును. (ఇది జీర్ణలక్షణములకు జేరినకాలము. ఈకాలము నపేక్షించిన సమ్యగ్యోగమున కుదాహరణ మిదియని యెరుంగునది).

ఋతురూపకాలము నపేక్షించిన సమ్యగ్యోగము.

మూ. చయాదయశ్చ దోషాణాం వర్జ్యం సేవ్యం చ యత్ర యత్,
ఋతావపేక్ష్యం యత్కార్యం పూర్వం సర్వముదాహృతమ్. 304
ఉపక్రమాణాం కరణం ప్రతిషేధే చ కారణం,
వ్యాఖ్యాతమబలానాం సవికల్పానామవేక్షణే. 305
ముహుర్ముహుశ్చ రోగాణాం అవస్థామాతురస్య చ,
అవేక్షమాణస్తు భిషక్ చికిత్సాయాం న ముహ్యతి. 306

వ్యా. శిశిరాది ఋతువులయందు దోషముల చయప్రకోపప్రశమంబులును, ఆయాదోషముల చయాద్యవస్థాభేదముల ననుసరించి ఆయాఋతువులయందు విసర్జింపదగినవియు, సేవింపదగినవియు సూత్రస్థానమున (తస్యాశితీయాధ్యాయమున) వివరింపబడినవి. మరియు నాయాఋతువునందును దోషముల చయాద్యవస్థల ననుసరించి చేయదగిన సామాన్యచికిత్సితంబును, కొన్నిటిని నిషేధించుటకు కారణంబును, బలాఽబలావేక్షణకారణంబును వివరింపబడినవి. వాని ననుసరించి ఆయారోగములయొక్క అవస్థావిశేషములను, రోగియొక్క బలాఽబలములను పలుమారు గమనించి విధ్యుక్తప్రకారము ఆయాఋతుచర్యలను చక్కగ గమనించి చికిత్సజేయు వైద్యు డొకపుడును పొరబాటులేకుండును. (ఇది ఋతురూపకాలము నపేక్షించిన సమ్యగ్యోగమున కుదాహరణము. ఇదియే ఋతుసాత్మ్యమనియుం జెప్పబడును. ఇచ్చట "ఉపక్రమాణాం కరణం" అని యుపక్రమించి చెప్పబడిన శ్లోకములు రెండును అనార్షములని వ్యాఖ్యాతల యభిప్రాయము).

{ పైజెప్పినకాలము నపేక్షింపక యుపయోగింపబడిన యౌషధము హితముకాదనుట. }

మూ. ఇత్యేవం షడ్విధం కాలం అనవేక్ష్య భిషగ్జితం,
ప్రయుక్తమహితాయ స్యాత్ సస్యస్యాఽకాలవర్షవత్. 307

వ్యా. ఇత్తెరంగున దినము, రోగిబలాఽబలము, ఔషధము, వ్యాధి,జీర్ణలక్షణము, ఋతువు, అను నీయారిటికి సంబంధించినకాలభేదంబులు ఆరును, వాని ననుసరించిన సమ్యగ్యోగంబులును, (ఉదాహరణసహితముగ) వివరింపబడినవి. అట్టి షడ్విధకాలసమ్యగ్యోగముల నపేక్షింపక వ్యత్యస్తముగ నుపయోగింపబడిన యౌషధము (అసమ్యగ్యోగయుక్తము) పథ్యమైయును (అకాలవర్షము పైరుల జెరచి ధ్వంసముచేయువిధముగ)

రోగిని లేనిపోని యితరములైన యుపద్రవముల కల్గించి తుదకు ప్రాణముల హింసించును
(కావున పైజెప్పిన కాలభేదముల జక్కగ గమనించి సమ్యగ్యుక్తముగ నౌషధము న
యోగింపవలెనని భావము.)

మతాంతరమున కాలకృతసమ్యగ్యోగవిభాగము.

మూ. వ్యాధీనామృత్వహోరాత్రవయసాం భోజనస్య చ,
విశేషో భిద్యతే యస్తు కాలాపేక్షః స ఉచ్యతే. 30

వ్యా. గ్రీష్మాదిఋతువులు, అహోరాత్రములు, పురుషులయొక్క వయస్సు, ఆహ
పరిణామకాలము, వీనియొక్క కాలవిశేషభేదముల ననుసరించి వాతాదులచే రోగము
సంభవించును. ఋత్వాదికాలవిశేషముల ననుసరించి వాతాదిరోగములు జనించుటయ
కాలాపేక్షితమనియె చెప్పబడును.

ఋతుభేదముచే జనించురోగవిశేషములు.

మూ. వసన్తే శ్లేష్మజాః రోగాః శరత్కాలే తు పిత్తజాః,
వర్షాసు వాతికాశ్చైవ ప్రాయః ప్రాదుర్భవన్తి హి. 30
నిశాన్తే దివసాన్తే చ వర్షాన్తే వాతజా గదాః,
ప్రాయః క్షపాదౌ కఫజాః, తయోర్మధ్యే తు పిత్తజాః. 31

వ్యా. శ్లైష్మికరోగములు వసంతఋతువునందును, శరత్కాలమున పైత్తికరోగం
లును, వర్షఋతువున వాతికరోగంబులును ప్రాయికముగ సంభవించును. (ఇది ఋత
త్మకకాలము నపేక్షించి రోగములు సంభవించు రోగకాలము.)

మరియు పగటియొక్కయు, రాత్రియొక్కయు కడపటి మూడవభాగమ
నందును, వర్షఋతువుయొక్క మూడవభాగమునందును వాతికరోగములు ప్రాయికము
సంభవించును. పగటియొక్కయు రాత్రియొక్కయు మొదటి మూడవవంతుభాగము
కఫరోగంబులును, పగటియొక్కయు రాత్రియొక్కయు నడుమ మూడవవంతుకాలము
పిత్తరోగంబులును ప్రాయికముగ సంభవించును. (ఇది యహోరాత్రకాలవిశేషము
గల్గు రోగకాలవిశేషకాలము).

వయస్సు మున్నగు కాలవిశేషమునుబట్టి జనించు రోగములు.

మూ. వయోఽన్తమధ్యప్రథమే వాతపిత్తకఫామయాః,
బలవన్తో భవన్త్యేవ స్వభావాత్ వయసో నృణామ్. 31

జీర్ణాన్తే వాతజా రోగాః జీర్యమాణే తు పిత్తజాః,
శ్లేష్మజాః భుక్తమాత్రే తు లభన్తే ప్రాయశో బలమ్.   312

వ్యా. మరియు వయస్సుయొక్క అంతమునను, జీర్ణకాలముయొక్క అన్నమునను వాతరోగములు మిక్కిలి బలిష్ఠములగును. వయస్సుయొక్క మధ్యభాగమునను ఆహారముయొక్క పచ్యమానావస్థకాలమునను పిత్తమున జనించిన రోగములు బలిష్ఠము లగును. మనుజుల ప్రథమవయస్సునందును భుజించిన ప్రథమకాలమునను కఫమున కల్గిన రోగములు ప్రబలము లగును. (వాతికాదిరోగములు పైజెప్పినరీతిగ వసంతాది కాలములలో నాయాభాగము ననుసరించి సంభవించుట కాలకృతనైసర్గికస్వభావముచే నని యెరుంగునది. ఇట్టి కాలభేదము ననుసరించి తత్తదనుగుణముగ నుపయోగింపబడిన సమ్యగ్యోగయుక్తమని భావము. ఇది యొకవిధమైన కాలాపేక్షిత సమ్యగ్యోగము. 'వ్యాధీనామృత్వహోరాత్ర' అని యుపక్రమించి చెప్పబడిన గ్రంథము అనార్షమని వ్యాఖ్యాతలసిద్ధాంతము.)

ప్రమాణకృత సమ్యగ్యోగము.

మూ. నాల్పం హన్త్యౌషధం వ్యాధిం యథాఽఽపోఽల్పా మహానలం,
దోషవచ్చాఽతిమాత్రం స్యాత్ సస్య స్యాఽత్యుదకం యథా.
సమ్ప్రధార్య బలం తస్మాత్ ఆమయస్యౌషధస్య చ,
నైవాఽతిబహు నాత్యల్పం భైషజ్యమవచారయేత్.   314

వ్యా. ఔషధము స్వల్పప్రమాణముగ నున్నయెడ (స్వల్పపరిమాణము కలజలము మిక్కిలి అత్యధికమైన నిప్పును చల్లార్పజాలని భంగి) మిక్కిలి బలిష్ఠమైన వ్యాధిని శమింపనేరదు. మరియు నౌషధమును మిక్కిలి యధికమైన పరిమాణము కల్గియున్నయెడ నయ్యది (మిక్కుటమైన జలము పైరును చెరచువిధముగ) శరీరమును బొత్తుగ చెడగొట్టును. (కావున వాతాదిదోషములయొక్కయు రోగములయొక్కయు రోగియొక్కయుం బలాఽబలముల జక్కగ గమనించి తత్తదుచితపరిమాణయుక్తముగ నౌషధము నుపయోగింపవలెనని భావము. ఇదియె ప్రమాణవిశేషము నపేక్షించిన సమ్యగ్యోగము.) ఈవిషయమునే విమానస్థానమున నిట్లు చెప్పబడినది:—"దోషప్రమాణానురూపో హి భైషజ్యప్రమాణవికల్పః బలప్రమాణవిశేషాపేక్షో భవతి" దోష-బలప్రమాణముల ననుసరించి యౌషధప్రమాణమును కల్పింప నగుగాని యౌషధమునకు నిర్ణయముగ నొకప్రమాణమును జెప్ప వలనుపడదని తంత్రకారుల యాశయము.

సాత్మ్యమునపేక్షించి సమ్యగ్యోగము.

మూ. ఔచిత్యాత్ యస్యయత్సాత్మ్యం దేశస్య పురుషస్య చ,
అపథ్యమపి నైకాన్తాత్ తత్త్యజన్ లభతే సుఖమ్. 315

వ్యా. ఏపురుషునికైనను, యేదేశమునకైనను, యేవస్తువు చిరకాలమునుండి యభ్యాసమున (నిరంతరోపయోగమున) నుండునో అయ్యది పథ్యము గాకున్నను దానిని తటాలున పూర్తిగ విసర్జించినయెడ మనుజునకు కొంచెమైన సుఖము గల్గనేరదు.

ఇచ్చట అపథ్యమైన వస్తువునైనను నభ్యాసముగ నలవాటుచేసినయెడ నయ్యది సాత్మ్య మనబడును. దానిని శీఘ్రముగ విసర్జించినచో రోగాంతరములు సంభవించును. "అపథ్యమపి" అని చెప్పుటవలన పథ్యమైన వస్తు వలవాటైయున్నపుడు దానిని త్యజించుటవలన మిక్కిలి కష్టము సంభవించునని తెలిసెడి. మరియు "దేశ" శబ్దమునకు జనపదమని యర్థము. ఏపల్లెయందు పుట్టిన వస్తువు ఎవరికి అలవాటుగ నుండునో అయ్యది దేశసాత్మ్యము. ఏమనుజునకు యేవస్తువు అలవాటుననుండునో అయ్యది పురుషసాత్మ్యము. ఇత్తెరంగున దేశసాత్మ్యము పురుషసాత్మ్యము అను రెండువిధములయిన సాత్మ్యములు ఇచ్చట గ్రహింపబడును. ఇయ్యది సాత్మ్యమునకు చేరిన సమ్యగ్యోగమని యెరుంగునది.

దేశభేదముచే సాత్మ్యనిర్ణయము.

మూ. బాహ్లీకాః పహ్లవాః చీనాః శూలీకాః యవనాః శకాః,
మాంసగోధూమమాధ్వీకశస్త్రవైశ్వానరోచితాః. 316
మత్స్యసాత్మ్యాస్తథా ప్రాచ్యాః క్షీరసాత్మ్యాశ్చ సైన్ధవాః,
అశ్మకావన్తికానాం తు తైలామ్లం సాత్మ్యముచ్యతే. 317
కన్దమూలఫలం సాత్మ్యం విద్యాన్మలయవాసినాం,
సాత్మ్యం దక్షిణతః పేయా మన్థశ్చోత్తరపశ్చిమే. 318
మధ్యదేశే భవేత్సాత్మ్యం యవగోధూమగోరసాః,
తేషాం తత్సాత్మ్యయుక్తాని భైషజ్యాన్యవచారయేత్. 319
సాత్మ్యం హ్యాశు బలం ధత్తే నాతిదోషం చ బహ్వపి,

వ్యా. బాహ్లీకము, పహ్లవము, చీనా, శూలీకా, యవన, శక, అనునీదేశములం దుండువారికి మాంసంబును, గోధుమలును, మాధ్వీకమద్యంబును, శస్త్రాగ్నికర్మలును, సాత్మ్యము లైయుండును. మరియు తూర్పుదేశమున నుండువారికి మత్స్యములు

సాత్మ్యములుగ నుండును. సింధుదేశస్థులకు క్షీర మసాత్మ్యముగ నుండును. అశ్మకా-అవంతిదేశస్థులకు తైలంబును, అమ్లరసంబును సాత్మ్యంబులు. మలయపర్వతప్రాంతముల నుండువారికి కందమూలఫలములు సాత్మ్యములగును. దక్షిణదేశవాసులకు పేయయను కాంజికము సాత్మ్యముగ నుండును. పశ్చిమదేశస్థులకును, ఉత్తరదేశస్థులకును, మంథము సాత్మ్యమగును. మధ్యదేశస్థులకు యవలు, గోధుమలు, అపుపాలు మున్నగునవి సాత్మ్యములుగ నుండును. ఇట్టి సాత్మ్యభేదముల నెరింగి వారివారికి సాత్మ్యము లైయుండు నాహారాదులతో కూడ నౌషధముల నుపయోగింపదగును. సాత్మ్యయుక్తమైన యౌషధము అధిక ప్రమాణము కల్గియున్నను, మిక్కిలి దోషమును కల్గించక శీఘ్రముగ బలమును కల్గించును. (కావున పైజెప్పినరీతిగ ఆయాదేశమునకును, ఆయామనుష్యులకును, సాత్మ్యమును చక్కగ గమనించి తద్యుక్తముగ నౌషధము నుపయోగించుట ముఖ్యకర్తవ్యము. ఇది సాత్మ్యాపేక్షసమ్యగ్యోగమున కుదాహరణము.)

సమ్యగ్యోగావశ్యకత.

మూ. యోగైరేవ చికిత్సన్హి దేశాద్యజ్ఞోఽపరాధ్యతి. 320
వయోబలశరీరాదిభేదా హి బహవో మతాః,
(తేషాం తత్సాత్మ్యయుక్తాశ్చ వయోవస్థాయుతా స్తథా,
ఆయుర్బలశరీరాణి భేదా హి బహవో మతాః.)
(ఇతి గంగాధరసమ్మతః పాఠః.)

వ్యా. పైజెప్పిన దేశకాలాదుల సమ్యగ్యోగమును తెలియక కేవల ఔషధయోగములచే చికిత్స చేయువైద్యుడు చికిత్సాఫలమును సాధింపలేడు. ఏలనన:— చికిత్సకులకు వయస్సు, బలము, రోగియొక్క పరిస్థితి, ప్రకృతి, సత్వము, సాత్మ్యము మున్నగునవి ముఖ్యముగ నపేక్షితములు. అయ్యవి నానారూపములుగ నుండుటచేత వానిని చక్కగ గమనించి సమ్యగ్యోగయుక్తముగ తత్తద్యుక్తముగ నుపయోగింపవలయునని భావము.

[ఇచ్చట నీసంగ్రహము నెరుంగునది:—దోష-దూష్య-రోగ-నిదానములకు విపరీతంబును, హితంబును, సమ్యగ్యోగయుక్తంబును నగునౌషధము నుపయోగించినచో నీచికిత్సితమున జెప్పబడిన రోగములను ఇచ్చట జెప్పబడని రోగంబు లన్నియును నిశ్చయముగ నివర్తించునని "దోషదూష్య...నియచ్ఛతి" (శ్లో. ౨౯౭) అనుశ్లోకముచే జెప్పబడినది. పిమ్మట సమ్యగ్యోగమును నిరూపించుటకై దేశ-కాల-ప్రమాణ-సాత్మ్యాదు

...ములను వాని యవాంతరభేదములతో వివరించి, వానికన్నిటికిని ప్రత్యేకముగ ...రణములును "దేశకాలప్రమాణానాం... నాతిదోషం చ బహ్వపి" అనుగ్రంథ ...స్తరముగ నిర్దేశింపబడినవి. ఇచ్చట నిర్దేశించినప్రకారము దేశకాలాదులకు ...చిన సమ్యగ్యోగయుక్తంబై దోషదూష్యాది విపరీతమైన యౌషధము నుపయో ... నుక్తాఽనుక్తరోగముల నన్నిటిని తప్పక జయించుననియు; అటుగాక సమ్య ... నపేక్షింపక కేవలము దోషదూష్యాది విపరీతంబును హితంబునైన యౌషధము ...గించినను వ్యాధినివృత్తిరూపచికిత్సాఫలము కల్గనేరదనియుం ప్రకరణసముది ...]

దోషములయవస్థాభేదమునుబట్టి విరుద్ధాభిమతచికిత్సావిధి.

...తథాఽన్తస్సన్ధిమార్గాణాం దోషాణాం గూఢచారిణామ్. 321
...భవేత్కదాచిత్కార్యాపి విరుద్ధాభిమతా క్రియా,

...వ్యా. శరీరాంతర్భాగమైన కోష్ఠమునందలి మార్గమును, సంధి (మధ్య) మార్గ ...ఆశ్రయించి శరీరమున గూఢముగ సంచరించు దోషములకు ఒకానొకసమయ ...షములకు విరుద్ధముగ గన్పడుచుండియు వ్యాధిని శమింపజేయునట్టి చికిత్సను ... యుండును. (చూచుటకు విరుద్ధోపక్రమముగ గన్పడినను వ్యాధిని శమింప ...సమర్థమగుటంజేసి యుపయోగార్హమగునని భావము).

విరుద్ధాభిమతచికిత్సోదాహరణము.

...పిత్తమన్తర్గతం గూఢం స్వేద-సేకోపనాహనైః. 322
...నీయతే బహిరుష్ణైర్హి తథోష్ణం శమయన్తి తే,
...బాహ్యైశ్చ శీతైస్సేకాద్యైః ఊష్మాన్తర్యాతి పీడితః. 323
...ష్ణోఽన్తర్గూఢం కఫం హన్తి శీతం శీతైస్తథా జయేత్,
...శ్లక్ష్ణపిష్టో ఘనో లేపః చన్దనస్యాపి దాహకృత్. 324
...త్వగ్గతస్యోష్మణో రోధాత్ శీతకృచ్చాఽన్యథాఽగురోః,
...ఛర్దిఘ్నీ మక్షికావిష్ఠా మక్షికైవ తు వామయేత్. 325
...ద్రవ్యేషు స్విన్నదగ్ధేషు చైవం తేష్వేవ విక్రియా,

...వ్యా. స్వేదనము, పరిషేకము, ఉపనాహనము అనునవి ఉష్ణప్రధానచికిత్సలుగ ...శరీరాంతర్భాగమున గూఢముగ పిత్తమును బైటవెడలించి శమింపజేయును.

ఇత్తెరంగున
యుండును.
(ఇ
లగుటంజేసి
న్నను, నిగూ
శమింపజేయ
మరి
జలసేకాదు
జనును. అట్టి
మును శమి
శమింపచేయ
రోగాక శ
సామాన్యవిధి
విధింపబడియు
మరిం
యెడ చర్మగ
కల్గించును. ఉ
మరిం
వాంతుల హ
జఠరాగ్ని చే
క్రియకు విరు
రమునకును వి
భావము).
ఇచ్చట
పాఠమున—
ద్రవ్యములయ
యర్థము. ఎ
యావిరిలో న
కల్గించును. క

ఇత్తెరంగున నుష్ణములైన చికిత్సలచే నుష్ణరూపమైన పిత్తమును శమింపజేయ దగి యుండును.

(ఇచ్చట ఉష్ణవీర్యములైన స్వేద-సేక-ఉపనాహాములు పిత్తమునకు సమానగుణము లగుటంజేసి పిత్తవర్ధకములుగ నుండవలెను. కావున నిది పిత్తమునకు యుక్తము కాకున్నను, నిగూఢముగ నంతర్గతమైయుండు పిత్తమును స్వేదరూపమున బైటవెడలించి శమింపజేయును. కావున నిది పిత్తమునకు విరుద్ధోపక్రమము.)

మరియు నుష్ణము శరీరముపై త్వగ్గతముగ నుండును. అట్టిచర్మముపైని శీతములగు జలసేకాదుల జేసినయెడ చర్మగతమైన యుష్ణము శీతస్పర్శముచే నడగింపబడి లోనికిం జనును. అట్టియెడ కోష్ఠమున నిగూఢముగ నున్నకఫమును లోనికి ప్రవేశించిన యుష్మము శమింపజేయును. ఇత్తెరంగున శీతమును శీతలములగు చికిత్సావిధానములచే శమింపచేయనగును. ఇది శీతరూపమైన కఫమునకు విరుద్ధచికిత్స. "శీతేనోష్ణకృతాన్ రోగాన్ శమయన్తి భిషగ్విదః, యేచ శీతకృతాః రోగాః తేషాముష్ణం భిషగ్జితం." అను సామాన్యవిధిచే శీతరోగమున నుష్ణచికిత్సయు, ఉష్ణరోగమునకు శీతరూపమైన చికిత్సయు విధింపబడియున్నను, ఇచ్చట విశేషవిధిగ సమానగుణచికిత్స యోగికమని యెఱుంగునది.)

మరియు శీతమైన చందనమును మెత్తగ చాది దట్టముగ చర్మముపైని పట్టువేసిన యెడ చర్మగతమైన యూష్మము నిరోధింపబడి శరీరాంతర్భాగమున జొచ్చి తాపమును కల్గించును. ఉష్ణమైన అగరును నూరి పలుచగ పట్టువేసినచో చలువను చేయును.

మరియు తేనెటీగెలు వాంతిని కల్గించునవి యైనను వానిమలము (మైనము) వాంతుల హరించును. తేనెటీగెలు తినునట్టి (మలారంభమైన) ద్రవ్యములు వానియొక్క జఠరాగ్నిచే పక్వమైన (మలరూపము నొందిన) యెడ వానియందు స్వాభావికమైన క్రియకు విరుద్ధమైన క్రియ సంభవించును. (వానిచే తినబడిన ద్రవ్యములకును వానిశరీరమునకును విరుద్ధమైన క్రియను జేయుప్రభావము మక్షికామలమునకు సంభవించునని భావము).

ఇచ్చట 'ద్రవ్యేషు స్విన్నదగ్ధేషు' అను పాఠాంతరము గానవచ్చుచున్నది. ఈ పాఠమున—ఆవిరిలో ఉడికించబడిన కొన్ని ద్రవ్యములయందును, కాల్పబడిన కొన్ని ద్రవ్యములయందును మక్షికామలమునందువలె విరుద్ధక్రియాకరణశక్తి కల్గియుండునని యర్థము. ఎట్టులన:—వరిపేలాలు తేలికయై శీఘ్రముగ జీర్ణించునవి యైనను, వానిని యావిరిలో నుడికించి ముద్దజేసినయెడ స్వాభావికక్రియకు విరుద్ధముగ గురుత్వమును కల్గించును. కలువకాడలు శీతగుణము కల్గియున్నను వానిని నిప్పున కాల్చి క్షారముగ

జేసినయెడ శీతగుణమునకు విరుద్ధముగ ఛేదనాదిక్రియల జేయును. ఇట్టి విరుద్ధక్రియా కరణశక్తి సంస్కారవిశేషమునం జేసి సంభవించును. ఇది 'స్విన్న-దగ్ధేషు' అనుదాని కుదాహరణము.

—— చికిత్సావిషయమై దోషౌషధాదిపరీక్షావశ్యకత. ——

మూ. తస్మాద్దోషౌషధాదీని పరీక్ష్య దశ తత్త్వతః 326
కుర్యాచ్చికిత్సితం ప్రాజ్ఞః, న యోగై రేవ కేవలం,

వ్యా. సిద్ధిస్థానమున చికిత్సావిషయమై పరీక్షింపవలసినవిషయములు దోషములు ఔషధము మున్నగునవి పది నిర్దేశింపబడును. వానిని పదిటిని యథోక్తప్రకారము చక్కగ పరీక్షింపక చికిత్సజేసినచో నయ్యది పథ్యమగు నౌషధంబైనను వ్యాధినివర్తి రూపఫలమును కల్గింపకుండుటయే గాక, లేనిపోని యుపద్రవముల దెచ్చిపెట్టి తుదకు రోగి నొకసమయమున జంపజాలును; కావున దోషౌషధాదుల పదిటిని చక్కగ పరీక్షించి తత్తదనుసారముగ సమ్యగ్యోగయుక్తంబైన యౌషధము నుపయోగింపవలెను.- కాని కేవలము ఔషధప్రయోగముచేతనే చికిత్స చేయంజనదు.

ఇచ్చట నీవివరణము నెరుంగునది:—సిద్ధిస్థానమున "సమీక్ష్య దోషౌషధదేశ కాలసాత్మ్యాగ్నిసత్త్వౌకవయోబలాని, వస్తిః ప్రయుక్తో నియతం గుణాయ స్యాత్; సర్వ కర్మాణి చ సిద్ధిమన్తి." (సిద్ధి. అ. 3 శ్లో. 3) అను గ్రంథముచేత వాతాదిదోషములు, ఔషధములు, జాంగలాదిదేశము, గ్రీష్మాదికాలము, సాత్మ్యము, జాఠరాగ్ని, సత్త్వము, ఓక (వారివారియభ్యాసము), బాల్యాదివయస్సు, శరీరాదిబలము, అనునీపదివిషయములును చికిత్సావిషయమున పరీక్షింప దగినవని నిర్దేశింపబడినవి.

ఉపకల్పనీయాధ్యాయమున—"శక్యం తథా......సూక్ష్మాణి హి దోష-భేషజ-దేశ-కాల-బల-శరీర-ఆహార-సాత్మ్య-సత్త్వ-ప్రకృతి-వయసాం అవస్థాన్తరాణి" (సూ. అ. ౧౫ సూ. ౫) అనువాక్యముచే పరీక్ష్యవిషయములు నిర్దేశింపబడినవి. ఇందు సిద్ధిస్థానమున జెప్పబడనివి శరీర-ఆహార-ప్రకృతులు మూడున్నను, అవియును నీపదిటిలోనే యంతర్భూతము లగును:—దేశము జాంగలాభూమిరూపంబును, రోగియొక్క రోగస్థానావయవరూపంబు నైయుండును. ఈవిషయము 'దేశో భూమిరాతురశ్చ' (వి.అ. ౮) అని విమానస్థానమున జెప్పబడినది. కావున నిచ్చట దేశశబ్దముచేతనే రోగిశరీరంబును గ్రహింపదగును. దోషశబ్దముచే ప్రకృతియు, సాత్మ్యముచే నాహారంబును సంగ్రహింప బడును. కావున ఇచ్చట 'పరీక్ష్య దశ' అని సంఖ్యానురోధముగ సిద్ధిస్థానమున జెప్పబడిన పదిపరీక్ష్యములు గ్రహించుట సమంజసము.

వ్యాధి నిశ్శేషమగునందాఁక చికిత్సాభ్యాసావశ్యకత.

మూ. నివృత్తోఽపి పునర్వ్యాధిః స్వల్పేనాఽఽయాతి హేతునా. 327
క్షీణే మార్గీకృతే దేహే శేషస్సూక్ష్మ ఇవాఽనలః,
తస్మాత్తమనుబధ్నీయాత్ ప్రయోగేణాఽనపాయినా. 328
దార్ఢ్యార్థం ప్రాక్ప్రయుక్తస్య సిద్ధస్యాఽప్యౌషధస్య తు,

వ్యా. చికిత్సావిధానముచే వ్యాధి (అతిస్వల్పావశిష్టముగ) పూర్తిగ నివర్తించిన లక్షణములు కానవచ్చినను, శరీరమునందలి మాంసాదులు వ్యాధివశతంజేసి మిక్కిలి కృశించి యుండుతరి స్వల్పకారణము తటస్థించినను (మిగుల సూక్ష్మముగ మిగిలిన దావానలము తృణాదిస్వల్పకారణసంబంధము కల్గినపుడు మరల గాఢముగ వృద్ధినంది వ్యాపించు భంగి) శరీరమున మరల వ్యాపించును. కావున వ్యాధి నిశ్శేషముగ నివర్తించినట్లు కానవచ్చినను ముందు ప్రయోగింపబడిన యౌషధప్రయోజనము (ఆరోగ్యము) దృఢముగ నేర్పడునంతకాలము అట్టి యౌషధప్రయోగముచే శరీరమున కెట్టి యపాయమును కల్గనీయక మునుపటివలెనే యుపయోగింపవలెను.

మూ. కాఠిన్యాదూనభావాద్వా దోషోఽన్తః కుపితో మహాన్. 329
పథ్యైః మృద్వల్పతాం నీతో మృదుదోషకరో భవేత్,
పథ్యమప్యశ్నతస్తస్మాత్ యో వ్యాధిరుపజాయతే. 330
జ్ఞాత్వైవం వృద్ధిమభ్యాసమథవా తస్య కారయేత్,

వ్యా. కాఠిన్యమన దోషదూష్యసంబంధముచే నైన స్థైర్యము. అట్టి కాఠిన్యముచే నైనను, కాఠిన్యము లేకుండుటచేనైనను వాతాదులలో నేదైన నొక్క దోషము శరీరాంతర్భాగముననే ప్రకోపమునొంది బలిష్ఠమైనచో, నట్టి దోషములను పథ్యములగు నాహారౌషధాదులచే మృదువుగను అల్పముగను చేయవలెను. అట్టి మృదుత్వమును అల్పత్వమునొందింపబడిన దోషము స్వల్పముగ రోగమును కల్గించును.

పథ్యములగు నౌషధాదుల సేవించినను యేవ్యాధి స్వల్పముగ ననువర్తించియే యుండునో, అయ్యది గంభీరమైనదని యెరింగి ముందుపయోగించుచున్న యౌషధమును ప్రమాణముచే వృద్ధినందించి యుపయోగింపవలెను. లేక ఆయౌషధమునే చాల కాలమువరకు నుపయోగింపవలెను. (తగినచికిత్స జేయుచు పథ్యముగ నున్నను వ్యాధి వదలక చిరకాలమువరకును అనువర్తించి బాధించుచున్నయెడ విసుకుజెంది చికిత్సను మానక ఆయౌషధమునే అభ్యాసముగ చిరకాల ముపయోగించినయెడ వ్యాధి పూర్తిగ నివర్తించునని భావము. ఈవిషయము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"అభ్యస్య

మానాః క్రమశస్తు యోగాః జయన్తి రోగాన్ బలినః స్థిరాంశ్చ, తస్మాదభిన్నః పురుషో ఽభ్యుపేయాత్ యోగప్రయోగాన్ సముదీర్ణవేగే.”

రోగి కింపుగాని యౌషధమును రుచింపజేయువిధము.

మూ. సాతత్యాత్ స్వాద్వభావాద్వా పత్థ్యం ద్వేష్యత్వమాగతమ్. 331
కల్పనావిధిభిః తైస్తైః ప్రియత్వం గమయేత్పునః,

వ్యా. హితకరమైన యౌషధము చిరకాల ముపయోగించుటచేనైనను, అట్టి యౌషధమున మంచిరుచి లేకుండుటచేనైనను రోగికి రుచింపక దానియందు ద్వేషము కల్గినయెడ; అట్టి యౌషధములను స్వరసఫాంటాదిరూపాంతరకల్పనావిధానముల చేతను, ఆహారపదార్థములను పాకశాస్త్రోక్తకల్పనావిశేషములచేతను కల్పించి రోగికి దానియం దభిరుచియు ప్రీతియు కల్గునట్లు చేయవలెను.

మనోఽర్థానుకూల్యప్రయోజనము.

మూ. మనసోఽర్థాఽఽనుకూల్యాద్ధి తుష్టిరూర్జా రుచిర్బలమ్. 332
సుఖోపయోగతా చ స్యాత్ వ్యాధేశ్చాతో బలక్షయః,

వ్యా. ఔషధము రోగియొక్క మనసుకు ఇంపుగ నుండునట్లు కల్పించుటవలన మనసుకు సంతోషంబును, మనోబలంబును, నోటికి రుచియు, శరీరబలంబును కల్గును. అట్టి యౌషధము వమనాదుల కవకాశము కల్గక సుఖముగ నుపయోగింప దగియుండును. దానంజేసి వ్యాధిబలంబును తగ్గును. (కావున రోగికి పత్థ్యమైన యౌషధమును ఆహారాదులు మనసు కింపుగాకుండుతరి పైజెప్పినరీతిగ కల్పనావిశేషములచే రోగి కభిరుచి కల్గునట్లు చేయుట యావశ్యకమని భావము.)

మూ. లౌల్యాత్ దోషక్షయాత్ వ్యాధేః వైధర్మ్యాచ్చాపి యా రుచిః.
తాసు పత్థ్యోపచారస్స్యాత్ యోగే నాద్యం వికల్పయేత్,

వ్యా. కొన్ని సమయములయందు రోగికి ఆసచేనైనను, వాతాదిదోషములు క్షయించుటచేనైనను, వ్యాధిస్వభావముచేనైనను, విరుద్ధగుణముల చేనైనను, అపత్థ్యములగు పదార్థములయందు అభిరుచి కల్గును. అట్టియెడ రోగి మనస్సును బలవంతముగ నైనను అట్టి యపత్థ్యములనుండి మరలించి పత్థ్యములచేతనే యుపచరించవలెను. అందు కేవలము ఆసచేత అపత్థ్యమునం దభిలాష కల్గినపుడు అట్టి ద్రవ్యమునందు ఔషధమును గూర్చి సంస్కరించి ప్రయోగింపవలెను.

(రోగికి సామాన్యముగ నీపత్థ్యమునందు బుద్ధిచాపల్యముచే కల్గు వ్యాధి స్వభావముచే పాండురోగాదులయందు అపత్థ్యమైన మృత్తికాభక్షణమునం దాస కల్గును. ఇట్టి యపత్థ్యములయందు రోగిమనసునుపోనీయక మరలించుటయే ముఖ్యకర్తవ్యమనిభావము).

అధ్యాయవిషయసంగ్రహము.

తత్ర శ్లోకాః.—

మూ. వింశతిర్వ్యాపదో యోనేః నిదానం లిఙ్గమేవ చ. 334
చికిత్సా చాపి నిర్దిష్టా శిష్యాణాం హితకామ్యయా,
శుక్రదోషా స్తథా చాష్టౌ, నిదానాఽఽకృతిభేషజైః. 335
క్లైబ్యాన్యుక్తాని చత్వారి చత్వారః ప్రదరా స్తథా,
తేషాం నిదానం లిఙ్గం చ భైషజ్యం చైవ కీర్తితమ్. 336
క్షీరదోషా స్తథా చాష్టౌ హేతులిఙ్గభిషగ్జితైః,
రేతసో రజసశ్చైవ కీర్తితం శుద్ధిలక్షణమ్. 337
ఉక్తాఽనుక్తచికిత్సా చ, సమ్యగ్యోగ స్తథైవ చ,
దేశాదిగుణశంసా చ (యోంగాశ్చ) కాలష్షడ్విధ ఏవ చ. 338
దేశే దేశే చ యత్సాత్మ్యం యథా వైద్యోఽపరాధ్యతి,
చికిత్సా చాపి నిర్దిష్టా దోషాణాం గూఢచారిణామ్. 339
యో హి సమ్యఙ్న జానాతి శాస్త్రం శాస్త్రార్థమేవ చ,
న కుర్యాత్ స క్రియాం, చిత్రం అచక్షురివ చిత్రకృత్. 340

వ్యా. ఇరువదివిధములైన యోనివ్యాపత్తులును, వాని నిదాన-లక్షణ-చికిత్సితంబులును; ఎనిమిదివిధములైన శుక్రదోషంబులును, వాని నిదాన-లక్షణ-చికిత్సితంబులును; నాల్గువిధములైన క్లైబ్యంబులును, వానిచికిత్సాసంగ్రహంబును; నాల్గువిధములైన రక్తప్రదరంబులును, వానినిదాన-లక్షణ-చికిత్సితంబులును, ఎనిమిదివిధములైన క్షీర (స్తన్య) దోషంబులును, వాని నిదాన-లక్షణ-చికిత్సితంబులును; శుక్ర-ఆర్తవశుద్ధి-లక్షణంబులును; ఉక్త-అనుక్తవ్యాధిచికిత్సావిధానంబును; దేశకాలాద్యపేక్షితసమ్యగ్యోగస్వరూపంబును, దేశకాలాదిగుణప్రశంసయు, షడ్విధకాలవివరణంబును, ఆయాదేశమునకు సంబంధించిన సాత్మ్యంబులును, దేశకాలాదుల పరీక్షింపక సమ్యగ్యోగమును గమనింపక చికిత్స జేయు వైద్యుడు చికిత్సావిధియందు పొరబాటు బహువిధంబును ఇవి యన్నియు నీయోనివ్యాపచ్చికిత్సాధ్యాయమున నగ్నివేశులచే వివరించి చెప్పబడినవి.

ఈశాస్త్రమును దీనియందలి వాస్తవ్యార్థమును చక్కఁగ నెరుంగని వైద్యుడు (కన్నులు లేని చిత్రకారుడు చిత్రపటమును వ్రాయలేని భంగి) చికిత్స చేయనేరడు.

అధ్యాయసమాప్తి.

ఇత్యగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే
దృఢబలసంపూరితే చికిత్సాస్థానే
యోనివ్యాపచ్చికిత్సితం నామ
త్రింశోఽధ్యాయః.

వ్యా. ఇత్తెరంగున నగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు చరకసంహితయను నాయుర్వేదతంత్రమునందలి చికిత్సాస్థానమున దృఢబలసంపూరితభాగమున త్రింశాధ్యాయము సంపూర్ణము.


స్థానసమాప్తి.

మూ. అగ్నివేశకృతే తన్త్రే చరకప్రతిసంస్కృతే,
చికిత్సితమిదం స్థానం షష్ఠం పరిసమాపితమ్. 341

అగ్నివేశకృతంబును చరకప్రతిసంస్కృతంబును నగు నీతంత్రమున చికిత్సితస్థానమనునది యాఱవస్థానము సమాప్తము.

ఇతి విశ్వనాథవిరచితసద్వ్యాఖ్యాయాన్తు చరకకౌముద్యాం,
స్థానం చికిత్సితమిదం జీయాదాచన్ద్రతారమవనితలే.

ఇది శ్రీ శ్రీ శ్రీ కాళహస్తిసంస్థానాధిపాస్థానవిద్వదవతంససర్వతంత్రస్వతంత్ర బ్రహ్మశ్రీ కుంభకోణము లక్ష్మీనృసింహశాస్త్రివరేణ్యాచరణకమలసంసేవాసమాసాదితపాణినీయాదిశాస్త్రవిజ్ఞానసముల్లసితుండును, అష్టాంగహృదయ-చరకసంహితా-మాధవనిదానాద్యాయుర్వేదతంత్రాంధ్రవ్యాఖ్యాతయు, శ్రీవైఖానసకులతిలక-ఆయుర్వేదమార్తాండభిషజ్మణి వైద్యరత్న, పండిత దీవి గోపాలాచార్యసంస్థాపితాయుర్వేదాశ్రమాస్థానవిద్వాంసుండును, ఉభయభాషాకవితావిరాజితుండును, శ్రౌతప్రక్రియాధౌరేయుండును, ఆపస్తంబసూత్ర-కౌండిన్యగోత్రపవిత్ర నుదురుపాటివంశపయఃపారావారసుధాకరుండును, వేదవేదాంగశ్రౌతాభిజ్ఞ బ్రహ్మశ్రీ అగ్నిచిత్ సీతారామ[illegible] శ్రీమతి సీతాంబాసోమపీథినీసాధ్వీమతల్లికాతనూభవుండును, [illegible]భాషాకవితాధురీణ[illegible] శ్రౌతాగమధౌరేయ బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్యయాయజూ[illegible]నుండును నగు వైయాకరణ విద్వాన్ [illegible]నుదురుపాటి విశ్వనాథశాస్త్రి[illegible] విరచితమగు కౌముదియను చరకసంహితాంధ్రవ్యాఖ్యా[illegible]న చికిత్సాస్థానము సమాప్తము.





[illegible]: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.